ఆలోచనలు విరియాలి.. ఆవిష్కరణలు మెరవాలి..!

ఈనాడు

GGU
GODAVARI GLOBAL UNIVERSITY
RAJAMAHENDRAVARAM, A.P.
Call: 994 999 3483 | www.ggu.edu.in

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా 'డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ హాల్, బుల్లయ్య కాలేజ్ పక్కన, రామా టాకీస్ దరి, విశాఖపట్నం'లో ఫిబ్రవరి 24వ తేదీన మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే. ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి. ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి. ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి. ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం. రిజిస్ట్రేషన్ చివరి తేదీ : ఫిబ్రవరి 20

నమోదు కొరకు: 8639814432
సమయం: ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

చింతపల్లి: మన్యంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. శనివారం చింతపల్లిలో 8.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి అప్పలస్వామి తెలిపారు. అరకులోయలో 9.2, ముంచంగిపుట్టులో 9.5, పెదబయలులో 10.2 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఈనాడు అల్లూరి సీతారామరాజు

ఆదివారం 15 ఫిబ్రవరి 2026

పయ్యావుల పద్దు.. ప్రగతి పొద్దు

✦ బడ్జెట్‌లో జిల్లాకు ప్రాధాన్యం
✦ సుజలస్రవంతికి భారీగా కేటాయింపులు



ఈనాడు డిజిటల్ – అనకాపల్లి, పాడేరు

విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక, గ్రామీణ, పట్టణాభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తూ.. సంక్షేమానికి పెద్దపీట వేస్తూ శనివారం రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉమ్మడి విశాఖ జిల్లాకు పెద్దపీట లభించింది. అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో ప్రస్తుతం జరుగుతున్న ప్రగతి పనులకు తాజా బడ్జెట్ మరింత ఊతం కానుంది. స్వర్ణాంధ్ర-2047లో భాగంగా ప్రాంతీయ అభివృద్ధి విధానాన్ని అనుసరిస్తూ.. సాగునీరు, పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం ప్రాజెక్టులకు దండిగా నిధులు కేటాయించడంతో అన్నదాతల భవిష్యత్తుకు భరోసా ఇచ్చినట్లయింది. మరోవైపు పర్యాటక రంగానికి కేటాయింపులు చేయడం అల్లూరి సీతారామరాజు జిల్లాకు వరంగా మారనుంది.

పీవీటీజీ ప్రాంతాల్లో కొత్త అంగన్‌వాడీలు... పీఎం జన్‌మన్ పథకం కింద.. ఆదివాసీ గిరిజన (పీవీటీజీ) ప్రాంతాల్లో 192 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోనే అత్యధిక పీవీటీజీలు అల్లూరి జిల్లాలోని ముంచంగిపుట్టు, అనంతగిరి, అరకు, చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాల్లో ఉన్నారు. ఈ మండలాల్లో గ్రామాలు కొండలపై విసిరేసినట్లు ఉంటాయి. అంగన్‌వాడీ కేంద్రాలకు కిలోమీటర్ల దూరం నడిచివెళ్తున్న సందర్భాలున్నాయి. బడ్జెట్‌లో పీవీటీజీలకు కేటాయించిన కొత్త అంగన్‌వాడీ కేంద్రాల్లో సింహభాగం అల్లూరి జిల్లాకే దక్కే అవకాశం ఉంది.

పారిశ్రామిక కళ... స్వర్ణాంధ్ర-2047లో భాగంగా.. ప్రభుత్వం విశాఖపట్నాన్ని గ్రోత్ ఇంజిన్‌గా గుర్తించింది. విశాఖ రీజియన్‌కు రూ. 28 వేల కోట్లు కేటాయిస్తూ ఈ ప్రాంతంలో అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక తయారు చేస్తున్నట్లు ప్రకటించింది. విశాఖ రీజియన్‌లో పరిధిలోని అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో మాన్యుఫ్యాక్చరింగ్, సర్వీసెస్, మౌలిక వసతులు, పట్టణీకరణ, వ్యవసాయ రంగాల్లో 41 హై ఇంపాక్ట్ ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయి. అనకాపల్లి ఇప్పటికే పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. నక్కపల్లిలో సమీకృత ఉక్కు కర్మాగారం, బల్క్ డ్రగ్ పార్క్, రాంబిల్లిలో సమగ్ర సౌర ప్రాజెక్టు ఇప్పటికే నిర్మాణంలో ఉన్నాయి. కొత్తగా విశాఖ గ్రోత్ రీజియన్ ద్వారా మరింత ప్రగతి సాధించనుంది. కొత్త ప్రాజెక్టులతో మరింత మంది స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి.

పర్యాటక ప్రాంతాల్లో ఉద్యోగావకాశాలు.. అల్లూరి జిల్లాలో పర్యాటక ప్రాంతాలు అధిక సంఖ్యలో ఉన్నాయి. దేశ నలుమూలల నుంచి అరకులోయ, పాడేరు, లంబసింగి వంటి కేంద్రాల సందర్శనకు ఏటా లక్షల మంది వస్తుంటారు. ఇప్పటికే హోంస్టే, కారవాన్ టూరిజంల ఏర్పాటుతో అల్లూరి జిల్లా కొంగొత్తగా పర్యాటకులను ఆకర్షిస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ రంగంలో 117 ఎంఓయూల ద్వారా రూ. 20.08 కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు తాజా బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి ప్రకటించారు. రూ. 6.68 కోట్ల విలువైన ప్రాజెక్టులు అమలులో ఉన్నట్లు చెప్పారు. ఇవి పూర్తయితే జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెంది గిరిజనులకు స్థానికంగా మరింత ఉపాధి లభించనుంది.

విద్యకు పెద్దపీట.... అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో దాదాపు 150 పాఠశాలలకు పూర్తిస్థాయిలో అవసరమైన మౌలిక సౌకర్యాలు లేవు.

ఫలితంగా అదనపు తరగతులు నిర్వహించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజా బడ్జెట్‌లో పాఠశాల విద్యకు రూ. 32.30 కోట్లు, అందులో పాఠశాలల మౌలిక వసతుల సమగ్రాభివృద్ధికి రూ. 1500 కోట్లు కేటాయించారు. దీంతో రెండు జిల్లాల్లో పాఠశాలల భవనాల నిర్మాణాలు పూర్తయి ఏళ్ల తరబడి నుంచి ఉన్న కష్టాలు తీరనున్నాయి.

పట్టాలెక్కనున్న జల్‌జీవన్ పనులు: అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో జల్‌జీవన్ మిషన్ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. అనకాపల్లిలో 1869 పనులు మంజూరవ్వగా.. 682 పనులు వివిధ దశల్లో నిలిచిపోయాయి. అల్లూరి జిల్లాలో 1,657 పనులు కేటాయించగా.. 1,038 వివిధ దశల్లో ఉన్నాయి. 619 పనులు ఇంకా ప్రారంభం కాలేదు. తాజా బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం జల్‌జీవన్‌కు రూ. 4 వేల కోట్లు కేటాయించింది. వీటితో రెండు జిల్లాల్లో ఈ పనులు పూర్తయి ప్రజల దాహార్తి తీరుతుంది.

ప్రత్యేక సైబర్ పోలీస్ స్టేషన్..

గ్రామీణ మండలాలు అధికంగా ఉన్న అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో సైబర్ నేరాలు అధికంగా వెలుగు చూస్తున్నాయి. గతేడాది అనకాపల్లిలో 76, అల్లూరిలో 38 నేరాలు జరిగాయి. రోజురోజుకూ సైబరాసురులు కొత్తఎత్తుగడలతో ఖాతాల్లోంచి సొమ్ము ఖాళీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాకో ప్రత్యేక సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయడం ద్వారా బాధితులకు ఊరటనివ్వనుంది.

జలకళకు నిధుల గలగల... ఈసారి బడ్జెట్‌లో అనకాపల్లి జిల్లాలో సాగునీటి వనరులకు అత్యధిక ప్రాధాన్యం లభించింది. జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉత్తరాంధ్ర సుజలస్రవంతి ప్రాజెక్ట్ పనులకు భారీగా రూ. 605.75 కోట్ల నిధులు కేటాయించారు. ఈ ప్రాజెక్టు ప్రారంభమైతే జిల్లాలో సుమారు 1.5 లక్షల ఆయకట్టుకు సాగునీటి స్థిరీకరణ సాధ్యమవుతుంది. దీనికి గతంలోనే ఆమోదం లభించినా సరిపడా నిధులు రాకపోవడంతో పట్టాలెక్కలేదు. ఈసారి భారీ కేటాయింపులతో సుజల స్రవంతి పనులు చురుగ్గా జరిగే అవకాశం ఉంది.

✦ సుజల స్రవంతితోపాటు జిల్లాలోని ప్రధాన జలాశయాలైన తాండవ, రైవాడ, కోనాం, పెద్దేరుకు ప్రత్యేకంగా నిధుల కేటాయించారు. వీటి పరిధిలో లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. వేలమంది రైతులు ఆయకట్టుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. బడ్జెట్‌లో తాండవకు రూ. 48 లక్షలు, రైవాడకు రూ. 75 లక్షలు, కోనాం జలాశయానికి రూ. 10 లక్షలు, పెద్దేరుకు రూ. 10 కోట్లు కేటాయించారు. ఈ జలాశయాల పరిధిలోని సాగునీటి కాలువలు నిర్వహణ పనుల కోసం ఎదురుచూస్తున్నాయి. ముఖ్యంగా పెద్దేరు జలాశయం పనులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండిపోయాయి. ఈ బడ్జెట్‌లో నిధుల కేటాయింపులతో కాలువల బాగుతో పాటు అత్యవసర పనులైన గేట్ల మరమ్మతులు వంటివి చేపట్టే అవకాశం ఉంది.

సుజల స్రవంతి జలాశయం నిర్మాణానికి ప్రతిపాదించిన పెదపూడి చెరువు

మూడు విడతలు.. రూ.14.85 కోట్లు

దీపం-2 ద్వారా 2.06 లక్షల సిలిండర్ల సరఫరా

పాడేరు, న్యూస్‌టుడే: సామాన్య కుటుంబాల్లో వంటింటి ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం దీపం-2 పథకాన్ని అమలు చేస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 2024 దీపావళి నుంచి నాలుగు నెలలకో సిలిండర్ చొప్పున ఏడాదికి మూడు ఉచితంగా అందిస్తోంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో దీని ద్వారా ఇప్పటివరకు మూడు విడతల్లో రూ.14.85 కోట్లు మేర వినియోగదారులు లబ్ధి పొందారు.

★ ఏటా డిసెంబర్ నుంచి మార్చిలోగా మొదటి, ఏప్రిల్ నుంచి జులైలోగా రెండు, ఆగస్టు నుంచి నవంబరులోగా మూడో విడత గ్యాస్ సిలిండరు పొందొచ్చు. నిర్దేశించిన గడువు ప్రకారం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రాయితీ నగదు జమ చేస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 2.06 లక్షల సిలిండర్లను ఉచితంగా సరఫరా చేశారు.

నగదు జమకాకుంటే?: సిలిండరు తీసుకున్న తర్వాత రాయితీ మొత్తం జమ కాకపోతే 1967 టోల్ ఫ్రీ నంబరును సంప్రదించాలి. అంతకంటే ముందు గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి అక్కడ ఈ-కేవైసీ చేయించుకోవాలి. ఆ తర్వాత బ్యాంకుకు వెళ్తే ఎన్‌పీసీఐ మ్యాపింగ్ ప్రక్రియ చేస్తారు. వెంటనే అర్హులకు రాయితీ నగదు వారి ఖాతాల్లో జమ అవుతుందని జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి మోహన్‌బాబు పేర్కొన్నారు.

జిల్లాలో పథకం వివరాలిలా... (నగదు రూ.కోట్లలో)

విడత	లబ్ధిదారులు	రాయితీ
తొలి	67,481	4.61
రెండు	67,725	4.97
మూడు	71,502	5.27
మొత్తం	2,06,708	14.85

ఊటనీరు ఊరికి తెచ్చారు

శ్రమదానంతో కాలువ నిర్మిస్తున్న పులిగొప్ప గ్రామస్థులు

అదొక మారుమూల గ్రామం. ఆ గ్రామంలో తాగునీటికి గిరిజనులు కొన్నేళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదు. ఈ క్రమంలో గ్రామస్థులంతా ఏకమై చందాలు వేసుకుని శ్రమదానంతో సమస్య పరిష్కారానికి ఉపక్రమించారు. డుంబ్రిగుడ మండలంలోని పులిగొప్ప గ్రామంలో జంక్షన్‌కి వేసిన కుళాయిల నుంచి చుక్క నీరు రావడం లేదు. రెండు కిలోమీటర్ల దూరంలోని ఊటగెడ్డ వద్దకు వెళ్లాల్సి వస్తోంది. మహిళల ఇబ్బందులను చూసిన గ్రామస్థులంతా ఏకమయ్యారు. పులిగొప్ప గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలోని ఊటగెడ్డ నుంచి గ్రామ శివారుకు కాలువ నిర్మించి.. అక్కడ కుండీ ఏర్పాటు చేసి.. మోటారు ద్వారా నీటిని గ్రామానికి తెచ్చేలా ప్రణాళిక రూపొందించారు. శనివారం నుంచి కాలువ పనులు ప్రారంభించారు. వారం రోజుల్లో పనులు పూర్తిచేసి తాగునీటి ఇబ్బందులు తొలగించుకుంటామని, అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరారు.

– పెదబయలు, న్యూస్‌టుడే

ప్రాణ దాతలకు ప్రభుత్వ అండ

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అత్యవసర సేవలు అందిస్తున్న 108 సిబ్బందికి కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. విధి నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తున్న పైలట్లు (అంబులెన్సు డ్రైవర్లు), ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ల (ఈఎంటీ) వేతనాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఒక్కొక్కరికి రూ.2 వేల నుంచి రూ.7 వేల వరకు పెరిగినట్లు తెలుస్తోంది. ఈ నెల పదో తేదీనే ఖాతాల్లో పడ్డాయని ఉద్యోగి సంఘం నాయకులు చెబుతున్నారు.

అల్లూరి జిల్లాలో..: జిల్లాలో 108 వాహనాలు 14 ఉన్నాయి. వీటిలో పైలట్లు, ఈఎంటీలు కలిపి మొత్తం 68 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వేతనాలు పెంచాలని డిమాండ్ చేసినా పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం రాకతో తమ ఆశలు నెరవేరాయని వీరు పేర్కొంటున్నారు. కొత్తగా చేరిన వారితోపాటు 5, 7 ఏళ్ల సర్వీసు పూర్తిచేసిన వారికి లబ్ధి కలిగిందని ఆ ఉద్యోగుల సంఘం సభ్యుడు రాజు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం చింతపల్లిలో సిబ్బంది హరి, రాజు, రమేష్, దావీదు ప్లకార్డులు ప్రదర్శించారు.

పెరిగాయిలా.. రూ.లలో (సుమారు)

పోస్టు	పాత వేతనం	కొత్తగా
పైలట్	20,000	27,000
ఈఎంటీ	25,000	32,000

చింతపల్లిలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న 108 ఉద్యోగులు

ఖండాంతరాలకు అరకు కాఫీ ఖ్యాతి

చింతపల్లి, న్యూస్‌టుడే: అరకు కాఫీ ఖ్యాతి ఖండాంతరాలకు పాకిందని.. ఆ ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేయాల్సిన బాధ్యత రైతులు, ఉత్పత్తిదారులపై ఉందని కేంద్ర కాఫీ బోర్డు కార్యదర్శి, సీఈఓ ఎం.కూర్మారావు పేర్కొన్నారు. ఇండియా ఇంటర్నేషనల్ కాఫీ ఫెస్టివల్-2026 పేరిట బెంగళూరులో ఈనెల 12న మొదలైన ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేశవిదేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. కేంద్ర కాఫీబోర్డు ఛైర్మన్ ఎం.జె.దినేష్ మాట్లాడుతూ.. అల్లూరి జిల్లాలో కాఫీ సాగు ఆశాజనకంగా విస్తరిస్తోందన్నారు. రైతులు, పారిశ్రామికవేత్తలు, పలు కంపెనీ ప్రతినిధులు, ఉత్పత్తిదారుల సంఘాలు, సంస్థలు ఈ ఉత్సవాల్లో పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి.

ముగింపు ఉత్సవాల్లో దేశవిదేశీ ప్రతినిధులు

గవర్నర్ రాక రేపు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈనెల 16న విశాఖ రానున్నారు. విజయవాడ నుంచి విమానంలో ఆరోజు రాత్రి 9 గంటలకు విమానాశ్రయానికి చేరుకుంటారు. రోడ్డు మార్గంలో బీచ్‌రోడ్డులోని నోవాటెల్ చేరుకుని రాత్రికి బస చేస్తారు. 17న సాయంత్రం 4.45 గంటలకు విశాఖ రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలకనున్నారు. 18న రాష్ట్రపతితో కలిసి ఐఎఫ్ఆర్‌లో పాల్గొననున్నారు. అదే రోజు సాయంత్రం దిల్లీ వెళ్లనున్న రాష్ట్రపతికి ఎయిర్‌పోర్టులో వీడ్కోలు చెబుతారు. 20న బయలుదేరి విజయవాడకు వెళ్లనున్నారు.

అనకాపల్లి జేసీగా శౌర్యమాన్ పటేల్ బాధ్యతల స్వీకరణ

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా సంయుక్త కలెక్టర్‌గా శౌర్యమాన్ పటేల్ కలెక్టరేట్‌లో శనివారం బాధ్యతలు స్వీకరించారు. 2022 బ్యాచ్‌కు చెందిన పటేల్ అమరావతిలో ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో పాడేరు సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. కలెక్టరేట్ కోఆర్డినేషన్ విభాగం పర్యవేక్షకుడు, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.నాయుడు, అధికారులు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేకంగా అభినందించారు.

చదరంగం పోటీలు 17న

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఈనెల 17వ తేదీన జిల్లాస్థాయి చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాధికారి జగన్మోహన్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 13 నుంచి 17 సంవత్సరాల లోపు వయసున్న విద్యార్థులు అర్హులని చెప్పారు. ఇతర జిల్లాలకు చెందినవారికి అనుమతి లేదన్నారు. ఎంపికలో పాల్గొనే వారు తప్పనిసరిగా ముందుగానే ఆన్‌లైన్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిభ సాధించినవారు రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరఫున పాల్గొంటారని పేర్కొన్నారు.

కాశీపట్నంలో చెట్టు తొర్రల నడుమ శివాలయం

పర్వదినం.. సాదర స్వాగతం!

అనంతగిరి, అరకులోయ, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినానికి.. అనంతగిరి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కాశీపట్నం, బొర్రా, లుంగపర్తి శివాలయాలు భక్తులకు స్వాగతం పలుకుతున్నాయి. పురాతన చరిత్ర కలిగిన కాశీపట్నం శివాలయం మైదాన ప్రాంతానికి అతి చేరువగా ఉండటంతో భక్తులు అధికంగా తరలి వచ్చే అవకాశం ఉంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ఆలయాన్ని దాదాపు 500 సంవత్సరాల క్రితం కాశీరాజులు నిర్మించడంతో.. ఈ గ్రామానికి కాశీపట్నం అని పేరు వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. మర్రిచెట్టు తొర్రలో ఉండే ఈ ఆలయాన్ని దర్శించుకునేందుకు ఏటా కార్తిక మాసం, శివరాత్రి పర్వదినం రోజున వేలాది మంది తరలివస్తుంటారు. ఇక్కడి ఉమారామలింగేశ్వరస్వామిని దర్శించుకుంటారు. కారవాన్ పర్యాటకంలో భాగంగా ఈ ఆలయాన్ని పర్యాటక శాఖ అభివృద్ధి చేస్తే భక్తుల తాకిడి మరింత పెరిగే అవకాశం ఉంది.

★ బొర్రాగుహల పైభాగంలో సహజసిద్ధంగా ఏర్పడిన శివాలయాన్ని సందర్శించేందుకు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. లుంగపర్తి గ్రామంలోని శివాలయంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. గుమ్మకోట పంచాయతీ పరిధిలోని శంకుపర్తి గ్రామంలో చిన్నపాటి గుహల్లో కొలువైన శివాలయాన్ని దర్శించుకునేందుకు భక్తులు ఏటా నడకదారిలో తరలివస్తుంటారు.

నేడు బొర్రాగుహల్లో ప్రవేశం ఉచితం

అనంతగిరి, న్యూస్‌టుడే: ప్రముఖ పర్యాటక కేంద్రం బొర్రాగుహలకు ఆదివారం ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నట్లు గుహల మేనేజరు గౌరీశంకర్ తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రాతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు బొర్రాగుహలకు వస్తుంటారు. వీరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

సంతలో బుడియాల సందడి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: సుజనకోటలో గంగమ్మ ఉత్సవాల సందర్భంగా శనివారం ముంచంగిపుట్టు వారపు సంతలో బుడియాలు సందడి చేశారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకునే భక్తులు గిరిజన సంప్రదాయబద్ధంగా బుడియా వేషధారణ చేపట్టి.. చందాలు వసూలు చేశారు. అమ్మవారి విశిష్టతను వివరించారు. సంతలో డప్పువాయిద్యాలతో నృత్యాలు చేశారు. సోమవారం జాతరకు, మంగళవారం అమ్మవారి పూజలు, అనుపోత్సవానికి అధికసంఖ్యలో భక్తులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కొత్త సుజనకోటలో గంగమ్మ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆ గ్రామానికి చెందిన భక్తులు బుడియా వేషధారణలో ముంచంగిపుట్టు సంతలో సందడి చేశారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు మాల అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' మాల అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ★ వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, ఫిబ్రవరి 15న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ మరిన్ని వివరాలకు 9154918858, 8008621414 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం.

రైతులకు వరం.. పరిశోధనల్లో తలమానికం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే

మన్యం పేరు చెపితేనే కమ్మని కాఫీ గుర్తుకు వస్తుంది. అరకు కాఫీగా అంతర్జాతీయ ఖ్యాతిని సొంతం చేసుకుని.. గిరిజనుల జీవితాల్లో పెనుమార్పులు తీసుకువచ్చింది. ఇంతటి విశిష్టత కలిగిన కాఫీ పంటను గిరిజన రైతులకు చేరువ చేయడంతోపాటు సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడంలో కీలకపాత్ర పోషిస్తోంది గూడెంకొత్తవీధి మండలం ఆర్.వి.నగర్‌లో ఉన్న ప్రాంతీయ కాఫీ పరిశోధనాస్థానం. ఈ కేంద్రానికి సుమారు నాలుగున్నర దశాబ్దాల చరిత్ర ఉంది. 1981లో అప్పటి ముఖ్యమంత్రి టి.అంజయ్య ప్రారంభించారు.

గిరిజన రైతులతో పోడు వ్యవసాయాన్ని మాన్పించి అడవులను కాపాడాలన్న ధ్యేయంతో మన్యంలో కేంద్ర ప్రభుత్వం కాఫీసాగును ప్రోత్సహిస్తూ వస్తోంది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు (ఐటీడీఏ) తమవంతు చేయూతనిస్తున్నాయి. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా 2.5 లక్షల ఎకరాల్లో తోటలు ఉన్నాయి. ఈ పంటపైనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు లక్షన్నర వరకూ ఉన్నాయి. ఏటా 1800 టన్నుల వరకూ ఉత్పత్తి జరుగుతోంది. దీనివల్ల సుమారు రూ. 150 నుంచి 200 కోట్ల వరకూ వ్యాపారం జరుగుతోంది.

★ దేశవ్యాప్తంగా కాఫీకి సంబంధించి మొత్తం ఆరు పరిశోధనా స్థానాలుంటే అందులో మన రాష్ట్రంలో ఆర్‌వీనగర్‌లో మాత్రమే ఉంది. ఇక్కడ కీటక విభాగం, వృక్షశాస్త్రం, తెగుళ్లు, దిగుబడి, విత్తనోత్పత్తి, విస్తరణ వంటి పలు విభాగాలు పనిచేస్తున్నాయి. గతంలో మావోయిస్టులు పలుమార్లు ఈ కేంద్రానికి ముప్పును తలపెట్టారు. మందుపాతరతో భవనాలను పేల్చివేయడంతో ఈ కేంద్రాన్ని సుమారు పదేళ్లపాటు ఏజెన్సీ ముఖద్వారమైన నర్సీపట్నంలో కొనసాగించారు.

కాఫీ రైతులకు సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్తలు

★ పరిశోధనలకు వీలుగా ప్రస్తుతం ప్రత్యేకంగా ల్యాబరేటరీ భవనాన్ని నిర్మించారు. కేంద్ర కాఫీ బోర్డు విస్తరణ విభాగం, ఐటీడీఏ కాఫీ విభాగం అధికారులు సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ఇక్కడి శాస్త్రవేత్తలు రైతులకు ఎప్పటికప్పుడు అవసరమైన శిక్షణ అందిస్తున్నారు. ఇటీవల మన్యం కాఫీ రైతులను కలవరపెట్టిన బెర్రీబోరర్ నివారణపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి రైతులను అప్రమత్తం చేయగలిగారు.

★ ప్రత్యేకంగా అల్లూరి జిల్లా ఏర్పడ్డాక సైతం కాఫీ సాగుకు కేంద్ర బిందువైన మన్యంలో కాకుండా మైదాన ప్రాంతంలో పరిశోధనా స్థానం కొనసాగడంపై అనేక అభ్యంతరాలు తలెత్తాయి. దీంతో కొత్త జిల్లా ఏర్పాటయిన వెంటనే పూర్వస్థానానికి ఈ కేంద్రాన్ని తరలించారు.

★ కాఫీ పంట నాణ్యత, దిగుబడుల పెంపు విషయంలో రైతులను మరింత చైతన్య పరుస్తున్నామని, శాస్త్రీయ విధానాలు ఆచరించేలా అవసరమైన శిక్షణ ఎప్పటికప్పుడు ఇస్తున్నట్టు ప్రాంతీయ పరిశోధనాస్థానం అధిపతి డి.సునీల్ బాబు తెలిపారు.

అండర్‌పాస్ పనులు వేగవంతం

రైల్వేక్రాసింగ్ గేటు వద్ద అండర్ పాస్ వంతెన పనులు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకు- కొత్తవలస మార్గంలో రైల్వే గేటు వద్ద వాహన రాకపోకల్లో జాప్యానికి తెరపడనుంది. ఈ ప్రాంతంలో అండర్‌పాస్ నిర్మించి రైల్వేగేటును శాశ్వతంగా మూసివేయనున్నారు. ఇప్పటికే గేటు సమీపంలో వంతెన పనులు చేపట్టగా.. ప్రస్తుతం దీనికి మార్గాన్ని కలిపే పనులు చేస్తున్నారు. అటవీశాఖ కార్యాలయం సమీపం నుంచి రహదారి ప్రారంభం కానుంది. 24 గంటల్లోనే అండర్‌పాస్ వరకు రహదారిని పూర్తిగా తవ్వేశారు. మరో రెండు వారాల్లో ఈ పనులు పూర్తిచేసి అండర్‌పాస్ వంతెనను అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం ఈ పనులతో చొంపి, సిరగాం, బస్కి పంచాయతీల పరిధిలోని గ్రామాలకు రాకపోకలను పూర్తిగా నిలిపేశారు. దీంతో అరకులోయ నుంచి మాడగడ కూడలి మీదుగా బస్కి, చొంపి, సిరగాం పంచాయతీ గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. వీరికి దాదాపు 10 కిలోమీటర్ల ప్రయాణం అధికమైంది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

నైపుణ్యాలు పెంచుతూ... నైతిక విలువలు నేర్పిస్తూ

వ్యక్తిత్వ వికాస తరగతులకు హాజరైన చిన్నారులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: విద్యతో పాటు వినయం, విధేయత, నైతిక విలువలు ప్రస్తుత తరంలో తగ్గుముఖం పడుతున్నాయి. ఉన్నత విద్యావంతులైనా.. నైతిక విలువలు, సమాజం పట్ల వ్యవహరించాల్సిన తీరు ప్రశ్నార్థకంగా మారుతోంది. బాలల్లో వ్యక్తిత్వ వికాసం పెంపొందించే దిశగా రాష్ట్రీయ భారతి విద్యా కేంద్రాలు పని చేస్తున్నాయి.

యోగా.. నీతికథలు.. విధేయత

పాఠశాలలు వదిలి తర్వాత రాత్రి పూట విద్యార్థులకు విద్యా కేంద్రాల్లో వ్యక్తిత్వ విలువలు నేర్పిస్తున్నారు. పెద్దల పట్ల విధేయత, తల్లిదండ్రులను గౌరవించడం వివరిస్తున్నారు. పాఠ్యాంశాలతో పాటు యోగా, సూర్య నమస్కారాలు చేయడం తర్ఫీదు ఇస్తున్నారు. పంచతంత్రం, నీతి కథలు, ప్రముఖుల జీవిత చరిత్రలు, భగవద్గీత శ్లోకాలు నేర్పిస్తున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలోని పాయకరావుపేటలో 21, నక్కపల్లిలో 17, ఎలమంచిలిలో 17 సహా 265 కేంద్రాలు రాష్ట్రీయ స్వయంసేవక్ ఆధ్వర్యంలో వీటిని నడుపుతున్నారు. పాఠాలు బోధించేందుకు గ్రామాల్లో వాలంటీర్లను నియమించారు.

ఏడాదికోసారి నైపుణ్య పరీక్షలు

ఏడాది కోసారి విద్యార్థులకు నైపుణ్య పోటీలు నిర్వహిస్తారు. 12 ఏళ్ల లోపు పిల్లలు కేంద్రాల్లో చదువుతో పాటు ఇతర అంశాలు నేర్పిస్తున్నారు. ఆట పాటలు, దేశభక్తి గేయాలు నేర్పిస్తున్నారు. ప్రతి రోజూ గంట పాటు తరగతులు జరుగుతాయి. - కట్టా వీరబాబు, కేంద్రాల పర్యవేక్షకుడు

నూకాలమ్మకు జేసీ పూజలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: జిల్లా సంయుక్త కలెక్టర్‌గా నియమితులైన శౌర్యమాన్ పటేల్ అనకాపల్లి నూకాలమ్మను శనివారం రాత్రి సతీ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దేవస్థానం ఛైర్మన్ పీలా నాగశ్రీను, కార్యనిర్వాహణాధికారి వై.శ్రీధర్ స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పోలిమేర స్వామి ఆనంద్, మారిశెట్టి శంకరరావు, కంద్రేగుల రాజారావు పాల్గొన్నారు.

నూకాలమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్

పురావస్తు స్థలంపై పర్యవేక్షణ ఏదీ?

యంత్రాలతో తవ్వకాలు

ఎలమంచిలి, రాంబిల్లి, న్యూస్‌టుడే: రాంబిల్లి మండలం కొత్తూరు సమీపాన పురావస్తు శాఖ ఆధీనంలోని స్థలంలో యంత్రాల సాయంతో తవ్వకాలు చేస్తున్నారు. పది రోజులుగా రాత్రి పగలు తేడా లేకుండా పొక్లెయిన్‌తో తవ్వకాలు చేస్తూ తవ్విన మట్టి చదును చేస్తున్నారు. ఈ క్రమంలో అప్పట్లో ఇటుకలతో చేపట్టిన నిర్మాణాలు కనుమరుగవుతున్నాయి. ఈ ప్రాంతాన్ని దనబిల్లి అని, పక్కనే కొండలో రాతి గృహలు ఉండటంతో వీటిని బుద్ధకేవ్స్ అని పిలుస్తుంటారు. శారదానది చెంత ఉన్న ఈ ప్రాంతంలో పూర్వం బౌద్ధులు ఉండే వారని శాసనాలు, ఇక్కడి కట్టడాలు చెబుతున్నాయి. ఈ ప్రాంతం చుట్టూ అధికారులు ఇనుప కంచె వేయించి గేటు ఏర్పాటు చేశారు.

★ సుమారు పదిహేళ్ల కిందట ఇక్కడ చుట్టూ ఇనుప కంచె వేయడానికి అవసరమైన స్తంభాల కోసం గోతులు తవ్వుతుండగా కూలీలకు దాతు భరిణ లభించింది. దీన్ని కూలీలు తెరిచి చూడగా ఇందులో వెలకట్టలేని అపురూప వస్తువులు కనిపించాయి. అప్పట్లో ఈ విషయం పోలీసులకు సమాచారం అందించగా ఈ ప్రాంతానికి రక్షణ కల్పించి పురావస్తుశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ వస్తువులను కాకినాడ తరలించి ఇక్కడి పరీక్షలు చేయించగా అత్యంత విలువైనవిగా గుర్తించారు.

రాంబిల్లి మండలం కొత్తూరు సమీపంలో తవ్వకాలు

★ అనంతరం అధికారులు తవ్వకాలు చేయించగా ఆలనాటి వాడిన వస్తువులతో పాటు భూమిలో ఇటుకతో నిర్మించిన కట్టడాలు బయటపడ్డాయి. అప్పటి నుంచి పురావస్తు ప్రాధాన్యం ఉన్న రక్షిత స్థలంగా ప్రకటించి ఈ ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. తరవాత దీని పట్టించుకోవడం మానేశారు. ఇక్కడ విలువైన సంపద ఉందని భావించి ఆరేళ్ల కిందట గుర్తుతెలియని వ్యక్తులు రాత్రుళ్లు తవ్వకాలు చేపట్టారు. పగటి పూట విధులకు వచ్చిన కాపలా వ్యక్తులు తవ్వకాలపై అధికారులకు సమాచారం అందించడంతో కొద్దిరోజుల పాటు రాంబిల్లి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

★ నిబంధనల ప్రకారం ఇక్కడ ఉన్న స్వరూపాన్ని మార్చకూడదు. యంత్రాలు ఉపయోగించి తవ్వకూడదు. ఒకవేళ పరిశోధనల నిమిత్తం తవ్వాల్సి వస్తే అధికారుల పర్యవేక్షణలో మనుషులతోనే తవ్వకాలు చేపట్టాలి. రాత్రి సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లో తవ్వకాలు చేయకూడదు. ఇన్ని నిబంధనలున్నా ఇక్కడ జోరుగా యంత్రాలతో తవ్వకాలు సాగుతున్నాయి. కనీసం పురావస్తుశాఖ సంబంధించి ఒక్క ఉద్యోగి కూడా లేకపోవడం గమనార్హం. ఈ తవ్వకాలపై పురావస్తుశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

వెంకన్న కల్యాణోత్సవ ఏర్పాట్ల పరిశీలన

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్న కల్యాణోత్సవ ఏర్పాట్లను టీటీడీ ఇంజినీరింగ్ అధికారి శివరామకృష్ణ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, సర్పంచి ప్రగడ వీరబాబు తదితరులు శనివారం పరిశీలించారు. ఈనెల 27 నుంచి కల్యాణోత్సవాలు నిర్వహించనున్నారు. స్వామివారి పుష్కరిణి వద్ద భక్తుల పుణ్యస్నానాలు ఆచరించడానికి వీలుగా జల్లు స్నానం ఏర్పాట్లు చేయనున్నట్లు ఏఈ వివరించారు. ఆలయం ఎదుట భారీ జర్మన్‌షెడ్లు వేయాలని, అన్నదాన ప్రాంతంలో టెంట్ల ఏర్పాటు, అధిక సంఖ్యలో తాత్కాలిక మరుగుదొడ్లు, భారీగా విద్యుద్దీపాలంకరణ, పుష్పాలంకరణ చేయాలని మంత్రి అనిత ఆదేశించినట్లు తెలిపారు. కొప్పిశెట్టి శ్రీను, కొంకిపూడి దొరబాబు తదితరులు పాల్గొన్నారు. కాగా ఆలయంలో శనివారం విశేష పూజలు జరిగాయి. ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, గోపాలాచార్యులు, శ్రీనివాసులు తదితరులు మూలవిరాట్‌కు పలు ప్రాంతాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

పుష్కరిణి వద్ద ఏర్పాట్లు చూస్తున్న అధికారులు, నాయకులు

శివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం

రావికమతం, న్యూస్‌టుడే: కల్యాణపులోవ పోతురాజుబాబు ఆలయం వద్ద ఆదివారం నుంచి మంగళవారం వరకు మూడు రోజుల పాటు నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాల కోసం సర్వం సిద్ధం చేశారు. మహాశివుడికి ప్రతిరూపంగా భావించే పోతురాజుబాబును దర్శించుకోవడానికి ఉత్తరాంధ్ర వ్యాప్తంగా 2.5 లక్షలకు పైగా భక్తులు తరలి వస్తారని దేవాదాయ అధికారులు అంచనా వేస్తున్నారు. జాతరకు తరలివచ్చే భక్తుల కోసం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. జాతర జరిగే మూడు రోజులపాటు 1.5 లక్షల మందికి పైగా భక్తులకు ఉచితంగా భోజనం అందించేందుకు వీలుగా భోజన శాలలు, 28 కౌంటర్లు, వంటశాల సిద్ధం చేశారు. ఎమ్మెల్యే రాజు దగ్గరుండి జాతర ఏర్పాటు పనులు పర్యవేక్షిస్తున్నారు. కలెక్టర్ విజయ్ కృష్ణన్ శుక్రవారం కల్యాణపులోవను సందర్శించి జాతర ఏర్పాట్లు పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో స్వామి వారిని దర్శించుకుని సంతోషంగా తిరిగి వెళ్లే విధంగా పనిచేయాలన్నారు.

పంచదార్లలో ఉమాధర్మలింగేశ్వర స్వామి

రాంబిల్లి, న్యూస్‌టుడే: పంచదార్ల పుణ్యక్షేత్రం మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. జిల్లా నలుమూలల నుంచి ఇక్కడికి భారీగా భక్తులు రావచ్చని అంచనాతో దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో రాత్రికి జాగరణ ఉండే భక్తులను దృష్టిలో పెట్టుకొని విద్యుత్తు దీపాలు అమర్చారు. ఈఓ కె.ఎస్.తేజ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బంది ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ సీహెచ్ నరసింగరావు చెప్పారు.

దామోదరం సంజీవయ్య ఆశయ సాధనకు కృషి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: దామోదరం సంజీవయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో శనివారం సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి వీరు చేసిన సేవలు అందించారన్నారు. జిల్లా అదనపు రెవెన్యూ అధికారి వై.శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ, వసతి గృహ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఎస్పీ కార్యాలయంలో సంజీవయ్య చిత్రపటానికి కోట సీఐ స్వామినాయుడు పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయుడు దామోదరం సంజీవయ్య అని తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంజీవయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అధికారులు

మెడికల్ మాఫియా నిలువు దోపిడీ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రజలను మెడికల్, ఫార్మా మాఫియా నిలువుదోపిడీ చేస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు ఆరోపించారు. అనకాపల్లిలో శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్, ఫార్మా మాఫియా రోజు రోజుకు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ రంగంలో సరైన వైద్య సేవలు లేక ప్రజలు ప్రైవేటు వైద్య రంగాన్ని ఆశ్రయిస్తున్నారన్నారు. వైద్య సేవలు, మందుల ధరలకు అంతే ఉండటం లేదని, మందులు, సేవల నాణ్యతా లోపాలను పట్టించుకోవడం లేదన్నారు. నాసి రకం మందులను విక్రయిస్తున్నారన్నారు. సొంత ఆసుపత్రుల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పర్యవేక్షణ పెంచి, ప్రజలను కాపాడాలని కోరారు. మందుల నాణ్యతతో పాటు వాటి ధరలను పరిశీలించాలన్నారు. ప్రతినిధులు బూసి పరమేశ్వర, జి.సుబ్రహ్మణ్యకుమార్, వియ్యపు రాజు, వైఎన్ భద్రం, కోరిబిల్లి శంకరరావు పాల్గొన్నారు.

సీపీఐ ప్రతినిధుల నిరసన

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆందోళన

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛన్‌దారుల సమస్యలపై ప్రత్యక్ష ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (యూటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి సంపతి కిషోర్ కుమార్ పేర్కొన్నారు. అనకాపల్లి సీఐటీయూ కార్యాలయంలో శనివారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంతవరకూ పలు రకాలుగా సమస్యలను ప్రభుత్వం, పాలకుల దృష్టికి తీసుకువెళ్లినా న్యాయం జరగకపోవడంతో ఈ నెల 17న రాష్ట్ర స్థాయిలో చలో విజయవాడ రణభేరి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. వేతన సవరణ, ఐఆర్, డీఏలు తదితర బకాయిలన్నీ వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే పీఆర్సీ కమిటీని నియమించి, ఐఆర్ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్, సహాధ్యక్షుడు రొంగలి అక్కునాయుడు, ఉమాదేవి, రమేష్, ప్రకాష్, నాగమణి, బాబు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు పెద్దపీట

అనకాపల్లి, బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో అన్ని వర్గాలకు పెద్దపీట వేశారని తెదేపా జిల్లా అధ్యక్షులు **బత్తుల తాతయ్యబాబు** తెలిపారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా రూపొందించిన బడ్జెట్‌లో విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యాటకం, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొన్నారు.

బడ్జెట్‌లో చక్కెర కర్మాగారాల విస్మరణ

చోడవరం, న్యూస్‌టుడే: సహకార చక్కెర కర్మాగారాలపై కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి బడ్జెట్‌లో స్పష్టమైందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వీవీ శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో చక్కెర ఫ్యాక్టరీలను ఆదుకునేందుకు ఎలాంటి చర్యలు చేపట్టేందుకు ఆలోచన చేయలేదన్నారు. జిల్లాలో నాలుగు సహకార చక్కెర ఫ్యాక్టరీలు మూతబడ్డాయన్నారు. వాటిలో పనిచేసే కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు చెల్లించ లేదన్నారు. గోవాడ చక్కెర కర్మాగారం రూ.30 కోట్ల మేర రైతులకు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. కర్మాగారం ఆధునికీకరణకు రూ. వంద కోట్లు అవసరమవుతాయన్నారు. బడ్జెట్‌లో వీటి ఊసే లేదని శ్రీనివాసరావు విమర్శించారు.

కొత్త ఒరవడి సృష్టించిన లోకేశ్

అనకాపల్లి, న్యూస్‌టుడే: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ రాజకీయాల్లో కొత్త ఒరవడి సృష్టిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. శాసనసభ్యులను జిల్లాల వారీగా కుటుంబ సభ్యులతో ఆహ్వానించి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

ఏఐ గ్లోబల్ ఇంపాక్ట్ సమ్మిట్‌కు ఆహ్వానం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: కేంద్రం ప్రభుత్వం నిర్వహించే ప్రతిష్ఠాత్మకమైన ఏఐ గ్లోబల్ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొనాలని అచ్యుతాపురానికి చెందిన ప్రశాంతి విద్యాసంస్థల ఛైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్‌కు కేంద్రం నుంచి ఆహ్వానం అందింది. ఈనెల 16 నుంచి 20 వరకు దిల్లీలో ఈ సమ్మిట్ జరగనుంది.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం సబ్ రిజిస్ట్రార్ బి.గీతాలక్ష్మి జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. డిస్కస్‌త్రోలో బంగారు, ట్రిపుల్ జంప్‌లో వెండి, లాంగ్ జంప్‌లో కాంస్య, రిలేలో కాంస్య మొత్తం నాలుగు పతకాలు తన ఖాతాలో వేసుకున్నారు. గతేడాదిలో నిర్వహించిన రాష్ట్ర మాస్టర్స్ పోటీలలో ఆమె సత్తా చాటిన విషయం తెలిసిందే. ఈ నెల 13, 14, 15 తేదీల్లో మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్‌పూర్‌లోని గోకల్‌పూర్ ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలో 45వ జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2026 పోటీలు జరిగాయి. అంతర్జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నట్లు గీతాలక్ష్మి పేర్కొన్నారు.

డిస్కస్‌త్రోలో బంగారు పతకం అందుకుంటున్న గీతాలక్ష్మి

వాలీబాల్ పోటీలకు అనకాపల్లి విద్యార్థిని

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి ఏఎంఏఏ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థి పుర్రే రమణి జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనే అరుదైన అవకాశాన్ని దక్కించుకుంది. అనకాపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి 14 ఏళ్లలోపు పోటీల్లో ఆమె అత్యుత్తమ ప్రదర్శనతో జాతీయ పోటీలకు ఎంపికైందని ప్రధానోపాధ్యాయురాలు కోరిబిల్లి లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో రమణిని అభినందించారు. కార్యక్రమంలో వర్తక సంఘ అధ్యక్ష, కార్యదర్శులు తమ్మన రఘుబాబు, కొణతాల లక్ష్మీనారాయణరావు, కళాశాల అధ్యక్ష, కరస్పాండెంట్లు గ్రంధి సత్య సురేష్, కొణతాల శివకుమార్ రాజా, వ్యాయామ ఉపాధ్యాయులు కె.మణికుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రమణిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

శ్రీకృష్ణదేవరాయల కొలువులో నర్తకి నృత్యం

మెప్పించిన 'భువన విజయం'

చోడవరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వయంభూ గౌరీశ్వర ఆలయం వద్ద ఎన్టీఆర్ కళావేదికపై శనివారం 'భువన విజయం' ఘట్టం ప్రదర్శించారు. శ్రీకృష్ణదేవరాయుల కొలువులో అష్టదిగ్గజాలైన కవి పండితుల సమ్మేళనం ప్రదర్శించారు. సంస్కార భారతి సంస్థ ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఘట్టంలో శ్రీకృష్ణదేవరాయలుగా రంగస్థల కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నాపంతుల రామగోపాల శర్మ నటించారు. విశ్రాంత ఉపాధ్యాయులు కవులుగా తమ నటనను చక్కగా పండించారు. సంఘం ప్రధాన కార్యదర్శి గంగులకుర్తి నాగేశ్వరరావు, రఘునాథభట్ల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

కళతప్పిన పోలవరం కాలువ

పోలవరం ఎడమ ప్రధాన కాలువ ఈ ఏడాది వేసవికి ముందే ఎండిపోయింది. వర్షం నీటితో నిండుకుండలా కనిపించే ఈ కాలువ సమీప అడవిలో ఉన్న జంతువులకు, మూగజీవాలకు తాగునీరు అందించేది. ఈ ఏడాది వేసవికి ముందే కాలువలో నీరు కనిపించడంలేదు. కాలువలో పెరిగిన చేపలు నీరులేక చనిపోయి పక్షులకు ఆహారంగా మారాయి. - ఎలమంచిలి, న్యూస్‌టుడే

పాలాల్లో చేరిన వరద నీరు

బాలు గీతాలు సజీవం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అమర గాయకుడు ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం పాడిన గీతాలు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని మాజీ ఎంపీ డాక్టర్ బీశెట్టి వెంకట సత్యవతి అన్నారు. అనకాపల్లికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కోట సూర్యనారాయణ శాస్త్రి రచించిన బాలు మధుర గీతాలు పుస్తకాన్ని శనివారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చరిత్రలో ఒక స్థిరమైన స్థానాన్ని బాలు పొందారన్నారు. 48 వేల ఆణిముత్యాల్లాంటి పాటలను ఆయన గానం చేయడం ఒక రికార్డుగా నిలుస్తుందన్నారు. అన్ని భాషల్లోనూ ఆయన పాటలు పాడారన్నారు. పుస్తకం రచించిన శాస్త్రిని ఆమె అభినందించారు. సిద్ధార్థ సోషల్, కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్లా నాగభూషణం, రొబ్బి మల్లేశ్వరరావు, బొడ్డు సోమరాజు, వెంకట రమణమూర్తి, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ సత్యవతి తదితరులు

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: రైలు ఢీకొని శనివారం గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... తుని, గుల్లిపాడు స్టేషన్ల మధ్య డొంకాడ కొత్తూరు వద్ద ఈరోడ్ నుంచి సంబల్‌పూర్ వెళ్లే రైలును గమనించకుండా పట్టాలు దాటేందుకు ప్రయత్నించిన 35 ఏళ్ల వ్యక్తి చనిపోయాడని తుని రైల్వే ఎస్సై శ్రీనివాసరావు చెప్పారు. మృతుని వద్ద ఏ ఆధారాలు లభించలేదన్నారు. సిమెంట్ రంగు నెక్ బనియన్, ఎరుపు, పసుపు రంగు గడుల షార్టు ధరించాడని తెలిపారు. మృతదేహాన్ని తుని ప్రభుత్వ ఆసుపత్రి శవాగారంలో భద్రపరిచామని పేర్కొన్నారు.

అనకాపల్లిలో దర్జీ ఆత్మహత్య

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి రైల్వేస్టేషన్‌ను ఆనుకొని విజయరామరాజు పేట అండర్ బ్రిడ్జి సమీపాన రత్నాచల్ రైలు కింద పడి ఒకరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. దువ్వాడ ప్రభుత్వ రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. నర్సింగరావుపేటకు చెందిన జనపరెడ్డి ఈశ్వరరావు (50) దర్జీగా జీవనం సాగిస్తున్నారు. తీవ్రమైన కడుపు నొప్పి, శ్వాస సంబంధిత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

రైల్వేస్టేషన్‌లో గంజాయితో వ్యక్తి అరెస్టు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: రైల్వేస్టేషన్ 8వ ప్లాట‌ఫాంలోకి మూడు బండిళ్ల మ్యాటీలను ముగ్గురు కూలీలతో తీసుకువస్తుండగా, లగేజీ స్కాన్ చేయగా మ్యాటీల్లో 60 కిలోల పొడి గంజాయి చిన్న ప్యాకెట్ల రూపంలో ఉండటాన్ని సీడీపీఎస్ బృందం గుర్తించింది. నిందితుడు అల్లూరి జిల్లా వంజంగి ప్రాంతానికి జోగారపు బనారం(19)ను అదుపులోకి తీసుకున్నారు. అతన్ని విచారించగా ఒడిశాకు చెందిన చితుభాయ్ నుంచి గంజాయి తీసుకున్నామని తెలిపాడు. కొర్రా సిద్ధార్థతో కలిసి దీనిని ముంబయి తరలిస్తున్నానన్నాడు. నిందితునితో పాటు గంజాయిని ఆర్‌పీఎఫ్‌కు అప్పగించారు.

గంజాయితో పట్టుబడ్డ నిందితుడు

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

అనంతగిరి, న్యూస్‌టుడే: అరకులోయ మండలం రంగినిగుడ గ్రామానికి చెందిన సమరెడ్డి రామ్మూర్తి(50) అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందినట్లు ఎస్సై శంకర్ తెలిపారు. ఈనెల 9వ తేదీన ముద్దవలస గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమానికి వచ్చి.. తిరిగి ఇంటికి రాలేదని భార్య, పిల్లలు ఫిర్యాదు చేశారన్నారు.

మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు

మహా శివుని కటాక్షం కోసం అత్యంత భక్తి శ్రద్ధలతో, శివనామస్మరణతో మహా శివరాత్రి జరుపుకుంటున్న ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు
కొట్టగుల్లి సింహాచలం నాయుడు
ఆధ్యాత్మిక సామాజిక సేవకులు
గిరికైలాస క్షేత్రం
శ్రీశ్రీశ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామివారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం,
పాడేరు, అల్లూరి జిల్లా

ఉపాధి కోసం వచ్చి.. ఊపిరి తీసుకుని..

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఉపాధి కోసం కుటుంబంతో సహా ఊరు కాని ఊరు వచ్చాడు ఆదినారాయణ. పాత ఇనుము కొనుగోలు చేసే తరుణంలో మోసపోయిన ఘటన ఊపిరి తీసుకునేలా చేసింది. అచ్యుతాపురం సీఐ చంద్రశేఖరరావు, ఎస్సై వెంకటరావు కథనం ప్రకారం.. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన రాగల ఆదినారాయణరెడ్డి (45) మూడేళ్ల క్రితం అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఉపాధి కోసం వలస వచ్చాడు. ఇక్కడ సెజ్ ఉండడంతో, నిర్మాణ రంగం వేగంగా విస్తరించడంతో ఇతని వ్యాపారం బాగా జరిగింది. ఈ సమయంలో ఒక మోసగాడు ఇతని వద్దకు వచ్చాడు. తాను షీలానగర్ వద్ద నిర్మాణంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రి వద్ద గుమస్తాగా పనిచేస్తున్నానని.. అక్కడ 200 టన్నుల పాత ఇనుము ఉందని చెప్పాడు. దీనిని విక్రయిస్తానని నమ్మించి అక్కడికి తీసుకెళ్లి చూపించాడు. మొత్తం ఇనుమును రూ. 15 లక్షలకు విక్రయిస్తానని అడ్వాన్స్‌గా రూ. 3.75 లక్షలు చెల్లించాలన్నాడు. ఈనెల 5న ఆ ఇనుము తెచ్చేందుకు లారీని తీసుకెళ్లగా.. గాజువాకలో ఒక వేబ్రిడ్జీ వద్ద ఖాళీ లారీని బరువు వేయించిన తరవాత ఈఎస్ఐ ఆసుపత్రికి రావాలని చెప్పి ఒప్పందం చేసుకున్న డబ్బులు తీసుకొని ఆ మోసగాడు పరారయ్యాడు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా ప్రయోజనం లేకపోగా.. సమీపంలో విచారణ చేశారు. అటువంటి వారు లేరని తెలియడంతో గాజువాక పోలీసులను ఆశ్రయించారు. సీసీ కెమెరా ఫుటేజీ తీసుకురావాలని, నగదు చెల్లింపు వివరాలు ఇవ్వాలని పోలీసులు చెప్పారు. జీవితంపై విసుగు చెందిన నారాయణ అదేరోజు ఆత్మహత్యాయత్నం చేశాడు. విషయం తెలిసి వెంట వెళ్లినవారు వారించి ఇంటికి తీసుకెళ్లారు. కుటుంబసభ్యులు వారించడంతో సాధారణంగా ఉన్నట్లు ఉండి శనివారం మధ్యాహ్నం అచ్యుతాపురంలో దుకాణం లోపల ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన బంధువులు సమీపంలో ఉండే ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం లేకపోయింది. మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. భార్య వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

గొలుగొండ, న్యూస్‌టుడే: ఎర్రవరం - సాలికమల్లవరం మార్గంలో ఈ నెల 6న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళ శనివారం మృతి చెందింది. ఎర్రవరానికి చెందిన **సుర్ల వీరలక్ష్మి** (38) బైక్‌పై వెంకటాపురం వస్తుండగా కొత్త జోగుంపేట వద్ద రహదారి గోతిలో వాహనం అదుపు తప్పడంతో వెనుక కూర్చున్న ఆమె కిందపడ్డారు. గాయపడిన ఆమెను నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖపట్నం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారని ఎస్సై రామారావు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	115	110
లైవ్	142	130
డ్రెస్డ్	206	230
స్కిన్‌లెస్	234	240

EENADU Classifieds

REAL ESTATE

GENERAL

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

HOUSE FOR SALE

GENERAL

వేపగుంటదరి లక్ష్మీపురంలో E/N/F 120, 135 చ॥గ॥లో ఇండివిడ్యువల్ ఇల్లులు అమ్మబడును. బ్యాంక్ లోన్ సౌకర్యం & స్థలంలు అమ్మకం. 8143142265.

LEASE

GENERAL

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 9848531544. bit.ly/4rMldEv

AGRICULTURE LANDS

GENERAL

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

JOBS

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18K to 20K. ✆96404 00073, 98485 71888.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాధ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాధ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

కాశీ చార్‌ధామ్ నేపాల్+ముక్తినాధ్ కర్ణాటక, కేరళ +శబరి గంగాసాగర్+ కామాఖ్య, కులుమనాలి ద్వారకలు+జో॥ సిక్కిం, మేఘాలయ. సాయిచరణ్. ✆ 93983 36779.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

గిరిజనుల సంక్షేమమే ధ్యేయం

ఎలుగురాతిబంద రహదారి పనులు ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి తదితరులు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం గిరిజన సంక్షేమం, అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందని మాజీ ఎమ్మెల్యే, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డి ఈశ్వరి అన్నారు. గూడెంకొత్తవీధి మండలంలో శనివారం ఆమె పర్యటించారు. ఎలుగురాతిబంద గ్రామానికి రూ.2 కోట్ల ఉపాధి పథకం నిధులతో.. 2.4 కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ గ్రామానికి చెందిన యువకుడు లకే బాబూరావు పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికవ్వడం.. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును అడగడంతో ఆయన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లడం తెలిసిందే. ప్రభుత్వం వెంటనే ఎలుగురాతిబంద గ్రామానికి రహదారి మంజూరు చేసింది. అటవీ శాఖనుంచి అనుమతులు రావడంతో పనులు ప్రారంభించారు. రహదారుల అనుసంధానం ద్వారా గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ఎంపీటీసీ సభ్యులు నాగమణి, రాజేశ్వరి, నాయకులు కొండలరావు, అబ్బాయినాయుడు, రామకృష్ణ, కేశవ్, బేతాకుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రోత్సాహం

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాల గల పిల్లలకు ప్రభుత్వం అన్నివిధాలుగా ప్రోత్సాహం అందిస్తోందని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రామకృష్ణారావు పేర్కొన్నారు. దివ్యాంగ విద్యార్థుల కోసం శుక్ర, శనివారాల్లో పాడేరులో జిల్లా స్థాయి కళ, సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. సమగ్ర శిక్షా సహిత విద్య సమన్వయకర్త భాస్కరరావు దీనికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారితోపాటు పాడేరు ఎంఈవో-1, 2లు విశ్వనాథం, సరస్వతీదేవి హాజరయ్యారు. డీఈవో మాట్లాడుతూ.. దివ్యాంగ చిన్నారులు ఉద్యోగ, వ్యాపార రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

చిత్ర లేఖన పోటీలు పరిశీలిస్తున్న సమన్వయకర్త భాస్కరరావు, ఎంఈవో-2 సరస్వతిదేవి

అంగన్‌వాడీ.. అవస్థలేనండీ!

అయిదేళ్లలోపు చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యతోపాటు మానసిక వికాసాన్ని అందించేలా ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాల్లో అవస్థలు కొనసాగుతున్నాయి. సరైన వసతులు లేక బాలలు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. శిథిల, అద్దె భవనాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్ల భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉండిపోయాయి. – న్యూస్‌టుడే, పెదబయలు గ్రామీణం

విద్యుత్తు సౌకర్యానికి నోచని అంగన్‌వాడీ కేంద్రం

పెదబయలు మండలంలో 204 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. సొంత భవనాలు 57 చోట్ల ఉన్నాయని అధికారులు చెబుతున్నా.. ఇవి మరమ్మతులకు గురై అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్నాయి. ఎగువ బొండాపల్లి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో పిల్లలు, గర్భిణులు, బాలింతలు సుమారు 47 మంది ఉన్నారు. వీరంతా నేలపై కూర్చుని అవస్థలు పడుతున్నారు. గతంలో భవన నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరు చేశారు. ఈ పనులను అసంపూర్తిగా వదిలేశారు. గత వైకాపా ప్రభుత్వంలో శిథిల భవనాలను కనీసం పట్టించుకోలేదు. గత్యంతరం లేక సిబ్బంది.. గుడ్లు, పాలు ఇక్కడే నిల్వ చేస్తున్నారు. అధికారులు పర్యవేక్షణ చేయకపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎగువ బొండాపల్లిలో నేలపై కూర్చున్న పిల్లలు

చీకట్లోనే చిన్నారులు

పెద్దాపురం పంచాయతీ బీమువలస గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి విద్యుత్తు సౌకర్యం లేదు. అంగన్‌వాడీ కేంద్రం నిర్మించినప్పటి నుంచి విద్యుత్తు మీటర్ ఏర్పాటు చేయకపోవడంతో చీకట్లోనే చిన్నారులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్నారులకు ఆటపాటల విద్యని అందించేందుకు ప్రభుత్వం టీవీ అందించినా.. విద్యుత్తు సౌకర్యం లేక దీన్ని వినియోగించడం లేదు. వైరింగ్ పూర్తిచేసినా.. మీటరు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఐసీడీఎస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అరకులోయ

ఏక్షణంలో ఏం జరుగునో..

దారెల పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రం శిథిలమై.. సిబ్బంది, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవనం పైకప్పు రేకులు పగిలిపోయి వర్షానికి నీరుకారుతోంది. కిటికీలు, తలుపులు పోయాయి. గోడలు బీటలువారాయి. ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని చిన్నారులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ కేంద్రం పరిధిలో 30 మంది చిన్నారులు ఉన్నారు. చీవుకుచింత, కాలనీ, పెదపాడు గ్రామాల నుంచి చిన్నారులు ఇక్కడకు వస్తుంటారు. చీవుకుచింత గ్రామంలో నూతన అంగన్‌వాడీ కేంద్ర భవనం నిర్మించాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ముంచంగిపుట్టు

చీవుకుచింతలో కిటికీలు, తలుపులు లేని అంగన్‌వాడీ కేంద్రం

మావుళ్లమ్మ జాతర 13 నుంచి

జి.మాడుగుల, న్యూస్‌టుడే: సొలభం పంచాయతీ గొంది పాడులో మావుళ్లమ్మ తల్లి జాతరను మార్చి 13 నుంచి 15 వరకు మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. దీనికి రోజు వారీ భారీ ఊరేగింపు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈనెల 18 నుంచి మార్చి 10 వరకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల యువత తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు కొండబాబు, సతీష్‌కుమార్, మోహనరావు, పెద్దబ్బాయి, కోటిబాబు, జెన్న లింగం తదితరులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మ

ఉత్సవాలు జయప్రదం చేయండి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: సుజనకోటలో గంగమ్మ తల్లి ఉత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర అన్నారు. గంగమ్మ ఆలయం నుంచి ముంచంగిపుట్టు వారపుసంత వరకు ఆలయ కమిటీ నిర్వహించిన ర్యాలీలో శనివారం ఆమె పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ ఉద్యోగి రవికుమార్, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మి, కుమమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, తెదేపా నాయకులు బలరామ్, బోస్ బాబు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

గురుకులం.. గందరగోళం

ఒకప్పుడు గురుకులాల్లో సీటు దొరకడమే గగనంగా ఉండేది. ప్రస్తుతం సౌకర్యాల లేమితో విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారు. పురాతన భవనాలే నేటికీ కొనసాగుతున్నాయి. పెదబయలులోని గురుకుల కళాశాలలో దాదాపు 500 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి తరగతి గదులు అంతంతమాత్రంగానే ఉన్నాయి. సుమారు 36 ఏళ్ల కిందట నిర్మించిన భవనాలు కావడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. చాలా గదులకు కిటికీలు, తలుపులు లేకపోవడంతో విద్యార్థులు ఇక్కట్లు పడుతూనే విద్యనభ్యసిస్తున్నారు. మూడేళ్ల కిందట మరమ్మతులు చేసినా.. మూణ్నాళ్ల ముచ్చటగా మిగిలాయి. – పెదబయలు, న్యూస్‌టుడే

పెదబయలు గురుకుల కళాశాలలో కిటికీలు పాడైన గదులు

సౌర.. పట్టించుకోరా?

సౌర విద్యుత్తు పలకపై ఆరబెట్టిన దుస్తులు

తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్తును వినియోగించుకునేందుకు సౌర విద్యుత్తు పలకలు ఎంతగానో ఉపయోగపడతాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై ప్రచారం చేస్తూ.. వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. దీనికి భిన్నమైన వాతావరణం ఏజెన్సీ ప్రాంతాల్లో నెలకొంది. పంట పొలాలు, తాగునీటి ప్రాజెక్టులకు సౌర పలకలు అమర్చి వాటి ద్వారా ఉచిత, తక్కువ ఖర్చుతో విద్యుత్తు పొందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. డోకులూరు, డి. కొత్తూరు, రణంబడి ప్రాంతాల్లో ఇవి మరమ్మతులకు గురయ్యాయి. సరైన పర్యవేక్షణ లేక అలంకారప్రాయంగా, నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. వీటికి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు. – పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

ఆంధ్రాఊటీలో పర్యాటక తాకిడి

ఆంధ్రాఊటీ అరకులోయ శనివారం సందర్శకులతో కళకళలాడింది. వరసగా రెండు రోజుల సెలవులు రావడంతో వివిధ ప్రాంతాల నుంచి అరకులోయ సోయగాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో వచ్చారు. బొర్రాగుహలు, ఉడెన్‌బ్రిడ్జి, వ్యూపాయింట్ తదితరాల వద్ద రద్దీ నెలకొంది. సంక్రాంతి సెలవుల తర్వాత అంతంతమాత్రంగానే సందర్శకులు ఇక్కడకు వస్తున్నారు. శివరాత్రితో పాటు వరుస సెలవులు రావడంతో పర్యాటకుల తాకిడి పెరిగింది. – అరకులోయ, న్యూస్‌టుడే

బొర్రాగుహల్లో పర్యాటకులు

శిథిల భవనంలో భయంభయం

ఏనుగురాయిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలమైంది. గోడలు బీటలువారి, స్లాబు పెచ్చులూడి ప్రమాదకరంగా ఉంది. గచ్చు పెచ్చులూడి నేల కూర్చొనేందుకు అవకాశం లేకుండా పోయింది. స్లాబుపై గడ్డి మొక్కలు పెరిగి.. ఏక్షణంలో కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఐదు తరగతులు ఉన్న పాఠశాలలో 30 మంది విద్యార్థులు చదువు సాగిస్తున్నారు. పాఠశాలకు ఉన్న మరో భవనం మరమ్మతులు పూర్తి చేయకపోవడంతో ఒకే గదిలో అన్ని తరగతుల విద్యార్థులకు చదువు చెప్పాల్సి వస్తోంది. శిథిలమైన భవనానికి మరమ్మతులు చేట్టాలని, కొత్త భవనాలు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

తలుపుల్లేవు.. నీళ్లు రావు!

ఏనుగురాయి గ్రామ సచివాలయ ఆవరణలో నిర్మించిన మరుగుదొడ్లకు తలుపుల్లేక ఉద్యోగులకు ఉపయోగపడటం లేదు. పారిశుద్ధ్యం మెరుగుపరచాలనే లక్ష్యంతో పంచాయతీ కేంద్రాల్లో నిర్మించిన మరుగుదొడ్లు అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్నాయి. ఏనుగురాయి గ్రామంలో నిర్మించిన వాటికి తలుపులు అమర్చలేదు. రన్నింగ్ వాటర్ సదుపాయం కల్పించలేదు. గ్రామసచివాలయ ఉద్యోగులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వీటిని వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

అ వీ ఇ వీ

డిప్యూటీ వార్డెన్లుగా నియమించొద్దు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో డిప్యూటీ వార్డెన్ పోస్టుల్లో సీనియర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను విస్మరించి.. ఇటీవల డీఎస్సీలో సెలక్ట్ అయినవారిని నియమించడాన్ని వ్యతిరేకిస్తున్నామని జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. చింతపల్లిలో శనివారం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల డీఎస్సీలో గిరిజనులకు చెందాల్సిన 3 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు అడ్డగోలుగా భర్తీ చేశారన్నారు. జూనియర్ టీచర్లను డిప్యూటీ వార్డెన్లగా నియమించొద్దన్నారు.

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: గిరిజనేతర ఎస్‌జీటీలకు డిప్యూటీ వార్డెన్‌లుగా బాధ్యతలు అప్పగించే నిర్ణయం ఉపసంహరించుకోవాలని అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం నాయకులు అన్నారు. అరకులోయ గిరిజన ఉద్యోగుల భవన్‌లో సమావేశం నిర్వహించారు. నందో, సింహాచలం, సాంబశివరావు, చిట్టిబాబు, నారాయణ, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులను కఠినంగా శిక్షించాలి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మాకవరం సమీపంలో అనుమానాస్పదంగా బాలిక మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని మండల మహిళా సంఘం కార్యదర్శి ఈశ్వరి, ఉపాధ్యక్షురాలు రాధ శనివారం డిమాండ్ చేశారు. ఈనెల 9న రాత్రి అపహరణకు గురై డుడుమ రోడ్డు సమీపంలో శవమై తేలిందని పేర్కొన్నారు. బాలిక మృతికి కారకులైనవారిపై పోక్సో చట్టం కింద చర్యలు చేపట్టాలన్నారు. బాలిక తల్లిదండ్రులు నిరుపేదలు కావడంతో వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

బడ్జెట్‌లో ఆదివాసీలకు అన్యాయం

పాడేరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పూర్తిగా మరిచిపోయిందని సీపీఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్సయ్య ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో గిరిజనులను మోసం చేసిందన్నారు. అల్లూరి జిల్లాకు ప్రత్యేక ప్రాజెక్టులు, నిధులు లేకపోవడం దారుణమన్నారు. అల్లూరి జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించాలని పేర్కొన్నారు.

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో గిరిజనులకు కేవలం 2.77 శాతం నిధులు కేటాయించడం దారుణమని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలదేవ్ అన్నారు. జనాభా ప్రాతిపదికన కనీసం 5.3 శాతం కేటాయించాలని సంఘ నేతలు బుజ్జిబాబు, దశరథ్ తదితరులు పేర్కొన్నారు.

ఒప్పంద కార్మికుడి కుటుంబాన్ని ఆదుకుంటాం

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరులో ప్రమాదవశాత్తు మృతిచెందిన జెన్‌కో ఒప్పంద కార్మికుడు గంగిరి గణేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవడానికి యాజమాన్యం చర్యలు తీసుకుంటోందని ఏపీ జెన్‌కో కార్యనిర్వాహక ఇంజినీరు బి. బాలకృష్ణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. జెన్‌కో ఎండీ పుల్లారెడ్డి, సంచాలకులు సుజయ్‌కుమార్, ఉషా వెంటనే స్పందించి.. సంఘటనపై ఆరా తీశారన్నారు. గణేష్ కుటుంబ సభ్యుల డిమాండ్లు నెరవేరుస్తామని పేర్కొన్నారు.

శివరాత్రికి ఆలయాల ముస్తాబు

చింతపల్లి, న్యూస్‌టుడే: మహా శివరాత్రికి శివాలయాలన్నీ ముస్తాబవుతున్నాయి. చింతపల్లి మండలం లోతుగెడ్డ గ్రామంలో 6వ శతాబ్దంలో చాళుక్య రాజులనాటి పురాతన వీరభద్రస్వామి దేవాలయం ఉంది. ఈ ఆలయంలో ఏటా మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేస్తుంటారు. పెద్దగెడ్డ వంగసారలో కాశీవిశ్వనాథ క్షేత్రంతోపాటు మడిగుంట, బౌడ, అంతర్లలో శివాలయాలున్నాయి. పురాతన దేవాలయాలు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఇందుకు తగ్గట్టుగా ఏర్పాట్లలో కమిటీ సభ్యులు నిమగ్నమయ్యారు.

లోతుగెడ్డలో వీరభద్ర స్వామి విగ్రహం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కురిడి భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం శివరాత్రి వేడుకలను ముస్తాబైంది. ఆ గ్రామ మహిళలు ఆలయ ప్రాంగణాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. ఆదివారం ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

పాడేరులో శివ పార్వతుల సారె ఊరేగింపు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు పట్టణ పరిధిలోని పాత బస్టాండ్, పాత పాడేరు, లగిశపల్లి, సెరిబయలు గ్రామాల్లో శివాలయాలను సుందరంగా అలంకరించారు. పట్టణంలోని ఉమానీలకంఠేశ్వర స్వామి సన్నిధిలో మూడు రోజులపాటు వేడుకలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం శివపార్వతులకు కల్యాణం నిర్వహించారు. మోదకొండమ్మ అమ్మవారితో పాటు అయ్యప్ప దేవాలయం నుంచి సారెను ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆదివారం వేకువజాము నుంచే శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం అన్న సమారాధన ఉంటుంది.

రుణాల బకాయిలు చెల్లించాలి

జీసీసీ కార్యాలయంలో మాట్లాడుతున్న డీఎం సింహాచలం, మేనేజర్ సుగునాథం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన సహకార సంస్థ ద్వారా కాఫీ రైతులు తీసుకున్న రుణాల బకాయిలను వెంటనే చెల్లించాలని జీసీసీ డీఎం సింహాచలం, మేనేజర్ సుగునాథం కోరారు. కార్యాలయంలో శనివారం మాట్లాడుతూ.. రైతులు దళారులను ఆశ్రయించకుండా రుణాలు అందజేశామన్నారు. 2016 నుంచి ఇప్పటివరకు చింతపల్లి మండలంలో రూ.1.18 కోట్లు, గూడెంకొత్తవీధిలో రూ.53 లక్షలు, కొయ్యూరులో రూ.7.20 లక్షల రుణ బకాయిలు ఉన్నాయన్నారు. రుణాలు చెల్లిస్తే కొత్తవి మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు	అరకులోయ: 63034 86346
89853 66570	చింతపల్లి: 94404 07658

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: దారెల పంచాయతీ పేటమాలిపుట్టు, కుమ్మరిపుట్టు గ్రామాల మధ్య రూ.లక్షల ఖర్చుతో వంతెన నిర్మించారు. ఇరువైపులా రోడ్డు నిర్మించక రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం.

– లక్ష్మీనారాయణ, స్థానికుడు ✔: తారు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే పనులు చేపడతాం.– రాముడు, ఏఈ, గి.సం.శాఖ, ముంచంగిపుట్టు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: పాలమామిడి పంచాయతీ లక్కులు గ్రామంలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. బోరు తీసినా నీరు రావడం లేదు.– అప్పారావు, లక్కులు

✔: తాగునీటి సమస్య పరిష్కరిస్తాం. – నాగభూషణం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, జి.మాడుగుల

చింతపల్లి, న్యూస్‌టుడే: కొత్తపాలెం పంచాయతీ పాతకిన్నెర్లకాలనీ వద్ద ప్రధాన రహదారికి ఆనుకుని బస్‌షెల్టర్ నిరుపయోగంగా మారింది. దీనిపై రేకులు లేకపోవడంతో నీడ కరవై ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. – రాంప్రసాద్, కిన్నెర్ల

✔: బస్‌షెల్టర్‌పై రేకుల ఏర్పాటుకు చర్యలు చేపడతాం. పంచాయతీ నిధులతో మరమ్మతులు చేయించాలని కార్యదర్శులకు సూచిస్తాం. – సీతామహలక్ష్మి, ఎంపీడీఓ, చింతపల్లి.

ఉపాధ్యాయుడి కుటుంబానికి సాయం

హుకుంపేట, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ మృతి చెందిన సింహాచలంనాయుడు కుటుంబానికి ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం(జీటీఏ) తరపున రూ.50 వేల ఆర్థికసాయం అందించారు. ఉపాధ్యాయుడి స్వగ్రామమైన పెదబయలు మండలం హరిమెర శనివారం వెళ్లి.. ముంచంగిపుట్టు ఎంఈవో కృష్ణమూర్తి, డుంబ్రిగుడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు చేతులమీదుగా ఈ మొత్తాన్ని అందజేశారు. ఆ సంఘ అధ్యక్షుడు ఎంఎస్‌కే పాత్రుడు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు.

సింహాచలంనాయుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న ఉపాధ్యాయ సంఘ నాయకులు

రహదారి లేక ఇబ్బందులు

వాకపల్లి రోడ్డులో గిరిజనుల ఆందోళన

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: రంగిలిసింగి పంచాయతీ వాకపల్లి కూడలి నుంచి ఒడిశా సరిహద్దు నక్కిగెడ్డ ఘాటీ వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజనులు శనివారం ఆందోళన చేశారు. ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ.. రాళ్లబాటలో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కిలోమీటరు మేర రోడ్డు నిర్మాణం చేపడితే రెండు రాష్ట్రాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉప సర్పంచి దాసుబాబు, డొంబు, మోహన్‌దాస్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రస్టు పేరుతో భూ కబ్జాకు యత్నం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: ఛారిటబుల్ ట్రస్టు పేరుతో గ్రామ కంఠానికి చెందిన భూమిని కబ్జాకు యత్నించడం సరికాదని పెసా కమిటీ ఉపాధ్యక్షుడు అనిల్, కార్యదర్శులు హిమబిందు, రామకృష్ణ అన్నారు. అరుకు అంగన్‌వాడీ భవన సముదాయంలో గ్రామ కంఠం భూమి 56/12 సర్వే నంబరులో 56 సెంట్ల భూమి ఉందన్నారు. ఆ గ్రామంలో నివాసం ఉంటున్న గిరిజనేతరుడు ట్రస్టు పేరుతో భూకబ్జాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. శనివారం అరకులో ఆందోళన చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

సర్వేయర్ల సమస్యలపై పోరాటం

పాడేరు, న్యూస్‌టుడే: గ్రామ సర్వేయర్ల సంఘం జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం పాడేరులో నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా బాలంనాయుడు, బాలకృష్ణ వ్యవహరించారు. అధ్యక్షులుగా స్వామినాయుడు, కార్యదర్శిగా మణికంఠ, సహాయ కార్యదర్శిగా ఏలియా, మరో 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సర్వేయర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

ప్రమాణస్వీకారంచేస్తున్న కార్యవర్గ సభ్యులు

గిరిజన ప్రాంత అభివృద్ధికి చర్యలు

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: పెదబయలు మండలం బొండాపల్లిలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ సుభద్ర శనివారం శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు. సర్పంచి బి. మత్స్యరాజు, నాయకులు పాల్గొన్నారు.

రూ.25 లక్షలతో జడ్పీ అతిథిగృహ నిర్మాణం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టులో రూ.25 లక్షల వ్యయంతో జిల్లా పరిషత్ అతిథిగృహ నిర్మాణం చేపడుతున్నామని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర అన్నారు. భవన నిర్మాణానికి ఆమె భూమిపూజ చేశారు. వైస్ ఎంపీపీ భాగ్యవతి, సర్పంచులు సుభాష్‌చంద్ర, రమేష్, నర్సింగరావు, తిరుపతిరావు, ఎంపీటీసీ సభ్యులు సుబ్బలక్ష్మి, కమల, నాయకులు పద్మారావు, సన్యాసీరావు, రాజారావు, జగబంధు పాల్గొన్నారు.

బొండాపల్లిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

పెదబయలు, న్యూస్‌టుడే: సీతగుంట పంచాయతీ రోగుల కాలనీలో రూ.రెండు లక్షలతో సిమెంటు రోడ్డు పనులకు శనివారం సర్పంచి మాధవరావు శంకుస్థాపన చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతో పంచాయతీల్లో సిమెంటు రోడ్లు, కాలువలు, రచ్చబండల నిర్మాణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఉప సర్పంచి గంగాధరం, మాజీ వార్డు సభ్యులు వాసుదేవరావు, కొర్రా లచ్చన్న, జుంబు కోటిబాబు, జర్సింగి సన్నిబాబు పాల్గొన్నారు.

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: సుంకరమెట్ట పంచాయతీ కెబెడ్డగుడ- దవడగుడ రహదారి పనులను సర్పంచి చిన్నబాబు కొబ్బరికాయకొట్టి శనివారం ప్రారంభించారు. రెండుకిలోమీటర్ల పరిధిలో డబ్ల్యూబీఎం రోడ్డు నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరైనట్లు సర్పంచి తెలిపారు. వార్డు సభ్యులు దేవన్న, రాము, చంప పాల్గొన్నారు.

విద్యార్థులకు వితరణ

పెదబయలు, న్యూస్‌టుడే: పర్రెడ పంచాయతీ రూడగోమంగి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రబ్బీ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో శనివారం విద్యాసామగ్రి అందజేశారు. నోట్‌పుస్తకాలు, పెన్సిళ్లు, రబ్బర్లు, ఐడీకార్డులను ప్రధానోపాధ్యాయుడు మత్స్యలింగం చేతులమీదుగా పంపిణీ చేశారు. వ్యవస్థాపకుడు మఠం కేశవరావు పడాల్, సీసీఆర్ సభ్యులు వి. శామ్యూల్, కె.కామరాజు, చిరంజీవి, బుచ్చిబాబు, సీహెచ్ మూర్తి పాల్గొన్నారు.

అందుకున్న సామగ్రితో విద్యార్థులు, ఉపాధ్యాయులు

బాధిత కుటుంబానికి..

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: సాగర పంచాయతీ టికిలిబెడ్డ గ్రామానికి చెందిన ఆనందరావు ఇల్లు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో బూడిదైంది. సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి యూనిటీ ఫర్ ఛారిటీ ట్రస్టు ప్రతినిధులు నారాయణ, మేరి జోస్పిన్ దుస్తులు, నిత్యావసర సరకులు, నగదు అందజేశారు. గిరిజన సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించండి

కొయ్యూరు, న్యూస్‌టుడే: గిరిజన యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని మానవ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఉప తహసీల్దారు దుమంతి సత్యనారాయణ అన్నారు. కొయ్యూరు మండలం చింతవానిపాలెం గ్రామంలో గిరిజన యువకులకు శనివారం వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. కూనిశెట్టి మల్లికార్జున్ పాల్గొన్నారు.

యువతకు వాలీబాల్ కిట్ అందిస్తున్న సత్యనారాయణ

లాటరీ విధానంలో దుకాణాల కేటాయింపు

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లిలో మాంసం, చేపలు విక్రయించే వ్యాపారులకు లాటరీ విధానంలో దుకాణాలు కేటాయించారు. హనుమాన్‌కూడలి నుంచి పాతబస్టాండ్ వరకూ ప్రధాన రహదారిని ఆనుకుని చేపలు, మాంసం దుకాణాలు నిర్వహిస్తున్నారు. వీటి వల్ల తలెత్తుతున్న ఇబ్బందుల దృష్ట్యా అధికారులు దుకాణదారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చి.. అమ్మకాలు సాగించకుండా అడ్డుకున్నారు. నాబార్డు, పంచాయతీ నిధులతో సంతబయలు వద్ద నిర్మించిన దుకాణ షెడ్లను వ్యాపారులకు కేటాయించాలని ఎంపీడీఓ సీతామహలక్ష్మి ఆదేశించారు. పంచాయతీ కూడా అంగీకరించడంతో శనివారం 21 మంది వ్యాపారులకు లాటరీ పద్ధతిలో దుకాణాలు కేటాయించినట్లు పంచాయతీ కార్యదర్శి వెంకటరావు తెలిపారు. తెదేపా నాయకులు నాగభూషణం పాల్గొన్నారు.

తాజంగిలో సిమెంటు బల్లల ఏర్పాటు

చింతపల్లి, న్యూస్‌టుడే: మహా శివరాత్రిని పురస్కరించుకుని ఏటా తాజంగిలో దొంతులమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. పెదపేట ఆంజనేయస్వామి ఆలయంతోపాటు ఆధ్యాత్మిక ప్రాంగణంగా ఉన్న ఈ ప్రాంతంలో భక్తుల సౌకర్యార్థం కొందరు దాతలు సిమెంటు బల్లలు వితరణగా ఇచ్చారు. కిండాల కాంతమ్మ, లోచలి రాజుబాబుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వీటిని ఏర్పాటు చేశారు.

(c) eenadu

ఆహా! .. ఏమి రుచి

aha@eenadu.in

జిల్ జిల్ జిలేబీ!

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదూ! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

ఆలూతో

కావలసినవి

బంగాళాదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమ పువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడ

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఆరేడు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. బంగాళాదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలోకి ఈ పిండిని కొంత తీసుకుని.. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలుంచి తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త కాస్త కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకట్రెండు నిమిషాలు నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించే 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోతుంది.

ఇమర్తీ

కావలసినవి

మినప్పప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమ పువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినప్పప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంపేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో అంతే పరిమాణంలో నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. కాస్త పిండిని పేస్ట్రీ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనివ్వాలి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చి సర్దుకోవాలి. చక్కటి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా తిప్పి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్లు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి

పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి పెట్టుకోవాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు చేర్చి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కొంత చొప్పున చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు ఆరోగ్యకరం కాదు కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచీ స్టిక్స్' రెసిపీ..

చెఫ్ స్పెషల్

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పొడి, కారం - స్పూన్ చొప్పున, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, అల్లం ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడ

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పౌడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి పిండి తయారయ్యేలా మళ్లీ కలిపి.. పక్కనుంచాలి. ఒక పావుగంట నానిన తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెల్లా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడవాటి స్టిక్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలూ ఒకే మందంతో ఉంటే.. సమంగా వేగుతాయి. కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పౌడర్ చల్లి ఎగరేసినట్లు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలవుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పటి నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చేశారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికేదో థ్రిల్లర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూస్తున్నా. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్నే చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టినట్టయ్యింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనివ్వలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా.. ఆవాలు చిటపటమంటూ చిందులేస్తే ముఖాన పడ్తాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, భేషుగ్గా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరగాయ ముక్కలు వేసి మళ్లీ మూత పెట్టేశా. ఠంచనుగా నిమిషానికోసారి మూత తీసి, ఎడాపెడా కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పాతికసార్లు మూత తీయడం, కలపడం అయ్యాక.. కారం, ఉప్పు, పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెల్తురు రాదు. మళ్లీ మూతపెడితే చీకట్లో తీయలేనని.. ఒక కూనిరాగం తీయడం, ఒకసారి కలపడం చొప్పున ఐదారు నిమిషాలు కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి స్టవ్వు కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నల్లగా మాడిన ముక్కలు చూసి.. బెదిరిపోయా. నాన్న విసుక్కోడానికి బదులు 'బొగ్గుల్ని వేయించావా ఏంటి?' అని నవ్వడమే కాదు.. అంత మాడినా గమ్మున తినేశారు. అమ్మ వచ్చాక.. 'ఇన్ని ముక్కలకి కప్పు నూనె పోయాలి. గుళ్లో తీర్థం తీసుకున్నట్టు కూస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

పాఠకవంట

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించవచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో అప్పాలు చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.

– సి. అశ్వని, హైదరాబాద్

అతివేగంతో అందనంత దూరాలకు..

అచ్యుతాపురం, న్యూస్‌టుడే

సెజ్ రోడ్డులో ట్రాలీ కింద నుజ్జయిన బైక్

2025 ఏప్రిల్ 23న అచ్యుతాపురం మండలం పూడిమడకకు చెందిన ఈరుగుల వివేక, సత్తాడ లోహిత్ కుమార్ స్పోర్ట్ వాహనంపై బంధువులు ఇంటికి వెళ్తూ దాని వేగాన్ని నిరోధించలేక అచ్యుతాపురం సెజ్‌లోని లారీని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఉద్యోగంలో చేరాల్సిన యువకుడితో పాటు పది పరీక్షల్లో 565 మార్కులు సాధించిన బాలుడు మృత్యువాత పడ్డారు.

✦ 2025 డిసెంబర్ 13న అర్ధరాత్రి అచ్యుతాపురం మండలం ఎం.జగన్నాథపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మునగపాక మండలం గణపర్తి, చెర్లోపాలెం గ్రామాలకు చెందిన బోగాది ధనువిజయ్ (19), ధూళి దుర్గ (20) దుర్మరణం చెందారు. ✦ పెందుర్తి వద్ద 2025 ఏప్రిల్ 12న జరిగిన ప్రమాదంలో 400 సీసీ ద్విచక్ర వాహన వేగాన్ని నిలువరించలేక ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు.

యువత ఇష్టపడి కొనుగోలు చేసిన వాహనాలే వారి పాలిట యమపాశాలవుతున్నాయి. పిల్లల ముఖాల్లో ఆనందం చూడాలని తల్లిదండ్రులు అందిస్తున్న వాహనాలే వారి ఆయువును తీసేస్తున్నాయి. స్పోర్ట్స్ బైక్‌లపై మితిమీరిన వేగంతో రోడ్లపై దూసుకెళ్తూ పలువురు విగత జీవులుగా మారుతున్నారు. ఇటీవలే కాలంలో అధిక సామర్థ్యం గల స్పోర్ట్ వాహనాలతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. లైసెన్స్‌లు లేకుండా, శిరస్త్రాణాలు ధరించకుండా 100 కిలోమీటర్ల మించి వేగంతో వెళ్తున్న యువత తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇది వారి జీవితాలను చిదిమేయడంతో పాటు రోడ్డుపై వెళ్లేవారిని ప్రమాదాలకు గురిచేస్తోంది. మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇవ్వకూడదని పోలీసులు హెచ్చరిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. వీరు నడుపుతున్న వాహనాలకు బీమా, వీరికి లైసెన్స్‌లు లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరిగినా నష్టపరిహారం కూడా అందని పరిస్థితులు నెలకొంటున్నాయి.

తల్లిదండ్రులు ఆలోచించాలి

తల్లిదండ్రులు స్పోర్ట్స్ బైక్‌లు కొనుగోలు చేసే ముందు ఆలోచించాలి. పిల్లలకు మెరుగైన భవిష్యత్తు అందివ్వాలి తప్ప మృత్యువుని బహుమతిగా ఇవ్వకూడదు. యువత వేగం మత్తులో ప్రమాదాలకు గురికావడంతోపాటు ఎదుట వారిని సైతం నిర్లక్ష్యంగా ఢీకొంటున్నారు. స్పోర్ట్స్ బైక్‌లు తిరగడానికి మన రోడ్లు అనుకూలం కాదనే విషయాన్ని అందరూ తెలుసుకోవాలి.

– చంద్రశేఖరరావు, సీఐ, అచ్యుతాపురం

ప్రమాదాలకు ఇవీ కారణాలు

✦ వయస్సుతో వచ్చే ఉత్సాహం, మేధో పరిపక్వతల మధ్య సమతుల్యత లేకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణం. ✦ తక్షణం ఆనందం పొందాలనే కోరిక ✦ మిత్రుల ప్రభావంతో అసాధారణ పనులు చేయాలనే ఉత్సాహం ✦ ఏమీకాదులే అనే అతి విశ్వాసం.

లక్ష పసుపు కొమ్ములతో అమ్మవారి అలంకరణ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మండలంలో ప్రసిద్ధి చెందిన ఎం.జగన్నాథపురం శ్రీమహాలక్ష్మి అమ్మవారిని లక్ష పసుపు కొమ్ములతో భక్తులు అలంకరించారు. అమ్మవారి ఆలయం మూడో వార్షికోత్సవం సందర్భంగా శనివారం 80 కేజీల పసుపు కొమ్ములతో అమ్మవారిని అలంకరించి పూజలు చేశారు. సర్పంచి కరెడ్ల బుల్లమ్మ, మాజీ సర్పంచి ప్రకాశ్, ఐటీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పతివాడ చిన్నయ్యనాయుడు, రాంబాబు, కాసుబాబు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

వైభవంగా గౌరీపరమేశ్వరుల ఉత్సవం

కశింకోట, న్యూస్‌టుడే: కశింకోటలో గౌరీపరమేశ్వరుల ఉత్సవాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు గౌరీపరమేశ్వరులను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై గౌరీపరమేశ్వరులను ఊరేగించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ రథాన్నిలాగి ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు, తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, అచ్యుతా దంపతులు, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, మలసాల రమణరావు, ఎంపీ సీఎం రమేష్ ప్రతినిధి విజయ్ తదితరులు గౌరీపరమేశ్వరులను దర్శించుకొన్నారు. డీఎస్పీ శ్రావణి పర్యవేక్షణలో సీఐ అల్లు స్వామినాయుడు, ఎస్సైలు పి.మనోజ్‌కుమార్, కె.లక్ష్మణరావు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

కశింకోటలో గౌరీపరమేశ్వరుల రథాన్ని లాగుతున్న రామకృష్ణ , ఉత్సవ కమిటీ సభ్యులు

రోడ్లకు కొత్తరూపు

ఏటికొప్పాక (ఎలమంచిలి) న్యూస్‌టుడే: మహా సిమెంట్ కర్మాగారం సాయంతో పలు రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. దెబ్బతిన్న రోడ్లకు కొత్తరూపు తెచ్చారు. భారీగా పడ్డ గోతులను క్రషర్ బుగ్గివేసి పూడ్చారు. ఏటికొప్పాక పేదల కాలనీకి రోడ్డు వేశారు. ఏటికొప్పాక ములకలాపల్లి గ్రామాల మధ్య రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేశారు. పులపర్తి ఏటికొప్పాక రింగురోడ్డును బాగు చేశారు. స్థానిక నాయకుల సూచనల మేరకు కర్మాగారం యాజమాన్యం వీటిని చేయడానికి ముందుకు వచ్చి ప్రజల కష్టాలను తీర్చింది.

ఏటికొప్పాక పేదల కాలనీకి నిర్మించిన రోడ్డు

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

క్రీడాకారులతో సీఐ స్వామినాయుడు, నిర్వాహకులు

కశింకోట, న్యూస్‌టుడే: క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సీఐ అల్లుస్వామినాయుడు, ఎంపీ సీఎం.రమేశ్ ప్రతినిధి విజయ్ సూచించారు. కశింకోటలో ద్వారపురెడ్డి నూకరాజు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను శనివారం ప్రారంభించారు. భాజపా జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో ట్రస్ట్ ప్రతినిధులు డి.నూకేశ్వరరావు, జె.హరనాథ్, వై.ఏ.రాజు, ప్రగడ నూకరాజు తదితరులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో కశింకోట జడ్పీ పాఠశాల ప్రథమస్థానం, వెదురుపర్తి ఉన్నత పాఠశాల ద్వితీయ, అనకాపల్లి గాంధీనగరం ఉన్నతపాఠశాల తృతీయ స్థానాలు కైవశం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం బాలికల పోటీలను నిర్వహించనున్నారు.

17 తులాల బంగారం చోరీ

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లి తిరిగి వచ్చే సరికి ఓ విశ్రాంత ఉద్యోగి ఇంట్లో భారీ దొంగతనం జరిగింది. పీఎంపాలెం నేర విభాగం సీఐ బి.ఎస్.ఎస్.ప్రకాష్ తెలిపిన వివరాలిలా.. మధురవాడ శివశక్తినగర్ రోడ్డులోని అయ్యప్పకాలనీలో విశ్రాంత లైన్‌మెన్ బడ్డేటి అప్పలరాజు (62) కుటుంబంతో నివసిస్తున్నారు. ఈ నెల 2న కుటుంబ సమేతంగా అరుణాచలం, కాణిపాకం తదితర తీర్థయాత్రలకు ఇంటి నుంచి బయలుదేరి వెళ్లారు. యాత్ర ముగించుకుని శనివారం ఉదయం వారంతా ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఇంటి ప్రధాన ద్వారం తాళాలు పగులగొట్టి ఉండటం చూసి విస్తుపోయారు. లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని దుస్తులు, తదితర సామగ్రి చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. బీరువాలో భద్రపరిచిన 17 తులాల బంగారం, 40 తులాల వెండి వస్తువులను దుండగలు అపహరించినట్లు గుర్తించారు. ఆపై బంగారం, వెండి ఆభరణాలతో పాటు రూ. 6.15 లక్షలు నగదు కనపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ, ఎస్సై సూర్యప్రకాష్ క్లూస్‌టీం సాయంతో వేలిముద్రలు సేకరించారు. ఈ క్రమంలో బీరువాలోని దుస్తుల మధ్యనున్న రూ.6.15 లక్షలు, చిన్న వెండి వస్తువులను గుర్తించి నగదును బాధితులకు అందజేశారు. ఇంట్లో ఉన్న నగదును దొంగలు గమనించకపోవడంతో సురక్షితంగా బయటపడింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. సమీప నివాసాలు, వాణిజ్యకేంద్రాలు, రోడ్లపై సీసీ టీవీ ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు. నిందితుల చిత్రాలు బయట పడితే 'గాండీవ' యాప్ ద్వారా త్వరితగతిన పట్టుకుంటామని సీఐ పేర్కొన్నారు. చోరీ జరిగిన ఇంటిని నేర విభాగం ఇన్‌ఛార్జి ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి పరిశీలించి నిందితులను త్వరగా పట్టుకోవాలని పీఎంపాలెం పోలీసులను ఆదేశించారు.

డాక్టర్ సూర్యప్రభావతికి బంగారు పతకం ప్రదానం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఆంధ్ర వైద్య కళాశాలలో పీజీ సైకియాట్రీ చదువుతున్న డాక్టర్ కోసూరి సూర్యప్రభావతికి గుంటూరు భాగ్యారావు బంగారు పతకం అందజేశారు. ఈ కోర్సులో ఆమె అత్యధిక మార్కులు సాధించడంతో పతకానికి ఎంపిక చేశారు. శనివారం పెదవాల్తేరు ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో జరిగిన సమావేశంలో ఆంధ్ర వైద్యకళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.మన్మథరావు, డాక్టర్ డి.విజయలక్ష్మి, మానసిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వి.రామిరెడ్డి తదితరులు పతకాన్ని అందజేశారు.

నిరుద్యోగులకు తీవ్ర నిరాశ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో అనకాపల్లి జిల్లాకు మొండి చేయి చూపారని సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు జి.కోటేశ్వరరావు, రాజాన దొరబాబు వేర్వేరు ప్రకటనల్లో ఆరోపించారు. ప్రజలకు ఇబ్బందికరమైన బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటుకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. ఉద్యోగ, ఉపాధి చర్యలు కనపించలేదు. అవసరమైన నిధులు కేటాయించలేదన్నారు.

భవనం పైనుంచి పడి యువకుడి మృతి

విశాఖపట్నం: ప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన ఎండాడలోని వివేకానంద్‌నగర్‌లో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఆరిలోవ ఎస్సై వరహాలనాయుడు తెలిపిన వివరాలిలా.. మధురవాడలో వాంబేకాలనీకి చెందిన కె.రాజుకుమార్ (29) రోజు మాదిరిగా ఓ భవన నిర్మాణంలో మూడు అంతస్తులపై పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో పరంజిపై వైర్లు లాగుతుండగా ఒక్కసారిగా పరంజి విరిగిపోవడంతో కిందకి పడిపోయాడు. తీవ్రగాయం కావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

అక్రమ మైనింగ్ దందా నివారించాలి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: మార్టూరు కూడలి వద్ద ఏర్పాటు చేసిన ఏఎంఆర్ చెక్‌పోస్టుతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఆర్మీ జవాన్ కూడా మరణించారని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె.లోకనాథం ఆరోపించారు. కూడలి వద్ద శనివారం పార్టీ శ్రేణులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. అనుమతుల్లేకుండా భారీ మందుగుండుతో పేలుళ్లు జరుగుతున్నా పట్టించుకోవడంలేదన్నారు. మండలంలోని 115 వరకూ క్వారీలు నడుస్తుండగా వాటిలో అధిక క్వారీలకు అనుమతులు లేవన్నారు. జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, గంటా శ్రీరామ్, రుత్తల శంకరరావు, గనిశెట్టి సత్యనారాయణ, కాళ్ల తాలయ్యబాబు, అల్లు రాజు, ఈశ్వరరావు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు కూడలి వద్ద సీపీఐ నాయకుల ఆందోళన

కేజీ బీర రూ. 100

బీరకాయల ధర అమాంతంగా పెరిగింది. కేజీ రూ.100 పలుకుతోంది. వ్యవసాయ పంపు సెట్ల కింద పరిమితంగా సాగు చేస్తున్నారు. డిమాండుకు తగ్గట్లు దిగుబడి లేకపోవడంతో ధర పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. నర్సీపట్నం మార్కెట్‌లో 15 కేజీల క్రేట్‌కు రూ.1100 నుంచి రూ.1200 వరకు ధర పలికింది. – న్యూస్‌టుడే, గొలుగొండ

భక్తుల రద్దీకి తగ్గట్టు ఏర్పాట్లు

రాంబిల్లి, న్యూస్‌టుడే: శివరాత్రి ఉత్సవాలకు పంచదార్ల ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. పంచదార్ల పుణ్యక్షేత్రాన్ని శనివారం ఆమె సందర్శించారు. పుణ్యధారల వద్ద, ఉమాధర్మలింగేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ఏర్పాటు చేసిన క్యూలైన్లను పరిశీలించారు. ఆలయానికి భారీగా తరలివచ్చే భక్తుల కోసం కల్పిస్తున్న సౌకర్యాలపై దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సుధారాణి, కార్యనిర్వహణాధికారి తేజ కలెక్టర్‌కు వివరించారు. వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్టు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో రెండు రోజులుగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నామని ఎంపీడీఓ జయమాధవి చెప్పారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పీడీ శచీదేవి, డివిజనల్ అభివృద్ధి అధికారి మంజులవాణి, తహసీల్దారు శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీఓ బీవీఎస్ రాజు ఉన్నారు.

పంచదార్ల ఆలయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

(c) eenadu

శివ పూజకు వేళాయె!

కోటప్పకొండ తిరునాళ్లకు సర్వం సిద్ధం

విద్యుత్తు వెలుగుల్లో కోటప్పకొండ

ఈనాడు, నరసరావుపేట: ప్రసిద్ధ శైవక్షేత్రం కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి తిరునాళ్ల ఆదివారం నేత్రపర్వంగా జరగనుంది. సుమారు 5 లక్షల మంది వస్తారన్న అంచనాతో సౌకర్యాలు కల్పించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా సౌకర్యంలో లోటుపాట్లు రాకుండా యంత్రాంగం చర్యలు తీసుకుంది. రద్దీని తగ్గించాలనే ఉద్దేశంతో ఈసారి అర్ధరాత్రి 12 గంటలకే తొలిపూజ ప్రారంభించి, అనంతరం ఒంటి గంట నుంచి భక్తులకు దర్శనం కల్పించనున్నారు.

త్రికోటేశ్వరస్వామి

ప్రభుత్వం తరఫున కోటయ్య స్వామికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. అభిషేక మండపంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు. చిలకలూరిపేట మేజర్ కాలువ వద్ద స్నాన ఘట్టాలను ఏర్పాటు చేశారు. విద్యుత్తు దీపాల అలంకరణలో కోటప్పకొండ దేదీప్యమానంగా వెలుగొందుతోంది.

త్రికోటేశ్వరునికి జలాభిషేకం.. శనివారం తెల్లవారుజామున 4 గంటలకు త్రికోటేశ్వరస్వామికి జలాభిషేకం, అనంతరం పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు చేసి దర్శనాలకు అనుమతించారు. ప్రభలతో గ్రామస్థులు, నరసరావుపేట వాసులు కాలినడకన కొండను చేరుకుని మొక్కులు చెల్లించారు.

సస్యానందం.. ప్రగతి మంత్రం

- మంగళగిరిలో అత్యాధునిక రైతుబజారు
- రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లాకు సముచిత ప్రాధాన్యం

ఈనాడు – అమరావతి

రాష్ట్ర బడ్జెట్ సంక్షేమ బాటలో అభివృద్ధి పాట వినిపించింది. కీలక రంగాలకు కేటాయింపులతోపాటు సంక్షేమ పథకాలకూ పెద్ద పీట వేసింది. ప్రజా రాజధాని అమరావతిలో రూ.వేల కోట్లతో పనులు జరుగుతుండగా.. బడ్జెట్‌లో రూ.6 వేల కోట్లు కేటాయించారు. దీంతో పనులు మరింత వేగవంతం కానున్నాయి. అమరావతి ఎకనమిక్ రీజియన్‌లో జిల్లాకు స్థానం కల్పించడం ద్వారా సామాజిక, ఆర్థిక అభివృద్ధికి బాటలు పరిచినట్లయింది. వ్యవసాయశాఖ బడ్జెట్లో ఉమ్మడి జిల్లాలో సాగుకు ప్రాధాన్యం ఇస్తూనే.. అనుబంధ రంగాలకు పెద్దపీట వేశారు.

సూక్ష్మసేద్యంతో సత్ఫలితాలు..

సూక్ష్మ సేద్యంతో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేయవచ్చు. అర్హులైన రైతులందరికీ రాయితీపై సూక్ష్మ సేద్య పరికరాలు ఇవ్వడానికి సర్వే పూర్తయింది.

దిండిలో ఇంటిగ్రేటెడ్ ఆక్వాపార్కు

❖ బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం దిండిలో రూ.88.08 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఆక్వాపార్కు వచ్చే ఆగస్టుకు పూర్తవుతుంది.

సైబర్ నేరాలకు అడ్డుకట్ట

సైబర్ నేరాలను అడ్డుకోవడానికి జిల్లాకో ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. జిల్లాలో 2025లో 93 సైబర్ నేరాలు నమోదుకాగా రూ.20.75 కోట్ల సొమ్ము దోపిడీకి గురైంది. ఇవి అధికారికంగా నమోదైన వివరాలు మాత్రమే.

- చేనేత కార్మికులకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ కార్మికులకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇస్తామని ప్రకటించడంతో జిల్లాలో 6,500 కుటుంబాలకు భరోసా లభించింది.
- దీపం 2.0 కింద 5.99 లక్షలమంది మహిళల ఖాతాల్లో ఏడాదిలో మూడు సిలిండర్ల సొమ్ము జమ చేయనున్నారు.
- ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద 2,53,142 మందికి ప్రతి నెలా రూ.111.24 కోట్ల ప్రయోజనం దక్కుతోంది.

కృష్ణా డెల్టాలో ముందస్తు సాగు

ఉమ్మడి జిల్లాలో 5.70 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఏటా వరి కోత సమయంలో తుపాన్ల వల్ల రైతులు నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో తుపాన్లు వచ్చే సమయానికి కోతలు పూర్తయ్యేలా ఖరీఫ్‌లో ముందుగానే సాగునీరిచ్చేలా ప్రణాళిక రూపొందించినట్టు వ్యవసాయశాఖ మంత్రి ప్రస్తావించారు. పులిచింతలలో నీటిని నిల్వ చేసి ఖరీఫ్‌నకు ముందస్తుగా నీరందిస్తారు. ఆ ప్రాజెక్టులో ప్రస్తుతం 35.90 టీఎంసీల నీరు నిల్వ ఉంది. తాగునీటి అవసరాలు పోగా మిగిలినవి సాగు అవసరాలకు వినియోగించుకోవచ్చు.

పెట్టుబడి భరోసా

ఉమ్మడి జిల్లాలో అర్హులైన రైతులందరికీ అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కింద ఏడాదికి రూ.20 వేలు మూడు విడతల్లో ఇస్తున్నారు. ఈ పథకాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రైతులకు సాగు సమయంలో ఈ సొమ్ము అక్కరకొస్తోంది. గతేడాది నల్ల బర్లీ పొగాకును కంపెనీలు కొనుగోలు చేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు రూ.240 కోట్లు చెల్లించింది. ఇందులో సింహభాగం బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లా రైతులు లబ్ధి పొందారు. ఎన్టీఆర్ జలసిరి కార్యక్రమం ద్వారా రైతులకు ఉచితంగా బోరుబావులు తవ్వి సాగునీటి సౌకర్యం కల్పించనున్నారు.

ఐదెకరాల విస్తీర్ణంలో.. ప్రైవేటు భాగస్వామ్యంతో



మంగళగిరిలో ఐదెకరాల విస్తీర్ణంలో అన్ని వసతులతో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో రైతుబజారు ఏర్పాటు చేయనున్నారు. స్థల ఎంపిక కొలిక్కి వచ్చింది. శీతలగోదాము, డిజిటల్ యాప్‌తోపాటు అనేక ఆధునిక సదుపాయాలు కల్పిస్తారు. పంట ఉత్పత్తులకు మెరుగైన ధరలు లభించడంతోపాటు వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు, పండ్లు, ఆక్వా ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయి.

పశుసంవర్ధకానికి భరోసా

- పల్నాడు జిల్లాలో మాచర్ల జాతి గొర్రెల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని మంత్రి ప్రకటించారు.
- అర్హులైన పాడిరైతులు గోకులాల నిర్మాణానికి ముందుకొస్తే ప్రభుత్వం రాయితీ ఇస్తుంది.
- బహువార్షిక పశుగ్రాసాల పెంపకానికి వంద శాతం రాయితీ ఇచ్చి పాడిరైతులకు ప్రోత్సాహం ఇస్తారు.
- ఉపాధి హామీ నిధుల అనుసంధానంతో వీధి పశువుల సంరక్షణకు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఐదు చొప్పున గోశాలల నిర్మాణం.

యాంత్రీకరణతో సాగుకు లాభం

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఒక్కో జిల్లాకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.5 కోట్ల నుంచి రూ.7 కోట్ల వరకు రాయితీ సొమ్ము కేటాయించి యంత్ర పరికరాలు రైతులకిస్తారు. దీనివల్ల సాగుకు అవసరమైన యంత్రాల కొనుగోలుకు వీలు కలుగుతుంది. కూలీల కొరతను అధిగమించొచ్చు.

అన్నదాత-సుఖీభవ-పీఎం కిసాన్ లబ్ధిదారులు

గుంటూరు జిల్లా	85,460
పల్నాడు జిల్లా	2,09,420
బాపట్ల జిల్లా	1,92,037

వ్యవసాయ వర్సిటీకి రూ.504.11 కోట్లు

- ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రూ. 504.11 కోట్లు కేటాయించారు. అధిక దిగుబడినిచ్చే కొత్త వంగడాల పరిశోధనకు పెద్దపీట వేస్తారు.
- బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కృషి విజ్ఞాన కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు. పల్నాడులో గురజాల సమీపంలోని జంగమహేశ్వరపురంలో ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉంది. ఐసీఏఆర్ అనుమతిస్తే లాంఛనంగా ఏర్పాటుకానున్నాయి.

వైద్యారోగ్య రంగానికి ఊతం

- వైద్యారోగ్య రంగానికి భారీగా రూ.19,306 కోట్లు కేటాయించడంతో జిల్లాలో వైద్యాలయాలకు అవసరమైన పరికరాలు సమకూరతాయని, జీజీహెచ్‌కు వచ్చే నిధులు పెరుగుతాయని భావిస్తున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాసుపత్రుల అభివృద్ధికి రూ.2,819 కోట్లు కేటాయించడంతో వైద్య కళాశాలకు కొంత వాటా దక్కే అవకాశం ఉంది.
- 108 అంబులెన్స్‌లకు రూ.222 కోట్లు కేటాయించడంతో జిల్లాలో 24 వాహనాల నిర్వహణ మెరుగయ్యే అవకాశం ఉంది. 104 వాహన సేవలకు రూ.128 కోట్లు చూపడంతో జిల్లాలోని 19 వాహనాల సేవల్లో నాణ్యత మరింతగా పెరిగే అవకాశం ఉంది.
- కార్మికశాఖ పరంగా గుంటూరు జిల్లాలో 100 పడక ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

ఏఎన్‌యూకు రూ.72.76 కోట్లు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి కేటాయింపు రూ.72.76 కోట్లు. గత బడ్జెట్లో రూ.69.52 కోట్లు చూపించినా.. సవరించిన అంచనాతో రూ.95.92 కోట్లుగా చూపించారు. తాజా కేటాయింపుతో అసంపూర్తి పనులు పట్టాలెక్కించడానికి అవకాశం ఏర్పడినట్లయింది.

- స్త్రీశక్తి పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు కోటిన్నర మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు.

జలవనరులకు జవసత్వాలు

ఈనాడు – అమరావతి

జలవనరుల నిర్వహణతోపాటు గుంటూరు వాహిని పొడిగింపునకు ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. గతంలో వైకాపా ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కనీసం నిర్వహణకు కూడా నిధులివ్వలేదు. కూటమి వచ్చాక వాటన్నింటినీ గాడిలో పెడుతోంది.

- నాగార్జునసాగర్‌కు గత బడ్జెట్‌లో కేటాయింపు: రూ.5 కోట్లు. వ్యయం చేసింది రూ.10 కోట్లు.
- ఈసారి బడ్జెట్‌లో కేటాయింపు: రూ.10 కోట్లు
- పెన్నా–గోదావరి అనుసంధానం తొలిదశ పనులకు గత బడ్జెట్‌లో కేటాయింపు: రూ.200 కోట్లు. సాంకేతిక కారణాలతో ఖర్చు చేయలేదు.
- ఈసారి కేటాయింపు: రూ.200 కోట్లు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో పనులు ప్రారంభం.
- వైకుంఠపురం వద్ద కృష్ణా నీటిని ఎత్తిపోసి నకరికల్లు వద్ద సాగర్ కుడికాలువ నీటిని పంపింగ్ చేసే పనులు చేపట్టనున్నారు. ఫలితంగా సాగర్ కుడికాలువ కింద 9 లక్షల ఎకరాల స్థిరీకరణతోపాటు లక్షలమందికి తాగునీరందుతుంది.
- కృష్ణా డెల్టాకు గత బడ్జెట్లో కేటాయింపు: రూ.400 కోట్లు. ఖర్చయింది రూ.250 కోట్లు.
- ఈసారి బడ్జెట్‌లో కేటాయింపు రూ.300 కోట్లు. డెల్టా పరిధిలో కృష్ణా తూర్పు, పశ్చిమ కాలువల కింద ఆయకట్టుకు సక్రమంగా సాగునీరిచ్చేందుకు అవసరమైన పనులు చేపడతారు. గుంటూరువాహిని పొడిగింపు పనులు కూడా డెల్టా పరిధిలోకే వస్తాయి.
- పులిచింతల ప్రాజెక్టుకు గత బడ్జెట్లో కేటాయింపు: రూ.16.38 కోట్లు. ఖర్చయింది రూ.7.96 కోట్లు.
- ఈసారి కేటాయింపు: రూ.16.38 కోట్లు

ఒక్క రైలూ ఆపకుండా సురక్షితంగా వంతెన కూల్చివేత

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

మాట్లాడుతున్న పెమ్మసాని చంద్రశేఖర్

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రైల్వే పట్టాల పైనున్న వంతెనను తొలగించడం సాధారణ విషయం కాదని, అటువంటిది ఒక్క రైలు ఆపకుండా... అత్యంత భద్రత చర్యలతో వేగవంతంగా వంతెన కూల్చివేయడం అభినందనీయమని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు డీఆర్ఎం కార్యాలయంలో వంతెన కూల్చివేత పనులు చేపట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులకు, పనిచేసిన సంస్థలోని సిబ్బందికి అభినందన సభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఇటువంటి పనులు అనంతపురం, గుంటూరులోనే జరిగాయన్నారు. అనంతపురంలో చిన్న ప్రమాదం చోటుచేసుకోవడంతో రైళ్ల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడిందన్నారు. గుంటూరు నగరంలోని కాంట్రాక్టు తీసుకున్న సంస్థ సిబ్బంది, అధికారులు సమన్వయంతో ఒక్క రైలును కూడా ఆపకుండా అన్ని రకాల భద్రత చర్యలు చేపడుతూ పనులు చేపట్టారని, వంతెన కూల్చివేత పనులు సంతృప్తి కలిగించాయన్నారు. నెల రోజుల్లో చేపట్టాల్సిన పనులను 20 రోజుల్లో పూర్తి చేశారని తెలిపారు. గతంలో ఈ తరహా విధానం ఎక్కడా చేపట్టలేదని వివరించారు. ప్రభుత్వ వ్యవస్థలను సరైన పద్ధతిలో సమన్వయం చేసుకుంటే ఎంతో అద్భుతంగా పనిచేయవచ్చు అనేందుకు ఇది చక్కటి ఉదాహరణ అని అన్నారు. ఇంత చక్కగా పనులు చేపట్టిన అనురు సంస్థ, యాక్ట్స్ డిజైన్స్, సొల్యూషన్స్ వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అధికారులు, సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో డీఆర్ఎం సుదేష్ణసేన్, అదనపు డీఆర్ఎం రమేష్, సీనియర్ డివిజనల్ ఇంజినీర్ కోఆర్డినేషన్ శ్రీనివాస్, ఆర్అండ్‌బీ ఈఈ విశ్వనాథ్, స్టేషన్ మాస్టర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

SIMS My School
IIT & NEET CURRICULUM
Vijayawada Road, Guntur - 1. Ph: 98495 03803
WANTED
1. PRINCIPAL
2. PRO'S
Interested Candidates send your Resume to
info@simscollege.ac.in

పచ్చదనం నిండుగా... పర్యావరణం మెండుగా...

శ్రీ త్రికోటేశ్వర ఫామ్ ల్యాండ్ వెంచర్ అభివృద్ధి

పంచుమర్తి భూపతిరావు
మేనేజింగ్ డైరెక్టర్

నరసరావుపేట: గాలి, నీరు, పరిసరాలు కాలుష్య రహితంగా ఉన్నప్పుడే మనిషి జీవన విధానం బాగుంటుందని, పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఆలోచనతోనే తాను ఫామ్ ల్యాండ్ వెంచర్లను అభివృద్ధి చేస్తున్నానని శ్రీ త్రికోటేశ్వర ఫాం ల్యాండ్ వెంచర్ అధినేత (కోటప్పకొండ) పంచుమర్తి భూపతిరావు అన్నారు. ఆయన మాటల్లోనే...

కోటప్పకొండ చుట్టూ ఎత్తైన కొండలు, స్వచ్ఛమైన గాలి తక్కువ లోతులో భూగర్భ జలాలు ఉన్నాయి.ఇక్కడ భూమి అన్ని రకాల పండ్ల తోటలకు అనుకూలంగా ఉంటుంది. అందుకే ఇక్కడ శ్రీ త్రికోటేశ్వర ఫాం ల్యాండ్ పేరుతో వెంచర్‌ను ప్రారంభించాం.

ఇందులో అవకాడో, మామిడి, జామ, సపోటా, నేరేడు, సీతాఫలం, కొబ్బరి, స్టార్ ఫ్రూట్ లాంటి పండ్ల మొక్కలు వేసి వాటి ద్వారా ఆదాయాన్ని సృష్టించటంతో పాటు పచ్చదనం పెంచే విధంగా ప్రయత్నిస్తున్నాం.

ఇక్కడ ప్లాట్ కొనుక్కున్న కస్టమర్ల కోసం ఆరు బెడ్ రూమ్‌లతో మంచి గెస్ట్ హౌస్, స్విమ్మింగ్ పూల్, చిల్డ్రన్స్ పార్క్, జిమ్, రెయిన్ డాన్స్, ఫంక్షన్ హాల్ లాంటి సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఇవి కోటప్పకొండకు అదనపు ఆకర్షణగా నిలుస్తాయి.ఇప్పటికే ఎంట్రన్స్ ఆర్చ్ ,కాంపౌండ్ వాల్,డ్రైనేజ్,రోడ్లు పూర్తి చేశాం. కుటుంబంతో ఒక రోజంతా ఎంజాయ్ చేసే విధంగా అభివృద్ధి చేస్తున్నాం.

కోటప్పకొండకు రోడ్డు రవాణా సౌకర్యాలు మెండుగా ఉన్నాయి. అనేక విద్యాసంస్థలు, ప్రైవేట్ కంపెనీలు ఉండటంతో ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుంది. భూముల విలువలు పెరుగుతున్నాయి. అందరికీ అందుబాటులో ఉండే విధంగా అతి తక్కువ ధరకు విక్రయిస్తున్నాం. కస్టమర్లు కోరుకున్న డిజైన్లలో అతి తక్కువ ధరకు సింగిల్, డబుల్ బెడ్ రూం గెస్ట్ హౌస్ లను నిర్మించి ఇస్తాము. నరసరావుపేటకు కేవలం పది నిముషాల్లో చేరుకోవచ్చు.

ఎక్కువ మంది వైద్యులు, మెడికల్ ఉద్యోగులు, వ్యాపారులు ఇక్కడ ప్లాట్ తీసుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

ఇక్కడ పెట్టుబడి పెట్టటం వల్ల భవిష్యత్తులో అధిక లాభాలు పొందవచ్చు. తెలివైన పెట్టుబడి మన జీవితాన్ని మలుపు తిప్పుతుంది. సెల్ : ౭౨౮౭౫ ౩౩౩౩౭

ADVERTISEMENT

ఉండవల్లిలోని మంత్రి లోకేశ్ నివాసంలో విందుకు హాజరవుతున్న కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, లోకేశ్‌తో మంత్రి మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి, ఎమ్మెల్యే నసీర్ అహ్మద్

ఆత్మీయ కలయిక... అనుబంధాల విందు

లోకేశ్‌తో కూటమి జిల్లా ప్రజాప్రతినిధుల సమావేశం

ఈనాడు – అమరావతి, న్యూస్‌టుడే – పట్టాభిపురం

ఆత్మీయ పలకరింపులు....సరదా సంభాషణలు....కలసి మెలసి విందు భోజనాలు... కుటుంబసమేతంగా వచ్చిన అందరినీ ఆప్యాయంగా పలకరించి ఆతిథ్యం ఇచ్చి బహుమతులు అందించారు మంత్రి నారా లోకేశ్. ఉండవల్లిలోని తన నివాసంలో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. వారందరినీ ఆప్యాయంగా పలకరించారు. చిన్నపిల్లలతో కబుర్లు చెబుతూ సరదాగా గడిపారు. కుటుంబ విషయాలు, విద్య, క్రీడలపై చర్చలు సాగాయి. ఎమ్మెల్యే మాధవితో సంభాషణలో వైకాపా నేత అంబటి రాంబాబు దూషణల అంశం చర్చకు వచ్చింది. సమయానికి స్పందించడం సబబేనని, దాడుల వరకు వెళ్లకుండా ఉండాల్సిందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. దాడుల సమయంలో అక్కడ లేనని, నిరసన తెలియజేసి వచ్చేశానని మాధవి చెప్పారు. ప్రజాప్రతినిధులు వివిధ సందర్భాల్లో ఇచ్చిన వినతులకు సంబంధించిన తాజా పరిస్థితిని లోకేశ్ వారికి అందించారు. మంగళగిరి చేనేత వస్త్రాలను కానుకగా అందించారు. కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్రకుమార్, తెనాలి శ్రావణ్‌కుమార్, బూర్ల రామాంజనేయులు, గళ్లా మాధవి, మహమ్మద్ నసీర్ కుటుంబ సభ్యులతో హాజరయ్యారు.

శ్రద్ధాంజలి
కీ॥శే॥ శ్రీమతి మండడి భాగ్యలక్ష్మి గారు
మరణం: 03-02-2026
శోకతప్త హృదయాలతో... కుటుంబ సభ్యులు
గమనిక: నిన్నటి సంచికలో కీ॥శే॥ శ్రీమతి మండడి భాగ్యలక్ష్మి గారి మరణం తేది. 03-02-2026 కి బదులుగా 13-08-2024 గా ప్రింట్ అవ్వడం జరిగింది. గమనించగలరు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our GUNTUR Branch

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT VV	50	2,00,000	1,00,00,000
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT C	50	30,000	15,00,000
LT X	50	20,000	10,00,000
LT S	50	6,000	3,00,000
FT N	40	12,500	5,00,000
FT B	40	5,000	2,00,000
TT C	30	30,000	9,00,000

Please Contact Branch Manager Mr. R.B.G. TILAK, for further details.
Mobile Nos. 9963998850, 9848598850 Landline: 0863-2223164

ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి

- సీఎం చంద్రబాబు చొరవతోనే వర్సిటీ ఏర్పాటు చేశాం
- ఏపీ-ఎస్ఆర్ఎం ఛాన్సలర్ డా.టీఆర్ పారివేందర్

కేంద్ర మంత్రి అర్జున్‌రామ్‌మేఘవాల్‌ను సత్కరిస్తున్న ఏపీ-ఎస్ఆర్ఎం ఛాన్సలర్ డా.టీఆర్ పారివేందర్, ప్రతినిధులు

తుళ్లూరు న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు దార్శనికతతో అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతున్నారని ఎస్ఆర్ఎం వర్సిటీ వ్యవస్థాపకుడు, ఛాన్సలర్ డా.టి.ఆర్. పారివేందర్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం అమరావతిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగిన ప్రత్యేక స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడారు. ఎనిమిదేళ్ల కిందట సీఎం చంద్రబాబు చొరవతో అమరావతిలో ప్రారంభమైన వర్సిటీ గ్రీన్ హైడ్రోజన్ తయారీ, అమరావతి క్వాంటమ్ వ్యాలీ నిర్మాణంలో ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం గర్వకారణమన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రోవీసీ డా.పి.సత్యనారాయణ్ మాట్లాడుతూ త్వరలో డిఫెన్స్ ఇంజినీరింగ్ కోర్సును ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. తొలుత ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మంత్రి అర్జున్‌రామ్‌మేఘవాల్‌ను వర్సిటీ యాజమాన్యం జ్ఞాపికతో సత్కరించింది. ఈ సందర్భంగా పీహెచ్‌డీ పట్టాలు అందుకున్న వారి అభిప్రాయాలు ఇలా..

ఆనందంగా ఉంది - ఎ.సురేష్, మందడం

నేను హైపర్ స్పెక్ట్రల్ అండర్ వాటర్ డిటెక్షన్ సాంకేతికతపై పరిశోధన చేశాను. నాలుగేళ్లు కష్టపడి పీహెచ్‌డీ పట్టా అందుకోవడం ఎంతో సంతోషంగా ఉంది.

క్వాంటమ్ కంప్యూటింగ్‌లో పరిశోధనలు చేస్తా - వై.వెంకట నందిని, యలమర్రు, కృష్ణాజిల్లా

సీఎస్‌సీ విభాగంలో 'కనెక్టెడ్ ఎండ్ టు ఎండ్ కాంప్లెక్స్ డేటా హైపర్ నెట్‌వర్క్స్'పై పరిశోధనకు పీహెచ్‌డీ లభించింది. విజయవాడ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం లభించింది. క్వాంటమ్ కంప్యూటింగ్‌లో పరిశోధనలు చేస్తాను.

ఆంధ్రప్రదేశ్‌లోనే అతిపెద్ద, అత్యంత అధునాతన డెర్మటాలజీ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభం...
నూతన ప్రారంభోత్సవం
10 YEARS OF TRUSTED EXCELLENCE
SKIN PERFECT
Dermatology | Dermato Surgery | Cosmetology
ఓల్డ్ క్లబ్ రోడ్డు, కొత్తపేట, గుంటూరు. ఫోన్స్: 94917 66999, 98485 49955
Institute of Dermatology, Aesthetics, Lasers & Hair Transplantation

శుభారంభం
ది.15-02-2026, ఆదివారం
ముఖ్యఅతిథి:
గౌ. శ్రీ డా. పెమ్మసాని చంద్రశేఖర్ గారు
కేంద్రమంత్రివర్యులు

GUESTS OF HONOUR
LAVU SRIKRISHNA DEVARAYALU GARU, Member of Parliament, Narasaraopet
ALAPATI RAJENDRA PRASAD GARU, MLC, Guntur
MOHAMMED NASEER AHMED GARU, MLA, Guntur East
GALLA MADHAVI GARU, MLA, Guntur West
KOVELAMUDI RAVINDRA GARU, Mayor, Guntur Municipal Corporation
PRATHIPATI PULLA RAO GARU, MLA, Chilakaluripet
DHULIPALLA NARENDRA KUMAR GARU, MLA, Ponnur
YARAPATHINENI SRINIVASA RAO GARU, MLA, Gurajala
NAKKA ANAND BABU GARU, MLA, Vemuru
BURLA RAMANJANEYULU GARU, MLA, Prathipadu
BHASHYAM PRAVEEN GARU, MLA, Pedakurapadu
VASANTHA VENKATA KRISHNA PRASAD GARU, MLA, Mylavaram
DR. M.UGRA NARASIMHA REDDY GARU, MLA, Kanigiri
DR. GOTTIPATI LAKSHMI GARU, T.D.P. Incharge, Prakasam Dist.
Dr. RAVI KUMAR P. VEMURU GARU, MD., Advisor to Govt. of Andhra Pradesh
DEGALA PRABHAKAR GARU, Chairman of the APIDC
KOMMAREDDY PATTABHI RAM GARU, Chairman, Swachh Andhra Corporation
డెర్మటాలజీ వైద్యరంగంలో గత 10 సంవత్సరాలుగా విశేష సేవలందిస్తూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలనే సదుద్దేశ్యంతో అంతర్జాతీయస్థాయి వైద్య సదుపాయాలను మా నూతన భవనంలో ప్రారంభిస్తున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.
డా.సింధూర మన్నె, MBBS, MD DVL
Fellow in Dermatosurgery & Cosmetology
చర్మవ్యాధులు । కాస్మటాలజీ నిపుణులు
Advanced Clinical Dermatology | Aesthetic & Cosmetic Dermatology | Advanced Hair Transplantation
State-of-the-Art Lasers | Fully Equipped Operation Theatre | International-Standard Infrastructure & Technology
NAVAYUGA ADS

(c) eenadu

మనిషికి శాస్త్రీయ దృక్పథం అవసరం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరికీ శాస్త్రీయ దృక్పథం అవసరమని వక్తలు పేర్కొన్నారు. మంగళగిరి మండలం నిడమర్రులో నాస్తిక సమాజం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే 34వ జాతీయ నాస్తిక మేళా శనివారం చార్వాక ఆశ్రమం లోని రావణ మైదానంలో ప్రారంభమైంది. తొలిరోజు నాస్తిక సమాజం జెండా ఎగుర వేసి.. నాస్తిక ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అమరవీరులైన వారికి నివాళులర్పించారు. 'వైజ్ఞానిక మత భావాలకు పొసగని మైత్రి' అంశంపై డాక్టర్ జయకుమార్ మాట్లాడుతూ మత రహిత దేశంగా ఉన్న వియత్నాం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.

మాట్లాడుతున్న ఎంవీఎస్ శర్మ

'ప్రాచీన భారతదేశంలో చార్వాకం'పై ఎంవీఎస్ శర్మ మాట్లాడుతూ.. 2,600 ఏళ్ల కిందటే వేదాలను, బ్రాహ్మణీయ వ్యవస్థ, దేవుడు, ఆత్మ, పునర్జన్మ, మూఢ నమ్మకాలను చార్వాకులు వ్యతిరేకించి వాటిలో ఉన్న లోపాలను ఎత్తిచూపారన్నారు. 'పురాణ ప్రలాపం'పై లక్ష్మీరెడ్డి, 'దాచేస్తే దాగని సత్యం జీవ పరిణామం'పై కట్ట సత్య ప్రసాద్, 'శాస్త్రీయ దృక్పథం'పై సీహెచ్.రవికుమార్, శరత్ తరగతులు నిర్వహించారు. 'మనిషితనం తప్ప ఏమీ తెలియని వట్టి చేతుల మనిషి.. చార్వాక రామకృష్ణ' పుస్తకాన్ని డాక్టర్ భానుప్రసాద్, డాక్టర్ చల్లపల్లి స్వరూపరాణి, సీహెచ్ శివారెడ్డి, చార్వాక ఎస్.ఎస్.ఎస్ తదితరులు ఆవిష్కరించారు. బుక్ స్టాల్ ఆకట్టుకుంది.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. అరండల్‌పేటలోని గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా బి.వందనాదేవితో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు శనివారం ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ పరిషత్తు ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, కన్నా లక్ష్మీనారాయణ, డిప్యూటీ మేయర్ సజీల, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ, డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా వందనాదేవితో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2020 మోడల్ ERTIGA VXI పెట్రోల్, 56000 KMs తిరిగి మంచి కండిషన్‌లో ఉన్నది. 8.70 lakhs. నో బ్రోకర్స్. సెల్: 99631 33466.

BUSINESS SERVICES

COURIERS

USA,UK,కెనడా,ఆస్ట్రేలియా,దుబాయ్, యూరప్ మొ.దేశాలకు పచ్చళ్ళు, స్వీట్స్, బట్టలు, డాక్యుమెంట్స్, మెడిసిన్స్ తక్కువ ధరకే పంపించబడును ★ICL ఇంటర్నేషనల్ కొరియర్ చంద్రమౌళినగర్ 7వ లైన్ GNT. ✆ 77992 56644

BUSINESS OFFER

Wanted Investors in Guntur for India's Fastest Growing Education Institutions Contact: 9542513426.

E-SHOPPEE అనే ఈ-కామర్స్ ఆన్‌లైన్ సైటుకు మండలాల వారిగా స్టాక్‌పాయింట్స్ ఇవ్వబడును, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు, MLM లీడర్లకు ప్రాముఖ్యత కలదు 8297809234.

గుంటూరు సిటీలో 20సం|| వ్యాపార అనుభవమున్న హోల్‌సేల్ షాపునందు పెట్టుబడి పెట్టుటకు పార్టనర్ కావలెను. ✆ 77028 56599.

FOR SALE

బాపట్ల జిల్లా కర్లపాలెంలో రన్నింగ్‌లో వున్న ఐస్‌ప్లాంట్ సామాన్లు / KC3 కంప్రెషర్ / 60HP మోటార్ మొత్తంగా గాని, విడిగాగాని అమ్మబడును. సంప్ర|| 94408 37832.

SOLAR PRODUCTS

టాటా సోలార్‌తో మీ గృహాన్ని సూర్యరశ్మితో వెలుగు నింపుకోండి. విద్యుత్ బిల్లును ఆదా చేసుకోండి. సబ్సిడీ మరియు తక్కువ వడ్డీతో బ్యాంకు లోన్ కలదు. 8074910349.

BUILDING CONSTRUCTION

కోటి పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగలకొట్టి నేలమట్టం చేయబడును. పాతదర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. 9949760367.

మీ సొంత స్థలంలో మీకు నచ్చిన విధంగా, చ||అ|| ప్రకారం పూర్తి కాంట్రాక్ట్ పద్ధతిలో కన్‌స్ట్రక్షన్స్ చేయబడును. శిష్టా శ్రీనివాసులు, బిల్డర్. ✆ 93907 05477.

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ,శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఏలీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

EDUCATION

HOME TUITIONS

1 to 10th / Inter / Degree Studentsకు Maths Home Tution మీ ఇంటి వద్దనే చెప్పబడును. Ph 99518 29308.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు. గుంటూరు:- మాధవి గ్రాండ్ లాడ్జి ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 1, 15 తేదీల్లో మందులు.

HOME NEEDS

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10సంవత్సరాల గ్యారంటీ ISOసంస్థ యూనివర్సల్ పెస్ట్‌కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆: 90305 09880, 7702127789.

PROFESSIONAL SERVICES

NUMEROLOGY

మీ పేరు మీకు నచ్చలేదా. మీకు నచ్చిన పేరు చట్టబద్ధంగా మార్చుకోవచ్చు. సంప్రదించండి శివరామకృష్ణ: ✆ 92483 66999.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, పెదకాకాని, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అమ్మాలన్నా / కొనాలన్నా సంప్ర. 73823 96677.

గుంటూరుసిటీ MG ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేస్-1, ఫేస్-2, ఫేస్-3 & జనచైతన్య ప్లాట్స్, గోరంట్ల, లాం నందు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా కొనాలన్నా 8978056257.

శ్రీ సాయి రియల్‌ఎస్టేట్ & కన్సల్టెన్సీ. గుంటూరు రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్టుమెంట్స్, కమర్షియల్ స్థలాలు, బిల్డింగ్స్ కొన|| అమ్మ|| & లోన్స్‌కు సంప్ర|| చంద్రమౌళినగర్, 7/2 ఎన్టీఆర్ స్టేడియం, మెయిన్‌గేటు ఎదురురోడ్డు, 9849038672, 8186946260.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

మధ్యతరగతి వారికి కూడా మహత్తర అవకాశం ఎర్రచందనం ఫామ్‌ల్యాండ్స్‌తో శ్రీమంతులుకండి. దీనికి అనువైన నేలలు ప్రకాశం జిల్లాలో వున్నందున, మన గుంటూరు కంపెనీ అక్కడే అద్భుతంగా డెవలప్ చేస్తుంది. ఇప్పటికే కొన్ని వేలమంది ఈ ఫామ్‌ల్యాండ్స్ కొనియున్నారు. మీరు కూడా ఆలోచించండి. 9908822077.

గుంటూరు - భ్రమరాంబకాలనీ పెదకాకాని, వెనిగండ్ల, G.P.R. పెదకాకాని ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా - 93466 47202, Retd టీచర్.

సంపత్‌నగర్ కొబ్బరితోటల్లో E/F 210 గ. 2స్థలాలు&అయ్యప్ప స్వామిగుడిరోడ్డు 230 గ. 3స్టోర్ బిల్డింగ్ అమ్మబడును. సెల్ 99859 33649, 99496 46419.

బెల్లంకొండ మండలంలో (9ఎకరాలు + 3 ఎకరాలు) ఎకరం పొలం 7-8 లక్షలకు, అమరావతిలో ఇళ్ళు అమ్మకమునకు కలవు. సంప్ర. 91775 46316.

FLAT FOR SALE

AMARAVATHI ROAD

EAST / WEST - 2BHK - 1210 sft @ Nakshath Enclave @ Himani Nagar, Amaravathi Road, Guntur. No Brokers. Cont: 88853 69999.

లాం సెంటర్, జొన్నలగడ్డ అడ్డరోడ్డు, అమరావతి రాజధానికి వెళ్ళే రోడ్డుకి అతి దగ్గరలో నెలకి ఫిక్స్‌గా 15,000/- అద్దె, 5 నెలలు అడ్వాన్స్, 5 సంవత్సరాలు అగ్రిమెంట్ గల 1265 S.Ft., 2 BHK అపార్ట్మెంట్ ప్లాట్లు అమ్మకానికి కలవు. 9553155743,

BRODIPET

గుంటూరు, 6/18 బ్రాడీపేట, భవ్య ఓరియన్ అపార్టుమెంట్ నార్త్‌ఫేస్ 100% వాస్తు, ప్రతిఫ్లోర్ 2000sft ఫుల్లీ ఫర్నీచర్డ్ 1st&5th ఫ్లోర్స్ అమ్మబడును. ✆9396272999, 9248713999.

NALLAPADU ROAD

నల్లపాడు రోడ్డులోని సీతారామ టౌన్‌షిప్‌లో తూర్పుముఖంగా కొన్ని లగ్జరీప్లాట్లు అమ్మకానికి ఉన్నాయి. 7893817275, 9849115045 నంబర్లలో సంప్రదించండి.

INNER RING ROAD

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు, రైల్వేట్రాక్‌వద్ద, దివ్యశ్రీ అపార్టుమెంట్ 1B/R, 640 sft, W/F, కారుపార్కింగ్ ఫ్లాట్ అమ్మకం. ✆ 8121231470, 7981931422.

SATTENAPALLI

సత్తెనపల్లి, రఘురామనగర్‌లో శ్రీ కాశీబాబా రెసిడెన్సీలో 2BHK-4 ఫ్లాట్స్ అమ్మకము. 1277sft E/F & W/F & 1087sft - 2 N/F ✆94405 22721.

TADEPALLI

తాడేపల్లి/AIIMS దగ్గర్లో APCRDAఅప్రూవ్డ్ గృహప్రవేశానికి సిద్ధంగా తూర్పుఫేస్, 5th ఫ్లోర్, న్యూ 3BHK ఫ్లాట్ (1615 S.Ft) సీలింగ్, కబోర్డ్స్, లిఫ్ట్, ROప్లాంట్, బ్యాంక్‌లోన్ సౌకర్యంతో అమ్మబడును. Tejas Residency. ✆87901 84566

VIDYANAGAR

విష్ణునగర్ 3వలైను శ్రీశ్రీనివాసం 3 B/R 2300 sft. శ్రీహరివాసం E-1250 w-1225ఫుల్ ఫినిష్ రెడీటు ఆక్యుపై 97041 39333, 9855 700115

GENERAL

2BHK Flat for Sale W/F SaiSneha Residency Flat No: 404, 14th Line, A.T. Agraharam, Guntur. Contact: ✆ 98667 34479

గుంటూరు, దేవాపురం 4 లైన్, లక్ష్మీ నిలయం, 2 B/R, 1070 S.Ft., ఈస్ట్ ఫేస్, 42 చ||గ|| (కబోర్డ్స్/ వాల్‌కేర్/ కార్ పార్కింగ్) ఫ్లాట్ అమ్మకం. 9032423377.

గుంటూరు, గుజ్జనగుండ్ల సెంటర్, పలకలూరు రోడ్డుకి ఆనుకొని 2 BHK Flats రెడీ టు ఆక్యుపై అమ్మకం. ✆: 9154261480 & 9000054902.

నెహ్రూనగర్ 1st లైను మహాలక్ష్మమ్మ గుడి ప్రక్కన, యర్రంశెట్టి డైమండ్ హోమ్స్ 3BHK, 2140sft గల ఫుల్ ఫర్నిష్డ్ ఫ్లాట్స్ అమ్మకం కలవు. ✆ 9652927952.

అంకిరెడ్డిపాలెంలోని పల్లవి సదా టవర్స్ అపార్టుమెంట్‌లో 2BHK ఫ్లాట్ అమ్మబడును. డైరెక్ట్ పార్టీ. సంప్ర|| బ్రోకర్స్ ఫోన్ 98858 81430.

గుంటూరు నవభారత్‌నగర్ 4వలైన్, అపార్టుమెంట్ నందు 4BHK, 3150sft నార్త్‌ఫేస్, కారు పార్కింగ్ గల ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 9848110230.

గుంటూరు ఆటోనగర్ ASR కన్వెన్షన్ వెనుక (ప్రైమ్‌ఏరియా) వికాస్ గ్రీన్‌వేలీనందు 3BHK (తూర్పు ఫేస్, 1795 sft, మొదటి ఫ్లోర్) ఫ్లాట్ అన్నివసతులతో అమ్మకమునకు కలదు. గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నది. 9966612326.

గుంటూరులోని విద్యానగర్ 1 లైనులోని నిర్మలనివాస్ అపార్టుమెంట్ ఫ్లాట్‌నెం: 302, 1200 చ||అ|| గల పడమర ఫేస్ ఫ్లాట్ అమ్మకం. Ph: 8374550999.

2bhk(1130 sft) నక్షత్ర అపార్టుమెంట్ ఫ్లాట్ నెం.501 అమ్మకం. 6వలైన్ కాపర్టీనగర్ షాప్ ఎంప్లాయిస్ కాలనీ దగ్గర, గుంటూరు. సెల్ 98492 77609.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరుసిటీ లిమిట్స్ నుండి కేవలం 5 Kms దూరంలో, రాజధాని అమరావతి రహదారికి దగ్గరలో లామ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర 25ఎకరాలలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ లోటస్ ఇన్‌ఫ్రావారి Luxurio 105 ప్రీమియం 4 BHK విల్లాలు,4 వైవిధ్యభరితమైన పార్కులు, క్లబ్‌హౌస్, గ్రాండ్‌ఎంట్రన్స్ ఆర్చ్ 40అ|| CC రోడ్స్ కాంపౌండ్ వాల్ సోలార్ ఫెన్సింగ్‌తో, CC TV CRDA & Rera అప్రూవ్డ్ వెంచర్, బ్యాంక్ లోన్ కలదు. 9866833383, 8142223456.

గుంటూరు సిటీ, గోరంట్ల కొత్తగా నిర్మించిన ఇండిపెండెంట్ గృహము 215 చ.గ. సిద్ధముగా ఉన్నది. వాటర్, బ్యాంక్‌లోన్, 2 కార్ల పార్కింగ్. ✆ 9849510021

గుంటూరు అమరావతిరోడ్, ద్వారకా నగర్ 6వలైన్, 200 చ||గ|| G+2, ఒక్కొక్క ఫ్లోర్ 1600 చ||అ|| GF-1B/R, 1st & 2ndఫ్లోర్ విశాలమైన 2B/R, లిఫ్ట్, సోలార్, కారు పార్కింగ్ గల హౌస్ అమ్మకం. 9441423239.

AUTO NAGAR

గుంటూరు సంగడిగుంట, గురవయ్య పత్తిమిల్లు అపోజిట్ రోడ్లో పడమర ఫేస్ ఖాళీ స్థలం (60x64.4) 431 చ.గ. అమ్మకం. సంప్ర|| 90594 66285.

CHUTTUGUNTA

A.T.అగ్రహారం 17వలైన్ ఎదురు, శాంతినగర్ 1వలైన్ లారీఆఫీస్, సాయిగారి ఇల్లు శ్రీ పోలేరమ్మగుడి ప్రక్కలైన్, చుట్టుగుంట 153గజాలు దక్షిణం ఫేసింగ్ 28x50 REG ఇల్లు 2 స్టేర్స్, గ్రౌండ్ ఫ్లోర్ 2BHK ఇల్లు పైన 2 పోర్షన్లు 26 వేలు అద్దె వచ్చును. ✆ 9440715707, 8523822212.

DONKA ROAD

గుంటూరు, డొంక రోడ్డు, ఓంకారం గుడి ప్రక్కన, 230 చ||గ|| నెలకు 50,000/- అద్దెలు వచ్చే కమర్షియల్ బిల్డింగ్ (G+1 మెయిన్ రోడ్ ఫేస్) అమ్మబడును. గోడౌన్లకు అద్దెకు ఇవ్వబడును. 83743 09436.

KOTHAPETA

కొత్తపేట కుగ్గర్ హాస్పిటల్ రోడ్డు లీలా కార్తికేయ హాస్పిటల్ ఎదురు 180 చ.గ. నార్త్‌ఈస్ట్ ఫేస్ పాత ఇల్లు అమ్మకం. ✆ 92811 82204.

PATTABHIPURAM

గుంటూరు పట్టాభిపురం ఆర్మీ ECHS హాస్పిటల్ ఎదురు ఇండిపెండెంట్ 208 చ.గ. సౌత్‌ఫేస్ ఇల్లు అమ్మకమునకు కలదు. 95738 93789.

YETUKURU ROAD

గుంటూరు, సంగడిగుంట, లాంచెస్టర్‌రోడ్డు 160 చ||గ|| నార్త్ వెస్ట్ కార్నర్, గ్రౌండ్ 2 పోర్షన్స్, 1st & 2nd ఫస్ట్ డూప్లెక్స్ ఇల్లు అమ్మకానికి కలదు. 9866026326.

GENERAL

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు.✆ 9177644898, 7093321399.

గుంటూరు, చుట్టుగుంట VIP రోడ్ చివర, భవానిపురంలో 120 చ||గ|| వెస్ట్ ఫేస్ ఇండివిడ్యువల్ హౌస్ రెడీ టు ఆక్యుపై. 67 ల|| 9848331042.

బిల్డింగ్ అమ్మకము
9BHK
3 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకానికి ఉన్నది
(ప్రతీ ఫ్లోర్ ఒక 3BHK కలదు)
కంకిపాడు దగ్గరలో
విజయవాడ - బందరు హైవేకి 1 కిలో మీ. దూరంలో కంకిపాడు నుండి ఎయిర్‌పోర్టుకు వెళ్ళేరోడ్డులో
ధర: కోటి 80 లక్షలు
3 ఫ్లోర్స్‌కు కప్‌బోర్డ్స్ & ఇంటీరియర్ మీకు నచ్చిన విధముగా చేసి ఇవ్వబడును
906 3456 379
984 9247 554

గుంటూరులో ఇల్లు, స్థలాలు, పొలాలు అమ్మాలన్నా, కొనాలన్నా (30 సం||ల అనుభవం) పాల బూత్ మస్తాన్‌వలి కారుమూరి హాస్పటల్ ఎదురు కొత్తపేట. ✆ 98666 68822.

గుంటూరు సిటీ, కొత్తపేట, విజయటాకీస్ వెనుకవైపు సందులో 107 గజాలు స్థలము, 3 అంతస్తుల భవనము అమ్మబడును. ✆ 9849302422.

పెదపలకలూరులో విజ్ఞాన్ కాలేజి దగ్గర వెంకటరామనగర్‌లో 93 చ.గ. E/F, ప్లాన్, బోర్, 30అ.ల రోడ్డు G+1 ఇల్లు అమ్మకం. 8500515344, 9676705681.

పాతగుంటూరులో నాలుగు స్టేర్లు బిల్డింగ్ అమ్మబడును. నెలకు 60 వేలు అద్దె వచ్చును. డైరెక్ట్ పార్టీ సంప్ర|| నో బ్రోకర్స్ సెల్ 78933 54446.

పెదపలకలూరు రోడ్, కళ్యాణ్ నగర్ 73 గ|| తూర్పు ఫేస్ హాస్టల్ / గెస్ట్ రూమ్స్‌కి అనువైన, 5B/R, డూప్లెక్స్ ఇల్లు అద్దెకు/ అమ్మకం. 93487 71888.

LAND FOR SALE

SATTENAPALLI

సత్తెనపల్లి-నర్సరావుపేట రోడ్లో ముప్పాళ్ళ, ఇసప్పాలెం మధ్య పొలాలు & స్థలాలు అమ్మదలచినవారు సంప్రదించండి. 7660808789, 6300603787.

GENERAL

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేస్-1, భాష్యం సుధక్యాంపస్ వెనుక 3500చ||గ|| ఉత్తర ఈశాన్యం 33 అ||రోడ్డు, ప|| 30 అ||రోడ్డు గలదు. గజం 32K స్థలం అమ్మకం. ✆:7995759911.

కంకటపాలెం మెయిన్ రోడ్ సైడ్ బాపట్ల, బిపిసిఎల్ పెట్రోల్ పంప్ దగ్గర 55 సెంట్లు, 35 సెంట్లు, భూమి అమ్మకానికి ఫోన్ నంబర్: 9553322091, 9553322081

పేరేచర్ల అమీనాబాద్ గ్రామం, కొండవీడు రోడ్డు, మంచినీటి బోరు, ఫెన్సింగ్‌తో 2 ఎకరాలు అమ్మకం. 60అ" రోడ్డు (ప్రకృతి వనం దగ్గర). ✆ 73309 16499.

PLOT FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు, అమరావతిరోడ్, కొండయ్యకాలనీ 2వ లైన్, 60 గ|| రేకుల ఇల్లు & లాం, చలపతి కాలేజీ దగ్గర స్థలం& హైవే సాక్షి ఆఫీస్ పక్కన(పల్లవి సుధా)లో 1 B/R ఫ్లాట్ అమ్మకం. 9885931852, 7207348886.

MANGALAGIRI

అమ్మకానికి ప్లాట్లు- మారుతీ నగర్, నవలూరు, మంగళగిరి. 432 చ.గ.లు. క్లియర్ టైటిల్. సంప్రదించండి: 9963889783, 7032806709.

మంగళగిరి NH-16కి DGP ఆఫీసుకి, AIMSకి మరియు ఫ్యూచర్ సిటీలో open plots అమ్మకమునకు కలవు. సంప్ర ✆ 99852 39383.

INNER RING ROAD

ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేస్-1 అతిదగ్గరలో సాయినాథ్ కాలనీ 2వలైన్ నార్త్‌ఫేస్ 30" రోడ్డు గల 277చ.గ. ఖాళీస్థలము కలదు. చ.గ. 54,000. ✆ 9849351256.

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేస్-2లో గాయత్రీనగర్‌లో పడమరఫేస్ కలిగిన 360 గజాల స్థలం అమ్మబడును. డైరెక్ట్ నెంబరు: 63058 74799.

TENALI

తెనాలి - అమరావతి (UDA) ప్లాట్స్ నందు 192.50 చ.గ. నార్త్ వెస్ట్ కార్నర్ ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 94918 39989.

GENERAL

500/800 sq.yds, main road/NH facing, four side road, CRDA approved, near to Westbypass, Mayuri techpark, Chinakakani. Contact: 9014458976.

CRDA approved East gated plot sale Vertex Capital namburu, Amaravati 28000/-yard 8978282072 Watsup owner.

తెనాలి, బుర్రిపాలెం రోడ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా, చ.గ 180, రూ. 17000, 9491626027 సంప్రదించండి.

స్పెషల్ ఆఫర్ GNT- VJA రోడ్డు Nh-16 కి దగ్గరగా నంబూరులో CRDA LP No. 129/25 ప్లాట్స్‌కలవు. బ్యాంక్ లోన్& స్పాట్ రిజిస్ట్రేషన్. 8686562888.

గుంటూరు శ్యామలానగర్ 11వ లైనులో 204 చ||గ|| ప్లాటు (ఉత్తరం ఫేసింగ్) అమ్మకమునకు కలదు. కావలసిన వారు సంప్రదించగలరు. ✆ 98401 52955.

గుంటూరు సిటి 1500 చ||గ|| E/F ప్లాట్ సేల్. గోరంట్ల, ఆదిత్రి యెల్లోరా ప్రక్కన, శిల్పారామం, అమరావతి రోడ్డుకు 1km, గ. Rs.16000. ✆87908 94569.

గుంటూరులో వెంచర్, RTO ఆఫీస్ నుండి 6 కి.మీ., 40 అ||రోడ్ ఆనుకొని దామరపల్లిలో తారు రోడ్డు, డ్రైనేజ్, ప్రహరీ. చ||గ|| రూ. 11000/-. స్పా.ఠి. 8317528192.

216 చ||గ|| (కొ|| వెడల్పు 36 X లోతు 54) తూర్పు ఫేస్ స్థలము శ్యామలానగర్ 14వ లైన్ నందు అమ్మకానికి కలదు. 98489 95914.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Main showroom space mezzanine floor 6500 sft with rent in upcoming biggest mall for sale. Call: 9573454266

SHOP FOR SALE

GENERAL

243 sq.ft shop in upcoming biggest mall in guntur for sale with immediate 25000/- Rent. Call: 9573454266

LEASE

GENERAL

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ||గ||లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం|| 9848531544. bit.ly/4rMldEv

గుంటూరు విజయవాడ National హైవే పక్కన సర్వీస్ రోడ్‌లో కాకాని గుడి దగ్గర ఎండోమెంట్స్ office పక్కన అర ఎకరం కార్ showrooms మరియు కంపెనీ గోడౌన్ కొరకు కలదు కాంటాక్ట్ నెంబర్: 9849827022

PROPERTY FOR SALE

GENERAL

Site with House is for sale 229.8/9 Sq Yds west facing site at D.No 5-16-1 Brodipet 2/15, Guntur. Site size: 28X73 Ft. Ph No:70935 06668.

గుంటూరు, అరండల్‌పేట 17 వ లైన్, మెయిన్ రోడ్ దగ్గర, GF, FF & SHOP 166.66 చ|| గ|| (25 60) నార్త్ ఫేసింగ్ ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం. ✆ 9948430214, 9704848587

AGRICULTURE LANDS

GENERAL

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

TO LET

Office Premises is available in Sailok Complex 1st Floor at 6/1 Arundelpet, Guntur with fecilities of Ac, Lift & Both Room, Contact, Cell: 92484 94407.

గుంటూరు-నల్లచెరువు బొమ్మల సెంటర్ దగ్గర, 8000అడుగుల గోడౌన్ మొత్తంగా కాని విడివిడిగా కాని అద్దెకు కలదు. Ph: 9866315903, 9866315913.

గుంటూరు నగరంపాలెం - 1వ లైను మూడు బొమ్మల సెంటర్ ఎదురు సందులో 2BHK ఇళ్ళు అద్దెకు కలదు. @ 63019 63337, 77020 65426.

IJM రెయిన్‌ట్రీపార్క్‌లో 5B/R లగ్జరీ ట్రిప్లెక్స్ విల్లా అద్దెకు. విశాలమైన లేఔట్, ప్రైవేట్ టెర్రస్ 24x7 భద్రత, NH5,నంబూరుVJA-GNT హైవే. 77024 75525

గుంటూరు అరండల్‌పేట 15/2-3లో ఫస్ట్‌ఫ్లోర్‌లో 3 పెద్దగదులు, 1చిన్నగది, కిచెన్ అటాచ్డ్ బాత్‌రూమ్, ఫ్యామిలీస్ /ఆఫీసులకు అద్దెకు కలదు. సంప్ర|| 98852 22462.

పాతపట్టాభిపురం 1వ లైనులోఉన్న కుందన అపార్ట్మెంట్స్ 2BHK అపార్ట్మెంట్ No: 402 అద్దెకు ఇవ్వబడును. AC, లిఫ్ట్, జనరేటర్, సం|| 9248494407.

COMMERCIAL

GNT Brodipet 4/18 Sri Guru Raghavendra Complex 2 Floors Commercial Space Rent with lift facility each floor 1350Sft. Ideal for coaching center,Hospitals,Office Space, banks. 9884584181.

GNT Gujjanagundla Opp: Current Office 1500S.Ft. full Furnished IT-Office with Cubicles for RENT / LEASE for Offices, 8309314773.

గుంటూరు అరండల్‌పేట 10వలైన్ స్వగృహ ఫుడ్స్ ప్రక్కన 1st ఫ్లోర్ 1400 sft ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 96665 57718, 79894 29984.

కొత్తపేట, యడవల్లి వారి వీధి, డాక్టర్స్ ప్లాజా దగ్గర, G+3 కొత్తబిల్డింగ్ అద్దెకు / లీజు ప్రాతిపదికన ఇవ్వబడును. ఒక్కొక్క ఫ్లోర్ 2076 చ.అ. ఫోన్: 98491 27290.

సత్తెనపల్లిటౌన్ SBIమెయిన్ బ్రాంచ్ ప్రక్కన కొండారెడ్డి హాస్పిటల్ ఎదురు G+3 కొత్తబిల్డింగ్ బ్యాంకులకు, హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు అద్దెకుకలదు. ✆99490 69611.

గుంటూరు - అమరావతి మెయిన్‌రోడ్‌లో మోతడక గ్రామంలో రోడ్డుకు ప్రక్కన 18 సెంట్లలో ఉన్న బిల్డింగ్ కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు. ✆ 94928 11622.

GNT - అరండల్‌పేట 6/1లో సాయి లోక్ కాంప్లెక్స్ 4th ఫ్లోర్, 300 చ||అ|| విస్తీర్ణం కలిగిన గది ఆఫీసులకు అద్దెకు కలదు. Ph: 63050 71050.

గుంటూరు, అమరావతి రోడ్ నగరాలు 1లైను, బిల్డింగ్ 2100 Sft, 2 హాల్స్, 4 రూమ్స్, కార్ పార్కింగ్‌తో బ్యాంక్, హాస్పిటల్స్ అద్దెకు. 92464 86559.

ATTENTION BANKERS !!
Commercial Building G+3 Floors 1500 sq ft each at a Prime Location is available for Rent to
Nationalised Banks, Co-operative Banks, Financial Institutions, Insurance Companies only.
3/3, Ashok Nagar, Lakshmipuram, Guntur.
9948873748, 9397085958.

WANTED

400 to 600S.ft గల గ్రౌండ్‌ఫ్లోర్ షాపు, లక్ష్మీపురం మెయిన్‌రోడ్డు, బ్రాన్ రోడ్స్, బృందావన్ గార్డెన్స్ Main రోడ్డుపై అద్దెకు కావలెను.సంప్ర ✆9533430709

JOBS

MR Constructions Pvt. Ltd., Guntur Required Marketing Executives, either Freshers or Experienced to Field / Marketing Work. Education: Any qualifications, Salary + TA & DA + Incentives. Two Wheeler preferred. Attend to Interviews From 15th to 22nd February. Call on 92475 63500.

Wanted Accountant Q: Graduate / CA or CMA Inter with experience of Accounts in Tally and Having MS Excel, word knowledge to work at Coldstorage &Chillies business at Guntur. ✆:9394152990.

Mirchi Godown Supervisor. Must have Mirchi related Experience & Bike. Call: 9032431999.

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

Reputed Putty Manufacturing Industry, Near Naidupet, Tirupati Dt. Requires 1.Chemist 3Numbers (B.Sc. or M.Sc.) 2.Mechanical Fitters 2Members, 3.Supervisor 8Members, Any Degree, Min. Computer Knowledge and Comm. Skills, 4.Plant Head 10-15 Yrs. Experience in Cement&Grinding Putty, 5.Forklift Driver -1 Number, 6. Mechanical Stores Incharge 1Number. Exp.3 to 5 Years, 7. Mechanical Engineer 1Number. Exp- 3 to 5 Years ✆ 91107 86113, 98660 13723. Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

Lakshmi Spares Corporation Vijayawada. Authorised Dealer for Atlas Copco Air Compressors. Wanted: Service Engineers, Qul: B.Tech / Diploma, Location: Krishna, Guntur & Prakasam Districts. Note:Complete Field Work. Please send your Resumes to Mail Id: hr.lakshmispares@gmail.com ✆ 9032574443

Wanted Marketing Executive for Alpha Blue Technologies (Manufacturer of LED Lights). Qua: any Degree (Fresher), Job Loc: Guntur, Vijayawada. ✆ 97030 75554.

TATA Group Company: Opportunity Full Time / Part Time, Age: 40, Q:10th, Monthly Income 50K, for details Contact: 99635 59507.

Wanted Computer Operator Nagarjuna Academy for CA Brodipet 6/2 Guntur. Contact: 74164 20952.

Wanted Hostel Wardens (Male/ Female) & Floor Incharge in SIMS Group of Institutions Hostels, Qualification - Degree. Contact No. 9701666645 & 6304777593.

గుంటూరు, నర్సరావుపేట, తెనాలి, ప్రత్తిపాడు సోలార్ ప్రాజెక్ట్స్ నందు పనిచేయుటకు టెలికాలర్స్(F), ఫీల్డ్‌స్టాఫ్, సోలార్ టెక్నీషియన్స్ కావలెను. ✆ 79977 04999, 99124 21539.

నిడమర్రు, మంగళగిరిటౌన్ ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు సీనియర్ మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. మంత్లీ మెయింటెనెన్స్ & కమీషన్. ✆ 99899 99057.

నరసరావుపేటలో ఒక వ్యక్తికి వంటమనిషి కావలెను. 45 సం||లోపు, వైశ్యులు, బ్రాహ్మణులు స్త్రీలు మాత్రమే కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ✆: 98486 34409.

గుంటూరు టౌన్‌లో కోడిగుడ్ల షాపు నందు క్యాషియర్, కోళ్ళఫారం నందు ఎలక్ట్రీషియన్, వ్యాన్ డ్రైవర్, సూపర్‌వైజర్స్ కావలెను. నెం: 38, NTR స్టేడియం, బృందావన్ గార్డెన్స్, గుంటూరు-7. సం: 9346227777.

గుంటూరు సిరి స్వీట్స్ షాపు నందు ఆటో నడుపుటకు డ్రైవర్లు కావలెను. జీతం: 15000 - 20000. Ph. No. 9347166699.

గుంటూరు సిరి స్వీట్స్ షాపు నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ / బాయ్స్ కావలెను. Q: 10th P/F, జీతం: 10K - 20K అర్హతను బట్టి. ✆ 93471 66699.

గుంటూరు పరిధిలోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలో పనిచేయుటకు 10th / Inter చదివిన ఫుల్ టైం లేడీ వార్డెన్ కావలెను. & Degree చదివిన DTP cum Cleark (Male) కావలెను. ✆93944 47117, 92477 45046.

మంగళగిరిలో ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు నర్సులు, OT టెక్నీషియన్లు, ఆయాలు, ICU స్టాఫ్, రిసెప్షనిస్టు కావలెను. ✆ 94418 38083.

అకౌంటెంట్ (M/F) కావలెను. తెనాలిలోని ప్రముఖ జ్యూయలరీ షాపు కొరకు Tallyలో అనుభవం ఉన్నవారు మాత్రమే సంప్ర|| ✆ 98665 57722.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్(50), టెలీకాలర్స్ (10), DDOలు (10) కావలెను. ✆ 78010 32689.

ప్రముఖ L.G. సర్వీస్ సెంటర్, ఏ.టి.అగ్రహారం నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ & టెలికాలర్స్ కావలెను. ✆ 97013 63586, 93812 32909.

అశోక్ లేలాండ్ వెహికల్స్ కోసం 3 డ్రైవర్లు కావలెను. 3 సం|| అనుభవం ఉండాలి. వివరాలకు సంప్ర: 74166 89935.

ప్రముఖ కంపెనీకి తెనాలి, బాపట్ల, చీరాల, ప్రత్తిపాడు, తాడికొండ, మంగళగిరి, సత్తెనపల్లి, పెదకూరపాడు, మాచర్ల, చిలకలూరిపేట, గురజాల మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం, ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ బత్యాలు. సం|| 79970 18666.

ప్రముఖ సోలార్ కంపెనీ ఆఫీసు నందు పని చేయుటకు టెలికాలర్, కంప్యూటర్ ఆపరేటర్ (లేడీస్) కావలెను. సంప్ర|| 79970 18666.

ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ / MKTG Exe. కావలెను. సంప్ర|| శ్రీవర్ధనీ విద్యాసంస్థలు, 2/6 బ్రాడీపేట, Gnt. ✆94402 14612.

గుంటూరు లక్ష్మీపురంలోని ప్రముఖ దంత వైద్యశాలలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్లీనింగ్‌స్టాఫ్. జీతం: 12 నుంచి 15000, వయస్సు: 30 సం||లోపు. గుంటూరు టూ టౌన్‌వారు కావలెను. 85008 08778.

Marvin Lifts Pvt.Ltdలో పనిచేయుటకు హెల్పర్స్ Q: ITI, జీ:15K to 20K. అకౌంటెంట్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ Q: డిగ్రీ. జీ: 22K to25K కావలెను. ✆ 98859 14999

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K to 20K. ✆96404 00073, 98485 71888.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్స్ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలీ కాలర్స్, PRO's మరియు అనుభవం కలిగిన మార్కెటింగ్ సిబ్బంది వెంటనే కావలెను. 9347309332.

గుంటూరులోని ప్రముఖ సంస్థ వారికి అకౌంటెంట్స్-2, మార్కెటింగ్ (M/F) లీడర్స్-50 కావలెను. హౌస్ వైఫ్స్, ఫ్రెషర్స్‌కి ప్రాధాన్యత. సంప్ర: 89776 24599.

సీసీటీవీ కెమెరా ఫిట్టింగ్‌కి ఫ్రెషర్స్ కావలెను (ఫీల్డ్ వర్క్) శాలరీ 15000/ & etc- ఆఫీస్ (గుంటూరు & హైదరాబాద్). ✆ 9731722666, 9731567105

గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో బ్యాంకు వేల్యూవర్ ఆఫీసునందు వర్క్‌చేయుటకు DCE / ITI, Civil (M) అభ్యర్థులు కావలెను. C:9505799599.

గుంటూరు పెదకాకాని NH16 సర్వీసురోడ్‌లో పద్మావతి మోటార్‌హబ్ LLP నందు పనిచేయుటకు సర్వీస్ అడ్వైజర్, టెక్నికల్ అడ్వైజర్, సర్వీస్ ఎగ్జిక్యూటివ్స్, స్పేర్‌పార్ట్స్ ఇన్‌చార్జ్, HR/Admin, సీనియర్ టెక్నీషియన్స్, టెక్నీషియన్స్, అసిస్టెంట్స్, టెక్నీషియన్స్, బ్రేక్‌డౌన్ ఎగ్జిక్యూటివ్స్, ఎలక్ట్రీషియన్స్, స్పేర్‌స్పార్ట్ ప్యాకింగ్, సెక్యూరిటీస్ కావలెను. సంప్ర|| 94418 83418, 82976 99786.

గుంటూరులోని ప్రముఖ Elite Infra రియల్‌ఎస్టేట్ సంస్థ నందు ప్లాట్స్ మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ, సొంత టూ వీలర్ కలిగి ఉండాలి. జీతం: రూ.25000/-, ఇన్సెంటివ్స్. ✆ 77997 52299, 98490 75371.

GNT శంకర్ కంటి ఆస్పత్రి దగ్గర సైట్‌లో (జీతం: 14K) & మంగళగిరి దగ్గర కన్‌స్ట్రక్షన్ సైట్‌లో సె||గార్డ్స్ కావలెను. 12 గం|| డ్యూటీ, రూం+భోజనం ఫ్రీ. ✆ 93911 11702.

గుంటూరు కృష్ణమహల్ థియేటర్ ఎదురు శుభంరెసిడెన్సీలాడ్జిలో పనిచేయుటకు రిసెప్షన్ మేనేజర్‌గా లోకల్‌వారు మాత్రమే కావలెను. జీతం13000 సం.7794946666.

గుంటూరు సిటీలోని ఆఫీసులో పనిచేయుటకు ఆర్యవైశ్య యువకుడు కావలెను. లోకల్స్ మాత్రమే. వ:18-30 సం.ల లోపు, జీతం: 10-15 వేలు. సంప్ర|| 93900 61290.

ZIPTY APP నందు పనిచేయుటకు బ్రాండ్ ప్రమోటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, హౌస్ కీపింగ్ స్టాఫ్ కావలెను. (P/F) టైం. ఆకర్షణీయమైన జీతం కలదు. సెల్ 90103 03088.

గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పనిచేయుటకు సీనియర్ ఫ్లోర్‌మేనేజర్, వెయిటర్స్, మోరిపనివారు, దోశమాస్టర్ మరియు ఆల్‌రౌండ్‌మాస్టర్ కావలెను. ✆ 6305054647.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు 5 సం||ల కనీస అనుభవంకల్గిన సైట్ సూపర్‌వైజర్ కావలెను. నగర పరిధిలో నివసించే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్: 91338 30555.

గుంటూరులోని ప్రముఖ సంస్థలో పార్టుటైం/ఫుల్‌టైంగా మార్కెటింగ్ పనిచేసుకొనుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరాలకు సెల్ 9491338813.

పెదకాకాని మం. వెనిగండ్లలో ప్రముఖ మినరల్ వాటర్ బాటిల్స్ డిస్ట్రిబ్యూషన్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, 3&4 వీలర్ ఆటోడ్రైవర్ కావలెను. Ph.93819 86011, 90105 41312.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

TALLY వచ్చిన అకౌంటెంట్స్ (Male) కావలెను. కంప్యూటర్ నాలెడ్జ్ ఉండాలి. ✆ : 83092 06288, 90305 83240, 83175 62640.

శ్రీ రవి మెడికల్స్ 4/1 అరండల్‌పేట గుంటూరు మెడికల్ షాపులో అనుభవంగల కంప్యూటర్ ఆపరేటర్ (M) మందుల షాపులో పనిచేసిన వారు కావలెను. 0863 2233941, 9246779511.

GNT & VIJ అడ్వకేట్‌ఆఫీసులో బ్యాంక్‌వర్క్ పనిచేయుటకు "ఫీల్డ్‌వర్క్ ఎంప్లాయిస్ (M)" అనుభవంగల టైపిస్ట్(M/F) కావలెను. అ:డిగ్రీ (E.M) ✆6300404861.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను / పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

గుంటూరు, హౌసింగ్ బోర్డు మామిడి కళ్యాణమండపం నందు గుమస్తా కావలెను. వయస్సు: 30 సం|| - 40 సం||లోపు ఉ|| 9గం|| తరువాత సంప్ర|| 94414 35555.

గుంటూరు సిటీలో ప్రముఖ ఆఫీస్ మెయింటెనెన్స్ చేయడానికి మంచి వాగ్దాటి కలిగిన 40 నుండి 60 ఏళ్ళ మధ్య వయస్సున్న మహిళా అభ్యర్థిని కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 94412 75534, 99490 54914.

గుంటూరు అమ్మప్రాణదానం గ్యాస్ట్రో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో పనిచేయుటకు ఆయాలు, ANM, GNM నర్సులు, కాంపౌండర్లు, B.ఫార్మసీ, D.ఫార్మసీ, ఫార్మా-డి, న్యూట్రిషన్ చదివిన వారు కావలెను. 95733 99265.

తెనాలి సుల్తానాబాద్ ప్రముఖ అప్పడాల కంపెనీకి గుమస్తా కావలెను. 12వేలు జీతం. ఆదివారం 1/2 డే 8 AM-8 PM లోకల్ వారికి మాత్రమే. ✆: 7416061666.

(1) సీనియర్ సేల్స్ ఇంజినీర్స్/సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ డిగ్రీ/డిప్లొమా/ITI (2) సీనియర్ సర్వీస్ ఇంజినీర్స్& సర్వీస్ టెక్నీషియన్స్ ఎలక్ట్రికల్/మెకానికల్ నందు డిగ్రీ/ డిప్లొమా/ ITI కనీస అనుభవంగల వారు/ ఫ్రెషర్స్ ప్రముఖ ఎయిర్ కంప్రెషర్స్ కంపెనీ వారికి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాలలో పనిచేయుటకు కావలెను. 9848113083, మెయిల్: coastguru@gmail.com

ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు టెలికాలర్స్ అనుభవంగల వారు కావలెను. జీతము: 15k to 20k. కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికెట్ ఉన్నారికి ప్రాధాన్యత కలదు. జీతము:20k, సంప్రదించగలరు. ఫోన్ నెంబర్స్: 8919080894, 8309132382.

జయలక్ష్మి హోండా టూవీలర్ షోరూం గుంటూరు నందు పనిచేయుటకు సేల్స్ బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, Sr.అకౌంటెంట్స్, Jr.అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సర్వీస్ అడ్వయిజర్స్, PDI ఇంచార్జ్, PDI మెకానిక్స్, మెకానిక్స్ కావలెను. 96144 55555, 91526 55555.

మార్కెటింగ్ చేయుటకు ఇంగ్లీష్ చదవ గలిగిన ఆర్యవైశ్య యువకుడు కావలెను. జీతం: 12000/18000లు ఆఫీసులో all వర్కు చేయవలెను. Ph 9390061290.

WANTED JOB

15సం||కు పైగా ప్రముఖ యాడ్ ఏజెన్సీలో షెడ్యూలింగ్ విభాగంలో మీడియా మేనేజర్‌గా పనిచేసిన నాకు మీడిగా రంగంలో జాబ్ కావలెను. ✆ 94947 05227.

FACULTY/ TEACHERS

A Reputed School at Suryapet & Hyd Requires Qualified Exp Teachers for the Following Subjects: Maths, Physics, Chemistry, Biology, English, Computer Operator. Interview Dt: 21/02/26. Venue: Suryapet. Ph: 8019676724.

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 92929 59527, 96400 54074

SECURITY GUARDS

గుంటూరులోని ఆనంద నిలయం అపార్టుమెంట్‌లో పనిచేయుటకు నైట్ వాచ్‌మెన్ కావలెను. ✆ 63023 98091, 99592 26953

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

బిల్‌గేట్స్ పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

సిద్ధమవుతున్న వేదిక

తాడేపల్లి, న్యూస్‌టుడే: మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్ ఈ నెల 16న సీఎం చంద్రబాబుతో కలిసి ఉండవల్లిలోని వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను ఎస్పీ వకుళ్‌జిందల్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. సమావేశ వేదిక, సీసీ కెమెరాల అమరిక, యాక్సెస్ కంట్రోల్ పాయింట్లు, ట్రాఫిక్ నియంత్రణ, బారికేడ్ల ఏర్పాటు తదితరాలపై సమీక్షించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందన: ప్రత్తిపాడు: ప్రత్తిపాడులోని చినకొండ్రుపాడు రోడ్డులో కాల్వలు పూడిక తీయించాలని స్థానికులు మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా డిప్యూటీ ఎంపీడీవో షేక్.ఆదాం షఫీ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పారిశుద్ధ్య కార్మికులతో కాల్వలు పూడిక తీయించారు. ✦ గొట్టిపాడులో ప్రధాన రహదారి వెంట చెత్త, వ్యర్థాలు తొలగించాలని స్థానికులు డిప్యూటీ ఎంపీడీవో షేక్.ఆదాం షఫీని కోరగా.. స్పందించి శుభ్రం చేయించారు.

అథ్లెటిక్స్‌లో సత్తా

పెదనందిపాడు, న్యూస్‌టుడే: నాగులపాడుకు చెందిన ఎన్. నాగరమణేశ్వరి మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటారు. మూడు కిలోమీటర్ల నడక పందెం విభాగంలో బంగారు పతకం సాధించారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి నుంచి పతకం, ప్రశంసాపత్రం అందుకున్నారు.

బంగారు పతకం అందుకుంటున్న నాగరమణేశ్వరి

పెదనందిపాడులో..

శివరాత్రి వేడుకలకు ముస్తాబు

న్యూస్‌టుడే బృందం: మంగళగిరి, తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల వ్యాప్తంగా ఆదివారం శివరాత్రి పూజల నిర్వహణకు ఆయా శైవక్షేత్రాలు సిద్ధమయ్యాయి. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు అన్నదానాలు నిర్వహించేందుకు ఆయా కమిటీల సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఆత్మీయ పలకరింపు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ఉండవల్లిలోని నివాసంలో శనివారం మంత్రి నారా లోకేశ్ ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.బూర్ల రామాంజనేయులు, ఆయన సతీమణి జయమ్మ, మనమరాళ్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వారికి మంగళగిరి చేనేత వస్త్రాలను బహూకరించారు.

ప్రయాణం సాగేలా.. ప్రమాదాలు తప్పేలా..

ఉండవల్లి-మంగళగిరి రహదారి విస్తరణకు చర్యలు

ఆధునికీకరించనున్న రోడ్డు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: ఉండవల్లి కూడలి నుంచి మంగళగిరి వరకు ఉన్న ప్రధాన రహదారి విస్తరణకు అధికార యంత్రాంగం ప్రతిపాదనలు చేస్తోంది. రాజధాని అమరావతి నుంచి 16వ నంబర్ జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ నిర్మితమవుతున్న రహదారులు ఈ మార్గాన్ని దాటుకుని వెళ్లాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే సీతానగరం, ఉండవల్లి కూడలి, ముగ్గురోడ్డు, డాన్‌బాస్కో కూడళ్లను అభివృద్ధి చేస్తున్నారు. విజయవాడను కలిపే మంగళగిరి ప్రధాన రహదారిలో వాహన రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ఈ మార్గాన్ని విస్తరించాలని సంకల్పించారు. తాడేపల్లి కేఎల్‌రావు కాలనీ వద్ద రాజధాని నుంచి వచ్చే సీడ్ యాక్సెస్ రోడ్డు కృష్ణా పశ్చిమ డెల్టా కాలువపై నుంచి పాత జాతీయ రహదారిని కలుస్తుంది. అటు వైపు నుంచి వచ్చే వాహనాలు ఉండవల్లి, మంగళగిరి రోడ్డులో కలుస్తాయి. ఫలితంగా రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నారు. పాత జాతీయ రహదారి ప్రస్తుతం ర.భ శాఖ పరిధిలో ఉంది. కానీ నిర్వహణను మాత్రం మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ మార్గాన్ని తమకు కేటాయించాలని నగరపాలక అధికారులు ప్రతిపాదన పంపనున్నారు.

సిగ్నలింగ్ విధానం..

మంగళగిరిలో రోజురోజుకు పెరుగుతున్న వాహన రద్దీతో అక్కడక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిని నివారించేందుకు నగరంలో సిగ్నలింగ్ విధానం తీసుకు రావాలని నగరపాలక అధికారులు భావిస్తున్నారు. ప్రధానంగా ఎన్నారై కూడలి నుంచి ఎయిమ్స్ వరకు ఉన్న గౌతమబుద్ధా రోడ్డులోని రహదారి బంగ్లా, అంబేడ్కర్ కూడలి, బస్టాండ్ సెంటర్, పాతబస్టాండ్ కూడలి, ఆటోనగర్ సెంటర్, కాళీమాత ఆలయ జంక్షన్లలో సిగ్నల్ లైట్లు ఏర్పాటుకు నగరపాలక అధికారులు పనులు చేపట్టారు. తాడేపల్లి, మంగళగిరి నగరంలో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని వాహనాల రాకపోకలు సాఫీగా సాగేలా మంత్రి నారా లోకేశ్ సూచనలు మేరకు అధికార యంత్రాంగం ఈ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది.

తెనాలి రోడ్డులో పైవంతెనకు ప్రతిపాదన

అభివృద్ధి పనులకు తొలగనున్న అడ్డంకులు

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి గౌతమబుద్ధా రోడ్డు నుంచి రాజీవ్ సెంటర్ వరకు ఉన్న తెనాలి రోడ్డు 60అడుగుల విస్తరణకు ఉన్న ఆటంకాలను అధిగమించేందుకు ఆయా మార్గంలో పైవంతెన (ఎలివేటెడ్ బ్రిడ్జి) నిర్మాణానికి మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ ప్రతిపాదన తీసుకొచ్చింది. ఇందుకు అవసరమైన వంతెన నమూనా రూపొందించింది. శనివారం నగరపాలక కార్యాలయంలో కమిషనర్ అలీంబాషా ఆయా వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గౌతమబుద్ధా రోడ్డు నుంచి 16వ నంబర్ జాతీయ రహదారిని కలిపేందుకు సరైన మార్గం లేకపోవడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్న నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో తెనాలి రోడ్డును 60 అడుగుల మేర విస్తరించాలని సంకల్పించామన్నారు. ఇందుకు అవసరమైన రూ.16.96 కోట్లు నిధులకు పరిపాలన అనుమతి లభించింది. కాగా, ఆ మార్గంలో ముస్లింలకు చెందిన శ్మశానవాటిక ఉండడంతో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో పిల్లర్లు ఏర్పాటు చేసి ఎలివేటెడ్ బ్రిడ్జిని నిర్మించాలని నిర్ణయించామన్నారు. గౌతమ బుద్ధా రోడ్డు నుంచి ఆంజనేయస్వామి మిద్దె కూడలి వరకు ఈ వంతెన 60 అడుగుల వెడల్పు, అయిదడుగుల ఎత్తులో 50.20 మీటర్ల మేర నిర్మితమవుతుందన్నారు. మిద్దెకూడలి నుంచి రాజీవ్ సెంటర్ వరకు 60అడుగుల రోడ్డు 670 మీటర్లు వెళుతుందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ లైన్లు, గ్యాస్‌పైపులైను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఆయా పనుల నిమిత్తం సుమారు రూ.30 కోట్ల నిధులు అవసరమవుతాయన్నారు. ఈ రోడ్డు విస్తరణ పూర్తయితే జాతీయ రహదారికి గౌతమ బుద్ధా రోడ్డు అనుసంధానం అవుతుంది. ఫలితంగా నగరంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని కమిషనర్ వివరించారు.

వంతెన నమూనా

మార్మోగిన శివనామ స్మరణ

వింజనంపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: వింజనంపాడు సహస్రాంబిక సమేత సహస్ర లింగేశ్వరుని ఆలయంలో నటరాజ స్వామి, సహస్ర లింగేశ్వరస్వామి వార్ల పంచలోహ విగ్రహాల ఆవిష్కరణలు శనివారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఇందులో భాగంగా రుద్రాభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం జరిగింది. శివ నామస్మరణతో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే బూర్ల స్వామివార్లను దర్శించుకున్నారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నూతనంగా ప్రతిష్ఠించిన నటరాజస్వామి విగ్రహం

దామోదరం సంజీవయ్య సేవలు నిరుపమానం

మంగళగిరి, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు నిరుపమానమని పలువురు వక్తలు కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా శనివారం మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌లో కమాండెంట్ నగేష్‌బాబు, అసిస్టెంట్ కమాండెంట్ రవి, వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొరపాటి సుబ్బారావు తదితరులు సంజీవయ్య చిత్రపటాల వద్ద నివాళులర్పించారు.

మంగళగిరి: నివాళులర్పిస్తున్న దళిత నాయకులు

ఉత్సాహంగా.. ఉల్లాసంగా

మేడికొండూరు, న్యూస్‌టుడే: మేడికొండూరులో రత్నం ఉన్నత పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. విద్యార్థులు నృత్యం, పాటలతో సందడి చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన గుంటూరుకు చెందిన పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ అకడమిక్ డైరెక్టర్ లేళ్ల కృష్ణవేణి, వైద్యురాలు ఐశ్వర్య హాజరయ్యారు. పాఠశాల ఛైర్మన్ గుత్తా విశ్వేశ్వరావు, డైరెక్టర్ ముష్రత్ పఠాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటెల్ ఉన్నత పాఠశాలలో చిన్నారుల నృత్యం

మేడికొండూరు, న్యూస్‌టుడే: పేరేచర్ల ఇంటెల్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో గుంటూరుకు చెందిన గుండె వైద్య నిపుణులు ఇమ్మడిశెట్టి మారుతీ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చిన్నారులు చదువులో రాణించేందుకు పలు సూచనలు చేశారు. గతేడాది పది పరీక్షల్లో ప్రతిభ చాటిన వారికి జ్ఞాపికలు అందించారు. ప్రిన్సిపల్ రాణిజయకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమరావతికి నిధుల కేటాయింపుపై హర్షం

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి అభివృద్ధికి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.6 వేల కోట్ల నిధులు కేటాయించడంపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు. వైకాపా ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేస్తే.. కూటమి హయాంలో సీఎం చంద్రబాబు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ

మేడికొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో సూర్యటెక్ (హైదరాబాద్) సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఈసీఈ విభాగానికి చెందిన 26 మంది కొలువులు సాధించారు. ఎంపికైన వారిని ప్రిన్సిపల్ సంజయ్, అకడమిక్ డైరెక్టర్ కోటా శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

చోరీల కలకలం

మేడికొండూరు, న్యూస్‌టుడే: మేడికొండూరు ప్రధాన రోడ్డు పక్కన శుక్రవారం అర్ధరాత్రి ఓ ప్రార్థన మందిరం, పేరేచర్ల అడ్డరోడ్డు వద్ద ఉన్న ఆలయంలో చోరీలు జరిగాయి. ఆయా చోట్ల హుండీలను పగలకొట్టి డబ్బులు ఎత్తుకెళ్లారు. ముఖానికి ముసుగులు ధరించిన బైక్‌పై వచ్చిన ఇద్దరు ఆడ, మగ వ్యక్తులు ఈ చోరీలకు పాల్పడినట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరిలోని భ్రమరాంబ సహిత శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల వేడుకలు జరుగుతున్నాయి. ఏడో రోజైన శనివారం స్వామివారు పొగడ వృక్ష వాహనంపై విహరించారు. కైంకర్యపరులుగా జంజనం ప్రసన్న కోటేశ్వరరావు వ్యవహరించారు. ✦ మహాశివరాత్రి రోజున భక్తులకు ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు, తాగునీటి వసతి, పూజలు వీక్షించేందుకు ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు ఈవో నామని గోపి, ఆలయ ఛైర్మన్ భోగి కోటేశ్వరరావు తెలిపారు. శనివారం వారు విలేకరులకు వివరాలు వెల్లడించారు.

నారసింహా.. పాహిమాం..

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దిగువ సన్నిధిలో శనివారం రాత్రి మండపంపై సహస్ర దీపాలంకరణ ఉత్సవము (ఊంజల్ సేవ) శనివారం నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ కోగంటి సునీల్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. కైంకర్యపరులుగా ఎన్.శివశంకరరాజు వ్యవహరించారు.

విద్యార్థులకు అన్నదానం

కొర్నెపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: కొర్నెపాడు జడ్పీ స్కూల్‌లో పాఠశాల నిర్మాణ దాత గ్రంధి లక్ష్మీనరసమ్మ జయంతిని పురస్కరించుకుని ఆమె కుటుంబ సభ్యులు విద్యార్థులకు శనివారం భోజనాలు సమకూర్చారు. ఈ కార్యక్రమాన్ని రైతునేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. హెచ్ఎం జి. శ్రీనివాసరావు, నేరెళ్ల సోములు తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు..

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాలలోని సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ బాలుర, బాలికల వసతిగృహాల విద్యార్థులకు శనివారం పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ ఇందిర వైద్య పరీక్షలు నిర్వహించారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత, పోషకాహార ప్రాధాన్యతను వివరించారు. వసతిగృహ సంక్షేమ అధికారి పూర్ణప్రసాద్, ఆరోగ్య సిబ్బంది వి.బుజ్జి, ప్రమీల, ఆశ కార్యకర్తలు విమల, సుకుమారి ఉన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
O.S. No. 148/2024
BETWEEN:
Sri. Donkada Gopala Krishna .. Plaintiff
AND:
Smt. Behara Chaitra Rani & 2 Others .... Defendants
To
Sri. Behara Vinay, S/o late Krishna Rao, aged 24 years, Junior Assistant, D.G.P. Office, Mangalagiri, Guntur District, A.P. .... Defendant No.2 (D-2)
NOTICE
Please take notice that the above suit i.e., O.S.148/2024 pending on the file of hon'ble Principal Junior Civil Judge, Vizianagaram, stands posted to 24/2/2026 for your appearance and on which date, you should appear before the above Court in person or through an Advocate and if fail to appear on that day at 10-30 AM., the matter will be heard and decided Exparte.
**As per the orders of the Honourable Court.
P. VENUGOPALA RAO
Advocate

ఇంకెన్నేళ్లు నిర్మిస్తారు..?

పాతమల్లాయపాలెంలో జల్‌జీవన్ మిషన్ పథకం కింద గత వైకాపా ప్రభుత్వ హయాంలో నీటి ట్యాంకు నిర్మాణ పనులు చేపట్టారు. దాదాపు నాలుగేళ్లు కావొస్తున్నా ఇంకా నిర్మాణం పూర్తికాలేదు. వేసవి నేపథ్యంలో త్వరితగతిన ట్యాంకును అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. - పాతమల్లాయపాలెం (ప్రత్తిపాడు), న్యూస్‌టుడే

తవ్వేసి.. వదిలేసి..

తాడికొండ నుంచి పరిమికి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. ఇటీవల మరమ్మతుల నిమిత్తం రోడ్డును జేసీబీతో తవ్వేశారు. దీంతో రాత్రి వేళల్లో రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పనులు వేగంగా పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు. - తాడికొండ, న్యూస్‌టుడే

సూచిక లేక.. ప్రమాదాలు ఆగక

ఫిరంగిపురం వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద ఉన్న డివైడర్ ప్రమాదకరంగా మారింది. ఎటువంటి సూచిక బోర్డులు లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో, తెల్లవారుజామున డ్రైవర్లు నిద్రమత్తులో డివైడర్‌ను ఢీకొంటున్నారు. అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - ఫిరంగిపురం న్యూస్‌టుడే

పొంచి ఉన్న ముప్పు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి పాత బస్టాండ్ సమీపంలోని మలుపు వద్ద సిమెంట్ దిమ్మ పడి ఉంది. రాత్రి సమయంలో దాన్ని గుర్తించలేక ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
RACPC, 28-1-52, కన్నావారితోట, గుంటూరు-522 004.ఫోన్: 0863-2337730
ఇ-మెయిల్: sbl.05256@sbl.co.ln సెల్: 98665 17989.
అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ జి.రాజు, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం: 98665 17989
ఆస్తి తనిఖీ కొరకు: 98666 13606
APPENDIX - IIA & IV-A (SEE PROVISO TO RULE 6(2) AND 8(6))
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
ది సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్‌యాక్ట్, 2002 స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారివారు ఋణగ్రహీత: శ్రీమతి తోటకూర జ్యోతి w/o శ్రీ తోటకూర వీరబాబు మరియు శ్రీ తోటకూర వీరబాబు (హామీదారు) s/o టి.వీరయ్యలు, వీరందరూ ఫ్లాట్ నెం. 102, పల్లవిసుధ రెసిడెన్సి, ఎస్‌హెచ్-5, అంకిరెడ్డిపాలెం, గుంటూరు-522 006 వాస్తవ్యుల నుండి తేది.06-09-2025 నాటికి చెల్లించవల్సిన బకాయి రూ.17,56,498/- (అక్షరాల పదిహేడు లక్షల యాభైఆరువేల నాలుగువందలతొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే)+ పైన పేర్కొన్న మొత్తం కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్ ఛార్జీలు మొదలగునవి వసూలు చేయు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనత తీసుకున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే", "ఏది ఎలా వుంటే అలానే", "అక్కడ ఏమి వున్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా పద్ధతి"పై తేది.17-03-2026న విక్రయించబడునని సూచించడమైనది.
షెడ్యూలు ఆస్థి వివరములు: శ్రీమతి తోటకూర జ్యోతికి చెందిన స్థిరాస్తుల యొక్క వివరణ: షెడ్యూలు-ఎ (స్థలం): గుంటూరు జిల్లా రిజిస్ట్రర్ - నల్లపాడు సబ్ రిజిస్ట్రేషన్ - న్యూగుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలిమిట్స్ పరిధి - అంకిరెడ్డిపాలెం గ్రామం డి.నెం. 747, 748 - 2477 చ.గజాలు లేదా 2071.01 చ.మీటర్ల విస్తీర్ణపు నివాసయోగ్యమైన స్థలం, విటిజిఎం వుడా విజయవాడ ఎల్‌పి ప్రకారం నెం.2/2008/జిఎన్‌టి, లేఅవుట్ అప్రూవ్‌డ్ ప్లాన్ ప్లాట్ నెం. 1 స్థలం మరియు అందులో నిర్మించబడిన "పల్లవిసుధ హైట్స్" అపార్ట్‌మెంట్స్. హద్దులు: తూర్పు: జి.శ్రీనివాసరావుకు చెందిన ఆస్తి మరియు వాగు పోరంబోకు : 197.50 అడుగులు, దక్షిణం: ఇతరులకు చెందిన భూమి - 131.90 అడుగులు, మరల తూర్పు: మన్నవ నాగేశ్వరరావు మరియు ఇతరులకు చెందిన భూమి - 17.60 అడుగులు, పడమర : 40 అడుగుల వెడల్పు రోడ్డు - 47.90 అడుగులు, ఉత్తరం : తాడికొండ ఉమాశంకర్‌కు చెందిన ప్లాట్ నెం.2- 60.00 అడుగులు, మరల పడమర : ప్లాట్ నెం. 2-34.00 అడుగులు, ప్లాట్ నెం. 3-34 అడుగులు, ప్లాట్ నెం.4-34 అడుగులు, ప్లాట్ నెం. 5-34 అడుగులు, ప్లాట్ నెం. 6-902 అడుగులు (మొత్తం 145.20 అడుగులు) - 145.20 అడుగులు, మరల ఉత్తరం : ఇతరులకు చెందిన భూమి - 65.80 అడుగులు. షెడ్యూలు-బి (ఫ్లాట్) : పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్తియొక్క స్థలంలో 45.04 చ.గజాలు లేదా 37.65 చ.మీటర్ల విస్తీర్ణానికి అవిభాజ్యపు మరియు నిర్దిష్టపర్చబడని వాటా మరియు ఒక ఫ్లాట్ (టూబెడ్‌రూం) నెం. 102తో సదరు "పల్లవి సుధ హైట్స్" లోని గ్రౌండ్‌ఫ్లోర్ 1000 అడుగుల ప్లింత్‌ఏరియా (కామన్ ఏరియా మరియు పార్కింగ్ ఏరియాతో), అన్ని సౌకర్యాలు మరియు కామన్, ఉమ్మడిహక్కులతో, ఉపకరణాలు, బిగింపులపై హక్కులతో సహా. ఇది 16-12-2020 తేదినాటి సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 8166/2020 ద్వారా శ్రీమతి తోటకూర జ్యోతికి చెందినది. హద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: కామన్ కారిడార్, పడమర: ఓపెన్‌స్పేస్, ఉత్తరం: ఓపెన్‌టుస్కై మరియు మెట్లగది.
రిజర్వుధర : రూ. 20,88,000/- ధరావత్తు : రూ. 2,09,000/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం: 17-03-2026, సమయం: ఉ.గం.11.00 నుండి సా.గం.4.00 లవరకు.
(వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 నిమిషాల అపరిమిత పొడిగింపు కలదు)
ఆస్తి తనిఖీ చేసుకునే తేది మరియు సమయం : 16-02-2026 నుండి 15-03-2026 వరకు ఉ.గం. 10.00 నుండి సా.గం. 4.00ల మధ్య.
ఇ-వేలం యొక్క నియమనిబంధనలు:
1. అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ www.sbi.co.in/web/sbi-in-the news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి రిజిస్ట్రేషన్ ఇ.ఎమ్.డి వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి ఆలయన్స్ ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction.psb/bidder-registration & https://www.baanknet.com మరియు టోల్‌ఫ్రీ నెం. +91-8291220220, ఇ-మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
2. ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు/అదనపు స్టాంపు డ్యూటీ/ బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్టపరమైన/నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదరే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కోనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమచేసుకోవాలని సూచించడమైనది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.
తేది: 13-02-2026, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పశువైద్య శిబిరానికి స్పందన

పేరకలపూడి(దుగ్గిరాల), న్యూస్‌టుడే: పేరకలపూడిలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళగిరికి చెందిన ఎస్.ఎఫ్.ఎం.జి గ్రామశక్తి తోడ్పాటుతో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సకు వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కేవీవీ సత్యనారాయణ శిబిరాన్ని పరిశీలించారు. దూడలకు నట్టల నివారణ మందు, పాలిచ్చే పశువులకు కాల్షియం ఉత్పత్తులు అందజేశారు. వైద్యులు ప్రశాంతి, సాయిసతీష్ రాజు, ఎస్ఎఫ్ఎంజీ ప్రతినిధులు రాజేంద్రగౌడ్, టి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

కళ్లల్లో స్ప్రే కొట్టి రూ.11 లక్షల అపహరణ

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: మిర్చి వ్యాపారి కళ్లల్లో స్ప్రే కొట్టి డబ్బులు అపహరించిన సంఘటన ఇది. నల్లపాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం సాతులూరుకు చెందిన వెంకటేష్ శనివారం గుంటూరు లాలాపేటలో రూ. 11 లక్షలు తీసుకుని వెంగళాయపాలెం వైపుగా బైక్‌పై వెళుతుండగా ఫోన్ రావడంతో రోడ్డు పక్కన ఆగి మాట్లాడుతున్నారు. ఆ సమయంలో గుర్తు తెలియని వ్యక్తి వచ్చి ఆయన కళ్లల్లో స్ప్రే కొట్టి బండిలో ఉన్న సొమ్ము తీసుకుని పరారయ్యాడని బాధితుడు నల్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా బాధితుడు పొంతన లేని సమాధానాలు చెబుతుండడంతో అతడిని స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసులు విచారిస్తున్నారు.

ఎన్‌సీసీ పరీక్షలు ప్రారంభం

హాజరైన క్యాడెట్లు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: ఎన్‌సీసీ గ్రూప్ హెడ్ క్వార్టర్స్ ఆధ్వర్యంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక ఎన్‌సీసీ-సీ సర్టిఫికెట్ పరీక్షలు ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ప్రారంభమయ్యాయి. గుంటూరు ఎన్‌సీసీ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన సీనియర్ డివిజన్, సీనియర్ వింగ్ (బాలురు, బాలికలు) హాజరయ్యారు. మొదటి రోజు అభ్యర్థులకు డ్రిల్ టెస్ట్ వెపన్ ట్రైనింగ్ టెస్ట్, కమ్యూనికేషన్ టెస్ట్, ఫీల్డ్ క్రాఫ్ట్, బ్యాటిల్ క్రాఫ్ట్, (ఎఫ్‌సీబీసీ)టెస్ట్, మ్యాప్ రీడింగ్ టెస్టులు నిర్వహించారు. రెండో రోజు రాత పరీక్ష నిర్వహించనున్నారు. కళాశాల సెక్రటరి గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, ఎన్‌సీసీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కుర్నూతల(వట్టిచెరుకూరు): రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. పల్లపాడుకు చెందిన శంకర్ ద్విచక్రవాహనంపై గుంటూరు నుంచి ఇంటికి వెళ్తుండగా కుర్నూతల వద్ద ఎదురుగా వస్తున్న కారు అతడిని ఢీకొంది. గాయాలపాలైన అతడిని స్థానికులు గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. ఈ మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు వట్టిచెరుకూరు సీఐ రామనాయక్ తెలిపారు.



గుంటూరు పశ్చిమ



ఉండవల్లిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో ఎమ్మెల్యే గళ్లా మాధవి కుటుంబ సభ్యులు - ఈనాడు, అమరావతి

మహాశివరాత్రికి ప్రత్యేక పూజలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఏటీ అగ్రహారం దత్తసాయి సత్యదేవ మందిరంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పాలకమండలి అధ్యక్షుడు రాళ్లబండి వెంకట సత్య రామాంజనేయశర్మ తెలిపారు. ఉదయం నుంచి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, బిల్వార్చన, శివ సహస్ర నామ స్తోత్ర పారాయణం, సౌందర్యలహరి పారాయణ నిర్వహించనున్నారు. గాయత్రీ మందిరంలో ప్రత్యేక పూజలు, సాయంత్రం శివపార్వతుల శాంతి కల్యాణం, లింగోద్భవ కాలంలో మహాదేవునికి మహా రుద్రాభిషేకం, క్షీరాభిషేకం వేద పండితులతో 11 సార్లు రుద్రపారాయణ తదితర ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

? ఆకులవారితోట పీకలవాగు దగ్గర రహదారి వెంబడి చెత్తతో కూడిన వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో దోమలు వ్యాపిస్తున్నాయి. -స్థానికులు ✔ సిబ్బందిని పంపించి చెత్త, వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **-అంగడి వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్** ? కలెక్టరేట్ రోడ్డులోని డీఈవో కార్యాలయం సమీపంలోని డ్రెయిన్ వ్యర్థాలతో నిండి మురుగు ముందుకు కదలడంలేదు. **-స్థానికులు** ✔ పారిశుద్ధ్య సిబ్బందితో కాలువలో పూడిక తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- అంగడి రాజేష్, శానిటరీ సూపర్‌వైజర్** –న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గ ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలక వర్గం ఎన్నికకు నామపత్రాల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. శనివారం ఐదు నామినేషన్లు వచ్చాయని డీసీ, ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గం ఎన్నికల నిర్వహణ అధికారి సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 16 వరకు స్వీకరిస్తామన్నారు. శనివారం కార్యదర్శి పదవికి ఒకటి, కోశాధికారి పదవికి ఒకటి, కార్యనిర్వాహక సభ్యుల పదవులకు 2, మహిళ ఒకరు మొత్తం 5 నామినేషన్లు దాఖలైనట్లు పేర్కొన్నారు.

నామినేషన్ స్వీకరిస్తున్న ఎన్నికల అధికారి, డీసీ శ్రీనివాస్

దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి విరాళం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి గుంటూరు బ్రాడీపేటకు చెందిన కామేశ్వరరావు రూ.1,01,116 విరాళం శనివారం అందజేశారు. దాతల కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఈవో శీనానాయక్ వారికి విరాళం రసీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత కామేశ్వరరావుకు విరాళం రసీదు అందజేస్తున్న ఈవో శీనానాయక్

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 14, వంగ 24, బెండ 29, పచ్చిమిర్చి 38, కాకర 46, బీర 40, క్యాలీఫ్లవర్ 24, క్యాబేజీ 18, క్యారెట్ 26, దొండ 45, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుళ్లు 35, దోస 36, సొరకాయ 15 పొట్లకాయ 27, అరటికాయ 10, పెద్ద చిక్కుళ్లు 49, చామదుంప 24, బీట్‌రూట్ 25, మునగ 16, కీరదోసకాయ 45, బీన్స్ 60 క్యాప్సికం 60, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 45, అల్లం 75, వెల్లుల్లి 155. **- న్యూస్‌టుడే, పట్టాభిపురం**

ఈ భవనం వినియోగంలోకి వచ్చేదెప్పుడు..?

పనులు చేయకుండానే ప్రారంభించిన గత వైకాపా ప్రభుత్వం ✪ ఇస్లామిక్ కౌన్సెల్ సెంటర్ పరిస్థితిదీ

పట్టాభిపురం, న్యూస్‌టుడే

అధికారంలో ఉన్న ఐదేళ్లూ వైకాపా నేతలు జేబులు నింపుకునే పనులపై దృష్టి పెట్టారే తప్ప.. చేపట్టిన ప్రాజెక్టు పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చేద్దామన్న ధ్యాస లేదు. దీనికి నిదర్శనమే పట్టాభిపురం షాదీఖానా వెనుక వైపున నిర్మించిన ఇస్లామిక్ కౌన్సెలింగ్ సెంటర్ భవనం. అభివృద్ధి చేయకుండానే.. చేసినట్లు గొప్పలు చెప్పుకోవడం వైకాపా నేతలకే చెల్లింది. కనీసం ఫ్లోరింగ్, విద్యుత్తు వైరింగ్ కూడా పూర్తి చేయకుండానే భవన నిర్మాణం పూర్తయినట్లు, అన్ని వసతులు సమకూర్చకుండా ఎన్నికల కోడ్ వస్తోందని అప్పట్లో హడావుడిగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. లోపల పనులు పూర్తి చేయకుండానే.. బయటకు మాత్రం రంగులద్ది మమ అనిపించేశారు. ఈ భవనం వినియోగంలోకి తీసుకొచ్చే దిశగా కూటమి ప్రభుత్వంలో పాలకులైనా చొరవ చూపాలని మైనార్టీలు కోరుతున్నారు.

అంచనా విలువ: రూ.1.80 కోట్లు
శంకుస్థాపన: 2023, మార్చి
పనులు పూర్తి కాకుండానే ప్రారంభించింది: 2024, మార్చి

ఫ్లోరింగ్ కూడా పూర్తి చేయని భవనం

అంత సొమ్ము వెచ్చించినా..

ఇస్లామిక్ కౌన్సెల్ సెంటర్, లైబ్రరీ భవనాన్ని నిర్మించేందుకు రూ.1.80 కోట్ల అంచనాలతో 2023, మార్చిలో అప్పటి వైకాపా మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేశారు. సకాలంలో పనులు ప్రారంభానికి నోచుకోలేదు. జనరల్ గ్రాంట్ కింద నిధులు మంజూరు చేయించి జీ+2 శ్లాబ్ మాత్రమే వేశారు. కనీసం చుట్టూ గోడలు కూడా నిర్మించలేదు. ఎన్నికల కోడ్ వస్తుందని హడావుడిగా అభివృద్ధికి నోచుకోని భవనాన్ని ప్రారంభించడంపై ఉన్న శ్రద్ధ నిధులు మంజూరు చేయించి పనులు చక్కబెట్టడంలో వైకాపా నేతలు చూపలేదని మైనార్టీలు విమర్శిస్తున్నారు. గోడల నిర్మాణం తర్వాత పూర్తి చేశారు. భవనం ఎలివేషన్, లోపల, వెలుపల రంగులు మాత్రం అద్దారు. విద్యుత్తు వైరింగ్ చేయలేదు. స్విచ్ బోర్డులు అమర్చలేదు. ఫ్లోరింగ్‌తో పాటు కనీసం మెట్లకు ప్లాస్టింగ్ చేయలేదు. లిఫ్ట్ కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో ఆ భవనం నిరుపయోగంగా మారింది.

మెట్లకు కనీసం ప్లాస్టింగ్ చేయలేదాయె.

ఇలా చేస్తే ప్రయోజనం

నగరంలో ఉర్దూ అకాడమీతో పాటు మైనార్టీ బాలికల వసతి గృహం, మైనార్టీ కార్పొరేషన్ కార్యాలయం ప్రస్తుతం అద్దె భవనాల్లో కునారిల్లుతున్నాయి. ఇస్లామిక్ కౌన్సెల్ సెంటర్, లైబ్రరీ భవనాన్ని పూర్తి చేస్తే వాటికి అద్దెలు చెల్లించే భారం ప్రభుత్వానికి తగ్గుతుంది. సత్వరమే పనులు పూర్తి చేసి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని మైనార్టీలు కోరుతున్నారు.

రియల్టర్ల సమస్యలు పరిష్కరించాలి



కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడును కలిసిన నరెడ్కో ప్రతినిధులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రియల్ ఎస్టేట్ డెవలపర్ల సమస్యలు పరిష్కరించాలని నరెడ్కో క్యాపిటల్ జోన్ అధ్యక్షుడు అంకారావు, ఉపాధ్యక్షుడు శ్రీనాథ్, కార్యదర్శి శ్రీనివాస్‌లు కోరారు. అర్బన్, రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కాన్‌క్లేవ్ దిల్లీలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడును నరెడ్కో క్యాపిటల్ జోన్ ప్రతినిధులు కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. పలు సమస్యల్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ దేవాశిష్ మిత్రాను కలిసి సమస్యలు విన్నవించారు. రూ.కోటి లోపు విలువన్న గృహాలపై ప్రస్తుతం ఉన్న 20 శాతం మార్జిన్ మనీని తగ్గించాలన్నారు. దీనివల్ల మధ్య తరగతి గృహ కొనుగోలుదారులకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందన్నారు.

ప్రజారోగ్యం ప్రభుత్వ బాధ్యత

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: మెడికల్, ఫార్మా రంగాల్లో పెరుగుతున్న అవినీతి, దోపిడీకి వ్యతిరేకంగా రాష్ట్ర సమితి పిలుపుతో శనివారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజారోగ్యం ప్రభుత్వ బాధ్యత అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించకపోతే జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఫార్మా కంపెనీలు, కార్పొరేట్ ఆసుపత్రులు కుమ్మక్కై చికిత్సలకు అధిక ధరలు, నాసిరకం మందుల విక్రయాలు తదితర అక్రమాలను పాల్పడుతున్నాయని, వాటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్, నగర కార్యదర్శి ఎ.అరుణ్‌కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు చిన్ని తిరుపతయ్య, మేడా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

ఎన్‌సీసీ పరీక్షలు ప్రారంభం

గుంటూరు రూరల్: ఎన్‌సీసీ గ్రూప్ హెడ్ క్వార్టర్స్ ఆధ్వర్యంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక ఎన్‌సీసీ సర్టిఫికెట్ పరీక్షలు ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరగనున్న పరీక్షలకు గుంటూరు ఎన్‌సీసీ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన సీనియర్ డివిజన్, సీనియర్ వింగ్(బాలురు, బాలికలు) హాజరయ్యారు. మొదటి రోజు అభ్యర్థులకు డ్రిల్ టెస్ట్, వెపన్ ట్రైనింగ్, కమ్యూనికేషన్, ఫీల్డ్ క్రాఫ్ట్, బ్యాటిల్ క్రాఫ్ట్, మ్యాప్ రీడింగ్ టెస్ట్‌లు నిర్వహించారు. అభ్యర్థుల శారీరక దృఢత్వం, నాయకత్వ లక్షణాలు, యుద్ధ విన్యాసాల్లో అవగాహన, సమన్వయ నైపుణ్యాలను పరిశీలించారు. గుంటూరు ఎన్‌సీసీ గ్రూప్ [illegible], కళాశాల సెక్రటరీ గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, ఎన్‌సీసీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

హాజరైన క్యాడెట్లు

రోడ్డుపైనే సామగ్రి.. రాకపోకలకు దారేది?

నగరంలో విలీనమైన రెడ్డిపాలెంలోని సరస్వతికాలనీ పదో లైన్‌లో రోడ్డు పైనే భవన నిర్మాణ సామగ్రి కంకర, ఇసుక వేయడంతో రాకపోకలు సాగించేందుకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో రోడ్డు ముందు భాగంలో వాటిని పెట్టి నడిచి వెళ్తున్నారు. కొందరైతే ప్రత్యామ్నాయ రహదారుల్లో రాకపోకలు సాగిస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై నిర్మాణ సామగ్రి తొలగించేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, జిల్లాపరిషత్తు**

భక్తిశ్రద్ధలతో చండీహోమం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో శనిత్రయోదశి సందర్భంగా చండీహోమాన్ని నిర్వహించారు. బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతుల నిర్వహణలో 10 మంది వేద పండితులు గణపతికి, శివలింగానికి, నవ గ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు, రుద్ర హోమాలు చేశారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఫ్యూజ్ బాక్సు

ఎస్పీ బంగ్లా రోడ్డు నుంచి ఏటీ అగ్రహారానికి వెళ్లే రహదారిలో గెలాక్సీ అపార్ట్‌మెంట్ దగ్గర విద్యుత్తు స్తంభానికి ఉన్న ఫ్యూజ్ బాక్స్ తలుపులు విరిగిపోయి. . చేతికి అందే ఎత్తులో ఉండడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. అక్కడ పిల్లలు ఆటలాడుతుంటారని, ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయపడుతున్నారు. అధికారులు ఫ్యూజ్ బాక్స్‌కు రక్షణ కవచాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

మహాశివరాత్రి శుభాకాంక్షలు
అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్లు అమ్మకానికి కలవు
DheerA Homes
Ready to Occupy
చైతన్యపురి, 1వ లైను, కొరిటెపాడు రోడ్డు & సాయిబాబా రోడ్డు, గుంటూరు.
❖ 2900 Sq.ft ❖ ఉత్తర ఫేసింగ్ ❖ 100% వాస్తు
BKR CONSTRUCTIONS
GUNTUR. Ph.: 92464 83447, 94906 39699

జ్యోతి వెలిగిస్తున్న డాక్టర్ లలిత ప్రసాద్, పక్కన భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ

నైపుణ్యాలతో కూడిన విద్యాబోధన అవసరం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నేటి విద్యావిధానంలో మార్కులే ముఖ్యం కాదని.. నైపుణ్యాలతో కూడిన విద్యాబోధన అవసరమని ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ అండ్ ఎడ్యుకేషన్ సౌత్ ఏషియా హెడ్ (కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్మెంట్) డాక్టర్ లలిత్‌ప్రసాద్ చెప్పారు. శనివారం గోరంట్ల భాష్యం ఇంటర్నేషనల్ స్కూల్‌లో బ్లూమ్స్ బ్లూమ్రాంగ్ పేరిట భాష్యం బ్లూమ్స్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న లలిత్‌ప్రసాద్ మాట్లాడుతూ కేంబ్రిడ్జి కరిక్యులం ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరచుకుంటున్నారన్నారు. జిల్లా జడ్జి, తెనాలి పోక్సో కోర్టు స్పెషల్ జడ్జి ఎం.ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ రామాయణం, మహాభారతంలాంటి ఇతిహాసాల ద్వారా మంచిని గ్రహించి ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. భాష్యం పూర్వ విద్యార్థి, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ ఘంటా చైతన్య మాట్లాడుతూ తన లక్ష్యసాధనలో భాగమైన భాష్యం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ భాష్యం బ్లూమ్స్ స్థాపించి 22 ఏళ్లయిందన్నారు. ప్రారంభించిన నాటి నుంచి ఎన్నో విజయాలు సాధించామని చెప్పారు. ఇదే స్ఫూర్తితో ఎండీ భాష్యం సాకేత్‌రామ్ సారథ్యంలో భాష్యం ఇంటర్నేషనల్ స్కూల్‌ను ప్రారంభించామన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భాష్యం విద్యాసంస్థల వైస్‌ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్, భాష్యంబ్లూమ్స్ జడ్‌ఈవో, ప్రిన్సిపల్ వరలక్ష్మి, సెకండరీ ప్రిన్సిపల్ గిరిజారాణి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ వసంతకు ఎక్స్‌లెన్స్ అవార్డు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఐఎంఆర్ఎఫ్ వికసిత్ భారత్ అకడమిక్ ఎక్స్‌లెన్స్ అవార్డు-2026 డాక్టర్ వసంత రుద్రమళ్ల దక్కించుకున్నారు. ఈ మేరకు పురస్కార నిర్వాహకుల నుంచి సమాచారం వచ్చిందని శనివారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏఎన్‌యూలో ఆమె అధ్యాపకురాలిగా పని చేస్తున్నారు. కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ రంగంలో ఆమె చూపిన విశిష్ట ప్రతిభ, పరిశోధనాత్మక దృక్పథం, విద్యాభివృద్ధికి చేసిన కృషికి గుర్తింపుగా అవార్డు వచ్చిందన్నారు.

నిస్వార్థ సేవలకు నిలువుటద్దం డాక్టర్ కాసరనేని

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నిస్వార్థ సేవలకు నిలువుటద్దం డాక్టర్ కాసరనేని సదాశివరావు అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సదాశివరావు కళా సమితి 14వ నాటకోత్సవాల ముగింపు కార్యక్రమంలో శనివారం ఆమె మాట్లాడారు. తన తాత గౌతు లచ్చన్నకు సదాశివరావుకు మంచి అనుబంధముందని వివరించారు. ఆయన పేరున తన తండ్రి గౌతు శ్యామ్‌సుందర్ శివాజీకి పురస్కారం రావడం ఆనందంగా ఉందన్నారు. రమాబాల, ఉషాబాల, పాతూరి కిరణ్‌చౌదరి, చల్లగుండ్ల శ్రీనివాస్, అడుసుమల్లి శ్రీనివాసరావు, అప్పసాని రాజేష్, మండలపు బంగారుబాబు, వరప్రసాద్, రామకృష్ణ ప్రసాద్, ఉమామహేశ్వరరావు, లంకా విజయబాబు, ఊటుకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సంస్థ ఛైర్మన్ డాక్టర్ యర్రా నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

పురస్కారం అందుకుంటున్న గౌతు శ్యామ్ సుందర్ శివాజీ

కష్టమర్లు, శ్రేయోభిలాషులు, మిత్రులు, సిబ్బందికి
మహాశివరాత్రి శుభాకాంక్షలు
Siva Landmark One
2nd Lane, Pattabhipuram, Guntur.
Ready to Occupy
East Facing
3 BHK
Full Finished Flat
SIVA CONSTRUCTIONS
✆ 96666 18459, 91607 49946
KALYANI ADS

అమరవీరులకు నివాళి

గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల విద్యార్థులు పుల్వామా దాడికి నిరసనగా బ్లాక్‌డే ర్యాలీ నిర్వహించారు. అమరావతి రోడ్డులో నినాదాలు చేస్తూ డిగ్రీ విద్యార్థినులు ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంధ్య.టి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బాలశౌరెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, గోరంట్ల**

గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

క్రీడా వార్షికోత్సవంలో విద్యార్థుల ప్రదర్శన

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని ప్రొడిజి పాఠశాల డైరెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. బుడంపాడులోని పాఠశాలలో వార్షిక క్రీడోత్సవం శనివారం నిర్వహించారు. విద్యార్థులకు పరుగు, లాంగ్‌జంప్, షాట్‌పుట్, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, పిరమిడ్లు ఆకట్టుకున్నాయి. కార్యదర్శి సూర్యకుమారి, ప్రిన్సిపల్ రధినీచౌదరి పాల్గొన్నారు.

పట్టుదలకు ప్రతీక దామోదరం సంజీవయ్య

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: కృషి, పట్టుదలకు ప్రతీక దామోదరం సంజీవయ్య అని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో దామోదరం సంజీవయ్య జయంతి సభ శనివారం జరిగింది. పెమ్మసాని మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన మహానేత అని పేర్కొన్నారు. సామాన్య కుటుంబం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగి సామాజిక న్యాయం కోసం పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి, జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు, సాంఘిక సంక్షేమ అధికారి యు.చెన్నయ్య, అధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సంజీవయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, పక్కన కలెక్టర్ తమీమ్ అన్సారియా తదితరులు

రాష్ట్రాభివృద్ధికి ఎనలేని సేవలు

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య రాష్ట్రాభివృద్ధికి చేసిన సేవలు ఎనలేనివని జిల్లాపరిషత్తు డిప్యూటీ సీఈవో సీహెచ్.కృష్ణ అన్నారు. సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని జడ్పీ సమావేశ మందిరంలో శనివారం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీ గణాంక అధికారి పి.శామ్యూల్‌పాల్, విభాగాల ఏవోలు, సిబ్బంది పాల్గొన్నారు. * ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవన్ లాంలో దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి విస్తరణ విభాగం సంచాలకుడు జి.శివనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీజీ కోర్సుల డీన్ ఎ.వి.రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

SUIT SUMMONS
IN THE COURT OF THE SPL. JUDL. MAGISTRATE OF I CLASS FOR MOBILE :: GUNTUR
O.S.No. 704 / 2021
Between :
UCO Bank, Main Branch,9/1 Arundelpet, Guntur City, Rep. By its Chief Manager ... Plaintiff
And
Dadi Santosh Kumar & Another. ....Defendants
To,
D-1:Dadi Santosh Kumar, S/o.Narasimhulu, R/o. Ala Hospital, Beside Delite Guest House,Amaravathi Road,Guntur, -522022.
D-2:Gorantla Siva Leela, D/o.Sangepu Naga Bhushan,R/o. Dr.No.6-67, E.B.C. Colony, Takkellapadu, Pedakakani, Guntur, 522509.
పై నెంబరు దావాలో ప్రతివాదులైన మీకు సమన్లు నిమిత్తం శ్రీ కోర్టు వారు **ది.18-02-2026**నకు వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. **వాయిదా తేది:18-02-2026**
శానం పద్మజ, వాది తరపు అడ్వకేట్, గుంటూరు, సెల్:99495 24655

అన్న క్యాంటీన్ కూల్చివేత పనులు

పట్టాభిపురం: గుజ్జనగుండ్ల సమీపం పలకలూరు రోడ్డులోని అన్న క్యాంటీన్ కూల్చివేత పనులు శనివారం రాత్రి ప్రారంభించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు ప్రారంభించినా ఇక్కడున్న దానిని పునఃప్రారంభించలేదు. దీనివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని, సమీపంలోని ఉద్యోగనగర్‌లోకి మార్చాలని స్థానికులతో పాటు పలువురు నాయకులు కోరుతున్నారు. ఈ వ్యవహారం ప్రజా ప్రతినిధులు, అధికారుల పరిశీలనలో ఉండగానే. . అన్న క్యాంటీన్ కూల్చివేత పనులు చేపట్టారు. విషయాన్ని కొంతమంది స్థానికులు పట్టాభిపురం పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. పోలీసులు వచ్చి పొక్లెయిన్‌ను స్టేషన్‌కు తరలించారు.

భవనం వద్ద పొక్లెయిన్

అంబటి కుటుంబ సభ్యులకు వైకాపా నేతల పరామర్శ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కాపులకు పార్టీలకతీతంగా అండగా ఉంటానని వైకాపా నేత వంగవీటి నరేంద్రకుమార్ అన్నారు. సిద్ధార్థనగర్‌లోని అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను శనివారం ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 'తిరుపతి లడ్డూ ప్రసాదంపై అసత్య ప్రచారం చేస్తున్నారు. పోలీసులు దగ్గరుండి దాడులు చేయిస్తున్నారు. వంగవీటి మోహనరంగా చనిపోయిన తర్వాత నుంచి కాపులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అంబటిపై అక్రమంగా అనేక కేసులు నమోదు చేశారు'.. అని మండిపడ్డారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు కూటమిలో గుర్తింపు ఇవ్వడం లేదని వ్యాఖ్యానించారు. * వైకాపా నేత బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అంబటి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం మాట్లాడారు. అంబటిపై హత్యాయత్నం చేసినవారు స్టేషన్ బెయిల్ తీసుకుని బయట స్వేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. అంబటి విషయంలో హోం మంత్రి అర్థరహితంగా మాట్లాడుతున్నారని, ఆయన్ను ఎవ్వరూ ఏమీ చేయలేరన్నారు.

'పార్టీ శ్రేణులను ఉత్సాహపర్చాలనే సైగ చేశారు'

కలెక్టరేట్: పార్టీ శ్రేణులను ఉత్సాహపర్చాలని మాత్రమే మాజీ మంత్రి అంబటి రాంబాబు సినిమా తరహాలో తగ్గేదేలే అని సైగ చేశారని, దాడులు చేయమని సైగలు చేయలేదని, అయినా.. అసలు ఎందుకు తగ్గాలని మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె మౌనిక ప్రశ్నించారు. గుంటూరు సిద్ధార్థనగర్‌లోని అంబటి నివాసం వద్ద శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రశ్నిస్తున్నారని అంబటి రాంబాబు కార్యాలయం, ఇంటిపై దాడి చేయించి, ఆయన్ను జైల్లో పెట్టించారన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా రెడ్‌బుక్ పాలన చేస్తుంటే నిలదీయకూడదా అంటూ తగ్గేదేలేదని వ్యాఖ్యానించారు.

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
RACPC, 28-1-52, కన్నావారితోట, గుంటూరు-522 004.ఫోన్: 0863-2337730
ఇ-మెయిల్: sbi.05256@sbi.co.in సెల్: 98665 17989.
అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ జి.రాజు, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం: 98665 17989
ఆస్తి తనిఖీ కొరకు: 9866613606
APPENDIX - IIA & IV-A (SEE PROVISO TO RULE 6(2) AND 8(6))
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
ది సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనతో చదువుకోవలసినన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్‌యాక్ట్, 2002 స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారివారు ఋణగ్రహీత: శ్రీమతి దేత ఇస్తేరురాణి w/o లేటు మరియదాసు, ఫ్లాట్ నెం. 103, వర్షితహోమ్స్, ఐడి హాస్పటల్ ఎదురుగా, నగరాలు, అమరావతిరోడ్, గుంటూరు-522 034 వాస్తవ్యుల నుండి తేది.09-07-2025 నాటికి చెల్లించవల్సిన బకాయి రూ.12,00,570/- (అక్షరాల పన్నెండు లక్షల అయిదు వందల డెభై రూపాయలు మాత్రమే)+ పైన పేర్కొన్న మొత్తం కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్సు ఛార్జీలు మొదలగునవి వసూలు చేయు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనత తీసుకున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే", "ఏది ఎలా వుంటే అలానే", "అక్కడ ఏమి వున్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా పద్ధతి"పై తేది.17-03-2026న విక్రయించబడునని సూచించడమైనది.
షెడ్యూలు ఆస్థి వివరములు: షెడ్యూలు-ఎ (స్థలం): గుంటూరుజిల్లా - కొరిటెపాడు ఎస్ఆర్ఒ - గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా లిమిట్స్ పరిధి, కొరిటెపాడు గ్రామం, సర్వే డి.నెం. 143, డోర్ నెం. 11-235 దగ్గర, 808 చ.గజాలు లేదా 675.59 చ.మీటర్ల నివాసయోగ్యమైన స్థలంయొక్క మొత్తంభాగం. ఇందులో వర్షిత హోమ్స్ అపార్ట్‌మెంట్ నిర్మించబడినది. వీటి స్వేచ్ఛాయుత మరియు ఉపకరణాలతో సహా. హద్దులు : తూర్పు: వాగంటి పుల్లారెడ్డికి చెందిన ఆస్తి - 83.80 అడుగులు. దక్షిణం : కారసాని చినకోటిరెడ్డి మొ॥వారికి చెందిన ఆస్తి - 90.00 అడుగులు. పడమర : కన్యకా పరమేశ్వరికి చెందిన ఆస్తి - 80.80 అడుగులు. ఉత్తరం : 30 అడుగుల వెడల్పు రోడ్డు - 90.00 అడుగులు.
షెడ్యూలు –బి (ఫ్లాట్) : పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్తియొక్క స్థలంలో 40.40 చ.గజాలు లేదా 33.77 చ.మీటర్ల విస్తీర్ణానికి అవిభాజ్యపు మరియు నిర్దిష్టపర్చబడని వాటా మరియు ఒక ఫినిష్డ్ టూబెడ్‌రూం ఫ్లాట్ నెం. 103తో సదరు వర్షిత హోమ్స్ అపార్ట్‌మెంట్ లోని మొదటి అంతస్తు 1086 అడుగుల ప్లింత్‌ఏరియా (కామన్ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో పార్కింగ్ ఏరియాతో), అన్ని సౌకర్యాలు మరియు కామన్, ఉమ్మడిహక్కులతో, ఉపకరణాలు, బిగింపులపై హక్కులతో సహా. ఇది కొరిటెపాడు ఎస్ఆర్ఒ వద్ద, గుంటూరుజిల్లా రిజిస్ట్రేషన్‌తో రిజిస్టర్ కాబడినది. 05-01-2016 తేదినాటి సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 58-2016 ద్వారా శ్రీమతి దేత ఇస్తేరురాణికి చెందినది. హద్దులు : తూర్పు: ఓపెన్‌టుస్కై, దక్షిణం : ఓపెన్‌టుస్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : లిఫ్ట్ మరియు ఓపెన్‌టుస్కై.
రిజర్వుధర : రూ. 36,40,500/- ధరావత్తు : రూ. 3,65,000/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం: 17-03-2026, సమయం: ఉ.గం.11.00 నుండి సా.గం.4.00 లవరకు.
(వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 నిమిషాల అపరిమిత పొడిగింపు కలదు)
ఆస్తి తనిఖీ చేసుకునే తేది మరియు సమయం : 16-02-2026 నుండి 15-03-2026 వరకు ఉ.గం. 10.00 నుండి సా.గం. 4.00ల మధ్య.
ఇ-వేలం యొక్క నియమనిబంధనలు:
1. అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ www.sbi.co.in/web/sbi-in-the news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి రిజిస్ట్రేషన్ ఇ.ఎమ్.డి వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction.psb/bidder-registration & https://www.baanknet.com మరియు టోల్‌ఫ్రీ నెం. +91-8291220220, ఇ-మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
2. ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు/అదనపు స్టాంపు డ్యూటీ/ బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్టపరమైన/నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రెట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను. గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమచేసుకోవాలని సూచించడమైనది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.
తేది: 13-02-2026, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

గుంటూరు తూర్పు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 14, వంగ 19, బెండ 30, పచ్చిమిర్చి 36, కాకర 46, క్యారెట్ 27, క్యాబేజీ 18, బీర 26, దొండ 45, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 36, దోస 35, పొట్ల 27, చామ 24, గోంగూర 10, తోటకూర 15, చుక్కకూర 15, మెంతికూర 5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 25, కీర 45, క్యాప్సికం 60, అల్లం 75, ఫ్రెంచిబీన్స్ 65, సొర 10, అరటి 8. - న్యూస్‌టుడే, పట్నంబజారు

ఉండవల్లిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో ఎమ్మెల్యే నసీర్ కుటుంబ సభ్యులు - ఈనాడు, అమరావతి

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

★ ఆనందపేట రెండో లైన్‌లో చెత్త కుప్పలు రోజులుగా వదిలేయడంతో వీధులు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికుడు మీరాసాహెబ్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో ట్రాక్టర్ పంపి చెత్తకుప్పలు తీయించి తరలించారు.

★ విజయశాంతినగర్ మొదటిలైన్‌లో సైడుకాలువల్లో పూడికలు పేరుకుపోయి మురుగునీరు పారుదలకాక దోమలవ్యాప్తి అధికమౌతోందని స్థానికుడు శ్రీనివాసు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లంతో కాలువల్లో పూడికలు తీయించారు.

★ వెంకట్రావుపేట ప్రధానరోడ్డులో చెత్తకుప్పలు రెండ్రోజులుగా అలాగే ఉండటం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికుడు సందీప్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో చెత్తకుప్పలు తీయించి తరలించారు.

★ ఆనందపేట 6వ లైన్‌లో సైడుకాలువల్లో పూడికలు చేరి మురుగునీరు పారుదలకావడం లేదని స్థానికుడు వసీం 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్య ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కాలువల్లో పూడికలు తీయించారు. - న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

అభివృద్ధి బాటలో.. సంక్షేమ పాట

న్యూస్‌టుడే - పట్నంబజారు : రాష్ట్ర బడ్జెట్‌పై అన్ని వర్గాల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని నిధులు కేటాయించడంతోపాటు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. పరిశ్రమల అభివృద్ధి, నిరుద్యోగుల అభ్యున్నతికి ప్రాధాన్యం ఇచ్చారని, ప్రతి జిల్లాకు ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు ప్రతిపాదన ఆహ్వానించదగ్గవని అన్నారు.

పరిశ్రమలకు నిధుల కేటాయింపు బాగుంది

రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో పరిశ్రమల రంగానికి రూ.3,161 కోట్లు కేటాయించడం శుభ పరిణామం. రాజధాని అమరావతికి దీటుగా పరిశ్రమలు సైతం అభివృద్ధి చెందాల్సి ఉంది. వాటిని ప్రోత్సహిస్తే ఉత్పత్తులు పెరుగుతాయి. తద్వారా ఎగుమతులు పుంజుకుంటాయి. యువతకు భారీస్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. - ఆతుకూరి ఆంజనేయులు, ఛాంబర్ గౌరవ అధ్యక్షుడు

వైద్య సేవలకు పెద్దపీట

ప్రస్తుతం వైద్య ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. పేద, బడుగు వర్గాలకు నాణ్యమైన వైద్యం అందని పరిస్థితి. బడ్జెట్‌లో ఎన్టీఆర్ వైద్యసేవకు రూ.4 వేల కోట్లు కేటాయించారు. దీనివల్ల ప్రభుత్వ వైద్య సేవలు మెరుగవుతాయి. కేటాయింపులను కాగితాలకే పరిమితం చేయకుండా ఆచరణలోకి తీసుకొస్తే వైద్యరంగంలో మార్పు ఖాయం. - తూనుగుంట్ల నాగేశ్వరరావు, ది హోల్‌సేల్ గెయిన్స్ అండ్ జనరల్ మర్చంట్స్ అసోసియేషన్ నగర అధ్యక్షుడు

సైబర్ నేరాల కట్టడికి వీలు

ఎప్పటికప్పుడు సైబర్ నేరాలు కొత్త రూపు సంతరించుకుంటున్నాయి. మధ్యతరగతి ప్రజలు మాయగాళ్ల ఉచ్చులో పడి రూ.లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. ఈ మోసాలకు కట్టడి చేయాలంటే ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. బడ్జెట్‌లో ప్రతి జిల్లాకు ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన బాగుంది. దీనివల్ల బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది. - అవ్వారు సుధాకర్, కిరాణా హోల్‌సేల్ వ్యాపారి

తల్లికి వందనానికి ప్రాధాన్యం ఇచ్చారు

బడ్జెట్‌లో తల్లికి వందనం పథకానికి రూ.10 వేల కోట్లు కేటాయించారు. పేద విద్యార్థులకు ఇది సహాయకారిగా ఉంటుంది. రైతుల అభ్యున్నతికి అన్నదాత సుఖీభవ పథకానికి రూ.6,660 కోట్లు కేటాయించడం అభినందనీయం. -జొన్నలగడ్డ శివ, (ఏపీ టాక్స్ ప్రాక్టీషన్ కన్సల్టెంట్ అసోసియేషన్ ట్రెజరర్

ప్రజా సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసేలా బడ్జెట్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌పై వామపక్ష, కార్మిక, రైతు సంఘాల నాయకులు ప్రకటనలు విడుదల చేశారు. అప్పులను పెంచి ప్రజా సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసేలా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి నేతాజీ అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ ఈ బడ్జెట్‌లో ప్రతిబింబించలేదని సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ తెలిపారు. ధరల స్థిరీకరణ నిధికి రూ. 3 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా మొక్కుబడిగా కేవలం రూ. 500 కోట్లే కేటాయించడం దారుణమని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి తెలిపారు. రాష్ట్రంలో 50 లక్షల మంది కార్మికులు, స్కీం వర్కర్ల వేతనాల పెంపు కోసం ఎదురుచూస్తున్నా దానికి తగినట్లుగా నిధులు కేటాయించలేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ తెలిపారు.

ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయం

పేదలకు బియ్యం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మద్దాళి గిరి

పట్నంబజారు, న్యూస్‌టుడే: సమాజాభివృద్ధికి ఆర్యవైశ్యులు ముందు వరుసలో ఉంటారని మాజీ ఎమ్మెల్యే మద్దాళి గిరి అన్నారు. ఏటుకూరురోడ్డులోని శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శనివారం వాసవీ క్లబ్ గుంటూరు ఆధ్వర్యంలో 108 మంది పేదలకు బియ్యం, నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. వాసవీ క్లబ్ గుంటూరు అధ్యక్షుడు రాయవరపు అశోక్‌కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా కుట్టుమిషన్లు, గ్రైండర్లు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పి.సుబ్రహ్మణ్యం, అమరా రమేష్, కూనల వెంకట భాస్కర్, కొల్లిపర దుర్గా నాగమణి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు దీపాలతో ఆలయాల ముస్తాబు

కొత్తపేట శివాలయంలో ఉమామహేశ్వరుడు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రముఖ శివాలయాలను అందంగా ముస్తాబు చేశారు. ప్రాచీన ఆలయాలైన కొత్తపేటలోని బాలా త్రిపురసుందరీదేవి సమేత ఉమామహేశ్వరస్వామి (కొత్తపేట శివాలయం) దేవస్థానం, ఆర్.అగ్రహారంలోని గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానాలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ● కొత్తపేటలోని శివాలయంలో తెల్లవారుజాము 4 గంటల నుంచి దర్శనాలు ప్రారంభమవుతాయని ఈవో వీరారెడ్డి తెలిపారు. సాయంత్రం 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు.. రాత్రి 11 గంటలకు రుద్రాభిషేకాలు అనంతరం స్వామివార్ల కల్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. ● అగ్రహారం మల్లేశ్వరస్వామి దర్శనాలు తెల్లవారుజాము 4 గంటల నుంచి ప్రారంభమవుతాయని ఈవో విజయ తెలిపారు. 108 పూజాద్రవ్యాలతో లింగోద్భవ అభిషేకం, అనంతరం శాంతికల్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు.

వైద్య ప్రదర్శనకు విశేష స్పందన

సీపీఆర్ ఎలా చేయాలో అవగాహన కల్పిస్తున్న వైద్య విద్యార్థి

గుంటూరు నగరం: ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న మెడికల్ ఎగ్జిబిషన్‌కు శనివారం విశేష స్పందన లభించింది. విద్యార్థులు, సందర్శకులు పెద్దసంఖ్యలో తరలి రావటంతో వైద్య కళాశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. రికార్డుస్థాయిలో 5,345 మంది ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్‌లో సీపీఆర్, ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో ఏర్పాటుచేసిన స్కిన్ గ్రాఫ్టింగ్ ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఇప్పటివరకు 33,721 మంది ఎగ్జిబిషన్‌ను సందర్శించారని విశేషమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి చెప్పారు.

విద్యార్థులను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న డీఎస్పీ అబ్దుల్ అజీజ్, బిగ్‌బాస్ ఫేమ్ భరణిశంకర్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విద్యార్థులను క్రమశిక్షణాయుతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కీలకమని డీఎస్పీ అబ్దుల్ అజీజ్, బిగ్‌బాస్ ఫేమ్ భరణిశంకర్ అన్నారు. శనివారం మంగళదాస్‌నగర్‌లోని సిమ్స్ స్కూల్‌లో 13వ వార్షికోత్సవం పాఠశాల ఆవరణలో విద్యాసంస్థల అధినేత భీమనాదం భరత్‌రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. సిమ్స్ విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ శివశిరీష, డైరెక్టర్ బి.భరత్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న విద్యాసంవత్సరంలో నూతన కోర్సులను అందించే ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గ ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ

నామినేషన్ స్వీకరిస్తున్న ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గం ఎన్నికల అధికారి, డీసీ శ్రీనివాస్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: బృందావన్‌గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్‌పూల్ సొసైటీ పాలకవర్గం ఎన్నికకు నామపత్రాల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. శనివారం ఐదు నామినేషన్లు వచ్చాయని డీసీ, ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గ ఎన్నికల నిర్వహణ అధికారి సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 16 వరకు స్వీకరిస్తామన్నారు. శనివారం కార్యదర్శి పదవికి ఒకటి, కోశాధికారి ఒకటి, కార్యనిర్వాహక సభ్యులు పురుషులు 2, మహిళ ఒకరు మొత్తం 5 నామినేషన్లు దాఖలైనట్లు పేర్కొన్నారు.

శివరాత్రి సందడి.. కిక్కిరిసిన బస్టాండు

ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసిన అధికారులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: శివరాత్రి పండగ సందర్భంగా ఆర్టీసీ బస్టాండు ప్రయాణికులతో కిక్కిరిసింది. కోటప్పకొండ, క్వారీ, గోవాడ, శ్రీశైలం పుణ్యక్షేత్రాలకు వెళ్లేందుకు శనివారం బస్టాండుకు చేరుకున్నారు. వారి సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. కోటప్పకొండకు గుంటూరు-1 డిపో నుంచి 35, గుంటూరు-2 నుంచి 30, తెనాలి నుంచి 5, పొన్నూరు నుంచి 10, మంగళగిరి డిపో నుంచి 15 బస్సులు నడుపుతున్నారు. గోవాడకు పొన్నూరు నుంచి 10, తెనాలి నుంచి 26, రేపల్లె నుంచి 11 బస్సులు, క్వారీకు తెనాలి నుంచి 26, గుంటూరు-2 నుంచి 12, అమరావతికి గుంటూరు-2 డిపో నుంచి 25, శ్రీశైలానికి గుంటూరు-2 డిపో నుంచి 15 బస్సులు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. స్త్రీ శక్తి పథకం అమలు నేపథ్యంలో మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసేందుకు పెద్ద సంఖ్యలో బస్టాండుకు చేరుకున్నారు. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా బస్టాండులో తాగునీటి వసతి కల్పించామని జిల్లా ప్రజారవాణా అధికారి సామ్రాజ్యం తెలిపారు. ప్రత్యేక బస్సుల్లో ప్రయాణించే మహిళలు స్త్రీ శక్తి పథకాన్ని వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.

నిరుద్యోగ భృతికి నిధులివ్వలేదు

గుంటూరు నేరవార్తలు: రాష్ట్ర బడ్జెట్ నిరుద్యోగులను నిరుత్సాహపరచిందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి షేక్ వలి అన్నారు. శనివారం కొత్తపేటలోని కార్యాలయంలో మాట్లాడుతూ.. కూటమి అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని, బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని విమర్శించారు.

పచ్చదనం.. మాటలకే పరిమితం

నగర ప్రధాన రహదారుల్లోని డివైడర్ల మధ్య పచ్చదనం లోపిస్తోంది. బస్టాండు సెంటర్, పొన్నూరురోడ్డు, కొత్తపేట, నాజ్‌సెంటర్ ప్రాంతాల్లో డివైడర్ల మధ్య మొక్కలు నీరు లేక ఎండిపోతున్నాయి. వాటికి నీరు పోస్తున్నట్లు లెక్కల్లో చూపడం తప్ప క్షేత్రస్థాయిలో కానరావడం లేదు. నగరానికి వన్నె తీసుకొస్తామంటున్న అధికారుల మాట నీటి మీద రాతలా మిగులుతోంది. - న్యూస్‌టుడే, పట్నంబజారు

వ్యర్థాలను తొలగించరూ...

ఎన్టీఆర్ రైతుబజారులో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. వ్యాపారులు మిగిలిపోయిన వ్యర్థాలను అక్కడే పారబోస్తున్నారు. దాదాపు వారం రోజుల నుంచి తొలగించటం లేదని రైతులు తెలిపారు. అవి కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది. - న్యూస్‌టుడే, పట్నంబజారు

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్స్

నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ ప్రమాదకరంగా మారాయి. వాటి మూతలు రోడ్ల కంటే ఎత్తుగా ఉండడంతో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పాత గుంటూరు ప్రాంతంలో పరిస్థితి మరీ ఇబ్బందికరంగా ఉంది. ఇక్కడన్నీ ఇరుకు వీధులే. మూతలు ఎత్తుగా లేదా లోతుగా ఉన్నాయి. వీటిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. పాత గుంటూరు ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో ఉన్న మ్యాన్‌హోల్స్ వద్ద వారం క్రితం ద్విచక్రవాహనంపై వెళ్తున్న మహిళ ప్రమాదానికి గురయ్యారు. సుద్దపల్లి డొంకకు వెళ్లే రోడ్డులో పలుచోట్ల ఇదే పరిస్థితి. - న్యూస్‌టుడే, గుంటూరు నగరం

పాత గుంటూరు ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

నైపుణ్యాలతో కూడిన విద్యా బోధన అవసరం

జ్యోతి వెలిగిస్తున్న డాక్టర్ లలిత ప్రసాద్, పక్కన భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నేటి విద్యా విధానంలో మార్కులే ముఖ్యం కాదని.. నైపుణ్యాలతో కూడిన విద్యా బోధన అవసరమని ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ అండ్ ఎడ్యుకేషన్ సౌత్ ఏషియా హెడ్ (కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్మెంట్) డాక్టర్ లలిత్‌ప్రసాద్ చెప్పారు. శనివారం గోరంట్ల భాష్యం ఇంటర్నేషనల్ స్కూల్‌లో బ్లూమ్స్ బ్లూమ్రాంగ్ పేరిట భాష్యం బ్లూమ్స్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న లలిత్‌ప్రసాద్ మాట్లాడుతూ కేంబ్రిడ్జి కరిక్యులం ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరచుకుంటున్నారన్నారు. జిల్లా జడ్జి, తెనాలి పోక్సో కోర్టు స్పెషల్ జడ్జి ఎం.ఇందిరాప్రియదర్శిని మాట్లాడుతూ రామాయణం, మహాభారతంలాంటి ఇతిహాసాల ద్వారా మంచిని గ్రహించి ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. భాష్యం పూర్వ విద్యార్థి, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ ఘంటా చైతన్య మాట్లాడుతూ తన లక్ష్య సాధనలో భాగమైన భాష్యం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ భాష్యం బ్లూమ్స్ స్థాపించి 22 ఏళ్లయిందన్నారు. ప్రారంభించిన నాటి నుంచి ఎన్నో విజయాలు సాధించామని చెప్పారు. ఇదే స్ఫూర్తితో ఎండీ భాష్యం సాకేత్‌రామ్ సారథ్యంలో భాష్యం ఇంటర్నేషనల్ స్కూల్‌ను ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భాష్యం విద్యాసంస్థల వైస్‌ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్, భాష్యంబ్లూమ్స్ జడ్ఈవో, ప్రిన్సిపల్ వరలక్ష్మి, సెకండరీ ప్రిన్సిపల్ గిరిజారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థన చేస్తున్న పాస్టర్ డానియేల్‌కుమార్, విశ్వాసులు

వైభవంగా కృతజ్ఞత అర్పణ పండగ

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కొత్తపేటలోని కుగ్లర్ ఆసుపత్రి ఆవరణలోని ట్రినిటి గురుమండలం చర్చిలో శనివారం కృతజ్ఞత అర్పణ పండగ వైభవంగా నిర్వహించారు. పాస్టర్స్ డానియేల్‌కుమార్, దైవాశీర్వాదం, రమేష్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విశ్వాసులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యదర్శులు బత్తుల లెనిన్, సుదర్శనం భీమ్‌రాజు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

దామోదరం సంజీవయ్యకు నివాళి

సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న డీఎస్పీ అరవింద్, ఆర్ఐలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పోలీసు కార్యాలయంలో శనివారం మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి డీఎస్పీ అరవింద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణారెడ్డి, ఏఎస్సై శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ భవన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

పట్నంబజారు, న్యూస్‌టుడే: పేదల అభ్యున్నతికి విశేష కృషి చేసిన దామోదరం సంజీవయ్య సేవలను ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ లింగంశెట్టి ఈశ్వరరావు అన్నారు. రాజీవ్‌గాంధీభవన్‌లో శనివారం మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డీసీసీ అధ్యక్షుడు యన్నం సుధీర్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గడ్డం పాల్, ఖలీల్, జాన్ బాబు, వెంకట్ రెడ్డి, వాల్మీకి శ్రీనివాస్, పరిశుద్ధ రావు తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న లింగంశెట్టి ఈశ్వరరావు, యన్నం సుధీర్‌బాబు

శరవేగంగా మిర్చియార్డు పైవంతెన పనులు

త్వరలోనే అందుబాటులోకి

న్యూస్‌టుడే - గుంటూరు నగరం

యార్డు ప్రధాన గేటు ఫ్లైఓవర్ నిర్మాణ పనులు

కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిలో మిర్చియార్డు వద్ద మరో పైవంతెన త్వరలోనే అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం పనులు వేగంగా సాగుతున్నాయి. ఇది అందుబాటులోకి వస్తే ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారమైనట్టే. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలు సహా ప్రకాశం, తెలంగాణ ప్రాంతం నుంచి రైతులు పెద్దఎత్తున మిర్చి తెస్తుంటారు. ప్రధాన రహదారిని ఆనుకుని యార్డు ఉండడంతో ఏటా మిర్చి సీజన్‌లో ట్రాఫిక్ సమస్య ఇబ్బందిగా మారుతోంది. నిత్యం వందల సంఖ్యలో లోడుతో లారీలు, మినీ లారీలు ఇక్కడకు వస్తుంటాయి. మార్చి నుంచి ఆగస్టు వరకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పని పరిస్థితి. వాహనాలు యార్డు లోపలకు వెళ్లే సమయంలో జాతీయ రహదారిపై పెద్దఎత్తున ట్రాఫిక్ స్తంభిస్తోంది. దీనికి శాశ్వత పరిష్కారంగా జాతీయ రహదారిపై పైవంతెన నిర్మాణం చేపట్టారు. 412వ నంబరు కిలోమీటరు నుంచి 413/6 వరకు అంటే 1.6 కిలోమీటర్ల మేర వంతెన నిర్మిస్తున్నారు. ఇరువైపులా సర్వీసు రోడ్లు వెడల్పుగా విస్తరించారు. మార్చి చివరినాటికి పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని జాతీయ రహదారుల సంస్థ ఉన్నతాధికారులు తెలిపారు.

వైకాపా పట్టించుకోలేదు..

ఈ పైవంతెన నిర్మాణానికి గత వైకాపా ప్రభుత్వ హయాంలోనే కేంద్రం నిధులు మంజూరు చేసినా.. నాటి పాలకులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇక్కడి పరిస్థితిని గుర్తించి అందుకు సంబంధించిన దస్త్రాలను వేగంగా కదిపింది. యార్డు ప్రధాన గేటు ఎదుట పైవంతెన నిర్మాణం తుది దశకు చేరింది. పిల్లర్స్ వేసి వాటిపైన ప్రీకాస్ట్ బీంలు అమర్చారు. నల్లపాడువైపు పనులు చురుగ్గా సాగుతున్నాయి. గతంలో ఉన్న రోడ్డును పూర్తిగా తొలగించి కొత్తది నిర్మిస్తున్నారు. పనులన్నీ పూర్తయ్యాక మిర్చి లోడుతో వచ్చే వాహనాలు వంతెనకు దిగువన సర్వీసు రోడ్డు మీదుగా యార్డులోకి వెళ్తాయి. జాతీయరహదారిపై వచ్చే బస్సులు, కార్లు, లారీలు పైవంతెన మీదుగా ముందుకు సాగుతాయి.

విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ

పట్నంబజారు, న్యూస్‌టుడే: విద్యార్థుల ఉన్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని మిర్చియార్డు డైరెక్టర్ కొనకళ్ల సత్యం అన్నారు. ఎమ్మెల్యే నసీర్ పుట్టినరోజు సందర్భంగా శనివారం కొత్తపేటలోని జలగం రామారావు స్కూల్‌లోని 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ (ప్యాడ్, పెన్ను, పెన్సిల్, స్కేల్) అందజేశారు. కార్యక్రమంలో శిఖాకొల్లి అభినేష్, షేక్ ఫిరోజ్, చందు, కె.శ్రీనివాసరావు, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

పట్నంబజారులో పేదలకు అన్నదానం చేస్తున్న తూనుగుంట్ల నాగేశ్వరరావు, మూర్తి

పట్నంబజారు, న్యూస్‌టుడే: క్రేన్ సంస్థల అధినేత గ్రంధి సుబ్బారావు జయంతి సందర్భంగా శనివారం పట్నంబజారు, పాతబస్టాండు సెంటర్, ఎత్తురోడ్డు సెంటర్, రైల్వేస్టేషన్ రోడ్డు, బస్టాండు సెంటర్లలో గ్రంధి కాంతారావు ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తూనుగుంట్ల నాగేశ్వరరావు, కనిగల్పుల కాశీ, మూర్తి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తుల పంపిణీ

దుస్తులు పంపిణీ చేస్తున్న గుడిపల్లి వాణి, దాసరి రాజామాస్టర్, కూటమి నాయకులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నెహ్రూనగర్‌లో శనివారం తూర్పు ఎమ్మెల్యే నసీర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఏపీ రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి గుడిపల్లి వాణి నవీన్ ఆధ్వర్యంలో కేక్ కోశారు. పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రాజామాస్టర్, జాగర్లమూడి శ్రీనివాసరావు, బత్తిన శంకర్, ఎర్రగోపు నాగేశ్వరరావు, కాలం ముకుందరావు, అరవపల్లి శ్రీను, పులిగడ్డ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించండి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం బ్రాడీపేటలోని సీపీఎం కార్యాలయంలో జిల్లా నాయకుల సమావేశం నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి నేతాజీ, పాశం రామారావు, అప్పారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలు
కె.సుబ్బారావు B.Sc., P.T. ఫిజియోథెరపిస్టు
ఫిజియోథెరపి & పెయిన్ క్లినిక్
4వ లైను, సాంబశివపేట, Opp ఉమెన్స్ కాలేజీ,
Ph: 0863-2356582, 9848445412.
మెంటామూవ్ మరియు మ్యాట్రిక్స్ - రిథమప్ - థెరపీ(జర్మనీ)
పక్షవాతం మరియు నొప్పులకు మెడ నొప్పి, కాలుజాలు, కీళ్ళనొప్పులు, మోకాళ్ళు నొప్పులు, నడుము నొప్పులు, భుజము నొప్పులు, పోలియో, మూతివంకర, మెదడువాపు, స్ప్రెయిన్స్, పక్షవాతము మొదలగు వాటికి కరెంటు చికిత్స (ఫిజియోథెరపి) చేయబడును.

(c) eenadu

ఆహా! ..ఏమి రుచి

aha@eenadu.in

జిల్ జిల్ జిలేబీ!

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదూ! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

ఆలూతో

కావలసినవి

బంగాళదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమపువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఆరేడు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలోకి ఈ పిండిని కొంత తీసుకుని.. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలుంచి తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త కాస్తగా కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకట్రెండు నిమిషాలు నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించే 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోతుంది.

ఇమర్తీ

కావలసినవి

మినపప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమపువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినపప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంచేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో అంతే పరిమాణంలో నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. కాస్త పిండిని పేస్ట్రీ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనిచ్చి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మారిస్తే సరిపోతుంది. చక్కటి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా తిప్పి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్లు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి

పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి ఉంచాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు చేర్చి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కొంత చొప్పున చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు ఆరోగ్యకరం కాదు. కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచీ స్టిక్స్' రెసిపీ..

చెఫ్ స్పెషల్

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పొడి, కారం - స్పూన్ చొప్పున, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, అల్లం ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పౌడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి ముద్దలా తయారుచేయాలి. మళ్లీ మళ్లీ కలిపి.. పక్కనుంచాలి. ఒక పావుగంట విరామం తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెలా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడుగ్గా స్టిక్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలూ ఒకే మందంలో ఉంటే.. సమంగా వేగుతాయి. కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పొడి చల్లి ఎగరేసినట్టు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలవుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పటి నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చేశారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికేదో థ్రిల్లర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూసేదాన్ని. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్నే చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టినట్టయ్యింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనివ్వలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా.. ఆవాలు చిటపటమంటూ చిందులేస్తే ముఖాన పడ్తాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, భేషుగ్గా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరకాయ ముక్కలు వేసి మళ్లీ మూత పెట్టేశా. రెండుమూడు నిమిషాలకోసారి మూత తీసి, ఎలా ఉందో కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పాతికసార్లు మూత తీయడం, కలపడం అయ్యాక.. కారం, ఉప్పు, పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెల్తురు రాదు. మళ్లీ మూతపెట్టి చీకట్లో తీయలేక.. ఒక కూనిరాగం తీయడం, ఒకసారి కలపడం అదే పనిగా నిమిషాలు కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి స్టవ్ కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నల్లగా మాడిన ముక్కలు చూసి.. బెదిరిపోయా. నాన్న విసుక్కుంటారేమో అనుకుంటే బదులు 'బొగ్గుల్లో వేయించావా ఏంటి' అని నవ్వడమే కాదు.. అంత మాడినా గమ్మున తినేశారు. అమ్మ వచ్చాక.. 'ఇన్ని ముక్కలకి కప్పు నూనె పోయాలి. గుళ్లో తీర్థం తీసుకున్నట్టు కూస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

పాఠకవంట

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించవచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో అప్పాలు చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.

– సి. అశ్వని, హైదరాబాద్

22న సమృద్ధి కేంద్రం ప్రారంభం

❖ కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పర్యటన ఏర్పాట్లపై పెమ్మసాని సమీక్ష

అధికారులతో సమీక్షిస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, పక్కన కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: చేబ్రోలు మండలం నారాకోడూరులో నిర్మించిన సమృద్ధి కేంద్రాన్ని ఈనెల 22న కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రారంభిస్తారని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై కలెక్టరేట్‌లోని వీసీ హాలులో అధికారులతో శనివారం సమీక్షించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రధానంగా భారత్ నెట్ ద్వారా రాష్ట్రానికి రావాల్సిన నిధులకు సంబంధించి సీఎం చంద్రబాబు నాయుడుతో ఎంఓయూ చేసుకుంటారన్నారు. అనంతరం పోస్టల్ ఉద్యోగుల్లో బాగా పనిచేసిన వారిని సత్కరించి, పోస్టల్ సేవలను మరింత ముందుకు తీసుకెళ్లేలా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 9 వేల మంది పోస్టల్ ఉద్యోగులు హాజరవుతారన్నారు. నారాకోడూరులో నిర్మించిన సమృద్ధి విలేజ్ అనే కొత్త కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభిస్తారన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నారాకోడూరు గ్రామానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వాటితో పాటు వైద్య సేవలు ఏఐ ద్వారా అందించే అవకాశం ఉందన్నారు. సమీక్షలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె. ఖాజావలి, సీపీఎంజీ శ్రీదేవి, అధికారులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు చేనేత పట్టువస్త్రాల సమర్పణ

పట్టువస్త్రాలు తీసుకొచ్చిన పద్మశాలి సంఘ సభ్యులతో రాధాకృష్ణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పురస్కరించుకొని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్లకు పద్మశాలి సేవా సంఘం(మంగళగిరి) సభ్యులు జనసేన నాయకులు ఏపీ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, తితిదే బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, చేనేత ప్రముఖులు గంజి చిరంజీవి, దామర్ల నాగమణి నేతృత్వంలో సంప్రదాయబద్ధంగా మంగళవాయిద్యాలతో చేనేత పట్టువస్త్రాలను శనివారం అందజేశారు. వారికి దుర్గగుడి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, పద్మావతి ఠాకూర్, సరోజనీ దేవి, సరిత స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిల్లపలి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పద్మశాలి సేవా సంఘం దశాబ్ద కాలంగా మహాశివరాత్రిని పురస్కరించుకొని దుర్గామల్లేశ్వర స్వామి కల్యాణానికి చేనేత పట్టువస్త్రాలను సమర్పిస్తోందన్నారు. చేనేత వస్త్రాలను స్వయంగా తయారుచేసి అందజేయడం మంగళగిరిలోని చేనేత కార్మికులకు గర్వకారణం అన్నారు. ఈ సంప్రదాయానికి సహకరించిన దేవస్థానం అధికారులు, పాలకమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. చేనేత పట్టువస్త్రాలను వైదిక కమిటీ సభ్యులు శ్రీధర్ శర్మకు అందజేశారు. సంఘం సభ్యులకు ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఛైర్మన్ రాధాకృష్ణ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

తెల్లవారుజామున 3 గంటల నుంచే దర్శనానికి అనుమతి

విద్యుద్దీపాల వెలుగుల్లో మల్లేశ్వరస్వామి దేవస్థానం, వనదుర్గాదేవిగా అమ్మవారు

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం మహాశివరాత్రి పురస్కరించుకుని తెల్లవారుజామున 3 గంటల నుంచే దర్శనానికి అనుమతిస్తున్నట్లు దేవస్థాన ఛైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, ఉప కమిషనర్ గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఉదయం నుంచి అభిషేకాలు నిలిపివేయనున్నట్లు తెలిపారు. దర్శనం కోసం క్యూలైన్లో ఉండే భక్తులకు తాగునీరు, మజ్జిగ అందిస్తామని చెప్పారు. పండగ రోజున భ్రమరాంబ అమ్మవారు స్వర్ణ కవచాలంకృత అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. రాత్రి 10.30 గంటలకు స్వామివారికి విశేష ద్రవ్యాలతో అభిషేకం, 12 గంటలకు గజవాహనంపై ఎదుర్కోలోత్సవం, అనంతరం ఆలయ ప్రాంగణంలో కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆలయ పునఃనిర్మాణ దాతలు కొల్లిపర వంశీయులు, మద్రాసు వారు స్వామి-అమ్మవార్లకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందించనున్నట్లు తెలిపారు. పెదకాకాని సీఐ నారాయణస్వామి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆలయాన్ని విద్యుద్దీపాల దీపాలతో అందంగా అలంకరించారు. శనివారం భ్రమరాంబ అమ్మవారు వనదుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

విద్యుత్తు వెలుగుల్లో క్వారీ బాలకోటేశ్వరాలయం



నారాకోడూరులో ప్రభలు

సుందరంగా ఆలయం..

చేబ్రోలు, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పండగను పురస్కరించుకుని వడ్లమూడి క్వారీ బాలకోటేశ్వరాలయాన్ని విద్యుత్తు దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వడ్లమూడి పంచాయతీ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. మండలంలోని నారాకోడూరు, గుండవరం, గొడవర్రు గ్రామాల నుంచి స్వామివారి సన్నిధికి చేరుకునేందుకు భక్తులు భారీ విద్యుత్ ప్రభలను ఇప్పటికే సిద్ధం చేశారు.

గిరిజన విద్యాలయాల్లో ఉపాధ్యాయులను సీఆర్‌టీలుగా మార్చండి

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలో గిరిజన గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ (సీఆర్‌టీ)గా మార్చేందుకు ప్రభుత్వం విధానం, ప్రత్యక్ష ఇంటర్వ్యూ విధానంలో తీసుకున్న టీజీటీలను సీఆర్‌టీలుగా మార్చడం న్యాయబద్ధమన్నారు. ఈ విషయం మంత్రి గుమ్మడి సంధ్యారాణి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌టీపీ రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి వినాయక పాణి, దక్షిణ భారత హిందీ ప్రచార సభ మద్రాసు కౌన్సిల్ మాజీ సభ్యులు ఎస్‌సీఎం సుబానీ, లోటస్ హైస్కూల్ డైరెక్టర్ పరుచూరి వెంకటేశ్వర్లు, చిగురుపాటి సూర్యనారాయణ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉప్పాల రామ్మోహన్‌రావు, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఒప్పంద టీచర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చిమతా నాగేశ్వరరావు, జి.కుమార్‌యాదవ్, కోశాధికారి జి.లక్ష్మయ్య, ఖాదర్‌వలి, అనిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ

చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ కోరారు. శనివారం కృష్ణనగర్‌లోని లోటస్ హైస్కూల్‌లో ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఒప్పంద టీచర్ల అసోసియేషన్ ఐదో రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బెజవాడ వెంకటనాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ మాట్లాడుతూ 2016లో పరీక్ష

అమరేశ్వరాలయంలో..

అమరావతి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాలకు పంచారామ క్షేత్రమైన అమరావతి అమరేశ్వరాలయం సిద్ధమైంది. పెద్ద సంఖ్యలో తరలి వచ్చే భక్తుల కోసం ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

విద్యార్థినిపై సోషల్ మాస్టర్ అఘాయిత్యం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయుడు బాలిక పట్ల కీచకుడయ్యాడు. మాయమాటలు చెప్పి లొంగదీసుకుని మూడు సార్లు అఘాయిత్యానికి ఒడిగట్టాడు. పదమూడు సంవత్సరాల బాలికపై 36 సంవత్సరాలు ఉన్న ఉపాధ్యాయుడు మృగంలా వ్యవహరించాడు. అరండల్‌పేట పోలీసుల కథనం ప్రకారం.. గుంటూరులోని శారదాకాలనీకి చెందిన బాలిక ఓ ప్రైవేటు పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. ఆ పాఠశాలలో సోషల్ స్టడీస్ చెబుతున్న పలకలూరుకు చెందిన ఉపాధ్యాయుడు నాగార్జున ముచ్చట్లు చెప్పి అడిగిందల్లా కొనిచ్చి లొంగదీసుకున్నాడు. ఈనెల 9వ తేదీన ద్విచక్ర వాహనంపై విజయవాడ తీసుకెళ్లి దారుణానికి ఒడిగట్టాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలిక పెద్దలకు చెప్పడంతో వారు వెళ్లి నిలదీశారు. దీంతో నాగార్జున వారిని కులం పేరుతో దూషిస్తూ చంపుతానని బెదిరించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు అరండల్‌పేట పోలీసులు ఉపాధ్యాయుడిపై కిడ్నాప్, అత్యాచారం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ వధూవరులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (15 ఫిబ్రవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు

92475 20500 & 95501 28306

ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

బడ్జెట్ పత్రాలకు పూజలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధానిలోని వెంకటపాలెం శ్రీవారి ఆలయాన్ని శనివారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సందర్శించారు. బడ్జెట్ పత్రాలను శ్రీవారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనటానికి అసెంబ్లీకి బయలుదేరివెళ్లారు.

ఆలయం వద్ద బడ్జెట్ పత్రాలతో మంత్రి పయ్యావుల కేశవ్

బ్రాయిలర్ ధరలు

(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 115, రిటైల్ ధర - 142, చికెన్ విత్‌స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 116, 123, 135 చికెన్ విత్ స్కిన్ - 220 చికెన్ స్కిన్‌లెస్ - 230.

91.9 FM Vijayawada 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact **80080 03297**

ఫెడరల్ బ్యాంక్ LCRD/హైదరాబాద్ డివిజన్, ఇనం.8-3903/10, ప్లాట్ నం.20, 4వ అంతస్తు, జివిఆర్ లెజెండ్, నాగార్జున నగర్ కాలనీ, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500073, ఇ-మెయిల్: hydlcrd@federal.bank.co.in; వెబ్‌సైట్: www.federal.bank.in

సవరణ

దయచేసి 14-02-2026న ప్రచురించబడిన 13-02-2026 తేదీ నాటి HYDLCRD/VWDB/SVT/SN-85//2025/26 అమ్మకపు నోటీసును చూడండి. ప్రచురణలో, దీనిని "ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకపు నోటీసు"కి బదులుగా "అమ్మకపు నోటీసు" అని చదవగలరు. పైన పేర్కొన్న సవరణను దయచేసి గమనించవచ్చు. ఇతర నిబంధనలు మరియు షరతులు అలాగే ఉంటాయి.

సం/- అధీకృత అధికారి

అద్విక ట్రేడింగ్ మోసం కేసు ఐవో మార్పు

దర్యాప్తు అధికారిగా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ లతాకుమారి

ఈనాడు, అమరావతి: విజయవాడ కేంద్రంగా గతేడాది వెలుగుచూసిన అద్విక ట్రేడింగ్ కంపెనీ మోసం కేసులో దర్యాప్తు అధికారి (ఐవో) మారారు. ఇప్పటి వరకు కేసు దర్యాప్తును పర్యవేక్షించిన సెంట్రల్ ఏసీపీ దామోదర్ నుంచి టాస్క్‌ఫోర్స్ ఏసీపీ లతాకుమారికి అప్పగించారు. ఈ మేరకు ఇటీవల సీపీ రాజశేఖర్‌బాబు ఉత్తర్వులిచ్చారు. దర్యాప్తును మరింత వేగవంతం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మొత్తమ్మీద ఈ కేసును క్రైమ్ డీసీపీ తిరుమలేశ్వర్‌రెడ్డి పర్యవేక్షించనున్నారు. హైదరాబాద్ సహా పలు జిల్లాల పరిధిలో దాదాపు రూ.413కోట్లు వసూలు చేసి తిరిగి చెల్లించకుండా చేతులెత్తేసిన వ్యవహారం తెలిసిందే. కోర్టులో అభియోగపత్రం దాఖలు చేసేందుకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సన్నద్ధం అవుతున్నారు.

ఈ నెలాఖరు లోపు కొలిక్కి

డిపాజిటర్లు, ఏజెంట్లు కలిపి రూ.144కోట్లు నష్టపోయినట్లు తేల్చారు. 92 మంది డిపాజిటర్లు రూ.9.47 కోట్లు పెట్టుబడులు పెట్టగా.. ఒక్కపైసా కూడా రాలేదు. నష్టపోయిన వారికి న్యాయం చేసేందుకు పోలీసులు అడుగులు వేస్తున్నారు. ఎక్కువగా లబ్ధి పొందిన వారిని పిలిచి తిరిగి ఆ మొత్తాన్ని చెల్లించాల్సిందేనని గట్టిగా చెబుతున్నారు. వీరు వారం రోజులు సమయం అడిగినట్లు తెలిసింది. ఈనెలాఖరు లోపు ఈ వ్యవహారాన్ని కొలిక్కి తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ మొత్తాన్ని జమ చేసేందుకు ఇప్పటికే ఎస్‌బీఐ పటమటలంక శాఖలో ప్రత్యేక ఖాతా తెరిచారు. దీనిని కూడా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ పేరుతో మార్చనున్నారు. ప్రధాన నిందితుడు ఆదిత్యతో పాటు మిగిలిన నిందితుల పేరిట పలు జిల్లాల్లో ఉన్న 52 ఆస్తులను పోలీసులు గుర్తించారు. వీటి మార్కెట్ విలువ రూ.100 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

(c) eenadu



తెనాలి

• తెనాలి • పొన్నూరు

నియామకం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : తెదేపా తెనాలి మండల ఉపాధ్యక్షుడిగా ఎరుకలపూడి గ్రామానికి చెందిన ముళ్లపూడి వెంకటేశ్వరరావును, పార్టీ నియోజక వర్గ బాధ్యుడు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ శనివారం నియమించారు.

సినీ పరిశ్రమ అభివృద్ధికి నిధులేవి?

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే : రాష్ట్ర బడ్జెట్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధి ఊసేలేదని మా ఏపీ వ్యవస్థాపక అధ్యక్షుడు దిలీప్ రాజా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన శనివారం మా ఏపీ కార్యాలయంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబును దైవంగా భావించి సినీ పరిశ్రమ అభివృద్ధి గురించి వారి దృష్టికి తీసుకెళ్లినా.. ఆలకించలేదని వాపోయారు.

నిధులు మంజూరు.. తీరనున్న వెతలు

పొన్నూరు, న్యూస్‌టుడే

వైకాపా పాలనలో గ్రామాల మధ్య రోడ్లను అనుసంధానం చేయడానికి నిధులు విడుదల చేస్తామని ఆనాటి పాలకులు గొప్పలు చెప్పారు. కానీ ఒక్క రహదారికి కూడా నిధులు కేటాయించలేదు. దీంతో ఆయా మార్గాల్లో రాకపోకలు నిర్వహించే వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వాహనాలు అదుపు తప్పి అనేక ప్రమాదాలు జరిగాయి. ఈ క్రమంలో ఎన్నికల సమయంలో ఆయా గ్రామాల్లో ప్రచారానికి వెళ్లినప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయమని స్థానికులు అప్పటి కూటమి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌ను కోరగా ఆయన హామీ ఇచ్చారు. దీంతో పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని మండల పరిధిలోని గ్రామాల్లో అయిదు ప్రధాన రహదారులకు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నిధులు మంజూరు చేయించారు. వాటితో రోడ్ల నిర్మాణ పనులు పూర్తి అయితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు

అధ్వానంగా జడవల్లి రహదారి

అభిప్రాయ పడుతున్నారు.

☛ జీబీసీ రోడ్డు నుంచి దొప్పలపూడి మీదుగా మన్నవ వరకు 5.112 కి.మీ మేర నూతన రహదారి నిర్మించడానికి రూ.2.94 కోట్లు మంజూరు చేశారు.

☛ చందోలు అడ్డరోడ్డు నుంచి జడవల్లి మీదుగా కోమలి 2.178 కి.మీ మేర రహదారి నిర్మాణ పనులకు రూ.1.33 కోట్ల నిధులను కేటాయించారు.

☛ చేబ్రోలు మండల పరిధి శేకూరు నుంచి పెదకాకాని మండల పరిధిలోని అనుమర్లపూడి 6.673 కి.మీ వరకు రోడ్డు నిర్మాణానికి రూ.4.01 కోట్లు విడుదల చేశారు.

☛ చేబ్రోలు మండల పరిధి మంచాల నుంచి తోట్ల పాలెం వరకు 1.720 కి.మీ మేర రహదారి నిర్మించడానికి రూ.1.80 కోట్లు మంజూరయ్యాయి.

☛ పెదకాకాని మండల పరిధి హనుమాన్ పాలెం ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి రామచంద్రపురం 1.720 కి.మీ మేర రోడ్లు వేయడానికి రూ.59 లక్షలు మంజూరు చేశారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. ఎన్నికల ముందు రోడ్లు నిర్మించమని స్థానికులు కోరారు. కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో రహదారి నిర్మాణ పనులు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటాం. **– ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, పొన్నూరు ఎమ్మెల్యే**

వ్యక్తిత్వ వికాసానికి విద్యే పునాది

ఎమ్మెల్యే నరేంద్ర కుమార్‌ను సత్కరిస్తున్న జగదీశ్‌కుమార్, లక్ష్మీనారాయణ

నంబూరు(పెదకాకాని), న్యూస్‌టుడే : విద్య వ్యక్తిత్వ వికాసానికి పునాదులు వేస్తోందని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తెలిపారు. నంబూరులో శనివారం నిర్వహించిన పేస్ ఎన్ఆర్ ఒలంపియాడ్ పాఠశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పిల్లలు క్రమశిక్షణ, సమయపాలన అలవాటు చేసుకుని లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆయన ప్రోత్సాహక బహుమతులు అందించారు. పాఠశాల నిర్వాహకుడు పడమటి జగదీశ్‌కుమార్(చిన్ని), అడ్వకేటు లక్ష్మీనారాయణ, ఎంపీపీ శిరీష తదితరులు పాల్గొన్నారు.

బిల్‌గేట్స్ పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

తాడేపల్లి, న్యూస్‌టుడే : మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్ ఈ నెల 16న ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఉండవల్లిలోని వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించనున్నారు.

ధ్యానంతో ఆరోగ్యం... ఆనందం

కిశోర్ గురూజీని సత్కరిస్తున్న ప్రతినిధులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : నిత్యం యోగా, ధ్యానం వల్ల శారీరక ప్రయోజనాలు మాత్రమే కాకుండా మానసిక ఆరోగ్యం, ఆనందం ఉంటుందని యోగా ఆచార్య కిశోర్ గురూజీ తెలిపారు. ది తెనాలి సీనియర్ సిటిజెన్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన యోగా, ధ్యానం గురించి వివరించారు. అనంతరం ఈ నెలలో పుట్టిన సభ్యులను, కిశోర్ గురూజీని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు నారాయణరావు, నాగేశ్వరరావు, రాధాకృష్ణ, వెంకటేశ్వరరావు, మధుసూదనరావు, సాంబశివరావు, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వీర జవాన్లకు ఘన నివాళి

అమరుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : పుల్వామా దాడిలో అమరులైన జవాన్లకు శ్రీశివ లింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం నివాళులర్పించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జవాన్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి పేదలకు అన్నదానం చేశారు. శ్రీను, సుజాత, భానుమతి, సంపత్ రాయుడు, రమణ, వెంకట నారాయణ, ప్రేమ్‌రాజ్, చంటి, గాంధీ, సాంబశివరావు, రహీం, పోతురాజు, అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

పుస్తకాలు అందజేస్తున్న వీవీఐటీయూ విద్యార్థులు

పెదకాకాని, న్యూస్‌టుడే: అంతర్జాతీయ పుస్తక వితరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెదకాకానిలోని గుంటుపల్లి శారదాదేవి స్మారక గ్రంథాలయానికి వీవీఐటీయూ విద్యార్థులు శనివారం 300కు పైగా పుస్తకాలు అందజేశారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి సహాయ పడే విధంగా యూపీఎస్సీ, ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్సీ, యూజీసీ నెట్ వంటి మెటీరియల్స్‌తో పాటు సాహిత్య, ఆధ్యాత్మిక పుస్తకాలను ఇచ్చారు. వీవీఐటీయూ గ్రంథాలయాధికారి సాయికృష్ణ, శేషగిరిరావు, కామేశ్వరరావు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

పేపరు ప్రకటన

నా క్లయింటు గుంటూరు జిల్లా, కొల్లిపర మండలం, తూములూరు గ్రామ కాపురస్తురాలు పగడాల బలరామిరెడ్డి గారి భార్య శ్రీలక్ష్మి గారి తరుపున ఇచ్చిన పేపరు ప్రకటన.

నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని ది.11-04-2024న గుంటూరు జిల్లా, కొల్లిపర మండలం, గుడిబండివారిపాలెం గ్రామమునకు చెందిన గుడిబండి వీరారెడ్డి గారి భార్య పద్మజ గారి వలన విక్రయ బయానా అగ్రిమెంటును పొంది యున్నారు. ఇందు నిమిత్తము సదరు కొనుగోలు విషయమై ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములు పున్ననూ మరియు ఏవిధమైన కోర్టు మరియు ఇతర లావాదేవీలు ఉన్న యెడల ఈ క్రింది అడ్రసుకు పదహేను రోజుల లోపున తెలియపరచవలసినదిగా కోరడమైనది. అటుల తెలియపరచని యెడల ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు షెడ్యూలు ఆస్థిపై లేవని నిష్పాక్షిక ఆస్తిగా నా క్లయింటు భావించి, తదుపరి విక్రయ దస్తావేజు రిజిష్టరు చేసుకొనగలరని, ఆ దరిమిలా వచ్చిన అభ్యంతరములు నా క్లయింటును బద్ధురాలును చేయజాలవని తెలియజేయడమైనది.

షెడ్యూలు: గుంటూరు డి॥, కొల్లిపర సబ్ డి॥ కొల్లిపర గ్రామ పంచాయితీ యేరియాలో చేరిన కొల్లిపర గ్రామ డి.నెం. 159రు య.3-56 ట్లు, మింజుమలె య. 1-66 ట్లున్నూ, డి.నెం. 168 - 1రు య. 0-39 ట్లు పూరా శ్రీ రెవిన్యూ వారి సబ్ డి. దాఖలా డి.నెం. 168 - 1ఎ య. 0.09 ట్లు న్నూ, డి.నెం. 168-2రు య.0-39 ట్లున్నూ, శ్రీ రెవిన్యూ వారి సబ్ డి. దాఖలా డి.నెం. 168 - 2ఎ య. 0.26 ట్లున్నూ వెరశి య. 2-01 ట్లు శేరి మాగాణి భూమికి హద్దులు:– (తూ): బొడ్డపాటి నాగిరెడ్డి గారి భూమి హద్దు, (ద): వింతా సంజీవరెడ్డి గారి భూమి హద్దు, (ప): బత్తుల మధుసూధనరెడ్డి గారి భూమి హద్దు, (ఉ): డొంక హద్దు.
ఈ నాలుగు హద్దుల మధ్య య.2.01 ట్లు లేక హె. 0.812 ర్లు మాత్రము.

ఇట్లు, సంపతి శివనాగేశ్వరరావు, అడ్వకేట్, ఆర్.డి.ఓ. ఆఫీసు రోడ్డు, తెనాలి - 522201. సెల్ నెం. 9490820437.

వైద్య ఖర్చులకు సాయం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ చొరవతో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కాజ గ్రామానికి చెందిన పి.ప్రభుకుమార్‌కు సీఎం సహాయ నిధి నుంచి రూ. 25,041 మంజూరు అయ్యాయి. ఈ మేరకు చెక్కును మంగళగిరి సొసైటీ ఛైర్మన్ గాదె పిచ్చిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కుక్కమళ్ల విక్రమ్ శనివారం అందజేశారు.



తెనాలి

• తెనాలి • పొన్నూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పొన్నూరు శ్రీనగర్ కాలనీలో రెండు రోజుల నుంచి వీధి దీపం వెలగడం లేదు. మరమ్మతులు చేసే విధంగా చర్యలు చేపట్టాలి. - పి.శ్రీధర్‌బాబు, శ్రీనగర్ కాలనీ ✔ పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. - షేక్ హసీనా, సహాయ ఇంజినీరు ? పొన్నూరు 21వ వార్డులోని మురుగు నీటి కాలువలో వ్యర్థాలు పేరుకున్నాయి. - షేక్ ముంతాజ్, 21వ వార్డు ✔ వ్యర్థాలను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. - పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి ✦ పట్టణ పరిధి నేతాజీనగర్‌లో చెత్త పేరుకుందని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. కార్మికులతో శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, పొన్నూరు

?గతంలో విద్యుత్తు బిల్లుల వసూళ్ల కేంద్రాలు ఐతానగర్, గాంధీనగర్, చినరావూరు తదితర ప్రాంతాల్లో ఉండగా వాటిని తీసేశారు. బిల్లులు కట్టాలంటే చెంచుపేటలోని ప్రధాన కార్యాలయానికి వెళ్లాల్సి వస్తోంది. - జగన్మోహన్‌రావు, ఐతానగర్ ✔ డిజిటల్ చెల్లింపులు పెరిగినందున ఆయా కేంద్రాల వద్ద బిల్లులు చెల్లించే వారి సంఖ్య తగ్గింది. అందువల్లనే వాటిని తీసేశాం. - బి.అశోక్ కుమార్, విద్యుత్తు విభాగ డీఈ ? ఉడా కాలనీలో నివాస గృహాల మధ్య నిర్మాణం లేని ఖాళీ స్థలాల్లో పిచ్చి చెట్లు పెరిగాయి. - రత్నమయ్య, సుధారాణి, ఉడా కాలనీ ✔ పిచ్చి పొదలను తొలగిస్తాం. - రామప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్ ? గంగానమ్మపేట లెక్చరర్స్ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. - సాంబశివరావు, గంగానమ్మపేట ✔ సత్వరం మరమ్మతులు చేయిస్తాం. ? ఇస్లాంపేట హిందూ ముస్లిం రోడ్డులో మురుగు కాలువల్లో పారుదల లేదు. - మల్లిక, ఇస్లాంపేట ✔ పూడికలు తీయిస్తాం. - రామప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

చిన్నారులు రోజూ వ్యాయామం చేయాలి

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జగదీష్

పొన్నూరు, న్యూస్‌టుడే: రోజూ వ్యాయామం చేసే ప్రక్రియలో చిన్నారులను భాగస్వాములను చేయాలని తిరుపతి బర్డ్ వైద్యశాల డైరెక్టర్ గుడారు జగదీష్ సూచించారు. శనివారం చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి డీఏసీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులకు ఎముకల బలం కోసం కాల్షియం, విటమిన్ డి, మెగ్నీషియం, ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. తప్పనిసరిగా పాల పదార్థాలను అందించడం ద్వారా ఆరోగ్యకరంగా జీవించడానికి దోహదపడుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో ఎముకలు, కళ్లు, కండరాలు, నరాలు ఇతర బాధితులు 306 మందికి పరీక్షలు చేశారు. వైద్యులు ఎండీ ఖాళీ పాళ్ల జ్యోతిర్మయి, మెడికల్ డైరెక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్, వైద్యులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరానికి స్పందన

పెరకలపూడి(దుగ్గిరాల), న్యూస్‌టుడే : పెరకలపూడిలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళగిరికి చెందిన ఎస్.ఎఫ్.ఎం.జి గ్రామశక్తి తోడ్పాటుతో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సకు వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కేవీవీ సత్యనారాయణ శిబిరాన్ని పరిశీలించారు. దూడలకు నట్టల నివారణ మందు, పాలిచ్చే పశువులకు కాల్షియం ఉత్పత్తులు అందజేశారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.(క్వింటా)



అత్యధికం: 6,800
అత్యల్పం: 6,000
సగటు: 6,400

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

సిమెంటు బల్లల వితరణ

బల్లలతో దాతలు బోయపాటి వెంకటరమణ దంపతులు

పెదకాకాని: పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానానికి అదే గ్రామానికి చెందిన బోయపాటి వెంకటరమణ దంపతులు రూ.63,000 విలువైన పది సిమెంటు బల్లలను ఆలయ ఛైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, ఈవో గోగినేని లీలాకుమార్ సమక్షంలో అందజేశారు. ఈ మేరకు దాతలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి వేదపండితులు ఆశీర్వచనం అందించి అమ్మ ప్రసాదం అందజేశారు. పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

పర్యవేక్షణ లోపం.. పనుల్లో డొల్లతనం

కొల్లిపర, న్యూస్‌టుడే

కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి నిర్మిస్తున్న భవనాలు, సీసీ రోడ్ల నిర్మాణాలపై పర్యవేక్షణ కొరవడింది. కొల్లిపర మండల పరిధిలోని రెండు గ్రామాల్లో ఉపాధి నిధులతో పంచాయతీ భవనాల నిర్మాణాలు, పలు గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. వీటిని పర్యవేక్షించాల్సిన పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు పూర్తిగా నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

విస్మరించారు..

సీసీ రోడ్ల నిర్మాణంలో అనుసరించాల్సిన నిబంధనలను గుత్తేదారులు విస్మరించారు. కొల్లిపరలోని నూతన కాలనీలో రూ. 10 లక్షల నిధులతో సైడ్‌వాల్ నిర్మాణం కనీసం అడుగు ఎత్తు ఉండాల్సింది.. కేవలం ఎనిమిది నుంచి పది అంగుళాలకే పరిమితం చేశారు. ఫిల్లింగ్(పూడిక) మెటీరియల్ మిక్సింగ్, నిర్మాణ పనుల్లో వినియోగించాల్సిన నాణ్యతా ప్రమాణాలను అనుసరించడం లేదు. దీంతో నిర్మాణ దశలోనే డొల్లతనం బయటపడుతోంది.

సమన్వయం కొరవడి..

నిర్మాణ పనులను పర్యవేక్షించాల్సిన ఇంజినీరింగ్ అధికారులు కన్నెత్తయినా చూడడం లేదు. సైడ్‌వాల్స్ నిర్మాణంలో, సీసీ రోడ్డు పనుల్లో వైబ్రేటరు వినియోగించక పోవడం, ఆ మెటీరియల్ సర్దుకోవడం వల్ల సమన్వయం కొరవడింది. దీంతో నిర్మాణ పనులు తుది దశలోనే నెర్రలిస్తున్నాయి. ఈ సమస్యను స్థానికులు ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది. నిర్మాణ పనులపై పర్యవేక్షణ ఉంటుంది. నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే గుత్తేదారులకు సొమ్ములు చెల్లించమని పీఆర్ డీఈ గుప్తా తెలిపారు.

పది అంగుళాలకే పరిమితమైన సైడ్‌వాల్స్

నిరంతరం పర్యవేక్షించండి

అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ

చేబ్రోలు, న్యూస్‌టుడే: మహాశివరాత్రిని పురస్కరించుకుని వడ్లమూడి క్వారీ బాలకోటేశ్వరాలయం వద్ద ఆదివారం జరిగే తిరునాళ్ల ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ శనివారం రాత్రి పరిశీలించారు. అక్కడ చేపట్టిన భారీ విద్యుత్తు ప్రభలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జెయింట్‌వీల్ ఏర్పాటు చేయొద్దని కలెక్టర్ ఆదేశించినా ఎందుకు పెడుతున్నారని అధికారులను ప్రశ్నించారు. క్యూలైన్లలో భక్తులు ఇబ్బందులు పడకుండా దేవాదాయ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. తెనాలి ఇన్‌ఛార్జి ఆర్డీవో లక్ష్మీకుమారి, తహసీల్దార్ శ్రీనివాస శర్మ, ఇతర అధికారులు ఉన్నారు.

జాతీయ నాయకుల భారీ విగ్రహాల తరలింపు

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్‌రామ్ నిలువెత్తు ఫైబర్ విగ్రహాలు తెనాలి సూర్య శిల్పశాలలో రూపొందాయి. ఎన్టీఆర్ జిల్లా అన్నవరంలో మార్చి నెలలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఆవిష్కరించనున్నారని నిర్వాహకులు తెలిపారని శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర తెలిపారు. తెనాలి నుంచి విగ్రహాలను ఎన్టీఆర్ జిల్లాకు శనివారం తీసుకెళ్లారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్

రాష్ట్ర బడ్జెట్ అభివృద్ధి-సంక్షేమ సాధనే లక్ష్యంగా ఉంది. అభివృద్ధి ఫలాలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేరుతాయనే నమ్మకం కలుగుతోంది. పూర్తి ఆర్థిక క్రమశిక్షణతో, సమగ్ర దృష్టితో రూపొందించిన ఈ బడ్జెట్ రాష్ట్ర పురోగతికి దిశా నిర్దేశంగా నిలవనుంది. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం కల్పించడం ద్వారా సామాజిక మౌలిక వసతుల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనే సంకేతం ఇచ్చింది. ఉన్నత విద్యాసంస్థలు, ప్రభుత్వ పాఠశాలలకు నిధులు కేటాయించడం శుభపరిణామం.

- ఆచార్య మధు, అర్థశాస్త్ర విభాగాధిపతి, ఏఎన్‌యూ

స్వర్ణాంధ్ర సాకారం.. ప్రగతికి ప్రాణం

- వీబా జాక్వెలిన్, విద్యార్థిని, అర్థశాస్త్రం

ఏపీ బడ్జెట్ స్వర్ణాంధ్ర సాకారం-ప్రగతికి ప్రాణంలా ఉంది. ఇది భవిష్యత్తుకు రోడ్‌మ్యాప్‌గా కనిపిస్తుంది. ఆదాయ, వ్యయాల పట్టికలే కాకుండా ఏం చేయబోతున్నామో వివరించారు. నగదు బదిలీ పథకాలకే ప్రాధాన్యం ఇవ్వకుండా సంపద సృష్టికీ పెద్దపీట వేశారు. రాయలసీమ ఉద్యానం హబ్ ద్వారా రైతులకు, వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

- న్యూస్‌టుడే, ఏఎన్‌యూ

దేవాలయాల ముస్తాబు

పొన్నూరు, తెనాలి టౌన్, కొల్లిపర, న్యూస్‌టుడే : మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని పొన్నూరు, తెనాలి నియోజకవర్గాల్లోని పలు దేవాలయాలు ముస్తాబయ్యాయి. శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసేందుకు అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

విద్యుత్తు వెలుగుల్లో మున్నంగి భీమేశ్వరాలయం

సంగంజాగర్లమూడి సంగమేశ్వర స్వామి ఆలయం

సహస్రలింగేశ్వర స్వామి

కోటప్పకొండ ఓటీటీ చిత్ర ప్రదర్శన నేడు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే : మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ ఓటీటీ చిత్రాన్ని ఆదివారం రాత్రి నరసరావుపేట కొండపై ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేసి ప్రదర్శించనున్నట్లు దర్శకుడు దిలీప్‌రాజా శనివారం తెలిపారు. భక్తులు తిలకించాలని ఆయన కోరారు.

కమనీయం... స్వామి అమ్మవార్ల దర్శనం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే : మహాశివరాత్రి సందర్భంగా గంగానమ్మపేటలోని రామేశ్వర స్వామి ఆలయంలో కల్యాణ ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈవో రమణ కుమార్ పర్యవేక్షించారు.

వీనుల విందుగా స్వామి గానామృతం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే : పట్టణానికి చెందిన విజనస శ్రీనివాస ట్రస్టు ఆధ్వర్యంలో బాలాజీరావుపేట నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం స్థలంలో శనివారం రాత్రి నిర్వహించిన వేంకటేశ్వర స్వామి గానామృతం వీనుల విందుగా సాగింది. ట్రస్టు నిర్వాహకులు కిరణ్ కుమార్ పర్యవేక్షించారు.

క్రీడా ఖ్యాతి... నిర్వహణ నాస్తి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలోని పాఠశాలల తరఫున అతి పెద్ద క్రీడా మైదానాల్లో ఒకటి కొలకలూరు జడ్పీ పాఠశాల క్రీడా మైదానం. గ్రామంలోని పాఠశాలకు కొద్ది దూరంలో సుమారు మూడు ఎకరాలకుపైగా స్థలం ఉంది. ఈ మైదానం ఒకప్పుడు క్రీడాకారులు, సాధకులకు వరంగా ఉండేది. ఎందరో ఇక్కడ సాధన చేసి విజయాలు సాధించడంతో పాటు క్రీడా కోటాలో ఉద్యోగాలు పొందారు. విద్యా శాఖ తరఫున జిల్లా స్థాయి పోటీలకు ఇదే కేంద్రంగా ఉండేది. వాకింగ్ ట్రాక్‌గా స్థానికులు సద్వినియోగం చేసుకునేవారు. అయితే ఈ ఖ్యాతి అంతా గతంగా మారింది. కొంత కాలంగా దీన్ని పట్టించుకునే నాథుడే లేక పోవడంతో ప్రవేశ ద్వారం వద్ద ఉన్న బోర్డు మాయమైంది. ఆక్రమణలకు గురి కాకుండా ఏర్పాటు చేసిన గోడ పలు చోట్ల కూలింది. అపరిశుభ్రంగా పిచ్చిపొదలు, చెట్లతో నిండి పాములు, పురుగులు చేరి పరిసరాల్లోని వారికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గతంలో పాఠశాల సమయంలోనే గేటు తెరిచి ఉండేది. ఇప్పుడు 24 గంటలూ.. ఎవరైనా ప్రవేశించవచ్చు. ఒక వేళ గేటు మూసి ఉంటే గోడ లేకపోవడంతో అటు నుంచి మందుబాబులు చేరి అవసరాలు తీర్చుకుంటున్నారు. సీసాలు, గ్లాసులు, ఆహార పొట్లాలతో నింపేస్తున్నారు. ప్రధాన రోడ్డు కంటే కొంత లోతుగా ఉండటంతో చినుకు పడితే ఆవరణం చెరువును తలపిస్తోంది. ప్రజాప్రతినిధులు, సంబంధిత విభాగాధికారులు దృష్టి పెడితే నియోజకవర్గంలోనే ఇది నమూనా క్రీడా మైదానమవుతోంది.

మైదానం ప్రవేశ ద్వారం వద్ద మాయమైన బోర్డు

ఆటస్థలంలో పెరిగిన పిచ్చిమొక్కలు

అదృశ్యంపై ఫిర్యాదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : పట్టణంలోని గంగానమ్మపేటకు చెందిన డెకరేషన్ పని చేసే శ్రీనివాసరావు(50) గత నెల 29న ఫోన్ ఇంట్లో పెట్టి వెళ్లిపోయారు. ఎంత వెతికినా ఫలితం లేక పోవడంతో కుటుంబ సభ్యులు శనివారం ఫిర్యాదు చేసినట్లు రెండో పట్టణ పోలీసులు తెలిపారు.

22న సమృద్ధి కేంద్రం ప్రారంభం

✤ కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పర్యటన ఏర్పాట్లపై పెమ్మసాని సమీక్ష

అధికారులతో సమీక్షిస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, పక్కన కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: చేబ్రోలు మండలం నారాకోడూరులో నిర్మించిన సమృద్ధి కేంద్రాన్ని ఈనెల 22న కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రారంభిస్తారని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై కలెక్టరేట్‌లోని వీసీ హాలులో అధికారులతో శనివారం సమీక్షించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రధానంగా భారత్ నెట్ ద్వారా రాష్ట్రానికి రావాల్సిన నిధులకు సంబంధించి సీఎం చంద్రబాబు నాయుడుతో ఎంఓయూ చేసుకుంటారన్నారు. అనంతరం పోస్టల్ ఉద్యోగుల్లో బాగా పనిచేసిన వారిని సత్కరించి, పోస్టల్ సేవలను మరింత ముందుకు తీసుకెళ్లేలా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా 9 వేల మంది పోస్టల్ ఉద్యోగులు హాజరవుతారన్నారు. నారాకోడూరులో నిర్మించిన సమృద్ధి విలేజ్ అనే కొత్త కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభిస్తారన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నారాకోడూరు గ్రామానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వాటితో పాటు వైద్య సేవలు ఏఐ ద్వారా అందించే అవకాశం ఉందన్నారు. సమీక్షలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, సీపీఎంజీ శ్రీదేవి, అధికారులు పాల్గొన్నారు.

తెల్లవారుజామున 3 గంటల నుంచే దర్శనానికి అనుమతి

విద్యుద్దీపాల వెలుగుల్లో మల్లేశ్వరస్వామి దేవస్థానం, వనదుర్గాదేవిగా అమ్మవారు

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం మహాశివరాత్రి పురస్కరించుకుని తెల్లవారుజామున 3 గంటల నుంచే దర్శనానికి అనుమతిస్తున్నట్లు దేవస్థాన ఛైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, ఉప కమిషనర్ గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఉదయం నుంచి అభిషేకాలు నిలిపివేయనున్నట్లు తెలిపారు. దర్శనం కోసం క్యూలైన్లో ఉండే భక్తులకు తాగునీరు, మజ్జిగ అందిస్తామని చెప్పారు. పండగ రోజున భ్రమరాంబ అమ్మవారు స్వర్ణ కవచాలంకృత అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. రాత్రి 10.30 గంటలకు స్వామివారికి విశేష ద్రవ్యాలతో అభిషేకం, 12 గంటలకు గజవాహనంపై ఎదుర్కోలోత్సవం, అనంతరం ఆలయ ప్రాంగణంలో కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆలయ పునఃనిర్మాణ దాతలు కొల్లిపర వంశీయులు, మద్రాసు వారు స్వామి-అమ్మవార్లకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందించనున్నట్లు తెలిపారు. పెదకాకాని సీఐ నారాయణస్వామి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆలయాన్ని విద్యుద్దీపాల దీపాలతో అందంగా అలంకరించారు. శనివారం భ్రమరాంబ అమ్మవారు వనదుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

విద్యుత్తు వెలుగుల్లో క్వారీ బాలకోటేశ్వరాలయం

నారాకోడూరులో ప్రభలు

సుందరంగా ఆలయం..

చేబ్రోలు, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పండగను పురస్కరించుకుని వడ్లమూడి క్వారీ బాలకోటేశ్వరాలయాన్ని విద్యుత్తు దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వడ్లమూడి పంచాయతీ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. మండలంలోని నారాకోడూరు, గుండవరం, గొడవర్రు గ్రామాల నుంచి స్వామివారి సన్నిధికి చేరుకునేందుకు భక్తులు భారీ విద్యుత్ ప్రభలను ఇప్పటికే సిద్ధం చేశారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా

అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ వధూవరులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (15 ఫిబ్రవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు

92475 20500 & 95501 28306

ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

దుర్గమ్మకు చేనేత పట్టువస్త్రాల సమర్పణ

పట్టువస్త్రాలు తీసుకొచ్చిన పద్మశాలి సంఘ సభ్యులతో రాధాకృష్ణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పురస్కరించుకొని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్లకు పద్మశాలి సేవా సంఘం(మంగళగిరి) సభ్యులు జనసేన నాయకులు ఏపీ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, తితిదే బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, చేనేత ప్రముఖులు గంజి చిరంజీవి, దామర్ల నాగమణి నేతృత్వంలో సంప్రదాయబద్ధంగా మంగళవాయిద్యాలతో చేనేత పట్టువస్త్రాలను శనివారం అందజేశారు. వారికి దుర్గగుడి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, పద్మావతి ఠాకూర్, సరోజనీదేవి, సరిత స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిల్లపలి శ్రీనివాసరావు మాట్లాడుతూ..పద్మశాలి సేవా సంఘం దశాబ్ద కాలంగా మహాశివరాత్రిని పురస్కరించుకొని దుర్గామల్లేశ్వర స్వామి కల్యాణానికి చేనేత పట్టువస్త్రాలను సమర్పిస్తోందన్నారు. చేనేత వస్త్రాలను స్వయంగా తయారుచేసి అందజేయడం మంగళగిరిలోని చేనేత కార్మికులకు గర్వకారణం అన్నారు. ఈ సంప్రదాయానికి సహకరించిన దేవస్థానం అధికారులు, పాలకమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. చేనేత పట్టువస్త్రాలను వైదిక కమిటీ సభ్యులు శ్రీధర్ శర్మకు అందజేశారు. సంఘం సభ్యులకు ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఛైర్మన్ రాధాకృష్ణ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

గిరిజన విద్యాలయాల్లో ఉపాధ్యాయులను సీఆర్‌టీలుగా మార్చండి

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలో గిరిజన గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ (సీఆర్‌టీ)గా మార్చేందుకు ప్రభుత్వం విధానం, ప్రత్యక్ష ఇంటర్వ్యూ విధానంలో తీసుకున్న టీజీటీలను సీఆర్‌టీలుగా మార్చడం న్యాయబద్ధమన్నారు. ఈ విషయం మంత్రి గుమ్మడి సంధ్యారాణి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎన్‌టీపీ రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి వినాయక పాణి, దక్షిణ భారత హిందీ ప్రచార సభ మద్రాసు కౌన్సిల్ మాజీ సభ్యులు ఎస్‌సీఎం సుబానీ, లోటస్ హైస్కూల్ డైరెక్టర్ పరుచూరి వెంకటేశ్వర్లు, చిగురుపాటి సూర్యనారాయణ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉప్పాల రామ్మోహన్‌రావు, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఒప్పంద టీచర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చిమతా నాగేశ్వరరావు, జి.కుమార్‌యాదవ్, కోశాధికారి జి.లక్ష్మయ్య, ఖాదర్‌వలి, అనిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ

చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ కోరారు. శనివారం కృష్ణనగర్‌లోని లోటస్ హైస్కూల్‌లో ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఒప్పంద టీచర్ల అసోసియేషన్ ఐదో రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బెజవాడ వెంకటనాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ మాట్లాడుతూ 2016లో పరీక్ష

అమరేశ్వరాలయంలో..

అమరావతి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాలకు పంచారామ క్షేత్రమైన అమరావతి అమరేశ్వరాలయం సిద్ధమైంది. పెద్ద సంఖ్యలో తరలి వచ్చే భక్తుల కోసం ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

బడ్జెట్ పత్రాలకు పూజలు

ఆలయం వద్ద బడ్జెట్ పత్రాలతో మంత్రి పయ్యావుల కేశవ్

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధానిలోని వెంకటపాలెం శ్రీవారి ఆలయాన్ని శనివారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సందర్శించారు. బడ్జెట్ పత్రాలను శ్రీవారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనటానికి అసెంబ్లీకి బయలుదేరివెళ్లారు.

విద్యార్థినిపై సోషల్ మాస్టర్ అఘాయిత్యం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయుడు బాలిక పట్ల కీచకుడయ్యాడు. మాయమాటలు చెప్పి లొంగదీసుకుని మూడు సార్లు అఘాయిత్యానికి ఒడిగట్టాడు. పదమూడు సంవత్సరాల బాలికపై 36 సంవత్సరాలు ఉన్న ఉపాధ్యాయుడు మృగంలా వ్యవహరించాడు. అరండల్‌పేట పోలీసుల కథనం ప్రకారం.. గుంటూరులోని శారదాకాలనీకి చెందిన బాలిక ఓ ప్రైవేటు పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. ఆ పాఠశాలలో సోషల్ స్టడీస్ చెబుతున్న పలకలూరుకు చెందిన ఉపాధ్యాయుడు నాగార్జున ముచ్చట్లు చెప్పి అడిగిందల్లా కొనిచ్చి లొంగదీసుకున్నాడు. ఈనెల 9వ తేదీన ద్విచక్ర వాహనంపై విజయవాడ తీసుకెళ్లి దారుణానికి ఒడిగట్టాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలిక పెద్దలకు చెప్పడంతో వారు వెళ్లి నిలదీశారు. దీంతో నాగార్జున వారిని కులం పేరుతో దూషిస్తూ చంపుతానని బెదిరించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు అరండల్‌పేట పోలీసులు ఉపాధ్యాయుడిపై కిడ్నాప్, అత్యాచారం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.

బ్రాయిలర్ ధరలు

(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 115, రిటైల్ ధర - 142, చికెన్ విత్‌స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 116, 123, 135 చికెన్ విత్ స్కిన్ - 220 చికెన్ స్కిన్‌లెస్ - 230.

91.9 FM Vijayawada ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

ఫెడరల్ బ్యాంక్ LCRD/హైదరాబాద్ డివిజన్, ఇ.నం.8-3903/10, ప్లాట్ నం.20, 4వ అంతస్తు, జివిఆర్ లెజెండ్, నాగార్జున నగర్ కాలనీ, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500073, ఇ-మెయిల్: hydlcrd@federal.bank.co.in; వెబ్‌సైట్: www.federal.bank.in

సవరణ

దయచేసి 14-02-2026న ప్రచురించబడిన 13-02-2026 తేదీ నాటి HYDLCRD/VWDB/SVT/SN-85/2025/26 అమ్మకపు నోటీసును చూడండి. ప్రచురణలో, దీనిని "ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకపు నోటీసు"కి బదులుగా "అమ్మకపు నోటీసు" అని చదవగలరు. పైన పేర్కొన్న సవరణను దయచేసి గమనించవచ్చు. ఇతర నిబంధనలు మరియు షరతులు అలాగే ఉంటాయి.

సం/- అధీకృత అధికారి

అద్వైక ట్రేడింగ్ మోసం కేసు ఐవో మార్పు

దర్యాప్తు అధికారిగా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ లతాకుమారి

ఈనాడు, అమరావతి: విజయవాడ కేంద్రంగా గతేడాది వెలుగుచూసిన అద్వైక ట్రేడింగ్ కంపెనీ మోసం కేసులో దర్యాప్తు అధికారి (ఐవో) మారారు. ఇప్పటి వరకు కేసు దర్యాప్తును పర్యవేక్షించిన సెంట్రల్ ఏసీపీ దామోదర్ నుంచి టాస్క్‌ఫోర్స్ ఏసీపీ లతాకుమారికి అప్పగించారు. ఈ మేరకు ఇటీవల సీపీ రాజశేఖర్‌బాబు ఉత్తర్వులిచ్చారు. దర్యాప్తును మరింత వేగవంతం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మొత్తమ్మీద ఈ కేసును క్రైమ్ డీసీపీ తిరుమలేశ్వర్‌రెడ్డి పర్యవేక్షించనున్నారు. హైదరాబాద్ సహా పలు జిల్లాల పరిధిలో దాదాపు రూ.413కోట్లు వసూలు చేసి తిరిగి చెల్లించకుండా చేతులెత్తేసిన వ్యవహారం తెలిసిందే. కోర్టులో అభియోగపత్రం దాఖలు చేసేందుకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సన్నద్ధం అవుతున్నారు.

ఈ నెలాఖరు లోపు కొలిక్కి

డిపాజిటర్లు, ఏజెంట్లు కలిపి రూ.144కోట్లు నష్టపోయినట్లు తేల్చారు. 92 మంది డిపాజిటర్లు రూ.9.47 కోట్లు పెట్టుబడులు పెట్టగా.. ఒక్క పైసా కూడా రాలేదు. నష్టపోయిన వారికి న్యాయం చేసేందుకు పోలీసులు అడుగులు వేస్తున్నారు. ఎక్కువగా లబ్ధి పొందిన వారిని పిలిచి తిరిగి ఆ మొత్తాన్ని చెల్లించాల్సిందేనని గట్టిగా చెబుతున్నారు. వీరు వారం రోజులు సమయం అడిగినట్లు తెలిసింది. ఈనెలాఖరు లోపు ఈ వ్యవహారాన్ని కొలిక్కి తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ మొత్తాన్ని జమ చేసేందుకు ఇప్పటికే ఎస్‌బీఐ పటమటలంక శాఖలో ప్రత్యేక ఖాతా తెరిచారు. దీనిని కూడా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ పేరుతో మార్చనున్నారు. ప్రధాన నిందితుడు ఆదిత్యతో పాటు మిగిలిన నిందితుల పేరిట పలు జిల్లాల్లో ఉన్న 52 ఆస్తులను పోలీసులు గుర్తించారు. వీటి మార్కెట్ విలువ రూ. 100 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

(c) eenadu

ఈనాడు అమరావతి
కృష్ణా
ఆదివారం ఫిబ్రవరి 15, 2026

కైలాసవాసా.. కరుణించ రావా..

మహా శివరాత్రిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా శివాలయాలు ముస్తాబయ్యాయి. విద్యుత్తు కాంతులతో సుందరంగా తీర్చిదిద్దారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, దేవస్థానం సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. యనమలకుదురు రామలింగేశ్వరాలయం వద్ద ప్రభలు తీర్చిదిద్దుతున్నారు. ఆదివారం రాత్రి ఊరేగింపునకు సిద్ధం చేస్తున్నారు.

- ఈనాడు, అమరావతి

దారుణంగా దోచేసిన.. 11 మందిపై క్రిమినల్ కేసులు

రూ.3.21కోట్లు స్వాహాపై 'ఈనాడు' కథనంతో విచారణ

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం, న్యూస్‌టుడే, గుడివాడ

ది గుడివాడ మున్సిపల్ ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కమిటీ, కేడీసీసీ బ్యాంకు అధికారులు, సిబ్బంది కలిసి పారిశుద్ధ్య కార్మికుల పేరుతో రూ.3.21కోట్ల రుణాలు బొక్కేసిన 14 మందిలో 11 మందిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సహకార అధికారులు నివేదించారు. ఈ రుణ కుంభకోణంలో ప్రత్యక్ష, పరోక్షంగా అప్పటి మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ సహా 14 మంది ఉన్నారని నిర్ధారించారు. 2025 మార్చి 13న గుడివాడ మున్సిపల్ ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సభ్యులు తాము రుణం తీసుకోకున్నా జీతాల్లో నుంచి కట్ చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్‌ను ఆశ్రయించారు. 2025 మార్చి 14న 'సొసైటీలో దొంగలు పడ్డారు' శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. తక్షణమే విచారణ చేయించాలని కలెక్టర్‌ను కోరారు.

అధికారులా దొంగల ముఠానా..?

అక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు దనాల లక్ష్మీ, గుమస్తా కె.వెంకటరమణరాజు, కేడీసీసీ బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మాటూరి శ్రీనివాస్, అప్పటి ప్రాసెసింగ్ అధికారి ఎల్.అనూష, కోడూరు బ్రాంచ్ ఏజీఎం ఆర్.రాజ్యలక్ష్మీ, ప్రస్తుత గుడివాడ బజారు బ్రాంచ్ మేనేజర్ ఎం.సాంబశివరావు, ముదినేపల్లి బ్రాంచ్ ఏజీఎం వై.లక్ష్మీకుమారి, గుడివాడ బ్రాంచ్ పర్యవేక్షణాధికారి సంధ్యపై బీఎన్ఎస్ చట్టంలోని 314, 316, 336, 336(3), 340, 344 సెక్షన్ల కింద.. కేడీసీసీబీలో అప్పటి అసిస్టెంట్ మేనేజర్ ఎస్.నాగేంద్ర, ముదినేపల్లి బ్రాంచ్ మేనేజర్ రమేష్‌నాయుడు, విశాఖపట్నం డీసీసీబీ ఆనందపురం శాఖ సహాయ మేనేజర్ లక్ష్మీపై బీఎన్ఎస్‌లోని 314, 316, 344 సెక్షన్ల కింద మొత్తం 11 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విచారణాధికారి సూచించారు.

వేదనతో కుంగిపోయి

కార్మికుల పేరిట అడ్డగోలుగా దోచుకున్న రూ.కోట్ల సొమ్ముకు సంబంధించి ఒక్కో కార్మికుడి వేతనం నుంచి నెలకు సుమారు రూ.56వేలు వరకు కట్ చేశారు. 20ఏళ్ల కిందట మృతి చెందిన వడ్డాది భాస్కరరావు పేరిట 2022లో రూ.10లక్షల రుణం మింగేశారు. ఇలా 2014, 2017, 2021, 2022లో బినామీలుగా చూపి రూ.3,21,90,191 దోచేశారు. వీటిని 18శాతం వడ్డీతో చెల్లించాలని అధికారులు తెలిపారు. రూ.14,24,755 చెల్లించగా అందులో కార్మికుల జీతాలు ఉన్నాయి. తన పేరిట అన్యాయంగా రూ.10లక్షలు రుణభారం మోపారని వడ్డాది కుమారి దిగులుతో చనిపోయారు. ముత్యాల రాము సైతం రుణ బాధతోనే మృతి చెందారు. చాలా మంది బాధితులు మానసికంగా కుంగిపోతున్నారు. సర్‌ఛార్జి విచారణ, సహకార డీఆర్ కోర్టులో వాదోపవాదనలకు మరో 3 నెలలు పట్టనుంది. త్వరగా విచారణ పూర్తి చేసి న్యాయం చేయాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి.

ఆట.. గెలుపు వేట

విజయవాడ మారిస్ స్టెల్లా కళాశాల ప్రాంగణంలో శనివారం కృష్ణా వర్సిటీ ఆధ్వర్యంలో అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా నెట్‌బాల్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారిణులు

– న్యూస్‌టుడే, విజయవాడ క్రీడలు

పద్దు భళా.. పొద్దు కళ..!

ఉమ్మడి కృష్ణా ప్రగతికి ఊతం

సాగు మెరిసేలా.. అన్నదాత మురిసేలా..
ఓనమాల నుంచి విశ్వవిద్య వరకు వెలిగేలా...
జలసిరులకు నిధులు.. జనభద్రతకు సొమ్ములు...
పరిశ్రమకు వైభవం.. ప్రగతికి కూర్పే దార్శనికం..
ఇంతికి తోడు.. ఇంటికి చేదోడు..
పాడికి నిధులు.. ప్రగతికి దారులు..
పోర్టుకు.. ఎయిర్‌పోర్టుకు సపోర్టు..
పేదకు వైద్యం.. ఆకలి తీర్చే అభయం..
సంక్షేమ సరాగం.. సకలజన శ్రేయం...

.. ఒక్కమాటలో చెప్పాలంటే.. రాష్ట్రాభివృద్ధి.. ప్రజాసంక్షేమాన్ని.. రెండుకళ్లుగా పరుగులు పెట్టించే సంకల్పంతో 2026-27 రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శనివారం శాసనసభలో ప్రవేశపెట్టారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రగతికి మరింత వన్నెలద్దేలా బడ్జెట్‌లో కేటాయింపులు బేషుగ్గా ఉన్నాయని నిపుణులు.. ప్రజలు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు.

ఈనాడు - అమరావతి, ఈనాడు డిజిటల్ - మచిలీపట్నం - న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

RAILWAY RECRUITMENT BOARD
ANNUAL CALENDAR RECRUITMENTS
Notification Released
GROUP-D 21997 VACANCIES
LAST DATE: 2-3-26
19-2-2026 (1.30 pm - 8.00 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

రాష్ట్రంపై ఆర్థిక భారం తగ్గుతుంది..

వ్యవసాయం, ఉద్యాన, ప్రాథమిక విద్య, సాగునీరు, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధి, ఆర్థిక కారిడార్లకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం గొప్ప విషయం. కేంద్ర బడ్జెట్‌లో పథకాలకు ప్రకటించిన నిధులను.. రాష్ట్రానికి తీసుకొచ్చి అభివృద్ధికి బాటలు పడేలా ప్రభుత్వం దృష్టి సారించాలి. అప్పుడే రాష్ట్రంపై ఆర్థిక భారం తగ్గుతుంది. పరిశ్రమలకు రావాల్సిన రాయితీలను సకాలంలో విడుదల చేసేందుకు ఎస్క్రో మెకానిజం ఏర్పాటు చేయాలి. పారిశ్రామిక మౌలిక సదుపాయాలకు ఎప్పటికప్పుడు నిధులు కేటాయింపు మరింత పెంచుతూ వెళ్లాలి.

- పొట్లూరి భాస్కరరావు, ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు

వెంకటపాలెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో బడ్జెట్ ప్రతులకు పూజలు చేసిన మంత్రి కేశవ్

ఆతిథ్య రంగానికి జవసత్వాలు..

బడ్జెట్‌లో పర్యాటక, సాంస్కృతిక రంగానికి రూ. 439 కోట్లు కేటాయించడం హర్షణీయం. రాష్ట్రంలో హోటల్, ఆతిథ్య రంగానికి నూతన జవసత్వాలు అందించేలా బడ్జెట్ రూపకల్పన ఉంది. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించడం, మూలధన సబ్సిడీలు, ఎస్‌జీఎస్టీ రీయింబర్స్‌మెంట్, స్టాంపు డ్యూటీ మినహాయింపులు ప్రకటించడం హోటల్ పరిశ్రమకు గొప్ప ఊరటనిచ్చింది. 117 ఎంవోయూల ద్వారా రూ. 20 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 1.22 లక్షల ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం చేయడం అభినందనీయం. పర్యాటక రంగాన్ని ఆర్థిక వృద్ధికి ఇంజిన్‌గా గుర్తించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

- ఆర్.వి.స్వామి, ఏపీ స్టార్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు

ప్రగతి బాగు.. సంక్షేమం కొనసాగు

బడ్జెట్‌పై సమగ్ర కథనం.. 13లో

కాలువలకు 3,411 క్యూసెక్కుల నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టా పరిధిలోని పంట కాలువలకు శనివారం 3,411 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇందులో కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 2,823, కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 502, గుంటూరు ఛానల్‌కు 86 క్యూసెక్కుల చొప్పున నీటిని ఇస్తున్నారు.

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) | SSC Staff Selection Commission
and All other Competitive Exams
Batches on } 19-2-2026 (6.30 am - 9.30 am)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

16న కెనాల్ రోడ్డులో రథోత్సవం

విద్యాధరపురం: మహాశివరాత్రి కల్యాణమహోత్సవం అనంతరం ఈనెల 16న కన్యకాపరమేశ్వరి అన్నసత్రం కమిటీ ఆధ్వర్యంలో కెనాల్ రోడ్డులో రథోత్సవం నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షుడు బచ్చు వెంకటలక్ష్మీ వరప్రసాద్ తెలిపారు. శనివారం కరపత్రాన్ని విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఇంద్రకీలాద్రిపై కల్యాణం పూర్తయిన మరుసటి రోజున కల్యాణమూర్తులను కెనాల్ రోడ్డులో కన్యకాపరమేశ్వరి అన్నసత్రం కమిటీకి సంబంధించిన రథం వద్దకు తీసుకువస్తారన్నారు. సాయంత్రం 5.30 గంటలకు నగర పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు తొలి కొబ్బరికాయ కొట్టి ఊరేగింపును ప్రారంభిస్తారని వివరించారు. రథం కెనాల్ రోడ్డు వినాయకుడి గుడి వరకు వెళ్లి తిరిగి రథం సెంటరుకు చేరడంతో రథోత్సవం ముగుస్తుందన్నారు.

గాలి, శబ్ద కాలుష్యం
పిల్లల ఆరోగ్యాన్ని బాగా దెబ్బ తీస్తాయి
పిల్లలు ఎక్కువ సమయం బడిలో గడుపుతారు. నగరం నడిబొడ్డున పాఠశాలుంటే కాలుష్యం వల్ల వారిలో ఎలర్జీ, ఆస్తమా, ఆటో ఇమ్యూన్ సమస్యలు, శ్వాసకోశ-గుండె సమస్యలు. ADHD, వినికిడి సమస్యలు. అన్నిటికి మించి వారి IQ దెబ్బతింటుంది. చదువులో శాశ్వతంగా వెనుకబడి పోతారు.
పరిష్కారం? ప్రశాంత వాతావరణంలో బడి ఉండాలి!
కానీ, అవి చాల దూరంగా ఉంటాయి. ప్రయాణ సమస్యలు
ఇంటికి కేవలం అరగంట దూరంలో పచ్చటి పొలాల మధ్య రణగొణ ధ్వనులకు దూరంగా విశాల ప్రాంగణంలో ఇంటర్నేషనల్ స్థాయి విద్యనందించే బడి ఉంటే?
విజయవాడ నగరంలో కొన్ని కాలనీ వాసులకు ఇప్పుడు ఒక అవకాశం.
SLATE - THE SCHOOL
GOPAVARAPUGUDEM
CBSE Affiliation No.: 130778
CBSE | SMAART | CAMBRIDGE | NURSERY TO 10
ప్రఖ్యాత విద్యావేత్త వాసిరెడ్డి అమర్నాథ్ స్వీయ పర్యవేక్షణలో...
CBSE స్కూల్. కేంబ్రిడ్జ్ కరికులం.
ఐఐటీ ఫౌండేషన్‌కు మించి...
మూడో తరగతి నుంచే రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, స్మార్ట్ మాథ్స్, స్మార్ట్ ఫిజిక్స్, స్మార్ట్ బయాలజీ లాంటి FUTURISTIC సబ్జెక్ట్స్‌తో...
ఇప్పుడొక అద్భుత అవకాశం!
కింద పేర్కొన్న కాలనీ నుండి వచ్చే తొలి 100 అడ్మిషన్స్‌కు మూడేళ్లపాటు ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలలో 30% రాయితీ

Distance from West Bypass / Amaravati Ring / Vijayawada ORR

Area	Distance	Travel time*	Area	Distance	Travel time*
Nunna, Pottipadu	15 Kms.	18 min.	Guntupalli	28 Kms	33 min.
Singh Nagar	18 Kms.	25 min.	Ramavarappadu	18 Kms	29 min.
Lotus Land Mark	20 Kms.	34 min.	Telaprolu	21 Kms.	32 min.
BRTS Road	23 Kms.	33 min.	Prasadampadu	20 Kms.	33 min.
Bhavanipuram	23 Kms.	33 min.	Enikepadu	20 Kms	33 min.
Gollapudi	26 Kms	30 min.	Nidamanuru	20 Kms	33 min.

*As per Google Maps
ఇంటి వద్ద నుంచే పికప్, డ్రాప్! ఆ సమయం అదనం, కామన్ పాయింట్ నుంచి స్కూల్‌కు అమరావతి రింగ్ రోడ్డు మీదుగా పట్టే సమయం కేవలం అరగంట!
అవకాశం ఒకసారే తలుపు తడుతుంది.
నేడే మా బడిని సందర్శించండి.
మొబైల్‌ఫోన్, జంక్‌ఫుడ్‌కు దూరంగా సంపూర్ణత, త్రయోదశ'సి' బాటలో స్లేట్ విద్యార్థుల పురోగమన్ని స్వయంగా తిలకించండి.
రోబోయుగంలో మీ బిడ్డను ఛాంపియన్ గా నిలపండి
9177822144 / 83310 43716

బాలుడి మెడపై కత్తి పెట్టి దౌర్జన్యం

తండ్రి ఫోన్ నంబరు చెప్పాలని బెదిరింపు

పటమట, న్యూస్‌టుడే: గుర్తు తెలియని దుండగులు తలుపులు ధ్వంసం చేసి ఇంట్లోకి దౌర్జన్యంగా ప్రవేశించి 13 ఏళ్ల బాలుడిని కత్తితో బెదిరించిన ఘటన శనివారం మాచవరం పోలీస్ స్టేషన్ పరిధి యారంవారి వీధిలో చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం.. యారంవారి వీధిలో నివాసం ఉంటున్న రాజేష్ ర్యాపిడో నడుపుతూ జీవిస్తారు. అతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. శనివారం సెలవు కావడంతో చిన్న కుమారుడు హర్ష(13) ఒక్కడే ఇంట్లో ఉన్నాడు. శనివారం ఉదయం ఇద్దరు రాజేష్ ఇంటి వద్దకు వచ్చి చూసి వెళ్లారు. గమనించిన బాలుడు తలుపులు వేసుకున్నాడు. పది నిమిషాల తర్వాత నలుగురు వచ్చారు. తలుపులు తీయాలని బాలుడిని అడిగారు. 'మీరు ఎవరు' అని బాలుడు ప్రశ్నించగా.. 'మీ నాన్న మాకు కలిసి నీ వద్దకు పంపించారు. నీకు ఈ కవర్ ఇవ్వమన్నారు' అని చెప్పారు. వారి ప్రవర్తనపై అనుమానం వచ్చిన బాలుడు.. 'మా నాన్న ఏ రంగు చొక్కా వేసుకున్నారు' అని ప్రశ్నించాడు. తమకు గుర్తు లేదని చెప్పి తలుపు తీయమన్నారు. బాలుడు తీయకపోవడంతో బలవంతంగా తలుపులు ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించారు. బాలుడిని మంచం మీదకు తోసేసి కత్తి మెడపై పెట్టి 'మీ నాన్న ఫోన్ నంబరు చెప్పు' అని బెదిరించారు. ఇంతలో మిగిలిన ముగ్గురు ఇంట్లో వస్తువులను ధ్వంసం చేశారు. బాలుడు పెద్దగా కేకలు వేయడంతో అతని స్నేహితుడు సాయి అక్కడికి వచ్చాడు. దాంతో వారంతా అక్కడ నుంచి కొండపైకి పరారు అయ్యారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. బాలుడిని విచారించారు. ఇంట్లోకి వచ్చిన వ్యక్తుల్లో ఒకరు అస్తమానం రాజేష్ అన్న.. రాజేష్ అన్న అన్నాడని బాలుడు చెప్పాడు. తెలిసిన వ్యక్తుల పనేనని పోలీసులు భావిస్తున్నారు. కిడ్నాప్ కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు. సీసీ పుటేజీ, వేలిముద్రలు సేకరించారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

Exclusive
SSC (Staff Selection Commission)
CGL / CHSL / MTS / GD CONSTABLES
and All other Competitive Exams
Batches on } 24-2-2026 (1.30 pm - 8.00 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

18 నుంచి యువతకు ఉచిత శిక్షణ

మాచవరం: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్కిల్ హబ్‌లో నిరుద్యోగ యువతకు 18 నుంచి 'అప్లికేషన్ డెవలపర్'(వెబ్ అండ్ మొబైల్) కోర్సులో ఉచిత శిక్షణనిస్తామని కళాశాల ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి తెలిపారు. 18- 35 ఏళ్లలోపు ఇంటర్ లేదా డిప్లొమా, ఆపై అర్హతగల వారు అర్హులన్నారు. 16వ తేదీలోపు ధ్రువపత్రాలు, ఆధార్ జిరాక్స్, పాస్‌పోర్టు సైజు ఫొటోతో కళాశాలలోని స్కిల్ హబ్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మూడు నెలల శిక్షణ ముగిసిన తర్వాత ధ్రువపత్రంతో పాటు ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. వివరాలకు ఫోన్ 90326 33548 నంబరుపై సంప్రదించాలన్నారు.

WANTED
One of the leading Auditor Office requires..
ACCOUNTANTS - 2 No's (M/F)
Qual :B.Com / M.Com, Exp: 2 - 3 Yrs
Candidates with good Knowledge in Tally, MS.Office.
WALK-IN-INTERVIEW : 17-02-2026 @ 11.00AM To 2.00PM
Location:Suresh & Babu Chartered Accountants
1st Floor, Upstairs of IOB, CSI Complex, Governorpet, Vijayawada. PH :0866 - 2578801/02

17 శాఖలు.. 250 అద్దె ఖాతాలు

అనుమానాస్పద లావాదేవీలపై అప్రమత్తం చేసిన ఐ4సి

ఈనాడు, అమరావతి

విజయవాడ నగరంలోని పలు ప్రభుత్వ రంగ, ప్రైవేటు బ్యాంకుల్లో భారీగా అద్దె ఖాతాలు ఉన్నట్లు ఐ4సి (ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్) గుర్తించింది. సైబర్ నేర నియంత్రణలో కీలకపాత్ర పోషిస్తున్న కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన ఈ ఏజెన్సీ 17 శాఖల్లో దాదాపు 250 ఖాతాల్లో అనుమానాస్పద లావాదేవీలు జరుగుతున్నట్లు తేల్చింది. ఈ ఖాతాలను స్తంభింపజేసింది. ఈ వివరాలను ఎన్టీఆర్ కమిషనరేట్‌కు అందజేసింది.

ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగింతతో..
పలు బ్యాంకులు వివిధ సేవలను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాయి. ఏజెన్సీ సిబ్బంది ద్వారా అద్దె ఖాతాలు తెరవగలుగుతున్నారు. తాజాగా నమోదు చేసిన కేసులో దుర్గాప్రసాద్ (ఏ4) కూడా ప్రైవేటు ఏజెన్సీ ద్వారా బ్యాంకులో విధులు నిర్వహిస్తూ అర్హత లేని వారితో ఖాతాలు తెరిపిస్తున్నా బ్యాంకు అధికారులు అనుమతిస్తున్నారు. మ్యూల్ ఎకౌంట్లు, అనుమానాస్పద లావాదేవీలపై తరచూ బ్యాంకర్లతో పోలీసులు సమావేశాలు నిర్వహిస్తున్నా పలు బ్యాంకులు దృష్టి సారించడం లేదు.

బ్యాంకు మేనేజర్ల పాత్రపై అనుమానాలు..
ఈ నెల 6న కూడా దుర్గాప్రసాద్ నిర్మల కాన్వెంట్ వద్దనున్న ఇండియన్ బ్యాంకులో ఖాతా తెరిపించడం విశేషం. సైబర్ పోలీసులు శనివారం ఇండియన్ బ్యాంకు మేనేజర్‌కు నోటీసులిచ్చారు. ఈ తరహా ఖాతాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించినా పట్టించుకోకుండా ఖాతాలు తెరుస్తున్నారని, వివరణ ఇవ్వాలని తాఖీదులో పేర్కొన్నారు. ఇప్పటికే పటమట ఉత్కర్ష్ బ్యాంకు బిజినెస్ మేనేజర్‌కు తాఖీదులు ఇచ్చారు. ఇదే బ్రాంచి మేనేజర్‌కు సోమవారం నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిసింది.

యూపీఐ ద్వారా నగదు బదిలీ
ఈ కేసులో తాజాగా అరెస్టు అయిన నిందితుడు శివ దుర్గాప్రసాద్ (ఏ4)కు ప్రధాన నిందితుడు రవికుమార్ నుంచి యూపీఐ లావాదేవీలు భారీగా జరిగినట్లు గుర్తించారు. పొదుపు, కరెంట్ ఖాతాలు తెరిచేందుకు వీలుగా డిపాజిట్ల కోసం ఫోన్‌పే ద్వారా బదిలీ చేసినట్లు తేలింది. ఖాతాలు తెరిపించడం, వాటి ద్వారా లావాదేవీల పర్యవేక్షణను రవికుమార్ చేసేవాడు. అతని సోదరుడు స్టీవెన్ (ఏ2) కార్యాలయంలో ఉండి చెన్నైలో ఉన్న సూత్రధారికి నగదు బదిలీలు, ఓటీపీల వివరాలు పంపించడం చేసేవాడు. ఖాతాలు తెరిచినందుకు కమీషన్లు కూడా యూపీఐ ద్వారా జమయ్యేవి. దుర్గాప్రసాద్‌పై గతంలో పెనమలూరు స్టేషన్‌లో క్రికెట్ బెట్టింగ్ కేసు నమోదైంది. నిందితుడిని శనివారం కోర్టులో న్యాయాధికారి ఎదుట ప్రవేశపెట్టగా 14 రోజుల రిమాండ్ విధించడంతో పోలీసులు కారాగారానికి తరలించారు.

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS | FREE COUNSELING | SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN FINLAND HUNGARY IRELAND
Benz Circle, Vijayawada
Contact Us
9666 27 8888
950 590 2476
GLOBAL DEGREES EDUCATION & MORE

అద్వైక ట్రేడింగ్ మోసం కేసు ఐవో మార్పు

దర్యాప్తు అధికారిగా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ లతాకుమారి

ఈనాడు, అమరావతి: విజయవాడ కేంద్రంగా గతేడాది వెలుగుచూసిన అద్వైక ట్రేడింగ్ కంపెనీ మోసం కేసులో దర్యాప్తు అధికారి (ఐవో) మారారు. ఇప్పటి వరకు కేసు దర్యాప్తును పర్యవేక్షించిన సెంట్రల్ ఏసీపీ దామోదర్ నుంచి టాస్క్‌ఫోర్స్ ఏసీపీ లతాకుమారికి అప్పగించారు. ఈ మేరకు ఇటీవల సీపీ రాజశేఖర్‌బాబు ఉత్తర్వులిచ్చారు. దర్యాప్తును మరింత వేగవంతం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మొత్తమ్మీద ఈ కేసును క్రైమ్ డీసీపీ తిరుమలేశ్వర్‌రెడ్డి పర్యవేక్షించనున్నారు. హైదరాబాద్ సహా పలు జిల్లాల పరిధిలో దాదాపు రూ.413కోట్లు వసూలు చేసి తిరిగి చెల్లించకుండా చేతులెత్తేసిన వ్యవహారం తెలిసిందే. కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసేందుకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సన్నద్ధం అవుతున్నారు.

ఈ నెలాఖరు లోపు కొలిక్కి: డిపాజిటర్లు, ఏజెంట్లు కలిపి రూ.144కోట్లు నష్టపోయినట్లు తేల్చారు. 92 మంది డిపాజిటర్లు రూ.9.47 కోట్లు పెట్టుబడులు పెట్టగా.. ఒక్కపైసా కూడా రాలేదు. నష్టపోయిన వారికి న్యాయం చేసేందుకు పోలీసులు అడుగులు వేస్తున్నారు. ఎక్కువగా లబ్ధి పొందిన వారిని పిలిచి తిరిగి ఆ మొత్తాన్ని చెల్లించాల్సిందేనని గట్టిగా చెబుతున్నారు. వీరు వారం రోజులు సమయం అడిగినట్లు తెలిసింది. ఈనెలాఖరు లోపు ఈ వ్యవహారాన్ని కొలిక్కి తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ మొత్తాన్ని జమ చేసేందుకు ఇప్పటికే ఎస్‌బీఐ పటమటలంక శాఖలో ప్రత్యేక ఖాతా తెరిచారు. దీనిని కూడా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ పేరుతో మార్చనున్నారు. ప్రధాన నిందితుడు ఆదిత్యతో పాటు మిగిలిన నిందితుల పేరిట పలు జిల్లాల్లో ఉన్న 52 ఆస్తులను పోలీసులు గుర్తించారు. వీటి మార్కెట్ విలువ రూ. 100 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

WALK-IN INTERVIEW
సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ – ఏదైనా డిగ్రీ మార్కెటింగ్ రంగంలో 2 సం॥ అనుభవం. (2 వీలర్ & కంప్యూటర్ నాలెడ్జ్ కలిగి ఉండవలెను)
అకౌంట్స్ అసిస్టెంట్స్ – ఏదైనా డిగ్రీ కలిగి, కంప్యూటర్ రంగంలో 1 లేదా 2 సం॥ అనుభవం కలిగి ఉండవలెను
టెక్నీషియన్స్ & ఫిట్టర్స్ – ఐటిఐ/ఫిట్టర్ లేదా ఫర్నీచర్ ఫిక్సింగ్ రంగంలో 2 సం॥ అనుభవం ఉండవలెను.
అన్ని బెనిఫిట్స్‌తో ఆకర్షణీయమైన వేతనము
విజయవాడ కొరకు ఇంటర్వ్యూలకు పురుష అభ్యర్థులు మాత్రమే హాజరుకాగలరు.
ఆసక్తిగల అభ్యర్థులు తమ పూర్తిబయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్, 2 రీసెంట్ పాస్‌పోర్ట్‌సైజు ఫోటోలు, అడ్రస్‌ప్రూఫ్‌తో ఇంటర్వ్యూకు హాజరుకాగలరు.
ఇంటర్వ్యూ జరుగు తేది : ది.18-02-2026 (బుధవారం) 11 am to 4 pm
27-1-147, ELURU ROAD, GOVERNORPET, BESIDE SWARNA PALACE HOTEL, NEAR CHALLAPALLI BANGALOW, VIJAYAWADA- 520002.
Cell : 9849983805, 9849983808
పి.ఓబుల్ రెడ్డి & సన్స్ ESTD:1949 Godrej
email : porvijayawada@gmail.com

ఆంధ్రప్రదేశ్‌లోనే అతిపెద్ద, అత్యంత అధునాతన డెర్మటాలజీ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభం...
నూతన ప్రారంభోత్సవం
10 YEARS OF TRUSTED EXCELLENCE
SKIN PERFECT
Dermatology | Dermato Surgery | Cosmetology
ఓల్డ్ క్లబ్ రోడ్డు, కొత్తపేట, గుంటూరు. ఫోన్స్: 94917 66999, 98485 49955
Institute of Dermatology, Aesthetics, Lasers & Hair Transplantation

శుభారంభం
ది.15-02-2026, ఆదివారం
ముఖ్యఅతిథి:
గౌ॥ శ్రీ డా. పెమ్మసాని చంద్రశేఖర్ గారు
కేంద్రమంత్రివర్యులు

GUESTS OF HONOUR
LAVU SRIKRISHNA DEVARAYALU GARU, Member of Parliament, Narasaraopet
ALAPATI RAJENDRA PRASAD GARU, MLC, Guntur
MOHAMMED NASEER AHMED GARU, MLA, Guntur East
GALLA MADHAVI GARU, MLA, Guntur West
KOVELAMUDI RAVINDRA GARU, Mayor, Guntur Municipal Corporation
PRATHIPATI PULLA RAO GARU, MLA, Chilakaluripet
DHULIPALLA NARENDRA KUMAR GARU, MLA, Ponnur
YARAPATHINENI SRINIVASA RAO GARU, MLA, Gurajala
NAKKA ANAND BABU GARU, MLA, Vemuru
BURLA RAMANJANEYULU GARU, MLA, Prathipadu
BHASHYAM PRAVEEN GARU, MLA, Pedakurapadu
VASANTHA VENKATA KRISHNA PRASAD GARU, MLA, Mylavaram
DR. M.UGRA NARASIMHA REDDY GARU, MLA, Kanigiri
DR. GOTTIPATI LAKSHMI GARU, T.D.P. Incharge, Prakasam Dist.
Dr. RAVI KUMAR P. VEMURU GARU, MD., Advisor to Govt. of Andhra Pradesh
DEGALA PRABHAKAR GARU, Chairman of the APIDC
KOMMAREDDY PATTABHI RAM GARU, Chairman, Swachh Andhra Corporation
డెర్మటాలజీ వైద్యరంగంలో గత 10 సంవత్సరాలుగా విశేష సేవలందిస్తూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలనే సదుద్దేశ్యంతో అంతర్జాతీయస్థాయి వైద్య సదుపాయాలను మా నూతన భవనంలో ప్రారంభిస్తున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.
డా.సింధూర మన్నె, MBBS, MD DVL
Fellow in Dermatosurgery & Cosmetology
చర్మవ్యాధులు I కాస్మటాలజీ నిపుణులు
Advanced Clinical Dermatology | Aesthetic & Cosmetic Dermatology | Advanced Hair Transplantation
State-of-the-Art Lasers | Fully Equipped Operation Theatre | International-Standard Infrastructure & Technology
NAVAYUGA ADS

(c) eenadu

అభివృద్ధి.. సమాజహితమే లక్ష్యం

'న్యూస్‌టుడే' ముఖాముఖిలో కృష్ణా వర్సిటీ వీసీ రాంజీ

రుద్రవరం(మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే

విశ్వవిద్యాలయమంటే బట్టీ పట్టించే చదువులు, అరకొర ఉపాధి కాదని.. అంతర్జాతీయ సమాజాన్ని చదివే జ్ఞానం.. పోటీ ప్రపంచంలో అవసరమైన నైపుణ్యాలను అందిపుచ్చుకోవడంలో ముందు వరుసలో నిలవడం. మారుతున్న అంతర్జాతీయ సమాజానికి అనుగుణంగా మనల్ని మనం మార్చుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి కూన రాంజీ చెబుతున్నారు. ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించి ఈనెల 18వ తేదీకి ఏడాది గడుస్తున్న సందర్భంగా 'న్యూస్‌టుడే'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు.

ఉపాధి కల్పనకు ప్రాధాన్యం

మెరుగైన ఉద్యోగం సాధించడంలో గతేడాదిలో 200 శాతం విద్యార్థులకు ఉపాధి లభించిందన్నారు. ఒక్కొక్క విద్యార్థికి మూడు నుంచి నాలుగు ఉద్యోగాలు లభించాయన్నారు. ఇంజినీరింగ్ విభాగంలో రూ.3 లక్షల నుంచి రూ.9 లక్షల వరకు, సైన్స్ విభాగంలో రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు విద్యార్థులు వేతనాలు పొందినట్లు వివరించారు.

అభివృద్ధి పనులు

విశ్వవిద్యాలయం మచిలీపట్నం క్యాంపస్‌లో రూ.50 కోట్లతో, నూజివీడు క్యాంపస్‌లో రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మచిలీపట్నంలో ఫార్మసీ భవనం పూర్తి కాగా విద్యార్థినుల వసతిగృహం, ఫుడ్ కోర్టు భవనం, గేట్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు.

కేంద్ర నిధులతో..

పీఎం ఉష పథకం కింద రూ.20 కోట్లతో భవనాల ఆధునికీకరణ, హెల్త్ సెంటర్, కంప్యూటర్ ల్యాబ్ నిర్మాణాలు చేస్తున్నామని చెప్పారు. పూర్వోదయ పథకం ద్వారా అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.100 కోట్లకు ప్రతిపాదనలు పంపామన్నారు.

ఉత్సవాలు, క్రీడలు

ఏడాదిలో మూడు స్నాతకోత్సవాలు, సౌత్‌ఇండియా స్థాయిలో 42 ఈవెంట్స్‌తో కృష్ణా తరంగాలు నిర్వహించామని, ఆలిండియా స్థాయిలో నెట్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఖేలో ఇండియా పథకంలో రూ.39 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు.

నూతన కోర్సులు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ కోర్సులు ఇంజినీరింగ్‌లో, ఎం.ఫార్మసీని 2026-27 నుంచి ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఏఈడీపీ(అప్రెంటీస్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాం) కోర్సుల్లో విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి అంశం కోర్సుతో పాటే కొనసాగుతుందన్నారు. మంత్రి లోకేశ్ సూచన మేరకు త్వరలో ఉపాధి అవకాశాల కోర్సులు ప్రారంభిస్తామన్నారు. ☛ గూడూరు పరిధిలోని 45 ఎకరాలు ఆక్రమణలకు గురి కాగా.. 40 ఎకరాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని నైనవరంలో 10 ఎకరాల్లో పీజీ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.

☛ 2020-23 మధ్య ఫార్మసీ కోర్సులు చేసిన వారికి అప్రూవల్ లేదని, 225 మంది విద్యార్థుల భవిష్యత్తుకు చెందిన ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అప్రూవల్ సాధించామన్నారు.

వ్యర్థ జలాలపై..

మచిలీపట్నానికి గుర్తింపు తీసుకొచ్చిన రోల్డ్ గోల్డ్ పరిశ్రమ సామాజికంగా ప్రజారోగ్యానికి హానికరంగా మారిందన్నారు. మచిలీపట్నం చుట్టుపక్కల 15 గ్రామాల్లో సర్వే చేసినప్పుడు భూగర్భ జలాలు కలుషితం అయ్యాయని చెప్పారు.

☛ మచిలీపట్నం డివిజన్‌లో వేలాది ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నారని, రొయ్యల రైతులకు మేలు చేసే ఆక్వా ల్యాబ్‌ను ప్రభుత్వ సూచనల మేరకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
ఆర్యవైశ్య కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు ఆర్యవైశ్య కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, ఆర్యవైశ్య కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (15 ఫిబ్రవరి 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరులు బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 92475 20500
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

అధికారులకు ఆదేశాలిస్తున్న జేసీ నవీన్

యనమలకుదురు, న్యూస్‌టుడే : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని యనమలకుదురు వచ్చే భక్తులకు పటిష్ఠ ఏర్పాట్లు చేశామని జరిగిందని కృష్ణా జిల్లా జేసీ నవీన్ అన్నారు. శనివారం ఆయన యనమలకుదురు ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..భక్తులకు ఏర్పాటు చేసిన క్యూలైన్లు, ఇతర లైన్లలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచామన్నారు. వేలాదిగా వచ్చే వాహనాలకు ఆలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మూడంతస్తుల పార్కింగ్ సముదాయంలో ఉంచాలన్నారు. అధునాతన ఏఐ కెమెరాలు, డ్రోన్‌లతో నిరంతర పర్యవేక్షణ చేయాలని డీఎస్పీ చలసాని శ్రీనివాస్‌ను కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో షారోన్, ఆలయ అభివృద్ధి దాత సంగా నరసింహారావు, ఈవో భవానీ, పెనమలూరు సీఐ వెంకటరమణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారిణుల్లో ఆత్మవిశ్వాసం పెంపునకు పోటీలు దోహదం

క్రీడాకారిణుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, అవినాష్, వర్సిటీ వీసీ రాంజీ, రెక్టార్ బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఉష, నవీన లావణ్యలత, సిస్టర్ ఇన్నాసమ్మ, తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: పోటీలు క్రీడాకారిణుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మారిస్ స్టెల్లా కళాశాల ప్రాంగణంలో కృష్ణా వర్సిటీ ఆధ్వర్యంలో 5 రోజుల పాటు నిర్వహించే అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా నెట్‌బాల్ పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ.. పోటీల నిర్వహణ క్రీడా సంస్కృతి వృద్ధికి దోహదపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి సంపూర్ణ మద్దతు ఇస్తోందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. మహిళా ప్రపంచ కప్ క్రికెట్‌లో రాణించిన శ్రీచరణి, ఏషియన్ అథ్లెటిక్స్ పతక విజేత జ్యోతి యర్రాజి వంటి మహిళా క్రీడాకారిణులను సీఎం చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారని గుర్తు చేశారు. అమరావతిలో ప్రపంచ స్థాయి క్రికెట్ స్టేడియం రానుందని తెలిపారు. ప్రతి జట్టు క్రీడా స్ఫూర్తితో తలపడాలని అన్నారు. ఇప్పటికే విజయవాడలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలు జరిగాయని, రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ పోటీలకు వేదిక కానుందని వెల్లడించారు. కృష్ణా వర్సిటీ రెక్టార్ మండవ వెంకట బసవేశ్వరరావు మాట్లాడుతూ.. రాజధాని అమరావతి ప్రాంతంలో క్రీడా విశ్వవిద్యాలయం రానుందని, అందుకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఎన్.ఉష మాట్లాడుతూ.. ఇటువంటి పోటీల వల్ల మహిళా సాధికారత ప్రతిబింబిస్తుందని అన్నారు. జోన్ల చీఫ్ రిఫరీ ఆకాశ్ బత్రా మాట్లాడుతూ.. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారిణులను ఎంపిక చేస్తామని, వారంతా త్వరలో ఢిల్లీలో జరిగే ప్రత్యేక శిబిరంలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో దేవినేని అవినాష్ మాట్లాడుతూ ప్రతి జట్టు క్రీడా స్ఫూర్తితో తలపడి టోర్నీ విజయవంతం చేయాలన్నారు. పోటీల కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్, వర్సిటీ ఉపకులపతి కూన రాంజీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.నవీన లావణ్యలత, ప్రిన్సిపల్ సిస్టర్ జి.ఇన్నాసమ్మ తదితరులు పాల్గొన్నారు. ముందుగా మంత్రి క్రీడా పతాకాన్ని ఎగురవేసి, క్రీడాకారిణుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కృష్ణా వర్సిటీ జట్టు సారథి మౌనిక ప్రతిజ్ఞ చేయించారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఎన్.ఉష నెట్‌బాల్ పోటీలను ప్రారంభించారు.

వ్యవసాయ, సాగునీటి రంగాలకు అధిక ప్రాధాన్యం



ఆళ్ల గోపాలకృష్ణ

ఎన్టీఆర్ కలెక్టరేట్: ఏపీని కరవు రహిత రాష్ట్రంగా మార్చడమే రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ లక్ష్యంగా ఉందని సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని సమాఖ్య కార్యాలయం నుంచి శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయం, సాగునీటి రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్లు స్పష్టమైందన్నారు. సాగునీటి రంగానికి రూ.18,224 కోట్లు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం ఎంతో ఉపయోగకరమన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ప్రత్యేకంగా రూ.6,105 కోట్లు, పనుల వేగవంతానికి పెండింగ్‌లో ఉన్న రూ.5,000 కోట్ల బిల్లులు కేంద్రం విడుదల చేయడం, పోలవరం-బనకచర్ల అనుసంధానంపై దృష్టి సారించడం అభినందనీయమన్నారు. వ్యవసాయ బడ్జెట్‌లో అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.6,600 కోట్లు కేటాయించి, 46.86 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి చేకూర్చారని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు కోసం రూ.11,000 కోట్లకు పైగా రాయితీ విడుదల చేయడం శుభపరిణామం. సీఎం చంద్రబాబు దక్ష, దిశ నిర్దేశంతో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడి ఆధ్వర్యంలో రానున్న మూడేళ్లలో ఏపీలో జలవనరుల రంగం మరింత అభివృద్ధి చెందడం ఖాయమని ఆళ్ల పేర్కొన్నారు.

సంజీవయ్య జీవితం స్ఫూర్తిదాయకం

నివాళులు అర్పిస్తున్న డీఆర్వో తదితరులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జీవితం స్ఫూర్తిదాయకమని జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సంజీవయ్య జయంతి కార్యక్రమంలో డీఆర్వో మాట్లాడుతూ.. సాధారణ కుటుంబం నుంచి ముఖ్యమంత్రిగా ఎదిగిన ఆయన్ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పట్టుదల, కృషి, నిబద్ధతతో వ్యవహరించిన తీరు ఎంతో స్ఫూర్తినిస్తుందన్నారు. ఆయనతోపాటు సాంఘిక సంక్షేమ శాఖాధికారి షేక్ షాహెద్‌బాబు, డీపీటీవో వెంకటేశ్వర్లు, జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి నరసింహులు తదితరులు ఆయన సేవలను కొనియాడారు. వివిధ శాఖల ఉద్యోగులు, సంఘాల నాయకులు పాల్గొని సంజీవయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు.

బడి ముగిశాక సెలవు రద్దు ప్రకటన..
హాజరు కాలేకపోయిన సగం మంది విద్యార్థులు

అవనిగడ్డలోని ఓ పాఠశాలలో 31 మందికిగాను హాజరైన విద్యార్థులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: సాధారణంగా రెండో శనివారం పాఠశాలలకు సెలవు. జిల్లా విద్యాశాఖ అధికారులు శుక్రవారం బడులు ముగిశాక సాయంత్రం 5.30 గంటల సమయంలో సెలవు రద్దు చేస్తున్నామని, శనివారం పాఠశాలలు నిర్వహించాలని ఎంఈవోలకు, ప్రధానోపాధ్యాయులకు సమాచారం పంపించారు. అప్పటికే గంట ముందే విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇళ్లకు వెళ్లిపోవడంతో విద్యార్థులకు సమాచారం అందలేదు. ప్రతి పాఠశాల ఏడాదిలో కచ్చితంగా 220 రోజులు పనిచేయాల్సి ఉంటుంది. గత ఏడాది తుపాను కారణంగా నాలుగు రోజులు సెలవులు ప్రకటించిన విద్యాశాఖ, రెండో శనివారాలు పనిచేయాలని నిర్ణయించింది. ఈఏడాది 230 రోజుల పనిదినాలు ఉన్నందున, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సూచన మేరకు రెండో శనివారాలు పనిచేయాల్సిన అవసరం లేదని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. ఇంతలో ఏమి జరిగిందో గాని శనివారం పాఠశాలలు పనిచేయాలని 13వ తేదీ సాయంత్రం 5.30 గంటల తర్వాత డీఈవో కార్యాలయం నుంచి సమాచారం ఇచ్చారు. అప్పుడు విద్యార్థులకు సమాచారం ఎలా తెలియజేయాలో తెలియక ఉపాధ్యాయులు తలలు పట్టుకున్నారు. వసతి గృహాల విద్యార్థులు రెండు రోజులు సెలవులు రావడంతో ఇళ్లకు వెళ్లడంతో ఆయా పాఠశాలల్లో 50 శాతం కూడా హాజరు నమోదు కాలేదు. అవనిగడ్డలో 3 పాఠశాలలను 'న్యూస్‌టుడే' తనిఖీ చేయగా ఒక పాఠశాలలో 35 శాతం, మిగిలిన రెండు చోట్ల 50, 48 శాతం హాజరయ్యారు. గైర్హాజరైన విద్యార్థుల పరిస్థితి ఏమిటని ఉపాధ్యాయులను ప్రశ్నిస్తే, వారికి ఈరోజు చెప్పిన పాఠాలు తరువాత చెపుతామని అంటున్నారు.

నూతన కార్యవర్గ నియామకం

కార్యవర్గంతో నాయకులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్ల సంఘం జిల్లా నూతన కార్యవర్గ నియామక కార్యక్రమాన్ని శనివారం నగరంలోని ఓ మందిరంలో నిర్వహించారు. సంఘ అధ్యక్షుడిగా గుమ్మడి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు యామర్తి వినోద్, కార్యదర్శి గరికిముక్కు రఘు, సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్, కోశాధికారి మానసదేవి, మహిళా విభాగ కార్యదర్శి లక్ష్మీదుర్గ, కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్.బాపూజీతోపాటు బి.లక్ష్మణ్‌బాబు, ఏ.నాగబాబు, ఎన్.వి. హరీష్, ఎం.మనోజ్ పి.హరీష్‌లతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బూరాడ మధుబాబు ఆధ్వర్యంలో ఈ నియామక ప్రక్రియ నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.

అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీకి కృష్ణా జట్టు

క్రీడాకారులతో రవీంద్రచౌదరి, రామ్‌కుమార్, అయ్యప్ప, బాబూరావు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లాలో ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు జరిగే ఏసీఏ సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల అండర్-12 క్రికెట్ టోర్నీలో తలపడే కృష్ణా జట్టును ఉమ్మడి కృష్ణా జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎం.రవీంద్రచౌదరి శనివారం ప్రకటించారు. వి.దేవ్ సాత్విక్ (కెప్టెన్), కేడీ నిఖిలేష్ (వికెట్ కీపర్), వీఎల్ఎన్ సుబ్రహ్మణ్యం, కేఆర్ఎస్ఎస్‌వీ జైరామ్, సీహెచ్ వెంకట కార్తికేయ, పి.చంద్ర చిత్రాన్, వి.పవన్‌కుమార్, ఆర్.దేవన్ రుషి, ఎస్.జ్ఞాన్ కృష్ణ, ఎ.జాయ్ జోయల్, ఎస్‌కే ఫదిల్, జె.రిషిత్ రాయ్, వి.నాగ వెంకటేష్, కె.షణ్ముఖ్ చౌదరి, టి.ఆర్యన్ కుమార్, ఆర్.ధన దీప్, స్టాండ్ బైగా జి.జస్విన్, పి.అభిజిత్, టి.ప్రతీక్ నారాయణ, టి.లిఖిత్ ప్రేమ్, కె.ప్రజ్వల్ జట్టులో చోటు దక్కించుకున్నారు. ఎస్.రామ్‌కుమార్ కోచ్‌గా నియమితులయ్యారు.

సాంకేతిక ముసుగులో బంధాలను బలహీనపరచుకోవద్దు

మాట్లాడుతున్న రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ మధుమూర్తి

మొగల్రాజపురం(విజయవాడ సిటీ): యువత మొబైల్‌కు బానిసై సహచరులతో సహజ సంబంధాలకు తిలోదకాలు ఇవ్వడం ఆందోళన కలిగిస్తోందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ కె.మధుమూర్తి అన్నారు. గరిష్ఠ స్థాయిలో డేటా వాడకంపై చూపిస్తున్న శ్రద్ధ, విద్య, ఉపాధిపై నిలపాలని తెలిపారు. మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ కళాశాల వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మధుమూర్తి మాట్లాడుతూ.. మానవ దృక్పథం, సాంకేతికతలో శరవేగంగా మార్పులు వస్తున్న నేపథ్యంలో నూతన పరిమాణాలకు అనుగుణంగా విద్యార్థులు ఎదగాలని అన్నారు. తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ డీన్ విజయమోహనన్ పిళ్లై మాట్లాడుతూ.. సౌర విద్యుత్తు, అణుశక్తి, మానవ వనరుల్లో భారత దేశం అగ్రగామిగా పురోగమిస్తోందని అన్నారు. కళాశాల పూర్వ విద్యార్థి, కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య ఎం.బసవేశ్వరరావు, ప్రిన్సిపల్స్ మేకా రమేష్, సీహెచ్ వెంకటేశ్వర్లు, సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, కన్వీనర్ నిమ్మగడ్డ లలిత ప్రసాద్, విద్యార్థి కౌన్సిల్ అధ్యక్షురాలు సీహెచ్ నిఖిల తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

రాజకీయాల్లో మహిళా మోర్చా కొత్త ఒరవడి సృష్టించాలి

మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

భవానీపురం, న్యూస్‌టుడే: రాజకీయాల్లో భాజపా మహిళా మోర్చా నాయకులు కొత్త ఒరవడిని సృష్టించాలని భాజపా ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. భాజపా మహిళా మోర్చా రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశం విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగింది. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ..వివిధ రంగాలకు చెందిన మహిళలు కమిటీలో ఉండడం సంతోషకరమని పేర్కొన్నారు. నిర్మలా సీతారామన్ తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం గర్వకారణమని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని ప్రవేశపెట్టడం ఒక సాహసోపేత చర్య అన్నారు. దేశానికి అసలైన బలం కుటుంబ వ్యవస్థ అని వెల్లడించారు. మహిళా మోర్చా అంటే చిన్నపాటి కార్యక్రమాలను నిర్వహించడానికే పరిమితం కాకూడదని, క్రీడా పోటీలను నిర్వహించాలన్నారు. పార్టీ సూచించే ప్రతి కార్యక్రమంలోను పాల్గొనాలని సూచించారు. మహిళలు స్వయంగా టికెట్లు అడిగే స్థాయికి ఎదగాలన్నారు. మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషిదా రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దయాకర్‌రెడ్డి, లక్ష్మీ ప్రసన్న, అధికార ప్రతినిధి రేణుక, ఉపాధ్యక్షులు నిర్మలా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మలింగయ్య చెరువులో శవమై తేలిన ఏలూరువాసి

గన్నవరం గ్రామీణం: ఏలూరులో అదృశ్యమైన ఓ స్వచ్ఛంద సంస్థ ప్రాంతీయ నిర్వాహకుడు బ్రహ్మలింగయ్య చెరువులో శవమై తేలడం స్థానికంగా కలకలం రేపింది. ఏలూరుకు చెందిన ఆలపాటి నాగేశ్వరరావు(58) ఈ నెల 9న ఇంటి నుంచి బయటికి వెళ్లి కనిపించకుండా పోయారు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదుపై ఏలూరు పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా గన్నవరం పోలీసులతో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం చిక్కవరం శివారులోని బ్రహ్మలింగయ్య చెరువులో ఓ మృతదేహం తేలియాడుతుందని శనివారం సమాచారం వచ్చింది. దీంతో బయటకు తీసి చూడగా.. నాగేశ్వరరావుగా పోలీసులు గుర్తించారు. క్లూస్ టీం సాయంతో చెరువు చుట్టుపక్కల తనిఖీలు నిర్వహించారు. నాగేశ్వరరావు వినియోగించిన స్కూటీ, చెప్పులు, ఇతర సామగ్రి సమీపంలో ఉండడాన్ని గమనించారు. గన్నవరం సీహెచ్‌సీలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని ఏలూరు తరలించారు. నాగేశ్వరరావు మృతిపై పోలీసులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై లోతైన దర్యాప్తు చేపట్టిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏలూరు పోలీసులు వెల్లడించారు.

సచివాలయాలకు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు

పెడన(గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఆర్‌డబ్ల్యూఎస్‌కు తాత్కాలిక బదిలీపై వెళ్లిన 18 మంది సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లను తిరిగి వారి మాతృశాఖకు పంపారు. కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాల మేరకు పంచాయితీ రాజ్ ఎస్ఈ వీరిని సచివాలయాలకు పంపాలని ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది ఫిబ్రవరి 14న ఆర్‌డబ్ల్యూఎస్‌లో ఏఈలు, సిబ్బంది కొరత కారణంగా వీరు ఆర్‌డబ్ల్యూఎస్‌లో సేవలు అందించారు. మూడు, నాలుగు మండలాలకు కలిపి ఒక్కో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఇన్‌ఛార్జులుగా వ్యవహరిస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ పోస్టులు భర్తీ కానప్పటికీ స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు కార్యక్రమం ఉన్న కారణంగా వీరిని తిరిగి వారి వారి శాఖలకు పంపారు.

సర్వజన వైద్యశాలలో మొదటి నేత్రదానం

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన వైద్యశాల నేత్రదాన కేంద్రంలో శనివారం మొదటి నేత్రదానం జరిగింది. మచిలీపట్నానికి చెందిన అల్లాభక్షు శుక్రవారం పామర్రు వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కుటుంబ సభ్యులకు వైద్యులు అవగాహన కల్పించడంతో వారు నేత్రదానానికి అంగీకరించారు. దీంతో కృష్ణాజిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ భానుమూర్తి ఆధ్వర్యంలో అగర్వాల్ కంటి ఆసుపత్రి సిబ్బంది ప్రవీణ్ జ్యోత్స్న కార్నియాను సేకరించి ఆసుపత్రి నేత్రనిధికి తరలించారు.

రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం ఛైర్మన్‌గా సుధాకర్ యాదవ్

సుధాకర్ యాదవ్‌ను అభినందిస్తున్న అధ్యక్షుడు రవికుమార్ తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం ఛైర్మన్‌గా పి.సుధాకర్ యాదవ్ (కడప) నియమితులయ్యారు. నగరంలోని ఒక హోటల్‌లో శనివారం నిర్వహించిన రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ అతన్ని నియమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారని సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు కూన రవికుమార్ (ఎమ్మెల్యే, ఆముదాలవలస) అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రానున్న రోజుల్లో పోటీల నిర్వహణ, విధివిధానాలపై చర్చ జరిగిందని సంఘం కన్వీనర్ ఎం.వెంకట రమణ తెలిపారు. రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం రిఫరీస్ బోర్డు కన్వీనర్‌గా ఏఎస్ఎస్ జగదీశ్వర్‌రెడ్డి (గుంటూరు) నియమితులయ్యారు. సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జిల్లాల సంఘాలను బలోపేతం చేయడానికి క్రీడాకారులకు అవసరమైన క్రీడా సామగ్రి అందజేస్తామని తెలిపారు. క్రీడా పోటీల క్యాలెండర్ రూపొందించి అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. రవికుమార్ మాట్లాడుతూ.. అర్హత గల రిఫరీలకు రాష్ట్ర స్థాయి పునశ్చరణ తరగతులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. క్రీడాకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర స్థాయి 'సాఫ్ట్‌బాల్ ప్రీమియర్ లీగ్' నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి పి.నరసింహారెడ్డి, వివిధ జిల్లాల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన వ్యాన్
ఒకరి మృతి.. ఇద్దరికి తీవ్రగాయాలు

జ్యోతి (పాతచిత్రం)

గరిశపూడి(కృత్తివెన్ను), న్యూస్‌టుడే: మచిలీపట్నం నుంచి లక్ష్మీపురం లాకు వైపు వస్తున్న వ్యాన్ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి బోల్తా పడడంతో ఓ మహిళ మృతి చెందగా.. ఇద్దరికి తీవ్ర గాయాలు, మరో ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయి. కృత్తివెన్ను ఎస్సై ఎ.పైడిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. నిడమర్రు పంచాయతీ పోడు గ్రామానికి చెందిన మహీంద్ర బోలేరో వ్యాన్‌పై చేపల వేటకు వెళ్లి తిరిగి వస్తుండగా గరిశపూడి పంచాయతీ మాట్లం తూము సమీపంలోని జాతీయ రహదారి 216పై ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో కృత్తివెన్ను పల్లెపాలెం గ్రామానికి చెందిన కొప్పాడి జ్యోతి(40) అక్కడికక్కడే మృతి చెందారు. అదే ద్విచక్ర వాహనంపై ఉన్న మరో మహిళ (జ్యోతి అత్త) కొప్పాడి మంగమ్మ(65)కు తీవ్ర గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనం నడుపుతున్న జ్యోతి కుమారుడు కొప్పాడి ఏసురాజుకు కాలుకు గాయమైంది. వారిని మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జ్యోతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్సై చెప్పారు. జ్యోతి భర్త లక్ష్మణస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. శనివారం దిగమర్రు తిరిగి పాలెం పరామర్శకు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన అవసరం

పోలీసు పరేడ్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ రాజశేఖరబాబు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: సాయుధ పోలీస్ అధికారులు, సిబ్బంది వృత్తి నైపుణ్యం మెరుగుపరుచుకుని ఆధునిక కాలానికి తగ్గట్టుగా తయారు చేసేందుకు ఏటా నిర్వహించే వార్షిక శిక్షణా కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ఆదేశాల మేరకు సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌గ్రౌండ్స్‌లో ఈ నెల 2 నుంచి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న విషయం విదితమే. ముగింపు కార్యక్రమానికి సీపీ రాజశేఖరబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి సాయుధ పోలీస్ సిబ్బంది పెరేడ్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సాంకేతిక పరంగా అభివృద్ధి చెందాలని సూచించారు. సైబర్ సెక్యూరిటీ, ఈ డిస్ప్లేయిమెంట్, సీసీ కెమెరాలు, డ్రోన్లు, అస్త్రం యాప్‌పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని కోరారు. డీసీపీలు కేజీవీ సరిత, ఎస్‌వీడీ ప్రసాద్, ఏడీసీపీ కె.కోటేశ్వరరావు, హెడ్ క్వార్టర్స్ ఏసీపీ ప్రేమ్‌కుమార్, సీఎస్‌డబ్ల్యూ ఏసీపీ చిరంజీవి, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మకు చేనేత పట్టువస్త్రాల సమర్పణ

పట్టువస్త్రాలు తీసుకొచ్చిన పద్మశాలి సేవా సంఘం సభ్యులతో దుర్గగుడి ఛైర్మన్ రాధాకృష్ణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పురస్కరించుకొని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్లకు పద్మశాలి సేవా సంఘం(మంగళగిరి) సభ్యులు జనసేన నాయకులు ఏపీ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, తితిదే బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, చేనేత ప్రముఖులు గంజి చిరంజీవి, దామర్ల నాగమణి నేతృత్వంలో సంప్రదాయబద్ధంగా మంగళవాయిద్యాలతో చేనేత పట్టువస్త్రాలను శనివారం అందజేశారు. వారికి దుర్గగుడి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, పద్మావతి ఠాకూర్, సరోజనీదేవి, సరిత స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిల్లపలి శ్రీనివాసరావు మాట్లాడుతూ..పద్మశాలి సేవా సంఘం దశాబ్ద కాలంగా మహాశివరాత్రిని పురస్కరించుకొని దుర్గామల్లేశ్వర స్వామి కల్యాణానికి చేనేత పట్టువస్త్రాలను సమర్పిస్తోందన్నారు. చేనేత వస్త్రాలను స్వయంగా తయారుచేసి అందజేయడం మంగళగిరిలోని చేనేత కార్మికులకు గర్వకారణం అన్నారు. ఈ సంప్రదాయానికి సహకరించిన దేవస్థానం అధికారులు, పాలకమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. చేనేత పట్టువస్త్రాలను వైదిక కమిటీ సభ్యులు శ్రీధర్ శర్మకు అందజేశారు. సంఘం సభ్యులకు ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఛైర్మన్ రాధాకృష్ణ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు
SV EXPRESS
INTERNATIONAL COURIER
USA, UK, UAE, కెనడా, ఆస్ట్రేలియా & ఇతర దేశాలకు
పచ్చళ్లు, స్వీట్స్, బట్టలు, డాక్యుమెంట్స్ మొ||వి
తక్కువ ధరలలో కొరియర్ చేయబడును.
ICL RNP
గురునానక్ నగర్, విజయవాడ
Phone : 94410 27788, 99596 46139

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1
NIT NO.17/EE-1/2025-26, Dt: 13-02-2026
... Benches ... Iron Scaffolding ... Flamed Granite ...
https://tender.apeprocurement.gov.in ... Endowments Department ...
... https://kanakadurgamma.org ...
డి.కె. శీనా నాయక్

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హ్యాష్‌ట్యాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు ఆదివారం
/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

మచిలీపట్నం

●మచిలీపట్నం ●పెడన

మండలి వెంకటకృష్ణారావుకు నివాళి

కోడూరు, న్యూస్‌టుడే: మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా కోడూరు ప్రధాన కూడలిలో ఉన్న ఆయన విగ్రహానికి శనివారం మండపేట మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు తోట కనకదుర్గ పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1977లో దివిసీమ ఉప్పెన సమయంలో వెంకటకృష్ణారావు చేసిన సేవలను ఆమె కొనియాడారు. కార్యక్రమంలో చల్లపల్లి మండల జనసేన పార్టీ నాయకులు బడే నాగమణి తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: పాత నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలుర పాఠశాలలో 2026- 2027 విద్యాసంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశాలకు, 6 నుంచి 10వ తరగతుల వరకు మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 19 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మార్చి 1న ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

అవనిగడ్డ: రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో చల్లపల్లి నారాయణరావునగర్‌లో నిర్వహిస్తున్న డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ గురుకుల ప్రవేశ కరపత్రాలను శనివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 2026-27 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ప్రవేశాలకు ఈనెల 19వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందన: ★ నగరంలోని పరాసుపేట నుంచి చిలకలపూడి వెళ్లే రహదారి పక్కన వేసిన చెత్త తొలగించకపోవడంతో స్థానికులతోపాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను ఆ ప్రాంత వాసులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకు రాగా అధికారులు స్పందించి సిబ్బంది ద్వారా చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

? నగరంలోని చౌరస్తా సెంటర్ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద దేవుడి చిత్రాలతో ఫ్లెక్సీలు తిరగేసి పెట్టారు. సిబ్బంది ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించినా అధికారులు పట్టించుకోవడం లేదు. - భక్తులు ✔ ఆలయ నిర్వాహకులు స్పందించి ఫ్లెక్సీలను తొలగించారు. పనులు చేపడుతున్న తరుణంలో పాత ఫ్లెక్సీలను ముఖద్వారం వద్ద అడ్డుగా పెట్టినట్లు తెలిపారు. వెంటనే సరిచేయించేలా చర్యలు తీసుకుంటాం. - ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

టమాట 14, వంగ 18, బెండ 26, పచ్చిమిర్చి 38, కాకర 32, క్యాబేజీ 16, క్యారెట్ 28, దొండ 44, బంగాళదుంప 22, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుడు 26, దోస 26, సొర 10, అరటికాయ 7.6, చిక్కుళ్లు 30, బీర 26, చామదుంప 22, మునగ 08/10, కంద 36, బీట్‌రూట్ 24, కీరదోస 44, బీన్స్ 52, క్యాప్సికం 60, అలసందలు 24, చిలకడదుంప 26,కొత్తిమీర 12/06, పుదీనా 15/05. ఆదివారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలే వర్తిస్తాయి. ఎవరైనా ఎక్కువ ధరకు విక్రయిస్తే ఎస్టేట్ అధికారి బళిచక్రవర్తిని 9182361295లో సంప్రదించవచ్చు. - మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

సినీ వినోదాలు

రేవతి: కపుల్‌ఫ్రెండ్లీ
మినిరేవతి: సీతాపయనం
సిరికృష్ణ: మనశంకర వరప్రసాద్
సిరివెంకట్: పంకీ

2 నుంచి రెండో ప్రీ ఫైనల్

పెడన (గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో పదో తరగతి విద్యార్థులకు మార్చి 2 నుంచి 9 వరకు రెండో ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డీసీఈబీ కార్యదర్శి బీబీఎస్ సాయి తెలిపారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు వచ్చే నెల 2 నుంచి 9 వరకు తుది పరీక్షలు జరుగుతాయని తెలిపారు. మార్చి 12 నుంచి ప్రస్తుతం తొమ్మిదో తరగతిలో ఉన్న విద్యార్థులకు పదో తరగతి బ్రిడ్జి కోర్సు ప్రారంభం అవుతుందని వివరించారు.

అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

పోతేపల్లి(మచిలీపట్నం రూరల్): పోతేపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో తాటి ఆకుల కప్పుతో నిర్మించిన పూరి గోడల ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. మచిలీపట్నం ఫైర్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ జక్రయ్య తెలిపిన వివరాల ప్రకారం.. పోతేపల్లికి చెందిన కటికల హేమ సుబ్బారావు కుటుంబంతో కలిసి వేరే గ్రామానికి వెళ్లగా.. వారి పిల్లలు వంట చేస్తుండగా ప్రమాదం సంభవించి మంటలు వ్యాపించాయి. ప్రమాదంలో సుమారు రూ.2 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు అంచనా వేశారు. మంటలను అగ్నిమాపక సిబ్బంది అదుపులోకి తెచ్చారు.

రైతుకు గుర్తింపు... పథకాలు వర్తింపు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

రైతులకు ప్రభుత్వ పరంగా ఎలాంటి సేవలు, సాయం అందాలన్నా ఈ పంట నమోదు తప్పనిసరి. రైతుల కోసం కూటమి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుంది. అర్హులైన వారందరికీ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా పొలం ఉన్న ప్రతి రైతుకు కూడా గుర్తింపు సంఖ్య ఇవ్వనుంది. తాజాగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను అందుబాటులోకి తెచ్చింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు నమోదు ప్రక్రియ వేగవంతం చేసేలా కార్యాచరణ చేపట్టారు.

కొరవడిన పర్యవేక్షణ

ప్రభుత్వం రైతులకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, బీమా పథకం, వివిధ రాయితీలు, యంత్ర పరికరాలు ఇలా ఏది కావాలన్నా ఇకపై ప్రతి రైతు గుర్తింపు సంఖ్య ఉండాలని నిబంధన విధించారు.

☛ ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు నష్టపోతే పరిహారం, ఇతర సేవలు పొందాలన్నా గుర్తింపు ఉండాలని అధికారులు చెబుతున్నారు. జిల్లా వ్యవసాయ శాఖ నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు మండలాల వారీగా ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలోనూ వ్యవసాయ సహాయకులు తమ పరిధిలోని రైతుల వివరాలను నమోదు చేస్తున్నారు.

☛ దాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి నమోదు అవసరం. రైతుల పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కు అనుసంధానించిన చరవాణి సంఖ్యను చెబితే నమోదు చేస్తారు. అగ్రిస్టాక్ వెబ్‌సైట్ ద్వారా రైతులు కూడా నేరుగా నమోదు చేసుకునే అవకాశం కూడా ఉంది.

మండలం	రైతులు	నమోదైంది	కానిది
బందరు	7,180	4,209	2,971
పెడన	7,468	5,191	2,277
గూడూరు	6,427	4,342	2,085
బంటుమిల్లి	4,069	2,903	1,166
కృత్తివెన్ను	2,396	1,431	965

అవగాహన కల్పిస్తున్న బందరు ఏవో రామ్‌కుమార్

☛ బందరు, పెడన నియోజకవర్గాల్లోని ఆయా మండలాల్లో వ్యవసాయ అధికారులు గ్రామాల వారీగా సమస్యలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నా ఇంకా 9,464 మంది రైతులు నమోదు చేసుకోలేదు. ఆ సంఖ్య ఎక్కువగా బందరు మండలంలో ఉంది. తర్వాత పెడన, గూడూరు మండలాలు ఉన్నాయి. దీంతో ఆయా మండలాల్లో అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. రైతులు నమోదు చేయించుకునేందుకు ముందుకు రావాలని.. ఆ తర్వాత ఇచ్చే గుర్తింపు సంఖ్య ఉంటేనే త్వరలో విడుదల చేసే పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ సాయం జమ అవుతుందని అధికారులు చెబుతున్నారు.

వాసవీ క్లబ్ మహిళా కార్యవర్గం ఏర్పాటు

పెడన, న్యూస్‌టుడే: పెడన పట్టణ వాసవీ క్లబ్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా కొమ్మూరి విజయదుర్గ ఎంపికయ్యారు. స్థానిక వాసవీ ప్రార్థనా మందిరంలో శనివారం జరిగిన ఎన్నికలో ప్రధాన కార్యదర్శిగా జవ్వాజి మాధవీ, ఉపాధ్యక్షురాలిగా తమ్మన లక్ష్మీతాయారు, గౌరవ సలహాదారుగా కొల్లూరి మంజులత, కోశాధికారిగా తమ్మన అన్నపూర్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అసోసియేట్ కార్య దర్శి అన్నం సాయి సునీత, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొల్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికైన వారిని అభినందిస్తున్న సభ్యులు

మెగా వైద్య శిబిరానికి స్పందన

మంగినపూడి(మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: యలమంచిలి జనార్దనరావు, చైతా మధుసూదనశాస్త్రి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఎన్ఎస్ఎస్ విభాగం శనివారం మంగినపూడిలో మెగా వైద్య శిబిరం నిర్వహించింది. అందులో నేత్ర పరీక్షలు, దంత, ఎముకల సంబంధిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. నేత్ర సమస్యలతో బాధపడే వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు కళ్లద్దాలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వైద్య శిబిరంలో ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు, కిషన్ డెంటల్ క్లినిక్ నిపుణులు, సత్య ఆసుపత్రికి చెందిన ఎముకల నిపుణులు సేవలందించారు. కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ డా.టి. రవికుమార్, వైస్‌ప్రిన్సిపల్ డా.బి. నాగజ్యోతి తదితరులు సేవలందించిన ఎన్ఎస్ఎస్ విభాగ అధిపతి డా.అబ్దుల్ నబిని, వాలంటీర్లను అభినందించారు.

సేవలందించిన వైద్యులతో అబ్దుల్ నబి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

ఘనంగా మహాశివరాత్రి మహోత్సవాల ప్రారంభం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాలకు మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లోని పలు శివాలయాలు ముస్తాబయ్యాయి. శనివారం పలు ఆలయాల్లో విశేష పూజలు చేశారు. బందరులో ప్రసిద్ధి చెందిన రామలింగేశ్వరస్వామి ఆలయంలో.. ఈడేపల్లి జోడుగుళ్ల ఆలయంలో దేవతామూర్తులను వధూవరులుగా అలంకరించి వేదపండితుల ఆధ్వర్యంలో పూజలు క్రతువులు జరిపించారు.

గుడిదిబ్బ(కృత్తివెన్ను),న్యూస్‌టుడే: కృత్తివెన్ను పంచాయతీలోని గుడిదిబ్బలోని శ్రీరాజరాజేశ్వరి సమేత నాగేశ్వరస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఆలయ వ్యవస్థాపకులు... ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పురోహితుడు కోట మురళీకృష్ణశర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ట్రస్టు ఛైర్మన్ చేకూరి వెంకట్రావు దంపతుల సమక్షంలో ఆదివారం తెల్లవారుజాము గణపతి పూజ నిర్వహిస్తారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై పైడి బాబు తెలిపారు.

క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

కృత్తివెన్నులో..

ప్రత్యేక అలంకరణలో రామలింగేశ్వరస్వామి

నేటి నుంచి మాట్లం- పెన్నమ్మతల్లి అమ్మవారికి..

మాట్లం-పెన్నమ్మదిబ్బ(కృత్తివెన్ను), న్యూస్‌టుడే: కృత్తివెన్ను మండలంలోని పల్లెపాలెం పంచాయతీ చినఆముదాలపల్లి(పెన్నమ్మదిబ్బ), మాట్లం గ్రామాల మధ్యలోని పెన్నమ్మ అమ్మవారి ఆలయాన్ని అలంకరించారు.

పూజలు చేస్తున్న పండితులు, భక్తులు

కొనసాగిన బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని కౌతవరంలో నిర్వహిస్తున్న జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు రెండో రోజు శనివారం రసవత్తరంగా సాగాయి. లీగ్ పోటీలో ఇన్‌కమ్‌ట్యాక్స్ రైల్వే విశాఖ, బీఎస్ఎన్ఎల్ చెన్నై, పీజీసీల్ తిరువత్తూరు చెన్నై, వెస్టర్న్ ముంబై, ఐసీఎఫ్ చెన్నై, దమిళనాడు పోస్టల్ స్పోర్ట్స్ బోర్డు చెన్నై, ఎస్ఆర్ఎం ఐఎస్‌టీ వెంగలూరు, శ్రీరామ్ బాల్‌బ్యాడ్మింటన్ క్లబ్ ఏపీ పర్జి జట్లు క్వార్టర్ ఫైనల్‌కు వచ్చినట్లు నిర్వాహకులు వెల్లడించారు. వీటిల్లో గెలుపొందిన జట్లు సూపర్‌లీగ్‌లో ఆదివారం తలపడతాయని, ముగింపు కార్యక్రమానికి ఎంపీ బాలశౌరి రానున్నారని వెల్లడించారు.

హాజరైన క్రీడాకారులు

జాతీయ స్థాయి స్పెల్‌బీ పోటీలకు ఎంపిక

వక్కపట్లవారిపాలెం (నాగాయలంక), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి స్పెల్‌బీ పోటీల్లో గెలిచిన వక్కపట్లవారిపాలెం పాఠశాల విద్యార్థులు డి.జోస్నశ్రీ, జి.జతిన్ మణికంఠ, జి.హేమిత్ర జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వీరిని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అభినందించి సత్కరించారు. ఉపాధ్యాయులు జి.శ్యామ్ దివాకర్, కె. మమతా కన్నా, ఎం.విజయలక్ష్మిలను అభినందించారు. సర్పంచి అంబటి శ్యామ్‌ప్రసాద్, మెండు లక్ష్మణరావు, సనకా సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుని గ్రామోత్సవం

మోపిదేవి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించి మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గ్రామోత్సవం శనివారం రాత్రి జరిగింది. ఆలయ పర్యవేక్షకులు అచ్యుత మధుసూదన రావు, అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

తాగునీరు వృథా..

నగరంలోని శిడింబి అగ్రహారంలో ప్రధాన రహదారి పక్కన పైపులైన్‌కు లీకు నుంచి తాగునీరు వృథాగా పోతుంది. ఎప్పటి నుంచో ఇలా నీరు వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నీరు వదిలినప్పుడల్లా లీకు నుంచి వచ్చే నీరు రోడ్డుపై చేరుతుంది. ఇలా తరచూ తాగునీరు వృథాగా పోతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లీకు మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

ఇలా ఉంటే రోగాలు రావా..?

నగరం నుంచి పెదకరగ్రహారం వెళ్లే దారిలో ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో రోడ్డు పక్కన ఖాళీ కొబ్బరి బొండాలు గుట్టలుగా వేయడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో కొందరు కొబ్బరి బొండాలు విక్రయించే వారు అక్కడే వేసి వెళ్లి పోతున్నారని స్థానికులు వాపోతున్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలతోపాటు వైద్యకళాశాలకు వెళ్లే అధ్యాపకులు, విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారు. వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే రహదారి కావడంతో అధికారులు స్పందించి వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

పొంచి ఉన్న ప్రమాదం

నగరం నుంచి పెదకరగ్రహారం వెళ్లే రహదారి మధ్యలో ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా మారింది. కల్వర్టు గోడ సగం వరకు విరిగి పాడై పోయింది. అదే ప్రాంతంలో ముళ్ల పొదలు వ్యాపించి ఉండడం.. రోడ్డు కోతకు గురవడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఎవ్వరూ పట్టించుకోవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఇలాగే వదిలేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అధికారులు స్పందించి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

రోడ్డు అభివృద్ధి చేయండి..!

నగరంలోని రాడార్ కేంద్రం పక్కన ఉన్న రహదారి అధ్వానంగా తయారైంది. రోడ్డు వెంట అనేక చోట్ల మొనలు తేలి ప్రమాదకరంగా మారడంతో స్థానికులతోపాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు అభివృద్ధి చేయాలని ఎప్పటి నుంచో అర్జీలు అందిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. వదిలేస్తే మరింత ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

నాంచారమ్మ ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

కోడూరు, న్యూస్‌టుడే: విశ్వనాథపల్లి శ్రీఅద్దంకి నాంచారమ్మ అమ్మవారి జాతర ఉత్సవాల సందర్భంగా అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శనివారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు తోట వెంకట సూర్యనరసింహారావు, ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యేని ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈనెల 18 నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ప్రధాన జాతర ఉత్సవం 2, 3 తేదీల్లో జరుగుతుందని వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించి సన్మానించారు. ఆలయ ప్రధానార్చకులు ఘంటసాల పార్థసారథి, పాలకవర్గ సభ్యులు తోట సోమశేఖరరావు, పులిగడ్డ సముద్రవేణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశలకు ప్రతిబింబం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆశలకు ప్రతిబింబంగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సంక్షేమానికి పెద్దపీట వేసినా ఇంకా వివిధ శాఖలకు అదనపు కేటాయింపులు చేయాల్సిన అవసరం ఉందని కొందరు చెబుతున్నారు. బడ్జెట్‌పై వివిధ పక్షాల నాయకులు ఇలా తమ అభిప్రాయాలను వెల్లడించారు.

చీకటి నుంచి వెలుగులోకి..

గత ప్రభుత్వం మిగిల్చిన రూ.9.74 లక్షల కోట్ల అప్పుల భారాన్ని అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, అమరావతితోపాటు వివిధ ప్రాంతాల్లో చేపట్టనున్న అభివృద్ధికి నిధులు కేటాయించడం ద్వారా సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇచ్చారు. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌లకు కృతజ్ఞతలు. - బూరగడ్డ వేదవ్యాస్, మాజీ ఉపసభాపతి

ప్రజలకు భరోసా

ప్రజలకు భరోసా ఇవ్వడంతోపాటు ప్రభుత్వానికి ఊరట ఇచ్చేలా బడ్జెట్ ఉంది. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, నీటి వనరులు, సామాజిక సంక్షేమానికి, సూపర్-6 పథకాలకు భారీ స్థాయిలో కేటాయింపులు హర్షణీయం. ఉన్నత విద్యా రంగానికి ఇంకా కేటాయింపులు అవసరం. బీసీ సంక్షేమానికి, పోలవరం ప్రాజెక్టుకు కేటాయింపులు ఆశాజనకం. - సవరం వెంకటేశ్వరరావు, విశ్రాంత అధ్యాపకులు, సామాజిక విశ్లేషకులు

చేనేతకు ఇంకా పెంచాలి

చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్తు నిధులు కేటాయించినట్లు చెబుతున్నా.. కార్మికులకు ఆశించిన విధంగా కేటాయింపులు లేవు. త్రిఫ్ట్ ఫండ్ పథకానికి రూ.5 కోట్లు మాత్రమే కేటాయించారు. సహకార సంఘాల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. - కట్టా హేమసుందరరావు, చేనేత కార్మిక సంఘ నాయకులు

సంజీవయ్య సేవలు ప్రశంసనీయం

పెడన, బంటుమిల్లి, న్యూస్‌టుడే: ఉమ్మడి ఏపీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించిన దామోదరం సంజీవయ్య రాష్ట్ర ప్రగతికి అహర్నిశలు శ్రమించారని మండల పరిషత్తు ఏవో కటకం శివ ప్రసాద్ కొనియాడారు. సంజీవయ్య జయంతి సందర్భంగా స్థానిక మండల పరిషత్తులో ఆయన చిత్రపటానికి అధికారులు శనివారం నివాళులర్పించారు. వితంతు, పింఛన్ల వ్యవస్థను తొలిసారిగా ప్రవేశ పెట్టారని కొనియాడారు. భారత దేశంలో కార్మిక సమస్యలు, పారిశ్రామిక ప్రగతిపై ఆయన చేసిన రచనలు ఆక్స్‌ఫర్డ్‌లో ప్రచురితమయ్యాయని చెప్పారు. ఏపీలో మొదటి సారి లలితకళా అకాడమీని స్థాపించిన ఘనత సంజీవయ్యకు చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ యడ్లపల్లి ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు. ★ బంటుమిల్లిలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం ఆయన జయంతి నిర్వహించారు. ఇన్‌ఛార్జి, డీప్యూటీ ఎంపీడీవోలు కటకం శివ ప్రసాద్, డేగల ఝాన్సీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న అధికారులు

చెరువులు నింపండి

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో రామరాజుపాలెం, బంటుమిల్లి కాలువ నుంచి నీటిని విడుదల చేశారని ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఏఈ వేణు తెలిపారు. రక్షిత చెరువులు, ఊర చెరువులు నీటితో నింపాలని సూచించారు. పంచాయితీ సిబ్బంది దగ్గర ఉండి చెరువులు నింపడానికి ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.

పుణ్యస్నానానికి ప్రత్యేక ఏర్పాట్లు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా భక్తులు పుణ్యస్నానమాచరించే నగరంలోని నాగులేరు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాలువలో నీరు పుష్కలంగా రావడంతో స్నానాలు చేసే ఘాట్‌ల వద్ద శుభ్రం చేశారు. ఘాట్‌వద్ద జల్లు స్నానం చేసేందుకు.. తాత్కాలిక మరుగు దొట్లతోపాటు మహిళలు దుస్తులు మార్చుకునేందుకు కూడా ప్రత్యేక వసతులు కల్పించారు. నగరపాలక సంస్థ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తుండగా పోలీసులు బందోబస్తుకు సిద్ధమయ్యారు. కాలేఖాన్‌పేటలోని పురాతన దేవాలయం శివగంగ ఆలయంతోపాటు నాగులేరు వద్ద ఉన్న రసలింగేశ్వర స్వామి ఆలయాల వద్ద భక్తులు పూజలు నిర్వహించుకోవడానికి ఏర్పాట్లు చేశారు.

తాత్కాలిక మరుగుదొడ్లు సిద్ధం

నూతన శోభ సంతరించుకుంటున్న పల్లెలు

పెడనలో ఊరూరా వికసిత్ భారత్ పనులు

పెడన, న్యూస్‌టుడే

పెడన మండలంలో వికసిత్ భారత్(వీబీజీ రామ్‌జీ) పనులు వేగంగా జరుగుతున్నాయి. మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో నమోదైన 10 వేల శ్రామికులకు వ్యవసాయ పనులు లేని ఈ కాలంలో పుష్కలంగా ఉపాధి కల్పిస్తున్నాయి. మండల ఏపీవో వజీర్ పర్యవేక్షణలో జరుగుతోన్న పనుల్లో రోజుకు వేల సంఖ్యలో శ్రామికులు పాల్గొంటున్నారు. ఈ ఏడాది 3.08 లక్షల పని దినాలు లక్ష్యం. ఇప్పటికి 2.25 లక్షలు పూర్తి చేశారు.

చెరువు తవ్వకం పనులు

గోకులాల నిర్మాణం

మండలంలో గోకులాల నిర్మాణం వేగంగా జరుగుతోంది. ఈ పథకం కింద నాలుగు పశువులకు రేకుల షెడ్డు నిర్మాణానికి రూ.1.80 లక్షలు, రెండింటికి రూ.1.10 లక్షలు అందజేస్తున్నారు. ఈ మొత్తంలో పది శాతం రైతు చెల్లించాలి. ఇక చెరువులు, పంట బోదెలు, ఫార్మ్ పాండ్‌లను తవ్వకాలు వేగంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు దాదాపు 5 వేల మంది శ్రామికులు ఉపాధి పనుల్లో పాల్గొంటున్నారని ఏపీవో పేర్కొన్నారు.

రూ.6 కోట్లతో రహదారులు

వజీర్, ఏపీవో

నందమూరు-జింజేరు, గౌడపాలెం-అచ్చయ్యవారిపాలెం, కొంగంచెర్ల సెంటర్-కొంగంచెర్ల, గురివిందగుంట-కవిపురం తదితర రహదార్ల నిర్మాణాలు వేర్వేరు దశల్లో ఉన్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరంలో 1260 పనులు చేపట్టేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశారు. ఏప్రిల్ నుంచి మండల వ్యాప్తంగా కొత్త పనులు మొదలు పెట్టేందుకు కార్యాచరణ ప్రారంభించామని ఏపీవో తెలిపారు.

పుల్వామా అమరవీరులకు ఘన నివాళి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: పుల్వామా దాడి జరిగిన రోజు పురస్కరించుకుని, దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు స్థానిక వంతెన కూడలిలో శనివారం తెదేపా, భాజపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, భాజపా రాష్ట్ర కౌలు రైతుల సంఘం కన్వీనర్ జీవీ. నగరాయులు, భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు భోగాధి చంద్రశేఖర్, నియోజకవర్గ కిసాన్‌మోర్చా కన్వీనర్ భూపతి సుబ్రహ్మణ్యం, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఎన్నాళ్లు.. ఎన్నేళ్లు

గూడూరు, న్యూస్‌టుడే

గూడూరు మండలంలో మల్లవోలు నుంచి జీలగలగండి వెళ్లే రహదారి అధ్వానంగా మారడంతో స్థానికులతోపాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైకాపా హయాంలోనే రహదారిని అభివృద్ధి చేయాలని మొర పెట్టుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. క్రమేపీ ఆ రోడ్డుకు ఇరువైపులా ముళ్ల పొదలు పెరిగాయి. మల్లవోలు, కుమ్మరిపాలెం, ఛటారీపాలెంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు చల్లపల్లి వెళ్లేందుకు ఇది దగ్గరి దారి. దీంతో ఎక్కువ మంది ఈ వైపు ప్రయాణిస్తారు. దీనికి తోడు రోడ్డు వెంట వేలాది ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రస్తుతం పొలం వెళ్లి గడ్డి తెచ్చుకోలేక పోతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ రోడ్డు అభివృద్ధి చేయాలని కోరారు. మూడు కిలోమీటర్ల మేర ఉండే ఈ రోడ్డు నిర్మాణానికి ఏళ్లు గడిచిపోతున్నా స్పందన లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

నాంచారమ్మ ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

కోడూరు, న్యూస్‌టుడే: విశ్వనాథపల్లి శ్రీఅద్దంకి నాంచారమ్మ అమ్మవారి జాతర ఉత్సవాల సందర్భంగా అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శనివారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు తోట వెంకట సూర్య నరసింహారావు, ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యేని ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈనెల 18 నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ప్రధాన జాతర ఉత్సవం 2, 3 తేదీల్లో జరుగుతుందని వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించి సన్మానించారు. ఆలయ ప్రధానార్చకులు ఘంటసాల పార్థసారథి, పాలకవర్గ సభ్యులు తోట సోమశేఖరరావు, పులిగడ్డ సముద్రవేణి, తదితరులు పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్య జయంతి

మోపిదేవి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని శనివారం తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించారు. తహసీల్దార్ హరనాథ్, సిబ్బంది పాల్గొని సంజీవయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో చల్లపల్లి నారాయణరావునగర్‌లో నిర్వహిస్తున్న డాక్టర్ బీ.ఆర్. అంబేడ్కర్ గురుకుల ప్రవేశ కరపత్రాలను శనివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 2026-27 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ప్రవేశాలకు ఈనెల 19వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె. విజయలక్ష్మి, అధ్యాపకులు పి. జ్యోతిర్మయి, ఎ. విద్యాతేజ, తెదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ పాల్గొన్నారు.

ముళ్లకంప తొలగింపు

పిట్టల్లంక (కోడూరు), న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా కోడూరు మండలం నుంచి వివిధ గ్రామాల వారు పెదకళ్లేపల్లిలోని శివరాత్రి ఉత్సవాలకు వెళుతుంటారు. ఈక్రమంలో పిట్టల్లంక గ్రామంలో నదీ వైపునకు ప్రయాణించే ప్రాంతంలో ముళ్ల కంపలను గ్రామ సర్పంచి కనగాల వెంకటేశ్వరరావు శనివారం పొక్లెయిన్ సాయంతో తొలగించారు. పిట్టల్లంక నదివద్ద పడవలో ప్రయాణించి పెదకళ్లేపల్లి శివరాత్రి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో వెళ్లడం ఆనవాయితీగా వస్తుంది. భక్తులకు ఇబ్బంది కలగకుండా తగిన విధంగా రహదారిని శుభ్రం చేయించి ముళ్లకంపలను నరికించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచి బావిశెట్టి ప్రభాకరరావు, కార్యదర్శి కడవకొల్లు సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

పనులు చేయిస్తున్న గ్రామ సర్పంచి, అధికారులు

అలంకారప్రాయంగా శుద్ధి జల యంత్రాలు

నాగాయలంక, న్యూస్‌టుడే: సొంత భవనాలున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రభుత్వం శుద్ధి జల యంత్రాలు అందజేసింది. కొన్ని కేంద్రాల్లో తాగునీటి సరఫరా లేకపోవడం, మిగతా చోట్ల యంత్రాలు వినియోగంలో లేక దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. చిన్నారులు సురక్షిత తాగునీటికి దూరమవుతున్నారు. అవనిగడ్డ ప్రాజెక్టు పరిధిలో దాదాపు 142 కేంద్రాలు ఉండగా, అన్నిటిలోనూ శుద్ధి జల యంత్రాలు సమకూర్చారు. వీటిని అనుసంధానం పరికరాలకు, తాగునీరు అందేలా ట్యాంకులు నిర్మించేందుకు ఒక్కో కేంద్రానికి రూ.వేలల్లో ఖర్చు చేసే పనులు పర్యవేక్షణ ఆర్ డబ్ల్యూఎస్ శాఖకు అప్పగించారు. ఇప్పటివరకు చాలా కేంద్రాల్లో వాటి నిర్మాణం జరగలేదు. జరిగిన చోటపైపులైనుతో అనుసంధానం చేయలేదు. మరికొన్ని కేంద్రాల్లో నీటి సౌకర్యం లేదు. కొన్ని పనిచేయడం లేదు. గ్రామీణ నీటి సరఫరా అధికారుల పర్యవేక్షణ లేక ఇవన్నీ మూలకు చేరాయని తెలుస్తోంది. దీంతో అంగన్‌వాడీ కార్యకర్తలు సీసాల్లో నీరు తీసుకొచ్చి పిల్లల దాహం తీరుస్తున్నారు. చిన్నారులకు శుద్ధిజలం అందకుంటే కాలానుగుణ వ్యాధుల బారిన పడే అవకాశముంది. కొంత మంది ఇంటి నుంచి నీళ్ల సీసాలు తెచ్చుకోవాల్సి వస్తోందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

అవనిగడ్డ ప్రాజెక్టు పరిధిలో..

మండలం	కేంద్రాలు	విద్యార్థులు
అవనిగడ్డ	30	297
మోపిదేవి	31	202
కోడూరు	39	426
నాగాయలంక	42	388

నాగాయలంకలో నిరుపయోగంగా..

చర్యలు తీసుకుంటాం

❖ శుద్ధిజలం యంత్రాలు అమర్చిన కేంద్రాల్లో ట్యాంకులకు అనుసంధానం చేసి చిన్నారులకు సుజలాలు అందేలా చర్యలు తీసుకుంటామని అవనిగడ్డ సీడీపీవో ఎం.డి. షెహనాజ్ బేగం తెలిపారు.

పూడిక సమస్య తీరింది..

పెదపారుపూడి, న్యూస్‌టుడే: మండలంలోని మోపర్రు శివారులో చేపల చెరువు నిర్వాహకులు పంట పొలాల మురుగు కాలువను ఆక్రమించడంతో ఇటీవల 'ఈనాడు'లో 'పంట కాలువ ఆక్రమించేస్తున్నారు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. కథనానికి స్పందించిన తహసీల్దార్ శ్రీనివాసరావు మంగళవారం ఆక్రమణను గుర్తించి మురుగు కాలువలోని పూడికను సిబ్బందితో తీయించారు. రైతులకు ఇబ్బంది లేకుండా మట్టిని తొలగించారు. ఆర్.ఐ. శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన మురుగు బోదెలో పూడిక తీయించిన రెవెన్యూ అధికారులు

పుల్వామా అమరవీరులకు ఘన నివాళి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: పుల్వామా దాడి జరిగిన రోజు పురస్కరించుకుని, దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు స్థానిక వంతెన కూడలిలో శనివారం తెదేపా, భాజపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, భాజపా రాష్ట్ర కౌలు రైతుల సంఘం కన్వీనర్ జీవీ.నగరాయలు, భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు భోగాది చంద్రశేఖర్, నియోజకవర్గ కిసాన్‌మోర్చా కన్వీనర్ భూపతి సుబ్రహ్మణ్యం, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పిస్తున్న కూటమి నాయకులు

నేడు స్టేడియంలో 12 గంటలపాటు ధ్యానం

గుడివాడ, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ స్టేడియంలో ఈనెల 15న సాయంత్రం 6 నుంచి 16వ తేదీ ఉదయం 6 గంటల వరకు పిరమిడ్ ధ్యాన కేంద్రం వారి ఆధ్వర్యంలో 12 గంటల పాటు శ్వాస మీద ధ్యాస పేరుతో ధ్యానోత్సవం నిర్వహిస్తున్నట్లు పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్వాహకులు రాజకుమారి పేర్కొన్నారు. స్థానిక స్టేడియం కమిటీ కార్యాలయంలో కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారు రంగప్రసాద్‌తో కలిసి శనివారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ ధ్యానమహోత్సవంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ మాస్టర్స్ రామ్, లక్ష్మణ్ గత 22 ఏళ్లుగా నిర్విరామ అఖండ ధ్యానం ... ప్రసాదరావు సంగీత విభావరి ఉంటుందని ఆమె తెలిపారు.

అబాకస్ పోటీల్లో రైజింగ్ స్టార్ పురస్కారం

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక ఏఏఎన్ఎం, వీవీఆర్ఎస్సార్ హైస్కూల్‌కు చెందిన నాలుగో తరగతి విద్యార్థిని గొట్టిపాటి చార్విక విజయవాడలో శనివారం జరిగిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో జూనియర్ లెవెల్ 3 కేటగిరీలో రైజింగ్‌స్టార్ అవార్డు సాధించినట్లు స్కూల్ డైరెక్టర్ నారాయణ శ్రీనివాసరావు వెల్లడించారు. హైదరాబాద్ విశ్వం ఎబాకస్ నిర్వహించిన ఈ పోటీల్లో చార్విక రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటడానికి ఆమె తల్లి నాగ లక్ష్మి ఇచ్చిన శిక్షణ ముఖ్యకారణమని అభినందించారు.

చార్విక

ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌కు సత్కారం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పనితీరుపై రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో మొదటి ర్యాంక్, రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంక్ ప్రకటించిన సందర్భంగా తెదేపా నేతలు శనివారం బుద్ధప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. తెదేపా మండల శాఖ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఎస్సీ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ, డీసీ వైస్‌చైర్మన్ బచ్చు రఘునాథ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు అభినందనలు

అవనిగడ్డ నియోజకవర్గానికి పనితీరులో రాష్ట్రంలో 11వ స్థానం, జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపిన అధికారులందరికీ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శనివారం అభినందనలు తెలిపారు. ఈ సేవల్లో అందరిపై బాధ్యత మరింత పెరిగిందని, భవిష్యత్తులో ఇంకా మంచి ఫలితాలు వచ్చేలా కృషిచేద్దామని అధికార యంత్రాంగాన్ని కోరారు. అధికార యంత్రాంగానికి సమర్థవంతమైన నాయకత్వం అందిస్తున్న కలెక్టర్ డి.కె. బాలాజీ, శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తి సహకారం అందిస్తున్న జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్‌నాయుడు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి. సాయిబాబుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

భాజపా జిల్లా ఉపాధ్యక్షుడిగా భోగాది చంద్రశేఖర్

అవనిగడ్డ, న్యూస్‌టుడే: అవనిగడ్డకు చెందిన సీనియర్ భాజపా నాయకుడు భోగాది చంద్రశేఖర్‌ను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. చంద్రశేఖర్ 1989 నుంచి భాజపాలో వివిధ హోదాల్లో పనిచేశారు. బాధ్యతతో, పార్టీ లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తానని చంద్రశేఖర్ చెప్పారు.

స్థానిక ఎన్నికల్లో పొత్తు ధర్మాన్ని పాటిస్తాం

అవనిగడ్డ(గ్రామీణం): రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తు ధర్మాన్ని పాటిస్తూ కూటమి అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తామని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు భోగాది చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వేములపల్లి శ్రీహరి చెప్పారు. అవనిగడ్డలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. భాజపా గ్రామీణ ప్రాంతాల్లో విస్తరణకు కృషిచేస్తామని చెప్పారు.

జాతీయ స్థాయి స్పెల్‌బీ పోటీలకు ఎంపిక

వక్కపట్లవారిపాలెం(నాగాయలంక), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి స్పెల్‌బీ పోటీల్లో గెలిచిన వక్కపట్లవారిపాలెం పాఠశాల విద్యార్థులు డి. జోష్నశ్రీ, జి. జశిత మణికంఠ, జి. హేమిత్ర జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వీరిని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అభినందించి సత్కరించారు. ఉపాధ్యాయులు జి. శ్యామ్ దివాకర్, కె. మమతా కన్నా, ఎం. విజయలక్ష్మిలను అభినందించారు. సర్పంచి అంబటి శ్యామ్‌ప్రసాద్, మెండు లక్ష్మణరావు, సనకా సురేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు

భక్తులకు అసౌకర్యం కలగనీయొద్దు

ఐలూరు (తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: ఐలూరు శ్రీరామేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ నవీన్ పలు శాఖల అధికారులను సూచించారు. శనివారం ఆయన ఐలూరు శ్రీ రామేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులందరూ అప్రమత్తంగా ఉండి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో హెలాషారోన్, తహసీల్దార్ ఎం. కుసుమ కుమారి, సీఐ వై. చిట్టిబాబు, ఎస్సై కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నవీన్

సంగమేశ్వరుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

సంగమేశ్వరం(నాగాయలంక), న్యూస్‌టుడే: సంగమేశ్వరంలోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ సంగమేశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారం భక్తుల కోలాహలం మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజులు జరిగే ఉత్సవాల మొదటి రోజు శనివారం ఉదయం స్వామి, అమ్మవార్ల పెండ్లి కుమారుని, కుమార్తెని చేసే క్రతువును అర్చకులు శివసాయి తిరుమల భార్గవ్ కనులపండువగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను మంగళస్నానాలు చేయించి పట్టువస్త్రాలు సమర్పించారు. వివిధ పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళల కోలాటం, సత్యహరిశ్చంద్ర నాటకం ప్రదర్శించారు. కార్యక్రమాలను కార్యనిర్వహణాధికారి సీహెచ్. సుధాకరరావు, సిబ్బంది, గ్రామ పెద్దలు పర్యవేక్షించారు. మహా శివరాత్రి సందర్భంగా నాగాయలంక నుంచి సంగమేశ్వరం ఆలయం వరకు ఆదివారం ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు అవనిగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్ కె. హనుమంతరావు తెలిపారు.

ఆలయంలో ఉత్సవమూర్తులు

పాత ఎడ్లంకలో..

పాతఎడ్లంక(అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అవనిగడ్డ మండలంలోని నదీ గర్భ గ్రామమైన పాత ఎడ్లంకలో కొలువై ఉన్న బాలకోటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం జరిగే మహాశివరాత్రి ఉత్సవానికి పశుగణనాథా.. బాలకోటేశ్వరా అంటూ భక్తజనులు తరలిరానున్నారు. దివిసీమ నుంచే గాక పొరుగున ఉన్న గుంటూరు, బాపట్ల జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తారు. పవిత్ర కృష్ణా నదిలో పుణ్యస్నానాలు చేసి పితృదేవతలకు పిండ ప్రదానాలు చేయడం ఈ ఉత్సవంలో ప్రత్యేకత. పశుపోషకులు తమ పశువుల సంరక్షణ, పశుగణం పెంపునకు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తారు. తహసీల్దారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయ ఈవో కె. వాసుదేవరావు, గ్రామ కార్యదర్శి ఎస్. రోహిత్ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నారు

బాల కోటేశ్వరస్వామి

నందీశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు

పాల్గొన్న భక్తులు

అవనిగడ్డ : స్థానిక చారిత్రక శివాలయంలో శనివారం సాయంత్రం మాఘ, బహుళ త్రయోదశిని పురస్కరించుకుని నందీశ్వరునికి పంచామృతాలతో అభిషేకాలు, భక్తుల గోత్రనామాలతో అష్టోత్తర పూజలు అర్చకస్వామి పవన్‌కుమార్ శర్మ వైభవంగా నిర్వహించారు.

ముస్తాబైన కాశీ విశ్వేశ్వరుడు

వేకనూరు(అవనిగడ్డ గ్రామీణం): దివిసీమలో ప్రముఖ శైవక్షేత్రమైన వేకనూరు కాశీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం, గంగా పార్వతి సమేత ఉభయ ముక్తేశ్వర స్వామి ఆలయం ఆదివారం జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. కాశీవిశ్వేరుడిని వెండి ఆభరణాలతో, పూలదండలతో అలంకరించారు. ఆలయ ముఖమండపంలో రథాకారంలో శివలింగాన్ని రంగుల రంగవల్లిగా తీర్చిద్దారు. ఉభయ ముక్తేశ్వరాలయంలో స్వామికి అభిషేకాలు చేశారు.

చల్లపల్లి: చల్లపల్లిలోని విజయక్రాంతి కళాశాలలో సరస్వతీ హోమాన్ని ఎస్.వి.ఎల్. విద్యాసంస్థల అధినేత దుట్టా ఉమామహేశ్వరరావు, విజయక్రాంతి కళాశాల కరస్పాండెంట్ దుట్టా శివరామప్రసాద్ దంపతులు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎంపీపీ కోట విజయరాధిక, ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, విద్యార్థినీవిద్యార్థులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సరస్వతీ హోమంలో పాల్గొన్న దంపతులు

సుబ్రహ్మణ్యేశ్వరుని గ్రామోత్సవం

మోపిదేవి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించి మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గ్రామోత్సవం శనివారం రాత్రి జరిగింది. ఆలయ పర్యవేక్షకులు అచ్యుత మధుసూదనరావు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

మహా రుద్రహోమం, రుద్రాభిషేకాలు

కోడూరు, న్యూస్‌టుడే: కోడూరు శివరామకృష్ణా క్షేత్రం లో శనివారం మహారుద్రాభిషేకం, రుద్రహోమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు కొమ్మూరి శ్రీనుగురుస్వామి, శివరామకృష్ణలు శాస్త్రోక్తంగా పూజలను చేయించారు. రాత్రికి స్వామివారికి లక్ష మల్లెల పూజ, సామూహిక కుంకుమ పూజ, నందికి అభిషేకాలను నిర్వహించారు.

పాల్గొన్న దంపతులు

మహా శివరాత్రి శుభాకాంక్షలతో.. శ్రీనివాస హోమియో స్టోర్స్ సెల్ : 99636 58986 ★ బందరు రోడ్, చల్లపల్లి ★ మువ్వ రోడ్, కూచిపూడి. అన్ని రకముల హోమియో మందులు లభించును (ఇండియన్ మరియు జర్మన్). సీనియర్ డాక్టర్లచే అన్ని వ్యాధులకు వైద్యం చేయబడును.

సుధీర్ టింబర్ డిపో, యాకమూరు, ఉయ్యూరు. 98489 10892. VAMSI'S ROYAL CITY, NH 65 పక్కన, ఉయ్యూరు. OPEN PLOTS, DUPLEX VILLAS. 98486 62222, 94401 58793.

మహాశివరాత్రి శుభాకాంక్షలు. పెదపారుపూడి మండల ప్రజలకు, పెదపారుపూడి గ్రామ ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, రైతు సోదరులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు. గ్రూప్ దేవాలయములు, పెదపారుపూడి. సాతులూరి కృష్ణకిషోర్, కార్యనిర్వహణాధికారి.

స్వాగతం - సుస్వాగతం. మహాశివరాత్రి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు అందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు. టి. నాగరాజు DEE PR PIU, మచిలీపట్నం. టి. దినేష్‌భరద్వాజ్ AEE PR PIU, మచిలీపట్నం.

మహాశివరాత్రి శుభాకాంక్షలు. నందివాడ మండల ప్రజలకు, నందివాడ గ్రామ ప్రజలకు, అధికారులకు, శివ భక్తులకు, రైతు సోదరులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు. శ్రీమతి సరికి రత్నకుమారి, సర్పంచ్, నందివాడ. K. సురేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి. నందివాడ గ్రామ పంచాయతీ సిబ్బంది, నందివాడ.

స్వాగతం - సుస్వాగతం. మహాశివరాత్రి సందర్భంగా పెదకళ్లేపల్లి గ్రామమునకు విచ్చేయుచున్న భక్తులకు స్వాగతం - సుస్వాగతం. అరజా రాధిక, పి.ఎ.సి.ఎస్. చైర్‌పర్సన్, పెదకళ్లేపల్లి. అరజా ఆషాదేవి, పెదకళ్లేపల్లి-I, ఎంపీటీసీ సభ్యులు, మోపిదేవి మండలం.

స్వాగతం.. సుస్వాగతం. మహా శివరాత్రి సందర్భంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన పెదకళ్లేపల్లిలో వేంచేసియున్న శ్రీ దుర్గా పార్వతి సమేత నాగేశ్వరస్వామి వారిని దర్శించడానికి విచ్చేయుచున్న భక్తులకు స్వాగతం సుస్వాగతం. గొర్రెపాటి దుర్గా నాగేశ్వరరావు, పెదకళ్లేపల్లి నీటి సంఘం అధ్యక్షులు, మోపిదేవి మండలం.

దేవదాయ ధర్మాదాయ శాఖ. చల్లపల్లి ఎస్టేట్ దేవాలయములు. స్వయంభూ దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ దుర్గానాగేశ్వర స్వామి వారి దేవస్థానం, పెదకళ్లేపల్లి, మోపిదేవి (మం.) ✆ 08671 - 275230. మహాశివరాత్రి సందర్భముగా మాఘబహుళ దశమి గురువారం అనగా ది. 12-02-2026 నుండి ఫాల్గుణ శుద్ధ తదియ శుక్రవారం ది. 20-02-2026 వరకు శ్రీ స్వామివారి వార్షిక దివ్యకళ్యాణ మహోత్సవములు జరుగును. ది. 15-02-2026, మహాశివరాత్రి సోమవారం తెల్లవారు 2 గంటలకు కళ్యాణ మహోత్సవము. ది. 16-02-2026, సోమవారం రాత్రి 8 గంటలకు రథోత్సవం. దాసరి శ్రీరామ వరప్రసాదరావు, డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి. వైదిక మరియు పరిపాలన సిబ్బంది.

మహాశివరాత్రి శుభాకాంక్షలతో. మహాశివరాత్రి సందర్భముగా పెదకళ్లేపల్లి గ్రామమునకు విచ్చేయుచున్న భక్తులకు స్వాగతం - సుస్వాగతం. ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజరు మరియు సిబ్బంది, పెదకళ్లేపల్లి, మోపిదేవి మండలం.

స్వాగతం - సుస్వాగతం. మహాశివరాత్రి సందర్భముగా దక్షిణ కాశీగా పేరుగాంచిన పెదకళ్లేపల్లిలో వేంచేసియున్న శ్రీ దుర్గానాగేశ్వర స్వామి వారిని దర్శించడానికి విచ్చేయుచున్న భక్తులకు స్వాగతం - సుస్వాగతం. శ్రీ శారద విద్యానికేతన్ యూపి స్కూల్ (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ) పెదకళ్లేపల్లి, మోపిదేవి మండలం, కృష్ణా. ✆ 98853 34329. LKG నుండి 7వ తరగతి వరకు.

మహాశివరాత్రి శుభాకాంక్షలు. శ్రీ గౌరీశంకర స్వామి వారి దేవస్థానము, చిన్న శివాలయం, G.S. పురం, గుడివాడ. గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, TDP నాయకులకు, అధికారులకు, శివ భక్తులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు. శ్రీ వెనిగండ్ల రాము గారు, శాసనసభ్యులు, గుడివాడ. నెరుసు సుభాష్‌చంద్రబోస్, చైర్మన్. కందుల వేణుగోపాలరావు, కార్యనిర్వహణాధికారి. మరియు పాలకవర్గ సభ్యులు.

స్వాగతం.. సుస్వాగతం. మహా శివరాత్రి సందర్భముగా దక్షిణ కాశీగా పేరుగాంచిన పెదకళ్లేపల్లిలో వేంచేసియున్న శ్రీ దుర్గా పార్వతి సమేత నాగేశ్వరస్వామి వారిని దర్శించడానికి విచ్చేయుచున్న భక్తులకు స్వాగతం - సుస్వాగతం. అరజా సంధ్యారాణి, సర్పంచ్, గ్రామ పంచాయితీ, పెదకళ్లేపల్లి, మోపిదేవి మండలం.

గుడివాడ

•గుడివాడ •పామర్రు • అవనిగడ్డ

బాలకోటేశ్వరా... ఇసుక దారేనా!

పాతఎడ్లంక (అవనిగడ్డగ్రామీణం), న్యూస్‌టుడే: నదీ గర్భ గ్రామమైన పాత ఎడ్లంకలో కొలువై ఉన్న బాలకోటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం జరిగే మహాశివరాత్రి ఉత్సవానికి తరలివచ్చే భక్తులకు రహదారి కష్టాలు తప్పడం లేదు. కృష్ణా నదిలో తాత్కాలికంగా ఉన్న ఇసుక, బుసక రహదారి పైనే భక్తులు గ్రామానికి చేరుకోవాల్సిందే. భక్తుల వాహనాలు ఇసుకలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. వారం రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇసుక, బుసకపై పంచాయతీ అధికారులు నీటి తడులు ఇవ్వాల్సి ఉండగా ఆ పని జరగలేదు. గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టి పూర్తి చేయకుండానే వెళ్లారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి రహదారి పై నీటి తడులు ఇవ్వాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మురుగు పోదు.. దోమలు వీడవు!

మోపిదేవి పాతకరకట్ట వద్ద ఆక్రమణలు, ముళ్లకంపలతో కదలని మురుగు

మోపిదేవిలంక, న్యూస్‌టుడే: మోపిదేవి- మోపిదేవి లంక పాతకరకట్ట వెంట ఉన్న మురుగు కాల్వ ఆక్రమణలకు గురై నామరూపాలు కోల్పోతోంది. వీటికి తోడు కాల్వకు ఇరువైపులా ఉన్న ముళ్లచెట్లు తుపాన్ గాలులకు నేలవాలి కాల్వలో పడిపోవడంతో మురుగు నీరు ముందుకు కదలడం లేదు. దీంతో దుర్వాసనకు తోడు దోమలు స్వైరవిహారంతో తల్లడిల్లుతున్నారు. కొక్కిలిగడ్డలోని పంచాయతీ చెరువు గుర్రపుడెక్కతో నిండిపోయింది. మురుగు పారేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కాలువలు ఇలా.. నీరు పారేదెలా !

గుర్రపు డెక్కతో నిండిన ప్రధాన మురుగు కాలువ

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక 6, 7, 8 వార్డు మురుగు నీటిని అవనిగడ్డ ప్రధాన డ్రైన్‌లో కలిపే మురుగు కాలువలో చెత్త, ప్లాస్టిక్ సంచులు, గుర్రపు డెక్క వంటి వాటితో నిండిపోయి మురుగు పారడం లేదు. మురుగు కాల్వల్లో పూడికతీత పనులు చేపట్టి సమస్య పరిష్కరిస్తే ఎటువంటి సమస్య ఉండదని గ్రామస్థులు చెపుతున్నారు. అవనిగడ్డ ప్రధాన డ్రైన్ సమీపంలో పెరిగిన గుర్రపు డెక్కను తొలగించి తూముల కింద పూడిక తీయాల్సిన అవసరం ఉంది. గ్రామ పంచాయతీ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మండలి వెంకటకృష్ణారావుకు నివాళి

కోడూరు: మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా కోడూరు ప్రధాన కూడలిలో ఉన్న ఆయన విగ్రహానికి శనివారం ఘంటసాల మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు తోట కనకదుర్గ పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1977లో దివిసీమ ఉప్పెన సమయంలో వెంకటకృష్ణారావు చేసిన సేవలను ఆమె కొనియాడారు. కార్యక్రమంలో చల్లపల్లి మండల జనసేన పార్టీ మహిళా నేత బడే నాగమణి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో అన్ని వర్గాలకు పెద్దపీట

పామర్రుగ్రామీణం న్యూస్‌టుడే: సుస్థిర అభివృద్ధి సాధనపై నమ్మకాన్ని ఇచ్చేదిగా ఈ బడ్జెట్ ఉందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. శనివారం ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులపై ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ అన్ని వర్గాల వారికి మేలు కలిగించేదిలా ఉందని, ప్రధానంగా రైతులకు, విద్య, వైద్యానికి పెద్దపీట వేయడం సంతోషదాయకమన్నారు.

పామర్రు: రాష్ట్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపులపై భాజపా మండల పార్టీ అధ్యక్షుడు ముదునూరి శివకృష్ణ హర్షం వ్యక్తంచేశారు. గత బడ్జెట్‌తో పోల్చితే తల్లికి వందనం పథకానికి 49శాతం, అన్నదాత సుఖీభవ పథకాలకు 22 శాతం నిధులు పెంచిందని వివరించారు.

ఉత్సాహంగా సాగిన 10కే రన్ పోటీలు

గుడివాడ, న్యూస్‌టుడే: నేటి సమాజంలో అనారోగ్యాలకు కారణం సరైన వ్యాయామం లేకపోవడమే అని గుడివాడ ఆర్డీవో, ఎన్టీఆర్ స్టేడియం కార్యదర్శి జి.బాలసుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో పర్వతనేని జగన్‌మోహనరావు వర్ధంతిని పురస్కరించుకుని 10కే రన్, 6కే రన్, 4కే రన్ పోటీలను శనివారం నిర్వహించారు. నేటి సమాజంలో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా అత్యంత అవసరం అన్నారు. 10కే రన్ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. గుడివాడ డీఎస్పీ వి.ధీరజ్ వినీల్ మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం ఉదయపు నడక, జాగింగ్, పరుగు లాంటి వాటిలో తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, స్టేడియం జీవిత కమిటీ సభ్యులు పర్వతనేని ఆనంద్, లంకదాసరి ప్రసాదరావు, జీవిత కమిటీ సభ్యులు లక్ష్మీవరప్రసాద్, లక్ష్మణరావు, సాంబశివరావు, తిరుపతయ్య, వివిధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

జెండా ఊపి పోటీలను ప్రారంభిస్తున్న కిలారపు రంగప్రసాద్

విజేతలు వీరే...

4కే రన్ పోటీలలో అండర్ 12 బాలుర కేటగిరిలో ఎం.చైతన్య, పి.యశ్వంత్, ఆర్.సంపత్, బాలికల కేటగిరీలో ఎస్.అనన్య, కె.అనూష, జి.చోనిక వరుసగా మొదటి మూడు స్థానాలు సొంతం చేసుకున్నారు. 6కే రన్ పోటీల్లో అండర్ 15 బాలుర కేటగిరీలో కె.వెంకటేష్, జి.దివ్య భాస్కర్, ఎస్.శ్యామ్ కుమార్, బాలికల విభాగంలో పి.మేరీ జోత్స్న, ఎస్.కె.సలీమా , పి.దీపిక వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారు. ఓపెన్ కేటగిరీలో మహిళల విభాగంలో జి.అనిత 1వ, డి.చరిత శ్రీ 2వ, ఎస్.సుప్రియ 3వ స్థానాలు పొందారు. అలాగే 10కే రన్ పోటీలలో పురుషుల విభాగంలో పి.వినయ్, కె.వాసు దేవారావు, వై.దాలి నాయుడులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సొంతం చేసుకున్నారు.

విద్యాభివృద్ధికి కేటాయింపులు లేవు

గుడివాడ: విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం బడ్జెట్‌లో కేవలం విద్యారంగానికి 10.5 శాతం నిధులు మాత్రమే కేటాయించిందని ఇది గత ఏడాది కన్నా తక్కువని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం అన్నారు. అమ్మ ఒడి పథకం కోసం రూ.12,000 కోట్లు అవసరం కాగా, కేవలం 9,668 కోట్లు కేటాయించడం సరికాదన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: పాత నల్లగుంటలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం బాలుర పాఠశాలలో 2026- 2027 విద్యాసంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశాలకు, 6 నుంచి 10వ తరగతుల వరకు మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 19 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మార్చి 1న ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

విద్యలో విలువలకు ప్రాధాన్యం

గుడివాడ: విద్యలో విలువలకు ప్రాధాన్యం ఇచ్చిన వ్యక్తి విద్యావికాస్ వ్యవస్థాపకుడు ముప్పాళ్ల సుబ్బారావు అని ఆ పాఠశాల డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు పేర్కొన్నారు. పాఠశాలలోసుబ్బారావు సంస్మరణ సభ శనివారం జరిగింది.

గ్రంథాలయ భవన దాతకు పౌరసత్కారం

ఘంటసాల : చిట్టూర్పులో పరుచూరి హనుమంతరావు స్మారక రవీంద్ర గ్రంథాలయ భవనాన్ని పరుచూరి నరేంద్ర- డాక్టర్ శశికళ దంపతులు రూ.20 లక్షలతో నిర్మించారు. శనివారం గ్రంథాలయాన్ని డాక్టర్ శశికళ సందర్శించగా ఆమెకు చిట్టూర్పు గ్రామస్థులు ఘనంగా పౌరసత్కారం చేశారు. కార్యక్రమంలో తెదేపా గ్రామ పార్టీ అధ్యక్షుడు. పీఏసీఎస్ అధ్యక్షుడు గుత్తికొండ వరప్రసాద్, తెదేపా నాయకులు వేములపల్లి సుధీర్, దాసరి సతీష్ పాల్గొన్నారు.

కొనసాగిన బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని కౌతవరంలో నిర్వహిస్తున్న జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు రెండో రోజు శనివారం రసవత్తరంగా సాగాయి. లీగ్ పోటీలలో ఈస్ట్‌కోస్ట్ రైల్వే విశాఖ, వీడీఎం చెన్నై, పీజీపీసీ తిరువాత్తూరు చెన్నై, వెస్ట్రన్ ముంబై, ఐసీఎఫ్ చెన్నై, తమిళనాడు పోస్టల్ స్టోర్స్ బోర్డు చెన్నై, ఎస్ఆర్ఎం ఐఎస్‌టీ వెందలూరు, శ్రీరామా బాల్‌బ్యాడ్మింటన్ క్లబ్ నునవర్తి జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు వచ్చినట్లు నిర్వాహకులు వెల్లడించారు. వీటిల్లో గెలుపొందిన జట్లు సూపర్‌లీగ్‌లో ఆదివారం తలపడతాయని, ముగింపు కార్యక్రమానికి ఎంపీ బాలశౌరి రానున్నారని వెల్లడించారు.

పోటీలకు హాజరైన క్రీడాకారులు

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

2024-25 విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపక బృందం

కోడూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మారుతీ జూనియర్, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ జేవీఎస్ఎస్.మూర్తి అన్నారు. స్థానిక మారుతీ కళాశాలలో శనివారం వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గత విద్యా సంవత్సరంలో ఇంటర్, డిగ్రీ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రిన్సిపల్, అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

బహుముఖ సేవలకు పురస్కారం

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన రావెళ్ల కృష్ణ సేవా సమితి ఛైర్మన్ రావెళ్ల ఉదయ్‌కుమార్ గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ అందించిన డాక్టర్స్ ఇన్ సోషల్ సర్వీస్-2026 అవార్డును చెన్నైలో శనివారం అందుకొన్నారు. కృష్ణా, విశాఖపట్నం జిల్లాల్లో సమితి ద్వారా ఉదయ్‌కుమార్ నిరుపేదలకు విద్య, వైద్యం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చెన్నై భారతీయ విద్యాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఛైర్మన్ డా.పి.మాన్యుల్, విశ్రాంత న్యాయమూర్తి, వైస్‌ఛాన్సలర్ డాక్టర్ కె.వెంకటేషన్ ద్వారా అవార్డును స్వీకరించినట్లు తెలిపారు.

పురస్కారంతో ఉదయ్‌కుమార్

సంగమేశ్వరుణ్ని దర్శించిన ఎమ్మెల్యే దంపతులు

నాగాయలంక, న్యూస్‌టుడే: నాగాయలంక కృష్ణా నదీ తీరం శ్రీరామపాద క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయాన్ని శనివారం రాత్రి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్-విజయలక్ష్మి దంపతులు, తనయుడు వెంకట్రామ్ దర్శించుకున్నారు. అనంతరం సంగమేశ్వరంలోని సంగమేశ్వరుడిని దర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి అధికారి సుధాకరరావు తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్వర స్వామిని దర్శించుకుంటున్న బుద్ధప్రసాద్, విజయలక్ష్మి

ఉత్సాహంగా పాఠశాల వార్షికోత్సవం

పామర్రు, న్యూస్‌టుడే: ఎంతో మంది విద్యార్థులను ఏఎన్ఎం ఆంగ్లమాధ్యమ పాఠశాల ఉన్నతులుగా తీర్చిదిద్దిందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. శనివారం స్థానిక ఏఎన్ఎం ఆంగ్ల మాధ్యమ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఆయనతోపాటు ఇతర అతిథులు బహుమతులు అందించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపల్ ఎ.పూర్ణచంద్రారెడ్డి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో అప్సా రాష్ట్ర అధ్యక్షుడు జి.మోహనరావు, పామర్రు ఎంఈవో -1 భానుప్రకాష్, ఎంఈవో -2 పద్మవాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

ఆహా! ..ఏమి రుచి

aha@eenadu.in

జిల్ జిల్ జిలేబీ!

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదూ! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

ఆలూతో

కావలసినవి

బంగాళదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమ పువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఆరేడు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలోకి ఈ పిండిని కొంత తీసుకుని.. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలుంచి తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త కాస్తగా కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకట్రెండు నిమిషాలు నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించి 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోతుంది.

ఇమర్తీ

కావలసినవి

మినప్పప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమ పువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినప్పప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంచేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో అంతే పరిమాణంలో నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. కాస్త పిండిని పేస్ట్రీ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనిచ్చి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మారిస్తే సరిపోతుంది. చక్కటి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా తిప్పి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్లు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి ఉంచాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు చేర్చి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కొంత చొప్పున చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు ఆరోగ్యకరం కాదు కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచీ స్టిక్స్' రెసిపీ..

● షెఫ్ స్పెషల్

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పొడర్, కారం - స్పూన్ చొప్పున, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, అల్లం ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పౌడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి పిండి తయారయ్యేలా మళ్లీ మళ్లీ కలిపి.. పక్కనుంచాలి. ఒక పావుగంట నానిన తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెల్లా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడుగ్గా స్టిక్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలూ ఒకే మందంతో ఉంటే.. సమంగా వేగుతాయి. కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పొడి చల్లి ఎగరేసినట్లు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలవుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పటి నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చేశారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికేదో థ్రిల్లర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూస్తున్నా. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్నే చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టినట్టయ్యింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనివ్వలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా.. ఆవాలు చిటపటమంటూ చిందులేస్తే ముఖాన పడ్డాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, భేషుగ్గా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరగాయ ముక్కలు వేసి మళ్లీ మూత పెట్టేశా. రంచనుగా నిమిషానికోసారి మూత తీసి, ఎడాపెడా కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పాతికసార్లు మూత తీయడం, కలపడం అయ్యాక.. కారం, ఉప్పు, పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెల్తురు రాదు. మళ్లీ మూతపెడితే చీకట్లో తీయలేనని.. ఒక కూనిరాగం తీయడం, ఒకసారి కలపడం చొప్పున ఐదారు నిమిషాలు కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి స్టవ్వు కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నల్లగా మాడిన ముక్కలు చూసి.. బెదిరిపోయా. నాన్న విసుక్కోడానికి బదులు 'బొగ్గుల్ని వేయించావా ఏంటి?' అని నవ్వడమే కాదు.. అంత మాడినా గమ్మున తినేశారు. అమ్మ వచ్చాక.. 'ఇన్ని ముక్కలకి కప్పు నూనె పోయాలి. గుళ్లో తీర్థం తీసుకున్నట్టు కాస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

● పాఠకవంట

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించవచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో అప్పాలు చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.



– సి. అశ్విని, హైదరాబాద్

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

రామవరప్పాడు, న్యూస్‌టుడే: తెదేపా బలోపేతం కోసం పని చేసిన యానమదల వెంకయ్యరావు మరణం పార్టీకి తీరని లోటని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మల్లవల్లి గ్రామానికి చెందిన ఆయన అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందారు. శనివారం విజయవాడ పటమటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.7.5 లక్షల చెక్కును యార్లగడ్డ అందించారు.

ఖాళీ స్థలాలతో ఇక్కట్లు

రామవరప్పాడు, ప్రసాదంపాడు, న్యూస్‌టుడే: విజయవాడ రూరల్ మండలంలోని రామవరప్పాడు, ప్రసాదంపాడు గ్రామాల్లో ఖాళీ స్థలాల నిర్వహణ అధ్వానంగా మారింది. యజమానులు పట్టించుకోవడం లేదు. కొన్నేళ్ల కిందట ఇక్కడి స్థలాలు తక్కువ ధరకే రావడంతో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చాలా మంది కొనుగోలు చేశారు. కానీ, వాటి నిర్వహణ పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలు పెరిగి చుట్టు పక్కల నివసించే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ అధికారులు సైతం శ్రద్ధ పెట్టకపోవడంతో ముళ్లకంపలు పెరిగి అపరిశుభ్రతకు నిలయాలుగా మారాయి. ముఖ్యంగా రాత్రి వేళ విష పురుగులు నివాసాల్లోకి రావడంతో. . పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు.

పట్టించుకునేదెవరు?

గ్రామాల పరిధిలోని ఖాళీ స్థలాలు గుర్తించి వాటిని శుభ్రం చేసేందుకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలి. స్థలం యజమానులకు నోటీసులిచ్చి.. గడువు లోపు స్పందించకపోతే పంచాయతీ అధికారులే శుభ్రం చేయించాలి. అందుకైన ఖర్చు సదరు యజయానుల నుంచే వసూలు చేయాలి. అయితే.. అధికారులు నోటీసులు జారీ చేయడంలో అలసత్వం వహిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ఖాళీ స్థలాలు శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రసాదంపాడులోని పెట్రోల్ బంకు వెనుక ప్రాంతంలో నివాసాల మధ్య పరిస్థితిదీ..

రెండు గడ్డి ట్రాక్టర్లకు మంటలు.. ట్రక్కు దగ్ధం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు మండలంలో శనివారం చోటుచేసుకున్న వేర్వేరు అగ్ని ప్రమాదాల్లో రెండు వరిగడ్డి ట్రాక్టర్లలో మంటలు చెలరేగగా.. ఓ ట్రాక్టర్ ట్రక్కు పూర్తిగా కాలిపోయింది. జనావాసాలకు సమీపాన, మధ్యాహ్న సమయంలో జరిగిన ఈ ప్రమాదాలు స్థానికంగా కలకలం రేపాయి. బిళ్లనపల్లికి చెందిన పామర్తి రంగారావు మడిచర్లకు వరిగడ్డి తరలిస్తుండగా.. పంచాయతీ కార్యాలయం దాటగానే ప్రధాన రహదారిపై ఉన్న విద్యుత్తు తీగలు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల వ్యవధిలోనే గడ్డితో సహా ట్రాక్టరు ట్రక్కు మొత్తం కాలిపోయింది. నూజివీడు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బొమ్ములూరుకు చెందిన కె.శ్రీనివాసరావు.. తన ట్రాక్టరుపై వరిగడ్డి తరలిస్తుండగా.. పంచాయతీ కార్యాలయం సమీపంలోనే విద్యుత్తు తీగలు తగిలి మంటలు రేగాయి. స్థానికులు గమనించి కేకలు వేయడంతో ట్రక్కుపై నుంచి వరిగడ్డి మోపులను కిందకు తోసేశారు. దీంతో గడ్డి మాత్రమే అగ్నికి ఆహుతైంది. హనుమాన్‌జంక్షన్ అగ్నిపమాపక సిబ్బంది దారి పొడవునా కాలుతూ పడిన వరిగడ్డి మోపులపై నీళ్లు చల్లుతూ మంటల్ని అదుపు చేశారు.

బొమ్ములూరులో మంటలు అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

భాజపా కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడి నియామకం

కానూరు, న్యూస్‌టుడే : పెనమలూరు నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ యువ నేత గోపిశెట్టి దుర్గాప్రసాద్ కృష్ణా జిల్లా భాజపా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. యనమలకుదురుకు చెందిన ఆయన బీజేవైఎం అధ్యక్షుడిగా రెండుసార్లు, కృష్ణాజిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా ఒక్కసారి పనిచేశారు. 2019లో భాజపా తరపున పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ అవకాశమిచ్చిన రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామి, కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతినేని శ్రీరాం, పార్టీ ప్రధానకార్యదర్శి మట్టా ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

దుర్గాప్రసాద్

జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ

పెనమలూరు: 11వ ఏరో స్కేటోబాల్ జాతీయస్థాయి ఛాంపియన్‌షిప్ పోటీల్లో తాడిగడప బిగ్ ఛాంపియన్ స్కేటింగ్ అకాడమీ క్రీడాకారులు ప్రతిభ చాటారు. వీరు శనివారం పోరంకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బోడేప్రసాద్‌ను కలవగా ఆయన అభినందించారు. జాతీయస్థాయిలో పెనమలూరు నియోజకవర్గానికి గుర్తింపు తేవడం అభినందనీయమన్నారు. గత నెల 31 నుంచి ఈనెల ఒకటో తేదీ వరకూ మహారాష్ట్రలో ఈ పోటీలు జరగ్గా అండర్-10, అండర్- 12 విభాగంలో 11 మంది క్రీడాకారులు పాల్గొని 26 పతకాలు సాధించారని తెలిపారు. క్రీడాకారులను ఎమ్మెల్యేతో పాటు తెదేపా నాయకులు కోయ ఆనంద్, అనుమోలు ప్రభాకరరావు, తుమ్మల రాంకుమార్, కోచ్ షేక్ ఖాదర్ బాషా పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే బోడేప్రసాద్, తెదేపా నేతలు

ఐటీడీపీ అధ్యక్ష, కార్యదర్శుల ఎంపిక

కంకిపాడు, న్యూస్‌టుడే: వైకాపా దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడంతోపాటు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రాష్ట్ర అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించడంలో 'ఐటీడీపీ' విభాగం కీలక పాత్ర వహిస్తోందని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి తుమ్మలపల్లి హరికృష్ణ అన్నారు. నియోజకవర్గ 'ఐటీడీపీ' అధ్యక్షుడిగా తిరువీధుల సతీష్ (ప్రొద్దుటూరు), కార్యదర్శిగా అనగాని నవ్యశ్రీ (పెనమలూరు), కంకిపాడు మండలశాఖ అధ్యక్షుడిగా తంబాబత్తుల నరేంద్ర తదితరులను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ నియమించారన్నారు. తమకు అప్పగించిన విధులను పార్టీ మార్గదర్శకాల మేరకు నిర్వహించాలని వీరికి తుమ్మలపల్లి సూచించారు.

సతీష్

నవ్యశ్రీ

సంజీవయ్య సేవలు ఎనలేనివి

ఉయ్యూరుగ్రామీణం, న్యూస్‌టుడే : మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జీవీస్వీ శేషగిరిరావు మాట్లాడుతూ..సంజీవయ్య ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు రాష్ట్రంలో వృద్ధాప్య పింఛన్లు, భూమిలేని నిరుపేదలకు భూముల పంపిణీ, బాలికలకు సాంకేతిక విద్యను అందించే పాలిటెక్నిక్ కళాశాలలను స్థాపించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్, వెలుగు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

సంజీవయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీవో శేషగిరిరావు, సిబ్బంది

సంచులు పంపిణీ చేస్తున్న వెంకటేశ్వరరావు, రత్నప్రసాద్

పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

కానూరు, న్యూస్‌టుడే : పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్లాస్టిక్ సంచులకు బదులుగా వస్త్రంతో తయారు చేసిన సంచులను వినియోగించాలని సిద్ధార్థ డీమ్డు విశ్వవిద్యాలయం ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం విశ్వవిద్యాలయంలో ఎకోక్లబ్ నేతృత్వంలో 150 మందికి ఆ సంచులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరు ఈ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలన్నారు. కార్యక్రమంలో ప్రోవైస్ ఛాన్సలర్ ఏవి రత్నప్రసాద్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

భక్తితో లక్ష తులసీపూజ

కంకిపాడు, న్యూస్‌టుడే: మాఘమాసాన్ని పురస్కరించుకుని కంకిపాడులో కొలువైన రమాసహితశ్రీసత్య నారాయణ స్వామి దేవాలయంలో శనివారం లక్ష తులసీపూజ భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. అభిషేకాలు, భజనావళి, విశేషపూజలు, అన్న ప్రసాద సంతర్పణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పూజలో పండితులు, భక్తులు

అప్రమత్తమైన విద్యుత్తుశాఖ సిబ్బంది

యనమలకుదురు, న్యూస్‌టుడే : యనమలకుదురు శ్రీరామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో 41 ప్రభలు గిరిప్రదక్షిణకు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో విద్యుత్తుశాఖ ఏడీఈ నవీన్‌కుమార్, ఏఈ మురళీకృష్ణ, ఇతర సిబ్బంది నేతృత్వంలో గ్రామంలో ఉన్న పలుప్రాంతాలలో ఉన్న హైటెన్షన్ తీగలను సరిచేసే కార్యక్రమం చేపట్టారు. అలానే విచ్చేసే లక్షలాది భక్తులకు తెలియజేసేలా అపాయం అనే స్టిక్కర్లను పలుస్తంభాలకు, నియంత్రికలకు అతికించే కార్యక్రమం ముమ్మరంగా చేపట్టారు. అలానే ఎత్తుగా ఉన్న ప్రభల ద్వారా విద్యుత్తు తీగలకు తలిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ముందస్తుగా సిబ్బంది అన్ని ప్రాంతాలలో అప్రమత్తంగా ఉన్నారని ఏడీఈ సూచించారు.

పేపరు ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ వారి కోర్టు
I.A.No.124 of 2021 in O.S.No. 168 of 2021

Between:
పరకాల శ్రీరామ్ ...పిటిషనర్
And
బండెల దినేష్ రాజ్ అండ్ అనదర్ ...రెస్పాండెంట్స్

To,
R1: బండెల దినేష్ రాజ్ R2: బండెల దీపక్
R1: బండెల దినేష్ రాజ్, S/o Late దేవ కృపానందం, M/o పులవర్తి మేరి సుజాత, హిందువు, 25 సం.లు, సచివాలయం ఎదురుగా, నిడమనూరు, విజయవాడ, విజయవాడ J.C.J.C., కృష్ణా జిల్లా.
R2. బండెల దీపక్ S/o Late దేవ కృపానందం, M/o పులవర్తి మేరి సుజాత, హిందువు, 23 సం.లు, సచివాలయం ఎదురుగా, నిడమనూరు, విజయవాడ, విజయవాడ J.C.J.C., కృష్ణా జిల్లా.

పై నెంబరు పిటిషన్ ది. 17-02-2026వ తేదీన పై కోర్టు నందు వాయిదా అయివున్నది. పై పిటిషన్ నందు మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టున ది 17-02-2026వ తేదీన ఉదయం 10-30 గంటల నుండి మీరు స్వయంగా కానీ మీ న్యాయవాదితోగాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)

పెద్దాపురం, **M.K.మొహియుద్దీన్**
Dated: 02-02-2026. అడ్వకేట్, పెద్దాపురం.

పేపరు ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ సివిల్ జడ్జి (డివిజన్) వారి కోర్టు
O.S.No.168 of 2021

Between:
పరకాల శ్రీరామ్ ...వాది
And
బండెల దినేష్ రాజ్ అండ్ అనదర్ ...ప్రతివాదులు

To,
D1: బండెల దినేష్ రాజ్ D2: బండెల దీపక్
D1: బండెల దినేష్ రాజ్, S/o Late దేవ కృపానందం, M/o పులవర్తి మేరి సుజాత, హిందువు, 25 సం.లు, సచివాలయం ఎదురుగా, నిడమనూరు, విజయవాడ, విజయవాడ J.C.J.C, కృష్ణా జిల్లా,
D2: బండెల దీపక్ S/o Late దేవ కృపానందం, M/o పులవర్తి మేరి సుజాత, హిందువు, 23 సం.లు, సచివాలయం ఎదురుగా, నిడమనూరు, విజయవాడ, విజయవాడ J.C.J.C., కృష్ణా జిల్లా.

పై నంబరు దావా ది 17-02-2026వ తేదీన పై కోర్టు నందు వాయిదా అయివున్నది. పై దావా నందు మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టున ది 17-02-2026వ తేదీన ఉదయం 10-30 గంటల నుండి మీరు స్వయంగా కానీ మీ న్యాయవాదితోగాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)

పెద్దాపురం, **శ్రీ M.K.మొహియుద్దీన్**
Dated: 02-02-2026. అడ్వకేట్, పెద్దాపురం,

ప్రకటన

నా క్లయింటున్నూ విజయవాడ రెవిన్యూ జిల్లా కాపురస్తులు అయిన మామిడి విజయకుమార్, S/o (లేటు) ఎమ్. రాఘవ ప్రసాద్, డోరు నెం.42-4-100/ఎ, అద్దంకి శ్రీరామమూర్తి వీధి, రామకృష్ణాపురం, విజయవాడ వారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.. నా క్లయింటు విజయవాడ కాపురస్తులు మోదుగుమూడి మహాలక్ష్మి W/o M.విష్ణుమూర్తి డోరు నెం. 59ఎ-21/7-5/3 వారి నుండి ఈ దిగువ పేర్కొన్న షెడ్యూలు దాఖలా క్రయము పొందుటకు నిర్ణయించుకొని యున్నారు. త్వరలో రిజిస్ట్రేషన్ చేయుటకు సిద్ధంగా వున్నారు. యీ దిగువ పేర్కొన్న ఆస్తిని సదరు షెడ్యూలు స్థిరాస్తి వారి సంపూర్ణ హక్కుభుక్తములతో వున్నది. కనుక ఈ దిగువ పేర్కొన్న దాఖలా ఆస్తికి ఎవరైనా వారసులు గానీ, కోర్టు ఎటాచ్‌మెంట్లుగానీ, క్లయిములు గానీ, తనఖాలు గానీ, అభ్యంతరములు గానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోగా రిజిస్టరు పోస్టు ఎకనాలెడ్జిమెంట్ ద్వారా ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు. ఆ తరువాత వచ్చే క్లయిములు, ఆక్షేపణలు, చట్టప్రకారం చెల్లనేరవనియు, నా క్లయింటును బైండు చేయజాలవని యావన్మందికీ యిందు మూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:- కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా పెనమలూరు మండలం, పోరంకి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన, పోరంకి గ్రామ రీ సర్వే నెం. 338/3, 337/4రు దాఖలా ప్లాన్ దాఖలా ప్లాటు నెం. 396 దాఖలా 200 చ॥గ॥లు స్థిరాస్తి శేరీ మెరక ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు. **తూర్పు:** అ॥ 33లు వెడల్పు గల పంచాయితీ రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 395రు దాఖలా ఆస్తి, **పడమర:** ప్లాట్ నెం. 414రు దాఖలా ఆస్తి, **ఉత్తరం:** ప్లాట్ నెం. 30రు దాఖలా ఆస్తి. ఈ నాలుగు హద్దుల మధ్య చ॥గ॥ 200లు నివేశన స్థలము యావత్ యాజ్‌మెంట్ హక్కులతో.

ఇట్లు: **Mohammad Khaja Moinuddin**
B.Com., L.L.B. Bar Association,
Machilipatnam. Cell: 91605 09395.
Vijayawada. Dt: 14-02-2026





(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

★ కానూరు గౌరీశంకర్‌నగర్‌లో కొన్ని రోజులుగా మురుగుకాల్వలో పూడిక తీత పనులు జరగక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ చేనేజర్ సిబ్బందిని పంపి పూడిక తీత పనులు చేయించి సమస్య పరిష్కరించారు.

★ పోరంకి నారాయణపురంకాలనీలో వీధిదీపాలు వెలగకపోవడంతో స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై స్పందించిన మున్సిపల్ ఈఈ భూషణం సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు.

- న్యూస్‌టుడే, కానూరు, పోరంకి.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో సత్తా

కలవపాముల(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: చింతలపూడిలోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ క్రీడా పోటీల్లో కలవపాములలోని శ్రీజ్యోతి పాలిటెక్నిక్ కళాశాల వాలీబాల్ జట్టు బాలుర విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచిందని కరస్పాండెంట్ ఎస్. వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన జట్టు సభ్యులను శనివారం ప్రిన్సిపల్ జన్ను శివకుమార్, అధ్యాపకులు అభినందించారు.

కౌలురైతులకు న్యాయం చేయాలి

కంకిపాడు, న్యూస్‌టుడే: సాగుదారుల్లో 70 శాతం ఉన్న కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీలో నిబంధనలు సడలించాలని ఆ సంఘ జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు డిమాండ్ చేశారు. గొడవర్రులో శనివారం సంఘ మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రస్తుతం జారీ చేస్తున్న సీసీఆర్‌సీ కార్డుల స్థానే ఇదివరకు ఉన్న ఎల్ఈసీ విధానాన్ని అమలు చేయాలన్నారు. భూ యజమాని సంతకం షరతులేకుండా వ్యవసాయ, రెవెన్యూశాఖలు గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల రాయితీలు కౌలు రైతులకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముందుగా సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలశాఖ నూతన కమిటీ అధ్యక్షుడిగా జుజ్జువరపు రవి, కార్యదర్శిగా వెంట్రప్రగడ మరియదాసు, ఉపాధ్యక్షులుగా టి.బుజ్జి, పరసా రమ, సహాయ కార్యదర్శులుగా లాంకశేఖరం, మరీదు శ్రీను, వల్లభనేని సాంబశివరావు, పి.రాయప్ప, పీతా సాంబశివరావు, డి.సాంబశివరావు ఎన్నికైనట్లు ప్రకటించారు.

సమ్మె జయప్రదానికి పిలుపు

న్యూస్‌టుడే, గన్నవరం (గ్రామీణం): మదిలిపట్నంలో ఈ నెల 23, 24 తేదీల్లో ఏపీ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో 30 గంటల నిరవధిక దీక్ష చేపట్టనున్నారు. కౌలురైతులకు సైతం అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేల నగదు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేపట్టే దీక్షకు సంబంధించిన పోస్టర్లను గన్నవరం సంఘ కార్యాలయం వద్ద శనివారం ఆవిష్కరించారు. సమ్మెలో కౌలుదారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు టీవీ లక్ష్మణస్వామి, పంచకర్ల రంగారావు, నాయకులు సూరగాని సాంబశివరావు, షేక్ మహ్మద్ గాలాబ్, కైలే ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం.. ఎందుకీ తాత్సారం

పది విద్యార్థుల ఆకలి తీర్చని అధికారులు

రేమల్లెలో అల్పాహారం అందిస్తున్న దాతలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికతో ఏటా ప్రత్యేక తరగతులు నిర్వహించడం తప్పనిసరి. కామన్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో వీటిని నిర్వహిస్తున్నారు. కానీ సాయంత్రం వేళ జరిగే తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారం మాత్రం సక్రమంగా అందించలేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తుది పరీక్షలకు ఇంకా నెల రోజులు కూడా సమయం లేకున్నా, జిల్లా పరిషత్తు నుంచి ఇప్పటివరకు ఎలాంటి కేటాయింపులు లేకపోవడం విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది.

సమకూర్చే చర్యలు

కరవు : ఉత్తీర్ణతా శాతాలు, గ్రేడ్లు సాధనపై ఎంతో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న విద్యాశాఖ, నామమాత్రపు ఖర్చుతో విద్యార్థులకు అల్పాహారం సమకూర్చే విషయంపై దృష్టి సారించడంలేదు. దీంతో గతంలో జడ్పీ ఛైర్‌పర్సన్‌గా పనిచేసిన గద్దె అనూరాధ చొరవ తీసుకుని ప్రతి ఏటా పదో తరగతి విద్యార్థులకు 40 రోజుల పాటు అల్పాహారం అందించేలా జిల్లా పరిషత్తు నుంచి నిధులు కేటాయించారు. కానీ పాలకవర్గం, ప్రభుత్వం మారడంతో గత కొన్నేళ్ల నుంచి దీనిపై శ్రద్ధ పెట్టిన వారే లేరు. కూటమి ప్రభుత్వం వచ్చినా.. ఇప్పటికీ జిల్లా పరిషత్తుకు వైకాపా పాలకవర్గమే ఉండడంతో ఈ ఏడాది కూడా నేటికీ అల్పాహారం సమకూర్చేలా చర్యలు తీసుకోలేదు. కొన్ని చోట్ల దాతల సాయంతో అందిస్తున్నారు.

గన్నవరం నియోజకవర్గంలో ఇదీ లెక్క
ప్రధాన మండలాలు 3
జడ్పీ ఉన్నత పాఠశాలలు 25
పదో తరగతి విద్యార్థులు 1,388

శ్రద్ధ ఉండదు: ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎలాంటి ఆహారం తీసుకున్నా.. సాయంత్రమయ్యే సరికి కడుపులో ఏదో ఒక చిరుతిండి పడకపోతే వెలితిగానే ఉంటుంది. చదువుకునే పిల్లలకైతే మరీనూ.. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పది విద్యార్థులు ప్రత్యేక తరగతులు ముగిసి ఇంటికెళ్లేసరికి సమయం మించిపోతుంది. మార్కులు, గ్రేడ్ల హైరానాలో తలమునకలై ఉండే వీరికి చదువు ఎంత ముఖ్యమో, సమయానికి ఆహారమూ అంతే ముఖ్యం. లేకుంటే శారీరకంగా అలసటకు గురవుతూ, ఆ ప్రభావంతో మానసికంగానూ పాఠ్యాంశాలపై పూర్తి శ్రద్ధ కనబర్చలేరని వైద్యులు చెబుతున్నారు.

బాపులపాడు శివాలయంలో..

విద్యుత్తు కాంతులతో మడిచర్ల శివాలయం

ముస్తాబాదలో..

సర్వం శివం.. అంతా సన్నద్ధం

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే: మహా శివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని అన్ని శివాలయాల్లో ఆదివారం వేకువజాము నుంచి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆలయాలను విశేషంగా అలంకరించి, సుందరంగా తీర్చిదిద్దారు. బాపులపాడు శ్రీభ్రమరాంబ సమేత శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయంలో శనివారం ఉదయం 8 గంటలకు స్వామి, అమ్మవార్లకు మంగళ స్నానాలు చేయించి వధూవరులుగా ముస్తాబు చేశారు.

గన్నవరం గ్రామీణం: గన్నవరం మండలం ముస్తాబాద కొండపై కొలువైన శ్రీభ్రమరాంబ సమేత రామలింగేశ్వరస్వామి గుహాలయంలో భారీ ఏర్పాట్లు చేశారు. ఆదివారం వేకువజాము నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఉదయం 8 గంటలకు శివనామస్మరణ, 11కు భక్తిరంజని, సాంస్కృతిక కార్యక్రమాలు, మధ్యాహ్నం భారీ అన్నసమారాధన, రాత్రి 10 గంటలకు జ్యోతులతో గిరి ప్రదక్షిణ, 12:15 గంటలకు స్వామివారి దివ్య శాంతి కల్యాణం నిర్వహించనున్నారు.

మద్దూరు/కాసరనేనివారిపాలెం (కంకిపాడు), న్యూస్‌టుడే: మహాశివరాత్రిను పురస్కరించుకుని పుణ్యస్నానాలు, పిండ ప్రదానాలు ఆచరించడానికి మద్దూరు, కాసరనేనివారిపాలెం పుష్కరఘాట్‌లకు వచ్చే భక్తులకు ఏర్పాట్లు ఆయా శాఖల అధికారులు పూర్తి చేశారు. ప్రమాదకరమైన ప్రదేశాల్లో బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఆదివారం తెల్లవారుజామున వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని వీధి దీపాలు అమర్చారు.

నది ఒడ్డున షామియానా

ఆకట్టుకున్న చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే

గన్నవరంలోని రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే ఆకట్టుకుంది. క్రమశిక్షణతో కూడిన విద్యను పిల్లలకు అందించాలన్న అతిథులు.. వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన చిన్నారులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో విద్యాసంస్థ ఛైర్మన్ వీరమాచనేని వంశీకృష్ణ, అకాడమీ డైరెక్టర్ వీరమాచనేని శాంతి, వంశీకృష్ణ, గణిత హెచ్‌వోడీ సుధాకర్, ప్రిన్సిపల్ సుష్మ, ఏడీలు వంశీధర్, హసీనా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం**

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు కాటూరు రోడ్డులోని రవీంద్ర భారతీ పాఠశాలలో శనివారం ఘనంగా స్నాతకోత్సవం నిర్వహించారు.

భక్తులతో సమన్వయం అవసరం

ఆలయంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న పోలీస్ అధికారులు

యనమలకుదురు, న్యూస్‌టుడే : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని యనమలకుదురు శ్రీరామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో పూర్తిస్థాయిలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, డీఎస్పీ చలసాని శ్రీనివాస్‌లను ఆదేశించారు. శనివారం ఆయన ఆలయంలో ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం, సాయంత్రం వచ్చే భక్తుల సంఖ్యను అంచనా వేసి దానికి తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రభలు ఎన్ని వస్తాయి.. గతంలో జరిగిన సంఘటనలకు దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ సక్రమంగా నిర్వహించాలన్నారు. క్యూలైన్లలో తోపులాట జరగకుండా ఆలయ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆలయ ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ఏ చిన్న శాంతి భద్రతలు సమస్య తలెత్తినా వెంటనే పై అధికారులకు తెలియజేయాలన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

దైవ ప్రార్థనతో మానసిక ప్రశాంతత

చర్చిని ప్రారంభించిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్, నాయకులు

కంకిపాడు గ్రామీణం: దైవ ప్రార్థనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని కోమటిగుంట లాకుల వద్ద చర్చిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దైవప్రార్థన నిత్యం చేస్తుంటే వారిలో ప్రేమ, ఆప్యాయత, స్నేహభావం, జాలి కలిగడంతో ఇతరులను గౌరవించడంతోపాటు సేవాతత్వం చేకూరుతాయన్నారు. కార్యక్రమంలో యార్లగడ్డ రాజా, కూటమి నాయకులు, గ్రామ ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రహదారి పనులు ముమ్మరం

16వ జాతీయ రహదారిని వేలేరుతో అనుసంధానం చేసే ఆర్‌అండ్‌బీ రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. దాదాపు ఏడేళ్ల నుంచి ఎవరూ పట్టించుకోకపోవడంతో ఛిద్రమైపోయి, గుంతలతో రాకపోకలు సాగించలేని దుస్థితికి చేరుకుంది. ఈ మార్గంలోనే జడ్పీ ఉన్నత పాఠశాల ఉండటంతో పాటు, చెరకు పంటను యార్డులకు తరలించేందుకు రైతులూ ఉపయోగిస్తుంటారు. అత్యంత అధ్వానంగా మారడంతో కర్షకులు ప్రత్యామ్నాయ మార్గంలో పంటను తరలిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఈ రహదారి పునర్నిర్మాణానికి ఇటీవలే రూ.70 లక్షలు మంజూరు చేసింది. దీంతో అధికారులు టెండర్లు పిలిచి, గుత్తేదారుతో పనులు ప్రారంభింపజేశారు. కొన్నిరోజులుగా నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. **- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్**

ఆర్టీసీ బస్సు ఢీ.. మహిళ మృతి

పెనమలూరు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన సంఘటనలో ఓ మహిళ మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కంకిపాడుకు చెందిన కొత్త వెంకట నాగశ్రీనివాస విజయకుమార్, శైలజ(57)లు దంపతులు. వీరిద్దరూ కంకిపాడు బస్టాండ్ వద్ద మందుల దుకాణాన్ని నిర్వహిస్తుంటారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. తాడిగడపలో నివసించే బంధువు మృతి చెందడంతో శైలజ అక్కడకు వెళ్లడానికి గానూ శనివారం ఉదయం తన ద్విచక్రవాహనంపై బయల్దేరింది. గోసాల ఫ్లైఓవర్ దాటి రెండో తూము వద్దకు వచ్చేసరికి కంకిపాడు వైపు నుంచి సర్వీస్ రోడ్డులో వస్తున్న ఆర్టీసీ బస్సు వేగంగా ఈమెను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. భర్త విజయకుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాల్వలో దూకిన వ్యక్తి మృతదేహం లభ్యం

పెనమలూరు, న్యూస్‌టుడే: భార్యాభర్తల వివాదం నేపథ్యంలో రెండ్రోజుల కిందట బందరుకాల్వలో దూకిన గుంటూరుకు చెందిన నాగుల్‌మీరా(36) మృతదేహాన్ని పెనమలూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇతని మృతదేహాన్ని కంకిపాడు లాకుల వద్ద శనివారం ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు గుర్తించి పోలీసులకు అప్పగించగా ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కుటుంబసభ్యులకు సమాచారం అందించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

ఆహా! .. ఏమి రుచి

aha@eenadu.in

జిల్ జిల్ జిలేబీ!

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదూ! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

ఆలూతో

కావలసినవి

బంగాళదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమపువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఆరేడు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలోకి ఈ పిండిని కొంత తీసుకుని.. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలుంచి తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త కాస్తగా కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకట్రెండు నిమిషాలు నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించే 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోతుంది.

ఇమర్తీ

కావలసినవి

మినపప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమపువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినపప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంచేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో అంతే పరిమాణంలో నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. కాస్త పిండిని పేస్ట్రీ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనిచ్చి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మారిస్తే సరిపోతుంది. చక్కటి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా తిప్పి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్లు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి ఉంచాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు చేర్చి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కొంత చొప్పున చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు ఆరోగ్యకరం కాదు కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచీ స్టిక్స్' రెసిపీ..

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పౌడర్, కారం - స్పూన్ చొప్పున, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, అల్లం ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పౌడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి పిండి తయారయ్యేలా మళ్లీ మళ్లీ కలిపి.. పక్కనుంచాలి. ఒక పావుగంట నానిన తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెల్లా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడుగ్గా స్టిక్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలూ ఒకే మందంతో ఉంటే.. సమంగా వేగుతాయి. కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పొడి చల్లి ఎగరేసినట్లు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలవుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

● షెఫ్ స్పెషల్

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పటి నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చేశారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికేదో థ్రిల్లర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూస్తున్నా. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్నే చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టినట్టయ్యింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనివ్వలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా.. ఆవాలు చిటపటమంటూ చిందులేస్తే ముఖాన పడ్తాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, భేషుగ్గా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరగాయ ముక్కలు వేసి మళ్లీ మూత పెట్టేశా. ఠంచనుగా నిమిషానికోసారి మూత తీసి, ఎడాపెడా కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పాతికసార్లు మూత తీయడం, కలపడం అయ్యాక.. కారం, ఉప్పు, పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెల్తురు రాదు. మళ్లీ మూతపెడితే చీకట్లో తీయలేనని.. ఒక కూనిరాగం తీయడం, ఒకసారి కలపడం చొప్పున ఐదారు నిమిషాలు కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి స్టవ్వు కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నల్లగా మాడిన ముక్కలు చూసి.. బెదిరిపోయా. నాన్న విసుక్కోడానికి బదులు 'బొగ్గుల్ని వేయించావా ఏంటి?' అని నవ్వడమే కాదు.. అంత మాడినా గమ్మున తినేశారు. అమ్మ వచ్చాక.. 'ఇన్ని ముక్కలకి కప్పు నూనె పోయాలి. గుళ్లో తీర్థం తీసుకున్నట్టు కూస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

● పాఠకవంట

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించవచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో అప్పాలు చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.

– సి. అశ్వని, హైదరాబాద్

(c) eenadu

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

2020 మోడల్ టాటా 14 టైర్స్, వెహికల్స్ మంచి కండిషన్‌లో ఉన్నవి అమ్మబడును, (తెలంగాణ రిజిస్ట్రేషన్) సంప్రదించండి: 73311 91175.

2018 Honda City Superb Condition for Sale. Call: 94406 72315.

2011 Ape గూడ్స్ ఆటో బోర్‌చేసిన బండి, జస్ట్ 40 వేలకే, పేపర్స్ నో ఫోర్స్, 2023 TATA Ace 22K రీడింగ్, షోరూమ్ ట్రాక్ 94919 60496

కారు సేల్ AP39AU7749 Tata Tiago XZA1.2RTN BS4, 04/2019 మోడల్ పెట్రోల్ Color బెర్రి రెడ్. ✆ 77027 17088, 94920 30404

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors in Vijayawada for India's fastest Growing Education Institutions Contact: 95425 13426.

Promote Apex Solar Business with Just 3600/- Earn Daily Good Income + Get 6000/- Worth of Digital Marketing Course Free ✆ 91337 52959.

విజయవాడలోని ప్రముఖ హోల్‌సేల్ మెడికల్ (రన్నింగ్‌లో వున్న) డిస్ట్రిబ్యూటర్‌కు స్లీపింగ్ పార్ట్‌నర్ కావలెను. ఆసక్తి గలవారు సంప్ర: ✆ 94407 41128.

FOR SALE

బొటిక్ అమ్మకం: మంచి ఆదాయంతో 13 సం||ల నుండి రన్నింగ్‌లో ఉన్న బొటిక్. బెంజ్‌సర్కిల్ దగ్గర, LEPLప్రక్కన, రోడ్డు No.1, RTC కాలనీ ✆ 94901 13293

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified Co. House hold Goods Shifting any Time any Where. ✆ 97043 64389.

CCTV

CC TV/Solar సిస్టం సేల్స్ & సర్వీస్ సీసీటివి టెక్నీషియన్స్ కావలెను. Qul: 10th, ఇంటర్, టూవీలర్ మస్ట్. ✆ 94942 33533.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

WATER PROOFING

Tarun Slab Leakage Works ★ 25 Yrs Exp. ★ 5 Yrs Warranty ★ Bathroom Leakage Grouting Epoxy Works. ✆ 94940 02285, 99516 07504.

EDUCATION

SCHOOLS & COLLEGES

Well running School in Vijaywada, Sanath Nagar looking for Partner to invest 6 lakhs in muslim mgmt school. If Interested ✆ 90325 46264, 91604 49554

SPOKEN HINDI

Learn Online/Offline Spoken Hindi/ English, French & German Within 30 Days.100% Guarantee for all Ages. Free Demo.✆ 98495 42456

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HOME TUITIONS

Home Tuitions for Physics Long & Short term NEET Short term EAPCET Rank oriented coaching. ✆ 82477 50969.

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG All Objective సబ్జెక్ట్స్. NEET, IIT ట్యూటర్స్‌కు. ✆ 92900 05677, 74165 35749.

FINANCIAL SERVICES

Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు EMI వాయిదా పద్ధతిలో పర్సనల్ ఫైనాన్స్ అన్ని తరగతుల వారికి స్థిరాస్తులపై ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 73862 01191.

మీ ఇళ్ళు బిల్డింగ్స్ కాంప్లెక్స్‌ల మీద తనఖా పద్ధతిలో రూ. 1 వడ్డీకి ఫైనాన్స్ ఇప్పించబడును. వేరే ఏ బ్యాంకులో ఉన్ననూ విడిపించబడును. ✆ 83099 11995

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుట, జాయింట్ పెయిన్స్‌కు విజయవాడ:- శ్రీశరణం లాడ్జి, పాతబస్టాండ్ ఎదురుగా, బందర్‌రోడ్, ప్రతీనెల 2, 16 తేదీల్లో మందులు

HOME NEEDS

WATER PURIFIER

రోజుకి 600 లీటర్లు

ప్రతి రోజు 600 లీటర్ల వరకు వినియోగించుకోవచ్చు

9246470001

MOSQUITO SCREENS

మెష్ డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్ UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్, ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గాప్రసాద్. ✆ 98495 69111

PEST CONTROL

Tarun Pest ★25Yrs Exp. 5Yrs Warranty ★ Smell Less ★ Bayers Chemicals (Pest & Other Insects Control). ✆ 94940 02285, 99516 07504

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

Abid mohammad S/o Aslam azad R/o 8-22-38 effin st, wynchipeta VJA-01, Change my Name As Mohammad Abid Azad. S/o Mohammad Aslam Azad

PEOPLE CARE

OLD AGE HOME

నెస్ట్ కేర్ హోమ్ వృద్ధాశ్రమం, కానూరు. వృద్ధులకు, బెడ్ పేషెంట్‌లకు ఆహ్లాదకరమైన ఇంటి వాతావరణంలో మంచి ఆహారం, సేవలు కలవు. ✆ 98483 40496

REAL ESTATE

విజయవాడ మరియు అమరావతి పరిసర ప్రాంతాలలో ఖాళీ స్థలాలు, పొలాలు కొనాలన్నా లేదా అమ్మాలన్నా సంప్రదించండి. 96424 64649.

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు,పెదకాకాని, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా సంప్ర. 73823 96677.

గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, తెల్లాపూర్ & మోకిలా, తుక్కుగూడ పరిసరాలలో ప్లాట్స్ అమ్మదలచిన కొనదలచిన. సంప్రదించండి: 99630 77477.

అమరావతి రాజధానిలో గల ల్యాండ్ పూలింగ్ ప్లాట్లు, పొలాలు విజయవాడ - గుంటూరు మధ్య అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన, కొనదలిచిన Ph. 77949 12324

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర: 93999 55545.

బెల్లంకొండ మండలంలో (9ఎకరాలు + 3 ఎకరాలు) ఎకరం పొలం 7-8 లక్షలకు, అమరావతిలో ఇళ్ళు అమ్మకమునకు కలవు. సంప్ర. 91775 46316.

FLAT FOR SALE

KANURU

3BHK 1750 S.Ft., 1st Floor E/F Flat For Sale. with Car Parking, Deepika Grandeur Apt., Road No: 3, Amaravathi Colony, Kanuru, VJA. ✆ 99081 12244.

4&3 BHK SITE OWNERS FLATS FOR SALE
NAVAH GATED COMMUNITY @ KANURU

కొద్దిప్లాట్లు మాత్రమే త్వరపడండి
అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న
HIGH RANGED (G+7) with 8 Blocks
3&4 బెడ్‌రూమ్ ఫ్లాట్లు అమ్మకానికి కలవు
గృహ ప్రవేశానికి సిద్ధం.
Contact 9849583838 9848641234

కానూరు నాగార్జున హాస్పిటల్ దగ్గర పద్మావతి గ్రూప్ హౌస్ 3rd ఫ్లోర్ నందు తూర్పుఫేస్ 3 BHK ఫ్లాట్స్. లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో అమ్మకం. సంప్ర: 90149 59999.

3BHK - 1470Sft North, 2BHK- 1240Sft East, Full cupboards, ready to move at Srinivasa Residency, Near Sitapuram Colony, Aravapalli Purnaiah Veedi, Opposite Priya Foods, Poranki, VJA. Ph: 77028 76445

కానూరు, మురళీనగర్ బల్లెంవారివీధిలో అక్షయ మెడోస్‌నందు న్యూ 3 BHK (1400 Sft) ఫ్లాట్స్ అన్ని సౌ॥తో 53 లక్షలు. 89195 70872, 96428 47736.

కానూరు పిన్నమనేని టీచర్స్‌కాలనీ మైనేనిప్లాజా 5thఫ్లోర్ నందు పడమరఫేస్ 1185 S.Ft.తో న్యూ 2BHK ఫ్లాట్ లిఫ్ట్‌కార్ పార్కింగ్‌తో అమ్మకం. 80740 52745

100% బ్యాంక్ లోన్‌తో కానూరు బల్లెంవారి వీధిలో Occupancyకి సిద్ధంగా ఉన్న న్యూ 2BHK & 3BHK తూర్పు ఫేస్ Flats అమ్మకం.✆ 81214 07585.

3BHK న్యూ డీలక్స్‌ఫ్లాట్స్ అన్నిసౌకర్యాలు గల 100%బ్యాంక్ లోన్‌తో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. బల్లెంవారివీధి, కానూరు. ✆ 97017 98726, 89196 79256

TADIGADAPA

Tadigadapa, VR Siddhartha Engg. College Opp: Padmaja nagar, Individual Floors 3BHK Flats 1800 S.Ft Sale. ✆ 94400 31268.

తాడిగడపసెంటర్ బందరు రోడ్డుకి దగ్గర సాయినగర్‌లో 2320 S.Ft.తో ఫ్లోర్‌కి ఒక్కఫ్లాట్ చొప్పున నిర్మించిన న్యూ 3BH లగ్జరీ ఫ్లాట్స్1.3Cr. 77298 87101

CURRENCY NAGAR

Vijayawada Currency Nagar near Aayush Hospital Kamala Residency 3BHK Furnished, N/E Face 1800 Sft Car Park. 97393 80905.

TADEPALLI

తాడేపల్లి/ AIIMS దగ్గర్లో APCR-DA అప్రూవ్డ్ గృహప్రవేశానికి సిద్ధంగా తూర్పుఫేస్, 5thఫ్లోర్, న్యూ 3BHKఫ్లాట్ (1615 S.Ft) సీలింగ్, కబోర్డ్స్, లిఫ్ట్, RO ప్లాంట్, బ్యాంక్‌లోన్ సౌకర్యంతో అమ్మబడును. Tejas Residency. ✆87901 84566

SATYANARAYANAPURAM

VJA, సత్యనారాయణపురం 1,200SF.t ప్రీమియం న్యూ 2BHK ఫ్లాట్స్ కార్‌పార్క్, లిఫ్ట్, సిసిటీవి, జనరేటర్‌తో BRTS రోడ్ దగ్గరలో అమ్మకానికి. ✆80992 13888

GENERAL

Ready to Occupy 237 Sq.yds, 4500 Sq.Ft, Lavish Triplex Villas at Golden Villas. Mustabada Road, 1min. Drive to West bypass, 7min. Drive to NTR University ✆ 94405 28023

Ready to Move in Geted Community 2,3,4 BHK Flats for Sale in Currency Nagar. 100% Loan. ✆ 86884 66789

3BHK సెమి ఇండిపెండెంట్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా పోరంకి-నిడమానూరు రోడ్డులో ఉగాది స్పెషల్ ఆఫర్‌తో అమ్మకంనకు కలవు. ✆ 85229 12999

నిడమానూరు ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ ప్రక్కన హైవే ఆనుకుని ప్రముఖ గేటెడ్ 10ఫ్లోర్ల హైరైజ్ అపార్ట్‌మెంట్లు విశాలమైన 2BHK ఫ్లాట్స్ 90% బ్యాంక్ లోన్‌తో. 9951495555

బెంజ్‌సర్కిల్ ఈనాడు వెనుక పటమటలంక, రాఘవనగర్‌లో 1050 S.Ft. గల 2 BHK ఫ్లాట్, కార్ పార్కింగ్‌తో అమ్మకం. సంప్ర: ✆ 94938 98972.

Hyd, Kokapet -Kollur -Patancheru -High -Rise APTM, Villas & Open Plots @ Rs.6700-10,000 Per Sft & Rs.50K Per Sq.Yard 73869 25841.

Prime Loc 2BHK with Car Par. Auto N. Bus Depo. 15 Old, New Luck, East Face 1020 S.Ft., For Sale ✆ 92987 09740, 92965 05126.

నెలకు రూ. 19,500/- అద్దెతో 37 లక్షలకే 2 BHK
చైతన్య కాలేజి బిల్డింగ్, విజయవాడ, కేసరపల్లి NHని ఆనుకుని
✆ **91609 06566**

విజయవాడ భారతీనగర్ నందు గృహప్రవేశమునకు సిద్ధముగా న్యూ 3BHK (3100 S.Ft) సెంట్రల్ A/C, 3 కార్ల పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 99497 46789

సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డీ సాయి హైట్స్‌లో3BHK ఫ్లాట్, పుల్లీ ఫర్నిష్డ్ 1431S.Ft, 4th ఫ్లోర్,W/F. Ready to Occupy.✆ 98492 42413

న్యూ 2 BHK 40 లక్షలు
విజయవాడ, రాజధాని దగ్గర, గొల్లపూడిలో వెస్ట్ బైపాస్‌కి అతి సమీపంలో **1100 S.Ft.**
✆ **93475 53145**

VJA రామవరప్పాడు రింగు కమర్షియల్ ఏరియా వీరమాచినేని రెసిడెన్సీ 2BHK ఫ్లాట్ నెం. 505 (1075చ॥అ॥) కారుపార్కింగ్‌తో అమ్మకము. ✆ 94410 25225.

బందరురోడ్డు, పప్పుల మిల్లు సెంటర్ కాస TVS ప్రక్కన నిర్మించిన 3BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి. సంప్ర ✆ 94940 51157

విజయవాడ మహానాడురోడ్డు దగ్గర గణేష్‌నగర్ 4thరోడ్‌లో శ్రీనిలయం అపార్ట్‌మెంట్ 5th ఫ్లోర్‌లో 2BHK ఫ్లాట్ లిఫ్ట్,కార్ పార్కింగ్‌తో అమ్మకం. 99595 16777

3&4 BHK Deluxe Floorwise FLATS for SALE
Near Kennedy School, Kanuru.
G+2 Independent House for Sale in 154 Sq.yds
(Lift & 2 Car Parking) @ Tadigadapa.
✆ **7075017255**

బందరురోడ్డులోని PVPమాల్ ఎదురుగా చెన్నుపాటి పెట్రోల్ బంక్ వీధిలో సాయిబలరాం టవర్స్‌లో 2BHK ఫ్లాట్ నెంబర్ 303 అమ్మకం. ✆ 98498 16076.

గాయత్రినగర్ లలితా జ్యూయలర్స్ వెనుక రిలయన్స్ స్పెండర్ అపార్ట్‌మెంట్‌లో 3BHK, 2500S.Ft., 2కార్‌పార్కింగ్స్‌తో అమ్మకం. 98482 07437/ 93981 14214

2 BHK FLATS SALE
Ananda Lahari
Edupugallu, Bandar Road, Vijayawada
FIVE STAR RETIREMENT HOMES
Multi-Speciality Hospital
Community Dining
Club House and Pool

Ready to Occupy
96427 74699, 80961 23123

VJA ఆయుష్ హాస్పిటల్, కరెన్సీనగర్ వద్ద W/F 3BHK ఫుల్లీఫర్నిష్డ్ 2475 S.Ft. ఫ్లోర్ వైజ్ Dr. గారి ఫ్లాట్ రీసేల్ (4Y) 1.10 Cr. 95427 56666

చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ ప్రక్కన విఘ్నేష్ హైట్స్‌లో 3BHK 1st, 4th ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకము. ✆ 88851 15888, 88852 25888.

తాడేపల్లి లగ్జరీ రాయల్ అపార్ట్‌మెంట్స్‌లో 5వ ఫ్లోర్, B బ్లాక్, ఫ్లాట్ నెం.506, అన్ని వసతులతో అమ్మకానికి కలదు. సంప్ర: Ph: 90000 59583, 90000 46605.

విజయవాడ, లోటస్ ల్యాండ్‌మార్క్ 2nd గేట్ దగ్గర, కేదారేశ్వరపేటలో, తూర్పు, రోడ్డు ఫేసింగ్, ఫుల్లీఫర్నిష్డ్ 2BHK (1240S.ft.) ఫ్లాట్ అమ్మకం ✆ 93948 70425.

లబ్బీపేటలో RRగార్డెన్స్‌లో గురునానక్ కాలనీలో, మహానాడు రోడ్‌లో, పటమటలంకలో, 3B/Rఫ్లాట్స్ అమ్మకం. అమ్మాలన్నా, కొనాలన్నా సొంత ఇల్లు.com ✆ 92464 12213

ఉయ్యూరు శ్రీనివాస కాలేజి మెయిన్ రోడ్డులో శారద రెసిడెన్సీ గ్రూప్‌హౌస్ 3BHK న్యూఫ్లాట్స్ ఫ్లోర్‌కి ఒక్కఫ్లాట్ మాత్రమే. కారు, లిఫ్ట్‌సౌకర్యంతో అమ్మకం ✆ 98483 34898

HOUSE FOR SALE

KANURU

తాడిగడప 100అ||రోడ్డులో కామినేని హాస్పిటల్ ఎదురు రోడ్డులో 200చ||గ||లో G+2 (5000 S.Ft.) ఇండిపెండెంట్ హౌస్ Liftతో 94914 43283, 94401 45136

GANNAVARAM

విజయవాడ- గన్నవరం ఎయిర్ పోర్ట్ వద్ద B.Bగూడెం రోడ్, 5ఎ, వెంచర్ లో 2BHK ఇండిపెండెంట్ హౌస్ 1000sft , 250yds, 100%వాస్తు, బ్యాంక్ లోన్ లో ఉంది.డైరెక్ట్ ఓనర్: 9885584519

NUNNA ROAD

New Individual House for Sale నున్న సాయిబాబా గుడి దగ్గరలో AP CRDA అప్రూవల్‌తో 80% లోన్ సౌకర్యం కలదు. ✆ 95151 39429

SATYANARAYANAPURAM

257 Sq.Yds Site with Old Building, Beside Chebrolu Towers, Brahmaiah Pantulu Street, SYN. Puram, Vij. ✆ 9154024700

GENERAL

VJA, భవానీపురం, స్వాతి థియేటర్ దగ్గరలో బ్యాంకు సెంటర్‌లో NH నుండి 2వ బిట్ 40Ft లోపల 150 గ||ల G+1 ఇల్లు అమ్మకం ✆ 9573059117

బిల్డింగ్ అమ్మకము
9BHK
3 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకానికి ఉన్నది
(ప్రతీ ఫ్లోర్ ఒక 3BHK కలదు)
కంకిపాడు దగ్గరలో
విజయవాడ - బందరు హైవేకి 1 కిలో మీ. దూరంలో
కంకిపాడు నుండి ఎయిర్‌పోర్టుకు వెళ్ళేరోడ్డులో
ధర: కోటి 80 లక్షలు
3 ఫ్లోర్స్‌కు కప్‌బోర్డ్స్ & ఇంటీరియర్ మీకు నచ్చిన విధముగా చేసి ఇవ్వబడును
906 3456 379
984 9247 554

VJA, కస్తూరిబాయిపేట గాంధీ బొమ్మల దగ్గరలో ఈస్ట్ ఫేసింగ్ 73గజాలు గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్లు గల RCC బిల్డింగు అమ్మకము. ✆ 91000 41412.

244 Sqyds Old Building for Sale Vijayawada, Sitha rampuram Geetha Mandir Street Eluru Road. Ph.No: 98661 23355.

రామవరప్పాడు రింగ్‌లో K హోటల్ వెనుక ఇంద్రలోక్ ఎస్టేట్‌లో 150చ||గ||లో 3BHK డ్యూప్లెక్స్ ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకానికి కలదు. ✆ 98481 53136.

ఇల్లు అమ్మకం
విజయవాడ, సత్యనారాయణపురం దాక్షిణ్యాం వారి వీధిలో, తూర్పుఫేస్ **256** గ॥ (44x56)
H.No: 23-16/1-5
అమ్మకంనకు కలదు.
✆ **98853 74350**

ప॥గో॥జిల్లా T.P.గూడెం కొత్తబ్రిడ్జి ప్రక్కన కడకట్లలో 300 చ||గ|| స్థలంలో బిల్డింగ్ అన్నిసౌకర్యాలతో అమ్మకమునకు కలదు. తూర్పు ఫేసింగ్. ✆ 79746 93758.

కంకిపాడు లాక్‌విలేజ్ 25 సెంట్ల స్థలం అప్‌స్టేర్ బిల్డింగ్ + 12 కొబ్బరి+ 5 మామిడిచెట్లు + ప్రహరీ+ W-N-SE స్థలం అమ్మబడును. ✆ 96198 61798/ 99898 15888.

VJA, కుమ్మరిపాలెం, గుప్తా సెంటర్, సిటీబస్టాపు ప్రక్కన, నెలకు 73వేలు అద్దెవచ్చు బిల్డింగ్, 103గ|| రి.జి, 3 అంతస్థులు, ప/ఉ బజార్లు గల బిల్డింగ్ అమ్మకం. ✆ 98498 31931.

గుడివాడ ఏలూరు రోడ్డులో పడమర ఉత్తరం కార్నర్‌లో 4 గదుల 277 చ||గ|| బిల్డింగ్ అమ్మకానికి కలదు. కావలసినవారు సంప్రదించ గలరు.✆ 91544 58734.

2BHK ఇల్లు ప్రశాంత వాతావరణంలో 167 గ||లలో కట్టిన ఇల్లు, కోలవెన్ను గేటెడ్ కమ్యూనిటీలో 50 లక్షలు మాత్రమే. ✆ 77801 96244.

LAND FOR SALE

కొంతేపూడి గ్రామం, పెడన మండలం, బందరు తాలూకా నందు 9.10 ఎకరాల మాగాణి వ్యవసాయ భూమి ఒకే చోట అమ్మకానికి కలదు. కరెంటుతో లిఫ్ట్ ఇరిగేషన్ సౌకర్యం కలదు. వడ్లమన్నాడు డ్రైనేజీ ప్రక్కన, పెడనకు 4 కి.మి, (బందరు గుడివాడ రోడ్డు) ఫోన్: 99636 74352, 94401 38224.

కృష్ణాజిల్లా, జి.కొండూరు మండలం, చెవుటూరు గ్రామంలో 20సం|| వయస్సు మామిడి చెట్లున్న 12 ఎకరముల మామిడితోట అమ్మకం. 9392112777, 9493872999

Commercial Land for Sale. Opp. Vijayawada Airport Adjacent to NH-16. 93.5 Cents Land Interested Parties. ✆ 9908721049.

Industrial Land Sale. 2.60 Acrs (SG) Nidadavole, E.G. Dist. ✆ 94401 43154, 81429 61443.

గుడివాడ మండలం, కొమరవోలు శివారు తటివర్రు గ్రామమునందు 10 ఎకరముల మాగాణి పొలము అమ్మకం. సంప్ర: ✆ 93462 81147, 83676 38755

గుండిమెడ దగ్గర 9ఎ|| &పరిసర ప్రాంతాలలో పొలములు & జగ్గయ్యపేటలో 17ఎ|| నందమూరి నగర్, తోటచర్లవద్ద రోడ్‌ఫేస్‌తో స్థలాలు, లయోలా కాలేజ్ దగ్గర 267గ||లలో ఇల్లు అమ్మకం.✆ 98496 33982

VJA గుణదల కార్మెల్‌నగర్‌లో నెక్స్‌జెన్ విల్లాస్ వద్ద కమర్షియల్ & కన్‌స్ట్రక్షన్‌కు అనువైన 6150 చ||గ||ల స్థలం అమ్మకము. చ||గ|| 32 వేలు.✆ 78939 93999

గుడివాడ దగ్గర, వెంట్రప్రగడ గ్రామంలో, మెయిన్‌రోడ్డు, పంట కాలువ ఆనుకొని ఎ|| 2.56 సెంట్లు (1+1.56) వ్యవసాయ భూమి అమ్మబడును. ✆ 85007 37579

9ఎకరాల మామిడితోట అమ్మబడును. విస్సన్నపేట సిటీకి 4KM రెడ్డిగూడెం వెళ్లే రూటు తారు రోడ్డు ఫేసింగ్ 1ఎకరం 35లక్షలు. ✆ 94915 86009/ 88856 12999

నూజివీడు IIIT కి దగ్గరలో య 1.52 లు వ్యవసాయ భూమి అమ్మకంనకు కలదు. రేట్ 70 లక్షలు. ఫోన్: 9440194742

కృష్ణాజిల్లా కంచికచర్ల హైవేకి అనుకొని ఒక ఎకరం 40 సెంట్లు అమ్మకానికి కలదు. డైరెక్టు, డాక్యుమెంట్స్ క్లియర్‌గా వున్నవి. ✆ 83487 05797.

NTR జిల్లా, కంచికచర్ల మం|| గనిఆత్కూరు గ్రా|| లంకభూమి ఒకఎకరము రేటు రూ.25లక్షలు గండేపల్లి గ్రామములో ఇళ్ళ మధ్యలో సెంటు 2లక్షలు. ✆ 9676102276

ఆగిరిపల్లిలో గెస్ట్‌హౌస్ కట్టుకునేందుకు మామిడితోట రోడ్డు ఫేసింగ్ సెంటు 1,50,000/- కరెంటు కలదు. 5సెంట్లు బిట్స్ కలవు ✆ 70753 44069, 93986 83813

PLOT FOR SALE

KANURU

కామినేని హాస్పిటల్ రోడ్డు పోరంకి నిడమానూరు ఈడుపుగల్లు నందు 215చ||గ||, 500చ||గ||, 920 చ||గ|| ప్లాట్లు అమ్మకము. ✆ 93922 72888, 96407 84953

తాడిగడప 100 Ft. కామినేని హాస్పిటల్ రోడ్డులో పంచుమర్తి అనురాధ గారి విల్లాస్ రోడ్డులోపల జనచైతన్య వెంచర్‌లో 200, 300, 418 గజాల లేఅవుట్ ప్లాట్లు అమ్మకం. గజం: 30000/-కే ✆ 92907 63488.

కానూరు, తాడిగడప, పోరంకి, గొల్లపూడిలలో రాఘవ ఎస్టేట్స్, జన చైతన్య, హరివిల్లు, శ్రీ భ్రమర, శ్రీ సిటి వెంచర్లలో ప్లాటు అమ్మదలచిన వారు. ✆ 93922 56567

హరివిల్లువారి అన్ని CRDA లేఅవుట్‌లలో పెనమలూరు కంకిపాడు గండిగుంటలో 194, 240, 300,400 గ|| మంచి ప్లాట్లు కంపెనీ డైరెక్ట్ సేల్.✆ 92464 73929

కామినేని హాస్పిటల్ 100అ|| రోడ్డు, కానూరు, పోరంకి రాఘవఎస్టేట్స్, జనచైతన్య, ఈడుపుగల్లు, కంకిపాడు చుట్టుప్రక్కల ప్లాట్లు అమ్మదలచిన వారు డైరెక్ట్ ✆ 98485 87376

TADIGADAPA

నిడమానూరు టుపోరంకి నారాయణపురం కాలనీరోడ్డులో & తాడిగడప 100అ. రోడ్డులో 200, 300, 400, 600, 1000 & 1200 చ.గ. ప్లాట్స్ అమ్మకం 98495 05854

PENAMALURU

Edupugallu Layout, Sai priya constructions 2 Plots (226 yards each). Rate Neg. Contact: +91 85238 52064

ఈడుపుగల్లు నందు, ఈడుపుగల్లు - ఉప్పులూరు రోడ్డు ఆనుకొని, వైష్ణవి పార్క్ ఫేజ్-1, CRDA లేఅవుట్‌లో 200 చ.గ.ల, ఓపెన్ ప్లాట్ అమ్మబడును. ✆ 9502376934

CURRENCY NAGAR

విజయవాడ, భారతీనగర్‌లో North& East ఫేసింగ్‌తోగల 451 చ||గ||ల స్థలం మొత్తంగా లేదా విడిగా అమ్మకం.✆ 93946 26067/ 94903 53541

GANNAVARAM

Vacant Plot 150 sqy West Facing near Highway Pottipadu Gannavaram sale. contact Malleswara: ✆ 96769 24785

గన్నవరం రావ్‌ఫిన్ వెంచర్‌లో E/F 250గ||, కేసరపల్లి IT పార్క్ దగ్గర 220, 240గ|| లేఅవుట్ ప్లాట్లు & 3BHK హౌస్ అమ్మకం. ✆ 86397 97570.

GOLLAPUDI

గొల్లపూడి ఖలీల్ భాయ్ రెస్టారెంట్ Opp రోడ్డులో హైవేకి 600 మీటర్ల దగ్గరగా 250 గజాల లేఔట్ ప్లాట్లు అమ్మకం. గజం 26,000/- ✆ 92907 63488

NUNNA ROAD

విజయవాడ -నున్న రోడ్‌లో కండ్రిక దగ్గర HP పెట్రోల్‌బంక్ వెనుక నార్త్, వెస్ట్ కార్నర్ (64x40) 284చ||గ|| స్థలం అమ్మకంనకు కలదు. ✆77995 55535

GENERAL

కమర్షియల్ స్థలము అమ్మకము. విజయవాడ To హైదరాబాద్ రోడ్డులో కంచికచర్ల వద్ద 66x98 = 720చ||గ||లు N/E/W ఫేస్‌తో లేఅవుట్ ప్లాటు అమ్మకం. చ||గ|| 15,000/- ✆ 93939 62234.

అర్జెంట్ సేల్ ఉయ్యూరు - మంటాడ ఇళ్ళ మధ్యలో 10ఎ CRDA వెంచర్‌లో 10 ప్లాట్లు కలవు. గజం ఆఫర్ రేటు 7800/- (స్పెషల్ ఆఫర్ గ్రూప్ బుకింగ్) స్పాట్ రిజిస్ట్రేషన్ Hyma Prasad. ✆ 99596 45468

తక్కువ ధరలో ప్లాట్లు
బందరు రోడ్డు 6 లైన్ల హైవేకి అతి సమీపముగా ఇళ్ళకు ఆనుకుని కురుమద్దాలి నూతన వెంచర్‌లో **గజం 7,500 మాత్రమే**
(మార్కెటింగ్ మిత్రులు కావలెను)
✆ **99514 95555**

పోరంకి, నిడమానూరు ఏరియాలో ఇన్వెస్ట్‌మెంట్ ఓపెన్ ప్లాట్లు మరియు పోరంకి బందరు రోడ్డుకి దగ్గరగా 3BHK ఫ్లాట్ అమ్మకం. ✆ 99636 43777.

విజయవాడ ప్రైమ్ లొకేషన్‌లో ఇళ్ళస్థలములు, అపార్ట్‌మెంట్ సైట్లు మరియు వెంచర్స్ అనువైన పొలములు అమ్మాలన్నా-కొనాలన్నా. సంప్ర- వేమూరి. ✆ 99857 78999.

గజం 11999/- బందర్ రోడ్‌లో 80 ఎకరాల గేటెడ్‌కమ్యూనిటీ స్పోర్ట్స్, స్విమ్మింగ్‌పూల్, హౌసింగ్ 46L గవర్నమెంట్ ఆఫీసులకు దగ్గరలో. ✆ 99495 05050

500/800 sq.yds, main road/NH facing, four side road, CRDA approved, near to Westbypass, Mayuri techpark, Chinakakani. Contact: ✆ 90144 58976.

పటమట ఎలక్ట్రిసిటీ కాలనీ ప్రైమ్ లొకేషన్‌లో
40 అ॥ రోడ్డు తూర్పు ఫేస్
ఫ్లోర్‌కి ఒక్క 3 BHK డీలక్స్ ఫ్లాట్
అమ్మకమునకు కలవు
✆ **90000 40792**

విజయవాడ, పోరంకి, సీతాపురం కాలనీ, 410 చ||గ|| ఈస్ట్‌ఫేస్ & పటమట, కెనరా బ్యాంకు రోడ్డు 570 చ||గ|| వెస్ట్ ఫేస్ స్థలాలు అమ్మకం. ✆98498 64969.

కంకిపాడు బస్టాండ్ దగ్గర, ఫ్యూజన్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో B బ్లాక్, ప్లాట్ నెం. 463, W/F 187 గ|| ఖాళీస్థలం అమ్మబడును. ✆ 83099 08373.

VJA, ఉయ్యూరు 75ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 60.40 రోడ్లతో ఓపెన్ ప్లాట్లు, విల్లాస్ 10,999కి అమ్మకం. ✆ 70937 56789

బందరు రోడ్ నేషనల్ హైవే ఫేసింగ్ నార్త్‌సైడ్ కంకిపాడు దగ్గరలో 450 చ||గ|| ప్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 98483 43355

కానూరు మురళీనగర్ 1225గ|| N/E కార్నర్ అమ్మకం. బల్లెం వారివీధి - శక్తి కళ్యాణ మండపం వెళ్లే 80అ|| రోడ్డులో గజం:35K. ✆ 94915 86009/ 88856 12999

VJA-Hyd హైవే ఏరియాలలో 30ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ "ది రాయల్"కు ఓపెన్‌ప్లాట్స్ తక్కువ ధరలో వెస్ట్‌బై-పాస్, ORR & IRR దగ్గర. ✆ 89859 66069.

గుణదల, విజయవాడ, AMBITIOUS School దగ్గర 325చ||గ|| తూర్పుఫేస్ స్థలం అమ్మకం. తూర్పు 40అ|| రోడ్. ✆ 99592 19223.

పామర్రు, పరిటాలలో హైవేకి అనుకుని CRDA అప్రూవ్డ్ లేఅవుట్ నందు లోన్ సదుపాయంతో ప్లాట్లు కలవు. ✆ 88864 80803.

కంకిపాడు @ కోలవెన్నులో చ॥గ॥ 13,500/- మాత్రమే
కంకిపాడు టోల్‌గేట్ ఇవతల, అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డుకి లోపల వైపునే, CRDA LP No: 5/2026, అప్రూవల్‌తో, అందరికీ అందుబాటు ధరలో రెడీ టూ కన్‌స్ట్రక్షన్ ఓపెన్ ప్లాట్స్ కలవు.
✆ **90100 55678**

డెవలప్‌మెంట్ కొరకు 40 సెంట్లు భూమి కృష్ణా జిల్లా పామర్రు గ్రామంలో పాలిటెక్నిక్ కాలేజీ దగ్గరలో హైవే ప్రక్కన కలదు. ✆ 98496 62899, 94904 24019

మచిలీపట్నం టౌన్ చిలకలపూడి రైల్వే గేటు దగ్గర ఉన్న మేకావారి పాలెంలో 10 సెంట్ల స్థలం అమ్మబడును. ✆ 94943 20480.

PLOTS FOR SALE
రామవరప్పాడు ఫస్ట్ ఫ్లైఓవర్ తూర్పు సర్వీస్‌రోడ్‌కు దగ్గర్లో పడమర ఫేసింగ్‌తో 68 X 80 కొలతలు గల స్థలం అమ్మకం.
మరియు
తూర్పు, పడమర, దక్షిణం రోడ్ల ఫేసింగ్‌తో 612 చ॥గ॥ల స్థలం. చుట్టూ ప్రహరీ గోడలు మరియు మలబార్ వేపచెట్లు కలవి అమ్మకం.
✆ **9440666333**

పటమట బందరురోడ్డుకి 10వ బిట్టు 38 53 కొ||తో తూర్పు ఫేస్ 225చ||గ||లు సిద్ధార్థ Eng కాలేజ్‌దగ్గర W/F 1086చ||గ|||లు అమ్మకం. ✆ 98482 39369

గూడవల్లి MGషోరూమ్ ప్రక్కరోడ్డులో ఉత్తరం ఫేసింగ్ 290చ||గ||ల స్థలము, గుణదల ఉలవచారు కంపెనీ దగ్గరలో 2BHK డీలక్స్ ఫ్లాట్ అమ్మకం. ✆98661 74020

గవర్నర్‌పేటలో 400గ|| సేల్ గ||1.35వేలు ★ మంగళగిరి ఎర్రబాలెం వేపచెట్టుసెంటర్ దగ్గర 300గ|| సేల్ గ||23వేలు. నో బ్రోకర్స్ ✆ 96668 52977

కంకిపాడు టోల్‌గేట్ ఇవతల అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులోపల, CRDA LP: 5/2026 కోలవెన్నులో గ|| 13,500/- రెడీ టు కన్‌స్ట్రక్షన్. ✆ 98850 56753

VJA వెస్ట్‌బైపాస్‌కి దగ్గరలో హైదరాబాద్ హైవే రోడ్ ఫేసింగ్‌తో తుమ్మలపాలెం నందు 1040 గజాల మంచి కమర్షియల్ స్థలం అమ్మకము. ✆ 83097 01101.

విజయవాడ, పెదపులిపాకలో, తూర్పు ఫేసింగ్, VUDA లేఅవుట్ 220 చ||గ||ల ఫ్లాట్ అమ్మకం. కన్‌స్ట్రక్షన్‌లకు అనువైనది. ✆ 98857 28222.

రాజధాని అమరావతి, ఔటర్‌రింగ్ రోడ్డు, కొత్త రైల్వేలైన్, ఇళ్ళ ప్రక్కన సెంటు కేవలం 2,49,999/- కొద్ది ప్లాట్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 84989 73586

విజయవాడ రామకృష్ణా పురం 1st లైన్‌లో తూర్పు ఫేసింగ్‌తో 130 చ||గ||ల ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. ✆ 99495 25924.

మంగళగిరి NH-16కి, DGP ఆఫీసుకి AIMSకి మరియు ఫ్యూచర్ సిటీలో Open Plots అమ్మకమునకు కలవు. సంప్ర|| ✆ 93907 15079.

హ్యాపీక్లబ్ వెనుక శాంతిహౌసింగ్ అమరావతి టౌన్‌షిప్, రాజధాని, చినకాకాని, కాజ రామకృష్ణ హౌసింగ్, మంగళగిరి చుట్టుప్రక్కల ప్లాట్లు అమ్మదలచిన సంప్ర. 98485 87376

విజయవాడ లైలా గార్డెన్స్‌లో, తూర్పు ఫేస్, 375 చ||గ|| ★ మరియు భారతీనగర్‌లో పడమర ఫేస్ 340 చ||గ|| ఖాళీ స్థలాలు అమ్మబడును. ✆ 99483 44723.

VJA కానూరు మురళీ (గౌరినగర్) నగర్ అపార్ట్‌మెంట్స్ ఏరియానందు E/F 321 గ|| (49x59) గ|| 45 వేలు. హరివిల్లు ప్లాట్స్‌కై ✆ 95427 56666.

బందరు రోడ్డుకు 900మీటర్స్ రింగ్‌రోడ్‌కు 1KM ఆకునూరు దగ్గరలో CRDA LP40/25 గేటెడ్ కమ్యూనిటిలో 138, 165, 183, 222 చ||గ ప్లాట్స్ స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకులోన్ 70%తో Baburao ✆ 91603 12999

పోరంకి నారాయణపురం కాలనీలో సాయివిజయ ఎక్స్‌టెన్షన్‌లో 210 చ||గ|| స్థలము అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ 92469 33983.

VJA, ఉయ్యూరు CRDA 84ఎ|| నూతన వెంచర్ ప్రారంభం. గ|| 11,999/-, 75% లోన్ ★ ప్లాట్స్ ★ హౌసెస్ ★ విల్లాలు ✆ 95531 29369, 97054 33765

రాజధాని బందరురోడ్ దగ్గరలో CRDA వెంచర్స్ కోలవెన్ను, కురుమద్దాలి; తాడికొండ; కాజ వెంచర్స్‌లో ప్లాట్లు లోన్ డబుల్ గ్యారంటీతో అమ్మకం; VJA , S.N.పురం BRTS సర్కిల్ దగ్గర 213గ|| కమర్షియల్ ఓల్డ్ బిల్డింగ్ అమ్మకం. ✆ 89785 00962

పోరంకి, సాయిలక్ష్మి-1లో ప్లాటు & పునాదిపాడులో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు లేఅవుట్ ప్లాట్స్ అమ్మకం. ఇన్వెస్ట్‌మెంట్‌కు కూడా కలవు. ✆ 91774 36308.

ఆయుష్ హాస్పిటల్ వెనుక 400 గ||, గాంధీనగర్‌లో 450గ||, 350గ|| స్వాతి థియేటర్ రోడ్‌లో 400గ||, సెంటిని దగ్గర కమర్షియల్ బిల్డింగ్ ✆ 9849348066

COMMERCIAL SPACE FOR SALE

నందిగామ, చందాపురం బైపాస్ రోడ్‌కి కమర్షియల్ సెడ్స్ 1000 చ||గ|| అమ్మకం/ లీజు/ డెవలప్‌మెంట్‌కు కలదు సం||ప్ర|| ✆ 98495 46408.

గొల్లపూడి హోల్‌సేల్ మార్కెట్ నందు నూతనముగా నిర్మించిన G+4 కమర్షియల్ కాంప్లెక్స్ నందు షాపులు అమ్మకమునకు కలవు. సంప్ర: ✆ 99851 51976.

SHOP FOR SALE

విజయవాడ గాంధీనగర్, శైలజ థియేటర్ రోడ్డులో, రవి పునుగులు ఎదురుగా 10x20 కొ|| గల షాపులు-2 అమ్మకమునకు కలవు. ✆ 86606 77987.

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ ✆ 98485 31544. bit.ly/4rMldEv

SITE FOR LEASE
Nearly **90** Feet Road Facing at Kandrika Junction
1,030 Sq.Yards
Suitable for Warehouses and Car Showrooms Cum Service Centres
✆ **90307 12375 94933 30049**

LEASE/ RENT

తాడిగడప (కామినేని హాస్పటల్ రోడ్) 100అ||రోడ్‌లో పంచుమర్తి నగర్ నందు 5ఫ్లోర్‌ల భవనము సుమారు 10000చ||అ|| లీజుకు/ అద్దెకు కలదు. ✆ 94410 75333

AGRICULTURE LANDS

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్ప గూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- ✆ 97043 22999, 73372 28262.

తోట్లవల్లూరు మండలం, సౌత్ వల్లూరు గ్రామం 54 సెంట్లు, 20 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మబడును. No brokers. ఫోన్ నెంబర్: ✆ 86392 38081

కృష్ణా జిల్లా, జి.కొండూరు మండలం, హెచ్. ముత్యాలంపాడు గ్రామంలో 1.4 ఎకరాల భూమి అమ్మకానికి అందుబాటులో ఉంది. విజయవాడ వెస్ట్ బైపాస్ సమీపంలో, మైలవరం దగ్గర. సంప్రదించండి: ✆ 92901 51755

గుడివాడ దగ్గర్లో ముదినేపల్లి (మం) చిగురుకోట ONGS ప్రక్కన 1.50 ఎకరము వ్యవసాయ భూమి అమ్మబడును. పొలాలు కావలసిన వారు సంప్ర: ✆ 91774 36308.

TO LET

For Rent 3BHK Apt.1600 S.Ft., 2 attached bath, Parking & Security, Painted Renovated Likenew. Dornakal Road, VJA. ✆ 70752 10521

VJA, Gurunanak Colony: 3BHK (2650 Sq.Ft.) Flat, Modern amenities, Dining & Media rooms. Aikya Apart.: ✆ 70133 74171.

For Rent: 3BHK Flat; 1st Floor; 3 Bath; Car Parking Ramakrishna Towers; Prakasam Road; Suryaraopet; VJA. ✆ 98488 85657

కానూరు వృద్ధాశ్రమం రోడ్ శ్రీవాణి నిలయం 2nd ఫ్లోరు 3 BHK, 1700 S.Ft., ఈస్ట్‌ఫేస్, కార్ పార్కింగ్ సౌ||లతో అద్దెకు ఇవ్వబడును. ✆ 94401 32746.

VJA, గుణదల Ambitius ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర్లో APACE హిల్‌వ్యూ గేటెడ్ కమ్యూనిటీ నందు 2 విల్లాలు అన్ని సౌ||తో అద్దెకుకలవు. 90112 99983

విజయవాడ, బృందావన్ కాలనీ, సింధు భవన్ రోడ్డులో, MG రోడ్డు దగ్గర కబోర్డ్స్‌తో ఉన్న 3BHK ఫ్లాట్ అద్దెకు కలదు. ✆ 90635 79566.

1200 Sft, SF-1, ఫస్ట్ ఫ్లోరు D.V.మానర్ వెనుక 2వ బిల్డింగు, టిక్కిల్ రోడ్, కమర్షియల్ స్పేస్ అద్దెకు కలదు. Cont ✆ 99852 95566.

న్యూ 3BHK తూర్పు ఫేసింగ్ (2500 Sft) 1st ఫ్లోర్, సెమీఫర్నిష్డ్, కారు పార్కింగ్‌తో అద్దెకు VJA, బందరురోడ్డు సిరీస్ కంపెనీ వెనుక, చౌదరిపేట ✆ 96666 04111, 93473 06486

3BHK 1920 Sq.Ft., at Sowbhagya Heights beside Metro Hospital. TV, A.Cs, Beds, Sofa, Dining Tables+ Chairs with all Amenities for Rent. ✆ 80082 91236

SHOP FOR RENT
Commercial Space (10 x 23 Sft. Shop) Available for Rent on Ground floor @ Funtimes Club Road, near to Gurunanak Nagar Main Road, Vijayawada.
*Rent: 20,000 / month
Cont. **77994 36666**

2 Bed Room Independent House in Kowdapalli side Nagarjuna College for Rent. Ph: 99515 22999, 94418 87641.

3BHK Flat with ACs 4th Floor Krish Reviera Apt Ashram Rd, Opp: CSR Kalyana Mandapam, Tadepalli. Rent Only for Residence. ✆ 90520 19999

గుంటూరు-నల్లచెరువు బొమ్మల సెంటర్ దగ్గర, 8000అడుగుల గోడౌన్ మొత్తంగా కాని విడివిడిగా కాని అద్దెకు కలదు. Ph: 98663 15903, 98663 15913.

13000 S.Ft. Commercial Building for Rent
at SRI RAMACHANDRA NAGAR, MAHANADU ROAD.
Ready for EDUCATIONAL INSTITUTIONS, Also Suitable for CORPORATES, HOSPITALS & HOTELS
✆ **97013 63535 95177 73456**

ఆఫీస్ స్పేస్ అద్దెకు, ప్రైమ్ లొకేషన్, మాన్యవర్ షోరూం ఎదురుగా, ఎం.జి. రోడ్, విజయవాడ. ఫోన్: 73307 17770.

IJM రెయిన్‌ట్రీపార్క్‌లో 5B/R లగ్జరీ ట్రిప్లెక్స్ విల్లా అద్దెకు. విశాలమైన లేఔట్, ప్రైవేట్ టెర్రస్ 24x7 భద్రత, NH5, నంబూరు VJA-GNT హైవే. ✆ 77024 75525

COMMERCIAL

3,500S.ft Commercial Space 1st Floor for Rent. Suitable Bank, Office, Godown Seetharampuram, VJA. No Brokers ✆ 70958 84402.

VJA, భారతీనగర్ Novotel రోడ్డు, రోడ్ నెం-10B ప్లాటు నెం: 3 నందు 2BHK, 1BHK డ్యూప్లెక్స్ హౌస్ మొత్తముగా లేదా విడివిడిగా అద్దెకు. ✆ 92461 61717

గవర్నర్‌పేట గోపాల్‌రెడ్డిరోడ్ హోటల్ మమత వెనుక S/E కార్నర్‌లో GF: 1,000 S.Ft., FF: 500 S.Ft., వ్యాపార సంస్థలకు అనువైన కమర్షియల్ స్పేస్ అద్దెకు. ఓనర్స్. ✆ 76010 93961

1600 S.ft GF Plug & Play + 1600 S.ft FF Semi fur. Beside Prasanth Hos. MG Road, Labbipet. VJA. Con: 94401 80280, 85001 80280

హాస్టల్స్/హాస్పిటల్స్‌కు అనువైన 12 B/R విత్‌అటాచ్ బాత్‌రూమ్స్ 1&2 ఫ్లోర్లు అద్దెకు, చుట్టుగుంట సెంటర్ సిగ్నల్స్ దగ్గర, ఏలూరురోడ్, విజయవాడ. ✆ 94905 11849.

గవర్నర్‌పేట చెరుకుపల్లివారి వీధిలో Ist ఫ్లోర్-3500, 2nd ఫ్లోర్ 3,500 & సెల్లార్ 2000 S.Ft. కమర్షియల్ స్పేస్ అద్దెకు. 82477 04069, 70931 77429

బందరురోడ్, పశువుల హాస్పిటల్ రోడ్‌లో (గ్రౌండ్ + 4 ఫ్లోర్స్) 5 ఫ్లోర్స్ కమర్షియల్ కాంప్లెక్ హోటల్స్, బ్యాంక్స్, ఆఫీస్‌లకు, C&Fలకు అద్దెకు (సెల్లార్ పార్కింగ్‌తో). ✆ 93962 21024

MORE CLASSIFIEDS ON PAGES 13

విజయవాడ - మచిలీపట్నం హైవేలో గండిగుంట నందు డైరెక్ట్ సర్వీస్ రోడ్డును ఆనుకొని మాచే అభివృద్ధి చేయబడుతున్న ప్రతిష్ఠాత్మమైన ప్రాజెక్ట్...
CRDA GATED COMMUNITY PROPOSED LAYOUT
M.R'S Arcadia
@ GANDIGUNTA, Kankipadu Zone
ఓపెన్ ప్లాట్స్ - ఇండిపెండెంట్ హౌసెస్ - విల్లాస్
BANK LOAN FACILITY AVAILABLE
M.R. ESTATES & PROJECTS PVT.LTD. ఫస్ట్ ఫ్లోర్, నవమల్లిక బిల్డింగ్, టీచర్స్ కాలనీ, 5వ లైను, ఫన్‌టైమ్ క్లబ్ ప్రక్కన, విజయవాడ.
✆ **98499 58449 / 70950 59166**

ప్రగతి బాగు.. సంక్షేమం కొనసాగు

ఈనాడు, అమరావతి - ఈనాడు డిజిటల్, మచిలీపట్నం





ఉమ్మడి కృష్ణా పురోగతికి తోడ్పాటునిచ్చేలా.. ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర బడ్జెట్‌లో పుష్కల కేటాయింపులు జరిగాయి. ప్రధానంగా.. మచిలీపట్నం పోర్టుకు రూ.150 కోట్లు, గన్నవరం విమానాశ్రయానికి రూ.30 కోట్లు, విజయవాడ మెట్రో, కృష్ణా విశ్వవిద్యాలయానికి ప్రత్యేక కేటాయింపులు చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయం, అనుబంధ రంగాలకు పెద్దపీటతో ప్రాధాన్యం ఇచ్చారు. రాజధాని నిర్మాణానికి కూడా రూ.6 వేల కోట్లు కేటాయించారు. తల్లికి వందనం, దీపం, అన్నదాత సుఖీభవ పథకాలకు భారీగా నిధులు కేటాయించడం ద్వారా.. సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఈ పథకాల కింద లక్షల మందికి లబ్ధి చేకూరబోతోంది. నగర, పుర పాలికల్లో.. ప్రస్తుత ప్రాజెక్టుల మరింత వేగవంతానికి నిధులు కేటాయించారు. ప్రధానంగా జల్ జీవన్ మిషన్ పథకాలకు.. రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్ కేటాయించడంతో.. కొంతకాలంగా నిలిచిన పనులు గాడిన పడబోతున్నాయి.

దుర్గమ్మ దీవెనతో.. రాష్ట్ర అభివృద్ధి కోసం రూపొందించిన బడ్జెట్ ప్రతులను శనివారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో ఉంచి అధికారులు ప్రత్యేక పూజలు చేయించారు. రాష్ట్ర ఉన్నత అధికారులు బడ్జెట్ ప్రతులను తేగా.. ఈవో శీనా నాయక్, స్థానాచార్య శివప్రసాదశర్మ స్వాగతం పలికారు. అమ్మ సన్నిధిలో ఉంచి ప్రత్యేక పూజ చేయించారు. **- ఇంద్రకీలాద్రి**

బడ్జెట్ ప్రతులకు పూజ చేయిస్తున్న ప్రభుత్వ ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ పీయూష్ కుమార్, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, అధికారులు గౌతమ్ అల్లాడ, సూరజ్ గనోరే

అపురూప దారులు..

★ గుంతలు పడి అధ్వానంగా ఉన్న 170 రహదారుల మరమ్మతులు, పునర్నిర్మాణానికి నిధులు కేటాయించారు. ఉమ్మడి జిల్లాకు రూ.750 కోట్ల మేర నిధులు వచ్చే వీలుంది. దశల వారీగా దారులను బాగు చేస్తున్నా ఇంకా జిల్లాలో కొన్ని దారులు అధ్వానంగా ఉన్నాయి. తాజా నిధులతో సమస్య తీరనుంది.

కొత్త అన్న క్యాంటీన్లు రానున్నాయ్..

ప్రతి నియోజకవర్గంలోనూ అన్న క్యాంటీన్లు పెట్టాలని తాజాగా బడ్జెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి కృష్ణాలో నాలుగు నియోజకవర్గాల్లో ప్రస్తుతం అన్న క్యాంటీన్లు లేవు. తాజా నిర్ణయంతో అక్కడ కూడా కొత్తగా రానున్నాయి. మైలవరంలో అన్న క్యాంటీన్ లేదు. గన్నవరం, పామర్రు, అవనిగడ్డల్లో అన్న క్యాంటీన్లు లేవు. పామర్రు, అవనిగడ్డలో భవనాలు నిర్మాణంలో ఉన్నాయి.

రైతుకు తోడు.. ప్రగతికి చేదోడు..

★ **అన్నదాత సుఖీభవ:** ఏటా రూ.20 వేల చొప్పున ఒక్కో రైతు కుటుంబానికి ప్రభుత్వం సాయం చేయనుంది. ఉమ్మడి జిల్లాలో 2.62 లక్షల మంది రైతులకు ఏటా లబ్ధి చేకూరనుంది.

★ **సేంద్రియ వెలుగు:** ఉమ్మడి జిల్లాలో 1.23 లక్షల ఎకరాలను సేంద్రియ సాగులోకి మార్చడానికి నిధులు సమకూరనున్నాయి. 1.5 లక్షల మంది రైతులను సేంద్రియ సాగువైపు నడిపిస్తారు. బయో రిసోర్స్ సెంటర్ల ద్వారా ఎరువులు, కషాయాలు సమకూర్చనున్నారు. 200 సెంటర్ల నిర్మాణానికి.. సెంటర్‌కు రూ.లక్ష చొప్పున అందిస్తున్నారు.

★ **అధునాతన రైతుబజారు:** ఉమ్మడి కృష్ణాలో 26 రైతుబజార్లు ఉండగా విజయవాడలో అత్యాధునిక హంగులతో రైతు బజారు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు రూ.6 కోట్లు కేటాయిస్తున్నారు. ఇందులో శీతల గిడ్డంగులు సమకూర్చి, డిజిటల్ యాప్ ద్వారా లావాదేవీలు జరిపిస్తారు.

★ **పాడికి వైభవం:** ఉమ్మడి జిల్లాలో పాడి పరిశ్రమ ప్రగతికి 9 పశువుల వసతి గృహాల ఏర్పాటు.. ఒక్కో నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వనున్నారు. పశుగ్రాసం అభివృద్ధికి రూ.1.69 కోట్లు వెచ్చించనున్నారు. 28 ఆసుపత్రులు కొత్తగా నిర్మిస్తారు.. 52 ఆసుపత్రులకు మరమ్మతులు చేస్తారు. 3,500 గోకులాలు సమకూర్చనున్నారు. 1.52 లక్షల మంది పాడి రైతులు ఉండగా వారికి రూ.86 కోట్ల మేర లబ్ధి చేకూరనుంది.

★ **సాంకేతిక తోడు:** రైతులకు అద్దె ప్రాతిపదికన డ్రోన్లు సరఫరా చేసేందుకు రూ.11 కోట్లతో 87 కిసాన్ డ్రోన్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. విత్తన రాయితీ కింద జిల్లాకు రూ.13 కోట్లు కేటాయించారు.

దీపం.. దేదీప్యం

ఉమ్మడి జిల్లాలో దీపం పథకం ద్వారా దాదాపు 10 లక్షల మందికి రాయితీ రానుంది. ఒక్కొక్క లబ్ధిదారుకు ఏడాదికి 3 సిలిండర్ల చొప్పున రూ.2,700 లబ్ధి చేకూరుతోంది. దీంతోపాటు పౌరసరఫరాల శాఖ ప్రగతి, బియ్యం, పంచదార రాయితీ కోసం రూ.250 కోట్లు కేటాయించారు.

సమ్మిళిత వృద్ధి లక్ష్యంగా బడ్జెట్..

సమ్మిళిత వృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన జరిగింది. మౌలిక సదుపాయాల ఏర్పాటు, అభివృద్ధి, లాజిస్టిక్స్ బలోపేతం, ప్రాంతీయ ఆర్థిక సమూహాల ద్వారా పరిశ్రమల ఏర్పాటు ఉపయుక్తమవుతుంది. విశాఖపట్నం ఆర్థిక ప్రాంతానికి రూ.28 వేల కోట్లు కేటాయించడంతో ఉత్తరాంధ్ర పారిశ్రామిక, ఐటీ, సేవల వృద్ధి కారిడార్‌గా ఎదుగుతుంది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి దృష్టిలో పెట్టుకుని రూపొందించిన బడ్జెట్ ఇది. మరింతగా ఉద్యోగ, ఉపాధి కల్పనకు వీలవుతుంది.
- మురళీకృష్ణ గన్నమని, సీఐఐ ఏపీ ఛైర్మన్

ఆర్‌అండ్‌ఆర్‌కి రూ.30 కోట్లు..

గన్నవరం విమానాశ్రయం విస్తరణలో ఇళ్లను కోల్పోయిన 423 మందికి.. దావాజీగూడెం, అల్లాపురం, బుద్ధవరం, అజ్జంపూడివాసులకు.. పునరావాస ప్యాకేజీ కోసం రూ.30 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లోనూ వీరికి రూ.29.99 కోట్లను కేటాయించారు. చినఆవుటపల్లి రెవెన్యూలో ఇప్పటికే స్థలాలను కేటాయించి రిజిస్ట్రేషన్లు చేశారు. ఆ స్థలాల్లో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద ఇళ్లను నిర్మిస్తామని హామీ మేరకు నిధులను కేటాయించారు.

ఇంటి కల.. నెరవేరునిలా..

ఉమ్మడి కృష్ణాలో గృహకల్పకు దాదాపు రూ.450 కోట్లతో పనులు చేపట్టనున్నారు. 1,30,536 గృహాలు మంజూరు చేయగా.. 59,847 పూర్తయ్యాయి. ఇంకా 70,689 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. వీటిలో వేలకు పైగా పునాదులు కూడా వేయలేదు. గృహ నిర్మాణ శాఖకు బడ్జెట్ కేటాయింపులతో పెండింగ్ బిల్లులు, వివిధ దశల్లో నిర్మాణాలు.. కొత్తగా కట్టుకునేవారికి లబ్ధి చేకూరనుంది.

జలవనరులకు.. నిధుల పరవళ్లు!

కృష్ణా డెల్టా.. ప్రగతి పరవళ్లు తొక్కనుంది. కూటమి సర్కారు తాజా బడ్జెట్‌లో రూ.986.2 కోట్లు కేటాయింపులతో సముచిత ప్రాధాన్యమిచ్చింది.

కృష్ణా డెల్టాకు రూ.986.2 కోట్లు

చింతలపూడికి రూ.430 కోట్లు..

★ 4.8 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని వైకాపా సర్కారు గాలికొదిలేయగా కూటమి సర్కారు భుజానికెత్తుకుంది. తాజా కేటాయింపుల్లో ప్రధాన కాలువ, బ్రాంచి కాలువల తవ్వకం, భూసేకరణకు రూ.430 కోట్లు కేటాయించింది. నిరుడు రూ.150 కోట్లు మాత్రమే ఇవ్వగా ఈసారి కేటాయింపులు భారీగా పెంచారు. ★ ప్రధాన కాలువ తవ్వకానికి 912 ఎకరాలు సేకరించాలి. తాజాగా రూ.30 కోట్లు భూసేకరణకు ఉపయోగిస్తారు. దీంతో ఏళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఊరట లభిస్తుంది. ఐదవ బ్రాంచి, ప్రధాన కాలువల్లో భూసేకరణకు రూ.120 కోట్లు అవసరం. ★ 106 కి.మీ మేర ప్రధాన కాలువ, బ్రాంచి కాలువల తవ్వకాలకు రూ.400 కోట్లు ఉపయోగించనున్నారు. చింతలపూడి పూర్తయితే 2.8 లక్షల ఆయకట్టు స్థిరీకరిస్తూనే.. 2 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు అందించవచ్చు.

మరిన్ని అభివృద్ధి పనులు..

★ కృష్ణా డెల్టా పరిధిలో మరిన్ని ప్రగతి పనులకు రూ.300 కోట్లు ఇచ్చారు. నిరుడు రూ.250 కోట్లు ఇవ్వగా.. ఈసారి రూ.50 కోట్లు పెంచారు. ★ ఆక్రమణలతో ఉమ్మడి కృష్ణాలో 6.79 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. బందరు, కేఈబీ, ఏలూరు, రైవస్ కాలువలున్నాయి. వీటి అభివృద్ధి, పూడికతీతకు నిధులు వినియోగిస్తారు. ★ కృష్ణా నది రెండు కరకట్టల బలోపేతానికి నిధులు కేటాయించారు. నిత్యం బస్సులు, వాహనాలు తిరిగి చాలాచోట్ల కుంగిపోవడం, గండ్లు పడేందుకు వీలున్న ప్రాంతాలను అభివృద్ధి చేస్తారు. ★ వేదాద్రి ఎత్తిపోతలకు రూ.15 కోట్ల మేర కేటాయించే వీలుంది. ★ ముక్త్యాల ఎత్తిపోతలకూ నిధులు కేటాయించగా నిర్మాణం పట్టాలెక్కే వీలుంది. ★ అవనిగడ్డ పరిధిలో డ్రెయిన్లు సముద్రంలో కలిసేచోట 8 ఔట్‌ఫాల్ స్లూయిజ్‌లు మరమ్మతులకు గురవగా.. కొత్త స్లూయిజ్‌ల నిర్మాణానికి నిధులు కేటాయించారు.

కృష్ణా విశ్వవిద్యాలయానికి రూ.10.54 కోట్లు కేటాయించారు.

బందరు పోర్టుకు రూ.150 కోట్లు..



★ బందరు పోర్టుకు గత బడ్జెట్‌లో మాదిరే.. ఈసారి కూడా రూ.150 కోట్లను కేటాయించారు. ★ ఈ ఏడాది చివరికి నాలుగు బెర్తులతో మచిలీపట్నం ఓడరేవు నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్మాణ సంస్థను ఆదేశించారు. ★ 35 మిలియన్ టన్నుల సరుకు రవాణా సామర్థ్యం కల్పించేలా నిర్మిస్తున్న పోర్టు పనులు 50 శాతం పూర్తయ్యాయి. ★ జెట్టీల నిర్మాణం, అంతర్గత రోడ్లు, బ్రేక్ వాటర్, గోదాములు, రహదారులు, రైలు మార్గం, భవనాలు, డ్రెడ్జింగ్ పనులు జరుగుతున్నాయి. ★ పోర్టు నిర్మాణం పూర్తయితే పెద్ద ఎత్తున అనుబంధ పరిశ్రమలు రానున్నాయి. ★ అన్ని కార్యక్రమాలు పూర్తయితే.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగి ఈ ప్రాంత రూపు మారనుంది.

వైద్య సేవలకు భరోసా..

వైద్య ఆరోగ్యానికి రూ.19,306 కోట్లు కేటాయించడంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు మెరుగవనున్నాయి. విజయవాడ కొత్త, పాత ప్రభుత్వ ఆసుపత్రులు, మచిలీపట్నం జిల్లా ఆసుపత్రి, గుడివాడ, తిరువూరు ఏరియా ఆసుపత్రుల్లో తరచూ మందుల కొరత వేధిస్తోంది. ఉమ్మడి కృష్ణాలో 50 లక్షల మందిపైగా జనాభా ఉండగా...11 లక్షల మందికి పైగా తెల్లరేషన్ కార్డుల కుటుంబాలు ఉన్నాయి. వీరిలో ఎక్కువ మంది వైద్యానికి సర్కారు ఆసుపత్రులే ఆధారం. రూ.2.5 లక్షల బీమాకు 11 లక్షల మంది అర్హులే.

4 లక్షల మంది తల్లులకు లబ్ధి..

ఉమ్మడి కృష్ణాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు 4,500 ఉండగా.. ఆరు లక్షల మంది విద్యార్థులు, ఇంటర్ రెండేళ్లు కలిపి 1.20 లక్షల మంది చదువుతున్నారు. తల్లికి వందనం పథకానికి రూ.9,668 కోట్లు కేటాయించడంతో.. ఉమ్మడి జిల్లాలో 4 లక్షల మందికి పైగా తల్లులకు.. ఒక్కొక్కరికి ఏటా రూ.13 వేలు జమకానున్నాయి.

పోలీసు భవనాలకు నిధులు..

ఎన్టీఆర్ కమిషనరేట్, కృష్ణా పోలీసు యూనిట్లకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. పవర్ స్టేషన్ల భవన నిర్మాణానికి, కంకిపాడు స్టేషన్ నిర్మాణానికి రూ.3 కోట్లు ఇచ్చారు. నిధుల కొరతతో కంకిపాడు స్టేషన్ పనులు నత్తలా సాగుతున్నాయి. ఇద్దరు, జీతాల కోసం రూ.35 కోట్లు కేటాయించారు. గన్నవరం సర్కిల్ ఆఫీసుతో పాటు, అన్నిచోట్లా నిర్మాణంలో ఉన్న మోడల్ స్టేషన్ పనులు చివరి దశలో ఉండగా బిల్లులు రావాల్సి ఉంది. తాజా నిధులతో ఇవన్నీ కొలిక్కి రానున్నాయి.

ఠాణాలకు వాహన యోగం

బడ్జెట్‌లో పోలీసులకు వాహనాల కొనుగోలుకు నిధులు కేటాయించారు. ఎన్టీఆర్ కమిషనరేట్, కృష్ణా పోలీసు పరిధిలో ట్రాఫిక్ స్టేషన్లకు అదనంగా కొత్త వాహనాలు రానున్నాయి. పాత స్టేషన్లకూ, ప్రతి సర్కిల్, సబ్‌డివిజన్‌కు ఒక్కో వాహనం ఇవ్వనున్నారు. వీటితోపాటు గస్తీ, నేర నియంత్రణకు ద్విచక్ర వాహనాలూ భారీగా రానున్నాయి. ఈగల్, సైబర్ స్టేషన్లకూ వాహనాలు కేటాయించనుండటంతో గస్తీ మెరుగవనుంది.

EENADU Classifieds

COMMERCIAL

విజయవాడ మొగల్‌రాజపురం సిద్ధార్థ కాలేజి దగ్గరలో 25 రూములతో హోటల్, హాస్టల్‌కి పనికివచ్చే బిల్డింగ్ అద్దెకు కలదు. ✆ 98491 30616

VJA విద్యాధరపురం 4 స్తంభాల సెంటర్‌లో 1400 Sft., 1st ఫ్లోర్, E/F, బ్యాంక్, హాస్పిటల్, స్టడీరూమ్, లేడీ జిమ్‌లకు లిఫ్ట్‌తో అద్దెకు ✆ 98491 62010

మంగళగిరి, డాన్‌బాస్కో స్కూల్ సమీపంలో 60 అడుగుల రోడ్‌లో 6000 S.Ft., గోడౌన్ అద్దెకు కలదు. Cont: ✆ 97034 52222.

VJA, గుణదల కార్మెల్ నగర్ చెవిటి, మూగ స్కూల్ ఎదురుగా 300చ||గ||లలో 2000చ||అ|| రేకుల షెడ్ గోడౌన్ అద్దెకు కలదు. ✆ 95811 12222,77999 96666.

సత్యనారాయణపురం శివాలయం వీధిలో మెయిన్ రోడ్, 1200 అ|| స్థలం కార్పొరేట్ ఆఫీస్‌లకు, గోడౌన్స్‌కు అద్దెకు. ✆ 99519 05590.

VJA, M.G.రోడ్, పటమట, హైస్కూల్ రోడ్ క్రాస్‌లో 1,000 S.Ft., 1st ఫ్లోర్ ఫ్లాట్ నెం:109. విజయ సౌధ అపార్ట్‌మెంట్‌లో బ్యాంక్, ఆఫీస్, వ్యాపార సంస్థలకు అద్దెకు కలదు. ✆ 91003 97152

SECOND SALE

Commercial Gym Equipment for Sale in Vijayawada. Premium Quality, Well-Maintained. Ideal for Gyms & Studios ✆ 99121 28333.

JOBS

Wanted Accountant having Exp. in Tally, GST Returns, with 3 to 4 Years Experience. Gents Only. ✆: 92464 94901.

శ్రీశ్రీశ్రీ హోటల్, బైపాస్ రోడ్, ఖమ్మం నందు పనిచేయుటకు జనరల్ మేనేజర్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర: 99499 11636.

వాంటెడ్ ఫీమేల్ టెలీకాలర్స్. వర్క్ ఫ్రం హోమ్. నెలకు: 11K నుంచి 15K. ఇన్సెంటివ్స్ ఎక్స్‌ట్రా. అనుభవం ఉండాలి. వివరాల కోసం: కాల్ 90520 71023

విజయవాడలో కరెంటు మీటర్లు మార్చుటకు అనుభవం కలిగిన ఎలక్ట్రీషియన్స్ కావలెను. వీక్లీ పేమెంట్స్. చదువు అవసరం లేదు. ✆ 97035 51122.

వాచ్‌మెన్స్ ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీ విల్లాస్, అపార్ట్‌మెంట్స్ నిర్మాణంలో ఉన్న వాటికి వాటరింగ్ పనులుచేయుటకు కావలెను. వసతి సౌకర్యం కలదు ✆ 9849041054

ట్రాన్స్‌పోర్ట్‌ఆఫీసులో అనుభవంగల డేటాఎంట్రీ ఆపరేటర్ M/F. Tally, GST బేసిక్‌నాలెడ్జ్ Q:ఇంటర్, డిగ్రీ E:3Y టైం: 9.30-6.30 ఆటోనగర్ ✆ 90325 11412

VJA, సింగ్‌నగర్ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌కు డోర్ to డోర్ మార్కెటింగ్ చేయుటకు యువతీ & యువకులు కావలెను. జీతం + కమీషన్. Age:30Y లోపు. 8464923343

VJA PVP Mall, Bhavanipuram our Salon Franchisee need Good Looking E/H Spoken & Degree 30Y. Lady Receptionist Attractive Salary. ✆ 80191 11999.

BMR ARNIKA Silver Jewellery MG Road Vij, wanted for Manager & Cashier & ASM & Sales Exe (M/F) Preference Exp. Persons. ✆ 91199 11956, 98488 28638.

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

Lakshmi Spares Corporation Vijayawada. Authorised Dealer for Atlas Copco Air Compressors. Wanted: Service Engineers, Qul: B.Tech/ Diploma, Location: Krishna, Guntur & Prakasam Districts. Note: Complete Field Work. Please send your Resumes to Mail Id: hr.lakshmispares@gmail.com ✆ 90325 74443

Wanted Marketing Executive The Andhra Health Mart Needs @ Vijayawada. Q: Degree-PG. Age: 25-40, (M), Salary Negotiable. Cont: 70132 85916, Mail: personnel.personnel2017@gmail.com

Wanted Marketing Executive for Alpha Blue Technologies (Manufacturer of LED Lights). Qua : any Degree (Fresher). Job Loc: Guntur, Vijayawada. ✆ 97030 75554.

Execution of Govt. Buildings. Khammam/ Mulugu. QS 3 Yrs, TS Surveyor 2 Yrs, Jr. Engg (Fresher/ 1 yr) Civil. ✆ 92467 75669.

Back Office Executives with Computer & Accounts Knowledge Must. For 2wheeler Showroom of Anvita Honda. 96038 51115 VJA

Wanted Female Telecallers, Counsellors & Male Class Incharges for a reputed College in Labbipet. Pay upto 15K + Incentives. Qual: Any Degree. Age: 25-45 Yrs. Min 2 Yrs Exp. Ph: 91542 10069.

Sweet Mantra, Kanuru, M.G. Road, Vijayawada. ★ Wanted Male Accountant: Experience in Tally and able to deal with Income Tax, GST & Internal Audit etc, Cont: 92957 58489

Wanted Female Tele callers & Councellors. Qly: B.Tech. Exp: Freshers & Experienced. Salary: 15 to 20K ✆ 97045 64441

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారి ఓపెన్ ప్లాట్లు, ఫామ్‌ల్యాండ్స్ అమ్ముటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. మంచి కమీషన్ ఇవ్వబడును. ✆ 93915 26523.

విజయవాడ, ప్రముఖ టాయ్స్ షోరూం, ప్లే ఏరియా నందు పనిచేయుటకు సేల్స్ బోయ్స్, సేల్స్ గరల్స్ కావలెను. పార్ట్ టైం/ ఫుల్ టైం. Contact Cell: 98884 55521.

లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. విజయవాడ 1టౌన్ వస్త్రలత క్లాత్ షాపులో పనిచేయుటకు, బిల్లింగ్ చేయుటకు అకౌంట్స్ తెలిసిన విజయవాడ లోకల్ వారు మాత్రమే సంప్రదించండి. ✆ 92464 74109.

విజయవాడ మొగల్‌రాజ్‌పురంలోని ప్రముఖ స్వీట్ షాపు నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & సేల్స్ గరల్స్ కావలెను. ✆ 91778 17557

ప్రముఖ యాడ్ ఏజెన్సీ నందు పటమటలో పనిచేయుటకు కొరల్‌డ్రా/ పేజ్‌మేకర్ తెలిసిన డిటిపి ఆపరేటర్ కావలెను. ✆ 90304 37799

కానూరు ప్రముఖ ట్రాన్స్‌పోర్టు ఆఫీస్‌నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీస్ సూపర్‌వైజర్-2, గ్యారేజి సూపర్‌వైజర్-1, మెకానిక్స్-2 కావలెను. బొలేరో డ్రైవింగ్, హిందీ వచ్చిన వారికి ప్రాధాన్యత. ✆ 86889 08675, 91542 97951

VJA, ప్రభుత్వరంగ సంస్థ ద్వారా Work From Home అవకాశం M/F కావలెను పార్ట్/ఫుల్‌టైం అవకాశాలు అర్హత 10th to డిగ్రీ వరకు అర్హులైన వారికి స్టైఫండ్ ఇవ్వబడును కనీస ఆదాయం నెలకు 25 - 50వేలు. ✆ 83745 07999

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి లేడీస్ హాస్టల్‌లో వంట చేయడానికి వంట మనిషి (ఆడ, మగ) కావలెను. భోజనము, వసతి ఇవ్వబడును. ✆ 78938 12114, 96667 20434.

Gujarat నిస్సానగర్‌లో ఉన్న హాస్టల్‌లో పనిచేయుటకు చెఫ్, మాస్టర్ చెఫ్, హెల్పర్స్ కావలెను. మెస్ కాంట్రాక్ట్‌కి ఇవ్వబడును. సం|| 95057 01977.

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ:18K to 20K. ✆96404 00073, 98485 71888.

విజయవాడ పోరంకి మురళీ రిసార్ట్స్‌కి స్టాఫ్ కావలెను. Tata Ace డ్రైవర్ ★ ట్రాక్టర్ డ్రైవర్ ★ వెల్డర్ ★ ఫిట్టర్ ★ కార్పెంటర్ ★ ఎలక్ట్రీషియన్ ★ ప్లంబర్. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 72888 85598, 90109 01041

మీ ఉద్యోగం, వ్యాపారం చేసుకుంటూ మీ ఖాళీ సమయంలో రియల్ ఎస్టేట్ ద్వారా ఎక్కువ ఆదాయం సంపాదించుకొనే అవకాశం. టీచర్స్, రిటైర్డ్ పర్సన్స్ ✆94417 83867

వర్కర్స్ పోస్టుకు పురుషులు మరియు మహిళలు కావలెను. 10వ తరగతి పాసైనవారు. మన్‌ఫార్ ఆయుర్వేదిక్ డ్రగ్స్, దూబగుంటవారి వీధి, గవర్నరుపేట, విజయవాడలో సంప్రదించండి. ఫోన్: 96037 88881. ఇంటర్వ్యూ టైమింగ్స్ (సోమ-శని) సా|| 5 గం.లకు

ప్రముఖ కార్పొరేట్ కళాశాల (విజయవాడ) నందు అడ్మిషన్స్ చేయుటకు ఆసక్తిగల యువతి యువకులు కావలెను. సెల్ నెం: 94904 32216.

ప్రముఖ వ్యాపార సంస్థలో పనిచేయుటకు CCTV Technician హెల్పర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (గుడివాడ) ఏలూరు. ✆ 91827 95579.

TATA ACE ఆటో నడుపుటకు అనుభవం కలిగిన, 40సం||లోపు డ్రైవర్ కావలెను. సంప్ర: ✆ 93903 72020.

విజయవాడ ఆటోనగర్, లూబ్రికెంట్స్ కంపెనీలో పనిచేయుటకు ఆటోనగర్ పరిసర ప్రాంతాలలో నివసించే Tally వచ్చిన లేడీ అకౌంటెంట్ కావలెను. జీతం: 12,000/- to 15,000/- ✆ 94413 08220.

కానూరులోని వంశీ అసోసియేట్స్ నందు పనిచేయుటకు జీతం 13,000/- Male/ Female ఆఫీసు బాయ్స్ కావలెను. ✆ 98662 28001.

ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు : 18-30 సం||లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర|| ✆ 93921 33234.

విజయవాడ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 25000 + (పెట్రోలు అలెవెన్స్+ ఇన్సెంటివ్స్) కలదు. 99662 71155, 92467 88755.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

విజయవాడ, అడ్వకేట్‌ఆఫీసులో బ్యాంక్‌వర్క్ పనిచేయుటకు "ఫీల్డ్‌వర్క్ ఎంప్లాయిస్ (M)" &అనుభవంకల్గిన టైపిస్ట్ (M/F) కావలెను. అ||డిగ్రీ (E.M.). ✆: 6300404861.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను/పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 85209 80099, 85208 74499

విజయవాడలో ప్రముఖ సర్జికల్ క్లాత్ మాన్యుఫ్యాక్చర్ కంపెనీలో ఫోల్డింగ్ & ప్యాకింగ్ స్టాఫ్ కావలెను. సంప్ర: 98646 46416

చిక్కవరం స్పిన్నింగ్ మిల్ నందు ఉద్యోగ అవకాశాలు. పర్సనల్ డిపార్ట్‌మెంట్-02 Nos (అర్హత డిగ్రీ or ఇంటర్). ఎలక్ట్రీషియన్: 03 Nos (అర్హత: ITI), ఫిట్టర్స్: 03 Nos. (అర్హత ITI). మెయిల్: accounts@ushaspincoat.com Hr Ph: 8185821667

ఆఫీస్ అసిస్టెంట్స్ కావలెను. B.M. పాలిపెట్ ఇండస్ట్రీస్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, సులకపేట, తాడేపల్లి పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 81213 33812.

విజయవాడలో ప్రముఖ కలర్ ల్యాబ్ నందు పనిచేయుటకు డెలివరీ బాయ్స్, హెల్పర్స్ బాయ్స్ కావలెను. Sal: 12K-15K. సంప్ర: ✆ 96929 99999

ప్రముఖ బ్యూటీపార్లర్‌లో వర్క్ చేయుటకు బ్యూటీషియన్స్, అసిస్టెంట్ బ్యూటీషియన్స్ కావలెను. VMC కాలనీ, బెంజిసర్కిల్, VJA. ✆ 92464 01775, 8125341775

విజయవాడలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు ఏజెంట్స్ కావలెను. ఫ్రీగా రియల్ ఎస్టేట్, డిజిటల్ మార్కెటింగ్ ట్రైనింగ్ ఇచ్చి, అత్యధిక కమీషన్ ఇవ్వబడును. ✆ 73866 46808, 90594 32775

మెటర్నిటీ వార్డులో డెలివరి రూమ్‌లో అనుభవం కలిగిన స్టాఫ్‌నర్సులు కావలెను కనీసం 3సం|| అనుభవం ఆకర్షణీయమైన జీతం ఉచిత వసతి. 9281006811

MARKETING/ SALES

Wanted godown manager, helpers, telecaller cum office assistant, marketing staff 2 yrs exp. ✆ 99596 32467

FACULTY/ TEACHERS

A Reputed School at Suryapet & Hyd Requires Qualified Exp Teachers for the Following Subjects: Maths, Physics, Chemistry, Biology, English, Computer Operator. Interview Dt: 21/02/26. Venue: Suryapet. Ph: 80196 76724.

Wanted Lady Teachers for Tuition Point; Qlf: any Degree. C.B. Academy; BRTS Road, near S.N.Puram Signals; VJA-11. Send Resume to Whatsapp ✆ 94942 48569, 93901 94904

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 92929 59527, 96400 54074

TOURS AND TRAVELS

మార్చి5 ఒకే ట్రిప్‌లో అస్సాం, కామాఖ్య, కలకత్తా, డార్జిలింగ్, నేపాల్, ముక్తినాథ్, కాశీ, రామేశ్వరం, షిరిడి, గుజరాత్, నాగేశ్వరం, సోమనాథ్. Cell: 98487 82131.

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

శ్రీమణికంఠభక్తబృందం, కొండపల్లి వారి యాత్రలు చార్‌ధామ్ యాత్ర 16రో|| 16క్షే|| 27,500 యమునా నది పుష్కరాలు 6రో||5క్షే|| 7250 జూన్ 5న. ✆ 9247760528

Book your 5 lines Classified Colour Rs.1200/- 3Ads Package Rs.3250/-
5 lines Classified B/W Rs.1025/- 3Ads Package Rs.2575/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం
PH: 98496 97616

ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి

ఏపీ-ఎస్ఆర్ఎం ఛాన్సలర్ డా. టీఆర్ పారివేందర్

కేంద్ర మంత్రి అర్జున్‌రామ్‌మేఘవాల్‌ను సత్కరిస్తున్న ఛాన్సలర్ డా.టీఆర్ పారివేందర్, ప్రతినిధులు

తుళ్లూరు న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు దార్శనికతతో అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతున్నారని ఎస్ఆర్ఎం వర్సిటీ వ్యవస్థాపకుడు, ఛాన్సలర్ డా. టి.ఆర్. పారివేందర్ పేర్కొన్నారు. శనివారం అమరావతిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగిన ప్రత్యేక స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడారు. ఎనిమిదేళ్ల కిందట సీఎం చంద్రబాబు చొరవతో అమరావతిలో ప్రారంభమైన వర్సిటీ గ్రీన్ హైడ్రోజన్ తయారీ, అమరావతి క్వాంటమ్ వ్యాలీ నిర్మాణంలో ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం గర్వకారణమన్నారు. ప్రోవీసీ డా.పి.సత్యనారాయణ్ మాట్లాడుతూ త్వరలో డిఫెన్స్ ఇంజినీరింగ్ కోర్సును ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. తొలుత ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మంత్రి అర్జున్‌రామ్‌మేఘవాల్‌ను వర్సిటీ యాజమాన్యం జ్ఞాపికతో సత్కరించింది. పీహెచ్‌డీ పట్టాలు అందుకున్న వారి అభిప్రాయాలు ఇలా.

ఆనందంగా ఉంది

నేను హైపర్ స్పెక్ట్రల్ అండర్ వాటర్ డిటెక్షన్ సాంకేతికతపై పరిశోధన చేశాను. నాలుగేళ్లు కష్టపడి పీహెచ్‌డీ పట్టా అందుకోవడం ఎంతో సంతోషంగా ఉంది.
-ఎ.సురేష్, మందడం

క్వాంటమ్ కంప్యూటర్స్‌లో పరిశోధనలు చేస్తా

సీఎస్‌సీ విభాగంలో 'కనెక్టెడ్ ఎండ్ టు ఎండ్ కాంప్లెక్స్ డేటా హైపర్ నెట్‌వర్క్స్'పై పరిశోధనకు పీహెచ్‌డీ లభించింది. విజయవాడ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం లభించింది. క్వాంటమ్ కంప్యూటర్స్‌లో పరిశోధనలు చేస్తాను.
-వై.వెంకట నందిని, యలమర్రు, కృష్ణాజిల్లా

బాడీ బిల్డింగ్ జట్టు ఎంపిక నేడు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణా జిల్లా బాడీ బిల్డింగ్, ఫిట్‌నెస్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన అజిత్‌సింగ్‌నగర్‌లోని మనోహర్ జిమ్‌లో ఉమ్మడి కృష్ణా జిల్లా బాడీ బిల్డింగ్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని సంఘం అధ్యక్షుడు బి.మనోహర్, కార్యదర్శి తాళ్లూరి అశోక్ తెలిపారు. ఎంపిక పోటీలో పాల్గొనే ఆసక్తిగల బిల్డర్లు ఉదయం 9 గంటలకు ఆధార్ కార్డుతో హాజరు కావాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 23వ తేదీన విశాఖలో జరిగే మిస్టర్ ఆంధ్రా రాష్ట్ర స్థాయి పోటీల్లో తలపడతారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 86867 71358, 97036 67553 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

కశ్మీర్ లోయ.. వైష్ణోదేవి యాత్రకు ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), విజయవాడ సిటీ: కశ్మీర్ లోయతో పాటు వైష్ణో దేవి పుణ్యక్షేత్రాన్ని దర్శించాలనుకునే భక్తుల సౌకర్యార్థం ఏప్రిల్ 11వ తేదీన భారత్ గౌరవ్ రైలు పేరుతో ప్రత్యేక పర్యాటక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శనివారం తెలిపారు. ఈ రైళ్లు పెనుకొండ, ధర్మవరం, అనంతపురం, గుత్తి, కర్నూలు, గద్వాల్, మహబూబ్‌నగర్, సికింద్రాబాద్ నుంచి నడుస్తుందన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం 33 శాతం రాయితీ కల్పిస్తోందన్నారు. టికెట్ల బుకింగ్ కోసం నేరుగా ఫోన్ నంబర్ 93550 21516లో సంప్రదించాలని లేదా ఆన్‌లైన్‌లో www.tourtimes.in ద్వారా బుక్ చేయవచ్చన్నారు. కశ్మీర్ యాత్రలో భాగంగా ఆగ్రా, మధుర, శ్రీనగర్, అమృత్‌సర్, ఢిల్లీ ప్రాంతాలను సందర్శించవచ్చన్నారు. 13 రోజుల ఈ యాత్రకు ఒక్కొక్కరికి టికెట్ ధర స్లీపర్‌లో రూ.42,400, థర్డ్ ఏసీలో రూ.54,000, సెకండ్ ఏసీలో రూ.61,000, ఫస్ట్ ఏసీలో రూ.68,200 ఉంటుందన్నారు. వైష్ణోదేవి యాత్రలో ఆగ్రా, మధుర, హరిద్వార్, రిషికేష్, కురుక్షేత్ర, వైష్ణోదేవి, అమృత్‌సర్, ఢిల్లీలను సందర్శించవచ్చని 13 రోజుల ఈ యాత్రకు స్లీపర్ తరగతిలో రూ.36,800, ఫస్ట్ ఏసీలో రూ.65,700, సెకండ్ ఏసీ లో రూ.54,300, థర్డ్ ఏసీలో రూ.48,700 ఉంటుందన్నారు. సౌత్ స్టార్ రైల్ ప్రొడక్ట్ డైరెక్టర్ విఘ్నేష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఈ పర్యాటక రైలు 2,97,130 కి.మీ ప్రయాణించిందని ఈ రైల్లో అపరిమిత దక్షిణ భారత భోజనం అందిస్తున్నట్లు తెలిపారు.

(c) eenadu

ఈనాడు
అమరావతి
ఎన్టీఆర్
ఆదివారం ఫిబ్రవరి 15, 2026

కైలాసవాసా.. కరుణించ రావా..

మహాశివరాత్రి పురస్కరించుకొని జిల్లాలో శైవ క్షేత్రాలు ముస్తాబయ్యాయి. విద్యుద్దీపాల వెలుగుల్లో సంగమేశ్వర స్వామి ఆలయం – నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

కాంతులీనుతున్న ముక్త్యాల శ్రీభవాని ముక్తేశ్వరస్వామి దేవస్థానం – జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే

పద్దు భళా.. పొద్దు కళ..!

రాష్ట్ర బడ్జెట్ 2026-27

ఉమ్మడి కృష్ణా ప్రగతికి ఊతం

సాగు మెరిసేలా.. అన్నదాత మురిసేలా..
ఓనమాలు నుంచి విశ్వవిద్య వరకు వెలిగేలా...
జలసిరులకు నిధులు.. జనభద్రతకు సొమ్ములు...
పరిశ్రమకు వైభవం.. ప్రగతిని కూర్చే దార్శనికం..
ఇంతికి తోడు.. ఇంటికి చేదోడు..
పాడికి సిరులు... ప్రగతికి దారులు..
పోర్టుకు.. ఎయిర్‌పోర్టుకు సపోర్టు...
పేదకు వైద్యం.. ఆకలి తీర్చే అభయం..
సంక్షేమ సరాగం... సకలజన శ్రేయం...

.. ఒక్కమాటలో చెప్పాలంటే.. రాష్ట్రాభివృద్ధి... ప్రజాసంక్షేమాన్ని.. శరవేగంగా పరుగులు పెట్టించే సంకల్పంతో 2026-27 రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శనివారం శాసనసభలో ప్రవేశపెట్టారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రగతికి మరింత వన్నెలద్దేలా బడ్జెట్‌లో కేటాయింపులు భేషుగ్గా ఉన్నాయని నిపుణులు.. ప్రజలు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు.

ఈనాడు - అమరావతి, ఈనాడు డిజిటల్ - మచిలీపట్నం - న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

వెంకటపాలెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో బడ్జెట్ ప్రతులకు పూజలు చేసిన మంత్రి కేశవ్

రాష్ట్రంపై ఆర్థిక భారం తగ్గుతుంది...

వ్యవసాయం, ఉద్యాన, ప్రాథమిక విద్య, సాగునీరు, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధి, ఆర్థిక కారిడార్లకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం గొప్ప విషయం. కేంద్ర బడ్జెట్‌లో పథకాలకు ప్రకటించిన నిధులను.. రాష్ట్రానికి తీసుకొచ్చి అభివృద్ధికి బాటలు పడేలా ప్రభుత్వం చొరవ చూపాలి. అప్పుడే.. రాష్ట్రంపై ఆర్థిక భారం తగ్గుతుంది. పరిశ్రమలకు రావాల్సిన రాయితీలను సకాలంలో విడుదల చేసేందుకు ఎస్క్రో మెకానిజం ఏర్పాటు చేయాలి. పారిశ్రామిక మౌలిక సదుపాయాలకు ఎప్పటికప్పుడు నిధులు కేటాయింపు మరింత పెంచుతూ వెళ్లాలి.

- పొట్లూరి భాస్కరరావు, ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు

ఆతిథ్య రంగానికి జవసత్వాలు..

బడ్జెట్‌లో పర్యాటక, సాంస్కృతిక రంగానికి రూ.439 కోట్లు కేటాయించడం హర్షణీయం. రాష్ట్రంలో హోటల్, ఆతిథ్య రంగానికి నూతన జవసత్వాలను అందించేలా బడ్జెట్ రూపకల్పన ఉంది. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించడం, మూలధన సబ్సిడీలు, ఎస్‌జీఎస్టీ రీయంబర్స్‌మెంట్లు, స్టాంపు డ్యూటీ మినహాయింపులు ప్రకటించడం హోటల్ పరిశ్రమకు గొప్ప ఊరటనిచ్చింది. 117 ఎంఓయూల ద్వారా రూ.20 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు 1.22 లక్షల ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం చేయడం అభినందనీయం. పర్యాటక రంగాన్ని ఆర్థిక వృద్ధికి ఇంజిన్‌గా గుర్తించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

- ఆర్.వి.స్వామి, ఏపీ స్టార్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు

ప్రగతి బాగు.. సంక్షేమం కొనసాగు

బడ్జెట్‌పై సమగ్ర కథనం.. 13లో

మంత్రి లోకేశ్‌తో.. ఆత్మీయ భేటీ

★ జిల్లా ప్రజాప్రతినిధులకు విందు ★ రాజకీయాలకు అతీతంగా మాటామంతీ

ఈనాడు, అమరావతి: ఎన్టీఆర్ జిల్లా ఎంపీ, ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులతో మంత్రి నారా లోకేశ్ ఉండవల్లిలోని తన నివాసంలో ఆత్మీయ సమావేశాన్ని శనివారం మధ్యాహ్నం నిర్వహించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు, భవిష్యత్తు కార్యాచరణపై ప్రజాప్రతినిధులతో లోకేశ్ చిట్‌చాట్ నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా కుటుంబ సభ్యుల బాగోగులు, పిల్లల ఆసక్తులు, విద్య, క్రీడలపై సరదాగా ముచ్చటించారు. ప్రస్తుతం క్రీడలు కూడా చాలా అవసరమని, వాటిని కూడా కెరీర్‌గా మార్చుకోవచ్చని లోకేశ్ అందరికీ సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లోనూ ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు తనకు ఇచ్చిన వినతులకు సంబంధించిన తాజా నివేదికలపైనా లోకేశ్ కొద్ది సమయం చర్చించారు. అనంతరం అందరితో కలిసి విందును స్వీకరించారు. ఎంపీ కేశినేని శివనాథ్‌తో పాటు ఎమ్మెల్యేలు.. గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, తంగిరాల సౌమ్య, వసంత కృష్ణప్రసాద్, కొలికపూడి శ్రీనివాసరావు తమ కుటుంబాలతో కలిసి ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ప్రజాప్రతినిధుల పిల్లలతో లోకేశ్ ముచ్చటించారు. ఎవరెవరు ఏం చేస్తున్నారనేది అడిగి తెలుసుకున్నారు. లోకేశ్‌తో కలిసి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులందరితో ఒక చోట కూర్చుని ఆహ్లాదకరమైన వాతావరణంలో భోజనం చేస్తూ సరదాగా మాట్లాడుకున్నట్టు.. ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల ప్రజాప్రతినిధుల మధ్య స్నేహబంధం మరింత బలోపేతం అవుతుందన్నారు. ఏపీ రాజకీయాలలోనే ఇలాంటి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన ఘనత లోకేశ్‌కు దక్కుతుందని శివనాథ్ పేర్కొన్నారు.



లోకేశ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీ కేశినేని చిన్ని కుటుంబ సభ్యులు

ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేస్తూ..

కాలువలకు 3,411 క్యూసెక్కుల నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టా పరిధిలోని పంట కాలువలకు శనివారం 3,411 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇందులో కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 2,823, కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 502, గుంటూరు ఛానల్‌కు 86 క్యూసెక్కుల చొప్పున నీటిని ఇస్తున్నారు.

హమ్మయ్యా.. రేపు ఐచ్ఛిక సెలవు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల 16వ తేదీ సోమవారం ప్రభుత్వ ఉద్యోగులకు ఐచ్ఛిక(ఆప్షనల్ హాలిడే) సెలవుగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 15న ఆదివారం శివరాత్రి పర్వదినం సందర్భంగా జాగారాలతో మరుసటి రోజు విధులకు హాజరు కావడం ఇబ్బందిగా మారుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

18 నుంచి యువతకు ఉచిత శిక్షణ

మాచవరం: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్కిల్ హబ్‌లో నిరుద్యోగ యువతకు 18 నుంచి 'అప్లికేషన్ డెవలపర్(వెబ్ అండ్ మొబైల్) కోర్సులో ఉచిత శిక్షణనిస్తామని కళాశాల ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి తెలిపారు. 18- 35 ఏళ్లలోపు నిరుద్యోగ యువత ఇంటర్ లేదా డిప్లొమా, ఆపై అర్హతగల వారు అర్హులన్నారు. ఆసక్తిగలవారు ఈ నెల 16వ తేదీలోపు ధ్రువపత్రాలు, ఆధార్ జిరాక్స్, పాస్‌పోర్టు సైజు ఫొటోతో కళాశాలలోని స్కిల్ హబ్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మూడు నెలల పాటు జరిగే శిక్షణ ముగిసిన తర్వాత ఎన్ఎస్‌డీసీ/ ఏపీఎస్ఎస్‌డీసీ ధ్రువపత్రంతో పాటు ప్రముఖ కంపెనీల్లో ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. వివరాలకు ఫోన్ 90326 33548 నంబరుపై సంప్రదించాలన్నారు.

ఎలుకలు కరిచిన ఘటన.. బాధ్యులపై చర్యలు

ఎ.కొండూరు: విద్య, ఆరోగ్యం, సంక్షేమంపై అలసత్వం వహిస్తే బాధ్యులపై వేటు తప్పదని కలెక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు. విద్యార్థుల బాగోగులు, వసతిగృహాల నిర్వహణపై నిర్లక్ష్యం చేసిన అధికారులు, ఉద్యోగులను క్షమించేది లేదన్నారు. ఎ.కొండూరు కేజీబీవీలో చదువుతున్న 12 మంది బాలికలను ఎలుకలు కరిచిన సంఘటన నేపథ్యంలో శనివారం ఆయన విద్యాలయాన్ని సందర్శించారు. దుర్ఘటనకు మూలాలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాలికలతో మాట్లాడి ధైర్యం చెప్పి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. స్థానిక కేజీబీవీలో అధికారులు, సిబ్బంది అలసత్వంతోనే ఈ సంఘటన చోటు చేసుకుందని, దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్తులో పునరావృతం కాకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిస్థితిని నివారించకుండా నిర్లక్ష్యం చేసిన ఈ ఏడాది జనవరి 31 వరకు ప్రత్యేకాధికారిణిగా ఉన్న ఎం.శ్యామలను విధుల నుంచి తొలగించి ప్రభుత్వానికి సరెండర్ చేశామన్నారు. పర్యవేక్షణ బాధ్యతలను ఎంపీడీవోకు అప్పగిస్తున్నట్లు వివరించారు. తహసీల్దార్ అరవింద్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో సుందర్‌లాల్, ఎంఈవో కేశవరావు పాల్గొన్నారు.

బాలికలు సాధించిన మార్కులు పరిశీలిస్తున్న కలెక్టర్

Exclusive SSC (Staff Selection Commission) CGL / CHSL / MTS / GD CONSTABLES and All other Competitive Exams. Batches on 24-2-2026 (1.30 pm - 8.00 pm). Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS, Suryaraopet, VIJAYAWADA-2. Cell : 9392668899 www.sreedharscce.com

WANTED. One of the leading Auditor Office requires.. ACCOUNTANTS - 2 No's (M/F). Qual :B.Com / M.Com, Exp: 2 - 3 Yrs. Candidates with good Knowledge in Tally, MS.Office. WALK-IN-INTERVIEW : 17-02-2026 @ 11.00AM To 2.00PM. Location:Suresh & Babu Chartered Accountants, 1st Floor, Upstairs of IOB, CSI Complex, Governorpet, Vijayawada. PH :0866 - 2578801/02

FREE EDUCATION @ GERMANY. Get Admission to Top Public Universities. STUDY MASTER'S PROGRAMS. FREE COUNSELING. SEPTEMBER 2026 IN TAKE OPEN. EXPLORE NEW HORIZONS. FRANCE CYPRUS ITALY SWEDEN FINLAND HUNGARY IRELAND. Benz Circle, Vijayawada. Contact Us 9666 27 8888, 950 590 2476. GLOBAL DEGREES EDUCATION & MORE

RAILWAY RECRUITMENT BOARD ANNUAL CALENDAR RECRUITMENTS Notification Released. GROUP-D 21997 VACANCIES. LAST DATE: 2-3-26. తెలుగు మీడియం క్లాసులు ప్రారంభం 19-2-2026 (1.30 pm - 8.00 pm). Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS, Suryaraopet, VIJAYAWADA-2. Cell : 9392668899 www.sreedharscce.com

BANK (Clerks, POs) RRB (Railway Recruitment Board) SSC (Staff Selection Commission) and All other Competitive Exams. Batches on 19-2-2026 (6.30 am - 9.30 am). Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS, Suryaraopet, VIJAYAWADA-2. Cell : 9392668899 www.sreedharscce.com

The Tayron R-Line. For all your ands. Book now. LM AUTO CARS. VIJAYAWADA 8886691748, GUNTUR 7799711129, NELLORE 7799711102, ONGOLE 7799711125, BHIMAVARAM 8886691749

నేషనల్ సిల్క్ ఎక్స్‌పో. డైరెక్ట్ వీవర్స్ ప్రదర్శన మరియు అమ్మకం. ఉగాది & వెడ్డింగ్ ప్రత్యేకం. 14 నుండి 19 ఫిబ్రవరి. శ్రీ శేషసాయి కళ్యాణ వేదిక, బందర్ రోడ్డు, విజయవాడ. UP TO 50% DISCOUNT. M: 9441987009 | Entry Free | All UPI Online / Debit & Credit Cards Accepted

WALK-IN INTERVIEW. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్. అకౌంట్స్ అసిస్టెంట్స్. టెక్నీషియన్స్ & ఫిట్టర్స్. ఇంటర్వ్యూ జరుగు తేది : 18-02-2026 (బుధవారం) 11 am to 4 pm. # 27-1-147, ELURU ROAD, GOVERNORPET, BESIDE SWARNA PALACE HOTEL, NEAR CHALLAPALLI BANGALOW, VIJAYAWADA- 520002. Cell : 9849983805, 9849983808. పి.ఒబుల్ రెడ్డి & సన్స్. email : porvijayawada@gmail.com

గాలి, శబ్ద కాలుష్యం పిల్లల ఆరోగ్యాన్ని బాగా దెబ్బ తీస్తాయి. పరిష్కారం? SLATE - THE SCHOOL GOPAVARAPUGUDEM. CBSE Affiliation No.: 130778. CBSE SMAART CAMBRIDGE NURSERY TO 10. Distance from West Bypass / Amaravati Ring / Vijayawada ORR. 9177822144 / 83310 43716

ఆంధ్రప్రదేశ్‌లోనే అతిపెద్ద, అత్యంత అధునాతన డెర్మటాలజీ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభం... నూతన ప్రారంభోత్సవం. SKIN PERFECT. Dermatology | Dermato Surgery | Cosmetology. ఓల్డ్ క్లబ్ రోడ్డు, కొత్తపేట, గుంటూరు. ఫోన్స్: 94917 66999, 98485 49955. Institute of Dermatology, Aesthetics, Lasers & Hair Transplantation. శుభారంభం ది.15-02-2026, ఆదివారం. ముఖ్యఅతిథి: గౌ॥ శ్రీ డా. పెమ్మసాని చంద్రశేఖర్ గారు, కేంద్రమంత్రివర్యులు. GUESTS OF HONOUR. డా.సింధూర మన్నె, MBBS, MD DVL. Fellow in Dermatosurgery & Cosmetology.

Where SUCCESS is Engineering. 700+ Placements in 2024-2025. 317+ Placements, still continues... in 2025-2026. Students Got Placement in Zentree Labs with 4.5 Lakhs Package. COURSES OFFERED B.Tech | M.Tech | MBA | MCA. Counselling Code : MVRS. Contact 98480 56570, 84980 37777. Muthavarapu Srinivasa Babu, Chairman. MVR COLLEGE OF ENGINEERING & TECHNOLOGY. ముత్తవరపు వెంకటేశ్వరరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ & టెక్నాలజీ

(c) eenadu

నిజాయతీ.. నిరాడంబరతే దామోదరం ఊపిరి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని శనివారం నగరంలోని కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కలెక్టర్ జి.లక్ష్మీశ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన రాష్ట్రానికి చేసిన సేవలు మరులేనివన్నారు. దామోదరం నిజాయతీ, నిరాడంబరత, కార్యదక్షత నేటి తరానికి ఆదర్శమన్నారు. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సంజీవయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: దామోదరం సంజీవయ్య చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయినా పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదిగారని పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు పేర్కొన్నారు. న్యాయవాదిగా పని చేస్తూనే రాజకీయాల్లోకి వచ్చి కేవలం 38 ఏళ్ల వయసులోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారని కొనియాడారు. శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సంజీవయ్య చిత్రపటానికి సీపీ పూలమాల వేసి నివాళులర్పించారు.

పోలీస్ కమిషనర్ కార్యాలయంలో రాజశేఖరబాబు

17 శాఖలు.. 250 అద్దె ఖాతాలు

అనుమానాస్పద లావాదేవీలపై అప్రమత్తం చేసిన ఐ4సి

ఈనాడు, అమరావతి

విజయవాడ నగరంలోని పలు ప్రభుత్వ రంగ, ప్రైవేటు బ్యాంకుల్లో భారీగా అద్దె ఖాతాలు ఉన్నట్లు ఐ4సి (ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్) గుర్తించింది. సైబర్ నేర నియంత్రణలో కీలకపాత్ర పోషిస్తున్న కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన ఈ ఏజెన్సీ 17 శాఖల్లో దాదాపు 250 ఖాతాల్లో అనుమానాస్పద లావాదేవీలు జరుగుతున్నట్లు తేల్చింది. ఈ ఖాతాలను స్తంభింపజేసింది. ఈ వివరాలను ఎన్టీఆర్ కమిషనరేట్‌కు అందజేసింది.

ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగింతతో..

పలు బ్యాంకులు వివిధ సేవలను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాయి. ఏజెన్సీ సిబ్బంది ద్వారా అద్దె ఖాతాలు తెరవగలుగుతున్నారు. తాజాగా నమోదు చేసిన కేసులో దుర్గాప్రసాద్ (ఏ4) కూడా ప్రైవేటు ఏజెన్సీ ద్వారా బ్యాంకులో విధులు నిర్వహిస్తూ అర్హతలేని వారితో ఖాతాలు తెరిపిస్తున్నా బ్యాంకు అధికారులు అనుమతిస్తున్నారు. మ్యూల్ ఎకౌంట్లు, అనుమానాస్పద లావాదేవీలపై తరచూ బ్యాంకర్లతో పోలీసులు సమావేశాలు నిర్వహిస్తున్నా పలు బ్యాంకులు దృష్టి సారించడం లేదు.

బ్యాంకు మేనేజర్ల పాత్రపై అనుమానాలు..

ఈ నెల 6న కూడా దుర్గాప్రసాద్ నిర్మల కాన్వెంట్ వద్దనున్న ఇండియన్ బ్యాంకులో ఖాతా తెరిపించడం విశేషం. సైబర్ పోలీసులు శనివారం ఇండియన్ బ్యాంకు మేనేజర్‌కు నోటీసులిచ్చారు. ఈ తరహా ఖాతాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించినా పట్టించుకోకుండా ఖాతాలు తెరుస్తున్నారని, వివరణ ఇవ్వాలని తాఖీదులో పేర్కొన్నారు. ఇప్పటికే పటమట ఉత్కర్ష్ బ్యాంకు బిజినెస్ మేనేజర్‌కు తాఖీదులు ఇచ్చారు. ఇదే బ్రాంచి మేనేజర్‌కు సోమవారం నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిసింది.

యూపీఐ ద్వారా నగదు బదిలీ

ఈ కేసులో తాజాగా అరెస్టు అయిన నిందితుడు శివ దుర్గాప్రసాద్ (ఏ4)కు ప్రధాన నిందితుడు రవికుమార్ నుంచి యూపీఐ లావాదేవీలు భారీగా జరిగినట్లు గుర్తించారు. పొదుపు, కరెంట్ ఖాతాలు తెరిచేందుకు వీలుగా డిపాజిట్ల కోసం ఫోన్‌పే ద్వారా బదిలీ చేసినట్లు తేలింది. ఖాతాలు తెరిపించడం, వాటి ద్వారా లావాదేవీల పర్యవేక్షణను రవికుమార్ చేసేవాడు. అతని సోదరుడు స్టీవెన్ (ఏ2) కార్యాలయంలో ఉండి చెన్నైలో ఉన్న సూత్రధారికి నగదు బదిలీలు, ఓటీపీల వివరాలు పంపించడం చేసేవాడు. ఖాతాలు తెరిచినందుకు కమీషన్లు కూడా యూపీఐ ద్వారా జమయ్యేవి. దుర్గాప్రసాద్‌పై గతంలో పెనమలూరు స్టేషన్‌లో క్రికెట్ బెట్టింగ్ కేసు నమోదైంది. నిందితుడిని శనివారం కోర్టులో న్యాయాధికారి ఎదుట ప్రవేశపెట్టగా 14 రోజుల రిమాండ్ విధించడంతో పోలీసులు కారాగారానికి తరలించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
ఆర్యవైశ్య కుల వధూవరులకు సువర్ణావకాశం
నేడు ఆర్యవైశ్య కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్
తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, ఆర్యవైశ్య కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (15 ఫిబ్రవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.
మరిన్ని వివరాలకు
95501 28306 & 92475 20500
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

క్రీడాకారిణుల్లో ఆత్మవిశ్వాసం పెంపునకు పోటీలు దోహదం

క్రీడాకారిణుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, అపర్ణ, వర్సిటీ వీసీ రాంజీ, రెక్టార్ బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఉష, నవీన లావణ్యలత, సిస్టర్ ఇన్నాసమ్మ, తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: పోటీలు క్రీడాకారిణుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మారిస్ స్టెల్లా కళాశాల ప్రాంగణంలో కృష్ణా వర్సిటీ ఆధ్వర్యంలో 5 రోజుల పాటు నిర్వహించే అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా నెట్‌బాల్ పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ.. పోటీల నిర్వహణ క్రీడా సంస్కృతి వృద్ధికి దోహదపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి సంపూర్ణ మద్దతు ఇస్తోందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. మహిళా ప్రపంచ కప్ క్రికెట్‌లో రాణించిన శ్రీచరణి, ఏషియన్ అథ్లెటిక్స్ పతక విజేత జ్యోతి యర్రాజి వంటి మహిళల క్రీడాకారులను సీఎం చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారని గుర్తుచేశారు. అమరావతిలో ప్రపంచ స్థాయి క్రికెట్ స్టేడియం రానుందని తెలిపారు. ప్రతి జట్టు క్రీడా స్ఫూర్తితో తలపడాలని అన్నారు. ఇప్పటికే విజయవాడలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలు జరిగాయని, రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ పోటీలకు వేదిక కానుందని వెల్లడించారు. కృష్ణా వర్సిటీ రెక్టార్ మండవ వెంకట బసవేశ్వరరావు మాట్లాడుతూ.. రాజధాని అమరావతి ప్రాంతంలో క్రీడా విశ్వవిద్యాలయం రానుందని, అందుకు విద్యా శాఖ మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఎన్.ఉష మాట్లాడుతూ.. ఇటువంటి పోటీల వల్ల మహిళా సాధికారత ప్రతిబింబిస్తుందని అన్నారు. టోర్నీ చీఫ్ రిఫరీ ఆకాష్ బత్రా మాట్లాడుతూ.. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారిణులను ఎంపిక చేస్తామని, వారంతా త్వరలో దిల్లీలో జరిగే ప్రత్యేక శిక్షణ శిబిరంలో పాల్గొంటారని తెలిపారు. కార్పొరేటర్ దేవినేని అపర్ణ మాట్లాడుతూ ప్రతి జట్టు క్రీడా స్ఫూర్తితో తలపడి టోర్నీ విజయవంతం చేయాలన్నారు. పోటీల కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్, వర్సిటీ ఉపకులపతి కూన రాంజీ, కార్యనిర్వాహక కార్యదర్శి జె.నవీన లావణ్యలత, ప్రిన్సిపల్ సిస్టర్ జి.ఇన్నాసమ్మ తదితరులు పాల్గొన్నారు. ముందుగా మంత్రి క్రీడా పతాకాన్ని ఎగురవేసి, క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కృష్ణా వర్సిటీ జట్టు సారథి మౌనిక ప్రతిజ్ఞ చేసింది. వర్సిటీ రిజిస్ట్రార్ ఎన్.ఉష నెట్‌బాల్ కోర్టులు ప్రారంభించారు.

వ్యవసాయ, సాగునీటి రంగాలకు అధిక ప్రాధాన్యం

ఆళ్ల గోపాలకృష్ణ

ఎన్టీఆర్ కలెక్టరేట్: ఏపీని కరవు రహిత రాష్ట్రంగా మార్చడమే రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ లక్ష్యంగా ఉందని సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని సమాఖ్య కార్యాలయం నుంచి శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయం, సాగునీటి రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్టు విశదమైందన్నారు. సాగునీటి రంగానికి రూ.18,224 కోట్లు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం ఎంతో ఉపయోగకరమన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ప్రత్యేకంగా రూ.6,105 కోట్లు, పనుల వేగవంతానికి పెండింగ్‌లో ఉన్న రూ.5,000 కోట్ల బిల్లులు కేంద్రం విడుదల చేయడం, పోలవరం-నల్లమలసాగర్ అనుసంధానంపై దృష్టి సారించడం అభినందనీయమన్నారు. వ్యవసాయ బడ్జెట్‌లో అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.6,600 కోట్లు కేటాయించి, 46.86 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి చేకూర్చారని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు కోసం రూ.11,000 కోట్లకు పైగా రాయితీ విడుదల చేయడం శుభపరిణామం. సీఎం చంద్రబాబు దశ, దిశ నిర్దేశంతో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడి ఆధ్వర్యంలో రానున్న మూడేళ్లలో ఏపీలో జలవనరుల రంగం మరింత అభివృద్ధి చెందడం ఖాయమని ఆళ్ల పేర్కొన్నారు.

నందిగామకు 50 పడకల ఆయుష్ వైద్యశాల మంజూరు

ఎంపీ శివనాథ్‌ను సత్కరిస్తున్న విప్ సౌమ్య, డాక్టర్ భానుప్రసాద్

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామకు 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రి మంజూరైనట్లు ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. వైద్యశాల మంజూరుకు కృషి చేసిన ఎంపీ చిన్నిని శనివారం రాత్రి నందిగామలో ప్రభుత్వ విప్ సౌమ్య, విశ్రాంత హోమియో వైద్యులు కాపా భానుప్రసాద్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్‌లు సత్కరించారు. ఇంటిగ్రేటెడ్ వైద్యశాల నిర్మాణానికి ఎంపీ ప్రత్యేక చొరవ చూపించారని విప్ తెలిపారు. గత తెదేపా ప్రభుత్వంలో 2018లోనే నందిగామలో 20 పడకల ఆయుష్ వైద్యశాల మంజూరైందన్నారు. తర్వాత వైకాపా ప్రభుత్వంలో వైద్యశాల భవన నిర్మాణ పనులు ఆగిపోయాయని చెప్పారు. లోక్‌సభలో ఎంపీ ప్రత్యేకంగా 50 పడకల ఇంటిగ్రేటెడ్ వైద్యశాల నందిగామకు ఇవ్వాలని కోరారని, ఈ మేరకు ఆమోదముద్ర వచ్చిందని, స్థల సేకరణ కూడా పూర్తి చేశామన్నారు. త్వరలో నిర్మాణ పనులు జరుగుతాయని చెప్పారు.

రాజకీయాల్లో మహిళా మోర్చా కొత్త ఒరవడి సృష్టించాలి

మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

భవానీపురం, న్యూస్‌టుడే: రాజకీయాల్లో భాజపా మహిళా మోర్చా సరికొత్త ఒరవడిని సృష్టించాలని భాజపా ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. భాజపా మహిళా మోర్చా రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశం విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగింది. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. వివిధ రంగాలకు చెందిన మహిళలు కమిటీలో ఉండడం సంతోషకరమని పేర్కొన్నారు. నిర్మలా సీతారామన్ తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం గర్వకారణమని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని ప్రవేశపెట్టడం ఒక సాహసోపేత చర్య అన్నారు. దేశానికి ఆర్థిక బలం కుటుంబ వ్యవస్థ అని వెల్లడించారు. మహిళా మోర్చా అంటే ఒక నిబద్ధత కలిగిన కార్యకర్తలను నిర్మించడానికి పనిచేయాలని తెలిపారు. క్రీడా పోటీలను నిర్వహించాలన్నారు. పార్టీ సూచించే ప్రతి కార్యక్రమంలోనూ పాల్గొనాలని సూచించారు. మహిళలు స్వయంగా టికెట్టు అడిగే స్థాయికి ఎదగాలన్నారు. మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషిధ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దయాకర్‌రెడ్డి, లక్ష్మీ ప్రసన్న, అధికార ప్రతినిధి రేఖ, ఉపాధ్యక్షులు నిర్మలా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బాలుడి మెడపై కత్తి పెట్టి దౌర్జన్యం

తండ్రి ఫోన్ నంబరు చెప్పాలని బెదిరింపు

ఇంట్లోకి పడేసిన వస్తువులు

పటమట, న్యూస్‌టుడే: గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి ప్రవేశించి 13 ఏళ్ల బాలుడి కత్తితో బెదిరించిన ఘటన శనివారం పటమట పోలీస్ స్టేషన్ పరిధి యారంవారి వీధిలో చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం.. యారంవారి వీధిలో నివాసం ఉంటున్న రాజేష్ ... జీవిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. శనివారం సెలవు కావడంతో చిన్న కుమారుడు ఇంట్లో ఉన్నాడు. శనివారం ఉదయం ఇద్దరు రాజేష్ ఇంటి వద్దకు వచ్చి తలుపు కొట్టారు. గమనించిన బాలుడు తలుపులు తీశాడు. ... 'మీ నాన్న ఫోన్ నంబరు చెప్పు' అని బెదిరించారు. ... బాలుడి మెడపై కత్తి పెట్టి ... ఇంట్లోని వస్తువులను చిందరవందర చేశారు. బాలుడు పెద్దగా కేకలు వేయడంతో ఆ ప్రాంతంలో స్నేహితుడు ... స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. బాలుడిని విచారించారు. ... సీసీ ఫుటేజీ పరిశీలిస్తున్నారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

ఆహార పదార్థాలు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

అధికారులకు సూచనలు ఇస్తున్న ఆశిష్ మెహతా

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: దక్షిణ మధ్య రైల్వే ఏడీఆర్‌ఎం ఆశిష్ మెహతా ఒక రోజు పర్యటనలో భాగంగా శనివారం విజయవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా విజయవాడ రైల్వేస్టేషన్‌లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. అన్ని ప్లాట్‌ఫాంలు తిరిగి ప్రయాణికుల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాలు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని నిర్వాహకులను హెచ్చరించారు. ప్రయాణికుల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు మౌలిక సదుపాయాల కల్పనలో రాజీపడొద్దని సూచించారు. అనంతరం రాయనపాడు వ్యాగన్ వర్క్‌షాప్‌లో తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ డీసీఎం ఎస్.శ్రీనివాస్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో రూ.ల్లో)

విజయవాడ: బ్రాయిలర్ ఫాం లిఫ్టింగ్ ధర -115 లైవ్ బర్డ్ ధర 142 డ్రెస్డ్ విత్ స్కిన్ -206 డ్రెస్డ్ స్కిన్‌లెస్ -234. అమరావతి హ్యాచరీస్ & ఫీడ్స్ వారి ధరలు [illegible] - 128, 137, 118 [illegible] - 240 [illegible] - 250.

సాంకేతిక ముసుగులో బంధాలను బలహీనపరచుకోవద్దు

మాట్లాడుతున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ మధుమూర్తి

మొగల్రాజపురం(విజయవాడ సిటీ): యువత మొబైల్‌కు బానిసై సహచరులతో సహజ సంబంధాలకు తిలోదకాలు ఇవ్వడం ఆందోళన కలిగిస్తోందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ కె.మధుమూర్తి అన్నారు. గరిష్ఠ స్థాయిలో డేటా వాడకంపై చూపిస్తున్న శ్రద్ధ, విద్య, ఉపాధిపై నిలపాలని తెలిపారు. మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ కళాశాల వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మధుమూర్తి మాట్లాడుతూ.. మానవ దృక్పథం, సాంకేతికతలో శరవేగంగా మార్పులు వస్తున్న నేపథ్యంలో నూతన పరిమాణాలకు అనుగుణంగా విద్యార్థులు ఎదగాలని అన్నారు. తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ డీన్ విజయమోహనన్ పిళ్లై మాట్లాడుతూ.. సౌర విద్యుత్తు, అణుశక్తి, మానవ వనరుల్లో భారతదేశం అగ్రగామిగా పురోగమిస్తోందని అన్నారు. కళాశాల పూర్వ విద్యార్థి, కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య ఎం.బసవేశ్వరరావు, ప్రిన్సిపల్ మేకా రమేశ్, సీహెచ్ వెంకటేశ్వర్లు, సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, కన్వీనర్ నిమ్మగడ్డ లలిత ప్రసాద్, విద్యార్థి కౌన్సిల్ అధ్యక్షురాలు సీహెచ్ నిఖిల తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

16న కెనాల్ రోడ్డులో రథోత్సవం

విద్యాధరపురం: మహాశివరాత్రి కల్యాణమహోత్సవం అనంతరం ఈనెల 16న కన్యకాపరమేశ్వరి అన్నసత్రం కమిటీ ఆధ్వర్యంలో కెనాల్ రోడ్డులో రథోత్సవం నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షుడు బచ్చు వెంకటలక్ష్మీ వరప్రసాద్ తెలిపారు. పాతబస్తీలోని కన్యకాపరమేశ్వరి సత్రంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో రథోత్సవానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. వెంకటలక్ష్మీ వరప్రసాద్ మాట్లాడుతూ.. ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానం(పాత శివాలయం), వసంత మల్లికార్జున స్వామివార్ల దేవస్థానం(బుధ్ధవారి గుడి)లో శివరాత్రి కల్యాణం పూర్తయిన మరుసటి రోజున కల్యాణమూర్తులను కెనాల్ రోడ్డులో కన్యకాపరమేశ్వరి అన్నసత్రం కమిటీకి సంబంధించిన రథం వద్దకు మేళతాళాలతో సంప్రదాయబద్ధంగా పల్లకీల్లో సంబంధిత ఆలయాల అర్చకులు అధికారులు తీసుకువస్తారన్నారు. సాయంత్రం 5.30 గంటలకు నగర పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు తొలి కొబ్బరికాయ కొట్టి ఊరేగింపును ప్రారంభిస్తారని వివరించారు. ప్రజాప్రతినిధులు, ఆలయ ఉద్యోగులు, కమిటీ సభ్యుల సమక్షంలో కల్యాణమూర్తులను అలంకరించిన రథం కెనాల్ రోడ్డు వినాయకుడి గుడి వరకు వెళ్లి తిరిగి రథం సెంటరుకు చేరడంతో రథోత్సవం ముగుస్తుందన్నారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

పారిశ్రామిక రంగంలో జిల్లాను ఆదర్శంగా ఉంచుదాం

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా పరిశ్రమల ఏర్పాటుకు సత్వర అనుమతులు జారీ చేస్తూ పారిశ్రామిక అభివృద్ధిలో జిల్లాను ఆదర్శవంతంగా నిలబెడదామని కలెక్టరు లక్ష్మీశ చెప్పారు. గుంటుపల్లి రైజ్ కేంద్రంలో శనివారం జరిగిన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ(డీఐఈపీసీ) సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. పారిశ్రామిక అనుమతులు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలు తదితరాలతో పాటు వివిధ పారిశ్రామిక చేయూత పథకాల అమలుపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగ అభివృద్ధికి చేస్తున్న కృషిలో అధికారులు భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వం అన్ని కోణాల్లో పెట్టుబడిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. జిల్లాలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులతో ఎంఎంఎస్ఎంఈ పార్కుల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. వివిధ పరిశ్రమల ఏర్పాటుకు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వస్తున్న దరఖాస్తులను నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. వివిధ పారిశ్రామిక అభివృద్ధి విధానాల కింద 21 క్లెయిమ్‌లకు రూ.1.66 కోట్లు మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలకు తాజాగా కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. జిల్లాలో పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ పథకాల అమల్లో పురోగతిని కమిటీ చర్చించింది. విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, డీఆర్‌డీఏ పీడీ నాంచారరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు
SV EXPRESS
INTERNATIONAL COURIER
USA, UK, UAE, కెనడా, ఆస్ట్రేలియా & ఇతర దేశాలకు పచ్చళ్ళు, స్వీట్స్, బట్టలు, డాక్యుమెంట్స్ మొ॥వి తక్కువ ధరలలో కొరియర్ చేయబడును.
ICL RNP
గురునానక్ నగర్, విజయవాడ
Phone : 94410 27788, 99596 46139

రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం ఛైర్మన్‌గా సుధాకర్ యాదవ్

సుధాకర్ యాదవ్‌ను అభినందిస్తున్న అధ్యక్షుడు రవికుమార్ తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం ఛైర్మన్‌గా పి.సుధాకర్ యాదవ్ (కడప) నియమితులయ్యారు. నగరంలోని ఒక హోటల్‌లో శనివారం నిర్వహించిన రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ అతన్ని నియమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారని సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు కూన రవికుమార్ (ఎమ్మెల్యే, ఆముదాలవలస) అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రానున్న రోజుల్లో పోటీల నిర్వహణ, విధివిధానాలపై చర్చ జరిగిందని సంఘం కన్వీనర్ ఎం.వెంకట రమణ తెలిపారు. రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం రిఫరీస్ బోర్డు కన్వీనర్‌గా ఏఎస్ఎస్ జగదీశ్వర్‌రెడ్డి (గుంటూరు) నియమితులయ్యారు. సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జిల్లాల సంఘాలను బలోపేతం చేయడానికి క్రీడాకారులకు అవసరమైన క్రీడా సామగ్రి అందజేస్తామని తెలిపారు. క్రీడా పోటీల క్యాలెండర్ రూపొందించి అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. రవికుమార్ మాట్లాడుతూ.. అర్హత గల రిఫరీలకు రాష్ట్ర స్థాయి పునశ్చరణ తరగతులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. క్రీడాకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర స్థాయి 'సాఫ్ట్‌బాల్ ప్రీమియర్ లీగ్' నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి పి.నరసింహారెడ్డి, వివిధ జిల్లాల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

అద్విక ట్రేడింగ్ మోసం కేసు ఐవో మార్పు

దర్యాప్తు అధికారిగా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ లతాకుమారి

ఈనాడు, అమరావతి విజయవాడ కేంద్రంగా గతేడాది వెలుగుచూసిన అద్విక ట్రేడింగ్ కంపెనీ మోసం కేసులో దర్యాప్తు అధికారి (ఐవో) మారారు. ఇప్పటి వరకు కేసు దర్యాప్తును పర్యవేక్షించిన సెంట్రల్ ఏసీపీ దామోదర్ నుంచి టాస్క్‌ఫోర్స్ ఏసీపీ లతాకుమారికి అప్పగించారు. ఈ మేరకు ఇటీవల సీపీ రాజశేఖర్‌బాబు ఉత్తర్వులిచ్చారు. దర్యాప్తును మరింత వేగవంతం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మొత్తమ్మీద ఈ కేసును క్రైమ్ డీసీపీ తిరుమలేశ్వర్‌రెడ్డి పర్యవేక్షించనున్నారు. హైదరాబాద్ సహా పలు జిల్లాల పరిధిలో దాదాపు రూ.413కోట్లు వసూలు చేసి తిరిగి చెల్లించకుండా చేతులెత్తేసిన వ్యవహారం తెలిసిందే. కోర్టులో అభియోగపత్రం దాఖలు చేసేందుకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సన్నద్ధం అవుతున్నారు.

ఈనెలాఖరు లోపు కొలిక్కి.. డిపాజిటర్లు, ఏజెంట్లు కలిపి రూ.144కోట్లు నష్టపోయినట్లు తేల్చారు. 92 మంది డిపాజిటర్లు రూ.9.47 కోట్లు పెట్టుబడులు పెట్టగా.. ఒక్కపైసా కూడా రాలేదు. నష్టపోయిన వారికి న్యాయం చేసేందుకు పోలీసులు అడుగులు వేస్తున్నారు. ఎక్కువగా లబ్ధి పొందిన వారిని పిలిచి తిరిగి ఆ మొత్తాన్ని చెల్లించాల్సిందేనని గట్టిగా చెబుతున్నారు. వీరు వారం రోజులు సమయం అడిగినట్లు తెలిసింది. ఈనెలాఖరు లోపు ఈ వ్యవహారాన్ని కొలిక్కి తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ మొత్తాన్ని జమ చేసేందుకు ఇప్పటికే ఎస్‌బీఐ పటమటలంక శాఖలో ప్రత్యేక ఖాతా తెరిచారు. దీనిని కూడా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ పేరుతో మార్చనున్నారు. ప్రధాన నిందితుడు ఆదిత్యతో పాటు మిగిలిన నిందితుల పేరిట పలు జిల్లాల్లో ఉన్న 52 ఆస్తులను పోలీసులు గుర్తించారు. వీటి మార్కెట్ విలువ రూ. 100 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలు Bisleri
వివాహాది శుభకార్యములకు అన్ని రకాల ఫంక్షన్లకు
500ml, 300ml, 250ml, 200ml
హోల్‌సేల్‌గా సప్లయి చేయబడును. డెలివరి ఫ్రీ
20L వాటర్ క్యాన్స్ డోర్ డెలివరీ చేయబడును
AVAILABLE AT OUR OUTLETS
సాయి మోక్ష ఎంటర్‌ప్రైజెస్
(ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్) విజయవాడ.
SAI MOKSHA ENTERPRISES Opposite Railway Training Institute, BRTS Road. Ph. 70756 77979
SAI MOKSHA ENTERPRISES Opposite Velagapudi Cold Storage, Ashok Nagar, Bunder Road. Ph. 93473 48485

'మెడికల్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలి'

మాట్లాడుతున్న ఈశ్వరయ్య, పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మెడికల్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన శనివారం ధర్నాచౌక్‌లో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ ప్రాథమిక నినాదాలైన విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, ఆవాసం వంటి మౌలిక వసతులను పేదవానికి దూరం చేస్తూ ఈ ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కార్పొరేట్ వైద్యరంగం మాఫియాగా మారి ప్రభుత్వాన్ని సైతం నియంత్రించి పేదలకు కనీస వైద్యం అందనివ్వకుండా అడ్డుపడుతోందని మండిపడ్డారు. మెడికల్ మాఫియా నిర్ధారించిన రేట్లకే మందుల ధరలను ముద్రించి మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకుస్తున్నారని ఆరోపించారు. ఫార్మసీ కౌన్సిల్ మాజీ ఛైర్మన్ అన్నపురెడ్డి విజయభాస్కర్ రెడ్డి, సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్, ఫార్మా మాఫియా పేట్రేగిపోతోందని విమర్శించారు. అన్ని జిల్లాల్లో సుమారు 200 వరకు ఫార్మా దుకాణాలపై ఇటీవల దాడులు నిర్వహించారని వారిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నక్క వీరభద్రరావు, బుట్టి రాయప్ప, మూలి సాంబశివరావు, తాడి పైడయ్య, పంచదార్ల దుర్గంబ, రాము, కొట్టు రమణారావు, రమణబాబు, వీరయ్య, కొడాలి ఆనందరావు, లంకా గోవింద రాజులు, ఎస్కే నజీర్, జమలయ్య, కరవాది సుబ్బారావు, యుగంధర్, గుజ్జుల వలరాజు, ఎం.సాయికుమార్, చంద్రనాయక్, ఆర్.పిచ్చయ్య, రమణమ్మ, ఇందిరా పాల్గొన్నారు.

ధర వరలు

వంకాయలు-18/22, టమాటా-13, బెండ-26, పచ్చిమిర్చి-38, కాకర-32, బీర-26/28, క్యాలీఫ్లవర్-15/20, క్యాబేజి-14, క్యారెట్-28, దొండ-42, బంగాళదుంప-21, ఉల్లిపాయలు-22, గోరుచిక్కుళ్లు-26, దోస-16/26, సొర-12/10, పొట్ల-30, అరటికాయ-7/6, చామదుంప-22, అల్లం-72, మునగ-10/8, ఆకుకూరలు(కట్ట)-2.50, కంద-36, బీట్‌రూట్-24, కీరదోస-44, బీన్స్-52/56, క్యాప్సికమ్-60, చింతకాయలు-65, నిమ్మ(డజను)-24/30, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/22(నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈధరలు(కిలో రూ.ల్లో) వర్తిస్తాయి. **- న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు**

Happy Maha Shivaratri
A School Like No Other!
Little Brains
BEST BRAINS
GIVE YOUR CHILD A TRULY STRESS-FREE LEARNING EXPERIENCE!
ADMISSIONS ARE IN PROGRESS FOR 2026-27
Limited to 20 students per class
Fully air-conditioned classrooms
Individual attention for every child
Exclusive PCMB, IIT & NEET foundation batches
Two expert teachers assigned for every subject
Nursery, LKG, UKG – limited to just 12 children per group
Dedicated coaching for Olympiad examinations
Special support for slow learners
www.littlebrains.org
Siddhartha Nagar, 6th Lane, Vijayawada-10
0866 2491525, 9515 111 525

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1
ఈ ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT NO.17/EE-1/2025-26, Dt: 13-02-2026
[illegible] Benches [illegible] For Main Temple [illegible] Flamed Granite [illegible] Iron Scaffolding [illegible]
https://tender.apeprocurement.gov.in [illegible] Endowments Department [illegible] 0.16-02-2026 [illegible] 12.00 [illegible] 6.23-02-2026 [illegible] 11.00 [illegible] 0866-2423800 [illegible]
https://kanakadurgamma.org [illegible]

తిరువూరు

• తిరువూరు • మైలవరం

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమావేశం

అధ్యాపకులతో పూర్వ విద్యార్థుల బృందం

మైలవరం: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమావేశం ఉత్సాహంగా సాగింది. అలుమ్ని పేరిట నిర్వహించిన కార్యక్రమంలో పలు సంవత్సరాల్లో చదువుకున్న విద్యార్థులంతా కలిసి పలు అంశాలను చర్చించుకున్నారు. కార్యక్రమంలో కళాశాల కో-ఫౌండర్ జయప్రకాశరెడ్డి, ఛైర్మన్ ప్రసాదరెడ్డి పాల్గొని పూర్వ విద్యార్థులు, తోటి విద్యార్థులకు సహకరించాలని కోరారు.

గర్భిణులకు ఉచిత వైద్య శిబిరం రేపు

జి.కొండూరు, న్యూస్‌టుడే : అనురాగ్ హెల్త్ కేర్, వాసన సీతారావమ్మ అంజయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జి.కొండూరు పంచాయతీ కార్యాలయంలో గర్భిణులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ వాసన నాగమల్లేశ్వరరావు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చెవుటూరు బైపాస్‌లో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై సతీష్ కుమార్

శిరస్త్రాణంతో ప్రాణానికి రక్షణ

జి.కొండూరు, న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని జి.కొండూరు ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు. చెవుటూరు బైపాస్ సమీపంలో ఆయన శనివారం ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణంతో ప్రాణాలకు రక్షణ కల్పించుకోవచ్చని అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని సూచించారు. పలువురు సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందన: తిరువూరు 11వ వార్డులో చెత్త పేరుకుందని స్థానికుడు సిరాజుద్దీన్ 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా అధికారులకు తెలిపారు. మున్సిపల్ శానిటరీ అధికారి స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి వాటిని తీయించారు. ★ తిరువూరు 7వ వార్డులోని రోడ్లపై చెత్త అలాగే ఉంటుందని స్థానికుడు ప్రదీప్ సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన శానిటరీ అధికారి విజయ్ కుమార్ పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి శుభ్రం చేయించారు.★ తిరువూరు 19వ వార్డులోని డ్రైయిన్లలో మురుగు నిలిచి దోమలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికుడు ఆదినారాయణ 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా అధికారులకు తెలిపారు. స్పందించిన మున్సిపల్ శానిటరీ అధికారి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి దోమల మందు పిచికారీ చేయించి సమస్య పరిష్కరించారు. - **న్యూస్‌టుడే, తిరువూరు** ★ వెలగలేరు పోస్టాఫీసు సమీపంలో పంచాయతీ బోరు మరమ్మతులకు గురై నీటికి అవస్థలు పడుతున్నామని స్థానికులు పంచాయతీ కార్యదర్శి సరోజకు తెలిపారు. స్పందించిన ఆమె బోరుకు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు.- **జి.కొండూరు**

అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీకి కృష్ణా జట్టు

విజయవాడ (క్రీడలు): గుంటూరు జిల్లాలో ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు జరిగే ఏసీఏ సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల అండర్-12 క్రికెట్ టోర్నీలో తలపడే కృష్ణా జట్టును ఉమ్మడి కృష్ణా జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎం.రవీంద్రచౌదరి శనివారం ప్రకటించారు. వి.దేవ్ సాత్విక్ (కెప్టెన్), కేడీ నిఖిలేష్ (వికెట్ కీపర్), వీఎల్ఎన్ సుబ్రహ్మణ్యం, కేఆర్ ఎస్ఎస్‌వీ జైరామ్, సీహెచ్ వెంకట కార్తికేయ, పి.చంద్ర చిత్రాన్, వి.పవన్‌కుమార్, ఆర్.దేవన్ రుషి, ఎస్.జ్ఞాన్ కృష్ణ, ఎ.జాయ్ జోయెల్, ఎస్‌కే ఫదిల్, జె.రిషిత్ రాయ్, వి.నాగ వెంకటేష్, కె.షణ్ముఖ్ చౌదరి, టి.ఆర్యన్‌కుమార్, ఆర్.ధన దీప్, స్టాండ్ బైగా జి.జస్విన్, పి.అభిజిత్, టి.ప్రతీక్ నారాయణ, టి.లిఖిత్ ప్రేమ్, కె.ప్రజ్వల్ జట్టులో చోటు దక్కించుకున్నారు. ఎస్.రామ్‌కుమార్ కోచ్‌గా నియమితులయ్యారు.

తాగునీటి ఎద్దడి నివారణకు.. క్రాష్

ఇబ్రహీంపట్నం గ్రామీణం, ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు క్రాష్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి చేపట్టిన ఈ కార్యక్రమం మార్చి 15వ తేదీ వరకు సాగనుంది. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని చేతి పంపులు, రక్షిత తాగునీటి పథకాలను పరిశీలించి ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించి వినియోగంలోకి తీసుకురానున్నారు. గ్రామాల్లో ప్రజల దాహం తీర్చేందుకు చేతి పంపులే(బోర్లు) కీలకం. అధిక శాతం గ్రామాల్లో తాగునీటి పైపులు మరమ్మతులకు గురవుతుండడంతో రోజుల తరబడి సరఫరా నిలిచిపోతుంది. ఈ క్రమంలో ప్రజలు వాడుక నీటి కోసం స్థానికంగా ఉండే చేతి పంపులపైనే ఆధారపడుతున్నారు. దీంతో వినియోగ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏటా వేసవికి సన్నద్ధత క్రమంలో ముందస్తుగా మరమ్మతులు చేస్తున్నారు.

నిధుల కేటాయింపు.. క్రాష్ కార్యక్రమం కింద బోర్ల మరమ్మతులకు అవసరమైన సామగ్రిని కొనుగోలు చేసేందుకు మండల పరిషత్తు, గ్రామ పంచాయతీలు నిధులు కేటాయించనున్నాయి. ఇటీవల మండల పరిషత్తుతో పాటు గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయి. ఇందులోని టైడ్ విభాగంలో 15 శాతం నిధులను తాగునీటి అవసరాలకు కేటాయించనున్నారు. వీటితో బోర్ల మరమ్మతులకు అవసరమైన గొట్టాలు, తదితర విడిభాగాలను కొనుగోలు చేయనున్నారు.

అవసరమైన వాటిని గుర్తించి.. ఇబ్రహీంపట్నం మండలంలోని పది గ్రామాల్లో 147 బోర్లు, తాగునీటి పథకాలకు సంబంధించిన 19 ఓహెచ్ఆర్‌లు, నాలుగు జీఎల్ఎస్ఆర్‌లతో పాటు మూడు డైరెక్ట్ పంపింగ్ పథకాలున్నాయి. వీటిని అధికారులు, సిబ్బంది పరిశీలించి మరమ్మతులు అవసరమైన వాటిని గుర్తించనున్నారు. వేసవిలో విద్యుత్తు సమస్యతో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు తెదేపా హయాంలో పది సోలార్ తాగునీటి పథకాలు ఏర్పాటు చేశారు. ఇవి ప్రస్తుతం వివిధ కారణాలతో పని చేయడం లేదు. వీటిని కూడా పరిశీలించి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. కాచవరం ఇందిరమ్మ కాలనీలో గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలోని మినరల్ వాటర్ ప్లాంటు పని చేయడం లేదు. దీని పరిశీలించి అవసరమైన రిపేర్లు చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

కాచవరంలో చేతి పంపు సామర్థ్యం పరిశీలిస్తున్న ఏఈ సునీత

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

కార్యక్రమంలో తెదేపా నాయకులు

మైలవరం : మండలంలోని గణపవరంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఎం.శివన్నారాయణకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఎల్‌వోసీని ఆ గ్రామ తెదేపా నాయకులు శనివారం అందజేశారు. రూ.1,04,152 సాయం స్థానిక శాసన సభ్యుడు వసంత కృష్ణప్రసాద్ సిఫారసు మేరకు మంజూరైనట్లు వారు చెప్పారు. గోపాలస్వామి, బాబు, రమణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, అంబేడ్కర్ పాల్గొన్నారు.

మైలవరం శాసన సభ్యుడు వసంత కృష్ణప్రసాద్ కుటుంబ సభ్యులతో మంత్రి లోకేశ్

తిరువూరు ఎమ్మెల్యే శ్రీనివాసరావు సతీమణి మాధవికి బహుమతి ఇస్తున్న మంత్రి లోకేశ్

ఆత్మీయ పలకరింపునకు హాజరైన ఎమ్మెల్యేలు

మైలవరం, గంపలగూడెం, విస్సన్నపేట, న్యూస్‌టుడే : మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల శాసన సభ్యులు, లోకసభ సభ్యులతో శనివారం మధ్యాహ్నం ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. దీనికి తిరువూరు, మైలవరం నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కొలికపూడి శ్రీనివాసరావు, వసంత కృష్ణప్రసాద్ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. మంత్రి లోకేశ్‌ను కలిసి మాట్లాడి ఆయనతో పాటు భోజనం చేశారు.

ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలనేదే లక్ష్యం

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం గ్రామీణం): ఆహార ఉత్పత్తుల వ్యాపారం మంచి లాభదాయమని, అయితే ఉత్పత్తులను నాణ్యతతో అందించినప్పుడే వినియోగదారుల ఆదరణ ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. శనివారం గుంటుపల్లి రైజ్ కేంద్రంలో మహిళల కోసం కూలెక్స్ ఇండస్ట్రీస్ సంస్థ నిర్వహించిన ప్రత్యేక జాగృతి వర్క్‌షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో ఉపాధి, సూక్ష్మ, చిన్న పారిశ్రామిక రంగాల్లో ముందుకు తీసుకువెళ్లే లక్ష్యంతో ఈ వర్క్‌షాపును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని, ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని సూచించారు. పీఎంఈజీపీ వంటి పథకాలతో పాటు వివిధ రుణ సదుపాయాలు, సబ్సిడీలు, శిక్షణ కార్యక్రమాలు, మార్కెటింగ్ మద్దతు పథకాలను జిల్లా పారిశ్రామిక అధికారులు వివరించారు. ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, ఆర్డీవో చైతన్య, డైరెక్టర్ ఇండస్ట్రీస్ యాజమానులు రాధాకృష్ణ ప్రమోద్, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

హిందీ పరీక్షలు ప్రారంభం

విస్సన్నపేట, న్యూస్‌టుడే : దక్షిణ భారత హిందీ ప్రచార సభ వారి ప్రవేశిక, విశారద, ప్రవీణ పరీక్షలు తిరువూరు పట్టణం సర్వోదయ పాఠశాలలో శనివారం ప్రారంభమయ్యాయి. తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, ఎ.కొండూరు మండలాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలు ఆదివారం కూడా జరుగుతాయని పరీక్ష సూపరింటెండెంట్ వై.వీ.రమణమూర్తి తెలిపారు.

నిరాహార దీక్షకు సంఘీభావం

విస్సన్నపేట, న్యూస్‌టుడే : తిరువూరు ప్రభుత్వ వైద్యశాలలో శాశ్వతంగా సూపరింటెండెంట్‌ను నియమించాలని సామాజిక కార్యకర్తలు కొల్లి అశోక్, పమ్మి రామారావు చేస్తున్న నిరాహార దీక్ష శిబిరం వద్ద సీపీఎం తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కే.నాగుల్ మీరా, సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ వెళ్లి సంఘీభావం తెలిపారు. పలువురు వైద్యులను నియమించాలని, కాలం చెల్లిన ఎక్స్‌రే యంత్రాన్ని తీసేసి ఆధునాతనమైన పరికరాలను అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

మత్తు పదార్థాల వినియోగంతో అనర్థాలు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : మండలంలోని చీమలపాడులో పోలీసు శాఖ అధికారుల ఆధ్వర్యంలో శనివారం డ్రగ్స్‌పై దండయాత్ర ప్రదర్శన నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేస్తున్న మహిళా పోలీసుల బృందానికి రామచంద్రాపురంలో ఘన స్వాగతం పలికారు. చీమలపాడు గ్రామ పొలిమేరలో పోలీసులు, గ్రామస్థులు, విద్యార్థులు పూలు చల్లుతూ, హారతులు ఇస్తూ ఆహ్వానించారు. డప్పు వాయిద్యాలు, కోలాట భజనలు, గిరిజన మహిళలు సాంప్రదాయ వస్త్రధారణతో నృత్యాలు చేస్తూ ప్రదర్శనలో పాల్గొన్నారు. తదుపరి కృష్ణాచైతన్య పాఠశాల గురుకుల విద్యాలయంలో మత్తు పదార్థాల అనర్థాలు, ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న డ్రగ్స్‌పై దండయాత్ర కార్యక్రమం శనివారం నాటికి 19వ రోజుకు చేరిందని, మొత్తం 510 కి.మీ దూరాన్ని బృందం పర్యటించాల్సి ఉండగా ఇప్పటి వరకు 300 కి.మీ పూర్తయిందని అధికారులు తెలిపారు. ఏసీపీ ప్రసాదరావు, సీఐ గిరిబాబు, ఎస్సై మహాలక్ష్మణుడు, ఎంఈవో కేశవరావు, స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సైకిల్ యాత్ర చేస్తున్న మహిళా పోలీసులకు స్వాగతం పలుకుతున్న పోలీసు అధికారులు, గ్రామస్థులు

సందడిగా హెచ్‌సీఎల్ క్రీడా జట్ల ఎంపికలు

విజయవాడ (క్రీడలు): పటమట కేసీపీ జడ్పీహెచ్ స్కూల్లో శనివారం హెచ్‌సీఎల్, హీల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి క్రీడా జట్ల ఎంపిక పోటీల్లో సుమారు 650 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలను రాష్ట్ర సమగ్ర శిక్షా ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు ప్రారంభించారు. హీల్ సీఈవో కె.అజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. డీవైఈవో డి.సాంబశివరావు జాతీయ పతాకాన్ని, గన్నవరంలోని హెచ్‌సీఎల్ సీఎస్ఆర్ ఇన్‌ఛార్జి బి.శ్రీనివాసులు హెచ్‌సీఎల్ జెండా, ప్రధానోపాధ్యాయుడు వీవీఎన్ సత్యనారాయణ హీల్ జెండా ఆవిష్కరించారు. హెచ్‌సీఎల్ స్పోర్ట్స్ ఫర్ ఛేంజ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందరరావు, శాప్ విశ్రాంత డీఎస్‌డీవో బి.సుధాకర్, కృష్ణా జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య పరిపాలన కార్యదర్శి ఎం.అరుణ పర్యవేక్షించారు.

'కార్మిక వర్గానికి ప్రాధాన్యత లేని బడ్జెట్'

గొల్లపూడి, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో కార్మిక వర్గానికి ప్రాధాన్యత లేదని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు.

డాక్యుమెంట్ పోయినది
వేముల వెంకటేశ్వరరావు, S/o. సత్యనారాయణ, పెదకొమిర (గ్రామము), గంపలగూడెం (మం), NTR జిల్లా [illegible] సంబంధించిన 1977/2002 నెంబరు గల దూము వాణికి సంబంధించిన డాక్యుమెంట్‌ను నేను వేముల వెంకటేశ్వరరావు (బాలయ్య) ది. 21-01-2026న పెదకొమిర గ్రామము నుండి గంపలగూడెం బైక్‌పై వస్తుండగా మార్గమధ్యలో పోయినది. దొరికిన వారు క్రింది నెంబరుకు తెలియజేయగలరు.
✆ 94413 70434

శివరాత్రి ఉత్సవాల బందోబస్తు పరిశీలన

మైలవరం, న్యూస్‌టుడే : మహాశివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని వెల్వాడంలో బాలకోటేశ్వర స్వామి ఆలయంలో మూడ్రోజుల పాటు నిర్వహించే శివరాత్రి ఉత్సవాల బందోబస్తు ఏర్పాట్లను పోలీసు ఉన్నతాధికారులు శనివారం పరిశీలించారు. రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ, సీఐ చంద్రశేఖర్, ఎస్సై సుధాకర్ ఆలయం ప్రాంగణం, కోనేరు, స్టాళ్ల ఏర్పాటు స్థలం, ఇతర కార్యక్రమాలను నిర్వహించే ప్రాంతాలను చూసి పలు సూచనలు చేశారు.

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద భక్తుల పుణ్యస్నానాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇన్‌ఛార్జి కమిషనర్ వెంకటరత్నం తెలిపారు. ఘాట్ల శుభ్రత చర్యలను ఛైర్మన్ చిట్టిబాబుతో కలిసి ఆయన శనివారం పర్యవేక్షించారు. ఏసీపీ దుర్గారావు ఆధ్వర్యంలో వేకువజాము నుంచే పోలీసుల పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విస్సన్నపేట, న్యూస్‌టుడే : మల్లయ్య స్వామి తిరునాళ్లకు సర్వం సిద్ధమైందని తిరువూరు సీఐ గిరిబాబు, ఎస్సై యం.అర్జున్ రాజు తెలిపారు. అనంతరం సీఐ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు, సిబ్బంది, వాలంటీర్లతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఉత్సవ కమిటీ, ట్రస్ట్ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : ఘాట్ వద్ద కమిషనర్ వెంకటరత్నం, ఛైర్మన్ చిట్టిబాబు తదితరులు

కొండపర్వ : పోలీసులు, వాలంటీర్లకు సూచనలిస్తున్న సీఐ గిరిబాబు

ఇబ్రహీంపట్నం : సీపీఐ, ఏఐటీయూసీ నాయకుల ఆందోళన

తిరువూరులో నినాదాలు చేస్తూ...

మెడికల్ మాఫియాపై చర్యలు తీసుకోవాలి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మెడికల్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు అన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మెడికల్, ఫార్మా దోపిడీలపై ఆందోళన కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నంలో శనివారం నిర్వహించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బుడ్డి రమేష్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు దుర్గా కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

విస్సన్నపేట గాంధీ బొమ్మ సెంటర్ వద్ద..

విస్సన్నపేట. న్యూస్‌టుడే : విస్సన్నపేట గాంధీ బొమ్మ సెంటర్, తిరువూరులో సీపీఐ శ్రేణులు ధర్నా చేపట్టారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

గోసవీడులో విద్యుత్తు దీపాలతో అలంకరణ

జి.కొండూరులో ముస్తాబైన శివాలయం

మహాశివరాత్రికి శివాలయాలు సిద్ధం

మైలవరం, న్యూస్‌టుడే : మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని శివాలయాల్లో ఉత్సవాల నిర్వహణకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రధానంగా వెల్వాడంలోని బాలకోటేశ్వరస్వామి ఆలయంలో జరిగే వేడుకలకు వేలాది మంది ప్రజలు హాజరుకానున్నారు.

జి.కొండూరు, న్యూస్‌టుడే : స్థానిక పార్వతీ సమేత అమృత లింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఆలయ నిర్వాహకులు ముస్తాబు చేశారు. ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని శివాలయాలను కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో విద్యుత్తు దీపాలతో అలంకరించారు. కొత్తపల్లి సమీప గోపాల స్వామి మడుగులో పుణ్యస్నానాలు చేసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని భావిస్తూ ఏర్పాట్లు చేస్తున్నారు.

గోపాలస్వామి మడుగు వద్ద వాగు దాటేందుకు ఏర్పాటు చేసిన ట్రాక్టర్లు

వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం నేడు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : స్థానిక శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీగోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

భక్తులకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : తిరువూరు ఆర్టీసీ డిపో నుంచి శైవ క్షేత్రములైన గుట్టపాడు, నీలాద్రి దేవాలయాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజరు ఎ.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం వేకువజాము నుంచి ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు తిరువూరు బస్టాండ్ నుంచి బయలుదేరుతుందని ఆయన చెప్పారు.

తెదేపాను బలోపేతం చేయండి

విస్సన్నపేట, న్యూస్‌టుడే : విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాథ్(చిన్ని)ని ఆయన కార్యాలయంలో తెదేపా విస్సన్నపేట మండల నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలు గురించి ఎంపీతో చర్చించారు. తిరువూరు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎంపీ వారికి సూచించారు. పార్టీ జిల్లా నాయకుడు నెక్కలపు శ్రీనివాసరావు(డాబా శ్రీను), పార్టీ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి ఆకుల రాధాకృష్ణ, మండల కార్యదర్శి ఆకుల సత్యనారాయణ, పలగాని మాధవరావు, పలగాని వెంకటేశ్వరరావు, జయలక్ష్మి పాల్గొన్నారు.

తిరునాళ్ల రహదారి ప్రారంభం

రిబ్బను కత్తిరిస్తున్న సుధాకరరావు, జయప్రకాశరెడ్డి

మైలవరం, న్యూస్‌టుడే : మండలంలోని వెల్వాడంలో నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు వెళ్లేందుకు భక్తుల సౌకర్యార్థం ప్రవాస భారతీయుడు లకిరెడ్డి పుల్లారెడ్డి వితరణతో అభివృద్ధి చేసిన రహదారిని లకిరెడ్డి సోదరులు జయప్రకాశరెడ్డి, వెంకటేశ్వరరావు, ప్రసాదరెడ్డిలతో కలిసి తెదేపా రాష్ట్ర నాయకుడు కోమటి సుధాకరరావు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో పుల్లారెడ్డి, శ్రీను, రాజారెడ్డి, కోటారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగులకు దుస్తుల పంపిణీ

మైలవరం, న్యూస్‌టుడే : ఆరాధ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక స్ప్రింగ్స్ ప్రత్యేక పిల్లల పాఠశాలలోని చిన్నారులకు నూతన దుస్తులు, భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో రవి తేజ, వందనా దాస్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

చదువులో పోటీతత్వం అవసరం

ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : విద్యార్థులు చదువులో పోటీతత్వం కలిగి ఉండాలని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. కొండపల్లిలో శనివారం నిర్వహించిన ఓ పాఠశాల వార్షికోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులందరూ తమ ముందు ఉన్న లక్ష్యాన్ని సాధించేందుకు మాత్రమే ఆసక్తి కలిగి ఉండాలని చెప్పారు. సామాజిక, కుటుంబ తదితర విషయాలను పక్కన పెట్టి విద్య, క్రీడలకు చోటు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కిశోర్, చైతన్య, హరిణి, లక్ష్మణ్, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

గొల్లపూడి, న్యూస్‌టుడే : విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి సూచించారు. రాయనపాడులోని సెయింట్ పాల్స్ పాఠశాల సిల్వర్ జూబ్లీ వేడుకలను శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ పట్టుదలతో చదివితే ఉన్నత స్థానానికి చేరవచ్చని తెలిపారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత సెయింట్ పాల్స్ పాఠశాల యాజమాన్యానికే దక్కుతుందని చెప్పారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఏపీ గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజినీరు విజయ్ కుమార్, ప్రిన్సిపల్ లంక భూషణ కుమారి, నిర్వాహకులు లంకా కరుణాకరదాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న ఉండవల్లి శ్రీదేవి తదితరులు

(c) eenadu

నందిగామ

•నందిగామ •జగ్గయ్యపేట

పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

దక్షిణభారత హిందీ ప్రచార సభ పరీక్షలు ప్రారంభం

నందిగామ గ్రామీణం: నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం దక్షిణభారత హిందీ ప్రచార సభ పరీక్షలు ప్రారంభించారు. ప్రవేశిక పరీక్షకు 64 మంది, విశారద పరీక్షకు 24 మంది, ప్రవీణ పరీక్షకు 29 మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షా కేంద్రం సీఎస్ పి.విజయలక్ష్మి, డీవో కిరణ్‌కుమార్ తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళ నిర్వహించిన ఈ పరీక్షలకు నందిగామ, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట, విజయవాడ తదితర ప్రాంతాల విద్యార్థులు హాజరయ్యారు.

వారబందీ పద్ధతితో మునేరు కాలువకు సాగునీరు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మునేరు కాలువ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో వారబందీ పద్ధతితో సరఫరా చేస్తున్నట్లు పొలంపల్లి మునేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పొన్నం బాలాజీ తెలిపారు. శనివారం పెనుగంచిప్రోలు, నందిగామ మండలాల పరిధిలో మునేరు కాలువ సాగునీరు సరఫరాను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఆయకట్టు దిగువలో మిర్చి, మొక్కజొన్న పంటలున్నాయన్నారు. పల్లగిరి, కమ్మవారిపాలెం, రాఘవాపురం గ్రామం వరకు సాగునీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రుద్రవరం, సోమవరం గ్రామాల పరిధిలో మొక్కజొన్నకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఒక వారం గుమ్మడిదురు వరకు రెండోవారం చివరి భూములకు సరఫరా చేస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్ల వైకాపా పాలన నిర్లక్ష్యం వల్ల మునేరు కాలువ పిచ్చి, కరకంప చెట్లతో అడవిలా మారిందన్నారు. త్వరలో కాలువ అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.

విద్యాభివృద్ధికి ప్రాధాన్యం

నందిగామ గ్రామీణం, నందిగామ, న్యూస్‌టుడే:

శనివారం విడుదలైన రాష్ట్ర బడ్జెట్‌పై పలువురు వారి అభిప్రాయాలు తెలిపారిలా..

రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదులు - కాపా భానుప్రసాద్, విశ్రాంత సీనియర్ హోమియో వైద్యాధికారి

రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో బలమైన పునాదులు వేసింది. స్వర్ణాంధ్రను స్వర్ణమయం చేసేందుకు రోడ్‌మ్యాప్ వేసింది. సంస్కరణల దీపాన్ని వెలిగించింది. వైద్యారోగ్యశాఖకు రూ.19,306 కోట్లు, ఎన్టీఆర్ వైద్యసేవలకు రూ.4 వేల కోట్లు, ఆయుష్‌కు రూ.400 కోట్లు కేటాయించడం హర్షణీయం. ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేశారు. అమరావతిపై ఉన్న భ్రమలను తొలగించి అజరామరం చేసింది.

ఉపాధ్యాయ.. ఉద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వాలి - ఎం.వెంకటేశ్వరరావు, యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు

కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేసింది. ఈ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసే ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమాన్ని విస్మరించారు. గత ప్రభుత్వం 12వ పీఆర్సీ కమిటీని నియమించి పోతే ఈ ప్రభుత్వం రద్దుచేసింది. 2023 జులై నుంచి అమలులోకి రావాల్సిన పీఆర్సీ ఇప్పటికి 30 నెలలు గడిచినా బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. గత పీఆర్సీ బకాయిల గురించి, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల గ్రాట్యుటీ చెల్లింపుల గురించి బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం ఉద్యోగులను నిరాశ పరిచింది.

పాఠశాల విద్యకు అత్యధిక నిధులు - బత్తిన అరుణకిశోర్, రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు

విద్యాభివృద్ధికి బడ్జెట్‌లో పాఠశాల విద్యకు రూ. 32,308 కోట్లు కేటాయించారు. మన బడి-మన భవిష్యత్తుకు రూ.1500 కోట్లు కేటాయించటం సంతోషం. గత ప్రభుత్వంలో నిధులు కేటాయించకపోవడం వల్ల సగంలో ఆగిపోయిన పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులు తిరిగి ప్రారంభం కానున్నాయి. యువత భవిష్యత్తు కోసం స్కిల్ డెవలప్‌మెంట్‌కు రూ.1232 కోట్లు కేటాయించారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించారు.

ఆత్మీయ సమావేశం.. ఆనంద పరవశం

నందిగామ, న్యూస్‌టుడే: మంత్రి లోకేశ్‌తో నందిగామ, జగ్గయ్యపేట ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరాం తాతయ్య, కుటుంబసభ్యులు ఆత్మీయ సమావేశం కనులవిందుగా సాగింది. ఉండవల్లిలోని మంత్రి నివాసంలో శనివారం విజయవాడ, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వారి కుటుంబసభ్యులతో లోకేశ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలు, కుటుంబ సభ్యులతో లోకేశ్ సరదాగా గడిపారు. అనంతరం అందరూ కలిసి భోజనాలు చేశారు.

మంత్రి లోకేశ్‌తో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కుటుంబ సభ్యులు

మంత్రి లోకేశ్‌కు వేంకటేశ్వరస్వామి ప్రతిమ ఇస్తున్న విప్ సౌమ్య, సోదరి శాంతి, కుమారుడు

జోరుగా నిషేధిత లాటరీ టిక్కెట్ల విక్రయం

నందిగామ, న్యూస్‌టుడే: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో లాటరీ టిక్కెట్లను దశాబ్దాల కిందటే నిషేధించారు. అయినా ఇప్పటికీ నిషేధిత లాటరీ టిక్కెట్ల వ్యాపారం జోరుగా జరుగుతోంది. ఈ అక్రమ వ్యాపారంతో నందిగామ, కంచికచర్ల ప్రాంతాల్లో రోజూ రూ.లక్షల్లో డబ్బులు చేతులు మారుతున్నాయి. లాభసాటిగా ఉండటంతో కొందరు వ్యక్తులు దీన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్నా పోలీసులు పట్టించుకోకపోవడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

★ విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి పక్కనున్న నందిగామ, కంచికచర్లలో ఎక్కువ శాతం రైతులు, రైతు కూలీలే ఉన్నారు. వారితో పాటు పలు పరిశ్రమలకు చెందిన కార్మికులు, చిరు ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఆయా కార్మికులు లాటరీ టిక్కెట్లు కొంటే ఒక్క రోజులో లక్షాధికారులు కావచ్చనే ఆశ చూపిస్తున్నారు. దీనివల్ల రోజంతా కష్టపడిన సొమ్ము అక్రమార్కుల ఆదాయ వనరుగా

రూ.లక్షల్లో అక్రమ వ్యాపారం

మారుతోంది. లాటరీ తగిలిన వ్యక్తికి మొత్తం డబ్బులు ఇవ్వకుండా కమీషన్ల పేరుతో సగం కూడా ఇవ్వట్లేదని సమాచారం.

నంబర్లు చూపించి వసూళ్లు..

లాటరీ టిక్కెట్టు అనగానే అది చేతికి ఇస్తారనుకుంటే పొరపాటే. ఆన్‌లైన్‌లో టిక్కెట్టు నంబర్లు తీసుకుని వాటినే చూపించి విక్రయిస్తారు. ఎక్కడా టిక్కెట్లు కనిపించవు. ఇతర ప్రాంతాలకు చెందిన లాటరీ సంస్థల టిక్కెట్లను ఆన్‌లైన్‌లో తీసుకుంటారు. వీటిని కొందరు వ్యక్తులు బడ్డీకొట్లు, హోటళ్లు, కిరాణా దుకాణాల వ్యాపారులకు ఇచ్చి విక్రయిస్తున్నారు. అనంతరం టిక్కెట్ల సొమ్ము ప్రధాన వ్యక్తికి చేరుతుంది. ఇలా రోజూ రూ.లక్షల్లో అక్రమ వ్యాపారం జరుగుతుంది. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

41 మంది విద్యార్థులకు ఉద్యోగాలు

పరిటాల(కంచికచర్ల), న్యూస్‌టుడే: అమ్రిత సాయి కళాశాలలో శనివారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో 41 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు ప్రిన్సిపల్ డా.ఎం.శశిధర్ తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభినందించారు.

శివాలయానికి ఇత్తడి నంది విగ్రహం, వాహనం వితరణ

నంది వాహనాన్ని అందిస్తున్న దాత విజయకుమార్ తదితరులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని చందాపురానికి చెందిన కనగాల విజయకుమార్ రూ.1.20 లక్షల విలువైన ఇత్తడి నంది విగ్రహం, వాహనాన్ని శివాలయానికి శనివారం వితరణగా అందజేశారు. చందర్లపాడు మండలం గుడిమెట్ల కొండపై ఉన్న అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయ (శివాలయం) అర్చకుడు అత్తలూరి ఉమామహేశ్వరశర్మ కోరిక మేరకు ఇత్తడితో తయారు చేసిన నంది విగ్రహం, టేకు కలపతో వాహనం తయారుచేసి ఇచ్చారు.

బాధిత రైతులకు న్యాయం చేయండి

కంచికచర్ల, న్యూస్‌టుడే: తమ జీవనాధారమైన వ్యవసాయ భూములను ఔటర్ రింగు రోడ్డు(ఓఆర్ఆర్)లో కోల్పోతున్నామని, తమ పట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించి న్యాయం చేయాలని కంచికచర్ల, వీరులపాడు మండలాలకు చెందిన ఓఆర్ఆర్ బాధిత రైతులు ఎంపీ కేశినేని శివనాథ్‌ను కోరారు. విజయవాడ ఎంపీ కార్యాలయంలో శనివారం ఆయన్ను కలిసిన రైతులు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. తమ భూములకు బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ భూముల్లో తీసుకున్న సాగు రుణాలను మాఫీ చేయాలన్నారు. రైతుల సమస్యలను విన్న ఎంపీ శివనాథ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. త్వరలో సంబంధిత అధికారులు, రైతులతో ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను వారికి వివరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

ఎంపీ శివనాథ్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతులు

అంగన్‌వాడీ కేంద్రంలో ఆయుర్వేద పరీక్షలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండల పరిధి కొణకంచిలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి కె.వాణి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మందులు పంపిణీ చేస్తున్న వైద్యాధికారిణి కె.వాణి

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పావన కృష్ణానది తీరంలో వెలసిన శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నిత్యాన్నదానానికి శనివారం దాతలు విరాళం అందించారు. తిరువూరు మండలం రాజుగుడెంకు చెందిన కొమ్మినేని పుల్లారావు.. మౌనిష్ పేరుమీద రూ.లక్ష విరాళంగా అందించారు. ఆలయ అర్చకులు దాతలకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి కానూరి సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అధికారులకు విరాళం అందిస్తున్న దాతలు

కంపచెట్ల తొలగింపు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మాగల్లు-సోమవరం ఆర్‌అండ్‌బీ రోడ్డు వెంట కంపచెట్లు తొలగింపు పనులను మాగల్లు సర్పంచి అద్దంకి సూరపల్లి అప్పారావు శనివారం ప్రారంభించారు. మాగల్లు నుంచి మునేటి పెద్దకాలువ వరకు రహదారికి ఇరువైపులా కంపచెట్లు దట్టంగా పెరిగాయి. దాములూరు శివారు కూడలి సంగమేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి తిరునాళ్లకు వెళ్లే భక్తులకు అసౌకర్యం కలగకుండా జేసీబీతో కంపను తొలగించారు.

'శివరూపం నా తత్వం' పుస్తకావిష్కరణ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులోని స్వామి పుల్లయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మున్నా సత్యనారాయణ రచించిన 'శివరూపం నా తత్వం' పుస్తకాన్ని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆవిష్కరించారు. శనివారం పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థినులు అసెంబ్లీ సమావేశాలు ప్రత్యక్షంగా వీక్షించేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయులను ఎమ్మెల్యే కలిసి అభినందించారు. అసెంబ్లీ సమావేశం అనంతరం ఉపాధ్యాయుడు సత్యనారాయణ రచించిన పుస్తకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. శివరాత్రి ముందు పుస్తకాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. విద్యా దాత స్వామి గోపాలరావు, ప్రధానోపాధ్యాయుడు నక్కా బాబురావు, వ్యాయామ ఉపాధ్యాయుడు వేగినేటి వెంకటరమణ పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, పక్కన రచయిత సత్యనారాయణ

అంకమ్మతల్లి తిరునాళ్లు ప్రారంభం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ రెవెన్యూ కాలనీలో శనివారం అంకమ్మ తల్లి తిరునాళ్లు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన చేశారు. భద్రకాళీ, వీరభద్రస్వామి మూలమూర్తులకు పంచామృతాభిషేకం నిర్వహించారు. స్వామివారిని పెండ్లికుమారునిగా అలంకరించారు. అర్చకుడు గౌరి పెద్దిశేషసాయి క్రతువు నిర్వహించారు.

★ పల్లగిరిపై భవానీశంకరుని వాయులింగ దేవాలయాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. మునేటి ఒడ్డున రాఘవాపురం కోటరాయి కొండపై మల్లేశ్వరస్వామి దేవాలయానికి రంగులు వేసి మహాశివరాత్రికి ముస్తాబు చేశారు. కమిటీ ఆధ్వర్యంలో 1200 మందికి అన్నప్రసాదం పంపిణీ, రుద్రహోమం నిర్వహిస్తామని కమిటీ సభ్యులు చెప్పారు.

విద్యుత్తు కాంతుల్లో కనకదుర్గమ్మ ప్రతిమ..



పుష్పాలంకరణలో మూలమూర్తి

రేపటి నుంచి సహకార సంఘాల ఉద్యోగుల సమ్మె

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 16 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు పీఏసీఎస్ ఉద్యోగుల సంఘం జేఏసీ రాష్ట్ర నాయకుడు శివరాంబొట్ల కొండలు శర్మా తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్సీలను విడుదల చేయాలన్నారు. సహకార సంఘాల్లో తీసుకుంటున్న జీతాలు డ్యూటీ పద్దులు తీసేయాలని కోరారు. సంఘాల్లో 2019 తర్వాత విధుల్లోకి తీసుకున్న కంప్యూటర్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ సమ్మె చేయబోతున్నామని చెప్పారు. గత రెండు నెలలుగా ఆందోళనలు చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో సమ్మెకు దిగుతున్నట్లు చెప్పారు.

సహకార సంఘాల్లో సేవలకు ఆటంకం..

గ్రామాల్లో సేవలందిస్తున్న సహకార సంఘాల్లోని ఉద్యోగుల సమ్మె వల్ల రైతులు, డ్వాక్రా మహిళలు, ఖాతాదారులు ఇబ్బంది పడతారు. ప్రస్తుతం స్వల్పకాలిక రుణాలు రెన్యువల్ చేసేందుకు వడ్డీలు చెల్లిస్తున్నారు. సకాలంలో చెల్లించకపోతే మూడు శాతం వడ్డీ రాయితీని అన్నదాతలు కోల్పోతారు. దీంతోపాటు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతోపాటు రైతునేస్తం తదితర రుణాల కోసం దరఖాస్తు చేసిన వారు మంజూరు కాక ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అదే విధంగా సొసైటీల్లో ఎరువుల విక్రయాలు, బ్యాంకింగ్ సేవలు నిలిచిపోతాయి. దీనివల్ల అన్నిరకాలుగా ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

రాష్ట్రాభివృద్ధి.. సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రాధాన్యం

నందిగామ, న్యూస్‌టుడే: బడ్జెట్ రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి అనుగుణంగా ఉందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. శనివారం అసెంబ్లీలో సీఎం చంద్రబాబునాయుడును కలిసి పుష్పగుచ్ఛం అందించారు. 'రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రణాళిక ప్రకారం నిధులు కేటాయించారు. వైకాపా ప్రభుత్వంలో రూ.9.74 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారు. వాటిని అధిగమిస్తూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి బాటలు వేశాం. మహిళా సాధికారితే లక్ష్యంగా తల్లికి వందనం పథకంలో రూ. 9668 కోట్లు, రైతుల సంక్షేమానికి రూ.6600 కోట్లు, సామాజిక న్యాయం కోసం బీసీ సంక్షేమానికి రూ.23,650, సామాజిక సంక్షేమానికి రూ.11,118 కోట్లు కేటాయించటం వల్ల ఆయా వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. అన్నిరంగాలకు ప్రాధాన్య క్రమంలో నిధులు కేటాయించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు లోకేష్, పయ్యావుల కేశవ్‌లకు అభినందనలు' అని ఒక ప్రకటనలో తెలిపారు.

సీఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

దాతల సహకారం.. డొంకరోడ్డు అభివృద్ధి..

పల్లంపల్లి(వీరులపాడు), న్యూస్‌టుడే: పల్లంపల్లి సమీపంలో అధ్వానంగా ఉన్న డొంకరోడ్డును దాతల సహకారంతో అభివృద్ధి చేశారు. వీరులపాడు నుంచి కూడలి దాములూరు సంగమేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులు పల్లంపల్లి వరకు రాకుండా గతంలో ఈ డొంకరోడ్డు గుండానే వెళ్లేవారు. దీంతో రెండు కిలోమీటర్ల మేర ప్రయాణ దూరం తగ్గేది. చాలా కాలంగా డొంకరోడ్డు అభివృద్ధికి నోచుకోకపోవడంతో అధ్వానంగా మారింది. శివరాత్రి తిరునాళ్లకు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని రోడ్డు అభివృద్ధి పనులకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. అభివృద్ధికి సుమారు 90 వేలు కాగా వీరులపాడుకు చెందిన వాసిరెడ్డి రాజా రూ.70 వేలు, పల్లంపల్లికి చెందిన నాగెండ్ల మురళీకృష్ణ రూ.10 వేలు, స్థానిక యువత సహకారంతో మరమ్మతులు చేపట్టారు.

పల్లంపల్లి సమీపంలోని డొంకరోడ్డుకు మరమ్మతులు

అసెంబ్లీ సమావేశాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన విద్యార్థినులు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులోని స్వామి పుల్లయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. శనివారం 30 మంది విద్యార్థినులు బడ్జెట్ సమావేశాలను అసెంబ్లీ గ్యాలరీ నుంచి చూశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య విద్యార్థినులను కలిసి వారికి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అసెంబ్లీలో పరిపాలన వ్యవహారాలపై అవగాహన పెంచుకోవడంపై సంతోషం వ్యక్తంచేశారు. విద్యార్థులు నేరుగా అసెంబ్లీ సమావేశాలకు వచ్చే అవకాశాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి లోకేశ్ కల్పించారని చెప్పారు. పాఠశాల స్థల దాత స్వామి గోపాలరావు, ప్రధానోపాధ్యాయుడు నక్కా బాబురావు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, ముండ్లపాడు స్వాతి శిల్ప, లగడపాటి శ్రీదేవి, వేగినేటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఆవరణలో విద్యార్థినులతో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

పెళ్లికుమారునిగా దర్శనమిచ్చిన సంగమేశ్వరస్వామి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: దాములూరు శివారు కూడలి పార్వతీ సమేత సంగమేశ్వరస్వామిని శనివారం రాత్రి పెళ్లికుమారునిగా అలంకరించారు. అర్చకుడు శ్రీనివాసశర్మ గణపతిపూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, ధ్వజారోహణ, అగ్నిప్రతిష్ఠాపన వంటి క్రతువులు నిర్వహించారు. శివాలయం, చెన్నకేశవస్వామి, రాజరాజేశ్వరిమాత దేవాలయాలు విద్యుద్దీపాలతో కాంతులీనుతున్నాయి. భక్తుల కోసం పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. వైరా, కట్టలేరులో భక్తుల కోసం జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేశారు. ఆలయ ఛైర్మన్ గింజుపల్లి శ్రీనివాసరావు, ఈవో నరసింహమూర్తి, ఎంపీడీవో ఆర్వీఎస్ ప్రసాదరావు, డిప్యూటీ ఎంపీడీవో నామేశ్వరరావు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. నందిగామ సీఐ వైవీఎల్ నాయుడు, ఎస్సైలు సూర్యవంశీ, నరేష్ వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. 100 మంది పోలీసులు, సీఐలు, ఎస్సైలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. గోళ్లమూడి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సర్పంచి గాదెల వెంకటరామారావు, పంచాయతీ కార్యదర్శి శీలం వెంకటేశ్వరరెడ్డి దేవాలయం చుట్టూ శుభ్రం చేయించారు.

అలంకరణలో ఉత్సవమూర్తులు

పోలీసులకు సూచనలిస్తున్న సీఐ వైవీఎల్ నాయుడు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 19న ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పట్టణంలోని ఉక్కు కళావేదికలో హిందూ చైతన్య వేదిక సౌజన్యంతో శనివారం వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఛత్రపతి శివాజీ జీవితంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ చిట్టా లక్ష్మీనరసింహశాస్త్రి పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర, హిందూ ధర్మం కోసం ఆయన చేసిన పోరాటాన్ని వివరించారు. హిందూ చైతన్య వేదిక సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చిట్టా లక్ష్మీనరసింహశాస్త్రి

ఉత్సాహంగా పాఠశాల వార్షికోత్సవం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని చెర్వుకొమ్ము పాలెం ఎంపీపీ మెయిన్ పాఠశాల 73వ వార్షికోత్సవం శనివారం పండగలా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంప్రదాయ, గిరిజన నృత్యాలు, స్కిట్ ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన డీవైఈవో యు.గురునాథం, ఎంఈవో-1 నాగలక్ష్మి, ఎంఈవో-2 ఎం.పద్మ, సర్పంచి చినదేవిలి, ఎంపీటీసీ సభ్యులు నాగేశ్వరరావు, చిలకమ్మను సన్మానించారు. గ్రామ నాయకులు ఎం.కొండారెడ్డి, సీతయ్య, ప్రధానోపాధ్యాయుడు రామారావు, రామకోటిరెడ్డి, నాగేంద్రమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేదికపై డీవైఈవో గురునాథం, ఎంఈవోలు, తదితరులు

సైబర్ సెక్యూరిటీపై అవగాహన అవసరం

విజయవాడ నేరవార్తలు: సాయుధ పోలీస్ అధికారులు, సిబ్బంది వృత్తి నైపుణ్యం మెరుగుపర్చుకుని ఆధునిక కాలానికి తగ్గట్టుగా తయారు చేసేందుకు ఏటా నిర్వహించే వార్షిక శిక్షణా కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ఆదేశాల మేరకు సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌గ్రౌండ్స్‌లో ఈ నెల 2 నుంచి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న విషయం విదితమే. ముగింపు కార్యక్రమానికి సీపీ రాజశేఖరబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి సాయుధ పోలీస్ సిబ్బంది పరేడ్‌ను పరిశీలించారు.

400 మందికి నిఘంటువుల పంపిణీ

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వత్సవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో 400 మంది విద్యార్థులకు పాకెట్ నిఘంటువులు అందజేశారు. ఫౌండేషన్ ఛైర్మన్ టి.డి.జనార్దన్, నాగార్జున యూనివర్సిటీ రిటైర్డ్ ఆర్కియాలజీ ప్రొఫెసర్ వేములపల్లి అనురాధ, ఫౌండేషన్ మెంటర్ చెరుకూరి చాముండేశ్వరి, ఉత్తమ సామాజిక సేవా పురస్కార గ్రహీత పోలవరపు వాణి, డాక్టర్ గుత్తికొండ హర్ష ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు నిఘంటువులు అందజేశారు. టి.డి.జనార్దన్ మాట్లాడుతూ.. మున్ముందు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బొగ్గవరపు విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాకెట్ నిఘంటువులతో విద్యార్థులు

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

తిరునాళ్లకు ఏర్పాట్లు పూర్తి

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా మండల పరిధి జుజ్జూరులోని సోమేశ్వర దేవాలయం, కొండపైన కొలువైన సత్యనారాయణ, ధన్వంతరి, శివాలయాలను విద్యుత్తు దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఆది, సోమవారం నిర్వహించే తిరునాళ్ల మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం వేకువజాము నుంచి శ్రీగిరిశిఖర సోమేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలతో ప్రారంభమై సోమవారం సాయంత్రం రథోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని కమిటీ వారు తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా భరతనాట్యం, కోలాటం కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

ముస్తాబైన దేవాలయ ప్రాంగణం

ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలనేదే లక్ష్యం

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం గ్రామీణం): ఆహార ఉత్పత్తుల వ్యాపారం లాభదాయమని, వాటికి వినియోగదారుల ఆదరణ ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. శనివారం గుంటుపల్లి రైజ్ కేంద్రంలో మహిళల కోసం కూలెక్స్ ఇండస్ట్రీస్ సంస్థ నిర్వహించిన ప్రత్యేక జాగృతి వర్క్‌షాపును ప్రారంభించి మాట్లాడారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ వర్క్‌షాపును నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

జగ్గయ్యపేటలో ఇంజినీరింగ్ కాలేజ్‌కు సిబ్బంది కావలెను.

- సెక్యూరిటీ పర్సన్
- సివిల్ ల్యాబ్ అసిస్టెంట్
- స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్
- నందిగామ నుండి డ్రైవర్

✆ 91212 14607

(c) eenadu

విజయవాడ తూర్పు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
కరెన్సీనగర్ : 80085 74652

స్పందన: ❖ 11వ డివిజన్ పటమట రైతుబజార్ ఎదురుగా సైడు కాలువల్లో పూడిక తీయట్లేదని, మురుగు పారడం లేదని స్థానిక నివాసి మధుసూదన్‌రావు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా శానిటరీ అధికారి రాయలు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి యంత్రం సాయంతో పూడిక తీయించి వ్యర్థాలు ఎత్తివేయించారు. ❖ 3వ డివిజన్ గుణదల ఎస్సీ కాలనీ, విజయనగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ పొంగుతోందని, దుర్వాసన వెదజల్లుతోందని స్థానిక నివాసి రామారావు మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించారు. మురుగు పారేలా చర్యలు తీసుకున్నారు. ❖ 3వ డివిజన్ కరెన్సీనగర్ 3-11/22 స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగడం లేదని, అంధకారం నెలకొందని స్థానిక నివాసి బాలాజీ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

అంగన్‌వాడీ కేంద్రాలకు సామగ్రి అందజేత

పటమట: చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు అవసరమని, చిన్నారులకు పోషకాహారం, మంచి వాతావరణం, సౌకర్యాలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెదేపా నాయకుడు గద్దె క్రాంతి కుమార్ అన్నారు. శనివారం ఐడీబీఐ బ్యాంక్ సహకారంతో రూ.30 వేల విలువ చేసే స్టీలు ప్లేట్లు, గ్లాసులు, గిన్నెలు, ఇతర వినియోగ వస్తువులను దర్శిపేట, ఎలక్ట్రిసిటీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి క్రాంతి కుమార్ అందజేశారు. ఐడీబీఐ బ్యాంకు మేనేజర్ అప్పలరాజు, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, నాయకులు గద్దె రమేష్, కర్ణా రమేష్, నూతి శ్రీనివాస్, గరికపాటి శ్రీనివాస్, డాంగే కుమారి, సాయిలక్ష్మి పాల్గొన్నారు.

జన్మభూమికి ప్రవాసాంధ్రుల అండ

నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న క్రాంతికుమార్, జయరామ్, శ్రీను తదితరులు

కృష్ణలంక, న్యూస్‌టుడే: జన్మభూమిపై ప్రేమాభిమానాలతో ప్రవాసాంధ్రులు ఇక్కడి ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెదేపా నాయకుడు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. తానా మాజీ అధ్యక్షుడు కోమటి జయరామ్, తెదేపా 20వ డివిజన్ అధ్యక్షుడు గల్లా శ్రీను కృష్ణలంకలో శనివారం 50 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ.. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం తమ బాధ్యతగా తానా, ప్రవాస ఆంధ్రులు భావిస్తున్నారని చెప్పారు. వారి సేవలు భవిష్యత్తులో కూడా రాష్ట్రానికి అవసరమని అన్నారు. కోమటి జయరామ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రామ్మోహన్, తాను కలిసి చదువుకున్నామని, అప్పట్లోనే ప్రజా సేవ చేయాలనే అతని తపనను తాను దగ్గరగా చేశానని గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందు ఉంటారని ప్రశంసించారు. ఎన్ఆర్ఐలు కాజా చంద్రశేఖర్, గంపా కృష్ణ, అనిల్, కొత్తపల్లి హనుమంతు, జి.జయ, పల్లపురాజు పాల్గొన్నారు.

ఆత్మీయ కలయిక



ఉండవల్లిలో మంత్రి లోకేశ్ శనివారం ఎమ్మెల్యేలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమ్మేళనానికి ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. – పటమట, న్యూస్‌టుడే

పేద విద్యార్థుల చదువుకు చేయూత

లబ్ధి పొందిన విద్యార్థులతో వెంకటేశ్వరరావు తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: గత ఏడాది మార్చి ఒకటిన అమెరికాలో మరణించిన మండవ రోహిత్ (24) జ్ఞాపకార్థం... అతని తాతయ్య వెంకటేశ్వరరావు మనవడి పేరుతో ఛారిటబుల్ ట్రస్టు స్థాపించి పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారు. రోహిత్ జయంతి సందర్భంగా శనివారం సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులు కె.అక్షయ (తొమ్మిదో తరగతి), పూజారి శ్రియ (ఇంటర్), డి.ధీరజ్ (ఇంటర్), రేవు దుర్గారావు (బీటెక్), కె.దుర్గ (డిగ్రీ)లకు రూ.10 వేల చొప్పున చెక్కులు అందజేశారు. ట్రస్టు కార్యదర్శి మండవ లక్ష్మీప్రసాద్, కోశాధికారి త్రిపురనేని శ్రీనివాసు, ట్రస్టీలు మండవ అమ్మాజీ, ముప్పవరపు విజయకుమారి పాల్గొన్నారు.

ఆకలి తీరుస్తూ.. ఆదర్శంగా నిలుస్తూ..

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

పదో తరగతి విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణులు కావాలనేది విద్యా శాఖ లక్ష్యం. అందుకు అనుగుణంగా ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నారు. ఉదయం 8 నుంచి 9 గంటలు, సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. పాఠ్యాంశాలకు సంబంధించిన సందేహాలను ఉపాధ్యాయులు నివృత్తి చేస్తున్నారు. తరగతులు వెనుకబడిన విద్యార్థులకు ఉపయుక్తంగా ఉన్నాయి. విద్యార్థులు ఉదయం 8 గంటలకు వచ్చి సాయంత్రం 8 గంటకు ఇంటికి వెళ్తున్నారు. ఉదయం ఇంట్లో తిని వచ్చినా.. సాయంత్రానికి ఆకలితో ఇబ్బంది పడుతున్నారు. నీరసించి పోతున్నారు. అందుకే ఉపాధ్యాయుల చొరవతో సాయంత్రం పిల్లలకు అల్పాహారం అందించేందుకు సేవా సంస్థలు, దాతలు ముందుకొచ్చారు. విద్యార్థుల ఆకలి బాధ తీరుస్తున్నారు. సేవాభావం చాటుకుంటూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

దాతల సాయంతో 'పది' విద్యార్థులకు అల్పాహారం

బోయపాటి శివరామకృష్ణయ్య ఉన్నత పాఠశాలలో అల్పాహారం తీసుకుంటున్న పిల్లలు

దత్తత తీసుకున్న 'అమ్మ'

మొగల్రాజపురంలోని బోయపాటి శివరామకృష్ణయ్య నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలను ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) దత్తత తీసుకొంది. వసతులు కల్పించింది. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు నగదు బహుమతులు అందజేస్తోంది. ప్రత్యేక తరగతులకు హాజరయ్యే 124 మంది విద్యార్థులకు డిసెంబరు 15 నుంచి మార్చి 25 వరకు అల్పాహారం ఏర్పాటు చేస్తోంది. అందుకు రోజూ రూ.1800 చొప్పున వెచ్చిస్తోంది. ఇడ్లీ, గారె, పునుగులు ఇలా రోజుకో రకం సరఫరా చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాసరావు తెలిపారు. ప్రత్యేక తరగతుల బోధనకు ముగ్గురు ట్యూటర్లను నియమించి రూ.15 వేలు అందజేస్తోంది. 'అమ్మ' కార్యవర్గానికి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

పటమట జడ్పీ బాలురు పాఠశాలలో..

పటమట జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 254 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. ఇక్కడ కూడా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. పిల్లల అల్పాహారం కోసం సత్యసాయి సేవా సంస్థ బొంబాయి రవ్వ వంద కేజీలు, శనగలు వంద కేజీలు, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంట్రల్ 80 కేజీల అలసందలు, వైద్యురాలు శాంతి వేరుశనగ కాయలు, గుళ్ల వంద కేజీలు ఇచ్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీవీఎన్ సత్యనారాయణ తెలిపారు. వాటితో అల్పాహారం అందజేస్తున్నామని, మిగిలిన ఖర్చులు తాను భరిస్తున్నానని తెలిపారు. దాతలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

డ్రగ్స్ రహిత జిల్లాకు కృషి

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన వారిని గుర్తించి వారిని సకాలంలో డీ అడిక్షన్ సెంటర్లకు తరలించి చికిత్స అందించడం అభినందనీయమని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ లతాకుమారి పేర్కొన్నారు. శనివారం లబ్బీపేటలోని ఈగల్ కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో మాదక ద్రవ్యాలను కూకటివేళ్లతో సహా తొలగించేందుకు పోలీస్, ఈగల్ బృందాలు పని చేస్తున్నాయని తెలిపారు. మాదక ద్రవ్యాలను పూర్తిగా తొలగించి డ్రగ్స్ రహిత జిల్లాను సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈగల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రవీంద్ర మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల కట్టడికి బహుముఖ వ్యూహం అమలు చేస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల సరఫరా, విక్రయాలపై ఆపరేషన్ గరుడ పేరుతో నిరంతర నిఘా ఉంచుతున్నామని వివరించారు. విద్యా సంస్థల పరిసరాల్లో మాదక ద్రవ్యాలను కట్టడి చేసేందుకు ఆపరేషన్ సేఫ్ క్యాంపెయిన్ ఏర్పాటు చేశామన్నారు. ప్రధానంగా మాదక ద్రవ్యాల రవాణాపై నిఘా ఉంచుతున్నామని రైలు, రోడ్డు మార్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వివరించారు. ప్రజల్లో విస్తృతంగా చైతన్యం కలిగించడంతో పాటు డ్రోన్ల ద్వారా నిఘా పెంచామన్నారు. ఎస్సై ఎం.వీరాంజనేయులు, డీ అడిక్షన్ సెంటర్ ప్రతినిధులు డాక్టర్ జి.శంకర్, శేఖర్‌బాబు, అనిల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కొత్త చప్టా నిర్మాణం

పటమట, న్యూస్‌టుడే: న్యూఆర్టీసీ కాలనీలోని 1వ క్రాస్ రోడ్డులో డ్రైనేజీ మ్యాన్‌హోల్ కాంక్రీట్ శ్లాబ్ పగిలి లోతైన రంధ్రం పడింది. దీనిపై గత నెల 28న 'ఈనాడు'లో 'ప్రమాదకరంగా చప్టా' శీర్షికతో వార్త ప్రచురితమైంది. స్పందించిన వీఎంసీ అధికారులు ధ్వంసమైన చప్టాను తొలగించి కొత్తది నిర్మించారు.

దామోదరం సంజీవయ్య సేవలు మరువలేనివి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు మరువలేనివని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ ఎ.రవీంద్రరావు పేర్కొన్నారు. సంజీవయ్య జయంతిని నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయన సీఎంగా ఉన్నప్పుడే నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయానికి 1961లో శంకుస్థాపన జరిగిందని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, నీటి సరఫరా తదితర రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. ఆయన అడుగు జాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని కోరారు. **విజయవాడ క్రీడలు:** స్థానిక ఐజీఎంసీ స్టేడియంలోని శాప్ కార్యాలయంలో దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. శాప్ పరిపాలనాధికారి రమావత్ వెంకట రమణనాయక్ సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. శాప్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో..

శాప్ కార్యాలయంలో..

ఆర్థిక పురోభివృద్ధికి బడ్జెట్ దోహదం



కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆర్థిక పురోభివృద్ధికి బడ్జెట్ దోహదపడేలా ఉంది. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ బడ్జెట్ రూపొందించడం అభినందనీయం. రాజధాని అమరావతికి కేటాయించిన రూ.6 వేల కోట్లు మౌలిక వసతుల కల్పనకు దోహదపడతాయి. పరిశ్రమలకు రూ.3,161 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.5,451 కోట్లు, విశాఖ ఆర్థిక ప్రాంతానికి రూ.28 వేల కోట్లు కేటాయించడం వల్ల ఆర్థికంగా రాష్ట్రం పురోగతి సాధించడానికి ఉపయోగపడతాయి. పోలవరానికి రూ.6,105 కోట్లు, ఎన్టీఆర్ భరోసాకు రూ.27,719 కోట్లు కేటాయించడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. – బాయన బాబూజీ, విజయవాడ ఆటో క్లస్టర్ డైరెక్టర్

మహాశివరాత్రికి ఆలయాలు ముస్తాబు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: మహాశివరాత్రికి ఆలయాలు ముస్తాబు అయ్యాయి. మొగల్రాజపురంలోని శివాలయానికి తెల్లవారుజాము నుంచే అత్యధిక సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా నిర్వాహకులు ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. మొగల్రాజపురంలోని శివగిరి క్షేత్రానికి కూడా భక్తులు ఎక్కువ సంఖ్యలో వస్తారు. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని శివగిరి క్షేత్ర స్థాపకుడు మల్లికార్జునశర్మ తెలిపారు. తెల్లవారుజాము నుంచి గోపూజ, గణపతి పూజ, రుద్రాభిషేకం, రుద్ర హోమం, కుంకుమార్చన, సహస్ర లింగార్చన, మహాలింగార్చన, శివ కల్యాణం, నాగ సాధువులతో భస్మాభిషేకం, అభిషేకాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అన్న సమారాధన కూడా ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

శివగిరిపై పార్వతీపరమేశ్వరుల విగ్రహాలు

వైద్య శిబిరానికి స్పందన

పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ఆటోనగర్, న్యూస్‌టుడే: ఆటోనగర్ వందడుగుల రోడ్డులోని మెస్సీయ ఫెలోషిప్‌లో శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. బీపీ, షుగర్, ఈసీజీ, థైరాయిడ్, బీఎండీ, 2డీ ఎకో తదితర పరీక్షలు ఉచితంగా చేశారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. మెస్సీయ ఫెలోషిప్ ఛైర్మన్ సజ్జా రత్న కుమార్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఏటా రెండు సార్లు సంస్థ తరపున ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2016 నుంచి ఇప్పటివరకు 18 సార్లు శిబిరాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. శిబిరాన్ని 975 మంది వినియోగించుకున్నారని చెప్పారు. సంస్థ కోఆర్డినేటర్ సజ్జా జ్యోతి, 12 మంది వైద్యులు, 50 మంది వాలంటీర్లు సేవలు అందించారు.

చెత్త పేరుకుపోయినా పట్టించుకోరా?

గుణదల ఈఎస్ఐ ఆస్పత్రి సమీపంలోని హిందూ శ్మశాన వాటిక వెనుక వైపు రోడ్డులో చెత్త భారీగా పేరుకుపోయింది. వారం రోజులుగా వ్యర్థాలు అలాగే ఉన్నా.. నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. దుర్వాసనతో ఉండలేక పోతున్నామని, వెంటనే అధికారులు స్పందించి చెత్త తరలించాలని కోరుతున్నారు. - కరెన్సీనగర్, న్యూస్‌టుడే

రోడ్డు తవ్వారు... వదిలేశారు

రమేష్ ఆస్పత్రి జంక్షన్ నుంచి నోవోటెల్ సర్వీస్ రోడ్డులో భూగర్భ డ్రైనేజీ పైపుల నిమిత్తం తవ్విన గోతులు సరిగా పూడ్చలేదు. రాళ్ల వల్ల ద్విచక్రవాహనాలు జారుతున్నాయి. ఏడాది కిందట కొత్తగా సర్వీస్ రోడ్డు విస్తరించి అభివృద్ధి చేయగా.. కొద్ది రోజులకే రహదారి తవ్వి పైపులు వేశారు. తవ్విన ప్రాంతంలో తారు రోడ్డు వేయాలని వాహన చోదకులు కోరుతున్నారు. - కరెన్సీనగర్, న్యూస్‌టుడే

వారం గడిచినా కొమ్మలు తొలగించరా?

కృష్ణలంక కాటూరివారి వీధిలో విద్యుత్తు సిబ్బంది తీగలకు అడ్డుగా ఉన్నాయని చెప్పి చెట్ల కొమ్మలను ఇటీవల తొలగించారు. అక్కడే పడేశారు. వారం రోజులు గడుస్తున్నా పారిశుద్ధ్య సిబ్బంది వాటిని తొలగించడం లేదు. అపరిశుభ్రత నెలకొంది. రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి వాటిని తొలగించాలని కోరుతున్నారు. - కృష్ణలంక, న్యూస్‌టుడే

రహదారే... పార్కింగ్ ప్రాంతం

నగర ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. షాపింగ్ మాల్స్, దుకాణాలు, హోటల్స్ తదితర వ్యాపార సంస్థలకు వచ్చే వారు తమ ద్విచక్రవాహనాలను రహదారిపైనే నిలుపుతున్నారు. ఫలితంగా ఎంజీ రోడ్డుతో పాటు అంతర్గత రహదారుల్లో ట్రాఫిక్ స్తంభిస్తోంది. ఇతర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు స్పందించాలని కోరుతున్నారు. - విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

దుర్గగుడికి విరాళాలు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన డాక్టర్ విజయకుమార్, శాంతికిరణ్ దంపతులు రూ.1,15,000, గుంటూరు బ్రాడీపేటకు చెందిన కామేశ్వరరావు రూ.1,01,116 విరాళాలను శనివారం అందజేశారు. దాతల కుటుంబ సభ్యులకు సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. వేదపండితులు ఆశీర్వచనం చేశారు. ఈవో శీనా నాయక్ వారికి విరాళం రసీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.

ఉత్సాహంగా హెచ్‌సీఎల్ క్రీడా జట్ల ఎంపికలు

అతిథుల చేతుల మీదుగా విన్నర్ ట్రోఫీ అందుకుంటున్న యలమర్రు బాలికల ఖోఖో జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: పటమట కేబీసీ జడ్పీ హెచ్ స్కూల్‌లో శనివారం హెచ్‌సీఎల్, హీల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి క్రీడా జట్ల ఎంపిక పోటీల్లో సుమారు 650 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలను రాష్ట్ర సమగ్ర శిక్షా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు ప్రారంభించారు. హీల్ సీఈవో కె.అజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. డీవైఈవో డి.సాంబశివరావు జాతీయ పతాకాన్ని, గన్నవరంలోని హెచ్‌సీఎల్ సీఎస్ఆర్ ఇన్‌ఛార్జి బి.శ్రీనివాసులు హెచ్‌సీఎల్ జెండా, ప్రధానోపాధ్యాయుడు వీవీఎన్ సత్యనారాయణ హీల్ జెండా ఆవిష్కరించారు. హెచ్‌సీఎల్ స్పోర్ట్స్ ఫర్ ఛేంజ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందరరావు, శాప్ విశ్రాంత డీఎస్‌డీవో బి.సుధాకర్, కృష్ణా జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య పరిపాలన కార్యదర్శి ఎం.అరుణ పర్యవేక్షించారు. హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, రగ్బీ, అథ్లెటిక్స్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేశారు. వారంతా చెన్నై/బెంగళూరులో జరిగే సౌత్ జోన్ పోటీల్లో తలపడతారని నిర్వాహకులు ప్రకటించారు. విజేతలకు అతిథులు ట్రోఫీలు బహూకరించారు.

అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీకి కృష్ణా బృందం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లాలో ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు జరిగే ఏసీఏ సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల అండర్-12 క్రికెట్ టోర్నీలో తలపడే కృష్ణా జట్టును ఉమ్మడి కృష్ణా జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎం.రవీంద్రచౌదరి శనివారం ప్రకటించారు. వి.దేవ్ సాత్విక్ (కెప్టెన్), కేడీ నిఖిలేష్ (వికెట్ కీపర్), వీఎల్ఎన్ సుబ్రహ్మణ్యం, కేఆర్ఎస్ఎస్‌వీ జైరామ్, సీహెచ్ వెంకట కార్తికేయ, పి.చంద్ర చిత్రాన్, వి.పవన్‌కుమార్, ఆర్.దేవన్ రుషి, ఎస్.జ్ఞాన్ కృష్ణ, ఎ.జాయ్ జోయల్, ఎస్కే ఫదిల్, జె.రిషిత్ రాయ్, వి.నాగ వెంకటేష్, కె.షణ్ముఖ్ చౌదరి, టి.ఆర్యన్‌కుమార్, ఆర్.ధన దీప్, స్టాండ్ బైగా జి.జస్విన్, పి.అభిజిత్, టి.ప్రతీక్ నారాయణ, టి.లిఖిత్ ప్రేమ్, కె.ప్రజ్వల్ జట్టులో చోటు దక్కించుకున్నారు. ఎస్.రామ్ కుమార్ కోచ్‌గా నియమితులయ్యారు.

క్రీడాకారులతో రవీంద్రచౌదరి, రామ్‌కుమార్, అయ్యప్ప, బాబూరావు

డాక్యుమెంట్ పోయినది

నా క్లయింట్లు ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, కృష్ణలంక, తాటిచెట్ల బజారు వీధి, ఫీడరు రోడ్డు, డోరు నెం. 41-1-117రు కాపురస్తులు 1) పిల్లలమర్రి రజనీకాంత్ శర్మ, 2) మొక్కపాటి రాజేశ్వరి, 3) వీరుబత్తుల మీనాక్షి, 4) వెంపటి విజయలక్ష్మి, 5) విష్ణుభొట్ల సరళాదేవి, అనువారల సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా, పై తెలిపిన నా క్లయింట్లులో 1వ వారు అయిన పిల్లలమర్రి రజనీకాంత్ శర్మ గారు వారి ఇంటివద్ద నుండి పండిట్ నెహ్రూ బస్టాండునకు వెళ్ళు మార్గంలో ఇంటి స్థలం ఒరిజినల్ డాక్యుమెంటు నెం: 6436/1977 పోయినది. కావున సదరు డాక్యుమెంటును ఎవరైననూ ఏవిధంగానైనా వాడినయెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. మరియు ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు ఉన్నయెడల వారం రోజులలోగా తెలియజేయగలరు.

కె. దిలీప్, న్యాయవాది
భీమనవారిపేట, విజయవాడ-1.
సెల్: 83417 14323

ఎక్మో చికిత్స అందించి.. చిన్నారి ప్రాణాలు కాపాడి..

చిన్నారితో రెయిన్ బో ఆస్పత్రి వైద్యుల బృందం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: స్థానిక రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పిటల్‌లో ఆరేళ్ల చిన్నారికి అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో అత్యాధునిక ఎక్మో చికిత్స అందించి వైద్యులు ప్రాణాలు కాపాడారు. ఈ ఏడాది జనవరి ఒకటో తేదీన ఆరేళ్ల చిన్నారి ఇన్ఫ్లుయెంజా నిమోనియా, ప్లాస్టిక్ బ్రాంకైటిస్ లక్షణాలతో ఆస్పత్రి పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చేరింది. ఆ సమయంలో చిన్నారి ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని శ్వాస తీసుకోవడం కష్టమైంది. చిన్నారికి వెంటిలేటర్ అమర్చి అత్యాధునిక వైద్యం అందించినప్పటికీ... శ్వాస నాళాల్లో గట్టిగా పేరుకుపోయిన చిక్కటి కఫం గడ్డల కారణంగా పరిస్థితి విషమించింది. ఆ క్రమంలో వైద్యులు రమేష్ కుమార్, పవన్ కుమార్‌ల బృందం నిర్ణయం తీసుకొని ఎక్మో చికిత్స ప్రారంభించారు. సుమారు 16 రోజుల పాటు ఎక్మోపైనే చికిత్స అందించారు. మొత్తం 26 రోజుల పోరాటం తర్వాత చిన్నారి ఊపిరితిత్తులు కోలుకున్నాయి. ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంతో ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లినట్లు ఆస్పత్రి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల రమేష్ పేర్కొన్నారు.

ఫెస్ట్‌లతో నైపుణ్యాలు మెరుగు

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో అతిథులు

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : విద్యార్థులు పోటీల్లో పాల్గొనడం వల్ల ప్రతిభ, నైపుణ్యాలతో పాటు పోటీ తత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ పాఠశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అప్సా) రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు రమణారెడ్డి అన్నారు. విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో స్కిల్ ఫెస్ట్‌ను లబ్బీపేటలోని ఓ కన్వెన్షన్‌లో శనివారం నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విశ్వం ఎడ్యుటెక్ జోనల్ హెడ్ కేశవ జనార్దన్ పాల్గొన్నారు.

నేరుగా బడ్జెట్ సమావేశాల వీక్షణ

పటమట, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే అసెంబ్లీ సమావేశాల నిర్వహణ తీరు తెలుసుకుంటే ఉపయోగకరమని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. శనివారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను పటమటలోని చైత్ర పాఠశాల విద్యార్థులు నేరుగా వీక్షించారు. గద్దె చొరవ తీసుకుని అసెంబ్లీ కో-ఆర్డినేటర్‌తో మాట్లాడడం వల్ల సమావేశాన్ని విద్యార్థులు చూడగలిగారు.

(c) eenadu

విజయవాడ పశ్చిమ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

? పాల ఫ్యాక్టరీ గాంధీ దేవాలయం ఆవరణలో చెత్త పేరుకుపోయింది. -సురేంద్ర, స్థానికుడు ✔ పరిశీలించి చెత్త తీసేలా చర్యలు తీసుకుంటాం. - ఆనంద్ కృపాల్, స్థానిక శానిటరీ అధికారి

స్పందన: ఎర్రకట్ట పై వంతెన మార్గంలోని మోటూరు హనుమంతరావు స్కూల్ వద్ద పక్క కాలువలో పూడిక పేరుకుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకి సమాచారం ఇచ్చారు. దీనిపై శనివారం వార్త ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. -న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీకి కృష్ణా జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లాలో ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు జరిగే ఏసీఏ సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల అండర్-12 క్రికెట్ టోర్నీలో తలపడే కృష్ణా జట్టును ఉమ్మడి కృష్ణా జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎం.రవీంద్రచౌదరి శనివారం ప్రకటించారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన అవసరం

విజయవాడ నేరవార్తలు: సాయుధ పోలీస్ అధికారులు, సిబ్బంది వృత్తి నైపుణ్యం మెరుగుపర్చుకుని ఆధునిక కాలానికి తగ్గట్టుగా తయారు చేసేందుకు ఏటా నిర్వహించే వార్షిక శిక్షణ కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ఆదేశాల మేరకు సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌గ్రౌండ్స్‌లో ఈ నెల 2 నుంచి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న విషయం విదితమే. ముగింపు కార్యక్రమానికి సీపీ రాజశేఖరబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి సాయుధ పోలీస్ సిబ్బంది పేరేడ్‌ను పరిశీలించారు.

మహాశివరాత్రి పుణ్యస్నానాలకు ఏర్పాట్లు

పున్నమిఘాట్ వద్ద సిద్ధం చేసిన తాత్కాలిక మరుగుదొడ్లు

దుర్గాఘాట్ వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కృష్ణానది తీరాన దుర్గాఘాట్‌లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఏర్పాట్లు చేసినట్లు దుర్గగుడి ఈవో శీనానాయక్ తెలిపారు. శనివారం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు నదీస్నానంతో పాటు జల్లు స్నానాలు చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. ఘాట్‌లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. భక్తులు ఇంద్రకీలాద్రికి చేరే దేవస్థానం బస్సులో వన్‌టౌన్ సీఐ గుణరామ్‌తో కలిసి ప్రయాణించారు. బస్సు ప్రయాణంలో ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు.

భవానీపురం, న్యూస్‌టుడే: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కృష్ణానది ఒడ్డున పున్నమి, భవానీ స్నానఘాట్‌ల వద్ద నగరపాలక సంస్థ అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తులు స్నానాలు చేసేందుకు వీలుగా జల్లు స్నానాలు సిద్ధం చేశారు. మహిళల అవసరాల మేరకు సౌకర్యాలు కల్పించారు.

పూర్తిచేస్తే మీరు.. ప్రాణాలు నిలబెడతారు

నిధులు కొరతతో ఆగిన ఆసుపత్రి పనులు

పనులు నిలిచిపోయిన ఆంజనేయవాగులో ఆసుపత్రి నూతన భవనం ఇదే

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఆంజనేయవాగు దిగువ భాగంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం నిర్మించినా ప్రారంభానికి నోచుకోలేదు. కొండ పైభాగంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంది. గర్భిణులు, జ్వరపీడితులు, తీవ్ర అనారోగ్యంగా ఉన్న వారు, వృద్ధులు వైద్యం కోసం అక్కడి మెట్లు ఎక్కలేక, దిగలేక నానా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈనాడులో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. స్పందించిన అధికారులు సుమారు రూ.31 లక్షలతో కొండ దిగువన బాలభక్త సమాజం రోడ్డులోని పోతిన రాఘవులు వీధిలో పాతబావి స్థలంలో ఆసుపత్రికి జి+1 నూతన భవనం నిర్మించారు. చిన్న చిన్న పనులు తప్పితే దాదాపుగా పూర్తి చేశారు. నిధులు కొరత వల్ల మిగతా పనులు ఆగిపోయాయి.

పూర్తి చేస్తే ప్రయోజనం ఇలా..: కొండమీద నుంచి నూతన భవనంలోకి ఆసుపత్రిని తరలిస్తే 48, 49, 51 డివిజన్లలోని సుమారు 10వేల మంది పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు సర్కార్ వైద్య సదుపాయాలను వినియోగించుకుంటారు. ప్రధానంగా చిట్టినగర్ ఈద్గా వెనుకరోడ్డు, సొరంగం ప్రాంతం, బంగారయ్యకొట్టు సెంటరు, ఆంజనేయవాగు, బ్రహ్మంగారి మఠం వీధి, వడ్డెర కల్యాణమండపం వీధి, వడ్డెర కాలనీ, జోడుబొమ్మ వీధి కొంత భాగం తదితర ప్రాంతాల ప్రజలకు సర్కారు వైద్య సేవలు పూర్తి స్థాయిలో అందుతాయి. ప్రజారోగ్యాన్ని పరిగణలోకి తీసుకుని నగరపాలక సంస్థ అధికారులు జోక్యం చేసుకుని ఆగిన పనులు పూర్తి చేసి ఆసుపత్రి భవనం పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెచ్చేలా చూడాలని ఆయా ప్రాంతవాసులు కోరుతున్నారు.

నెల రోజుల్లో అందుబాటులోకి

దాదాపుగా భవనం పనులు పూర్తి చేశాం. చిన్న చిన్న పనులు మిగిలిపోయాయి. వాటిని కూడా పూర్తి చేసి నెల రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం.

- శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సర్కిల్-I

నందీశ్వరుడికి అభిషేకంలో భక్తులు

ప్రారంభమైన వేడుకలు

చిట్టినగర్, న్యూస్‌టుడే: పాలఫ్యాక్టరీ సమీపంలోని శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో శనివారం మహాశివరాత్రి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమైనట్లు ఆలయ అర్చకులు చింతలపాటి వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి తెలిపారు. స్వామివారిని పెండ్లి కుమారుడిగా, అమ్మవారిని పెండ్లి కుమార్తెగా శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్ఛారణలతో, మంగళవాయిద్యాల మధ్య వైభవంగా చేసినట్లు వివరించారు. నందీశ్వరుడికి 11 ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించామని వివరించారు. 15వ తేదీన రాత్రి స్వామి కల్యాణమహోత్సవం కనులపండువగా నిర్వహిస్తామని, 16న భక్తులకు స్వామివారి అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించాలని కోరారు.

దుర్గమ్మకు చేనేత పట్టువస్త్రాల సమర్పణ

పట్టువస్త్రాలు తీసుకొచ్చిన పద్మశాలి సేవా సంఘం సభ్యులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పురస్కరించుకొని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్లకు పద్మశాలి సేవా సంఘం(మంగళగిరి) సభ్యులు జనసేన నాయకులు ఏపీ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, తితిదే బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, చేనేత ప్రముఖులు గంజి చిరంజీవి, దామర్ల నాగమణి నేతృత్వంలో సంప్రదాయబద్ధంగా మంగళవాయిద్యాలతో చేనేత పట్టువస్త్రాలను శనివారం అందజేశారు. వారికి దుర్గగుడి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, పద్మావతి ఠాకూర్, సరోజనీదేవి, సరిత స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిల్లపలి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పద్మశాలి సేవా సంఘం దశాబ్ద కాలంగా మహాశివరాత్రిని పురస్కరించుకొని దుర్గామల్లేశ్వర స్వామి కల్యాణానికి చేనేత పట్టువస్త్రాలను సమర్పిస్తోందన్నారు. చేనేత వస్త్రాలను స్వయంగా తయారుచేసి అందజేయడం మంగళగిరిలోని చేనేత కార్మికులకు గర్వ కారణం అన్నారు. ఈ సంప్రదాయానికి సహకరించిన దేవస్థానం అధికారులు, పాలకమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. చేనేత పట్టువస్త్రాలను వైదిక కమిటీ సభ్యులు శ్రీధర్ శర్మకు అందజేశారు. సంఘం సభ్యులకు ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఛైర్మన్ రాధాకృష్ణ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాతలు డాక్టర్ విజయకుమార్, శాంతికిరణ్, కామేశ్వరరావులకు విరాళం రసీదు అందజేస్తున్న ఈవో శీనానాయక్

దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన డాక్టర్ విజయకుమార్, శాంతికిరణ్ దంపతులు రూ.1,15,000, గుంటూరు బ్రాడీపేటకు చెందిన కామేశ్వరరావు రూ.1,01,116 విరాళాలను శనివారం అందజేశారు. దాతల కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఈవో శీనానాయక్ వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

కనకదుర్గానగర్‌లో దుకాణాల తొలగింపు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: కనకదుర్గానగర్‌లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పది దుకాణాలను దుర్గగుడి అధికారులు శనివారం తొలగించారు. దేవస్థానం చేపట్టిన ప్రసాదాల పోటు, అన్నప్రసాద భవనం, ఎలివేటెడ్ క్యూలైన్ల నిర్మాణ పనులకు ఈ దుకాణాలు అడ్డుగా ఉండడంతో ఈవో శీనానాయక్ వారికి నోటీసులు ఇచ్చారు. దుకాణదారులు హైకోర్టును ఆశ్రయించినప్పటికీ న్యాయమూర్తులు దుర్గగుడి అధికారుల వాదనకు అనుగుణంగా తీర్పు ఇచ్చారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు దుకాణదారులు కూడా ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా దుకాణాల తొలగింపునకు సహకరించారు. పది దుకాణదారుల్లో ఐదుగురు మల్లికార్జున మహామండపం ఐదో అంతస్తులోని దుకాణాలను గతంలో జరిగిన బహిరంగ వేలంలో పాడుకున్నారు. వారు దుకాణాలను అక్కడ ఏర్పాటు చేసుకునేందుకు దేవస్థానం అధికారులు అనుమతించారు. మిగతా ఐదుగురు మాత్రం మల్లికార్జున మహామండపంలోని ఐదో అంతస్తులో పూజాద్రవ్యాలు, అమ్మవారి చిత్రపటాల విక్రయ దుకాణాలు ఏర్పాటు చేసేందుకు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

దుకాణాలు తీసేస్తున్న దేవస్థానం సిబ్బంది

కల్యాణమూర్తులకు హారతి ఇస్తున్న విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్

నేత్రపర్వంగా నగరోత్సవం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పాతశివాలయంలోని కల్యాణమూర్తులతో నగరోత్సవాన్ని శనివారం నేత్రపర్వంగా నిర్వహించారు. పాతశివాలయంలోని గంగా, పార్వతీ సమేత మల్లేశ్వరస్వామి, భద్రకాళి సమేత వీరభద్రస్వామి వార్లను అలంకరించిన వాహనంపైన ఉంచగా..ఎంపీ కేశినేని చిన్ని, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు హారతులు ఇచ్చి నగరోత్సవాన్ని ప్రారంభించారు. బేతాల నృత్యాలు, డప్పువాయిద్యాల మధ్య ఊరేగింపు పాతబస్తీ పురవీధుల్లో కనువిందు చేసింది. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కూర్మాచారి, వెంకటేశ్వరరావు, శంకర్, ఆంజనేయులు, పాతశివాలయం ఈవో నటరాజన్ షణ్ముఖం పాల్గొన్నారు.

పరిశోధనలతో బోధన నాణ్యత పెరుగుతుంది

మాట్లాడుతున్న విక్టర్ బాబు, వేదికపై ప్రిన్సిపల్ కృష్ణవేణి తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: పరిశోధనా సంస్కృతి బలపడితే బోధన నాణ్యతా ప్రమాణాలు పెరుగుతాయని [illegible] విశ్వవిద్యాలయం [illegible] వైస్ ఛాన్సలర్ కొప్పుల విక్టర్ బాబు అన్నారు. కేబీఎన్ కళాశాల [illegible] విభాగం, [illegible] కళాశాల అధ్యాపకుల శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశోధన రచనలో శాస్త్రీయత చాలా కీలకమని, ఉత్తమ పరిశోధన పత్రరచనకు స్పష్టత, క్రమబద్ధత, తార్కికత అవసరమన్నారు. ప్రచురణ ప్రక్రియలో సరైన జర్నల్ ఎంపిక కీలకమన్నారు. జర్నల్ విశ్వసనీయత ఇండెక్సింగ్, ఇంపాక్ట్ ఫ్యాక్టర్, పియర్ రివ్యూ విధానం వంటి అంశాలను పరిశీలించాలని సూచించారు. నకిలీ జర్నల్స్ పెరుగుతున్న నేపథ్యంలో అధ్యాపకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. [illegible] ఎస్ కళాశాల ప్రిన్సిపల్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ.. పరిశోధన పత్ర రచన అధ్యాపకుల వ్యక్తిగత ప్రతిభ మాత్రమే కాకుండా విద్యా సంస్థ ప్రతిభను కూడా పెంచుతుందన్నారు. కార్యక్రమంలో బీఈడీ కళాశాల కార్యదర్శి సతీష్‌కుమార్, ప్రిన్సిపల్ కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభం

స్తంభం పరిస్థితిని సత్యబాబుకు వివరిస్తున్న స్థానికులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: విద్యుత్తు స్తంభం అడుగు భాగం దెబ్బతిని ప్రమాదకరంగా ఉందని, తక్షణమే మరమ్మతులు చేయాలని సీపీఎం [illegible] లీడర్ బి.సత్యబాబు అధికారులను కోరారు. 50వ డివిజన్ [illegible] కొండ ప్రాంతంలో పర్యటించగా స్థానికులు ఈ సమస్యను తన దృష్టికి తీసుకు వచ్చినట్లు వివరించారు. కొండ ప్రాంతంలోని నూకాలమ్మవీధిలో 50/175/63 నంబరు గల విద్యుత్తు స్తంభం అడుగున తుప్పు పట్టి సగం భాగం రంధ్రం పడిందన్నారు. గాలి వచ్చినప్పుడు ఊగుతుందని ఎప్పుడు పడిపోతుందోనని స్థానికులు భయపడుతున్నారన్నారు. మరికొన్ని స్తంభాలకు అడుగున సిమెంటు దిమ్మెలు కట్టాల్సి ఉందన్నారు. వెంటనే సంబంధిత విద్యుత్తు విభాగం అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరినట్లు వివరించారు.

'ఆవాసాల మధ్య బార్ ఏర్పాటు ఒప్పుకోం'

విద్యాధరపురం, న్యూస్‌టుడే: విద్యాధరపురం పెద్ద సాయిబాబా గుడి సెంటరు సమీపంలో బార్ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ.. శనివారం పలువురు మహిళలు ధర్నా చేపటడం ఉద్రిక్తతకు దారి తీసింది. బేకరి స్థానంలో బార్ ఏర్పాటు చేస్తున్నట్లు [illegible] స్థానిక మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బార్ ఏర్పాటు చేస్తే మద్యం సేవించిన వ్యక్తుల వీర విహారం [illegible]. భవానీపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మహిళలకు సర్ది చెప్పారు. ఆవాసాల మధ్య బార్ ఏర్పాటును [illegible] మహిళలు ఎక్సైజ్ పోలీసుస్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేశారు.

మహిళల నిరసన

దామోదరం సంజీవయ్య సేవలు మరువలేనివి

నగరపాలక సంస్థ కార్యాలయంలో..

శాప్ కార్యాలయంలో..

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు మరువలేనివని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ ఎ.రవీంద్రరావు పేర్కొన్నారు. సంజీవయ్య జయంతిని నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయన సీఎంగా ఉన్నప్పుడే నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయానికి 1961లో శంకుస్థాపన జరిగిందని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, నీటి సరఫరా తదితర రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. ఆయన అడుగు జాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని కోరారు.

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఐజీఎంసీ స్టేడియంలోని శాప్ కార్యాలయంలో దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. శాప్ పరిపాలనాధికారి రమావత్ వెంకట రమణనాయక్ సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. శాప్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ కార్మికుడి మృతి

చిట్టినగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వడ్రంగి కార్మికుడు శనివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటర్‌కు చెందిన కడార్ల అనసూయ చిన్న కుమారుడు లక్ష్మణరావు(36) వడ్రంగి పని చేస్తుంటాడు. వివాహమై భార్యాభర్తల మధ్య వివాదాలు తలెత్తాయి. ఏడాది కిందట భార్య పుట్టింటికి వెళ్లగా, లక్ష్మణరావు తల్లి వద్దనే ఉంటూ మద్యానికి బానిసయ్యాడు. దీనికితోడు అతనికి ఫిట్స్ వస్తుంటాయి. పెళ్లి చేయకపోతే చనిపోతానని తల్లిని బెదిరించేవాడు. ఈనెల 3వ తేదీన మనస్తాపం చెందిన అతను ఫిట్స్‌కి వాడే మందుబిళ్లలు ఒకేసారి వేసుకున్నాడు. మంచం కింద 8 ఖాళీ మందుబిళ్లల అట్టలను చూసి తల్లి అడగ్గా మింగినట్లు చెప్పాడు. వెంటనే ఉప్పునీళ్లు తాగించగా వాంతులు చేసుకున్నాడు. అనంతరం బాగానే ఉన్నాడు. 5వ తేదీన ఉదయం ఎంతకీ లేవకపోవడంతో చుట్టు పక్కల వారి సాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ 14న మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి తల్లి అనసూయ కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

ద్విచక్ర వాహనం కనిపించడం లేదని ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం కనిపించడం లేదని యువకుడు భవానీపురం పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశాడు. వివరాలిలా ఉన్నాయి...భవానీపురం జోజినగర్ యశ్వంత్‌కుమార్ కుటుంబసభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. నగరపాలక సంస్థలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఇటీవల తన ద్విచక్రవాహనాన్ని ఇంటి ముందు నిలిపి కొద్దిసేపటి తర్వాత చూడగా కనిపించలేదు. దీంతో చుట్టుపక్కల వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డ్రగ్స్ రహిత జిల్లాకు కృషి

స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో మాట్లాడుతున్న లతాకుమారి చిత్రంలో సీఐ రవీంద్ర

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన వారిని గుర్తించి వారిని సకాలంలో డీ అడిక్షన్ సెంటర్లకు తరలించి చికిత్స అందించడం అభినందనీయమని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ లతాకుమారి పేర్కొన్నారు. శనివారం లబ్బీపేటలోని ఈగల్ కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో మాదక ద్రవ్యాలను కూకటివేళ్లతో సహా తొలగించేందుకు పోలీస్, ఈగల్ బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. మాదక ద్రవ్యాలను పూర్తిగా తొలగించి డ్రగ్స్ రహిత జిల్లాను సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈగల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రవీంద్ర మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల కట్టడికి బహుముఖ వ్యూహం అమలు చేస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల సరఫరా, విక్రయాలపై ఆపరేషన్ గరుడ పేరుతో నిరంతర నిఘా ఉంచుతున్నామని వివరించారు. విద్యా సంస్థల పరిసరాల్లో మాదక ద్రవ్యాలను కట్టడి చేసేందుకు ఆపరేషన్ సేఫ్ క్యాంపెయిన్ ఏర్పాటు చేశామన్నారు. ప్రధానంగా మాదక ద్రవ్యాల రవాణాపై నిఘా ఉంచుతున్నామని రైలు, రోడ్డు మార్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వివరించారు. ప్రజల్లో విస్తృతంగా చైతన్యం కలిగించడంతో పాటు డ్రోన్ల ద్వారా నిఘా పెంచామన్నారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ డ్రగ్స్ లేని సమాజం నిర్మించేందుకు పోలీస్ శాఖకు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఎస్సై ఎం.వీరాంజనేయులు, డీ అడిక్షన్ సెంటర్ ప్రతినిధులు డాక్టర్ జి.శంకర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గోళ్లమూడి శేఖర్ బాబు, అనిల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

మాట్లాడుతున్న సూర్యనారాయణ, పక్కన సంఘ నాయకులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు సూర్యనారాయణ అన్నారు. విద్యాధరపురంలోని ఉద్యోగుల సంఘ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 12వ పీఆర్సీ గడువు పూర్తయి 30 నెలలు గడుస్తున్నా ఇంకా కమిషన్ వేయకపోవడం బాధాకరమన్నారు. విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో త్రిసభ్య కమిషన్ ఏర్పాటు చేసి ఉద్యోగుల్లో ఉన్న అభద్రతాభావాన్ని తొలగించాలని కోరారు. ప్రభుత్వ బకాయిలకు ప్రత్యామ్నాయంగా ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం ద్వారా ఉద్యోగులతోపాటు గృహనిర్మాణ కార్మికులకు ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ బాజీ పఠాన్, సంఘ నాయకులు శ్రీనివాసరావు, రమేష్‌కుమార్, కేదారేశ్వరరావు, రామచంద్రారెడ్డి, రమణ పాల్గొన్నారు.

11వ వర్ధంతి

చెరగని చిరునవ్వుతో అందరినీ
పలకరిస్తూ మా అందరి
హృదయాలలో చిరస్థాయిగా
నిలిచిన నీవు మా నుండి దూరమైననూ
నీ జ్ఞాపకాలు చిరస్మరణీయం.
సదా నీ మధుర స్మృతులతో...

శ్రీమతి కొలిపాకుల దుర్గా మహాలక్ష్మి
జననం: 20-11-1966 మరణం: 16-02-2015

భర్త: కొలిపాకుల బాలవెంకట జగదీష్
ప్రొ॥ సుధీర్ స్టీల్ ఎంటర్‌ప్రైజెస్
✆ 92464 78346

కుమారుడు: కొలిపాకుల బాలవెంకట సుధీర్ కోడలు: భార్గవి
మనుమరాలు: చైత్ర శ్రీ మహాలక్ష్మి తల్లి: కూరపాటి వెంకటరత్నమ్మ
మనుమడు: దేవాన్ష్ గౌతమ్ W/o (లేటు) కూరపాటి గోపాలకృష్ణమూర్తి, చల్లపల్లి

వియ్యంకుడు వియ్యపురాలు
వక్కలగడ్డ ప్రేమనాథ్‌బాబు - వక్కలగడ్డ పద్మావతి, చేబ్రోలు
మరియు కుటుంబ సభ్యులు

సినిమాలు

◆ **సీతా పయనం:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్‌వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు) ◆ **కపుల్ ఫ్రెండ్లీ:** శైలజ(గాంధీనగర్) ◆ **ఫంకీ:** జీ-3(రాజ్-యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), అప్సర, స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు). ◆ **అమరావతికి ఆహ్వానం:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట). ◆ **నిలవే:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), రామ్ సినిమాస్ (గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట). ◆ **సైకీ:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు). ◆ **యుఫోరియా:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు) ◆ **ఓం శాంతి శాంతి శాంతి:** జీ-3(రాజ్-యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు). - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

మహాశివరాత్రి శుభాకాంక్షలు
BALAJI HOSPITALS & DIABETES CENTRE
బాలాజీ హాస్పిటల్స్ & డయాబెటీస్ సెంటర్

Dr. RLV PHANI KUMAR
Dr. D. ANUSHA
స్వాతి థియేటర్ రోడ్డు, భవానీపురం, విజయవాడ-12
DIABETIC FOOT SURGERY & PODIATRY CARE, VACUUM THERAPY (NPWT) FOR FAST, SAFE WOUND HEALING
COMPLETE HEALTH CHECK UPS & AFFORDABLE PACKAGES.
మా హాస్పిటల్ నందు 24 గంటలు లభించు సేవలు
50 BEDDED HOSPITAL
✆ 91540 64744, 91540 64745
www.sreebalajihospitals.com

శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము
పాత శివాలయము, విజయవాడ 1 టౌన్

ది.15-02-2026 ఆదివారం తెల్లవారుజామున 2.30 ని॥ నుండి మహాశివరాత్రి అభిషేకములు, అర్ధరాత్రి 11.30 ని॥లకు
లింగోద్భవకాల అభిషేకములు ఉభయం 501/-
మహాశివరాత్రి పర్వదినం సందర్భముగా భక్తులు విచ్చేసి స్వామివార్ల కృపకు పాత్రులు కాగలరు. శుభాకాంక్షలతో...
నటరాజన్ షణ్ముగం కార్యనిర్వహణాధికారి
✆ 99497 93112, 99857 47078

(c) eenadu

విజయవాడ మధ్య

మంత్రి లోకేశ్‌కు ఎమ్మెల్యే బొండా ప్రత్యేక కానుక



ఎమ్మెల్యే ఆత్మీయ సమావేశంలో భాగంగా సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కుటుంబ సమేతంగా శనివారం విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఎమ్మెల్యే బొండా ఉమ.. లోకేశ్ కుటుంబ సభ్యుల క్యారికేచర్ చిత్రపటాన్ని లోకేశ్‌కు ప్రత్యేక కానుకగా అందజేశారు. - న్యూస్‌టుడే, సూర్యారావుపేట

సైబర్ సెక్యూరిటీపై అవగాహన అవసరం

పోలీసు పరేడ్‌ను పరిశీలిస్తున్న పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: సాయుధ పోలీస్ అధికారులు, సిబ్బంది వృత్తి నైపుణ్యం మెరుగుపర్చుకుని ఆధునిక కాలానికి తగ్గట్టుగా తయారు చేయాలనే ఏటా నిర్వహించే వార్షిక శిక్షణ కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ఆదేశాల మేరకు సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్స్‌లో ఈ నెల 2 నుంచి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న విషయం విదితమే. ముగింపు కార్యక్రమానికి సీపీ రాజశేఖరబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి సాయుధ పోలీస్ సిబ్బంది పరేడ్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సాంకేతిక పరంగా అభివృద్ధి చెందాలని సూచించారు. సైబర్ సెక్యూరిటీ, ఈ డిప్లాయిమెంట్, సీసీ కెమెరాలు, డ్రోన్లు, అస్త్రం యాప్‌పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని కోరారు. డీసీపీలు కేజీవీ సరిత, ఎస్‌వీడీ ప్రసాద్, ఏడీసీపీ కె.కోటేశ్వరరావు, హెడ్ క్వార్టర్స్ ఏసీపీ ప్రేమ్‌కుమార్, సీఎస్‌డబ్ల్యూ ఏసీపీ చిరంజీవి, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత జిల్లాకు కృషి

స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో మాట్లాడుతున్న లతాకుమారి చిత్రంలో సీఐ రవీంద్ర

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన వారిని గుర్తించి వారిని సకాలంలో డీ అడిక్షన్ సెంటర్లకు తరలించి చికిత్స అందించడం అభినందనీయమని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ లతాకుమారి పేర్కొన్నారు. శనివారం లబ్బీపేటలోని ఈగల్ కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో మాదక ద్రవ్యాలను కూకటివేళ్లతో సహా తొలగించేందుకు పోలీస్, ఈగల్ బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. మాదక ద్రవ్యాలను పూర్తిగా తొలగించి డ్రగ్స్ రహిత జిల్లాను సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈగల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రవీంద్ర మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల కట్టడికి బహుముఖ వ్యూహం అమలు చేస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల సరఫరా, విక్రయాలపై ఆపరేషన్ గరుడ పేరుతో నిరంతర నిఘా ఉంచుతున్నామని వివరించారు. విద్యా సంస్థల పరిసరాల్లో మాదక ద్రవ్యాలను కట్టడి చేసేందుకు ఆపరేషన్ సేఫ్ క్యాంపెయిన్ ఏర్పాటు చేశామన్నారు. ప్రధానంగా మాదక ద్రవ్యాల రవాణాపై నిఘా ఉంచుతున్నామని రైలు, రోడ్డు మార్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వివరించారు. ప్రజల్లో విస్తృతంగా చైతన్యం కలిగించడంతో పాటు డ్రోన్ల ద్వారా నిఘా పెంచామన్నారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ డ్రగ్స్ లేని సమాజం నిర్మించేందుకు పోలీస్ శాఖకు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఎస్సై ఎం.వీరాంజనేయులు, డీ అడిక్షన్ సెంటర్ ప్రతినిధులు డాక్టర్ జి.శంకర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గోళ్లమూడి శేఖర్‌బాబు, అనిల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అమర జవాన్లకు ఘన నివాళి

కొవ్వొత్తుల ప్రదర్శనలో సిద్ధార్థ, సాంబశివరావు, జయపాల్ తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: పుల్వామా దాడిలో దేశం కోసం ప్రాణాలర్పించిన అమర జవాన్లకు నివాళులర్పిస్తూ శనివారం బీఆర్‌టీఎస్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. సెంట్రల్ తెలుగు యువత, ఎస్సీ, మైనారిటీ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. తెదేపా యువ నాయకుడు బొండా సిద్ధార్థ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఘంటా కృష్ణమోహన్, బెజ్జం జయపాల్, ఎస్‌కే బాషా, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

మాటల్లోనే వికసిత ఆంధ్రప్రదేశ్: సీపీఎం

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే: బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి, సామాజిక న్యాయానికి తోడ్పడే విధంగా లేదని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి చెబుతున్న వికసిత ఆంధ్రప్రదేశ్ మాటల్లో తప్పించి చేతల్లో శూన్యంలా ఉందన్నారు. సూపర్ సిక్స్ అమల్లో మిగిలిపోయిన మహిళలకు నెలకు రూ.1500, నిరుద్యోగ భృతి గురించి బడ్జెట్‌లో ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. రూ.75 వేల కోట్ల లోటును పూడ్చుకోవడానికి ప్రజలపై అదనపు భారం పడే ప్రమాదం ఉందన్నారు. అభివృద్ధి అంటే ఆదాయం పెరగాలి కానీ రెండేళ్లుగా ఆదాయం క్రమంగా పడిపోతోందన్నారు. రాష్ట్ర సొంత పన్ను ఆదాయం తగ్గిందంటే ప్రజల ఆదాయాలు పడిపోతున్నాయని అర్థం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంటు, పన్నుల వాటా(జీఎస్టీ) తగ్గిందని మొత్తంగా రాష్ట్ర బడ్జెట్ తిరోగమనం దిశలో ఉందన్నారు.

కనకదుర్గానగర్‌లో దుకాణాల తొలగింపు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: కనకదుర్గానగర్‌లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పది దుకాణాలను దుర్గగుడి అధికారులు శనివారం తొలగించారు. దేవస్థానం చేపట్టిన ప్రసాదాల పోటు, అన్నప్రసాద భవనం, ఎలివేటెడ్ క్యూలైన్ల నిర్మాణ పనులకు ఈ దుకాణాలు అడ్డుగా ఉండడంతో ఈవో శీనానాయక్ వారికి నోటీసులు ఇచ్చారు. దుకాణదారులు హైకోర్టును ఆశ్రయించినప్పటికీ న్యాయమూర్తులు దుర్గగుడి అధికారుల వాదనకు అనుగుణంగా తీర్పు ఇచ్చారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు దుకాణదారులు కూడా ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా దుకాణాల తొలగింపునకు సహకరించారు. పది దుకాణదారుల్లో ఐదుగురు మల్లికార్జున మహామండపం ఐదో అంతస్తులోని దుకాణాలను గతంలో జరిగిన బహిరంగ వేలంలో పాడుకున్నారు. వారు దుకాణాలను అక్కడ ఏర్పాటు చేసుకునేందుకు దేవస్థానం అధికారులు అనుమతించారు. మిగతా ఐదుగురు మాత్రం మల్లికార్జున మహామండపంలోని ఐదో అంతస్తులో పూజాద్రవ్యాలు, అమ్మవారి చిత్రపటాల విక్రయ దుకాణాలు ఏర్పాటు చేసేందుకు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

జనరంజకం.. అభివృద్ధికి దోహదం

రాష్ట్ర బడ్జెట్‌పై వివిధ వర్గాల సంతృప్తి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పలువర్గాల నుంచి హర్షం వ్యక్తమయ్యింది. అన్ని రంగాలకు పెద్దపీట వేశారని, రాష్ట్రాభివృద్ధికి ఎంతో మేలు చేసేదిగా ఉందని వివిధ సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. ఇది జనరంజక బడ్జెట్ అంటూ వ్యాపార సంఘాల ప్రతినిధులు తెలిపారు. పారిశ్రామికాభివృద్ధికి, మహిళా వికాసానికి ఇది దోహదపడుతుందని వెల్లడించారు. వ్యాపార వర్గాలకు మరిన్ని రాయితీలు ఇస్తే మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని వ్యాపార సంఘాల ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రజా సంక్షేమం ప్రతిబింబించింది

2026–27 సంవత్సరానికి రూ.3.32 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని ప్రతిబింబించింది. పరిశ్రమలు, విద్యుత్తు రంగం, రోడ్లు, విమానాశ్రయాలకు ఇచ్చిన కేటాయింపులతో పారిశ్రామికాభివృద్ధి పరుగులు పెరుగుతుంది. పోలవరానికి రూ. 6,105 కోట్లు, జలవనరుల శాఖ కేటాయింపులతో వ్యవసాయాభివృద్ధి జరుగుతుంది. తొమ్మిది జిల్లాలతో అమరావతి ఆర్థిక ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం ఇతర ప్రాంతాల్లో అభివృద్ధికి బాటలు వేస్తుంది.

- గద్దం బాలవెంకట రవికుమార్, విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు

పారిశ్రామిక రంగానికి కేటాయింపులు భేష్

ఈ బడ్జెట్‌లో పారిశ్రామిక రంగానికి రూ. 3,161 కోట్లు కేటాయించడం శుభసూచికం. ప్లాస్టిక్ ఉత్పత్తులపై జీఎస్టీ 18 శాతం విధిస్తున్నారు. ఇది ప్లాస్టిక్ పరిశ్రమ అభివృద్ధికి అడ్డంకిగా మారింది. ప్లాస్టిక్ తుక్కు కొనుగోలుపై కూడా 18 శాతం జీఎస్టీ విధిస్తున్నారు. ఇది వ్యాపారులకు పెనుభారంగా మారింది. పనికిరాని తుక్కును కొనుగోలు చేసి ప్లాస్టిక్ ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. పర్యావరణానికి మేలు చేస్తున్నాం. జీఎస్టీ 5 శాతానికి తగ్గిస్తే మేలు. ఈ అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలి.

- మద్దాల సుధాకర్, ప్లాస్టిక్ అసోసియేషన్ అధ్యక్షుడు

ఫర్నిచర్ తయారీని కుటీర పరిశ్రమగా గుర్తించాలి

పరిశ్రమలకు కేటాయింపులు పెరిగాయి. చిన్న పరిశ్రమల అభివృద్ధికి వాటిని వినియోగిస్తే మేలు. విజయవాడ ఫర్నిచర్ తయారీ పరిశ్రమలు దాదాపు 430 ఉన్నాయి. వీటిని కుటీర పరిశ్రమగా గుర్తించాలి. ఫర్నిచర్ తయారీపై 18 శాతం జీఎస్టీ ఉంది. దానిని తగ్గిస్తే ఫర్నిచర్ ధరలు సామాన్యుడికి అందుబాటులో ఉంటాయి. తద్వారా వేలాది మంది తయారీదారులకు ఉపయోగకరంగా ఉంటుంది. 3 పేజ్ విద్యుత్తు ధరలు తగ్గిస్తే మేలు.

- ఈమని దామోదరరావు, ఫర్నిచర్ తయారీదారుల సంఘం గౌరవాధ్యక్షుడు

రహదారులను ఆక్రమిస్తే చర్యలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా వ్యాపారులు రహదారులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని మూడో ట్రాఫిక్ సీఐ కొత్తూరు కిషోర్‌బాబు హెచ్చరించారు. శనివారం శారదా కళాశాల జంక్షన్ నుంచి ఐనాక్స్ థియేటర్ వరకు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న పలువురి వ్యాపారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అక్రమణలను వెంటనే తొలగించాలని లేనిపక్షంలో కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు. ఎస్ఐ జీవీఎన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన చోదకులకు శిరస్త్రాణం తప్పనిసరి

అవగాహన కల్పిస్తున్న కృష్ణ, సిబ్బంది

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: శిరస్త్రాణం ధరించడం ప్రతి ద్విచక్ర వాహనచోదకుని బాధ్యత అని ట్రాఫిక్ ఎస్ఐ జగన్నాథం కృష్ణ అన్నారు. శనివారం అజిత్‌సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటర్‌లో శిరస్త్రాణ ప్రాధాన్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనం నడిపే వారు మాత్రమే కాకుండా వెనుక కూర్చునే వారు కూడా శిరస్త్రాణం ధరించాలని సూచించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి ప్రమాద రహిత ప్రయాణాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అలరించిన సినీ సంగీత విభావరి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రేమ అంటే సేవాభావమని, కళాకారులకు కళా సంస్థలు అందిస్తున్న సేవలు కూడా ప్రేమాభిమానాలని విశ్వమాత ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు నిడుమోలు రమాసత్యనారాయణ అన్నారు. శనివారం గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానంద కళావేదికపై మహాశివరాత్రి, ప్రేమికుల రోజు సందర్భంగా సునీత ఈవెంట్స్ సాంస్కృతిక సంస్థ అధ్యక్షురాలు పసుపులేటి సునీత ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్యనారాయణ మహానటి సావిత్రి సాంస్కృతిక కళాపీఠం వ్యవస్థాపకురాలు పరుచూరి విజయలక్ష్మి మాట్లాడారు. గాయకులు కె.డేవిడ్‌రాజు, లక్ష్మణ్ నాయక్, రాజేష్, రజిని తదితరులు సినీ గేయాలు ఆలపించారు.

తప్పిపోయిన యువతి.. గంటలోనే గుర్తింపు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: బీసెంట్ రోడ్డులోని చేపల మార్కెట్‌కు కుటుంబ సభ్యులతో వచ్చిన ఓ యువతి తప్పిపోగా గవర్నర్‌పేట పోలీసులు సీసీ కెమెరాల ద్వారా గంటలోనే గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. పాత రాజరాజేశ్వరీపేటకు చెందిన ఈమె శనివారం మార్కెట్‌కు వచ్చి తప్పిపోయింది. కొద్దిసేపటికి కుమార్తె కనిపించడం లేదని గుర్తించిన తండ్రి గవర్నర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ నాగమురళి వెంటనే 4 బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. సీసీ కెమెరాల ద్వారా యువతి చల్లపల్లి బంగ్లా వద్ద గుర్తించి ఆమెను తల్లిదండ్రులకు అప్పగించారు. సకాలంలో తమ కుమార్తెను గుర్తించి అప్పగించిన పోలీసులకు యువతి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

మహా శివరాత్రికి ముస్తాబు

ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్యూలైన్లు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: మహా శివరాత్రికి గవర్నర్‌పేటలోని కాశీవిశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానం ముస్తాబైంది. భక్తులు స్వామివారిని వీక్షించేందుకు, ఆలయ ప్రాంగణంలో క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం 4.30 గంటలకు స్వామి వారికి అఘోర సంపుటిత మహాపాశుపత రుద్రహోమం, సర్వదేవతా మహాయజ్ఞం, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన నిర్వహిస్తారు. 6.30 గంటలకు పల్లకిసేవ అనంతరం శాంతి కల్యాణం జరుగుతుందని ఆలయ ఈవో యడ్లపల్లి సీతారామయ్య తెలిపారు. రాత్రి 11.30 గంటలకు లింగోద్భవ సమయంలో 121 కిలోల అన్నంతో ఏకాదశ రుద్ర అన్నాభిషేకం నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణంలో రుక్మిణీ కల్యాణం హరికథ ఏర్పాటు చేయనున్నారు. భక్తులు వీక్షించేందుకు ఆలయం ఆవరణలో టీవీలను ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి స్థానిక కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి ఆలయాన్ని పరిశీలించారు.

టీవీలను పరిశీలిస్తున్న బాలస్వామి, ఈవో సీతారామయ్య

కీలక రహదారి.. ప్రమాదకరంగా మారి..

న్యూరాజరాజేశ్వరిపేట అమరావతి కాలనీ నుంచి అయోధ్యనగర్ వైపు వెళ్లే రైలుకట్ట రహదారి అధ్వానంగా మారింది. సుమారు 18 వేల మంది నివసిస్తున్న ఈ కాలనీ వాసులు ఈ మార్గం గుండానే నగరానికి రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డంతా గుంతలు పడి రాళ్లు తేలిపోవడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారు స్పందించి రహదారికి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్

నిర్మాణ సామగ్రి ఇలా.. రాకపోకలెలా?

వాంబే కాలనీ డీబ్లాక్‌లోని రహదారిపై భవన నిర్మాణ సామగ్రి పోయడంతో రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే ఇరుకు రోడ్లు ఇలా రోజుల తరబడి వీధి మధ్యలో నిర్మాణ సామగ్రి వదిలేస్తే ఎలాగని రోజూ నడిచేవారు, వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా స్పందించి తగుచర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్

దుర్గమ్మకు చేనేత.. పట్టువస్త్రాల సమర్పణ

పట్టువస్త్రాలు తీసుకొచ్చిన పద్మశాలీ సేవా సంఘం సభ్యులతో దుర్గగుడి ఛైర్మన్ రాధాకృష్ణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పురస్కరించుకొని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్లకు పద్మశాలీ సేవా సంఘం(మంగళగిరి) సభ్యులు జనసేన నాయకులు ఏపీ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, తితిదే బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, చేనేత ప్రముఖులు గంజి చిరంజీవి, దామర్ల నాగమణి నేతృత్వంలో సంప్రదాయబద్ధంగా మంగళవాయిద్యాలతో చేనేత పట్టువస్త్రాలను శనివారం అందజేశారు. వారికి దుర్గగుడి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, పద్మావతి ఠాకూర్, సరోజనీదేవి, సరిత స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిల్లపలి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పద్మశాలి సేవా సంఘం దశాబ్ద కాలంగా మహాశివరాత్రిని పురస్కరించుకొని దుర్గామల్లేశ్వర స్వామి కల్యాణానికి చేనేత పట్టువస్త్రాలను సమర్పిస్తోందన్నారు. చేనేత వస్త్రాలను స్వయంగా తయారుచేసి అందజేయడం మంగళగిరిలోని చేనేత కార్మికులకు గర్వకారణం అన్నారు. ఈ సంప్రదాయానికి సహకరించిన దేవస్థానం అధికారులు, పాలకమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. చేనేత పట్టువస్త్రాలను వైదిక కమిటీ సభ్యులు శ్రీధర్ శర్మకు అందజేశారు. సంఘం సభ్యులకు ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఛైర్మన్ రాధాకృష్ణ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

నైపుణ్యావృద్ధికి స్వరఝురి కార్యక్రమాలు దోహదం

గౌరీనాథ్, వారి శిష్యుల సంగీత కచేరీ

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ఆధ్యాత్మికత పెంపొందించడానికి, నైపుణ్యాభివృద్ధికి స్వరఝురి సంస్థ వ్యవస్థాపకుడు మోదుమూరి సుధాకర్ చేస్తున్న కార్యక్రమాలు దోహదపడతాయని వక్తలు కొనియాడారు. శనివారం గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో స్వరఝురి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'తెలుగు భాషా సంగీత మహాసభలు- 2026'లో సంగీత కచేరీలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. గురువులు బీవీ విద్యాసాగర్, జె.చంద్రమౌళి, మంగళగిరి శ్రీధర్ నిర్వహణలో నూజివీడు ఐఐఐటీ కళాశాల విద్యార్థులు సంకీర్తనలు ఆలపించారు. చింతలపాటి మంజుల, పసుమర్తి పావని, గుడిపాటి లలిత(ఏలూరు)లు ప్రసంగించారు. వి.కార్తీక త్రివేణి పర్యవేక్షణలో ఘంటసాల సంగీత కళాశాల విద్యార్థుల బృందం నిర్వహించిన సంగీత కచేరీ, పోపూరి గౌరీనాథ్, వారి శిష్య బృందంచే తూము నరసింహదాసు కీర్తనలు ఆకట్టుకున్నాయి.

'రిజర్వేషన్లు వ్యతిరేకించడం రాజ్యాంగ విరుద్ధం'

సమావేశంలో మాట్లాడుతున్న జైబాబు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు వ్యతిరేకించడం రాజ్యాంగ విరుద్ధమని ట్రేడ్ యూనియన్ సోషలిస్ట్ కూటమి(టీయూఎస్‌ఈ) జాతీయ కార్యదర్శి ఎల్.జైబాబు అన్నారు. తక్షణమే పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని రాష్ట్రాల్లో స్థానిక కోటా కింద 80 శాతం ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాలు చేస్తున్నా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు నోరుమెదపకపోవడం సరికాదన్నారు. మాజీ డీజీపీ పూర్ణచంద్రరావు, మాజీ ఐఏఎస్ అధికారి కూనపరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల కోసం పార్టీలకతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వివిధ సంఘాల నాయకులు గిద్దా శ్రీనివాస్, వేల్పూరి శ్రీనివాస్, శీలం వెంకటేశ్వర్లు, బి.రత్నం, గణేష్, పొట్లూరి దేవి, పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

ఆటోనగర్, న్యూస్‌టుడే: ఆటోనగర్ వందడుగుల రోడ్డులోని మెస్సీయ ఫెలోషిప్‌లో శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. బీపీ, షుగర్, ఈసీజీ, థైరాయిడ్, బీఎండీ, 2డీ ఎకో తదితర పరీక్షలు ఉచితంగా చేశారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. మెస్సీయ ఫెలోషిప్ ఛైర్మన్ సజ్జా రత్నకుమార్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఏటా రెండు సార్లు సంస్థ తరపున ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2016 నుంచి ఇప్పటివరకు 18 సార్లు శిబిరాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సామగ్రి అందజేత

పటమట: చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు అవసరమని, చిన్నారులకు పోషకాహారం, మంచి వాతావరణం, సౌకర్యాలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెదేపా నాయకుడు గద్దె క్రాంతి కుమార్ అన్నారు. ఐడీబీఐ బ్యాంక్ సహకారంతో రూ.30 వేల విలువ చేసే స్టీలు ప్లేట్లు, గ్లాసులు, గిన్నెలను దర్శిపేట, ఎలక్ట్రిసిటీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి క్రాంతి కుమార్ అందజేశారు.

ఆకట్టుకున్న 'కూచిపూడి శివారాధన'

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: దుర్గాపురంలోని ఘంటసాల సంగీత కళాశాలలోని గోకరాజు గంగరాజు కళావేదికపై జేఎంఎస్ నాట్యవేద అకాడమీ ఆఫ్ మ్యూజిక్, డ్యాన్స్ సంస్థ వ్యవస్థాపకులు చక్రవర్తి ఆధ్వర్యంలో శనివారం కూచిపూడి శివారాధన కార్యక్రమం నిర్వహించారు. జేఎంఎస్ సిస్టర్స్ మనీషా, శిరీషా నిర్వహణలో 65 మంది చిన్నారులతో శివకల్యాణం కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. ముఖ్య అతిథులుగా విశ్రాంత తెలుగు ప్రాచార్యులు, సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు, కామ్రేడ్ జీఆర్‌కే పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షుడు గోళ్ల నారాయణరావు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, విశ్రాంత ప్రాచార్యులు వెన్నా వల్లభరావు, ఎక్సైజ్ శాఖ విశ్రాంత డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మామిళ్లపల్లి ఆదిశేషు పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్య సేవలు ఎనలేనివి

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు గురునాథం, నరసింహారావు, రాజేశ్వరరావు తదితరులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి శనివారం ఆంధ్రరత్న భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఏపీసీసీ ఉపాధ్యక్షుడు వి.గురునాథం, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావులు మాట్లాడుతూ సంజీవయ్య.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో మంత్రిగా, రెండుసార్లు ఏఐసీసీ అధ్యక్షుడిగా పదవులు అలంకరించి ఆ పదవులకే వన్నె తెచ్చారని కొనియాడారు. ఆయన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. మీసాల రాజేశ్వరరావు, అన్సారీ, గణేష్, రాచర్ల ప్రకాశ్, ప్రమీలా గాంధీ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా హెచ్‌సీఎల్ క్రీడా జట్ల ఎంపికలు

అతిథుల చేతుల మీదుగా విన్నర్ ట్రోఫీ అందుకుంటున్న యలమర్రు బాలికల ఖోఖో జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: పటమట కేబీసీ జడ్పీ హెచ్ స్కూల్‌లో శనివారం హెచ్‌సీఎల్, హీల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి క్రీడా జట్ల ఎంపిక పోటీల్లో సుమారు 650 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలను రాష్ట్ర సమగ్ర శిక్షా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు ప్రారంభించారు. హీల్ సీఈవో కె.అజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. డీవైఈవో డి.సాంబశివరావు జాతీయ పతాకాన్ని, గన్నవరంలోని హెచ్‌సీఎల్ సీఎస్ఆర్ ఇన్‌ఛార్జి బి.శ్రీనివాసులు హెచ్‌సీఎల్ జెండా, ప్రధానోపాధ్యాయుడు వీవీఎన్ సత్యనారాయణ హీల్ జెండా ఆవిష్కరించారు. హెచ్‌సీఎల్ స్పోర్ట్స్ ఫర్ ఛేంజ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందరరావు, శాప్ విశ్రాంత డీఎస్‌డీవో బి.సుధాకర్, కృష్ణా జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య పరిపాలన కార్యదర్శి ఎం.అరుణ పర్యవేక్షించారు. హ్యాండ్‌బాల్, బాస్కెట్ బాల్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, రగ్బీ, అథ్లెటిక్స్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేశారు. వారంతా చెన్నై/బెంగళూరులో జరిగే సౌత్ జోన్ పోటీల్లో తలపడతారని నిర్వాహకులు ప్రకటించారు. విజేతలకు అతిథులు ట్రోఫీలు బహూకరించారు.

అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీకి కృష్ణా బృందం

క్రీడాకారులతో రవీంద్రచౌదరి, రామ్‌కుమార్, అయ్యప్ప, బాబూరావు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లాలో ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు జరిగే ఏసీఏ సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల అండర్-12 క్రికెట్ టోర్నీలో తలపడే కృష్ణా జట్టును ఉమ్మడి కృష్ణా జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎం.రవీంద్రచౌదరి శనివారం ప్రకటించారు. వి.దేవ్ సాత్విక్ (కెప్టెన్), కేడీ నిఖిలేష్ (వికెట్ కీపర్), వీఎల్ఎన్ సుబ్రహ్మణ్యం, కేఆర్ఎస్ఎస్‌వీ జైరామ్, సీహెచ్ వెంకట కార్తికేయ, పి.చంద్ర చిత్రాన్, వి.పవన్‌కుమార్, ఆర్.దేవన్ రుషి, ఎస్.జ్ఞాన్ కృష్ణ, ఎ.జాయ్ జోయల్, ఎస్‌కే ఫదిల్, జె.రిషిత్ రాయ్, వి.నాగ వెంకటేష్, కె.షణ్ముఖ్ చౌదరి, టి.ఆర్యన్‌కుమార్, ఆర్.ధన దీప్, స్టాండ్ బైగా జి.జస్విన్, పి.అభిజిత్, టి.ప్రతీక్ నారాయణ, టి.లిఖిత్ ప్రేమ్, కె.ప్రజ్వల్ జట్టులో చోటు దక్కించుకున్నారు. ఎస్.రామ్‌కుమార్ కోచ్‌గా నియమితులయ్యారు.

ఉత్సాహంగా జిల్లా స్థాయి ఫుట్‌బాల్ టోర్నీ

అతిథి నుంచి విన్నర్ ట్రోఫీ అందుకుంటున్న పీలె జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: అజిత్‌సింగ్‌నగర్ నందమూరి నగర్‌లో శనివారం ఎన్టీఆర్ జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి గ్రాస్ రూట్ లెజెండ్(అండర్-10, 13) ఫుట్‌బాల్ టోర్నీ ఉత్సాహంగా సాగింది. అండర్-10 కేటగిరీలో అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన రొనాల్డో ప్రథమ, కెన్నడీ స్కూల్(నున్న) ద్వితీయ స్థానాలు కైవసం చేసుకోగా.. అండర్-13 కేటగిరీలో అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన పీలె జట్టు ప్రథమ, కెన్నడీ హైస్కూల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేతలకు ఎన్టీఆర్ జిల్లా ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు వై.శేష గిరిరావు, కార్యదర్శి బి.చక్రవర్తి, కోశాధికారి పి.బుజ్జి బహుమతులు అందజేశారు.

దుర్గగుడికి విరాళాలు

విద్యాధరపురం : దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన డాక్టర్ విజయకుమార్, శాంతికిరణ్ దంపతులు రూ.1,15,000, గుంటూరు బ్రాడీపేటకు చెందిన కామేశ్వరరావు రూ.1,01,116 విరాళాలను శనివారం అందజేశారు.

శారదా జూనియర్ కాలేజ్
BRTS రోడ్ దగ్గర, గాంధీనగర్, విజయవాడ. Ph: 2433630
ఇంటర్: MPC, BiPC, MEC, CEC, HEC & Vocational courses

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2020 మోడల్ టాటా 14 టైర్స్ వెహికల్స్ మంచి కండిషన్‌లో ఉన్నవి అమ్మబడును, (తెలంగాణ రిజిస్ట్రేషన్) సంప్రదించండి: 73311 91175.

2018 Honda City Superb Condition for Sale. Call: 94406 72315.

2011 Ape గూడ్స్ ఆటో బోర్‌చేసిన బండి, జస్ట్ 40 వేలకే, పేపర్స్ నో ఫోర్స్, 2023 TATA Ace 22K రీడింగ్, షోరూమ్ ట్రాక్ 94919 60496

కారు సేల్ AP39AU7749 Tata Tiago XZA1.2RTN BS4, 04/2019 మోడల్ పెట్రోల్ Color బెర్రి రెడ్. ✆ 77027 17088, 94920 30404

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors in Vijayawada for India's fastest Growing Education Institutions Contact: 95425 13426.

Promote Apex Solar Business with Just 3600/- Earn Daily Good Income + Get 6000/- Worth of Digital Marketing Course Free ✆ 91337 52959.

విజయవాడలోని ప్రముఖ హోల్‌సేల్ మెడికల్ (రన్నింగ్‌లో వున్న) డిస్ట్రిబ్యూటర్‌కు స్లీపింగ్ పార్ట్‌నర్ కావలెను. ఆసక్తి గలవారు సంప్ర: ✆ 94407 41128.

FOR SALE

బొటిక్ అమ్మకం: మంచి ఆదాయంతో 13 సం||ల నుండి రన్నింగ్‌లో ఉన్న బొటిక్. బెంజ్‌సర్కిల్ దగ్గర, LEPLప్రక్కన, రోడ్డు No.1, RTC కాలనీ ✆ 94901 13293

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified Co. House hold Goods Shifting any Time any Where. ✆ 97043 64389.

CCTV

CC TV/Solar సిస్టం సేల్స్ & సర్వీస్ సీసీటీవి టెక్నీషియన్స్ కావలెను. Qul: 10th, ఇంటర్, టూవీలర్ మస్ట్. ✆ 94942 33533.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

WATER PROOFING

Tarun Slab Leakage Works ★ 25 Yrs Exp. ★ 5 Yrs Warranty ★ Bathroom Leakage Grouting Epoxy Works. ✆ 94940 02285, 99516 07504.

EDUCATION

SCHOOLS & COLLEGES

Well running School in Vijaywada, Sanath Nagar looking for Partner to invest 6 lakhs in muslim mgmt school. If Interested ✆ 90325 46264, 91604 49554

SPOKEN HINDI

Learn Online/Offline Spoken Hindi/ English, French & German Within 30 Days.100% Guarantee for all Ages. Free Demo. ✆ 98495 42456

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HOME TUITIONS

Home Tuitions for Physics Long & Short term NEET Short term EAPCET Rank oriented coaching. ✆ 82477 50969.

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG All Objective సబ్జెక్ట్స్. NEET, IIT ట్యూటర్స్‌కు. ✆ 92900 05677, 74165 35749.

FINANCIAL SERVICES

Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు EMI వాయిదా పద్ధతిలో పర్సనల్ ఫైనాన్స్ అన్ని తరగతుల వారికి స్థిరాస్తులపై ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 73862 01191.

మీ ఇళ్ళు బిల్డింగ్స్ కాంప్లెక్స్‌ల మీద తనఖా పద్ధతిలో రూ. 1 వడ్డీకి ఫైనాన్స్ ఇప్పించబడును. వేరే ఏ బ్యాంకులో ఉన్ననూ విడిపించబడును. ✆ 83099 11995

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుట, జాయింట్ పెయిన్స్‌కు విజయవాడ:- శ్రీశరణం ల్యాడ్జి పాతబస్టాండ్ ఎదురుగా, బందర్‌రోడ్, ప్రతీనెల 2, 16 తేదీల్లో మందులు

HOME NEEDS

WATER PURIFIER

రోజుకి లీటర్లు 600
Life Guard
ప్రతి రోజు 600 లీటర్లు వరకు వినియోగించుకోవచ్చు
9246470001

MOSQUITO SCREENS

మెష్ డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్ UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్, ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గాప్రసాద్. ✆ 98495 69111

PEST CONTROL

Tarun Pest ★25Yrs Exp. 5Yrs Warranty ★ Smell Less ★ Bayers Chemicals (Pest & Other Insects Control). ✆ 94940 02285, 99516 07504

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

Abid mohammad S/o Aslam azad R/o 8-22-38 effin st, wynchipeta VJA-01, Change my Name As Mohammad Abid Azad. S/o Mohammad Aslam Azad

PEOPLE CARE

OLD AGE HOME

నెస్ట్ కేర్ హోమ్ వృద్ధాశ్రమం, కానూరు. వృద్ధులకు, బెడ్ పేషెంట్‌లకు ఆహ్లాదకరమైన ఇంటి వాతావరణంలో మంచి ఆహారం, సేవలు కలవు. ✆ 98483 40496

REAL ESTATE

విజయవాడ మరియు అమరావతి పరిసర ప్రాంతాలలో ఖాళీ స్థలాలు, పొలాలు కొనాలన్నా లేదా అమ్మాలన్నా సంప్రదించండి. 96424 64649.

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు,పెదకాకాని, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా సంప్ర. 73823 96677.

గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, తెల్లాపూర్ & మోకిలా, తుక్కుగూడ పరిసరాలలో ప్లాట్స్ అమ్మదలచిన కొనదలచిన. సంప్రదించండి: 99630 77477.

అమరావతి రాజధానిలో గల ల్యాండ్ పూలింగ్ ప్లాట్లు, పొలాలు విజయవాడ - గుంటూరు మధ్య అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన, కొనదలిచిన Ph. 77949 12324

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర: 93999 55545.

బెల్లంకొండ మండలంలో (9ఎకరాలు + 3 ఎకరాలు) ఎకరం పొలం 7-8 లక్షలకు, అమరావతిలో ఇళ్ళు అమ్మకమునకు కలవు. సంప్ర. 91775 46316.

FLAT FOR SALE

KANURU

3BHK 1750 S.Ft., 1st Floor E/F Flat For Sale. with Car Parking, Deepika Grandeur Apt., Road No: 3, Amaravathi Colony, Kanuru, VJA. ✆ 99081 12244.

4&3 BHK SITE OWNERS FLATS FOR SALE
NAVAH GATED COMMUNITY @ KANURU
కొద్దిప్లాట్లు మాత్రమే త్వరపడండి
అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న
HIGH RANGED (G+7) with 8 Blocks
3&4 బెడ్‌రూమ్ ఫ్లాట్లు అమ్మకానికి కలవు
గృహ ప్రవేశానికి సిద్ధం.
Contact 9849583838 9848641234

కానూరు నాగార్జున హాస్పిటల్ దగ్గర పద్మావతి గ్రూప్ హౌస్ 3rd ఫ్లోర్ నందు తూర్పుఫేస్ 3 BHK ఫ్లాట్. లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో అమ్మకం. సంప్ర: 90149 59999.

3BHK - 1470Sft North, 2BHK- 1240Sft East, Full cupboards, ready to move at Srinivasa Residency, Near Sitapuram Colony, Aravapalli Purnaiah Veedi, Opposite Priya Foods, Poranki, VJA. Ph: 77028 76445

కానూరు, మురళీనగర్ బల్లెంవారివీధిలో అక్షయ మెడోస్‌నందు న్యూ 3 BHK (1400 Sft) ఫ్లాట్స్ అన్ని సౌ॥తో 53 లక్షలు. 89195 70872, 96428 47736.

కానూరు పిన్నమనేని టీచర్స్‌కాలనీ మైనేనిప్లాజా 5thఫ్లోర్ నందు పడమరఫేస్ 1185 S.Ft.తో న్యూ 2BHK ఫ్లాట్ లిఫ్ట్‌కార్ పార్కింగ్‌తో అమ్మకం. 80740 52745

100% బ్యాంక్ లోన్‌తో కానూరు బల్లెంవారి వీధిలో Occupancyకి సిద్ధంగా ఉన్న న్యూ 2BHK & 3BHK తూర్పు ఫేస్ Flats అమ్మకం. ✆ 81214 07585.

3BHK న్యూ డీలక్స్‌ఫ్లాట్స్ అన్నిసౌకర్యాలు గల 100% బ్యాంక్ లోన్‌తో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. బల్లెంవారివీధి, కానూరు. ✆ 97017 98726, 89196 79256

TADIGADAPA

Tadigadapa, VR Siddhartha Engg. College Opp: Padmaja nagar, Individual Floors 3BHK Flats 1800 S.Ft Sale. ✆ 94400 31268.

తాడిగడపసెంటర్ బందరు రోడ్డుకి దగ్గర సాయినగర్‌లో 2320 S.Ft.తో ఫ్లోర్‌కి ఒక్కఫ్లాట్ చొప్పున నిర్మించిన న్యూ 3BH లగ్జరీ ఫ్లాట్స్1.3Cr. 77298 87101

CURRENCY NAGAR

Vijayawada Currency Nagar near Aayush Hospital Kamala Residency 3BHK Furnished, N/E Face 1800 Sft Car Park. 97393 80905.

TADEPALLI

తాడేపల్లి/ AIIMS దగ్గర్లో APCRDA అప్రూవ్ గృహప్రవేశానికి సిద్ధంగా తూర్పుఫేస్, 5thఫ్లోర్, న్యూ 3BHKఫ్లాట్ (1615 S.Ft) సీలింగ్, కబోర్డ్స్, లిఫ్ట్, RO ప్లాంట్, బ్యాంక్‌లోన్ సౌకర్యంతో అమ్మబడును. Tejas Residency. ✆ 87901 84566

SATYANARAYANAPURAM

VJA, సత్యనారాయణపురం 1,200SF.t ప్రీమియం న్యూ 2BHK ఫ్లాట్స్ కార్‌పార్క్, లిఫ్ట్, సిసిటీవి, జనరేటర్‌తో BRTS రోడ్ దగ్గరలో అమ్మకానికి. ✆ 80992 13888

GENERAL

Ready to Occupy 237 Sq.yds, 4500 Sq.Ft, Lavish Triplex Villas at Golden Villas. Mustabada Road, 1min. Drive to West bypass, 7min. Drive to NTR University ✆ 94405 28023

Ready to Move in Geted Community 2,3,4 BHK Flats for Sale in Currency Nagar. 100% Loan. ✆ 86884 66789

3BHK సెమి ఇండిపెండెంట్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా పోరంకి-నిడమానూరు రోడ్డులో ఉగాది స్పెషల్ ఆఫర్‌తో అమ్మకంనకు కలవు. ✆ 85229 12999

నిడమానూరు ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ ప్రక్కన హైవే ఆనుకుని ప్రముఖ గేటెడ్ 10ఫ్లోర్ హైరైజ్ అపార్ట్‌మెంట్లు విశాలమైన 2BHK ఫ్లాట్స్ 90% బ్యాంక్ లోన్‌తో. 9951495555

బెంజ్‌సర్కిల్ ఈనాడు వెనుక పటమటలంక, రాఘవనగర్‌లో 1050 S.Ft. గల 2 BHK ఫ్లాట్, కార్ పార్కింగ్‌తో అమ్మకం. సంప్ర: ✆ 94938 98972.

Hyd, Kokapet -Kollur - Patancheru -High -Rise APTM, Villas & Open Plots @ Rs.6700-10,000 Per Sft & Rs.50K Per Sq.Yard 73869 25841.

Prime Loc 2BHK with Car Par. Auto N. Bus Depo. 15 Old, New Luck, East Face 1020 S.Ft., For Sale ✆ 92987 09740, 92965 05126.

నెలకు రూ. 19,500/- అద్దెతో 37 లక్షలకే 2 BHK
చైతన్య కాలేజి బిల్డింగ్, విజయవాడ, కేసరపల్లి NHని ఆనుకుని
✆ 91609 06566

విజయవాడ భారతీనగర్ నందు గృహప్రవేశమునకు సిద్ధముగా న్యూ 3BHK (3100 S.Ft) సెంట్రల్ A/C, 3 కార్ల పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 99497 46789

సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ మారుతీ కార్ల షోరూం వెనుక షిర్డీ సాయి హైట్స్‌లో3BHK ఫ్లాట్, పుల్లీ ఫర్నిష్డ్ 1431S.Ft, 4th ఫ్లోర్,W/F. Ready to Occupy. ✆ 98492 42413

న్యూ 2 BHK 40 లక్షలు
విజయవాడ, రాజధాని దగ్గర, గొల్లపూడిలో వెస్ట్ బైపాస్‌కి అతి సమీపంలో 1100 S.Ft.
✆ 93475 53145

VJA రామవరప్పాడు రింగు కమర్షియల్ ఏరియా వీరమాచినేని రెసిడెన్సీ 2BHK ఫ్లాట్ నెం. 505 (1075చ॥అ॥) కారుపార్కింగ్‌తో అమ్మకము. ✆ 94410 25225.

బందరురోడ్డు, పప్పుల మిల్లు సెంటర్ కాస TVS ప్రక్కన నిర్మించిన 3BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి. సంప్ర ✆ 94940 51157

విజయవాడ మహానాడురోడ్డు దగ్గర గణేష్‌నగర్ 4thరోడ్‌లో శ్రీనిలయం అపార్ట్‌మెంట్ 5th ఫ్లోర్‌లో 2BHK ఫ్లాట్ లిఫ్ట్,కార్ పార్కింగ్‌తో అమ్మకం. 99595 16777

3&4 BHK Deluxe Floorwise FLATS for SALE Near Kennedy School, Kanuru.
G+2 Independent House for Sale in 154 Sq.yds (Lift & 2 Car Parking) @ Tadigadapa.
✆ 7075017255

బందరురోడ్డులోని PVPమాల్ ఎదురుగా చెన్నుపాటి పెట్రోల్ బంక్ వీధిలో సాయిబలరాం టవర్స్‌లో 2BHK ఫ్లాట్ నెంబర్ 303 అమ్మకం. ✆ 98498 16076.

గాయత్రినగర్ లలితా జ్యూయలర్స్ వెనుక రిలయన్స్ స్పెండర్ అపార్ట్‌మెంట్‌లో 3BHK, 2500S.Ft., 2కార్‌పార్కింగ్స్‌తో అమ్మకం. 98482 07437/ 93981 14214

2 BHK FLATS SALE
Ananda Lahari
Edupugallu, Bandar Road, Vijayawada
FIVE STAR RETIREMENT HOMES
Multi-Speciality Hospital Community Dining Club House and Pool
Ready to Occupy
96427 74699, 80961 23123

VJA ఆయుష్ హాస్పిటల్, కరెన్సీనగర్ వద్ద W/F 3BHK ఫుల్లీఫర్నిష్ 2475 S.Ft. ఫ్లోర్ వైజ్ Dr. గారి ఫ్లాట్ రీసేల్ (4Y) 1.10 Cr. 95427 56666

చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ ప్రక్కన విఘ్నేష్ హైట్స్‌లో 3BHK 1st, 4th ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకము. ✆ 88851 15888, 88852 25888.

తాడేపల్లి లగ్జరీ రాయల్ అపార్ట్‌మెంట్స్‌లో 5వ ఫ్లోర్, B బ్లాక్, ఫ్లాట్ నెం.506, అన్ని వసతులతో అమ్మకానికి కలదు. సంప్ర: Ph: 90000 59583, 90000 46605.

విజయవాడ, లోటస్ ల్యాండ్‌మార్క్ 2nd గేట్ దగ్గర, కేదారేశ్వరపేటలో, తూర్పు, రోడ్డు ఫేసింగ్, ఫుల్లీఫర్నిష్డ్ 2BHK (1240S.ft.) ఫ్లాట్ అమ్మకం ✆ 93948 70425.

లబ్బీపేటలో RRగార్డెన్స్‌లో గురునానక్ కాలనీలో, మహానాడు రోడ్‌లో, పటమటలంకలో, 3B/Rఫ్లాట్స్ అమ్మకం. అమ్మాలన్నా, కొనాలన్నా సొంత ఇల్లు.com ✆ 92464 12213

ఉయ్యూరు శ్రీనివాస కాలేజి మెయిన్ రోడ్డులో శారద రెసిడెన్సీ గ్రూప్‌హౌస్ 3BHK న్యూఫ్లాట్స్ ఫ్లోర్‌కి ఒక్కఫ్లాట్ మాత్రమే. కారు, లిఫ్ట్‌సౌకర్యంతో అమ్మకం ✆ 98483 34898

HOUSE FOR SALE

KANURU

తాడిగడప 100అ॥రోడ్డులో కామినేని హాస్పిటల్ ఎదురు రోడ్డులో 200చ॥గ॥లో G+2 (5000 S.Ft.) ఇండిపెండెంట్ హౌస్ Liftతో 94914 43283, 94401 45136

GANNAVARAM

విజయవాడ- గన్నవరం ఎయిర్‌పోర్ట్ వద్ద B.Bగూడెం రోడ్, 5ఎ, వెంచర్ లో 2BHK ఇండిపెండెంట్ హౌస్ 1000sft , 250yds, 100%వాస్తు, బ్యాంక్ లోన్ లో ఉంది.డైరెక్ట్ ఓనర్: 9885584519

NUNNA ROAD

New Individual House for Sale నున్న సాయిబాబా గుడి దగ్గరలో AP CRDA అప్రూవల్‌తో 80% లోన్ సౌకర్యం కలదు. ✆ 95151 39429

SATYANARAYANAPURAM

257 Sq.Yds Site with Old Building, Beside Chebrolu Towers, Brahmaiah Pantulu Street, SYN. Puram, Vij. ✆ 9154024700

GENERAL

VJA, భవానీపురం, స్వాతి థియేటర్ దగ్గరలో బ్యాంకు సెంటర్‌లో NH నుండి 2వ బిట్ 40Ft లోపల 150 గ॥ G+1 ఇల్లు అమ్మకం ✆ 9573059117

బిల్డింగ్ అమ్మకము
9BHK
3 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకానికి ఉన్నది (ప్రతీ ఫ్లోర్ ఒక 3BHK కలదు)
కంకిపాడు దగ్గరలో
విజయవాడ - బందరు హైవే కి 1కిలో మీ. దూరంలో కంకిపాడు నుండి ఎయిర్‌పోర్టుకు వెళ్ళేరోడ్డులో
ధర: కోటి 80 లక్షలు
3 ఫ్లోర్స్‌కు కప్‌బోర్డ్స్ & ఇంటీరియర్ మీకు నచ్చిన విధముగా చేసి ఇవ్వబడును
906 3456 379
984 9247 554

VJA, కస్తూరిబాయిపేట గాంధీ బొమ్మల దగ్గరలో ఈస్ట్ ఫేసింగ్ 73గజాలు గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్లు గల RCC బిల్డింగు అమ్మకము. ✆ 91000 41412.

244 Sqyds Old Building for Sale Vijayawada, Sitha rampuram Geetha Mandir Street Eluru Road. Ph.No: 98661 23355.

రామవరప్పాడు రింగ్‌లో K హోటల్ వెనుక ఇంద్రలోక్ ఎస్టేట్‌లో 150చ॥గ॥లో 3BHK డ్యూప్లెక్స్ ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకానికి కలదు. ✆ 98481 53136.

ఇల్లు అమ్మకం
విజయవాడ, సత్యనారాయణపురం దాక్షిణ్యం వారి వీధిలో, తూర్పుఫేస్ 256 గ॥ (44x56)
H.No: 23-16/1-5
అమ్మకంనకు కలదు.
✆ 98853 74350

ప॥గో॥జిల్లా T.P.గూడెం కొత్తబ్రిడ్జి ప్రక్కన కడకట్లలో 300 చ॥గ॥ స్థలంలో బిల్డింగ్ అన్నిసౌకర్యాలతో అమ్మకమునకు కలదు. తూర్పు ఫేసింగ్. ✆ 79746 93758.

కంకిపాడు లాక్‌విలేజ్ 25 సెంట్ల స్థలం అప్‌స్టేర్ బిల్డింగ్ + 12 కొబ్బరి+ 5 మామిడిచెట్లు + ప్రహరీ+ W-N-SE స్థలం అమ్మబడును. ✆ 96198 61798/ 99898 15888.

VJA, కుమ్మరిపాలెం, గుప్తా సెంటర్, సిటీబస్టాపు ప్రక్కన, నెలకు 73వేలు అద్దెవచ్చు బిల్డింగ్, 103గ॥ ఉ.జి, 3 అంతస్థులు, ప/ఉ బజార్లు గల బిల్డింగ్ అమ్మకం. ✆ 98498 31931.

గుడివాడ ఏలూరు రోడ్డులో పడమర ఉత్తరం కార్నర్‌లో 4 గదుల 277 చ॥గ॥ బిల్డింగ్ అమ్మకానికి కలదు. కావలసినవారు సంప్రదించ గలరు. ✆ 91544 58734.

2BHK ఇల్లు ప్రశాంత వాతావరణంలో 167 గ॥లలో కట్టిన ఇల్లు, కోలవెన్ను గేటెడ్ కమ్యూనిటీలో 50 లక్షలు మాత్రమే. ✆ 77801 96244.

LAND FOR SALE

కంకిపూడి గ్రామం, పెడన మండలం, బందరు తాలూకా నందు 9.10 ఎకరాల మాగాణి వ్యవసాయ భూమి ఒకే చోట అమ్మకానికి కలదు. కరెంటుతో లిఫ్ట్ ఇరిగేషన్ సౌకర్యం కలదు. వడ్లమన్నాడు డ్రైనేజీ ప్రక్కన, పెడనకు 4 కి.మి, (బందరు గుడివాడ రోడ్డు) ఫోన్: 99636 74352, 94401 38224.

కృష్ణాజిల్లా, జి.కొండూరు మండలం, చెవుటూరు గ్రామంలో 20సం॥ వయస్సు మామిడి చెట్లున్న 12 ఎకరముల మామిడితోట అమ్మకం. 9392112777, 9493872999

Commercial Land for Sale. Opp. Vijayawada Airport Adjacent to NH-16. 93.5 Cents Land Interested Parties. ✆ 9908721049.

Industrial Land Sale. 2.60 Acrs (SG) Nidadavole, E.G. Dist. ✆ 94401 43154, 81429 61443.

గుడివాడ మండలం, కొమరవోలు శివారు తటివర్రు గ్రామమునందు 10 ఎకరముల మాగాణి పొలము అమ్మకం. సంప్ర: ✆ 93462 81147, 83676 38755

గుండిమెడ దగ్గర 3ఎ॥ &పరిసర ప్రాంతాలలో పొలములు & జగ్గయ్యపేటలో 17ఎ॥ నందమూరి నగర్, తోటచర్లవద్ద రోడ్‌ఫేస్‌తో స్థలాలు, లయోలా కాలేజ్ దగ్గర 267గ॥లలో ఇల్లు అమ్మకం. ✆ 98496 33982

VJA గుణదల కార్మెల్‌నగర్‌లో నెక్ట్స్‌జెన్ విల్లాస్ వద్ద కమర్షియల్ & కన్‌స్ట్రక్షన్‌కు అనువైన 6150 చ॥గ॥ల స్థలం అమ్మకము. చ॥గ॥ 32 వేలు. ✆ 78939 93999

గుడివాడ దగ్గర, వెంట్రప్రగడ గ్రామంలో, మెయిన్‌రోడ్డు, పంట కాలువ ఆనుకొని ఎ॥ 2.56 సెంట్లు (1+1.56) వ్యవసాయ భూమి అమ్మబడును. ✆ 85007 37579

9ఎకరాల మామిడితోట అమ్మబడును. విస్సన్నపేట సిటీకి 4KM రెడ్డిగూడెం వెళ్లే రూటు తారు రోడ్డు ఫేసింగ్ 1ఎకరం 35లక్షలు. ✆ 94915 86009/ 88856 12999

నూజివీడు IIIT కి దగ్గరలో య 1.52 లు వ్యవసాయ భూమి అమ్మకంనకు కలదు. రేట్ 70 లక్షలు. ఫోన్: 9440194742

కృష్ణాజిల్లా కంచికచర్ల హైవేకి అనుకొని ఒక ఎకరం 40 సెంట్లు అమ్మకానికి కలదు. డైరెక్ట్, డాక్యుమెంట్స్ క్లియర్‌గా వున్నవి. ✆ 83487 05797.

NTR జిల్లా, కంచికచర్ల మం॥ గనిఆత్కూరు గ్రా॥ లంకభూమి ఒకఎకరము రేటు రూ.25లక్షలు గండేపల్లి గ్రామములో ఇళ్ళ మధ్యలో సెంటు 2లక్షలు. ✆ 9676102276

ఆగిరిపల్లిలో గెస్ట్‌హౌస్ కట్టుకునేందుకు మామిడితోట రోడ్డు ఫేసింగ్ సెంటు 1,50,000/- కరెంటు కలదు. 5సెంట్లు బిట్స్ కలవు ✆ 70753 44069, 93986 83813

PLOT FOR SALE

KANURU

కామినేని హాస్పిటల్ రోడ్డు పోరంకి నిడమానూరు ఈడుపుగల్లు నందు 215చ॥గ॥, 500చ॥గ॥, 920 చ॥గ॥ ప్లాట్లు అమ్మకము. ✆ 93922 72888, 96407 84953

తాడిగడప 100 Ft. కామినేని హాస్పిటల్ రోడ్డులో పంచుమర్తి అనురాధ గారి విల్లాస్ రోడ్డులోపల జనచైతన్య వెంచర్‌లో 200, 300, 418 గజాల లేఅవుట్ ప్లాట్లు అమ్మకం. గజం: 30000/-కే ✆ 92907 63488.

కానూరు, తాడిగడప, పోరంకి, గొల్లపూడిలలో రాఘవ ఎస్టేట్స్, జన చైతన్య, హరివిల్లు, శ్రీ భ్రమర, శ్రీ సిటి వెంచర్లలో ప్లాటు అమ్మదలచిన వారు. ✆ 93922 56567

హరివిల్లువారి అన్ని CRDA లేఅవుట్‌లలో పెనమలూరు కంకిపాడు గండిగుంటలో 194, 240, 300,400 గ॥ మంచి ప్లాట్లు కంపెనీ డైరెక్ట్ సేల్. ✆ 92464 73929

కామినేని హాస్పిటల్ 100అ॥ రోడ్డు, కానూరు, పోరంకి రాఘవఎస్టేట్స్, జనచైతన్య, ఈడుపుగల్లు, కంకిపాడు చుట్టుప్రక్కల ప్లాట్లు అమ్మదలచిన వారు డైరెక్ట్ ✆ 98485 87376

TADIGADAPA

నిడమానూరు టుపోరంకి నారాయణ పురం కాలనీరోడ్డులో & తాడిగడప 100అ. రోడ్డులో 200, 300, 400, 600, 1000 & 1200 చ.గ. ప్లాట్స్ అమ్మకం 98495 05854

PENAMALURU

Edupugallu Layout, Sai priya constructions 2 Plots (226 yards each). Rate Neg. Contact: +91 85238 52064

ఈడుపుగల్లు నందు, ఈడుపుగల్లు - ఉప్పులూరు రోడ్డు ఆనుకొని, వైష్ణవి పార్క్ ఫేజ్-1, CRDA లేఅవుట్‌లో 200 చ.గ.ల, ఓపెన్ ప్లాట్ అమ్మబడును. ✆ 9502376934

CURRENCY NAGAR

విజయవాడ, భారతీనగర్‌లో North& East ఫేసింగ్‌తోగల 451 చ॥గ॥ల స్థలం మొత్తంగా లేదా విడిగా అమ్మకం. ✆ 93946 26067/ 94903 53541

GANNAVARAM

Vacant Plot 150 sqy West Facing near Highway Pottipadu Gannavaram sale. contact Malleswara: ✆ 96769 24785

గన్నవరం రావ్‌ఫిన్ వెంచర్‌లో E/F 250గ॥, కేసరపల్లి IT పార్క్ దగ్గర 220, 240గ॥ లేఅవుట్ ప్లాట్లు & 3BHK హౌస్ అమ్మకం. ✆ 86397 97570.

GOLLAPUDI

గొల్లపూడి ఖలీల్ భాయ్ రెస్టారెంట్ Opp రోడ్డులో హైవేకి 600 మీటర్ల దగ్గరగా 250 గజాల లేఔట్ ప్లాట్లు అమ్మకం. గజం 26,000/- ✆ 92907 63488

NUNNA ROAD

విజయవాడ -నున్న రోడ్‌లో కండ్రిక దగ్గర HP పెట్రోల్‌బంక్ వెనుక నార్త్, వెస్ట్ కార్నర్ (64x40) 284చ॥గ॥ స్థలం అమ్మకంనకు కలదు. ✆ 77995 55535

GENERAL

కమర్షియల్ స్థలము అమ్మకము. విజయవాడ To హైదరాబాద్ రోడ్డులో కంచికచర్ల వద్ద 66x98 = 720చ॥గ॥లు N/E/W ఫేస్‌తో లే అవుట్ ప్లాటు అమ్మకం. చ॥గ॥ 15,000/- ✆ 93939 62234.

అర్జెంట్ సేల్ ఉయ్యూరు - మంటాడ ఇళ్ళ మధ్యలో 10ఎ CRDA వెంచర్‌లో 10 ప్లాట్లు కలవు. గజం ఆఫర్ రేటు 7800/- (స్పెషల్ ఆఫర్ గ్రూప్ బుకింగ్) స్పాట్ రిజిస్ట్రేషన్ Hyma Prasad. ✆ 99596 45468

తక్కువ ధరలో ప్లాట్లు
బందరు రోడ్డు 6 లైన్ల హైవేకి అతి సమీపముగా ఇళ్ళకు ఆనుకుని కురుమద్దాలి నూతన వెంచర్‌లో గజం
7,500 మాత్రమే
(మార్కెటింగ్ మిత్రులు కావలెను)
✆ 99514 95555

పోరంకి, నిడమానూరు ఏరియాలో ఇన్వెస్ట్‌మెంట్ ఓపెన్ ప్లాట్లు మరియు పోరంకి బందరు రోడ్డుకి దగ్గరగా 3BHK ఫ్లాట్ అమ్మకం. ✆ 99636 43777.

విజయవాడ ప్రైమ్ లొకేషన్‌లో ఇళ్ళస్థలములు, అపార్ట్‌మెంట్ సైట్లు మరియు వెంచర్స్ అనువైన పొలములు అమ్మాలన్నా-కొనాలన్నా. సంప్ర- వేమూరి. ✆ 99857 78999.

గజం 11999/- బందర్ రోడ్‌లో 80 ఎకరాల గేటెడ్‌కమ్యూనిటీ స్పోర్ట్స్, స్విమ్మింగ్‌పూల్, హౌసింగ్ 46L గవర్నమెంట్ ఆఫీసులకు దగ్గరలో. ✆ 99495 05050

500/800 sq.yds, main road/NH facing, four side road, CRDA approved, near to Westbypass, Mayuri techpark, Chinakakani. Contact: ✆ 90144 58976.

పటమట ఎలక్ట్రిసిటీ కాలనీ ప్రైమ్ లొకేషన్‌లో 40 అ॥ రోడ్డు తూర్పు ఫేస్
ఫ్లోర్‌కి ఒక్క 3 BHK డీలక్స్ ఫ్లాట్
అమ్మకమునకు కలవు
✆ 90000 40792

విజయవాడ, పోరంకి, సీతాపురం కాలనీ, 410 చ॥గ॥ ఈస్ట్‌ఫేస్ & పటమట, కెనరా బ్యాంకు రోడ్డు 570 చ॥గ॥ వెస్ట్ ఫేస్ స్థలాలు అమ్మకం. ✆ 98498 64969.

కంకిపాడు బస్టాండ్ దగ్గర, ఫ్యూజన్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో B బ్లాక్, ప్లాట్ నెం. 463, W/F 187 గ॥ ఖాళీస్థలం అమ్మబడును. ✆ 83099 08373.

VJA, ఉయ్యూరు 75ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 60.40 రోడ్లతో ఓపెన్ ప్లాట్లు, విల్లాస్ 10,999కే అమ్మకం. ✆ 70937 56789

బందరు రోడ్ నేషనల్ హైవే ఫేసింగ్ నార్త్‌సైడ్ కంకిపాడు దగ్గరలో 450 చ॥గ॥ ప్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 98483 43355

కానూరు మురళీనగర్ 1225గ॥ N/E కార్నర్ అమ్మకం. బల్లెంవారివీధి - శక్తి కళ్యాణ మండపం వెళ్లే 80అ॥ రోడ్డులో గజం:35K. ✆ 94915 86009/ 88856 12999

VJA-Hyd హైవే ఏరియాలో 30ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ "ది రాయల్"కు ఓపెన్‌ప్లాట్స్ తక్కువ ధరలో వెస్ట్‌బై-పాస్, ORR & IRR దగ్గర. ✆ 89859 66069.

గుణదల, విజయవాడ, AMBITIOUS School దగ్గర 325చ॥గ॥ తూర్పుఫేస్ స్థలం అమ్మకం. తూర్పు 40అ॥ రోడ్. ✆ 99592 19223.

పామర్రు, పరిటాలలో హైవేకి అనుకుని CRDA అప్రూవ్ లేఅవుట్ నందు లోన్ సదుపాయంతో ప్లాట్లు కలవు. ✆ 88864 80803.

కంకిపాడు @ కోలవెన్నులో చ॥గ॥ 13,500/- మాత్రమే
కంకిపాడు టోల్‌గేట్ ఇవతల, అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డుకి లోపల వైపునే, CRDA LP No: 5/2026, అప్రూవల్‌తో, అందరికీ అందుబాటు ధరలో రెడీ టూ కన్‌స్ట్రక్షన్ ఓపెన్ ప్లాట్స్ కలవు.
✆ 90100 55678

డెవలప్‌మెంట్ కొరకు 40 సెంట్లు భూమి కృష్ణా జిల్లా పామర్రు గ్రామంలో పాలిటెక్నిక్ కాలేజ్ దగ్గరలో హైవే ప్రక్కన కలదు. ✆ 98496 62899, 94904 24019

మచిలీపట్నం టౌన్ చిలకలపూడి రైల్వే గేటు దగ్గర ఉన్న మేకావారి పాలెంలో 10 సెంట్ల స్థలం అమ్మబడును. ✆ 94943 20480.

PLOTS FOR SALE
రామవరప్పాడు ఫస్ట్ ఫ్లై ఓవర్ తూర్పు సర్వీస్‌రోడ్‌కు దగ్గర్లో పడమర ఫేసింగ్‌తో 68 X 80 కొలతలు గల స్థలం అమ్మకం.
మరియు
తూర్పు, పడమర, దక్షిణం రోడ్ల ఫేసింగ్‌తో 612 చ॥గ॥ల స్థలం. చుట్టూ ప్రహారీ గోడలు మరియు మలబార్ వేపచెట్లు కలవి అమ్మకం.
✆ 9440666333

పటమట బందరురోడ్డుకి 10వ బిట్టు 38 53 కొ॥తో తూర్పు ఫేస్ 225చ॥గ॥లు సిద్ధార్థ Eng కాలేజ్‌దగ్గర W/F 1086చ॥గ॥లు అమ్మకం. ✆ 98482 39369

గూడవల్లి MGషోరూమ్ ప్రక్కరోడ్డులో ఉత్తరం ఫేసింగ్ 290చ॥గ॥ల స్థలము, గుణదల ఉలవచారు కంపెనీ దగ్గరలో 2BHK డీలక్స్ ఫ్లాట్ అమ్మకం. ✆ 98661 74020

గవర్నర్‌పేటలో 400గ॥ సేల్ గ॥1.35వేలు ★ మంగళగిరి ఎర్రబాలెం వేపచెట్టుసెంటర్ దగ్గర 300గ॥ సేల్ గ॥23వేలు. నో బ్రోకర్స్ ✆ 96668 52977

కంకిపాడు టోల్‌గేట్ ఇవతల అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులోపల, CRDA LP: 5/2026 కోలవెన్నులో గ॥ 13,500/- రెడీ టు కన్‌స్ట్రక్షన్. ✆ 98850 56753

VJA వెస్ట్‌బైపాస్‌కి దగ్గరలో హైదరాబాద్ హైవే రోడ్ ఫేసింగ్‌తో తుమ్మలపాలెం నందు 1040 గజాల మంచి కమర్షియల్ స్థలం అమ్మకము. ✆ 83097 01101.

విజయవాడ, పెదపులిపాకలో, తూర్పు ఫేసింగ్, VUDA లేఅవుట్ 220 చ॥గ॥ల ఫ్లాట్ అమ్మకం. కన్‌స్ట్రక్షన్‌లకు అనువైనది. ✆ 98857 28222.

రాజధాని అమరావతి, ఔటర్‌రింగ్ రోడ్డు, కొత్త రైల్వేలైన్, ఇళ్ల ప్రక్కన సెంటు కేవలం 2,49,999/- కొద్ది ప్లాట్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 84989 73586

విజయవాడ రామకృష్ణా పురం 1st లైన్‌లో తూర్పు ఫేసింగ్‌తో 130 చ॥గ॥ల ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. ✆ 99495 25924.

మంగళగిరి NH-16కి, DGP ఆఫీసుకి AIMSకి మరియు ఫ్యూచర్ సిటీలో Open Plots అమ్మకమునకు కలవు. సంప్ర॥ ✆ 93907 15079.

హ్యాపీక్లబ్ వెనుక శాంతిహౌసింగ్ అమరావతి టౌన్‌షిప్, రాజధాని, చినకాకాని, కాజ రామకృష్ణ హౌసింగ్, మంగళగిరి చుట్టుప్రక్కల ప్లాట్లు అమ్మదలచిన సంప్ర. 98485 87376

విజయవాడ లైలా గార్డెన్స్‌లో, తూర్పు ఫేస్, 375 చ॥గ॥ ★ మరియు భారతీనగర్‌లో పడమర ఫేస్ 340 చ॥గ॥ ఖాళీ స్థలాలు అమ్మబడును. ✆ 99483 44723.

VJA కానూరు మురళీ (గౌరినగర్) నగర్ అపార్ట్‌మెంట్స్ ఏరియానందు E/F 321 గ॥ (49x59) గ॥ 45 వేలు. హరివిల్లు ప్లాట్స్‌కై ✆ 95427 56666.

బందరు రోడ్డుకు 900మీటర్స్ రింగ్‌రోడ్‌కు 1KM ఆకునూరు దగ్గరలో CRDA LP40/25 గేటెడ్ కమ్యూనిటీలో 138, 165, 183, 222 చ॥గ ప్లాట్స్ స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకులోన్ 70%తో Baburao ✆ 91603 12999

పోరంకి నారాయణపురం కాలనీలో సాయివిజయ ఎక్స్‌టెన్షన్‌లో 210 చ॥గ॥ స్థలము అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ 92469 33983.

VJA, ఉయ్యూరు CRDA 84ఎ॥ నూతన వెంచర్ ప్రారంభం. గ॥ 11,999/-, 75% లోన్ ★ ప్లాట్స్ ★ హౌసెస్ ★ విల్లాలు ✆ 95531 29369, 97054 33765

రాజధాని బందరురోడ్ దగ్గరలో CRDA వెంచర్స్ కోలవెన్ను, కురుమద్దాలి; తాడికొండ; కాజ వెంచర్స్‌లో ప్లాట్లు లోన్ డబుల్ గ్యారంటీతో అమ్మకం; VJA , S.N.పురం BRTS సర్కిల్ దగ్గర 213గ॥ కమర్షియల్ ఓల్డ్ బిల్డింగ్ అమ్మకం. ✆ 89785 00962

పోరంకి, సాయిలక్ష్మి-1లో ప్లాటు & పునాదిపాడులో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు లేఅవుట్ ప్లాట్స్ అమ్మకం. ఇన్వెస్ట్‌మెంట్‌కు కూడా కలవు. ✆ 91774 36308.

ఆయుష్ హాస్పిటల్ వెనుక 400 గ॥, గాంధీనగర్‌లో 450గ॥, 350గ॥ స్వాతి థియేటర్ రోడ్‌లో 400గ॥, సెంటిని దగ్గర కమర్షియల్ బిల్డింగ్ ✆ 9849348066

COMMERCIAL SPACE FOR SALE

నందిగామ, చందాపురం బైపాస్ రోడ్‌కి కమర్షియల్ సెడ్స్ 1000 చ॥గ॥ అమ్మకం/ లీజు/ డెవలప్‌మెంట్‌కు కలదు సం॥ప్ర॥ ✆ 98495 46408.

గొల్లపూడి హోల్‌సేల్ మార్కెట్ నందు నూతనముగా నిర్మించిన G+4 కమర్షియల్ కాంప్లెక్స్ నందు షాపులు అమ్మకమునకు కలవు. సంప్ర: ✆ 99851 51976.

SHOP FOR SALE

విజయవాడ గాంధీనగర్, శైలజ థియేటర్ రోడ్డులో, రవి పునుగులు ఎదురుగా 10x20 కొ॥ గల షాపులు-2 అమ్మకమునకు కలవు. ✆ 86606 77987.

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ ✆ 98485 31544. bit.ly/4rMldEv

SITE FOR LEASE
Nearly 90 Feet Road Facing at Kandrika Junction
1,030 Sq.Yards
Suitable for Warehouses and Car Showrooms Cum Service Centres
✆ 90307 12375 94933 30049

LEASE/ RENT

తాడిగడప (కామినేని హాస్పిటల్ రోడ్) 100అ॥రోడ్‌లో పంచుమర్తి నగర్ నందు 5ఫ్లోర్ల భవనము సుమారు 10000చ॥అ॥ లీజుకు/ అద్దెకు కలదు. ✆ 94410 75333

AGRICULTURE LANDS

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్ప గూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- ✆ 97043 22999, 73372 28262.

తోట్లవల్లూరు మండలం, సౌత్ వల్లూరు గ్రామం 54 సెంట్లు, 20 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మబడును. No brokers. ఫోన్ నెంబర్: ✆ 86392 38081

కృష్ణా జిల్లా, జి.కొండూరు మండలం, హెచ్. ముత్యాలంపాడు గ్రామంలో 1.4 ఎకరాల భూమి అమ్మకానికి అందుబాటులో ఉంది. విజయవాడ వెస్ట్ బైపాస్ సమీపంలో, మైలవరం దగ్గర. సంప్రదించండి: ✆ 92901 51755

గుడివాడ దగ్గర్లో ముదినేపల్లి (మం) చిగురుకోట ONGS ప్రక్కన 1.50 ఎకరము వ్యవసాయ భూమి అమ్మబడును. పొలాలు కావలసిన వారు సంప్ర: ✆ 91774 36308.

TO LET

For Rent 3BHK Apt.1600 S.Ft., 2 attached bath, Parking & Security, Painted Renovated Likenew. Dornakal Road, VJA. ✆ 70752 10521

VJA, Gurunanak Colony: 3BHK (2650 Sq.Ft.) Flat, Modern amenities, Dining & Media rooms. Aikya Apart.: ✆ 70133 74171.

For Rent: 3BHK Flat; 1st Floor; 3 Bath; Car Parking Ramakrishna Towers; Prakasam Road; Suryaraopet; VJA. ✆ 98488 85657

కానూరు వృద్ధాశ్రమం రోడ్ శ్రీవాణి నిలయం 2nd ఫ్లోరు 3 BHK, 1700 S.Ft., ఈస్ట్‌ఫేస్, కార్ పార్కింగ్ సౌ॥లతో అద్దెకు ఇవ్వబడును. ✆ 94401 32746.

VJA, గుణదల Ambitius ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర్లో APACE హిల్‌వ్యూ గేటెడ్ కమ్యూనిటీ నందు 2 విల్లాలు అన్ని సౌ॥తో అద్దెకుకలవు. 90112 99983

విజయవాడ, బృందావన్ కాలనీ, సింధు భవన్ రోడ్డులో, MG రోడ్డు దగ్గర కబోర్డ్స్‌తో ఉన్న 3BHK ఫ్లాట్ అద్దెకు కలదు. ✆ 90635 79566.

1200 Sft, SF-1, ఫస్ట్ ఫ్లోరు D.V.మానర్ వెనుక 2వ బిల్డింగు, టిక్కిల్ రోడ్, కమర్షియల్ స్పేస్ అద్దెకు కలదు. Cont ✆ 99852 95566.

న్యూ 3BHK తూర్పు ఫేసింగ్ (2500 Sft) 1st ఫ్లోర్, సెమీఫర్నిష్, కారు పార్కింగ్‌తో అద్దెకు VJA, బందరురోడ్డు సిరీస్ కంపెనీ వెనుక చౌదరిపేట ✆ 96666 04111, 93473 06486

3BHK 1920 Sq.Ft., at Sowbhagya Heights beside Metro Hospital. TV, A.Cs, Beds, Sofa, Dining Tables+ Chairs with all Amenities for Rent. ✆ 80082 91236

SHOP FOR RENT
Commercial Space (10 x 23 Sft. Shop) Available for Rent on Ground floor @ Funtimes Club Road, near to Gurunanak Nagar Main Road, Vijayawada.
*Rent: 20,000 / month
Cont. 77994 36666

2 Bed Room Independent House in Kowdapalli side Nagarjuna College for Rent. Ph: 99515 22999, 94418 87641.

3BHK Flat with ACs 4th Floor Krish Reviera Apt Ashram Rd, Opp: CSR Kalyana Mandapam, Tadepalli. Rent Only for Residence. ✆ 90520 19999

గుంటూరు-నల్లచెరువు బొమ్మల సెంటర్ దగ్గర, 8000అడుగుల గోడౌన్ మొత్తంగా కాని విడివిడిగా కాని అద్దెకు కలదు. Ph: 98663 15903, 98663 15913.

13000 S.Ft. Commercial Building for Rent
at SRI RAMACHANDRA NAGAR, MAHANADU ROAD.
Ready for EDUCATIONAL INSTITUTIONS, Also Suitable for CORPORATES, HOSPITALS & HOTELS
✆ 97013 63535 95177 73456

ఆఫీస్ స్పేస్ అద్దెకు, ప్రైమ్ లొకేషన్, మాన్యవర్ షోరూం ఎదురుగా, ఎం.జీ. రోడ్, విజయవాడ. ఫోన్: 73307 17770.

IJM రెయిన్‌ట్రీపార్క్‌లో 5B/R లగ్జరి ట్రిప్లెక్స్ విల్లా అద్దెకు. విశాలమైన లేఔట్, ప్రైవేట్ టెర్రస్ 24x7 భద్రత, NH5, నంబూరు VJA-GNT హైవే. ✆ 77024 75525

COMMERCIAL

3,500S.ft Commercial Space 1st Floor for Rent. Suitable Bank, Office, Godown Seetharampuram, VJA. No Brokers ✆ 70958 84402.

VJA, భారతీనగర్ Novotel రోడ్డు, రోడ్ నెం-10B ప్లాటు నెం: 3 నందు 2BHK, 1BHK డ్యూప్లెక్స్ హౌస్ మొత్తముగా లేదా విడివిడిగా అద్దెకు. ✆ 92461 61717

గవర్నర్‌పేట గోపాల్‌రెడ్డిరోడ్ హోటల్ మమత వెనుక S/E కార్నర్‌లో GF: 1,000 S.Ft., FF: 500 S.Ft., వ్యాపార సంస్థలకు అనువైన కమర్షియల్ స్పేస్ అద్దెకు. ఓనర్స్. ✆ 76010 93961

1600 S.ft GF Plug & Play + 1600 S.ft FF Semi fur. Beside Prasanth Hos. MG Road, Labbipet. VJA. Con: 94401 80280, 85001 80280

హాస్టల్స్/హాస్పిటల్స్‌కు అనువైన 12 B/R విత్‌అటాచ్ బాత్‌రూమ్స్ 1&2 ఫ్లోర్లు అద్దెకు, చుట్టుగుంట సెంటర్ సిగ్నల్స్ దగ్గర, ఏలూరురోడ్, విజయవాడ. ✆ 94905 11849.

గవర్నర్‌పేట చెరుకుపల్లివారి వీధిలో Ist ఫ్లోర్-3500, 2nd ఫ్లోర్ 3,500 & సెల్లార్ 2000 S.Ft. కమర్షియల్ స్పేస్ అద్దెకు. 82477 04069, 70931 77429

బందరురోడ్, పశువుల హాస్పిటల్ రోడ్‌లో (గ్రౌండ్ + 4 ఫ్లోర్స్) 5 ఫ్లోర్స్ కమర్షియల్ కాంప్లెక్ హోటల్స్, బ్యాంక్స్, ఆఫీస్‌లకు, C&Fలకు అద్దెకు (సెల్లార్ పార్కింగ్‌తో). ✆ 93962 21024

MORE CLASSIFIEDS ON PAGES 13

విజయవాడ - మచిలీపట్నం హైవేలో గండిగుంట నందు డైరెక్ట్ సర్వీస్ రోడ్డును ఆనుకొని మాచే అభివృద్ధి చేయబడుతున్న ప్రతిష్ఠాత్మమైన ప్రాజెక్ట్...
CRDA GATED COMMUNITY PROPOSED LAYOUT
M.R'S Arcadia
@ GANDIGUNTA, Kankipadu Zone
ఓపెన్ ప్లాట్స్ - ఇండిపెండెంట్ హౌసస్ - విల్లాస్
BANK LOAN FACILITY AVAILABLE
M.R. ESTATES & PROJECTS PVT.LTD.
ఫస్ట్ ఫ్లోర్, నవమల్లిక బిల్డింగ్, టీచర్స్ కాలనీ, 5వ లైను, ఫన్‌టైమ్ క్లబ్ ప్రక్కన, విజయవాడ.
✆ 98499 58449 / 70950 59166

ప్రగతి బాగు.. సంక్షేమం కొనసాగు

ఈనాడు, అమరావతి - ఈనాడు డిజిటల్, మచిలీపట్నం



ఉమ్మడి కృష్ణా పురోగతికి తోడ్పాటునిచ్చేలా.. ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర బడ్జెట్‌లో పుష్కల కేటాయింపులు జరిగాయి. ప్రధానంగా.. మచిలీపట్నం పోర్టుకు రూ.150 కోట్లు, గన్నవరం విమానాశ్రయానికి రూ.30 కోట్లు, విజయవాడ మెట్రో, కృష్ణా విశ్వవిద్యాలయానికి ప్రత్యేక కేటాయింపులు చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయం, అనుబంధ రంగాలకు పెద్దఎత్తున ప్రాధాన్యం ఇచ్చారు. రాజధాని నిర్మాణానికి కూడా రూ.6 వేల కోట్లు కేటాయించారు. తల్లికి వందనం, దీపం, అన్నదాత సుఖీభవ పథకాలకు భారీగా నిధులు కేటాయించడం ద్వారా.. సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఈ పథకాల కింద లక్షల మందికి లబ్ధి చేకూరబోతోంది. నగర, పుర పాలికల్లో.. ప్రస్తుత ప్రాజెక్టుల మరింత వేగవంతానికి నిధులు కేటాయించారు. ప్రధానంగా జల్ జీవన్ మిషన్ పథకాలకు.. రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్ కేటాయించడంతో.. కొంతకాలంగా నిలిచిన పథకాలు గాడిన పడబోతున్నాయి.

దుర్గమ్మ దీవెనలతో.. రాష్ట్ర అభివృద్ధి కోసం రూపొందించిన బడ్జెట్ ప్రతులను శనివారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో ఉంచి అధికారులు ప్రత్యేక పూజలు చేయించారు. రాష్ట్ర ఉన్నత అధికారులు బడ్జెట్ ప్రతులను తేగా.. ఈవో శీనా నాయక్, స్థానాచార్య శివప్రసాదశర్మ స్వాగతం పలికారు. అమ్మ సన్నిధిలో ఉంచి ప్రత్యేక పూజ చేయించారు. - ఇంద్రకీలాద్రి

బడ్జెట్ ప్రతులకు పూజ చేయిస్తున్న ప్రభుత్వ ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ పీయూష్ కుమార్, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, అధికారులు గౌతమ్ అల్లాడ, సూరజ్ గనోరే

రైతుకు తోడు.. ప్రగతికి చేదోడు..

★ **అన్నదాత సుఖీభవ:** ఏటా రూ.20 వేలు చొప్పున ఒక్కో రైతు కుటుంబానికి ప్రభుత్వం సాయం చేయనుంది. ఉమ్మడి జిల్లాలో 2.62 లక్షల మంది రైతులకు ఏటా లబ్ధి చేకూరనుంది.

★ **సేంద్రియ వెలుగు:** ఉమ్మడి జిల్లాలో 1.23 లక్షల ఎకరాలను సేంద్రియ సాగులోకి మార్చడానికి నిధులు సమకూరనున్నాయి. 1.5 లక్షల మంది రైతులను సేంద్రియ సాగుపథాన నడిపిస్తారు. బయో రిసోర్స్ సెంటర్ల ద్వారా ఎరువులు, కషాయాలు సమకూర్చనున్నారు. 200 సెంటర్ల నిర్మాణానికి.. సెంటర్‌కు రూ.లక్ష చొప్పున అందిస్తున్నారు.

★ **అధునాతన రైతుబజారు:** ఉమ్మడి కృష్ణాలో 26 రైతుబజార్లు ఉండగా విజయవాడలో అత్యాధునిక హంగులతో రైతు బజారు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు రూ.6 కోట్లు కేటాయిస్తున్నారు. ఇందులో శీతల గిడ్డంగులు సమకూర్చి, డిజిటల్ యాప్‌ల ద్వారా లావాదేవీలు కల్పిస్తారు.

★ **పాడికి వైభవం:** ఉమ్మడి జిల్లాలో పాడి పరిశ్రమ ప్రగతికి 9 పశువుల వసతి గృహాల ఏర్పాటు.. ఒక్కో నిర్మాణానికి రూ.10 లక్షలు ఇస్తారు. పశుగ్రాసం భద్రతకు రూ.1.69 కోట్లు వెచ్చించనున్నారు. 28 ఆసుపత్రులు కొత్తగా నిర్మిస్తారు.. 52 ఆసుపత్రులకు మరమ్మతులు చేస్తారు. షెడ్యూల్డ్ కులాల వారికి 3,500 గోకులాలు సమకూర్చనున్నారు. 1.52 లక్షల మంది పాడి రైతులు ఉండగా వారికి రూ.86 కోట్ల మేర లబ్ధి చేకూరనుంది.

★ **సాంకేతిక తోడు:** రైతులకు అద్దె ప్రాతిపదికన డ్రోన్లు సరఫరా చేసేందుకు రూ.11 కోట్లతో 87 కిసాన్ డ్రోన్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. విత్తన రాయితీ కింద జిల్లాకు రూ.13 కోట్లు కేటాయించారు.

అపురూప దారులు..

★ గుంతలు పడి అధ్వానంగా ఉన్న 170 రహదారుల మరమ్మతులు, పునర్నిర్మాణానికి నిధులు కేటాయించారు. ఉమ్మడి జిల్లాకు రూ.750 కోట్ల మేర నిధులు వచ్చే వీలుంది. దశల వారీగా దారులను బాగు చేస్తున్నా ఇంకా జిల్లాలో కొన్ని దారులు అధ్వానంగా ఉన్నాయి. తాజా నిధులతో సమస్య తీరనుంది.

కొత్త అన్న క్యాంటీన్లు రానున్నాయ్..

ప్రతి నియోజకవర్గంలోనూ అన్న క్యాంటీన్లు పెట్టాలని తాజాగా బడ్జెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి కృష్ణాలో నాలుగు నియోజకవర్గాల్లో ప్రస్తుతం అన్న క్యాంటీన్లు లేవు. తాజా నిర్ణయంతో ఇక్కడ కూడా కొత్తగా రానున్నాయి. మైలవరంలో అన్న క్యాంటీన్ లేదు. గన్నవరం, పామర్రు, అవనిగడ్డల్లో అన్న క్యాంటీన్లు లేవు. పామర్రు, అవనిగడ్డలో భవనాలు నిర్మాణంలో ఉన్నాయి.

దీపం.. దేదీప్యం

ఉమ్మడి జిల్లాలో దీపం పథకం ద్వారా దాదాపు 10 లక్షల మందికి రాయితీ రానుంది. ఒక్కో లబ్ధిదారుకు ఏడాదికి 3 సిలిండర్ల చొప్పున రూ.2,700 లబ్ధి చేకూరుతోంది. దీంతోపాటు పౌరసరఫరాల శాఖ ప్రగతి, బియ్యం, పంచదార రాయితీ కోసం రూ.250 కోట్లు కేటాయించారు.

సమ్మిళిత వృద్ధి లక్ష్యంగా బడ్జెట్..

సమ్మిళిత వృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన జరిగింది. మౌలిక సదుపాయాల ఏర్పాటు, అభివృద్ధి, లాజిస్టిక్స్ బలోపేతం, ప్రాంతీయ ఆర్థిక సమూహాల ద్వారా పరిశ్రమల ఏర్పాటు ఊపందుకుంటుంది. విశాఖపట్నం ఆర్థిక ప్రాంతానికి రూ.28 వేల కోట్లు కేటాయించడంతో ఉత్తరాంధ్ర పారిశ్రామిక, ఐటీ, సేవల వృద్ధి కారిడార్‌గా ఎదుగుతుంది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రూపొందించిన బడ్జెట్ ఇది. మరింతగా ఉద్యోగ, ఉపాధి కల్పనకు వీలవుతుంది.

\- మురళీకృష్ణ గన్నమణి, సీఐఐ ఏపీ ఛైర్మన్

బందరు పోర్టుకు రూ.150 కోట్లు..



★ బందరు పోర్టుకు గత బడ్జెట్‌లో మాదిరే.. ఈసారి కూడా రూ.150 కోట్లను కేటాయించారు. ★ ఈ ఏడాది చివరకు నాలుగు బెర్తులతో మచిలీపట్నం ఓడరేవు నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్మాణ సంస్థను ఆదేశించారు. ★ 35 మిలియన్ మెట్రిక్ టన్నుల సరకు రవాణా సామర్థ్యం కల్పించేలా నిర్మిస్తున్న పోర్టు పనులు 50 శాతం పూర్తయ్యాయి. ★ బెర్తుల నిర్మాణం, అంతర్గత రోడ్లు, బ్రేక్ వాటర్, గోదాములు, రహదారులు, రైలు మార్గం, భవనాలు, డ్రెడ్జింగ్ పనులు జరుగుతున్నాయి. ★ పోర్టు నిర్మాణం పూర్తయితే పెద్ద ఎత్తున అనుబంధ పరిశ్రమలు రానున్నాయి. ★ ఇప్పటికే నౌకల నిర్మాణం, మరమ్మతులకు పచ్చజెండా ఊపారు. ★ ఫర్నిచర్ తయారీ తదితర పరిశ్రమలకు ఎంవోయూలు చేసుకోనున్నారు. ★ అన్నీ కార్యరూపం దాలిస్తే.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా పెరిగి ఈ ప్రాంత రూపు మారనుంది.

వైద్య సేవలకు భరోసా..

వైద్య ఆరోగ్యానికి రూ.19,306 కోట్లు కేటాయించడంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు మెరగవనున్నాయి. విజయవాడ కొత్త, పాత ప్రభుత్వ ఆసుపత్రులు, మచిలీపట్నం జిల్లా ఆసుపత్రి, గుడివాడ, తిరువూరు ఏరియా ఆసుపత్రుల్లో తరచూ మందుల కొరత వేధిస్తోంది. ఉమ్మడి కృష్ణాలో 50 లక్షల మందిపైగా జనాభా ఉండగా...11 లక్షల మందికి పైగా తెల్లరేషన్ కార్డుల కుటుంబాలు ఉన్నాయి. వీరిలో ఎక్కువ మంది వైద్యానికి సర్కారు ఆసుపత్రులే ఆధారం. రూ.2.5 లక్షల బీమాకు 11 లక్షల మందీ అర్హులే.

4 లక్షల మంది తల్లులకు లబ్ధి..

ఉమ్మడి కృష్ణాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు 4,500 ఉండగా.. ఆరు లక్షల మంది విద్యార్థులు, ఇంటర్ రెండేళ్లు కలిపి 1.20 లక్షల మంది చదువుతున్నారు. తల్లికి వందనం పథకానికి రూ.9,668 కోట్లు కేటాయించడంతో.. ఉమ్మడి జిల్లాలో 4 లక్షల మందికి పైగా తల్లులకు.. ఒక్కొక్కరికి ఏటా రూ.13 వేలు జమకానున్నాయి.

జలవనరులకు... నిధుల పరవళ్లు!

కృష్ణా డెల్టాకు రూ.986.2 కోట్లు

కృష్ణా డెల్టా... ప్రతి పదవక్క తక్కువ నుంచి. కూటమి సర్కారు తాజా బడ్జెట్లో రూ.986.2 కోట్ల కేటాయింపులతో సమున్నత ప్రాధాన్యమిచ్చింది.

చింతలపూడికి రూ.430 కోట్లు..

★ 4.8 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని వైకాపా సర్కారు గాలి కొదిలేయగా కూటమి సర్కారు భుజానికెత్తుకుంది. తాజా కేటాయింపుల్లో ప్రధాన కాలువ, బ్రాంచి కాలువల తవ్వకం, భూసేకరణకు రూ.430 కోట్లు కేటాయించింది. నిరుడు రూ.150 కోట్లు మాత్రమే ఇవ్వగా ఈసారి కేటాయింపులు భారీగా పెంచారు. ★ ప్రధాన కాలువ తవ్వకానికి 912 ఎకరాలు సేకరించాలి. తాజాగా రూ.30 కోట్లు భూసేకరణకు ఉపయోగిస్తారు. దీంతో ఏళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఊరట లభిస్తుంది. ఐదవ బ్రాంచి, ప్రధాన కాలువల్లో భూసేకరణకు రూ.120 కోట్లు అవసరం. ★ 106 కిమీ మేర ప్రధాన కాలువ, బ్రాంచి కాలువల తవ్వకాలకు రూ.400 కోట్లు ఉపయోగించనున్నారు. చింతలపూడి పూర్తయితే 2.8 లక్షల ఆయకట్టు స్థిరీకరిస్తూనే.. 2 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందించవచ్చు.

ఆర్అండ్ఆర్‌కి రూ.30 కోట్లు..

గన్నవరం విమానాశ్రయం విస్తరణలో ఇళ్లను కోల్పోయిన 423 మందికి.. దావాజీగూడెం, అల్లాపురం, బుద్ధవరం, అజ్జంపూడివాసులకు.. పునరావాస ప్యాకేజీ కోసం రూ.30 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లోనూ వీరికి రూ.29.99 కోట్లను కేటాయించారు. చినఅవుటపల్లి రెవెన్యూలో ఇప్పటికే స్థలాలను కేటాయించి రిజిస్ట్రేషన్లు చేశారు. ఆ స్థలాల్లో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ఇళ్లను నిర్మిస్తామని హామీ మేరకు నిధులను కేటాయించారు.

ఇంటి కల.. నెరవేరనిలా...

ఉమ్మడి కృష్ణాలో గృహకల్పకు దాదాపు రూ.450 కోట్లతో పనులు చేపట్టనున్నారు. 1,30,536 గృహాలు మంజూరు చేయగా... 59,847 పూర్తయ్యాయి. ఇంకా 70,689 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. ఐదు వేలకు పైగా పునాదులు కూడా వేయలేదు. గృహ నిర్మాణ శాఖకు బడ్జెట్ కేటాయింపులతో పెండింగ్ బిల్లులు, వివిధ దశల్లో నిర్మాణాలు... కొత్తగా కట్టుకునేవారికి లబ్ధి చేకూరనుంది.

మరిన్ని అభివృద్ధి పనులు..

★ కృష్ణా డెల్టా పరిధిలో మరిన్ని ప్రగతి పనులకు రూ.300 కోట్లు ఇచ్చారు. నిరుడు రూ.250 కోట్లు ఇవ్వగా.. ఈసారి రూ.50 కోట్లు పెంచారు. ★ ఆక్రమణలతో ఉమ్మడి కృష్ణాలో 6.79 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. బందరు, కేఈబీ, ఏలూరు, రైవస్ కాలువలున్నాయి. వీటి అభివృద్ధి, పూడికతీతకు నిధులు వినియోగిస్తారు. ★ కృష్ణా నది రెండు కరకట్టల బలోపేతానికి నిధులు కేటాయించారు. నిత్యం బస్సులు, వాహనాలు తిరిగి చాలాచోట్ల కుంగిపోవడం, గండ్లు పడేందుకు వీలున్న ప్రాంతాలను అభివృద్ధి చేస్తారు. ★ మెట్ట భూములకు ప్రాణాధారమైన వేదాద్రి ఎత్తిపోతలకు రూ.15 కోట్ల మేర కేటాయించే వీలుంది. ★ ముక్త్యాల ఎత్తిపోతలకూ నిధులు కేటాయించగా కొద్ది రోజుల్లో నిర్మాణం పట్టాలెక్కే వీలుంది. ★ అవనిగడ్డ పరిధిలో డ్రెయిన్లు సముద్రంలో కలిసేచోట 8 ఔట్‌ఫాల్ స్లూయిజ్‌లు మరమ్మతులకు గురవగా.. కొత్త స్లూయిజ్‌ల నిర్మాణానికి నిధులు కేటాయించారు.

కృష్ణా విశ్వవిద్యాలయానికి రూ.10.54 కోట్లు కేటాయించారు.

పోలీసు భవనాలకు నిధులు...

ఎన్టీఆర్ కమిషనరేట్, కృష్ణా పోలీసు యూనిట్లకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. వన్‌టౌన్‌లో భవన నిర్మాణానికి, కంకిపాడు స్టేషన్ నిర్మాణానికి రూ.3 కోట్లు ఇచ్చారు. నిధుల కొరతతో కంకిపాడు స్టేషన్ పనులు నత్తలా సాగుతున్నాయి. ఖర్చులు, జీతాల కోసం రూ.35 కోట్లు కేటాయించారు. గన్నవరం సర్కిల్ ఆత్కూరులో నిర్మాణంలో ఉన్న మోడల్ స్టేషన్ పనులు చివరి దశలో ఉండగా బిల్లులు రావాల్సి ఉంది. తాజా నిధులతో ఇవన్నీ కొలిక్కి రానున్నాయి.

ఠాణాలకు వాహన యోగం

బడ్జెట్‌లో పోలీసులకు వాహనాల కొనుగోలుకు నిధులు కేటాయించారు. ఎన్టీఆర్ కమిషనరేట్, కృష్ణా పోలీసు పరిధిలో స్టేషన్లకు త్వరలో కొత్త వాహనాలు రానున్నాయి. ప్రతి స్టేషన్‌కు, ప్రతి సర్కిల్, సబ్‌డివిజన్‌కు ఒక్కో వాహనం ఇవ్వనున్నారు. వీటితోపాటు గస్తీ, నేర నియంత్రణకు ద్విచక్ర వాహనాలూ భారీగా రానున్నాయి. ఈగల్, సైబర్ స్టేషన్లకూ వాహనాలు కేటాయించనుండటంతో గస్తీ మెరుగవనుంది.

COMMERCIAL

విజయవాడ మొగల్‌రాజపురం సిద్ధార్థ కాలేజీ దగ్గరలో 25 రూములతో హోటల్, హాస్టల్‌కి పనికివచ్చే బిల్డింగ్ అద్దెకు కలదు. ✆ 98491 30616

VJA విద్యాధరపురం 4 స్తంభాల సెంటర్‌లో 1400 Sft.,1st ఫ్లోర్, E/F, బ్యాంక్, హాస్పిటల్, స్టడీరూమ్, లేడీ జిమ్‌లకు లిఫ్ట్‌తో అద్దెకు ✆ 98491 62010

మంగళగిరి, డాన్‌బాస్కో స్కూల్ సమీపంలో 60 అడుగుల రోడ్‌లో 6000 S.Ft., గోడౌన్ అద్దెకు కలదు. Cont: ✆ 97034 52222.

VJA, గుణదల కార్మెల్ నగర్ చెవిటి, మూగ స్కూల్ ఎదురుగా 300చ||గ||లలో 2000చ||అ|| రేకుల షెడ్ గోడౌన్ అద్దెకు కలదు. ✆ 95811 12222,77999 96666.

సత్యనారాయణపురం శివాలయం వీధిలో మెయిన్ రోడ్, 1200 అ|| స్థలం కార్పొరేట్ ఆఫీస్‌లకు, గోడౌన్స్‌కు అద్దెకు. ✆ 99519 05590.

VJA, M.G.రోడ్, పటమట, హైస్కూల్ రోడ్ క్రాస్‌లో 1,000 S.Ft., 1st ఫ్లోర్ ఫ్లాట్ నెం:109, విజయ సౌధ అపార్ట్‌మెంట్‌లో బ్యాంక్, ఆఫీస్, వ్యాపార సంస్థలకు అద్దెకు కలదు. ✆ 91003 97152

SECOND SALE

Commercial Gym Equipment for Sale in Vijayawada. Premium Quality, Well-Maintained. Ideal for Gyms & Studios ✆ 99121 28333.

JOBS

Wanted Accountant having Exp. in Tally, GST Returns, with 3 to 4 Years Experience. Gents Only. ✆: 92464 94901.

శ్రీశ్రీ హోటల్, బైపాస్ రోడ్, ఖమ్మం నందు పనిచేయుటకు జనరల్ మేనేజర్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర: 99499 11636.

వాంటెడ్ ఫీమేల్ టెలీకాలర్స్. వర్క్ ఫ్రం హోమ్. నెలకు: 11K నుంచి 15K. ఇన్సెంటివ్స్ ఎక్స్‌ట్రా. అనుభవం ఉండాలి. వివరాల కోసం: కాల్ 90520 71023

విజయవాడలో కరెంటు మీటర్లు మార్చుటకు అనుభవం కలిగిన ఎలక్ట్రీషియన్స్ కావలెను. వీక్లీ పేమెంట్స్. చదువు అవసరం లేదు. ✆ 97035 51122.

వాచ్‌మెన్స్ ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీ విల్లాస్, అపార్ట్‌మెంట్స్ నిర్మాణంలో ఉన్న వాటికి వాటరింగ్ పనులుచేయుటకు కావలెను. వసతి సౌకర్యం కలదు ✆ 9849041054

ట్రాన్స్‌పోర్ట్‌ఆఫీసులో అనుభవంగల డేటాఎంట్రీ ఆపరేటర్ M/F, Tally, GST బేసిక్‌నాలెడ్జ్ Q:ఇంటర్, డిగ్రీ E:3Y టైం: 9.30-6.30 ఆటోనగర్ ✆ 90325 11412

VJA, సింగ్‌నగర్ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌కు డోర్ to డోర్ మార్కెటింగ్ చేయుటకు యువతీ & యువకులు కావలెను. జీతం + కమీషన్. Age:30Y లోపు. 8464923343

VJA PVP Mall, Bhavanipuram our Salon Franchisee need Good Looking E/H Spoken & Degree 30Y. Lady Receptionist Attractive Salary. ✆ 80191 11999.

BMR ARNIKA Silver Jewellery MG Road Vij, wanted for Manager & Cashier & ASM & Sales Exe (M/F) Preference Exp. Persons. ✆ 91199 11956, 98488 28638.

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

Lakshmi Spares Corporation Vijayawada. Authorised Dealer for Atlas Copco Air Compressors. Wanted: Service Engineers, Qul: B.Tech/ Diploma, Location: Krishna, Guntur & Prakasam Districts. Note: Complete Field Work. Please send your Resumes to Mail Id: hr.lakshmispares@gmail.com ✆ 90325 74443

Wanted Marketing Executive The Andhra Health Mart Needs @ Vijayawada. Q: Degree-PG. Age: 25-40, (M), Salary Negotiable. Cont: 70132 85916, Mail: personnel.personnel2017@gmail.com.

Wanted Marketing Executive for Alpha Blue Technologies (Manufacturer of LED Lights). Qua : any Degree (Fresher). Job Loc: Guntur, Vijayawada. ✆ 97030 75554.

EENADU eClassifieds

Execution of Govt. Buildings. Khammam/ Mulugu. QS 3 Yrs, TS Surveyor 2 Yrs, Jr. Engg (Fresher/ 1 yr) Civil. ✆ 92467 75669.

Back Office Executives with Computer & Accounts Knowledge Must. For 2wheeler Showroom of Anvita Honda. 96038 51115 VJA

Wanted Female Telecallers, Counsellors & Male Class Incharges for a reputed College in Labbipet. Pay upto 15K + Incentives. Qual: Any Degree. Age: 25-45 Yrs. Min 2 Yrs Exp. Ph: 91542 10069.

Sweet Mantra, Kanuru, M.G. Road, Vijayawada. ★ Wanted Male Accountant: Experience in Tally and able to deal with Income Tax, GST & Internal Audit etc, Cont: 92957 58489

Wanted Female Tele callers & Councellors. Qly: B.Tech. Exp: Freshers & Experienced. Salary: 15 to 20K ✆ 97045 64441

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారి ఓపెన్ ప్లాట్లు, ఫామ్‌ల్యాండ్స్ అమ్ముటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. మంచి కమీషన్ ఇవ్వబడును. ✆ 93915 26523.

విజయవాడ, ప్రముఖ టాయ్స్ షోరూం, ప్లే ఏరియా నందు పనిచేయుటకు సేల్స్ బోయ్స్, సేల్స్ గరల్స్ కావలెను. పార్ట్ టైం/ ఫుల్ టైం. Contact Cell: 98884 55521.

లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. విజయవాడ 1టౌన్ వస్త్రలత క్లాత్ షాపులో పనిచేయుటకు, బిల్లింగ్ చేయుటకు అకౌంట్స్ తెలిసిన విజయవాడ లోకల్ వారు మాత్రమే సంప్రదించండి. ✆ 92464 74109.

విజయవాడ మొగల్‌రాజ్‌పురంలోని ప్రముఖ స్వీట్ షాపు నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & సేల్స్ గరల్స్ కావలెను. ✆ 91778 17557

ప్రముఖ యాడ్ ఏజెన్సీ నందు పటమటలో పనిచేయుటకు కోరల్‌డ్రా/ పేజ్‌మేకర్ తెలిసిన డిటిపి ఆపరేటర్ కావలెను. ✆ 90304 37799

కానూరు ప్రముఖ ట్రాన్స్‌పోర్టు ఆఫీస్‌నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీస్ సూపర్‌వైజర్-2, గ్యారేజి సూపర్‌వైజర్-1, మెకానిక్స్-2 కావలెను. బొలేరో డ్రైవింగ్, హిందీ వచ్చిన వారికి ప్రాధాన్యత. ✆ 86889 08675, 91542 97951

VJA, ప్రభుత్వరంగ సంస్థ ద్వారా Work From Home అవకాశం M/F కావలెను పార్ట్/ ఫుల్‌టైం అవకాశాలు అర్హత 10th to డిగ్రీ వరకు అర్హులైన వారికి స్టైఫండ్ ఇవ్వబడును కనీస ఆదాయం నెలకు 25 - 50వేలు. ✆ 83745 07999

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి లేడీస్ హాస్టల్‌లో వంట చేయడానికి వంట మనిషి (ఆడ, మగ) కావలెను. భోజనము, వసతి ఇవ్వబడును. ✆ 78938 12114, 96667 20434.

Gujarat నిస్సానగర్‌లో ఉన్న హాస్టల్‌లో పనిచేయుటకు చెఫ్, మాస్టర్ చెఫ్, హెల్పర్స్ కావలెను. మెస్ కాంట్రాక్ట్‌కి ఇవ్వబడును. సం|| 95057 01977.

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ:18K to 20K. ✆96404 00073, 98485 71888.

విజయవాడ పోరంకి మురళీ రిసార్ట్స్‌కి స్టాఫ్ కావలెను. Tata Ace డ్రైవర్ ★ ట్రాక్టర్ డ్రైవర్ ★ వెల్డర్ ★ ఫిట్టర్ ★ కార్పెంటర్ ★ ఎలక్ట్రీషియన్ ★ ప్లంబర్. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 72888 85598, 90109 01041

మీ ఉద్యోగం, వ్యాపారం చేసుకుంటూ మీ ఖాళీ సమయంలో రియల్ ఎస్టేట్ ద్వారా ఎక్కువ ఆదాయం సంపాదించుకొనే అవకాశం. టీచర్స్, రిటైర్డ్ పర్సన్స్ ✆94417 83867

వర్కర్స్ పోస్టుకు పురుషులు మరియు మహిళలు కావలెను. 10వ తరగతి పాసైనవారు. మన్‌షార్ ఆయుర్వేదిక్ డ్రగ్స్, దూబగుంటవారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడలో సంప్రదించండి. ఫోన్: 96037 88881. ఇంటర్వ్యూ టైమింగ్స్ (సోమ-శని) సా|| 5 గం.లకు

ప్రముఖ కార్పోరేట్ కళాశాల (విజయవాడ) నందు అడ్మిషన్స్ చేయుటకు ఆసక్తిగల యువతి యువకులు కావలెను. సెల్ నెం: 94904 32216.

ప్రముఖ వ్యాపార సంస్థలో పనిచేయుటకు CCTV Technician హెల్పర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (గుడివాడ) ఏలూరు. ✆ 91827 95579.

TATA ACE ఆటో నడుపుటకు అనుభవం కలిగిన, 40సం||లోపు డ్రైవర్ కావలెను. సంప్ర: ✆ 93903 72020.

విజయవాడ ఆటోనగర్, లూబ్రికెంట్స్ కంపెనీలో పనిచేయుటకు ఆటోనగర్ పరిసర ప్రాంతాలలో నివసించే Tally వచ్చిన లేడీ అకౌంటెంట్ కావలెను. జీతం: 12,000/- to 15,000/- ✆ 94413 08220.

కానూరులోని వంశీ అసోసియేట్స్ నందు పనిచేయుటకు జీతం 13,000/- Male/ Female ఆఫీసు బాయ్స్ కావలెను. ✆ 98662 28001.

ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు : 18-30 సం||లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర|| ✆ 93921 33234.

విజయవాడ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 25000 + (పెట్రోలు అలెవెన్స్+ ఇన్సెంటివ్స్) కలదు. 99662 71155, 92467 88755.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

విజయవాడ, అడ్వకేట్‌ఆఫీసులో బ్యాంక్‌వర్క్ పనిచేయుటకు "ఫీల్డ్‌వర్క్ ఎంప్లాయిస్ (M)" &అనుభవంకల్గిన టైపిస్ట్ (M/F) కావలెను. అ||డిగ్రీ (E.M.). ✆: 6300404861.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్సను/పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 85209 80099, 85208 74499

విజయవాడలో ప్రముఖ సర్జికల్ క్లాత్ మాన్యుఫ్యాక్చర్ కంపెనీలో ఫోల్డింగ్ & ప్యాకింగ్ స్టాఫ్ కావలెను. సంప్ర: 98646 46416

చిక్కవరం స్పిన్నింగ్ మిల్ నందు ఉద్యోగ అవకాశాలు. పర్సనల్ డిపార్ట్‌మెంట్-02 Nos (అర్హత డిగ్రీ or ఇంటర్). ఎలక్ట్రీషియన్: 03 Nos (అర్హత: ITI), ఫిట్టర్స్: 03 Nos. (అర్హత ITI). మెయిల్: accounts@ushaspincoat.com Hr Ph: 8185821667

ఆఫీస్ అసిస్టెంట్స్ కావలెను. B.M. పాలిపెట్ ఇండస్ట్రీస్, ప్రెస్‌క్లబ్ ఎదురుగా, సులకపేట, తాడేపల్లి పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 81213 33812.

విజయవాడలో ప్రముఖ కలర్ ల్యాబ్ నందు పనిచేయుటకు డెలివరీ బాయ్స్, హెల్పర్స్ బాయ్స్ కావలెను. Sal: 12K-15K. సంప్ర: ✆ 96929 99999

ప్రముఖ బ్యూటీపార్లర్‌లో వర్క్ చేయుటకు బ్యూటీషియన్స్, అసిస్టెంట్ బ్యూటీషియన్స్ కావలెను. VMC కాలనీ, బెంజిసర్కిల్, VJA. ✆ 92464 01775, 8125341775

విజయవాడలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు ఏజెంట్స్ కావలెను. ఫ్రీగా రియల్ ఎస్టేట్, డిజిటల్ మార్కెటింగ్ ట్రైనింగ్ ఇచ్చి, అత్యధిక కమీషన్ ఇవ్వబడును. ✆ 73866 46808, 90594 32775

మెటర్నిటీ వార్డులో డెలివరి రూమ్‌లో అనుభవం కలిగిన స్టాఫ్‌నర్సులు కావలెను కనీసం 1సం|| అనుభవం ఆకర్షణీయమైన జీతం ఉచిత వసతి. 9281006811

MARKETING/ SALES

Wanted godown manager, helpers, telecaller cum office assistant, marketing staff 2 yrs exp. ✆ 99596 32467

FACULTY/ TEACHERS

A Reputed School at Suryapet & Hyd Requires Qualified Exp Teachers for the Following Subjects: Maths, Physics, Chemistry, Biology, English, Computer Operator. Interview Dt: 21/02/26. Venue: Suryapet. Ph: 80196 76724.

Wanted Lady Teachers for Tuition Point; Qlf: any Degree. C.B. Academy; BRTS Road, near S.N.Puram Signals; VJA-11. Send Resume to Whatsapp ✆ 94942 48569, 93901 94904

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 92929 59527, 96400 54074

TOURS AND TRAVELS

మార్చి5 ఒకే ట్రిప్‌లో అస్సాం, కామాఖ్య, కలకత్తా, డార్జిలింగ్, నేపాల్, ముక్తినాథ్, కాశీ, రామేశ్వరం, షిరిడి, గుజరాత్, నాగేశ్వరం, సోమనాథ్. Cell: 98487 82131.

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

శ్రీమణికంఠభక్తబృందం, కొండపల్లి వారి యాత్రలు చార్‌ధామ్ యాత్ర 16రో|| 16క్షే|| 27,500 యమునా నది పుష్కరాలు 6రో||5క్షే|| 7250 జూన్ 5న. ✆ 9247760528

Book your 5 lines Classified Colour Rs.1200/-
3Ads Package Rs.3250/-
5 lines Classified B/W Rs.1025/-
3Ads Package Rs.2575/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం
PH: 98496 97616

ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి

ఏపీ-ఎస్ఆర్ఎం ఛాన్సలర్ డా. టీఆర్ పారివేందర్

కేంద్ర మంత్రి అర్జున్‌రామ్‌మేఘవాల్‌ను సత్కరిస్తున్న ఛాన్సలర్ డా.టీఆర్ పారివేందర్, ప్రతినిధులు

తుళ్లూరు న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు దార్శనికతతో అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతున్నారని ఎస్ఆర్ఎం వర్సిటీ వ్యవస్థాపకుడు, ఛాన్సలర్ డా. టి.ఆర్. పారివేందర్ పేర్కొన్నారు. శనివారం అమరావతిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగిన ప్రత్యేక స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడారు. ఎనిమిదేళ్ల కిందట సీఎం చంద్రబాబు చొరవతో అమరావతిలో ప్రారంభమైన వర్సిటీ గ్రీన్ హైడ్రోజన్ తయారీ, అమరావతి క్వాంటమ్ వ్యాలీ నిర్మాణంలో ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం గర్వకారణమన్నారు. ప్రోవీసీ డా.పి.సత్యనారాయణ్ మాట్లాడుతూ త్వరలో డిఫెన్స్ ఇంజినీరింగ్ కోర్సును ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. తొలుత ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మంత్రి అర్జున్‌రామ్‌మేఘవాల్‌ను వర్సిటీ యాజమాన్యం జ్ఞాపికతో సత్కరించింది. పీహెచ్‌డీ పట్టాలు అందుకున్న వారి అభిప్రాయాలు ఇలా.

ఆనందంగా ఉంది

నేను హైపర్ స్పెక్ట్రల్ అండర్ వాటర్ డిటెక్షన్ సాంకేతికతపై పరిశోధన చేశాను. నాలుగేళ్లు కష్టపడి పీహెచ్‌డీ పట్టా అందుకోవడం ఎంతో సంతోషంగా ఉంది.

\-ఎ.సురేష్, మందడం

క్వాంటమ్ కంప్యూటర్స్‌లో పరిశోధనలు చేస్తా

సీఎస్‌సీ విభాగంలో 'కనెక్టెడ్ ఎండ్ టు ఎండ్ కాంప్లెక్స్ డేటా హైపర్ నెట్‌వర్క్స్'పై పరిశోధనకు పీహెచ్‌డీ లభించింది. విజయవాడ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం లభించింది. క్వాంటమ్ కంప్యూటర్స్‌లో పరిశోధనలు చేస్తాను.

\-వై.వెంకట నందిని, యలమర్రు, కృష్ణాజిల్లా

బాడీ బిల్డింగ్ జట్టు ఎంపిక నేడు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణా జిల్లా బాడీ బిల్డింగ్, ఫిట్‌నెస్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన అజిత్‌సింగ్‌నగర్‌లోని మనోహర్ జిమ్‌లో ఉమ్మడి కృష్ణా జిల్లా బాడీ బిల్డింగ్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని సంఘం అధ్యక్షుడు బి.మనోహర్, కార్యదర్శి తాళ్లూరి అశోక్ తెలిపారు. ఎంపిక పోటీలో పాల్గొనే ఆసక్తిగల బిల్డర్లు ఉదయం 9 గంటలకు ఆధార్ కార్డుతో హాజరు కావాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 23వ తేదీన విశాఖలో జరిగే మిస్టర్ ఆంధ్రా రాష్ట్ర స్థాయి పోటీల్లో తలపడతారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 86867 71358, 97036 67553 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

కశ్మీర్ లోయ.. వైష్ణోదేవి యాత్రకు ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), విజయవాడ సిటీ: కశ్మీర్ లోయతో పాటు వైష్ణో దేవి పుణ్యక్షేత్రాన్ని దర్శించాలనుకునే భక్తుల సౌకర్యార్థం ఏప్రిల్ 11వ తేదీన భారత్ గౌరవ్ రైలు పేరుతో ప్రత్యేక పర్యాటక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శనివారం తెలిపారు. ఈ రైళ్లు పెనుకొండ, ధర్మవరం, అనంతపురం, గుత్తి, కర్నూలు, గద్వాల్, మహబూబ్‌నగర్, సికింద్రాబాద్ నుంచి నడుస్తుందన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం 33 శాతం రాయితీ కల్పిస్తోందన్నారు. టికెట్ల బుకింగ్ కోసం నేరుగా ఫోన్ నంబర్ 93550 21516లో సంప్రదించాలని లేదా ఆన్‌లైన్‌లో www.tourtimes.in ద్వారా బుక్ చేయవచ్చన్నారు. కశ్మీర్ యాత్రలో భాగంగా ఆగ్రా, మధుర, శ్రీనగర్, అమృత్‌సర్, దిల్లీ ప్రాంతాలను సందర్శించవచ్చన్నారు. 13 రోజుల ఈ యాత్రకు ఒక్కొక్కరికి టికెట్ ధర స్లీపర్‌లో రూ.42,400, థర్డ్ ఏసీలో రూ.54,000, సెకండ్ ఏసీలో రూ.61,000, ఫస్ట్ ఏసీలో రూ.68,200 ఉంటుందన్నారు. వైష్ణోదేవి యాత్రలో ఆగ్రా, మధుర, హరిద్వార్, రిషికేష్, కురుక్షేత్ర, వైష్ణోదేవి, అమృత్‌సర్, దిల్లీలను సందర్శించవచ్చని 13 రోజుల ఈ యాత్రకు స్లీపర్ తరగతిలో రూ.36,800, ఫస్ట్ ఏసీలో రూ.65,700, సెకండ్ ఏసీ లో రూ.54,300, థర్డ్ ఏసీలో రూ.48,700 ఉంటుందన్నారు. సౌత్ స్టార్ రైల్ ప్రొడక్ట్ డైరెక్టర్ విఘ్నేష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఈ పర్యాటక రైలు 2,97,130 కి.మీ ప్రయాణించిందని ఈ రైల్లో అపరిమిత దక్షిణ భారత భోజనం అందిస్తున్నట్లు తెలిపారు.

(c) eenadu

ఆలోచనలు విరియాలి.. ఆవిష్కరణలు మెరవాలి..!

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. విద్యార్థి ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా 'డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ హాల్, బుల్లయ్య కాలేజ్ పక్కన, రామా టాకీస్ దరి, విశాఖపట్నం'లో ఫిబ్రవరి 24వ తేదీన మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.

ఈనాడు

GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P.
Call: 994 999 3483 | www.ggu.edu.in

నమోదు కొరకు: 8639814432
సమయం: ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే. ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి. ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి. ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి. ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం. **రిజిస్ట్రేషన్ చివరి తేదీ : ఫిబ్రవరి 20**

జేసీగా శౌర్యమాన్ పటేల్ బాధ్యతల స్వీకరణ

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా సంయుక్త కలెక్టర్‌గా శౌర్యమాన్ పటేల్ కలెక్టరేట్‌లో శనివారం బాధ్యతలు స్వీకరించారు. 2022 బ్యాచ్‌కు చెందిన పటేల్ అమరావతిలో ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో పాడేరు సబ్‌కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. కలెక్టరేట్ కోఆర్డినేషన్ విభాగం పర్యవేక్షకుడు, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్. నాయుడు, అధికారులు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేకంగా అభినందించారు.

జేసీగా బాధ్యతలు స్వీకరిస్తున్న శౌర్యమాన్ పటేల్

పయ్యావుల పద్దు.. ప్రగతి పొద్దు

✦ బడ్జెట్‌లో జిల్లాకు ప్రాధాన్యం
✦ సుజలస్రవంతికి భారీగా కేటాయింపులు

ఈనాడు డిజిటల్ – అనకాపల్లి, పాడేరు

విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక, గ్రామీణ, పట్టణాభివృద్ధికి అధిక ప్రాధాన్య మిస్తూ.. సంక్షేమానికి పెద్దపీట వేస్తూ శనివారం రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉమ్మడి విశాఖ జిల్లాకు పెద్దపీట లభించింది. అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో ప్రస్తుతం జరుగుతున్న ప్రగతి పనులకు తాజా బడ్జెట్ మరింత ఊతం కానుంది. స్వర్ణాంధ్ర-2047లో భాగంగా ప్రాంతీయ అభివృద్ధి విధానాన్ని అనుసరిస్తూ.. సాగునీరు, పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం ప్రాజెక్టులకు దండిగా నిధులు కేటాయించడంతో అన్నదాతల భవిష్యత్తుకు భరోసా ఇచ్చినట్లయింది. మరోవైపు పర్యాటక రంగానికి కేటాయింపులు చేయడం అల్లూరి సీతారామరాజు జిల్లాకు వరంగా మారనుంది.

పీవీటీజీ ప్రాంతాల్లో కొత్త అంగన్‌వాడీలు... పీఎం జన్‌మన్ పథకం కింద.. ఆదివాసీ గిరిజన (పీవీటీజీ) ప్రాంతాల్లో 192 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోనే అత్యధిక పీవీటీజీలు అల్లూరి జిల్లాలోని ముంచంగిపుట్టు, అనంతగిరి, అరకు, చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాల్లో ఉన్నారు. ఈ మండలాల్లో గ్రామాలు కొండలపై విసిరేసినట్లు ఉంటాయి. అంగన్‌వాడీ కేంద్రాలకు కిలోమీటర్ల దూరం నడిచివెళ్తున్న సందర్భాలున్నాయి. బడ్జెట్‌లో పీవీటీజీలకు కేటాయించిన కొత్త అంగన్‌వాడీ కేంద్రాల్లో సింహభాగం అల్లూరి జిల్లాకే దక్కే అవకాశం ఉంది.

పర్యాటక ప్రాంతాల్లో ఉద్యోగావకాశాలు.. అల్లూరి జిల్లాలో పర్యాటక ప్రాంతాలు అధిక సంఖ్యలో ఉన్నాయి. దేశ నలుమూలల నుంచి అరకులోయ, పాడేరు, లంబసింగి వంటి కేంద్రాల సందర్శనకు ఏటా లక్షల మంది వస్తుంటారు. ఇప్పటికే హోంస్టే, కారవాన్ టూరిజంల ఏర్పాటుతో అల్లూరి జిల్లా కొంగొత్తగా పర్యాటకులను ఆకర్షిస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ రంగంలో 117 ఎంఓయూల ద్వారా రూ. 20.08 కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు తాజా బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి ప్రకటించారు. రూ. 6.68 కోట్ల విలువైన ప్రాజెక్టులు అమలులో ఉన్నట్లు చెప్పారు. ఇవి పూర్తయితే జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెంది గిరిజనులకు స్థానికంగా మరింత ఉపాధి లభించనుంది.

పారిశ్రామిక కళ... స్వర్ణాంధ్ర-2047లో భాగంగా.. ప్రభుత్వం విశాఖపట్నాన్ని గ్రోత్ ఇంజిన్‌గా గుర్తించింది. విశాఖ రీజియన్‌కు రూ. 28 వేల కోట్లు కేటాయిస్తూ ఈ ప్రాంతంలో అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక తయారు చేస్తున్నట్లు ప్రకటించింది. విశాఖ రీజియన్‌లో పరిధిలోని అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో మాన్యుఫ్యాక్చరింగ్, సర్వీసెస్, మౌలిక వసతులు, పట్టణీకరణ, వ్యవసాయ రంగాల్లో 41 హై ఇంపాక్ట్ ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయి. అనకాపల్లి ఇప్పటికే పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. నక్కపల్లిలో సమీకృత ఉక్కు కర్మాగారం, బల్క్ డ్రగ్ పార్క్, రాంబిల్లిలో సమగ్ర సౌర ప్రాజెక్టు ఇప్పటికే నిర్మాణంలో ఉన్నాయి. కొత్తగా విశాఖ గ్రోత్ రీజియన్ ద్వారా మరింత ప్రగతి సాధించనుంది. కొత్త ప్రాజెక్టులతో మరింత మంది స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి.

విద్యకు పెద్దపీట.... అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో దాదాపు 150 పాఠశాలలకు పూర్తిస్థాయిలో అవసరమైన మౌలిక సౌకర్యాలు లేవు. ఫలితంగా అదనపు తరగతులు నిర్వహించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజా బడ్జెట్‌లో పాఠశాల విద్యకు రూ. 32.30 కోట్లు, అందులో పాఠశాలల మౌలిక వసతుల సమగ్రాభివృద్ధికి రూ. 1500 కోట్లు కేటాయించారు. దీంతో రెండు జిల్లాల్లో పాఠశాలల భవనాల నిర్మాణాలు పూర్తయి ఏళ్ల తరబడి నుంచి ఉన్న కష్టాలు తీరనున్నాయి.

పట్టాలెక్కనున్న జల్‌జీవన్ పనులు: అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో జల్‌జీవన్ మిషన్ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. అనకాపల్లిలో 1869 పనులు మంజూరవ్వగా.. 682 పనులు వివిధ దశల్లో నిలిచిపోయాయి. అల్లూరి జిల్లాలో 1,657 పనులు కేటాయించగా.. 1,038 వివిధ దశల్లో ఉన్నాయి. 619 పనులు ఇంకా ప్రారంభం కాలేదు. తాజా బడ్జెట్‌లో రాష్ట్రం ప్రభుత్వం జల్‌జీవన్‌కు రూ. 4 వేల కోట్లు కేటాయించింది. వీటితో రెండు జిల్లాల్లో ఈ పనులు పూర్తయి ప్రజల దాహార్తి తీరుతుంది.

ప్రత్యేక సైబర్ పోలీస్ స్టేషన్.. గ్రామీణ మండలాలు అధికంగా ఉన్న అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో సైబర్ నేరాలు అధికంగా వెలుగు చూస్తున్నాయి. గతేడాది అనకాపల్లిలో 76, అల్లూరిలో 38 నేరాలు జరిగాయి. రోజు రోజుకూ సైబరాసురులు కొత్తఎత్తుగడలతో ఖాతాల్లోంచి సొమ్ము ఖాళీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాకో ప్రత్యేక సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయడం ద్వారా బాధితులకు ఊరటనివ్వనుంది.

జలకళకు నిధుల గలగల... ఈసారి బడ్జెట్‌లో అనకాపల్లి జిల్లాలో సాగునీటి వనరులకు అత్యధిక ప్రాధాన్యం లభించింది. జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉత్తరాంధ్ర సుజలస్రవంతి ప్రాజెక్ట్ పనులకు భారీగా రూ. 605.75 కోట్ల నిధులు కేటాయించారు. ఈ ప్రాజెక్టు ప్రారంభమైతే జిల్లాలో సుమారు 1.5 లక్షల ఆయకట్టుకు సాగునీటి స్థిరీకరణ సాధ్యమవుతుంది. దీనికి గతంలోనే ఆమోదం లభించినా సరిపడా నిధులు రాకపోవడంతో పట్టాలెక్కలేదు. ఈసారి భారీ కేటాయింపులతో సుజల స్రవంతి పనులు చురుగ్గా జరిగే అవకాశం ఉంది.

✦ సుజల స్రవంతితోపాటు జిల్లాలోని ప్రధాన జలాశయాలైన తాండవ, రైవాడ, కోనాం, పెద్దేరుకు ప్రత్యేకంగా నిధుల కేటాయించారు. వీటి పరిధిలో లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. వేలమంది రైతులు ఆయకట్టుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. బడ్జెట్‌లో తాండవకు రూ. 48 లక్షలు, రైవాడకు రూ. 75 లక్షలు, కోనాం జలాశయానికి రూ. 10 లక్షలు, పెద్దేరుకు రూ. 10 కోట్లు కేటాయించారు. ఈ జలాశయాల పరిధిలోని సాగునీటి కాలువల నిర్వహణ పనుల కోసం ఎదురుచూస్తున్నాయి. ముఖ్యంగా పెద్దేరు జలాశయం పనులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండిపోయాయి. ఈ బడ్జెట్‌లో నిధుల కేటాయింపులతో కాలువల బాగుతో పాటు అత్యవసర పనులైన గేట్ల మరమ్మతులు వంటివి చేపట్టే అవకాశం ఉంది.

సుజల స్రవంతి జలాశయం నిర్మాణానికి ప్రతిపాదించిన పెదపూడి చెరువు

నిమిషం దాటినా మూసేస్తారు గేట్లు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు రంగం సిద్ధమవుతోంది. ఈ నెల 23 నుంచి ప్రారంభంకానున్నాయి. ఎక్కడా పొరపాట్లకు ఆస్కారం లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు పోలీసు బందోబస్తు ఉంటుంది. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించవద్దని ఇంటర్ బోర్డు నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పరీక్షల నిర్వహణపై ఈ నెల 19న అనకాపల్లిలో సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా సమావేశం జరగనుంది.

ముందుగా కాలాన్ని నెగ్గితేనే పరీక్షకు అర్హత

✦ ఈ ఏడాది శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్న లక్ష్యం నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకుంది. విద్యార్థులు ఆలస్యం కాకుండా ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచిస్తున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. 9 గంటలు దాటి ఒక్క నిమిషం ఆలస్యమైనా గేట్లు మూసేస్తారు. ఈ పరిస్థితి ఎవరికీ ఉత్పన్నం కాకుండా ఉండాలన్నా, ఏడాదంతా కష్టపడి చదివిన ఫలితం వృథా కాకూడదన్నా.. ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలి. లేకుంటే విద్యాసంవత్సరం కోల్పోవాల్సి వస్తుంది.

✦ జిల్లావ్యాప్తంగా 34 కేంద్రాల్లో 26,301 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్లు రెండేసి చొప్పున పర్యవేక్షిస్తాయి. చీఫ్ సూపరింటెండెంట్లు 34, డిపార్ట్‌మెంటల్ అధికారులు 38, ఇన్విజిలేటర్లు 500, కస్టోడియన్లు 18 మంది చొప్పున విధుల్లో ఉంటారు. మాల్ ప్రాక్టీస్‌కు ఆస్కారం లేకుండా పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఇంటరు బోర్డు ఆర్.ఐ. వినోద్‌బాబు చెప్పారు.

వాలీబాల్ ఆడేద్దాం!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

యువత ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించేలా తోడ్పాటు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యంగా జిల్లాలో ఎక్కువమంది వాలీబాల్ ఆడుతుంటారు. ఇందుకు తగ్గట్టు పట్టణాలు, గ్రామాల్లో వాలీబాల్ క్రీడాప్రాంగణాలు నిర్మిస్తున్నారు. తొలివిడతగా 14 కోర్టులను పూర్తిచేశారు. రెండో విడతలో మరో 33 నిర్మాణాలు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఈ పనులు జరుగుతున్నాయి. ప్రతి మండలానికి రెండు చొప్పున 50 వరకు వాలీబాల్ కోర్టులు నిర్మించాలని యోచిస్తున్నారు. ఇందుకోసం కార్పొరేట్ సామాజిక సేవా నిధులను కేటాయించారు. జిల్లాలోని 25 సెంట్లలో పాఠశాల, పంచాయతీ స్థలాల్లో వాలీబాల్ కోర్టులు నిర్మిస్తున్నారు. క్రీడాకారుల సౌకర్యార్థంతోపాటు రాత్రి సమయంలోనూ ఆటలాడుకునేలా ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో మైదానానికి రూ. 5 లక్షల చొప్పున ఖర్చు చేస్తున్నారు.

కొత్తగా నిర్మించిన వాలీబాల్ కోర్టు

మార్చిలోగా మైదానాల పూర్తి

కలెక్టర్ చొరవతో జిల్లాలో 50 వరకు వాలీబాల్ కోర్టులు నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి కోర్టులో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. తొలివిడత ప్రాంగణాలు పూర్తయ్యాయి. రెండో విడతలో పనులు జరుగుతున్నాయి. ఆధునిక వసతులతో నిర్మిస్తున్న ఈ కోర్టులు క్రీడాకారులను ఎంతో ఉపయోగపడతాయి. – పూజారి శైలజ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి

రథమెక్కి వచ్చే తల్లి.. కోర్కెలు తీర్చే కల్పవల్లి

అనకాపల్లి, న్యూస్‌టుడే: తన తోబుట్టువులతో కలిసి తమ్ముడు పోతురాజు రథం నడుపుతుండగా నూకాలమ్మ వస్తున్నట్టు తయారు చేసిన ఆకృతి భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. నూకాలమ్మ మాలధారణ భక్తులు ఇటీవల దీన్ని తయారు చేయించారు. ఆలయంలోని ఉచిత భోజనశాలలో భక్తుల దర్శనార్థం ఉంచారు. నూకాలమ్మ జాతర వచ్చే నెల 17న ప్రారంభమవుతుంది. జాతర ముందు మాలధారణ భక్తులు భారీ ఎత్తున అమ్మవారి ఘటాలను ఊరేగిస్తారు. ఇందుకోసం చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. నూకాలమ్మకు ఆరుగురు అక్కచెల్లెళ్లు పోలమాంబ, మరిడమ్మ, పరదేశమ్మ, ముత్యాలమ్మ, సత్తమ్మ, నలమారమ్మతోపాటు, తమ్ముడు పోతురాజు ఉన్నారు. ఆలయ ఆవరణలో పోతురాజు గుడి ఉంటుంది. నూకాలమ్మను దర్శించుకున్న వారంతా ఇక్కడ దర్శనం చేసుకుంటారు. కొందరు భక్తులు పోతురాజుకు మొక్కులు చెల్లించుకొని తలనీలాలు సమర్పిస్తారు.

రథంపై నూకాలమ్మ

ఉగాదికి గృహయోగం..

ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

నక్కపల్లి, న్యూస్‌టుడే: ప్రజలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం అధికార యంత్రాంగానికి లక్ష్యాలు నిర్దేశించింది. ఇటీవలే రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల ఇళ్లను ప్రారంభించగా, తాజాగా ఉగాదికి మరో అయిదు లక్షల ఇళ్లను ఇవ్వాలని లక్ష్యంగా చేసుకుంది.

జిల్లాలో గత ప్రభుత్వ పాలనలో కేంద్రం ఇళ్లు మంజూరు చేసినా, పాలకుల నిర్లక్ష్యంతో వీటి నిర్మాణం పూర్తిస్థాయిలో జరగలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సగంలో నిలిచిపోయిన ఇళ్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రకటించింది. ఎస్సీ, బీసీ, చేనేతలకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు, ఎస్టీల్లో బాగా వెనుకబడిన వర్గాలకు రూ. లక్ష చొప్పున ఇస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గతేడాది మూడు లక్షల ఇళ్లకు సంబంధించి జిల్లాకు 13,600 లక్ష్యంగా ఇచ్చారు. నవంబరు రెండున వీటి సామూహిక గృహప్రవేశాలు జరిగాయి. తాజాగా రెండో విడత కింద ఉగాదికి సామూహిక గృహప్రవేశాలు చేపట్టాలని కార్యాచరణ రూపొందించారు.

ఇంటి నిర్మాణం కోసం లబ్ధిదారుతో మాట్లాడుతున్న ఏఈ జగన్

జిల్లాలో ఇలా... లక్ష్యం: 11,800
ప్రస్తుతం పూర్తి చేసినవి: 2378
వివిధ స్థాయిల్లో ఉన్నవి: 9422

జిల్లాలో అనకాపల్లి మండలానికి 1985, పాయకరావుపేట 971, ఎస్. రాయవరం 775, నర్సీపట్నం 761, నక్కపల్లి 559 అధిక లక్ష్యాలుండగా, రాంబిల్లి, రోలుగుంట మండలాల 189 ఇళ్లలో చివరన ఉన్నాయి. ఇందుకోసం అధికార యంత్రాంగ క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. వివిధ దశల్లో ఉన్న ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి పనులు త్వరితంగా పూర్తి చేసుకోవాలని, ఇందుకు ప్రభుత్వం అందించే అదనపు ప్రోత్సాహకాల వివరాలను తెలుపుతున్నారు.

అన్నివిధాలా సహకారం.. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యానికి చేరుకోడానికి వీలుగా మండలాల అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి గ్రామాల్లో పరిశీలన చేస్తున్నాం. వీరు లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాల కోసం తెలపడంతోపాటు, వారికి మేస్త్రిలు అవసరమైన ఏర్పాటు వారిని ఏర్పాటు చేయిస్తున్నారు. వీరికి అన్ని విధాల సహకారం అందిస్తున్నాం. దీనిపై కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారు. ఇచ్చిన లక్ష్యాలు ఉగాదిలోగా పూర్తి చేయడానికి చూస్తున్నాం.
– వై.శ్రీనివాసరావు, పీడీ, గృహనిర్మాణ సంస్థ

కళ్లెదుటే చౌర్యం.. కావాలా సాక్ష్యం?

బుచ్చెయ్యపేట మండలం పోలేపల్లి గ్రామంలో కొందరు యథేచ్ఛగా విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్నారు. పైసా ఖర్చు లేకుండా అనధికారిక కనెక్షన్లతో విద్యుత్తు వాడుతున్నారు. రోడ్డు పక్కన వైకాపా నాయకులకు చెందిన లేఅవుట్ ఉంది. అక్కడ కంటైనర్‌తో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. అందులో ఏసీ, ఫ్యాన్లు, విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు. బోరుకు మోటారు బిగించారు. ఈ బోరు నుంచి లే అవుట్‌లో మొక్కలను రోజూ నీటిని పెడుతుంటారు. ఇందుకు అవసరమైన విద్యుత్తును అక్రమంగా వినియోగిస్తున్నారు. లేఅవుట్ వద్ద పంచాయతీ తాగునీటి పథకానికి చెందిన మోటారు ఉంది. అక్కడే స్విచ్ బాక్సు ఏర్పాటు చేసి స్తంభం నుంచి పంచాయతీ బోరుకు విద్యుత్తు కనెక్షన్ ఇచ్చారు. లేఅవుట్‌కు ఇక్కడి నుంచి అక్రమంగా కనెక్షన్ తీసుకుని దర్జాగా విద్యుత్తు వాడుతున్నారు.

✦ బెన్నవోలుకు వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన ప్రైవేటు బోరుకు అక్రమంగా కనెక్షన్ ఏర్పాటు చేశారు. ఈ బోరు నుంచి సమీపంలోని తోటల్లో కొబ్బరి మొక్కలకు నీరు పెడుతున్నారు. విద్యుత్తు చౌర్యంపై సమాచారం ఉన్నా సంబంధిత అధికారులు, సిబ్బంది చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.
– బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే

పంచాయతీ బోరు స్విచ్ బాక్సు నుంచి లేఅవుట్ అవసరాలకు ఏర్పాటు చేసిన తీగ

అక్రమ విద్యుత్తు కనెక్షన్‌తో పనిచేస్తున్న బోరు

సందేహాలున్నాయా.. ఫోన్ చేయండి

పదోతరగతి విద్యార్థులకు డయల్ యువర్ ఉపాధ్యాయులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు మంచి మార్కులతో పాటు ఉత్తీర్ణత శాతం పెంచేలా విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. తొలిసారిగా డయల్ యువర్ ఉపాధ్యాయుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 14,309 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరి సందేహాలను నివృత్తి చేసేలా 'డయల్ యువర్ ఉపాధ్యాయులు' కార్యక్రమాన్ని ఈనెల 15 నుంచి ప్రారంభిస్తున్నారు. ఆయా సబ్జెక్టుల్లో నిపుణులైన 14 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసి వీరి ఫోన్ నంబర్లను విద్యార్థులకు ఇచ్చినట్లు జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. మిగిలిన రోజుల్లోనూ ఏమైనా సబ్జెక్టుల వారీగా ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులతో ఫోన్‌లో మాట్లాడవచ్చన్నారు. దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే 100 రోజుల ప్రణాళికను రూపొందించి బోధిస్తున్నారు. విద్యార్థులను గ్రేడ్లుగా విభజించారు. సీ, డీ గ్రేడ్‌లు ఉన్న 298 మంది విద్యార్థులను గుర్తించి వీరిని రైజింగ్ స్టార్స్ పేరుతో వసతిగృహాల్లో ఉంచి చదివిస్తున్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నెహ్రూచౌక్ (అనకాపల్లి): పట్టణంలో వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో అయిదో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జ్యోతుల ఉష ఓ ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతితోపాటు ఆరో తరగతిలో 12 మిగులు సీట్లకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థులు మార్చి 4లోగా http://mjpapbcwreis.apcfss.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 90303 75530 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

గవర్నర్ రాక రేపు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈనెల 16న విశాఖకు రానున్నారు. 17న సాయంత్రం 4.45 గంటలకు విశాఖకు రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలకనున్నారు. 18న రాష్ట్రపతితో కలిసి ఐఎఫ్ఆర్‌లో పాల్గొననున్నారు.

జల్లు స్నానాలు.. గంగాహారతులు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: దక్షిణ కాశీగా పేరొందిన బలిఘట్టం వరాహ నది ఉత్తర వాహిని తీరం మహాశివరాత్రి వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. స్నానఘట్టాలను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. జల్లుస్నానాలు సహా అన్ని వసతులు సమకూర్చారు. శనివారం సాయంత్రం 6 గంటలకు గంగాహారతి నిర్వహించనున్నారు. సభాపతి అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు హాజరుకానున్నారు. అన్నపూర్ణ సేవా ట్రస్టు తరఫున భక్తులకు అల్పాహారం అందజేయనున్నారు. పలు సంఘాల ప్రతినిధులు ప్రసాద వితరణకు ఏర్పాట్లు చేశారు. బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ధర్మకర్తల మండలి పలు కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. లింగోద్భవ సమయంలో అభిషేకాల అనంతరం భక్తులు జాగరణ చేయనున్నారు. ఈ సందర్భంగా హరి భజనలు, కూచిపూడి నృత్యాలు, కోలాటాలు, చిటికెల భజనలు కొనసాగనున్నాయి.

ఉత్తరవాహిని వద్ద జల్లుస్నానాలకు ఏర్పాట్లు


గంగాహారతి కోసం నదిలో ఏర్పాటు చేసిన వేదిక

చిక్కీ వద్దు.. పప్పుండే ముద్దు

నక్కపల్లి, న్యూస్‌టుడే

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో రోజువారీ స్నాక్స్‌లో భాగంగా అందిస్తున్న వేరుసెనగ చిక్కీల స్థానంలో పప్పుండలు చేరాయి. వీటి రుచి బాగుండటంతో విద్యార్థినుల ఆసక్తితో అధికారులు ఈ మార్పు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులతో పాటు, గురుకులాలు, కేజీబీవీలు, వసతిగృహాల్లో విద్యార్థులకు స్నాక్స్ కింద కొన్నేళ్లగా వేరుసెనగ పలుకులు, బెల్లంతో తయారు చేసిన అచ్చులను ప్యాకింగ్ చేసి చిక్కీలుగా ఇస్తున్నారు. పాఠశాలల్లో వారానికి మూడు రోజులు వీటిని ఇస్తుండగా మిగిలిన చోట్ల మాత్రం రోజుకొకటి చొప్పున ఉదయం బ్రేక్ బెల్ సమయంలో ఇస్తున్నారు.

ఇటీవల జిల్లాలో కేజీబీవీలకు సరఫరా చేయాల్సిన చిక్కీలు అందుబాటులో లేకపోవడంతో గుత్తేదారు దీనికి బదులుగా పప్పుండలను ఇచ్చారు. కొద్దిరోజుల క్రితం కస్తూర్బాలను పరిశీలించడానికి వచ్చిన ఓ ఉన్నతాధికారిణి చిక్కీలకు బదులు పప్పుండలు ఇస్తుండటంపై ఆరా తీశారు. చిక్కీలకంటే ఇవే రుచిగా ఉన్నాయని పిల్లలు చెప్పడంతో ఆ అధికారిణి సైతం అంగీకరించడంతో కొద్దిరోజులుగా వీటినే ఇస్తున్నారు. చిక్కీలతో పోలిస్తే ఉండల తయారీ నాణ్యతగా ఉండటంతో పాటు, చూడటానికి ఆకర్షణీయంగా ఉంటున్నాయి. జిల్లాలో 20 కేజీబీవీల పరిధిలో 5600 మంది విద్యార్థినులుండగా, వీరందరికీ వేరుసెనగ పప్పుండలను పెడుతున్నారు.

ఉన్నతాధికారుల ఆదేశాలతో... కస్తూర్బాలో విద్యార్థినులు వేరుశనగ పప్పుండలనే ఎక్కువగా ఇష్టపడుతుండటంతో కొద్దిరోజులు వీటినే సరఫరా చేస్తున్నారు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తే పిల్లలకు ఇష్టమైతే వాటినే కొనసాగించాలని అనుమతి ఇచ్చారు. గుత్తేదారుకు ఇదే విషయం చెప్పి నాణ్యత తగ్గకుండా పప్పుండలు పంపించాలని సూచించాం.
–ఏఎస్‌డీ జెమీమా, జీడీసీఓ

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు మాల అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' మాల అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, ఫిబ్రవరి 15న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ మరిన్ని వివరాలకు 9154918858, 8008621414 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.
– న్యూస్‌టుడే, విశాఖపట్నం

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడును చేసుకోండి వేదిక

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

(c) eenadu

నైపుణ్యాలు పెంచుతూ... నైతిక విలువలు నేర్పిస్తూ

వ్యక్తిత్వ వికాస తరగతులకు హాజరైన చిన్నారులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: విద్యతో పాటు వినయం, విధేయత, నైతిక విలువలు ప్రస్తుత తరంలో తగ్గుముఖం పడుతున్నాయి. ఉన్నత విద్యావంతులైనా.. నైతిక విలువలు, సమాజం పట్ల వ్యవహరించాల్సిన తీరు ప్రశ్నార్థకంగా మారుతోంది. బాలల్లో వ్యక్తిత్వ వికాసం పెంపొందించే దిశగా రాత్రిపూట భారతీ విద్యా కేంద్రాలు పని చేస్తున్నాయి.

యోగా.. నీతికథలు.. విధేయత

పాఠశాలలు వదిలి తర్వాత రాత్రి పూట విద్యార్థులకు విద్యా కేంద్రాల్లో వ్యక్తిత్వ విలువలు నేర్పిస్తున్నారు. పెద్దల పట్ల విధేయత, తల్లిదండ్రులను గౌరవించడం చిన్నారులకు వివరిస్తున్నారు. పాఠ్యాంశాలతో పాటు యోగా, సూర్య నమస్కారాలు చేయడం తర్ఫీదు ఇస్తున్నారు. పంచతంత్రం, నీతి కథలు, ప్రముఖుల జీవిత చరిత్రలు, భగవద్గీత శ్లోకాలు నేర్పిస్తున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలోని పాయకరావుపేటలో 21, నక్కపల్లిలో 17, ఎలమంచిలిలో 17 సహా 265 కేంద్రాలు రాష్ట్రీయ స్వయంసేవక్ ఆధ్వర్యంలో వీటిని నడుపుతున్నారు. పాఠాలు బోధించేందుకు గ్రామాల్లో వాలంటీర్లను నియమించారు.

ఏడాదికోసారి నైపుణ్య పరీక్షలు

ఏడాది కోసారి విద్యార్థులకు నైపుణ్య పోటీలు నిర్వహిస్తాం. 12 ఏళ్ల లోపు పిల్లలకు కేంద్రాల్లో చదువుతో పాటు ఇతర అంశాలు నేర్పిస్తున్నాం. ఆట పాటలు, దేశభక్తి గేయాలు నేర్పిస్తున్నాం. ప్రతి రోజూ గంట పాటు తరగతులు జరుగుతాయి. – కట్టా వీరబాబు, కేంద్రాల పర్యవేక్షకుడు

నూకాలమ్మకు జేసీ పూజలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: జిల్లా సంయుక్త కలెక్టరుగా నియమితులైన శౌర్యమాన్ పటేల్ అనకాపల్లి నూకాలమ్మను శనివారం రాత్రి సతీసమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దేవస్థానం ఛైర్మన్ పీలా నాగశ్రీను, కార్యనిర్వహణాధికారి వై.శ్రీధర్ స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకరరావు, కాండ్రేగుల రాజారావు పాల్గొన్నారు.

నూకాలమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న జాయింట్ కలెక్టరు శౌర్యమాన్ పటేల్

పురావస్తు స్థలంపై పర్యవేక్షణ ఏదీ?

యంత్రాలతో తవ్వకాలు

ఎలమంచిలి, రాంబిల్లి, న్యూస్‌టుడే: రాంబిల్లి మండలం కొత్తూరు సమీపాన పురావస్తుశాఖ అధీనంలో ఉన్న పురావస్తు శాఖ ఆధీనంలోని స్థలంలో యంత్రాల సాయంతో తవ్వకాలు చేస్తున్నారు. పది రోజులుగా రాత్రీ పగలు తేడా లేకుండా పొక్లెయిన్‌తో తవ్వకాలు చేస్తూ తవ్వి మట్టి చదును చేస్తున్నారు. ఈ క్రమంలో అప్పట్లో ఇటుకలతో చేపట్టిన నిర్మాణాలు కనుమరుగవుతున్నాయి. ఈ ప్రాంతాన్ని ధనదిబ్బ అని, పక్కనే కొండలో రాతి గృహాలు ఉండటంతో వీటిని బుద్ధకేవ్స్ అని పిలుస్తుంటారు. శారదానది చెంత ఉన్న ఈ ప్రాంతంలో పూర్వం బౌద్ధులు ఉండే వారని శాసనాలు, ఇక్కడి కట్టడాలు చెబుతున్నాయి. ఈ ప్రాంతం చుట్టూ అధికారులు ఇనుప కంచె వేయించి గేటు ఏర్పాటు చేశారు.

★ సుమారు పదిహేనేళ్ల కిందట ఇక్కడ చుట్టూ ఇనుప కంచె వేయడానికి అవసరమైన స్తంభాల కోసం గోతులు తవ్వుతుండగా కూలీలకు ధాతు భరిణ లభించింది. దీన్ని కూలీలు తెరిచి చూడగా ఇందులో వెలకట్టలేని అపురూప వస్తువులు కనిపించాయి. అప్పట్లో ఈ విషయం పోలీసులకు సమాచారం అందించగా ఈ ప్రాంతానికి రక్షణ కల్పించి పురావస్తుశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ వస్తువులను కాకినాడ తరలించి అక్కడ పరీక్షలు చేయించగా అత్యంత విలువైనవిగా గుర్తించారు.

రాంబిల్లి మండలం కొత్తూరు సమీపంలో తవ్వకాలు

★ అనంతరం అధికారులు తవ్వకాలు చేయించగా అలనాటి వాడుక వస్తువులతో పాటు భూమితో ఇటుకతో నిర్మించిన కట్టడాలు బయటపడ్డాయి. అప్పటి నుంచి పురావస్తు ప్రాధాన్యం ఉన్న రక్షిత స్థలంగా ప్రకటించి ఈ ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. తరవాత దీని పట్టించుకోవడం మానేశారు. ఇక్కడ విలువైన సంపద ఉందని భావించి ఆరేళ్ల కిందట గుర్తుతెలియని వ్యక్తులు రాత్రుళ్లు తవ్వకాలు చేపట్టారు. పగటి పూట విధులకు వచ్చిన కాపలా వ్యక్తులు తవ్వకాలపై అధికారులకు సమాచారం అందించడంతో కొద్దిరోజుల పాటు రాంబిల్లి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

★ నిబంధనల ప్రకారం ఇక్కడ ఉన్న స్వరూపాన్ని మార్చకూడదు. యంత్రాలు ఉపయోగించి తవ్వకూడదు. ఒకవేళ పరిశోధనల నిమిత్తం తవ్వాల్సి వస్తే అధికారుల పర్యవేక్షణలో మనుషులతోనే తవ్వకాలు చేపట్టాలి. రాత్రి సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లో తవ్వకాలు చేయకూడదు. ఇన్ని నిబంధనలున్నా ఇక్కడ జోరుగా యంత్రాలతో తవ్వకాలు సాగుతున్నాయి. కనీసం పురావస్తు శాఖకు సంబంధించి ఒక్క ఉద్యోగి కూడా లేకపోవడం గమనార్హం. ఈ తవ్వకాలపై పురావస్తుశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

వెంకన్న కల్యాణోత్సవ ఏర్పాట్ల పరిశీలన

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్న కల్యాణోత్సవ ఏర్పాట్లను తితిదే ఇంజినీరింగ్ అధికారి శివరామరాజు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, సర్పంచి ప్రగడ వీరబాబు తదితరులు శనివారం పరిశీలించారు. ఈనెల 27 నుంచి కల్యాణోత్సవాలు నిర్వహించనున్నారు. స్వామివారి పుష్కరిణి వద్ద భక్తుల పుణ్యస్నానాలు ఆచరించడానికి వీలుగా జల్లు స్నానం ఏర్పాట్లు చేయనున్నట్లు ఏఈ వివరించారు. ఆలయం ఎదుట భారీ జర్మన్‌షెడ్లు వేయాలని, అన్నదాన ప్రాంతంలో టెంట్ల ఏర్పాటు, అధిక సంఖ్యలో తాత్కాలిక మరుగుదొడ్లు, భారీగా విద్యుద్దీపాలంకరణ, పుష్పాలంకరణ చేయాలని మంత్రి అనిత ఆదేశించినట్లు తెలిపారు. కొప్పిశెట్టి శ్రీను, కొంకిపూడి దొరబాబు తదితరులు పాల్గొన్నారు. కాగా ఆలయంలో శనివారం విశేష పూజలు జరిగాయి. ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, గోపాలాచార్యులు, శ్రీనివాసులు తదితరులు మూలవిరాట్‌కు పలు ప్రాంతాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

పుష్కరిణి వద్ద ఏర్పాట్లు చూస్తున్న అధికారులు, నాయకులు

శివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం

రావికమతం, న్యూస్‌టుడే: కల్యాణపులోవ పోతురాజుబాబు ఆలయం వద్ద ఆదివారం నుంచి మంగళవారం వరకు మూడు రోజుల పాటు నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాల కోసం సర్వం సిద్ధం చేశారు. మహాశివుడికి ప్రతిరూపంగా భావించే పోతురాజుబాబును దర్శించుకోవడానికి ఉత్తరాంధ్ర వ్యాప్తంగా 2.5 లక్షలకు పైగా భక్తులు తరలి వస్తున్నారని దేవాదాయ అధికారులు అంచనా వేస్తున్నారు. జాతరకు తరలివచ్చే భక్తుల కోసం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. జాతర జరిగే మూడు రోజులపాటు 1.5 లక్షల మందికి పైగా భక్తులకు ఉచితంగా భోజనం అందించేందుకు వీలుగా భోజన శాలలు, 28 కౌంటర్లు, వంటశాలలు సిద్ధం చేశారు. ఎమ్మెల్యే రాజు దగ్గరుండి జాతర ఏర్పాటు పనులు పర్యవేక్షిస్తున్నారు. కలెక్టర్ విజయ్ కృష్ణన్ శుక్రవారం కల్యాణపులోవను సందర్శించి జాతర ఏర్పాట్లు పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో స్వామి వారిని దర్శించుకుని సంతోషంగా తిరిగి వెళ్లేవిధంగా పనిచేయాలన్నారు.

పంచదార్లలో ఉమాధర్మలింగేశ్వర స్వామి

రాంబిల్లి, న్యూస్‌టుడే: పంచదార్ల పుణ్యక్షేత్రం మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. జిల్లా నలుమూలల నుంచి ఇక్కడికి భారీగా భక్తులు రావచ్చని అంచనాతో దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో రాత్రికి జాగరణ ఉండే భక్తులను దృష్టిలో పెట్టుకొని విద్యుత్తు దీపాలు అమర్చారు. ఈఓ కె.ఎస్.తేజ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బంది ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ సీహెచ్ నరసింగరావు చెప్పారు.

దామోదరం సంజీవయ్య ఆశయ సాధనకు కృషి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: దామోదరం సంజీవయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో శనివారం సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి విశేషమైన సేవలు అందించారన్నారు. జిల్లా అదనపు రెవెన్యూ అధికారి వై.శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ, వసతి గృహ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఎస్పీ కార్యాలయంలో సంజీవయ్య చిత్రపటానికి కోశం కోట సీఐ స్వామినాయుడు పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయుడు దామోదరం సంజీవయ్య అని తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి మరవలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంజీవయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అధికారులు

అన్ని వర్గాలకు పెద్దపీట

అనకాపల్లి, బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో అన్ని వర్గాలకు పెద్దపీట వేశారని తెదేపా జిల్లా అధ్యక్షులు **బత్తుల తాతయ్యబాబు** తెలిపారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా రూపొందించిన బడ్జెట్‌లో విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యాటకం, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొన్నారు.

బడ్జెట్‌లో చక్కెర కర్మాగారాల విస్మరణ

చోడవరం, న్యూస్‌టుడే: సహకార చక్కెర కర్మాగారాలపై కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి బడ్జెట్‌లో స్పష్టమైందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వీవీ శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో చక్కెర ఫ్యాక్టరీలను ఆదుకునేందుకు ఎలాంటి చర్యలు చేపట్టేందుకు ఆలోచన చేయలేదన్నారు. జిల్లాలో నాలుగు సహకార చక్కెర ఫ్యాక్టరీలు మూతబడ్డాయన్నారు. వాటిలో పనిచేసే కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు చెల్లించ లేదన్నారు. గోవాడ చక్కెర కర్మాగారం రూ.30 కోట్ల మేర రైతులకు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. కర్మాగారం ఆధునికీకరణకు రూ. వంద కోట్లు అవసరమవుతాయన్నారు. బడ్జెట్‌లో వీటి ఊసే లేదని శ్రీనివాసరావు విమర్శించారు.

కొత్త ఒరవడి సృష్టించిన లోకేశ్

అనకాపల్లి, న్యూస్‌టుడే: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ రాజకీయాల్లో కొత్త ఒరవడి సృష్టిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. శాసనసభ్యులను జిల్లాల వారీగా కుటుంబ సభ్యులతో ఆహ్వానించి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

ఏఐ గ్లోబల్ ఇంపాక్ట్ సమ్మిట్‌కు ఆహ్వానం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: కేంద్రం ప్రభుత్వం నిర్వహించే ప్రతిష్ఠాత్మకమైన ఏఐ గ్లోబల్ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొనాలని అచ్యుతాపురానికి చెందిన ప్రశాంతి విద్యాసంస్థల ఛైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్‌కు కేంద్రం నుంచి ఆహ్వానం అందింది. ఈనెల 16 నుంచి 20 వరకు దిల్లీలో ఈ సమ్మిట్ జరగనుంది.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం సబ్ రిజిస్ట్రార్ బి.గీతాలక్ష్మి జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. డిస్కస్‌త్రోలో బంగారు, ట్రిపుల్ జంప్‌లో వెండి, లాంగ్ జంప్‌లో కాంస్య, రిలేలో కాంస్య మొత్తం నాలుగు పతకాలు తన ఖాతాలో వేసుకున్నారు. గతేడాదిలో నిర్వహించిన రాష్ట్ర మాస్టర్స్ పోటీలలో ఆమె సత్తా చాటిన విషయం తెలిసిందే. ఈ నెల 13, 14, 15 తేదీల్లో మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్‌పూర్‌లోని గోకల్‌పూర్ ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలో 45వ జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2026 పోటీలు జరిగాయి. అంతర్జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నట్లు గీతాలక్ష్మి పేర్కొన్నారు.

డిస్కస్‌త్రోలో బంగారు పతకం అందుకుంటున్న గీతాలక్ష్మి

వాలీబాల్ పోటీలకు అనకాపల్లి విద్యార్థిని

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి ఏఎంఏఏ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థి పుర్రే రమణి జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనే అరుదైన అవకాశాన్ని దక్కించుకుంది. అనకాపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి 14 ఏళ్లలోపు పోటీల్లో ఆమె అత్యుత్తమ ప్రదర్శనతో జాతీయ పోటీలకు ఎంపికైందని ప్రధానోపాధ్యాయురాలు కోరిబిల్లి లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో రమణిని అభినందించారు. కార్యక్రమంలో వర్తక సంఘ అధ్యక్ష, కార్యదర్శులు తమ్మన రఘుబాబు, కొణతాల లక్ష్మీనారాయణరావు, కళాశాల అధ్యక్ష, కరస్పాండెంట్లు గ్రంధి సత్య సురేష్, కొణతాల శివకుమార్ రాజా, వ్యాయామ ఉపాధ్యాయులు కె.మణికుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రమణిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

శ్రీకృష్ణదేవరాయల కొలువులో నర్తకి నృత్యం

మెప్పించిన 'భువన విజయం'

చోడవరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వయంభూ గౌరీశ్వర ఆలయం వద్ద ఎన్టీఆర్ కళావేదికపై శనివారం 'భువన విజయం' ఘట్టం ప్రదర్శించారు. శ్రీకృష్ణదేవరాయుల కొలువులో అష్టదిగ్గజాలైన కవి పండితుల సమ్మేళనం ప్రదర్శించారు. సంస్కార భారతి సంస్థ ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఘట్టంలో శ్రీకృష్ణదేవరాయలుగా రంగస్థల కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నాపంతుల రామగోపాల శర్మ నటించారు. విశ్రాంత ఉపాధ్యాయులు కవులుగా తమ నటనను చక్కగా పండించారు. సంఘం ప్రధాన కార్యదర్శి గంగులకుర్తి నాగేశ్వరరావు, రఘునాథభట్ల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ మాఫియా నిలువు దోపిడీ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రజలను మెడికల్, ఫార్మా మాఫియా నిలువుదోపిడీ చేస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు ఆరోపించారు. అనకాపల్లిలో శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్, ఫార్మా మాఫియాపై కనీస పర్యవేక్షణ లేదన్నారు. ప్రభుత్వ రంగంలో సరైన వైద్య సేవలందక ప్రజలు ప్రైవేటు వైద్య రంగాన్ని ఆశ్రయిస్తున్నారన్నారు. వైద్య సేవలు, మందుల ధరలకు అంతే ఉండటం లేదని, మందులు, సేవల నాణ్యతా లోపాలను పట్టించుకోవడం లేదన్నారు. నాసి రకం మందులను విక్రయిస్తున్నారన్నారు. సొంత ఆసుపత్రుల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పర్యవేక్షణ పెంచి, ప్రజలను కాపాడాలని కోరారు. మందుల నాణ్యతతో పాటు వాటి ధరలను పరిశీలించాలన్నారు. ప్రతినిధులు బూసి పరమేశ్వరి, జి.ఫణీంద్రకుమార్, వియ్యపు రాజు, వైఎన్ భద్రం, కోరిబిల్లి శంకరరావు పాల్గొన్నారు.

సీపీఐ ప్రతినిధుల నిరసన

తెదేపాలో వైకాపా నాయకుల చేరిక

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో కీలకమైన వైకాపా నేతలు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. అచ్యుతాపురానికి చెందిన మాజీ ఎంపీపీ వడిశెల శ్రీనివాసరావు, కొమ్మోజు ఈశ్వరరావు రెండు సామాజిక వర్గాలకు చెందిన బలమైన నేతలు. వీరు వైకాపా ఆవిర్భావం నుంచి ఆ పార్టీలోనే ఉన్నారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అమరావతిలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లి రవీంద్ర సమీక్షలో వీరు తెదేపాలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాండ్రేగుల వెంకటరమణ, కర్రి వెంకటరమణ, కూనిశెట్టి రమణ పాల్గొన్నారు.

మంత్రి రవీంద్రతో వడిశెల శ్రీను, ఈశ్వరరావు, ప్రగడ

కళతప్పిన పోలవరం కాలువ

పోలవరం ఎడమ ప్రధాన కాలువ ఈ ఏడాది వేసవికి ముందే ఎండిపోయింది. వర్షం నీటితో నిండుకుండలా కనిపించే ఈ కాలువ సమీప అడవిలో ఉన్న జంతువులకు, మూగజీవాలకు తాగునీరు అందించేది. ఈ ఏడాది వేసవికి ముందే కాలువలో నీరు కనిపించడంలేదు. కాలువలో పెరిగిన చేపలు నీరులేక చనిపోయి పక్షులకు ఆహారంగా మారాయి. – ఎలమంచిలి, న్యూస్‌టుడే

పొలాల్లో చేరిన వరద నీరు

బాలు గీతాలు సజీవం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అమర గాయకుడు ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం పాడిన గీతాలు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని మాజీ ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి అన్నారు. అనకాపల్లికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కోట సూర్యనారాయణ శాస్త్రి రచించిన బాలు మధుర గీతాలు పుస్తకాన్ని శనివారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చరిత్రలో ఒక స్థిరమైన స్థానాన్ని బాలు పొందారన్నారు. 48 వేల ఆణిముత్యాల్లాంటి పాటలను ఆయన గానం చేయడం ఒక రికార్డుగా నిలుస్తుందన్నారు. అన్ని భాషల్లోనూ ఆయన పాటలు పాడారన్నారు. పుస్తకం రచించిన శాస్త్రిని ఆమె అభినందించారు. సిద్ధార్థ సోషల్, కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్లా నాగభూషణం, రొబ్బి మల్లేశ్వరరావు, బొడ్డు సోమరాజు, వెంకట రమణమూర్తి, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ సత్యవతి తదితరులు

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆందోళన

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛన్‌దారుల సమస్యలపై ప్రత్యక్ష ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (యూటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి సంపతి కిషోర్ కుమార్ పేర్కొన్నారు. అనకాపల్లి సీఐటీయూ కార్యాలయంలో శనివారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంతవరకూ పలు రకాలుగా సమస్యలను ప్రభుత్వం, పాలకుల దృష్టికి తీసుకువెళ్లినా న్యాయం జరగకపోవడంతో ఈ నెల 17న రాష్ట్ర స్థాయిలో చలో విజయవాడ రణభేరి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. వేతన సవరణ, ఐఆర్, డీఏలు తదితర బకాయిలన్నీ వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే పీఆర్సీ కమిటీని నియమించి, ఐఆర్ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్, సహాధ్యక్షుడు రొంగలి అక్కునాయుడు, ఉమాదేవి, రమేష్, ప్రకాష్, నాగమణి, బాబు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంపతి కిషోర్ కుమార్

ఉపాధి కోసం వచ్చి.. ఊపిరి తీసుకుని..

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఉపాధి కోసం కుటుంబంతో సహా ఊరు కాని ఊరు వచ్చాడు ఆదినారాయణ. పాత ఇనుము కొనుగోలు చేసే తరుణంలో మోసపోయిన ఘటన ఊపిరి తీసుకునేలా చేసింది. అచ్యుతాపురం సీఐ చంద్రశేఖరరావు, ఎస్సై వెంకటరావు కథనం ప్రకారం.. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన రాగల ఆదినారాయణరెడ్డి (45) మూడేళ్ల క్రితం అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఉపాధి కోసం వలస వచ్చాడు. ఇక్కడ సెజ్ ఉండడంతో, నిర్మాణ రంగం వేగంగా విస్తరించడంతో ఇతని వ్యాపారం బాగా జరిగింది. ఈ సమయంలో ఒక మోసగాడు ఇతని వద్దకు వచ్చాడు. తాను శీలానగర్ వద్ద నిర్మాణంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రి వద్ద గుమస్తాగా పనిచేస్తున్నానని.. అక్కడ 200 టన్నుల పాత ఇనుము ఉందని చెప్పాడు. దీనిని విక్రయిస్తానని నమ్మించి అక్కడికి తీసుకెళ్లి చూపించాడు. మొత్తం ఇనుమును రూ. 15 లక్షలకు విక్రయిస్తానని అడ్వాన్స్‌గా రూ. 3.75 లక్షలు చెల్లించాలన్నాడు. ఈనెల 5న ఆ ఇనుము తెచ్చేందుకు లారీని తీసుకెళ్లగా.. గాజువాకలో ఒక వేబ్రిడ్జి వద్ద ఖాళీ లారీని బరువు వేయించిన తరవాత ఈఎస్ఐ ఆసుపత్రికి రావాలని చెప్పి ఒప్పందం చేసుకున్న డబ్బులు తీసుకొని ఆ మోసగాడు పరారయ్యాడు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా ప్రయోజనం లేకపోగా.. సమీపంలో విచారణ చేశారు. అటువంటి వారు లేరని తెలియడంతో గాజువాక పోలీసులను ఆశ్రయించారు. సీసీ కెమెరా ఫుటేజీ తీసుకురావాలని, నగదు చెల్లింపు వివరాలు ఇవ్వాలని పోలీసులు చెప్పారు. జీవితంపై విసుగు చెందిన నారాయణ అదేరోజు ఆత్మహత్యాయత్నం చేశాడు. విషయం తెలిసి వెంట వెళ్లినవారు వారించి ఇంటికి తీసుకెళ్లారు. కుటుంబసభ్యులు వారించడంతో సాధారణంగా ఉన్నట్లు ఉండి శనివారం మధ్యాహ్నం అచ్యుతాపురంలో దుకాణం లోపల ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన బంధువులు సమీపంలో ఉండే ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం లేకపోయింది. మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. భార్య వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

గొలుగొండ, న్యూస్‌టుడే: ఎర్రవరం - సాలికమల్లవరం మార్గంలో ఈ నెల 6న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళ శనివారం మృతి చెందింది. ఎర్రవరానికి చెందిన **సుర్ల వీరలక్ష్మి** (38) బైక్‌పై వెంకటాపురం వస్తుండగా కొత్త జోగుంపేట వద్ద రహదారి గోతిలో వాహనం అదుపు తప్పడంతో వెనుక కూర్చున్న ఆమె కిందపడ్డారు. గాయపడిన ఆమెను నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖపట్నం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారని ఎస్సై రామారావు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రూ. 25 లక్షల ద్రవరూప గంజాయి పట్టివేత

దేవరాపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రాల సరిహద్దులు దాటిస్తున్న రూ. 25 లక్షల విలువైన ద్రవరూప గంజాయి (లిక్విడ్ గంజాయి)ని శనివారం దేవరాపల్లి పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. దేవరాపల్లి పోలీస్ స్టేషన్‌లో కె.కోటపాడు సీఐ కృష్ణ, స్థానిక ఎస్సై సత్యనారాయణతో కలిసి వివరాలు వెల్లడించారు. దేవరాపల్లి ఎస్సై సత్యనారాయణకు అందిన ముందస్తు సమాచారం మేరకు శనివారం శ్రీరాంపురం చెక్‌పోస్టు వద్ద సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో ద్విచక్రవాహనంపై వస్తున్న ముగ్గురు పోలీసులను చూసి.. పారిపోయారు. ఎస్సై సిబ్బందితో కలిసి వెంబడించి వారిని పట్టుకున్నారు. వారి నుంచి రెండు ప్యాకెట్లలోని రెండు కేజీల ద్రవరూప గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రకు చెందిన రంజాన్ జాకీర్ మన్సూరి, డుంబ్రిగుడ మండలానికి గొల్లోరి దనేశ్, పాంగి దేవదాసులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. లిక్విడ్ గంజాయి, ద్విచక్ర వాహనం, మూడు సెల్‌ఫోన్లు, రూ.మూడు వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ. 25 లక్షలు ఉంటుందన్నారు. గంజాయి తరలిస్తున్న ముగ్గురిని చోడవరం న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండు విధించినట్లు వెల్లడించారు.

మాకవరపాలెం, న్యూస్‌టుడే: గంజాయి తరలిస్తున్న వ్యక్తిని రాచపల్లి కూడలిలో పోలీసులు శనివారం పట్టుకున్నారు. నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ముందస్తు సమాచారంతో వాహన తనిఖీలు చేస్తుండగా.. ఒడిశా నుంచి మన్యం, నర్సీపట్నం, తాళ్లపాలెం మీదుగా బెంగుళూరు తరలించే క్రమంలో గంజాయి పట్టుబడిందన్నారు. బెంగళూరుకు చెందిన రహీమ్ షరీఫ్‌ను అదుపులోకి తీసుకుని కారు, సెల్‌ఫోన్, రూ.500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఎస్సై దామోదరనాయుడు, సిబ్బందికి ఎస్పీ రివార్డులు ప్రకటించారన్నారు. నర్సీపట్నం గ్రామీణ సీఐ రేవతమ్మ పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ కృష్ణ, చిత్రంలో ఎస్సై సత్యనారాయణ

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: రైలు ఢీకొని శనివారం గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... తుని, గుల్లిపాడు స్టేషన్ల మధ్య డొంకాడ కొత్తూరు వద్ద ఈరోడ్ నుంచి సంబల్‌పూర్ వెళ్లే రైలును గమనించకుండా పట్టాలు దాటేందుకు ప్రయత్నించిన 35 ఏళ్ల వ్యక్తి చనిపోయాడని తుని రైల్వే ఎస్సై శ్రీనివాసరావు చెప్పారు. మృతుని వద్ద ఏ ఆధారాలు లభించలేదన్నారు. సిమెంట్ రంగు నెక్ బనియన్, ఎరుపు, పసుపు రంగు గడుల షార్టు ధరించాడని తెలిపారు. మృతదేహాన్ని తుని ప్రభుత్వ ఆసుపత్రి శవాగారంలో భద్రపరిచామని పేర్కొన్నారు.

అనకాపల్లిలో దర్జీ ఆత్మహత్య

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి రైల్వే స్టేషన్‌ను ఆనుకొని విజయరామరాజుపేట అండర్ బ్రిడ్జి సమీపాన రత్నాచల్ రైలు కింద పడి ఒకరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. దువ్వాడ ప్రభుత్వ రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. నర్సింగరావుపేటకు చెందిన జనపరెడ్డి ఈశ్వరరావు (50) దర్జీగా జీవనం సాగిస్తున్నారు. తీవ్రమైన కడుపునొప్పి, శ్వాస సంబంధిత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	115	110
లైవ్	142	130
డ్రెస్డ్	206	230
స్కిన్‌లెస్	234	240

(c) eenadu

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

రాజా: ఫంకీ రామచంద్ర: అమరావతికి ఆహ్వానం వెంకటేశ్వర: స్కయ్, చఢా పత్ర సత్యనారాయణ స్క్రీన్1: అనగనగా ఒకరాజు, స్క్రీన్2: యుఫోరియా పర్తిసాయి: మన శంకర వరప్రసాద్‌గారు షిర్డిసాయి: విత్‌లవ్ అచ్యుతాపురం: శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: కపుల్ ఫ్రెండ్లీ స్క్రీన్-2: ఫంకీ

16, 17 తేదీల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేత

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మండలంలోని హరిపాలెం, తిమ్మరాజుపేట, పెదపాడు, ఖాజీపాలెం, జగన్నపేట గ్రామాల్లో సోమవారం, ఎం.జగన్నాథపురం, యర్రవరం, ఉప్పవరం, మళ్లవరం, నరేంద్రపురం గ్రామాల్లో మంగళవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్ తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని ఈఈ కోరారు.

కాలువలు పూర్తిచేయరూ..

శారదానగర్ ఆరో వీధిలో ప్రమాదకరంగా కాలువ, రహదారి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: శారదానగర్‌లో కాలువ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. గత ప్రభుత్వంలో ఈ ప్రాంతంలో 6, 4 వీధుల్లో కాలువల నిర్మాణాలు చేపట్టినా పూర్తి చేయలేదు. నిధులు మాత్రం వృథా అయ్యాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షం పడితే ఎక్కడ నీరు అక్కడే నిలిచి పోతోంది. ఎగువ ప్రాంతాల్లోని మురుగంతా నాలుగో వీధిలోకి చేరడంతో ఇక్కడి ప్రజలు ఇంట్లో నుంచి బయటకు రాలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇప్పటికైనా కాలువల పనులను పూర్తి చేయడానికి అధికారులు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

IN THE HONOURABLE COURT OF PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT ANAKAPALLI
E.P. 43/2022 IN O.S. 268/2016

Between:- Villuri Prasad Babu ... D.Hr.,
And:-
Goli Venkatarao (Died) & Others ... J.Drs.,

వేలం ప్రకటన

పై నెంబర్ డిక్రీ బాకీ రాబట్టే నిమిత్తం ప్రతివాది -J.Drs.,కు హక్కు అనుభవములు గల ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ ఆస్తిని శ్రీ కోర్టు వారు తే.05-03-2026 దీని పగలు గం. 10:30 నిలకు లగాయతు పై కోర్టులో బహిరంగముగా వేలం వేయుదురు. గావున కావలసినవారు వేలం రోజున పై కోర్టుకు హాజరు అయి వేలంపాట పాడుకొనవచ్చునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE

Visakhapatnam District, Anakapalle, Revenue Division, Registration Dist., Anakapalle Town in GVMC Limits - General Market Ward - Block No.09, Ward No.03, T.S.No.584, Chintavari Veedhi Dhari, Boyina Vari Veedhi (Dhemuni Gummam Veedhi), an extent of Land Measuring 56.25 Sq.Yrds /47.25 Sq.Mts, and a 30 year old R.C.C Building constructed in 506 Sq.Fts situated in northern direction to the municipal road, having Assesment Numbers No. (old 275/15, 9151/15) New 1087000536, 1087000541 and bearing Door No. (old 13-7-5, 13-5-12) New 13-4-2, 13-5-8 and bearing Electrical Connection No.H.S.C No.12869 is bounded by:

EAST: House Belongs to Goli Bhaskar Rao, SOUTH: Municipal Road, WEST: Slabbed House Belongs to Dadisetty Vijayalaxmi, NORTH: Rastha

MEASUREMENTS: East to West: 11ft, 3inches/3.43mts, North to South: 45ft/13.72mts.

D.Hr value: Amin Value:
Market Value: 17,65,540/-
// By Court Order//

Anakapalle 09-02-2026
RAPETI GOVINDA RAJU
Advocate, Anakapalle
Cell: 9247236244

అసంపూర్తి పనులు.. అవస్థలు



బంగారమ్మపేట వద్ద రోడ్డు దుస్థితి

నక్కపల్లి, న్యూస్‌టుడే: రహదారుల మరమ్మతు విషయంలో అధికారుల అశ్రద్ధ ప్రజలకు ఇబ్బందులు తెచ్చి పెడుతోంది. నక్కపల్లి మండలం బంగారమ్మపేట వాసుల పరిస్థితి ప్రస్తుతం ఇలానే మారింది. రహదారులు భవనాల శాఖ పరిధిలోని వేంపాడు వద్ద జాతీయ రహదారి కూడలి నుంచి బంగారమ్మపేట వరకు ప్రధాన రహదారికి రెండు నెలల క్రితం అధికారులు మరమ్మతు పనులు మొదలుపెట్టారు. అయితే.. బంగారమ్మపేట వరకు చేయాల్సిన వాటిని గునుపూడితో ఆపేశారు. ఆ తర్వాత నుంచి బంగారమ్మపేట చేరుకోడానికి దాదాపు రెండు కిలోమీటర్లు ప్రయాణించాలి. మార్గమధ్యలో పలు చోట్ల రోడ్డు బాగా దెబ్బతింది. గుత్తేదారు తీరుతో స్థానికులు నిరాశకు గురయ్యారు.. ఇక్కడి పరిస్థితిపై ఇటీవల మండల పరిషత్తు సమావేశంలోనూ సభ్యులు సమస్యను లేవనెత్తారు. దీనిపై ఏఈ రామన్‌తో 'న్యూస్‌టుడే' మాట్లాడగా, ఇక్కడి గుంతలకు మరమ్మతులు చేయిస్తామని ఏఈ వెల్లడించారు.

రోడ్డు తవ్వి.. పనులు మరిచి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మండలంలోని రాజగోపాలపురం నుంచి కందిపూడి మీదుగా పాల్తేరు, ఈదటం రోడ్డు కూడలి వరకు రహదారి పునర్ నిర్మాణానికి నాబార్డు (ఆర్ఐడీఎఫ్-30)లో భాగంగా రూ. 60 లక్షలు మంజూరు చేశారు. ఈ పనులకు గతేడాది 18న హోంమంత్రి వంగలపూడి అనిత శంకుస్థాపన చేశారు. సుమారు నాలుగు నెలలు కావస్తోంది. పూర్తిస్థాయిలో పనులు ఆరంభం కాలేదు. రాజగోపాలపురం నుంచి కందిపూడి వరకు రోడ్డు పక్కన తుప్పలు తొలగించారు. కందిపూడి నుంచి పాల్తేరు రోడ్డు కూడలి వరకు రోడ్డును తవ్వేశారు. దీంతో గ్రావెల్ పైకి తేలింది. అప్పట్నించి పనులు వేగవంతం చేయడం లేదు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. వాహనచోదకులు బండి అదుపుతప్పి జారి పడుతున్నారు. అధికారులు స్పందించి పనులు సత్వరమే పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

హాల్ టిక్కెట్లు వచ్చేశాయ్

హాల్ టిక్కెట్లు చూపిస్తున్న కేజీబీవీ విద్యార్థినులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షల హాల్ టికెట్లను విద్యార్థులకు అందించారు. దీనిలో భాగంగా నక్కపల్లి కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ విద్యార్థినులకు డౌన్‌లోడ్ చేసి ఇవ్వడంతో వీరంతా ఆనందంగా విజయ సంకేతం చూపించారు.

సంపద కేంద్రానికి చేరని చెత్త

రాంబిల్లి, న్యూస్‌టుడే: గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన సంపద కేంద్రం ఉంది. అయినా గ్రామం చుట్టూ ఎక్కడపడితే అక్కడ చెత్త పడేస్తున్నారు. ఇదీ మండలంలోని లాలంకోడూరులో పరిస్థితి. సుమారు మూడు వేలు జనాభా ఉన్న ఈ గ్రామానికి చెత్త తరలించేందుకు సెజ్‌లో సెయింట్ గోబైన్ కంపెనీ ఆటోను అందించింది. డ్రైవర్‌తోపాటు ఇద్దరు క్లాప్ మిత్రలు ఉన్నారు. సర్పంచి లాలం రమణమూర్తి మృతితో చెక్‌పవర్ అధికారం ఉపసర్పంచికి ఇవ్వకపోవడంతో గత ఏడాది మే నెల నుంచి క్లాప్‌మిత్రలు, డ్రైవర్‌కు జీతాలు చెల్లించలేదు. దీంతో వారు చెత్తను సంపద కేంద్రానికి తరలించకుండా ఉప్పరిగెడ్డ, వాగులు, రహదారుల పక్కన పడేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ క్లాప్ మిత్రలకు జీతాలు చెల్లించకపోవడం వాస్తవమేనన్నారు. ఇటీవల ఉపసర్పంచికి చెక్ పవర్ ఇచ్చారని, త్వరలో వారి జీతాలు చెల్లించి చెత్తను తరలించేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు.

ఉప్పరిగెడ్డ తీరంలో వేసిన చెత్త

కైలాసభూమిలో నీటి వసతి

మునగపాక, న్యూస్‌టుడే: చూచుకొండ కైలాసభూమిలో కాండ్రేగుల రఘురామ్ కుటుంబ సభ్యులు రూ. 1.50 లక్షలతో బోరు, మోటారు, ట్యాంకు ఏర్పాటు చేయించారు. శనివారం దీన్ని ప్రారంభించారు. తెదేపా నాయకుడు రఘురామ్ ఇటీవల మృతి చెందగా కైలాసభూమిలో నీటి సౌకర్యం లేక పోవడంతో ఆయన జ్ఞాపకార్థం దీన్ని ఏర్పాటు చేశారు. కాండ్రేగుల అప్పారావు, నాయుడు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

బోరును ప్రారంభిస్తున్న రఘురాం కుటుంబ సభ్యులు

విద్యతోనే పేదరికంపై విజయం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: విద్యతోనే పేదరికాన్ని జయించవచ్చని అచ్యుతాపురం సీఐ చంద్రశేఖరరావు, జైభీమ్ సేన జిల్లా అధ్యక్షుడు రేబాక మధుబాబు కోరారు. అచ్యుతాపురం సమీకృత వసతి గృహంలో పేద విద్యార్థులకు విద్యా అనుబంధ, పరీక్షా సామగ్రి శనివారం రాత్రి ఉచితంగా పంపిణీ చేశారు. పేదరికంలో పుట్టడం తప్పుకాదని పేదవాడిగా చనిపోవడం తప్పన్నారు. సంఘం మండల అధ్యక్షులు తట్టా రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తుమ్మపాల సర్పంచి తట్టా పెంటయ్య నాయుడు, వసతిగృహ పాలకుడు గిరిరాజు పాల్గొన్నారు.

పరీక్షా సామగ్రిని అందిస్తున్న సీఐ, తదితరులు

ఉపాధి పనులు కల్పించాలి

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ధర్మవరం - అగ్రహారంలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని ఏపీఎం ఎరకయ్యకు వినతిపత్రం అందజేసినట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అప్పలరాజు తెలిపారు. [illegible] వారి పరిస్థితిని అర్థం చేసుకుని, వెంటనే పనులు ప్రారంభించి ఉపాధి కల్పించాలని కోరారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని [illegible] రోడ్డు పనులను జనసేన పట్టణ శాఖ అధ్యక్షుడు ఆచంట దొరబాబు శనివారం ప్రారంభించారు. నాయకులు కె.బాబూరావు, ఎస్.నాగమల్లి, గీసాల పద్మ పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినులకు వితరణ

అచ్యుతాపురం: అచ్యుతాపురం కస్తూర్బా విద్యాలయానికి శానిటరీ నాప్కిన్లను ఎస్‌బీఐ మేనేజర్ సత్యంనాయుడు, సిబ్బంది పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపల్ ఉమాదేవికి అందించారు. పాఠశాల సిబ్బంది, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

సభ్యత్వం కల్పించాలని ఆందోళన

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మత్స్యకార సొసైటీలో సభ్యత్వం కల్పించాలని కోరుతూ కొండకర్లకు చెందిన మత్స్యకారులు శనివారం ఆందోళన చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసనలో కొండకర్ల, అందలాపల్లికి చెందిన మత్స్యకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రొంగలి రాము మాట్లాడుతూ మత్స్యకార సొసైటీలో సభ్యులుగా చేర్చుకోవడాన్ని ఆలస్యం చేస్తే మరింత ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. నాయకులు సోమునాయుడు, మళ్ల రమణ అప్పారావు, వీర్రాజు, మరిసా నాగరాజు, నాగ లచ్చన్ననాయుడు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న మత్స్యకారులు, నాయకులు

శివాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

అనకాపల్లి పట్టణం/ గ్రామీణం, కొత్తూరు, న్యూస్‌టుడే: శివరాత్రి పురస్కరించుకుని శివాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక [illegible] స్వయంగా శివలింగానికి పూజలు చేసుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేపట్టారు. భారీ అన్నసమారాధన నిర్వహించనున్నారు. అనకాపల్లి శారదానది ఒడ్డున ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వరాలయంలో ఏర్పాట్లు చేశారు.

ఎలమంచిలిలో భారీ శివపార్వతుల విగ్రహాలు

విద్యుత్తు అలంకరణలో భోగలింగేశ్వరస్వామి ఆలయం

మునగపాక: మునగపాకలోని కాశీ విశ్వేశ్వరస్వామి, సాంబమూర్తి ఆలయాలను [illegible] చెర్ల, వేంపాడు, పాటిమీద శివాలయాల్లోనూ ప్రత్యేక పూజలు జరగనున్నాయి.

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలిలోని శివాలయాలను అలంకరించారు. కొమ్మయిగుండం చెరువు గట్టుపై ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద విద్యుద్దీపాలతో అలంకరణ ప్రత్యేకతను సంతరించుకుంది.

చెక్కపై పరమేశ్వరుడు

నక్కపల్లి, న్యూస్‌టుడే: మహాశివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని చినదొడ్డిగల్లుకు చెందిన సూక్ష్మ కళాకారుడు [illegible]

నక్కపల్లి, పాయకరావుపేట: [illegible] ఎస్పీ కె.సన్నిబాబుతో కలిసి శనివారం గ్రామంలో పర్యటించిన ఆయన ఊరేగింపు చేపట్టే మార్గం తదితర వాటిని పరిశీలించారు. తీరప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేశామని పేట సీఐ అప్పన్న చెప్పారు. సముద్రస్నానాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టామన్నారు.

పారా వాలీబాల్ పోటీల్లో దివ్యాంగుల ప్రతిభ

కోటవురట్ల, న్యూస్‌టుడే: పారా వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన దివ్యాంగులను కూటమి నాయకులు శుక్రవారం అభినందించారు. గోపాలపట్నం ఇండోర్ స్టేడియంలో పారా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. కోటవురట్ల మండలం కె.వెంకటాపురానికి చెందిన రాయి సూరితల్లి, తిమ్మాపురానికి చెందిన సీహెచ్ లక్ష్మీ ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాలను పొందారు. డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు, పీఏసీఎస్ వేచలపు జనార్దన్, తెదేపా నాయకులు దాలినాయుడు, సుంకర బాబ్జి విజేతలైన దివ్యాంగులను అభినందించారు.

దివ్యాంగులైన విజేతలను అభినందిస్తున్న కూటమి నాయకులు

పుల్వామా అమరవీరులకు నివాళి

పెదపల్లిలో నివాళులర్పిస్తున్న యువకులు, మాజీ సైనికులు

ఎలమంచిలి: పుల్వామా దాడిలో ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరులకు పెదపల్లి గ్రామ యువకులు శనివారం రాత్రి ఘనంగా నివాళులు అర్పించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ యంగ్ రైడర్స్ యూత్ ఆధ్వర్యంలో యువకులు అమరవీరుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు.

కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం

మునగపాక, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ అన్నారు. శనివారం అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో చంద్రబాబును కలిసి నియోజకవర్గంలోని అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైకాపా దుష్ప్రచారం

రాంబిల్లి, న్యూస్‌టుడే: ఎలమంచిలి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా నాయకులు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని తెదేపా మండల కమిటీ మాజీ అధ్యక్షుడు వి.వెంకటేశ్వరరావు మండిపడ్డారు. పంచదార్లలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూసేకరణలో తొలగించే గ్రామాల నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు పంచదార్లలో సర్వేనంబరు-2లో డి.పట్టాభూములను స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. వైకాపా ఇన్‌ఛార్జి కరణం ధర్మశ్రీ లేనిపోని ఆరోపణలు చేయడం భావ్యం కాదన్నారు.

ఆధునిక విద్యా బోధనతో ఫలితాలు

అనకాపల్లి పట్టణం: ఆధునిక విద్యాబోధనతో మంచి ఫలితాలు ఉంటాయని వీఐటీ రిసోర్స్‌పర్సన్ డాక్టర్ వల్లభనేని మధుసూదనరావు తెలిపారు. డైట్ కళాశాలలో శనివారం జరిగిన సదస్సులో మాట్లాడుతూ డిజిటల్ యుగంలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనలో సాంకేతికతను వినియోగించాలని సూచించారు.

చక్కెర కర్మాగారాలకు బడ్జెట్‌లో నిధులేవి

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి): మూతపడిన చక్కెర కర్మాగారాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమని ఆమ్ ఆద్మీ జిల్లా కన్వీనర్ కొణతాల హరనాథ్‌బాబు పేర్కొన్నారు. గోవాడ చక్కెర కర్మాగారం చెరకు బకాయిలు చెల్లిస్తామని బడ్జెట్‌లో పేర్కొనలేదన్నారు. ఆగిపోయిన ఇళ్లకు నిధులు కేటాయించలేదన్నారు.

తరలుతోంది చెరువు మట్టి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: చెరువుల్లో మట్టి అక్రమంగా తరలుతోంది. రాత్రిపూట గుట్టుగా ట్రాక్టర్లపై తరలిస్తున్నారు. మండలంలోని పాల్తేరులోని బాలచెరువులో తవ్వకాలతో లోతైన గుంతలు పడ్డాయి. దీనిలో పొక్లెయిన్ వినియోగించి మట్టిని తవ్వారు. గ్రామం శివారున ఈదటం వెళ్లే రోడ్డు పక్కనే చెరువు ఉంది. పెద్దఎత్తున తవ్వకాలు సాగినా అధికారుల ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో పది అడుగులకు పైగా లోతు తవ్వి మట్టిని అమ్మేశారు. చెరువుల్లో ఉన్న ఎర్రమట్టిని ఇంటి పునాదులకు, లేఅవుట్లను చదును చేసేందుకు వాడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

పాల్తేరులోని చెరువులో మట్టి తవ్వకాలు

ఉచిత కంటి వైద్యపరీక్షలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: డైట్ కళాశాలలో బోధన, బోధనేతర సిబ్బందితో పాటు బస్సు డ్రైవర్లకు శనివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి నుంచి వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి వైద్యసలహాలు అందజేశారు.

బహిరంగంగా మద్యం తాగుతున్న ఇద్దరిపై కేసు

నక్కపల్లి: ఉపమాక ప్రాంతంలో బహిరంగంగా మద్యం తాగుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ జె.మురళి శనివారం తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో డ్రోన్‌తో పర్యవేక్షించగా వీరు పట్టుబడ్డారన్నారు.

ఎలమంచిలిలో బైక్ చోరీ

ఎలమంచిలి: పట్టణంలో బైక్ చోరీకి గురైంది. ఇంటి ముందు పెట్టి తాళాలు వేసిన బైక్‌ను దొంగలు పట్టుకుపోయారు. బాధితుడు జెల్లా ప్రకాశరావు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఇంధన పొదుపుపై ర్యాలీ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఇంధనం పొదుపుపై అనకాపల్లిలో శనివారం వాక్‌థాన్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎల్‌పీజీ సేల్స్ మేనేజర్ వి.గోపాలం ఆధ్వర్యంలో ప్లకార్డులతో ప్రదర్శన చేపట్టారు. డిస్ట్రిబ్యూటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీలో డీలర్లు, సిబ్బంది

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | ఎలమంచిలి- 80085 74726 | పాయకరావుపేట- 80085 74750

అనకాపల్లి, న్యూస్‌టుడే ?: అనకాపల్లి సంతోషిమాత కోవెల ప్రాంతంలో కల్వర్టు దెబ్బతింది. దీని వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. – బుద్ధ ప్రసాద్, అనకాపల్లి, ✓: కల్వర్టు బాగు చేయిస్తాం. – కె.చక్రవర్తి, జోనల్ కమిషనర్

ఎలమంచిలి ?: పశువుల ఆసుపత్రి ప్రాంతంలో రోడ్డు దెబ్బతిని ప్రమాదాలకు నిలయంగా మారింది. – ఎం.కాంతారావు ఎలమంచిలి, ✓: రోడ్డుకు మరమ్మతులు చేయిస్తాం. – బాకూరి ప్రసాదరాజు, కమిషనర్

అచ్యుతాపురం ?: ఆవరాజాంలో కాలువలు పూర్తిగా లేక దోమలు పెరుగుతున్నాయి. – వీరునాయుడు, ఆవరాజాం, ✓: కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – రమణ, పంచాయతీ కార్యదర్శి, ఆవరాజాం

పాయకరావుపేట గ్రామీణం ?: పెంటకోట తీరంలో చేపలు ఎండబెట్టుకోవాడానికి సరైన వసతులు లేవు. దీంతో ఇసుకలో ఆరబెట్టాల్సిన పరిస్థితి ఉంటోంది. – బంగారమ్మ, వ్యాపారి, ✓: తీరంలో వసతులు కల్పించేందుకు నిధులు మంజూరు అయ్యాయి. త్వరలో పనులు చేపడతాం. – శృతి, మత్స్యశాఖ అధికారి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే ?: పూడిమడక రోడ్డు రామాలయం వెనకవీధి శివారులో వీధిలైట్లు వెలగడం లేదు. – రామకృష్ణ, అనకాపల్లి, ✓: లైట్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటాం. – గణేష్, ఏఈ

పాయకరావుపేట, పట్టణంలోని ఎల్‌టీ కాలనీలో పూర్తిస్థాయిలో వీధి దీపాలు వెలగడం లేదు. చీకటిలో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. – డి.ప్రసాద్, స్థానికుడు, ✓: వీధి దీపాలు కొత్తవి ఏర్పాటు చేస్తాం. – వై.సత్యనారాయణ, ఈవో

చేస్తాం యోగా.. చదువుతాం బాగా

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే

పదో తరగతి పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఒత్తిడికి గురికావడం సహజమే. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం మార్పులు తీసుకువచ్చింది. ఏడాదిగా పాఠశాలల్లో యోగా సాధన చేస్తున్నారు. చదువుతోపాటు మానసికంగా దృఢంగా ఉంటే ఏదైనా సాధించవచ్చునని నిపుణులు సూచిస్తున్నారు. మానసిక ఒత్తిడి తగ్గించాలని చెబుతున్నారు. ఒత్తిడితో ఏకాగ్రత కోల్పోవడంతో పాటు చదివిన అంశాలు గుర్తుండక ఇబ్బంది పడుతుంటారు. ఈ సమస్యను అధిగమించే దిశగా జంపపాలెం జిల్లా పరిషత్తు పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు సతీష్ పదో తరగతి విద్యార్థులతో నిత్యం యోగా సాధన చేయిస్తున్నారు. సాయంత్రం అదనపు తరగతులకు ముందు 45 నిమిషాల పాటు పాఠ్యాంశాల్లో పరీక్షలు నిర్వహించి, మరో 20 నిమిషాలు యోగా, ధ్యానం, ఇతర వ్యాయామాలు సాధన చేయిస్తున్నారు. దీనివల్ల వారిలో ఒత్తిడి తగ్గి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని.. ఈ చర్యలు ఉత్తమ ఫలితాల సాధనకు దోహదపడతాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

యోగా సాధన చేస్తున్న విద్యార్థులు

అలవడుతున్న క్రమశిక్షణ..: యోగాసనాలతో ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ అలవడుతుంది. క్రమం తప్పకుండా సాయంత్రం వేళల్లో యోగా సాధన చేస్తున్నాం. దీంతో ఏకాగ్రత పెరిగింది. పదిలో మంచి మార్కులు తెచ్చుకోవడానికి ఉపయోగపడతుంది. – యమున, ఏనుగుతుని

ఉపాధ్యాయుల ప్రోత్సాహం..: ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో యోగాసనాలు నేర్చుకున్నాం. నిత్య సాధనతో మంచి ఫలితాలు ఉంటాయి. ఎముకలు పటిష్ఠంగా మారుతాయి. వ్యాధులు తగ్గుముఖం పడతాయి. – తారకేష్

మానసిక ఉల్లాసం..: పాఠశాలలో ఆసనాలు, ప్రాణాయామం నేర్పుతున్నాం. నిత్య సాధనతో విద్యార్థుల్లో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతోంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. విద్యార్థులు క్రమం తప్పకుండా శిక్షణ తీసుకుంటున్నారు. – సతీష్, పీఈటీ, జంపపాలెం

(c) eenadu

ఆహా! ..ఏమి రుచి

aha@eenadu.in

జిల్ జిల్ జిలేబీ!

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదూ! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

ఆలూతో

కావలసినవి

బంగాళదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమ పువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఆరేడు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలోకి ఈ పిండిని కొంత తీసుకుని.. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలుంచి తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త కాస్తగా కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకట్రెండు నిమిషాలు నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించే 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోతుంది.

ఇమర్తీ

కావలసినవి

మినప్పప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమ పువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినప్పప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంచేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో అంతే పరిమాణంలో నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. కాస్త పిండిని పేస్ట్రీ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనిచ్చి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మారిస్తే సరిపోతుంది. చక్కటి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా తిప్పి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్లు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి ఉంచాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు చేర్చి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కొంత చొప్పున చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు ఆరోగ్యకరం కాదు కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచీ స్టిక్స్' రెసిపీ..

చెఫ్ స్పెషల్

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పొడర్, కారం - స్పూన్ చొప్పున, మిరియాల, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, అల్లం ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పౌడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి పిండి తయారయ్యేలా మళ్లీ కలిపి.. పక్కనుంచాలి. ఒక పావుగంట నానిన తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెల్లా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడవాటి స్ట్రిప్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలూ ఒకే మందంతో ఉంటే.. సమంగా వేగుతాయి. కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పౌడర్ చల్లి ఎగరేసినట్లు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలవుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పటి నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చేశారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికేదో థ్రిల్లర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూస్తున్నా. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్నే చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టినట్టయ్యింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనివ్వలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా.. ఆవాలు చిటపటమంటూ చిందులేస్తే ముఖాన పడ్తాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, భేషుగ్గా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరగాయ ముక్కలు వేసి మళ్లీ మూత పెట్టేశా. ఠంచనుగా నిమిషానికోసారి మూత తీసి, ఎడాపెడా కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పాతికసార్లు మూత తీయడం, కలపడం అయ్యాక.. కారం, ఉప్పు, పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెల్తురు రాదు. మళ్లీ మూతపెడితే చీకట్లో తీయలేనని.. ఒక కూనిరాగం తీయడం, ఒకసారి కలపడం చొప్పున ఐదారు నిమిషాలు కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి స్టవ్వు కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నల్లగా మాడిన ముక్కలు చూసి.. బెదిరిపోయా. నాన్న విసుక్కోడానికి బదులు 'బొగ్గుల్ని వేయించావా ఏంటి?' అని నవ్వడమే కాదు.. అంత మాడినా గమ్మున తినేశారు. అమ్మ వచ్చాక.. 'ఇన్ని ముక్కలకి కప్పు నూనె పోయాలి. గుళ్లో తీర్థం తీసుకున్నట్టు కూస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

పాఠకవంట

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించవచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో అప్పాలు చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.

– సి. అశ్విని, హైదరాబాద్

అతివేగంతో అందనంత దూరాలకు..

అచ్యుతాపురం, న్యూస్‌టుడే

సెజ్ రోడ్డులో ట్రాలీ కింద నుజ్జయిన బైక్

2025 ఏప్రిల్ 23న అచ్యుతాపురం మండలం పూడిమడకకు చెందిన ఈరుగుల వివేక, సత్తాడ లోహిత్ కుమార్ స్పోర్ట్ వాహనంపై బంధువులు ఇంటికి వెళ్తూ దాని వేగాన్ని నిరోధించలేక అచ్యుతాపురం సెజ్‌లోని లారీని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఉద్యోగంలో చేరాల్సిన యువకుడితో పాటు పది పరీక్షల్లో 565 మార్కులు సాధించిన బాలుడు మృత్యువాత పడ్డారు.

✦ 2025 డిసెంబర్ 13న అర్ధరాత్రి అచ్యుతాపురం మండలం ఎం.జగన్నాథపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మునగపాక మండలం గణపర్తి, చెర్లోపాలెం గ్రామాలకు చెందిన బోగాది ధనువిజయ్ (19), ధూళి దుర్గ (20) దుర్మరణం చెందారు. ✦ పెందుర్తి వద్ద 2025 ఏప్రిల్ 12న జరిగిన ప్రమాదంలో 400 సీసీ ద్విచక్ర వాహన వేగాన్ని నిలువరించలేక ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు.

యువత ఇష్టపడి కొనుగోలు చేసిన వాహనాలే వారి పాలిట యమపాశాలవుతున్నాయి. పిల్లల ముఖాల్లో ఆనందం చూడాలని తల్లిదండ్రులు అందిస్తున్న వాహనాలే వారి ఆయువును తీసేస్తున్నాయి. స్పోర్ట్స్ బైక్‌లపై మితిమీరిన వేగంతో రోడ్లపై దూసుకెళ్తూ పలువురు విగత జీవులుగా మారుతున్నారు. ఇటీవలే కాలంలో అధిక సామర్థ్యం గల స్పోర్ట్ వాహనాలతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. లైసెన్సులు లేకుండా, శిరస్త్రాణాలు ధరించకుండా 100 కిలోమీటర్ల మించి వేగంతో వెళ్తున్న యువత తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇది వారి జీవితాలను చిదిమేయడంతో పాటు రోడ్డుపై వెళ్లేవారిని ప్రమాదాలకు గురిచేస్తోంది. మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇవ్వకూడదని పోలీసులు హెచ్చరిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. వీరు నడుపుతున్న వాహనాలకు బీమా, వీరికి లైసెన్సులు లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరిగినా నష్టపరిహారం కూడా అందని పరిస్థితులు నెలకొంటున్నాయి.

తల్లిదండ్రులు ఆలోచించాలి

తల్లిదండ్రులు స్పోర్ట్స్ బైక్‌లు కొనుగోలు చేసే ముందు ఆలోచించాలి. పిల్లలకు మెరుగైన భవిష్యత్తు అందివ్వాలి తప్ప మృత్యువుని బహుమతిగా ఇవ్వకూడదు. యువత వేగం మత్తులో ప్రమాదాలకు గురికావడంతోపాటు ఎదుట వారిని సైతం నిర్లక్ష్యంగా ఢీకొంటున్నారు. స్పోర్ట్స్ బైక్‌లు తిరగడానికి మన రోడ్లు అనుకూలం కాదనే విషయాన్ని అందరూ తెలుసుకోవాలి.

– చంద్రశేఖరరావు, సీఐ, అచ్యుతాపురం

ప్రమాదాలకు ఇవీ కారణాలు

✦ వయస్సుతో వచ్చే ఉత్సాహం, మేధో పరిపక్వతల మధ్య సమతుల్యత లేకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణం. ✦ తక్షణం ఆనందం పొందాలనే కోరిక ✦ మిత్రుల ప్రభావంతో అసాధారణ పనులు చేయాలనే ఉత్సాహం ✦ ఏమీకాదులే అనే అతి విశ్వాసం.

లక్ష పసుపు కొమ్ములతో అమ్మవారి అలంకరణ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మండలంలో ప్రసిద్ధి చెందిన ఎం.జగన్నాథపురం శ్రీమహాలక్ష్మి అమ్మవారిని లక్ష పసుపు కొమ్ములతో భక్తులు అలంకరించారు. అమ్మవారి ఆలయం మూడో వార్షికోత్సవం సందర్భంగా శనివారం 80 కేజీల పసుపు కొమ్ములతో అమ్మవారిని అలంకరించి పూజలు చేశారు. సర్పంచి కరెడ్ల బుల్లమ్మ, మాజీ సర్పంచి ప్రకాశ్, ఐటీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పతివాడ చిన్నయ్యనాయుడు, రాంబాబు, కాసుబాబు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

వైభవంగా గౌరీపరమేశ్వరుల ఉత్సవం

కశింకోట, న్యూస్‌టుడే: కశింకోటలో గౌరీపరమేశ్వరుల ఉత్సవాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు గౌరీపరమేశ్వరులను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై గౌరీపరమేశ్వరులను ఊరేగించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ రథాన్నిలాగి ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు, తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, అచ్యుతా దంపతులు, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, మలసాల రమణరావు, ఎంపీ సీఎం రమేష్ ప్రతినిధి విజయ్ తదితరులు గౌరీపరమేశ్వరులను దర్శించుకొన్నారు. డీఎస్పీ శ్రావణి పర్యవేక్షణలో సీఐ అల్లు స్వామినాయుడు, ఎస్సైలు పి.మనోజ్‌కుమార్, కె.లక్ష్మణరావు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

కశింకోటలో గౌరీపరమేశ్వరుల రథాన్ని లాగుతున్న రామకృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు

17 తులాల బంగారం చోరీ

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లి తిరిగి వచ్చే సరికి ఓ విశ్రాంత ఉద్యోగి ఇంట్లో భారీ దొంగతనం జరిగింది. పీఎంపాలెం నేర విభాగం సీఐ బి.ఎస్.ఎస్. ప్రకాష్ తెలిపిన వివరాలిలా.. మధురవాడ శివశక్తినగర్ రోడ్డులోని అయ్యప్పకాలనీలో విశ్రాంత లైన్‌మెన్ బడ్డేటి అప్పలరాజు (62) కుటుంబంతో నివసిస్తున్నారు. ఈ నెల 2న కుటుంబ సమేతంగా అరుణాచలం, కాణిపాకం తదితర తీర్థయాత్రలకు ఇంటి నుంచి బయలుదేరి వెళ్లారు. యాత్ర ముగించుకుని శనివారం ఉదయం వారంతా ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఇంటి ప్రధాన ద్వారం తాళాలు పగులగొట్టి ఉండటం చూసి విస్తుపోయారు. లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని దుస్తులు, తదితర సామగ్రి చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. బీరువాలో భద్రపరిచిన 17 తులాల బంగారం, 40 తులాల వెండి వస్తువులను దుండగలు అపహరించినట్లు గుర్తించారు. ఆపై బంగారం, వెండి ఆభరణాలతో పాటు రూ. 6.15 లక్షలు నగదు కనపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ, ఎస్సై సూర్యప్రకాష్ క్లూస్‌టీం సాయంతో వేలిముద్రలు సేకరించారు. ఈ క్రమంలో బీరువాలోని దుస్తుల మధ్యనున్న రూ.6.15 లక్షలు, చిన్న వెండి వస్తువులను గుర్తించి నగదును బాధితులకు అందజేశారు. ఇంట్లో ఉన్న నగదును దొంగలు గమనించకపోవడంతో సురక్షితంగా బయటపడింది. బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. సమీప నివాసాలు, వాణిజ్యకేంద్రాలు, రోడ్లపై సీసీ టీవీ ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు. నిందితుల చిత్రాలు బయట పడితే 'గాండీవ' యాప్ ద్వారా త్వరితగతిన పట్టుకుంటామని సీఐ పేర్కొన్నారు. చోరీ జరిగిన ఇంటిని నేర విభాగం ఇన్‌ఛార్జి ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి పరిశీలించి నిందితులను త్వరగా పట్టుకోవాలని పీఎంపాలెం పోలీసులను ఆదేశించారు.

డాక్టర్ సూర్యప్రభావతికి బంగారు పతకం ప్రదానం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఆంధ్ర వైద్య కళాశాలలో పీజీ సైకియాట్రీ చదువుతున్న డాక్టర్ కోసూరి సూర్యప్రభావతికి గుంటూరు భాగ్యారావు బంగారు పతకం అందజేశారు. ఈ కోర్సులో ఆమె అత్యధిక మార్కులు సాధించడంతో పతకానికి ఎంపిక చేశారు. శనివారం పెదవాల్తేరు ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో జరిగిన సమావేశంలో ఆంధ్ర వైద్యకళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.మన్మథరావు, డాక్టర్ డి.విజయలక్ష్మి, మానసిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వి.రామిరెడ్డి తదితరులు పతకాన్ని అందజేశారు.

రోడ్లకు కొత్తరూపు

ఏటికొప్పాక (ఎలమంచిలి) న్యూస్‌టుడే: మహా సిమెంట్ కర్మాగారం సాయంతో పలు రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. దెబ్బతిన్న రోడ్లకు కొత్తరూపు తెచ్చారు. భారీగా పడ్డ గోతులను క్రషర్ బుగ్గివేసి పూడ్చారు. ఏటికొప్పాక పేదల కాలనీకి రోడ్డు వేశారు. ఏటికొప్పాక ములకలాపల్లి గ్రామాల మధ్య రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేశారు. పులపర్తి ఏటికొప్పాక రింగురోడ్డును బాగు చేశారు. స్థానిక నాయకుల సూచనల మేరకు కర్మాగారం యాజమాన్యం వీటిని చేయడానికి ముందుకు వచ్చి ప్రజల కష్టాలను తీర్చింది.

ఏటికొప్పాక పేదల కాలనీకి నిర్మించిన రోడ్డు

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

క్రీడాకారులతో సీఐ స్వామినాయుడు, నిర్వాహకులు

కశింకోట, న్యూస్‌టుడే: క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సీఐ అల్లుస్వామినాయుడు, ఎంపీ సీఎం. రమేశ్ ప్రతినిధి విజయ్ సూచించారు. కశింకోటలో ద్వారపురెడ్డి నూకరాజు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను శనివారం ప్రారంభించారు. భాజపా జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో ట్రస్ట్ ప్రతినిధులు డి. నూకేశ్వరరావు, జె. హరనాథ్, వై. ఎ. రాజు, ప్రగడ నూకరాజు తదితరులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో కశింకోట జడ్పీ పాఠశాల ప్రథమస్థానం, వెదురుపర్తి ఉన్నత పాఠశాల ద్వితీయ, అనకాపల్లి గాంధీనగరం ఉన్నతపాఠశాల తృతీయ స్థానాలు కైవశం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం బాలికల పోటీలను నిర్వహించనున్నారు.

అక్రమ మైనింగ్ దందా నివారించాలి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: మార్టూరు కూడలి వద్ద ఏర్పాటు చేసిన ఏఎంఆర్ చెక్‌పోస్టుతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఆర్మీ జవాన్ కూడా మరణించారని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె.లోకనాథం ఆరోపించారు. కూడలి వద్ద శనివారం పార్టీ శ్రేణులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. అనుమతుల్లేకుండా భారీ మందుగుండుతో పేలుళ్లు జరుగుతున్నా పట్టించుకోవడంలేదన్నారు. మండలంలోని 115 వరకూ క్వారీలు నడుస్తుండగా వాటిలో అధిక క్వారీలకు అనుమతులు లేవన్నారు. జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, గంటా శ్రీరామ్, రుత్తల శంకరరావు, గనిశెట్టి సత్యనారాయణ, కాళ్ల తాలయ్యబాబు, అల్లు రాజు, ఈశ్వరరావు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు కూడలి వద్ద సీపీఐ నాయకుల ఆందోళన

కేజీ బీర రూ. 100



బీరకాయల ధర అమాంతంగా పెరిగింది. కేజీ రూ. 100 పలుకుతోంది. వ్యవసాయ పంపు సెట్ల కింద పరిమితంగా సాగు చేస్తున్నారు. డిమాండుకు తగ్గట్లు దిగుబడి లేకపోవడంతో ధర పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. నర్సీపట్నం మార్కెట్‌లో 15 కేజీల క్రేట్‌కు రూ. 1100 నుంచి రూ. 1200 వరకు ధర పలికింది. – న్యూస్‌టుడే, గొలుగొండ

భక్తుల రద్దీకి తగ్గట్టు ఏర్పాట్లు

రాంబిల్లి, న్యూస్‌టుడే: శివరాత్రి ఉత్సవాలకు పంచదార్ల ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. పంచదార్ల పుణ్యక్షేత్రాన్ని శనివారం ఆమె సందర్శించారు. పుణ్యధారల వద్ద, ఉమాధర్మలింగేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ఏర్పాటు చేసిన క్యూలైన్లను పరిశీలించారు. ఆలయానికి భారీగా తరలివచ్చే భక్తుల కోసం కల్పిస్తున్న సౌకర్యాలపై దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సుధారాణి, కార్యనిర్వహణాధికారి తేజ కలెక్టర్‌కు వివరించారు. వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్టు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో రెండు రోజులుగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నామని ఎంపీడీఓ జయమాధవి చెప్పారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పీడీ శచీదేవి, డివిజనల్ అభివృద్ధి అధికారి మంజులవాణి, తహసీల్దారు శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీఓ బీవీఎస్ రాజు ఉన్నారు.

పంచదార్ల ఆలయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

నిరుద్యోగులకు తీవ్ర నిరాశ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో అనకాపల్లి జిల్లాకు మొండి చేయి చూపారని సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు జి.కోటేశ్వరరావు, రాజాన దొరబాబు వేర్వేరు ప్రకటనల్లో ఆరోపించారు. ప్రజలకు ఇబ్బందికరమైన బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటుకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. ఉద్యోగ, ఉపాధి చర్యలు కనపించలేదు. అవసరమైన నిధులు కేటాయించలేదన్నారు.

భవనం పైనుంచి పడి యువకుడి మృతి

విశాఖపట్నం: ప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన ఎండాడలోని వివేకానంద్‌నగర్‌లో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఆరిలోవ ఎస్సై వరహాలనాయుడు తెలిపిన వివరాలిలా.. మధురవాడలో వాంబేకాలనీకి చెందిన కె.రాజుకుమార్ (29) రోజు మాదిరిగా ఓ భవన నిర్మాణంలో మూడు అంతస్తులపై పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో పరంజిపై వైర్లు లాగుతుండగా ఒక్కసారిగా పరంజి విరిగిపోవడంతో కిందకి పడిపోయాడు. తీవ్రగాయం కావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Doctor Driven Hyundai Verna-2016 High end diesel 82,000 KM, white, single owner good condition ✆ 9985264307, 9885035905.

2022 AL 6 Tyres Tipper 4.5 Tones Wheel Base 2820 For Sale. * Wanted 19 Seater AC Bus 2022 Model. ✆ 9391989999.

లగేజ ట్రక్కు వేలము నందు అమ్మబడును
TATA INTRA V30 PICKUP LX CLB BSVI/DIESEL/ 2023, 16,142 KM. RP: Rs.4,50,000/-
98496 36969

VEHICLES WANTED

Wanted to Buy used Mobile Crane 8/10 M.T Right Parties Contact Immmediately. Ph: 9493186846/ 9849125292.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

BUSINESS OFFER

Coffee Shop for Sale. Reputed franchise outlet-ownership transfer only (rented premises). Location: Opposite Vinayaka Temple, CBM Compound, Visakhapatnam. ✆ 79937 12165, 84660 79792.

Promote Apex Solar Business with Just 3600/- Earn Daily Good Income + Get 6000/- Worth of Digital Marketing Course Free ✆ 9133752959.

Good Running Ladies Boutique Since 15 Years on PM Palem Main Road, Vizag is for sale. Contact: 9247268246.

Mandal Distributer FMCG Like Soaps, Tooth Paste, Shampo and Many more Products with Multi Brands. Contact: 8331955755.

E-SHOPPEE అనే ఈ-కామర్స్ ఆన్‌లైన్ సైట్‌కు మండలాల వారిగా స్టాక్‌పాయింట్స్ ఇవ్వబడును, రియల్ ఎస్టేట్ ఏజంట్లను, MLM లీడర్లకు ప్రాముఖ్యత కలదు 8297809234.

FOR SALE

Good Running Women's Wear Sarees, Dresses, Matchings Shop Nr. Main Centre in Rented Premises for Sale. 7981369049.

Ladies Blouse & Dress Children Fashion Dot Pattern Cutting Software with Printer is for sale. Ph: 8985180700.

Top Running Restaurant for Sale. Near Madhurawada, Vizag beside Highway Point & Madras Coffee Shop for sale. ✆ 9908867145

ప్రముఖ రెస్టారెంట్ అమ్మకమునకు కలదు
సుజాత నగర్, పెందుర్తి, BRTS రోడ్డు నందు 2 అంతస్తులు గల ప్రముఖ రెస్టారెంట్ అమ్మకమునకు కలదు.
1వ అంతస్తు - 100 సీటింగ్ సామర్థ్యం గల డైనింగ్ హాల్ & 2వ అంతస్తు - 50 సీటింగ్ సామర్థ్యం గల బాంకెట్ హాల్ & ఎంతమందికైనా వంట చేయు సామర్థ్యం గల వంటగది మరియు ఈ ప్రాంతంలోని ప్రసిద్ధి చెందిన రెస్టారెంట్‌గా పేరు గాంచింది.
Contact Genuine Persons Only Ph : 99599 95441

HOTEL FOR SALE @ NAD JUNCTION
9885991643

BUILDING CONSTRUCTION

LRS BPS
INITIAL APPLICATION FEE ONLY Rs. 10,000/-
N. SAMPATH REDDY Licensed Civil Engineer
9989966440, 9908613579

CONTACT FOR.. BPS LRS
✆ 8885594477

TDR BUYING/SELLING (TDR Specialist)
9393991299
9391002982

శ్రీ లక్ష్మీనరసింహ కన్‌స్ట్రక్షన్స్
మధురవాడ, విశాఖపట్నం
మీ కలల ఇంటిని రాజభవనంలా నిర్మిస్తాము!
* ప్లాన్ నుండి పూర్తి హౌస్ కన్‌స్ట్రక్షన్ వరకు సంపూర్ణ సేవలు
* 2BHK / 3BHK / డూప్లెక్స్ హౌసెస్
* రెనోవేషన్ & రీమోడలింగ్ స్పెషలిస్ట్స్
* నాణ్యమైన మెటీరియల్స్ & ఆధునిక డిజైన్స్
* మీ స్థలం - మీ కల -మా కట్టడం.
* ఫ్రీ సైట్ విజిట్ & ఉచిత అంచనా
* "నమ్మకం మా బలం - నాణ్యత మా గుర్తింపు"
* "సమయానికి పూర్తి - శాశ్వతమైన నిర్మాణం"
6399661166

Sahitya Group an ISO Certified Com. ఇండివిడ్యువల్ హౌసెస్, అపార్ట్‌మెంట్స్ మెటీరియల్‌తో 1500/- per Sft. ✆ 9346843006.

WATER PROOFING

వన్‌టైమ్ ట్రీట్‌మెంట్ - లైఫ్‌టైమ్ సెటిల్‌మెంట్: అన్ని రకాల స్లాబ్‌లు, బాత్‌రూమ్స్, వాటర్ ట్యాంకులు, రెయిన్ వాటర్ లీకులు లైఫ్‌టైమ్ గ్యారంటీ కావాలంటే 33 సం॥ల అనుభవం గల మా సంఘమిత్ర బిల్డింగ్ డాక్టరు దగ్గర ఉన్న స్పెషల్ కెమికల్ ఫార్ములాతో ట్రీట్‌మెంట్ చేయించుకోండి ✆ 9393900900.

EDUCATION

TUITIONS

BE, B.Tech, Polytechnic, Inter, EAMCET, ECET, ICSE, CBSE (4th-12th) Spoken English, Hindi, C, Java, Python, Tally, SAP. 9347046459.

COACHING CENTRES

SAINIK SCHOOL ENTRANCE COACHING
LONG TERM 2026-27
We got 25 Seats in Aissee 2025
HOSTEL FACILITY AVAILABLE
RAO'S SAINIK ACADEMY DWARAKANAGAR, VISAKHAPATNAM-16
9059131444

HOME TUITIONS

IIT- JEE Maths Home Tui/Tui (Exp. 15 yrs.) 6th- 10th, Inter +1, +2, Engg. (Maths) (On/Off Line Avl.) by M.Sc. Gold Medalist. ✆ 7989090341.

FINANCIAL SERVICES

We do Personal Loans Govt & Central Emp. etc., Non Eligibility Cases & Cibil Defaulters, Min 650 must be. ✆ 7770009730

We do Personal Loans Govt. & Central EMP etc.. Non Eligibility Cases & Cibil Defaulters, Min 650 Must be Cont: 7770009730.

Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు EMI వాయిదా పద్ధతిలో పర్సనల్ ఫైనాన్స్, అన్నితరగతుల వారికి స్థిరాస్తులపై ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 73862 01191.

SB లోన్స్‌లో Govt. Rtd. ఎంప్లాయిస్‌కి 2 రో॥ పర్సనల్ లోన్స్, వ్యాపారస్తులకు ముద్ర లోన్స్ హౌసింగ్ మార్ట్‌గేజ్ లోన్స్‌కొరకు. ✆ 7780172539, 7207410495

హోమ్/సైట్/ఫ్లాట్ కొనుగోలు లేదా మార్ట్‌గేజ్ లోన్స్, డాక్టర్స్+ ఎక్విప్‌మెంట్ లోన్స్, కమర్షియల్ / ఇండస్ట్రియల్ / స్కూల్ / బిల్డర్స్ / కాంట్రాక్టర్లకు వర్కింగ్ క్యాపిటల్ / ప్రాజెక్ట్ లోన్స్, హోల్‌సేల్ / రిటైలర్స్‌కు OD/టర్మ్ లోన్స్, సిబిల్/ ITRS వున్న, లేకున్నా ✆ 9494835691.

FOOD

రాజుల రుచికరమైన భోజనం: హాస్టల్స్, బ్యాచిలర్స్‌కు, ఓల్డేజ్ హోమ్స్‌కు (VEG / NON VEG) ఆర్డరుపై తయారు చేయబడును. ఫోన్: 6302297538

HEALTH & CARE

General Surgery, ENT, General Medicine, Depts. on Lease with Full Staff & Infrastructure. Low Budget. 100 Bed Running Hospital, Visakhaptnam. Call: 8919251313.

PILES

పైల్స్, భగందరం, ఫిషర్ స్పెషలిస్ట్ : Dr. Prem Kumar, Mrs. Deepti వైజాగ్ : సింగ్ హోటల్ జంక్షన్, జడ్జికోర్ట్ దగ్గర & గాజువాక: శ్రీహరిపురం చర్చ్ డౌన్. ✆ 8309200608, 9866070593.

HOME NEEDS

PEST CONTROL

RK Pest Control. Spl in Cockroaches, White Ants, Mosquitoes, Fogging & Wood Borers. Full Guarantee. ✆ 9989299267, 9989092567.

INDUSTRY

INDUSTRIAL SHED

పెందుర్తి MSME ఇండస్ట్రియల్‌పార్క్‌లో అద్దెకు షెడ్ కలదు. సైజు (65x150) సంప్ర॥ 9848294957, 9494126429.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, Patchikura Prasanna Lakshmi (Old Name) D/O Patchikura Showri Babu, D.NO. 21-212, Chinna Gadili, Opp Visakha dairy, Visakhapatnam, Andhra Pradesh-530040. After marriage I have changed my name as Pinninti Prasannalakshmi (New Name). Hereafter my name is known as Pinninti Prasannalakshmi (New Name) for all purposes.

PEOPLE CARE

OLD AGE HOME

Vizag Oldage Home: Nutritious Food, 24 Hrs. Medical Care, Homely Atmosphere. Cont: 9866134357, 9666347885.

గోల్డేజ్ హాస్పిటల్
EX.ఆర్మీ డాక్టర్లచే 1979నుండి
100 Luxury Rooms
Sea, Hill & Forest View
RUSHIKONDA & MADHURAWADA
9248445590/91

శ్రీవైష్ణవి రిటైర్మెంట్ హోమ్స్, హాస్పిటల్, హోమ్ నర్సింగ్, బేబీకేర్, ఫిజియోథెరపీ, A/C, NonA/C @MVP/ సీతమ్మధార/ విశాలాక్షినగర్/ P.M.పాలెం. నరసింహారెడ్డి: 9676000633

శ్రీనిజ ఓల్డేజ్ హోమ్: వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసీ రూములతో రిటైర్‌మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు. రామటాకీస్. PG for Ladies also ఫోన్:8919106992, 9059595022

అక్కయ్యపాలెం ఆబీద్‌నగర్‌లో మదర్ & ఫాదర్ రిటైర్మెంట్ హోమ్ ఆధునికవసతులతో డాక్టర్ & నర్సింగ్ పర్యవేక్షణలో వృద్ధులు & పేషెంట్లకు సేవలు 7794948777.

సీనియర్ సిటిజన్స్‌హోమ్ ఆహ్లాదకర వాతావరణం 24 గం॥ వైద్య సదుపాయం మీ ఇంటి వద్దకే సేవలు. మాధవధార. 8886020606, 9704713010.

REAL ESTATE

GENERAL

SALE / DEVELOPMENT
90 Acres for sale Every 40 days 16 lakhs income Near NARSIPATNAM
18 acres Development PYDIBHIMAVAREM SRIKAKULAM
✆ 9052763832

గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, తెల్లాపూర్ & మోకిలా, తుక్కుగూడ పరిసరాలలో ప్లాట్స్ అమ్మదలచిన కొనదలచిన సంప్రదించండి: 9963077477.

వేపగుంట దరి లక్ష్మీపురం మరియు రాంపురంలో ఇల్లులు & ఇండ్ల స్థలములు అమ్మకమునకు కలవు. 9160857550.

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర:9399955545.

కొత్తపల్లి-బుచ్చియ్యపేట రింగ్‌రోడ్ (మెయిన్‌రోడ్) 45x45 తూర్పుఫేసింగ్ NH-16 కి 2KM దూరంలో షాపులు వున్న ఖాళీస్థలం అమ్మకం. ✆ 9492988641.

FLAT FOR SALE

AKKAYYAPALEM

2 BHK 1050 Sft 3 Connecting Balconies at Akkayyaplem Main Rd, Comm. Building New Lift & Spacious Car Parking. 9848455833.

1350 Sft. Fully Furnished 3BHK 5 Yrs Old 4th Flr with Car parking immediate Sale @ Akkayyapalem. 9346842819, 9246646518.

2BHK 900sft W/F, 4th Flr Flat with Fully Furnished Lift, Car Park, CC TV. @ Lalithanagar, Akkayyapalem. ✆ 9346301188

One BHK - 655 Sft. Flat No: 303 of 2003 Year at Srinivasa Nagar, Near Old Sangam Office Adjacent to GVMC Kalyana Mandapam is for sale. Contact: 8985180700.

Akkayypalem, 3BHK Flat for sale, 1515 Sft, UDS 51.20 Sq.yds North facing 3rd Floor, Vivas Grand. Ct: 7675846295.

1670 Sft, 3 BHK, S/F, 10 Yrs Old & 1470 Sft, 3 BHK, W/F at Akkayyapalem NGOs Colony, Pls Direct Buyers only. ✆ 8309950167.

New Delux Flat 3 BHK 1850 Sft. W/F 4th floor, Fully Furnished Opp. Sitaram Motors, TSN Colony, Dondaparty ✆ 8309594174.

AUTONAGAR

1000 Sft East & West facing Flat for sale at Mindi Village, Nr. BHPV Vijayadurga Colony. Flat cost 33 Laks. Ph: 9951316250.

ANAKAPALLI

2&3 BHK Dlx. 100 Ft Rd, Face with Carpark, Lift, Gen, @ Ring Road Nr. Railway Station, Anakapalli work in Progress. 7382357333.

2 & 3 BHK Deluxe Flats, Car Parking, Lift, Generator @New Colony, S.R. Hotel Backside Anakapalli Booking 9885657999.

BEACH ROAD

In Official Colony 3BHK Flat Resale, 1490Sft. Semi furnished Marble Floored 3sides open 4th Flr. with Pujaroom, Sea view, CC Camera, Security, Lift&Parking. 9051573038.

FLATS FOR SALE
SUPER PREMIUM LUXURY 3 BHK Flats (2500 Sq Ft) with Premium Italian Marble, Luxury Kohler Fittings & Complete Luxury Interiors & Home Automation and Beach View at DASPALLA HILLS.
✆ 6302382058

BHOGAPURAM

2BHK/3BHK New Upcoming Flats, Plots For Sale near Bogapuram International Airport. Call/WhatsApp: 9550444850

DWARAKANAGAR

New 950 sft 2bhk EF 3bhk 1250 WF 700 sft 1bhk EF with car, lift Gen etc at Madhuranagar DWK. ✆ 9246622644, 9063703383

Gurudwar Nr. Santhipuram Group House 2 BHK Flat Sale. 900 Sft, East facing only Bike Parking. ✆ 9989322218.

GAJUWAKA

1015 Sft 2BHK Flat for sale near Jug Junction Srinagar, Gajuwaka, Visakhapatnam. Contact: 9848298133, 9849797792.

కూర్మన్నపాలెం,MVV పార్క్, గేటెడ్ కమ్యూనిటీ E/F 2 BHK 895SFT, 8thఫ్లోర్, Dబ్లాక్, ఫ్లాట్ 814, టూవీలర్ పార్కింగ్2, 30L అమ్మకం. 7075553377

JAGADAMBA

Dabagardens 1025 Sft 2BHK 20yrs Old North Facing Flat For Sale. RK Towers beside Ramalayam behind BSNL. ✆ 9866677717.

3BHK Flats For Sale in Dabagardens Behind Chennai Shopping Mall. Possession by May 2026. Contact: 9440190093.

2BHK Flats for Sale 830 Sft. E/F Lift, 2 Wheeler Parking, Car Parking, AVN College Road, VSP. Group House N/F 900 Sft. 2 Wheel at Town Hall Road, Vizag. Cont.: 7901481815.

KOMMADI

FLATS FOR SALE
FLATS FOR SALE WEST FACING HARE KRISHNA HOMES 2BHK AND 3BHK @PARADESIPALEM VISAKHAPATNAM
CONT: 7382836588 7396583399

KURMANNAPALEM

3 BHK 1223 Sft 3 Yrs Old S/W Facing with Cupboards, Lift, Car Parking, Vadlapudi, Near Sivalayam, VEPZ Road. 9949701827.

2nd Sale 1220 Sft. 3BHK Semi Furnished Flat for Immediate Sale Opp. to Kurmannapalem Radio Station (Behind HP PetrolBunk) Car Park Available. 7013388590/ 9038985646

MADHURAWADA

3-BHK Flat For Re-Sale, South Facing, 2355 Sft, UDS 70 Sq.Yards, 2nd Floor, On PM-Palem Main Road. Call: 8800771193

3BHK 1580 Sft. E/F & 2BHK 1220 Sft. W/F Flats Sale 60Ft Road, Nr. 100Ft Road Opp. SBI Sai Priya Layout. ✆ 9966671599.

1980 Sft E/F 3 BHK, One Flat per Floor Superior Quality @Madhurawada, Possession Jul 2026, Sri Constructions. 9177448893.

Shriram Panorama Hills 2 & 3 Bhk flats brand new 1300 to 2100 sft E/N/W/S facings call to Agent: 8500349494

NEW FLATS FOR SALE
MIDHILAPURI VUDA COLONY MADHURAWADA
3BHK - 1400 Sq.Ft. - EAST FACE
3BHK - 1400 Sq.Ft. - SOUTH FACE
READY TO OCCUPY
NO GST - OC ISSUED BY GVMC
BULK WATER SUPPLY RECEIVED
LAST FEW FLATS AT BEST PRICE
8822882828, 7075425471

3BHK 1500 Sft. Flat for Sale @ Ayodhyanagar Near Opp. Sakshi Press Madhurawada, 1KM from IT SEZ, 3rd Floor (Level 4) Front Side North Facing, Rs. 4100 Per Sft. Ph.: 9441606666.

Ready to Occupy 3BHK 1700 Sft. Premium Flats. No GST. SBI Colony, PM Palem, Madhurawada. Contact: 9866595659.

Rs.3999/- Per Sft. New 3BHK 1800 Sft North Facing, No GST, Last 2 Flats Only, Nr. Saipriya Layout, P.M.Palam. ✆ 9848111520.

Madhurawada 1800 Sft, 50 Sq.Y UDS 3BHK, Carparking, Lift, Modular Kitchen, Chimney opp:D-mart ABC Nest Apts ✆ 9704629001.

2 BHK 3 BHK Gated Community Flats @ PM Palem Company Price - 5500/- Offer Price 4599/- Contact: 9912172672, 8978126373.

Ready to Occupy 1750+80 Sft. 3BHK Flat E/F with Cupboards & Ceiling Complete Midhilapuri Colony. 9492959596, 9618427958.

1100 Sft. 2 BHK Flat Sale, East Facing, Car Parking. Amrutha Arcades, Nr. Car Shed, P.M. Palem. No Brokers. ✆ 9966779784.

2 BHK East facing Flat 955 Sft. 1st Floor 40 Lacks Bakkannapalem / PM Palem Madhurawada. Price Negotiable. ✆ 9949453388.

FLAT FOR SALE
3BHK 2000 Sft
5th Floor Ready to Occupy, Very Nr. to Highway Road
@ MADHURAWADA
Srivalli Nagar Behind GVMC Zonal Office (Cost 75 Lakhs)
Only 1Flat Available
PH: 8985079692

మధురవాడ చంద్రపాలెం హైవేకిఆనుకొని GSలైబర్టీ హాస్పిటల్ పక్కన దీక్షిత ఎన్‌క్లేవ్ (13Y Old) 1200sftలో 4 Flats అమ్మకానికి 9963062763

MVP COLONY

Pedawaltair 3 BHK 1490 Sft. 4 BHK 3000 Sft. Nr. Visakha Eye Hospital and MVP Colony 3 BHK 1295 Sft. Flats for Sale. No GST, Ready to Occupy @ MVP Colony, Sector-1. ✆ 9888859333.

Ready to Occupy. New 3 Bed Room, 1600 Sft., N/F Flats for sale @ Lawsons Bay Colony, Vizag. ✆ 9949292699

Buy/ Sell MVP Group House & Ground Floor, 800 Sft. 2BHK UDS-32 Bike Park 42L, 40 Ft. Road, Harati Realty. ✆ 9849591959.

Peda Waltair, Visakha Eye Hospital Opposite flat for sale 3 BHK, N/F, 2 floor 1450 Sft. 12 Years old ✆ 9542162799.

FLAT FOR SALE
EAST POINT COLONY
4100Sft 4BHK DUPLEX FLAT
3 Car Parkings
9849279035

MVP ఉషోదయ జంక్షన్ 3BHK 1400 sft NE/F 1st Floor కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 6Yrs Old, కప్‌బోర్డ్స్. ఫోన్: 8885555513

MADDILAPALEM

2 Bed Room flat Near Krishna College (Under Construction) 800 Sft. Flat for Sale Contact: 9989143245.

MURALINAGAR

Ground Floor flat for sale Reddy kanchara palem beside arch Phone: +91 88978 52955, 8555966679

3BHK, 2210 sft- East Facing F/10 2400 sft- West Facing F/3 & 4 Flats for Sale @ Hema Abodes Pvt Ltd, Birla Junction, Muralinagar, VSP. Ph: 9885553333, 7036553333

NAD

New 2 B.H.k flat for sale at Madhavadhara near East park E\F, car parkg & lift availble. ✆ 9866321992

Ready to Occupy Kothapalem (Narava Rd) Nr. Gopalapatnam 2BHK 1050+60 Sft Carpark, E,W,N & S Facings Flats @36 L. ✆ 7013286265.

3BHK- 1330 S.Ft. @ Vasavi Paradise Apartments, near NAD Junction, Visakhapatnam-9. Cont: 8333969990, 9440306333

3Bhk 1800 sft flat E/f. 2Bhk 865sft S/f 2Bhk 820sft N/f 5th floor for sale @ 4500 per sft at Vimanagar. ✆ 9446139989

810 Sft, 2 BHK, East face, Grnd Flr, 9Yrs, 31 Sqyds UDS, 10Ft Rd, Bikepark @ Karasa, NAD @ 28L Fix, Loan avail. 9246665299.

గోపాలపట్నం దగ్గర ఆదర్శనగర్‌లో గ్రూప్‌హౌస్‌లో 990 & 1100 Sft. N/F 2BHK ఫ్లాట్స్ అమ్మకం. ✆ 9912682080, 9959854426.

PENDURTHI

పెందుర్తి చిన్నముషిడివాడలో S/F 800SFT 26L, W/F 1080SFT 32L, S/F 930SFT 30L & E/F 1280SFT 38L 2BHK సెకండ్స్ ఫ్లాట్స్‌అమ్మకము. ✆ 7075553377

RAMNAGAR

Luxury Villa 5 BHK, 3000 Sft UDS 125 Sqyards Ramnagar, 16 Years Old. Cost 3.3 Cr. Cont: 7036209907.

2BHK 900 SFt. E/F Flat Urget Sale @ Prime Locality Near Shalem Church. Nr. Seven Hills Hospital @ Ramnagar ✆ 7036742012.

RUSHIKONDA

1913 sq.ft, 13th Floor, West Facing, 3BHK & 2BHK 16th Floor, Celebrity SE Tower, Shriram Panorama. Ph: 9182630911

3 BHK (2625 S.Ft.) Flats Sale, Opp to Hotel Radisson Blue, East Facing Flats. ✆ 80740 05775.

RAMATALKIES

3bhk, Flat for sale 1300sft. 14yrs old, North facing, uds 51 sq.yds, near ramatakies, saibaba temple road. ✆ 9247499184

SIRIPURAM

New Project 3BHK 2195 Sft, 2225 Sft N/F&E/F & GF Commercial Floor with 2Carparking beside green Park Hotel ✆ 8309594174

Deluxe Flat 3 BHK 3100 Sft. N/F 2nd floor 2 Car parking Opp. Waltair Club Facorlayout at Siripuram ✆ 8309594174.

SANKARAMATHAM

వైజాగ్, మధురవాడలో 1370, E/F, 100 Sft కార్ పార్క్, ఇంటీరియర్‌తో uds 56.5 గ, 9 సం old, 15 రోజుల్లో Reg. చేసుకుంటే రూ.99 లక్షలకే! ✆ 7981768246

SEETHAMMADHARA

2760 Sft. 4BHK 3rd Floor Fully Furnished Flat with 111 S.Yds. UDS at Seethammadhara North Extn. Ph.: 9849576519/ 9848327027.

2700Sft- 3200Sft. High Standard Specifications 3BHK/ 3WR attached with 2Car Parkings. Readymove good location. 9347997276

FLATS FOR SALE
SEETHAMMADHARA DOCTORS COLONY
3 BHK DELUXE
EAST SIDE ROAD
Road side balconies
South Facing Fully Ventilated Premium Flats
✆ 9912247666 7386857246

2023 Model 1311 Sft. South facing, Car parking, Lift, Furnished OxygenTower backGate. Seethammadara for Sale. ✆ 9440457716

2BHK Flat Sale. 840 Sft. UDS 44.4 (Sq.Ys.), F-4, Ground Flr., Carpark. Aradhana Appts. BLS Layout, Loan available. ✆ 9052130778.

2 BHK 1100 Sft. 4th Floor, South Facing, Car Parking, UDS 33 Sq. 60 Ft. Road, K.R.M. Colony 15 Yrs, 55 Lakhs. ✆ 9885865719.

Duplex 3 BHK 1700 Sft, N/F with Interiors, 14 Yrs Old @Balaji Residency, Seethammadhara, VSKP. Cont: 9989102403.

25 Years Old 3 B/R Flat W/F Full Cupboards & New 3 B/R Flat E/F 2700 SFT @Seethammadhara. ✆ 9866770099.

2BHK Flat, First Floor, East Facing, Guru Charan Aprt, Nr. Alluri Seetaramaraju Statue, Seetammadara. ✆ 93929 44383

FLAT FOR SALE
1500 Sft. 3 BHK, South Facing, 12 Years Old, with Wood Work, 2nd FLOOR, Doctor's Colony, Seethammadhara, Direct Parties Only @ 1.14 Cr Negotiable
Cont: 99661 95222 81421 95222

SUJATHANAGAR

FLATS FOR SALE
3BHK -1690 Sft
EAST FACING
East Side Road-40'
North Side Road-30'
North East Corner Flat
7893249844

Ready to Occupy, 2B/R, 1000 Sft. East, West facing, RERA Appd. #SreeSaiMangal Enclave, Teachers Layout, Sujathanagar. 8886868053

3BHK 1904 Sft. N/F UDS 60 Sq.Yards 5 Flrs Teachers Layout 100 Mts from New 80 Ft. Rd. 1.5KM from Sujathanagar BRTS. Cont.: 6360956391, 8886343849.

Continued on Page No's 16 & 17

STARTS 51 LAKHS STUDIO FLATS READY TO OCCUPY
1BHK, 2BHK & 3BHK 572, 938,1463 sft
MODERN & HIGH STANDARDS, AMENITIES
INVEST EARN START Today | RENTAL INCOME Tie up/MNC Clients | SHOPS, OFFICES ATTACH TOILETS, CIELING WITH LIGHTS FANTASTIC GLASS CHAMBERS
PREMIUM COMMERCIAL SPACE
983, 1027, 1114, 1222, 1391 SFT
DESIGNED WITH: Reception, Spacious Workstations, MD Rooms, Meeting Hall ,Pantry, Attach Toilet, Car Parking
2 GLASS LIFTS, WALLS & CORRIDORS
WELL DESIGNED WITH HIGH-CLASS ITALIAN TILES
ASN CITY CENTRE
1ST LANE DWARAKANAGAR,VIZAG
9398016747/ 9348802456/ 8106082982



(c) eenadu

EENADU Classifieds

FLAT FOR SALE

SUJATHANAGAR

2 BHK Flat 1060 sft, with 80 sft car park 100 mtrs from Highway, Sujatha Nagar 4th flr, S/F. Ph: 9949003740

3 BHK, 1800 Sft, East Facing, 3rd Floor, 3Years Old, Furnished, Teacher Layout, Sujathanagar. ✆ 8328305699.

Sujathanagar New Luxury flats 3BHK E/F 1900 Sft. 30 Ft. Road 300 Mtrs. from Main Road Ready to move. Loan. 9908587901.

SHEELANAGAR

2 BHK North, 1025 Sft, UD-44 Sqyd, 17 Years Old, Corner Flat 5th Floor Renovated Seelanagar. ✆ 9030036857, 9652236857.

2BHK 1025 Sft, North Facing Gated Community at Navya Nulife Apartment, Sheelanagar for sale. ✆ 7989983152.

YENDADA

2BHK Flat for Sale. W/F 1010 S.Ft, Car parking 9Yrs Old. 40 Sq.y UDS. MVV Builders, Prime Location NH Road Near By @ 45L. ✆ 98662 43026

3BHK New N/F with Pooja Room 1625 Sft. Canara Bank Backside, Nr. Sky Park, Yendada. No Brokers Pls. 7993861365/ 9866546660.

KP Icon Yendada Vizag 4A, 4B (3rd Flr) Front Elevation Area 6175 Sq.Ft. Beside MK1 100 Feet Road Face R. Occupy. 9849794088

MK ONE
@ YENDADA
FLATS FOR SALE
MK-ONE High-Rise
25 FLOORS
APARTMENT
Gated Communiity
2350, 2580, 3030, 3510 Sft Available
733 733 9997

MK One Seaview Luxury Flat 2350 Sft. 14th Floor West Facing Flat for Sale at Yendada, VSP. ✆ 8074879185, 7093508848.

Owner Flat 4th Floor, N/F 3 BHK 1750 Sft with Sea View, Near Silver Oaks International School, Yendada. Serious Parties Cont: 8886514995, Timings 9AM to 1PM, 6PM to 8PM

Yendada, Canara Bank backside: W/F, 2 BHK (1000 S.Ft.) flat & Bhogapuram Highway E/F, 200 yards plot. ✆ 99499 01986.

GENERAL

858 Sft. Gr. floor 2 BHK S/F Matrusri Apartment Fully furnished & Car Parking, Near Sreekanya Theater, VSP. ✆ 8886734632.

2BHK Flat 850 Sq.Ft with Carparking 1st Flr Hari Apartment J.R. Nagar Old Venkojipalem Road No-2. 8179850851, 9866508963.

ఫ్లాట్ అమ్మకం
విశాఖపట్నం, కూర్మన్నపాలెం నందు "పవన్ హైట్స్"లో గ్రౌండ్ ఫ్లోర్ నందు 1144 చ॥అ॥లు గల ఫ్లాట్ నెం. జి.ఎఫ్-1 వేలము నందు రూ. 42,03,000/- కనీసపు ధరగా నిర్ణయించి అమ్మబడును
98496 36969

వైజాగ్ సీతమ్మధార B.S. లేఅవుట్ వేణురాయల్ అపార్ట్‌మెంట్ 2BHK 1000SFT 3ఫ్లోర్ విత్ కబోర్డ్స్ AC, ఫ్యాన్, కార్ పార్కింగ్‌ది అమ్మకము. 7799663999

అల్లిపురంలో, న్యూ 2BHK (800 S.Ft) ఫ్లాట్ అమ్మకం, తూర్పు ఫేసింగ్, 4 కబోర్డ్స్, లిఫ్ట్. ✆ 93813 74744.

FLATS FOR SALE
4 BHK East Face FLATS (3800 Sft) - 2 NO's
Ready to Occupy in 6 Months.
VAISAKHI SAILEELA ENCLAVE
Seethammadhara, VSP.
and
3 BHK North & South Facing FLATS (1700 Sft) - 3 NO's
Ready to Occupy in
VAISAKHI EKASILA,
CBM Compound, VSP.
✆ 9959 111 223

2,3 BHK, VZM జమ్మునారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్) 950, 1300 sftలు వరుసగా 25, 29 Lks N,S/F కార్‌పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 100% వాస్తు రెడీ టు ఆక్యుపే C: 7032505552.

HOUSE FOR SALE

BHEEMILI

ఇండిపెండెంట్ ఇల్లు 55 చ॥గ॥లలో భీమిలి రోడ్డుకు ఆనుకుని క్రింద షాపులతో సంతకు వెళ్ళేదారిలో ఉన్న రెండవ ఇల్లు అమ్మబడును. 9704653890.

BHOGAPURAM

World class Villas with Lift provision Starting @ 1.5 Cr. 100% Vasthu Nr. Bhogapuram Airport and Beach. ✆ 8919342351.

GAJUWAKA

Gajuwaka 315 Sq.Yds. Site, G+3 Bldg, @ Sree Kanya Theatre 2nd Lane Rightside 10th House for Sale. ✆ 9704012866, 7760232232.

3 Floors, 6 Portions in 200 Sq.Yds. E/F Street No.:4 LV Nagar, Drivers Colony, Old GWK. Rental 50K getting. 9704619817.

గాజువాక పంతులుగారిమేడ వద్ద 205 గ॥ నార్త్ ఫేసింగ్ ఇల్లు అమ్మకం కలదు. 8790698889.

MADHURAWADA

Madhurawada Nr. NH-5, 233 Yard Individual House (PM Palem Last Bus Stop 111 Yard) House for Sale. ✆ 8179369758.

MVP COLONY

160 Sq.yds. 3 Floor Building for Sale at Shivajipalem, Nr. 6 Water Taps Jn., Per Monthly Rent: 50,000/- ✆ 7569411138.

Visakhapatnam, MVP Colony 189 sq.yds 1,65,000 per sq.y, S/W corner 3flrs Bldng, 1Lakh Rent(p.m), No brokers.9666968544, 8978887569

MURALINAGAR

Muralinagar Nr. N.R. Function Hall 267 Sq.yds (40x60) 3Floors Individual N/F House for sale. ✆ 9849616474, 8688380054.

300 Sq.yds Individual House G+1 South West Facing, Car Parking @ Muralinagar, Nr. Ramalayam. ✆ 9704012866, 7760232232.

N A D

గోపాలపట్నం, చంద్రనగర్‌లో 128 గ॥ ఇల్లు అమ్మబడును (42L), 850 Sft, 2BHK Flat 30 లక్షలు. సెల్. 7731895046.

PENDURTHI

Pendurti-Juthada G+1 N/F 140 SYds & Duplex Houses W/F, W/S corner, 85 SqYd Houses for Sale. Loans avail. 9440165171, 9398796679

160 S.Yds. East Facing & 123 S.Yds. W/F Houses for Sale at Pendurthi. Ready to Occupy. Loan arranged. Cont.: 8639031133.

Chinnamusidiwada VUDA Ind House for Sale 167 Sqyds East Facing RCC Slab House, VUDA Colony. ✆ 8328305699.

G+1 133 Sq.Yds East Facing Cellar+1st Floor New Construction @Rampuram Vepagunta to Pinagadi Road. ✆ 7702639416.

120 గ॥లలో E/N & N/F లో G+1 ఇల్లు -2 అమ్మకం. పెందుర్తి మెయిన్‌రోడ్ నుండి 700 మీటర్ల దూరం (అఖిలేశ్వరి హాస్పటల్ డౌన్) Ph.:8096206939.

డూప్లెక్స్ హౌస్ N/F 100 గ॥ల్లో పెందుర్తి దగ్గర రాజయ్యపేటలో 6 Lane హైవేకి అతి దగ్గర్లో (200 మీటర్ల దూరం) 8096206939, 9603053573.

SEETHAMMADHARA

359 Sq.yds. E/F 3 Floors Building for Sale at Seethammadhara, ASR Nagar, Genuine Buyers only. ✆ 9989441234, 9246676722.

SEETHAMMADHARA
500 SQ.YDS
EXTENT OF SITE
WITH BUILDING
FOR SALE IN
PRIME LOCATION.
✆ 9347997276

NEW BUILDING S+5
FOR SALE
Newly Constructed High Profile Building Stilt +5 floors with occupancy certificate suitable for Mixed use is for SALE or Lease in seethammadhaara contact:
9704646789

233 Sqyds North Facing 7 Bed Rooms, 4 Bath Rooms Independent 2 Stored House at Seethammadhara. Cont: 7207134455.

SUJATHANAGAR

వైజాగ్ వేపగుంటదరి చీమలపల్లినందు 267 చ॥గ॥ N/Fతో నిర్మించిన డాబా ఇల్లు కరెంటు, GVMC వాటర్, కార్ పార్కింగ్ సదుపాయంతో. 8500268133.

సుజాతనగర్ BRTS రోడ్డుకి దగ్గర్లో 267 గ॥ బిల్డింగ్ (MIG-327) & సుజాతనగర్ 80 ఫీట్‌రోడ్ 167 గ॥ N/F 3 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకం. రెడీ టూ ఆక్యుపై. ✆ 9703124666.

చిన్నముషిడివాడ BRTS నుంచి 2 kmలో వుడా కాలనీ శివాలయం దగ్గరలో 60'ft రోడ్స్‌తో W/F 180 చ॥గ॥ (27x60 సైజ్) 6 Yrs. Old with కబోర్డ్స్ & ఫుల్లీ ఫర్నిష్డ్, గ్రౌండ్‌ఫ్లోర్ 2 BHK బిల్డర్ హౌస్‌సేల్‌కి కలదు. లోన్‌సదుపాయం కలదు. ప్రైస్: 74 లక్షలు ✆ 8074650969, 7095402265.

చిన్నముషిడివాడ BRTS నుంచి 800 మీ॥లో క్రాంతినగర్‌లో 40' ft న్యూ BT రోడ్స్‌తో N/F ఫేసింగ్ వుడా 311 చ॥గ॥లో G+2లో న్యూప్రీమియం లగ్జరీవిల్లాతో ఇటలీయన్ మార్బుల్ & ప్రీమియం లిఫ్ట్ ఫెసిలిటీతో 6 B/R & హోమ్‌థియేటర్ & ఆఫీస్ రూమ్ & టెర్రస్ గార్డెన్‌తో ఫుల్లీ ఫర్నిష్డ్ హౌస్ సేల్‌కి కలదు ప్రైస్ 3.8 cr ✆ 8074650969, 7095402265.

SIMHACHALAM

2 BHK, 110 Sqyds, Duplex House, South Facing 10yrs Old, GaneshNagar, Old Gosala, Prahalthapuram. ✆ 8328305699.

GENERAL

284 Sq.Yds (32X80), 9-7-23 Sivajipalem East Facing 30 Feet Road, 1,20,000/- Sq.Yds No Mediator's Contact: 9493596458.

For Sale Dasapalla hills, Duplex N/F on 426 sq.y Exclusive private access property, suitable for Bunglow, Boutiqu, residency. ✆ 7674838202

వేపగుంటదరి లక్ష్మీపురంలో E/N/F 120, 135 చ॥గ॥లో ఇండివిద్యువల్ ఇల్లులు అమ్మబడును. బ్యాంక్ లోన్ సౌకర్యం & స్థలంలు అమ్మకం. 8143142265.

పెందుర్తి జంక్షన్‌కి 1KM లో N/F 160 చ॥గ॥ వుడా 40' రోడ్డులో సెల్లార్+ ఇల్లు కట్టించి ఇవ్వబడును. ధర 80 లక్షలు. 8341695222.

LAND FOR SALE

ANANDAPURAM

ఆనందపురం పూలమార్కెట్‌జం॥కు 4.5KM దూ॥ గ్రావెల్‌రోడ్డులో 6నుండి 10సెంట్లు భూమిఅమ్మకం. సెంటుధర 3.75 లక్షలు. 9866623569, 9985684795.

ANAKAPALLI

Land for Sale 48 Cents. Location Anakapalli Opp: Petrol Bunk near by Panjab Dhaba. Site visit serious Buyers only. Contact: 9949468456.

KOTHAVALASA

4 ఎకరాల 40 సెంట్లు భూమి కొత్తవలస- విజయనగరం మధ్యలో అలమండ దగ్గర రోడ్డుకి ఆనుకొని ఉన్న భూమి అమ్మకం. ఫోన్ : 8331991683.

NARSIPATNAM

Narsipatnam (A.P) 100 Acre Teak Plantation with 50000 fully grown Trees for outright Sale/ Development/ Marketing partnership. Only Financially sound parties Contact: 8099999007

SABBAVARAM

1 acre land, 5 kms from Google campus Turluwada, 300 sqy VUDA approved plot in SVL Nagar, Sabbavaram. Call: 9845356733

VZM ROAD

మామిడితోట మరియు జీడితోట మొత్తం ల్యాండ్ 18 ఎకరాలు దత్తివిలేజ్‌కి 1km దూరంలో ఉంది దత్తిరాజేరు మండలం, విజయనగరం జిల్లా ✆ 8877464748

GENERAL

LAND FOR SALE
2 ACRES LAND FOR SALE in
Vizianagaram Near Lakidam Junction
Contact Owners Only
8341884889
8555949005

Commercial Land for Sale. Opp. Vijayawada Airport Adjacent to NH-16. 93.5 Cents Land Interested Parties. ✆ 9908721049.

Commercial Flats with Monthly Rentals Each 1000sft in Boyapalem & 1Acre Land for Sale @ Tarluvada. ✆ 9800729555

పూసపాటిరేగ 'మం' గోవిందపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

ANANDAPURAM

New Gated Community Venture, Spot Reg., Loan Avail., E, N Available. Ready for Constr. Nr. NH. ✆ 8885506899/ 8688926789.

Sri Lok Valley @Tarluvada near Google Data Center Premium Plots E/F, W/F 200, 333, 400 Sq.Yds with Bank Loan. ✆ 8309646918.

180, 200, 200, 309, 1100 Sq.yds East, West, South Vuda 13 Laks Onwards at Anandapuram. ✆ 9652979374.

ANAKAPALLI

Highway Facing 24 cents 15 Cents near Anakapalli & 4 Acrs. Sabbavaram. Contact: 8341216717.

BEACH ROAD

760SqY, N/F, 40'Rd.Face, Layout SqYd 35K, 500 Mtrs from Beach Rd. RERA & VUDA, Bank Loan 22K 1 Sqyd. at INS Kalinga. 7989080994

BHEEMILI

Excellent VUDA approved 334 Sqyds N/F Ready to Construct Plot near Bank Colony Bheemili is for Sale. Cont: 7330838776.

PLOTS FOR SALE
* 888.88 Sq.yds
2 Plots South facing
(VUDA Approved layout)
* 444.44 Sq.yds
North facing
(LRS Applied Plots)
@ INS KALINGA, BHEEMILI
98488 77544, 91606 78799

Nagarapalem 3800 Sq.Yds 30 & 10 Ft. Road Entrance 400 Mts. to Beach Road to Boyapalem. ✆ 9704012866, 7760232232.

Dorathota Road Facing Layout 280 SYd's West Facing, 200 SYd's Bheemili Plots for Sale. Contact ✆ 9989458845.

Bheemili- Dhorathota VUDA Approved 600 Sq South East Corner, 289 Sq. North West Corner, 289 Sq. W/F Plots for Sale. No Mediators, Only Direct Parties. ✆ 8073033857.

444 Sqyds VUDA Plot for Sale at Dorathota, Bhimili. No Mediators Please Contact: 9701759912.

భీమిలి GPR లేవుట్ వుడా పంచాయతీ బిట్స్ అమ్మబడును కొనబడును. పంచాయతీ 300 గ॥ N/F @ 18K/-, 400 గ॥ &200 గ॥ @12K. 7386520369.

భీమిలి స్టేడియం దగ్గర ఆనందవనం రిసార్ట్స్ లేఅవుట్లో నార్త్ 950గ॥ సౌత్ 950గ॥ (75x115) LRS సైట్స్ అమ్మకంనకు కలవు. Ct :9948062749

భీమిలి దొరతోటరోడ్డు RK సవిత్ర - 11 గ్యాస్ గొడౌన్ ఎదురుగా 214 గ॥ N/W ముక్కామలలో N/F 204 గ॥ అమ్మకంనకు కలదు. సంప్ర॥ 8688380054.

BHOGAPURAM

VUDA proposed Plots at Gantlam, Savaravilli- Bhogapuram - Sizes: 167/ 183/ 390 Sq.yds. E/W Face. Contact: 8142539756.

Bhogapuram VMRDA approved Plots 500 Mtrs. to Highway. Ready for Construction with all amenities. Ph: 9394143777.

VMRDA approval Gated Community Layout Plots at Bhogapuram, Kothavalasa, Atchuthapuram. 9110591125.

Bhoomatha, Prasanthvihar, Housing colony, Near Raghu College, 188 Sq.yds South Facing plot @ 20000/- Negotiable. ✆ 9849661099.

Direct NH-5 N/F Commercial Plots 400, 600 Sq.Yds & VUDA, RERA, 200 Sq.Y. E/F plots at Pusapatirega, Nr. Airport. ✆ 8897956418.

Bhogapuram Beach Rd Facing Gated Comm VMRDA Plots & Villas with Swimming Pool, Club House 70% Bank Loan. ✆ 8712354999.

Plots for sale in Prime area exactly opposite to Bhogapuram Airport in Redcarpet North facing 471 sq.yds and 266 sq.yds. contact: 9848605355

200 Sqyds Plot for Sale at Bhogapuram, NH facing VMRDA & RERA Approved Layout contact: 6300043281, 9000562466.

Bhogapuram, Bheemili VMRDA Layouts New & Resale Plots 167, 267 500 1000 sq.yds near to Airport. ✆ 9966311167.

Rs.16500/- Per Sqy Bhogapuram Airport 500 Mtrs to Highway 167sqy W/F with Fencing VUDA Approved Plot. ✆ 7893653636

Bhogapuram Akkivaram Jn., 535 Sqyds 3 Roads Corner PLot E/S/W 3 Kms away from Highway VUDA Approved. ✆ 7032871499.

Rs.23000/- Per Sqy Bhogarapurm Airport Opp. Gum City, Highway Facing, 60Ft Road Facing, Semi Commercial 300sqy S/F, Approved Plot. ✆ 9348738659

PLOTS FOR SALE
భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, తగరపువలస గూగుల్ హబ్ కి దగ్గరలో వుడా అప్రూవ్డ్ ప్లాట్స్ స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ మేనేజర్లు కావలెను.
✆ 9398328852
9100428852

PLOT FOR SALE
SUNRAY BEACH FRONT
EAST FACING 871 SQ.YDS
(Measurement 80x98)
at Bhogapuram
9849279035

భోగాపురం ఎయిర్‌పోర్ట్ పోలిపల్లి వద్ద NH-5 ఆనుకొని 1000 చ॥గ॥లు 2 బిట్లు స్థలం అమ్మకమునకు కలవు. ✆ 9550329507, 9440193463.

Rs.18000/- చ॥గ॥ భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఫ్లై ఓవర్ దగ్గరలో హైవే ఫేసింగ్ లేఔట్లో 222 చ॥గ॥లు S/F Approved ప్లాట్ అర్జెంటు సేల్. ✆ 7780354216

భోగాపురంలో ఉడాఅప్రూవ్ లేఅవుట్‌నందు ఇంటిస్థలం అమ్మకానికి కలదు. హైవేకిదగ్గరలో Airportకి 3kmదగ్గరలో స్పాట్ రిజిస్ట్రేషన్ కలదు 9390893787

భోగాపురం Airport దగ్గరలో 27లక్షలు గల ప్లాట్లు 17 లక్షలకే పొందే అవకాశం. VMRDA, RERA APPROVED. 9701598389.

భోగాపురం విమానాశ్రయానికి చేరువలో హైవేకి 1.5 కి.మీ.లో VMRDA అప్రూవ్ 80 ఎకరాల గేటెడ్ లేఅవుట్‌లో ఇండ్ల స్థలాలు, బ్యాంక్ లోన్/ స్పాట్ రిజితో అమ్మకంనకు కలవు. 9000338982

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ హైవే రోడ్డు ఆనుకుని, పోలిపల్లి హైవే రోడ్డు ఆనుకొని VMRDA ప్లాట్లు కలవు. ✆ 9490489566.

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి అతి చేరువలో NH కి 3KM లో ఊరుని ఆనుకుని స్థలంలు గజం 7 వేలు మాత్రమే. ✆ 9014461414, 9247135127.

భోగాపురం -శ్రీకాకుళం నేషనల్ హైవేకి దగ్గరలో 190 ఎ॥ VMRDA టౌన్‌షిప్‌లో ఫేజ్-1, N/F 200+200= 400 చ॥గ॥. గ॥ 8000 ఫిక్స్. బ్యాంక్‌లోన్ సదుపాయం. 9502191141

భోగాపురం హైవే దగ్గరలో 500, 400, 200గ 60ft రోడ్, & తగరపువలస అవంతి కాలేజ్ దగ్గరలో 167, 267, 400 గ. ✆ 9948564787

భోగాపురం టోల్ ప్లాజా దగ్గర మెయిన్ రోడ్ ఫేసింగ్ DTCP లేఔట్ 201 Sq.yds సౌత్ ఫేసింగ్ ప్లాట్. ఫోన్: 9000953954

కొప్పెర్ల, పూసపాటిరేగ 80 Ct, ఆనందపురం 378 గ॥ & సబ్బవరం 400 గ॥ నందు ప్లాట్స్ ఉన్నవి. సంప్ర॥. 9849243910/ 9603077960.

CHODAVARAM

చోడవరం చావలివారివీధి సుబ్బారావు కళ్యాణ మండపం దగ్గర 390 చ.గ. సెమి కమర్షియల్ సైట్ అమ్మకం ఓనర్స్ మాత్రమే సంప్ర., ✆ 9866768693.

KOTHAVALASA

Goldeen Future Developers - Kothavalasa: Sq. Yard @ 11,999/- in 266 Acres, Free Regg, Loan: 90005 69895/ 93964 49680.

Santhapeta Near Kothavalasa 1 KM to Highway 40 Ft Roads East, DTCP, 3 Plots, Each 202Sq.yds, No Broker ✆ 9542733399.

Per S.Yd. Rs.6,500/- VUDA Layout 230 & 267 S.Yd's E&N/F Plots B.T.Rd's Drains, Power, Chandulru, L.Kota Araku Rd. ✆ 9866615404.

కొత్తవలస రిజిస్ట్రార్ ఆఫీస్‌కి అతి చేరువలో నెలకు 10వేలు EMI పద్దతిలో ఇల్లు కట్టుకొనుటకు అనువైన స్థలం. ✆ 8885126888, 9393101904

Rs.9500/- Per Sq.Yds కొత్తవలస రైల్వేస్టేషన్‌కి 3KMలో 222 చ॥గ॥ VUDA అప్రూవ్డ్ అర్జెంటు సేల్ (నో మీడియేటర్స్) ఫోన్: 9603434344

కొత్తవలసకి అతి చేరువలో 12D బస్ రోడ్డు దగ్గర ధాత్రి రిసార్ట్స్‌లో పెట్టుబడి పెట్టి నెలసరి 20వేల రూపాయలు రెంటల్ ఆదాయం పొందండి. సెక్యూరిటీ ప్రాపర్టీ రిజిస్ట్రేషన్‌తో. ✆ 9059088594, 7997286999

KOMMADI

325 Sq.yds 65'x45' NW Corner 30' Rd AU Teachers Layout Kommadi No Broker's. Call: 7993599575

KURMANNAPALEM

96 Sqyds South facing MIG-1, VUDA at Kurmannapalem, Rajeev Nagar for Sale. Spot Reg. Lowest Price. 9848496317, 7801056074.

VUDA Approved 200 Sqy 40 Ft Road W/F Near Duvvada Railway Station suitable for Resi/ Guest House/ Lodge. ✆ 7893084789.

KAPULUPPADA

200 & 400 Sq.Yds. VUDA Plots for Sale @ Kapuluppada, Bheemili. Contact: 8759199999.

LANKELAPALEM

PLOT FOR SALE
267 Sq.Yds,(40x60)
PLOT West Facing,
4th bit from Highway
@ RAJUPALEM,3KM
from LANKELAPALEM
(side road of
APOLLO TYRES)
7349572001

లంకెలపాలెం జం॥ నుంచి 300 మీ॥ దూరంలో జాతీయ రహదారిని ఆనుకొని 209 చ॥గజాల స్థలం అమ్మకానికి కలదు. ✆ 9704614814.

MADHURAWADA

Excellent VUDA Approved A.U.Teachers Layout 311 Sqy N/F Plot, Opp. Park is for Sale at Madhurawada. Ph: 8978522999

622 Sq.Yds. W/F 40 Feet Road VMRDA approved Residential/ Commercial Plot Nr. IT SEZ Madhurawada, Vizag. 9849111388.

PM Palem APHB Layout 175 sq.yds VUDA Plot MIG-2 East South corner 30ft roads. Not for Agents. call: 8500349494

Madhurawada kapuluppada vuda plots 216, 245 267, 751, 960, 1000 1200, 4200, details: 9866883434.

155.5 Sq.yds, FCI Layout, Bakkannapalem, 86/P, L.P. No. 12/90, Plot No. 39, Shanthi Niketan Co-op Housing Society. ✆ 9848319886.

Chandrampalem 145 Sq. South Road Hit Panchayat site for sale in Chandrampalem Gramam, Madhurawada. ✆ 8073033857.

Madhurawada VUDA Approved 200 Sq. South Facing site for sale in Aiswarya Layout, Direct Parties Only. ✆ 8073033857.

Madhurawada 342 Sq.Yards 1072 Sft. RCC Slabbed House (VA) NGGO Colony, Ayodyanagar. Contact: 8074249575.

Midhilapuri VUDA Colony 111 Sq.d 217 Sq.d, P.M. Palem Cricket Stadium Opp. 60 Ft. Road Semi Commercial 267 Yds (Kommadi 267, 311 Sq.d) VUDA Approved Sites. ✆ 7993756689.

Madhurawada NH-5 facing Commercial site 600, 1200 yard. I.T. Jn., 1000 yard 80 Ft. Road facing (Kapuluppada 500 Sq) VUDA sites. ✆ 8179369758.

Lake view layout 400 syds West veedhipotu and madhurawada 1700 syds sites for sale. Call: 83280 55788.

217 చ॥గ॥ క్లియర్ టైటిల్‌తో మధురవాడ కృష్ణానగర్‌నందు మెయిన్‌రోడ్డుకి అతిదగ్గరలో తూర్పు, ఉత్తరం సిమ్మెంట్‌రోడ్లు కలిగిన స్థలం అమ్మకం. 9440235810.

మిథిలాపురి కాలనీ, మధురవాడ VUDA లేఅవుట్‌నందు ప్లాటు నెం. MIG: 316 తూర్పు దిక్కు 217 గజాలు అమ్మబడును. మధ్యవర్తులు లేరు. ✆ 94902 95379

MURALINAGAR

Immediate Sale 200 Sq.yards, LRS (VUDA) approved, South Facing, Near Birla Jn. Kalinga Nagar, Madhavadhara, ✆ 9440605235.

311 Sq.yards Commercial Site Sale at Muralinagar. Each Sq.yd 1.50 Lakhs. Cont: 7036209907.

N A D

160 sq.yrd (35x41) N/F 30ft Rd. 2nd plot Laneno: 10, Vimanagar for sale. Direct parties only. ✆ 9446139989

NARSIPATNAM

నర్సీపట్నం శారదానగర్ శ్రీరామరాజునగర్ నందు బైపాస్ రోడ్డు E/F, 2BH ప్లాట్స్ (మున్సిపల్ అప్రూవల్) అమ్మకానికి కలవు. SBI లోన్ సదుపాయం. 9908605656

PENDURTHI

చినముషిడివాడలో MSN ఉడా లేఅవుట్‌లో ఇంద్రాణి ఫంక్షన్ హాల్ సమీపంలో ప్లాట్‌నెం. 25, 183 1/2 చ॥గ॥ స్థలం అమ్మకంనకు కలదు. 8074640147.

పెందుర్తి గోరపల్లి RKటౌన్‌షిప్ LPనెం. 8/2004 శేషాద్రినగర్ లేఅవుట్ 400గ॥ N/F, 400గ॥ S/F వుడా ప్లాట్స్ అమ్మకంనకు కలదు.Ct:9603608999

చినముషిడివాడలో N/F 400 గ॥లు & N/F 133 గ॥లు 167 గ॥లు స్థలంలు అమ్మకంనకు కలవు. 6281307400, 9985049722.

పెందుర్తి జం॥కి 3KM చింతలపాలెం జనచైతన్య సాయిభారతి P-II లో E/F 33x60, 220 గ॥ & E/F 700 గ॥లు 30' రోడ్స్. 8074870322.

RUSHIKONDA

Rusikonda- Chepaluppada beach rd, nr. Bluemarino 400&200 Syds, Nidigattu harbourcity bside 200 Syds vuda plots. ✆ 8822909999

SagarNagar Nr. Beach Road 200 yard (Yendada 700 yds) (Rushikonda Nr. Radisson Hotel 601, 775 yard) (Tarakarama Layout 600 yard) VUDA site sale. ✆ 8179369758.

SABBAVARAM

PLOTS FOR SALE
సబ్బవరం: V.V. రామారావు VUDA లే-అవుట్ కాలనీలో 433.33 గజాలు, 40 ఫీట్ రోడ్స్, 2 స్థలాలు, ఈస్ట్ ఫేసింగ్‌లో వెంటనే అమ్మబడును.
CONTACT
9542166678

సబ్బవరం జం॥ & అసకపల్లి మెయిన్ రోడ్డుకి 500 మీ॥ దూరంలో ఇల్లు స్థలములు & కొత్తవలస దగ్గరలో ఫామ్ ల్యాండ్ చ॥గ॥ 4,500/- ✆ 8125341776

SUJATHANAGAR

VUDA 216 Sq.Yds West Face Plot for sale at Chinamushidiwada, Nr. Sarada Peetam with Bank Loan. 9494183627, 9059503475

SIMHACHALAM

Vuda Approved Plot For Sale Simhapuri Layout Phase 2 Simhachalam 168 Sq.yd Sambasivarao: 7675858526.

Vuda Plot 269 Sq.Yds (39X62) Survey No.164/3, W/F 50 ft. Road, Padmavathi Nagar, Main Road ✆ 9966633166, 8309494629.

విశాఖపట్నంకి 15kmకి దగ్గరగా SRపురంలో వెంటనే ఇల్లు కట్టుకోడానికి 200 Sq.Yards VUDA Plot saleకి కలదు. ✆ 9948888530

TAGARAPUVALASA

400 SqY, 770 SqY (VUDA approved), 3865 SqY Surrounded by Residential Area Near Tagarapuvalsa. Mob: 9848426532.

Ready To Constrction 267 sq.yds VUDA plot, Rainbow estate layout @ tirumla schol, Talavalsa. Buyers only. ✆ 9704910838.

12 లక్షల 50 వేలకే తగరపువలసలో అతి తక్కువ దరల్లో హైవేకి 2KM లో 100 గజాల ఇంటి స్థలం వెంటనే ఇల్లు కట్టుకోవచ్చు. 9652635807.

VZM ROAD

109 Sq.Yds. విజయనగరం రామనారాయణం టెంపుల్‌కి 6 కి॥మీ॥ దూరంలో సైట్ అమ్మకానికి కలదు. Contact 9494760691.

వైజాగ్- విజయనగరం NH-43 కి 100 మీటర్స్‌లో రఘు ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర ఉడా ప్లాట్ 233 చ॥గ॥ సౌత్, వెస్ట్ కార్నర్ ప్లాట్. 9666543616.

RAJAMAHENDRAVARAM CITY

RJY, AKC College Road, Near Happy Street Park, 202 Sq. yds, LRS Approved South-East Corner Plot for Sale. ✆ 95504 93949.

TUNI

తుని, D.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లే-అవుట్ 40x60 స్థలములు 265 చ॥గ॥ x 4. అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. ✆ 98485 82586, 92474 69099.

తుని, D.మార్ట్‌కి ఎదురుగా NH.5కి ఆనుకొని 3500గజాలు (60x600) కమర్షియల్ స్థలము అమ్మకంనకుకలదు. నోబ్రోకర్స్. ✆ 9848582586, 9247469099

GENERAL

Re-Sale VUDA Plots Bhogapuram & Tagarapuvalasa Prime Location Near to National Highway 200, 240, 400, 580, 820 & 960 Sqyd. E/N/W Face. ✆ 9000202129.

200 Sq.Yds. VUDA Appv. N/W Corner Bit at Pisini Rd., 6 Lines Highway (Walkable) Ranasthalam, Nr. Paidibhimavaram. Ph.:7981626763.

195 Sq.Yds. (35x50 Site) Narasimhanagar Layout Thotapalem, Vizianagaram. Direct Plot for Sale. Contact: 9346923902.

కలిదిండి గ్రూప్
అందిస్తున్న అద్భుతమైన రిసార్ట్ ప్లాట్లు
విజయనగరం మరియు అనకాపల్లి సమీపంలో
✦ కాపుకాస్తున్న మామిడి చెట్లతో కూడిన ప్లాట్లు
✦ 33 అడుగుల అంతర్గత రోడ్లు
✦ రిసార్ట్ సదుపాయాలతో
✦ 200, 500, 1000 చ॥గ॥లలో
✦ చ॥గ॥ 3999/- (అనకాపల్లిలో)
✦ 4999/- (విజయనగరంలో)
మరిన్ని వివరాలకు
కలిదిండి గ్రూప్
88860 88852
88860 88853

★ ANANDAPURAM, నీలకుండీలు హైవే, గండి గుండం (Nr. గూగుల్ డేటా సెంటర్)
★ BHOGAPURAM హైవే ఫేస్
★ RAGHU COLLEGE ROAD ఫేస్.
★ చ॥గ॥ 6500/-,12K,15K,21K, 26K.
★ Nr.THAGARAPUVALASA, POLIPALLI హైవే ఫేస్ (Nr. Bhogapuram Intl. ఎయిర్‌పోర్ట్, బీచ్ కారిడార్, మెట్రో)
★ గేటెడ్ కమ్యూనిటీ VMRDA Plots, బ్యాంకు లోన్సుతో
✆ 9247457590

వేపగుంట జంక్షన్‌కు 6KM దూరంలో GVMC పరిధిలో తక్షణమే ఇల్లు కట్టుకునే స్థలం చ॥గ॥ 15 వేలు మాత్రమే. Ph: 8179735533.

వారాహి ఫామ్‌హౌస్ వైజాగ్‌లో 290Sq.Yd. (6 సెంట్లు) స్థలం ఆఫర్ 5,55,555/- (1 BHK, రెయిన్‌డాన్స్ & పూల్) MNR స్పేస్, 9393120181, 7675873076

వైజాగ్ తర్లువాడ గూగుల్‌డేటాసెంటర్, ITహబ్ దగ్గర ఉడా 300గ॥ నీలకుండీలు-గిడిజాల ఉడా N/F 622,778&1555గ॥ 60&40' రోడ్స్ 9885166445

మధురవాడ- మిథిలాపురికాలనీ రెవెన్యూ లేఅవుట్ ఉడా అప్రూవ్డ్ బిట్ నెం. III, PlotNo: 192, 220చ॥గ॥ (34'x60') అమ్మకం, నోబ్రోకర్స్. 6303235803.

విశాఖలో పరవాడదగ్గర ఉడాఅప్రూవ్ లేఅవుట్‌లో 40 Ft. రోడ్లు, డ్రైనేజీ, పార్కు, విద్యుత్‌తో 267, 200, 167 చ.గ. ప్లాట్లు రిజి.తో గ॥ 8,000/- 9676196983

భోగాపురం ఎయిర్ పోర్ట్ దగ్గరలో VUDA అప్రూవల్ ప్లాట్స్ అమ్మకంకు కలవు. బ్యాంక్ లోను సదుపాయం, క్లబ్ హౌస్, స్విమ్మింగ్‌పూల్, Contact: 98668 20859.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

N&E Faced Office space (3250 Sft.) for sale @ Sheelanagar facing NH-16, Opp. D-Mart with rest rooms & 2 Parking ✆ 8885063890.

Dwarakanagar Commercial 162 Sq.Yds G+2 Getting Rent 1,50,000/- & 292 Sq.Yds M.V.P. Colony 167 Sq.Yds Plot for Sale. ✆ 8599996668

614 Sft Commercial Space Shop / Office First Floor for Sale at Pedawaltair, VSP. Ct : 9849743484.

Commercial 4000 Sft. Space for Sale & Sangivalasa New Flats at Satyakalyan Constructions Pvt. Ltd. Anandapuram 'Y' Jn., 9966165722, 9398776835.

డాబా గార్డెన్స్ నందు 1000 చ.గ.ల గోడౌన్స్ అమ్మకమునకు కలదు. Ph: 7337231537

LEASE

GENERAL

Fully Covered 3000 Sft Industrial Shed 1.40 Acre is Ready Long Lease in Anandapuram Nr. Google Data Center. 9494666686.

Commercial Building for Lease: 5 Floor, 9500 Sft facing East 40 Ft Road & North 30 Ft Rd. Suitable for Colleges / Schools/ Coaching Centres IT Companies etc., in Dondaparthi Area Near Srikanya Theatre, Vizag. ✆ 9885103442.

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 9848531544. bit.ly/4rMldEv

LEASE/ RENT

GENERAL

Long Lease/Rent 5000 Sft. with Shed, 2 Floors Building with Shop, Near to Highway B Block, Autonagar, Vizag. Ph: 9949082222, 9949775504, 9437783111

Satyam Junction, NH-5, Highway, Facing 17000sft, Comercial Total 5Floors, 1st flr -2halls, 4flrs-38rooms, suitable for MNC's/ Hostels/ Colleges/ Schools. 9866233935, 9177540249

3BHK Semi-furnished Prem Flat @ Luxurious Gated Community MVP Colony Suitable for family & Corporate for Rent. Contact- 7022227221

WANTED

GENERAL

Wanted Plots for Development upto 500 Sq.Yds in and around Vizag City Utkarsaa Enterprises, Kakaninagar. ✆ 8885516379

Wanted on Lease 2 to 5 Acres Agri. Land with Borewell within Radius of 100 Kms. from Vizag. Ph: 8008771799, 9949157072.

WANTED
One Independent Building for School purpose or old School setup for Long Lease in front of big road within main city of Vizag or 800 to 1500 Sq.yds. Land for Purchase in Yendada or Rushikonda.
Contact Ph:
94408 78272

పెందుర్తి చింతలపాలెంలో S.B.I వెనుక జనచైతన్య లేఅవుట్‌లో ఈస్ట్ గాని నార్త్ ఫేసింగ్ స్థలం కావలెను. స్పాట్ రిజి॥ 9948745574, 9849222548.

కొనుగోలు చేయుటకు Plot కాపులుప్పాడ ఉడా లేఅవుట్, గండిగుండం, అశోక్‌నగర్ & గోదావరి లేఅవుట్‌లలో కావలెను. Owners Only. ✆ 9866279971

PROPERTY FOR SALE

GENERAL

1. Running Hotel on One Acre on Puri Sea Beach Odisa. 2. Fish Tank Project on 250 Acres Near Berehampur. Odisa ✆ Pravakar Mohanty 9937393800, 9437111126

LEASE/ SALE

GENERAL

SALE / LONG LEASE
Five floors building
12000 sft for
commercial use. near
IT SEZ Preferably
Hospitals /
IT companies
✆ 9397667799
8464912345

7200 Sft 4 ఫ్లోర్ల బిల్డింగ్ స్కూల్స్/ కాలేజీ/ కోచింగ్ సెంటర్/ హాస్టల్స్, అన్ని వసతులతో, ఇవ్వబడును. లాసన్స్ బేకాలనీ to పెదవాల్తేర్ లీజ్/సేల్. ✆ 9676462462

AGRICULTURE LANDS

GENERAL

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

TO LET

AKKAYYAPALEM

New 3 Bed Room Flat 1600 SFt. GF, Woodwork / Car Park / Lift @ NGGO's Col, Akkayyapalem for Resi. Ph: 8332825878, 9989024538.

BEACH ROAD

3000 Sft. 4BHK Semi Furnished Sea view W/F Flat with 3 Car Park's Nr. Silver Oaks, Gitam College for Rent. 9848755599

Tolet Defence Officers Flats 3BHK, 3rd Floor A 301, 2200 Sft. Sea Facing Opp. VUDA Park, Ph: 8130531551, 9392868961.

DWARAKANAGAR

3BHK Delux Flat Suma Residency Rejendranagar, Car Parking, Lift, Generator. Good Water Supply, Seethammapeta. ✆ 9948195944

KURMANNAPALEM

Tolet Spacious 3bhk in Kurmannapalem central area, Acs, beds, fridge etc. Ideal for company GH and family. contact: 9866182944

MADHURAWADA

Madhurawada, VSP Sampath Nagar, 2BHK, 1100 Sft # 402, MK Lotus Apt. with Car Park & Lift. Flat for Rent. ✆ 9849586088.

MADDILAPALEM

Ind 2nd/ Flr House with 3BHK/ 2Halls/ Kitchen/ 3Baths for Office/ Residence @Pitapuram Colony, Near Kalabharati. 8008131855.

RLY. NEW COLONY

3 BHK 2 Flats 3rd Flr Group House 2 Wheelar Parking. 2 BHK Furnished in Ground floor @ Dondaparthi. ✆ 9885103442.

RAMATALKIES

For Rent: Pent House 3BHK 4th Floor with lift & Car parking, 1450 Sq.Ft Behind Ramatalkies Theatre. ✆ 9710947109

SIRIPURAM

3BHK 1650 Sft. North facing Flat 301 in Saisree Pride near Timpany School, Narayana School, CBM Compound. ✆ 7013784978.

YENDADA

1st Floor N/F 3 BHK 1750 Sft, Near Silver Oaks International School, Yendada . Serious Parties can Cont Cell: 88865 14995. Timings 9AM to 1PM and 6PM to 8PM.

GENERAL

2BHK For Rent Back Side Taj Hotel, RK Beach, 1100sft, 2bedroom, 2 Bathroom, 3 Balconies, Near Novotel Hotel, Vizag. Ph: 9182219698.

2BHK 750Sft N/F 2nd Flr with Amenities & Carpark in Arcade Lobian Apts. Dr's Colony, Pedawaltair (Rent/Lease for Govt./ Pvt. Employees) 9491126559

2BHK Ground Floor with Cupboards in HB Colony for Rent for Vegetarians Only Brahmins Preferred. ✆9818158258.

12000 sft appartment (4 floors) long lease/sale. Near steelplant quarters, DPS school. Ph no: 9885760326

COMMERCIAL

ANANDAPURAM

Rent at Anandapuram Jn., Shops of 400 Sft. Each @ Ground, 1st Flr. & 800 Sft. Each @ 2&3rd Floor. Cont: 9848798168, 7036775891.

AKKAYYAPALEM

3 Floors-Each Floor 1350 Sft Commercial Space For NBFCS, Offices, Service Centers, Institutes, Narasimhanagar. ✆ 9966611854

1000 SFt. Semi Furnished Commercial Space for Office / Clinic. Opp: Maharani Parlour Akkayyapalem. ✆ 9542323000.

DWARAKANAGAR

To-Let Flat 401 2B/R for Commercial with Car Parking. Eswar Homes, Dwarakanagar, 4th Floor. 8008655548/ 9908470687.

2300Sft Commercial Space Ground Floor for Rent for Office, Shops, E-Commerce. Nr. Visakha Public Library, Vizag. 9618292299.

GAJUWAKA

Godown Space of 7000 SFt. with Open Space is for Rent Block-E, Gajuwaka Industrial Estate, Visakhapatnam ✆ 9849113137.

JAGADAMBA

3000 Sft. Commercial Space Ground Floor, East Facing for long lease, Opp. Melodi Theatre, Jagadamba Jn. 9494666686.

MADHURAWADA

Tolet/Long lease Madhurawada 1100 Sft Commercial Maruti PDN Paradise car shed. Highway facing. For Clinics, Banks, Offices. 94406 31208.

Built to Suite Commercial Space 6000 Sft. Ground & First Floors 80' Double Road Facing for Rent @ PM Palem. 9642433348.

Commercial Space 1350Sft. Shed in 300 Sqyds site for Rent Stores/ Godown Nr. Madhurawada Flyover. 9441249331, 9494671791

(c) eenadu

రామ్మా.. చిలకమ్మా..!

రామ చిలుకకు ఆహారం పెడుతున్న కార్మికురాలు పద్మ

ఆమె చిరుద్యోగి. అయితేనేమి మనసు చాలా పెద్దది. మంగళగిరి పద్మ అనే మహిళ విశాఖ కలెక్టరేట్ ఆవరణలో పార్కు నిర్వహణలో కార్మికురాలిగా పని చేస్తోంది. నెలకు రూ.8500లు ఇస్తారు. పార్కులోని రెండు రామచిలుకలు, రెండు కుక్కలకు ఆమే దిక్కు. తన సంపాదనలో కొంత వాటి ఆకలి తీర్చేందుకు ఖర్చు చేస్తోంది. వాటికి సర్వం ఈమె. ఉదయం 9 గంటలకు విధులకు హాజరయ్యే పద్మ సాయంత్రం 5 గంటల వరకు అక్కడే ఉంటూ వీటిని సాకుతోంది. తన క్యారియర్‌తో పాటు వీటికి అవసరమైన ఆహారాన్ని ఆమె తెస్తారు. ప్రతినెలా మూగ జీవాల ఆకలి తీర్చేందుకు రూ.1500 వరకు ఖర్చు అవుతోందని ఆమె తెలిపారు. తన నివాసంలో ఐదు పిల్లులు, ఒక కుక్కను పెంచి పోషిస్తున్నానని, మూగజీవాల పట్ల ఉండే మమకారమే తనను ముందుకు నడిపిస్తోందని, సెలవు దినాల్లో సైతం తాను ఆహారం తీసుకొచ్చి వీటికి పెడతానని చెబుతోంది పద్మ.

– న్యూస్‌టుడే, వన్‌టౌన్

హార్బర్ జోన్ ఏసీపీ బాధ్యతల స్వీకరణ

సింధియా, న్యూస్‌టుడే : హార్బర్‌జోన్ ఏసీపీగా ఐ. చిట్టిబాబు శనివారం బాధ్యతలు చేపట్టారు. తొలుత ఆయన నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సింధియా దరి ఏసీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో సిటీ స్పెషల్ బ్రాంచి, టాస్క్‌ఫోర్సు విభాగాల్లో ఏసీపీగా కొనసాగారు.

ఈ ఛానల్ సహజసిద్ధం



న్యూస్‌టుడే, సింధియా: భారత యుద్ధనౌకల స్థావరంగా తూర్పు నావికాదళ ముఖ్య కేంద్రం విశాఖపట్నం నేవల్‌బేస్‌కు సముచితం స్థానం ఉంది. దేశీయ యుద్ధ నౌకలు విశాఖ బేస్‌కు చేరుకోవాలంటే కచ్చితంగా డాల్ఫిన్‌నోస్ కొండకు, విశాఖ ఓడరేవు(మేరీమాత కొండ)కు మధ్య ఒక సీ ఛానల్ నుంచి రావాల్సిందే. ఈ ఛానల్ ఎవరూ తవ్వకుండానే సహజ సిద్ధంగా కొండల మధ్య ఏర్పడింది. రెండో ప్రపంచ యుద్ధం నాటి నుంచి కూడా ఈ సముద్ర పాయ నుంచి రాకపోకలు సాగుతుండేవి. ఇప్పటికీ వాణిజ్య నౌకలు కూడా ఈ పాయ నుంచే ఓడరేవుకు చేరుకుంటుండటం గమనార్హం. త్వరలో జరగనున్న ఐఎఫ్‌ఆర్, మిలాన్‌ల కార్యక్రమాలకు పలు విదేశీ నౌకలు కూడా ఈ సముద్ర పాయ నుంచే లోపలికి రావాల్సి ఉంటుంది.

సీషెల్స్‌కు చెందిన జోరోస్టర్ నౌక

ఫిలిప్పీన్స్‌కు చెందిన మిగ్వెల్ మాలవర్

విశాఖకు విదేశీ యుద్ధనౌకల రాక మొదలు

సింధియా, న్యూస్‌టుడే : విశాఖలో జరగనున్న అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్షలో పాల్గొనేందుకు శనివారం నుంచి పలు దేశాల నౌకల రాక మొదలైంది. వరుసగా మూడు భారీ సముద్ర సంబంధిత కార్యకలాపాలను భారత నేవీ తొలిసారిగా విశాఖ కేంద్రంగా జరుపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 135 దేశాలకు ఆహ్వానం పంపగా 60 దేశాల వరకు మిలాన్, ఐఎఫ్‌ఆర్, ఇండియన్ నేవీ ఓషన్ సింపోజియంలో భాగస్వామ్యం కానున్నట్లు సమాచారం. మాల్దీవుల జాతీయ రక్షణ దళ గస్తీనౌక 'హరవీ' తొలిగా ఈస్టర్న్ నేవల్ కమాండ్ ముఖ్య నేవల్ బేస్ విశాఖపట్నంకు చేరుకుంది. సీషెల్స్ నుంచి జోరోస్టర్ నౌక, ఫిలిప్పీన్స్‌కు చెందిన మిగ్వెల్ మాలవర్ నౌకలకు భారత నేవీ సిబ్బంది సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.

విశాఖపట్నం నేవల్ బేస్‌కు చేరుకున్న మాల్దీవుల తీరగస్తీ నౌక హరవీ

వియాత్నం నౌక చావొమంగ్‌పై ఇరుదేశాల నౌకల సిబ్బంది

బలహీన వర్గాల ఉన్నతికి సంజీవయ్య కృషి మరువలేనిది

వన్‌టౌన్, జగదాంబకూడలి, న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య చేసిన కృషి మరువలేనిదని డీఆర్వో సత్తిబాబు, సాంఘిక సంక్షేమ శాఖ ఏడీ శ్యామల, కలెక్టరేట్ అడ్మిన్ బి.వి.రాణి పేర్కొన్నారు. దామోదరం సంజీవయ్య జయంతిని శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఆయన సేవలను కొనియాడారు.

దామోదరం సంజీవయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న డీఆర్వో సత్తిబాబు, ఏడీ శ్యామల, కలెక్టరేట్ అడ్మిన్ బి.వి.రాణి తదితరులు

★ తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు దామోదరం సంజీవయ్య అని సీపీ శంఖబ్రత బాగ్చీ కొనియాడారు. నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంజీవయ్య జయంతిని నిర్వహించారు. సీపీ బాగ్చీ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

నివాళి అర్పిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

ప్రసాదాల నాణ్యతలో తేడాలొద్దు..

సింహాచలం, న్యూస్‌టుడే: భక్తులు ఎంతో పవిత్రంగా భావించే సింహాద్రి అప్పన్న స్వామి ప్రసాదాల నాణ్యతలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈవో జె.వెంకటరావు ఆదేశించారు. శనివారం ఆయన సింహగిరిపై ప్రసాదాల తయారీ ప్రక్రియను పరిశీలించారు. పులిహోర, లడ్డూ ప్రసాదాలు రుచి చూశారు. కొందరు భక్తులతో మాట్లాడి ప్రసాదాల రుచి, శుభ్రతపై ఆరా తీశారు. దర్శనం జరిగిన తీరు, సదుపాయాలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులు సానుకూలంగా స్పందించడంతో సేవలను మరింత సమర్థవంతంగా అందించేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల నియంత్రణ గదిని పరిశీలించి మరమ్మతులకు గురైన వాటిని బాగు చేయించాలని ఆదేశించారు. ★ మహా శివరాత్రి సందర్భంగా త్రిపురాంతక స్వామి, కాశీ విశ్వేశ్వర స్వామి దర్శనాలకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు తిరుమలేశ్వరరావు, రమణమూర్తి, ఈఈ రాంబాబు, డీఈ హరిరాజు, తదితరులు పాల్గొన్నారు.

పులిహోర తయారీ ప్రక్రియను పరిశీలిస్తున్న ఈవో వెంకటరావు

'నెస్ట్‌జన్' వెబ్‌సైట్‌లో రోగుల వివరాల నమోదు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్ల వివరాలు ఆన్‌లైన్లో నమోదు చేస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వం 'నెస్ట్‌జన్' వెబ్‌సైట్ రూపొందించిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వి.రామిరెడ్డి తెలిపారు. ఇందులో రోగి చిరునామాతో పాటు ఎప్పటి నుంచి చికిత్స పొందుతున్నారు, వారి మానసిక పరిస్థితి, ప్రస్తుతం ఏమి మందులు వాడుతున్నారు.. తదితర అంశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 270 మంది రోగులు చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు పారితోషికాల అందజేత

కంచరపాలెం, న్యూస్‌టుడే: కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతూ ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు కెమ్‌దోసా(ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం) పారితోషికాలు అందించింది. కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో 30 మంది విద్యార్థులకు రూ.1.53 లక్షలు నగదు బహుమతులతో పాటు, స్వర్ణ పతకాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ, కెమ్‌దోసా గౌరవాధ్యక్షుడు పి.వి.రంగారావు, అధ్యక్షుడు మేజర్ పి. బాలకృష్ణారావు, సెక్రటరీ వై.వి.తారక్, కోశాధికారి బులిరెడ్డి, కళాశాల విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ, కెమ్‌దోసా ప్రతినిధులు రంగారావు, బాలకృష్ణారావు, తారక్ తదితరులు

వాలంటీర్లతో అధ్యాపకులు, ఈగల్ టీం బృందం, విద్యార్థులు

'రెడ్ రోప్' వాలంటీర్లకు ఘన స్వాగతం

ఆటోమోటివ్(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని డాక్టర్ వీఎస్‌కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు సూచించారు. 'రెడ్ రోప్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 9న విజయవాడలో 19 మంది వాలంటీర్లతో ప్రారంభమైన సైకిల్‌యాత్ర ఆరు జిల్లాల్లో 500 కి.మీ. ప్రయాణించి శుక్రవారం సాయంత్రానికి మద్దిలపాలెం కృష్ణా కళాశాలకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు వాలంటీర్లకు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. విద్యార్థులలో మానసిక ఆరోగ్యం, మాదకద్రవ్యాల నివారణ, మానవ అక్రమరవాణా, ఇతర సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడానికి ఈ సైకిల్ యాత్ర చేపట్టినట్లు వాలంటీర్లు తెలిపారు. ఈగల్ టీం పోలీసు అధికారులు కల్యాణి, ధనుంజయనాయుడు, ఎంవీపీస్టేషన్ పోలీసులు పాల్గొన్నారు.

'ప్రయివేటు' అధ్యయన కేంద్రాల తొలగింపు

✦ ఏయూ దూరవిద్య కేంద్రం నిర్ణయం
✦ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు బాధ్యతల అప్పగింత

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ప్రైవేటు కళాశాలల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్య అధ్యయన కేంద్రాలను దశల వారీ తొలగించాలని అధికారులు నిర్ణయించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు ఆయా బాధ్యతలు అప్పగించనున్నారు. ఈ మేరకు కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. సిబ్బంది కొరత కారణంగా ఇకపై దూర విద్యా కేంద్రం ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ అధ్యయన కేంద్రాలు, పరీక్షల నిర్వహణ చేపట్టలేమని డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు విముఖత చూపుతున్నట్లు తెలిసింది. ఇప్పటికీ కేవలం ఐదు కళాశాలలు మాత్రమే ముందుకు వచ్చాయని సమాచారం.

★ సమస్య ఇదీ...: ఏయూ దూరవిద్య ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ కోర్సుల్లో ఏటా వేలాది మంది విద్యార్థులు చేరుతున్నారు. ఈ ఏడాది సుమారు 33వేల మంది ప్రవేశాలు పొందారు. వీరి కోసం రాష్ట్రంలో శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు సుమారు 114 అధ్యయన(స్టడీ), పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిల్లో అధికశాతం ప్రయివేటు కళాశాలల్లో ఉన్నాయి. వీటిని సక్రమంగా నిర్వహించడం విశ్వవిద్యాలయానికి భారంగా మారింది. పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల పరిశీలనలోనూ ఇదే తేలింది. ఏదైనా కళాశాలపై చర్యలకు ఉపక్రమించినంతలో రాజకీయాలు మోకాలడ్డుతున్నాయి. దీంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలైతే బాధ్యతగా వ్యవహరిస్తాయని వర్సిటీ అధికారులు భావించారు. ఈ మేరకు కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్‌కు జనవరి 8న ఏయూ రిజిస్ట్రార్ లేఖ రాశారు. ఈ లేఖను ఆమోదిస్తూ జనవరి 30న కమిషనర్ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కళాశాలలకు ఏయూ దూర విద్య కేంద్రంతో పనిచేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.

★ సిబ్బంది కొరతతో విముఖత: పలు డిగ్రీ కళాశాలలు ముందుకు రావడం లేదని తెలిసింది. కళాశాల్లో బోధన, బోధనేతర సిబ్బంది కొరత ఇందుకు కారణమని చెబుతున్నారు. ప్రస్తుతం దూరవిద్య అధ్యయన కేంద్రం అదనపు భారంగా మారుతుందని భావిస్తున్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి సెమిస్టర్ పరీక్షల నిర్వహణ బాధ్యత తమపై పడుతుందని భావించి ముందుకు రావడంలేదని సమాచారం. ఏయూ అధికారులు మాత్రం దశలవారీ ప్రైవేటు కళాశాలలను తప్పించి ప్రభుత్వ కళాశాలలకు ఆయా బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు. దీనిపై ఏయూ రిజిస్ట్రార్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ముందుకు వస్తాయని భావిస్తున్నామని, ఇప్పటికే కొన్ని కళాశాలలు అంగీకారం తెలిపాయని పేర్కొన్నారు.

ఉత్సాహంగా చదరంగం పోటీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ, స్పోర్ట్స్ అండ్ రిక్రియేషన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ రంగ సంస్థల ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులకు చదరంగం పోటీలు నిర్వహించారు. డాబాగార్డెన్స్‌లోని యునైటెడ్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో శనివారం జరిపిన పోటీల్లో ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉద్యోగులు విజయం సాధించారు. విజేతలకు ఓరియంటల్ ఇన్సూరెన్స్ డీజీఎం సతీష్‌బాబు, ఆర్ఎంలు అంబుచెల్వన్, రుబి చేతులు మీదుగా బహుమతులు అందజేశారు.

విజేతగా నిలిచిన ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉద్యోగులు

EENADU eClassifieds

TO LET

COMMERCIAL

MADDILAPALEM

New 4500 Sft 3 Floors Office Commercial Space Opp: Kalabarati, Pitapuram Colony, Cellar Lift Ready to Rent. ✆ 9866431649.

MARRIPALEM

Marripalem VUDA Layout near Water Tank 2Godowns each 2000 sft & 15000 Sft for rent. ✆ 9704012866, 7760232232.

N A D

గోపాలపట్నం మెయిన్ రోడ్‌లో ఖజానా జ్యువెల్లర్స్ మేడపైన 2000 Sft లాంగ్ లీజుకు ఇవ్వబడును ఆసక్తి ఉన్నవారు సంప్ర: 9866768693.

RAMATALKIES

Commercial Space for Rent-1400 Sqft (Running Hardware Shop) Main Road Near RTC Complex, Visakhapatnam. ✆ 9030033244.

SIRIPURAM

Dasapalla Hills 3BHK Furnished Flat 2nd Floor 1550 Sft. Attached Bath Rooms, A.C., Modular Kitchen. Cont.: 9394708899.

SEETHAMMADHARA

Commercial Space 2000 Sft. for Rent at Seethammadhara NRI Road, SBI Bank, For Office / Clinics / Bank / MNC. Ph: 9014171258.

To-Let for Commercial 2600 SFt, 3rd Floor Beside AMG Hospital, Nakkavanipalem, Visakhapatnam. 9848579492, 7780396741.

2650 Sft Each Ground & 1st Floor (N/E) for Banks/ MNC/ Software Companies. Behind Krishna Mandir, Seethammadhara. ✆ 9849159217.

Long Lease 1700 Sft Comm Space Avble for Banks/ Office in G/F in Gurudwara Jn. Very Nr. to NH-5. ✆ 9966994924, 8712718287.

TAGARAPUVALASA

1200 SFT Main Road @ Vizianagaram; 1000-5000SFT @ Thagarapuvalsa Vizag for Jewellery Shop, Showroom, Banks, Offices. 3BHK Luxurious Flat @ Vizag. Contact: 7406899665

GENERAL

Office space (1000 SFT) Available at 1st Floor Satya Enclave Opp: Prince Apartment parallel lane to VIP road, VSP. Cont:9440193125.

Ramnagar Nr. Care Hospital G.Flr Comml 2500 Sft @ 1,25,000/- 1st Flr 2100 Sft 3 B/R Furnished @ 36K. ✆ 9246212671/ 9866735212.

3 BHK Dlx Furnished Flat, Golden Sands Apt, Near Ymca, Beach Road, Kirlampudi Layout Vizag. Ph: 9848947111.

చినముషిడివాడ- సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ దగ్గర 60F' రోడ్డును ఆనుకొని 1st ఫ్లోర్ 3000, గ్రౌండ్‌ఫ్లోర్ 1200 Sft అద్దె/ లీజుకి కలదు. గొడౌన్, బ్యాంకులకు,ఆఫీసులకు etc. 9848176888.

2304 S.Ft. 1st Floor SEMI COMMERCIAL SPACE FOR LEASE Total First Floor 2304 S.Ft. at CBM Compound, Near VIP Road, VIZAG ✆ 99495 44424

WANTED

GENERAL

శ్రీలక్ష్మిరోడ్ ట్రాన్స్‌పోర్ట్ పార్శిల్ ఆఫీస్‌నకు వైజాగ్ సిటీ & ఆటోనగర్ పరిసర ప్రాంతంలో లారీ లోడింగ్, అన్లోడింగ్‌నకు అనుకూలంగా ఉండే 1500-2500 Sft గొడౌన్ కావలెను. ✆ 9248193946.

SECOND SALE

Office Furniture for Sale New Looking Furniture and Computers. Contact: ✆ 8905890542.

Second Hand Hotel Mgment College Furniture for Sale Office Tables & Chairs, Dias, Podiums students tables & Chairs, Pizza Oven, Stoves with gas pipe line, Steel Utensils Etc., Cont: 9885103442.

Sell& Buy Old Furniture/ Cots/ Almars/ Fridges/ Sofas etc. on your behalf Masetty &Co. Nehru Bazar, Dwk ✆ 0891-2798616, 2563759

JOBS

Req.Computer Operator/ Field Work Purpose (M) Q: Graduation Age: 35-40 Exp: Transport Field, Out Side Trucks Hire Exp. Sal: Based on Exp. Nr. Gajuwaka ✆ 9154900795

Wanted Saree Shop 1) Cashiers, System Operators Content CreatorsEditors Salegirls, Security Gards. 6304492504, 8008352727.

Shriram Finance Wanted Managers for BDM Role M/F Sly: 20K-45K. Exp in Life, Health, Motor Prefered. Ph: 9391565225.

An environmental consultancy firm in Vizag is seeking a Technical Asst with a degree in Chemical/ Civil Engineering or M.Sc. Environmental Sciences, along with working knowledge of EIA/EMP preparation & environmental regulatory processes. GIS skills and strong technical documentation abilities will be an added advantage. ✆ 9609509999.

Wanted Experienced Civil Engineers for MES & DGNP Govt. Projects. SSV Infra Projects. 9010597999. vidyasagardvp@gmail.com

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

Required Accountant (Female) Experience in GST Filing and Tally for our Granite Export Company at Vizag. ✆ 9908664521.

Wanted Accountant having Good Experience in Tally & GST. Contact: 9177254545.

Wanted Counter Salesmen (Inter/ Degree) & Helpers (Loading & Unloading) Location: Bhuvaneswari Paints (Ramatalkies & Marripalem). Ph.: 9703009555.

Wanted Lady Draughtsman Autocad Civil / Architect, Diploma/ ITI work in Auto Nagar E-Block VSP. ✆ 9948125599.

Work from home for all Retd., Sr. Citizens & House wives, Govt., & Pvt., Employees Age: 30-68 Yrs. Fixed Salary, PF. ✆ 9441757324.

Wanted PRO Marketing Executives Telecallers for Health Sector, NAD Road. Ph: 9014290619.

*Office Asst. Male Olf: B.Com Min 1-2Yrs Exp. *Trainees (Air Conditioners) *Supervisors (Dip in Mech) Damayanti Engg. Systems Gurudwara. 9849983606/ 610

Site Supervisor/Office Assistant/ Receptionist Male/ Female with Good Communication Skills Required for a Construction Firm, Near Jagadamba Jn., Vizag. ✆ 9290016616.

Wanted Part/ Full Time Sales Executive in Reputed Real Estate Co. Lankelapalem-Sabbavaram Route, VSP. Ph.: 7377766699.

శ్రీహరిపురం ఫైల్స్ క్లినిక్‌లో పనిచేయుటకు క్లినిక్ అసిస్టెంట్ (లేడీస్) కావలెను. వెంటనే సంప్రదించండి. ✆ 8309200608.

Wanted staff: - Receptionist (Female) : - 2 No's, ANM : - 2 No's, Marketing Exe / PRO: - 2 No's. Ph: 89195 40800.

Wanted Sr. Accountant & Accountant With 3+Experienced in Tally with Gst/other Stat. returns. Send Resum/cont: 9959535016.

Wanted Telecallers (F), Bank Loans (PL., BL., HL., LAP.) Freshers & Experience In Loans. ✆ 7396887879.

Wanted Lady Maths Teacher for Classes VII to IX Part Time/Full Time Cont: M.S.M School. Ph: 2711649, 93915 88015

Wanted Female Accountant to work in Electrical Shop at Daba Gardens. Contact ✆ 98481 99780.

Walk-in-Interviews EPGC Mudasalova, Vizag Food & Beverage Supervisor Captain Waiters (M/F) Bar Tender Hostess (F) House Keeping, Room attendant Public area attendant, Admin Receptionist(F), Date: 16-02-26 time 10AM to 04:00 PM Call: 9154966621 email @ pgc@epgc.in walk in with updated resume & Join our Team.

Wanted Staff MNC Software Company Role: Data Analyst (Training & Placement) Q: B.Tech, Degree, MCA, MBA, 2021 to 2025 Batches only Salary: 50K ✆ 8179805919.

Urgent Required: Drafts Man Autocad & Predcr Software Qlf: Diploma & B.Tech Civil (only for female). Cont: 9603636324.

LLM/ Ph.D in Law/ M.Pharmacy/ B.Pharmacy/ MEd/ MBA Faculty/ Site Supervisor/ Engineer, Accountant Address Thagarapuvalsasa. Cont : 9491606933.

Wanted Accountants (Female) with Good Experience in Tally & M.S.Office Pay will be based on Experience. ✆ 9299352548

WANTED ఆంధ్రప్రదేశ్‌లో నెం.1 రియల్ ఎస్టేట్ & కనస్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు ఈక్రింది ఫుల్‌టైమ్ / పార్ట్‌టైమ్ ఉద్యోగాలకు ఆహ్వానం. ✧డిప్యూటీ డైరెక్టర్స్ (T) - 4 ✧సీనియర్ వైస్ ప్రెసిడెంట్స్ - 6 (30k+) ✧వైస్ ప్రెసిడెంట్స్ - 10 (15k+Sal+Commi) మార్కెటింగ్ అనుభవం + టీమ్ ఆర్గనైజ్ చేయగలిగిన వారికి ప్రాధాన్యత. House Wives & Retired persons also apply బి. లక్ష్మణరావు, MVP కాలనీ, VSP ✆ 7989291294

WANTED SITE SUPERVISOR With 3+ Years Experience in Port operation activities for reputed steve dooring company SPRINT SOLUTIONS, VIZAG Send resume on 9346505969

WANTED ★ CIVIL ENGINEERS ★ SITE SUPERVISORS ★ SAFETY ENGINEERS ★ QUALITY ENGINEERS QLY: DIPLOMA/B.Tech ★ SUBSTATION/SWITCHYARD Experience Required Salary Based on Experience Job Location : ADONI, Andhrapradesh NANDITA CONSTRUCTIONS GAJUWAKA, VISAKHAPATNAM Cont. 9573983444 nanditaconstructions9@gmail.com

WANTED SBI outsourcing Agency is seeking experienced field executives for banking Activities to work in Anakapalli and Surroundings. Interested candidates can submit their resume to Ph No. 9849636969, Shraddha Solutions, 48-54-1/4, BS Layout, Visakhapatnam.

WANTED Experienced MANAGER in full Load Transportation and ACCOUNTANT having Knowledge of PF, ESI and GST Payment of Wages CTC to work at Visakhapatnam. UFC Pvt. Ltd. Email: ufcpt@yahoo.com

కావలెను SRI MAA ENTERPRISESలో కన్‌స్ట్రక్షన్ కొరకు JOB చేయుటకు ★ సూపర్‌వైజర్స్ ★ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆఫీసు : శీలానగర్, విశాఖ-12 7702944387 9704012409

WANTED SUPERVISOR Salary: Approx 25k ● Should be able to speak English or Hindi ● Preferred with some basic accounts Background ● Should have 5 years of experience ✆ 8008070165 TSB CONSULTANCY, Waltair, Vsp

WANTED ✧ SUPERVISORS (M) ✧ COMP. OPERATOR (M/F) ✧ TELECALLERS (F) ✧ ACCOUNTANT (B.com, 3+years exp) ✧ MARKETING STAFF (M) Interviews: 16th-18th Feb GSPL, GAJUWAKA Contact: 9491045520

టాటామోటార్స్ కమర్షియల్ వెహికల్ వర్క్‌షాప్‌లో పనిచేయుటకు మెకానిక్ హెల్పర్స్ లారీ ఎలక్ట్రీషియన్స్ సూపర్‌వైజర్స్ Exp. ఉన్నవారు కావలెను. 8977112399.

విశాఖపట్నం నందు హోటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, హౌస్‌కీపింగ్, బెల్ బాయ్స్, స్టాఫ్ కావలెను. సంప్రదించండి. ✆ 9246234599.

Wanted హెల్పర్స్ : వర్క్‌షాప్‌లో పనిచేయుటకు కార్పెంటర్స్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ హెల్పర్స్ కావలెను. చదువుతో ప్రమేయం లేదు @మద్దిలపాలెం. ✆ 8886655592/ 8886655538.

ఇంట్లో అన్ని పనులు చేయుటకు సీతమ్మధార దగ్గరలో ఉన్న 25 సం.లోపు పనిమనిషి కావలెను. టైమింగ్స్: ఉ.10:00- సా: 6:30. ఫోన్: 8977574803

R.K. బీచ్‌వద్ద ఇంటిలో వంటచేయుటకు బ్రాహ్మణస్త్రీ కావలెను. (50 సం.లోపు) ఉ॥ 8 గం. నుండి సా॥ 6 గం. వరకు జీతంనెలకు 20 వేలు సంప్ర: 9989366372, 9849142193

కుక్స్, బేరర్స్, ఆయాలు, వార్డ్‌బాయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ: 10 /12 /24 గం॥లు. జీ॥ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

Male/ Female హౌస్‌కీపింగ్ స్టాఫ్ ఫ్యామిలీతో PM Palem నందు ఉన్న ఫంక్షన్ హాల్‌కు కావలెను. Ph: 9346184828

Gujarat నిస్సానగర్‌లో ఉన్న హాస్టల్‌లో పనిచేయుటకు చెఫ్, మాస్టర్ చెఫ్, హెల్పర్స్ కావలెను. మెస్ కాంట్రాక్ట్‌కి ఇవ్వబడును. సం॥ 9505701977.

ఫ్లెక్స్ ప్రింటింగ్ షాపులో - ఫొటోషాప్ డిజైనర్స్ - 2 సం॥ అనుభవం గలవారు సంప్రదించండి - అక్షర డిజిటల్ - ద్వారకానగర్, విశాఖపట్నం-16. ✆ 9290128958

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ:18k to 20K. ✆96404 00073, 98485 71888.

వైజాగ్ & భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. Qlf.: ఇంటర్, డిగ్రీ, బి.టెక్., MBA (M/F) జీ॥ 24K. Cont.: 8121847899.

విశాఖ, నరసింహనగర్‌లో రియల్‌ఎస్టేట్ ఆఫీస్‌లో కంప్యూటర్ అనుభవంగల టెలీకాలర్స్ (F), మార్కెటింగ్ మేనేజర్స్/ Exe's ఆఫీస్‌బాయ్ కావలెను. 9246644499.

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్‌లో Exp. గల యువతీ/ యువకులు, గృహిణులు 30 సం॥పైబడినవారు జీతం+ ఇన్సెంటివ్స్ కలవు. 6309307426.

ప్రముఖ కంపెనీ కొరకు Female Office Admin, Telecallers కావలెను. మంచి జీతం ఇవ్వబడును. Call: 9000462226.

ప్రముఖ కంపెనీలో Dip., ITI అన్నిట్రేడ్స్ ఫ్రెష్, Exp., సూపర్‌వైజర్స్ స్టోర్స్ సిస్టం ఆపరేటర్స్. జీతం 18-32 వేలు. 8341177761, 8019647888.

విశాఖలో ప్రముఖ సెంట్రల్ కిచెన్‌లో వంటవారుతో పనిచేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్స్ కావలెను. Cell No. 9963118899.

అక్కయ్యపాలెంలో పాలసంస్థకు డ్రైవర్ కం లైన్మెన్ కావలెను. జీ. 25,000, టాక్సీనడుపుటకు డ్రైవర్ కావలెను. జీ. 20,000. 8341514979, 8341552689.

సీతమ్మధారలో ప్రముఖ సంస్థకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఫుల్ టైం/ పార్ట్ టైం కావలెను. 8790698889.

అచ్యుతాపురం ప్రముఖ గెస్ట్‌హౌస్‌లో పనిచేయుటకు ఆడ మనిషి కావలెను. జీతం: 12,000/- ఉచిత వసతి, భోజనం కల్పించబడును. ✆ 7702565000.

వైజాగ్‌లో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు సేవ చేయుటకు కేర్ టేకర్స్, ఆయాలు కావలెను. సంప్రదించండి. ✆ 7997772025.

ఇంటిపని, వంటపని, గార్డెనింగ్ చేయుటకు మనుషులు కావలెను. వసతి సౌకర్యం కలదు. రుషికొండ, వైజాగ్. ✆ 9848129992

ఆఫీస్ బాయ్ కావలెను 10th Age: 18-40 సం॥లు జీతం: 10వేలు SSR ఎంటర్‌ప్రైజెస్, ఓరా మోటర్స్ మేడ మీద రైల్వే న్యూకాలనీ. ఫోన్: 8184910100

ప్రముఖ ఓల్డేజ్ హోంలో పనిచేయుటకు ఆయాలు, వార్డు బాయ్స్, నర్సులు కావలెను. భోజనం, వసతి కలదు. ✆ 8919106992

విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలో బ్యాంకు వేల్యూర్ ఆఫీసునందు వర్క్‌చేయుటకు DCE/ ITI Civil (M) అభ్యర్థులు కావలెను. ✆ 9505799599.

Novetel Expo లో ఫిబ్రవరి 20, 21, 22 రియల్ ఎస్టేట్ కౌంటర్‌లో పనిచేయుటకు Female Assistant కావలెను. ✆ 9246673565.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో చేయుటకు మార్కెటింగ్ డైరెక్టర్స్, ఎగ్జిక్యూటివ్స్ లీడర్స్ కావలెను. కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 9866820859

గాయత్రి హోంకేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్సును/పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

FACULTY/ TEACHERS

Wanted Teachers for KG to 7th Class Maths, Schience, Hindi, English, Social, Chinnamusidiwada Cont: 9110723438, 9573968872.

Wanted Qualified Teachers with B.Ed for Nursary to V std. All Subjects. Salary upto 12K. Sri Shantiniketan Vidyalaya, Baji Jn. Gopalapatnam. ✆9393114073, 9550210581.

Wanted Teachers LKG-2nd: Class Teachers 3rd-5th: Maths, English, Science Social, 6th-10th: English, Hindi, Biology, Maths, Social, 1st-10th- Assistant Teachers, Geethanjali School, Nr. Polammaba Temple Pedawaltair, VSP ✆ 9704115882/ 8639915658

DRIVERS

Wanted Car Driver with Min. 5 years experience full time job. Contact: 9885552642.

Wanted Travel Experience Car Drivers. Contact: 7008284510.

పరవాడ ప్లాస్టిక్ కంపెనీకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & డ్రైవర్స్ (హెవీ/లైట్) కావలెను. జీతం: 15 నుండి 20 వేలు సంప్ర॥ 9493969749/ 9848899279.

ACCOUNTING

Wanted Accountant with Minimum 2 yrs experience Qlf: M.Com & Having Knowledge in M.S.Office, Tally, Pls Send resume to cpgvsp@rediffmail.com.

Wanted Accounts Incharge Experience 2 to 5 Yrs. for Health Sector, Working at Maharanipeta, Nr. Jagadamba Jn. 7672078018.

Learn GST, TDS, EPF, ESI returns in 9 Sundays with live examples- Institute For Accountants. ✆ 9292959527, 9640054074

CUSTOMER SERVICE

Immediate Joining For Hindi Speaking Candidates-M/F Age 18 to 32. Freshers Welcome. Role : Amazon Backend Support. Computer Knowledge Must Whatsapp Only. 7661811176.

MEDICAL

Wanted Female Pharmacist (B Pharmacy) for Kameswari Medicals, Gopalapatnam, Visakhapatnam. Cont: 9393031193.

SECURITY GUARDS

జై గణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్ ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డులు 16 మంది, డ్యూటీ 8 గం॥ W/H, జీతం నెలకు ₹ 16,500/, PF & ESI, సెక్యూరిటీ సూపర్‌వైజర్ (Ex-Service or Civil) 9 మంది, జీతం ₹ 20,000/, ఉచిత నివాసం, సబ్సిడీ భోజనం, యూనిఫాం ఉచితం ✆ 93460 01964

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

కాశీ ఛార్‌ధామ్ నేపాల్+ముక్తినాథ్ కర్ణాటక, కేరళ +శబరి గంగాసాగర్+ కామాఖ్య, కులుమనాలి ద్వారకలు+జో॥ సిక్కిం, మేఘాలయ. సాయిచరణ్. ✆ 93983 36779.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: 100 డేస్ లవ్ స్టోరీ, ఒన్ ప్లస్ ఒన్ ఆఫర్, సైకో, అమరావతికి ఆహ్వానం, ఆడి2: యుఫోరియా, ఆడి3: ఫన్‌కీ, ఆడి4: ఓ రోమియో, క్రైం 101. చోడవరం: సాయిలక్ష్మి: ఫన్‌కీ, శ్రీసాయిలక్ష్మి: ఫిబ్-14, పూర్ణా: మన శంకర వరప్రసాద్ గారు

16 నుంచి ప్రత్యేక ఆధార్ శిబిరాలు

గొలుగొండ, న్యూస్‌టుడే: ఆధార్ లోపాల సవరణకు ఈ నెల 16 నుంచి 20 వరకు మండలంలోని కొన్ని పంచాయతీల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. 16 ఏటిగైరంపేట, 17 కొత్తఎల్లవరం, 18 పాకలపాడు, 19 చీడిగుమ్మల, 20న గొలుగొండలో ఏర్పాటయ్యే కేంద్రాల్లో కొత్తగా నమోదుతోపాటు తప్పులు సరిచేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామీణ ఎస్సై రాజారావు సొంత ఖర్చుతో చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. రహదారి భద్రతా నియమాలను పాటించమని కోరుతూ స్టేషన్ పరిధిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించారు. కొత్తకోట క్రాస్ గబ్బాడ వంతెన వద్ద మలుపులో కర్రలను పాతించి వాటికి రేడియం స్టిక్కర్లు అంటించారు.
– న్యూస్‌టుడే, నర్సీపట్నం గ్రామీణం

గబ్బాడ వంతెన వద్ద కర్రలకు రేడియం స్టిక్కర్లు అతికిస్తున్న ఎస్సై రాజారావు

ముక్కలుగా ముక్కంటి!

చోడవరం, న్యూస్‌టుడే

జిల్లాలోని పురాతన శివాలయాల్లో చోడవరం పట్టణంలోని గౌరీశ్వరాలయం ఒకటి. ఇక్కడ స్వయంభూ శివలింగం ముక్కలుగా కనిపిస్తుంది. స్వామివారు గంగా సమేతుడిగా దర్శనమిస్తారు. మహాశివరాత్రి సందర్భంగా అధికంగా తరలివచ్చే భక్తుల మధ్య తోపులాట, తొక్కిసలాట చోటుచేసుకోకుండా ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు ఈవో సత్యనారాయణమూర్తి చెప్పారు. సాయంత్రం ఎమ్మెల్యే రాజు దంపతులతో సదస్యం, పండిత సత్కారం జరుగుతుందని ట్రస్టు బోర్డు ఛైర్మన్ సురేష్ పేర్కొన్నారు. లింగోద్భవ సమయంలో అభిషేకం అనంతరం మహా నివేదన ఉంటుందని అర్చకులు చలపతి, శ్రీనివాస్ తెలిపారు.

చోడవరం గ్రామీణం: గవరవరం కాశీవిశ్వేశ్వర ఆలయంలో అభిషేకాలు, కుంకుమ పూజలతోపాటు రాత్రి 9 గంటలకు రుద్రాభిషేకం జరగనుంది. కాశీవిశ్వేశ్వరుడితోపాటు బాలాత్రిపుర సుందరీ దేవిని పూలతో అలంకరించారు. రాయపురాజుపేట శివ పంచాయతన ఆలయంలో కాశీవిశ్వేశ్వరస్వామికి పంచామృతాభిషేకం, అర్చన, తీర్థగోష్ఠి, ప్రసాద వితరణ, మంగళ శాసనం, సర్వదర్శనం, 1108 బిందెలతో జలాభిషేకం, స్వామి వారి కల్యాణం, రుద్రాభిషేకం చేయనున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఉంటుంది. చోడవరం దుడ్డువీధిలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆయలంలో రాత్రి 9 గంటలకు కల్యాణ మహోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గోవాడ, భోగాపురం, వెంకన్నపాలెం గ్రామాల్లో శివాలయాలు, ముద్దుర్తిలో సంగమేశ్వరాలయంలో కుంకుమ పూజలు, అభిషేకాలు జరగనున్నాయి. లక్కవరంలో ఉమా భీమలింగేశ్వరాలయంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి శనివారం బహుమతులు అందజేశారు.

చోడవరం గౌరీశ్వరాలయంలో శివలింగం

గంగాసమేతుడిగా దర్శనం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: మండలంలోని శివాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. చంద్రయ్యపేట, కె.కోటపాడు, చౌడువాడ, గొండుపాలెం, మేడిచర్ల, ఎ.కోడూరు, ఆనందపురం, లంకవానిపాలెం గ్రామాల్లోని ఆలయాల్లో వేకువజాము నుంచి అభిషేకాలు, పూజలు, రుద్రాభిషేకం జరగనున్నాయి. భక్తులకు మధ్యాహ్నం అన్నసమారాధన చేయనున్నారు.

గొలుగొండ, న్యూస్‌టుడే: శివరాత్రి సందర్భంగా దారమఠం దారమల్లేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎస్సై రామారావు, దేవాదాయ శాఖాధికారులు తెలిపారు. శనివారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో అన్ని శాఖల అధికారులు తమ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఇక్కడకు వచ్చేవారికి తాగునీరు, ప్రాథమిక వైద్యం, ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని వారు పేర్కొన్నారు.

దారమఠంలో పోలీసులకు సూచనలిస్తున్న ఎస్సై రామారావు

పుష్కరిణిలో శివపార్వతులు

కోనేరు మధ్యలో శివలింగం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: పి.భీమవరం రోడ్డులో శివాలయం ఎదురుగా నిర్మించిన పుష్కరిణి ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. కోనేరు మధ్యలో ఏర్పాటు చేసిన శివపార్వతుల విగ్రహం, శివలింగాన్ని మహాశివరాత్రి సందర్భంగా ఆవిష్కరించనున్నారు. భక్తులు స్నానాలు ఆచరించి శివపార్వతులను దర్శించుకునేలా, ప్రదక్షిణ చేసేందుకు వీలుగా నాలుగు వైపులా మార్గాలున్నాయి. మధ్యాహ్నం అన్నదానం చేయనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ తమరాన దాసు చెప్పారు.

శివపార్వతుల విగ్రహాలు

కొత్తకోటలో మహా జాగరణ

రావికమతం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా కొత్తకోటలో మహా జాగరణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీవీఎస్‌ఎన్ రాజు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మట్టితో తయారు చేసిన 15 అడుగుల శివుడి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇప్పటివరకు ఆదియోగి, ధ్యానముద్ర, శివలింగం, శుద్ధ సాత్విక పశుపతి, నటరాజ స్వామి రూపాల్లో శివుడి విగ్రహాలను మట్టితో తయారు చేయించి మహా జాగరణలో ప్రతిష్ఠించారు. ఈ ఏడాది శిల్పి నక్కా రాజు మట్టితో 15 అడుగుల ధ్యాన ముద్రలో 'తపస్వి' శివుడి విగ్రహం రూపొందించారు. జడ్పీ పాఠశాల మైదానంలో సాయంత్రం 5 గంటల నుంచి సోమవారం వేకువజాము వరకు మహా జాగరణ జరగనుంది. కూచిపూడి భరత నాట్యం, సాంస్కృతిక, సంగీత కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

రోలుగుంట, మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: రోలుగుంటకు చెందిన స్వర్ణకారుడు [illegible] శ్రీనివాసరావు 400 మి.గ్రా. బంగారంతో సూక్ష్మ శివలింగం, 2 గ్రాముల వెండితో సర్పం తయారు చేశారు. మాడుగుల గ్రామీణం మండలం ఎం.కోడూరుకు చెందిన సూక్ష్మ కళాకారుడు గోపాల్ పెన్సిల్ మొనపై ఆదియోగి రూపం చెక్కారు. ఇందుకు నాలుగు గంటల సమయం పట్టిందని చెప్పారు.

పెన్సిల్ మొనపై, బంగారంతో సూక్ష్మరూపాలు

అ వీ ఇ వీ

గ్రామాల్లో గణనీయ అభివృద్ధి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చొరవతో గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు అభివృద్ధి సహా వివిధ మౌలిక సదుపాయాలు సమకూరుతున్నాయని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త రాజాన సూర్యచంద్ర అన్నారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ [illegible] ఉద్యోగులకు పదోన్నతులు ఇచ్చారని గుర్తు చేశారు. జిల్లా కార్యదర్శులు అట్టాడ సురేష్, పంచాడ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత సైనికులకు సత్కారం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పుల్వామాలో 2019 ఫిబ్రవరి 14న కాన్వాయ్‌పై టెర్రరిస్టులు జరిపిన దాడిలో వీరమరణం పొందిన 42 మంది భారత సైనికులకు భారత విద్యార్థి సమాఖ్య (ఎస్.ఎఫ్.ఐ) నాయకులు శనివారం ఇక్కడి రిషి కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో నివాళులర్పించారు. విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు శ్రీనివాసరావు, నరసింహులను సత్కరించారు. నేటి యువత సైన్యంలో చేరి దేశసేవ చేయాలని కోరారు. ఎస్.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షుడు విజయ్, ఉపాధ్యక్షుడు గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ మాఫియాను అరికట్టాలి

నర్సీపట్నం, న్యూస్‌టుడే: జనం ఆరోగ్యాలను ప్రమాదాల్లోకి నెడుతున్న మెడికల్ మాఫియాను అరికట్టాలని కోరుతూ సీపీఐ నాయకులు శనివారం సబ్ కలెక్టరేట్ ఉద్యోగి కొండబాబుకు వినతిపత్రం అందజేశారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ ఫార్మా కంపెనీలతో కుమ్మక్కయిన కార్పొరేట్ ఆసుపత్రులు జనానికి అనవసర మందులు అంటకట్టి రూ. కోట్లు ఆర్జిస్తున్నాయన్నారు. నకిలీ ఔషధాలు మార్కెట్‌లో చలామణీ అవుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు రాధాకృష్ణ, మర్రి బాబులు, చిన్నయ్య, శ్రీరామ్మూర్తి వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

గొలుగొండ, న్యూస్‌టుడే: గింజర్తి-చోద్యం ప్రధాన రహదారి మధ్య మలుపులో భారీ గుంత ఏర్పడింది. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో రాత్రిపూట ప్రయాణించే వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. – భాస్కరరావు, సామాజిక కార్యకర్త, ✓: వాహన చోదకుల ఫిర్యాదు మేరకు సమస్యను గుర్తించాం. ఇప్పటికే గోతులు పూడ్చే పనులు మొదలైనందున చోద్యం వద్ద గోతులను పూడ్చిస్తున్నాం. – ప్రసాదరావు, జేఈ, ర.భ.శా

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: చోడవరం నుంచి అంకుపాలెం వెళ్లే రోడ్డులో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా మారింది. స్తంభం రోడ్డువైపు ఒరిగిపోయి ఉండటంతో వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. – ప్రసాద్, వాహనచోదకుడు, ✓: విద్యుత్తు స్తంభాన్ని సిబ్బందితో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – శ్రీనురాజు, ఏఈ, చోడవరం

రోలుగుంట, న్యూస్‌టుడే: కొంతలం నుంచి శరభవరం వెళ్లే రహదారికి ఇరువైపులా తుప్పలు పెరిగాయి. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. – ఆదినారాయణ, కొంతలం, ✓: తుప్పలు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. – వంశీ, సర్పంచి

ఉచిత విద్యుత్తు అమలు చేయాలని ధర్నా

రావికమతం, న్యూస్‌టుడే: గిరిజన గ్రామాల్లో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వర్తింపజేయాలని ఆదివాసీలు డిమాండు చేశారు. బిల్లులు అధికంగా వస్తున్నాయంటూ రావికమతం ఉప కేంద్రం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో శనివారం ధర్నా చేశారు. అజేయపురం, పెద్దగరువు, బంగారుబంద, జెడ్.జెన్నవరం, పాత కొట్నాబిల్లి, దోలవానిపాలెం గ్రామాలకు చెందిన 60 మంది గిరిజనులు ఇళ్లకు విద్యుత్తు మీటరు ఏర్పాటు కోరుతూ దరఖాస్తు చేసే సమయంలోనే కుల ధ్రువపత్రం జత చేశారు. 2023 వరకు నెలకు గరిష్ఠంగా 200 యూనిట్లలోపు వినియోగిస్తే బిల్లు వచ్చేది కాదు. 2024 నుంచి నెలకు రూ. 2 వేల నుంచి రూ. 10 వేల వరకు బిల్లులు వస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవిందరావు చెప్పారు. సకాలంలో బిల్లులు చెల్లించకపోతే అధికారులు వచ్చి విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వర్తింపజేయాలని డిమాండు చేశారు. పెద్దగరువులో 10 స్తంభాలు తుప్పుపట్టి పడిపోయేలా ఉన్నాయని, వాటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజన సంఘ నాయకులు జెన్నయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రావికమతం ఉప కేంద్రం వద్ద ఆదివాసీల ఆందోళన

శ్మశానం ఆక్రమణపై నిరసన

చీడికాడ, న్యూస్‌టుడే: కోనాం పంచాయతీ కొండ్లకొత్తూరులోని శ్మశానవాటిక ఆక్రమణకు గురైనా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని సీపీఎం మండల కార్యదర్శి దేముడునాయుడు ఆరోపించారు. ఈ మేరకు శనివారం సీపీఎం ఆధ్వర్యంలో శ్మశానవాటిక వద్ద గిరిజనులతో కలిసి నిరసన తెలిపారు. శ్మశానవాటికతోపాటు రహదారి ఆక్రమణకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని మండిపడ్డారు. రెవెన్యూ శాఖ స్పందించి సర్వేచేయాలని కోరారు.

ఉర్దూ పాఠశాల ఏర్పాటుకు కృషి

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరంలో ఉర్దూ పాఠశాల ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే కేఎస్‌ఎన్‌ఎస్ రాజు హామీ ఇచ్చారు. చోడవరం పట్టణ శివారు ద్వారకానగర్‌లో ముస్లింలు సొంత నిధులతో ఏర్పాటు చేసుకున్న ఉర్దూ పాఠశాలను శనివారం ప్రారంభించారు. ముస్లింల సంక్షేమానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. ద్వారకానగర్‌లో నెలాఖరు నాటికి అభివృద్ధి పనులు పూర్తవుతాయని చెప్పారు. ముస్లింల అభివృద్ధి సొసైటీ అధ్యక్షుడు ముఖ్‌బిల్లా అహ్మమద్, షేక్ మున్నీర్ బాషా, ఆఫీస్ ఆఫ్జల్, పీఏసీఎస్ అధ్యక్షుడు గూనూరు మూలునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ద్వారకానగర్‌లో ఉర్దూ పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజు

నకిలీ నోట్లతో చిరువ్యాపారులకు టోకరా!



ఈయన పేరు సిగిరెడ్డి అప్పలనాయుడు. కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తుంటాడు. మహరాజ్ హోటల్‌కు సమీపంలో పాత పెట్రోలు బంకు వద్ద రోడ్డుపై శనివారం కూరగాయలు అమ్ముతుండగా ఓ యువకుడు వచ్చి వంద రూపాయల కూరగాయలు కొని రూ. 500 నోటు అని చెప్పి నకిలీ నోటు ఇచ్చి చిల్లర తీసుకుని వెళ్లిపోయాడు. కాసేపటి తరువాత అప్పలనాయుడుకు చిల్లర అవసరమై పక్కనున్న దుకాణదారుడికి వద్దకు వెళ్లగా.. నకిలీ నోటుతో టోకరా వేశాడని తెలిసి లబోదిబోమన్నాడు. గతంలోనూ రెండుసార్లు ఇలా దొంగనోట్లు అంట గట్టారని వాపోయాడు. స్కూళ్లలో ప్రాజెక్టు పనులకు విద్యార్థులు ఉపయోగించే ఈ నోట్లను కొందరు ఆన్‌లైన్‌లో బుక్ చేసి నిరక్షరాస్యులు, వృద్ధులకు అంటగడుతున్నారు. – నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే

విద్యార్థులతో అధ్యాపకులు

ఉపకార వేతనాలకు ఎంపిక

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు సంతూర్ ఉపకార వేతనాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డాక్టర్ సీవీఎస్‌ఎస్ శాస్త్రి చెప్పారు. విప్రో కంపెనీ నిర్వహించిన పరీక్షలో 14 మంది విద్యార్థినులు సత్తా చాటారన్నారు. ఈ సందర్భంగా శనివారం వారిని అధ్యాపకులతో కలిసి అభినందించారు.

విద్యార్థులకు స్ఫూర్తి సంజీవయ్య

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: వివక్షను ఎదుర్కొంటూనే న్యాయవాద విద్య అభ్యసించిన దామోదరం సంజీవయ్య రాజకీయాల్లో రాణించి తన 35వ ఏటనే రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రి అయ్యారని పెదబొడ్డేపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.రవి అన్నారు. సంజీవయ్య 105వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటైన కార్యక్రమంలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర మంత్రి పదవులు అలంకరించి ప్రజాసేవ చేశారని తెలిపారు. నేటితరం విద్యార్థులు ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పలువురు ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

లక్షల్లో పశువులు.. లక్ష్యానికి దూరంగా బీమా

నర్సీపట్నం, న్యూస్‌టుడే: పశు బీమా పోషకులను అసంతృప్తికి గురిచేస్తోంది. లక్షల్లో జీవాలుండగా నిధులు పరిమితంగా ఉండటమే ఇందుకు కారణం. వ్యవసాయంతోపాటు అనుబంధంగా పాడి పశువులు, మేకలు, గొర్రెల పెంపకంపై ఆధారపడి జీవనం సాగించే వారే అధికం. వ్యాధుల బారిన పడి, ప్రకృతి విపత్తుల వల్ల జీవాలు మృత్యువాత పడితే ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ పరిస్థితి తలెత్తకుండా కూటమి ప్రభుత్వం బీమా ప్రీమియం తగ్గించి ఆదుకునేందుకు ముందుకొచ్చింది. నిధుల కేటాయింపు స్వల్పంగా ఉండటంతో పశు పోషకులు నిరాశకు గురవుతున్నారు.

★ జిల్లా వ్యాప్తంగా పశు సంపదకు కొదవ లేదు. 1,87,579 ఆవులు, 2,03,524 గేదెలు, 1,99.479 మేకలున్నాయి. మూడు లక్షలకుపైగా కుటుంబాలు వీటి పోషణలో ఉన్నాయి. ప్రభుత్వం ఈ ఏడాది రెండు విడతలుగా బీమా నిమిత్తం రూ. 36 లక్షలు విడుదల చేసింది. తొలుత రూ. 28 లక్షలు మంజూరు కాగా 6,443 పశువులకు బీమా చేశారు. రెండో విడతలో రూ. 8 లక్షలే కేటాయించారు. ఈ మొత్తంతో 340 పశువులకే బీమా వర్తించింది. ఇంకా లక్షల్లో జీవాలు మిగిలిపోయాయి. జనవరి నెలాఖరుతో గడువు ముగియడంతో మళ్లీ నిధులు కేటాయించే వరకు పశుపోషకులు ఎదురు చూడాల్సిన పరిస్థితి.

★ ప్రభుత్వం పశు బీమాకు 85 శాతం రాయితీ ప్రకటించడంతో రైతులంతా ఆసక్తి చూపుతున్నారు. కాలపరిమితి మూడేళ్లు. సరిపడా నిధులు విడుదల కాకపోవడంతో అధిక సంఖ్యలో ముందుకొచ్చే రైతులకు సమాధానం చెప్పలేక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. చివరిగా వచ్చిన రూ. 8 లక్షలతో 24 మండలాల్లోని పశువులకు బీమా చేసేందుకు అవస్థలు పడ్డారు. ప్రభుత్వం మళ్లీ నిధులిస్తే మిగతా వాటికి బీమా చేస్తామని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి రామ్మోహనరావు పేర్కొన్నారు.

కల్యాణపులోవకు వెళ్లే దారులన్నీ అభివృద్ధి

రావికమతం, న్యూస్‌టుడే: పోతురాజుబాబు జాతర దృష్ట్యా కల్యాణపులోవకు వెళ్లే అన్ని రోడ్లను మెరుగుపర్చారు. దొండపూడి రాణా నుంచి కల్యాణపులోవ వరకు 8 కి.మీల తారు రోడ్డు ఉంది. దీన్ని కలుపుతూ కొత్తకోట నుంచి జెడ్.కొత్తపట్నం మీదుగా ప్రత్యామ్నాయ రోడ్డు ఉంది. టి.అర్జాపురం శాస్త్రి తోట నుంచి చీమలపాడు వరకు కాలువ గట్టు మీదుగా మట్టి రోడ్డు ఉంది. జాతరకు వాహనాలపై వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా ఈ రోడ్లను అభివృద్ధి చేస్తున్నారు. ఇరువైపులా తుప్పలు తొలగించి డోజర్‌తో చదును చేయిస్తున్నారు. కల్యాణపులోవ నుంచి నేరుగా పోతురాజుబాబు ప్రధాన ఆలయం వద్దకే ఆర్టీసీ బస్సులు, వాహనాలు చేరుకునేలా కొత్తగా మట్టితో దగ్గరిదారిగా మట్టితో రింగ్ రోడ్డు ఏర్పాటు చేయించారు.

ములకలాపల్లి వద్ద వాహనాలను మళ్లించేందుకు రోడ్డు నిర్మాణం

కార్యకర్తలకు అండగా ఉంటాం

చోడవరం, న్యూస్‌టుడే: పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ భరోసా కల్పిస్తామని వైకాపా జిల్లా అధ్యక్షుడు అమర్నాథ్ పేర్కొన్నారు. ఇటీవల కారు ప్రమాదంలో గాయపడిన ఖండేపల్లి పీఏసీఎస్ పూర్వ అధ్యక్షుడు సేనాపతి సత్యారావును శనివారం పరామర్శించారు. అంకుపాలెంలో సర్పంచి నాగులాపల్లి రాంబాబు కుటుంబ సభ్యులను కలిశారు. సత్యారావు, సత్య, వెంకటరావు వెంట ఉన్నారు.

వైభవంగా సీతారామాంజనేయుల తీర్థం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: ఆర్లిలో సీతారామాంజనేయుల తీర్థం శనివారం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు కొనసాగాయి. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



రామాలయం ఎదుట కోలాటం ప్రదర్శన

ఆకట్టుకున్న కోలాటం

చీడికాడ, న్యూస్‌టుడే: సిరిజాం పంచాయతీ లక్ష్మీనారాయణపురంలో శనివారం సీతారాముల తీర్థం ఘనంగా జరిగింది. మహిళల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. జానపద, భక్తి గీతాలతో కోలాటం ఆడారు. షటిల్ టోర్నమెంటు నిర్వహించారు. రాత్రికి గయోపాఖ్యానం, భక్తచింతామణి పౌరాణిక నాటకాలను ప్రదర్శించారు.

నేడు దుర్గాంబిక తీర్థం

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరామపట్నంలో దుర్గాంబిక తీర్థమహోత్సవం ఆదివారం జరగనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం నుంచి అమ్మవారికి పసుపు, కుంకుమతో ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం ఎడ్ల, గుర్రం పరుగు, కోలాటం పోటీలు కొనసాగనున్నాయి. రాత్రికి సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

నేడు వాలీబాల్, ముగ్గుల పోటీలు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: సూర్రెడ్డిపాలెంలో ఆదివారం వాలీబాల్, ముగ్గుల పోటీలు జరగనున్నాయి. జేఎంఆర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. వాలీబాల్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన జట్లకు రూ. 20 వేలు, రూ. 10 వేలు, ముగ్గుల పోటీల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన వారికి రూ. 10, రూ. 5 వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కుర్చీలాటలో విజేతలకు రూ. 5 వేలు, రూ. 3 వేలు అందజేస్తామన్నారు.

తురువోలులో ఎడ్ల పోటీలు

చీడికాడ, న్యూస్‌టుడే: తురువోలులో ఉమామహేశ్వర మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం జిల్లాస్థాయి ఎడ్ల పరుగు పోటీలు నిర్వహించనున్నారు.. గెలుపొందిన బండి యజమానికి ప్రథమ బహుమతిగా రూ. 25 వేలు ప్రకటించారు. వరసగా ఎనిమిది స్థానాలకు నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయండి

చీడికాడ, న్యూస్‌టుడే: పక్కా ఇళ్ల నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేయించాలని గృహ నిర్మాణ సంస్థ నర్సీపట్నం డివిజన్ ఈఈ శ్రీనివాస్ సూచించారు. మండల ప్రత్యేకాధికారి మూర్తితో కలిసి చినగోగాడ వద్ద ప్రభుత్వ లేఅవుటులోని పక్కాఇళ్లను శనివారం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి రూ. 1.8 లక్షలు కాగా, బీసీ, ఎస్సీలకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు, పీవీటీజీలకు రూ. లక్ష వరకు అదనంగా ప్రభుత్వం సాయం అందిస్తుందన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణ సంస్థ సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ఈఈ సమావేశం నిర్వహించారు. మండలంలోని 429 ఇళ్లు వివిధ దశల్లో ఉండగా.. నెలాఖరు నాటికి 284 ఇళ్లను పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించి, పనులు వేగవంతం చేయాలన్నారు. ఏఈ సూరిబాబు పాల్గొన్నారు.

చినగోగాడ లేఅవుట్ సందర్శనకు వస్తున్న ఈఈ శ్రీనివాస్, ప్రత్యేకాధికారి మూర్తి

ఈ లారీలతో రాకపోకలకు ఇబ్బందే..?

జాతర నేపథ్యంలో అప్రమత్తం అవసరం

రావికమతం, న్యూస్‌టుడే: అసలే ఇరుకు రోడ్డు. అటవీ అధికారులు సీజ్ చేసిన ఆరు ట్రాలీ వాహనాలు రోడ్డు పక్కన ఐదేళ్లుగా వదిలేశారు. మహా శివరాత్రికి కల్యాణపులోవలో ఆదివారం నుంచి మూడు రోజులపాటు పోతురాజుబాబు జాతర జరగనుంది. లక్షల్లో భక్తులు తరలివస్తారు. ఆర్టీసీ 75 బస్సులు నడుపుతోంది. కార్లు, ఆటోలు, వ్యాన్లు ద్విచక్ర వాహనాలపై వచ్చే భక్తులు, జాతర స్పెషల్ బస్సులు ఈ మార్గం మీదుగానే కల్యాణపులోవకు వెళ్లాలి. జాతర జరిగే మూడు రోజులు దొండపూడి చెక్‌పోస్టు నుంచి కల్యాణపులోవ వరకు రద్దీగా ఉంటుంది. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు తంటాలు పడుతుంటారు. రోడ్డు పక్కనున్న ట్రాలీలతో ట్రాఫిక్ సమస్య మరింత జటిలం కానుంది. కోర్టు అనుమతి లేకుండా ట్రాలీలను వాటి యజమానులు తీసుకెళ్లే పరిస్థితి లేదని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా భక్తులు, వాహనచోదకులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది.

★ అజేయపురం స్టోన్ ప్లస్ క్వారీ యాజమాన్యం రక్షిత అటవీ ప్రాంతంలో గ్రానైట్ తవ్వకాలు జరుపుతోందన్న అభియోగాలపై అటవీ, రెవెన్యూ, గనులశాఖ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి క్వారీని మూసేయించారు. గ్రానైట్ రాళ్లను అక్కడి నుంచి తరలించకుండా ఆంక్షలు విధించారు. అటవీ అధికారుల అనుమతి లేకుండా రాత్రి వేళల్లో ట్రాలీలపై గ్రానైట్ రాళ్లను తరలిస్తుండగా గిరిజనులు అడ్డగించి అధికారులకు అప్పగించారు. ఆరు ట్రాలీలను సీజ్ చేసి దొండపూడి రాణా వద్ద ఇలా రోడ్డు పక్కన ఉంచారు.

రోడ్డు పక్కన గ్రానైట్ ట్రాలీలు

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1:
ఫంకీ
స్క్రీన్-2:
మన శంకర వరప్రసాద్ గారు

పారా వాలీబాల్ పోటీల్లో సత్తా

పెందుర్తి, న్యూస్‌టుడే: ఇటీవల పారా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పెందుర్తి భాష్యం పాఠశాల విద్యార్థిని జి.నాగగౌరి శ్రీవల్లి బాలికల విభాగంలో ఉత్తమ ప్రదర్శన చేసిందని ప్రిన్సిపల్ దీపిక తెలిపారు. పోటీల్లో ఆమె అందరికంటే ఎక్కువ మెరిట్ సాధించిందని వివరించారు. ఈ సందర్భంగా భాష్యం పాఠశాలల జెడ్ఈవో వెంకట్ శ్రీవల్లిని అభినందించారు.

నాగ గౌరీ శ్రీవల్లిని అభినందిస్తున్న జెడ్ఈవో వెంకట్

మంత్రి నారా లోకేశ్ ఆతిథ్యం మరువలేనిది

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంచి సంప్రదాయాన్ని పాటిస్తున్నారని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారిగా రాష్ట్రంలోని కూటమి పార్టీల ఎమ్మెల్యేలను కుటుంబ సమేతంగా విందుకు ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. శుక్రవారం రాత్రి భార్య మహాలక్ష్మి, కుమారుడు రంగనాథ్‌బాబుతో కలిసి లోకేశ్ ఆతిథ్యాన్ని స్వీకరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొత్తలో ఈ విధానాన్ని అమలు చేశారని, మళ్లీ 30 ఏళ్ల తర్వాత లోకేశ్ ఈ సంప్రదాయానికి శ్రీకారం చుట్టారన్నారు. లోకేశ్ తమ యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు సతీమణి మహాలక్ష్మికి మంగళగిరి పట్టుచీర బహుమతిగా ఇచ్చారన్నారు.


మంత్రి నారా లోకేశ్‌తో పంచకర్ల రమేశ్‌బాబు, కుటుంబ సభ్యులు

అవీ ఇవీ

కేవైసీ లేకుండా సిమ్ కార్డులు జారీ చేయవద్దు

పెందుర్తి, న్యూస్‌టుడే: వినియోగదారుల నుంచి కేవైసీ తీసుకోకుండా దుకాణదారులు మొబైల్ నెట్‌వర్క్‌ల సిమ్‌కార్డులను జారీ చేయవద్దని పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ సూచించారు. ఆ మేరకు పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని సిమ్‌కార్డులు విక్రయించే దుకాణదారులకు నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. సరైన ఆధారాలు లేకుండా సిమ్‌కార్డులు జారీ చేస్తే సైబర్ నేరాలు, మోసాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పెరిగిపోయే ప్రమాదం ఉన్నందున ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ పేర్కొన్నారు.

సిమ్‌కార్డుల విక్రయదారులకు నోటీసు అందిస్తున్న కానిస్టేబుల్ చంద్రశేఖర్

విస్తీర్ణంలో తప్పులు.. లబ్ధిదారులకు తిప్పలు

ప్రభుత్వం ఆదుకోవాలని వినతి

వేపగుంట, న్యూస్‌టుడే

ప్రభుత్వం జారీ చేసిన పట్టాల్లో నమోదైన తప్పులు లబ్ధిదారులను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. నిరభ్యంతర ప్రభుత్వ భూముల్లోని నివాసాలను 2017లో అప్పటి తెదేపా ప్రభుత్వం జీవో నంబరు 296ద్వారా క్రమబద్ధీకరించి లబ్ధిదారులకు పట్టాలు అందజేసింది. ఆయా పట్టాలకు కన్వేయన్స్ డీడ్ రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉండగా, తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు.

★ ఇప్పుడు కూటమి ప్రభుత్వం పట్టాలకు రిజిస్ట్రేషన్లు చేయించే ప్రక్రియను ప్రారంభించింది. ఇదిలా ఉండగా కొందరు లబ్ధిదారుల పట్టాల్లో విస్తీర్ణం, హద్దులు, అడ్రస్ వివరాలు తప్పుగా నమోదయ్యాయి. విస్తీర్ణం విషయాన్ని వదిలేసి హద్దులు, అడ్రస్సులు మాత్రమే మార్పు చేయాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. దీంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.


వేపగుంట కొండవాలు ప్రాంతంలోని నివాసాలు

వెయ్యి పట్టాల్లో తప్పులు: పెందుర్తి మండల పరిధిలో సుమారు 4వేల మందికి నాడు ప్రభుత్వం పట్టాలను మంజూరు చేసింది. వాటిల్లో సుమారు వెయ్యింటిలో విస్తీర్ణం వివరాలు తప్పుగా నమోదయ్యాయి. 60గజాల స్థలంలో నివాసం ఉంటే 100గజాలని, 100గజాల్లో ఉంటే 120 గజాలని, మరి కొందరి పట్టాల్లో ఏకంగా 10, 20 గజాల్లో ఇళ్లు ఉన్నట్టుగా నమోదయ్యాయి. వాటిని సరిచేయాలని లబ్ధిదారులు పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నారు.

ఇబ్బందులు ఇలా..: ★ కొన్ని పట్టాల్లో 100గజాల స్థలం నమోదు కాగా క్షేత్రస్థాయిలో 80, 70గజాలకు మించి ఉండటం లేదు. దీంతో ఇంటిపై రుణాలు ఇవ్వాలని బ్యాంకులకు వెళితే పట్టాల్లో తప్పు ఉన్నాయని అభ్యంతరం చెబుతున్నారు. స్థల విస్తీర్ణం ప్రకారమే రుణం ఇస్తామని బ్యాంకు అధికారులు చెబుతున్నారు.

★ పట్టాల్లో హద్దులు, పేర్ల తప్పులను మార్పు చేసే అధికారం స్థానిక మండల రెవెన్యూ అధికారులకు ప్రభుత్వం కల్పించింది. ఆ మేరకు వారు తప్పులను సరిదిద్ది ముద్రణ కోసం పట్టాలను వెనక్కి పంపించారు. విస్తీర్ణంలో తప్పుల గురించి ఎవరూ పట్టించుకోవడం లేదని, ఈ సమస్యను ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ

పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పెందుర్తి, న్యూస్‌టుడే: విజయవాడలో విశ్వం ఎడ్యుటెక్ సంస్థ శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్, వేద గణితం పోటీల్లో పెందుర్తి యూనిక్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని ప్రిన్సిపల్ కోనేటి ఆదినారాయణ తెలిపారు. వేద గణితంలో టి.నవీన్, బి.ఆదిత్య ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. అబాకస్‌లో లోకనాథం లిఖితశ్రీ, గొంతిన ఛాయశ్రీ ద్వితీయ బహుమతులు సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. జూనియర్ అబాకస్‌లో టి.భువిక మూడో స్థానంలో నిలిచిందని వివరించారు.

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: జాతీయస్థాయి అబాకస్ పోటీలకు నరవ అక్షయ పాఠశాల విద్యార్థులు అర్హత సాధించారని నిర్వాహకులు తెలిపారు. విజయవాడలో విశ్వం ఎడ్యుటెక్ సంస్థ నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు తమ విద్యార్థులు ప్రతిభ చూపారన్నారు. ఎ.లలితకుమార్ ప్రథమ, బి.రోహిత్ ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. ఎం.సమీర్ జూనియర్ లెవెల్‌లో జీనియస్ బహుమతి సాధించారని ప్రిన్సిపల్ డి.ప్రియబాంధవి తెలిపారు. రాష్ట్ర అన్‌ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యం అసోసియేషన్ అధ్యక్షులు రమణారెడ్డి, పోటీల నిర్వాహక సంస్థ సీఈవో హరిచరణ్, విశాఖ శాఖ డైరెక్టరు జగదీశ్‌ల చేతులమీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

యువ క్రికెటర్‌కు అభినందన

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ క్రికెట్ టీం అండర్-14లో ఎంపికైన యషిల్ విష్ణేష్‌ను డీఆర్ఎం లలిత్ బోత్రా అభినందించారు. యషిల్ విష్ణేష్ తండ్రి వై.మధు రైల్వే ఉద్యోగి, రైల్వే తరఫున క్రికెటర్. విష్ణేష్ రైల్వే క్రికెట్ అకాడమీలో శిక్షణ పొంది, విశాఖపట్నం జిల్లా క్రికెట్ సంఘం ద్వారా మంచి ఆటగాడిగా గుర్తింపు పొందాడు. త్వరలో తమిళనాడులో జరిగే అండర్-14 మ్యాచ్‌లో పాల్గొనే అవకాశాలున్నాయి. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ, రైల్వే క్రికెట్ అకాడమీ రైల్వే ఉద్యోగుల పిల్లలకు, యువతకు మంచి నైపుణ్యాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.

డీఆర్ఎం లలిత్ బోత్రాతో క్రికెటర్ యషిల్ విష్ణేష్

అన్నప్రసాద పథకానికి విరాళాలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి శనివారం పలువురు దాతలు విరాళాలు సమర్పించారు. నగరంలోని సీతమ్మధార ప్రాంతానికి చెందిన కె.చంద్రశేఖర్ రూ.లక్ష విరాళాన్ని చెక్కు రూపంలో ఈవో జె.వెంకటరావుకు అందజేశారు. అలాగే ద్వారకానగర్‌కు చెందిన లేజర్ సిస్టమ్స్ సంస్థ ప్రతినిధి ఎం.ప్రసాదరావు రూ.1,01,116 విరాళాన్ని నగదు రూపంలో ప్రొటోకాల్ పర్యవేక్షకుడు త్రిమూర్తులుకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

కార్మికనగర్‌లో రూ.34లక్షలతో రోడ్ల నిర్మాణం

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శానాపతి వసంత, తదితరులు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ సమీపంలోని కార్మికనగర్‌లో రూ.34లక్షలతో రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత తెలిపారు. ఆ మేరకు శనివారం కాలనీవాసులతో కలిసి ఆయా పనులను పరిశీలించారు. నాణ్యతలో రాజీపడకుండా పనులు చేయాలని గుత్తేదారును ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీవాసులు బమ్మిడి రమణ, తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక సమస్యను పరిష్కరించండి

వరలక్ష్మినగర్(పెందుర్తి), న్యూస్‌టుడే: వరలక్ష్మినగర్‌లో శ్మశానవాటిక సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. కాలనీవాసులు, దాతల సహకారంతో ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక సామాజిక భవనాన్ని శనివారం కార్పొరేటర్ ముమ్మన దేముడు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను కార్పొరేటర్‌కు వివరించారు. భవనాన్ని పూర్తిచేయడానికి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాలనీ మహిళా అసోసియేషన్ సభ్యులు, అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ముమ్మన దేముడు

ఆకట్టుకున్న స్పార్కిల్ వైజాగ్ ఫినాలే పోటీలు

ర్యాంప్ వాక్ చేస్తున్న మహిళలు

స్వర్ణభారతి(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: నగరంలోని స్వర్ణ భారతి ఇండోర్‌స్టేడియంలో శనివారం సొంతంత్ర ఎలైట్ మోడల్ ఇన్‌స్టిట్యూట్, విస్ట సంయుక్త ఆధ్వర్యంలో టీన్, మిస్, మిసెస్, మిస్టర్ స్పార్కిల్ వైజాగ్ పేరిట 2025-26 గ్రాండ్ ఫినాలే పోటీలను నిర్వహించారు. సుమారు 150మంది పోటీల్లో పాల్గొన్నారని నిర్వాహకులు సన్ని, బుగత లక్ష్మీ తెలిపారు. మోడలింగ్‌లో ఆసక్తి ఉన్న వారిని జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. 18-50ఏళ్ల లోపు మహిళలు తెలుగుదనం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించి ర్యాంప్ వాక్ చేసి ఆకట్టుకున్నారు.

జాతీయస్థాయి ప్రతిభా పరీక్షలో పతకాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో జరిగిన క్యాట్ ప్రతిభా పరీక్షలో పెందుర్తి శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు సత్తాచాటారని ప్రిన్సిపల్ తారకేశ్వరరావు తెలిపారు. మొదటి స్థాయికి 207మంది హాజరు కాగా 175మంది అర్హత సాధించారన్నారు. రెండో స్థాయిలో 22మంది నగదు బహుమతులు, పతకాలు, యోగ్యతాపత్రాలు సాధించారని వివరించారు. మొత్తం 96మంది పతకాలు, 57మంది యోగ్యతాపత్రాలు పొందారని తెలిపారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు.

విద్యార్థులతో ప్రిన్సిపల్ తారకేశ్వరరావు, ఉపాధ్యాయులు

ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: పాతనగరం బురుజుపేటలోని కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఆస్థాన నాదస్వర డోలు కళాకారుల బృందం ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. జగదాంబకూడలి వద్దగల అంబికాబాగ్ దేవాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన ఉత్సవాలను ఈవో కె.శోభారాణి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఐవీఎల్ శాస్త్రి సంగీత సమితి వ్యవస్థాపకులు ఆకొండి వెంకటరావు శిష్య బృందం కచేరి చేసి భక్తులను ఆకట్టుకున్నారు. ఆలయ డీఈ సి.హెచ్.వి.రమణ, ఏఈ సూరిబాబు, నాదస్వర డోలు విద్వాంసుల బృందం సభ్యులు పి.దయాకర్, తిరుపతిరావు, చిన్నారావు, ఎంవీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కచేరి చేస్తున్న కళాకారులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

లంకెలపాలెం (పరవాడ), న్యూస్‌టుడే: గ్రామాల్లో పూర్తిస్థాయిలో వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. జీవీఎంసీ 85వ వార్డు పరిధి మంత్రి పాలెంలో రూ.1.79 కోట్ల అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఆయా నిధులతో వార్డు పరిధి మంత్రిపాలెంతో పాటు ఈ.మర్రి పాలెం, గంజిపేట, శ్రీరామ్‌నగర్, గొన్నవానిపాలెం, గంగిరెడ్లకాలనీలోని సీసీరోడ్లు, డ్రైన్లు, ప్రహరీ, కల్వర్టులు నిర్మిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యేను కూటమి నాయకులు సత్కరించారు. 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, నాయకులు ఇల్లపు ప్రసాదు, జెర్రిపోతుల అప్పారావు, దుల్ల రామునాయుడు, గవర సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాల వద్ద ఎమ్మెల్యే రమేశ్‌బాబు, తదితరులు

పింఛనర్ల ఐక్యతతో సమస్యల పరిష్కారం

మాధవధార, న్యూస్‌టుడే: పింఛనర్లందరూ ఐక్యంగా ఉండి తమ సమస్యలపై పోరాటాలు చేయడం వల్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకోవచ్చునని పోర్టు పింఛనర్ల సంఘం అధ్యక్షుడు చౌదిరి అప్పారావు పేర్కొన్నారు. కళింగనగర్‌లోని పింఛనర్ల సంఘం కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. పింఛనర్ల ప్రధాన సమస్యల్లో 70 శాతం నెల రోజుల్లో పరిష్కారం చూపిస్తామని పోర్టు యాజమాన్యం హామీ ఇవ్వడంతో ఈనెల 12న చేపట్టాల్సిన ఆరు మేజర్ పోర్టు పింఛనర్ల దేశవ్యాప్త సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశామన్నారు. ఈ సందర్భంగా పోర్టు పింఛనర్ల సంఘం ముద్రించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సంఘం సభ్యులు బి.వి.ఏ.నాయుడు, కదిరి అప్పారావులకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పులి ప్రకాశరావు పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పోర్టు పింఛనర్ల సంఘం ప్రతినిధులు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు కల్పించాలని డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు కల్పించాలని సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎం.పైడిరాజు, జిల్లా సహాయ కార్యదర్శి కె.సత్యనారాయణ మాట్లాడారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే మెడికల్ మాఫియాను అరికట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో లోపాలను సాకుగా తీసుకొని ప్రైవేటు యాజమాన్యాల ఆధ్వర్యంలో అనేక ఆసుపత్రులు పుట్టుకొచ్చి రోగులను పీడిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిలిపివేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్ అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. పార్టీ నాయకులు కె.వనజాక్షి, కె.సత్యాంజనేయ, మన్మథరావు, నాగభూషణం, ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

నేడు అన్నదానం 50ఏళ్ల ఉత్సవం

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట వీరాంజనేయస్వామి ఆలయం వద్ద ప్రతి ఏడాది మహాశివరాత్రి పర్వదినాన జరిగే భారీ అన్నదాన కార్యక్రమానికి ఈ ఏడాది ఫిబ్రవరి 15వ తేదీ నాటికి 50ఏళ్లు పూర్తవుతుంది. ఈ సందర్భంగా అన్నదానాన్ని మరింత ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు, వ్యాపారవేత్త, కేంద్ర గౌరీ సేవా సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ, తులశమ్మ దంపతులు తెలిపారు. పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు హాజరై అన్నదాన వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తారన్నారు. అదేవిధంగా ఆదివారం వీరాంజనేయస్వామి పరస నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. దీనిలో భాగంగా రాత్రి ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

వేపగుంటలో వీరాంజనేయస్వామి

శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

పరవాడ, న్యూస్‌టుడే: పెదగంట్యాడ మండలం అప్పికొండ సోమేశ్వర స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి ఉత్సవాల నిమిత్తం ఏర్పాట్లు పూర్తి చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలి రానుండటంతో ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు, నీడనిమిత్తం శామియానాలను ఏర్పాటు చేశారు ఆలయం, బీచ్ పరిసరాల్లో పెద్దఎత్తున విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో పద్మావతి తెలిపారు.

అప్పికొండ తీరం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్తు దీపాలు

17న పోలమాంబ ఉత్సవం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడమండలం ఈ.బోనంగి ఫార్మాసిటీ పునరావాస కాలనీవాసుల ఆరాధ్య దేవత పోలమాంబ అమ్మవారి పండగను ఈనెల 17న నిర్వహించనున్నారు. ఇందుకు ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. సాయంత్రం అనుపోత్సవం, రాత్రికి డాన్స్‌బేబీడాన్స్ ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

వెనుకబడిన 'పది' విద్యార్థులకు రెసిడెన్షియల్ శిబిరం

ధారపాలెం (అరిలోవ), న్యూస్‌టుడే: చదువులో వెనుకబడిన పదో తరగతి విద్యార్థులకు రెసిడెన్షియల్ శిబిరం ఏర్పాటు చేశారు. నగరంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో వెనుకబడి ఉన్నవారిని ఎంపికచేసి శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో ప్రత్యేకంగా చదివిస్తున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి 47 మందిని ఎంపిక చేశామని, వారికి వసతి, భోజనం ఏర్పాటు చేసి, నెల రోజులు పాఠశాలలోనే ఉంచి చదివిస్తామని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరావు తెలిపారు. డీఈఓ ప్రేమకుమార్ పర్యవేక్షణలో ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు క్షేత్ర స్థాయిలో ఉంటూ ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు పిల్లలను చదివిస్తున్నారు. 30 రోజులకు సమయ పట్టిక రూపొందించి విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. మంచి ఆహారం ఇవ్వడంతోపాటు, వ్యాయామం, ధ్యానం తరగతులు నిర్వహిస్తున్నామని, క్రమశిక్షణ అలవరుస్తూ చదువుపై ఏకాగ్రత కలిగేలా కౌన్సెలింగ్ ఇస్తున్నామని గురుకుల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యాసాగర్ తెలిపారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో మొదటిసారిగా ఈ విధానం అమలు చేస్తున్నామని ఎంఈఓ సీహెచ్ రవీంద్రబాబు తెలిపారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడమండలం ఈ.భోనంగి ఫార్మాసిటీ పునరావాసకాలనీ కొండపై కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

శ్రీనివాసుడికి వైభవంగా తోమాల సేవ

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి శనివారం తోమాల సేవను వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున సుప్రభాతం, ఆరాధన, బాలభోగం వంటి సేవలు జరిపారు. శ్రీవారిని వివిధ వర్ణాల పూలమాలలతో అలంకరించి సహస్రనామార్చన చేశారు. ధూపదీప సేవలు చేసి నివేదనలు సమర్పించారు. నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

శ్రీవారికి పూజలు చేస్తున్న అర్చక స్వామి

వైభవంగా సత్తెమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

సత్తివానిపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే : సత్తివానిపాలెంలో సత్తెమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. నగర పోలీసు కమిషనరు శంఖబ్రత బాగ్చీ, పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, జనసేన నాయకులు పంచకర్ల వెంకటేశ్వరరావు, ఆలయ ధర్మకర్త ఒమ్మి కుంచుబాబు, స్థానిక పెద్దలు ఒమ్మి సత్యం, గాజువాక ట్రాఫిక్ సీఐ హుస్సేన్ అమ్మవారి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సుమారు 4వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

అన్నదానం చేస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

పూజలందుకున్న సత్తెమ్మతల్లి అమ్మవారు

ముత్యమాంబ ఆలయ వార్షికోత్సవం

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే : నరవలో ముత్యమాంబ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఆలయ ధర్మకర్త గవర సత్తిబాబు కార్యక్రమాలను పర్యవేక్షించారు. వార్షికోత్సవం సందర్భంగా నూతనంగా తయారు చేయించిన అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో బాణసంచా కాల్పులు, నేల డాన్సులు, తప్పెటగుళ్ల నడుమ భారీగా ఊరేగించారు. కార్పొరేటరు మొల్లి ముత్యాలనాయుడు, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండిబాబ్జీ, జనసేన నాయకులు పంచకర్ల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

దేశపాత్రునిపాలెం (పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం గ్రామంలో ఆదివారం పోలమాంబ ఆలయ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు జరుగుతాయన్నారు.

16న శ్రవణానక్షత్ర పూజలు

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: రవినగర్ శేషాద్రి శిఖరం పైగల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి తోమాల సేవ, పంచామృతాభిషేకాలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 16న వేంకటేశ్వరస్వామి జన్మ నక్షత్రమైన శ్రవణం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

10వ వర్ధంతి
పవిత్రమైన మీ ఆత్మకు ఆ భగవంతుని సన్నిధిలో శాంతి కలగాలని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ శరగడం బాబురావు గారు (సింహా) పాత పెందుర్తి
అంబికా స్వీట్స్ & బేకరి, అంబికా గణేష్
శంకరరామ్మూర్తి బ్రదర్స్ హేమాగార్మెంట్స్ & శారీస్
పొట్నూరు శంకరరావు ఫైనాన్షియర్, సరిపల్లి
బండారు నాగేశ్వరరావు TDP ప్రధాన కార్యదర్శి
M. శ్రీను శ్రీను హెయిర్ స్టైల్


10వ వర్ధంతి
పవిత్రమైన మీ ఆత్మకు ఆ భగవంతుని సన్నిధిలో శాంతి కలగాలని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ శరగడం బాబురావు గారు (సింహా) పాత పెందుర్తి
శరగడం గణేష్
దొడ్డి నర్సింగ్
మళ్ళ శ్రీను
పీలా విజయ్
మాటేటి శ్రీను
శరగడం కుమార్

మహాశివరాత్రి శుభాకాంక్షలు
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ సోమలింగేశ్వర స్వామి (లింగాల తిరుగుడు) దర్శించుకొని ఆలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుకుంటూ... శుభాకాంక్షలతో...
శ్రీ సోమలింగేశ్వర స్వామి వారి దేవస్థానం (లింగాల తిరుగుడు) భక్త బృందం
సబ్బవరం (మం), అనకాపల్లి జిల్లా

శివరాత్రి మరియు జాగరణ మహోత్సవ శుభాకాంక్షలు

శ్రీశ్రీశ్రీ సోమేశ్వర స్వామివారు, అప్పికొండ
పెదగంట్యాడ మండలం, విశాఖపట్నం జిల్లా


తేది: 15-02-2026 ఆదివారం "మహాశివరాత్రి" పర్వదినం
తేది: 16-02-2026 సోమవారం జాగరణ పుణ్యస్నానాలు
పై పర్వదినాల్లో స్వామివారి దర్శనానికి విచ్చేయుచున్న భక్త మహాశయులకు శుభాకాంక్షలు.
శ్రీ సోమేశ్వర స్వామివారి భక్తమండలి

(c) eenadu

నరమృగ వాహనంపై బుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని ప్రసిద్ధ బుగ్గ రామలింగేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. శనివారం రామలింగేశ్వరుడు, రాజరాజేశ్వరి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తి సుందరంగా అలంకరించి నరమృగ వాహనంపై కొలువుదీర్చారు. అనంతరం స్వామి వారిని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని దర్శించుకుని పులకించిపోయారు.

సొసైటీలకు త్రిసభ్య కమిటీల నియామకం

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: వివిధ రాజకీయ కారణాలతో ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న సొసైటీల త్రిసభ్య కమిటీల నియామకం ఎట్టకేలకు పూర్తయింది. సహకార సంఘాలు, ఏడీసీసీ బ్యాంకు, డీసీఎంఎస్ పాలకవర్గాల నియామకం గతేడాది జరిగింది. ఆ సమయంలో కొన్ని సొసైటీలకు పాలకవర్గ సభ్యుల నియామకంలో వివాదాలు తలెత్తడంతో పెండింగ్‌లో పెట్టారు. జిల్లాలోని ఉరవకొండ నియోజకవర్గంలో ఏడు సొసైటీల పాలకవర్గాల నియామకంపై ఆరు నెలల పాటు సందిగ్ధత నెలకొంది. తాజాగా పేర్లు సిఫార్సు చేయడంతో ఎంపిక పూర్తయింది. కూడేరు, ముద్దలాపురం, ఉరవకొండ, వజ్రకరూరు, కొట్టాలపల్లి, ఆవులెన్న, బెళుగుప్ప సొసైటీలకు త్రిసభ్య కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీసత్యసాయి జిల్లాలో బత్తలపల్లి, తాడిమర్రి సొసైటీలకూ కమిటీలను ప్రభుత్వం నియమించింది.

ఉద్యానంపై అనంత కరుణ

- సాగునీటి ప్రాజెక్టులకు రూ.3,160 కోట్లు కేటాయింపు
- ఉమ్మడి జిల్లా కరవు తీరేలా పయ్యావుల పద్దు

కూటమి ప్రభుత్వం కరవు సీమపై నిధుల వరద పారించింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఉమ్మడి అనంతపై మరోసారి కరుణ వర్షం కురిపించారు. శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ఏకంగా రూ.30 వేల కోట్లు కేటాయించడం గమనార్హం. ఈ పథకంలో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు అత్యధిక లబ్ధి చేకూరనుంది. ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచేందుకు సాగునీటి వసతిని మరింత పెంచనున్నట్లు మంత్రి పయ్యావుల బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. వీబీ జీ రామ్‌జీ పథకానికి అధిక నిధులు వెచ్చించనుండటంతో ఉమ్మడి జిల్లాకు ప్రయోజనం చేకూరనుంది. - ఈనాడు, అనంతపురం

ఉత్పాదకత పెంచేలా..

రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ఏకంగా రూ.30 వేల కోట్లు కేటాయించారు. పంటలకు సాగునీరు అందించడంతో పాటు మౌలిక వసతులు, మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థ కల్పించనున్నారు. అరటి, మామిడి, మిరప, చీనీ, వక్క, దానిమ్మ పంటల ఉత్పాదకత పెంచేందుకు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు.

జిల్లా	ఉద్యాన పంటల విస్తీర్ణం (హెక్టార్లలో)	దిగుబడి (టన్నుల్లో)
అనంతపురం	1,10,276	22.40 లక్షలు
శ్రీసత్యసాయి	41,600	9 లక్షలు

ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం

గతేడాది హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి రూ.3,243 కోట్లు కేటాయించి. తర్వాత రూ.3,931 కోట్లకు సవరించారు. మూడు నెలల వ్యవధిలోనే ఫేజ్-1లో విస్తరణ, ఫేజ్-2లో లైనింగ్ పనులు పూర్తి చేశారు. ఈ ఏడాది హంద్రీనీవాకు రూ.3,160 కోట్లు కేటాయించడం గమనార్హం. ఇందులో విద్యుత్తు బిల్లులకు రూ.900 కోట్లు, ప్రాజెక్టుల నిర్వహణకు రూ.150 కోట్లు వెచ్చించనున్నారు. నాబార్డు నుంచి రూ.800 కోట్లు సేకరించారు.
- హంద్రీనీవా ప్రధాన కాలువ పూర్తి కావడంతో శ్రీశైలం నుంచి 3,850 క్యూసెక్కుల నీటిని తీసుకుంటున్నారు. పథకాన్ని ఆధారంగా చేసుకొని నిర్మిస్తున్న జీడిపల్లి-పేరూరు, జీడిపల్లి-భైరవానితిప్ప ఎత్తిపోతల పూర్తికి నిధులు ఖర్చు చేయనున్నారు.

అన్నదాతకు అండగా..



అన్నదాత సుఖీభవకు గతేడాది రూ.6,300 కోట్లు కేటాయించగా ఈసారి రూ.6,600 కోట్లు కేటాయించారు. గతేడాది అనంతపురం జిల్లాలో 2.76 లక్షలు, శ్రీసత్యసాయి జిల్లాలో 2.24 లక్షల మందికి రూ.20 వేలు చొప్పున ఖాతాల్లో జమ చేశారు. ఈసారి కేటాయింపులు పెరగడంతో లబ్ధిదారుల సంఖ్య పెరగనుంది.

బీసీల సంక్షేమానికి పెద్దపీట

ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా ఉన్న బీసీలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి రూ.23 వేల కోట్లు కేటాయించారు. వ్యక్తిగత రుణాలు, పరిశ్రమ ఏర్పాటుకు ప్రోత్సాహం అందించనున్నారు.

- ఉమ్మడి జిల్లాలో బీసీలు: 25.3 లక్షలు

చిన్న పరిశ్రమలను ప్రోత్సహించేలా..

పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలకు ఈసారి రూ.3,161 కోట్లు కేటాయించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆటోమొబైల్, డిఫెన్స్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అనుబంధ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలకు భారీగా ఏర్పాటయ్యే అవకాశం ఉంది.

- ఉమ్మడి జిల్లాలో పరిశ్రమలు: 921
- ఎంఎస్ఎంఈలు: 89 వేలు

తల్లికి వందనానికి మరిన్ని నిధులు..

బడికి వెళ్లే పిల్లలందరికీ ఏటా రూ.15 వేలు చొప్పున అందించేందుకు కూటమి ప్రభుత్వం తల్లికి వందనం అమలు చేస్తుంది. ఈ పథకానికి రూ.9,668 కోట్లు కేటాయించారు. గతేడాదితో పోలిస్తే రూ.200 కోట్లు అధికంగా ఇచ్చారు.

- అనంతపురం జిల్లాలో లబ్ధిదారులు: 2.23 లక్షలు
- శ్రీసత్యసాయి జిల్లాలో: 2.10 లక్షలు

జేఎన్‌టీయూకు రూ.63 కోట్లు

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి గతేడాదిలాగే రూ.100 కోట్లు కేటాయించారు. జేఎన్‌టీయూకు 2025-26లో రూ.58 కోట్లు కేటాయించగా రూ.76 కోట్లకు సవరించారు. ఈసారి రూ.63 కోట్లు ఇవ్వనున్నారు. కేటాయింపులు స్వల్పంగా పెరిగినా ఇంకా ఇవ్వాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

సైబర్ నేరాల్ని అరికట్టేందుకు..

సైబర్ నేరాలను అరికట్టేందుకు జిల్లాలో సైబర్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. గతేడాది అనంతపురం జిల్లాలో 3,008 ఫిర్యాదులు అందగా వాటిలో 29 కేసులు నమోదు చేశారు. బాధితులు రూ.68 లక్షల సొమ్ము పోగొట్టుకోగా రూ.41 లక్షలు రికవరీ చేశారు. సైబర్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుతో మరింత సమర్థంగా కేసులను ఛేదించే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా పోలీసులకు 3 వేల కొత్త వాహనాలను ఇవ్వనున్నట్లు బడ్జెట్‌లో పేర్కొన్నారు. ఇందులో ఉమ్మడి అనంత జిల్లాకు 300 వరకు వాహనాలు రానున్నాయి.

జీవన ప్రమాణాల పెరుగుదలకు దోహదం

ఆచార్య వెంకటనాయుడు, ఆర్థికశాస్త్ర విభాగం, ఎస్కేయూ

రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటి రంగానికి రూ.18,264 కోట్లు కేటాయించారు. 62 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇది ప్రజల జీవన ప్రమాణస్థాయి పెంచడానికి దోహదపడుతుంది. విద్యా రంగానికి భారీగా నిధులు కేటాయించారు. అభివృద్ధి నివేదిక ఎస్సీ, బీసీల సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించారు. ధరల స్థిరీకరణకు రూ.500 కోట్లు కేటాయించారు. ఇవి ఏమాత్రం సరిపోవు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారు. క్వాంటం టెక్నాలజీకి రూ.630 కోట్లు కేటాయించారు. ఇది సంతులిత బడ్జెట్. కేటాయించిన నిధులు వాస్తవ రూపంలో ఖర్చు చేస్తే జిల్లాతో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. - న్యూస్‌టుడే, ఎస్కేయూ

ఎంతో ఉపయుక్తం - ఆచార్య నారాయణరెడ్డి, ఎంబీఏ విభాగం, జేఎన్‌టీయూ

విజన్ 2047 దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. జల్‌జీవన్ మిషన్‌కి కేటాయించిన నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి వసతులు మెరుగుపడతాయి. హార్టికల్చర్ క్లస్టర్లకు రూ.30వేల కోట్లు కేటాయించారు. రాయలసీమ ఉద్యానపంటలకు ప్రసిద్ధి. మన రైతులకు ఎంతో ఉపయోగం. జిల్లా అభివృద్ధి చెందడానికి బడ్జెట్ వెన్నుదన్నుగా నిలుస్తుంది. ఉన్నత విద్యకు మరిన్ని నిధులు కేటాయించి ఉండాలి. విశ్వవిద్యాలయాల అభివృద్ధికి నిధులు అవసరం. దూరదృష్టితో బడ్జెట్ రూపకల్పన చేశారు. అభివృద్ధి, ఉద్యోగ, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యం ఇవ్వడం శుభపరిణామం. - న్యూస్‌టుడే, జేఎన్‌టీయూ

కొత్త ఇంటి ముందు నిత్యావసరాలు అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

కదిలిన లోకం.. తీరిన కష్టం

- అనాథలకు నూతన గృహం
- ఈనాడు కథనానికి దాతల స్పందన

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రమాదంలో తండ్రి మరణం.. పిల్లలను పోషించలేక తల్లి పలాయనం.. అనాథలుగా మారిన ముగ్గురు చిన్నారులు.. వారు పడుతున్న కష్టాలపై గతేడాది సెప్టెంబరు 3న ఈనాడులో 'పాపం పసివారు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి దాతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్పందించారు. రూ.4 లక్షలు వెచ్చించి కొత్త ఇల్లు నిర్మించారు. పిల్లలకు అవసరమైన నిత్యావసర సరకులు, గ్యాస్ కనెక్షన్, దుస్తులు, నగదు సాయమందించారు. ఇప్పటికీ అందిస్తూనే ఉన్నారు. అనంతపురం గ్రామీణ మండలం రాజీవ్‌కాలనీ పంచాయతీ గణేనాయక్ కాలనీకి చెందిన చిన్నారులు నరేంద్రబాబు, వైష్ణవి, రాజేంద్రకు తల్లిదండ్రులు దూరమవడంతో నాన్నమ్మ లక్ష్మమ్మ ఒడిలో జీవిస్తున్నారు. చాలీచాలని ఆహారం, గుడిసెలో జీవన సమరం సాగిస్తున్నారు. పలువురు దాతలు గుడిసె స్థానంలో చూడముచ్చటైన ఇల్లు నిర్మించారు. శనివారం కొత్త ఇంటి వద్ద రోటరీక్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ ఆనందరావు, కె.శాంతరాజ్, రాష్ట్ర మైనార్టీ మోర్చ కార్యదర్శి జి.మహమ్మద్ రఫీ, ఎం.చంద్రశేఖర్, జె.లక్ష్మన్న తదితరులు నిత్యావసర వస్తువులు వితరణ చేసి మానవతకు అర్థంగా నిలిచారు.

స్వామి దర్శనం తర్వాతే అమ్మవారి సన్నిధికి

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బ మండలంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే ఉత్సవాలు ఆధ్యాత్మిక వైభవానికి అద్దం పడుతుంటాయి. ఈ ఉత్సవాల్లో ఓ ఆసక్తికరమైన విశేషం ఉంది. ఓ వైపు సంకేపల్లిలో వీరనారాయణ స్వామి పరసలో ప్రత్యేక పూజలు, మరోవైపు ముదిగుబ్బలో కనువిందు చేసే పెద్దమ్మ స్వామి పరస.. ఈ రెండు ఉత్సవాలు కలయిక ముదిగుబ్బకు ప్రత్యేక శోభను ఇస్తోంది. మహాశివరాత్రివేళ భక్తులు నేరుగా జాతరకు వెళ్లకుండా ముందుగా పరస మాండ్లలో గద్దెపై ఏర్పాటు చేసిన వీర నారాయణస్వామికి పూజలు నిర్వహించి, ఆపైన పెద్దమ్మతల్లిని దర్శించుకుంటారు. . వేల ఏళ్లనాటి భక్తి మార్గాన్ని నేటికీ పాటిస్తున్నారు. ఈనెల 15న జరిగే మహాశివరాత్రిరోజు రాత్రి నుంచి ముదిగుబ్బలో పెద్దమ్మ తల్లి జాతర ప్రారంభం అవుతుంది. మరుసటి రోజు 16న వీరనారాయణ స్వామి పరస ఉంటుంది. స్వామివారికి నిర్వహించే ప్రత్యేక పూజలు, ఎద్దుల బండ్ల ప్రదక్షిణను వీక్షించేందుకు ఉమ్మడి అనంత జిల్లా నుంచే కాకుండా పొరుగు జిల్లాల నుంచి కూడా వేలాదిగా భక్తులు తరలి రానున్నారు. తొలుత వీరనారాయణ స్వామిని దర్శించుకున్న తర్వాతే పెద్దమ్మతల్లి గుడికి వెళ్లడం ఇక్కడ అనాదిగా వస్తున్న సంప్రదాయం.

పూజలందుకుంటున్న వీరనారాయణస్వామి



అలంకరణలో పెద్దమ్మతల్లి

లీకేజీలమయం.. అందని జలం!

శ్రీరామిరెడ్డి పథకం నిర్వహణ అస్తవ్యస్తం

న్యూస్‌టుడే, రాయదుర్గం, కణేకల్లు, కళ్యాణదుర్గం గ్రామీణం, ఉరవకొండ: శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం తీరు అస్తవ్యస్తంగా మారింది. నీటి సరఫరాలో అడుగడుగునా లీకేజీలమయంగా మారడంతో సమస్య తీవ్ర రూపం దాలుస్తోంది. పైపులైన్లతోపాటు ఎయిర్‌వాల్వ్‌ల లీకేజీ ఎక్కువయ్యాయి. దీంతో పలు గ్రామాల్లో ప్రజలకు అరకొరగా తాగునీరు సరఫరా అవుతోంది.

రాయదుర్గం రోడ్డు నల్లంపల్లి సమీపాన ఎయిర్‌వాల్వ్ లీకేజీ ఇలా..

ఎక్కడ.. ఎలాగంటే..

కణేకల్లు, బొమ్మనహాళ్, రాయదుర్గం, గుమ్మఘట్ట తదితర మండలాల్లో పైపులైనుతోపాటు వాల్వ్‌లు దెబ్బతిన్నాయి. వాటి నుంచి నిత్యం తాగునీరు వృథాగా పోతోంది. యర్రగుంట, జక్కలవడికి, బెణికల్లు తదితర ప్రాంతాల్లో పైపులు అధ్వానంగా ఉన్నాయి. కణేకల్లు క్రాసింగ్, నల్లంపల్లి, గనిగెర, కణేకల్లు, 43ఉడేగోళం, రాయదుర్గం శివారు తదితర ప్రాంతాల్లో నీరు రోడ్లపైకి పారుతోంది.

- కళ్యాణదుర్గం సమీపంలో గరుడాపురం, పాపంపల్లి, చెర్లోపల్లి గ్రామాల్లో పది రోజులుగా పైపులు లీకవుతున్నా పట్టించుకునే వారే కరవయ్యారు. ఫలితంగా చాలా గ్రామాలకు తాగునీరు సక్రమంగా అందడం లేదు. దీనికితోడు పలు ట్యాంకుల కుళాయిలకు బిరడాలు దెబ్బతినడంతో ప్రజలు నీరు పట్టుకునేందుకు అవస్థలు పడుతున్నారు.

ఐదు నియోజకవర్గాలపై ప్రభావం

శ్రీరామిరెడ్డి తాగునీటి కేంద్రం నుంచి నిత్యం 4 కోట్ల లీటర్ల పంపింగ్ జరుగుతోంది. రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం, మడకశిర, హిందూపురం నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో లీకుల వల్ల నిత్యం పలు సమస్యలు తలెత్తుతున్నాయి.

మరమ్మతులు చేయిస్తాం..
-దీపిక, ఏఈ, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం

రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో 15 చోట్ల లీకేజీలు గుర్తించాం. యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించి తాగునీటి సమస్య లేకుండా తగు చర్యలు తీసుకుంటాం.

కుంగిపోతున్నా.. కనికరించరా?

గుత్తిఅనంతపురంలోని ప్రధాన రహదారి దారుణంగా తయారైంది. రోజురోజుకూ కుంగిపోతూ ప్రయాణానికి నరకప్రాయంగా మారింది. ఈ మార్గంలో నిత్యం రాకపోకలు సాగించడం గగనమే. పెద్దవడుగూరు మండల కేంద్రానికి పలు ప్రభుత్వ శాఖల్లో పనిచేసే అధికారులు రాకపోకలు సాగిస్తున్నా ఎవరూ పట్టించుకోకపోవడం గమనార్హం. రాత్రివేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, పెద్దవడుగూరు

సదస్సులో మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు

మైనార్టీల అభ్యున్నతే లక్ష్యం

తాడిపత్రి, న్యూస్‌టుడే: మైనార్టీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని దివాకర్‌రెడ్డి ఆడిటోరియం వద్ద మైనార్టీ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలు పరిష్కరించేవారు, సేవ చేసే వారికి అధిక ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. వైకాపా ప్రభుత్వ పాలనలో వక్ఫ్ బోర్డు, షాదీఖానా నిధులను దోచుకున్నారని ఆయన విమర్శించారు. ఆ పార్టీ నాయకులు దగా చేశారని దుయ్యబట్టారు. అనంతరం నూతనంగా ఎంపికైన వక్ఫ్‌బోర్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ భూమా నాగరాగిని, హజ్ కమిటీ డైరెక్టర్ రేష్మాపర్వీన్, నాయకులు గయాజ్‌బాషా, ప్రతాప్‌రెడ్డి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

18,947 టన్నుల కందుల కొనుగోలు

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: జిల్లాలో గత ఖరీఫ్‌లో పండించిన కంది పంటను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ నాఫెడ్, ఏపీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో సేకరిస్తున్నారు. క్వింటాలు రూ.8 వేల చొప్పున.. 10,483 మంది రైతుల నుంచి రూ.151.57 కోట్ల విలువైన 18,947 టన్నుల కందులు కొనుగోలు చేశారు. అందులో 6,611 మంది రైతులకు రూ.72.84 కోట్లను నేరుగా ఖాతాలకు సొమ్ము జమ చేసినట్లు నాఫెడ్ మేనేజర్ శర్మ, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ పెన్నేశ్వరీ తెలియజేశారు. కందులు విక్రయించిన రైతులకు సకాలంలో సొమ్ము చెల్లించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వారు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా బహిరంగ మార్కెట్‌లో క్వింటాలు రూ.9 వేలు పలుకుతోంది. దీంతో రైతులు వ్యాపారులకు అమ్ముకుంటున్నారు.

పట్టుచీరలకు పెళ్లి కళ

ధర్మవరం, న్యూస్‌టుడే: శుభకార్యాలు, పెళ్లిళ్ల సీజన్ ఉండటంతో ధర్మవరం పట్టుచీరలకు మంచి డిమాండ్ ఏర్పడింది. వ్యాపారులకు ఆర్డర్లు లభిస్తుండటంతో ఎగుమతులు జోరందుకున్నాయి. నాలుగు నెలలుగా మందకొడిగా ఉన్న వ్యాపారం ప్రస్తుతం ఊపందుకుంది. చేనేత మగ్గాలపై తయారు చేసిన వివిధ రకాల పట్టుచీరలకు దక్షిణాది రాష్ట్రాలతోపాటు ఉత్తరాది రాష్ట్రాల్లోనూ డిమాండ్ ఉంది. ముడిపట్టు, జరీ ధరలు పెరిగిన తరుణంలో కొంతకాలంగా వ్యాపారులు చీరల తయారీని తగ్గించారు. ఇప్పుడు ఆర్డర్లు భారీగా వస్తుండటంతో వివిధ రకాల చీరలను తయారు చేస్తున్నారు.

సిద్ధం చేసిన పట్టుచీరలు

వాట్సప్‌లోనే వ్యాపారమంతా..

ఇది వరకు వ్యాపారులు ధర్మవరం వచ్చి వారికి కావాల్సిన డిజైన్లు, పట్టుచీరలు ఎంపిక చేసి తీసుకెళ్లేవారు. ప్రస్తుతం ట్రెండ్ మారింది.. చీరల ఫొటోలను వాట్సప్‌లో నగరాల్లోని వస్త్ర వ్యాపారులకు పంపి ఆర్డర్లు తీసుకుంటున్నారు. వారు ఎంపిక చేసిన రకాలను తయారు చేయించి పార్సిల్ చేస్తున్నారు.

- **చేనేత కేంద్రాలు :** ధర్మవరం, ముదిరెడ్డిపల్లి, సోమందేపల్లి
- **మొత్తం మగ్గాలు :** 20 వేలకుపైగా
- **ప్రతినెలా తయారయ్యే చీరలు:** లక్షకుపైగా
- **ధర్మవరంలో పట్టుచీరల దుకాణాల సంఖ్య:** 2,500
- **ఎగుమతి:** చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, దిల్లీ, కేరళ
- **ఏడాదికి ఎగుమతి అయ్యే చీరలు:** 15 లక్షలు
- **ఏటా లావాదేవీలు:** రూ.5వేల కోట్ల నుంచి రూ.7 వేల కోట్ల వరకు

ఏఐతో నాణ్యమైన ఔషధాల తయారీ

ఎస్కేయూ, న్యూస్‌టుడే: కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో నాణ్యమైన ఔషధాలు తయారు చేయవచ్చని ఎస్కేయూ ఫార్మసీ కళాశాల డైరెక్టర్ ఆచార్య వెంకటరమణ తెలిపారు. కళాశాలలో ఆరు రోజులుగా నిర్వహిస్తున్న కార్యశాల శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఏఐ ద్వారా వివిధ రకాల మందులు తీరుతెన్నులు, వాటి ఉపయోగాలు, దుష్ప్రభావాలు సమగ్రంగా తెలుసుకోవచ్చన్నారు. ఫార్మా రంగంలో కృత్రిమమేధకు ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. కార్యశాలలో భాగంగా 130 మంది విద్యార్థులు ఏఐలో శిక్షణ పొందారని తెలిపారు. వారికి ధ్రువ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సోమశేఖర్, నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రిగా పనిచేసిన దివంగత దామోదరం సంజీవయ్య అందించిన సేవలు ఎన్నటికీ మరువలేమని జేసీ విష్ణుచరణ్ తెలిపారు. శనివారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనంత కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో సంజీవయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఆయన తన జీవితంలో ఎదురైన సవాళ్లను దాటుకొని పేదల సంక్షేమానికి కృషి చేశారని గుర్తుచేశారు. అనంతరం ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యుడు పి.వెంకటప్ప, డీఆర్‌ఓ మాలోల, ఎస్సీ సంక్షేమ డీడీ కుష్బూ కొఠారి, నగర కమిషనర్ జశ్వంత్‌రావు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లతో కలిసి సంజీవయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

సంజీవయ్య చిత్రపటం ముందు జ్యోతి వెలిగిస్తున్న జేసీ విష్ణుచరణ్, ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప తదితరులు

కాటికోటేశ్వర బ్రహ్మోత్సవాలకు పటిష్ఠ భద్రత

తాడిమర్రి, నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మహాశివరాత్రిని పురస్కరించుకుని కాటికోటేశ్వర క్షేత్రం, తిమ్మమాంబ ఆలయాల్లో జరిగే బ్రహ్మోత్సవాలకు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ సతీశ్‌కుమార్ తెలిపారు. ఉత్సవాల్లో ఎవరైనా సమస్యలు సృష్టించినా, గొడవలు పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం ఎస్పీ కాటికోటేశ్వర క్షేత్రాన్ని, తిమ్మమాంబ ఆలయాన్ని సందర్శించారు. డీఎస్పీ, సీఐలతో భద్రతా ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు స్వామి దర్శనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని కోరారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం చిల్లవారిపల్లి గ్రామానికి చేరుకుని వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని గ్రామస్థులకు సూచించారు. ఎస్పీ వెంట తహశీల్దార్ దేవేంద్రనాయక్, డీఎస్పీలు శివనారాయణస్వామి, హేమంత్‌కుమార్, సీఐలు నాగేంద్ర, నారాయణరెడ్డి, సునీత, ఎస్సైలు కృష్ణమూర్తి, నరసింహులు, సుమతి కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ ఫుటేజీని పరిశీలిస్తున్న ఎస్పీ సతీశ్‌కుమార్, సిబ్బంది

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

కురువ/ కురుబ/ కురుమ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కురువ/ కురుబ/ కురుమ అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', కురువ/ కురుబ/ కురుమ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, ఫిబ్రవరి 15న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

ఆచార్య సత్యనారాయణకు ఐఎంఎస్ అవార్డు

జేఎన్‌టీయూ ఆచార్యుడు ఎస్వీ సత్యనారాయణకు ఐఎంఎస్ అవార్డు దక్కింది. రసాయన విభాగంలో ఆచార్యుడిగా, అకడమిక్ ప్లానింగ్ డైరెక్టరుగా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల ముంబయి ఐఐటీలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన 'ఇండియన్ మెంబర్ సొసైటీ' ఫెలో అవార్డు తీసుకున్నారు. వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ప్రిన్సిపల్ చెన్నారెడ్డి ఆయనకు అభినందనలు తెలిపారు. **-న్యూస్‌టుడే, జేఎన్‌టీయూ**

EENADU e Classifieds

BUSINESS SERVICES

స్కూలు లీజుకు కావలెను. అనంతపురం నగర పరిసరాలలో మంచి బిల్డింగ్ విశాలమైన గ్రౌండ్ అన్ని వసతులతో కూడిన స్కూల్ లీజుకు ఇవ్వదలుచుకొన్నవారు సంప్ర: 9133399861.

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్‌ట్రేడింగ్ కం. ✆ 7382114647.

AGRICULTURE LANDS

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, బీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

AUTO

VEHICLES FOR SALE

Vechicle for Sale Leyland 14 Tyres Lorry 2022 Model KA 34 C 6498 Please Contact: Sundaram Finance. ✆ 9440909745, 7901679182

LAND REQUIRED

ల్యాండ్ పార్ట్నర్స్ Land Partners కావలెను. మీ భూమిలో అపార్ట్‌మెంట్లు, విల్లాలు, వాణిజ్య ప్రాజెక్టులు నిర్మించు కోవాలనుకునే భూమి యజమానులు సంప్రదించగలరు. అభివృద్ధి చేయించుకొని లాభం పొందండి. ఆసక్తికలవారు వెంటనే ఫోన్‌చేయండి. ✆ 9133399861.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

JOBS

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

తెలుగు మ్యారేజ్ బ్యూరో అనంతపూర్ బ్రాంచి నందు పని చేయుటకు డిగ్రీ చదివి కంప్యూటర్ పరిజ్ఞానం గల మహిళా అభ్యర్థులు కావలెను. సంప్ర: ✆ 9885141199, 9885141567.

ఎన్ఆర్ డిఫెన్స్ అకాడమీ, బళ్లారి రోడ్, రాచానపల్లి, అనంతపురం రూరల్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. ✆ 9780029999.

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K to 20K. ✆ 96404 00073, 98485 71888.

ప్రొద్దుటూరు శ్రీ వాసవి పారామెడికల్ కాలేజి నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qua: డిగ్రీ సెల్: 8341041767, 9885837730.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

HOUSE FOR SALE

House Sale: in Sy.No.212/2, Plot No.34, Door No:3-484, Side of Star Steels, Somanath Nagar, Anantapur. ✆ 9441228069.

PLOT FOR SALE

అనంతపురం టౌన్, సూర్యనగర్ నందు LNS గార్మెంట్స్ వెనుక LPNo: 149/90, ప్లాట్ నంబర్ 10 తూర్పుఫేస్ 2.92 సెంట్లు (15x85) ప్లాట్ అమ్మబడును. ✆ 9440285259.

ఏటీపీ To చెన్నైరోడ్, అనంతలక్ష్మీ ఇంజనీరింగ్ కాలేజి ఎదురుగా ఇటుకలపల్లి దగ్గర కమర్షియల్‌కు అనుకూలంగా ఉన్న 12 సెంట్లు ప్రైవేటు అమ్మబడును. (డైరెక్ట్) ✆ 9440285259.

అరవకూరు దగ్గర, బళ్లారి హైవేకి మొదటి బిట్టు, కార్గో హబ్- ఎయిర్‌పోర్ట్ దగ్గరలో 50 సెంట్స్ ప్లాటు అమ్మకానికి కలదు. సంప్ర: 9908469828.

అనంతపురం నారాయణపురం S.No. 241/2C ప్లాటు నెం.66, 4 సెంట్లు స్థలం అమ్మబడును. సెల్: 9866689481.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 9848531544. bit.ly/4rMldEv

అనంతపురము పంగల్ రోడ్, చిన్మయనగర్ రాప్తాడు పరిధిలో విద్యా సంస్థ కొరకు బిల్డింగ్ కావాలి. సెల్: 9441375936.

LEASE/ RENT

బిల్డింగ్ లీజ్/ రెంట్‌కి ఇవ్వబడును. కళ్యాణదుర్గం పట్టణం, బళ్లారి రోడ్, గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ప్రస్తుతం ఉన్న హీరో షోరూం బిల్డింగ్ (2 floors 9600 sft + Parking Space 1200 sft) బ్రాండెడ్ షోరూంలకు అనుకూలం ✆ 9000033090.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఉపాధి కూలీల వేతన వెతలు

చెల్లింపులకు తీవ్ర జాప్యం

గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ, తాడిపత్రి, న్యూస్‌టుడే : ఉపాధి కూలీలకు సక్రమంగా వేతనాలు అందడం లేదు. క్షేత్రస్థాయిలో పనులు చేస్తున్నా సొమ్ము చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. ప్రభుత్వం నుంచి నిధులు పూర్తి స్థాయిలో విడుదల కావడం లేదు. ఫలితంగా ఉపాధి శ్రామికులు పస్తులు ఉండాల్సి వస్తోంది.

ఉరవకొండలో కూలీలతో మాట్లాడుతున్న ఉపాధిపథకం అధికారులు

గ్రామాల్లో తప్పని వలసలు

● జిల్లాలోని 31 మండలాల్లో 40 వేల మంది ఉపాధి కూలీలు ఉన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలోని గుత్తిలో 1,000, గుంతకల్లులో 2,016, పామిడిలో 1,131 మంది కూలీలు ఉన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలోని తాడిపత్రిలో 640, పెద్దపప్పూరులో 1,041, పెద్దవడుగూరులో 757, యాడికిలో 1,120 మంది ఉన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండలో 768, వజ్రకరూరులో 1,172, విడపనకల్లులో 777, కూడేరులో 221, బెళుగుప్పలో 491మంది కూలీలకు వేతనాలు సక్రమంగా చెల్లింపులు జరగడంలేదు. దీని కారణంగా కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తోంది.

క్షేత్రస్థాయిలో ఇదీ పరిస్థితి

● గుత్తి మండలంలోని అబ్బేదొడ్డి గ్రామంలో మల్లెసాగు ఎక్కువగా ఉంది. ఆగ్రామంలో పూలు తీసేందుకు కూలీల కొరత నెలకొంది. ఇక్కడ ఉపాధి పనులకు రావడంలేదని అధికారులు అంటున్నారు. ఉరవకొండ, తాడిపత్రిలోనూ కూలీలు ప్రత్యామ్నాయ పనులు వెతుక్కుంటున్నారు.

● గతేడాది సెప్టెంబరు నుంచి ఇప్పటి వరకు కూలీలందరికీ వేతనాలు రాలేదు. కొంత మందికి మాత్రమే సొమ్ము వారి ఖాతాల్లో జమ చేశారు. ఒక ఇంట్లో భార్య,భర్త పని చేస్తే ఒకరికి మాత్రమే వేతనం చెల్లింపులు జరిగాయి. ఇలా ప్రతి కుటుంబంలోనూ ఇదే పరిస్థితి ఉంది.

సకాలంలోనే చెల్లిస్తున్నాం

జిల్లాలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు వేతనాలు సక్రమంగానే చెల్లిస్తున్నాం. గత ఏడాది డిసెంబరు వరకు పెండింగ్‌లో ఉన్న రూ.4.98కోట్లు బిల్లులు చెల్లించాం. త్వరలోనే మిగిలిన వారికి బకాయిలను ప్రభుత్వం చెల్లిస్తుంది. కూలీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

-సలీంబాషా, పీడీ, డ్వామా, అనంతపురం

మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం



గ్రామోత్సవం ప్రారంభిస్తున్న కమిటీ ఛైర్మన్, ఆలయ సిబ్బంది

లేపాక్షి, న్యూస్‌టుడే: ప్రపంచ పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన లేపాక్షిలో మహాశివరాత్రి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయంలో ఉదయం నుంచి మహాగణపతి, సుదర్శన హోమాలు నిర్వహించారు. సాయంత్రం శివ, పార్వతి, దుర్గాదేవి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. ధ్వజారోహణం చేసి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం కల్యాణోత్సవం నిర్వహిస్తారు.

ఆలయ సందర్శన..

లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయాన్ని శనివారం అనంతపురం జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి సత్యవాణి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలోని పురాతన కట్టడాలు, చారిత్రక నిర్మాణాలు, వేలాడేస్తంభం, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, ఏకశిలా నంది విగ్రహం తదితర ఆలయ చరిత్రను వివరించారు. వీరభద్రస్వామి, దుర్గాదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం సత్కరించి తీర్థ, ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. వారి వెంట ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్, కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

ఆలయంలో న్యాయమూర్తి దంపతులు

బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ట్రస్ట్ అధ్యక్షుడు జగన్నాథరావు పేర్కొన్నారు. మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 'సేవాఘడ్'లో వెలసిన సేవాలాల్ మహరాజ్ 287వ జయంతి ఉత్సవాలు శనివారం వైభవంగా జరిగాయి. వేకువజాము నుంచి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి బంజారాలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రధాన అర్చకుడు మారుతి ప్రసాద్ మూలవిరాట్టుకు అభిషేకం, మహామంగళహారతి, పంచామృతాభిషేకం నిర్వహించారు. సాయంత్రం సేవాలాల్ మహరాజ్ ప్రతిమను గుర్రంపై ప్రతిష్ఠించి కోలాటం (కోనేరు) చుట్టూ ప్రదర్శన చేశారు. మాలధారులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున సభ ఏర్పాటు చేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు జగన్నాథ రావు మాట్లాడుతూ ఆలయానికి కూటమి ప్రభుత్వం చేయూత అందించడం మరువలేమన్నారు. ఆదివారం ఉదయం 101 మంది బాలికలతో కలశ ప్రదర్శన, మధ్యాహ్నం 12గంటలకు మహాభోగ్ ఉంటుందని తెలిపారు. ట్రస్ట్ ఉపాధ్యక్షుడు కేశవనాయక్, భాజపా జిల్లా అధ్యక్షుడు రాజేష్, ట్రస్ట్ సభ్యులు అశ్వర్థనాయక్, రవీంద్రనాయక్, ఆర్డీవో శ్రీనివాసులు, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ పుణ్యవతి, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్ పాల్గొన్నారు.

అలంకరణలో సేవాలాల్ మహరాజ్, మాతా జగదాంబ దేవి

జ్యోతి వెలిగిస్తున్న ట్రస్ట్ సభ్యులు

విశ్రాంత ఉద్యోగుల జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

కొత్తచెరువు, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా విశ్రాంత హెచ్ఎం రామకృష్ణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాలలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఆత్మారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా రామకృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగార్జునశెట్టి, ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు, వెంకటరత్నం, కోశాధికారిగా నాగప్ప, సహాధ్యక్షులుగా చెన్నకృష్ణారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా రామప్ప, సంయుక్త కార్యదర్శులుగా ఈశ్వరప్ప, గోవిందును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ 12వ పీఆర్సీ, 30 శాతం ఐఆర్, డీఆర్ బకాయిల చెల్లింపు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ విశ్రాంత ఉద్యోగులు గఫార్, సూర్యనారాయణరెడ్డి, వెంగన్న, ఓబిరెడ్డి, ఆంజనేయులు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణం చేస్తున్న నూతన సభ్యులు

ఆర్టీటీని కాపాడుకోవడమే లక్ష్యం

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంత జిల్లాలోని పేదల పాలిట కల్పవల్లిగా ఉన్న ఆర్డీటీ సంస్థను అందరూ కలిసి కాపాడుకోవాలని అఖిలపక్షం, ప్రజా, కుల, స్వచ్ఛంద సంస్థల నాయకులు పిలుపునిచ్చారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణపై సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి అధ్యక్షతన శనివారం ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష పార్టీలు, ప్రజా, కుల సంఘాల నాయకులతో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, సీపీఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప, జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, తెదేపా నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, నగర మేయర్ వసీం, వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్, ముతవల్లి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షకిల్‌షఫీ, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎఫ్‌సీఆర్ఏ నిధులు నిలిచిపోవడంతో ఆర్డీటీ సంస్థ సొంత ఆస్తులను అమ్ముకునే పరిస్థితి వచ్చిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించి ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరించాలని కోరారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆర్డీటీ సంస్థ జిల్లా నుంచి తరలిపోకుండా కేంద్రంతో చర్చించాలని విన్నవించారు.

ఐక్యత చాటుతున్న అఖిలపక్ష పార్టీలు, ప్రజా కులసంఘాల నాయకులు

వైకాపా నేత ఆరోపణలపై ఆగ్రహం

వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్ మాట్లాడుతూ కూటమి సర్కారు కేంద్రంతో సంప్రదింపులు జరిపి ఆర్డీటీకి న్యాయం చేయాలన్నారు. ఈ ప్రభుత్వంలోనే ఆర్డీటీకి సమస్య వచ్చిందనడంతో తెదేపా నగర అధ్యక్షుడు సుధాకర్‌యాదవ్ అభ్యంతరం తెలిపారు. 2021-22లో వైకాపా అధికారంలో ఉన్నప్పుడే ఆర్డీటీకి ఈ సమస్య వచ్చిందని, విషయం తెలుసుకొని మాట్లాడాలన్నారు. గతంలోనే వైకాపా ప్రభుత్వం దీనిపై కేంద్రంతో చర్చించి ఉంటే సమస్య ఇంతదూరం వచ్చేది కాదన్నారు. కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వెంటనే స్పందించిన ఇతర పార్టీలు, సంఘాల నాయకులు వివాదాలకు ఇది వేదిక కాదని, అందరూ కలిసి పోరాడాలని సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

రాష్ట్ర బడ్జెట్ ఆశాజనకం!

అనంతపురం (వ్యవసాయం), ఆజాద్‌నగర్ (అనంతపురం), అనంత నగరపాలక, న్యూస్‌టుడే: రాష్ట్ర శాసనసభలో శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాల అభివృద్ధికి తోడ్పడేలా ఉందని పలువురు ప్రజాప్రతినిధులు తెలిపారు. రైతు, కార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగులను నిరాశపరిచిందని వామపక్ష, వైకాపా నాయకులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు.

సీమ ప్రయోజనాలకు పెద్దపీట

రాష్ట్రంలో వెనుకబడిన రాయలసీమ ప్రయోజనాలకు అధిక నిధులు కేటాయించారు. అనంత జిల్లాలోని రాయదుర్గం, కళ్యాణదుర్గం, రాప్తాడు నియోజకవర్గాలకు సాగు, తాగునీరు అందించేందుకు చేపట్టిన జీడిపల్లి-భైరవానితిప్ప, జీడిపల్లి-పేరూరు ప్రాజెక్టు పనులు వేగవంతమవుతాయి. సాగుజలాల పెంపుతో రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చాలన్న ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుంది. ముఖ్యంగా హంద్రీనీవాకు బడ్జెట్‌లో రూ.3,158 కోట్ల కేటాయించడం హర్షణీయం.

-కాలవ శ్రీనివాసులు, ప్రభుత్వ విప్

సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యం

రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత కల్పించారు. ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇచ్చారు. తల్లికివందనం, అన్నదాత సుఖీభవకు ఈసారి నిధులు పెరగడంతో మరింత మందికి లబ్ధి చేకూరే అవకాశం ఉంది. ఉద్యాన హబ్‌కు రూ.30 వేల కోట్లు కేటాయించడం చరిత్రాత్మక నిర్ణయం.

- పూల నాగరాజు, అనంతపురం జిల్లా తెదేపా అధ్యక్షుడు

అభివృద్ధికి దోహదం

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే దిశగా బడ్జెట్ కీలక పాత్ర పోషిస్తుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఎంతోమేలు చేస్తుంది. సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధితోపాటు ఉపాధి అవకాశాలు దక్కుతాయి.

- ఎం.ఎస్.రాజు, శ్రీ సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షుడు

అన్నదాతలకు ప్రయోజనం

బడ్జెట్ అన్నదాతలకు ఊతమిచ్చేలా ఉంది. జిల్లాలో ఉద్యాన పంటల సాగుకు, సాగునీటికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. పంట ఉత్పత్తుల ఎగుమతి, పండ్ల ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం కల్పించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు, నీటి పారుదల శాఖకు రూ.18,224 కోట్లు కేటాయించారు. అసంపూర్తి నీటి ప్రాజెక్టుల పనులన్నీ పూర్తయ్యే అవకాశం ఉంది. జలజీవన్ పథకం కింద నిధులు కేటాయించడంతో తాగునీటి సమస్య తీరుతుంది.

-పరిటాల సునీత, ఎమ్మెల్యే, రాప్తాడు

పట్టణాభివృద్ధికి అడుగులు

మున్సిపల్ శాఖకు రూ.14,539 కోట్ల నిధులు కేటాయించడం ఆనందదాయకం. దీనివల్ల అనంతపురం నగరంలో పలు అభివృద్ధి పనులు ఊపందుకుంటాయి. పరిశ్రమల స్థాపనకు అనుగుణంగా పడటమే కాకుండా యువతకు నిరుద్యోగ సమస్య తీరుతుంది. జలజీవన్ పథకానికి నిధులతో నగరంతో పాటు నాలుగు పంచాయతీల్లో పూర్తి స్థాయిలో తాగునీటి సరఫరాకు అవకాశం లభిస్తుంది.

- దగ్గుపాటి ప్రసాద్, ఎమ్మెల్యే

ఉద్యోగులకు సర్కారు మొండిచేయి

రాష్ట్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశించిన విధంగా లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పీఆర్సీ, ఐఆర్ ప్రస్తావన లేదు. సీపీఎస్ రద్దు ఊసే లేదు. అన్నదాత సుఖీభవకు కేవలం రూ.6,600 కోట్లు మాత్రమే కేటాయించారు. 54లక్షల రైతు కుటుంబాలకు రూ.20వేలు ఇస్తామన్న హామీకి అరకొర నిధులు ఇచ్చారు.

-పొత్యం నారాయణస్వామి, సీపీఐ జిల్లా కార్యదర్శి

అంతా అంకెలగారడీ

రాష్ట్ర బడ్జెట్ అంకెలగారడీతో నిండింది. సూపర్ సిక్స్ పథకాల హామీలకు తగినన్ని నిధులు కేటాయించలేదు. ఎస్సీ, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామన్న ఊసేది? అసెంబ్లీ వేదికగా మంత్రి పయ్యావుల కేశవ్ తొలిసారిగా హంద్రీనీవాకు 40 టీఎంసీల కృష్ణా జలాలు తరలించామనడం అబద్ధం. అన్నదాత సుఖీభవకు రూ.10,700కోట్లు అవసరంకాగా రూ.6600కోట్లు మాత్రమే కేటాయించారు.

-అనంత వెంకట్రామిరెడ్డి, వైకాపా జిల్లా అధ్యక్షుడు

'ఎస్టీల సమస్యలు పరిష్కరించాల్సిందే'

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: 'ప్రభుత్వ అధికారులుగా బాధితుల సమస్యల పరిష్కరించడమే మీ విధి. గ్రామాల్లో ఎస్టీలు ఇప్పటికీ అనేక బాధలు పడుతున్నారు. వారి సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే దిల్లీకి పిలిపిస్తా' అని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ హెచ్చరించారు. ఆయన శనివారం కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్పతో కలిసి జిల్లా అధికారులతో ప్రత్యేక సమీక్ష జరిపి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల లబ్ధి గిరిజనులకు అందాలని, చేర్చాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. గిరిజనులు, దళితులు ఉంటున్న ప్రాంతాల్లో అంతరాయంలేని విద్యుత్తు, నీటి సరఫరా, రహదారులు తదితర మౌలిక వసతుల్లో లోటు ఉండకూడదని స్పష్టం చేశారు. ఆత్మకూరు మండలం మదిగుబ్బ తాండాలో 2వేలమంది ప్రజలుండగా, ఇప్పటికీ రోడ్లు సరిగా లేవన్నారు. ఎన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉందో చెప్పాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈని ప్రశ్నించారు. సీజనల్ వ్యాధులు ప్రబలిన కాలంలో విధిగా వైద్య శిబిరాలు నిర్వహించాలని డీఎంహెచ్ఓకు సూచించారు. బ్యాంకు రుణాలు విరివిగా ఇవ్వాలని, బ్యాంకర్లు సాకులతో తప్పించుకోవాలని చూడొద్దన్నారు. కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీశ్ అభివృద్ధి పనులు, ఎస్సీ, ఎస్టీ కేసుల నమోదు, పరిష్కారం గురించి వివరించారు. సమావేశంలో బాధితులతో పాటు డీఆర్ఓ మాలోల, ఆర్డీఓ కేశవనాయుడు, డీటీడబ్ల్యూఓ శ్రీనివాసరావు, సీపీఓ అశోక్‌కుమార్, జడ్పీ సీఈఓ శివశంకర్, జేడీఏ రవి, ఎన్టీఆర్ వైద్యసేవ కో-ఆర్డినేటర్ గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితుడి సమస్య వింటున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీశ్

వైకాపా కార్యకర్త వివాదాస్పద వ్యాఖ్యలు

కనగానపల్లి, న్యూస్‌టుడే: కనగానపల్లి మండలం బద్దలాపురానికి చెందిన వైకాపా కార్యకర్త కిరణ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ సామాజిక మాధ్యమం వేదికగా విడుదల చేసిన వీడియో వైరల్‌గా మారింది. అందులో ఆయన తెదేపాను ఉద్దేశిస్తూ పరుష పదజాలాన్ని వాడారు. తాము 2029 అసెంబ్లీ ఎన్నికల్లో పొరపాటున, కర్మకాలి గెలిచి అధికారంలోకి వస్తే తెదేపాకు చెందిన వారి పరిస్థితి దారుణంగా ఉంటుందని హెచ్చరించారు. దీనిపై సమాచారం అందడంతో ఆ వైకాపా కార్యకర్తను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి మందలించి పంపినట్లు ఎస్సై మహమ్మద్ రిజ్వాన్ తెలిపారు.

కియా అనుబంధ పరిశ్రమలో చోరీ

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని దుద్దేబండ కూడలి సమీపంలోని ఎన్‌వీహెచ్(నాయిస్ వైబ్రేషన్ హార్ష్‌నెస్) అనే కియా అనుబంధ పరిశ్రమలో 46.28కిలోల రాగి 17289 కాపర్‌బుష్ మెటీరియల్స్‌ను చోరీకి గురైంది. శనివారం కంపెనీ హెచ్ఆర్ ఎస్.రాఘవేంద్రరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై రాజేశ్ తెలిపారు. రాగి పరికరాలను గుర్తించి, నిందితులను పట్టుకునేందుకు తగిన చర్యలు చేపడతామని ఎస్సై వివరించారు.

మామిడి తోటకు ఆకతాయిల నిప్పు

తాడిమర్రి, న్యూస్‌టుడే: తాడిమర్రి మండలం దాడితోట గ్రామంలో రైతు రామచంద్రారెడ్డికి చెందిన మామిడి తోటకు శనివారం కొందరు ఆకతాయిలు నిప్పు పెట్టారు. ఈఘటనలో 222 మామిడి చెట్లతోపాటు రూ.2 లక్షలు విలువచేసే బిందు సేద్యం పరికరాలు కాలిపోయినట్లు బాధిత రైతు వాపోయారు. ఆరు సంవత్సరాల వయసున్న మామిడి చెట్లు ప్రస్తుతం పూత దశలో ఉన్నాయని, పంట చేతికందే సమయానికి కాలిపోవడంతో రూ.4 లక్షల వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.

అంతర్ జిల్లా దొంగ అరెస్టు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానంతో అమాయకులను బెదిరించి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానంటూ మోసం చేసి డబ్బులు, బంగారు నగలు కాజేసిన అంతర్ జిల్లా నిందితుడిని కడప చిన్నచౌకు పోలీసులు అరెస్టు చేశారు. శనివారం సీఐ ఓబులేశు కేసు వివరాలు వెల్లడించారు. అనంతపురం జిల్లా నార్పల మండలం కూరగానిపల్లెకు చెందిన ప్రసన్నకుమార్‌రెడ్డి అలియాస్ ప్రసన్న అలియాస్ కొప్పు బీటెక్ వరకు చదివాడు. ఆపై ఎలాంటి ఉద్యోగాలు చేయలేదు. పోలో-వాల్లా అనే గే యాప్‌లో సభ్యుడిగా చేరాడు. గ్రూప్‌లో సభ్యుల సెల్‌ఫోన్ నంబర్లను సేకరించాడు. ఫోన్లు చేసి మీరు గ్రూప్‌లో నేర పూరిత సందేశాలు పెట్టారని, మీపై కేసు నమోదైందని బెదిరించేవాడు. కేసు లేకుండా చేయాలంటే డబ్బులివ్వాలని అడిగేవాడు. ఇలా పలువురు అమాయకులను నమ్మించి వారి నుంచి బంగారు నగలు, డబ్బులు వసూలు చేశాడు. తిరుపతి అలిపిరి ఠాణాలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నానంటూ ఓ వ్యక్తిని నమ్మించి సామాజిక మాధ్యమం ద్వారా బెదిరించి రూ.6.95 లక్షలు కాజేశాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలిప్పిస్తానంటూ నమ్మించి మోసం చేశాడు. ఇప్పటి వరకు అనంతపురం, బెంగళూరు, తిరుపతి నగరాల్లో మోసాలు చేశాడు. ఇతనిపై కడప చిన్నచౌకు ఠాణా, ఒకటో పట్టణ ఠాణా, నార్పల ఠాణాల్లో 5 కేసులు నమోదయ్యాయి. పోలీసులు నిఘా ఉంచి కడప పాతబైపాస్ వద్ద అతన్ని అరెస్టు చేసి రూ.4.50 లక్షల విలువైన 30 గ్రాముల బంగారు నగలు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

ఉద్యోగాలిస్తామని రూ.15.25 లక్షల మోసం!

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఉద్యోగాల పేరుతో తనతో పాటు మరికొందరు మోసపోయినట్లు శ్రీకాకుళం నగరంలోని బొందిలీపురానికి చెందిన ఎం. విజయలక్ష్మి అనే మహిళ శ్రీకాకుళం రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గోపాలరెడ్డి, నాగేంద్రరెడ్డి అనే వ్యక్తులు ఉద్యోగాలిస్తామని నమ్మించి రూ.15.25 లక్షలు కాజేసినట్లు పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రెండో పట్టణ సీఐ పి.ఈశ్వరరావు కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయలక్ష్మికి సామాజిక మాధ్యమంలో పరిచయమైన కుమార్ అనే వ్యక్తి సహకారంతో గతేడాది మే నెలలో గోపాలరెడ్డి, నాగేంద్రరెడ్డిలకు చెందిన ఈవై సొల్యూషన్స్‌లో ఉద్యోగంలో చేరేందుకు రూ.3 లక్షలు కట్టింది. దీని ప్రకారం విధుల్లో చేరేందుకు సంస్థ యజమానులుగా చెప్పుకొన్న ఆ ఇద్దరు వ్యక్తులు నియామక పత్రాన్ని ఇచ్చారు. విశాఖ కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభిస్తున్నట్టు ఆమెను నమ్మించి తాత్కాలికంగా కన్సల్టెన్సీ పేరుతో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. విధుల్లో భాగంగా ఆమెకు కాల్ రిసీవర్‌గా బాధ్యతలు అప్పగించారు. ఉద్యోగావకాశాలు ఉన్నాయంటూ విస్తృత ప్రచారం నిర్వహించిన వీరు విశాఖలోని కార్యాలయానికి వచ్చిన అనీల్ అనే వ్యక్తితో పాటు మరి కొంతమంది నుంచి రూ.లక్షలు వసూలు చేశారు. ఈ మొత్తాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయించుకుని విశాఖ నుంచి మకాం మార్చారు. మోసపోయామని తెలుసుకున్న బాధితులు కార్యాలయంలో ఫోన్‌కాల్స్ స్వీకరించిన విజయలక్ష్మిని ఆశ్రయించారు. ఆమె చెబితేనే డబ్బులిచ్చామని, ఆమె నుంచి తిరిగి ఆ మొత్తాన్ని రాబట్టాలని బాధితులు ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీంతో చేసేదిలేక విజయలక్ష్మి శ్రీకాకుళం రెండో పట్టణ పోలీసులను ఆశ్రయించింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఈశ్వరరావు తెలిపారు.

మహిళపై దాడిచేసి బంగారు గొలుసు అపహరణ

గాయపడిన శ్రీదేవి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీలో గాంధీనగర్ కాలనీ శివారులో టీకేఫ్ నిర్వహిస్తున్న శ్రీదేవి అనే మహిళపై దుండగుడు దాడి చేసి ఆమె మెడలోని బంగారు గొలుసును అపహరించిన ఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే బుక్కరాయసముద్రం గ్రామానికి చెందిన ముత్యాల వెంకటేష్, అతని భార్య శ్రీదేవి గాంధీనగర్‌లో నార్పల ప్రధాన రహదారి పక్కనే టీకేఫ్ దుకాణం నిర్వహిస్తున్నారు. గత 15 రోజులుగా గుర్తుతెలియని ఓ యువకుడు రోజూ దుకాణం వద్దకు వచ్చి టీ, సిగరెట్ తాగుతూ మహిళ మెడలో ఉన్న 4.5 తులాల బంగారు గొలుసుపై కన్నేశాడు. శనివారం సాయంత్రం దుకాణంలో శ్రీదేవి ఒక్కటే ఉండటం గమనించి గొలుసు అపహరించడానికి యత్నించాడు. ఆమె తీవ్రంగా ప్రతిఘటించడంతో రాడ్డుతో మహిళ తలపై దాడిచేసి గొలుసు తీసుకొని బైక్‌పై పారిపోయాడు. పెనుగులాటలో కొంతమేర బంగారు గొలుసు ఘటనా స్థలంలోనే పడిపోయింది. దీని విలువ రూ.6 లక్షల ఉంటుందని బాధితులు వాపోయారు. గాయపడిన మహిళను బంధువులు చికిత్స నిమిత్తం అనంతపురానికి తరలించారు. సీఐ పుల్లయ్య, ఎస్సై రాంప్రసాద్ ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్నారు.

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

మలుపు దారి.. ప్రమాదకరంగా మారి!

డి.హీరేహాళ్ మండలం మలపనగుడి గ్రామం నుంచి హెచ్.సిద్ధాపురం వెళ్లే దారిలో మలుపు వద్ద వాహనదారులు ఆదమరిస్తే అంతే సంగతులు! ఇక్కడ సిమెంట్ రోడ్డు అంచును ఆనుకుని లోతైన డ్రైనేజీ కాలువ ప్రమాదకరంగా మారింది. వేగంగా వచ్చిన వాహనాలు అదుపుతప్పి కాలువలో పడిపోవాల్సిందే!! గతంలో ఇలా ఎన్నో ప్రమాదాలు జరిగాయి. అధికారులు, పాలకులు ఈ మలుపు దారిలో ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, డి.హీరేహాళ్

'మరణాలపై దర్యాప్తు చేయండి'

రాయదుర్గం, న్యూస్‌టుడే: జిల్లాలో రెండేళ్లలో జరిగిన మాతాశిశు మరణాలపై సమగ్రంగా దర్యాప్తు నిర్వహించాలని ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ వెంకట రమణబాబు శనివారం లేఖ ద్వారా జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. గడేహోతూరు పీహెచ్‌సీ పరిధిలో ఓ మహిళ మరణించడం బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఆస్పత్రి సేవలపై అవగాహన

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: చదువుపై ఎక్కువ సమయం కేటాయించడంతోపాటు ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకూడదని వైద్యాధికారులు ప్రసన్నభారతి, సురేఖ పేర్కొన్నారు. శనివారం లిటిల్ రోజెస్ పాఠశాల విద్యార్థులకు సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమేశ్‌బాబు, శశికళ, ఆలేఖ్య, దీపిక, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

నమ్మించి మోసం చేశారు: ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

ఉరవకొండ, న్యూస్‌టుడే: బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా పేద, బడుగు, బలహీనవర్గాల వారిని, రైతులను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మండిపడ్డారు. శనివారం ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ కేటాయింపులపై ఎమ్మెల్సీ పత్రిక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వ బడ్జెట్ రాష్ట్ర ప్రజలను నిరాశ పరిచిందన్నారు. గత బడ్జెట్ మాదిరి ప్రజలను మోసం చేసిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కంటే రెండింతలు ఇస్తామని ఎన్నికల్లో నమ్మించిన చంద్రబాబునాయుడు పేద, బడుగు, బలహీనవర్గాలతోపాటు రైతులను, మహిళలను నిలువునా మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతికి కేటాయింపులు లేవని ఎమ్మెల్సీ దుయ్యబట్టారు. మొత్తానికి బడ్జెట్ వల్ల రాష్ట్రం తిరోగమన దిశగా పయనించేలా ఉందని హెచ్చరించారు.

యువతకు శిక్షణ... ఉపాధికి నిచ్చెన

● ఉపకరించనున్న 'డ్రోన్ సర్టిఫికెట్ కోర్సు'

న్యూస్‌టుడే, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం పట్టణం: ప్రస్తుతం యువత చదువు కొనసాగిస్తూనే ఉపాధి అందించే ఇతర కోర్సులపై దృష్టి సారిస్తున్నారు. అలా అందివచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవడానికి 'సర్టిఫికెట్ కోర్సుల' వైపు దృష్టి సారిస్తున్నారు. ఈ ధ్రువీకరణ పత్రాలతో చదువు పూర్తిచేశాక ఉపాధి వైపు వెళ్తున్నారు. గుంతకల్లు ఎస్కేపీ డిగ్రీ కళాశాల సహకారంతో ఇటీవల ఉరవకొండ, కళ్యాణదుర్గం డిగ్రీ కళాశాలల్లో సుమారు 100 మంది యువతకు 'పీఎం ఉష శ్రీ పథకం'లో భాగంగా 'డ్రోన్ల నిర్వహణ'పై ఉచిత శిక్షణ ఇచ్చారు.

శిక్షణ ఎలాగంటే?

ప్రస్తుతం అన్ని రంగాల్లో డ్రోన్లకు ప్రాముఖ్యత పెరిగింది. పలు ప్రభుత్వ, ప్రైవేట్, వ్యవసాయ విభాగాల్లోనూ దీనిని వినియోగిస్తున్నారు. డ్రోన్లతో పంటల్లో మందుల పిచికారీ, విత్తనాలు చల్లడం, ఫొటోలు తీయడం, కార్గో పార్శిళ్లను చేరవేయడం, సరిహద్దుల్లో నిఘా, ప్రకృతి వైపరీత్యాల వేళ డ్రోన్‌లతో ఎలాంటి సేవలు అందించచ్చునో తదితర అంశాలపై విద్యార్థులకు ఐదు రోజులపాటు శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వపరంగా జారీచేసిన శిక్షణ ధ్రువీకరణ పత్రం యువతకు భవిష్యత్తులో లైసెన్స్‌గా మారి తద్వారా బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి రుణాలు తీసుకుని డ్రోన్ల కొనుగోలుకు ఉపయోగపడనుంది. అంతేకాకుండా పోలీసు, భద్రత విభాగాల్లోనూ ఉద్యోగాలు పొందే అవకాశం ఉంది. ఉరవకొండ కళాశాలలో డాక్టర్ వెంకటరాముడు, సుధాకర్, కళ్యాణదుర్గం కళాశాలలో శశికిరణ్, ప్రభావతిలు శిక్షణ సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

శిక్షణ పొందుతున్న యువతులు

అన్ని రకాలుగా మెలకువలు

- పరహత్, బీకాం, ఉరవకొండ

ఐదు రోజులపాటు ఇచ్చిన శిక్షణతో ఎలాంటి డ్రోన్లనైనా ఆపరేటింగ్ చేయగలననే నమ్మకం కలిగింది. దానిని ఎలా వినియోగించాలో పూర్తి అవగాహన కలిగింది. డ్రోన్లతో ఎన్ని విధాలుగా ఉపాధి పొందవచ్చో తెలిసింది. భవిష్యత్తులో సొంతంగా ఏర్పాటు చేసుకుని అద్దెల రూపంలో ఆదాయం పొందడానికి కృషి చేస్తా.

బయట నేర్చుకోవాలంటే వేలల్లో ఖర్చు

- నిఖిత, బీఎస్సీ, ఉరవకొండ

బయట డ్రోన్ల వినియోగంపై శిక్షణ పొందాలంటే కనీసం రూ.50 వేలు ఖర్చు అవుతుంది. చదువు కొనసాగుతున్న సమయంలోనే ప్రభుత్వం ఉచితంగా శిక్షణ ఇవ్వడం మా అదృష్టం. కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ ఎంతో ఉపయోగపడింది. దీనిని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో డ్రోన్ తీసుకుని ఉపాధి పొందడానికి ప్రయత్నిస్తాం.

నిజాయతీకి నిలువుటద్దం సంజీవయ్య

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేద అభివృద్ధికి ఎంతో చేశారని ఎమ్మెల్యే శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం బాలుర వసతి గృహంలో దామోదరం సంజీవయ్య జయంతి నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వార్డెన్ నాగరాజు, విద్యార్థులు, వసతిగృహ సిబ్బంది పాల్గొన్నారు.

ఉరవకొండలో నివాళి

ఉరవకొండ: దామోదరం సంజీవయ్య ఆశయాలను కొనసాగిద్దామని జైభీమ్ యువజన సంఘం అధ్యక్షుడు లేపాక్షి పిలుపు ఇచ్చారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తమ్మన్న, రాఫెష్, సోమశేఖర్, అజిత్, నల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

ఉరవకొండ: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇందిరమ్మనగర్‌కు చెందిన సుంకన్న(70) అనంతపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు సీఐ మహానంది పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ప్రధాన దారిపై నడుచుకుంటూ వెళ్తుండగా ఎస్‌బీఐ బ్యాంకు వద్ద ద్విచక్రవాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు.

అలంకారప్రాయంగా.. ఆరోగ్య కేంద్రం

మండలంలోని నిజవల్లి గ్రామంలో గతంలో ప్రజల సౌకర్యార్థం రూ.లక్షలు ఖర్చుచేసి నిర్మించిన 'ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రం' అలంకారప్రాయంగా మారింది. 2023 డిసెంబరులో కళ్యాణదుర్గం నియోజకవర్గం అప్పటి ఎమ్మెల్యే, స్త్రీశిశు సంక్షేమ శాఖ మాజీ మంత్రి ఉషశ్రీ ఆర్భాటంగా దీనిని ప్రారంభించారు. కనీసం వారం రోజులు కూడా నడవకుండా ఈ కేంద్రం మూతపడింది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ భవనం వినియోగంలోకి వచ్చిన దాఖలాలు లేవు. దీంతో గుర్తుతెలియని వ్యక్తులు భవనంలో అసాంఘిక కార్యకలాపాలు, మద్యం ప్రియులకు నిలయంగా మారింది. అధికారులు స్పందించి వెంటనే దీనిని ప్రజలకు ఉపయోగంలోకి తీసుకురావాలని పలువురు గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కుందుర్పి

పీపీపీ విధానం రద్దుకు డిమాండ్

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు డిమాండ్ చేశారు. శనివారం అంబేడ్కర్ కూడలిలో సీపీఐ నాయకులు నిరసన తెలిపిన సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల దందాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజునాయక్, పట్టణ కార్యదర్శి ఓంకార్, ఆంజనేయులు, తిమ్మరాయుడు, రాంబాబు, ధనుంజయ, శ్రీనివాసులు, వెంకటేశులు, రామకృష్ణ, కవిత పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

భావాల ప్రతిరూపమే కవితా సంపుటి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: మనసులోని భావాల ప్రతిరూపమే 'మరపురాని వ్యాపకం.. నువ్వు' అనే కవితా సంపుటి పుస్తకమని పలువురు సాహిత్య కళాకారులు కొనియాడారు. ప్రముఖ రచయిత మహలింగ రచించిన పుస్తకాన్ని శనివారం ఆవిష్కరించిన సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. ముఖ్య అతిథిగా యూటీవీ సీఈవో శివారాచర్ల, విశ్రాంత ప్రిన్సిపల్ రాజారాం, రెడ్డప్పరెడ్డి, బద్దేనాయక్, రాయుడు, రాజగోపాల్, సునీల్‌కుమార్, ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్టు సభ్యులు తదితరులు హాజరయ్యారు.

పుస్తకావిష్కరణలో పాల్గొన్న సభ్యులు

ఆర్డీటీని ఆదుకునేదాకా పోరాటం చేస్తాం

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: ఆర్డీటీ సంస్థ పరిరక్షణకు ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నారు. శనివారం రంగయ్య కార్యకర్తలతో కలిసి బొమ్మగానిపల్లి సమీపంలోని తిమ్మప్ప కొండను ఎక్కి పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడారు. పేదల కోసం పనిచేస్తున్న ఆర్డీటీపై రాజకీయ కక్ష సాధింపులు సరికాదన్నారు. కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ చంద్రశేఖర్, ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచి గోవిందరెడ్డి, నాయకులు దొడగట్ట నారాయణ, తిమ్మరాయుడు, ఎర్రంపల్లి క్రిష్ణమూర్తి, అభిలాష్ పాల్గొన్నారు.

'సేవ్ ఆర్డీటీ' ప్లకార్డులు ప్రదర్శిస్తున్న నాయకులు

విద్యుదాఘాతంతో దుకాణాలు దగ్ధం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పాత బస్టాండ్‌లో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో మూడు దుకాణాలు కాలిపోగా సుమారు రూ.5 లక్షలకుపైగా నష్టం వాటిల్లింది. శనివారం ఓ దుకాణంలో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు ఎగిసిపడ్డాయి. పక్కనే మరో రెండు దుకాణాలకు మంటలు వ్యాపించాయి. అగ్నిమాపక కేంద్ర అధికారి వసంత్‌నాయక్ సిబ్బందితో వచ్చి మంటలార్పివేశారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి పరిహారం అందించి ఆదుకోవాలని వారు కోరారు.

ఆకట్టుకున్న ఆటాపాట

బాలికల కథాకళి నృత్య ప్రదర్శన

కణేకల్లు, న్యూస్‌టుడే: విద్యార్థుల ప్రతిభను నలుదిశలా చాటేలా కణేకల్లు క్రాసింగులోని విద్యానికేతన్ పాఠశాల అందిస్తున్న సేవ అభినందనీయమని ఉప్పర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనందరాజు పేర్కొన్నారు. పాఠశాల రజతోత్సవ వేడుకకు ఆయన హాజరై మాట్లాడారు. సినిమా పాటలు, కూచిపూడి, భరతనాట్యంతోపాటు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయని నిర్వాహకులు రవికుమార్, కౌసల్య, లక్ష్మిలు పేర్కొన్నారు.

DISTANCE EDUCATION
ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, గుంటూరు, ఏ.పి.
Study Centre & Exam Centre: రాయదుర్గం
2026 సం॥నకు అడ్మిషన్లు జరుగుచున్నవి. త్వరపడండి
కోర్సులు: UG: BA., B.Com., B.Sc., - All Groups.
PG: MA, M.Com., MSW, MHRM, M.Sc. - All Groups
MBA, MCA మరియు MLISC డిప్లొమా కోర్సులు
అడ్మిషన్లకు చివరి తేది: 28-02-2026
వివరాలకు: మాధవి ట్రావెల్స్ బిల్డింగ్, 2వ ఫ్లోర్, రాయదుర్గం - 515 865
8639625668, 8333085320

ఒరిగి ఉన్న ప్రమాదం

విడపనకల్లు మండలం కడదరబెంచి వద్ద పొలాల్లో వరుసగా విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా ఒరిగిపోయాయి. వీటి తీగలు సైతం కిందకు వేలాడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని నెలలుగా ఇలాగే ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని అన్నదాతలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, విడపనకల్లు

ఎన్నాళ్లీ తాగునీటి వృథా?

డి.హీరేహాళ్ మండలంలోని గొడశలపల్లి గ్రామం నుంచి దొడగట్ట వెళ్లే ప్రధాన రహదారి పక్కన నీటి కుళాయికి బిరడా లేకపోవడంతో తాగునీరు వృథాగా పోతోంది. దీనిని అధికారులు, ప్రజాప్రతినిధులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. రానున్న వేసవిలోనూ ఇలాగే ఉంటే.. తాగునీటి ఇబ్బందులు తీవ్రతరం కానున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఉన్నతాధికారులు గ్రామంలో తాగునీరు వృథాను అరికట్టేలా తగు చర్యలు తీసుకునేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, డి.హీరేహాళ్

కంకర తేలిన రోడ్డు.. ప్రయాణ కష్టాలు

వజ్రకరూరు మండలం పాత కడమలకుంట నుంచి వజ్రకరూరుకు ఉన్న దారి గుంతలు పడి కంకర తేలడంతో ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయాల్లో రోడ్డు మలుపు ఉన్నచోట కంకర తేలడంతో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. అటుగా ఉన్న గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వెళ్లాలంటే ఈ దారే దిక్కు. అధికారులు స్పందించి కంకరతేలిన రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, వజ్రకరూరు

'బీసీ గర్జన జయప్రదం చేయండి'

కళ్యాణదుర్గం గ్రామీణం: బీసీల హక్కులు సాధించుకోవడానికి పోరాడుదామని భారత చైతన్య యువజన(బీసీవై) పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ సురేష్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఈనెల 22న విజయవాడలో నిర్వహించే సింహగర్జనకు సంబంధించిన గోడ పత్రాలు విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఆగిన బస్సు.. అవస్థల్లో ప్రయాణికులు

కళ్యాణదుర్గం గ్రామీణం: కళ్యాణదుర్గం డిపోకు చెందిన బస్సు శనివారం ప్రభుత్వాస్పత్రి వద్ద ఆగిపోయింది. బళ్లారికి ప్రయాణికులతో బయల్దేరిన బస్సు క్లచ్ లోపంతో గంటలతరబడి నిలిచిపోయింది. డొక్కు బస్సుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. డిపో మేనేజరు రామచంద్ర మాట్లాడుతూ మెకానిక్‌ను పంపి మరమ్మతు చేయించినట్లు తెలిపారు.

ఉదిరిపికొండలో గ్రామసభ

ఉరవకొండ, న్యూస్‌టుడే: రైతుల భూ సమస్యల పరిష్కారించడానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఉపతహసీల్దార్లు ప్రసాద్, లక్ష్మణ్‌లు పేర్కొన్నారు. కూడేరు మండలం ఉదిరిపికొండలో నిర్వహించిన గ్రామసభలో వారు మాట్లాడారు. గతంలో భూములు గల్లంతయిన 365 మంది రైతులు ఏడేళ్లుగా తిరుగుతున్నా.. సమస్యకు మాత్రం పరిష్కారం లభించడం లేదని పలువురు వాపోయారు. రైతుల నుంచి అధికారులు అర్జీలు స్వీకరించారు.

వీర జవాన్లను స్మరించుకుందాం

ఉరవకొండ: వీరమరణం పొందిన జవాన్లను స్మరించుకుందామని ఏబీవీపీ కన్వీనర్ తేజ పేర్కొన్నారు. పట్టణంలో శనివారం రాత్రి పుల్వామా దాడిలో వీరమరణం పొందిన జవాన్లను స్మరించుకుంటూ కొవ్వొత్తుల నివాళి అర్పించారు.

కొవ్వొత్తులతో నివాళి

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

వజ్రకరూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వజ్రకరూరు మండలం తెదేపా బూత్ పరిశీలకులు మస్తాన్ మండలస్థాయి క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో పేర్కొన్నారు. వజ్రకరూరులోని 71, 72 బూత్‌లను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు నాగేంద్ర, నజీర్, దస్తగిరి, అంజినేయులు, హిదయతుల్లా, గురుప్రసాద్, శ్రీరాములు, గురుమూర్తి, రవి, రమేష్, గణేష్ పాల్గొన్నారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

స్థలాల గుర్తింపునకు ఏర్పాట్లు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ పట్టణంలో కొన్నేళ్లుగా గ్రామ పంచాయతీ తీర్మానాలతో వివిధ సంస్థలకు కేటాయించిన పంచాయతీ స్థలాలను గుర్తించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు. శనివారం ఉప ఎంపీడీవో సతీష్‌కుమార్, పంచాయతీ అభివృద్ధి అధికారి మహమ్మద్‌రఫీ పలు భవనాలు, స్థలాలను పరిశీలించారు. గతంలో పంచాయతీ అధికారులు, పాలకవర్గం, కమిషనర్ ఉత్తర్వులు లేకుండా కొందరికి స్థలాలు కేటాయించారు.

గురుస్వాములకు సన్మానం

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం గడేహోతూరులోని శివమాలధారులు 41 రోజులు పూజా కార్యక్రమాలు చేశాక ఇరుముడితో శ్రీశైలక్షేత్ర దర్శనం వెళ్లారు. శివాలయంలోని రాజేష్ గురుస్వాములకు శనివారం పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

సమాజాన్ని మార్చే ఆయుధం చదువే

ఉరవకొండ, న్యూస్‌టుడే: చదువు ఒక్కటే సమాజాన్ని మార్చే ఆయుధమని యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రామప్పచౌదరి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ, యుటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం పదో తరగతి విద్యార్థులకు ప్రజ్ఞ వికాసం పరీక్షలు నిర్వహించిన సందర్భంగా పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో సభ్యులు ప్రసన్నకుమార్, రఘు, ఎస్ఎమ్ హరూన్‌రషీద్, రాజేష్, పవన్, తిరుమలేష్, అభిషేక్, సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి

కళ్యాణదుర్గం గ్రామీణం: స్థానిక ప్రజావేదికలో సేవాలాల్ మహరాజ్ జయంతి నిర్వహించారు. శనివారం బంజార సోదరులతో కలిసి ప్రజాప్రతినిధులు, నాయకులు సేవాలాల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, పుర ఛైర్‌పర్సన్ గౌతమి, మండల కన్వీనర్ వెంకటేశులు, పట్టణ కన్వీనర్ మురళీ, మార్కెట్ యార్డు డైరెక్టర్ ధనూనాయక్, తెదేపా జిల్లా పార్లమెంట్ కార్యదర్శి షామీర్ పాల్గొన్నారు.

పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

కమనీయం.. శివపార్వతుల కల్యాణం

కంబదూరు, న్యూస్‌టుడే: సంప్రదాయం ప్రకారం స్థానిక పురాతన మల్లేశ్వరస్వామి దేవాలయంలో శివపార్వతుల కల్యాణం కమనీయంగా సాగింది. స్వామివారి కల్యాణం అనంతరం భక్తులు విరివిగా కానుకలు అందజేశారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను పుర వీధులగుండా ఊరేగించారు.

ఉరవకొండ: పెన్నహోబిలం లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం పల్లకీసేవను వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను పల్లకీలో కొలువుదీర్చి మేళతాళాల నడుమ భక్తులు ఆలయం చుట్టూ ఊరేగించారు.

శివపార్వతుల ఉత్సవ విగ్రహాలు

ఆలయంలో సంప్రోక్షణ

దుర్గం ఆలయంలో సంప్రోక్షణ పూజలు

రాయదుర్గం: దుర్గంలో ప్రసిద్ధి చెందిన శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ఆలయ పునరుద్ధరణ పనులు వేడుకగా సాగాయి. గర్భగుడిలో ఇత్తడి రేకుల తాపడాలతో ఆలయం జిగేలు మంటోంది. ఆలయ కమిటీ అధ్యక్షుడు మాంతా శ్రీనివాసులు, ఆర్ఎస్ఎం నాగరాజు, వెంకటేశులు, బూదూరు జగదీష్, కాంబ్లే రాజశేఖర్ పూజలు సాగాయి.

మహాశివరాత్రికి ఆలయాలు ముస్తాబు

రాయదుర్గం: నియోజకవర్గంలోని పలు శైవక్షేత్రాల్లో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. దుర్గంలోని స్వయంభూ శ్రీజంబుకేశ్వర స్వామి ఆలయం ప్రసిద్ధి చెందింది.

రాయదుర్గం గ్రామీణం: 74ఉడేగోళం సమీపంలో మద్దానేశ్వరస్వామి దివ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జగుతాయని గ్రూపు దేవాలయాల కార్యనిర్వాహణాధికారి నరసింహారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు బసవరాజు, సభ్యులు తెలిపారు.

డి.హీరేహాళ్: హెచ్.సిద్ధాపురం సమీపంలోని కొండ ప్రాంతంలోని శ్రీగవిసిద్ధేశ్వరస్వామి ఆలయం శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది.

జంబుకేశ్వరస్వామి

బొమ్మనహాళ్: చంద్రగిరి రామలింగేశ్వర స్వామి ఆలయంలో 108 లింగాల ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తిచేశారు.

కళ్యాణదుర్గం;, న్యూస్టఉడే: కోట వీధిలోని భవానిశంకర దేవాలయంను పూలతో అలంకరించారు. అభిషేకం, కల్యాణోత్సవం నిర్వహించనున్నారు.

కణేకల్లు: చిక్కణ్ణేశ్వరస్వామి ఆలయంతోపాటు, యర్రగుంట యణ్ణేరంగస్వామి, తుంబిగనూరు నిజలింగేశ్వర, గరుడచేడు కొట్టూరు బసవేశ్వరస్వామి ఆలయాల్లో ఏర్పాట్లు పూర్తిచేశారు.

కుందుర్పి: రుద్రంపల్లిలోని పురాతన శ్రీఈశ్వర స్వామి ఆలయంలో ఉత్సవాలకు ఏర్పాట్లు చేసినట్లు కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు.

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

దుమ్ము రేగుతున్నా పట్టదా!

గుత్తి- గుంతకల్లు రోడ్డులో వాహనదారులు దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు వందల వాహనాలు ఈ మార్గంలో తిరుగుతున్నా రహదారికి మరమ్మతులు చేయడం లేదు. దీంతో దాదాపు రెండు కిలోమీటర్ల వరకు గోతులు ఏర్పడ్డాయి. వాటిలో మట్టి వేయడంతో దుమ్ము రేగుతోంది. రాకపోకల సమయంలో ధూళి ఎగరడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. - న్యూస్‌టుడే, గుత్తిగ్రామీణం

‘భవిష్యత్తు అంతా కృత్రిమ మేధదే’

ఏఐపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త సుకుమార్

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ప్రస్తుతం కంప్యూటర్ యుగంలో భవిష్యత్తు అంతా కృత్రిమ మేధ (ఏఐ)దే అని ప్రముఖ శాస్త్రవేత్త సుకుమార్(బెంగళూరు) తెలిపారు. శనివారం సెంట్రల్ యూనివర్సిటీలో వీసీ. కోరి ఆధ్వర్యంలో ఏఐ ఇంపాక్ట్ మిషన్ సమ్మిట్ -2026లో భాగంగా విద్యార్థులు, అధ్యాపకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పరిశ్రమల్లో కృత్రిమ మేధ ప్రధాన భూమిక పోషిస్తోందన్నారు. తక్కువ కాలంలోనే దేశంలో అనేక రంగాలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావం చూపిస్తోందన్నారు.

‘మెడికల్ మాఫియాను అరికట్టాలని ధర్నా’

ఆసుపత్రి వద్ద ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కార్పొరేట్ ఆసుపత్రులు అవసరం లేని టెస్టుల పేరుతో ప్రజలను బహిరంగ దోపిడీ చేస్తున్నాయని సీపీఐ నాయకులు శనివారం పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వద్ద ధర్నా నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రస్వామి, రాష్ట్ర హమాలీ యూనియన్ మహేష్ మాట్లాడుతూ నకిలీ మందులు మార్కెట్లో విచ్చలవిడిగా చలామణి అవుతున్నాయని ఆరోపించారు. మెడికల్ మాఫియా దందాను అరికట్టడంలో డ్రగ్ కంట్రోల్ యంత్రాంగం విఫలమైందని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణ సహాయ కార్యదర్శి గోస్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

మట్టిరోడ్లే దర్శనం.. నిర్లక్ష్యానికి నిదర్శనం

• మౌలికవసతులకు నోచుకోని శివారు కాలనీలు

ముళ్లపొదలు, మట్టిరోడ్డుతో దర్శనమిస్తున్న ఇందిరమ్మ కాలని

★ పేరు : ఇందిరమ్మ కాలనీలు
★ కాలనీల సంఖ్య : 3
★ ఇళ్ల సంఖ్య: 2 వేలు
★ జనాభా : 8 వేలు

గుంతకల్లు, న్యూస్‌టుడే: పురపాలికలోని శివారు కాలనీల్లో ఏళ్లుగా సమస్యలు తాండవిస్తున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. రోడ్లు, మురుగు కాలువలు లేక, తాగునీటి సౌకర్యం అంతంత మాత్రమే ఉండటంతో కాలనీవాసుల కష్టాలు అన్నీ ఇన్నికావు. దోనిముక్కల ఇందిరమ్మ కాలనీల్లో ప్రజలు పడుతున్న ఇక్కట్లను తీర్చడానికి అధికారులు చొరవ చూపిన దాఖలాలు లేవు. కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు నేతలు ఇచ్చిన హామీలు నీటి మీద రాతల్లా మారుతున్నాయి.

రెండువైపులా సీసీ రహదారులు

★ దోనిముక్కల ఇందిరమ్మ కాలనీలు ఏర్పాటై 18 సంవత్సరాలు అవుతోంది. గుంతకల్లు- పామిడికి వెళ్లే దోనిముక్కల రహదారికి ఇరువైపులా మూడు కాలనీలు వెలిశాయి. వీటిలో రోడ్డుకు ఎడమవైపున ఉన్న ఓ కాలనీలో నేటికీ కుళాయిలు ఏర్పాటు లేదంటే ఆశ్చర్యపోవాల్సిందే. దీన్ని బట్టే సమస్యల పరిష్కారానికి అధికారులు ఎలాంటి చొరవ తీసుకుంటున్నారో అర్థమవుతుంది. నేటికీ ఇక్కడి వారు నీటికి అవస్థలు పడుతున్నారు. కాలనీల్లో మొత్తం 60 దారులుండగా ఇందులో రెండుచోట్ల మాత్రమే సిమెంటు రోడ్లు వేశారు. మిగిలినవన్నీ మట్టిరోడ్లే. వర్షాకాలంలో కాలనీవాసులు ఇళ్లలో నుంచి బయటకు రాలేని పరిస్థితి. మట్టిరోడ్లకు ఇరువైపులా ముళ్లపొదలు ఏపుగా పెరుగుతుండటంతో రాకపోకలు సాగించడానికి వీలు పడటం లేదు. కాలువలను నిర్మించకపోవడంతో ఇళ్లలోని మురుగునీరంతా రోడ్లపై ప్రవహిస్తోంది. ప్రధానరోడ్డుకు కుడివైపున ఉన్న ఇందిరమ్మ కాలనీలో మురుగు వెళ్లడానికి కాలువల వ్యవస్థ లేకపోవడంతో ప్రధాన తారురోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో రహదారంతా పాడైపోతోంది. కల్వర్టులను కూడా నిర్మించలేదు. ఇక్కడ ఒక్క పార్కును కూడా ఏర్పాటు చేయలేదు.

ప్రణాళిక రూపొందించాం

ఇందిరమ్మ కాలనీల్లో మౌలిక వసతుల కల్పించడానికి ప్రత్యేకంగా ప్రణాళికను రూపొందించాం. ఇందుకు అవసరమైన నిధులను కేటాయించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులను ప్రారంభిస్తాం. - హరికృష్ణ, ఏఈ

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: బుక్కరాయసముద్రం నుంచి కలెక్టరేట్‌కు వెళ్లే చెరువుకట్ట దారిలో ఇనుప విద్యుత్తు స్తంభాలను రహదారి పక్కనే ఏర్పాటు చేస్తున్నారు. దీంతో రాత్రి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. - **ఆదిశేషయ్య, అమ్మవారిపేట**

సమాధానం: గుత్తేదారుతో మాట్లాడి స్తంభాలు రహదారికి దూరంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం.
- **ప్రతాప్, విద్యుత్తుశాఖ ఇంజినీర్**

సమస్య: భాగ్యనగర్‌లో సింటెక్స్ ట్యాంకుకు నీటి సరఫరా అగిపోయింది.- **ప్రసాద్**

సమాధానం: పరిశీలించి మరమ్మతుల చేయిస్తాం.- **హరికృష్ణ, ఏఈ**
- **న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం**

సమస్య: గుంతకల్లులో జగనన్న లేవుట్లల్లో తాగునీటి వసతి లేకపోవడంతో లబ్ధిదారులు అవస్థ పడుతున్నారు. - **బాష**

సమాధానం: పైపులైన్ నిర్మాణాలకు టెండర్ పూర్తయింది. త్వరలో సమస్య పరిష్కరిస్తాం. - **కేతన్, డీఈ, ప్రజాఆరోగ్య విభాగం**
- **న్యూస్‌టుడే,బుక్కరాయసముద్రం**

సంక్షేమానికే అధిక ప్రాధాన్యం

నార్పల, న్యూస్‌టుడే: బడ్జెట్‌లో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు తెలిపారు. శాసనసభలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాలకు సమన్యాయం చేస్తూ రూపొందించారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

నివాళి అర్పిస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపల్

గుంతకల్లు పట్టణం: దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల త్యాగాలు మరువలేనివని కరస్పాండెంట్ కేసీ హరికుమార్, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పుల్వామా ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలర్పించిన అమర జవాన్లను స్మరించుకుంటూ పట్టణంలోని శంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో శనివారం కరస్పాండెంట్, ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్స్, విద్యార్థులు నివాళి అర్పించారు. వారు మాట్లాడుతూ జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.

ఛార్జింగ్ సమస్య పరిష్కారానికి పవర్‌బ్యాంక్ అందజేత

కండెక్టర్‌కు పవర్‌బ్యాంక్ అందజేస్తున్న డిపో మేనేజర్ ఖాజావలి

గుంతకల్లు, న్యూస్‌టుడే: టిమ్ యంత్రాలకు ఛార్జింగ్ సమస్య పరిష్కారానికి పవర్‌బ్యాంకులు చక్కని పరిష్కారమని డిపో మేనేజర్ ఖాజావలి అన్నారు. ప్రయాణికులకు టికెట్లను ఇచ్చే సమయంలో టిమ్ మిషన్లలో ఛార్జింగ్ అయిపోతే టికెట్ల జారీకి ఇబ్బంది కలుగుతోందని ఆయన అన్నారు. టిమ్ మిషన్లకు సంస్థ సరఫరా చేసిన పవర్ బ్యాంకులను ఆయన మొదటిసారి డిపోలో శనివారం కండెక్టర్లు తిమ్మప్ప, శ్యామలమ్మకు అందజేశారు. మిగిలిన కండెక్టర్లకు త్వరలోనే పవర్‌బ్యాంకులను అందజేస్తామని చెప్పారు.

ఉత్సాహంగా బండలాగుడు పోటీలు

పెన్నప్పగుడి వద్ద పోటీపడుతున్న వృషభాలు

పామిడి, న్యూస్‌టుడే: మండలంలోని వంకరాజుకాలువ గ్రామపంచాయతీ పరిధిలో పెన్నప్పగుడి వద్ద ఎర్రితాత, పక్కీరప్పతాతల 25వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం న్యూకేటగిరి విభాగంలో బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 15 జతల వృషభాలు పాల్గొనగా అనంతపురం జిల్లా నారాయణపురానికి చెందిన షేక్‌మహ్మద్ షరీఫ్ మొదటి బహుమతి రూ.50 వేలు, డోన్ మండలం కొత్తకోట గ్రామానికి చెందిన డాక్టర్ గురునాథ్ రెండవ బహుమతి రూ.35వేలు, నంద్యాల జిల్లాకు చెందిన దానదీప్ రెడ్డి మూడో బహుమతి రూ.25 వేలు, పగిడాల మండలానికి చెందిన కొర్ల సారిక నాలుగో బహుమతి రూ.15వేలు, ఇతర స్థానాల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.

ఇళ్ల నిర్మాణానికి మార్కింగ్

గుత్తి : పురపాలికలో పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణానికి మార్కింగ్ ఇస్తున్నట్లు ఏఈ సూర్యనారాయణ తెలిపారు. 225 ఇళ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.50లక్షలు పూర్తి రాయితీతో ఇస్తోందన్నారు.

I, **Srikonda Anudeep** (Old Name) S/o Sreekonda Murali, Sreekonda Lakshmi, Residing at Door No. 11/104, R.T. Street, Guntakal PIN Code - 515 801, Anantapur District, I have changed my name from Srikonda Anudeep (Old Name) to **SREEKONDA ANUDEEP** (New Name), hence forth my name being called as **SREEKONDA ANUDEEP** for all purposes.

నిరుపయోగంగా నీటిట్యాంకులు



ఖాదర్‌పేట గ్రామంలో మూడు తాగునీటి ట్యాంకు(సిస్టర్న్)లు కొన్నేళ్లుగా నిరుపయోగంగా మారాయి. గ్రామ పంచాయతీ అధికారులు నీటిట్యాంకుల నిర్వహణను గాలికొదేశారు. అప్పటి నుంచి గ్రామంలోని పలు వీధుల్లో తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి. మరమ్మతులకు గురైన ట్యాంకులను సరిచేసి నీటి వసతి కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, పామిడి

అక్కరకురాని పురపాలిక భవనాలు

ఆరేళ్లుగా పురపాలికకు చెందిన భవనాలు వృథాగా ఉన్నాయి. గుంతకల్లులోని తిలక్‌నగర్‌లో గతంలో ఈసేవా కేంద్రం కోసం రూ. 20 లక్షలకు పైన నిధులు ఖర్చు చేసి భవనాలను నిర్మించారు. తర్వాత భవనాల్లోని ఈసేవా కేంద్రాన్ని తొలిగించారు. అప్పటి నుంచి భవనాలు వృథాగా ఉన్నాయి. సచివాలయాన్ని నిర్వహించడానికి అవకాశముంది. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.
-న్యూస్‌టుడే, గుంతకల్లు

నిర్మించి రెండేళ్లు.. ప్రారంభానికి ఇంకెన్నాళ్లు

మానవ వ్యర్థాలను శుద్ధిచేసేందుకు రెండేళ్ల కిందట నిర్మించిన కేంద్రాన్ని నేటికీ ప్రారంభించడం లేదు. గుత్తిలోని లచ్చానిపల్లి రోడ్డులో రెండేళ్ల కిందట రూ.5 లక్షలు వెచ్చించి అధికారులు మానవ వ్యర్థాల శుద్ధికేంద్రాన్ని నిర్మించారు. దీని పక్కనే డంపింగ్ యార్డు ఉంది. ఇక్కడ వ్యర్థాలను శుద్ధిచేసే యంత్రాలను అమర్చలేదు. ఇప్పటికైనా కేంద్రాన్ని ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుత్తి

మురుగు చెంత.. రోగాల చింత

గుంతకల్లు పట్టణంలోని సిద్ధార్థనగర్, బీటీపక్కీరప్ప కాలనీల మధ్య ఇళ్లముందు నిలిచిన మురుగు గుంతలతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. కాలువలను ఏర్పాటు చేయకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. మురుగు ఇళ్ల ముందు నిలుస్తుండటంతో కాలనీవాసులు దుర్వాసనతో పాటు రోగాల బారిన పడుతున్నారు. దీనికి తోడు దోమలు విజృంభిస్తున్నాయి. అధికారులు సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, గుంతకల్లు

ఉరుసు ప్రారంభం

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఊటకల్లు గ్రామంలో కొండపై వెలసిన మౌలాలి స్వామి ఉరుసు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మౌలాలి స్వామిని గుర్రంపై ప్రతిష్ఠించి ఊరేగించారు. భక్తులు మౌలాలి స్వామికి చక్కెర చదివింపులు చేశారు.

నేత్రపర్వంగా సీతారామచంద్రుల రథోత్సవం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం రాత్రి సీతారామచంద్రుల వెండి రథోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఉదయం నుంచి ఆలయంలో స్వామివారి మూలవిరాటుకు అభిషేకాలు, విశేష పూజలు జరిగాయి. రాత్రి ఉత్సవమూర్తులను వెండి రథంలో ఉంచి మేళతాళాల మధ్య ఆలయం చుట్టూ ఊరేగించారు.

వెండి రథంపై స్వామివారు

శివరాత్రికి ముస్తాబైన ఆలయాలు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురానికి 3 కిలోమీటర్ల దూరంలో వెలసిన స్వయంభు బుగ్గ సంగమేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. 15న స్వామివారికి పంచామృతాభిషేకం, కలశస్థాపన, నవగ్రహ పూజ, విశేష పూజలు ఉంటాయి. రాత్రి 12 గంటలకు శివపార్వతులకు కల్యాణోత్సవం, 16న సాయంత్రం 4 గంటలకు స్వామివారి రథోత్సవం, 17న వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: పెండిగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు డిమాండ్ చేశారు. నాలుగు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాయని శనివారం సీఐటీయూ పట్టణ ప్రధాన కార్యదర్శి నాగరాజు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయవర్ధన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఏజెన్సీతో మాట్లాడి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌ను కోరారు. పారిశుద్ధ్యం కార్మికులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

భారీగా అక్రమాలు.. గుట్టుగా తనిఖీలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : బుక్కరాయసముద్రం మండలంలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ గుట్టుచప్పుడు కాకుండా అధికారులు, సామాజిక తనిఖీ బృందం నిర్వహిస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండల పరిధిలో 19 గ్రామ పంచాయతీల్లో రూ.13.5 కోట్లకు పైగా ఉపాధిహామీ పనులు చేశారు. 2024 మేలో వైకాపా ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టింది. అయినా వైకాపాకు చెందిన వారే ఏడు నెలల పాటు క్షేత్రసహాయకులుగా పనులు నిర్వహించారు. వైకాపాకు అధికారం పోవడంతో క్షేత్రసహాయకులుగా ఉన్న ఆ పార్టీ మద్దతుదారులు గ్రామాల్లో ఎడాపెడా పనికి రాని వారి పేర్లు మస్టర్లలో రాసుకుని భారీగా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి.

దయ్యాలకుంటపల్లి, సిద్ధరాంపురం, నీలంపల్లి, కొర్రపాడు, పసలూరు, బొమ్మలాటపల్లి, రెడ్డిపల్లి, దండువారిపల్లి గ్రామాల్లో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. ఆయా పనుల పరిశీలనకు వచ్చిన సామాజిక తనిఖీ బృందం గత వారం రోజులుగా రికార్డులు స్వాధీనం చేసుకుని గ్రామాలకు వెళ్లి పనుల తనిఖీ చేపట్టారు.

అంతా ఒప్పందం ప్రకారమేనా?

ప్రజా సంఘాలకు సమాచారం ఇస్తే అక్రమాలు వెలుగులోకి వస్తాయనే ఉద్దేశంతో ఇలా గుట్టుగా తనిఖీ చేస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. తనిఖీ బృందం సభ్యులు కూడా అప్పటి ఉపాధి సిబ్బందితో కుమ్మక్కై అవినీతి వెలుగులోకి రాకుండా తూతూమంత్రంగా కానిచ్చేయాలని ఒప్పందం కుదుర్చుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా జిల్లా ఉపాధిహామీ అధికారులు చొరవ తీసుకుని సామాజిక తనిఖీ ప్రజలకు, ప్రజా సంఘాలకు సమాచారం ఇచ్చి నిష్పక్షపాతంగా తనిఖీ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆడపిల్లలకు భద్రత ఏదీ?

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : చదువుకుంటున్న ఆడపిల్లలకు భద్రత కరవవుతోంది. ఒంటరిగా కనిపిస్తే చాలు అఘాయిత్యం చేయడమే ధ్యేయంగా కొందరు యువకులు ఉంటున్నారు. ఇటీవల మండలంలోని ఒక గ్రామంలో పదోతరగతి చదువుతున్న విద్యార్థిని పాఠశాల ముగించుకుని ఇంటికి వెళ్తున్న తరుణంలో నలుగురు యువకులు వెంటపడి ఎత్తుకెళ్తుండగా గట్టిగా కేకలు వేయడంతో వదిలిపెట్టారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అమ్మాయి తల్లిదండ్రులకు తెలియజేయడంతో సదరు యువకులను గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై ఆంజనేయులు తనదైనశైలిలో సదరు యువకులకు రోజూ కౌన్సెలింగ్ చేస్తున్నారు.

ఉద్యోగులు ఐక్యంగా పోరాడాలి

రుద్రంపేట, న్యూస్‌టుడే: ఉద్యోగుల హక్కుల సాధనకు ఏపీఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ నేతృత్వంలో చేపట్టనున్న ఉద్యమ కార్యాచరణకు తమ మద్దతు ఉంటుందని నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గౌస్‌పీరా తెలిపారు. ఆయన శనివారం ఎన్జీఓ హోమ్‌లో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉద్యోగుల సమస్యల సాధనకు అందరూ ఐక్యమత్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి పట్టణ పీడీఎస్‌యూ నూతన కార్యవర్గం ఎన్నికైంది. శనివారం పట్టణంలోని ఓ కాలేజీలో విద్యార్థులను సమావేశపరిచి కమిటీని ఎన్నిక నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడిగా నవీన్, కార్యదర్శిగా తన్వీర్, ఉపాధ్యక్షుడిగా జయకృష్ణ, సహాయ కార్యదర్శిగా హసీఫ్‌తోపాటు మరో 19 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వినోద్, భరత్ పాల్గొన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు పాటుపడతామని నూతన కమిటీ ప్రతినిధులు తెలిపారు.

చేతిరాతలో విద్యార్థుల ప్రతిభ

పుట్లూరు(యల్లనూరు), న్యూస్‌టుడే: చేతిరాత పోటీల్లో మండల విద్యార్థులు సత్తాచాటారు. రాయలసీమ పాఠశాల విద్యార్థులు హైదరాబాద్‌లో అక్షర సౌత్ ఇండియా హ్యాండ్ రైటింగ్ అకాడమి వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీల్లో మండలానికి చెందిన విద్యార్థులు రుక్సానా.కే (5వ తరగతి), ఎస్.ఖ్యాతి (1వ తరగతి) ప్రథమ స్థానంలో నిలిచారు. తెలంగాణ ఉద్యమకారుడు కోదండరామ్ చేతుల మీదుగా విద్యార్థులు అవార్డులు అందుకున్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

నార్పల, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణమండపం వద్ద ప్రభుత్వ ఉపాధ్యాయుడు లగినేని నాగరాజు ఆధ్వర్యంలో ఏపీఆర్ఎస్ ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేసింది. ముఖ్య అతిథిగా ఎస్సై సాగర్ హాజరయ్యారు. సంస్థ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

తాడిపత్రి, న్యూస్‌టుడే: పట్టణంలో మూడు మద్యం దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ సీఐ నాయుడు తెలిపారు. ఆన్‌లైన్‌లో 21 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. 23న ఉదయం 8 గంటలకు కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాలు కేటాయిస్తారని వెల్లడించారు. వివరాల కోసం పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

మాజీ సీఎం సేవలు చిరస్మరణీయం

సంజీవయ్య చిత్రపటం వద్ద పెన్షనర్ల నివాళి

గుత్తి, న్యూస్‌టుడే: పట్టణంలో శనివారం దివంగత సీఎం దామోదరం సంజీవయ్య జయంతిని పెన్షనర్లు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆయన సేవలను అసోసియేషన్ నాయకులు అబూబకర్, కుళ్లాయిబాబు కొనియాడారు.

గురుకుల పాఠశాలకు క్రీడా మైదానం

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సేవాఘడ్‌లోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు క్రీడలు ఆడటానికి మైదానం కేటాయించారు. పాఠశాల ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు క్రీడామైదానం లేదు. దీంతో విద్యార్థులు సమీపంలోని సేవాలాల్ ఆలయం వద్ద శిక్షణ తీసుకునేవారు. రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థులు క్రీడల్లో రాణిస్తుండటంతో పక్కనే ఉన్న స్థలంలో బండ రాళ్లను తొలగించి మైదానం ఏర్పాటు చేస్తున్నారు.

కాలువపై ఆక్రమణలు తొలగించాలి

గుత్తి: గుత్తిఆర్.ఎస్.లోని మెయిన్‌రోడ్డులో ఏర్పాటు చేసిన కాలువ ఆక్రమణలకు గురైంది. 10ఏళ్ల కిందట బజార్‌లో రోడ్డుకు చివరన కాలువను నిర్మించారు. దీన్ని వ్యాపారులు ఆక్రమించారు. కాలువపై మెట్లు నిర్మించుకున్నారు. నాపరాళ్ల బండలతోపాటు సిమెంట్‌తో కాలువను మూసివేశారు. పారిశుద్ధ్య కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. కాలువ నెలలు గడిచినా శుభ్రతకు నోచుకోవడంలేదు.

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

గుత్తి,న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వే వంతెన వద్ద శనివారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తి(50) రైలు కిందపడి బలవన్మరణానికి పాల్పడ్డాడు. గుంతకల్లు రోడ్డులోని గుత్తి-బెంగళూరు రైలు మార్గంలో అతడు రైలు కిందపడ్డాడు. గుంతకల్లు నుంచి హిందూపురానికి వెళ్తున్న ప్యాసింజర్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. జీఆర్పీ పోలీసులు మృతదేహాన్ని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

అనంతపురం

• అనంతపురం • రాప్తాడు

పుల్వామా అమరవీరులకు ఘన నివాళి

పుల్వామాలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో అమరులైన జవాన్లకు ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం ఘన నివాళులర్పించారు. జేఎన్‌టీయూ ముఖద్వారం వద్ద సాయంత్రం కొవ్వొత్తులు వెలిగించి అమర వీరుల త్యాగాలు మరువలేమంటూ నినాదాలు చేశారు ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అఖిల్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదుల ఘాతుకానికి జవాన్లు ప్రాణాలు కోల్పోయినందున ఈ నెల 14వ తేదీని చీకటి రోజుగా భావిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పరిషత్ ప్రతినిధులు గణేష్, దివాకర్, వెంకటేష్, విజయ్, ప్రశాంత్, జ్ఞానేష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, జేఎన్‌టీయూ

కాశీ విశ్వేశ్వర ఆలయానికి వితరణ

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని మొదటి రోడ్డులో వెలసిన కాశీ విశ్వేశ్వర, కోదండరామాలయ పునర్నిర్మాణానికి శనివారం విశ్రాంత ఇంజినీరు కోమలపాటి సుధాకర్‌బాబు రూ. 1,00,116లు విరాళమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ అమిలినేని నరేంద్ర చౌదరి, ఈవో నాగేంద్రుడు మాట్లాడుతూ దేవాలయం పునరుద్ధరణకు రూ. 4.50 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేశామన్నారు. ఆచార్య సుధాకర్‌బాబు రూ. 15,116లు, గాలి హేమంత్ కుమార్ రూ. 10,001 విరాళం ఇచ్చారన్నారు. ఇప్పటివరకు మొత్తం రూ. 50 లక్షలు విరాళాల రూపంలో సేకరించామని, భక్తులు సహకరించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఆత్మకూరు: 9701452321,
ఎస్కే, జేఎన్‌టీయూ: 8008573005
శారదానగర్: 8008573049

సమస్య: కమలానగర్ నుంచి పోలీస్ కాంప్లెక్స్‌కు వెళ్లే దారిలో అక్బర్ షాపింగ్ వద్ద కాలువ దుర్వాసన వస్తోంది. - **నరేష్‌కుమార్**
సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువలో పూడిక తీయిస్తాం.
సమస్య: నగరంలోని చాలా ప్రాంతాల్లో పుట్‌పాత్‌లు నడిచేందుకు వీల్లేకుండా ఉన్నాయి. - **ఎన్వీజీ శాస్త్రి**
సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **నరసింహ, నగరపాలక ఇన్‌ఛార్జి ఎంహెచ్‌ఓ, ఈఈ షాకీర్**
- **న్యూస్‌టుడే, అశోక్‌నగర్**

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే: గౌరి: లవ్‌స్టోరీ, **గాయత్రి:** విత్ లవ్, చథా పచ్చ, **నీలిమ :** మనసంతా నువ్వే, **త్రివేణి:** సీతా పయనం, **తేజశ్విని :** నిలవే, అమరావతికి ఆహ్వానం, **ఎస్వీ సినిమా, శాంతి, తరంగిణి :** కపుల్ ఫ్రెండ్లీ, పంకీ, **సుధా:** మన శంకర వరప్రసాద్.

నగరంలో నేడు

కమలానగర్, న్యూస్‌టుడే: సర్వదర్శ ఆశ్రమం ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా హౌసింగ్‌బోర్డు నుంచి టవర్ క్లాక్ వరకు భక్తులు, ఆశ్రమ నిర్వాహకుల ప్రదర్శన.

ఉద్యానం ముందే తగులబెట్టిన చెత్త

పుట్ట పార్కుకు పుట్టెడు కష్టాలు

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: అనంతపురం నగర పరిధి శ్రీనగర్‌కాలనీలోని ఉద్యానం సమస్యలకు నిలయంగా మారింది. 2011లో విశాలమైన ఈ పార్కును ప్రారంభించారు. అప్పట్లోనే కాలిబాటలో టైల్స్ పరిచారు. పచ్చదనంతో పాటు వ్యాయామ పరికరాలు, మైకు, విద్యుద్దీపాలు, బెంచీలతో ఆహ్లాదకర వాతావరణం ఉట్టిపడేది. ఈ పార్కులో పుట్ట పెరగడంతో దాతలు దానిచుట్టూ కట్ట కట్టించారు. పరిసర వాసులు పుట్టకు పూజలు చేస్తుంటారు. నాటినుంచి ఇది పుట్ట పార్కుగా ప్రసిద్ధి చెందింది. ఉదయం, సాయంత్రం వేళల్లో సందర్శకుల తాకిడి అధికంగా ఉంటుంది. మూడేళ్లుగా ఈ పార్కును ఎవరూ పట్టించుకోకపోవడంతో దుస్థితికి చేరిందని, సమస్యలు పెరిగిపోయాయని స్థానికులు, సందర్శకులు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా నగరపాలిక అధికారులు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక చొరవచూపి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

ప్రస్తుతం వేధిస్తున్న సమస్యలు..

✦ మూడేళ్ల క్రితం ఉద్యానం ముందు భాగంలో ఉత్తర దిక్కున నిర్మించిన పొడవైన ప్రహరీ గోడ కూలిపోయింది. తూర్పు దిక్కులోని గోడకు కన్నం పెట్టారు. ప్రహరీ చుట్టూ మురుగు కాలువలు ఉండటంతో భరించలేని దుర్వాసన వస్తోంది. పరిసర ప్రాంతాలు, ఇళ్లలోని చెత్తాచెదారం పార్కు ముందు కుప్పగా వేస్తూ నిప్పుపెట్టి కాలుస్తున్నారు. పొగ చూరుకొని సందర్శకులు కళ్లు నులుపుకొంటున్నారు.
✦ లోపల నాలుగు దిక్కులా కాలిబాటకు వేసిన టైల్స్ మట్టితో నిండిపోయి కనిపించడం లేదు. శుభ్రం చేసేవారు లేక దుమ్ము మొత్తం లోపలికి వస్తోంది. వానా కాలంలో బురద నిండిపోయి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంటుంది.
✦ విద్యుద్దీపాలు వెలగడంలేదు. ఆకతాయిలు చొరబడి బెంచీలు, మొక్కలను విరగ్గొడుతున్నారు. రాత్రయితే పదుల సంఖ్యలో ప్రేమజంటలు, మందు బాబులు చేరుకొని ఇబ్బంది పెడుతున్నారని స్థానికులు వాపోతున్నారు.

స్వామి సన్నిధిలో..

మొదటి రోడ్డు శివాలయంలో..

ఉదయం 5.30 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ● 6.30 నుంచి సాయంత్రం 5.30 వరకు యామ పూజలు ● సాయంత్రం 6కు నంది వాహనంపై ఉమామహేశ్వరుల గ్రామోత్సవం ● అర్ధరాత్రి 1.30 నుంచి తెల్లవారుజాము 5 వరకు శివపార్వతుల కల్యాణోత్సవం

బ్రహ్మకుమారీస్ విశ్వ విద్యాలయంలో

ఉదయం 5 నుంచి వాయులింగ దర్శనం, ✦ 6 గంటలకు లక్ష దీపోత్సవం ✦ 7.30కు అభిషేక లింగ దర్శనం ✦ 8.30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు

రెవెన్యూ కాలనీ శ్రీరామాలయం

ఉదయం 7 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ✤ సాయంత్రం 6 గంటలకు గిరిజా శంకర దివ్య కల్యాణోత్సవం ✤ 6.30కు మంగళ హారతులు ✤ రాత్రి 12.05లకు లింగోద్భవ మహా నిజరూప దర్శనం ✤ 1.00కు మహా మంగళ హారతులు

పాతూరు దత్తాత్రేయ స్వామి దేవాలయంలో

ఉదయం 7.30 నుంచి 12 వరకు రుద్రాభిషేకం ✦ సాయంత్రం 6 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ✦ రాత్రి 9 గంటలకు ద్వితీయ యామం ✦ రాత్రి 12 సుగంధ ద్రవ్యాభిషేకం

- అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే

నీటికేం తెలుసు ఆర్డీ కార్యాలయమని..!

నగరంలోని రాంనగర్ ప్రధాన రోడ్డులో ఉన్న పురపాలక ప్రాంతీయ అధికారి (ఆర్డీ) కార్యాలయం ముందు పైపులైను శుక్రవారం అర్ధరాత్రి భారీగా లీకేజీ గురైంది. రోడ్డు ఎత్తుకన్న కిందుగా ఆర్డీ కార్యాలయం ఉండటంతో నీరంతా లోపలికి వెళ్లింది. దస్త్రాలు బల్లలపై, బీరువాల్లో ఉండటంతో ప్రమాదం తప్పింది. నగరపాలక అధికారులు పైపులైనుకు మరమ్మతులు చేశారు. రోడ్డు తొలగించడంతో పెద్ద గుంతపడి రాకపోకలు నిలిచిపోయాయి. ఇదేమిటీ ఆర్డీ ఆఫీసు ముందు ఇంత పెద్ద లీకేజీ అయిందని కొందరు అడిగితే, నీటికేం తెలుసు ఇది ఆర్డీ కార్యాలయమంటూ చమత్కరించడం వినిపించింది. - న్యూస్‌టుడే, అశోక్‌నగర్

దామోదరం సంజీవయ్య సేవలు మరువలేనివి

ఎస్కేయూ: ఎస్కేయూలో దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. కర్నూలు జిల్లాలో జన్మించిన సంజీవయ్య చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయినా ఉన్నత విద్యనభ్యసించి ఎంపీగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేశారని డాక్టర్ సుబ్బరాయుడు తెలిపారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు.

తపోవనం (అనంత గ్రామీణం): ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా సంజీవయ్య అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని రాష్ట్ర ఎస్సీ కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు. ఆర్ట్స్ కళాశాలలో ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు. వృద్ధాప్య, ఉపాధ్యాయ పింఛన్ పథకాలకు మూలకారణం ఆయనేనని వెల్లడించారు. ఈ కళాశాలలో ఆయన చదివినందునే గుర్తుగా చిత్రపటాన్ని తయారు చేయించి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పురావస్తు శాఖ ఏడీ ఎం.స్వామినాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కమ్మన్న, కళాశాల ప్రిన్సిపల్ పద్మజ, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. జడ్పీ సమావేశ హాలులో సంజీవయ్య చిత్రపటానికి ఛైర్‌పర్సన్ బి.గిరిజమ్మ పూలమాలలు నివాళులర్పించారు.

ఎన్నాళ్లీ మట్టి రోడ్లపై రాకపోకలు?

అనంతపురం నగరానికి కూతవేటు దూరంలో ఉన్న బళ్లారి రోడ్డులోని ఆంజనేయకాలనీ సమీపంలో వేసిన కమ్మెట్ల దారులు అధ్వానంగా మారాయి. ఆయా ప్రాంతాల్లో దాదాపు రెండువేలకు పైగా ఇళ్లు ఉన్నాయి. రోజూ వందల సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. దుమ్ము, ధూళితో విద్యార్థులు అల్లర్జీలకు గురవుతున్నారు. రాత్రివేళల్లో వాహనచోదకులు కిందపడి గాయాలపాలవుతున్నారు. నగరానికి దగ్గరగా ఉన్నా, నేటికీ తారు రోడ్లకు నోచుకోక అవస్థలు పడుతున్నామని, ఎన్నాళ్లీ మట్టి రోడ్లపై రాకపోకలు సాగించాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- న్యూస్‌టుడే, బళ్లారిరోడ్డు(అనంతపురం)

పంపనూరులో గట్టి పోలీసు బందోబస్తు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై గౌతమ్ తెలిపారు. ఆయన శనివారం పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లు పరిశీలించి మాట్లాడారు. భక్తుల తాకిడి దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లలో తోపులాట జరగకుండా పోలీసులు పర్యవేక్షిస్తారన్నారు. స్త్రీలు బంగారు నగల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, విలువైన వస్తువులను అప్రమత్తంగా ఉంచుకోవాలని కోరారు.

ఎస్సీల సంక్షేమమే ప్రభుత్వాల ధ్యేయం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఎస్సీలకు ఎలాంటి సమస్యలొచ్చినా వెంటనే తన దృష్టికి తేవాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ తెలిపారు. ఆయన శనివారం మండలంలోని మదిగుబ్బ తండాలో పర్యటించారు. తొలుత గ్రామ దేవత పెద్దమ్మ తల్లికి పూజలు చేశారు. సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్టీలు తమ సమస్యలను తెల్ల కాగితంపై అందించినా వాటిని ఫిర్యాదుగా స్వీకరిస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు వంతెన, సెల్‌టవర్, బస్సు సౌకర్యం, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరగా పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వెండి రథంలో స్వామివారి దర్శనం

నేత్రపర్వంగా సీతారామచంద్రుల రథోత్సవం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం రాత్రి సీతారామచంద్రుల వెండి రథోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఉదయం నుంచి ఆలయంలో స్వామివారి మూలవిరాటుకు అభిషేకాలు, విశేష పూజలు జరిగాయి. రాత్రి ఉత్సవమూర్తులను వెండి రథంలో ఉంచి మేళ తాళాల మధ్య ఆలయం చుట్టూ ఊరేగించారు.

ఉద్యోగులు ఐక్యమత్యంగా పోరాడాలి

రుద్రంపేట, న్యూస్‌టుడే: ఉద్యోగుల హక్కుల సాధనకు ఏపీఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ నేతృత్వంలో చేపట్టనున్న ఉద్యమ కార్యాచరణకు తమ మద్దతు ఉంటుందని నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గౌస్‌పీరా తెలిపారు. ఆయన శనివారం ఎన్జీఓ హోమ్‌లో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉద్యోగుల సమస్యల సాధనకు అందరూ ఐక్యమత్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

ఉత్సాహంగా బండలాగుడు పోటీలు

పామిడి, న్యూస్‌టుడే: మండలంలోని వంకరాజుకాలువ పంచాయతీ పెన్నప్ప గుడి వద్ద ఎర్రితాత, పక్కీరప్పతాతల 25వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం బండలాగు పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 15 జతల వృషభాలు పాల్గొనగా అనంతపురం జిల్లా నారాయణపురానికి చెందిన షేక్‌మహ్మద్ షరీఫ్ మొదటి బహుమతి రూ. 50 వేలు, డోన్ మండలం కొత్తకోట గ్రామానికి చెందిన డాక్టర్ గురునాథ్ రెండవ బహుమతి రూ. 35వేలు, నంద్యాల జిల్లాకు చెందిన దానదీప్ రెడ్డి మూడో బహుమతి రూ. 25 వేలు, పగిడాల మండలానికి చెందిన కొర్ల సారిక నాలుగో బహుమతి రూ. 15వేలు, ఇతర స్థానాల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

దాడి కేసులో ఐదుగురు నిందితుల అరెస్టు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం ఐదో రోడ్డులో 13న రాత్రి రెండు కుటుంబాల మధ్య జరిగిన కత్తుల దాడి కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు మూడో పట్టణ పోలీసులు తెలిపారు. శనివారం వారు వివరాలు వెల్లడించారు. బుడగ జంగమ కులపెద్ద గిడ్డా నరసింహులు అలియాస్ రెడ్డి చనిపోగా, 13న అంత్యక్రియల సమయంలో దండే కాలప్ప, గుగ్గిళ్ల కుటుంబ సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అదే రోజు సాయంత్రం దండే కాలప్ప తన అల్లుడు ఇంటి వద్ద ఉండగా గుగ్గిళ్ల సూరి మళ్లీ గొడవకు దిగారు. ఆ సమయంలో సూరితో పాటు అతడి కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి కాలప్పపై కత్తులతో దాడి చేశారు. అడ్డొచ్చిన కాలప్ప కుమారుడు పవన్, బంధువులు లాస్య, చిరంజీవి, నరసింహ, వంశీ, ప్రసాద్‌ను గాయపరిచారు. కాలప్ప భార్య వెంకటమ్మ, వాకాడే జ్యోతి వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించగా దాడిచేశారు. బాధితులు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈక్రమంలో పోలీసులు నిందితులు గుగ్గిళ్ల సూరి, గుగ్గిళ్ల ఆంజినేయులు, సాయికుమార్, పెద్దయ్య, నాయకల్ విష్ణును శాంతినగర్ బోర్డు వద్దనున్న పెట్రోలు బంకు వద్ద అరెస్టు చేశారు.

వసతిగృహ విద్యార్థిని అదృశ్యం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలోని కమలానగర్‌లో ఓ ప్రైవేటు వసతిగృహంలో ఉంటూ డిగ్రీ చదువుతున్న విద్యార్థిని శనివారం అదృశ్యమైంది. ఆమె ఉదయం వసతిగృహం నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ నేపథ్యంలో వసతిగృహం నిర్వాహకులు రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఎస్సీ జనసంఘం కార్యాలయంలో చోరీ

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలోని శ్రీకంఠం కూడలిలో ఉన్న ఎస్సీ జనసంఘం కార్యాలయంలో చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు గదిలోకి ప్రవేశించి విలువైన ఫర్నిచర్, ఎలక్ట్రానిక్ సామగ్రి ఎత్తుకెళ్లారు. సంఘం నాయకుడు కుళ్లాయప్ప శనివారం ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మధ్యంతర భృతికి వినతి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు, ఉద్యోగులకు మధ్యంతర భృతి ప్రకటించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పాతిరెడ్డి డిమాండ్ చేశారు. నెహ్రూ నగరపాలక పాఠశాలలో శనివారం జరిగిన ఏపీటీఎఫ్ జిల్లా సబ్‌కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలని, ఉద్యోగుల ఆర్థిక బకాయిలు చెల్లించాలని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సమాఖ్య జిల్లా అధ్యక్షుడు నరేష్ కుమార్, సభ్యులు మోహన్‌రెడ్డి, గురురాజ, రామకృష్ణ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్ర బడ్జెట్ అంకెలమయం'

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం శనివారం శాసన సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశాజనకంగా ఉందని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. వ్యవసాయానికి నాలుగు శాతం నిధులు కేటాయించడం తగదన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ అసంఘటిత, ఒప్పంద కార్మికులను విస్మరించారని ఆరోపించారు. 12వ పీఆర్సీ కోసం ఎదురుచూస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు రిక్త హస్తం మిగిలిందని మండిపడ్డారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు దాదాగాంధీ మాట్లాడుతూ రాష్ట్ర పద్దు మొత్తం అంకెలగారడీతో నిండిపోయిందని, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలను నిర్లక్ష్యం చేశారన్నారు.

జీవనజ్యోతి, తల్లిదండ్రులను సత్కరిస్తున్న సంఘం సభ్యులు

గ్రూప్-I విజేతకు ఘన సన్మానం

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఇటీవల వెలువడిన గ్రూప్-1 పరీక్షా ఫలితాల్లో అత్యధిక ర్యాంకుతో వాణిజ్య పన్నుల సహాయ కమిషనర్‌గా ఎంపికైన జీవనజ్యోతిని దేవాంగ సంఘం ఘనంగా సత్కరించింది. శనివారం మొదటి రోడ్డులోని దేవాంగ భవన్‌లో ఆ సంఘం అధ్యక్షుడు అంపావతి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన జీవనజ్యోతిని, ఆమె తల్లిదండ్రులు కోమల, శ్రీనివాసులును అభినందించారు. చేనేత దేవాంగుల ముద్దుబిడ్డగా కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి సంఘానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'భవిష్యత్తు అంతా కృత్రిమ మేధదే'

ఏఐపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త సుకుమార్

బుక్కరాయసముద్రం: ప్రస్తుతం కంప్యూటర్ యుగంతో భవిష్యత్తు అంతా కృత్రిమ మేధ (ఏఐ)దే అని ప్రముఖ శాస్త్రవేత్త సుకుమార్(బెంగళూరు) తెలిపారు. శనివారం సెంట్రల్ యూనివర్సిటీలో వీసీ.కోరి ఆధ్వర్యంలో ఏఐ ఇంపాక్ట్ మిషన్ సమ్మిట్ -2026లో భాగంగా విద్యార్థులు, అధ్యాపకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పరిశ్రమల్లో కృత్రిమ మేధ ప్రధాన భూమిక పోషిస్తోందన్నారు. తక్కువ కాలంలోనే దేశంలో అనేక రంగాలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావం చూపిస్తోందన్నారు. ఏఐ చదువుతున్న విద్యార్థులకు భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని స్పష్టంచేశారు. వర్సిటీ డీన్ శీలారెడ్డి, ఆచార్యులు కృష్ణప్రియ, సుమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థుల సంబరం

విద్యకు తోడు క్రమశిక్షణ అవసరం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: పిల్లలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత స్థానాలు వరిస్తాయని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య, ఎంఈవో వెంకటస్వామి, ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుడు జీఎల్ఎన్ ప్రసాద్ పేర్కొన్నారు. నగరంలోని భైరవ నగర్‌లో శనివారం జరిగిన శ్రీప్రతిభ ఆంగ్ల మాధ్యమ పాఠశాల వార్షికోత్సవానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో పిల్లలు రాణించాలంటే బాగా కష్టపడి చదవాలన్నారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు పిల్లల చదువుపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు అలరించాయి. తొలుత వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాలను పాఠశాల యాజమాన్యం కొండారెడ్డి, అంజన్‌రెడ్డి, వీరనారప్ప, ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్ పర్యవేక్షించారు.

విశేషాలంకారంలో వజ్రలింగం

భక్తిశ్రద్ధలతో లక్ష దీపోత్సవం

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని పాతూరు చెన్నకేశవస్వామి గుడి ఆవరణలో ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నిర్వాహకురాలు శారదా బెన్ సారథ్యంలో మై భారత్ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి బిసాథి భరత్, ప్రముఖ సైక్రియాట్రిస్ట్ బాలాజీ, రెడ్ క్రాస్ సొసైటీ పీఆర్వో జీవన్‌కుమార్, నాట్య గురువు దేవరకొండ కౌసల్య పాల్గొని లక్ష దీపోత్సవాన్ని వెలిగించారు. భక్తులు ద్వాదశ జ్యోతిర్లింగాలు, వజ్రలింగ దర్శనం చేసుకున్నారు. అనంతరం ఓం సంగీత నృత్య శిక్షణాలయ చిన్నారులు చేసిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది.

అరుణాచలేశ్వర కల్యాణోత్సవానికి సర్వం సిద్ధం

భక్తుల కోసం వేసిన కుర్చీలు

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా శ్రీనగర్‌కాలనీలో ఆదివారం నిర్వహించనున్న శివ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇందులో భాగంగా అరుణాచలేశ్వర కల్యాణోత్సవం వైభవంగా జరగనుందని, సర్వం సిద్ధం చేసినట్లు నిర్వాహకుడు, ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్ శనివారం తెలిపారు. రుద్రాభిషేకానికి ఉమ్మడి జిల్లా నుంచి దాదాపు 27వేలమంది భక్తులు హాజరవుతున్నట్లు చెప్పారు. వారికి అనువుగా కుర్చీలు, టేబుళ్లు అమర్చామన్నారు. ఎస్పీ జగదీశ్ గట్టి పోలీసు బందోబస్తుకు చర్యలు తీసుకున్నారని, ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పెద్ద సంఖ్యలో పోలీసులు, రెండువేల మంది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తారన్నారు. అభిషేకం అనంతరం భక్తులకు స్వామి దర్శనభాగ్యం కల్పిస్తామని ఆయన వివరించారు.

గజ వాహనంపై శివపార్వతుల దర్శనం

మొదటి రోడ్డులోని శ్రీకాశీ విశ్వేశ్వర ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి ఉమామహేశ్వరులు గజ వాహనంపై ఊరేగారు. ఉదయం నుంచి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు వివిధరకాల అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ అమిలినేని నరేంద్రచౌదరి, ఈవో నాగేంద్రుడు ఆధ్వర్యంలో ఉదయం మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం జరిగింది. రాత్రి శివపార్వతుల ఉత్సవర్లను బిల్వపత్ర అలంకరణలో గజ వాహనంపై ఉంచి ఊరేగించారు. కార్యక్రమాలను ధర్మకర్తలు, అర్చక బృందం నరసింహశాస్త్రి, శ్రీహర్ష, కిశోర్‌కుమార్ తదితరులు పర్యవేక్షించారు.
- న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం

భారీగా అక్రమాలు.. గుట్టుగా తనిఖీలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : బుక్కరాయసముద్రం మండలంలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ గుట్టుచప్పుడు కాకుండా అధికారులు, సామాజిక తనిఖీ బృందం నిర్వహిస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండల పరిధిలో 19 గ్రామ పంచాయతీల్లో రూ. 13.5 కోట్లకు పైగా ఉపాధిహామీ పనులు చేశారు. 2024 మేలో వైకాపా ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టింది. అయినా వైకాపాకు చెందిన వారే ఏడు నెలల పాటు క్షేత్రసహాయకులుగా పనులు నిర్వహించారు. వైకాపాకు అధికారం పోవడంతో క్షేత్రసహాయకులుగా ఉన్న ఆ పార్టీ మద్దతుదారులు గ్రామాల్లో ఎడాపెడా పనికి రానివారి పేర్లు మస్టర్లలో రాసుకుని భారీగా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి.

వారం రోజులుగా..: దయ్యాలకుంటపల్లి, సిద్ధరాంపురం, నీలంపల్లి, కొర్రపాడు, పసలూరు, బొమ్మలాటపల్లి, రెడ్డిపల్లి, దండువారిపల్లి గ్రామాల్లో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. ఆయా పనుల పరిశీలనకు వచ్చిన సామాజిక తనిఖీ బృందం గత వారం రోజులుగా రికార్డులు స్వాధీనం చేసుకుని గ్రామాలకు వెళ్లి పనుల తనిఖీ చేపట్టారు.

అంతా ఒప్పందం ప్రకారమేనా?

మీడియాకు గాని, ప్రజా సంఘాలకు సమాచారం ఇస్తే అక్రమాలు వెలుగులోకి వస్తాయనే ఉద్దేశంతో ఇలా గుట్టుగా తనిఖీ చేస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. తనిఖీ బృందం సభ్యులు కూడా అప్పటి ఉపాధి సిబ్బందితో కుమ్మక్కై అవినీతి వెలుగులోకి రాకుండా తూతూమంత్రంగా కానిచ్చేయాలని ఒప్పందం కుదుర్చుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా జిల్లా ఉపాధిహామీ అధికారులు చొరవ తీసుకుని సామాజిక తనిఖీ ప్రజలకు, ప్రజా సంఘాలకు సమాచారం ఇచ్చి నిష్పక్షపాతంగా తనిఖీ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

కమనీయం.. వీరభద్రుడి కల్యాణం

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెదేపా నేత మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి స్వామి, అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మేళతాళాల నడుమ అర్చకులు, అధికారులు, కమిటీ సభ్యులు ఆయనకు ఆహ్వానం పలికి ఆపై ప్రదక్షిణ చేసి ఆపై స్వామికి వాటిని సమర్పించారు. అలంకార భూషితులైన వీరభద్ర స్వామి, భద్రకాళీ అమ్మవార్లను పెళ్లిపీటలపై ఆశీనులను చేసి వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ కల్యాణం వైభవంగా నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు స్థానిక, కన్నడ భక్తులు తరలి వచ్చారు. కంసలవీధికి చెందిన రజనీ పుష్పహార్ 22,222 వడ్ల గింజలు గోటితో ఒలిచి 11,111 గింజలపై వీరభద్ర, 11,111 బియ్యపు గింజలపై భద్రకాళీ అని రాసి తలంబ్రాలుగా మార్చి స్వామివారికి అందజేశారు. స్వామి, అమ్మవారిని కలెక్టర్ నిశాంత్ కుమార్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

విశిష్ట సంఖ్యతో రైతులకు ప్రయోజనం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: విశిష్ట గుర్తింపు సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే పీఎంకేఎస్‌వై పథకంలో ఆర్థిక సాయం అందిస్తారని జేడీఏ శివన్నారాయణ తెలిపారు. మండలంలోని డేగానిపల్లె, ఆలేటిపల్లెలో వ్యవసాయ సిబ్బంది చేపట్టిన ఈ క్రాప్ నమోదును పరిశీలించారు. జేడీ మాట్లాడుతూ.. ఈ నెలాఖరులోపు రైతులు విశిష్ట సంఖ్య తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో తమ వివరాలను రిజిస్టర్ చేసుకుంటే ప్రత్యేక నంబరు కేటాయిస్తారన్నారు. ఈక్రాప్ నమోదు ఈనెల 20లోపు పూర్తి చేయాలని వ్యవసాయశాఖ సిబ్బందిని ఆదేశించారు. ఏవో చంద్రశేఖర్, సహాయకులు రాజేంద్ర, ఆనంద్, అశోక్ ఉన్నారు.

పద్దు పొడుపు.. ప్రగతికి మలుపు

☛ సంక్షేమాన్ని కొనసాగిస్తూ బడ్జెట్‌లో ఉమ్మడి జిల్లాకు ప్రాధాన్యం

ఈనాడు- అన్నమయ్య, మదనపల్లె విద్య, రాయచోటి : ఉద్యానరంగం వికసించేలా.. ఆధ్యాత్మికత ప్రాంతంలో పర్యాటక రంగం పరుగులు పెట్టేలా.. రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లాకు ప్రాధాన్యమిచ్చారు. మగువలకు రుణాలు మంజూరు చేసి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దనున్నారు. ప్రజల సొంతింటి కల తీర్చేలా.. సాగు, తాగునీటి కష్టాలు తొలగేలా.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా మంత్రి పయ్యావుల కేశవ్ శనివారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు.

పట్టణాలకు అమృత్

అమృత్ 2.0 పనులు వచ్చే ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించారు. ఇప్పటికే జిల్లాలో మదనపల్లె, రాయచోటి, బి.కొత్తకోటలో టెండర్లు పిలిచారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. ఏఐబీ నిధులతో తాగునీటి అవసరాలు తీరనున్నాయి.

పల్లెల గొంతులో జలం

జలజీవన్ మిషన్‌లో భాగంగా ఉపరితల జలాశయాల ద్వారా పల్లెల దాహార్తి తీర్చనున్నారు. ప్రతి ఒక్కరికీ 55 లీటర్ల నీరు అందిస్తారు. గండికోట జలాశయం నుంచి జిల్లాకు 2.97 టీఎంసీల జలాలు తరలించి 25.40 లక్షల మంది పల్లెవాసుల దాహార్తి తీర్చేందుకు అడుగులు పడనున్నాయి.

జిల్లాకు సైబర్ ఠాణా

జిల్లాకో సైబర్ క్రైం స్టేషన్, పోలీసుల అధికారులకు నూతన వాహనాలు, సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

మనకూ 19 ఉద్యాన క్లస్టర్లు

రాయలసీమను ప్రపంచ ఉద్యాన కేంద్రంగా మార్చడంలో భాగంగా జిల్లాకు 19 క్లస్టర్లు వచ్చే అవకాశం ఉంది. తద్వారా పంటల సాగు, యాజమాన్య పద్ధతులు, ప్రాసెసింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్‌కు మరింత చేయూత లభిస్తుంది. మామిడి, టమాట, పూలు, బొప్పాయి, దానిమ్మ, కూరగాయల పంటలు సాగు చేసే వారి కష్టాలు తీరతాయి. 40-50 శాతం రాయితీ లభిస్తుంది. 2 లక్షల ఎకరాలు ఉద్యాన హబ్ పరిధిలోకి వస్తాయి.

పేదల సొంతింటి కల తీరేలా..

సామాన్యుడి సొంతింటి కల తీర్చేందుకు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారు. ఇందులో భాగంగా బీసీ, ఎస్సీల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు సాయం చేయనున్నారు. రెండు జిల్లాల్లో అసంపూర్తిగా ఉన్న వేలాది ఇళ్ల నిర్మాణాలకు చేయూత లభించనుంది. అర్హులకు ఇంటి పట్టాలు మంజూరు చేస్తారు.

మగువలు పారిశ్రామికవేత్తలుగా

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు జిల్లాలో దాదాపు 6 వేల మందికి రుణాలు అందించి ప్రోత్సహించే అవకాశముంది. దీపం పథకంలో 5.20 లక్షల మంది లబ్ధిదారులకు రాయితీ లభించనుంది.

హెచ్ఎన్ఎస్ఎస్‌కు భారీగా నిధులు

ఉమ్మడి జిల్లాకు వరప్రదాయినులు హెచ్ఎన్ఎస్ఎస్, జీఎన్ఎస్ఎస్ ప్రాజెక్టులు. గతేడాది హెచ్ఎన్ఎస్ఎస్‌కు రూ.3,243.63 కోట్లు కేటాయించగా జనవరి నాటికి రూ.687.74 కోట్లు అదనంగా ఖర్చు చేశారు. తాజా బడ్జెట్‌లో రూ.2,621.73 కోట్లు కేటాయించారు. దీంతో పీలేరు, చంద్రగిరి, పూతలపట్టు, జీడీనెల్లూరు, చిత్తూరు నియోజకవర్గాలతోపాటు పుంగనూరులోని పులిచెర్ల, సదుం మండలాలకు నీరందించే ప్రధాన కాలువ, నీవా ఉప కాలువ పనులు వచ్చే ఆర్థిక సంవత్సరంలోనే పూర్తవుతాయి. తిరుమలకూ నీరందుతుంది. జీఎన్ఎస్ఎస్‌కు రూ.665.37 కోట్లు, సోమశిల-స్వర్ణముఖికి రూ.63.50 కోట్లు, తెలుగు గంగ పనులకు రూ.359.20 కోట్లు కేటాయించారు.

ఆధ్యాత్మిక క్షేత్రానికి పర్యాటక సొబగులు

ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతికి పర్యాటక సొబగులు దిద్దనున్నారు. వేసవి విడిదిగా పేరొందిన హార్సిలీహిల్స్‌కు వివిధ రకాల సొబగులు సమకూరనున్నాయి. పర్యాటక ప్రాంతాలకు నిధులొచ్చాయి.

ప్రగతికి పెద్దపీట

సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం పెద్దపీట వేసింది. పేదలు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మిక వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. రవాణా, రోడ్లు భవనాలశాఖకు రూ.9,856 కోట్లు కేటాయించిన సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి కేశవ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. అందరి ఆకాంక్షలకు అద్దం. - **మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి**

ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక వరాలు

- హంద్రీనీవాకు అదనపు బలం.. చెరువులు, కుంటలకు నీరు.. గండికోట నుంచి తాగునీటి సరఫరా
- ఉద్యాన రంగంలో నూతన సాంకేతికతను రైతులకు చేరవేసేందుకు కడపలో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' స్థాపన.
- ఇంటిగ్రేటెడ్ మార్కెటింగ్, ప్రాసెసింగ్ టెర్మినల్ మార్కెట్లు
- జిల్లాలో 10 వరకు అన్న క్యాంటీన్లు అదనంగా ఏర్పాటు

బడి.. నూతన ఒరవడి

'మన బడి- మన భవిష్యత్తు'తో ప్రభుత్వ పాఠశాలలు బాగుపడనున్నాయి. 2,380 బడి భవనాలకు రూ.120 కోట్లు అవసరమని నివేదించారు. 60 శాతానికిపైగా పూర్తయిన పనులకు నిధులు వాడే అవకాశముంది. వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పిస్తారు.

ఆర్థిక వృద్ధి రేటు పైపైకి

జిల్లాలో ఉద్యాన పంటల సాగు, ఉత్పాదకతలో గణనీయమైన వృద్ధి రేటు సాధించింది. రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌తో రైతుల ఆదాయం గణనీయంగా పెరగనుంది. జిల్లా స్థాయిలో ప్రణాళిక రూపొందించి ఏటా సాధించాల్సిన ప్రగతిని నిర్దేశించుకున్నాం. జిల్లాకు మంచి భవిష్యత్ రానుంది. - **నిశాంత్‌కుమార్, కలెక్టర్**

హార్టికల్చర్ హబ్‌గా మార్చడంతో జిల్లా స్వరూపమే మారిపోనుంది. రానున్న మూడేళ్లలో దిగుబడులు, ఎగుమతులు గణనీయంగా పెరగనున్నాయి. - **సుభాషిణి, డీహెచ్‌వో**

ధర లేక.. నోటమాట రాక

టమాట దిగుబడులకు గిట్టుబాటు ధర లేక రైతులు కాయలు కోయకుండా తోటల్లోనే వదిలేస్తున్నారు. దీంతో ఎక్కడ చూసినా నిండా ఎర్రగా పండిపోయిన కాయలే కనిపిస్తున్నాయి. చిన్నమండెం ప్రాంతంలో శనివారం 30 కిలోల పెట్టె ధర తోటల దగ్గర రూ.270 పలికింది. అవీ తాజా తోటల నుంచి వచ్చే దిగుబడులకు మాత్రమే. ఎకరాలో పంట సాగుకు రూ.లక్షన్నరకు పైగానే పెట్టుబడి పెడుతున్న తరుణంలో 30 కిలోలు కనీస ధర రూ.300 పలికితేనే రైతులకు గిట్టుబాటు దక్కుతుంది. తగ్గితే నష్టాలేనని అంటున్నారు. శనివారం బోడిరెడ్డిగారిపల్లెలో ఓ రైతు జూస్‌కు 30 కిలోల పెట్టె రూ.50తో కోశారు. జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి. - **న్యూస్‌టుడే, చిన్నమండెం**

సర్వదర్శనానికి 12 గంటలు : తిరుమల: నేరుగా వచ్చే భక్తులకు 12 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. శుక్రవారం శ్రీవారిని 64,222 మంది భక్తులు దర్శించుకోగా రూ.4.20 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

నరసింహులూ.. ఇవేం పనులు!

- 104 శకటాల మాయం అతనిపనే
- రూ.1.50 లక్షల నగదు రికవరీ

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రి ఆవరణ నుంచి నాలుగు 104 వాహనాలు మాయమైన కేసును ఎట్టకేలకు పోలీసులు ఛేదించారు. వారం రోజులుగా వాహనాల మాయం వ్యవహారంపై 'ఈనాడు'లో వరుస కథనాలు ప్రచురితమవడంతో స్పందించిన పోలీసులు వాహనాల తరలింపు, ధ్వంసం చేసిన అంశాలపై దర్యాప్తు చేపట్టారు. ఈ వ్యవహారంపై శనివారం పట్టణ సీఐ బీవీ చలపతి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 'గతేడాది ఆగస్టులో 50 పడకల ట్రామా కేర్ ఆసుపత్రి నిర్మాణానికి మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి, సత్యకుమార్ భూమిపూజ చేశారు. పనులు మొదలుపెట్టేందుకు అక్కడున్న 104 వాహనాలు అడ్డుగా ఉండటంతో వాటిని తొలగించేందుకు వైద్యారోగ్య శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే వారు సకాలంలో స్పందించలేదు. దీంతో పురపాలిక పారిశుద్ధ్య విభాగంలో ఎఫ్-1 (ఇన్‌ఛార్జి)గా ఉన్న నరసింహులు.. వాహనాలను డంపింగ్ యార్డుకు తరలించారు. అక్కడే రెండు నెలలు అవి ఉన్నా.. వైద్యారోగ్యశాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో వాటిని తుక్కు చేసి అమ్మేశారు. ఈ నెల నాలుగో తేదీన వాహనాలు కనిపించడం లేదని డీఎంహెచ్‌వో పోలీసులకు ఫిర్యాదు చేసి చేతులు దులుపుకొన్నారు. ఈ వ్యవహారంపై పలు వదంతులు వ్యాపించడంతో సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు వేగవంతం చేసి ఎట్టకేలకు మున్సిపల్ ఉద్యోగి నరసింహులును అరెస్టు చేశాం' అని సీఐ వివరించారు.

డంపింగ్ యార్డులో తుక్కు కాకముందు 104 శకటం

- వాహనాలను ఆసుపత్రి నుంచి డంపింగ్ యార్డుకు తరలించేందుకైన ఖర్చులు రాబట్టుకునేందుకు వాహనాలు ధ్వంసం చేసి విక్రయించగా వారి నుంచి రూ.1.50 లక్షలు నగదు రికవరీ చేసినట్లు చెప్పారు. పాత సామగ్రి తరలింపులో సహకరించిన శివప్రసాద్‌ను త్వరలో అరెస్టు చేస్తామన్నారు.
- ఇనుప సామాను కొనుగోలు దుకాణాలవారు ప్రభుత్వ వాహనాలు, ఇతర సామగ్రి దుకాణాలకు వచ్చినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించామని సీఐ పేర్కొన్నారు. ఎస్సైలు విష్ణువర్ధన్, జహీర్ పాల్గొన్నారు.

వెలిగల్లు-2కు రూ.150 కోట్లు ఇవ్వాలి

రాయచోటి: వెలిగల్లు-2 నీటి పథకం పూర్తి చేసేందుకు రూ.150 కోట్లు ఇవ్వాలని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి.. సీఎం చంద్రబాబుకు విన్నవించారు. శనివారం అమరావతిలో సీఎంను కలిసి నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. హంద్రీ-నీవా ద్వారా రాయచోటికి సాగు, తాగునీరు అందిస్తామని సీఎం హామీ ఇవ్వడంపై ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS
FREE COUNSELING
SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN FINLAND HUNGARY IRELAND
KADAPA
Contact Us
9666 27 8888
950 590 2476
GLOBAL DEGREES
EDUCATION & MORE

సాంకేతికం.. సాగులో సమున్నతం

☛ పంటల రక్షణకు ఆధునిక పద్ధతులు

రామసముద్రం, న్యూస్‌టుడే: వ్యవసాయంలో సాంకేతిక విప్లవం మొదలైంది. రైతులు పాత పద్ధతులను విడనాడి నూతన సాంకేతికత వైపు పరుగులు పెడుతున్నారు. శారీరక శ్రమను తగ్గించి మెదడుకు పదును పెడుతున్నారు. రాత్రి వేళ పంట ఉత్పత్తులపై అడవి జంతువుల దాడి రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ప్రస్తుతం రైతులు పంట పొలాల చుట్టూ సౌర కంచె వేస్తున్నారు. దీంతో ఎలాంటి ప్రాణభయం లేదు. తీగలను తాకితే దూరంగా విసిరికొడుతుంది. అలాగే చోరీల నివారణకు సోలార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. పంట దిగుబడులే కాకుండా పొలంలోని పంపుసెట్లు, వ్యవసాయ పరికరాలకు భద్రత ఏర్పడుతోంది. పంట దిగుబడులపై పక్షుల నివారణకు తెల్లటి వైరుతో కూడిన వలను ఏర్పాటు చేస్తున్నారు.

- మదనపల్లె, రామసముద్రం, పుంగనూరు, చౌడేపల్లె, బి.కొత్తకోట, కురబలకోట మండలాల పరిధిలోని పొలాల్లో ఇలాంటి దృశ్యాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. మామిడి, దానిమ్మ, టమాట, స్వీట్‌కార్న్, వంగ, మిరప పంటల సాగులో వీటి ఏర్పాటు ఎక్కువగా ఉంది.

భద్రత సులభతరం

పదెకరాల్లో స్వీట్‌కార్న్ సాగు చేశా. కంకి దశలో అడవి పందుల దాడి ఎక్కువ. అందుకే పొలం చుట్టూ సోలార్ రక్షణ, దొంగల నివారణకు సీసీ కెమెరాలు, పక్షుల బెడద నివారణకు పైరుపై వల ఏర్పాటుతో సగం శ్రమ తగ్గింది. పంట దిగుబడికి భద్రత ఏర్పడింది. పరికరాలు ఒక్కసారి ఏర్పాటు చేస్తే రాబోయే పంటలకు ఉపయోగపడుతోంది. - **సోమశేఖర్, రైతు, గుట్టపాళ్యం గ్రామం, రామసముద్రం మండలం**

ARKADE AUTO
(Authorised Dealer for Ashok Leyland Light- Vehicle)
ASHOK LEYLAND Koi Manzil Door Nahin
WANTED
SALES
- Field Sales Executive - 6
- Telecalling and Finance Coordinator - 1
SERVICE
- SERVICE TECHNICIANS - 5 (TIRUPATI, PILER)
- Helper - 4 (TIRUPATI, PILER)
- Electrician - 1 (TIRUPATI)
- Preferrable Small & Light Commercial Vehicle Experience
- Freshers also can Apply
LOCATIONS :
TIRUPATI, CHITTOOR, MADANAPALLI, PALAMANER, PILER, PUTTUR
Candidates with relevant experience may Walk in for Interview
Date: 18th February 2026 (Wednesday) between 10:00 AM to 5 PM
EMAIL : arkadeautosales@gmail.com
INTERVIEW
ARKADE ASHOK LEYLAND, Beside RK Hyundai Showroom, Near Renigunta Road Arch, TIRUPATI - 517501.
Cell : 8977756738, 8977756739, 9676607476

అంతా వారిష్టం.. ఎన్నాళ్లీ అరిష్టం

పట్టణ పరిధిలోని రాణా సర్కిల్ దగ్గర వాహనదారులు ట్రాఫిక్ నియమాలు సక్రమంగా పాటించడం లేదు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి ట్రాఫిక్ పోలీసులు జరిమానాలు విధిస్తున్నా కొందరిలో చలనం రావడం లేదు. నిబంధనలు పాటించక చివరకు ప్రమాదాల్లో చిక్కుకుపోతున్నారు. నిత్యం ఇటుగా తిరిగే వాహనాల అస్తవ్యస్త రాకపోకలతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. ఈ ప్రాంతాన్ని దాటాలంటే తల ప్రాణం తోకకొస్తోందని పలువురు వాహనదారులు వాపోతున్నారు. శనివారం అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనాల చిత్రమిది. - **న్యూస్‌టుడే, రాయచోటి**

శివరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

పీలేరు, న్యూస్‌టుడే: శివరాత్రికి ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి రాము 'న్యూస్‌టుడే'కు తెలిపారు. మదనపల్లె డిపో నుంచి మలయ్యకొండకు 17, అంగళ్లు నుంచి చిన్నమల్లయ్య కొండకు 10, పెద్దమండ్యం నుంచి మల్లయ్యకొండకు రెండు, తంబళ్లపల్లె నుంచి ఆరు, బి.కొత్తకోట నుంచి రెండు, ములకలచెరువు నుంచి రెండు, మల్లయ్యకొండ దిగువ నుంచి పైకి 37 బస్సులు ఉంటాయి. మదనపల్లె నుంచి కలకడ మండలం ఝరి వయా కలకడ 18, తవళంకు 11, పీలేరు నుంచి తలకోనకు 35, పీలేరు నుంచి కలకడ ఝరికి 10, పుంగనూరు నుంచి అగస్తేశ్వరకొండకు 20, దుర్గంకొండకు 20, రాయచోటి నుంచి పొలతల 35, రాయచోటి నుంచి గంగమ్మ జాతరకు 20 నడుపుతున్నామన్నారు.

సూర్య.. చంద్ర ప్రభలపై అఖండ తేజోమూర్తి

చంద్రగిరి, న్యూస్‌టుడే: శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఏడోరోజైన శనివారం సూర్యప్రభ, చంద్రప్రభ వాహనాలపై స్వామివారు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. తిరువీధుల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొని వాహన సేవలను తిలకించారు. డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధనశేఖర్, కంకణ భట్టర్ జాలాజీరంగాచార్యులు, దేవాలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఈకేవైసీ లేక దిగులు.. ఖాతాల్లోనే నిధులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసేందుకు ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుంది. ఈ నిధులు మొత్తం అధికారులు వేర్వేరు బ్యాంకు ఖాతాల్లో ఉంచుతారు. ఈ ఖాతాలు క్రమంగా మరుగున పడిపోయి నిర్వహణకు దూరమవుతున్నాయి. ఇలా దశాబ్దాలుగా పలు ప్రభుత్వ శాఖల్లో బ్యాంకు ఖాతాలు నిర్వహణ లేక, ఈకేవైసీ చేయకపోవడంతో నిధులు మురుగున పడుతున్నాయి. వీటిలో కోట్లాది రూపాయలు నిల్వ ఉన్నాయి.

ఉప ఖజానాల వారీగా నిలిచిపోయిన నిధుల వివరాలు..

ఖజానా కేంద్రం	ఈకేవైసీ లేని ఖాతాలు	ఉన్న నిధులు (రూ)
మదనపల్లె ఎస్‌టీవో	1,007	119,53,257
రాయచోటి డీటీఏవో	2,530	102,09,576
రాయచోటి ఎస్‌టీవో	95	8,07,448
పీలేరు	57	4,09,495
తంబళ్లపల్లె	7	2,81,744
వాల్మీకిపురం	3	76,706
లక్కిరెడ్డిపల్లె	270	30,50,511
రైల్వేకోడూరు	140	9,21,155
రాజంపేట	65	36,93,875

- ఉమ్మడి అన్నమయ్య జిల్లాలో 4,174 బ్యాంకు ఖాతాలకు ఈకేవైసీ లేకపోవడంతో రూ.314,03,767 నిధులు మూలుగుతున్నాయి. డీడీవోలు ఖాతాలకు సంబంధించి ఈకేవైసీ చేస్తే పునర్వినియోగానికి వీలుంటుంది. ఆయా శాఖల పరిధిలో పెండింగ్‌లో ఎన్ని ఉన్నాయి అనే అంశంపై ప్రస్తుతం ఖజానా శాఖ అధికారులు ఆయా ఉప ఖజానాల వారీగా సమాచారం సేకరించారు. గత రెండు నెలలుగా ఈ ప్రక్రియను చేపట్టారు. ఈకేవైసీ చేయించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.
- వినియోగంలో లేని ఖాతాల్లో రూ.కోట్లు మూలుగుతున్నాయి. కొన్ని ఖాతాల్లో నిధులు జీరో ఉన్నట్లు సమాచారం. కొన్ని పనులు చేపట్టిన గుత్తేదారు సగం పనులు చేపట్టి అర్ధాంతరంగా పనులు నిలిపివేయడంతో అర్ధం నిధులు ఖాతాలకే పరిమితమయ్యాయి. వీటిని వినియోగించుకునేందుకు వీలులేకుండాపోయింది.

విచారణ చేపట్టాం

ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్న ఖాతాలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నిలిచిపోయిన నిధులు, ఈకేవైసీ పెండింగ్‌పై విచారిస్తున్నాం. సంబంధిత శాఖల అధికారులతో సంప్రదింపులు చేపట్టాం. ఈకేవైసీ చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. - **లోకేశ్ బాబు, ఏటీవో, ఉపఖజానాశాఖ, మదనపల్లె**

(c) eenadu

లింగోద్భవం.. శివరాత్రి ప్రత్యేకం

అభిషేకప్రియునికి 11 కాలాల అభిషేకాలు

శివ మహాలింగ ఆవిర్భావాన్నే మహాశివరాత్రిగా పిలుస్తుంటారు. ఆ రోజు అర్ధరాత్రి అన్ని శివాలయాల్లో లింగోద్భవ అభిషేకాలు నిర్వహిస్తారు. ఆ సమయంలో ముక్కంటి ఆలయంలోని 11 కాలాలపాటు విశేష అభిషేకాలు నిర్వహిస్తారు. బ్రహ్మకాలంలో నిర్వహించే 11వ కాలాభిషేకాన్ని లింగోద్భవ అభిషేకంగా పిలుస్తారు.

ఆవిర్భావ వృత్తాంతం : విశాల విశ్వాన్ని సృష్టించి పోషిస్తున్నామన్న విషయమై బ్రహ్మ, విష్ణువుల మధ్య పోటీ ఏర్పడటం, అదే సమయంలో మహాలింగాకృతిలో ఆవిర్భవించిన మహాశివుడు ఆద్యంతాలను ఎవరు ముందుగా గుర్తిస్తారో వాళ్లు గొప్పవాళ్లని పరీక్ష పెడతాడు. బ్రహ్మ హంస రూపంలో లింగాకృతి శిఖరం వైపునకు, మహావిష్ణువు వరాహమూర్తిగా లింగాకృతి అడుగుభాగానికి బయలుదేరుతారు. మహావిష్ణువు అంత్య భాగాన్ని కనుగొనలేకపోయానని చెప్తాడు. అదే సమయంలో సృష్టికర్త అయిన బ్రహ్మ మహాశివలింగం శిఖరాగ్ర భాగాన్ని చూశానని చెప్పడంతో ఆగ్రహానికి గురైన సదాశివుడు బ్రహ్మకు ఉన్న పంచముఖాల్లో ఒకదాన్ని భస్మం చేయడం, బ్రహ్మకు సాక్ష్యం పలికిన మొగిలిపువ్వు పూజకు పనికిరాదని, అలాగే గోమాత ముఖం శుభసూచికం కాదని శపిస్తాడు. అందుకు తార్కాణంగా ముక్కంటి ఆలయానికి వెనుకవైపున అద్భుతమైన లింగోద్భవ మూర్తి శిలావిగ్రహం ఎంతో ప్రాభవాన్ని సంతరించుకుంది.

✦ క్షీరసాగర మధనం సమయంలో ఉద్భవించిన హాలాహలంతో సమస్త లోకాలన్నీ భస్మీపటలం అయిపోతుంటాయి. ఆ సమయంలో విష్ణువు, బ్రహ్మ లయకారుని ప్రార్థించడంతో గరళాన్ని గొంతులో దాచుకుని గరళకంఠుడయ్యాడు. విష ప్రభావంతో రెప్పపాటు మహాశివుడు స్పృహతప్పి పడిపోవడంతో జగత్తులోని సమస్త జీవరాశులు సర్వేశ్వరుని కోసం ఉపవాస దీక్షలు చేపట్టిన దివ్యమైన రోజే మహాశివరాత్రి. అందుకే ఇది భక్తులందరికీ పండగైంది. - **న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

జ్ఞానసంపన్నం.. దక్షిణామూర్తి అభిషేకం

మర్రిచెట్టు కింద ధ్యానముద్రలో ఉంటూ.. వేద, వేదాంగాలు, ఉపనిషత్తుల సారాన్ని మహర్షులకు అందించిన మహనీయులు దక్షిణామూర్తి. అందుకే ఆయన్ను గురు స్వరూపంగా శైవాగమ సంప్రదాయ భక్తులు పూజిస్తుంటారు. ద్రవిడ సంప్రదాయ పద్ధతిలో ఉన్న శైవాలయాల్లో శివాలయ గోడను ఆనుకుని దక్షిణం వైపున కొలువుదీరి ఉంటారు. అయితే శ్రీకాళహస్తిలో ఆలయంలోనికి ప్రవేశించగానే ప్రత్యేకంగా కొలువుదీరి, తొలుత దర్శనమిచ్చే మహిమాన్విత రూపం దక్షిణామూర్తి. అందులోనూ ఇక్కడ కొలువైనది.. మేధా దక్షిణామూర్తి. ఈయన్ను పూజించడం ద్వారా మేధస్సును సుసంపన్నం చేసుకోవచ్చని పురాణాలు చెబుతున్నాయి. ప్రతి గురువారం ఈయనకు నిర్వహించే అభిషేకాలు విశేష ప్రాచుర్యాన్ని పొందుతున్నాయి.

సేవా టికెట్: రూ.300
ప్రవేశం: ఒక్కరికి మాత్రమే
నిర్వహణ: ప్రతి గురువారం
సేవా ఫలం..: విద్యలో రాణించడం, ఉద్యోగ సాధన కోసం చేసే ప్రయత్నాలు ఫలించడం, గురుగ్రహ అనుగ్రహం, ఐశ్వర్యవృద్ధి కోసం దక్షిణామూర్తికి అభిషేకాలు జరుపుతుంటారు.

- **న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

దేవాంగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు దేవాంగ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యంత వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', "దేవాంగ కుల" అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (15 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91543 66099
91547 72006
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

ఆదర్శం.. సంజీవయ్య బాట

మదనపల్లె గ్రామీణం, న్యూస్‌టుడే: సమాజానికి దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఆదర్శప్రాయుడని జేసీ శివనారాయణశర్మ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి సంజీవయ్య జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రిగా, రాజకీయంగా రాష్ట్రానికి మంచి సేవలు అందించారన్నారు. గొప్ప వ్యక్తులను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. డీఆర్వో మధుసూదన్‌రావు, డీఎస్‌డబ్ల్యూవో శ్రీరాములు నాయక్, శాలివాహన, కురబ కార్పొరేషన్ల డైరెక్టర్లు భావన, వెంకట రమణ, సుదర్శన్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సంజీవయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జేసీ శివనారాయణశర్మ తదితరులు

కిడ్నీ రాకెట్ కేసులో మధ్యవర్తి అరెస్టు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మదనపల్లె గ్లోబల్ ఆసుపత్రి కిడ్నీ రాకెట్ వ్యవహారంలో మరో నిందితుడిని శనివారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ మహేంద్ర, ఎస్‌ఐ రహీముల్లా తెలిపారు. గత ఏడాది నవంబరు 9న ఆసుపత్రిలో అక్రమంగా కిడ్నీ మార్పిడి చేస్తుండగా విశాఖపట్నం జిల్లా బొడ్డపాలెంకు చెందిన యమున (29) మృతి చెందారు. ఈ ఘటనలో ఆసుపత్రి నిర్వాహకుడు ఆంజనేయులు, వైద్యుడు పార్థసారథిరెడ్డి, డయాలసిస్ కేంద్రాల మేనేజర్లు బాలరంగడు, మోహరాజ్, విశాఖ, కడపకు చెందిన పద్మ, సత్య, సూరిబాబు, కొండయ్య, సుమన్‌ను ఇప్పటికే అరెస్టు చేశారు. మధ్యవర్తిగా వ్యవహరించిన కృష్ణా జిల్లా కాండ్రేగుల రోడ్డు ప్రాంతానికి చెందిన నార్ల వెంకటేశ్వర్లును శనివారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ చెప్పారు.

ఝురి.. తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్ష

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్, డీఎస్పీ కృష్ణమోహన్

కలకడ, న్యూస్‌టుడే: స్థానిక దేవళంపేటలో వెలసిన శ్రీకామాక్షీ సమేత సిద్ధేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగే ఝురి ఉత్సవం, తిరునాళ్ల ఏర్పాట్లపై ఆర్డీవో శ్రీనివాస్, డీఎస్పీ కృష్ణమోహన్ శనివారం స్థానిక సిబ్బంది, ఆలయ కమిటీ నిర్వాహకులతో సమీక్షించారు. ముందుగా ఝురికి వెళ్లి అక్కడ భక్తులకు అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు ఇబ్బంది లేకుండా, వాహనాల పార్కింగ్ తదితర వసతులు పరిశీలించారు. అనంతరం రెవెన్యూ, పోలీసు అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. తహసీల్దార్ మహేశ్వరీబాయి, సీఐ లక్ష్మన్న, ఎస్సై రామాంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు వెంకటరమణ నాయుడు, శ్రీనివాసులునాయుడు, మల్లికార్జున నాయుడు, సర్పంచి విశ్వనాథ్ పాల్గొన్నారు.

19 నుంచి స్విమ్స్‌లో ముఖాముఖి

తిరుపతి (వైద్యవిభాగం): స్విమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ ఎంఆర్‌సీ ప్రాజెక్టులో తాత్కాలిక ఉద్యోగ నియామకాలకు ఈ నెల 19 నుంచి 23 వరకు ముఖాముఖి నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ల ఆర్ బీట్లా తెలిపారు. మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం పోస్టులు నాలుగు చొప్పున, మమోగ్రఫీ టెక్నీషియన్, కార్డియోవాస్క్యులర్ టెక్నీషియన్ గ్రేడ్, డీపీవో, పీఆర్వో, మెడికో సోషల్‌వర్కర్, ఎలక్ట్రీషియన్, డ్రైవరు పోస్టులు రెండు చొప్పున భర్తీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు.

జూద స్థావరాలపై దాడులు.. రూ.3.18 లక్షల స్వాధీనం

చౌడేపల్లె, పుంగనూరు గ్రామీణం: జూద స్థావరంపై దాడి చేసి రూ.1.78 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. బోయకొండ కింద ఓ ప్రైవేటు భవనంలో జూదం ఆడుతున్న తొమ్మిది మందిని శుక్రవారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారి నుంచి రూ.1,78,200 నగదు, 9 చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ● పుంగనూరు మండలంలోని రాంపల్లి సమీపంలో శనివారం జూదం ఆడుతున్న 13 మందిని అరెస్టు చేసినట్లు సీఐ సుబ్బరాయుడు తెలిపారు. వారి నుంచి రూ.1.40 లక్షలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఘనంగా చిన్నమండెం ఉరుసు

చిన్నమండెం, న్యూస్‌టుడే: సయ్యద్ షా అలీ గంజే షహీద్ బాబా రహమతుల్లా అలైహి ఉరుసు చిన్నమండెంలో ఘనంగా సాగుతోంది. ఇప్పటికే గంధం కార్యక్రమం ముగిసింది. శుక్రవారం రాత్రి ఉరుసు నిర్వహించారు. దర్గాలో బాబా సమాధిని దర్శించుకుని చదివింపులు చేశారు. రాత్రి 10 గంటల నుంచి ముంబయి, దిల్లీకి చెందిన విద్వాంసులకు ఖవ్వాలీ పోటీ ఏర్పాటు చేశారు. ఈ పోటీలను తిలకించేందుకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. దర్గాలో శనివారం సాయంత్రం కిష్టిలూటీతో ఉత్సవాలు ముగిశాయి.

ప్రార్థనలు చేస్తున్న యువత

పీలేరు యార్డులో కిలో టమాట రూ.10

పీలేరు: ప్రజల సౌకర్యార్థం కిలో రూ.10కి టమాటాలు విక్రయిస్తున్నామని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పురం రామూర్తి తెలిపారు. కమిటీ ప్రాంగణంలో టమాటా విక్రయాలను ఆయన శనివారం ప్రారంభించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్న ఉద్దేశంతో మార్కెటింగ్ శాఖ అనంతపురం, ఆదోని కమిటీల్లో టమాటాలు కొని జిల్లాకు సరఫరా చేసిందన్నారు. పీలేరుకు మూడు టన్నులు వచ్చాయని, ఆదివారం సైతం విక్రయాలు జరుగుతాయని కమిటీ కార్యదర్శి హరినాథ్ చెప్పారు.

ప్రత్యేక పర్యాటక రైల్లో కశ్మీర్ లోయ, వైష్ణోదేవి యాత్ర

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: కశ్మీర్ లోయ అందాల వీక్షణతో పాటు వైష్ణోదేవి పుణ్యక్షేత్రాన్ని దర్శించాలనుకునే భక్తుల సౌకర్యార్థం ఏప్రిల్ 11వ తేదీన భారత్ గౌరవ్ రైలు పేరుతో ప్రత్యేక పర్యాటక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శనివారం తెలిపారు. ఈ ప్రత్యేక పర్యాటక రైలు పెనుకొండ, ధర్మవరం, అనంతపురం, గుత్తి, కర్నూలు, గద్వాల్, మహబూబ్‌నగర్, సికింద్రాబాద్ నుంచి నడుస్తుందని చెప్పారు. టికెట్ల బుకింగ్ కోసం నేరుగా ఫోన్ నంబర్ 93550 21516లో సంప్రదించాలని లేదా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడానికి www.tourtimes.in చేయవచ్చన్నారు.

'తప్పుడు ప్రచారం మానుకోవాలి'

రాయచోటి, న్యూస్‌టుడే: 104 వాహనాల మాయం ఘటనపై వైకాపా తప్పుడు ప్రచారం మానుకోవాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాంప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్లు మదన్‌మోహన్‌రెడ్డి, హరూన్‌బాషా, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఖాదర్‌వలి కోరారు. తెదేపా కార్యాలయంలో శనివారం వారు మీడియాతో మాట్లాడారు. వాహనాల దొంగను పోలీసులు పట్టుకున్నారని, ఆ ఉద్యోగి వైకాపా హయాం నుంచి అప్పటి నాయకులకు సహకరిస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడన్నారు. కూటమి ప్రభుత్వంలో అక్రమాలకు తావులేదనే విషయాన్ని గుర్తించుకోవాలని స్పష్టం చేశారు.

ఊబిలో చిక్కుకుని వృద్ధుడి మృతి

రాయచోటి, న్యూస్‌టుడే: పట్టణంలోని రాయుడుకాలనీకి చెందిన **తిమ్మయ్య** (70).. మదనపల్లె రోడ్డులోని ఓ మాంసం దుకాణంలో పనిచేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం మేకలు, పొట్టేళ్లను మేపడానికి పట్టణం సమీపంలోని పెద్ద తూముల వద్దకు వెళ్లాడు. ఒడ్డున మేస్తున్న మేకలు జారి నీటిలో పడిపోవడంతో వాటిని తీసేందుకు వెళ్లి మడుగులోని బురద ఊబిలో ఇరుక్కుపోయాడు. మడుగు వద్ద అతడి దుస్తులు, చెప్పులు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఎంత వెతికినా ఫలితం లేక శనివారం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు నాలుగు గంటలు శ్రమించి మృతదేహాన్ని వెలికితీసి కుటుంబీకులకు అప్పగించారు. ఆయన స్వస్థలం వైఎస్ఆర్ కడప జిల్లా వీరబల్లి మండలం పుత్తావాండ్లపల్లి. కొన్నేళ్లుగా రాయుడుకాలనీలో ఉంటున్నారని పోలీసులు తెలిపారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Start Export Business Without Investment, Earn Monthly Good Income. SMS/Whatsapp Address: 98421 16924.

శ్రీ విఘ్నేశ్వర్ స్వామి ఇంటీరియర్ డిజైనర్స్ కబోర్డ్స్, డబుల్‌కాట్ విండోస్ ద్వారాలు అల్యూమినియం వర్క్ మరియు అపార్ట్‌మెంట్ వర్క్ ప్లానింగ్ మిషన్‌తో పాటు వర్క్స్ చేయబడును. ✆ 95812 56014.

FOR SALE

వాలెంటైన్స్‌డేకి 92.5 వెండి ఆభరణాలు, కాయిన్సు, కిలోబార్లు, మంగళసూత్రాలు లభించును. సదుం డైమెండ్స్, సిల్వర్ బ్రెజర్, చర్చివీధి, చిత్తూరు టౌన్‌బ్యాంక్ ప్రక్కన ✆ 9849027171.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

REAL ESTATE

GENERAL

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

FLAT FOR SALE

GENERAL

NEW EAST 4TH FLOOR/ West 1st Floor 3BHK Flats 1450 Sft SALE at Hathiramji Colony, Near Annamaiah Circle, TPTY.9885275099.

HOUSE FOR SALE

GENERAL

తిరుపతి కాటన్‌మిల్, బస్టాండ్ ఎదురుగా రోడ్డు, 30/48, 40 అం|| ఉత్తరం G+2 స్వంత కన్‌స్ట్రక్షన్ హోమ్‌స్టే & రెసిడెన్సియల్, కారుపార్కింగ్, బోర్ వాటర్. ✆ 6301663544, 93915 64124.

తిరుపతి కపిలతీర్థం దగ్గరలో NGO's కాలనీలో అపార్ట్‌మెంట్ నందు Ready to Occupy 2 BHK Pent House అమ్మకానికి కలదు. ✆ 96668 21667.

తిరుపతి - తుమ్మలగుంట పంచాయతీ ఆఫీస్ సమీపంలో 17అంకణముల రెండంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 97056 88405, 91823 22151.

తిరుపతి ఆంధ్రాబ్యాంకు కాలనీ అవిలాల పంచాయితీలో G+1 ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకానికి కలదు. 94418 77128, 93901 45085.

LAND FOR SALE

GENERAL

Commercial Land for Sale. Opp. Vijayawada Airport Adjacent to NH-16. 93.5 Cents Land Interested Parties. ✆ 9908721049.

ఇందుకూరుపేట (M), రాముడుపాలెం (V), బకింగ్‌హామ్ కెనాల్ ఆనుకొని 32 ఎకరములు మత్స్యశాఖ అనుమతి ఉన్న ఆక్వాకల్చర్ పొలము అమ్మబడును. (1 ఎకరా 15 లక్షలు) Cont: 7989916006

PLOT FOR SALE

GENERAL

TUDA APPROVED, 200 Ank" @ 20,000/- East, West Two Side 40 Road with Compound Wall @ Bore Well, Near Taduku, Puttur. 9849284874.

8 KMS From TAJ Hotel (Tirupati Town), Residential Plots for Immediate SALE. Contact: 09790348192.

చిత్తూరు బోడికొండ వద్ద గల లే అవుట్ నందు సుమారు 1800 Sft గల కార్నర్ ప్లాట్స్ అమ్మబడును. కావలసిన వారు సంప్ర. ✆ 62811 85837.

ఎయిర్‌పోర్ట్ సమీపంలో వికృతమాల నందు భాను గ్రీన్ గార్డెన్స్ వెంచర్‌లో ప్లాట్ నెం 577 తూర్పు ఫేస్ 65.5 అం|| ఒక అం|| 37000. 9959228774.

తిరుచానూరు అమ్మవారి గుడి నుండి పాడిపేట రూట్ 3కి.మీ దూరంలో తుడ ఫైనల్ అప్రూవల్ ఈస్ట్ వెస్ట్ ఫేసింగ్ అం||57 వేలు, (33x60)55 అం|| ఫుల్లీ డెవలప్ అన్ని వసతులు గల ప్లాట్లు అమ్మబడును. 8099988088.

నేషనల్ హైవేలకు ఆనుకొని తిరుపతిలో ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్స్ అన్ని సదుపాయాలతో తక్కువ ధరకే, డైరెక్ట్ ఓనర్, స్పాట్ రిజిస్ట్రేషన్ ఫోన్ : 9966262221/ 9502774175

తిరుపతి ఎయిర్‌పోర్ట్, కలనరీ డెక్కన్ యూనివర్సిటీ దగ్గర తుడ ఫైనల్ అప్రూవల్ ప్లాట్ అంకనం 49,000/- మాత్రమే. సంప్ర|| 80997 85333.

చంద్రగిరి వద్ద, బెంగుళూరు హైవేపై గల నారాయణ కాలేజీ సమీపంలో తుడా అప్రూవల్ కల్గిన 90 అం||ల నార్త్-ఈస్ట్ కార్నర్ ప్లాటు అమ్మకం. ✆ 91548 41821.

1.తిరుపతి - సి.రామాపురం జైన్ మందిరం వద్ద 2.రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3.చంద్రగిరిటౌన్‌లో ఉగ్రప్రత్యంగిరా అమ్మవారి గుడి దగ్గర 100 feet రోడ్డు ఆనుకొని ఉన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/ విల్లా కట్టుకునే ప్లాట్లు అమ్మబడును. 9505502346.

PLOTS FOR SALE
తిరుపతి పూడి మార్గంలో బ్రాహ్మణ పట్టు గ్రామం దగ్గర కాయం గ్రామలెక్క దాఖలా సర్వేనెంబర్ 91-2ఎ1-ఎ5 నందు గల ఎల్.ఎస్.గార్డెన్స్ లే-ఔట్‌లో ఉత్తర ముఖముగా కలిగిన 16వ నెంబర్ ప్లాట్, 44 అంకణములు మరియు 93వ నెంబర్ ప్లాట్, 46 అంకణములు, అంకణము 45,000/- NEGOTIABLE
✆ 9493547663

LEASE

GENERAL

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ||గ||లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం|| 9848531544. bit.ly/4rMldEv

New Construction 22 రూమ్స్‌ను లీజుకి ఇవ్వబడును. నియర్ లీలామహల్ సర్కిల్, తిరుమల కేఫ్ ప్రక్కన, తిరుపతి. ✆ 90142 26257.

తిరుపతికి 10KM దూరంలో PVపురం (మచ్చరెడ్డి పల్లి) రోడ్డు సైడ్ ఖాళీ స్థలం 16 సెంట్లు లీజ్‌కి ఇవ్వబడును. ✆ 76619 10878.

LEASE/ RENT

GENERAL

Semi-Permanent Shed with Partly Open & Partly Sheet Roofing. Total Area: 11,431 Sq.ft. (161'x71')- 330 Ankanas. Water & Power Supply Available. Cont: 8074585465.

COMMERCIAL SHOP PLACE FOR RENT
తిరుపతి కమర్షియల్ మున్సిపల్ కార్పొరేషన్ జంక్షన్‌లోని కరూర్ వైశ్యాబ్యాంక్ బిల్డింగ్ మొదటి అంతస్తులో మంచి వ్యాపారానికి అనువైన 550 చదరపు అడుగుల జాగా బాడుగకు కలదు.
-: CONTACT :-
90001 11272

AGRICULTURE LANDS

GENERAL

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

TO LET

TO-LET: 2BHK, East Facing 1st Floor available for rent at 4-35/A, Sri Krishna Nagar, MR Palli, Tirupati. ✆ 90527 93238.

NEXT TO LALITHA Jewellery (Chittoor) Opp: to Gangineni Cheruvu Ground Floor Shop 20000/- Rs, First Floor Shop 15000/-Rs. Suitable for Showrooms, Bank Offices Number: 74110 41746.

తిరుపతి PK లేఔట్ పార్థ డెంటల్‌కు Opp: MPRC బిల్డింగ్ నందు 2 షాపులు ఏజెన్సీలకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 99085 47557.

తిరుపతి కోట కొమ్మలవీధి 15x38 కమర్షియల్ భవనము షో రూములకు, ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 98850 59733, 94409 34524.

TOLET/ LEASE
COMMERCIAL SPACE
K.T.Road, TIRUPATI
(Premium Location)
3 Floors with Parking
Ideal for
CORPORATE & REGIONAL OFFICES
IT FIRMS | BANKS | SHOWROOMS etc.
Cont: 9866858628, 9100679196

JOBS

Data Entry and Marketing, EDN: 10th, 12th - Degree, Age: 18 to 35, Sal; 12K/15K/20K, Place; Puttur. ✆ 9000379679.

G Digital షోరూం మదనపల్లి, వాయల్పాడు నందు పనిచేయుటకు Manager/ Sales Staff కావలెను. M/F, A: 19-35, Q: Inter/ Degree ✆ 9182125692, 9705826033.

Teachers LKG to 10th. Salary, 15K-40K, Drivers upto 22K, Watchman upto 15K. RTS Schools, Mangalam, TPT. ✆ 93923 22270.

ADMISSION PRO for Om Narayana E.M. High School. Q: Any Degree, S: 15 to 30K + Incentives, TPT. Anmh, NLR Dt. ✆ 81068 91985.

Wanted Telecallers, Marketing Executives & Counselors for reputed organization in Tirupathi. Con: 7207073377.

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

Wanted: Female Teachers for Primary Maths & Science, Higher Maths (upto 8th) & Hindi. Fluency in English is Must. Bhuvaneshwari Vidyanikethan, Tiruchanur. Cell:9966371716.

Reputed Putty Manufacturing Industry, Near Naidupet, Tirupati Dt. Requires 1.Chemist 3Numbers (B.Sc. or M.Sc.) 2.Mechanical Fitters 2Members, 3.Supervisor 8Members, Any Degree, Min. Computer Knowledge and Comm. Skills, 4.Plant Head 10-15 Yrs. Experience in Cement&Grinding Putty, 5.Forklift Driver -1 Number, 6. Mechanical Stores Incharge 1Number. Exp.3 to 5Years, 7.Mechanical Engineer 1Number. Exp- 3 to 5Years ✆ 91107 86113, 98660 13723. Email: sravan4895 @ gmail.com, srinu.hr @ rediffmail.com

Sri Medha CA Academy, Vijayawada requires M/F Hostel Wardens & JL's for Eco, Maths & Accounts. Qualification: Any Degree/ PG, Age: 25-40 Years. Salary upto ₹ 13K + Accommodation. 91542 10069.

WE ARE HIRING Grade 1&Grade 2 Mother Teacher Primary Mathematics Teacher, Primary Science, Primary Social, Primary Telugu, Secondary Hindi, Pre Primary Co-Ordinator- Minimum 2Yrs Experience. Interested Candidates Can Send Your Resume to Director. tapasya @ gmail.com. ✆ 7981480818.

MAHALAKSHMI ENTERPRISES, Tirupati Required 20 Members Brand Executives Salary 20000/-. Cont: 94913 11711, 94925 59923.

WANTED: TEACHERS Nursery to 10th all Subjects Art & Craft, Abacus, Calligraphy & Communication Skills, Holly Green E.M. School, Tiruchanuru Road, Tirupati. Interviews on 22-02-26. @ sunday send resume to hollygreentpt@ gmail. com or whatsapp 8333830044/ 55.

ప్రముఖ అడ్వకేట్ లా ఫర్మ్ ఆఫీసు నందు ఒంగోలు, నెల్లూరు, తిరుపతి ఏరియాల్లో డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. కంప్యూటర్ అనుభవం తప్పనిసరి. జీతం 10,000/- to 12,000/-. సంప్ర: 94412 49798.

తిరుపతి ఎయిర్‌బైపాస్‌రోడ్లో గల KVR జ్యువెలరీలో పని చేయుటకు Sales Executives కావలెను. Q-డిగ్రీ, Age 25-35Y. ఆకర్షణీయమైన జీతం. 7702496916, 8639768068.

తిరుపతిలోని శ్రీ సాయిపద్మ సూపర్‌మార్కెట్‌లో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల కాషియర్ (M/F) Q: Deg/ Int & డెలివరీ బాయ్స్, అసిస్టెంట్స్ కావలెను. 9704500005.

TELE CALLING కొరకు House Wifes మరియు Retired Persons కావలెను. Contact: 86867 78080.

తిరుపతిలోని ప్రముఖ ఫోటోస్టూడియోలో పనిచేయుటకు అమ్మాయి కావలెను. Qual: ఇంటర్ ఆపైన, Cont: 9701425835.

గూడ్స్ ఆటో డ్రైవర్ -1 (టౌన్‌లో డెలివరి చేయుటకు) కావలెను. అనుభవం, లైసెన్స్, బ్యాడ్జ్ కలిగి ఉండవలెను. సంప్రదించ గలరు. ✆ 97034 02722

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్ చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18K to 20K. ✆96404 00073, 98485 71888.

రేణిగుంట సబ్ రిజిస్ట్రర్ ఆఫీస్ దగ్గర పనిచేయుటకు తెలుగు/ఇంగ్లీషు టైప్ తెలిసిన వాళ్ళు కావలెను. 97004 58265/ 98482 57090.

చెన్నైలో పనిచేయుటకు మహిళ వంట మనిషి కావలెను. సంప్రదించండి: 73585 42038.

Elica గ్యాస్ స్టవ్ చిమ్నిస్ షోరూం నందు పనిచేయుటకు షోరూం సేల్స్ ఎగ్జిక్యూటివ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. అనుభవమున్న వారికి ప్రాధాన్యత, తిరుపతి. Cont: 72888 88188

గాయత్రి హోంకేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను, జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్సను/పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

తిరుపతిలో ప్రముఖ మెడికల్ స్టోర్ నందు పనిచేయుటకు బాయ్స్ కావలెను. Contact: 90529 99648.

శ్రీ ఆదిత్య బుక్ సెంటర్ ప్రకాశం రోడ్డు, తిరుపతి నందు పనిచేయుటకు యువకులు కావలెను. ✆ 83329 72720.

క్వాంటమ్ IIT, NEET ఇన్‌స్టిట్యూట్ మార్కెటింగ్/ కౌన్సిలర్/ టెలీకాలర్ అవసరం. జీతం + ఇన్సెంటివ్స్ ఫ్రెషర్స్ కూడా అర్హులు. ✆ 70131 19918.

అయోధ్య సొసైటీ, తిరుపతికి రికవరీ ఆఫీసర్స్ - 4 కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Cont: 78427 30185, 70136 98363.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మదనపల్లిలో పనిచేయుటకు. 10 Hr డ్యూటీ జీతం: 11,000/-. ✆ 72880 04466

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

HEALTH & CARE ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు?
ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA
MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS
CONSULTANT UROLOGIST & ANDROLOGIST

DENTAL

మేఘన దంత వైద్యశాల
18-2-91/B, అశోక్‌నగర్, తిరుపతి.
LASERS & DIGITAL టెక్నాలజీతో రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్ మరియు ZERCONIUM CROWNS చేయబడును.
TTD, POSTAL, APSPDCL ఉద్యోగులకు రీయంబర్స్‌మెంట్ మరియు రాష్ట్ర ప్రభుత్వ, APSRTC, యూనివర్శిటీ ఉద్యోగులకు క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్
డా॥ ఎం.హేమాద్రి, MDS
0877-2248330, 6648330, 7893327036

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటి హాస్పిటల్
డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2258183, 9490109100
ప్రముఖ గుండె వైద్య నిపుణులు
డా॥ సి.వెంకటరమణ
ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ)
✿ సంపూర్ణ గుండె చికిత్స
✿ ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్
✿ పీడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు ✿ టియం.టి, హోల్టర్
✿ ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి
✿ పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్
✿ వెంటిలేటర్ సదుపాయం
✿ 24 గం॥ ఐసియు
ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు
డా॥ ఆర్.నిరుపమ
ఎం.బి.బి.ఎస్., డిజిఓ
✿ స్త్రీలకు & అడోలెసెంట్ కేర్ క్లినిక్
✿ పిల్లలు లేనివారికి చికిత్స
✿ నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు ✿ అల్ట్రాసౌండ్ స్కానింగ్
✿ ల్యాపరోస్కోపి & క్రయోథెరపి
EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

SKIN

ప్రొ॥ డా॥V. సుధాకర్‌బాబు MD, DDVL చర్మ,సుఖ, HIV/AIDS/ కాస్మటాలజి సమస్యలకు ఉ॥10 - 12 గం॥, సా॥6-8గం॥ చిన్నబజారువీధి, తిరుపతి.9618976619.

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా॥ యం.మమత
MBBS, MD(OBG)
స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606
7337556382

PAEDIATRIC

శ్రీ విష్ణు చిల్డ్రన్స్ హాస్పిటల్
SV CHILDREN'S HOSPITAL
మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
డా॥ కె.కీర్తన
MD Pediatrics, SVMC, Ex-Senior Resident RUIA - Fellowship in Neonatology
పుట్టిన బిడ్డల & చిన్న పిల్లల స్పెషలిస్ట్
✦ 24 గం॥ల అత్యవసర చికిత్స
✦ NICU ✦ PICU ✦ నెల తక్కువ, బరువు తక్కువ పిల్లలకు చికిత్స
✦ వెంటిలేటర్
✦ CPAP, SURFACTANT వేయుట
✦ అన్ని రకాల టీకాలు వేయబడును
6303553359

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
చెస్ట్, అలెర్జీ & గైనకాలజి
★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి.,
24 గంటల అత్యవసర కేసులు చూడబడును
డా॥ ఎస్.సూర్యప్రకాష్
MBBS, DNB(Pulmonology), DTCD, FCCP
డా॥ బి. మాధవి
MBBS, DGO, DNB (OBG & GYN.)
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు.
10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2280567, 2229444, 9247779341

డా॥ సి.తిరుమల, MD (చెస్ట్), శ్రీ జగన్నాథ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్ శ్వాసకోశ వ్యాధుల నిపుణులు. ఆస్మా, అలర్జీ, T.B., కొవిడ్ సమస్యలకు సంప్ర: 18-3-53, శాంతినగర్, ఖాదీకాలనీ, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి. ✆ 94411 74811.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
* పక్షవాతం, మూర్ఛ వ్యాధి
* తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
* నరములు, కండరముల జబ్బులు
* మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
* తల, కాళ్లు చేతులు వణుకుట
* మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు
MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర|| పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా॥ రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో)
576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
✆ 0877-2226668, 9394831151

HAIR CARE

సూర్య స్కిన్ & హేర్ హాస్పిటల్, 208, కోటకొమ్మల వీధి, Opp: వినాయక స్వామి గుడి, తిరుపతి. ✆ 96666 30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

PSYCHIATRIST

Dr. కె. కవిత, MD (Psy). మానసిక వైద్య నిపుణులు, శ్రీ వేంకటేశ్వర న్యూరో సైకియాట్రి క్లినిక్ మరియు కౌన్సిలింగ్ సెంటర్, (1st Floor, శ్రీ వేంకటేశ్వర ENT హాస్పిటల్) రష్ హాస్పిటల్ వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 95025 29719.

రాయచోటి
• రాయచోటి • పీలేరు

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
రాయచోటి : 9703622242
పీలేరు : 8008574958
చిన్నమండెం: 9440170752

న్యూస్‌టుడే, కంభంవారిపల్లి: సమస్య: మండల కేంద్రంలో మురుగు కాలువలు లేక వర్షపు నీరు నిలుస్తోంది. –ప్రసాద్, స్థానికుడు

సమాధానం: కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. –శుభ్రత్, ఏఈ, పంచాయతీరాజ్

తొలగిన చెత్తాచెదారం

స్పందనకు వందనం

కోటపల్లె బాలబాలికోన్నత పాఠశాలల క్రీడా మైదానం వద్ద చెత్తకుప్పలు, వ్యర్థాలు వేస్తున్న సమస్యపై స్పందించిన విద్యాశాఖ అధికారులు శుభ్రం చేయించారు. ● నాగూర్ రైస్ మిల్లు విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద అధ్వాన పారిశుద్ధ్యం సమస్యపై పంచాయతీ అధికారులు స్పందించి పరిసరాలు శుభ్రం చేశారు. **-న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ**

నియామకం

రామచంద్రారెడ్డి

రాయచోటి పట్టణం, న్యూస్‌టుడే: ఉద్యోగ విరమణ పొందిన రామచంద్రారెడ్డిని అన్నమయ్య జిల్లా యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సభ్యుడిగా నియమించారు. పట్టణ పరిధిలోని కటవ కింద పాపిరెడ్డిగారి పల్లెకు చెందిన ఆయన గతంలో జిల్లా నెడ్‌క్యాప్ అధికారిగా బాధ్యతలు నిర్వర్తించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

చింతపర్తి(వాల్మీకిపురం): సీజనల్ వ్యాధుల విషయంలో గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని చింతపర్తి పీహెచ్‌సీ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మహమ్మద్ రఫీ కోరారు. చింతపర్తి పంచాయతీ పుల్లేటి చెరువుపల్లెలో శనివారం సీజనల్ వ్యాధులపై ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డెంగీ, మలేరియా, గన్యా, టైఫాయిడ్, అతిసారం, కండ్లకలకపై అవగాహన కల్పించారు. గ్రామస్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సిబ్బంది అరుణ, హృదయేశ్వరి, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పార పట్టరు.. చెత్త ఎత్తరు!

- దృష్టిపెట్టని పారిశుద్ధ్య విభాగం
- అవస్థల్లో పురప్రజలు

న్యూస్‌టుడే, రాయచోటి పట్టణం

పట్టణంలోని పలు ప్రాంతాల్లో చెత్తకుప్పలుగా కనిపిస్తోంది. ఒకప్పటి జిల్లా కేంద్రం.. అయినా ఎక్కడికక్కడ చెత్త నిల్వలు అలానే ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల ప్రాంగణాల వద్ద చెత్తతో దుర్గంధం వెదజల్లుతోంది. విద్యార్థులు, ఉద్యోగులు, బాటసారులు రోడ్లపై నడవాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వద్ద కాల్వలో చెత్త ఎక్కువగా పేరుకుపోయింది. సమీప ఇళ్లు, దుకాణాల వారు చెత్తను రోడ్లపై విసిరేస్తున్నారు. కాల్వల్లో చెత్త నిండిపోవడంతో పాటు బాలికల జూనియర్ ప్రాంగణంలోని చెట్లపై చెత్త సంచులు వేలాడుతున్నాయి. రైతుబజారు వద్ద కుళ్లిన కూరగాయలతో పాటు ఇతర వ్యర్థాలతో చెత్త కుండీ నిండి రోడ్డంతా కుప్పలుతెప్పలుగా కన్పిస్తోంది. పాత డీఈవో కార్యాలయం వద్ద ప్రభుత్వ ఆసుపత్రిలోని వ్యర్థాలు, పచ్చి టెంకాయలు పడేశారు. ఈ రోడ్డంతా చెత్త, దుర్గంధంతో నిండిపోవడంతో వాహన చోదకులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పాత డీఈవో కార్యాలయం వద్ద పేరుకుపోయిన చెత్త

ఇక పాత రాయచోటి, ఎన్జీవో కాలనీ, కొత్తపల్లి, కొత్త పేట, మాసాపేట లోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం లోపించింది. వీటితో పాటు.. పాత రవి థియేటర్‌కు వెళ్లే ప్రాంతంలోనూ ఇదే దుస్థితి. ఇక్కడ సకాలంలో వ్యర్థాలు తొలగించకపోవడంతో ఆవులన్నీ వాటిని రోడ్డుపైకి తెచ్చేస్తున్నాయి. ఇప్పటికైనా పురపాలక అధికారులు స్పందించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని పురప్రజలు కోరుతున్నారు.

● జనాభా: 1.5 లక్షలు ● వార్డులు: 34 ● అధ్వానంగా ఉన్న ప్రాంతాలు: 10

ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుల ఎన్నిక

సయ్యద్ సునీర్


ప్రభాకర్‌రెడ్డి

రామాపురం, సంబేపల్లె, న్యూస్‌టుడే: ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షులుగా నీలకంఠరావుపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సయ్యద్ సునీర్, కట్టుగుత్తపల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ప్రభాకర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు. రీజినల్ కన్వీనర్ మురళీకుమార్, స్టేట్ కౌన్సిలర్ వెంకటేశ్వరరెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వేడుకగా మయూర వాహనసేవ

మయూర వాహనంపై విహరిస్తున్న సిద్ధేశ్వరస్వామి

కలకడ, న్యూస్‌టుడే: సత్యవతి నదీతీరాన వెలసిన శ్రీ కామక్షీ సమేత సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి మయూర వాహనసేవ... శ్రీ కృష్ణదేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించారు. స్వామి వారికి విశేష అభిషేకం, అర్చన చేసి ఉత్సవమూర్తులను అందంగా అలంకరించిన పూలరథ వాహనంపై కొలువుదీర్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. బలిజ సంఘం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎస్సై రామాంజనేయులు బందోబస్తు నిర్వహించారు.

మెడికల్ మాఫియాను అరికట్టాలి

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: వైద్యాన్ని వ్యాపారం చేస్తూ.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న మెడికల్ మాఫియాను అరికట్టాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రులు, డయగ్నస్టిక్ సెంటర్లు, ఔషధ కంపెనీలు కుమ్మక్కై రోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయన్నారు. అవసరం లేకున్నా పరీక్షలు నిర్వహించడం, శస్త్రచికిత్సలు చేస్తూ రోగులను దోపిడీకి గురిచేస్తున్నారన్నారు. జగన్‌బాబు, అంజనేయులు, పవన్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో కార్మికులకు అన్యాయం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: బడ్జెట్‌లో కార్మికులకు అన్యాయం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శనివారం ఓ ప్రకటనలో విమర్శించారు. కార్మికుల వేతనాల పెంపునకు నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. ఏపీఎస్‌పీలో పోషకాహారానికి నిధులు ఇవ్వలేదన్నారు. కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటుపై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడం శోచనీయమన్నారు. కార్మికులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో దీనిలో తెలియజేస్తుందన్నారు.

గంగమ్మ జాతరకు 500 మందితో బందోబస్తు

సీఐ కృష్ణంరాజు నాయక్

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ఈ నెల 17, 18, 19వ తేదీల్లో జరగనున్న గంగమ్మ జాతరకు 500 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించనున్నామని సీఐ కృష్ణంరాజు నాయక్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతరలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో నిఘా పెట్టామన్నారు. చాందిని బంధు రవీంద్రనగర్ నుంచి గంగమ్మ జాతరలోకి చేరుకునేలా చర్యలు చేపట్టామన్నారు. ఆర్టీసీ బస్సులు.. 18న తేదీ రాత్రి 12 గంటల నుంచి 19 తేదీ సాయంత్రం 4 గంటల వరకు రవీంద్రనగర్ వద్ద నిలిపివేసి మండల రెవెన్యూ కార్యాలయం వద్ద రోడ్డు మార్గాన జాతరలోకి పంపుతామన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఎస్సై జి.శోభ పాల్గొన్నారు. ● గంగమ్మ జాతరలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్ తెలిపారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా జరగబోయే జాతరలో మద్యాన్ని విక్రయించకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఎస్సై మహమ్మద్ రఫీ, హెడ్‌కానిస్టేబుల్ గీత, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: స్థానిక ధర్మపథంలోని శ్రీ శనేశ్వరస్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా స్వామి వారికి విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. మహా తైలాభిషేకం, శనిహోమం, నవగ్రహ హోమం నిర్వహించారు. సాయంత్రం శనిభగవానుడికి రథోత్సవం వైభవంగా జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మురళి, సారథి, వాణి, భక్తులు పాల్గొన్నారు.

రథంపై ఊరేగుతున్న శనిభగవానుడు

రాయచోటిలో పోలీసుల కవాతు

రాయచోటి, న్యూస్‌టుడే: పట్టణంలో పోలీసులు శనివారం భారీ కవాతు నిర్వహించారు. పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి గాలివీడు రోడ్డు, బంగ్లా సర్కిల్, గాంధీ బజార్, ఠాణా, రాజంపేట రోడ్డు, నేతాజీ కూడలి, బస్టాండు రోడ్లలో ఆయుధాలు, సిబ్బంది, ప్రత్యేక బృందాలు కవాతు నిర్వహించారు. మహాశివరాత్రి, బ్రహ్మోత్సవాల నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. పట్టణంలో గతంలో జరిగిన ఘటనల నేపథ్యంలో అప్రమత్తమయ్యారు. అన్ని వర్గాల వారు ప్రశాంత వాతావరణంలో పండగలు, ఇతర ఊరేగింపులు నిర్వహించుకోవాలని సీఐ చలపతి తెలిపారు. ట్రాఫిక్ సీఐ కుళ్లాయప్ప, ఎస్సైలు జహీర్, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

ప్రధాన రహదారులలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

శివరాత్రికి ముస్తాబైన శైవక్షేత్రాలు


సంబేపల్లెలో కాంతులీనుతున్న మోటకట్ల శ్రీ వెంకట శివసాయి ఆలయం

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పీలేరులో జాతరలకు సర్వం సిద్ధం చేశారు. తలపుల పంచాయతీ అడవిపల్లి సమీప శ్రీగుండాల మల్లేశ్వరస్వామి ఆలయానికి రంగులు దిద్దారు. ఆలయం ఎదుట పారుతున్న ఝరి వద్ద ఏలాంటి ప్రమాదం జరకుండా పోలీసులు, ఆలయ నిర్వాహకులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. వగళ్ల వీరభద్ర స్వామి ఆలయం, గోరంట్లపల్లె పంచాయతీ జంగంపల్లెలోని మల్లికార్జున స్వామి ఆలయాలను చక్కగా అలంకరించారు. రాయచోటి నియోజకవర్గంలోని గవి మల్లేశ్వర స్వామి ఆలయం, మోటకట్ల శ్రీ వెంకటశివసాయి ఆలయం, శ్రీ గుహేశ్వరి పశుపతినాథ ఆలయం, చిన్నజంగంపల్లె మల్లిఖార్జునస్వామి ఆలయాలు వేడుకలకు ముస్తాబయ్యాయి. **- న్యూస్‌టుడే, పీలేరు, రాయచోటి బృందం**

విద్యార్థులు భయాన్ని వీడాలి

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు కొన్ని కిటుకుల ద్వారా సులభంగా విషయాలను గుర్తుంచుకోవచ్చని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ శ్రీధర్ విఠాలం అన్నారు. స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల సమావేశ భవనంలో మానవతా సంస్థ సహకారంతో పదో తరగతి విద్యార్థులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉత్తేజిత తరగతులు నిర్వహించారు. అతిథులు రత్నశేఖర్, నాగిరెడ్డి, అనితరెడ్డి, హేమావతి మాట్లాడుతూ పరీక్షల సమయంలో భయం, ఆందోళన వీడి ధైర్యంగా రాయాలని సూచించారు. సంస్థ జిల్లా అధ్యక్షుడు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పశువులున్నాయ్ తస్మాత్ జాగ్రత్త

పట్టణంలో పశువులు పలు ప్రాంతాల్లో వాహనదారుల దగ్గర ఉన్న సంచిలోని వస్తువులను గుంజుకుని తింటున్నాయి. గాంధీ బజారుకు వెళ్లే దారిలో వాహనాల్లోని సరకులను అవి లాక్కుని తింటూ వాహనదారులను ముప్పతిప్పలు పెడుతున్నాయి. కొత్త పోలీసు స్టేషన్ దగ్గర ఇదే తరహాలో పిల్లలతో ఉన్న వాహనదారుడి సంచిలో నుంచి ఆకుకూర కట్టలు లాగేసుకున్నాయి. గ్రూప్ థియేటర్ల దగ్గర అవి గుంపులు గుంపులుగా తిరుగుతూ పరస్పరం యుద్ధం చేసుకుంటూ అటుగా వెళ్లేవారిపైకి వచ్చేస్తున్నాయి. **-న్యూస్‌టుడే, రాయచోటి**

ప్రదర్శనలో ఎన్‌సీసీ క్యాడెట్లు, ఉపాధ్యాయులు

పుల్వామా ఉగ్రదాడి అమానుషం

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పుల్వామా ఉగ్రదాడి అమానుషమని ఏబీవీపీ నాయకులు దామోదర్‌రాజు, రెడ్డిమోహన్ అన్నారు. ఏడాది కిందట పుల్వామా ఉగ్రదాడికి వ్యతిరేకంగా శనివారం పీలేరులో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ విద్యార్థులతో అంబేడ్కర్ వలయంలో అమరులైన సైనికులకు నివాళులర్పించారు. అనంతరం 'పుల్వామా దాడి బ్లాక్‌డే' అంటూ పురవీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఆపస్ నాయకులు ఈ ర్యాలీకి సంఘీభావం తెలియజేశారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

రాయచోటి, న్యూస్‌టుడే: కొత్తపల్లి పార్వేట మండప ప్రాంతంలో నివసిస్తున్న షేక్ రేష్మ(22)కు అదే ప్రాంతానికి చెందిన హసన్‌తో ఆరేళ్ల క్రితం వివాహమైంది. వారికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. అతడు తోపుడుబండిపై వ్యాపారం చేసుకుని జీవిస్తున్నాడు. కొద్దికాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండటంతో శనివారం ఉదయం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఆమె.. చీరతో మెడకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని, బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

పోలీసుల అదుపులో గంజాయి విక్రేతలు

రాయచోటి, న్యూస్‌టుడే: ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల నేపథ్యంలో స్థానిక ఎస్ఎన్‌కాలనీలో గంజాయి విక్రయిస్తున్న మహిళలను శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారికి గంజాయి ఎక్కడి నుంచి వస్తోంది, వెనక ఎవరున్నారనే విషయమై కూపీ లాగుతున్నారు.

అంతరాయం లేని విద్యుత్తు సరఫరాకు చర్యలు

సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: అంతరాయం లేని విద్యుత్తు సరఫరాకు అన్ని చర్యలు చేపట్టామని ట్రాన్స్‌కో ఏఈ రాజశేఖర్ తెలిపారు. శనివారం వాల్మీకిపురం శివారు ప్రాంతంలోని సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్లతో పాటు లైన్ల మరమ్మతులు చేపట్టారు. వాల్మీకిపురంలోని పలు ప్రాంతాల్లో సరఫరాలో లోపాలు ఉండటంతో వాటిని గుర్తించి లైన్లు సరిచేశామన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని సరఫరా మెరుగుపరిచేందుకు కొన్ని ప్రాంతాల్లో అదనంగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సబ్ ఇంజినీర్ జాకీర్, సిబ్బంది శంకర, శ్రీపతి, రవి, ధర్మారెడ్డి, బాలాజీ, దాము పాల్గొన్నారు.

నగల చోరీ

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: దప్పేపల్లె పంచాయతీ గల్లావాండ్లపల్లెకు చెందిన గల్లా వీరాంజనేయులు ఇంట్లో దొంగలు చొరబడి నాలుగు తులాల బంగారు నగలు అపహరించారని ఎస్సై జి.శోభ శనివారం తెలిపారు. బాధితులు పొలం పనుల నిమిత్తం వెళ్లి సాయంత్రం ఇంటికి రావడంతో ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలోని నాలుగు తులాల బంగారం అపహరించినట్లు గుర్తించి ఫిర్యాదు చేశారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

ఇరువర్గాల ఘర్షణ

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని సాయిబాబా గుడి వీధిలో ఉంటున్న రెండు వర్గాలకు.. భూమి విషయంలో మాటా మాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. ఈ ఘర్షణలో ఒక వర్గానికి చెందిన బోదేషావలి, జాజీర్ షరీఫ్, సయ్యద్‌బాషా గాయపడ్డారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలు
రాయచోటి నియోజకవర్గం, అన్నమయ్య జిల్లా ప్రజలకు అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు.
రాయచోటి పట్టణంలో మొట్టమొదట స్థాపించబడి డ్రైవింగ్ శిక్షణలో అగ్రగామిగా ఉన్న మా ప్రియ డ్రైవింగ్ స్కూల్ నందు చేరండి. మీ చిరకాల ఆశను నెరవేర్చుకోండి.
ప్రియ డ్రైవింగ్ స్కూల్
Regd. by Govt. of A.P.
సెల్: 9848659972

మహాశివరాత్రి శుభాకాంక్షలు
ANM & BR వారి
ప్రతిభా జూనియర్ కాలేజ్
Groups Offered: M.P.C., Bi.P.C. (EM & TM)
సెల్: 9949132322

మహాశివరాత్రి మహోత్సవ ఆహ్వానము
శ్రీ వెంకట శివసాయి మందిరము
మోటకట్ల, సంబేపల్లె మండలం.
15-02-2026

మహాశివరాత్రి మహోత్సవ ఆహ్వానము
ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రము
శివపార్వతి కళ్యాణ మహోత్సవం 15-02-2026 ఆదివారం
A.O, PR Dept | Ex.Sarpanch

మహాశివరాత్రి మహోత్సవ ఆహ్వానము
శ్రీ గృహేశ్వరి పశుపతినాథ ఆలయం, సంబేపల్లె
భూషణం ఆంజరాజు
ఆలయ స్థల దాతలు
సంబేపల్లె గ్రామము & మండలం మరియు సంబేపల్లె భక్త బృందం

మహాశివరాత్రి ఆహ్వానం
శ్రీ ప్రసన్న పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం
(దక్షిణామూర్తి సమేత నవగ్రహ దోష పరిహార క్షేత్రము)
ఎగువగొట్టివీడు, గాలివీడు మండలం, అన్నమయ్య జిల్లా.
(మాఘ బహుళ త్రయోదశి / చతుర్దశి) 15.02.2026 ఆదివారం కార్యక్రమాలు
శ్రీ కడవేళ్ల రాంప్రసాద్ శర్మ
Cell : 9441493216
ఆలయ నిర్వహణ కమిటీ మరియు ఎగువగొట్టివీడు గ్రామ ప్రజలు

మహా శివరాత్రి మరియు ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు
రాజ్ చిన్నపిల్లల హాస్పిటల్
బస్టాండు దగ్గర, అన్నా క్యాంటీన్ ఎదురుగా, రాయచోటి, అన్నమయ్య జిల్లా.
24/7 EMERGENCY SERVICES
24/7 అపాయింట్‌మెంట్ కొరకు సెల్: 8688294932 : 8885010022
కావలి ప్రసాద్ Cell : 9440219229
డా॥ చక్రాల రాజకుమార్ M.B.B.S., M.D. Pediatrics (Gold Medalist) IDPCCM

పంచమ వర్ధంతి
కీ॥శే॥ కొండిగారి వెంకటపుష్పకుమార్
జననం : 22-10-1999
మరణం : 15-02-2021
Line Inspector, APSPDCL, Rayachoty
Cell : 9441501835

(c) eenadu

మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

జెండాలు పట్టుకొని నివాళులర్పిస్తున్న కళాశాల విద్యార్థులు

కల్లూరు, న్యూస్‌టుడే: పుల్వామాలో జరిగిన తీవ్రవాదుల దాడిలో అమరులైన సైనికులకు జిల్లా లయన్స్ క్లబ్ క్రీడా విభాగం అధ్యక్షుడు ఎస్.మహమ్మద్ అలీ, కల్లూరు వీఆర్ఆర్ కళాశాల విద్యార్థులు నివాళులర్పించారు. కొవ్వొత్తులను వెలిగించారు. ఫిబ్రవరి 14 దేశ చరిత్రలో బ్లాక్‌డే అని, అమరవీరుల త్యాగాలు మరువలేనవని పేర్కొన్నారు.

నియామకం.. చౌడేపల్లె: ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడుగా మేకలచిన్నేపల్లె ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న లింగమూర్తి యాదవ్ ఎన్నికయ్యారు. ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు శనివారం సత్కరించారు.

ప్రకటన

నా క్లయింటు శ్రీ రామిశెట్టి నారాయణ, **తండ్రి:** రామిశెట్టి గోపాల్, **నివాసం:** కామాక్షమ్మ లే అవుట్, యలహంక, బెంగళూరు, కర్ణాటక రాష్ట్రం అను వారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు శ్రీ రామిశెట్టి నారాయణ గారు, శ్రీ నాజీ సయ్యద్ భాషా ఖాన్, **తండ్రి:** నాజీ సయ్యద్ మస్తాన్ ఖాన్, **చిరునామా:** డోర్ నెంబర్ 1-26, కస్బా గ్రామం, కుక్కరాజుపల్లి పోస్ట్, తంబళ్ళపల్లి మండలం, అన్నమయ్య జిల్లా అనువారికి గతంలో మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం.9170/2021 ద్వారా ది.04.10.2021వ తేదీన ఇచ్చిన పవర్ ఆఫ్ అటార్నీ, ది.13.02.2026వ తేదీన పూర్తిగా రద్దు చేయడం జరిగినది. దీనికి సంబంధించిన పవర్ ఆఫ్ అటార్నీ రద్దుపత్రం కూడా చట్టబద్ధంగా అమలుచేయడం జరిగినది. అందువలన పైన పేర్కొన్న శ్రీ నాజీ సయ్యద్ భాషా ఖాన్ గారికి, ఇకపై ఈ క్రింది చెప్పిన ఆస్తి విషయంలో ఏ విధమైన లావాదేవీలు చేయడానికి, అమ్మకాలు చేయడానికి, ఒప్పందాలు చేయడానికి, రిజిస్ట్రేషన్ చేయడానికి లేదా ప్రతినిధిగా వ్యవహరించడానికి ఎటువంటి హక్కు లేదు అని తెలియజేయుచున్నాము.
ఆస్తి వివరాలు: అన్నమయ్య జిల్లా, మదనపల్లె ఉప విభాగము, కురబలకోట మండలం, అంగళ్లు గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 220, 220/1, 220/2లోని య.0.63 సెంట్లు లేదా చ.గ.3049.2లు. ఈరోజు నుండి ది.14.02.2026వ తేదీ నుండి పైన షెడ్యూల్ ఆస్తిపై ఎవరైనా, ఎటువంటి లావాదేవీలు చేసినా లేదా చేయబోయే ఏ లావాదేవీ అయినా, చట్టపరంగా చెల్లుబాటు కాదని, నా క్లయింటు ఎట్టి పరిస్థితుల్లోనూ బాధ్యుడు కాదని ప్రజలకు తెలియచేయుచున్నాము.

స్థలం: మదనపల్లె
ది.14.02.2026

పాలేటి వి.ఆర్.మహేశ్వర రావు
న్యాయవాది, హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
ఫోన్ నెంబర్: 9963333332

సర్వం శివోహం

మదనపల్లె అర్బన్, రామసముద్రం, న్యూస్‌టుడే: మహా శివరాత్రికి జిల్లాలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. శివయ్య దర్శనంలో భాగంగా దేవాదాయ శాఖ అన్ని ఆలయాల్లో ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలీసు, రెవెన్యూ, విద్యుత్తు శాఖల సహకారంతో పూర్తిస్థాయిలో భద్రతా చర్యలు చేపట్టింది.

మడికయ్యలకు లక్షల్లో భక్తులు..

సీటీఎం పట్టణంలో అల్లక్కతోపు, కాశీ విశ్వేశ్వర, గెవిగుండులోని గంగాధరేశ్వర ఆలయాలు పురాతనమైనవి. 15, 16 తేదీల్లో శివరాత్రికి ఉత్సవాలు, కల్యాణం నిర్వహిస్తారు. సోమేశ్వర, మంజునాథ, పంచలింగాల ఆలయాల్లో విశేష పూజలు జరుగుతాయి. మడికయ్యల శివాలయానికి వివిధ ప్రాంతాల నుంచి శివరాత్రి రోజు లక్షల సంఖ్యలో భక్తులు వస్తారు. వారి కోసం ఆలయాల్లో నీటి వసతి, మరుగుదొడ్లు, పందిళ్లను ఏర్పాటు చేశారు. గ్రామీణ సీఐ కళా వెంకటరమణ, ఆలయ ఛైర్మన్ వెంకటరమణ పర్యవేక్షించారు.

యోగభోగేశ్వర ఆలయంలో ఏర్పాట్లు

పూజలు, జాగారం..

ములకలచెరువు, కురబలకోట, తంబళ్లపల్లె: అంగళ్లు, తంబళ్లపల్లెలోని మల్లయ్యకొండకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు వరుస కడతారు. రాత్రి కొండపై ఉండి దర్శనాలు, జాగారం చేస్తారు. కురబలకోట మండలంలోని అంగళ్లు చిన్నమల్లయ్య కొండ, కనుగొండరాయ స్వామి ఆలయాల్లో చలువ పందిళ్లు వేశారు. తంబళ్లపల్లె, బి.కొత్తకోట, పెద్దమండ్యం, గుర్రంకొండ, కలిచెర్ల నుంచి 8 ఉచిత బస్సులను మలిగిన మధుసూదనరెడ్డి అందుబాటులో ఉంచారు.

మహిమాన్వితుడు వాలీశ్వరుడు

వాలీశ్వర స్వామి

రామసముద్రం మండలంలోని వాలీశ్వర కొండపై ఉన్న వాలీశ్వరుడిని వానర నాయకుడు వాలి ప్రతిష్ఠించారని చరిత్ర చెబుతుంది. కొంత కాలానికి శివలింగం చుట్టూ పుట్ట పెరిగింది. తర్వాత కాలంలో ఓ యాదవ కుటుంబం నివాసం ఉండేది. ఓ రోజు వాలీశ్వరుడు కలలోకి వచ్చి చెప్పడంతో వారు శివలింగాన్ని గుర్తించి గ్రామస్థులకు సమాచారం ఇచ్చారు. అప్పటి నుంచి ఇక్కడ స్వామి వారు నిత్య పూజలు అందుకుంటున్నారు.

శివయ్యకు పూజలు.. మల్లయ్యకొండపై మల్లికార్జున స్వామికి శివమాల పీఠాధిపతి మల్లికార్జున స్వామి శిష్యుడు శివస్వామి, పూజారి వెంకటరమణ శనివారం ధూపదీప నైవేద్యాలు సమర్పించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రకటన

నా క్లయింటు శ్రీ రామిశెట్టి నారాయణ, **తండ్రి:** రామిశెట్టి గోపాల్, **నివాసం:** కామాక్షమ్మ లే అవుట్, యలహంక, బెంగళూరు, కర్ణాటక రాష్ట్రం అను వారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు శ్రీ రామిశెట్టి నారాయణ గారు, శ్రీ నార్ణవరం యుగేష్, **తండ్రి:** రామచంద్ర, **చిరునామా:** సిద్దారెడ్డిగారిపల్లె గ్రామం, తంబళ్ళపల్లి పోస్ట్, తంబళ్ళపల్లి మండలం, అన్నమయ్య జిల్లా అనువారికి గతంలో మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం.9170/2021 ద్వారా ది.04.10.2021వ తేదీన ఇచ్చిన పవర్ ఆఫ్ అటార్నీ, ది.13.02.2026వ తేదీన పూర్తిగా రద్దు చేయడం జరిగినది. దీనికి సంబంధించిన పవర్ ఆఫ్ అటార్నీ రద్దుపత్రం కూడా చట్టబద్ధంగా అమలుచేయడం జరిగినది. అందువలన పైన పేర్కొన్న శ్రీ నార్ణవరం యుగేష్ గారికి, ఇకపై ఈ క్రింది చెప్పిన ఆస్తి విషయంలో ఏ విధమైన లావాదేవీలు చేయడానికి, అమ్మకాలు చేయడానికి, ఒప్పందాలు చేయడానికి, రిజిస్ట్రేషన్ చేయడానికి లేదా ప్రతినిధిగా వ్యవహరించడానికి ఎటువంటి హక్కు లేదు అని తెలియజేయుచున్నాము.
ఆస్తి వివరాలు: అన్నమయ్య జిల్లా, మదనపల్లె ఉప విభాగము, కురబలకోట మండలం, అంగళ్లు గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 220, 220/1, 220/2లోని య.0.65 సెంట్లు లేదా చ.గ.3145.69లు. ఈరోజు నుండి ది.14.02.2026వ తేదీ నుండి పైన షెడ్యూల్ ఆస్తిపై ఎవరైనా, ఎటువంటి లావాదేవీలు చేసినా లేదా చేయబోయే ఏ లావాదేవీ అయినా, చట్టపరంగా చెల్లుబాటు కాదని, నా క్లయింటు ఎట్టి పరిస్థితుల్లోనూ బాధ్యుడు కాదని ప్రజలకు తెలియచేయుచున్నాము.

స్థలం: మదనపల్లె
ది.14.02.2026

పాలేటి వి.ఆర్.మహేశ్వర రావు
న్యాయవాది, హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
ఫోన్ నెంబర్: 9963333332

హమాలీల సమస్యలు పరిష్కరించాలి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పౌరసరఫరాల గిడ్డంగుల్లో పనిచేస్తున్న హమాలీల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ప్రతి నెలా మొదటి వారంలో వేతనాలు ఇవ్వాలని కోరారు. జేసీ శివనారాయణశర్మకు వినతిపత్రం ఇచ్చారు. తిరుమలయ్య, విజయకుమార్, ముబారక్, సురేశ్‌బాబు, మహమ్మద్‌రఫీ, నాగరాజ, కుమార్ ఉన్నారు.

ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలి

సోమల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామని యూటీఎఫ్ మండలాధ్యక్షుడు జీకే ప్రసాద్ అన్నారు. పెద్దఉప్పరపల్లెలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఊరు బడిని కాపాడుకుందాం కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి రమణ, హెచ్‌ఎం శశికిరణ్, ఉపాధ్యాయులు ఉన్నారు. ఉపాధ్యాయులకు బకాయిలు చెల్లించాలని కోరారు.

శంభో.. శివ శంభో

పుంగనూరు, న్యూస్‌టుడే: భోగనంజుండేశ్వర స్వామి ఆలయంలోని పురోహితుడు నిరంజన్ ముగ్గురాళ్లతో పరమ శివుడి రూపాన్ని రూపొందించాడు. భక్తులు ఆసక్తిగా తిలకించారు.

ఏనుగుల దాడిలో పంటలకు నష్టం

కల్లూరు, న్యూస్‌టుడే: పులిచెర్ల మండలంలోని పాళెం పంచాయతీలో రెండు ఏనుగులు బీభత్సం సృష్టించాయి. కోటపల్లె, జూపల్లెవారిపల్లె పొలాల్లో రాత్రి పది గంటల తర్వాత పొలాల్లోకి వెళ్లాయి. కళావతమ్మ, బాబు, దామోదరనాయుడు, వెంకటరత్నం, శివయ్య, మురళీధర్‌కు చెందిన తోటల్లోని మామిడి చెట్ల కొమ్మలు విరిచేశాయి. పూత దశలో తీవ్ర నష్టాలు చవిచూస్తున్నట్లు రైతులు వాపోతున్నారు.

తాగునీటి పైపులు బాగు

స్పందనకు వందనం

పుంగనూరు గ్రామీణం: పాలెంపల్లెలో రక్షిత మంచినీటి పైపులు బాగు చేయించారు. ఇక్కడ సమస్యపై 'ఈనాడు'లో వార్త ప్రచురితమవగా కార్యదర్శి గోవిందరెడ్డి స్పందించి చర్యలు చేపట్టారు.

తూకాల్లో వ్యత్యాసాలతో నష్టాలు

కల్లూరు, న్యూస్‌టుడే: ప్రతి నెలా చౌక దుకాణాలకు వస్తున్న రేషన్ బియ్యం 50 కిలోల బస్తాకు కిలో నుంచి రెండు కిలోల తక్కువగా రావడంతో నష్టపోతున్నామని రేషన్ డీలర్ల సంఘం మండలాధ్యక్షుడు కరీమ్, ప్రధాన కార్యదర్శి మునేంద్ర అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న బినామీ డీలర్లు పాత స్టాకు ఇవ్వకపోవడంతో సరఫరా అస్తవ్యస్తంగా మారిందన్నారు. విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. నాయకులు అష్రాఫ్, నూరుబాషా, ఎర్రమరాజు, రామకృష్ణ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



పని చేసేవారికి పార్టీలో గుర్తింపు

రామసముద్రం మండలం సింగిల్ విండో అధ్యక్షుడు సీతప్పను తెదేపా నాయకులు సత్కరించారు. శనివారం తిరుపతిరోడ్డు దేవతానగర్‌లో కేకు కోసి కార్యకర్తలకు పంచారు. పార్టీ అభివృద్ధికి సీతప్ప చేసిన కృషిని అధిష్ఠానం గుర్తించిందని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు అన్నారు. పట్టణాధ్యక్షులు అరుణ్‌తేజ, ప్రణయ్, ప్రధాన కార్యదర్శి రామాంజులు, ఎం.ప్రభాకర్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, మదనపల్లె పట్టణం**

నాణ్యత లేని మందులు నియంత్రించాలి

ఆసుపత్రి ఎదుట ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: మెడికల్, ఫార్మా మాఫియాను అరికట్టాలని సీపీఐ ఆధ్వర్యంలో మదనపల్లె సర్వజన బోధనాసుపత్రి ఎదుట శనివారం ఆందోళన నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మహేశ్, సహాయ కార్యదర్శి కృష్ణప్ప మాట్లాడుతూ.. ఫార్మా కంపెనీలు అధిక లాభాల కోసం, కార్పొరేట్ ఆసుపత్రులు వ్యాపార ధోరణి పేరుతో పేదలను దోచుకుంటున్నాయన్నారు. నాణ్యత లేని మందులపై ప్రత్యేక దాడులు నిర్వహించాలన్నారు. పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

In the court of the II Additional Civil Judge (Junior Division) : Tirupati
O.S.No. 1129 of 2023
K.Narayana Swamy ... Plaintiff
Vs
T.Chaithanya ... Defendant
SUMMON TO DEFENDANT
To, T. Chaithanya, S/o T. Venugopal, Door No. 15-496, Sreeramulu Street, Madanapalle, Annamayya District.
Please take suit summons in the above said suit it is posted to 26.02.2026 for your appearance and you have to appear before the said Hon'ble court on that day. Either by yourself or through your advocate at about 10:30 A.M. or else you will be set exparte or the case will be preceded in your absence. Date of Hearing : 26.02.2026.
J.Raja Sekhar Raju,
G. Kalyan Chakravarthi, Advocates,
TIRUPATI, Cell: 7097978713.

సంజీవయ్యకు నివాళి

బి.కొత్తకోట, చౌడేపల్లె, న్యూస్‌టుడే: దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని బి.కొత్తకోట ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్వహించారు. ఎంఈవో-1 ఆర్.రెడ్డిశేఖర్, సిబ్బంది నివాళులర్పించారు. కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టారని కొనియాడారు.
✦ సంజీవయ్య జయంతిని చౌడేపల్లె బాలికల వసతి గృహంలో నిర్వహించారు. రెడ్డెప్ప, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.
✦ పెద్దతిప్పసముద్రం: సంజీవయ్య జయంతిని పీటీఎం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఎంఈవో నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రం పాఠశాలలో సంజీవయ్యకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు.. మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి గాయపడిన ఘటన రామసముద్రం మండలంలో శనివారం రాత్రి జరిగింది. కొత్తూరుకు చెందిన వెంకటరమణారెడ్డి (65) ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. వెనుక నుంచి వచ్చిన ఇసుక ట్రాక్టర్ ఢీకొంది. తీవ్రగాయాలైన ఆయనను కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లారు.

ప్రకటన

నా క్లయింటు శ్రీ రామిశెట్టి నారాయణ, **తండ్రి:** రామిశెట్టి గోపాల్, **నివాసం:** కామాక్షమ్మ లే అవుట్, యలహంక, బెంగళూరు, కర్ణాటక రాష్ట్రం అను వారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు శ్రీ రామిశెట్టి నారాయణ గారు, శ్రీ షేక్ బావా ఖాన్, **తండ్రి:** రహీం, **చిరునామా:** డోర్ నెంబర్ 4-60, సిద్దారెడ్డిపల్లె, కస్బా గ్రామం, తంబళ్ళపల్లి పోస్ట్, తంబళ్ళపల్లి మండలం, అన్నమయ్య జిల్లా అనువారికి గతంలో మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం.9169/2021 ద్వారా ది.07.10.2021వ తేదీన ఇచ్చిన పవర్ ఆఫ్ అటార్నీ, ది.13.02.2026వ తేదీన పూర్తిగా రద్దు చేయడం జరిగినది. దీనికి సంబంధించిన పవర్ ఆఫ్ అటార్నీ రద్దుపత్రం కూడా చట్టబద్ధంగా అమలుచేయడం జరిగినది. అందువలన పైన పేర్కొన్న శ్రీ షేక్ బావా ఖాన్ గారికి, ఇకపై ఈ క్రింది చెప్పిన ఆస్తి విషయంలో ఏ విధమైన లావాదేవీలు చేయడానికి, అమ్మకాలు చేయడానికి, ఒప్పందాలు చేయడానికి, రిజిస్ట్రేషన్ చేయడానికి లేదా ప్రతినిధిగా వ్యవహరించడానికి ఎటువంటి హక్కు లేదు అని తెలియజేయుచున్నాము.
ఆస్తి వివరాలు: అన్నమయ్య జిల్లా, మదనపల్లె ఉప విభాగము, కురబలకోట మండలం, అంగళ్లు గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 220, 220/1, 220/2లోని య.0.50 సెంట్లు లేదా చ.గ.2420లు. ఈరోజు నుండి ది.14.02.2026వ తేదీ నుండి పైన షెడ్యూల్ ఆస్తిపై ఎవరైనా, ఎటువంటి లావాదేవీలు చేసినా లేదా చేయబోయే ఏ లావాదేవీ అయినా, చట్టపరంగా చెల్లుబాటు కాదని, నా క్లయింటు ఎట్టి పరిస్థితుల్లోనూ బాధ్యుడు కాదని ప్రజలకు తెలియచేయుచున్నాము.

స్థలం: మదనపల్లె
ది.14.02.2026

పాలేటి వి.ఆర్.మహేశ్వర రావు
న్యాయవాది, హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
ఫోన్ నెంబర్: 9963333332

ఇంధన పొదుపుపై అవగాహన అవసరం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇంధన పొదుపుపై అవగాహన పెంచుకోవాలని జిల్లా అగ్నిమాపక అధికారి ఆదినారాయణ సూచించారు. శనివారం హెచ్‌పీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ ఆధ్వర్యంలో బెంగళూరు బస్టాండు సమీప పెట్రోలు బంకులో ఫైర్ సేఫ్టీ, ఇంధన పొదుపుపై అవగాహన కల్పించి వాక్‌థాన్ చేపట్టారు. అగ్నిమాపక అధికారి శివప్ప, సేల్స్ మేనేజర్ సురేష్‌కుమార్, డీలర్లు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: పంటలను ఆన్‌లైన్లో నమోదు చేయించాలని వ్యవసాయ సిబ్బందికి జేడీఏ శివన్నారాయణ ఆదేశించారు. మడుమూరు పంచాయతీలో పంట నమోదును పరిశీలించారు. ఇప్పటివరకు 66 శాతం నమోదు జరిగిందన్నారు. ఈ నెల 20లోపు లక్ష్యం చేరుకోవాలన్నారు.

ప్రకటన

నా క్లయింటు శ్రీ రామిశెట్టి నారాయణ, **తండ్రి:** రామిశెట్టి గోపాల్, **నివాసం:** కామాక్షమ్మ లే అవుట్, యలహంక, బెంగళూరు, కర్ణాటక రాష్ట్రం అను వారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు శ్రీ రామిశెట్టి నారాయణ గారు, శ్రీ నార్ణవరం శంకర, **తండ్రి:** రామచంద్ర, **చిరునామా:** డోర్ నెంబర్ 3-334, సిద్దారెడ్డిపల్లె, కస్బా గ్రామం, తంబళ్ళపల్లి పోస్ట్, తంబళ్ళపల్లి మండలం, అన్నమయ్య జిల్లా అనువారికి గతంలో మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం.9167/2021 ద్వారా ది.07.10.2021వ తేదీన ఇచ్చిన పవర్ ఆఫ్ అటార్నీ, ది.13.02.2026వ తేదీన పూర్తిగా రద్దు చేయడం జరిగినది. దీనికి సంబంధించిన పవర్ ఆఫ్ అటార్నీ రద్దుపత్రం కూడా చట్టబద్ధంగా అమలుచేయడం జరిగినది. అందువలన పైన పేర్కొన్న శ్రీ నార్ణవరం శంకర గారికి, ఇకపై ఈ క్రింది చెప్పిన ఆస్తి విషయంలో ఏ విధమైన లావాదేవీలు చేయడానికి, అమ్మకాలు చేయడానికి, ఒప్పందాలు చేయడానికి, రిజిస్ట్రేషన్ చేయడానికి లేదా ప్రతినిధిగా వ్యవహరించడానికి ఎటువంటి హక్కు లేదు అని తెలియజేయుచున్నాము.
ఆస్తి వివరాలు: అన్నమయ్య జిల్లా, మదనపల్లె ఉప విభాగము, కురబలకోట మండలం, అంగళ్లు గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 220, 220/1, 220/2లోని య.0.35 సెంట్లు లేదా చ.గ.1694లు. ఈరోజు నుండి ది.14.02.2026వ తేదీ నుండి పైన షెడ్యూల్ ఆస్తిపై ఎవరైనా, ఎటువంటి లావాదేవీలు చేసినా లేదా చేయబోయే ఏ లావాదేవీ అయినా, చట్టపరంగా చెల్లుబాటు కాదని, నా క్లయింటు ఎట్టి పరిస్థితుల్లోనూ బాధ్యుడు కాదని ప్రజలకు తెలియచేయుచున్నాము.

స్థలం: మదనపల్లె
ది.14.02.2026

పాలేటి వి.ఆర్.మహేశ్వర రావు
న్యాయవాది, హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
ఫోన్ నెంబర్: 9963333332

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

రామసముద్రం, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై ఉమామహేశ్వర్‌రెడ్డి సూచించారు. రామసముద్రం ఉన్నత పాఠశాలలో శనివారం అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల వినియోగం, అమ్మకం చట్ట విరుద్ధమన్నారు. ర్యాగింగ్, అమ్మాయిల వెంట పడటం నేరమన్నారు. అనవసరంగా పోలీసు కేసుల్లో ఇరుక్కుపోవద్దని హితబోధ చేశారు. హెచ్‌ఎం చిట్టిబాబు, ఉపాధ్యాయులు ఉన్నారు.

జూద శిబిరాలు నిర్వహిస్తే కేసులు

ములకలచెరువు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి నేపథ్యంలో రాత్రి వేళ ఎక్కడైనా జూద శిబిరాలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని సీఐ వెంకటేశులు హెచ్చరించారు. ములకలచెరువు, తంబళ్లపల్లె, పెద్దమండ్యం, పీటీఎం మండలాల్లో డ్రోన్‌లతో నిఘా పెడతామన్నారు.

ఎంఎస్ఎంఈలు దేశానికి వెన్నెముక

సమావేశానికి వచ్చిన అధికారులు, పరిశ్రమల నిర్వాహకులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఎంఎస్ఎంఈలు దేశానికి వెన్నెముక అని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.గురుప్రసాద్ అన్నారు. కళాశాలలో ఆర్ఏఎంపీ పథకం గురించి ఎంఎస్ఎంఈలకు నిర్వహించిన వెండర్ డెవలప్‌మెంట్ కార్యక్రమం శనివారం ముగిసింది. ఎంఎస్ఎంఈలు సేకరణ అంశాలు, డిజిటల్ మార్కెటింగ్, ఆర్థిక సహాయ పథకాలు, ప్రభుత్వ మద్దతు గురించి వివరించారు. జాతీయ చిన్న పరిశ్రమల సంస్థ అధికారి శ్రీశాంతకుమార్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
బాపట్ల
ఆదివారం ఫిబ్రవరి 15, 2026

విద్యుత్తు వెలుగుల్లో కోటప్పకొండ

గోవాడ బాలకోటేశ్వర స్వామి ఆలయం

మహా జాతరకు సర్వం సిద్ధం

బాపట్ల, బాపట్ల వెస్ట్ : మహాశివరాత్రి వేడుకలకు జిల్లాలో శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. శివారాధన, జాగారం, లింగోద్భవ సమయంలో ప్రత్యేక పూజలకు దేవాదాయ శాఖ అధికారులు, ఆలయాల నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కోటప్పకొండకు సుమారు 5లక్షల మంది వస్తారన్న అంచనాతో అన్ని సౌకర్యాలు కల్పించారు. రద్దీని తగ్గించాలనే ఉద్దేశంతో ఈసారి అర్ధరాత్రి 12 గంటలకే తొలి పూజ ప్రారంభించి, అనంతరం ఒంటి గంట నుంచి భక్తులకు దర్శనం కల్పించనున్నారు. ప్రభుత్వం తరఫున కోటయ్య స్వామికి పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.

గోవాడలో స్వామి దర్శనానికి.. : గోవాడ బాలకోటేశ్వరస్వామి ఆలయంలో వేకువజామున నాలుగున్నర గంటల నుంచే దర్శనాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఏర్పాట్లు చేశారు. బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు నిలిపటానికి విడి విడిగా పార్కింగ్ ప్రదేశాలు సిద్ధం చేశారు. భక్తుల భద్రత కోసం ఆలయం లోపల, పరిసరాల్లో సీసీ కెమెరాలతో కంట్రోల్ రూమ్‌ల ద్వారా పోలీసులు పటిష్ట నిఘా పెట్టారు. చుండూరు, రేపల్లె మండలం అరవపల్లి, చిన్నగంజాం మండలం సోపిరాల, కొత్తపాలెం బాల కోటేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాల వద్ద భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్ పర్యవేక్షించారు.

పదింతల ప్రగతికి ఆకాశమే హద్దు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, బాపట్ల

రాష్ట్ర పద్దులో సాగుకు అధిక ప్రాధాన్యం ఇస్తూనే అనుబంధ రంగాలకు పెద్దపీట వేశారు. సూర్యలంక అభివృద్ధికి రాచబాట పరిచారు. బాపట్ల జిల్లాలో కొత్తగా కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు గాను ఐసీఏఆర్‌కు ప్రతిపాదించారు, నిజాంపట్నం సమీపంలోని దిండి ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కు నిర్మాణాన్ని వేగవంతం చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్, పోలీసులకు కొత్త వాహనాలు, ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు, అమరావతి ఆర్థిక ప్రాంతంలో బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాలకు చోటుకల్పించడం.. ఇలా అనేక కీలక ప్రకటనలు చేశారు. మొత్తంగా రాష్ట్ర బడ్జెట్‌లో బాపట్ల జిల్లాకూ ప్రాధాన్యం కల్పించడం విశేషం.

దిండిలో ఇంటిగ్రేటెడ్ ఆక్వాపార్కు

బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం దిండిలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ ఆక్వాపార్కు ఈఏడాది ఆగస్టుకు పూర్తికానుంది. దీనిని రూ.88.08 కోట్లతో నిర్మిస్తున్నారు. ఇది అందుబాటులోకి వస్తే ఆక్వా రైతులకు ఎంతో మేలు. అదేవిధంగా 2026-27లో చేపపిల్లల విడుదల, ఐస్‌బాక్సులు, ఫిష్ సీడ్ ఫామ్‌ల నిర్వహణ, పడవల మరమ్మతు, ఏరేటర్లు, శీతలగోదాములు, చెరువుల ఆటోమేషన్ వంటివి చేపడతారు. పీఎంఎంఎస్‌వై-2 కింద కొత్త బోట్లు, వలలు, ఇంజిన్లు సరఫరా చేస్తారు. ఆక్వారైతులు ఆక్వాజోన్, నాన్‌జోన్ కింద విభజించి గత ప్రభుత్వం జోన్ రైతులకు మాత్రమే విద్యుత్తు రాయితీ ఇచ్చింది.

పర్యాటక రంగానికి చేయూత

బడ్జెట్‌లో కొత్తగా ఆర్థిక ప్రాంతాల ఏర్పాటును ప్రతిపాదించారు. ఇందులో అమరావతి ఆర్థిక ప్రాంతం 9 జిల్లాలతో ఏర్పాటు చేయగా.. ఇందులో బాపట్ల జిల్లాకు చోటు దక్కింది. గుంటూరు, పల్నాడుతో పాటుగా పేర్కొనడం విశేషం. దీనివల్ల ఈ ప్రాంత అభివృద్ధి మరింత వేగవంతమయ్యే అవకాశం ఉంటుంది. సూర్యలంక కేంద్రంగా బీచ్ పర్యాటక క్లస్టర్ అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాల కల్పన పనులు ఈ ఏడాది నవంబరు నాటికి పూర్తి చేయనున్నారు. సూర్యలంక నుంచి నిజాంపట్నం హార్బర్ వరకు పేరలి కాలువ, నల్లమడ వాగు, ఉప్పుటేరు, తూర్పు తుంగభద్ర కాలువలో కొత్తగా హౌస్ బోటింగ్ ప్రవేశపెడుతున్నారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రోత్సాహంతో ప్రముఖ ఆతిథ్య సంస్థలు మూడు, ఐదు నక్షత్రాల హోటళ్లు, రిసార్ట్సుల నిర్మాణం అతి త్వరలో చేపడుతున్నారు. జిల్లాలో పర్యాటక రంగం గొప్పగా అభివృద్ధి చెంది వేల మందికి ఉపాధి కల్పించనుంది.

కూటమి ప్రభుత్వం బాపట్ల జిల్లాలో ఆక్వాజోన్‌లో ఉన్న 6372 విద్యుత్తు కనెక్షన్లతోపాటు ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న 3200 ఆక్వా విద్యుత్తు కనెక్షన్లకు కూడా ఈ రాయితీ అందించనుంది. జిల్లాలో 32వేల ఎకరాల్లో ఆక్వా సాగు ఉంది. ఏటా రూ.872 కోట్ల విలువైన రొయ్యలు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆక్వారైతులకు విద్యుత్తు రాయితీ మొత్తం రెట్టింపు చేసి రూ.1145 కోట్లతో బడ్జెట్‌లో ప్రతిపాదించారు. కొత్తగా రాయితీ కోసం 3200 మంది సాగుదారులు ఎదురుచూస్తున్నారు. లాభదాయకమైన సముద్ర నాచు సాగుకు 7 పైలెట్ ప్రాజెక్టులు ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.. ఇందులో బాపట్ల జిల్లాకు ప్రాధాన్యం దక్కనుంది. రూ.451 కోట్లతో చేపట్టిన నిజాంపట్నం హార్బర్ విస్తరణ పనులు పూర్తి చేయనున్నారు. చీరాల మండలం వాడరేవు హార్బర్ నిర్మాణానికి రీ టెండర్ పిలవనున్నారు.

జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్

డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాలు వంటి ఆధునిక నేరాల నివారణ, కేసుల సత్వర దర్యాప్తునకు ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. బాపట్ల జిల్లాలోనూ ఈ స్టేషన్ ఏర్పాటు కానుంది. పోలీసుశాఖను పరిపుష్టం చేసే క్రమంలో 3వేల కొత్త వాహనాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో పోలీసుల కష్టాలు కొంతమేర తీరనున్నాయి. జిల్లా న్యాయవ్యవస్థ కోసం కోర్టు భవనాలు, నివాస గృహాల నిర్మాణాలకు రూ.349 కోట్ల పనులు మంజూరు, 2026-27లో తొలిదశలో 100 కొత్త కోర్టులకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. జిల్లా కోర్టు భవనాల నిర్మాణానికి 2.86 ఎకరాల భూమి కేటాయించారు. ఇందులో జిల్లాకు ప్రయోజనం కలగనుంది. ఇక, అగ్నిమాపక సేవల ఆధునీకరణలో భాగంగా 17 కొత్త అగ్నిమాపక కేంద్రాల స్థాపనకు నిర్ణయించారు. పర్చూరులో కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

పశుపోషణకు అండదండ

ఎస్సీ, ఎస్టీలు, పేద పశుపోషకులకు 50 వేల గోకులాల నిర్మాణానికి బడ్జెట్‌లో ప్రతిపాదించారు. వీటి పశువుల రక్షణ కోసం రూ.10 లక్షల యూనిట్‌తో జిల్లాకు ఐదు చొప్పున ఉపాధిహామీ నిధుల అనుసంధానంతో గోశాలలు నిర్మించనున్నట్లు ప్రకటించారు. పశుగ్రాస భద్రతకు రూ.22 కోట్లు, దశల వారీగా 380 పశువైద్యశాలల నిర్మాణం, 400 కొత్త పశువైద్యశాలల ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. దీంతో జిల్లాలో పాడి పశుపోషణ రంగానికి మరింత మేలు జరగనుంది.

నీటి సరఫరా మెరుగు

పురపాలక పట్టణాభివృద్ధిశాఖకు రూ.14,538 కోట్లు కేటాయించారు. బాపట్ల, చీరాల, రేపల్లె పురపాలికల్లో ఇప్పటికే అమృత్ 2.0 కింద అనేక పనులు మంజూరై వివిధ దశల్లో ఉన్నాయి. వీటిని త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇవి వేగంగా పూర్తయితే మూడు పట్టణాల్లోని శివారు కాలనీలకు నీటి సరఫరా మెరుగుపడుతుంది.

అటవీ అభివృద్ధికి వీలు

పర్యావరణం, అటవీ, విజ్ఞాన శాస్త్రం, సాంకేతికశాఖకు రూ.714 కోట్లు కేటాయించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 11,39,100 హెక్టార్ల అటవీభూమి ఉండగా.. ఇందులో బాపట్ల జిల్లా 12,082 హెక్టార్లు కలిగి ఉంది. నగరవనాలు, ఎకో పార్కుల అభివృద్ధికి ఈ నిధులు ఊతమివ్వనున్నాయి.

వ్యవసాయానికి ప్రాధాన్యం

బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ. 11,745 కోట్లు కేటాయించారు. బాపట్ల జిల్లాలో ఆక్వా తర్వాత వ్యవసాయం కీలకభూమిక పోషిస్తుండటం తెలిసిందే. మొత్తం 2.72లక్షల మంది రైతులు జిల్లాలో ఉండగా, 4.08 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగవుతున్నాయి. ఇందులో 3.17 లక్షల ఎకరాల్లో వరి ఉండగా, 18వేల ఎకరాల్లో ఉద్యానం సాగులో ఉంది. బాపట్ల, పల్నాడులో కొత్త కృషి విజ్ఞాన కేంద్రాల ఏర్పాటుకు ఐసీఏఆర్‌కు ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలో స్థల ఎంపిక పూర్తయింది. ఐసీఏఆర్ అనుమతి ఇస్తే లాంఛనంగా ఏర్పాటవుతుంది. ఈ ఏడాదిలో ఎన్టీఆర్ జలసిరి కింద బోర్లను ఉచితంగా వేయడానికి, మోటర్లను ఉచితంగా పంపిణీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొనడంతో అనేక మంది రైతులకు సాగునీటి కష్టాలు తీరే అవకాశం ఉంది. వ్యవసాయ యాంత్రీకరణకు రూ. 136.62 కోట్లు, రూ.90.4కోట్ల విలువైన 1,130 కిసాన్ డ్రోన్ కేంద్రాలు, రూ. 500కోట్లతో ధరల స్థిరీకరణ నిధి రైతులకు మేలు చేకూర్చనున్నాయి. రూ.10.86 కోట్లతో 11 తేనెటీగల అభివృద్ధి ప్రాజెక్టులు, అంటు జీడిమామిడి మొక్కల అభివృద్ధి బాపట్ల అభివృద్ధిలో కీలకం కానున్నాయి. సాగునీటి కాలువల్లో పూడికతీతపైనా దృష్టి పెట్టనున్నారు.

జలవనరులకు జవసత్వాలు

ఈనాడు – అమరావతి : జలవనరుల నిర్వహణతో పాటు గుంటూరు వాహిని పొడిగింపునకు ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. గతంలో వైకాపా ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కనీసం నిర్వహణకు కూడా నిధులివ్వలేదు. కూటమి వచ్చాక వాటన్నింటినీ గాడిలో పెడుతోంది.

❖ నాగార్జునసాగర్‌కు గత బడ్జెట్‌లో కేటాయింపు: రూ.5 కోట్లు. వ్యయం చేసింది రూ.10 కోట్లు.

❖ ఈసారి బడ్జెట్‌లో కేటాయింపు: రూ.10 కోట్లు

❖ పెన్నా-గోదావరి అనుసంధానం తొలిదశ పనులకు గత బడ్జెట్‌లో కేటాయింపు: రూ.200 కోట్లు. సాంకేతిక కారణాలతో ఖర్చు చేయలేదు. ❖ ఈసారి కేటాయింపు: రూ.200 కోట్లు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో పనులు ప్రారంభంకానున్నాయి. ❖ వైకుంఠపురం వద్ద కృష్ణా నీటిని ఎత్తిపోసి నకరికల్లు వద్ద సాగర్ కుడికాలువ నీటిని పంపింగ్ చేసే పనులు చేపట్టనున్నారు. ఫలితంగా సాగర్ కుడికాలువ కింద 9 లక్షల ఎకరాల స్థిరీకరణతోపాటు లక్షలమందికి తాగునీరందుతుంది. ❖ కృష్ణా డెల్టాకు గత బడ్జెట్లో కేటాయింపు: రూ.400 కోట్లు. ఖర్చయింది రూ.250 కోట్లు. ❖ ఈసారి బడ్జెట్‌లో కేటాయింపు రూ.300 కోట్లు. డెల్టా పరిధిలో కృష్ణా తూర్పు, పశ్చిమ కాలువల కింద ఆయకట్టుకు సక్రమంగా సాగు నీరిచ్చేందుకు అవసరమైన పనులు చేపడతారు. గుంటూరువాహిని పొడిగింపు పనులు కూడా డెల్టా పరిధిలోకే వస్తాయి. ❖ పులిచింతల ప్రాజెక్టుకు గత బడ్జెట్లో కేటాయింపు: రూ.16.38 కోట్లు. ఖర్చయింది రూ.7.96 కోట్లు. ❖ ఈసారి కేటాయింపు: రూ.16.38 కోట్లు.

SIMS My School
IIT & NEET CURRICULUM
Vijayawada Road, Guntur - 1. Ph: 98495 03803
WANTED
1. PRINCIPAL
2. PRO'S
Interested Candidates send your Resume to info@simscollege.ac.in

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS
FREE COUNSELING
SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN FINLAND HUNGARY IRELAND
ONGOLE
Contact Us
9666 27 8888
950 590 2476
GLOBAL DEGREES
EDUCATION & MORE

కోటప్పకొండ వద్ద పటిష్ఠ భద్రత

డ్రోన్లతో పర్యవేక్షణ.. సీసీ కెమెరాలతో నిఘా

ఈనాడు, నరసరావుపేట: కోటప్పకొండ తిరునాళ్లను విజయవంతం చేయడానికి పల్నాడు పోలీసులు చర్యలు చేపట్టారు. భారీ స్థాయిలో బందోబస్తు చేపట్టేలా ఏర్పాట్లు చేశారు. షిఫ్టుల వారీగా సిబ్బందికి విధులు కేటాయించారు. దీనివల్ల రాత్రిపూట తిరుగు ప్రయాణంలో ట్రాఫిక్ స్తంభించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

❖ కొండకింద నాలుగురోడ్ల కూడలి వద్ద ఒక కంట్రోల్ రూం పెట్టారు. పైన మరో కంట్రోల్ రూం ఉంది. 24 గంటలు పోలీసులు అందుబాటులో ఉంటారు.

మొత్తం ప్రభలు: 78, విద్యుత్తు ప్రభలు: 26, విద్యుత్తు రహిత(పెద్దవి):3, చిన్నవి:49,
మొక్కుబడి ప్రభలు: 100
సీసీ కెమెరాలు: 200, **డ్రోన్స్:** 30
కంట్రోల్ రూంలు: 2, కొండకింద 1, కొండపైన 1
పోలీసు సిబ్బంది: 2,500 మంది
పోలీసు అధికారులు: 500 మంది
సమస్య ఎదురైతే సంప్రదించాల్సిన నంబరు: 94409 00885

❖ డ్రోన్లతో కొండ నలువైపులా నిఘా ఉంచనున్నారు. ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లో తెలిసేలా, అక్కడకు వెంటనే వెళ్లి రక్షణ చర్యలు చేపట్టేలా పోలీసులు సన్నద్ధమయ్యారు. ❖ కోటప్పకొండతో పాటు జిల్లాలోని శైవక్షేత్రాలైన అమరావతి, గుత్తికొండ బిలం, దైద బిలం, సత్రశాల, మన్నేపల్లి తండా, తదితర చోట్ల ప్రత్యేకంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సోపిరాలలో కలెక్టర్ దంపతుల పూజలు

మహాశివరాత్రిని పురస్కరించుకొని చినగంజాం మండలం సోపిరాల ఆలయంలోని స్వామి వారిని కలెక్టర్ వినోద్‌కుమార్, భూమిక దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో వారికి నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పచ్చదనం నిండుగా... పర్యావరణం మెండుగా...
శ్రీ త్రికోటేశ్వర ఫామ్ ల్యాండ్ వెంచర్ అభివృద్ధి

నరసరావుపేట: గాలి, నీరు, పరిసరాలు కాలుష్య రహితంగా ఉన్నప్పుడే మనిషి జీవన విధానం బాగుంటుందని, పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఆలోచనతోనే తాను ఫామ్ ల్యాండ్ వెంచర్లను అభివృద్ధి చేస్తున్నానని శ్రీ త్రికోటేశ్వర ఫాం ల్యాండ్ వెంచర్ అధినేత (కోటప్పకొండ) పంచుమర్తి భూపతిరావు అన్నారు. ఆయన మాటల్లోనే...

పంచుమర్తి భూపతిరావు
మేనేజింగ్ డైరెక్టర్

కోటప్పకొండ చుట్టూ ఎత్తైన కొండలు, స్వచ్ఛమైన గాలి తక్కువ లోతులో భూగర్భ జలాలు ఉన్నాయి.ఇక్కడ భూమి అన్ని రకాల పండ్ల తోటలకు అనుకూలంగా ఉంటుంది. అందుకే ఇక్కడ శ్రీ త్రికోటేశ్వర ఫాం ల్యాండ్ పేరుతో వెంచర్‌ను ప్రారంభించాం.

ఇందులో అవకాడో, మామిడి, జామ, సపోటా, నేరేడు, సీతాఫలం, కొబ్బరి, స్టార్ ఫ్రూట్ లాంటి పండ్ల మొక్కలు వేసి వాటి ద్వారా ఆదాయాన్ని సృష్టించటంతో పాటు పచ్చదనం పెంచే విధంగా ప్రయత్నిస్తున్నాం.

ఇక్కడ ప్లాట్ కొనుక్కున్న కస్టమర్ల కోసం ఆరు బెడ్ రూమ్‌లతో మంచి గెస్ట్ హౌస్, స్విమ్మింగ్ పూల్, చిల్డ్రన్స్ పార్క్, జిమ్, రెయిన్ డాన్స్, ఫంక్షన్ హాల్ లాంటి సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఇవి కోటప్పకొండకు అదనపు ఆకర్షణగా నిలుస్తాయి.ఇప్పటికే ఎంట్రన్స్ ఆర్చ్ ,కాంపౌండ్ వాల్,డ్రైనేజ్,రోడ్లు పూర్తి చేశాం. కుటుంబంతో ఒక రోజంతా ఎంజాయ్ చేసే విధంగా అభివృద్ధి చేస్తున్నాం.

కోటప్పకొండకు రోడ్డు రవాణా సౌకర్యాలు మెండుగా ఉన్నాయి. అనేక విద్యాసంస్థలు, ప్రైవేట్ కంపెనీలు ఉండటంతో ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుంది. భూముల విలువలు పెరుగుతున్నాయి. అందరికీ అందుబాటులో ఉండే విధంగా అతి తక్కువ ధరకు విక్రయిస్తున్నాం. కస్టమర్లు కోరుకున్న డిజైన్లలో అతి తక్కువ ధరకు సింగిల్, డబుల్ బెడ్ రూం గెస్ట్ హౌస్ లను నిర్మించి ఇస్తాము. నరసరావుపేటకు కేవలం పది నిముషాల్లో చేరుకోవచ్చు.

ఎక్కువ మంది వైద్యులు, మెడికల్ ఉద్యోగులు, వ్యాపారులు ఇక్కడ ప్లాట్ తీసుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

ఇక్కడ పెట్టుబడి పెట్టటం వల్ల భవిష్యత్తులో అధిక లాభాలు పొందవచ్చు. తెలివైన పెట్టుబడి మన జీవితాన్ని మలుపు తిప్పుతుంది. సెల్ : ౨౨౭౮౨౫ ౩౩౩౩౨

ADVERTISEMENT

ఆంక్షలు.. అవస్థలు

కీలక నిందితుల వైద్య పరీక్షల సమయంలో రోగులకు తప్పని ఇబ్బందులు

ఈనాడు, అమరావతి : గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో అత్యవసర విభాగం వద్ద ఆంక్షలు అవస్థలు సృష్టిస్తున్నాయి. గేట్లు మూసేసి.. తలుపులు వేసి.. పోలీసులు కట్టడి చేస్తుండడంతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. జీజీహెచ్‌లో వైద్య పరీక్షల కోసం నిందితులు, అరెస్టయిన రాజకీయ పార్టీల నేతలు, ఇతర ముఖ్యులను బందోబస్తు మధ్య తీసుకొచ్చిన ప్రతిసారీ ఇదే పరిస్థితి ఎదురవుతోంది.

అత్యవసర విభాగంలోకి వెళ్లే ద్వారం వద్ద పోలీసులు..

ఇదీ పరిస్థితి.. అత్యవసర విభాగంలోకి సదరు వ్యక్తులు వచ్చే వరకు శవాగారం ముందున్న ప్రధాన గేటు మూసేస్తున్నారు. అక్కడ అధిక సంఖ్యలో పోలీసులు మోహరించి.. రాకపోకలు కట్టడి చేస్తున్నారు. భవనంలోకి ప్రవేశించే ద్వారం వద్ద మరికొందరు ఆంక్షలు విధిస్తుండడంతో రోగులకు ఏం చేయాలో అర్థం కావడం లేదు. గంటల తరబడి ఇదే పరిస్థితి. కొంతమంది రైల్వేస్టేషన్ వరకు నడిచి వచ్చి అక్కడి నుంచి లోపలకు ప్రవేశించినా.. అత్యవసర విభాగంలోకి వెళ్లలేకపోతున్నారు. వార్డులో పోలీసుల హడావుడితో అక్కడ ఉన్న రోగులకూ ఇబ్బంది అవుతోంది. పోలీసులు తీసుకొచ్చిన నిందితులు, భద్రతపరంగానూ ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతోంది.

ఇలా చేయొచ్చు..

❖ సదరు వ్యక్తుల వైద్య పరీక్షలకు అత్యవసర విభాగంలోకి తీసుకురాకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాల్సి ఉంది. ❖ రూ.వంద కోట్లతో నిర్మించిన మాతాశిశు సంరక్షణ భవనం ఇటీవలే ప్రారంభమైంది. జీజీహెచ్‌లో ఉన్న ప్రసూతి, పీడియాట్రిక్ విభాగాలను కొత్త భవనంలోకి మారుస్తున్నారు. ఈ క్రమంలో జీజీహెచ్‌లో ఖాళీ అయిన గదులను వినియోగించవచ్చు. ❖ సూపరింటెండెంట్ కార్యాలయం సమీపంలో ఉన్న కొన్ని విభాగాలను ప్రసూతి వార్డుల గదుల్లోకి తరలించి.. అక్కడైనా ఏర్పాట్లు చేయొచ్చు. ❖ ప్రత్యేక సందర్భాల్లో శవాగారం సమీపంలోని ప్రధాన గేటు మూయకుండా. . రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న గేటు నుంచి తీసుకొస్తే అత్యవసర సేవలకు వచ్చే వారికి ఇబ్బంది ఉండదు. ❖ పోలీసులు సైతం ఆంక్షల పేరుతో రోగులను ఇబ్బంది పెట్టకుండా వ్యవహరించాలి. ❖ గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి. రమణ 'ఈనాడు'తో మాట్లాడుతూ.. రోగులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

'ఈ-కోర్ట్'తో న్యాయసేవలు

పిట్టలవానిపాలెం, కొల్లూరు, న్యూస్‌టుడే: సత్వరం న్యాయం పొందేందుకు న్యాయ సేవలను అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-కోర్ట్ యాప్‌నకు రూపకల్పన చేసింది. జిల్లా న్యాయస్థానాల్లో అందే సేవలన్నీ ఈ యాప్ ద్వారా పొందొచ్చు. కేసులు, వాయిదాలు, కోర్టు సెలవుల వివరాలు తెలుసుకోవచ్చు. ఇప్పటివరకు న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి మాత్రమే లభ్యమయ్యే సమాచారం అందరికీ లభిస్తుంది.

❖ సీఎస్ఆర్, ఎఫ్ఐఆర్ సంఖ్య ఆధారంగా కేసుల వివరాలు తెలుస్తాయి. ఏ న్యాయస్థానంలో ఏ న్యాయమూర్తి ఏ కేసుల విచారిస్తున్నారనేది 30 రోజుల వివరాలు కాజ్‌లిస్ట్‌లో అందుబాటులో ఉంటాయి. కేసు సంఖ్య, ఫైలింగ్ నంబరు, న్యాయవాది పేరు, కేసు, కక్షిదారుల వివరాలు, ఇతర సమాచారం, కేసు స్థితి తెలుసుకోవచ్చు. ఈ-పే ఆప్షన్ ద్వారా చలానాలు, ఈ-ఫైలింగ్, వర్చువల్ కోర్టు జడ్జిమెంట్ సెర్చ్ సేవలూ అందుబాటులో ఉన్నాయి.

❖ గూగుల్ ప్లేస్టోర్‌కు వెళ్లి 'ఈ కోర్ట్స్ సర్వీసెస్' యాప్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. యాప్ ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సేవలు, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయ సేవల కమిటీల నుంచి ఉచిత న్యాయ సేవలు పొందొచ్చు. కేసులకు సంబంధించి కావాల్సిన సాఫ్ట్ కాపీలనూ తీసుకోవచ్చు.

శ్రద్ధాంజలి

కీ॥శే॥ శ్రీమతి మందడి భాగ్యలక్ష్మి గారు
మరణం: 03-02-2026
శోకతప్త హృదయాలతో... కుటుంబ సభ్యులు
గమనిక: నిన్నటి సంచికలో కీ॥శే॥ శ్రీమతి మందడి భాగ్యలక్ష్మి గారి మరణం తేది. 03-02-2026 కి బదులుగా 13-08-2024 గా ప్రింట్ అవ్వడం జరిగింది. గమనించగలరు.

కశ్మీర్ లోయ, వైష్ణోదేవి ఆలయ యాత్రకు ప్రత్యేక రైళ్లు

విజయవాడ, న్యూస్‌టుడే: కశ్మీర్ లోయ అందాల వీక్షణతో పాటు వైష్ణోదేవి పుణ్యక్షేత్రాన్ని దర్శించాలనుకునే భక్తుల సౌకర్యార్థం ఏప్రిల్ 11వ తేదీన భారత్ గౌరవ్ రైలు పేరుతో ప్రత్యేక పర్యాటక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శనివారం తెలిపారు. ఈ ప్రత్యేక పర్యాటక రైలు పెనుకొండ, ధర్మవరం, అనంతపురం, గుత్తి, కర్నూలు, గద్వాల్, మహబూబ్‌నగర్, సికింద్రాబాద్ నుంచి నడుస్తుందని చెప్పారు. ఈ యాత్రలో కేంద్ర ప్రభుత్వం 33 శాతం రాయితీ కల్పిస్తోందన్నారు. టికెట్ల బుకింగ్ కోసం నేరుగా 93550 21516 నంబరకు ఫోన్ చేయవచ్చన్నారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడానికి www.tourtimes.in సంప్రదించవచ్చన్నారు. యాత్రలో భాగంగా ఆగ్రా, మధుర, శ్రీనగర్, అమృత్‌సర్, ఢిల్లీ తదితర ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. పదమూడు రోజుల ఈ యాత్రకు ఒక్కొక్కరికి టికెట్ ధర స్లీపర్‌లో రూ.42,400, థర్డ్ ఏసీలో రూ.54,000, సెకండ్ ఏసీలో రూ.61,000, ఫస్ట్ ఏసీలో రూ.68,200 ఉంటుందన్నారు. వైష్ణో దేవి యాత్రలో ఆగ్రా, మధుర, హరిద్వార్, రిషికేష్, కురుక్షేత్ర, వైష్ణోదేవి, అమృత్‌సర్, ఢిల్లీలను సందర్శించవచ్చని.. 13 రోజుల ఈ యాత్రకు స్లీపర్ తరగతిలో రూ.36,800, ఫస్ట్ ఏసీలో రూ.65,700, సెకండ్ ఏసీ లో రూ.54,300, థర్డ్ ఏసీలో రూ.48,700 ఉంటుందని తెలిపారు. సౌత్ స్టార్ రైల్ ప్రొడక్ట్ డైరెక్టర్ విఘ్నేష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఈ పర్యాటక రైలు 2,97,130 కి.మీ ప్రయాణించిందని ఈ రైల్లో అపరిమిత దక్షిణ భారత భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్యాకేజీలో వసతి, విడిది, రవాణా, ట్రావెల్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోనే అతిపెద్ద, అత్యంత అధునాతన డెర్మటాలజీ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభం...
నూతన ప్రారంభోత్సవం
10 YEARS OF TRUSTED EXCELLENCE
SKIN PERFECT
Dermatology | Dermato Surgery | Cosmetology
ఓల్డ్ క్లబ్ రోడ్డు, కొత్తపేట, గుంటూరు. ఫోన్స్: 94917 66999, 98485 49955
Institute of Dermatology, Aesthetics, Lasers & Hair Transplantation

శుభారంభం
ది.15-02-2026, ఆదివారం
ముఖ్యఅతిథి:
గౌ. శ్రీ డా. పెమ్మసాని చంద్రశేఖర్ గారు
కేంద్రమంత్రివర్యులు

GUESTS OF HONOUR
LAVU SRIKRISHNA DEVARAYALU GARU, Member of Parliament, Narasaraopet
ALAPATI RAJENDRA PRASAD GARU, MLC, Guntur
MOHAMMED NASEER AHMED GARU, MLA, Guntur East
GALLA MADHAVI GARU, MLA, Guntur West
KOVELAMUDI RAVINDRA GARU, Mayor, Guntur Municipal Corporation
PRATHIPATI PULLA RAO GARU, MLA, Chilakaluripet
DHULIPALLA NARENDRA KUMAR GARU, MLA, Ponnur
YARAPATHINENI SRINIVASA RAO GARU, MLA, Gurajala
NAKKA ANAND BABU GARU, MLA, Vemuru
BURLA RAMANJANEYULU GARU, MLA, Prathipadu
BHASHYAM PRAVEEN GARU, MLA, Pedakurapadu
VASANTHA VENKATA KRISHNA PRASAD GARU, MLA, Mylavaram
DR. M.UGRA NARASIMHA REDDY GARU, MLA, Kanigiri
DR. GOTTIPATI LAKSHMI GARU, T.D.P. Incharge, Prakasam Dist.
Dr. RAVI KUMAR P. VEMURU GARU, MD., Advisor to Govt. of Andhra Pradesh
DEGALA PRABHAKAR GARU, Chairman of the APIDC
KOMMAREDDY PATTABHI RAM GARU, Chairman, Swachh Andhra Corporation

డెర్మటాలజీ వైద్యరంగంలో గత 10 సంవత్సరాలుగా విశేష సేవలందిస్తూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలనే సదుద్దేశ్యంతో అంతర్జాతీయస్థాయి వైద్య సదుపాయాలను మా నూతన భవనంలో ప్రారంభిస్తున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.
డా.సింధూర మన్నె, MBBS, MD DVL
Fellow in Dermatosurgery & Cosmetology
చర్మవ్యాధులు I కాస్మటాలజీ నిపుణులు
Advanced Clinical Dermatology | Aesthetic & Cosmetic Dermatology | Advanced Hair Transplantation
State-of-the-Art Lasers | Fully Equipped Operation Theatre | International-Standard Infrastructure & Technology
NAVAYUGA ADS

(c) eenadu

శక పురుషునికి శత వ్యాస నీరాజనం పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు

బాపట్ల, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ కళాపీఠం ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు జీవిత చరిత్రపై బాపట్లకు చెందిన రచయిత చంద్ర ప్రసాద్ రచించిన శక పురుషునికి శత వ్యాస నీరాజనం పుస్తకాన్ని సీఎం చంద్రబాబు శనివారం అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. సీఎం మాట్లాడుతూ ఎన్టీఆర్ జీవిత విశేషాలు నేటి తరానికి తెలియజేసేలా ప్రత్యేక పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమని రచయిత ప్రసాద్‌ను అభినందించారు. ప్రసాద్ మాట్లాడుతూ పుస్తకం రాయడానికి మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్ ఎంతగానో ప్రోత్సహించారన్నారు. పుస్తకాన్ని ఆయనకు అంకితమిస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ కళాపీఠం ఛైర్మన్ బైపనేని సాయిపవన్‌కుమార్, కన్వీనర్ చంద్ర మాధవి, ఆర్గనైజింగ్ కన్వీనర్ చంద్ర శ్రీనివాసులు, సభ్యురాలు వింధ్య వాసిని, కొర్రపాటి చక్రధర్ ఇషాన్ పాల్గొన్నారు.

సోపిరాల శివాలయంలో ఏర్పాట్లు పరిశీలన

చినగంజాం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి తిరునాళ్ల నేపథ్యంలో సోపిరాల శివాలయాన్ని కలెక్టర్ వినోద్‌కుమార్ శనివారం సాయంత్రం సందర్శించారు. విద్యుత్తు ప్రభలు కట్టే ప్రాంతం, క్యూలైన్లను పరిశీలించారు. తొలుత శివాలయం, అయ్యప్పస్వామి ఆలయాల్లో కలెక్టర్ వినోద్‌కుమార్, డాక్టర్ భూమిక దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం తిరునాళ్ల నిర్వహణపై ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ టీఎస్ఆర్ ఆంజనేయులు, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, చీరాల డీఎస్పీ మొయిన్‌లకు సూచనలు ఇచ్చారు. భక్తులకు అసౌకర్యం లేకుండా విజయవంతానికి అందరూ సహకరించాలన్నారు. తిరునాళ్లకు ఎంత మంది వస్తారని, గతంలో తిరునాళ్ల రోజున ఏమైనా సమస్యలు ఉత్పన్నమయ్యాయని అడగ్గా ఏమీ లేవని డీఎస్పీ, ఆర్డీవో, ఛైర్మన్‌లు కలెక్టర్‌కు వివరించారు. సోపిరాల నుంచి కొత్తపాలెం శివాలయం ఎంత దూరం ఉంటుందని అడగ్గా సుమారు మూడు కిలో మీటర్లు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గుడికి వచ్చిన బాలికలు ఆశ, అమూల్యలతో మాట్లాడారు. బాగా చదువుకోవాలని వారితో చెప్పారు. ఆలయ కమిటీ పెద్దలు టి.సీతయ్య, హరినాథ్, తహసీల్దార్ ప్రభాకర్‌రావు, ఎంపీడీవో కె.ధనలక్ష్మి, ఇంకొల్లు సీఐ రమణయ్య, ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు. దీనికి ముందు కలెక్టర్ దంపతులను ఆలయ కమిటీ ఛైర్మన్ శాలువాలతో సత్కరించారు. పట్టు వస్త్రాలు అందజేశారు. అనంతరం ఆర్డీవో, డీఎస్పీలు కొత్తపాలెం శివాలయం వద్ద తిరునాళ్లను పరిశీలించారు. వారిని ఆలయ కమిటీ ప్రతినిధులు రామకృష్ణారెడ్డి, రమణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు శాలువాతో సత్కరించారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2020 మోడల్ ERTIGA VXI పెట్రోల్, 56000 KMs తిరిగి మంచి కండిషన్‌లో ఉన్నది. 8.70 lakhs. నో బ్రోకర్స్. సెల్: 99631 33466.

BUSINESS SERVICES

COURIERS

USA,UK,కెనడా,ఆస్ట్రేలియా,దుబాయ్, యూరప్ మొ.దేశాలకు పచ్చళ్ళు, స్వీట్స్, బట్టలు, డాక్యుమెంట్స్, మెడిసిన్స్ తక్కువ ధరకే పంపించబడును ★ICL ఇంటర్నేషనల్ కొరియర్ చంద్రమౌళీనగర్ 7వ లైన్ GNT. ✆ 77992 56644

BUSINESS OFFER

Wanted Investors in Guntur for India's Fastest Growing Education Institutions Contact: 9542513426.

E-SHOPPEE అనే ఈ-కామర్స్ ఆన్‌లైన్ సైట్‌కు మండలాల వారిగా స్టాక్‌పాయింట్స్ ఇవ్వబడును, రియల్ ఎస్టేట్ ఏజంట్‌లు, MLM లీడర్‌లకు ప్రాముఖ్యత కలదు 8297809234.

గుంటూరు సిటీలో 20సం|| వ్యాపార అనుభవమున్న హోల్‌సేల్ షాపునందు పెట్టుబడి పెట్టుటకు పార్టనర్ కావలెను. ✆ 77028 56599.

FOR SALE

బాపట్ల జిల్లా కర్లపాలెంలో రన్నింగ్‌లో వున్న ఐస్‌ప్లాంట్ సామాన్లు / KC3 కంప్రెషర్ / 60HP మోటార్ మొత్తంగాగాని, విడిగాగాని అమ్మబడును. సంప్ర|| 94408 37832.

SOLAR PRODUCTS

టాటా సోలార్‌తో మీ గృహాన్ని సూర్యరశ్మితో వెలుగు నింపుకోండి. విద్యుత్ బిల్లును ఆదా చేసుకోండి. సబ్సిడీ మరియు తక్కువ వడ్డీతో బ్యాంకు లోన్ కలదు. 8074910349.

BUILDING CONSTRUCTION

కోటి పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగలకొట్టి నేలమట్టం చేయబడును. పాతదర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. 9949760367.

మీ సొంత స్థలంలో మీకు నచ్చిన విధంగా, చ||అ|| ప్రకారం పూర్తి కాంట్రాక్ట్ పద్ధతిలో కన్‌స్ట్రక్షన్స్ చేయబడును. శిష్టా శ్రీనివాసులు, బిల్డర్. ✆ 93907 05477.

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ,శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఏలీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

EDUCATION

HOME TUITIONS

1 to 10th / Inter / Degree Studentsకు Maths Home Tution మీ ఇంటి వద్దనే చెప్పబడును. Ph 99518 29308.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు. గుంటూరు- మాధవి గ్రాండ్ లాడ్జి ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 1, 15 తేదీల్లో మందులు.

HOME NEEDS

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10సంవత్సరాల గ్యారంటీ ISOసంస్థ యూనివర్సల్ పెస్ట్‌కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆: 90305 09880, 7702127789.

PROFESSIONAL SERVICES

NUMEROLOGY

మీ పేరు మీకు నచ్చలేదా. మీకు నచ్చిన పేరు చట్టబద్ధంగా మార్చుకోవచ్చు. సంప్రదించండి శివరామకృష్ణ: ✆ 92483 66999.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, పెదకాకాని, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అమ్మాలన్నా / కొనాలన్నా సంప్ర. 73823 96677.

గుంటూరుసిటీ MG ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేస్-1, ఫేస్-2, ఫేస్-3 & జనచైతన్య ప్లాట్స్, గోరంట్ల, లాం నందు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా కొనాలన్నా 8978056257.

శ్రీ సాయి రియల్‌ఎస్టేట్ & కన్సల్టెన్సీ. గుంటూరు రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు, బిల్డింగ్స్ కొన|| అమ్మ|| & లోన్స్‌కు సంప్ర|| చంద్రమౌళీనగర్, 7/2 ఎన్టీఆర్ స్టేడియం, మెయిన్‌గేటు ఎదురురోడ్డు, 9849038672, 8186946260.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

మధ్యతరగతి వారికి కూడా మహత్తర అవకాశం ఎర్రచందనం పామ్‌ల్యాండ్స్‌తో శ్రీమంతులుకండి. దీనికి అనువైన నేలలు ప్రకాశం జిల్లాలో వున్నందున, మన గుంటూరు కంపెనీ అక్కడే అద్భుతంగా డెవలప్ చేస్తుంది. ఇప్పటికే కొన్ని వేలమంది ఈ పామ్‌ల్యాండ్స్ కొనియున్నారు. మీరు కూడా ఆలోచించండి. 9908822077.

గుంటూరు - భ్రమరాంబకాలనీ పెదకాకాని, వెనిగండ్ల, G.P.R. పెదకాకాని ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా - 93466 47202, Retd టీచర్.

సంపత్‌నగర్ కొబ్బరితోటల్లో E/F 210 గ. 2స్థలాలు&అయ్యప్పస్వామిగుడిరోడ్డు 230 గ. 3స్టేర్ బిల్డింగ్ అమ్మబడును. సెల్ 99859 33649, 99496 46419.

బెల్లంకొండ మండలంలో (9ఎకరాలు + 3 ఎకరాలు) ఎకరం పొలం 7-8 లక్షలకు, అమరావతిలో ఇళ్ళు అమ్మకమునకు కలవు. సంప్ర. 91775 46316.

FLAT FOR SALE

AMARAVATHI ROAD

EAST / WEST - 2BHK - 1210 sft @ Nakshath Enclave @ Himani Nagar, Amaravathi Road, Guntur. No Brokers. Cont: 88853 69999.

లాం సెంటర్, జొన్నలగడ్డ అడ్డరోడ్డు, అమరావతి రాజధానికి వెళ్ళే రోడ్డుకి అతి దగ్గరలో నెలకి ఫిక్స్‌గా 15,000/- అద్దె, 5 నెలలు అడ్వాన్స్, 5 సంవత్సరాలు అగ్రిమెంట్ గల 1265 S.Ft., 2 BHK అపార్ట్‌మెంట్ ప్లాట్లు అమ్మకానికి కలవు. 9553155743,

BRODIPET

గుంటూరు, 6/18 బ్రాడీపేట, భవ్య ఓరియన్ అపార్ట్‌మెంట్ నార్త్‌ఫేస్ 100% వాస్తు. ప్రతిఫ్లోర్ 2000sft ఫుల్లీ ఫర్నీచర్డ్ 1st&5th ఫ్లోర్స్ అమ్మబడును. ✆9396272999, 9248713999.

NALLAPADU ROAD

నల్లపాడు రోడ్డులోని సీతారామ టౌన్‌షిప్‌లో తూర్పుముఖంగా కొన్ని లగ్జరీప్లాట్‌లు అమ్మకానికి ఉన్నాయి. 7893817275, 9849115045 నంబర్లలో సంప్రదించండి.

INNER RING ROAD

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు, రైల్వేట్రాక్‌వద్ద, దివ్యశ్రీ అపార్ట్‌మెంట్ 1B/R, 640 sft, W/F, కారుపార్కింగ్ ప్లాట్ అమ్మకం. ✆ 8121231470, 7981931422.

SATTENAPALLI

సత్తెనపల్లి, రఘురామనగర్‌లో శ్రీ కాశీబాబా రెసిడెన్సీలో 2BHK-4 ఫ్లాట్స్ అమ్మకము. 1277sft E/F & W/F & 1087sft - 2 N/F ✆94405 22721.

TADEPALLI

తాడేపల్లి/AIIMS దగ్గర్లో APCRDAఅప్రూవ్ గృహప్రవేశానికి సిద్ధంగా తూర్పుఫేస్, 5th ఫ్లోర్, న్యూ 3BHK ప్లాట్ (1615 S.Ft) సీలింగ్, కబోర్డ్స్, లిఫ్ట్, ROప్లాంట్, బ్యాంక్‌లోన్ సౌకర్యంతో అమ్మబడును. Tejas Residency. ✆87901 84566

VIDYANAGAR

విష్ణునగర్ 3వలైను శ్రీశ్రీనివాసం 3 B/R 2300 sft. శ్రీహరివాసం E-1250 W-1225ఫుల్ ఫినిష్ రెడీటు ఆక్యుపై 97041 39333, 9855 700115

GENERAL

2BHK Flat for Sale W/F SaiSneha Residency Flat No: 404, 14th Line, A.T. Agraharam, Guntur. Contact: ✆ 98667 34479

గుంటూరు, దేవాపురం 4 లైన్, లక్ష్మీ నిలయం, 2 B/R, 1070 S.Ft., ఈస్ట్ ఫేస్, 42 చ||గ|| (కబోర్డ్స్/ వాల్‌కేర్/ కార్ పార్కింగ్) ప్లాట్ అమ్మకం. 9032423377.

గుంటూరు, గుజ్జనగుండ్ల సెంటర్, పలకలూరు రోడ్డుకి ఆనుకొని 2 BHK Flats రెడి టు ఆక్యుపై అమ్మకం. ✆: 9154261480 & 9000054902.

నెహ్రూనగర్ 1st లైను మహాలక్ష్మమ్మ గుడి ప్రక్కన, యర్రంశెట్టి డైమండ్ హోమ్స్ 3BHK, 2140sft గల ఫుల్ ఫర్నీష్డ్ ఫ్లాట్స్ అమ్మకం కలవు. ✆ 9652927952.

అంకిరెడ్డిపాలెంలోని పల్లవి సదా టవర్స్ అపార్ట్‌మెంట్‌లో 2BHK ఫ్లాట్ అమ్మబడును. డైరెక్టు పార్టీ. సంప్ర|| బ్రోకర్స్ ఫోన్ 98858 81430.

గుంటూరు నవభారత్‌నగర్ 4వలైన్, అపార్ట్‌మెంట్ నందు 4BHK, 3150sft నార్త్‌ఫేస్, కారు పార్కింగ్ గల ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 9848110230.

గుంటూరు ఆటోనగర్ ASR కన్వెన్షన్ వెనుక (ప్రైమ్‌ఏరియా) వికాస్ గ్రీన్‌వేలీనందు 3BHK (తూర్పు ఫేస్, 1795 sft, మొదటి ఫ్లోర్) ఫ్లాట్ అన్నివసతులతో అమ్మకమునకు కలదు. గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నది. 9966612326.

గుంటూరులోని విద్యానగర్ 1 లైనులోని నిర్మలనివాస్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌నెం: 302, 1200 చ||అ|| గల పడమర ఫేస్ ఫ్లాట్ అమ్మకం. Ph: 8374550999.

2bhk(1130 sft) నక్షత్ర అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.501 అమ్మకం. 6వలైన్ కాపర్టీనగర్ షాప్ ఎంప్లాయిస్ కాలనీ దగ్గర, గుంటూరు. సెల్ 98492 77609.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరుసిటీ లిమిట్స్ నుండి కేవలం 5 Kms దూరంలో, రాజధాని అమరావతి రహదారికి దగ్గరలో లామ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర 25ఎకరాలలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ లోటస్ ఇన్‌ఫ్రావారి Luxurio. 105 ప్రీమియం 4 BHK విల్లాలు,4 వైవిధ్యభరితమైన పార్కులు, క్లబ్‌హౌస్, గ్రాండ్‌ఎంట్రన్స్ ఆర్చ్ 40అ|| CC రోడ్స్ కాంపౌండ్ వాల్ సోలార్ ఫెన్సింగ్‌తో, CC TV CRDA & Rera అప్రూవ్ వెంచర్, బ్యాంక్ లోన్ కలదు. 9866833383, 8142223456.

గుంటూరు సిటీ, గోరంట్ల కొత్తగా నిర్మించిన ఇండిపెండెంట్ గృహము 215 చ.గ. సిద్ధముగా ఉన్నది. వాటర్, బ్యాంక్‌లోన్, 2 కార్ల పార్కింగ్. ✆ 9849510021

గుంటూరు అమరావతిరోడ్, ద్వారకా నగర్ 6వలైన్, 200 చ||గ|| G+2, ఒక్కొక్క ఫ్లోర్ 1600 చ||అ|| GF-1B/R, 1st & 2ndఫ్లోర్ విశాలమైన 2B/R, లిఫ్ట్, సోలార్, కారు పార్కింగ్ గల హౌస్ అమ్మకం. 9441423239.

AUTO NAGAR

గుంటూరు సంగడిగుంట, గురవయ్య పత్తిమిల్లు అపోజిట్ రోడ్లో పడమర ఫేస్ ఖాళీ స్థలం (60x64.4) 431 చ.గ. అమ్మకం. సంప్ర|| 90594 66285.

CHUTTUGUNTA

A.T.అగ్రహారం 17వలైన్ ఎదురు, శాంతినగర్ 1వలైన్ లారీఆఫీస్, సాయిగారి ఇల్లు శ్రీ పోలేరమ్మగుడి ప్రక్కలైన్, చుట్టుగుంట 153గజాలు దక్షిణం ఫేసింగ్ 28x50 REG ఇల్లు 2 స్టేర్లు, గ్రౌండ్ ఫ్లోర్ 2BHK ఇల్లు పైన 2 పోర్షన్లు 26 వేలు అద్దె వచ్చును. ✆ 9440715707, 8523822212.

DONKA ROAD

గుంటూరు, డొంక రోడ్డు, ఓంకారం గుడి ప్రక్కన, 230 చ||గ|| నెలకు 50,000/- అద్దెలు వచ్చే కమర్షియల్ బిల్డింగ్ (G+1 మెయిన్ రోడ్ ఫేస్) అమ్మబడును. గోడౌన్‌లకు అద్దెకు ఇవ్వబడును. 83743 09436.

KOTHAPETA

కొత్తపేట కుర్గర్ హాస్పిటల్ రోడ్డు లీలా కార్తికేయ హాస్పిటల్ ఎదురు 180 చ.గ. నార్త్‌ఈస్ట్ ఫేస్ పాత ఇల్లు అమ్మకం. ✆ 92811 82204.

PATTABHIPURAM

గుంటూరు పట్టాభిపురం ఆర్మీ ECHS హాస్పిటల్ ఎదురు ఇండిపెండెంట్ 208 చ.గ. సౌత్‌ఫేస్ ఇల్లు అమ్మకమునకు కలదు. 95738 93789.

YETUKURU ROAD

గుంటూరు, సంగడిగుంట, లాంచెస్టర్‌రోడ్డు 160 చ||గ|| నార్త్ వెస్ట్ కార్నర్, గ్రౌండ్ 2 పోర్షన్స్, 1st & 2nd ఫస్ట్ డూప్లెక్స్ ఇల్లు అమ్మకానికి కలదు. 9866026326.

GENERAL

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్థుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. ✆ 9177644898, 7093321399.

గుంటూరు, చుట్టుగుంట VIP రోడ్ చివర, భవానిపురంలో 120 చ||గ|| వెస్ట్ ఫేస్ ఇండివిడ్యువల్ హౌస్ రెడీ టు ఆక్యుపై. 67 ల|| 9848331042.

బిల్డింగ్ అమ్మకము
9BHK
3 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకానికి ఉన్నది
(ప్రతీ ఫ్లోర్ ఒక 3BHK కలదు)
కంకిపాడు దగ్గరలో
విజయవాడ - బందరు హైవేకి 1 కి.మీ. దూరంలో కంకిపాడు నుండి ఎయిర్‌పోర్టుకు వెళ్ళేరోడ్డులో
ధర: కోటి 80 లక్షలు
3 ఫ్లోర్స్‌కు కబోర్డ్స్ & ఇంటీరియర్ మీకు నచ్చిన విధముగా చేసి ఇవ్వబడును
906 3456 379
984 9247 554

గుంటూరులో ఇల్లు, స్థలాలు, పొలాలు అమ్మాలన్నా, కొనాలన్నా (30 సం||ల అనుభవం) పాల బూత్ మస్తాన్‌వలి కారుమూరి హాస్పిటల్ ఎదురు కొత్తపేట. ✆ 98666 68822.

గుంటూరు సిటీ, కొత్తపేట, విజయటాకీస్ వెనుకవైపు సందులో 107 గజాలు స్థలము, 3 అంతస్తుల భవనము అమ్మబడును. ✆ 9849302422.

పెదపలకలూరులో విజ్ఞాన్ కాలేజి దగ్గర వెంకటరామనగర్‌లో 93 చ.గ. E/F, ప్లాన్, బోర్, 30అ.ల రోడ్డు G+1 ఇల్లు అమ్మకం. 8500515344, 9676705681.

పాతగుంటూరులో నాలుగు స్టేర్ల బిల్డింగ్ అమ్మబడును. నెలకు 60 వేలు అద్దె వచ్చును. డైరెక్టు పార్టీ సంప్ర|| నో బ్రోకర్స్ సెల్ 78933 54446.

పెదపలకలూరు రోడ్, కళ్యాణ్ నగర్ 73 గ|| తూర్పు ఫేస్ హాస్టల్ / గెస్ట్ రూమ్స్‌కి అనువైన, 5B/R, డూప్లెక్స్ ఇల్లు అద్దెకు/ అమ్మకం. 93487 71888.

LAND FOR SALE

SATTENAPALLI

సత్తెనపల్లి-నర్సరావుపేట రోడ్లో ముప్పాళ్ళ, ఇసప్పాలెం మధ్య పొలాలు & స్థలాలు అమ్మదలచినవారు సంప్రదించండి. 7660808789, 6300603787.

GENERAL

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేస్-1, భాష్యం సుధక్యాంపస్ వెనుక 3500చ||గ|| ఉత్తర ఈశాన్యం 33 అ||రోడ్డు, ప|| 30 అ||రోడ్డు గలదు. గజం 32K స్థలం అమ్మకం. ✆:7995759911.

కంకటపాలెం మెయిన్ రోడ్ సైడ్ బాపట్ల, బిపిసిఎల్ పెట్రోల్ పంప్ దగ్గర 55 సెంట్లు, 35 సెంట్లు, భూమి అమ్మకానికి ఫోన్ నంబర్: 9553322091, 9553322081

పేరేచర్ల అమీనాబాద్ గ్రామం, కొండవీడు రోడ్డు, మంచినీటి బోరు, ఫెన్సింగ్‌తో 2 ఎకరాలు అమ్మకం. 60ల" రోడ్డు (ప్రకృతి వనం దగ్గర). ✆ 73309 16499.

PLOT FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు, అమరావతిరోడ్, కొండయ్యకాలనీ 2వ లైన్, 60 గ|| రేకుల ఇల్లు & లాం, చలపతి కాలేజ్ దగ్గర స్థలం&హైవే సాక్షి ఆఫీస్ పక్కన(పల్లవి సుధా)లో 1 B/R ఫ్లాట్ అమ్మకం. 9885931852, 7207348886.

MANGALAGIRI

అమ్మకానికి ప్లాట్లు- మారుతీ నగర్, నవలూరు, మంగళగిరి. 432 చ.గ.లు. క్లియర్ టైటిల్. సంప్రదించండి: 9963889783, 7032806709.

మంగళగిరి NH-16కి DGP ఆఫీసుకి, AIMSకి మరియు ఫ్యూచర్ సిటీలో open plots అమ్మకమునకు కలవు. సంప్ర ✆ 99852 39383.

INNER RING ROAD

ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేస్-1 అతిదగ్గరలో సాయినాథ్ కాలనీ 2వలైన్ నార్త్‌ఫేస్ 30" రోడ్డు గల 277చ.గ. ఖాళీస్థలము కలదు. చ.గ. 54,000. ✆ 9849351256.

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేస్-2లో గాయత్రీనగర్‌లో పడమరఫేస్ కలిగిన 360 గజాల స్థలం అమ్మబడును. డైరెక్టు నెంబరు: 63058 74799.

TENALI

తెనాలి - అమరావతి (UDA) ప్లాట్స్ నందు 192.50 చ.గ. నార్త్ వెస్ట్ కార్నర్ ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 94918 39989.

GENERAL

500/800 sq.yds, main road/NH facing, four side road, CRDA approved, near to Westbypass, Mayuri techpark, Chinakakani. Contact: 9014458976.

CRDA approved East gated plot sale Vertex Capital namburu, Amaravati 28000/-yard 8978282072 Watsup owner.

తెనాలి, బుర్రిపాలెం రోడ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా, చ.గ 180, రూ. 17000, 9491626027 సంప్రదించండి.

స్పెషల్ ఆఫర్ GNT- VJA రోడ్డు Nh-16 కి దగ్గరగా నంబూరులో CRDA LP No. 129/25 ప్లాట్స్‌కలవు. బ్యాంక్ లోన్& స్పాట్ రిజిస్ట్రేషన్. 8686562888.

గుంటూరు శ్యామలానగర్ 11వ లైనులో 204 చ||గ|| ప్లాటు (ఉత్తరం ఫేసింగ్) అమ్మకమునకు కలదు. కావలసిన వారు సంప్రదించగలరు. ✆ 98401 52955.

గుంటూరు సిటి 1500 చ||గ|| E/F ప్లాట్ సేల్. గోరంట్ల, ఆదిత్రి యెల్లోరా ప్రక్కన, శిల్పారామం, అమరావతి రోడ్డుకు 1km, గ. Rs.16000. ✆87908 94569.

గుంటూరులో వెంచర్, RTO ఆఫీస్ నుండి 6 కి.మీ., 40 అ||రోడ్ ఆనుకొని దామరపల్లిలో తారు రోడ్డు, డ్రైనేజ్, ప్రహరీ. చ||గ|| రూ. 11000/-. స్పా.ర. 8317528192.

216 చ||గ|| (కొ|| వెడల్పు 36 X లోతు 54) తూర్పు ఫేస్ స్థలము శ్యామలానగర్ 14వ లైన్ నందు అమ్మకానికి కలదు. 98489 95914.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Main showroom space mezzanine floor 6500 sft with rent in upcoming biggest mall for sale. Call: 9573454266

SHOP FOR SALE

GENERAL

243 sq.ft shop in upcoming biggest mall in guntur for sale with immediate 25000/- Rent. Call: 9573454266

LEASE

GENERAL

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ||గ||లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం|| 9848531544. bit.ly/4rMldEv

గుంటూరు విజయవాడ National హైవే పక్కన సర్వీస్ రోడ్‌లో కాకాని గుడి దగ్గర ఎండోమెంట్స్ office పక్కన అర ఎకరం కార్ showrooms మరియు కంపెనీ గోడౌన్ కొరకు కలదు కాంటాక్ట్ నెంబర్: 9849827022

PROPERTY FOR SALE

GENERAL

Site with House is for sale 229.8/9 Sq Yds west facing site at D.No 5-16-1 Brodipet 2/15, Guntur. Site size: 28X73 Ft. Ph No:70935 06668.

గుంటూరు, అరండల్‌పేట 17 వ లైన్, మెయిన్ రోడ్ దగ్గర, GF, FF & SHOP 166.66 చ|| గ|| (25 60) నార్త్ ఫేసింగ్ ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం. ✆ 9948430214, 9704848587

AGRICULTURE LANDS

GENERAL

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

TO LET

Office Premises is available in Sailok Complex 1st Floor at 6/1 Arundelpet, Guntur with fecilities of Ac, Lift & Both Room, Contact, Cell: 92484 94407.

గుంటూరు-నల్లచెరువు బొమ్మల సెంటర్ దగ్గర, 8000అడుగుల గోడౌన్ మొత్తంగా కాని విడివిడిగా కాని అద్దెకు కలదు. Ph: 9866315903, 9866315913.

గుంటూరు నగరంపాలెం - 1వ లైను మూడు బొమ్మల సెంటర్ ఎదురు సందులో 2BHK ఇళ్ళు అద్దెకు కలదు. @ 63019 63337, 77020 65426.

IJM రెయిన్‌ట్రీపార్క్‌లో 5B/R లగ్జరీ ట్రిప్లెక్స్ విల్లా అద్దెకు. విశాలమైన లేఔట్, ప్రైవేట్ టెర్రస్ 24x7 భద్రత, NH5,నంబూరుVJA-GNT హైవే. 77024 75525

గుంటూరు అరండల్‌పేట 15/2-3లో ఫస్ట్‌ఫ్లోర్‌లో 3 పెద్దగదులు, 1చిన్నగది, కిచెన్ అటాచ్డ్ బాత్‌రూమ్, ఫ్యామిలీస్ /ఆఫీసులకు అద్దెకు కలదు. సంప్ర|| 98852 22462.

పాతపట్టాభిపురం 1వ లైనులోఉన్న కుందన అపార్ట్‌మెంట్స్ 2BHK అపార్ట్‌మెంట్ No: 402 అద్దెకు ఇవ్వబడును. AC, లిఫ్ట్, జనరేటర్, సం|| 9248494407.

COMMERCIAL

GNT Brodipet 4/18 Sri Guru Raghavendra Complex 2 Floors Commercial Space Rent with lift facility each floor 1350Sft. Ideal for coaching center,Hospitals,Office Space, banks. 9884584181.

GNT Gujjanagundla Opp: Current Office 1500S.Ft. full Furnished IT-Office with Cubicles for RENT / LEASE for Offices, 8309314773.

గుంటూరు అరండల్‌పేట 10వలైన్ స్వగృహ ఫుడ్స్ ప్రక్కన 1st ఫ్లోర్ 1400 sft ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 96665 57718, 79894 29984.

కొత్తపేట, యడవల్లి వారి వీధి, డాక్టర్స్ ప్లాజా దగ్గర, G+3 కొత్తబిల్డింగ్ అద్దెకు / లీజు ప్రాతిపదికన ఇవ్వబడును. ఒక్కొక్క ఫ్లోర్ 2076 చ.అ. ఫోన్: 98491 27290.

సత్తెనపల్లిటౌన్ SBIమెయిన్ బ్రాంచ్ ప్రక్కన కొండారెడ్డి హాస్పిటల్ ఎదురు G+3 కొత్తబిల్డింగ్ బ్యాంకులకు, హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు అద్దెకుకలదు. ✆99490 69611.

గుంటూరు - అమరావతి మెయిన్‌రోడ్‌లో మోతడక గ్రామంలో రోడ్డుకు ప్రక్కన 18 సెంట్లలో ఉన్న బిల్డింగ్ కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు. ✆ 94928 11622.

GNT - అరండల్‌పేట 6/1లో సాయి లోక్ కాంప్లెక్స్ 4th ఫ్లోర్, 300 చ||అ|| విస్తీర్ణం కలిగిన గది ఆఫీసులకు అద్దెకు కలదు. Ph: 63050 71050.

గుంటూరు, అమరావతి రోడ్ నగరాలు 1లైను, బిల్డింగ్ 2100 Sft, 2 హాల్స్, 4 రూమ్స్, కార్ పార్కింగ్‌తో బ్యాంక్, హాస్పిటల్స్ అద్దెకు. 92464 86559.

ATTENTION BANKERS !!
Commercial Building G+3 Floors 1500 sq ft each at a Prime Location is available for Rent to
Nationalised Banks, Co-operative Banks, Financial Institutions, Insurance Companies only.
3/3, Ashok Nagar, Lakshmipuram, Guntur.
9948873748, 9397085958.

WANTED

400 to 600S.ft గల గ్రౌండ్‌ఫ్లోర్ షాపు, లక్ష్మీపురం మెయిన్‌రోడ్డు, క్రాస్ రోడ్స్, బృందావన్ గార్డెన్స్ Main రోడ్డుపై అద్దెకు కావలెను.సంప్ర ✆9533430709

JOBS

MR Constructions Pvt. Ltd., Guntur Required Marketing Executives, either Freshers or Experienced to Field / Marketing Work. Education: Any qualifications, Salary + TA & DA + Incentives. Two Wheeler preferred. Attend to Interviews From 15th to 22nd February. Call on 92475 63500.

Wanted Accountant Q: Graduate / CA or CMA Inter with experience of Accounts in Tally and Having MS Excel, word knowledge to work at Coldstorage &Chillies business at Guntur. ✆:9394152990.

Mirchi Godown Supervisor. Must have Mirchi related Experience & Bike. Call: 9032431999.

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

Reputed Putty Manufacturing Industry, Near Naidupet, Tirupati Dt. Requires 1.Chemist 3Numbers (B.Sc. or M.Sc.) 2.Mechanical Fitters 2Members, 3.Supervisor 8Members, Any Degree, Min. Computer Knowledge and Comm. Skills, 4.Plant Head 10-15 Yrs. Experience in Cement&Grinding Putty, 5.Forklift Driver -1 Number, 6. Mechanical Stores Incharge 1Number. Exp.3 to 5 Years, 7. Mechanical Engineer 1Number. Exp- 3 to 5 Years ✆ 91107 86113, 98660 13723. Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

Lakshmi Spares Corporation Vijayawada. Authorised Dealer for Atlas Copco Air Compressors. Wanted: Service Engineers, Qul: B.Tech / Diploma, Location: Krishna, Guntur & Prakasam Districts. Note:Complete Field Work. Please send your Resumes to Mail Id: hr.lakshmispares@gmail.com ✆ 9032574443

Wanted Marketing Executive for Alpha Blue Technologies (Manufacturer of LED Lights). Qua: any Degree (Fresher), Job Loc: Guntur, Vijayawada. ✆ 97030 75554.

TATA Group Company: Opportunity Full Time / Part Time, Age: 40, Q:10th, Monthly Income 50K, for details Contact: 99635 59507.

Wanted Computer Operator Nagarjuna Academy for CA Brodipet 6/2 Guntur. Contact: 74164 20952.

Wanted Hostel Wardens (Male/ Female) & Floor Incharge in SIMS Group of Institutions Hostels, Qualification - Degree. Contact No. 9701666645 & 6304777593.

గుంటూరు, నర్సరావుపేట, తెనాలి, ప్రత్తిపాడు సోలార్ ప్రాజెక్ట్స్ నందు పనిచేయుటకు టెలికాలర్స్(F), ఫీల్డ్‌స్టాఫ్, సోలార్ టెక్నీషియన్స్ కావలెను. ✆ 79977 04999, 99124 21539.

నిడమర్రు, మంగళగిరిటౌన్ ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు సీనియర్ మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. మంత్లీ మెయింటైన్స్ & కమీషన్. ✆ 99899 99057.

నరసరావుపేటలో ఒక వ్యక్తికి వంటమనిషి కావలెను. 45 సం||లోపు, వైశ్యులు, బ్రాహ్మణులు స్త్రీలు మాత్రమే కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ✆: 98486 34409.

గుంటూరు టౌన్‌లో కోడిగ్రుడ్ల షాపు నందు క్యాషియర్, కోళ్ళఫారం నందు ఎలక్ట్రీషియన్, వ్యాన్ డ్రైవర్, సూపర్‌వైజర్స్ కావలెను. నెం: 38, NTR స్టేడియం, బృందావన్ గార్డెన్స్, గుంటూరు-7. సం: 9346227777.

గుంటూరు సిరి స్వీట్స్ షాపు నందు ఆటో నడుపుటకు డ్రైవర్లు కావలెను. జీతం: 15000 - 20000. Ph. No. 9347166699.

గుంటూరు సిరి స్వీట్స్ షాపు నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ / బాయ్స్ కావలెను. Q: 10th P/F, జీతం: 10K - 20K అర్హతను బట్టి. ✆ 93471 66699.

గుంటూరు పరిధిలోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలో పనిచేయుటకు 10th / Inter చదివిన ఫుల్ టైం లేడీ వార్డెన్ కావలెను. & Degree చదివిన DTP cum Cleark (Male) కావలెను. ✆93944 47117, 92477 45046.

మంగళగిరిలో ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు నర్సులు, OT టెక్నీషియన్లు, ఆయాలు, ICU స్టాఫ్, రిసెప్షనిస్టు కావలెను. ✆ 94418 38083.

అకౌంటెంట్ (M/F) కావలెను. తెనాలిలోని ప్రముఖ జ్యూయలరీ షాపు కొరకు Tallyలో అనుభవం ఉన్నవారు మాత్రమే సంప్ర|| ✆ 98665 57722.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్(50), టెలికాలర్స్ (10), DDOలు (10) కావలెను. ✆ 78010 32689.

ప్రముఖ L.G. సర్వీస్ సెంటర్, ఏ.టి.అగ్రహారం నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ & టెలికాలర్స్ కావలెను. ✆ 97013 63586, 93812 32909.

అశోక్ లేలాండ్ వెహికల్స్ కోసం 3 డ్రైవర్లు కావలెను. 3 సం|| అనుభవం ఉండాలి. వివరాలకు సంప్ర: 74166 89935.

ప్రముఖ కంపెనీకి తెనాలి, బాపట్ల, చీరాల, ప్రత్తిపాడు, తాడికొండ, మంగళగిరి, సత్తెనపల్లి, పెదకూరపాడు, మాచర్ల, చిలకలూరిపేట, గురజాల మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం, ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. సం|| 79970 18666.

ప్రముఖ సోలార్ కంపెనీ ఆఫీసు నందు పని చేయుటకు టెలికాలర్, కంప్యూటర్ ఆపరేటర్ (లేడీస్) కావలెను. సంప్ర|| 79970 18666.

ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ / MKTG Exe. కావలెను. సంప్ర|| శ్రీవర్ధినీ విద్యాసంస్థలు, 2/6 బ్రాడీపేట, Gnt. ✆94402 14612.

గుంటూరు లక్ష్మీపురంలోని ప్రముఖ దంత వైద్యశాలలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్లీనింగ్‌స్టాఫ్. జీతం: 12 నుంచి 15000, వయస్సు: 30 సం||లోపు. గుంటూరు టూ టౌన్‌వారు కావలెను. 85008 08778.

Marvin Lifts Pvt.Ltdలో పనిచేయుటకు హెల్పర్స్ Q: ITI, జీ:15K to 20K. అకౌంటెంట్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ Q: డిగ్రీ. జీ: 22K to25K కావలెను. ✆ 98859 14999

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K to 20K. ✆96404 00073, 98485 71888.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్స్ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలీ కాలర్స్, PRO's మరియు అనుభవం కలిగిన మార్కెటింగ్ సిబ్బంది వెంటనే కావలెను. 9347309332.

గుంటూరులోని ప్రముఖ సంస్థ వారికి అకౌంటెంట్స్-2, మార్కెటింగ్ (M/F) లీడర్స్-50 కావలెను. హౌస్ వైఫ్స్, ఫ్రెషర్స్‌కి ప్రాధాన్యత. సంప్ర: 89776 24599.

సీసీటీవీ కెమెరా ఫిట్టింగ్‌కి ఫ్రెషర్స్ కావలెను (ఫీల్డ్ వర్క్) శాలరీ 15000/ & etc- ఆఫీస్ (గుంటూరు & హైదరాబాద్). ✆ 9731722666, 9731567105

గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో బ్యాంకు వేల్యూర్ ఆఫీసునందు వర్క్‌చేయుటకు DCE / ITI, Civil (M) అభ్యర్థులు కావలెను. C:9505799599.

గుంటూరు పెదకాకాని NH16 సర్వీసురోడ్‌లో పద్మావతి మోటార్‌హబ్ LLP నందు పనిచేయుటకు సర్వీస్ అడ్వైజర్, టెక్నికల్ అడ్వైజర్, సర్వీస్ ఎగ్జిక్యూటివ్స్, స్పేర్‌పార్ట్స్ ఇన్‌ఛార్జి, HR/Admin, సీనియర్ టెక్నీషియన్స్, టెక్నీషియన్స్, అసిస్టెంట్స్, టెక్నీషియన్స్, బ్రేక్‌డౌన్ ఎగ్జిక్యూటివ్స్, ఎలక్ట్రీషియన్స్, స్పేర్‌పార్ట్ ప్యాకింగ్, సెక్యూరిటీస్ కావలెను. సంప్ర|| 94418 83418, 82976 99786.

గుంటూరులోని ప్రముఖ Elite Infra రియల్‌ఎస్టేట్ సంస్థ నందు ప్లాట్స్ మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ, సొంత టూ వీలర్ కలిగి ఉండాలి. జీతం: రూ.25000/-, ఇన్సెంటివ్స్. ✆ 77997 52299, 98490 75371.

GNT శంకర్ కంటి ఆస్పత్రి దగ్గర సైట్‌లో (జీతం: 14K) & మంగళగిరి దగ్గర కన్‌స్ట్రక్షన్ సైట్‌లో సెక్యూర్టీగార్డ్స్ కావలెను. 12 గం|| డ్యూటీ, రూం+భోజనం ఫ్రీ. ✆ 93911 11702.

గుంటూరు కృష్ణమహల్ థియేటర్ ఎదురు శుభంరెసిడెన్సీలాడ్జిలో పనిచేయుటకు రిసెప్షన్ మేనేజర్‌గా లోకల్‌వారు మాత్రమే కావలెను. జీతం:13000 సం.7794946666.

గుంటూరు సిటీలోని ఆఫీసులో పనిచేయుటకు ఆర్యవైశ్య యువకుడు కావలెను. లోకల్స్ మాత్రమే. వ:18-30 సం.ల లోపు, జీతం: 10-15 వేలు. సంప్ర|| 93900 61290.

ZIPTY APP నందు పనిచేయుటకు బ్రాండ్ ప్రమోటర్స్, మార్కెటింగ్, ఎగ్జిక్యూటివ్స్, హౌస్ కీపింగ్ స్టాఫ్ కావలెను. (P/F) టైం. ఆకర్షణీయమైన జీతం కలదు. సెల్ 90103 03088.

గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పనిచేయుటకు సీనియర్ ఫ్లోర్‌మేనేజర్, వెయిటర్స్, మోరిపనివారు, దోశమాస్టర్ మరియు ఆల్‌రౌండ్‌మాస్టర్ కావలెను. ✆ 6305054647.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు 5 సం||ల కనీస అనుభవంకల్గిన సైట్ సూపర్‌వైజర్ కావలెను. నగర పరిధిలో నివసించే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్: 91338 30555.

గుంటూరులోని ప్రముఖ సంస్థలో పార్ట్‌టైం/ఫుల్‌టైంగా మార్కెటింగ్ పనిచేసుకొనుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరాలకు సెల్ 9491338813.

పెదకాకాని మం. వెనిగండ్లలో ప్రముఖ మినరల్ వాటర్ బాటిల్స్ డిస్ట్రిబ్యూషన్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, 3&4 వీలర్ ఆటోడ్రైవర్ కావలెను. Ph.93819 86011, 90105 41312.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

TALLY వచ్చిన అకౌంటెంట్స్ (Male) కావలెను. కంప్యూటర్ నాలెడ్జి ఉండాలి. ✆ : 83092 06288, 90305 83240, 83175 62640.

శ్రీ రవి మెడికల్స్ 4/1 అరండల్‌పేట గుంటూరు మెడికల్ షాపులో అనుభవంగల కంప్యూటర్ ఆపరేటర్ (M) మందుల షాపులో పనిచేసిన వారు కావలెను. 0863 2233941, 9246779511.

GNT & VIJ అడ్వకేట్‌ఆఫీసులో బ్యాంక్‌వర్క్ పనిచేయుటకు "ఫీల్డ్‌వర్క్ ఎంప్లాయిస్ (M)" అనుభవంగల టైపిస్ట్(M/F) కావలెను. అ:డిగ్రీ (E.M) ✆6300404861.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను / పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

గుంటూరు, హౌసింగ్ బోర్డు మామిడి కళ్యాణమండపం నందు గుమస్తా కావలెను. వయస్సు: 30 సం|| - 40 సం||లోపు ఉ|| 9గం|| తరువాత సంప్ర|| 94414 35555.

గుంటూరు సిటీలో ప్రముఖ ఆఫీస్ మెయింటెనెన్స్ చేయడానికి మంచి వాగ్ధాటి కల్గిన 40 నుండి 60 ఏళ్ళ మధ్య వయస్సున్న మహిళా అభ్యర్థిని కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 94412 75534, 99490 54914.

గుంటూరు అమ్మప్రాణదానం గ్యాస్ట్రో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో పనిచేయుటకు ఆయాలు, ANM, GNM నర్సులు, కాంపౌండర్లు, B.ఫార్మసీ, D.ఫార్మసీ, ఫార్మా-డి, న్యూట్రిషన్ చదివిన వారు కావలెను. 95733 99265.

తెనాలి సుల్తానాబాద్ ప్రముఖ అప్పడాల కంపెనీకి గుమస్తా కావలెను. 12వేలు జీతం. ఆదివారం 1/2 2 8 AM-8 PM లోకల్ వారికి మాత్రమే. ✆: 7416061666.

(1) సీనియర్ సేల్స్ ఇంజినీర్స్/ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ డిగ్రీ/డిప్లొమా/ITI (2) సీనియర్ సర్వీస్ ఇంజినీర్స్& సర్వీస్ టెక్నీషియన్స్ ఎలక్ట్రికల్/మెకానికల్ నందు డిగ్రీ/ డిప్లొమా/ ITI కనీస అనుభవంగల వారు/ ఫ్రెషర్స్ ప్రముఖ ఎయిర్ కంప్రెషర్స్ కంపెనీ వారికి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాలలో పనిచేయుటకు కావలెను. 9848113083, మెయిల్: coastguru@gmail.com

ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు టెలికాలర్స్ అనుభవంగల వారు కావలెను. జీతము: 15k to 20k. కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికెట్ ఉన్నారికి ప్రాధాన్యత కలదు. జీతము:20k, సంప్రదించగలరు. ఫోన్ నెంబర్స్: 8919080894, 8309132382.

జయలక్ష్మి హోండా టూవీలర్ షోరూం గుంటూరు నందు పనిచేయుటకు సేల్స్ బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, Sr.అకౌంటెంట్స్, Jr.అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సర్వీస్ అడ్వయిజర్స్, PDI ఇంచార్జ్, PDI మెకానిక్స్, మెకానిక్స్ కావలెను. 96144 55555, 91526 55555.

మార్కెటింగ్ చేయుటకు ఇంగ్లీష్ చదవ గలిగిన ఆర్యవైశ్య యువకుడు కావలెను. జీతం: 12000/18000లు ఆఫీసులో all వర్కు చేయవలెను. Ph 9390061290.

WANTED JOB

15సం||కు పైగా ప్రముఖ యాడ్ ఏజెన్సీలో షెడ్యూలింగ్ విభాగంలో మీడియా మేనేజర్‌గా పనిచేసిన నాకు మీడియా రంగంలో జాబ్ కావలెను. ✆ 94947 05227.

FACULTY/ TEACHERS

A Reputed School at Suryapet & Hyd Requires Qualified Exp Teachers for the Following Subjects: Maths, Physics, Chemistry, Biology, English, Computer Operator. Interview Dt: 21/02/26. Venue: Suryapet. Ph: 8019676724.

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 92929 59527, 96400 54074

SECURITY GUARDS

గుంటూరులోని ఆనంద నిలయం అపార్ట్‌మెంట్‌లో పనిచేయుటకు నైట్ వాచ్‌మెన్ కావలెను. ✆ 63023 98091, 99592 26953

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

(c) eenadu

బాపట్ల

•బాపట్ల • రేపల్లె • వేమూరు

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

బాపట్ల, న్యూస్‌టుడే: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజారోగ్యం బాగుంటుందని ఎన్టీఆర్ ఏజీ ఇంజినీరింగ్ కళాశాల ఏడీ డీడీ స్మిత్ అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో చెరుకూరు, కొత్తపాలెంలో నిర్వహిస్తున్న ప్రత్యేక జాతీయ సేవా శిబిరంలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారికి వైద్య పరీక్షలు చేయించి మందులు పంపిణీ చేశారు. గ్రామంలో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. శ్రమదానం చేసి మురుగు కాలువల్లో పూడిక తొలగించి బ్లీచింగ్ చల్లారు. ఎన్ఎస్ఎస్ అధికారి విజయకుమార్ పాల్గొన్నారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

ఉలిపాలెంలో శివరాత్రి ఉత్సవాలు

ఉలిపాలెం(నగరం), న్యూస్‌టుడే: ఉలిపాలెంలోని శ్రీ భ్రమరాంబ సమేత చెన్నమల్లేశ్వర స్వామి ఆలయంలో శనివారం మహా శివరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించి భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అగ్ని హోమ పూజా కార్యక్రమంలో తెదేపా నాయకుడు అనగాని శివప్రసాద్, స్థానిక దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. శివ దీక్ష పూర్తి చేసుకున్న మాల ధారులు స్వామివారి ఇరుముడులు ధరించి శ్రీశైల మల్లన్నను దర్శించుకునేందుకు పయనమయ్యారు. దేవాలయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పూజలు నిర్వహిస్తున్న అనగాని శివప్రసాద్

సొంతవి లేవు.. అద్దెవే ఆదరువు

పంచాయతీలకు భవనాలు లేక ఇబ్బందులు

బాపట్ల టౌన్, రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే

గ్రామాల్లో పరిపాలన సక్రమంగా సాగాలంటే పంచాయతీ భవనాలు సక్రమంగా ఉండాలి. ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు, సంక్షేమ పథకాలు ఏ వివరాలు కావాలన్నా ప్రజలు పంచాయతీ కార్యాలయాలనే ఆశ్రయిస్తారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాలకు సొంత పంచాయతీ భవనాలు లేక, ఉన్నవి శిథిలావస్థకు చేరడంతో అటు ప్రజలు ఇటు సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. చేసేది లేక కొన్ని గ్రామాల్లో కార్యాలయాలను తుపాను, సామాజిక, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి పాలన సాగించారు. పంచాయతీ కార్యాలయాల వ్యవస్థను విస్మరించారు. కొన్నేళ్లుగా ఆయా గ్రామాల్లో భవనాల నిర్మాణానికి నోచుకోక ఉన్నాయి. గ్రామాల్లో సర్పంచులు, కార్యదర్శులు, వార్డు సభ్యులు కూర్చుని చర్చించుకునే అవకాశం లేకుండా పోయింది. రేపల్లె నియోజకవర్గంలోని పలు మండలాల్లోనూ ఇవే పరిస్థితులు నెలకొన్నాయి

గోపాపురంలో శిథిలావస్థలో పంచాయతీ భవనం

కార్యాలయాలు లేని గ్రామాలు ఇవే..

బాపట్ల మండల పరిధిలోని 28 పంచాయతీలకు గాను అడవి, అడవిపల్లిపాలెం, మూలపాలెం, తూర్పు, పడమర పిన్నిబోయినవారిపాలెం, నరసాయపాలెం గ్రామాల్లో పంచాయతీ భవనాలు లేవు. భర్తిపూడి, గోపాపురం, చుండూరుపల్లి, మర్రిపూడి గ్రామాల్లో భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. తూర్పు పిన్నిబోయినవారిపాలెంలో శిథిలావస్థలో ఉన్న తుపాను భవనంలో గ్రామసభ సమావేశాలు నిర్వహిస్తున్నారు. మూలపాలెంలో కొన్నేళ్ల నుంచి పంచాయతీ భవనం లేక చిన్న గదిలో సచివాలయ, రైతు, ఆరోగ్య సేవలు అందిస్తున్నారు.

❖ కర్లపాలెం మండలంలో 20 పంచాయతీలకు గాను బోలాయపాలెం, చింతాయపాలెం, నాగరాజుపాలెం, నర్రావారిపాలెం గ్రామాల్లో భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. పేరలిపాడులో కమ్యూనిటీ భవనంలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. పీవీపాలెం మండలంలో 14 పంచాయతీలకు కోడూరు, కొత్తపాలెం, అల్లూరు గ్రామాల్లో కార్యాలయాలు లేవు. సమస్యపై డీపీవో ప్రభాకరరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 9 పంచాయతీ భవనాల నిర్మాణానికి అనుమతులు ఉన్నాయని తెలిపారు. బాపట్ల మండలం తూర్పు పిన్నిబోయినవారిపాలెంలో భవనానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. మిగిలినచోట పంచాయతీ భవనాల నిర్మాణానికి ఉన్నతాధికారులు తెలియజేస్తామన్నారు.

మహాశివరాత్రికి శివాలయాలు ముస్తాబు

న్యూస్‌టుడే బృందం: మహాశివరాత్రి పురస్కరించుకొని బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లోని ఆలయాలు శోభిల్లుతున్నాయి. విద్యుత్తు దీపాల వెలుగుల్లో కాంతులీనుతున్నాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచే మహాశివునికి రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు జరగనున్నాయి. శివయ్యను దర్శించుకునేందుకు భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ అధికారులు, ఆలయాల కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దేవాలయాల్లో రాత్రికి జాగారం చేయనున్నారు. ఏటా ఉత్సవాల్లో తాటిబొత్తులతో వేసే రథం ఉత్సవాల్లో ప్రత్యేకంగా నిలుస్తోంది. సోమవారం రాత్రి రథోత్సవం జరుగుతుంది. రథం నిర్మాణ పనులను ఉత్సవ నిర్వాహకులు ప్రారంభించారు. శనివారం ముందురోజు కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో ఆలయాలను దర్శించుకున్నారు.

కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం

విద్యుత్తు వెలుగుల్లో చందోలు లింగోద్భవ క్షేత్రం

స్వామి సన్నిధిలో భక్తులు

గోవాడ, (అమృతలూరు) న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా గోవాడ శ్రీబాలకోటేశ్వరస్వామి దేవస్థానం వద్ద రైతులు తమ పశువులతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయించారు. అనంతరం స్వామిని దర్శించుకుని వెన్నను స్వామికి సమర్పించారు. రెండో శనివారం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో స్వామి సన్నిధికి చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. స్వామి, పార్వతీదేవి అమ్మవారిని దర్శించుకున్నారు.

రామలింగేశ్వరస్వామి మూల విరాట్

రేపల్లె అర్బన్: రేపల్లె మండలం చినఅరవపల్లి బాలకోటేశ్వరస్వామి తిరునాళ్లలో భాగంగా శనివారం పశుపోషకులు తమ పశు సంపదతో గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఆదివారం నిర్వహించే తిరునాళ్ల ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించామని ఈవో దీవి వెంకట అప్పారావు తెలిపారు.

గోవాడలో స్వామిని దర్శించుకున్న భక్తులు

యువతకు చదువుతో పాటు క్రీడలు అవసరం

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: యువతకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని ఇండియన్ వాలీబాల్ కోచ్ ఆరిక రమణారావు అన్నారు. స్థానిక టీపీఎంఆర్ ఉన్నత పాఠశాలలో పులిగొండ రాధాకృష్ణమూర్తి, కొసన సుబ్బారావు మెమోరియల్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పూర్వవిద్యార్థు కలిసి పోటీలు నిర్వహించటం అభినందనీయమని, ఏటా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. వివిధ గ్రామాల నుంచి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు రమణారావును సన్మానించారు. వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో విశ్రాంత డీఎస్పీ సయ్యద్ మగ్బూల్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

పునీత ఫ్రాన్సిస్ చర్చి ప్రారంభం

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని ఓలేరు వెంకటరాజ్ నగర్‌లో ఆర్‌సీఎం సంస్థ ఆధ్వర్యంలో పునర్నిర్మించిన చేసిన పునీత ఫ్రాన్సిస్ నూతన చర్చిని శనివారం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ప్రారంభించారు. పురాతనమైన చర్చిని పునర్నిర్మించడం అభినందనీయమన్నారు. అనంతరం సంఘ పెద్దలు ఎమ్మెల్యేను సన్మానించారు. చర్చి పాదర్లు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ఆనందబాబును సన్మానిస్తున్న సంఘ పెద్దలు

రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ

బాపట్ల, న్యూస్‌టుడే: గుంటూరు చలపతి ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో బాపట్ల ఫార్మసీ కళాశాల విద్యార్థులు నందేశ్వరి, అలేఖ్య ప్రతిభ చూపి బహుమతులు గెలిచారు. పరుగు పందెంలో నందేశ్వరి తృతీయ, షాట్‌పుట్‌లో అలేఖ్య మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాలు సాధించారు. పోటీల్లో బహుమతులు గెలిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ టీఈ గోపాలకృష్ణమూర్తి అభినందించారు.

చలో మంగళగిరి విజయవంతం చేయండి

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: అపరిష్కృతంగా ఉన్న చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీ చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 22న నిర్వహించనున్న చలో మంగళగిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజా తంత్ర చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకుడు మరివాడ వెంకట్రావు కోరారు. చేనేత గర్జనకు జనసమీకరణ చేసే దిశగా చేనేత నాయకులు శనివారం చెరుకుపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత కార్మిక సంఘాలు పెద్దసంఖ్యలో వచ్చి మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

SUIT SUMMONS
IN THE COURT OF THE VI ADDL DIST. JUDGE :: BAPATLA
O.S.No. 29 / 2018
Between:
Dupati Siva Nagendram ...Plaintiff
And
Khagga Sitaravamma & Others ...Defendants
To,
D-4: Kurra Naga Sushma, D/o.Kurra Anil, W/o.Muppalaneni Rajendra Prasad, R/o.Door No.1-44, Appikatla (V), Bapatla (Md), Bapatla District.
పైనెంబరు దావాలో 4వ ప్రతివాది అయిన మీకు సమన్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన 4వ ప్రతివాది ది.02-03-2026న ఉ॥గం॥10-30 ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
యస్. ఏడుకొండలు, బి. బాజి
వాది తరపు అడ్వకేట్స్, గుంటూరు, సెల్: 98493 73199

అప్పీలు నోటీసు
మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి, బాపట్లవారి కోర్టు
AS No.255/2025
Between:-
గరిగంటి రంగారావు .. అప్పిలెంట్
V/s
నీలి నాగేశ్వరరావు & ఇతరులు .. రెస్పాండెంట్స్
To
Shaik Rihana Parveen (Respondent No.4)
D/o late Mastan Vali,
C/o Shaik Sharmila
R/o Painters Colony, Bapatla Post, Bapatla (DMC)
పై నెంబరు అప్పీలులో మీరు 4వ రెస్పాడెంట్ అయి ఉన్నారు. మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు అప్పీలు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా నోటీసులు తీసుకొనకుండా రిటన్ చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ చేయవలసినదిగా ఆర్డరు వేసినందున మీకు తెలియ పర్చుటమైనది. ది. 01-04-2026వ తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున వాయిదా తేదీన మీరు స్వయముగా గానీ లేక నీ తరపు అడ్వకేట్ ద్వారాగానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానము చేయుదురని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.
ఇట్లు
రామినేని వెంకటేశ్వర్లు, బి.కామ్, బి.ఎల్
సెల్ నెం.9985304129
యలవల నరేష్‌బాబు, బి.ఎస్సీ, బి.ఎల్
సెల్ నెం.9391305650
అడ్వకేట్స్, బాపట్ల



ఆహా! .. ఏమి రుచి

aha@eenadu.in

జిల్ జిల్ జిలేబీ!

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదూ! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

ఆలూతో

కావలసినవి

బంగాళదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమపువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఆరేడు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలోకి ఈ పిండిని కొంత తీసుకుని.. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలుంచి తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త కాస్తగా కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకట్రెండు నిమిషాలు నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించే 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోతుంది.

ఇమర్తీ

కావలసినవి

మినప్పప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమపువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినప్పప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంచేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో అంతే పరిమాణంలో నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. కాస్త పిండిని పేస్ట్రీ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనిచ్చి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మారిస్తే సరిపోతుంది. చక్కటి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా తిప్పి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్లు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి

పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి ఉంచాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు చేర్చి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కొంత చొప్పున చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు ఆరోగ్యకరం కాదు కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచీ స్టిక్స్' రెసిపీ..

చెఫ్ స్పెషల్

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పొడర్, కారం - స్పూన్ చొప్పున, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, అల్లం ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పౌడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి ముద్దలా తయారయ్యేలా మళ్లీ కలిపి.. పక్కనుంచాలి. ఒక పావుగంట నానిన తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెల్లా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడవాటి స్టిక్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలూ ఒకే మందంలో ఉంటే.. సమంగా వేగుతాయి. కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పొడి చల్లి ఎగరేసినట్లు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలవుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పటి నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చేశారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికెళ్లి థ్రిల్లర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూస్తున్నా. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్నే చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టినట్టయ్యింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనివ్వలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా.. ఆవాలు చిటపటమంటూ చిందులేస్తే ముఖాన పడ్తాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, బేషుగ్గా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరకాయ ముక్కలు వేసి మళ్లీ మూత పెట్టేశా. రెండుమూడు నిమిషాలకోసారి మూత తీసి, ఎడాపెడా కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పావుగంటకి మూత తీయడం, కలపడం అయ్యాక.. కారం, ఉప్పు, పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెల్తురు రాదు. మళ్లీ మూతపెడితే చీకట్లో తీయలేనని.. ఒక కూనిరాగం తీయడం, ఒకసారి కలపడం చొప్పున ఐదారు నిమిషాలు కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి స్టవ్ కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నల్లగా మాడిన ముక్కలు చూసి.. బెదిరిపోయా. నాన్న విసుక్కోవడానికి బదులు 'బొగ్గుల్ని వేయించావా ఏంటి' అని నవ్వుతూ అన్నారు. అంత మాడినా గమ్మున తినేశారు. అమ్మ వచ్చాక.. 'ఇన్ని ముక్కలకి కప్పు నూనె పోయాలి. గుళ్లో తీర్థం తీసుకున్నట్టు కొస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

పాఠకవంట

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించవచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో అప్పాలు చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.

– సి. అశ్వని, హైదరాబాద్

సామాజిక న్యాయానికి దామోదరం కృషి: కలెక్టర్

మాజీ సీఎం దామోదరం సంజీవయ్య చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్, అధికారులు

బాపట్ల, న్యూస్‌టుడే: సామాజిక న్యాయం, సమానత్వం కోసం మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జీవితాంతం కృషి చేశారని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. ఆయన జయంతి కార్యక్రమాన్ని శనివారం కలెక్టరేట్లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కలెక్టర్, అధికారులు, ఎస్సీ, ఎస్టీ, ప్రజా సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. వినోద్‌కుమార్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి స్వయంకృషితో ఎదిగి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా సేవలందించారని పేర్కొన్నారు. ఇన్‌ఛార్జి డీఆర్వో లవన్న, డ్వామా పీడీ విజయలక్ష్మి, విద్యుత్తు శాఖ ఎస్ఈ ఆంజనేయులు, డీటీవో అబ్బులు, డీఎస్డీవో శ్రీనివాసరావు, ఏవో మల్లికార్జునరావు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నేతలు చార్వాక, రాము తదితరులు పాల్గొన్నారు.

బడుగులకు భరోసా కల్పిస్తాం

రాష్ట్రంలో ఎస్సీ వర్గాల నుంచి ఎన్నికైన తొలి సీఎంగా దామోదరం సంజీవయ్య చరిత్ర సృష్టించారని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జయంతి వేడుక నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళి అర్పించారు. సామాన్యులు, బడుగు బలహీనవర్గాలకు పోలీసు యంత్రాంగం భరోసాగా ఉంటుందన్నారు. ఎస్బీ సీఐ నారాయణ, సామాజిక మాధ్యమాల సీఐ సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

★ మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా బాపట్ల ఏజీ కళాశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి ఆచార్యులు రమాదేవి, సంధ్యారాణి, విజయకుమార్, విద్యార్థులు పూలమాలలు వేసి శనివారం ఘన నివాళి అర్పించారు.

విజేత అమృతలూరు ఎడ్ల జత

ఎడ్ల జత యజమానికి నగదు బహుమతి అందజేస్తున్న ఆంజనేయులు దంపతులు

చినగంజాం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి తిరునాళ్ల సందర్భంగా సోపిరాల శివాలయం వద్ద శుక్రవారం అర్ధరాత్రి రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో జరిగిన నాటు బండి పోలురాధా ఎడ్ల పోటీల్లో విజేతగా అమృతలూరు మండలం పెదపూడికి చెందిన ఆళ్ల హరికృష్ణయాదవ్ ఎడ్ల జత నిర్ణీత పది నిమిషాల వ్యవధిలో 3,653.8 అడుగుల దూరం లాగి విజేతగా నిలిచింది. ఈయనకు రూ.30 వేల నగదు బహుమతిని శివాలయం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ టీఎస్ఆర్ ఆంజనేయులు, విజయలక్ష్మి దంపతులు శనివారం అందజేశారు. తర్వాత వరుస స్థానాల్లో చెరుకుపల్లి మండలం పగడంవారిపాలేనికి చెందిన కె.శ్రీలతారెడ్డి, ప్రణీత్‌రెడ్డి జత, చినగంజాం మండలం ఆవులదొడ్డిగొల్లపాలేనికి చెందిన జి.జ్ఞానదీపక్, చెరుకుపల్లికి చెందిన జి.యల్లమంద, ప్రకాశం జిల్లా ఉలవపాడు మండలం రాజుపాలేనికి చెందిన బొడ్డు బాలకృష్ణ, చినగంజాంనకు చెందిన డి.సుబ్బారావు, ఇంకొల్లుకు చెందిన ఎన్.కృష్ణ, బాపట్ల మండలం కె.బోయినవారిపాలేనికి చెందిన పి.మనేంద్రయాదవ్, కర్లపాలెం మండలం దమన్నావారిపాలెం గ్రామానికి చెందిన వేమినేని వెంకటరమణ ఎడ్ల జతలు విజేతలుగా నిలిచాయి. వీరికి వరుసగా రూ.25 వేలు, రూ.20వేలు, రూ.15వేలు, రూ.10 వేలు, రూ.7వేలు, రూ.6వేలు, రూ.5వేలు, రూ.3వేల నగదు బహమతులను దాతలు ఆంజనేయులు, ఆమంచి బ్రహ్మయ్య, పోలకం నరసింహారావు, తుమ్మలపెంట ప్రసన్నలక్ష్మి, ఉల్చి అంజినాయుడు, చెరుకూరి రాఘవయ్య, తుమ్మలపెంట జయరావు, శిఖరం కోటయ్య, గోగన శివశంకర్ నగదు బహుమతులు అందజేశారు. నిర్వాహకులు టి.జయరావు, సీహెచ్ అంకమ్మ, శరభారావు పాల్గొన్నారు.

సేవతో సంతృప్తి

బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: సమాజ సేవ చేయటం ద్వారా గొప్ప సంతృప్తి లభిస్తుందని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి రమేష్‌కుమార్ అన్నారు. భాజపా నేత, ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గుండ్రెడ్డి శ్రీహరి వైద్యశాల ఆవరణలో నాలుగు సిమెంటు బల్లలు శనివారం ఏర్పాటు చేశారు. రోగుల కుటుంబసభ్యుల కోసవ వీటిన ఏర్పాటు చేసామని ఆయన తెలిపారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా

అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ వధూవరులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (15 ఫిబ్రవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు

92475 20500 & 95501 28306

ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

మెడికల్ ఫార్మా మాఫియాను అరికట్టాలి

డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఐ నేతలు

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రజలను దోపిడీ చేస్తున్న మెడికల్ ఫార్మా మాఫియాను అరికట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ డిమాండ్ చేశారు. డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద పార్టీ నేతలతో కలిసి శనివారం నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. అధిక ఫీజులు, ధరలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులు, ఔషధ దుకాణాల వ్యాపారులు పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలను దోచేస్తున్నారని ఆరోపించారు. బాపట్ల ప్రాంతీయ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటు చేయాలని, 108 వాహనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. బాపట్ల వైద్య కళాశాల, బోధనాసుపత్రిని ప్రభుత్వమే నిర్మించాలని డిమాండ్ చేశారు. సీపీఐ నేతలు అశోక్, కొండలు, సాంబశివరావు, వెంకటేశ్వరరావు, గోపిరాజు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 115, రిటైల్ ధర - 142, చికెన్ విత్‌స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 116, 123, 135 చికెన్ విత్ స్కిన్ - 220 చికెన్ స్కిన్‌లెస్ - 230.

శివరాత్రి ఉత్సవాలకు గోవాడ శైవక్షేత్రం ముస్తాబు

ఏర్పాటు చేసిన క్యూలైన్లు

గోవాడ, (అమృతలూరు), న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాలకు గోవాడ శైవక్షేత్రం ముస్తాబైంది. శ్రీ బాలకోటేశ్వరస్వామి ఆలయం వద్ద జరిగే తిరునాళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు 2లక్షల మంది భక్తులు స్వామి దర్శనానికి వస్తారని అంచనా. భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు చలువ పందిళ్లు వేశారు. ఇనుప బారికేడ్లతో క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

ప్రదక్షిణ బాట చదును .. ఆలయం చుట్టూ సంప్రదాయ సవారీ ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్రవాహనాలు తిరిగేందుకు బాటను చదును చేయించారు. భక్తులు నిదానంగా ప్రదక్షిణలు చేయాలని పోలీసు అధికారులు కోరుతున్నారు. తిరునాళ్లలో మద్యం విక్రయాలపై నిషేధం విధించామని, ఎవరైనా విక్రయిస్తే వెంటనే కార్యాలయంలో సమాచారం ఇవ్వాలని ఎస్సై సుమన్ సూచించారు.

ప్రసాదం సిద్ధం.. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం విక్రయ పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. 25వేల లడూలు అందుబాటులో ఉంచారు.

ప్రత్యేక పూజలు.. ఆలయ ప్రభను శనివారం రాత్రి దీపకాంతులతో ఆవిష్కరించారు. అదే సమయానికి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈనెల 17వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయి. అర్ధరాత్రి నుంచి గర్భాలయంలో ఉదయం వరకు, అభిషేక మండపం, రాహుకేతువుల మండపంలో మధ్యాహ్నం వరకు అభిషేకాలు నిర్వహిస్తారు. ఆదివారం రాత్రికి గర్భాలయంలో లింగోద్భవకాల అభిషేకం జరుగుతుందని కమిటీ అధ్యక్షుడు రమేష్, ఈవో విఠల్ శ్రీనివాసవర్మ తెలిపారు.

బస్సు సౌకర్యం.. బాపట్ల, రేపల్లె, తెనాలి, పొన్నూరు నుంచి గోవాడ ఆలయానికి బస్సు సౌకర్యం ఉంటుంది. ఉచిత దర్శనం, శీఘ్రదర్శనం, లఘు దర్శనం, ప్రత్యేక దర్శనం ద్వారా భక్తులు స్వామిని దర్శించుకునే ఏర్పాట్లు చేశారు. ఆలయం వద్ద జెయింట్ వీల్స్, బ్రేక్ డ్యాన్స్, పడవ, రైలు తదితర పరికరాలను సిద్ధం చేశారు.

91.9 FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
# హ్యాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

రైల్వే చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రైల్వే శాఖ ఏఎస్సై శివరామకృష్ణయ్య

చుండూరు, న్యూస్‌టుడే: రైలు పట్టాల సమీపంలో ఉన్న పాఠశాలల, జూనియర్ కళాశాలల విద్యార్థులు ఆ శాఖ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఏఎస్సై శివరామకృష్ణయ్య అన్నారు. ఈ విషయంపై చుండూరు సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నడుస్తున్న రైలుపై రాళ్లురువ్వడం నేరమన్నారు. ఆర్‌పీఎఫ్ ఏఎస్సై శివారెడ్డి పాల్గొన్నారు.

నిజాంపట్నం- రేపల్లె రోడ్డుకు మోక్షం

నిర్మించిన రహదారి

నిజాంపట్నం, రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: నియోజకవర్గ కేంద్రం రేపల్లెకు వెళ్లాలంటే నగరం, నిజాంపట్నం మండలాల ప్రజలకు నిజాంపట్నం- రేపల్లె రోడ్డే ఆధారం. ఈ రోడ్డు గుంతలమయంగా మారడంతో అడుగు తీసి అడుగేయలేని పరిస్థితి ఏర్పడింది. ఆ సాకుతో ఆర్టీసీ బస్సు సర్వీసులను కూడా రద్దు చేసింది. దీంతో తప్పక ప్రజలు ఆటోలను ఆశ్రయించి రాకపోకలను కొనసాగిస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వం దారుణంగా ఉన్న రోడ్లకు మరమ్మతులు కూడా చేయించలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్డు ప్రాముఖ్యతను గుర్తించి మంత్రి అనగాని సత్యప్రసాద్ రూ.9.75 కోట్లు మంజూరు చేయించారు. పల్లపట్ల వరకు కిలోమీటరు మేర సిమెంటు రోడ్డు నిర్మిస్తున్నారు. మిగిలింది తారు రోడ్డుగా నిర్మిస్తున్నారు. ఈ విషయమై ఆర్అండ్‌బీ ఏఈ ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. పల్లపట్ల వరకు సిమెంటు రోడ్డు సగం భాగం నిర్మించామని, మరో భాగం పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

మోర్తోట తిరునాళ్లకు సర్వం సిద్ధం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాలకు శైవక్షేత్రాలు సిద్ధమయ్యాయి. దక్షిణ కాశీగా పేరుగాంచిన రేపల్లె మండలం మోర్తోట గ్రామ శివారు కృష్ణా నది ఒడ్డున ఉన్న గంగాపార్వతీ సమేత ముక్తేశ్వరస్వామి దేవాలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. స్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, షామియానా, బారికేడ్లు ఏర్పాటు చేయించారు. ఆదివారం రాత్రి పార్వతీపరమేశ్వరుల కల్యాణం, సోమవారం రాత్రి తిరునాళ్ల ఉత్సవం జరుగుతుందని ప్రధాన అర్చకులు చావలి సురేష్‌శర్మ తెలిపారు. భకులు హాజరై కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

320 మందికి వైద్యసేవలు

పూండ్ల (బాపట్లటౌన్), న్యూస్‌టుడే: మండల పరిధిలోని పూండ్ల గ్రామంలో కరణం అంకమ్మ చౌదరి జయంతి సందర్భంగా గ్రామంలో డీవీసీ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో 320 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. తొలుత అంకమ్మచౌదరికి గ్రామపెద్దలు, వైద్యులు, కుటుంబీకులు నివాళి అర్పించారు. కార్యక్రమంలో వైద్యులు రోషన్ కుమార్, ఆశిష్, కె.నవీన్, శ్రుతి, వాసు, తాజుద్దీన్, అంకమ్మ చౌదరి కుటుంబీకులు కరణం బంగారు బాబు, శంకరయ్య, వెంకటరామయ్య, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో చురుగ్గా ఏర్పాట్లు

గోవాడ, (అమృతలూరు), న్యూస్‌టుడే: ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో అన్నదానం చేసేందుకు బియ్యం, కూరగాయలను తరలించారు. పందిళ్లు వేసి భోజనం చేసేందుకు బల్లలు, కుర్చీలు ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం సత్యనారాయణస్వామి వ్రతం, ఏకాహం, గీతా కర్పూర యజ్ఞం కోసం స్టేజీని అలంకరించి సిద్ధం చేశారు. 10వేల మందికి అన్నసంతర్పణ చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

మత్తుతో కుటుంబాలు చిత్తు

నగరం: మాదకద్రవ్యాలకు బానిసలై భవితను నాశనం చేసుకోవద్దని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ శ్రీరామ్‌ప్రసాద్ అన్నారు. మాదకద్రవ్యాలపై పెదపల్లిలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. యువకులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. డ్రగ్స్ విక్రయించినా, తీసుకుంటున్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కేసుల్లో ఇరుక్కుని జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. ఎస్సై విజయ లక్ష్మి, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

చీరాల

•చీరాల •పర్చూరు

రైతు రాజ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మార్టూరు, న్యూస్‌టుడే: రైతు రాజ్యమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఈమేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు శనివారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. బడ్జెట్‌లో ప్రతిపాదించిన ప్రతి రూపాయి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికే కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టినా, కూటమి ప్రభుత్వం నిర్మాణాత్మక విధానాలతో 20 నెలల కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిందన్నారు. వ్యవసాయం బలపడితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రైతులకు బడ్జెట్‌లో పెద్దపీట వేయడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర 2047 సాధనలో వ్యవసాయమే ప్రధాన శక్తిగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి ఆశాభావం వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

వీరాంజనేయుడికి పూజలు

బొబ్బేపల్లి(మార్టూరు), న్యూస్‌టుడే: మండలంలోని బొబ్బేపల్లి-రాజుగారిపాలెం గ్రామాల పరిధిలోని కొండపై గల వీరాంజనేయ స్వామికి శనివారం విశేష పూజలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శోభిల్లుతున్న శైవక్షేత్రాలు

చీరాల అర్బన్, వేటపాలెం, మార్టూరు, యద్దనపూడి, పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లోని శైవక్షేత్రాలన్నీ శోభిల్లుతున్నాయి. విద్యుత్తు దీపాల ప్రత్యేక అలంకరణలో వెలుగొందుతున్నాయి. ఆదివారం వేకువజాము నుంచే మహాశివునికి రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు జరగనున్నాయి. శివయ్యను దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం ఆలయాల కమిటీలు, దేవాదాయ శాఖాధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దేవాలయాల్లో రాత్రికి జాగారం, లింగోద్భవ సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

చీరాల పరిధి పేరాలలోని పునుగురామలింగేశ్వరస్వామిని దాదాపు 1365లో గౌతమ మహర్షి ప్రతిష్ఠించి పూజలు చేసి వదిలివెళ్లారని... ఆ తరువాత 1795లో అక్కడ ఉన్న లింగాకారాన్ని పునఃప్రతిష్ఠ చేయడంతో పునఃరామలింగేశ్వరస్వామిగా నామకరణం చేసినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. వాడుకలో పునుగురామలింగేశ్వరస్వామిగా భక్తులు కొలుస్తున్నారు. చీరాలలోని మల్లేశ్వరస్వామి ఆలయం చాలా పురాతనమైనది. వేటపాలెంలో అన్ని శివాలయాలు చోళరాజుల హయాంలోనే నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది.

మార్టూరు, యద్దనపూడి, పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు మండలాల్లోని ఘట్టేశ్వరస్వామి, దుర్గామల్లేశ్వరస్వామి, సోమేశ్వరస్వామి, పర్చూరులోని భీమేశ్వరస్వామి, చెరుకూరులో అగస్త్యేశ్వరస్వామి, నూతలపాడులోని మల్లికార్జునస్వామి, కోటయ్యస్వామి, కారంచేడులోని పెద్దబజారులో మల్లేశ్వరస్వామి, కాలువ కట్టమీదనున్న కట్టమల్లేశ్వరస్వామి దేవాలయాల్లో మహాశివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. ఉప్పుటూరులోని గంగా పార్వతీ సమేత అమరేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మసూత్ర అమరేశ్వరస్వామికి రుద్రాభిషేకాలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు అర్చకుడు మాలంరాజు కుమారస్వామి, ఈవో డి.నాగేశ్వరరావు తెలిపారు.

చెరుకూరు.. విద్యుత్తుకాంతుల్లో అగస్త్యేశ్వరస్వామి దేవాలయం

చీరాల శివాలయం

శివరాత్రికి ప్రత్యేక బస్సులు

చీరాల, న్యూస్‌టుడే: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ డీఎం జె.శ్యామల తెలిపారు. చీరాల బస్టాండ్ నుంచి కోటప్పకొండకు 45, చినగంజాంనకు 18 బస్సులు నడుపుతున్నామన్నారు. ఆదివారం తెల్లవారుజాము నుంచి సోమవారం ఉదయం వరకు ప్రతి పది నిమిషాలకు ఒక బస్సు ఉంటుందని చెప్పారు. భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తిరునాళ్లను విజయవంతం చేద్దాం

చినగంజాం, న్యూస్‌టుడే: విధులను సక్రమంగా నిర్వహించి చినగంజాం మహాశివరాత్రి తిరునాళ్లను విజయవంతం చేద్దామని చీరాల డీఎస్పీ మొయిన్ అన్నారు. కొత్తపాలెం, సోపిరాల శివాలయాల వద్ద ఆదివారం జరిగే మహాశివరాత్రి తిరునాళ్లలో విధులు నిర్వర్తించడానికి వచ్చిన 204 మంది పోలీస్ సిబ్బందికి పూలవారిపాలెం శ్రీవేంకటేశ్వర కల్యాణ మండపంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించి, పలు సూచనలు ఇచ్చారు. ఇంకొల్లు సీఐ రమణయ్య, ఎస్సై రమేష్‌లతో పాటు పలు ప్రాంతాలకు చెందిన సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న చీరాల డీఎస్పీ మొయిన్

ప్రాణాలు లెక్కచేయని సమరయోధుడు చంద్రబోస్

మార్టూరు, న్యూస్‌టుడే: దేశ ప్రజల స్వాతంత్య్రం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయని సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ అని విశ్రాంత అధ్యాపకుడు తోటకూర వెంకటనారాయణ తెలిపారు. మార్టూరు శ్రీహర్షిణి విద్యాసంస్థల్లో శనివారం రోటరీ క్లబ్ నేతృత్వంలో చంద్రబోస్ గురించి అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ గడ్డం ఆంజనేయులు, మాదాల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు.

(c) eenadu

ఆహా! .. ఏమి రుచి

aha@eenadu.in

జిల్ జిల్ జిలేబీ!

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదూ! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

ఆలూతో

కావలసినవి

బంగాళదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమ పువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఆరేడు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలోకి ఈ పిండిని కొంత తీసుకుని.. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలుంచి తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త కాస్తగా కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకట్రెండు నిమిషాలు నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించే 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోతుంది.

ఇమర్తీ

కావలసినవి

మినప్పప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమ పువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినప్పప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంచేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో అంతే పరిమాణంలో నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. కాస్త పిండిని పేస్ట్రీ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనిచ్చి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మారిస్తే సరిపోతుంది. చక్రటి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా తిప్పి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్లు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి ఉంచాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు చేర్చి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కొంత చొప్పున చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు ఆరోగ్యకరం కాదు కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచీ స్టిక్స్' రెసిపీ..

చెఫ్ స్పెషల్

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పౌడర్, కారం - స్పూన్ చొప్పున, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, అల్లం ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పౌడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి పిండి తయారయ్యేలా మళ్లీ మళ్లీ కలిపి.. పక్కనుంచాలి. ఒక పావుగంట నానిన తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెల్లా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడుగ్గా స్టిక్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలూ ఒకే మందంతో ఉంటే.. సమంగా వేగుతాయి. కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పొడి చల్లి ఎగరేసినట్లు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలవుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పటి నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చేశారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికేదో థ్రిల్లర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూస్తున్నా. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్నే చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టినట్టయ్యింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనివ్వలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా.. ఆవాలు చిటపటమంటూ చిందులేస్తే ముఖాన పడ్తాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, బేషుగ్గా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరగాయ ముక్కలు వేసి మళ్లీ మూత పెట్టేశా. ఠంచనుగా నిమిషానికోసారి మూత తీసి, ఎడాపెడా కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పాతికసార్లు మూత తీయడం, కలపడం అయ్యాక.. కారం, ఉప్పు, పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెల్తురు రాదు. మళ్లీ మూతపెడితే చీకట్లో తీయలేనని.. ఒక కూనిరాగం తీయడం, ఒకసారి కలపడం చొప్పున ఐదారు నిమిషాలు కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి స్టవ్వు కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నల్లగా మాడిన ముక్కలు చూసి.. బెదిరిపోయా. నాన్న విసుక్కోడానికి బదులు 'బొగ్గుల్ని వేయించావా ఏంటి?' అని నవ్వడమే కాదు.. అంత మాడినా గమ్మున తినేశారు. అమ్మ వచ్చాక.. 'ఇన్ని ముక్కలకి కప్పు నూనె పోయాలి. గుళ్లో తీర్థం తీసుకున్నట్టు కూస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

పాఠకవంట

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిని కచ్చాపచ్చాగా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించవచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో అప్పాల్లా చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకు వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.

– సి. అశ్వని, హైదరాబాద్

అసెంబ్లీ సమావేశాలు వీక్షణ

మంత్రి డోలా, ఎమ్మెల్యేలు ఏలూరి, కొండయ్యలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఇడుపులపాడు (ఇంకొల్లు), న్యూస్‌టుడే: ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం అమరావతిలో అసెంబ్లీ సమావేశాలను వీక్షించారు. 30 మంది విద్యార్థులు, నలుగురు ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఇది పౌరశాస్త్ర పాఠ్యాంశాలకు ప్రాయోగిక అనుభవాన్నిస్తుందని, విద్యార్థుల్లో పౌరబాధ్యత, ఓటు విలువ, రాజ్యాంగ ప్రాధాన్యం అంశాల గురించి అవగాహన పెరుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, పర్చూరు, చీరాల శాసనసభ్యులు సాంబశివరావు, కొండయ్యలను కలిసి తమకు అసెంబ్లీ సమావేశాలు వీక్షించేందుకు అవకాశం కల్పించడంపై కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు పేరిరెడ్డి, ఉపాధ్యాయులు రాధిక, రఘుబాబు, నర్సయ్య పాల్గొన్నారు.

చినగంజాం వెళదాం.. తిరునాళ్ల చూసొద్దాం..

చినగంజాం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి తిరునాళ్లను కనులారా చూడాలంటే చినగంజాం వెళ్లాల్సిందే. స్వామి దర్శనం చేసుకొని స్వయంగా రెండు శైవక్షేత్రాల వద్ద జరిగే ఉత్సవాలను వీక్షించాల్సిందే.. చినగంజాం మండలంలో సుమారు మూడు కిలో మీటర్ల పరిధిలో ఉండే రెండు ఆలయాల వద్ద భారీ ఎత్తున తిరునాళ్ల నిర్వహిస్తుంటారు. 48 ఏళ్ల క్రితం వరకు చినగంజాం పరిసర గ్రామాల్లోని ప్రజలందరూ కొత్తపాలెంలో

సోపిరాల, కొత్తపాలెంలో శివరాత్రికి ఆలయాల ముస్తాబు

స్వయంభూగా వెలిసిన పురాతన శ్రీబాలకోటేశ్వరస్వామి ఆలయం వద్దనే పెద్ద ఎత్తున ప్రభలు కట్టుకొని, నాటుబళ్లపై తీసుకెళ్లి రాత్రంతా జాగారాలు చేసి, మొక్కులు తీర్చుకునే వారు. పెరిగిన జనాభా దృష్ట్యా సోపిరాల గ్రామానికి చెందిన వారు తమ ఊరిలోనే శ్రీరామకోటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించుకున్నారు. ఈక్రమంలో రెండు

సోపిరాల శివాలయం

గ్రామాల్లో రెండు సామాజికవర్గాల ఆధ్వర్యంలో స్నేహపూరిత వాతావరణంలో ఉత్సవాలను పోటాపోటీగా నిర్వహిస్తుంటారు. భారీ ఎత్తున ప్రభలు కడుతుంటారు. భక్తులకు అసౌకర్యం కల్గకుండా ఆయా గ్రామాల యువకులు బ్యాడ్జీలు ధరించి, వాలంటీర్లగా సేవలందిస్తుంటారు. ❖ ఈ ఏడాది సోపిరాల దేవాలయం వద్ద ఎనిమిది విద్యుత్తు ప్రభలు కట్టనున్నారు. అలాగే బుల్లి తెర యాంకర్లు, జబర్దస్త్ నటులతో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సత్యహరిశ్చంద్ర, తదితర నాటకం ఏర్పాటు చేశారు. కొత్తపాలెంలో ఆరు ప్రభలు కట్టనున్నారు. వాటి వద్ద సినీ మ్యూజికల్ నైట్, జబర్దస్త్ నటుల స్కిట్‌లు, జానపద, పౌరాణిక నాటకాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తిరునాళ్లకు రెండు చోట్ల సుమారు లక్షకు పైగానే భక్తులు వస్తారనే అంచనాతో నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. భక్తుల అవసరాల దృష్ట్యా చీరాల ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను ఆ రోజున రాత్రింబవళ్లు నడుపుతుంటారు. ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మొయిన్ పర్యవేక్షణలో 10 మంది ఎస్సైలు, ముగ్గురు సీఐలతో పాటు సుమారు 200 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఇంకొల్లు సీఐ రమణయ్య, ఎస్సై ఎస్.రమేష్, ఆలయాల నిర్వాహకులు తెలిపారు. చినగంజాం ప్రజలు మహాశివరాత్రిని పెద్ద పండగలా చేసుకుంటారు. ప్రతి ఇంట్లో తమ తాహతుకు తగ్గట్టుగా వ్యయం చేస్తుంటారు. ఇంట్లోని ప్రతి ఒక్కరూ కొత్త దుస్తులు తీసుకుంటారు. పిండి వంటలు చేయని ఇళ్లు ఉండవు. ఈ పండగకు వివిధ ప్రాంతాల్లో ఉండే ఉద్యోగులందరూ తప్పనిసరిగా ఇళ్లకు వస్తారు. ఆనందంగా పండగ చేసుకుంటారు.

కొత్తపాలెం ఆలయం

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ వధూవరులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (15 ఫిబ్రవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
92475 20500 & 95501 28306
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

విజేత అమృతలూరు ఎడ్ల జత

ఎడ్ల జత యజమానికి నగదు బహుమతి అందజేస్తున్న ఆంజనేయులు దంపతులు

చినగంజాం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి తిరునాళ్ల సందర్భంగా సోపిరాల శివాలయం వద్ద శుక్రవారం అర్ధరాత్రి రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో జరిగిన నాటు బండి పోలురాధా ఎడ్ల పోటీల్లో విజేతగా అమృతలూరు మండలం పెదపూడికి చెందిన ఆళ్ల హరికృష్ణయాదవ్ ఎడ్ల జత నిర్ణీత పది నిమిషాల వ్యవధిలో 3,653.8 అడుగుల దూరం లాగి విజేతగా నిలిచింది. ఈయనకు రూ.30 వేల నగదు బహుమతిని శివాలయం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ టీఎస్ఆర్ ఆంజనేయులు, విజయలక్ష్మి దంపతులు శనివారం అందజేశారు. తర్వాత వరుస స్థానాల్లో చెరుకుపల్లి మండలం పగడంవారిపాలేనికి చెందిన కె.శ్రీలతారెడ్డి, ప్రణీత్‌రెడ్డి జత, చినగంజాం మండలం ఆవులదొడ్డిగొల్లపాలేనికి చెందిన జి.జ్ఞానదీపక్, చెరుకుపల్లికి చెందిన జి.యల్లమంద, ప్రకాశం జిల్లా ఉలవపాడు మండలం రాజుపాలేనికి చెందిన బొడ్డు బాలకృష్ణ, చినగంజాంనకు చెందిన డి.సుబ్బారావు, ఇంకొల్లుకు చెందిన ఎన్.కృష్ణ, బాపట్ల మండలం కె.బోయినవారిపాలేనికి చెందిన పి.మనేంద్రయాదవ్, కర్లపాలెం మండలం దమన్నావారిపాలెం గ్రామానికి చెందిన వేమినేని వెంకటరమణ ఎడ్ల జతలు విజేతలుగా నిలిచాయి. వీరికి వరుసగా రూ.25 వేలు, రూ. 20వేలు, రూ. 15వేలు, రూ. 10వేలు, రూ. 7వేలు, రూ. 6వేలు, రూ. 5వేలు, రూ. 3వేల నగదు బహుమతులను దాతలు ఆంజనేయులు, ఆమంచి బ్రహ్మయ్య, పోలకం నరసింహారావు, తుమ్మలపెంట ప్రసన్నలక్ష్మి, ఉల్చి అంజినాయుడు, చెరుకూరి రాఘవయ్య, తుమ్మలపెంట జయరావు, శిఖరం కోటయ్య, గోగన శివశంకర్ నగదు బహుమతులు అందజేశారు. నిర్వాహకులు టి.జయరావు, సీహెచ్ అంకమ్మ, శరభారావు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Chirala Branch, Bapatla District issue the following notice to the general public.
My client intends to grant loan to the applicant **Kakarla Ranga Rao, S/o. Seshaiah, Door No.2-39,** Gonasapudi Village, Chinnaganjam Mandal, Bapatla District, Andhra Pradesh submitted the documents to create the same as security for the Loan Finance. On careful scrutiny of the documents, I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.
SCHEDULE: Bapatla District Registration, Old Prakasam District, Inkollu Sub-Registration, Chinnaganjam Mandal, Gonasapudi Panchayath and Village, Sy.No.164, Ward No.3, D.No.2-39 covering an extent of 72 Sq.yds or 60.48 sq.meters of site in it RCC 608 Sq.Feet building constructed therein bounded by: **East :** Passage for ingress and egress **South :** Panchayat Bazaar **West :** Site of Davuluri Venkateswarlu **North :** Site of Mallinapalli Srinivasa Rao.

Sd/- **M.S.S.PRASAD**
Advocate & Legal Advisor, AP/3706/2023, Ongole

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Chirala Branch, Bapatla District issue the following notice to the general public.
My client intends to grant loan to the applicant **Smt. Dola Syamala, W/o. Kati Prema Kumar, Door No.7-22-15/2,** Gandhinagar, Chirala Mandal, Bapatla District, Andhra Pradesh submitted the documents to create the same as security for the Loan Finance. On careful scrutiny of the documents, I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.
SCHEDULE: Bapatla District Registration, Old Prakasam District, Bapatla Sub-Registration, Chirala Mandal, Chirala Municipality, Perala Village Sy.No.22612, present Ward No.7, D.No.7-22-15/2, Assessment No. 1032001449, Perala, Gandhi Nagar covering an extent of 219 Sq.yds or 183.08 sq.meters of site in it RCC and ACC Roof construction there in bounded by: **East :** Site of Kareddla Sriramamurthy **South :** Site of Savaram Adam **West :** Site of Savaram Adam and then turn to West Site of Savaram Adam and then turn to South Site of Savaram Adam and then turn to West Municipality Road **North :** Site of Rampathoti Sugunamma and then turn to West Rampathoti Sugunamma and then turn to North Site of Kati Ramanna.

Sd/- **M.S.S.PRASAD**
Advocate & Legal Advisor, AP/3706/2023, Ongole

91.9 FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
# హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

పేదల సంక్షేమమే ధ్యేయం

మార్టూరు, ఇంకొల్లు, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆ మేరకు ఇసుకదర్శి, తాడేపల్లి క్యాంపు కార్యాలయాల్లో లబ్ధిదారులకు శనివారం సీఎంఆర్ఎఫ్ ద్వారా అత్యవసర చికిత్స నిమిత్తం మంజూరైన పత్రాలు పంపిణీ చేశారు. ఇంకొల్లు మండలం భీమవరానికి చెందిన ఎ.లక్ష్మికి ఎమ్మెల్యే ఏలూరి సిఫార్సు మేరకు మంజూరైన రూ.3,07,858 విలువైన ఎల్వోసీ పత్రం, యద్దనపూడి మండలం పోలూరుకు చెందిన ఎస్.సుబ్బారావు వైద్యానికి రూ.1,51,140 ఎల్వోసీ పత్రాన్ని అందజేశారు. తెదేపా మండల అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, క్యాంపు కార్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

ప్లాస్టిక్ నియంత్రణపై గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఏజీ బీటెక్ విద్యార్థులు

చెరుకూరు (పర్చూరు), న్యూస్‌టుడే: ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని బాపట్ల వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.విజయకుమార్ చెప్పారు. జాతీయ సేవా పథకంలో భాగంగా బాపట్ల ఏజీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు శనివారం చెరుకూరు, కొత్తపాలెం గ్రామ పంచాయతీల్లోని వీధుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. వీధుల్లో బ్లీచింగ్ చల్లడంతోపాటు గ్రామంలో ర్యాలీ చేపట్టి ప్లాస్టిక్ వాడకంతో భవిష్యత్తులో సహజవనరులు దెబ్బతినే ప్రమాదం ఉందని, నివారణకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. అనంతరం కొత్తపాలెంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించి, సుమారు 60మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ ఎన్.లక్ష్మి, ఎన్ఎస్ఎస్ అధికారి అశోక్‌కుమార్, అధ్యాపకులు కె.వి.ఎస్ కార్తీక్, కె.రాకేష్ పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 115, రిటైల్ ధర - 142, చికెన్ విత్‌స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 116, 123, 135 చికెన్ విత్ స్కిన్ - 220 చికెన్ స్కిన్‌లెస్ - 230.

16 నుంచి 20 వరకు దంత వైద్య ఉచిత శిబిరం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని సాల్మన్ సెంటర్‌లో సమీపంలో ఉన్న బేర్ క్రిస్టియన్ ఆసుపత్రిలో ఈనెల 16వ తేదీ నుంచి 20 వరకు ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ వైద్యశాల సీఈవో డాక్టర్ చిక్కాల నాతానియేల్ ఫ్రెడ్రిక్ తెలిపారు. శిబిరంలో అమెరికాకు చెందిన వైద్యులు జెర్రి రోస్, క్యాండి రోస్, జెనెట్ బృందం ఆధ్వర్యంలో పరీక్షలు చేయనున్నట్లు చెప్పారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

హరిబాబు మృతి విద్యారంగానికి తీరని లోటు

ఇంకొల్లు: హరిబాబు అకాల మరణం విద్యారంగానికి తీరనిలోటని శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఇంకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాల మాజీ ఛైర్మన్ తుమాటి హరిబాబు(67) కొద్దిరోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందారు. పాఠశాల అభివృద్ధి, పేద విద్యార్థుల ఉన్నతికి ఆర్థిక సహకారం అందించారని, సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారన్నారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

ప్రయోగాత్మక విద్యతో మంచి భవిత

చీరాల, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని మున్సిపల్ ఛైర్మన్ ఎం. సాంబశివరావు, ఏఎంసీ ఛైర్మన్ కె.జనార్దన్ పేర్కొన్నారు. శనివారం శ్రీవాసవీ పాఠశాలలో జరిగిన సైన్స్ ప్రదర్శనను వారు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రయోగాత్మక విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు తిలకించారు. వైస్‌ఛైర్మన్ సుబ్బయ్య, ప్రిన్సిపల్ ఎన్.మురళి, రామకృష్ణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రయోగాలు తిలకిస్తున్న నాయకులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

నియంత్రికల సరఫరాలో జాప్యం

● దృష్టి సారించకపోతే ఇబ్బందులే ● వ్యవసాయ సర్వీసులకు కొరత

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాలో ఎండల ప్రభావం పెరుగుతోంది. ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాత్రి వేళల్లో చలితీవ్రత ఉన్నప్పటికీ.. పగటి పూట ఎండలు తీవ్రతరమయ్యే కొద్దీ విద్యుత్తు వినియోగం మరింతగా పెరుగుతోంది. గృహ సర్వీసులతో పాటు. .ఈ ఏడాది భూగర్భజలాలు సమృద్ధిగా ఉండటంతో పంటల సాగు పెరగడం..మామిడి, కూరగాయల పంటలకు సాగునీటి వాడకంతో విద్యుత్తు వినియోగం మరింతగా పెరిగే అవకాశం ఉంది. దీని ప్రభావం వ్యవసాయ సర్వీసుల జారీ, జారీ చేసిన సర్వీసులకు నియంత్రికలు అమర్చడంపై పడుతోంది. కొన్ని రోజులుగా వ్యవసాయ సర్వీసుల నియంత్రికల సరఫరాలో తీవ్ర జాప్యం జరుగుతోంది.

ఇదీ పరిస్థితి..

ఉమ్మడి జిల్లాకు సంబంధించి నేటికీ చిత్తూరులోని విద్యుత్తు గోదాము నుంచే నియంత్రికలు, అనుబంధ పరికరాలు అందజేస్తున్నారు. పుంగనూరు, పలమనేరు, పీలేరు, మదనపల్లె డివిజన్లలో అధిక సంఖ్యలో వ్యవసాయ సర్వీసులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఇబ్బందులు రాకుండా గోదాముల నిర్వహణపై దృష్టి సారించాలి.

గోదాములో ఉన్నది 42 మాత్రమేనా!

జిల్లా గోదాములో వ్యవసాయ సర్వీసుల నియంత్రికలు 42 మాత్రమే అందుబాటులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పూర్తిస్థాయిలో వ్యవసాయ సర్వీసులు జారీ చేస్తే వేల సంఖ్యలో అవసరమవుతాయి. రానున్న వేసవిలో పంటలకు నీటి తడులు ఇవ్వడానికి విద్యుత్తు సర్వీసు తప్పనిసరి. వ్యవసాయ సర్వీసుల జారీ, నియంత్రికల అమర్చడం వేగవంతం చేస్తేనే రైతుల ఇబ్బందులు తీరుతాయి. కొత్త సర్వీసులకు నియంత్రికలు తీసుకెళ్లడమే తప్ప.. వాటిని బిగించడం లేదు.

త్వరలో ఇస్తాం

వారంలోపు అవసరమైన మేరకు నియంత్రికలు గోదాముకు రానున్నాయి. వాటికి సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉన్నాయి. ఇబ్బందులు లేకుండా నియంత్రికల సరఫరాకు చర్యలు చేపడతాం. – రమణాదేవి, సీజీఎం (కొనుగోళ్ల విభాగం), ఏపీ ఎస్పీడీసీఎల్

ఉద్యాన పరిమళం.. వికసిత పర్యాటకం

☛ సంక్షేమాన్ని కొనసాగిస్తూ బడ్జెట్‌లో ఉమ్మడి జిల్లాకు ప్రాధాన్యం

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: ఉద్యానరంగం వికసించేలా.. ఆధ్యాత్మిక ప్రాంతంలో పర్యాటక రంగం పరుగులు పెట్టేలా.. రాష్ట్ర బడ్జెట్‌లో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ప్రాధాన్యమిచ్చారు. మగువలకు రుణాలు మంజూరు చేసి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దనున్నారు. ప్రజల సొంతింటి కల తీర్చేలా.. సాగు, తాగునీటి కష్టాలు తొలగేలా.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా మంత్రి పయ్యావుల కేశవ్ శనివారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు.

రూ.355.96 కోట్లతో అమృత్

అమృత్ 2.0 పనులు వచ్చే ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించారు. ఇప్పటికే రెండు జిల్లాల్లో రూ.355.96 కోట్లతో టెండర్లు పిలిచారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. ఏఐబీ నిధులతో చిత్తూరు తాగునీటి అవసరాలు తీరుతాయి.

పల్లెల దాహార్తి తీరేలా..

జలజీవన్ మిషన్‌లో భాగంగా ఉపరితల జలాశయాల ద్వారా పల్లెల దాహార్తి తీర్చనున్నారు. ప్రతి ఒక్కరికీ 55 లీటర్ల నీరు అందిస్తారు. గండికోట, కండలేరు జలాశయాల నుంచి 2.97 టీఎంసీల జలాలు తరలించి 25.40 లక్షల మంది పల్లెవాసుల దాహార్తి తీర్చేందుకు అడుగులు పడనున్నాయి.

150 విద్యుత్తు బస్సులు

పూర్వోదయ, పీఎం- ఈ బస్ పథకం కింద తిరుపతి జిల్లాకు దాదాపు 150 విద్యుత్తు బస్సులు రానున్నాయి.

మనకూ 40 ఉద్యాన క్లస్టర్లు

రాయలసీమను ప్రపంచ ఉద్యాన కేంద్రంగా మార్చడంలో భాగంగా చిత్తూరుకు 25, తిరుపతికి 15 క్లస్టర్లు వచ్చే అవకాశం ఉంది. తద్వారా పంటల సాగు, యాజమాన్య పద్ధతులు, ప్రాసెసింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్‌కు మరింత చేయూత లభిస్తుంది. మామిడి, టమాట, పూలు, బొప్పాయి, దానిమ్మ, కూరగాయల పంటలు సాగు చేసే వారి కష్టాలు తీరతాయి. 40-50 శాతం రాయితీ లభిస్తుంది. మూడు లక్షల ఎకరాలు ఉద్యాన హబ్ పరిధిలోకి వస్తాయి.

పేదల సొంతింటి కల తీరేలా..

సామాన్యుడి సొంతింటి కల తీర్చేందుకు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారు. ఇందులో భాగంగా బీసీ, ఎస్సీల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75వేల సాయం చేయనున్నారు. రెండు జిల్లాల్లో అసంపూర్తిగా ఉన్న 65 వేల ఇళ్ల నిర్మాణాలకు చేయూత లభించనుంది. అర్హులకు ఇంటి పట్టాలు మంజూరు చేస్తారు.

మగువలు పారిశ్రామికవేత్తలుగా

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రెండు జిల్లాల్లో దాదాపు 12 వేల మందికి రుణాలు అందించి ప్రోత్సహించే అవకాశముంది. దీని పథకంలో 7.90 లక్షల మంది లబ్ధిదారులకు రాయితీ లభించనుంది.

హెచ్ఎన్ఎస్ఎస్‌కు భారీగా నిధులు

ఉమ్మడి జిల్లాకు వరప్రదాయినులు హెచ్ఎన్ఎస్ఎస్, జీఎన్ఎస్ఎస్ ప్రాజెక్టులు. గతేడాది హెచ్ఎన్ఎస్ఎస్‌కు రూ.3,243.63 కోట్లు కేటాయించగా జనవరి నాటికి రూ.687.74 కోట్లు అదనంగా ఖర్చు చేశారు. తాజా బడ్జెట్‌లో రూ.2,621.73 కోట్లు కేటాయించారు. దీంతో పీలేరు, చంద్రగిరి, పూతలపట్టు, జీడీనెల్లూరు, చిత్తూరు నియోజకవర్గాలతోపాటు పుంగనూరులోని పులిచెర్ల, సదుం మండలాలకు నీరందించే ప్రధాన కాలువ, నీవా ఉప కాలువ పనులు వచ్చే ఆర్థిక సంవత్సరంలోనే పూర్తవుతాయి. తిరుపతికి నీరందుతుంది. జీఎన్ఎస్ఎస్‌కు రూ.665.37 కోట్లు, సోమశిల-స్వర్ణముఖి రూ.63.50 కోట్లు, తెలుగు గంగ పనులకు రూ.359.20 కోట్లు కేటాయించారు.

ఆధ్యాత్మిక క్షేత్రానికి పర్యాటక సొబగులు

ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతికి పర్యాటక సొబగులు దిద్దనున్నారు. ప్రపంచస్థాయి పర్యాటక గమ్యస్థానంగా మారుస్తారు. హోటళ్లు, వినోద ప్రదేశాలు ఏర్పాటు చేస్తారు.

గ్రోత్ ఇంజిన్‌గా తిరుపతి

ప్రాంతీయ ఆకాంక్షల సాకారం.. సమ్మిళిత అభివృద్ధే ధ్యేయంగా విశాఖపట్నం, అమరావతితోపాటు తిరుపతి రీజియన్‌ను కీలకమైన గ్రోత్ ఇంజిన్‌గా గుర్తించారు. ఈ ప్రాంత అభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారన్నారు. పోలవరం- నల్లమలసాగర్ అనుసంధానించి సాగునీటి ఇక్కట్లు తీరుస్తారు. తద్వారా రాష్ట్రంలో శివారున ఉన్న చిత్తూరు, తిరుపతి జిల్లాలు సస్యశ్యామలమవుతాయి.

ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక వరాలు

- ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో రేబిస్ వ్యాధిని గుర్తించడానికి అత్యాధునిక పరిశోధనశాల.
- పీపీపీ పద్ధతిలో అత్యాధునిక సదుపాయాలతో తిరుపతిలో రైతు బజారు ఏర్పాటు.
- కుప్పంలో కృషి విజ్ఞాన కేంద్రం.
- రెండు జిల్లాల్లో 20 వరకు అన్న క్యాంటీన్లు, సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్.
- చిత్తూరులో ఏపీఎస్పీ బెటాలియన్.

బడి.. నూతన ఒరవడి

'మన బడి- మన భవిష్యత్తు'తో ప్రభుత్వ పాఠశాలలు బాగుపడనున్నాయి. 2,380 బడి భవనాలకు రూ.120 కోట్లు అవసరమని నివేదించారు. 60 శాతానికిపైగా పూర్తయిన పనులకు నిధులు వాడే అవకాశముంది. వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పిస్తారు.

ప్రజారోగ్యమే ధ్యేయంగా సంజీవని

ప్రజారోగ్యమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తోన్న కుప్పంలో సంజీవని ప్రాజెక్టును పైలట్‌గా చేపట్టారు. కుప్పంలోని 63,867 మందికి వైద్యపరీక్షలు చేసి.. గుర్తించిన 6,300 హైరిస్క్ కేసులను సంజీవని ప్రాజెక్టుకు అనుసంధానించారు. దీన్ని జిల్లావ్యాప్తంగా విస్తరించారు. చంద్రగిరి మండలంలోనూ అమలు చేయనున్నారు.

ఈఎస్ఐ సేవల విస్తరణ

తిరుపతి ఈఎస్ఐ ఆసుపత్రిని 50 పడకల నుంచి 100 పడకలకు విస్తరిస్తారు. శ్రీసిటీలో 30 పడకలతో ఈఎస్ఐ వైద్యశాల నెలకొల్పుతారు.

సద్యోముక్తి క్షేత్రం.. సర్వం సిద్ధం

శ్రీకాళహస్తిలో మహాశివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పంచభూత క్షేత్రాల్లో వాయులింగ క్షేత్రంగా, తలచుకున్నంతనే ముక్తి లభించే సద్యోముక్తి క్షేత్రంగా శ్రీకాళహస్తి విరాజిల్లుతోంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల క్షేత్రంలో ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. ఐదేళ్ల శ్రీకాళహస్తితో పాటు పలు ఆలయాల్లో జరిగిన తొక్కిసలాట దృష్ట్యా ప్రముఖ సూచనలతో జిల్లా అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. మునుపెన్నడూ లేని విధంగా భారీగా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. వరుస సెలవుల దృష్ట్యా దాదాపు లక్షకు పైగా భక్తులు వచ్చే అవకాశముందని ఆలయ అధికారగణం భావిస్తోంది.

ఆలయ ఆవరణలో పూల అలంకరణ

సర్వదర్శనం, ప్రత్యేక దర్శనాల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లు

- ఆదివారం వేకువజామున 2 గంటలకే సర్వదర్శనం చేసుకునేలా సన్నాహాలు పూర్తయ్యాయి.
- రాజగోపురం నుంచి సర్వదర్శనం, శివయ్య గోపురం నుంచి రూ.200, తిరుమంజన గోపురం నుంచి రూ.500 టికెట్లు కలిగిన భక్తులను అనుమతిస్తారు.
- నాలుగో ప్రవేశ ద్వారం నుంచి వీవీఐపీలు, ప్రోటోకాల్ దర్శనాలు ఉంటాయి.
- మహాలఘు దర్శనాన్ని నాలుగు వరుసలుగా కొనసాగిస్తున్నారు. లోటుపాట్లు సరిచేసేందుకు వీలుగా మూడు రోజులుగా మహాలఘు దర్శనాన్ని అమలు చేస్తున్నారు.
- దర్శనం కోసం క్యూలైన్లోకి వెళ్లే భక్తులు దర్శనం పూర్తయ్యాక బయటకు వచ్చేలా, ఎదురుగా ఎవరూ వెళ్లేందుకు వీల్లేకుండా క్యూలైన్లను ఏర్పాటు చేశారు.
- ముక్కంటి ఆలయంపై నుంచి భక్తకన్నప్ప కొండ వద్దకు చేరుకునేలా కొత్త మెట్ల మార్గాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.
- మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో నిర్వహించే రాహు, కేతు సర్పదోష నివారణ పూజలను రద్దు చేశారు.
- ఆలయం వద్దకు భక్తులు చేరుకునేలా ఉచిత బస్సులు, బ్యాటరీ వాహనాలు అందుబాటులో ఉంచారు.
- రెండు లక్షల లడ్డూలు, లక్ష పులిహోర, వడలు 50 వేలు, కల్యాణోత్సవ లడ్డూలు 50 వేలు, జిలేబీలు 25 వేలు, చిన్నలడ్డూలు 50 వేలు సిద్ధం చేశారు.
- పోలీసుశాఖ, ఆలయ అధికారులు సంయుక్తంగా భద్రతా చర్యలు చేపట్టారు. 195 నిఘా కెమెరాలను ఏర్పాటు చేశారు. పట్టణ వీధుల్లో మరో 60 పెట్టారు. చిన్నపిల్లలకు ట్యాగింగ్, డ్రోన్ కెమెరాలతో నిఘాను పర్యవేక్షించనున్నారు.
- సువర్ణముఖి నదిలో వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేశారు.

సూర్య.. చంద్ర ప్రభలపై అఖండ తేజోమూర్తి

చంద్రగిరి, న్యూస్‌టుడే: శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన శనివారం సూర్యప్రభ, చంద్రప్రభ వాహనాలపై స్వామివారు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా స్నపన తిరుమంజనం, ఊంజలసేవ చేపట్టారు. తిరువీధుల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొని వాహన సేవలను తిలకించారు. డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధనశేఖర్, కంకణభట్టర్ జాలా జీరంగాచార్యులు, దేవాలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

సూర్యప్రభపై స్వామివారు

● ఆదివారం ఉదయం రథోత్సవం, సాయంత్రం ఊంజల్‌సేవ, రాత్రికి అశ్వవాహనంపై భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు.

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే): నేరుగా వచ్చే భక్తులకు 12 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు 3 గంటల్లో దర్శనం లభించనుంది. ● శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శనివారం భక్తులకు 14 వేల సర్వ దర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి ఆదివారం ఉదయం 11 నుంచి రాత్రి 10 వరకు దర్శనం కానుంది.

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS | FREE COUNSELING | SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN FINLAND HUNGARY IRELAND
TIRUPATI
Contact Us
9666 27 8888
950 590 2476
GLOBAL DEGREES
EDUCATION & MORE

ప్రమాదం వెంటే ప్రయాణం

బంగారుపాళ్యం మండల కేంద్రంలోని అరగొండ వెళ్లే మార్గం నుంచి చిత్తూరు వెళ్లే మార్గంలో.. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న పెద్ద కాలువ వాహనదారులను భయభ్రాంతులకు గురిచేస్తోంది. నీరు వెళ్లేందుకు రోడ్డు వెంట తవ్విన లోతైన ఈ కాలువ ఎప్పుడు ఏ ప్రమాదం తెచ్చిపెడుతుందోనని వాహన చోదకులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. -ఈనాడు, చిత్తూరు

పూత బాగుంది.. పిందే అనుమానం

పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో మామిడి రైతుల్లో ఆందోళన

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఈసారి మామిడి పూత ఆరంభంలో ఆశించిన విధంగా ఉన్నా రాబోయే మూడు నెలలు ప్రకృతి పైనే భారం వేయాలి. వాస్తవానికి డిసెంబర్ 15 నుంచి జనవరి ఆఖరు వరకు పూత కాలం. అయితే ఈ ఏడు డిసెంబర్, జనవరిలో వాతావరణం అనుకూలించకపోవడంతో పూత ఆశించిన మేర రాలేదు. ఫిబ్రవరి మొదలు కొంచెం వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో విస్తారంగా పూత పూస్తోంది. అదే సమయంలో శివరాత్రి వరకే మంచు పడుతుంది. ఈ సమయంలోనే పిందెలు నిలబడే అవకాశం ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు.

- ఉమ్మడి జిల్లాలో మామిడి సాగు: 1.05 లక్షల హెక్టార్లు
- సాగు రకాలు: బేనీషా, తోతాపురి, రుమాని, కాలేపాడు, చందూర, ఇతరత్రా
- ఎగుమతి: నాగ్‌పూర్, నాందేడ్, హైదరాబాద్, ముంబయి, చెన్నై, పుణె
- పల్ప్ ఫ్యాక్టరీలు: 48 (దేశంలోనే అత్యధికం)

వాతావరణంలో మార్పులతో..

శివరాత్రి తర్వాత ఎండలు ప్రతాపాన్ని చూపనున్నాయి. ప్రస్తుతం రాత్రుల్లో మంచుతో కూడిన చలి ఉంది. పగలు మాత్రం సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఈ వాతావరణం పంట దిగుబడిపై ప్రభావం చూపుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే వేలాది రూపాయలు వ్యయం చేసి సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు. ఈసారి పూత ఆశాజనకంగా ఉండటంతో కౌలు యజమానులు తోటల కొనుగోలుకు మక్కువ చూపుతున్నారు. రైతులు మాత్రం మామిడి తోట కాపును విక్రయించేందుకు సుముఖత చూపడం లేదు.

నిత్యావసరాల పంపిణీకి నేడే ఆఖరు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: బియ్యం కార్డుదారులకు ఫిబ్రవరి నెల కోటా నిత్యావసర సరకుల పంపిణీ గడువు ఆదివారంతో ముగియనుంది. జిల్లాలో 5.47 లక్షల బియ్యం కార్డుదారులుండగా.. ఇప్పటి వరకు 89 శాతం కార్డులకు సరకులు అందజేశామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శంకరన్ తెలిపారు.

కలప దందా.. ఆపేదుందా!

కార్వేటినగరం అటవీశాఖ పరిధిలో కలప అక్రమ రవాణా ఇష్టారాజ్యంగా సాగుతోంది. కొందరు దళారులు కలపను అనుమతుల్లేకుండా తరలిస్తూ సొమ్ము చేసుకొంటున్నారు. ఇటుక బట్టీలు, సొంత వ్యాపారాలకు యథేచ్ఛగా తరలిస్తున్నా అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. –న్యూస్‌టుడే, కార్వేటినగరం

ARKADE AUTO
(Authorised Dealer for Ashok Leyland Light- Vehicle)
ASHOK LEYLAND Koi Manzil Door Nahin
WANTED
SALES
- Field Sales Executive - 6
- Telecalling and Finance Coordinator - 1
SERVICE
- SERVICE TECHNICIANS - 5 (TIRUPATI, PILER)
- Helper - 4 (TIRUPATI, PILER)
- Electrician - 1 (TIRUPATI)
+ Preferrable Small & Light Commercial Vehicle Experience
+ Freshers also can Apply
LOCATIONS :
TIRUPATI, CHITTOOR, MADANAPALLI, PALAMANER, PILER, PUTTUR
Candidates with relevant experience may Walk in for Interview
Date: 18th February 2026 (Wednesday) between 10:00 AM to 5 PM
EMAIL : arkadeautosales@gmail.com
INTERVIEW
ARKADE ASHOK LEYLAND, Beside RK Hyundai Showroom, Near Renigunta Road Arch, TIRUPATI - 517501.
Cell : 8977756738, 8977756739, 9676607476

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

48 గంటల్లో జాబ్‌కార్డు

అక్రమాల అడ్డుకట్టకు చర్యలు

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధి హామీ పథకంలో పలు మార్పులు చేర్పులు చేసింది. పథకం పేరును వికసిత్ భారత్ గ్రామీణ రోజ్‌గార్ మిషన్(వీబీజీ రామ్‌జీ)గా మారుస్తూ పని దినాలను 125 రోజులకు పెంచింది. ఇకపై సమయానికి వేతన చెల్లింపులు చేసేలా, ఆలస్యానికి పరిహారం అందించేలా భరోసానిస్తూ పథకాన్ని రూపొందించింది. ఇదే సమయంలో కొత్తగా జాబ్ కార్డు కావాలనుకునే వారికి జారీ సులభతరం చేసింది. ప్రస్తుతం దరఖాస్తు చేసిన 48 గంటల్లోనే జారీ చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈకేవైసీని అమల్లోకి తెచ్చింది. రెండుమూడు చోట్ల పేర్లు నమోదు చేయించుకోవడం, ఒకరి బదులు మరొకరు పనులు చేయడం, పనులకు రాని వారి పేర్లపై మస్టర్లు వేయడం వంటి అక్రమాలకు సాంకేతిక పరిజ్ఞానంతో అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోనున్నట్లు డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు.

ఇలా చేయండి..

ఆధార్‌కార్డుతో నేరుగా ఉపాధిహామీ క్షేత్ర సహాయకుడిని సంప్రదిస్తే ఈకేవైసీ పూర్తిచేసి దరఖాస్తు చేస్తారు. ఉన్నతాధికారులు పరిశీలించి కార్డు జారీ చేస్తారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..
అన్ని కులాల (TTD) ఉద్యోగస్థుల అవివాహితులకు సువర్ణావకాశం
నేడు అన్ని కులాల (TTD) ఉద్యోగస్థుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', "అన్ని కులాల (TTD) ఉద్యోగస్థుల" అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (15 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

లింగోద్భవం.. శివరాత్రి ప్రత్యేకం

అభిషేకప్రియునికి 11 కాలాల అభిషేకాలు

శివ మహాలింగ ఆవిర్భావాన్నే మహాశివరాత్రిగా పిలుస్తుంటారు. ఆ రోజు అర్ధరాత్రి అన్ని శివాలయాల్లో లింగోద్భవ అభిషేకాలు నిర్వహిస్తారు. ఆ సమయంలో ముక్కంటి ఆలయంలోని 11 కాలాలపాటు విశేష అభిషేకాలు నిర్వహిస్తారు. బ్రహ్మకాలంలో నిర్వహించే 11వ కాలాభిషేకాన్ని లింగోద్భవ అభిషేకంగా పిలుస్తారు.

ఆవిర్భావ వృత్తాంతం : విశాల విశ్వాన్ని సృష్టించి పోషిస్తున్నామన్న విషయమై బ్రహ్మ, విష్ణువుల మధ్య పోటీ ఏర్పడటం, అదే సమయంలో మహాలింగాకృతిలో ఆవిర్భవించిన మహాశివుడు ఆద్యంతాలను ఎవరు ముందుగా గుర్తిస్తారో వాళ్లు గొప్పవాళ్లని పరీక్ష పెడుతాడు. బ్రహ్మ హంస రూపంలో లింగాకృతి శిఖరం వైపునకు, మహావిష్ణువు వరాహమూర్తిగా లింగాకృతి అడుగుభాగానికి బయలుదేరుతారు. మహావిష్ణువు అంత్య భాగాన్ని కనుగొనలేకపోయానని చెప్తాడు. అదే సమయంలో సృష్టికర్త అయిన బ్రహ్మ మహాశివలింగం శిఖరాగ్ర భాగాన్ని చూశానని చెప్పడంతో ఆగ్రహానికి గురైన సదాశివుడు బ్రహ్మకు ఉన్న పంచముఖాల్లో ఒకదాన్ని భస్మం చేయడం, బ్రహ్మకు సాక్ష్యం పలికిన మొగిలిపువ్వు పూజకు పనికిరాదని, అలాగే గోమాత ముఖం శుభసూచికం కాదని శపిస్తాడు. అందుకు తార్కాణంగా ముక్కంటి ఆలయానికి వెనుకవైపున అద్భుతమైన లింగోద్భవ మూర్తి శిలావిగ్రహం ఎంతో ప్రాభవాన్ని సంతరించుకుంది.

✦ క్షీరసాగర మధనం సమయంలో ఉద్భవించిన హాలాహలంతో సమస్త లోకాలన్నీ భస్మీపటలం అయిపోతుంటాయి. ఆ సమయంలో విష్ణువు, బ్రహ్మ లయకారుని ప్రార్థించడంతో గరళాన్ని గొంతులో దాచుకుని గరళకంఠుడయ్యాడు. విష ప్రభావంతో రెప్పపాటు మహాశివుడు స్పృహతప్పి పడిపోవడంతో జగత్తులోని సమస్త జీవరాశులు సర్వేశ్వరుని కోసం ఉపవాస దీక్షలు చేపట్టిన దివ్యమైన రోజే మహాశివరాత్రి. అందుకే ఇది భక్తులందరికీ పండగైంది. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

జ్ఞానసంపన్నం.. దక్షిణామూర్తి అభిషేకం

మర్రిచెట్టు కింద ధ్యానముద్రలో ఉంటూ.. వేద, వేదాంగాలు, ఉపనిషత్తుల సారాన్ని మహర్షులకు అందించిన మహనీయులు దక్షిణామూర్తి. అందుకే ఆయన్ను గురు స్వరూపంగా శైవాగమ సంప్రదాయ భక్తులు పూజిస్తుంటారు. ద్రవిడ సంప్రదాయ పద్ధతిలో ఉన్న శైవాలయాల్లో శివాలయ గోడను ఆనుకుని దక్షిణం వైపున కొలువుదీరి ఉంటారు. అయితే శ్రీకాళహస్తిలో ఆలయంలోనికి ప్రవేశించగానే ప్రత్యేకంగా కొలువుదీరి, తొలుత దర్శనమిచ్చే మహిమాన్విత రూపం దక్షిణామూర్తి. అందులోనూ ఇక్కడ కొలువైనది.. మేధా దక్షిణామూర్తి. ఈయన్ను పూజించడం ద్వారా మేధస్సును సుసంపన్నం చేసుకోవచ్చని పురాణాలు చెబుతున్నాయి. ప్రతి గురువారం ఈయనకు నిర్వహించే అభిషేకాలు విశేష ప్రాచుర్యాన్ని పొందుతున్నాయి.

సేవా టికెట్: రూ.300
ప్రవేశం: ఒక్కరికి మాత్రమే
నిర్వహణ: ప్రతి గురువారం
సేవా ఫలం..: విద్యల్లో రాణించడం, ఉద్యోగ సాధన కోసం చేసే ప్రయత్నాలు ఫలించడం, గురుగ్రహ అనుగ్రహం, ఐశ్వర్యవృద్ధి కోసం దక్షిణామూర్తికి అభిషేకాలు జరుపుతుంటారు.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

శివరాత్రికి 60 ప్రత్యేక బస్సులు

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు ఆర్టీసీ డిపో నుంచి మహాశివరాత్రి పురస్కరించుకుని భక్తుల కోసం ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజరు మహేంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పుత్తూరు డిపో నుంచి సదాశివకోనకు వెళ్లే వారి కోసం నాగిలేరు వరకు 50, మూలకోన, కైలాసనాథ కోనకు 5 బస్సుల చొప్పున నడుపుతున్నట్లు వివరించారు. ఈ బస్సుల్లో సైతం మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు.

స్విమ్స్‌లో పలు పోస్టులకు ముఖాముఖి

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ ఎంఆర్‌సీ ప్రాజెక్టులో తాత్కాలిక ఉద్యోగ నియామకాల నిమిత్తం ఈనెల 19 నుంచి 23 వరకు ముఖాముఖి నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ల ఆర్ బిట్లా ఓ ప్రకటనలో తెలిపారు. మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్‌ఎం పోస్టులు నాలుగు చొప్పున, మమోగ్రఫీ టెక్నీషియన్, కార్డియోవాస్క్యులర్ టెక్నీషియన్ గ్రేడ్, డీఏవో, వీఆర్‌వో, మెడికో సోషల్ వర్కర్, ఎలక్ట్రీషియన్, డ్రైవరు పోస్టులు రెండు చొప్పున భర్తీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. అర్హులైన అభ్యర్థులు ముఖాముఖికి హాజరు కావాలని కోరారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.13-87, 1వ అంతస్తు, ఎపిసి కాంప్లెక్స్, మదనపల్లి రోడ్డు, పలమనేరు, చిత్తూరు జిల్లా -517408
సవరణ
తేది:18.01.2026న ఈనాడు దినపత్రిక నందు ప్రచురితమైన ఋణగ్రహీత జి.చంద్రశేఖర్ గారికి చెందిన లాంఛన స్వాధీనతా నోటీసు నందు ఋణ ఖాతా నెం.PLMNRTF1810050005 గా ప్రచురితమైనది. దీనిని 'PLMNRTF2303160013 అని చదువుకో గలరు. ఇందుకు సంబంధించిన ఇతర నియమ నిబంధనలన్నీ దినపత్రిక ప్రకటనలో ప్రచురించిన విధంగానే చదువుకోగలరు.
తేది:14.02.2026 సం॥ అధీకృత అధికారి,
ప్రదేశం:పలమనేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

జిల్లాకు చేరిన యూరియా

చిత్తూరు(వ్యవసాయం): రబీ సాగు అవసరాలకు యూరియా అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి తెలిపారు. శనివారం రోడ్డు మార్గంలో 540 టన్నుల యూరియా జిల్లాకు చేరిందన్నారు. ప్రస్తుతం జిల్లాలోని రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాలు, హోల్‌సేల్, రిటైల్ డీలర్ల వద్ద 3,100 టన్నుల యూరియా నిల్వ ఉందన్నారు.

దేశం గర్వించదగ్గ మహనీయుడు సంజీవయ్య

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: దేశం గర్వించదగ్గ మహనీయుడు మాజీ సీఎం, దివంగత దామోదరం సంజీవయ్య అని జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ అన్నారు. దామోదరం సంజీవయ్య జయంతి వేడుకల్ని శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. డీఆర్వో మోహన్‌కుమార్, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ విక్రమ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

సంజీవయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జేసీ ఆదర్శ్ రాజేంద్రన్

ఎర్రచందనం ముద్దాయిలపై పీడీ యాక్ట్

తిరుపతి(జీవకోన): ఎర్రచందనం అక్రమ రవాణా కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న కర్ణాటకకు చెందిన సయ్యద్ ఫైరోజ్ అలియాస్ ఫైరు, చిత్తూరు జిల్లాకు చెందిన రాజశేఖర్ అలియాస్ రాజాబాబు- బూస్‌పై ఏపీ టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు సిఫారసు మేరకు శనివారం కలెక్టరు ఎస్.వెంకటేశ్వర్ పీడీ యాక్ట్ అమలుచేశారు. వీరిద్దరూ ఎర్రచందనం కొల్లగొడుతూ వన్యమృగాల చట్టాలు ఉల్లంఘించి పలు నేరాలకు పాల్పడినట్లు గుర్తించామని టాస్క్‌ఫోర్సు ఎస్పీ పి.శ్రీనివాస్ వెల్లడించారు.

నందిపై శివపార్వతుల చిద్విలాసం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మొగిలీశ్వర స్వామి శనివారం అధికార నంది వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ఉత్సవ మండపంలో స్వామి అమ్మవార్లను అలంకరించి రథంపై అధిరోహించి మాడవీధుల్లో ఊరేగించారు. ఉభయదారులుగా గాండ్లపల్లెకు చెందిన సాంబశివనాయని వ్యవహరించారు.

శివరాత్రి జాగరణకు ఏర్పాట్లు

మొగిలీశ్వర స్వామి మహా శివరాత్రికి ఆలయాధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల రద్దీ నియంత్రణకు బారికేడ్లు ఏర్పాటు చేశారు. పలమనేరు డీఎస్పీ ప్రభాకర్ నేతృత్వంలో తాత్కాలిక పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసి ముగ్గురు సీఐలు, ఐదుగురు ఎస్సైలు, వంద మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. మొగిలీశ్వరస్వామి రాత్రి సింహవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పలమనేరు డిపో నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు మేనేజర్ అల్తాఫ్ బాషా తెలిపారు.

ఆకాశాన్నంటిన పూల ధరలు

మహాశివరాత్రిని పురస్కరించుకొని కుప్పం పూల మార్కెట్‌లో పూల ధరలకు రెక్కలొచ్చాయి. కుప్పం ప్రాంతంలో పండించిన పూలను కొనుగోలు చేసేందుకు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి వ్యాపారస్థులు రావడం, ఇక్కడి నుంచి తిరుపతి, విజయవాడ, బెంగళూరు, చెన్నై ప్రాంతాలకు పూలను ఎగుమతి చేశారు. బంతి పూలు మినహా మిగిలిన పూల ధరలు అధికంగా పలికాయి. కిలో మల్లెలు రూ.1,400, కనకాంబరం రూ.700-900, కాగడ రూ.520, చామంతి రూ.100-200, లిల్లీ రూ.160, రోజ రూ.150-200 ధరలు పలికాయి. పండగకు పూలు కొనుగోలు చేసేందుకు వచ్చిన జనంతో మార్కెట్ శనివారం కిటకిటలాడింది. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

జనంతో రద్దీగా ఉన్న పూల మార్కెట్

శివరాత్రి వేళ.. విద్యుదీకరణ జాగ్రత్తలు తప్పనిసరి

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చేపట్టే విద్యుదీకరణలో ప్రజలు విద్యుత్తు శాఖ సూచనలు, జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఆ శాఖ చిత్తూరు అర్బన్ డివిజన్ ఈఈ మునిచంద్ర తెలిపారు. ❖ దేవాలయాల విద్యుదీకరణలో నియమ నిబంధనలు పాటించాలి. ❖ లైసెన్స్ ఎలక్ట్రిక్ కాంట్రాక్టర్ ద్వారానే చేపట్టాలి. ❖ విద్యుత్తు సరఫరాకు ఎర్త్ లీకేజీ సర్క్యూట్ బ్రేకర్ అమర్చుకోవాలి. ❖ దేవాలయాలకు విద్యుత్తు అందించే వైర్లు 2.5 చదరపు మిల్లీమీటర్ల కంటే తక్కువగా ఉంచరాదు. ❖ ప్రతి సర్క్యూట్‌కు 800 వాట్ల కంటే అధిక లోడు వేయరాదు. ❖ ప్రతి దేవాలయం వద్ద 5 కిలోల కార్బన్‌డయాక్సైడ్ నిండి ఉన్న అగ్నిమాపక సిలిండర్లను అమర్చుకోవాలి. ❖ 2 బకెట్లలో ఇసుక నింపి పెట్టుకోవాలి. ❖ స్వామివారి ఊరేగింపులో విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బంది సహకారంతో తగు భద్రతా చర్యలు పాటించాలని ఆయన తెలిపారు.

ప్రత్యేక పర్యాటక రైల్లో కశ్మీర్ లోయ, వైష్ణోదేవి యాత్ర

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: కశ్మీర్ లోయ అందాల వీక్షణతో పాటు వైష్ణోదేవి పుణ్యక్షేత్రాన్ని దర్శించాలనుకునే భక్తుల సౌకర్యార్థం ఏప్రిల్ 11వ తేదీన భారత్ గౌరవ్ రైలు పేరుతో ప్రత్యేక పర్యాటక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శనివారం తెలిపారు. ఈ ప్రత్యేక పర్యాటక రైలు పెనుకొండ, ధర్మవరం, అనంతపురం, గుత్తి, కర్నూలు, గద్వాల్, మహబూబ్‌నగర్, సికింద్రాబాద్ నుంచి నడుస్తుందని చెప్పారు. టికెట్ల బుకింగ్ కోసం నేరుగా ఫోన్ నంబర్ 93550 21516లో సంప్రదించాలని లేదా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడానికి www.tourtimes.in చేయవచ్చన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Start Export Business Without Investment, Earn Monthly Good Income. SMS/Whatsapp Address: 98421 16924.

FOR SALE

వాలెంటైన్స్‌కి 92.5 వెండి ఆభరణాలు, కాయిన్స్, కీచైన్స్, [illegible] © 9849027171.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

REAL ESTATE

GENERAL

గుంటూరుజిల్లా, గోరంట్ల, [illegible] సంప్ర: 9399955545.

FLAT FOR SALE

GENERAL

NEW EAST 4TH FLOOR/ West 1st Floor 3BHK Flats 1450 Sft SALE at Hathiramji Colony, Near Annamaiah Circle, TPTY.9885275099.

HOUSE FOR SALE

GENERAL

తిరుపతి కొటకొమ్మల [illegible] ఉత్తరం G+2 స్వంత [illegible] © 6301663544, 93915 64124.

తిరుపతి కపిలతీర్థం దగ్గరలో NGO's కాలనీలో అపార్ట్‌మెంట్ నందు Ready to Occupy 2 BHK Pent House అమ్మకానికి కలదు. © 96668 21667.

తిరుపతి [illegible] తుమ్మలగుంట [illegible] 17అంకణముల రెండంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలదు. © 97056 88405, 91823 22151.

తిరుపతి ఆంధ్రాబ్యాంకు కాలనీ [illegible] G+1 ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకమునకు కలదు. 94418 77128, 93901 45085.

LAND FOR SALE

GENERAL

Commercial Land for Sale. Opp. Vijayawada Airport Adjacent to NH-16. 93.5 Cents Land Interested Parties. © 9908721049.

[illegible] © 7989916006

PLOT FOR SALE

GENERAL

TUDA APPROVED, 200 Ank @ 20,000/- East, West Two Side 40 Road with Compound Wall @ Bore Well, Near Taduku, Puttur. 9849284874.

8 KMS From TAJ Hotel (Tirupati Town), Residential Plots for Immediate SALE. Contact: 09790348192.

చిత్తూరు [illegible] 1800 Sft [illegible] © 62811 85837.

ఎయిర్‌పోర్ట్ సమీపంలో [illegible] © 37000. 9959228774.

తిరుచానూరు అమ్మవారి గుడి [illegible] 8099988088.

[illegible] 9966262221/ 9502774175

తిరుపతి ఎయిర్‌పోర్ట్ [illegible] 80997 85333.

చంద్రగిరి వద్ద, [illegible] © 91548 41821.

1.తిరుపతి [illegible] 9505502346.

PLOTS FOR SALE
[illegible]
9493547663

LEASE

GENERAL

తెలంగాణ, ఖమ్మంలో 3021 [illegible] 9848531544. bit.ly/4rMldEv

New Construction [illegible] © 90142 26257.

తిరుపతి 10KM [illegible] © 76619 10878.

LEASE/ RENT

GENERAL

Semi-Permanent Shed with Partly Open & Partly Sheet Roofing. Total Area: 11,431 Sq.ft. (161'x71')- 330 Ankanas. Water & Power Supply Available. Cont: 8074685465.

COMMERCIAL SHOP PLACE FOR RENT
తిరుపతి కమర్షియల్ మున్సిపల్ కార్పొరేషన్ జంక్షన్‌లోని కరూర్ వైశ్యాబ్యాంక్ బిల్డింగ్ మొదటి అంతస్తులో మంచి వ్యాపారానికి అనువైన 550 చదరపు అడుగుల జాగా బాడుగకు కలదు.
-: CONTACT :-
90001 11272

AGRICULTURE LANDS

GENERAL

NH-16కి ఆతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

TO LET

TO-LET: 2BHK, East Facing 1st Floor available for rent at 4-35/A, Sri Krishna Nagar, MR Palli, Tirupati. © 90527 93238.

NEXT TO LALITHA Jewellery (Chittoor) Opp: to Gangineni Cheruvu Ground Floor Shop 20000/- Rs, First Floor Shop 15000/-Rs. Suitable for Showrooms, Bank Offices Number: 74110 41746.

తిరుపతి PK లేఔట్ పార్థ డెంటల్‌కు Opp: MPRC బిల్డింగ్ నందు 2 షాపులు ఏజెన్సీలకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 99085 47557.

తిరుపతి కోట కొమ్మలవీధి 15x38 కమర్షియల్ భవనము షోరూములకు, ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 98850 59733, 94409 34524.

TOLET/ LEASE
COMMERCIAL SPACE
K.T.Road, TIRUPATI
(Premium Location)
3 Floors with Parking
Ideal for
CORPORATE & REGIONAL OFFICES
IT FIRMS BANKS SHOWROOMS etc.
Cont: 9866858628, 9100679196

JOBS

Data Entry and Marketing, EDN: 10th, 12th - Degree, Age: 18 to 35, Sal; 12K/15K/20K, Place; Puttur. © 9000379679.

G Digital షోరూం మదనపల్లి, వాయల్పాడు నందు పనిచేయుటకు Manager/ Sales Staff కావలెను. M/F, A: 19-35, Q: Inter/ Degree © 9182125692, 9705826033.

Teachers LKG to 10th. Salary, 15K-40K, Drivers upto 22K, Watchman upto 15K. RTS Schools, Mangalam, TPT. © 93923 22270.

ADMISSION PRO for Om Narayana E.M. High School. Q: Any Degree, S: 15 to 30K + Incentives, TPT. Anmh, NLR Dt. © 81068 91985.

Wanted Telecallers, Marketing Executives & Counselors for reputed organization in Tirupathi. Con: 7207073377.

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

Wanted: Female Teachers for Primary Maths & Science, Higher Maths (upto 8th) & Hindi. Fluency in English is Must. Bhuvaneshwari Vidyanikethan, Tiruchanur. Cell:9966371716.

Reputed Putty Manufacturing Industry, Near Naidupet, Tirupati Dt. Requires 1.Chemist 3Numbers (B.Sc. or M.Sc.) 2.Mechanical Fitters 2Members, 3.Supervisor 8Members, Any Degree, Min. Computer Knowledge and Comm. Skills, 4.Plant Head 10-15 Yrs. Experience in Cement&Grinding Putty, 5.Forklift Driver -1 Number, 6. Mechanical Stores Incharge 1Number. Exp.3 to 5Years, 7.Mechanical Engineer 1Number. Exp- 3 to 5Years © 91107 86113, 98660 13723. Email: sravan4895 @ gmail.com, srinu.hr @ rediffmail.com

Sri Medha CA Academy, Vijayawada requires M/F Hostel Wardens & JL's for Eco, Maths & Accounts. Qualification: Any Degree/ PG, Age: 25-40 Years. Salary upto ₹ 13K + Accommodation. 91542 10069.

WE ARE HIRING Grade 1&Grade 2 Mother Teacher Primary Mathematics Teacher, Primary Science, Primary Social, Primary Telugu, Secondary Hindi, Pre Primary Co-Ordinator- Minimum 2Yrs Experience. Interested Candidates Can Send Your Resume to Director. tapasya @ gmail.com. © 7981480818.

MAHALAKSHMI ENTERPRISES, Tirupati Required 20 Members Brand Executives Salary 20000/-. Cont: 94913 11711, 94925 59923.

WANTED: TEACHERS Nursery to 10th all Subjects Art & Craft, Abacus, Calligraphy & Communication Skills, Holly Green E.M. School, Tiruchanuru Road, Tirupati. Interviews on 22-02-26. @ sunday send resume to hollygreentpt@ gmail. com or whatsapp 8333830044/ 55.

ప్రముఖ అడ్వకేట్ లా ఫర్మ్ ఆఫీసు నందు ఒంగోలు, నెల్లూరు, తిరుపతి ఏరియాల్లో డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. కంప్యూటర్ అనుభవం తప్పనిసరి. జీతం 10,000/- to 12,000/-. సంప్ర: 94412 49798.

తిరుపతి ఎయిర్‌బైపాస్‌రోడ్లో గల KVR జ్యువెలరీలో పని చేయుటకు Sales Executives కావలెను.Q-డిగ్రీ, Age 25-35Y. ఆకర్షణీయమైన జీతం. 7702496916, 8639768068.

తిరుపతిలోని శ్రీ సాయిపద్మ సూపర్‌మార్కెట్‌లో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల కాషియర్ (M/F) Q: Deg/ Int & డెలివరీ బాయ్స్, అసిస్టెంట్స్ కావలెను. 9704500005.

TELE CALLING కొరకు House Wifes మరియు Retired Persons కావలెను. Contact: 86867 78080.

తిరుపతిలోని ప్రముఖ ఫోటోస్టూడియోలో పనిచేయుటకు అమ్మాయి కావలెను. Qual: ఇంటర్ ఆపైన, Cont: 9701425835.

గూడ్స్ ఆటో డ్రైవర్ -1 (టౌన్‌లో డెలివరి చేయుటకు) కావలెను. అనుభవం, లైసెన్స్, బ్యాడ్జ్ కలిగి ఉండవలెను. సంప్రదించ గలరు. © 97034 02722

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18K to 20K. ©96404 00073, 98485 71888.

రేణిగుంట సబ్ రిజిస్టర్ ఆఫీస్ దగ్గర పనిచేయుటకు తెలుగు/ ఇంగ్లీషు టైప్ తెలిసిన వాళ్ళు కావలెను. 97004 58265/ 98482 57090.

చెన్నైలో పనిచేయుటకు మహిళ వంట మనిషి కావలెను. సంప్రదించండి: 73585 42038.

Elica గ్యాస్ స్టవ్ చిమ్నీస్ షోరూం నందు పనిచేయుటకు షోరూం సేల్స్ ఎగ్జిక్యూటివ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. అనుభవమున్న వారికి ప్రాధాన్యత, తిరుపతి. Cont: 72888 88188

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును © 7569103916.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను/పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. © 8520980099, 8520874499

తిరుపతిలో ప్రముఖ మెడికల్ స్టోర్ నందు పనిచేయుటకు బాయ్స్ కావలెను. Contact: 90529 99648.

శ్రీ ఆదిత్య బుక్ సెంటర్ ప్రకాశం రోడ్డు, తిరుపతి నందు పనిచేయుటకు యువకులు కావలెను. © 83329 72720.

క్వాంటమ్ IIT, NEET ఇన్స్టిట్యూట్ మార్కెటింగ్/ కౌన్సిలర్/ టెలీకాలర్ అవసరం. జీతం + ఇన్సెంటివ్స్ ఫ్రెషర్స్ కూడా అర్హులు. © 70131 19918.

అయోధ్య సొసైటి, తిరుపతికి రికవరీ ఆఫీసర్స్ - 4 కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Cont: 78427 30185, 70136 98363.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మదనపల్లిలో పనిచేయుటకు. 10 Hr డ్యూటీ జీతం: 11,000/-. © 72880 04466

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. © 94901 19768.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

HEALTH & CARE ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు?
ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్

Dr. K.HARSHA
MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS
CONSULTANT UROLOGIST & ANDROLOGIST

DENTAL

మేఘన దంత వైద్యశాల
18-2-91/B, అశోక్‌నగర్, తిరుపతి.
LASERS & DIGITAL టెక్నాలజీతో రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్ మరియు ZERCONIUM CROWNS చేయబడును.
TTD, POSTAL, APSPDCL ఉద్యోగులకు రీయంబర్స్‌మెంట్ మరియు రాష్ట్ర ప్రభుత్వ, APSRTC, యూనివర్శిటీ ఉద్యోగులకు క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్
డా॥ ఎం.హేమాద్రి, MDS
0877-2248330, 6648330, 7893327036

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్
డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి,
0877-2258183, 9490109100
ప్రముఖ గుండె వైద్య నిపుణులు
డా॥ సి.వెంకటరమణ
ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ)
✿ సంపూర్ణ గుండె చికిత్స
✿ ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్
✿ పీడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు ✿ టియం.టి, హోల్టర్
✿ ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి
✿ పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్
✿ వెంటిలేటర్ సదుపాయం
✿ 24 గం॥ ఐసియు
ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు
డా॥ ఆర్.నిరుపమ
ఎం.బి.బి.ఎస్., డిజిఓ
✿ స్త్రీలకు & అడోలెసెంట్ కేర్ క్లినిక్
✿ పిల్లలు లేనివారికి చికిత్స
✿ నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు ✿ అల్ట్రాసౌండ్ స్కానింగ్
✿ ల్యాపరోస్కోపి & క్రయోథెరపి
EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

SKIN

ప్రొ॥ డా॥V. సుధాకర్‌బాబు MD, DDVLచర్మ,సుఖ, HIV/AIDS/ కాస్మటాలజి సమస్యలకు ఉ॥10 - 12 గం॥, సా॥6-8గం॥ చిన్నబజారువీధి, తిరుపతి.9618976619.

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్

డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606
7337556382

PAEDIATRIC

శ్రీ విష్ణు చిల్డ్రన్స్ హాస్పిటల్
SV CHILDREN'S HOSPITAL మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
డా॥ కె.కీర్తన
MD Pediatrics, SVMC, Ex-Senior Resident RUIA - Fellowship in Neonatology
పుట్టిన బిడ్డల & చిన్న పిల్లల స్పెషలిస్ట్
+ 24 గం॥ల అత్యవసర చికిత్స
+ NICU + PICU + నెల తక్కువ, బరువు తక్కువ పిల్లలకు చికిత్స
+ వెంటిలేటర్
+ CPAP, SURFACTANT వేయుట
+ అన్ని రకాల టీకాలు వేయబడును
6303553359

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. © 74161 10259.

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
చెస్ట్, అలెర్జీ & గైనకాలజీ
★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి.,
24 గంటల అత్యవసర కేసులు చూడబడును
డా॥ ఎస్.సూర్యప్రకాష్ MBBS, DNB(Pulmonology), DTCD, FCCP
డా॥ బి. మాధవి MBBS, DGO, DNB (OBG & GYN.)
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు.
10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2280567, 2229444, 9247779341

డా॥ సి.తిరుమల, MD (చెస్ట్), శ్రీ జగన్నాథ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్ శ్వాసకోశ వ్యాధుల నిపుణులు. ఆస్మా, అలర్జీ, T.B., కొవిడ్ సమస్యలకు సంప్ర: 18-3-53, శాంతినగర్, ఖాదీకాలనీ, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి. © 94411 74811.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. © 80999 37392, 80999 37393.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
• పక్షవాతం, మూర్ఛ వ్యాధి
• తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
• నరములు, కండరముల జబ్బులు
• మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
• తల, కాళ్లు చేతులు వణుకుట
• మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు
MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. © 0877-2231599, 2230331, 85005 15515.

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. © 94944 03825.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా॥ రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో)
576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
© 0877-2226668, 9394831151

HAIR CARE

సూర్య స్కిన్ & హేర్ హాస్పిటల్, 208, కోటకొమ్మల వీధి, Opp: వినాయక స్వామి గుడి, తిరుపతి. © 96666 30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

PSYCHIATRIST

Dr. కె. కవిత, MD (Psy). మానసిక వైద్య నిపుణులు, శ్రీ వేంకటేశ్వర న్యూరో సైకియాట్రి క్లినిక్ మరియు కౌన్సిలింగ్ సెంటర్, (1st Floor, శ్రీ వేంకటేశ్వర ENT హాస్పిటల్) రష్ హాస్పిటల్ వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. © 95025 29719.

చిత్తూరు

● చిత్తూరు ● పూతలపట్టు ● గంగాధరనెల్లూరు ● నగరి

ఔషధ దుకాణాల మాఫియాపై చర్యలు తీసుకోండి

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఔషధ దుకాణాలపై ప్రభుత్వ ఔషధ నియంత్రణాధికారుల నియంత్రణ లేకపోవడంతోనే రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ, కాలం చెల్లిన మందుల విక్రయాలు విచ్చలవిడిగా సాగుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్ ఆరోపించారు. స్థానిక జిల్లా ఔషధ నియంత్రణ అధికారి కార్యాలయం ఎదుట శనివారం నిరసన చేపట్టారు. ప్రైవేటు నర్సింగ్ హోంలు, వైద్యాధికారులు రాసిచ్చే మందుల చీటీ లేకుండానే ఔషధ దుకాణాల్లో మందుల విక్రయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సీపీఐ నాయకులు గోపినాథ్, మణి, దాసరి చంద్ర, సత్యమూర్తి, విజయకుమార్, రఘు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

గుడిపాల, న్యూస్‌టుడే: పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని వైద్యాధికారి చంద్రమహేష్ అన్నారు. నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా శనివారం పీహెచ్‌సీలో ఆరోగ్య కార్యకర్తలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. సూపర్‌వైజర్లు విజయ, చంద్రశేఖర్, సిబ్బంది పవిత్ర, ఉమామహేశ్వరి, హేమలత, సుమజ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

నగరి, న్యూస్‌టుడే: ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు డా. రామచంద్రన్ పేర్కొన్నారు. నగరి విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనంలో శనివారం జరిగిన వాకర్స్ అసోసియేషన్ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నడక ద్వారా పలు అనారోగ్య సమస్యలు దూరమవుతాయన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీపతి, ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, కార్యదర్శి మనోహర్‌నాయుడు, రాజశేఖర్, రమేష్, కోశాధికారి కుప్పయ్య, భక్తవత్సలం, సోమసుందరం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 17న చేపట్టిన చలో విజయవాడను జయప్రదం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవీ రమణ తెలిపారు. స్థానిక యూటీఎఫ్ భవన్‌లో శనివారం సాయంత్రం చలో విజయవాడ కార్యక్రమ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై రణభేరి 2.0 కార్యక్రమాన్ని విజయవాడలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి మణిగండన్, నాయకులు సదాశివరెడ్డి, రెహానాబేగం, సోమశేఖర్‌నాయుడు, రేవతి, పద్మావతి, లీలావతి, జ్యోతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వినియోగం హానికరం

మానవహారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పెనుమూరు, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలను వినియోగించడం హానికరమని స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్‌బాబు అన్నారు. శనివారం డ్రగ్స్ వాడకంపై కలిగే అనర్థాలను వివరిస్తూ ర్యాలీ నిర్వహించి బస్టాండులో మానవహారం నిర్వహించారు. ఎంఈవో2 భాస్కరనాయుడు పాల్గొన్నారు.

సమకాలీన పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్

చిత్తూరు కలెక్టరేట్, చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: ప్రస్తుత సమకాలీన పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రజాప్రతినిధులు, మేధావులు, విద్యావేత్తలు అంటున్నారు. ఆదాయం తక్కువ-ఖర్చులు ఎక్కువ అన్నట్లుగా బడ్జెట్ ఉందని, ఇబ్బందుల్ని అధిగమించినప్పుడే రాష్ట్ర ప్రగతి సాకారమవుతుందని తమ అభిప్రాయాల్ని వెల్లడించారు.

ఏపీకి పూర్వ వైభవం

బడ్జెట్ ఏపీ బ్రాండ్‌ని తిరిగి సాధిస్తూ పూర్వ వైభవాన్ని సాధించేలా ఉంది. ఆర్థిక ఇబ్బందులున్నా, ఇచ్చిన హామీల మేరకు అన్ని సంక్షేమ పథకాలకు పూర్తి స్థాయిలో కేటాయింపులు చేశారు. చిత్తూరు జిల్లాలో హార్టికల్చర్ క్లస్టర్ ఏర్పాటుపై ప్రకటన హర్షణీయం.

-గురజాల జగన్మోహన్, చిత్తూరు ఎమ్మెల్యే

జీవన ప్రమాణాలు పెంచేలా

రాష్ట్ర బడ్జెట్ సామాన్యుల జీవన ప్రమాణాలు పెంచేలా ఉంది. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, మహిళా సాధికారత, నిరుద్యోగ భృతి, రాయలసీమ ప్రాజెక్టులకు పూర్తి కేటాయింపులతో సామాన్యుల అవసరాలను తీర్చేలా బడ్జెట్ రూపకల్పన ఉంది. రవాణా, గృహ నిర్మాణం, విద్యుత్ రంగాలకు పెద్దపీట వేసింది. **- దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎంపీ**

హంద్రీనీవాకు పెద్దపీట

వెనుకపడిన రాయలసీమను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దనున్నారు. జిల్లాలో హంద్రీ- నీవా ప్రాజెక్టుకు పెద్దపీట వేశారు. ప్రతి కుటుంబ ఆదాయాన్ని పెంచేలా బడ్జెట్ ఉంది. సమకాలీన పరిస్థితుల్లో ఇలా కేటాయింపులు చేయడం ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే సాధ్యమే.

-మురళీ మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే

పెట్టుబడుల ఆకర్షణకు మార్గం

ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం. దీంతో ప్రైవేటు పెట్టుబడుల్ని ఆకర్షించేందుకు మార్గం సుగమమవుతుంది. వడ్డీ రుణాల ఆర్థిక భారం తగ్గించుకోవాలి.

- ఆర్ఆర్ మురళి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యుడు, చిత్తూరు

విద్యాశాఖకు కేటాయింపులు బాగున్నాయి

పాఠశాల విద్యకు నిధుల కేటాయింపులు బాగున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థుల నమోదును పెంచాలి. గ్రామాల్లో తాగునీటి సౌకర్యాల కల్పన నిమిత్తం జల్ జీవన్‌కు జిల్లాకు కేటాయింపులు ఆశిస్తున్నాం.

- చిట్టిబాబు, విశ్రాంత డీవైఈవో

వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలి

ప్రతి ఎకరాకు సాగునీరు అందించి, సాంకేతిక సాయంతో గత సీజన్‌లో మామిడి రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలి. ఉద్యాన రంగంలో జిల్లా మామిడి రైతాంగానికి మంచి ధరలు చెల్లించేలా కేటాయింపులు జరగాలి.

- రాజరత్నం, ప్రజాహిత సేవా సంస్థ అధ్యక్షుడు.

'ధైర్య-స్పర్శ'కు అమరరాజ సహకారం

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లాలో పోలీసు అధికారులు ధైర్య-స్పర్శ కార్యక్రమంతో ప్రజల భద్రతకు భరోసా ఇస్తుంటే.. తామూ సహకరిస్తామని అమరరాజ సంస్థ ముందుకొచ్చింది. ధైర్య-స్పర్శ కార్యక్రమంలో భాగంగా ఆయా ప్రాంతాల్లో ప్రజల భద్రత కోసం అవసరమైన ఏర్పాట్ల ఖర్చును తాము భరిస్తామని ముందుకొచ్చారు. శిక్షణ ఏఎస్పీ తరుణ్ పాహ్వా, ప్రత్యేక బ్రాంచి ఇన్‌స్పెక్టర్ మురళీమోహన్‌తో పాటు సంస్థ తరఫున లక్ష్మీనారాయణ, భక్తవత్సలనాయుడు, సుజాతలు పరిశీలించారు.

22న గాయత్రీ మహా యజ్ఞం

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: సిద్ధ సమాధి యోగా(ఎస్ఎస్‌వై) ఆధ్వర్యంలో ఈ నెల 22న శ్రీ గాయత్రీ మహాయజ్ఞాన్ని నిర్వహించనున్నట్లు యోగా గురువు నరేంద్రకుమార్ తెలిపారు. స్థానిక తపోవనంలో ఉదయం 8.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు.

బ్యాటరీ ద్విచక్ర వాహనం విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి ధర్మవరానికి చెందిన దేవిరెడ్డి వేణుగోపాల్ రూ.35 వేలు విలువ చేసే బ్యాటరీ ద్విచక్ర వాహనాన్ని విరాళంగా ఆలయ ఈవో పెంచల కిశోర్‌కు శనివారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలను అందించారు.

మహారాజరాజ శ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, పుత్తూరు

E.P.No. 8/2018, O.S.No. 146/2015

నీలం. లక్ష్మి కుమారి మరియు ఇద్దరు ఇతరులు D.Hrs/వాదులు

Vs

నీలం. నారాయణ @ నారాయణ స్వామి J.Dr/ప్రతివాది

వేలం ప్రకటన

[illegible]

SCHEDULE:

Item No. 1: Chittoor District - Sri Balaji Registration District - Karvetinagaram Sub - District, No.74 Karvetinagaram Village Accounts - Agricultural Lands in Survey No.99/2 an extent of Ac. 1. 40 Cents within the following boundaries: East: Land of N.Subbaramaiah and commonway. West: Gutta, North: Gutta, South: Lands of N. Subbarayulu & others.

D.Hrs Value: Rs. 6,00,000/-
FA Value: Rs. 7,00,000/-
SRO Value: 9,14,000/-

MEDI. JAYASANKAR, D. HEMAKUMAR, N. KOTESWARA RAO

D.Hrs/ వాదుల తరఫు న్యాయవాదులు, పుత్తూరు. Cell: 9397011158

కష్టం ఆగండి.. మరమ్మతులో ఉందండి

చిత్తూరు ప్రజలకు ప్రధాన దారైన రిజర్వు ఫారెస్టు మార్గం మూడు రోజుల పాటు మూసివేశారు. రైల్వేలైను పనులు జరుగుతుండటంతో ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని పనులకు ఆటంకం కలగకుండా ఈ మార్గాన్ని మూసేశారు. గిరింపేట, వేలూరు రోడ్డులోకి వెళ్లేందుకు నగరంలో అధికంగా ట్రాఫిక్ ఉండటంతో ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. –ఈనాడు, చిత్తూరు

ప్రమాదకరంగా ముళ్లపొదలు

మండల కేంద్రం నిండ్ర-ఆళ్లగారిపేట మార్గంలో తారురోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ముళ్లపొదలు పెరిగాయి. ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలు రోడ్డుకు ఇరువైపులా ఒకదానికొకటి రోడ్డుకు అడ్డంగా వాలి ప్రమాదకరంగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ మార్గంలో రైతులు సాగు చేసిన వరి ధాన్యం, చెరకు లోడ్లను తీసుకెళ్లడానికి ఇబ్బందికరంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది. –న్యూస్‌టుడే, నిండ్ర

తవ్వారు.. వదిలేశారు

నగరంలోని దుర్గానగర్ కాలనీ ప్రధాన వీధిలో నీటి పైపులైన్ మరమ్మతు కోసం తవ్విన గుంత ఇది. మరమ్మతు పనులు పూర్తయి నెల రోజులు గడుస్తున్నా గుంతను పూడ్చలేదు. రాత్రివేళల్లో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నట్లు స్థానికులు తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు గుంతను పూడ్చడానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. –న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

మూగజీవాల కోసమైనా బాగు చేయండి

జీడీనెల్లూరులోని ప్రాంతీయ పశువైద్య కేంద్ర భవనం, గోదాము పాడైపోయింది. 40 ఏళ్ల క్రితం నిర్మించిన భవనాలు కావడంతో పైకప్పు పెచ్చులు ఊడి, [illegible]. మందులు, దాణా, పశుగ్రాస విత్తనాలు నిల్వ చేయలేక దూరప్రాంతాలైన పశువైద్య ఉపకేంద్రాల్లో, రైతు సేవా కేంద్రాల్లో ఉంచడం వల్ల పాడిరైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

–న్యూస్‌టుడే, గంగాధరనెల్లూరు

దుస్థితిలో ఆరోగ్య ఉపకేంద్రాలు

పుత్తూరు పురపాలికలో బత్తలవారి కండ్రిగలో ఆరోగ్య ఉపకేంద్రం శిథిలావస్థకు చేరుకుంది. అదే ఆవరణలోని పాఠశాల, స్వయం సహాయక సంఘాలు సమావేశాలు నిర్వహించుకునేందుకు ఏర్పాటు చేసిన మహిళా భవనాన్ని సైతం మూసేశారు. దీంతో ఆ భవనాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. **-న్యూస్‌టుడే, పుత్తూరు**

మినీ వ్యాన్‌కి మంటలు

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: చిత్తూరు నగరం కొంగారెడ్డిపల్లిలోని సితారత్నమ్మ పార్కు వద్ద శనివారం రాత్రి ఓ మినీ వ్యాన్‌లో మంటలు చెలరేగాయి. స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించి అదుపు చేసే ప్రయత్నం చేశారు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

శివరాత్రికి ఆలయాల ముస్తాబు

గిరింపేటలో విద్యుద్దీపాలంకరణ

కామధేను వాహనంపై చిదంబరేశ్వరస్వామి

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: మహా శివరాత్రి సందర్భంగా నగరంలోని శైవాలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. ఆదివారం వేకువజాము నుంచి స్వామివారికి నాలుగు కాలాల్లో అభిషేక సేవల్ని నిర్వహించనున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లుగా ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గిరింపేటలోని శ్రీ చిదంబరేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారి ఉత్సవర్లు శనివారం కామధేను వాహన సేవలో విహరిస్తూ భక్తులకు దర్శనభాగ్యం కలిగించారు. ✦ **నగరి, న్యూస్‌టుడే:** మహాశివరాత్రి పురస్కరించుకొని నగరి మండలంలో భక్తుల కోసం బుగ్గదేవాలయంలో తితిదే ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గుండ్రాజుకుప్పంలో హనుమతేశ్వరస్వామి, కీళ్లపట్టు చంద్రమౌళీశ్వరస్వామి, సత్రవాడ చిదంరేశ్వరస్వామి, నగరి శ్రీకామాక్షి సమేత కరకంఠేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ✦ **పుత్తూరు:** కార్వేటినగరం రోడ్డులోని శ్రీకామాక్షీ సమేత శ్రీసదాశివేశ్వర ఆలయాన్ని ఉపాధ్యాయ మిత్రం బృందం వెయ్యి కేజీల పూలు, 500 కేజీల పండ్లతో అలంకరించారు. అందరి సహకారంతో ఆలయంలో కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి జయకృష్ణ తెలిపారు. రాత్రి స్వామి వారి నంది వాహన సేవ, అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పటిష్ఠ బందోబస్తు: సీఐ

వెదురుకుప్పం: మండలంలోని శివాలయాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు కార్వేటినగరం సీఐ హనుమంతప్ప తెలిపారు. శనివారం మండల పరిధిలోని డీఆర్ఎన్ కండ్రిగ కొండ మల్లీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి ఏర్పాట్లను సీఐ పరిశీలించారు. ఎస్సై నవీన్‌బాబుతో కలిసి స్వామివారి దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం

పెనుమూరు, న్యూస్‌టుడే: సి.రామాపురం శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం మహా చండీహోమం నిర్వహించారు. కావూరివారిపల్లె బస్టాపు వద్ద ఉన్న ఆలయం వద్ద శివపార్వతుల కల్యాణం జరిగింది.

నంది వాహనంపై భవుని దర్శనం

తవణంపల్లె, న్యూస్‌టుడే: స్థానిక శ్రీకాళభైరేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి నంది వాహనంపై పురవీధుల్లో ఊరేగారు. ఉదయం స్వామివారికి వెంకటాచలపతి కుటుంబసభ్యులు ఉభయదారులుగా అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. తవణంపల్లెకు చెందిన గాండ్ల కులస్థులు ఎ.పి.వినాయక, ఎ.పి.దొరబాబు ఉభయదారులుగా నందివాహనంపై డప్పు వాయిద్యాల నడుమ స్వామివారిని పురవీధుల్లో ఊరేగించారు.

శాస్త్రోక్తంగా ప్రదోష కాలాభిషేకం

కాణిపాకం, న్యూస్‌టుడే: ప్రదోషకాల సమయంలో అనుబంధ ఆలయమైన మరగదాంబికా సమేత శ్రీమణికంఠేశ్వర స్వామి మూల విగ్రహానికి, ప్రాంగణంలో కొలువుదీరిన మహానందికి ఏకకాలంలో అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. ఆలయ ఈవో పెంచల కిశోర్, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ వాసు, భక్తులు పాల్గొన్నారు.

ప్రకృతి సోయగాల మూలకోన

మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

కొలువైన ఈశ్వరుడు

భక్తుల స్నానాల కోసం ఏర్పాటు చేసిన కొలను

పుత్తూరు, న్యూస్‌టుడే: చుట్టూ ఎత్తైన కొండలు.. జాలువారుతున్న నీటితో మూలకోన ప్రకృతి సోయగాలను సంతరించుకొంది. తిరుమల ఆలయం మొదలు ప్రసిద్ధ ఆలయాలన్నీ కొండ కోనల్లోనే వెలిశాయి. తూర్పు ప్రాంతంలో కైలాసకోన, సింగిరికోన, మూలకోన, సదాశివకోన అన్నీ పుత్తూరు పరిసర ప్రాంతాల్లో నెలకొన్న ప్రసిద్ధ పుణ్యతీర్థాలు. వేల ఏళ్లుగా అఖండ జలపాతాలుగా ప్రసిద్ధికెక్కి కొండలపై నుంచి అవిశ్రాంతంగా జలధారలు మోసుకొస్తూనే ఉన్నాయి. ఏటా మహాశివరాత్రి పర్వదినాన ఇక్కడ విశేష కార్యక్రమాలు నిర్వహిస్తుండటం గమనార్హం.

పెద్ద తీర్థకోనగా పేరు

పుత్తూరు మండలం నేషనూరు పంచాయతీ పరిధిలో మూలకోన ఉంది. ఈ కోనకే పెద్ద తీర్థకోనగా పేరుంది. ఈ కోనలో వెలిసిన దేవుడిని కొలిస్తే అంతా మంచి జరుగుతాయని భక్తుల నమ్మకం. దీంతో ఇక్కడకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. ఆలయ ఆవరణలో భక్తులు స్నానమాచరించేందుకు ప్రత్యేకంగా కొలను ఏర్పాటు చేశారు. ఏడేళ్లు కరవు నీరు ప్రవహిస్తుండడం ఇక్కడి ప్రత్యేకం. మహాశివరాత్రి పర్వదినమే కాక కార్తికమాసం, దసరా, నూతన సంవత్సరాది సందర్భాల్లో విశేష పూజలు జరుగుతాయి. వనభోజనాలు నిర్వహిస్తుంటారు. నీరు ప్రవహించే దక్షిణం వైపు స్వరూపాదేవి, పార్వతీదేవి విగ్రహాలు, పశ్చిమాన శివలింగం ఉంది.

ఇవీ కార్యక్రమాలు

మహాశివరాత్రిని మూలకోనలో వైభవోపేతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఛైర్మన్ సుబ్రహ్మణ్యంరెడ్డి తెలిపారు. మహాశివరాత్రి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు విశేష కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కోనకు వచ్చే భక్తులకు అన్నదానం చేపడుతున్నట్లు చెప్పారు. రాత్రి హరికథా కాలక్షేపం, లింగోద్భవ దర్శనం కల్పిస్తామన్నారు.

ఎలా వెళ్లాలంటే..

తిరుపతి నుంచి పుత్తూరు ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకొని ఇక్కడి నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సుల్లో వెళ్లవచ్చు. తిరుపతి నుంచి 38 కి.మీ, పుత్తూరు నుంచి 13 కి.మీ దూరం ఉంది. జీపులు, సుమోలు, ఆటోల్లో వెళ్లొచ్చు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం.

బస్సు కింద పడి ఒడిశా వాసి మృతి

నగరి, న్యూస్‌టుడే: నగరి పట్టణం నెత్తంకండిగ వద్ద బస్సు కింద పడి ఒడిశా రాష్ట్రం బరంపురం ప్రాంతానికి చెందిన కె.విజయ్ పత్ర(30) అనే వ్యక్తి శుక్రవారం రాత్రి చనిపోయినట్లు సీఐ మల్లికార్జునరావు తెలిపారు. మద్యం మత్తులో కల్యాణ మండపం వద్ద ఆగి ఉన్న బస్సు వెనక నిద్రిస్తుండగా.. బస్సు డ్రైవర్ గమనించక పోవడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. విజయ్ పత్ర తన భార్య పార్వతితో చెన్నైలో నివాసం ఉంటున్నాడని, ఇటీవల తమిళనాడు పళ్లిపట్టులో భవన నిర్మాణ పనికి వచ్చి, తిరుగు ప్రయాణంలో నగరిలో మద్యం సేవించి బస్సు వెనకాల పడి మృతి చెందినట్లు సీఐ వివరించారు.

నిందితులను అరెస్టు చూపుతున్న డీఎస్పీ ప్రభాకర్, సీఐ శ్రీనివాసులు, సిబ్బంది

హత్య కేసులో నిందితుల అరెస్టు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మండలంలోని సదకుప్పం గ్రామానికి చెందిన మనోజ్ మృతి కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాసులు శనివారం తెలిపారు. పలమనేరు డీఎస్పీ ప్రభాకర్ నేతృత్వంలో కేసు దర్యాప్తు చేపట్టామన్నారు. ఆయన కథనం మేరకు ఈనెల నాలుగో తేదీ మామిడి తోటకు రసాయన మందుల పిచికారీ పనులకు వెళ్లిన మనోజ్‌ను వ్యక్తిగత కక్షలతో అదే గ్రామానికి చెందిన బాలుడు, జానకీరామ్, సుమంత్‌రెడ్డి, రాజసింహ పిడిగుద్దులు గుద్ది హత్య చేశారని పేర్కొన్నారు. నిందితులు జానకీరామ్, రాజసింహను అరగొండ రహదారిలోని ఎస్ఎల్‌వీ కల్యాణమండపం వద్ద అరెస్టు చేశామని తెలిపారు. మరో నిందితుడు బాల నేరస్థుడు కావడంతో తిరుపతి జువైనల్ హోంకు పంపామని తెలిపారు. పరారీలో ఉన్న సుమంత్‌రెడ్డి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.

వృద్ధురాలి అదృశ్యం

ఐరాల, న్యూస్‌టుడే: నాంపల్లెకు చెందిన వెంకట్రామనాయుడు భార్య మంగమ్మ(80) అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఐరాల ఎస్సై జయశ్రీ శనివారం తెలిపారు.

పలమనేరు

•పలమనేరు • కుప్పం

ఆలయాల్లో విశేష పూజలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని మురారిపల్లె శ్రీఓబులేశ్వరస్వామి, కడపనత్తం శ్రీనలగుండ్రాయస్వామి ఆలయాల్లో భక్తులు స్వామివారికి శనివారం ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయాల్లో ఉదయం అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణతో అర్చనలు, పూజలు చేశారు. నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: తీర్థం-కోట్రేపల్లె రోడ్డులోని శ్రీకాళభైరవేశ్వరస్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎస్సై చందనప్రియ శనివారం పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవాలన్నారు.

కథల పోటీల విజేతలకు బహుమతులు

పలమనేరు, న్యూస్‌టుడే: మలిశెట్టి సీతారామ్ స్మారక కథల పోటీలో విజేతలకు శనివారం బహుమతులు ప్రదానం చేశారు. పలమనేరుకు చెందిన దివంగత మలిశెట్టి సీతారామ్ పేరిట జాతీయస్థాయిలో చేపట్టిన కథల పోటీలో విజేతలకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పురస్కారాలను అందించారు. ఎమ్మెస్సార్ ఎడ్యుకేషనల్ ట్రస్టు కార్యదర్శి మలిశెట్టి శ్యాంప్రసాద్ రచయితలకు బహుమతులు అందించారు. రచయితలు పలమనేరు బాలాజీ, ఆర్ మాధవ్, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, నటుడు కిషోర్‌దాస్, సాహితీవేత్తలు దాసరి అమరేంద్ర, ఘంటసాల నిర్మల పాల్గొన్నారు.

పోస్టులు భర్తీ చేయాలి

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని పలమనేరు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సంజయ్ డిమాండు చేశారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట నాయకులు నిరసన వ్యక్తం చేశారు. పీజీ విద్యార్థుల విద్యా హక్కులను దెబ్బ తీస్తూ ఉన్నత విద్యా వ్యవస్థను బలహీనపరుస్తున్న జీవోను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సమీర్, జగన్ పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యం



సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్సీ శ్రీకాంత్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట‌్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యం ఇవ్వడం హర్షనీయమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఏపీ వార్షిక బడ్జెట్‌పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో ప్రధానంగా విద్య, వ్యవసాయ రంగాలకు అత్యధికంగా కేటాయింపులు చేశారన్నారు. బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.23,363 కోట్లు కేటాయించడం శుభ పరిణామమన్నారు. తల్లికి వందనం పథకానికి రూ.9,668 కోట్లు, స్కాలర్‌షిప్, ఉన్నత విద్య, సమగ్ర శిక్షణ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి అధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. విద్యాశాఖకు కేటాయింపులు పెంచినందుకు మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్ల వైకాపా పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని, రైతులను రాజుగా నిలపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. **శాంతిపురం, న్యూస్‌టుడే:** రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌ను రూపొందించిందని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు శనివారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

కమీషన్.. అన్నదాతలకు పరేషాన్

• రైతుకు 10 శాతం కోత

పలమనేరు, న్యూస్‌టుడే: అసలే దిగుబడులు తక్కువ.. ఉన్నా.. ధరలు అంతంతమాత్రమే.. ఈ తరుణంలో ఏజెంట్లకు ఇచ్చే కమీషన్లతో రైతులు కుదేలవుతున్నారు. మార్కెట్లలో అన్నదాతలు 10 శాతం కమీషన్ ఏజెంట్లకు చెల్లించాల్సి ఉండటంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పలుమార్లు మొరపెట్టుకున్నా..

ఏజెంట్లు రైతుల పంటకు మధ్యవర్తిత్వం వహించి విక్రయించినందుకు వారి నుంచి 10 శాతం కమీషన్ అనధికారికంగా వసూలు చేస్తున్నారు. గతంలో తెదేపా ప్రభుత్వం రైతులకు మేలు చేయాలని 10 శాతం కమీషన్‌ను 4 శాతానికి తగ్గించింది. అయితే పలమనేరు మార్కెట్ కమిటీ పరిధిలో మాత్రం రైతుల నుంచి అనధికారికంగా 10 శాతం వసూలు చేస్తూనే ఉన్నారు. ఈ పరిస్థితిపై సంబంధిత అధికారులకు పలుమార్లు రైతులు మొరపెట్టుకున్నా.. ఫలితం శూన్యం. ధరలు పడిపోయిన సమయంలో కూడా రైతులు కమీషన్ చెల్లించాల్సి ఉంటోంది. దీంతో వారికి ఇవ్వగా ఒక్కోసారి రైతులకు తమ గ్రామాలకు వెళ్లడానికి ఛార్జీలకు కూడా మిగలని పరిస్థితి ఏర్పడుతోంది.

మార్కెట్‌కు వచ్చిన టమాటా

ప్రత్యామ్నాయంగా వసూలు..

ప్రభుత్వం కూరగాయలు, పండ్ల మార్కెట్ కమిటీ వసూలు చేసే సెస్‌ను రద్దు చేసింది. దీంతో ఒక్క పలమనేరు వ్యవసాయ మార్కెట్ ఏటా రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఆదాయం కోల్పోవాల్సి వస్తుంది. ఆ మొత్తం రాకపోతే.. మార్కెట్ నిర్వహణ కూడా కొంత వరకు ప్రమాదంలో పడుతుంది. ఇందుకోసం ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం యూజర్ ట్యాక్స్ పేరిట ట్రేడర్స్ నుంచి ఒక శాతం వసూలు చేసుకోవాలని సూచించింది. అంటే రైతుల నుంచి పంటను కొనుగోలు చేసే ట్రేడర్ ఒక శాతం సెస్‌ను మార్కెట్ కమిటీకి చెల్లించాల్సి ఉంటుంది. ఆ ప్రకారం పోయిన ఆదాయాన్ని పొందవచ్చు. ఇదిలా ఉంటే 10 శాతం వసూలు చేసుకోవద్దంటే మాత్రం వ్యాపారాన్ని తాము మార్కెట్ కమిటీ వెలుపల చేసుకుంటామని ఏజెంట్లు చెబుతున్నారు. దాంతో అధికారులు ఈ 10 శాతం కమీషన్‌కు తలొగ్గుతున్నారని విశ్వసనీయ సమాచారం.

ఉన్నతాధికారుల పరిశీలనలో..

కమీషన్ విషయం ఉన్నతాధికారుల పరిశీలనలో ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా కమీషన్ ఏజెంట్లు అనధికారికంగా తమకు 10 శాతం కావాల్సిందేనని అంటున్నారు. అయితే మార్కెట్ కమిటీ తన ఆదాయాన్ని పొందటానికి యూజర్ ఛార్జీలు, చెక్‌పోస్టుల ద్వారా వసూళ్లను అంచనాలను దాటేలా సాధిస్తోంది.

- సంజీవకుమార్, కార్యదర్శి, మార్కెట్ కమిటీ, పలమనేరు

కుటుంబ సాధికార సభ్యులతో సమావేశం

మాట్లాడుతున్న సురేశ్‌బాబు

రామకుప్పం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పీకేఎం ఉడా ఛైర్మన్ సురేశ్‌బాబు తెలిపారు. శనివారం మండల పరిధిలోని కెంచనబల్ల, సింగసముద్రం, రామకుప్పం పంచాయతీల్లో కుటుంబ సాధికార సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ డైరెక్టర్ మునస్వామి, మండల అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ అధ్యక్షుడు ఆంజనేయరెడ్డి, తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి పట్రనారాయణ పాల్గొన్నారు.

అభివృద్ధే కూటమి లక్ష్యం

సమావేశంలో పాల్గొన్న నాయకులు

పలమనేరు, న్యూస్‌టుడే: అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని పలమనేరు తెదేపా ఎస్సీ సెల్ నాయకుడు గిరిబాబు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో వైకాపా నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ కాలం గడుపుతున్నారన్నారు. ఐదేళ్ల పాలనలో మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. తెదేపా ఎమ్మెల్యేగా అమరనాథరెడ్డి నిత్యం ప్రజల కోసం పని చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత వైకాపా నాయకులకు లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, సోమశేఖరగౌడు, మాజీ సర్పంచి మురళి పాల్గొన్నారు.

పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మాట్లాడుతున్న పీఎస్ మునిరత్నం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ అభివృద్ధి పనుల అమలులో భాగం కావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు రాజ్‌గోపాల్, కనకరాజు, వెడి తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య కాలనీ కథకు పురస్కారం

పలమనేరు, న్యూస్‌టుడే: రచయిత పలమనేరు బాలాజీ రచించిన ఏకలవ్య కాలనీ కథా సంపుటికి కొలకలూరి భగీరథి-2026 పురస్కారం లభించింది. ఈ నెల 26న హైదరాబాద్‌లో జరిగే ఓ కార్యక్రమంలో పురస్కారాన్ని అందిస్తామని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షుడు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి తెలిపారు. ఎరుకల జీవనగాథలను ఏకలవ్య కాలనీ పేరిట కథలను ప్రచురించడంతో ఈ పురస్కారం లభించినట్లు చెప్పారు.

కష్టపడితేనే ఉత్తమ ఫలితాలు

తరగతులను పరిశీలిస్తున్న రాజేంద్రప్రసాద్

పలమనేరు, గంగవరం, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చదివితే తప్పకుండా ఉత్తమ ఫలితాలు అందుకోవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆయన పట్టణంలోని వివిధ పాఠశాలల్లో శనివారం పర్యటించారు. బాలికోన్నత పాఠశాలలో స్టడీ అవర్‌లో విద్యార్థుల పఠనా విధానాన్ని పరిశీలించారు. పరీక్షల సమయంలో క్రమశిక్షణ కూడా ఎంతో సహకరిస్తుందన్నారు. 10వ తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళికను ఉపాధ్యాయులతో చర్చించారు. ఎంఈవోలు బాలసుందరం, లీలారాణి పాల్గొన్నారు.

వేధింపులపై కేసు

కుప్పం పట్టణం (గుడుపల్లె), న్యూస్‌టుడే: గుడుపల్లె పోలీస్‌స్టేషన్‌లో వేధింపుల కేసు నమోదైనట్లు పోలీసులు శనివారం తెలిపారు. మండల పరిధిలోని చిన్న అగ్రహారానికి చెందిన దుర్గను ఆమె భర్త శ్రీరాములు వేధింపులకు గురి చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం సహాయ నిధి వరం

రామకుప్పం, న్యూస్‌టుడే: సీఎం సహాయ నిధి పేదలకు వరం అని పీకేఎం ఉడా ఛైర్మన్ సురేశ్‌బాబు, గ్రంథాలయ శాఖ రాష్ట్ర డైరెక్టర్ మునస్వామి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కెంచనబల్లలో రాజేశ్‌కు రూ.61 వేలు సీఎం సహాయనిధి చెక్కును అందించారు.

సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షుడు నరసింహులు విజ్ఞప్తి చేశారు. శనివారం సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. గ్యాస్ ఏజెన్సీల వారు వినియోగదారుల నుంచి అక్రమంగా అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. గంగవరం పంచాయతీ కార్యాలయం వద్ద బస్టాప్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నాయకుడు ఆనందబాబు, సభ్యులు రామచంద్ర, పొన్నుడి, సన్నీరాజు, విజయ్‌కుమార్, సాంబయ్య, రెడ్డెప్ప, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

చకచకా కోదండరామాలయ నిర్మాణం

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధి రాళ్లబూదుగూరులో శ్రీకోదండరామాలయ నిర్మాణాన్ని చకచకా చేపడుతున్నారు. స్థానికంగా పురాతన ఆలయం స్థానంలో కొత్తగా దేవాలయం నిర్మాణం కోరుతూ స్థానికుల విన్నపం మేరకు.. ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.7.85 కోట్లు మంజూరు చేశారు. మూడు నెలలుగా ఆలయం పునాదుల నిర్మాణాన్ని చేపట్టారు. దాదాపు 60 అడుగుల ఎత్తున రూపుదిద్దుకోనున్న గోపురం నిర్మాణం పునాదుల కాంక్రీటు పనులను శనివారం ప్రారంభించారు. అన్ని హంగులతో ఆలయంతో పాటు కల్యాణ మండపం, కోనేరు, ఉద్యానవనం తదితర నిర్మాణాలను చేపట్టనున్నట్లు స్థానిక నాయకులు తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం

సోమల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని యూటీఎఫ్ మండలాధ్యక్షుడు జీసీకే ప్రసాద్ అన్నారు. పెద్దఉప్పరపల్లెలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఊరు బడిని కాపాడుకుందాం గోడప్రతులను ఆవిష్కరించారు. యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి రమణ, హెచ్ఎం శశికిరణ్, ఉపాధ్యాయులు ఉన్నారు. ఉపాధ్యాయులకు బకాయిలు చెల్లించాలని కోరారు.

కోలాహలంగా ముగ్గుల పోటీలు

బహుమతులు అందజేస్తున్న నాయకులు

శాంతిపురం, న్యూస్‌టుడే: రాళ్లబూదుగూరులో మహాశివరాత్రిని పురస్కరించుకొని శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక శ్రీకోదండరామాలయం వీధిలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలు, విద్యార్థినులు పాల్గొని పోటాపోటీగా ముగ్గులు వేశారు. ప్రతిభ చాటిన వారితో పాటు పోటీల్లో పాల్గొన్న వారికి నాయకులు బహుమతులు అందజేశారు. రెస్కో డైరెక్టర్ బసవరాజు, తెదేపా క్లస్టరు ఇన్‌ఛార్జి మణి, మండల కార్యనిర్వాహక కార్యదర్శి కుమార్, పంచాయతీ అధ్యక్షుడు జయరాజ్, కడా సలహా మండలి సభ్యురాలు సుగుణమ్మ, సర్పంచి లక్ష్మి పాల్గొన్నారు.

తూకాల్లో వ్యత్యాసాలతో నష్టాలు

కల్లూరు, న్యూస్‌టుడే: ప్రతి నెలా చౌక దుకాణాలకు వస్తున్న రేషన్ బియ్యం 50 కిలోల బస్తాకు కిలో నుంచి రెండు కిలోలు తక్కువగా రావడంతో నష్ట పోతున్నామని డీలర్ల సంఘం మండలాధ్యక్షుడు కరీమ్, ప్రధాన కార్యదర్శి మునేంద్ర అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న బినామీ డీలర్లు పాత స్టాకు ఇవ్వకపోవడంతో సరఫరా అస్తవ్యస్తంగా మారిందన్నారు. విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. నాయకులు అష్రూఫ్, నూరుబాషా, ఎర్రమరాజు, రామకృష్ణ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఏనుగుల దాడిలో పంట నష్టం

కల్లూరు, న్యూస్‌టుడే: పులిచెర్ల మండలంలోని పాళెం పంచాయతీలో రెండు ఏనుగులు బీభత్సం సృష్టించాయి. కోటపల్లె, జూపల్లెవారిపల్లెలో రాత్రి పది గంటల తర్వాత పొలాల్లోకి వెళ్లాయి. కళావతమ్మ, బాబు, దామోదరనాయుడు, వెంకటరత్నం, శివయ్య, మురళీధర్‌కు చెందిన తోటల్లోని మామిడి చెట్ల కొమ్మలు విరిచేశాయి. పూత దశలో తీవ్ర నష్టాలు చవి చూస్తున్నట్లు రైతులు వాపోతున్నారు.

అమరవీరులకు నివాళి

కల్లూరు, న్యూస్‌టుడే: పుల్వామాలో 2019లో జరిగిన తీవ్రవాదుల దాడిలో అమరులైన సైనికులకు జిల్లా లయన్స్ క్లబ్ క్రీడా విభాగం అధ్యక్షుడు ఎస్.మహమ్మద్ అలీ, కల్లూరు వీఆర్ఆర్ కళాశాల విద్యార్థులు నివాళులర్పించారు. కొవ్వొత్తులను వెలిగించారు.

నులిపురుగులతో అనారోగ్యం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఈ నెల 17న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు కృషి చేయాలని వైద్యాధికారిణి శాలిని అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు నులి పురుగుల నివారణ కార్యక్రమంపై ఆమె అవగాహన కల్పించారు. 1 నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని సూచించారు. నులిపురుగుల కారణంగా రక్తహీనత, పోషకాహార లోపం ఏర్పడి మానసిక, శారీరక ఎదుగుదల లోపిస్తుందన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఈ సావిత్రి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మొరాయించి.. సతాయించి..!

■ మార్గమధ్యంలో ఆగిపోతున్న ఆర్టీసీ బస్సులు

రాళ్ల బూదుగూరులో మరమ్మతుకు గురైన కేజీఎఫ్ అంతర్రాష్ట్ర సర్వీసు బస్సు

కుప్పం, న్యూస్‌టుడే: కుప్పం నుంచి కేజీఎఫ్ వెళ్తున్న అంతర్రాష్ట్ర ఆర్టీసీ సర్వీసు బస్సు శనివారం శాంతిపురం మండల పరిధి రాళ్లబూదుగూరులో మరమ్మతుకు గురైంది. ప్రయాణికులు దాదాపు గంటపాటు నిరీక్షించి మరో బస్సులో గమ్య స్థానాలకు చేరుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది.

కుప్పం నియోజకవర్గంలోని గ్రామీణ.. పల్లెవెలుగు ఆర్టీసీ బస్సులు తరచూ మార్గమధ్యలో మొరాయిస్తున్నందున ప్రయాణికులకు అసౌకర్యం తప్పడంలేదు. కుప్పం డిపో పరిధిలో వంద బస్సు సర్వీసులు ఉండగా.. దాదాపు 60 వరకు గ్రామీణ మార్గాల్లో నడుపుతున్నారు. కుప్పం-పలమనేరు ప్రధాన మార్గంతో పాటు తమిళనాడు, కర్ణాటక అంతర్రాష్ట్ర సర్వీసులుగా తిరుగుతున్న బస్సులకు సంబంధించి కండీషన్ సక్రమంగా లేనివి తరచూ మొరాయిస్తున్నాయి.

గ్రామీణ రోడ్లలో నిలుస్తూ..

శాంతిపురం, రామకుప్పం, గుడుపల్లె, కుప్పం మండలాల్లోని గ్రామీణ మార్గాల్లో తిరుగుతున్న బస్సుల కండీషన్ అంతంతమాత్రంగా ఉందని ప్రయాణికులు అంటున్నారు. ముఖ్యంగా అంతరాష్ట్ర సర్వీసులుగా పొరుగు రాష్ట్రాలకు నడుపుతున్న బస్సులు తరచూ మార్గమధ్యలో మరమ్మతులకు గురవుతుండటంతో.. ప్రయాణికులతో పాటు సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదని చెబుతున్నారు.

మరింత మెరుగుపరుస్తాం

బస్సుల కండీషన్‌ను మరింత మెరుగుపరచేందుకు ప్రాధాన్యం ఇస్తాం. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

- లక్ష్మీనారాయణ, ఆర్టీసీ సహాయ మేనేజరు, కుప్పం

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.13-87, 1వ అంతస్తు, ఎవిసి కాంప్లెక్స్, మదనపల్లి రోడ్డు, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తర్వాత NCLT బెంచ్-II చెన్నై తేదీ.09.11.2022) వారి ఆదేశాలతో శ్రీరామ్ [illegible]

లోన్ అకౌంట్ నెం.: PLMNRTF1809280006 [illegible]

ప్రదేశం: చిత్తూరు, తేదీ: 10.02.2026 — సం/-అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.13-87, 1వ అంతస్తు, ఎవిసి కాంప్లెక్స్, మదనపల్లి రోడ్డు, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తర్వాత NCLT బెంచ్-II చెన్నై తేదీ.09.11.2022) వారి ఆదేశాలతో శ్రీరామ్ [illegible]

లోన్ అకౌంట్ నెం.: PLMNRTF1903150002, PLMNRTF1803280011 [illegible]

ప్రదేశం: చిత్తూరు, తేదీ: 10.02.2026 — సం/-అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.13-87, 1వ అంతస్తు, ఎవిసి కాంప్లెక్స్, మదనపల్లి రోడ్డు, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తర్వాత NCLT బెంచ్-II చెన్నై తేదీ.09.11.2022) వారి ఆదేశాలతో శ్రీరామ్ [illegible]

లోన్ అకౌంట్ నెం.: PLMNRTF11300007 [illegible]

ప్రదేశం: చిత్తూరు, తేదీ: 10.02.2026 — సం/-అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

ప్రగతికి దారిచూపిన పద్దు



ఈనాడు, అమలాపురం: రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ రంగాలకు దన్నుగా నిలిచింది. అభివృద్ధి పనులకు భారీగానే నిధులు కేటాయించారు. సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణం, విద్య, వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాల మెరుగుకు ఎక్కువ నిధులు ఖర్చుచేయబోతున్నట్లు ఆర్థికమంత్రి పయ్యావుల పద్దు స్పష్టంచేస్తోంది. ఒక్కసారి పరిశీలిస్తే..

వైద్య కళాశాలల నిర్మాణం..

రాజమహేంద్రవరం, మరో మూడు చోట్ల వైద్యకళాశాలల నిర్మాణానికి రూ. 250 కోట్లు ప్రకటించారు. రూ. 75 కోట్లు మనకు రానున్నాయి. అమలాపురంలో వైద్యకళాశాల ఉంది. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ సీట్లు పెంచుతారు. కాకినాడ రంగరాయలో పెరగనున్నాయి.

కాకినాడ సెజ్ పోర్టుకు రూ.50 కోట్లు

కాకినాడ సెజ్‌కు సమీపంలో నిర్మిస్తున్న పోర్టుకు రూ. 50 కోట్లు కేటాయించారు. కాకినాడ పోర్టుకు రూ.37 లక్షలు (వేతనాలకు) ఇస్తున్నారు. రాష్ట్రంలో చేపల రేవులకు రూ.150 కోట్లు ఇస్తున్నందున ఉప్పాడ రేవు పనులు ఊపందుకోనున్నాయి.

మన వర్సిటీలకు రూ.77.68 కోట్లు

ఉమ్మడి జిల్లాలో మూడు విశ్వవిద్యాలయాలకు రూ. 77.68 కోట్లు కేటాయించారు. జేఎన్టీయూ రూ. 60 కోట్లు, నన్నయకు రూ. 12.50 కోట్లు, తెలుగు విశ్వవిద్యాలయానికి రూ. 5.18 కోట్లు ఇచ్చారు. ఉద్యోగుల జీతభత్యాలకు వెచ్చించే అవకాశముంది.

☛ ఏడీబీ రోడ్డుకు రూ.118.4 కోట్లు ☛ గ్రోత్‌హబ్‌లకు భారీ కేటాయింపులు
☛ రాజమహేంద్రవరం, అమలాపురం వైద్య కళాశాలలకు నిధులు

ఏడీబీ రోడ్డు పనులకు అండ

ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) నిధులతో రాష్ట్ర హైవే-148 సామర్లకోట, రాజానగరం రహదారి విస్తరణ పనులకు భారీగా నిధులిచ్చారు. ఏడీబీ, ఏపీఆర్‌డీసీ, రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు రూ. 118 కోట్లు కేటాయించారు.

● రాష్ట్ర వ్యాప్తంగా న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు నిధులతో చేపట్టే రోడ్ల పనులకు రూ. 200 కోట్లు కేటాయించారు. ఉమ్మడి జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ఈ రోడ్లు పూర్తిచేయొచ్చు.

రంప సూపర్ స్పెషాలిటీకి ఊతం

పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం ఇదివరకే మొదలైనా నిధుల కొరతతో ముందుకు వెళ్లలేదు. బడ్జెట్‌లో ఏజెన్సీ ప్రాంతాల్లోని అయిదు చోట్ల ఈ తరహా ఆసుపత్రులకు రూ.. 110 కోట్లు కేటాయించారు. ఇందులో రూ. 22 కోట్లు రంపకు రానున్నాయి.

చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్తు

విద్యుత్తు వాడే చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్ వినియోగించేవారికి 500 యూనిట్ల వరకు ఏప్రిల్ 1 నుంచి ఉచితంగా విద్యుత్తు ఇస్తారు. ఉమ్మడి జిల్లాలో 7వేల మందికి లబ్ధి చేకూరనుంది. కోనసీమలో 3640, కాకినాడలో 2700, తూర్పులో దాదాపు వెయ్యి మంది ఉన్నారు. ఉప్పాడ, అయినవల్లి, కడియం, గొల్లప్రోలు, అమలాపురం, మోరి, ఏడిద, రామచంద్రపురం పరిధిలో ఎక్కువగా చేనేత కుటుంబాలున్నాయి.

ఆర్థిక ప్రాంతం.. అభివృద్ధి మంత్రం

ఉత్తర కోస్తా జిల్లాలన్నీ కలిపి విశాఖ ఎకనామిక్ రీజియన్‌గా ఏర్పాటుచేశారు. 7 గ్రోత్ హబ్‌లుగా అభివృద్ధికి రూ. 28 వేల కోట్లు ఇచ్చారు. తూర్పు, కాకినాడ, కోనసీమ, పోలవరంలో వనరుల ఆధారంగా తయారీ, పారిశ్రామిక, సేవల రంగాల్లో వృద్ధికి నిధులు ఖర్చుచేస్తారు.

మరికొన్నింటికి కేటాయింపులు ఇలా..

● కాకినాడలో అంధుల పునరావాసానికి రూ. 64.85 లక్షలు ● రాష్ట్రంలో 5 చోట్ల మహిళా పోలీస్ స్టేషన్ల నిర్మాణాలకు రూ. 14.27 కోట్లు కేటాయించారు. అందులో కాకినాడ స్టేషన్ ఉంది. ● ఇక్కడి ఆంధ్ర సాహిత్య పరిషత్ మ్యూజియంకు రాష్ట్ర నిధులు రూ. 2కోట్లు ఇచ్చారు. ● అంబాజీపేటలో ఉద్యానవనశాఖ నిధులతో కార్యాలయం, ప్రయోగశాలకు నిధులిచ్చారు. ● తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల్లో ఒక్కో సైబర్ క్రైమ్ స్టేషన్లు ఏర్పాటవుతాయి.

హలధారి.. ఆకాంక్షలు నెరవేరి

• ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులకు రూ.104.61 కోట్లు
• అత్యధికంగా గోదావరి డెల్టాకు రూ.75 కోట్లు

ఈనాడు, రాజమహేంద్రవరం: వైకాపా పాలనలో నిర్లక్ష్యానికి గురైన జలవనరుల శాఖకు కూటమి ప్రభుత్వం ఊపిరులు ఊదింది. తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, పోలవరం జిల్లాల్లోని కీలక నీటి ప్రాజెక్టులు, నిర్వహణకు రూ.104.61 కోట్లు కేటాయించారు. గోదావరి డెల్టాకు రూ.75 కోట్లు, పురుషోత్తపట్నం ఎత్తిపోతలకు రూ.10.51 కోట్లు, తాడిపూడి రూ.15 కోట్లు, ఏలేరుకు రూ.1.70 కోట్లు ప్రకటించారు.



ధవళేశ్వరం బ్యారేజీ

సరిగ్గా ఐదేళ్ల తర్వాత..

● గోదావరి డెల్టాకు గత ఐదేళ్ల తరువాత ఈ స్థాయి కేటాయింపులు ఇదే ప్రథమం. శిథిల లాకులు, అవుట్ ఫాల్ స్లూయిస్‌లు, ఇతర సివిల్ పనులు చేయొచ్చు. ● తాడిపూడి ఎత్తిపోతల పథకం ఆయిల్ లిఫ్ట్ పనులు గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయాయి. దీనికి బడ్జెట్‌లో రూ. 15 కోట్లు కేటాయించారు. ● ఏలేరు ప్రాజెక్ట్ ఓ అండ్ ఎంకు రూ. 1.70 కోట్లు కేటాయించారు. ● రంపచోడవరంలో ముసురుమిల్లి ప్రాజెక్ట్ గేట్ పనులు ప్రారంభమవగా రూ. 50.21 లక్షలు ఇస్తున్నారు. ● పుష్కర ఎత్తిపోతలలో కూటమి ప్రభుత్వం రూ. 8 కోట్ల మేర పనులు చేయగా అవి మంజూరు చేసింది. ప్రాజెక్ట్ నిర్వహణకు (ఓ అండ్ ఎం) తాజాగా రూ. 23.71 లక్షలు కేటాయించారు. తొర్రిగెడ్డ నిర్వహణకు రూ. 8.9 లక్షలు ప్రకటించారు.

ఎత్తిపోతలు, ప్రాజెక్టులకు కేటాయింపులు ఇలా..

ప్రాజెక్ట్	నిధులు (రూ.లక్షల్లో)
భూపతిపాలెం	90.20
ముసురుమిల్లి	50.20
సూరంపాలెం	50.10
తాండవ	35.64
పుష్కర ఎత్తిపోతల	23.71
ఎర్రకాలువ	11.28
కొవ్వాడ కాలువ	10.00
తొర్రిగెడ్డ	8.90

● పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకానికి గత మూడేళ్లుగా అనేక పనులు చేసినా బిల్లులు మంజూరులేదు. ఇప్పుడు రూ. 10.51 కోట్లు ప్రకటించారు.

● రంపచోడవరంలోని భూపతిపాలెం రిజర్వాయర్‌ను రూ. 157 కోట్లతో నిర్మించారు. రంపచోడవరం, గంగవరం మండలాల్లోని నీరు అందించేందుకు ఉంది. అభివృద్ధి పనులకు రూ. 90.20 లక్షలు ఇవ్వనున్నారు.

● సూరంపాలెం ప్రాజెక్ట్ పరిధిలో 11 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. 12వ కడికాలువ పనులు నేటికీ ప్రారంభం కాలేదు. తాజాగా రూ. 50.10 లక్షలు కేటాయించారు.

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
ప్రధాన కార్యాలయము : గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం

బహిరంగ వేలం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనలతో చదవబడు
SARFAESI యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకమునకు వేలం ప్రకటన

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న బ్యాంకునకు తాకట్టు పెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" అనే ప్రాతిపదికన SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించి బహిరంగ వేలం ద్వారా విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 17-03-2026, సమయము : సా. 4.00 గం. లకు, ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ప్రధాన కార్యాలయం, రాజమహేంద్రవరం

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 16-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : జాంపేట

1) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి దారపు శ్రీదేవి, భర్త: రామకృష్ణ, హామీదారుడు: (2) శ్రీ దారపు రామకృష్ణ, తండ్రి: రాంబాబు
బకాయి మొత్తము: తేది: 30-04-2023 నాటికి రూ.20,92,555/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: 70.00 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి దారపు శ్రీదేవి కు చెందిన నివాస గృహము, డోర్.నెం. 36-33-30, లాల్ సాహెబ్ వీధి, ఇన్నీసుపేట, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.10859/2017, తేది: 16-12-2017 మరియు సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: చోడవరపు అప్పన్న గారి ఇల్లు, ఉత్తరం: ఉమ్మడి సందు, దక్షిణం: కోటంశెట్టి రామస్వామి మరియు నందన రాములు గార్ల ఆస్తి.
రిజర్వు ధర: రూ.32,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.3,20,000/-

2) ఋణగ్రహీత(లు): శ్రీ యడ్ల శ్రీనివాసరావు, తండ్రి: వెంకటేశ్వరరావు
బకాయి మొత్తము : తేది: 28-02-2025 నాటికి రూ.21,85,053/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: 51.94 చ.గజాల స్థలం, అందులోని శ్రీ యడ్ల శ్రీనివాసరావుకు చెందిన నివాస గృహ భవనం, సమీప డోర్.నెం.3-518, హుకుంపేట, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.188/2008, తేది: 24-01-2008 మరియు సరిహద్దులు: 1వ ప్రతి: తూర్పు: డోర్ నెం. 3-518 రు గల ఇల్లు స్థలం, పడమర: అ. 24 లు వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.18 రు ప్రకాష్ రావు గారి స్థలం, దక్షిణం: ఇతరులు తాలూకు స్థలం (అ. 10.00 లు వెడల్పు గల దారి మార్గం), 2వ ప్రతి: తూర్పు: యడ్ల మమత గారి ఖాళీ స్థలం, పడమర: ఇందు 1 వ ప్రతి స్థలం, ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.18 రు ప్రకాష్ రావు గారి స్థలం, దక్షిణం: డోర్ నెం. 3-518 రు గల డాబా ఇల్లు.
రిజర్వు ధర: రూ.31,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.3,10,000/-

3) ఋణగ్రహీత(లు) : శ్రీ దొంతంశెట్టి శ్రీనివాస్, తండ్రి: మల్లిఖార్జున లింగం
బకాయి మొత్తము: తేది:30-11-2023 నాటికి రూ.6,04,322/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: మొత్తం 455.00 చ.గజాల విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు 28.43 చ.గజాల స్థలం, అందులోని దొంతంశెట్టి శ్రీనివాస్ కు చెందిన 960 చ. అడుగుల విస్తీర్ణం కలిగిన ఫ్లాట్. నెం.S1, డోర్. నెం.3-179 దగ్గర, మారుతి ఎన్‌క్లేవ్, హుకుంపేట, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం. 2659/2013, తేది: 15-05-2013 మరియు సరిహద్దులు: A- షెడ్యూల్: తూర్పు: ప్లాట్ 4 స్థలం, పడమర: ప్లాట్ 2 స్థలం, ఉత్తరం: 33 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ 19,20,21 స్థలం, B- షెడ్యూల్: తూర్పు: కారిడార్, పడమర: ఆకాశానికి తెరవబడిన, ఉత్తరం: ఉమ్మడి గోడ, దక్షిణం: ఆకాశానికి తెరవబడిన.
రిజర్వు ధర: రూ.25,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.2,50,000/-

బ్రాంచి : మోరంపూడి

4) ఋణగ్రహీత(లు): శ్రీ పాటంశెట్టి శివ సుబ్రహ్మణ్యం, తండ్రి: సత్యనారాయణ
బకాయి మొత్తము : తేది: 30-11-2023 నాటికి రూ.12,55,142/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: 81.00 చ.గజాల స్థలం, అందులోని శ్రీ పాటంశెట్టి శివ సుబ్రహ్మణ్యం కు చెందిన నివాస గృహ భవనము, డోర్.నెం.1-86 దగ్గర, కొండగుంటూరు గ్రామము, రాజానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.279/2012, తేది: 09-01-2012 మరియు సరిహద్దులు: 1వ ప్రతి: తూర్పు: పాటంశెట్టి సూర్యనారాయణ గారి స్థలం, పడమర: పెద్దపాటి సుబ్బయమ్మ వగైరాల స్థలం, ఉత్తరం: రాజవీధి, దక్షిణం: జగత చిట్టయ్య గారి ఇల్లు, 2వ ప్రతి: తూర్పు: రాజవీధి, పడమర: జగత వీరన్న గారి స్థలం, ఉత్తరం: పాటంశెట్టి సూర్యనారాయణ గారి స్థలం, దక్షిణం: పెద్దపాటి దేవి వరప్రసాద్ గారి ఇల్లు, 3వ ప్రతి: తూర్పు: సంగిశెట్టి వెంకన్న గారి భూమి, పడమర: పల్ల చంద్రరావు గారి భూమి, ఉత్తరం: జగతా గంగారావు గారి భూమి, దక్షిణం: ఉమ్మడి దారి.
రిజర్వు ధర: రూ.14,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.1,40,000/-

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 16-03-2026, సమయము : సా. 4.00 గం. లకు, ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., కాకినాడ బ్రాంచి, కాకినాడ

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 13-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : కాకినాడ

5) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి ఏనుగు రామలక్ష్మి, భర్త: కన్నయ్యదొర, హామీదారుడు: (2) శ్రీమతి పెద్దాడ గౌరీ కుమారి, భర్త: వీర వెంకట సత్యనారాయణ
బకాయి మొత్తము: తేది: 30-11-2023 నాటికి రూ.8,73,765/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: 145.20 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి ఏనుగు రామలక్ష్మి కు చెందిన నివాస గృహము, డోర్.నెం.5-75, జి. రాగంపేట, పెద్దాపురం మండలం, పాత తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం. 4726/2011, తేది: 18-11-2011 మరియు సరిహద్దులు: తూర్పు: దేవళ్ళ సుబ్బాయమ్మ వగైరాల స్థలం, పడమర: కంటే సత్తిరాజు గారి స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: గవిని శరత్ చంద్ర గారి స్థలం.
రిజర్వు ధర: రూ.6,50,000/- ధరావత్తు సొమ్ము: రూ.65,000/-

6) ఋణగ్రహీత(లు): (1) శ్రీ అమలదాసు సుబ్బారావు, తండ్రి: కృష్ణ, (2) శ్రీమతి అమలదాసు లీలావతి, భర్త: సుబ్బారావు
బకాయి మొత్తము: తేది: 29-02-2024 నాటికి రూ.6,99,466/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: 87.00 చ.గజాల స్థలం, అందులోని శ్రీ అమలదాసు సుబ్బారావు కు చెందిన నివాస గృహ భవనము, డోర్.నెం.5-33, గోనేడ, కిర్లంపూడి, పాత తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.795/2020, తేది:17-03-2020 మరియు సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: సింగం లక్ష్మి గారి ఇల్లు, ఉత్తరం: కోలా రాంబాబు గారి ఇల్లు, దక్షిణం: అమలదాసు గంగా వీర సత్యనారాయణ గారి ఆస్తి.
రిజర్వు ధర: రూ.8,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.80,000/-

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 18-03-2026, సమయము : సా. 4.00 గం. లకు, ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ఏలూరు బ్రాంచి, ఏలూరు

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 17-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : ఏలూరు

7) ఋణగ్రహీత(లు): (1) శ్రీ చప్పిడి సత్యనారాయణ, తండ్రి: వీర్రాజు, (2) శ్రీమతి చప్పిడి సత్యవతి, భర్త: సత్యనారాయణ, (3) శ్రీ చప్పిడి వీరమణికంఠ, తండ్రి: సత్యనారాయణ, హామీదారుడు: (4) శ్రీమతి షేక్ బీబీజాన్, భర్త: షేక్ రామ్‌తుల్ల
బకాయి మొత్తము: తేది: 30-11-2024 నాటికి రూ.23,25,383/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు : 156 చ.గజాల స్థలం, అందులోని శ్రీ చప్పిడి సత్యనారాయణ కు చెందిన నివాస గృహ భవనము, సమీప డోర్.నెం.5-24, సూరప్పగూడెం పంచాయితీ, పాతూరు గ్రామం, భీమడోలు మండలం, పాత పశ్చిమ గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.2961/2013, తేది: 20-05-2013 మరియు సరిహద్దులు: తూర్పు: పంచాయితీ రోడ్డు, పడమర: చిన్ని సుబ్బారావు, కిలాడ అచ్చిరాజు గార్ల నడక దారి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: చప్పిడి శ్రీనివాసరావు గారి స్థలం, ఇల్లు.
రిజర్వు ధర: రూ.26,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.2,60,000/-

8) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి షేక్ బీబీ ఝాన్, భర్త: రామ్ తుల్ల, (2) శ్రీ షేక్ రజాక్, తండ్రి: రామ్ తుల్ల, హామీదారులు: (3) శ్రీ చప్పిడి సత్యనారాయణ, తండ్రి: వీర్రాజు, (4) శ్రీ చెక్క వెంకట నాగ మురళి కనకరాజు, తండ్రి: వెంకట సూర్యనారాయణ
బకాయి మొత్తము: తేది: 30-11-2024 నాటికి రూ.6,10,493/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: 54.7 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి షేక్ బీబీ ఝాన్ కు చెందిన నివాస గృహము, డోర్.నెం.6-74, పాతూరు, సూరప్పగూడెం, భీమడోలు మండలం, పాత పశ్చిమ గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.2973/2020, తేది: 14-07-2020 మరియు సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: షేక్ హుస్సేన్ గారి వాటా స్థలం, దక్షిణం: సుమారు 20 గజముల స్థలం ఆవల పంటబోదే.
రిజర్వు ధర: రూ.5,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.50,000/-

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 04-03-2026, సమయము : సా. 4.00 గం. లకు, ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ఏలూరు బ్రాంచి, ఏలూరు

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 02-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : ఏలూరు

9) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి పాలెపు స్వరాజ్యం, తండ్రి: సత్యనారాయణ, (2) హామీదారుడు: శ్రీ మేడపాటి రవి శంకర్ రెడ్డి, తండ్రి: కృష్ణారెడ్డి
బకాయి మొత్తము: తేది: 30-11-2023 నాటికి రూ.44,36,091/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: 163.40 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి పాలెపు స్వరాజ్యం కు చెందిన గృహ భవనం, డోర్.నెం.5-135/3, నోవా కాలేజీ దగ్గర, లక్ష్మీ నరసింహా నగర్, తంగెళ్ళమూడి, ఏలూరు, పాత పశ్చిమ గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.3363/2020, తేది:03-06-2020 మరియు సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.15,16, పడమర: 33 అడుగుల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.10, దక్షిణం: ప్లాట్ నెం.11.
రిజర్వు ధర: రూ.45,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.4,50,000/-

1. అత్యధిక బిడ్డుతో విజయవంతమయిన పాటదారుడు పాటధర మొత్తంలో 25% వెంటనే అధీకృత అధికారికి చెల్లించవలసి ఉంటుంది మరియు మిగిలిన మొత్తము 15 రోజులలోగా చెల్లించవలసి ఉంటుంది. పాట మొత్తం సొమ్మును 15 రోజులలోపు చెల్లించకపోయిన యెడల జమ చేసిన 25% సొమ్ము నిలిపివేయబడుతుంది. మరియు ఆస్తిని మరలా విక్రయించుటకు బ్యాంకునకు అధికారం ఉంటుంది.
2. ఆసక్తి కలిగిన వ్యక్తులు ఆస్తిని పరిశీలించడానికి ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి, ప్రధాన కార్యాలయములో అనుమతి పొందిన తరువాత అధీకృత అధికారిని సంప్రదించి ఏదైనా పని దినమున పని వేళలలో చూసుకొనవచ్చును.
3. ఏమైనా స్థానిక పన్నులు లేదా ఎక్సైజ్ డ్యూటీ మరియు ఏ రకమైన చట్టపరమైన బకాయిలు ఆస్తిపై ఉన్న యెడల అవి చెల్లించు బాధ్యత కొనుగోలుదారు వహించవలెను. ఆస్తి రిజిస్ట్రేషన్ కు అయ్యే స్టాంప్ డ్యూటీ ఖర్చులు మరియు ఇతరములు కొనుగోలుదారుడే చెల్లించవలెను.
4. ఆస్తి అమ్మకానికి సంబంధించి తుది నిర్ణయం బ్యాంక్ వారిదే, దానిపై ప్రశ్నించే అధికారము ఉండదు.
5. ఎటువంటి కారణములను చూపకుండా వేలము/అమ్మకములను రద్దు చేయు లేదా వాయిదా వేయు అధికారము బ్యాంక్ కలిగి ఉంటుంది.

ప్రదేశం : రాజమహేంద్రవరం, తేది : 13.02.2026 సం/- అధీకృత అధికారి, ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్.,

పుష్కరాలకు తొలివిడతగా రూ.60 కోట్లు

ఈనాడు, రాజమహేంద్రవరం: వచ్చే ఏడాది జూన్‌లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి ప్రారంభ నిల్వగా రూ.60 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. వివిధ శాఖలకు సంబంధించి ప్రాథమికంగా అంచనాలు సిద్ధం చేసినప్పటికీ తొలి విడతగా ఈ నిధులు కేటాయించారు. పుష్కరాల భద్రత, దూర ప్రాంతాలనుంచి వచ్చేవారికి ఆధ్యాత్మిక భావన కల్పించేలా ముమ్మర ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

శాఖలవారీగా..

పుష్కరాల నిర్వహణ, ఏర్పాట్లు, చేపట్టాల్సిన పనులపై ఇప్పటికే ప్రజాప్రతినిధుల సమక్షంలో సమీక్షలు నిర్వహించి ఓ దశకు వచ్చారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వివిధ శాఖలతో సమావేశమై తుది అంచనాలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాథమికంగా నిధులివ్వడంతో వివిధ విభాగాల టెండర్ల తయారీ, క్షేత్రస్థాయిలో అధ్యయనం ప్రక్రియలు చేపట్టనున్నారు.

చందన స్వరూపా.. నమోస్తుతే

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: వాడపల్లి శనివారం భక్తజనంతో కిక్కిరిసింది. శ్రీమన్నారాయణుడు భక్తులకు జగన్మోహనంగా దర్శనమిచ్చారు. తెల్లవారుజామున 3 గంటల నుంచి సుప్రభాతసేవ అనంతరం ప్రారంభమైన దర్శనాలు రాత్రి 9 గంటల వరకు కొనసాగాయి. వివిధ రుసుముల ద్వారా దేవస్థానానికి రూ. 68,34,622 వరకు ఆదాయం వచ్చింది. టీటీడీ, ఏపీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. దేవస్థానం ఛైర్మన్ వెంకటరాజు, ఈవో సూర్యచక్రధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

విశేష పుష్పాలంకరణలో శ్రీవారు, మాడ వీధుల్లో భక్తజనం

భక్తి మాధుర్యం

108 కేజీల బెల్లంతో శివలింగం

యానాం: యానాంలోని స్వర్ణ ప్రధాన కేంద్రంలో ఆదివారం నిర్వహించనున్న మహాశివరాత్రి మహోత్సవం, మహారుద్రాభిషేకం కోసం 108 కేజీల బెల్లంతో మూడున్నర అడుగుల శివలింగం తయారు చేశారు. ప్రత్యేకంగా రూపొందించిన అచ్చు పరికరంలో చెరకు రసం పోసి దీనిని తయారు చేసినట్లు కేంద్ర నిర్వాహకుడు మల్లాడి వసంతరావు తెలిపారు.

రుద్రాభిషేకం కోసం సిద్ధం చేసిన బెల్లం శివలింగం

రూ.55.55 లక్షలు గోల్‌మాల్

మరుగుదొడ్ల నిధులు మింగేసిన కంప్యూటర్ ఆపరేటర్!

కాట్రేనికోన, న్యూస్‌టుడే: బ్రహ్మసమేధ్యం పంచాయతీలోని బలుసుతిప్ప పంచాయతీలో స్వచ్ఛభారత్ నిధుల్లో పెద్ద మొత్తం పక్కదారి పట్టించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గతంలో స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి మంజూరైన రూ.15కోట్ల ఓడీఎఫ్ నిధులు కేటాయించారు. బ్రహ్మసమేధ్యం పంచాయతీలోని బలుసుతిప్పకు సుమారు రూ.కోటి నిధులు మంజూరయ్యాయి. స్థల సమస్య కారణంగా కొంతమందికి ఊరి చివర సామూహిక మరుగుదొడ్లు నిర్మించారు. వ్యక్తిగతంగా నిర్మించుకునే వారికి పంచాయతీ అధికారులు చెక్కులు అందించేవారు. ఈ క్రమంలో 2018లో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన జేవీ సత్యనారాయణ సుమారు రూ.58 లక్షలు పంచాయతీ ఖాతాకు జమ చేశారు. ఆయన బదిలీ తర్వాత కె.శ్రీనివాస్ ఇక్కడ 2024 వరకు పనిచేశారు. ఆ సమయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసిన వ్యక్తి 2024 నవంబరు నుంచి 2025 మధ్య పంచాయతీ కార్యదర్శి సంతకాలను ఫోర్జరీ చేసి సుమారు రూ.55.55 లక్షలు 16 మంది ఖాతాలకు జమ చేసినట్లు తెలిసింది. 2024 వరకు పనిచేసిన కార్యదర్శి కె.శ్రీనివాస్ ప్రస్తుత కార్యదర్శికి నిధులకు సంబంధించి ఛార్జ్ అప్పజెప్పేందుకు ఇటీవల కాట్రేనికోనకు వచ్చి ఖాతాను పరిశీలించగా అందులో రూ. 67 వేలు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. బ్యాంకులో స్టేట్‌మెంట్లు పరిశీలించగా 16 మంది ఖాతాలకు రూ.55.55 లక్షలు బదిలీ చేసినట్లు బయటపడింది. ఈ విషయమై కంప్యూటర్ ఆపరేటర్‌ను గ్రామ పెద్దల సమక్షంలో ప్రశ్నించగా.. ఆ డబ్బులు ఖాతాలో జమ చేశానని ఒప్పుకున్నట్లు తెలిసింది. 15వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం చేశారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. తన సంతకం ఫోర్జరీ చేసి నిధులు పక్కదారి పట్టించినందుకు విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని కాట్రేనికోన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.

ప్రతిష్ఠాత్మకం.. మహాశివరాత్రి మహోత్సవం

జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ శివరాత్రి ఉత్సవాలను 2027లో జరిగే గోదావరి పుష్కరాలకు నమూనాగా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సూచించింది. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు.

కుండలేశ్వరంలో పరిశీలిస్తున్న దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ

డ్రోన్లతో నిఘా..

జిల్లాలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే కుండలేశ్వరం, కోటిపల్లి, ద్రాక్షారామ, భైరవపాలెం పుణ్యక్షేత్రాల వద్ద పోలీసు అధికారులు పర్యవేక్షణలో నాలుగు డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేశారు.

ఈ ప్రాంతాల్లో రద్దీ

కోటిపల్లి, ద్రాక్షారామం, కుండలేశ్వరం దేవాలయాలకు వచ్చే భక్తుల సంఖ్య లక్ష దాటే అవకాశం ఉందని దేవాదాయ శాఖ అధికారుల అంచనా. తర్వాత స్థానంలో మురమళ్ల, మగసానితిప్ప 30 వేల నుంచి 40 వేల మంది వరకు వెళ్తారని భావిస్తున్నారు.

మౌలిక సదుపాయాల కల్పన

ఆలయాల వద్ద భక్తులకు మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. కోటిపల్లి, కుండలేశ్వరం ఆలయాల్లో దాతల సహకారంతో, ద్రాక్షారామలో దేవస్థానం తరఫున భక్తులకు భోజనాలు ఏర్పాటు చేస్తామన్నారు. తాగునీరు, క్యూలైన్ల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

117 స్నాన ఘాట్లు

జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో 117 ఘాట్లు ఉన్నాయి. కోటిపల్లిలో 80వేల మంది వరకు స్నానం ఆచరించే అవకాశం ఉండటంతో ఇక్కడ ఎస్డీఆర్ బృందాన్ని నియమించారు. కుండలేశ్వరం గోదావరి వద్ద గజఈతగాళ్ల చొప్పున మూడు షిఫ్టులకు 12 మందిని ఏర్పాటు చేశారు. ఘాట్‌ల నిర్వహణకు సిబ్బందిని నియమించినట్లు డీఆర్వో కె.మాధవి తెలిపారు.

1200 మంది పోలీసు సిబ్బంది

ఆలయాలు, పుష్కర ఘాట్ల వద్ద భద్రతకు 1200 మంది పోలీసు సిబ్బందిని నియమించారు. భక్తులకు సహాయం చేసేందుకు కోటిపల్లి, ద్రాక్షారామ, కుండలేశ్వరం ఆలయాల్లో 30 మంది చొప్పున దేవాదయ శాఖ సిబ్బంది, ఒక్కొక్క ఆలయంలో 25 మంది ప్రైవేటు సెక్యూరిటీ, వాలంటీర్లు, శ్రీవాణి, సత్యసాయి సేవకులు ఉంటారు.

వంతెన పనుల్లో కీలకదశ

మరో రెండు పునాదులకు ఏర్పాట్లు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: వశిష్ఠ గోదావరి నదీపాయ మధ్య ఉన్న బూరుగులంక, ఊడుమూడిలంక, జి. పెదపూడిలంక, అరిగెలవారిపేట గ్రామాల కోసం రెండు వరుసల వంతెన నిర్మాణానికి సంబంధించి మిగిలిన తొమ్మిదో నంబరు పునాది, ఎ-2 (అబెట్‌మెంట్‌వెల్-2), రెండు పునాదుల పనులు పూర్తిచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖ ఈఈ పి.రామకృష్ణారెడ్డి, డీఈఈ అన్యం రాంబాబు శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. పీయస్సీగడ్డర్ల లాంచింగ్ పనులకు సంబంధించి ఎ-1, ఒకటో నంబరు పునాది మధ్య పైభాగంలో మూడు గడ్డర్లు ఏర్పాటు చేశారు. ఒకటి, రెండో నంబరు పునాదుల మధ్య పీయస్సీగడ్డర్ల లాంచింగ్ పనులు మొదలుపెట్టేందుకు గుత్తేదారు సంస్థ ఏఈఈ ఏర్పాట్లు చేస్తోందని ఈఈ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఎ-1, ఒకటి నుంచి 6 పునాదులు బడ్ బ్లాకుల వరకు పూర్తయ్యాయి.

తొమ్మిదో నంబరు పునాదికి షట్టరింగ్ పనులు

STAFF WANTED
Pattabhi Agro Foods Pvt Ltd., Peddapuram
Requires the following staff urgently:
1.GET: 10 Nos B.Tech (Mech)
2. Supervisors : 6 Nos (DME)
3.Quality Supervisors (Pady and Rice): 10 Nos (Inter to Degree)
4.Godown Supervisors :10Nos (Inter to Degree)
4.Fork Lift Operators: 10 Nos.
Interested candidates send their resume to hr@pattabhiagro.com What'sapp.92810 59745.

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS FREE COUNSELING SEPTEMBER 2026 INTAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN FINLAND HUNGARY IRELAND
RAJAHMUNDRY
Contact Us 9666 27 8888 950 590 2476
GLOBAL DEGREES EDUCATION & MORE

Penver Products Limited
A PROMISING OPPORTUNITY FOR A FULFILLING CAREER
Position Open
Interview Dates from 16th to 20th Feb. 2026

S.No.	Position	Required	Experience	Qualification
1	PPC Incharge	1	3-5 Y	Any Graduation / M.Sc
2	PPC Supervisor	20	0-2 Y	Any Graduation / M.Sc
3	Production Incharge	3	2-5 Y	Any Graduation / M.Sc
4	Production Supervisor	15	2-3 Y	Any Graduation / M.Sc
5	Grading Supervisor	3	2-3 Y	Any Graduation / M.Sc

Location Penver Products Limited D.No: 285, Punapavaripalem Road, Oduru (V), Chillakuru (M), Nellore (D) 524410.
Contact: 91603 60368, 91001 13331, 91001 13300

డెల్టా క్యాన్సర్ సెంటర్
A Unit of Rajamahendri Healthcare Private Limited
క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించండి. సురక్షితంగా జీవించండి.
నిష్ణాతులైన వైద్య నిపుణులు అత్యాధునికమైన సాంకేతికతతో
సర్జికల్ ఆంకాలజీ | మెడికల్ ఆంకాలజీ | రేడియేషన్ ఆంకాలజీ
వెంకటేశ్వర నగర్, రాజమండ్రి. 9 613 613 613

రాజమండ్రి అపెక్స్ హాస్పిటల్‌లో అధునాతన రోబోటిక్ సర్జరీలు
రోబోటిక్స్‌తో జరిగే అధునాతన శస్త్రచికిత్సలు
జనరల్ సర్జరీ గైనకాలజీ యూరాలజీ క్యాన్సర్ థైరాయిడ్
APEX HOSPITALS
ప్రకాష్ నగర్, రాజమండ్రి
Dr. Nitin Rimmalapudi, M.S. Robotic Surgeon
అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి 93 922 922 00

(c) eenadu

AUTO

VEHICLES FOR SALE

2022 AL 6 Tyres Tipper 4.5 Tones Wheel Base 2820 For Sale. * Wanted 19 Seater AC Bus 2022 Model. ✆ 9391989999.

BUSINESS SERVICES

BUSINESS OFFER

E-SHOPPEE అనే ఈ-కామర్స్ ఆన్‌లైన్ సైట్‌కు మండలాల వారిగా స్టాక్ పాయింట్స్ ఇవ్వబడును. రియల్ ఎస్టేట్ ఏజంట్లు, MLM లీడర్లకు ప్రాముఖ్యత కలదు 8297809234.

RJY, కంబాలచెరువు లలితా జ్యూలరీ ప్రక్కన రన్నింగ్‌లో ఉన్న టేక్ అవే, సిట్టింగ్ (స్విగ్గి, జొమోటో) వంటి సదుపాయాలతో పాటు ఫర్నిచర్, వంట సామాగ్రితో అమ్మకం. 9963289389.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

అన్నిరకాల లోన్స్ ★ No CIBIL, CIBIL కరెక్షన్ చేయబడును. ఇళ్లు, స్థలాలు, పొలాలు, ఇతర ప్రోపర్టీలపై & రిటైర్డ్ పెన్షనర్లకు ప్రైవేట్ ఫైనాన్స్ ఇప్పిస్తాం. 7671885932

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు. రాజమండ్రి 'శ్రీ సాయిలక్ష్మీ లాడ్జి' SVG మార్కెట్ రోడ్, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 3, 17 తేదీల్లో మందులు కలవు.

RHEUMATOLOGY

మహాశివరాత్రి శుభాకాంక్షలు
రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు
MD, DM (Rheumatology, NIMS, HYD)
21-02-2026న (శనివారం) 02 PM to 07 PMవరకు
రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సిపిపి ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద
ఫోన్: 94929 41177
మరియు
22-02-2026న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 11 AM to 6 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

REAL ESTATE

GENERAL

కాకినాడ, మాధవపట్నం ఫ్లైయాష్ రోడ్‌లో DTCP, వెస్ట్ ఫేసింగ్, 240 చ॥గ॥లు & సర్పవరం జంక్షన్‌లో 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మకము. Cell: 96181 45720.

పెద్దాపురం మండలం, దివిలి, మెయిన్‌రోడ్ ప్రక్కన 455 చదరపు గజాలలో గల G+1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3BHK హౌస్ అమ్మబడును. ✆98660 22884

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మబడినవారు సంప్ర: 9399955545.

FLAT FOR SALE

KAKINADA CITY

Kakinada, Sarpavaram, East & West Facing Luxury New Flats for Sale. Very Near to Main Road, Loan available. ✆ 97010 01555.

స్మార్ట్‌సిటీ కాకినాడ మెగా గేటెడ్ కమ్యూనిటీలో విత్ ఫర్నిచర్, 2BHK 50K/ 3BHK 65K ఫ్లాట్ No GST, 90% బ్యాంక్‌లోన్, రెడీటు ఆక్యుపై 9247612222

ALPHA ENCLAVE

❖ Deluxe Flats For Sale
❖ 1472 SFT, 3BHK
❖ E/F, 100% Vaastu
❖ Park View
❖ RERA Registered
Ready to occupy
Price 66 lakhs
Durga Vidyut Nagar, Road No.2, Kakinada.
Cell: 91777 32888

KKD మధురానగర్ గోకులం దగ్గరలో 3 BHK లగ్జరీ E/F ఫ్లాట్స్ 1430 Sft. (రెరా), 80% బ్యాంక్‌లోన్, రెడీటు ఆక్యుపై. ✆ 9989095505, 8688650420

KKD కచేరిపేట గోపాల బిల్డింగ్స్ గ్రౌండ్‌ఫ్లోర్ 1368 Sft. 2 BHK, Semi Furnished (Common Are & Car parking). 9382999099.

కాకినాడ, శశికాంత్‌నగర్ బాష్యం స్కూల్ దగ్గర ఈస్ట్ & వెస్ట్ 2 BHK, 1100Sft. ఫ్లాట్స్ రెడీ టు ఆక్యుపై Cont: 98664 71586, 99890 32029

రెడీ టు ఆక్యుపై. కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800Sft, ఈస్ట్&సౌత్ ఫేసింగ్, సెమీడీలక్స్ ఫ్యాఫ్లాట్స్ అమ్మకం. ✆ 9989032029, 9640329999

KAKINADA RURAL

కాకినాడ, నడకుదురు IOC పెట్రోల్‌బంక్ వద్ద వరలక్ష్మి రెసిడెన్సీ 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో RERA అప్రూవ్ రెడీటు ఆక్యుపై ✆ 77320 09999

RAJAMAHENDRAVARAM CITY

★ ★ ★ రాజమండ్రిలో 83 గజాలు 2BHK హౌస్ 38 లక్షలకే ★ దివాన్‌చెరువులో గజం 7999/- ★ ఎయిర్‌పోర్ట్ దగ్గర 7499/-. ✆ 97044 25384

RJY, మోరంపూడి దగ్గర వేలుమూరి విస్తాన్‌లో W/F, 3 BHK, 1485 Sft & AMG Opp.లో 267 చ॥గ॥ N/F ప్లాట్ అమ్మకం. సెల్: 73961 12388.

RAJAMAHENDRAVARAM RURAL

READY TO OCCUPY FLATS IN DOWLESWARAM

2BHK - 1040 SFT
3BHK - 1240 SFT
for more details
93461 88997
62810 41205
95424 86687

RJY, హుకుంపేట -రైల్వేస్టేషన్ రోడ్, సావిత్రి నగర్‌లో సుదిద ఎన్‌క్లేవ్ నందు 2 BHK, E/F, 970 Sft గల ఫ్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్. 8790261100

RAZOLE

తాటిపాక, పొదలాడ జంక్షన్, జి.ఎస్.గార్డెన్స్, ప్రశాంతి అపార్ట్‌మెంట్స్ లో 2 BHK, 2 ACలు, ఫ్యాన్లు & లైట్లతో అమ్మకమునకు కలదు. Cell: 98491 36605.

GENERAL

రాజమండ్రి అల్‌కట్‌గార్డెన్స్, ILTDజంక్షన్ 2BHK వెస్ట్‌ఫేసింగ్ 2nd ఫ్లోర్ కార్‌పార్కింగ్, లిఫ్ట్ పుడ్‌వర్క్ ఫ్లాట్ అమ్మకం. 9989723134, 7036419747

Rjy, W/F, 3rd Floor, 3BHK. కార్ పార్కింగ్ & లిఫ్ట్. గేటెడ్ కమ్యూనిటీలో అమ్మకం కలదు. శ్రీరాంపురం. నోబ్రోకర్స్. ✆ 9492833321.

రాజమండ్రి, పిడింగొయ్యి, Near వెంకటేశ్వర మార్కెట్, ఇందిర ప్రియ రెసిడెన్సీలో 2 BHK ఫ్లాట్ అమ్మబడును. కాంటాక్ట్ 94413 89499, 77025 90027.

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ, S.అచ్యుతాపురంలో ఎగ్జాం సెంటర్ పక్కన 102 చ॥గ॥ స్థలంలో రెండు పోర్షన్ల రేకులషెడ్డు N/S/F 35 లక్షలకే అమ్మకమునకు కలదు. ✆ 8897958335

కాకినాడ, గంగనాపల్లి SKS మెగా టౌన్‌షిప్ రోడ్ నెం.1, ప్లాట్ నెం.10, E/F, 338 చ॥గ॥లో డూప్లెక్స్ బిల్డింగ్ అన్నివసతులతో అమ్మకం. నోబ్రోకర్స్, ✆ 9398963277

KKD తూరంగి శుభకౌంటీదగ్గర హైవేచేర్చి కుడా అప్రూవ్ లేఅవుట్‌లో 61లక్షలకే 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్, ఓపెన్‌ప్లాట్స్ అమ్మకం. 80% బ్యాంక్‌లోన్. 9676717778

కాకినాడ, జగన్నాథపురం, దుర్గగుడి ప్రక్కవీధిలో E/F 225 చ॥గజాల్లో 1BHK హౌస్ మరియు ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. ✆ 96389 83512, 63588 12559

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, ఆల్‌బ్యాంక్‌కాలనీ, V.L.పురం 60అ॥ రోడ్ చేర్చి, ITC ఖాళీస్థలం ఎదురు S/F 280 గజాల్లో 2 అంతస్తుల బిల్డింగ్ అమ్మకము. Cont: 9391381336, 90002 76887

రాజమండ్రి, లాలాచెరువు, AP హౌసింగ్‌బోర్డ్ కాలనీలో 317 గ॥లు 2 BHK, మార్బుల్ ఫ్లోరింగ్, కార్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. Cell: 98491 36605.

RAJAMAHENDRAVARAM RURAL

RJY, హుకుంపేట శివాలయం వీధిలో 380 చ॥గ॥లలో 3 BHK డూప్లెక్స్ విల్లా N/F అమ్మకమునకు కలదు. సంప్రదించండి: ✆ 98492 45886.

RJY రూరల్, దవళేశ్వరంలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండివిడ్యువల్ E/W ఫేసింగ్స్ బిల్డింగ్స్ అమ్మకం. బ్యాంకులోన్ సౌకర్యం కలదు. ✆ 98491 95596.

RJY, ILTD, శంభూనగర్‌లో 225 చ॥గ॥ల్లో G+1 బిల్డింగ్, 25 వేలు రెంట్స్ వచ్చే బిల్డింగ్ మరియు ఖాళీ స్థలములు అమ్మబడును. ✆ 93900 61954.

GENERAL

For sale Dasapalla Hills, Visakhapatnam Duplex N/F on 426 Sq.Yrds, Only outright buyers need call. Contact: Ph: 7674838202

ప.గో॥జిల్లా T.P.గూడెం కొత్తబ్రిడ్జి ప్రక్కన కడకట్లలో 300 చ॥గ॥ స్థలంలో బిల్డింగ్ అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. తూర్పు ఫేసింగ్. ✆ 79746 93758.

KKD, కరణంగారిసెంటర్ దగ్గర 100 చ॥గ॥ E/F Duplex Building, పిఠాపురం హైవేదగ్గర W/F 360 చ॥గ॥ స్థలం అమ్మకం. 9989801618

EENADU Classifieds

డూప్లెక్స్ బిల్డింగ్ & గార్డెన్ అమ్మబడును
నిడదవోలు, విద్యానగర్ పార్క్ రోడ్‌లో పడమర ఫేసింగ్ 480 చ॥గ॥లలో గల డూప్లెక్స్ బిల్డింగ్ మరియు గార్డెన్ అమ్మబడును
✆ 9398108563

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 30 కి.మీ. దూరములో మురారి, గండేపల్లి మధ్య NHకి చేర్చి 100 అ॥ల రోడ్డు ఫేసింగ్‌తో 60 సెంట్లుభూమి అమ్మబడును. (నోబ్రోకర్స్) ✆ 9032988265

PEDDAPURAM

పెద్దాపురం మం. కట్టమూరు నందు సుమారు 11 ఎకరాలు ఏకప్రతిగల మెరక వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి: 7993399633

RAJAMAHENDRAVARAM RURAL

కడియం మండలం, మాధవరాయుడు పాలెం పరిధిలో పేపరుమిల్లువెనుక 3 1/2 ఎకరముల భూమి వ్యవసాయంమరియు పరిశ్రమలకు అనువైనది అమ్మకం. ✆7702691117

GENERAL

Industrial Land Sale. 2.60 Acrs (SG), Nidadavole, EG Dist. ✆ 9440143154, 8142961443.

గోపాలపురం కొయ్యలగూడెం నేషనల్ హైవే ఫేసింగ్ 6 ఎకరముల కోకో, కొబ్బరి ఆదాయంలో ఉన్న బోరుతో అమ్మకం కలదు. 98482 08204, 98663 93672.

సామర్లకోట మండలం, నవర గ్రామంలో రియల్‌ఎస్టేట్‌కు అనుకూలంగా ఉన్న 1 ఎకరం పొలం అమ్మబడును. 40 అడుగుల రోడ్‌ను చేర్చి ఉన్నది. ✆ 9866912561

కాకినాడకి దగ్గర కరకుదురులో రోడ్‌కు ఆనుకొని 1.50 ఎ॥ పొలం అమ్మకం. ఇండ్లస్థలాలు, కమర్షియల్‌కు అనువుగా ఉంటుంది. ✆ 9491800990, 9493804766

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

Properties Bazar's @ Kakinada Touch Your Luck, Buy Plot & Win Plot, Free Lucky Draw with Guaranteed Prizes. Cell: 9154184236

కాకినాడ, శాంతినగర్ ఓల్డ్ పోస్టాఫీస్ వీధిలో 666.66 చ.గ. సౌత్‌ఫేసింగ్ Open Site అమ్మకము కలదు. అజ్జరపు హోమ్స్. ✆ 88855 51614, 9989188488

కాకినాడ, సర్పవరం, పోస్టల్ ఎంప్లాయిస్ కాలనీ లేఅవుట్‌నందు ప్లాట్ నెంబరు 69, 311 చ॥గ॥లు N/F స్థలము అమ్మకమునకు కలదు. Cont: 9849379624

కాకినాడ, జగన్నాథపురం వెలిశెట్టివారి వీధి MSN చార్టీస్ స్కూల్ ప్రక్క రోడ్‌లో సౌత్ ఫేసింగ్ 303 గజాలు స్థలము అమ్మకమునకు కలదు. ✆ 94401 27998.

KAKINADA RURAL

కాకినాడ అచ్చంపేట
6 లైన్ల జంక్షన్‌కు 4 KMలో
కేవలం చ॥గజం 6,999/- లు మాత్రమే.
స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ
ఫ్రీ సైట్ విజిట్
6303052488

కాకినాడ, వాకలపూడి, రామకృష్ణానగర్ 4వ వీధిలో వెస్ట్ ఫేసింగ్ 300 చదరపు గజాల స్థలం అమ్మకమునకు కలదు. Cont: 88861 97111, (నో మీడియేటర్స్).

కాకినాడ తిమ్మాపురం సాయిబాబా గుడి వెనుక 480 చ॥గ॥లు నార్త్ వెస్ట్ స్థలం అమ్మకానికి కలదు. Contact Cell: 94907 60982.

కాకినాడ-అచ్చంపేట 6-లైన్ల జంక్షన్‌కు 4 Kmలో కేవలం చ॥గజం 6999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. Cell: 7702566088

కాకినాడ, ఇంద్రపాలెం పెట్రోల్ బంక్ ఎదురుగా South Face 210 చ॥గ॥ ఖాళీస్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి సెల్: 97043 48248.

PITAPURAM

పిఠాపురం, F.K.పాలెం, GUDA Layout Plot No.28, North - East, 240 Sq.yd (40x54). Contact Cell: 95052 85497.

RAJAMAHENDRAVARAM CITY

RJY, AKC College Road, Near Happy Street Park, 202 Sq. yds, LRS Approved South-East Corner Plot for Sale. ✆ 95504 93949.

RJY, లాలాచెరువు, హౌసింగ్‌బోర్డ్ (MIG), వినాయకుడి గుడి, ఆటోస్టాండ్‌కు, మెయిన్‌రోడ్డు దగ్గరలో 266 చ॥గ॥ (40x60), S/F స్థలము అమ్మబడును. ✆ 9951020883

రాజమండ్రి నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చదరపు గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/వాట్సాప్: 80748 57055.

దివాన్‌చెరువు, హైవేకి దగ్గరగా వెస్ట్-సౌత్ కార్నర్ ప్లాటు 300 చదరపు గజాలు 40x60 కొలతలతో ప్లాట్ అమ్మబడును. Cell: 96035 97358.

రాజమండ్రి కోరుకొండరోడ్ P&Tకాలనీ పెట్రోల్‌బంక్ ప్రక్కవీధిలో 626చ॥గ॥ స్థలం & లక్ష్మీవరపుపేటలో 3BHK ఫ్లాట్ 1460Sft. అమ్మకము. ✆ 9494233889

రాజమండ్రి AVA రోడ్, J.N.రోడ్ మధ్యలో శ్రీనివాస్‌నగర్‌లో W/F, 234 చ॥గ॥ (35x60) స్థలం అమ్మకమునకు కలదు. నో మీడియేటర్స్ Cell: 91601 41627

రాజమండ్రి, J.N.రోడ్, వెంకటేశ్వరనగర్‌లో DTCP అప్రూవ్, W/F, 245 చ॥గ॥లు స్థలం అమ్మకం. ✆ 73308 71509, 98487 30306.

రాజమండ్రి శ్యామలానగర్, ఓంకారవీధిలో 200 చ॥గ॥ల స్థలము అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ Cont. Cell: 93706 00475.

రాజమండ్రి హౌసింగ్‌బోర్డుకాలనీ LIG-52(25x40) 111చ॥గ॥ & LIG-1(25x49) 191 చ॥గ॥ వెస్ట్ ఫేసింగ్ స్థలములు అమ్మబడును. ✆ 83176 56220.

రాజమండ్రి నారాయణపురంలో 140 చ॥గ॥లు, బాబానగర్‌లో 215 చ॥గ॥లు, కొంతమూరులో 200 చ॥గ॥లు స్థలములు అమ్మకం. Cont: 78423 91556.

రాజమండ్రి మున్సిపల్ కాలనీ, రత్నంపేటలో S/F 225 చ॥గ॥లలోని 110చ॥గ॥ల స్థలం (16.5అ. ఫేసింగ్, 60అ. లోతు) అమ్మకం. Cell: 92471 88630.

RJY, AVAరోడ్ పోలీస్ క్వార్టర్స్ వెనుక 102గ॥ W/F బిల్డింగ్ 38L GSL ఎదురుగా 205 గ॥ ఈస్ట్ 13L మాత్రమే నో మీడియేటర్స్ 8977770007

RAJAMAHENDRAVARAM RURAL

RJY గాడాల ఎయిర్‌పోర్ట్ రోడ్‌కి దగ్గరలో DTCP అప్రూవ్ లేఅవుట్‌నందు W/F 127.77 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. బ్యాంక్‌లోన్ కలదు. 9515053171

RAJANAGARAM

ఓనర్ డైరెక్ట్‌గా అమ్మే రెసిడెన్షియల్ ప్లాట్లు రాజానగరం మండల ఆఫీస్ వెనుక డిటిసిపి అప్రూవ్ లేఅవుట్‌లో స్థలాలు అమ్మబడును. ✆ 96668 94019, 9398083034

RJY, GSL Medical College వెనుక సుగుణ గార్డెన్‌లో N/F 243 చ॥గ॥ (35'x62'-6") స్థలం అమ్మకము. Direct party. 9849187941

TUNI

తుని, D.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లే-అవుట్ 40x60 స్థలములు 265 చ॥గ॥ x 4. అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. ✆ 98485 82586, 92474 69099.

తుని, D.మార్ట్‌కి ఎదురుగా NH.5కి ఆనుకొని 3500 గజాలు (60x600) కమర్షియల్ స్థలము అమ్మకంనకు కలదు. నోబ్రోకర్స్. ✆ 98485 82586, 9247469099

GENERAL

మీ భవిష్యత్తుకు అద్భుతమైన పెట్టుబడి!
మంచి విలువ పెరుగుదల కలిగిన ప్లాట్లు
Airport వెళ్ళే 60 అడుగుల రోడ్‌కు ఆనుకొని, తూర్పు మరియు పడమర వున్న Open Plots అమ్మకానికి కలవు
★ 4 ఎంట్రెన్సులు కలిగిన లేఅవుట్
★ 4 వైపులా 30 అడుగుల వెడల్పైన రోడ్లలో ప్లాటు కలవు
ఎయిర్‌పోర్ట్ సమీపంలో – తొర్రేడు
మొత్తం 48 ప్లాట్లు విక్రయానికి
ప్లాట్ సైజులు: 175, 180, 190, 200 & 225 చదరపు గజాలు
☞ 30 అడుగుల వెడల్పైన రోడ్డుపై ప్లాట్లు
వివరాలకు సంప్రదించండి:
93979 50100

రాజమండ్రి ₹16వేలు ఒక చ॥గజం ని/హైవే ఎదురుగా, నన్నయ యూనివర్సిటీ పక్కన GSL, ని. రాజానగరం, రుడా అప్రూవల్, త్వరలో రేట్ ఛేంజ్. 76748 33422

కాకినాడ డెయిరీఫారం సెంటర్, మెడికల్ ఎంప్లాయిస్ లేఔట్, సాయిబాబా గుడివద్ద రోడ్ ఫేసింగ్ 292 చ॥గ॥ స్థలం అమ్మకం. 9848231348, 9177660009

కాకినాడ, మారుతినగర్, తిమ్మాపురం గ్రామ పంచాయతీ దగ్గర 350 చదరపు గజాల ఇంటి స్థలము అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: ✆ 9849138170.

రెడ్ బ్రిడ్జ్ దగ్గర, గౌడ ఫంక్షన్ హాల్ ఎదురుగా 2 సైడ్స్ రోడ్ ఉన్న 5 సెంట్ల హౌస్ ప్లాట్. సెంట్ ధర Rs.12 లక్షలు. సంప్రదించండి: 9493961490

కోరుకొండ, పశ్చిమగోనగూడెం మెయిన్‌రోడ్, ఈస్ట్ & వెస్ట్ ఫేసింగ్‌లో 1000 చ॥గ॥ కమర్షియల్ స్థలం అమ్మకమునకు కలదు. సం॥ 95055 34446.

తూ॥గో॥జిల్లా, రావులపాలెం దగ్గర ఆత్రేయపురంలో తూర్పుఫేసింగ్ 638 చ॥గ॥ (33అ x 174అ) స్థలం అమ్మబడును. Cell: 8019185145, 9393872125.

కమర్షియల్ సైట్ అమ్మకం
కాకినాడ దగ్గరలో పెనుకుదురు - కరప మెయిన్‌రోడ్‌కు చేర్చి సౌత్ ఈస్ట్ కార్నర్ 1200 చ॥గ॥లు ఏక మొత్తంగా గాని, విడిగా గాని, అమ్మకమునకు కలదు.
Cont: 73965 27277

ఖాళీస్థలం అమ్మకం. పెద్దాపురం పట్టణం TTD కళ్యాణమండపం రోడ్ వరహాలయ్యపేటలో 192 చ॥గ॥ స్థలం అమ్మకం. ✆ 8328310691, 9177311445

కాకినాడ, ఉండూరు DTCP లేఔట్, SVRనగర్ 249 చ॥గ॥ (నార్త్/వెస్ట్ రోడ్స్), 198 చ॥గ॥ (ఈస్ట్ రోడ్) Rs.9,000/- Per Sft. అమ్మకం. ✆ 9444051599

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

కాకినాడ కొత్తపేట రైతు మార్కెట్ ఎదురుగా 101గ॥లో E/F షాపు + 2రూమ్స్ కమర్షియల్ బిల్డింగ్ అమ్మకానికి (ధర 85లక్షలు) Negotiable 9014069574

రాజమండ్రి, నల్లమందుసందు, గీతా అప్సర థియేటర్ వెనుక E/Fలో G+3 కమర్షియల్ బిల్డింగ్ 47 చ॥గ॥లలో ఉన్న బిల్డింగ్ అమ్మకం. సం॥ 95300 69999.

LEASE

GENERAL

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ Cell: 98485 31544. bit.ly/4rMldEv

PROPERTY FOR SALE

GENERAL

1. Running Hotel on One Acre on Puri Sea Beach Odisa. 2. Fish Tank Project on 250 Acres Near Berehampur. Odisa ✆ Pravakar Mohanty 9937393800, 9437111126.

AGRICULTURE LANDS

GENERAL

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

TO LET

అమలాపురం, భూపయ్య అగ్రహారం మెయిన్ రోడ్, 3 BR సర్వెంట్ రూమ్‌తో గ్రౌండ్ ఫ్లోర్ & 2 BR మొదటి ఫ్లోర్, తూర్పు, ఫ్యామిలీ/ ఆఫీస్. ఫోన్: 9963412324.

COMMERCIAL

కాకినాడ జిల్లా, జగ్గంపేట, Nr.కృష్ణవరం టోల్‌గేట్ NH-16 ఫేసింగ్ 3 ఎ॥ స్థలంలో 4000 Sft. గొడౌన్ 75 HP పవర్, పార్కింగ్‌తో అద్దెకు. Cont: 99890 41637

రాజమండ్రి, మెయిన్‌రోడ్, పెద్ద మసీదు పక్కన 400 sft గ్రౌండ్ ఫ్లోర్ షాపు (పాత సంగీత మొబైల్స్ ఉన్న షోరూం) అద్దెకు కలదు. ✆ 78424 28888.

COMMERCIAL TO-LET
రాజమండ్రి, గోరక్షంపేట, శీలం నూకరాజు కాంప్లెక్స్ రోడ్, సాయిబాబా గుడి ఎదురుగా గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్ (1900 Sft) N/E కార్నర్.
✆98197 38569

కాకినాడ, భాస్కర్‌నగర్ బెంట్‌హౌస్ పక్కన గ్రౌండ్‌ఫ్లోర్ (30x60) కమర్షియల్ స్పేస్ అన్నివసతులతో అద్దెకు ఇవ్వబడును. వివరాలకు: 9246631213, 9030166990

రాజమండ్రి మెయిన్‌రోడ్, టౌన్‌హాల్ రోడ్‌లో కోడూరి హైట్స్ నందు 13Ft. x 22Ft. 276 అ॥లు షాపులకు, ఏజెన్సీలకు, ఆఫీసులకు అద్దెకు. 7893917043, 7680962992.

EENADU for Advertisement Contact: 8008597607

COMMERCIAL TO-LET
రాజమండ్రి దానవాయిపేటలో ఇన్సూరెన్స్, ఫైనాన్స్, బ్యాంక్స్, ఇన్‌స్టిట్యూట్స్, ఆఫీసులకు, స్కిన్ & డెంటల్ హాస్పిటల్స్ అనుకూలమైన 1600 SFT, సెల్లార్ పార్కింగ్‌తో 1st ఫ్లోర్ నందు అద్దెకు కలదు.
✆ 83673 36739

రాజమండ్రి, బొమ్మూరు GPR రోడ్డులో 3600 Sq.ft. (40x90 కొలతలతో) గొడౌన్ అద్దెకు కలదు. Contact Cell: 93940 79375.

RJY, రాజా థియేటర్ వెనుక P&Tకాలనీలో 3ఫ్లోర్స్ ఒక్కొక్కటి 1150Sft. లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో కమర్షియల్‌గా అద్దెకు. ✆ 9346435874, 9848337936.

రాజమండ్రి తిలక్‌రోడ్, SBI దగ్గర నార్త్ ఈస్ట్ కార్నర్ 1st ఫ్లోర్ 1700sft, 2nd ఫ్లోర్ 1700sftతో ఆఫీసులకు, హాస్పిటల్స్‌కు అనుకూలమైనది అద్దెకు ✆ 99497 55669

TO-LET
Rjy దివాన్‌చెరువు మెయిన్‌రోడ్డు సెంటర్ నేషనల్ హైవేని చేర్చి ఉత్తర ఫేసింగ్ 106 అడుగుల వెడల్పు, 135 అడుగులు లోతు వెరసి సుమారు 1600 చదరపు గజాలు వ్యాపారాలకు అనువైనది అద్దెకు కలదు.
Cont: 93347 79999

SECOND SALE

రాజమండ్రిలో హాస్టల్ ఫర్నిచర్ అమ్మబడును (6/4 చెక్క మంచాలు, 6/3 ఐరన్ మంచాలు, ఫ్యాన్స్, ట్యూబ్‌లైట్స్, ఐరన్ షెల్ఫులు). ✆ 94937 15552

JOBS

WANTED
KARUNYA GROUP OF INSTITUTIONS
(Reputed Nursing Institutions established since 2004 – over 22 years of excellence)
Applications are invited for the following Teaching and Non-Teaching positions:
TEACHING STAFF
• M.Sc. (Nursing) – 4 Nos.
• B.Sc. (Nursing) – 4 Nos.
(Lodging and boarding facilities will be provided for eligible candidates)
NON-TEACHING STAFF
CLERK – 2 Nos.
(with knowledge of Computers - MS Office)
Interested candidates may send their resume to: goabedin@gmail.com
Walk-in-Interview
DATE: 16-02-2026 to 21-02-2026 (Monday to Saturday)
TIME: 9:00 AM to 4:00 PM
Bring original certificates and photocopies for verification.
VENUE MOTHER THERESA COLLEGE OF NURSING
Sagar Complex, Seven Hills Road, Opp. Pallam Raju Nagar, Road No.1, Kakinada - 533001, A.P.
Contact: 9492802345, 9247255155

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

NEED A Computer Operator with Photo Editing Skill and Excel knowledge for a Reputed Export Company based in Rajahmundry. 98481 65501.

Wanted Telecallers for reputed Overseas Edu Consultancy in Rajahmundry. Exp preferred. ✆ 98521 59999.

Wanted Staff MNC Software Company Role: Data Analyst (Training & Placement) Q: B.Tech, Degree, MCA, MBA, 2021 to 2025 Batches only Salary: 50K ✆ 8179805919.

WANTED Telecallers & Admission Counsellor for reputed organisation. AVA Road, Rjy, MinimumQua: Any Graduation. 90636 44405

LLM/ Ph.D in Law / Med & MBA Faculty / Site Supervisor / Engineer, Accountant - Burugupudi Prakashnagar, Rajamahendravaram. Cont: 94916 06933.

WANTED Office Assistant (M/F) having good computer and communication skills required at Rajahmundry Attractive salary and other allowance offered. ✆ 80746 49818.

Wanted Marketing Executive (Male) for a publishing house at Kakinada only. Informatix 98663 35989, 94403 44788

WANTED: CAD Designers, Marketing Executives, Graphic Designers, Office Assistant. ✆ 95535 30022.

శ్రీవెంకట్రామ రైస్‌మిల్‌లో పని చేయుటకు పబ్లిక్ అకౌంటెంట్ & అకౌంటెంట్ కావలెను.మంచిజీతం. గుమ్మలేగుల, రౌతులపూడి మం. 9866091891, 9256565256

డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. MS ఆఫీస్, టైపింగ్‌లో పరిజ్ఞానం, పూర్తి వివరాలతో ఈనెల 16 నుండి 21 లోపు (10 am to 4 pm) సంప్రదించండి. సాగర్ కాంప్లెక్స్, సెవెన్ హిల్స్ రోడ్, సాంబమూర్తినగర్ 5వ వీధి, కాకినాడ-1, ✆ 92472 55155, 94928 02345.

WANTED
ఇంట్లో ఉండే మహిళా వంటకారి కావలెను. ఆర్యవైశ్య (లేదా) బ్రాహ్మణ సంఘానికి చెందిన వారికి ప్రాధాన్యం.
9281422480

టూ-వీలర్ ఇంజిన్ వర్క్ 100% తెలిసిన ఫ్లోర్ మ్యాన్ కావలెను. జీతం: రూ.30,000/-. Contact: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ-వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్. కాకినాడ, సెల్: 94909 98888.

టూ-వీలర్ హెల్పర్స్ కావలెను. జీతం: రూ.15,000 - రూ.3,000. Contact: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

రాజమండ్రి ప్రముఖ టాయ్స్ షోరూం నందు పనిచేయుటకు మేనేజర్స్ (F), Qua: MBA, క్యాషియర్స్ సేల్స్ బోయ్స్, సేల్స్ గరల్స్ కావలెను. Contact Cell: 91820 02048.

RJY ప్రముఖ టాయ్స్ షోరూం నందు టాయ్స్ రిపేర్ చేయుటకు టెక్నీషియన్ (క్వాలిఫికేషన్ ఏదైనా పర్వాలేదు) (పార్ట్ టైం/ఫుల్ టైం) కావలెను. Contact: 91820 02048.

కుక్స్, బేబీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ 10 /12 /24 గంటలు. జీ॥ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

రాజమండ్రి ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూం నందు పనిచేయుటకు బాయ్స్ (హెల్పర్లు) కావలెను. ESI + PF సదుపాయం కలదు. Cell: 94947 11544, 97017 30347.

రాజమండ్రిలో మహాలక్ష్మి మార్కెట్ నందు పనిచేయుటకు అనుభవం గల ఎలక్ట్రీషియన్ కావలెను. మంచి జీతం, రెజ్యూమ్ వాట్సాప్: 99005 39944, 99124 01164

కాకినాడ టూవీలర్ ఎలక్ట్రికల్ (ఏథర్) షోరూంలో చేయుటకు Service Advisors, Technicians, Sales Executives కావలెను. Contact: 80088 84256.

ప్రముఖ రియల్ ఎస్టేట్ వైజాగ్, RJY నందు ఓపెన్ సైట్స్ సేల్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్ లీడర్స్, రిటైర్డ్ ఎంప్లాయిస్ (M/F) కావలెను. (Mly 2 lakhs ప్యాకేజీ + MFI T&C) అర్హులు. ✆ 93980 33529

URGENTLY REQUIRED
Assistant manager accounts
Work Location: Rajamundry,Kakinada & Srikakulam
HKMCF-AP
GAMBHEERAM,VSP
Contact : 8790160114
Email:hrexecutive@hkmvizag.org
Send your CV's to the contact details above

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ:18K to 20K. ✆ 96404 00073, 98485 71888.

రాజమండ్రి T.నగర్‌లో మాషాపు నందు పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్ (Male) కావలెను. కార్ డ్రైవింగ్ వచ్చి ఉంటే మంచిది. ✆ 98480 11672.

కమర్షియల్ బొలేరో నడుపుటకు అనుభవం గల డ్రైవర్ కాకినాడలో కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 74169 41468, 80080 34365.

ఇంటిపని, వంటపని, గార్డెనింగ్ చేయుటకు మనుషులు కావలెను. వసతి సౌకర్యం కలదు. రుషికొండ, వైజాగ్. Contact Cell: 98481 29992.

మార్కెటింగ్ కొరకు మంచి జాబ్ చక్కని వాక్చాతుర్యం బాధ్యత నిజాయితీ గలవారు & మార్కెటింగ్ మేనేజర్ వెంటనే కావలెను. ✆ 7396110551, 9542631635.

WANTED
A LEADING FINANCIAL SERVICES MARKETING COMPANY REQUIRES
AREA MANAGER
FOR SELLING MOTOR INSURANCE
CTC Rs.3.5-4.5 LACS/ANNUM
PREFERABLY FROM GENERAL INSURANCE COMPANIES OR INSURANCE BROKING COMPANIES WITH 3 TO 4 YEARS OF EXPERIENCE.
LOCATION
AMALAPURAM, RAJAHMUNDRY and KAKINADA
send your RESUME to
resume@skiretail.in
✆ 9840335849
Ski Retail Capital limited
No.1, Sambandam Street, T Nagar Chennai-600017.

RJY దానవాయిపేటలోని ప్రదీప్ డయాబెటిస్ సెంటర్‌లో పనిచేయుటకు ల్యాబ్‌టెక్నీషియన్స్, లేడీ రిసెప్షనిస్ట్, ఆయాలు, వాచ్‌మెన్, వంటమనిషి కావలెను. ఆసక్తి, అనుభవం కలవారు సంప్రదించండి. ప్రదీప్ డయాబెటిస్ సెంటర్, బైపాస్‌రోడ్, దానవాయిపేట, రాజమండ్రి.

జ్యూవెలరీ షోరూంలో సేల్స్‌గర్ల్స్ కావలెను. Q:10th, 15Kజీతం. హాస్టల్ వసతి, ఫోటో బయోడేటాతో వాట్సప్ 9494794886. sravanagold5@gmail.com

సీసీటీవీ కెమెరా ఫిట్టింగ్‌కి హెల్పర్స్ కావలెను (ఫీల్డ్ వర్క్) శాలరీ 15000/ & etc., ఆఫీస్ (గుంటూరు & హైదరాబాద్). ✆ 9731722666, 9731567105

రాజమండ్రి దానవాయిపేటలోని కిమ్స్ హాస్పిటల్ నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ (F), నర్సులు (F) కావలెను. ✆ 85005 23456.

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్ నందు పని చేయుటకు డేటాఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Qul: డిగ్రీ. ✆ 99898 76799.

ప్రముఖ R.K.రెసిడెన్సీ లాడ్జినందు పని చేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్ సర్వీస్ బాయ్స్ కావలెను. పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్. Contact Cell: 80085 34444.

WANTED
1. SENIOR LECTURERS FOR JEE MAINS & EAPCET
✦MATHEMATICS ✦ PHYSICS ✦ CHEMISTRY
SALARY NO BAR FOR DESERVING CANDIDATES
2. JUNIOR LECTURERS
✦MATHEMATICS ✦PHYSICS✦CHEMISTRY
3. ADMINISTRATIVE STAFF
4. FIELD STAFF
✦QUL:- P.G, B.TECH OR DEGREE
MEGHA JUNIOR COLLEGE
KAMBALACHERURUVU PARK, RAJAHMUNDRY
9347950004

AMPలో అమలాపురం హైట్స్ శ్రీస్టార్ హోటల్‌నందు రిసెప్షనిస్ట్‌గా పని చేయుటకు చదువుకున్న ఇంగ్లీషు, హిందీ, కంప్యూటర్ వచ్చిన అమ్మాయిలు, అబ్బాయిలు కావలెను. ✆ 8688509844, 8143114958.

దేవరపల్లి, శ్రీకన్య లాడ్జిప్రక్కన సాయినాథ్ ఆటో కన్సల్టెన్సీ నందు పని చేయుటకు లేడీ టెలికాలర్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆7508027999, 9696226226

రాజమండ్రిలో ప్రముఖ బ్యాంకింగ్‌సంస్థకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ పురుషులు కావలెను. వయస్సు 25-45 సం॥, అనుభవం, బైక్ గలవారు సంప్ర॥ 6305940679.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

రాజమండ్రిలో డెంటల్ ల్యాబ్‌లో పని చేయుటకు Executives కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ/ బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ Local Only. Contact: 99595 99665, 98667 70040

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్సను/పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

కాకినాడ అశోక్‌నగర్ ఫంక్షన్‌హాల్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్ మరియు గార్డెన్ నందు పనిచేయుటకు పనిమనిషి కావలెను. Contact: 96429 20999

రాజమండ్రిలో కోస్టల్ కార్డియాక్ & మెటర్నిటీ సెంటర్ (Dr. బొమ్మిరెడ్డి సుధ గారు) నందు ల్యాబ్ టెక్నీషియన్ Qlf: ఇంటర్ MLT/ B.Sc MLT నర్సులు Qlf: ANM/ GNM/ B.Sc నర్సింగ్, OP Assistant (Male) Q: 10th మరియు Receptionist (Female) Qlf: డిగ్రీ కావలెను. Please whats app your resume to 98852 11122/ 90008 22229

బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌: నిడదవోలులో పనిచేయుటకు టూవీలర్ కలిగిన 30 సం॥ల లోపు వారు కావలెను. Cont. Cell: 94914 94488.

డీటీపీ ఆపరేటర్, ఫొటోషాప్, పేజ్‌మేకర్‌లలో అనుభవం కలిగి నిడదవోలులో పనిచేయుటకు 30 సం॥లలోపు వారు కావలెను. జీతం: ✆ 15000-20000/- Cont. Cell: 94914 94488.

రాజమండ్రి సిటీ చుట్టుపక్కల ప్రాంతాల్లో SBI LIFE దానవాయిపేటలో ఉద్యోగ అవకాశాలు/ నియామకాలు Onrole జాబ్. Q: ఇంటర్ ఆపైన, జీతం: 25,000+ PF-HI+ LI. ✆ 73964 43330

ప్రముఖ కంపెనీలో భీమవరం, తణుకులో పని చేయుటకు సూపర్‌వైజర్స్ (డిగ్రీ) మరియు లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ (MS Word) కావలెను. 98499 98529.

ఏజెన్సీ ఏరియాలోని అడ్డతీగలలో పని చేయుటకు అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్, బ్యూటీషియన్ ట్రైనర్, సెల్‌ఫోన్ రిపేరింగ్ ట్రైనర్ కావలెను. సంప్రదించండి: ✆ 63027 24411.

ACCOUNTING

Required Accountant- AICL Kakinada. Candidate with experience in Accounting software tally ERP.9/ invoices/e way bills purchase/ sales/ stock/ import/ GST/ TDS/ TCS/ Custom, Maintain complete branch accounting. SAP knowledge would be added advantage. Interested candidates with above experience in the field can submit the CV's to: Email (vinay@aicltd.in /hyderabad@aicltd.in) Website: www.aicltd.in / Call: 7093503699, 8008307733.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-10 పై
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కోకనాడ గోల్డ్ కప్ హాకీ విజేత ఇండియన్ నేవీ

విజేత జట్టు క్రీడాకారులకు ట్రోఫీ, చెక్కు అందజేస్తున్న మాజీ క్రీడాకారిణి గీత, కోకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్ ఫౌండర్ కె.రవిచంద్రప్రసాద్, తదితరులు

మసీదు సెంటర్ (కాకినాడ): కోకనాడ గోల్డ్ కప్ హాకీ టోర్నమెంట్ పురుషుల విభాగ విజేతగా ఇండియన్ నేవీ జట్టు నిలిచింది. కాకినాడ డీఎస్ఏలో కోకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్(సీసీఎస్‌సీ) ఆధ్వర్యంలో ఈనెల 4న ప్రారంభమైన పోటీలు శనివారం ముగిశాయి. తుదిపోరులో ఇండియన్ నేవీ, సౌత్ సెంట్రల్ రైల్వేస్ జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. 5-3 గోల్స్‌తో ఇండియన్ నేవీ జట్టు విజయం సాధించింది. మూడోస్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో ఒడిశా నేవల్ టాటా హాకీ జట్టుపై 4-2తో పంజాబ్ నేషనల్ బ్యాంక్ జట్టు గెలిచింది. ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథులుగా తెదేపా నాయకుడు ఎం.నరసింహరాజు, ఒలింపియన్, అర్జున అవార్డీ ఎన్.మహమ్మద్ రియాజ్, ఒలింపియన్ సత్తి గీత, హాకీ ఆంధ్ర కార్యదర్శి వి.హర్షవర్ధన్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.రవిచంద్రప్రసాద్ తదితరులు హాజరై ట్రోఫీలు అందించారు. విజేత జట్టుకు రూ.3లక్షలు, ద్వితీయస్థానంలో నిలిచిన జట్టుకు రూ.2లక్షలు, తృతీయస్థానంలో నిలిచిన జట్టుకు రూ.లక్ష చెక్కులను పంపిణీ చేశారు. ట్రైబల్ స్పోర్ట్స్ అధికారి ఎస్‌వీ రమణ, ఇన్‌కమ్‌టాక్స్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ రత్నాకర్, ఎన్ఈసీ మెంబర్ ఆఫ్ ఏఐఎస్‌జీఈఎఫ్ శాంతిశ్రీ, శాప్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు, మాజీ ఇన్‌కమ్‌ట్యాక్స్ ఆఫీసర్ పి.వెంకటేశులు, బి.వెంకటరత్నాకర్, అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడు డి.మురళీకృష్ణ, హాకీ ఆంధ్ర సంయుక్త కార్యదర్శి వి.రవిరాజు క్లబ్ అధ్యక్షుడు బాబ్జి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి(అడ్మిన్) సుధారాణి, పీడీలు లంకా జార్జి, సూరిబాబు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,500
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

అంతర్జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో ప్రతిభ

విజేతలైన ఆదిత్య విద్యార్థులను అభినందిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఆదిత్య శేషారెడ్డి, డైరెక్టర్లు శృతిరెడ్డి, సుగుణరెడ్డి తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: స్మార్ట్ జీనియస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో ఆదిత్య విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. 2025-26 సంవత్సరానికి నిర్వహించిన పోటీల్లో వివిధ దేశాలకు చెందిన సుమారు పదివేల మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా వారిలో వేయిమంది ఎంపికయ్యారని, అందులో 686 మంది (68.6 శాతం) ఆదిత్య పాఠశాలలకు చెందినవారేనని స్మార్ట్ జీనియస్ ఛైర్మన్ రాజ్యలక్ష్మి తెలియజేశారు. వీరంతా శనివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ శృతిరెడ్డి, సుగుణరెడ్డి హాజరయ్యారు. విజేతలు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందాన్ని వారు అభినందించారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

51 ద్విచక్రవాహనాలు స్వాధీనం

వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

అన్నవరం: ప్రత్యేక తనిఖీల్లో అంతర్‌జిల్లా దొంగల నుంచి ద్విచక్రవాహనాలను అన్నవరం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు అన్నవరం పోలీస్‌స్టేషన్లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ బిందుమాధవ్ వివరాలను వెల్లడించారు. శంఖవరం మండలం కత్తిపూడిలో అనుమానంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా వీరి వద్ద నుంచి 15 పోలీస్‌స్టేషన్ల పరిధిలో చోరికి గురైన 51 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ సుమారు రూ.24.5లక్షలు ఉంటుందని త్వరలోనే బాధితులకు అందజేస్తామన్నారు. చోరికి సంబంధించి డా.బీఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం సోమేశ్వరం గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్, ఎస్.ప్రసాద్, నల్లిమిల్లి దొరస్వామిరెడ్డిలను అరెస్ట్ చేసామన్నారు. మొదటి ఇద్దరిపై సుమారు 10పైనే పాత కేసులు ఉన్నాయన్నారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, ప్రత్తిపాడు సీఐ సూర్యఅప్పారావు, అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

(c) eenadu

ఆహా! .. ఏమి రుచి

aha@eenadu.in

జిల్ జిల్ జిలేబీ!

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదూ! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

ఆలూతో

కావలసినవి

బంగాళదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమపువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఆరేడు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలోకి ఈ పిండిని కొంత తీసుకోవాలి. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలయ్యాక తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కొంత కాస్త కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకట్రెండు నిమిషాలు నాననిచ్చి తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించే 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోతుంది.

ఇమర్తీ

కావలసినవి

మినప్పప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమ పువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినప్పప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంపేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో అంతే పరిమాణంలో నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. కాస్త పిండిని పేస్టింగ్ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనివ్వాలి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చేస్తే సరిపోతుంది. చక్కటి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా తిప్పి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్లు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి

పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి ఉంచాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు చేర్చి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కొంత చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు ఆరోగ్యకరం కాదు కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచీ స్టిక్స్' రెసిపీ..

చెఫ్ స్పెషల్

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పొడి, కారం - స్పూన్ చొప్పున, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, అల్లం ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పౌడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి పిండి తయారయ్యేలా మళ్లీ మళ్లీ కలిపి.. పక్కనుంచాలి. ఒక పావుగంట నానిన తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెల్లా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడుగ్గా స్టిక్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలు ఒకే మందంతో ఉంటే.. సమంగా వేగుతాయి. కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటుంది. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పొడి చల్లి ఎగరేసినట్లు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలువుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పటి నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చేశారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికేదో థ్రిల్లర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూస్తున్నా. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్నే చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టినట్టయ్యింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనివ్వలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా.. ఆవాలు చిటపటమంటూ చిందులేస్తే ముఖాన పడ్తాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, భేషుగ్గా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరగాయ ముక్కలు వేసి మళ్లీ మూత పెట్టేశా. ఠంచనుగా నిమిషానికోసారి మూత తీసి, ఎడాపెడా కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పాతికసార్లు మూత తీయడం, కలపడం అయ్యాక.. కారం, ఉప్పు, పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెల్తురు రాదు. మళ్లీ మూతపెడితే చీకట్లో తీయలేనని.. ఒక కూనిరాగం తీయడం, ఒకసారి కలపడం చొప్పున ఐదారు నిమిషాలు కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి స్టవ్వు కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నల్లగా మాడిన ముక్కలు చూసి.. బెదిరిపోయా. నాన్న విసుక్కోడానికి బదులు 'బొగ్గుల్ని వేయించావా ఏంటి?' అని నవ్వడమే కాదు.. అంత మాడినా గమ్మున తినేశారు. అమ్మ వచ్చాక.. 'ఇన్ని ముక్కలకి కప్పు నూనె పోయాలి. గుళ్లో తీర్థం తీసుకున్నట్టు కూస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

పాఠకవంట

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించవచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో అప్పాలు చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.

– సి. అశ్విని, హైదరాబాద్

కాటన్ అక్విడక్టు వంతెనపై మట్టి తొలగింపు

పనులు పరిశీలిస్తున్న డీఈఈ రవిప్రసాద్‌రాజు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం వద్ద కాటన్ అక్విడక్టు రోడ్డు వంతెనపై పేరుకుపోయిన మట్టి, వ్యర్థాల తొలగింపు పనులు శనివారం మొదలుపెట్టారు. 'దుమ్ము.. ధూళితో' అగచాట్లు శీర్షికన గురువారం 'ఈనాడు'లో వెలువడిన కథనంపై జలవనరుల శాఖ ఇంజినీరింగ్ అధికారులు స్పందించారు. డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెనకు మరమ్మతులు చేస్తుండటంతో ఈ నెల 10 నుంచి ట్రాఫిక్‌ను కాటన్ అక్విడక్టు రోడ్డు వంతెనపై మళ్లించారు. వాహనాల రద్దీతో దుమ్ము, ధూళి లేచిపోయి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. జలవనరుల శాఖ డీఈఈ భూపతిరాజు రవిప్రసాద్‌రాజు స్పందించి వంతెనపై మట్టి, ఇతర వ్యర్థాలను తొలగించే పనులు చేయిస్తున్నారు. పి.గన్నవరం సాగునీటి సంఘ అధ్యక్షుడు చొల్లంగి సత్యనారాయణమూర్తి సహకారంతో ఈ పనులు చేయిస్తున్నామన్నారు. అక్విడక్టు రోడ్డు వంతెనపై అనుమతించిన వాహనాలు మాత్రమే వెళ్లాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై బి.శివకృష్ణ హెచ్చరించారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ స్టేట్, గిండీ, చెన్నై-600 032.
ఆఫీస్ చిరునామా :డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్ బజార్ కాంప్లెక్స్,మెయిన్‌రోడ్,కాకినాడ-533001.

1. **షేక్ మీరజ్ బాబు,** తండ్రి: హుస్సేన్, ముస్లిం,వయస్సు.50 సం॥, షేక్ గోట్ ట్రేడింగ్ బిజినెస్, డి.నెం.2-237, మార్కెట్ రోడ్, మలికిపురం- 533 253, మలికిపురం మండలం,తూర్పు గోదావరి జిల్లా.
2. **షేక్ మీరాభీ,** భర్త: షేక్ హుస్సేన్, ముస్లిం, డి.నెం.2-237, మార్కెట్ రోడ్, మలికిపురం- 533 253, మలికిపురం మండలం,తూర్పుగోదావరి జిల్లా.
3. **షేక్ నాగూర్ షరీఫ్** తండ్రి: హుస్సేన్, ముస్లిం, వయస్సు.44 సం॥, సెల్ఫ్ ఎంప్లాయి డి.నెం.2-237, మార్కెట్ రోడ్, మలికిపురం- 533 253, మలికిపురం మండలం,తూర్పుగోదావరి జిల్లా.
4. **మొహమ్మద్ ఖాన్** తండ్రి: మొహమ్మద్ ఖాదర్ మొహిద్దీన్, ముస్లిం, వయస్సు. 53 సం॥, గోట్ మటన్ బిజినెస్, డి.నెం.3-321, మసీదు దగ్గర (మసీదు), మార్కెట్ రోడ్, మలికిపురం- 533 253, మలికిపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా.

సర్/మేడమ్

విషయము: **SARFAESI** చట్టం,2002 కింద స్వాధీనం చేసుకున్న హామీ ఆస్తి నుండి చరాస్తులను తొలగించటం- విక్రయించాలనే ఉద్దేశముతో-గురించి

సూచిక: లోన్ అగ్రిమెంట్ నెం. **RAZOLTF2104010002**

పై రుణ ఒప్పందానికి సంబంధించి,మేము శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మా అధీకృత అధికారి ద్వారా బకాయిమొత్తాన్ని వసూలు చేయడానికి **SARFAESI** చర్యలను ప్రారంభించినాము. ఆస్తి యొక్క భౌతిక స్వాధీనం తీసుకోవడానికి మేము గౌరవనీయ కోర్టులో దరఖాస్తు దాఖలు చేసినాము.గౌరవనీయ ప్రిన్సిపాల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కమ్ ఛీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు వారు,**CRLMP** నెం.37/2024 క్రింద 27.02.2024 నాటి తమ ఉత్తర్వుల ద్వారా అడ్వకేట్ కమీషనర్ ను నియమించారు మరియు తదనుగుణంగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం,2002 లోని సెక్షన్ 13(4) మరియు వర్తించే నిబంధనల క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని,సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అప్పగించేందుకు,క్రింద వివరించిన సెక్యూర్డ్ అసెట్(హామీ ఆస్తి)ని విక్రయించే ఉద్దేశముతో 27.02.2024 నాడు అడ్వకేట్ కమీషనర్ స్వాధీనం చేసుకున్నారు.

ఆస్తి యొక్క షెడ్యూలు

RAZOLTF2104010002 – మలికిపురం ఎస్ఆర్ఓ నందు దస్తావేజు నెం.1252/2021 ద్వారా **షేక్ మీరజ్ బాబు గారిచే** తనఖా ఉంచబడిన స్థిరాస్థి వివరములు

తూర్పు గోదావరి జిల్లా , మలికిపురం సబ్- జిల్లా, మలికిపురం మండలం,మలికిపురం గ్రామపంచాయితీ మరియు గ్రామఖాతాలు, జిరాయితీ పొడి భూమి, ఆర్ నెం.65/5 నందు ఎ॥ 1.19 సెంట్లలలో ఎ॥ 0.06 సెంట్లు లేదా 290.4 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలములో డి.నెం.2-189,అసెస్‌మెంట్ నెం.357తో గల ఆర్‌సిసి భవనమునకు **హద్దులు : తూర్పు :** మాలె నారాయణ స్వామి గారికి చెందిన స్థలము, **పడమర :** మాడేటి మోసెస్ కుమార్ గారికి చెందిన స్థలము , **ఉత్తరం :**రోడ్డు, **దక్షిణం :**గునిశెట్టి బాలకృష్ణ గారికి చెందిన స్థలము.

సదరు ప్రాంగణములో మీకు సంబంధించిన కొన్ని చరాస్తులు/వ్యక్తిగత వస్తువులు ఉన్నట్లు గమనించడమైనది. సెక్యూర్డ్ క్రెడిటర్ అధీకృత అధికారి కేవలం హామీగా ఉన్న స్థిరాస్థిని మాత్రమే స్వాధీనం చేసుకున్నారు మరియు మీకు సంబంధించిన చరాస్తులు పైన ఎటువంటి హక్కు టైటిల్ లేదా ఆసక్తిని క్లెయిమ్ చేయడంలేదు

కావున,ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండటానికి,ఈ లేఖ అందిన తేది నుండి 7 రోజులలోపు కార్యలయవేళలలో దిగువ సంతకం చేసిన వారికి ముందుగా తెలియజేసి, సదరు ప్రాంగణము నుండి మీ చరాస్తులన్నింటిని తొలిగించుకోవలసినదిగా దీని ద్వారా మిమ్మల్ని కోరుతున్నాము.

దయచేసి గమనించగలరు,నిర్ణీత సమయములోగా సదరు చరాస్తులను తొలగించడంలో మీరు విఫలమైనయడల,అట్టి చరాస్తులను తొలగించు నిమిత్తం,వాటికి వాటిల్లే ఏదైనా నష్టానికి లేదా డ్యామేజికి ఎటువంటి బాధ్యత లేదు,చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడానికి సెక్యూర్డ్ క్రెడిటర్ అధీకృత అధికారి నియమించబడతారు.

SARFAESI చట్టం, దాని కింద ఉన్న నిబంధనలు మరియు ఇతర వాటి కింద సెక్యూర్డ్ క్రెడిటర్ అధీకృత అధికారికి అందుబాటులో ఉన్న హక్కులు మరియు పరిష్కార మార్గాలకు ఎటువంటి భంగం వాటిల్లకుండా ఇది జారీ చేయబడినది.

తేది: 13.02.2026
ప్రదేశం:కాకినాడ

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE, MEDCHAL – MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL
O.S.No. 92 OF 2022

Between:-
G.Spurthi and others .. Plaintiffs
And
Gummadi Sridhar Reddy and others.
.. Defendants

To,
1.**Neelam Yeshubabu** S/o. Venkatarathnam, R/o. H.No.10-1-48/2, Moberlipeta Area, Amalapuram Town, Dr. B.R. Ambedkar Konaseema Dist.
2.**Dasam Bhimeswara Rao** S/o. Sree Rama Murthy, R/o. H.No.11-10, Konkapally, Perru, Amalapuram Town, Dr. B.R. Ambedkar Konaseema Dist.

Please take notice that my client G.Spurthi D/o. Gummadi Sridhar Reddy and others filed a suit for Partition and Separate Possession against Defendants by names Gummadi Sridhar Reddy and others. but the above named Defendants No.6 and 7 avoided to take notices, as such instead of court notices herewith sending summons through this publication to said Defendants No.6 and 7 by names 1.Neelam Yeshubabu 2.Dasam Bhimeswara Rao, and the said case is posted for your appearance on dt: 04-03-2026 at 10-30 A.M. in above said court and make it convenient and appear personally or through your counsel, otherwise the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT //
Sd/- (A.G.SUNEEL REDDY)
(S.NARAYANA REDDY), ADVOCATES
H.No.2-7-55/5, Macha Bolarum,
Alwal, Secunderabad-500010
Mobile No.9440747430

భీమేశ్వరాలయంలో శివరాత్రి ఏర్పాట్లు

ద్రాక్షారామ భీమేశ్వరాలయం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ద్రాక్షారామ భీమేశ్వరాలయాన్ని సందర్శించే భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తిచేసినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి ఏవీ దుర్గాభవాని తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం తెల్లవారుజాము 3 గంటలకే ఆలయాన్ని తెరిచి తీర్థపుబిందె, బాలభోగం, ప్రభాతసేవ, సుప్రభాతం సేవల అనంతరం 4 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతిస్తామన్నారు. రాత్రి 8.30 గంటలకు స్వామివారికి లక్షపత్రి పూజ, 11 గంటల నుంచి లింగోద్భవ కాలంలో మహానివేదన అనంతరం భక్తులకు దర్శనాలు కల్పిస్తామని పేర్కొన్నారు. వీఐపీలు నేరుగా పైకి ఎక్కేందుకు పడమర వైపు ప్రత్యేక మెట్లు సిద్ధం చేశారు. 60 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేసినట్టు సీఐ వెంకటనారాయణ చెప్పారు. ట్రాఫిక్‌ను పశువుల సంత, లిటిల్‌రోజ్ కళాశాల వైపు నుంచి మళ్లించేందుకు ప్రణాళికలు రూపొందించారు.

ముక్తేశ్వరంలో సర్వం సిద్ధం

అయినవిల్లి: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ముక్తేశ్వరంలోని ముక్తికాంత సమేత క్షణ ముక్తేశ్వరస్వామి ఆలయాన్ని మామిడితోరణాలు, విద్యుత్తు దీపాలతో అలంకరించారు. భక్తులు వరుసలో వెళ్లి దర్శించుకునేలా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. స్వామివారికి లింగోద్భవకాలం నుంచి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. గౌతమి గోదావరి తొగరపాయ వద్ద స్నానఘట్టాలను శుభ్రం చేశారు. నదిలో నీరు తక్కువగా ఉండటంతో ఇంజిన్‌తో నీరు తోడించారు. జల్లు స్నానఘట్టాలు, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ సమీపంలో పళ్లా ఛారిటీస్, శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు భారీ అన్నసమారాధన నిర్వహించనున్నారు.

ఓసీ రిక్రియేషన్ క్లబ్‌లో కార్యక్రమ వివరాలు వెల్లడిస్తున్న కార్యదర్శి అంకం చౌదరి. చిత్రంలో సాత్విక్ సాయిరాజ్

కాశీవిశ్వనాథ్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

అమలాపురం పట్టణం న్యూస్‌టుడే: దివంగత రంకిరెడ్డి కాశీవిశ్వనాథ్ పేరిట రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘ కార్యదర్శి అంకం చౌదరి సూచించారు. అమలాపురం ఓసీ రిక్రియేషన్ క్లబ్‌లో అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్ సాయిరాజ్, చరణ్ ఆధ్వర్యంలో రంకిరెడ్డి కాశీవిశ్వనాథ్ ఓపెన్ బ్యాడ్మింటన్ ఇన్విటేషన్ టోర్నమెంట్‌ను చౌదరి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాత్విక్ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తానని చెప్పడం ఆనందంగా ఉందన్నారు. సాయిరాజ్ మాట్లాడుతూ బ్యాడ్మింటన్ సింగల్‌గా కంటే డబుల్స్ అంటే ఇష్టమన్నారు. 48 మెన్స్ డబుల్స్, 16 మిక్సడ్ డబుల్స్, 16 మాస్టర్ డబుల్స్ పోటీలను ఏర్పాటు చేయగా 80 బృందాలు పాల్గొంటున్నాయన్నారు. ఆదివారం పోటీలు ముగుస్తాయని తెలిపారు. విజేతలకు రూ.1.50 లక్షల విలువైన బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో రంగమణి విశ్వనాథం, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యాళ్ల సతీష్, చరణ్, అల్లాడ శరత్, తిక్కిరెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రమణీయం.. దివ్య కల్యాణం

కల్యాణ వేడుకలో ఉమాకొప్పులింగేశ్వరస్వామి

కొత్తపేట, న్యూస్‌టుడే: మందపల్లిలోని ఉమా మందేశ్వరస్వామి, ఉమా బ్రహ్మేశ్వరస్వామి, ఉమా నాగేశ్వరస్వామి వార్ల వార్షిక కల్యాణ వేడుక వేదమంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్యాల నడుమ శుక్రవారం రాత్రి వైభవంగా జరిగింది. కోలాట నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల దివ్య కల్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

● కొత్తపేట మండలం పలివెల గ్రామంలోని ఉమాకొప్పులింగేశ్వరస్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవం శనివారం తెల్లవారుజామున నయనానందకరంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ర్యాలిలో ఆధ్యాత్మిక వైభవం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ర్యాలి జగన్మోహినీ కేశవస్వామివారి ఆలయం శనివారం వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో శోభిల్లింది. ఉదయం నీరాజనమంత్ర పుష్పం తదితర కార్యక్రమాలు కనులపండువగా జరిగాయి. మొక్కజొన్న పొత్తుల అలంకరణలో స్వామి మూలమూర్తి దేదీప్యమానంగా దర్శనమిచ్చారు. భక్తులకు అన్నసంతర్పణ చేశారు. దేవస్థానం ఛైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఈవో బీవీ రమణమూర్తి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానము,
అయినవిల్లి గ్రామం మరియు మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

ఆర్‌సి.నెం.ఎ1/12/2026 తేది:13-02-2026

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం మరియు గ్రామంలో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంనకు అవసరమైన రసవర్గములు, కూరగాయలు, శ్రీ స్వామి వారి చిత్ర పటములు, పువ్వులు మరియు నూతన సం॥ క్యాలెండర్లు వగైరాలు ఒక సంవత్సర కాలమునకు (ఉన్నతాధికారులు ఎంత కాలమునకు అనుమతించబడునో అంత కాలమునకు మాత్రమే పరిగణలోకి తీసుకొనబడును) అనగా ది.01-04-2026 నుండి ది.31-03-2027 వరకు సరఫరా చెయుటకు లైసెన్సు హక్కునకు ఇ-ప్రొక్యూర్మెంట్ నిర్వహించబడును. సదరు ఇ ప్రొక్యూర్మెంట్ షెడ్యూల్ కొరకు www.eprocurement.gov.in/http://tender.apeprocurement.gov.in ద్వారా లాగిన అయి apendowments Department నందు Circle Sri Vighneswara Swamy Temple, Inavilli లో ది.13-02-2026 నుండి ది.26-02-2026 మ॥గం॥ 4.00 వరకు బిడ్ సమర్పించవచ్చును.

సం/-**సహాయ కమిషనర్& కార్యనిర్వాహణాధికారి, 9491000203/ 9491007474**

వహ్వా.. పసుపు పీత

పీతల్లో రారాజు పసుపు పీత. దీని రుచే వేరంటారు ఆహారప్రియులు. ధర మాత్రం సామాన్యుడికి ఇబ్బందే. తాళ్లరేవు మండలం గాడిమొగ పంచాయతీ చినవలసలకు చెందిన మహిళ ఒక్కోటి కేజీ బరువున్న రెండు పసుపు పీతలను శనివారం కొనుగోలు చేశారు. కేజీ పీత రూ.3వేల ధర ఉందన్నారు. పసుపు పీతలకు సింగపూర్ వంటి దేశాల్లో మంచి డిమాండ్ ఉంది.

- న్యూస్‌టుడే, తాళ్లరేవు

వాడపల్లికి భారీ తాకిడితో ఆందోళన

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామివారి ఆలయానికి శనివారం అంచనాకు మించి భక్తులు తరలి రావడంతో పరిసరాలన్నీ కిక్కిరిశాయి. దీంతో ఏ సమయాన ఏం జరుగుతుందోనని అధికారులు ఆందోళన చెందారు. ఆ క్రమంలో తొక్కిసలాట జరిగిందని వదంతులు రావడంతో పోలీసులు సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు అడిషనల్ ఎస్పీ, ఏఆర్ డీఎస్పీ, సీఐలు విద్యాసాగర్‌రావు, శేఖర్‌బాబు తదితరులు వాడపల్లికి చేరుకుని మాడ వీధులు, బస్టాండు తదితర ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్(ఈవో) సూర్యచక్రధరరావులు భక్తులకు త్వరితగతిన దర్శనం అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ప్రదక్షిణల సమయంలో కొంత మంది స్పృహ తప్పి పడిపోవడం, చిన్న చిన్న గాయలకు గురికావడంతో పరిసరాల్లో ఉన్న వైద్య శిబిరాల్లో వారికి వైద్యం అందించారు. అదనపు ఎస్పీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్, ఏఆర్ డీఎస్పీ సుబ్బరాజు పాల్గొన్నారు.

వాడపల్లిలో పర్యటించిన పోలీసు ఉన్నతాధికారులు

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

దివ్యదర్శనం.. భక్తజన పరవశం

స్వామివారికి వేకువ జామున ఇస్తున్న తొలిహారతి

మామిడికుదురు, న్యూస్‌టుడే: బాలతిరుపతి అప్పనపల్లి బాలబాలాజీ స్వామి ఆలయంలో శనివారం వివిధ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు ప్రధాన ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేశారు. అర్చకులు, వేద పండితులు మంత్రోచ్ఛారణలతో స్వామి, అమ్మవార్ల మూలవిరాట్లను పుష్పాలు, తులసి మాలలతో అలంకరించారు. వేకువజామున తొలి హారతిలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు

కొత్తపేట: నియోజకవర్గంలో ప్రారంభమైన పురోగతి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడకూడదని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో నాలుగు మండలాల అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

పరమేశ్వరా.. మము బ్రోవరా..

ర్యాలిలో ఉమా కమండలేశ్వరస్వామి

ఆత్రేయపురం, పి.గన్నవరం, అంతర్వేది, అంబాజీపేట, మలికిపురం, రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: న్యూస్‌టుడే: మహాశివరాత్రి పురస్కరించుకుని రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట నియోజకవర్గాల్లోని శివాలయాలను విద్యుద్దీపాలు, పుష్పాలంకరణలతో తీర్చిదిద్దారు. ఆలయంలో భక్తులకు ఇబ్బంది లేకుండా క్యూలైన్లు, తదితర ఏర్పాట్లు చేశారు. ఆత్రేయపురం మండలం ర్యాలి ఉమాకమండలేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున 4.30 నుంచి దర్శనాలు, సాయంత్రం 4.30 గంటలకు రథోత్సవం, రాత్రి 11.30 గంటలకు లింగోద్భవ అభిషేకం ఉంటుందని ఈవో బీవీ రమణమూర్తి తెలిపారు. పి.గన్నవరంలో శ్రీబాలాత్రిపుర సుందరి సమేత గరుడేశ్వరస్వామి ఆలయం వద్ద దీపార్చనకు ఏర్పాట్లు చేశారు. అంతర్వేది, అంబాజీపేట, మలికిపురం, రావులపాలెం మండలాల్లోని శివాలయాల్లో భక్తుల దర్శనాలకు ఏర్పాట్లు చేశారు.

భక్తులకు ఇబ్బందులు రానీయొద్దు: ఎస్పీ

సూచనలు చేస్తున్న ఎస్పీ రాహుల్ మీనా

కొత్తపేట, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా శివాలయాల దర్శనార్థం వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా అన్నారు. శనివారం పలివెలలో ఉమాకొప్పులింగేశ్వరస్వామివారిని ఆయన దర్శించుకున్నారు. బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. తాగునీరు, వైద్య సదుపాయాలతో పాటు అంబులెన్సులను ఉండేలా చూడాలన్నారు. రావులపాలెం రూరల్ సీఐ సి.హెచ్. విద్యాసాగర్, కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర పాల్గొన్నారు.

వ్యాఘ్రేశ్వరస్వామి సన్నిధిలో పూజలు.. అంబాజీపేట: హైదరాబాద్‌కు చెందిన ల్యాంకో హిల్స్ డైరెక్టర్, సీతావ్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులు ఫ్లోటిలకు... వ్యాఘ్రేశ్వరస్వామి సన్నిధిలో వ్యాఘ్రేశ్వరస్వామి వారిని శనివారం దర్శించుకుని పూజలు చేశారు.

తుదిపోరుకు క్రికెట్ టోర్నమెంట్

మలికిపురం: లక్కవరంలో ఇలపకుర్తి మణికంఠ, బోసం నాని, పల్లి సాయి ఆధ్వర్యంలో ఎల్‌పీఎల్ (లక్కవరం ప్రీమియర్ లీగ్) సీజన్-2గా నిర్వహిస్తున్న చిన్ని మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో పండా లెవన్, ఏఆర్ లెవన్ జట్లు ఫైనల్స్‌కు చేరాయి. మొదటి సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ప్రమోద్ ఎలెవన్ జట్టుపై పండా ఎలెవన్ జట్టు (లక్కవరం), రెండో సెమీఫైనల్ మ్యాచ్‌లో ఆర్ఆర్ గ్రూపు ఎలెవన్ జట్టుపై ఏఆర్ ఎలెవన్ జట్టు (అంతర్వేది) గెలిచి ఫైనల్స్‌కు చేరాయి. ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు.

శ్రీనివాస కల్యాణం.. నయన మనోహరం

వేదికపై శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తున్న వైదిక బృందం

రాజోలు, మామిడికుదురు, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో రాజోలు మండలం వేగివారిపాలెంలో శనివారం సాయంత్రం నిర్వహించిన శ్రీనివాస కల్యాణం నయన మనోహరంగా సాగింది. వేద పండితులు, అర్చకులు దివ్య మంత్రోచ్ఛారణలతో కల్యాణ క్రతువులోని ప్రతి ఘట్టాన్ని మంగళ వాయిద్యాల నడుమ భక్తిపూర్వకంగా నిర్వహించారు. పలు రకాల పుష్పాలతో వేదికను రమణీయంగా అలంకరించారు. తితిదే నుంచి వచ్చిన బాలాజీ అర్చక బృందం వేదోక్తంగా బ్రహ్మముడులు, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మాంగల్యధారణ అనంతరం తలంబ్రాల ఘట్టాన్ని కమనీయంగా నిర్వహించారు. సోమిశెట్టి ఆంజనేయులు, నాగలక్ష్మి దంపతులు కల్యాణకర్తలుగా పాల్గొన్నారు. అమలాపురం ఆర్డీవో కె.మాధవి మధుపర్కాలు సమర్పించారు. వివిధ గ్రామాల నుంచి అత్యధికంగా తరలివచ్చిన భక్తుల గోవింద నామ స్మరణలతో పరిసరాలన్నీ మార్మోగాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, తెదేపా నియోజకవర్గం ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య, మాజీ ఎమ్మెల్యేలు మానేపల్లి అయ్యాజీవేమా, పాముల రాజేశ్వరీదేవి, జక్కంపూడి రాజా, గోదావరి మధ్య డెల్టా కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు అక్కి రెడ్డి సుబ్రహ్మణ్యం, రాజోలు ఎంపీపీ కడలి శ్రీదుర్గ, పలు ధార్మిక సంఘాల నిర్వాహకులు పాల్గొన్నారు.

వైభవంగా వీరభద్రుడికి..

రాజోలు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పురస్కరించుకుని రాజోలు వీరభద్రస్వామి, అయ్యప్పస్వామి వార్ల ఏకాహ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. స్వామివారికి నిత్యం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి 8.58 గంటలకు వీరభద్రస్వామి, భద్రకాళి అమ్మవార్ల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆదివారం సంబరం, నిప్పుల గుండం, బాణసంచా కాల్పులు నిర్వహించనున్నారు. అంబాజీపేట: స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని వీరభద్రుడి ఆలయంలో శనివారం రాత్రి స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శివరాత్రి మహోత్సవాలు ప్రారంభం

వసంతవాడ (ఆత్రేయపురం): ఆత్రేయపురం మండలంలోని వసంతవాడ గ్రామంలోని పార్వతీ పరమేశ్వరుల శివరాత్రి మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం రథోత్సవం, సాయంత్రం కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

CHANGE OF NAME

I, VISWANADHAPALLI SRINIVAS ,S/o SATYANARAYANA, Resident of D.No: 5-114, Near Mulapodu, Gudimellanka Village , Malkipuram Mandal, Dr.B.R. Ambedkar Konaseema District. I have changed my name from VISHANA-DHAPALLI SRINIVAS (Old Name) to VISWANADHAPALLI SRINIVAS (New Name) Hence I am being called VISWANADHAPALLI SRINIVAS As per Affidavit dated 14.02.2026 for all Purposes T. SIVARAM Advocate - Notary, Razole.

డాక్యుమెంట్స్ పోయినవి

ఏపుగంటి నాగేశ్వరరావు, S/o కనకయ్య, ఈతకోట. నాకు సంబంధించిన సర్వే నెంబరు.199/2 332.75 చ॥గ॥ స్థలానకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ జిరాక్స్ నిమిత్తం రావులపాలెం వెళుతున్న సందర్భంగా దారిలో పడిపోయినవి. దొరికినవారు ఈ క్రింది అడ్రసుకు సంప్రదించగలరు.

ఏపుగంటి నాగేశ్వరరావు
S/o కనకయ్య, D.No. 1-63/2
ఈతకోట, 63040 56858

మందేశ్వరునికి రూ.8 లక్షల కానుకలు

టేకుతో చేసిన సింహాసనాలు

కొత్తపేట, న్యూస్‌టుడే: మందపల్లిలోని ఉమా మందేశ్వర స్వామి, ఉమా బ్రహ్మేశ్వరస్వామి, ఉమా నాగేశ్వరస్వామి వార్లకు ఏటా ఘనంగా నిర్వహించే కల్యాణం కోసం దాతలు కందులపాటి శ్యామల దేవి, సరది సత్య గోపాలరావు, మాటూరి శివాజీ సుశాంత్ రూ.4 లక్షల విలువైన టేకు సింహాసనాలను సమర్పించారు. ఉమా బ్రహ్మేశ్వరస్వామికి సుమారు రూ.4 లక్షల విలువైన 3 కేజీల వెండితో చేయించిన పానమట్టంను మాగంటి విశ్వేశ్వరప్రసాద్, సుజాత మాధవి, ట్రస్టు సభ్యురాలు చిలువూరి అనంతలక్ష్మి శ్రీనివాస్, దాతల చందాలతో అందించారని ఈవో దారపురెడ్డి సురేష్‌బాబు తెలియజేశారు. ● ఉమా మందేశ్వరస్వామి కల్యాణం పురస్కరించుకుని కొత్తపేట, రామచంద్రపురం ఆర్డీవోలు పి.శ్రీకర్, అఖిల దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

ఆలమూరులో గోపాలకృష్ణుడికి..

ఆలమూరు: ఆలమూరులోని గోపాలకృష్ణ స్వామికి గ్రామానికి చెందిన కంచర్ల సూర్య సత్యనారాయణమూర్తి, నాగమహేశ్వరి దంపతులు వెండి కిరీటం, బంగారు సంపెంగ పువ్వులు, అంజి ఉంగరం, వెండి గంధం గిన్నె సమర్పించారు. దుర్గాసుల కేశవరావు జ్ఞాపకార్థం వారి కుమారులు వెండి పాదాలు, వెత్సా గవర్రాజు జ్ఞాపకార్థం వారి కుమారులు సూరిబాబు వెండి కిరీటం, కళ్లు, కనుపాపలు సమర్పించారు. వెత్సా నరసింహమూర్తి భార్య లక్ష్మీ సూర్యకాంతం జ్ఞాపకార్థం కుమారుడు సురేష్‌కుమార్ దంపతులు గోవుకు వెండి కొమ్ముల కిరీటం, సబ్బిశెట్టి తుకారం జ్ఞాపకార్థం సూర్యచక్రం, గుత్తికొండ రాధాకృష్ణ జ్ఞాపకార్థం వారి భార్య పద్మావతి వెండి మురళి సమర్పించారు. దాతలు సమర్పించిన ఆభరణాలను స్వామివారికి అలంకరించారు.

'దేశీయ విత్తనాలపై అవగాహన పెంచుకోవాలి'

రైతులతో విజయరామ్

ఆలమూరు, న్యూస్‌టుడే: రైతులు ప్రకృతి వ్యవసాయంతో పాటు దేశీయ విత్తనాలపై అవగాహన పెంచుకోవాలని ప్రకృతి వ్యవసాయ ప్రచారకర్త విజయరామ్ అన్నారు. చొప్పెల్లలో శనివారం ఆయన పర్యటించారు. స్థానిక ప్రకృతి వ్యవసాయ రైతు కర్రి సూర్యప్రకాష్ వ్యవసాయ క్షేత్రంలో కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల నుంచి వచ్చిన ప్రకృతి వ్యవసాయ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆలమూరు వ్యవసాయ సహాయ సంచాలకులు డా.సీహెచ్.కె.వి.చౌదరి, కపిలేశ్వరపురం ఏవో బలుసు రవి, ఆనపర్తి, కుర్మాపురం, కొత్తపేట, ఆత్రేయపురం, వెలిదేవ రైతులు పాల్గొన్నారు.

అమర వీరులకు విద్యార్థుల నివాళి

మామిడికుదురులో కొవ్వొత్తులతో విద్యార్థులు

మామిడికుదురు, మలికిపురం: పుల్వామా ఉగ్రవాదుల దాడిలో అమరవీరులైన సైనికులకు స్థానిక టీస్ట్ పాఠశాల విద్యార్థులు శనివారం నివాళి అర్పించారు. అంతా నలుపు దుస్తులు ధరించి వీర సైనికులను స్మరించుకుంటూ కొవ్వొత్తులు వెలిగించారు. కరస్పాండెంట్ డీవీవీ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు నాగన్నబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ● మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలోని వివేకానంద ఉన్నత పాఠశాల, మలికిపురంలోని శ్రీదీప్తి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినులు నివాళి అర్పించారు. ప్రిన్సిపాళ్లు పీవీవీ ప్రసాద్, కె.శ్రీసుధ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు దాతల సాయం

బాధితులకు నిత్యావసరాలు అందజేస్తున్న తెదేపా నాయకులు

మామిడికుదురు, న్యూస్‌టుడే: స్థానిక ఆల్కేస్ట్ కాలనీలో 11 పూరిళ్లు దగ్ధమై నిరాశ్రయులై జడ్పీ ఉన్నత పాఠశాల భవనంలో ఆశ్రయం పొందుతున్న 14 బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు పలువురు దాతలు ముందుకొచ్చారు. నామన ఫౌండేషన్ ఆధ్వర్యంలో జడ్పీ మాజీ ఛైర్మన్ నామన రాంబాబు సమకూర్చిన నిత్యావసరాలను తెదేపా స్థానిక నాయకులు శనివారం బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. నగరం సొసైటీ ఛైర్మన్ ఈలి శ్రీనివాస్ అల్పాహారం, భోజనం ఏర్పాటు చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బోనం రాజు, జంపన బుజ్జిరాజు, మధురాజు తదితరులు నిత్యావసరాలు, దుస్తులు అందజేశారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

హోంశాఖ విశ్రాంత సహాయ కార్యదర్శి మృతి



పోలిశెట్టి వెంకటరత్నం (పాత చిత్రం)

మలికిపురం, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సచివాలయం విశ్రాంత అసిస్టెంట్ సెక్రటరీ (హోం శాఖ) పోలిశెట్టి వెంకటరత్నం(బాబూరావు) (93) లక్కవరంలోని స్వగృహంలో శనివారం సాయంత్రం మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అమలాపురం సమీపంలోని గూడాల గ్రామానికి చెందిన ఆయన ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రెవెన్యూ విభాగంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టి అంచెలంచెలుగా పదోన్నతులు పొంది 1991లో హోం శాఖలో అసిస్టెంటు సెక్రటరీగా ఉద్యోగ విరమణ చేసిన అనంతరం లక్కవరంలో స్థిరపడ్డారు. మలికిపురంలోని ఏఎఫ్‌డీటీ విద్యాసంస్థలు, లక్కవరం శ్రీసరస్వతీ శిశుమందిర్ విద్యాసంస్థల అభివృద్ధికి తనవంతు సహకారం అందించారు. వెంకటరత్నం మృతికి జడ్పీటీసీ మాజీ సభ్యుడు మంగెన రాధాకృష్ణమూర్తి, భూదేవి, విద్యాసంస్థల కరస్పాండెంట్‌లు ఎం.వి.సత్యనారాయణమూర్తి, ఎం.వి.నరసింహారావు, విశ్రాంత ప్రిన్సిపల్ మంగెన వెంకటేశ్వరరావు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

ఈ-నారీ, సీఆర్పీలకు శిక్షణ

మలికిపురం, న్యూస్‌టుడే: మలికిపురం మండల సమాఖ్య కార్యాలయంలో ఈ-నారీ, సీఆర్పీలకు స్వయం సహాయక సంఘాల ఆర్థిక అంశాలపై ఆన్‌లైన్ శిక్షణ ఇచ్చారు. వెబ్ ద్వారా జరిగిన కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఆదియ్య ఇన్‌కం ప్రొఫైల్ సర్వే నమోదు గురించి వివరించారు. సభ్యుల ఇళ్లకు వెళ్లి సమాచారం సేకరించి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఏపీఎం షేక్ సయీద్, సమాఖ్య అధ్యక్షురాలు దివ్వి భవాని, కడిమి దివ్య, జోగారావు, ఝాన్సీ, శిరీష, వీవోఏలు పాల్గొన్నారు.

కట్టుదిట్టంగా శాంతిభద్రతలు

కొత్తపేట, న్యూస్‌టుడే: గ్రామ పరిధిలో శాంతి భద్రతలకు భంగం కలగకుండా పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర అన్నారు. శనివారం కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలోని మందపల్లిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతోన్న నేరాల విషయమై అప్రమత్తంగా ఉండాల్సిన జాగ్రత్తలను వారికి వివరించి, గ్రామంలో పరిస్థితులు, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం సేకరించారు. కొత్త వ్యక్తుల అనుమానాస్పద కదలికలపై వెంటనే సమాచారం అందించాలని కోరారు.

మాదిగల సభ విజయవంతానికి పిలుపు

అంబాజీపేట: అమలాపురంలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఈ నెల 25న నిర్వహించే మాదిగల విజయోత్సవ మహాసభను విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ ప్రధానకార్యదర్శి హెచ్ఆర్డీ సభ్యుడు నేదునూరి వీర్రాజు, రాష్ట్ర తెదేపా ఎస్సీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అంబాజీపేట ఆర్టీసీ బస్టాండు వద్ద ఉన్న డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు తొత్తరమూడి గోవింద్ ఆధ్వర్యంలో శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు.

పెద్దింట్లమ్మ జాతర నిర్వహణకు కమిటీ వేయాలి

సఖినేటిపల్లి: సఖినేటిపల్లి మెండుపాలెం పెద్దింట్లమ్మ వారి జాతర మహోత్సవాలు నిర్వహించేందుకు గ్రామంలోని రెండు వర్గాల నుంచి సభ్యులను ఎంపిక చేసి ప్రత్యేక కమిటీ వేయాలని పలువురు కోరుతున్నారు. గతంలో రెండు వర్గాల మధ్య తగాదాలు రావడంతో దేవాదాయ శాఖ ఉత్సవాలను నిర్వహించింది. ఇప్పుడు ఉత్సవాల నిర్వహణ ఒక వర్గం వారికే అప్పగించడం అన్యాయమని బుల్లెట్ శ్రీను, చంటిబాబు తదితరులు పేర్కొన్నారు.

దేవదాయ ధర్మదాయ శాఖ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
వాడపల్లి గ్రామం, ఆత్రేయపురం మండలం, Dr. BR.Ambedkar కోనసీమ జిల్లా.

ఇ - ప్రొక్యూర్‌మెంట్/ సీల్డు టెండర్

Rc.No.V1/2025 తేది:13/02/2026

షెడ్యూల్- A(E-Procurement)

వ. నెం	లైసెన్సు హక్కు వివరము	కాలపరిమితి	ధరావత్తు రూపాయలు	బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడ్ తేది	E- టెండరు దాఖలు చేయు చివరి తేది, సమయం	E-టెండరు తెరుచు తేది, సమయం
1	అన్నప్రసాదం (కిరాణా)	ది.01/05/2026 నుండి ది.31/10/2026 (6 నెలలు కాలపరిమితి)	10,00,000	16/02/2026	04/03/2026 ఉ॥గం॥ 11.30 వరకు 04/03/2026 PQ Stage Open Time సా॥గం॥ 4.00లకు	05/03/2026 మ.గం. 1.00
2	పడితరము (కిరాణా)	do	5,00,000	do	do	do
3	ప్రసాదం (కిరాణా)	do	10,00,000	do	do	do
4	కూరగాయలు	ది.01/04/2026 నుండి ది.31/03/2027 (1 సంవత్సరం కాలపరిమితి)	2,00,000	do	do	do
5	శ్రీ స్వామి వారి సేవలలో పాల్గొనుచున్న భక్తులకు ఇచ్చు రవిక మరియు శ్రీ స్వామి వారి నామంతో కండువాలు	ది.01/04/2026 నుండి ది.31/03/2027 వరకు (1 సంవత్సరం కాలపరిమితి)	1,00,000	do	do	do

షెడ్యూల్ - B (సీల్డ్ టెండర్)

వ. నెం	లైసెన్సు హక్కు వివరము	కాలపరిమితి	ధరావత్తు రూపాయలు	సీల్డ్ టెండరు షెడ్యూలు జారీ చేయు ఆఖరి తేది	సీల్డ్ టెండరు దాఖలు చేయు చివరి తేది, సమయం	సీల్డ్ టెండరు తెరుచు తేది, సమయం
1	కూరగాయలు	ది.01/04/2026 నుండి ది.31/03/2027 (1 సంవత్సరం కాలపరిమితి)	2,00,000	04/03/2026 సా॥ 5.00 గం॥ వరకూ	05/03/2026 ఉ॥ 11.00 గం॥లకు	05/03/2026 ఉ॥ 12.00 గం॥లకు
2	శ్రీ స్వామి వారి సేవలలో పాల్గొనుచున్న భక్తులకు ఇచ్చు రవిక మరియు శ్రీ స్వామి వారి నామంతో కండువాలు	ది.01/04/2026 నుండి ది.31/03/2027 (1 సంవత్సరం కాలపరిమితి)	1,00,000	do	do	do
3	క్విక్ ఫోటోలు తీసుకొనే లైసెన్స్ హక్కునకు	ది.01/04/2026 నుండి ది.31/03/2028 (2 సంవత్సరం కాలపరిమితి)	1,00,000	do	do	do
4	ఖాళీ పెరుగు బకెట్లు మాత్రమే తీసుకొని పోవు హక్కునకు	ది.01/04/2026 నుండి ది.31/03/2027 (1 సంవత్సరం కాలపరిమితి)	5,000	do	do	do

ముఖ్య షరతులు : 1. ధరావత్తును - Tendar Deposit, The Executive Officer, Sri Venkateswara Swamy Temple, Vadapalli పేరున ఏదైనా జాతీయ బ్యాంకు నుండి D.D. తీసి జతపర్చవలెను. మిగతా వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెం: 08855-271-888, Whatsapp: +91-9491000085. 2. టెండరు షెడ్యూలు ది.01-03-2026 నుండి ది.04-03-2026 సా.5.00 వరకూ మాత్రమే ఆఫీసు పనిచేయు వేళలలో దేవస్థానం ఆఫీసు నందు రూ 500/- రుసుము చెల్లించి పొందగలరు. 3. పూర్తి షరతులు కార్యాలయము నందు పొందవలెను.

ముదునూరి వెంకటరాజు, ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి

నల్లం సూర్య చక్రధర రావు, డిప్యూటీ కమిషనరు & కార్యనిర్వహణాధికారి

తేది: 13-02-2026, స్థలం: వాడపల్లి

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

17 నుంచి యానాంలో పది, ఇంటర్ పరీక్షలు

యానాం, న్యూస్‌టుడే: సీబీఎస్‌ఈ విద్యావిధానం అమలులో ఉన్న యానాంలో ఫిబ్రవరి 17 నుంచి పది, ఇంటర్ పరీక్షలు ప్రారంభమౌతున్నట్లు విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణప్రవీణ్, సర్వశిక్షాభియాన్ ఏడీపీసీ కమిడి ప్రభాకరరావు తెలిపారు. శ్రీటంగుటూరి ప్రకాశం పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల, పీఎంశ్రీ రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాలల్లో తొమ్మిది ప్రభుత్వ హైస్కూళ్లు, జూనియర్ కళాశాలల విద్యార్థులు 400మంది పరీక్షలు రాస్తారన్నారు. పది పరీక్షలు మార్చి 9న, ఇంటర్ పరీక్షలు 31న పూర్తవుతాయని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో రథోత్సవం

పామర్రు, న్యూస్‌టుడే: కోటిపల్లిలో శనివారం రాత్రి రథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఛాయాసోమేశ్వరస్వామి, అమ్మవార్లను రథంలో ఉంచి ప్రత్యేక పూజలు అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు. ఏటా మహాశివరాత్రి ముందు రోజు రథోత్సవాన్ని నిర్వహించడం సంప్రదాయమని ఆలయ అధికారులు తెలిపారు.

పాల్గొన్న భక్తులు, నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ.. కాట్రేనికోన: బౌద్ధ మత వ్యాప్తికి మరింత ప్రచారం అవసరమని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు కుశల రత్న బోధి పేర్కొన్నారు. శనివారం కాట్రేనికోన గేటుసెంటరులో ద బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా(టీబీఎస్ఐ) క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

శివారాధన భక్తజన పరవశం

మహాశివరాత్రికి ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విద్యుత్తు దీపాల అలంకరణలు, క్యూలైన్లు, జల్లు స్నానాలు, భద్రతపై దృష్టి సారించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా పోలీసు, ఇతర సిబ్బందిని నియమించారు. స్నాన ఘాటల వద్ద జాగ్రత్తలు తీసుకున్నారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ఏర్పాట్లు చేశారు. అన్నసమారాధన నిర్వహించనున్నారు.

కుండలేశ్వరాలయంలో..

కాట్రేనికోన, న్యూస్‌టుడే: కుండలేశ్వరాలయానికి సుమారు లక్ష మంది భక్తులు వచ్చే అవకాశముంది. స్వామిని దర్శించుకోవడానికి భక్తులు ఒక మార్గంలో వచ్చి మరో మార్గంలో తిరిగి వెళ్లేలా ఏర్పాట్లుచేశారు. వృద్ధగౌతమిలో స్నానవాటిక చుట్టూ ఇనుప కంచె ఏర్పాటుచేశారు. కాట్రేనికోన సిద్ధార్థ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కాట్రేనికోన- కుండలేశ్వరం మధ్య భక్తులకు 30 ఆటోలను ఉచితంగా నడుపుతున్నామని సంఘ ప్రతినిధులు తెలిపారు.

కుండలేశ్వరాలయం వద్ద ఏర్పాటుచేసిన క్యూలైన్లు

రామచంద్రపురంలో.. :

రామచంద్రపురం: పట్టణంలో 300 ఏళ్లనాటి అగస్త్యముని ప్రతిష్ఠించిన శివాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఉపాలయంలో ఆదివారం ఉదయం 3 గంటల నుంచే దర్శనాలు ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం లక్షపత్రి పూజ, సాయంత్రం పల్లకిసేవ, ఆలయంలో జ్యోతిర్లింగార్చన అనంతరం శాంతికల్యాణం, రాత్రి లింగోద్భవ కాలంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తామని ఈవో సత్యనారాయణ, ట్రస్టుబోర్డు ఛైర్మన్ గణేష్‌శర్మ వెల్లడించారు.

అలంకరణలో అగస్తేశ్వరస్వామి

కోటిపల్లిలో..:

పామర్రు: కోటిపల్లిలో ఘాట్లను సిద్ధం చేశారు. గజఈతగాళ్లను నియమించినట్లు డీఎస్పీ రఘువీర్ వెల్లడించారు. కోటిపల్లి-ముక్తేశ్వరం రేవులో లాంచీలపై నిర్ణీత సంఖ్యలోనే ప్రయాణికులను అనుమతిస్తామని చెప్పారు. ఆదివారం రాత్రి బేడా మండపంపై అఖండ సహస్ర దీపారాధనకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించారు. ఆర్టీసీ బస్సులు కోటిపల్లి సువర్చలాంజనేయస్వామి ఆలయం వరకు వస్తాయని, అక్కడ ఆర్టీసీ తాత్కాలిక బస్టాండ్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు సూచించారు.

కోటిపల్లిలో స్నానఘట్టాలను శుభ్రం చేస్తున్న పంచాయతీ సిబ్బంది

మురమళ్లలో..

ఐ.పోలవరం: మురమళ్లలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయం మహాశివరాత్రి మహోత్సవాలకు ముస్తాబైంది. 19 వరకు అయిదు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. 15న ప్రత్యేక పూజలు, 19న తెప్పోత్సవం, గోదావరి మాతకు పంచహారతులు నిర్వహించనున్నారు.

మురమళ్ల ఆలయంలో చలువ పందిర్లు

విలసవిల్లిలో ప్రత్యేక కార్యక్రమాలు

ఉప్పలగుప్తం: విలసవిల్లిలో పార్వతీ సమేత వీరేశ్వరస్వామి ఆలయ వీధుల్లో జరిగే శివరాత్రి జాగరణోత్సవాలకు ఓ ప్రత్యేకత ఉంది. ఇంటింటా దేవతలు, ఇతర సాంఘిక వేషాలతో ఇళ్ల ముందు సెట్టింగులు ఏర్పాటు చేస్తారు. చిన్నారులు వివిధ వేషధారణల్లో సంచరిస్తూ దేవతా మూర్తులను తలపిస్తారు.

విద్యుత్తు దీపాలంకరణలో ముమ్మిడివరంలోని బాలయోగీశ్వరుల ఆలయం

ముమ్మిడివరం: స్థానిక ఉమాసూర్యేశ్వరస్వామి ఆలయాన్ని విద్యుత్తు దీపాలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. భగవాన్ బాలయోగీశ్వరుల ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరించారు. కొమానపల్లి, అన్నంపల్లి, కొత్తలంక, అయినాపురం, అనాతవరం, సి. హెచ్. గున్నేపల్లి, క్రాపచింతలపూడి, రాణేలంక గ్రామాల్లోని శివాలయాల వద్ద మహాశివరాత్రి పర్వదినానికి అన్ని ఏర్పాట్లు చేశారు.

మగసానితిప్ప తీర్థానికి ఏర్పాట్లు

కాట్రేనికోన: మగసానితిప్పలో కాలభైరవుని ఆలయం వద్ద పూజలు, తీర్థానికి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఆలయం వద్ద తాగునీరు, అన్నసమారాధన నిర్వహించనున్నారు. బలుసుతిప్ప నుంచి మగసానితిప్పకు మడ అడవుల మధ్య ప్రవహించే గోదావరి పాయల్లో 45 నిమిషాల పాటు బోటుపై ప్రయాణం చేయాల్సి ఉంటుంది.

మగసానితిప్ప ఆలయం వద్ద విద్యుద్దీపాల అలంకరణ

కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్నికులాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (15 ఫిబ్రవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

ఎమ్మెల్సీ తోటకు ప్రముఖుల పరామర్శ

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సోదరుడు తోట సత్యనారాయణ ఇటీవల మృతిచెందగా శనివారం పలువురు ప్రముఖులు ఎమ్మెల్సీని కలిసి పరామర్శించారు. ఆయన సోదరుడి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, మాజీ ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, బిక్కిన కృష్ణార్జునరావు, తలారి వెంకటరావు తోటను పరామర్శించిన వారిలో ఉన్నారు.

పుల్వామా దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ఏడేళ్ల క్రితం శ్రీనగర్‌లో భారత జవాన్లు ప్రయాణిస్తున్న బస్సుపై ఉగ్రవాద మూకలు దాడికి పాల్పడిన ఘటనను గుర్తుచేసుకొంటూ శనివారం రామచంద్రపురం మండలం హసనబాద గ్రామంలో విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. సర్పంచి నాగిరెడ్డి సతీష్‌రావు ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

సైన్స్ పోటీలతో సృజనాత్మకత

అల్లవరం, న్యూస్‌టుడే: సైన్సు ఫెయిర్ పోటీల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. శనివారం కోడూరుపాడులోని బీవీసీ అక్షర్ పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన సైన్సు ఫెయిర్ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో బోణం సతీష్, కనకదుర్గ, బండిగుప్తాపు పాండురంగ, తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎన్టీఆర్ మార్గ్, అమలాపురం బ్రాంచ్, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా

స్వాధీనతా ప్రకటన

(చర మరియు స్థిరాస్తుల కోసం)

(రూల్ నెం.8(1) చట్ట క్రింద)

[illegible]

'పీఆర్సీ నిధుల ఊసేలేని బడ్జెట్'

అమలాపురం పట్టణం, ముమ్మిడివరం: రాష్ట్ర బడ్జెట్‌లో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 12వ పీఆర్సీ నిధులు కేటాయించలేదని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ అన్నారు. అమలాపురం కె.అగ్రహారం యూటీఎఫ్ హోంలో శనివారం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంవీ సుబ్బారావు ఆధ్వర్యంలో నాయకుల సమావేశం నిర్వహించారు. పాఠశాల విద్యకు 9.72 శాతం మాత్రమే కేటాయించారన్నారు. విద్యారంగానికి కనీసం 20శాతం కేటాయించే విధంగా సవరణ చేయాలన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరారు.

అంకెల గారడీ..: రాష్ట్ర బడ్జెట్‌లో అంకెల గారడీ మినహా.. జిల్లాకు ఒరిగిందేమీ లేదని సీపీఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు విమర్శించారు. ముమ్మిడివరంలో శనివారం నిర్వహించిన సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జి.దుర్గాప్రసాద్, సూర్యనారాయణతో కలిసి మాట్లాడారు. కొబ్బరి ఆధారిత పరిశ్రమల ఏర్పాటు కోసం ఎంతో కాలంగా డిమాండ్ చేస్తున్నా.. వాటి ఊసే ఎత్తలేదని.. ధరల స్థిరీకరణ నిధి కంటి తుడుపు చర్యగా ఉందన్నారు. ఇక్కడ ఉత్పత్తి అవుతున్న ఆయిల్, గ్యాస్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు లేవని విమర్శించారు. ఎన్నికల హామీల అమలుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదన్నారు. జగడం నాగేశ్వరరావు, గెద్దాడ సాయిబాబు, ముడే చిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో దామోదరం సంజీవయ్య చిత్రపటం వద్ద ఎస్పీ రాహుల్‌మీనా, పోలీసు అధికారులు

సంజీవయ్య మహోన్నత వ్యక్తి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎస్పీ రాహుల్‌మీనా అన్నారు. ఎస్పీ కార్యాలయంలో శనివారం దామోదరం సంజీవయ్య 105వ జయంతిని నిర్వహించారు. ● ఆర్డీవో కార్యాలయంలో సంజీవయ్య జయంతి నిర్వహించారు. ఆర్డీవో మాధవి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

అమలాపురం కలెక్టరేట్: సంజీవయ్య జయంతి వేడుకలు కలెక్టరేట్‌లో అధికారికంగా నిర్వహించారు డీఆర్వో కె.మాధవి, ఏవో విశ్వేశ్వరరావు, ఎక్సైజ్ అధికాని వరప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

యానాం ఓటర్లు 37,664 మంది

యానాం, న్యూస్‌టుడే: ఎన్నికల సంఘం ఆదేశాలతో నవంబరు 4 నుంచి నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటరు పరిశీలన(ఎస్ఐఆర్), నమోదుల అనంతరం యానాంలో ఓటర్ల సంఖ్య 37,664కు చేరిందని ఓటరు నమోదు అధికారి అంకిత్‌కుమార్ తెలిపారు. వీరిలో పురుషులు 18,319, స్త్రీలు 19,345, సర్వీస్ ఓటర్లు 29 మంది ఉన్నారన్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో యానాంలో 37,747 మంది ఓటర్లు ఉండగా ఆ సంఖ్య ప్రస్తుతం స్వల్పంగా తగ్గడం గమనార్హం. శనివారం విడుదల చేసిన నూతన జాబితా ప్రతులను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. గతేడాది నవంబరు నాటికి 40,032 మంది ఓటర్ల జాబితాలో ఉండగా పరిశీలన అనంతరం ఆ సంఖ్య 37,032కు తగ్గింది. డిసెంబరు 16 నుంచి జనవరి 19 వరకు నిర్వహించిన సర్వే అనంతరం 1015 ఓట్లు తొలగించగా.. 1647 మందిని కొత్తగా చేర్చామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సరాసరి 897, కాగా పైడికొండలవీధి బూత్‌లో గరిష్ఠంగా 1085 మంది, గిరియాంపేట రక్ష హరికృష్ణ జూనియర్ కళాశాల బూత్‌లో కనిష్ఠంగా 606 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ప్రజలు పరిశీలనకు శని, ఆదివారాల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో జాబితాలు అందుబాటులో ఉంటాయన్నారు. దీంతోపాటు www.ceopuducherry.py. gov.in వెబ్‌సైట్‌లో సందర్శించాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్‌లో ఓటరు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఎన్నికలకు సీఆర్‌పీఎఫ్ దళాలు: యానాం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రెండు బెటాలియన్ల సీఆర్‌పీఎఫ్ దళాల్ని పంపించాలని అధికారుల్ని కోరినట్లు పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ తెలిపారు. 42 పోలింగ్ కేంద్రాల్ని పరిశీలించి ఓటర్లకు అవసరమైన సదుపాయాల గురించి నివేదిక పంపించామన్నారు. యానాం చుట్టూ పది చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల విధుల్లో సహకరించడానికి అదనపు సిబ్బందిని పంపించాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్లు బాలశ్రీ, రత్నరాణి, ఎన్నికల విభాగం అధికారులు ఆనివిల్లి వాసు, ఎన్.వంశీ పాల్గొన్నారు.

భాజపా అధ్యక్షుడు కనకాల రాజుకు ఓటర్ల జాబితా అందజేస్తున్న ఓటరు నమోదు అధికారి అంకిత్‌కుమార్

పారిశ్రామికవాడకు రహదారి పరిశీలన

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: గోడివారిపేటలో పారిశ్రామికీకరణ కోసం కూటమి ప్రభుత్వం ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు రూ. 13.50 కోట్లతో ఇటీవల శంకుస్థాపన చేసింది. ఈ ప్రాంతానికి చేరుకోవడానికి సరైన రహదారులు లేవు. దీంతో కలెక్టరు ఆదేశాల మేరకు ఆ ప్రదేశానికి చేరుకోవడానికి అనువైన మార్గాలను శనివారం పంచాయతీరాజ్ డీఈ రాజ్‌కుమార్ బృందం శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టింది. ఉప్పలగుప్తం- వానపల్లిపాలెం ప్రధాన రహదారి నుంచి రెండు రహదారులు అవకాశం ఉందన్నారు. గోడివారిపేట మీదుగా, పాయకరావుకోడు డ్రెయిన్ ఆనుకుని వెళ్లవచ్చన్నారు. పరిశీలించిన అంశాలను కలెక్టర్‌కు నివేదించనున్నట్లు డీఈ తెలిపారు. పీఆర్ ఏఈ రాధాకృష్ణ, శాఖ సిబ్బంది చిక్కం భీముడు, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయం: మల్లాడి

యానాం, న్యూస్‌టుడే: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో యానాం అభివృద్ధి లక్ష్యంగానే తగిన నిర్ణయం తీసుకుంటానని ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. శనివారం తన స్వగృహం వద్ద నిర్వహించిన కార్యకర్తలు, నాయకుల సమావేశంలో మల్లాడి వివిధ అంశాల గురించి ప్రసంగించారు. అసమర్థుడైన ప్రజాప్రతినిధి తన పనితీరుతో యానాంను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. నిలిచిపోయిన పనులను గాడిలో పెట్టేందుకు ఏం చేయాలనే అంశంపై అందరం కలిసి ఈ నెల 28లోగా నిర్ణయం తీసుకుందామన్నారు. ● యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కారైకాల్ పర్యటనకు వచ్చిన హోంమంత్రి అమిత్‌షాను ఆయన బస చేసిన హోటల్లో శనివారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలిశారు.

కన్యాకుమారికి సైకిల్ యాత్ర

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: కోలకత్తాకు చెందిన సంజీత్ ముజుంధర్ కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేపట్టారు. జనవరి 26న కోల్‌కతాలో బయలుదేరి 1000 కిలోమీటర్లు ప్రయాణించి శనివారం మురమళ్ల చేరుకున్నారు. తొమ్మిది రాష్ట్రాల మీదుగా అయిదు వేల కిలోమీటర్లు ప్రయాణించి కన్యాకుమారి చేరుకుంటానని ముజుంధర్ తెలిపారు. స్వామి వివేకానంద భావజాలాన్ని యువతకు చాటి చెప్పేందుకు తమ యాత్రను సాగిస్తున్నట్లు చెప్పారు. మురమళ్లలోని వీరేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

సంజీత్‌ముజుంధర్

కుమారుడు మృతి చెందినా.. కనికరించ లేదు

● అధికారుల సాయంతో గల్ఫ్ నుంచి ఇంటికి చేరుకున్న మహిళ

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కుమారుడు మృతి చెందడంతో ఇంటికి వెళ్తానని ఓ కన్నతల్లి కన్నీరుపెట్టుకున్నా గల్ఫ్‌లో కనికరించ లేదు. అధికారులు స్పందించి చివరకు స్వగ్రామానికి తీసుకొచ్చారు. డీఆర్వో కె.మాధవి తెలిపిన వివరాల ప్రకారం.. రావులపాలెం మండలం గోపాలపురానికి చెందిన కొండేటి విజయకుమారి రెండు నెలల క్రితం ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లారు. మూడు రోజుల క్రితం ఆమె కుమారుడు రాజేష్ గుండెపోటుతో స్వగ్రామంలో మృతి చెందాడు. స్వదేశానికి వచ్చేందుకు విజయకుమారి ప్రయత్నించినా ఫలితం లేక పోవడంతో కుటుంబ సభ్యులు కలెక్టరేట్‌లోని కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కార్యాలయాన్ని సంప్రదించారు. సిబ్బంది ఏజెంట్లతో సంప్రదించి బాధితురాలిని శనివారం ఆమెను తీసుకువచ్చారు.

కుష్ఠు బాధితులపై ప్రేమ చూపండి

రామచంద్రపురం : కుష్ఠువ్యాధి బాధితులపై ప్రేమచూపాలని, లెప్రసీకాలనీ సమస్యలను మంత్రి సుభాష్ చొరవతో పరిష్కరిస్తామని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. లెప్రసీకాలనీలో డీపీఎంవో మాధవరపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దుప్పట్లు, చీరలు, పంచెలు, టవళ్లు, పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఆర్ఐఎస్‌డీటీ కత్తిపూడి సౌజన్యంతో ఎంసీఆర్ పాదరక్షలు అందజేశారు.

జీవ వైవిధ్యం.. బాల సందేశం

మూగజీవాలను దయ, ప్రేమతో చూడాలని నన్నయ విశ్వవిద్యాలయం బోటనీ విభాగ సహాయ ఆచార్యులు పద్మావతి పేర్కొన్నారు. దివాన్‌చెరువులోని శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో శనివారం యానిమల్ డే కార్యక్రమం నిర్వహించి ప్రకృతి సమతుల్యత, ఆహారపు గొలుసు, జీవవైవిధ్యం, దాని ఆవశ్యకత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అడవుల్లో ఉండే వివిధ జంతువుల వేషంలో చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మేనేజర్ ఎస్‌ఎన్ మూర్తి, ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, రాజానగరం

పుష్కరాలకు తొలివిడతగా రూ.60 కోట్లు

ఈనాడు, రాజమహేంద్రవరం: రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి ప్రారంభ నిల్వగా రూ. 60 కోట్లు బడ్జెట్లో కేటాయించారు. వివిధ శాఖలకు సంబంధించి ప్రాథమికంగా అంచనాలు సిద్ధం చేసినప్పటికీ తొలి విడతగా ఈ నిధులు కేటాయించారు. భక్తుల భద్రత, ఘాట్ ప్రాంతాలనుంచి వచ్చేవారికి ఆధ్యాత్మిక భావన కల్పించేలా మున్ముందు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కుంభమేళా తరహాలో నిర్వహించాలని, దాదాపు 10 కోట్ల మంది వస్తారని అంచనా వేస్తున్నారు.

శాఖలవారీగా సమీక్ష

పుష్కరాల నిర్వహణ, ఏర్పాట్లు, చేపట్టాల్సిన పనులకు సంబంధించి ఇప్పటికే ప్రజాప్రతినిధుల సమక్షంలో సమీక్షలు నిర్వహించి ఓ అంచనాకు వచ్చారు. ఆ తరువాత తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వివిధ శాఖలతో సమావేశమై తుది అంచనాలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాథమికంగా నిధులివ్వడంతో వివిధ విభాగాల డీపీఆర్‌లు తయారీ, క్షేత్రస్థాయిలో అధ్యయన ప్రక్రియలు చేపట్టనున్నారు.

నేడు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

మహాశివరాత్రి సందర్భంగా గోదావరి రేవుల్లో పుణ్యస్నానాలు ఆచరించేందుకు, ఆలయాలను దర్శించుకునేందుకు వెళ్లేవారి కోసం ఆర్టీసీ జిల్లాలోని నాలుగు డిపోల నుంచి మొత్తం 82 ప్రత్యేక బస్సులు నడపనుంది. రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో నుంచి 20 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయగా వీటిలో కోటిపల్లికి ఐదు, సీతానగరం మండలం వంగలపూడికి ఐదు, శ్రీశైలానికి తొమ్మిది బస్సులు చొప్పున తిరుగుతాయి. పట్టిసీమకు వెళ్లే భక్తుల కోసం కొవ్వూరు డిపో నుంచి 30, నిడదవోలు డిపో నుంచి 20 చొప్పున ప్రత్యేక బస్సులు నడుస్తాయి. గోకవరం డిపో నుంచి 12 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయగా వీటిలో రంపకు నాలుగు, గోకవరం నుంచి రాజమహేంద్రవరం పుష్కరఘాట్‌కు వచ్చే భక్తుల కోసం ఇక్కడి గోకవరం బస్టాండ్ వరకు ఎనిమిది బస్సులు నడుస్తాయి. ఇవి స్పెషల్ సర్వీసులతోపాటు ఆదివారం తెల్లవారుజాము నాలుగు గంటల నుంచే నడుస్తాయని ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి(డీపీటీవో) వై.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. సాధారణ టికెట్ ధరలతోనే వీటిని తిప్పేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. భక్తుల డిమాండ్‌కు అనుగుణంగా అప్పటికప్పుడు అదనంగా మరికొన్ని ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ప్రత్యేక సర్వీసులుగా తిప్పే వాటిలో పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో స్త్రీశక్తి పథకం వర్తిస్తుందన్నారు.

ప్రగతికి దారిచూపిన పద్దు

- ఏడీబీ రోడ్డుకు రూ.118.4 కోట్లు ☛ గ్రోత్‌హబ్‌లకు భారీ కేటాయింపులు
- ☛ రాజమహేంద్రవరం, అమలాపురం వైద్య కళాశాలలకు నిధులు

ఈనాడు, కాకినాడ: రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ రంగాలకు దన్నుగా నిలిచింది. అభివృద్ధి పనులకు బాగానే నిధులు కేటాయించారు. సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణం, విద్య, వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాల మెరుగుకు ఎక్కువ నిధులు ఖర్చుచేయతలపెట్టినట్లు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టంచేశారు. ఒకసారి పరిశీలిస్తే..

వైద్య కళాశాలల నిర్మాణం..

రాజమహేంద్రవరం, మరో మూడు చోట్ల వైద్యకళాశాలల నిర్మాణానికి రూ. 250 కోట్లు ప్రకటించారు. రూ. 75 కోట్లు మునుపు రానున్నాయి. అమలాపురంలో వైద్యకళాశాల ఉంది. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ సీట్లు పెంచారు. కాకినాడ రంగరాయలో పెరగనున్నాయి.

కాకినాడ సెజ్ పోర్టు.. రూ.50 కోట్లు

కాకినాడ సెజ్ సమీపంలో నిర్మిస్తున్న పోర్టుకు రూ.50 కోట్లు కేటాయించారు. కాకినాడ పోర్టుకు రూ.37 లక్షలు (వేతనాలు) ఇస్తున్నారు. రాష్ట్రంలో చేపల రేవులకు రూ.150 కోట్లు ఇస్తున్నందున ఉప్పాడ రేవు పనులు ఊపందుకున్నాయి.

మన వర్సిటీలకు రూ.77.68 కోట్లు

ఉమ్మడి జిల్లాలో మూడు విశ్వవిద్యాలయాలకు రూ. 77.68 కోట్లు కేటాయించారు. జేఎన్‌టీయూకేకు రూ. 60 కోట్లు, నన్నయకు రూ. 12.50 కోట్లు, తెలుగు విశ్వవిద్యాలయానికి రూ. 5.18 కోట్లు ఇచ్చారు. ఉద్యోగుల జీతభత్యాలకు వెచ్చించే అవకాశముంది.

చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్తు

విద్యుత్తు వాడే చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ వినియోగించేవారికి 500 యూనిట్ల వరకు ఏప్రిల్ 1 నుంచి ఉచితంగా విద్యుత్తు ఇస్తారు. ఉమ్మడి జిల్లాలో నేత మండికి లబ్ధి చేకూరనుంది. కోనసీమలో 3640, కాకినాడలో 2700, తూర్పులో దాదాపు వెయ్యి మంది ఉన్నారు. ఉప్పాడ, అయినవిల్లి, కడియం, గొల్లప్రోలు, అమలాపురం, మోరి, ఏడిద, రామచంద్రపురం పరిధిలో ఎక్కువగా చేనేత కుటుంబాలు ఉన్నాయి.

ఏడీబీ రోడ్డు పనులకు అండ

ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) నిధులతో రాష్ట్ర హైవే-148 సామర్లకోట, రాజానగరం రహదారి విస్తరణ పనులకు భారీగా నిధులిచ్చారు. ఏడీబీ, ఏపీఆర్‌డీసీ, రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు రూ.118 కోట్లు కేటాయించారు. ● రాష్ట్ర వ్యాప్తంగా న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు నిధులతో చేపట్టే రోడ్ల పనులకు రూ.200 కోట్లు కేటాయించారు. ఉమ్మడి జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ఈ రోడ్లు పూర్తిచేయొచ్చు.

రంప సూపర్ స్పెషాలిటీకి ఊతం

పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం ఐదేళ్ల కిందట మొదలైనా నిధుల కొరతతో ముందుకు వెళ్లలేదు. బడ్జెట్‌లో ఏజెన్సీ ప్రాంతాల్లోని ఐదు చోట్ల ఈ తరహా ఆసుపత్రులకు రూ. 110 కోట్లు కేటాయించారు. ఇందులో రూ. 22 కోట్లు రంపకు రానున్నాయి.

ఆక్వా ప్రాంతం.. అభివృద్ధి మంత్రం

ఉత్తర కోస్తా జిల్లాలన్నీ కలిపి విశాఖ ఎకనామిక్ రీజియన్‌గా ఏర్పాటుచేశారు. 7 గ్రోత్ హబ్‌లుగా అభివృద్ధికి రూ. 28 వేల కోట్లు ఇస్తున్నారు. తూర్పు, కాకినాడ, కోనసీమ, పోలవరంలో వనరుల ఆధారంగా తయారీ, పారిశ్రామిక, సేవల రంగాల్లో వృద్ధికి నిధులు ఖర్చుచేస్తారు.

మరికొన్నింటికి కేటాయింపులు ఇలా..

● కాకినాడలో అంధుల పునరావాసానికి రూ. 64.85 లక్షలు ● రాష్ట్రంలో 5 చోట్ల మహిళా పోలీస్ స్టేషన్ల నిర్మాణాలకు రూ.14.27 కోట్లు కేటాయించారు. అందులో కాకినాడ స్టేషన్ ఉంది. ● ఇక్కడి ఆంధ్ర సాహిత్య పరిషత్ మ్యూజియంకు రాష్ట్ర నిధులు రూ.2కోట్లు ఇచ్చారు. ● అంబాజీపేటలో ఉద్యానవనశాఖ నిధులతో కార్యాలయం, ప్రయోగశాలకు నిధులిచ్చారు. ● తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల్లో ఒక్కో సైబర్ క్రైమ్ స్టేషన్లు ఏర్పాటవుతాయి.

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
ప్రధాన కార్యాలయము : గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం

బహిరంగ వేలం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనలతో చదవబడు
SARFAESI యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకమునకు వేలం ప్రకటన

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారికి దిగువ తెలిపిన రుణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., అధీకృత అధికారివే భౌతికంగా స్వాధీనం చేసుకున్న బ్యాంకునకు తాకట్టు పెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" అనే ప్రాతిపదికన SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించి బహిరంగ వేలం ద్వారా విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 17-03-2026, సమయము : సా. 4.00 గం. లకు,
ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ప్రధాన కార్యాలయం, రాజమహేంద్రవరం

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 16-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : జాంపేట

1) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి దారపు శ్రీదేవి, భర్త: రామకృష్ణ, హామీదారుడు: (2) శ్రీ దారపు రామకృష్ణ, తండ్రి: రాంబాబు
బకాయి మొత్తము: తేది: 30-04-2023 నాటికి రూ.20,92,555/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: 70.00 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి దారపు శ్రీదేవి కు చెందిన నివాస గృహము, డోర్.నెం. 36-33-30, లాల్ సాహెబ్ వీధి, ఇన్నిసుపేట, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.10859/2017, తేది: 16-12-2017 మరియు సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: చోడవరపు అప్పన్న గారి ఇల్లు, ఉత్తరం: ఉమ్మడి సందు, దక్షిణం: కోటంశెట్టి రామస్వామి మరియు నందన రాములు గార్ల ఆస్తి.
రిజర్వు ధర: రూ.32,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.3,20,000/-

2) ఋణగ్రహీత(లు): శ్రీ యడ్ల శ్రీనివాసరావు, తండ్రి: వెంకటేశ్వరరావు
బకాయి మొత్తము : తేది: 28-02-2025 నాటికి రూ.21,85,053/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: 51.94 చ.గజాల స్థలం, అందులోని శ్రీ యడ్ల శ్రీనివాసరావుకు చెందిన నివాస గృహ భవనం, సమీప డోర్.నెం.3-518, హుక్కుంపేట, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.188/2008, తేది: 24-01-2008 మరియు సరిహద్దులు: 1వ ప్రతి: తూర్పు: డోర్ నెం. 3-518 రు గల ఇల్లు స్థలం, పడమర: అ. 24 లు వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.18 రు ప్రకాష్ రావు గారి స్థలం, దక్షిణం: ఇతరులు తాలూకు స్థలం (అ. 10.00 లు వెడల్పు గల దారి మార్గం), 2వ ప్రతి: తూర్పు: యడ్ల మమత గారి ఖాళీ స్థలం, పడమర: ఇందు 1 వ ప్రతి స్థలం, ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.18 రు ప్రకాష్ రావు గారి స్థలం, దక్షిణం: డోర్ నెం. 3-518 రు గల దాబా ఇల్లు.
రిజర్వు ధర: రూ.31,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.3,10,000/-

3) ఋణగ్రహీత(లు) : శ్రీ దొంతంశెట్టి శ్రీనివాస్, తండ్రి: మల్లికార్జున లింగం
బకాయి మొత్తము: తేది:30-11-2023 నాటికి రూ.6,04,322/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: మొత్తం 455.00 చ.గజాల విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు 28.43 చ.గజాల స్థలం, అందులోని దొంతంశెట్టి శ్రీనివాస్ కు చెందిన 960 చ. అడుగుల విస్తీర్ణం కలిగిన ఫ్లాట్. నెం.S1, డోర్. నెం.3-179 దగ్గర, మారుతి ఎన్‌క్లేవ్, హుక్కుంపేట, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం. 2659/2013, తేది: 15-05-2013 మరియు సరిహద్దులు: A- షెడ్యూల్: తూర్పు: ఫ్లాట్ 4 స్థలం, పడమర: ఫ్లాట్ 2 స్థలం, ఉత్తరం: 33 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ 19,20,21 స్థలం, B- షెడ్యూల్: తూర్పు: కారిడార్, పడమర: ఆకాశానికి తెరవబడిన, ఉత్తరం: ఉమ్మడి గోడ, దక్షిణం: ఆకాశానికి తెరవబడిన.
రిజర్వు ధర: రూ.25,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.2,50,000/-

బ్రాంచి : మోరంపూడి

4) ఋణగ్రహీత(లు): శ్రీ పాటంశెట్టి శివ సుబ్రహ్మణ్యం, తండ్రి: సత్యనారాయణ
బకాయి మొత్తము : తేది: 30-11-2023 నాటికి రూ.12,55,142/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: 81.00 చ.గజాల స్థలం, అందులోని శ్రీ పాటంశెట్టి శివ సుబ్రహ్మణ్యం కు చెందిన నివాస గృహ భవనము, డోర్.నెం.1-86 దగ్గర, కొండగుంటూరు గ్రామము, రాజానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.279/2012, తేది: 09-01-2012 మరియు సరిహద్దులు: 1వ ప్రతి: తూర్పు: పాటంశెట్టి సూర్యనారాయణ గారి స్థలం, పడమర: పెద్దపాటి సుబ్బయ్యమ్మ వగైరాల స్థలం, ఉత్తరం: రాజవీధి, దక్షిణం: జగత చిట్టయ్య గారి ఇల్లు, 2వ ప్రతి: తూర్పు: రాజవీధి, పడమర: జగత వీరన్న గారి స్థలం, ఉత్తరం: పాటంశెట్టి సూర్యనారాయణ గారి స్థలం, దక్షిణం: పెద్దపాటి దేవి వరప్రసాద్ గారి ఇల్లు, 3వ ప్రతి: తూర్పు: సంగిశెట్టి వెంకన్న గారి భూమి, పడమర: పల్ల చంద్రరావు గారి భూమి, ఉత్తరం: జగతా గంగారావు గారి భూమి, దక్షిణం: ఉమ్మడి దారి.
రిజర్వు ధర: రూ.14,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.1,40,000/-

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 16-03-2026, సమయము : సా. 4.00 గం. లకు,
ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., కాకినాడ బ్రాంచి, కాకినాడ

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 13-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : కాకినాడ

5) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి ఏనుగు రామలక్ష్మి, భర్త: కన్నయ్యదొర, హామీదారుడు: (2) శ్రీమతి పెద్దాడ గౌరీ కుమారి, భర్త: వీర వెంకట సత్యనారాయణ
బకాయి మొత్తము: తేది: 30-11-2023 నాటికి రూ.8,73,765/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: 145.20 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి ఏనుగు రామలక్ష్మి కు చెందిన నివాస గృహము, డోర్.నెం.5-75, జి. రాగంపేట, పెద్దాపురం మండలం, పాత తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం. 4726/2011, తేది: 18-11-2011 మరియు సరిహద్దులు: తూర్పు: దేవళ్ళ సుబ్బాయమ్మ వగైరాల స్థలం, పడమర: కంటే సత్తిరాజు గారి స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: గవిని శరత్ చంద్ర గారి స్థలం.
రిజర్వు ధర: రూ.6,50,000/- ధరావత్తు సొమ్ము: రూ.65,000/-

6) ఋణగ్రహీత(లు): (1) శ్రీ అమలదాసు సుబ్బారావు, తండ్రి: కృష్ణ, (2) శ్రీమతి అమలదాసు లీలావతి, భర్త: సుబ్బారావు
బకాయి మొత్తము: తేది: 29-02-2024 నాటికి రూ.6,99,466/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: 87.00 చ.గజాల స్థలం, అందులోని శ్రీ అమలదాసు సుబ్బారావు కు చెందిన నివాస గృహ భవనము, డోర్.నెం.5-33, గోనేడ, కిర్లంపూడి, పాత తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.795/2020, తేది:17-03-2020 మరియు సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: సింగం లక్ష్మి గారి ఇల్లు, ఉత్తరం: కోలా రాంబాబు గారి ఇల్లు, దక్షిణం: అమలదాసు గంగా వీర సత్యనారాయణ గారి ఆస్తి.
రిజర్వు ధర: రూ.8,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.80,000/-

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 18-03-2026, సమయము : సా. 4.00 గం. లకు,
ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ఏలూరు బ్రాంచి, ఏలూరు

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 17-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : ఏలూరు

7) ఋణగ్రహీత(లు): (1) శ్రీ చప్పిడి సత్యనారాయణ, తండ్రి: వీర్రాజు, (2) శ్రీమతి చప్పిడి సత్యవతి, భర్త: సత్యనారాయణ, (3) శ్రీ చప్పిడి వీరమణికంఠ, తండ్రి: సత్యనారాయణ, హామీదారుడు: (4) శ్రీమతి షేక్ బీబీజాన్, భర్త: షేక్ రామ్‌తుల్ల
బకాయి మొత్తము: తేది: 30-11-2024 నాటికి రూ. 23,25,383/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు : 156 చ.గజాల స్థలం, అందులోని శ్రీ చప్పిడి సత్యనారాయణ కు చెందిన నివాస గృహ భవనము, సమీప డోర్.నెం.5-24, సూరప్పగూడెం పంచాయితీ, పాతూరు గ్రామం, భీమడోలు మండలం, పాత పశ్చిమ గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.2961/2013, తేది: 20-05-2013 మరియు సరిహద్దులు: తూర్పు: పంచాయితీ రోడ్డు, పడమర: చిన్ని సుబ్బారావు, కిలాడ అచ్చిరాజు గార్ల నడక దారి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: చప్పిడి శ్రీనివాసరావు గారి స్థలం, ఇల్లు.
రిజర్వు ధర: రూ.26,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.2,60,000/-

8) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి షేక్ బీబీ ఝాన్, భర్త: రామ్ తుల్ల, (2) శ్రీ షేక్ రజాక్, తండ్రి: రామ్ తుల్ల, హామీదారులు: (3) శ్రీ చప్పిడి సత్యనారాయణ, తండ్రి: వీర్రాజు, (4) శ్రీ చెక్క వెంకట నాగ మురళి కనకరాజు, తండ్రి: వెంకట సూర్యనారాయణ
బకాయి మొత్తము: తేది: 30-11-2024 నాటికి రూ.6,10,493/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: 54.7 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి షేక్ బీబీ ఝాన్ కు చెందిన నివాస గృహము, డోర్.నెం.6-74, పాతూరు, సూరప్పగూడెం, భీమడోలు మండలం, పాత పశ్చిమ గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.2973/2020, తేది: 14-07-2020 మరియు సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: షేక్ హుస్సేన్ గారి వాటా స్థలం, దక్షిణం: సుమారు 20 గజముల స్థలం ఆపల పంటబోదే.
రిజర్వు ధర: రూ.5,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.50,000/-

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 04-03-2026, సమయము : సా. 4.00 గం. లకు,
ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ఏలూరు బ్రాంచి, ఏలూరు

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 02-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : ఏలూరు

9) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి పాలెపు స్వరాజ్యం, తండ్రి: సత్యనారాయణ, (2) హామీదారుడు: శ్రీ మేడపాటి రవి శంకర్ రెడ్డి, తండ్రి: కృష్ణారెడ్డి
బకాయి మొత్తము: తేది: 30-11-2023 నాటికి రూ.44,36,091/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: 163.40 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి పాలెపు స్వరాజ్యం కు చెందిన గృహ భవనం, డోర్.నెం.5-135/3, నోవా కాలేజీ దగ్గర, లక్ష్మీ నరసింహా నగర్, తంగెళ్ళమూడి, ఏలూరు, పాత పశ్చిమ గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.3363/2020, తేది:03-06-2020 మరియు సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.15,16, పడమర: 33 అడుగుల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.10, దక్షిణం: ప్లాట్ నెం.11.
రిజర్వు ధర: రూ.45,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.4,50,000/-

1. అత్యధిక బిడ్డుతో విజయవంతమయిన పాటదారుడు పాటధర మొత్తంలో 25% వెంటనే అధీకృత అధికారికి చెల్లించవలసి ఉంటుంది మరియు మిగిలిన మొత్తము 15 రోజులలోగా చెల్లించవలసి ఉంటుంది. పాట మొత్తం సొమ్మును 15 రోజులలోపు చెల్లించకపోయిన యెడల జమ చేసిన 25% సొమ్ము నిలిపివేయబడుతుంది. మరియు ఆస్తిని మరలా విక్రయించుటకు బ్యాంకునకు అధికారం ఉంటుంది.
2. ఆసక్తి కలిగిన వ్యక్తులు ఆస్తిని పరిశీలించడానికి ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి, ప్రధాన కార్యాలయములో అనుమతి పొందిన తరువాత అధీకృత అధికారిని సంప్రదించి ఏదైనా పని దినమున పని వేళలలో చూసుకొనవచ్చును.
3. ఏమైనా స్థానిక పన్నులు లేదా ఎక్సైజ్ డ్యూటీ మరియు ఏ రకమైన చట్టపరమైన బకాయిలు ఆస్తిపై ఉన్న యెడల అవి చెల్లించు బాధ్యత కొనుగోలుదారు వహించవలెను. ఆస్తి రిజిస్ట్రేషన్ కు అయ్యే స్టాంప్ డ్యూటీ ఖర్చులు మరియు ఇతరములు కొనుగోలుదారుడే చెల్లించవలెను.
4. ఆస్థి అమ్మకానికి సంబంధించి తుది నిర్ణయం బ్యాంక్ వారిదే, దానిపై ప్రశ్నించే అధికారము ఉండదు.
5. ఎటువంటి కారణములను చూపకుండా వేలము/అమ్మకములను రద్దు చేయు లేదా వాయిదా వేయు అధికారము బ్యాంక్ కలిగి ఉంటుంది.

ప్రదేశం : రాజమహేంద్రవరం, తేది : 13.02.2026 సం/- అధీకృత అధికారి, ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్.,

హలధారి.. ఆకాంక్షలు నెరవేరి

● ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులకు రూ.104.61 కోట్లు

ఈనాడు, రాజమహేంద్రవరం: అయిదేళ్ల వైకాపా పాలనలో నిర్లక్ష్యానికి గురైన జలవనరుల శాఖకు కూటమి ప్రభుత్వం ఊపిరులూదింది. రైతులకు ఉపయుక్తమయ్యే అభివృద్ధి పనులకు తాజా బడ్జెట్‌లో పెద్దపీట వేసింది. తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, పోలవరం జిల్లాల్లోని కీలక నీటి ప్రాజెక్టులు, నిర్వహణకు రూ.104.61 కోట్లు కేటాయించింది. గోదావరి డెల్టాకు రూ.75 కోట్లు, పురుషోత్తపట్నం ఎత్తిపోతలకు రూ.10.51 కోట్లు, తాడిపూడి రూ.15 కోట్లు, ఏలేరుకు రూ. 1.70 కోట్లు ప్రకటించారు.

సరిగ్గా అయిదేళ్ల తర్వాత..

● గోదావరి డెల్టాకు గత అయిదేళ్ల తరువాత ఈ స్థాయి కేటాయింపులు ఇదే ప్రథమం. ఏటా కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు రూ.75 కోట్లు కేటాయించింది. శిథిల లాకులు, అవుట్‌ఫాల్ స్లూయిస్‌లు, ఇతర సివిల్ పనులు చేయొచ్చు. ● తాడిపూడి ఎత్తిపోతల పథకం అయిదో లిఫ్ట్ పనులు గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయాయి. ఉప కాలువలు, పంటకాలువల నిర్మాణం పూర్తయితే గోపాలపురం, దేవరపల్లి, కొయ్యలగూడెం (ఏలూరు జిల్లా) పరిధిలో 12 వేల ఎకరాలకు నీరందుతుంది. బడ్జెట్‌లో రూ.15 కోట్లు కేటాయించారు. ● పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకానికి గత మూడేళ్లుగా అనేక పనులు చేసినా బిల్లులు మంజూరు కాలేదు. ఇప్పుడు రూ.10.51 కోట్లు ప్రకటించారు. ● ఏలేరు ప్రాజెక్ట్ ఓ అండ్ ఎంకు రూ. 1.70 కోట్లు కేటాయించారు. ● రంపచోడవరం నియోజకవర్గంలోని భూపతిపాలెం రిజర్వాయర్‌ను రూ. 157 కోట్లతో నిర్మించారు. రంపచోడవరం, గంగవరం మండలాల్లోని 14 వేల ఎకరాలకు నీరందాల్సి ఉండగా కాలువలు అధ్వానంగా ఉన్నాయి. ఇప్పుడు రూ.90.20 లక్షలు ఇవ్వనున్నారు. ● రంపచోడవరంలోని ముసురుమిల్లి ప్రాజెక్ట్ గేట్ పనులు ప్రారంభమవగా రూ.50.21 లక్షలు ఇస్తున్నారు. ● సూరంపాలెం ప్రాజెక్ట్ పరిధిలో గోకవరం, గంగవరం, కోరుకొండ మండలాల్లోని 11 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. 12వ కుడికాలువ పనులు నేటికీ ప్రారంభం కాలేదు. తాజాగా రూ.50.10 లక్షలు కేటాయించారు. ● పుష్కర ఎత్తిపోతల ఆధారంగా కాకినాడ జిల్లా పరిధిలోని మెట్టలో 1.80 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. కూటమి ప్రభుత్వం రూ.8 కోట్ల మేర పనులు చేయగా అవి పూర్తయ్యాయి. ప్రాజెక్ట్ నిర్వహణకు (ఓ అండ్ ఎం) తాజాగా రూ. 23.71 లక్షలు కేటాయించారు. తొర్రిగెడ్డ నిర్వహణకు రూ.8.9 లక్షలు ప్రకటించారు.

ధవళేశ్వరం బ్యారేజీ

ఎత్తిపోతలు, ప్రాజెక్టులకు కేటాయింపులు ఇలా..

ప్రాజెక్ట్	నిధులు (రూ.లక్షల్లో)
భూపతిపాలెం	90.20
ముసురుమిల్లి	50.20
సూరంపాలెం	50.10
తాండవ	35.64
పుష్కర ఎత్తిపోతల	23.71
ఏలేరు కాలువ	11.28
కొవ్వాడ కాలువ	10.00
తొర్రిగెడ్డ	8.90

STAFF WANTED

Pattabhi Agro Foods Pvt Ltd., Peddapuram
Requires the following staff urgently:
1.GET: 10 Nos B.Tech (Mech)
2. Supervisors : 6 Nos (DME)
3.Quality Supervisors (Pady and Rice): 10 Nos (Inter to Degree)
4.Godown Supervisors :10Nos (Inter to Degree)
4.Fork Lift Operators: 10 Nos.
Interested candidates send their resume to hr@pattabhiagro.com What'sapp.92810 59745.

FREE EDUCATION @ GERMANY

Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS | FREE COUNSELING | SEPTEMBER 2026 INTAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN FINLAND HUNGARY IRELAND
RAJAHMUNDRY
Contact Us 9666 27 8888 950 590 2476
GLOBAL DEGREES EDUCATION & MORE

శివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

శివరాత్రి నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రధానంగా పుణ్యస్నానాలకు ఘాట్ల వద్దకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ధవళేశ్వరం నుంచి కాతేరు వరకు 11 ఘాట్లను సిద్ధం చేశారు. వీటి వద్ద 15 మంది చొప్పున సిబ్బంది తెల్లవారుజాము 3 గంటల నుంచి షిఫ్ట్‌ వారీగా అందుబాటులో ఉంటారు. ప్రతిచోట విద్యుత్తు దీపాలు, మహిళలు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలికంగా గదులు, ఊబిలు ఉన్న చోట్ల హెచ్చరిక బోర్డులు, అవసరమైన చోట్ల జల్లు స్నాన మధ్యలు ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు అంబులెన్స్ అందుబాటులో ఉంచారు. 200 మంది ఏస్‌ఐలు, సిబ్బంది విధుల్లో ఉంటారు. గజ ఈతగాళ్లను నియమించారు.

పుష్కరాల ట్రయల్ రన్ నేడు..

రానున్న పుష్కరాలకు సంబంధించి శివరాత్రికి ట్రయల్ రన్ వేస్తున్నారు. తద్వారా గోదావరి స్నానాలు, దేవాలయాలకు వచ్చే భక్తులు, రహదారుల రద్దీ, ట్రాఫిక్ ఇబ్బందులను అంచనా వేసేందుకు యంత్రాంగం సన్నద్ధమవుతోంది. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, నగరపాలక కమిషనర్ రాహుల్ మీనా, ఎస్పీ నరసింహ కిషోర్ నేతృత్వంలో పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని 160 సీసీ కెమెరాలను ఏఐ ఆధారిత సాఫ్ట్‌వేర్ అనుసంధానం చేశారు. ప్రత్యేకంగా ఘాట్ వద్ద 30 కెమెరాలను సిద్ధం చేశారు. ప్రతి చదరపు కిలోమీటరుకు ముగ్గురు చొప్పున భక్తులు ఉండే విధంగా ఏఐ అంచనా వేసి చెబుతుంది. ఘాట్ వద్ద రద్దీ పెరిగితే ముందుగానే హెచ్చరికలు జారీ చేస్తుంది. ఏఐని అంచనా వేసేందుకు కోటిలింగాల పుష్కర రేవు, నగరపాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్‌ను అనుసంధానం చేయడం జరిగింది. శివరాత్రికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఘాట్ల వద్ద ట్యాగ్‌లు వేస్తారు. ప్రధానంగా చిన్నారులకు వీటిని వేయడం వల్ల తప్పిపోకుండా ఉంటారు. నగరంలో ప్రవేశించే వాహనాలు, ఘాట్‌లకు అనుబంధంగా ఉన్న రోడ్ల పైనా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారు.

పుష్కర రేవులోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో పరిశీలిస్తున్న కమిషనర్ రాహుల్ మీనా

Penver Products Limited

A PROMISING OPPORTUNITY FOR A FULFILLING CAREER
Position Open
Interview Dates from 16th to 20th Feb. 2026

S.No.	Position	Required	Experience	Qualification
1	PPC Incharge	1	3-5 Y	Any Graduation / M.Sc
2	PPC Supervisor	20	0-2 Y	Any Graduation / M.Sc
3	Production Incharge	3	2-5 Y	Any Graduation / M.Sc
4	Production Supervisor	15	2-3 Y	Any Graduation / M.Sc
5	Grading Supervisor	3	2-3 Y	Any Graduation / M.Sc

Location Penver Products Limited D.No: 285, Punapavaripalem Road, Oduru (V), Chillakuru (M), Nellore (D) 524410.
Contact: 91603 60368, 91001 13331, 91001 13300

ఒకటిలో ఉచిత ప్రవేశాలకు 20 నుంచి దరఖాస్తులు

శ్యామలా సెంటర్ (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే : విద్యా హక్కు చట్టం కింద 2026-27 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్ల ప్రవేశాలకు ప్రకటన విడుదల చేసినట్లు సమగ్ర శిక్షా పథక సంచాలకుడు శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20 నుంచి గ్రామ, వార్డు సచివాలయాలు, మండల విద్యావనరుల కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు సమగ్ర శిక్షా సీఎంవో 9441564466లో సంప్రదించవచ్చన్నారు.

కాలువ మట్టికి కాళ్లు

- ● రాత్రి వేళల్లో గుట్టలు తవ్వి లారీల్లో తరలింపు
- ● రోజుకు అక్రమార్కుల సంపాదన రూ.7.20 లక్షలపైనే

న్యూస్‌టుడే, తాళ్లపూడి, గోపాలపురం

చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాల తరలింపునకు తాళ్లపూడి, గోపాలపురం మండలాల సరిహద్దులో కాలువలు తవ్వారు. ఆ మట్టిని చింతలపూడి, తాడిపూడి పథకాల కాలువల మధ్యలో గుట్టలుగా వేశారు. వాటిపై అక్రమార్కులు కన్నుపడడంతో రోజురోజూకు కరిగిపోతున్నాయి. రాత్రి వేళల్లో పొక్లెయిన్లతో తవ్వి లారీల్లో తరలించి.. లోడు రూ. 10 వేలు నుంచి రూ. 15 వేలు చొప్పున కొత్తగా సిద్ధం చేస్తున్న లేఔట్ల మెరక పనులకు విక్రయిస్తున్నారు. తద్వారా అక్రమార్కుల సంపాదన రోజుకు రూ. 7.20 లక్షలపైనే ఉంటోంది. దీనిపై ఎవరైనా ప్రశ్నిస్తే బుజ్జగిస్తున్నారు. అప్పటికీ లొంగకపోతే నియోజకవర్గ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయంటూ బెదిరింపులకు దిగుతున్నారు.

తవ్వుకున్నోళ్లకు తవ్వుకున్నంత..

తాళ్లపూడి మండలంలోని తుపాకులగూడెం, సూరయ్యపేట, అన్నదేవరపేట, గోపాలపురం మండలంలోని గోపవరం, భీమోలు, గుడ్డిగూడెం సమీపంలో కిలో మీటరు మేర మట్టి గుట్టలుగా వేశారు. తుపాకులగూడెం, భీమోలు గ్రామాల మధ్య ఉన్న కాలువ జనసంచారానికి దూరంగా ఉంటుంది. రెండు మండలాల సరిహద్దు కావడం, ఆయా కిందిస్థాయి సిబ్బంది అండదండలు ఉండటంతో అక్రమార్కులకు అడ్డులేకుండా పోతోంది. అధికారులకు తెలిసినా రాజకీయ ఒత్తిళ్లతో మిన్నకుండిపోతున్నారు.

గుట్టల నుంచి మట్టి తవ్వడంతో ఏర్పడిన ఆనవాళ్లు

వర్గపోరుతో వెలుగులోకి..

చాలాకాలంగా చాపకింద నీరులా సాగుతున్న అక్రమ దందా నాయకుల మధ్య వర్గ పోరు కారణంగా బయటకు పొక్కింది. ఇక్కడ మూడు వర్గాలున్నాయి. మట్టి అక్రమ తరలింపుపై చింతలపూడి కాలువ డీఈ శ్రీనివాసరావును వివరణ కోరగా సిబ్బందిని పంపి పరిశీలన చేయిస్తామని, అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

(c) eenadu

కోకనాడ గోల్డ్ కప్ హాకీ విజేత ఇండియన్ నేవీ

విజేత జట్టు క్రీడాకారులకు ట్రోఫీ, చెక్కు అందజేస్తున్న మాజీ క్రీడాకారిణి గీత, కోకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్ ఫౌండర్ కె.రవిచంద్రప్రసాద్, తదితరులు

మసీదు సెంటర్ (కాకినాడ): కోకనాడ గోల్డ్ కప్ హాకీ టోర్నమెంట్ పురుషుల విభాగ విజేతగా ఇండియన్ నేవీ జట్టు నిలిచింది. కాకినాడ డీఎస్ఏలో కోకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్(సీసీఎస్సీ) ఆధ్వర్యంలో ఈనెల 4న ప్రారంభమైన పోటీలు శనివారం ముగిశాయి. తుదిపోరులో ఇండియన్ నేవీ, సౌత్ సెంట్రల్ రైల్వేస్ జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. 5-3 గోల్స్‌తో ఇండియన్ నేవీ జట్టు విజయం సాధించింది. మూడోస్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో ఒడిశా నేవల్ టాటా హాకీ జట్టుపై 4-2తో పంజాబ్ నేషనల్ బ్యాంక్ జట్టు గెలిచింది. ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథులుగా తెదేపా నాయకుడు ఎం.నరసింహరాజు, ఒలింపియన్, అర్జున అవార్డీ ఎన్.మహమ్మద్ రియాజ్, ఒలింపియన్ సత్తి గీత, హాకీ ఆంధ్ర కార్యదర్శి వి.హర్షవర్ధన్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.రవిచంద్రప్రసాద్ తదితరులు హాజరై ట్రోఫీలు అందించారు. విజేత జట్టుకు రూ.3లక్షలు, ద్వితీయస్థానంలో నిలిచిన జట్టుకు రూ.2లక్షలు, తృతీయస్థానంలో నిలిచిన జట్టుకు రూ.లక్ష చెక్కులను పంపిణీ చేశారు. ట్రైబల్ స్పోర్ట్స్ అధికారి ఎస్వీ రమణ, ఇన్‌కమ్‌టాక్స్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ రత్నాకర్, ఎన్ఈసీ మెంబర్ ఆఫ్ ఏఐఎస్‌జీఈఎఫ్ శాంతిశ్రీ, శాప్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు, మాజీ ఇన్‌కమ్‌ట్యాక్స్ ఆఫీసర్ పి.వెంకటేశులు, బి.వెంకటరత్నాకర్, అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడు డి.మురళీకృష్ణ, హాకీ ఆంధ్ర సంయుక్త కార్యదర్శి వి.రవిరాజు క్లబ్ అధ్యక్షుడు బాబ్జి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి(అడ్మిన్) సుధారాణి, పీడీలు లంకా జార్జి, సూరిబాబు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,500
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

అంతర్జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో ప్రతిభ



విజేతలైన ఆదిత్య విద్యార్థులను అభినందిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఆదిత్య శేషారెడ్డి, డైరెక్టర్లు శృతిరెడ్డి, సుగుణరెడ్డి తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: స్మార్ట్ జీనియస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో ఆదిత్య విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. 2025-26 సంవత్సరానికి నిర్వహించిన పోటీల్లో వివిధ దేశాలకు చెందిన సుమారు పదివేల మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా వారిలో వేయిమంది ఎంపికయ్యారని, అందులో 686 మంది (68.6 శాతం) ఆదిత్య పాఠశాలలకు చెందినవారేనని స్మార్ట్ జీనియస్ ఛైర్మన్ రాజ్యలక్ష్మి తెలియజేశారు. వీరంతా శనివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ శృతిరెడ్డి, సుగుణరెడ్డి హాజరయ్యారు. విజేతలు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందాన్ని వారు అభినందించారు.

92.7 FM Rajamahendravaram (ఈ FM 92.7 Mee FM)

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

51 ద్విచక్రవాహనాలు స్వాధీనం

వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

అన్నవరం: ప్రత్యేక తనిఖీల్లో అంతర్‌జిల్లా దొంగల నుంచి ద్విచక్రవాహనాలను అన్నవరం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు అన్నవరం పోలీస్‌స్టేషన్లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ బిందుమాధవ్ వివరాలను వెల్లడించారు. శంఖవరం మండలం కత్తిపూడిలో అనుమానంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా వీరి వద్ద నుంచి 15 పోలీస్‌స్టేషన్ల పరిధిలో చోరికి గురైన 51 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ సుమారు రూ.24.5లక్షలు ఉంటుందని త్వరలోనే బాధితులకు అందజేస్తామన్నారు. చోరికి సంబంధించి డా.బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం సోమేశ్వరం గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్, ఎస్.ప్రసాద్, నల్లమిల్లి దొరస్వామిరెడ్డిలను అరెస్ట్ చేసామన్నారు. మొదటి ఇద్దరిపై సుమారు 10పైనే పాత కేసులు ఉన్నాయన్నారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, ప్రత్తిపాడు సీఐ సూర్యఅప్పారావు, అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2022 AL 6 Tyres Tipper 4.5 Tones Wheel Base 2820 For Sale. * Wanted 19 Seater AC Bus 2022 Model. ✆ 9391989999.

BUSINESS SERVICES

BUSINESS OFFER

E-SHOPPEE ఆనే ఈ-కామర్స్ ఆన్‌లైన్ సైట్‌కు మండలాల వారిగా స్టాక్ పాయింట్స్ ఇవ్వబడును, రియల్ ఎస్టేట్ ఏజంట్లు, MLM లీడర్లకు ప్రాముఖ్యత కలదు 8297809234.

RJY, కంబాలచెరువు లలితా జ్యూలరీ ప్రక్కన రన్నింగ్‌లో ఉన్న టేక్ అవే, సిట్టింగ్ (స్విగ్గి, జొమోటో) వంటి సదుపాయాలతో పాటు ఫర్నిచర్, వంట సామాగ్రితో అమ్మకం. 9963289389.

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

FINANCIAL SERVICES

అన్నిరకాల లోన్స్ ★ No CIBIL, CIBIL కరెక్షన్ చేయబడును. ఇళ్లు, స్థలాలు, పొలాలు, ఇతర ప్రోపర్టీలపై & రిటైర్డ్ పెన్షనర్లకు ప్రైవేట్ ఫైనాన్స్ ఇప్పిస్తాం. 7671885932

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, సుగర్, రాజమండ్రి శ్రీ సాయిశక్తి SVG సూపర్ బజార్ ఎదుట... ఫ్లాట్ నెం.17 వద్ద ఆదివారం మందులు కలవు.

RHEUMATOLOGY

మహిళలకు శుభవార్త! రుమటాలజిస్ట్ డా॥ ... MD, DM (Rheumatology, NIMS, HYD) ... రాజమండ్రిలో ... ఫోన్: 94929 41177 ... 22-02-2026 ... ఉ॥ 11 AM to 6 PM ... ఫోన్: 0884 2383366

REAL ESTATE

GENERAL

కాకినాడ, మాధవపట్నం ... DTCP, ... 240 చ॥గ॥ల ... 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మకము. Cell: 96181 45720.

పెద్దాపురం మండలం, దివిలి, మెయిన్‌రోడ్ ప్రక్కన 455 చదరపు గజాలలో గల G+1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3BHK హౌస్ అమ్మబడును. ✆98660 22884

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

FLAT FOR SALE

KAKINADA CITY

Kakinada, Sarpavaram, East & West Facing Luxury New Flats for Sale. Very Near to Main Road. Loan available. ✆ 97010 01555.

స్మార్ట్‌సిటీ కాకినాడ మెగా గేటెడ్ కమ్యూనిటీలో విత్ ఫర్నిచర్, 2BHK 50K/ 3BHK 65K ఫ్లాట్ No GST, 90% బ్యాంక్‌లోన్, రెడీటు ఆక్యుపై 9247612222

ALPHA ENCLAVE

- Deluxe Flats For Sale
- 1472 SFT, 3BHK
- E/F, 100% Vaastu
- Park View
- RERA Registered

Ready to occupy Price 66 lakhs
Durga Vidyut Nagar, Road No.2, Kakinada.
Cell: 91777 32888

KKD మధురానగర్ గోకులం దగ్గరలో 3 BHK లగ్జరీ E/F ఫ్లాట్స్ 1430 Sft. (రెరా), 80% బ్యాంక్‌లోన్, రెడీటు ఆక్యుపై. ✆ 9989095505, 8688650420

KKD కచేరిపేట గోపాల బిల్డింగ్స్ గ్రౌండ్‌ఫ్లోర్ 1368 Sft. 2 BHK, Semi Furnished (Common Are & Car parking). 9382999099.

కాకినాడ, శశికాంత్‌నగర్ బాష్యం స్కూల్ దగ్గర ఈస్ట్ & వెస్ట్ 2 BHK, 1100Sft. ఫ్లాట్స్ రెడీటు ఆక్యుపై Cont: 98664 71586, 99890 32029

రెడీ టు ఆక్యుపే. కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800Sft, ఈస్ట్&సౌత్ ఫేసింగ్, సెమీడీలక్స్ న్యూఫ్లాట్స్ అమ్మకం. ✆ 9989032029, 9640329999

KAKINADA RURAL

కాకినాడ, నడకుదురు IOC పెట్రోల్‌బంక్ వద్ద వరలక్ష్మి రెసిడెన్సీ 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో RERA అప్రూవ్డ్ రెడీటు ఆక్యుపై ✆ 77320 09999

RAJAMAHENDRAVARAM CITY

★ ★ ★ రాజమండ్రిలో 83 గజాలు 2BHK హౌస్ 38 లక్షలకే ★ దివాన్‌చెరువులో గజం 7999/- ★ ఎయిర్‌పోర్ట్ దగ్గర 7499/-. ✆ 97044 25384

RJY, మోరంపూడి దగ్గర వేలుమూరి విస్తాస్‌లో W/F, 3 BHK, 1485 Sft & AMG Opp.లో 267 చ॥గ॥ N/F ప్లాట్ అమ్మకం. సెల్: 73961 12388.

RAJAMAHENDRAVARAM RURAL

READY TO OCCUPY FLATS IN DOWLESWARAM

2BHK - 1040 SFT
3BHK - 1240 SFT
for more details 93461 88997, 62810 41205, 95424 86687

RJY, హుకుంపేట -రైల్వేస్టేషన్ రోడ్, సావిత్రి నగర్‌లో సువిధ ఎన్‌క్లేవ్ నందు 2 BHK, E/F, 970 Sft గల ఫ్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్. 8790261100

RAZOLE

తాటిపాక, పొదలాడ జంక్షన్, జి.ఎస్.గార్డెన్స్, ప్రశాంతి అపార్ట్‌మెంట్స్ లో 2 BHK, 2 ACలు, ఫ్యాన్లు & లైట్లతో అమ్మకమునకు కలదు. Cell: 98491 36605.

GENERAL

రాజమండ్రి ఆల్కట్‌గార్డెన్స్, ILTDదగ్గర 2BHK ఫ్లాట్ ... 2nd ఫ్లోర్ ... కార్ పార్కింగ్, లిఫ్ట్ ... 9989723134, 7036419747

Rjy, W/F, 3rd Floor, 3BHK. కార్ పార్కింగ్ & లిఫ్ట్. ... నో బ్రోకర్స్. ✆ 9492833321.

రాజమండ్రి, పిడింగొయ్య, Near వెంకటేశ్వర మార్కెట్, ... 2 BHK ఫ్లాట్ అమ్మబడును. సంప్ర: 94413 89499, 77025 90027.

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ, ఎ.ఎమ్మాపురం ... 102 చ॥గ॥ ... అమ్మకం. ✆ 8897958335

కాకినాడ, గంగనాపల్లి SKS మెగా టౌన్‌షిప్ రోడ్ నెం.1, ప్లాట్ నెం.10, E/F, 338 చ॥గ॥లో డూప్లెక్స్ బిల్డింగ్ అన్నివసతులతో అమ్మకం. నోబ్రోకర్స్, ✆ 9398963277

KKD తూరంగి శుభంకొంటీదగ్గర హైవేచేర్చి కుడా అప్రూవ్డ్ లేఅవుట్‌లో 61లక్షలకే 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్, ఓపెన్‌ప్లాట్స్ అమ్మకం. 80% బ్యాంక్‌లోన్. 9676717778

కాకినాడ, జగన్నాథపురం, దుర్గగుడి ప్రక్కవీధిలో E/F 225 చ॥గజాల్లో 1BHK హౌస్ మరియు ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. ✆ 96389 83512, 63588 12559

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, ఆల్‌బ్యాంక్‌కాలనీ, V.L.పురం 60అ॥ రోడ్ చేర్చి, ITC ఖాళీస్థలం ఎదురు S/F 280 గజాల్లో 2 అంతస్తుల బిల్డింగ్ అమ్మకము. Cont: 9391381336, 90002 76887

రాజమండ్రి, లాలాచెరువు, AP హౌసింగ్‌బోర్డ్ కాలనీలో 317 గ॥లు 2 BHK, మార్బుల్ ఫ్లోరింగ్, కార్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. Cell: 98491 36605.

RAJAMAHENDRAVARAM RURAL

RJY, హుకుంపేట శివాలయం వీధిలో 380 చ॥గ॥లలో 3 BHK డూప్లెక్స్ విల్లా N/F అమ్మకమునకు కలదు. సంప్రదించండి: ✆ 98492 45886.

RJY రూరల్, దవళేశ్వరంలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండివిడ్యువల్ E/W ఫేసింగ్స్ బిల్డింగ్స్ అమ్మకం. బ్యాంకులోన్ సౌకర్యం కలదు. ✆ 98491 95596.

RJY, ILTD, శంభూనగర్‌లో 225 చ॥గ॥ల్లో G+1 బిల్డింగ్, 25 వేలు రెంట్స్ వచ్చే బిల్డింగ్ మరియు ఖాళీ స్థలములు అమ్మబడును. ✆ 93900 61954.

GENERAL

For sale Dasapalla Hills, Visakhapatnam Duplex N/F on 426 Sq.Yrds, Only outright buyers need call. Contact: Ph: 7674838202

ప॥గో॥జిల్లా T.P.గూడెం కొత్తబ్రిడ్జి ప్రక్కన కడకట్లలో 300 చ॥గ॥ స్థలంలో బిల్డింగ్ అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. తూర్పు ఫేసింగ్. ✆ 79746 93758.

KKD, కరణంగారిసెంటర్ దగ్గర 100 చ॥గ॥ E/F Duplex Building, పిఠాపురం హైవేదగ్గర W/F 360 చ॥గ॥ స్థలం అమ్మకం. 9989801618

డూప్లెక్స్ బిల్డింగ్ & గార్డెన్ అమ్మబడును
నిడదవోలు, విద్యానగర్ పార్క్ రోడ్‌లో పడమర ఫేసింగ్ 480 చ॥గ॥లలో గల డూప్లెక్స్ బిల్డింగ్ మరియు గార్డెన్ అమ్మబడును
✆ 9398108563

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 30 కి.మీ. దూరములో మురారి, గండేపల్లి మధ్య NHకి చేర్చి 100 అ॥ల రోడ్డు ఫేసింగ్‌తో 60 సెంట్లుభూమి అమ్మబడును. (నోబ్రోకర్స్) ✆ 9032988265

PEDDAPURAM

పెద్దాపురం మం. కట్టమూరు నందు సుమారు 11 ఎకరాలు ఏకప్రతిగల మెరక వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి: 7993399633

RAJAMAHENDRAVARAM RURAL

కడియం మండలం, మాధవరాయుడు పాలెం పరిధిలో పేపరుమిల్లువెనుక 3 1/2 ఎకరముల భూమి వ్యవసాయంమరియు పరిశ్రమలకు అనువైనది అమ్మకం. ✆7702691117

GENERAL

Industrial Land Sale. 2.60 Acrs (SG), Nidadavole, EG Dist. ✆ 9440143154, 8142961443.

గోపాలపురం కొయ్యలగూడెం ... ఫేసింగ్ ... ఎకరాలు ... అమ్మకం ... 98482 08204, 98663 93672.

సామర్లకోట మండలం, ... ఎకరాలు ... అమ్మకం ... ✆ 9866912561

కాకినాడ జిల్లా ... ✆ 9491800990, 9493804766

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

Properties Bazar's @ Kakinada Touch Your Luck, Buy Plot & Win Plot, Free Lucky Draw with Guaranteed Prizes. Cell: 9154184236

కాకినాడ, శాంతినగర్ ఓల్డ్ పోస్టాఫీస్ వీధిలో 666.66 చ.గ. సౌత్‌ఫేసింగ్ Open Site అమ్మకము కలదు. అజ్జరపు హోమ్స్. ✆ 88855 51614, 9989188488

కాకినాడ, సర్పవరం, పోస్టల్ ఎంప్లాయీస్ కాలనీ లేఅవుట్‌నందు ప్లాట్ నెంబరు 69, 311 చ॥గ॥లు N/F స్థలము అమ్మకమునకు కలదు. Cont: 9849379624

కాకినాడ, జగన్నాథపురం వెలిశెట్టివారి వీధి MSN చార్టీస్ స్కూల్ ప్రక్క రోడ్‌లో సౌత్ ఫేసింగ్ 303 గజాలు స్థలము అమ్మకమునకు కలదు. ✆ 94401 27998.

KAKINADA RURAL

కాకినాడ అచ్చంపేట 6 లైన్ల జంక్షన్‌కు 4 KMలో
కేవలం చ॥గజం 6,999/- లు మాత్రమే.
స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ
ఫ్రీ సైట్ విజిట్
6303052488

కాకినాడ, వాకలపూడి, రామకృష్ణానగర్ 4వ వీధిలో వెస్ట్ ఫేసింగ్ 300 చదరపు గజాల స్థలం అమ్మకమునకు కలదు. Cont: 88861 97111, (నో మీడియేటర్స్).

కాకినాడ తిమ్మాపురం సాయిబాబా గుడి వెనుక 480 చ॥గ॥లు నార్త్ వెస్ట్ స్థలం అమ్మకానికి కలదు. Contact Cell: 94907 60982.

కాకినాడ-అచ్చంపేట 6-లైన్ల జంక్షన్‌కు 4 Kmలో కేవలం చ॥గజం 6999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. Cell: 7702566088

కాకినాడ, ఇంద్రపాలెం పెట్రోల్ బంక్ ఎదురుగా South Face 210 చ॥గ॥ ఖాళీస్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి సెల్: 97043 48248.

PITAPURAM

పిఠాపురం, F.K.పాలెం, GUDA Layout Plot No.28, North - East, 240 Sq.yd (40x54). Contact Cell: 95052 85497.

RAJAMAHENDRAVARAM CITY

RJY, AKC College Road, Near Happy Street Park, 202 Sq. yds. LRS Approved South-East Corner Plot for Sale. ✆ 95604 93949.

RJY, లాలాచెరువు, హౌసింగ్‌బోర్డ్ (MIG), ... ఆటోస్టాండ్ ... 266 చ॥గ॥ (40x60), S/F ... అమ్మబడును. ✆ 9951026883

రాజమండ్రి ... KSN ... నార్త్ ఫేసింగ్ 500 ... అమ్మకము ... Cont: 80748 57055.

దివాన్‌చెరువు, ... వెస్ట్-సౌత్ ... 300 చదరపు గజాలు 40x60 ... కాలతలం ... Cell: 96035 97358.

రాజమండ్రి కోరుకొండ పెట్రోల్‌బంక్ ... స్థలం ... 3BHK ... 1460Sft. అమ్మకము. ✆ 9494233889

రాజమండ్రి AVA రోడ్, J.N.రోడ్ మధ్యలో ... W/F, 234 చ॥గ॥ (35x60) స్థలం అమ్మకమునకు కలదు. నో మీడియేటర్స్. Cell: 91601 41627

రాజమండ్రి, J.N.రోడ్, వెంకటేశ్వరనగర్‌లో DTCP అప్రూవ్డ్ W/F, 245 చ॥గ॥లు స్థలం అమ్మకం. ✆ 73308 71509, 98487 30306.

రాజమండ్రి, శ్యామలానగర్, ఓంకారపేటలో 200 చ॥గ॥ల స్థలము అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ Cont. Cell: 93706 00475.

రాజమండ్రి హౌసింగ్‌బోర్డ్‌కాలనీ LIG 52(25x40) 111చ॥గ॥ & LIG 1(25x49) 191 చ॥గ॥ ... అమ్మబడును. ✆ 83176 56220.

రాజమండ్రి నారాయణపురంలో 140 చ॥గ॥లు, 215 చ॥గ॥లు ... అమ్మకమునకు కలదు. Cont: 78423 91556.

రాజమండ్రి ముస్లిమ్ కాలనీ, ... S/F 225 చ॥గ॥ (16.5x...) ... Cell: 92471 88630.

RJY, AVAరోడ్ పోలీస్ క్వార్టర్స్ వెనుక 102గ॥ W/F ... 36L GSL ... 205 గ॥ ... Cell: 8977770007

RAJAMAHENDRAVARAM RURAL

RJY గాదాల ఎయిర్‌పోర్ట్ రోడ్ దగ్గరలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌నందు W/F 127.77 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. బ్యాంక్‌లోన్ కలదు. 9515053171

RAJANAGARAM

ఓనర్ డైరెక్ట్‌గా అమ్మే, రెసిడెన్షియల్ ప్లాట్లు రాజానగరం మండల ఆఫీస్ వెనుక, డిటిసిపి అప్రూవ్డ్ లేఅవుట్‌లో స్థలాలు అమ్మబడును. ✆ 96668 94019, 9398083034

RJY, GSL Medical College వెనుక సుగుణ గార్డెన్‌లో N/F 243 చ॥గ॥ (35'x62'-6") స్థలం అమ్మకము. Direct party. 9849187941

TUNI

తుని, D.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లే-అవుట్ 40x60 స్థలములు 265 చ॥గ॥ x 4. అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. ✆ 98485 82586, 92474 69099.

తుని, D.మార్ట్‌కి ఎదురుగా NH.5కి ఆనుకొని 3500 గజాలు (60x600) కమర్షియల్ స్థలము అమ్మకంనకు కలదు. నోబ్రోకర్స్. ✆ 98485 82586, 9247469099

GENERAL

మీ భవిష్యత్తుకు అద్భుతమైన పెట్టుబడి!
మంచి విలువ పెరుగుదల కలిగిన ప్లాట్లు
Airport వెళ్లే 60 అడుగుల రోడ్‌కు ఆనుకొని, తూర్పు మరియు పడమర వున్న Open Plots అమ్మకానికి కలవు
★ 4 ఎంట్రెన్సులు కలిగిన లేఅవుట్
★ 4 వైపులా 30 అడుగుల వెడల్పైన రోడ్లలో ప్లాట్లు కలవు
ఎయిర్‌పోర్ట్ సమీపంలో – తొర్రేడు
మొత్తం 48 ప్లాట్లు విక్రయానికి
ప్లాట్ సైజులు: 175, 180, 190, 200 & 225 చదరపు గజాలు
30 అడుగుల వెడల్పైన రోడ్డుపై ప్లాట్లు
వివరాలకు సంప్రదించండి: 93979 50100

రాజమండ్రి ₹16వేలు ఒక చ॥గజం ని/ హైవే ఎదురుగా, నన్నయ యూనివర్సిటీ పక్కన GSL, ని. రాజానగరం, రుడా అప్రూవల్. త్వరలో రేట్ ఛేంజ్. 76748 33422

కాకినాడ డెయిరీఫారం సెంటర్, మెడికల్ ఎంప్లాయీస్ లేఔట్, సాయిబాబా గుడివద్ద రోడ్ ఫేసింగ్ 292 చ॥గ॥ స్థలం అమ్మకం. 9848231348, 9177660009

కాకినాడ, మారుతీనగర్, తిమ్మాపురం గ్రామ పంచాయితీ దగ్గర 350 చదరపు గజాల ఇంటి స్థలము అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: ✆ 9849138170.

కొవ్వూరు ఫర్నీచర్... Near ... ✆ 9493961490

కోరుకొండ, పశ్చిమగోనగూడెం మెయిన్‌రోడ్, ఈస్ట్ & వెస్ట్ ఫేసింగ్‌లో 1000 చ॥గ॥ ... కలదు. సం॥ 95055 34446.

తాళ్లరేవు, రాయవరం ... 638 చ॥గ॥ (88అ x 174అ) ... 8019185145, 9393872125.

AGRICULTURE LANDS

GENERAL

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ / రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

కమర్షియల్ సైట్ అమ్మకం
కాకినాడ దగ్గరలో పెనుగుదురు - కరప మెయిన్‌రోడ్‌కు చేర్చి సౌత్ ఈస్ట్ కార్నర్ 1200 చ॥గజాలు ఒక మొత్తంగా గాని, విడిగా గాని, అమ్మకమునకు కలదు.
Cont: 73965 27277

కాకినాడ కొత్తపేట ... ఫ్లోర్ ... Negotiable 9014060574

రాజమండ్రి నల్లమందులలో, ... G+3 కమర్షియల్ బిల్డింగ్ 47 చ॥గ॥ ... అమ్మకం. సం॥ 95300 69999.

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥ల ... Cell: 98485 31544. bit.ly/4rMldEv

PROPERTY FOR SALE

GENERAL

1. Running Hotel on One Acre on Puri Sea Beach Odisa. 2. Fish Tank Project on 250 Acres Near Berehampur, Odisa ✆ Pravakar Mohanty 9937393800, 9437111126.

TO LET

అమలాపురం, భూపయ్య అగ్రహారం మెయిన్ రోడ్, 3 BR సర్వెంట్ రూమ్‌తో గ్రౌండ్ ఫ్లోర్ & 2 BR మొదటి ఫ్లోర్, తూర్పు, ఫ్యామిలీ/ ఆఫీస్. ఫోన్: 9963412324.

COMMERCIAL

కాకినాడ జిల్లా, జగ్గంపేట, Nr.కృష్ణవరం టోల్గేట్ NH-16 ఫేసింగ్ 3 ఎ॥ స్థలంలో 4000 Sft. గోడౌన్ 75 HP పవర్, పార్కింగ్‌తో అద్దెకు. Cont: 99890 41637

రాజమండ్రి, మెయిన్‌రోడ్, పెద్ద మసీదు పక్కన 400 sft గ్రౌండ్ ఫ్లోర్ షాపు (పాత సంగీత మొబైల్స్ ఉన్న షోరూం) అద్దెకు కలదు. ✆ 78424 28888.

COMMERCIAL TO-LET
రాజమండ్రి, గోరక్షంపేట, శీలం నూకరాజు కాంప్లెక్స్ రోడ్, సాయిబాబా గుడి ఎదురుగా గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్ (1900 Sft) N/E కార్నర్.
✆98197 38569

కాకినాడ, భాస్కర్‌నగర్ టెంట్‌హౌస్ పక్కన గ్రౌండ్‌ఫ్లోర్ (30x60) కమర్షియల్ స్పేస్ అన్నివసతులతో అద్దెకు ఇవ్వబడును. వివరాలకు: 9246631213, 9030166990

రాజమండ్రి మెయిన్‌రోడ్, టౌన్‌హాల్ రోడ్‌లో కోడూరి హైట్స్ నందు 13Ft. x 22Ft. 276 అ॥లు షాపులకు, ఏజెన్సీలకు, ఆఫీసులకు అద్దెకు. 7893917043, 7680962992.

COMMERCIAL TO-LET
రాజమండ్రి దానవాయిపేటలో ... మెయిన్‌రోడ్ ... 1600 SFT, ... ✆ 83673 36739

రాజమండ్రి, బొమ్మూరు GPR దగ్గర 3600 Sq.ft. (40x90 కొలతలతో) గొడౌన్ అద్దెకు కలదు. Contact Cell: 93940 79375.

RJY, ... P&Tకాలనీ ... 1150Sft. ... Cell: 9346435874, 9848337936.

రాజమండ్రి, తిలక్‌రోడ్, SBI దగ్గర ... 1st ఫ్లోర్ 1700sft, 2nd ఫ్లోర్ 1700sftతో ... అద్దెకు. ✆ 99497 55669

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

కాకినాడ కొత్తపేట ... కమర్షియల్ బిల్డింగ్ ... Negotiable 9014060574

LEASE

GENERAL

TO-LET

Rjy దివాన్‌చెరువు మెయిన్‌రోడ్ సెంటర్ నేషనల్ హైవే వెస్ట్ ఫేసింగ్ 106 అడుగుల వెడల్పు, 135 అడుగుల లోతు వెనుక గల 1600 చదరపు గజాల వ్యాపారాలకు అనువైన స్థలం లీజుకు కలదు.
Cont: 93347 79999

SECOND SALE

రాజమండ్రి హోల్‌సేల్ ఫర్నీచర్ అమ్మబడును (6/4 ... మంచాలు, 6/3 ... ఫ్రిడ్జ్‌లు ...) ✆ 94937 15552

JOBS

WANTED
KARUNYA GROUP OF INSTITUTIONS ... since 2004 – over 22 years of excellence)
Applications are invited for the following Teaching and Non-Teaching positions:
TEACHING STAFF
- M.Sc. (Nursing) – 4 Nos.
- B.Sc. (Nursing) – 4 Nos.
(Lodging and boarding facilities will be provided for eligible candidates)
NON-TEACHING STAFF
CLERK – 2 Nos. (with knowledge of Computers - MS Office)
Interested candidates may send their resume to: goabedin@gmail.com
Walk-in-Interview
DATE: 16-02-2026 to 21-02-2026 (Monday to Saturday)
TIME: 9:00 AM to 4:00 PM
Bring original certificates and photocopies for verification.
VENUE: MOTHER THERESA COLLEGE OF NURSING, Sagar Complex, Seven Hills Road, Opp. Pallam Raju Nagar, Road No.1, Kakinada - 533001, A.P.
Contact: 9492802345, 9247255155

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

NEED A Computer Operator with Photo Editing Skill and Excel knowledge for a Reputed Export Company based in Rajahmundry. 98481 65501.

Wanted Telecallers for reputed Overseas Edu Consultancy in Rajahmundry. Exp preferred. ✆ 98521 59999.

Wanted Staff MNC Software Company Role: Data Analyst (Training & Placement) Q: B.Tech, Degree, MCA, MBA, 2021 to 2025 Batches only Salary: 50K ✆ 8179805919.

WANTED Telecallers & Admission Counsellor for reputed organisation. AVA Road, Rjy, MinimumQua: Any Graduation. 90636 44405

LLM/ Ph.D in Law / Med & MBA Faculty / Site Supervisor / Engineer, Accountant - Burugupudi Prakashnagar, Rajamahendravaram. Cont: 94916 06933.

WANTED Office Assistant (M/F) having good computer and communication skills required at Rajahmundry Attractive salary and other allowance offered. ✆ 80746 49818.

Wanted Marketing Executive (Male) for a publishing house at Kakinada only. Informatix 98663 35989, 94403 44788

WANTED: CAD Designers, Marketing Executives, Graphic Designers, Office Assistant. ✆ 95535 30022.

శ్రీవెంకట్రామ రైస్‌మిల్‌లో పని చేయుటకు పబ్లిక్ అకౌంటెంట్ & అకౌంటెంట్ కావలెను.మంచిజీతం. గుమ్మరేగుల, రౌతులపూడి మం. 9866091891, 9256565256

డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. MS ఆఫీస్, టైపింగ్‌లో పరిజ్ఞానం, పూర్తి వివరాలతో ఈనెల 16 నుండి 21 లోపు (10 am to 4 pm) సంప్రదించండి. సాగర్ కాంప్లెక్స్, సెవెన్ హిల్స్ రోడ్, సాంబమూర్తినగర్ 5వ వీధి, కాకినాడ-1, ✆ 92472 55155, 94928 02345.

WANTED
ఇంట్లో ఉండే మహిళా వంటకారి కావలెను. ఆర్యవైశ్య (లేదా) బ్రాహ్మణ సంఘానికి చెందిన వారికి ప్రాధాన్యం.
9281422480

టూ-వీలర్ ఇంజిన్ వర్క్ 100% తెలిసిన ఫ్లోర్ మ్యాన్ కావలెను. జీతం: రూ.30,000/-. Contact: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ-వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

టూ-వీలర్ హెల్పర్స్ కావలెను. జీతం: రూ.15,000 – రూ.3,000. Contact: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

రాజమండ్రి ప్రముఖ టాయ్స్ షోరూం నందు పనిచేయుటకు మేనేజర్స్ (F), Qua: MBA, క్యాషియర్స్, సేల్స్ బోయ్స్, సేల్స్ గరల్స్ కావలెను. Contact Cell: 91820 02048.

RJY ప్రముఖ టాయ్స్ షోరూం నందు టాయ్స్ రిపేర్ చేయుటకు టెక్నీషియన్ (క్వాలిఫికేషన్ ఏదైనా పర్వాలేదు) (పార్ట్ టైం/ఫుల్ టైం) కావలెను. Contact: 91820 02048.

కుక్స్, బేబీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ 10 /12 /24 గం॥లు. జీ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

రాజమండ్రి ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూం నందు పనిచేయుటకు బాయ్స్ (హెల్పర్లు) కావలెను. ESI + PF సదుపాయం కలదు. Cell: 94947 11544, 97017 30347.

రాజమండ్రిలో మహాలక్ష్మి మార్కెట్ నందు పనిచేయుటకు అనుభవం గల ఎలక్ట్రీషియన్ కావలెను. మంచి జీతం, రెజ్యూమ్ వాట్సాప్: 99005 39944, 99124 01164

కాకినాడ టూవీలర్ ఎలక్ట్రికల్ (ఏథర్) షోరూంలో చేయుటకు Service Advisors, Technicians, Sales Executives కావలెను. Contact: 80088 84256.

ప్రముఖ రియల్ ఆఫీస్ వైజాగ్, RJY నందు ఓపెన్ సైట్స్ సేల్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్ లీడర్స్, రిటైర్డ్ ఎంప్లాయిస్ (M/F) కావలెను. (Mly 2 lakhs ప్యాకేజీ + MFI T&C) అర్హులు. ✆ 93980 33529

URGENTLY REQUIRED
Assistant manager accounts
Work Location: Rajamundry, Kakinada & Srikakulam
HKMCF-AP GAMBHEERAM, VSP
Contact : 8790160114
Email: hrexecutive@hkmvizag.org
Send your CV's to the contact details above

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ:18K to 20K. ✆ 96404 00073, 98485 71888.

రాజమండ్రి T.నగర్‌లో మూషాపు నందు పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్ (Male) కావలెను. కార్ డ్రైవింగ్ వచ్చి ఉంటే మంచిది. ✆ 98480 11672.

కమర్షియల్ బొలేరో నడుపుటకు అనుభవం గల డ్రైవర్ కాకినాడలో కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 74169 41468, 80080 34365.

ఇంటిపని, వంటపని, గార్డెనింగ్ చేయుటకు మనుషులు కావలెను. వసతి సౌకర్యం కలదు. రుషికొండ, వైజాగ్. Contact Cell: 98481 29992.

మార్కెటింగ్ కొరకు మంచి జాబ్ చక్కని వాక్చాతుర్యం బాధ్యత నిజాయితీ గలవారు & మార్కెటింగ్ మేనేజర్ వెంటనే కావలెను. ✆ 7396110551, 9542631635.

WANTED
A LEADING FINANCIAL SERVICES MARKETING COMPANY REQUIRES
AREA MANAGER FOR SELLING MOTOR INSURANCE
CTC Rs.3.5-4.5 LACS/ANNUM
PREFERABLY FROM GENERAL INSURANCE COMPANIES OR INSURANCE BROKING COMPANIES WITH 3 TO 4 YEARS OF EXPERIENCE.
LOCATION AMALAPURAM, RAJAHMUNDRY and KAKINADA
send your RESUME to resume@skiretail.in ✆ 9840335849
Ski Retail Capital limited No.1, Sambandam Street, T Nagar Chennai-600017.

RJY దానవాయిపేటలోని ప్రదీప్ డయాబెటిస్ సెంటర్‌లో పనిచేయుటకు ల్యాబ్‌టెక్నీషియన్స్, లేడీ రిసెప్షనిస్ట్, ఆయాలు, వాచ్‌మెన్, వంటమనిషి కావలెను. ఆసక్తి, అనుభవం కలవారు సంప్రదించండి. ప్రదీప్ డయాబెటిస్ సెంటర్, బైపాస్‌రోడ్, దానవాయిపేట, రాజమండ్రి.

జ్యూవెలరీ షోరూంలో సేల్స్‌గర్ల్స్ కావలెను. Q:10th, 15Kజీతం. హాస్టల్ వసతి, ఫోటో బయోడేటాతో వాట్సప్ 9494794886. sravanagold5@gmail.com

సీసీటీవీ కెమెరా ఫిట్టింగ్‌కి ఫ్రెషర్స్ కావలెను (ఫీల్డ్ వర్క్) శాలరీ 15000/ & etc., ఆఫీస్ (గుంటూరు & హైదరాబాద్). ✆ 9731722666, 9731567105

రాజమండ్రి, దానవాయిపేటలోని కెపి హాస్పిటల్ నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ (F), నర్సులు (F) కావలెను. ✆ 85005 23456.

రాజమండ్రి దేవీచౌక్‌లో గల శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్ నందు పని చేయుటకు డేటాఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Qul: డిగ్రీ. ✆ 99898 76799.

ప్రముఖ R.K.రెసిడెన్సీ లాడ్జినందు పని చేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్ సర్వీస్ బాయ్స్ కావలెను. పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్. Contact Cell: 80085 34444.

WANTED
1. SENIOR LECTURERS FOR JEE MAINS & EAPCET ✦MATHEMATICS ✦ PHYSICS ✦ CHEMISTRY SALARY NO BAR FOR DESERVING CANDIDATES
2. JUNIOR LECTURERS ✦MATHEMATICS ✦PHYSICS✦CHEMISTRY
3. ADMINISTRATIVE STAFF
4. FIELD STAFF
✦QUL:- P.G, B.TECH OR DEGREE
MEGHA JUNIOR COLLEGE KAMBALACHERURUVU PARK, RAJAHMUNDRY
9347950004

AMPలో అమలాపురం ఫైవ్ స్టార్ హోటల్‌నందు రిసెప్షనిస్ట్‌గా పని చేయుటకు చదువుకున్న ఇంగ్లీష్, హిందీ, కంప్యూటర్ వచ్చిన అమ్మాయిలు, అబ్బాయిలు కావలెను. ✆ 8688509844, 8143114958.

దేవరపల్లి, శ్రీకన్య లాడ్జిప్రక్కన సాయినాథ్ ఆటో కన్సల్టెన్సీ నందు పని చేయుటకు లేడీ టెలికాలర్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆7508027999, 9696226226

రాజమండ్రిలో ప్రముఖ బ్యాంకింగ్‌సంస్థకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ పురుషులు కావలెను. వయస్సు 25-45 సం॥, అనుభవం, బైక్ గలవారు సంప్ర॥ 6305940679.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

రాజమండ్రిలో డెంటల్ ల్యాబ్‌లో పని చేయుటకు Executives కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ/ బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ Local Only. Contact: 99595 99665, 98667 70040

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్/పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

కాకినాడ అశోక్‌నగర్ ఫంక్షన్‌హాల్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్ మరియు గార్డెన్ నందు పనిచేయుటకు పనిమనిషి కావలెను. Contact: 96429 20999

రాజమండ్రిలో కోస్టల్ కార్డియాక్ & మెటర్నిటీ సెంటర్ (Dr. బొమ్మిరెడ్డి సుధ గారు) నందు ల్యాబ్ టెక్నీషియన్ Qlf: ఇంటర్ MLT/ B.Sc MLT నర్సులు Qlf: ANM/ GNM/ B.Sc నర్సింగ్, OP Assistant (Male) Q: 10th మరియు Receptionist (Female) Qlf: డిగ్రీ కావలెను. Please whats app your resume to 98852 11122/ 90008 22229

బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌: నిడదవోలులో పనిచేయుటకు టూవీలర్ కలిగిన 30 సం॥ల లోపు వారు కావలెను. Cont. Cell: 94914 94488.

డీటీపీ ఆపరేటర్, ఫోటోషాప్, పేజ్‌మేకర్‌లలో అనుభవం కలిగి నిడదవోలులో పనిచేయుటకు 30 సం॥లలోపు వారు కావలెను. జీతం: ✆ 15000-20000/- Cont. Cell: 94914 94488.

రాజమండ్రి సిటీ చుట్టుపక్కల ప్రాంతాల్లో SBI LIFE దానవాయిపేటలో ఉద్యోగ అవకాశాలు/ నియామకాలు Onrole జాబ్. Q: ఇంటర్ ఆపైన, జీతం: 25,000+ PF- HI+ LI. ✆ 73964 43330

ప్రముఖ కంపెనీలో భీమవరం, తణుకులో పని చేయుటకు సూపర్‌వైజర్స్ (డిగ్రీ) మరియు లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ (MS Word) కావలెను. 98499 98529.

ఏజెన్సీ ఏరియాలోని అడ్డతీగలలో పని చేయుటకు అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్, బ్యూటీషియన్ ట్రైనర్, సెల్‌ఫోన్ రిపేరింగ్ ట్రైనర్ కావలెను. సంప్రదించండి: ✆ 63027 24411.

ACCOUNTING

Required Accountant- AICL Kakinada. Candidate with experience in Accounting software tally ERP.9/ invoices/e way bills purchase/ sales/ stock/ import/ GST/ TDS/ TCS/ Custom, Maintain complete branch accounting. SAP knowledge would be added advantage. Interested candidates with above experience in the field can submit the CV's to: Email (vinay@aicltd.in /hyderabad@aicltd.in) Website: www.aicltd.in / Call: 7093503699, 8008307733.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-10 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆహా! .. ఏమి రుచి

aha@eenadu.in

జిల్ జిల్ జిలేబీ!

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదూ! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

ఆలూతో

కావలసినవి

బంగాళదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమ పువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఆరేడు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలోకి ఈ పిండిని కొంత తీసుకుని.. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలుంచి తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త కాస్తగా కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకట్రెండు నిమిషాలు నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించే 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోతుంది.

ఇమర్తీ

కావలసినవి

మినప్పప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమ పువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినప్పప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంచేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో అంతే పరిమాణంలో నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. కాస్త పిండిని పేస్ట్రీ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనిచ్చి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మారిస్తే సరిపోతుంది. చక్కటి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా తిప్పి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్లు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి ఉంచాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు చేర్చి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కొంత చొప్పున చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు ఆరోగ్యకరం కాదు కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచీ స్టిక్స్' రెసిపీ..

షెఫ్ స్పెషల్

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పొడర్, కారం - స్పూన్ చొప్పున, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పొడర్ - అర స్పూన్ చొప్పున, అల్లం ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పొడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి పిండి తయారయ్యేలా మళ్లీ మళ్లీ కలిపి.. పక్కనుంచాలి. ఒక పావుగంట నానిన తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెల్లా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడుగ్గా స్టిక్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలూ ఒకే మందంతో ఉంటే.. సమంగా వేగుతాయి. కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పొడి చల్లి ఎగరేసినట్లు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలవుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పటి నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చేశారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికేదో థ్రిల్లర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూస్తున్నా. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్నే చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టినట్టయ్యింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనివ్వలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా.. ఆవాలు చిటపటమంటూ చిందులేస్తే ముఖాన పడ్తాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, బేషుగ్గా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరకాయ ముక్కలు వేసి మళ్లీ మూత పెట్టేశా. రెండుమూడు నిమిషాలకోసారి మూత తీసి, ఎడాపెడా కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పావుగంట మూత తీయడం, కలపడం అయ్యాక.. కారం, ఉప్పు, పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెల్తురు రాదు. మళ్లీ మూతపెడితే చీకట్లో తీయలేనని.. ఇక కూరనలా వదిలేశా. ఒకసారి కలపడం చొప్పున పది నిమిషాలు కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి స్టవ్ కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నల్లగా మాడిన ముక్కలు చూసి.. బిదిరిపోయా. నాన్న మిన్నకుండిపోయి 'బొగ్గుల్ని వేయించావా ఏంటి' అని నవ్వారు. అంత మాడినా గమ్మున తినేశారు. అమ్మ వచ్చాక.. 'అన్ని ముక్కలకి కప్పు నూనె పోయాలి. గుళ్లో తీర్థం తీసుకున్నట్టు కూస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

పాఠకవంట

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చాగా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించొచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో వడల్లా ఒత్తుకోవాలి. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.

– సి. అశ్వని, హైదరాబాద్

3 రోజుల విక్రయాలు.. రూ. 3 లక్షల రాబడి

ముగిసిన పీఎం విశ్వకర్మ ప్రదర్శన-వ్యాపారమేళా

స్టాల్స్‌లో వివిధ ఉత్పత్తులు ప్రదర్శించి ధ్రువపత్రాలు అందుకున్న చేతివృత్తి కళాకారులతో అధికారులు

వి.ఎల్.పురం (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వశాఖ ఎంఎస్‌ఎంఈ - అభివృద్ధి కార్యాలయం(విశాఖపట్నం), రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త సహకారంతో స్థానిక ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మూడు రోజులపాటు నిర్వహించిన పీఎం విశ్వకర్మ ప్రదర్శన-వ్యాపారమేళా(ఎగ్జిబిషన్ కం ట్రేడ్ ఫెయిర్) శనివారంతో ముగిసింది. ఇక్కడ పీఎం విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు 50 స్టాల్స్‌ను ఉచితంగా కేటాయించి వివిధ ఉత్పత్తులు ప్రదర్శనతోపాటు విక్రయాలకు అవకాశం కల్పించారు. తొలి రోజు 600, రెండో రోజు 500, మూడో రోజు 450 మంది చేతివృత్తి కళాకారులు తమ ఉత్పత్తులను విక్రయించుకోవడం ద్వారా రూ. 3 లక్షల మేర రాబడిని నమోదు చేసుకున్నట్లు ఎంఎస్‌ఎంఈ-అభివృద్ధి కార్యాలయం సంయుక్త సంచాలకుడు ఆర్. సెంథిల్‌కుమార్ తెలిపారు. భారతదేశ హస్తకళాకారులు, శిల్పకారుల ఘన వారసత్వాన్ని ఈ ప్రదర్శన ప్రతిబింబించిందన్నారు. చేతివృత్తి కళాకారుల ఉత్పత్తులకు మార్కెటింగ్ సహాయంతోపాటు రిటైల్, హోల్‌సేల్ వర్తకులతో వ్యాపార సంబంధాలు మెరుగుపడేందుకు దోహదపడిందన్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కోనసీమ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ డి.అరుణ మాట్లాడుతూ ఇటువంటి మరిన్ని ప్రదర్శనల ద్వారా తమ ఆదాయాన్ని, మార్కెటింగ్ పరిధిని పెంచుకోవాలని చేతివృత్తి కళాకారులకు సూచించారు. ఎంఎస్‌ఎంఈ సలహాదారు ఎ.జార్జ్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా సంప్రదాయ కళాకారులకు స్థిరమైన ఆదాయం, విస్తృత మార్కెట్ సదుపాయం అందించడమే లక్ష్యమన్నారు.

ఘాట్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రత

గోదావరి ఘాట్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ నరసింహకిషోర్

కంబాలచెరువు (రాజమహేంద్రవరం) : మహా శివరాత్రి సందర్భంగా గోదావరిలో స్నానాలు ఆచరించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత ఏర్పాట్లు, బందోబస్తు పటిష్ఠం చేసినట్లు ఎస్పీ డి.నరసింహకిషోర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పలు గోదావరి ఘాట్‌లను శనివారం సాయంత్రం ఆయన పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. డ్రోన్, సోలార్ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎక్కడికక్కడ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అధికారులు సూచించిన ఘాట్‌ల వద్ద మాత్రమే పుణ్యస్నానాలు ఆచరించాలన్నారు. బందోబస్తులో భాగంగా గ్రామ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శుల సేవలను వినియోగిస్తున్నట్లు వివరించారు. సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక భద్రత బృందాలతో ముందస్తు తనిఖీలు చేపట్టాలన్నారు.

నగరంలో ట్రాఫిక్ మళ్లింపు..

శివరాత్రి నేపథ్యంలో నగరంలో వాహన రద్దీని క్రమబద్ధీకరించేందుకు మళ్లింపు చర్యలు చేపడుతున్నారు. ● పుష్కర ఘాట్‌కు వచ్చే భక్తులు కంభంవారి సత్రం, కోట గుమ్మం, మూడో పట్టణ పోలీసు స్టేషన్ దాటి ఎలాంటి వాహనాలను అనుమతించరు. ద్విచక్రవాహనాలను రిలయన్స్ డిజిటల్ మార్ట్ వద్ద, కార్లు, ఆటోలు సుబ్రహ్మణ్య మైదానం, ఆనం కళాకేంద్రం ఎదురుగా ఉన్న విద్యుత్తు సంస్థ పక్కన ఖాళీ స్థలంలో నిలపాల్సి ఉంటుంది. ● కోటిలింగాల ఘాట్‌కు వాహనాలపై వచ్చే భక్తులు సీతంపేట కూడలి దాటి లోపలికి అనుమతి లేదు. కార్లు, ఆటోలు లూథర్‌గిరి మైదానంలో పార్కింగ్ సౌకర్యం కల్పించారు. ద్విచక్ర వాహనాలను కోటిలింగాల ఘాట్ దగ్గర్లోని అంబేడ్కర్ విగ్రహం వరకు అనుమతించనున్నారు. మూలగొయ్యి నుంచి వచ్చే వాహనాలను లక్ష్మీగణపతి ఆలయం వరకు అనుమతించనున్నారు. ఈ వాహనాలను అటవీ శాఖ కార్యాలయం ఖాళీ ప్రదేశం, టింబర్ డిపో సామిల్లు ఖాళీ ప్రదేశాల్లో నిలుపుదల చేసుకోవచ్చు.

కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్నికులాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (15 ఫిబ్రవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

సైకతం.. శివోహం..

రంగంపేట, న్యూస్‌టుడే: మహాశివరాత్రిని పురస్కరించుకుని శివపార్వతుల సైకత శిల్పం రంగపేటలో రూపుదిద్దుకుంది. ప్రముఖ సైకత శిల్పి దేవిన శ్రీనివాస్ సొసైటీ సమీపంలోని బి.రామారావు గృహ ప్రాంగణంలో ఆదిదంపతుల రూపానికి జీవం పోశారు. అన్యోన్య దాంపత్యానికి ప్రతీకగా ఈ శిల్పం నిలుస్తోంది. ఆదిదంపతుల అన్యోన్యం.. ఆదర్శనీయం అనే నినాదంతో తీర్చిదిద్దారు. దీంతో పాటు సేవ్ అవర్ కల్చర్ అని కూడా లిఖించారు. స్థానికులు ఆసక్తిగా తిలకిస్తూ స్వీయచిత్రాలు తీసుకుంటున్నారు.

నకిలీ ఔషధాల సరఫరా అరికట్టాలి

గోకవరం బస్టాండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నాయకులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: మార్కెట్లోకి నకిలీ ఔషధాలను సరఫరా చేస్తూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న మాఫియా, అవసరం లేని వైద్య పరీక్షలతో దోపిడీకి పాల్పడుతున్న కార్పొరేట్ ఆసుపత్రులపైనా కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. మెడికల్, ఫార్మా మాఫియాపై పోరాటంలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం స్థానిక గోకవరం బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి రేఖా భాస్కర్‌రావు మాట్లాడుతూ విచ్చలవిడిగా నాణ్యతలేని, నకిలీ మందులు సరఫరా అవుతున్నాయని, అవి ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి కె.రాంబాబు మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులు వ్యాపార ధోరణితో అవసరం లేని పరీక్షలు చేయించడం ద్వారా ల్యాబ్‌ల్లో భారీగా దోపిడీ జరుగుతుందన్నారు. ఇది సామాన్య రోగులకు తీవ్ర భారంగా మారుతుందన్నారు. సీపీఐ నాయకులు కొండలరావు, రమణ, లావణ్య, నల్లా రామారావు, శంకరరావు, నాగబాబు, కార్యవర్గ సభ్యులు, ఏఐవైఎఫ్ నాయకులు శ్రీనివాస్, త్రిమూర్తులు, ప్రజానాట్య మండలి నాయకుడు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

పాత జీపీఎఫ్ పింఛను అమలుచేయాలి

మాట్లాడుతున్న విద్యుత్తు ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ నాగేశ్వరరావు

దేవీచౌక్, న్యూస్‌టుడే: విద్యుత్తు ఉద్యోగులకు పాత జీపీఎఫ్ పింఛను అమలు చేయాలని సంబంధిత సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం రాజమహేంద్రవరం మోరంపూడిలోని ఇంజినీర్స్ అసోసియేషన్ హాలులో విద్యుత్తు ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో పింఛన్ విధానంపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్తు సంస్థల్లో 1999 ఫిబ్రవరి ఒకటి నుంచి 2004 ఆగస్టు 31 మధ్య నియమితులైన ఉద్యోగులకు పాత జీపీఎఫ్ పింఛన్ అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇదే డిమాండ్‌తో అనేక సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్నామన్నారు. అక్టోబరులో సమ్మె సందర్భంగా రెండు నెలల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయంలో చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ ఛైర్మన్ వీవీఎస్ నాగేశ్వరరావు, నాయకులు పీఎస్ఎస్ వెంకటేశ్వరరావు, ఐ.నాగేశ్వరరావు, జి.రమేష్, డి.శ్రీనివాస్, విశ్వనాథ్ చందూరి, వివిధ జిల్లాలకు చెందిన విద్యుత్తు ఉద్యోగులు పాల్గొన్నారు.

వాడపల్లికి భారీ తాకిడితో ఆందోళన

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి శనివారం అంచనాకు మించి భక్తులు తరలిరావడంతో పరిసరాలన్నీ కిక్కిరిశాయి. దీంతో ఏ సమయాన ఏం జరుగుతుందోనని అధికారులు ఆందోళన చెందారు. ఆ క్రమంలో తొక్కిసలాట జరిగిందని వదంతులు రావడంతో పోలీసులు సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు అడిషనల్ ఎస్పీ, ఏఆర్ డీఎస్పీ, సీఐలు విద్యాసాగర్‌రావు, శేఖర్‌బాబు తదితరులు వాడపల్లికి చేరుకుని మాడ వీధులు, బస్టాండు తదితర ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్(ఈవో) సూర్య చక్రధరరావులు భక్తులకు త్వరితగతిన దర్శనం అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ప్రదక్షిణల సమయంలో కొంత మంది స్పృహ తప్పి పడిపోవడం, చిన్న చిన్న గాయాలకు గురికావడంతో పరిసరాల్లో ఉన్న వైద్య శిబిరాల్లో వారికి వైద్యం అందించారు. అదనపు ఎస్పీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్, ఏఆర్ డీఎస్పీ సుబ్బరాజు పాల్గొన్నారు.

వాడపల్లిలో పర్యటించిన పోలీసు ఉన్నతాధికారులు

చిరస్మరణీయులు దామోదరం సంజీవయ్య

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నాడు సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులని జిల్లా ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారి ఎస్.భాస్కర్ రెడ్డి కొనియాడారు. సంజీవయ్య 105వ జయంతి వేడుక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించారు. తొలిత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఇన్‌ఛార్జి డీఆర్వో మాట్లాడుతూ మహనీయుల త్యాగాలు, సేవలను భావితరాలకు తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి చరిత్ర సృష్టించిన గొప్ప నాయకుడు దామోదరం సంజీవయ్య అన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎండీ గయాజుద్దీన్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్.జ్యోతి, స్థానిక నాయకులు జార్జి అందోని, రాగూర్, గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఇన్‌ఛార్జి డీఆర్వో భాస్కర్‌రెడ్డి, అధికారులు

'సరకుల్లో నాణ్యత లోపిస్తే బ్లాక్‌లిస్ట్‌లో పెడతాం'

అన్నవరం: అన్నవరం దేవస్థానానికి వివిధ అవసరాలకు సరఫరా చేసే సరకుల్లో నాణ్యత లోపిస్తే గుత్తేదారును బ్లాక్ లిస్ట్‌లో పెడతామని ఈవో త్రినాథరావు హెచ్చరించారు. సరకుల సరఫరాకు టెండర్లు ఆహ్వానించారు. ఇందులో భాగంగా నాణ్యత, నిబంధలపై గుత్తేదార్లకు అవగాహన కల్పించేందుకు టెండరుదారులతో శనివారం సమావేశం నిర్వహించారు. జిల్లా సహాయ ఫుడ్ కంట్రోలర్ నందాజీ సమక్షంలో జరిగిన సమావేశంలో నిబంధనలు వివరించారు. నాణ్యతపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తామన్నారు. నాణ్యతలో ఏమాత్రం తేడాలొచ్చినా సరకులు వెనక్కి పంపిస్తామన్నారు. ● నిత్యాన్నదానంలో భక్తులకు అందిస్తున్న ఆహారం నాణ్యతపై ఈవో త్రినాథరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

వహ్వా.. పసుపు పీత

పీతల్లో రారాజు పసుపు పీత. దీని రుచే వేరంటారు ఆహారప్రియులు. ధర మాత్రం సామాన్యుడికి ఇబ్బందే. తాళ్లరేవు మండలం గాడిమొగ పంచాయతీ చినవలసలకు చెందిన మహిళ ఒక్కోటి కేజీ బరువున్న రెండు పసుపు పీతలను శనివారం కొనుగోలు చేశారు. కేజీ పీత రూ.3వేల ధర ఉందన్నారు. పసుపు పీతలకు సింగపూర్ వంటి దేశాల్లో మంచి డిమాండ్ ఉంది.

- న్యూస్‌టుడే, తాళ్లరేవు

రాజమహేంద్రవరం

నాగరత్నం సేవలు అమూల్యం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: స్వాతంత్య్ర సమరయోధురాలు గుజ్జు నాగరత్నం జయంతి సందర్భంగా స్వాతంత్య్ర సమరయోధుల పార్కులోని ఆమె విగ్రహానికి ఆంధ్రకేసరి యువజన సమితి ఆధ్వర్యంలో శనివారం పూలమాలవేసి నివాళి అర్పించారు. స్వాతంత్య్ర సమరంలో ఆమె అందించిన నిస్వార్థ సేవలను కొనియాడారు. ఆమె కుమారుడు విశ్వేశ్వరరావును కవికొండల పరబ్రహ్మమూర్తి పట్టువస్త్రాలతో సత్కరించారు. దేశిరెడ్డి బలరామ నాయుడు, దూర్వాసుల సత్యనారాయణ, మాదిరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారులో ధరలు(రూ.లో)

దేవీచౌక్, న్యూస్‌టుడే: టమాట-16, వంకాయలు నలుపు-18/గులాబీ-28/తెలుపు-20/దొమ్మేరు-34, బెండ-32, కాకర-40, బీర పందిరి-36, దొండ-38, క్యారెట్-24, బీట్‌రూట్-24, గోరు చిక్కుళ్లు-34, దోస-24, అనబకాయ-17/18, చిక్కుళ్లు-30, పచ్చిమిర్చి-44, బంగాళదుంపలు-17, ఉల్లిపాయలు-20

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 83282 39927, 80089 02897

సమస్య: స్థానిక 49వ డివిజన్ సంజీవయ్యనగర్‌లోని చిన్న ఆంజనేయస్వామి గుడి పక్కన ఉన్న డ్రెయిన్‌లో పెద్ద రాయి అడ్డుగా పడడంతో మురుగు నిలిచిపోతోంది. దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు పెరిగిపోయి ఇబ్బందులు పడుతున్నా.
- స్వరజయలక్ష్మి, స్థానికురాలు

సమస్య: స్థానిక పోస్టల్ కాలనీలో విద్యుత్తు పనుల నిమిత్తం చెట్ల కొమ్మలు నరికి రోడ్డు పక్కన నిర్లక్ష్యంగా వదిలేసి వారాలు గడుస్తున్నా ఇప్పటి వరకు తొలగించలేదు.
- శర్మ, స్థానికుడు

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి సమస్యలు పరిష్కరిస్తాం.
- వినూత్న, ఎంహెచ్‌వో
- న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

ఘనంగా ఉరుసు ఉత్సవం

రాజమహేంద్రవరం సాంస్కృతికం : రాజమహేంద్రవరం గీతా అప్సరా థియేటర్ పక్కన ఉన్న హజరత్ వలి జల్ జలీష బాబా వారి ఉరుసు మహోత్సవం శనివారం ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ జలీల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హఫీజ్ సయ్యద్ అన్సారీ దర్గాలో ప్రార్థనలు చేశారు. దర్గా పూర్వపు అధ్యక్షుడు షేక్ అసదుల్లా అహ్మద్, రాయల్ మసీదు అధ్యక్షులు షేక్ అబ్దుల్ కరీం, బాసిత్ ఖాన్ నజీర్, కాలేషా, వలి బాబా తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థన చేస్తున్న ముస్లింలు

మహాకాళేశ్వర శతనామావళి ఆవిష్కరణ

రాజమహేంద్రవరం సాంస్కృతికం : మరో ఉజ్జయినిగా పేరొందిన మహాకాళేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాకా సాంస్కృతిక సంస్థ, మోహన్ పబ్లికేషన్స్ ప్రచురించిన మహా కాళేశ్వర అష్టోత్తర శతనామావళి పుస్తకాన్ని రొటేరియన్ పట్టపగలు వెంకటరావు ఆవిష్కరించారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ క్రియేటివ్ కల్చరల్ అసోసియేషన్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వెంకటరావు మాట్లాడుతూ ఈ పుస్తకంలో శివాష్టకం, బిల్వాష్టకం, గాయత్రీ మంత్రం ఉన్నాయన్నారు. జి.వి.రమణ, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ జితేంద్ర, సూరపురెడ్డి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

జె.యన్.రోడ్ బ్రాంచ్, డి.నెం.79-4-1/2, తిలక్ రోడ్, రాజమండ్రి, ఫోన్ నెం. : 0883-2466084

స్వాధీనతా ప్రకటన

(అనుబంధం -IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

(స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారుడు **ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, జె.యన్.రోడ్ బ్రాంచ్, రాజమండ్రి** అధీకృత అధికారి వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3 తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని **ఋణగ్రహీత : శ్రీమతి కన్నూరి శ్రీదేవి, భర్త : సత్యనారాయణ,** డి.నెం. : 79-23-3/3, అభయ హస్పటల్ ప్రక్కన, జె.యన్.రోడ్, రాజమండ్రి-533103. **శ్రీ కన్నూరి సత్యనారాయణ, తండ్రి : సూర్యనారాయణ,** డి.నెం. : 79-23-3/3, అభయ హస్పటల్ ప్రక్కన, జె.యన్.రోడ్, రాజమండ్రి-533103 వార్లకు నోటీసులో తెలిపిన బకాయి **MORTLN** ఖాతా నెం.**5304** కు చెంది **రూ.5,65,192/- (అక్షరాల ఐదు లక్షల అరవై ఐదు వేల నూట తొంభై రెండు రూపాయలు మాత్రమే)** మరియు **BUSTLN** ఖాతా నెం.**12** కు చెంది **రూ.7,25,927/- (అక్షరాల ఏడు లక్షల ఇరవై ఐదు వేల తొమ్మిది వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు మొత్తం కలిపి **తేది.30-04-2025** నాటికి **రూ.12,91,119/- (అక్షరాల పన్నెండు లక్షల తొంభై ఒక్క వేల నూట పంతొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.01-05-2025** నుండి జమకూడు భవిష్య వడ్డీ, అయిన ఖర్చులు, ఛార్జీలు, కాస్ట్స్ మొదలగు వాటితో సహా నోటీసు అందిన 60రోజుల లోగా చెల్లించమని కోరుతూ **తేది.27-05-2025**న **డిమాండ్ నోటీసు** ఇవ్వడమైనది.

ఋణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయినందున ఋణగ్రహీత/హామీదారు చెల్లించనందు వలన క్రింద వివరించిన ఆస్తులను సదరు నిబంధనలులోని **నిబంధన 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను** వినియోగించుకొని **తేది.10-02-2026**న క్రింది సంతకందారుడు **లాంఛనాత్మక స్వాధీనం** చేసుకొన్నారని మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం చేయరాదని మరియు ఒక వేళ ఎవ్వరైనా సదరు ఆస్తులతో వ్యవహారం చేసినచో ఋణగ్రహీతలు మరియు వారి చట్టరీత్యా వారసులు చెల్లించాల్సిన బకాయి మొత్తం **MORTLN** ఖాతా నెం.**5304** కు చెంది **రూ.5,65,192/- (అక్షరాల ఐదు లక్షల అరవై ఐదు వేల నూట తొంభై రెండు రూపాయలు మాత్రమే)** మరియు **BUSTLN** ఖాతా నెం.**12** కు చెంది **రూ.7,25,927/- (అక్షరాల ఏడు లక్షల ఇరవై ఐదు వేల తొమ్మిది వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు మొత్తం కలిపి **తేది.30-04-2025** నాటికి **రూ.12,91,119/- (అక్షరాల పన్నెండు లక్షల తొంభై ఒక్క వేల నూట పంతొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.01-05-2025** నుండి జమకూడు భవిష్య వడ్డీ, అయిన ఖర్చులు, ఛార్జీలు, కాస్ట్స్ మొదలగు వాటితో సహా మొత్తాలకు ఛార్జికి లోబడి ఉండునని ముఖ్యంగా ఋణగ్రహీత / హామీదారు / సహ-దరఖాస్తుదారుల కు మరియు ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ఋణగ్రహీత అయిన శ్రీమతి కన్నూరి శ్రీదేవి, భర్త : సత్యనారాయణ గారు యజమానిగా గల ఆస్థి యొక్క వివరములు : డాక్యుమెంట్ ప్రకారం గల షెడ్యూలు

ఆస్థి షెడ్యూలు

రిజిస్టర్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం:6081/1995, తేదీ:10-06-1991 ప్రకారం సమాన నిష్పత్తిలో తనఖా చేయబడిన శ్రీమతి కన్నూరి శ్రీదేవి గారికి చెందినది. తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, రాజమండ్రి గ్రామీణ మండలం, గాంధీ ప్రకాశం నగర్, పంచాయితీ, ప్రస్తుతం రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో, పి & టి కాలనీ ఏరియా, ఆర్.యస్.నెం: 288/2 లో, డోర్ నెం.: 79-23-3 దగ్గర, జిరాయితీ మెట్ట భూమిఉత్తరం వైపు భూమిలో ఎ.6.92 సెంట్ల పూర్తి విస్తీర్ణంలో ఎ.3.00 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న ప్లాట్లలో గల ప్లాట్ నంబర్ 38. **హద్దులు : తూర్పు** : వాడ్రేవు జమీందార్ గారికి చెందిన భూమి---58.0 అ.లు, **దక్షిణం** : ప్లాటు నెం.39 స్థలము---78.6 అ.లు, **పడమర** : 30 అడుగులు వెడల్పు లే అవుట్ రోడ్డు---58.0 అ.లు, **ఉత్తరం** : 30 అడుగులు వెడల్పు లే అవుట్ రోడ్డు---88.6 అ.లు.

పైన పేర్కొన్న సరిహద్దులలో 538.1 చదరపు గజాలు లేదా 147.79 చదరపు మీటర్ల స్థలం అన్ని సౌలభ్య హక్కులతో ఉంది. దీనిలో రుణ దరఖాస్తుదారుడు 'బి' మార్క్ చేయబడిన షెడ్యూల్ ఆస్తిలో 'ఎ' షెడ్యూల్ ఆస్తిపై మొత్తం విస్తీర్ణంలో 16 ఫ్లాట్‌లను "సాయి సూర్య టవర్స్" పేరు మరియు శైలిలో నిర్మించారు, దీనిలో ఆమె 7 ఫ్లాట్‌లను నిలుపుకుంది మరియు ప్రతి ఫ్లాట్‌కు క్రింద పేర్కొన్న సరిహద్దులకు సంబంధించిన స్టేట్‌మెంట్ ఇవ్వబడింది, అంటే, రాజమండ్రిలోని మల్లినా నగర్‌లోని ఆర్ ఎస్ నెం: 288/2లోని లేఅవుట్ ప్లాన్‌లోని ప్లాట్ నెం: 38లోని 538.0 చదరపు గజాలలో 258 చదరపు గజాలలో 36.85 చదరపు గజాల విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు 1/7వ ఉమ్మడి వాటా, ప్రతి ఫ్లాట్ 910.09 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో కలదు.

గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నంబర్ : జి-3 హద్దులు : పైన పేర్కొన్న "ఎ" షెడ్యూల్ పైన "సాయి సూర్య టవర్స్"లో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నంబర్: జి-3 ఉన్న సైట్ యొక్క ఆస్తి "బి"లో గుర్తించబడిన షెడ్యూల్ ఆస్తి 910.09 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో డోర్ నంబర్:79-29-3/3 ఫ్లాట్‌తో **హద్దులు : తూర్పు:** భూమి వాడ్రేవు జమీందార్ గారికి చెందిన భూమి, **దక్షిణం:** ఫ్లాట్ నంబర్ : -39 స్థలం, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** పార్కింగ్ స్థలం.

పైన పేర్కొన్న సరిహద్దులలో 910.09 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా ఫ్లాట్ పైన మరియు దాని నిర్మాణంలో ఉంది.

మొదటి అంతస్థులోని ఫ్లాట్ నంబర్ : ఎఫ్-3 హద్దులు : పైన పేర్కొన్న "ఎ" షెడ్యూల్ స్థలము యొక్క ఆస్తి "బి" లోని "సాయి సూర్య టవర్స్" లోని మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం: ఎఫ్-3 గా గుర్తించబడిన షెడ్యూల్ ఆస్తి 910.09 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో డోర్ నెం: 79-29-3/6 ఫ్లాట్ **హద్దులు : తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఫ్లాట్ నెం: ఎఫ్-4.

పైన పేర్కొన్న సరిహద్దులలో ఫ్లాట్ పైన 910.09 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మరియు దానిలో నిర్మాణం.

మొదటి అంతస్థులోని ఫ్లాట్ నంబర్ : ఎఫ్-4 హద్దులు : పైన పేర్కొన్న "ఎ" షెడ్యూల్ స్థలము యొక్క ఆస్తి "బి" లోని "సాయి సూర్య టవర్స్" లోని మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం: ఎఫ్-4 గా గుర్తించబడిన షెడ్యూల్ ఆస్తి 910.09 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో డోర్ నెం: 79-29-3/7 ఫ్లాట్ **హద్దులు : తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఫ్లాటు నెం.ఎఫ్-3, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

పైన పేర్కొన్న సరిహద్దులలో ఫ్లాట్ పైన 910.09 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మరియు దానిలో నిర్మాణం.

రెండవ అంతస్థులోని ఫ్లాట్ నంబర్ : యస్-3 హద్దులు : పైన పేర్కొన్న "ఎ" షెడ్యూల్ స్థలము యొక్క ఆస్తి "బి" లోని "సాయి సూర్య టవర్స్" లోని రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం: ఎస్-3 గా గుర్తించబడిన షెడ్యూల్ ఆస్తి 910.09 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో డోర్ నెం: 79-29-3/10 ఫ్లాట్ **హద్దులు : తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఫ్లాట్ నెం: ఎస్-4.

పైన పేర్కొన్న సరిహద్దులలో ఫ్లాట్ పైన 910.09 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మరియు దానిలో నిర్మాణం.

రెండవ అంతస్థులోని ఫ్లాట్ నంబర్ : ఎస్-4 హద్దులు : పైన పేర్కొన్న "ఎ" షెడ్యూల్ స్థలము యొక్క ఆస్తి "బి" లోని "సాయి సూర్య టవర్స్" లోని రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం: ఎస్-4 గా గుర్తించబడిన షెడ్యూల్ ఆస్తి 910.09 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో డోర్ నెం: 79-29-3/11 ఫ్లాట్ **హద్దులు : తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఫ్లాటు నెం.యస్-3, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

పైన పేర్కొన్న సరిహద్దులలో ఫ్లాట్ పైన 910.09 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మరియు దానిలో నిర్మాణం.

మూడవ అంతస్థులోని ఫ్లాట్ నంబర్ : టి-3 హద్దులు : పైన పేర్కొన్న "ఎ" షెడ్యూల్ స్థలము యొక్క ఆస్తి "బి" లోని "సాయి సూర్య టవర్స్" లోని మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం: టి-3 గా గుర్తించబడిన షెడ్యూల్ ఆస్తి 910.09 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో డోర్ నెం: 79-29-3/14 ఫ్లాట్ **హద్దులు : తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఫ్లాట్ నెం: టి-4.

పైన పేర్కొన్న సరిహద్దులలో ఫ్లాట్ పైన 910.09 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మరియు దానిలో నిర్మాణం.

మూడవ అంతస్థులోని ఫ్లాట్ నంబర్ : టి-4 హద్దులు : పైన పేర్కొన్న "ఎ" షెడ్యూల్ స్థలము యొక్క ఆస్తి "బి" లోని "సాయి సూర్య టవర్స్" లోని మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం: టి-4 గా గుర్తించబడిన షెడ్యూల్ ఆస్తి 910.09 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో డోర్ నెం: 79-29-3/15 ఫ్లాట్ **హద్దులు : తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఫ్లాటు నెం.టి-3, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

పైన పేర్కొన్న సరిహద్దులలో ఫ్లాట్ పైన 910.09 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మరియు దానిలో నిర్మాణం.

తేది : **10.02.2026** | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : రాజమండ్రి | ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

రైలు ప్రయాణికులకు శుద్ధ జలాలు

● గోదావరి స్టేషన్‌లో సిద్ధమైన ఆర్వోప్లాంట్

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

పుష్కర పనుల్లో భాగంగా నగరంలోని గోదావరి రైల్వే స్టేషన్లో రూ.5 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన ఆర్వోప్లాంట్ పనులు పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ప్రస్తుతం ఈ స్టేషన్లో అటు కొవ్వూరు వైపు నుంచి వచ్చే విశాఖ, సర్కార్, బొకారో, సింహాద్రి, విజయవాడ-రాజమహేంద్రవరం, తిరుపతి-కాకినాడ ఎక్స్‌ప్రెస్‌లతోపాటు మెము రైళ్లు కలిపి పది, ఇటు కాకినాడ, రాజమహేంద్రవరం నుంచి విజయవాడకు వెళ్లే మూడు మెము ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగుతున్నాయి. వీటిలో ఇక్కడి నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికులు రోజుకు సుమారు 5 వేల మంది వరకు ఉంటారు. ఇక్కడ ఇంత వరకు ఆర్వో తాగునీటి సౌకర్యం లేదు. ఒకటో ప్లాట్‌ఫామ్ చెంత టికెట్ బుకింగ్ కౌంటర్ పైభాగంలోని 30 వేల లీటర్ల సామర్థ్యంగల రక్షిత నీటి ట్యాంకుల నుంచి ఒకటి, రెండు ప్లాట్‌ఫామ్‌లపై ఉన్న కొళాయి(ట్యాప్)లకు తాగునీటిని సరఫరా చేస్తున్నప్పటికీ చాలా మంది వినియోగించుకోవడం లేదు. ఆర్వోప్లాంట్ ఏర్పాటు శుద్ధి చేసిన తాగునీటి సౌకర్యం కల్పించాలని ఎప్పటి నుంచో ప్రయాణికులు కోరుతున్నారు. పుష్కరాల పనుల్లో భాగంగా రైల్వేస్టేషన్ ముందు ప్రాంగణంలోని వాహన స్టాండ్ వద్ద ఎట్టకేలకు ఆర్వోప్లాంట్ ఏర్పాటు పనులు చేపట్టారు. ప్రస్తుతం పనులు పూర్తయి ఆర్వోప్లాంట్ సిద్ధమైంది. దీనిచెంతనే ట్యాప్‌ల ఏర్పాటు ద్వారా ప్రయాణికులకు శుద్ధి నీటిని త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు రైల్వేస్టేషన్ అధికారులు చెబుతున్నారు.

ప్రాంగణంలో సిద్ధం చేసిన ఆర్వోప్లాంట్ గది, లోపల ఏర్పాటుచేసిన పరికరాలు

మరో రక్షిత నీటి ట్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదన

రెండో ప్లాట్‌ఫామ్ చెంత 15 లీటర్ల సామర్థ్యం గల మరొక రక్షిత నీటి ట్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదించారు. ఈ పనులు త్వరలో చేపట్టనున్నట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు. పుష్కరాలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చే ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఇప్పటికే గోదావరి రైల్వేస్టేషన్ ద్వార ప్రాంగణంలోని ఉద్యానం చెంత రూ.25 లక్షలతో చేపట్టిన లక్ష లీటర్ల సామర్థ్యం ఉండే రక్షిత నీటి ట్యాంకు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయి రక్షిత నీటి ట్యాంకులు అందుబాటులోకి వస్తే పుష్కరాలకు రైళ్లలో వచ్చే యాత్రికులకు ఇక్కడి స్టేషన్‌లో పూర్తిస్థాయి తాగునీటి సౌకర్యం ఉంటుందని రైల్వేసిబ్బంది చెబుతున్నారు.

శ్రీవారికి నక్షత్ర హారతి

రాజమహేంద్రవరం సాంస్కృతికం : స్థానిక నల్లమందు సందులోని వేంకటేశ్వరుని ఆలయంలో శనివారం తెల్లవారుజాము నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, విశేష పూజలు జరిగాయి. పుష్పాలు, తులసి మాలలతో అలంకరించి నక్షత్ర హారతి సమర్పించారు. భక్తులు దర్శించుకున్నారు.

ప్రేక్షకుల హృదయాల్లో రాజబాబుకు సుస్థిర స్థానం

రాజమహేంద్రవరం సాంస్కృతికం : హాస్యనటుడు రాజబాబు 43వ వర్ధంతి సందర్భంగా గోదావరి గట్టున ఉన్న ఆయన విగ్రహానికి అభిమానులు పూలమాలవేసి నివాళి అర్పించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో రాజబాబు మేనల్లుడు బీఎస్ఎన్ఎల్ వాసు, మిత్ర బృందం ముసిని వెంకటేశ్వరరావు, కె. లక్ష్మీనారాయణ, గోబేరు గణేష్, కట్టా చంద్రరావు, పట్నాయక్, కుణితి సుందరం తదితరులు రాజబాబు నటించిన చిత్రాల గురించి వివరించారు. ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానం పొందిన రాజబాబు తెలుగు చిత్రసీమలో చిరస్థాయిగా మిగిలి ఉంటారని కీర్తించారు.

విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించిన అభిమానులు

ప్రగతి శీల బడ్జెట్

టి.నగర్, న్యూస్‌టుడే : అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రగతిశీల బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి శనివారం ప్రకటనలో తెలిపారు. ఇది నీటి పారుదల, వ్యవసాయం, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల పురోగతికి దోహదపడే విధంగా కార్యాచరణతో కూడిన బడ్జెట్ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమానికి దృష్టిలో పెట్టుకొని రూపొందించారన్నారు. ● రాష్ట్ర బడ్జెట్‌లో 2047 లక్ష్యాలను అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ శనివారం ప్రకటనలో తెలిపారు. సొంత ఇంటి కలను నిజం చేసే విధంగా గృహ నిర్మాణానికి రూ 6,350 కోట్లు కేటాయించడం శుభ పరిణామం అన్నారు. విద్య, వైద్య రంగాలకు సముచితంగా కేటాయింపులు జరిగాయన్నారు

ఏబీవీపీ కొవ్వొత్తుల ర్యాలీ

దేవీచౌక్: జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామాలో 2019 ఫిబ్రవరి 14న జరిగిన దాడిలో అమరులైన వీర జవాన్లకు నివాళిగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) నగర శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నూజిళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ప్రజలు సురక్షితంగా, ప్రశాంతంగా జీవించడానికి సరిహద్దుల్లోని వీర జవాన్ల త్యాగమే కారణమన్నారు. ప్రతి ఒక్కరూ దేశంకోసం ఆలోచిస్తూ పనిచేయాలని పిలుపునిచ్చారు.

అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

పవర్ లిఫ్టింగ్ పోటీలు

బొమ్మూరు, న్యూస్‌టుడే: పవర్ లిఫ్టింగ్ పోటీల్లో యువత సత్తా చాటాలని తెదేపా వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్ పేర్కొన్నారు. ఆల్కాట్‌గార్డెన్స్‌లో 13వ ఏపీ ఓపెన్ సీనియర్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు. భవిష్యత్తులో మరిన్ని పోటీలు నిర్వహించాలని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి డి.వి.వి. సత్యనారాయణ సూచించారు. నాయకులు మత్సేటి ప్రసాద్, శీలం గోవింద్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఉమా మార్కండేయేశ్వర స్వామివారి దేవస్థానం

రాజమహేంద్రవరం, దేవదాయ-ధర్మదాయశాఖ, తూ॥గో॥జిల్లా

శ్రీ మార్కండేయుడు ప్రతిష్ఠించిన శివలింగం | స్వయంభు శ్రీ పార్వతీ దేవి

ది. 14-02-2026 శనివారం నుండి
ది.18-02-2026 బుధవారం వరకు
కళ్యాణ సుముహూర్తం: ది.15-02-2026 ఆదివారం రాత్రి గం॥ 8.20 ని॥లకు
రథోత్సవం: ది.16-02-2026 సోమవారం సాయంత్రం గం॥ 4.20 ని॥లకు
ఊంజల సేవ ది.17-02-2026 మంగళవారం రాత్రి గం॥ 7.45 లకు
శ్రీ స్వామివారి పుష్పోత్సవం: ది. 18-02-2026 బుధవారం రాత్రి గం॥ 7.40 ని॥లకు

చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు - కార్యనిర్వహణాధికారి

కళాశాలలోనే గుర్తింపు కార్డుల తయారీ

దేవీచౌక్: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి గుర్తింపు కార్డులను యాజమాన్యం కళాశాలలోనే తయారు చేయించి ఉచితంగా అందిస్తోంది. కంప్యూటర్, గ్రంథాలయ సిబ్బంది ఆర్ఎఫ్ఐడీ సాంకేతికతతో రూపొందించిన గుర్తింపు కార్డులను అందిస్తున్నారు. ఇక్కడ డిగ్రీ విద్యార్థులు 2200, పీజీ విద్యార్థులు 500 మంది కొత్తగా ప్రవేశాలు పొందిన వారు ఉన్నారు. వీరితో పాటు సిబ్బంది సుమారు మరో 300 మంది వరకు ఉంటారు. మొత్తం 3 వేల మందికి మొదటి ఏడాది అడ్మిషన్ల పూర్తయిన వెంటనే గుర్తింపు కార్డుల తయారీ ప్రారంభించారు. గతంలో కార్డుల తయారీ పనులు బయట సంస్థలకు అప్పగించేవారు. వారు ఒక్కో కార్డుకు విద్యార్థుల నుంచి రూ.150 నుంచి రూ.200 వరకు వసూలు చేసేవారు. గత ఏడాది నుంచి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా కళాశాల గ్రంథాలయంలోనే వీటిని తయారు చేసి ఉచితంగా అందిస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్కే వెల్లడించారు. ఈ కార్డు డిగ్రీ పూర్తయ్యే వరకు మూడేళ్లపాటు చెల్లుబాటులో ఉంటుందని తెలిపారు.

తయారు చేస్తున్న సిబ్బంది

మహాశివరాత్రి శుభాకాంక్షలు

శ్రీ కళ్యాణీదేవి సమేత శ్రీ సోమలింగేశ్వరస్వామి ఆలయం (క్వారీ ఆలయం)

మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవం మరియు అన్నప్రసాద వితరణ

- ది. 15-02-2026 ఉ॥ 4 గం.ల నుండి అభిషేకాలు, రుద్రాభిషేకములు, దర్శనములు
- ఉదయం 10 గం.ల నుండి స్వామివారికి, అమ్మవారికి కళ్యాణ మహోత్సవం
- రాత్రి 7 గం.లకు మహా దీప హారతి, రాత్రి 9 గం.ల నుండి లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

అన్నప్రసాద వితరణ: ది.17-02-2026 మంగళవారం ఉ॥ 11 గం.లకు

శ్రీ మేడపాటి వీర్రాఘవరెడ్డి, శ్రీ మేడపాటి సూర్యనారాయణరెడ్డి, శ్రీ మేడపాటి శ్రీనివాసరెడ్డి, శ్రీ మేడపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, శ్రీ మేడపాటి చంద్రారెడ్డి — ఆలయ గౌరవ ధర్మకర్తలు

ఆలయ కార్యనిర్వాహక ధర్మకర్త: 98666 57206

పగటి వేళా విద్యుత్తు వెలుగులు

నగరంలోని పలు ముఖ్య కూడళ్లు రాత్రి వేళల్లో వీధి దీపాల వెలుగు అందకారంలో కొట్టుమిట్టాడుతుంటే. మరి కొన్ని చోట్ల పగటి వేళల్లోను వెలుగులు విరజిమ్ముతున్నాయి. ప్రధాన రహదారిలో సైతం పలు చోట్ల ఇదే పరిస్థితి. సరస్వతీ ఘాట్ వద్ద శనివారం మధ్యాహ్నం ఇదే పరిస్థితి కనిపించింది. నిర్వహణ కొరవడడం వల్లే ఈ పరిస్థితి ఎదురవుతోందని నగర వాసులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి పగటి వేళలో వీధి దీపాలు వెలగకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

మురుగు ఇలా.. రాకపోకలు ఎలా..?

నగరంలోని పలు ప్రాంతాల్లోని డ్రెయిన్లలో పూడిక పేరిపోయి, వ్యర్థాలు చేరడంతో మురుగు పారక పొంగి రోడ్లపైకి చేరుతోంది. దీనివల్ల ఆయా రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మల్లయ్యపేట రోడ్డులోను ఇదే పరిస్థితి నెలకొంది. రాకపోకలకు ఇబ్బందులు ఎదురవడంతో పాటు దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

గట్టు దిగేచోట.. జర భద్రం

నగరంలోని ధవళేశ్వరం గట్టు మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. ట్రాఫిక్ ఇక్కట్లు తప్పించుకునేందుకు నగరవాసులు ఇటుగా రాకపోకలు సాగిస్తుంటారు. గట్టు నుంచి ప్రధాన రహదారిలోకి ప్రవేశించేందుకు ఐదు మార్గాలు ఉండగా, వాటిలో ఒకటి ఐఎల్‌టీడీ వద్ద ఉంది. ఈ మార్గం నుంచి గట్టు దిగే చోట రక్షణ గోడ లేక ప్రమాదకరంగా ఉంది. పరిసరాల్లో నివాస గృహాలు ఉండడంతో వాహనాలు పట్టుతప్పితే ప్రమాదాలకు ఆస్కారం కలుగుతుంది. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

దేవాదాయ ధర్మాదాయ శాఖ

శ్రీ ఉమాకోటిలింగేశ్వర స్వామి మరియు శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం

కోటిలింగాలపేట, రాజమహేంద్రవరం, తూ॥గో॥ జిల్లా

కళ్యాణ మహోత్సవం ది.12-02-2026 గురువారం రాత్రి 8.45 ని॥లకు | మహాశివరాత్రి ది.15-02-2026 ఆదివారం | ప్రభోత్సవం ది.15-02-2026 రాత్రి 2.10 ని॥ నుండి | తెప్పోత్సవం ది.16-02-2026 రాత్రి 7.15 ని॥ నుండి

చైర్మన్: కాయ్యాల రమణ

ధర్మకర్తలు: పిల్లి ప్రసాద్, తాటి మోహన్, రామ్ చరణ్, గుబ్బల గంగాభవాని, గాలుగూరి వెంకట రత్నారెడ్డి, సమ్మంగి లక్ష్మీదుర్గ, నిమిషకవి వెంకటేశ్వరరావు, అలజంగి దేవుడు, మద్దుకూరి అనూరాధ, జాన్నాడ సత్యవేణి, ముంగండ త్రివేణి, కొడమంచిలి నాగేశ్వరరావు, ఎక్స్ అఫిషియో మెంబర్, అర్చక

ఇట్లు: శ్రీ స్వామివారి సేవలో...
ఆర్ లక్ష్మీబాయి, కార్యనిర్వహణాధికారి, ఆలయ అర్చకులు మరియు సిబ్బంది

కోటిలింగాల రేవులో జల్లు స్నానం ఏర్పాట్లు

టి.టి.డి ఘాట్‌లో మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ఏర్పాట్లు

విద్యుత్తు వెలుగుల్లో శివాలయం

శివరాత్రి పర్వదినానికి నగరం ముస్తాబు

ఏవీఏ రోడ్డు : రాజమహేంద్రవరం నగరం మహాశివరాత్రి పర్వదినం కోసం ముస్తాబైంది. ప్రధాన ఆలయాల వద్ద వివిధ ఆకృతులతో దీపపుకాంతులు ఏర్పాటు చేస్తున్నారు. పలు రేవులు శనివారం రాత్రి నుంచే భక్తులతో కిటకిటలాడాయి. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఘాట్లలో భక్తుల సౌకర్యార్థం పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టారు.

వేకువజామున నదీ స్నానం చేసేందుకు వచ్చిన భక్తులు

మహాశివరాత్రి శుభాకాంక్షలు

రాజమండ్రి క్వారీపై వేంచేసియున్న శ్రీ కళ్యాణి సమేత సోమలింగేశ్వర స్వామి వారిని దర్శించుటకు విచ్చేస్తున్న భక్తులకు శుభాకాంక్షలతో...

చెరుకూరి వెంకట కృష్ణాజీ
రైల్వే & క్వారీ కాంట్రాక్టర్, రాజమండ్రి

JYOTHI HERBALS కంబాలచెరువు రాజమండ్రి
ప్రొ: మేడపాటి సూర్యనారాయణరెడ్డి సెల్: 99495 99954

శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ వర్క్స్ ఆటోనగర్, రాజమండ్రి
వెంకటేష్, జగదీష్ 99089 13395, 98482 21651

P.ఆనందరెడ్డి (అంబు) శ్రీ లక్ష్మీ శ్రీనివాస & కో రాజమండ్రి, 94412 36666

మెహర్ స్టోన్ క్రషర్ ప్రొ: కొప్పాక సాయి గౌరీపట్నం, 89850 95555

సానబోయిన సత్యనారాయణ (బాలయ్య)
అజంతా రెస్టారెంట్ & బార్, క్వారీ మార్కెట్, రాజమండ్రి

శ్రీ సత్యనారాయణ బిల్డింగ్ మెటీరియల్స్ ప్రొ: N.రామారావు సెల్: 93979 10080

S.V.V.సత్యనారాయణరెడ్డి S/o వీరెడ్డి, గ్రానైట్, మెటల్ సప్లై రాజమండ్రి, సెల్: 94408 33699

శ్రీ భాను మెటల్ సప్లై ప్రొ: నక్కెళ్ళ బాబూరావు YSRCP నాయకులు, రాజమండ్రి

కర్రి నాగిరెడ్డి ఏజెంట్: LIC హెల్త్ ఇన్సూరెన్స్, టర్మ్ ఇన్సూరెన్స్, వెహికల్ ఇన్సూరెన్స్, మ్యూచువల్ ఫండ్ & పోస్టల్, రాజమండ్రి, సెల్: 94401 79747

ఉత్సవాలకు అంకురార్పణ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం గోదావరి గట్టున ఇన్నీస్‌పేట రోటరీ కైలాసభూమి చెంతనున్న మహాకాళేశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. శనివారం తెల్లవారుజామున స్వామివారికి నిత్య భస్మాభిషేకం జరిపించారు. ఆలయ వ్యవస్థాపకులు పట్టపగలు వెంకటరావు పర్యవేక్షణలో ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, అంకురార్పణ, గోపూజ, ఉత్సవమూర్తులకు మంగళ స్నానం, పందిరిరాట ముహూర్తం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆదివారం శివరాత్రి పర్వదినం సందర్భంగా తెల్లవారుజామున 2 నుంచి 4 గంటల వరకు స్వామివారికి ప్రథమాభిషేకం, 4.30 నుంచి 5గంటల వరకు భస్మాభిషేకం, ఉదయం 6 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రుద్రాభిషేకం, మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 10 గంటల వరకు సర్వ దర్శనాలు ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

పందిరిరాట ముహూర్తం చేస్తున్న కల్యాణ దంపతులు

భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

టి.నగర్, ఏవీఏ రోడ్డు: శివరాత్రి నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురవకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఆయన శనివారం సాయంత్రం మార్కండేయ స్వామి, పుష్కర, కోటిలింగాల ఘాట్‌లను పరిశీలించారు. ప్రతి ఘాట్ వద్ద వైద్య సేవలు, సమాచార కేంద్రాలు, తాగునీరు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏ భక్తుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఎక్కడికక్కడ తగిన సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. తోపులాట లేకుండా పోలీసులు నిరంతరం నిఘా ఉంటుందన్నారు. యాత్రికుల కోసం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన ప్రసాదం వితరణ చేసే స్వచ్ఛంద సంస్థలు ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

పుష్కరాల రేవులో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

సైనికుల త్యాగాలను గుర్తించుకోవాలి

రాజానగరం: పుల్వామా దాడి జరిగి ఏడేళ్లైన సందర్భంగా శనివారం బ్లాక్ డే నిర్వహించారు. అఖిల భారత విద్యార్థి పరిషత్ రాజానగరం శాఖ ఆధ్వర్యంలో రాజానగరంలో ర్యాలీ నిర్వహించారు. అశువులు బాసిన సైనికులకు నివాళి అర్పించారు. పోలీస్‌స్టేషన్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులు ప్రదర్శన చేపట్టారు. సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రజలంతా దేశంపై ప్రేమను పెంచుకోవాలని, సైనికుల త్యాగాలను మరి చిపోకూడదన్నారు. ఏబీవీపీ ఎస్‌ఐ రాజానగరం భాగ్ సమ్మయ సురేష్ మాట్లాడుతూ బ్లాక్ డే గురించి వివరించారు. చాట్ల పుల్లజగదీష్, భాగ్ కన్వీనర్ మనోజ్ పాల్గొన్నారు.

ఇది ప్రగతిశీల బడ్జెట్: ఎమ్మెల్యే గోరంట్ల

కడియం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ హయాంలో ఇది ప్రగతిశీల బడ్జెట్ అని గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ప్రశంసించారు. రాష్ట్ర బడ్జెట్‌పై శనివారం ఆయన మాట్లాడుతూ 2026-27 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజామోదం పొందుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా వివిధ రంగాలకు కేటాయింపులు జరిగాయన్నారు. నీటి పారుదల, వ్యవసాయ, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలను ప్రోత్సహించేలా ఉందన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. యువతకు ఉపాధి కల్పనకు దోహదపడుతుందన్నారు.

మనసంతా ముక్కంటే..

మహాశివరాత్రికి ముస్తాబైన ఆలయాలు

ధవళేశ్వరం అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో పూలతో అలంకరణ

బొమ్మూరు, కడియం, కొంతమూరు, మోరంపూడి, ధవళేశ్వరం, కోరుకొండ: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం నియోజకవర్గాల్లోని శివాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ధవళేశ్వరంలోని బాలాత్రిపుర సుందరీ సమేత అగస్త్యేశ్వర స్వామి ఆలయం, వీరభద్రపురంలోని కపిలేశ్వర, బొమ్మూరు చంద్రమౌళేశ్వర ఆలయం, కడియం, బొమ్మూరు, హుకుంపేట, మోరంపూడి, కొంతమూరు, రాజానగరం, కోరుకొండలోని శివాలయాలను వివిధ రకాల పూలు, విద్యుద్దీపాలతో అలంకరించారు. భారీ సెట్టింగులు వేశారు. క్యూలైన్లు, తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు అధికారులు చెప్పారు. గోదావరి మాతేల వద్ద పుణ్యస్నానాలకు సౌకర్యం కల్పించారు. ● బొమ్మూరు గోర చంద్రమౌళేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. తెల్లవారు జాము నుంచి పంచామృతాలతో అభిషేకం జరుగుతుందన్నారు. లింగోద్భవ కాలంలో విశేష అర్చనలు జరుగుతాయని అర్చకుడు మల్లికేశ్వర తెలిపారు. ● గ్రామీణంలో మాతేల వద్ద భక్తుల రక్షణకు జల్లుల ఏర్పాటు చేశామని ఎంపీడీవో ఆర్కేపాటి ధవళేశ్వరం శ్రీనివాసరావు తెలిపారు. ధవళేశ్వరంలో 3, కాతేరు, వెంకటనగరంలో 2 మాతేలను తనిఖీ పరిశీలించారు. మాతేల వద్ద ఉచిత వైద్య శిబిరాలు, భక్తుల రద్దీ దృష్ట్యా బారికేడ్లు, విద్యుద్దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ● గోదావరిలో స్నానాలు చేసే సమయంలో పిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

కడియపులంకలో భారీ సెట్టింగ్

బొమ్మూరు శివాలయంలో చంద్రమౌళేశ్వరుడు

రామపాదాల రేవులో జల్లుస్నానం

ధవళేశ్వరం(కడియం), న్యూస్‌టుడే: మహాశివరాత్రిని పురస్కరించుకుని రేవుల వద్ద నెలకొన్న అరకొర సదుపాయాలపై భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఇబ్బందులపై 'ఈనాడు'లో శుక్రవారం 'రేవుల్లో బురద.. పుణ్యస్నానమెలా' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై అధికారులు స్పందించారు. ధవళేశ్వరం రామపాదాల రేవు వద్ద పేరుకుపోయిన బురదను తొలగించి శుభ్రం చేసి ప్రత్యామ్నాయ చర్యలుగా జల్లు స్నానానికి ఏర్పాట్లు చేశారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను సిద్ధం చేశారు. రేవు వద్ద బారికేడ్లతో రక్షణ చర్యలు తీసుకున్నారు.

తాళం తీశారు.. సౌకర్యం కల్పించారు..

ఈనాడు స్పందన

కడియం: శివరాత్రికి భక్తులు గోదావరిలో స్నానాలు చేసి, ఆలయాల్లో పూజలు చేస్తారు. కడియం బ్రాహ్మణరేవులో మహిళలు దుస్తులు మార్చుకునే గదికి తాళం వేయడంతో స్థానికులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది. దీనిపై 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. తాళం తీసి, దుస్తులు మార్చుకునేందుకు ఏర్పాట్లు చేశారు.

అగస్త్యేశ్వర స్వామి కల్యాణం

కడియం: దుళ్లలో కొలువైన శ్రీబాలాత్రిపుర సుందరి సమేత శ్రీఅగస్త్యేశ్వర స్వామి ఆలయంలో స్వామికి శనివారం ఉదయం ప్రాతఃపాసన, సాయంత్రం సాయంపాసన నిర్వహించారు. శుక్రవారం రాత్రి జరిగిన స్వామివారి కల్యాణం భక్తులకు కనువిందు చేసింది. ● కడియపులంకలో కొలువైన అభయాంజనేయ స్వామి ఆలయ 75వ వార్షిక మహోత్సవాలు అంబరాన్నంటాయి. స్వామి జాతరలో మేళతాళాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కనువిందు చేశాయి. రాత్రి ఆలయ ఆవరణలో జరిగిన బాణాసంచా కాల్పులు భక్తులను ఆకట్టుకుంది. ఆలయ ఛైర్మన్ పల్ల సుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు.

తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

గోకవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా ముగిసింది. ఎంపీపీ సుంకర శ్రీవల్లి అధ్యక్షతన మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం, సభ్యులు ఆలస్యంగా రావడంతో 3.30 గంటలకు ప్రారంభించారు. కేవలం ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి సమావేశాన్ని ముగించేశారు. ● విద్యుత్ క్లినిక్‌లను సక్రమంగా ఎందుకు నిర్వహించట్లేదని కొత్తపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి తిరిగీసు సభ్యులు ప్రశ్నించారు. దీనిపై ఆయన స్పందిస్తూ విద్యుత్తు సౌకర్యం లేక క్లినిక్ అందుబాటులోకి రాలేదన్నారు. ఎన్ని కేంద్రాలకు విద్యుత్తు లేదో చెప్పే సమస్య పరిష్కరిస్తామని ఎంపీడీవో గోవింద్ అన్నారు. ● గృహ నిర్మాణాలకు సంబంధించిన రూపాయి జమ చేసిన వారికి నేటికీ మిగిలిన సొమ్ములు జమ కాలేదని అచ్యుతాపురం సర్పంచి బత్తుల రామకృష్ణ ప్రశ్నించారు. గత ప్రభుత్వ పొరపాటుతోనే లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ భరత్‌బాబు అనడంతో వాగ్వాదం జరిగింది. విద్య, వ్యవసాయ, గృహ నిర్మాణ, విద్యుత్తు, పశుసంవర్ధకశాఖలకు సంబంధించిన అధికారులతో సమీక్షించారు. జడ్పీటీసీ సభ్యురాలు దాసరి శ్రీరంగ, ఎంపీడీవో గోవింద్, వైస్ ఎంపీపీలు మైనర్‌బాబు, గోకాడ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ముగుస్తున్న సమయం.. నమోదుతోనే ప్రయోజనం

రాజానగరం(సీతానగరం), న్యూస్‌టుడే: ప్రభుత్వ వ్యవసాయ పథకాలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం రైతు వివరాల (ఫార్మర్ రిజిస్ట్రీ) నమోదు ప్రక్రియ చేపడుతోంది. ఇందులో భాగంగా అసైన్డ్ పొలాలు మినహా సాగుభూమి ఉన్న అన్నదాతలకు 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తున్నారు. పీఎం కిసాన్‌తో పాటు భవిష్యత్తులో వివిధ వ్యవసాయ పథకాల అమలుకు ఇది తప్పనిసరి కానుంది. రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం నియోజకవర్గాల్లోని మండలాల్లో ప్రక్రియ సాధారణంగా జరుగుతోంది. ఇంకా 15 రోజులు మాత్రమే గడువు ఉండగా దాదాపు 6వేల మందికి పైగా కర్షకులు ఇంకా నమోదు కావాల్సి ఉంది.

మండలం	లక్ష్యం	నమోదు	జరగాల్సినవి
రాజానగరం	8,605	6,440	2,165
కోరుకొండ	8,165	6,404	1,447
సీతానగరం	6,283	4,987	1,296
రా.గ్రామీణం	1,471	1,172	299

రాజానగరంలో నమోదు చేస్తున్న ఏవో కల్యాణ్ సూర్యకుమార్

ఇవీ ఉపయోగాలు..

పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సాయం, రాయితీపై ఎరువులు, పంటల బీమా, పురుగుల మందులు, విత్తనాలు, వ్యవసాయ యంత్ర పరికరాలతో పాటు అవసరమైన పంట రుణాలు పొందడానికి ఈ సంఖ్య తప్పనిసరి. అతివృష్టి, అనావృష్టి సమయంలో పంటలు దెబ్బతింటే పరిహారం పొందాలన్నా అవసరమే. ఈనెల 28లోగా నమోదు పూర్తి చేసుకోవాలి.

ఫార్మర్ రిజిస్ట్రీ ఇలా..

రైతుసేవా కేంద్రాలు, మండల వ్యవసాయ కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నారు. ఆధార్ కార్డ్ నంబరు, పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ అనుసంధాన చరవాణి సంఖ్య తీసుకుని ఆయా కార్యాలయాలకు వెళ్తే నమోదు చేస్తారు. అనంతరం రైతులకు 11 అంకెల గుర్తింపు సంఖ్య వస్తుంది.

ప్రతిఒక్కరూ తప్పక చేసుకోవాలి..

ప్రభుత్వ పథకాలు వర్తించేందుకు అన్నదాతలు అందరూ త్వరగా నమోదు చేసుకోవాలి. భవిష్యత్తులో దీనినే ప్రామాణికంగా తీసుకుని పథకాలు అమలు చేస్తారు. సకాలంలో నమోదు చేసుకుంటే పీఎం కిసాన్ నిధులు పొందుతారు. నమోదు కానివారు నష్టపోయే ప్రమాదం ఉంది.

- ఎ.కల్యాణ్ సూర్యకుమార్, ఏవో, రాజానగరం

ఈ ప్రయాణం.. ప్రమాదం

నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణించడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా కొంతమంది తీరు మారట్లేదు. కొంతమంది ఆటో చోదకులు 10 నుంచి 12 మందిని వాహనంలో ఎక్కించుకుని ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో ప్రయాణికులు సైతం ఎక్కుతున్నారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, మోరంపూడి

ఘనంగా ఉరుసు ఉత్సవం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం గీతా అప్సరా థియేటర్ పక్కన ఉన్న హజరత్ వలి జల్ జలీష బాబా వారి ఉరుసు మహోత్సవం శనివారం ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ జలీల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హఫీజ్ సయ్యద్ అన్సారీ దర్గాలో ప్రార్థనలు చేశారు.

సర్పంచులకు సన్మానం



గోకవరం, న్యూస్‌టుడే: త్వరలో పదవీకాలం ముగియనుండడంతో సర్పంచులను సన్మానించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి సర్పంచులు హాజరయ్యారు. వారు పాల్గొనే చివర సమావేశం కావడంతో ఎంపీపీ సుంకర శ్రీవల్లి ఆధ్వర్యంలో సత్కరించారు. సర్పంచులు బద్దిరెడ్డి సత్యనారాయణమ్మ, రౌతు ఆదిలక్ష్మి, ఇడుదల లక్ష్మీ, అడపా వెంకట్రావు, కమ్మిల అచ్చిబాబు, బత్తుల వెంకటరామకృష్ణ, దాసరి సింగారమ్మ, కంచుమర్తి కాటమస్వామి, దొడ్డి వెంకటలక్ష్మి, శరకణం రామలక్ష్మి, దారా రామకృష్ణ, బాదంపూడి హర్షితలు పాల్గొన్నారు. వీరబాబు, జడ్పీటీసీ సభ్యురాలు దాసరి శ్రీరంగ, వైస్ ఎంపీపీలు మడికి మైనర్‌బాబు, గోకాడ చిట్టిబాబు, ఎంపీడీవో గోవింద్, ఎంపీటీసీ అడపా సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీలు

బొమ్మూరు, న్యూస్‌టుడే: పవర్ లిఫ్టింగ్ పోటీల్లో యువత సత్తా చాటాలని తెదేపా వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్ పేర్కొన్నారు. ఆల్కాట్‌గార్డెన్స్‌లో 13వ ఏపీ ఓపెన్ సీనియర్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు. భవిష్యత్తులో మరిన్ని పోటీలు నిర్వహించాలని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి డి.వి.వి.సత్యనారాయణ సూచించారు. నాయకులు మత్సేటి ప్రసాద్, శీలం గోవింద్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

బొమ్మూరు, న్యూస్‌టుడే: సత్యచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బొమ్మూరు వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రంలో 40 మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. పి.సాయి అరవింద్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం చేశారు. ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ ఇన్‌ఛార్జ్ పి.భరద్వాజ, భార్గవి దంపతులు, ట్రస్ట్ ఛైర్మన్ తమ్మా రవి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు ప్రమాద బీమా

బొమ్మూరు, న్యూస్‌టుడే: కార్యకర్తలకు వైకాపా అండగా ఉంటుందని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు పేర్కొన్నారు. బొమ్మూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి గొందేశి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ నాయకుల సమావేశం జరిగింది. వేణు మాట్లాడుతూ కార్యకర్తకు ప్రమాదం జరిగితే కుటుంబానికి రూ. 5లక్షల ప్రమాద బీమా ఇవ్వనున్నట్లు చెప్పారు. అంకితభావంతో పనిచేసేవారికి పార్టీ అండగా ఉంటుందన్నారు.

రెండు ఇసుక లారీలు స్వాధీనం

సీతానగరం(కోరుకొండ): సీతానగరం మండలం ములకల్లంకలో నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న రెండు ఇసుక లారీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా గనుల శాఖ అధికారి డి.ఫణిభూషణ్‌రెడ్డి శనివారం వివరాలు వెల్లడించారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే ఇసుక తవ్వకాలు జరపాల్సి ఉన్నా, రాత్రి 10 గంటల సమయంలో ఇసుకను లారీల్లో నింపి రవాణా చేస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైందన్నారు. అధిక లోడుతో రవాణా చేసినందుకు సంబంధిత వాహనాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా రవాణా అధికారికి సిఫార్సు చేసినట్లు చెప్పారు. రీచ్‌కు కేటాయించిన ఇసుక రవాణా పాయింట్ ఐడీని బ్లాక్ చేశామన్నారు. పట్టా భూముల యజమానులకు నోటీసులు జారీ చేసి, చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తనిఖీల్లో సర్వేయర్ పట్నాల శ్రీనివాస్ తదితర సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

పేదలకు వరంలా ముఖ్యమంత్రి సహాయనిధి

(పాతతుంగపాడులో సూర్యవతికి చెక్కు అందజేస్తున్న వెంకటలక్ష్మి

రాజానగరం, న్యూస్‌టుడే: అనారోగ్యానికి గురై, చికిత్స పొందుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని జనసేన పార్టీ నాసేన కోసం నావంతు రాష్ట్ర కమిటీ సమన్వయకర్త బత్తుల వెంకటలక్ష్మి పేర్కొన్నారు. శనివారం పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ముక్కినాడకు చెందిన మండెల్లి సత్యనారాయణకు రూ.1,50,016 విలువైన చెక్కు ఇచ్చారు. సంపత్‌నగరంలో అయితంరెడ్డి పుణ్యవతికి రూ.1,20,258, పేపకాయల రుద్రయ్యకు రూ.41,084, జి.యర్రంపాలెంలోని కోసే చక్రంకు రూ.65,976, కేతా అప్పారావుకు రూ.40,000, సంగీత హేమబాలశ్రీకి రూ.51,310, పుణ్యక్షేత్రంలో పేపకాయల సూరిబాబుకు రూ.46,365, శ్రీకృష్ణపట్నంలో దొడ్డా శ్రీనుకు రూ.85,000, జి.రాఘవకు రూ.40,000, రాధేయపాలెంలో ద్వారంపూడి నాగమునేశ్వరరావుకు రూ.3,03,582, చక్రద్వారబంధంలో బి.సత్యకుమార్‌కు రూ.8 లక్షలు, ప్రగడ అయ్యన్నకు రూ.60,166, లాలాచెరువులో చేబ్రోలు విజయలక్ష్మికి రూ.57,107, పాతతుంగపాడులో ఉల్లింగి సూర్యవతికి రూ.2,01,119 విలువైన చెక్కులు పంపిణీ చేశారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

E.P.No.70/2025 In O.S.No.107/2024

Between:

Vundavalli Vara Prasad Rama Chandra Murthy, S/o (Late) Satyanarayana, Hindu, Aged: 54 years, D.No.115-9-15, Aadhrsh Nagar, Konthamuru Village, Rajamahendra varam Rural, E.G.Dt. ...DHR

AND

Adapa Venkata Krishna Rao, S/o Adapa Subbarao, Hindu, Aged 69 years, Property, D.No.4-9, Rajavaram, Kanupuru Village, Korukonda Mandal, E.G.Dt. ...JDR

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో ది.3-3-2026 తేదీన ఉదయం గం. 10.30 ని॥ల లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసిన వారు వచ్చి పాడుకొనవచ్చును. పాట షరతులు కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వేలం కాబడు ఆస్తి వివరాలు

Item No.1: East Godavari District, Korukonda Sub-Registry, Korukonda Mandal, Kanupuru Gram panchayathi, Kanupuru Village, land in R.S.No. 355 in a total extent of Ac.5.02 Cts Northern side an extent of AC. 2.51 Cts bounded by: **East:** Land belongs to Chittimoju Veerabhadra Rao; **South:** Land previously belongs to Madineedi Savithri at Present Velicheti Pardha Saradhi; **West:** Land in R.S.No:354; **North:** Ceiling Land.

DHR Value : 15,00,000/-
JDR Value: Not Given
Amin Value: 75,30,000/-
Market Value : 30,12,000/-

Item No.2: East Godavari District, Korukonda Sub- Registry, Korukonda Mandal. Kanupuru Gram panchayathi, Kanupuru Village, land in R.S No: 354 in a total extent of Ac.10.68 Cts Northern side an extent of AC. 0.83 Cts bounded by: **East:** Land previously belongs to Madineedi Savithri & at present Varre Ramesh; **South:** Land previously belongs to Madineedi Savithri & at present Varre Ramesh; **West:** Land belongs to Atta Nageswara Rao; **North:** Land belongs to Velicheti Ramarao

DHR Value : 3,50,000/-
JDR Value: Not Given
Amin Value: 24,90,000/-
Market Value : 9,96,000/-

రాజమండ్రి, 14-02-2026. T.పాణిగ్రాహి, అడ్వకేట్ రాజమండ్రి. Cell: 99481 13870

మహాశివరాత్రి శుభాకాంక్షలు
MITSUBISHI ELECTRIC Changes for the Better
NEW
HDB & బజాజ్ 0% ఫైనాన్స్ కలదు
✦ ఇన్‌స్టలేషన్ ఫ్రీ
కార్తీక్ ఏజెన్సీస్
H.O: కంకటాలవారి వీధి, T.నగర్ B.O: కోటిపల్లి బస్టాండ్ రాజమండ్రి, ✆ 93484 81002

మహాశివరాత్రి మరియు శ్రీ ఆంజనేయస్వామివారి వార్షికోత్సవ శుభాకాంక్షలు
మహాశివరాత్రి పర్వదినం శుభ సందర్భంగా విచ్చేయుచున్న భక్తులకు స్వాగత శుభాకాంక్షలు.. స్వామివారిని దర్శించి వారి కృపకు పాత్రులుకండి..
కడియపులంకలో వేంచేసియున్న శ్రీ ఆంజనేయస్వామివారి 76వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించి మహా అన్నదానంలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరుతూ...
శ్రీ రామాంజనేయ నర్సరీ
కర్రి నాగేశ్వరరావు & సన్స్
కడియపులంక, సెల్: 99664 88419, 9966 55 79 88

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీ అపర్ణా సమేత అనంతేశ్వరస్వామి వారి దేవస్థానం, కడియపులంక (హుండీ లేని దేవస్థానం)
76 years
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా విచ్చేస్తున్న భక్తులకు స్వాగత శుభాకాంక్షలు. స్వామివారిని దర్శించి, కృపకు పాత్రులుకండి. కడియపులంకలో వేంచేసియున్న
రాత్రి 12:00 గం॥లకు లింగోద్భవ అభిషేకం (వెన్నపూసతో) జరుగును.
శ్రీ ఆంజనేయస్వామి వారి 76వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి మహా అన్నదాన మహోత్సవంలో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరుతూ...
సాంస్కృతిక కార్యక్రమాలు: కడియపులంక గ్రామంలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు విద్యార్థులతో బాలోత్సవం-3 నిర్వహించబడును.
భక్తుల సహకారముతో సుమారు 60 వేల మంది భక్తులకు మహా అన్నదానం జరుగుతుంది.
99592 75200 | 94403 18373 | 94926 66767
PALLA VENKANNA NURSERY
P.V.V. SATYANARAYANA MURTHY & SONS
Opp: Dosalamma Temple Veeravaram Road, Kadiyam, E.G.Dist, (A.P) India
email: pallavenkannanursery@yahoo.com
PALLA VENKANNA HORTI FARM
Pro: Palla Subrahmanyam
Kadiyapulanka, Cell: 94403 18371, 99089 11115
SSNG SPREAD GREEN www.ssng.net
శ్రీ సత్యనారాయణ నర్సరీ గార్డెన్స్
పల్ల గణపతి
కడియపులంక, Cell: 94403 18376

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీ అపర్ణా సమేత అనంతేశ్వర స్వామివారి దేవస్థానం, కడియపులంక
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా విచ్చేస్తున్న మా ఖాతాదారులకు, మిత్రులకు, భక్తులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీఆంజనేయ స్వామివారి 76 వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి మహా అన్నదాన మహోత్సవంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరుతూ..
పుల్లా సత్తిబాబు & సన్స్
శ్రీ సత్యదేవ ఫ్లవర్ మర్చంట్స్
శ్రీవెంకట సత్యదేవ నర్సరీ
కడియపులంక, సెల్: 99089 88329
99591 11155, 98666 84889

మహా శివరాత్రి శుభాకాంక్షలు
మహా శివరాత్రి పర్వదినం శుభసందర్భంగా విచ్చేయుచున్న భక్తులకు స్వాగత శుభాకాంక్షలు.. స్వామి వారిని దర్శించి వారి కృపకు పాత్రులుకండి!
కడియపులంకలో వేంచేసియున్న శ్రీ ఆంజనేయస్వామివారి 76వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరుతూ..
శ్రీ సత్యహనుమాన్ లారీ ట్రాన్స్‌పోర్ట్
ప్రొ॥ పరిమి సురేంద్రబాబు
కడియపులంక. సెల్: 99492 69871, 94403 83871

మహాశివరాత్రి మరియు శ్రీ ఆంజనేయస్వామి వారి వార్షికోత్సవ శుభాకాంక్షలు
భక్తులందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు. మరియు శ్రీ ఆంజనేయ స్వామివారి 76వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి ప్రసాదం స్వీకరించి, స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరుతూ..
శ్రీ విశ్వేశ్వర హైటెక్ నర్సరీ
రైతు: నక్కా రామమూర్తి & సన్స్
కడియపులంక, Cell: 94403 40141, 93476 78789
వ్యవస్థాపకులు

మహాశివరాత్రి మరియు శ్రీ ఆంజనేయస్వామి వారి వార్షికోత్సవ శుభాకాంక్షలు
మహాశివరాత్రి పర్వదినం శుభ సందర్భంగా విచ్చేయుచున్న భక్తులకు స్వాగత శుభాకాంక్షలు... స్వామివారిని దర్శించి వారి కృపకు పాత్రులు కండి..
కడియపులంకలో వేంచేసియున్న శ్రీ అంజనేయస్వామివారి 76వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించి మహా అన్నదానంలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరుతూ...
సత్తి వెంకటగిరి
TDP గ్రామ కమిటీ అధ్యక్షులు, కడియపులంక, సెల్: 99892 76622

మహాశివరాత్రి శుభాకాంక్షలు
మహాశివరాత్రి సందర్భంగా పట్టిసీమ తీర్థమహోత్సవానికి, ఉమాశంకరులను దర్శించుకోవడానికి విచ్చేయుచున్న భక్తులందరికీ ఇవే నా హృదయపూర్వక స్వాగత శుభాకాంక్షలు.
మద్దిపోటి శివకుమార్
PACS మాజీ అధ్యక్షులు, వంగలపూడి సీతానగరం మండలం,
సెల్: 99851 85729

(c) eenadu

మండపేట

•మండపేట • అనపర్తి

ఆశయాలు నెరవేర్చేలా బడ్జెట్: ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి గ్రామీణం: రాష్ట్ర ప్రజల ఆశయాలు నెరవేర్చేలా, రాష్ట్రానికి, రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచిలా బడ్జెట్ రూపొందించారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. అనపర్తి మండలం రామవరంలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. 2014-19 మధ్యకాలంలో 13.5 వృద్ధి రేటు చూపిస్తే 2019-24 మధ్య వైకాపా హయాంలో 13.3 శాతానికి పడిపోయిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047కు బాటలువేస్తూ ఆర్థిక విధ్వంసం ఎదుర్కొంటున్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టడం కోసం పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని పేర్కొన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి పెద్దపీట వేయడంతో పాటు సూపర్ సిక్స్ కార్యక్రమాల అమలుకు, విశాఖపట్నం, రాయలసీమ కోసం పెద్దఎత్తున నిధులు కేటాయించారన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా జనరంజకంగా బడ్జెట్ ఉందన్నారు.

రాష్ట్ర వాలీబాల్ జట్టుకు రాయవరం విద్యార్థి ఎంపిక

రాయవరం, న్యూస్‌టుడే: పశ్చిమ బెంగాల్‌లో నిర్వహించే జాతీయ వాలీబాల్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు రాయవరం శ్రీరామయ్య జడ్పీ పాఠశాల విద్యార్థి పోలిశెట్టి భార్గవ్ ఎంపికయ్యాడు. శనివారం హెచ్‌ఎం వి.శాంతి సునీత మాట్లాడుతూ ఈనెల 13న అనకాపల్లిలో జరిగిన 46వ సబ్ జూనియర్ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ క్రీడాకారుల ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి పదో తరగతి విద్యార్థి ఎంపికయ్యాడన్నారు. ఈనెల 24 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు హుబ్లీలో జరిగే పోటీల్లో పాల్గొంటాడని పేర్కొన్నారు.

పోలిశెట్టి భార్గవ్

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు ద్రాక్షారామ : 80085 74192 ద్వారపూడి : 91543 96553

వ్యర్థాలు తొలగించారు..

సమస్య: మండపేట మండలం ద్వారపూడి గ్రామం కచేరిచావిడి వీధిలో రహదారి పక్కన వ్యర్థాలు పోస్తున్నారు. శునకాలు, పశువులు వీటిని చిందరవందరగా చేస్తున్నాయి.
– స్థానికుడు, ద్వారపూడి

పరిష్కారం: వ్యర్థాల సమస్యను పంచాయతీ కార్యదర్శి ఆకుల రమణకు తెలియజేయగా స్పందించారు. వెంటనే సిబ్బందిని పంపించి వ్యర్థాలు తొలగించే పనులు చేయించారు.
– న్యూస్‌టుడే, ద్వారపూడి

శ్రీవారికి నక్షత్ర హారతి

రాజమహేంద్రవరం సాంస్కృతికం : స్థానిక నల్లమందు సందులోని వేంకటేశ్వరుని ఆలయంలో శనివారం తెల్లవారుజాము నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, విశేష పూజలు జరిగాయి. పుష్పాలు, తులసి మాలలతో అలంకరించి నక్షత్ర హారతి సమర్పించారు. భక్తులు దర్శించుకున్నారు.

శివాలయాల వద్ద పటిష్ఠ బందోబస్తు

రాయవరం, ద్వారపూడి, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గంలోని శైవక్షేత్రాల్లో భక్తుల దర్శనాలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మండపేట గ్రామీణ సీఐ పి.దొరరాజు తెలిపారు. శనివారం రాయవరం మండలం వి.సావరం, చెల్లూరు, పసలపూడి, సోమేశ్వరం, వెంటూరు, మండపేట మండలం ఏడిద, ద్వారపూడి, కేశవరం, కపిలేశ్వరపురం మండలం తాతపూడి, పడమరఖండ్రిక, కొరుమిల్లి, కపిలేశ్వరపురంలోలోని శివాలయాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. రాయవరం, అంగర, మండపేట గ్రామీణ ఎస్సైలు సురేష్‌బాబు, హరీష్, కిషోర్, పంచాయతీ, రెవెన్యూ, దేవాదాయ శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బందితో ఆలయాల వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటున్నామన్నారు. చోరీలు, వేధింపుల నిరోధానికి మఫ్టీలో సిబ్బంది విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు.

శివయ్య దర్శనానికి వేళాయె..!

రాయవరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివయ్యను దర్శించేందుకు తరలివచ్చే భక్తులకు ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలు ప్రాంతాల్లో శైవక్షేత్రాలు దివ్యాంగసుందరంగా ముస్తాబయ్యాయి. ఆదివారం వేకువజాము 4 గంటల నుంచి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు ప్రారంభం కానున్నాయి. మండలంలోని అష్టసోమేశ్వరాలైన సోమేశ్వరం, వెంటూరు ఆలయాలు, చెల్లూరులోని అగస్త్యేశ్వరస్వామి, నదురుబాద, వెదురుపాక, రాయవరం, లొల్ల, మాచవరం, పసలపూడి, కూర్మాపురాల్లో శివాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. లింగోద్భవకాలంలో ప్రత్యేక పూజలు, కల్యాణాలతో శివ నామస్మరణలతో మార్మోగనున్నాయి.

మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

మండపేట గ్రామీణం: మండపేట మండలంలోని తాపేశ్వరం, ఏడిద సంగమేశ్వరం, అర్తమూరు శివాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లుచేశారు. రూరల్ సీఐ పి.దొరరాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ద్వారపూడి అయ్యప్పస్వామి ఆలయం ఎదురుగా స్నానాలరేవులో పుణ్యస్నానాలు చేయడానికి వీలుగా శనివారం వసతులు కల్పించారు. డిప్యూటీ ఎంపీడీవో దాసరి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఆకుల రమణ పర్యవేక్షించారు.

త్రయంబకేశ్వరస్వామి కల్యాణం

కపిలేశ్వరపురం: కపిలేశ్వరపురం మండలం పడమరఖండ్రికలో పురాతన ఉయ్యాల జంపాల క్షేత్రంలో కొలువైన త్రయంబకేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కొమ్మాళ్లపల్లి సత్యసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పుణ్యాహవాచనం, పంచగవ్యం, అంకురారోపణం, పాణి గ్రహణం, ఊయల ఉత్సవం తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపించారు. సాయంత్రం మేళతాళాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో స్వామివారి గ్రామోత్సవం వైభవంగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిక్కవోలులో..

బిక్కవోలు: మహాశివరాత్రి ఉత్సవానికి కొంకుదురు బుడతలమామిడిలోని బాలాత్రిపుర సుందరి సమేత త్రిముఖ లింగేశ్వరస్వామి దేవాలయంలో ఉదయం 4 గంటల నుంచే దర్శనాలు ప్రారంభం కానున్నాయి. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా పూలు, విద్యుత్తు వెలుగులతో అలంకరించారు. తుల్యభాగ ఉత్తరంగా ప్రవహించి, అంతర్వాహినిగా గోదావరి కాలువలో కలిసి తూర్పు ముఖంగా ప్రవహిస్తుందని భావించే భక్తులు శివరాత్రి స్నానాలకు అధిక సంఖ్యలో తరలివస్తారు.

కేదారేశ్వరుడు..

ఏడాదికి ఒకసారే తెరిచే బిక్కవోలులోని కేదారేశ్వరస్వామి దేవాలయం వద్ద ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఆలయాన్ని రోజూ తెరవరు. ఏడాదికి ఒక్కసారే అదీ మహాశివరాత్రి రోజునే తెరిచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఈ నేపథ్యంలో భక్తులు భారీగా తరలివస్తారు. బిక్కవోలు-ఊలపల్లి రోడ్డు భక్తులతో రద్దీగా మారనుంది.

సోమేశ్వరంలో విద్యుద్దీపాలతో స్వాగతద్వారాలు

అగస్త్యేశ్వరస్వామి ఆలయం

మాండవ్యముని స్నానఘట్టం వద్ద..

మండపేట: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండపేటలోని శివాలయాల్లో ఏర్పాట్లు పూర్తిచేశారు. భక్తుల రద్దీని పురస్కరించుకుని క్యూలో నిరీక్షించేవారికి ఎండతో ఇబ్బంది లేకుండా టెంట్లు వేసి, బారికేడ్లు ఏర్పాటుచేశారు. పెదకాలువ మాండవ్యముని స్నానఘట్టం వద్ద పుణ్యస్నానాలు చేసేవారి కోసం రక్షణ చర్యలు చేపట్టారు. మండపేట సీఐ డి.సురేష్ ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు సూచనలిచ్చారు. లక్ష్మీనారాయణ పెరుమాళ్ల కోవెల వద్ద మహాశివరాత్రి ఉత్సవాలతో దాదాపు 10 వేల మంది భక్తులకు అన్నదానం చేయనున్నారు.

మాండవ్యముని స్నానఘట్టం వద్ద రక్షణ ఏర్పాట్లు పరిశీలిస్తున్న సీఐ సురేష్

ఊలపల్లి అగస్త్యేశ్వరుడు..

ఊలపల్లిలోని అగస్త్యేశ్వర దేవాలయం భక్తసంద్రంగా మారుతుంది. శివాలయం వెనుక కొలనులో శివుని విగ్రహం ఏర్పాటుచేశారు. భక్తుల రద్దీ నేపథ్యంలో తొక్కిసలాటలు జరగకుండా, ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు ఎస్సై రవిచంద్రకుమార్ తెలిపారు.

ఊలపల్లి అగస్త్యేశ్వరస్వామి దేవాలయం

తెదేపాలో చేరిన వారితో ఎమ్మెల్యే వేగుళ్ల

తెదేపాలో చేరిక

మండపేట, న్యూస్‌టుడే: మండపేట పట్టణంలోని 9వ వార్డుకు చెందిన పలువురు వైకాపా కార్యకర్తలు వార్డు తెదేపా అధ్యక్షుడు కనపర్తి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శనివారం తెదేపాలో చేరారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఈసీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. గంటి విజయకృష్ణ, టేకి జానకిరామ్, టేకి మణికంఠ తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.

ప్రేక్షకుల హృదయాల్లో రాజబాబుకు సుస్థిర స్థానం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: హాస్యనటుడు రాజబాబు 43వ వర్ధంతి సందర్భంగా గోదావరి గట్టున ఉన్న ఆయన విగ్రహానికి అభిమానులు పూలమాలవేసి నివాళి అర్పించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో రాజబాబు మేనల్లుడు బీఎస్ఎన్ఎల్ వాసు, మిత్ర బృందం మూసిన వెంకటేశ్వరరావు, కె.లక్ష్మీనారాయణ, గోపేరు గణేష్, కట్టా చంద్రరావు, పట్నాయక్, కుణితి సుందరం తదితరులు రాజబాబు నటించిన చిత్రాల గురించి వివరించారు. ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానం పొందిన రాజబాబు తెలుగు చిత్రసీమలో చిరస్థాయిగా మిగిలి ఉంటారని కీర్తించారు.

రాజబాబు విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించిన అభిమానులు

కూటమితోనే అభివృద్ధి సాధ్యం

పెదపూడి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పెదపూడి మండలంలోని రాజుపాలెం, జి.మామిడాడ, పెద్దాడ, పెదపూడి, దోమాడ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలో రహదారులు, సిమెంట్ రోడ్లు, మురుగునీటి కాలువల పనులు జోరుగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. శివారు గ్రామాలకు పూర్తిస్థాయిలో సాగునీరందించడానికి సాగునీటి సంఘాల నాయకులు చర్యలు చేపట్టారని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్‌పర్సన్ జుత్తుక సూర్యకుమారి, నాయకులు పుట్టా గంగాధర చౌదరి, తమలంపూడి శివరామారెడ్డి, ఆరుమిల్లి అమ్మన్న చౌదరి, రావాడ నాగు, సానా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెదపూడిలో శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి మండలం రామవరంలో శనివారం 34 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.41,84,830 విలువైన చెక్కులను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన అందిస్తోందన్నారు. వారం రోజుల వ్యవధిలో 110 మందికి రూ.కోటి విలువ చేసే చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

✦ అనపర్తి మండలం రామవరంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధికారులతో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ప్రేమ్‌కుమార్ శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమయ్యే నిధులపై సమీక్ష నిర్వహించారు.

ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌కు సత్కారం

బిక్కవోలు, న్యూస్‌టుడే: కొంకుదురులోని త్రిముఖ లింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పడాల వెంకటరామారెడ్డి, సూర్యప్రభ దంపతులను శనివారం స్థానికులు, భక్తులు సత్కరించారు. ఆలయ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని పురస్కరించుకుని భక్తులు సన్మానం చేశారు.

శివునికి పంచలోహ జటాజూటం

సంగమేశ్వరునికి అందించిన పంచలోహ జటాజూటం

మండపేట, న్యూస్‌టుడే: మహాశివరాత్రిని పురస్కరించుకుని మండపేట మండలం ఏడిద సంగమేశ్వరాలయంలోని స్వయంవర పార్వతీ సమేత సంగమేశ్వరస్వామికి భక్తుల విరాళాలతో తయారుచేయించిన పంచలోహ జటాజూటం అందజేశారు. ఎత్తు 2.6 అడుగులు, వెడల్పు 1.5 అడుగులున్న దీన్ని తయారు చేయడానికి 20 రోజుల సమయం పట్టినట్లు మండపేటకు చెందిన శిల్పి వాసా శ్రీనివాస్ తెలిపారు.

శతనామావళి ఆవిష్కరణ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: మరో ఉజ్జయినిగా పేరొందిన మహాకాళేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాకా సాంస్కృతిక సంస్థ, మోహన్ పబ్లికేషన్స్ ప్రచురించిన మహా కాళేశ్వర అష్టోత్తర శతనామావళి పుస్తకాన్ని రొటేరియన్ పట్టపగలు వెంకటరావు ఆవిష్కరించారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ క్రియేటివ్ కల్చరల్ అసోసియేషన్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వెంకటరావు మాట్లాడుతూ ఈ పుస్తకంలో శివాష్టకం, బిల్వాష్టకం, గాయత్రీ మంత్రం ఉన్నాయన్నారు.

వేంకటేశ్వరాలయంలో ఏడు శనివారాల వ్రతాలు

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం సంపర వేంకటేశ్వరాలయంలో మాఘమాసం నాలుగో శనివారం సందర్భంగా ఆలయంలో ఏడు శనివారాల వ్రతాలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి సన్నిధిలో కుంకుమపూజలు జరిపించారు. వేదపండితులు ఖండవల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో దంపతులు వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన స్వామివారిని దర్శించుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో సంపర వేంకటేశ్వరస్వామి

అమరవీరులకు నివాళి

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం వల్లూరు మండల పరిషత్తు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో శనివారం పుల్వామా అమరవీరులకు నివాళి అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు చిట్టూరి వెంకటశ్రీధర్ ఆధ్వర్యంలో భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. బ్లాక్ డే అంటూ ఆంగ్ల అక్షరాలతో రూపొందించిన ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వల్లూరులో కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

తేతల కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

రాయవరం, న్యూస్‌టుడే: మాతృవియోగంతో ఉన్న పారిశ్రామికవేత్త, అనపర్తి మార్కెటింగ్ కమిటీ మాజీ డైరెక్టర్ తేతల సుబ్బరామరెడ్డిని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శనివారం పరామర్శించారు. సుబ్బరామిరెడ్డి మాతృమూర్తి, మాజీ సర్పంచి నాగిరెడ్డి సతీమణి సీతయ్యమ్మ ఈనెల 11న మృతిచెందిన విషయం తెలుసుకుని సుబ్బరామిరెడ్డి, డా.తేతల నవీన్‌రెడ్డిలను కలిసి పరామర్శించారు. అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత సత్తి రామారెడ్డి, వివిధ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పరామర్శించినవారిలో ఉన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీలు

బొమ్మూరు, న్యూస్‌టుడే: పవర్ లిఫ్టింగ్ పోటీల్లో యువత సత్తా చాటాలని తెదేపా వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్ పేర్కొన్నారు. ఆల్కాట్‌గార్డెన్స్‌లో 13వ ఏపీ ఓపెన్ సీనియర్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు. భవిష్యత్తులో మరిన్ని పోటీలు నిర్వహించాలని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి డి.వి.వి.సత్యనారాయణ సూచించారు. నాయకులు మత్సేటి ప్రసాద్, శీలం గోవింద్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉరుసు ఉత్సవం

రాజమహేంద్రవరం సాంస్కృతికం : రాజమహేంద్రవరం గీతా అప్సరా థియేటర్ పక్కన ఉన్న హజరత్ వలి జల్ జలీష బాబా వారి ఉరుసు మహోత్సవం శనివారం ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ జలీల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హఫీజ్ సయ్యద్ అన్సారీ దర్గాలో ప్రార్థనలు చేశారు. దర్గా పూర్వపు అధ్యక్షుడు షేక్ అసదుల్లా అహ్మద్, రాయల్ మసీదు అధ్యక్షులు షేక్ అబ్దుల్ కరీం, బాసిత్ ఖాన్ నజీర్, కాలేషా, వలి బాబా తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థన చేస్తున్న ముస్లింలు

రెండు ఇసుక లారీలు స్వాధీనం

సీతానగరం(కోరుకొండ): సీతానగరం మండలం ములకల్లంకలో నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న రెండు ఇసుక లారీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా గనుల శాఖ అధికారి డి.ఫణిభూషణ్‌రెడ్డి శనివారం వివరాలు వెల్లడించారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే ఇసుక తవ్వకాలు జరపాల్సి ఉన్నా, రాత్రి 10 గంటల సమయంలో ఇసుకను లారీల్లో నింపి రవాణా చేస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైందన్నారు. అధిక లోడుతో రవాణా చేసినందుకు సంబంధిత వాహనాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా రవాణా అధికారికి సిఫార్సు చేసినట్లు చెప్పారు. రీచ్‌కు కేటాయించిన ఇసుక రవాణా పాయింట్ ఐడీని బ్లాక్ చేశామన్నారు. పట్టా భూముల యజమానులకు నోటీసులు జారీ చేసి, చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తనిఖీల్లో సర్వేయర్ పట్నాల శ్రీనివాస్ తదితర సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

కళాశాలలోనే గుర్తింపు కార్డుల తయారీ

దేవీచౌక్: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి గుర్తింపు కార్డులను యాజమాన్యం కళాశాలలోనే తయారు చేయించి ఉచితంగా అందిస్తోంది. కంప్యూటర్, గ్రంథాలయ సిబ్బంది ఆర్ఎఫ్ఐడీ సాంకేతికతతో రూపొందించిన గుర్తింపు కార్డులను అందిస్తున్నారు. ఇక్కడ డిగ్రీ విద్యార్థులు 2200, పీజీ విద్యార్థులు 500 మంది కొత్తగా ప్రవేశాలు పొందిన వారు ఉన్నారు. వీరితోపాటు సిబ్బంది సుమారు మరో 300 మంది వరకు ఉంటారు. మొత్తం 3 వేల మందికి మొదటి ఏడాది అడ్మిషన్ల పూర్తయిన వెంటనే గుర్తింపు కార్డుల తయారీ ప్రారంభించారు. గతంలో కార్డుల తయారీ పనులు బయట సంస్థలకు అప్పగించేవారు. వారు ఒక్కో కార్డుకు విద్యార్థుల నుంచి రూ.150 నుంచి రూ.200 వరకు వసూలు చేసేవారు. గత ఏడాది నుంచి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా కళాశాల గ్రంథాయలంలోనే వీటిని తయారు చేసి ఉచితంగా అందిస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే వెల్లడించారు. ఈ కార్డు డిగ్రీ పూర్తయ్యే వరకు మూడేళ్లపాటు చెల్లుబాటులో ఉంటుందని తెలిపారు.

తయారు చేస్తున్న సిబ్బంది

రోడ్డు ప్రమాదంలో అధ్యాపకుడి మృతి

బిక్కవోలు, న్యూస్‌టుడే: బలభద్రపురంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొని అనపర్తికి చెందిన కోకా దినేష్ (25) మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని ప్రయివేటు కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్న దినేష్ శనివారం సూరంపాలెంలోని ఆదిత్య కళాశాలకు పనిపై వెళ్లి బైక్‌పై తిరిగి వస్తున్నారు. బలభద్రపురం వచ్చేసరికి ఎదురుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న పిఠాపురానికి చెందిన ఓ వ్యక్తి ఢీకొన్నాడు. ప్రమాదంలో ఆయన కిందపడగా తలకి తీవ్ర గాయమై అపస్మారకస్థితిలోకి వెళ్లారు. స్థానికులు 108 వాహనంలో అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. ప్రమాదంపై బిక్కవోలు పోలీసులు కేసు నమోదుచేశారు. మృతుని తండ్రి ఐఎల్‌టీడీలో కూలీగా పనిచేస్తుండగా ఆయనకు దినేస పెద్ద కుమారుడు. చిన్నకుమారుడు బీటెక్ చదువుతున్నారు. చేతికి అందివచ్చిన కుమారుడు ఆకస్మికంగా ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదం అలుముకుంది.

నలుగురు గొలుసు దొంగల అరెస్టు

● మూడు రోజుల్లో పట్టివేత.. చోరీ సొత్తు స్వాధీనం

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ విద్య, చిత్రంలో సీఐ, ఎస్సై

రాయవరం, న్యూస్‌టుడే: గొలుసు చోరీలకు పాల్పడుతున్న నలుగురు దొంగలను రాయవరం పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వారి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. శనివారం పోలీస్‌స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఈస్ట్‌జోన్ డీఎస్పీ బి.విద్య నిందితుల వివరాలు వెల్లడించారు. ఈనెల 10వ తేదీన రాత్రి సమయంలో వైఎస్సార్ విగ్రహం వద్ద కిరాణా దుకాణం మూసి ఇంటికి వెళుతున్న వృద్ధురాలు పులగం శ్రీలక్ష్మి మెడలోని బంగారు పుస్తెలతాడు తెంచుకుని పరారైన ఘటనలో వీరిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. సీసీ కెమెరా పుటేజీలు పరిశీలించి సీఐ దొరరాజు, రాయవరం, మండపేట రూరల్ ఎస్సైలు, క్రైమ్ సిబ్బంది మూడు రోజుల్లోనే నిందితులను గుర్తించారని పేర్కొన్నారు.

పాత నేరగాళ్లతో ప్రణాళిక..

ఎలక్ట్రికల్ పనులుచేసే బిక్కవోలు మండలం కొమరిపాలేనికి చెందిన వంకా మణికంఠ (బూరయ్య), వెల్డింగ్ పనులుచేసే కటారి రాజు స్నేహితులు. రాజు సమీప బంధువైన దండంగి వీరవెంకట సత్యనారాయణతో కలిసి ముగ్గురూ వ్యసనాలకు బానిసై తక్కువ సమయంలో కష్టపడకుండా డబ్బు సంపాదించాలని భావించి చోరీలకు పాల్పడుతున్నారు. లక్కోజు విశ్వనాథ సంతోష్ సాయికుమార్ ద్వారా రాజమహేంద్రవరానికి చెందిన దారపు దుర్గాప్రసాద్‌ను సంప్రదించి పుస్తెలతాడు తెంచుకుని పరారయ్యారు. అనపర్తిలో రూ.3.30 లక్షలకు తనఖా పెట్టి ఆ సొమ్మును అయిదు వాటాలుగా పంచుకున్నారు. వీరిలో నలుగురిని అరెస్టుచేయగా పాత నేరస్థుడు దారపు దుర్గాప్రసాద్ పరారులో ఉన్నాడు. దొంగిలించిన సొత్తులో 39.60 గ్రాముల బంగారు గొలుసు, 0.624 గ్రాముల రూపు, 1.882 గ్రాముల మంగళసూత్రం, రెండు మోటార్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.

రైల్వే గేటు.. ప్రమాదాలకు చోటు

అధ్వానంగా అనుసంధాన మార్గం

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండపేట మండలం కేశవరం రైల్వే క్రాసింగ్ (గేటు) దగ్గర రహదారి అధ్వానంగా మారి వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. గేటు నుంచి గ్రామంలోని పంచాయతీ రాజ్ రహదారి వరకు రైల్వేకు సంబంధించిన 110 మీటర్ల రహదారి మార్గం ప్రమాదకరంగా తయారైంది. నిత్యం వందల సంఖ్యలో వాహనదారులు రైల్వే క్రాసింగ్ మీదుగా ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలపై ప్రయాణిస్తుంటారు. రైలు పట్టాల వద్ద రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో వాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారు. పదుల సంఖ్యలో రోజూ గాయపడుతున్నారు. దాదాపు పదేళ్లుగా ఇదే పరిస్థితి ఉండటంతో స్థానికులు, వాహనదారులు అవస్థలకు గురవుతున్నారు. పైవంతెన నిర్మాణం పూర్తయితే కష్టాలు తొలగుతాయని ఆశపడుతున్నారు.

ఇదీ సమస్య.. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు ముందుగా కేశవరం గ్రామంలోని రైల్వే గేటు ద్వారా ప్రవేశిస్తాయి. దీంతో ఇక్కడే సమస్య ఏర్పడుతోంది. వేల సంఖ్యలో వాహనాల రాకపోకలతో రహదారి పూర్తిగా ఛిద్రమైంది. వివిధ పనులపై రాజమహేంద్రవరం వెళ్లే మండపేట, రామచంద్రపురం, అనపర్తి నియోజకవర్గాలకు చెందిన వ్యాపారులు, విద్యార్థులకు ఈ మార్గమే దగ్గర దారి కావడంతో కేశవరం రైల్వేగేటు దాటుకుని గమ్యాలకు చేరుతారు. విజయవాడ-విశాఖపట్నం మధ్య ప్రధాన రైల్వే లైను కావడంతో ప్రతి 15 నిమిషాలకు గేటు పడుతోంది. గేటు మూసిన ప్రతిసారి సుమారు 15 నిమిషాల పాటు వాహనాలన్నీ నిలిచిపోతాయి. ఒక్కొక్కసారి రెండు, మూడు రైళ్లు ఒకేసారి వెళుతుంటాయి. వీటితో రోజులో కనీసం నాలుగు గంటల పాటు గేటు మూసే ఉంటుంది.

ప్రమాదకరంగా మారిన రహదారి

పట్టాలెక్కని ప్రతిపాదనలు.. నిత్యం సమస్యగా మారిన కేశవరం రైల్వే గేటు వద్ద పైవంతెన నిర్మించాలని 2017లో ప్రతిపాదనలు పంపితే 2019 నాటికి కేశవరం వద్ద నిర్మాణం పూర్తి చేయాలని అధికారులు అన్ని అనుమతులు మంజూరుచేశారు. 2023 సెప్టెంబరు 22న రైల్వే అధికారులు పర్యటించి పరిస్థితిని సమీక్షించి పైవంతెన నిర్మాణానికి సర్వే చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. అప్పట్లోనే సర్వే పూర్తయినా స్థల సేకరణ చేపట్టకపోవడంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. కూటమి ప్రభుత్వంలో త్వరితగతిన స్థల సేకరణ పూర్తిచేసి పనులు చేపట్టాలని రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి, అమలాపురం ఎంపీ హరీష్ మాథుర్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఒత్తిడి చేయడంతో కదలిక వచ్చింది. 6.53 ఎకరాల సేకరణకు సికింద్రాబాద్‌లోని రైల్వే చీఫ్ ఇంజినీర్ కార్యాలయం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయడంతో భూ సేకరణ నిమిత్తం మండపేట తహసీల్దార్ పి.తేజేశ్వరరావు రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇంకా మట్టి పరీక్షలు చేయాల్సి ఉంది.

రైల్వే అధికారుల పర్యవేక్షణలోనే..

కేశవరం రైల్వే క్రాసింగ్ దగ్గర 110 మీటర్ల వరకు రహదారి పూర్తిగా ఛిద్రమైంది. ఆ రహదారి మొత్తం రైల్వే శాఖకు చెందినదే. రహదారి అభివృద్ధి, మరమ్మతులు పూర్తిగా రైల్వే అధికారుల పర్యవేక్షణలోనే చేయాల్సి ఉంటుంది. ఉన్నతాధికారుల నుంచి అనుమతులు వస్తేనే పనులు చేస్తారు.
– ఎన్.సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి, కేశవరం

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

సూచించిన ఘాట్లలోనే స్నానాలు ఆచరించాలి: ఎమ్మెల్యే

సూచనలిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

చాగల్లు, న్యూస్‌టుడే: శివరాత్రి పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ భక్తి, శ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కొవ్వూరు గోష్పద క్షేత్రంలో శివరాత్రి ఏర్పాట్లను శనివారం ఆయన అధికారులు, నాయకులతో కలసి పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. స్నానాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశామని.. మున్సిపల్, పోలీస్, అగ్నిమాపక సిబ్బందితో అందుబాటులో ఉంటారని.. పూర్తి స్థాయి రక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భక్తులకు సూచించిన ఘాట్లలోనే స్నానాలు ఆచరించాలని కోరారు. నాయకులు మద్దిపట్ల శివరామకృష్ణ, సూరపనేని చిన్ని, పిల్లలమర్రి మురళీకృష్ణ ఉన్నారు.

పట్టిసీమకు 30 బస్సు సర్వీసులు

కొవ్వూరు పట్టణం: పోలవరం మండలం పట్టిసీమలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయాన్ని భక్తులు దర్శించుకునేందుకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు కొవ్వూరు డిపో మేనేజర్ ఎన్‌ఏ నాయక్ తెలిపారు. శివరాత్రి నేపథ్యంలో ఆదివారం రాజమహేంద్రవరం నుంచి కొవ్వూరు మీదుగా పట్టిసీమకు 30 సర్వీసులు తిరగనున్నాయని తెలిపారు. శనివారం అర్ధరాత్రి 1 నుంచి సోమవారం ఉదయం వరకు బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. కోటిపల్లి బస్టాండు, గోష్పద క్షేత్రం, గూటాల వద్ద బస్సులు నిలుపుదల చేస్తారని తెలిపారు. బస్సులకు సాంకేతిక సమస్యలు తలెత్తితే తక్షణ మరమ్మతులకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. పెద్దలకు రూ. 60, పిల్లలకు రూ.30 టికెట్ ధర ఉంటుందన్నారు. స్త్రీశక్తి పథకంలో భాగంగా మహిళలు ఈ ప్రత్యేక సర్వీసులను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు.

గోష్పద క్షేత్రం.. ఆధ్యాత్మిక ధామం

క్షేత్రంలోని సుందరేశ్వరస్వామి ఆలయం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: పురాణ ప్రాశస్త్యంగా.. దేవాలయాల సమాహారంగా పేరొందిన కొవ్వూరులో శివరాత్రి పర్వదిన శోభ వెల్లివిరుస్తోంది. గౌతమి మహర్షి తపస్సు చేసిన, లక్ష గోవులు సంచరించిన పవిత్ర స్థలం గోష్పద క్షేత్రం. ప్రధాన రేవులోని సుందరేశ్వరస్వామి ఆలయానికి విశేష ప్రాముఖ్యం ఉంది. పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు విధిగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేయించుకుంటారు. తెల్లవారుజామున 3 గంటల నుంచే అభిషేకాలు, లింగోద్భవ కాల అభిషేకం విశేషంగా జరుగుతుంది. రేవులో శివలింగం, నందీశ్వరుణ్ణి గోదావరి జలాలతో అభిషేకించి దీపారాధనలు ఉంటాయి. ఔరంగాబాద్, కొవ్వూరు పట్టణ పరిధి, పరిసర గ్రామాల నుంచి వేలాది మంది భక్తుల రాకతో ఆధ్యాత్మిక వైభవం నెలకొంటుంది. ఆదివారం శివరాత్రి సందర్భంగా ఆయా శాఖల సమన్వయంతో భక్తులకు సౌకర్యాలు చేస్తున్నారు. ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి, ఆర్డీవో రాణి సుస్మిత, కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, తెదేపా పక్ష నాయకుడు సూరపనేని చిన్ని, డీఎస్పీ జి.దేవకుమార్, సీఐ పి.విశ్వం, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది శనివారం ఉదయం నుంచి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు పట్టణంలోని పురాతన గోలింగేశ్వరస్వామి, బాలాత్రిపుర సుందరీ సహిత సోమేశ్వరస్వామి, కాటకోటేశ్వరంలోని ఉమా కాటకోటేశ్వరస్వామి ఆలయాల్లో బారీ ఏర్పాట్లు చేశారు.

భక్తులకు వసతులు

తాళ్లపూడి: కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నుంచి తాళ్లపూడి మీదుగా పట్టిసీమ క్షేత్రాన్ని దర్శించుకునేందుకు వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం భక్తాంజనేయ సేవా విభాగం కమిటీ సభ్యులు వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అల్పాహారం, పాలు, శీతల పానియాలు, భోజనం, వసతి సమకూర్చుతున్నట్లు వివరించారు. భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భద్రతకు చర్యలు

● ప్రధాన రేవులో మెట్లపై నాచును శుభ్రం చేయించి భక్తులు జారిపోకుండా ఇసుకను పోయించారు. ఆలయం ముందు బారికేడ్‌లను ఏర్పాటు చేశారు. ● హైమాస్టు దీపాలను పునరుద్ధరించి అవసరమైన మేరకు విద్యుద్దీపాలను అమర్చారు. ● ప్రధాన రేవులో 20 మంది గజ ఈతగాళ్లను పెట్టి 15 పడవలను, పడవలు ఉన్న ప్రదేశం దాటి ఎవ్వరూ నదిలోకి వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నారు. ● రేవు లోతుగా ఉన్నది, లోపలికి వెళ్లవద్దంటూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ● ఏలూరు వైపు నుంచి వచ్చే బస్సులు, ఇతర వాహనాలను సత్యవతినగర్, రైల్వేస్టేషన్, బైపాస్ రోడ్డు మీదుగా కాటన్ విగ్రహం వద్దకు చేరుకుని రాష్ట్ర రహదారిని కలసి టోల్‌గేటుకు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు. ● వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు సౌకర్యం కల్పిస్తున్నారు. ● రేవులో ఉన్న సీసీ కెమెరాలకు అదనంగా మరో నాలుగు కెమెరాలు, రెండు డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేశారు. ● దాతలు, స్వచ్ఛంద సంస్థలు ప్రసాదం పంపిణీ చేసేందుకు స్థలాన్ని కేటాయించారు. ● క్షేత్రంలో బందోబస్తు నిర్వహణకు 10 మంది పోలీసు అధికారులు, 30 మంది సిబ్బందిని నియమించారు.

ఎవరికీ ఇబ్బందులు రానీయొద్దు: ఎస్పీ

పరిశీలిస్తున్న ఎస్పీ నరసింహకిశోర్

తాళ్లపూడి: తాళ్లపూడి మండలంలోని ఆయా స్నానాల ఘాట్‌లను శనివారం సాయంత్రం జిల్లా ఎస్పీ డి.నరసింహకిశోర్ పరిశీలించారు. రేవుల్లో పటిష్ఠ భద్రత చేపట్టాలని ఎస్సై రామకృష్ణకు సూచించారు. పట్టిసీమ యాత్రికులకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రించాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి సీఐ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏటిగట్టు మార్గం శుభ్రం

కొవ్వూరు మండలం చిడిపి నుంచి తాళ్లపూడి మండలం తాడిపూడి వరకు ఉన్న ఏటిగట్టు దారి దుస్థితిపై ఈ నెల 13న 'ఈనాడు'లో ప్రచురితమైన 'ఏటిగట్టు మార్గం భయానకం' కథనానికి అధికారులు స్పందించి శనివారం శుభ్రం చేయించారు. కొవ్వూరు ఆర్డీవో ఆదేశాల మేరకు శివరాత్రిని పురస్కరించుకొని ఏలూరు జిల్లా పోలవరం మండలం పట్టిసీమ ఉత్సవాలకు వెళ్లే యాత్రికులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. ఏటిగట్టు వెంబడి రహదారి అంచుల్లో పేరుకుపోయిన ఇసుకను ట్రాక్టర్ సాయంతో తొలగించారు. దుమ్ము ధూళి ఎగసిపడకుండా నీటి ట్యాంకర్ ద్వారా తడిపారు. తహసీల్దార్ లావణ్యలక్ష్మి, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో వీరన్న, ఎస్సై రామకృష్ణ పనులను పర్యవేక్షించారు.

– న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

ఈనాడు కథనానికి స్పందన

రేవుల వద్ద ఏర్పాట్లు

తాళ్లపూడి, వేగేశ్వరపురం, ప్రక్కిలంక, తాడిపూడి తదితర గ్రామాల్లోని గోదావరి నది రేవుల్లో పంచాయతీ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 12న 'ఈనాడు'లో 'శివయ్యా.. కాస్త ఇటు చూడవయ్యా..!' శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, తహసీల్దార్ లావణ్యలక్ష్మి స్పందించారు. ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో సిబ్బంది రేవుల మెట్లపై చేరిన మట్టి, వ్యర్థాలను శుభ్రం చేయించారు.

– న్యూస్‌టుడే, తాళ్లపూడి

Best of Luck Team India
ఈరోజు (ది.15-02-2026) ఆదివారం సాయంత్రం 7.00 గంటలకు జరిగే T20 వరల్డ్‌కప్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై ఇండియా టీమ్ గెలవాలని, మహాశివరాత్రి సందర్భంగా శివతాండవం చూపించాలని కోరుకుంటూ...
Wisdom (EM) School, LKG to 7th Class
Cell: 94922 40843, 94937 73855

మహాశివరాత్రి శుభాకాంక్షలు
ఎం.వి.రామయ్య, కార్యనిర్వహణాధికారి మరియు సిబ్బంది

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీ ఉమా రాజరాజేశ్వరీ సహిత శ్రీ సోమేశ్వర స్వామివారి దేవస్థానం
శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామివారి దేవస్థానం, కానూరు అగ్రహారం
శ్రీ ధర్మేశ్వర స్వామివారి దేవస్థానం, దమ్మెన్ను
శ్రీ విశ్వేశ్వర మల్లేశ్వర స్వామివారి దేవస్థానం, వెలగదుర్రు

మహాశివరాత్రి శుభాకాంక్షలు
కురసాల కన్వెన్షన్ (KURASALA CONVENTION)
కాంటాక్ట్: 94901 06767
వివాహాది శుభకార్యములకు మరియు అన్ని ఫంక్షన్స్‌కు ఇవ్వబడును.

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీ బాలా త్రిపుర సుందరి సహిత శ్రీ సోమేశ్వరస్వామి వారి దేవస్థానం
శివ పంచాయతనం
దేవాదాయ, ధర్మాదాయ శాఖ, నిడదవోలు

మహాశివరాత్రి శుభాకాంక్షలు
స్వాతి హాస్పిటల్స్
మెటర్నిటీ, జనరల్ & లాప్రోస్కోపిక్ సర్జరీ
RTC బస్టాండ్ ప్రక్కన, రాధాకృష్ణ థియేటర్ రోడ్, నిడదవోలు
Email: swathihospitalndd@gmail.com
ఫోన్: 08813-295511 సెల్: 94910 52787
24 గంటలు Emergency Service

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీ నరేంద్ర స్వామివారి దేవస్థానం - తీపర్రు
ఎం.వి.రామయ్య, కార్యనిర్వహణాధికారి మరియు సిబ్బంది

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీ సోమేశ్వర స్వామివారి దేవస్థానం
ఎం.వి.రామయ్య, కార్యనిర్వహణాధికారి మరియు సిబ్బంది

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీ రామలింగేశ్వర స్వామివారి దేవస్థానం, పసలపూడి
పి.మహేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి

ఆపిల్ హాస్పటల్ రైల్వే స్టేషన్ రోడ్, తణుకు
ఫోన్: 08819-221113 / 4, 5. మొబైల్ నెం.: 99495 44177, 87904 99777
డిపార్ట్‌మెంట్ ఆఫ్ న్యూరో సర్జరీ
ఎమర్జెన్సీ, క్రిటికల్ & ట్రామా కేర్
డా॥ జి.సాయి శ్రీ కృష్ణ, న్యూరో సర్జన్, MBBS, MS, M.Ch.
24/7 SERVICE

మహాశివరాత్రి శుభాకాంక్షలు
MITSUBISHI ELECTRIC Changes for the Better
HDB & బజాజ్ 0% ఫైనాన్స్ కలదు
కార్తీక్ ఏజెన్సీస్
Ph: 93484 81002

మహాశివరాత్రి మహోత్సవం
బాలా త్రిపుర సుందరి సమేత సుందరేశ్వరస్వామి వారి దేవస్థానం
దేవదాయ ధర్మదాయ శాఖ, గోష్పాద క్షేత్రం, కొవ్వూరు

మహాశివరాత్రి మహోత్సవం
శ్రీ అనంత భోగేశ్వరస్వామి వారి దేవస్థానం
కార్యనిర్వహణాధికారి: మోటూరి బాలకృష్ణ
పెదవాడపల్లి, కొవ్వూరు మండలం

SAI AKSHAYAPATRA GARDENS
Nandamuru Road, Kovvur
AP RERA రిజిస్టర్డ్ లేఅవుట్
DTCP Approved Layout
CC Roads
Bank Loan available
Municipal Drinking Water Facility
Individual House for Sale
స్థలము అమ్మబడును
Contact: 79974 44445, 79974 44435

అమృతమూర్తికి అశ్రునివాళి
జననం 1-5-1952 మరణం 9-2-2026
కీ॥శే॥ కుసులూరి సత్యనారాయణ (సత్తిరాజు) గారు
కొమ్ముగూడెం, తాడేపల్లిగూడెం మండలం
మంచితనం, చెరగని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరించే మహోన్నత వ్యక్తి, ఆప్యాయతానురాగాలతో మమ్ములను పెంచి మా భవిష్యతుకు బంగారు బాటలు వేసిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనా మీ జ్ఞాపకాలు మా మదిలో ఎల్లప్పుడూ సదా చిరస్మరణీయం. శివైక్యం చెందిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
భార్య: కుసులూరి చంద్రరేఖ
కుమారులు: కుసులూరి రఘుప్రసాద్, కుసులూరి శివరామకృష్ణ (అడ్వకేట్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, తాడేపల్లిగూడెం)
కోడళ్ళు: రేణుక, కనకరాజ్యం
కుమార్తె: బొల్లిన పద్మజ
అల్లుడు: వెంకటేశ్వరరావు
మనుమలు, మనుమరాండ్రు: కరుటూరి చాతుర్యశ్రీ- కరుటూరి శ్రీ సత్యహర్ష, హేమశ్రీ, ఆర్తిశ్రీ, రోహిత్, బొల్లిన హేమంత్, బొల్లిన రుషిత నాగసాయి మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు
పెద్దకార్యం: ది. 19-02-2026, గురువారం తాడేపల్లిగూడెం మండలం కొమ్ముగూడెం గ్రామంలోని మా స్వగృహము నందు జరుపబడును.

అమృతమూర్తికి అశ్రునివాళి
కీ॥శే॥శ్రీమతి బిక్కిన సత్యవతి గారు
W/o (లేటు) బిక్కిన వెంకటస్వామి గారు
మరణం: 06-02-2026, వేములూరు
మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలచి, అందరినీ చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ, మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన కీ॥శే॥ శ్రీమతి బిక్కిన సత్యవతి గారి మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కుమారుడు: బిక్కిన రాంబాబు - కోడలు: కరుణ
కుమార్తెలు: అన్నమరెడ్డి వేదవల్లి - అల్లుళ్ళు: నరసింహమూర్తి
పోలేపల్లి వరలక్ష్మి (లేటు), జయమ్మ - బాబూరావు
సూదిన నాగమణి - శ్రీనివాస్
మనుమలు, మనుమరాండ్రు, మునిమనుమలు & కుటుంబసభ్యులు
పెద్దకార్యం: ది.16-02-2026 సోమవారం, కొవ్వూరు మండలం, వేములూరు గ్రామంలో మా స్వగృహమునందు జరుపబడును.

(c) eenadu

ఆహా! ..ఏమి రుచి

aha@eenadu.in

జిల్ జిల్ జిలేబీ!

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదూ! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

ఆలూతో

కావలసినవి

బంగాళదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమ పువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఆరేడు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలోకి ఈ పిండిని కొంత తీసుకుని.. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలుంచి తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త కాస్తగా కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకట్రెండు నిమిషాలు నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించి 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోతుంది.

ఇమర్తీ

కావలసినవి

మినపప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమ పువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినపప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంచేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో అంతే పరిమాణంలో నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. కాస్త పిండిని పేస్ట్రీ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనిచ్చి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మారిస్తే సరిపోతుంది. చక్కటి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా తిప్పి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్లు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి ఉంచాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు చేర్చి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కొంత చొప్పున చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు ఆరోగ్యకరం కాదు కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచీ స్టిక్స్' రెసిపీ..

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పౌడర్, కారం - స్పూన్ చొప్పున, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, అల్లం ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పౌడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి పిండి తయారయ్యేలా మళ్లీ మళ్లీ కలిపి.. పక్కనుంచాలి. ఒక పావుగంట నానిన తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెల్లా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడుగ్గా స్టిక్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలూ ఒకే మందంతో ఉంటే.. సమంగా వేగుతాయి.

● **షెఫ్ స్పెషల్**

కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పొడి చల్లి ఎగరేసినట్లు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలవుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పటి నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చేశారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికేదో థ్రిల్లర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూస్తున్నా. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్నే చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టినట్టయ్యింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనివ్వలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా.. ఆవాలు చిటపటమంటూ చిందులేస్తే ముఖాన పడ్తాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, భేషుగ్గా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరగాయ ముక్కలు వేసి మళ్లీ మూత పెట్టేశా. ఠంచనుగా నిమిషానికోసారి మూత తీసి, ఎడాపెడా కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పాతికసార్లు మూత తీయడం, కలపడం అయ్యాక.. కారం, ఉప్పు, పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెల్తురు రాదు. మళ్లీ మూతపెడితే చీకట్లో తీయలేనని.. ఒక కూనిరాగం తీయడం, ఒకసారి కలపడం చొప్పున ఐదారు నిమిషాలు కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి స్టవ్వు కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నల్లగా మాడిన ముక్కలు చూసి.. బెదిరిపోయా. నాన్న విసుక్కోడానికి బదులు 'బొగ్గుల్ని వేయించావా ఏంటి?' అని నవ్వడమే కాదు.. అంత మాడినా గమ్మున తినేశారు. అమ్మ వచ్చాక.. 'ఇన్ని ముక్కలకి కప్పు నూనె పోయాలి. గుళ్లో తీర్థం తీసుకున్నట్టు కూస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

● **పాఠకవంట**

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించవచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో అప్పాలు చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.

– సి. అశ్వని, హైదరాబాద్

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

విద్యార్థినితో ఉపాధ్యాయులు

చాగల్లు, దేవరపల్లి, న్యూస్‌టుడే: చాగల్లు మండలం ఊనగట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి. లాస్య అనకాపల్లిలో ఈ నెల 13న నిర్వహించిన సబ్ జూనియర్ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కె.గంగాధరరావు శనివారం తెలిపారు. ఈ నెల 23 నుంచి కలకత్తాలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్‌వీ.రమణ, స్థానిక నాయకులు విద్యార్థిని అభినందించారు.

● దేవరపల్లి మండలం దుద్దుకూరు జడ్పీ పాఠశాల విద్యార్థులు బి.బాలుమహీధర్, ఎం.వెన్నెల జాతీయ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వీర్రాజు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఏవీఆర్, రామ్‌కుమార్, నసీమ బేగం, పాఠశాల సిబ్బంది విద్యార్థులను పొగిడారు.

బి.బాలుమహీధర్

ఎం.వెన్నెల

మదిలో తలచాడు.. నాణేలతో మలిచాడు..

యాభై రోజులు శ్రమించి నాణేలతో రూపొందించిన శివలింగాన్ని ఏలూరు జిల్లా పట్టిసీమ ఆలయ అధికారులకు అప్పగించాడు ఓ భక్తుడు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరుపాడు గ్రామానికి చెందిన చిలక సాయి శివ డిపై ఉన్న ఇష్టంతో నాణేలతో శివలింగాన్ని తయారు చేయాలని తలచారు. అనుకున్నదే తడవుగా చుట్టు పక్కల గ్రామాల నుంచి రూ.అయిదు, రూ.పది నాణేలను సుమారు రూ.1.25 లక్షలను సేకరించారు. వాటితో శివలింగాన్ని తయారు చేశారు. శనివారం ఉదయం గ్రామం నుంచి సుమారు అయిదు వందల మంది భక్తులతో ఊరేగింపుగా శివలింగాన్ని పట్టిసీమలోని వీరేశ్వర స్వామి ఆలయానికి తీసుకొచ్చి పూజలు చేశారు. అనంతరం కార్యనిర్వహణాధికారి సీహెచ్ వెంకటలక్ష్మికి అప్పగించారు. – న్యూస్‌టుడే, పోలవరం

వేలం ప్రకటన

మహారాజ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఈ.పి.నెం.22/2019 ఇన్ ఓ.ఎస్.నెం.333/2014

బిట్వీన్ :

డి.హెచ్.ఆర్. : శ్రీ వీరిన రామచంద్రరావు, తండ్రి : ఈశ్వరరావు, డోర్ నెం.10-325-1/1, తణుకు, తణుకు మండలం.

Vs

జె.డి.ఆర్. : అకుల నళిణి, భర్త : వెంకట కృష్ణారావు, డోర్ నెం.108, కోమటిగుంట, గోపాలపురం మండలం, తూ.గో.జిల్లా, ప్రస్తుతం చాగల్లు, చాగల్లు మండలం, తూ.గో.జిల్లా

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్ తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారి సమక్షంలో ది.09-03-2026 వ తేదీన ఉదయం గం.10-30 ని॥ల లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసిన వారు వచ్చి పాడుకొనవచ్చును.

షెడ్యూలు:

తూ.గో.జిల్లా, (గతంలో ప.గో.జిల్లా) గోపాలపురం మండలం, వేగేశ్వరపురం సబ్ రిజిస్ట్రార్లో చేరిన కోమటిగుంట గ్రామ పంచాయితీ ఏరియా, కోమటిగుంట గ్రామం తాలూకు, జిరాయితీ మెరక ఆర్.యస్.నెం.165 రు దాఖలా య.8-00 ట్లు భూమిలో ఉత్తరం వైపు ఎ.1-00 ట్లు (ఇ.పి. షెడ్యూలు దాఖలా 2వ(ప్రతి) భూమికి హద్దులు : తూర్పు : ఆర్.యస్.నెం.158 రులో మద్దిపాటి ప్రకాశం వగైరాల భూమి. దక్షిణం : ఆర్.యస్.నెం.165 రులో జెడిఆర్ తాలూకు భూమి. పడమర : ఆర్.యస్.నెం.165 రులో జెడిఆర్ తాలూకు భూమి. ఉత్తరం : గోపాలపురం కోమటిగుంట రోడ్డు.

డి.హెచ్.ఆర్. విలువ : రూ.10,00,000/-లు

అమీనా విలువ : రూ.18,00,000/-లు

యం. టోనీ

డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది, తణుకు / కొవ్వూరు

స్థలం : కొవ్వూరు,

తేది: 07-02-2026. **ఫోన్ నెం.98487 56813**

మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య

కొవ్వూరులో నివాళులు అర్పిస్తున్న ఛైర్ పర్సన్ రత్నకుమారి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సంస్కరణలతో అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య అని ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి అన్నారు. స్థానిక పురపాలక కార్యాలయంలో కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం మాజీ ముఖ్యమంత్రి సంజీవయ్య జయంతిని నిర్వహించారు. సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మేనేజరు భరత్, తదితరులు పాల్గొన్నారు.

● తెదేపా దళిత విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు, సీనియర్ నాయకుడు పెనుమాక జయరాజు పాల్గొని దళితుల సంక్షేమానికి సంజీవయ్య పాటుపడ్డారన్నారు. కొప్పాక విజయానంద జవహర్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొక్కిరపాటి వెంకటేష్ పాల్గొన్నారు.

నిడదవోలు: నిడదవోలు పురపాలక సంఘ కార్యాలయంలో ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కమిషనర్ తోట కృష్ణవేణి, వైస్‌ఛైర్మన్ వజీరుద్దీన్ పాల్గొన్నారు.

నిడదవోలు పురపాలక సంఘ కార్యాలయంలో..

ఉచిత నేత్ర వైద్య శిబిరం

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు సుబ్బరాజుపేటలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పార్కు వద్ద నేషనల్ హెల్త్ మిషన్, సీఐటీయూ, కేవీపీఎస్‌ల ఆధ్వర్యంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పట్టణ ప్రజల సంక్షేమ సంఘ అధ్యక్షుడు జువ్వల రాంబాబు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు దివ్యప్రియ, మోహన్, మంగరాజు, ప్రసన్నకుమార్, నాయకులు దిద్దే దయామణి రాజేశ్వరరావు, వై. పైడియ్య పాల్గొన్నారు.

డీఏ బకాయిల విడుదలపై హర్షం

నల్లజర్ల, న్యూస్‌టుడే: ఉద్యోగులు, పింఛనుదారులకు డీఏ బకాయిలు ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలని మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం సంఘ సమావేశం స్థానిక ప్రాథమిక పాఠశాలలో జరిగింది. దీనికి అసోసియేషన్ అధ్యక్షుడు అలీ సాహెబ్ అధ్యక్షత వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 30 నెలల బకాయిలు ఇవ్వడం అభినందనీయమన్నారు.

ఉపాధ్యాయ సంక్షేమానికి తోడ్పాటు

నల్లజర్ల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సంక్షేమానికి డీటీఎఫ్ (డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్) నిరంతరం పనిచేస్తుందని, ఉద్యమాల్లో ముందుంటుందని సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె. నరహరి పేర్కొన్నారు. డీటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నల్లజర్ల ఎంఈవో కార్యాలయ ఆవరణలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పతాక ఆవిష్కరణ అనంతరం నరహరి మాట్లాడుతూ 1999 ఫిబ్రవరి 14న ఆవిర్భవించి ఎంతో సేవలు అందించిందన్నారు. జిల్లా అధ్యక్షుడు శేషబ్రహ్మం, ఉమాబాయి, జి. రాంబాబు, త్రినాథరావు, నాగరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒకటో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు

నల్లజర్ల, నిడదవోలు, న్యూస్‌టుడే: రానున్న నూతన విద్యా సంవత్సరం (2026-27)కు సంబంధించి ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతిలో ఉచిత విద్యకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. నల్లజర్ల మండల ఎంఈవో-1 సత్యనారాయణ, ఎంఈవో-2 భగవతీదేవి, నిడదవోలు ఎంఈవో కేఎన్‌వీ గణేష్ శనివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. తల్లిదండ్రులు ఈనెల 20 నుంచి మార్చి 10 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు టోల్‌ఫ్రీ నంబర్ 18004258599లో సంప్రదించాలన్నారు.

ఆదివాసీల హక్కులకు ఉద్యమం

ప్రదర్శనలో వివిధ సంఘాల నాయకులు

గోపాలపురం, న్యూస్‌టుడే: ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా సభలను విజయవంతం చేయాలని గోపాలపురం మండలం దొండపూడి ప్రధాన కూడళ్లలో సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రదర్శన చేపట్టారు. జిల్లా కార్యదర్శి కుంజం రామారావు మాట్లాడుతూ ఫిబ్రవరి 17, 18 తేదీల్లో పోలవరం మండలం మనుగోవులలోని కారం పార్వతి స్మారక స్థూపం వద్ద సభలు జరుగుతాయన్నారు. రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన హక్కులు, చట్టాల కోసం, భూస్వాముల స్వాధీనంలో ఉన్న భూముల కోసం ఏళ్లుగా పోరాడుతున్నామన్నారు.

పూజలు నిర్వహిస్తూ..

వైభవంగా కల్యాణోత్సవం

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: బాలత్రిపురసుందరిదేవి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని కల్యాణోత్సవం నిర్వహించారు. ఉండ్రాజవరం, తణుకు ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు. వీరభద్రుని ప్రభల సంబరం వైభవంగా జరిగింది. ఉండ్రాజవరంలో గోకర్ణేశ్వరస్వామి ఆలయంలో నందీశ్వరుని అభిషేకాలు వేదమంత్రాలతో చేపట్టారు.

అన్నప్రసాద ట్రస్టుకు విరాళం

పెరవలి, న్యూస్‌టుడే: పెరవలి మండలం అన్నవరప్పాడుకు చెందిన ఒబిలిశెట్టి మణికంఠ రామ కిశోర్ సీఏలో ఉత్తీర్ణత సాధించి హైదరాబాద్‌లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలోని ఉచిత అన్నదాన ట్రస్టుకు రూ.1.01,116లు విరాళంగా కార్యనిర్వహణాధికారి మీసాల రాధకృష్ణకు శనివారం అందించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఈవో కోరారు.

పర్యాటక ఆకర్షణగా బౌద్ధ కేంద్రాలు

ప్రసంగిస్తున్న పీఠాధిపతి అనాలయొ

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: బౌద్ధ వారసత్వ కేంద్రాలు, గిరిజన ప్రాంతాలు, ప్రకృతి ఆధారిత ప్రత్యేక హోం స్టేలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయని ఉండ్రాజవరం బౌద్ధ పీఠాధిపతి అనాలయొ అన్నారు. 'గిరిజన, బౌద్ధ, హోం స్టే' అంశంపై ఏపీ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా అరకులో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సంస్కృతిక పరిరక్షణకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. స్థానిక జీవనశైలి, సంప్రదాయాలను అనుభవించే అవకాశం కల్పించడంతో ఆదరణ పెరుగుతోందన్నారు. తద్వారా స్థానికులకు ప్రత్యక్ష ఆదాయం లభిస్తోందన్నారు.

జనసేన బలోపేతానికి కృషి

గోపాలపురం, న్యూస్‌టుడే: జనసేన పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి పేర్కొన్నారు. శనివారం కరగపాడు గ్రామంలో జెండా స్తూపం ఆవిష్కరించారు. సాయి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్, అమరావతి రాజధాని నిర్మాణాలతో మరిన్ని మంచి రోజులు రానున్నాయన్నారు. నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తాచాటుతుందన్నారు. కార్యక్రమంలో చోడసాని బాపిరాజు, కవులూరి సత్తిబాబు, పోసిన గణపతి, కుచ్చు శివ, జక్కుల బాలు తదితరులు పాల్గొన్నారు.

కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం



నేడు కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్నికులాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (15 ఫిబ్రవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

పుల్వామా అమరులకు నివాళి

ర్యాలీలో పాల్గొన్న పారా మిలటరీ మాజీ సైనికుల సంక్షేమ సంఘ సభ్యులు

చాగల్లు, న్యూస్‌టుడే: పుల్వామా ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన సీఆర్‌పీఎఫ్ సైనికుల బలిదానాలను గుర్తు చేసుకుంటూ కొవ్వూరు పారా మిలటరీ మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు పిల్లి ప్రభాకర్ మాట్లాడుతూ సైనికుల ఆత్మలకు శాంతి చేకూరాలన్నారు. కార్యక్రమంలో డిఫెన్స్ సర్వీసెస్ మాజీ సైనికులు, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్ మృతి

దివాకర్ (పాతచిత్రం)

గోపాలపురం, న్యూస్‌టుడే: గోపాలపురం పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న దివాకర్ శుక్రవారం రాత్రి గుండెనొప్పితో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. నాలుగు రోజులుగా ఆయన అనారోగ్యం కారణంగా విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతదేహాన్ని రాజమహేంద్రవరం సమీపం దివాన్‌చెరువులోని వారి నివాసానికి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఆయన గోపాలపురం, తాళ్లపూడి మండలాల డీటీగా విధులు నిర్వహిస్తున్నారు. రెండు మండలాల రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ సిబ్బంది, రేషన్ దుకాణాదారులు నివాళి అర్పించారు.

మహిళ అదృశ్యంపై కేసు

చాగల్లు, న్యూస్‌టుడే: వివాహిత అదృశ్యంపై చాగల్లు పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఎస్సై కె.నరేంద్ర తెలిపిన వివరాల మేరకు.. మండలంలో నివాసం ఉంటున్న ఓ యువతికి నాలుగు నెలల క్రితం వివాహమైంది. ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల ఇళ్లకు కూడా వెళ్లకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. మహిళ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం మేళవింపుగా బడ్జెట్: ఎంపీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం మేళవింపుగా బడ్జెట్ ఉందని ఎంపీ మహేశ్ కుమార్ తెలిపారు. అన్ని రంగాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చారని కొనియాడారు. బీసీల సంక్షేమానికి భారీగా కేటాయింపులు పెంచడం అభినందనీయమన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా.. ఎన్నికల హామీలు నెరవేర్చాలన్న సంకల్పంతో నేతన్నకు ఉచిత విద్యుత్తు, పరిశ్రమలకు మౌలిక సదుపాయాల కల్పన, నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బీసీలకు ప్రాధాన్యం: ఘంటా

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం బీసీలకు ప్రాధాన్యమివ్వడం శుభపరిణామమని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. బీసీల సంక్షేమానికి రూ.51,021 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి గృహాల నిర్వహణకు నిధులు పెంచడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. మహిళలు, యువత, నిరుద్యోగుల అభ్యున్నతికి స్పష్టమైన ప్రణాళికలు రూపొందించడం హర్షణీయమన్నారు. రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం గొప్ప విషయమని ఆమె వెల్లడించారు.

జిల్లాకు చేరిన ఇంటర్ ప్రశ్నపత్రాలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ప్రశ్నపత్రాలు జిల్లాకు చేరాయి. వాటిని జిల్లా స్థాయి స్టోరేజ్ పాయింట్‌లో భద్రపరిచారు. ఈ నెల 23 నుంచి థియరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇంటర్ విద్యామండలి అధికారులు తెలిపారు.

కలశారాధన

సుందరగిరిపై కనులపండువగా..

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ఐఎస్ జగన్నాథపురం సుందరగిరిపై కొలువైన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అతిరుద్ర సహిత శ్రీసుదర్శన నృసింహ ధన్వంతరి మహాయజ్ఞాన్ని పురస్కరించుకొని శనివారం విశేష పూజలు నిర్వహించారు. మహాగణపతి హోమం, మండపారాధన, కలశారాధన, నిత్యహోమం, మూలవరులకు అభిషేకాలు, సాలిగ్రామాలకు అభిషేకాలు, ప్రధాన హోమ గుండం ప్రతిష్ఠ వంటి పూజా కార్యక్రమాలను పండితులు, రుత్వికులు నిర్వహించారు.

శ్రీవారి క్షేత్రంలో రద్దీ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: గోవిందా.. గోవిందా అంటూ వేలాది మంది భక్తులు ద్వారకాతిరుమల శ్రీవారిని దర్శించి తరించారు. శనివారం కావడంతో అధిక సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో శ్రీవారి ఆలయ పరిసరాలతోపాటు కేశఖండనశాల, ప్రసాదాల కౌంటర్లు, అన్నదానం క్యూలు భక్తులతో కిటకిటలాడాయి. సామన్య భక్తులు స్వామిని దర్శించుకోవడానికి రెండున్నర గంటలకు పైగా పట్టింది. ఈవో భద్రాజీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కలిసొచ్చిన పద్దు.. అభివృద్ధే ముద్దు..!

ఈనాడు - ఏలూరు: కూటమి ప్రభుత్వం శనివారం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో చేసిన కేటాయింపులు జిల్లాకు కూడా మేలు చేకూర్చేలా ఉన్నాయి. అమరావతి ఎకనమిక్ రీజియన్ అభివృద్ధికి ప్రకటించటం.. ఆ పరిధిలో ఏలూరు జిల్లా ఉండటం, ఆగిరిపల్లి మండలం నూగొండపల్లిలో ఏపీ పోలీస్ అకాడమి నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్టుకు కేటాయింపుల్లో అధిక ప్రాధాన్యమివ్వడం జిల్లాకు కలిసి వచ్చే అంశాలుగా చెప్పాలి. 15 వేల ఎకరాలకు సాగు, తాగునీరందించే ఎర్రకాలవను మేజర్ పద్దు కింద చేర్చటం ఊరటనిచ్చింది.

ఉద్యానం.. వ్యవసాయానికి పెద్దపీట

పోలవరానికి కేటాయింపులు

అన్నదాతకు ఊరట.. వ్యవసాయ అధారితమైన ఏలూరు జిల్లాకు బడ్జెట్ ఆశాజనకంగా ఉంది. వ్యవసాయ ఉత్పత్తుల ధరల స్థిరీకరణ నిధికి అత్యధికంగా రూ.500 కోట్లు కేటాయించటం రైతులకు ఊరటనిచ్చింది. కోకో, ఆయిల్‌పామ్, మామిడి, కొబ్బరి తదితర అన్ని ఉద్యాన పంటలు జిల్లాలో 3.25 లక్షల ఎకరాల్లో ఉన్నాయి. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించింది.

విద్యారంగానికి.. విద్యా రంగం బలోపేతం, ఉపాధి కల్పనే లక్ష్యంగా కేటాయింపులున్నాయి. జిల్లాలో అన్ని రకాల పాఠశాలలు 2,228 ఉండగా వాటిల్లో గతేడాది 2,38,434 మంది తల్లికి వందనం సాయంగా రూ.375.65 కోట్లు పొందారు. ఈ ఏడాది ఎంత మంది అర్హులు ఉన్నా చెల్లింపులు చేయటానికి వీలుగా కేటాయింపులు ఉన్నాయని జిల్లా విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఈసారి భారీగానే కేటాయింపులు జరిపారు.

జిల్లాలో సైబర్ క్రైమ్ స్టేషన్.. డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాలను అరికట్టడమే ధ్యేయంగా జిల్లాకో సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించింది. 2025లో జిల్లాలో 61 సైబర్ నేరాలు నమోదయ్యాయి. ఆగిరిపల్లి మండలం నూగొండపల్లిలో ఏపీ పోలీసు అకాడమీ నిర్మాణ పనుల ప్రారంభానికి రూ.15 కోట్లు ప్రకటించారు. ఇందుకోసం ఇప్పటికే 94 ఎకరాలు కేటాయించారు.

వైద్యానికి భరోసా.. కొత్తగా ఏర్పాటైన ఏలూరు బోధనా సుపత్రి, ప్రభుత్వ వైద్యకళాశాలకు ఔషధ, సర్జికల్ బడ్జెట్‌తోపాటు పురోగతిలో ఉన్న భవనాల పూర్తికి బడ్జెట్‌లో కేటాయింపులు జరిపారు.

- జిల్లాలో పురోగతిలో ఉన్న 54 వేల ఇళ్లు, మార్చి నాటికి టిడ్కో గృహాల పూర్తికి నిధుల సమస్య తలెత్తకుండా కేటాయింపులు ఉన్నాయని గృహనిర్మాణ సంస్థ వర్గాలు తెలిపాయి.

పట్టణాలకు సాయం.. ఏలూరు నగరం, నూజివీడు, చింతలపూడి పట్టణాలు అమృత్ 2.0కు ఎంపికయ్యాయి. వీటిల్లో సమగ్ర తాగునీటి పథకాలకు ఇప్పటికే టెండర్లు పిలిచారు. జంగారెడ్డిగూడెం ఏఐబీకి ఎంపికైంది. ఇవి 2027 డిసెంబరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించి మున్సిపల్-పట్టణాభివృద్ధి సంస్థకు రూ.14,539 కోట్లు కేటాయించారు. తాగు, మురుగునీటి పథకాల పనుల పూర్తికి ఈ నిధులు దోహదం చేస్తాయని జిల్లా ప్రజారోగ్య ఇంజినీరింగ్ ఈఈ పణిభూషన్ అన్నారు.

జంగమ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు జంగమ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **జంగమ** కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (15 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9247528829 & 9550128306 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

చిరునామా: ఈనాడు లోకల్ ఆఫీస్, హోటల్ గ్రాండ్ ఆర్య & మార్గదర్శి రోడ్డు, నరసింహారావు పేట, ఏలూరు

సంజీవయ్య జీవితం ఆదర్శప్రాయం

చిత్రపటానికి పూలమాల వేస్తున్న వెట్రిసెల్వి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పేదల హక్కుల కోసం పోరాడిన దామోదరం సంజీవయ్య జీవితం ఆదర్శప్రాయమని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో మాజీ ముఖ్యమంత్రి సంజీవయ్య జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజా సేవకు కట్టుబడి పని చేశారని కొనియాడారు. స్వాతంత్ర్యోద్యమంలోనూ కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. జేసీ అభిషేక్ గౌడ, డీఆర్వో విశ్వేశ్వరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి విశ్వమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మదిలో తలచాడు.. నాణేలతో మలిచాడు..

50 రోజులు కష్టపడి నాణేలతో రూపొందించిన శివలింగాన్ని ఏలూరు జిల్లా పట్టిసీమ ఆలయ అధికారులకు అప్పగించాడు ఓ భక్తుడు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరుపాడు గ్రామానికి చెందిన చిలక సాయి శివుడిపై ఉన్న ఇష్టంతో నాణేలతో శివలింగాన్ని తయారు చేయాలని తలచారు. అనుకున్నదే తడవుగా చుట్టు పక్కల గ్రామాల నుంచి రూ.అయిదు, రూ.పది నాణేలను సుమారు రూ.1.25 లక్షలు సేకరించారు. వాటితో శివలింగాన్ని తయారు చేశారు. శనివారం ఉదయం గ్రామం నుంచి సుమారు అయిదు వందల మంది భక్తులతో ఊరేగింపుగా శివలింగాన్ని పట్టిసీమలోని వీరేశ్వరస్వామి ఆలయానికి తీసుకొచ్చి పూజలు చేశారు. అనంతరం కార్యనిర్వహణాధికారి సీహెచ్ వెంకటలక్ష్మికి అప్పగించారు. **- న్యూస్‌టుడే, పోలవరం**

అఖండ గోదావరి మధ్యలో కొలువైన పట్టిసం క్షేత్రం మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం రాత్రి దేదీప్యమానంగా వెలిగిపోయింది. భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయానికి, ఇసుకతిన్నెలపై ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలతో శోభాయమానంగా కనిపించింది. **- ఈనాడు, పోలవరం**

స్వామి దర్శనం కోసం ముందే వచ్చి ఇసుక తిన్నెలపై సేదతీరుతున్న భక్తులు

కంట్రోల్‌రూం నుంచి పర్యవేక్షణ

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ ఆలయ పరిసరాలను డ్రోన్ కెమెరాలు, ఆలయ ప్రాంగణమంతా అమర్చిన సీసీ కెమెరాల కోసం ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుంచి నిరంతరం గమనించి రద్దీని నియంత్రిస్తామని ఎస్పీ కె.ప్రతాప్‌శివకిశోర్ తెలిపారు. పట్టిసీమ వద్ద అఖండ గోదావరి మధ్యలో జరిగే ఉత్సవాలకు చేసిన భద్రత ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. బందోబస్తులో ఉన్న గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు, మహిళా పోలీసులు మహిళా భక్తులకు, వృద్ధులు, చిన్నారులకు సహాయం అందించి వారి భద్రతకు పెద్దపీట వేయాలన్నారు. అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత, శిక్షణ ఐపీఎస్ జయశర్మ, డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

కొనసాగిన గేట్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా రెండు కేంద్రాల్లో శనివారం గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్(గేట్) కొనసాగింది. ఏలూరు సమీప వట్లూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉదయం నిర్వహించిన పరీక్షకు 102కి 72 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం 140కి 113 మంది పరీక్ష రాశారు. సిద్ధార్థ క్వెస్ట్ పాఠశాలలో 110కి 83 మంది హాజరయ్యారు. మొత్తం 84 మంది గైర్హాజరయ్యారు.

ఆరింటిపై పట్టు.. కొలువుదీరేట్టు!

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రస్తుతం యువత చూపు సర్కారు కొలువులపై పడింది. ఉద్యోగ భద్రత, ఒత్తిడికి దూరంగా ఉండవచ్చన్న ఆలోచనతో ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడుతున్నారు. ఈక్రమంలో ఏ పరీక్షకైనా ఆరు సబ్జెక్టులు కీలకంగా మారాయి. వీటిపై పట్టుంటే కొలువు ఒడిసి పట్టినట్టేనని నిపుణులు చెబుతున్నారు.

నిరుద్యోగుల ఎదురుచూపు.. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగాల భర్తీకి ప్రకటనలు త్వరలో విడుదల కానున్నాయి. డిగ్రీ, సాంకేతిక విద్య, పీజీ అభ్యసించిన యువత గ్రూపు-1, 2కు రాసేందుకు ఎదురు చూస్తున్నారు. ఎస్ఎస్‌సీ(స్టాఫ్ సెలక్షన్ కమిషన్), సీజీఎల్ (కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్) తదితరాలకు సన్నద్ధమవుతున్నారు. బ్యాంకులు సైతం కొత్త ఉద్యోగాలకు ప్రకటన ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నాయి.

యువతకు నిపుణుల సూచనలు

అన్నింటికీ సోపానం

అర్థమెటిక్, రీజనింగ్, ఇంగ్లిషు, కంప్యూటర్స్, జనరల్ అవేర్‌నెస్, కరెంట్ అఫైర్స్.. ఈ ఆరింటిపై పట్టు సాధిస్తే చాలు.. కొలువు సాధించినట్టే. ఉభయ జిల్లాల్లో ఇంజినీరింగ్ విద్యార్థులు 80 వేల మందికి పైగా ఉన్నారు. డిగ్రీ, పీజీ విద్యార్థులు మరో 40 వేలకు పైగా ఉంటారు. ఇతరత్రా డిగ్రీలు చేసే వారి సంఖ్య మరో 8 వేల వరకు ఉంటుంది.

గణితం సాధన చేయాలి.. వివిధ రకాల పోటీ పరీక్షల్లో క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌లో ఎక్కువ ప్రశ్నలడుగుతారు. న్యూమరికల్ ఎబిలిటీ, అర్థమెటిక్, డేటా అనాలసిస్‌లపై ప్రశ్నలు వస్తాయి. అర్థమెటిక్‌లో పట్టు సాధించాలంటే 8, 9, 10 తరగతుల్లోని వ్యాపార గణితం సమస్యలు సాధన చేయాలి. **- కొమ్మూరి శ్రీధర్, శిక్షణ కేంద్రం నిర్వాహకుడు**

రీజనింగ్‌లో ప్రావీణ్యం అవసరం.. ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రాంగణ నియామకాల నుంచి సాఫ్ట్‌వేర్ కొలువుల వరకు రీజనింగ్ దోహదపడుతుంది. అందులో ప్రావీణ్యముంటే పలు ఉద్యోగాల రాత పరీక్షల్లో మంచి మార్కులు సాధించవచ్చు. ఇందుకు వర్గాలు, వర్గమూలాలు, గణాల సూత్రాలు నేర్చుకోవాలి. **- కొడాలి రామశేషాద్రిరావు, విద్యావేత్త**

ఆంగ్లానికి ప్రాధాన్యం.. ఆంగ్లంలో నైపుణ్య సాధనకు తొలుత వ్యాకరణంపై దృష్టి పెట్టాలి. తెలుగు నుంచి ఆంగ్లంలోకి వాక్యాలు అనువదించాలి. పాసేజ్ చదివి సమాధానాలు రాసే ప్రక్రియను సాధన చేయాలి. వీటితో పాటు ఆంగ్ల దినపత్రికలు చదివి అర్థాలు తెలియని వాటిని తెలుసుకోవాలి. **- బీఎస్ఎన్ దుర్గాప్రసాద్, పోటీ పరీక్షల నిపుణుడు**

శ్లాబ్ వేస్తుండగా కూలిన సెంట్రింగ్

15 మందికి గాయాలు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: భవనానికి శ్లాబ్ వేస్తుండగా సెంట్రింగ్ కూలి 15 మందికి గాయాలైన ఘటన జంగారెడ్డిగూడెం మండలం వేగవరంలో జరిగింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. వేగవరం గ్రామ శివారులో ఓ ప్రైవేటు పాఠశాలలో నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు. శనివారం ఆ భవనానికి శ్లాబ్ వేసేందుకు కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం మండలాలతో పాటు ఇతర గ్రామాల నుంచి సుమారు 100 మందికి పైగా కూలీలు వచ్చారు. 20 మందికిపైగా కూలీలు శ్లాబ్‌పైన.. మిగిలిన వారు కింద పనులు చేస్తుండగా.. పోర్టికో వేసేందుకు ఏర్పాటు చేసిన సెంట్రింగ్ ఒక్కసారిగా కుప్పకూలింది. పైన ఉన్న వారంతా కింద పడిపోగా.. ముగ్గురు తీవ్రంగా, సుమారు 12 మంది స్వల్పంగా గాయపడ్డారు. వారిని తోటి కూలీలు, పాఠశాల యాజమాన్యం ఆటోల్లో జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆరుగురు కూలీలు తప్ప మిగిలిన వారంతా ప్రథమ చికిత్స అనంతరం సాయంత్రానికి ఇళ్లకు వెళ్లిపోయినట్లు వైద్యులు తెలిపారు. ఘటనాస్థలిని జంగారెడ్డిగూడెం సీఐ సుభాశ్, ఎస్సై వీరప్రసాద్ పరిశీలించి క్షతగాత్రుల నుంచి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరప్రసాద్ తెలిపారు.

STAFF WANTED

Pattabhi Agro Foods Pvt Ltd., Peddapuram

Requires the following staff urgently:

1.GET: 10 Nos B.Tech (Mech)
2. Supervisors : 6 Nos (DME)
3.Quality Supervisors (Pady and Rice): 10 Nos (Inter to Degree)
4.Godown Supervisors :10Nos (Inter to Degree)
4.Fork Lift Operators: 10 Nos.

Interested candidates send their resume to hr@pattabhiagro.com What'sapp.92810 59745.

Penver Products Limited

A PROMISING OPPORTUNITY FOR A FULFILLING CAREER

Position Open

Interview Dates from 16th to 20th Feb. 2026

S.No.	Position	Required	Experience	Qualification
1	PPC Incharge	1	3-5 Y	Any Graduation / M.Sc
2	PPC Supervisor	20	0-2 Y	Any Graduation / M.Sc
3	Production Incharge	3	2-5 Y	Any Graduation / M.Sc
4	Production Supervisor	15	2-3 Y	Any Graduation / M.Sc
5	Grading Supervisor	3	2-3 Y	Any Graduation / M.Sc

Location Penver Products Limited D.No: 285, Punapavaripalem Road, Oduru (V), Chillakuru (M), Nellore (D) 524410.
Contact: 91603 60368, 91001 13331, 91001 13300

సమయానికి రాకపోతే ఎలా?

విద్యుత్తు బిల్లుల చెల్లింపునకు వృద్ధుల నిరీక్షణ

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి విద్యుత్తు కార్యాలయంలో శనివారం బిల్ కలెక్టర్ సమయానికి రాకపోవడంతో బిల్లులు చెల్లించేందుకు వచ్చిన వృద్ధులు పడిగాపులు పడ్డారు. గృహ వినియోగ విద్యుత్తు బిల్లులు నిర్ణీత తేదీ లోపు చెల్లించని పక్షంలో అపరాధ రుసుము విధిస్తున్నారు. ఫోన్‌పే, ఇతర యాప్‌ల ద్వారా చెల్లించడంపై అవగాహన లేక.. ఇలా కార్యాలయాల్లో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై విద్యుత్తుశాఖ అధికారి రామకృష్ణను సంప్రదించగా బిల్ కలెక్టరు మరొక గ్రామానికి వెళ్లడంతో ఆలస్యమైనట్లు తెలిపారు. రెండో శనివారం కావడంతో మరికొంత జాప్యమైందన్నారు.

పోలవరంలో పులి కలకలం

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం పంచాయతీ పరిధి కొత్తూరు చెరువు సమీపంలోని మొక్కజొన్న చేలల్లో శనివారం మధ్యాహ్నం పులిని చూసినట్లు రైతులు చెప్పడంతో అటవీ శాఖాధికారులు అప్రమత్తమయ్యారు. చెరువు కట్టపై తిరగటంతోపాటు నీరు తాగి మొక్కజొన్న చేలల్లోకి వెళ్లినట్లు చెప్పడంతో అక్కడ పరిశీలించారు. చేలల్లో బురదగా ఉండటంతో జంతువు జాడలు గుర్తించలేకపోయారు. బురదలోని అడుగులను చూసి నక్క లేదా హైనా అయ్యి ఉండొచ్చని భావిస్తున్నామని, పరిసరాలు మొత్తం సిబ్బంది గాలించినట్లు పోలవరం రేంజర్ ఎస్కే వలీ తెలిపారు. విషయం చుట్టుపక్కల గ్రామాలకు వ్యాపించడంతో రైతుల్లో కలకలం రేగింది.

బలివే ఉత్సవాలకు సర్వం సిద్ధం 10లో
అదృశ్యమై.. శవమై తేలి..! 12లో

నూజివీడు, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్నాయి. జిల్లాలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి.. ఆయా కళాశాలల యాజమాన్యాలకు సూచనలు చేశారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలను ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రాంతీయ తనిఖీ అధికారి (ఆర్ఐవో) కె.యోహాను 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో వివరించారు.

ఇబ్బంది లేకుండా హాల్ టికెట్లు.. గతంలో విద్యా సంస్థలు ఫీజు బకాయిల కోసం హాల్‌టికెట్లు జారీ చేయకుండా విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురిచేసేవి. వీటిని దృష్టిలో ఉంచుకుని హాల్ టికెట్ల జారీని ప్రభుత్వం సులభతరం చేసింది. విద్యార్థులు https:///bie.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా నేరుగా హాల్ టికెట్లు పొందవచ్చు. 95523 00009 వాట్సాప్ మనమిత్ర నంబర్‌కు హాయ్ అని మెసేజ్ చేసి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వాటిపై కళాశాల ప్రిన్సిపల్ సంతకం, కళాశాల స్టాంప్ అవసరం లేదు.

ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించం

కేంద్రాల వద్ద 144 సెక్షన్.. జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పటిష్ఠ బందోబస్తు మధ్య పరీక్షలు నిర్వహిస్తాం. ఇప్పటికే సిబ్బందిని నియమించాం. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని కేంద్రాల్లో తాగునీటి వసతితోపాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు.

యోహాను, ఆర్ఐవో

జిల్లా వివరాలు ఇలా...

మొత్తం పరీక్ష కేంద్రాలు	56
మొదటి సంవత్సరం విద్యార్థులు	17,531
రెండో సంవత్సరం విద్యార్థులు	16,975
సిట్టింగ్ స్క్వాడ్‌లు	02
ఫ్లయింగ్ స్క్వాడ్‌లు	03
చీఫ్ సూపరింటెండెంట్‌లు	56
డిపార్ట్‌మెంటల్ అధికారులు	56
ఇన్విజిలేటర్లు	700

నిఘా నీడలో.. ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు తావు లేకుండా కేంద్రాల్లో నిఘా కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. వాటిని ఆర్ఐవో కార్యాలయం, ఇంటర్ బోర్డు కమిషనర్ కార్యాలయానికి అనుసంధానిస్తాం.

అరగంట ముందే చేరుకోవాలి.. మార్చి 24 వరకు పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులు అరగంట ముందుగానే కేంద్రాలకు చేరుకుంటే ఒత్తిడి లేకుండా ఉంటుంది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుంది. 9 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదు.

కంట్రోల్ రూం ఏర్పాటు.. ఏలూరు ఆర్ఐవో కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేశాం. హాల్ టికెట్లు, పరీక్ష కేంద్రాల సమాచారంతోపాటు ఇతర ఎలాంటి సమస్యలు, సందేహాలున్నా 08812- 230197 నంబరులో సంప్రదించవచ్చు.

(c) eenadu

బలివే ఉత్సవాలకు సర్వం సిద్ధం

తమ్మిలేరుకు చేరిన సాగర్‌జలాలు

రామలింగేశ్వరుడు

ముసునూరు, న్యూస్‌టుడే: బలివే క్షేత్రంలో రామలింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం చేసినట్లు ఈవో పామర్తి సీతారామయ్య తెలిపారు. భక్తుల పుణ్యస్నానాలు ఆచరించేందుకు తమ్మిలేరులోకి సాగర్ జలాలు అందుబాటులోకి వచ్చాయని ఈవో తెలిపారు. ఉత్సవాలకు లక్షలాది భక్తులు వస్తారని అంచనా. ఈ నేపథ్యంలో 450 మంది పోలీసులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్ ప్రసాద్ తెలిపారు. ఆలయానికి రెండు కి.మీ. దూరంలో వాహనాలు నిలుపుదల చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు.

★ ఆలయాల వద్ద, తమ్మిలేరులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం బలివే రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో బందోబస్తు ఏర్పాట్లను ఆయనతో పాటు ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ పరిశీలించారు. రద్దీ ప్రాంతాలపై ఆరా తీశారు. రోడ్డుపై వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోకుండా ట్రాఫిక్ అంతరాయం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పట్టిసీమలో ఏర్పాట్ల పరిశీలన

ఎంపీడీవోతో మాట్లాడుతున్న జేసీ అభిషేక్‌గౌడ

పోలవరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పురస్కరించుకుని పట్టిసీమ వద్ద చేసిన ఏర్పాట్లను జేసీ అభిషేక్ గౌడ శనివారం పరిశీలించారు. శనివారం 'ఈనాడు'లో 'రేవే జాగారం.. ఇంకా తాత్సారం' శీర్షిక ప్రచురితమైన కథనానికి జేసీతో పాటు ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఉదయం మండల అధికారులకు ఫోన్ చేసి జరుగుతున్న పనుల గురించి ఆరా తీశారు. సాయంత్రం పట్టిసీమ వచ్చిన జేసీ రేవులో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడి నుంచి ఇసుక తిన్నెలపైకి వెళ్లారు. పరిశీలించిన పాత్రకట్టు పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయంలో క్యూలైన్లను పరిశీలించారు.

అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో ప్రతిభ

విజేతలైన విద్యార్థులతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఆదిత్య శేషారెడ్డి, డైరెక్టర్లు

రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే: స్మార్ట్ జీనియస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో ఆదిత్య విద్యార్థులు ప్రతిభ చాటారు. 2025-26 సంవత్సరానికి నిర్వహించిన ఈ పోటీల్లో వివిధ దేశాలకు చెందిన పదివేల మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా వారిలో వెయ్యి మంది ఎంపికయ్యారని, అందులో 686 మంది (68.6 శాతం) ఆదిత్య పాఠశాలలకు చెందినవారేనని స్మార్ట్ జీనియస్ ఛైర్మన్ రాజ్యలక్ష్మి తెలిపారు. వీరంతా శనివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నుంచి బహుమతులు అందుకున్నారు. ఆదిత్య విద్యా సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్లు శృతిరెడ్డి, సుగుణరెడ్డి హాజరయ్యారు. విజేతలు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందాన్ని వారు అభినందించారు.

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయము : గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం

బహిరంగ వేలం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనలతో చదవబడు SARFAESI యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకమునకు వేలం ప్రకటన

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారికి దిగువ తెలిపిన రుణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న బ్యాంకునకు తాకట్టు పెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" అనే ప్రాతిపదికన SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించి బహిరంగ వేలం ద్వారా విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 17-03-2026, సమయము : సా. 4.00 గం. లకు, ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ప్రధాన కార్యాలయం, రాజమహేంద్రవరం

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 16-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : జాంపేట

1) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి దారపు శ్రీదేవి, భర్త: రామకృష్ణ, హామీదారుడు: (2) శ్రీ దారపు రామకృష్ణ, తండ్రి: రాంబాబు
బకాయి మొత్తము: తేది: 30-04-2023 నాటికి రూ.20,92,555/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: 70.00 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి దారపు శ్రీదేవి కు చెందిన నివాస గృహము, డోర్.నెం. 36-33-30, లాల్ సాహెబ్ వీధి, ఇన్నీసుపేట, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.10859/2017, తేది: 16-12-2017 మరియు సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: చోడవరపు అప్పన్న గారి ఇల్లు, ఉత్తరం: ఉమ్మడి సందు, దక్షిణం: కోటంశెట్టి రామస్వామి మరియు నందన రాములు గార్ల ఆస్తి.
రిజర్వు ధర: రూ.32,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.3,20,000/-

2) ఋణగ్రహీత(లు): శ్రీ యడ్ల శ్రీనివాసరావు, తండ్రి: వెంకటేశ్వరరావు
బకాయి మొత్తము : తేది: 28-02-2025 నాటికి రూ.21,85,053/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: 51.94 చ.గజాల స్థలం, అందులోని శ్రీ యడ్ల శ్రీనివాసరావుకు చెందిన నివాస గృహ భవనం, సమీప డోర్.నెం.3-518, హుక్కుంపేట, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.188/2008, తేది: 24-01-2008 మరియు సరిహద్దులు: 1వ ప్రతి: తూర్పు: డోర్ నెం. 3-518 రు గల ఇల్లు స్థలం, పడమర: అ. 24 లు వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.18 రు ప్రకాష్ రావు గారి స్థలం, దక్షిణం: ఇతరులు తాలూకు స్థలం (అ. 10.00 లు వెడల్పు గల దారి మార్గం), 2వ ప్రతి: తూర్పు: యడ్ల మమత గారి ఖాళీ స్థలం, పడమర: ఇందు 1 వ ప్రతి స్థలం, ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.18 రు ప్రకాష్ రావు గారి స్థలం, దక్షిణం: డోర్ నెం. 3-518 రు గల డాబా ఇల్లు.
రిజర్వు ధర: రూ.31,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.3,10,000/-

3) ఋణగ్రహీత(లు) : శ్రీ దొంతంశెట్టి శ్రీనివాస్, తండ్రి: మల్లిఖార్జున లింగం
బకాయి మొత్తము: తేది:30-11-2023 నాటికి రూ.6,04,322/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: మొత్తం 455.00 చ.గజాల విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు 28.43 చ.గజాల స్థలం, అందులోని దొంతంశెట్టి శ్రీనివాస్ కు చెందిన 960 చ. అడుగుల విస్తీర్ణం కలిగిన ఫ్లాట్. నెం.S1, డోర్. నెం.3-179 దగ్గర, మారుతి ఎన్‌క్లేవ్, హుక్కుంపేట, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం. 2659/2013, తేది: 15-05-2013 మరియు సరిహద్దులు: A- షెడ్యూల్: తూర్పు: ప్లాట్ 4 స్థలం, పడమర: ప్లాట్ 2 స్థలం, ఉత్తరం: 33 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ 19,20,21 స్థలం, B- షెడ్యూల్: తూర్పు: కారిడార్, పడమర: ఆకాశానికి తెరవబడిన, ఉత్తరం: ఉమ్మడి గోడ, దక్షిణం: ఆకాశానికి తెరవబడిన.
రిజర్వు ధర: రూ.25,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.2,50,000/-

బ్రాంచి : మోరంపూడి

4) ఋణగ్రహీత(లు): శ్రీ పాటంశెట్టి శివ సుబ్రహ్మణ్యం, తండ్రి: సత్యనారాయణ
బకాయి మొత్తము : తేది: 30-11-2023 నాటికి రూ.12,55,142/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: 81.00 చ.గజాల స్థలం, అందులోని శ్రీ పాటంశెట్టి శివ సుబ్రహ్మణ్యం కు చెందిన నివాస గృహ భవనము, డోర్.నెం.1-86 దగ్గర, కొండగుంటూరు గ్రామము, రాజానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.279/2012, తేది: 09-01-2012 మరియు సరిహద్దులు: 1వ ప్రతి: తూర్పు: పాటంశెట్టి సూర్యనారాయణ గారి స్థలం, పడమర: పెద్దపాటి సుబ్బయమ్మ వగైరాల స్థలం, ఉత్తరం: రాజవీధి, దక్షిణం: జగత చిట్టయ్య గారి ఇల్లు, 2వ ప్రతి: తూర్పు: రాజవీధి, పడమర: జగత వీరన్న గారి స్థలం, ఉత్తరం: పాటంశెట్టి సూర్యనారాయణ గారి స్థలం, దక్షిణం: పెద్దపాటి దేవి వరప్రసాద్ గారి ఇల్లు, 3వ ప్రతి: తూర్పు: సంగిశెట్టి వెంకన్న గారి భూమి, పడమర: పల్ల చంద్రరావు గారి భూమి, ఉత్తరం: జగతా గంగారావు గారి భూమి, దక్షిణం: ఉమ్మడి దారి.
రిజర్వు ధర: రూ.14,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.1,40,000/-

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 16-03-2026, సమయము : సా. 4.00 గం. లకు, ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., కాకినాడ బ్రాంచి, కాకినాడ

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 13-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : కాకినాడ

5) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి ఏనుగు రామలక్ష్మి, భర్త: కన్నయ్యదొర, హామీదారుడు: (2) శ్రీమతి పెద్దాడ గౌరీ కుమారి, భర్త: వీర వెంకట సత్యనారాయణ
బకాయి మొత్తము: తేది: 30-11-2023 నాటికి రూ.8,73,765/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: 145.20 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి ఏనుగు రామలక్ష్మి కు చెందిన నివాస గృహము, డోర్.నెం.5-75, జి. రాగంపేట, పెద్దాపురం మండలం, పాత తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం. 4726/2011, తేది: 18-11-2011 మరియు సరిహద్దులు: తూర్పు: దేవళ్ళ సుబ్బాయమ్మ వగైరాల స్థలం, పడమర: కంటే సత్తిరాజు గారి స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: గవిని శరత్ చంద్ర గారి స్థలం.
రిజర్వు ధర: రూ.6,50,000/- ధరావత్తు సొమ్ము: రూ.65,000/-

6) ఋణగ్రహీత(లు): (1) శ్రీ అమలదాసు సుబ్బారావు, తండ్రి: కృష్ణ, (2) శ్రీమతి అమలదాసు లీలావతి, భర్త: సుబ్బారావు
బకాయి మొత్తము: తేది: 29-02-2024 నాటికి రూ.6,99,466/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: 87.00 చ.గజాల స్థలం, అందులోని శ్రీ అమలాదాను సుబ్బారావు కు చెందిన నివాస గృహ భవనము, డోర్.నెం.5-33, గోనేడ, కిర్లంపూడి, పాత తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.795/2020, తేది:17-03-2020 మరియు సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: సింగం లక్ష్మి గారి ఇల్లు, ఉత్తరం: కోలా రాంబాబు గారి ఇల్లు, దక్షిణం: అమలదాసు గంగా వీర సత్యనారాయణ గారి ఆస్తి.
రిజర్వు ధర: రూ.8,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.80,000/-

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 18-03-2026, సమయము : సా. 4.00 గం. లకు, ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ఏలూరు బ్రాంచి, ఏలూరు

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 17-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : ఏలూరు

7) ఋణగ్రహీత(లు): (1) శ్రీ చప్పిడి సత్యనారాయణ, తండ్రి: వీర్రాజు, (2) శ్రీమతి చప్పిడి సత్యవతి, భర్త: సత్యనారాయణ, (3) శ్రీ చప్పిడి వీరమణికంఠ, తండ్రి: సత్యనారాయణ, హామీదారుడు: (4) శ్రీమతి షేక్ బీబీజాన్, భర్త: షేక్ రామ్‌తుల్ల
బకాయి మొత్తము: తేది: 30-11-2024 నాటికి రూ.23,25,383/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు : 156 చ.గజాల స్థలం, అందులోని శ్రీ చప్పిడి సత్యనారాయణ కు చెందిన నివాస గృహ భవనము, సమీప డోర్.నెం.5-24, సూరప్పగూడెం పంచాయితీ, పాతూరు గ్రామం, భీమడోలు మండలం, పాత పశ్చిమ గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.2961/2013, తేది: 20-05-2013 మరియు సరిహద్దులు: తూర్పు: పంచాయితీ రోడ్డు, పడమర: చిన్ని సుబ్బారావు, కిలాడ అచ్చిరాజు గార్ల నడక దారి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: చప్పిడి శ్రీనివాసరావు గారి స్థలం, ఇల్లు.
రిజర్వు ధర: రూ.26,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.2,60,000/-

8) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి షేక్ బీబీ ఝాన్, భర్త: రామ్ తుల్ల, (2) శ్రీ షేక్ రజాక్, తండ్రి: రామ్ తుల్ల, హామీదారులు: (3) శ్రీ చప్పిడి సత్యనారాయణ, తండ్రి: వీర్రాజు, (4) శ్రీ చెక్క వెంకట నాగ మురళి కనకరాజు, తండ్రి: వెంకట సూర్యనారాయణ
బకాయి మొత్తము: తేది: 30-11-2024 నాటికి రూ.6,10,493/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: 54.7 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి షేక్ బీబీ ఝాన్ కు చెందిన నివాస గృహము, డోర్.నెం.6-74, పాతూరు, సూరప్పగూడెం, భీమడోలు మండలం, పాత పశ్చిమ గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.2973/2020, తేది: 14-07-2020 మరియు సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: షేక్ హుస్సేన్ గారి వాటా స్థలం, దక్షిణం: సుమారు 20 గజముల స్థలం ఆవల పంటబోదె.
రిజర్వు ధర: రూ.5,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.50,000/-

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 04-03-2026, సమయము : సా. 4.00 గం. లకు, ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ఏలూరు బ్రాంచి, ఏలూరు

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 02-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : ఏలూరు

9) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి పాలెపు స్వరాజ్యం, తండ్రి: సత్యనారాయణ, (2) హామీదారుడు: శ్రీ మేడపాటి రవి శంకర్ రెడ్డి, తండ్రి: కృష్ణారెడ్డి
బకాయి మొత్తము: తేది: 30-11-2023 నాటికి రూ.44,36,091/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: 163.40 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి పాలెపు స్వరాజ్యం కు చెందిన గృహ భవనం, డోర్.నెం.5-135/3, నోవా కాలేజీ దగ్గర, లక్ష్మీ నరసింహా నగర్, తంగెళ్ళమూడి, ఏలూరు, పాత పశ్చిమ గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.3363/2020, తేది:03-06-2020 మరియు సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.15,16, పడమర: 33 అడుగుల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.10, దక్షిణం: ప్లాట్ నెం.11.
రిజర్వు ధర: రూ.45,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.4,50,000/-

1. అత్యధిక బిడ్డుతో విజయవంతమయిన పాటదారుడు పాటధర మొత్తంలో 25% వెంటనే అధీకృత అధికారికి చెల్లించవలసి ఉంటుంది మరియు మిగిలిన మొత్తము 15 రోజులలోగా చెల్లించవలసి ఉంటుంది. పాట మొత్తం సొమ్మును 15 రోజులలోపు చెల్లించకపోయిన యెడల జమ చేసిన 25% సొమ్ము నిలిపివేయబడుతుంది. మరియు ఆస్తిని మరలా విక్రయించుటకు బ్యాంకునకు అధికారం ఉంటుంది.
2. ఆసక్తి కలిగిన వ్యక్తులు ఆస్తిని పరిశీలించడానికి ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి, ప్రధాన కార్యాలయములో అనుమతి పొందిన తరువాత అధీకృత అధికారిని సంప్రదించి ఏదైనా పని దినమున పని వేళలలో చూసుకొనవచ్చును.
3. ఏమైనా స్థానిక పన్నులు లేదా ఎక్సైజ్ డ్యూటీ మరియు ఏ రకమైన చట్టపరమైన బకాయిలు ఆస్తిపై ఉన్న యెడల అవి చెల్లించు బాధ్యత కొనుగోలుదారు వహించవలెను. ఆస్తి రిజిస్ట్రేషన్ కు అయ్యే స్టాంప్ డ్యూటీ ఖర్చులు మరియు ఇతరములు కొనుగోలుదారుడే చెల్లించవలెను.
4. ఆస్థి అమ్మకానికి సంబంధించి తుది నిర్ణయం బ్యాంక్ వారిదే, దానిపై ప్రశ్నించే అధికారము ఉండదు.
5. ఎటువంటి కారణములను చూపకుండా వేలము/అమ్మకములను రద్దు చేయు లేదా వాయిదా వేయు అధికారము బ్యాంక్ కలిగి ఉంటుంది.

ప్రదేశం : రాజమహేంద్రవరం, తేది : 13.02.2026 సం/- అధీకృత అధికారి, ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్.,

ఈవోకు ఆభరణాలు అందజేస్తున్న భక్తుడు

5.66 కిలోల వెండి వస్తువుల సమర్పణ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురం లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి ఓ భక్తుడు 5.66 కేజీల వెండి ఆభరణాలు బహూకరించారు. మండలంలోని లక్ష్మీపురానికి చెందిన కొచ్చెర్లకోట సత్య వెంకట లక్ష్మీనరసింహం దంపతులు ఆలయంలోని పంచముఖ ఆంజనేయస్వామికి వెండి కవచంతో పాటు వెండితో తయారు చేయించిన వివిధ రకాల ఆభరణాలను ఆలయ అధికారులకు శనివారం అందజేశారు.

విద్యా రంగానికి అరకొర కేటాయింపులు: ఏపీటీఎఫ్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి అరకొరగా నిధులు కేటాయించడం సరికాదని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.రెడ్డిదొర తెలిపారు. రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం రూ.32 వేల కోట్లు మాత్రమే కేటాయించడం బాధాకరమన్నారు. ఈ మొత్తంలో తల్లికి వందనం పథకానికి సుమారు రూ.12 వేల కోట్లు అవసరమవుతాయని వివరించారు. బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 6 శాతం నిధులు కూడా కేటాయించకపోవడం శోచనీయమన్నారు. అరకొర నిధులతో విద్యా రంగాన్ని ప్రభుత్వం ఎలా బలోపేతం చేస్తుందని ఆయన శనివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు.

దుబాయ్‌లో ఉద్యోగావకాశాలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఓవర్సీస్ మ్యాన్‌పవర్ ఆఫ్ ఏపీ భాగస్వామ్యంతో దుబాయ్‌లో కన్‌స్ట్రక్షన్ వర్కర్ ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జితేంద్రబాబు తెలిపారు. షట్టరింగ్, జిప్సం కార్పెంటర్, మసన్, జాయినరీ ఫినిషింగ్ కార్పెంటర్, జాయినరీ పెయింటర్‌లో అనుభవజ్ఞులై, 22-45 ఏళ్లలోపు వయసున్న పురుషులు అర్హులన్నారు. ఆంగ్లం/ హిందీ వచ్చి ఉండాలని.. ఔత్సాహికులు రెండేళ్ల కాలపరిమితితో ఒప్పంద ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 99888 53335 నంబరును సంప్రదించవచ్చని ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా అండర్-12 క్రికెట్ బాలుర జట్టును ఎంపిక చేసినట్లు ఆ సంఘ త్రిసభ్య కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 16 నుంచి 19 వరకు గుంటూరు వేదికగా నిర్వహించే సెంట్రల్ జోనల్ అంతర జిల్లాల క్రికెట్ పోటీల్లో క్రీడాకారులు పాల్గొంటారని శనివారం వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

క్రీడాకారులు వీరే: వీర కొట్టు(కెప్టెన్), విక్రం నిహాల్ తేజ్(వైస్ కెప్టెన్), ఏఎల్ఎస్ శ్రీరామ చౌదరి, బి.ధీరజ్ నాయుడు, కార్తికేయ, రాహుల్ వర్మ, హేమ శరణేశ్, జాషిత్, భువన రామవర్మ, హనుకీర్తన్, జి.పుష్పనాథ్, టి.గోకుల్, కె.సాయి దీపక్, మహేంద్ర వర్మ, అఖిల్ వర్మ, హాోషిక్‌శ్రీ.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

92.7 FM Rajamahendravaram — 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు — ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2022 AL 6 Tyres Tipper 4.5 Tones Wheel Base 2820 For Sale. * Wanted 19 Seater AC Bus 2022 Model. ✆ 9391989999.

2023 మోడల్ అశోక్ లేలాండ్ Ecomet AP 39 UQ9949 గల వాహనం ఏ కండిషన్‌లో ఉన్నదో అదే కండిషన్‌లో అమ్మకానికి కలదు. సంప్రదించండి. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, D.No.26-4-11, NSC బోస్ రోడ్, తణుకు, 534211. సెల్: 94914 45213, 94935 45702.

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీవర్క్స్ ★25 సం||ల అనుభవం ★5 సం||ల గ్యారంటీతో వర్క్స్ ★బాత్‌రూమ్ లీకేజికి గ్రౌటింగ్ ఎపాక్స్. ✆ 9494002285, 9951607504

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ ★25సం|| అనుభవం, 5సం|| గ్యారంటీ ★వాసనలేని, మరకలుపడని బేయర్ కెమికల్స్ ★ చెదలు, బొద్దింకల నివారణ. 9494002285, 9951607504.

INDUSTRY

MACHINERY FOR SALE

నాన్‌ట్రేడింగ్ రైస్‌మిల్లు అమ్మకమునకు కలదు. ఉంగుటూరు మండలం, చినవెల్లమిల్లి గ్రామంలో 14 సెంట్ల స్థలంలో E/F. ✆ 8977562442, 9949992582.

REAL ESTATE

ఖండపల్లి గ్రామంలో కాముట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం, పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. Cell: 9392122526.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర:9399955545.

263 చ||గ|| ఇంటి స్థలం పాలకొల్లు సబ్‌స్టేషన్ వెనుక & 3.18 య. అగ్రికల్చర్ పొలం గుంపర్రు శివారు దగ్గర అమ్మకం. Cont: 98480 95777.

FLAT FOR SALE

Tadepalligudem Opp to Sai mander, Near DS Cheruvu, Sai Plaza, D.No: 4-12-9, Flat No: 202, 2B/R, Flat sale. Ph: 9866368163.

ఏలూరు అశోక్‌నగర్ మహాలక్ష్మి డివైన్‌లో వెస్ట్‌ఫేస్‌గల 2BHK ఫ్లాట్ అన్ని వసతులతో అమ్మకమునకు కలదు. ✆ 97045 20535.

ఏలూరు శ్రీరామ్‌నగర్ 9 వ రోడ్ భారత్ రెసిడెన్సీ శ్రీశ్రీ అపార్ట్‌మెంట్స్ 1400 SFT వెస్ట్‌ఫేస్ 3BHK అన్ని వసతులతో అమ్మకము. ✆ 94908 32541.

ఏలూరు ఆశ్రమం దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్ మహీమెన్షన్‌లో 2BHK 1300 sft ఫ్లాట్ అమ్మకం. ✆ 94401 88188, 95539 66666.

తణుకు టౌన్‌హాలు వద్దగల సాయితేజ అపార్ట్‌మెంట్ G.Floorలో GF-2(2Bed Room) ఫ్లాట్ (Lift, జనరేటర్ సౌకర్యముతో) అమ్మబడును. 94922 93754.

ఏలూరు సత్రంపాడు చెట్టు సెంటర్ రోడ్డులో KK రెసిడెన్సీలో 3BHK 2100SFT ఫ్లాట్ అన్ని వసతులతో గలది అమ్మకము. కాంటాక్ట్: 83281 45566.

2BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. వృద్ధాశ్రమం ప్రక్కన చినఅమిరం, భీమవరం. ధర: 16,99,999/- సంప్రదించండి. ✆ 94414 58357.

ఏలూరు ఆశ్రమం దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్‌లో సూర్యరెసిడెన్సీ 3BHK 2040 SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. 94401 88188-95539 66666

భీమవరం ASRనగర్‌లో కళ్యాణ్ రెసిడెన్సీ, 4th ఫ్లోర్, 2BHK, 1175sft, కార్ పార్కింగ్ Flat తో అమ్మబడును. శ్రీనివాస్: 9849179618

T.P.గూడెం సుబ్బారావుపేట, వెంకట్రామ & కో టవర్స్ నందు 2 బెడ్‌రూమ్ ఫుల్లీ ఫర్నీచర్ గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ (విత్) కార్ పార్కింగ్ అమ్మకము. ✆ 93464 74893.

ఏలూరు- శాంతినగర్ మెయిన్‌రోడ్, ఆంజనేయస్వామి గుడి వద్ద 3 BHK 1400 Sft, E F ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 82476 32961.

HOUSE FOR SALE

Independent House Clear Title D/No. 39-16-41, Nr. Nirmala Hospital, Muralinagar, Vizag for sale. Contact: 9948295562.

VJA, భవానీపురం, స్వాతి థియేటర్ దగ్గరలో బ్యాంకు సెంటర్‌లో NH నుండి 2వ బిట్ 40Ft లోపల 150 గ||ల G+1 ఇల్లు అమ్మకం ✆ 9573059117

ప॥గో॥జిల్లా T.P.గూడెం కొత్తబ్రిడ్జి ప్రక్కన కడకట్లలో 300 చ||గ|| స్థలంలో బిల్డింగ్ అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. తూర్పు ఫేసింగ్. ✆ 79746 93758.

ఏలూరు తంగెళ్ళమూడి లూనాని నగర్‌లో 140 చ||గ|| పడమర ఫేసింగ్ 2 BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. సంప్ర|| ✆ 79893 11996.

పశ్చిమగోదావరి జిల్లాలో మొగల్తూరు మండలం మెయిన్ రోడ్డు ఆనుకుని 3 అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్ర|| ✆ 79898 19579.

జంగారెడ్డిగూడెం శేషాద్రినగర్‌లో 2BHK పప్పులమిల్లుపద్ద 2BHK ఈస్ట్, నూకాలమ్మ గుడిఎదురుగా 36X50 200 గ|| ప్లాట్స్ కలవు. డెవలప్‌మెంట్స్ కొరకు 200 గ||లు ఈస్ట్‌ఫేస్ స్థలం కావలెను. ✆ 98493 22763.

LAND FOR SALE

Industrial Land Sale. 2.60 Acrs (SG), Nidadavole, EG Dist. ✆ 9440143154, 8142961443.

గోపాలపురం కొయ్యలగూడెం నేషనల్‌హైవే ఫేసింగ్ 6ఎకరముల కోకో, కొబ్బరి ఆదాయంలో ఉన్న బోరుతో అమ్మకం కలదు. 98482 08204, 98663 93672

ద్వారకా తిరుమల (ఆంధ్రప్రదేశ్) సమీపంలో రిసార్ట్ ప్రాజెక్టులు & నానో పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి ప్రతిపాదన

AP ప్రభుత్వం జారీచేసిన GO No.30, Dt.24.09.2025 (టూరిజం పాలసీ) & GO No. 31, Dt. 09.03.2025 (నానో ఇండస్ట్రియల్ పార్క్స్ పాలసీ) ప్రకారం నోడల్ ఏజెన్సీ అనుమతికి లోబడి ఏలూరు జిల్లా, ద్వారకా తిరుమల మండలం 1) గుండుగొలనుగుంట (AC. 16-50 సెంట్లు) & 2) వెంకటకృష్ణపురం (AC. 14-16 సెంట్లు) లోని మా భూములలో టూరిజం రిసార్ట్స్, పిలిగ్రిమ్ కాటేజీలు, MICE సెంటర్లు / Time Share / వెడ్డింగ్ హాల్స్, కాటేజ్ / రెసిడెన్షియల్ / కమర్షియల్ ప్లాట్లు, నానో ఇండస్ట్రియల్ పార్కులు, వేర్‌హౌస్/ కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, ఇవి కాకున్నా ఇతర పరస్పర ఆధారిత లాభదాయక ప్రాజెక్టులు ప్రజా ప్రయోజనం కోసం అభివృద్ధి చేయదలచినాము. దామాషా నిష్పత్తిలో (ఎకరాల వారీగా / LLP లో వాటా మూలధన రూపంలో) టూరిజం రిసార్ట్స్, నానో ఇండస్ట్రియల్ పార్కులలో పెట్టుబడి గానీ, ల్యాండ్స్ రూపంలో ఇన్వెస్ట్ చేయుటకు గానీ ఆసక్తిగల ఇన్వెస్టర్స్ సంప్రదించండి.
వి. ప్రభాకర్ Advocate & Corporate Consultant భూమి యజమాని 9B, MLA Colony, Rd 12, Banjara Hills, Hyd. ఫోన్ వాట్సప్ నెం. 9440524616 E-mail: prajnana.parks@gmail.com

1 ఎ|| 10 సెంట్లు ఖండపల్లి హైవే నుండి పేకేరు వెళ్ళు తారురోడ్డుకు ఎడమ వైపు అన్ని పంటలకు అనువైన భూమి అమ్మబడును. నో బ్రోకర్స్. 94922 93754.

ఏలూరు దుగ్గిరాల NH ఫేసింగ్ 2 1/2 ఎ|| కమర్షియల్ ల్యాండ్ & అశోక్‌నగర్ ఆయుష్ హాస్పిటల్ దగ్గర N/S రోడ్స్‌తో 2400 చ||గ||లు అమ్మకం. ✆ 92969 57239.

ప॥గో॥జిల్లా తాడేపల్లిగూడెం దగ్గరలో 10 ఎకరాల పామాయిల్ తోట (పొలము) అమ్మకం. నో బ్రోకర్స్ సంప్ర: 97042 01159, 95153 24369.

ఉంగుటూరు మండలం నాచుగుంట గ్రామంలో 216 జాతీయరహదారికి 1 కి.మీ. దూరంలో రెండు బోరు బావులతో కూడిన 9.17 ఎకరాల వ్యవసాయ భూమి మొత్తముగాగాని, బిట్లుగాగాని అమ్మకానికి కలదు. Cont: 7416587480

PLOT FOR SALE

Eluru City - Prime Plot RR Peta, Near Alluri Sitharama Raju Statue, 249 Sq.Yds, Genuine Parties. Ph: 7386112277.

Plots Sale. Nr. by International Airport, Beach & Upcoming IT Parks, Bhogapuram in VMRDA & AP RERA Aprvd. Gated Commun. Project (Vizag) 8885537799.

ఏలూరు అమీనాపేట NGO's కాలనీ 1 వ రోడ్డులో సౌత్‌ఫేస్ గల 630 చ||గ|| స్థలము అమ్మబడును. ✆ 97045 20535.

ఏలూరు RRపేట, మాగంటివారి వీధిలో 600 చ||గ||ల తూర్పు ఫేస్ స్థలము (కొలతలు 60x90) అమ్మబడును. ✆ 99082 44621, 87904 61025.

ఏలూరు, పడమర వీధి, అంబికా థియేటర్ సెంటర్ నుండి వెంకటేశ్వర స్వామి గుడివైపు 114 గ|| తూర్పుఫేస్ కమర్షియల్ స్థలము అమ్మకం. 78339 97777.

ఏలూరు- కొత్తపేట దాసరివారి వీధిలో 158 చ||గ|| స్థలం తూర్పుఫేసింగ్ గలది అమ్మకమునకు కలదు. సెల్: 63093 70495, 77939 74822.

ఏలూరు మినీబైపాస్ గ్రీన్ సిటీ బ్యాక్‌సైడ్ పోలీస్ కాలనీ పంచాయితీ లేఅవుట్‌లో 30X48 160 గ||లు స్థలం అమ్మకము. ✆ 99123 23712.

ఏలూరు గ్రీన్ సిటీలో 150 గ||లు, 200 గ||లు, 300 గ||లు, గజం 15,000 రూ||లకే అమ్మకమునకు కలదు సంప్ర: సెల్: 94406 71303.

ఏలూరు నిమ్మకాయల యార్డ్ SMR ఇంటి దగ్గర ప్లాట్‌నెం. 183 240 చ||గ|| ఇంటి నిర్మాణమునకు అనువైన స్థలము అమ్మకము. ✆ 93810 31966.

ఏలూరు లక్ష్మీవరపుపేట రాములవారి గుడి దగ్గర సుమారుగా 410 చ||గ|| స్థలం అమ్మకానికి కలదు. Cont: 99894 59623

భీమవరం PP రోడ్, భారతీయ విద్యాభవన్ స్కూల్ దగ్గరలో 200 చ॥గ॥ స్థలం ఫెన్సింగ్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. సెల్: 9392122526.

భీమవరం మున్సిపాలిటీ పరిధిలో మారుతినగర్ layout నందు EF 33 అడుగుల రోడ్డులో 300 గజాల P.No.13,14 లను అమ్మబడును. 94922 93754

తాడేపల్లిగూడెం టీచర్స్ కాలనీలో పడమర ఫేసింగ్ గల 310 చ||గ|| ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర: 70135 64949.

తాడేపల్లిగూడెంలో 515 చదరపు గజముల స్థలము N/F అమ్మకమునకు కలదు. కావలసినవారు సంప్రదించండి. 9491625970 నాగేశ్వర్‌రావు.

కె.సావరం రోడ్డులో భారతీ కాన్వెంట్ ఎదురుగా 262 చ.గ., 500 చ.గ. స్థలాలు అమ్మబడును. వివరాలకు 92472 27391 సంప్రదించండి.

తణుకు- వేల్పూరు రోడ్ కరెంటు ఆఫీసు ఎదుట రామాలయం వీధిలో ద॥ ఫే॥ 230 చ||గ|| స్థలం బిల్డింగ్‌తో సహా అమ్మకం. కాంటాక్ట్ సెల్: 92466 56666.

నర్సాపురం గాంధీనగర్-1లో అన్ని వసతులు కల్గిన 7 సెంట్లు (331 గజాలు) ఈస్ట్ ఫేస్ స్థలము అమ్మబడును. సంప్రదించవలసిన నెం: 99480 17232.

తూ॥గో॥జిల్లా, రావులపాలెం దగ్గర ఆత్రేయపురంలో తూర్పుఫేసింగ్ 638 చ||గ|| (33అ x 174అ)స్థలం అమ్మబడును. Cell: 8019185145, 9393872125

ఏలూరు N.R.పేట స్థలము అమ్మకము జాన్ వీధి, సిరి హాస్పటల్ ప్రక్కన కార్నర్ బిట్టు 500 చ॥గ॥ స్థలము (క్లియర్ టైటిల్)తో అమ్మకము ✆ 94906 11223

COMMERCIAL SPACE FOR SALE

కమర్షియల్ పొలము అమ్మకము ఏలూరు- దొండపాడు దత్తాశ్రమము ఇన్ గేట్ ఎదురు రోడ్డులో టేకు తోట గల 1 ఎకరము కమర్షియల్ పొలము అమ్మకము. ✆ 94906 11223

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 9848531544. bit.ly/4rMldEv

AGRICULTURE LANDS

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

పశ్చిమగోదావరి నరసాపురం మండలం చిత్తవరం గ్రామంలో 2 ఎకరాల వరిపొలం అమ్మకమునకు కలదు కావలసినవారు సంప్రదించగలరు: 9440028025.

TO LET

COMMERCIAL

ఏలూరు శనివారపుపేట సొసైటీ బ్యాంక్ ప్రక్కన మెయిన్‌రోడ్డు ఆనుకుని G+1 కమర్షియల్ బిల్డింగ్ వ్యాపార సంస్థలకు అద్దెకు. ✆ 99700 00901.

భీమవరంలో రన్నింగ్‌లో ఉన్న అన్ని వసతులు కలిగి మెయిన్ రోడ్‌లో ఉన్న లాడ్జి అద్దెకు ఇవ్వబడును. ✆ 89853 11167.

బిల్డింగ్ అద్దెకు ఇవ్వబడును తాడేపల్లిగూడెం హౌసింగ్‌బోర్డ్ కాలనీలో MIG 176 Plot, మెయిన్ లైన్‌లో గల, 80 Sft రోడ్ ప్రక్కన, SVR సెంటర్ కి దగ్గరగా గ్రౌండ్ ఫ్లోర్ (1900 Sft) మరియు రెండు ఫ్లోర్స్ కలిగిన, క్రొత్తగా నిర్మించిన బిల్డింగ్, (1850 Sft each) బ్యాంక్స్, ఇన్సూరెన్స్ కంపెనీస్, స్కూల్స్, మరియు ఇతర అవసరాలకు అనుకూలమైనది అద్దెకు ఇవ్వబడును. కావలసినవారు ఈ క్రింది నెంబర్‌ను కాంటాక్ట్ చేయవలసిందిగా విజ్ఞప్తి. 86887 13596, 90322 88266

JOBS

WANTED KARUNYA GROUP OF INSTITUTIONS (Reputed Nursing Institutions established since 2004 – over 22 years of excellence) Applications are invited for the following Teaching and Non-Teaching positions: TEACHING STAFF • M.Sc. (Nursing) – 4 Nos. • B.Sc. (Nursing) – 4 Nos. (Lodging and boarding facilities will be provided for eligible candidates) NON-TEACHING STAFF CLERK – 2 Nos. (with knowledge of Computers - MS Office) Interested candidates may send their resume to goabedin@gmail.com Walk-in-Interview DATE: 16-02-2026 to 21-02-2026 (Monday to Saturday) TIME: 9:00 AM to 4:00 PM Bring original certificates and photocopies for verification. VENUE MOTHER THERESA COLLEGE OF NURSING Sagar Complex, Seven Hills Road, Opp. Pallam Raju Nagar, Road No.1, Kakinada - 533001, A.P. Contact: 9492802345, 9247255155

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

Wanted Staff MNC Software Company Role: Data Analyst (Training & Placement) Q: B.Tech, Degree, MCA, MBA, 2021 to 2025 Batches only Salary: 50K ✆ 8179805919.

Wanted Senior Medical Representatives HQ Tanuku, Bhimavaram Maxiglow Healthcare Hyderabad. 9490330009

ఏలూరు జ్ఞానిక TVS షోరూమ్ పాతబస్టాండ్, సత్రంపాడులో వర్క్‌చేయుటకు కావలెను. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ 10-14 వేలు, టెలికాలర్స్ 14-18 వేలు, డేటా ఆపరేటర్స్ 9-14 వేలు, సేల్స్ ఆపరేటర్స్ 9-14 వేలు వర్క్‌షాపు మేనేజర్స్ 14-25 వేలు ట్రైనీ టెక్నీషియన్స్ 12-25 వేలు, హెల్పర్స్ 9-12 వేలు సంప్రదించండి. ✆ 70957 09292, 94922 25959.

WANTED ఇంట్లో ఉండే మహిళా వంటకారి కావలెను. ఆర్యవైశ్య (లేదా) బ్రాహ్మణ సంఘానికి చెందిన వారికి ప్రాధాన్యం. 9281422480

కుక్స్, బేటీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ 10 /12 /24 గం॥లు. జీ॥ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

భీమవరం ఇభ రెడీమేడ్ షోరూమ్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, క్యాషియర్, ఫ్లోర్ మేనేజర్ కావలెను. ✆ 92466 77388, 99089 91239.

తాడేపల్లిగూడెం జ్యూస్ స్టాల్ నందు పనిచేయుటకు అనుభవం గల "జ్యూస్ మాస్టార్" కావలెను. సంప్ర: 96762 49036.

భీమవరంలో బేకరీ స్వీట్ షాపులో జ్యూస్, ఫ్రైడ్ చికెన్, చైనీస్ చేయుటకు మాస్టర్స్ కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్: 89853 11167.

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్ చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18k to 20K. ✆ 96404 00073, 98485 71888.

ఇంటిపని, వంటపని, గార్డెనింగ్ చేయుటకు మనుషులు కావలెను. వసతి సౌకర్యం కలదు. ఉచితంగా, వైజాగ్. ✆ 9848129992

మార్కెటింగ్ కొరకు మంచి జాబ్ చక్కని వ్యాపారతత్వం బాధ్యత నిజాయితీ గలవారు & మార్కెటింగ్ మేనేజ్ వెంటనే కావలెను. ✆ 7396110551, 9542631635.

జ్యూవెలరీ షోరూంలో సేల్స్‌గర్ల్స్ కావలెను. Q:10th, 15kతో. హాస్టల్ వసతి, ఫోటో బయోడేటా వాట్సాప్ 9494794886. sravanagold5@gmail.com

వే బ్రిడ్జ్ ఆపరేటర్స్ కావలెను లేడీస్ /జెంట్స్ వేల్పూర్ ప.గో. జిల్లా. Cell no: 9121155627

Hyd శ్రీనివాస హోమ్‌కేర్ సర్వీస్ నందు పేషంట్ & బేబీకేర్ ఇంటిపని, సెక్యూరిటీగార్డ్స్ స్త్రీ+పు కావలెను. జీతం: 18వేలు to 20వేలు. భోజనం+వసతి కలదు. ✆ 91608 71516, 93810 29586

HDFC లైఫ్‌ఇన్సూరెన్స్ కంపెనీకి ఫైనాన్షియల్ కన్సల్టెంట్ కావలెను. Q:10 to డిగ్రీ. వ:18-60 సం॥. రిటైర్డ్‌పర్సన్స్ & గృహిణులు SABP. ✆ 63001 61816

గాయత్రి హోమ్‌కేర్‌లో పేషెంట్‌కి సేవలుచేయుటకు Exp. స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. ✆ 7569103916.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

(1) సీనియర్ సేల్స్ ఇంజనీర్స్/ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ డిగ్రీ/ డిప్లొమా/ ITI (2) సీనియర్ సర్వీస్ ఇంజనీర్స్ & సర్వీస్ టెక్నీషియన్స్ ఎలక్ట్రికల్/మెకానికల్ నందు డిగ్రీ/ డిప్లొమా/ ITI కలిగి అనుభవంగల వారు/ ఫ్రెషర్స్ ప్రముఖ ఎయిర్ కంప్రెషర్ కంపెనీ వారికి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాలలో పనిచేయుటకు కావలెను. 9848113083, మెయిల్: coastguru@gmail.com

ప్రముఖ కంపెనీలో భీమవరం, తణుకులో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ (డిగ్రీ) మరియు లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ (MS Word) కావలెను. 98499 98529.

అబిడ్స్ నందు గల హోటల్ గీతాంజలిలో కౌంటర్ బాయ్ మరియు హౌస్‌కీపింగ్ లేడీస్ కావలెను. సంప్రదించండి. 9908137666.

Wanted In Eluru Supervisor, Sales Man Accountant & Lady Computer operator Fiber Splicing Technician **Fiber Net** Eluru ✆ 7799707707

FACULTY/ TEACHERS

Wanted faculty Urgently Required Maths Faculty for IPE & JEE Mains. Contact: 86390 45758.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/5న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునోత్రి ప్యాకేజీలు చార్‌ధామ్, జైల్‌లో అమర్‌నాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవర్, శ్రీమద్ర టూర్స్. ✆ 94901 19768.

గమనిక క్లాసిఫైడ్ ప్రకటనలు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో విచారణ చేసుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనలను చూసి లావాదేవీలు చేసుకునేవారు క్రెయిములు ఈ వార్తా పత్రికకు ఎటువంటి బాధ్యత లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించే సేవల విషయంలో తప్పు ప్రకటనలిచ్చి ప్రజలను మోసం చేసినా ప్రకటనదారులే బాధ్యులు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర ★ For the Information of Trade & Industry ★ గోదావరి జోన్ ఫ్లాట్ ట్రేడ్ సరఫరా ఫాం గేటు (గుడ్డు ధర రూ. 5.10 పై॥) తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం — CLASSIFIEDS

ఆహా! .. ఏమి రుచి

aha@eenadu.in

జిల్ జిల్ జిలేబీ!

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదూ! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

ఆలూతో

కావలసినవి

బంగాళదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమ పువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఆరేడు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలోకి ఈ పిండిని కొంత తీసుకుని.. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలుంచి తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త కాస్తగా కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకట్రెండు నిమిషాలు నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించి 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోతుంది.

ఇమర్తీ

కావలసినవి

మినప్పప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమ పువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినప్పప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంచేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో అంతే పరిమాణంలో నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. కాస్త పిండిని పేస్ట్రీ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనిచ్చి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మారిస్తే సరిపోతుంది. చక్కటి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా తిప్పి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్లు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి ఉంచాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు చేర్చి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కొంత చొప్పున చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు ఆరోగ్యకరం కాదు కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచీ స్టిక్స్' రెసిపీ..

● షెఫ్ స్పెషల్

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పౌడర్, కారం - స్పూన్ చొప్పున, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, అల్లం ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పౌడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి పిండి తయారయ్యేలా మళ్లీ మళ్లీ కలిపి.. పక్కనుంచాలి. ఒక పావుగంట నానిన తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెల్లా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడుగ్గా స్టిక్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలూ ఒకే మందంతో ఉంటే.. సమంగా వేగుతాయి. కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పొడి చల్లి ఎగరేసినట్లు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలవుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పటి నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చేశారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికేదో థ్రిల్లర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూస్తున్నా. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్నే చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టినట్టయ్యింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనివ్వలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా.. ఆవాలు చిటపటమంటూ చిందులేస్తే ముఖాన పడ్తాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, భేషుగ్గా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరగాయ ముక్కలు వేసి మళ్లీ మూత పెట్టేశా. రంచనుగా నిమిషానికోసారి మూత తీసి, ఎడాపెడా కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పాతికసార్లు మూత తీయడం, కలపడం అయ్యాక.. కారం, ఉప్పు, పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెల్తురు రాదు. మళ్లీ మూతపెడితే చీకట్లో తీయలేనని.. ఒక కూనిరాగం తీయడం, ఒకసారి కలపడం చొప్పున ఐదారు నిమిషాలు కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి స్టవ్వు కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నల్లగా మాడిన ముక్కలు చూసి.. బెదిరిపోయా. నాన్న విసుక్కోడానికి బదులు 'బొగ్గుల్ని వేయించావా ఏంటి?' అని నవ్వడమే కాదు.. అంత మాడినా గమ్మున తినేశారు. అమ్మ వచ్చాక.. 'ఇన్ని ముక్కలకి కప్పు నూనె పోయాలి. గుళ్లో తీర్థం తీసుకున్నట్టు కూస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

● పాఠకవంట

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించవచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో అప్పాలు చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.

– సి. అశ్విని, హైదరాబాద్

ప్రత్యేక పర్యాటక రైల్లో కశ్మీర్ లోయ, వైష్ణో దేవి యాత్ర

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: కశ్మీర్ లోయ అందాల వీక్షణతో పాటు వైష్ణో దేవి పుణ్యక్షేత్రాన్ని దర్శించాలనుకునే భక్తుల సౌకర్యార్థం ఏప్రిల్ 11వ తేదీన భారత్ గౌరవ్ రైలు పేరుతో ప్రత్యేక పర్యాటక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శనివారం తెలిపారు. ఈ ప్రత్యేక పర్యాటక రైలు పెనుకొండ, ధర్మవరం, అనంతపురం, గుత్తి, కర్నూలు, గద్వాల్, మహబూబ్‌నగర్, సికింద్రాబాద్ నుంచి నడుస్తుందని చెప్పారు. ఈ యాత్రలో కేంద్ర ప్రభుత్వం 33 శాతం రాయితీ కల్పిస్తోందన్నారు. టికెట్ల బుకింగ్ కోసం నేరుగా ఫోన్ నంబర్ 93550 21516లో సంప్రదించాలని లేదా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడానికి www.tourtimes.in చేయవచ్చన్నారు. యాత్రలో భాగంగా ఆగ్రా, మథుర, శ్రీనగర్, అమృత్‌సర్, దిల్లీ తదితర ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. పదమూడు రోజుల ఈ యాత్రకు ఒక్కొక్కరికి టికెట్ ధర స్లీపర్‌లో రూ.42,400, థర్డ్ ఏసీలో రూ.54,000, సెకండ్ ఏసీలో రూ.61,000, ఫస్ట్ ఏసీలో రూ.68,200 ఉంటుందన్నారు. వైష్ణో దేవి యాత్రలో ఆగ్రా, మథుర, హరిద్వార్, రిషికేష్, కురుక్షేత్ర, వైష్ణోదేవి, అమృత్‌సర్, దిల్లీలను సందర్శించవచ్చని.. 13 రోజుల ఈ యాత్రకు స్లీపర్ తరగతిలో రూ.36,800, ఫస్ట్ ఏసీలో రూ.65,700, సెకండ్ ఏసీ లో రూ.54,300, థర్డ్ ఏసీలో రూ.48,700 ఉంటుందని తెలిపారు. సౌత్ స్టార్ రైల్ ప్రొడక్ట్ డైరెక్టర్ విఘ్నేష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఈ పర్యాటక రైలు 2,97,130 కి.మీ ప్రయాణించిందని ఈ రైల్లో అపరిమిత దక్షిణ భారత భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్యాకేజీలో వసతి, విడిది, రవాణా, ట్రావెల్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందన్నారు.

అదృశ్యమై.. శవమై తేలి..!

చెరువులో మానవత నాగేశ్వరరావు మృతదేహం గుర్తింపు

ఈనాడు-ఏలూరు: ఏలూరు జిల్లా మానవత సంస్థ కేంద్ర నియంత్రణ ఛైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు అదృశ్యం కేసు మిస్టరీ వీడింది. ఆయన కృష్ణా జిల్లా గన్నవరం మండలం చిక్కవరం గ్రామ చెరువులో శవమై తేలుతూ శనివారం ఉదయం కనిపించారు. కుటుంబీకులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు ఆ విషయం తెలుసుకుని విషాదంలో మునిగిపోయారు. ఈ నెల 9న ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని నాగేశ్వరరావు భార్య అదే రోజు రాత్రి ఏలూరు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పలు ప్రాంతాల్లో ఆరా తీస్తూ, సీసీ ఫుటేజీలు సేకరించిన పరిశీలించినా పురోగతి లేదు. ఆగిరిపల్లి-గన్నవరం మధ్య బీబీగూడెం వద్ద రహదారిలో బైక్‌పై ప్రయాణిస్తూ వెళ్లినట్లు చివరిగా ఫుటేజీ ఒకటి లభ్యమైంది. దాని ఆధారంగా ఆ పరిసరాల్లో రెండు రోజుల నుంచి ఏలూరు టూటౌన్, ఆగిరిపల్లి పోలీసులు గాలించినా ఆచూకీ లభ్యం కాలేదు. శనివారం ఉదయం చిక్కవరం చెరువులో శవం ఒకటి తేలుతోందని స్థానికులు చెప్పగా అప్పటికే ఆ ప్రాంతంలో డ్రోన్లు వినియోగిస్తున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. చెరువు పక్కన బైకు పార్క్ చేసి దానికి సమీపంలోనే దూకి ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

మానసిక ఆందోళనతో.. సేవా కార్యక్రమాలతో ప్రఖ్యాతులు గడించిన నాగేశ్వరావు గత కొంతకాలంగా మానసిక ఆందోళనలో (డిప్రెషన్) ఉన్నారని కుటుంబీకులు, సన్నిహితుల ద్వారా తెలిసిందని పోలీసులు చెబుతున్నారు. శాఖాహారం తీసుకునే తనకు గుండెజబ్బు రావడం, స్టంట్ పడటంతో మానసికంగా కుంగిపోయారని తెలిసింది. ఫైనాన్స్ వ్యాపారం చేసే ఆయనకు ఆర్థిక ఇబ్బందులు లేవు. 'చనిపోవడానికి ముందు ఫోన్ కాల్స్ డేటా తీసి పరిశీలించాం. అవి సన్నిహితులు, కుటుంబీకులు చేసిన కాల్సేనని ధ్రువీకరించుకున్నాం. అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి ఆత్మహత్యకు కారణాలపై పరిశోధిస్తున్నాం. బండిలో కొంత నగదు, చరవాణి లభ్యం కాగా వాటిని స్వాధీనం చేసుకున్నాం' అని డీఎస్పీ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో మేస్త్రీ మృతి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో తాపీ మేస్త్రీ మృతి చెందిన ఘటన నగరంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. స్థానిక విద్యుత్తు నగర్‌కు చెందిన తాపీ మేస్త్రీ మధుసూదన్‌రెడ్డి(41) కొన్నాళ్ల కిందట భార్య నుంచి విడాకులు తీసుకున్నారు. అప్పట్నుంచి పనులు చేసుకుంటూ ఒంటరిగా నివసిస్తున్నారు. ఆయన నివాసముంటున్న ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండటంతో.. స్థానికులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మూడో పట్టణ పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బోడిగూడెం రైతులపై బైండోవర్ కేసులు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: నేవీ ఆయుధ డిపో ఏర్పాటుతో భూములు కోల్పోయే రైతులు కొందరిపై బైండోవర్ కేసులు నమోదైనట్లు తెలిసింది. బాధిత రైతులు శుక్రవారం ఏలూరు వెళ్లి కలెక్టరును కలిసి తమ సమస్యను వివరించి వచ్చారు. అనంతరం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. వీటికి వ్యతిరేకంగా బోడిగూడెం పరిధి బర్కేట్‌నగర్‌కు చెందిన ఒక యువకుడి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టాడు. దీనిని నిరసిస్తూ సదరు రైతులు ఆ యువకుడి ఇంటికెళ్లి దూషించినట్లు బాధితుడు శుక్రవారం సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సదరు రైతులపై శనివారం బైండోవర్ కేసులు నమోదైనట్లు సమాచారం. తెదేపాకు చెందిన మంగపతిదేవిపేట, బోడిగూడెం, కొయ్యలగూడేనికి చెందిన సుమారు 20 మంది నాయకులపై కేసులు నమోదైనట్లు తెలిసింది.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98482 49289.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

SARFAESI [illegible]

ఋణగ్రహీత(లు) : శ్రీ జొన్నలగడ్డ రాజశేఖర్, [illegible]

డిమాండ్ నోటీసు తేదీ: 11-03-2025 ... డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.11-03-2025 నాటికి రూ.26,47,384/- ...

బకాయి మొత్తం: తేది.12-02-2026 నాటికి రూ.31,13,559/- + తేది.13.02.2026 నుండి [illegible]

[illegible]

రిజర్వు ధర : రూ.34,15,000/- | ధరావత్తు : రూ.3,41,500/- | బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 24-03-2026 | సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు
ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం: తేది: 16-02-2026 నుండి 23-03-2026 వరకు [illegible]

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

[illegible] www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices [illegible] M/s. PSB Alliance & M/s. Baanknet [illegible] https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com [illegible] 8291220220, Mail ID: support.baanknet@psballiance.com [illegible]

[illegible]

తేదీ:12-02-2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డ్ కార్యాలయం : డి.నెం. 14-ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, వెంకటరామ పవర్‌ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

[illegible] వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.
చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

క్ర సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	1) తణుకు కళ్యాణ్ వెంకటేశ్వరరావు, తండ్రి : భాస్కరరావు, ఓసీసీ. సాయి ఇండియన్ హెయిర్ బిజినెస్, డి.నెం. 15-43, ప్రతిభ స్కూల్ ఎదురు, సుబ్బారెడ్డి కాలనీ, జంగారెడ్డి గూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534447. 2) వి.అరుణ, భర్త : భాస్కర్ రావు, డి.నెం. 19-2-17, వుంగురివారి వీధి, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా-534211. 3) బి.మంజుల, తండ్రి : ప్రసాదరావు, డి.నెం:16-228, రాజుల కాలనీ, రామచంద్రపురం రోడ్డు, జంగారెడ్డి గూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534447. 4) పి. ప్రసాదరావు తండ్రి : సత్యనారాయణ, డి.నెం:2-1-218/1, కొయ్యలగూడెం రోడ్డు, ఫైర్ స్టేషన్ సమీపంలో, జంగారెడ్డి గూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534447.	30-11-2018 / Rs. 15,00,000/-	20-11-2025 / చెల్లించవలసిన మొత్తం రూ. 41,47,898/- (అక్షరాలా నలభై ఒక్క లక్ష నలభై ఏడు వేల ఎనిమిది వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే)
	ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. TANUKTF1802270004		
	షెడ్యూల్ ఆస్తులు శ్రీమతి వి. అరుణ గారికి చెందినవి : (శ్రీమతి వాడపల్లి అరుణ, భర్త :భాస్కరరావు గారి పేరు మీద 'ఎ' షెడ్యూల్ ఆస్తి డాక్యుమెంట్ నెం. 6181/2014 లోని ఐటెమ్ నెం. 01) పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం జిల్లా రిజిస్టర్ ఏరియా, తణుకు సబ్ డిస్ట్రిక్ట్, తణుకు మండలం, తణుకు మునిసిపాలిటీ ప్రాంతం, తణుకు టౌన్, ఆర్.ఎస్.నెం. 87/4, 87/4, 882/బి, 88/4ఎ & 88/4బి & 89/2బి వద్ద ఎకరా 3.33 సెంట్లు విస్తీర్ణంలోని ఆస్తిని ఇంటి ప్లాట్లుగా అభివృద్ధి చేయబడ్డాయి మరియు డిటిసిపి హైదరాబాద్, ఎల్‌పి. నెం. 102/2014 సమీపంలోని డి.నెం. 1-254-6, లేఅవుట్ ప్లాన్ ప్లాట్ నెం. 7 కి చెందిన కొలతలు 369.44 చ॥గ॥లు లేదా 308.96 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. సరిహద్దులు: తూర్పు : ఇతరుల భూమి – 40.00 అ॥లు, దక్షిణం: ప్లాట్ నెం. 6 స్థలము – 83.09 అ॥లు, పడమర : 40'వెడల్పు లేఅవుట్ రోడ్ – 40.00 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం. 8 & 9 స్థలము – 82.06 అ॥లు.		

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం [illegible]

[illegible]

ప్రదేశం : తణుకు | అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్-64187
ఫస్ట్ ఫ్లోర్, రవి కాంప్లెక్స్ బిల్డింగ్, డి నెం.17-5-5, ఎ.ఎస్.ఆర్. స్టేడియం రోడ్డు, ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-534005.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(1) క్రింద)

[illegible] తేది.03.12.2025 నాటికి రూ.11,96,830/- [illegible] (Housing Loan A/c No.32402604410 & Home Top-UP Loan A/c No. 35387941164) + తేది.04.12.2025 [illegible]

[illegible] తేది.08.12.2025 [illegible]

[illegible] తేది. 09.02.2026 [illegible]

[illegible] రూ.11,96,830/- [illegible] తేది.04.12.2025 నుండి [illegible]

స్థిరాస్తి వివరములు

[illegible]

తేది : 09.02.2026 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ఏలూరు | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఏలూరు

• ఏలూరు • దెందులూరు • ఉంగుటూరు

స్వర్ణాంధ్ర సాకారానికి దోహదం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని పెద్దఎత్తున నిధులు కేటాయించారని ఇడా ఛైర్మన్ శివప్రసాద్ కొనియాడారు. స్వర్ణాంధ్ర-2047 సాకారానికి తాజా బడ్జెట్‌తో అడుగులు వేశారన్నారు. యువత, మహిళలు, సూపర్-6 పథకాలకు పెద్దపీట వేయడం గొప్ప విషయమని ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రామకోటి ప్రాంగణంలో లయన్ మానేపల్లి రామారావు ఆధ్వర్యాన శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. వైద్యుడు బి.వి.ఎం.నగేశ్ తన బృందంతో కలిసి సుమారు 115 మందికి వైద్య పరీక్షలు చేశారు. పలువురికి ఉచితంగా మందులు అందజేశారు.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: అగ్రహారంలో రామకోటి ఉత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. శనివారం స్వామివారికి సహస్ర నామార్చన, నిత్య హోమాలు, పట్టాభిషేకం తదితరాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళా వేదికపై వంగల శ్రావణి, శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. చిన్నారులకు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గాదంశెట్టి రమేశ్‌కుమార్ ప్రశంసాపత్రాలు అందజేశారు.

శిథిలావస్థలో వంతెన

నిడమర్రు మండలం గుణపర్రు పంచాయతీ వడ్డిగూడెం గ్రామ సమీప పంట కాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. ఓ వైపు రక్షణ గోడ పూర్తిగా ధ్వంసమైంది. వాహనదారులు, పాదచారులు ఏమాత్రం ఏమరుపాటు వహించినా.. కాలువలో పడిపోయే ప్రమాదముంది. - **న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

ఆరని వీధి దీపాలు

పెదవేగి మండలం పెదకడిమిలో వీధి దీపాలు రాత్రింబవళ్లు తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. స్తంభాలకు ఆన్ ఆఫ్ స్విచ్‌లు లేకపోవడంతో.. విద్యుత్తు వృథా అవుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈవోపీఆర్డీ షరీఫ్ తెలిపారు. - **న్యూస్‌టుడే, పెదవేగి(పెదపాడు)**

అధ్వానంగా మరుగుదొడ్లు

భీమడోలు మండలం గుండుగొలను జడ్పీ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు అధ్వానంగా తయారయ్యాయి. నిర్వహణ లోపంతో ముక్కుపుటాలు అదిరేలా దుర్గంధం వస్తోంది. మరుగుదొడ్లను శుభ్రం చేయించేలా చర్యలు తీసుకుంటామని ప్రధానోపాధ్యాయిని గారపాటి సునీత తెలిపారు. - **న్యూస్‌టుడే, గుండుగొలను(భీమడోలు)**

చెత్త పడేశారు

నిడమర్రు మండలం పెదనిండ్రకొలను పంచాయతీ పరిధిలోని పంట కాలువల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూడు, చెత్తాచెదారాన్ని ఇటీవల శుభ్రం చేశారు. వాటిని బయటకు తరలించకుండా కాలువ అంచున పడేశారు. గాలికి వ్యర్థాలు మళ్లీ కాలువలోకి వెళ్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. - **న్యూస్‌టుడే, నిడమర్రు**

ట్యాంకు నిలిచేనా!

పెదవేగి మండలం బాపిరాజుగూడెంలోని మంచినీటి ట్యాంకు శిథిలావస్థకు చేరింది. పైభాగంలోని పిల్లర్లు బీటలు వారాయి. ట్యాంకు ఎప్పుడు కూలుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పంచాయతీ కార్యదర్శి దేవప్రియుడు తెలిపారు. - **న్యూస్‌టుడే, బాపిరాజుగూడెం(పెదవేగి)**

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? కొత్తూరు ఇందిరమ్మ కాలనీలో పారిశుద్ధ్యం లోపించింది. దోమల బెడద ఎక్కువగా ఉండటంతో.. రాత్రుళ్లు ప్రశాంతంగా నిద్రించలేకున్నాం. - **రాఘవేంద్రరావు**

✔ సిబ్బందిని పంపి డ్రెయిన్లు శుభ్రం చేయిస్తాం. దోమల నివారణకు మందులు చల్లిస్తాం. - **శ్రీనివాస్, అదనపు కమిషనర్**

? చాటపర్రులో రైసు మిల్లుల నుంచి వెలువడుతున్న ఊక, దుమ్ము, ధూళితో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఒక్కోసారి కళ్లలో పడుతుండటంతో.. అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. - **వెంకటేశ్వరరావు, వాహనదారుడు**

✔ మిల్లుల యజమానులతో మాట్లాడతాం. ఊక, దుమ్ము రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకుంటాం. - **వర్మ, పంచాయతీ కార్యదర్శి**

గుంత పూడ్చారు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక పంపుల చెరువు రోడ్డులో పైపులైన్ మరమ్మతులకు తవ్విన గుంతను ఎట్టకేలకు పూడ్చారు. 'తవ్వి పడేస్తున్నారు' శీర్షికన శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి నగరపాలక సంస్థ అధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించారు.

బలివేలో పకడ్బందీగా శివరాత్రి ఉత్సవాలు

సూచనలిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

పెదవేగి, పెదపాడు, న్యూస్‌టుడే: బలివేలో శివరాత్రి ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదవేగి మండలం విజయరాయి, నడిపల్లిలో శనివారం ఆయన పర్యటించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తీసుకుంటున్న చర్యలపై పెదవేగి సీఐ రాజశేఖర్‌ను వివరాలు తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం మెరుగు, మంచినీటి సరఫరా, స్నానమాచరించే ఘాట్లలో సదుపాయాలపై దిశానిర్దేశం చేశారు.

ఉత్తమ సేవ.. ఆదర్శ తోవ!

ఐఎస్‌వో గుర్తింపునకు ఎంపిక

గణపవరం, న్యూస్‌టుడే

గ్రామీణులకు మెరుగైన పౌర సేవలందించి, పాలనలో జవాబుదారీతనం పెంచేందుకు కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. దస్త్రాల నిర్వహణ, సుపరిపాలన, పారదర్శకత పెంపు, సత్వరం ధ్రువపత్రాల జారీ తదితర 32 అంశాల్లో ఉత్తమ పనితీరు కనబర్చిన పంచాయతీలపై దృష్టి సారించింది. వీటికి అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ(ఐఎస్‌వో) గుర్తింపునకు కృషి చేస్తోంది.

ఉభయ జిల్లాల నుంచి రెండు.. రాష్ట్ర వ్యాప్తంగా 52 పంచాయతీలను ప్రయోగాత్మకంగా ఎంపిక చేయగా.. తొలి దశలో 24 పంచాయతీల్లో ఐఎస్‌వో సౌకర్యాలు కల్పించనున్నారు. ఏలూరు జిల్లా నుంచి భీమడోలు, పశ్చిమ నుంచి గణపవరం పంచాయతీలు ఐఎస్‌వో పొందేందుకు అర్హత సాధించాయి. ఈ నిబంధనలు అమలవుతున్న కేరళకు 24 పంచాయతీల నుంచి ముగ్గురు చొప్పున 72 మంది క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లారు. అక్కడ వీరికి పరిపాలన కార్యాలయంలో శిక్షణనిచ్చారు. క్షేత్రస్థాయిలో అమలవుతున్న సేవలు, పాలనాపరమైన విధి విధానాలు ప్రత్యక్షంగా పరిశీలించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకొచ్చే ప్రజలతో ఎలా మాట్లాడాలి? సమస్యలు ఎలా పరిష్కరించాలన్న అంశాలపై అవగాహన కల్పించారు.

నిర్ణీత గడువులోపు.. భీమడోలు, గణపవరం పంచాయతీ కార్యాలయాల్లో రద్దీని బట్టి టోకెన్ సిస్టం ఏర్పాటు చేస్తారు. నిర్ణీత గడువులోపు సమస్య పరిష్కరించి.. బాధితుడి ఫోన్‌కు సంక్షిప్త సందేశమిస్తారు. జనన, మరణ, ఇతరత్రా ధ్రువపత్రాలను నిమిషాల వ్యవధిలో ఇవ్వనున్నారు. ఆయా కార్యాలయాల్లో తాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతులు కల్పిస్తున్నారు. 'గణపవరం పంచాయతీ తరఫున నేను, సాంకేతిక సహాయకుడు, ఎంపీడీవో కేరళ వెళ్లాం. అక్కడి ఐఎస్‌వో గుర్తింపు పొందిన పంచాయతీల్లో అందుతున్న సేవలను పరిశీలించాం. గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసుకుంటే కేరళలో సెకన్ల వ్యవధిలో ఆమోదిస్తున్నారు. ఆ తరహా సేవలు ఇక్కడ అమలయ్యేలా చూస్తాం' అని గణపవరం ఈవో డీఎస్ఆర్ ప్రసాద్ తెలిపారు.

దెందులూరు.. సమస్యలతో బేజారు!

దెందులూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ కేంద్రం దెందులూరులో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. పేరుకు మేజర్ పంచాయతీ అయినా.. కనీస సదుపాయాల్లేక ప్రజలు సతమతమవుతున్నారు. ఇక్కడ మొత్తం 16 వార్డులుండగా.. సుమారు 12 వేల మంది నివసిస్తున్నారు. పన్నులు, ఆర్థిక సంఘం నిధులు తదితరాల ద్వారా ఏటా రూ.కోటి మేర ఆదాయం వస్తున్నా.. అభివృద్ధి పనులు చేయడంలో మాత్రం అధికారులు విఫలమవుతున్నారు.

అభివృద్ధికి దూరంగా మేజర్ పంచాయతీ

పారిశుద్ధ్యం పడక.. గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసింది. ఇంటింటికీ వెళ్లి సేకరించిన చెత్తను పాఠశాలల పక్కన పడేస్తున్నారు. వాటిని రోజుల తరబడి తొలగించకపోవడంతో.. దుర్వాసన వస్తోంది. ఫలితంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా చోట్ల డ్రెయిన్లను శుభ్రం చేయకపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. సోమేశ్వరాలయం పక్కనున్న ట్యాంకు నిర్వహణ దెబ్బతిని.. తాగునీరంతా వృథాగా పోతోంది. ఫలితంగా ట్యాంకు పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. పంచాయతీలోని పలు అనుసంధాన రోడ్లు అధ్వానంగా ఉండటంతో.. రాకపోకలు సాగించేందుకు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. 'ఇటీవల బాధ్యతలు స్వీకరించా. పంచాయతీలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం' అని కార్యదర్శి గాయత్రి తెలిపారు.

వెలమపేట నుంచి కొవ్వలి కెళ్లే రోడ్డు పక్కన మురుగునీరు పసర్లు తేలిన దృశ్యమిది. ఇక్కడి డ్రెయిన్లను నెలల తరబడి శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తోంది. దోమల బెడదతో స్థానికులు అనారోగ్యం బారిన పడుతున్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం: గన్ని

తెదేపాలో చేరిన వారికి కండువాలు వేస్తున్న వీరాంజనేయులు

భీమడోలు, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో పార్టీ నాయకులతో శనివారం సమావేశమై మాట్లాడారు. అయిదేళ్ల విధ్వంస పాలనలో గాడి తప్పిన వ్యవస్థలన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు చక్కదిద్దుతున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అంతకుముందు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. గణపవరానికి చెందిన పలువురు తెదేపాలో చేరగా.. వారికి పసుపు కండువా వేసి స్వాగతం పలికారు.

రైతులకు పశు దాణా అందజేత

గణపవరం, న్యూస్‌టుడే: స్థానిక పశు వైద్యశాలలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి పశువులకు పిప్పర పశు వైద్యుడు మహేశ్ పరీక్షలు చేశారు. పశు పోషణలో ఏయే జాగ్రత్తలు తీసుకోవాలన్న అంశంపై అవగాహన కల్పించారు. అనంతరం ఉచితంగా మందులు, దాణా పంపిణీ చేశారు.

మహిళాభ్యున్నతికి తోడ్పాటు: చింతమనేని

దుగ్గిరాల(పెదవేగి), న్యూస్‌టుడే: మహిళాభ్యున్నతికి కూటమి ప్రభుత్వం తోడ్పాటునందిస్తోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాల విడిది కార్యాలయంలో చింతమనేనిని శనివారం పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీలు సమర్పించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించేందుకు ప్రభుత్వం అన్నివిధాలా సహాయ సహకారాలు అందజేస్తోందని ఆయన పేర్కొన్నారు.

రాళ్ల దారుల్లో నరకయాతన!

నియోజకవర్గంలో ఛిద్రంగా రోడ్లు

కంకర తేలిన వట్లూరు- దుగ్గిరాల రహదారి

వట్లూరు(పెదపాడు), న్యూస్‌టుడే: గ్రామీణ రహదారులు అధ్వానంగా మారాయి. ఏళ్ల క్రితం వేసిన రోడ్లు నేటికీ దిక్కయ్యాయి. నియోజకవర్గంలోని పెదపాడు, పెదవేగి, దెందులూరు, ఏలూరు గ్రామీణ మండలాల్లో మొత్తం 86 పంచాయతీలున్నాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఒక్క గ్రామీణ రోడ్డుకూ మరమ్మతులు చేసిన దాఖలాల్లేవు. ప్రధానంగా పల్లెల్లోని అనుసంధాన మార్గాలు.. ప్రధాన వీధులు ఛిద్రంగా తయారయ్యాయి. ఆయా దారుల్లో రాకపోకలు సాగించలేక గ్రామీణులు నరకం చూస్తున్నారు.

పల్లె పండగ నిధులతో.. నియోజకవర్గంలో ఎటుచూసినా 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన రహదారులే దర్శనమిస్తున్నాయి. సగానికి పైగా రోడ్లు దెబ్బతిన్నాయి. కంకర తేలిపోయి రాకపోకలకు వీల్లేకుండా మారాయి. సీసీ రహదారులు ఛిద్రమై నడవలేని స్థితి నెలకొంది. ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. పల్లె పండగ పేరిట గతేడాది కొన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించారు. పల్లె పండగ 2.0లో భాగంగా మిగతా చోట్ల రహదారులు నిర్మించాలని గ్రామీణులు కోరుతున్నారు. మేజర్ పంచాయతీ వట్లూరులోని అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు నిర్మిస్తామని పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి మేకా శ్రీనివాస్ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు చేద్దాం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఆచరించాలని జమాతె ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ముజాహిద్ పిలుపునిచ్చారు. స్థానిక శనివారపుపేట జామియా మసీదులో శనివారం రంజాన్ మాసం స్వాగత సభ నిర్వహించారు. తమ సంపాదనలో కొంత మొత్తం పేదలు, అనాథలకు ఇవ్వాలని సూచించారు. జామియా మసీదు ఇమామ్ హాఫీజ్ గులాం రబ్బాని ఖురాన్ పారాయణ చేశారు.

త్వరలో పాస్‌పుస్తకాల పంపిణీ

ఉంగుటూరు, న్యూస్‌టుడే: దొంతవరం, రావులపర్రు, రాచూరు, బొమ్మిడి, వెల్లమిల్లిలో భూముల రీ సర్వే పూర్తయిందని తహసీల్దారు పూర్ణచంద్రప్రసాద్ తెలిపారు. త్వరలో రాజముద్రతో పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఆయా గ్రామాల వీఆర్వోలిచ్చే పాస్‌పుస్తకాల నమూనాల్లో ఆధార్, కులం, ఫోన్ నంబరు, ఫొటో తదితరాలు సరిచూసుకోవాలని సూచించారు. ఏవైనా అభ్యంతరాలుంటే తెలియజేయాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణులు కండి

ఏపూరు(పెదపాడు), న్యూస్‌టుడే: విద్యార్థులు వార్షిక పరీక్షలు బాగా రాసి.. వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ప్రధానాచార్యుడు ఆకుల వెంకటరమణ సూచించారు. ఏపూరు ఆదిత్య బధిరుల విద్యాలయంలో శనివారం పదో తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఆలపాటి మృతి తీరని లోటు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి ఆలపాటి నాగేశ్వరరావు మృతి తీరని లోటని ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి నరసింహారావు పేర్కొన్నారు. ఏడేళ్లుగా విజ్ఞాన కేంద్రం కమిటీ బాధ్యుడిగా విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తుచేశారు. నాగేశ్వరరావు మృతికి ప్రేమాలయం వృద్ధాశ్రమ పాలకవర్గ సభ్యులు సంతాపం తెలిపారు.

శైవ క్షేత్రాల్లో ఆధ్యాత్మిక శోభ

అవిముక్తేశ్వరస్వామి

కాంతులీనుతున్న శివాలయం

ఏలూరు ఆధ్యాత్మికం, దెందులూరు, ఉంగుటూరు, నిడమర్రు- న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శైవ క్షేత్రాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆలయాలను విద్యుద్దీపాలు, పుష్పాలతో అలంకరించారు. ఏలూరు కొత్తపేట అవిముక్తేశ్వరస్వామి, పత్తేబాద రామలింగేశ్వరస్వామి ఆలయాలను ముస్తాబు చేశారు. దెందులూరు మండలం చల్లచింతలపూడిలోని దక్షిణామూర్తి ఆలయంలో 19 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. నిడమర్రు, గణపవరం, ఉంగుటూరు మండలాల్లోని ఆలయాల్లో విశేష కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

గంగానమ్మకు ప్రత్యేక పూజలు

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: లక్ష్మీవారపుపేటలోని గంగానమ్మ ఆలయంలో కొలుపుల కమిటీ ఆధ్వర్యాన అమ్మవారికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. తొలుత అమ్మవారిని పట్టువస్త్రాలు, ఆభరణాలు, పుష్పాలతో అలంకరించి నైవేద్యం సమర్పించారు. అనంతరం పెద్దఎత్తున అన్నసమారాధన చేపట్టారు.

జిల్లాకు ఒరిగిందేమీ లేదు: సీపీఎం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లాకు ఒరిగిందేమీ లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి విమర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.6,105 కోట్లు కేటాయించారని. అందులో నిర్వాసితులకు ఎంత అనేది స్పష్టత ఇవ్వలేదని ధ్వజమెత్తారు. సూపర్-6 హామీలైన మహిళలకు ప్రతినెలా రూ.1,500, నిరుద్యోగ భృతి రూ.3 వేలు ప్రస్తావన లేకపోవడం సమంజసం కాదని ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పరిరక్షణ యాత్ర విజయవంతానికి పిలుపు

మాట్లాడుతున్న జేడీ శీలం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో మహాత్మాగాంధీ పేరు తొలగించడంపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న పరిరక్షణ యాత్రను విజయవంతం చేయాలని కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

In The Court of The Hon'ble Civil Judge (Junior Division) W.G.Dist: At Bhimadole

O.S.15/2022

Between: శ్రీమతి లకంసాని అనే మలకలపల్లి విద్యా జ్యోతి ... వాది
మరియు
[illegible]

In The Court of The Hon'ble Civil Judge (Junior Division) W.G.Dist: At Bhimadole

I.A.No.31/2022 in O.S.15/2022

Between: శ్రీమతి లకంసాని అనే మలకలపల్లి విద్యా జ్యోతి ... పిటీషనర్ / వాది
మరియు
[illegible]

In The Court of The Hon'ble Civil Judge (Junior Division) W.G.Dist: At Bhimadole

I.A.No.29/2022 in O.S.15/2022

Between: శ్రీమతి లకంసాని అనే మలకలపల్లి విద్యా జ్యోతి ... పిటీషనర్ / వాది
మరియు
[illegible]

మహాశివరాత్రి శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా మిత్రులకు, శ్రేయోభిలాషులకు మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు.
Prasad Seeds
ప్రసాద్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ నడిపల్లి, పెదవేగి మండలం

మహా శివరాత్రి శుభాకాంక్షలు
న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు.
Ln.pmjf **BV కృష్ణారెడ్డి** న్యాయవాది
Member A.P State bar Council
AP High Court Amaravathi
Cell : 98486 89999

మహాశివరాత్రి శుభాకాంక్షలు
మహాశివరాత్రి సందర్భంగా ఉంగుటూరు శ్రీ పార్వతీ సమేత భీమేశ్వరస్వామిని దర్శించండి... తరించండి...
శ్రీ పార్వతీ సమేత భీమేశ్వరస్వామి వారి దేవస్థానం, ఉంగుటూరు
ధర్మకర్తల మండలి చైర్మన్: ఎన్. హనుమంతరావు మరియు సభ్యులు
కార్యనిర్వహణాధికారి: కలగర శ్రీనివాస్

శ్రీ పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయము
ఈరోజు ఉదయం గం॥ 10-00 లకు పూర్ణాహుతి, సాయంత్రం గం॥ 5-00 లకు కళ్యాణం
రాత్రి: గం॥ 7-30 ని॥లకు అన్నదానం జరుగును.
ఇట్లు: దేవాలయ ధర్మకర్త మోతుకూరి వెంకట లక్ష్మణరావు, శ్రీమతి జయప్రద

మహాశివరాత్రి శుభాకాంక్షలు
మహాశివరాత్రి సందర్భంగా రాచూరు శ్రీరామలింగేశ్వర స్వామివారిని దర్శించండి.. తరించండి.
శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం
శ్రీ మాధవస్వామి వారి దేవస్థానం
కార్యనిర్వహణాధికారి: A. రవిశంకర్

మహాశివరాత్రి శుభాకాంక్షలు
నిడమర్రులో వేంచేసియున్న శ్రీ రాజేశ్వరి స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాలకు విచ్చేయు భక్తులకు, ప్రజా ప్రతినిధులకు అందరికీ స్వాగతం - సుస్వాగతం.
శ్రీ రాజేశ్వరి స్వామి వారి దేవస్థానం, నిడమర్రు
శ్రీ కేశవ స్వామి వారి దేవస్థానం, నిడమర్రు
P.V. కృష్ణంరాజు, కార్యనిర్వహణాధికారి

మహా శివరాత్రి శుభాకాంక్షలు

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉంగుటూరు నియోజకవర్గ ప్రజలకు ఆ పరమేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని దేవదేవులను కోరుకుంటూ..
భక్తజనులు, ఉంగుటూరు నియోజకవర్గం

మహాశివరాత్రి శుభాకాంక్షలు

దెందులూరు శాసనసభ్యులు గౌ॥ చింతమనేని ప్రభాకర్ గారు
మహాశివరాత్రి సందర్భంగా బలివే శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయానికి విచ్చేయుచున్న భక్తులకు స్వాగతం - సుస్వాగతం.
సముద్రంలో నీరు తగ్గదు ప్రభాకర్ గారి క్రేజ్ తగ్గదు Thats All
పెదర్ల రాంబాబు
విజయరాయి, పెదవేగి మండలం

మహా శివరాత్రి శుభాకాంక్షలు
మహా శివరాత్రి సందర్భంగా భీమడోలు, పోలసానిపల్లి, అంబరుపేట శైవక్షేత్రాలకు విచ్చేయు భక్తులకు అందరికీ స్వాగతం, సుస్వాగతం.
శ్రీ పార్వతీ సమేత భీమేశ్వరస్వామి వారి దేవస్థానం భీమడోలు
శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం పోలసానిపల్లి
స్వయంభూ: శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం అంబరుపేట
ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులు | కార్యనిర్వహణాధికారి

మహా శివరాత్రి శుభాకాంక్షలు
మహాశివరాత్రి సందర్భముగా పిప్పర, వల్లూరు గ్రామాలలో వేంచేసియున్న శ్రీ సోమేశ్వరస్వామి వారి మరియు శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి సమేత శ్రీ కపిలేశ్వరస్వామి వారి దేవస్థానములకు శివరాత్రి ఉత్సవములకు విచ్చేయుచున్న భక్తులకు స్వాగత శుభాకాంక్షలు.
ది.15-02-2026 ఆదివారం మహాశివరాత్రి సందర్భముగా తెల్లవారు జామున 3 గం॥ల నుండి మహాదర్శనము
శ్రీ సోమేశ్వరస్వామి వారి దేవస్థానం పిప్పర, గణపవరం మండలం
శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి సమేత శ్రీ కపిలేశ్వరస్వామి వారి దేవస్థానం, వల్లూరు, గణపవరం మండలం
P. త్రిసంధ్యాదేవి, కార్యనిర్వహణాధికారిణి మరియు సిబ్బంది

(c) eenadu

చింతలపూడి
• చింతలపూడి • పోలవరం

నేత్రపర్వంగా గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ద్వారకాతిరుమల భ్రమరాంబమల్లేశ్వరస్వామి గ్రామోత్సవం శనివారం రాత్రి నేత్రపర్వంగా జరిగింది. తొలుత స్వామి, అమ్మవార్లను నంది వాహనంపై కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామికి హారతి ఇచ్చి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు.

ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన బోధన

మాట్లాడుతున్న కృష్ణాజీరావు

చింతలపూడి, న్యూస్‌టుడే: ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన బోధనతో విద్యార్థుల సంఖ్యను పెంచవచ్చని కళాశాల విద్య జోన్-2 ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు పీవీ.కృష్ణాజీరావు అన్నారు. చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధి పనులు సంబంధించి దస్త్రాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరావు ఉన్నారు.

పారిజాతగిరికి పోటెత్తిన భక్తులు



జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలోని గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు పోటెత్తారు. ప్రధానార్చకులు నల్లూరి రవికుమారాచార్యులు అర్చక బృందంతో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిప్రదక్షిణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అధికారి లేరు.. ఇన్‌ఛార్జి రారు

ఏళ్లుగా భర్తీ కాని పోస్టులు

కొయ్యలగూడెం గ్రామీణ, పోలవరం, బుట్టాయగూడెం, టి.నరసాపురం, కామవరపుకోట, న్యూస్‌టుడే: పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల్లో కీలకమైన పలు శాఖలు మండల, డివిజన్ స్థాయి అధికారులు లేక ఇన్‌ఛార్జుల పాలనలో కొనసాగుతున్నాయి. ఇతర మండలాల నుంచి ఇన్‌ఛార్జులుగా బాధ్యతలు తీసుకున్న అధికారులు ప్రజలకు అందుబాటులో లేకుండా చుట్టపుచూపుగా వచ్చిపోతున్నారు. దీంతో అభివృద్ధి పనులే కాకుండా, సంక్షేమ పథకాలు అమలులో జాప్యం అనివార్యం అవుతోంది. పౌరసేవలకు అంతరాయం లేకుండా ఖాళీ స్థానాలను భర్తీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కొయ్యలగూడెం మండలంలో కీలక శాఖలన్నీ ఇన్‌ఛార్జుల ఏలుబడిలోనే ఉన్నాయి. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా ఉన్న జగదీశ్ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. ఇదే అధికారి టి.నరసాపురం మండలం బాధ్యతలను కూడా అప్పగించారు. ఉపాధి హామీ పథకం ఏపీవో శ్రీనివాస్‌కు, అంతకుముందు చేసిన చింతలపూడి మండలం బాధ్యతలను అప్పగించారు. కొయ్యలగూడెం పశు వైద్యాధికారిగా పని చేసిన శ్రీనివాస్ ఇటీవల మరణించడంతో ఆయన స్థానంలో జంగారెడ్డిగూడెం మండలం పశు వైద్యాధికారిని ఇన్‌ఛార్జిగా నియమించారు. పంచాయతీ రాజ్ డీఈఈ ఉద్యోగ విరమణ చేయడంతో తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం డీఈఈ వెంకటలక్ష్మి ఇన్‌ఛార్జిగా ఉన్నారు. అదే జిల్లా రాజానగరం మండల విద్యాధికారిగా ఉన్న రామస్వరూప కొయ్యలగూడెం డివిజన్ ఉప విద్యాధికారిగా ఇన్‌ఛార్జి బాధ్యతలను చూస్తున్నారు. ఇక కొయ్యలగూడెం మండల ఉద్యానశాఖాధికారిగా ఉన్న ధీరజ్‌లక్ష్మణ్‌కు జంగారెడ్డిగూడెం, టి.నరసాపురం మండలాల బాధ్యతలను అప్పగించారు.

పోలవరం మండలంలో ఎంపీడీవో పదోన్నతి పొంది వెళ్లిపోవడంతో ఆ స్థానానికి డిప్యుటేషన్‌పై వచ్చినవారు వెళ్లిపోవడంతో పోలవరం ఎంపీడీవో స్థానం ఇన్‌ఛార్జి పాలనలో సర్దుకుపోవాల్సిన పరిస్థితి. సబ్ రిజిస్ట్రార్, ఉప ఖజానా అధికారి పోస్టులూ కొంతకాలంగా ఇన్‌ఛార్జులతోనే నెట్టుకొస్తున్నారు.

టి.నరసాపురం ఎంపీడీవో స్థానం ఖాళీగా ఉండగా.. పోలవరం ఎంపీడీవోను డిప్యుటేషన్‌పై నియమించారు. మండల ఉద్యానశాఖాధికారి స్థానం ఏడాదిగా, ఏపీఎం స్థానం ఆరు నెలలుగా ఖాళీగా ఉన్నాయి.

కామవరపుకోట ఎంపీడీవో పోస్టు ఖాళీగా ఉండగా.. కొన్ని నెలలుగా పలువురు ఇన్‌ఛార్జులు వ్యవహరించారు. ప్రస్తుతం జంగారెడ్డిగూడెం ఎంపీడీవో ఇన్‌ఛార్జి బాధ్యతలను చూస్తున్నారు. ఉద్యాన శాఖాధికారి పోస్టు ఆరు నెలలుగా ఖాళీగా ఉంది. పెదవేగి అధికారి ఇన్‌ఛార్జిగా ఉన్నారు.

బుట్టాయగూడెం మండలంలో పంచాయతీరాజ్ ఏఈ స్థానం ఏడాదిన్నరగా భర్తీకి నోచుకోలేదు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పోస్టు రెండు నెలలుగా.. ఐటీడీఏ ఏటీడబ్ల్యూవో స్థానం ఏడాది నుంచి ఖాళీగానే ఉంది.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

టి.నరసాపురం, న్యూస్‌టుడే: ? గ్రామంలోని పేదల కాలనీల్లో నీటి సమస్య అధికంగా ఉంది. ఇక్కడ బోర్లు ఉన్నా.. తమ ఇళ్లకు నీటి సరఫరా లేక ఇబ్బంది పడుతున్నాం. - **నాగరాజు, బొర్రంపాలెం**

✔ కాలనీల్లో నీటి సమస్య తీర్చేందుకు నిధులు మంజూరయ్యాయి. త్వరలో సమస్య పరిష్కరిస్తాం. - **జగదీశ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**

వెంకన్న సేవలో న్యాయమూర్తులు

వేదాశీర్వచనం అందిస్తున్న అర్చకులు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలోని గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని జంగారెడ్డిగూడెం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ తేజస్విని, కాకినాడ జూనియర్ జడ్జి వి.సాహితి శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. స్వామి చెంత ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ ముఖ మండపంలో వారికి అర్చకులు వేదాశీర్వచనాలు ఇవ్వగా.. అధికారులు శేష వస్త్రాలతో సత్కరించారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కన్నాపురంలో సీతారామచంద్రస్వామి ఆలయం నాలుగో వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. స్వామికి నిత్యపూజలతో పాటు వివిధ పవిత్ర నదీ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక అలంకరణలోని స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు.

రహదారి పనులతో ఇబ్బందులపై ఆందోళన

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: జీలుగుమిల్లి నుంచి పట్టిసీమకు నిర్మిస్తున్న 365 బీబీ జాతీయ రహదారి పనులతో ఇరుపక్కలా ఉన్న పంట చేలల్లో దుమ్ము, ధూళి పడడంతో పంటలు దెబ్బతినడంతో పాటు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో జీలుగుమిల్లిలో శనివారం నిరసన తెలిపారు. టిప్పర్లను నిలుపుదల చేసి బైఠాయించి ఆందోళన చేశారు. సంఘం మండల కార్యదర్శి సిరిబత్తుల సీతారామయ్య మాట్లాడుతూ.. పనులు చేస్తున్న ప్రదేశాలను నీటితో తడపాలని, రైతులు పంటలు నష్టపోకుండా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

నిధుల మంజూరుకు వినతి

మల్లికార్జున్ నాయక్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోషన్‌కుమార్

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: నాగిరెడ్డిగూడేనికి వెళ్లే రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ నాయక్‌ను అమరావతిలోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. చింతలపూడి నుంచి నాగిరెడ్డిగూడేనికి వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంలో ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

టి.నరసాపురం, న్యూస్‌టుడే: తిరుమలదేవిపేటలో ఇటీవల అనారోగ్యానికి గురైన కాసగాని రంగనాథానికి ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.46వేలు మంజూరైంది. ఆ చెక్కును శనివారం తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ ఆయనకు అందజేశారు.

అందుబాటులోకి బస్సు షెల్టర్

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: అంకాలగూడెం ప్రధాన రహదారి వద్ద రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మించిన బస్సు షెల్టర్ అందుబాటులోకి వచ్చింది. దీనిని 2008లో నిర్మించగా పూర్తిగా నిర్లక్ష్యానికి గురవ్వడంతో నిరుపయోగంగా మారింది. ఇటీవల పునర్నిర్మాణ పనులు పూర్తవ్వడంతో క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ ప్రారంభించారు.

'వసతిగృహ స్థలంలో దుకాణ సముదాయం నిర్మించొవద్దు'

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెంలో గిరిజన కళాశాల బాలుర వసతిగృహానికి చెందిన స్థలంలో దుకాణ సముదాయాన్ని నిర్వహించవద్దని పలువురు నాయకులు కోరారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నే వినోద్ అధ్యక్షతన బుట్టాయగూడెంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు శనివారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సరియం రామ్మోహన్ మాట్లాడుతూ.. వసతిగృహం స్థలంలో దుకాణ సముదాయాన్ని నిర్మించడం ఐటీడీఏ అధికారులకు తగదన్నారు.

భక్తులకు అసౌకర్యం లేకుండా చూడండి: ఏఎస్పీ

సిబ్బందికి సూచనలు ఇస్తున్న సుస్మిత

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఏఎస్పీ సుస్మిత అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం ఆమె పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. తిరునాళ్ల నేపథ్యంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. అసాంఘిక కార్యక్రమాల నియంత్రణకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి బ్లూప్రింట్‌గా బడ్జెట్

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ఏపీ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి బ్లూ ప్రింట్‌గా ఉందని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యాంచంద్రశేషు శనివారం ఓ ప్రకటనలో అన్నారు. బడ్జెట్‌లో బీసీ, ఎస్టీ, ఎస్సీ మైనారిటీ సంక్షేమానికి, పోలవరానికి నిధులు కేటాయించడం హర్షణీయమన్నారు.

అనుమతులు లేకుండా ఇళ్లు నిర్మిస్తే చర్యలు

కామవరపుకోట, న్యూస్‌టుడే: చింతలపూడి రోడ్డులో అనుమతులు లేకుండా జరుగుతున్న గృహ నిర్మాణ పనులు వెంటనే నిలుపుదల చేయాలని పంచాయతీ కార్యదర్శి వి.రవినాయక్ నోటీసు జారీ చేసినట్లు శనివారం తెలిపారు. కామవరపుకోటకు చెందిన టి.బాబూరావు అనే వ్యక్తి ర.భ.శాఖ దారిలో అక్రమంగా ఇల్లు నిర్మిస్తున్న సమాచారంతో గ్రామ రెవెన్యూ అధికారి అహ్మద్‌తో కలిసి తనిఖీ చేసి, నిర్మాణ పనులు నిలుపుదల చేయించారు. సదరు అక్రమ నిర్మాణం కొనసాగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి: డీపీవో

పోలవరం, న్యూస్‌టుడే: ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉద్యోగులు, పారిశుద్ధ్య సిబ్బంది సమయపాలన తప్పక పాటించాలని జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ అన్నారు. పట్టిసీమ పాతరేవులో శనివారం వివిధ మండలాల నుంచి వచ్చిన ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. షిఫ్టులు మారే సమయంలో వేరే వారు వచ్చే వరకు ఉండాలని, నా పని అయిపోయిందని వెళ్లిపోవద్దన్నారు. కలెక్టర్, జేసీలు ప్రధానంగా పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టారన్నారు. ముఖ్యంగా ఇసుక తిన్నెలు, ప్రధాన రహదారి వెంబడి పారిశుద్ధ్యం విషయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. డీఎల్పీవో సుబ్బారాయిన్, సర్పంచి సబ్బారాపు శ్రీరామూర్తి, ఉప ఎంపీడీవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా గాంగేశ్వరుడి దర్శనం

కామవరపుకోట, టి.నరసాపురం, బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: తడికలపూడి పురాతన గాంగేశ్వరాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం స్వామివారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. ● మక్కినవారిగూడెంలోని భువనేశ్వరీ సమేత చంద్రశేఖరస్వామి ఆలయంలో వేడుకలు ప్రారంభమయ్యాయి. స్వామికి భస్మాభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ● బుట్టాయగూడెంలోని త్రిపురసుందరీ సమేత కామేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

సంజీవయ్య సేవలు మరువలేనివి

నివాళులర్పిస్తున్న పీవో రాములు నాయక్

చింతలపూడి, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమం అంటే గుర్తుకు వచ్చేది దివంగత దామోదర సంజీవయ్య అని ఎయిమ్ అధ్యక్షుడు పీవీ సునీల్ కుమార్ అన్నారు. పట్టణంలో ఆయన గార్డెన్‌లో దామోదర సంజీవయ్య జయంతిని శనివారం నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జంగారెడ్డిగూడెం పట్టణం: జంగారెడ్డిగూడెం పట్టణంలోని దామోదర సంజీవయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ బోడపాటి వెంకటేశ్వరరావు మాట్లాడారు. **బుట్టాయగూడెం:** కేఆర్‌పురం ఐటీడీఏ వద్ద పీవో రాములు నాయక్ సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మెడికల్ మాఫియాను అడ్డుకోవాలి: సీపీఐ

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజల్ని పట్టి పీడిస్తున్న ఫార్మా, ఆసుపత్రుల మాఫియాను ప్రభుత్వం కట్టడి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కారం దారయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాడిశ రాము, సన్నెపల్లి సాయిబాబు, పిట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా క్రికెట్ జట్టులో చోటు

అఖిల్‌వర్మ

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: అండర్-12 విభాగంలో జిల్లా క్రికెట్ జట్టులోకి తమ కుమారుడు అత్తులూరి అఖిల్‌వర్మ ఎంపికైనట్లు కొయ్యలగూడేనికి చెందిన గంగాధరరావు, సౌజన్య తెలిపారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి నాలుగు రోజుల పాటు గుంటూరులోని పెరేచర్లలో జరగనున్న సెంట్రల్ జోన్ ఇంటర్ డిస్ట్రిక్ మ్యాచ్‌ల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. అఖిల్‌వర్మ జంగారెడ్డిగూడెంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో అయిదో తరగతి చదువుతున్నాడు.

ఎమ్మెల్యే, నాయకుల పరామర్శ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: భవనానికి శ్లాబ్ వేస్తుండగా సెంట్రింగ్ కూలి 15 మందికి గాయాలైన ఘటనలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ చరవాణిలో వైద్యులకు సూచించారు. అనంతరం క్షతగాత్రులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. డీసీసీబీ మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు, కూటమి, వైకాపా నాయకులు క్షతగాత్రులను పరామర్శించారు.

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

చింతలపూడి, న్యూస్‌టుడే: పల్లెల్లో అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు సమాచారం ఇస్తే ఉక్కుపాదం మోపుతామని సీఐ క్రాంతికుమార్ అన్నారు. రేచర్లలో సీఐ క్రాంతికుమార్, ఎస్సై సతీశ్ శుక్రవారం రాత్రి 'పల్లెనిద్ర' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. పల్లెల్లో ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మితే వెంటనే 1972 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షిస్తున్నామన్నారు.

వీరేశ్వరా.. సర్వం నీవేరా..

స్నానాలకు దిగకుండా ఏర్పాటు చేసిన పరదా, ఒడ్డున దుకాణాలు, ఆలయం

పట్టిసీమ వద్ద గోదావరి మధ్యలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి దేవాలయం శివరాత్రి ఉత్సవాలకు సిద్ధమైంది. భక్తులు ఇబ్బంది పడకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. శనివారమే భక్తుల రాక మొదలైంది. ఇసుక తిన్నెలపై భక్తులు సేదదీరుతూ సరదాగా గడిపారు. గోదావరి మధ్యలో దుకాణాలతో సందడిగా ఉంది. - ఈనాడు,ఏలూరు

ఇసుక బస్తాలు వేస్తూ..

పంటులతో వారధి

చికిత్స పొందుతూ మహిళ మృతి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందిన ఘటన ఇది. ఎస్సై వీరప్రసాద్ కథనం మేరకు. . జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడేనికి చెందిన సిరిశెట్టి ధర్మావతి (42), రాంబాబు భార్యాభర్తలు. వీరు కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తుంటారు. వీరి కుమార్తె కిడ్నీ సమస్యతో బాధపడుతోంది. కాగా ధర్మావతికి సైతం పక్షవాతం వచ్చి కొంతకాలంగా మందులు వాడుతున్నారు. దీంతో మనస్తాపం చెందిన ధర్మావతి శుక్రవారం ఇంట్లో పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. గమనించిన కుటుంబసభ్యులు ఆమెను విజయవాడ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ధర్మావతి అదే రోజు రాత్రి మృతి చెందారు. దీనిపై మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

రోడ్డు ప్రమాదంపై కేసు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఎస్సై వీరప్రసాద్ కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం పట్టణం వైఎస్సార్ నగర్‌లో నివాసముంటున్న గుత్తుర్తి ప్రసాద్ కూలి పనులు చేసుకుని జీవిస్తుంటారు. ఈనెల 12న ద్విచక్రవాహనంపై తాడువాయి వెళ్లి తిరిగి స్వగ్రామం వస్తున్న సమయంలో స్థానిక పెట్రోల్ బంకు వద్ద రహదారి పక్కన నిలుపుదల చేసిన లారీని ప్రసాద్ ఢీకొట్టాడు. దీంతో తీవ్ర గాయాలపాలైన ప్రసాద్‌ను స్థానికులు జంగారెడ్డిగూడెం ప్రాంతీయాసుపత్రికి.. అక్కడి నుంచి విజయవాడ తరలించారు. కాగా క్షతగాత్రుడు ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

టికెట్ల ధరపై వాగ్వాదం

పోలవరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని పంటులపై కాలినడకన దాటేందుకు భక్తుల నుంచి టికెట్ ధర రూ.40 నుంచి రూ.50 రేవు పాటదారుడు వసూలు చేయడంపై శనివారం సాయంత్రం వాగ్వాదం జరిగింది. టికెట్‌పై రూ.30 ఉండగా.. ఏవిధంగా ఎక్కువ తీసుకుంటారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టికెట్ ధర విషయమై డీఎల్పీవో సుబ్బరాయన్‌ను సంప్రదించగా.. పంచాయతీ బోర్డు తీర్మానం చేయడంతో అదనంగా రూ.10 పెంచి టికెట్ ధర రూ.40 చేశామన్నారు. ఈ మేరకు టికెట్ కౌంటర్ల వద్ద ధర విషయమై బోర్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలు
ప్రజలకు, అధికారులకు,
ప్రజాప్రతినిధులకు అందరికీ
ఆ మహాశివుని ఆశీస్సులు ఉండాలని
కోరుకుంటూ.. అందరికీ
మహాశివరాత్రి శుభాకాంక్షలు.
K.రమేష్‌బాబు తహసీల్దార్ మరియు సిబ్బంది
తహసీల్దార్ కార్యాలయం, కుక్కునూరు

మహాశివరాత్రి శుభాకాంక్షలు
S.S.N.R.M. I.T.I
(శ్రీ శీలం నాగేశ్వరరావు మెమోరియల్)
భారత ప్రభుత్వముచే శాశ్వత గుర్తింపు పొందిన సంస్థ
ధర్మాజీగూడెం ✆ 94906 30029 98856 26849
ట్రేడులు: ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్ మెన్ సివిల్
స్టాఫ్ కావలెను: B.Tech (EEE), డిప్లొమా (ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్)

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
లింగపాలెం శాఖ, ఫోన్: 08823 246277
బంగారు నగల వేలం ప్రకటన

ఈ దిగువ పేర్కొన్న ఖాతాదారులు మా బ్యాంకులో బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి గడువు తీరిననూ, నోటీసులు పంపిననూ ఋణము తీర్చనందు వలన ది. 20-02-2026 శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు వేలం వేయుటకు నిర్ణయించడమైనది. వేలం పాటలో పాల్గొనదలచినవారు పాల్గొనవచ్చును. వేలం తేదీ మార్చుటకు గాని, నిలుపుటకు గాని, రద్దు పరచుటకు గాని బ్రాంచి మేనేజరుకు సర్వాధికారములు కలవు. వేలం తరువాత ఇంకనూ బాకీ తీరనియెడల ఈ క్రింది తెలుపబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడును. వేలం పాటలో పాల్గొనేవారు నిర్ణీత ధరావతు చెల్లించి, వేలంలో పాల్గొనవలెను.

క్ర.సం.	ఖాతా నెంబరు	పేరు/ చిరునామా
1	727830100113286	కంకాటి దేవమాత W/o రమేష్
2	727830100113471	పేరం నాగమణి W/o కృష్ణ
3	727830100104853	నందిపాము ఇశ్రాయేలు S/o ఏసు

సం/- బ్రాంచ్ మేనేజర్
తేది: 13-02-2026 ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, లింగపాలెం శాఖ

శ్రీ వీరేశ్వరస్వామి వారి దేవస్థానం
పట్టిసం గ్రామం, పోలవరం మండలం
ది: 14.02.2026 శనివారం నుండి ది. 16-02-2026 వరకు మహాశివరాత్రి ఉత్సవములు అత్యంత వైభవముగా నిర్వహించబడును.
శ్రీ రాజా కొచ్చెర్లకోట వేంకట జగన్నాథరావు
(FFM & ధర్మకర్తల మండలి ఛైర్మన్)
శ్రీ రాజా కొచ్చెర్లకోట వీరభద్రరావు
కొచ్చెర్లకోట వారి వంశీకులు మరియు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు
ఇట్లు:
Ch. వెంకటలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
శ్రీ వీరేశ్వరస్వామి దేవస్థానం, పట్టిసం గ్రామం
శ్రీ స్వామి వారి ఈ-హుండీ
శ్రీ వీరేశ్వర స్వామి టెంపుల్
A/c No.: 50100428327122
IFSC : HDFC0002974
HDFC Bank, కొవ్వూరు
శ్రీ స్వామి వారి (అభిషేకం) పరోక్షసేవ 60/-
శ్రీ వీరేశ్వర స్వామి టెంపుల్
A/c No.: 349702010025711
IFSC : UBIN05349780
Union Bank, Rajamahendravaram
శ్రీ స్వామివారి అన్నదానం పథకమునకు విరాళములు ఇచ్చి భక్తులు సహకరించ ప్రార్థన

మహాశివరాత్రి శుభాకాంక్షలు
తడికలపూడిలో స్వయంభూ
శ్రీ గంగా పార్వతి సమేత గాంగేశ్వరస్వామి వారి
మహాశివరాత్రి మహోత్సవములకు
విచ్చేయుచున్న భక్తులకు స్వాగతం- సుస్వాగతం.
మాకా వీరవసంతరావు
శ్రీగంగాపార్వతి సమేత గాంగేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్
తడికలపూడి, కామవరపుకోట మండలం

మహాశివరాత్రి మహోత్సవ శుభాకాంక్షలు
జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామంలో దక్షిణ కాశీగా పేరొందిన 900 సం॥ల చరిత్ర కలిగిన
స్వయంభూః శ్రీశ్రీశ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వర స్వామి వార్లను దర్శించి, తీర్థప్రసాదములు స్వీకరించి తరించకోరి ప్రార్థిస్తూ..
విచ్చేయు భక్తులకు స్వాగత శుభాకాంక్షలు.
కొడవటి సుబ్బారావు
తాడువాయి
కొడవటి సత్యనారాయణ (సత్తిరాజు)
టీడీపీ నాయకులు, చల్లావారిగూడెం
కొడవటి వెంకటేశ్వరరావు
సొసైటీ ఛైర్మన్, తాడువాయి
కొడవటి మాణిక్యాంబ
Ex.MPP, జంగారెడ్డిగూడెం మండలం

మహాశివరాత్రి శుభాకాంక్షలు
భక్తులకు, తల్లిదండ్రులకు, బాలబాలికలకు మరియు స్కూల్ సిబ్బందికి మా హృదయపూర్వక మహాశివరాత్రి శుభాకాంక్షలు.
మహా సంకల్పం మహా ఆశయం
మహాదేవ
ఇంగ్లీషు మీడియం స్కూల్
గూటాల, పోలవరం మండలం
ఫోన్: 08811-254566
సెల్: 94917 35566

మహాశివరాత్రి మహోత్సవ ఆహ్వానము
ధర్మో రక్షతి రక్షితః
శ్రీ వీరేశ్వరస్వామి వారు
శ్రీ భద్రకాళీఅమ్మ వారు
జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామంలో
దక్షిణ కాశీగా పేరొందిన 900 సం॥ల చరిత్ర కలిగిన
స్వయంభూః శ్రీశ్రీశ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వర స్వామి వారి
ఆలయంలో ది. 15-02-2026 ఆదివారం నుండి
ది. 19-02-2026 గురువారం వరకు ఉత్సవాలు జరుగును.
కావున యావన్మంది భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించి
తీర్థ ప్రసాదములు స్వీకరించవలసినదిగా కోరుచున్నాము.
ది. 17-02-2026 మంగళవారం ఉ॥ 10.15ని॥లకు
శ్రీశ్రీశ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వరస్వామి వారి
దివ్య కళ్యాణం తదుపరి 11 గం॥ నుండి అన్నసమారాధన
ఉప్పునూతుల పుల్లారావు
ఉత్సవ కమిటీ ఛైర్మన్
మరియు ఉత్సవ కమిటీ సభ్యులు,
తాడువాయి గ్రామ పంచాయతీ ప్రజలు
✆ 99893 26992

(c) eenadu

నూజివీడు

● నూజివీడు ● కైకలూరు

శిరస్త్రాణ ధారణపై అవగాహన

కైకలూరు, మండవల్లి, న్యూస్‌టుడే: పురుషులు, మహిళలు అనే తారతమ్యం లేకుండా వాహనాలు నడిపేవారంతా శిరస్త్రాణం ధరించాల్సిందేనని కైకలూరు పట్టణ సీఐ ఏవీఎస్.రామకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలో ఎస్సై వెంకట్‌కుమార్‌తో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. శిరస్త్రాణం ధరించనివారికి అపరాధ రుసుము విధించకుండా వాటిని కొనుగోలు చేయించారు. ● మండవల్లిలో ఎస్సై రామచంద్రరావు ఆధ్వర్యంలో శిరస్త్రాణ ధారణపై నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో శిరస్త్రాణం లేకుండా ప్రయాణాలు చేస్తున్న పలువురికి జరిమానా వేయకుండా వాటిని కొనుగోలు చేయించారు.

మహా శివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పర్వదినానికి నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల్లోని శివాలయాలు ముస్తాబయ్యాయి. ఆగిరిపల్లిలోని శోభనాచల వ్యాఘ్రలక్ష్మీ నృసింహ స్వామి కొండపై స్వయంభు కొండ మల్లేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు 850 మెట్లను ఎక్కి మల్లయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

ఆగిరిపల్లి వరాహ పుష్కరిణి సమీపంలోని శివాలయం

నేత్రపర్వంగా గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ద్వారకాతిరుమల భ్రమరాంబమల్లేశ్వరస్వామి గ్రామోత్సవం శనివారం రాత్రి నేత్రపర్వంగా జరిగింది. తొలుత స్వామి, అమ్మవార్లను నంది వాహనంపై కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామికి హారతి ఇచ్చి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు.

పారిజాతగిరికి పోటెత్తిన భక్తులు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలోని గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు పోటెత్తారు. ప్రధానార్చకులు నల్లూరి రవికుమారాచార్యులు అర్చక బృందంతో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిప్రదక్షిణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అసంపూర్తి భవనాలు.. అవస్థలకు నిలయాలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రజల చెంతకే సంక్షేమ ఫలాలు అందిస్తామంటూ గత వైకాపా ప్రభుత్వం చేపట్టిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, గ్రామ ఆరోగ్య కేంద్రాలు, పాల శీతలీకరణ, డిజిటల్ గ్రంథాలయాలకు నూతన భవన నిర్మాణాలు అసంపూర్తిగా కనిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వమైనా చొరవ తీసుకుని భవనాలు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నియోజకవర్గ సమాచారం

భవనాలు	మంజూరైనవి	పూర్తయినవి	పూర్తికానివి
సచివాలయాలు	75	45	30
రైతు సేవా కేంద్రాలు	77	37	40
ఆరోగ్య కేంద్రాలు	66	13	53

చిన్నఆగిరిపల్లిలో రైతు సేవా కేంద్రం ఇలా..

వసతులు లేక ఇక్కట్లు.. భవనాల నిర్మాణం పూర్తి కాకపోవడంతో పాత పంచాయతీ కార్యాలయాలు, అద్దె భవనాల్లోని ఇరుకు గదుల్లో సిబ్బంది విధులు నిర్వహించాల్సి వస్తోంది. ఆయా భవనాల్లో మరుగుదొడ్లు, తాగునీటి వసతులు లేక అవస్థలు పడుతున్నారు. రికార్డులు భద్రతకు చోటు లేకుండా పోయిందని వాపోతున్నారు.

బిల్లులు చెల్లించక.. నిర్మాణాలు చేపట్టిన గుత్తేదారులకు బిల్లులు సక్రమంగా చెల్లించకపోవడంతో పనులు మధ్యలో నిలిపివేశారు. దీంతో ఆయా గ్రామాల్లో భవనాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయి.

చర్యలు తీసుకుంటాం.. నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాల జాబితాను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు మంజూరు కాగానే పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడతాం - **కమల్ కిశోర్, పీఆర్ డీఈ, నూజివీడు**

పాతాళ భోగేశ్వరుడికి విశేష పూజలు

కలిదిండి, న్యూస్‌టుడే: కలిదిండిలో పార్వతీ సమేత పాతాళ భోగేశ్వరునికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. మహిళల కోలాటం, గీతా పారాయణం, ప్రవచనం, హరికథా కాలక్షేపం, కూచిపూడి నృత్య కళా ప్రదర్శన, బాల నాగమ్మ నాటిక ఆకట్టుకున్నాయి.

పెండ్లి కుమారుడిగా రామలింగేశ్వరుడు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గురజలో గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న స్వామివారి దివ్యకల్యాణ మహోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి, అమ్మవార్లు పెండ్లికుమారుడు, కుమార్తెగా దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు బలిజారి తారకరామ కృష్ణ ఆధ్వర్యంలో హోమాలు, పూజలు నిర్వహించారు.

శ్మశాన అభివృద్ధి పనులు

చాట్రాయి, న్యూస్‌టుడే: పోలవరంలోని జంగం కుంటలో భక్తులు మహాప్రస్థానం చెట్లతో నిండిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక భక్తులు తెదేపా నాయకుడు మరిడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. శనివారం ఆ స్థలాన్ని వెంకటేశ్వరరావు పరిశీలించి అందులో అంత్యక్రియలకు అనువుగా జంగ సెంట్ల స్థలాన్ని విభజించారు. కంప, చెట్లను యంత్రంతో తొలగించి స్థలాన్ని చదును చేయించారు. ఈ మేరకు భక్తులు సంఘ నాయకులు పొంరెడ్డి విజయరావు మారరాజు తదితరులు వెంకటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	90594 84862	ముదినేపల్లి:	8008574693

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు నుంచి గోపవరం వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. దీనిపై స్థానికుడు 'హేమంత్' 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో పణిరాజకుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆమె కొత్త బల్బులు ఏర్పాటు చేయించారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గత నాలుగు రోజులుగా కుళాయిల నుంచి నీరు సరఫరా కాకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్థానికుడు రాజు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా శుక్రవారం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన పంచాయతీ కార్యదర్శి రెండు మోటార్లకు మరమ్మతులు చేయించి శనివారం కుళాయిల ద్వారా నీటిని విడుదల చేశారు.

శారీరక దృఢత్వానికి ఆటలు దోహదం: కామినేని

ముదినేపల్లి, న్యూస్‌టుడే: బాలికల శారీరక దృఢత్వానికి ఆటలు దోహదపడతాయని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. గురజ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 85వ బాలికల కైకలూరు సబ్‌జోన్ ఆటల పోటీల ముగింపు సందర్భంగా శనివారం నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పర్యాటకాభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కొడాలి వినోద్, తెదేపా నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, భాజపా నాయకులు కోటప్రోలు కృష్ణ, ఎంఈవో-2 నరేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో గ్రామాల్లో ప్రశాంతత

మండవల్లి, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక చింతన, దైవ కార్యక్రమాలతోనే గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. మండవల్లిలో భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా గుడివాడ విజయ గణేశ్, సభ్యులతో శనివారం ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. నియోజకవర్గంలో ఆలయాల ఆదాయం పెంచేందుకు అన్ని చోట్ల చేపల చెరువులు తవ్వించినట్లు వివరించారు. మండవల్లి పోలీస్‌స్టేషన్ శంకుస్థాపన త్వరలో నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. అంతకు ముందు చిన్నారుల కోలాటం, కూచిపూడి నాట్యం ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

మండవల్లి: ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

లక్ష్మణరేఖ దాటితే మూల్యం చెల్లించుకోవాల్సిందే

వైకాపా నాయకుడు, మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు లక్ష్మణరేఖ దాటితే తప్పక మూల్యం చెల్లించుకుంటారని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ హెచ్చరించారు. మండవల్లి మల్లేశ్వరస్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే, కుమారులు నోటిని అదుపులో పెట్టుకుని మాట్లాడాలని.. లేకుంటే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

పల్లెల్లో ప్రభల కాంతులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: చోళుల కాలం నాటి పురాతనమైన కలిదిండి శివారు భోగేశ్వరంలోని పాతాళ భోగేశ్వరస్వామి ఆలయానికి మహాశివరాత్రి జిల్లాతో పాటు కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. ఇక్కడ ప్రభల ఉత్సవానికి అధిక ప్రాధాన్యత ఉంది. భోగేశ్వరం సన్నిధి పులలంకలో ప్రభలు భోగేశ్వరానికి బయలుదేరేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. దశాబ్దాల కాలం నుంచి ప్రభలు నిర్మించి భోగేశ్వరానికి శివరాత్రిరోజు ఊరేగింపుగా తీసుకువస్తారు. ఈ ఏడాది లోడిదలంక, ఎస్ ఆర్పీ అగ్రహారం, సానారుద్రవరం, కోరుకొల్లు, గొల్లగూడెం, నాగన్నచెరువు, అంజనాపురం నుంచి ఏడు ప్రభలు ఆదివారం భోగేశ్వరానికి బయలుదేరేందుకు సిద్ధమయ్యాయి.

శిథిలావస్థకు చేరి.. ప్రమాదకరంగా మారి

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు మండలం ఆలపాడు నుంచి కొల్లేటి కోట వెళ్లే ప్రధానమార్గంలో అటవీ చెక్‌పోస్టు సమీపంలోని వంతెన శిథిలావస్థకు చేరింది. దీనికి ఇరువైపులా సిమెంటు రెయిలింగ్‌లు విరిగిపడుతున్నాయి. కొల్లేటికోటలో కొలువైన పెద్దింట్లమ్మ దేవస్థానానికి వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. ఈనెల 18 నుంచి అమ్మవారి జాతర ప్రారంభమవుతున్న తరుణంలో 13 రోజుల పాటు లక్షలాది మంది భక్తులు ఇటుగా ప్రయాణాలు సాగిస్తారు. వంతెన చెంతనే ప్రమాదకర మలుపు ఉండటం...వంతెన శిథిలంగా మారడంతో వాహనదారులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. రాత్రి సమయంలో ఏమాత్రం ఏమరపాటుకు గురైనా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. దీనిపై ఆర్అండ్‌బీ డీఈఈ అనిల్‌కుమార్‌ను సంప్రదించగా ఇప్పటికే వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామన్నారు.

అమరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

కలిదిండి, న్యూస్‌టుడే: దేశం కోసం ప్రాణాలర్పించిన అమర వీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సర్పంచి గండికోట ఏసుబాబు, మాజీ సర్పంచి యాళ్ల కృపారావు విద్యార్థులకు సూచించారు. పుల్వామా ఉగ్రదాడిలో అసువులు బాసిన వీర జవాన్లకు చినతాడినాడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం నివాళులర్పించారు. ఐఎస్ఐ ఉగ్రవాద సంస్థ దిష్టి బొమ్మను గ్రామంలో ఊరేగించి దహనం చేశారు. హెచ్ఎం పి. దామోదరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చినతాడినాడలో విద్యార్థుల ప్రదర్శన

రూ.లక్షలు వెచ్చించి.. లక్షణంగా వదిలేసి

ముసునూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు శుద్ధ జలం అందించాలనే లక్ష్యంతో గత వైకాపా ప్రభుత్వం రూ. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు అలంకారప్రాయంగా మారాయి. ముసునూరు మండలం గుడిపాడు, చెక్కపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో కొన్ని నెలల క్రితమే ఆర్వో ప్లాంట్లు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. సమీపంలోని ప్రైవేటు ప్లాంట్ల నుంచి తాగునీరు తీసుకొస్తున్నారు. దీనిపై డీవైఈవో సుధాకర్‌ను సంప్రదించగా సమస్యను ఉన్నతాధికారులకు నివేదించి నీటి కష్టాలు తీరేలా చర్యలు తీసుకుంటామన్నారు.

గుడిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో మరమ్మతులకు గురైన ప్లాంటు

పొంచి ఉన్న ప్రమాదం

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం చింతలవల్లి నుంచి సింహాద్రిపురం వైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఎండిపోయిన వృక్షం ప్రమాదకరంగా మారింది. నిత్యం ఈ మార్గంలో పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈదురుగాలులకు కొమ్మలు విరిగి రహదారిపై పడితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఎండిపోయిన వృక్షాన్ని తొలగించాలని కోరుతున్నారు. ఆర్అండ్‌బీ డీఈ బాబూరావును సంప్రదించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

ఆదమరిస్తే అంతే..!

అడవినెక్కలం(ఆగిరిపల్లి), న్యూస్‌టుడే: నూజివీడు- విజయవాడ రహదారిలో అడవినెక్కలం సమీపంలో మలుపు ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డులో నిత్యం వేలాది మంది ప్రయాణం చేస్తుంటారు. అక్కడ ఓ పక్క రెయిలింగ్ కూలిపోవడంతో రాత్రి సమయంలో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ప్రజలు, ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడతామని ర.భ.శాఖ డీఈ సీహెచ్ బాబూరావు వివరించారు.

ప్రమాదంలో తీవ్ర గాయాలు

చాట్రాయి, న్యూస్‌టుడే: సత్తుపల్లి- విస్సన్నపేట రహదారిలో చనుబండ గ్రామంలో రక్షిత మంచినీటి పథకం సమీపంలో విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన శనివారం చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్రం కల్లూరు మండలం ముగ్గు వెంకటాపురానికి చెందిన చిలకా లాలయ్య ద్విచక్ర వాహనంపై ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం కొర్లమండలో బంధువుల ఇంటికి వస్తున్నాడు. చనుబండలో వాహనం అదుపు తప్పి రహదారి పక్కనే విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని అపస్మారకస్థితికి చేరాడు. కాని స్టేబుల్ బాలాజీ క్షతగాత్రుడికి స్థానికుల సహాయంతో ప్రథమ చికిత్స చేయించి 108 వాహనంలో నూజివీడు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ పరిస్థితి విషమించగా విజయవాడ తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేస్తామని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

వృద్ధురాలి అంత్యక్రియలకు సాయం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వణుదుర్రు శివారు కొత్తపల్లిలో నందిగామ వెంకటరమణ (మాస్టారు) భార్య రమణ శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె అంత్యక్రియల నిమిత్తం అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ మేరకు ఆమె తండ్రి, వైద్యుడు మనోజ్ మృతురాలి కుటుంబ సభ్యులకు నగదు అందించారు.

జిల్లా క్రికెట్ జట్టులో చోటు

అఖిల్‌వర్మ

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: అండర్-12 విభాగంలో జిల్లా క్రికెట్ జట్టులోకి తమ కుమారుడు అత్తులూరి అఖిల్‌వర్మ ఎంపికైనట్లు కొయ్యలగూడేనికి చెందిన గంగాధరరావు, సౌజన్య తెలిపారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి నాలుగు రోజుల పాటు గుంటూరులోని పెరేచర్లలో జరగనున్న సెంట్రల్ జోన్ ఇంటర్ డిస్ట్రిక్ మ్యాచ్‌ల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. అఖిల్‌వర్మ జంగారెడ్డిగూడెంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో అయిదో తరగతి చదువుతున్నాడు.

పట్టి పీడిస్తున్నాయి!

మినుము పంటలో పురుగుల ఉద్ధృతి

కోరుకొల్లులో సాగవుతోన్న మినుము పంట

కలిదిండి, న్యూస్‌టుడే : మినుము రైతుకు పురుగు భయం పట్టుకుంది. పైరు ఎదుగుతున్న సమయంలో పంటను నాశనం చేసే పురుగులు పుట్టుకొస్తుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కొన్నేళ్ల కిందట మంచి దిగుబడులతో లాభాలు తెచ్చిన ఈ పంట నాలుగైదేళ్లుగా సమస్యల బారిన పడుతోంది.

16 వేల ఎకరాల్లో సాగు కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో సుమారు 16 వేల ఎకరాల్లో మినుము పండిస్తున్నారు. ఈ పంట వేసి 50-70 రోజులవుతోంది. కొన్ని చోట్ల పూత దశలో ఉంది. దీనికి 'మారుగా మచ్చల పురుగు' ప్రమాదకరంగా మారింది. పూసిన పూతను పూసినట్లే తినేస్తోంది. దీంతో పంట మొదటి దశలోనే క్షీణించిపోతోంది. ఈ దశను దాటుకుని తయారవుతున్న పంటకు పొగాకు లద్దె పురుగుతో మరో గండం ఎదురవుతోంది. ఈ పురుగు పగటి వేళల్లో పొలంలోని నెర్రెల్లో దాగి ఉంటుంది. రాత్రి సమయంలో పైరులోకి వచ్చేస్తుంది. ఎదిగిన పైరుతో పాటు గట్టి పడుతున్న మినుము గింజలను పిప్పి చేస్తోంది. వీటి బారి నుంచి పంటను కాపాడుకోవడం రైతులకు కత్తిమీద సాములా మారింది.

వెంటనే స్పందించాలి.. 'మారుగా మచ్చల పురుగు, పొగాకు లద్దె పురుగుతో పంటకు అపార నష్టం వాటిల్లుతుంది. సకాలంలో స్పందించి నివారణ చర్యలు చేపట్టాలి. వీటి నివారణకు నవల్యూరాన్ మందును తగిన మోతాదులో వేపనూనె, నీటిలో కలిపి పైరుపై పిచికారీ చేయాలి' అని మండల వ్యవసాయ శాఖ అధికారి విద్యాసాగర్ సూచించారు.

కార్పొరేషన్ డైరెక్టర్లు, భాజపా ఓబీసీ మోర్చా కోనసీమ జిల్లా ఇన్‌ఛార్జిని సత్కరిస్తున్న బీసీ సంఘ నాయకులు

ఐక్యతతో రాజ్యాధికారం

కైకలూరు, న్యూస్‌టుడే: బీసీ వర్గాలన్నీ ఐక్యతతో ఉంటే రాజ్యాధికారం సాధ్యపడుతోందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి గంగునేని వరప్రసాద్ అన్నారు. స్థానిక బీసీ నేత పూల రామచంద్రరావు నివాసంలో శనివారం నియోజకవర్గ స్థాయి బీసీ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు తొలి ప్రాధ్యాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం అగ్నికుల క్షత్రియ, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ల డైరెక్టర్లుగా ఎన్నికైన అండ్రాజు శ్రీనివాసరావు, లంకా రత్నారావును భాజపా ఓబీసీ మోర్చా కోనసీమ జిల్లా ఇన్‌ఛార్జిగా నియమితుడైన బలే చిరంజీవిని ఘనంగా సత్కరించారు. అనంతరం కట్టా గోపిని నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమిస్తూ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన బోధన

మాట్లాడుతున్న కృష్ణాజీరావు

చింతలపూడి, న్యూస్‌టుడే: ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన బోధనతో విద్యార్థుల సంఖ్యను పెంచవచ్చని కళాశాల విద్య జోన్-2 ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు పీవీ.కృష్ణాజీరావు అన్నారు. చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధి పనులకు సంబంధించి ఛాయాచిత్రాలను వీక్షించారు. అనంతరం పలు దస్త్రాలను తనిఖీ చేశారు.

పథకాలతో పాడి రైతులకు మేలు

చాట్రాయి, న్యూస్‌టుడే: పాడి రైతులకు మేలు చేసేలా జిల్లా మిల్క్ యూనియన్ పథకాలు అమలు చేస్తుందని సర్పంచి మిద్దె శివాజీ తెలిపారు. పర్వతాపురం పాల సేకరణ సంఘ పరిధిలో సభ్యురాలు కృష్ణకుమారి ఇటీవల మృతి చెందగా క్షీరబంధు పథకం కింద రూ.50 వేల చెక్‌ను ఆయన శనివారం కుటుంబ సభ్యులకు అందించారు. సంఘాధ్యక్షురాలు మిద్దె శైలజ, మాజీ సర్పంచి భాలకృష్ణ, సూపర్‌వైజర్ బి. నరసింహారావు, కార్యదర్శి పి.నారాయణరావు సభ్యులు పాల్గొన్నారు.

ఈ-పంట.. ప్రయోజనం రైతు ఇంట

20వ తేదీ వరకు నమోదుకు అవకాశం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాల కారణంగా సంభవించిన నష్టాల నుంచి బయటపడాలన్నా..పంట ఉత్పత్తులను అమ్ముకోవాలన్నా.. సంక్షేమ పథకాలు అందాలన్నా ఈ- పంట నమోదు తప్పనిసరి. దీనిపై ప్రభుత్వం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నా వివిధ కారణాలలతో ఈ ప్రక్రియ గడువులోగా పూర్తికాలేదు. తాజాగా ఈ నెల 20వ తేదీ వరకు నమోదుకు అవకాశం కల్పించింది.

ఇంకా 17,461 పార్సిల్స్.. కైకలూరు, నూజివీడు నియోజకవర్గాల్లోని ఎనిమిది మండలాల్లో రబీ సీజన్‌లో 89,402 ల్యాండ్ పార్సిల్స్‌కు గాను ఇప్పటి వరకు 71,941 పూర్తి చేశారు. ఇంకా 17,461 పార్సిల్స్ పూర్తి చేయాల్సి ఉంది. ముసునూరు మండలం 90 శాతం, మండవల్లి 89, నూజివీడు 85, ముదినేపల్లి 84, చాట్రాయి 75, కైకలూరు 74, ఆగిరిపల్లి 72, కలిదిండి మండలంలో 65 శాతం పూర్తయింది.

రైతులు స్వయంగా.. ప్రభుత్వం రైతులే స్వయంగా తమ పంట వివరాలు నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. ఇందుకోసం రైతులు చరవాణిలో గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఏపీఏఐఎంఎస్ 2.0 మొబైల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఆధార్ నంబరు ద్వారా రిజిస్ట్రేషన్, ఎంపిన్ సెట్ చేసుకోవాలి. పంట నమోదు సమయంలో 20 మీటర్ల జియో రిఫరెన్స్ హద్దులతో కూడిన పొలంలో ఫొటో తీసుకోవాలి. ఇందుకు రైతు తప్పనిసరిగా తన పొలంలోనే ఉండాలి. ఇలా నమోదు చేసిన సమాచారం సంబంధిత రైతు సేవా కేంద్రం సహాయకుల ధ్రువీకరణకు వెళ్తుంది. పంట నమోదు స్థితిగతులపై రైతుకు వారు సమాచారం అందిస్తున్నారు.

నమోదు చేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

అవగాహన కల్పిస్తున్నాం.. ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి. క్షేత్రస్థాయిలో సిబ్బంది నమోదు చేస్తున్నారు. యాప్ వినియోగంపైనా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఈనెల 20 వరకు పంట నమోదుకు అవకాశం ఉంది.





(c) eenadu


ప్రత్యేక అలంకరణలో భీమేశ్వరస్వామి

శివయ్య సన్నిధానం.. శిరసా ప్రణామం

నేడు ఆలయాల్లో శివరాత్రి ప్రత్యేక పూజలు

సామర్లకోట, పిఠాపురం, న్యూస్‌టుడే: సామర్లకోట కుమారారామా భీమేశ్వరాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఈవో నీలకంఠం, ఛైర్మన్ జగదీష్‌మోహన్ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమపూజలు నిర్వహించారు. ఆలయం విద్యుత్తు కాంతులతో మెరిసింది. శివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా బందోబస్తు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. ఆలయంలో లోపలికి ప్రవేశించే, బయటకు వచ్చే మార్గాలను ఆయన పరిశీలించారు. ● పిఠాపురం పాదగయ క్షేత్రం మహాశివరాత్రి శోభ సంతరించుకుంది. ఆలయం చుట్టూ విద్యుద్దీపాలంకరణ చేశారు. దాంతో పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

విద్యుత్తు వెలుగుల్లో పాదగయ క్షేత్రం

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS | FREE COUNSELING | SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN
FINLAND HUNGARY IRELAND
RAJAHMUNDRY
Contact Us
9666 27 8888
950 590 2476
GLOBAL DEGREES
EDUCATION & MORE

పరిశ్రమలకు ఊతం
ప్రగతికి మార్గం

● రాజమహేంద్రవరం, అమలాపురం వైద్య కళాశాలలకు నిధులు
● ఏడీబీ రోడ్డు పనులకు రూ.118.4 కోట్లు

ఈనాడు, కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ రంగాలకు దన్నుగా నిలిచింది. అభివృద్ధి పనులకు భారీగానే నిధులు కేటాయించారు. సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణం, విద్య, వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాల మెరుగుకు ఎక్కువ నిధులు ఖర్చుచేయబోతున్నట్లు ఆర్థికమంత్రి పయ్యావుల పద్దు స్పష్టంచేస్తోంది. ఒక్కసారి పరిశీలిస్తే..

చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్తు

ఏప్రిల్ 1 నుంచి 200 యూనిట్ల వరకు విద్యుత్తు వాడే చేనేత కుటుంబాలకు, పవర్‌లూమ్స్ వినియోగించే వారికి 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు ఇవ్వాలని నిర్ణయించారు. కోనసీమలో 3640 మంది, కాకినాడలో 2700, తూర్పులో దాదాపు 1000 మంది ఉన్నారని అధికారులు తెలిపారు. ఉప్పాడ, అయినవల్లి, కడియం, గొల్లప్రోలు, అమలాపురం, మోరి, ఏడిద, రామచంద్రపురం పరిధిలో ఎక్కువగా చేనేత కుటుంబాలున్నాయి.

రహదారి పనులకు అండ

ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) నిధులతో రాష్ట్ర హైవే-148 సామర్లకోట, రాజానగరం రహదారి విస్తరణ పనులకు ఈ ఏడాది కూడా భారీగానే నిధులిచ్చారు. ఏడీబీ, ఏపీఆర్‌డీసీ, రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు రూ. 118 కోట్లు కేటాయించారు. దీంతో మరింత ముమ్మరంగా పనులు జరగనున్నాయి. ● రాష్ట్ర వ్యాప్తంగా న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు నిధులతో చేపట్టే రహదారి పనులకు రూ. 200 కోట్లు కేటాయించారు. ఉమ్మడి జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ఈ రోడ్డు పూర్తిచేయొచ్చు.

ఆర్థిక ప్రాంతం.. అభివృద్ధి మంత్రం

ఉత్తర కోస్తా జిల్లాలన్నింటిని కలిపి విశాఖ ఎకనామిక్ రీజియన్‌గా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. 7 గ్రోత్ హబ్‌లుగా అభివృద్ధి చేయబోతున్నారు. ఇందుకు రూ. 28 వేల కోట్లు కేటాయించారు. తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల్లో వనరుల ఆధారంగా తయారీ, పారిశ్రామిక, సేవల రంగాల్లో వృద్ధికి భారీగా నిధులు ఖర్చుచేస్తారు.

కాకినాడ సెజ్ పోర్టు.. రూ.50 కోట్లు

కాకినాడ సెజ్‌కు సమీపంలో నిర్మిస్తున్న పోర్టుకు రూ. 50 కోట్లు కేటాయించారు. పీపీపీ విధానంలో నిర్మితమవుతున్న ఈ ఓడరేవు సరకు రవాణా కేంద్రంగా అభివృద్ధి చెందనుంది. కాకినాడ పోర్టుకు రూ. 37 లక్షలు(వేతనాలకు) ఇస్తున్నారు. రాష్ట్రంలో చేపల రేవుల అభివృద్ధికి రూ. 150 కోట్లు ఇస్తున్నందున ఉప్పాడ రేవు పనులు ఊపందుకోనున్నాయి.

వైద్య కళాశాలల నిర్మాణం..

రాజమహేంద్రవరంతో పాటు మరో మూడు చోట్ల వైద్యకళాశాలల నిర్మాణానికి రూ. 250 కోట్లు ప్రకటించారు. ఇందులో రూ. 75 కోట్లు మనకు వస్తాయి. మైదాన ప్రాంతంలో 7 కొత్త వైద్యకళాశాలల నిర్మాణానికి మరో రూ. 250 కోట్లు కేటాయించారు. ఈ ఏడాదిలో అమలాపురం వైద్యకళాశాల ఉంది. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ సీట్ల పెంపునకు రూ. 342 కోట్లు ప్రకటించారు. తద్వారా కాకినాడ రంగరాయ వైద్యకళాశాలలో సీట్లు పెరగనున్నాయి.

మన వర్సిటీలకు రూ.77.68 కోట్లు

● ఉమ్మడి జిల్లాలో మూడు విశ్వవిద్యాలయాలకు రూ. 77.68 కోట్లు కేటాయించారు. జేఎన్‌టీయూకేకు రూ. 60 కోట్లు, నన్నయకు రూ. 12.50 కోట్లు, తెలుగు విశ్వవిద్యాలయానికి రూ. 5.18 కోట్లు ఇచ్చారు. ఉద్యోగుల జీతభత్యాలకు వెచ్చించే అవకాశముంది.

మరికొన్నింటికి ఇలా..

● కాకినాడలో అంధుల పునరావాసానికి రూ. 64.85 లక్షలు ● రాష్ట్రంలో 5 చోట్ల మహిళా పోలీస్ స్టేషన్ల నిర్మాణాలకు రూ. 14.27 కోట్లు కేటాయించారు. అందులో కాకినాడ స్టేషన్ ఉంది. ● కాకినాడలోని ఆంధ్ర సాహిత్య పరిషత్ మ్యూజియం నిర్మాణానికి రూ. 10 కోట్లు గతంలో మంజూరు చేశారు. ఇందులో రాష్ట్ర వాటా రూ. 2 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. ● సైబర్ నేరాల నియంత్రణకు తూర్పు, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల్లో ఒక్కో సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటవుతాయి.

హలధారి.. ఆకాంక్షలు నెరవేరి

ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులకు రూ.104.61 కోట్లు

ఈనాడు, రాజమహేంద్రవరం: ఆయకట్టే వైకాపా పాలనలో నిర్లక్ష్యానికి గురైన జలవనరుల శాఖకు కూటమి ప్రభుత్వం ఊపిరులూదింది. తొలుత ఉమ్మడి జిల్లాలోని అభివృద్ధి పనులకు తాజా బడ్జెట్‌లో పెద్దపీట వేసింది. తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, పోలవరం జిల్లాలోని కీలక నీటి ప్రాజెక్టుల నిర్వహణకు రూ. 104.61 కోట్లు కేటాయించారు. గోదావరి డెల్టాకు రూ. 75 కోట్లు, పురుషోత్తపట్నం ఎత్తిపోతలకు రూ. 10.51 కోట్లు, తాడిపూడి రూ. 15 కోట్లు, ఏలేరుకు రూ. 1.70 కోట్లు ప్రకటించారు.


ధవళేశ్వరం బ్యారేజీ

సరిగ్గా అయిదేళ్ల తర్వాత..

● గోదావరి డెల్టాకు గత అయిదేళ్ల తరువాత ఈ స్థాయి కేటాయింపులు ఇదే ప్రథమం. ఏటా ఓఅండ్‌ఎం పనులకు నిధులు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు రూ. 75 కోట్లు కేటాయించింది. శిథిల లాకులు, అవుట్‌ఫాల్ స్లూయిస్‌లు, ఇతర సివిల్ పనులు చేయొచ్చు. ● తాడిపూడి ఎత్తిపోతల పథకం అయిదో లిఫ్ట్ పనులు గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయాయి. ఇప్పుడు బడ్జెట్‌లో రూ. 15 కోట్లు కేటాయించారు. ● సూరంపాలెం ప్రాజెక్టు పరిధిలో గోకవరం, గంగవరం, కోరుకొండ మండలాల్లోని 11 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. 12వ కడియాలవ పనులు నేటికీ ప్రారంభం కాలేదు. తాజాగా రూ. 50.10 లక్షలు కేటాయించారు. ● పుష్కర ఎత్తిపోతల ఆధారంగా కాకినాడ జిల్లా పరిధిలోని మెట్టలో 1.80 లక్షల ఎకరాల ఆయకట్టుంది. కూటమి ప్రభుత్వం రూ. 8 కోట్ల మేర పనులు చేయగా అవి మంజూరు చేసింది. ప్రాజెక్ట్ నిర్వహణకు (ఓ అండ్ ఎం) తాజాగా రూ. 23.71 లక్షలు కేటాయించారు. తొర్రిగెడ్డ నిర్వహణకు రూ. 8.9 లక్షలు ప్రకటించారు.

ఎత్తిపోతలు, ప్రాజెక్టులకు కేటాయింపులు ఇలా..

ప్రాజెక్టు	నిధులు (రూ.లక్షల్లో)
భూపతిపాలెం	90.20
ముసురుమిల్లి	50.20
సూరంపాలెం	50.10
తాండవ	35.64
పుష్కర ఎత్తిపోతల	23.71
ఎర్రకాలువ	11.28
కొవ్వాడ కాలువ	10.00
తొర్రిగెడ్డ	8.90

● పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకానికి గత మూడేళ్లుగా అరకొర పనులు చేసినా బిల్లులు మంజూరు కాలేదు. ఇప్పుడు రూ. 10.51 కోట్లు ప్రకటించారు.

● ఏలేరు ప్రాజెక్టు ఓఅండ్‌ఎంకు రూ. 1.70 కోట్లు కేటాయించారు.

శివరాత్రికి 48 ప్రత్యేక బస్సులు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: మహాశివరాత్రి పురస్కరించుకుని కాకినాడ, రామచంద్రపురం డిపోల నుంచి పలు పుణ్యక్షేత్రాలకు వెళ్లేందుకు 48 ప్రత్యేక బస్సులను అధికారుల ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఆయా డిపోల పరిధిలోని బస్సులను కోటిపల్లికి పంపించారు. ఇవి కాకినాడ-కోటిపల్లి, రామచంద్రపురం-కోటిపల్లి, యానాం-కోటిపల్లి, యానాం-రాజమహేంద్రవరం మధ్య తిరుగుతాయి. కాకినాడ నుంచి ఎస్. మూలపొలానికి కూడా ప్రత్యేక బస్సులు వేశారు. వీటితో పాటు రద్దీని బట్టి అదనంగా మరో 4 బస్సులను సిద్ధం చేసినట్లు డిపో అధికారులు తెలిపారు. ఈ బస్సులన్నింటికి సాధారణ ఛార్జీలు వసూలు చేస్తారు. ఇవి 15వ తేదీ తెల్లవారుజామున 2 గంటల నుంచి ప్రారంభమై జాతర పూర్తయ్యే వరకు తిరుగుతాయి. కోటిపల్లి, ద్రాక్షారామలో ప్రయాణికులు వేచి ఉండటానికి టెంట్లు, కుర్చీలు, తాగునీటి సౌకర్యం వంటివి ఏర్పాట్లు చేశారు. వీటిలో స్త్రీ శక్తి పథకం కూడా అమలులో ఉంటుంది. పుణ్య క్షేత్రాలకు వెళ్లే భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక బస్సులను సిద్ధం చేశామని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు.

రేపు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ రద్దు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈనెల 16న సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్‌ను రద్దు చేసినట్లు కలెక్టర్ షాన్‌మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16న ఐచ్ఛిక సెలవు మంజూరు చేసిన నేపథ్యంలో ఈనిర్ణయం తీసుకున్నామని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

బస్సుల్లో 'టిమ్' ఛార్జింగ్ సమస్యకు చెక్

కండక్టర్లకు పవర్ బ్యాంకుల అందజేత

పవర్ బ్యాంకు

సాంబమూర్తినగర్(కాకినాడ): ప్రయాణికులకు సులభతరమైన సేవలు అందించే క్రమంలో భాగంగా రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ) బస్సుల్లో టిక్కెట్ ఇష్యూయింగ్ మిషన్(టిమ్)లను అందుబాటులోకి తెచ్చింది. గత కొంతకాలంగా మిషన్‌లు సక్రమంగా పనిచేయకపోవడంతో కండక్టర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఛార్జింగ్ అయిపోవడంతో ప్రయాణికులకు టిక్కెట్ల జారీకి ఇక్కట్లు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యం పవర్ బ్యాంకులను అందుబాటులోకి తెచ్చింది. కాకినాడ డిపో పరిధిలో మొత్తం 200 పవర్ బ్యాంకులు వచ్చాయి. వీటిని ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శ్రీనివాసరావు శనివారం సిబ్బందికి అందించారు. డిపో అసిస్టెంట్ కమిషనర్ ఎంయూవీ మనోహర్, అసిస్టెంట్ మేనేజర్ టి. బాలకృష్ణ, స్టేషన్ మేనేజర్ వి. ధర్మారావు, పీఆర్వో సీహెచ్. వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

కారు, టిప్పర్ ఢీ.. ఇద్దరు మహిళల దుర్మరణం

దీప్తి (పాత చిత్రం)

మృతదేహాన్ని తరలిస్తున్న పోలీసులు, గ్రామస్థులు

సర్పవరం(కాకినాడ గ్రామీణం), న్యూస్‌టుడే: ఇటీవల చనిపోయిన బంధువు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు విశాఖ నుంచి కారులో వస్తున్న వారికి టిప్పర్ రూపంలో మృత్యువు ఎదురైంది. 15 నిమిషాల్లో గమ్యం చేరుకుంటారనగా ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయిన ఘటన సర్పవరం సమీపంలో చోటుచేసుకుంది. విశాఖపట్నం పరిధిలోని అక్కయ్యపాలేనికి చెందిన కొల్లు అనుదీప్ నిర్మాణ రంగంలో ఉన్నారు. ఇటీవల చీడిగలో ఉంటున్న అతని మేనత్త మృతిచెందారు. ఆమె కుటుంబాన్ని పరామర్శించేందుకు తన తల్లి, విశ్రాంత బ్యాంకు ఉద్యోగిని అయిన సుంకర వెంకటపద్మావతి(59), పిన్ని అయిన విశాఖ పరిధి పీఎంపాలేనికి చెందిన ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయిని కొల్లు దీప్తి(45)తో కలిసి శనివారం సాయంత్రం కారులో ప్రయాణమయ్యారు. సర్పవరం సమీపంలో వేగంగా వచ్చిన టిప్పర్ ఢీ కొట్టడంతో కారు నుజ్జయ్యింది. ఘటనలో వెంకటపద్మావతి, దీప్తి అక్కడికక్కడే మృతి చెందారు. అనుదీప్ గాయాలతో బయటపడ్డాడు. సీఐ పెద్దిరాజు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు.

గూగుల్ మ్యాప్ కొంపముంచిందా..?

కాకినాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తిమ్మాపురం నుంచి మాధవపట్నం మీదుగా తూరంగి శివారు వరకు బైపాస్ నిర్మాణం జరుగుతోంది. విశాఖ నుంచి వచ్చే వాహనదారులు కాకినాడ చేరుకోవడానికి బైపాస్ రోడ్డు ద్వారా దగ్గరని గూగుల్ మ్యాప్ చూపడంతో ఇటీవల చాలామంది ఇటువైపే వస్తున్నారు. రహదారి నిర్మాణంలో ఉపయోగించే మెటీరియల్ రహదారి పక్కనే గుట్టలుగా పోసి ఉండడంతో రహదారి ఇరుకుగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయి.

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
ప్రధాన కార్యాలయము : గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం

బహిరంగ వేలం నోటీసు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనలతో చదవబడు SARFAESI యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకమునకు వేలం ప్రకటన

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న బ్యాంకునకు తాకట్టు పెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" అనే ప్రాతిపదికన SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించి బహిరంగ వేలం ద్వారా విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 17-03-2026, సమయము : సా. 4.00 గం. లకు,
ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ప్రధాన కార్యాలయం, రాజమహేంద్రవరం

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 16-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : జాంపేట

1) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి దారపు శ్రీదేవి, భర్త: రామకృష్ణ, హామీదారుడు: (2) శ్రీ దారపు రామకృష్ణ, తండ్రి: రాంబాబు
బకాయి మొత్తము: తేది: 30-04-2023 నాటికి రూ.20,92,555/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: 70.00 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి దారపు శ్రీదేవి కు చెందిన నివాస గృహము, డోర్.నెం. 36-33-30, లాల్ సాహెబ్ వీధి, ఇన్నీసుపేట, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.10859/2017, తేది: 16-12-2017 మరియు సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: చోడవరపు అప్పన్న గారి ఇల్లు, ఉత్తరం: ఉమ్మడి సందు, దక్షిణం: కోటంశెట్టి రామస్వామి మరియు నందన రాములు గార్ల ఆస్తి.
రిజర్వు ధర: రూ.32,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.3,20,000/-

2) ఋణగ్రహీత(లు): శ్రీ యడ్ల శ్రీనివాసరావు, తండ్రి: వెంకటేశ్వరరావు
బకాయి మొత్తము : తేది: 28-02-2025 నాటికి రూ.21,85,053/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: 51.94 చ.గజాల స్థలం, అందులోని శ్రీ యడ్ల శ్రీనివాసరావుకు చెందిన నివాస గృహ భవనం, సమీప డోర్.నెం.3-518, హుక్కుంపేట, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.188/2008, తేది: 24-01-2008 మరియు సరిహద్దులు: 1వ ప్రతి: తూర్పు: డోర్ నెం. 3-518 రు గల ఇల్లు స్థలం, పడమర: అ. 24 లు వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.18 రు ప్రకాష్ రావు గారి స్థలం, దక్షిణం: ఇతరులు తాలూకు స్థలం (అ. 10.00 లు వెడల్పు గల దారి మార్గం), 2వ ప్రతి: తూర్పు: యడ్ల మమత గారి ఖాళీ స్థలం, పడమర: ఇందు 1 వ ప్రతి స్థలం, ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.18 రు ప్రకాష్ రావు గారి స్థలం, దక్షిణం: డోర్ నెం. 3-518 రు గల డాబా ఇల్లు.
రిజర్వు ధర: రూ.31,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.3,10,000/-

3) ఋణగ్రహీత(లు) : శ్రీ దొంతంశెట్టి శ్రీనివాస్, తండ్రి: మల్లిఖార్జున లింగం
బకాయి మొత్తము: తేది:30-11-2023 నాటికి రూ.6,04,322/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: మొత్తం 455.00 చ.గజాల విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు 28.43 చ.గజాల స్థలం, అందులోని దొంతంశెట్టి శ్రీనివాస్ కు చెందిన 960 చ. అడుగుల విస్తీర్ణం కలిగిన ఫ్లాట్. నెం.S1, డోర్. నెం.3-179 దగ్గర, మారుతి ఎన్‌క్లేవ్, హుక్కుంపేట, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం. 2659/2013, తేది: 15-05-2013 మరియు సరిహద్దులు: A- షెడ్యూల్: తూర్పు: ఫ్లాట్ 4 స్థలం, పడమర: ఫ్లాట్ 2 స్థలం, ఉత్తరం: 33 అడుగుల రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ 19,20,21 స్థలం, B- షెడ్యూల్: తూర్పు: కారిడార్, పడమర: ఆకాశానికి తెరవబడిన, ఉత్తరం: ఉమ్మడి గోడ, దక్షిణం: ఆకాశానికి తెరవబడిన.
రిజర్వు ధర: రూ.25,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.2,50,000/-

బ్రాంచి : మోరంపూడి

4) ఋణగ్రహీత(లు): శ్రీ పిట్టా శ్రీనివాస సుబ్రహ్మణ్యం, తండ్రి: సత్యనారాయణ
బకాయి మొత్తము: తేది: 30-11-2023 నాటికి రూ.12,55,142/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: [illegible]
రిజర్వు ధర: రూ.14,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.1,40,000/-

బహిరంగ వేలం తేది & సమయము: తేది: 16-03-2026, సమయము: సా. 4.00 గం. లకు,
ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., కాకినాడ బ్రాంచి, కాకినాడ
ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 13-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : కాకినాడ

5) ఋణగ్రహీత(లు): [illegible]
బకాయి మొత్తము: తేది: 30-11-2023 నాటికి రూ.8,73,765/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: [illegible]
రిజర్వు ధర: రూ.6,50,000/- ధరావత్తు సొమ్ము: రూ.65,000/-

6) ఋణగ్రహీత(లు): [illegible]
బకాయి మొత్తము: తేది: 29-02-2024 నాటికి రూ.6,99,466/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: [illegible]
రిజర్వు ధర: రూ.8,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.80,000/-

బహిరంగ వేలం తేది & సమయము: తేది: 18-03-2026, సమయము: సా. 4.00 గం. లకు,
ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ఏలూరు బ్రాంచి, ఏలూరు
ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 17-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : ఏలూరు

7) ఋణగ్రహీత(లు): [illegible]
బకాయి మొత్తము: తేది: 30-11-2024 నాటికి రూ.23,25,383/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: [illegible]
రిజర్వు ధర: రూ.26,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.2,60,000/-

8) ఋణగ్రహీత(లు): [illegible]
బకాయి మొత్తము: తేది: 30-11-2023 నాటికి రూ.6,10,498/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: [illegible]
రిజర్వు ధర: రూ.5,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.50,000/-

బహిరంగ వేలం తేది & సమయము: తేది: 04-03-2026, సమయము: సా. 4.00 గం. లకు,
ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ఏలూరు బ్రాంచి, ఏలూరు
ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 02-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : ఏలూరు

9) ఋణగ్రహీత(లు): [illegible]
బకాయి మొత్తము: తేది: 30-11-2023 నాటికి రూ.44,36,091/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్థి వివరములు: [illegible]
రిజర్వు ధర: రూ.45,00,000/- ధరావత్తు సొమ్ము: రూ.4,50,000/-

[illegible]

ప్రదేశం: రాజమహేంద్రవరం, తేదీ: 13.02.2026 సం/- అధీకృత అధికారి, ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్.

STAFF WANTED
Pattabhi Agro Foods Pvt Ltd., Peddapuram
Requires the following staff urgently:
1.GET: 10 Nos B.Tech (Mech)
2. Supervisors : 6 Nos (DME)
3.Quality Supervisors (Pady and Rice): 10 Nos (Inter to Degree)
4.Godown Supervisors :10Nos (Inter to Degree)
4.Fork Lift Operators: 10 Nos.
Interested candidates send their resume to hr@pattabhiagro.com What'sapp.92810 59745.

YRL IIT SCHOOL
Prasanna Anjaneya Nagar
Samalkot, Cell: 79956 19951
WALK-IN-INTERVIEW
YRL is looking for Qualified and Passionate Candidates for the following posts
Primary - Middle - High School: All Subjects
IIT - JEE Foundation: Maths, Physics, Chemistry
Pre - Primary: Mother Teachers
● PET-1 ● DTP Operator - 1
● Receptionist- 1
Attractive Salary for the Deserving Candidates
Admissions are in Progress from Nursery to 10th Std.

Penver Products Limited
A PROMISING OPPORTUNITY FOR A FULFILLING CAREER
Position Open
Interview Dates from 16th to 20th Feb. 2026

S.No.	Position	Required	Experience	Qualification
1	PPC Incharge	1	3-5 Y	Any Graduation / M.Sc
2	PPC Supervisor	20	0-2 Y	Any Graduation / M.Sc
3	Production Incharge	3	2-5 Y	Any Graduation / M.Sc
4	Production Supervisor	15	2-3 Y	Any Graduation / M.Sc
5	Grading Supervisor	3	2-3 Y	Any Graduation / M.Sc

Location Penver Products Limited D.No: 285, Punapavaripalem Road, Oduru (V), Chillakuru (M), Nellore (D) 524410.
Contact: 91603 60368, 91001 13331, 91001 13300

WE ARE HIRING
To be a part of our institution it is an unique opportunity to the young talented.

S.No.	POST	SUBJECTS	SALARY
1.	SENIOR LECTURERS FOR IPE & EAPCET	MATHS, PHYSICS, CHEMISTRY, BOTANY, ZOOLOGY	30,000-40,000
2.	JUNIOR LECTURERS FOR IPE	MATHS, PHYSICS, CHEMISTRY, BOTANY, ZOOLOGY, ENGLISH, SANSKRIT	20,000-30,000
3.	FACULTY FOR IIT/OLYMPIAD TO TEACH (6TH TO 10TH)	MATHS, PHYSICS, CHEMISTRY	25,000-40,000

☛ Ability to handle both objective type (EAPCET) and descriptive theory (IPE)
☛ Preference will be given to the experience candidates
☛ Please attend with a set of xerox copies to office and send the resume to our email id: sarada1edu@gmail.com
SRI SARADA
E.M. SCHOOL - JUNIOR COLLEGE
A.ANNAVARAM, Kakinada Dist, Ph: 97051 96663, 98664 39099

డెల్టా క్యాన్సర్ సెంటర్
A Unit of Rajamahendri Healthcare Private Limited
క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించండి. సురక్షితంగా జీవించండి.
నిష్ణాతులైన వైద్య నిపుణులు అత్యాధునికమైన సాంకేతికతతో

సర్జికల్ ఆంకాలజీ | మెడికల్ ఆంకాలజీ | రేడియేషన్ ఆంకాలజీ
వెంకటేశ్వర నగర్, రాజమండ్రి. ✆ 9 613 613 613

రాజమండ్రి అపెక్స్ హాస్పిటల్‌లో అధునాతన రోబోటిక్ సర్జరీలు
రోబోటిక్స్‌తో జరిగే ఆధునిక శస్త్రచికిత్సలు
జనరల్ సర్జరీ | గైనకాలజీ | యూరాలజీ | క్యాన్సర్ | థైరాయిడ్
APEX HOSPITALS
ప్రకాష్ నగర్, రాజమండ్రి
Dr. Nitin Rimmalapudi, M.S.
Robotic Surgeon
అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి
93 922 922 00
సోమవారం నుండి శనివారం

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2022 AL 6 Tyres Tipper 4.5 Tones Wheel Base 2820 For Sale. * Wanted 19 Seater AC Bus 2022 Model. ✆ 9391989999.

BUSINESS SERVICES

BUSINESS OFFER

E-SHOPPEE అనే ఈ-కామర్స్ ఆన్‌లైన్ సైట్‌కు మండలాల వారిగా స్టాక్ పాయింట్స్ ఇవ్వబడును, రియల్ ఎస్టేట్ ఏజెంట్‌లు, MLM లీడర్‌లకు ప్రాముఖ్యత కలదు 8297809234.

RJY, కంబాలచెరువు లలితా జ్యూలరీ ప్రక్కన రన్నింగ్‌లో ఉన్న టేక్ అవే, సిట్టింగ్ (స్విగ్గి, జొమాటో) వంటి సదుపాయాలతో పాటు ఫర్నిచర్, వంట సామాగ్రితో అమ్మకం. 9963289389.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

అన్నిరకాల లోన్స్ ★ No CIBIL, CIBIL కరెక్షన్ చేయబడును. ఇళ్ళు, స్థలాలు, పొలాలు, ఇతర ప్రోపర్టీలపై & రిటైర్డ్ పెన్షనర్లకు ప్రైవేట్ ఫైనాన్స్ ఇప్పిస్తాం. 7671885932

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు. రాజమండ్రి 'శ్రీ సాయిలక్ష్మి లాడ్జి' SVG మార్కెట్ రోడ్, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 3, 17 తేదీల్లో మందులు కలవు.

RHEUMATOLOGY

మహాశివరాత్రి శుభాకాంక్షలు
రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు
MD, DM (Rheumatology, NIMS, HYD)
21-02-2026న (శనివారం) 02 PM to 07 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సిసిపి ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద
ఫోన్: 94929 41177
మరియు
22-02-2026న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 11 AM to 6 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

REAL ESTATE

GENERAL

కాకినాడ, మాధవపట్నం ఫైస్కూల్ రోడ్‌లో DTCP, వెస్ట్ ఫేసింగ్, 240 చ॥గ॥లు & సర్పవరం జంక్షన్‌లో 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మకము. Cell: 96181 45720.

పెద్దాపురం మండలం, దివిలి, మెయిన్‌రోడ్ ప్రక్కన 455 చదరపు గజాలలో గల G+1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3BHK హౌస్ అమ్మబడును. ✆98660 22884

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

FLAT FOR SALE

KAKINADA CITY

Kakinada, Sarpavaram, East & West Facing Luxury New Flats for Sale. Very Near to Main Road, Loan available. ✆ 97010 01555.

స్మార్ట్‌సిటీ కాకినాడ మెగా గేటెడ్ కమ్యూనిటీలో విత్ ఫర్నిచర్, 2BHK 50K/ 3BHK 65K ఫ్లాట్ No GST, 90% బ్యాంక్‌లోన్, రెడీటు ఆక్యుపై 9247612222

ALPHA ENCLAVE

- Deluxe Flats For Sale
- 1472 SFT, 3BHK
- E/F, 100% Vaastu
- Park View
- RERA Registered

Ready to occupy
Price 66 lakhs
Durga Vidyut Nagar, Road No.2, Kakinada.
Cell: 91777 32888

KKD మధురానగర్ గోకులం దగ్గరలో 3 BHK లగ్జరీ E/F ఫ్లాట్స్ 1430 Sft. (రెరా), 80% బ్యాంక్‌లోన్, రెడీటు ఆక్యుపై. ✆ 9989095505, 8688650420

KKD కచేరిపేట గోపాల బిల్డింగ్స్ గ్రౌండ్‌ఫ్లోర్ 1368 Sft. 2 BHK, Semi Furnished (Common Are & Car parking). 9382999099.

కాకినాడ, శశికాంత్‌నగర్ బాష్యం స్కూల్ దగ్గర ఈస్ట్ & వెస్ట్ 2 BHK, 1100Sft. ఫ్లాట్స్ రెడీ టు ఆక్యుపై Cont: 98664 71586, 99890 32029

రెడీ టు ఆక్యుపై. కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800Sft, ఈస్ట్&సౌత్ ఫేసింగ్, సెమీడీలక్స్ న్యూఫ్లాట్స్ అమ్మకం. ✆ 9989032029, 9640329999

KAKINADA RURAL

కాకినాడ, నడకుదురు IOC పెట్రోల్‌బంక్ వద్ద వరలక్ష్మి రెసిడెన్సీ 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో RERA అప్రూవ్, రెడీటు ఆక్యుపై. ✆ 77320 09999

RAJAMAHENDRAVARAM CITY

★ ★ ★ రాజమండ్రిలో 83 గజాలు 2BHK హౌస్ 38 లక్షలకే ★ దివాన్‌చెరువులో గజం 7999/- ★ ఎయిర్‌పోర్ట్ దగ్గర 7499/-. ✆ 97044 25384

RJY, మోరంపూడి దగ్గర వేలుమూరి విస్టాస్‌లో W/F, 3 BHK, 1485 Sft & AMG Opp.లో 267 చ॥గ॥ N/F ఫ్లాట్ అమ్మకం. సెల్: 73961 12388.

RAJAMAHENDRAVARAM RURAL

READY TO OCCUPY FLATS IN DOWLESWARAM

2BHK - 1040 SFT
3BHK - 1240 SFT
for more details
93461 88997
62810 41205
95424 86687

RJY, హుకుంపేట -రైల్వేస్టేషన్ రోడ్, సావిత్రి నగర్‌లో సువిధ ఎన్‌క్లేవ్ నందు 2 BHK, E/F, 970 Sft గల ఫ్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్. 8790261100

RAZOLE

తాటిపాక, పొదలాడ జంక్షన్, జి.ఎస్.గార్డెన్స్, ప్రశాంతి అపార్ట్‌మెంట్స్ లో 2 BHK, 2 ACలు, ఫ్యాన్లు & లైట్లతో అమ్మకమునకు కలదు. Cell: 98491 36605.

GENERAL

రాజమండ్రి ఆల్‌కట్‌గార్డెన్స్, ILTDజంక్షన్ 2BHK వెస్ట్‌ఫేసింగ్ 2nd ఫ్లోర్ కార్‌పార్కింగ్, లిఫ్ట్ వుడ్‌వర్క్ ఫ్లాట్ అమ్మకం. 9989723134, 7036419747

Rjy, W/F, 3rd Floor, 3BHK. కార్ పార్కింగ్ & లిఫ్ట్. గేటెడ్ కమ్యూనిటీలో అమ్మకం కలదు. శ్రీరాంపురం. నోబ్రోకర్స్. ✆ 9492833321.

రాజమండ్రి, పిడింగొయ్యి, Near వెంకటేశ్వర మార్కెట్, ఇందిర ప్రియ రెసిడెన్సీలో 2 BHK ఫ్లాట్ అమ్మబడును. కాంటాక్ట్, 94413 89499, 77025 90027.

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ, S.అచ్యుతాపురంలో ఎగ్జాం సెంటర్ పక్కన 102 చ॥గ॥ స్థలంలో రెండు పోర్షన్ల రేకులషెడ్డు N/S/F 35 లక్షలకే అమ్మకమునకు కలదు. ✆ 8897958335

కాకినాడ, గంగనాపల్లి SKS మెగా టౌన్‌షిప్ రోడ్ నెం.1, ప్లాట్ నెం.10, E/F, 338 చ॥గ॥ల్లో డూప్లెక్స్ బిల్డింగ్ అన్నివసతులతో అమ్మకం. నోబ్రోకర్స్, ✆ 9398963277

KKD తూరంగి శుభాకౌంటీదగ్గర హైవేచేర్చి కుడ అప్రూవ్డ్ లేఅవుట్‌లో 61లక్షలకే 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్, ఓపెన్‌ప్లాట్స్ అమ్మకం. 80% బ్యాంక్‌లోన్. 9676717778

కాకినాడ, జగన్నాథపురం, దుర్గగుడి ప్రక్కవీధిలో E/F 225 చ॥గజాల్లో 1BHK హౌస్ మరియు ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. ✆ 96389 83512, 63588 12559

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి ఆల్‌బ్యాంక్‌కాలనీ, V.L.పురం 60అ॥ రోడ్ చేర్చి, ITC ఖాళీస్థలం ఎదురు S/F 280 గజాల్లో 2 అంతస్తుల బిల్డింగ్ అమ్మకము. Cont: 9391381336, 90002 76887

రాజమండ్రి లాలాచెరువు, AP హౌసింగ్‌బోర్డ్ కాలనీలో 317 గ॥లు 2 BHK, మార్బుల్ ఫ్లోరింగ్, కార్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. Cell: 98491 36605.

RAJAMAHENDRAVARAM RURAL

RJY, హుకుంపేట శివాలయం వీధిలో 380 చ॥గ॥లలో 3 BHK డూప్లెక్స్ విల్లా N/F అమ్మకమునకు కలదు. సంప్రదించండి: ✆ 98492 45886.

RJY రూరల్, ధవళేశ్వరంలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండివిడ్యువల్ E/W ఫేసింగ్స్ బిల్డింగ్స్ అమ్మకం. బ్యాంకులోన్ సౌకర్యం కలదు. ✆ 98491 95596.

RJY, ILTD, శంభూనగర్‌లో 225 చ॥గ॥ల్లో G+1 బిల్డింగ్, 25 వేలు రెంట్స్ వచ్చే బిల్డింగ్ మరియు ఖాళీ స్థలములు అమ్మబడును. ✆ 93900 61954.

GENERAL

For sale Dasapalla Hills, Visakhapatnam Duplex N/F on 426 Sq.Yrds, Only outright buyers need call. Contact: Ph: 7674838202

ప॥గో॥జిల్లా T.P.గూడెం కొత్తబ్రిడ్జి ప్రక్కన కడకట్లలో 300 చ॥గ॥ స్థలంలో బిల్డింగ్ అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. తూర్పు ఫేసింగ్. ✆ 79746 93758.

KKD, కరణంగారిసెంటర్ దగ్గర 100 చ॥గ॥ E/F Duplex Building, పిఠాపురం హైవేదగ్గర W/F 360 చ॥గ॥ స్థలం అమ్మకం. 9989801618

డూప్లెక్స్ బిల్డింగ్ & గార్డెన్ అమ్మబడును
నిడదవోలు, విద్యానగర్ పార్క్ రోడ్‌లో పడమర ఫేసింగ్ 480 చ॥గ॥లలో గల డూప్లెక్స్ బిల్డింగ్ మరియు గార్డెన్ అమ్మబడును
✆ 9398108563

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 30 కి.మీ. దూరములో మురారి, గండేపల్లి మధ్య NHకి చేర్చి 100 అ॥ల రోడ్డు ఫేసింగ్‌తో 60 సెంట్లుభూమి అమ్మబడును. (నోబ్రోకర్స్) ✆ 9032988265

PEDDAPURAM

పెద్దాపురం మం. కట్టమూరు నందు సుమారు 11 ఎకరాలు ఏకప్రతిగల మెరక వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి: 7993399633

RAJAMAHENDRAVARAM RURAL

కడియం మండలం, మాదవరాయుడు పాలెం పరిధిలో పేపరమిల్లువెనుక 3 1/2 ఎకరముల భూమి వ్యవసాయంమరియు పరిశ్రమలకు అనువైనది అమ్మకం. ✆7702691117

GENERAL

Industrial Land Sale. 2.60 Acrs (SG), Nidadavole, EG Dist. ✆ 9440143154, 8142961443.

గోపాలపురం కొయ్యలగూడెం నేషనల్ హైవే ఫేసింగ్ 6 ఎకరముల కోకో, కొబ్బరి ఆదాయంలో ఉన్న బోరుతో అమ్మకం కలదు. 98482 08204, 98663 93672.

సామర్లకోట మండలం, నవర గ్రామంలో రియల్‌ఎస్టేట్‌కు అనుకూలంగా ఉన్న 1 ఎకరం పొలం అమ్మబడును. 40 అడుగుల రోడ్‌ను చేర్చి ఉన్నది. ✆ 9866912561

కాకినాడకి దగ్గర కరకుదురులో రోడ్‌కు ఆనుకొని 1.50 ఎ॥ పొలం అమ్మకం. ఇండ్లస్థలాలు, కమర్షియల్‌కు అనువుగా ఉంటుంది. ✆ 9491800990, 9493804766

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

Properties Bazar's @ Kakinada Touch Your Luck, Buy Plot & Win Plot, Free Lucky Draw with Guaranteed Prizes. Cell: 9154184236

కాకినాడ, శాంతినగర్ ఓల్డ్ పోస్టాఫీస్ వీధిలో 666.66 చ.గ. సౌత్‌ఫేసింగ్ Open Site అమ్మకము కలదు. అజ్జరపు హోమ్స్. ✆ 88855 51614, 9989188488

కాకినాడ, సర్పవరం, పోస్టల్ ఎంప్లాయిస్ కాలనీ లేఅవుట్‌నందు ప్లాట్ నెంబరు 69, 311 చ॥గ॥లు N/F స్థలము అమ్మకమునకు కలదు. Cont: 9849379624

కాకినాడ, జగన్నాథపురం వెలిశెట్టివారి వీధి MSN చార్టీస్ స్కూల్ ప్రక్క రోడ్‌లో సౌత్ ఫేసింగ్ 303 గజాలు స్థలము అమ్మకమునకు కలదు. ✆ 94401 27998.

KAKINADA RURAL

కాకినాడ అచ్చంపేట
6 లైన్లు జంక్షన్‌కు 4 KMలో
కేవలం చ॥గజం
6,999/- లు మాత్రమే.
స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ
ఫ్రీ సైట్ విజిట్
6303052488

కాకినాడ, వాకలపూడి, రామకృష్ణానగర్ 4వ వీధిలో వెస్ట్ ఫేసింగ్ 300 చదరపు గజాల స్థలం అమ్మకమునకు కలదు. Cont: 88861 97111, (నో మీడియేటర్స్).

కాకినాడ తిమ్మాపురం సాయిబాబా గుడి వెనుక 480 చ॥గ॥లు నార్త్ వెస్ట్ స్థలం అమ్మకానికి కలదు. Contact Cell: 94907 60982.

కాకినాడ-అచ్చంపేట 6-లైన్ల జంక్షన్‌కు 4 Kmలో కేవలం చ॥గజం 6999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. Cell: 7702566088

కాకినాడ, ఇంద్రపాలెం పెట్రోల్ బంక్ ఎదురుగా South Face 210 చ॥గ॥ ఖాళీస్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి సెల్: 97043 48248.

PITAPURAM

పిఠాపురం, F.K.పాలెం, GUDA Layout Plot No.28, North - East, 240 Sq.yd (40x54). Contact Cell: 95052 85497.

RAJAMAHENDRAVARAM CITY

RJY, AKC College Road, Near Happy Street Park, 202 Sq. yds, LRS Approved South-East Corner Plot for Sale. ✆ 95604 93949.

RJY, లాలాచెరువు, హౌసింగ్‌బోర్డ్ (MIG), వినాయకుడి గుడి, ఆటోస్టాండ్‌కు, మెయిన్‌రోడ్డు దగ్గరలో 266 చ॥గ॥ (40x60), S/F స్థలము అమ్మబడును. ✆ 9951020883

రాజమండ్రి నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చదరపు గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/వాట్సాప్: 80748 57055.

దివాన్‌చెరువు, హైవేకి దగ్గరగా వెస్ట్-సౌత్ కార్నర్ ప్లాటు 300 చదరపు గజాలు 40x60 కొలతలతో ప్లాట్ అమ్మబడును. Cell: 96035 97358.

రాజమండ్రి కోరుకొండరోడ్ P&Tకాలనీ పెట్రోల్‌బంక్ ప్రక్కవీధిలో 626చ॥గ॥ స్థలం & లక్ష్మీవరపుపేటలో 3BHK ఫ్లాట్ 1460Sft. అమ్మకము. ✆ 9494233889

రాజమండ్రి AVA రోడ్, J.N.రోడ్ మధ్యలో శ్రీనివాస్‌నగర్‌లో W/F, 234 చ॥గ॥ (35x60) స్థలం అమ్మకమునకు కలదు. నో మీడియేటర్స్ Cell: 91601 41627

రాజమండ్రి, J.N.రోడ్, వెంకటేశ్వరనగర్‌లో DTCP అప్రూవ్, W/F, 245 చ॥గ॥లు స్థలం అమ్మకం. ✆ 73308 71509, 98487 30306.

రాజమండ్రి శ్యామలానగర్, ఓంకారవీధిలో 200 చ॥గ॥ల స్థలము అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ Cont. Cell: 93706 00475.

రాజమండ్రి హౌసింగ్‌బోర్డుకాలనీ LIG-52(25x40) 111చ॥గ॥ & LIG-1(25x49) 191 చ॥గ॥ వెస్ట్ ఫేసింగ్ స్థలములు అమ్మబడును. ✆ 83176 56220.

రాజమండ్రి నారాయణపురంలో 140 చ॥గ॥లు, బాబానగర్‌లో 215 చ॥గ॥లు, కొంతమూరులో 200 చ॥గ॥లు స్థలములు అమ్మకం. Cont: 78423 91556.

రాజమండ్రి మున్సిపల్ కాలనీ, రత్నంపేటలో S/F 225 చ॥గ॥లలోని 110చ॥గ॥ల స్థలం (16.5అ. ఫేసింగ్, 60అ. లోతు) అమ్మకం. Cell: 92471 88630.

RJY, AVAరోడ్ పోలీస్ క్వార్టర్స్ వెనుక 102గ॥ W/F బిల్డింగ్ 38L GSL ఎదురుగా 205 గ॥ ఈస్ట్ 13L మాత్రమే నో మీడియేటర్స్ 8977770007

RAJAMAHENDRAVARAM RURAL

RJY గాడాల ఎయిర్‌పోర్ట్ రోడ్‌కి దగ్గరలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌నందు W/F 127.77 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. బ్యాంక్‌లోన్ కలదు. 9515053171

RAJANAGARAM

ఓనర్ డైరెక్ట్‌గా అమ్మే, రెసిడెన్షియల్ ప్లాట్లు రాజానగరం మండల ఆఫీస్ వెనుక, డిటిసిపి అప్రూవ్డ్ లేఅవుట్‌లో స్థలాలు అమ్మబడును. ✆ 96668 94019, 9398083034

RJY, GSL Medical College వెనుక సుగుణ గార్డెన్‌లో N/F 243 చ॥గ॥ (35'x62'-6") స్థలం అమ్మకము. Direct party. 9849187941

TUNI

తుని, D.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లే-అవుట్ 40x60 స్థలములు 265 చ॥గ॥ x 4. అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. ✆ 98485 82586, 92474 69099.

తుని, D.మార్ట్‌కి ఎదురుగా NH.5కి ఆనుకొని 3500 గజాలు (60x600) కమర్షియల్ స్థలము అమ్మకంనకు కలదు. నోబ్రోకర్స్. ✆ 98485 82586, 9247469099

GENERAL

మీ భవిష్యత్తుకు అద్భుతమైన పెట్టుబడి!
మంచి విలువ పెరుగుదల కలిగిన ప్లాట్లు
Airport వెళ్ళే 60 అడుగుల రోడ్‌కు ఆనుకొని, తూర్పు మరియు పడమర వున్న Open Plots అమ్మకానికి కలవు
★ 4 ఎంట్రెన్సులు కలిగిన లేఅవుట్
★ 4 వైపులా 30 అడుగుల వెడల్పైన రోడ్లలో ప్లాట్లు కలవు
ఎయిర్‌పోర్ట్ సమీపంలో – తొర్రేడు
మొత్తం 48 ప్లాట్లు విక్రయానికి
ప్లాట్ సైజులు: 175, 180, 190, 200 & 225 చదరపు గజాలు
30 అడుగుల వెడల్పైన రోడ్డుపై ప్లాట్లు
వివరాలకు సంప్రదించండి:
93979 50100

రాజమండ్రి ₹16వేలు ఒక చ॥గజం ని/హైవే ఎదురుగా, నన్నయ యూనివర్సిటీ పక్కన GSL, ని. రాజానగరం, రుడా అప్రూవల్, త్వరలో రేట్ ఛేంజ్. 76748 33422

కాకినాడ డెయిరీఫారం సెంటర్, మెడికల్ ఎంప్లాయిస్ లేఔట్, సాయిబాబా గుడిపద్ద రోడ్ ఫేసింగ్ 292 చ॥గ॥ స్థలం అమ్మకం. 9848231348, 9177660009

కాకినాడ, మారుతినగర్, తిమ్మాపురం గ్రామ పంచాయతీ దగ్గర 350 చదరపు గజాల ఇంటి స్థలము అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: ✆ 9849138170.

రెడ్ బ్రిడ్జ్ దగ్గర, గౌడ ఫంక్షన్ హాల్ ఎదురుగా 2 సైడ్స్ రోడ్ ఉన్న 5 సెంట్ల హౌస్ ప్లాట్. సెంట్ దర Rs.12 లక్షలు. సంప్రదించండి: 9493961490

కోరుకొండ, పశ్చిమగోనగూడెం మెయిన్‌రోడ్, ఈస్ట్ & వెస్ట్ ఫేసింగ్‌లో 1000 చ॥గ॥ కమర్షియల్ స్థలం అమ్మకమునకు కలదు. సం॥ 95055 34446.

తూ॥గో॥జిల్లా, రావులపాలెం దగ్గర ఆత్రేయపురంలో తూర్పుఫేసింగ్ 638 చ॥గ॥ (33అ x 174అ) స్థలం అమ్మబడును. Cell: 8019185145, 9393872125.

కమర్షియల్ సైట్ అమ్మకం
కాకినాడ దగ్గరలో పెనుకుదురు - కరప మెయిన్‌రోడ్‌కు చేర్చి సౌత్ ఈస్ట్ కార్నర్ 1200 చ॥గ॥లు ఏక మొత్తంగా గాని, విడిగా గాని, అమ్మకమునకు కలదు.
Cont :73965 27277

ఖాళీస్థలం అమ్మకం. పెద్దాపురం పట్టణం TTD కళ్యాణమండపం రోడ్ వరహాలయ్యపేటలో 192 చ॥గ॥ స్థలం అమ్మకం. ✆ 8328310691, 9177311445

కాకినాడ, ఉండూరు DTCP లేఔట్, SVRనగర్ 249 చ॥గ॥ (నార్త్/వెస్ట్ రోడ్స్), 198 చ॥గ॥ (ఈస్ట్ రోడ్) Rs.9,000/- Per Sft. అమ్మకం. ✆ 9444051599

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

కాకినాడ కొత్తపేట రైతు మార్కెట్ ఎదురుగా 101గ॥లో E/F షాపు + 2రూమ్స్ కమర్షియల్ బిల్డింగ్ అమ్మకానికి (దర 85లక్షలు) Negotiable 9014069574

రాజమండ్రి, నల్లమందుసందు, గీతా అప్సర థియేటర్ వెనుక E/Fలో G+3 కమర్షియల్ బిల్డింగ్ 47 చ॥గ॥లలో ఉన్న బిల్డింగ్ అమ్మకం. సం॥ 95300 69999.

LEASE

GENERAL

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ Cell: 98485 31544. bit.ly/4rMldEv

PROPERTY FOR SALE

GENERAL

1. Running Hotel on One Acre on Puri Sea Beach Odisa. 2. Fish Tank Project on 250 Acres Near Berehampur. Odisa ✆ Pravakar Mohanty 9937393800, 9437111126.

AGRICULTURE LANDS

GENERAL

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

TO LET

అమలాపురం, భూపయ్య అగ్రహారం మెయిన్ రోడ్, 3 BR సర్వెంట్ రూమ్‌తో గ్రౌండ్ ఫ్లోర్ & 2 BR మొదటి ఫ్లోర్, తూర్పు, ఫ్యామిలీ/ ఆఫీస్. ఫోన్: 9963412324.

COMMERCIAL

కాకినాడ జిల్లా, జగ్గంపేట, Nr.కృష్ణవరం టోల్‌గేట్ NH-16 ఫేసింగ్ 3 ఎ॥ స్థలంలో 4000 Sft. గొడౌన్ 75 HP పవర్, పార్కింగ్‌తో అద్దెకు. Cont: 99890 41637

రాజమండ్రి, మెయిన్‌రోడ్, పెద్ద మసీదు పక్కన 400 sft గ్రౌండ్ ఫ్లోర్ షాపు (పాత సంగీత మొబైల్స్ ఉన్న షోరూం) అద్దెకు కలదు. ✆ 78424 28888.

COMMERCIAL TO-LET
రాజమండ్రి, గోరక్షంపేట, శీలం నూకరాజు కాంప్లెక్స్ రోడ్, సాయిబాబా గుడి ఎదురుగా గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్ (1900 Sft) N/E కార్నర్.
✆98197 38569

కాకినాడ, భాస్కర్‌నగర్ బెంట్‌హౌస్ పక్కన గ్రౌండ్‌ఫ్లోర్ (30x60) కమర్షియల్ స్పేస్ అన్నివసతులతో అద్దెకు ఇవ్వబడును. వివరాలకు: 9246631213, 9030166990

రాజమండ్రి మెయిన్‌రోడ్, టౌన్‌హాల్ రోడ్‌లో కోడూరి హైట్స్ నందు 13Ft. x 22Ft. 276 అ॥లు షాపులకు, ఏజెన్సీలకు, ఆఫీసులకు అద్దెకు. 7893917043, 7680962992.

EENADU for Advertisement Contact: 8008597607

COMMERCIAL TO-LET
రాజమండ్రి దానవాయిపేటలో ఇన్సూరెన్స్, ఫైనాన్స్, బ్యాంక్స్, ఇన్స్టిట్యూట్స్, ఆఫీసులకు, స్కిన్ & డెంటల్ హాస్పిటల్స్ అనుకూలమైన 1600 SFT, సెల్లార్ పార్కింగ్ తో 1st ఫ్లోర్ నందు అద్దెకు కలదు.
✆ 83673 36739

రాజమండ్రి, బొమ్మూరు GPR రోడ్డులో 3600 Sq.ft. (40x90 కొలతలతో) గొడౌన్ అద్దెకు కలదు. Contact Cell: 93940 79375.

RJY, రాజా థియేటర్ వెనుక P&Tకాలనీలో 3ఫ్లోర్స్ ఒక్కొక్కటి 1150Sft. లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో కమర్షియల్‌గా అద్దెకు. ✆ 9346435874, 9848337936.

రాజమండ్రి తిలక్‌రోడ్, SBI దగ్గర నార్త్ ఈస్ట్ కార్నర్ 1st ఫ్లోర్ 1700sft, 2nd ఫ్లోర్ 1700sftతో ఆఫీసులకు, హాస్పిటల్స్‌కు అనుకూలమైనది అద్దెకు ✆ 99497 55669

TO-LET
Rjy దివాన్‌చెరువు మెయిన్‌రోడ్డు సెంటర్ నేషనల్ హైవేని చేర్చి ఉత్తర ఫేసింగ్ 106 అడుగుల వెడల్పు, 135 అడుగుల లోతు వెరసి సుమారు 1600 చదరపు గజాలు వ్యాపారాలకు అనువైనది అద్దెకు కలదు.
Cont: 93347 79999

SECOND SALE

రాజమండ్రిలో హాస్టల్ ఫర్నిచర్ అమ్మబడును (6/4 చెక్క మంచాలు, 6/3 ఐరన్ మంచాలు, ఫ్యాన్స్, ట్యూబ్‌లైట్స్, ఐరన్ షెల్ఫులు). ✆ 94937 15552

JOBS

WANTED
KARUNYA GROUP OF INSTITUTIONS
(Reputed Nursing Institutions established since 2004 – over 22 years of excellence)
Applications are invited for the following Teaching and Non-Teaching positions:
TEACHING STAFF
- M.Sc. (Nursing) – 4 Nos.
- B.Sc. (Nursing) – 4 Nos.

(Lodging and boarding facilities will be provided for eligible candidates)
NON-TEACHING STAFF
CLERK – 2 Nos.
(with knowledge of Computers - MS Office)
Interested candidates may send their resume to: goabedin@gmail.com
Walk-in-Interview
DATE: 16-02-2026 to 21-02-2026 (Monday to Saturday)
TIME: 9:00 AM to 4:00 PM
Bring original certificates and photocopies for verification.
VENUE MOTHER THERESA COLLEGE OF NURSING
Sagar Complex, Seven Hills Road, Opp. Pallam Raju Nagar, Road No.1, Kakinada - 533001, A.P.
Contact: 9492802345, 9247255155

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

NEED A Computer Operator with Photo Editing Skill and Excel knowledge for a Reputed Export Company based in Rajahmundry. 98481 65501.

Wanted Telecallers for reputed Overseas Edu Consultancy in Rajahmundry. Exp preferred. ✆ 98521 59999.

Wanted Staff MNC Software Company Role: Data Analyst (Training & Placement) Q: B.Tech, Degree, MCA, MBA, 2021 to 2025 Batches only Salary: 50K ✆ 8179805919.

WANTED Telecallers & Admission Counsellor for reputed organisation. AVA Road, Rjy. MinimumQua: Any Graduation. 90636 44405

LLM/ Ph.D in Law / Med & MBA Faculty / Site Supervisor / Engineer, Accountant - Burugupudi Prakashnagar, Rajamahendravaram. Cont: 94916 06933.

WANTED Office Assistant (M/F) having good computer and communication skills required at Rajahmundry Attractive salary and other allowance offered. ✆ 80746 49818.

Wanted Marketing Executive (Male) for a publishing house at Kakinada only. Informatix 98663 35989, 94403 44788

WANTED: CAD Designers, Marketing Executives, Graphic Designers, Office Assistant. ✆ 95535 30022.

శ్రీవెంకట్రామ రైస్‌మిల్‌లో పని చేయుటకు పట్టిక్ అకౌంటెంట్ & అకౌంటెంట్ కావలెను.మంచిజీతం. గుమ్మరేగుల, రౌతులపూడి మం. 9866091891, 9256565256

డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. MS ఆఫీస్, టైపింగ్‌లో పరిజ్ఞానం, పూర్తి వివరాలతో ఈనెల 16 నుండి 21 లోపు (10 am to 4 pm) సంప్రదించండి. సాగర్ కాంప్లెక్స్, సెవెన్ హిల్స్ రోడ్, సాంబమూర్తినగర్ 5వ వీధి, కాకినాడ-1, ✆ 92472 55155, 94928 02345.

కోకనాడ గోల్డ్ కప్ హాకీ విజేత ఇండియన్ నేవీ

విజేత జట్టు క్రీడాకారులకు ట్రోఫీ, చెక్కు అందజేస్తున్న మాజీ క్రీడాకారిణి గీత, కోకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్ ఫౌండర్ కె.రవిచంద్రప్రసాద్, తదితరులు

మసీదు సెంటర్ (కాకినాడ): కోకనాడ గోల్డ్ కప్ హాకీ టోర్నమెంట్ పురుషుల విభాగ విజేతగా ఇండియన్ నేవీ జట్టు నిలిచింది. కాకినాడ డీఎస్ఏలో కోకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్(సీసీఎస్‌సీ) ఆధ్వర్యంలో ఈనెల 4న ప్రారంభమైన పోటీలు శనివారం ముగిశాయి. తుదిపోరులో ఇండియన్ నేవీ, సౌత్ సెంట్రల్ రైల్వేస్ జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. 5-3 గోల్స్‌తో ఇండియన్ నేవీ జట్టు విజయం సాధించింది. మూడోస్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో ఒడిశా నేవల్ టాటా హాకీ జట్టుపై 4-2తో పంజాబ్ నేషనల్ బ్యాంక్ జట్టు గెలిచింది. ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథులుగా తెదేపా నాయకుడు ఎం.నరసింహరాజు, ఒలింపియన్, అర్జున అవార్డీ ఎన్.మహమ్మద్ రియాజ్, ఒలింపియన్ సత్తి గీత, హాకీ ఆంధ్ర కార్యదర్శి వి.హర్షవర్ధన్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.రవిచంద్రప్రసాద్ తదితరులు హాజరై ట్రోఫీలు అందించారు. విజేత జట్టుకు రూ.3లక్షలు, ద్వితీయస్థానంలో నిలిచిన జట్టుకు రూ.2లక్షలు, తృతీయస్థానంలో నిలిచిన జట్టుకు రూ.లక్ష చెక్కులను పంపిణీ చేశారు. ట్రైబల్ స్పోర్ట్స్ అధికారి ఎస్వీ రమణ, ఇన్‌కమ్‌టాక్స్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ రత్నాకర్, ఎన్ఈసీ మెంబర్ ఆఫ్ ఏఐఎస్‌జీఈఎఫ్ శాంతిశ్రీ, శాప్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు, మాజీ ఇన్‌కమ్‌ట్యాక్స్ ఆఫీసర్ పి.వెంకటేశులు, బి.వెంకటరత్నాకర్, అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడు డి.మురళీకృష్ణ, హాకీ ఆంధ్ర సంయుక్త కార్యదర్శి వి.రవిరాజు క్లబ్ అధ్యక్షుడు బాబ్జి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి(అడ్మిన్) సుధారాణి, పీడీలు లంకా జార్జి, సూరిబాబు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,500
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

అంతర్జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో ప్రతిభ

విజేతలైన ఆదిత్య విద్యార్థులను అభినందిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఆదిత్య శేషారెడ్డి, డైరెక్టర్లు శృతిరెడ్డి, సుగుణరెడ్డి తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: స్మార్ట్ జీనియస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో ఆదిత్య విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. 2025-26 సంవత్సరానికి నిర్వహించిన పోటీల్లో వివిధ దేశాలకు చెందిన సుమారు పదివేల మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా వారిలో వేయిమంది ఎంపికయ్యారని, అందులో 686 మంది (68.6 శాతం) ఆదిత్య పాఠశాలలకు చెందినవారేనని స్మార్ట్ జీనియస్ ఛైర్మన్ రాజ్యలక్ష్మి తెలియజేశారు. వీరంతా శనివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఆదిత్య విద్యా సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ శృతిరెడ్డి, సుగుణరెడ్డి హాజరయ్యారు. విజేతలు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందాన్ని వారు అభినందించారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

51 ద్విచక్రవాహనాలు స్వాధీనం

వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

అన్నవరం: ప్రత్యేక తనిఖీల్లో అంతర్‌జిల్లా దొంగల నుంచి ద్విచక్రవాహనాలను అన్నవరం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు అన్నవరం పోలీస్‌స్టేషన్లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్ వివరాలను వెల్లడించారు. శంఖవరం మండలం కత్తిపూడిలో అనుమానంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా వీరి వద్ద నుంచి 15 పోలీస్‌స్టేషన్ల పరిధిలో చోరీకి గురైన 51 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ సుమారు రూ.24.5లక్షలు ఉంటుందని త్వరలోనే బాధితులకు అందజేస్తామన్నారు. చోరీకి సంబంధించి డా.బీఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం సోమేశ్వరం గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్, ఎస్.ప్రసాద్, నల్లిమిల్లి దొరస్వామిరెడ్డిలను అరెస్ట్ చేసామన్నారు. మొదటి ఇద్దరిపై సుమారు 10పైనే పాత కేసులు ఉన్నాయన్నారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, ప్రత్తిపాడు సీఐ సూర్యఅప్పారావు, అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

WANTED
ఇంట్లో ఉండే మహిళా వంటకారి కావలెను.
ఆర్యవైశ్య (లేదా) బ్రాహ్మణ సంఘానికి చెందిన వారికి ప్రాధాన్యం.
9281422480

టూ-వీలర్ ఇంజిన్ వర్క్ 100% తెలిసిన ఫ్లోర్ మ్యాన్ కావలెను. జీతం: రూ.30,000/-. Contact: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ-వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

టూ-వీలర్ హెల్పర్స్ కావలెను. జీతం: రూ.15,000 + రూ.3,000. Contact: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

రాజమండ్రి ప్రముఖ టాయ్స్ షోరూం నందు పనిచేయుటకు మేనేజర్స్ (F), Qua: MBA, క్యాషియర్స్, సేల్స్ బోయ్స్, సేల్స్ గరల్స్ కావలెను. Contact Cell: 91820 02048.

RJY ప్రముఖ టాయ్స్ షోరూం నందు టాయ్స్ రిపేర్ చేయుటకు టెక్నీషియన్ (క్వాలిఫికేషన్ ఏదైనా పర్వాలేదు) (పార్ట్ టైం/ఫుల్ టైం) కావలెను. Contact: 91820 02048.

కుక్స్, బేబీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ 10 /12 /24 గం॥లు. జీ॥ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

రాజమండ్రి ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూం నందు పనిచేయుటకు బాయ్స్ (హెల్పర్లు) కావలెను. ESI + PF సదుపాయం కలదు. Cell: 94947 11544, 97017 30347.

రాజమండ్రిలో మహాలక్ష్మి మార్కెట్ నందు పనిచేయుటకు అనుభవం గల ఎలక్ట్రీషియన్ కావలెను. మంచి జీతం, రెజ్యూమ్ వాట్సాప్: 99005 39944, 99124 01164

కాకినాడ టూవీలర్ ఎలక్ట్రికల్ (ఏథర్) షోరూంలో పనిచేయుటకు Service Advisors, Technicians, Sales Executives కావలెను. Contact: 80088 84256.

ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ వైజాగ్, RJY నందు ఓపెన్ సైట్స్ సేల్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్ లీడర్స్, రిటైర్డ్ ఎంప్లాయిస్ (M/F) కావలెను. (Mly 2 lakhs ప్యాకేజీ + MFI T&C) అర్హులు. ✆ 93980 33529

URGENTLY REQUIRED
Assistant manager accounts
Work Location: Rajamundry,Kakinada & Srikakulam
HKMCF-AP
GAMBHEERAM,VSP
Contact : 8790160114
Email:hrexecutive@hkmvizag.org
Send your CV's to the contact details above

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ:18K to 20K. ✆ 96404 00073, 98485 71888.

రాజమండ్రి T.నగర్‌లో మాషాపు నందు పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్ (Male) కావలెను. కార్ డ్రైవింగ్ వచ్చి ఉంటే మంచిది. ✆ 98480 11672.

కమర్షియల్ బొలెరో నడుపుటకు అనుభవం గల డ్రైవర్ కాకినాడలో కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 74169 41468, 80080 34365.

ఇంటిపని, వంటపని, గార్డెనింగ్ చేయుటకు మనుషులు కావలెను. వసతి సౌకర్యం కలదు. రుషికొండ, వైజాగ్. Contact Cell: 98481 29992.

మార్కెటింగ్ కొరకు మంచి జాబ్ చక్కని వాక్చాతుర్యం బాధ్యత నిజాయితీ గలవారు & మార్కెటింగ్ మేనేజర్ వెంటనే కావలెను. ✆ 7396110551, 9542631635.

WANTED
A LEADING FINANCIAL SERVICES MARKETING COMPANY REQUIRES
AREA MANAGER
FOR SELLING MOTOR INSURANCE
CTC Rs.3.5-4.5 LACS/ANNUM
PREFERABLY FROM GENERAL INSURANCE COMPANIES OR INSURANCE BROKING COMPANIES WITH 3 TO 4 YEARS OF EXPERIENCE.
LOCATION
AMALAPURAM, RAJAHMUNDRY and KAKINADA
send your RESUME to
resume@skiretail.in
✆ 9840335849
Ski Retail Capital limited
No.1, Sambandam Street, T Nagar Chennai-600017.

RJY దానవాయిపేటలోని ప్రదీప్ డయాబెటిస్ సెంటర్‌లో పనిచేయుటకు ల్యాబ్‌టెక్నీషియన్స్, లేడీ రిసెప్షనిస్ట్, ఆయాలు, వాచ్‌మెన్, వంటమనిషి కావలెను. ఆసక్తి, అనుభవం కలవారు సంప్రదించండి. ప్రదీప్ డయాబెటిస్ సెంటర్, బైపాస్‌రోడ్, దానవాయిపేట, రాజమండ్రి.

జ్యూవెలరీ షోరూంలో సేల్స్‌గర్ల్స్ కావలెను. Q:10th, 15Kజీతం. హాస్టల్ వసతి, ఫొటో బయోడేటాతో వాట్సప్ 9494794886. sravanagold5@gmail.com

సీసీటీవీ కెమెరా ఫిట్టింగ్‌కి ఫ్రెషర్స్ కావలెను (ఫీల్డ్ వర్క్). శాలరీ 15000/ & etc., ఆఫీస్ (గుంటూరు & హైదరాబాద్). ✆ 9731722666, 9731567105

రాజమండ్రి దానవాయిపేటలోని కెపి హాస్పిటల్ నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ (F), నర్సులు (F) కావలెను. ✆ 85005 23456.

రాజమండ్రి, దేవిచౌక్‌లో గల శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ నందు పని చేయుటకు డేటాఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Qul: డిగ్రీ. ✆ 99898 76799.

ప్రముఖ R.K.రెసిడెన్సీ లాడ్జినందు పని చేయుటకు హౌసికీపింగ్ బాయ్స్ సర్వీస్ బాయ్స్ కావలెను. పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్. Contact Cell: 80085 34444.

WANTED
1. SENIOR LECTURERS FOR JEE MAINS & EAPCET
✦MATHEMATICS ✦ PHYSICS ✦ CHEMISTRY
SALARY NO BAR FOR DESERVING CANDIDATES
2. JUNIOR LECTURERS
✦MATHEMATICS ✦PHYSICS✦CHEMISTRY
3.ADMINISTRATIVE STAFF
4. FIELD STAFF
✦QUL:- P.G, B.TECH OR DEGREE
MEGHA JUNIOR COLLEGE
KAMBALACHERURUVU PARK, RAJAHMUNDRY
9347950004

AMPలో అమలాపురం ఫైవ్ స్టార్ హోటల్‌నందు రిసెప్షనిస్ట్‌గా పని చేయుటకు చదువుకున్న ఇంగ్లీషు, హిందీ, కంప్యూటర్ వచ్చిన అమ్మాయిలు, అబ్బాయిలు కావలెను. ✆ 8688509844, 8143114958.

దేవరపల్లి, శ్రీకన్య లాడ్జిప్రక్కన సాయినాథ్ ఆటో కన్సల్టెన్సీ నందు పని చేయుటకు లేడీ టెలికాలర్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆7508027999, 9696226226

రాజమండ్రిలో ప్రముఖ బ్యాంకింగ్‌సంస్థకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ పురుషులు కావలెను. వయస్సు 25-45 సం॥, అనుభవం, బైక్ గలవారు సంప్ర॥ 6305940679.

గాయత్రి హోంకేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

రాజమండ్రిలో డెంటల్ ల్యాబ్‌లో పని చేయుటకు Executives కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ/ బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ Local Only. Contact: 99595 99665, 98667 70040

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను/పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

కాకినాడ అశోక్‌నగర్ ఫంక్షన్‌హాల్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్ మరియు గార్డెన్ నందు పనిచేయుటకు పనిమనిషి కావలెను. Contact: 96429 20999

రాజమండ్రిలో కోస్టల్ కార్డియాక్ & మెటర్నిటీ సెంటర్ (Dr. బొమ్మిరెడ్డి సుధ గారు) నందు ల్యాబ్ టెక్నీషియన్ Qlf: ఇంటర్ MLT/ B.Sc MLT నర్సులు Qlf: ANM/ GNM/ B.Sc నర్సింగ్, OP Assistant (Male) Q: 10th మరియు Receptionist (Female) Qlf: డిగ్రీ కావలెను. Please whats app your resume to 98852 11122/ 90008 22229

బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌: నిడదవోలులో పనిచేయుటకు టూవీలర్ కలిగిన 30 సం॥ల లోపు వారు కావలెను. Cont. Cell: 94914 94488.

డీటీపీ ఆపరేటర్, ఫొటోషాప్, పేజ్‌మేకర్‌లలో అనుభవం కలిగి నిడదవోలులో పనిచేయుటకు 30 సం॥లలోపు వారు కావలెను. జీతం: ✆ 15000-20000/- Cont. Cell: 94914 94488.

రాజమండ్రి సిటీ చుట్టుపక్కల ప్రాంతాల్లో SBI LIFE దానవాయిపేటలో ఉద్యోగ అవకాశాలు/ నియామకాలు Onrole జాబ్. Q: ఇంటర్ ఆపైన, జీతం: 25,000+ PF-HI+ LI. ✆ 73964 43330

ప్రముఖ కంపెనీలో భీమవరం, తణుకులో పని చేయుటకు సూపర్‌వైజర్స్ (డిగ్రీ) మరియు లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ (MS Word) కావలెను. 98499 98529.

ఏజెన్సీ ఏరియాలోని అడ్డతీగలలో పని చేయుటకు అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్, బ్యూటీషియన్ ట్రైనర్, సెల్‌ఫోన్ రిపేరింగ్ ట్రైనర్ కావలెను. సంప్రదించండి: ✆ 63027 24411.

ACCOUNTING

Required Accountant- AICL Kakinada. Candidate with experience in Accounting software tally ERP.9/ invoices/e way bills purchase/ sales/ stock/ import/ GST/ TDS/ TCS/ Custom, Maintain complete branch accounting. SAP knowledge would be added advantage. Interested candidates with above experience in the field can submit the CV's to: Email (vinay@aicltd.in /hyderabad@aicltd.in) Website: www.aicltd.in / Call: 7093503699, 8008307733.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు దర రూ. 5-10 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

జిల్ జిల్ జిలేబీ!

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదూ! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

ఆహా! .. ఏమి రుచి

aha@eenadu.in

ఆలూతో

కావలసినవి

బంగాళదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమ పువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఆరేడు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలోకి ఈ పిండిని కొంత తీసుకుని.. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలుంచి తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త కాస్తగా కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకట్రెండు నిమిషాలు నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించే 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోతుంది.

ఇమర్తీ

కావలసినవి

మినప్పప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమ పువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినప్పప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంచేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో అంతే పరిమాణంలో నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. కాస్త పిండిని పేస్ట్రీ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనిచ్చి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మారిస్తే సరిపోతుంది. చక్కటి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా తిప్పి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్లు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి ఉంచాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు చేర్చి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కొంత చొప్పున చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు ఆరోగ్యకరం కాదు కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచీ స్టిక్స్' రెసిపీ..

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పౌడర్, కారం - స్పూన్ చొప్పున, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, అల్లం ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడా

● షెఫ్ స్పెషల్

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పౌడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి పిండి తయారయ్యేలా మళ్లీ మళ్లీ కలిపి.. పక్కనుంచాలి. ఒక పావుగంట నానిన తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెల్లా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడుగ్గా స్టిక్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలూ ఒకే మందంతో ఉంటే.. సమంగా వేగుతాయి. కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పొడి చల్లి ఎగరేసినట్లు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలవుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

● బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పటి నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చేశారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికెళ్లి థ్రిల్లర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూస్తున్నా. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్నే చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టినట్టయ్యింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా. ఆవాలు చిటపటమంటూ చిందులేస్తే ముఖాన పడ్తాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, బేఫుగా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరగాయ ముక్కలు వేసి మళ్లీ మూత పెట్టేశా. రెండునిమిషాలకోసారి మూత తీసి, ఎడాపెడా కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పదినిమిషాల తర్వాత మూత తీయడం, కలపడం అయ్యాక.. కారం, ఉప్పు, పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెల్తురు రాదు. మళ్లీ మూతపెట్టేసి బీరువాలో తీయడంలేదని.. ఒక కూనిరాగం తీయడం, ఒకసారి కలపడం చొప్పున కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి స్టవ్వు కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నల్లగా మాడిన ముక్కలు చూసి.. బెదిరిపోయా. నాన్న విసుక్కుంటారనుకుంటే బదులు 'బొగ్గులిలా వేయించావేంటి!' అని నవ్వడమే కాదు.. అంత మాడినా గమ్మున తినేశారు. అమ్మ వచ్చాక.. 'ఇన్ని ముక్కలికి కప్పు నూనె పోయాలి. గుళ్లే తీర్థం తీసుకున్నట్టు కాస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పెరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

● పాఠకవంట

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించుకోవచ్చు. తర్వాత వడల్లా ఒత్తుకోవాలి. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.

– సి. అశ్విని, హైదరాబాద్

భక్తి మాధుర్యం

108 కేజీల బెల్లంతో శివలింగం

యానాం, న్యూస్‌టుడే: యానాంలోని స్వర్ణ ప్రచార కేంద్రంలో ఆదివారం నిర్వహించనున్న మహాశివరాత్రి మహోత్సవం, మహా రుద్రాభిషేకం కోసం 108 కేజీల బెల్లంతో మూడున్నర అడుగుల శివలింగం తయారు చేశారు. ప్రత్యేకంగా రూపొందించిన అచ్చు పరికరంలో చెరకు రసం పోసి దీనిని తయారు చేసినట్లు కేంద్రం నిర్వాహకుడు మల్లాడి వసంతరావు తెలిపారు.

బడ్జెట్ బాగుంది: యనమల

తుని: సామాజిక న్యాయం దిశగా పయనిస్తున్న కూటమి ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. పలు సమస్యలు పరిష్కరించేలా బడ్జెట్ ఉందన్నారు. పరిశ్రమల పెట్టుబడులు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వడం హర్షణీయమన్నారు. ఈమేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు.

కోరమాండల్ సేవలు అభినందనీయం

సర్పవరం, న్యూస్‌టుడే: బాలికల విద్యను ప్రోత్సహిస్తూ కోరమాండల్ ఇంటర్నేషనల్ సంస్థ కృషి అభినందనీయమని కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. శనివారం కాకినాడ గ్రామీణం వాకలపూడిలోని కోరమాండల్ సంస్థ ఆధ్వర్యంలో ఏడు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 120 మందికి ఉపకార వేతనాలు, 60 మందికి సైకిళ్ల పంపిణీ కలెక్టర్ చేతుల మీదుగా జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కోరమాండల్ ఎరువుల తయారీ పరిశ్రమే కాదని, సామాజికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న మంచి సంస్థ అని అన్నారు. బాలికలు అవకాశాలను సద్వినియోగం చేసుకుని, చదువుపై దృష్టిసారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అక్కడి ఆసుపత్రిని సందర్శించారు. రూ.20 కే నాణ్యమైన వైద్య సేవలు అందించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆవరణలో మొక్కలు నాటారు. పడాల ఛారిటబుల్ ట్రస్టు ప్రతినిధి ప్రసాద్ బాలిక విద్య అవసరాన్ని వివరించారు. కోరమాండల్ సంస్థ యూనిట్ హెడ్ జగన్నాథం మాట్లాడుతూ పరిశ్రమ కాకినాడ గ్రామీణంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

సైకిళ్లు అందిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

జీజీహెచ్‌కు రూ.8 లక్షల పరికరాలు: కాకినాడ జీజీహెచ్‌కు కోరమాండల్ సంస్థ రూ.8 లక్షల విలువైన వైద్య పరికరాలను సమకూర్చింది. వాటిని కలెక్టర్ ద్వారా శనివారం జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్యకుమారికి అందజేశారు. ఎన్‌పీఎఫ్ పరికరాల తీరును కలెక్టర్‌కు వైద్యులు వివరించారు. ఆ సంస్థ ఉపాధ్యక్షుడు ఎం.జ్ఞానసుందరం, హెచ్ఆర్ జీఎం పద్మనాభం, సీఎంవో ప్రమోద్‌కుమార్, ఏజీఎం వంశీకృష్ణ, సీఎస్‌వోజీ సాయికృష్ణ, పీఆర్‌వో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'సరకుల్లో నాణ్యత లోపిస్తే బ్లాక్‌లిస్ట్‌లో పెడతాం'

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం దేవస్థానానికి వివిధ అవసరాలకు సరఫరా చేసే సరకుల్లో నాణ్యత లోపిస్తే గుత్తేదారును బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని ఈవో త్రినాథరావు హెచ్చరించారు. సరకుల సరఫరాకు టెండర్లు ఆహ్వానించారు. ఇందులో భాగంగా నాణ్యత, నిబంధలపై గుత్తేదార్లకు అవగాహన కల్పించేందుకు టెండరుదారులతో శనివారం సమావేశం నిర్వహించారు. జిల్లా సహాయ ఫుడ్ కంట్రోలర్ నందాజీ సమక్షంలో జరిగిన సమావేశంలో నిబంధనలు వివరించారు. నాణ్యతపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తామన్నారు. నాణ్యతలో ఏమాత్రం తేడాలొచ్చినా సరకులు వెనక్కి పంపిస్తామన్నారు. ● నిత్యాన్నదానంలో భక్తులకు అందిస్తున్న ఆహారం నాణ్యతపై ఈవో త్రినాథరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. భక్తులతో కలిసి భోజనం చేసి వారి అభిప్రాయం తెలుసుకున్నారు. ● కోటి తులసి పూజ ఆదివారంతో ముగియనుంది. ఉదయం రుద్రహోమం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించనున్నారు.

తిమ్మాపురంలో దాడికి గురైన శివరామకృష్ణను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే నానాజీ

వైకాపా కుట్రలో భాగమే తిమ్మాపురం ఘటన: నానాజీ

సర్పవరం, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైకాపా నాయకులు రాష్ట్రంలో పార్టీలు, మతాల మధ్య విద్వేషాలు, అల్లర్లు సృష్టించాలనే కుట్రలో భాగంగానే తిమ్మాపురం జనసేన నాయకులపై దాడి, పశువులకు విషప్రయోగం, గోహత్య ఘటనలు జరిగాయని ఎమ్మెల్యే నానాజీ ఆరోపించారు. గతంలో తిమ్మాపురం సర్పంచి అనుచరుడితో తిరుమల క్యూలైన్‌లో గొడవ చేయించిన విషయం తెలిసిందేనని, దీనిపై లోతైన విచారణ జరిపి నిగ్గుతేల్చాలని నానాజీ కోరారు. తిమ్మాపురంలో శనివారం వైకాపా సర్పంచి అనుచరుల దాడిలో గాయపడిన పెదపూడి శివరామకృష్ణ కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం చెప్పారు. కొన్నేళ్లుగా గ్రామంలో శివాలయం పూజల విషయంలో వైకాపా సర్పంచి బెజవాడ సత్యనారాయణ, ఆయన అనుచరులు అభ్యంతరం తెలపడం, జనసేన నాయకులపై దాడి చేయడం దారుణ విషయమన్నారు. వైకాపా నాయకుడు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు దీనిని కక్షపూరిత రాజకీయంగా చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గత రెండు సంవత్సరాల్లో వైకాపా నాయకులపై ఒక్క కేసు కూడా పెట్టలేదనేది కన్నబాబు గమనించాలన్నారు. కక్షపూరిత కేసులు గత ప్రభుత్వంలోనే పెట్టారన్నారు. ఎవరైనా పిచ్చివేషాలు వేస్తే తోలు తీస్తామని నానాజీ పేర్కొన్నారు. పశువుల మృతి ఘటనలో ఇద్దరు వ్యక్తులపై అనుమానం ఉందని, ఆ దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారన్నారు. కూటమి నాయకులు రంబాల వెంకటేశ్వరరావు, మాదారపు తాతాజీ, రాందేవు సీతయ్యదొర, పితాని లీలావతి తదితరులు వెంట ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయము, కాకినాడ
ప్లాట్ నెం: 2, ఐడిఎ, రమణయ్యపేట, కాకినాడ 533005

LiFE Lifestyle for Environment

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నోటిఫికేషన్ తేది:14-09-2006న మరియు వాటి సవరణలు అనుగుణంగా ప్రకటించునది ఏమనగా, కాకినాడ జిల్లా, రౌతులపూడి (మండలం), S.పైడిపాల గ్రామం, సర్వే నెం.15/పి పట్టా లీజు ఏరియా 4.645 హెక్టార్లుసందు ప్రతిపాదిత రోడ్డు మెటల్ మైనింగ్ కొరకు మెస్సర్స్ శ్రీ కూచిపూడి వీరబాబు తాళ్ళూరు యొక్క పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడును. ప్రతిపాదిత ప్రాజెక్టు కార్యకలాపాల దిగువ పొందుపరచబడింది.

1. కంపెనీ పేరు, చిరునామాతో: శ్రీ కూచిపూడి వీరబాబు తాళ్ళూరు, డోర్ నెం.4-15, తాళ్ళూరు గ్రామము, గండేపల్లి మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్, 533435
2. ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతం మరియు విస్తీర్ణం: సర్వేనెం: 15/P, S.పైడిపాల (గ్రా), రౌతులపూడి (మం), కాకినాడ జిల్లా, విస్తీర్ణం: **4.645 హెక్టార్లు**
3. సంప్రదించవలసిన అధీకృత వ్యక్తి పేరు, చిరునామా మరియు ఫోన్ నెం శ్రీ కూచిపూడి వీరబాబు తాళ్ళూరు, ప్రొప్రయిటర్, మొబైల్ నెం: 90523 88889 **చిరునామా:** డోర్ నెం.4-15, తాళ్ళూరు గ్రామం, గండేపల్లి మండలం, కాకినాడ జిల్లా.
4. ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క వ్యయం: రూ. 75 లక్షలు (డబ్బై అయిదు లక్షల రూపాయలు మాత్రమే)
5. ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క వ్యాపార స్వభావం, ఉత్పత్తి సామర్థ్యం: రోడ్డు మెటల్ - 1,22,000 క్యూబిక్ మీటర్లు (సంవత్సరానికి) విస్తీర్ణం: **4.645 హెక్టార్లు**
6. ప్రజాభిప్రాయ సేకరణ తేదీ, సమయం & చిరునామా తేది: 17-03-2026, సమయం: ఉ॥11.00 గం॥ **చిరునామా:** S.పైడిపాల (గ్రా), రౌతులపూడి (మం), కాకినాడ జిల్లా వద్ద గల గని సమీప ప్రతిపాదిత స్థలం.
7. ప్రాజెక్టుకు సంబంధించిన తెలుగు మరియు ఇంగ్లీష్ నందు గల కార్య నిర్వాహక సారాంశము మరియు డ్రాఫ్ట్ ఇ.ఐ.ఏ. రిపోర్టు యొక్క ప్రతులు ప్రజల పరిశీలనార్థం లభ్యమగు ప్రదేశము (లు):
   a) కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, కాకినాడ, కాకినాడ జిల్లా.
   b) రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ మరియు సబ్ డివిజినల్ మెజిస్ట్రేట్ వారి కార్యాలయం, పెద్దాపురం, కాకినాడ జిల్లా.
   c) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, కాకినాడ.
   d) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, కాకినాడ, కాకినాడ జిల్లా.
   e) డిప్యూటి డైరెక్టర్ (ఎస్), పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ కార్యాలయం మరియు క్లైమేట్ ఛేంజ్, భారత ప్రభుత్వం, సమీకృత ప్రాంతీయ కార్యాలయం (ఐఆర్), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్రెడ్డి రోడ్, విజయవాడ-52010, ఆంధ్రప్రదేశ్.
   f) జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, మాధవధార, ఉడా కాలని, మాధవధార మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-18.
   g) జిల్లా మైన్స్ & జియాలజి వారి కార్యాలయం, కాకినాడ, కాకినాడ జిల్లా.
   h) తహసీల్దార్ వారి కార్యాలయం, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా.
   i) మండల పరిషత్ డెవలప్మెంట్ వారి కార్యాలయం, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా.
   j) పంచాయితి సెక్రటరి వారి కార్యాలయం, S.పైడిపాల (గ్రా), రౌతులపూడి (మం), కాకినాడ జిల్లా.
   k) పర్యావరణ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రీజనల్ ఆఫీస్, ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్య పేట, కాకినాడ.

సంబంధిత ప్రజలు వారి సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజులలోపు తెలుపవలసినదిగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు ఎవరైనా తమ వ్రాతపూర్వకమైన సలహాలను, అభిప్రాయాలను ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి వారికి పంపవచ్చును. సంబంధితులందరూ పైన తెలుపబడిన తేదీ, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవచ్చును.

ప్రదేశం: కాకినాడ,
తేది:14-02-2026.

సం/- **పర్యావరణ ఇంజనీర్**
ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, కాకినాడ.

11 చోరీ కేసుల్లో ముగ్గురు నిందితులు అరెస్ట్

రూ.15 లక్షల విలువజేసే వాహనాలు, వెండి వస్తువులు స్వాధీనం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ పలుస్టేషన్లలో జరిగిన 11 చోరీ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు కాకినాడ రూరల్ సీఐ డీఎస్ చైతన్యకృష్ణ తెలిపారు. వారి నుంచి సుమారు రూ. 15 లక్షలు విలువజేసే ఒక కారు, ల్యాప్‌టాప్, 7 ద్విచక్రవాహనాలు, 186 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. కాకినాడ సబ్ డివిజన్ పోలీసు కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గత రెండేళ్లుగా కాకినాడ జిల్లాలోని కాజులూరు, కరప, కాకినాడ రూరల్, తొండంగి మండలాల్లో రాత్రిపూట ఇళ్లలో నేరాలు, ద్విచక్రవాహనాలు, కారు చోరీ, చైన్ స్నాచింగ్ నేరాలు జరుగుతున్నాయి. ఈ నెల 13న సాయంత్రం గొల్లపాలెం ఎస్సైకి వచ్చిన సమాచారం మేరకు క్రైం పోలీసుల సహాయంతో కాజులూరు మండలం గొల్లపాలెం శేలపాక రోడ్డు రైసుమిల్లు వద్ద నిందితులను అరెస్ట్ చేశారు. వారిలో కాకినాడ గైగోలపాడుకి చెందిన పిల్లి సింహాచలం(27), మధురానగర్‌కి చెందిన ద్రాక్షారపు ఉమాశేఖర్ అలియస్ సిరి(21), సర్పవరానికి చెందిన దార నాని(22) ఉన్నారు. వీరంతా పాత నేరస్థులు. సింహాచలంపై 49 కేసులు, ఉమాశేఖర్‌పై 2, నానిపై 3 కేసులు ఉన్నాయి. నిందితులను పట్టుకోవడానికి కృషి చేసిన సీఐ చైతన్యకృష్ణ, కరప ఎస్సై సునీత, గొల్లపాలెం ఎస్సై ఎం.మోహన్‌కుమార్, సిబ్బంది నరసింగరావు, చంద్రశేఖర్, శివప్రసాద్, శ్రీనివాసరావు, రమణ, మూర్తి, రాంబాబు, ఇతర సిబ్బందిని ఎస్పీ బిందుమాధవ్ ప్రత్యేకంగా అభినందించారు. సీఐ మాట్లాడుతూ విలువైన వస్తువులను ఇంట్లో జాగ్రత్తగా లేదా లాకర్లలో భద్రపరుచుకోవాలన్నారు. సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాలు, ఇళ్లలోకి దొంగలు వెళ్లడం లేదని, అందరూ వాటిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

వివరాలు వెల్లడిస్తున్న కాకినాడ రూరల్ సీఐ చైతన్యకృష్ణ

వ్యాన్ ఢీకొని యువకుడి మృతి

ప్రమాదంలో మరో ఇద్దరికి స్వల్ప గాయాలు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: పటవల వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. మరో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. కోరింగ ఎస్సై పి.సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం సాయంత్రం యానాం సావిత్రినగర్‌కు చెందిన ఓలేటి కృష్ణ, దుర్గాప్రసాద్, మరో యువకుడు కలిసి కాకినాడ నుంచి తాళ్లరేవు వైపు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. తాళ్లరేవు నుంచి పటవల వస్తున్న వ్యాన్, ద్విచక్ర వాహనం పటవల వద్ద ఢీకొన్నాయి. ద్విచక్రవాహనం వ్యాన్ కిందకు దూసుకెళ్లింది. ఓలేటి కృష్ణ(20) తీవ్రంగా గాయపడగా 108లో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యం పొందుతూ మృతి చెందాడు. దుర్గా ప్రసాద్, మరో యువకుడు స్వల్పంగా గాయపడ్డారు. భైరవపాలెంలో మహాశివరాత్రి ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో కాకినాడ వెళ్లి కొత్త దుస్తులు కొనుగోలు చేసుకుని వస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు.

సంజీవయ్య జీవితం స్ఫూర్తిదాయకం: కలెక్టర్

కాకినాడ కలెక్టరేట్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా నిరాడంబరత, నిజాయతీ, విలువలతో కూడిన పరిపాలన అందించిన దామోదర సంజీవయ్య జీవిత విధానం స్ఫూర్తిదాయకమని కలెక్టర్ షాన్‌మోహన్ కొనియాడారు. సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సంజీవయ్య జయంతిని నిర్వహించారు. కలెక్టర్ విడిది కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్ షాన్‌మోహన్ పూలమాల వేసి నివాళి అర్పించారు. సాంఘిక సంక్షేమశాఖ అధికారులు ఎం.ప్రసాద్‌బాబు, పాలపర్తి దొర, లోవరాజు, బాబూప్రసాద్, డి.ప్రసాద్, కుసుమ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై ప్రశ్నిస్తే చంపుతామని బెదిరిస్తున్నారు..

వైకాపా సర్పంచిపై జనసేన నాయకుడి ఆరోపణ

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం రేపూరుకు చెందిన వైకాపా నాయకుడైన సర్పంచి నక్కా వీరన్నకాపు అవినీతిపై ప్రశ్నిస్తే అనుచరులతో కలిసి కర్రలు, కత్తులతో దాడులు చేస్తామని బెదిరిస్తున్నారని గ్రామానికే చెందిన జనసేన నాయకుడు ముమ్మిడి శ్రీనివాస్ ఇంద్రపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై వీరబాబు కేసు నమోదు చేశారు. శుక్రవారం సాయంత్రం సర్పంచి వర్గీయులు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్కా శ్రీనివాస్ కర్రలు, కత్తితో రోడ్డుపై హంగామా చేసిన వీడియోలు, సర్పంచి ఇంటిముందు జనసేన నాయకులు హడావుడి చేసిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేశాయి. అక్కడే దేవాలయం వద్ద బందోబస్తులో ఉన్న ఇంద్రపాలెం ఎస్సై వీరబాబు వచ్చి ఇరువర్గాలకు సర్దిచెప్పడంతో గొడవ చల్లారింది. శనివారం ముమ్మిడి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ వైకాపా సర్పంచి వీరన్నకాపు సచివాలయం భూమిని కబ్జా చేసి గోడ నిర్మిస్తున్నారని, సర్వే చేశాకే నిర్మించాలని చెప్పామన్నారు. దాంతో అతను జనసేన నాయకుడు నక్కా శ్రీనివాస్ ఇతర అనుచరులతో కలిసి కత్తులు, కర్రలతో దాడి చేసి చంపుతామని బెదిరించడంపై ఫిర్యాదు చేశామని చెప్పారు. ఎస్సై మాట్లాడుతూ సర్పంచితోపాటు పది మందిపై కేసు నమోదు చేశామన్నారు. ఇరువర్గాలను తహసీల్దార్ ముందు హాజరుపరుస్తామన్నారు. వీరన్నకాపు మాట్లాడుతూ సచివాయం పక్కన తమ స్థలం కూడా ఉందని సరిహద్దులు చూసుకుని గోడ నిర్మిస్తున్నామన్నారు. జనసేన నాయకులు మా ఇంటి సమీపంలోకి వచ్చి గొడవ చేసి కుటుంబ సభ్యులను తిట్టారన్నారు. దాంతో వారు ఎదురు తిరిగారన్నారు.

రేపూరులో రహదారిపై కర్రలతో హల్‌చల్ చేస్తున్న సర్పంచి వర్గీయులు

కాకినాడ

బడ్జెట్‌లో అన్నిరంగాలకు ప్రాధాన్యం: ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ నగరం: రాష్ట్రంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కూర్పు అద్భుతంగా ఉందని కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బడ్జెట్‌లో అన్ని రంగాలకు సమ ప్రాధాన్యం కల్పించారన్నారు. కొత్త బడ్జెట్ ద్వారా కాకినాడ నగర నియోజకవర్గ పరిధిలో పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సాకారం కానున్నాయని చెప్పారు. ఇప్పటికే స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు కింద అసంపూర్తిగా మిగిలిపోయిన పనులకు ప్రభుత్వం రూ.105 కోట్లు మంజూరు చేసిందన్నారు.



నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- ఐస్టోర్, కపుల్ ఫ్రెండ్లీ, ఫంకీ, విత్‌లవ్, మన శంకరవరప్రసాద్ గారు, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- కపుల్ ఫ్రెండ్లీ, ఛాధాపచ్చ, ఫంకీ, విత్ లవ్, లక్ష్మి- ఫంకీ, సత్యగౌరి - కపుల్ ఫ్రెండ్లీ, తిరుమల- మన శంకరవరప్రసాద్ గారు, సీఅండ్‌సీ 1- ఫంకీ, సీఅండ్‌సీ 2- నారీనారీ నడుమ మురారి, శ్రీప్రియ - అరెంజ్(ఉ,మ), అనగనగా ఒకరాజు, పద్మప్రియ- ఫంకీ, సూర్య1(వాకలపూడి) - ఫంకీ, సూర్య 2.- సీతాపయనం.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
ఉ. 10 - మ. 1
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

స్పందనకు సంతసం

గుంతల పూడ్చివేత

మసీదుసెంటర్: కాకినాడ సిద్ధార్థనగర్‌లోని ఓవీలో పైపులైను మరమ్మతులు చేపట్టి తవ్వి అనంతరం రహదారి వేయకుండా వదిలేయడంతో గుంతలా ఏర్పడింది. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

పొదలు తొలగించారు..

మసీదుసెంటర్: కాకినాడ శాంతినగర్‌లోని ఓ వీధిలో విద్యుత్ స్తంభానికి పిచ్చి మొక్కలు, తీగలు అల్లుకుపోయి ప్రమాదకరంగా ఉందని 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

మహదేవుడి పండగకు ఆలయాల ముస్తాబు

గాంధీనగర్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినానికి నగరంలోని ఆలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. తెల్లవారు జామునుంచి నుంచి అర్ధరాత్రి వరకు స్వామివారికి విశేష అభిషేకాలు, పూజలు, ఉత్సవాలు నిర్వహించనున్నారు.

పెద్ద శివాలయానికి అలంకరణ

సాగరతీరంలో సిద్ధమవుతున్న ఆది కుంభేశ్వరస్వామి ఆలయం

● నగరంలో ప్రసిద్ధి చెందిన దేవాలయం వీధిలోని పురాతన పెద్ద శివాలయంతోపాటు, భానుగుడి భానులింగేశ్వర స్వామి, రామారావుపేట విశ్వేశ్వరస్వామి, సూర్యారావుపేటలోని రామలింగేశ్వరస్వామి, జగన్నాథపురం భీమేశ్వరస్వామి తదితర ఆలయాల్లో తెల్లవారు జామునుంచే దర్శనాలు ప్రారంభమవుతాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఎండనుంచి రక్షణకోసం చలువ పందిళ్లు, టెంట్లు వేయించారు. మంచినీరు, చిన్నారులకు పాలు పంపిణీ చేయనున్నారు.

● ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు.. అర్ధరాత్రి లింగోద్భవ కాలంలో స్వామివారికి అభిషేకాలు, అనంతరం భక్తులకు లింగోద్భవ దర్శనాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. బాలాత్రిపుర సుందరి అమ్మవారు బంగారు చీరలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. సాగరతీరంలోని ఆదికుంభేశ్వరుడి ఆలయంలోనూ ప్రత్యేకపూజలకు ఏర్పాట్లు చేశారు. భానుగుడి రిజర్వుపోలీస్‌లైన్‌లోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, పూజలు, రాత్రి భజన, 12గంటలకు లింగోద్భవ సమయంలో జ్యోతిర్లింగ దర్శనం, స్వామివారికి అభిషేకం, అర్చన జరుగుతాయని ఆలయ వర్గాలు తెలిపారు. ఆలయాల్లో అర్ధరాత్రి జాగరణ చేసే వారికోసం భక్తి సినిమా ప్రదర్శన, ఆధ్యాత్మిక, భజన సంకీర్తనా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అచ్యుతాపురం రైల్వేగేటు వద్ద శివశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో అరుణగిరిపై వెలసిన అరుణాచలేశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నారు.

కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్నికులాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (15 ఫిబ్రవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక భానుగుడి కూడలిలోని సైస్ కంప్యూటర్ సెంటర్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ జంగం బాబ్జీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్‌ఎంఈలో భాగంగా ప్రపంచ బ్యాంకు సహకారంతో కంప్యూటర్ అసిస్టెంట్, బిజినెస్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 18 నుంచి 40 ఏళ్ల లోపు పదో తరగతి ఉత్తీర్ణులైన యువతకు 30 రోజులపాటు శిక్షణ అనంతరం సర్టిఫికెట్, ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఈ నెల 18లోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9912300248, 0884-290248 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

16న ఉద్యోగులకు ఐచ్ఛిక సెలవు

కాకినాడ కలెక్టరేట్: మహాశివరాత్రిని పురస్కరించుకుని ఈనెల 16న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఐచ్ఛిక సెలవు మంజూరు చేశారని ఏపీ జేఏసీ అమరావతి జిల్లా ఛైర్మన్ పితాని త్రినాథరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ స్థాయిల్లో ఉద్యోగుల నుంచి వచ్చిన వినతుల మేరకు ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో సోమవారం ఐచ్ఛిక సెలవును ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు.

కష్టంతో కాదు.. ఇష్టంతో చదవాలి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కష్టంతో కాకుండా.. ఇష్టంతో చదివితే ఏ విజయాన్నైనా సునాయాసంగా అందుకోగలమని జేఎన్‌టీయూకే వైస్ ఛాన్సలర్ ఎస్ఆర్‌కే ప్రసాద్ అన్నారు. కాకినాడ భాష్యం బ్లూమ్స్ స్కూల్ రెండో వార్షికోత్సవం ప్రిన్సిపల్ ధ్రువీణ అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా వైస్ ఛాన్సలర్ ప్రసాద్, గౌరవాతిథులుగా న్యూరో సర్జన్ డా.పోలిశెట్టి పవన్‌కుమార్, జోనల్ ఇన్‌ఛార్జి వి.గోవిందరాజు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ బ్రాంచిల ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న వీసీ ప్రసాద్ తదితరులు

ఉపాధి కల్పనకు చర్యలు తీసుకోవాలి

మసీదుసెంటర్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ శనివారం సీఎం చంద్రబాబునాయుడుని కలిసి వినతి పత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ పరిశ్రమల వృద్ధి కొనసాగుతున్నప్పటికీ, రాష్ట్రంలోని స్థానిక యువతకు నిరుద్యోగ సమస్య ఇంకా ఉందన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రధాన పరిశ్రమలు, కంపెనీల అధిపతులతో సమావేశం ఏర్పాటు చేసి, అర్హత కలిగిన స్థానిక అభ్యర్థులకు ప్రత్యేకించి సమీప పట్టణాలు, జిల్లాల్లో నివసిస్తున్న వారికి ఉపాధి కల్పించే విధంగా విధాన రూపకల్పన ప్రారంభించాలని సూచించారు.

సీఎం చంద్రబాబుకు వినతి అందజేస్తున్న ఎమ్మెల్సీ పద్మశ్రీ

తప్పని ట్రాఫిక్ ఇక్కట్లు

కాకినాడ రామారావుపేటలోని సుబ్బయ్య హోటల్ కూడలి వద్ద శనివారం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. కూడలి కావడం, రహదారుల చెంతన బండ్లు ఉండడం, హోటల్స్ వద్ద రహదారికి ఇరువైపులా వాహనాలు పార్కు చేయడంతో ఈ పరిస్థితి నెలకొందని వాహనదారులు వాపోతున్నారు. ట్రాఫిక్ సిబ్బంది ఉన్నా ఇబ్బందులు తప్పలేదు. తరచూ ఇలా జరుగుతుందని, సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మసీదుసెంటర్

పొగంతా జనాలపైకే..

అమలాపురం నుంచి కాకినాడ వస్తున్న ఆర్టీసీ బస్సు నగర ప్రధాన రహదారుల్లో పొగలు కక్కుతూ ప్రయాణిస్తోంది. దీంతో బస్సు వెనుక వైపు వస్తున్న వాహనదారులు ఉక్కిరిబిక్కిరయ్యారు. పలు బస్సులు ఇలాగే ఉన్నాయని, నిర్వహణ సరిగా లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని నగరవాసులు వాపోతున్నారు. డిపో అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. –న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

మలుపులో గుంతలతో ముప్పు

స్థానిక 39వ డివిజన్ బాలభవన్ వద్ద రహదారి మలుపులో గుంతలు ముప్పుగా మారాయి. ఇక్కడ నగరపాలక ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్ విభాగ కార్యాలయాలు, శివాలయం, బాలభవన్ ఉంది. వీటి వద్దకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, వాహనచోదకులు రహదారిపై ఉన్న గుంతలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రాత్రిపూట ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గాంధీనగర్ రైతుబజారు నుంచి వచ్చే వాహనాలూ ఇటుగా వెళుతున్నాయి. గుంతలు పూడ్చి, ప్రమాదాలు నివారించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

'ఉపాధి'లో గ్రామానికి 20 పనులే

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సమకూరిన మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో పల్లె పండగ-2.0 కింద జిల్లాలో మంజూరు చేసిన వివిధ అభివృద్ధి పనులకు సీలింగ్ విధించారు. గ్రామానికి 20 పనులు చేయాలని, అంతకు మించి చేపట్టవద్దని ఉత్తర్వులు జారీ చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని ఆరు నియోజకవర్గాలు, 385 గ్రామాల్లో సుమారు రూ.117 కోట్లతో 963 పనులను పల్లె పండగ-2.0 కింద మంజూరు చేశారు. ఈ నెలాఖరులోగా వీటిని పూర్తి చేసి, బిల్లులు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎన్ఐసీ పోర్టల్‌లో పొందుపర్చాల్సి ఉంది. ఈ నేపథ్యంలో గ్రామానికి మంజూరు చేసిన పనుల్లో 20 మాత్రమే పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి ఆదేశాలొచ్చాయి. ఒకవేళ అంతకు మించి చేపట్టాలంటే.. నూరుశాతం పూర్తయిన వాటికి సంబంధించి బిల్లులు పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన తర్వాతే మరో పనిని జాబితాలో చేర్చి, ఈ నెల 28లోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో గ్రామాలు వారీగా చేపట్టిన పనులు, పూర్తయినవి, ప్రగతిలో ఉన్న వాటిపై జిల్లా డ్వామా కార్యాలయం నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠకు ఆహ్వానం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఈ నెల 26న కరప మండలం కొరిపెల్లలో కాశీవారాహి అమ్మవారి దివ్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం చంద్రబాబును మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు కోరారు. ఈ మేరకు శనివారం అసెంబ్లీ ఆవరణలో ఆలయ ధర్మకర్త చిక్కాల దొరబాబుతో కలిసి సీఎంకు ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ నెల 22 నుంచి 26 వరకు ఉత్సవాలు జరుగుతాయని వివరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లకు కూడా వారు ఆహ్వాన పత్రికలను అందించారు.

సీఎంకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దొరబాబు, మాజీ మంత్రి చిక్కాల

విద్యార్థుల చదువుకు చేయూత

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: విద్యార్థుల చదువుకు, అనారోగ్యంతో ఉన్న వారికి సానా సతీష్‌బాబు ఫౌండేషన్ అండగా నిలుస్తుందని ఛైర్మన్ తలాటం హరీష్ అన్నారు. సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఇంటర్ చదువుతున్న సతీష్, డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్న కార్తిక్, ఫిజియోథెరపీ నిమిత్తం గంగా తేజస్విని తదితరులకు రూ.27 వేలను హరీష్, కార్యాలయ ఇన్‌ఛార్జి మేకా లక్ష్మణమూర్తి చెక్కులు అందజేశారు. రామశేషాద్రి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'అంబటి రాంబాబు తీరు సిగ్గుచేటు'

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబును దూషించిన కేసులో జైలుకు వెళ్లినా మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఇంకా బుద్ధి రాలేదని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ మేయర్ సుంకర పావని అన్నారు. స్థానిక సూర్యనారాయణపురంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఆమె మాట్లాడుతూ కోర్టు అంబటికి రిమాండ్ విధించినప్పుడు బయటకు వస్తూ తగ్గేదేలే అన్నట్లు హావభావాలు ప్రదర్శించటం సిగ్గుచేటన్నారు. అటువంటి వ్యక్తులను ప్రోత్సహిస్తున్న మాజీ సీఎం జగన్ సిగ్గుపడాలని పేర్కొన్నారు.

సరఫరా కేంద్రం చెంతనే దాహం కేకలు!

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ వాటర్‌వర్క్సుకు కూతవేటు దూరంలో 37వ డివిజన్‌లో ఉన్న పాత బస్టాండు, వెంకటేశ్వరకాలనీ, ఉప్పుటేరు కాలువగట్టు ప్రజలు గత అయిదు రోజులుగా తాగునీటి సరఫరా లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎత్తైన ప్రాంతంలో ఉన్న ఇక్కడి ఆవాసాలకు వేసవి సమీపిస్తుందంటే తాగునీటికి కటకటే. ఎక్కువ ఒత్తిడితో కుళాయిలకు నీటి సరఫరా జరగక.. కొన్నేళ్లుగా ఇబ్బంది పడుతున్నారు. ఈ ప్రాంతంలో తాగునీటి సరఫరాను మెరుగుపర్చడానికి అయిదు రోజుల కిందట వాటర్‌వర్క్సు సిబ్బంది పనులు ప్రారంభించారు. పైపులైన్ల వద్ద గుంతలు తవ్వి వదిలేశారు. ఇప్పటి వరకు పనులు పూర్తి చేయలేదు. తాగునీటి సరఫరాను పునరుద్ధరించలేదు. సుమారు 300 కుటుంబాలకు తాగటానికి చుక్కనీరు లేక అల్లాడుతున్నారు. కుళాయిల వద్ద నీటి కోసం పడిగాపులు కాస్తున్నారు. మరోవైపు డ్రెయిన్లలో నీరు గోతుల్లో చేరి దోమలు విజృంభిస్తున్నాయి. ఇక్కడి కష్టాలను శనివారం వాటర్‌వర్క్సు అధికారులకు స్థానికులు తెలియజేయగా, ఒక ట్యాంకరు నీటిని పంపి ఊరుకున్నారు. ఇక్కడంతా పేదలు ఆవాసముంటున్నారు. కూలీ పనులకు వెళితేనే జీవనం సాగేది. తాగునీటి కోసం పనులు మానుకుని శ్రమించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా పైపులైను పనులు పూర్తి చేసి, కొళాయిలకు తాగునీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

తాగునీటికి కొళాయి వద్ద మహిళల పడిగాపులు

పైపులైన్ల మరమ్మతులకు తవ్వి వదిలేసిన దృశ్యం

శాశ్వత పరిష్కారం చూపుతాం

ఆ ప్రాంతంలో తాగునీటి కష్టాలు లేకుండా శాశ్వత పరిష్కారం చూపుతాం. దీని కోసమే పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నాం. పనులు సోమవారం నాటికి పూర్తి చేసి, కొళాయిలకు తాగునీటిని సరఫరా చేస్తాం. అప్పటి వరకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తాం
– లక్ష్మీనారాయణ, డీఈఈ, వాటర్‌వర్క్సు, నగరపాలక సంస్థ.

నగర అభివృద్ధిలో కాలనీ సంఘాల పాత్ర కీలకం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగర అభివృద్ధిలో కాలనీ సంఘాలు కీలక పాత్ర పోషించాలని నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి కలెక్టర్ షాన్ మోహన్ అన్నారు. స్థానిక దుర్గా విద్యుత్‌నగర్‌లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తలపెట్టిన దోమల నిర్మూలన ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని శనివారం కలెక్టర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ చేపట్టే ప్రతి కార్యక్రమంలోనూ ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ దోమల నిర్మూలనకు తోడ్పాటునివ్వాలని పేర్కొన్నారు. తమ మరుగుదొడ్ల గొట్టాలను నెట్‌లు కట్టాలని సూచించారు. ప్లాస్టిక్ నివారించాలని, చెత్తను ఇంటికొచ్చే పారిశుద్ధ్య కార్మికుల చేతికి అందించాలని చెప్పారు. ప్రజల బాధ్యతాయుతమైన పౌరులుగా మెలిగి నగరాన్ని పరిశుభ్రతలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర ఛైర్మన్ వైడీ రామారావు మాట్లాడుతూ నగర అభివృద్ధికి కాలనీ సంఘాలు తమ వంతు మద్దతు ఇస్తాయని భరోసా ఇచ్చారు. నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎస్‌వీవీ సత్యనారాయణ, కాలనీ అధ్యక్షుడు జి.కృష్ణమూర్తి, కార్యదర్శి కేవీఎస్ఎన్‌మూర్తి, మాజీ డిప్యూటీ మేయర్ కాళా సత్తిబాబు, డీఈ కనకారావు, ఎంహెచ్‌వో పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్ నాయుడు, హెల్త్ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు పాల్గొన్నారు.

మరుగుదొడ్డి గొట్టానికి నెట్ కడుతున్న కలెక్టర్ షాన్ మోహన్

మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు

మసీదుసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని, గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా 102 మందిపై కేసులు నమోదు చేశామని ఎస్పీ బిందుమాధవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో 65 మందికి రూ.10 వేల చొప్పున జరిమానా, మరో 37 మందికి జైలు శిక్ష విధించారన్నారు. ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై స్వీయ అవగాహన పెరిగినప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని, అందరూ సహకరించాలని పేర్కొన్నారు.

కార్మికులను బానిసలుగా చూడటం తగదు

గాంధీనగర్, న్యూస్‌టుడే: దేశవ్యాప్త సమ్మె సందర్భంగా కార్మికుల సమస్యలపై సీఐటీయూ చేసిన సర్వేలో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయని, కార్మికుల్ని బానిసలుగా చూస్తున్న తీరు అనేక చోట్ల ఉందని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషబాబ్జీ, రాజ్‌కుమార్, కోశాధికారి మలకా రమణ పేర్కొన్నారు. శనివారం కచేరిపేటలోని కార్యాలయంలో వారు మాట్లాడుతూ అన్నవరం దేవస్థానంలో గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లలో 50 ఏళ్ల వయస్సు దాటిందని 40 మందిని తొలగించారని, మరో 30 మందిని నెలరోజులుగా నిలుపుదల చేసినా జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలోని పలు కంపెనీల్లో స్థానికులను తొలగించి, ఇతర ప్రాంతాలవారితో పనులు చేయించుకుంటున్నారని చెప్పారు. నగరంలోని షాపింగ్ మాల్స్‌లో పని చేసే కార్మికులకు కనీసం కూర్చోవడానికి ఏర్పాట్లు లేవని, 12గంటలు పనిచేయించుకుంటూ శ్రమను దోచేస్తున్నారని ఆరోపించారు. త్వరలోనే తాము సర్వేలో గుర్తించిన అంశాలపై దశలవారీ ఉద్యమాలు చేస్తామన్నారు. చంద్రమళ్ల పద్మ, ఎం.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: జీఎన్ఎం మొదటి ఏడాది విద్యార్థిని చీమలమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శనివారం కాకినాడలో చోటుచేసుకుంది. కాకినాడలోని ఓ ప్రైవేటు జీఎన్ఎం కళాశాల్లో వారం రోజుల కిందట యువతి చేరి వసతిగృహంలో ఉంటోంది. ఇంటి మీద బెంగతో తీసుకెళ్లాలని తండ్రికి ఫోన్ చేసి అడగగా సోమవారం వచ్చి తీసుకెళ్తానని చెప్పారు. ఆమె మనస్తాపంతో చీమలమందు తాగింది. అస్వస్థతకు గురవడంతో చికిత్సనిమిత్తం జీజీహెచ్‌లో చేర్చారు.

వ్యాన్ ఢీకొని యువకుడి మృతి.. ఇద్దరికి గాయాలు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనంపై వెళ్తున్న ముగ్గురు యువకులను వ్యాన్ ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందగా, ఇద్దరికి గాయాలైన సంఘటన శనివారం కోరంగి పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. యానాం సావిత్రినగర్‌కి చెందిన ఒలేటి కృష్ణ(20), సంగాడి దుర్గాప్రసాద్(18), దర్మాడి మణికంఠ(23)లు ద్విచక్రవాహనంపై కాకినాడ దుస్తులు కొనుగోలు చేసేందుకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా తాళ్లరేవు మండలం, పటవల వద్ద ఎదురుగా వ్యాన్ ఢీకొట్టింది. ఘటనలో కృష్ణ మృతి చెందగా, మిగిలిన ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్సనిమిత్తం కాకినాడ జీజీహెచ్‌లో చేర్చారు.

'వీవోలపై అధికారుల వేధింపులు సరికావు'

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో డ్వాక్రా సంఘాల బలోపేతానికి నిరంతరం శ్రమించే వీవోలు (విలేజ్ ఆర్గనైజర్స్) పట్ల డీఆర్‌డీఏ కార్యాలయంలోని ఉన్నతాధికారులు నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్నారని తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (టీఎన్‌టీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు సబ్బతి ఫణేశ్వరరావు ఆరోపించారు. స్థానిక జిల్లా తెదేపా కార్యాలయంలో శనివారం వీవోల జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దీనిని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతామని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వీవోలపై జిల్లాలో ఆంక్షలు విధిస్తున్నారని ఆరోపించారు. డ్వాక్రా సంఘాలకు సంబంధించి తూరంగిలో రూ.97లక్షల నిధులు దుర్వినియోగం జరిగితే ఇంతవరకు కారకులపై చర్యల్లేవన్నారు. మల్లవరపు రమణమ్మ, పంపన రమాదేవి, శ్రీదేవి, సుభాషిని, తదితరులు పాల్గొన్నారు.

WANTED TEACHERS
Efficient & Experienced Teachers are required to teach the following:
HIGH SCHOOL:
ALL SUBJECTS
❖ Fluency in English is essential
❖ Attractive Salary for Deserving Candidates
Interested candidates may appear for a walk-in-interview or Whatsapp the **RESUME** to the given numbers or e-mail on or before **28-02-2026**
SAMA SCHOOL (E.M)
Jagannaickpur, KAKINADA-2
Ph: 92902 66699, 95509 01199, 95338 41413
E-mail: samaschools1@gmail.com
ADMISSIONS ARE OPEN
FOR THE ACADEMIC YEAR 2026-27 PRE-K.G.- X CLASS

ముగిసిన ఎక్సైజ్ పోలీసుల క్రీడా పోటీలు

పతకాలు సాధించిన క్రీడాకారులతో అతిథులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ స్పోర్ట్స్ మీట్-2026 శనివారం ముగిసింది. కాకినాడ డీఎస్ఏలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ శాఖ డిప్యూటీ కమిషనర్ వై.చైతన్య మురళి, ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.కామేశ్వరరావు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పి.శివప్రసాద్, కానిస్టేబుల్స్ అండ్ హెడ్‌కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.శివప్రసాద్, మినిస్టీరియల్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

పుల్వామా అమరవీరులకు నివాళి

గాంధీనగర్, న్యూస్‌టుడే: పుల్వామాలో 2019 ఫిబ్రవరి 14న ఉగ్రవాదుల దాడిలో వీరమరణం పొందిన అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలంటూ లక్ష్మీనారాయన నగర్‌లోని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు శనివారం నివాళులర్పించారు. అకడమిక్ డైరెక్టర్ బీఈవీఎల్ నాయుడు మాట్లాడుతూ మానవత్వాన్ని మరిచిన ఇలాంటి దాడులు పునరావృతం కాకూడదన్నారు. పోస్టర్ ప్రజంటేషన్‌లో విజేతలకు బహుమతులు అందించారు. వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తేజేశ్వరరావు, అశ్విని, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

అశ్రుతాంజలి



మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, మమ్మల్ని కంటి పాపలా కాపాడి, మా ఉన్నతి కొరకై అహర్నిశలూ పాటుపడిన, మా ఇంటి ఆరాధ్య దైవం, మాకు మార్గదర్శకులు **శ్రీ తాయి వెంకటరమణరావు** గారు మమ్మల్ని వీడి దైవసన్నిధిని చేరినారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రీ తాయి వెంకటరమణరావు గారు
జ్యుడిషియల్ డిపార్ట్‌మెంట్ (Retd.)
జననం: 20-01-1947, మరణం: 04-02-2026

భార్య: **కృష్ణకుమారి**
జ్యుడిషియల్ డిపార్ట్‌మెంట్ (Retd.)

కుమారుడు: **తాయి శ్రీకాంత్** - కోడలు: **రాధికామణి**
మనుమడు: **జితేష్ మరియు కుటుంబసభ్యులు, బంధుమిత్రులు**

పెద్దకార్యం: ది.16-02-2026న సోమవారం, సహకార శ్రీనిలయం, RTO. ఆఫీసు రోడ్, భాష్యం స్కూల్ లేన్, శశికాంత్‌నగర్, కాకినాడ నందు జరుగును.

(c) eenadu

బాధిత కుటుంబానికి చేయూత

కరప, న్యూస్‌టుడే: ఆపన్నులను ఆదుకునేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా అన్నారు. కరపలో శనివారం ఆయన స్థానిక అగ్నికుల క్షత్రియ పేటలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన పట్టా విష్ణు కుటుంబానికి వంట సామగ్రి, నిత్యావసర సరుకులు, రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. సామాజిక సేవావేత్త పోలిశెట్టి నారాయణ ఆధ్వర్యంలో మేరకు చేయూత స్వచ్ఛంద సంస్థ సమకూర్చిన రూ.5 వేల ఆర్థిక సాయం, సామగ్రి, నిత్యావసరాలను అందజేశారు. దేవు వెంకటేశ్వరరావు, గొర్రెల వెంకటరమణ, జొన్నలగడ్డ రాజు, కోన వెంకటలక్ష్మి, జి.మాణిక్యాలరావు, పసల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

18 లోగా రీసర్వే పొరపాట్లు సవరణకు అవకాశం

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: చెందుర్తిలో భూములున్న రైతులు రీసర్వేలో పొరపాట్లను సరిచేయించుకునేందుకు ఈ నెల 18వ తేదీవరకు అవకాశం కల్పించినట్లు గొల్లప్రోలు తహసీల్దార్ రామ్‌కుమార్ తెలిపారు. చెందుర్తిలో రెండో విడత రీసర్వే నిర్వహించారని, భూముల వివరాలు సక్రమంగా ఉంటే కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ముద్రించి అందజేస్తారన్నారు. రైతు పేరు, సర్వే నంబర్లు, విస్తీర్ణం వంటి వివరాలు సరిచూసుకోవాలని రైతులను కోరారు.

కాలనీవాసుల ఆందోళన

గొల్లప్రోలు: కాలుష్య కారక డ్రైన్ మిల్లులతో ఇబ్బందిపడుతున్నామని గొల్లప్రోలు శివారు కొత్తకాలనీ ప్రజలు శనివారం ఆందోళన చేశారు. అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఆ ప్రాంత మహిళలు నిరసన తెలిపారు. కుంచే అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

నో బ్యాగ్ డే

గొల్లప్రోలు: చెందుర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే సందడిగా జరిగింది. జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరావుల శిక్షణతో విద్యార్థులు మట్టితో రకరకాల విగ్రహాలు, సైన్సుకు సంబంధించిన మానవ అవయవాలు, రవాణా సౌకర్యాలు, వంట పాత్రలను తయారు చేసి ప్రదర్శించారు. హెచ్‌ఎం సబ్బవరపు సతీష్, విద్యాకమిటీ ఛైర్మన్ జగ్గారపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శిబిరంలో వైద్య సేవలు

పెద్దాపురం: చంద్రమాంపల్లిలో శనివారం మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు ప్రారంభించారు. స్వామి స్వేచ్ఛ ఆసుపత్రి వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించారు. పలువురు యువత రక్తదానం చేశారు. వెంకట్రావు, బుజ్జి, ప్రసాద్, నాగు, వల్లారావు, రఘుబాబు, విజయకుమార్, నాగభూషణం పాల్గొన్నారు.

ఆట భళా..

కొత్తపల్లి: కొత్తపల్లి వీవీఎస్ విద్యాసంస్థల్లో ఏటీఓ స్పోర్ట్స్ మీట్ పోటీలు శనివారం ముగిశాయి. విజేతలు ఎంతో ఉన్నత స్థాయిలో రాణించాలని, రోజులో కొంత సమయం ఆటలకు కేటాయించాలని వేణుగోపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడాంశాల్లోనూ రాణిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎంతో తెలిపారు.

కిక్ బాక్సింగ్‌లో విద్యార్థి ప్రతిభ

కరప: అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో వాకాడలోని గ్రీన్‌ఫీల్డ్ ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థిని లేఖాని హారిక ప్రతిభ చూపి రెండు స్వర్ణ, రెండు రజత పతకాలు సాధించి దంతో పాఠశాల ఛైర్మన్ గండి బాబ్జి హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఇటీవల జరిగిన 6వ అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఎనిమిది దేశాల నుంచి వివిధ క్రీడాకారులు పాల్గొన్నారని వాకాడలోని గ్రీన్‌ఫీల్డ్ పాఠశాల విద్యార్థిని కారుమూరి లేఖానిహారిక ప్రతిభ చూపి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ యండమూరి అంజనీకుమార్ తెలిపారు.

ఏడు శనివారాల వ్రతాలు

పెదపూడి: సంపర వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాఘమాసం నాలుగో శనివారం సందర్భంగా ఆలయంలో ఏడు శనివారాల వ్రతాలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన స్వామివారిని దర్శించుకున్నారు.

నీలకంఠా.. కరుణించగ నీవేనట..!

– న్యూస్‌టుడే, పిఠాపురం, సామర్లకోట

పిఠాపురం కుక్కుటేశ్వరస్వామి, సామర్లకోట భీమేశ్వరస్వామి ఆలయాలు మహాశివరాత్రికి ముస్తాబయ్యాయి. కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్ పర్యవేక్షణలో ఏర్పాట్లు మెరుగైన సౌకర్యాలు కల్పించారు.

పోలీసులు, సీసీ కెమెరాలు: పిఠాపురంలో 400 మంది, 200 మంది పోలీసులను నియమించారు. ఎస్పీ, డీఎస్పీ, నీలం పర్యవేక్షణలో ఇప్పటికే పోలీసులు విధుల్లో చేరారు. ఆలయాల చుట్టూ 15 వరకు సీసీ కెమెరాలు, డ్రోన్‌లతో పర్యవేక్షిస్తున్నారు. పిఠాపురంలో ప్రయాణ్యాంసుత్తి, ఆలయం వద్ద బైపాస్‌కు ఇరువైపులా, వివిధ జంక్షన్ వద్ద పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయగా, సామర్లకోటలో రైల్వే గూడ్సుయార్డు, నారాయణస్వామి ఆలయం వద్ద, కెనాల్‌రోడ్డు, షుగర్ ఫ్యాక్టరీ వద్ద పార్కింగ్‌కు కేటాయించారు.

ఉత్సవాల విజయవంతానికి కృషి: మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేసేందుకు ఉద్యోగులు, నాయకులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ పిలుపునిచ్చారు. శనివారం పిఠాపురం పాదగయ క్షేత్రంలో ఆయన పూజల్లో పాల్గొన్నారు.

గొల్లప్రోలు: గొల్లప్రోలు శివాలయంలో ఆదివారం తెల్లవారుజాము నుంచి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ నెలకొనకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని విద్యుత్ పాలు, పుష్పాలతో అలంకరించారు. ● పెద్దాపురం: పట్టణంలోని శివాలయాల్లో విద్యుద్దీపాలతో అలంకరించారు. భక్తులకు ఏర్పాట్లు చేసినట్లు ఈవో జగదీష్ పేర్కొన్నారు.

పాదగయలో భక్తులకోసం క్యూలైన్లు

నేటి కార్యక్రమాలు ఇవే..

ఆదివారం తెల్లవారుజాము నుంచే పుణ్య స్నానాలకు భక్తులు పోటెత్తుతారు. పాదగయలో 2 గంటల నుంచే నిజరూప దర్శనం, స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు, గ్రామోత్సవం, పండిత సభ, సదస్యం, రాత్రి 8 గంటలకు లింగోద్భవ కాలాభిషేకం పిఠాపురం మహారాజా గోత్రనామములతో రాజారావు వేంకట కుమార మహీపతి రామరత్నారావు ఆధ్వర్యంలో జరుగుతాయి. భీమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి మూలవిరాట్‌కు తెల్లవారుజాము నుంచే అభిషేకాలు మొదలవుతాయి.

శ్వేత శివలింగం.. దర్శనభాగ్యం

గొల్లప్రోలు: గొల్లప్రోలు గాంధీనగర్‌లోని శివదర్శన్ భవన్‌లో మహాశివరాత్రి సందర్భంగా భక్తుల దర్శనానికి శ్వేత శివలింగాన్ని సిద్ధం చేశారు. ఆదివారం సాయంత్రం 6 నుంచి రాత్రి 11 గంటల వరకు భక్తులు రావచ్చని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం గొల్లప్రోలు శాఖ ఇన్‌ఛార్జి బ్రహ్మకుమారి చంద్రకళ తెలిపారు.

పారిశుద్ధ్యం మెరుగుపరిచారు..

గొల్లప్రోలు: గొల్లప్రోలులోని రెండో వార్డు ఎస్సీపేటలో రోడ్డుపక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులు నగర పంచాయతీ అధికారులు శనివారం నిర్వహించారు. జనసేన నాయకుడు కరణి తమ్మయ్యనాయుడు, పట్టణ ఇన్‌ఛార్జి మామిడాల సూరిబాబు సమస్యను కమిషనరుకు చెప్పగా.. ఆయన ఆదేశాలతో సిబ్బంది పొక్లెయిన్‌తో చెత్తను తొలగించి ట్రాక్టర్లపై శనివారం డంపింగ్‌యార్డుకు తరలించారు.

108 ఉద్యోగుల హర్షం

గొల్లప్రోలు: నెలకు రూ.2 వేల చొప్పున వేతనం పెంపుదల చేయడంతోపాటు ఉద్యోగులకు స్టేట్ ఎంప్లాయిస్ చేయాలని నిర్ణయించడంపై 108 ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృతజ్ఞతలు తెలిపారు. గొల్లప్రోలులోని 108 వాహనం ఎదుట శనివారం ఈఎంటీ, పైలట్‌లు థ్యాంక్యూ సీఎం సర్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ● సామర్లకోట: సామర్లకోటలో 108 సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. నటరాజ్, సత్యనారాయణ, నాగమణి, లక్ష్మణరావు పాల్గొన్నారు.

వీర జవాన్లకు నివాళి అర్పిస్తు కాగడాలతో ప్రదర్శన

కరప: కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

అమర జవాన్‌ల త్యాగాలు మరువలేం

కరప, న్యూస్‌టుడే: పుల్వామా ఉగ్రదాడిలో 2019లో ప్రాణాలు అర్పించిన అమరవీరుల అంకితభావం, దేశ సేవ ప్రజల మనసుల్లో శాశ్వతంగా నిలిచిపోతుందని కరపలోని విజేత స్కూల్ ప్రిన్సిపల్ వీజీ రతీష్ అన్నారు. శనివారం ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి అమర జవాన్‌లకు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ▲ పెద్దాపురం: పెద్దాపురంలో కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక వేంకటేశ్వరస్వామిగుడి సెంటర్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన పురవీధుల గుండా సాగింది. ఆంధ్ర ధార్మిక సామాజిక పరిషత్ రాష్ట్ర కార్యదర్శి రేపాక ప్రసాద్, చెరుకూరి రవికృష్ణ, దుర్గా మోహనరావు, శివయ్య, దేవత రాజేష్ పాల్గొన్నారు. ▲ గొల్లప్రోలు: గొల్లప్రోలు భాజపా కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు ఆధ్వర్యంలో అమరులకు నివాళి అర్పించారు. ▲ పిఠాపురం: విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు పిఠాపురం ఉప్పాడ బస్టాండ్ సెంటర్‌లో అమరవీరుల చిత్రపటాలకు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. రాష్ట్ర కార్యదర్శి మణికుమార్, సురేంద్రదత్త, కొండేపూడి శివ, సికోలు రాజశేఖర్, రమణ, నాగ, ఈశ్వరరావు పాల్గొన్నారు. ▲ తాళ్లరేవు: తాళ్లరేవు యూత్ ఆధ్వర్యంలో వీర జవాన్ల త్యాగానికి గుర్తుగా శనివారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. కరిమిలస్వామి, విజయకుమార్, ప్రసాదబాబు, బాబూరావు, శ్రీకృష్ణ, ఓంప్రకాష్ పాల్గొన్నారు.

గొల్లప్రోలులో అమరులైన వీరజవాన్‌ల చిత్రాల వద్ద నాయకులు

దోమల నివారణలో ప్రజల భాగస్వామ్యం

రమణయ్యపేట: కాకినాడ అర్బన్ 2వ డివిజన్ దుర్గావిద్యుత్తునగర్‌లో కమిషనర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో కలెక్టర్ షాన్‌మోహన్ పాల్గొన్నారు. దోమల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అవసరమని కోరారు. కాకినాడ స్వచ్ఛసర్వేక్షన్‌లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు కాలనీసంఘాల సమాఖ్య చురుకైన పాత్ర పోషించాలన్నారు. కలెక్టర్ స్వయంగా లెట్రిన్ గొట్టాలకు నెట్‌లు కట్టారు. ఎంహెచ్‌వో డా.పృథ్వీచరణ్, రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షుడు వైడీ రామారావు, కాలనీ సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి, కార్యదర్శి కొలగాని మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ దుర్గావిద్యుత్తునగర్‌లో ఇంటి మరుగుదొడ్డి గొట్టానికి వల కడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్

ఉత్సవాలు విజయవంతం చేద్దాం: ఎంపీ ఉదయ్

పిఠాపురం: కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ శనివారం పిఠాపురం పాదగయ క్షేత్రంలో మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. క్యూ లైన్లు, పోలీసు బందోబస్తు, ఇతర సౌకర్యాలపై ఈవో జగన్మోహన్ శ్రీనివాస్‌ను ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్సవాలు విజయవంతం చేద్దామన్నారు. మాజీ ఎమ్మెల్యే దొరబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఏర్పాట్ల గురించి తెలుసుకుంటున్న ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాస్తవమే..: తిరుమల తిరుపతి దేవస్థానంలో వైకాపా హయాంలో కల్తీ నెయ్యి ఘటనను పార్లమెంట్‌లోనూ ఇతర రాష్ట్రాల ఎంపీలు, కేంద్ర మంత్రులు సైతం ఖండిస్తున్నారని ఎంపీ ఉదయ్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో పాలు పంచుకున్న వారికి శిక్ష తప్పదని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తప్పించుకునేందుకు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

WANTED TEACHERS
Efficient & Experienced Teachers are required to teach the following:
HIGH SCHOOL:
ALL SUBJECTS
❖ Fluency in English is essential
❖ Attractive Salary for Deserving Candidates
Interested candidates may appear for a walk-in-interview or Whatsapp the RESUME to the given numbers or e-mail on or before 28-02-2026
SAMA SCHOOL (E.M)
Jagannaickpur, KAKINADA-2
Ph: 92902 66699, 95509 01199, 95338 41413
E-mail: samaschools1@gmail.com
ADMISSIONS ARE OPEN
FOR THE ACADEMIC YEAR 2026-27 PRE-K.G.- X CLASS

గట్టు జారుతోంది..

గొల్లప్రోలు శివారు పిడిందొడ్డి కాలువ గట్టు బీటలు వారి బలహీనంగా మారింది. భారీ వర్షాలు, వరదల సమయాల్లో ఏలేరు నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తే గట్టు తెగి జాతీయ రహదారి, పంట పొలాలు ముంపునకు గురికావడంతోపాటు కళింగల ధ్వంసమవుతాయని రైతులు అంటున్నారు. పనులు చేపడతామని ఏఈ ప్రసన్నకుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

నడకదారి దయనీయం

గొల్లప్రోలు సూర్యుడు చెరువు గట్టుపై నడకదారి తుప్పలతో మూసుకుపోయి పాములు సంచరిస్తున్నాయి. అమృత్ 2.0లో రూ.80 లక్షలతో చెరువుగట్టుపై చుట్టూ పెన్సింగ్ ఏర్పాటుచేసి నడకదారి పనులు చేపట్టగా మధ్యలో నిలిచిపోయాయి. చెరువు ఆధునికీకరణ, నడకదారి పనులకు ప్రతిపాదనలు రూపొందించినట్లు ఏఈ అలీషా తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సిమెంట్ బల్లలేవండీ

కరపలోని గంటాలమ్మతల్లి ఆలయ సమీపంలో డ్రెయినేజీపై సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయకపోవడంతో వాహన చోదకులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. కల్వర్టు ఏర్పాటు చేయక వాహనాలు చుట్టూ తిరిగిరావాల్సివస్తోంది. ఎంపీడీవో శ్రీనివాస్ చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కరప

మురుగుతో యాతన

పెద్దాపురం పట్టణం గౌరీకోనేరు కాలనీ ప్రాంతంలో కాలువ ఛిద్రమై మురుగు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. కాలువ నిర్మాణానికి పురపాలిక అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యపై కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డిని వివరణ కోరగా.. మురుగు కాలువ నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని ఆదేశిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

మహాశివరాత్రి శుభాకాంక్షలు
MAHADEV ENTERPRISES
Goldmedal SWITCHES & SYSTEMS | legrand | ashirvad PIPES | Parryware always in fashion
ఎలక్ట్రికల్ & ప్లంబింగ్ సామాన్లు లభించును
7-130/2, Ravindra Nagar, Turangi, Kakinada, Cell: 92567 70039

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
ఉ॥ 10 - మ॥ 1 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: గొల్లప్రోలు దేవీనగర్‌లో వ్యర్థాలతో డ్రెయిన్ మూసుకుపోయి మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. - స్థానికులు
పరిష్కారం: పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో వ్యర్థాలను తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: గురజనాపల్లి శివారు బొండలవారిపేటలో విద్యుత్తు తీగలకు కొమ్మలు తగిలి ఇబ్బందవుతోంది. - అప్పలరాజు
పరిష్కారం: ఏఈ ఈశ్వర్‌ప్రసాద్‌కు చెప్పగా సిబ్బందితో తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలు తొలగించారు. - న్యూస్‌టుడే, కరప

సమస్య: స్థానిక కస్పాపేటలో మురుగు కాలువలో నీరు నిలిచి దోమలు పెరిగి రాత్రుళ్లు నిద్రకరవవుతోంది. - ప్రసాదరావు
పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు చెప్పగా కార్మికులతో శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: పిఠాపురంలోని పాత ఎంపీడీవో కార్యాలయం వీధిలో రోడ్డుపై చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. - కుమార్
పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా సాయంత్రం కార్మికులతో శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, పిఠాపురం

ఎస్సీల సంక్షేమ పథకాలు కొనసాగించాలి

పిఠాపురం: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసి, ఎస్సీల సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగించాలని పీవీరావు మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకరాజు డిమాండ్ చేశారు. శనివారం పిఠాపురం మండలం భోగాపురంలో కార్యవర్గ సమావేశం అనంతరం, అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. నూకరాజు మాట్లాడుతూ మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రద్దుచేసిన పథకాలను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించాలన్నారు. బత్తిన శామ్యూల్, ఇజ్జిన చలపతిరావు, పిట్టా లక్ష్మణస్వామి, రోకళ్ల సూరిబాబు పాల్గొన్నారు.

కూటమితోనే అభివృద్ధి సాధ్యం

పెదపూడి: గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పెదపూడి మండలంలోని రాజుపాలెం, జి.మామిడాడ, పెద్దాడ, పెదపూడి, దోమాడ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపనలు చేశారు.

ఆక్రమణల తొలగింపు

తాళ్లరేవు: సీతారామపురం గుడ్డివానితూము నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు డ్రెయిన్ నిర్మాణానికి రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సంయుక్తంగా రహదారి చెంతన స్థలాలను సర్వే చేశారు. డ్రెయిన్ నిర్మాణానికి సహకరించేందుకు వారు శనివారం స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించారు.

యువతి అదృశ్యంపై కేసు

గొల్లప్రోలు: గొల్లప్రోలు కొత్తపేట వీధికి చెందిన 21 ఏళ్ల యువతి ఈ నెల 12న అదృశ్యమైనట్లు ఆమె తల్లి చేసిన ఫిర్యాదుతో శనివారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై లక్ష్మణస్వామి తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తిచేసి రెండు సంవత్సరాలుగా ఇంటి దగ్గర ఉంటున్న యువతి 12వ తేదీ రాత్రి 7.30 గంటల సమయంలో మాత్రలు తెచ్చేందుకు దుకాణానికి వెళ్లి ఎంత సేపటికీ ఇంటికి తిరిగిరాలేదన్నారు. దర్యాప్తు చేపట్టామని ఏఎస్సై చెప్పారు.

మహిళకు న్యాయం చేయాలని నిరసన

పిఠాపురం: మహిళకు న్యాయం చేయాలని జనసేన నాయకురాళ్లు శనివారం పిఠాపురం సాయిబాబాగుడి సమీపంలోని ఓ ఇంటి ముందు ప్రత్తిపాడు మండలం తిరుమాలికి చెందిన వరలక్ష్మితో కలిసిన నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం భర్త ఆత్మహత్య చేసుకోవడంతో ఈ మహిళను అత్తమామలు ఇంట్లోకి రానివ్వకుండా, పరిహారం ఇవ్వడం లేదన్నారు. మనవడికి కూడా ఆస్తిలో వాటా ఇవ్వకపోగా వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. ఎస్సై మణికుమార్ వచ్చి మాట్లాడడంతో నిరసన విరమించారు. రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ గంటా స్వరూపదేవి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా లక్ష్మి, కోలా దుర్గా, పిల్లా రమ్యజ్యోతి, శిరీష తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

పాఠశాలపై ప్రమాదం తొలగింది..

గొల్లప్రోలు: చేబ్రోలు జడ్పీ ఉన్నత పాఠశాల ఆట స్థలం, భవనాల మీదుగా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు తీగలు, స్తంభాలను తొలగించే పనులు ఎట్టకేలకు అధికారులు చేపట్టారు. 'ఈనాడు'లో ఈ సమస్యపై పలు చిత్ర కథనాలు ప్రచురితం కాగా అధికారులు స్పందించారు. సమస్య ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి వెళ్లడంతో పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో పనులను శనివారం చేపట్టారు.

ఈనాడు కథనానికి స్పందన

మహిళ మెడలో బంగారం చోరీ

కరప: కరపలోని విష్ణాలయం ఎదురుగా ఉన్న డాబా ఇంట్లో రెడ్డి వెంకటరమణ, సూర్యావతి ఉంటున్నారు. శనివారం రాత్రి 7 గంటల సమయంలో వెంకటరమణ పనిమీద బయటకు వెళ్లగా దివ్యాంగురాలైన సూర్యావతి వరండాలో కూర్చున్నారు. గుర్తుతెలియని వ్యక్తి వచ్చి వెంకటరమణ ఉన్నారా.. అని అడుగుతూనే విద్యుత్తు దీపం ఆపి.. సూర్యావతి నోరు నొక్కేశాడు. ఆమె స్పృహతప్పి పడిపోవడంతో మెడలోని 5 కాసుల బంగారు గొలుసు, నల్లపూసల దండ, చేతికి ఉన్న 2 కాసుల బంగారు గాజులు కట్ చేసి తీసుకుని గోడ దూకి పారిపోయాడు. కాసేపటికి అక్కడికి వచ్చిన కుమార్తె పద్మ తల్లిని పైకిలేపి ఆరా తీయగా జరిగిన విషయం చెప్పి లబోదిబోమంది. అనంతరం ఆమె భర్త కరప పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై సునీత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శెలపాకలో అదుపులోకి నిందితులు

కాజులూరు: కాకినాడ జిల్లా కాజులూరు, కరప, కాకినాడ గ్రామీణం, తొండంగి మండలాల్లో రెండేళ్లుగా చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ డీఎస్ చైతన్యకృష్ణ మాట్లాడుతూ ప్రత్యేక బృందాల దర్యాప్తుతో శెలపాక రైస్‌మిల్లు వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. నిందితుల నుంచి రూ.15 లక్షల విలువైన హోండా కారు, ఏడు ద్విచక్ర వాహనాలు, 186 గ్రాముల వెండి వస్తువులు, ల్యాప్‌టాప్, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. వీరు మొత్తం 11 కేసుల్లో నిందితులుగా ఉన్నారని వెల్లడించారు. గొల్లపాలెం ఎస్సై ఎం.మోహన్‌కుమార్, కరప ఎస్సై తోట సునీత, సిబ్బందిని ఎస్పీ బిందుమాధవ్ అభినందించారు.

అశ్రుతాంజలి
మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, మమ్మల్ని కంటి పాపలా కాపాడి, మా ఉన్నతి కొరకై అహర్నిశలూ పాటుపడిన, మా ఇంటి ఆరాధ్య దైవం, మాకు మార్గదర్శకులు శ్రీ తాయి వెంకటరమణరావు గారు మమ్మల్ని వీడి దైవసన్నిధిని చేరినారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
శ్రీ తాయి వెంకటరమణరావు గారు
జ్యుడిషియల్ డిపార్ట్‌మెంట్ (Retd.)
జననం: 20-01-1947, మరణం: 04-02-2026
భార్య: కృష్ణకుమారి
జ్యుడిషియల్ డిపార్ట్‌మెంట్ (Retd.)
కుమారుడు: తాయి శ్రీకాంత్ - కోడలు: రాధికామణి
మనుమడు: జితేష్ మరియు కుటుంబసభ్యులు, బంధుమిత్రులు
పెద్దకార్యం: ది.16-02-2026న సోమవారం, సహకార శ్రీనిలయం, RTO. ఆఫీసు రోడ్, భాష్యం స్కూల్ లేన్, శశికాంత్‌నగర్, కాకినాడ నందు జరుగును.

మహాశివరాత్రి శుభాకాంక్షలతో... శ్రీలక్ష్మీగణపతి పౌడర్స్ (ఆయుర్వేద చూర్ణాలు) AYURVEDA
మావద్ద అన్నిరకముల ఆయుర్వేద చూర్ణములు కలవు
అన్నిరకముల వ్యాధులకు, డాక్టర్ గారి సలహా మేరకు, మందులు ఉచితముగా ఇవ్వబడును
బి.పి., షుగర్, మోకాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు, కడుపు సంబంధిత వ్యాధులకు స్త్రీలకు సంబంధించిన గర్భసంచి మొ॥లగు వ్యాధులకు చూర్ణములు ఇవ్వబడును
మెయిన్‌రోడ్, నడకుదురు, కాకినాడ జిల్లా Cont: 94403 28215

మహాశివరాత్రి శుభాకాంక్షలతో...
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు
శ్రీ లక్ష్మీగణపతి ఎంటర్‌ప్రైజెస్, (టైల్స్ షాపు)
ప్రో॥ K.V.V. అప్పారావు, A.D.B.రోడ్, సామర్లకోట

మహాశివరాత్రి శుభాకాంక్షలు
మహాశివరాత్రి పర్వదినము:
నేడు రాత్రి 10 గం॥ నుండి 12.15 ని॥ల వరకు స్వామివారికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం మరియు లింగోద్భవ కాలపూజ అనంతరం "శ్రీ నీలిమా లంచ్ హోమ్" లయన్ డా॥అమలకంటి శ్రీనివాసరావు గారి తల్లిదండ్రులు:
(కీ॥శే॥ అమలకంటి వెంకటేశ్వరరావు, శ్రీమతి రాఘవమ్మ గార్ల జ్ఞాపకార్థం)
ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. గత 16 సం॥లుగా ఈ కార్యక్రమం మా ఆధ్వర్యంలో జరుగుచున్నది.
శ్రీ బాలాత్రిపుర సుందరి సమేత శ్రీ చాళుక్య కుమారారామ భీమేశ్వర స్వామి, సామర్లకోట
శ్రీ నీలిమా లంచ్ హోమ్ A/C
స్టేషన్ సెంటర్, సామర్లకోట
టీ-టిఫిన్-జ్యూస్, కేటరింగ్ మా ప్రత్యేకత
సెల్: 80083 62272, 77320 62272
ప్రో: అమలకంటి శ్రీనివాసరావు
సెల్: 9885 433 433, 9581 222 555

(c) eenadu

తుని

•తుని •ప్రత్తిపాడు •జగ్గంపేట

కార్యకర్తకు చెక్కు అందిస్తున్న జ్యోతుల మణి

కార్యకర్తకు రూ.లక్ష ఆర్థికసాయం

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న తెదేపా కార్యకర్త గద్దే మారుతికి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఛైర్మన్ జ్యోతుల మణి రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను ఆదుకోవడంలో తెదేపా ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అలరించిన దేశభక్తి గీతాలు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీస్వామి వివేకానంద పాఠశాల 18వ వార్షికోత్సవ వేడుకలు శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విశ్రాంత ఉపాధ్యాయుడు ఎం.వి.రమణమూర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు వమ్మి బిందుమాధవి హాజరై ప్రసంగించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు అలరించాయి.

108 సిబ్బంది సంబరాలు

రౌతులపూడి, న్యూస్‌టుడే: 108 అంబులెన్సుల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు శనివారం కృతజ్ఞతలు తెలిపారు. ఈఎంటీ, పైలెట్లకు రూ.2 వేలు వేతనం పెంపు, 5, 10 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ఆటోమేటిక్‌గా స్లాబ్ అప్డేషన్ చేయాలనే నిర్ణయం పట్లం హర్షం వ్యక్తం చేశారు. రౌతులపూడిలో పనిచేస్తున్న రామారావు, సుధాకర్, అప్పలనాయుడు, శివ, మహేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో జగ్గంపేట భవిష్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. శనివారం విజయవాడలో నిర్వహించిన పోటీల్లో ఎ.గౌతమ్, ఒ.ధర్మతేజ, బి.తేజస్వినిలు బహుమతులు గెలుచుకున్నట్లు కరస్పాండెంట్ శేషుకుమార్ తెలిపారు.

విద్యార్థులకు అభ్యసన సామగ్రి అందజేత

తుని గ్రామీణం: వి.కొత్తూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో 'పది' విద్యార్థులకు యూటీఎఫ్ వారు ముద్రించిన స్టడీ మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేశారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె తాజుద్దీన్‌బాబా మాట్లాడుతూ.. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. నాయకులు గంగా, సూరిబాబు, రాము, సత్యనారాయణ, శ్రీధర్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నాయకుల్లో మార్పురావడం లేదు: ఎమ్మెల్యే

తుని గ్రామీణం: ప్రజలు ఛీదరించుకుంటున్నా వైకాపా నాయకుల్లో మార్పు రావడం లేదని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. అసెంబ్లీ వద్ద ప్రజా సమస్యలపై చర్చించడానికి పారిపోయారని ఎద్దేవా చేశారు. కల్తీ నెయ్యి వ్యవహారం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు అంబటి రాంబాబుతో అసత్యపు వ్యాఖ్యలు చేయించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వ సుపరిపాలన చూసి వైకాపా నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు.

బీసీ సింహగర్జన జయప్రదానికి పిలుపు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: విజయవాడలో ఈనెల 22న జరిగే బీసీ సింహగర్జనకు వెనుకబడిన తరగతుల వారంతా పాల్గొని జయప్రదం చేయాలని బీసీవై పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గొంప శివమూర్తి యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సింహగర్జన గోడపత్రికను బీసీ నాయకులు కొన గంగాధర్, మడబాల బాబ్జి తదితరులతో కలిసి శనివారం విడుదల చేశారు.

పేదింటి కుసుమాలు.. క్రీడాకిశోరాలు

కిర్లంపూడి, జగ్గంపేట, తుని: తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లోని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటుతూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. పాఠశాల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల వరకు అడుగులు వేస్తూ పతకాలు కైవసం చేసుకుంటున్నారు. కష్టపడి సాధించిన విజయాల వెనుక ఉన్న శ్రమ, గురువుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల మద్దతు గురించి వారి అనుభవాలను ఈనాడు న్యూస్‌టుడేతో పంచుకున్నారిలా..

ఆడపిల్లలు తప్పనిసరిగా నేర్చుకోవాలి

నేను ఆరో తరగతి చదువుతున్నాను. ఆడపిల్లలకు కరాటే, బాక్సింగ్ వంటివి ఎంతగానో ఉపయోగపడతాయని తెలుసుకున్నాను. నాలుగేళ్లుగా శిక్షణ పొందుతూ ఏలూరు, రామచంద్రాపురం, అమలాపురం తదితర ప్రాంతాల్లో జరిగిన ఛాంపియన్‌షిప్ పోటీల్లో 5 బంగారు, కాంస్య పతకాలు సాధించాను. మరింత బాగా శిక్షణ పొంది ఒలింపిక్స్ స్థాయిలో పాల్గొనాలని భావిస్తున్నాను. - ఎన్ఎస్ఏ సాయిశ్రీ, తుని

సర్కారు కొలువు సాధిస్తా..

మాది నిరుపేద కుటుంబం. గెద్దనాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాను. జిల్లా ఖోఖో సంఘం ప్రోత్సాహంతో రాష్ట్రస్థాయిలో 15 మ్యాచ్‌ల్లో పాల్గొని 12 పతకాలు సాధించాను. జాతీయ స్థాయిలో16 మ్యాచ్‌ల్లో పాల్గొని బంగారు, వెండి, రజత పతకాలు సాధించా. నా తల్లిదండ్రులు కష్టపడి నన్ను ఈస్థాయికి తీసుకువచ్చారు. ఖోఖోలో అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ జట్టు తరఫున పాల్గొని దేశానికి మంచిపేరు తెస్తాను. క్రీడాకోటాలో కేంద్రప్రభుత్వశాఖల్లో ఉద్యోగం సాధించి మాకుటుంబానికి ఆసరాగా నిలుస్తాను. -పడాల చక్రఅనూష, గెద్దనాపల్లి, కిర్లంపూడి మండలం

పోలీస్ కావాలన్నది లక్ష్యం...

నేను ఆరో తరగతి చదువుతున్నాను. బాగా చదువుకుని, మార్షల్ ఆర్ట్స్‌లోనూ ప్రతిభచూపి పోలీస్ కావాలన్నది లక్ష్యం. రోజూ ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తున్నాను. రోజూ సాధన చేస్తుండటంతో మానసికంగా, శారీరకంగా ఎంతో ఆరోగ్యంగా ఉన్నాను. ఆయా ప్రాంతాల్లో జరిగిన ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని ఏడు బంగారు పతకాలు సాధించడం ఆనందంగా ఉంది. - కె.ఎస్.తన్మే, తుని

సమాజంలో గుర్తింపు తెచ్చుకుంటా

మాది నిరుపేద కుటుంబం. నేను తొమ్మిదో తరగతి చదువుతున్నాను. గత మూడు సంవత్సరాలుగా జూడో క్రీడలో తర్ఫీదు పొందుతున్నాను. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని రజత, గోల్డ్‌మెడల్ సాధించా. క్రీడా కోటాలో ఉద్యోగం సాధించాలనేదే లక్ష్యం. నాకంటూ సమాజంలో గుర్తింపు తెచ్చుకుంటా. - బత్తుల తేజస్వి, కాండ్రేగుల. జగ్గంపేట

మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్

జనసేన నాయకుల ఆత్మీయ సమావేశం

కిర్లంపూడి, న్యూస్‌టుడే : స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు జనసైనికులు, వీరమహిళలు ప్రజల్లోకి మరింత చొచ్చుకుని వెళ్లాలని జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ సూచించారు. తామరాడ గ్రామంలో జనసైనికులతో ఆత్మీయ సమావేశాన్ని శనివారం తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన విధానం, గ్రామ, మండలస్థాయి కమిటీల నూతన ఎన్నికలు నిర్వహించాల్సిన తీరుపై చర్చించారు. రామచంద్రపురం సర్పంచి తుమ్మలపల్లి సాయిగుణశేఖర్, తామరాడ, రామవరం ఎంపీటీసీ సభ్యులు గోకాడ రాజా, దొడ్డ రాజా, జిల్లా కార్యదర్శి సూరంపాలెం బాలు, కిర్లంపూడి మండలపార్టీ అధ్యక్షుడు గంధం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాలువల అభివృద్ధికి నిధులివ్వండి: వరుపుల

ముఖ్యమంత్రికి వినతి ఇస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో సాగునీటి కాలువల బాగుజేతకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కోరారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం సీఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఏలేరు, సుబ్బారెడ్డిసాగర్ కాలువల్లో పూడికతీత పనులు జరగాల్సిఉందని, కాలువలు తవ్వాలని నివేదించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు నిధులు ఇవ్వాలని అడిగారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునివ్వాలని కోరారు.

పార్టీ పేరుతో అక్రమాలు చేస్తే సహించం: యనమల

మత్స్యకార సంఘ నాయకులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి యనమల

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: పార్టీ అధికారంలో ఉందని అక్రమ వ్యాపారాలు, దందాలు చేస్తే సహించేది లేదని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు స్పష్టం చేశారు. తేటగుంట పార్టీ కార్యాలయంలో తొండంగి మండల మత్స్యకార నాయకులతో పార్టీ మండల అధ్యక్షుడు చొక్కా అప్పారావు ఆధ్వర్యంలో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. అధికారంలో ఉన్నా.. లేకున్నా ప్రతి నాయకుడు బాధ్యతగా నడుచుకోవాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను అతిక్రమిస్తే వారిని పదవులనుంచి తొలగించడానికి వెనుకాడమన్నారు. బడే మంగ, సురాడ అప్పారావు, చొక్కా మహాలక్ష్మి, గంటా లక్ష్మణ్, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.94 కోట్లతో పీహెచ్‌సీ భవన నిర్మాణం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని ఒమ్మంగి గ్రామంలో రూ.1.94 కోట్లతో పీహెచ్‌సీ భవనాన్ని నిర్మిస్తున్నారు. పరిసర గ్రామాలకు వైద్య సేవలందించే పీహెచ్‌సీ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ పనులను ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి శనివారం పరిశీలించారు.

పనులు పరిశీలిస్తున్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

విపత్తులపై అవగాహన

కిర్లంపూడి, న్యూస్‌టుడే : విపత్తులు వచ్చినపుడు వాటిని ఎదుర్కొనే విధానాలపై ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాల సభ్యులు రాజుపాలెం గ్రామస్థులకు శనివారం వివరించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో బృంద నాయకుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వరదలు, ఇళ్లలో అగ్నిప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. గుండెపోటు వంటి వస్తే సీపీఆర్ విధానం ఏవిధంగా చేయాలో అవగాహన కల్పించారు. మండల రెవెన్యూ అధికారి సత్యాదేవి, మండల వెలుగు ఏపీఎం వేదకుమారి, వీఆర్వోలు, రెవెన్యూ, వెలుగు సిబ్బంది అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు

రౌతులపూడిలో వంటగదిని పరిశీలిస్తున్న వైద్యాధికారిణి, సిబ్బంది

వసతిగృహాల తనిఖీ

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడి, ములగపూడి గ్రామాల్లోని బాలుర వసతి గృహాలను శనివారం ములగపూడి పీహెచ్‌సీ వైద్యాధికారిణి సౌందర్య తనిఖీ చేశారు. వసతి గృహాల్లోని మరుగుదొడ్లు, వంటగది, పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వసతిగృహ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

దయానంద సరస్వతి ఆశ్రమ వార్షికోత్సవం

ప్రత్తిపాడు : ఏలేశ్వరంలోని శ్రీ స్వామి దయానంద సరస్వతి సేవాశ్రమం పదో వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. గుడివాడ ప్రణవాశ్రమం పీఠాధిపతి స్వామి స్థైర్యానంద సరస్వతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎయిమ్ ఫర్ సేవ పేరిట ఆశ్రమం ద్వారా జరగుతున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు. దాతల సహకారాన్ని అభినందించారు.

ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు

కిర్లంపూడి, న్యూస్‌టుడే : ప్రజల సామాజిక అవసరాలను తీర్చడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జిల్లా తెదేపా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు. గెద్దనాపల్లి గ్రామంలో రూ.1.80 కోట్లతో చేపట్టనున్న సిమెంటు రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులను శనివారం నవీన్ కుమార్ ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని గ్రామాల్లో ప్రస్తుతం రూ.6 కోట్లతో సామాజిక అవసరాలు తీర్చేందుకు పనులు చేపడుతున్నామన్నారు. ఎంపీపీ తోట రవి, మండల పార్టీ అధ్యక్షుడు వీరంరెడ్డి కాశిబాబు, సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ, రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి అనుకుల శ్రీకాంత్, గ్రామ నాయకులు, మండల ఇంజినీరింగ్ అధికారి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కాట్రావులపల్లిలో పలు అభివృద్ధి పనులను జిల్లా తెదేపా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ శంకుస్థాపన చేశారు. గ్రామ అధ్యక్షుడు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే నిధులు రూ.2కోట్లతో గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా జగనన్న కాలనీలో నిర్మించిన ఆలయానికి రూ.1.80 లక్షలతో గ్రిల్స్ ఏర్పాటు చేశారు. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న వెన్న లక్ష్మికి రూ.30వేలు ఆర్థిక సాయం, మూడో తరగతి చదువుతున్న బాలుడికి రూ.60వేలతో వినికిడి యంత్రాలు సమకూర్చారు.

రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

160 మందికి వైద్య సేవలు

తొండంగి: ఏవీనగరంలో శనివారం రవికిరణ్, పెరుమాళ్లపురం వైద్యులు చంద్రశేఖర్, వెంకటలక్ష్మి ఉచిత హోమియో శిబిరం నిర్వహించారు. 160 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. రోజూ వ్యాయామం, వాకింగ్ చేయాలని సూచించారు.

క్షణాల్లో సమాచారం

కోటనందూరు, న్యూస్‌టుడే: మై టీడీపీ యాప్ ద్వారా కార్యకర్తలకు క్షణాల్లో సమాచారం అందుతుందని తెదేపా నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వెలగా కృష్ణారావు అన్నారు. ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి శుక్రవారం రాత్రి కోటనందూరులో మై టీడీపీ యాప్ గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యకర్తలు తమ చరవాణిలో ఈ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. కడితి నూకరాజు, పల్లా కిషోర్, డి.గోపి, అంకంరెడ్డి వెంకటేష్ పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణలో వెలగా కృష్ణారావు, నాయకులు

మహిళకు న్యాయం చేయాలని నిరసన

పిఠాపురం: మహిళకు న్యాయం చేయాలని జనసేన నాయకురాళ్లు శనివారం పిఠాపురం సాయిబాబాగుడి సమీపంలోని ఓ ఇంటి ముందు ప్రత్తిపాడు మండలానికి చెందిన వరలక్ష్మికి మద్దతుగా నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం భర్త ఆత్మహత్య చేసుకోవడంతో ఈ మహిళను అత్తమామలు ఇంట్లోకి రానివ్వకుండా, పరిహారం ఇవ్వడం లేదన్నారు. మనవడికి కూడా ఆస్తిలో వాటా ఇవ్వకపోగా వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. ఎస్సై మణికుమార్ వచ్చి మాట్లాడడంతో నిరసన విరమించారు. రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ గంటా స్వరూపదేవి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా లక్ష్మి, కోలా దుర్గా, పిల్లా రమ్యజ్యోతి, శిరీష తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో జూనియర్ లైన్‌మెన్ మృతి

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులతో జూనియర్ లైన్‌మెన్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జగ్గంపేట మండలం మల్లిసాలలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంపచోడవరం మండలం సీతపల్లి ప్రాంతానికి చెందిన **బంటు శివ**(40) గత ఆరేళ్లుగా కాకినాడజిల్లా జగ్గంపేట మండలం మల్లిసాలలో జూనియర్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్నారు. గ్రామంలోనే నివాసం ఉంటుండగా శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు స్థానిక సీహెచ్‌సీకి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఘటనపై ఏఎస్సై మాణిక్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైలు ఢీకొని మరొకరు..

తుని పట్టణం, న్యూస్‌టుడే: జీఆర్పీ స్టేషన్ పరిధిలో తుని, గుల్లిపాడు మధ్య రైలు పట్టాలు దాటుతుండగా విశాఖ వైపునకు వెళ్లే సూపర్ ఫాస్ట్ రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి (35) మృతి చెందాడని ఎస్సై జి.శ్రీనివాసరావు తెలిపారు. మృతుడు ఎవరనేది తెలియరాలేదని, మృతదేహాన్ని తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో భద్రపరిచామన్నారు. వివరాలకు జీఆర్పీ స్టేషన్లో సంప్రదించాలన్నారు.

ఈశ్వరా.. పరమేశ్వరా..

శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ప్రత్తిపాడు, ఏలేశ్వరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రికి నియోజకవర్గంలోని ఏలేరు తీరు, శైవక్షేత్రాలు, కాలువలు, జలధారలకు రహదారి, రవాణాకు అనువుగానే ఉన్నా రద్దీ నియంత్రణ కీలకమైన అంశం. ఈమేరకు ఏర్పాట్లు జరిగాయి. ఏలేశ్వరంలోని అప్పనపాలెం వద్ద ఏలేరు నదిలో తీర్థస్నానాలకు వేలాది మంది వస్తారనే అంచనామేరకు కాలువను, రేవులను తీర్చిదిద్దారు. ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలోని 50 మంది పోలీసులు అప్పనపాలెం వచ్చే దారులు, తీర్థస్నానాలు చేసే చోట బందోబస్తు నిర్వహించనున్నారు. స్వచ్ఛంద సేవకుల సహకారంతో రద్దీని నియంత్రిస్తామని సీఐ సూర్య అప్పారావు చెబుతున్నారు.

అప్పనపాలెంలో రేవు పరిశీలిస్తున్న కౌన్సిలర్లు, ఎస్సై రామలింగేశ్వరరావు

గండేపల్లిలో విద్యుత్తు దీపాలతో ముస్తాబైన చంద్రశేఖరస్వామి ఆలయం

అష్టమహా శివలింగాలు

రాచపల్లి ఆంధ్రా అరుణాచలంలో అష్ట మహా శివలింగాలకు ఏర్పాటు చేస్తున్నారు. సుమారు పదివేల మంది భక్తులు వస్తారనే అంచనాతో ఆలయ వ్యవస్థాపకులు స్వామి రామానంద ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ బారికేడ్లు, ఇతర సౌకర్యాలు కల్పించారు. ఆలయానికి వెళ్లేలా మెట్లమార్గాన్ని ఆలయ కమిటీ అభివృద్ధి చేసింది.

ఏలేశ్వరం, కిర్లంపూడి, గండేపల్లి, రౌతులపూడి : ఏలేరులో స్నానమాచరించడానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా సమష్టిగా సేవలందించాలని ఎస్సై రామలింగేశ్వరరావుకోరారు. కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపాలకృష్ణ, ఎండగండి నాగబాబు, పెంద్ర శ్రీనులతో కలిసి అప్పనపాలెం వద్ద ఏలేరు కాలువ, రేవులను పరిశీలించారు. * కిర్లంపూడి మండలంలోని పలు శివాలయాల్లో అన్ని ఏర్పాట్లు చేశారు. గోనేడ, కృష్ణవరం, భూపాలపట్నం గ్రామాల్లోని శివాలయాలు ఎదురుగా ఉన్న ఏలేరు ప్రధాన కాలువలో పవిత్రస్నానాలకు ఏర్పాట్లు చేశారు. ● గండేపల్లి, నీలాద్రిరావు పేట, మురారి గ్రామాల్లోని ఉమా చంద్రశేఖరస్వామి ఆలయాలు, శివాలయాలు ప్రత్యేక విద్యుత్తు అలంకరణలతో ముస్తాబయ్యాయి.

ఏలేశ్వరంలో అప్పనపాలెం వద్ద తీర్థస్నానాలకు ఏర్పాట్లు

రాచపల్లి ఆంధ్రా అరుణాచలంలో రద్దీ నియంత్రణకు బారికేడ్లు..



ప్రజా ప్రయోజన ప్రకటన

BUDS ACT-2019 అంటే ఏమిటి?

BUDS ACT చాలా శక్తివంతమైనది. భారత ప్రభుత్వ "CERSAI - BUDS REGISTRY" ద్వారా అనుమతి పొందిన ఆర్థిక సంస్థలలో ఉన్న డిపాజిటర్ల ప్రయోజనాలను పరిరక్షిస్తుంది. నియంత్రణా అనుమతి లేకుండా పనిచేసే మోసపూరిత డిపాజిట్ పథకాల నుండి పెట్టుబడిదారులను రక్షించడం BUDS చట్టం లక్ష్యం. ఈ చట్టం అటువంటి పథకాల ప్రచారం, నిర్వహణ మరియు అభ్యర్థించడాన్ని ఖచ్చితంగా నిషేధిస్తుంది. మరియు ఉల్లంఘించిన వారిపై కఠినమైన జరిమానాలు విధిస్తుంది. BUDS REGISTRY నుంచి DEPOSIT TAKER ID అనుమతి పొందిన ఆర్థిక సంస్థలలో డిపాజిట్లు సురక్షితమైనవి.

ది అమరావతి మల్టీపర్పస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ తమ డిపాజిటర్లకు సెక్యూరిటీ ఇవ్వడంలో ఎప్పుడూ ముందంజలో ఉంటుంది.

భారత ప్రభుత్వ CERSAI (Central Registry of Securitisation Asset Reconstruction and Security Interest of India) BUDS Registry నుంచి తేది.18-నవంబర్-2025న

BUDS DEPOSIT TAKER ID: DT1759902287520

అనుమతి పొందినది.

సదరు అనుమతి వివరములు భారత ప్రభుత్వం వెబ్‌సైట్:
https://www.niyamitnivesh.in/deposite-taker-search-formనందు లభించును.

GSTIN:37AAGAT6958D1Z3 BUDS DEPOSIT TAKER ID: DT1759902287520 LEI : 9845004B4E547A91U343

Amaravathi MMA Co-Operative Society Limited (Quasi Bank)

Regn.No.AMC/DCO/EGDT/2017/12, Dated : 18-08-2017

Regd. Office : Shanta-Devi Nilayam, Velama Kothuru (Vill/PO), Tuni Mandal. Kakinada Dist, Andhara Pradesh Pin:533 401

Website : www.amaravathimmacs.com E-mail : customercareamaravathimmacs@gmail.com

Velama Kothuru Colony Cell: 9494866565 | Tuni Cell: 898 521 1234 | K.Perumallapuram Cell: 78427 05503 | Kotanandurу Cell: 9347341023 | Vizianagaram Cell: 7386122321 | Visakhapatnam Cell: 9966886363

హరోం హరా.. శుభంకరా!

కాడుమల్లేశ్వర ఆలయంలో భక్తుల సందడి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : శివరాత్రి జాగరణకు ఉద్యాననగరితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా శివాలయాలు సిద్ధమయ్యాయి. బెంగళూరు మల్లేశ్వరం, మారతహళ్లి, కోరమంగల, మంజునాథనగర, గవిపురం తదితర ప్రాంతాల్లోని శివాలయాల్లో భక్తుల దర్శనాలు, రాత్రి జాగరణకు, పూజలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళూరు సమీపంలోని కద్రి మంజునాథుని ఆలయం, చామరాజనగర జిల్లా మలెమహదేశ్వర ఆలయం, దక్షిణ కన్నడ జిల్లా ధర్మస్థల ఆలయాలకు భక్తులు పాదయాత్రగా చేరుకున్నారు. చిక్కబళ్లాపుర సమీపంలోని ఈషా ఫౌండేషన్‌లోనూ నేటి (ఆది) రాత్రంతా జాగరణ చేసేందుకు భక్తులు ముందస్తుగా సీట్లు బుక్ చేసుకున్నారు. పాదయాత్రగా వస్తున్న భక్తులకు దర్శనాల కోసం మొదటి ప్రాధాన్యమిస్తున్నారు. కొందరు భక్తులు శివాలయాలకు వేసే పాదయాత్ర చేస్తుండగా, కొన్ని ట్రావెల్స్ భక్తుల కోసం ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకువచ్చాయి.

మలె మహదేశ్వర కొండపై కిక్కిరిసిన శివ భక్తులు

లబ్ధిదారునికి కారు నమూనా తాళం అందిస్తున్న ముఖ్యమంత్రి

ప్రగతిరథం.. శరవేగం

హావేరి సభలో సిద్ధు

ప్రారంభించిన పథకాలు, పనుల శిలాఫలకాలు

హావేరి, న్యూస్‌టుడే : రెవెన్యూ శాఖ విప్లవాత్మక ప్రగతిని సాధిస్తోందని ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రశంసలు గుప్పించారు. రెవెన్యూ మంత్రి కృష్ణభైరేగౌడ నేతృత్వంలో ఇప్పటి వరకు 2.20 లక్షల కుటుంబాలకు భూమి హక్కు పత్రాలు పంపిణీ చేశామని వెల్లడించారు. కర్ణాటక స్థూల జాతీయోత్పత్తి దేశంలోనే అగ్రస్థానంలో ఉండేందుకు ప్రజలకు మద్దతుగా ఉన్న ప్రభుత్వమే కారణమని విశ్లేషించారు. సేవలు, సేవల పన్నుల సేకరణలోనూ రాష్ట్రం రికార్డు వేగంతో ముందుకు కొనసాగుతోందని చెప్పారు. భాజపా నాయకులు బసవరాజ బొమ్మై, ప్రహ్లాద్ జోషి, జగదీశ్ శెట్టర్ తదితరులు కర్ణాటకకు జరుగుతున్న అన్యాయంపై పార్లమెంట్‌లో ప్రశ్నించడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తయిన నేపథ్యంలో హావేరిలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకు హక్కు పత్రాలు వితరణ చేసి మాట్లాడారు. కేంద్రం కర్ణాటకకు అన్యాయం చేస్తున్నా, అన్నింటినీ తట్టుకుంటూనే ఆయా పథకాలను జారీ చేస్తున్నామని చెప్పారు. తమది ఇచ్చిన హామీలకు కట్టుబడి, జారీ చేసే ప్రభుత్వమని పేర్కొన్నారు. గ్యారంటీ పథకాలకు ఇప్పటి వరకు రూ.1.18 లక్షల కోట్లు నేరుగా ప్రజలకు చేర్చామని చెప్పారు. భాజపా నాయకులు ప్రజలను తప్పుదారిలో నడిపిస్తున్నారని ఆరోపించారు. కుల, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా అసమానతలను తొలగించేందుకు గ్యారంటీలు జారీ చేస్తున్నామని చెప్పారు. జీఎస్టీ వాటాలోనూ కేంద్రం తీరుతో రూ.12-15 వేల కోట్లు నష్టం వాటిల్లుతుందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సమీక్షించి, జిల్లా నుంచి వచ్చిన డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జనసేవలో వెయ్యి రోజుల సార్థకతలో భాగంగా భూ గ్యారంటీ సమర్పణ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రులు కృష్ణభైరేగౌడ, శివానంద పాటిల్, హెచ్‌కే పాటిల్, సతీశ్ జార్ఖిహొళి, పరమేశ్వర్, కేహెచ్ మునియప్ప, గ్యారంటీ అనుష్ఠాన సమితి అధ్యక్షుడు హెచ్‌ఎం రేవణ్ణ, ఎమ్మెల్సీ సలీం అహ్మద్‌తో పాటు 20కు పైగా ఎమ్మెల్యేలు, నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

శివుడికి మిగిలింది హాలాహలం

- ఎంతకీ దక్కని పదవి
- బడ్జెట్.. ఎన్నికలే అడ్డు?

ఈనాడు, బెంగళూరు : రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై అధిష్ఠాన నిర్ణయం కోసం కేవలం ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాత్రమే కాకుండా ఎదురుచూసే ఎమ్మెల్యేల సంఖ్య పెరుగుతోంది. మరోవైపు సిద్ధరామయయ్య మద్దతుదారులు కూడా వీలైనంత త్వరగా ఈ వ్యవహారంపై ఓ నిర్ణయం తీసుకోవాలని పట్టుబడుతున్నారు. అధిష్ఠానం కూడా నాయకత్వ మార్పుపై నోరు మెదిపేవారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోలేకపోతోంది. ఈ గందరగోళాన్ని నివారించాల్సిన అధిష్ఠానం మౌనంగా ఉండటంపై సీనియర్లు కూడా ప్రశ్నిస్తున్నారు. ఈ పరిణామాలతో అధిష్ఠానమే రక్షణాత్మక ధోరణిని అవలంబిస్తున్నట్లు తెలుస్తోంది.





ఎవరికి వారే: బెంగళూరు ప్యాలెస్ మైదానంలో మాజీ మంత్రి భీమణ్ణ ఖంద్రే సంస్మరణ వేదికపై మాజీ ముఖ్యమంత్రి యడియూరప్పతో ముచ్చటిస్తున్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్. మరోవైపు ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో సీఎం సిద్ధు మాటామంతీ..

ఆరు నెలలు ఆగాలి..

డీకే శివకుమార్ మద్దతుదారులు శివరాత్రి నాడు శుభవార్త వింటామని ఎదురుచూస్తున్నారు. శివకుమార్ సైతం శనివారం పలు దేవాలయాల సందర్శన సందర్భంగా రానున్న రోజులన్నీ శుభ గడియలని ప్రకటించారు. ఇటీవల దిల్లీకి వెళ్లి వచ్చిన తర్వాత ఆయన ప్రవర్తన కాస్త ఆసక్తికరంగా మారింది. ఆయన ఏఐసీసీ అగ్రనేతలతో ప్రత్యేకంగా సమావేశమవటం బహిరంగ సత్యమే. ఈ సందర్భంగా వారేమి భరోసా ఇచ్చారో ఇప్పటికీ అంతు చిక్కని వ్యవహారమే. మరో ఆరు నెలల వరకు రాష్ట్ర రాజకీయాల్లో ఊహించని పరిణామాలకు తావులేదని స్పష్టంగా తెలుస్తోంది. ఇందుకు కారణం మార్చి నుంచి మే వరకు అసోం, కేరళ, తమిళనాడు ఎన్నికలుండగా ఈ రాష్ట్రాల్లో పట్టు సాధించేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. కేరళలో ఎల్‌డీఏ గత పదేళ్లుగా అధికారంలో ఉండగా అక్కడి కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే అవకాశాలు కూడా లేకపోలేదు. ఆ అవకాశం ఈసారి కాంగ్రెస్‌కు దక్కినా ఆశ్చర్యం లేదు. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు స్థానిక నాయకులు కేసీ వేణుగోపాల్ కేరళలో అధికార పగ్గాలు అందుకునేందుకు తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తున్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకు ఓబీసీ సముదాయమే. అక్కడ నిర్ణయాత్మక ఓటర్లు కూడా వీరే. ఈ నేపథ్యంలో కర్ణాటకలో ఓబీసీ(అహింద) నేతగా గుర్తింపు పొందిన సిద్ధరామయ్యను తొలిగిస్తే నేరుగా ఆ ప్రభావం కేరళ ఎన్నికలపై నేరుగా పడే ప్రభావం ఉంది.

నిబద్ధతకు దెబ్బ

రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర నుంచి కర్ణాటకలో కులగణన, ఎస్సీ వర్గీకరణ, ఓబీసీలకు రిజర్వేషన్లపై జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారు. ఓ వైపు ఓబీసీలు, ఎస్సీ, ఎస్టీల గురించి మాట్లాడుతూ అదే సముదాయానికి చెందిన సిద్ధరామయ్యను తొలిగిస్తే రానున్న అసోం, తమిళనాడు ఎన్నికల్లో ప్రత్యర్థుల నుంచి విమర్శలు ఎదుర్కోక తప్పదు. ఈ కారణాలతో రాహుల్‌గాంధీ కనీసం ఎన్నికల ముగిసే వరకైనా రాష్ట్ర రాజకీయాలపై జోక్యం చేసుకోకూడదని తీర్మానించినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. పైగా కేరళలో కాంగ్రెస్ గెలిస్తే ముఖ్యమంత్రి అవకాశం అందిపుచ్చుకునే కేసీ వేణుగోపాల్ కూడా ఈ ఎన్నికలయ్యేంత వరకు కర్ణాటకలో నాయకత్వ మార్పు శ్రేయస్కరం కాదని రాహుల్‌కు చెప్పినట్లు తెలుస్తోంది. ఈ మూడు రాష్ట్రాల ఎన్నికలకు కర్ణాటక నుంచే నిధులు సమకూర్చాల్సి ఉండటంతో ఈ సమయంలో రాజకీయ కుదుపులకు అధిష్ఠానం సిద్ధంగా లేదని సమాచారం.

అంటీ ముట్టనట్లే..

అధిష్ఠానం నుంచి వచ్చిన ఆదేశాలు, సందేశాల నేపథ్యంలో డీకే శివకుమార్ అసహనంగా ఉన్నట్లు మరింత స్పష్టమవుతోంది. దిల్లీకి వెళ్లి వచ్చిన తర్వాత ఆయన ధోరణిలో మార్పు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. మూడు రోజులుగా పలు కార్యక్రమాల్లో ముఖ్యమంత్రితో వేదికలు పంచుకున్నా ఆయనతో అంటీ ముట్టనట్లే ఉండటం, మరీ ముఖ్యంగా శనివారం హావేరిలో నిర్వహించిన ఆరో గ్యారంటీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించేందుకు సిద్ధమవుతుండగానే డీకే ఆ వేదిక నుంచి తరలి వెళ్లిపోవటంపై పార్టీ నేతలు గుసుగుసలాడుతున్నారు.

సర్కారు ఉత్తుత్తి ప్రచారం

తూర్పారబట్టిన కుమార

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : గ్యారంటీ పథకాలతో సమన్యాయం కల్పిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటున్న ప్రకటనలకు రానున్న ఎన్నికల్లో ప్రజలే బదులిస్తారని కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి పేర్కొన్నారు. పార్టీ కార్యాలయం జేపీ భవన్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న ప్రభుత్వం 'పౌతీ ఖాతా' వితరణ చేసి, హక్కు పత్రాలను అందిస్తున్నామని ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదమన్నారు. రెండున్నరేళ్లలో 2.20 లక్షల మందికి హక్కు పత్రాలు ఇచ్చామని ప్రభుత్వం అబద్ధపు ప్రచారాన్ని చేసుకుంటోందని దుయ్యబట్టారు. భూగ్యారంటీ ప్రభుత్వం చేస్తున్న ఆరో గ్యారంటీనా అని ప్రశ్నించారు. చిక్కబళ్లాపుర, కోలారు జిల్లాల్లో రెవెన్యూ శాఖ అధికారులు చేస్తున్న తప్పులతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. ప్రజలందరూ రుణపాశంలో చిక్కుకోగా, మంత్రివర్గంలోని 33 మంది మాత్రం శ్రీమంతులు అవుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విదేశీ పర్యటనకు వెళ్లినా, రిసార్టులకు వెళ్లినా తమకు అభ్యంతరం లేదని, ముందుగా ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో తాను మళ్లీ ముఖ్యమంత్రిని అవుతానా లేదా అనేది ఇప్పుడే చెప్పలేనని అన్నారు. కుమారస్వామి ముఖ్యమంత్రి కావాలంటే దళ్ కనీసం 130 స్థానాలు గెలవాలని మిత్రపక్ష నాయకుడు చలువాది నారాయణ స్వామి చేసిన వ్యాఖ్యలు తనకు గుర్తున్నాయని చెప్పారు. అవినీతి పాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని గద్దె దించడమే తమ పార్టీ మొదటి లక్ష్యమని పేర్కొన్నారు.

India's No.1
BEST FILTER COFFEE PARTNER
TRUSTED SINCE 1987
IS:612
JYOTHI
SUPER DELUX
CHICORY
Call : 98660 12915

బ్యాంకులో 'ఇంటి దొంగ'

భారీగా నగలు మాయం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కంచె చేను మేసినట్లుగా.. స్థానిక గిరినగరలోని ఇండియన్‌బ్యాంకు శాఖా కార్యాలయంలో వినియోగదారులు కుదువ పెట్టిన రూ.4 కోట్ల విలువ చేసే 2787 గ్రాముల బంగారు నగలను ఆ బ్యాంకు సహాయ మేనేజర్ మాయం చేశాడు! మాయం చేసిన నగలను విక్రయించి 'బెట్టింగ్ గేమ్' ఆడినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. సహాయ మేనేజరు కిరణ్‌కుమార్ తన వద్ద ఉన్న లాకర్ తాళాలను ఉపయోగించి నగలను ఎత్తుకెళ్లినట్లు తేలిందని అధికారులు వివరించారు. జనవరి 2న ఓ వినియోగదారుడు తాను కుదువ పెట్టిన నగలు తీసుకునేందుకు వచ్చారు. ఆ సమయంలో లాకర్‌లో ఉండాల్సిన నగలు కనపడలేదు. అధికారులు భద్రపరచిన 21 నగల సంచుల్లో మూడు అదృశ్యమైపోవడం నాడు కలకలం రేపింది. రంగంలోకి దిగిన ఉన్నతాధికారులు అంతర్గత విచారణ చేపట్టారు. ఆ సందర్భంగానే కిరణ్ కుమార్ పాత్ర తేలింది. ప్రాథమిక విచారణలో ఆయన నేరం అంగీకరించినట్లు అధికారులు వెల్లడించారు. నగలన్నీ వివిధ దుకాణాల్లో కుదువ పెట్టి, వచ్చిన నగదుతో బెట్టింగ్ ఆటలు ఆడినట్లు చెప్పాడని గిరినగర ఠాణా పోలీసులు తెలిపారు. ఆయనను అరెస్టు చేసి, ఇంకా కరిగించని 700 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు.

నగల విక్రయాల పేరిట..

● యశ్వంతపుర పోలీసు ఠాణా పరిధిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో రోల్డ్‌గోల్డ్ నగల అమ్మకం పేరుతో ఇద్దరు మహిళలు ఇంట్లోకి ప్రవేశించి రూ.40 వేల నగదు, బంగారు నగలు ఎత్తుకెళ్లిన ఘటన శుక్రవారం కలకలం రేపింది. ఇంట్లోని మహిళను అయోమయానికి గురిచేసి సొమ్ము ఎత్తుకెళ్లినట్లు తేలింది. ఇలాంటి వారి వ్యవహారాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

బాలుడి విషాదాంతం

బీదర్, న్యూస్‌టుడే : ఇంటి ముందు ఆడుకుంటున్న సమయంలో అదుపుతప్పి మురుగు కాలువలో పడిన ఐదేళ్ల అవినాశ్ అనే బాలుడు మరణించాడు. బీదర్ తాలూకా మల్లికార్జునపుర గ్రామంలో శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. పిల్లవాడు కనిపించడం లేదని కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టగా, కాలువలో అతని మృతదేహం లభించింది.

ఆసుపత్రిలో చేరిన ఎమ్మెల్యే

హావేరి, న్యూస్‌టుడే : బ్యాడగి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే బసవరాజ శివణ్ణకు చిన్నస్థాయిలో గుండెపోటు రావడంతో చికిత్స కోసం హుబ్బళ్లిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో శుక్రవారం చేర్పించారు. ఆయనకు వైద్యులు చికిత్స కొనసాగించగా, పూర్తిగా కోలుకున్నారని వైద్యులు శనివారం తెలిపారు.

రాయల వారింట జేగంట!

పట్టరా.. ఓపట్టు.. ఉడుం పట్టు.. ఉత్కంఠ రేపిన కుస్తీ పోటీలు

హొసపేటె, న్యూస్‌టుడే : భువనవిజయ వైభవాన్ని కళ్లచూసిన విజయనగర సామ్రాజ్య లక్ష్మి మరోసారి మురిసిపోయింది! హంపీ ఉత్సవాల నేపథ్యంలో శుక్రవారం రాత్రి మోగిన ఢంకానాదం.. శనివారం మరింత కర్ణామృతంగా మారింది. వివిధ వేదికలపై కళా బృందాల అద్భుత ప్రతిభాపాటవాలు పర్యాటకులను మరో లోకంలోకి తీసుకెళ్లాయి. అలనాటి విజయ నగారాలు జేగంటలై మార్మోగాయి. ఇటు గాలిపటాల రెపరెపలు.. అటు కుస్తీ పోటీల ఉత్కంఠ పోరాటాలు.. మరో వైపు కళాబృందాల సందడి.. చూసిన వారికి చూసినంత సంబరంగా హంపీ వాటిక కనువిందు చేసింది!

● ఈ వేడుకల్లో మొదటి రోజుకన్నా రెట్టింపు సంఖ్యలో జనం రావడం ప్రత్యేకం. వేదికల వద్ద జనాన్ని నియంత్రించేందుకు పోలీసులు నానా తంటాలు పడాల్సివచ్చింది. అదనంగా ఆసనాలను తెప్పించి వేసినప్పటికీ చాలా మందికి అవకాశం దక్కక చివరివరకూ సాంస్కృతిక కార్యక్రమాలను నిల్చునే తిలకించారు. మూడు రోజుల ఉత్సవాల్లో విద్యుద్దీపాల అలంకరణకు పెద్దపీట వేశారు. హంపీలోని ప్రతీవీధినీ దీపాలతోనే అలంకరించారు. ఐదు వేదికలపై జానపద, పురాణ, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆద్యంతం రంజింపజేశాయి. వస్తుప్రదర్శన తిలకించేందుకు జనం పోటీ పడ్డారు. మంత్రి జమీర్ ఖాన్ నేతృత్వంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు ఉత్సవాల విజయవంతానికి చెమటోడ్చుతున్నారని ఎమ్మెల్యే గవియప్ప పేర్కొన్నారు.

ప్రధాన వేదికపై ఫ్యూజన్ నృత్యం

పుస్తకాల సంచి భారంగా మారి..

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : తుమకూరు జిల్లా గూళూరు ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న బాలిక (7) రెండు చేతి వేళ్లు తెగి పోయాయి. పుస్తకాల సంచి భారాన్ని మోయలేక వేళ్లు విరిగాయి. చికిత్స కోసం బాలికను ఆసుపత్రికి తీసుకువెళ్లగా, వేళ్లను తిరిగి యథాస్థానంలో ఉంచి శస్త్రచికిత్స చేసేందుకు వైద్యులు సిద్ధమయ్యారు. వేళ్లు ఎక్కడ అని అడిగితే.. తాము తేలేదని తల్లిదండ్రులు చెప్పారు. పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులను అడిగితే, వాటిని చెత్త బుట్టలో వేశామని చెప్పడంతో వారు కంగుతిన్నారు. ఈ విషయంలో మానవత్వాన్ని మరచిన ప్రధానోపాధ్యాయుడు, ఇద్దరు ఉపాధ్యాయులు, తాలూకా శిక్షణాధికారిపై బాలిక తండ్రి స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేశారు.

బెంగళూరు నివాసి అమెరికాలో అదృశ్యం

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : అమెరికా దేశ నగరం శాన్‌ఫ్రాన్సిస్కో సమీపంలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో స్నాతకోత్తర విద్య (పీజీ) చదువుతున్న బెంగళూరు నాగరబావికి చెందిన సాకేత్ శ్రీనివాసయ్య (22) అనే విద్యార్థి సోమవారం (ఈనెల 9) నుంచి కనిపించకుండా పోయాడు. ఐఐటీలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన సాకేత్ ప్రతిభావంతుడు. అతను ఫోనుకు స్పందించకపోవడంతో కుటుంబ సభ్యులు అతని రూమ్‌మేట్‌కు ఫోన్ చేశారు. సాకేత్ స్నేహితుని ఫిర్యాదుతో బర్కిలీ పోలీసులు అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సాకేత్ చివరిసారిగా క్యాంపస్‌కు కిలోమీటరు దూరంలో ఉన్న లేక్ అంజా సమీపంలో కనిపించినట్లు తెలుస్తోంది. అక్కడ అతడి పాస్‌పోర్టు, ల్యాప్‌టాప్ ఉన్న బ్యాగ్‌ను అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. సాకేత్ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్నామని, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చింది. అమెరికా అధికారులతోనూ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని కర్ణాటక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్ తెలిపారు. సాకేత్ తండ్రి శ్రీనివాసయ్య, సోదరుడు సుధాంశుతోనూ సంబంధిత అధికారులు మాట్లాడుతున్నారని ఆమె పేర్కొన్నారు.

సాకేత్

సర్కారు కుంభకోణాలమయం

భాజపా విమర్శనాస్త్రాలు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజుల్లో అంతే సంఖ్యలో కుంభకోణాలకు పాల్పడినట్లు భాజపా అధ్యక్షుడు బీవై విజయేంద్ర దుయ్యబట్టారు. పథకాల కోసం ప్రజలు ఒళ్లంతా కళ్లు చేసుకుని వేచి ఉండేలా ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు. మహాత్ముని పై భాజపాకు మొదటి నుంచి గౌరవం ఉందని, అసలు విషయాన్ని విస్మరించి, కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారని నిప్పులు చెరిగారు. ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన, వెయ్యి కుంభకోణాల పేరిట ప్రత్యేకంగా రూపొందించిన గోడపత్రికలను మాజీ ఉప ముఖ్యమంత్రులు అశ్వత్థ నారాయణ, గోవింద కారజోళతో కలిసి పార్టీ ప్రధాన కార్యాలయం 'జగన్నాథ భవన్'లో విడుదల చేసి మాట్లాడారు. 'పిల్లి కళ్లుమూసుకుని పాలు తాగుతూ తనను ఎవరూ చూడడం లేదు' అనుకున్నట్లు కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో రూ.170 కోట్లతో చేయించిన కులగణతిని పక్కన పడేసి, మళ్లీ రూ.450 కోట్లతో చేయించిన నివేదికను కూడా పరిగణనలోకి తీసుకోలేదన్నారు. ప్రజల చెవిలో పువ్వులు పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శలు గుప్పించారు. అవినీతిలో దేశానికి తామే ఆదర్శం అన్నట్లు నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని దివాలా అంచున నిలిపిన ఘనత సిద్ధరామయ్యకే దక్కుతుందన్నారు. పాత పింఛను విధానాన్ని జారీ చేయకపోవడం, నీటిపారుదల శాఖకు నిధులు కేటాయిస్తామని ప్రకటనలకే పరిమితం కావడం, పాలనను బెంగళూరు, మైసూరుకు మాత్రమే పరిమితం చేయడం ఈ ప్రభుత్వ సాధనలని ఎద్దేవా చేశారు. గృహలక్ష్మిలకు ఇవ్వవలసిన నగదు 'బెళగావి లక్ష్మి'కి వెళుతోందని ఆరోపించారు. నిధులకు సంబంధించి వివరాలు అడిగితే, తమపైనే ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కేంద్రం విడుదల చేసిన రూ.1323.96 కోట్ల నిధులను ఆయా పథకాలకు వినియోగించకుండా, తమ పథకాలు, ఇతర శాఖల అవసరాలకు ప్రభుత్వం వెచ్చించిదన్నారు. నగదు వినియోగానికి సంబంధించి నకిలీ పత్రాలను కేంద్రానికి పంపించిందని ఆరోపించారు.

గోడపత్రికలను ప్రదర్శిస్తున్న అశ్వత్థ నారాయణ, విజయేంద్ర, గోవింద కారజోళ

భాజపా సామాజిక మాధ్యమం ఖాతాలో కనిపించిన వ్యంగ్యాస్త్రం

గాడిదలకు ప్రేమపెళ్లి!

తాను వివాహం చేయించిన గాడిదలతో వాటాళ్ నాగరాజ్

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకున్న కన్నడ పోరాట నాయకుడు వాటాళ్ నాగరాజ్ శనివారం ఇక్కడ రెండు గాడిదలకు వివాహం చేయించారు. ఆయన రెండున్నర దశాబ్దాలుగా ప్రేమికుల దినోత్సవం రోజు గాడిదలకు పెళ్లి చేయించడం పనిగా పెట్టుకున్నారు. పాత మైసూరు బ్యాంకు కూడలి నుంచి బెంగళూరులోని సంగొళ్లి రాయణ్ణ రైల్వే స్టేషన్ వరకు గాడిదలను ఊరేగింపుగా తీసుకువచ్చారు. వివాహం అయిన వెంటనే మగ గాడిద అక్కడి నుంచి పరుగుపెట్టుకుంటూ పరారైంది. స్థానికుల సహాయంతో వాటాళ్ పార్టీ కార్యకర్తలు మళ్లీ దాన్ని పట్టుకు వచ్చి ఆడ గాడిద పక్కన నిలిపారు. ప్రేమ అనేది మనుషులకు మాత్రమే పరిమితం కాదని, పశు, పక్ష్యాదులూ ప్రేమించుకుంటాయని వాటాళ్ పేర్కొన్నారు. ప్రేమించి వివాహం చేసుకునే వారికి ప్రభుత్వం రూ.3 లక్షల నగదు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వర్తికా కటియార్‌కు సీఏటీలో చుక్కెదురు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : బళ్లారి వలయం డీఐజీగా ఉన్న తనను డీసీఆర్ఈ విభాగానికి ప్రభుత్వం బదిలీ చేయడాన్ని ప్రశ్నిస్తూ ఐపీఎస్ అధికారిణి వర్తికా కటియార్ వేసుకున్న అర్జీని కేంద్ర పాలనాత్మక న్యాయమండలి (సీఏటీ) తోసిపుచ్చింది. గత జనవరి ఒకటో తేదీన బళ్లారిలో మహర్షి వాల్మీకి బ్యానర్ కట్టే విషయంలో ఎమ్మెల్యేలు నారా భరత్ రెడ్డి, గాలి జనార్దనరెడ్డి వర్గాల కార్యకర్తలకు జరిగిన గొడవల్లో తుపాకీ తూటా తలిగి ఒక కాంగ్రెస్ కార్యకర్త మరణించారు. ఎస్పీ పవన్ నెజ్జూరును సస్పెండ్ చేసిన ప్రభుత్వం, ఏడో తేదీన వర్తికా కటియార్‌ను బదిలీ చేసింది. ప్రభుత్వ నిర్ణయాన్ని సీఏటీ సమర్థించింది.

బసవరాజ్‌కు గుండె పరీక్ష

జయనగర, యశ్వంతపుర, న్యూస్‌టుడే : రౌడీషీటరు శివకుమార్ హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేఆర్‌పుర శాసనసభ్యుడు భైరతి బసవరాజ్‌కు బెంగళూరులోని ప్రభుత్వ జయదేవ ఆసుపత్రిలో శనివారం యాంజియోగ్రామ్‌ను నిర్వహించారు. చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానం సూచనలతో ఆయనకు జయదేవలో వైద్య పరీక్షలు, ఈసీజీ నిర్వహించిన సమయంలో హృద్రోగ సమస్య ఉన్నట్లు గుర్తించారు. యాంజియోగ్రామ్ అనంతరం ఆరోగ్యం మెరుగైందని వైద్యులు తెలిపారు. బసవరాజ్‌కు కేటాయించిన గది వద్ద సీఐడీ ఇన్‌స్పెక్టర్‌తో పాటు తిలక్‌నగర ఠాణా పోలీసులను భద్రతకు నియమించారు. ఎమ్మెల్యేకు హృద్రోగ సమస్యలు ఉంటే తక్షణమే వైద్య పరీక్షలు చేయించాలని పోలీసులకు చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానంలో న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే ఆదేశాలతో రెండోసారి వైద్య పరీక్షలు చేయించారు. బసవరాజ్ పూర్తిగా కోలుకున్న అనంతరం న్యాయస్థానం ముందు హాజరు పరచాలని న్యాయమూర్తి సూచించారు.

అరుదైన ఎండ్రకాయ

ఎండ్రకాయ.. అంతర్ చిత్రంలో అటవీశాఖ అధికారులు

కార్వార, న్యూస్‌టుడే : కార్వార సమీపంలోని దేవళమక్కిలో అరుదైన 'ఘాటియానా ద్రుతి ఆర్మ్స్' అనే అరుదైన ఎండ్రకాయ కనిపించింది. అటవీశాఖ గస్తీ విభాగంలో పని చేస్తున్న గోపాల నాయక, సునీల్ నాయక్‌లకు ఈ మంచి నీటి ఎండ్రకాయ కనిపించింది. దాన్ని స్థానిక కళాశాలలోని జంతుశాస్త్ర ప్రయోగశాలలో అప్పగించారు. పశ్చిమ కనుమలు అరుదైన జీవజాలానికి పుట్టినిల్లు. యల్లాపుర ప్రాంతంలో 2023లో ఆరాధ్య ఫ్లాసిడా అనే మంచినీటి జాతి ఎండ్రకాయ లభించింది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

మద్యం మత్తులో స్నేహితులే కడతేర్చారు

శివమొగ్గ, న్యూస్‌టుడే: చిన్న విషయంలో జరిగిన గొడవలో శివమొగ్గ హోసమనె నివాసి శ్రీనివాస (36) హత్యకు గురయ్యాడు. తన ఇద్దరు స్నేహితులతో కలిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో శుక్రవారం రాత్రి మద్యం తాగాడు. ఆ సమయంలో జరిగిన గొడవలో అతని స్నేహితులు ఇద్దరూ కలిసి చొక్కా, ప్యాంటు విప్పదీసి, దాడి చేశారు. తలపై బండ రాయి వేసి పరారయ్యారు. శ్రీనివాస మృతదేహాన్ని శనివారం ఉదయం గుర్తించారు. ఎస్పీ నిఖిల్, తుంగానగర ఠాణా పోలీసులు సంఘటన స్థలిని పరిశీలించారు. పరారీలో ఉన్న హంతకుల కోసం గాలింపు తీవ్రం చేశారు.

వెంటాడే వేడిగాలులు

కార్వార, న్యూస్‌టుడే: ఉత్తర కన్నడ జిల్లాలోని పలు తాలూకాల్లో ఆదివారం నుంచి కొద్ది రోజులు వేడి గాలుల తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు తేమ ప్రమాణం ఎక్కువగా ఉంటుందని ప్రకటించారు. వాతారణ శాఖ అధికారులు ఎల్లో అలర్ట్‌ను ప్రకటించారు. ఉష్ణోగ్రత పెరిగే కొద్దీ దాహం అవుతుందని, నీటిని దగ్గర ఉంచుకుని తాగడం, బయటకు వెళ్లినప్పుడు గొడుగులు, టోపీలు వినియోగించాలని స్థానికులకు సూచించారు. ఈ నెలాఖరు నుంచి అన్ని జిల్లాలలో వేసవి తీవ్రత ప్రారంభం అవుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

EENADU Classifieds

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 9848531544. bit.ly/4rMldEv

AGRICULTURE LANDS

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్ని గారు- 97043 22999, 7337228262.

JOBS

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ: 18K to 20K. ✆ 96404 00073, 98485 71888.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను /పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌థామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధ మైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును



హంపీ ఉత్సవ ప్రధాన వేదికపై చిందేసిన శివరాజ్‌కుమార్

రంజింపజేసిన జోగతి నృత్యం

భళిరా.. విజయనగర వీరా!

ఉర్రూతలూగించిన గ్రామీణ క్రీడలు

హొసపేటె, న్యూస్‌టుడే : చారిత్రక విజయనగర రాజుల రాజసాన్ని చాటే హంపీ ఉత్సవాలు పర్యాటకులను కట్టపడేస్తున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన గ్రామీణ క్రీడలు ఆర్భాటంగా కొనసాగాయి. కుస్తీ, రాతి గుండు ఎత్తే పోటీలు, బండికి చక్రాలు జోడించే సాహసాల్లో యువకులు సత్తా చాటేందుకు శ్రమించారు. హొస మలపనగుడి పాఠశాల మైదానంలో నిర్వహించిన గ్రామీణ క్రీడలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో స్థానికులు తరలిచ్చారు. సుమారు వంద మంది పురుషులు, 50 మంది మహిళా పహిల్వాన్లు కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు. ప్రత్యర్థిని మట్టి కరిపించేందుకు తీవ్రంగా తలపడ్డారు. మహిళా కుస్తీ పోటీలు ఎంతో ఉత్సాహంగా కొనసాగాయి. ఎమ్మెల్యే గవియప్ప, జిల్లా పాలనాధికారి కవితా మన్నికెరి ఈ పోటీలను ప్రారంభించారు. గుండెత్తే పోటీల్లో శేఖప్ప అనే వ్యక్తి 175 కిలోల గుండెత్తి శభాష్ అనిపించుకున్నారు.

ఎడ్లబండి చక్రాలు తీసి, మళ్లీ జోడిస్తున్న రైతు బడిగి శ్రీనివాస్

ఎడ్లబండి చక్రాలు తొలగించి, జోడించే పోటీల్లో రైతు బడిగి శ్రీనివాస్ మొదటి స్థానంలో నిలిచారు.

ధ్వని, వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రముఖులు

ప్రత్యర్థిని గాల్లోకి ఎత్తి చిత్తు చేసిన యోధుడు

సుమారు 175 కిలోల గుండు ఎత్తి శభాష్ అనిపించుకున్న శేఖప్ప

వినీలాకాశంలో ఎగురుతున్న గాలిపటాలను తిలకిస్తున్న జనం

గగన వీధిలో పతంగుల రెపరెపలు

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర కీర్తిని చాటే హంపీ ఉత్సవాలు రెండో రోజు శనివారం కూడా వైభవంగా జరిగాయి. రైతులు, కార్మికులకు కూడా ప్రాధాన్యమిచ్చేలా గ్రామీణ క్రీడలకు పెద్ద పీట వేశారు. కుస్తీ, గుండెత్తే పోటీలు, చక్రాలు జోడించే పోటీలు ఆద్యంత ఉత్కంఠభరితంగా సాగాయి. రైతులు, కార్మికులు, సామాన్యులు కూడా గ్రామీణ క్రీడలను తిలకించటానికి పెద్ద సంఖ్యలో తరలిరావడం ప్రత్యేకం. సాయంత్రం వరకు కుస్తీ పోటీలు జరిగాయి. చాలా ఏళ్ల తర్వాత మరోసారి ఉత్సవాల్లో గాలిపటాలు ఎగురవేసే కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంతో పాటు, పొరుగునున్న కేరళ నుంచి కూడా గాలిపటాలను ఎగురవేసే నిపుణులు తరలివచ్చారు. చిరుత, గుర్రం, అక్టోపస్, జై హనుమాన్, జైభీమ్, గాలిపటాలు ఆకట్టుకొన్నాయి. వస్తుప్రదర్శన తిలకించటానికి పెద్ద సంఖ్యలో జనం రావడంతో ఆ ప్రాంతాల్లో సందడి నెలకొంది. ప్రదర్శనతో పాటు వ్యాపారం కూడా జోరుగా సాగడంతో స్టాళ్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఐదు వేదికల్లో కూడా సాంస్కృతిక కార్యక్రమాలు రంజింపజేశాయి.

గుర్రం ఎగరావచ్చు.. ఈ గాలిపటంలా!

పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

హొస దరోజిలో నేత్ర చికిత్సా శిబిరం

కంప్లి, న్యూస్‌టుడే: హొస దరోజి గ్రామంలో శ్రీక్షేత్ర ధర్మస్థల గ్రామాభివృద్ధి యోజన శనివారం ఉచిత నేత్ర చికిత్సా శిబిరం నిర్వహించింది. యోజన తాలూకా నిర్దేశకుడు రాఘవేంద్ర మాట్లాడుతూ పెద్దలు సర్వేంద్రియాణాం నయనం ప్రధానం అన్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సమయానికి చికిత్స చేయించుకోవాలన్నారు. గంగావతి మారుతి కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 140 మందికి పైగా నేత్ర పరీక్షలు చేశారు. నాయకులు గురుమూర్తి, నజీర్ హొన్నూర్ సాబ్, మహ్మద్ అలీ, రవి కుమార్, భాగ్యశ్రీ, డి.కె.రాజు, కృషి అధికారి సంజీవ్, సేవా ప్రతినిధులు గౌరమ్మ, రాధ, సరోజ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానేంద్ర సహాయకుడికి బెయిలు

శివమొగ్గ: కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలతో సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టిన ఎమ్మెల్యే అరగ జ్ఞానేంద్ర వ్యక్తిగత సహాయకుడు రాజేశ్ హిరిమనెకు హొసనగర తాలూకా న్యాయస్థానం బెయిలు మంజూరు చేసింది. కాంగ్రెస్ కార్యకర్తల ఫిర్యాదుతో రాజేశ్‌ను ఫిబ్రవరి 11న అరెస్టు చేసి, న్యాయ నిర్బంధానికి పంపించారు. పాకిస్థాన్ సైనికుల సమవస్త్రాలను రాహుల్ ధరించినట్లు ఎడిట్ చేసిన చిత్రాలతో అనుచిత వ్యాఖ్యలను రాజేశ్ పోస్టు చేశారని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు.

నగర పరిశుభ్రత అందరి బాధ్యత

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి స్వచ్ఛంగా ఉంచాలనే సంకల్పం మాటలకే పరిమితం కాకూడదు. ఇది రోజువారీ అభ్యాసంగా మారాలని జిల్లా పాలనాధికారి నాగేంద్రప్రసాద్ సూచించారు. బళ్లారి నగర పాలికె స్థానిక రాజ్‌కుమార్ రహదారిలోని ప్రభుత్వ మున్సిపల్ పదవీ పూర్వ కళాశాల క్రీడామైదానంలో మన బళ్లారి-స్వచ్ఛ బళ్లారిలో భాగంగా నిర్వహించిన మారథాన్‌ను శనివారం ఉదయం ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు క్రమశిక్షణ, జీవనశైలిని అవలంబించినప్పుడే స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాన్ని సాధించవచ్చు. పూర్తి పరిశుభ్రమైన దేశం లక్ష్యాన్ని సాధించడానికి మనమందరం చేతులు కలపాలని డీసీ పిలుపునిచ్చారు. మారథాన్‌లో పాల్గొన్న క్రీడాకారులతో పాటు పాఠశాల, కళాశాల విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు నగర స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. మేయర్ పూజారి గాదెప్ప మాట్లాడుతూ నగరంలోని 39వ వార్డుల్లో పూర్తి పరిశుభ్రతను కాపాడుకోవడానికి కార్పొరేషన్ కృషితో ప్రజల భాగస్వామ్యం కూడా ముఖ్యమన్నారు. అనంతరం మారథాన్‌ను ప్రారంభించారు. బళ్లారి నగరంలో గడిగి చెన్నప్ప కూడలి, హెచ్.ఆర్.గవియప్ప కూడలి, వాల్మీకి కూడలి, దుర్గమ్మ గుడి, భూగర్భ వంతెన, గడిగి చెన్నప్ప కూడలి నుంచి క్రీడామైదానం వరకు సాగింది.

విజేతలు: పురుషుల విభాగంలో ఆనంద్ (ప్రథమ), ప్రశాంత్(ద్వితీయ), షఫీ(తృతీయ) స్థానంలో నిలిచారు. మహిళల విభాగంలో సంధ్య(ప్రథమ), పవిత్ర(ద్వితీయ), సంగీత (తృతీయ) స్థానాల్లో నిలిచారు. యూత్ విభాగంలో ప్రజ్వల్(ప్రథమ), మను(ద్వితీయ), లోకేష్(తృతీయ) వరుస స్థానాల్లో నిలిచారు. బాలికల విభాగంలో శిరీష (ప్రథమ), వైష్ణవి(ద్వితీయ), నిధి(తృతీయ) స్థానంలో నిలిచారు. నగర పరిశుభ్రతపై పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ మంజునాథ, స్థాయి సమితి అధ్యక్షుడు వివేక్, కుబేర, సురేఖగౌడ, కార్పొరేటర్ అధికారులు మునాఫ్ పటేల్, కిరణ్, మల్లనగౌడ పాల్గొన్నారు.

నగర స్వచ్ఛతపై ప్లకార్డులు ప్రదర్శిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు

కేరళ కళాకారుల సంగీత కార్యక్రమం

విరూపాక్షేశ్వర వేదికలో సామూహిక భరతనాట్య ప్రదర్శన

ఆద్యంతం.. ఆహ్లాదభరితం

హొసపేటె, న్యూస్‌టుడే: ఉత్సవాల సందర్భంగా నిర్మించిన ఐదు వేదికల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి...

ఆదివారం

ఎం.పి.ప్రకాశ్ వేదిక

- ★ సాయంత్రం 4.15కు..హొళగుంది కళాకారుల కథక్ నృత్యం, 4.30కు..హొసపేటె కళాకారుల సామూహిక నృత్య ప్రదర్శన
- ★ 5.00కు..మైసూరుకు చెందిన చందన బృందం భరతనాట్య ప్రదర్శన
- ★ 5.30కు.. బెంగళూరు కళాకారుల మోహినియాట్టం నృత్య ప్రదర్శన.
- ★ రాత్రి 8.00కు..ఎక్స్ ఒన్ ఎక్స్ బృందం బాలివుడ్ నృత్యం
- ★ 8.30కు..కాంతారా కళాకారుల బృందం హాస్య కార్యక్రమం
- ★ 10.00కు..నేపథ్య గాయని మంగ్లి బృందం రసమంజరి కార్యక్రమం
- ★ 11.15కు..నేపథ్య గాయకుడు రఘుదీక్షిత్ బృందం రసమంజరి కార్యక్రమం

కృష్ణదేవరాయ వేదిక

- ★ సాయంత్రం 4.15కు..హాసన రఘునాయక్ బృందం జానపద గేయాలాపన కార్యక్రమం
- ★ 5.00కు..బెంగళూరు లలితకళా నికేతన బృందం భరత నాట్య ప్రదర్శన
- ★ 5.30కు..శివమొగ్గ కళాకారుల యక్షగాన ప్రదర్శన
- ★ 6.00కు..ధార్వాడ్ శాంతలా నృత్యాలయం కథక్ నృత్యం
- రాత్రి ★ 7.15కు..బెంగళూరు రాధికా బృందం సామూహిక నృత్యప్రదర్శన
- ★ 7.45కు..దావణగెరె నమన అకాడెమి కళాకారుల కూచిపూడి నృత్యం
- ★ 9.00కు..నేపథ్య గాయకుడు వాసుకి వైభవ్ బృందం రసమంజరి

విరూపాక్షేశ్వర వేదిక

- ★ సాయంత్రం 4.40కు..బెళగావి సంగీతకారుల సంగీత కార్యక్రమం
- ★ 5.00కు..ధార్వాడ్ కళాకారిణి రోహిణి ఇమరాతి బృందం నృత్యరూపకం
- ★ 6.15కు..హొసపేటె యోగాసాధకుడు రాకేశ్ బృందం యోగా ప్రదర్శన
- రాత్రి ★ 7.40కు..బెళగావికి రష్మీ పుండలీక బృందం మహిళల భజనా కార్యక్రమం
- ★ 10.30కు..బిగ్‌బాస్ విజేత హనుమంత బృందం రసమంజరి కార్యక్రమం

సాసివేకాళు గణేశ వేదిక

- ★ సాయంత్రం 5.25కు..కుష్టగి కళాకారుల హిందుస్థానీ సంగీత కార్యక్రమం
- ★ 6.55కు..బళ్లారి మంజుల నందికోలుమఠ బృందం నృత్య ప్రదర్శన
- రాత్రి ★ 7.45కు..కె.జి.ఎఫ్‌కి చెందిన రమేశ్ బృందం నృత్యరూపకం
- ★ 10.45కు..బళ్లారి శిల్పా గురురాజ్ బృందం సుగమ సంగీత కార్యక్రమం

విద్యారణ్య వేదిక

- ★ సాయంత్రం 4.30కు..కోలారు జనవికాస్ సంస్థ కళాకారుల జానపద గాయన కార్యక్రమం
- ★ 6.00కు..బళ్లారి హులికుంటెరాయ బృందం తోలుబొమ్మలాట ప్రదర్శన
- ★ 7.10కు..గంగావతి నటరాజ్ నృత్యకళా సంఘం భరతనాట్య ప్రదర్శన
- రాత్రి ★ 8.50కు..కూడ్లిగి బృందం నుంచి పౌరాణిక నాటక ప్రదర్శన
- ★ 10.30కు..బళ్లారి రంగజంగమ సంస్థ హాస్యనాటక ప్రదర్శన

- ★ ఉదయం 10.30కు విరూపాక్షేశ్వర వేదికపై యువక వితా గోష్ఠి
- ★ మధ్యాహ్నం 3కు ఉద్దాన వీరభద్ర ఆలయం ముంగిట జానపద వాహిని కార్యక్రమం

తలోమాట.. ఏమిటీ బాట?

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి పీఠం మార్పుపై కొనసాగుతున్న ఊహాగానాలపై హోం శాఖ మంత్రి డాక్టర్ జి పరమేశ్వర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్పునకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం స్పష్టత ఇచ్చి గందరగోళ పరిస్థితులను నివారించాలని కోరారు. నాయకత్వ మార్పుపై మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు సంయమనం పాటించి, బహిరంగ చర్చలను నిలిపివేయాలని హెచ్చరించారు. ఇక్కడి ఘటనలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా 'నోరు మూసుకుని ఉండండి' అని హితవు పలికేంత వరకు మనం తెచ్చుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ అంతర్గత రాజకీయాల కన్నా, అధికార పార్టీ శక్తివంతమైన పాలన, అభివృద్ధిపై దృష్టి సారించాలని నాయకులకు సూచించారు. అధిష్ఠానం అన్నింటినీ గమనిస్తూ వస్తోందని, తగిన సమయంలో సరైన నిర్ణయాన్ని తీసుకుంటుందన్నారు. ప్రజలు అన్నింటినీ చూస్తూ ఉంటారని, వారి దృష్టిలో చులకన అయ్యేలా వ్యవహరించవద్దని నేతలను కోరారు.

గురుకుల పాఠశాల్లో కలుషితాహారం తిని..

51 మంది బాలికలు ఆసుపత్రి పాలు

చెళ్లకెర (చిత్రదుర్గ), న్యూస్‌టుడే: కలుషితాహారం తిన్న బాలికలు ఆసుపత్రి పాలయిన ఘటన ఇది. హిరియూరు తాలూకా ఐమంగళ సమీప కిత్తూరు రాణి చెన్నమ్మ బాలికా గురుకుల పాఠశాల్లో శుక్రవారం ఆహారం తిన్న 51 మంది అనారోగ్యానికి గురయ్యారు. శనివారం జిల్లా ఆసుపత్రి వర్గాలు తెలిపిన వివరాల మేరకు.. గురుకుల పాఠశాల్లోని బాలికలు కలుషిత నీరు తాగి లేదా ఆహారం భుజించి అనారోగ్యానికి గురై ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాల్లో మొత్తం 267 మంది బాలికలు ఉన్నారు. శుక్రవారం ఉదయం హాస్టల్లో ఇడ్లీ, సాంబారు వండారు. తిన్న తర్వాత వారిలో పలువురికి వాంతులు, విరేచనాలు ప్రారంభమయ్యాయి. సమీపంలో గల మరడిహళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వైద్యులు, ఆరోగ్య సిబ్బందిని రప్పించి బాలికలకు చికిత్స అందించారు. తీవ్రంగా బాధపడుతున్న 26 మంది బాలికలను మరడిహళ్లి ఆసుపత్రిలో చేర్పించారు. మరో ఏడుగురు విద్యార్థినుల్ని మెరుగైన చికిత్స కోసం చిత్రదుర్గం జిల్లా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకొన్న జిల్లా బాధ్యమంత్రి డి సుధాకర్ ఆసుపత్రిని సందర్శించి బాధిత బాలికలను పరామర్శించారు.వారు ప్రమాదం నుంచి బయటపడినట్లు తెలిపారు.

ఆసుపత్రిలో బాలికలను పరామర్శిస్తున్న జిల్లా బాధ్యమంత్రి సుధాకర్

శివం.. సుందరం.. సకల శుభకరం!

ధర్మస్థల మంజునాథుడు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : హరహర మహాదేవ శంభో శంకరా అంటూ భక్తులు తండోపతండాలుగా శివగిరులకు పయనమయ్యారు. ఉత్తర కర్ణాటక వాసులు అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం బాట పట్టగా.. పాత మైసూరు ప్రాంతం వారు మలై మహదేశ్వర కొండకు, తీర ప్రాంత భక్తులు ధర్మస్థలకు, మధ్య కర్ణాటక వారు హంపీ విరూపాక్షేశ్వర దర్శనానికి పోటెత్తుతున్నారు. ఆదివారం రాత్రి శివరాత్రి జాగరణ వేళ.. భక్తితాండవించనుంది. త్రిశూలధారి, త్రినేత్రుడు, త్రిగుణాతీతుడు, త్రిజన్మ పాపహారి, త్రిలోకాధిపతి.. పరమశివుడికి ఇష్టమైన పండగ మహాశివరాత్రి రానే వచ్చింది. బెంగుళూరు మహానగరంతోపాటు రాష్ట్రంలోని సమస్త శివాలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది. ఇళ్లలోనూ ఉపవాసాలు, సంబరాలు ప్రారంభిస్తున్నారు. వందల సంవత్సరాల చరిత్ర ఉన్న బెంగళూరు గవిగంగాధరేశ్వర, హలసూరు సోమేశ్వర, కాడు మల్లేశ్వర ఆలయాలను చక్కగా అలంకరించారు. మంగళూరులో కద్రి మంజునాథుడు, గోకర్ణేశ్వరుడు, ధర్మస్థల మంజునాథుడు, నంజనగూడులో శ్రీకంఠేశ్వరుడు.. ఇలా అనేకం సనాతన ధర్మానికి ప్రతీకంగా నిలుస్తున్నాయి. ఆధ్యాత్మిక సంబరాలకు ముస్తాబవుతున్నాయి. వేద ఘోషలు, శివస్తోత్రాలు, పంచాక్షరి జపాలు, రుద్ర హోమాలతో భోళాశంకరుడు భక్తులను అలరించనున్నాడు. నిరాడంబరుడు, అభిషేక ప్రియుడిగా శివయ్య వాసికెక్కాడు. గోకర్ణ క్షేత్రంలో రావణ బ్రహ్మ ఆవిష్కరించిన శివలింగానికి తెల్లవారు నాలుగు గంటల నుంచే అభిషేకాలు ప్రారంభమవుతాయి. మాదప్ప కొండపై సూర్యోదయానికి ముందే భక్తుల దర్శనానికి అవకాశం కల్పిస్తారు. హనుమంతనగర్‌లోని శేషమహాగణపతి ఆలయంలో మూలవిరాట్‌కు భక్తులే అభిషేకం చేయడానికి అవకాశం కల్పిస్తారు. గవిగంగాధరేశ్వర ఆలయంలో సుమారు లక్షమందికి పైగా భక్తులు దర్శనార్థం విచ్చేస్తారని ప్రధాన అర్చకుడు శ్రీకంఠదీక్షిత్ తెలిపారు. కద్రి మంజునాథాలయంలో శివపార్వతీ కల్యాణాన్ని తిలకించడానికి ఏర్పాట్లు చేశారు. ఇది జాగారపు పండగ. భక్తులకు మనోరంజన కోసం భక్తి సంగీత కచేరీలు, నాట్య విన్యాసాలు- ప్రవచనాలు, హరికథలు.. అనేకం అలరించనున్నాయి.

అదుకో.. మహదేవా అంటూ మలై మహదేశ్వర కొండకు భక్తుల దండు సాగుతోంది. బెంగళూరు, కనకపుర, మండ్య ప్రాంతాల నుంచి కావేరీ తీరంలోని సంగం మీదుగా మాదప్ప కొండబాటలో శివరాత్రి జాగరణ చేసేందుకు వెళుతున్న భక్తుల రక్షణకు అటవీ, పోలీస్ శాఖలు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశారు.

చారిత్రక ధర్మస్థల మంజునాథేశ్వరుడి క్షేత్రానికి కాలినడకన సాగుతున్న భక్తగణానికి అడుగడుగునా సపర్యలు చేయడానికి స్వచ్ఛంద సేవకులు పడమటి కనుమల్లో శిబిరాలు ఏర్పాటు చేశారు. అల్పాహారం, తాగునీరు, వైద్య వసతులు కల్పించారు. ఆదివారం రాత్రి భక్తులంతా మంజునాథుడి కోవెల ముందు భజనలు చేయనున్నారు.

బెంగళూరు ఈశ్వరుడు

బలమురి ఆలయంలో పరమ శివుడు

మైసూరు రాజమందిరం ప్రాంగణంలోని ఆలయంలో శివలింగానికి అలంకరించడానికి సిద్ధం చేసిన బంగారు తొడుగు

చాముండికి భక్తి దండ

మైసూరు, న్యూస్‌టుడే : చారిత్రక మైసూరు చాముండేశ్వరి అమ్మవారిని తామర, మల్లెలు, కనకాంబరాలు, నెమలి పింఛాలతో శనివారం ప్రత్యేకంగా అలంకరించారు. వారాంతం, మహాశివరాత్రి సెలవు ఉండడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు చాముండి బెట్టపైకి వచ్చారు. భక్తుల రద్దీకి అనుగుణంగా దిగువ నుంచి ఎగువకు ఆర్టీసీ అదనపు బస్సులు, ట్రిప్పులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ధర్మదర్శనంతో పాటు, రూ. 300 టిక్కెట్టు వరుసలు కూడా రద్దీగా కనిపించాయి.

నెమలి పింఛెం, మల్లె, కనకాంబరాలతో అమ్మవారికి అలంకరణ

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

కురువ/ కురుబ/ కురుమ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కురువ/ కురుబ/ కురుమ అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', కురువ/ కురుబ/ కురుమ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, ఫిబ్రవరి 15న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099, 91547 72006** ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

(c) eenadu

బళ్ళారి
• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

కారటగిలో సద్భావనా శాంతియాత్ర

ఊరేగింపులో పాల్గొన్న ఈశ్వరీయ విశ్వవిద్యాలయ సేవా కార్యకర్తలు

కారటగి, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం కారటగిలో సద్భావనా శాంతియాత్ర నిర్వహించింది. మహిళలు పూర్ణ కుంభాలతో వెంట రాగా అమరనాథ్ శివలింగాన్ని ఊరేగించారు. విద్యాలయం నుంచి ప్రారంభమైన యాత్ర ఆదికేశ్ రోడ్డు, సంగమేశ్వర, శరణ బసవేశ్వర ఆలయాలు, పాత బజార్, నవలి మార్గం మీదుగా కొనసాగి యథా స్థానానికి చేరుకుంది. విద్యాలయ సంచాలకురాలు డాక్టర్ రేఖ, సేవా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సవదత్తికి భక్తుల పాదయాత్ర

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లితో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి 200 మందికి పైగా భక్తులు పాదయాత్రగా సవదత్తి ఎల్లమ్మ దేవి దర్శనానికి శనివారం బయలుదేరి వెళ్లారు. గ్రామ దేవత మారెమ్మ దేవి ఆలయంలో పూజలు నిర్వహించి పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఈనెల 26న పుణ్య క్షేత్రం సవదత్తి చేరుకుంటాం. ఇది వరసగా 20వ వార్షిక పాదయాత్ర అని భక్తులు తెలిపారు.

నడుచుకుంటూ సవదత్తి వెళ్తున్న భక్తులు

12 జ్యోతిర్లింగాల ప్రదర్శన

ప్రదర్శనను ప్రారంభిస్తున్న కిడిగణ్ణయ్యస్వామి

మాన్వి, న్యూస్‌టుడే: ఓం మండలి శివశక్తి అవతార్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఈశ్వర దేవస్థానం వద్ద 12 జ్యోతిర్లింగాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఉమలి హోసూరు కిడిగణ్ణయ్యస్వామి ధ్వజారోహణ చేసి మాట్లాడారు. దేశంలోని ప్రసిద్ధిగాంచిన జ్యోతిర్లింగాల ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సేవా సంస్థాన్ సంచాలకులు అక్కమ్మక్క, మాట్లాడుతూ ఆలయాలకు వెళ్లి జ్యోతిర్లింగాలను చూడలేని భక్తులు వాటి ప్రతి రూపాలను ఇక్కడ చూసేందుకు వీలుగా ఈ అవకాశం కల్పించినట్లు చెప్పారు. శివశక్తి మండలి సంచాలకుడు మంజునాథ్, ఎం.ఎం.హిరేమఠ్, భక్తులు పాల్గొన్నారు.

భక్తుల కొంగు బంగారం గవి సిద్ధేశ్వర

నేడు శివరాత్రికి ప్రత్యేక పూజలు

గవిసిద్ధేశ్వర దేవస్థానం

బళ్లారి, న్యూస్‌టుడే: ఇరు రాష్ట్రాల సరిహద్దుల్లో కనుచూపు మేర విస్తరించిన దట్టమైన అటవీ ప్రాంతం. తోరణంలా పరుచుకొన్న పచ్చదనపు అందాలతో కనువిందు చేస్తోంది. నేడు ఇరు రాష్ట్రాల్లో గనుల తవ్వకాలు, రవాణా పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో గవి సిద్ధేశ్వరుని దర్శనానికి వచ్చే భక్తుల సందడి పెరిగింది.

ఇతిహాస కథ

సిద్ధాపురం గ్రామంలో ప్రజలు రాత్రుళ్లు బయటకు వచ్చే వారు కాదట...సిద్ధప్ప అనే అజ్ఞాత రుషి ఇక్కడ రాక్షస సంహారం చేశారని చరిత్ర చెబుతోంది. పురాతన కథనం ప్రకారం నిత్యం మలపనగుడి గ్రామానికి చెందిన యువతి గవి గంగమ్మ పశువులను మేపడానికి ఆ కొండల్లోకి వెళ్లేది. తపస్సు చేస్తూ కనిపించిన సిద్ధప్పను మొక్కి.. ఆశీస్సులు అందించారు. స్వామి చెప్పినట్లే బి.బెళగల్లు గ్రామానికి చెందిన యువకుణ్ని ఆమె పెళ్లి చేసుకుంది. ఆ తర్వాత ఆ అటవీ ప్రాంతంలో నూతన దంపతులు సిద్ధప్ప కోసం సాహసించి వెతకగా ప్రత్యక్షమౌతాడు. గవి గంగమ్మ భక్తికి మెచ్చిన సిద్ధప్ప ఇక ముందు భక్తులు దేవస్థానం కింద భాగంలో ఉన్న గవి గంగమ్మకు పూజలు చేసిన తర్వాత తనకు పూజలు చేస్తారని మాయమయ్యాడని భక్తుల విశ్వాసం. ఆనాటి నుంచి గవి సిద్ధేశ్వర దేవస్థానంగా మారిపోయింది.

దర్శించుకొన్న ప్రముఖులు

గతంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కూడా దర్శనం చేసుకున్నారు. ప్రముఖ తెలుగు సినిమా నటుడు అక్కినేని నాగార్జున కుటుంబ సమేతంగా ఆలయాన్ని పలుమార్లు దర్శనం చేసుకున్నారు.

దేవస్థానం ప్రత్యేకత

సిద్ధప్ప తపస్సు చేసిన మర్రి చెట్టు కింద ఉన్న 108 శివలింగాలను దర్శనం చేసుకోవచ్చు. హెచ్.ఆర్.గవియప్ప కుటుంబసభ్యులు నేటికీ దేవస్థానం ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు. శివరాత్రికి, శ్రావణమాసంలో అక్కడే నిద్ర చేస్తారు. ప్రస్తుతం దేవస్థానం అభివృద్ధికి నోచుకుంది.

108 శివలింగాల దర్శనం

ప్రత్యేక పూజలు

గవి గంగమ్మ నీటి కొలను నుంచి తెచ్చిన నీటితో నిత్యం గవి సిద్ధేశ్వర స్వామికి అభిషేకించి ప్రత్యేక పూజలు ప్రారంభిస్తారు. ఏడాదిలో శివరాత్రి, కార్తిక మాసం, శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు జరుగుతాయి. 365 రోజులు ఇక్కడ భక్తుల సందడి ఉంటుంది.

ఆలయానికి చేరుకోవచ్చిలా..

బళ్లారి-బెంగళూరు రహదారి మార్గంలో డి.హిరేహాళ్‌కు చేరుకోవాలి. అక్కడ నుంచి సిద్ధాపురం మీదుగా గవి సిద్ధేశ్వర దేవస్థానానికి (9 కి.మీ) చేరుకోవచ్చు. డి.హిరేహాళ్ నుంచి ఆటోలు, బస్సులు ఉంటాయి. మరో మార్గంలో హలకుంది నుంచి స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీల మీదుగా వెళ్తే 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది.

మాంసం విక్రయాలపై నిషేధం

హొసపేటె, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం పట్టణంలో మాంసం విక్రయాల్ని నిషేధిస్తూ నగర సభ కమిషనర్ ఎరగుడి శివకుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఆ రోజు మాంసం విక్రయాన్ని నిషేధించాలని ఈనెల 9న ఓ సంఘటన సభ్యులు జిల్లా పాలనాధికారి, నగరసభ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆ ప్రతిని పురపాలకశాఖ కమిషనర్‌కు పంపారు. వారి సూచన మేరకు ఈ నిషేధాన్ని విధిస్తున్నట్లు కమిషనర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వీవీసాగర్ నుంచి కాల్వలకు నీటి విడుదల

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: వాణీవిలాస్ జలాశయం నుంచి కుడి, ఎడమ కాల్వలకు సాగునీటిని విడుదల చేసినట్లు జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు తూముల గేట్లను ఎత్తి నదీ జలాలను రెండు కాల్వలకు వదిలామన్నారు. నెల రోజుల పాటు నీటిని వదలడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. సాగులో ఉన్న సుమారు 30 వేల ఎకరాల పంటలు, తోటలకు వేసవిలో నీటి సమస్యలను తప్పించడానికి కాల్వలకు సాగునీటిని వదిలామన్నారు.

పిల్లల పెంపకంలో తల్లి పాత్ర ప్రధానం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కసాప ప్రతినిధులు, ఉపాధ్యాయులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: పిల్లల ఆరోగ్యకరమైన పెరుగుదల ఉత్తమ విద్యార్థులు, పౌరులుగా ఎదగడంలో తల్లి పాత్ర ప్రముఖమైందని విద్యాశాఖ సంయోజకురాలు రుద్రవేణి పేర్కొన్నారు. దేశనూరు గ్రామంలోని సదాశివరెడ్డి ఉన్నత పాఠశాల్లో శనివారం కన్నడ సాహిత్య పరిషత్ (క.సా.ప) జిల్లా, తాలూకా శాఖ సంయుక్తంగా నిర్వహించిన మౌల్యాధారిత జీవితం, అరళి బసమ్మ, మల్లికార్జున, సహోదరుల దత్తి ఉపన్యాస కార్యక్రమాన్ని సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించి ఆమె మాట్లాడారు. చదువుతో పాటు ఉన్నతమైన జీవిత లక్ష్యాలపై వారికి వివరించి మానసికంగా సిద్ధం చేసే దిశలో ముందుకు సాగాలన్నారు. విశ్రాంత అధ్యాపకుడు శివకుమార్ బళిగార్ మాట్లాడారు. కన్నడ సాహిత్య పరిషత్ తాలూకా అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన కారిగనూరు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమార గౌడ, కసాప ప్రధాన కార్యదర్శి గజేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలతో ఉత్తమ భవిత

పూర్వ విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

సింధనూరు, న్యూస్‌టుడే: నేటి ప్రజలు కృతజ్ఞతా భావాన్ని గాలికి వదిలేస్తున్నారు, స్వార్థం పెరిగిపోయి దారి తప్పి ప్రవర్తించడం అలవర్చుకుంటున్నారు..ఇది సరికాదు, సమాజం చక్కని మార్గంలో నడవాలి, ఇది అలవడాలంటే చిన్నప్పటి నుంచే విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలు నేర్పాలని మాన్విికి చెందిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు గిరిధర పూజారి హితవు పలికారు. సింధనూరు పీడబ్ల్యూడీ క్యాంపులోని విద్యా పబ్లిక్ స్కూలు యాజమాన్యం శనివారం స్థానిక రాజ్‌మహల్ ప్యాలెస్‌లో సంస్థ 20 ఏళ్ల వార్షికోత్సవాన్ని ఘనంగా ఆచరించారు. ఈ సందర్భంగా ఉత్తమంగా రాణిస్తూ ఉన్నత హోదాల్లో కొనసాగుతున్న పలువురు పూర్వ విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి వై.నరేంద్రనాథ్, అతిథులు అనిల్ కుమార్ సేఠ్, అంబణ్ణ సాసలమరి, ముఖ్యోపాధ్యాయురాలు లక్ష్మీ సతీశ్, కో-ఆర్డినేటర్ రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన సిల్క్ ఇండియా ప్రదర్శన

ఆసక్తిగా చీరలు తిలకిస్తున్న మహిళలు

బళ్లారి, న్యూస్‌టుడే: స్థానిక హొసపేటె రహదారిలోని హోటల్ రాయల్ పోర్ట్‌లో సిల్క్ ఇండియా-2026 ప్రదర్శన, విక్రయాలు ప్రారంభమయ్యాయి. దేశ వ్యాప్తంగా పేరొందిన పట్టు చీరలు, పట్టు ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం, బిహార్ సిల్క్ చీరలు, డ్రెస్సులు, రాష్ట్రంలోని క్రేప్ సిల్క్, జార్జెట్ సిల్క్, అరణి సిల్క్, ప్రింటెడ్ చీరలు, ఆంధ్రప్రదేశ్ నుంచి ధర్మవరం, ఉప్పాడ, గద్వాల్, మంగళగిరి, పోచంపల్లి చీరలు, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, పంజాబ్, ఒడిశా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ప్రముఖ చీరలు, డ్రెస్సులు, ప్రింటెడ్ చీరలు ప్రదర్శనలో ఉంచినట్లు నిర్వాహకులు అభినందన్, సోను తెలిపారు. ఉదయం 10.30 నుంచి రాత్రి 8.30 వరకు సందర్శించవచ్చు. ఈ ప్రదర్శన ఈ నెల 22 వరకు ఉంటుందని తెలిపారు.

సమాజాభివృద్ధికి సంఘాల తోడ్పాటు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: సంఘాల అభివృద్ధి చెందితే సమాజాభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటు లభిస్తుందని వీరశైవ తరుణ సంఘం అధ్యక్షుడు సుళివాయి మల్లికార్జున పేర్కొన్నారు. స్థానిక ఆదోని రహదారిలో వీరశైవ తరుణ సంఘం కార్యాలయంలో జీవిత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఇతర పదాధికారులతో కలిసి ప్రారంభించి ఆయన మాట్లాడారు. సంఘంలో ఎక్కువ మంది సభ్యులను చేర్చేందుకు ఇంటింటా ప్రచారం చేయాలన్నారు. సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. సంఘం పదాధికారులు లింగనగౌడ, మల్లనగౌడ, సురేశ్‌గౌడ, చేతన్ కుమార్, విరూపాక్షయ్య, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

కేంద్రం ఏకపక్ష ధోరణితో రైతన్నలకు కష్టాలు

మాట్లాడుతున్న కర్ణాటక ప్రాంత రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యు.బసవరాజ చిత్రంలో సభ్యులు

సండూరు(బళ్లారి), న్యూస్‌టుడే: దేశంలో 81.1 కోట్ల మంది పౌష్టికాహార సమస్యతో బాధపడుతున్నారు. జిల్లాలో రైతులూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పరిశ్రమల కోసం స్వాధీనం చేసుకున్న భూములకు న్యాయపరమైన ధరలు ఇవ్వాలి. రెవెన్యూ, అటవీ శాఖలకు చెందిన భూమిని సాగు చేస్తున్న రైతులకు పట్టాలివ్వాలని సమ్మేళనంలో పాల్గొన్న వక్తలు ముక్త కంఠంతో కోరారు. రాష్ట్ర రైతు సంఘం, అఖిల భారత కిసాన్ సంఘం సంయుక్తంగా స్థానిక భయ్యారెడ్డి సభా భవనంలో జిల్లా స్థాయి సమ్మేళనం శనివారం నిర్వహించారు. కర్ణాటక ప్రాంత రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యు.బసవరాజ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అఖిల భారత కిసాన్ సంఘం (ఏఐకేఎస్) దేశంలో 25 రాష్ట్రాల్లో ప్రారంభమై 1.37 కోట్ల మంది సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు. 36వ జాతీయ సమ్మేళనం వచ్చే నెలలో తమిళనాడులో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అభిప్రాయాలు తీసుకోకుండా ఏకపక్ష ధోరణితో తెచ్చిన వీబీ జీ రామ్ జీ పథకంతో గ్రామీణ కూలీ, కార్మికుల కడుపు కొడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. కార్యక్రమంలో రైతు సంఘం సభ్యులు శివశంకర్, తిప్పేస్వామి, జంగ్లిసాబ్ తదితర రైతు సంఘం సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సిరివారను సింధనూరులో కలిపితే పోరాటం

విలేకర్లతో మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్

మాన్వి, న్యూస్‌టుడే : సింధనూరును జిల్లా కేంద్రంగా చేయాలని ప్రభుత్వంపై ఒత్తిళ్లున్న క్రమంలో ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోందని నిర్మల తుంగభద్ర అభియాన జిల్లా సంచాలకుడు ఎన్.ఉదయ్‌కుమార్ సాహుకార్ పేర్కొన్నారు. శనివారం ఇక్కడ నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సింధనూరును జిల్లా కేంద్రంగా మస్కి, లింగసుగూరు, సిరివార తాలూకాలను కలిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రాయచూరు నుంచి 33 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిరివార తాలూకాను 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న సింధనూరులో చేర్చటం తగదన్నారు. సిరివారను సింధనూరులో కలిపితే పార్టీలకతీతంగా ఉగ్రపోరాటానికి వేదిక సిద్ధం చేయనున్నట్లు చెప్పారు. నిర్మల తుంగభద్ర అభియాన్‌ను ప్రజలు విజయవంతం చేశారన్నారు. ఇదే స్ఫూర్తితో ఫిబ్రవరి 28 మార్చి 1న ప్లాస్టిక్ నిర్మూలనపై శివమొగ్గలో రెండు రోజుల కార్యశాల నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. బసవరాజ్ కల్లూరు, రమేశ్ దర్శనకర్, నాగేశ్, ఎం.ప్రకాష్, అరళప్ప, పరశురామ, శరణప్ప మల్లట, మహేశ్ హిరేమఠ, రాజు భోవి, బసవనగౌడ, హులిగెప్ప తదితరులు పాల్గొన్నారు.

సమష్టిగా సమస్యలను పరిష్కరించుకుందాం

కంప్లి, న్యూస్‌టుడే: సముదాయ ప్రజలందరం సంఘటితమై సమస్యలను పరిష్కరించుకుందామని బణజిగ సముదాయ క్షేమాభివృద్ధి సంఘం తాలూకా అధ్యక్షుడు ప్రసాద్ గడాద పిలుపునిచ్చారు. కంప్లి పేటె బసవేశ్వర ఆలయంలో శనివారం ఏర్పాటైన బణజిగ సముదాయ క్షేమాభివృద్ధి సంఘం సద్భావనా దినోత్సవంలో ఆయన మాట్లాడారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. సముదాయ ప్రజలు తమ పిల్లల్ని విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సముదాయ గౌరవ అధ్యక్షుడు కల్గుడి విశ్వనాథ్, నాయకులు కోరి సణ్ణ శరణప్ప, శివానంద, మహిళా సంఘం అధ్యక్షురాలు చైత్ర గడాద తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల్లో ఘనంగా జై జవాన్-జై కిసాన్

విశ్రాంత సైనికుడు వీరేశ్ గాదిగనూరును సత్కరించిన పాఠశాల ప్రతినిధులు

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: విద్యానగర్ శారదా విద్యా సంస్థ ఆధ్వర్యంలోని శ్రీరామనగర్ అప్పసాని పరిమళ నారాయణ రావు ఆంగ్ల మాధ్యమ పాఠశాల్లో శనివారం జై జవాన్ - జై కిసాన్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 24 ఏళ్ల సుదీర్ఘ కాలం సైనికుడిగా సేవలందించి జనవరి 31న పదవీ విరమణ పొందిన మైలాపుర గ్రామ వీరేశ్ గాదిగనూరును, కల్గుడి గ్రామ అభ్యుదయ రైతు నెక్కంటి కృష్ణారావును సత్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యా సంస్థ అధ్యక్షుడు ఎస్.ప్రసాద్, కార్యదర్శి రాజ.శేఖర్, కోశాధికారి మరివాడ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, వైజేఆర్ పీయూ కళాశాల ప్రతినిధి కల్యాణం జానకీరాం, ఎస్.వెంకటేశ్వర రావు, టి.వి.సుబ్బారావు, ఇతర ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాగునీటి కోసం రైతుల పాదయాత్ర

హిరియూరు తాలూకా రైతులు చేపట్టిన పాదయాత్ర

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: చిత్రదుర్గం జిల్లాలో రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ వందల మంది రైతులు హిరియూరు, చెళ్లకెర, హొళల్కెరల్లో పాదయాత్ర నిర్వహించారు. ఎగువ భద్రా సాగునీటి పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు నిధులను విడుదల చేసి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి వెంటనే చెరువులను నింపాలని హసిరు సేన రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈచఘట్ట సిద్ధవీరప్ప డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు జిల్లా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉండాలన్నారు. గుత్తేదారులకు పాత బాకీలను చెల్లించి పెండింగ్ పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా బాధ్య మంత్రి పథకానికి బడ్జెటులో రూ.1450 కోట్లు కేటాయించినట్లు సంవత్సరం నుంచి చెప్తు వస్తున్నారని, ఫిబ్రవరి వచ్చినా కూడా నయా పైసా విడుదల చేయకపోవడంతో గుత్తేదారులకు చెల్లించాల్సిన బకాయి రూ.1850 కోట్లకు పెరిగిందన్నారు. పాదయాత్రలో నేతలు తాళికట్టే రవికుమార్, పరమేశ్వరప్ప, నాగరాజ్, రెడ్డిహళ్లి వీరణ్ణ, రంగస్వామి, జయప్ప, చెన్నకేశవమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా గ్రామీణ క్రీడలు

కురుగోడు(బళ్లారి), న్యూస్‌టుడే: కురుగోడు ఉత్సవంలో భాగంగా శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. మొత్తం పురుషుల జట్లు-15, మహిళ-5 జట్లు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి జట్లు పాల్గొనడంతో పాటు, గ్రామీణ క్రీడను తిలకించడానికి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వారిలో పురుషుల విభాగంలో బాదనహట్టి జట్టుపై యరంగలి జట్టు గెలుపొందింది.

బాదనహట్టి-యరంగలి జట్ల మధ్య కబడ్డీ పోరు

ఉత్కంఠగా మహిళా కబడ్డీ పోటీ

మహిళాల విభాగంలో తాలూకా కార్యాలయం జట్టును దమ్మూరు గ్రామం జట్టు చిత్తుచేసింది. తహసీల్దార్ నరసప్ప, పురసభ అధ్యక్షుడు శేఖణ్ణ, ఎస్.ఐ.సుప్రిత్ విరూపాక్షి, ఈవో నిర్మల, బీఈవో సిద్ధలింగప్పమూర్తి, బసవనగౌడ తదితరులు పాల్గొన్నారు.

మెహందీ పోటీలు

కురుగోడు దొడ్డబసవేశ్వర దేవస్థానం ఆవరణలో మోహందీ పోటీలను నిర్వహించారు. తాలూకా నుంచి వివిధ గ్రామాల నుంచి 95 మంది మహిళలు పాల్గొన్నారు. పోటీల్లో గౌసియా, ఉమా సలీమ్, జి.లిఖితలు వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. కార్యక్రమంలో పురసభ సభ్యురాలు లలితమ్మ, చానాళు లలితమ్మ, లక్ష్మి ప్రారంభించారు.

మహాశివరాత్రి వేడుకలకు అంకురార్పణ

కళాకారుల శివరుద్ర తాండవం

గాంధీనగర్ (సింధనూరు), న్యూస్‌టుడే: సింధనూరు తాలూకా గాంధీనగర్‌లో మహాశివరాత్రి వేడుకలకు శనివారం ఘనంగా అంకురార్పణ జరిగింది. మూడ్రోజుల ఉత్సవాల్లో తొలి రోజున గ్రామస్థులు శత కలశాలతో గ్రామ ప్రదక్షణను నిర్వహించారు. మహిళలు కలశాలతో ఊరేగింపులో పాల్గొనగా, మేళతాళాలతో వీధులు దద్దరిల్లాయి. కళాకారుల వీధి ప్రదర్శనలు అబ్బురపరిచాయి. పలువురు ప్రముఖుల ఇళ్లలో కళాకారులు శివరుద్ర తాండవం ప్రదర్శించి వారిని మైమరపించారు. రాత్రి పంచాయతన క్షేత్రం శివాలయం ప్రాంగణంలో భక్తులు పెద్దఎత్తున శ్రీచక్ర పూజలు చేశారు.



నేడు, రేపు కురుగోడు ఉత్సవ సందడి

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, కన్నడ సంస్కృతిశాఖ సంయుక్తంగా ఆది, సోమవారాల్లో కురుగోడులో ఉత్సవం నిర్వహించనున్నారు. ఉత్సవం స్థానిక కంప్లి రహదారిలోని ఖాదర్‌లింగ దర్గా సమీపంలోని బయలు ప్రదేశంలో దొడ్డబసవేశ్వర వేదికను ఏర్పాటు చేశారు. 16న కార్యక్రమానికి మంత్రి బి.జడ్ జమీర్ అహ్మద్ ఖాన్, కన్నడ సంస్కృతిశాఖ మంత్రి శివరాజ తంగడగి, న్యాయసేవాశాఖ మంత్రి హెచ్.కె.పాటిల్, కార్మికశాఖ మంత్రి సంతోష్ ఎస్.లాడ్, ముఖ్య అతిథిగా పి.డబ్ల్యు.డి మంత్రి సతీష్ జారకిహొళి పాల్గొంటారు. కురుగోడు చరిత్రపై సిద్ధం చేసిన పుస్తకం విడుదల చేస్తారని ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్ తెలిపారు. ముఖ్య అతిథులుగా లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నిగమా మండలి అధ్యక్షుడు, అధికారులు, తదితర ప్రజాప్రతినిధులు హాజరువుతున్నారు.

ఆదివారం..కార్యక్రమాలు

15న ఉదయం 7లకు మారథాన్, 8.30లకు ఎద్దుల బండ్ల ఊరేగింపు, 10గంటలకు ప్రభుత్వ పాఠశాల మైదానం నుంచి కురుగోడు బైస్కే ప్రారంభం, చిత్రకళ ఉత్సవం, రంగోళి, 11.30లకు మహిళలు-పురుషులకు వేర్వేరుగా వివిధ క్రీడాపోటీలు, మధ్యాహ్నం 2.30లకు జానపద కళాకారుల ఊరేగింపు ప్రాంభమవుతుంది. 6.30లకు వేదిక కార్యక్రమం ప్రారంభం. శివ బసవ ఆరతి, వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

సోమవారం కార్యక్రమాలు

దొడ్డబసవేశ్వర వేదిక ముందు వివిధ వస్తు ప్రదర్శన, ఉదయం 10కు ఫల, పుష్ప ప్రదర్శన, 10.15కు ఆహారమేళా, 10.30కి మల్లకంభ ప్రదర్శన, 11కు గాలిపటాల పోటీలు, మధ్యాహ్నం 2.30కి స్థానిక కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, సాయంత్రం 5.30కి పలువురికి సన్మానం, సాయంత్రం 6కు కురుగోడు ఉత్సవం ప్రారంభం కార్యక్రమం, రాత్రి7కు బెంగళూరు జీ కన్నడ కామెడీ కలిలాడులకు హాస్య ప్రదర్శన, రాత్రి 8కు అలోక్‌బాబు సంగీత కార్యక్రమం, రాత్రి 9కు చందన్‌శెట్టి బృందం రసమంజరి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

కురుగోడు ఉత్సవం లోగో

గురి ఉంటేనే విద్యార్థులకు విజయం

దేవరాజ్ అరసు చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, ఉద్యోగులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: విద్యార్థులకు లక్ష్యంపై గురి ఉంటేనే విజయం సాధించగలరని నగరసభ కమిషనర్ గంగాధర్ పేర్కొన్నారు. పట్టణంలోని గురు సాంస్కృతిక భవనంలో శనివారం ప్రభుత్వ వసతి నిలయాల్లో చదువుకునే విద్యార్థులకు పోటీ పరీక్షల మార్గదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ ఆహారం, నిద్రకు ప్రాధాన్యమివ్వాలి, వ్యాయమం, యోగా, ధ్యానం ద్వారా మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. చరవాణి, టీవీలు ఎక్కువ చూడకూడదని చెప్పారు. క్రమశిక్షణ, సమయపాలనతో అంతిమ పరీక్షలు, పోటీ పరీక్షల్లో మీరు అనుకున్నట్లుగా విజయం సాధించడం సాధ్యపడుతుందని పేర్కొన్నారు. తహసీల్దార్ గౌసియా బేగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ చంద్రకాంత్, జీవేశ్ కులకర్ణి, తదితరులు విద్యార్థులకు పరీక్ష సన్నాహాలు, మెలకువల గురించి వివరించారు.

(c) eenadu

మద్యం మత్తులో స్నేహితులే కడతేర్చారు

శివమొగ్గ, న్యూస్‌టుడే : చిన్న విషయంలో జరిగిన గొడవలో శివమొగ్గ హొసమనె నివాసి శ్రీనివాస (36) హత్యకు గురయ్యారు. తన ఇద్దరు స్నేహితులతో కలిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో శుక్రవారం రాత్రి మద్యం తాగారు. ఆ సమయంలో జరిగిన గొడవలో అతని స్నేహితులు ఇద్దరు కలిసి చొక్కా, ప్యాంటు విప్పేసి, దాడి చేశారు. తలపై బండరాయి వేసి పరారయ్యారు. శ్రీనివాస మృతదేహాన్ని శనివారం ఉదయం గుర్తించారు. ఎస్పీ నిఖిల్, తుంగానగర ఠాణా పోలీసులు సంఘటన స్థలిని పరిశీలించారు. పరారీలో ఉన్న హంతకుల కోసం గాలింపు తీవ్రం చేశారు.

వెంటాడే వేడిగాలులు

కార్వార, న్యూస్‌టుడే : ఉత్తర కన్నడ జిల్లాలోని పలు తాలూకాల్లో నేటి (ఆది) నుంచి కొద్ది రోజులు వేడి గాలుల తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు తేమ ప్రమాణం ఎక్కువగా ఉంటుందని ప్రకటించారు. వాతావరణ శాఖ అధికారులు ఎల్లో అలర్ట్‌ ప్రకటించారు. ఉష్ణోగ్రత పెరిగే కొద్దీ దాహం అవుతుందని, నీటిని దగ్గర ఉంచుకుని తాగడం, బయటకు వెళ్లినప్పుడు గొడుగు, టోపీలు వినియోగించాలని స్థానికులకు సూచించారు. ఈ నెలాఖరు నుంచి అన్ని జిల్లాల్లో వేసవి తీవ్రత ప్రారంభం అవుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

హంపీ ఉత్సవ ప్రధాన వేదికపై చిందేసిన శివరాజ్‌కుమార్

రంజింపజేసిన జోగతి నృత్యం

భళిరా.. విజయనగర వీరా!

ఉర్రూతలూగించిన గ్రామీణ క్రీడలు

హొసపేటె, న్యూస్‌టుడే : చారిత్రక విజయనగర రాజుల రాజసాన్ని చాటే హంపీ ఉత్సవాలు పర్యాటకులను కట్టపడేస్తున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన గ్రామీణ క్రీడలు ఆర్భాటంగా కొనసాగాయి. కుస్తీ, రాతి గుండు ఎత్తే పోటీలు, బండికి చక్రాలు జోడించే సాహసాల్లో యువకులు సత్తా చాటేందుకు శ్రమించారు. హొస మలపనగుడి పాఠశాల మైదానంలో నిర్వహించిన గ్రామీణ క్రీడలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో స్థానికులు తరలిచ్చారు. సుమారు వంద మంది పురుషులు, 50 మంది మహిళా పహిల్వాన్లు కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు. ప్రత్యర్థిని మట్టి కరిపించేందుకు తీవ్రంగా తలపడ్డారు. మహిళా కుస్తీ పోటీలు ఎంతో ఉత్సాహంగా కొనసాగాయి. ఎమ్మెల్యే గవియప్ప, జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి ఈ పోటీలను ప్రారంభించారు. గుండెత్తే పోటీల్లో శేఖప్ప అనే వ్యక్తి 175 కిలోల గుండెత్తి శభాష్ అనిపించుకున్నారు.

ఎడ్లబండి చక్రాలు తీసి, మళ్లీ జోడిస్తున్న రైతు బడిగి శ్రీనివాస్

ఎడ్లబండి చక్రాలు తొలగించి, జోడించే పోటీల్లో రైతు బడిగి శ్రీనివాస్ మొదటి స్థానంలో నిలిచారు.

ధ్వని, వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రముఖులు

ప్రత్యర్థిని గాల్లోకి ఎత్తి చిత్తు చేసిన యోధుడు

సుమారు 175 కిలోల గుండు ఎత్తి శభాష్ అనిపించుకున్న శేఖప్ప

వినీలాకాశంలో నృత్యం చేస్తున్న గాలిపటాలను తిలకిస్తున్న జనం

గగన వీధిలో పతంగుల రెపరెపలు

హొసపేటె, న్యూస్‌టుడే : విజయనగర కీర్తిని చాటే హంపీ ఉత్సవాలు రెండో రోజు శనివారం కూడా వైభవంగా జరిగాయి. రైతులు, కార్మికులకు కూడా ప్రాధాన్యమిచ్చేలా గ్రామీణ క్రీడలకు పెద్ద పీట వేశారు. కుస్తీ, గుండెత్తే పోటీలు, చక్రాలు జోడించే పోటీలు ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగాయి. రైతులు, కార్మికులు, సామాన్యులు కూడా గ్రామీణ క్రీడలను తిలకించడానికి పెద్ద సంఖ్యలో తరలిరావడం ప్రత్యేకం. సాయంత్రం వరకు కుస్తీ పోటీలు జరిగాయి. చాలా ఏళ్ల తర్వాత మరోసారి ఉత్సవాల్లో గాలిపటాలు ఎగురవేసే కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంతో పాటు, పొరుగునున్న కేరళ నుంచి కూడా గాలిపటాలను ఎగురవేసే నిపుణులు తరలివచ్చారు. చిరుత, గుర్రం, ఆక్టోపస్, జై హనుమాన్, జైభీమ్, గాలిపటాలు ఆకట్టుకున్నాయి. పతంగ ప్రదర్శన తిలకించడానికి పెద్ద సంఖ్యలో జనం రావడంతో ఆ ప్రాంతంలో సందడి నెలకొంది. ప్రదర్శనతో పాటు వ్యాపారం కూడా జోరుగా సాగడంతో స్టాళ్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఐదు వేదికల్లో కూడా సాంస్కృతిక కార్యక్రమాలు రంజింపజేశాయి.

గుర్రం ఎగరావచ్చు.. ఈ గాలిపటంలా

తలోమాట.. ఏమిటీ బాట?

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి పీఠం మార్పుపై కొనసాగుతున్న ఊహాగానాలపై హోం శాఖ మంత్రి డాక్టర్ జి పరమేశ్వర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్పునకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం స్పష్టత ఇచ్చి గందరగోళ పరిస్థితులను నివారించాలని కోరారు. నాయకత్వ మార్పుపై మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు సంయమనం పాటించి, బహిరంగ చర్చలను నిలిపివేయాలని హెచ్చరించారు. ఇక్కడే మకునలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా 'నోరు మూసుకుని ఉండండి' అని హితవు పలికేంత వరకు మనం తెచ్చుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ అంతర్గత రాజకీయాల కన్నా, అధికార పార్టీ శక్తివంతమైన పాలన, అభివృద్ధిపై దృష్టి సారించాలని నాయకులకు సూచించారు. అధిష్ఠానం అన్నింటినీ గమనిస్తూ వస్తోందని, తగిన సమయంలో సరైన నిర్ణయాన్ని తీసుకుంటుందన్నారు. ప్రజలు అన్నింటినీ చూస్తూ ఉంటారని, వారి దృష్టిలో చులకన అయ్యేలా వ్యవహరించవద్దని నేతలను కోరారు.

జ్ఞానేంద్ర సహాయకుడికి బెయిలు

శివమొగ్గ, న్యూస్‌టుడే : కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలతో సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టిన ఎమ్మెల్యే అరగ జ్ఞానేంద్ర వ్యక్తిగత సహాయకుడు రాజేశ్ హిరిమనెకు హొసనగర తాలూకా న్యాయస్థానం బెయిలు మంజూరు చేసింది. కాంగ్రెస్ కార్యకర్తల ఫిర్యాదుతో రాజేశ్‌ను ఫిబ్రవరి 11న అరెస్టు చేసి, న్యాయ నిర్బంధానికి పంపించారు. పాకిస్థాన్ సైనికుల సమావేశంలో రాహుల్ ధరించినట్లు ఎడిట్ చేసిన చిత్రంతో అనుచిత వ్యాఖ్యలను రాజేశ్ పోస్ట్ చేశారని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు.

జనం సొమ్ము గుటకాయస్వాహా

ఉడుపి, న్యూస్‌టుడే : ప్రజలు చెల్లించిన ఆస్తి పన్నులకు నకిలీ రసీదులు ఇచ్చిన ఆరోపణలపై ఉడుపి నగర సభ ఉద్యోగులు సుహేశ్ (25), శాంత (43)లను నగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. వీరు నకిలీ సీళ్లు, రసీదులతో వంచనకు పాల్పడినట్లు గుర్తించామని ఎస్పీ హరిరాం శంకర్ తెలిపారు. నిందితుల నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు పోలీసులు విచారణను చేపట్టారు.

పారిశుద్ధ్య కార్మికుల నిరసన

దావణగెరె, న్యూస్‌టుడే : తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని సూచించిన కరిబసప్ప అనే పారిశుద్ధ్య కార్మికునిపై దావణగెరె ఆజాద్‌నగరకు చెందిన ఒక వ్యక్తి దాడి చేసి గాయపరిచాడు. దాడి విషయం తెలుసుకున్న సహ కార్మికులు విధులు బహిష్కరించి ధర్నాకు దిగారు. మెహబూబ్ నగర, ఆజాద్ నగర, శివనగర పరిధిలో విధులు నిర్వహించేందుకు భయం వేస్తోందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఇంట్లోనే దాక్కొని బెదిరింపులు

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : ఎమ్మెల్యే, ఆయన వ్యక్తిగత సహాయకుడు, ఉన్నతాధికారులు తనను వేధిస్తున్నారని ఆరోపిస్తూ లేఖ రాసి పెట్టి కనిపించకుండా వెళ్లిన కడూరు తాలూకా కార్యాలయం గణాంక విభాగ అధికారి ఇక్బాల్ జాడను పోలీసులు గుర్తించారు. చిక్కమగళూరు పట్టణ పరిధి విజయపురలోని తన నివాసంలోనే ఆయన దాక్కొన్నాడని చరవాణి లొకేషన్ ఆధారంగా గుర్తించారు. ఎమ్మెల్యే కేఎస్ ఆనంద్, ఆయన పీఏ మంజునాథ్, అధికారులు శివకుమార్, పూర్ణిమ, కల్లేశ్ తదితరులు వేధిస్తున్నారని, ప్రతి నెలా తమకు రూ.25 వేలు ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపిస్తూ లేఖ రాసి, కడూరులోని నివాసంలో నుంచి కనిపించకుండా వెళ్లారు. బాధితుడికి ఆరోగ్య పరీక్షలు చేయించేందుకు కడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రైల్లో దోపిడీదొంగ హల్‌చల్

శివమొగ్గ, న్యూస్‌టుడే : యశ్వంతపుర- తాళగుప్ప మధ్య ప్రయాణించే రైల్లో దోపిడీ దొంగలు హల్‌చల్ సృష్టించారు. శివమొగ్గ విద్యానగర సమీపంలో రైల్వేస్టేషన్‌లో బోగీలోకి వచ్చిన ఆగంతకుడు తల్వార్‌తో ప్రయాణికులను బెదిరించి కొందరిని గాయపరిచాడు. ఒక ప్రయాణికుడి నుంచి చరవాణి, మరికొందరి వద్ద నగదు లాక్కొని పరారయ్యాడు. బాధితుల ఫిర్యాదుతో రైల్వే పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నకిలీ దాఖలాలతో భూ విక్రయం

బెళగావి, న్యూస్‌టుడే : నకిలీ దాఖలాలు సృష్టించి రూ.కోట్ల విలువ చేసే భూమి విక్రయించిన ఆరోపణలపై ఆరుగురిని హుక్కేరి ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. విచారణలో సబ్‌రిజిస్ట్రార్ మడివాళయ్య బానిమఠ, కార్యాలయం అధికారి సూర్యవంశి, బాండ్ రైటర్ ఆనంద్ దడ్డిమణి హస్తం ఉందని గుర్తించారు. ఆధార్, ఇతర దాఖలాలను ఫొటోషాప్‌లో ఎడిట్ చేసి, భూమి యజమాని శివానంద మానగావికి తెలియకుండా కురాణి గ్రామంలోని 2.1 ఎకరాల భూమిని విక్రయించారని పోలీసులు తెలిపారు. అధికారులకు నోటీసులు జారీ చేసి, పరారీలో ఉన్న మరికొందరు నిందితుల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

అడ్డగోలుగా లాటరీ టికెట్ల విక్రయం

మైసూరు, న్యూస్‌టుడే : అక్రమంగా కేరళ లాటరీ టికెట్లు విక్రయిస్తున్న అరుణ్‌కుమార్, స్వామి అనే వ్యక్తులను పిరియాపట్టణ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. కర్ణాటకలో అన్ని రకాల లాటరీ టికెట్ల విక్రయాలపై నిషేధం ఉంది. నిందితులు కేరళ నుంచి వాటిని తీసుకువచ్చి విక్రయిస్తున్నారని అధికారులు తెలిపారు. వీరి నుంచి రూ.55,300 విలువ కలిగిన లాటరీ టికెట్లతో కలిసి రూ.78,130 సొత్తును జప్తు చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

ఆహారశాల సిబ్బందిపై దౌర్జన్యం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం ఆహారశాలలో సిబ్బందిపై దాడి చేసిన ముగ్గురు పోలీసులపై విమానాశ్రయం ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. తాగిన కాఫీకి బిల్లు చెల్లించాలని అడిగినందుకు దాడి చేశారని గుర్తించారు. సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా వారిపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

రైతుపై పంచాయతీ సభ్యుల దాడి

హాసన, న్యూస్‌టుడే : అరకలగూడు తాలూకా కాళేనహళ్లిలో అక్రమాలను ప్రశ్నిస్తూ రవి అనే రైతు సహ చట్టం కింద ఒక అర్జీ దాఖలు చేశారు. అక్రమాలు జరుగుతున్నాయని, నాశిరకం పనులతో నిధులు కొట్టేస్తున్నారని అతను ఇప్పటికే లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం లోకాయుక్త అధికారులు కాళేనహళ్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి వెళ్లారు. తమపైనే ఫిర్యాదు చేస్తావా అంటూ పంచాయతీ సభ్యులు ఆనంద్, విశ్వ, వారి అనుచరులు రవిపై దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన బాధితుడ్ని అతని కుటుంబ సభ్యులు హాసనలోని హిమ్స్‌లో చేర్పించారు. కోణనూరు ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ధర్మస్థల మంజునాథుడు

శివం.. సుందరం.. సకల శుభంకరం!

ఆదుకో.. మహదేవా అంటూ మలై మహదేశ్వర కొండకు భక్తుల దండు సాగుతోంది. బెంగళూరు, కనకపుర, మండ్య ప్రాంతాల నుంచి కావేరీ తీరంలోని సంగం మీదుగా మాదప్ప కొండబాటలో శివరాత్రి జాగరణ చేసేందుకు వెళుతున్న భక్తుల రక్షణకు అటవీ, పోలీస్ శాఖలు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశారు.

చారిత్రక ధర్మస్థల మంజునాథేశ్వరుడి క్షేత్రానికి కాలినడకన సాగుతున్న భక్తగణానికి అడుగడుగునా సపర్యలు చేయడానికి స్వచ్ఛంద సేవకులు పడమటి కనుమల్లో శిబిరాలు ఏర్పాటు చేశారు. అల్పాహారం, తాగునీరు, వైద్య వసతులు కల్పించారు. ఆదివారం రాత్రి భక్తులంతా మంజునాథుడి కోవెల ముందు భజనలు చేయనున్నారు.

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : హరహర మహాదేవ శంభో శంకరా అంటూ భక్తులు తండోపతండాలుగా శివగిరులకు పయనమయ్యారు. ఉత్తర కర్ణాటక వాసులు అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం బాట పట్టగా.. పాత మైసూరు ప్రాంతం వారు మలై మహదేశ్వర కొండకు, తీర ప్రాంత భక్తులు ధర్మస్థలకు, మధ్య కర్ణాటక వారు హంపీ విరూపాక్షేశ్వర దర్శనానికి పోటెత్తుతున్నారు. ఆదివారం రాత్రి శివరాత్రి జాగరణ వేళ.. భక్తితాండవించనుంది. త్రిశూలధారి, త్రినేత్రుడు, త్రిగుణాతీతుడు, త్రిజన్మ పాపహారి, త్రిలోకాధిపతి.. పరమశివుడికి ఇష్టమైన పండగ మహాశివరాత్రి రానే వచ్చింది. బెంగుళూరు మహానగరంతోపాటు రాష్ట్రంలోని సమస్త శివాలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది. ఇళ్లలోనూ ఉపవాసాలు, సంబరాలు ప్రారంభిస్తున్నారు. వందల సంవత్సరాల చరిత్ర ఉన్న బెంగళూరు గవిగంగాధరేశ్వర, హలసూరు సోమేశ్వర, కాడు మల్లేశ్వర ఆలయాలను చక్కగా అలంకరించారు. మంగళూరులో కద్రి మంజునాథుడు, గోకర్ణేశ్వరుడు, ధర్మస్థల మంజునాథుడు, నంజనగూడులో శ్రీకంఠేశ్వరుడు.. ఇలా అనేకం సనాతన ధర్మానికి ప్రతీకంగా నిలుస్తున్నాయి. ఆధ్యాత్మిక సంబరాలకు ముస్తాబవుతున్నాయి. వేద ఘోషలు, శివస్తోత్రాలు, పంచాక్షరి జపాలు, రుద్ర హోమాలతో భోలాశంకరుడు భక్తులను అలరించనున్నాడు. నిరాడంబరుడు, అభిషేక ప్రియుడిగా శివయ్య వాసికెక్కాడు. గోకర్ణ క్షేత్రంలో రావణ బ్రహ్మ ఆవిష్కరించిన శివలింగానికి తెల్లవారు నాలుగు గంటల నుంచే అభిషేకాలు ప్రారంభమవుతాయి. మాదప్ప కొండపై సూర్యోదయానికి ముందే భక్తుల దర్శనానికి అవకాశం కల్పిస్తారు. హనుమంతనగర్‌లోని శేషమహాగణపతి ఆలయంలో మూలవిరాట్‌కు భక్తులే అభిషేకం చేయడానికి అవకాశం కల్పిస్తారు. గవిగంగాధరేశ్వర ఆలయంలో సుమారు లక్షమందికి పైగా భక్తులు దర్శనార్థం విచ్చేస్తారని ప్రధాన అర్చకుడు శ్రీకంఠదీక్షిత్ తెలిపారు. కద్రి మంజునాథాలయంలో శివపార్వతీ కల్యాణాన్ని తిలకించడానికి ఏర్పాట్లు చేశారు. ఇది జాగారపు పండగ. భక్తులకు మనోరంజన కోసం భక్తి సంగీత కచేరీలు, నాట్య విన్యాసాలు- ప్రవచనాలు, హరికథలు.. అనేకం అలరించనున్నాయి.

బెంగళూరు మంజునాథుడు

బలమురి ఆలయంలో పరమ శివుడు

మైసూరు రాజమందిరం ప్రాంగణంలోని ఆలయంలో శివలింగానికి అలంకరించడానికి సిద్ధం చేసిన బంగారు తొడుగు

చాముండికి భక్తి దండ

మైసూరు, న్యూస్‌టుడే : చారిత్రక మైసూరు చాముండేశ్వరి అమ్మవారిని తామర, మల్లెలు, కనకాంబరాలు, నెమలి పింఛాలతో శనివారం ప్రత్యేకంగా అలంకరించారు. వారాంతం, మహాశివరాత్రి సెలవు ఉండడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు చాముండి బెట్టపైకి వచ్చారు. భక్తుల రద్దీకి అనుగుణంగా దిగువ నుంచి ఎగువకు ఆర్టీసీ అదనపు బస్సులు, ట్రిప్పులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ధర్మదర్శనంతో పాటు, రూ.300 టిక్కెట్టు వరుసులు కూడా రద్దీగా కనిపించాయి.

నెమలి పింఛాలు, మల్లెలు, కనకాంబరాలతో అమ్మవారికి అలంకరణ

కన్నుమూసిన జోసైమన్

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : గుండెపోటుతో కన్నుమూసిన ప్రముఖ దర్శకుడు జోసైమన్ (80) భౌతికకాయానికి శనివారం అంత్యక్రియలు జరిగాయి. చలనచిత్ర వాణిజ్య మండలి కార్యాలయానికి ఆయన శుక్రవారం వచ్చిన సమయంలో గుండెపోటుకు గురయ్యారు. సమీపంలోని మల్లిగె ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. నటునిగా, దర్శకునిగా, గీత రచయితగా సుమారు 100కు పైగా సినిమాలకు ఆయన సేవలను అందించారు. 'ఒందు ప్రేమద కథె' (1977)తో ఆయన చిత్రపరిశ్రమకు వచ్చారు. సహోదర సవాల్, బంగారద గుడి, సాహస సింహ, న్యాయ గెద్దితు, ప్రేమ జ్వాల, రవి వర్మ, ఊరికి ఉపకారి, నన్న రోష నూరు వరుష.. తదితర చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. 'సాహస సింహ' చిత్రంలో నటించిన అనంతరమే విష్ణువర్ధన్‌కు ఆ సినిమా టైటిల్ బిరుదుగా మారిపోయింది.

సామాజిక న్యాయానికి పెద్దపీట

హావేరి, న్యూస్‌టుడే : ఆర్థికంగా, సామాజికంగా సమన్యాయం చేసేందుకు సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం కొనసాగిస్తుందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పునరుద్ఘాటించారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలూ నెరవేర్చామని తెలిపారు. హావేరి ప్రభుత్వ వైద్యకళాశాల ఆవరణలోని హెలిప్యాడ్‌లో పోలీసుల గౌరవ వందనాన్ని అందుకున్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజుల మైలురాయి చేరుకున్నందుకే ఇక్కడ ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించడం లేదన్నారు. పేదలు, మహిళలు, దళితులు, అల్పసంఖ్యాకులు, వెనుకబడిన వర్గాలకు ఆర్థికంగా, సామాజికంగా శక్తిని నింపే కార్యక్రమాలను ప్రభుత్వం కొనసాగిస్తుందని తెలిపారు. హావేరిలో నిర్వహిస్తున్న సమావేశంతో భాజపా నేతలకు కడుపుమంట మొదలైందని ఎద్దేవా చేశారు. వారు అధికారంలో ఉన్న నాలుగేళ్లలో ప్రజలకు మేలు చేసే ఒక్కపనీ చేయలేదన్నారు. భాజపా 2018లో 600 హామీలు ఇచ్చి వాటిలో 10 శాతం కూడా నెరవేర్చలేదని గుర్తు చేశారు. తాము 592 హామీలు ఇచ్చి రెండున్నరేళ్లలో 243 హామీలు నెరవేర్చామని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని ఎంపీ బీవై రాఘవేంద్ర చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అధికార మార్పిడి అనేది పార్టీ అధిష్ఠానం తీర్మానించే అంశమని చెప్పారు. పదే పదే ఆ ప్రశ్నలను అడగవద్దని విలేకరులకు సూచించారు. కేంద్రం ఇస్తున్న హామీలపై తమకు నమ్మకం లేదని చెప్పారు. బేడ్తి- వరదా నదుల అనుసంధానాన్ని ఉత్తర కన్నడ ప్రజలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో తాము పంపించిన డీపీఆర్ విషయంలో కేంద్రం తీర్మానించవలసి ఉందన్నారు. కర్ణాటక విషయంలో కేంద్రం మొదటి నుంచీ నిర్లక్ష్య ధోరణి అనుసరిస్తోందని ధ్వజమెత్తారు. సామాజిక, విద్యా, ఆర్థిక నివేదికపై త్వరలో తీర్మానిస్తామని తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న సిద్ధరామయ్య

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	40
క్యారెట్-	55
బీరకాయలు-	55
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	85
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	35
టమాటా-	25
గుమ్మడి-	30
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	35
ఉల్లి(సాధారణ)-	25
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	395
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	345
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)



విద్యుత్తు దీపాల వెలుగులో విధానసౌధ వద్ద డీకే శివకుమార్, రాజ్ భూషణ్ చౌదరి, కేహెచ్ మునియప్ప, దేశ విదేశాల ప్రతినిధులతో బృంద చిత్రం

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : అంతర్జాతీయ ఆనకట్టల సురక్షత సమ్మేళనంలో పాల్గొన్న దేశ, విదేశాల నిపుణుల కోసం విధానసౌధ బాంక్వెంట్ హాల్‌లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కర్ణాటకతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో ప్రాచుర్యంలో ఉన్న సంప్రదాయక నృత్య ప్రదర్శనలు ఇచ్చేందుకు వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు వచ్చారు. ప్రదర్శనల అనంతరం కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి కేహెచ్ మునియప్పలతో విధానసౌధ మెట్లపై ఆయా ప్రాంతాలు, దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు బృంద చిత్రాలను దిగారు. వివిధ వర్ణాల్లో విద్యుత్తు దీపాల వెలుగులో విధానసౌధ శోభను ఆ ప్రతినిధులు ప్రశంసించారు.

సాంస్కృతిక ప్రదర్శనలో కళాకారులు

EENADU Classifieds

REAL ESTATE

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చదరపు అడుగుల ... 9848531544. bit.ly/4rMldEv

AGRICULTURE LANDS

JOBS

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

TOURS AND TRAVELS

గమనిక

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను
ఇమ్ముదుకు ఈ క్రింది
నెంబర్లను సంప్రదించగలరు.
ఖమ్మం : 9121167525
బెంగళూరు : 9121167527

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

రథోత్సవంలో 'కుమార' సందడి

రథోత్సవంలో కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : జేపీనగర శ్రీ తిరుమలగిరి లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన బ్రహ్మ రథోత్సవంలో కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి పాల్గొన్నారు. మంగళవారం ప్రారంభమైన ఉత్సవాలు సోమవారం వరకు కొనసాగనున్నాయి. శనివారం ఉదయం నిత్యపూజ, యాగశాల కార్యక్రమాల అనంతరం బ్రహ్మరథోత్సవాన్ని నిర్వహించారు.

శివరాత్రికి పావగడలో ఏర్పాట్లు

పావగడ, న్యూస్‌టుడే : మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని పట్టణం, తాలూకాలోనె ఈశ్వరుడి దేవాలయాలను సుందరంగా అలంకరించారు. పట్టణంలో రామలింగేశ్వర స్వామి, కాశీవిశ్వనాథేశ్వరస్వామి దేవాలయం, పావగడ కొండ దిగువన దళబాయివీధిలో ఉన్న కాశీఈశ్వర దేవాలయం, పతాంజలినగర శాంతి బృందావనంలో ఉన్న సర్వేశ్వర దేవాలయాల్లో ఉత్సవాలకు తుది మెరుగులు దిద్దుకొని రంగురంగుల విద్యుత్తు దీపాలతో దేదీప్యమానంగా కనిపిస్తున్నారు.

విద్యుత్తు దీపాలతో అలంకరించిన కాశీఈశ్వర దేవాలయం

హోసూరు కబుర్లు

వైభవంగా మహాలక్ష్మి ఆలయ కుంభాభిషేకం

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు సమీపం కెలమంగలం-ఉద్దనపల్లి రోడ్డులోని శ్రీశక్తి స్వయంబు మహాలక్ష్మి ఆలయంలో నాల్గో వార్షికోత్సవ కుంభాభిషేకం కేరళ వేదపండితుల నేతృత్వంలో వైభవంగా నిర్వహించారు.

హోమం చేస్తున్న వేదపండితులు

శ్రీవైకుంఠనారాయణి సంస్థానం మోక్షపురి సిద్ధర్ పీఠం.. మహాలక్ష్మి ఆలయ నిర్మాణ పనులు చేపట్టి నిర్వాహక కమిటీకి అప్పగించింది. విదేశీ భక్తులు సైతం ఆలయాన్ని సందర్శించి మొక్కులు చెల్లిస్తుంటారు. గత ఏడాది పూజలు చేస్తున్న సమయంలో ఒంటరి ఏనుగు ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసిన సంఘటలను భక్తులు స్మరించుకొంటున్నారు. విశ్వశాంతి, మూగజీవుల సంరక్షణ, పంటలు కళకళలాడాలని దేవతలను ప్రార్థించారు.

ముస్తాబైన శివాలయాలు

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు ప్రాంతంలో పురాతన శివాలయాలు మహాశివరాత్రి పర్వదినానికి ముస్తాబయ్యాయి. హోసూరులో చంద్రచూడేశ్వరస్వామి, అత్తిమొగం ఐరావతేశ్వర, ముదుగానపల్లి మల్లికార్జునస్వామి, నంజుండేశ్వరస్వామి దేవాలయాల్లో ఘనంగా వేడుకలు నిర్వహిస్తారు. డెంకణీకోట తాలూకా అగలకోట-కల్లుబాళ గ్రామాల మధ్య వెలిసిన మహదేశ్వరస్వామి ఆలయ రథోత్సవం, పల్లకీ ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

జలాశయం నుంచి నీరు విడుదల

కృష్ణగిరి (డెంకణీకోట) న్యూస్‌టుడే : రైతుల వినతి మేరకు కృష్ణగిరి శివారు ఊత్తంగరై సమీప పాంబారు జలాశయం నుంచి 120 రోజులకు కావలసిన నీటిని బర్గూరు ఎమ్మెల్యే మధియళగన్ శనివారం విడుదల చేశారు. నాలుగువేల ఎకరాల భూముల్లో వ్యవసాయం చేయవచ్చని, రైతుల సంక్షేమం, అభివృద్ధే తమ ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నరసింహన్, కృష్ణమూర్తి, జిల్లా రెవెన్యూ అధికారి సాదనైకురళ్, నీటిపారుదల శాఖ ఇంజినీర్లు పార్తిబన్, ప్రభు, తహసీల్దార్ రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

ప్రేమించి మోసం చేశాడని యువతి ఫిర్యాదు

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే : అంచెట్టి శివారు ఒసదొడ్డి గ్రామానికి చెందిన ఓ యువతి (23) కెలమంగలం శివారు తమ్మాండ్రపల్లి వద్ద ఒక ప్రైవేటు పరిశ్రమలో పనిచేస్తూ అక్కడే పనిచేస్తున్న చిన్నట్టి గ్రామానికి చెందిన సుబ్రమణి కొడుకు వేణుగోపాల్(25)ను ప్రేమించింది. ఆమె కెలమంగలంలో అద్దెకు గది తీసుకొని అక్కడే ఉండేది. గత రెండేళ్లుగా వేణుగోపాల్.. ఆ గదికి వస్తూ..వెళుతుండేవాడు. మూడు నెలల నుంచి పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా దగ్గరయ్యాడు. ఇప్పుడు పెళ్లి చేసుకోవాలని అడిగితే కులం తక్కువని వద్దంటున్నాడని బాధితురాలు కెలమంగలం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపు రామలింగేశ్వరుని బ్రహ్మరథోత్సవం

ముళబాగిలు, న్యూస్‌టుడే : ఆవని క్షేత్రం పేరొందిన తాలూకాలోని ఆవని గ్రామానికి చెందిన రామలింగేశ్వరుని బ్రహ్మరథోత్సవానికి, పశువుల జాతరకు సిద్ధం చేస్తున్నారు. ఇది రాష్ట్రంలోనే అతి పెద్ద జాతర. పది రోజుల పాటు జరిగే ఎద్దుల ప్రదర్శన ఇప్పటికే ప్రారంభమైంది. ప్రదర్శనలో ఉత్తమ ఎద్దులకు బహుమతులు ప్రదానం చేస్తారు. ఆవని గ్రామం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు సరిహద్దు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి ఎద్దులు కొనడానికి, విక్రయించడానికి పెద్ద సంఖ్యలో రైతులు, వ్యాపారులు వస్తారు. శివరాత్రి మరుసటి రోజు బ్రహ్మరథోత్సవం జరుగుతుంది. రథోత్సవంలో లక్షమందికి పైగా భక్తులు పాల్గొంటారు. తాలూకా అధికార యంత్రాంగం భక్తుల కోసం కొండ దిగువ నుంచి తాగునీరు సౌకర్యం కల్పించింది. కోలారు జిల్లాలో 74 అడుగుల అతిపెద్ద రథం ఇక్కడ ఉంది. పక్క గ్రామమైన కీలుహోళాలి గ్రామం నుంచి సల్లాపురమ్మ మెరవణి చేరుకున్న తరువాత రథోత్సవం నిర్వహిస్తారు.

సిద్ధమవుతున్న రథం

మహాశివరాత్రికి ముస్తాబు..

గుహాంతర్భాగంలో కొలువైన గంగాధరేశ్వరుడు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : బెంగుళూరులోని కెంపెగౌడ నగర్‌లోని గవిగంగాధరేశ్వర ఆలయంలో లోక కల్యాణార్థం రెండేళ్లకోసారి హోమాలు, భక్తజన సందడి, ఏడాదికి రెండుసార్లు స్వామిపై పడే సూర్యకిరణాలు తదితర ప్రత్యేకతలు కనిపిస్తాయి. దేశంలోని 72 గుహాలయాల్లో ఈ క్షేత్రం అత్యంత ప్రశిద్ధమైంది. గుహ అంతర్భాంగలో కొలువైన పరమేశ్వరుడిని పూజిస్తే కైలాసాన్ని దర్శించుకున్నట్లేనన్న నమ్మకం. దక్షణ కాశిగా పేరొందిన ఈ ఆలయానికి రెండువేల సంవత్సరాల చరిత్ర ఉంది. ఇక్కడ స్వామి గుహలో కొలువైనందున గవిపురం గుల్లహళ్లి అనే పేరు స్థిరపడింది. గౌతముడు, భరద్వాజ మహర్షులు కాశీ నుంచి సొరంగ మార్గం ద్వారా ఇక్కడికి వచ్చి త్రికాలపూజలను ఈ గుహలోని శంకరుడి సాన్నిధ్యంలో నిర్వహించేవారని పురాణోక్తి. ఆసమయంలో గంగానది స్వయంగా కదలివచ్చి స్వామిని అభిషేకించేదట. దీంతో ఈ శివుడికి గంగాధరేశ్వరుడు అని పేరు వచ్చింది. ఆలయాల్లో మూలవిరాట్టు తూర్పు, ఉత్తర, లేక పశ్చిమాభిముకంగా ఉంటాయి. ఇక్కడ గంగాధరుడు దక్షణదిశాభిముఖుడై కొలువు దీరాడు. ఆలయాల్లో అమ్మవార్లు స్వామికి వామభాగంలో ఉంటే ఇక్కడ కుడివైపున ఉండి ప్రసన్నపార్వతిగా పూజలందుకుంటోంది.

లోపల ప్రదక్షణ మార్గం

గుహ లోపల గర్భగుడి

ఇక్కడ నిత్యం పూజలు ఆచరిస్తారు. మహాశివరాత్రి, కార్తికమాసంలో నిర్వహించే పూజాదులు, అభిషేకాలు ఒక ఎత్తైతే ఏడాదికి రెండుసార్లు స్వామిపైన సూర్యకిరణాలు ప్రసరించటం మరో ఎత్తు. మకర సంక్రాంతి రోజు సాయంత్రం, కార్తికమాసంలో పడే కిరణాలు సూర్య కరసేవగా పిలుస్తారు. మఘమాసంలో బ్రహ్మోత్సవాలు చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకుంటారు.

రెండేళ్లకోసారి 48 రోజులపాటు లోకకల్యాణార్థం ప్రత్యేకంగా దుర్గా, చాముండీ, నవగ్రహ హోమాలు, రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు. శివరాత్రి సందర్భంగా దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా.. కన్నుల విందుగా అలంకరించారు. పెద్ద జాతరలాగా భాసిల్లుతుంది. అభిషేకాలు, రుద్రహోమాలు, వజ్రకవచ అలంకారంతో తెల్లవార్లూ అభిషేకాలు జరుగుతూనే ఉంటాయి. లక్ష మందికి పైగా భక్తులు ఉదయం నుంచి మరుసటి ఉదయం వరకు దర్శనానికి బారులు తీరుతారు. భక్తుల మనో రంజనం కోసం సంగీత, ప్రవచన, హరికథాది ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరో ప్రత్యేకతగా నిలుస్తాయని ఆలయ ప్రధాన అర్చకులు సోమసుందర దీక్షిత్, శ్రీకంఠదీక్షిత్ తెలిపారు.

దేవాలయ ప్రాంగణం

లోకకల్యాణార్థం హనుమాన్ చాలీసా

సచ్చిదానందస్వామీజీ నేతృత్వంలో పఠనం చేస్తున్న భక్తులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : మైసూరులో దత్తపీఠం ఆధ్వర్యంలో గణపతి సచ్చిదానంద స్వామీజీ సాన్నిధ్యంలో ఏర్పాటు చేసిన సామూహిక హనుమాన్ చాలీసాపారాయణ మహాయజ్ఞం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహారాజ కళాశాల మైదానంలో 50 వేల మంది హనుమంతుడిని స్మరిస్తూ ప్రార్థనలు చేశారు. రైతులు, సైనికులు, సామాన్యుల క్షేమం కోసం పారాయణం చేస్తున్నారు. శ్రీదత్త విజయానందతీర్థ స్వామీజీతో గణపతి సచ్చిదానంద స్వామీజీ పవమాన హోమానికి పూర్ణాహుతిని సమర్పించారు. ఎమ్మెల్యే శ్రీవత్స, కె.హరీశ్‌గౌడ, జి.టి.దేవేగౌడ, మాజీ ఎమ్మెల్యే ఎం.కె.సోమశేఖర్, నటుడు వసిష్టసింహ దంపతులు, దత్తపీఠంకార్యదర్శి హెచ్.వి.ప్రసాద్, స్థానిక ప్రముఖులు స్వామీజీలను స్వాగతించారు. సుందరకాండ కథా సారాంశంతో జరిగిన పారాయణం రెండు గంటల పాటు నిరంతరంగా సాగింది. 18 సార్లు చాలీసా పఠనం చేశారు. దేశవిదేశాల నుంచి హనుమంతుడి భక్తులు భగవద్ధ్వజంతో నృత్యం చేసి ఆరాధించారు.

కేధారనాథ ఆలయ నమూనా

మహాశివరాత్రి సందర్భంగా కెంగేరి ఉపనగరంలో గణేశ మైదానంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కేధారనాథ ఆలయాన్ని నిర్మించి లింగ దర్శనాన్ని భక్తులకు కల్పించనున్నారు. యశ్వంతపుర ఎమ్మెల్యే ఎస్.టి.సోమశేఖర్ నేతృత్వంతో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. కేధారనాథస్వామి లింగప్రతిష్ఠ, మహారుద్రాభిషేకం కొనసాగనున్నాయి. సాయంత్రం గాయకుడు విజయప్రకాశ్, కర్ణాటక జానపద కళాకారిణి సవితక్కతో శివస్మరణం కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు.

- న్యూస్‌టుడే, బెంగళూరు (కెంగేరి)

పర్వదినానికి సర్వం సిద్ధం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాష్ట్రంలోనే భక్తులు ఆరాధించే జేపీ నగరలో ఉన్న శివబాలయోగి మహారాజ్ ఆశ్రమం మహాశివరాత్రి పర్వదినానికి సిద్ధమైంది. రాత్రింతా భక్తులు జాగారం చేస్తారు. రాష్ట్ర నలుమూలలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు మహాశివరాత్రికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాంప్రదాయిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు. రుద్రాక్ష చెట్ల మధ్య శివలింగాకారం దేవస్థానంలో లింగాకారం కలిగిన శివుడు ప్రత్యేక పూజలు అభిషేకాలు అందుకుంటారు. పర్వదినానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆశ్రమ ట్రస్టు కార్యాధ్యక్షుడు రాంబాబు తెలిపారు. ఆదివారం తెల్లవారుజాము నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, సాయంత్రం జయనగర వాసవి మహిళా మండలి, వెంకటేశ్వర భజన మండలి సభ్యులు భక్తిగీతాలను ఆలపిస్తారని, డాక్టర్ ఉషారామగౌడ భారతనాట్యం, శివానంద స్వరమధుర బృందం చేత భక్తిగీతాలు ఆలపిస్తారని వివరించారు. డాక్టర్ రశ్మి భట్, గౌరిభారద్వాజ్‌ల భారతనాట్యం ప్రదర్శన ఉంటుంది. అర్ధరాత్రి 12గంటల నుంచి మరుసటి రోజు ఉదయం వరకు భక్తులు చేతన్ బృందం సుందరకాండ నాటకాన్ని ప్రదర్శిస్తారని ఆయన వెల్లడించారు.

శివలింగాకారం శివుడు

చిన్నస్వామిలో స్టాండ్లకు క్రికెటర్ల పేర్లు

అనిల్‌కుంబ్లే, రాహుల్‌ద్రావిడ్‌లను సత్కరిస్తున్న నిర్వాహకులు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : చిన్నస్వామి క్రీడామైదానం సువర్ణ మహోత్సవ వేడుకల్లో ప్రపంచానికి ఈ ప్రదేశంలో ఉన్న స్టాండ్లకు క్రికెటర్లు అనిల్‌కుంబ్లే, రాహుల్‌ద్రవిడ్, శాంతరంగస్వామి పేర్లతో నామకరణం చేశారు. శుక్రవారం రాత్రి చిన్నస్వామి మైదానంలో నిర్వహించిన వేడుకల్లో కర్ణాటక క్రికెట్ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్‌ప్రసాద్, ఉపాధ్యక్షుడు సుజిత్ సోమసుందర్, కార్యదర్శి సంతోష్‌మెనెన్, స్టేడియం విజయ్ మృత్యుంజయ, సంయుక్త కార్యదర్శి బి.కె.రవి, కోశాధికారి మధుకర్ తదితరులు మాజీ క్రికెటర్లను సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్‌ప్రసాద్ మాట్లాడుతూ చిన్నస్వామి స్టేడియంలో వివిధ కారణాలతో ఇక్కడ ఆగిపోయిన పోటీలను తిరిగి నిర్వహించేందుకు అనుమతి లభించిందన్నారు. ఐపీఎల్ పోటీలతో పాటు అంతర్జాతీయ పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రాహుల్‌ద్రావిడ్ మాట్లాడుతూ తాను తొలి సారి క్రికెట్ వీక్షించేందుకు తన తండ్రితో ఇక్కడికి విచ్చేశానన్నారు. భారత-ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన పోటీలో తన అభిమాని జి.ఆర్.విశ్వనాథ్ బ్యాటింగ్ చూడాలనే ఆశతో వెళ్లానని గుర్తు చేసుకున్నారు. ఆ పోటీలో సునీల్‌గావస్కర్ సెంచరీ నమోదు చేసినట్లు తెలిపారు. క్రికెట్‌పై ఆసక్తితో తాను 14 ఏళ్ల వేసవి శిక్షణ శిబిరంలో చేరానన్నారు. పి.ఎస్.విశ్వనాథ్, కేకే తారాపూర్ మార్గదర్శకంలో ఆటలో పట్టు సాధించినట్లు వెల్లడించారు. తాను ప్రాక్టీస్ చేసేటప్పుడు జాతీయ జట్టులో ఆడిన అనిల్‌కుంబ్లే, జావగల్ శ్రీనాథ్, వెంకటేశ్‌ప్రసాద్, సునీల్‌జోషి, దొడ్డగణేశ్ వంటి దిగ్గజాలు బౌలింగ్ చేసేవారన్నారు. వారితో కలిసి ఆడడం తనకు ఆనందంగా ఉందన్నారు.

నివాళి

ఇటీవల పరమపదించిన మాజీ మంత్రి భీమణ్ణ ఖండ్రె సంస్మరణ సభ శనివారం సాయంత్రం బెంగళూరు ప్యాలెస్ మైదానంలో నిర్వహించారు. ప్రముఖులు నివాళులర్పించారు. భీమణ్ణ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఆయన తనయుడు- మంత్రి ఈశ్వర్ ఖండ్రె. చిత్రంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప తదితరులు పాల్గొన్నారు.

(న్యూస్‌టుడే, సదాశివనగర)

విద్యార్థులకు వినయ విధేయతలు ముఖ్యం

పావగడ, న్యూస్‌టుడే : విద్యార్థులు విద్యతో పాటు వినయ, విధేయతలు నేర్చుకుని సంస్కారవంతులుగా మెలగాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు డి.ఎస్.సత్యనారాయణ పేర్కొన్నారు. తాలూకాలోని కిలార్లహళ్లి గ్రామంలోని విజయశ్రీ విద్యాసంస్థ పాఠశాల వార్షికోత్సవాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఎంత చదివినా సంస్కారం లేకపోతే వృథా అవుతుందన్నారు. వార్షికోత్సవ సమారంభంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి అంజనేశెట్టి, విశ్రాంత ఉపాధ్యాయుడు రామలింగగౌడ, గ్రామ పంచాయతీ సభ్యుడు కృష్ణమూర్తి, సి.ఆర్.పి. శ్రీనివాసమూర్తి, కార్యదర్శి కమలాశెట్టి, ఓంకారనాయక, పాఠశాల సిబ్బంది, పోషకులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రముఖులు

ఉత్తమ విద్యావసతులతో అభివృద్ధి

చిత్రదుర్గ, న్యూస్‌టుడే : వెనుకబడిన వర్గాలు, ముఖ్యంగా ఒక్కలిగుల సామాజికవర్గం అభివృద్ధికి మంచి విద్యాశాలలు కల్పించాలని విధానసభ ప్రతిపక్ష నేత ఆర్.అశోక్ పేర్కొన్నారు. ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులైన ప్రతిభావంత విద్యార్థులకు ఆయన పురస్కారాలు అందజేశారు. ప్రతి తాలూకాలో విద్యార్థుల వసతి గృహాలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్పీ గోవిందకారజోళ, ఎమ్మెల్సీ నవీన్, ప్రసన్ననాథస్వామి, విశ్రాంత ఇంజనీర్ రవీంద్రప్ప, జేడీఎస్ నాయకుడు యశోధర, వక్కలిగ సంఘం డైరెక్టర్ తిమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు చేతన్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న ఆర్.అశోక్, స్వామీజీ, నాయకులు

రూ.16.95 కోట్ల స్థిరాస్తి జప్తు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : సిరి వైభవ సౌహార్ద సహకార మండలిలో వంచన కేసు సంబంధించి సొసైటీ పూర్వ అధ్యక్షులు బీఎస్ నాగభూషణ్, ఆమె భర్త, సీఈఓ. వీణా రాజేశ్‌ల పేరిట ఉన్న రూ.16.95 కోట్ల స్థిరాస్తిని ఈడీ అధికారులు జప్తు చేసుకున్నారు. మైసూరు, రామనగర జిల్లాల్లో వారి పేరిట ఉన్న ఆస్తులు, పొలాలను జప్తు చేసుకున్నామని అధికారులు తెలిపారు. వీరిద్దరూ 2011లో ఉత్తరహళ్లిలో సహకార సంఘాన్ని ఏర్పాటు చేశారు. బెంగళూరులో వేర్వేరు ప్రాంతాల్లో శాఖలను ప్రారంభించారు. వీరు వంచనకు పాల్పడ్డారని సుబ్రహ్మణ్యపుర ఠాణాలో 2022లో కేసు నమోదైంది. బ్యాంకులో జమైన నగదుకు తామే రుణాన్ని మంజూరు చేసుకుని ఆస్తులు కొనుగోలు చేసుకున్నారని ఈడీ గుర్తించింది.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

పోటీలను ప్రారంభిస్తున్న లోకేశ్ పాలేగార్

పావగడ, న్యూస్‌టుడే : క్రీడాస్ఫూర్తితో ఆడితే మానసికంగా, శారీరకంగా వృద్ధి పొందవచ్చని కె.టి.హళ్లి వ్యవసాయ సేవా సహకార సంఘం సభ్యుడు లోకేశ్ పాళేగార్ తెలిపారు. శివరాత్రి పండగను పురస్కరించుకొని శనివారం తాలూకాలోని కరియమ్మనపాళ్య గ్రామంలో టెన్నిస్ బాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించినపుడే క్రీడాకారుల మధ్య క్రీడాస్ఫూర్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ మాజీ సభ్యులు అంజననాయక, ఓంకారనాయక, కుమార్, అంజినాయక, రమేశ్ నాయక, హెంజారప్ప, శ్రీరామనాయక, భాస్కర్‌నాయక తదితరులు పాల్గొన్నారు.

కాలువ గట్టున ఆ గృహిణి ఏమైనట్లు?

హాసన, న్యూస్‌టుడే : హాసన తాలూకా కల్కెరె గ్రామంలో వివాహానికి చిక్కమగళూరు నుంచి వచ్చిన ప్రియాంక (32) అనే గృహిణి అనుమానాస్పదంగా కనిపించకుండా పోయింది. తుమకూరు జిల్లా కుణిగల్‌కు చెందిన ఆమె వివాహం అనంతరం చిక్కమగళూరులో ఉంటోంది. ధర్మస్థలకు పాదయాత్రగా వెళుతున్న భక్తులకు ప్రియాంక ఆధార్ కార్డు లభించింది. దానిలో ఉన్న నంబరుకు ఫోన్ చేయగా, ఆమె భర్త మాట్లాడారు. మీ భార్య ఆధార్ కార్డు దొరికిందని చెప్పగా, కల్కెర గ్రామం వద్దకు వచ్చారు. జాతీయ రహదారి 373లో ఒక కాలువ పక్కన ఆమె చెప్పులు, దుస్తులు, వ్యానిటీ బాగ్ లభించాయి. ఆమె ఒంటిపై రూ.30 లక్షల విలువైన ఆభరణాలు ఉన్నాయని ప్రియాంక భర్త తెలిపారు. ప్రియాంక కోసం అరెహళ్లి, బేలూరు ఠాణాల పోలీసులు సంయుక్తంగా గాలింపు చేపట్టారు.

పదహారేళ్లకు.. దొరికాడు

చామరాజనగర, న్యూస్‌టుడే : బెయిలు తీసుకుని పదహారేళ్లుగా విచారణకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్న సఫి అనే వ్యక్తిని నంజనగూడు గ్రామీణ ఠాణా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. నంజనగూడు నీలకంఠనగరకు చెందిన నిందితుడు ఆటో డ్రైవరు. రోడ్డు ప్రమాదంలో ఒకరి మరణానికి కారకుడైన అతనికి చామరాజనగర జేఎంఎఫ్‌సీ న్యాయస్థానం 2010లో ఒక ఏడాది కారాగార శిక్ష విధించింది. కొద్ది రోజులు కారాగారంలో ఉండి, బెయిలుపై బయటకు వచ్చి మళ్లీ వెనక్కు వెళ్లలేదు. తన ఇంటికి రహస్యంగా వచ్చి వెళుతున్న సమయంలో పోలీసులు కార్యాచరణ నిర్వహించి సఫిని అరెస్టు చేశారు.

'గనుల' వ్యాజ్యం వాయిదా

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చట్టపరిధిని దాటి గనుల తవ్వకాలకు అనుమతులు ఇచ్చారని బెంగళూరు నగరానికి చెందిన పారిశ్రామికవేత్త ఎంపీ వేణుగోపాల్ ఆరోపించారు. సీబీఐ అధికారులు ముఖ్యమంత్రిని విచారించేందుకు గవర్నర్ అనుమతి ఇచ్చేలా ఆదేశించాలని కోరుతూ వేసుకున్న అర్జీని జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ సీఎం పుణచ్చల పీఠం ఏప్రిల్ 17కు వాయిదా వేసింది. ముఖ్యమంత్రి తరపున సీనియరు న్యాయవాది శశికిరణ్ శెట్టి హాజరయ్యారు. గతంలో న్యాయస్థానం ఈ అర్జీని తోసిపుచ్చినా, అర్జీదారుడు ఉద్దేశపూర్వకంగా మళ్లీ కోర్టును ఆశ్రయించారని ఆరోపించారు. గనుల శాఖ నిబంధనలకు అనుగుణంగానే ఖనిజాల తవ్వకాలకు అనుమతులు ఇచ్చిందని చెప్పారు. అర్జీదారుడు, ఆయన తరపు న్యాయవాది హాజరు కాకపోవడంతో తదుపరి విచారణను వాయిదా వేస్తున్నామని ధర్మాసనం ప్రకటించింది.

పరిసరాల సంరక్షణకు వాక్‌థాన్

పరిసరాల సంరక్షణ కోసం శనివారం కబ్బన్ పార్కులో వివిధ సంఘాల సభ్యులు వాక్‌థాన్ నిర్వహించారు. ఉద్యానవనం చుట్టూ మూడు కిలోమీటర్ల వాక్‌థాన్ చేశారు. పరిసరాల సంరక్షణకు నడక చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. నగర పరిసరాలను సంరక్షించకపోతే వాతావరణం కనుమరగవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సహజసిద్ధమైన ప్రకృతిని సంరక్షించుకుంటే స్వచ్ఛమైన గాలి దొరుకుతుందన్నారు. ఉద్యానవనాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.

- న్యూస్‌టుడే, బెంగళూరు (యశ్వంతపుర)

భక్తులకు కళావిందు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : మహాశివరాత్రి జాగరణ చేసే భక్తులకు నాట్య సంగమ సంస్థ కళావిందులను పంచనుంది. హనుమంతనగర్ లక్ష్మీపుర ప్రాంతంలో సాయంత్రం నుంచి మొదలయ్యే ఈ కళావిందులో బాలబాలికలచే దేవదేవతల వేషధారణలు కనువిందు చేయనున్నాయి. ది డాన్స్ నృత్య బృందంచే నాట్యలహరి, సాయంత్రం కవిగోష్టిలో సుజాత లక్ష్మీపుర, హెచ్.లక్ష్మీనారాయణ, మురళీకృష్ణ, తన్మయ ప్రకాశ్ తదితరులు కవితలను వినిపించనున్నారు. అనంతరం సీనియర్ సిటిజన్లను సత్కరిస్తారు. రాత్రికి కవన్, పల్లవి, తుషార, హృత్విక రవికుమార్, మనస్వి శ్రీధర్, తదితర కళాకారిణులతో భరతనాట్యం, కథక్ నృత్యాలు ఉంటాయి.

దీపికామణుల సుందర వేషాలు

ఫుట్‌బాల్ క్లబ్‌తో హోస్మత్ ఆసుపత్రి ఒప్పందం

జెర్సీ ఆవిష్కరిస్తున్న అనీషాచాండీ, మహమ్మద్ రఫీక్ తదితరులు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : క్రీడా, వైద్య రంగాల్లో మూడు దశకాల నుంచి పనిచేస్తున్న హోస్మత్ ఆసుపత్రి, సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ (ఎస్.యు.ఎఫ్.సి)తో వైద్యసేవలకు ఒప్పందం కుదుర్చుకుంది. హోస్మత్ ఆసుపత్రి వ్యవస్థాపక డైరెక్టర్ అనిశాచాండీ ఎక్కార్డ్ మాట్లాడుతూ ఆధునిక క్రీడ రంగానికి వైద్య సేవలవసరమని, ప్రమాదాల సమయంలో గాయాలకు చికిత్స చాలా ముఖ్యమన్నారు. ఫుట్‌బాల్ క్లబ్ సీఈవో మహమ్మద్ రఫిక్ మాట్లాడుతూ ప్రమాద సమయాల్లో చికిత్స సేవలో ముందంజలో ఉన్న హోస్మత్ ఆసుపత్రితో ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు.

భారత్ విజయాన్ని కాంక్షించిన బాలలు

కొలంబోలోని ప్రేమదాస క్రీడా ప్రాంగణంలో ఆదివారం జరగనున్న ప్రపంచ కప్..భారత్-పాక్ టీ-20 పోటీ సందర్భంగా దావణగెరె అభిమానులు టీమిండియా జట్టుకు శుభం తెలిపారు. శనివారం దావణగెరె జిల్లా హొన్నాళి అంబేడ్కర్ ప్రభుత్వ వసతి నిలయం బాలలు పాకిస్తాన్ జట్టుపై భారత్ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మువ్వన్నెల జెండాతో 'గెద్దు బా ఇండియా-గెలిచి రా ఇండియా' నినాదాలతో సామూహికంగా భారతజట్టుపై తమ అభిమానాన్ని చాటుకొన్నారు.. - న్యూస్‌టుడే, బెంగళూరు (క్రీడలు)

సఖీ ఉమెన్ ఆటో యాప్ ఆవిష్కరణ

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : బసవనగుడి దొడ్డగణపతి ఆలయ ఆవరణలో శనివారం సఖీ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సఖీ ఉమెన్ యాప్, ఆటోలను ఎమ్మెల్యే ఎల్.ఎ.రవిసుబ్రహ్మణ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఈ సఖీ ఆటోలు మహిళల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తాయన్నారు. డీసీపీ మాట్లాడుతూ మహిళా ఆటో డ్రైవర్ల సంక్షేమం, రక్షణ కల్పించేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందన్నారు. వ్యవస్థాపక డైరెక్టర్ కృష్ణవీపారేక్, ముఖ్యురాలు గీతాచంద్రశేఖర్, సమాజసేవకుడు కె.వి.రామచంద్ర, బీకే ప్రసన్న, కర్ణాటక మహిళా ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధి ప్రభావతి పాల్గొన్నారు.

ముఖ్యులతో సఖీ మహిళా డ్రైవర్లు

(c) eenadu

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

హెళవలను ఎస్టీలో చేర్చాలని వినతి


సీఎంకు వినతిపత్రం ఇస్తున్న ప్రతినిధులు

రాయచూరు, న్యూస్‌టుడే : హెళవ సామాజిక వర్గాన్ని ఎస్టీలో చేర్చడానికి క్యాబినెట్‌లో ఆమోదించి కేంద్రానికి సిఫార్సు చేయాలని 'అఖిల కర్ణాటక హెళవ సమాజం' ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాజ్యాధ్యక్షుడు నాగరాజ్ గురూజీ నాయకత్వంలో ప్రతినిధులు బెంగళూరులో సీఎంకు వినతిపత్రాన్ని సమర్పించారు. హంపీ విశ్వవిద్యాలయం మానవశాస్త్రం విభాగంలో పనిచేసిన డాక్టర్ ఎల్.శ్రీనివాస్ నేతృత్వంలో అధ్యయనం జరిగిందని, ఆయన 2018లో ఎస్టీలో చేర్చాలని సిఫార్సు చేసినట్లు వివరించారు.

రథోత్సవంలో 'కుమార' సందడి

రథోత్సవంలో స్థానిక నేతలతో కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : జేపీనగర శ్రీ తిరుమల గిరి లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వార్షికోత్సవంలో భాగంగా శనివారం నిర్వహించిన బ్రహ్మ రథోత్సవంలో కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి పాల్గొన్నారు. శనివారం ఉదయం నిత్యపూజ, యాగశాల కార్యక్రమాల అనంతరం బ్రహ్మరథోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం శ్రీవారికి 'సంబెరమాళ్' పేరిట ప్రత్యేక అలంకారంతో తిరువీధి ఉత్సవాన్ని నిర్వహించారు. అశ్వవాహనోత్సవంతో శనివారం నాటి కార్యక్రమాలు ముగిశాయి.

ప్రగతిరథం.. శరవేగం

హావేరి సభలో సిద్ధు

హావేరి, న్యూస్‌టుడే : రెవెన్యూ శాఖ విప్లవాత్మక ప్రగతిని సాధిస్తోందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రశంసలు గుప్పించారు. రెవెన్యూ మంత్రి కృష్ణబైరేగౌడ నేతృత్వంలో ఇప్పటి వరకు 2.20 లక్షల కుటుంబాలకు భూమి హక్కు పత్రాలు పంపిణీ చేశామని వెల్లడించారు. కర్ణాటక స్థూల జాతీయోత్పత్తి దేశంలోనే అగ్రస్థానంలో ఉందంటూ ప్రజలకు మద్దతు ఉన్న ప్రభుత్వం కారణమని విశ్లేషించారు. వస్తువులు, సేవల పన్నుల సేకరణలోనూ రాష్ట్రం రికార్డు వేగంతో ముందుకు కొనసాగుతోందని చెప్పారు. భాజపా నాయకులు బసవరాజ బొమ్మై, ప్రహ్లాద్ జోషి, జగదీశ్ శెట్టర్ తదితరులు కర్ణాటకకు జరుగుతున్న అన్యాయంపై పార్లమెంటులో ప్రశ్నించడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తయిన నేపథ్యంలో హావేరిలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకు హక్కు పత్రాలు వితరణ చేసి మాట్లాడారు. కేంద్రం కర్ణాటకకు అన్యాయం చేస్తున్నా, అన్నింటినీ తట్టుకుంటూనే ఆయా పథకాలను జారీ చేస్తున్నామని చెప్పారు. తమది ఇచ్చిన హామీలకు కట్టుబడి, జారీ చేసే ప్రభుత్వమని పేర్కొన్నారు. గ్యారెంటీ పథకాలకు ఇప్పటి వరకు రూ.1.18 లక్షల కోట్లు నేరుగా ప్రజలకు చేర్చామని చెప్పారు. భాజపా నాయకులు ప్రజలను తప్పుదారిలో నడిపిస్తున్నారని ఆరోపించారు. కుల, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా అసమానతలను తొలగించేందుకు గ్యారంటీలు జారీ చేస్తున్నామని చెప్పారు. జీఎస్టీ వాటాలోనూ కేంద్రం తీరుతో రూ.12-15 వేల కోట్ల నష్టం వాటిల్లుతుందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సమీక్షించి, జిల్లా నుంచి వచ్చిన డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జనసేవలో వెయ్యి రోజుల సార్థకత భాగంగా గ్యారెంటీ సమర్పణ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రులు కృష్ణ బైరేగౌడ, శివానంద పాటిల్, హెచ్‌కే పాటిల్, సతీశ్ జార్కిహొళి, పరమేశ్వర్, కేహెచ్ మునియప్ప, గ్యారెంటీ అనుష్ఠాన సమితి అధ్యక్షుడు హెచ్‌ఎం రేవణ్ణ, ఎమ్మెల్సీ సలీం అహ్మద్‌తో పాటు 20కు పైగా ఎమ్మెల్యేలు, నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

లబ్ధిదారునికి కారు నమూనా తాళం అందిస్తున్న ముఖ్యమంత్రి

గూటగోడికి చెందిన శిల్పులు రూపొందించిన శిల్ప కళాకృతి చిత్రం

మహాశివరాత్రి పండగకు వేళాయె..

రాయచూరు, న్యూస్‌టుడే : మహాశివరాత్రి పర్వదినం మడియలు విచ్చేశాయి. సర్వ మంగళప్రదుడు, భక్తసాగరుడు, కరుణామయుడైన శివయ్య దర్శనభాగ్యానికి భక్తులు నిరీక్షిస్తున్నారు. పండగను వైభవంగా జరుపుకొనేందుకు జిల్లాలోని శైవక్షేత్రాలను సిద్ధం చేశారు. ప్రసిద్ధి చెందిన రాయచూరులోని నందీశ్వర, చంద్రమౌళీశ్వర, రామలింగేశ్వర, వీరభద్రేశ్వర, ఈశ్వర, ఏగనూరు దేవస్థానాలు, తాలూకాలోని సూగూరేశ్వర ఆలయం, సిరివార తాలూకా అత్తనూరు క్యాంపు, సింధనూరు తాలూకా గాంధీనగర శివాలయాలు, లింగసూగూరులోని అమరేశ్వర గుడిని ముస్తాబు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన బారికేడ్లు ఏర్పాటు చేశారు. శనివారం అర్ధరాత్రి 12 గంటలకు మొదలైన శివలింగ దర్శనం, అభిషేకాలు.. . ఆదివారం రాత్రి 12 గంటల వరకు చేసుకునేందుకు ఆలయ సమితులు అవకాశం కల్పించాయి. ఉపవాసం, రాత్రి జాగరణ చేసే భక్తులకు సూర్యాస్తమయం తర్వాత అల్పాహారాన్ని పంపిణీ చేస్తారు. ఉదయం దద్దోజనం తర్వాత భక్తులకు సేవా సంస్థలు పండ్లు, ఖర్జూరం, పానీయాలను అందజేస్తాయి. జిల్లా కేంద్రంలోని నందీశ్వర ఆలయం వద్ద శనివారం ఉదయం నుంచి భక్తుల సందడి మొదలైంది. పండగ వేళ 25 వేల మంది భక్తులు వస్తారని అంచనా వేసినట్లు శ్రీనందీశ్వర సామాసేవా ట్రస్టు ఉపాధ్యక్షుడు, ప్రధాన అర్చకుడు సంజయ్‌స్వామి తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పటిష్ఠమైన ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. 300 బస్తాల బొరుగులతో ఉగ్గాని చేయిస్తున్నామని, పది కిలోల ఖర్జూరం, 400 కిలోల ద్రాక్ష, ఒకటిన్నర క్వింటాళ్ల గుగ్గిళ్లను పంపిణీ చేస్తామని వివరించారు. ఎమ్మెల్సీ వసంతకుమార్ 10 వేల నీటి సీసాలను ఇవ్వనున్నారని వెల్లడించారు. చంద్రమౌళేశ్వర ఆలయంలో ఉదయం 10 గంటల నుంచి పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తామని, సాయంత్రం 5 నుంచి భజన, సంగీత కార్యక్రమాలు ఉంటాయని ఆలయ సమితి ముఖ్యులు తెలిపారు.

నందీశ్వర ఆలయం వద్ద నిర్మించిన బారికేడ్లు

చంద్రమౌళేశ్వర వద్ద ఏర్పాట్లు

శ్రీశైలానికి పెద్ద ఎత్తున భక్తులు

శ్రీశైల మల్లికార్జునస్వామిని దర్శించుకునేందుకు జిల్లా నుంచి వెళుతున్న భక్తులతో ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణాలు కిటకిటలాడాయి. రెండు రోజులుగా బస్సులు నిండిపోతున్నాయి. చివరి రోజు బస్సులు కోసం భక్తులు వేచి ఉన్నారు. జిల్లాలోని అన్ని డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. కార్లు, ఇతర వాహనాల్లో తరలివెళ్లారు.

పడగలెత్తిన కుంభకోణాలు

భాజపా విమర్శనాస్త్రాలు

గోడపత్రికలను ప్రదర్శిస్తున్న అశ్వత్థ నారాయణ, విజయేంద్ర, గోవింద కారజోళ

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజుల్లో అంతే సంఖ్యలో కుంభకోణాలకు పాల్పడినట్లు భాజపా అధ్యక్షుడు బీవై విజయేంద్ర దుయ్యబట్టారు. పథకాల కోసం ప్రజలు ఒళ్లంతా కళ్లు చేసుకుని వేచి ఉండేలా ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు. మహాత్మునిపై భాజపాకు మొదటి నుంచి గౌరవం ఉందని, అసలు విషయాన్ని విస్మరించి, కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారని నిప్పులు చెరిగారు. ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన, వెయ్యి కుంభకోణాల పేరిట ప్రత్యేకంగా రూపొందించిన గోడపత్రికలను మాజీ ఉప ముఖ్యమంత్రులు అశ్వత్థ నారాయణ, గోవింద కారజోళతో కలిసి పార్టీ ప్రధాన కార్యాలయం 'జగన్నాథ భవన్'లో విడుదల చేసి మాట్లాడారు. 'పిల్లి కళ్లుమూసుకుని పాలు తాగుతూ తనను ఎవరూ చూడడం లేదు' అనుకున్నట్లు కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో రూ.170 కోట్లతో చేయించిన కులగణతిని పక్కన పడేసి, మళ్లీ రూ.450 కోట్లతో చేయించిన నివేదికను కూడా పరిగణనలోకి తీసుకోలేదన్నారు. ప్రజల చెవిలో పువ్వులు పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శలు గుప్పించారు. అవినీతిలో దేశానికి తామే ఆదర్శం అన్నట్లు నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని దివాలా అంచున నిలిపిన ఘనత సిద్ధరామయ్యకే దక్కుతుందన్నారు. పాత పింఛను విధానాన్ని జారీ చేయకపోవడం, నీటిపారుదల శాఖకు నిధులు కేటాయిస్తామని ప్రకటనలకే పరిమితం కావడం, పాలనను బెంగళూరు, మైసూరుకు మాత్రమే పరిమితం చేయడం ఈ ప్రభుత్వ సాధనలని ఎద్దేవా చేశారు. గృహలక్ష్మిలకు ఇవ్వవలసిన నగదు 'బెళగావి లక్ష్మి'కి వెళుతోందని ఆరోపించారు. నిధులకు సంబంధించి వివరాలు అడిగితే, తమపైనే ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కేంద్రం విడుదల చేసిన రూ.1323.96 కోట్ల నిధులను ఆయా పథకాలకు వినియోగించకుండా, తమ పథకాలు, ఇతర శాఖల అవసరాలకు ప్రభుత్వం వెచ్చించిదన్నారు. నగదు వినియోగానికి సంబంధించి నకిలీ పత్రాలను కేంద్రానికి పంపించిందని ఆరోపించారు.

విద్యార్థులకు ప్రతిభాన్వేషణ పరీక్ష

ప్రశంసాపత్రాలతో విద్యార్థినులు

రాయచూరు, న్యూస్‌టుడే : విద్యార్థులు పాఠ్యేతర విషయాలపై అవగాహన పెంపొందించేందుకు పత్రికలు, పుస్తకాలు చదవాలని జిల్లా కన్నడ సాహిత్య పరిషత్ సహ కార్యదర్శి, ఉపాధ్యాయుడు దండప్ప బిరాదార్ సలహా ఇచ్చారు. ఎంపీ ప్రకాశ్ పీయూసీ కళాశాల రాయచూరు తాలూకా ఉడమగల్ ఖానాపూరు ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ప్రతిభాన్వేషణ పరీక్ష నిర్వహించింది. విజేతలైన గీతా, భావన, ప్రతిభకు ప్రశంసాపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిరాదార్ ప్రసంగిస్తూ పదిలో ఎక్కువ మార్కులు సాధించేందుకు ఈ పోటీలు ఉపకరిస్తాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థిదశలోనే ప్రపంచ జ్ఞానాన్ని పొందేందుకు కొంత సమయాన్ని కేటాయించాలని విద్యార్థులను సూచించారు. కళాశాల యాజమాన్యం ఇలాంటి పరీక్షలను పాఠశాలల్లో తరచూ జరపాలని విజ్ఞప్తి చేశారు. పీయూసీ కళాశాల ప్రిన్సిపల్ భీమరాయ, అధ్యాపకుడు అక్షయకుమార్, పాఠశాల ముఖ్యగురువు వీరేశ్ అంగడి ప్రసంగించారు.

సర్కారు ఉత్తుత్తి ప్రచారం

తూర్పారబట్టిన కుమార

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : గ్యారంటీ పథకాలతో సమన్యాయం కల్పిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటున్న ప్రకటనలకు రానున్న ఎన్నికల్లో ప్రజలే బదులిస్తారని కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి పేర్కొన్నారు. పార్టీ కార్యాలయం జేపీ భవన్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న ప్రభుత్వం 'పౌతీ ఖాతా' వితరణ చేసి, హక్కు పత్రాలను అందిస్తున్నామని ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదమన్నారు. రెండున్నరేళ్లలో 2.20 లక్షల మందికి హక్కు పత్రాలు ఇచ్చామని ప్రభుత్వం అబద్ధపు ప్రచారాన్ని చేసుకుంటోందని దుయ్యబట్టారు. భూగ్యారెంటీ ప్రభుత్వం చేస్తున్న ఆరో గ్యారెంటీనా అని ప్రశ్నించారు. చిక్కబళ్లాపుర, కోలారు జిల్లాల్లో రెవెన్యూ శాఖ అధికారులు చేస్తున్న తప్పులతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. ప్రజలందరూ రుణ పాశంలో చిక్కుకోగా, మంత్రివర్గంలోని 33 మంది మాత్రం శ్రీమంతులు అవుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విదేశీ పర్యటనకు వెళ్లినా, రిసార్టులకు వెళ్లినా తమకు అభ్యంతరం లేదని, ముందుగా ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో తాను మళ్లీ ముఖ్యమంత్రిని అవుతానా లేదా అనేది ఇప్పుడే చెప్పలేనని అన్నారు. కుమారస్వామి ముఖ్యమంత్రి కావాలంటే దళ్ కనీసం 130 స్థానాలు గెలవాలని మిత్రపక్ష నాయకుడు చలువాది నారాయణ స్వామి చేసిన వ్యాఖ్యలు తనకు గుర్తున్నాయని చెప్పారు. అవినీతి పాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని గద్దె దించడమే తమ పార్టీ మొదటి లక్ష్యమని పేర్కొన్నారు.

పూల్వామ అమరులకు నివాళులు

ప్రదర్శనలో మాజీ సైనికులు

రాయచూరు, న్యూస్‌టుడే : పూల్వామలో గతంలో జరిగిన ఉగ్రదాడిలో అమరవీరులైన యోధులకు కేంద్ర రిజర్వు పోలీస్ మాజీ సైనికుల క్షేమాభివృద్ధి సంఘం, అఖిల కర్ణాటక మాజీ సైనికుల సంఘం శనివారం నివాళులు అర్పించింది. ప్రతినిధులు తొలుత బసవేశ్వర కూడలి వద్ద బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాల వేశారు. త్రివర్ణ పతాకాలు పట్టుకుని అమరులకు, భరతమాతకు జై అంటూ నినాదాలు చేస్తూ అంబేడ్కర్ కూడలికి ర్యాలీగా చేరుకున్నారు. అంబేడ్కర్ ప్రతిమకు పూలమాల వేశారు. అనంతరం అక్కడ అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కృష్ణమూర్తి మాట్లాడుతూ ఏడేళ్ల క్రితం జరిగిన దాడిలో 44 మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి త్యాగాలను స్మరించుకునేందుకు ఏటా ఫిబ్రవరి 14న నివాళులర్పిస్తామని వెల్లడించారు.

ఘోర రోడ్డు ప్రమాదం..ముగ్గురి దుర్మరణం

తిమ్మన్నపల్లి శివారు 167 జాతీయ రహదారిపై కల్వర్టును ఢీ కొట్టిన వాహనం

ఊర్కొండ, న్యూస్‌టుడే: తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం తిమ్మన్నపల్లి గ్రామ శివారులో జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో కర్ణాటకకు చెందిన ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...కర్ణాటక రాష్ట్రం విజయాపుర జిల్లా తులుకుట్టి మండలం కల్కేరి గ్రామానికి చెందిన రాంరెడ్డి దేశాయ్(50) తమ కుటుంబసభ్యులు, బంధువులు పది మందితో కలిసి మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలానికి క్రూయిజర్(తూఫాన్)లో శుక్రవారం రాత్రి 11 గంటలకు బయల్దేరారు. శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో తిమ్మన్నపల్లి గ్రామ సమీపంలో 167 జాతీయ రహదారిపై రోడ్డు పక్కన కల్వర్టును ఈ వాహనం బలంగా ఢీకొట్టడంతో రాంరెడ్డి దేశాయ్(50), మేఘనారెడ్డి దేశాయ్(45), మహాదేవి(65) అక్కడికక్కడే మృతి చెందారు. విజయాపురి జిల్లా నర్సలగిరికి గ్రామానికి చెందిన నీలమ్మ, ఇస్లాపూర్‌కు చెందిన బసవరాజ్, కల్కేరికి చెందిన మల్లమ్మ, నరసలపురికి చెందిన శివమునప్ప, రామన్‌గౌడ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని క్షతగాత్రులను సమీప కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. డ్రైవర్ నిద్ర మత్తులో ఉండటంతోనే ఈ ప్రమాదం జరిగిందని.. బాధితుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై కృష్ణదేవ తెలిపారు.

వైద్యుల సమ్మె హెచ్చరిక

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మె అనివార్యమని వైద్యులు హెచ్చరించారు. మార్చి 11 నుంచి 15 వరకు ఓపీడీలను బంద్ చేసి సమ్మెకు దిగుతామని, అప్పటికీ స్పందన రాకపోతే ఇతర విభాగాల్లోనూ సేవలు నిలిపివేస్తామని ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు ప్రకటించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటినా ఇప్పటి వరకు తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. తమ ఆందోళనల్లో ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది కూడా పాల్గొంటారని తెలిపారు.

మాదప్పకొండపై భారీ బందోబస్తు

చామరాజనగర, న్యూస్‌టుడే : మహాశివరాత్రిని పురస్కరించుకుని మలెమహదేశ్వర బెట్టకు భక్తులు పెద్ద సంఖ్యలో పాదయాత్రగా చేరుకుంటున్నారు. భద్రత కోసం 800 మంది సిబ్బంది, ఒక అదనపు ఎస్పీ, ఏడుగురు డీఎస్పీలు, 37 మంది ఎస్సైలు, 17 మంది సీఐలు, నాలుగు ప్లటూన్ల కేఎస్ఆర్పీ, నాలుగు ప్లటూన్ల డీఏఆర్, హోంగార్డులను నియమించామని జిల్లా ఎస్పీ ముత్తురాజ్ తెలిపారు. మలెమహదేశ్వర బెట్ట, తాళబెట్ట, కొళ్లేగాల బస్టాండ్ల వద్ద నేటి (ఆది) నుంచి ఐదు రోజుల పాటు జరిగే శివరాత్రి ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు వస్తారని అంచనా వేసుకున్నామని చెప్పారు. గతంతో పోల్చితే పాదయాత్రగా వస్తున్న భక్తుల సంఖ్య తగ్గిందని, పులులు, చిరుతల దాడులను దృష్టిలో ఉంచుకుని అటవీశాఖ సిబ్బంది కూడా అడవి మార్గంలో నిఘా ఉంచారని తెలిపారు.

మద్యం మత్తులో స్నేహితులే కడతేర్చారు

శివమొగ్గ: చిన్న విషయంలో జరిగిన గొడవలో శివమొగ్గ హొసమనె నివాసి శ్రీనివాస (36) హత్యకు గురయ్యాడు. తన ఇద్దరు స్నేహితులతో కలిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో శుక్రవారం రాత్రి మద్యం తాగాడు. ఆ సమయంలో జరిగిన గొడవలో అతని స్నేహితులు ఇద్దరూ కలిసి చొక్కా, ప్యాంటు విప్పదీసి, దాడి చేశారు. తలపై బండరాయి వేసి పరారయ్యారు. శ్రీనివాస మృతదేహాన్ని శనివారం ఉదయం గుర్తించారు.

శివరాత్రి సందర్భంగా శాంతియాత్ర

యాత్రలో జ్యోతిర్లింగాలు

రాయచూరు, న్యూస్‌టుడే : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాయం నగరంలో శాంతియాత్ర చేపట్టింది. విశ్వవిద్యాలయం ఆవరణలో శనివారం సాయంత్రం 4 గంటలకు యాత్ర ప్రారంభమైంది. బ్రహ్మకుమారీస్ విద్యాలయం సంచాలకురాలు స్మితా, ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్, కాంగ్రెస్ నాయకులు జయణ్ణ, నరసింహులు మాడగిరి యాత్రలో పాల్గొన్నారు. అంబేడ్కర్ కూడలి, తీనకందిల్, మహావీర, చంద్రమౌళేశ్వర, బసవేశ్వర కూడళ్ల మీదుగా సంచరించి సాయంత్రం 6 గంటలకు వాల్కాట్ మైదానానికి యాత్ర చేరింది. ఈ నెల 16వ తేదీ వరకు సాయంత్రం నుంచి రాత్రి వరకు వాల్కాట్ మైదానంలో జ్యోతిర్లింగాలను దర్శించుకోవచ్చు.

12 జ్యోతిర్లింగాల ప్రదర్శన

మాన్వి : ఓం మండలి శివశక్తి అవతార్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఈశ్వర దేవస్థానం వద్ద 12 జ్యోతిర్లింగాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఉమళి హొసూరు కిడిగణయ్యస్వామి ధర్మధ్వజారోహణ చేసి మాట్లాడారు. దేశంలోని ప్రసిద్ధిగాంచిన జ్యోతిర్లింగాల ప్రదర్శన ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. సేవా సంస్థాన్ సంచాలకురాలు అక్కమ్మక్క మాట్లాడుతూ ఆలయాలకు వెళ్లి జ్యోతిర్లింగాలను చూడలేని భక్తులు వాటి ప్రతి రూపాలను ఇక్కడ చూసేందుకు వీలుగా ఈ అవకాశం కల్పించినట్లు చెప్పారు. శివశక్తి మండలి సంచాలకుడు మంజునాథ్, ఎం.ఎం.హిరేమఠ, భక్తులు పాల్గొన్నారు.


ప్రదర్శనను ప్రారంభిస్తున్న కిడిగణయ్యస్వామి

నగరంలో నేడు సేవాలాల్ జయంతి

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లా పాలనా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో సంత్ సేవాలాల్ జయంతిని ఆచరిస్తామని కన్నడ, సాంస్కృతిక శాఖ సహాయక నిర్దేశకురాలు ఉత్తరాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్కడి జంబలదిన్ని రంగమందిరంలో ఉదయం 11 గంటలకు జయంత్యుత్సవం ప్రారంభమవుతుందన్నారు. లింగసూగూరు పట్టణంలోని ఒక కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుడు శరద ఎం.పవార్ మహనీయుడు సేవాలాల్ గురించి ఉపన్యసిస్తారని వివరించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించామని వెల్లడించారు.

సఫాయి అధ్యక్షుడి పర్యటన ఖరారు

రాయచూరు, న్యూస్‌టుడే : రాష్ట్ర సఫాయి కర్మచారిల కమిషన్ అధ్యక్షుడు పి.రఘు రాయచూరు పర్యటన ఖరారైంది. ఆయన 17వ తేదీ సాయంత్రం 4 గంటలకు యాదగిరిలో బయలుదేరి నగరానికి 6 గంటలకు చేరుకుని, ఇక్కడే బస చేస్తారు. 18వ తేదీ ఉదయం 10 గంటలకు రిమ్స్ ఆసుపత్రిలోని మ్యాన్‌హోల్స్ స్వచ్ఛతను పరిశీలిస్తారు. అనంతరం జిల్లాలోని స్థానిక సంస్థలు, ఇతర శాఖల్లో సేవలందిస్తున్న పౌర, స్వచ్ఛతా కార్మికులతో చర్చించి వారి సమస్యలను ఆలకిస్తారు. తర్వాత అధికారులతో ప్రగతిని సమీక్షిస్తారు. 19వ తేదీ బెంగళూరుకు ప్రయాణమవుతారని సంబంధిత అధికారులు వివరించారు.

ఆసుపత్రిలో చేరిన ఎమ్మెల్యే

హావేరి, న్యూస్‌టుడే : బ్యాడగి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే బసవరాజ శివణ్ణకు చిన్న స్థాయిలో గుండెపోటు రావడంతో చికిత్స కోసం హుబ్బళ్లిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో శుక్రవారం చేర్పించారు. ఆయనకు వైద్యులు చికిత్స కొనసాగించగా, పూర్తిగా కోలుకున్నారని వైద్యులు శనివారం తెలిపారు. హావేరిలో కాంగ్రెస్ సమావేశానికి వెళ్లేందుకు సిద్ధం అవుతున్న సమయంలో ఇంటి వద్దే గుండెపోటుకు గురయ్యారు. మంత్రి శివానంద పాటిల్‌తో పాటు, స్థానిక ఎమ్మెల్యేలు, నాయకులు బసవరాజ్ శివణ్ణను శనివారం పరామర్శించి, ధైర్యం చెప్పారు.

గాడిదలకు ప్రేమపెళ్లి!

తాను వివాహం చేయించిన గాడిదలతో వాటాళ్ నాగరాజ్

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకున్న కన్నడ పోరాట నాయకుడు వాటాళ్ నాగరాజ్ శనివారం ఇక్కడ రెండు గాడిదలకు వివాహం చేయించారు. ఆయన రెండున్నర దశాబ్దాలుగా ప్రేమికుల దినోత్సవం రోజు గాడిదలకు పెళ్లి చేయించడం పనిగా పెట్టుకున్నారు. పాత మైసూరు బ్యాంకు కూడలి నుంచి బెంగళూరులోని సంగొళ్లి రాయణ్ణ రైల్వే స్టేషన్ వరకు గాడిదలను ఊరేగింపుగా తీసుకువచ్చారు. వివాహం అయిన వెంటనే మగ గాడిద అక్కడి నుంచి పరుగుపెట్టుకుంటూ పరారైంది. స్థానికుల సహాయంతో వాటాళ్ పార్టీ కార్యకర్తలు మళ్లీ దాన్ని పట్టుకు వచ్చి ఆడ గాడిద పక్కన నిలిపారు. ప్రేమ అనేది మనుషులకు మాత్రమే పరిమితం కాదని, పశు, పక్ష్యాదులూ ప్రేమించుకుంటాయని వాటాళ్ పేర్కొన్నారు. ప్రేమించి వివాహం చేసుకునే వారికి ప్రభుత్వం రూ.3 లక్షల నగదు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సిరివారను సింధనూరులో కలిపితే పోరాటం

విలేకర్లతో మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్, తదితరులు

మాన్వి, న్యూస్‌టుడే : సింధనూరును జిల్లా కేంద్రంగా చేయాలని ప్రభుత్వంపై ఒత్తిళ్లున్న క్రమంలో ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోందని నిర్మల తుంగభద్ర అభియాన జిల్లా సంచాలకుడు ఎన్.ఉదయ్‌కుమార్ సాహుకార్ పేర్కొన్నారు. శనివారం ఇక్కడ నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సింధనూరును జిల్లా కేంద్రంగా మస్కి, లింగసుగూరు, సిరివార తాలూకాలను కలిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రాయచూరు నుంచి 33 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిరివార తాలూకాను 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న సింధనూరులో చేర్చటం తగదన్నారు. సిరివారను సింధనూరులో కలిపితే పార్టీలకతీతంగా ఉగ్రపోరాటానికి వేదిక సిద్ధం చేయనున్నట్లు చెప్పారు. నిర్మల తుంగభద్ర అభియాన్‌ను ప్రజలు విజయవంతం చేశారన్నారు. ఇదే స్ఫూర్తితో ఫిబ్రవరి 28 మార్చి 1న ప్లాస్టిక్ నిర్మూలనపై శివమొగ్గలో రెండు రోజుల కార్యశాల నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. బసవరాజ్ కల్లూరు, రమేశ్ దర్శనకర్, నాగేశ్, ఎం.ప్రకాశ్, అరళప్ప, పరశురామ, శరణప్ప మల్లట, మహేశ్ హిరేమఠ, రాజు భోవి, బసవనగౌడ, హులిగెప్ప తదితరులు పాల్గొన్నారు.



సీమ గడపలో సరిగమల సెలయేళ్లు

● అంబరాన్నంటిన ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు
● ఉర్రూతలూగించిన గీతాలు.. హోరెత్తించిన నృత్యాలు

ఈనాడు, కర్నూలు, కర్నూలు సాంస్కృతికం, న్యూస్‌టుడే : రాయలసీమ గుమ్మంలో సంగీత సవ్వడులు హోరెత్తాయి.. దేదీప్య కాంతుల నడుమ.. ఉర్రూతలూగించే సంగీతం.. ఆకట్టుకునే గీతాలకు.. ఆహుతులు మైమరచిపోయారు. ప్రముఖ గాయనీ, గాయకులతో కలిసి స్వరం కలిపి.. ఆనంద తాండవం చేశారు. ‘ఈనాడు 50, ఈటీవీ 30’ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కర్నూలు నగరంలోని ఏపీఎస్పీ బెటాలియన్ మైదానంలో శనివారం సాయంత్రం వేడుకలు అట్టహాసంగా జరిగాయి. సినీ గీతాలు, నృత్య ప్రదర్శనలతో కందనవోలు ఆనందంతో ఉప్పొంగింది. రెండో శనివారం కావడంతో నగరవాసులు కుటుంబ సమేతంగా భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని ఆస్వాదించారు.

ప్రేమకు స్వాగతం

● బుల్లితెర ప్రయోక్త, సినీనటుడు నందు యాంకర్‌గా వ్యవహరించారు.

గాయని కౌసల్య

ఆది పంచ్ అదిరె

● జబర్దస్త్ ఫేమ్ ఆది పంచ్ డైలాగులు, చలోక్తులతో కడుపుబ్బా నవ్వించారు. మహిళా దినోత్సవం రోజు ప్రసారమయ్యే కార్యక్రమం కావడంతో ఆది, నందులు మహిళలు, పురుషులతో మాట్లాడారు.

ఉష, కల్పనల ఉత్సాహం

వేడుకను తిలకిస్తున్న ప్రేక్షకులు

● ప్రముఖ గాయనీగాయకులు వందేమాతరం శ్రీనివాస్, యాజిన్ నిజార్, ధనుంజయ్, ఆదిత్య, మాళవిక, ఉష, కౌశల్య, కల్పనలు పలు సినీగీతాలు ఆలపించి అలరించారు. వీరి గీతాలకు.. ఆహ్వానితులు ఆనంద డోలికల్లో మునిగి తేలారు. ఢీ ఫేమ్ జాను లైరె, రాజు మాస్టర్ తమ నృత్యాలతో ఆకట్టుకున్నారు.

● వందేమాతరం శ్రీనివాస్ పాటలకు ప్రేక్షకులు కుర్చోల్లోంచి లేచి నృత్యాలు చేశారు. ఒ సేయ్ రాములమ్మ సినిమా పాటకు మహిళలు ‘ఓ రాములమ్మా.. ఓ రాములమ్మా....’ అంటూ కోరస్ పాడారు. ఎర్రజెండ... ఎర్రజెండ.. ఎన్నీయల్లో... పాటకు ప్రేక్షకులు తమ చేతిరుమాళ్లు, సెల్‌ఫోన్లను ఊపుతూ నృత్యాలు చేశారు.

యాజిన్ నిజార్, మాళవికల గానం

● గాయనీగాయకుల పాటలకు ఓ వృద్ధురాలు హుషారుగా నృత్యం చేస్తూ విశేషంగా ఆకర్షించారు. ఆమె ఉత్సాహాన్ని గమనించిన యాంకర్ నందు ప్రత్యేకంగా ఆమె దగ్గరకు వచ్చి అభినందించారు.

నేను ఈల వేస్తే

ఎర్రజెండ... ఎర్రజెండ..

నా సతీమణిది కర్నూలే....

వందేమాతరం శ్రీనివాస్ మాట్లాడుతూ తన భార్య కర్నూలుకు చెందిన వారని, తాను ప్రేమించి వివాహం చేసుకున్నానని చెప్పారు. కర్నూలు వాసుల మనసు మంచిదని.. ఇష్టపడితే ఎంతో ఆత్మీయంగా చూసుకుంటారని పేర్కొన్నారు. రాగిముద్ద, నాటుకోడి పులుసుకు కర్నూలు ఫేమస్ అని తెలిపారు.

ప్రత్యేక అతిథులుగా..

కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ దీపికాపాటిల్ తదితరులు హాజరయ్యారు. టీజీ వెంకటేశ్ చేతులమీదుగా స్పాన్సర్లు, ఎంఎస్‌వోలకు జ్ఞాపికలు బహూకరించారు.

విశేషంగా ఆకట్టుకున్న అమ్మోరు సీరియల్ ప్రోమో

ఈటీవీ ‘అమ్మోరు’ సీరియల్ నటీనటులు నృత్యాలతో హోరెత్తించారు. ఈనెల 16వ తేదీ నుంచి ఈటీవీలో ప్రసారమయ్యే ‘అమ్మోరు’ సీరియల్ ప్రోమో ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. అందులోని నటీనటులు చేసిన నృత్యాలు కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా అందులోని ప్రధాన పాత్రధారులు వారి అభిప్రాయాలను వివరించారు.

అమ్మోరు వచ్చేస్తోంది

గజ వాహన సవారి
గౌరీ సమేత విహారి

● నేడు మల్లన్న కల్యాణోత్సవం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: ఇల కైలాస క్షేత్రం దే‘దీప్య’మానంగా వెలిగిపోతోంది.. ఆదివారం అర్ధరాత్రి జరిగే పాగాలంకరణ.. స్వామి అమ్మవార్ల బ్రహ్మోత్సవ కల్యాణం తిలకించడానికి భక్తజనం భారీగా తరలొచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు శనివారం శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివారు గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు

● పార్వతీపరమేశ్వరులు సుమధుర పుష్పాలు ఒదిగిన గజ వాహనంపై దివ్యతేజోమయ రూపంలో ఆశీనులు కాగా, అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాల మధ్య శ్రీస్వామిఅమ్మవార్లను గ్రామోత్సవానికి తీసుకువచ్చారు. దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ కుటుంబ సభ్యులతో కలిసి మంగళహారతులు సమర్పించారు. తర్వాత కృష్ణదేవరాయగోపురం నుంచి గంగాధరమండపం, నందిమండపం, బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు గ్రామోత్సవం రమణీయంగా సాగింది.

పండుంటి పద్దు

సీమలో ఉద్యాన హబ్ ● బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు

సారవంతమైన 9.45 లక్షల హెక్టార్ల పొలం.. ‘శక్తి’మంతమైన 7.30 లక్షల మంది రైతులు.. హలధారి వినూత్నంగా సాగేందుకు ‘కూటమి’ ప్రభుత్వం ‘పండు’ంటి పద్దును రూపొందించింది. కాలమెరిగి సాగితే కష్టం ‘ఫల’వంతం అవుతుందన్న ఉద్దేశంతో కొత్తగా సాగడానికి ప్రణాళికలు రచించింది. ఇందులో భాగంగా రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు. ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో ఈ అంశంపై హామీ ఇచ్చారు.. హార్టికల్చర్ హబ్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలు సందర్భాల్లో ప్రకటించారు. ఈనాడు, కర్నూలు, – న్యూస్‌టుడే, కర్నూలు వ్యవసాయం

36 క్లస్టర్లు.. 2 లక్షల ఎకరాలు

- ప్రస్తుతం కర్నూలు జిల్లాలో 70 వేలు, నంద్యాలలో 48 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. ఐదేళ్లపాటు దశలవారీగా వివిధ కార్యక్రమాల అమలుతో ఉమ్మడి జిల్లాలో మరో 2.60 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకురావాలని ప్రణాళికలు రూపొందించారు.
- నీటి పారుదల శాఖ, ఏపీఎంఐపీ అనుసంధానంతో ఈ ప్రాజెక్టు అమలు చేయనున్నారు. రాయలసీమ వ్యాప్తంగా క్లస్టర్ల ఏర్పాటుకు ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో రూ.30 వేల కోట్లు కేటాయించింది.
- కర్నూలు జిల్లాలో ఉద్యాన పంటల అభివృద్ధికి 1,48,263 ఎకరాలు అనుకూలంగా ఉందని గుర్తించారు. ఆయా భూములున్న ప్రాంతాలను 21 క్లస్టర్లుగా విభజించనున్నారు. ప్రతి క్లస్టర్ పరిధిలో ఐదు వేల నుంచి ఎనిమిది వేల ఎకరాలు ఉంటుంది.

విభాగం	రైతులు
సన్న, చిన్నకారు	4.0 లక్షలు
మధ్యకారు	2.30 లక్షలు

- నంద్యాల జిల్లాలో 1,12,000 ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేయించేలా ప్రణాళికలు రూపొందించారు. 15 క్లస్టర్లుగా విభజించి తొలిదశలో 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఎనిమిది వేల హెక్టార్లలో సాగు చేయించనున్నారు.

ఎక్కడ ఎలాంటి పంట

● కేసీ కాల్వ, ఎల్లెల్సీ, హంద్రీనీవా, గాజులదిన్నె, అలగనూరు జలాశయం పరిధిలో వేలాది ఎకరాలు ఖాళీగా ఉన్నట్లు గుర్తించారు. జలవనరులు, ఉద్యానశాఖలను ఏకతాటిపైకి తీసుకొచ్చి నిరుపయోగంగా ఉన్న భూములను సాగులోకి తీసుకురానున్నారు. ఆయా భూములకు నీటి సౌకర్యం అందించనున్నారు.

● ఆదోని, ఆలూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో మిరప, వాము సాగు విస్తీర్ణం పెంచనున్నారు. పత్తికొండ, దేవనకొండ మండలాల పరిధిలో ట్రెల్లీసింగ్ పద్ధతి/స్టాకింగ్ విధానాల్లో టమాట, దోస, కాకర తదితర తోటల సాగుకు ప్రోత్సాహం అందిస్తారు.

● డోన్, ప్యాపిలి, మహానంది తదితర మండలాల్లో ‘ఖాళీ’ భూములకు నీళ్లిచ్చి అరటి సాగుకు అవకాశం కల్పిస్తారు. డోన్, ప్యాపిలి, బేతంచెర్ల, వెలుగోడు, రుద్రవరం, పాణ్యం మండలాల్లో మామిడితోపాటు ఇతర ఉద్యాన పంటల సాగుకు క్లస్టర్లను ఏర్పాటు చేయాలని అధికారులు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు.

2025- 26లో ఉద్యాన పంటల సాగు, దిగుబడులు

పంట	విస్తీర్ణం (హెక్టార్లలో)	ఉత్పత్తి (మెట్రిక్ టన్నులు)
పండ్ల తోటలు	4,660	88,237
కూరగాయలు	26,087	5,71,671
పూలు	426	4,116
సుగంధ ద్రవ్యాలు (ఎండుమిర్చి, వాము తదితర)	40,296	2,36,061
ఔషధ పంటలు	88	146
ఆయిల్‌పాం, కొబ్బరి ఇతరాలు	73	681

జలసత్వాలు

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : ఉమ్మడి కర్నూలు జిల్లాలో వివిధ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి బడ్జెట్‌లో అవసరమైన కేటాయింపులు జరిగాయి. కేసీ, తెలుగుగంగ కాలువలకు ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. వీటికి ఎక్కువ నిధులు మంజూరు చేసింది. మరికొన్ని ప్రాజెక్టులకు నిధులు కేటాయించిన నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసేందుకు అవకాశం ఏర్పడింది.

→ శ్రీశైలం ఆనకట్ట దిగువన అభివృద్ధి పనులు చేసేందుకు రూ.40.83 కోట్లు కేటాయించారు. హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు పథకం నిర్వహణ, ఇతర పనులకు రూ.43.17 కోట్లు కేటాయించారు.

→ వేదవతి, ఆర్డీఎస్, ఎల్లెల్సీకి రూ.300 కోట్లు అవసరమని విన్నవించగా.. రూ.37 కోట్లు మాత్రమే ఇచ్చారు. దీంతోపాటు వేదవతి ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణకు రూ.2 కోట్లు ఇచ్చిన నేపథ్యంలో కొంతమేర భూసేకరణ చేయొచ్చు.

ప్రాజెక్టు	నిధులు (రూ.కోట్లలో)
తెలుగుగంగ	150
కేసీ కాలువ	170
గాజులదిన్నె	11
గోరుకల్లు	1.63
జీఆర్పీ	10
ఎస్సార్బీసీ	50

→ ఉమ్మడి జిల్లా పరిధిలోని 68 చెరువులకు నీరిచ్చే ఎత్తిపోతల పథకానికి, పత్తికొండ, డోన్‌లలోని చెరువుల అభివృద్ధికి రూ.35 కోట్లు కేటాయించారు. అందులో అత్యధిక పనులు ఇప్పటికే పూర్తవడంతో పెండింగు బిల్లులు చెల్లించనున్నారు.

→ సిద్ధాపురం ఎత్తిపోతల పథకానికి రూ.3 కోట్లు మంజూరయ్యాయి.

విదేశాలకు ఎగుమతి

◆ ఉమ్మడి కర్నూలు జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణం వేగం అందుకొంది.. రవాణాకు ‘మార్గం’ సుగమం కావడంతో ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసుకోవడానికి వీలుంటుంది.

◆ ప్రస్తుతం ప్యాపిలి మండలంలో సాగైన గ్రాండినైన్ (జి-9) రకం అరటి ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా, దుబాయ్, బహ్రెయిన్ తదితర దేశాలకు ఎగుమతి అవుతోంది. ఇలాగే మిగిలిన ఉద్యాన పంటలు ఎగుమతి చేసుకొనేలా ప్రణాళిక రూపొందించారు.

వీటికి ప్రోత్సాహం

◆ **పండ్లు:** మామిడి, అరటి, బొప్పాయి, దానిమ్మ, చీనీ, నిమ్మ, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, నేరేడు, ఉసిరి, అంజూర, జామ, సీతాఫలం.

◆ **కూరగాయలు:** టమాట, బెండకాయ, చిక్కుడు, వంకాయ, బీన్స్.

◆ **పూలు:** మల్లె, కనకాంబరం, చామంతి, గులాబి

◆ **ఇతర:** వాము, ఉల్లి, ఎండు మిరప, పసుపు, కొబ్బరి, పామాయిల్

ప్రగతి బాటలు

▼ పంచాయతీరాజ్‌కు బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించారు. ఏపీఆర్ఆర్ఎస్‌పీ కింద కర్నూలు జిల్లాలో 27 రహదారులను 115.409 కి.మీల పొడవునా రూ.62.67 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. నంద్యాల జిల్లాలో 44 రహదారులను 178.110 కి.మీల పొడవునా రూ.93.97 కోట్లతో అభివృద్ధి కానున్నాయి.

▼ ఏపీ గ్రామీణ రహదారి కనెక్టివిటీ ప్రాజెక్టు కింద కర్నూలు జిల్లాలో 250కి పైగా జనాభా ఉన్న గ్రామాలకు, ఇంత వరకు రహదారుల అనుసంధానం లేని చోట్ల 85 పనులకు రూ.18 కోట్లతో 160కి.మీ పొడవునా బీటీ రహదారులను వేయనున్నారు. నంద్యాల జిల్లాలో 56 గ్రామాలకు 128 కి.మీ పొడవునా 12 కోట్లతో బీటీ, సీసీ రహదారులను వేయనున్నారు.

▼ రోడ్లు, భవనాల శాఖకు రూ.6,357 కోట్లు కేటాయించారు. ఉమ్మడి జిల్లాలో మరమ్మతులకు గురైన 623 కి.మీల రహదారులను అభివృద్ధి చేయనున్నారు. ఇందులో ప్రత్యేకించి ఎన్‌డీబీ రోడ్లతో పాటు ఆర్ఐడీఎఫ్ రోడ్లు ఉన్నాయి.

‘బడులకు’ కొత్త కళ

▼ మన బడి-మన భవిష్యత్తుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. పాఠశాలలకు కొత్త కళ రానుంది. ఉమ్మడి జిల్లాలో సమగ్ర శిక్ష కింద వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. గతంలో మూడు విడతల్లో చేపట్టిన పనులు ఆగిపోయాయి. వీటన్నింటికీ త్వరగా పనులు పూర్తి కానున్నాయి.

▼ 44 పాఠశాలలో పీఎంశ్రీ కింద మైదానాలు, మరుగుదొడ్లు, ఆర్వో ప్లాంట్లు, ల్యాబ్‌లు, కిచెన్ గార్డెన్ కోసం రూ.15.81 కోట్ల పనులు జరుగుతున్నాయి. 1959 బడులకు పాఠశాల గ్రాంట్స్ కింద రూ.2.01 కోట్లతో, 107 స్కూల్ కాంప్లెక్సులలో ఒక్కోదానికి రూ.28,700లు మంజూరు కాగా ఆ పనుల జరుగుతున్నాయి. 27 కేజీబీవీల్లో రూ.6.41 కోట్లతో మరమ్మతు పనులు సాగుతున్నాయి.

సంక్షేమం.. సంకల్పం

- దీపం-2 పథకాన్ని రెండో ఏడాదీ కొనసాగించేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. కర్నూలు జిల్లాలో 21.72 లక్షల మంది రూ.175.93 కోట్లు లబ్ధి పొందారు.
- ప్రతి తల్లి తన పిల్లలను బడికి పంపేలా కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. కర్నూలు జిల్లాలో 3,90,538, నంద్యాల జిల్లాలో 3,20,853 మంది విద్యార్థులు ఏడాదికి రూ.924.79 కోట్ల ప్రయోజనం పొందుతున్నారు.
- అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయం అందిస్తోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 5.60 లక్షల మందికి లబ్ధికలగనుంది.
- పీఎంఏవై 2.0 అర్బన్ పథకం కింద 4,897 ఇళ్లు మంజూరు చేశారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రూ.2.50 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నారు.

DC డ్రస్ సర్కిల్ షాపింగ్ మాల్

WANTED

* Store Manager (Salary upto 40,000/-) (Min 5yrs Exp. Req.in Retail Store Operations)
* HR cum ADVT Incharge (M) * Despatch (M)
* Senior Accountant (M/F) (Tally Compulsory)
* Electrician cum Plumber * Receivers (F)
* Security Incharge cum Driver * Helpers (M)
* Wash Room Cleaner * Security Guards (M)

ఆసక్తి గల అభ్యర్థులు 16.02.2026 (సోమవారం) ఉదయం 11.00 గంటలకు "డ్రస్ సర్కిల్" షాపింగ్ మాల్ అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్, కర్నూలు నందు సంప్రదించగలరు.

అన్నివర్గాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంతో పాటు అన్ని వర్గాల ప్రజల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం 2026- 27 బడ్జెట్‌ను రూపొందించిందని కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. ఇంతమంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలకు ప్రత్యేక కేటాయింపులు చేయడంతో పాటు పాఠశాల విద్య, ఆరోగ్య సేవలకు నిధులు కేటాయించిందన్నారు. ఓర్వకల్లులో 300 ఎకరాల్లో దేశంలోనే తొలి సమగ్ర డ్రోన్ సిటీ అభివృద్ధి, కర్నూలులో 30 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు, పర్యాటక ప్రాంతంగా అహోబిలం అభివృద్ధి, హంద్రీనీవా కాలువ విస్తరణ, రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు, సూపర్-6 పథకాలకు పెద్దపీట వేసిందన్నారు.

సామాజిక సమానత్వానికి ప్రతీక సంజీవయ్య

కర్నూలు సంక్షేమం, కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సామాజిక సమానత్వానికి ప్రతీక అని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కొనియాడారు. దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం కర్నూలు కలెక్టరేట్ నుంచి నంద్యాల చెక్‌పోస్టు వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నంద్యాల చెక్‌పోస్టు వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద ఆదోనికి చెందిన తాయప్పను సామాజిక సంక్షేమశాఖలో వాచ్‌మెన్‌గా నియమిస్తూ జేసీ చేతులమీదుగా నియామక పత్రం అందజేశారు. సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి రాధిక, వివిధ సంఘాల నాయకులు రాధాకృష్ణ, జ్యోతి, సోమప్ప, చంద్రప్ప, వెంకటేశ్వర్లు, శ్రీను, రాజశేఖర్, తదితరులు మాట్లాడారు. గిరిజన సంక్షేమ అధికారి సురేష్, మెప్మా పీడీ శ్రీనివాసులు ఉన్నారు.


దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జేసీ నూరుల్ ఖమర్, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి రాధిక

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

క్వాంటమ్ సాంకేతికతపై అధ్యాపకులకు శిక్షణ

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఆర్‌యూ, క్లస్టర్ వర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో క్వాంటమ్ టెక్నాలజీలో అధ్యాపకులకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు రిజిస్ట్రార్ విజయ్‌కుమార్ నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలో ఈనెల 16 నుంచి 21వ తేదీ వరకు శిక్షణ కొనసాగుతుందన్నారు. ఆసక్తి ఉన్న అధ్యాపకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు వెల్లడించారు. శాస్త్రవేత్తలు హాజరై క్వాంటమ్ సాంకేతికతపై శిక్షణ ఇస్తారన్నారు. వివరాలకు www.rukap.edu.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్ఐవో లాలెప్ప శనివారం తెలిపారు. ఈనెల 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు పరీక్షలు ఉంటాయన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో మొదటి ఏడాది 26,473 మంది, రెండో ఏడాది 22,491 మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మొత్తం 75 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఉంటాయన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సమస్యలు ఉంటే హెల్ప్‌లైన్ నంబరు 08518-222047కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు.

శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం.
మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు
SRISAILA DEVASTHANAM SATYAM - SIVAM - SATYAM

ముఖ్యకార్యక్రమాలు

తేదీ	సమయం	కార్యక్రమం
15-02-2026 మహాశివరాత్రి	సాయంత్రం: 5.30 గం.లకు	ప్రభోత్సవం
	రాత్రి: 7.00 గం.లకు	నందివాహనసేవ
	రాత్రి: 10.00 గం.ల నుండి	శ్రీ స్వామి వారికి లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పాగాలంకరణ
	రాత్రి: 12.00 గం.లకు	శ్రీ స్వామి అమ్మవార్ల దివ్య కల్యాణ మహోత్సవం
16-02-2026	సాయంకాలం: 5.00 గం.లకు	రథోత్సవం
	రాత్రి: 8.00 గం.లకు	తెప్పోత్సవం
17-02-2026	ఉదయం: గం. 9.45 లకు	పూర్ణాహుతి, కలశోద్వాసన, అవభృథం, వసంతోత్సవం, త్రిశూలస్నానం
	సాయంత్రం: గం. 6.00 లకు	సదస్యం, నాగవల్లి, ఆస్థానసేవ
	రాత్రి: గం. 7.30 లకు	ధ్వజావరోహణ
18-02-2026	రాత్రి: గం. 7.00 లకు	అశ్వవాహన సేవ
	రాత్రి: గం. 8.30 లకు	పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంత సేవ

పోతుగుంట రమేష్‌నాయుడు
ధర్మకర్తల మండలి అధ్యక్షులు

యం.శ్రీనివాసరావు, M.A., M.Ed.,
స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మరియు కార్యనిర్వహణాధికారి

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

శాలివాహన (కుమ్మర) అవివాహితులకు సువర్ణావకాశం

నేడు శాలివాహన (కుమ్మర) అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' శాలివాహన (కుమ్మర) అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, ఫిబ్రవరి 15న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బడ్జెట్

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా ఉందని నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. అన్ని రంగాలను అభివృద్ధి చేసేలా బడ్జెట్ ఉందన్నారు. 2047 విజన్ సాకారమయ్యేలా బడ్జెట్‌ను రూపొందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

శివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

శ్రీశైల ఆలయం, నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: శ్రీశైలంలో మహా శివరాత్రి ఏర్పాట్లను దేవాదాయ కమిషనర్ కె.రామచంద్రమోహన్ శనివారం పరిశీలించారు. క్యూలైన్లలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులతో సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలన్నారు. పాగాలంకరణ ఏర్పాట్లను కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ సునీల్ షొరాణ్‌లు పరిశీలించారు.

గజవాహనంపై ఉత్సవమూర్తులు

ఆలయ వీధుల్లో గ్రామోత్సవం

ముక్కంటి సన్నిధి.. మురిసిన భక్తకోటి

మహాశివరాత్రికి శ్రీగిరి ముస్తాబైంది. ఇప్పటికే పెద్దఎత్తున భక్తులు, జ్యోతిర్ముడులు ధరించిన మాలధారులు ఇల కైలాసానికి చేరుకున్నారు. స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో బారులుదీరారు. మరోవైపు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కమనీయంగా సాగుతున్నాయి. ఉత్సవ మూర్తులు విశేష అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆదివారం మహాశివరాత్రి నేపథ్యంలో పాగాలంకరణ, బ్రహ్మోత్సవ కల్యాణం జరగనుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

ఆకట్టుకుంటున్న విద్యుద్దీపాలంకరణ

కళాకారిణుల సాంస్కృతిక ప్రదర్శన

గ్రామోత్సవంలో యువతులు, బాలికల కోలాటం

ఆలయ వేళలు

● మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఆదివారం తెల్లవారుజాము 1.30 గంటల నుంచి 1.40 గంటల వరకు మంగళవాయిద్యాలు. ● 1.40 గంటల నుంచి 2 గంటల వరకు సుప్రభాతసేవ, విశ్వరూప దర్శనం, గోపూజ, కాలపూజ ● 2 గంటల నుంచి 2.20 గంటల వరకు మహామంగళహారతి ● 2 గంటల నుంచి సోమవారం రాత్రి 2 గంటలకు భక్తులకు దర్శనాలు కల్పిస్తారు. ● శ్రీశైల మహాక్షేత్రంలోని ఆలయ క్యూలైన్లను సర్వం సిద్ధం చేశారు. ఉచిత, రూ.200 శీఘ్ర దర్శనం, రూ.500 అతిశీఘ్ర దర్శనం క్యూలైన్లలో భక్తులకు మంచినీరు, అల్పాహారం, చిన్నపిల్లలకు పాలు, బిస్కెట్లు సరఫరా చేయనున్నారు.

మహాశివరాత్రి- ఉత్సవ క్రతువులు

● మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సాయంత్రం 5.20 గంటలకు శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లకు ప్రభోత్సవం జరుగుతుంది.

● రాత్రి 7 గంటలకు ఆలయ ప్రాంగణంలో నంది వాహనసేవ

● 7-7.30 గంటల వరకు శ్రీమల్లికార్జునస్వామికి జగద్గురు పీఠాధిపతి చెన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి అభిషేకం నిర్వహిస్తారు.

పాగాలంకరణ.. బ్రహ్మోత్సవ కల్యాణం

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాత్రి 10 గంటల నుంచి 12 గంటల వరకు శ్రీమల్లికార్జునస్వామి ఆలయ విమానగోపురానికి, ముఖమండప నందులకు పాగాలంకరణ క్రతువు నిర్వహిస్తారు. బాపట్ల జిల్లా చీరాల మండలం హస్తినాపురం గ్రామానికి చెందిన పృథ్వీ సుబ్బారావు సోదరులు మల్లన్న ఆలయానికి పాగాలంకరణ చేయనున్నారు. సంప్రదాయాన్ని అనుసరించి, ఆలయంలో విద్యుద్దీపాలను ఆర్పివేసిన తర్వాత మల్లన్న ఆలయానికి దిగంబరుడై పృథ్వీ సుబ్బారావు తన సోదరుడితో కలిసి పాగాలంకరణ చేయనున్నారు. పాగాలంకరణ వీక్షించేందుకు ప్రముఖులు, సిఫార్సు లేఖల వారిని హరిహరరాయగోపురం నుంచి అనుమతిస్తారు. పాగాలంకరణ పూర్తైన తర్వాత రాత్రి 12 గంటల నుంచి శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామికి బ్రహ్మోత్సవ కల్యాణం వైభవోపేతంగా జరుగనుంది.

స్పాన్సర్లకు ఘన సత్కారం

ఈనాడు, కర్నూలు: 'ఈనాడు 50, ఈటీవీ 30' వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా కర్నూలు నగరంలోని ఏపీఎస్పీ బెటాలియన్ మైదానంలో శనివారం నిర్వహించిన వేడుక విజయవంతం కావడానికి సహకరించిన స్పాన్సర్లకు 'ఈనాడు, ఈటీవీ' యాజమాన్యం తరఫున సత్కారం చేశారు. రాజ్యసభ మాజీ సభ్యుడు, వ్యాపారవేత్త టీజీ వెంకటేశ్ చేతుల మీదుగా స్పాన్సర్లు, ఎంఎస్‌వోలకు జ్ఞాపికలు అందజేశారు.

మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్ చేతులమీదుగా జ్ఞాపిక అందుకుంటున్న ఫ్రీడం హెల్తీ కుకింగ్ ఆయిల్స్ డిస్ట్రిబ్యూటర్లు సుధాకర్, రాజేశ్

తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ రాయలసీమ, తెలంగాణ సేల్స్ ఇన్‌ఛార్జి రాజాసురేంద్రకుమార్

కూర్మం ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ కర్నూలు ఎండీ ఎం.శ్రీనివాసులు, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.చిన్మయానంద్

మార్గదర్శి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ ఫణిశ్రీనాథ్ తదితరులు

స్కందాన్షి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్, ఎండీ కె.సురేశ్‌కుమార్‌రెడ్డి

వస్త్రాలయ షాపింగ్ మాల్ ఎండీ పాటిల్ గోపాల్‌రెడ్డి, డైరెక్టర్ పాటిల్ వంశీధర్‌రెడ్డి

శ్రీసాయికృష్ణ బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ ఎండీ పండుగ గోవర్ధనరెడ్డి

అగ్రసేని గ్రూప్ ఛైర్మన్ వి.కె.సింగ్, అగ్రసేని హాస్పిటల్స్ ఎండీ డా.చైతన్య పవన్‌కుమార్ సింగ్

వెల్లా రియల్టీ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు ఛైర్మన్ సుజితారెడ్డి, ఎండీ పవన్‌కుమార్‌రెడ్డి

రామ్‌రాఘవేంద్రా చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ మోహిత్ రాఘవేంద్రరెడ్డి

కర్నూలు విజయ పాలు, పాలపదార్థాల డిప్యూటీ జనరల్ మేనేజర్ వివేకానంద్

అపూర్వ బిల్డర్స్ ఛైర్మన్ శ్రీరాములు, ఎండీ మహేష్

ఎంజీబీ కియా తారకేశ్వర్ అసోసియేట్, శ్రీనివాస్ జీఎం(సేల్స్), క్రాంతికుమార్ జీఎం (సర్వీస్)

శ్రీగోస్‌లైట్ మెడికల్ అకాడమీ కర్నూలు ప్రతినిధులు ఓబులేశ్, భారతి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కర్నూలు డిప్యూటీ జనరల్ హెడ్ నల్లు అనంతవెంకటకుమార్

ఆర్డోన్ కూల్‌డ్రింక్స్ కర్నూలు డిస్ట్రిబ్యూటర్లు జె.దుర్గాసింగ్, మురళి

కెనరా బ్యాంక్ కర్నూలు డివిజనల్ మేనేజర్ జి.సురేష్‌కుమార్ తదితరులు

మన వీవీఐటీ యూనివర్సిటీ గుంటూరు మేనేజర్ ఐజే వెంకటేశ్వర్లు

అంబికా దర్బార్ బత్తి కర్నూలు డిస్ట్రిబ్యూటర్ అన్నపూర్ణ పర్ఫ్యూమ్ నాగరాజు

ఎస్‌కే మహేష్, ఎంఎస్‌ఓ, టీజీవీ నెట్‌వర్క్ కర్నూలు

బి.శ్రీరామ్‌రెడ్డి, ఎంఎస్‌ఓ, నంద్యాల కమ్యూనికేషన్స్

ఎస్.కె.జిలానీ, ఎంఎస్‌ఓ, కిన్నెర కేబుల్ నెట్‌వర్క్, అవుకు

చంద్రశేఖర్‌గౌడ్, సురేష్‌గౌడ్, ఎంఎస్‌ఓ, శివబాలాజీ కేబుల్ టీవీ, మారెళ్ల

షబ్బీర్‌బాషా, ఎంఎస్‌ఓ, జిరాక్స్ డిజిటల్ నెట్‌వర్క్, నందికొట్కూరు

ఎం.కె.సుంకలన్న, ఎంఎస్‌ఓ, జీకేఎస్‌ఎస్ కమ్యూనికేషన్స్, పత్తికొండ

మహానందిలో ఘనంగా గ్రామోత్సవం

మహానంది, న్యూస్‌టుడే: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మహానందిలో శనివారం కామేశ్వరీదేవి, మహానందీశ్వరస్వామి వారికి సింహవాహనం, శేషవాహన సేవలతో ఘనంగా గ్రామోత్సవాలు జరిగాయి. దేవస్థానం ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, ఏఈవో ఎర్రమల మధు ఆధ్వర్యంలో పండితులు రవిశంకరఅవధాని, వైద్యనాథ శివాచార్య, నాగేశ్వరశర్మ, ప్రధానార్చకులు అర్జునశర్మలు వేదోక్తంగా సుప్రభాతసేవ, బిందెసేవ, మహామంగళ హారతులు, రుద్రాభిషేకం, విశేష పూజలను, మహదాశీర్వాదం చేశారు. రాత్రి అక్షయ సోషల్ సర్వీస్ కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో 100 మందికిపైగా బాలికలు కూచిపూడి నృత్యాలను ప్రదర్శించారు. కార్యక్రమాన్ని టాలెంట్ సర్చ్ ఫౌండేషన్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి డాక్టర్ చింతాభట్ల వెంకటాచారి రికార్డ్ చేశారు.

● మహానంది పుణ్యక్షేత్రంలో కామేశ్వరీదేవి సహిత మహానందీశుని కల్యాణోత్సవానికి హైదరాబాద్‌కు చెందిన దాతలు చావలి బాలగణేశ్వరరావు, కామేశ్వరీ దంపతులు రూ.2 లక్షలు విరాళంగా అందజేశారు. నంద్యాలకు చెందిన భవనాశి వాసు, మహేష్ దంపతులు ముత్యాల తలంబ్రాలను ఈవో శ్రీనివాసరెడ్డికి అందజేశారు.

● భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని నంద్యాల ఏఎస్పీ జావళి స్పష్టం చేశారు. మహానందిలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.

సింహ వాహనంపై ఉత్సవమూర్తులు

సీసీఐ పత్తి కొనుగోళ్లపై విచారణ జరపాలి

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే : ఆదోనిలో సీసీఐ ఆధ్వర్యంలో జరిగిన పత్తి కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టి నిజానిజాలు వెలికితీయాలని ఆదోని మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్, భాజపా అధికార ప్రతినిధి విజయ్‌కృష్ణ డిమాండ్ చేశారు. ఆయన శనివారం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పత్తి రైతులకు మద్దతు ధర అందించే ఉద్దేశంతో సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేస్తే. కొందరు అక్రమాలకు పాల్పడినట్లు తెలిసిందని చెప్పారు. నేతలు దేశాయి చంద్రన్న, రమాకాంత్, చంద్ర, రవిశంకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజయ్‌కృష్ణ

ఆలూరు, న్యూస్‌టుడే : ఆదోనిలో సీసీఐ పేరుతో జరిగిన పత్తి కొనుగోళ్లలో అక్రమాలపై విచారణ జరపాలని ఆలూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటేశ్ కోరారు. కొందరు మిల్లర్లు దళారులతో కుమ్మక్కై రైతులను మోసగించి రూ.15 కోట్లకుపైగా స్వాహా చేశారని ఆరోపించారు. తెదేపా మండల కన్వీనర్ గోవిందు, జనసేన నేత రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

సంజీవయ్య పేరు పెట్టాలి

నారాయణగూడ, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య విలువలకు మారుపేరుగా నిలిచారని మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు కొనియాడారు. శనివారం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా హైదరాబాద్ అసెంబ్లీ దగ్గరున్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వీహెచ్ మాట్లాడుతూ.. దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా ఆనాడు కాంగ్రెస్ పార్టీ అవకాశాన్ని కల్పించిందన్నారు. సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ కర్నూలులో జన్మించారు కాబట్టి భవిష్యత్ తరాలకు గుర్తుండిపోయేలా విధంగా కర్నూలు జిల్లాకు పేరు పెట్టాలన్నారు.

MIMS The Care Beyond Healing

MORE INFORMATION +91 9902262671

Opp. Cocoon Market, MGM Bypass Road, Hindupur, Sri Sathya Sai District, Andhra Pradesh - 515201

WE ARE HIRING!



Dr. H S Shashidhara Kumar
MBBS., MS. (General & laparoscopic Surgeon)

Open Position : General Surgeon, Gynaecologist, Paediatrician, Physician, Orthopedician, Anaesthesiologist, Radiologist, Pathologist, Otolaryngologist (ENT)

Consultant Position : Urologist, Dermatologist, Neurologist, Pulmonologist, Oncologist, Nephrologist, Ophthalmologist

APPLY NOW

విష గుళికలు మింగి ఆత్మహత్య

చిప్పగిరి, న్యూస్‌టుడే : కడుపు నొప్పి భరించలేక.. చిప్పగిరి మండల పరిధిలోని నంచర్ల గ్రామానికి చెందిన గుడిసె సావిత్రమ్మ (34) విష గుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరసింహులు తెలిపారు. విష గుళికలు మింగేయగా కుటుంబ సభ్యులు గమనించి 108 వాహనంలో గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో అనంతపురానికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో చనిపోయింది. ఆమెకు భర్త మహేష్, ముగ్గురు ఆడపిల్లలు, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శనివారం తెలిపారు.

సావిత్రమ్మ (పాత చిత్రం)

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును.(రిడైర్డ్ పోలీస్‌డిపార్ట్మెంట్) గోల్డెన్‌ట్రేడింగ్ కం. ✆73821 14647.

REAL ESTATE

కర్నూలు సిటిలోని కల్లూరు చెన్నమ్మ సెంటర్ వద్ద 12x28 అడుగుల ఈశాన్యం పెరిగిన స్థలం అతితక్కువ ధరలో అమ్మబడును. సంప్ర ✆99595 57229.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 93999 55545.

FLAT FOR SALE

3 BHK Brand new flat 1600 square feet near Nandyal Checkpost, kurnool with interiors. Ph: 99667 39966, 96760 95290.

HOUSE FOR SALE

కర్నూలు సిటిలో పెద్దమార్కెట్ దగ్గర ఖండేరి వీధిలో ఇల్లు అమ్మకానికి గలదు సంప్ర॥ 70138 30072, 99667 91677.

LAND FOR SALE

Farm Land 3.2 Acres, 180 Feet NH Road facing, Near Panyam for Sale. Suitable for Commercial Purposes. Cont: 90141 82888.

జూపాడుబంగ్లా మండలము పారుమంచాల గ్రామంలో 3 ఎకరాల నల్లరేగడి పొలము అమ్మకమునకు కలదు. కొనదలచిన వారు సంప్ర: 89191 71764, 81068 38747.

PLOT FOR SALE

Plots available for sale near 100 ft road, Doctors colony, FCI colony- Contact: 93464 98408

కల్లూర్ రుక్మిణీనగర్ సూర్యదేవాలయం రోడ్డులో 220గ॥ స్థలం ★ కల్లూర్ నిజాం స్కూల్ దగ్గర లలిత గ్రీన్‌సిటీలో 800గ॥ స్థలం అమ్మబడును. ✆ 98484 16864

133 Sq.yds కేవలం 1,00,000/- మాత్రమే. వినుకొండ పల్నాడు జిల్లా లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 99127 54545.

కర్నూలులో నంద్యాల రోడ్డులో టోల్‌గేట్ దగ్గర రెండున్నర సెంట్ల మూడు ప్లాట్లు అమ్మకానికి ఉన్నాయి సంప్ర॥ ✆ 94409 32989.

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 98485 31544. bit.ly/4rMldEv.

AGRICULTURE LANDS

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 73372 28262.

TO LET

కర్నూలు బిర్లా కాంపౌండ్‌లో ఆధునిక వసతులతో 2BHK హౌస్ బాడుగకు కలదు. ఆఫీస్, ఫ్యామిలీస్, ఎంప్లాయిడ్ బ్యాచ్‌లర్స్‌కు ఇవ్వబడును. ✆ 94402 92702.

కర్నూలు జిల్లా నన్నూరు దగ్గర మెయిన్ రోడ్డుకు గోడౌన్ 26 సెంట్లలో 55X110 సైజుగల గోడౌన్ బాడుగకు ఇవ్వబడును. ✆70134 13353, 93938 28803.

JOBS

Wanted Staff Nurses, Experienced Cathlab Scrub Nurses, Marketing Executives, Pharmacists, Sri Vijaya Durga Cardiac Centre, Gayathri Estates, Kurnool. ✆ 95029 23838, 86986 05193.

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు డ్రైవర్ మరియు టెలికాలర్స్ కావలెను. మంచి జీతం. ✆ 63002 65849, 81064 22930.

కర్నూలు కొరియర్ లాజిస్టిక్ లో పనిచేయుటకు 1 సంవత్సరం అనుభవం ఉన్న కొరియర్ డెలివరీ బాయ్స్ కావలెను. సంప్ర: 85558 37909.

కర్నూలులోని R&M సుజుకి షోరూం నందు పనిచేయుటకు మార్కెటింగ్ & డిజిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 76609 04772, 87126 13140.

కొలిమిగుండాల, పట్నికోట UTCL వద్ద స్థలం కావలెను. ఎలక్ట్రీషియన్ ఆం.ప్ర లైసెన్స్‌హోల్డర్, ఇంజనీర్స్, మెకానికల్/ BE, డిప్లొమా ITI ఫిటర్స్. సంప్ర: 9573049515, 93420 42576.

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్ చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ: 18K to 20K. ✆96404 00073, 98485 71888.

అదితిచిరుధాన్యాలు ప్రై॥లి॥ కర్నూలు నందు టెలికాలింగ్ చేయుటకు 1సం॥ Exp మహిళలు కావలెను. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మాట్లాడగలగాలి & కంప్యూటర్ ఆపరేటింగ్ తెలిసి ఉండాలి.73868 74239.

ప్రొద్దుటూరు శ్రీ వాసవి పారామెడికల్ కాలేజి నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qua: డిగ్రీ సెల్: 83410 41767, 98858 37730.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 85209 80099, 85208 74499

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

GYNAECOLOGY

డా॥ కె.అరవింద, MBBS, DNB, OBG గర్భిణి మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు, 2PM to 5PM & 5PM-9PM, శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

PHYSICIAN

డా॥కె.చంద్రమౌళిరెడ్డి, Gen. Med., IDCCM, జనరల్ ఫిజిషియన్, ఫెలో ఇన్ క్రిటికల్‌కేర్ యూనిట్, శ్రీసాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్‌లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 8897087874.

డా॥G.కుషల్‌ప్రసాద్, M.D., Gen., ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్, సత్యనారాయణ స్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆99669 25324.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఐకాస నేతలకు విరాళం అందజేస్తున్న రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు

ఆదోని జిల్లాతోనే అభివృద్ధి సాధ్యం

ఆదోని ఎస్కేడీ కాలనీ : ఆదోని జిల్లా సాధన కోసం ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమాలకు ఆదోని రెడ్డి సంక్షేమ సంఘం అండగా నిలిచింది. ఐకాస నాయకులకు ఆదోని డివిజన్ సంక్షేమ సంఘం నేతలు శనివారం రూ.25 వేలు అందించారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి సంజీవరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు శేషిరెడ్డి, ఉపాధ్యక్షుడు పాండురంగారెడ్డి తదితరులు మాట్లాడుతూ ఆదోని జిల్లాగా ఏర్పడితే అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

పత్తి క్వింటా గరిష్ఠ ధర రూ.8,055

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే : ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు శనివారం వివిధ పంట దిగుబడులు వచ్చాయి. పత్తి క్వింటా కనిష్ఠ ధర రూ.4,000, గరిష్ఠ ధర రూ.8,055 పలికింది వేరుసెనగ కాయలు రూ.3,766-రూ.9,839, ఆముదాలు రూ.4,200-రూ.6,046, కందులు కనిష్ఠ ధర రూ.4,011, గరిష్ఠ ధర రూ.7,227కు వ్యాపారులు కొనుగోలు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

?: ఆదోని పట్టణం.. ఎస్కేడీ కాలనీలోని ఐదో రహదారిలో తాగునీటి సరఫరా సవ్యంగా జరగడం లేదు. దీనికితోడు అర్ధగంటకు మించి రావడం లేదు. చాలా ఇబ్బందులు పడుతున్నాం. – అర్లప్ప, న్యాయవాది

✔: మీ ప్రాంతంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం. – నాసీర్‌హుస్సేన్, సహాయ కమిషనర్
– న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం

?: నేమకల్లు ఎస్సీ కాలనీ నుంచి సంగాల మజరాకు వెళ్లే మార్గం అధ్వానంగా ఉంది. సీసీ రహదారి నిర్మించాలి. – భాస్కర్, సంగాల ✔: సీసీ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. ఉపాధి నిధులతో గ్రావెల్ వేసి రహదారికి మరమ్మతులు చేయిస్తాం. – సోమప్ప, ఏఈ – న్యూస్‌టుడే, చిప్పగిరి

?: మద్దికెరలోని నాగులబావి శివాలయం వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయి. – వెంకటరాముడు

✔: సమస్యను వెంటనే పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకుంటాం. – సుధాకర్, పంచాయతీ కార్యదర్శి
– న్యూస్‌టుడే, మద్దికెర

ఉన్నతంగా రాణిస్తేనే భవిష్యత్తు

ఆదోని విద్య, న్యూస్‌టుడే : విద్యతోనే అభివృద్ధి సాధ్యమని పెన్నా సిమెంట్స్ విశ్రాంత జనరల్ మేనేజరు జుజారే రామకృష్ణ, యూనియన్ బ్యాంక్ సీనియర్ మేనేజరు పొందే శివనాగరాజు అన్నారు. పట్టణంలోని జిహ్వేశ్వర విద్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీజిహ్వేశ్వర మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలని కోరారు. పాఠశాల ఛైర్మన్ జిందే గోవిందరావు, కార్యదర్శి విక్రమ్ నాగరాజు, మార్కెట్ యార్డు ఛైర్మన్ జిందే శారద తదితరులు పాల్గొన్నారు.

సదుపాయాల కల్పనకు కృషి

బురుజుల, (మద్దికెర), న్యూస్‌టుడే: మండలంలోని బురుజుల శ్రీఆంజనేయస్వామి ఆలయాన్ని గ్రామస్థుల సహకారంతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ఆలయ కమిటీ నిర్వాహకులు అనంతమ్మ, గీత, మధు, నాగభూషణం తదితరులు పేర్కొన్నారు. స్థానిక ఆలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆలయాన్ని పునర్నిర్మించి సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు.

భారమంతా వారిపైనే..

ఈ చిత్రంలోనిది.. ఆదోని పురపాలక వాణిజ్య సముదాయ కింది భాగంలోని దుకాణం. ఇది పురపాలక కార్యాలయ ప్రధాన మార్గం పక్కనే ఉంటుంది. ఇటీవల దుకాణం పైకప్పు పెచ్చులూడి ఇనుప కడ్డీలు బయటకు వచ్చాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అధికారులు పట్టించుకోకపోవడంతో చివరికి దుకాణదారుడే రూ.40 వేల వరకు సొమ్ము వెచ్చించి పైకప్పునకు మరమ్మతులు చేసుకున్నారు.

రూ.కోట్ల వ్యయం.. ప్రమాదాలు ఆపలేం

☛ శిథిలావస్థలో పుర దుకాణాలు ☛ మరమ్మతులు మరిచిన అధికారులు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే : ఆదోని పట్టణంలోని పురపాలక వాణిజ్య సముదాయ దుకాణాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఐదు దశాబ్దాల కిందట వీటిని నిర్మించారు. అప్పటినుంచి అధికారులు పట్టించుకోకపోవడం.. నిర్వహణ కరవవడంతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. ఒకవైపు పెద్దఎత్తున ఆదాయం పొందుతున్నా దుకాణాల నిర్వహణను ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో అవి ఎప్పుడు కూలి కింద పడుతాయోనని జనం ఆందోళన చెందుతున్నారు.

పట్టణంలో జనాభా : 2 లక్షలు
పురపాలక దుకాణాలు : 160
ఏటా ఆదాయం రూ.1.75 కోట్లు


సట్టా బజారులో శిథిలావస్థకు చేరుకున్న దుకాణ సముదాయం

పరిశీలన

కుప్పకూలుతున్నా పట్టదు..

● పురపాలక ప్రధాన రహదారిపై ఉన్న దుకాణ సముదాయ పైఅంతస్తులో భవనం పెచ్చులూడి పడుతుండటంతో సగం మంది ఖాళీ చేశారు. ఇందులో ఓ కేంద్ర సంస్థకు చెందిన చెల్లింపు సేవా కేంద్రం నిర్వహించేవారు. పైకప్పు పెచ్చులూడటంతో ఖాళీ చేసి వెళ్లిపోయారు. రక్షణ గోడ ఒరిగిపోయి ఓవైపు కూలేందుకు సిద్ధంగా ఉంది.

బయటకు వెళ్లలేక..

● పట్టణ పరిధిలో పురపాలక సముదాయాలన్నీ ప్రధాన మార్కెట్ ప్రాంతాల్లో ఉండటంతో వీటికి విపరీతంగా డిమాండ్ ఉంది. ప్రమాదకరమని తెలిసినా.. పలువురు సొంతంగా మరమ్మతులు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఖాళీ చేసి వెళితే మరో ప్రాంతంలో దొరకదని.. వ్యాపారం దెబ్బతింటుందన్న ఉద్దేశంతో బయటకు వెళ్లేందుకు వెనకడుగు వేస్తున్నారు.

తప్పిన ప్రమాదాలు

● పురపాలక కార్యాలయ రెండో వాకిలి ప్రాంతంలోని దుకాణాల పరిస్థితి ఇలానే ఉంది. సట్టా బజారులో పాతికేళ్ల కిందట నిర్మించిన దుకాణాలు శిథిలావస్థకు చేరాయి. రెండేళ్ల కిందట దాదాపు వంద అడుగుల పొడవుతో నిర్మించిన వాణిజ్య సముదాయ మొదటి అంతస్తు రక్షణ గోడ కుప్పకూలింది. ఆ సమయంలో మార్కెట్ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది.

● రైల్వేస్టేషన్ రహదారిలో ఉన్న వాణిజ్య సముదాయంలోని దుకాణాల్లో పైకప్పు పెచ్చులూడుతున్నాయి. ఓ టీ దుకాణంలో పెచ్చులూడి కింద పడింది. మరో దుకాణంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే : విధి నిర్వహణలో నిత్యం సతమతమయ్యే ప్రభుత్వ ఉద్యోగులకు క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని రెండో పట్టణ సీఐ రాజశేఖర్‌రెడ్డి, ఆదోని తాలూకా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, పారిశ్రామికవేత్త విట్టా రమేశ్ అన్నారు. ఆదోని పట్టణంలోని మున్సిపల్ మైదానంలో ఆల్ డిపార్ట్‌మెంట్స్ ఫ్రెండ్షిప్ కప్పు క్రికెట్ పోటీలను శనివారం ప్రారంభించారు. పోటీల నిర్వాహకుడు కె.ఎం.ముజీబ్ మాట్లాడుతూ మొత్తం 16 జట్లు పాల్గొంటున్నాయని చెప్పారు.

అరకొర నీరు.. రైతు కన్నీరు

దిగువ కాల్వకు నీటి సరఫరా ఆగి పోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఎక్కువమంది మిరప సాగు చేశారు. ఇప్పటికే ఎకరాకు రూ.లక్షకు పైగా నిధులు ఖర్చు చేశారు. ఈ నేపథ్యంలో పంటను కాపాడుకోవడం ఎవరికివారే కష్టపడుతున్నారు. గూళ్యం గ్రామానికి చెందిన ఓ రైతు దిగువ కాల్వలో ఉన్న అరకొర నీటిని ట్రాక్టరు ద్వారా పంటకు మళ్లించుకుంటున్నారు. దీనికిగాను ఎకరాకు రూ.4 వేల నుంచి రూ.6 వేల వరకు వెచ్చిస్తున్నారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

లిఫ్ట్ పనిచేయక.. రోగుల యాతన

రోగులకు ఉత్తమ సేవలు అందించే ఉద్దేశంతో ఆదోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలో రూ.10 కోట్లతో మాతాశిశు భవనం నిర్మించారు. వైద్యులు, రోగుల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటు చేశారు. ఇది సరిగా పనిచేయకపోవడంతో మెట్లు ఎక్కి వెళ్లాల్సి వస్తోంది. ముఖ్యంగా రోగుల పరిస్థితి దయనీయమే. వారిని తీసుకెళ్లలేక రోగుల సహాయకులు ఇబ్బందులు పడుతున్నారు. – న్యూస్‌టుడే, ఆదోని వైద్యం

నిర్వహణ నీరుగారి

మద్దికెర మజరా. బొజ్జనాయునిపేటలో సుమారు 300 మంది నివసిస్తున్నారు. గ్రామస్థుల సౌకర్యార్థం మినీ ట్యాంకు ఏర్పాటు చేశారు. దీనికోసం పెద్దఎత్తున నిధులు ఖర్చు చేశారు. నిర్వహణ లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. వేసవి ప్రారంభమవుతున్న నేపథ్యంలో దీనిని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు విన్నవిస్తున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మయూర్ మాట్లాడుతూ తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, మద్దికెర

మంటలు గుర్తించి.. ముప్పు తప్పించి

ఆదోని పట్టణంలోని పోలీసు క్వార్టర్ల ప్రధాన ద్వారం వద్ద నున్న విద్యుత్తు నియంత్రిక చుట్టూ శనివారం మంటలు రేగాయి. దీంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేశారు. వెంటనే స్థానికులు అక్కడికి చేరుకుని నీరు చల్లి మంటలు అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. – న్యూస్‌టుడే, ఆదోని నేరవార్తలు

మాట్లాడుతున్న డ్వామా పీడీ మాధవీలత

అవినీతికి పాల్పడితే చర్యలు

ఆలూరు, న్యూస్‌టుడే : ఉపాధి పనుల్లో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని డ్వామా పీడీ మాధవీలత హెచ్చరించారు. ఆలూరులో శనివారం సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఉపాధి పనులు సక్రమంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మండలంలోని 16 పంచాయతీల్లో ఉపాధి పథకం, పంచాయతీరాజ్, సమగ్రశిక్ష కింద 2024-25 సంవత్సరంలో సంబంధించి రూ.14.35 కోట్లతో 1,488 పనులు జరగ్గా.. 16 పంచాయతీలకు కలిపి రూ.1,17,500 జరిమానా.. రూ.4,140 వరకు రికవరీకి ఆదేశించారని ఏపీవో శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారిణి షకీలా బేగం, పత్తికొండ డివిజన్ ఏపీడీ లక్ష్మన్న, ఎంపీడీవో మద్దిలేటిస్వామి పాల్గొన్నారు.

అబాకస్‌లో విద్యార్థి ప్రతిభ

మద్దికెర, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయిలో జరిగిన అబాకస్ పోటీల్లో మద్దికెరకు చెందిన మాధవతేజ ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అతను ఏడో తరగతి చదువుతున్నాడు. విజయవాడలో విశ్వం ఎంటర్‌ప్రైజెస్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపడం విశేషం. త్వరలో హైదరాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో అతను పాల్గొననున్నాడు.

చదువుతోనే ఉన్నత శిఖరాలు

ఆస్పరి, న్యూస్‌టుడే : ప్రతికూలతలు ఉన్నప్పటికీ చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ఆర్‌డీటీ సంస్థ రీజినల్ డైరెక్టర్ సరస్వతి అన్నారు. మండలంలోని వలగొండ గ్రామానికి చెందిన పరమేశ్వరి డిప్యూటీ తహసీల్దారుగా ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆర్‌డీటీ ప్రతినిధులు శనివారం ఆమెను సన్మానించారు. ఆర్‌డీటీ సహకారంతో ఇంటర్ చదువుకుని ప్రయోజకురాలవడం సంతోషంగా ఉందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ దనుంజయ, సీవో రాము తదితరులు పాల్గొన్నారు.

పరమేశ్వరిని సన్మానిస్తున్న ఆర్‌డీటీ సంస్థ ప్రతినిధులు

కటిక సమాజ్ ఏపీ అధ్యక్షుడిగా సాయి ప్రసాద్

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: అఖిల భారత కటిక సమాజ్ ఏపీ అధ్యక్షుడిగా పత్తికొండకు చెందిన కె.సాయి ప్రసాద్ ఎన్నికయ్యారు. దిల్లీలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆయన్ను ఎన్నుకున్నారు. దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు నూతన అధ్యక్షులను ఎన్నుకోగా ఇందులో పత్తికొండ వాసికి రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశం దక్కింది. ఆయన ఎన్నిక పట్ల సంఘం సభ్యులు, నాయకులు బాబూరావు, కిషోర్, వీరేశ్, శంకర్‌రావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

వినూత్న రీతిలో నిరసన

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే : ఆదోని జిల్లాగా ప్రకటించాలని కోరుతూ ఐకాస నాయకులు నిరసన తెలిపారు. ఆదోని జిల్లాను పంచభూతాలు కోరుతున్నాయంటూ వినూత్న వేషధారణలో ఆందోళన చేశారు. రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, దస్తగిరినాయుడు తదితరులు మాట్లాడుతూ ఆదోని జిల్లా కోసం నెలలుగా ఆందోళన చేస్తున్నా స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ఆలూరు పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్‌కు ఎస్సైగా పదోన్నతి లభించింది. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఐ రవిశంకర్ రెడ్డి, ఎస్సై మస్తాన్ వలీ, సిబ్బంది తదితరులు ఆయన్ను సత్కరించారు.

ఆదోని పాత పట్టణం, న్యూస్‌టుడే : మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని ఆదోని పట్టణంలోని వైకాపా కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు శనివారం నివాళులర్పించారు. ఏసోబు, అశోక్, నారాయణ, ఇర్ఫాన్‌బాషా, బాబు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే : అనుమతులు లేని మండల దుకాణాలను సీజ్ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కృష్ణ అన్నారు. వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయొద్దంటూ సీపీఐ ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిరి, అనిల్, కృష్ణ, వెంకటేశ్వర్లు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే : మహాశివరాత్రి నేపథ్యంలో ఆదివారం మాంసం అమ్మకాలు చేయొద్దని సీఐ యుగంధర్, ఎస్సై నరేష్ కోరారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. బ్రహ్మగుండం క్షేత్రంలో ప్రత్యేక బందోబస్తుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

ఆదోని విద్య, న్యూస్‌టుడే : ఆదోని పట్టణంలోని సాందీపని విద్యాలయం ఆధ్వర్యంలో శనివారం పేదలకు నిత్యావసర వస్తువులు ఉచితంగా పంపిణీ చేశారు.

ఆలూరు, న్యూస్‌టుడే : ఆలూరు మండలం హుళేబీడు గ్రామంలోని సయ్యద్ హీరామొహిద్దీన్ ఉరుసు ఘనంగా ముగిసింది. చివరిరోజైన శనివారం జియారత్ నిర్వహించారు. భక్తులు దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే : అభివృద్ధిని ప్రతిబింబించేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని భాజపా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఉపేంద్రకుమార్ శనివారం తెలిపారు. అన్ని రంగాలను మేళవిస్తూ బడ్జెట్‌ను రూపొందించారని చెప్పారు.

వీరజవాన్ల త్యాగం మరిచిపోలేనిది

దేవనకొండ, న్యూస్‌టుడే : పుల్వామా ఘటనలో అమరులైన జవాన్లకు దేవనకొండ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత జవాన్లు తదితరులు మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిలో పలువురు జవాన్లు వీరమరణం పొందారని చెప్పారు. అనంతరం పంచాయతీ కార్యాలయం నుంచి బస్టాండు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. విశ్రాంత జవాన్లు బి.రామాంజనేయులు, బీసీ నరసింహులు, నాగరాజు, వెంకటరమణ, నాయకులు ఉచ్చీరప్ప, రఘునాథ్ పాల్గొన్నారు.

దేవనకొండ : నివాళులర్పిస్తున్న విశ్రాంత జవాన్లు తదితరులు

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే : పుల్వామా ఘటనలో అమరులైన జవాన్లకు సామాజిక కార్యకర్త కమలాకర్‌నాయుడు, తెదేపా కార్యకర్త గోపాల్ తదితరులు నివాళులర్పించారు. వీర జవాన్ల త్యాగాన్ని దేశం ఎప్పటికీ మరిచిపోదని చెప్పారు. మాజీ సైనికులు ప్రసాద్, గోపాల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే : పత్తికొండలో శనివారం సాయంత్రం భాజపా ఆధ్వర్యంలో నాలుగు స్తంభాల కూడలి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వీర జవాన్లకు నివాళులర్పించారు. పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్ మాట్లాడుతూ దేశ కోసం వీరమరణం పొందిన సైనికులు, పోలీసుల త్యాగాలు మరిచిపోలేనివని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు గోవర్ధన్‌నాయుడు, నరేశ్, బ్రహ్మయ్య, రామలింగయ్య, వీరేశ్, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండలో..

నాగేంద్రహారాయ.. నమఃశివాయ

■ మహాశివరాత్రికి ముస్తాబైన ఆలయాలు

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : మహాశివరాత్రి నేపథ్యంలో ఆదోని పట్టణంలోని పురాతన శివాలయాలు ముస్తాబయ్యాయి. ఇప్పటికే ఆలయాలను విద్యుత్తు దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పట్టణంలోని కుంబారుగేరిలో వెలసిన ఈశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, మహా మంగళహారతి తదితరాలు జరపనున్నారు. అనంతరం కల్యాణోత్సం నిర్వహించనున్నారు.

● అంబేడ్కర్ నగర్‌లోని కొండ గుహలో వెలసిన జడే శంకర దేవాలయంలో 16వ తేదీన శివపార్వతుల మహా రథోత్సవం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఆదోని గ్రామీణం : ఇస్వీ గ్రామంలోని జోడు బసవేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారికి ఆదివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. చాగి, ఢణాపురం, నాగనాథనహళ్లి, మండిగిరి, సాదాపురం తదితర గ్రామాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా జరపనున్నారు.

కురుకుంద.. నాలుగు నందుల కోవెల

ఆలయంలో ఉన్న నంది విగ్రహాలు

కురుకుంద (ఆలూరు), న్యూస్‌టుడే : మండల పరిధిలోని కురుకుంద గ్రామంలోని శివాలయానికి ప్రత్యేకత ఉంది. సాధారణంగా ఏ శివాలయంలోనైనా శివలింగం ఎదురుగా ఒక నంది విగ్రహం ఉండటం చూస్తుంటాం. ఇక్కడి ఆలయంలో ఏకంగా నాలుగు నంది విగ్రహాలు ఉండటం విశేషం. పూర్వం శివాలయం ఇసుకలో కూరుకుపోయి ఉండగా తవ్వకాల్లో బయట పడింది. దీంతో గ్రామానికి కురుకుంద అని పేరు వచ్చినట్లు గ్రామ పెద్దలు చెబుతున్నారు. అప్పట్లోనే ఆలయంలో 4 నంది విగ్రహాలను ప్రతిష్ఠించారని గ్రామస్థులు తెలిపారు. మూడు నంది విగ్రహాలు పక్కపక్కనే ఉండగా.. మరొకటి కొద్ది దూరంలో ఉంది.

రథోత్సవాలకు ఏర్పాట్లు

తుగ్గలి, న్యూస్‌టుడే : బోడబండలోని తిమ్మగురుడు, పక్కీరప్ప స్వాముల దేవాలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాటు చేసినట్లు ఆలయ ధర్మకర్తలు అప్పావేణు, సుదర్శన్‌రెడ్డి చెప్పారు. తిమ్మగురుడు, పక్కీరప్ప స్వాముల రథోత్సవాలను ఎప్పటిలాగానే సోమవారం సాయంత్రం వేర్వేరుగా నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్తలు వివరించారు.

బోడబండలో సిద్ధం చేసిన రథం

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమొద్దు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే : ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న మెడికల్ మాఫియాపై తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆదోని పట్టణంలో శనివారం నిరసన ప్రదర్శన జరిపారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్‌బాబు, పట్టణ కార్యదర్శి టి.వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో మెడికల్ మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని సీపీఐ రాష్ట్ర నేత పి.రామచంద్రయ్య అన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పత్తికొండలో శనివారం సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, సీపీఐ, ప్రజా సంఘాల నేతలు కారుమంచి, నబీరసూల్, రాజాసాహెబ్, కృష్ణయ్య, గురుదాసు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరి, న్యూస్‌టుడే : రాష్ట్రంలో మెడికల్ మాఫియా చాపకింద నీరులా విస్తరిస్తోందని.. ప్రభుత్వం తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రయ్య, సీపీఐ మండల సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి కోరారు. స్థానిక బస్టాండు వద్ద శనివారం రాస్తారోకో నిర్వహించారు. నాయకులు బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, పవన్, శేఖర్, ఈరన్న, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిలో నినాదాలు చేస్తున్న నాయకులు

పత్తికొండలో సీపీఐ నేతల ఆందోళన

ఉపాధికి వెళ్లి.. మృత్యుఒడికి

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే : ఆదోని మండలం గణేకల్ గ్రామానికి చెందిన వెంకటేశ్ (50) అనే వ్యక్తి ఉపాధి కోసం వలస వెళ్లి మృత్యువాత పడ్డారు. గ్రామానికి చెందిన వెంకటేశ్ తన భార్య లక్ష్మి, కుమారుడు శివతో కలిసి ఉపాధి నిమిత్తం కర్ణాటక రాష్ట్రంలోని హసన్ వెళ్లారు. కొద్ది రోజులపాటు పనులు చేశారు. పనులు ముగియడంతో నేరుగా గుంతకల్లు వచ్చి అక్కడినుంచి సత్తెనపల్లికి రెండు రోజుల కిందట కుటుంబ సభ్యులతో కలిసి బయలుదేరారు. ఈ క్రమంలో శనివారం ఉదయం వెంకటేశ్ అనారోగ్యానికి గురయ్యారు. స్థానిక ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. అతని మృతితో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.



(c) eenadu

ఎమ్మిగనూరు
• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

ఆర్టీసీ సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే

ఎమ్మిగనూరు: ఆర్టీసీ సంస్థను ప్రగతి వైపు నడిపించేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని సంస్థ ఈడీ రాఘవకుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోను శనివారం తనిఖీ చేశారు. వివిధ డిపార్ట్‌మెంట్లలో స్టోర్స్, టైర్లు, సామగ్రిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంస్థను లాభాలు వైపు నడిపించాలంటే మనం ఐక్యత చాటాలన్నారు. స్త్రీ శక్తి పథకంతో సంస్థకు లాభాలు వస్తున్నాయన్నారు. మహాశివరాత్రి పండగ దృష్ట్యా శ్రీశైలానికి ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నామన్నారు. సీటీఎం శ్రీనివాసులు, డీఎం మద్దిలేటి నాయుడు పాల్గొన్నారు.

కార్మికులతో మాట్లాడుతున్న ఈడీ రాఘవకుమార్

అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు రాఘవేంద్రా రెడ్డి తెలిపారు. అమరావతిలోని సచివాలయంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పరిష్కరించేందుకు సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. త్వరలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరవుతాయన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిసిన తెదేపా మంత్రాలయం బాధ్యుడు రాఘవేంద్ర రెడ్డి

కోన వెంకటేశ్వరస్వామికి విశేష పూజలు

కృష్ణదొడ్డి (సి.బెళగల్): మండలంలోని కృష్ణదొడ్డిలో కొండపై వెలసిన కోన వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గూడూరు, సి.బెళగల్ మండలాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వారికి ఆలయం కమిటీ సభ్యులు అన్నదానం చేశారు. గుండ్రేవుల గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు చేశారు.

రేపు బండలాగుడు పోటీలు

సి.బెళగల్, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన సి.బెళగల్‌లోని అన్నప్ప దేవాలయంలో దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠోత్సవం సందర్భంగా రెండు పల్ల ఎడ్లతో బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన ఎడ్ల యజమానులు పేరు నమోదుకు 9160600476 నంబరుకు సంప్రదించాలని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: ఇంటింటికి చెత్త సేకరించే ఆటోలు రోజూ రావడం లేదు. దీంతో చాలామంది చిన్నబోయగేరి, కోట వీధికెళ్లే దారిలో చెత్తను పడేస్తున్నారు. **- నాగేష్, కోడుమూరు**

✔: చెత్త సేకరణ వాహనాలను రోజూ పంపుతున్నాం. పరిశీలించి నిత్యం వచ్చేలా చర్యలు చేపడతాం. **- వెంకటేశ్వర్లు, పారిశుద్ధ్య అధికారి**

సి.బెళగల్, న్యూస్‌టుడే: ?: మండలంలోని ఇనగండ్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో బోరు బావి ప్రమాదకరంగా ఉంది. తక్షణమే పూడ్చాలి. **- మాణిక్యం, స్థానికుడు** ?: ఇనగండ్లలో ఉన్నత పాఠశాల భవన నిర్మాణం పునాదులకే పరిమితమైంది. సత్వరం పూర్తి చేయాలి. **- తిమ్మన్న, ఇనగండ్ల గ్రామం** ✔: గ్రామ పంచాయతీ సర్పంచి దృష్టికి తీసుకెళ్లి బోరుబావి పూడ్చివేతకు చర్యలు తీసుకుంటాం. సర్వశిక్షా అభియాన్ ఏఈ దృష్టికి తీసుకెళ్లి భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. **- రాణెమ్మ, ఎంపీడీవో, సి.బెళగల్**

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: ?: కౌతాళం మండలం హాల్వి గ్రామంలో మురుగు కాల్వలు పూడికతో నిండిపోయాయి. దీంతో దోమల బెడద తీవ్రంగా ఉంది. **- అనిల్, గ్రామస్థుడు** ✔: గ్రామంలో దోమల నివారణకు తగిన చర్యలు తీసుకుంటాం.
- అబ్దుల్ కరీం, గ్రామ పంచాయతీ కార్యదర్శి

వీధుల్లో తొలగని చీకట్లు

☛ వెలుగులివ్వని ఎల్‌ఈడీ బల్బులు
☛ అంధకారంలో మగ్గుతున్న పుర ప్రజలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఐదేళ్ల వైకాపా హయాంలో విద్యుత్తు దీపాలకు అరకొర నిధులివ్వడంతో శివారు ప్రాంతాల్లో చీకట్లు కమ్ముకున్నాయి. కూటమి ప్రభుత్వం రాకతో వెలుగులు వస్తాయని అనుకున్నా కాలనీల్లో అదే అంధకారం నెలకొంది. నిధులు కేటాయించినా గుత్తేదారులు ముందుకు రాక పోవడంతో ఇంకా టెండర్ల దశలోనే ఉంది. కొత్త స్తంభాలు, మరమ్మతులకు గురైన వాటికి సామగ్రి లేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. శివారు కాలనీలో వీధి దీపాల కొరత వేధిస్తోంది. దీంతో విద్యుత్తు స్తంభాలు వేసుకున్నా.. కొత్త దీపాల కొరత వేధిస్తోంది. చీకటి పడితే కాలనీల్లో పాముల సంచారంతో ఆయా కాలనీల ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

సాయినగర్ కాలనీలో వీధి దీపాల్లేక చీకట్లో నివాసాలు

కొత్త కాంతులేవి..

పట్టణంలోని 34 వార్డుల్లో శివారు ప్రాంతాలు అభివృద్ధి చెందాయి. కొత్త కాలనీల్లో ఇంటి యజమానులు విద్యుత్తు స్తంభాలు వేసుకొన్నా.. వాటికి దీపాలు అమర్చలేదు. ఏటా దీపాల కోసం దాదాపు రూ.10 లక్షల కేటాయింపులు చేస్తున్నా నిర్వహణ ఉండటం లేదు. 2024లో ప్రధాన రహదారుల్లో ఎల్‌ఈడీ దీపాల ఏర్పాటుకు దాదాపు రూ.2 కోట్ల మేర ఖర్చు చేశారు. శివారు ప్రాంతాల్లో ఉన్న స్తంభాలకు కొత్త దీపాలు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారు.

పట్టణ జనాభా: 1.35 లక్షలు
ఎల్‌ఈడీ దీపాలు: 4909
పట్టణంలో ప్రధాన కాలనీలు: 48
శివారు ప్రాంతాలు: 14
వీధి దీపాలు అవసరం: 1200 పైగానే
ప్రస్తుతం ఉన్న ట్యూబ్‌లైట్లు: 500 పైగానే
మరమ్మతులకు గురైన దీపాలు: 65కి పైగానే

ఈ ప్రాంతాల్లో అవసరం..

- వైఎస్సార్ కూడలి నుంచి శ్రీనివాస కూడలి వరకు ఆరు ఎల్‌ఈడీ దీపాలు మరమ్మతులకు గురయ్యాయి.
- సాయినగర్, యల్లమ్మబీడు, 28వ వార్డు, తిలక్‌నగర్, లక్ష్మణ్‌టాకీస్ ఏరియా, సాయిగణేష్‌కాలనీ, గూడూరు రోడ్డు, మిలటరీ కాలనీల్లో దీపాలు లేవు.
- సంత మార్కెట్ వీధి, మైనారిటీ కాలనీలో మూడు వీధి దీపాలు వెలగడం లేదు.
- ఇందిరానగర్ కాలనీలో స్తంభాలకు దీపాలు అమర్చలేదు. దీంతో రాత్రివేళ వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.
- పోలీస్ స్టేషన్ ఎదురుగా, మహబూబ్‌నగర్ కాలనీల్లో స్తంభాలకు దీపాలు అమర్చలేదు.

వీధి దీపాలకు నిధులు కేటాయించాం

- గంగిరెడ్డి, పురపాలక కమిషనర్, ఎమ్మిగనూరు

వీధి దీపాల కోసం నిధులు కేటాయించాం. త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు మొదలు పెడతాం.

భగవద్గీత పఠనంతో వ్యక్తిత్వ వికాసం

సబ్ కలెక్టర్ వెంకటరెడ్డి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: భవవద్గీత ఎంతో పవిత్రమైనది.. భవవద్గీతను పఠించడం వల్ల జీవన విధానం అలవడుతుందని నెల్లూరు సబ్ కలెక్టరు వెంకటరెడ్డి పేర్కొన్నారు. గోనెగండ్లలోని వీరభద్రస్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన భగవద్గీత అభ్యాస వర్గ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భగవద్గీతను పఠించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆరు నెలలుగా భగవద్గీత శ్లోకాలపై 20 మంది పిల్లలకు మాధవిలత ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు పరివార్ గీత ప్రచార సేవకురాలు హేమలత చెప్పారు. ఈ సందర్భంగా పిల్లలకు సబ్‌కలెక్టరు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను పంపిణీ చేయించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు సురేష్‌బాబు, మహేష్, వీహెచ్‌పీ ప్రఖండ ఉపాధ్యక్షుడు సత్యనారాయణశెట్టి, సహయకార్యదర్శి రమేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

అదనపు గదులు పూర్తయ్యేదెన్నడో

రెండో విడత 'నాడు- నేడు' కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోలకల్ ప్రత్యేక ప్రాథమిక పాఠశాలకు రెండు అదనపు గదులు మంజూరయ్యాయి. నిధులు మంజూరవడంతో వైకాపా హయాంలో పైకప్పు వరకు వేసి వదిలివేశారు. అది రెండేళ్లుగా అసంపూర్తిగానే ఉంది. కూటమి ప్రభుత్వమైనా నిధులు మంజూరు చేసి త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పోలకల్ (సి.బెళగల్)

పూడిక తొలగదు.. మురుగు పారదు

పట్టణంలో లక్ష్మీపేట కాలనీలో మురుగు కాల్వలో చెత్త పేరుకుపోయింది. పూడిక నిండిపోవడంతో పాటు దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో పాటు ప్రజలు దోమల బెడదతో అవస్థలు పడుతున్నారు. సిబ్బంది కొరతతో నెలలకు ఒకసారి పూడిక తీస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.-న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

పరీక్షలపై భయం వద్దు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షల పట్ల విద్యార్థులు భయం వీడనాడాలని ఆదోని బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలో శనివారం పదోతరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దని సూచించారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. పరీక్షల్లో రాని ప్రశ్నలు ఉన్నా ఆందోళన చెందవద్దన్నారు. మీకు వచ్చే ప్రతి జవాబును తప్పులు లేకుండా రాయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతి సంక్షేమ అధికారి జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు, వసతిగృహ అధికారులు హేరణిదేవి, అబ్దుల్ అజీమ్, విశ్వనాథ్‌రెడ్డి, శిరీష, కోటేశ్వరయ్య, జయరాముడు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆదోని సహాయ సంక్షేమ అధికారి శ్రీనివాసులు

శివరాత్రికి ముస్తాబైన ఆలయాలు

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), న్యూస్‌టుడే: జిల్లా పశ్చిమ ప్రాంతంలో అడుగడుగునా ఆదిదేవుని కోవెలలు వెలిశాయి. గ్రామ గ్రామాన పరమశివుని నామ స్మరణ వినిపిస్తుంది. మహాశివరాత్రి వేడుకలకు ఆలయాలన్నీ ముస్తాబయ్యాయి.

మేళిగనూరు: ఆలయంలో రామలింగేశ్వరుడు

- మండలంలోని మేళిగనూరులో తుంగభద్ర నది ఒడ్డున వెలసిన రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రసిద్ధి గాంచింది. ఈ క్షేత్రానికి జిల్లా నుంచే కాక కర్ణాటక, తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివస్తారు.
- ఎరిగేరిలో పులిగట్టు ఆంజనేయ స్వామి ఉత్సవాలు శివరాత్రి నాడు ఘనంగా జరుగుతాయి. ఆదివారం పండగ సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తిని గ్రామం నుంచి పులిగట్టు కొండపైకి తీసుకెళ్తారు. ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 16న స్వామికి విశేషపూజలు, తలనీలాలు సమర్పణ, గ్రామస్థులు కొండపై వంటవార్పు, సాయంత్రం దాసాంగం నిర్వహిస్తారు. 17న సాయంత్రం ఉత్సవమూర్తికి పల్లకోత్సవం చేపడతారు.
- ఉరుకుంద నరసింహ ఈరన్న స్వామి ఆలయానికి భక్తులు వేలాదిగా తరలివస్తారు. ఆలయ ఆవరణలో రాత్రి వేళలో భక్తిగీతాలు, భజనలు, భక్తులకు ప్రసాదాల పంపిణీ నిర్వహిస్తారు.
- హాల్వి గ్రామం నడిబొడ్డున వెలసిన రేవణ సిద్ధేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. మరుసటి రోజు సాయంత్రం రథోత్సవం జరుగుతుంది.
- మంత్రాలయం మండలం రాంపురంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పూజలను వైభవంగా నిర్వహిస్తారు. ఉదయం నుంచి రుద్రాభిషేకాలు, పార్వతీ పరమేశ్వరుల కల్యాణం తదితర పూజలను చేపడతారు.

సి.బెళగల్: మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని ఆలయాలను నిర్వాహకులు విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆదివారం శివాలయాల్లో భక్తులు భజనలతో జాగరణ చేయనున్నారు. కొండాపురం, ఇనగండ్ల, కొండాపురం గ్రామాల్లో సోమవారం ఆలయాల నిర్వాహకులు కల్యాణోత్సవాలు నిర్వహించనున్నారు. ప్రముఖ శైవ క్షేత్రం సోమేశ్వరస్వామి ఆలయంలో సోమవారం తెల్లవారుజామున సోమేశ్వర, గంగా, పార్వతీ కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త పద్మనాభరెడ్డి తెలిపారు.

ఎమ్మిగనూరు గ్రామీణం: పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో శివాలయాలు ముస్తాబయ్యాయి. శనివారం ఆలయాలను విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని నిర్వహించేందుకు మామిడి తోరణాలతో కల్యాణ వేదికలను ఏర్పాటు చేశారు.

తహసీల్దారు కార్యాలయం వద్ద విద్యుద్దీపాలంకరణలో ఆలయం

నిజాయతీకి మారుపేరు సంజీవయ్య

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: నీతి, నిజాయతీకి మారుపేరు మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని జైభీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జానయ్య పేర్కొన్నారు. సంజీవయ్య జయంతి వేడుకలను శనివారం పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో సంజీవయ్య వెలుగులు నింపారన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ముత్తు సుమాల, ఎర్రన్న, అబ్రహం, సత్యానందం, రాజు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు: చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న జైభీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు

సి.బెళగల్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సంజీవయ్య అని ఎస్సీ వసతిగృహ సంక్షేమాధికారి భాస్కర్, సి.బెళగల్ సర్పంచి పాండు రంగన్నలు కొనియాడారు. సంజీవయ్య జయంతి సందర్భంగా సి.బెళగల్‌లోని ఎస్సీ బాలుర వసతి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన సభలో పాల్గొని వారు మాట్లాడారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వసతిగృహం విద్యార్థులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక ఆక్రమణపై పీఠాధిపతి స్పందన

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: మంత్రాలయంలో ముస్లింల శ్మశానవాటిక ఆక్రమణపై పీఠాధిపతి స్పందించారు. స్థలాన్ని పరిశీలించి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చినట్లు ముస్లిం సోదరులు తెలిపారు. గతంలో మఠాధికారులు స్థానిక ముస్లింలకు శ్మశానవాటిక కోసం కొంత భూమిని కేటాయించారు. అప్పటి నుంచి అదే స్థలంలో చనిపోయిన వారికి అంత్యక్రియలు జరిపేవారన్నారు. ఈ విషయంపై స్పందించిన పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు ఎస్సై మల్లికార్జునతో కలసి కబ్జాకు గురైన స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. సమస్యను సమగ్రంగా పరిశీలించి న్యాయం న్యాయం జరిగేలా చూస్తామన్నారు. దీంతో పీఠాధిపతికి ముస్లింలు కృతజ్ఞతలు తెలిపారు.

రొమ్ము క్యాన్సర్‌పై అప్రమత్తంగా ఉండాలి

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: మండలంలోని హాల్వి గ్రామంలోని మార్గదర్శి విద్యానికేతన్‌లో ప్రజలకు రొమ్ము క్యాన్సర్‌పై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి అతిథులుగా హాల్వి మఠం పీఠాధిపతి అభినవ మహాంత మహాస్వాములు, బిషప్ మార్టిన్ కేఎన్‌డీ ధారవాడ హాజరై జ్యోతి వెలిగించారు. రొమ్ము క్యాన్సర్‌ను ఎలా గుర్తించాలి, నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలను వైద్యులు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఇర్విన్ ఇమాన్యుయేల్, హ్యారియట్ సిబల్లస్, గ్రామ పెద్దలు చన్నప్ప, బసవప్రభు, శాంతవీరప్ప, గ్రామ సర్పంచి క్రాంతి, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేవీకేలో రూ.70 లక్షలతో పప్పుధాన్యాల శుద్ధి యూనిట్

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద మండలంలోని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో రూ.70 లక్షలతో పప్పుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్, గోదాము నిర్మిస్తున్నట్లు శనివారం కేవీకే సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి తెలిపారు. కందులు, శనగలు, మినుములు, అలసంద, ఉలవలు, పెసలు వంటి పప్పు ధాన్యాలు ప్రాసెసింగ్ చేయనున్నట్లు వెల్లడించారు. గంటకు టన్ను పప్పుధాన్యాలను ప్రాసెసింగ్ చేసే సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ యూనిట్ అందుబాటులోకి వచ్చిన తర్వాత రైతులకు నామమాత్ర ఛార్జీ తీసుకొని పప్పు ధాన్యాలను శుద్ధి చేసి ఇవ్వనున్నట్లు తెలిపారు.

నిరుద్యోగులను మోసం చేసిన కూటమి సర్కారు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి కూటమి సర్కారు బడ్జెట్‌లో మొండి చెయ్యి చూపిందని ఎన్‌ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వీరేష్‌యాదవ్ విమర్శించారు. శనివారం విలేకర్లతో మాట్లాడుతూ.. బడ్జెట్ అంకెల గారడిగా మిగిలిందన్నారు. బడ్జెట్‌లో సంక్షేమానికి నిధులు కేటాయింపులు చేయలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని ప్రభుత్వం విస్మరించిందన్నారు. తక్షణమే ఇచ్చిన హామీలు నేరవేర్చాలని డిమాండ్ చేశారు.

ఎమ్మిగనూరు: ఉద్యోగ, ఉపాధ్యాయులను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అడివన్న ఆరోపించారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. బడ్జెట్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు నిరాశ మిగిలిందన్నారు. మెనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాల్లో సీపీఎస్ రద్దు, 30 శాతం ఐఆర్, 12వ పీఆర్సీ ఏర్పాటుపై అసలు చర్చించలేదన్నారు. విద్యా రంగ అభివృద్ధికి కేవలం రూ.1500 కోట్లు మాత్రమే కేటాయించారని ధ్వజమెత్తారు.

ప్రజల ప్రాణాలతో ఆటలొద్దు

సోమప్ప కూడలిలో ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజల ప్రాణాలతో వ్యాపారం నిర్వహిస్తున్న మెడికల్ మాఫియాను అరికట్టాలని సీపీఐ మండల కార్యదర్శి రంగన్న డిమాండు చేశారు. సోమప్ప కూడలిలో శనివారం ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. బోగస్ ఔషధ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వాలు కొత్త కంపెనీలతో ఒప్పందం చేసుకొని కార్పొరేట్‌కు మొగ్గు చూపుతున్నాయని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాజీవ్, దాదావలి, తిమ్మగురుడు, మాలిక్, మద్దిలేటి నాయుడు, విజేంద్ర, వెంకటేశ్, విరూపాక్షి తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: మండల పరిధిలో అనుమతులు లేకుండా నడుపుతున్న మెడికల్ దుకాణలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి బి.రాజు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు మధు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి చిన్న రాముడు డిమాండు చేశారు. శనివారం స్థానిక కోట్ల విజయ్ భాస్కర్ కూడలి వద్ద సీపీఐ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. అధికారులు తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా విద్యారంగంలో కామన్ స్కూల్ విధానాన్ని అమలు పరచాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణ డిమాండ్ చేశారు. పట్టణంలోని డీటీఎఫ్ కార్యాలయంలో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని డిమాండు చేశారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ జి.చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, వెంకటేశ్, చిన్నవీరేష్, వెంకటాచలం, సదానందం, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణ

సంక్షిప్త సమాచారం

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కోడుమూరులో ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీపై జిల్లా వైద్య శాఖ అధికారులు దాడులు చేయాలని కోరుతూ సీపీఐ, దాని అనుబంధ సంఘం నాయకులు కోట్ల కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న మెడికల్ దుకాణాలను, బోగస్ ఫార్మా కంపెనీలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వైష్ణవ క్షేత్రంగా విరాజిల్లుతున్న గోరంట్ల లక్ష్మీమాధవస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కష్టాలను తొలగించే దైవంగా పేరొందిన వెంకటగిరిలో వెలసిన గిడ్డాంజనేయస్వామికి ఆగమ శాస్త్రోక్తంగా అర్చకులు పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామికి అభిషేకాలు, ఆకుపూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: మాజీ మంత్రి జోగి రమేష్‌ను మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి శనివారం పరామర్శించారు. విజయవాడ ఇబ్రహీంపట్నంలో ఆయన నివాసానికి వెళ్లారు. జోగి రమేష్, ఆయన కుటుంబ సభ్యులు, అంబటి రాంబాబు కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

నమోదు సులభం ప్రయోజనాలు బహుళం

గోనెగండ్ల, న్యూస్‌టుడే: రైతులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు వీలుగా ఆధార్ తరహాలో కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియ చేపట్టింది. దీని ప్రకారం రైతు వ్యవసాయశాఖ అధికారుల వద్ద నమోదు చేయించుకుని 11 అంకెల విశిష్ట సంఖ్యను(యునిక్ ఐడీ) పొందాలి. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య వస్తుంది. దీన్ని పొందిన రైతులకు మాత్రమే పీఎం కిసాన్ పథకంతో పాటు ఇతర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయి. దీని కోసం రైతులు సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలని వ్యవసాయాధికారులు కోరుతున్నారు.

గోనెగండ్ల ఆర్‌ఎస్‌కేలో రైతుతో నమోదు చేయిస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిలో నమోదు చేసుకున్న రైతుల వివరాలు...

మండలం	మొత్తం రైతులు	విశిష్ట సంఖ్య పొందిన రైతులు	శాతం
ఎమ్మిగనూరు	16585	12780	76
గోనెగండ్ల	15119	12596	83
నందవరం	16059	13021	81
మంత్రాలయం	10420	8842	85

ఇలా చేయాలి

రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధారుకార్డు నకళ్లతో రైతు సేవా కేంద్రాల్లో వీఏఏలను సంప్రదించాలి. ఆధారు కార్డు నంబరు, భూమి పట్టాదారు పాసు పుస్తకం వివరాలు, ఆధార్‌తో అనుసంధానమైన చరవాణి నంబరు వంటి వివరాలు అందిస్తే వారు నమోదు చేస్తారు. అనంతరం రైతు చరవాణికి 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది.

గుర్తింపు సంఖ్యతో ప్రయోజనాలివీ..

☛ రైతు ఐడీ అనేది ఆధార్ లింక్డ్ డిజిటల్ గుర్తింపు. దీని ద్వారా ప్రభుత్వ పథకాల రాయితీలు, రుణాలను సులభంగా పొందటానికి వీలుంటుంది.
☛ మోసాల నుంచి ఉపశమనం పొందవచ్చు.
☛ రైతు వ్యక్తిగత సమాచారాన్ని, భూమి వివరాలను పంటలతో అనుసంధానిస్తుంది.
☛ యునిక్ ఐడీ ద్వారా కాగితం లేకుండా గంట కాలవ్యవధిలోనే రుణ ప్రాసెసింగ్‌తో పాటు ప్రత్యక్ష ప్రయోజన బదిలీలు, మరిన్ని మెరుగైన సేవలు పొందవచ్చు.

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ?: కొత్త బస్టాండ్ ఈద్గా సమీపంలో రహదారి గుంతలమయంగా మారింది. - మధు, ?: కల్లూరులో కుక్కల బెడద ఉంది. మనుషులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. - స్థానికులు, ✔: రహదారిపై గుంతలు పూడ్చివేస్తాం. కుక్కల్ని పట్టిస్తాం. - నగరపాలక అధికారులు

సమస్యలపై నిరంతర పోరాటం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఉపాధ్యాయ సమస్యలపై డీటీఎఫ్ నిరంతర పోరాటం చేస్తూనే ఉంటుందని జిల్లా అధ్యక్షుడు వెంకటరాముడు పేర్కొన్నారు. నగరంలోని డీటీఎఫ్ కార్యాలయంలో సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రత్నం ఏసేపు, నాయకులు రోశన్న, రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ఔషధాల మాఫియాపై చర్యలకు డిమాండు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : నకిలీ ఔషధాల మాఫియాను అరికట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. రామాంజనేయులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న మెడికల్ మాఫియాను కట్టడి చేయాలంటూ సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి గిడ్డయ్య అధ్యక్షతన శనివారం స్థానిక కలెక్టరేట్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక లాభాల కోసం ఫార్మా కంపెనీలు, కార్పొరేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌ల నిర్వాహకులు భారీ దందాకు పాల్పడుతూ ప్రజలను ఆర్థికంగా, శారీరకంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. నాయకులు మునెప్ప, లెనిన్‌బాబు, అనకొండ శ్రీనివాసరావు, మహేశ్, ప్రవీణ్, నాగరాజు పాల్గొన్నారు.

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడి రాక

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ కర్నూలుకు విచ్చేశారు. ఈసందర్భంగా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ శనివారం స్థానిక ప్రభుత్వ అతిథిగృహంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు, బాధితులకు చట్టపరమైన సహాయం ఇతరత్రా అంశాలపై చర్చించారు.

హుస్సేన్‌నాయక్‌కు మొక్క అందిస్తున్న ఎస్పీ

అమర జవాన్ సర్కిల్‌గా పేరుపెట్టాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాల కూడలికి అమర జవాన్ సర్కిల్‌గా నామకరణం చేయాలని మాజీ సైనిక సంక్షేమ సొసైటీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాబురాజ్, ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. స్థానిక సిల్వర్ జూబ్లీ సర్కిల్ వద్ద పుల్వామా దాడిలో అమరులైన సైనికులకు సొసైటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కోశాధికారి గణేశ్, మాజీ అధ్యక్షుడు శేషిరెడ్డి, మాజీ సైనికులు, బీసీ సంఘం నాయకుడు ధర్మేంద్ర పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శనలో బి.క్యాంపు వాసులు

కర్నూలు బి.క్యాంపు : వీర జవాన్ల వెంటనే దేశ ప్రజలంతా ఉన్నారని యునైటెడ్ జర్నలిస్టు ఫోరం, జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఏపీ నాయకుడు తెలకపల్లి నరసింహయ్య పేర్కొన్నారు. పుల్వామా దాడిలో అమరులైన జవాన్లకు నివాళిగా కలెక్టరేట్ వద్దనున్న గాంధీ విగ్రహం, కల్లూరు చెన్నమ్మ సర్కిల్ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.

లోక శుభంకర.. భక్తవశంకర

☛ నేటి మహాశివరాత్రి వేడుకలకు ఆలయాల ముస్తాబు

ముస్తాబైన కాల్వబుగ్గ రామేశ్వరస్వామి ఆలయం

మణికంఠ అయ్యప్పస్వామి ఆలయంలో కైలాసగిరి

విద్యుత్తు దీపాల అలంకరణలో రాజరాజేశ్వరీదేవి ఆలయం

కర్నూలు ఆధ్యాత్మికం, కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : మహాశివరాత్రి వేడుకలకు శివాలయాలు ముస్తాబయ్యాయి. నగరంలోని పలు ఆలయాలను నిర్వాహకులు వివిధ రకాల పుష్పాలు, మామిడి, అరటాకుల తోరణాలు, విద్యుత్తు దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. ఆదివారం జరిగే శివరాత్రి వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో.. ఆ మేరకు క్యూలైన్లు, చలువ పందిళ్లు, మంచినీరు, ఇతర వసతులు కల్పించారు. పారిశుద్ధ్య పనులు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయశాఖ తోపాటు ఆలయాల నిర్వాహకులు చర్యలు చేపట్టారు.

శివపార్వతుల కల్యాణానికి సిద్ధమైన మండపం

▸ నగర శివారులోని జగన్నాథ గట్టుపై ఉన్న ఉమా సమేత రూపాల సంగమేశ్వర ఆలయం ఉత్సవ శోభను సంతరించుకుంది. 15వ తేదీ రాత్రి జాగరణ అనంతరం కల్యాణోత్సవం, 16న రథోత్సవం నిర్వహిస్తారు. ఆదివారం జాగరణ సందర్భంగా జగన్నాథ గట్టుపై సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు ఉంటాయని ఆలయ ఈవో గుర్రెడ్డి తెలిపారు.

▸ కర్నూలు నగరం సప్తగిరి నగర్‌లోని మణికంఠ అయ్యప్పస్వామి ఆలయంలోని కైలాసగిరి, గణేశ్‌నగర్‌లోని సీతారామాంజనేయస్వామి ఆలయం, విజయ గణపతి కోవెల, సత్యనారాయణ, సూర్యనారాయణ స్వామి ఆలయాలు, నెహ్రూనగర్‌లోని సాయీశ్వర ఆలయం, పాతబస్తీలోని భద్రావతి భావనారాయణ, లలితాపీఠం, నగరేశ్వర ఆలయం, బుధవారపేటలోని ఈశ్వరాంజనేయస్వామి తదితర ఆలయాల్లో శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

బుగ్గరామేశ్వరస్వామి వర ప్రయాణం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : కాల్వబుగ్గ రామేశ్వరస్వామి ఆలయ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం వర ప్రయాణం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. బుగ్గ రామేశ్వరస్వామి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో కొలువుదీర్చి కాల్వ గ్రామం నుంచి కాల్వబుగ్గకు చేర్చారు. తితిదే పాలకమండలి సభ్యుడు మల్లెల రాజశేఖర్, ఆలయ కమిటీ ఛైర్మన్ కాటినేని నారాయణ, ఈవో మద్దిలేటి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ క్రీడల్లో మేఘనాపాటి

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : కల్లూరు మండలం బొల్లవరం గ్రామానికి చెందిన మండ్ల మేఘన ఆత్మరక్షణ క్రీడల్లో సత్తా చాటుతోంది. 8వ తరగతి చదువుతున్న ఈ విద్యార్థిని మూడేళ్లుగా కరాటే, ఉషూ క్రీడల్లో శిక్షణ తీసుకుంటూ పోటీల్లో రాణిస్తోంది. ▸ 2024 డిసెంబరులో కర్నూలు నగరంలోని కొడిజెటి రోష్టర్య కమ్యూనిటీ హాల్‌లో జరిగిన జిల్లాస్థాయి ఉషూ పోటీల్లో రజత పతకం సాధించింది. ▸ 2025 ఆగస్టు 1న కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన ఖేలో ఇండియా క్రీడల్లో జిల్లాస్థాయి ఉషూ పోటీల్లో సబ్‌జూనియర్ విభాగంలో బంగారు పతకం అందుకుంది. ▸ 2025 ఫిబ్రవరిలో రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా పోటీల్లో సబ్‌జూనియర్ ఉషూ క్రీడల్లో స్వర్ణం గెలుపొందింది. ▸ ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో అండర్ 14 విభాగంలో కటాస్‌లో బ్రౌన్ బెల్ట్ అందుకుంది.

16న కాల్వబుగ్గలో కబడ్డీ పోటీలు

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : బుగ్గ రామేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని కాల్వబుగ్గలో ఈనెల 16న అంతర్ జిల్లాస్థాయి ఓపెన్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రామదాసు, శ్రీనివాసులు, నాగభూషణం శెట్టి తెలిపారు. విజేత జట్లకు వరుసగా రూ.30 వేలు, రూ.25 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేల నగదు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల జట్లు తీదక్కు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

తెదేపా బలోపేతానికి కృషి చేయాలి

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని బూత్‌స్థాయి నుంచి తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పాలకొలిమి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక 25వ డివిజన్‌లో శనివారం ఆయన తెదేపా వార్డు ఇన్‌ఛార్జి రాజశేఖర్ యాదవ్, క్లస్టర్ ఇన్‌ఛార్జులు వలిహుసేన్, మహేశ్‌బాబు, యూనిట్ ఇన్‌ఛార్జి సత్యరాజు, బూత్ కోఇన్‌ఛార్జి గుజ్జల నాయుడు, 78వ బూత్ కన్వీనర్ రఘునాథ్, కోకన్వీనర్ రాంబాబులతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి నగరపాలక అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.

కొనసాగుతున్న రాష్ట్రస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీలు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రామాంజనేయులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని డీఎస్‌ఏ స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీలు శనివారం రెండోరోజు కూడా కొనసాగాయి. ఈసందర్భంగా రాష్ట్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. బెంచ్‌ప్రెస్, డెడ్‌లిఫ్ట్, స్క్వాడ్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు మనోజ్‌కుమార్, సభ్యులు తేజ, రేష్మ తెలిపారు. ఇక్కడ ప్రతిభ చూపిన వారు జాతీయ స్థాయి పోటీల్లో ఏపీ తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.

క్రీడల సాధనతో ఆరోగ్యం

క్రీడాకారిణిని పరిచయం చేసుకుంటున్న కళాశాల సీఈవో శౌరీలురెడ్డి

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : క్రీడల సాధనతో ఆరోగ్యం సొంతమవుతుందని సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల సీఈవో శౌరీలురెడి పేర్కొన్నారు. సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల మైదానంలో ఆర్‌యూ అనుబంధ కళాశాలల మహిళా హ్యాండ్‌బాల్, ఖోఖో క్రీడా పోటీలను ఆర్‌యూ క్రీడల సమన్వయకర్త శివకిషోర్, ప్రిన్సిపల్ డా.శాంతతో కలిసి శనివారం ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యతో పాటు.. క్రీడలకు విద్యార్థులు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వ్యాయామ అధ్యాపకులు నరసప్ప, శ్యామల, శిరీషా, గోవిందు, పోటీల నిర్వహణ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీలకు హెడ్‌కానిస్టేబుళ్ల ఎంపిక

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : విజయనగరంలో ఈనెల 28న జరిగే రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు కర్నూలు పోలీసు కంట్రోల్‌రూం హెడ్‌కానిస్టేబుల్ రమేష్, ఈగల్ హెడ్‌కానిస్టేబుల్ ఎలీషా ఎంపికయ్యారు. నంద్యాలలో శనివారం జరిగిన ఏపీ స్టేట్ మాస్టర్ ఎంపికల్లో 45 ప్లస్ విభాగం బ్యాడ్మింటన్ పోటీల్లో వీరు ప్రతిభ చూపి మొదటి బహుమతి సాధించారు. దీంతో వీరిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

జిల్లాస్థాయి భజన పోటీలు రేపు

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : మండలంలోని కాల్వబుగ్గలో బుగ్గ రామేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఈనెల 16న జిల్లాస్థాయి భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. పోటీల్లో గెలుపొందిన భజన బృందాలకు వరుసగా రూ.25 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.12 వేలు, రూ.10 వేల నగదు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు.

గ్రూప్-2 విజేతలకు సన్మానం

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : విద్యార్థులు చదువులో రాణించి మంచి పౌరులుగా ఎదగాలని మాదాసి కురువ, మాదారి కురువ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్రయ్య, కళ్లె కె.శివనారాయణ పేర్కొన్నారు. స్థానిక కొత్తబస్టాండు సమీపంలోని ఓ హోటల్‌లో శనివారం మాదాసి కురువ, మాదారి కురువ సంఘం ఆధ్వర్యంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన పర్ల కురువ శ్రీనివాసులు, హరిబాబు, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన డా.కురువ శ్రీహరిలను సత్కరించి భక్త కనకదాసు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మహేంద్ర, వెంకటకృష్ణ, సి.జి.శివయ్య, రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన శ్రీనివాసులు, హరిబాబు, మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డా.శ్రీహరిని సన్మానిస్తున్న నాయకులు

క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకుంటే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని రెండో బెటాలియన్ డీఎస్పీ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. నగర పరిధిలోని హైదరాబాద్ స్కూల్ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఫయాజ్ అహ్మద్, ప్రిన్సిపల్ రాఘవలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో విద్యార్థినులు

కర్నూలు బి.క్యాంపు : కలెక్టరేట్ వద్ద జెండాఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న జేసీ నూరుల్ ఖమర్

కల్లూరు గ్రామీణ : సంజీవయ్య విగ్రహానికి నివాళులర్పించిన జనసేన నాయకులు చింతా సురేష్‌బాబు, పీబీవీ సుబ్బయ్య, తోళ్ల మంజునాథ్ తదితరులు

ఆదర్శప్రాయుడు.. దామోదరం సంజీవయ్య

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత దామోదరం సంజీవయ్య ఆదర్శప్రాయుడని వక్తలు కొనియాడారు. సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని నగరంలో వివిధ శాఖల అధికారులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. రాష్ట్రానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. నేత యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నతస్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు.

– న్యూస్‌టుడే, కర్నూలు బృందం

కర్నూలు నేరవిభాగం: జిల్లా పోలీసు కార్యాలయంలో సంజీవయ్య చిత్రపటానికి గౌరవ వందనం చేస్తున్న అదనపు ఎస్పీ హుస్సేన్‌పీరా

కర్నూలు విద్య : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మహా శివరాత్రి శుభాకాంక్షలు
అపూర్వ అక్షర్‌ధామ్ సమీపంలో అయోధ్య నగర్ @ నందికొట్కూరు రోడ్, కర్నూలు. రూ.48.99 లక్షలు
కేవలం 10% మాత్రమే చెల్లించండి మిగతా బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఇల్లు సొంతం చేసుకోండి.
9966986866 9963254517

మహాశివరాత్రి శుభాకాంక్షలు
సర్వేజన సుఖినోభవంతు
డా॥ యన్.శ్రీనివాసులు రెడ్డి M.B.B.S., MD., DVL, DCH.,
సీనియర్ కన్సల్టెంట్, చందమామ క్లినిక్
N.R.పేట, బాలాజీ హాస్పిటల్ ఎదురుగా, కర్నూలు. 9849146647
1. చిన్నపిల్లలకు & పెద్దలకు సంబంధించిన అన్నిరకములైన వ్యాధులకు స్పెషలిస్ట్ సేవలు అందించబడును.
2. చర్మవ్యాధులు, సుఖవ్యాధులు, లెప్రసి మరియు సెక్స్ ప్రాబ్లమ్స్‌కు ప్రత్యేక చికిత్స చేయబడును.
Clinic Cell No: 93910 24035

మహా శివరాత్రి శుభాకాంక్షలు
YESWIN MOBILE REPAIR TRAINING
మొబైల్ రిపేరి వర్క్ నేర్పించబడును
ప్రాథమిక నుండి అధునాతన మాడ్యూల్స్
చిప్- స్థాయి హార్డ్‌వేర్ రిపేరీ
సాఫ్ట్‌వేర్ ఫ్లాషింగ్ మరియు ట్రబుల్‌షూటింగ్
ప్రయోగాత్మక ల్యాబ్‌లు
పరిశ్రమ గుర్తింపు పొందిన సర్టిఫికేషన్
ఉద్యోగ ప్లేస్‌మెంట్ సహాయం
Add: షాప్ నెం.18, రాగమయూరి ప్రైడ్, డి.మార్ట్ వెనకాల, కర్నూలు. Cell: 91103 23814

Omega Hospitals మహాశివరాత్రి శుభాకాంక్షలు
ఆధునిక సౌకర్యాలతో కర్నూలులో
Dr. Y.Venkata Rami Reddy, M.D., R.T., Consultant Radiation Oncologist, DirectorCell: 98491 61631.
OMEGA HOSPITALS
A Unit of Kurnool Institute of Oncology, Plot No. 178, Opp: Vartha Office, K.G.Road (Nandikotkur Road), KURNOOL- 518 002.

మహాశివరాత్రి శుభాకాంక్షలు
SREE GAYATHRI JUNIOR COLLEGE
G.P.Rasool (Director)
Courses:- MPC IIT/JEE/EAMCET; BiPC NEET/EAPCET; MEC CA/ CMA/ CLAT; CEC CLAT/ IPMAT
Seperate Classes for Boys & Girls
Hostel Facility for Girls
ADMISSIONS in Progress 2026 - 27
Experienced Faculty | Personalised Mentorship | Proven Academic Results
Add: D.No:50/761-C, P.V.Complex, Gayatri Estate, Kurnool. 90307 85851, 79899 52485

శ్రీ ఉమా సమేత రూపాల సంగమేశ్వర స్వామి దేవస్థానం
మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు
కర్నూలు జిల్లా ప్రజలకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, దిన్నెదేవరపాడు గ్రామ ప్రజలకు అందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు
రఘునాథ్ MPDO, కర్నూలు మం॥
సి.జాకీర్ హుశేన్, B.Sc పంచాయతీ కార్యదర్శి, గ్రేడ్ -1, దిన్నెదేవరపాడు గ్రామం, కర్నూలు మం॥
ఎం.మాదవ స్వామి సర్పంచ్, దిన్నెదేవరపాడు గ్రామం, కర్నూలు మం॥, కర్నూలు జిల్లా

మహా శివరాత్రి శుభాకాంక్షలు
TATA POWER SOLAROOF
Rs.78,000/- ప్రభుత్వ సబ్సిడీ అందుబాటులో ఉంది. తక్కువ ధర EMI తో
POWER YOUR HOME WITH THE SUN
TATA Power SolarRooftop
India's #1 Solar Rooftop Brand – Now Closer to You!
Up to ₹78,000 Govt. Subsidy
Lower Electricity Bills – Lifetime Savings
25+ Years Warranty on Solar Panels
Durable, Safe, and High-Efficiency Systems
Net Metering as per DISCOM Rules
Clean Energy, Clean Future
Subsidy Benefits: 1 kW - ₹30,000; 2 kW - ₹60,000; 3 kW & Above - ₹78,000
Switch to Solar. Power Your Life.
TATA Power SolarRooftop – Trusted by Millions.
SRI VINAYAKA ELECTRICALS
H.No.87/1402-5-5, Dhanalakshmi Nagar, Opp.KGN Tiles, Near Nandyal Check Post, Kurnool - 518002. Cell: 76748 72654, 91822 10743

మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు
శ్రీ బొగ్గుల దస్తగిరి గారు కోడుమూరు, ఎమ్మెల్యే
శ్రీ విష్ణువర్ధన్‌రెడ్డి టి.డి.పి.నాయకులు కోడుమూరు నియోజకవర్గం
శ్రీ కీ॥శే॥రాజావర్ధన్‌రెడ్డి టి.డి.పి.నాయకులు Ex. MPP కర్నూలు మండలం
శ్రీ జి.మోహన్‌రెడ్డి టి.డి.పి.నాయకులు దిన్నెదేవరపాడు గ్రామం
శ్రీ పెరుగు పురుషోత్తంరెడ్డి టి.డి.పి.నాయకులు దిన్నెదేవరపాడు గ్రామం
కర్నూలు జిల్లా ప్రజలకు, దిన్నెదేవరపాడు గ్రామ ప్రజలకు, అధికారులకు, రాజకీయ నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అందరికి మహా శివరాత్రి శుభాకాంక్షలు...
కీ॥శే॥ ఎం.పెద్ద అయ్యన్న దిన్నెదేవరపాడు గ్రామం కర్నూలు మం॥
ఎం.మాధవస్వామి సర్పంచ్ దిన్నెదేవరపాడు

JM COMPUTERS SALES AND SERVICE 1 st ANNIVERSERY
Lenovo EXCLUSIVE STORE
PROP: SHAIK SHAKIR BASHA CELL: 98490 41008
LENOVO EMPLOYEE: K.IMRAN BASHA CELL: 9701704417
LENOVO LAPTOPS, DESKTOP, ALL IN ONE, TABS & ALL ACCESSORIES AVAILABLE
CREDIT CARD OFFERS AVAILABLE
* WE PROVIDE WITH BEST PRICE IN BUDGET FRIENDLY
* 1 YEAR ACCIDENTAL DAMAGE PROTECTION WARRANTY
BAJAJ FINANCE OPTION AVAILABLE
LOCAL SERVICE AVAILABLE NEARBY
EVERY MODEL IN LENOVO IS AVAILABLE HERE
LOCATION : ABDULLAH KHAN ESTATE, OPP:SOUTH CENTRE WEDDING MALL, KURNOOL
CELL NO : 9849041008

శ్రీ ఉమాసమేత రూపాల సంగమేశ్వరస్వామి దేవాలయం
మహాశివరాత్రి శుభాకాంక్షలు
జగన్నాథగట్టు, దిన్నెదేవరపాడు గ్రామం, కర్నూలు జిల్లా.
విశిష్ట పూజా కార్యక్రమాలు:
14-02-2026 శనివారం ఉదయం: 9.00 గం॥లకు గణపతి పూజ, పుణ్యాహవాచనము, ప్రధాన కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం.
15-02-2026న ఉదయం: 5.00 గం॥ నుండి 9.00 గం॥ల వరకు అభిషేకము తదుపరి పాలాభిషేకము, మధ్యాహ్నం: 1.00 గం॥లకు శ్రీస్వామి వారికి అలంకరణ, రాత్రి 12.00 గం॥ల నుండి 1.00 గం॥ల వరకు లింగోద్భవ అభిషేకము. సోమవారము తెల్లవారుజామున 3.00 గం.లకు శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవము మరియు ఉదయం: 10.00 గం॥లకు శ్రీస్వామి వారి ప్రాకార పల్లకీ సేవ మరియు పూర్ణాహుతి కార్యక్రమములు జరుగును.
16-02-2026 సోమవారం సాయంత్రం 4.00 గం॥లకు శ్రీ శివపార్వతుల రథోత్సవము జరుగును
ఈ రథోత్సవ కార్యక్రమంలో భక్తులందరూ విరివిగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.
శ్రీ రూపాల సంగమేశ్వర స్వామి జగన్నాథగట్టు అభివృద్ధి సమితి గ్రామ పంచాయతీ దిన్నెదేవరపాడు.
వై.గుర్రెడ్డి, కార్యనిర్వహణాధికారి శ్రీ రూపాల సంగమేశ్వర స్వామి దేవస్థానము, జగన్నాథగట్టు, దిన్నెదేవరపాడు గ్రామం, కర్నూలు జిల్లా.

(c) eenadu

ప్రగతి ప్రకాశించేలా..!

- బడ్జెట్‌లో వివిధ రంగాలకు ప్రాధాన్యం
- ఉమ్మడి ప్రకాశం అభివృద్ధికి అడుగులు

ఉద్యానం, ప్రకృతి సాగుకు పెద్దపీట

రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌లో సీమ జిల్లాలతో పాటు ప్రకాశం, మార్కాపురం జిల్లాలను చేర్చారు. ఇప్పటికే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 18 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగులో ఉండగా, ఈ ఏడాది మరో 5 వేల హెక్టార్లు, వచ్చే ఏడాది 10 వేల హెక్టార్లు పెంచేందుకు ప్రణాళిక రూపొందించారు. ఆటోమేషన్ విధానంలో రైతులకు రాయితీలిచ్చేందుకు నిధులు కేటాయించడంతో రైతులకు మేలు జరగనుంది. ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో కొత్తపట్నం, ఒంగోలు సముద్ర తీర ప్రాంతాల్లో సాగుదారులకు ప్రయోజనం కలగనుంది.

చేనేతకు చేదోడు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 700 మంది వరకు చేనేత కార్మికులు నమోదయ్యారు. ఏప్రిల్ నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున ఆయా కుటుంబాలకు మేలు జరగనుంది. పవర్‌లూమ్స్ మూడు వరకు ఉండడంతో వారికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించనున్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయడంతో వ్యవసాయాధారమైన ఉమ్మడి ప్రకాశం జిల్లాకు ఎంతో మేలు జరగనుంది. కరవు జిల్లాలో ఉద్యాన పంటల విస్తరణ, సూక్ష్మ సేద్యానికి పెద్దపీట వేయడంతో వేలాది మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. పశుపోషణకు సంబంధించి గోకులాల ఏర్పాటు, గడ్డి పెంపకానికి ప్రోత్సాహం అందించడంతో పాడి పరిశ్రమపై ఆధారపడినవారికి భరోసా కల్పించినట్లయింది. ధరల స్థిరీకరణ నిధిలో కేటాయించిన నిధులతో గతేడాది జిల్లాతో పాటు పొరుగునున్న జిల్లాల్లో రూ.240 కోట్లు వైట్ బర్లీ, బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు వెచ్చించిన విషయం ప్రస్తావనకు వచ్చింది. బడ్జెట్‌లో గ్రామీణ రంగానికి భారీఎత్తున నిధులు కేటాయించడంతో వెనుకబడిన ఉమ్మడి ప్రకాశం జిల్లాకు ఎంతో ప్రయోజనం దక్కనుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

–ఈనాడు, ఒంగోలు

మత్స్యరంగానికి చేయూత

కొత్తపట్నంలో హార్బరు నిర్మాణానికి టెండర్లు పిలవనున్నట్లు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఏటా వేట విరామ సమయంలో ఒక్కో మత్స్యకారుడికి ప్రభుత్వం రూ.20 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తుండగా 6 వేల మంది లబ్ధి పొందుతున్నారు. సుమారు 10 వేల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతుండగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమంది ఉపాధి పొందుతున్నారు.

పోలీసు బెటాలియన్‌కు వెలుగు

మద్దిపాడులో ఏర్పాటు చేయనున్న ఏపీ ఎస్పీ బెటాలియన్‌కి పూర్తిస్థాయిలో సిబ్బందిని కేటాయించేందుకు నిర్ణయించారు. ప్రస్తుతం రెండు చిన్నపాటి భవనాల్లో బెటాలియన్ నడుస్తోంది. ఈ మేరకు సిబ్బందికి అవసరమైన మౌలిక వసతుల కల్పనతోపాటు పూర్తిస్థాయిలో భవన నిర్మాణాలు ప్రారంభమై కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి.

పారిశ్రామికీకరణ దిశగా..

రామాయపట్నం పోర్టు నిర్మాణ పనులు పూర్తిచేసేందుకు ప్రాధాన్యంగా తీసుకున్నట్లు ప్రస్తావించారు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు అందుబాటులో తీసుకొస్తున్నామని ప్రకటించారు. అమరావతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో ప్రకాశం, మార్కాపురం జిల్లాల అభివృద్ధికి దోహదం చేసే సామాజిక, ఆర్థిక అంశాలు అధ్యయనం చేపట్టనున్నట్లు వెల్లడించారు.

త్రిపురాంతకానికి మహాశివరాత్రి శోభ

ప్రత్యేక అలంకరణలో త్రిపురాంతకేశ్వరుడు

ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం త్రిపురాంతకంలో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజు శనివారం ఉభయ దేవాలయాల్లో విశేష అర్చనలు, రుద్ర హోమాలు, బలిహరణ పూజలు చేశారు. రాత్రి 9 గంటలకు నందీశ్వరునికి అభిషేకాలు, పూజలు నిర్వహించి స్వామి, అమ్మవార్లకు ఆలయ ఉత్సవం నిర్వహించారు. త్రిపురాంతకేశ్వరుడు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహిళలు ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. –న్యూస్‌టుడే, త్రిపురాంతకం గ్రామీణం

తీరంలో సముద్రానికి హారతి ఇస్తున్న వేద పండితులు

వ్యాఖ్యాత సుమ, ఉత్సవాలకు తరలివచ్చిన జనసందోహం

వేడుకలకు హాజరైన మంత్రులు స్వామి, దుర్గేష్, గొట్టిపాటి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రముఖులు

ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఎంపీ మాగుంట, పక్కన ప్రజాప్రతినిధులు, అధికారులు

అంబరాన్నంటిన పాకల సంబరం

- ప్రజాప్రతినిధులు, సందర్శకులతో కళకళలాడిన సముద్ర తీరం
- ఆకట్టుకున్న సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు, ఆటలపోటీలు

ఆకట్టుకున్న సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు

పాకల సముద్ర తీరంలో సందర్శకుల సందడి

సింగరాయకొండ మండలం పాకల సముద్ర తీరం సందర్శకులతో పోటెత్తింది. రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక శాఖ, మారిటైం బోర్డు ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న బీచ్ ఫెస్టివల్ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, కలెక్టర్ రాజాబాబు, జేసీ కల్పనాకుమారి, ఎస్పీ హర్షవర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు. బీచ్ కబడ్డీ, వాలీబాల్, ప్యారాగ్లైడ్, స్పీడ్ బోటింగ్, హెలికాప్టర్ రైడ్ వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రఖ్యాతిగాంచిన వంటలు, తినుబండారాల దుకాణాలు ఏర్పాటు చేశారు. వేడుకలను తిలకించేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. సాయంత్రం సాగర హారతితోపాటు సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ యాంకర్ సుమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టి సారించారని, ఇందులో భాగంగా జిల్లాలో 5 పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని మంత్రులు డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. వేడుకకు హాజరైన ప్రజలను చూసి ఆకాశం బద్దలైందా.. నేల ఈనిందా అంటూ ఎంపీ మాగుంట ఉత్సాహపరిచారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలో పాకల బీచ్ తలమానికమని, బీచ్ ఫెస్టివల్‌కు అనూహ్య స్పందన రావడం ఆనందంగా ఉందని తెలిపారు. వేడుకలకు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బీఎన్ విజయ్‌కుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఎం.ఎం.కొండయ్య, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ, ఎమ్మెల్సీ శ్రీకాంత్, తెదేపా వైపాలెం, దర్శి నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు ఎరిక్షన్‌బాబు, గొట్టిపాటి లక్ష్మి, సృజనాత్మక, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ తేజస్విని తదితరులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, టంగుటూరు, సింగరాయకొండ గ్రామీణం, కొండపి గ్రామీణం

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచడంతోపాటు ఇంటింటి నుంచి సేకరించిన చెత్త ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చేసి తక్కువ ధరకు రైతులకు విక్రయించడం ద్వారా గ్రామపంచాయతీలకు అదనపు ఆదాయం సమకూర్చాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను గత వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతేడాది అక్టోబరు 2న కేంద్రాల పునఃప్రారంభానికి చర్యలు తీసుకున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. –న్యూస్‌టుడే, బేస్తవారపేట

అటకెక్కిన సంపద!

నిరుపయోగంగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు

కలగొట్ల సమీపంలో సేవలందించని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం

జిల్లాలో మొత్తం పంచాయతీలు: 406

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు: 350

నేటికి ప్రారంభం కాని కేంద్ర నిర్మాణాలు: 56

స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా 2014-19 మధ్య అప్పటి తెదేపా ప్రభుత్వం కేంద్రాల నిర్మాణం చేపట్టింది. గ్రామ పంచాయతీల్లో జనాభా ప్రాతిపదికన ఒక్కో కేంద్రానికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల మేర నిధులు కేటాయించి షెడ్లు నిర్మించింది. ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించేందుకు తాత్కాలిక పద్ధతిలో క్లాప్‌మిత్రలను నియమించింది. చెత్తను కేంద్రాలకు చేర్చడానికి వీలుగా వాహనాలు పంపిణీ చేసింది. గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. చాలాచోట్ల నిర్వహణ లేక కట్టడాలు శిథిలావస్థకు చేరాయి. పలు పంచాయతీల్లో వేతనాలు సక్రమంగా చెల్లించకపోవడంతో క్లాప్‌మిత్రలు విధులకు హాజరుకాని పరిస్థితి నెలకొంది.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం. పలు పంచాయతీల్లో స్థలాభావంతో కేంద్రాల నిర్మాణం చేపట్టలేదు. ఉన్న వాటిల్లోనూ కొన్నింటిలో సౌకర్యాల్లేక నిరుపయోగంగా మారాయి. క్లాప్‌మిత్రలకు జీతాలు చెల్లించాలని ఆదేశించాం. –బి.బాలునాయక్, ఇన్‌ఛార్జి డీఎల్‌పీవో

జిల్లాకు జలసత్వాలు!

- ప్రాజెక్టులకు బడ్జెట్‌లో రూ.కోట్ల కేటాయింపు
- వెలిగొండ జలాశయం పూర్తికి ఆర్థిక భరోసా

ఈనాడు, ఒంగోలు

నీటిపారుదల రంగానికి కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధుల వరద పారించడంతో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో జలసిరులు ఉప్పొంగనున్నాయి. ప్రధానంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న వెలిగొండ ప్రాజెక్టుకు రూ.492 కోట్లు కేటాయించారు. ఇదే మాదిరి జిల్లాలోని పలు ప్రాజెక్టులకు రూ.కోట్లు కేటాయింపులతో జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిధుల్లేక మూలకు చేరిన వాటి విషయంలో కదలిక రావడంతో భవిష్యత్తులో సాగుకు భరోసా ఇచ్చినట్లయింది.

వచ్చే ఆగస్టు నాటికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రభుత్వం భావించి గత బడ్జెట్‌లో రూ.309 కోట్లు కేటాయించగా, సవరించిన అంచనాల ప్రకారం రూ.374 కోట్లు ఇచ్చారు. గతేడాది మాదిరినే రాబోయే ఆర్థిక సంవత్సరంలో భారీ కేటాయింపులు జరపడంతో పశ్చిమ ప్రకాశం వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పాలేరుపై పొన్నవరం వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి రూ.25 కోట్లు కేటాయించారు. ప్రాజెక్టు నిర్మాణమైతే కొండపి నియోజకవర్గంలో పదుల సంఖ్యలో గ్రామాలకు తాగునీరందనుంది. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిధులు కేటాయించిందని మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు.

కొరిశపాడు మండలంలో యర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించకపోవడంతో పదేళ్లుగా పనులు మూలకు చేరాయి. గత బడ్జెట్‌లో రూ.2 కోట్లు ఇవ్వగా, ఈ ఆర్థిక సంవత్సరంలో అనూహ్యంగా రూ.35 కోట్లు కేటాయించారు. దాదాపు 20 వేల ఎకరాలకు సాగునీరందించే ప్రాజెక్టుకు నిధులివ్వడంతో ఈ ప్రాంత రైతుల్లో ఆశలు చిగురించాయి.

రాళ్లపాడు ప్రాజెక్టు రెండో దశ పునర్నిర్మాణ పనుల నిమిత్తం రూ.50 లక్షలు కేటాయించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు గత బడ్జెట్‌లో రూ.10 కోట్లు కేటాయించగా, ఈ సారి రూ.20 కోట్లు కేటాయించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో సాగర్ కాలువల పనులకు ఈ బడ్జెట్‌లో రూ.10 కోట్ల మేర నిధులు కేటాయించారు.

శేష వాహనంపై నారాయణుడు

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మిట్టపాలెం నారాయణ స్వామి క్షేత్రంలో శనివారం స్వామివారి శేష వాహన సేవ కనుల పండువగా సాగింది. ఉదయం నవగ్రహ మహాసుదర్శన హోమం, వేదపారాయణం నిర్వహించారు. పల్లకీసేవ, రథోత్సవంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఏర్పాట్లను ఈవో నరసింహబాబు, వ్యవస్థాపక ధర్మకర్త కె.చిన్నఆదినారాయణ, సిబ్బంది పర్యవేక్షించారు. –న్యూస్‌టుడే, సీఎస్‌పురం

ప్రత్యేక పర్యాటక రైల్లో కశ్మీర్ లోయ, వైష్ణోదేవి యాత్ర

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: కశ్మీర్ లోయ అందాల వీక్షణతో పాటు వైష్ణోదేవి పుణ్యక్షేత్రాన్ని దర్శించాలనుకునే భక్తుల సౌకర్యార్థం ఏప్రిల్ 11వ తేదీన భారత్ గౌరవ్ రైలు పేరుతో ప్రత్యేక పర్యాటక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శనివారం తెలిపారు. ప్రత్యేక పర్యాటక రైలు పెనుకొండ, ధర్మవరం, అనంతపురం, గుత్తి, కర్నూలు, గద్వాల్, మహబూబ్‌నగర్, సికింద్రాబాద్ నుంచి నడుస్తుందన్నారు. యాత్రలో కేంద్ర ప్రభుత్వం 33 శాతం రాయితీ కల్పిస్తోందని, టిక్కెట్ల బుకింగ్ కోసం నేరుగా ఫోన్ నంబర్ 93550 21516లో సంప్రదించాలని, ఆన్‌లైన్‌లో www.tourtimes.in లో బుక్ చేసుకోవచ్చునన్నారు. కశ్మీర్ లోయ యాత్రలో భాగంగా ఆగ్రా, మధుర, శ్రీనగర్, అమృత్‌సర్, దిల్లీ తదితర ప్రాంతాలను సందర్శించవచ్చునన్నారు. పదమూడు రోజుల యాత్రకు ఒక్కొక్కరికి టికెట్ ధర స్లీపర్‌లో రూ.42,400, థర్డ్ ఏసీలో రూ.54,000, సెకండ్ ఏసీలో రూ.61,000, ఫస్ట్ ఏసీలో రూ.68,200 ఉంటుందన్నారు. వైష్ణోదేవి యాత్రలో ఆగ్రా, మధుర, హరిద్వార్, రిషికేష్, కురుక్షేత్ర, వైష్ణోదేవి, అమృత్‌సర్, దిల్లీలను సందర్శించవచ్చునని, 13 రోజుల ఈ యాత్రకు స్లీపర్ తరగతిలో రూ.36,800, ఫస్ట్ ఏసీలో రూ.65,700, సెకండ్ ఏసీలో రూ.54,300, థర్డ్ ఏసీలో రూ.48,700 ఉంటుందని తెలిపారు.

ఘాట్ రోడ్డులో అప్రమత్తంగా ఉండాలి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: శ్రీశైలం ఘాట్ రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ నాగరాజు పోలీసు అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పెద్దదోర్నాల-శ్రీశైలం, పెద్దదోర్నాల-ఆత్మకూరు ఘాట్ రహదారుల్లో విధులు నిర్వహించనున్న పోలీసులకు శనివారం ఆయన పలు సూచనలిచ్చారు. బందోబస్తులో ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్.ఐ.లు, వంద మందికి పైగా పోలీసులు పాల్గొంటారన్నారు. మూడు మొబైల్ జీపులు, ఐదు మొబైల్ ద్విచక్ర వాహనాల్లో సిబ్బంది నిరంతరం రహదారుల్లో ట్రాఫిక్ నిలిచిపోకుండా పర్యవేక్షణ చేస్తారన్నారు. ఘాట్‌లో మొరాయించే వాహనాలను తక్షణమే పక్కకు పెట్టేందుకు అవసరమైన యంత్రాలను అందుబాటులో ఉంచామన్నారు.

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS
FREE COUNSELING
SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN
FINLAND HUNGARY IRELAND
ONGOLE
Contact Us
9666 27 8888
950 590 2476
GLOBAL DEGREES
EDUCATION & MORE

మెరవని శనగ

- ఎకరాకు 3 క్వింటాళ్లలోపే దిగుబడి
- ఆదుకోవాలని అన్నదాతల వేడుకోలు

ప్రస్తుతం ప్రతికూల పరిస్థితుల్లో దిగుబడులు రావడంలేదని శనగ రైతులు ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, ఒంగోలు, దర్శి, యర్రగొండపాలెం తదితర నియోజకవర్గాల్లో పంట సాగు చేశారు. ప్రస్తుతం కోతలు, నూర్పిళ్లు జరుగుతుండగా, రైతుల కష్టానికి తగ్గ ఫలితం వచ్చే పరిస్థితి కనిపించడంలేదు. ఒక పక్క ఎకరాకు మూడు క్వింటాళ్లకు మించి దిగుబడి రాకపోవడం, మరోపక్క ధర లేకపోవడంతో ఏం చేయాలో దిక్కుతోచడంలేదని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. –న్యూస్‌టుడే, కనిగిరి, పామూరు

మాచవరంలో కళ్లాల్లోనే నూర్పిళ్లు, కొనుగోళ్లు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 43,973 హెక్టార్లు సాగు చేయాల్సి ఉండగా, వాతావరణం అనుకూలించక 25,742 హెక్టార్లలో సాగైంది. ఎకరాకు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టారు. సాధారణంగా ఎకరాకు 6 క్వింటాళ్ల వరకు దిగుబడి రావాల్సి ఉండగా, ఈ ఏడాది కేవలం 2 నుంచి 3 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి రావడంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. గతేడాది నవంబరు, డిసెంబరులో భారీ వర్షాలు కురవడంతో దిగుబడి బాగా వస్తుందని భావించి రైతులు పెద్దఎత్తున శనగ సాగు చేశారు. మొదటి రెండు నెలల్లో భారీ వర్షాలతో నీటిలో ఉరకెత్తి పంట దెబ్బతింది. అనంతరం వర్షాలు ముఖం చాటేయడంతో పూత, పిందె దశకు వచ్చేసరికి నీటి జాడలేకపోవడంతో దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయి. ప్రభుత్వం క్వింటా మద్దతు ధర రూ.5,875 ప్రకటించిందని, ఇది గిట్టుబాటు కాదని, మరో రూ.వెయ్యి పెంచితేనే గిట్టుబాటవుతుందని రైతులు కోరుతున్నారు. మరోపక్క దళారులు క్వింటా రూ.4 వేలు నుంచి రూ.5 వేల వరకు కొనుగోలు చేస్తుండడంతో నష్టపోతున్నామన్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

కొనుగోలు చేస్తాం: వాతావరణ మార్పులతో శనగ పంట దిగుబడి తగ్గుముఖం పట్టింది. మార్క్‌ఫెడ్ ద్వారా పంట కొనుగోలుకు ప్రతిపాదనలు పంపించాం. త్వరలోనే రైతుల నుంచి శనగలు కొనుగోలు చేస్తాం. –శ్రీనివాసరావు, డీఏవో

సురక్షిత తాగునీటి సరఫరాకు కృషి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల ప్రజలకు సురక్షితమైన తాగునీరందించేందుకు రూ.14 వేల కోట్లతో టెండర్లు పిలిచినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. ఒంగోలు కలెక్టరేట్‌లో శనివారం ఆయన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రానున్న రెండేళ్లలో పనులు పూర్తిచేసి రక్షిత తాగునీరందిస్తామన్నారు. ఒడాలో శాశ్వత సిబ్బంది లేనందున నిధుల ఖర్చుకు కొంత ఇబ్బంది కలుగుతోందని ఎమ్మెల్యే దామచర్ల, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్ మంత్రికి వివరించగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. పట్టణాల వారీగా ఇప్పటి వరకు ఎంత పన్నులు వసూలు చేశారనేది అడిగి తెలుసుకున్నారు. ఒంగోలులో గుర్తించిన అనధికార కట్టడాలను పూర్తిస్థాయిలో క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. ఒంగోలు నగరంలో రహదారుల విస్తరణ చేపట్టినందున అదనపు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. దీనికి సమాధానమిస్తూ ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి నగరాల్లోని చిన్న రహదారులు, కాలువల నిర్మాణం చేపడుతుందన్నారు. ఒంగోలు నగరంలో కోర్టు వివాదాలతో నగరపాలక సంస్థ స్థలాల విక్రయానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రికి వివరించారు. పూర్తి వివరాలు ఇస్తే పరిశీలించి తగిన ఆదేశాలిస్తామన్నారు. ఒంగోలు నగరంలోని ఐడీఎస్‌ఎంటీ ప్లాట్లు వేలం వేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జేసీ కల్పనాకుమారి, మేయర్ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి నారాయణ, పక్కన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఒడా ఛైర్మన్ రియాజ్, జేసీ కల్పనాకుమారి

पीएम श्री केन्द्रीय विद्यालय ओंगोल
PM SHRI KENDRIYA VIDYALAYA ONGOLE
TEL. NO. 08592-221125
वॉक-इन-इंटरव्यू/WALK- IN -INTERVIEW

विद्यालय में शैक्षणिक सत्र 2026-27 हेतु पूर्णत: अंशकालिक/दैनिक/अवकाश-कालीन रिक्तियों हेतु अनुबंध के आधार पर कार्य करने हेतु नीचे दिए गए पदों के लिए शिक्षकों का पैनल तैयार करने के लिए विद्यालय परिसर में निम्नानुसार प्रात: 08:30 बजे से साक्षात्कार आयोजित किए जाएंगे-

For the Academic Session 2026-27, interviews will be conducted in the school premises from 08:30 AM onwards as per the schedule to prepare a panel of teachers for the given below posts to work on a purely part-time/daily/holiday basis on a contractual basis.

पद/Post	तिथि/Date
प्राथमिक शिक्षक, बालवाटिका शिक्षिका, नर्स, कोच (खेल एवं योगा), शैक्षणिक परामर्शदाता, विशेष शिक्षक, तथा व्यावसायिक शिक्षक/ Primary Teachers, Balvatika Teachers, Nurse, Coaches (Sports and Yoga), Educational Counsellor, Special Educator and Vocational Teacher	23.02.2026 (Monday)
पीजीटी (हिन्दी, अंग्रेजी, गणित, भौतिक विज्ञान, रसायन विज्ञान, जीव विज्ञान, कंप्यूटर विज्ञान, भूगोल, इतिहास, अर्थशास्त्र), टीजीटी (हिन्दी, अंग्रेजी, सामाजिक विज्ञान, गणित, संस्कृत, विज्ञान) तथा कंप्यूटर अनुदेशक / PGTs (Hindi, English, Mathematics, Physics, Chemistry, Biology, Computer Science, Geography, History, Economics), TGTs (Hindi, English, Social Science, Mathematics, Sanskrit, Science), Computer Instructor.	24.02.2026 (Tuesday)

पंजीकरण समय/Registration Time : 08:30 am to 10:00 am

सभी पात्र उम्मीदवार अपने मूल प्रमाणपत्रों और स्वत: सत्यापित फोटो प्रतियों के एक सेट के साथ साक्षात्कार के लिए दिए गए समयानुसार उपस्थित हो सकते हैं।/All eligible candidates may attend the interview as per the time schedule along with their original certificates and one set of self-attested photo copies of relevant documents.

शैक्षणिक योग्यता तथा अन्य जानकारी हेतु विद्यालय की वेबसाइट देखें-
For qualifications and all other details, visit our website – https://ongole.kvs.ac.in
प्राचार्य/Principal

(c) eenadu

కమనీయం... రంగనాయకుడి కల్యాణం

మంగళసూత్రాలు చూపుతున్న వేదపండితులు

రాచర్ల, న్యూస్‌టుడే: జేపీ చెరువు గ్రామం నల్లమల అటవీ ప్రాంతంలో కొలువైన నెమలిగుండ్ల రంగనాయకస్వామి కల్యాణోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు జరిపారు. వేదపండితులు వెంకటరంగాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కల్యాణక్రతువు చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో కిక్కిరిశాయి. లక్ష్మమ్మవనం సమీపంలో అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. ఆలయ సామాజికవర్గాల సత్రాల్లో అన్న ప్రసాదం అందజేశారు. ఆలయ ఛైర్మన్ సిద్ధం నరసింహులు, ఈవో నారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

స్వామివారి పూజల్లో పాల్గొన్న భక్తులు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి నిర్మల మహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి స్వామివారి కల్యాణం వైభవంగా జరిగింది. శ్రీపద్మలాపురి బ్రాహ్మణ అన్నదాన సమాజం ఆధ్వర్యంలో కల్యాణం జరిపించారు. పార్వతీ పరమేశ్వరులను పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. గజోత్సవంలో స్వామివారి పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. వేదపండితులు దరిశి వెంకట రామశర్మ, సుధాకర్, సుబ్బయ్య కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ ఒగ్గు వెంకటరమణయ్య, ఈవో ఎస్.నారాయణరెడ్డి, ధర్మకర్తలు నెర్సిపూడి చంద్రశేఖర్ హైమావతి భక్తులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు సిద్ధమైన మిట్టపాలెం

విద్యుద్దీపాల వెలుగులో నారాయణస్వామి ఆలయం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో మహా శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా చలువ పందిళ్లు, క్యూలైన్లు ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం 6.30 గంటలకు వేదపారాయణం, 8 గంటలకు అభిషేక హృదయ సహిత రుద్రహోమాలు, రాత్రి ఏడు గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తి కల్యాణోత్సవం, రాత్రి 12 గంటలకు గండదీపోత్సవం, హంసవాహనసేవ ఉంటాయి. ఏర్పాట్లను సీఎఫ్ బి.రమేష్, ఈవో ఎస్.నరసింహబాబు పర్యవేక్షించారు.

తిరుమలనాథుడికి ప్రత్యేక పూజలు

పెద్దారవీడు, న్యూస్‌టుడే: రాజంపల్లి సమీపంలోని గొట్లకొండ తిరుమలనాథ స్వామి ఆలయంలో తిరుమలనాథునికి, రాజ్యలక్ష్మి అమ్మవారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని అర్చకులు భవాని ప్రసాద్ సుందరంగా అలంకరించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

షార్ట్‌సర్క్యూట్‌తో పూరిగుడిసె దగ్ధం

న్యాయం చేయాలని కోరుతున్న బాధితులు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి పిచ్చిరెడ్డి కాలనీలో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో పూరిగుడిసె పూర్తిగా దగ్ధమైంది. బాధితుల సమాచారం మేరకు.. గురిజాల వెన్నయ్య, అంకమ్మ దంపతులు శనివారం ఉదయం కూలీ పనులకు బయటకు వెళ్లారు. ఆ సమయంలో ఇంట్లో కరెంటు పోయింది. స్విచ్‌లు అన్నీ వేసి ఉన్నాయి. మధ్యాహ్నం కరెంటు రావడంతో ఇంట్లో షార్ట్‌ సర్క్యూట్ ఏర్పడి వైర్లు కాలిపోయాయి. దీంతో అగ్నిప్రమాదం సంభవించింది. పక్కన ఉన్న వారు గమనించి బకెట్లతో నీళ్లు చల్లి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ మంటలు అదుపులోకి రాలేదు. ఇంట్లో ఉన్న ద్విచక్ర వాహనం, రూ.20 వేలు నగదు, మంచం సామగ్రి అన్నీ బూడిదపాలయ్యాయి. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. సుమారు రూ.60 వేలు వరకు నష్టం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME బ్రాంచ్ - 04246, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523001

చర / స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన

ఇఎమ్‌డి (ధరావత్తు) ఆన్‌లైన్ దస్తావేజుల సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం: 16-03-2026, మ.12.00 వరకు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002లోని చట్టం 54) క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారు దిగువ షెడ్యూల్‌లో తెలిపిన చర/స్థిర ఆస్తులు, "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అనే ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించినారు. ఆసక్తి గల కొనుగోలు దారులు వెబ్ పోర్టల్ https://baanknet.com/eauction-psb లో తెలిపిన సదరు ఆస్తులు ఇ-వేలం నియమ, నిబంధనలను అనుసరించవలెను. ఆసక్తి గల కొనుగోలుదారులు సంబంధిత అధీకృత అధికారి గారి ముందస్తు అనుమతితో ఆస్తిని బ్యాంకు పని దినములలో పరీక్షించుకోవచ్చు.

ఋణగ్రహీత యూనిట్ చిరునామా: 1. మెస్సర్స్ బి.టి. గ్రానైట్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి బత్తుల శాంతి కుమారి, సర్వే నెం. 252/1H & 252/2B, ఉప్పలపాడు గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523253. **2. శ్రీమతి బత్తుల శాంతి కుమారి,** భర్త : బత్తుల సురేష్, ఇ.నెం. 4-128, మెయిన్ రోడ్డు, చర్చ్ దగ్గర, మర్రిచెట్లపాలెం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా - 523253.

బకాయి మొత్తం: తేది. 13-06-2024 నాటికి రూ.51,42,892.56/- (అక్షరాల యాభై ఒక్క లక్షల నలభై రెండు వేల ఎనిమిది వందల తొంభై రెండు రూపాయల యాభై ఆరు పైసలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు వ్యయాలు, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, పొదిలి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, పొదిలి మండలం, ఉప్పలపాడు గ్రామ పంచాయితీ, పట్టా నెం.677, సర్వే నెం.252/1H లోని ఎ.0.35 సెంట్లు మరియు సర్వే నెం.252/2B లోని ఎ.0.55 సెంట్లు, రెండింటినీ కలిపి ఎ.0.90 సెంట్లు (35+55 = 90 సెంట్లు) విస్తీర్ణం అందు నిర్మించబడిన ఎసిసి రూఫ్ షెడ్ యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** నడక మార్గం, **దక్షిణం :** పెండెల యర్రా వెంకయ్య గారికి చెందిన భూమి, **పడమర:** పెండెల యర్రా లక్ష్మమ్మ గారికి చెందిన భూమి, **ఉత్తరం :** బురక గురవయ్య గారికి చెందిన భూమి.

ఆస్తి యజమాని పేరు: పైన పేర్కొన్న గ్రానైట్ ఫ్యాక్టరీ స్థలం మరియు ప్లాంట్ & మెషినరీ శ్రీమతి బత్తుల శాంతి కుమారి, భర్త : బత్తుల సురేష్ గారి పేరున కలదు.

రిజర్వ్ ధర: రూ.1,03,20,700/-   ధరావత్తు: రూ.10,32,070/-

బిడ్డు పెంపుదల మొత్తం రూ: 20,000/-

ఇ-వేలం తేదీ & సమయం: 16-03-2026 మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

అత్యధిక బిడ్డరునకు ఆస్తి అమ్మకం గురించి అధీకృత అధికారి వారు నిర్ధారణచేయుదురు. విజేత అయిన బిడ్డరు యొక్క ధరావత్తు (ఇఎమ్‌డి) సొమ్మును అమ్మకం విలువలో భాగంగా ఉంచెదరు. విజేత కాని బిడ్డరు ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించెదరు. సదరు ధరావత్తు పై ఏ విధమైన వడ్డీ చెల్లించబడదు. అధీకృత అధికారిచే బిడ్డుధర అంగీకరించబడిన 24 గంటల లోపుగా ముందుగా చెల్లించిన బయానా సర్దుబాటుతో విజయము పొందిన బిడ్డరు అమ్మకపు ధరలో 25% ను వెంటనే జమ చేయవలెను. మరియు మిగిలిన 75% అమ్మకము ధరను అమ్మకపు తేదీ నుండి 15వ దినమున లేక ముందుగా లేదా అధీకృత అధికారి నిర్ణయం మేరకు వ్రాతపూర్వకముగా విస్తరించబడిన అట్టి కాలములోపుగా చెల్లించవలెను. విజయము పొందిన బిడ్డరు చెల్లింపులో విఫలమైనచో ఆఖరుద్వారా ఇంతకు ముందుగా ధరావత్తు చేసిన మొత్తము స్వాధీనము చేసుకొనబడును మరియు ఆస్తి తిరిగి వేలము వేయబడును ఆస్తి/మొత్తమునకు సంబంధించి విఫలుడైన ఋణగ్రహీతకు ఎట్టి క్లెయిము/హక్కు ఉండబోదు.

హెచ్చు ఆఫర్‌ను అంగీకరించుటకు బ్యాంక్ వారు కట్టుబడి ఉండరు మరియు ఎలాంటి కారణములు చూపకుండా ఏ ఒక్క లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా రద్దుచేయుటకు బ్యాంక్ వారికి హక్కు కలిగి ఉన్నది.

బిడ్డర్లు అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు ఇ-వేలం పోర్టల్ https://baanknet.com/eauction-psb మరియు రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి https://baanknet.com/eauction-psb/bidder-registration మరియు టోల్ ఫ్రీ ఫోన్ నెం.: + 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి మరియు ఈ ఆస్తికి చెందిన విచారణకు చీఫ్ మేనేజర్: శ్రీ సి. సాయి ప్రభాకర్, ఫోన్ నెం.9884616656, ఇ-మెయిల్ ఐడి : sbi.04246@sbi.co.in (లేదా) మా యొక్క రికవరీ ఏజెంట్, మొబైల్ నెం : 9160551595 వారిని సోమవారం నుండి శనివారం వరకు పనిదినములలో సంప్రదించవచ్చును.

గమనిక : ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది : 10-02-2026   సం/-అధీకృత అధికారి

ప్రదేశం : ఒంగోలు   స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బోటు షికారు చేస్తున్న ఎంపీ మాగుంట

గుర్రపు స్వారీ చేస్తున్న దాముచర్ల సత్య

సముద్ర తీరంలో పర్యాటకుల సందడి

పరవశించిన పాకల తీరం!

ఒంటెపై చిన్నారులు..

బోట్ రైడింగ్

సింగరాయకొండ గ్రామీణం, టంగుటూరు, కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని పాకల తీరం పరవశించిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక శాఖ, మారిటైం బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీచ్ ఫెస్టివల్‌కు శనివారం ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా సందర్శకులు పిల్లాపాపలతో భారీగా తరలివచ్చారు. తీరంలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలను వీక్షించి ఆనంద పరవశులయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో ఉల్లాసంగా... ఉత్సాహంగా గడిపారు. దీంతో పండగ వాతావరణం నెలకొంది. వేడుకలు జరిగే ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పోలీసులు, అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు.

పారాచూట్‌పై విన్యాసాలు

నేడు తిప్పాయపాలెంలో రాష్ట్రస్థాయి ఎడ్లపందేలు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నేడు(ఆదివారం) మార్కాపురం మండలం తిప్పాయపాలెం గ్రామంలోని మునీశ్వర స్వామి దేవస్థానంలో రాష్ట్రస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యుడు కటకం పోలిరెడ్డి తెలిపారు. పోటీల్లో 14 క్వింటాలు కేటగిరీలో మొదటిస్థానం సాధించిన ఎడ్లకు రూ.60వేలు, రెండో స్థానం రూ.50వేలు, మూడో స్థానం రూ.40 వేలు, రెండు పళ్ల కేటగిరీలో మొదటి స్థానంలో నిలిచిన ఎడ్లజతకు రూ.20 వేలు సహా మొత్తం 7 స్థానాల వరకు బహుమతులుగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అలాగే ఉత్సవాల్లో ఉమ్మడి అభిషేకం, పూజా కార్యక్రమాలతో పాటు రాత్రి 9 గంటలకు శివపార్వతుల కల్యాణం అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ తెలిపారు.

అవగాహనతో చదివి మంచి ఫలితాలు సాధించండి

మాట్లాడుతున్న జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఏనుగుల రవికుమార్

మార్కాపురం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు తమ పాఠ్యాంశాలను అవగాహనతో చదివి మంచి ఫలితాలు సాధించాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఏనుగుల రవికుమార్ అన్నారు. శనివారం స్థానిక శ్రీ విద్య కోచింగ్ సెంటర్‌లో అవగాహనతో చదవండి- మంచి ఫలితాలు సాధించండి అనే అంశంపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు యు.వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ పాఠ్యాంశాలలోని సందేహాలను ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకుంటూ తమ అభ్యసనలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్. శ్రీధర్, ముక్తేశ్వరరావు, డి.హాసన్, వెంకట సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో వెలిగొండకు మొండి చేయి: సీపీఎం

మార్కాపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు కేటాయించిన నిధులను పరిశీలన చేస్తే మొండి చేయి చూపించినట్లు స్పష్టం అవుతోందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దగ్గుపాటి సోమయ్య శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. జూన్ నాటికి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం రూ.410 కోట్లతో ఏవిధంగా పూర్తి చేస్తారన్నారు. 2019 సంవత్సరానికి ముందు సంక్రాంతి పండగల పేరుతో వాయిదాలు వేసిన ప్రభుత్వం, మళ్లీ అదే బాట పట్టిందన్నారు. వెలిగొండకు రూ.2 వేల కోట్లు కేటాయించాలని మార్కాపురం జిల్లా ప్రజలు, నిర్వాసితులు కోరినా దానిని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకపోవడం బాధాకరమన్నారు.

బాలుడి అనుమానాస్పద మృతి

సింగరాయకొండ గ్రామీణం: సింగరాయకొండ మండలం మూలగుంటపాడు పంచాయతీలోని ఓ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థి అనుమానాస్పదంగా మృతిచెందిన సంఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కనిగిరికి చెందిన విద్యార్థి (11) ఏడాదిగా నవోదయ శిక్షణ తీసుకుంటున్నాడు. నాలుగు రోజుల కిందట జరిగిన పరీక్షల్లో తక్కువ మార్కులు రావడంతో ఆందోళన చెందాడు. విషయాన్ని తల్లిదండ్రులకు చరవాణి ద్వారా తెలియజేశాడు. ఈ నేపథ్యంలో బాలుడు శనివారం సాయంత్రం స్నానానికి వెళ్లి ఎంత సేపటికీ తిరిగి రాకపోవడంతో తోటి విద్యార్థులు పరిశీలించారు. మరుగుదొడ్డిలో పడిపోయి ఉండటంతో పాఠశాల వార్డెన్, యాజమాన్యానికి సమాచారమిచ్చారు. వారు వచ్చి బాలుడిని స్థానిక ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా..అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేయగా వారు, కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున పాఠశాలకు చేరుకుని ఫర్నీచర్ ధ్వంసం చేశారు. తమకు న్యాయం చేయాలంటూ రాత్రి 12 గంటల వరకు పాఠశాల వద్ద బాలుడి మృతదేహంతో ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడి సర్దిచెప్పారు.

ఇంటర్ విద్యార్థి బలవన్మరణం

కొమరోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కొమరోలు మండలం యర్రపల్లె బీసీ కాలనీకి చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి **మల్లెబోయిన వెంకటసాయి** (18) బలవన్మరణానికి పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ చదువుతున్న వెంకటసాయి... తరగతులకు వెళ్లకుండా తిరుగుండడంతో తల్లిదండ్రులు మందలించారు. పరీక్షలు దగ్గర పడుతున్నందున బాగా చదువుకోవాలని హితవు పలికారు. ఈ నేపథ్యంలో మనస్తాపానికి గురై శనివారం... ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లితండ్రుల ఫిర్యాదు మేరకు ఏఎస్సై నారాయణ కేసు నమోదు చేశారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి...

కనిగిరి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ విద్యార్థి మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. కనిగిరి రైల్వేస్టేషన్ సమీప రహదారిలో శనివారం సాయంత్రం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కనిగిరి పట్టణం నక్కలతిప్పకు చెందిన కుడుమల ప్రతీక్ (16) స్థానిక ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. బడి విడిచి పెట్టాక మిత్రుడితో కలిసి నూతనంగా నిర్మించిన రైల్వే స్టేషన్ చూసేందుకు... ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. మార్గం మధ్యలో వాహనం అదుపు తప్పి పడిపోయారు. తలకు తీవ్ర గాయం కావడంతో ఘటనా స్థలంలోనే ప్రతీక్ మృతి చెందాడు. వెనుక కూర్చున్న మరో విద్యార్థికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో శ్రీనివాసరెడ్డి తెలిపారు.

మద్యానికి బానిసై వృద్ధుడి ఆత్మహత్య

కంభం, న్యూస్‌టుడే: మద్యానికి బానిసై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్.కోటకు చెందిన మెట్టెల పోలురాజు (63) ట్రాక్టర్ డ్రైవర్. మద్యానికి బానిసై తరచూ భార్యతో గొడవపడుతుండేవాడు. ఈ వివాదాలు రోజురోజుకూ పెరగడంతో జీవితంపై విరక్తి చెంది శుక్రవారం రాత్రి... ఇంట్లోని పంకాకు ఉరి వేసుకుని మృతి చెందారు. స్వస్థలం బేస్తవారపేట మండలం జేసీ అగ్రహారం. గతంలో జంగంగుంట్లలో ఉంటూ... ఏడాది క్రితం అత్తగారి ఊరైన ఎల్.కోట వచ్చారు. శనివారం.. పోలీసులు కేసు నమోదు చేశారు.

భక్తులకు మందులు పంపిణీ చేస్తున్న జేసీ శ్రీనివాసులు

ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

పెద్దదోర్నాల: శ్రీశైల బ్రహ్మోత్సవాలు వీక్షించేందుకు వెళ్లే భక్తుల కోసం ఏలూరి లక్ష్మీదేవి ఛారిటబుల్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు అన్నారు. పెద్దదోర్నాలలోని శ్రీశైలం రహదారిలో శనివారం ఆయన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య పరీక్షలు నిర్వహించిన భక్తులకు మందులు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో డీఎస్పీ నాగరాజు, భాజపా రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి ఏలూరి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంజీవయ్య స్ఫూర్తితో ఉన్నత స్థాయిలో రాణించాలి

మార్కాపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్నతనం నుంచే కష్టపడే తత్త్వం అలవాటు చేసుకుని దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య స్ఫూర్తితో ఉన్నత స్థాయిలో రాణించాలని జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సంజీవయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో జేసీ మాట్లాడుతూ చిన్నప్పుడే తండ్రిని కోల్పోయినప్పటికీ పట్టుదలతో చదివి దేశంలోనే మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి అయ్యారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల కోసం, ప్రత్యేక రిజర్వేషన్ కోసం కృషి చేసిన ఘనత ఆయనదేనని కొనియాడారు. దళితులు అంటే కొన్ని చోట్ల ఇప్పటికీ చిన్నచూపు ఉందన్నారు. జిల్లా మలేరియా అధికారి కె.రాహుల్, తహసీల్దారు చిరంజీవి, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

16న కోడెల బల ప్రదర్శన పోటీలు

సి.ఎస్.పురం: శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మిట్టపాలెం క్షేత్రంలో ఈ నెల 16న రాష్ట్రస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన ఎడ్ల జతల యజమానులకు వరుసగా రూ.1,00,116, రూ.75 వేలు, రూ.50 వేలు, 30 వేలు నగదు బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. ఎడ్ల యజమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 115, రిటైల్ లైవ్ - 142, చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్- 234

EENADU Classifieds

AGRI BUSINESS

ఒంగోలు సమీపంలో పడమట తక్కెళ్ళపాడు గ్రామం నందు 6 ఎకరాల పొలం చుట్టూ లింక్ ఫెన్సింగ్ గేటు షెడ్ 3బోర్లు సోలార్, డ్రిప్ వసతులతో లీజుకు కలదు. 99854 98994.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors in ongole for India's fastest Growing Education Institutions Contact: 9542513426.

BUILDING CONSTRUCTION

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ,శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఏలీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

EDUCATION

DISTANCE EDUCATION

ఆచార్యనాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్న M.Sc (అన్నికోర్సులు), M.A (అన్నికోర్సులు) MBA, MCA, M.Com, MLiSc కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. గీతం డిగ్రీకాలేజి, ఒంగోలు. సెల్: 9849124970, 9030568558.

REAL ESTATE

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, పెదకాకాని, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అమ్మాలన్నా/కొనాలన్నా సంప్ర. 73823 96677.

శ్రీ సాయి రియల్‌ఎస్టేట్&కన్సల్టెన్సీ. గుంటూరు రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్టుమెంట్స్, కమర్షియల్‌స్థలాలు, బిల్డింగ్స్ కొన॥ అమ్మ॥&లోన్స్‌కు సంప్ర॥ చంద్రమౌళినగర్, 7/2 ఎన్టీఆర్‌స్టేడియం, మెయిన్‌గేటు ఎదురురోడ్డు. 9849038672, 8186946260.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం. ఉద్యోగాల భర్తీ. ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే. వివరాలకు.. 97011 12824 ఒంగోలు 80087 09902 మార్కాపురం 80081 11050. మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 500 Colour : రూ. 700. ప్రకటనలపై 5% GST వర్తించును

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర:93999 55545.

FLAT FOR SALE

ఒంగోలు శ్రీరామచంద్రమిషన్ ఆశ్రమములవద్ద ఒక్కొక్క ఫ్లోర్ 2400SFT 3BHK ఇండిపెండెంట్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రెడీటుఆక్యుపై ✆ 91827 83079.

ఒంగోలు భాగ్యనగర్ 2వ వీధిలో అపార్ట్‌మెంట్ నందు 1260 Sft గల 2BHK ఫ్లాట్ (Flat No: 302) అమ్మబడును. ✆ 99088 79397

FLAT FOR SALE 2 BHK, East Facing 4th Floor, Car Parking, SANTHAPET, ONGOLE beside Veterinary Hospital, (Agrigold Fortune Sivani Apartment) Price:36 lakhs Ph:789 3339 129

HOUSE FOR SALE

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్థుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. ✆ 9177644898, 7093321399.

LAND FOR SALE

కంకటపాలెం మెయిన్ రోడ్ సైడ్ బాపట్ల, బీపీసీఎల్ పెట్రోల్ పంప్ దగ్గర 55 సెంట్లు, 35 సెంట్లు, భూమి అమ్మకానికి ఫోన్ నంబర్: 9553322091, 9553322081

ఇందుకూరుపేట (M), రాముడు పాలెం (V), బకింగ్‌హామ్ కెనాల్ ఆనుకొని 32 ఎకరములు మత్స్యశాఖ అనుమతి ఉన్న ఆక్వాకల్చర్ పొలము అమ్మబడును. (1 ఎకరా 15 లక్షలు) Cont:7989916006

PLOT FOR SALE

500/800 sq.yds, main road/NH facing, four side road, CRDA approved, near to Westbypass, Mayuri techpark, Chinakakani. Contact: 9014458976.

CRDA approved East gated plot sale Vertex Capital namburu, Amaravati 28000/-yard 89782 82072 Watsup owner.

తెనాలి, బుర్రిపాలెం రోడ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా, చ.గ 180, రూ. 17000, 9491626027 సంప్రదించండి.

కర్నూల్‌రోడ్ SSN కాలేజీ ఎదురు కర్నూల్‌రోడ్ ఫేస్ వె॥100x పొ॥240, 334 గదుల స్థలం అమ్మబడును. 1గది 95,000/- సంప్ర: 88979 87799.

కర్నూల్‌రోడ్ SSNకాలేజీ ఎదురు కర్నూల్‌రోడ్‌ఫేస్ వె॥104xపొ॥215 కొలతలుగల తూర్పు మరియు, దక్షిణంరోడ్‌గల 311గదుల స్థలం అమ్మబడును. 1గది 1,25,000/- ✆ 88979 87799.

స్పెషల్ ఆఫర్ GNT- VJA రోడ్డు Nh-16 కి దగ్గరగా నంబూరులో CRDA LP No. 129/25 ప్లాట్స్‌కలవు. బ్యాంక్ లోన్& స్పాట్ రిజిస్ట్రేషన్. 8686562888.

ఒంగోలు సౌత్‌బైపాస్ పేస్ ఇంజనీరింగ్ కాలేజ ప్రక్కన NH ఫేసింగ్ ఓపెన్ ప్లాట్ పడమర ఫేసింగ్ 70 గదులు (587చ॥గ॥) అమ్మబడును. ✆ 9030613516

ఒంగోలులో ఆశ్రమం దగ్గరలో D.T.C.P Plots మరియు పేర్నమిట్ట, ఏడుగుండ్లపాడు Hiway Fasing Plots. Contact: 7386498389.

సింగరాయకొండ గంజివారి కళ్యాణ మండపం దగ్గర మెయిన్ రోడ్ ఫేసింగ్ కమర్షియల్ 3.3 సెంట్లు అమ్మకానికి కలదు. ✆ 99624 12363.

ఒంగోలు టౌన్‌లో మంగమూరు రోడ్ నుండి సమతానగర్ రోడ్‌లో గల 33 గదుల ఇంటి ప్లాటు అమ్మబడును. ✆ 94943 20480, 8639015861.

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 98485 31544. bit.ly/4rMldEv

WANTED

ప్రకాశం జిల్లాలో బీడు లేదా వ్యవసాయ భూమి, క్లియర్ టైటిల్ మరియు రోడ్డు సౌకర్యం కలిగినటువంటి 100ఎకరాలు కావలెను. ✆ 93922 16369.

AGRICULTURE LANDS

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ఫ్లాట్స్ / రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్నగారు- 97043 22999, 7337228262.

TO LET

ఒంగోలు సంతపేట నాటుబాబు రావు పార్కు ఎదురు శ్రీదేవి అపార్ట్‌మెంటులో ఫ్లాట్‌నెం: G-3(3BHK) అద్దెకు బ్రాహ్మణులు, వైశ్యాస్‌కు ఇవ్వబడును. ✆91823 47505.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఒంగోలు కొండయ్యబంకులైను యూనివర్శల్‌బ్యాగ్ షాపుఎదురు గ్రౌండ్‌ఫ్లోరు-1BHK, 2ndఫ్లోర్-2BHK, ఇల్లులు అద్దెకు ఇవ్వబడును. (బ్రాహ్మణులు, వైశ్యులకు) లిఫ్ట్ సౌకర్యం కలదు. Cell: 91823 47505

COMMERCIAL

ఒంగోలు EKB ప్రక్కన ZUDIO షోరూమ్‌ఎదురు 2000SFT బిల్డింగులో 2nd ఫ్లోర్ కమర్షియల్స్ అద్దెకు ఇవ్వబడును. ✆ 97409 03676

JOBS

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

Reputed Putty Manufacturing Industry, Near Naidupet, Tirupati Dt. Requires 1.Chemist 3Numbers (B.Sc. or M.Sc.) 2.Mechanical Fitters 2Members, 3.Supervisor 8Members, Any Degree, Min. Computer Knowledge and Comm. Skills, 4.Plant Head 10-15 Yrs. Experience in Cement&Grinding Putty, 5.Forklift Driver -1 Number, 6. Mechanical Stores Incharge 1Number. Exp.3 to 5Years, 7.Mechanical Engineer 1Number. Exp- 3 to 5Years ✆ 91107 86113, 98660 13723. Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

Universal Bags, Ongole Looking for candidates with experience in Excel, Tally, Software Ledger Reports & Sales. Please Cont: ✆ 96762 11011

Lakshmi Spares Corporation Vijayawada. Authorised Dealer for Atlas Copco Air Compressors. Wanted: Service Engineers, Qul: B.Tech/Diploma, Location: Krishna,Guntur&Prakasam Districts. Note:Complete Field Work. Please send your Resumes to Mail Id: hr.lakshmispares@gmail.com ✆ 9032574443

Wanted Hostel Wardens (Male/ Female) & Floor Incharge in SIMS Group of Institutions Hostels, Qualification - Degree. Contact No. 9701666645 & 6304777593.

MSK సెక్యూరిటీలో పని చేయుటకు సెక్యూరిటీగార్డ్స్, హౌస్‌కీపింగ్, ఫీల్డ్ ఆఫీసర్స్, కెప్టెన్స్, స్టీవర్డ్స్, రిసెప్షనిస్ట్ కావలెను. రూం+భోజనం ఫ్రీ ✆ 83283 64242.

ప్రముఖ అడ్వకేట్ లా ఫర్మ్ ఆఫీసు నందు ఒంగోలు, నెల్లూరు, తిరుపతి ఏరియాల్లో డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. కంప్యూటర్ అనుభవం తప్పనిసరి. జీతం 10,000/- to 12,000/-. సంప్ర: 94412 49798.

NATIONAL BANKSనందు, ఒంగోలు, అద్దంకి, దర్శి, మార్కాపురం, గిద్దలూరు, కందుకూరులో పనిచేయుటకు మేల్ ఫీల్డ్‌స్టాఫ్ & ఒంగోలునందు ఫీమేల్ ఆఫీస్‌స్టాఫ్ కావలెను. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ. సం॥ 99122 66449, 94922 66449

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50), టెలీకాలర్స్(10), DDOలు (10) కావలెను. ✆ 78010 32689.

అర్హులైన అకౌంటెంట్ కావలెను. ఒంగోలులోని శ్రీమంజునాథ హేచరీ(ALAS GROUP) ఆఫీసులో పనిచేయుటకు TALLY & GST తెలిసిన అకౌంటెంట్ (స్త్రీ/పు) కావలెను. అనుభవంలేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. సం/-సెల్: 79979 97826

ఒంగోలులోని ప్రముఖ విద్యాసంస్థనందు పనిచేయుటకు PROలు కావలెను. Q:డిగ్రీ/పీజీ. జీతం: 20నుండి 25వేలు వరకు. సంప్ర ✆ 63995 52222.

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/పేషెంట్స్ చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ:18K to 20K. ✆96404 00073, 98485 71888.

ఒంగోలు LUCKY షాపింగ్ మాల్ ఎదురు గల JOCKEY షోరూమ్ నందు పనిచేయుటకు అనుభవంగల సేల్స్ బాయ్స్ కావలెను. సంప్ర: 99898 48485.

సీసీటీవీ కెమెరా ఫిట్టింగ్‌కి ఫ్రెషర్స్ కావలెను (ఫీల్డ్ వర్క్) శాలరీ 15000/ & etc- ఆఫీస్ (గుంటూరు & హైదరాబాద్). ✆ 9731722666, 9731567105

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/ నర్సులు/పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/పేషెంట్స్‌ను/పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

ఒంగోలు పరిసరప్రాంతాలలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 25000+(పెట్రోలు అలెవెన్స్ +ఇన్సెంటివ్స్) కలదు. 99662 71155, 92467 88755.

రాఘవ ఆటోఫైనాన్స్, చీరాల, మార్కాపురం, కంభం, నందు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ఇన్సెంటివ్స్+TA. సంప్ర: గుంటూరు రోడ్డు, PAG కన్వెన్షన్‌హాలు ప్రక్కన ఒంగోలు. ✆ 91009 04979.

(1) సీనియర్ సేల్స్ ఇంజనీర్స్ / సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ డిగ్రీ/డిప్లొమా/ITI (2) సీనియర్ సర్వీస్ ఇంజనీర్స్& సర్వీస్ టెక్నీషియన్స్ ఎలక్ట్రికల్/మెకానికల్ నందు డిగ్రీ/డిప్లొమా/ ITI కనీస అనుభవంగల వారు/ ఫ్రెషర్స్ ప్రముఖ ఎయిర్ కంప్రెషర్స్ కంపెనీ వారికి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాలలో పనిచేయుటకు కావలెను. 9848113083, మెయిల్: coastguru@gmail.com

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 9292959527, 9640054074

SECURITY GUARDS

గుంటూరులోని ఆనంద నిలయం అపార్ట్‌మెంట్‌లో పనిచేయుటకు నైట్ వాచ్‌మెన్ కావలెను. ✆ 6302398091, 9959226953

షాద్‌నగర్‌లో పనిచేయుటకు Ex-సర్వీస్ మెన్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. 8గం" డ్యూటీ. జీతం: 24,000/-. ఉచిత వసతి. ✆ 9390953943, 6303887220

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

కనిగిరి

• కనిగిరి • గిద్దలూరు

ప్రత్యేక నిధులతోనే జిల్లా సమగ్రాభివృద్ధి

బేస్తవారపేట, న్యూస్‌టుడే: కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని వెలిగొండ జలాల సాధన సమితి సభ్యుడు, న్యాయవాది శివప్రసాద్ కోరారు. బేస్తవారపేట ఆర్యేనగర్ కూడలిలో శనివారం నిర్వహించిన సమావేశంలో డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను ఆవిష్కరించారు. వీటిని సీఎం, డిప్యూటీ సీఎం, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. సమితి ప్రతినిధులు మాట్లాడుతూ దొనకొండ, కురిచేడు మండలాలను జిల్లాలో కలపాలని, వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభ ప్రాంతాన్ని దోర్నాల మండల పరిధిలోకి తీసుకురావాలని కోరారు. కంభం, రాచర్ల మండలాల మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్, అంకాన్న, సమరసత సేవా ఫౌండేషన్ కంభం ఖండ కన్వీనర్ గురువారెడ్డి, వేశపోగు బాలు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎంఈవో నాగలక్ష్మి

పూర్వ విద్యార్థుల తోడ్పాటు అభినందనీయం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని పోలీస్ ఎంఈవో పి.నాగలక్ష్మి, నెల్లూరులోని నేతాజీ విద్యా సంస్థల అధినేత, అంబవరం జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి అన్నారు. పాఠశాలలో శనివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో విశ్రాంత లైన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌రెడ్డి... సీటీ ఉద్యోగి ఆర్వోప్లాంట్ వాటర్ కంట్రోల్ సిస్టం, బి.హనుమంతరావు స్పోర్ట్స్ కిట్ అందజేశారు. గత రెండు దశాబ్దాలుగా పాఠశాల ప్రగతికి పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారం మరువలేనిదని ఎంఈవో నాగలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు ఎస్‌ఎం.షరీఫ్ పేర్కొన్నారు. ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంబవరం, ఎ.కొత్తపల్లి సర్పంచులు కె.కొండయ్య, ఎం.శ్యామలమ్మ, భైరవకోన ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ ఎం.కృష్ణారావు, పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి జి.జి.కృష్ణంరాజు పాల్గొన్నారు.

అమర జవాన్ల త్యాగాలు శ్లాఘనీయం

మార్కాపురం: పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన జవానుల త్యాగాలు మరువలేనివని మార్కాపురం మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు హరినారాయణరెడ్డి అన్నారు. తర్లుపాడు రోడ్డులోని అమర జవాన్ల స్తూపం వద్ద శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా సైనికుల సేవలను కొనియాడారు.

అసెంబ్లీకి వెళ్లాం... బడ్జెట్ ప్రసంగం విన్నాం

• కంచర్లవారిపల్లి విద్యార్థుల ఆనందం

శాసనసభ భవనం ఎదుట పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

కనిగిరి మండలం కంచర్లవారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల 8, 9 తరగతి బాలికలు అమరావతిలోని శాసనసభను శనివారం సందర్శించారు. బడ్జెట్ సమావేశాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. ప్రభుత్వ బడుల విద్యార్థులకు అసెంబ్లీ సమావేశాలను వీక్షించే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పించింది. అందులో భాగంగా వీరు అక్కడకు వెళ్లారు. సభలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి... బయటకు వచ్చి బాలికలతో ముచ్చటించారు. ఇది శుభ పరిణామమని, మరింత మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు టి. గురవయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు బసవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు 'న్యూస్‌టుడే'తో పంచుకున్న తమ అభిప్రాయాలను ఇలా పంచుకున్నారు. - న్యూస్‌టుడే, కనిగిరి

జీవితంలో చూస్తామనుకోలేదు...

పాఠశాలలో మా ఉపాధ్యాయులు అప్పుడప్పుడు మాక్ అసెంబ్లీ నిర్వహించి విధివిధానాలు తెలిపేవారు. జీవితంలో ఇలా శాసనసభకు వచ్చి కార్యకలాపాలు చూస్తామనుకోలేదు. బడ్జెట్ సమావేశం కావడంతో ఆర్థిక శాఖమంత్రి ఏ రంగానికి ఎంతెంత కేటాయించారో చెబుతుంటే విన్నాం. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ అభిప్రాయాలు చెప్పారు. ఎవరు ఎక్కడ కూర్చుంటారో చూశాం. చాలా కొత్త విషయాలు తెలుసుకున్నాం. - లావణ్య, పల్లవి, నాగమల్లేశ్వరి

మాటల్లో చెప్పలేని సంతోషం

పత్రికలు, టీవీల్లో చూసిన మాదిరిగా అసెంబ్లీ అంటే చర్చలు, వాదోపవాదాలు ఉంటాయని అనుకున్నాం. బడ్జెట్ సమావేశం కావడంతో సభ చాలా ప్రశాంతంగా ఉంది. ఇలా నేరుగా సమావేశాలను చూసే అవకాశం వస్తుందని కలలో కూడా ఊహించలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలను చూశాం. చాలా ఆనందంగా ఉంది. మాటల్లో చెప్పలేకపోతున్నాం. - గురు శ్రావణి, అక్షిత, వైష్ణవి

అన్నీ ఆసక్తిగా గమనించాం...

సభ జరిగిన తీరు, ఎవరెవరు ఎలా వ్యవహరించారన్నది ఆసక్తిగా గమనించాం. సభ్యులు కూడా పలు నిబంధనలు పాటించాలన్న విషయం తెలుసుకున్నాం. ప్రత్యక్షంగా అన్ని విషయాలు చూడడం గొప్ప అనుభూతి. సభ విరామ సమయంలో మా నియోజకవర్గ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మమ్మల్ని పలకరించి... పలు అంశాలు వివరించడం మరింత సంతోషాన్నిచ్చింది. ఈ పర్యటన మాలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. - చంద్రకీర్తి, శ్రీలక్ష్మి, నాగమనిత

జూద శిబిరంపై దాడి

పామూరు: పామూరులోని అంకాలమ్మ వీధిలో చెట్ల కింద నిర్వహిస్తున్న జూద శిబిరంపై పోలీసులు శనివారం దాడి చేశారు. ఏడుగురిని పట్టుకుని వారి నుంచి రూ. 45,150 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై అనూక్ తెలిపారు. జూదం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114

గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: హనుమంతునిపాడు: గ్రామంలోని ప్రధాన కాలువలు వ్యర్థాలతో పూడిపోవడంతో... ఏమాత్రం వర్షం పడినా సమీప నివాసాల్లోకి మురుగు చేరుతోంది. – మురహరి నరసయ్య

✓: సర్పంచి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటాం. – ఎం.రంగసుబ్బారాయుడు, ఎంపీడీవో

ముక్కంటి సేవకు వేళాయె!

మహా శివరాత్రి నేపథ్యంలో శైవక్షేత్రాలు శోభాయమానంగా వెలుగొందుతున్నాయి. గిద్దలూరు పట్టణం సగిలేరు ఒడ్డున వెలసిన పాతాళనాగేశ్వరస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. 15న ధ్వజారోహణం, శివునికి అన్నాభిషేకం, సాయంత్రం... నందీశ్వర అభిషేకం, స్వామి కల్యాణోత్సవం; 16న రుద్రహోమం, అభిషేక పూజలు; 17న సామూహిక కుంకుమార్చన, సాయంత్రం వివిధ కళారూపాలు, కేరళ వాద్యబృందాల సందడి మధ్య రథోత్సవం ఉంటాయని సభ్యులు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా తొలి రోజున జబర్దస్త్ కళాకారులు, రేలారే రేలా జానపద బృందం ప్రదర్శనలు; రెండో రోజున బండలాగుడు పోటీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

విద్యుద్దీప వెలుగుల్లో గిద్దలూరులోని పాతాళనాగేశ్వరస్వామి దేవస్థానం

● కనిగిరి పట్టణంలోని విజయమార్తాండేశ్వర ఆలయంలో అయిదు రోజుల పాటు వేడుకలు జరగనున్నాయి. ● పామూరులోని శ్రీవల్లీ భుజంగేశ్వర స్వామి; పామూరు, కంభం, బేస్తవారపేట, రాచర్ల, పి.సి.పల్లి మండలాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. - న్యూస్‌టుడే, బృందం

గుండ్లబ్రహ్మేశ్వరుడి దర్శనాలకు అనుమతి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: దిగువమెట్ట అటవీ ప్రాంతంలోని గుండ్లబ్రహ్మేశ్వరం క్షేత్రానికి... శివరాత్రి రోజున రాత్రి వేళ భక్తులు వెళ్లేందుకు అటవీ అధికారులు అనుమతించారు. వన్యప్రాణులకు ఎలాంటి హాని కలిగించరాదని, పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ సీసాలు, అగ్గిపెట్టెలు తీసుకెళ్లరాదని భక్తులకు సూచించారు. అభయారణ్యం కావడంతో ముందుగా అనుమతి నిరాకరించారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి... ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి విన్నవించడంతో అధికారుల పర్యవేక్షణలో భక్తులు వెళ్లేందుకు అవకాశం కల్పించారు.

గిద్దలూరు నుంచి ప్రత్యేక బస్సులు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు ఆర్టీసీ డిపో నుంచి శ్రీశైలం క్షేత్రానికి 5, మహానందికి 3, బేస్తవారపేట మండలం ముక్తీశ్వరాలయానికి మరో ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేసినట్లు డీఎం మౌనిక తెలిపారు. భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తిరునాళ్ల ఏర్పాట్ల పరిశీలన

బేస్తవారపేట, న్యూస్‌టుడే: మోక్షగుండం సమీపంలోని పురాతన ముక్తీశ్వరస్వామి ఆలయంలో తిరునాళ్ల ఏర్పాట్లను జేసీ పులి శ్రీనివాసులు అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. శివరాత్రి రోజున స్వామివారిని దర్శించుకుని జాగారం చేసేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో... ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రద్దీ ప్రాంతాల్లో భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తహసీల్దార్ జితేంద్రకుమార్, గిద్దలూరు ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మెడికల్ మాఫియాను అరికట్టాలని నిరసన

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మెడికల్ మాఫియాను అరికట్టాలని సీపీఐ మండల కార్యదర్శి ఎస్‌కేవై పెదమస్తాన్ డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు స్థానిక బస్టాండ్ కూడలిలో శనివారం నిరసన చేపట్టారు. ఫార్మా కంపెనీలు, కార్పొరేట్ ఆసుపత్రులు దోపిడీ సాగిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వాలు ఈ దందాకు అడ్డుకట్ట వేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న సీపీఐ నాయకులు

ప్రమాదాల నివారణకు చర్యలు

పామూరు, న్యూస్‌టుడే: పామూరులో రహదారి ప్రమాదాల నివారణకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని కనిగిరి, కందుకూరు కూడళ్లలో వాహనాల వేగం నియంత్రించేలా సేఫ్టీ డ్రమ్ములు, ట్రాఫిక్ కోన్లు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరణకూ చర్యలు తీసుకున్నారు. వాహనదారులు రహదారి నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఎస్సై కట్టా అనూక్ కోరారు.

కూడలి వద్ద ఏర్పాటు చేసిన డ్రమ్ములు, కోన్లు

నేడు ఎడ్ల బలప్రదర్శన పోటీలు

రాచర్ల, న్యూస్‌టుడే: మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం... రామాపురంలోని సిద్ధి భైరవేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన ఎడ్ల యజమానులకు వరుసగా రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు చెప్పారు.

వసతి గృహం చెంత వ్యర్థాల చింత

కనిగిరి పట్టణం గార్లపేటరోడ్డులోని ఆనందనిలయం, బీసీ, ఎస్సీ బాలుర వసతి గృహాల పరిసరాల్లో అపరిశుభ్రత నెలకొంది. ఇక్కడ రెండు వందల మందికి పైగా విద్యార్థులుంటున్నారు. పరిసరాల్లో చెత్త పేరుకు పోయి దుర్వాసన వెదజల్లుతోంది. పందులు అక్కడ చేరుతుండడంతో పరిస్థితి మరింత దిగజారుతోంది. మున్సిపల్ అధికారులు తక్షణం స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

- న్యూస్‌టుడే, కనిగిరి

అంగన్‌వాడీ కేంద్రం.. అవస్థలమయం

కంభం పార్కు వీధిలోని అంగన్‌వాడీ కేంద్రం ఇది. భవనం సరిగా లేకపోవడంతో పాటు... వెళ్లే దారీ సక్రమంగా లేక చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఇబ్బంది పడుతున్నారు. ప్రహరీ లేకపోవడంతో రక్షణ సైతం కొరవడిందని వారు వాపోతున్నారు. సమస్యపై సీడీపీవో కుమారి స్పందిస్తూ... కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, కంభం

కుళాయి... నీళ్లు పట్టుకునేదెలా?

కందులాపురం పంచాయతీ మదర్‌థెరెసా కాలనీలో కుళాయి పరిస్థితి ఇది. చుట్టూ ప్లాట్‌ఫాం నిర్మించక నీరు పట్టుకునేందుకు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. కాలనీలోని అన్ని కుళాయిల వద్దా ఇదే సమస్య ఉన్నందున తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని ఎంపీడీవో వీరభద్రాచారి తెలిపారు. - న్యూస్‌టుడే, బేస్తవారపేట గ్రామీణం

స్తంభాలు... మార్చేదెప్పుడో?

కనిగిరి పట్టణంలో కాలం చెల్లిన విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. దశాబ్దాల క్రితం వేసిన ఇనుప స్తంభాలు పలు చోట్ల శిథిలావస్థకు చేరాయి. వర్షాల సమయంలో కొన్నిటికి విద్యుత్తు సరఫరా అయ్యి సమస్య తలెత్తుతోంది. రహదారుల విస్తరణ సమయంలో తొలగించక మరికొన్ని దారికి అడ్డంగా ఉన్నాయి.

కొట్ల బజారులో రోడ్డుకు అడ్డంగా ఉన్న స్తంభం

ఈ ప్రాంతాల్లో సమస్య తీవ్రం...

గార్లపేట రోడ్డు, చెప్పుల బజారు, బీసీ, ఎస్సీ కాలనీలు, మున్సిపల్ కార్యాలయం, ఓవీరోడ్డు, పెద్ద మసీదు ప్రాంతం, కొట్ల బజారు. నక్కల తిప్ప, ఎమ్మెస్సార్ రోడ్డు, కొత్తపేట, సాయినగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో సమస్య ఎక్కువగా ఉంది. వీటిని మార్చాలని పలుమార్లు కోరినా ఫలితం ఉండడం లేదని ఆయా ప్రాంతాల వారు వాపోతున్నారు. మరోవైపు పట్టణంలో 150 వరకు కొత్త స్తంభాలు వేసినట్లు అధికారులు చెబుతున్నా... కొన్ని ప్రాంతాలకే అది పరిమితమైందన్న విమర్శలున్నాయి. పైపెచ్చు కొన్ని చోట్ల కాలువల్లోనే ఏర్పాటు చేయడంతో మురుగు ప్రవాహానికి అడ్డంకిగా మారాయి. కరణం బజారు, సుభాష్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో ఈ తరహా పరిస్థితి ఉంది. ఈ విషయమై పట్టణ ఏఈ పవన్‌కుమార్ మాట్లాడుతూ... ప్రాధాన్యతా క్రమంలో కొత్తవి వేస్తున్నామని, అవసరమైన చోట కొత్తగా మరో యాభై వేయనున్నట్లు తెలిపారు.

– న్యూస్‌టుడే, కనిగిరి



(c) eenadu

మార్కాపురం
•మార్కాపురం • యర్రగొండపాలెం

సాంకేతికత అందిపుచ్చుకో.. నైపుణ్యం పెంచుకో

వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు

పెద్దారవీడు: అన్ని రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుని నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు వద్దనున్న కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడారు.

నేడు ఎడ్ల బలప్రదర్శన పోటీలు

రాచర్ల, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం... రామాపురంలోని సిద్ధి భైరవేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన ఎడ్ల యజమానులకు వరుసగా రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు చెప్పారు.

పైపులైన్లు వేస్తారా.. ఇక్కట్లు తొలగిస్తారా..

☛ వార్డుల్లో మొదలైన సర్వే

న్యూస్‌టుడే, పొదిలి:

పొదిలి నగర పంచాయతీలో తాగునీటి పైపులైన్ల నిర్మాణానికి సర్వే జరుగుతోంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రైవేటు ఏజెన్సీ ద్వారా పట్టణంలోని వార్డుల్లో తాగునీటి పైపులైన్లు ప్రస్తుతం ఎన్ని కిలోమీటర్లు ఉన్నాయి, అదనంగా ఎన్ని కిలోమీటర్లు వేయాల్సి ఉంది తదితర వివరాల కోసం సర్వే చేస్తున్నారు. వారం రోజులుగా పట్టణంలో సర్వేలు జరుగుతున్నాయి.

సర్వే చేస్తున్న ప్రైవేటు సిబ్బంది

మొత్తం 20 వార్డులు..

నగరంలో 20 వార్డులు ఉన్నాయి. నాలుగైదు వార్డుల్లో మినహా మిగిలిన వార్డుల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ప్రధానంగా సాగర్‌నీరు (తాగునీటి) పైపుల విస్తరణ చేయాల్సి ఉంది. పట్టణం రోజురోజుకు విస్తరిస్తోంది. పెరుగుతున్న జనాభాకు, శివారు కాలనీలకు అనుగుణంగా పైపులైన్ల విస్తరణ జరగడం లేదు. ఆయా ప్రాంతాలకు కొత్తగా పైపులైన్లు వేస్తేనే ఆయా ప్రాంతాలకు తాగునీటి వసతి కలుగుతుంది.

దాదాపు 40 ఏళ్ల కిందట నాటివి

పట్టణంలో దాదాపు 40 ఏళ్ల క్రితం వేసిన పైపులైన్లే నేటికీ ఆధారంగా నిలుస్తున్నాయి. వీటికి ఏనాడూ మరమ్మతులు చేసిన దాఖలాలు లేవు. అలాగే దెబ్బతిన్న వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేసేందుకు అధికారులు ఎక్కడా చర్యలు తీసుకోలేదు. దీంతో తరచూ దెబ్బతింటున్నాయి. ప్రధానంగా కొత్తూరులోని ఇస్లాంపేట, విశ్వనాథపురం, బ్రహ్మయ్యతోట, పిచ్చిరెడ్డికాలనీ, బీసీకాలనీ, బాలాజీనగర్, వైఎస్‌ఆర్‌నగర్ తదితర ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో తాగునీరు అందడం లేదు. ఫలితంగా పేదలు ఎక్కడో దూరంగా ఉన్న పొలం బావుల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నారు. ఇక ఓ మాదిరి ఆర్థికంగా ఉన్న వారు, పెద్దలు వాటర్ క్యాన్‌లు వేయించుకోవాల్సి వస్తోంది. దీనివల్ల ఆర్థికంగా అదనపు భారం పడుతున్నా తప్పని సరై తెప్పించుకోవాల్సి వస్తోందని పలువురు మహిళలు తెలిపారు. సర్వే పూర్తయి నిధులు మంజూరైతే నగర పంచాయతీ ప్రజలకు శాశ్వతంగా తాగునీటి కొరత తీరుతుంది. వీలైనంత తొందరగా సర్వే పూర్తిచేసి తాగు నీటి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు, ముఖ్యంగా మహిళలు కోరుతున్నారు.

క్యూ లైన్లలో జాగ్రత్తలు పాటించండి

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లాలో మహా శివరాత్రి వేడుకల సందర్భంగా క్యూలైన్లలో వేచి ఉండే భక్తులు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు. భక్తుల భద్రత దృష్టిలో ఉంచుకుని శైవ క్షేత్రాల వద్ద గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రముఖ దేవాలయాల్లో ఇప్పటికే క్యూలైన్లు ఏర్పాటు చేశామని మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.సుబ్బారావు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే దేవాలయాల్లో పోలీసు సిబ్బందికి డ్యూటీలు వేశారన్నారు. ఎటువంటి తోపులాటలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పన

జిరాక్స్ మిషన్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 1976-78 బ్యాచ్ ఇంటర్మీడియట్ విద్యార్థులు జిరాక్స్ మిషన్‌ను అందజేశారు. ఐజీవల కళాశాలలో సమావేశమైన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న కళాశాలకు ఏమైనా సమకూర్చాలని నిర్ణయించారు. కళాశాల ప్రిన్సిపల్ కె.వాసుదేవ్‌తో మాట్లాడారు. శనివారం ప్రిన్సిపల్‌కు జిరాక్స్ మిషన్ అందజేశారు. పూర్వ విద్యార్థుల ప్రోత్సాహంతో కళాశాలలో మౌలిక సదుపాయాలు మెరుగుపడుతున్నాయని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. కళాశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎం.జె.మారుతి రాంప్రసాద్, మేడా దిన సుబ్బారావు, కామూరి శ్రీరాములు, పి.శ్రీధర్, ఎం.వెంకటేశ్వర్లు, అద్దుపకలు పద్మారావు, నర్సారెడ్డి, యేసయ్య, సుభాని తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌తో సమస్యలకు పరిష్కారం

దివ్యాంగుడి నుంచి అర్జీ తీసుకుంటున్న ఎరిక్షన్‌బాబు

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌తో సమస్యలకు పరిష్కారం లభిస్తోందని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వ్యక్తిగత, గ్రామ సమస్యలపై వినతులు స్వీకరించారు. ఏఎంసీ ఛైర్మన్ చేకూరి ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగళరెడ్డి, శగన నారాయణరెడ్డి, కాకర్ల కోటయ్య, వేగినేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రాంగణం.. బల్లలతో కొత్త కళ

పొదిలి ఆర్టీసీ బస్టాండ్‌లో సౌకర్యాలు మెరుగుపడుతున్నాయి. ఆర్టీసీ డీఎం శంకర్‌రావు ప్రత్యేక చొరవతో ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. డిపో ప్రహరీకి ఆనుకుని ఉన్న ప్రాంతమంతా గతంలో అపరిశుభ్రంగా ఉండేది. ఐజీవల ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. కంకర చిప్స్ తోలించారు. ప్రయాణికులు సేద తీరేందుకు సిమెంటు బల్లలు ఏర్పాటు చేశారు. దీనికి పక్కన చెందిన దాతల సహకారంతో బెంచీలు ఏర్పాటు చేయించినట్లు డీఎం తెలిపారు. ప్రయాణికులకు 24 గంటలు మినరల్ వాటర్ అందుబాటులో ఉంటున్నారు. మరో ఆర్వో ప్లాంట్ కొత్తగా నిర్మించనున్నట్లు చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు ఆర్టీసీ ఎప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు.
– న్యూస్‌టుడే, పొదిలి

అమర సైనికుల త్యాగాలు మరువలేనివి

స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ సైనికుల సంక్షేమ సంఘం నాయకులు, సైనికులు

మార్కాపురం, న్యూస్‌టుడే: పుల్వామా ఉగ్రదాడిలో దేశ ప్రజల రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన అమరులైన జవానుల త్యాగాలు మరువలేనివని, చరిత్రలో నిలిచిపోతాయని మార్కాపురం మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్.హరినారాయణరెడ్డి అన్నారు. శనివారం పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన జవానులకు మార్కాపురం- తర్లుపాడు రోడ్డులోని అమర జవాన్ స్తూపం వద్ద నివాళి అర్పించారు. ముందుగా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సైనికుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల గృహ సొసైటీ అధ్యక్షుడు ఎం.చిన్నయ్య, నాయకులు రామకృష్ణ, తిరుపతిరెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, తిరుమలయ్య, కాశిరెడ్డి, సైనికులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
యర్రగొండపాలెం : 8008552658

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే:

?: వెంకటాద్రిపాలెంలో గతంలో చెత్త నుంచి సంపద తయారు కేంద్రం ఏర్పాటు చేశారు. దాని గురించి పంచాయతీ పట్టించుకోలేదు. దీంతో కట్టినా నిరుపయోగంగా మారుతోంది. వెంటనే చర్యలు తీసుకోగలరు. – రామయ్య, స్థానికుడు

✓: ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా మరమ్మతులు చేయిస్తాం. అందుకు ప్రతిపాదనలు పంపాం. చెత్త సంపద తయారీ కేంద్రం అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తాం. – లక్ష్మీనాయక్, పంచాయతీ కార్యదర్శి

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని బీసీ కాలనీలో పలుచోట్ల వీధిదీపాలు వెలగడంలేదు. దీంతో రాత్రివేళల్లో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే చర్యలు తీసుకోగలరు. – సుబ్రహ్మణ్యం, స్థానికుడు

✓: సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం. కొత్త లైట్లు ఏర్పాటుచేసి ఇబ్బంది లేకుండా చేస్తాం – రామసుబ్బయ్య, పీఎస్

పెద్దారవీడు, న్యూస్‌టుడే:

?: ఎగువన ఉండే వీధుల్లో నుంచి మురుగు మొత్తం వచ్చి మా నివాసాల మధ్య చేరుతోంది. దీంతో దోమలు వ్యాప్తిచెంది ఇబ్బందులు పడుతున్నాం. –సమస్యను పరిష్కరించగలరు. – ఎస్సీ కాలనీ వాసులు, కలనూతల.

✓: ముంపు గ్రామం కావడంతో కాలువలు మంజూరు కావడం లేదు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, తాత్కాలికంగా కాలువలు తీయించి మురుగుపోయే విధంగా ఏర్పాటు చేస్తాం. – శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో.

వైద్య రంగంలో ఫార్మా మాఫియాను అరికట్టండి

నోటీసు బోర్డులో దరఖాస్తును పెడుతున్న సీపీఐ నాయకులు

మార్కాపురం, న్యూస్‌టుడే: వైద్య రంగంలో ఫార్మా మాఫియాతో పేద ప్రజలు తీవ్ర దోపిడీకి గురి అవుతున్నారని తక్షణమే వారి ఆగడాలను అరికట్టాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ కాశిం డిమాండ్ చేశారు. శనివారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మార్కాపురంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత, రాజ్యాంగ హక్కు అయితే వీటినే ఫార్మా మాఫియా దోపిడీ చేసి నాసిరకం మందులను అమ్మకం చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. ధర్నా అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో దరఖాస్తును ఉంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేశవరావు, కృష్ణారావు, శంకర్‌రావు, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, మల్లేశ్వరి, గురవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి వేడుకలకు వేళాయె

మార్కండేశ్వర దేవస్థానంలో ధ్వజారోహణ కార్యక్రమం

న్యూస్‌టుడే, పెద్దదోర్నాల: మహాశివరాత్రి పర్వదినం కోసం మార్కాపురం, వై.పాలెం డివిజన్లలో శివాలయాలు సర్వాంగ సుందరంగా సిద్ధమయ్యాయి. పెద్దదోర్నాలలోని చెన్నమల్లేశ్వర స్వామి దేవాలయం, మోట్ల మల్లికార్జునపురంలోని భ్రమరాంబ మల్లికార్జున దేవాలయం, తిమ్మాపురం, రామచంద్రకోట గ్రామాల సమీప కొండలపై వెలసిన రామలింగేశ్వరస్వామి దేవాలయాల్లో ఆదివారం మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆలయాలను విద్యుత్తు బల్బులతో అందంగా అలంకరించారు.

▸ మార్కాపురం గ్రామీణం: భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని పట్టణంలోని జగదాంబ సమేత మార్కండేశ్వర దేవస్థానంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహక సిబ్బది తెలిపారు. శనివారం ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు.

▸ పొదిలి: పొదిలిలోని శ్రీపార్వతీ సమేత నిర్మమహేశ్వరస్వామి దేవాలయంలో దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, ఈవో నర్రా నారాయణరెడ్డి చెప్పారు. ఏర్పాట్లను శనివారం పొదిలి సీఐ ఎం.రాజేష్‌కుమార్, ఎస్సై ఎస్.రాజేష్, తహసీల్దార్ ఎం.వి.క్రిష్ణారెడ్డిలు పరిశీలించారు.

▸ మార్కాపురం గ్రామీణం: రైలు ప్రయాణికులు శ్రీశైలం చేరుకోవడానికి మార్కాపురం రైల్వేస్టేషన్లో దిగుతారు. ఇక్కడి నుంచి బస్సులు, ఇతర వాహనాల్లో వెళ్తారు. ప్రస్తుతం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మార్కాపురం రైల్వే స్టేషన్లో గజ్జలకొండ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటుచేశారు.

▸ పెద్దారవీడు: శ్రీశైలం కాలినడకన వెళ్లే శివభక్తులకు రాజంపల్లి సమీపంలోని కర్నూలు-గుంటూరు రహదారిలో చట్లమిట్ల సాయిబాబ మందిరం సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు అన్నదానం చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

అధికారులతో మాట్లాడుతున్న పొదిలి సీఐ రాజేష్‌కుమార్

రైలు ప్రయాణికుడికి మందులు పంపిణీ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది



సీమ గడపలో సరిగమల సెలయేళ్లు

● అంబరాన్నంటిన ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు
● ఉర్రూతలూగించిన గీతాలు.. హోరెత్తించిన నృత్యాలు

ఈనాడు, కర్నూలు, కర్నూలు సాంస్కృతికం, న్యూస్‌టుడే : రాయలసీమ గుమ్మంలో సంగీత సవ్వడులు హోరెత్తాయి.. దేదీప్య కాంతుల నడుమ.. ఉర్రూతలూగించే సంగీతం.. ఆకట్టుకునే గీతాలకు.. ఆహుతులు మైమరచిపోయారు. ప్రముఖ గాయనీ, గాయకులతో కలిసి స్వరం కలిపి.. ఆనంద తాండవం చేశారు. 'ఈనాడు 50, ఈటీవీ 30' వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కర్నూలు నగరంలోని ఏపీఎస్పీ బెటాలియన్ మైదానంలో శనివారం సాయంత్రం వేడుకలు అట్టహాసంగా జరిగాయి. సినీ గీతాలు, నృత్య ప్రదర్శనలతో కందనవోలు ఆనందంతో ఉప్పొంగింది. రెండో శనివారం కావడంతో నగరవాసులు కుటుంబ సమేతంగా భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని ఆస్వాదించారు.

● బుల్లితెర ప్రయోక్త, సినీనటుడు నందు యాంకర్‌గా వ్యవహరించారు.

● జబర్దస్త్ ఫేమ్ ఆది పంచ్ డైలాగులు, చలోక్తులతో కడుపుబ్బా నవ్వించారు. మహిళా దినోత్సవం రోజు ప్రసారమయ్యే కార్యక్రమం కావడంతో ఆది, నందులు మహిళలు, పురుషులతో మాట్లాడారు.

ఉష, కల్పనల ఉత్సాహం

వేడుకను తిలకిస్తున్న ప్రేక్షకులు

యాజిన్ నిజార్, మాళవికల గానం

● ప్రముఖ గాయనీగాయకులు వందేమాతరం శ్రీనివాస్, యాజిన్ నిజార్, ధనుంజయ్, ఆదిత్య, మాళవిక, ఉష, కౌశల్య, కల్పనలు పలు సినీగీతాలు ఆలపించి అలరించారు. వీరి గీతాలకు.. ఆహ్వానితులు ఆనంద డోలికల్లో మునిగి తేలారు. ఢీ ఫేమ్ జాను లైరి, రాజు మాస్టర్ తమ నృత్యాలతో ఆకట్టుకున్నారు.

● వందేమాతరం శ్రీనివాస్ పాటలకు ప్రేక్షకులు కుర్చీల్లోంచి లేచి నృత్యాలు చేశారు. ఒసేయ్ రాములమ్మ సినిమా పాటకు మహిళలు 'ఓ రాములమ్మా.. .. ఓ రాములమ్మా....' అంటూ కోరస్ పాడారు. ఎర్రజెండ... ఎర్రజెండ.. ఎన్నియల్లో... పాటకు ప్రేక్షకులు తమ చేతిరుమాళ్లు, సెల్‌ఫోన్లను ఊపుతూ నృత్యాలు చేశారు.

● గాయనీగాయకుల పాటలకు ఓ వృద్ధురాలు హుషారుగా నృత్యం చేస్తూ విశేషంగా ఆకర్షించారు. ఆమె ఉత్సాహాన్ని గమనించిన యాంకర్ నందు ప్రత్యేకంగా ఆమె దగ్గరకు వచ్చి అభినందించారు.

నా సతీమణిది కర్నూలే....

వందేమాతరం శ్రీనివాస్ మాట్లాడుతూ తన భార్య కర్నూలుకు చెందిన వారని, తాను ప్రేమించి వివాహం చేసుకున్నానని చెప్పారు. కర్నూలు వాసుల మనసు మంచిదని.. ఇష్టపడితే ఎంతో ఆత్మీయంగా చూసుకుంటారని పేర్కొన్నారు. రాగిముద్ద, నాటుకోడి పులుసుకు కర్నూలు ఫేమస్ అని తెలిపారు.

ప్రత్యేక అతిథులుగా..

కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ దీపికాపాటిల్ తదితరులు హాజరయ్యారు. టీజీ వెంకటేశ్ చేతులమీదుగా స్పాన్సర్లు, ఎంఎస్‌వోలకు జ్ఞాపికలు బహూకరించారు.

విశేషంగా ఆకట్టుకున్న అమ్మోరు సీరియల్ ప్రోమో

ఈటీవీ 'అమ్మోరు' సీరియల్ నటీనటులు నృత్యాలతో హోరెత్తించారు. ఈనెల 16వ తేదీ నుంచి ఈటీవీలో ప్రసారమయ్యే 'అమ్మోరు' సీరియల్ ప్రోమో ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. అందులోని నటీనటులు చేసిన నృత్యాలు కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా అందులోని ప్రధాన పాత్రధారులు వారి అభిప్రాయాలను వివరించారు.

గజ వాహన సవారి
గౌరీ సమేత విహారి

● నేడు మల్లన్న కల్యాణోత్సవం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: ఇల కైలాస క్షేత్రం దేదీప్యమానంగా వెలిగిపోతోంది.. ఆదివారం అర్ధరాత్రి జరిగే పాగాలంకరణ.. స్వామి అమ్మవార్ల బ్రహ్మోత్సవ కల్యాణం తిలకించడానికి భక్తజనం భారీగా తరలొచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు శనివారం శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివారు గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు

● పార్వతీపరమేశ్వరులు సుమధుర పుష్పాలు ఒదిగిన గజ వాహనంపై దివ్యతేజోమయ రూపంలో ఆశీనులు కాగా, అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాల మధ్య శ్రీస్వామిఅమ్మవార్లను గ్రామోత్సవానికి తీసుకువచ్చారు. దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ కుటుంబ సభ్యులతో కలిసి మంగళహారతులు సమర్పించారు. తర్వాత కృష్ణదేవరాయగోపురం నుంచి గంగాధరమండపం, నందిమండపం, బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు గ్రామోత్సవం రమణీయంగా సాగింది.

ఫలవంతమైన పద్దు

సీమలో ఉద్యాన హబ్ ● బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు



సారవంతమైన 9.45 లక్షల హెక్టార్ల పొలం.. 'శక్తి'మంతమైన 7.30 లక్షల మంది రైతులు.. హలధారి వినూత్నంగా సాగేందుకు 'కూటమి' ప్రభుత్వం 'పండు'ంటి పద్దును రూపొందించింది. కాలమెరిగి సాగితే కష్టం 'ఫల'వంతం అవుతుందన్న ఉద్దేశంతో కొత్తగా సాగడానికి ప్రణాళికలు రచించింది. ఇందులో భాగంగా రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు. ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో ఈ అంశంపై హామీ ఇచ్చారు.. హార్టికల్చర్ హబ్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలు సందర్భాల్లో ప్రకటించారు.
ఈనాడు, కర్నూలు, – న్యూస్‌టుడే, కర్నూలు వ్యవసాయం, నంద్యాల పట్టణం

36 క్లస్టర్లు.. 2 లక్షల ఎకరాలు

- ప్రస్తుతం కర్నూలు జిల్లాలో 70 వేలు, నంద్యాలలో 48 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. ఐదేళ్లపాటు దశలవారీగా వివిధ కార్యక్రమాల అమలుతో ఉమ్మడి జిల్లాలో మరో 2.60 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకురావాలని ప్రణాళికలు రూపొందించారు.
- నీటి పారుదల శాఖ, ఏపీఎంఐపీ అనుసంధానంతో ఈ ప్రాజెక్టు అమలు చేయనున్నారు. రాయలసీమ వ్యాప్తంగా క్లస్టర్ల ఏర్పాటుకు ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో రూ.30 వేల కోట్లు కేటాయించింది.
- కర్నూలు జిల్లాలో ఉద్యాన పంటల అభివృద్ధికి 1,48,263 ఎకరాలు అనుకూలంగా ఉందని గుర్తించారు. ఆయా భూములున్న ప్రాంతాలను 21 క్లస్టర్లుగా విభజించనున్నారు. ప్రతి క్లస్టర్ పరిధిలో ఐదు వేల నుంచి ఎనిమిది వేల ఎకరాలు ఉంటుంది.

విభాగం	రైతులు
సన్న, చిన్నకారు	4.0 లక్షలు
మధ్యకారు	2.30 లక్షలు

- నంద్యాల జిల్లాలో 1,12,000 ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేయించేలా ప్రణాళికలు రూపొందించారు. 15 క్లస్టర్లుగా విభజించి తొలిదశలో 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఎనిమిది వేల హెక్టార్లలో సాగు చేయించనున్నారు.

ఎక్కడ ఎలాంటి పంట

● కేసీ కాల్వ, ఎల్లెల్సీ, హంద్రీనీవా, గాజులదిన్నె, అలగనూరు జలాశయం పరిధిలో వేలాది ఎకరాలు ఖాళీగా ఉన్నట్లు గుర్తించారు. జలవనరులు, ఉద్యానశాఖలను ఏకతాటిపైకి తీసుకొచ్చి నిరుపయోగంగా ఉన్న భూములను సాగులోకి తీసుకురానున్నారు. ఆయా భూములకు నీటి సౌకర్యం అందించనున్నారు.

● ఆదోని, ఆలూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో మిరప, వాము సాగు విస్తీర్ణం పెంచనున్నారు. పత్తికొండ, దేవనకొండ మండలాల పరిధిలో ట్రెల్లీసింగ్ పద్ధతి/ స్టాకింగ్ విధానాల్లో టమాట, దోస, కాకర తదితర తోటల సాగుకు ప్రోత్సాహం అందిస్తారు.

● డోన్, ప్యాపిలి, మహానంది తదితర మండలాల్లో 'ఖాళీ'భూములకు నీళ్లిచ్చి అరటి సాగుకు అవకాశం కల్పిస్తారు. డోన్, ప్యాపిలి, బేతంచెర్ల, వెలుగోడు, రుద్రవరం, పాణ్యం మండలాల్లో మామిడితోపాటు ఇతర ఉద్యాన పంటల సాగుకు క్లస్టర్లను ఏర్పాటు చేయాలని అధికారులు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు.

2025- 26లో ఉద్యాన పంటల సాగు, దిగుబడులు

పంట	విస్తీర్ణం (హెక్టార్లలో)	ఉత్పత్తి (మెట్రిక్ టన్నులు)
పండ్ల తోటలు	16,701	7,06,086
కూరగాయలు	13,125	5,31,815
పూలు	3,601	98,541
సుగంధ ద్రవ్యాలు ఇతరాలు	14,823	90,306

జలసత్వాలు

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : ఉమ్మడి కర్నూలు జిల్లాలో వివిధ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి బడ్జెట్‌లో అవసరమైన కేటాయింపులు జరిగాయి. కేసీ, తెలుగుగంగ కాలువలకు ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. వీటికి ఎక్కువ నిధులు మంజూరు చేసింది. మరికొన్ని ప్రాజెక్టులకు నిధులు కేటాయించిన నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసేందుకు అవకాశం ఏర్పడింది.

- శ్రీశైలం ఆనకట్ట దిగువన అభివృద్ధి పనులు చేసేందుకు రూ.40.83 కోట్లు కేటాయించారు. హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు పథకం నిర్వహణ, ఇతర పనులకు రూ.43.17 కోట్లు కేటాయించారు.
- వేదవతి, ఆర్డీఎస్, ఎల్లెల్సీకి రూ.300 కోట్లు అవసరమని విన్నవించగా.. రూ.37 కోట్లు మాత్రమే ఇచ్చారు. దీంతోపాటు వేదవతి ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణకు రూ.2 కోట్లు ఇచ్చిన నేపథ్యంలో కొంతమేర భూసేకరణ చేయొచ్చు.
- ఉమ్మడి జిల్లా పరిధిలోని 68 చెరువులకు నీరిచ్చే ఎత్తిపోతల పథకానికి, పత్తికొండ, డోన్‌లలోని చెరువుల అభివృద్ధికి రూ.35 కోట్లు కేటాయించారు. అందులో అత్యధిక పనులు ఇప్పటికే పూర్తవడంతో పెండింగు బిల్లులు చెల్లించనున్నారు.
- సిద్ధాపురం ఎత్తిపోతల పథకానికి రూ.3 కోట్లు మంజూరయ్యాయి.

విదేశాలకు ఎగుమతి

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణం వేగం అందుకొంది.. రవాణాకు 'మార్గం' సుగమం కావడంతో ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసుకోవడానికి వీలుంటుంది.
- ప్రస్తుతం ప్యాపిలి మండలంలో సాగైన గ్రాండినైన్ (జి-9) రకం అరటి ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా, దుబాయ్, బహ్రెయిన్ తదితర దేశాలకు ఎగుమతి అవుతోంది. ఇలాగే మిగిలిన ఉద్యాన పంటలు ఎగుమతి చేసుకొనేలా ప్రణాళిక రూపొందించారు.

వీటికి ప్రోత్సాహం

- **పండ్లు:** మామిడి, అరటి, బొప్పాయి, దానిమ్మ, చీనీ, నిమ్మ, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, నేరేడు, ఉసిరి, అంజూర, జామ, సీతాఫలం.
- **కూరగాయలు:** టమాట, బెండకాయ, చిక్కుడు, వంకాయ, బీన్స్.
- **పూలు:** మల్లె, కనకాంబరం, చామంతి, గులాబి
- **ఇతర:** వాము, ఉల్లి, ఎండు మిరప, పసుపు, కొబ్బరి, పామాయిల్

ప్రగతి బాటలు

- పంచాయతీరాజ్‌కు బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించారు. ఏపీఆర్ఆర్ఎస్‌పీ కింద కర్నూలు జిల్లాలో 27 రహదారులను 115.409 కి.మీల పొడవునా రూ.62.67 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. నంద్యాల జిల్లాలో 44 రహదారులను 178.110 కి.మీల పొడవునా రూ.93.97 కోట్లతో అభివృద్ధి కానున్నాయి.
- ఏపీ గ్రామీణ రహదారి కనెక్టివిటీ ప్రాజెక్టు కింద కర్నూలు జిల్లాలో 250కి పైగా జనాభా ఉన్న గ్రామాలకు, ఇంత వరకు రహదారుల అనుసంధానం లేని చోట్ల 85 పనులకు రూ.18 కోట్లతో 160కి.మీ పొడవునా బీటీ రహదారులను వేయనున్నారు. నంద్యాల జిల్లాలో 56 గ్రామాలకు 128 కి.మీ పొడవునా 12 కోట్లతో బీటీ, సీసీ రహదారులను వేయనున్నారు.
- రోడ్లు, భవనాల శాఖకు రూ.6,357 కోట్లు కేటాయించారు. ఉమ్మడి జిల్లాలో మరమ్మతులకు గురైన 623 కి.మీల రహదారులను అభివృద్ధి చేయనున్నారు. ఇందులో ప్రత్యేకించి ఎన్‌డీబీ రోడ్లతో పాటు ఆర్‌ఐడీఎఫ్ రోడ్లు ఉన్నాయి.

'బడులకు' కొత్త కళ

మన బడి-మన భవిష్యత్తుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. పాఠశాలలకు కొత్త కళ రానుంది. ఉమ్మడి జిల్లాలో సమగ్ర శిక్ష కింద వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. గతంలో మూడు విడతల్లో చేపట్టిన పనులు ఆగిపోయాయి. వీటన్నింటికీ త్వరగా పనులు పూర్తి కానున్నాయి.
44 పాఠశాలలో పీఎంశ్రీ కింద మైదానాలు, మరుగుదొడ్లు, ఆర్వో ప్లాంట్లు, ల్యాబ్‌లు, కిచెన్ గార్డెన్ కోసం రూ.15.81 కోట్ల పనులు జరుగుతున్నాయి. 1959 బడులకు పాఠశాల గ్రాంట్స్ కింద రూ.2.01 కోట్లతో, 107 స్కూల్ కాంప్లెక్సులలో ఒక్కోదానికి రూ.28,700లు మంజూరు కాగా ఆ పనుల జరుగుతున్నాయి. 27 కేజీబీవీల్లో రూ.6.41 కోట్లతో మరమ్మతు పనులు సాగుతున్నాయి.

సంక్షేమం.. సంకల్పం

- దీపం-2 పథకాన్ని రెండో ఏడాదీ కొనసాగించేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. కర్నూలు జిల్లాలో 21.72 లక్షల మంది రూ.175.93 కోట్లు లబ్ధి పొందారు.
- ప్రతి తల్లి తన పిల్లలను బడికి పంపేలా కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. కర్నూలు జిల్లాలో 3,90,538, నంద్యాల జిల్లాలో 3,20,853 మంది విద్యార్థులు ఏడాదికి రూ.924.79 కోట్ల ప్రయోజనం పొందుతున్నారు.

సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు

శ్రీశైల ఆలయం, నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శివరాత్రి రోజున శ్రీశైలం క్షేత్రానికి 1.50 లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని.. ఇందుకోసం అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. శనివారం ఆమె ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివరాత్రి రోజున 20 గంటల పాటు భక్తులు ప్రశాంతంగా, సౌకర్యవంతంగా దర్శనం చేసుకునే విధంగా సమగ్ర ప్రణాళిక అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. భక్తులు త్వరగా దర్శనం పూర్తి చేసుకునేలా క్యూలైన్లు, భద్రతా ఏర్పాట్లు, ప్రసాద పంపిణీ వ్యవస్థలను సమర్థవంతంగా ఏర్పాటు చేశామని చెప్పారు. శుక్రవారం రోజున సుమారు 80 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని తెలిపారు. అటవీ మార్గంలో పాదయాత్రగా వచ్చే భక్తుల కోసం 13 ప్రాంతాల్లో తాగునీరు, అన్నదానం, వైద్య సేవలు, చలువ పందిళ్లు తదితర సదుపాయాలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అటవీ మార్గంలో అస్వస్థతకు గురైతే వెంటనే చికిత్స అందించేందుకు ఏడు అంబులెన్సులు, వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచామన్నారు. అవసరమైతే సమీప ఆసుపత్రులకు తరలించేలా ఏర్పాట్లు చేశామన్నారు. అటవీ మార్గంలో ప్రయాణించే వారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

DC డ్రస్ సర్కిల్ షాపింగ్ మాల్ ఆంధ్రప్రదేశ్ | కర్ణాటక
WANTED
* Store Manager (Salary upto 40,000/-) (Min 5yrs Exp. Req.in Retail Store Operations)
* HR cum ADVT Incharge (M) * Despatch (M)
* Senior Accountant (M/F) (Tally Compulsory)
* Electrician cum Plumber * Receivers (F)
* Security Incharge cum Driver * Helpers (M)
* Wash Room Cleaner * Security Guards (M)
ఆసక్తి గల అభ్యర్థులు 16.02.2026 (సోమవారం) ఉదయం 11.00 గంటలకు "డ్రస్ సర్కిల్" షాపింగ్ మాల్ అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్, కర్నూలు నందు సంప్రదించగలరు.

మహానందీశ్వర దర్శనం సర్వపాపహరణం
శ్రీ మహానందీశ్వర స్వామి వారి దేవస్థానం, మహానంది, నంద్యాల జిల్లా.
బ్రహ్మోత్సవ ఆహ్వానం
13-02-2026 నుండి 18-02-2026 వరకు
శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్ల
శ్రీ విశ్వావసు నామ సం.వార్షిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు
ఉదయం: మయూర వాహన సేవ | రాత్రి: వృషభ వాహన సేవ
15-02-2026 ఆదివారం మాఘ బహుళ చతుర్దశి రాత్రి 10.00 నుంచి తెల్లవారు జాము వరకు మహాశివరాత్రిని పురస్కరించుకొని రాత్రి 10 గం॥లకు లింగోద్భవకాల మహారుద్రాభిషేకం, అనంతరం రాత్రి తె॥న 3 గంటల నుండి లోకక్షేమార్థము "శ్రీ కామేశ్వరి, మహానందీశ్వరుల కళ్యాణవైభోగము" ముక్కోటి దేవతలు, మహర్షులు దిగిరాగా, వేలాది మంది భక్తుల సమక్షంలో ఆరు బయట పుష్ప మండపంలో అద్భుతంగా జరుగును.
ఆహ్వానించువారు: నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, కార్యనిర్వహణాధికారి, మహానంది దేవస్థానం మరియు దేవస్థానం సిబ్బంది



శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం.
మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు
SRISAILA DEVASTHANAM SARVAM · SIVAM · SATYAM
ముఖ్యకార్యక్రమాలు

తేదీ	సమయం	కార్యక్రమం
15-02-2026 మహాశివరాత్రి	సాయంత్రం: 5.30 గం.లకు	ప్రభోత్సవం
	రాత్రి: 7.00 గం.లకు	నందివాహనసేవ
	రాత్రి: 10.00 గం.ల నుండి	శ్రీ స్వామి వారికి లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పాగాలంకరణ
	రాత్రి: 12.00 గం.లకు	శ్రీ స్వామి అమ్మవార్ల దివ్య కల్యాణ మహోత్సవం
16-02-2026	సాయంకాలం: 5.00 గం.లకు	రథోత్సవం
	రాత్రి: 8.00 గం.లకు	తెప్పోత్సవం
17-02-2026	ఉదయం: గం. 9.45 లకు	పూర్ణాహుతి, కలశోద్వాసన, అవభృథం, వసంతోత్సవం, త్రిశూలస్నానం
	సాయంత్రం: గం. 6.00 లకు	సదస్యం, నాగవల్లి, ఆస్థానసేవ
	రాత్రి: గం. 7.30 లకు	ధ్వజావరోహణ
18-02-2026	రాత్రి: గం. 7.00 లకు	అశ్వవాహన సేవ
	రాత్రి: గం. 8.30 లకు	పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంత సేవ

పోతుగుంట రమేష్‌నాయుడు
ధర్మకర్తల మండలి అధ్యక్షులు
యం.శ్రీనివాసరావు, M.A., M.Ed.,
స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మరియు కార్యనిర్వహణాధికారి

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

గుండ్ల బ్రహ్మేశ్వరానికి ప్రత్యేక అనుమతులు

■ ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో అటవీశాఖ చర్యలు

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నల్లమల అభయారణ్యంలోని గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి భక్తులు వెళ్లేందుకు అటవీశాఖ అధికారులు ప్రత్యేక అనుమతులు మంజూరు చేశారు. అనుమతి నిరాకరించడంతో భక్తులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని.. శనివారం బడ్జెట్ సమావేశాల్లో ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి మంత్రి ఎన్ఎండీ.ఫరూక్, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిలు తీసుకెళ్లారు. స్పందించిన ఉప ముఖ్యమంత్రి.. గుండ్ల బ్రహ్మేశ్వరం ఆలయానికి వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా చూడాలని అటవీశాఖ ఉన్నతాధికారులకు సూచించారు. దీంతో శని, ఆదివారాలు రెండు రోజుల పాటు వాహనాల్లో దిగువ మెట్ల నుంచి వెళ్లేందుకు ప్రత్యేక అనుమతులు మంజూరు చేశారు. దీంతో భక్తులు శనివారం దిగువమెట్ల నుంచి గుండ్ల బ్రహ్మేశ్వరం ఆలయానికి వెళ్లారు.

క్వాంటమ్ సాంకేతికతపై అధ్యాపకులకు శిక్షణ

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఆర్‌యూ, క్లస్టర్ వర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో క్వాంటమ్ టెక్నాలజీలో అధ్యాపకులకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు రిజిస్ట్రార్ విజయ్‌కుమార్ నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలో ఈనెల 16 నుంచి 21వ తేదీ వరకు శిక్షణ కొనసాగుతుందన్నారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

శాలివాహన (కుమ్మర) అవివాహితులకు సువర్ణావకాశం

నేడు శాలివాహన (కుమ్మర) అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' శాలివాహన (కుమ్మర) అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, ఫిబ్రవరి 15న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

శివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ రాజకుమారి

శ్రీశైల ఆలయం, నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: శ్రీశైలంలో మహా శివరాత్రి ఏర్పాట్లను దేవాదాయ కమిషనర్ కె.రామ చంద్రమోహన్ శనివారం పరిశీలించారు. క్యూలైన్లలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులతో సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలన్నారు. పాగాలంకరణ ఏర్పాట్లను కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ సునీల్ షొరాణ్‌లు పరిశీలించారు. శ్రీశైలం క్షేత్రానికి భారీగా తరలివస్తున్న భక్తులకు సరైన వసతి సదుపాయాలు కల్పించేందుకు కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కార్తీకలు వివిధ ప్రాంతాలను పరిశీలించారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఆన్‌లైన్, కౌంటర్ విధానాల ద్వారా గదుల కేటాయింపు పారదర్శకంగా జరుగుతుందా లేదా అన్న విషయాలపై సమీక్షించారు. వృద్ధులు, చిన్నారులతో తరలివచ్చే కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

గజవాహనంపై ఉత్సవమూర్తులు

ఆలయ వీధుల్లో గ్రామోత్సవం

ముక్కంటి సన్నిధి.. మురిసిన భక్తకోటి

ఆకట్టుకుంటున్న విద్యుద్దీపాలంకరణ

మహాశివరాత్రికి శ్రీగిరి ముస్తాబైంది. ఇప్పటికే పెద్దఎత్తున భక్తులు, జ్యోతిర్ముడులు ధరించిన మాలధారులు ఇల కైలాసానికి చేరుకుంటున్నారు. స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో బారులుదీరారు. మరోవైపు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కమనీయంగా సాగుతున్నాయి. ఉత్సవ మూర్తులు వివిధ అలంకారాలతో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆదివారం మహాశివరాత్రి నేపథ్యంలో పాగాలంకరణ, బ్రహ్మోత్సవ కల్యాణం జరగనుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

కళాకారిణుల సాంస్కృతిక ప్రదర్శన

గ్రామోత్సవంలో యువతులు, బాలికల కోలాటం

ఆలయ వేళలు

● మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఆదివారం తెల్లవారుజాము 1.30 గంటల నుంచి 1.40 గంటల వరకు మంగళవాయిద్యాలు. ● 1.40 గంటల నుంచి 2 గంటల వరకు సుప్రభాతసేవ, విశ్వరూప దర్శనం, గోపూజ, కాలపూజ ● 2 గంటల నుంచి 2.20 గంటల వరకు మహామంగళహారతి ● 2 గంటల నుంచి సోమవారం రాత్రి 2 గంటలకు భక్తులకు దర్శనాలు కల్పిస్తారు. ● శ్రీశైల మహాక్షేత్రంలోని ఆలయ క్యూలైన్లను సర్వం సిద్ధం చేశారు. ఉచిత, రూ.200 శీఘ్ర దర్శనం, రూ.500 అతిశీఘ్ర దర్శనం క్యూలైన్లలో భక్తులకు మంచినీరు, అల్పాహారం, చిన్నపిల్లలకు పాలు, బిస్కెట్లు సరఫరా చేయనున్నారు.

మహాశివరాత్రి- ఉత్సవ క్రతువులు

● మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సాయంత్రం 5.20 గంటలకు శ్రీభ్రమరాంబా మల్లికార్జునస్వామివార్లకు ప్రభోత్సవం జరగనుంది. ● రాత్రి 7 గంటలకు ఆలయ ప్రాంగణంలో నంది వాహనసేవ ● 7-7.30 గంటల వరకు శ్రీమల్లికార్జునస్వామికి జగద్గురు పీఠాధిపతి చెన్నసిద్దరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి అభిషేకం నిర్వహిస్తారు.

పాగాలంకరణ.. బ్రహ్మోత్సవ కల్యాణం

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాత్రి 10 గంటల నుంచి 12 గంటల వరకు శ్రీమల్లికార్జునస్వామి ఆలయ విమానగోపురానికి, ముఖమండప నందులకు పాగాలంకరణ క్రతువు నిర్వహిస్తారు. బాపట్ల జిల్లా చీరాల మండలం హస్తినాపురం గ్రామానికి చెందిన పృథ్వీ సుబ్బారావు సోదరులు మల్లన్న ఆలయానికి పాగాలంకరణ చేయనున్నారు. సంప్రదాయాన్ని అనుసరించి, ఆలయంలో విద్యుద్దీపాలు ఆర్పివేసిన తర్వాత మల్లన్న ఆలయానికి దిగంబరంగా పృథ్వీ సుబ్బారావు తన సోదరులతో కలిసి పాగాలంకరణ చేయనున్నారు. పాగాలంకరణ వీక్షించేందుకు ప్రముఖులు, సిఫార్సు లేఖల వారికి హరిహరరాయగోపురం నుంచి అనుమతిస్తారు. పాగాలంకరణ పూర్తైన తర్వాత రాత్రి 12 గంటల నుంచి శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామికి బ్రహ్మోత్సవ కల్యాణం వైభవోపేతంగా జరుగనుంది.

స్పాన్సర్లకు ఘన సత్కారం

ఈనాడు, కర్నూలు: 'ఈనాడు 50, ఈటీవీ 30' వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా కర్నూలు నగరం లోని ఏపీఎస్పీ బెటాలియన్ మైదానంలో శనివారం నిర్వహించిన వేడుక విజయవంతం కావడానికి సహకరించిన స్పాన్సర్లకు 'ఈనాడు, ఈటీవీ' యాజమాన్యం తరఫున జ్ఞాపికలు అందజేశారు. రాజ్యసభ మాజీ సభ్యుడు, వ్యాపారవేత్త టీజీ వెంకటేశ్ చేతుల మీదుగా స్పాన్సర్లు, ఎంఎస్‌వోలకు జ్ఞాపికలు అందజేశారు.

మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్ చేతులమీదుగా జ్ఞాపిక అందుకుంటున్న ఫ్రీడం హెల్దీ కుకింగ్ ఆయిల్స్ డిస్ట్రిబ్యూటర్లు సుధాకర్, రాజేశ్

తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ రాయలసీమ, తెలంగాణ సేల్స్ ఇన్‌ఛార్జి రాజాసురేంద్రకుమార్

కూర్మం ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ కర్నూలు ఎండీ ఎం.శ్రీనివాసులు, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.చిన్మయానంద్

మార్గదర్శి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ ఫణిశ్రీనాథ్ తదితరులు

స్కందాన్షి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్, ఎండీ కె.సురేశ్‌కుమార్‌రెడ్డి

వస్త్రాలయ షాపింగ్ మాల్ ఎండీ పాటిల్ గోపాల్‌రెడ్డి, డైరెక్టర్ పాటిల్ వంశీధర్‌రెడ్డి

శ్రీసాయికృష్ణ బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ ఎండీ పండుగ గోవర్ధనరెడ్డి

అగ్రసేని గ్రూప్ ఛైర్మన్ బి.కె.సింగ్, అగ్రసేని హాస్పిటల్స్ ఎండీ డా.చైతన్య పవన్‌కుమార్ సింగ్

వెల్లా రియల్టీ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు ఛైర్మన్ సుజితారెడ్డి, ఎండీ పవన్‌కుమార్‌రెడ్డి

రామ్‌రాఘవేంద్రా చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎంవో మోహిత్ రాఘవేంద్రరెడ్డి

కర్నూలు విజయ పాలు, పాలపదార్థాల డిప్యూటీ జనరల్ మేనేజర్ వివేకానంద్

అపూర్వ బిల్డర్స్ ఛైర్మన్ శ్రీరాములు, ఎండీ మహేశ్

ఎంజీబీ కియా అసోసియేట్ తారకేశ్వర్, శ్రీనివాస్ జీఎం(సేల్స్), క్రాంతికుమార్ జీఎం (సర్వీస్)

శ్రీగోస్‌లైట్ మెడికల్ అకాడమీ కర్నూలు ప్రతినిధులు ఓబులేశ్, భారతి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కర్నూలు డిప్యూటీ జనరల్ హెడ్ నల్లు అనంతవెంకటకుమార్

ఆర్నోస్ కూల్‌డ్రింక్స్ కర్నూలు డిస్ట్రిబ్యూటర్లు జె.దుర్గాసింగ్, మురళి

కెనరా బ్యాంక్ కర్నూలు డివిజనల్ మేనేజర్ జి.సురేశ్‌కుమార్ తదితరులు

మన వీవీఐటీ యూనివర్సిటీ గుంటూరు మేనేజర్ ఐజే వెంకటేశ్వర్లు

అంబికా దర్బార్ బత్తి కర్నూలు డిస్ట్రిబ్యూటర్ అన్నపూర్ణ పర్ఫ్యూమ్ నాగరాజు

ఎస్‌కే మహేశ్, ఎంఎస్‌ఓ, టీజీవీ నెట్‌వర్క్ కర్నూలు

బి.శ్రీరామ్‌రెడ్డి, ఎంఎస్‌ఓ, నంద్యాల కమ్యూనికేషన్స్

ఎస్.కె.జిలానీ, ఎంఎస్‌ఓ, కిన్నెర కేబుల్ నెట్‌వర్క్, అవుకు

చంద్రశేఖర్‌గౌడ్, సురేశ్‌గౌడ్, ఎంఎస్‌ఓ, శివబాలాజీ కేబుల్ టీవీ, మారెళ్ల

షబ్బీర్‌బాషా, ఎంఎస్‌ఓ, జిరాక్స్ డిజిటల్ నెట్‌వర్క్, నందికొట్కూరు

ఎం.కె.సుంకలన్న, ఎంఎస్‌ఓ, జీకేఎస్‌ఎస్ కమ్యూనికేషన్స్, పత్తికొండ

మహానందిలో ఘనంగా గ్రామోత్సవం

మహానంది, న్యూస్‌టుడే: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మహానందిలో శనివారం కామేశ్వరీదేవి, మహానందీశ్వరస్వామి వారికి సింహవాహనం, శేషవాహన సేవలతో ఘనంగా గ్రామోత్సవాలు జరిగాయి. దేవస్థానం ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, ఏఈవో ఎర్రమల మధు ఆధ్వర్యంలో పండితులు రవిశంకరఅవధాని, వైద్యనాథ శివాచార్య, నాగేశ్వరశర్మ, ప్రధానార్చకులు అర్జునశర్మలు వేదోక్తంగా సుప్రభాతసేవ, బిందెసేవ, మహామంగళ హారతులు, రుద్రాభిషేకం, విశేష పూజలను, మహదాశీర్వాదం చేశారు. రాత్రి అక్షయ సోషల్ సర్వీస్ కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో 100 మందికిపైగా బాలికలు కూచిపూడి నృత్యాలను ప్రదర్శించారు. కార్యక్రమాన్ని టాలెంట్ సర్చ్ ఫౌండేషన్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి డాక్టర్ చింతాభట్ల వెంకటాచారి రికార్డ్ చేశారు. ● మహానంది పుణ్యక్షేత్రంలో కామేశ్వరీదేవి సహిత మహానందీశుని కల్యాణోత్సవానికి హైదరాబాద్‌కు చెందిన దాతలు చావలి బాలగణేశ్వర రావు, కామేశ్వరీ దంపతులు రూ.2 లక్షలు విరాళంగా అందజేశారు. నంద్యాలకు చెందిన భవనాశి వాసు, మహేష్ దంపతులు ముత్యాల తలంబ్రాలను ఈవో శ్రీనివాసరెడ్డికి అందజేశారు. ● భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని నంద్యాల ఏఎస్పీ జావళి స్పష్టం చేశారు. మహానందిలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.

సింహ వాహనంపై ఉత్సవమూర్తులు

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. Website:https://www.shriramfinance.in./auction
జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 50-760-114ఎ, 3వ అంతస్తు, శాంసంగ్ ప్లాజా పైన, గాయత్రి ఎస్టేట్, గుత్తి రోడ్డు, కర్నూలు జిల్లా - 518002.
బ్రాంచ్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 25/586, 1వ అంతస్తు, గుప్తా బిల్డింగ్స్, శ్రీనివాస నగర్, నంద్యాల, నంద్యాల జిల్లా - 518501.

శ్రీ కె అరుణ గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ లోని రూల్ 9(1) ప్రకారం జారీ చేయబడినది. గతంలో **24.12.2025** తేదీన జారీ చేసిన 30 రోజుల విక్రయ ఉద్దేశిత నోటీసు గడువు ముగిసిన తర్వాత జారీ చేయబడినది. చట్టం 54/2002 లోని ఆర్/డబ్ల్యూ 8(6) లోని సెక్షన్ 13(8) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం మీరు మీ రుణ విముక్తి హక్కు వినియోగించుకోవడంలో విఫలమైనందున, ఈ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడింది. దీని ద్వారా ఋణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు/సహ-దరఖాస్తుదారులు/సహ-ఋణగ్రహీతలకు సమాచారం అందించడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు మరియు తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటర్ వద్ద తాకట్టు/ఛార్జ్ చేయబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తులు, 'ఎక్కడ ఏది ఎలా ఉన్నది అది", "ఎలా ఉన్నది అలానే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో ఆ ప్రాతిపదికన" అనే పద్ధతిలో **దీ. 26.03.2026** తేదీన **ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 01.00 గంటల** వరకు విక్రయించబడతాయి. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు **దీ. 22.08.2022** నాటికి **రూ. 55,85,910/-** మరియు **దీ. 23.08.2022** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర రుసుముల వసూలు కోసం ఈ విక్రయం జరుగుతోంది. దీనికి సంబంధించి **SARFAESI** చట్టంలోని సెక్షన్ 13(2) కింద **దీ. 22.08.2022** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. క్రింద పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారులు

అగ్రిమెంట్ నెం. NADY1TF1903290016

ఋణగ్రహీత/హామీదారు(ల) పేర్లు మరియు చిరునామా: 1. అరుణ కె, భర్త: శ్రీ రమేష్ కటకం, హెచ్. నెం. 5-59, యర్రగుంట్ల (గ్రామం), సిరివెళ్ళ (మండలం), కర్నూలు జిల్లా, పిన్: 518563. **2. రమేష్ కటకం,** తండ్రి: శ్రీ కె. నాగరాజు, హెచ్. నెం. 5/62/1, యర్రగుంట్ల (గ్రామం), సిరివెళ్ళ (మండలం), కర్నూలు జిల్లా, పిన్-518563. **3. సురేష్ బాబు బి,** తండ్రి: శ్రీ బి. నాగభూషణం, హెచ్. నెం. 5-31, బత్తలూరు, యర్రగుంట్ల (గ్రామం), సిరివెళ్ళ (మండలం), కర్నూలు జిల్లా, పిన్-518563.

స్థిరాస్తి వివరణ: (కె. అరుణ గారికి చెందిన ఆస్తి): కర్నూలు జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, సిరివెళ్ళ సబ్-జిల్లా, సిరివెళ్ళ మండలం, యర్రగుంట్ల గ్రామ పంచాయతీ మరియు గ్రామం ఖాతాలు, వార్డు నెం. 5: **ఐటెమ్ నెం. 1:** సర్వే నెం. 280/2లో మొత్తం ఎకరా 8.15 సెంట్లలలో ఎకరా 0.06 1/2 సెంట్లు లేదా 0.026 హెక్టార్లు లేదా 314.6 చదరపు గజాల ఖాళీ స్థలంకు**హద్దులు: తూర్పు:** ముల్లా కరీం సాహెబ్ గారి భూమి, **పడమర:** ముల్లా హుస్సేన్ అహ్మద్ గారి భూమి, **ఉత్తరం:** వానికెందిన్నె నుండి యర్రగుంట్ల రోడ్డు, **దక్షిణం:** ముల్లా హుస్సేన్ అహ్మద్ గారి భూమి.

ఐటెమ్ నెం. 2: సర్వే నెం. 280/2లో మొత్తం ఎకరా 8.15 సెంట్లలలో ఎకరా 0.38 1/2 సెంట్లు లేదా 0.156 హెక్టార్లు లేదా 1863.4 చదరపు గజాల ఖాళీ స్థలంకు**హద్దులు: తూర్పు:** ముల్లా కరీం సాహెబ్ గారి భూమి, **పడమర:** రహమతుల్లా గారి భూమి, **ఉత్తరం:** ముల్లా హుస్సేన్ అహ్మద్ గారి భూమి, **దక్షిణం:** షేక్ బాషా గారి భూమి. ఐటమ్ 1 మరియు ఐటమ్ 2 కలిపి మొత్తం ఎకరా 0.45 సెంట్ల ఖాళీ స్థలం మాత్రమే. (ఈ ఆస్తి శిరివెళ్ళ ఎస్.ఆర్.ఓ యొక్క డాక్యుమెంట్ నెం: 730/2019కు అనుగుణంగా ఉంది). **తెలిసిన ఇతర భారములు: ఏమీ లేవు.**

అగ్రిమెంట్ నెం.	ఆస్తి యొక్క రిజర్వు ధర	ఇ.ఎం.డి మొత్తం	ఇ.ఎం.డి చెల్లించు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది	ఇ.ఎం.డి చెల్లించు తేది	ఆస్తి తనఖీ చేయు తేది
NADY1TF1903290016	రూ. 36,00,000/- (అక్షరాలా ముప్పై ఆరు లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 3,60,000/- (అక్షరాలా మూడు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి రూపంలో చెల్లించగలరు.	రూ. 10,000/-	26.03.2026	25.03.2026	24.03.2026

ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం. **9833922941**, శ్రీ గౌరవ్ నంబూదిరి **<gaurav.n@samil.in>** మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ జి. రఘునాథ్ రెడ్డి, సెల్: 7995070891,** నందు సంప్రదించగలరు. మరే ఇతర ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ **(https://eauctions.Samil.in/home)** ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ **https://www.shriramfinance.in/auction** ను చూడండి.

గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పునకనుసరించి ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : కర్నూలు, తేది: **14.02.2026.** సం/- (అధీకృత అధికారి)

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును.(రిటైర్డ్ పోలీస్‌డిపార్ట్మెంట్) గోల్డెన్‌ట్రేడింగ్ కం. ✆73821 14647.

REAL ESTATE

కర్నూలు సిటిలోని కల్లూరు చెన్నమ్మ సెంటర్ వద్ద 12x28 అడుగుల ఈశాన్యం పెరిగిన స్థలం అతితక్కువ ధరలో అమ్మబడును. సంప్ర ✆99595 57229.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 93999 55545.

FLAT FOR SALE

3 BHK Brand new flat 1600 square feet near Nandyal Checkpost, kurnool with interiors. Ph: 99667 39966, 96760 95290.

HOUSE FOR SALE

కర్నూలు సిటిలో పెద్దమార్కెట్ దగ్గర ఖండేరి వీధిలో ఇల్లు అమ్మకానికి గలదు సంప్ర: 70138 30072, 99667 91677.

LAND FOR SALE

Farm Land 3.2 Acres, 180 Feet NH Road facing, Near Panyam for Sale. Suitable for Commercial Purposes. Cont: 90141 82888.

జూపాడుబంగ్లా మండలము పారుమంచాల గ్రామంలో 3 ఎకరాల నల్లరేగడి పొలము అమ్మకమునకు కలదు. కొనదలచిన వారు సంప్ర: 89191 71764, 81068 38747.

PLOT FOR SALE

Plots available for sale near 100 ft road, Doctors colony, FCI colony- Contact: 93464 98408

కల్లూర్ రుక్మిణీనగర్ సూర్యదేవాలయం రోడ్డులో 220గ॥ స్థలం ★ **కల్లూర్ నిజాం స్కూల్** దగ్గర లలిత గ్రీన్‌సిటీలో 800గ॥ స్థలం అమ్మబడును. ✆ 98484 16864

133 Sq.yds కేవలం 1,00,000/- మాత్రమే. వినుకొండ పల్నాడు జిల్లా లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 99127 54545.

కర్నూలులో నంద్యాల రోడ్డులో టోల్‌గేట్ దగ్గర రెండున్నర సెంట్ల మూడు ప్లాట్లు అమ్మకానికి ఉన్నాయి సంప్ర: ✆ 94409 32989.

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 98485 31544. bit.ly/4rMldEv.

AGRICULTURE LANDS

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 73372 28262.

కర్నూలు జిల్లా నన్నూరు దగ్గర మెయిన్ రోడ్డుకు గోడౌన్ 26 సెంట్లలో 55X110 సైజుగల గోడౌన్ బాడుగకు ఇవ్వబడును. ✆70134 13353, 93938 28803.

JOBS

Wanted Staff Nurses, Experienced Cathlab Scrub Nurses, Marketing Executives, Pharmacists, Sri Vijaya Durga Cardiac Centre, Gayathri Estates, Kurnool. ✆ 95029 23838, 86986 05193.

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు డ్రైవర్ మరియు టెలికాలర్స్ కావలెను. మంచి జీతం. ✆ 63002 65849, 81064 22930.

కర్నూలు కొరియర్ లాజిస్టిక్ లో పనిచేయుటకు 1 సంవత్సరం అనుభవం ఉన్న కొరియర్ డెలివరీ బాయ్స్ కావలెను. సంప్ర: 85558 37909.

కర్నూలులోని R&M సుజూకి షోరూం నందు పనిచేయుటకు మార్కెటింగ్ & డిజిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 76609 04772, 87126 13140.

కొలిమిగుండాల, పట్నికోట UTCL వద్ద స్థలం కావలెను. ఎలక్ట్రిషియన్ ఆం.ప్ర లైసెన్స్‌హోల్డర్, ఇంజనీర్స్, మేకానికల్/ BE, డిప్లొమా ITI ఫిటర్స్. సంప్ర: 9573049515, 93420 42576.

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ: 18K to 20K. ✆96404 00073, 98485 71888.

అదితిచిరుధాన్యాలు ప్రై॥లి॥ కర్నూలు నందు టెలికాలింగ్ చేయుటకు 1సం॥ Exp మహిళలు కావలెను. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మాట్లాడగలగాలి & కంప్యూటర్ ఆపరేటింగ్ తెలిసి ఉండాలి.73868 74239.

ప్రొద్దుటూరు శ్రీ వాసవి పారామెడికల్ కాలేజి నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qua: డిగ్రీ సెల్: 83410 41767, 98858 37730.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 85209 80099, 85208 74499

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 28/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

TO LET

కర్నూలు బిర్లా కాంపౌండ్‌లో ఆధునిక వసతులతో 2BHK హౌస్ బాడుగకు కలదు. ఆఫీస్, ఫ్యామిలీస్, ఎంప్లాయిడ్ బ్యాచ్‌లర్స్‌కు ఇవ్వబడును. ✆ 94402 92702.

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

GYNAECOLOGY

డా॥ కె.అరవింద, MBBS, DNB, OBG గర్భిణి మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు, 2PM to 5PM & 5PM-9PM, శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

PHYSICIAN

డా॥కె.చంద్రమౌళిరెడ్డి, Gen. Med., IDCCM, జనరల్ ఫిజీషియన్, ఫెలో ఇన్ క్రిటికల్‌కేర్ యూనిట్, శ్రీసాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్‌లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 8897087874.

డా॥G.కుషల్‌ప్రసాద్, M.D., Gen., ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్, సత్యనారాయణ స్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆99669 25324.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: **99899 97628**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల గాంధీచౌక్, కొత్తపల్లి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వేడుకలకు నంద్యాల పట్టణంలోని శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. ప్రథమనంది, మల్లికార్జునస్వామి, సంజీవనగర్ రామాలయం, కాళికాంబ చంద్రశేఖరస్వామి

మహాశివరాత్రికి ఆలయాలు ముస్తాబు

ఆలయం, అమ్మ స్ఫటిక ఆలయంలో స్వామి అమ్మవార్లకు కల్యాణం నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారులు తెలిపారు. మహాశివరాత్రికి కొలనుభారతిలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏఈవో హరిదాసు తెలిపారు.

నంద్యాల

• నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

త్వరలో శనగకు మద్దతు ధర

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: శనగ రైతులు నష్టపోకుండా ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి ఆదేశాలు జారీ చేసినట్లు మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజరు హరినాథ్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో దాదాపు లక్ష ఎకరాల్లో శనగ పంటను సాగు చేశారని, ప్రభుత్వం మద్దతు ధర రూ.5875లకు కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. త్వరలో కొనుగోళ్లను ప్రారంభిస్తామని రైతులు దళారులను అమ్ముకుని మోసపోవద్దని సూచించారు.

తాగునీటిలో కాసుల వేట

☛ ప్రమాణాలు పాటించకుండానే శుద్ధజలం విక్రయం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: వేసవి కాలం వచ్చేసింది. నాలుగు నెలల పాటు భానుడు ప్రతాపం చూపనున్నాడు. దీంతో వేసవిలో ప్రైవేటు శుద్ధజల కేంద్రాల్లో తాగునీటికి డిమాండు పెరగనుంది. ఇదే అదనుగా నంద్యాల పట్టణంలో ప్రైవేటు నీటి శుద్ధ జల కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నిబంధనలు పాటించకుండానే ఇష్టానుసారం శుద్ధజలం పేరిట నీటిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. వీటి ద్వారా రోజూ పట్టణంలోని వేల సంఖ్యలో గృహాలకు, దుకాణాలకు నీటిని సరఫరా చేస్తున్నారు. భారీ స్థాయిలో భూగర్భ జలాలను తోడేస్తున్నా.. అక్రమంగా నీటి విక్రయాలు జరుగుతున్నా సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం. ప్రభుత్వం సరఫరా చేస్తున్న రక్షిత మంచినీరు సరిగా శుద్ధి చేయడంలేదు. పైపులైన్లు మురుగు కాల్వల్లో ఉండడం, లీకేజీలతో కలుషిత నీరు సరఫరా అవుతోంది. దీంతో ప్రజలు ప్రైవేటు శుద్ధజల కేంద్రాల నుంచి నీటిని కొనుగోలు చేస్తున్నారు.

నంద్యాలలో ఆటోలో తరలిస్తున్న నీటి క్యాన్లు

రూ. కోటికి పైగా వ్యాపారం

నంద్యాల పట్టణంలో సుమారు 63 వేలకు పైగా గృహాలు ఉన్నాయి. దాదాపు 3 లక్షల వరకు జనాభా నివసిస్తున్నారు. 150కి పైగా నీటి శుద్ధి కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 90శాతం వాటికి అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారు. అధికారులు వాటిపై చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. వీటి ద్వారా నెలకు రూ.కోటి వ్యాపారం జరుగుతుందని అంచనా. నంద్యాలలో ఎక్కువ మంది ప్రజలు శుద్ధ నీటిని కొనుగోలు చేసి తాగుతున్నారు. వేసవిలో శుద్ధ జలాలకు విపరీతమైన డిమాండ్ ఉంటోంది. క్యాన్ నీటిని రూ.10 నుంచి 20, చల్లని నీటి క్యాన్‌ను రూ.25 నుంచి రూ.30 ధరకు అమ్ముతున్నారు. ఈ నీటిని తాగి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు.

అనుమతులు లేకుండానే అమ్మకాలు

- నంద్యాలలో ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రాల్లో చాలా వాటికి అనుమతులు లేవు. అధికారుల తనిఖీలు కానరావడం లేదు.
- డబ్బాలు, క్యాన్లు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. ఫలితంగా ప్రజలు అపరిశుభ్రంగా ఉన్న క్యాన్లలోని నీటిని తాగి అనారోగ్యం బారినపడుతున్నారు.
- చాలా వాటికి సొంత బోర్లు లేవు. పురపాలక సంస్థ సరఫరా చేస్తోన్న నల్లా నీటినే ఆయా కేంద్రాల నిర్వాహకులు శుద్ధి చేసి సొమ్ము చేసుకుంటున్నారు.
- చాలా నీటి శుద్ధి కేంద్రాలకు భారత ప్రమాణాల సంస్థ(బీఎస్‌ఐ) నిర్ణయించిన ప్రమాణాలు ఉండడంలేదు.
- నీటిని పరిశీలించేందుకు ల్యాబ్ ఉండాలి. నీటిని నింపడం, శుద్ధి చేయడం కోసం 304 గ్రేడ్ స్టెయిన్‌లెస్ స్టీలు డ్రమ్ములు వాడాలి. నీటిని తప్పకుండా ఓజోనైజేషన్ చేయాలి.
- బీఎస్‌ఐ సంస్థకు నీటి నమూనాను నెలకోసారి పంపాలి. వారు అనుమతిస్తేనే నీటిని విక్రయించాలి. కానీ ఈ నిబంధనలు ఎవరూ పాటించడం లేదు.

ఓంకారం క్షేత్రంలో ఏర్పాట్లు పూర్తి

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాలకు వచ్చే భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ కర్నూలు జోన్ డిప్యూటీ కమిషనర్ గురుప్రసాద్ ఆలయ ఈవో నాగప్రసాద్‌ను ఆదేశించారు. శనివారం ఓంకార పుణ్యక్షేత్రాన్ని పరిశీలించారు. భక్తులకు అన్ని సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా దేవాదాయశాఖ అధికారి మోహన్, డివిజన్ తనిఖీ అధికారి హరిశ్చంద్రారెడ్డి, జనార్దన్, ఛైర్మన్ చెన్నారెడ్డి, ఆలయ పూజారి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

ఓంకారంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్

పాదయాత్రగా వచ్చిన ఎంపీ బైరెడ్డి శబరి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి శ్రీశైలానికి పాదయాత్రగా వచ్చారు. వెంకటాపురం నుంచి కాలినడక బయలు దేరిన ఆమె మార్గమధ్యలో చెంచులతో ముచ్చటించారు. ఎంపీతో పాటు భాజపా నాయకురాలు షబానా, తదితరులు పాల్గొన్నారు.

శింగవరంలో స్వామివార్ల కల్యాణోత్సవం

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: మండలంలోని శింగవరం గ్రామంలో వేంకటేశ్వర, ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమం శనివారం వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. పోటీల్లో పంచలింగాలపై బండిఆత్మకూరు, ఎంబాయ్‌పై ఓంకారం జట్లు విజేతలుగా నిలిచినట్లు నిర్వాహకులు మణికంఠనాయుడు తెలిపారు.

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఐటీడీఏ పరిధిలోని చెంచు గిరిజనుల ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పీవో వెంకట శివప్రసాద్ తెలిపారు.

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలం దేవస్థానంలో భక్తులకు అంగన్‌వాడీ వర్కర్స్ సేవలు అందిస్తున్నారు.

గడివేముల, న్యూస్‌టుడే: శ్రీదుర్గాభోగేశ్వర స్వామి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. గడిగరేవుల గ్రామంలో శ్రీదుర్గాభోగేశ్వరుని ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో స్వామి అమ్మవార్లకు ఊరేగింపు చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నంద్యాల గ్రామీణం, పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ శివారులోని శాంతిరాం వైద్యశాల సమీపంలో పాణ్యం మండలం బలపనూరు గ్రామానికి చెందిన శేఖర్(47) ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కారు ఢీకొనడంతో గాయాలయ్యాయి. అతన్ని శాంతిరాం వైద్యశాలలో చేర్పించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ట్రాఫిక్ సీఐ చాన్‌బాషా తెలిపారు. శేఖర్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఒప్పంద ఉద్యోగిగా పని చేస్తున్నారు. శేఖర్ కుటుంబానికి న్యాయం చేయాలని బలపనూరు గ్రామస్థులు, బంధువులు శాంతిరాం వైద్యశాల వద్దకు చేరారు. పోలీసులు, వైద్యశాల సిబ్బంది వారికి న్యాయం చేస్తామని నచ్చజెప్పడంతో సమస్య ముగిసింది.

సంక్షిప్త సమాచారం

నంద్యాల విద్య, న్యూస్‌టుడే: దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న, చిన్నపిల్లల తల్లులకు, 60సంవత్సరాలు పైబడిన ఉపాధ్యాయులకు పదో తరగతి మూల్యాంకన విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని నంద్యాల ఫ్యాప్టో ఛైర్మన్ కేవీ శివయ్య, కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, శ్రీనివాసులు అన్నారు.

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల ఎస్సార్బీసీ కాలనీలోని పరివర్తన లైఫ్ సెంటర్‌లో పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం గాంధీచౌక్‌లో ఉన్న కాళికాంబ చంద్రశేఖర స్వామి దేవస్థాన నూతన కమిటీని ఎంపిక చేసినట్లు ఈవో లక్ష్మీనారాయణ శనివారం తెలిపారు.

మహానంది, న్యూస్‌టుడే: విద్యార్థులు సరైన ఆరోగ్య జాగ్రత్తలు తీసుకుంటూ నులి పురుగులను నివారిస్తేనే ఆరోగ్యం బాగుంటుందని ఎంపీహెచ్‌ఈవో బీసీ హుస్సేన్ రెడ్డి అన్నారు.

నంద్యాల రైతునగరం: ప్రజారోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యతని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్ అన్నారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: జనరేటివ్ ఏఐ సృజనాత్మకతను పెంచడమే కాకుండా ఉద్యోగ అవకాశాలను భారీగా పెంచుతుందని శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం అన్నారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో చక్కటి ప్రేరణ కలిగించడంతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని విజయానికేతన్ పాఠశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి అన్నారు.

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: నంద్యాలకు చెందిన యశ్వంత్, నిలేష్, కార్తీక్, వరుణ్, సాయి హృతిక్, భవానీలు అండర్-12 సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైనట్లు శిక్షకుడు ప్రసన్నకుమార్ తెలిపారు.

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని మూడో పట్టణ సీఐ వేణుగోపాల్ అన్నారు. నందిపైపుల ఇండోర్ స్టేడియంలో జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో 30 ఏళ్లు పైబడిన వారికి ఉమ్మడి జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు.

మిడుతూరు, న్యూస్‌టుడే: మండలంలోని పీరు సాహెబ్‌పేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, శ్మశాన వాటికకు వెళ్లేందుకు సిమెంట్ రహదారి పనులకు తెదేపా నాయకులు సోమసుందర్ రెడ్డి భూమిపూజ చేశారు.

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో హోటళ్లు, దుకాణాలు, వ్యాపార సముదాయాలు, పూల దుకాణాల్లో రోజూ వెలువడే వ్యర్థాలు, చెత్తను రహదారిపై వేస్తే కేసులు నమోదు చేస్తామని కమిషనరు ఓబులేసు హెచ్చరించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా శనివారం పట్టణంలోని దుకాణాలు, హోటళ్ల యజమానులకు నోటీసులిచ్చారు.

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్ కార్మిక ద్రోహ బడ్జెట్ అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎన్నికల హామీల అమలుకు నిధులు కేటాయించలేదని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ విమర్శించారు. నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించకుండా యువతను మోసం చేసిందన్నారు.

నంద్యాల పట్టణం: నంద్యాలకు వచ్చిన మాజీ డీజీపీ అరుణ బహుగుణను తెదేపా నాయకులు ఎన్‌ఎండీ.ఫయాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పుల్వామా ఉగ్రదాడి జరిగి ఏడేళ్లు పూర్తయిన సందర్భంగా 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల త్యాగాలను స్మరిస్తూ నంద్యాల జిల్లా సీఏపీఎఫ్ (పారా మిలటరీ) మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

గడివేముల, న్యూస్‌టుడే: వీర సైనికులను స్మరించుకుంటూ గడివేములలో ఏబీవీపీ ఆధ్వర్యంలో 25 మంది రక్తదానం చేశారు.

కూసుమంచి, న్యూస్‌టుడే: తెలంగాణలోని ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయంలోకి ఓ కారు దూసుకెళ్లిన ప్రమాదంలో అందులో ఉన్న వ్యక్తి నీట మునిగి మృతిచెందాడు. మృతుడు నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలంలోని అల్లూరుకు చెందిన బొగ్గుల శ్రీనివాస్(48)గా పోలీసులు గుర్తించారు.

నీటి కుంటలో బాలుడి గల్లంతు!

నంది సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలంలోని గురు సదన్ పక్కన ఉన్న నీటి కుంటలో భక్తులకు చెందిన బాలుడు ఒకరు గల్లంతయినట్లు భావిస్తున్నారు. బ్రహ్మోత్సవాలు తిలకించేందుకు కర్నూలు జిల్లా ఆలూరు మండలం తుంబలవీడు గ్రామానికి చెందిన సల్లప్ప తన కుమారుడు ఎం.సిద్ధార్థతో కలిసి శ్రీశైలం వచ్చారు. వీరితో పాటు గ్రామస్థులు 500 మంది వరకు శ్రీశైలం వచ్చారు. సాయంత్రం స్నానం చేయడానికి సిద్ధార్థ వీఐజీ కాటేజీలు ఉండే గురు సదన్ పక్కన నీటి కుంటలోకి దిగి గల్లంతయినట్లు భావిస్తున్నారు. సిద్ధార్థకు చెందిన దుస్తులు నీటికుంట గట్టుపై ఉన్నాయి. నీటి కుంటలో గజ ఈతగాళ్లు దిగి గాలింపు చేపట్టారు.

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

క్రీడల్లో గెలుపోటములు సమానం

పోటీలను ప్రారంభిస్తున్న జడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

సంజామల, కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని జడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. మండలంలోని నాయునిపల్లె సమీపంలోని గుండు మల్లేశ్వరస్వామి ఆలయ మైదానంలో శివరాత్రి పండగ సందర్భంగా శనివారం రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను జడ్పీ ఛైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తుందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సమానమన్నారు. కార్యక్రమంలో సర్పంచులు గురివిరెడ్డి, మహేశ్వరరెడ్డి, నాయకులు కొండారెడ్డి, పీఈటీలు రామ్మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వైవీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏర్పాటై 19 నెలలైనా పీఆర్సీ కమిషన్‌ను నియమించకపోవడం దారుణమని యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు బి.వై.సుబ్బరాయుడు, జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్‌లు పేర్కొన్నారు. శనివారం స్థానిక తపాలాశాఖ కార్యాలయం వద్ద యూటీఎఫ్ నాయకులు పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. ఉపాధ్యాయ సమస్యలను పోస్టు కార్డు ద్వారా సీఎం చంద్రబాబుకు పంపుతున్నట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్రంలోని మంత్రులకు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు విద్యా రంగ సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని, స్పందించాలని వినతిపత్రాలు ఇచ్చామన్నారు. తమ సమస్యల సాధన కోసం ఈ నెల 17వ తేదీన చలో విజయవాడ రణభేరి 2.0ను చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు లక్ష్మీనాయక్, వెంకటరమణ, గోపాల్, అమీర్ బాషా, శివయ్య, శ్రీనివాసరెడ్డి, సాలయ్య పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

వడ్డెరల సమస్యలు పరిష్కరించాలని మంత్రులకు వినతి

బనగానపల్లి, న్యూస్‌టుడే: వడ్డెరల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర మంత్రులు ఎస్.సవిత, కొల్లు రవీంద్రకు వినతి పత్రం ఇచ్చినట్లు అఖిలభారత రాష్ట్ర వడ్డెర సంఘం కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు శనివారం తెలిపారు. వడ్డెర సంఘం నాయకులు అమరావతిలో మంత్రులను కలిసి వడ్డెర సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. శిల్పి సుబ్బరాయుడు మాట్లాడుతూ వడ్డెర ఫెడరేషన్ గ్రూపులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జేసీబీలు, టిప్పర్లు, కంకర మిషన్లు రాయితీపై ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. నంద్యాల జిల్లాలో వడ్డెరలు ఎక్కువగా ఉన్నారని సొసైటీలకు గాని, వ్యక్తిగతంగా మైనింగ్, లీజులు ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షుడు దేవర్ల మురళి తదితరులు పాల్గొన్నట్లు వెల్లడించారు.

మంత్రి ఎస్.సవితకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అహోబిలంలో భక్తుల సందడి

ఆళ్లగడ్డ గ్రామీణం, కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. దూరప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎగువ, దిగువ ఆలయాల్లోని స్వామి వారిని దర్శించుకున్నారు. పావన నృసింహస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. దిగువ అహోబిలంలో రష్యా దేశస్థులు సందర్శించి పూజలు నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: బేతంచెర్ల పట్టణంలో అగ్రికల్చర్ కార్యాలయం లైనులో నాలుగు రోజులకోసారి కుళాయి నీళ్లు వస్తున్నాయి. - **శివరామిరెడ్డి, బేతంచెర్ల.** ✔: కాలనీలో నీళ్ల సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం. - **మధుతేజారెడ్డి, మున్సిపల్ ఏఈ.**

?: నంద్యాల క్రాస్ రోడ్డులో వీరసాయి హోటల్ సమీపంలో పెద్దకాలువలో వ్యర్థాలు పోగయ్యాయి. - **స్థానికులు, బేతంచెర్ల.** ✔: కార్మికులతో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తాం. - **మధుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని చెత్తను జుర్రేరు వంతెన వద్ద వేస్తుండటంతో దుర్వాసన వస్తోంది. - **మహేష్, స్థానికుడు.** ✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి, ఈవో.**

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ?: అహోబిలం గ్రామంలో కొత్తకొట్టాల చెంచుగూడెంలో దోమల బెడద ఎక్కువైంది. - **పాములేటి, అహోబిలం.** ✔: దోమల నివారణ మందులు చల్లిస్తాం. - **నూర్జహాన్, ఎంపీడీవో.**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: శిరివెళ్లలోని బలిజపేట కాలనీలో కాల్వల్లో మురుగు ప్రవహించడం లేదు. - **రామయ్య.** ✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **అశ్విన్‌కుమార్, ఇన్‌ఛార్జి ఈవో.**

సంజామల, న్యూస్‌టుడే: ?: పేరుసోముల గ్రామం కొత్తబస్టాండు ప్రాంతంలో కుక్కల దాడులు ఎక్కువయ్యాయి. - **వెంకటేశ్వర్లు, స్థానికుడు.** ✔: గ్రామం నుంచి కుక్కలను తరలించేందుకు చర్యలు తీసుకుంటాం. - **రామసుబ్బయ్య, ఇన్‌ఛార్జి ఎంపీడీవో, సంజామల.**

రహదారులే.. కూరగాయల మార్కెట్లు

పరిశీలన

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక పరిధి పాతబస్టాండులో కూరగాయల మార్కెట్‌లో 48 దుకాణాలు, 74 అరుగులు ఉన్నాయి.. వాటి నుంచి రూ.లక్షల్లో బాడుగలు వసూలవుతోంది. కానీ వ్యాపారులు వారి అరుగులు కాదని.. నడిచే మార్గాలను ఆక్రమించి కూరగాయల గంపలను ఉంచి విక్రయిస్తున్నారు. ఫలితంగా వినియోగదారులు ఇరుకుగా ఉన్న దారుల్లో నడిచేందుకు అవస్థలు పడుతున్నారు. ఒక్కో అరుగుకు రూ.1,500 చొప్పున పన్ను వసూలు చేస్తున్నారు. కొంత మంది అరుగు దక్కించుకున్న వ్యాపారులు ఇతరులకు ఎక్కువ బాడుగలకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడంతోనే ఈ దుస్థితి ఏర్పడింది.

వినియోగదారులకు తప్పని అవస్థలు

పలుమార్లు కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు అధికారులను నిలదీసినా ప్రయోజనం లేకుండా పోయింది. మార్కెట్ పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించినా వారు బేఖాతరు చేస్తున్నారు. దాహార్తి తీర్చుకునేందుకు నీటి సౌకర్యం లేదు. తగినన్ని మరుగుదొడ్లు లేక, పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రంగా ఉండటంతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై కూరగాయల గంపలను ఉంచకుండా చేసి.. తగిన సౌకర్యాలను కల్పించాలని వినియోగదారులు కోరుతున్నారు.

ఆదాయమున్నా అసౌకర్యాలే..

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పట్టణంలో కూరగాయల మార్కెట్‌కు నీడ కరవైంది. వ్యాపారులు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ విక్రయాలు చేయాల్సిందే. సంతలో ఆక్రమణలతో కనీసం నడవాలన్నా ఇబ్బందులు పడాల్సిందే. వాహనాలకు పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో వినియోగదారులు వాహనాలను రోడ్ల మీదే నిలిపేస్తున్నారు. ఈ సంత నుంచి ఏటా రూ.20 లక్షల ఆదాయం పొందుతున్నా సౌకర్యాలు కరవయ్యాయి. ఇక్కడ ఒక్కో దుకాణానికి రూ.150 నుంచి రూ.250 వరకు బాడుగలు చెల్లిస్తుంటారు. సంత ప్రవేశ మార్గంలోనే ఇష్టానుసారంగా దుకాణాలు ఏర్పాటు చేస్తుండడంతో ప్రజలు, వ్యాపారుల రాకపోకలకు ఇబ్బందులు పడాల్సిన స్థితి నెలకొంది. మురుగు వ్యవస్థ అధ్వానంగా ఉంది.

అపరిశుభ్రంగా ఆళ్లగడ్డ సంత మార్కెట్

పట్టించుకోని యంత్రాంగం

సంత మార్కెట్ ప్రాంగణంలోనే దినసరి మార్కెట్ కూడా నిర్వహిస్తున్నారు. 40 వరకు దుకాణాల ద్వారా రోజుకు రూ.5 లక్షల వరకు వ్యాపారం జరుగుతుంది. దుకాణాలు రహదారిని ఆక్రమించుకుని ఏర్పాటు చేయడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఉన్నాయి. గేట్ల పేరిట ఆదాయం వస్తుందన్న ఆశతో గుత్తేదారుల ఎక్కడ పడితే అక్కడ దుకాణాల నిర్వహణకు అనుమతులు ఇస్తున్నారు. మార్కెట్ ఎదురుగానే వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ప్రవేశ మార్గంలో ఎక్కడా గేట్లు లేకపోవడంతో పశువులు ఇష్టానుసారంగా వస్తుంటాయి. పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. చుట్టుపక్కల ఉన్న వారు వ్యర్థాలను మార్కెట్ లోపలికి తెచ్చి పడేస్తున్నారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పట్టణ ఎస్సైగా చిన్న పీరయ్యయాదవ్ నియమితులయ్యారు. ఈయన పట్టణ ఎస్సైగా పనిచేస్తున్న నగీనా స్థానంలో ఆళ్లగడ్డకు బదిలీ అయ్యారు. శిరివెళ్ల ఎస్సైగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. పట్టణంలో శాంతిభద్రతల సమస్య, మహిళల రక్షణకు ప్రాధాన్యం ఇస్తామని ఆయన అన్నారు. సీఐ యుగంధర్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

నిధుల్లేక నిలిచిన నిర్మాణం

డోన్ పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 900 మందికి పైగా విద్యార్థులు అభ్యసిస్తున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం నాడు-నేడు కింద రెండు అదనపు గదులను మంజూరు చేశారు. ఒక్కో గది రూ.11.50 లక్షలు కేటాయించారు. గదులకు స్లాబ్ వరకు నిర్మించారు. నిధుల కొరతతో పనులు ఆపేశారు. ఫ్లోరింగ్, విద్యుత్తు, బండ పరుపు పనులు, పెయింటింగ్, కిటికీలు, తలుపులు ఏర్పాటు చేయలేదు. ఉన్న గదుల్లో విద్యార్థులు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

దారిపై దిమ్మె.. వాహనదారుల అవస్థ

బనగానపల్లె పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఉన్న దిమ్మె ప్రమాదాలకు నిలయంగా మారింది. బస్టాండు నుంచి బస్సులు బయటకు వెళ్లే మార్గంలో రెండు వరుసల రహదారి పక్కనే ఓ విగ్రహం ఏర్పాటు చేసేందుకు దిమ్మెను ఏర్పాటు చేశారు. రెండు వరుసల రహదారి కావడంతో దిమ్మె రెండు రోడ్లకు అడ్డుగా మారింది. ఇవతల రోడ్డు నుంచి అవతల రోడ్డుకు ద్విచక్ర వాహనదారులు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. పరస్పరం ఒకేసారి వాహనాలు ఎదురైతే ప్రమాదం బారిన పడక తప్పదు. అధికారులు స్పందించి దిమ్మెను తొలగించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బనగానపల్లి

కాలుష్యం కోరలు కమ్ముకుంటున్నాయ్

డోన్ పట్టణ శివారులోని జాతీయ రహదారిపై యువత ద్విచక్ర వాహనాలను వేగంగా అజాగ్రత్తగా నడుపుతున్నారు. ఇంజిన్ మంటలు వ్యాపించాయా అనేలా పొగలు వస్తున్నాయి. వాహనం వెనుకభాగంలోని సైలెన్సర్ నుంచి బాగా ఎత్తున పొగలు కక్కుతూ వెనుకవైపున వస్తున్న వాహనదారులు ముక్కుమూసుకునేలా కాలుష్యం కమ్ముకుంది. ఆ పొగలు ముందువైపు వెళ్తున్న వాహనాలు కూడా కనిపించని పరిస్థితి ఉంది. జాతీయ రహదారిపైనే వాహనాలు ఇలా కాలుష్యం చిమ్ముతూ వెళ్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరం. – న్యూస్‌టుడే, డోన్

స్తంభాలు మాయం.. ప్రమాద భయం

ఉయ్యాలవాడ మండలం ఇంజేడు- ఆళ్లగడ్డ రహదారి మార్గంలో కందర వాగు వంతెనపై ఆర్అండ్‌బీ అధికారులు అమర్చిన ఇనుప స్తంభాలను గుర్తుతెలియని వ్యక్తులు పెకలించి ఎత్తుకెళ్లారు. గతేడాది నవంబరులో అధికారులు వంతెనకు ఇరువైపులా రక్షణగా ఇనుప స్తంభాలు అమర్చారు. రెండు రోజుల క్రితం స్తంభాలు మాయమయ్యాయి. వంతెన వద్ద వాహనాలు ఎదురుగా వస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు వంతెనపై తక్షణమే రక్షణ స్తంభాలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఇంజేడు(ఉయ్యాలవాడ)

పొలం బాట అధ్వానం

ఆళ్లగడ్డ మండలంలోని పాతకందుకూరు గ్రామంలో కాలభైరవస్వామి ఆలయం నుంచి పొలాలకు వెళ్లే బాట అధ్వానంగా మారింది. దారి గుంతలతో నిండి దుర్భరంగా మారడంతో పొలాలకు వెళ్లేందుకు రైతన్నలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాతకందుకూరు, చింతకొమ్మదిన్నె శివార్లలోని వందలాది ఎకరాలకు వెళ్లాలంటే ఈ బాటలో ప్రయాణించాల్సిందే. దారి దుస్థితి కారణంగా దిగుబడులు తరలించే సమయంలో అవస్థలు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

సంక్షిప్త సమాచారం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పట్టణంలో సిద్ధప్ప దేవాలయం సమీపంలో రైతు ఎల్లకృష్ణకు చెందిన గడ్డివాముకి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టగా పూర్తిగా కాలిపోయింది.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పట్టణంలోని కేవీ సుబ్బారెడ్డి కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫేర్‌వెల్ కార్యక్రమం నిర్వహించారు.

అవుకు, న్యూస్‌టుడే: అవుకులోని గంగమాత ఆలయానికి పలువురు భక్తులు మకర తోరణం అందజేశారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: బి.నాగిరెడ్డిపల్లె గ్రామంలో శుక్రవారం రాత్రి సుదర్శన్‌కు చెందిన పశువుల పాక దగ్ధమైంది. ఒక ఆవు మృతి చెందగా, నాలుగు గేదెలు గాయపడ్డాయి.

రుద్రవరం, న్యూస్‌టుడే: రుద్రవరం గ్రామంలో పెద్దమ్మ దేవరను ఏప్రిల్ 20, 21 తేదీల్లో నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు శనివారం తీర్మానించారు.

డోన్, న్యూస్‌టుడే: డోన్ పట్టణ సమీపంలోని రామచంద్రమాలిక్‌బాబా ఆరాధన ఉత్సవాలు ఆదివారం నుంచి జరుగనున్నాయి. ఈనెల 19న రథోత్సవం, 20న నగరోత్సవం ఉంటుంది.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని పూడోట లింగావధూత ఆశ్రమంలో భేతేశ్వర స్వామి ఆలయంలో శివుడికి అన్నాభిషేకం నిర్వహించారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేసి 108 సిబ్బందికి అదనంగా నెలకు రూ.2 వేలు వేతనం పెంచడంపై సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: మండలంలోని జక్కసానికుంట్ల గ్రామంలో తెదేపా సీనియర్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి(78) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ తదితరులు నివాళులు అర్పించారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: సర్కిల్ పరిధిలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు సీఐ రాము శనివారం తెలిపారు.

యాగంటిలో ఘనంగా ధ్వజారోహణం

పూజలందుకున్న ఉత్సవమూర్తులు

యాగంటి (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయంలో శనివారం శివరాత్రి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ధ్వజారోహణం గావించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయాధికారి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ఉత్సవ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ మౌళీశ్వర రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, పాలకమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

విద్యుత్తు కాంతులతో ఆలయ ప్రాంగణం

శివోహం.. మహాబ్రహ్మోత్సవం

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్.కృష్ణాపురం గ్రామంలోని రామతీర్థం పుట్టాలమ్మ క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం పార్వతి, పరశురామ లింగేశ్వర స్వామి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఈవో సాయిజయచంద్రారెడ్డి తెలిపారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో రుద్రాభిషేకం చేసిన తర్వాత స్వామి, అమ్మవారి కల్యాణం ఉంటుందన్నారు.

కోవెలకుంట్ల, అవుకు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పండగ దినాన్ని పురస్కరించుకొని గ్రామాల్లో వెలసిన శివాలయాలను శనివారం ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. ఆలయాలకు రంగులు వేసి, విద్యుత్తు దీపాలతో అలంకరించారు. భక్తులు భారీగా తరలివెళ్లి పూజలు చేయనున్నారు.

డోన్, బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని బైనపల్లె గ్రామంలో నాగమల్లేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈనెల 16న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. దేవరబండ గ్రామంలో శివరాత్రి సందర్భంగా రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు.

నమో పరంధామ.. పరమాత్మ

టి.లింగందిన్నె(రుద్రవరం), న్యూస్‌టుడే: అహోబిలం పార్వేటోత్సవంలో భాగంగా స్వామి వార్ల ఉత్సవ పల్లకి టి.లింగందిన్నె గ్రామంలో విహరించింది. వివిధ తెలుపులపై కొలువైన ప్రహ్లాదవరద, జ్వాలానృసింహ స్వామి వార్లకు భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తమ తండ్రి ఏవీ సుబ్బారెడ్డిపై వ్యక్తిగత కక్షతో వేధింపులు చేయడాన్ని మానుకుని ఆళ్లగడ్డ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని తెదేపా నేత ఏవీ సుబ్బారెడ్డి కుమార్తె జస్విత అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ తమ సొంత స్థలంలో ఆక్రమణ ప్రవేశించి కమిషనర్ సాయంతో గోడను కూల్చివేశారన్నారు. దీనిపై తాము కోర్టుకు వెళ్లామన్నారు. గోడను నిర్మించుకోవచ్చని కోర్టు ఇంజక్షన్ ఉత్తర్వులు వచ్చాయన్నారు. ఆ మేరకు పోలీసు రక్షణతో గోడను నిర్మిస్తున్నామన్నారు.

అమర వీరులకు ఘన నివాళి

ఆళ్లగడ్డ, డోన్, న్యూస్‌టుడే: పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్లకు శనివారం ఆళ్లగడ్డలో ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని నాలుగు రహదారుల కూడలిలో సీఐ యుగంధర్, మానవతా సేవా సంస్థ కార్యదర్శి అమీర్‌బాషా పుల్వామా వీరుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. సైనికుల త్యాగాలతోనే దేశం సురక్షితంగా ఉందని సీఐ అన్నారు. ఎస్సైలు రామిరెడ్డి, వరప్రసాదు, జయప్ప, ప్రజ్ఞ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహబూబ్‌బాషా, ఇమ్రాన్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న సీఐ యుగంధర్ తదితరులు

నకిలీ ఔషధాల విక్రయాలు అరికట్టాలి

బనగానపల్లి, డోన్, న్యూస్‌టుడే: మెడికల్ దుకాణాల్లో నకిలీ మందుల విక్రయాలను నియంత్రించాలని సీపీఐ నాయకులు శివయ్య, సుబ్బారెడ్డి ఆరోపించారు. శనివారం బనగానపల్లి, డోన్ పట్టణాల్లో సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు ప్రధాన కూడళ్లలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నకిలీ మందులు ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆరోపించారు. ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఔషధ దుకాణాలను తనిఖీలు చేయాలన్నారు. తప్పుచేసిన దుకాణ యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి సంజీవయ్య


బనగానపల్లి: కార్యక్రమంలో పాల్గొన్న మాలమహానాడు నాయకులు

బేతంచెర్ల, బనగానపల్లి, న్యూస్‌టుడే: విలువలు గల రాజకీయ నాయకుడిగా, దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా పనిచేసిన దామోదరం సంజీవయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి అని తెదేపా క్రిస్టియన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మేకల నాగరాజు పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో సంజీవయ్య జయంతి వేడుకలను బేతంచెర్ల, బనగానపల్లి పట్టణాల్లో శనివారం నిర్వహించారు. తెదేపా నాయకులు వంశీ, మాధవ్, నాగరాజు పాల్గొన్నారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలు
డోన్ నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు.
శ్రీ కొత్తబుగ్గ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు డోన్

సంపద కరిగింది.. చెత్త మిగిలింది

◆ గ్రామాల్లో నిరుపయోగంగా కేంద్రాలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: చెత్తతో సంపద తయారు చేసే కేంద్రాలు ఎక్కడ చూసిన నిరుపయోగంగా మారిపోయాయి. గ్రామాల్లోని చెత్తను తీసుకెళ్లి సంపద కేంద్రాల్లో ఉంచి సిబ్బంది ద్వారా ఎరువుగా మార్చి పంచాయతీకి ఆదాయం తీసుకు రావాలని అప్పటి తెదేపా ప్రభుత్వం చెత్త సంపద సృష్టి కేంద్రాలు తీసుకొచ్చింది. గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో ప్రస్తుతం దిష్టిబొమ్మల్లా కనిపిస్తున్నాయి. గ్రామాల్లో తడి, పొడి చెత్త నిల్వ చేయలేక రోడ్లు, పొలాలు, చెరువుల వద్ద వ్యర్థాలను వేస్తున్నారు. కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బనగానపల్లిలో నిరుపయోగంగా సంపద సృష్టి కేంద్రం

రూ.లక్షల్లో ఖర్చు చేసినా..

ప్రతి గ్రామ పంచాయతీకి ఒకటి లెక్కన చెత్త సంపద కేంద్రాలు మంజూరు చేసి నిర్మాణం చేపట్టారు. ఒక్కో కేంద్రానికి రూ.7.50 లక్షలు ఖర్చు చేశారు. చాలా వరకు పనులు పూర్తి చేసి నిరుపయోగంగా మార్చారు. ప్రస్తుతం ఈ కేంద్రాల చుట్టూ ముళ్లకంపలు పెరిగి పోయాయి. కొన్ని కేంద్రాల్లో తొట్టెల నిర్మాణం పూర్తి కాలేదు. పైభాగాన రేకులు వేసి కింద ఇటుకలతో గోడలు కట్టి వదిలేశారు. రూ.లక్షల నిధులు నీళ్లపాలయ్యాయి. చెత్త సేకరించే హరిత రాయబారులకు వేతనాలు చెల్లించడం లేదు. కొన్ని కేంద్రాలు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిపోయాయి.

వినియోగంలోకి తెస్తాం –నరసింహారెడ్డి, డివిజనల్ అభివృద్ధి అధికారి

చెత్త సేకరణ కేంద్రాలు వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తాం. కొన్నిప్రాంతాల్లో మరమ్మతులు చేయాల్సి ఉంది. మరి కొన్నిచోట్ల చెత్త సేకరణ రిక్షాలు, వాహనాల అవసరం ఉంది. ఉన్నతాధికారులకు సమస్యలను తెలియజేసి నిధుల మంజూరుకు కృషి చేస్తాం. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను కేంద్రాలకు తరలించి వర్మీ కంపోస్టు తయారు చేసి పంచాయతీలకు ఆదాయం తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తాం.

నియోజకవర్గంలో చెత్త సేకరణ కేంద్రాలు వివరాలు..

మండలం	మొత్తం	పూర్తయినవి	వినియోగంలో ఉన్నవి	ఆగిపోయినవి
బనగానపల్లి	23	20	18	3
అవుకు	21	18	16	3
కొలిమిగుండ్ల	23	20	17	3
సంజామల	19	16	13	3
కోవెలకుంట్ల	17	15	14	2

శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం
యాగంటి క్షేత్రం, బనగానపల్లె మం, నంద్యాల జిల్లా.
యాగంటి బ్రహ్మోత్సవాలకు తరలిరండి..
మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు -2026
శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి కృపకటాక్షములు కావాలని కోరుకుంటున్నాము.
14-02-26 శనివారము: ధ్వజారోహణము
15-02-26 ఆదివారము: మహాశివరాత్రి జాగరణ
16-02-26 సోమవారము: శ్రీ స్వామి వారి కళ్యాణోత్సవం
17-02-26 మంగళవారము: సాయంత్రం 4.00 గంటలకు స్వామివారి రథోత్సవం
18-02-26 బుధవారము: ఉదయం శివదీక్షా విరమణ, పూర్ణాహుతి, నాగవల్లి, వసంతోత్సవం, తెప్పోత్సవం.
ప్రతి సోమవారము పల్లకి సేవోత్సవము
ప్రతి నెల మాస శివరాత్రి రోజున శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి కళ్యాణము, ఆరుద్ర నక్షత్రము రోజున ప్రత్యేక పూజలు
బి.మౌళీశ్వర రెడ్డి గారు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ & ఆలయ కమిటీ సభ్యులు, యాగంటి క్షేత్రం
డి. పాండురంగారెడ్డి గారు

(c) eenadu

ఈనాడు ఒడిశా

అన్ని జిల్లాల్లో పరిశ్రమలు / ● కేంఝర్‌లో ముఖ్యమంత్రి మోహన్

సీఎం మోహన్‌కు గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: తమ ప్రభుత్వం అన్ని జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని, ఈ ధ్యేయంతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని, ప్రాంతీయ అసమానతలకిక తావులేదని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. శనివారం కేంఝర్‌లో పర్యటించిన ఆయన రూ.100 కోట్ల వ్యయంతో కూడిన టెక్స్‌టైల్ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇందులో 1,200 మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. ధరణీధర్ విశ్వవిద్యాలయంలో రూ.187 కోట్ల వ్యయంతో కూడిన విపత్తుల నియంత్రణ, డేటా కేంద్రం ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఇది ఐటీశాఖ ఆధీనంలోని ఓకాక్ ద్వారా భువనేశ్వర్‌లోని ప్రధాన కేంద్రంతో సంధానమై ఉంటుంది. విపత్తు సమాచార తెలియపరుస్తుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కేంఝర్ జిల్లా భూకంపాల జోన్-2లో ఉన్నందున ఈ డేటా కేంద్రం ప్రారంభిస్తున్నామన్నారు. ఇంతవరకు రాష్ట్రం నుంచి ఖనిజాలు ఎగుమతులు అయ్యేవని, ప్రస్తుతం ఈ సంపదను ఇక్కడ సద్వినియోగం చేయడానికి వీలుగా నిర్మాణాలు జరుగుతాయన్నారు. ఉక్కు, అల్యూమినాకే పరిమితం కాకుండా అన్నిరకాల పరిశ్రమలు ఏర్పాటవుతాయని, సమృద్ధ ఒడిశాకు ఇవి బాటలు వేస్తాయన్నారు. కార్యక్రమంలో కేంఝర్ ఎంపీ అనంతనాయక్, ఎమ్మెల్యేలు అఖిల్ నాయక్, ఫకీర్‌మోహన్ నాయక్, పాలనాధికారి విశాల్‌సింగ్, ఓకాక్ సీఈఓ ప్రదీప్‌కుమార్ రౌత్ తదితర అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేంఝర్ మోహన్ సొంత జిల్లా కాగా తన పర్యటన నేపథ్యంలో మిత్రులు, అభిమానుల్ని కలిశారు. సీఎంను సభలో గజమాలతో సత్కరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

ప్రత్యేక హోదా కోసం లేఖ రాయండి

సస్మిత్ పాత్ర్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఒడిశాకు ప్రత్యేక హోదా కల్పించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని, డబుల్ ఇంజిన్ పాలనలో దీన్ని నెరవేర్చాలని బిజద రాజ్యసభ ఎంపీ సస్మిత్‌పాత్ర్ కోరారు. శనివారం దిల్లీలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తామని, అధికారంలోకి వస్తే దీన్ని నెరవేరుస్తామని 2014 ఎన్నికల సమయంలో భాజపా నేతలు వాగ్దానం చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కేంద్రం, రాష్ట్రంలో భాజపా అధికారంలో ఉందని, ఇప్పుడే ఈ హామీని నెరవేర్చుకోవాలని పాత్ర్ సూచించారు.

విద్యా ప్రమాణాలతోనే రాష్ట్రాభివృద్ధి: సీఎం

సంచిక ఆవిష్కరిస్తున్న సీఎం మోహన్, ఇతర అతిథులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: విద్యా ప్రమాణాలతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, దీన్ని దృష్టిలో పెట్టుకుని విద్యకు బడ్జెట్‌లో పెద్ద మొత్తాలు కేటాయిస్తూ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. శనివారం సాయంత్రం జాజ్‌పూర్ జిల్లా వ్యాసనగర్ పీఎంశ్రీ ఉన్నత పాఠశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల్ని చదివించి ప్రయోజకులను చేయాలని, అర్ధాంతరంగా పాఠశాలలు మాన్పించొద్దని సూచించారు. కేంద్ర విద్యా విధానంలో భాగంగా 45,000 శిశువాటికలను ప్రారంభించామని, గోదావరీశ్ మిశ్ర ఆదర్శ విద్యాలయాల పథకానికి రూ.1,200 కోట్లు కేటాయించి 2,200 పాఠశాలలు ఏర్పాటు చేశామన్నారు. వందేళ్లకు పైబడిన పురాతన విద్యాలయాలకు ఆధునికీకరణ, విస్తరణ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో జాజ్‌పూర్ ఎంపీ రవీంద్ర నారాయణ బెహర, ఇతర ఎమ్మెల్యేలు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యావ్యవస్థ తదితరాలపై సంచిక ఆవిష్కరించారు.

దొంగనుకొని సామూహిక దాడి: వ్యక్తి మృతి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా భంజనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని సార్దుల గ్రామంలో శుక్రవారం రాత్రి దొంగతనానికి వచ్చాడన్న అనుమానంతో శుక్రవారం ఓ వ్యక్తిపై గ్రామస్థులు సామూహికంగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడ్డ ఆయన భంజనగర్ ఆసుపత్రిలో శనివారం మృతిచెందాడు. హతుడు కొంధమాల్ జిల్లా జి.ఉదయగిరి పోలీసు స్టేషన్ పరిధిలోని కురుముంగియా గ్రామానికి చెందిన బాణధర ప్రధాన్ (40)గా గుర్తించినట్లు అదనపు ఎస్పీ రంజన్ కుమార్ దే విలేకరులకు చెప్పారు. ఈ ఘటనపై ఠాణా అధికారి జీబనానంద జెనాతో ప్రత్యేక బృందాల్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు.

కటక్ కలెక్టర్‌కు రాజ్యసభ శ్రీముఖం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్ పాలనాధికారి దత్తాత్రేయ బావుసాహెబ్ సిందె రాజ్యసభ ఆగ్రహం చవిచూశారు. ఆయనకు సభలో సచివాలయ అధికారి సాకేత్‌కుమార్ శ్రీముఖం (నోటీసు) పంపించారు. ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి రాజ్యాంగ ధిక్కరణ వ్యవహారంలో ఇరుక్కుపోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.

సంగ్రహాలయంలో ఎంపీ పేరు లేనందుకు

జనవరి 23న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు కటక్‌లోని నేతాజీ భవన్‌లో జరిగాయి. ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఉపరాష్ట్రపతి నేతాజీ సంగ్రహాలయంలో వివిధ కార్యక్రమాలను ప్రారంభించారు. ఆవిష్కరణ శిలాఫలకంలో ప్రముఖుల పేర్లున్నా, కటక్‌కు చెందిన బిజద రాజ్యసభ సభ్యుడు దేబాశిష్ సామంత్రాయ్ పేరు లేదు. ఆయనకు ఆహ్వానపత్రం యంత్రాంగం పంపించలేదు. కార్యక్రమానికి పాలనాధికారి దత్తాత్రేయ అధ్యక్షత వహించి పర్యవేక్షించారు. దీన్ని సీరియస్‌గా పరిగణించిన సామంత్రాయ్ రాజ్యసభలో ప్రస్తావించి ఛైర్మన్ రాధాకృష్ణన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇది సభ్యుని గౌరవానికి భంగం కలిగిస్తోందని, దీన్ని రాజ్యాంగ ధిక్కరణ, హక్కుల ఉల్లంఘనగా పరిగణించి చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రోటోకాల్ పట్టించుకోలేదు

సామంత్రాయ్ శనివారం కటక్‌లో విలేకర్లతో మాట్లాడుతూ కటక్ పాలనాధికారి ప్రోటోకాల్ పట్టించుకోలేదన్నారు. దత్తాత్రేయ సమర్థ అధికారి అని, ఆయనపై తనకెలాంటి కక్ష లేదని, ఇదివరకు జరిగిన కార్యక్రమాలకు తనను ఆహ్వానించిన ఆయన నేతాజీ వేడుకలకు పిలవకుండా విస్మరించారని వివరించారు. శిలా ఫలకంలో తన పేరు విస్మరించారని, ఇది రాజ్యసభ గౌరవానికి భంగమని భావించి రాజ్యసభ అధ్యక్షుని దృష్టికి తెచ్చినట్లు చెప్పారు. సభలో తానీ అంశం ప్రస్తావించిన సమయంలో మరో ఇద్దరు బిజద ఎంపీలు సమర్థించినట్లు తెలిపారు. దీనిపై ఐఏఎస్ అధికారులకు సంబంధించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రెయినింగ్ (డీఓపీటీ) చర్యలు తీసుకోనుందన్నారు.

రాజ్యసభలో దేబాశిష్ సామంత్రాయ్

పాలనాధికారికిది ఇబ్బందికరం

రాజ్యసభ సచివాలయం అధికారి సాకేత్‌కుమార్ పాలనాధికారికి శ్రీముఖం పంపించిన నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) అనూగార్గ్ దత్తాత్రేయ వివరణ కోరవచ్చు. డీఓపీటీ పరిశీలన తర్వాత చర్యల కోసం రాజ్యసభ ప్రివిలైజ్ కమిటీకి సిఫార్సు చేస్తే పరిస్థితి మరింత జటిలమవుతుంది. ప్రివిలైజ్ సంఘంలో అన్ని పార్టీల ఎంపీలుంటారు. ఇది కోర్టుతో సమానం. అవసరమైతే పాలనాధికారిని దిల్లీకి పిలిపించి వివరణ కోరే అవకాశం ఉందని రాజ్యాంగ నిపుణులు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం దత్తాత్రేయ సెలవుల్లో ఉన్నందున ఈ వ్యవహారంలో ఆయన స్పందన తెలియలేదు.

దత్తాత్రేయ బావుసాహెబ్ సిందె

‘ఈ-లోక్‌భవన్ ఒడిశా’ శుభారంభం

● ప్రజలకు చేరువ చేస్తుందన్న గవర్నర్

లోక్‌భవన్ యాప్ ప్రారంభిస్తున్న గవర్నరు హరిబాబు, ఇతర అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని లోక్‌భవన్‌లో శుక్రవారం రాత్రి ‘ఈ లోక్ భవన్ ఒడిశా యాప్’ సేవలు ప్రారంభమయ్యాయి. దీన్ని శుభారంభం చేసిన గవర్నరు కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ భారతదేశంలో వెబ్-ఆధారిత ప్లాట్ ఫార్మ్ ఒడిశా లోక్‌భవన్ మొట్టమొదటిది కాగా ప్రజలకిది సేవలను చేరువ చేస్తుందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ డిజిటల్ ఇండియా కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో లోక్‌భవన్‌లో ఈ-సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. దీనివల్ల ప్రజలు ఇక్కడికి రావడానికి సునాయాసంగా అనుమతులు పొందగలుగుతారు. గవర్నరు ప్రిన్సిపల్ కార్యదర్శితో సంప్రదింపులకు వెసులుబాటుంది. యాప్ ప్రారంభ కార్యక్రమంలో గవర్నరు ప్రిన్సిపల్ కార్యదర్శి రూపారోషన్ సాహు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇటీవల కాలంలో భువనేశ్వర్ రాజ్‌భవన్‌కు లోక్‌భవన్‌గా ప్రకటించారు. దివంగత ప్రధాని అటల్‌బిహారి వాజ్‌పేయీ గౌరవార్థం అటల్ వనం, ఎకోలాజికల్ పార్కు, సౌరశక్తి చాలిత వ్యవస్థ, ఈ-వాహనాల వ్యవస్థ తదితరాలు ప్రారంభమయ్యాయి. ‘ఎట్‌హోం’ పేరిట హరిబాబు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాల్లో అన్నివర్గాల ప్రజలు లోక్‌భవన్ సందర్శిస్తున్నారు.

నిండుగా పూత మారేనా రైతుల తలరాత



నిండు పూతతో మామిడి చెట్టు

రాయగడ గ్రామీణం,న్యూస్‌టుడే: జిల్లాలో ఈ ఏడాది మామిడి పూత నిండుగా ఉన్నప్పటికీ రైతుల్లో మాత్రం ఆందోళన వీడడం లేదు. ఈసారైన మా తలరాత మారుతుందా అన్న ఆలోచనలో ఉన్నారు. ఏటా మామిడి పూత నిండుగా పూచినా, వాతావరణ మార్పులు కారణంగా కాపునకు ముందే పువ్వు రాలిపోతోంది. దాంతో పంటలపై ఎంతో ఆశతో ఉన్న రైతుల్లో దిగులు తప్పడం లేదు. జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో అత్యధికంగా వెనుకబడిన ప్రాంతమైన కాశీపూర్‌లో ఎక్కువగా మామిడి పండిస్తున్నారు అందుకు ప్రభుత్వ పరంగా హార్టికల్చర్ (ఉద్యాన వన) శాఖ వారు మంచి ప్రోత్సాహం అందిస్తున్నారు. రైతులకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తున్నామని జిల్లా ఉద్యానవన అధికారి చంద్రమోహన సాహు తెలిపారు. ఇప్పటి వరకు పదివేల హెక్టార్ల విస్తీర్ణంలో మామిడి ఉత్పత్తి అవుతుంది. దానికి తోడు గత ఐదు సంవత్సరాల్లో మరో ఐదు వేల మొక్కలు నాటినట్లు తెలిపారు.

గత ఐదు సంవత్సరాల్లో పంట విస్తీర్ణం

సం	హెక్టార్లలో
2020-21	307
2021-22	2076
2022-23	981
2023-24	451
2024-25	1411

రైతులకు సహకరిస్తున్నాం

మామిడి పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తూ వారికి అన్నివిధాల సహాయం అందిస్తున్నాం. దిగువ సిబ్బంది క్షేత్రస్థాయి పర్యటనలతో ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తున్నారు.

– చంద్రమోహన సాహు, జిల్లా ఉద్యానాధికారి

అర్హులందరికీ ఓటరు జాబితాలో చోటు

రేడియో ప్రసారకులతో ఎస్ఈసీ గోపాలన్, ఇతర అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: అర్హులందరికీ ఓటరు జాబితాలో చోటు కల్పించి, అనర్హులను తొలగించడానికి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం చేపట్టినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (ఎస్ఈసీ) ఆర్.ఎస్.గోపాలన్ చెప్పారు. శనివారం భువనేశ్వర్‌లోని ఎస్ఈసీ కార్యాలయంలో రేడియో ప్రసారకులకు ఎస్ఐఆర్‌కి సంబంధించి సమగ్ర అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ 18 ఏళ్ల వయసున్న భారతీయులందరికీ ఓటరు జాబితాలో చోటు కల్పించడం ధ్యేయమన్నారు. తప్పిదాలు చక్కదిద్దడం, మృతులు, అనర్హుల తొలగింపునకు ప్రాధాన్యతిచ్చామన్నారు. ఎస్ఐఆర్‌పై సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సహాయ ఎస్ఈసీ సుశాంత్‌కుమార్ మిశ్ర, డిప్యూటీ అధికారి లక్ష్మీప్రసాద్ సాహు, రేడియో ప్రసారకులు పాల్గొన్నారు.

అన్నమయ్య కీర్తనల ఆలాపన

కీర్తనలు ఆలపిస్తున్న మహిళలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక డైమండ్ ట్యాంకు రోడ్డులోని శ్రీ విరాట్ పోతులూరు వీర బ్రహ్మేంద్ర స్వామీజీ మందిరంలో జరుగుతున్న వార్షిక నవరాత్రోత్సవాల్లో శుక్రవారం రాత్రి ‘అన్నమయ్య సంకీర్తనా రవళి బృందం’ (బ్రహ్మపుర) ఆధ్వర్యంలో అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. మందిరం ఆవరణలోని మండపంలో నిర్వహించిన ఇందులో వి.కృష్ణలత, ప్రత్తి ప్రమీల, జి.లలిత, కె.హేమ నాగిణి ఆధ్వర్యంలో బృందం మహిళలు మధురంగా కీర్తనలు ఆలపించారు. హార్మోనియంపై టి.తరణిరావు, తబలాపై కె.నమశ్శివాయ చక్కని సహకారం అందించారు.

షిప్‌యార్డ్ సందర్శించిన సీఎస్

బాలికలతో కలిసి భోజనం చేస్తున్న సీఎస్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పరదీప్ పర్యటనకు వచ్చిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) అనూగార్గ్ శనివారం షిప్‌యార్డ్‌ను సందర్శించి విస్తరణ పనులు తిలకించారు. పోర్టు ట్రస్ట్ అధ్యక్షుడు పి.ఎల్.హరనాథ్ ఇంతవరకు జరిగిన నిర్మాణాల గురించి విపులంగా వివరించి చూపించారు. అనంతరం పరదీప్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులతో కలిసి సీఎస్ మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో జగత్సింగ్‌పూర్ పాలనాధికారి జె.సోనాల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

పవర్ ప్రాజెక్టు పరిధిలోనే అంధకారం

నిరసన తెలుపుతున్న తెంతులిగుమ్మ పంచాయతీవాసులు

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొయిపరిగుడకు చెందిన తెంతులిగుమ్మ సమితివాసులు శనివారం స్థానిక మీనాక్షి పవర్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నిరసనలు తెలిపారు. పంచాయతీకి చెందిన 8 గ్రామాల ప్రజలు ర్యాలీగా వచ్చి కార్యాలయం ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. లక్ష్మణ నాయక్ జన్మస్థలం అయిన తెంతులిగుమ్మలో విద్యుత్తు ప్రాజెక్ట్ నిర్మించి ఆ పంచాయతీని అంధకారంలోకి నెట్టారని ఆరోపించారు. పంచాయతీకి చెందిన కృష్ణచంద్ర పూజారి మాట్లాడుతూ తెంతులిగుమ్మ పంచాయతీ పరిధిలో 8 గ్రామాలకు విద్యుత్ సరఫరా లేదని అంధకారంలో ఉంటున్నామని, మా ప్రాంతంలో విద్యుత్ ఉత్పాదన చేస్తూ మమ్మల్నే అంధకారంలోకి నెట్టేశారని అన్నారు. పవర్ ప్రాజెక్ట్ పరిధిలో ప్రాంతీయ అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చారని కానీ కనీస అభివృద్ధి లేదని, గ్రామాలకు అంబులెన్స్ సేవలు అందిస్తామన్నారని, వాస్తవానికి ఎలాంటి సదుపాయాలు కల్పించలేదని ఆరోపణలు చేస్తూ నిరసన చేపట్టారు.

నిజమా.. నకిలీనా?

● కేబీకే డివిజన్ పేరుతో వెలసిన మావోయిస్టు బ్యానర్లపై కానరాని స్పష్టత

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లాలో శుక్రవారం మూడుచోట్ల నుంచి స్వాధీనం చేసుకున్న మావోయిస్టు బ్యానర్లు నిజమైనవా లేక నకిలీనా అన్నది సందేహంగా మిగిలింది. కేబీకే డివిజన్ పేరుతో వెలసిన ఈ బ్యానర్లపై ఇప్పటికీ ఎలాంటి స్పష్టత కానరాలేదు. దర్యాప్తు పూర్తయ్యాకే వివరాలు వెల్లడిస్తామని పోలీసు యంత్రాంగం దాటవేస్తోంది. దీంతో స్థానికుల్లో, మరీ ముఖ్యంగా పారిశ్రామికవేత్తల్లో భయాందోళనలు నెలకొన్నాయి. దక్షిణ ఒడిశాలో ఇప్పటి వరకు బీజీఎన్ (వంశధార, గుముసుర, నాగావళి), కేకేబీఎన్ (కలహండి, కొంధమాల్, బౌద్ధ్, నయాగఢ్) అనే రెండు డివిజన్ల పేరుతో బ్యానర్లు దర్శనమివ్వడం పోలీసులకు తలనొప్పిగా మారింది. ఏదో ఒకచోట అంటే ఏమో అనుకోవచ్చు, కానీ జిల్లాలో ఒకేరోజు మూడుచోట్ల మావోయిస్టు బ్యానర్లు కనిపించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఇటీవల పలువురి లొంగుబాటు

తాజాగా 37 మంది మావోయిస్టులు మల్కాన్‌గిరి, రాయగడలో పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. 2025 డిసెంబరులో మల్కాన్‌గిరిలో 22 మంది, ఈ ఏడాది ఫిబ్రవరి 7న రాయగడలో 15 మంది లొంగిపోయారు. దీంతో రాష్ట్రంలో ప్రస్తుతానికి 35 నుంచి 40 మంది మావోయిస్టులు మాత్రమే ఉండొచ్చని తాజాగా రాయగడలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో అదనపు డీజీపీ సంజీవ్‌కుమార్ పండా వెల్లడించిన విషయం తెలిసిందే. మార్చి 31 లోగా మావోయిస్టులు లొంగిపోతారని పోలీసు యంత్రాంగం ఆశాభావం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో తాజా బ్యానర్లు తీవ్ర కలకలం రేపాయి.

దుమ్మాగూడలో మావోయిస్టు బ్యానరును స్వాధీనం చేసుకున్న జవాను

కేబీకే అంటే ఏంటి?

ప్రభుత్వ రికార్డుల్లో కేబీకే అంటే కలహండి-బొలంగిర్-కొరాపుట్‌గా పేర్కొన్నారు. దీని పరిధిలో కలహండి, కొంధమాల్, బౌద్ధ్, కొరాపుట్, రాయగడ, నవరంగపూర్, నువాపడ, మల్కాన్‌గిరి జిల్లాలను చేర్చారు. అలాంటి కేబీకే డివిజన్ పేరిట మావోయిస్టు బ్యానర్లు వేలాడదీయడం చర్చనీయాంశంగా మారింది.

ముగ్గురు సంతానం ఉన్నందున పదవి కోల్పోయిన సర్పంచి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ముగ్గురు సంతానం ఉన్నందున కొరాపుట్ జిల్లా పితాగుడ సర్పంచి పద్మ కందుల్ పూల్ తన పదవి కోల్పోయారు. వివరాల్లోకి వెళితే పితాగుడ సర్పంచి పద్మ కందుల్ పూల్‌కు ముగ్గురు పిల్లలు ఉన్నప్పటికీ ఇద్దరు పిల్లలు ఉన్నారని తప్పుడు అఫిడవిట్ చేసి గత పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచిగా గెలుపొందారు. దీనిపై మాజీ సర్పంచి గీతా చోపడి జిల్లా యంత్రాంగానికి 2023లో ఫిర్యాదు చేశారు. స్పందించిన యంత్రాంగం సమితి అభివృద్ధి అధికారి, సిమిలిగుడ తహసీల్దార్, వైద్యుల బృందంతో దర్యాప్తు చేయించి పద్మకు ముగ్గురు సంతానం ఉన్నట్లు ధ్రువపత్రాలు పాలనాధికారి మనోజ్ సత్యవాన్ మహాజన్‌కు అందజేశారు. ఒడిశా గ్రామపంచాయతీ నిబంధన 1964 సెక్షన్ 25 ప్రకారం ఇద్దరు పిల్లలకు మించి ఉంటే పదవికి అర్హులు కారని, ఈ పదవికి పద్మ అనర్హురాలని ప్రకటించారు. ఈమేరకు శుక్రవారం రాత్రి పాలనాధికారి మనోజ్ సత్యవాన్ మహాజన్ నిర్ణయం తీసుకున్నారు.

సర్పంచి పదవి కోల్పోయిన పద్మ

లింగరాజ్ ఆలయం లోపల దీపాలు నిషేధం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి రోజున భువనేశ్వర్‌లోని లింగరాజ్ ఆలయం లోపల భక్తులు దీపాలు వెలిగించకూడదని, వెలుపలే ఉంచాలని మందిర కార్యనిర్వహణ అధికారి రమేష్‌జెనా చెప్పారు. శనివారం ఆయన భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ఆదివారం (15న) ముక్కంటి దర్శనానికి పెద్దసంఖ్యలో వస్తారని, భద్రతా కారణాలతో దీపాలు లోపల వెలిగించడాన్ని నిషేధించినట్లు తెలిపారు. ప్లాస్టిక్ సంచులు కూడా లోపలికి అనుమతించబోమని వివరించారు. ఈమేరకు ఆలయ ఆవరణలో సూచీ ఏర్పాటు చేశారు.

ముక్కంటి క్షేత్రం ఆవరణలో యంత్రాంగం ఏర్పాటు చేసిన సూచీ

శివరాత్రి నేపథ్యంలో ఆలయ శిఖరాన మహాదీప ప్రజ్వలన రాత్రి 10 గంటలకు జరుగుతుందని రమేష్ జెనా తెలిపారు.

పూరీ లోకనాథుని క్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు

మహిమాన్వితం పూరీ లోకనాథ్ క్షేత్రం

గోపాలపూర్, న్యూస్‌టుడే: వైష్ణవ, శైవ భక్తులకు నిలయం తూర్పుతీర దివ్యధామం పూరీ. ఈ పవిత్ర నగరం వేడుకలకు ప్రసిద్ధి కాగా ఇక్కడ పంచలింగ ఆలయాలుగా వినుతికెక్కిన లోకనాథ్, మార్కండేశ్వర, జంబుకేశ్వర, బనాంబర, కపాలమోచన పీఠాలు మహత్తరమైనవి. వీటిలో లోకనాథ్ క్షేత్రం మహిమాన్వితమైనది. పూరీ జగన్నాథుని రత్నభాండాగారంలోని సంపదకు లోకనాథ స్వామి రక్షకునిగా ఉన్నాడని భక్తులు చెబుతారు. శ్రీక్షేత్రానికి లోకనాథ్ ఆలయానికి సన్నిహిత సంబంధాలున్నాయి. మహాశివరాత్రి పురస్కరించుకుని ఈ ముక్కంటి పీఠంలో శనివారం నుంచే భక్తుల దీక్షలు ప్రారంభమయ్యాయి. ఆదివారం (15న) మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి సన్నిధిలో ప్రత్యేక సేవలు జరగనున్నాయి. పెద్దసంఖ్యలో భక్తులు సమాగమం జరుగుతుందన్న అంచనాగా పోలీసు యంత్రాంగం ఆలయం 10 ప్లటూన్ల బలగాలతో గట్టి బందోబస్తు చేసింది.

12.30 గంటలకు కేతకి అర్చన

ఆదివారం రాత్రి 10.30 గంటలకు మహాదీప ప్రజ్వలన, సామూహిక దీపారాధన జరగనుంది. రాత్రి 12.30 గంటలకు ముక్కంటికి కేతకి పుష్పాలతో పూజిస్తారు. లోకనాథుని దర్శనం శుభకరం, ఫలప్రదం అన్న నమ్మకం భక్తుల్లో ఉంది. ఉపవాసం చేసి, మహాదీపారాధనలో పాల్గొని, జాగరణ చేసే వారికి శుభాలు చేకూరుతాయని, జగన్నాథుని కటాక్షవీక్షణాలకు పాత్రులవుతారని పండిత సూర్యనారాయణ రథశర్మ ‘న్యూస్‌టుడే’కు చెప్పారు.

శ్రీక్షేత్రంలోనూ ప్రత్యేక సేవలు

మహాశివరాత్రిని పురస్కరించుకుని శ్రీక్షేత్రంలో జగన్నాథుని సన్నిధిలో ప్రత్యేక సేవలు జరుగుతాయి. పంచామృతం (పొణా) స్వామికి అర్పిస్తారు. భక్తులు పెద్దసంఖ్యలో పురుషోత్తమ దర్శనం చేసుకుంటారు. లోకనాథ, జగన్నాథ సన్నిధుల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు రాత్రంతా జరగనున్నాయి.

(c) eenadu

'ఆరోగ్యాన్ని మించిన సంపద లేదు': మంత్రి బిభూతి జెనా

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'ఆరోగ్యాన్ని మించిన సంపద లేదు, దానిపై చైతన్యం పెంచుకుని, కాపాడుకోవాలి' అని రవాణా శాఖ మంత్రి బిభూతి భూషణ్ జెనా అన్నారు. దక్షిణ ఒడిశా పార్లమెంట్ల సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛంద, ఇతరత్రా సంస్థల సహకారంతో స్థానిక ఖల్లికోట వర్సిటీ మైదానంలో జరుగుతున్న 'గంజాం జిల్లా ఆరోగ్య మహోత్సవాల్లో' శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంక్‌ఫుడ్‌లకు దూరంగా ఉండాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని మంత్రి జెనా చెప్పారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శారదా ప్రసాద్ శత్పథి, గంజాం జిల్లా అధ్యక్షుడు సరోజ్ సాహు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రముఖ ఒడియా గాయని డాక్టర్ అనూరాధ పాణిగ్రాహి ఉర్రూతలూగించారు.

మాట్లాడుతున్న మంత్రి బిభూతి జెనా, చిత్రంలో పలువురు అతిథులు, నిర్వాహకులు

ఎఫ్ఐహెచ్ ప్రోలీగ్ హాకీలో బెల్జియం హ్యాట్రిక్ గెలుపు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రవుర్కెలాలోని బిర్సాముండా హాకీ మైదానంలో జరుగుతున్న ఎఫ్ఐహెచ్ ప్రోలీగ్ హాకీ మ్యాచుల టోర్నీలో బెల్జియం జట్టు వరుసగా మూడు మ్యాచుల్లో హ్యాట్రిక్ విజయం సాధించింది. శుక్రవారం రాత్రి నిర్వహించిన ఇందులో బెల్జియం జట్టు 5-2 గోల్స్ తేడాతో అర్జెంటీనాపై గెలుపొందింది. అంతకుముందు జరిగిన మ్యాచులో భారత్, అర్జెంటీనా జట్లను ఓడించిన సంగతి తెలిసిందే. మ్యాచుకు ముందు జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి రబి నారాయణ నాయక్, ఇతర అతిథులుగా క్రీడాశాఖ అదనపు కార్యదర్శి విజయకుమార్ స్వయిన్, రవుర్కెలా అదనపు ఎస్పీ ప్రవణ్ నాయక్, హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ తిర్కీ, ఆసియా హాకీ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు భోలానాథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.


మంత్రి రబి నారాయణ నాయక్‌కు జ్ఞాపిక అందజేస్తున్న దిలీప్ తిర్కీ

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సీఎం

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లాలో శుక్రవారం ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి పర్యటించిన విషయం తెలిసిందే. జిల్లా ఆరోగ్య క్లినిక్ ప్రారంభించిన జిల్లా భాజపా అధ్యక్షుడు గంగాధర్ సామంతరాయ్ కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించారు. తమకు ఎటువంటి సమస్యలు ఉన్నా వ్యక్తిగతంగా సహకరిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఇద్దరు కుమార్తెలు ఇంజినీరింగ్ పూర్తిచేశారని గంగాధర్ భార్య చెప్పడంతో వారి ప్రొఫైల్ ఇవ్వాలని, రాష్ట్రంలో కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు ఇప్పిస్తామని పేర్కొన్నారు. సీఎంతో ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ, ఆరోగ్యశాఖ మంత్రి డా. ముఖేష్ మహాలింగ, మంత్రి బలభద్ర మాఝి, విద్యాశాఖ మంత్రి నిత్యానంద గోండ్ తదితరులున్నారు.

గంగాధర్ భార్యతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి

ప్రజలకు శాపంగా మారిన మోహన్ పాలన

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మోహన్‌చరణ్ మాఝి 20 నెలల పాలన ప్రజలకు తీరని శాపమని, ఆదివాసీలు, నిరుద్యోగులు, మహిళలకు న్యాయం జరగడం లేదని మాజీ మంత్రి బద్రినారాయణ పాత్ర్ దుయ్యబట్టారు. సీఎం మోహన్ సొంత జిల్లా కేంఝర్‌లో శనివారం బిజద నేతలు ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా భారీ ర్యాలీ నిర్వహించారు. కేంఝర్ మార్కెట్ కూడలి వద్ద జరిగిన సభలో నేతలు మాట్లాడుతూ మోహన్ పాలన స్వీయ ప్రచారానికే పరిమితమైందన్నారు. బద్రినారాయణ మాట్లాడుతూ డబుల్ ఇంజిన్ పాలన వైఫల్యాలను అన్ని జిల్లాల్లో ఎండగడుతున్న బిజద ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావిస్తుందని చెప్పారు.

బిజద నేత బద్రి నారాయణ

కేంఝర్‌లో బిజద ర్యాలీ

పుల్వామా అమరవీరులకు నివాళులు

బరగఢ్, న్యూస్‌టుడే: బిజు టౌన్‌హాల్‌లో ఆదివారం స్వేచ్ఛాసేవి సంస్థ సంకల్ప్ పరివార్ ఆధ్వర్యంలో సంస్థ 6వ వార్షికోత్సవం, పుల్వామా అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంకల్ప్ పరివార్ అధ్యక్షుడు బికాస్ అగర్వాల్ అధ్యక్షత వహించగా బరగఢ్ ఎమ్మెల్యే అశ్విని షడంగి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పుల్వామా ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల కుటుంబ సభ్యులను వేదికపై ఘనంగా సన్మానించారు.

షహీద కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న అతిథులు

ముగిసిన అంతర్జాతీయ సదస్సు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా గోపాల్‌పూర్ సమీపాన 'నిస్ట్' విశ్వవిద్యాలయంలో రెండు రోజులపాటు జరిగిన 'ఎయిర్ డిఫెన్స్ భద్రతపై అంతర్జాతీయ సదస్సు (ఎసిడీసీ-2026)' శుక్రవారం ముగిసింది. ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ కళాశాల, నిస్ట్ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో వర్సిటీ ఆవరణలోని స్టీఫెన్ హాకింగ్ సెమినార్ ఆడిటోరియంలో ఇది ఏర్పాటైంది. రెండో రోజు సదస్సులో ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ కళాశాల కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ ఆర్.సి.శ్రీకాంత్, సీఎస్ఐఆర్-ఎన్ఏఎల్ (బెంగళూరు) సీనియర్ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ బాలాజీ చౌదరి, రోజర్స్ పవర్ ఇండియా లిమిటెడ్ విక్రయ మేనేజర్ గోర్బు చందేల, తుర్కీలోని కస్టామోను వర్సిటీ ఆచార్యుడు అలీ యాస్, ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (డీఆర్‌డీఓ, బెంగళూరు) సైంటిస్ట్ టెక్నాలజీ డివిజన్ విభాగాధిపతి శాస్త్రవేత్త డాక్టర్ విజయ కుమార్ శుక్లా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ కళాశాల ఆధ్వర్యంలో 'మీ ఆర్మీని తెలుసుకోండి' (నో యువర్ ఆర్మీ) పేరిట ఆర్మీ ఆయుధాల ప్రదర్శన ఏర్పాటైంది.

డ్రోన్ నమూనాలను పరిశీలిస్తున్న అతిథులు

అంగన్‌వాడీ వివాదానికి తెర

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంద్రపడ జిల్లా రాజ్‌నగర్ సమితిలోని నువాగామ్ అంగన్‌వాడీ కేంద్రంలో నెలకొన్న వివాదానికి తెరపడింది. శిశుసంక్షేమ కమిషన్ సభ్యురాలు సుజాత నాయక్, కేంద్రపడ పాలనాధికారి రఘురామ్ ఆర్.అయ్యర్ తదితర అధికారులు, సామాజిక కార్యకర్తలు శనివారం నువాగామ్‌కు వచ్చి ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. మహిళలతో సమావేశమై సమగ్ర పరిశీలన చేసిన తర్వాత సోమవారం నుంచి పిల్లల్ని అంగన్‌వాడీ కేంద్రానికి పంపిస్తామని, పౌష్టికాహారం పుచ్చుకుంటామని చెప్పారు.

భాజపాలో చేరికలు

భువనేశ్వర్, బ్రహ్మపుర, న్యూస్‌టుడే: కటక్ సదర్ నియోజకవర్గం బిజద నేతలు శనివారం భువనేశ్వర్‌లోని భాజపా కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్మోహన్ సామల్ సమక్షంలో కమలం గూటికి చేరారు. ★ బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలో 19వ వార్డులోని కాంగ్రెస్ నేతలు శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్ సమక్షంలో పలువురు భాజపాలో చేరారు.

ఆపరేషన్ సిందూర్ గులాబీ ఆవిష్కరణ

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ గ్రామీణ ప్రాంతంలో ఉన్న జక్‌పూర్‌లో పుష్పాంజలి పేరుతో గులాబీ తోట ఉంది. దాని యజమాని ప్రణబీర్ మైథి తోటలో 200 రకాలు సాగు చేస్తున్నారు. శుక్రవారం ఓ ఎర్ర గులాబీకి ఆపరేషన్ సిందూర్ అని నామకరణం చేశాడు. దానికి భారత హోంశాఖ అనుమతిచ్చిందని యజమాని తెలిపారు.

అంతర్జాతీయ పారా బ్యాడ్మింటన్‌లో ప్రమోద్ ఘన విజయం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: బ్రహ్మెయిన్‌లో జరుగుతున్న బీడబ్ల్యూఎఫ్ అంతర్జాతీయ పారా బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారుడు ప్రమోద్ భగత్ విజయం సాధించారు. శుక్రవారం నిర్వహించిన పురుషుల ఎస్‌ఎల్-3 కేటగిరీలో సింగిల్స్ తుదిపోరులో ప్రమోద్ 21-12, 21-18 సెట్లతో ముఖ్తార్ అలీ ఇమామ్ (ఇండోనేసియా)పై గెలుపొంది పసిడి పతకం సాధించారు. ఒడిశా పారా క్రీడల సంఘం ప్రధాన కార్యదర్శి సునీల్ ప్రధాన్ ఆయన విజయాన్ని శనివారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

తుదిపోరులో ప్రమోద్ భగత్

'అమ్మ పేరిట మొక్క' నాటిన ఎమ్మెల్యే అనిల్

నాటిన మొక్క వద్ద ఎమ్మెల్యే అనిల్ కుమార్, చిత్రంలో సుకుంద పాలక ప్రతినిధులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర శివారులోని సుకుంద గ్రామం శివారులోని నీటి వనరు వద్ద శనివారం 'అమ్మ పేరిట మొక్క' నినాదంతో నిర్వహించిన కార్యక్రమంలో బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఆయన తన తల్లి కె.సుగుణ 74వ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటారు.

దేహ దారుఢ్య పోటీలకు శ్రీకాంత్

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో ఈ నెల 17 నుంచి 19 వరకు జరగనున్న 38వ ఆలిండియా సివిల్ సర్వీసెస్ బెస్ట్ ఫిజిక్-2025-26 పోటీలకు బ్రహ్మపురకు చెందిన వడ్డి శ్రీకాంత్ ఎంపికయ్యారు. శనివారం ఆయన దిల్లీ వెళ్లారు. బ్రహ్మపుర ప్రధాన తపాల కార్యాలయంలో పోస్టల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆయన మధ్యాహ్నం 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ రాష్ట్రం నుంచి తపాల శాఖ తరపున బ్రహ్మపుర డివిజన్ నుంచి పోటీలకు తనొక్కరే ఎంపికైనట్లు చెప్పారు.

హరహర మహాదేవ

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో శివరాత్రి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ముక్కంటికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలు ప్రదేశాలలో కలశ యాత్రలు, విగ్రహ ప్రతిష్ఠలు, వినూత్నమైన అలంకరణలతో దేవాలయాలు ఆకట్టుకుంటున్నాయి. – న్యూస్‌టుడే బృందం

బ్రహ్మపురలో పురాతన శ్రీ నీలకంఠేశ్వరుని మందిరం

17 నుంచి కలహండి కప్ క్రికెట్ పోటీలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: ఒడిశా క్రికెట్ సంఘం (ఓసీఏ) ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఈ నెల 17 నుంచి సీనియర్ పురుషుల అంతర్ జిల్లా కలహండి కప్ క్రికెట్ పోటీలు జరగనున్నాయి. మొదటి విడతగా గ్రూప్-ఎ, బి, సీలలో ఉన్న అన్ని మ్యాచులు ఖుర్దా, ఆడస్‌పూర్, సెంచూరియన్, సన్‌షైన్, డ్రీమ్స్, జట్నీ రైల్వే, నీమ్‌పూర్, రెవెన్షా విశ్వవిద్యాలయం మైదానాల్లో నిర్వహించనున్నట్లు సంఘం ప్రతినిధులు చెప్పారు.

యూత్ రిసోర్స్ కేంద్రం ప్రారంభం

రాయగడ, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో శనివారం జికె పరంజ్యోతి సౌజన్యంతో యూత్ రిసోర్స్ కేంద్రాన్ని కలెక్టర్ అశుతోష్ కులకర్ణి ప్రారంభించారు. 50 మంది నిరుద్యోగ యువతకు 9 నెలల పాటు ఉచితంగా పోటీ పరీక్షలకు శిక్షణ కల్పించనున్నట్లు పరిశ్రమ ఉపాధ్యక్షుడు బిశ్వజిత్ ద్వివేది తెలిపారు.

దళారుల చేతిలో రైల్వే బుకింగ్ కౌంటర్

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్-హావ్‌డా సెక్షన్ నడుమ గల బాలిచక్ రైల్వేస్టేషన్ బుకింగ్ కౌంటర్ దళారుల వశమయ్యాయని స్థానికులు తత్కాల్ టికెట్లు లభించడం లేదని భాజపా నేతలు నిరసన వ్యక్తం చేశారు. దళారుల ఆటలు రైల్వే అధికారుల కళ్లెదుటే జరుగుతున్నా పట్టించుకోవాలని కోరారు. బుకింగ్ కౌంటర్లలో పనిచేసే రైల్వే ఉద్యోగులు ఇది నిరాధార ఆరోపణని తిప్పికొట్టారు.

పరీక్షల నిర్వహణకు యంత్రాంగం సహకరించాలి

వర్చువల్ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్

కొరాపుట్, న్యూస్‌టుడే: రానున్న 10,12 తరగతుల పరీక్షలను దృష్టిలో పెట్టుకుని వాటి నిర్వహణకు యంత్రాంగం సహకరించాలని కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్ కోరారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం మనోజ్ సత్యవాన్ అధ్యక్షతన వర్చువల్ సమావేశం నిర్వహించారు. అధికారులంతా నిర్వహణలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని ఆయన ఆదేశించారు.

అష్టప్రహరీ నామయజ్ఞం

రాయగడ, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా పద్మాపూర్ సమితి గుడియాబంధ్ గ్రామంలో అష్టప్రహరీ నామయజ్ఞం శుక్రవారం రాత్రి ప్రారంభమైంది. బిజద పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధీర్‌దాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ యజ్ఞం 72 గంటల పాటు విరామం లేకుండా జరుగుతుంది.

కార్యక్రమంలో పాల్గొన్న సుధీర్ దాస్ తదితరులు

విద్యుత్తు నియంత్రికలో మంటలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని జేఎస్‌కో పరిశ్రమలో ఉన్న ఓ విద్యుత్ నియంత్రికలో మంటలు చెలరేగాయి. అగ్నిమాపక శాఖ సిబ్బంది సకాలంలో చేరుకొని మంటలను అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది. అగ్నిమాపక వర్గాలు తెలిపిన వివరాల మేరకు... జేఎస్‌కోలోని విద్యుత్ నియంత్రికలో మంటలు చెలరేగినట్లు అందిన సమాచారంతో సిబ్బంది చేరుకొని మంటలార్పారు. ఈ ఘటనలో ఎలాంటి నష్టం జరగలేదని, ప్రమాదానికి గల కారణాలు తెలియలేదన్నారు.

చిరు వ్యాపారులను ఆదుకుంటాం

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో పురపాలిక ఆడిటోరియంలో శనివారం చిరువ్యాపారులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రమయోగి మాన్‌దన్ ప్రణాళికలో లబ్ధిదారులుగా చేరేందుకు జిల్లా నలుమూలల నుంచి వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. వారందరికీ పురపాలక చైర్మన్ లలాట రంజన్ శెఠి అభినందనలు తెలిపారు.


పేర్లు నమోదు చేసుకున్న చిరువ్యాపారులు

ధాన్యం విక్రయానికి ఎంపీ ఐ స్కాన్

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా చందహండి సమితి కొయిలిముండాలో శనివారం ధాన్యం మండీ ఏర్పాటైంది. మండీలో సాధారణ రైతు మాదిరిగా ఎంపీ బలభద్ర మాఝి స్వయంగా ఐ స్కాన్ చేయించుకొని క్వింటాల్ ధాన్యం రూ. 3,100 చొప్పున విక్రయించారు. రైతుల అభివృద్ధికిత సర్కార్ సహకరిస్తుందని ఎంపీ హామీ ఇచ్చారు.

ఐ స్కాన్ చేయించుకుంటున్న ఎంపీ బలభద్ర మాఝి

పురాధ్యక్షురాలిగా కల్యాణి ఘోష్

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ పురపాలక బోర్డు (తృణమూల్ కాంగ్రెస్) సవ్యంగా నడవడం లేదని రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల కిందట రద్దు చేసింది. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన బోర్డును రద్దు చేయడం సమంజసం కాదని తృణమలేతర కౌన్సిలర్ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో పురాధ్యక్షురాలిగా కల్యాణి ఘోష్‌ను బాధ్యతలు స్వీకరించమని న్యాయస్థానం ఆదేశించింది.

ఆపద సమయంలో ప్రాణదాత 'సేవా లింక్'

సేవా లింక్‌ను ప్రారంభిస్తున్న పలువురు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: అత్యవసర సమయాల్లో రోగులు పడుతున్న కష్టాలకు సేవా లింక్ ఎంతో ఉపయోగపడుతుందని యాప్ రూపకర్త సురభ్ భుయ్యా అన్నారు. పింగ్లా ఎమ్మెల్యే అజిత్ మైతి శుక్రవారం సాయంత్రం రూప్ నారాయణపూర్‌లో ప్రారంభించి సేవాలింక్ ఈ యాప్ గురించి వివరించారు. రోగికి అవసరమైన బ్లడ్ గ్రూప్ తదితర అంశాలు గురించి ఇందులో ఉంటాయని తెలిపారు.

ప్రమాదంలో యువకుడికి గాయాలు

మాచ్‌ఖండ్, న్యూస్‌టుడే: నాటు తుపాకీ పేలడంతో ఓ యువకుడు గాయాలపాలైన ఘటన పాడువ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పాడువ పోలీస్ అధికారి సురేంద్రకుమార్‌శెట్టి తెలిపిన వివరాల ప్రకారం.. బడెల్‌పంచాయితీ పరిధిలోగల కట్టాపుట్ గ్రామానికి చెందిన లొయిబొన్ కొరా అనే యువకుడు ఇంట్లో నాటు తుపాకీ పేలడంతో తీవ్రగాయాల పాలయ్యాడు. ఆయన స్పృహలోకి వస్తే ప్రమాదానికి గల కారణాలు తెలుస్తాయని పోలీసులు వెల్లడించారు.

రాయగడలో జాతీయ సదస్సు

రాయగడ, న్యూస్‌టుడే: స్థానిక అటానమస్ కళాశాల గోల్డెన్ జూబ్లీహాల్‌లో శనివారం జాతీయ స్థాయి సదస్సు జరిగింది. పీజీ వాణిజ్య శాస్త్ర విభాగం వారు వికసిత్ భారత్‌లో భాగంగా వికసిత్ ఒడిశా అనే అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమంలో పరిశోధన పత్రాలు ఆవిష్కరించారు.

పరిశోధన పత్రాలు ఆవిష్కరిస్తున్న అతిథులు

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

ప్రత్యేక అలంకరణలో గోవిందుడు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని కేవిటి వీధిలో గల శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాఘమాసంలో చివరి శనివారం స్వామి దేదీప్యమానంగా దర్శనమిచ్చారు. పురోహితులు రాజగోపాలాచారి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని దేవతామూర్తులను దర్శించుకున్న అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వృద్ధాశ్రమంలో జాతీయ మహిళా దినోత్సవం

రాయగడ, న్యూస్‌టుడే: జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం స్థానిక మహిళా వాకర్స్ క్లబ్ సభ్యులు శక్తి వృద్ధాశ్రమంలో పళ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఆశ్రమంలో ఉంటున్న సీనియర్ మహిళలను సత్కరించారు. అధ్యక్షురాలు శ్రమితపాఢి, ముఖ్య కార్యదర్శి అంజలి పండా, సభ్యులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి మంచి స్పందన

రక్తదానం చేస్తున్న గిరి

రాయగడ, న్యూస్‌టుడే: పుల్వామ ఉగ్రదాడిలో అసువులు బాసిన వీర జవాన్ల సంస్మరణార్థం శనివారం సీఆర్పీఎఫ్ 4వ బెటాలియన్ కార్యాలయంలో జరిగిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది. అబ్దుల్ కలాం ఫౌండేషన్, బజరంగదళ్, కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్లు సంయుక్తంగా నిర్వహించిన ఈ శిబిరంలో జవానులు పాల్గొని రక్తదానం చేశారు.

క్రికెట్ బ్యాట్‌తో కొట్టి హత్య

జయపురం, న్యూస్‌టుడే: క్రికెట్ బ్యాట్‌తో కొట్టి యువకుడ్ని హతమార్చిన ఘటన కొరాపుట్ జిల్లా బొరిగుమ్మ సమితి చలాన్‌గూడ గ్రామంలో జరిగింది. మృతుడు గ్రామానికి చెందిన రెహమాన్ ఖాన్(28)గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆదర్శ్ బిశోయి, రెహమాన్‌లు శుక్రవారం రాత్రి మద్యం తాగటానికి వెళ్లారు. ఇద్దరి మధ్య గొడవ జరగటంతో ఆదర్శ్ రెహమాన్‌ను క్రికెట్ బ్యాట్‌తో తలపై తీవ్రంగా పదే పదే కొట్టాడు. కుటుంబ సభ్యులు అతడ్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు. కుటుంబీకులు ఫిర్యాదు మేరకు పోలీసులు ఆదర్శ్‌ను అరెస్టు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

హత్యకేసులో నిందితుడి మృతి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: కన్నతల్లిని హత్యచేసిన కేసులో నిందితుడిగా ఉన్న ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన అనుగల్‌లో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు బగేడియా స్టేషన్ పరిధి బొరసాహి ప్రాంతంలో ఓ యువకుని మృతదేహం రక్తపుమడుగులో పడి ఉన్నట్లు శుక్రవారం రాత్రి 8 గంటలకు సమాచారం అందింది. దీంతో ఘటనాస్థలానికి చేరుకోగా, చనిపోయిన యువకుడు బగేడియా ప్రాంతానికి చెందిన తుషార్‌కాంత్ దెహురి(28)గా గుర్తించారు. ఏడాది కిందట కన్నతల్లి బీణపాణి దెహురి హత్యకేసులో తుషార్ నిందితుడిగా ఉన్నాడు. ఏడు నెలల పాటు కారాగారంలో ఉండి బెయిల్ మీద బయటకొచ్చిన తుషార్ బెంగళూరులోని ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నాడు. ఫిబ్రవరి 12న స్వగ్రామానికి తిరిగొచ్చిన తుషార్ ఇలా విగతజీవిగా మారాడు. ఘటనా స్థలంలో శిరస్త్రాణం స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

గంజాయి స్వాధీనం

మాచ్‌ఖండ్, న్యూస్‌టుడే: అక్రమంగా సాగు చేస్తున్న గంజాయిని పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. మాచ్‌ఖండ్ ఐఐసీ కులమని బురుద తెలిపిన వివరాల ప్రకారం... ఒనకడిల్లీ పంచాయతీ హనుమాల్ అటవీ ప్రాంతంలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దాడులు జరిపారు. 112 కిలోల 700 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి నిల్వలు

రహదారి పక్కన కొండను ఢీకొన్న బస్సు

★ 30 మందికి పైగా గాయాలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: రహదారి పక్కన ఉన్న కొండను ఢీకొని ప్రమాదానికి గురైన బస్సు. ఈ ఘటన శనివారం మోహనా రాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బస్సు ఆర్.ఉదయగిరి బ్రహ్మపురం వైపు వెళ్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని, ఇందులో 30 మంది గాయపడినట్లు, ఏడుగురికి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. క్షతగాత్రులను చంద్రగిరి, మోహనా ఆరోగ్య కేంద్రాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాణా అధికారి బసంత్ శెఠి తెలిపారు.

ప్రమాదానికి గురైన బస్సు, చెల్లాచెదురుగా పడి ఉన్న క్షతగాత్రులు

పరారైన ఖైదీ అరెస్టు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్ జిల్లాలోని చౌద్వార్ మండల కార్యాలయం నుంచి ఇటీవల పరారైన ఇద్దరు ఖైదీల్లో ఒకరు మధుకాంత రాణాను ఉత్తరప్రదేశ్‌లో అరెస్టు చేసినట్లు జంట నగరాల కమిషనర్ సురేష్ దేవదత్త సింగ్ శనివారం విలేకర్లకు చెప్పారు. మరో ఖైదీ రాజా సహానీ కోసం గాలింపు కొనసాగుతోందన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి : రూ.లక్షలు దోచుకొని

భువనేశ్వర్, న్యూస్‌టుడే: తాను సామాజిక కార్యకర్తనని, ప్రముఖులంతా తెలుసని, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని భువనేశ్వర్‌లోని ఖండగిరి ప్రాంతంలో నిరుద్యోగుల నుంచి లక్షల రూపాయలు మోసగించిన యువతి సురేశ్వరి జెనాను పోలీసులు శనివారం కేంఝర్‌లో అరెస్టు చేశారు. సొమ్ము చెల్లించి మోసపోయిన వారంతా ఖండగిరి ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు అరెస్టు చేస్తారని తెలిసిన యువతి హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించి విఫలమయ్యారు.

కాలిపోయిన చెట్లు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కువాఖయి నది పరివాహక ప్రాంతంలో గల కటక్ పులొాన్‌ఖరా ప్రాంతంలో అటవీశాఖ నాటించిన వృక్ష సంపద శనివారం సాయంత్రం మంటలకు ఆహుతైంది. ఈ వైనం తెలిసిన తర్వాత రెండు ఫైరింజన్లు ఘటనా స్థలానికి చేరుకుని మంటలు నియంత్రణలోకి తెచ్చాయి. ఎవరో ఉద్దేశపూర్వకంగా ఇక్కడ నిప్పంటించారని అటవీశాఖ అధికారులు అనుమానిస్తున్నారు.

మత్తు గ్యాస్ స్ప్రే చేసి చోరీ

జయపురం, న్యూస్‌టుడే: ముఖాలపై మత్తు గ్యాస్ స్ప్రే చేసి ఇంట్లో బంగారం, నగదు చోరీ చేసిన ఘటన కొరాపుట్ జిల్లా బొరిగుమ్మ సమితి బిసింగ్‌పూర్ ఠాణా పరిధిలో జరిగింది. ఎస్సై లిమరాజ్ ప్రధాన్ తెలిపిన వివరాలు ప్రకారం ఇందాన్‌పూర్ ప్రాంతానికి చెందిన ప్రఫుల్లా బిశోయి కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి ఇంట్లో నిద్రపోతుండగా, దుండగులు తలుపులు పగులకొట్టి కుటుంబీకులపై స్ప్రే చేసి బీరువాలో రూ. 2 లక్షల నగదు, బంగారు ఆభరణాలు చోరీ చేస్తుండగా, ఇరుగుపొరుగు వారు రావడంతో వారిని చంపేస్తామని బెదిరించి, చోరీ సామగ్రిని తీసుకొని పరారయ్యారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఏటీఎంలో చోరీ యత్నం

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో జాతీయ రహదారి-26పైన తెప్పగూడ ప్రాంతంలో ఉన్న పీఎన్‌బీ(పంజాబ్ నేషనల్ బ్యాంకు) ఏటీఎంలో చోరీ యత్నాన్ని పోలీసులు అడ్డగించారు. ఐఐసీ ఉల్లాస్‌చంద్రరౌత్ తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం రాత్రి ఏటీఎం వద్ద క్యాష్ కౌంటర్‌ను గ్యాస్ కటర్‌తో కట్ చేస్తుండగా అగ్నిమంటలు చెలరేగాయి. ఆ సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకునే సరికి దుండగులు పరారయ్యారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

లారీలకు మంటలు: డ్రైవర్లకు గాయాలు

మంటల్లో చిక్కుకున్న లారీలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బాలేశ్వర్ జిల్లా జలేశ్వర్ పరిధిలోని 60వ నెంబరు బైపాస్ రహదారిలో శనివారం తెల్లవారుజామున 3 గంటలకు రెండు బొగ్గులారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. వెంటనే మంటలు వ్యాపించాయి. ఇద్దరు డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న బస్తా ఠాణా పోలీసులు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. చోదకులను ఆసుపత్రిలో చేర్పించారు.

EENADU Classifieds

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర:9399955545.

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 9848531544. bit.ly/4rMIdEv

AGRICULTURE LANDS

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్/ రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

JOBS

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ:18K to 20K. ✆ 96404 00073, 98485 71888.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్. జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

భవనాలు కట్టలేదు.. గడ్డ కట్టించారు..!

వైకాపా సర్కారు వైఫల్యం కారణంగా ప్రజాధనం వృథా అయిందనేందుకు అద్దం పడుతోందీ చిత్రం. కొత్తూరు మండలం వీరనారాయణపురం సమీపంలో మాతల గ్రామ సచివాలయం, రైతు సేవాకేంద్రాల భవనాల పనులను చేపట్టారు. బిల్లుల చెల్లింపులో జాప్యం జరగడంతో గుత్తేదారు మధ్యలో నిలిపేశారు. వినియోగించకపోవడంతో పని ప్రదేశంలో సుమారు 30 సిమెంట్ బస్తాలు ఇలా గడ్డ కట్టుకుపోయాయి. జిల్లావ్యాప్తంగా చాలా చోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. ఈ విషయమై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కొత్తూరు

అటవీశాఖ అనుమతులు మంజూరు చేయాలి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: కురుపాం నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు మంజూరు చేయాలని విప్ తోయక జగదీశ్వరి శుక్రవారం శాసనసభలో కోరారు. మండలంలోని వనకాబడి, మంత్రజోల, కొమరాడ మండలంలో మసిమండ, చినశాఖ, కురుపాం మండలం పులిపుట్టికి అనుమతులొస్తే సకాలంలో పూర్తి చేస్తామన్నారు.

శివరాత్రికి ముస్తాబైన మహేంద్రగిరి

సాయం సంధ్యవేళ కొండపై ఇలా భక్తులు...

కొండ ఎక్కుతూ...

మంటలు వేస్తూ...

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: మహా శివరాత్రిని పురస్కరించుకొని జిల్లాలోని మహేంద్రగిరి పర్వతంతోపాటు శైవపీఠాలు విద్యుత్తు కాంతులు, అలంకరణతో ముస్తాబయ్యాయి. యాత్రికులు శనివారం మధ్యాహ్నం నుంచే మందిరాల వద్దకు చేరుకున్నారు. అందరికీ ప్రసాదాలు, భోజనాలు ఏర్పాటు చేశారు. రాత్రికి గజపతి, గంజాంజిల్లాతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా నుంచి భక్తులు వస్తున్నారు. యాత్రికుల సౌకర్యాల కోసం రహదారి మధ్యలో నీళ్ల ట్యాంకర్లు ఏర్పాటు చేశారు. యాత్రికులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది.

మోతాదు మించితే అనర్థమే..!

తెగుళ్ల వ్యాప్తి

రసాయన ఎరువులు, పురుగు మందులు అధిక మొత్తంలో వినియోగిస్తే పంటలపై కొత్త రకాల పురుగులు దాడి చేస్తున్నాయి. తెగుళ్లు ఆశిస్తున్నాయి. పురుగుల నివారణకు ఖర్చు పెరిగి లాభాలు తగ్గుతున్నాయి. ఎరువులు అధికంగా వినియోగిస్తే భూసారం కోల్పోయి దీర్ఘకాలిక పంటలకు సహజ పోషకాలు తగ్గిపోతున్నాయి. మరోవైపు రసాయనాలు చెరువులు, కాలువలు, నదుల్లో చేరి తాగునీటిని కలుషితం చేస్తున్నాయి. ఆ నీటిని తాగితే క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు.

పంట	రబీలో సాధారణ విస్తీర్ణం	ఇప్పటి వరకు సాగు
మొక్కజొన్న	15,991	20,320
వరి	7,939	9,400
మినుములు	21,349	16,700
పెసర	13,632	9,179
వేరుశనగ	4,143	3,829
నువ్వులు	4,312	2,710

న్యూస్‌టుడే, లావేరు

అధిక దిగుబడులు సాధించాలనే ఉద్దేశంతో పంటలకు అవసరానికి మించి రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగిస్తుండటంతో తీవ్ర దుష్పరిణామాలు ఎదురవుతున్నాయి. పర్యావరణానికి, మనుషుల ఆరోగ్యానికి పెను ముప్పుగా మారుతోంది. జిల్లాలో రబీలో సాధారణ విస్తీర్ణం 70 వేల హెక్టార్లు కాగా ఇప్పటికే 65 వేల హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. ఇప్పటికే సుమారు 39 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించారని అధికారుల అంచనా.

లావేరులో మొక్కజొన్న పంటకు పురుగు మందు పిచికారీ చేస్తున్న రైతు

అధికంగా ఎరువులు, పురుగు మందుల వినియోగం

అవగాహన కల్పిస్తున్నాం..

రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగంతో కలిగే అనర్థాలపై ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. మోతాదుకు మించి వినియోగిస్తే కలిగే నష్టాలను వివరించి భూసార పరీక్షల ప్రాధాన్యాన్ని తెలియజేస్తున్నాం. యూరియా వినియోగం తగ్గించాలని ఇప్పటికే స్పష్టం చేశాం. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా సేంద్రియ పద్ధతిలో సాగుతో కలిగే ప్రయోజనాలు, పాటించాల్సిన మెలకువలపై అవగాహన కల్పిస్తున్నాం. – త్రినాథస్వామి, జిల్లా వ్యవసాయాధికారి, శ్రీకాకుళం

మెలకువలు పాటించాలి

పంటల సాగు సమయంలో మెలకువలు పాటిస్తే తెగుళ్ల బారి నుంచి పంటల్ని కాపాడుకోవచ్చు. పొలాల్లో పక్షి స్థావరాలు, లింగాకర్షక బుట్టలు, కాలిబాటలు, పంటకు గాలి తగిలేలా విత్తుకోవడం వంటి పద్ధతులు పాటించాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. కషాయాలు, పశువుల వ్యర్థాలు, పచ్చిరొట్ట, పంట, మట్టి మార్పిడి వంటి సహజ వ్యవసాయ విధానాలను అనుసరించాలని సూచిస్తున్నారు.

❖ రసాయన ఎరువులు వినియోగించి ఎకరా పొలంలో వరి సాగు చేస్తే ఎంత దిగుబడి వస్తుందో.. సేంద్రియ పద్ధతులు అనుసరిస్తే 10 శాతం మాత్రమే దిగుబడి తగ్గుతుందని.. ఎక్కువ వ్యత్యాసం ఉండదని అధికారులు సూచిస్తున్నారు. సేంద్రియ విధానంలో సాగుతో పెట్టుబడులు తగ్గుతాయి. పంటలకు తెగుళ్లు ఆశించే శాతం తక్కువగా ఉంటుందని అవగాహన కార్యక్రమాల్లో వివరిస్తున్నారు.

తొలగింపులను అడ్డగించిన బస్తీవాసులు

జేసీబీకి ఎదురుగా స్థానికులు

జయపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని లింగరాజ్‌నగర్ ప్రాంతంలో జుపుడిసాహిలో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన ఇళ్లను శనివారం జేసీబీతో తొలగించే ప్రయత్నం యంత్రాంగం చేసింది. స్థానికులు శరీరంపై పెట్రోల్ పోసుకొని మంట పెట్టుకొని ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించడంతో అధికారులు వెనుదిరిగారు. రహదారిపై నిర్మించిన మూడు ఇళ్లు త్వరగా ఖాళీ చేయాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదనపు తహసీల్దార్ చిత్తరంజన్ పట్నాయక్ మాట్లాడుతూ ప్రధాన రహదారికి అనుసంధానం చేసే రహదారిపై మూడిళ్లు నిర్మాణం అక్రమంగా జరగటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ ప్రాంత వాసులు ఫిర్యాదు చేయడంతో రెండుసార్లు నోటీసులు పంపించినా ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈ దిశగా చర్యలు తీసుకున్నట్టు పేర్కొన్నారు. అదనపు కార్యనిర్వహణాధికారి పూజరౌత్, ఇంజినీర్ అజయ్‌కుమార్ జానీ, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ దారుణ హత్య
నిందితుల అరెస్టు

పోలీసుల అదుపులో నిందితులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: అదనపు కట్నం కోసం 15 ఏళ్ల కిందట వివాహమైన ఓ మహిళను అత్తింటివారు దారుణంగా హత్యచేశారు. ఆధారాలు దొరక్కుండా ఉండేందుకు మృతదేహాన్ని కాల్చేసి ఇద్దరు చిన్నారులకు తల్లిని దూరం చేశారు. ఈ కేసులో ఆమె భర్తతో కలిపి ఐదుగురు నిందితులను శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జాజ్‌పూర్ జిల్లా బింజార్‌పూర్ స్టేషన్ పరిధి జారి గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసులు వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. కేంద్రపడ జిల్లా రాజ్‌కనిక స్టేషన్ పరిధి దాషీపూర్ బొందొసాహికి చెందిన కునిత సామల్(36), దీనబంధు సామల్‌కు 15 ఏళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి 14 ఏళ్ల కుమారుడు, పదేళ్ల కుమార్తె ఉన్నారు. రూ.50 వేలు అదనపు కట్నం తీసుకురావాలంటూ తరచూ కునితను శారీరకంగా, మానసిక వేధింపులకు గురిచేసేవారు. ఆమెకు సరిగా ఆహారం పెట్టకుండా, అనారోగ్యానికి గురైతే మందులు ఇవ్వకుండా చిత్రహింసలు పెట్టేవారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 10న కట్నం విషయమై మరోసారి గొడవ పడిన భర్త, అత్తమామలు ఆమెపై కర్రలు, ఇనుపరాడ్లతో దాడిచేశారు. దీంతో కునిత ఘటనాస్థలంలోనే మృతిచెందగా, ఆమెపై డీజిల్ పోసి నిప్పంటించారు. దీనికి సంబంధించి బాధితురాలి వదిన తపస్విని రౌత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఐదుగురి నిందితులను అరెస్టు చేశారు. వీరిలో కునిత భర్త దీనబంధు (40), అత్త రేబతి (60), మామ ధ్వరికాంత్ (70)తోపాటు కృపాసింధు సామల్ (35), దుస్మంత్ (35) ఉన్నారు.

ప్రాణాలకు స్పాట్ పెడుతున్నాయ్..!

ప్రమాదానికి చిరునామా బ్లాక్ స్పాట్లు

నివారణపై దృష్టిపెట్టని యంత్రాంగం

శ్రీకాకుళం నగరంలోని ఏడు రోడ్ల కూడలి, గుజరాతీపేట, కలెక్టరేట్, గ్రామీణ మండలంలోని వాహనాలు నవభారత్ కూడలి వద్ద జాతీయ రహదారిపైకి వాహనాలతో ఎక్కుతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్, డే అండ్ నైట్ కూడలి సింహద్వారం నుంచి నవభారత్ కూడలి వద్ద జాతీయ రహదారిపైకి వస్తున్నారు. ఇక్కడ సగటున నెలకు పదికిపైగా ప్రమాదాలు జరుగుతున్నాయి. నవభారత్ కూడలి వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేస్తేనే నివారించొచ్చు.

సోంపేట మండలం కొర్లాం కూడలి వద్ద పైవంతెన వద్ద సర్వీసు రోడ్డును జాతీయ రహదారిపైకి కలిపేశారు. పైవంతెన నుంచి వేగంగా వాహనాలొచ్చి సర్వీసు రోడ్డులో పైకి వచ్చే వాహనాలను ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. నెలకు మూడు ప్రమాదాలకు పైగా చోటు చేసుకుంటున్నాయి. ప్రవేశద్వారం కిలోమీటరు ముందుకు జరిపితే సమస్య పరిష్కరించొచ్చు.

జిల్లాలో గతేడాది వివరాలిలా..

రోడ్డు	ప్రమాదాలు
ఎన్‌హెచ్–16	278
ఎన్‌హెచ్–326–ఎ	34
ఎస్‌హెచ్	146
ఇతర	241

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

జిల్లా పరిధిలో జాతీయ, అంతర్రాష్ట్ర రహదారులపై బ్లాక్ స్పాట్లు ప్రమాదాలకు చిరునామాగా మారాయి. ప్రమాదకరమైన ప్రాంతాలు తోడవుతున్నాయి. నిర్మాణ లోపాలు ప్రజల పాలిట శాపంగా మారుతున్నాయి. అధికార యంత్రాంగం ఈ ప్రాంతాలు గుర్తించి వదిలే పరిమితమవుతోంది. పూర్తిస్థాయి నివారణ చర్యలు తీసుకోవట్లేదు. రోడ్డు భద్రత సమీక్షలు, సమావేశాలు తూతూమంత్రంగా నిర్వహిస్తూ పరిష్కారాల్ని గాలికొదిలేస్తున్నారు. ఫలితంగా రోజురోజుకూ ప్రమాదాలు పెరుగుతూనే ఉన్నాయి. ఎంతో మంది క్షతగాత్రులుగా మారుతున్నారు. కొందరు మృత్యువాత పడుతున్నారు.

ఆమదాలవలస గోపీనగర్ బ్లాక్ స్పాట్ వద్ద ఎగ్జిట్ పాయింట్‌లో జాతీయ రహదారిపై వస్తున్న కళాశాల బస్సు

జాతీయ రహదారులపైనే అధికం..

గతేడాదిలో మొత్తం 699 రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోగా.. వీటిలో అత్యధికంగా 278 ప్రమాదాలు 16వ నంబరు జాతీయ రహదారిపైనే అది కూడా బ్లాక్ స్పాట్స్ వద్దనే ఎక్కువగా జరిగాయని అధికారులే గుర్తించారు. ప్రమాదాల్లో 125 మంది మృతి చెందారు. 153 మంది క్షతగాత్రులయ్యారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 40 బ్లాక్‌స్పాట్లు గుర్తించగా అందులో 32 జాతీయ రహదారిపైనే ఉండటం గమనార్హం.

జిల్లా పరిధిలో 16వ నంబరు జాతీయ రహదారి దాదాపు 175 కిలోమీటర్ల పొడవున ఉంది. చాలాచోట్ల అధికారుల అనాలోచిత నిర్ణయాలతో అడ్డదిడ్డంగా నిర్మించారు. ఆయా ప్రాంతాలను కలిపే కూడళ్లు, ప్రవేశ ద్వారాల వద్ద నిబంధనలు పాటించలేదు. ఇక్కడి లోపాలు ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోవట్లేదు. సమన్వయం లేకపోవడంతో సమస్యలు పరిష్కారం కాలేదు.

చర్యలేవీ..?

- వాస్తవంగా బ్లాక్ స్పాట్లను నిర్ధారించుకున్న వెంటనే ఆయా ప్రదేశాన్ని పోలీసు, వైద్య, ఆర్టీఏ, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి.
- ప్రమాదాలు జరగడానికి కారణాలు, నివారణకు తీసుకునే చర్యలపై నివేదిక సిద్ధం చేయాలి.
- కలెక్టర్ అధ్యక్షతన జరిగే జిల్లా రోడ్డు భద్రత సమీక్ష కమిటీ సమావేశంలో (డీఆర్ఎస్‌సీ) వెల్లడించాలి.
- సమావేశాలు రెండు, మూడు నెలలకోసారి జరుగుతున్నా మాత్రం చర్యలు శూన్యం. చెప్పిన ప్రతి సమస్య, తీసుకోవాల్సిన చర్యలు మాటలతోనే సరిపెడుతున్నారు.

ఎన్‌హెచ్-16పై బ్లాక్ స్పాట్స్	శ్రీకాకుళం గ్రామీణం	జేఆర్ పురం	ఎచ్చెర్ల	లావేరు	టెక్కలి	కోటబొమ్మాళి	నందిగాం	నరసన్నపేట	బారువ	కంచిలి	సోంపేట
	04	05	05	03	03	01	05	02	02	02	01

రాష్ట్ర రహదారులపై	జి.సిగడాం	ఆమదాలవలస	నరుబుజ్జిలి	శ్రీకాకుళం నగరం
	01	02	01	03

సాయుధ బలగాలు పోలీస్ శాఖకు వెన్నెముక

గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పోలీసు శాఖకు సాయుధ బలగాలు వెన్నెముకని ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసు సిబ్బందికి రెండు వారాల పాటు నిర్వహించిన పునశ్చరణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఎస్పీ పరేడ్ మైదానాన్ని సందర్శించి బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పునశ్చరణ తరగతులు.. ఆయుధాల వినియోగం, సంక్షిప్త డ్రైవింగ్, విపత్తు నిర్వహణ తదితర విధులు సమర్థంగా నిర్వహించడానికి ఉపయోగపడతాయన్నారు. విధుల సమయంలో సాయుధ బలగాలు అందించే సేవలు ప్రశంసనీయమన్నారు. ఏఆర్ డీఎస్పీ థామస్ రెడ్డి, పట్టణ సీఐ వెంకటరావు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

ఇచ్ఛాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం ప్రిన్సిపల్ చింతాడ శరత్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో కురమాన అప్పారావు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సూర్యారావు, శ్రీనివాసరావు, నవ్యశ్రీ, వెంకట మోహన్, అధ్యాపకులు రజని కుమారి తదితరులు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

భక్తిశ్రద్ధలతో సంక్రమణ పూజలు

ఇచ్ఛాపురం భక్తులు ఐరావతి స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో కుంభ సంక్రమణ పూజలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, దీప ధూప నైవేద్యాలతో పూజలు, అభిషేకాలు చేపట్టారు. అనంతరం అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఎవరు చూస్తారులే.. కానిచ్చేద్దాం..

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నా ప్రజలు వాటిని పట్టించుకోవడంలేదు. బహిరంగ మలమూత్ర విసర్జన చేయరాదు... అతిక్రమిస్తే రూ.100 నుంచి 500 వరకు జరిమానా విధిస్తామని పురపాలక సంఘ అధికారులు బోర్డులు పెట్టారు. కానీ వాటిని ఎవరూ పట్టించుకోకపోగా, తమను ఎవరు చూస్తారులే అని ఆరుబయటే కానిచ్చేస్తున్నారు. – న్యూస్‌టుడే, పలాస

దాహం తీర్చని నీటి తొట్టెలు

వజ్రపుకొత్తూరు మండలంలోని పలు గ్రామాల్లో పశువుల దాహార్తి తీర్చేందుకు నీటి తొట్టెలు నిర్మించారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో వీటిలో నీరు నింపాల్సి ఉన్నా నిర్వహణ సక్రమంగా లేక నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. దీనిపై ఎంపీడీవో రమేశ్‌నాయుడును వివరణ కోరగా వేసవి నేపథ్యంలో అన్ని చోట్ల వీటిని వినియోగంలోకి తీసుకువస్తామన్నారు.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

కాలువ ఇలా.. దాటేదెలా..

బెండిగేటు నుంచి బెండి మీదుగా నువ్వల రేవు వరకు బీటీ రోడ్డు పనులు చేపడుతున్నారు. బెండి వద్ద సీసీ కాలువతో కూడిన రహదారిని నిర్మించారు. ఇది జరిగి నెలలు కావస్తున్నా కాలువపై పలకలు అమర్చలేదు. దీంతో నివాసితులు కాలువ దాటలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు మట్టిని పూడ్చి రాకపోకలు సాగిస్తుండగా.. మరికొందరు సొంత ఖర్చులతో పలకలు, తడకలు ఏర్పాటు చేసుకున్నారు. పలకలు వేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆర్‌అండ్‌బీ శాఖ జేఈ విక్రమ్ తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా?

కె.కపాసుకుద్దిలో ఉన్న తుపాను రక్షిత భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. శ్లాబ్ ఊడి పడుతుంది. గోడలు కూడా పటుత్వం కోల్పోయి ఏ క్షణానైనా కూలడానికి సిద్ధంగా ఉంది. అటు వైపు నుంచి నిత్యం గ్రామస్థులు రాకపోకలు సాగిస్తారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై తహసీల్దార్ ఎం.కృష్ణమూర్తిని వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

కానరాని మరమ్మతులు.. తప్పని తిప్పలు

అమలపాడు నుంచి కేఆర్‌పేట రోడ్డు వరకు ఉన్న బీటీ రోడ్డు తిత్లీ తుపాను సమయంలో పాడైంది. నేటికీ కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో ఈ మార్గంలో ప్రయాణం ఇబ్బందికరంగా మారింది. పూండి-పల్లివూరు, పల్లివూరు-మంచినీళ్లపేట, పొల్లాడ-కొమరల్తాడ రహదారుల పరిస్థితి ఇంతే. దీనిపై ఆర్‌అండ్‌బీ జేఈ జగదీశ్‌ను వివరణ కోరగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

రమణీయం.. రథోత్సవం..

మందసలో వాసుదేవ పెరుమాళ్ బ్రహ్మోత్సవాలు శుక్రవారం నేత్రపర్వంగా సాగాయి. త్రిదండి దేవనాథ జీయరుస్వామి పర్యవేక్షణలో ఉదయం పురవీధుల్లో రథోత్సవం అశేష జనవాహిని మధ్య సాగింది. రథంలో కొలువైన భూదేవి శ్రీమన్నారాయణుడు వాసుదేవుడి విగ్రహాలను భక్తులు కనులారా చూసి తరించారు. అనంతరం ఆలయానికి ఉత్తర దిశలో ఉన్న పుణ్యపుష్కరిణి ఒడ్డున హయగ్రీవ పూజ, పుష్పయాగం చేశారు. విగ్రహాలకు పంచద్రవ్యాలతో అభిషేకం చేశారు. తర్వాత స్వామికి చక్రతీర్థం సమర్పించి అవభృథ స్నానాలు ఆచరింపజేశారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి

– న్యూస్‌టుడే, మందస

పురవీధుల్లో ఉత్సవమూర్తుల ఊరేగింపు

తెలుగు మాధుర్యాన్ని తెలియజేయాలి

భాషా పండితులను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టరు ప్రభాకరరెడ్డి

పార్వతీపురం, న్యూస్‌టుడే: తెలుగు భాష మాధుర్యాన్ని పిల్లలకు తెలియజేసేలా బోధన సాగాలని కలెక్టరు కె.ప్రభాకరరెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని మన్యం కళావేదికలో తెలుగు ఉపాధ్యాయులకు నిర్వహించిన కార్యశాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులను పాఠ్య పుస్తకాలకే పరిమితం చేయకుండా సమకాలీన అంశాలను జోడిస్తూ వారిని విజ్ఞానవంతులుగా తయారు చేయాలన్నారు. తెలుగు సాహిత్యంపై వారిలో అభిలాషను పెంపొందించాలన్నారు. సాహిత్యాన్ని అధ్యయనం చేసి, పిల్లలకు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. ప్రతి తెలుగు ఉపాధ్యాయుడు రచనలు చేయాలన్నారు. విద్యార్థులతో కథలు, కవితలు రాయించాలన్నారు. డీఈవో బ్రహ్మాజీ, రచయితలు జి.గౌరునాయుడు, ఎం.జగదీశ్వరరావు, పి.రవీంద్రనాథ్, బి.శంకరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంటేడ గౌరునాయుడు రాసిన 'విజ్ఞానంతో వికసించు జగత్తు' పాటను గాయకుడు శ్రీధర్ పాడగా రికార్డు చేశారు. దీని సీడీని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

మూతబడింది.. తెరవరూ!

సాలూరు మండలం చినపారన్నవలస గ్రామంలోని పాఠశాల ఇది.. రెండేళ్ల క్రితం వరకూ ఇక్కడ ఐదుగురు విద్యార్థులు ఉండేవారు. 2024-25 విద్యా సంవత్సరానికి ముగ్గురయ్యారు. 2025-26కు ఒక్కరు కూడా రాలేదు. దీంతో ఉపాధ్యాయుడు కొన్నాళ్ల పాటు పాఠశాలకు వచ్చి కూర్చొని వెళ్లేవారు. తర్వాత ఆయన్ను వేరే పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపుతున్నారు. దీంతో పాఠశాల మూతపడింది. ఎంఈవో2 వెంకటరావు మాట్లాడుతూ గ్రామంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పిల్లలను పాఠశాలలో చేర్పించేలా ప్రయత్నిస్తామని చెప్పారు.

– న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80085 97609

(c) eenadu

సాగుకు ఊతం.. రైతన్నకు బలం

- బడ్జెట్‌లో జిల్లాకు సముచితస్థానం
- సూక్ష్మ సేద్యానికి పెద్దపీట
- పారిశ్రామిక ప్రగతికి చోటు

ఈనాడు, అమరావతి, నరసరావుపేట

రాష్ట్ర బడ్జెట్‌లో పల్నాడు జిల్లాకు కొన్ని ప్రత్యేక కేటాయింపులు చేశారు. సాగుకు అధిక ప్రాధాన్యం ఇస్తూనే అనుబంధ రంగాలకు పెద్దపీట వేశారు. సూక్ష్మ సేద్యానికి ప్రాధాన్యత ఇచ్చి ఉద్యాన పంటలకు ఊపిరి పోశారు. 'రైతన్నా మీకోసం' ద్వారా సాగును లాభసాటిగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. పులిచింతలలో నీటిని నిల్వ చేసి ఖరీఫ్ సీజన్‌కు డెల్టాకు అందించడానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశారు. పులిచింతల ప్రాజెక్టులో ప్రస్తుతం 35.90 టీఎంసీల నీరు నిల్వ ఉంది. తాగునీటి అవసరాలు పోగా మిగిలినవి సాగు నీటికి ఉపయోగించుకోవచ్చు.

అన్నదాత సుఖీభవ..

పల్నాడు జిల్లాల్లో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ లబ్ధిదారులు 2,09,420 మంది ఉన్నారు. వీరికి ఏడాదికి రూ.20 వేలు మూడు విడతల్లో ఇస్తున్నారు. ఈ పథకాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తామని బడ్జెట్‌లో ప్రకటించారు. ఎన్టీఆర్ జలసిరి కార్యక్రమం ద్వారా రైతులకు ఉచితంగా బోరుబావులు తవ్వి సాగునీటి సౌకర్యం కల్పించనున్నారు.

సూక్ష్మసేద్యంతో సత్ఫలితాలు

సూక్ష్మ సేద్యంతో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేయవచ్చు. నీటి లభ్యత తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం సూక్ష్మ సేద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఉద్యాన, వాణిజ్య పంటలకు బిందు, తుంపర సేద్య పరికరాలు రాయితీపై అందిస్తున్నారు. జిల్లా రైతులకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అర్హులైన రైతులందరికీ రాయితీపై ఇవ్వడానికి సర్వే పూర్తి చేశారు.

యాంత్రీకరణతో సాగు సులువు

2026-27 ఆర్థిక సంవత్సరంలో రూ.5 కోట్ల నుంచి రూ.7 కోట్ల వరకు రాయితీ సొమ్ము కేటాయించి యంత్ర పరికరాలు రైతులకు అందిస్తారు. దీనివల్ల సాగులో అవసరమైన యంత్రాల కొనుగోలుకు కర్షకులకు వెసులుబాటు కలుగుతుంది.

పశుసంవర్ధకానికి ప్రాధాన్యం

మాచర్ల జాతి గొర్రెలను బడ్జెట్‌లో మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. వాటి అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. అలాగే అర్హులైన పాడి రైతులు గోకులాల నిర్మాణానికి ముందుకువస్తే రాయితీ అందించి సహకరిస్తామన్నారు. బహువార్షిక పశుగ్రాసాల పెంపకానికి వందశాతం రాయితీ ఇచ్చి పాడిరైతులకు ప్రోత్సాహం అందిస్తారు. ఉపాధి హామీ నిధుల అనుసంధానంతో వీధి పశువుల సంరక్షణకు జిల్లాలో ఐదు గోశాలలు నిర్మిస్తారు.

అమరావతి ఆర్థిక జోన్‌లో పల్నాడు

రాష్ట్ర బడ్జెట్‌లో పల్నాడు జిల్లాకు సముచితస్థానం కల్పించారు. రాజధాని అమరావతి ఆర్థిక జోన్‌లోకి పల్నాడు జిల్లాను చేర్చారు. జిల్లా అభివృద్ధికి కేటాయింపులు చేశారు. అమరావతి, పెదకూరపాడు మండలాల్లోని పలు గ్రామాలు ఇప్పటికే రాజధాని పరిధిలోకి వెళ్లిపోయాయి. ప్రస్తుతం జిల్లా మొత్తం ఆర్థిక జోన్‌లోకి వెళ్లడంతో పారిశ్రామిక ప్రగతి పరుగులు తీయనుంది. పరిశ్రమల ఏర్పాటుకు సానుకూల వాతావరణం ఏర్పడనుంది. ఆర్థిక జోన్‌లోకి వెళ్లడంతో పన్ను మినహాయింపులు ఉంటాయి. కృష్ణానది తీరంలో సిమెంటు ఆధారిత, ఫార్మసీ, రాజధాని వైపు లాజిస్టిక్ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. ఆ మేరకు భూముల కేటాయింపు సులభతరం కానుంది. నాణ్యమైన విద్యుత్తు సరఫరా, రహదారుల విస్తరణ జరగనున్నాయి. యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. జిల్లా జీడీపీలో రూ.8,057 కోట్లతో పరిశ్రమల రంగానిది రెండోస్థానం. ఆర్థిక జోన్‌తో వృద్ధిరేటు మరింత పెరగనుంది.

చేనేత కార్మికులకు లబ్ధి



ఏప్రిల్ 1 నుంచి చేనేత కార్మికులకు 200 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా ఇవ్వనున్నారు. జిల్లాలో సుమారు 20 వేల చేనేత కుటుంబాలు ఉన్నాయి. వారికి లబ్ధి చేకూరనుంది.

దివ్యాంగులకు ఉచిత ప్రయాణం

జిల్లాలో 4,500 మంది దివ్యాంగులు ఉన్నారు. పింఛన్ అందుకుంటున్న వారే కాకుండా సదరం ధ్రువపత్రం ఉన్నవారు మరో 500 మంది ఉన్నారు. ఇప్పుడు వీరందరికీ ఇంద్ర ధనస్సు పథకం కింద బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించనున్నారు.

పోలీసు వ్యవస్థ బలోపేతం

జిల్లాలో వెల్దుర్తి వంటి మారుమూల ప్రాంతాల్లోని పోలీసు స్టేషన్లకు వాహనాలు, పెట్రోలింగ్ వాహనాలు అరకొరగా ఉన్నాయి. బడ్జెట్‌లో రాష్ట్ర వ్యాప్తంగా మూడువేల పోలీసు వాహనాలు కేటాయిస్తున్నట్లు ప్రకటించడంతో జిల్లాలోని పోలీసు సిబ్బందికి వాహన సమస్య తీరనుంది. సుమారు 50 వాహనాలు జిల్లాకు అవసరమని ఇప్పటికే ప్రతిపాదనలు పంపించారు.

- సైబర్ నేరాలు జిల్లాలో పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాకు ఒక సైబర్ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు బడ్జెట్‌లో ప్రకటించారు. ఇది ఎంతో ఉపయోగకరం కానుంది. జిల్లాలో 2024లో సైబర్ నేరాలపై 13 కేసులు నమోదైతే.. 2025లో 22 నమోదయ్యాయి.

జంగమహేశ్వరపురంలో కేవీకే

జిల్లాల్లో కృషి విజ్ఞాన కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు ప్రకటించారు. గురజాల సమీపంలోని జంగమహేశ్వరపురంలో ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉంది.

పట్టణాలకు మహర్దశ

అమృత్ 2.0 పథకం కింద మురుగు నీటి శుద్ధిప్లాంట్లు, తాగునీటి పథకాలను కేంద్ర సాయంతో 2027 డిసెంబరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో రూ.67.35 కోట్లతో శుద్ధిప్లాంట్లు, రూ.63.54 కోట్లతో తాగునీటి పథకాల పనులు చేపట్టనున్నారు.

కోటప్పకొండ జాతరకు గట్టి భద్రత

విద్యుత్తు వెలుగుల్లో కోటప్పకొండ

ఈనాడు, నరసరావుపేట: కోటప్పకొండ తిరునాళ్లను విజయవంతం చేయడానికి పల్నాడు పోలీసులు చర్యలు చేపట్టారు. భారీస్థాయిలో బందోబస్తు చేపట్టేలా ఏర్పాట్లు చేశారు. షిఫ్టుల వారీగా సిబ్బందికి విధులు కేటాయించారు. దీనివల్ల రాత్రిపూట తిరుగు ప్రయాణంలో ట్రాఫిక్ స్తంభించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

మొత్తం ప్రభలు: 78, **విద్యుత్తు ప్రభలు:** 26, **విద్యుత్తు రహిత(పెద్దవి):** 3, **చిన్నవి:** 49, **మొక్కుబడి ప్రభలు:** 100, **సీసీ కెమెరాలు:** 200, **డ్రోన్స్:** 30, **కంట్రోల్ రూంలు:** 2, **కొండకింద** 1, **కొండపైన** 1, **పోలీసు సిబ్బంది:** 2,500 మంది , **పోలీసు అధికారులు:** 500 మంది

సమస్య ఎదురైతే సంప్రదించాల్సిన నంబరు:
94409 00885

డ్రోన్లతో పర్యవేక్షణ.. సీసీ కెమెరాలతో నిఘా

- కొండకింద నాలుగురోడ్ల కూడలి వద్ద ఒక కంట్రోల్ రూం పెట్టారు. పైన మరో కంట్రోల్ రూం ఉంది. 24 గంటలు పోలీసులు అందుబాటులో ఉంటారు.
- డ్రోన్లతో కొండ నలువైపులా నిఘా ఉంచనున్నారు. ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లో తెలిసేలా, అక్కడకు వెంటనే వెళ్లి రక్షణ చర్యలు చేపట్టేలా పోలీసులు సన్నద్ధమయ్యారు.
- కోటప్పకొండతో పాటు జిల్లాలోని శైవక్షేత్రాలైన అమరావతి, గుత్తికొండ బిలం, దైద బిలం, సత్రశాల, మన్నేపల్లి తండా, తదితర చోట్ల ప్రత్యేకంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

SIMS My School
IIT & NEET CURRICULUM
Vijayawada Road, Guntur - 1. Ph: 98495 03803
WANTED
1. PRINCIPAL
2. PRO'S
Interested Candidates send your Resume to info@simscollege.ac.in

పచ్చదనం నిండుగా... పర్యావరణం మెండుగా... శ్రీ త్రికోటేశ్వర ఫామ్ ల్యాండ్ వెంచర్ అభివృద్ధి

నరసరావుపేట: గాలి, నీరు, పరిసరాలు కాలుష్య రహితంగా ఉన్నప్పుడే మనిషి జీవన విధానం బాగుంటుందని, పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఆలోచనతోనే తాను ఫామ్ ల్యాండ్ వెంచర్లను అభివృద్ధి చేస్తున్నానని శ్రీ త్రికోటేశ్వర ఫాం ల్యాండ్ వెంచర్ అధినేత (కోటప్పకొండ) పంచుమర్తి భూపతిరావు అన్నారు. ఆయన మాటల్లోనే...

పంచుమర్తి భూపతిరావు
మేనేజింగ్ డైరెక్టర్

కోటప్పకొండ చుట్టూ ఎత్తైన కొండలు, స్వచ్ఛమైన గాలి తక్కువ లోతులో భూగర్భ జలాలు ఉన్నాయి.ఇక్కడ భూమి అన్ని రకాల పండ్ల తోటలకు అనుకూలంగా ఉంటుంది. అందుకే ఇక్కడ శ్రీ త్రికోటేశ్వర ఫాం ల్యాండ్ పేరుతో వెంచర్‌ను ప్రారంభించాం.

ఇందులో అవకాడో, మామిడి, జామ, సపోటా, నేరేడు, సీతాఫలం, కొబ్బరి, స్టార్ ఫ్రూట్ లాంటి పండ్ల మొక్కలు వేసి వాటి ద్వారా ఆదాయాన్ని సృష్టించటంతో పాటు పచ్చదనం పెంచే విధంగా ప్రయత్నిస్తున్నాం.

ఇక్కడ ప్లాట్ కొనుక్కున్న కస్టమర్ల కోసం ఆరు బెడ్ రూమ్‌లతో మంచి గెస్ట్ హౌస్, స్విమ్మింగ్ పూల్, చిల్డ్రన్స్ పార్క్, జిమ్, రెయిన్ డాన్స్, ఫంక్షన్ హాల్ లాంటి సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఇవి కోటప్పకొండకు అదనపు ఆకర్షణగా నిలుస్తాయి.ఇప్పటికే ఎంట్రన్స్ ఆర్చ్ ,కాంపౌండ్ వాల్,డ్రైనేజ్,రోడ్లు పూర్తి చేశాం. కుటుంబంతో ఒక రోజంతా ఎంజాయ్ చేసే విధంగా అభివృద్ధి చేస్తున్నాం.

కోటప్పకొండ కు రోడ్డు రవాణా సౌకర్యాలు మెండుగా ఉన్నాయి. అనేక విద్యాసంస్థలు, ప్రైవేట్ కంపెనీలు ఉండటంతో ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుంది. భూముల విలువలు పెరుగుతున్నాయి. అందరికీ అందుబాటులో ఉండే విధంగా అతి తక్కువ ధరకు విక్రయిస్తున్నాం. కస్టమర్లు కోరుకున్న డిజైన్లలో అతి తక్కువ ధరకు సింగిల్, డబుల్ బెడ్ రూం గెస్ట్ హౌస్ లను నిర్మించి ఇస్తాము. నరసరావుపేటకు కేవలం పది నిముషాల్లో చేరుకోవచ్చు.

ఎక్కువ మంది వైద్యులు, మెడికల్ ఉద్యోగులు, వ్యాపారులు ఇక్కడ ప్లాట్ తీసుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

ఇక్కడ పెట్టుబడి పెట్టటం వల్ల భవిష్యత్తులో అధిక లాభాలు పొందవచ్చు. తెలివైన పెట్టుబడి మన జీవితాన్ని మలుపు తిప్పుతుంది. సెల్ : 99895 33339

ADVERTISEMENT

నేటి ఈనాడు సంచికతో
మహాశివరాత్రి
అనుబంధం ఉచితంగా అందుకోగలరు

ప్రభవించే దైవం.. కొలిచే భక్తజనం

కోమటినేనివారిపాలెం నుంచి బయలుదేరిన ప్రభ

ఈనాడు, నరసరావుపేట, నరసరావుపేట వ్యవసాయం, అరండల్‌పేట, న్యూస్‌టుడే: ప్రసిద్ధ శైవక్షేత్రం కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి తిరునాళ్ల ఆదివారం నేత్రపర్వంగా జరగనుంది. సుమారు 5 లక్షల మంది వస్తారన్న అంచనాతో సౌకర్యాలు కల్పించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా సౌకర్యంలో లోటుపాట్లు రాకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంది. రద్దీని తగ్గించాలనే ఉద్దేశంతో ఈసారి అర్ధరాత్రి 12 గంటలకే తొలిపూజ ప్రారంభించి, అనంతరం ఒంటి గంట నుంచి భక్తులకు దర్శనం కల్పించనున్నారు. తిరునాళ్లకు రాష్ట్ర పండగ హోదా ఉన్నందున ప్రభుత్వం తరఫున కోటయ్య స్వామికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. అభిషేక మండపంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు. చిలకలూరిపేట మేజర్ కాలువ వద్ద స్నాన ఘట్టాలను ఏర్పాటు చేశారు. విద్యుత్తు దీపాల అలంకరణలో కోటప్పకొండ దేదీప్యమానంగా వెలుగొందుతోంది.

త్రికోటేశ్వరునికి జలాభిషేకం

మూడ్రోజుల శివరాత్రి వేడుకల్లో భాగంగా రెండోరోజు శనివారం తెల్లవారుజామున 4 గంటలకు త్రికోటేశ్వరస్వామికి జలాభిషేకం, అనంతరం పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు చేసి దర్శనాలకు అనుమతించారు. ప్రభలతో సమీప గ్రామస్థులు, నరసరావుపేట వాసులు కాలినడకన కొండను చేరుకుని మొక్కులు చెల్లించారు. నందీశ్వర విగ్రహానికి సాయంత్రం అభిషేకాలు చేశారు.

తరలిన భారీ ప్రభలు.. తెలుగు రాష్ట్రాల నుంచి చాలా మంది భక్తులు ముందస్తుగా శనివారమే కోటయ్య సన్నిధికి చేరుకున్నారు. రైల్వేస్టేషన్ నుంచి బస్టాండుకు చేరుకుని బస్సుల్లో కొండకు చేరుకున్నారు. మరికొందరు ట్రాక్టర్లు, కార్లలో కుటుంబాలతో తరలివచ్చారు. శివరాత్రి రోజు తొలి దర్శనం చేసుకునేందుకు భక్తులు కొండపైనే నిద్రించారు. కోటప్పకొండ తిరునాళ్లకు వివిధ ప్రాంతాల నుంచి 29 భారీ విద్యుత్తు ప్రభలు తరలి వస్తున్నాయి.

ట్రాఫిక్‌లో చిక్కుకున్న కలెక్టర్

తిరునాళ్ల ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన కలెక్టర్ కృతికా శుక్లా ఘాట్ రోడ్డు ప్రారంభంలోనే ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. రోడ్డులో ఎదురెదురుగా బస్సుల రాకపోకల వల్ల కొద్ది సేపు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఆ సమయానికి అక్కడికి కలెక్టర్ చేరుకోవటంతో ఆమె కూడా ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. మధ్యాహ్నం వరకు ఘాట్‌రోడ్డుపై వాహనాలు నెమ్మదిగా కదిలాయి. తర్వాత ట్రాఫిక్ తగ్గింది.

అన్నదానాలకు ఏర్పాట్లు

కొండ దిగువన వివిధ సామాజిక సత్రాలలో లక్షల మందికి అన్నదానం జరగనుంది. ఉదయం నుంచి రాత్రి వరకు అన్నదానం చేసేందుకు ఆయా సత్రాల నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. వైద్య శిబిరాలు, పోలీసు స్టేషన్ ఏర్పాటు చేశారు.

యంత్రాంగమంతా కొండపైనే!

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండకు లక్షలాదిగా భక్తులు రానున్న నేపథ్యంలో కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావు సహా అన్ని శాఖల ఉన్నతాధికారులు కొండపైనే ఉండనున్నారు. ఎక్కడ ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే స్పందించి కింది స్థాయి అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేసి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా అధికారులు బస చేసేందుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు.

ఉన్నతాధికారుల బసకు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలు

రాష్ట్ర పండగకు పటిష్ఠ బందోబస్తు

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట): మహాశివరాత్రి పురస్కరించుకుని భక్తులు ప్రశాంత వాతావరణంలో త్రికోటేశ్వరస్వామిని దర్శించుకునే విధంగా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి తెలిపారు. కోటప్పకొండ ఉన్నత పాఠశాలలో పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్, ఆలయ రద్దీ ప్రదేశాల్లో గట్టి నిఘా ఉంటుందని చెప్పారు.

ఆలయ ప్రాంగణం పరిశీలిస్తున్న గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

జలవనరులకు జవసత్వాలు

ఈనాడు, అమరావతి

జలవనరుల నిర్వహణతోపాటు గుంటూరు వాహిని పొడిగింపునకు ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. గతంలో వైకాపా ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కనీసం నిర్వహణకు కూడా నిధులివ్వలేదు. కూటమి వచ్చాక వాటన్నింటినీ గాడిలో పెడుతోంది.

- **నాగార్జునసాగర్‌కు గత బడ్జెట్‌లో కేటాయింపు:** రూ.5 కోట్లు. వ్యయం చేసింది రూ.10 కోట్లు.
- **ఈసారి బడ్జెట్‌లో కేటాయింపు:** రూ.10 కోట్లు
- **పెన్నా-గోదావరి అనుసంధానం తొలిదశ పనులకు గత బడ్జెట్‌లో కేటాయింపు:** రూ.200 కోట్లు. సాంకేతిక కారణాలతో ఖర్చు చేయలేదు.
- **ఈసారి కేటాయింపు:** రూ.200 కోట్లు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో పనులు ప్రారంభంకానున్నాయి.
- వైకుంఠపురం వద్ద కృష్ణా నీటిని ఎత్తిపోసి నకరికల్లు వద్ద సాగర్ కుడికాలువ నీటిని పంపింగ్ చేసే పనులు చేపట్టనున్నారు. ఫలితంగా సాగర్ కుడికాలువ కింద 9 లక్షల ఎకరాల స్థిరీకరణతో పాటు లక్షలమందికి తాగునీరందుతుంది.
- **కృష్ణా డెల్టాకు గత బడ్జెట్లో కేటాయింపు:** రూ.400 కోట్లు. ఖర్చయింది రూ.250 కోట్లు.
- **ఈసారి బడ్జెట్‌లో కేటాయింపు** రూ.300 కోట్లు. డెల్టా పరిధిలో కృష్ణా తూర్పు, పశ్చిమ కాలువల కింద ఆయకట్టుకు సక్రమంగా సాగు నీరిచ్చేందుకు అవసరమైన పనులు చేపడతారు. గుంటూరువాహిని పొడిగింపు పనులు కూడా డెల్టా పరిధిలోకే వస్తాయి.
- **పులిచింతల ప్రాజెక్టుకు గత బడ్జెట్లో కేటాయింపు:** రూ.16.38 కోట్లు. ఖర్చయింది రూ.7.96 కోట్లు.
- **ఈసారి కేటాయింపు:** రూ.16.38 కోట్లు

ఆపద్బాంధవులకు అండ

108 వాహన సిబ్బంది వేతనాల పెంపు

జిల్లాలో 108 వాహనాలు: 30	
ఈఎంటీలు: 69 మంది	పైలట్‌లు: 67 మంది

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఆపద్బాంధవులకు అండగా నిలిచింది. 108 వాహన సిబ్బంది కష్టాలు గుర్తించి, వారి వేతనాల పెంపుతోపాటు ఉద్యోగ భద్రత కల్పించేలా చర్యలు చేపట్టింది. గత వైకాపా ప్రభుత్వంలో 108 సిబ్బందికి సరిగ్గా వేతనాలు కూడా అందలేదు. వేతన పెంపు, ఉద్యోగ భద్రత కోసం పోరాటాలు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు. తాజాగా కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పడంతో సిబ్బంది థ్యాంక్యూ సీఎం అంటూ ప్లకార్డులతో కృతజ్ఞతలు తెలిపారు.

థ్యాంక్యూ సీఎం అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న 108 సిబ్బంది

ప్రతి నెలా జీతం.. గతంలోనే తెదేపా ప్రభుత్వ హయాంలో వేతనాలు పెంచుతూ జీవో అమల్లోకి తెచ్చారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ జీవోను పక్కన పెట్టేశారు. ప్రస్తుతం సిబ్బందికి రూ.2 వేలు చొప్పున పెంపుతోపాటు సీనియార్టీ ఆధారంగా మరింత ప్రోత్సాహకం ఇవ్వనున్నారు. ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న వారికి స్లాబ్ సిస్టమ్ ప్రకారం రూ.5 వేలు పెంచారు. ఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్)కి జీతం రూ.27 వేలకు పెరిగింది. పదేళ్లు పూర్తయిన వారిని సీనియర్లుగా గుర్తింపు కల్పించారు. వీరికి రూ.32 వేలు వేతనం అందనుంది. పైలట్‌కు రూ.18 వేలు నుంచి రూ.25 వేలకు వేతనం పెంచారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా వేతనాలు అందిస్తున్నారు.

- 108 వాహన సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జిల్లా సమన్వయకర్త నాగదీప్ 'న్యూస్‌టుడే'తో చెప్పారు.

కీ॥శే॥ శ్రీమతి మందడి భాగ్యలక్ష్మి గారు
మరణం: 03-02-2026
శోకతప్త హృదయాలతో... కుటుంబ సభ్యులు
గమనిక: నిన్నటి సంచికలో కీ॥శే॥ శ్రీమతి మందడి భాగ్యలక్ష్మి గారి మరణం తేదీ. 03-02-2026 కి బదులుగా 13-08-2024 గా ప్రింట్ అవ్వడం జరిగింది. గమనించగలరు.

కశ్మీర్ లోయ, వైష్ణోదేవి ఆలయ యాత్రకు ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: కశ్మీర్ లోయ అందాల వీక్షణతో పాటు వైష్ణో దేవి పుణ్యక్షేత్రాన్ని దర్శించాలనుకునే భక్తుల సౌకర్యార్థం ఏప్రిల్ 11వ తేదీన భారత్ గౌరవ్ రైలు పేరుతో ప్రత్యేక పర్యాటక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శనివారం తెలిపారు. ఈ రైళ్లు పెనుకొండ, ధర్మవరం, అనంతపురం, గుత్తి, కర్నూలు, గద్వాల్, మహబూబ్‌నగర్, సికింద్రాబాద్ నుంచి నడుస్తాయని చెప్పారు. ఈ యాత్రలో కేంద్ర ప్రభుత్వం 33 శాతం రాయితీ కల్పిస్తోందన్నారు. టికెట్ల బుకింగ్ కోసం నేరుగా ఫోన్ నంబర్ 93550 21516లో సంప్రదించాలని లేదా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడానికి www.tour-times.in చేయవచ్చన్నారు. కశ్మీర్ యాత్రలో భాగంగా ఆగ్రా, మధుర, శ్రీనగర్, అమృత్‌సర్, దిల్లీ తదితర ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. పదమూడు రోజుల ఈ యాత్రకు ఒక్కొక్కరికి టికెట్ ధర స్లీపర్‌లో రూ.42,400, థర్డ్ ఏసీలో రూ.54,000, సెకండ్ ఏసీలో రూ.61,000, ఫస్ట్ ఏసీలో రూ.68,200 ఉంటుందన్నారు.

- **వైష్ణోదేవి యాత్రలో** ఆగ్రా, మధుర, హరిద్వార్, రిషికేష్, కురుక్షేత్ర, వైష్ణోదేవి, అమృత్‌సర్, దిల్లీలను సందర్శించవచ్చని.. 13 రోజుల ఈ యాత్రకు స్లీపర్ తరగతిలో రూ.36,800, ఫస్ట్ ఏసీలో రూ.65,700, సెకండ్ ఏసీ లో రూ.54,300, థర్డ్ ఏసీలో రూ.48,700 ఉంటుందని తెలిపారు. సౌత్ స్టార్ రైల్ ప్రొడక్ట్ డైరెక్టర్ విఘ్నేష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఈ పర్యాటక రైలు 2,97,130 కి.మీ ప్రయాణించిందని ఈ రైల్లో అపరిమిత దక్షిణ భారత భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్యాకేజీలో వసతి, విడిది, రవాణా, ట్రావెల్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోనే అతిపెద్ద, అత్యంత అధునాతన డెర్మటాలజీ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభం...
నూతన ప్రారంభోత్సవం
10 YEARS OF TRUSTED EXCELLENCE
SKIN PERFECT
Dermatology | Dermato Surgery | Cosmetology
ఓల్డ్ క్లబ్ రోడ్డు, కొత్తపేట, గుంటూరు. ఫోన్స్: 94917 66999, 98485 49955
Institute of Dermatology, Aesthetics, Lasers & Hair Transplantation

శుభారంభం
ది.15-02-2026, ఆదివారం
ముఖ్యఅతిథి:
గౌ॥ శ్రీ డా. పెమ్మసాని చంద్రశేఖర్ గారు
కేంద్రమంత్రివర్యులు

GUESTS OF HONOUR
LAVU SRIKRISHNA DEVARAYALU GARU, Member of Parliament, Narasaraopet
ALAPATI RAJENDRA PRASAD GARU, MLC, Guntur
MOHAMMED NASEER AHMED GARU, MLA, Guntur East
GALLA MADHAVI GARU, MLA, Guntur West
KOVELAMUDI RAVINDRA GARU, Mayor, Guntur Municipal Corporation
PRATHIPATI PULLA RAO GARU, MLA, Chilakaluripet
DHULIPALLA NARENDRA KUMAR GARU, MLA, Ponnur
YARAPATHINENI SRINIVASA RAO GARU, MLA, Gurajala
NAKKA ANAND BABU GARU, MLA, Vemuru
BURLA RAMANJANEYULU GARU, MLA, Prathipadu
BHASHYAM PRAVEEN GARU, MLA, Pedakurapadu
VASANTHA VENKATA KRISHNA PRASAD GARU, MLA, Mylavaram
DR. M. UGRA NARASIMHA REDDY GARU, MLA, Kanigiri
DR. GOTTIPATI LAKSHMI GARU, T.D.P. Incharge, Prakasam Dist.
Dr. RAVI KUMAR P. VEMURU GARU, MD., Advisor to Govt. of Andhra Pradesh
DEGALA PRABHAKAR GARU, Chairman of the APIDC
KOMMAREDDY PATTABHI RAM GARU, Chairman, Swachh Andhra Corporation

డెర్మటాలజీ వైద్యరంగంలో గత 10 సంవత్సరాలుగా విశేష సేవలందిస్తూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలనే సదుద్దేశంతో అంతర్జాతీయస్థాయి వైద్య సదుపాయాలను మా నూతన భవనంలో ప్రారంభిస్తున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.
డా.సింధూర మన్నే, MBBS, MD DVL
Fellow in Dermatosurgery & Cosmetology
చర్మవ్యాధులు | కాస్మటాలజీ నిపుణులు
Advanced Clinical Dermatology | Aesthetic & Cosmetic Dermatology | Advanced Hair Transplantation
State-of-the-Art Lasers | Fully Equipped Operation Theatre | International-Standard Infrastructure & Technology
NAVAYUGA ADS

(c) eenadu

యూటీ వద్ద విద్యుత్తు సరఫరా నిలుపుదలకు చర్యలు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: కోటప్ప కొండ తిరునాళ్ల నేపథ్యంలో చిలకలూరిపేట ప్రాంతం నుంచి కొండకు వచ్చే ప్రభలు ఆదివారం ఉదయం 9నుంచి 11గంటల లోపు దక్షిణాది రాష్ట్రాలకు విద్యుత్తు సరఫరా చేసే పవర్ గ్రిడ్ లైన్‌ను దాటి సన్నిధానంలోకి చేరుకోవాలని విద్యుత్తుశాఖ అధికారులు శనివారం సూచించారు. చిలకలూరిపేట ప్రాంతం నుంచి మహాశివరాత్రి సందర్భంగా దశాబ్దాలుగా విద్యుత్తు ప్రభలు 90 అడుగులకు పైగా ఎత్తుగా నిర్మించి కోటప్పకొండకు తరలించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభలు వెళ్లేందుకు వీలుగా ఆ సమయంలో ఆ లైన్‌లో విద్యుత్తు సరఫరా నిలుపుతారు. తిరిగి సోమవారం అదే సమయంలో ప్రభలు గ్రిడ్‌లైన్ దాటి ప్రభలు గ్రామాలకు చేరుకునేలా ఏర్పాటు చేసుకోవాలని అధికారులు నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. ప్రభల నిర్వాహకులు సహకరించాలని కోరారు.

జిల్లాలో ప్రకృతి వ్యవసాయ విధానాలు భేష్

యడ్లపాడు, న్యూస్‌టుడే: జిల్లాలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలు ప్రపంచానికే ఆదర్శనీయమని ఫ్రాన్స్‌కు చెందిన ప్రకృతి వ్యవసాయం యూనివర్శిటీ ప్రతినిధుల బృందం అభిప్రాయపడ్డారు. యడ్లపాడు మండలం కొత్తపాలెంను ప్రతినిధుల బృందం సభ్యులు యూనోడోయర్, క్లోయర్ శనివారం సందర్శించారు. రైతులు అనుసరిస్తున్న పద్ధతులను క్షుణ్ణంగా పరిశీలించారు. రసాయనరహిత సాగుతో రైతులు సాధిస్తున్న సత్ఫలితాలు, నాణ్యమైన పంట ఉత్పత్తుల గురించి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయం డీపీఎం అమలకుమారి మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి వ్యవసాయ విధానంలో పంట సాగు వివరాలు, కషాయాల తయారీ గురించి బృందం సభ్యులకు తెలియజేశారు. రైతు సాధికార సంస్థ ఏడీఏ వాణిశ్రీ మాట్లాడుతూ జీవ వైవిధ్యం, ప్రజల ఆరోగ్య రక్షణ, భూసార పరిరక్షణకు ప్రకృతి వ్యవసాయం తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

ఉద్యాన తోటలు పరిశీలిస్తున్న ఫ్రాన్స్ ప్రతినిధుల బృందం, డీపీఎం అమలకుమారి తదితరులు

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

2020 మోడల్ ERTIGA VXI పెట్రోల్, 56000 KMs తిరిగి మంచి కండిషన్‌లో ఉన్నది. 8.70 lakhs. నో బ్రోకర్స్. సెల్: 99631 33466.

BUSINESS SERVICES

COURIERS

USA,UK,కెనడా,ఆస్ట్రేలియా,దుబాయ్, యూరప్ మొ.దేశాలకు పచ్చళ్ళు, స్వీట్స్, బట్టలు, డాక్యుమెంట్స్, మెడిసిన్స్ తక్కువ ధరకే పంపించబడును ★ICL ఇంటర్నేషనల్ కొరియర్ చంద్రమౌళీనగర్ 7వ లైన్ GNT. ✆ 77992 56644

BUSINESS OFFER

Wanted Investors in Guntur for India's Fastest Growing Education Institutions Contact: 9542513426.

E-SHOPPEE అనే ఈ-కామర్స్ ఆన్‌లైన్ సైట్‌కు మండలాల వారిగా స్టాక్‌పాయింట్స్ ఇవ్వబడును, రియల్ ఎస్టేట్ ఏజంట్లు, MLM లీడర్లకు ప్రాముఖ్యత కలదు 8297809234.

గుంటూరు సిటీలో 20సం॥ వ్యాపార అనుభవమున్న హోల్‌సేల్ షాపునందు పెట్టుబడి పెట్టుటకు పార్టనర్ కావలెను. ✆ 77028 56599.

FOR SALE

బాపట్ల జిల్లా కర్లపాలెంలో రన్నింగ్‌లో వున్న ఎన్‌ప్లాంట్ సామాన్లు / KC3 కంప్రెషర్ / 60HP మోటార్ మొత్తంగా గాని, విడిగాగాని అమ్మబడును. సంప్ర॥ 94408 37832.

SOLAR PRODUCTS

టాటా సోలార్‌తో మీ గృహాన్ని సూర్యరశ్మితో వెలుగు నింపుకోండి. విద్యుత్ బిల్లును ఆదా చేసుకోండి. సబ్సిడి మరియు తక్కువ వడ్డీతో బ్యాంకు లోన్ కలదు. 8074910349.

BUILDING CONSTRUCTION

కోటి పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగలకొట్టి నేలమట్టం చేయబడును. పాతదర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. 9949760367.

మీ సొంత స్థలంలో మీకు నచ్చిన విధంగా, చ॥అ॥ ప్రకారం పూర్తి కాంట్రాక్ట్ పద్ధతిలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. శిష్టా శ్రీనివాసులు, బిల్డర్. ✆ 93907 05477.

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ,శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఏలీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

EDUCATION

HOME TUITIONS

1 to 10th / Inter / Degree Studentsకు Maths Home Tution మీ ఇంటి వద్దనే చెప్పబడును. Ph 99518 29308.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు. గుంటూరు- మాధవి గ్రాండ్ లాడ్జి ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 1, 15 తేదీల్లో మందులు.

HOME NEEDS

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10సంవత్సరాల గ్యారంటీ ISOసంస్థ యూనివర్సల్ పెస్ట్‌కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆: 90305 09880, 7702127789.

PROFESSIONAL SERVICES

NUMEROLOGY

మీ పేరు మీకు నచ్చలేదా. మీకు నచ్చిన పేరు చట్టబద్ధంగా మార్చుకోవచ్చు. సంప్రదించండి శివరామకృష్ణ ✆ 92483 66999.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం, లాం. అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, పెదకాకాని, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అమ్మాలన్నా / కొనాలన్నా సంప్ర. 73823 96677.

గుంటూరుసిటీ MG ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 & జనచైతన్య ప్లాట్స్, గోరంట్ల, లాం నందు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా 8978056257.

శ్రీ సాయి రియల్‌ఎస్టేట్ & కన్సల్టెన్సీ. గుంటూరు రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్టుమెంట్స్, కమర్షియల్ స్థలాలు, బిల్డింగ్స్ కొన॥ అమ్మ॥ & లోన్స్‌కు సంప్ర॥ చంద్రమౌళినగర్, 7/2 ఎన్టీఆర్ స్టేడియం, మెయిన్‌గేటు ఎదురురోడ్డు 9849038672, 8186946260.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్ముదలచినవారు సంప్ర: 9399955545.

మధ్యతరగతి వారికి కూడా మహత్తర అవకాశం ఎర్పడనుంది ఫామ్‌ల్యాండ్స్‌తో శ్రీమంతులుకండి. దీనికి అనువైన నేలలు ప్రకాశం జిల్లాలో వున్నందున, మన గుంటూరు కంపెనీ అక్కడే అద్భుతంగా డెవలప్ చేస్తుంది. ఇప్పటికే కొన్ని వేలమంది ఈ ఫామ్‌ల్యాండ్స్ కొనియున్నారు. మీరు కూడా ఆలోచించండి. 9908822077.

గుంటూరు - భ్రమరాంబకాలనీ పెదకాకాని, వెనిగండ్ల, G.P.R. పెదకాకాని ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా - 93466 47202, Retd టీచర్.

సంపత్‌నగర్ కొబ్బరితోటల్లో E/F 210 గ. 2స్థలాలు&అయ్యప్ప స్వామిగుడిరోడ్డు 230 గ. 3స్టేర్ బిల్డింగ్ అమ్మబడును. సెల్ 99859 33649, 99496 46419.

బెల్లంకొండ మండలంలో (9ఎకరాలు + 3 ఎకరాలు) ఎకరం పొలం 7-8 లక్షలకు, అమరావతిలో ఇళ్ళు అమ్మకమునకు కలవు. సంప్ర. 91775 46316.

FLAT FOR SALE

AMARAVATHI ROAD

EAST / WEST - 2BHK - 1210 sft @ Nakshath Enclave @ Himani Nagar, Amaravathi Road, Guntur. No Brokers. Cont: 88853 69999.

లాం సెంటర్, జొన్నలగడ్డ అడ్డరోడ్డు, అమరావతి రాజధానికి వెళ్ళే రోడ్డుకి అతి దగ్గరలో నెలకి ఫిక్స్‌గా 15,000/- అద్దె, 5 నెలలు అడ్వాన్స్, 5 సంవత్సరాలు అగ్రిమెంట్ గల 1265 S.Ft., 2 BHK అపార్ట్మెంట్ ప్లాట్లు అమ్మకానికి కలవు. 9553155743,

BRODIPET

గుంటూరు, 6/18 బ్రాడీపేట, భవ్య ఓరియన్ అపార్టుమెంట్ నార్త్‌ఫేస్ 100% వాస్తు. ప్రతిఫ్లోర్ 2000sft ఫుల్లీ ఫర్నీచర్డ్ 1st&5th ఫ్లోర్స్ అమ్మబడును. ✆9396272999, 9248713999.

NALLAPADU ROAD

నల్లపాడు రోడ్డులోని సీతారామ టౌన్‌షిప్‌లో తూర్పుముఖంగా కొన్ని లగ్జరీఫ్లాట్‌లు అమ్మకానికి ఉన్నాయి. 7893817275, 9849115045 నంబర్లలో సంప్రదించండి.

INNER RING ROAD

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు, రైల్వేట్రాక్‌వద్ద, దివ్యశ్రీ అపార్టుమెంట్ 1B/R, 640 sft, W/F, కారుపార్కింగ్ ఫ్లాట్ అమ్మకం. ✆ 8121231470, 7981931422.

SATTENAPALLI

సత్తెనపల్లి, రఘురామనగర్‌లో శ్రీ కాశీబాబా రెసిడెన్సీలో 2BHK-4 ఫ్లాట్స్ అమ్మకము. 1277sft E/F & W/F & 1087sft - 2 N/F ✆94405 22721.

TADEPALLI

తాడేపల్లి/AIIMS దగ్గర్లో APCRDAఅప్రూవ్ గృహప్రవేశానికి సిద్ధంగా తూర్పుఫేస్, 5th ఫ్లోర్, న్యూ 3BHK ఫ్లాట్ (1615 S.Ft) సీలింగ్, కబోర్డ్స్, లిఫ్ట్, ROప్లాంట్, బ్యాంక్‌లోన్ సౌకర్యంతో అమ్మబడును. Tejas Residency. ✆87901 84566

VIDYANAGAR

విష్ణునగర్ 3వలైను శ్రీశ్రీనివాసం 3 B/R 2300 sft. శ్రీహరినివాసం E-1250 w-1225ఫుల్ ఫినిష్డ్ రెడీటు ఆక్యుపై 97041 39333, 9855 700115

GENERAL

2BHK Flat for Sale W/F SaiSneha Residency Flat No: 404, 14th Line, A.T. Agraharam, Guntur. Contact: ✆ 98667 34479

గుంటూరు, దేవాపురం 4 లైన్, లక్ష్మీ నిలయం, 2 B/R, 1070 S.Ft., ఈస్ట్ ఫేస్, 42 చ॥గ॥ (కబోర్డ్స్/ వాల్‌కేర్/ కార్ పార్కింగ్) ఫ్లాట్ అమ్మకం. 9032423377.

శృతి 2 & 3 BHK అపార్ట్‌మెంట్స్

80 అ॥ల రైల్వే స్టేషన్ రోడ్డు, నల్లపాడు, గుంటూరు.

KALLAM HOUSING & REAL ESTATES PVT. LTD

Customer satisfaction is our main motto

D.No.4-20-9, 2nd Line, J.K.C. Nagar, Opp. K.L.P. Public School, GUNTUR

E-mail : khrepl@gmail.com

Cell : 91779 59529, 99498 27656

గుంటూరు, గుజ్జనగుండ్ల సెంటర్, పలకలూరు రోడ్డుకి ఆనుకొని 2 BHK Flats రెడి టు ఆక్యూపై అమ్మకం. ✆: 9154261480 & 9000054902.

నెహ్రూనగర్ 1st లైను మహాలక్ష్మమ్మ గుడి ప్రక్కన, యర్రంశెట్టి డైమండ్ హోమ్స్ 3BHK, 2140sft గల ఫుల్ ఫర్నిష్డ్ ఫ్లాట్స్ అమ్మకం కలవు. ✆ 9652927952.

అంకిరెడ్డిపాలెంలోని పల్లవి సదా టవర్స్ అపార్టుమెంట్‌లో 2BHK ఫ్లాట్ అమ్మబడును. డైరెక్టు పార్టీ. సంప్ర॥ బ్రోకర్స్ ఫోన్ 98858 81430.

గుంటూరు నవభారత్‌నగర్ 4వలైన్, అపార్టుమెంట్ నందు 4BHK, 3150sft నార్త్‌ఫేస్, కారు పార్కింగ్ గల ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 9848110230.

గుంటూరు ఆటోనగర్ ASR కన్వెన్షన్ వెనుక (ప్రైమ్‌ఏరియా) విజాన్స్ గ్రీన్‌వేలీనందు 3BHK (తూర్పు ఫేస్, 1795 sft, మొదటి ఫ్లోర్) ఫ్లాట్ అన్నివసతులతో అమ్మకమునకు కలదు. గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నది. 9966612326.

గుంటూరులోని విద్యానగర్ 1 లైనులోని నిర్మలనివాస్ అపార్టుమెంట్ ఫ్లాట్‌నెం: 302, 1200 చ॥అ॥ గల పడమర ఫేస్ ఫ్లాట్ అమ్మకం. Ph: 8374550999.

2bhk(1130 sft) నక్షత్ర అపార్టుమెంట్ ఫ్లాట్ నెం.501 అమ్మకం. 6వలైన్ కాపర్టీనగర్ షాప్ ఎంప్లాయిస్ కాలనీ దగ్గర, గుంటూరు. సెల్ 98492 77609.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరుసిటీ లిమిట్స్ నుండి కేవలం 5 Kms దూరంలో, రాజధాని అమరావతి రహదారికి దగ్గరలో లామ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర 25ఎకరాలలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ లోటస్ ఇన్‌ఫ్రావారి Luxurio. 105 ప్రీమియం 4 BHK విల్లాలు,4 వైవిధ్యభరితమైన పార్కులు, క్లబ్‌హౌస్, గ్రాండ్‌ఎంట్రన్స్ ఆర్చ్ 40అ॥ CC రోడ్స్ కాంపౌండ్ వాల్ సోలార్ ఫెన్సింగ్‌తో, CC TV CRDA & Rera అప్రూవ్డ్ వెంచర్, బ్యాంక్ లోన్ కలదు. 9866833383, 8142223456.

గుంటూరు సిటీ, గోరంట్ల కొత్తగా నిర్మించిన ఇండిపెండెంట్ గృహము 215 చ.గ. సిద్ధముగా ఉన్నది. వాటర్, బ్యాంక్‌లోన్, 2 కార్ల పార్కింగ్. ✆ 9849510021

గుంటూరు అమరావతిరోడ్, ద్వారకా నగర్ 6వలైన్, 200 చ॥గ॥ G+2, ఒక్కొక్క ఫ్లోర్ 1600 చ॥అ॥ GF-1B/R, 1st & 2ndఫ్లోర్ విశాలమైన 2B/R, లిఫ్ట్, సోలార్, కారు పార్కింగ్ గల హౌస్ అమ్మకం. 9441423239.

AUTO NAGAR

గుంటూరు సంగడిగుంట, గురవయ్య పత్తిమిల్లు అపోజిట్ రోడ్లో పడమర ఫేస్ ఖాళీ స్థలం (60x64.4) 431 చ.గ. అమ్మకం. సంప్ర॥ 90594 66285.

CHUTTUGUNTA

A.T.అగ్రహారం 17వలైన్ ఎదురు, శాంతినగర్ 1వలైన్ లారీఆఫీస్, సాయిగారి ఇల్లు శ్రీ పోలేరమ్మగుడి ప్రక్కలైన్, చుట్టుగుంట 153గజాలు దక్షిణం ఫేసింగ్ 28x50 REG ఇల్లు 2 స్టేర్స్, గ్రౌండ్ ఫ్లోర్ 2BHK ఇల్లు పైన 2 పోర్షన్లు 26 వేలు అద్దె వచ్చును. ✆ 9440715707, 8523822212.

DONKA ROAD

గుంటూరు, డొంక రోడ్డు, ఓంకారం గుడి ప్రక్కన, 230 చ॥గ॥ నెలకు 50,000/- అద్దెలు వచ్చే కమర్షియల్ బిల్డింగ్ (G+1 మెయిన్ రోడ్ ఫేస్) అమ్మబడును. గోడౌన్‌లకు అద్దెకు ఇవ్వబడును. 83743 09436.

KOTHAPETA

కొత్తపేట కుగ్గర్ హాస్పిటల్ రోడ్డు, లీలా కార్తికేయ హాస్పిటల్ ఎదురు 180 చ.గ. నార్త్‌ఈస్ట్ ఫేస్ పాత ఇల్లు అమ్మకం. ✆ 92811 82204.

PATTABHIPURAM

గుంటూరు పట్టాభిపురం ఆర్మీ ECHS హాస్పిటల్ ఎదురు ఇండిపెండెంట్ 208 చ.గ. సౌత్‌ఫేస్ ఇల్లు అమ్మకమునకు కలదు. 95738 93789.

YETUKURU ROAD

గుంటూరు, సంగడిగుంట, లాంచెస్టర్‌రోడ్డు 160 చ॥గ॥ నార్త్ వెస్ట్ కార్నర్, గ్రౌండ్ 2 పోర్షన్స్, 1st & 2nd ఫ్లోర్ డూప్లెక్స్ ఇల్లు అమ్మకానికి కలదు. 9866026326.

GENERAL

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. ✆ 9177644898, 7093321399.

గుంటూరు, చుట్టుగుంట VIP రోడ్ చివర, భవానిపురంలో 120 చ॥గ॥ వెస్ట్ ఫేస్ ఇండివిడ్యువల్ హౌస్ రెడీ టు ఆక్యుపై. 67 ల॥ 9848331042.

బిల్డింగ్ అమ్మకము

9BHK

3 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకానికి ఉన్నది (ప్రతీ ఫ్లోర్ ఒక 3BHK కలదు)

కంకిపాడు దగ్గరలో

విజయవాడ - బందరు హైవేకి 1కిలో మీ. దూరంలో కంకిపాడు నుండి ఎయిర్‌పోర్టుకు వెళ్ళేరోడ్డులో

ధర: కోటి 80 లక్షలు

3 ఫ్లోర్స్‌కు కబోర్డ్స్ & ఇంటీరియర్ మీకు నచ్చిన విధముగా చేసి ఇవ్వబడును

906 3456 379
984 9247 554

గుంటూరులో ఇల్లు, స్థలాలు, పొలాలు అమ్మాలన్నా, కొనాలన్నా (30 సం॥ల అనుభవం) పాల బూత్ మస్తాన్‌వలి కారుమూరి హాస్పటల్ ఎదురు కొత్తపేట. ✆ 98666 68822.

గుంటూరు సిటీ, కొత్తపేట, విజయటాకీస్ వెనుకవైపు సందులో 107 గజాలు స్థలము, 3 అంతస్తుల భవనము అమ్మబడును. ✆ 9849302422.

పెదపలకలూరులో విజ్ఞాన్ కాలేజీ దగ్గర వెంకటరామనగర్‌లో 93 చ.గ. E/F, ప్లాన్, బోర్, 30అ.ల రోడ్డు G+1 ఇల్లు అమ్మకం. 8500515344, 9676705681.

పాతగుంటూరులో నాలుగు స్టేర్ల బిల్డింగ్ అమ్మబడును. నెలకు 60 వేలు అద్దె వచ్చును. డైరెక్టు పార్టీ సంప్ర॥ నో బ్రోకర్స్ సెల్ 78933 54446.

పెదపలకలూరు రోడ్, కళ్యాణ్ నగర్ 73 గ॥ తూర్పు ఫేస్ హాస్టల్ / గెస్ట్ రూమ్స్‌కి అనువైన, 5B/R, డూప్లెక్స్ ఇల్లు అద్దెకు/ అమ్మకం. 93487 71888.

LAND FOR SALE

SATTENAPALLI

సత్తెనపల్లి-నర్సరావుపేట రోడ్లో ముప్పాళ్ళ, ఇసప్పాలెం మధ్య పొలాలు & స్థలాలు అమ్ముదలచినవారు సంప్రదించండి. 7660808789, 6300603787.

GENERAL

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేస్-1, భాష్యం సుధక్యాంపస్ వెనుక 3500చ॥గ॥ ఉత్తర ఈశాన్యం 33 అ॥రోడ్డు, ప॥ 30 అ॥రోడ్డు గలదు. గజం 32K స్థలం అమ్మకం. ✆:7995759911.

కంకటపాలెం మెయిన్ రోడ్ సైడ్ బాపట్ల, బీపీసీఎల్ పెట్రోల్ పంప్ దగ్గర 55 సెంట్లు, 35 సెంట్లు, భూమి అమ్మకానికి ఫోన్ నంబర్: 9553322091, 9553322081

పేరేచర్ల అమీనాబాద్ గ్రామం, కొండవీడు రోడ్డు, మంచినీటి బోరు, ఫెన్సింగ్‌తో 2 ఎకరాలు అమ్మకం. 60అ" రోడ్డు (ప్రకృతి వనం దగ్గర). ✆ 73309 16499.

PLOT FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు, అమరావతిరోడ్, కొండయ్యకాలనీ 2వ లైన్, 60 గ॥ రేకుల ఇల్లు & లాం, చలపతి కాలేజీ దగ్గర స్థలం&హైవే సాక్షి ఆఫీస్ పక్కన(పల్లవి సుధా)లో 1 B/R ఫ్లాట్ అమ్మకం. 9885931852, 7207348886.

MANGALAGIRI

అమ్మకానికి ప్లాట్లు- మారుతీ నగర్, నవులూరు, మంగళగిరి. 432 చ.గ.లు. క్లియర్ టైటిల్. సంప్రదించండి: 9963889783, 7032806709.

మంగళగిరి NH-16కి DGP ఆఫీసుకి, AIMSకి మరియు ఫ్యూచర్ సిటీలో open plots అమ్మకమునకు కలవు. సంప్ర ✆ 99852 39383.

INNER RING ROAD

ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేస్-1 అతిదగ్గరలో సాయినాథ్ కాలనీ 2వలైన్ నార్త్‌ఫేస్ 30" రోడ్డు గల 277చ.గ. ఖాళీస్థలము కలదు. చ.గ. 54,000. ✆ 9849351256.

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేస్-2లో గాయత్రీనగర్‌లో పడమరఫేస్ కలిగిన 360 గజాల స్థలం అమ్మబడును. డైరెక్టు నెంబరు: 63058 74799.

TENALI

తెనాలి - అమరావతి (UDA) ప్లాట్స్ నందు 192.50 చ.గ. నార్త్ వెస్ట్ కార్నర్ ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 94918 39989.

GENERAL

500/800 sq.yds, main road/NH facing, four side road, CRDA approved, near to Westbypass, Mayuri techpark, Chinakakani. Contact: 9014458976.

CRDA approved East gated plot sale Vertex Capital namburu, Amaravati 28000/-yard 8978282072 Watsup owner.

తెనాలి, బుర్రిపాలెం రోడ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా, చ.గ 180, రూ. 17000, 9491626027 సంప్రదించండి.

స్పెషల్ ఆఫర్ GNT- VJA రోడ్డు Nh-16 కి దగ్గరగా నంబూరులో CRDA LP No. 129/25 ప్లాట్స్‌కలవు. బ్యాంక్ లోన్& స్పాట్ రిజిస్ట్రేషన్. 8686562888.

గుంటూరు శ్యామలానగర్ 11వ లైనులో 204 చ॥గ॥ ప్లాటు (ఉత్తరం ఫేసింగ్) అమ్మకమునకు కలదు. కావలసిన వారు సంప్రదించగలరు. ✆ 98401 52955.

గుంటూరు సిటీ 1500 చ॥గ॥ E/F ప్లాట్ సేల్. గోరంట్ల, ఆదిత్రి యెల్లోరా ప్రక్కన, శిల్పారామం, అమరావతి రోడ్డుకు 1km, గ. Rs.16000. ✆87908 94569.

గుంటూరులో వెంచర్, RTO ఆఫీస్ నుండి 6 కి.మీ., 40 అ॥రోడ్ ఆనుకొని దామరపల్లిలో తారు రోడ్డు, డ్రైనేజ్, ప్రహరీ. చ॥గ॥ రూ. 11000/-. స్పా.ర. 8317528192.

216 చ॥గ॥ (కొ॥ వెడల్పు 36 X లోతు 54) తూర్పు ఫేస్ స్థలము శ్యామలానగర్ 14వ లైన్ నందు అమ్మకానికి కలదు. 98489 95914.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Main showroom space mezzanine floor 6500 sft with rent in upcoming biggest mall for sale. Call: 9573454266

SHOP FOR SALE

GENERAL

243 sq.ft shop in upcoming biggest mall in guntur for sale with immediate 25000/- Rent. Call: 9573454266

LEASE

GENERAL

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 9848531544. bit.ly/4rMldEv

గుంటూరు విజయవాడ National హైవే పక్కన సర్వీస్ రోడ్‌లో కాకాని గుడి దగ్గర ఎండోమెంట్స్ office పక్కన అర ఎకరం కార్ showrooms మరియు కంపెనీ గోడౌన్ కొరకు కలదు కాంటాక్ట్ నెంబర్: 9849827022

PROPERTY FOR SALE

GENERAL

Site with House is for sale 229.8/9 Sq Yds west facing site at D.No 5-16-1 Brodipet 2/15, Guntur. Site size: 28X73 Ft. Ph No:70935 06668.

గుంటూరు, అరండల్‌పేట 17వ లైన్, మెయిన్ రోడ్ దగ్గర, GF, FF & SHOP 166.66 చ॥ గ॥ (25 60) నార్త్ ఫేసింగ్ ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం. ✆ 9948430214, 9704848587

AGRICULTURE LANDS

GENERAL

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ఫ్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

TO LET

Office Premises is available in Sailok Complex 1st Floor at 6/1 Arundelpet, Guntur with fecilities of Ac, Lift & Both Room, Contact, Cell: 92484 94407.

గుంటూరు-నల్లచెరువు బొమ్మల సెంటర్ దగ్గర, 8000అడుగుల గోడౌన్ మొత్తంగా కాని విడివిడిగా కాని అద్దెకు కలదు. Ph: 9866315903, 9866315913.

గుంటూరు నగరంపాలెం - 1వ లైను మూడు బొమ్మల సెంటర్ ఎదురు సందులో 2BHK ఇల్లు అద్దెకు కలదు. @ 63019 63337, 77020 65426.

IJM రెయిన్‌ట్రీపార్క్‌లో 5B/R లగ్జరీ ట్రిప్లెక్స్ విల్లా అద్దెకు. విశాలమైన లేఔట్, ప్రైవేట్ టెర్రస్ 24x7 భద్రత, NH5,నంబూరుVJA-GNT హైవే. 77024 75525

గుంటూరు అరండల్‌పేట 15/2-3లో ఫస్ట్‌ఫ్లోర్‌లో 3 పెద్దగదులు, 1చిన్నగది, కిచెన్ అటాచ్ బాత్‌రూమ్, ఫ్యామిలీస్ /ఆఫీసులకు అద్దెకు కలదు. సంప్ర॥ 98852 22462.

పాతపట్టాభిపురం 1వ లైనులోఉన్న కుందన అపార్ట్‌మెంట్స్ 2BHK అపార్ట్‌మెంట్ No: 402 అద్దెకు ఇవ్వబడును. AC, లిఫ్ట్, జనరేటర్, సం॥ 9248494407.

COMMERCIAL

GNT Brodipet 4/18 Sri Guru Raghavendra Complex 2 Floors Commercial Space Rent with lift facility each floor 1350Sft. Ideal for coaching center,Hospitals,Office Space, banks. 9884584181.

GNT Gujjanagundla Opp: Current Office 1500S.Ft. full Furnished IT-Office with Cubicles for RENT / LEASE for Offices, 8309314773.

గుంటూరు అరండల్‌పేట 10వలైన్ స్వగృహ ఫుడ్స్ ప్రక్కన 1st ఫ్లోర్ 1400 sft ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 96665 57718, 79894 29984.

కొత్తపేట, యడవల్లి వారి వీధి, డాక్టర్స్ ప్లాజా దగ్గర, G+3 కొత్తబిల్డింగ్ అద్దెకు / లీజు ప్రాతిపదికన ఇవ్వబడును. ఒక్కొక్క ఫ్లోర్ 2076 చ.అ. ఫోన్: 98491 27290.

సత్తెనపల్లిటౌన్ SBIమెయిన్ బ్రాంచ్ ప్రక్కన కొండారెడ్డి హాస్పిటల్ ఎదురు G+3 కొత్తబిల్డింగ్ బ్యాంకులకు, హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు అద్దెకుకలదు. ✆99490 69611.

గుంటూరు - అమరావతి మెయిన్‌రోడ్‌లో మోతడక గ్రామంలో రోడ్డుకు ప్రక్కన 18 సెంట్లలో ఉన్న బిల్డింగ్ కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు. ✆ 94928 11622.

GNT - అరండల్‌పేట 6/1లో సాయి లోక్ కాంప్లెక్స్ 4th ఫ్లోర్, 300 చ॥అ॥ విస్తీర్ణం కలిగిన గది ఆఫీసులకు అద్దెకు కలదు. Ph: 63050 71050.

గుంటూరు, అమరావతి రోడ్ నగరాలు 1లైను, బిల్డింగ్ 2100 Sft, 2 హాల్స్, 4 రూమ్స్, కార్ పార్కింగ్‌తో బ్యాంక్, హాస్పిటల్స్ అద్దెకు. 92464 86559.

ATTENTION BANKERS !!

Commercial Building G+3 Floors 1500 sq ft each at a Prime Location is available for Rent to

Nationalised Banks, Co-operative Banks, Financial Institutions, Insurance Companies only.

3/3, Ashok Nagar, Lakshmipuram, Guntur.

9948873748, 9397085958.

WANTED

400 to 600S.ft గల గ్రౌండ్‌ఫ్లోర్ షాపు, లక్ష్మీపురం మెయిన్‌రోడ్డు, క్రాస్ రోడ్స్, బృందావన్ గార్డెన్స్ Main రోడ్డుపైన అద్దెకు కావలెను.సంప్ర ✆9533430709

JOBS

MR Constructions Pvt. Ltd., Guntur Required Marketing Executives, either Freshers or Experienced to Field / Marketing Work. Education: Any qualifications, Salary + TA & DA + Incentives. Two Wheeler preferred. Attend to Interviews From 15th to 22nd February. Call on 92475 63500.

Wanted Accountant Q: Graduate / CA or CMA Inter with experience of Accounts in Tally and Having MS Excel, word knowledge to work at Coldstorage &Chillies business at Guntur. ✆:9394152990.

Mirchi Godown Supervisor. Must have Mirchi related Experience & Bike. Call: 9032431999.

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

Reputed Putty Manufacturing Industry, Near Naidupet, Tirupati Dt. Requires 1.Chemist 3Numbers (B.Sc. or M.Sc.) 2.Mechanical Fitters 2Members, 3.Supervisor 8Members, Any Degree, Min. Computer Knowledge and Comm. Skills, 4.Plant Head 10-15 Yrs. Experience in Cement&Grinding Putty, 5.Forklift Driver -1 Number, 6. Mechanical Stores Incharge 1Number. Exp.3 to 5 Years, 7. Mechanical Engineer 1Number. Exp- 3 to 5 Years ✆ 91107 86113, 98660 13723. Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

Lakshmi Spares Corporation Vijayawada. Authorised Dealer for Atlas Copco Air Compressors. Wanted: Service Engineers, Qul: B.Tech / Diploma, Location: Krishna, Guntur & Prakasam Districts. Note:Complete Field Work. Please send your Resumes to Mail Id: hr.lakshmispares@gmail.com ✆ 9032574443

Wanted Marketing Executive for Alpha Blue Technologies (Manufacturer of LED Lights). Qua: any Degree (Fresher), Job Loc: Guntur, Vijayawada. ✆ 97030 75554.

TATA Group Company: Opportunity Full Time / Part Time, Age: 40, Q:10th, Monthly Income 50K, for details Contact: 99635 59507.

Wanted Computer Operator Nagarjuna Academy for CA Brodipet 6/2 Guntur. Contact: 74164 20952.

Wanted Hostel Wardens (Male/ Female) & Floor Incharge in SIMS Group of Institutions Hostels, Qualification - Degree. Contact No. 9701666645 & 6304777593.

గుంటూరు, నర్సరావుపేట, తెనాలి, ప్రత్తిపాడు సోలార్ ప్రాజెక్ట్స్ నందు పనిచేయుటకు టెలికాలర్స్(F), ఫీల్డ్‌స్టాఫ్, సోలార్ టెక్నీషియన్స్ కావలెను. ✆ 79977 04999, 99124 21539.

నిడమర్రు, మంగళగిరిటౌన్ ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు సీనియర్ మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. మంత్లీ మెయింటెన్స్ & కమీషన్. ✆ 99899 99057.

నరసరావుపేటలో ఒక వ్యక్తికి వంటమనిషి కావలెను. 45 సం॥లోపు, వైశ్యులు, బ్రాహ్మణులు స్త్రీలు మాత్రమే కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ✆: 98486 34409.

గుంటూరు టౌన్‌లో కోడిగ్రుడ్ల షాపు నందు క్యాషియర్, కోళ్ళఫారం నందు ఎలక్ట్రీషియన్, వ్యాన్ డ్రైవర్, సూపర్‌వైజర్స్ కావలెను. నెం॥ 38, NTR స్టేడియం, బృందావన్ గార్డెన్స్, గుంటూరు-7. సం: 9346227777.

గుంటూరు సిరి స్వీట్స్ షాపు నందు ఆటో నడుపుటకు డ్రైవర్లు కావలెను. జీతం॥ 15000 - 20000. Ph. No. 9347166699.

గుంటూరు సిరి స్వీట్స్ షాపు నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ / బాయ్స్ కావలెను. Q: 10th P/F, జీతం: 10K - 20K అర్హతను బట్టి. ✆ 93471 66699.

గుంటూరు పరిధిలోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలో పనిచేయుటకు 10th / Inter చదివిన ఫుల్ టైం లేడీ వార్డెన్ కావలెను. & Degree చదివిన DTP cum Cleark (Male) కావలెను. ✆93944 47117, 92477 45046.

మంగళగిరిలో ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు నర్సులు, OT టెక్నీషియన్స్, ఆయాలు, ICU స్టాఫ్, రిసెప్షనిస్టు కావలెను. ✆ 94418 38083.

అకౌంటెంట్ (M/F) కావలెను. తెనాలిలోని ప్రముఖ జ్యూయలరీ షాపు కొరకు Tallyలో అనుభవం ఉన్నవారు మాత్రమే సంప్ర॥ ✆ 98665 57722.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్(50), టెలికాలర్స్ (10), DDOలు (10) కావలెను. ✆ 78010 32689.

ప్రముఖ L.G. సర్వీస్ సెంటర్, ఏ.టి.అగ్రహారం నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ & టెలికాలర్స్ కావలెను. ✆ 97013 63586, 93812 32909.

అశోక్ లేలాండ్ వెహికల్స్ కోసం 3 డ్రైవర్లు కావలెను. 3 సం॥ అనుభవం ఉండాలి. వివరాలకు సంప్ర: 74166 89935.

ప్రముఖ కంపెనీకి తెనాలి, బాపట్ల, చీరాల, ప్రత్తిపాడు, తాడికొండ, మంగళగిరి, సత్తెనపల్లి, పెదకూరపాడు, మాచర్ల, చిలకలూరిపేట, గురజాల మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం, ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ బత్యాలు. సం॥ 79970 18666.

ప్రముఖ సోలార్ కంపెనీ ఆఫీసు నందు పని చేయుటకు టెలికాలర్, కంప్యూటర్ ఆపరేటర్ (లేడీస్) కావలెను. సంప్ర॥ 79970 18666.

ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ / MKTG Exe. కావలెను. సంప్ర॥ శ్రీవర్షిణి విద్యాసంస్థలు, 2/6 బ్రాడీపేట, Gnt. ✆94402 14612.

గుంటూరు లక్ష్మీపురంలోని ప్రముఖ దంత వైద్యశాలలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్లీనింగ్‌స్టాఫ్. జీతం॥ 12 నుంచి 15000, వయస్సు: 30 సం॥లోపు. గుంటూరు టూ టౌన్‌వారు కావలెను. 85008 08778.

Marvin Lifts Pvt.Ltdలో పనిచేయుటకు హెల్పర్స్ Q: ITI, జీ:15K to 20K. అకౌంటెంట్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ Q: డిగ్రీ, జీ: 22K to25K కావలెను. ✆ 98859 14999

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K to 20K. ✆96404 00073, 98485 71888.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్స్ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలీ కాలర్స్, PRO's మరియు అనుభవం కలిగిన మార్కెటింగ్ సిబ్బంది వెంటనే కావలెను. 9347309332.

గుంటూరులోని ప్రముఖ సంస్థ వారికి అకౌంటెంట్స్-2, మార్కెటింగ్ (M/F) లీడర్స్-50 కావలెను. హౌస్ వైఫ్స్, ఫ్రెషర్స్‌కి ప్రాధాన్యత. సంప్ర: 89776 24599.

సీసీటీవీ కెమెరా ఫిట్టింగ్‌కి ఫ్రెషర్స్ కావలెను (ఫీల్డ్ వర్క్) శాలరీ 15000/ & etc- ఆఫీస్ (గుంటూరు & హైదరాబాద్). ✆ 9731722666, 9731567105

గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో బ్యాంకు వేల్యూర్ ఆఫీసునందు పర్కచేయుటకు DCE / ITI, Civil (M) అభ్యర్థులు కావలెను. C:9505799599.

గుంటూరు పెదకాకాని NH16 సర్వీసురోడ్‌లో పద్మావతి మోటార్‌హబ్ LLP నందు పనిచేయుటకు సర్వీస్ అడ్వైజర్, టెక్నికల్ అడ్వైజర్, సర్వీస్ ఎగ్జిక్యూటివ్స్, స్పేర్‌పార్ట్స్ ఇన్‌చార్జి, HR/Admin, సీనియర్ టెక్నీషియన్స్, టెక్నీషియన్స్, అసిస్టెంట్స్, టెక్నీషియన్స్, బ్రేక్‌డౌన్ ఎగ్జిక్యూటివ్స్, ఎలక్ట్రీషియన్స్, స్పేర్‌స్పాట్ ప్యాకింగ్, సెక్యూరిటీస్ కావలెను. సంప్ర॥ 94418 83418, 82976 99786.

గుంటూరులోని ప్రముఖ Elite Infra రియల్‌ఎస్టేట్ సంస్థ నందు ప్లాట్స్ మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ, సొంత టూ వీలర్ కలిగి ఉండాలి. జీతం: రూ.25000/-, ఇన్సెంటివ్స్. ✆ 77997 52299, 98490 75371.

GNT శంకర్ కంటి ఆస్పత్రి దగ్గర సైట్‌లో (జీతం: 14K) & మంగళగిరి దగ్గర కన్‌స్ట్రక్షన్ సైట్‌లో సె॥గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ, రూం+భోజనం ఫ్రీ. ✆ 93911 11702.

గుంటూరు కృష్ణమహల్ థియేటర్ ఎదురు శుభంరెసిడెన్సీలాడ్జిలో పనిచేయుటకు రిసెప్షన్ మేనేజర్‌గా లోకల్‌వారు మాత్రమే కావలెను. జీతం॥13000 సం.7794946666.

గుంటూరు సిటీలోని ఆఫీసులో పనిచేయుటకు ఆర్యవైశ్య యువకుడు కావలెను. లోకల్స్ మాత్రమే. వ॥18-30 సం.ల లోపు, జీతం: 10-15 వేలు. సంప్ర॥ 93900 61290.

ZIPTY APP నందు పనిచేయుటకు బ్రాండ్ ప్రమోటర్స్, మార్కెటింగ్, ఎగ్జిక్యూటివ్స్, హౌస్ కీపింగ్ స్టాఫ్ కావలెను. (P/F) టైం. ఆకర్షణీయమైన జీతం కలదు. సెల్ 90103 03088.

గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పనిచేయుటకు సీనియర్ ఫ్లోర్‌మేనేజర్, వెయిటర్స్, మోరిపనివారు, దోశమాస్టర్ మరియు ఆల్‌రౌండ్‌మాస్టర్ కావలెను. ✆ 6305054647.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు 5 సం॥ల కనీస అనుభవంకల్గిన సైట్ సూపర్‌వైజర్ కావలెను. నగర పరిధిలో నివసించే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్: 91338 30555.

గుంటూరులోని ప్రముఖ సంస్థలో పార్టుటైం/ఫుల్‌టైంగా మార్కెటింగ్ పనిచేసుకొనుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరాలకు సెల్ 9491338813.

పెదకాకాని మం. వెనిగండ్లలో ప్రముఖ మినరల్ వాటర్ బాటిల్స్ డిస్ట్రిబ్యూషన్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, 3&4 వీలర్ ఆటోడ్రైవర్ కావలెను. Ph.93819 86011, 90105 41312.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

TALLY వచ్చిన అకౌంటెంట్స్ (Male) కావలెను. కంప్యూటర్ నాలెడ్జి ఉండాలి. ✆ : 83092 06288, 90305 83240, 83175 62640.

శ్రీ రవి మెడికల్స్ 4/1 అరండల్‌పేట గుంటూరు మెడికల్ షాపులో అనుభవంగల కంప్యూటర్ ఆపరేటర్ (M) మందుల షాపులో పనిచేసిన వారు కావలెను. 0863 2233941, 9246779511.

GNT & VIJ అడ్వకేట్‌ఆఫీసులో బ్యాంక్‌వర్క్ పనిచేయుటకు "ఫీల్డ్‌వర్క్ ఎంప్లాయిస్ (M)" అనుభవంగల టైపిస్ట్(M/F) కావలెను. అ:డిగ్రీ (E.M) ✆6300404861.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను / పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

గుంటూరు, హౌసింగ్ బోర్డు మామిడి కళ్యాణమండపం నందు గుమస్తా కావలెను. వయస్సు: 30 సం॥ - 40 సం॥లోపు ఉ॥ 9గం॥ తరువాత సంప్ర॥ 94414 35555.

గుంటూరు సిటీలో ప్రముఖ ఆఫీస్ మెయింటెనెన్స్ చేయడానికి మంచి వాగ్దాటి కల్గిన 40 నుండి 60 ఏళ్ళ మధ్య వయస్సున్న మహిళా అభ్యర్థిని కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 94412 75534, 99490 54914.

గుంటూరు అమ్మప్రాణదానం గ్యాస్ట్రో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో పనిచేయుటకు ఆయాలు, ANM, GNM నర్సులు, కాంపౌండర్లు, B.ఫార్మసీ, D.ఫార్మసీ, ఫార్మా-డి, న్యూట్రిషన్ చదివిన వారు కావలెను. 95733 99265.

తెనాలి సుల్తానాబాద్ ప్రముఖ అప్పడాల కంపెనీకి గుమస్తా కావలెను. 12వేలు జీతం. ఆదివారం 1/2 డే 8 AM-8 PM లోకల్ వారికి మాత్రమే. ✆: 7416061666.

(1) సీనియర్ సేల్స్ ఇంజినీర్స్/ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ డిగ్రీ/ డిప్లొమా/ ITI (2) సీనియర్ సర్వీస్ ఇంజినీర్స్& సర్వీస్ టెక్నీషియన్స్ ఎలక్ట్రికల్/ మెకానికల్ నందు డిగ్రీ/ డిప్లొమా/ ITI కనీస అనుభవంగల వారు/ ఫ్రెషర్స్ ప్రముఖ ఎయిర్ కంప్రెషర్స్ కంపెనీ వారికి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాలలో పనిచేయుటకు కావలెను. 9848113083, మెయిల్: coastguru@gmail.com

ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు టెలికాలర్స్ అనుభవంగల వారు కావలెను. జీతము॥ 15k to 20k. కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికెట్ ఉన్నారికి ప్రాధాన్యత కలదు. జీతము:20k, సంప్రదించగలరు. ఫోన్ నెంబర్స్: 8919080894, 8309132382.

జయలక్ష్మి హోండా టూవీలర్ షోరూం గుంటూరు నందు పనిచేయుటకు సేల్స్ బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, Sr.అకౌంటెంట్స్, Jr.అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సర్వీస్ అడ్వైయిజర్స్, PDI ఇంచార్జ్, PDI మెకానిక్స్, మెకానిక్స్ కావలెను. 96144 55555, 91526 55555.

మార్కెటింగ్ చేయుటకు ఇంగ్లీష్ చదవ గలిగిన ఆర్యవైశ్య యువకుడు కావలెను. జీతం॥ 12000/18000లు ఆఫీసులో all వర్కు చేయవలెను. Ph 9390061290.

WANTED JOB

15సం॥కు పైగా ప్రముఖ యాడ్ ఏజెన్సీలో షెడ్యూలింగ్ విభాగంలో మీడియా మేనేజర్‌గా పనిచేసిన నాకు మీడిగా రంగంలో జాబ్ కావలెను. ✆ 94947 05227.

FACULTY/ TEACHERS

A Reputed School at Suryapet & Hyd Requires Qualified Exp Teachers for the Following Subjects: Maths, Physics, Chemistry, Biology, English, Computer Operator. Interview Dt: 21/02/26. Venue: Suryapet. Ph: 8019676724.

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 92929 59527, 96400 54074

SECURITY GUARDS

గుంటూరులోని ఆనంద నిలయం అపార్ట్‌మెంట్‌లో పనిచేయుటకు నైట్ వాచ్‌మెన్ కావలెను. ✆ 63023 98091, 99592 26953

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..

ఈనాడులో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి:

8008510541

నరసరావుపేట

• నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

కోడెల ఆశయాల సాధనకు కృషి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: మాజీ సభాపతి కోడెల శివప్రసాదరావు ఆశయ సాధనకు కృషి చేస్తామని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరాం అన్నారు. పట్టణంలో రాజాగారి కోట లోని కోడెల శివప్రసాదరావు వైద్యశాల ప్రాంగణంలో కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో శనివారం కంటి వైద్యశిబిరం నిర్వహించారు. తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు, మాజీ సభాపతి డాక్టర్ కోడెల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా 342 మందికి వైద్యపరీక్షలు చేశారు. వీరిలో 112 మందికి శస్త్రచికిత్సలు అవసరమని వారందరికీ శస్త్రచికిత్సలు ఉచితంగా చేయిస్తామని నిర్వాహకులు తెలిపారు. గతంలో శస్త్ర చికిత్సలు చేయించుకున్న 54 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. వైద్యులు డాక్టర్ నళిన్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలో ఆరిపుల్లానగర్‌లోని గృహ సముదాయాల మధ్య ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి పాములు సంచరిస్తున్నాయి. దోమల స్వైరవిహారంతో రాత్రిళ్లు నిద్ర ఉండటం లేదు. **- రహీం**
✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించి స్థానికులకు ఇబ్బంది లేకుండా చేస్తాం. **- సునీత, పారిశుద్ధ్య అధికారిణి. - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

? నరసరావుపేట పట్టణ శివారున శ్రీనివాస గిరిజన కాలనీలో పగటి సమయంలోనూ వీధిదీపాలు వెలుగుతున్నాయి. **- సుబ్బారావు, స్థానికుడు**
✔ సిబ్బందిని పంపి రాత్రివేళ మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **- సురేంద్ర, ఏఈ, డీ-2**
- న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట)

? యడ్లపాడులో బైరాగి బావి వద్ద విద్యుత్తు స్తంభం పక్కకు ఒరిగి ప్రమాదకరంగా ఉంది. దానిని సరిగా నిలబెట్టాలి. **- స్థానికులు**
✔ పరిశీలించి స్తంభాన్ని సరిచేసేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. **- సురేంద్ర, ఏఈ, విద్యుత్తు శాఖ - న్యూస్‌టుడే, యడ్లపాడు**

? మండలంలో పాతరెడ్డిపాలెం ఎస్సీ కాలనీలో విద్యుత్తు తీగలు చేతికందే ఎత్తులో ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. గాలి వీచినప్పుడు తీగలు ఒకదానికొకటి తగిలి మంటలు వస్తున్నాయి. **- సురేష్**
✔ వేలాడుతున్న తీగలను సరిచేయిస్తాం. అవసరమైతే స్తంభం ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూస్తాం. **- సుధాకర్, ఏఈ - న్యూస్‌టుడే, నూజండ్ల**

? పట్టణంలో జాలలపాలెం పరిధిలోని గాయత్రినగర్‌లో వీధి దీపాలు వెలగక చీకట్లో ఇబ్బందులు పడుతున్నాం. **- స్థానికులు**
✔ వెంటనే అన్ని స్తంభాలకు వీధి దీపాలు వెలిగేలా చూస్తాం. **- భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, జాలలపాలెం.**
- న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

కనీస వేతనం వర్తింపజేయాలని వినతి

జీవీ ఆంజనేయులుకు వినతిపత్రం ఇస్తున్న టీజీటీ, పీఈటీ ఉపాధ్యాయులు

వినుకొండ, న్యూస్‌టుడే: ఏపీ గిరిజన సంక్షేమ శాఖలో పొరుగు సేవల కింద నియమితులైన తమను ఒప్పంద నివాస ఉపాధ్యాయులు (సీఆర్టీ)గా గుర్తించి మినిమం టైంస్కేలు వర్తింపజేయాలని టీజీటీ, పీఈటీలు ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులును శనివారం గుంటూరులోని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. తెదేపా అధికారంలో ఉండగా 2016లో నియమితులైన తాము గత 10 సంవత్సరాలుగా నిజాయతీతో పనిచేస్తున్నామని తమ సేవలు, అర్హతలను ప్రామాణికంగా తీసుకుని సీఆర్టీలుగా మార్పు చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ విన్నపాన్ని ప్రభుత్వం దృష్టికి తేవాలని జీవీని వారు కోరారు.

జాతీయ రహదారిపై..

శావల్యాపురం: పొట్లూరులో..

నరసరావుపేట: గురవాయపాలెం నుంచి..

యూటీ వద్ద నిలిచిన ప్రభలు

అంబరాన్నంటిన ప్రభల సంబరం

కోటప్పకొండకు పయనం

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ఆదుకో కోటయ్య.. చేదుకో కోటయ్య అంటూ భక్తుల నినాదాల మధ్య గ్రామాల నుంచి ప్రభలు శనివారం కోటప్పకొండకు బయల్దేరాయి. రెండు, మూడ్రోజులుగా గ్రామాల్లో ప్రభల పండగలు నిర్వహించుకున్నారు. కావూరు, అప్పాపురం, కోమటినేనివారిపాలెం, అమీన్‌సాహెబ్‌పాలెం, గోవిందపురం, కమ్మవారిపాలెం, గంగన్నపాలెం ప్రభలు కట్టుబడివారిపాలెం మీదుగా సాగుతున్నాయి. పురుషోత్తమపట్నం, బొప్పూడి, మద్దిరాల, యడవల్లి గ్రామాల నుంచి ప్రభలు చిలకలూరిపేట - కోటప్పకొండ మార్గంలో యూటీ వద్దకు చేరుతాయి. ప్రభల వెంట పెద్ద ఎత్తున ఆయా గ్రామాల ప్రజలు బయల్దేరారు. ముందుగా ప్రభలను గ్రామంలో ఊరేగించారు. ప్రతి ఇంటి వద్ద వారు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ప్రభ క్షేమంగా కొండకు వెళ్లి తిరిగి వస్తే తమ లోగిళ్లు కళకళలాడతాయని భక్తుల నమ్మకం.

శావల్యాపురం: కోటయ్య తిరునాళ్లకు శావల్యాపురం మండలం పొట్లూరు, కొత్తలూరు గ్రామాల నుంచి మొక్కుబడి ప్రభలు సిద్ధమయ్యాయి. గ్రామంలోని వీధుల్లో డప్పు వాయిద్యాలు, మేళాతాళాలతో శనివారం ఊరేగింపు చేపట్టారు. రామాలయం వద్ద నుంచి సంగం డెయిరీ వరకు ప్రభ మీద నందీశ్వరుడిని ఉంచి ఊరేగించారు. కొత్తలూరు గ్రామంలో దక్షిణ బజారు వారు కూడా ప్రభతో కొండకు తరలనున్నారు.

నరసరావుపేట సెంట్రల్, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): మండలంలో గురవాయపాలెం, గోనెపూడి గ్రామాలకు చెందిన ప్రభలు శనివారం కొండకు పయనమయ్యాయి. ఆయా గ్రామాల్లోని ప్రజలు ప్రభల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. గోనెపూడి ప్రభ వద్ద తెదేపా నాయకుడు కోడెల శివరాం పూజలు నిర్వహించారు. కనక తప్పెట్లు, డీజే మోతలు, యువకుల కేరింతలు, ఆనందోత్సాహాలతో కొండకు తరలాయి. గ్రామీణ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. నరసరావుపేటలో బరంపేట బాలసంఘం ప్రభ గోపురం వీధి వీధినా భక్తులు ఊరేగించి ప్రభకు అలంకరించారు. డప్పు శబ్దాలు, డీజే పాటలతో నరసరావుపేట పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది.

ప్రభ ముందు బొప్పూడి మహిళల సందడి

కోమటినేనివారిపాలెంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగినుల ఉత్సాహం

కావూరు ఎప్పుడూ ప్రత్యేకమే!

కావూరు ప్రభ ముందు ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహం...

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: కోటప్పకొండకు తరలించే ప్రభల నిర్మాణంలో కావూరు గ్రామానికి ఎప్పుడూ ప్రత్యేకత ఉంటుందని తెదేపా నాయకుడు డాక్టర్ కోడెల శివరాం అన్నారు. గ్రామం నుంచి ప్రభ కోటప్పకొండకు తరలివెళ్తున్న సందర్భంగా గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రమం తప్పకుండా 80 సంవత్సరాలుగా ప్రభను కొండకు తరలించడం ఎంతో గొప్ప విషయమన్నారు. సంప్రదాయలను కాపాడుతూ పెద్దలు చూపించిన బాటలో ముందుకు సాగుతున్న గ్రామ యువతను అభినందించారు. తన తండ్రి శివప్రసాద్‌కు కావూరు గ్రామస్థులంటే ఎంతో ఇష్టమని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కోడె మణిప్రసాద్, కందుల శ్రీనివాసరావు, ఉడతా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ కోడెల శివరాం

కమటేశ్వరుడికి రుద్రాభిషేకం నేడు

కమటేశ్వర స్వామి మూలవిరాట్

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలో సుమారు 1100 ఏళ్ల క్రితం చోళుల కాలంలో నిర్మించిన కామాక్షి కమటేశ్వరాలయానికి ఒక ప్రత్యేకత ఉంది. నాటి నిర్మాణం ఇప్పటికీ చెక్కుచెదరలేదు. భక్తులు స్వహస్తాలతో అభిషేకం చేసుకొనే సదుపాయం కొనసాగుతోంది. మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 15న ఆదివారం తెల్లవారుజామున స్వామికి రుద్రాభిషేకం చేస్తారు. సాయంత్రం 8 నుంచి 10 గంటల వరకు శివపార్వతుల కల్యాణం అనంతరం లింగోద్భవ కాలంలో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఆలయ అర్చకుడు యల్లమందాచార్యులు తెలిపారు. ఇదే ఆలయంలో నగర మహేశ్వరస్వామి పేరుతో మరో శివలింగాన్ని ప్రతిష్ఠించారు. వినుకొండ పాతమార్కెట్‌కు సమీపంలోని గంగా బాలత్రిపుర సుందరీదేవి ప్రసన్నరామలింగేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా భక్తుల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం 4 నుంచి అభిషేకాలు మొదలవుతాయని దేవాదాయ శాఖాధికారులు తెలిపారు.

మన్నేపల్లికి ప్రత్యేక బస్సులు

విద్యుత్తు వెలుగుల్లో మన్నేపల్లి స్వామి దేవాలయం

బొల్లాపల్లి, న్యూస్‌టుడే: పల్నాడు, ప్రకాశం జిల్లాల సరిహద్దులో ప్రసిద్ధ మన్నేపల్లి కొండపై శివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయని ఈవో శివనాగిరెడ్డి తెలిపారు. భక్తులకు ఇబ్బంది లేకుండా కొండపై తాగునీరు సౌకర్యం కల్పించామన్నారు. శివరాత్రికి అన్ని దేవాలయాల్లో శివపూజ జరుగుతుండగా ఇక్కడ లక్ష్మీనరసింహ స్వామికి ఎదుర్కోలు ఉత్సవం నిర్వహిస్తారు. రాత్రికి కొండ దిగువన మండపం వద్ద వేంకటేశ్వర స్వామికి కల్యాణం నిర్వహిస్తారు. రావులాపురం గ్రామస్థులు రెండు భారీ విద్యుత్తు ప్రభలు ఏర్పాటు చేస్తున్నారు. అటవీ, దేవాదాయ శాఖ, పోలీసు అధికారులు సంయుక్తంగా ఏర్పాట్లు పర్యవేక్షించారు. మార్కాపురం, పిడుగురాళ్ల, మాచర్ల, వినుకొండ ప్రాంతాల నుండి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనున్నారు. రావులాపురం, మన్నేపల్లి తండా, మర్రివేముల తదితర గ్రామాల్లో తిరునాళ్ల వాతావరణం కన్పిస్తోంది.

పచ్చని చెట్లపై గొడ్డలివేటు

పెట్లూరివారిపాలెం వద్ద ఇలా..

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: గుంటూరు-కర్నూలు రాష్ట్ర రహదారి వెంట ఉన్న చెట్లను కొందరు అక్రమార్కులు నరికివేశారు. అధికారులంతా తిరునాళ్ల హడావుడిలో ఉండటాన్ని ఆసరా చేసుకొని కొందరు రాష్ట్ర రహదారి పరిధిలో పెట్లూరివారిపాలెం సమీపంలో రోడ్డు వెంట ఉన్న పెద్ద చెట్లను నరికి అమ్ముకున్నారు. చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజారోగ్యాన్ని కాపాడాలి

నరసరావుపేట అర్బన్, వినుకొండ: రాష్ట్రంలో మెడికల్ మాఫియాను అరికట్టి ప్రజారోగ్యం కాపాడాలని సీపీఐ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఔషధ నియంత్రణాధికారి కార్యాలయం వద్ద శనివారం ఆందోళన చేపట్టారు. మెడికల్ మాఫియా అక్రమాలపై అధికారులు సమగ్ర విచారణ చేయాలన్నారు. ప్రభుత్వ వైద్యకళాశాలను పీపీపీ విధానంలో నిర్వహించాలన్న యోచన విరమించాలన్నారు. కాసా రాంబాబు, చక్రవరం సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు. వినుకొండలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా ప్రదర్శన నిర్వహించారు. నాసిరకం మందులతో పాటు జనరిక్ ఔషధాలను అధిక ధరలకు విక్రయాన్ని అరికట్టాలని కోరారు. పార్టీ పట్టణ కార్యదర్శి యు.రాము, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.సుబ్బారావు పాల్గొన్నారు.

'దామోదరం' సేవలు అజరామరం

పూలు వేసి నివాళి అర్పిస్తున్న ఎస్పీ కృష్ణారావు

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో అజరామరమైన స్థానాన్ని సంపాదించిన మహనీయుడు దామోదరం సంజీవయ్య అని ఎస్పీ కృష్ణారావు అన్నారు. సంజీవయ్య జయంతి పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించి ప్రతిభ, సామర్థ్యాలతో ఉన్నత స్థాయికి ఎదిగిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. తొలి దళిత ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన వెంట ఆర్ఐ గోపినాథ్ తదితరులు ఉన్నారు. చిలకలూరిపేట మండలం మురికిపూడి సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహంలో సంక్షేమాధికారి రాజాబాబు సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్క నాటారు.

శివరాత్రికి ఆలయాలు ముస్తాబు

చిలకలూరిపేట పట్టణం, రొంపిచర్ల, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లో శివాలయాలు నూతన శోభ సంతరించుకున్నాయి. ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. నరసరావుపేటలో శివుడి బొమ్మ విద్యుద్దీప కాంతుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పట్టణమంతా విద్యుత్తు కాంతులు నిండాయి. భక్తులు శివుని బొమ్మ వద్దకు చేరుకుని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి కొండకు బయలుదేరుతున్నారు.

చిలకలూరిపేటలో శ్రీ గంగాపార్వతి సమేత ఉమామహేశ్వరస్వామి దేవాలయం, కళామందిర్ కూడలిలోని శ్రీ గంగా బాల త్రిపురసుందరి సమేత శ్రీ నాగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం నుంచే అభిషేక సుప్రభాత సేవ, అభిషేకాలు, అర్చనలు, ఏకరుద్రాభిషేక పూజలు, శాంతి కల్యాణం నిర్వహించనున్నారు. సోమవారం తెల్లవారుజామున 3 గంటల వరకు పూజలు కొనసాగుతాయి. ఆలయాల వద్ద భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. రొంపిచర్ల మండలం విప్పర్లలో గంగా పార్వతి సమేత శ్రీ వల్లభేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, శాంతి కల్యాణం, రుద్ర హోమం, పూర్ణాహుతి తదితర పూజ కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. రొంపిచర్లలోని బాల త్రిపుర సుందరి సమేత శంకరస్వామి ఆలయం, వడ్లమూడివారిపాలెంలోని నీలకంఠేశ్వర స్వామి దేవాలయం, మాచవరంలోని రామలింగేశ్వరస్వామి, సంతగుడిపాడులోని శ్రీ ప్రసన్న సమేత వెంకటేశ్వరస్వామి ఆలయాలను విద్యుత్తు దీపాలతో ప్రత్యేక అలంకరణ చేశారు.

చిలకలూరిపేట కళామందిర్ కూడలిలో శివపార్వతుల విగ్రహాలు

రొంపిచర్ల: విద్యుత్తు కాంతుల్లో శివాలయం

నరసరావుపేట శివుడి బొమ్మ కూడలి..

నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

రొంపిచర్ల, న్యూస్‌టుడే: ఈ నెల 17న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు మాత్రలు పంపిణీ చేస్తామని ఎంపీడీవో కె.మాధ్యూబాబు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం రొంపిచర్ల, వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో కలిసి ఆయన గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ సాయిబాబు మాట్లాడుతూ కడుపులో నులిపురుగులు ఉంటే రక్తహీనత, విరోచనాలు, నీరసం, అలసట, ఆయాసం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అంగన్‌వాడీలు, వైద్య సిబ్బంది, ఆశాలు మధ్యాహ్న భోజనం తరువాత మాత్రలు మింగిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంఈవో బ్రహ్మేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో కోటేశ్వరరావు, డాక్టర్ రేవతి, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న మండల అధికారులు, వైద్యులు

సర్వే ప్రక్రియలో నిర్లక్ష్యం తగదు

నూజండ్ల, న్యూస్‌టుడే: కుటుంబ సర్వేలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో ఉమాదేవి హెచ్చరించారు. సర్వేలో నూజండ్ల మండలం వెనుకబడి ఉందన్నారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం సెలవు రోజుల్లోనూ పనిచేయాల్సిందే అన్నారు. శనివారం రవ్వారం, తిమ్మాపురం, రాముడుపాలెం, ముప్పరాజుపాలెంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను ఆమె పరిశీలించారు. లక్ష్యాలకు అనుగుణంగా సర్వే పూర్తి చేయాల్సి ఉందన్నారు. మండలంలో సర్వే చేస్తున్న సిబ్బందితో ఫోన్ కాన్ఫరెన్సు నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. .

ఆటో తిరగబడి గర్భిణికి గాయాలు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వేగంగా వెళ్తున్న ఆటో చక్రం విరిగి తిరగబడటంతో అందులో ప్రయాణిస్తున్న గర్భిణితో పాటు మరొకరికి గాయాలైన సంఘటన శనివారం వినుకొండలోని మార్కాపురం రోడ్డులో రావిచెట్టు సమీపంలో జరిగింది. బాధితులు, స్థానికుల కథనం ప్రకారం వినుకొండ మండలం నరగాయపాలెంకు చెందిన గర్భిణి శిరీష మార్కాపురం రోడ్డులోని ఓ హోటల్ నుండి పట్టణంలోకి రావడానికి ఆటో ఎక్కింది. ఆ సమయంలో ఆటోలో ముగ్గురు మహిళలు, ముగ్గురు పిల్లలు, చిట్టిబాబు అనే వ్యక్తి ఉన్నారు. రావిచెట్టు వద్దకు రాగానే ఆటో వెనుక చక్రం విరిగి పక్కకు తిరగబడింది. వెంటనే స్థానికులు బాధితులను బయటకు తీసి ఆటోను పైకి లేపారు. శిరీష, చిట్టిబాబుకు గాయాలయ్యాయి. మిగిలిన వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను స్థానికుల సాయంతో ప్రైవేటు వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతున్నారు.

కోడిపందేలకు బరి సిద్ధం

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం రోజున రొంపిచర్ల మండలం విప్పర్ల శివారులో కోడిపందేల నిర్వహణకు బరి సిద్ధం చేసినట్లు సమాచారం. మహా శివరాత్రి రోజున రొంపిచర్ల మండలంలో భారీ ఎత్తున కోడిపందేలు నిర్వహించటం ఆనవాయితీ. రెండేళ్లుగా మండలంలో పెద్ద ఎత్తున బరులు ఏర్పాటు చేసి కోడిపందేలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా విప్పర్లలో పొలాలు చదును చేశారు.

సమష్టితత్వంతో అభివృద్ధి

చిరుమామిళ్ల(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: రాజకీయాలకు అతీతంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలని దాత నడికట్టు రామిరెడ్డి అన్నారు. నాదెండ్ల మండలం చిరుమామిళ్లలో కొలువై ఉన్న నామాల వెంకటేశ్వరస్వామి ఆలయం, ఎస్టీ కాలనీలోని శివాలయం ఏడో వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పెద్దలు యన్నం శివారెడ్డి, దొండేటి అప్పిరెడ్డి, పొలిమేర వెంకటరెడ్డి, శ్యామల సామిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తుల తరలింపునకు సర్వం సిద్ధం

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: నరసరావుపేట, చిలకలూరిపేట పట్టణాల నుంచి కోటప్పకొండ తిరునాళ్లకు ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగించే భక్తుల కోసం ఆ శాఖ అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉండి టిక్కెట్లు తీసుకునేందుకు వీలుగా నరసరావుపేటలో బస్టాండ్ పక్కనున్న స్థలంలో మూడు క్యూలైను కౌంటర్లు, కొండ వద్ద ఆరు, పెట్లూరివారిపాలెం వద్ద రెండు చొప్పున కౌంటర్లు ఏర్పాటు చేశారు. కొండకు వెళ్లే భక్తులతో ఆర్టీసీ బస్టాండ్ శనివారం కిటకిటలాడింది. బస్సులు నిలుపుకొనేందుకు వీలుగా వినుకొండ రోడ్డులోని ఆంజనేయ స్వామి గుడి సమీపంలో స్థలం కేటాయించారు. రెండు వేల మంది సిబ్బంది బస చేసేందుకు వీలుగా పాఠశాలలు, ప్రైవేటు గదులు తీసుకున్నామని ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేసినట్లు నరసరావుపేట డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు.

నరసరావుపేటలో ప్రయాణికుల రద్దీ

✤ చిలకలూరిపేట అడ్డరోడ్డు నుంచి కోటప్పకొండ ముఖ ద్వారమైన ఆర్చి వరకు బస్సులు, ఇతర వాహనాలు వెళ్లేందుకు వీలుగా అడ్డంకులు తొలగించారు. వాహనాల రద్దీని తట్టుకునే విధంగా ఆక్రమణలు తొలగించి రహదారి విశాలంగా ఉండేలా ఏర్పాటు చేశారు. భక్తులను కోటప్పకొండకు తరలించేందుకు స్థానిక డిపోలో ఉన్న బస్సులతో పాటు ఇతర డిపోల నుంచి 115 బస్సులు బస్టాండ్‌కు చేరుకున్నాయి. 650 మంది సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. భక్తులకు అన్నదానం చేసేందుకు పలు సంఘాలు ఏర్పాట్లు చేశారు. పోలీసులు వారికి కేటాయించిన స్థానాలకు విధులకు తరలివెళ్లారు.

పురపాలిక ఆధ్వర్యంలో.. ఏర్పాట్లు

నరసరావుపేట సెంట్రల్, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నరసరావుపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఇన్‌ఛార్జి కమిషనర్ రవికుమార్ తెలిపారు. పట్టణంలో ఎనిమిది చోట్ల మంచినీటి చలివేంద్రాలు, నాలుగు చోట్ల తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశామన్నారు.

ఎటుచూసినా కోలాహలం : పట్టణంలో ఎటుచూసినా కోలాహల వాతావరణం నెలకొంది. భక్తులు పూలు, పండ్లు, కొబ్బరి కాయలు కొనుగోలు చేశారు. ప్రభల వద్ద పూజకు భక్తులు గుమ్మడికాయ ఇచ్చి మొక్కుబడి తీర్చుకుని దాన్ని తిరిగి గుమ్మాలకు కట్టుకుంటారు. కొందరు కొండకు తీసుకెళ్లి స్వామికి సమర్పిస్తారు. ఈ నేపథ్యంలో రెండ్రోజులుగా మార్కెట్‌లో గుమ్మడికాయలకు డిమాండ్ పెరిగింది. దీంతో ధర రెట్టింపైంది. కోటప్పకొండ తిరునాళ్లకు లక్షలాదిగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో బొమ్మల వ్యాపారులు అధిక సంఖ్యలో కొండకు చేరుకొని దుకాణాలు ఏర్పాటు చేశారు. దీంతో ఆ ప్రాంతంలో కోలాహలం నెలకొంది. ఎటు చూసినా బొమ్మల దుకాణాలు దర్శనమిస్తున్నాయి.

బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక మరుగుదొడ్లు

పోలీసు సిబ్బందికి భోజనం వడ్డిస్తున్న రామచంద్ర ప్రభు

భక్తులకు అన్నదానం

నరసరావుపేట సెంట్రల్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండకు వచ్చే భక్తులకు గిరి ప్రదక్షిణ సేవా సమితి ఆధ్వర్యంలో మూడ్రోజుల పాటు అన్నదానం నిర్వహించనున్నారు. శనివారం వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆదివారం కూడా అన్నదానం నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు అనుమోలు వెంకయ్యచౌదరి తెలిపారు.

పోలీస్ సిబ్బందికి.. కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చే భక్తుల భద్రత పర్యవేక్షణ నిమిత్తం కొండకు వచ్చిన 3వేల మంది పోలీస్ సిబ్బంది, 400 మంది స్కౌట్స్ విద్యార్థులకు తులసి సీడ్స్ ఛైర్మన్ తులసి రామచంద్రప్రభు శనివారం అల్పాహారం, భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన కొండపై స్కౌట్స్ అండ్ గైడ్స్ శిబిరాన్ని సందర్శించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాంబాబు, శ్రీనివాసరావు, దావూద్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి
• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన

సత్తెనపల్లి: కుంకుమార్చనలో మహిళలు

సత్తెనపల్లి: పట్టణంలోని శ్రీమద్రి అన్నపూర్ణసమేత శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ఏక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, నీరాజన మంత్రపుష్ప పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

రెంటచింతల: రెంటచింతల వేణుగోపాలస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఉదయాన్నే స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దేవతామూర్తుల కల్యాణ తాళిబొట్టు పురవీధుల్లో ఊరేగించారు.

ఆకట్టుకున్న విద్యుత్తు ప్రభలు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: లింగంగుంట్లలోని బ్రహ్మంగారి తిరునాళ్ల మహోత్సవం శనివారం కన్నుల పండువగా సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు ప్రభలు ఆకట్టుకున్నాయి.

సర్వం శివమయం..!

మహాశివరాత్రికి సిద్ధమైన ఆలయాలు ● భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

సత్తెనపల్లి: కాగితపు గుజ్జుతో తయారు చేసిన పర్యావరణహిత శివలింగం

ముక్కంటి పూజకు వేళయ్యింది. సత్తెనపల్లి, పెదకూరపాడు, మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లో శివాలయాలు మహాశివరాత్రి ఉత్సవాలకు సిద్ధమయ్యాయి. పెద్ద సంఖ్యలో తరలిరానున్న భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఆలయాల వద్ద క్యూలైన్లు, శామియానాలు ఏర్పాటు చేశారు. ప్రముఖ శివాలయాలు ఉన్న ప్రాంతాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు సిద్ధం చేసింది. సత్తెనపల్లి పట్టణం నుంచి కోటప్పకొండకు ప్రభలు తరలివెళ్లాయి. శివనామస్మరణతో పట్టణం, పల్లెలు పులకిస్తున్నాయి.

గుత్తికొండ బిలంలో..: పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: 13వ శతాబ్దం నాటి భారతీయ సంస్కృతికి చిహ్నంగా ఉన్న గుత్తికొండ బిలం పుణ్యక్షేత్రం మహాశివరాత్రి పండుగకు సిద్ధమైంది. వేలాదిమంది భక్తులు ఇక్కడకు వచ్చి కోనేటిలో పుణ్యస్నానం ఆచరించి బిలం లోపల ఉన్న ఓంకారేశ్వరుడు (చీకటి మల్లయ్య)కు పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. కొండపైన ఉన్న రాజరాజేశ్వరిదేవి, నాగేంద్రస్వామికి పూజలు చేస్తారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని బిలం అభివృద్ధి కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

సత్రశాలలో..: రెంటచింతల, న్యూస్‌టుడే: సత్రశాలలో శివరాత్రి ఉత్సవాలకు నెల రోజులుగా అధికారులు, ప్రజాప్రతినిధులు పలుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా సిద్ధం చేశారు. ఆలయాలను రంగులతో, విద్యుత్తు తోరణాలతో అందంగా అలంకరించారు. రాత్రుళ్లు జాగారం చేసే భక్తులకు ఇబ్బంది లేకుండా విద్యుత్తు ప్రభలు ఏర్పాటు చేశారు. ఉత్సవ ప్రత్యేకాధికారి లీలావతి, ఆలయ కమిటీ ఛైర్మన్ గుండా శివయ్య, ఈవో రామిరెడ్డి దగ్గరుండి ఏర్పాట్లు చేశారు.

మాచవరంలో..: మాచవరం, న్యూస్‌టుడే: ప్రసిద్ధి చెందిన మోర్జంపాడు శ్రీబుగ్గమల్లేశ్వర స్వామి ఆలయంలో భక్తులు స్వామిని దర్శించుకునేందుకు క్యూలైను ఏర్పాట్లు చేశారు. భక్తులు ఇబ్బంది పడకుండా అన్నదానం చేయనున్నారు. రాత్రి వేళ స్వామి కల్యాణం నిర్వహించి, తరువాత అభిషేకాలు చేయనున్నట్లు ఆలయ ధర్మకర్తలు మందడి వంశస్థులు తెలిపారు.

గురజాల పట్టణంలో..: గురజాల, న్యూస్‌టుడే : గురజాల పట్టణంలో పురాతనమైన ఇష్టకామేశ్వర స్వామి ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. దైద బాటలోని అమరలింగేశ్వరస్వామి, ముక్కంటేశ్వరస్వామి ఆలయాలు భక్తుల కోసం సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తుల కోసం ఆయా ఆలయాల కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

విద్యుత్తు వెలుగుల్లో దైద అమరలింగేశ్వరస్వామి ఆలయం

ముత్యాల తలంబ్రాలు సమర్పణ

అమరావతి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన పెళ్లి పీటలు ఎక్కనున్న బాలచాముండికా సమేత అమరేశ్వరుని కల్యాణానికి అమరావతికి చెందిన పూజల సాంబశివరావు దంపతులు ముత్యాల తలంబ్రాలు, గుంటూరుకు చెందిన ఆవుల ఫణికుమార్ దంపతులు మంగళ సూత్రాలు, మెట్టు పిల్లేళ్లు సమర్పించారు. వాటిని ఈవో రేఖకు అందజేశారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వాసిరెడ్డి మురళీకృష్ణప్రసాద్, అర్చకులు ఘంటసాల శ్రావణ్ ఉన్నారు.

విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం

వందనాదేవిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు జానీసైదా

పెదకూరపాడు, న్యూస్‌టుడే: విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్లేలా ఆర్థిక ఒత్తిళ్లు ఉన్నా కోట్ల మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ అన్నారు. శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనుకూలమైన, స్థిరమైన, సమగ్ర అభివృద్ధి సాధించేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికతో ముందుకు వెళుతోందన్నారు. ● పార్టీ కష్టకాలంలో వెన్నుదన్నుగా నిలిచి, మహిళలు, అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై వీరోచితంగా పోరాడిన భీమినేని వందనాదేవి సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. వందనాదేవిని జిల్లా పార్టీ అధ్యక్షుడు షేక్ జానీ సైదాతో కలసి ఎమ్మెల్యే ప్రవీణ్ దుశ్శాలువాతో సత్కరించారు. వారివెంట జిల్లా కార్యవర్గ సభ్యులు గంగినేని లీలావతి, మంచినేని రాజ ఉన్నారు. ● పెదకూరపాడు మండల కూటమి నేతలు వందనాదేవిని ఘనంగా సత్కరించారు. అర్తిమళ్ల రమేష్, వడ్లమూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వరకు బస్సులు రాక అవస్థలు

పంచారామ క్షేత్రమైన అమరావతికి వచ్చే భక్తుల పట్ల ఆర్టీసీ అధికారులు చిన్నచూపు చూస్తున్నారు. సత్తెనపల్లి నుంచి అమరావతి వచ్చే ఆర్టీసీ సర్వీసులు గతంలో అమరావతి గుడి వరకు నడిపే వారు. ఇప్పుడు అమరావతి బస్టాండ్ వరకు మాత్రమే పరిమితం చేస్తున్నారు. దీంతో అమరేశ్వరాలయానికి వచ్చే భక్తులు బస్టాండ్‌లో దిగి దాదాపు రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లాలి. లేదంటే ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది. విజయవాడ, గుంటూరు నుంచి వచ్చే బస్సులు మాత్రం అమరేశ్వరాలయం వరకు వస్తున్నాయి. సత్తెనపల్లి బస్సులను కూడా గుడివరకు తిప్పాలని కోరినా ఫలితం లేదని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శివరాత్రి సందర్భంగానైనా ఆర్టీసీ అధికారులు గుడి వరకు సర్వీసులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అమరావతి

ఎస్సీ కమిషన్ సభ్యుడికి సత్కారం

దుర్గి, న్యూస్‌టుడే: ఎస్సీ కమిషన్ సభ్యుడు మేకల దాసును స్వగ్రామం దుర్గి మండలంలోని అడిగొప్పల గ్రామస్థులు సత్కరించారు. తమ గ్రామానికి చెందిన దాసు ఎస్సీకమిషన్ సభ్యులుగా ఎంపిక కావడం గ్రామానికి గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయనను శాలువాలు, పూలదండలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో దుర్గి యార్డు ఛైర్మన్ లింగా బ్రహ్మయ్య, తెదేపా నాయకులు యాగంటి మల్లికార్జునరావు, జానకిరమణ, దారా రాఘవరావు, బ్రహ్మయ్య రులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి 108 సిబ్బంది కృతజ్ఞత

అచ్చంపేట, న్యూస్‌టుడే: అత్యవసర ఆరోగ్యసేవలు అందించే 108 అంబులెన్స్ సిబ్బందికి కూటమి ప్రభుత్వం తీపికబురు అందించింది. గత కొంతకాలంగా వేతనాల పెంపు కోసం ఎదురుచూస్తున్న డ్రైవర్లు, ఎమర్జన్సీ మెడికల్ టెక్నీషియన్ల జీతాలను పెంచుతూ ప్రభుత్వం సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్లకార్డులను ప్రదర్శించారు. 108 సిబ్బంది విజయకుమార్, శివశంకర్, శరత్‌కుమార్, రాములు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

భార్యాభర్తలపై దాడి.. పోలీసులకు ఫిర్యాదు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: మాచర్ల మండలంలోని కంభంపాడు గ్రామంలోని ఎస్సీకాలనీలో శనివారం భార్యాభర్తలపై దాడిపై కేసు నమోదు అయ్యింది. కాలనీకి చెందిన యువకుడు నవీన్ తమ ఇంటి వద్ద బహిర్భూమికి వెళ్లాడని వారి బంధువులను దేవరకొండ జాన్‌బాబు, అతని భార్య భాగ్యలక్ష్మి ప్రశ్నించారు. దీంతో ఆగ్రహానికి గురైన బంధువులు వారి ఇంటిపై దాడి చేసి భార్యాభర్తలను గాయపరిచారు. బాధితులిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్సై సంధ్యారాణి తెలిపారు.

మృతుడి బంధువుల ఆందోళన

దాచేపల్లి, న్యూస్‌టుడే : దాచేపల్లి పట్టణానికి చెందిన దేరంగుల రమేష్ చెట్టినాడు సిమెంట్ కర్మాగారంలో పనిచేస్తూ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఆగ్రహించి బంధువులు మృతదేహంతో కర్మాగారం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ నినాదాలు చేశారు. పోలీసులు వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు బాధిత కుటుంబానికి అండగా ఉంటానని చెప్పి కర్మాగార యాజమాన్యంతో మాట్లాడారు.

టిప్పర్ నిలిచిపోయి ప్రయాణికుల అవస్థ

బెల్లంకొండ, న్యూస్‌టుడే : కొండమోడు - పేరేచర్ల ప్రధాన రహదారి విస్తరణ పనుల్లో భాగంగా మట్టి తోలుతున్న టిప్పర్ శనివారం రాత్రి సమయంలో బెల్లంకొండ క్రాస్ రోడ్డు వద్ద టైర్ పంక్చర్ కావడంతో సూమారు రెండు కిలో మీటర్ల మీరా వాహనాలు నిలిచాయి. దుమ్ము ధూళితో 35 నిమిషాలపాటు ప్రయాణికులు అవస్థలు పడ్డారు.

కాలువలో పడిన వ్యక్తి మృతి

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: బహిర్భూమికి వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు కుడికాలువలో పడి గల్లంతైన విజయవాడకు చెందిన బూరగాయల మారుతీ శ్రీనివాస్ (32) మృతి చెందారు. హిల్‌కాలనీలోని నాట్కో సంస్థలో పనిచేస్తున్న ఆయన నాలుగు రోజుల క్రితం స్నేహితులతో కలిసి మాచర్ల మండలం పశువేములకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు కాలువలో పడి గల్లంతయ్యాడు. శనివారం మృతదేహం బుగ్గవాగులో లభ్యమైంది. వివేకానంద ట్రస్ట్ ఛైర్మన్ గోవిందారెడ్డి సభ్యులతో కలిసి పట్టణంలోని ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయించారు. మృతదేహాన్ని విజయవాడలోని ఇంటికి చేర్చారు.

బస్సు ఢీకొని వృద్ధుడికి గాయాలు

అమరావతి, న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనంపై పొలానికి వెళుతున్న వృద్ధుడిని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో గాయాలపాలయ్యాడు. గ్రామానికి చెందిన నాయిని మల్లేశ్వరరావు ద్విచక్ర వాహనంపై పొలానికి వెళుతుండగా అమరావతి నుంచి క్రోసూరు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. క్షతగాత్రుడిని స్థానికులు అమరావతి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు.

సీపీఐ నాయకుల ఆందోళన

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని ఔషధాల నియంత్రణ కార్యాలయం దగ్గర నియోజకవర్గంలోని సీపీఐ నాయకులు శనివారం ఆందోళన చేశారు. కార్యాలయంలో అధికారికి సీపీఐ నేతలు వినతిపత్రాన్ని అందజేశారు. మెడికల్ మాఫియాను అరికట్టాలని, నకిలీ మందులు, నాసిరకం మందులను నివారించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు షేక్ హుస్సేన్, మందపాటి రమణారెడ్డి, షేక్ కరీమల్లా, కె. సైదారావు, ఎస్. నజీర్ తదితరులు పాల్గొన్నారు

ఆర్టీసీ సిబ్బందికి టోపీలు, బ్యాడ్జీల అందజేత

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మాచర్ల ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు డ్రైవర్లు, వాలంటీర్లకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం టోపీలు, విజిల్స్, బ్యాడ్జీలను అందించారు. శివరాత్రికి సత్రశాల, దైద వంటి శైవక్షేత్రాల్లో విధులు నిర్వహించే సభ్యులకు వాటిని అందించాలని మేనేజర్ వీరాస్వామిని సభ్యులు కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సభ్యులు చంద్రశేఖర రెడ్డి, మార్కొండారెడ్డి, ఏడుకొండలు, నాగేశ్వరరావు, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంజీవయ్య సేవలు మరువలేనివి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య తెలుగు ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుక్కా చంద్రపాల్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం సంజీవయ్య జయంతి వేడుకల్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. నాయకులు జ్ఞాన్‌రాజ్‌పాల్, ఆనంద్, సాంబశివరావు, శేఖర్, పాల్‌రాజ్, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడండి

సూచనలు ఇస్తున్న ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి

అమరావతి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా అమరేశ్వరాలయానికి వచ్చే భక్తులు త్వరితగతిన దర్శనం చేసుకొని వెళ్లేలా చూడాలని ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి సూచించారు. శనివారం అమరేశ్వరాలయంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఉచిత, ప్రత్యేక దర్శనాల భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్న సమయంలో వారికి సౌకర్యాలు అందేలా చూడాలని సూచించారు. ఆయన వెంట సీఐ అచ్చయ్య, ఈవో రేఖ, తహసీల్దార్ డానియేలు, ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు ఇతర అధికారులు ఉన్నారు.

అవీ ఇవీ

వైభవంగా గ్రామోత్సవం

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే : మాచర్లలోని నిత్యసహాయమాత మందిరం 60వ వార్షికోత్సవాన్ని శనివారం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం సమష్టిబలిపూజ, ప్రత్యేక ప్రార్థనలు చేసి సాయంత్రం మహిళల కోలాటం, ఒత్తుల సమర్పణ, తేరుపై సహాయమాత గ్రామోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఫాదర్ బాలస్వామిని సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కిరీటిరెడ్డి, సునీల్, మర్రెడ్డి, ప్రేమ్ కుమార్, ఏసుబాబు, ఇన్నమ్మ, సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : పట్టణంలోని రెడీమెడ్ దుకాణాల అసోసియేషన్ సభ్యులు శనివారం సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. పట్టణ రెడీమెడ్ దుకాణాల అసోసియేషన్ అధ్యక్షుడిగా వందనపు శేషగిరిరావు, ఉపాధ్యక్షుడిగా గుడివాడ సురేష్, కోశాధికారిగా చాట్రగడ్డ సాయిరాం, కార్యదర్శిగా పొట్లచెరువు లక్ష్మయ్య, సంయుక్త కార్యదర్శి తేజరామ్, కార్యనిర్వాహక సభ్యుడిగా షేక్ ముజీబ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

పులి వాహనంపై పురవీధిలో అమరేశ్వరుడు

ఊరేగింపును ప్రారంభిస్తున్న ఆలయ ఈవో రేఖ తదితరులు

అమరావతి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అమరావతిలో కొలువై ఉన్న బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి గ్రామోత్సవం శనివారం వైభవంగా జరిగింది. పులివాహనంపై అమరేశ్వరునికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈవో రేఖ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అమరావతి ప్రధానవీధిలో ఊరేగింపు నిర్వహించారు. మరో పక్క పల్లకీలో బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామిని ఉంచి పులివాహనంతో పాటు పల్లకీ సేవ నిర్వహించారు. అమరేశ్వరాలయం నుంచి క్రోసూరు రహదారి వరకు స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ఉప ప్రధాన అర్చకులు సధీర్‌శర్మ, మల్లిక్, భరద్వాజ స్వామివారి సేవలో పాల్గొన్నారు.

అభివృద్ధికి దోహదం చేసేలా బడ్జెట్

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : రెట్టింపు వేగంతో రాష్ట్రం అభివృద్ధి చెందేందుకు దోహదం చేసేలా రాష్ట్ర నూతన వార్షిక బడ్జెట్ ఉందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి శనివారం జరిగిన బడ్జెట్ సమావేశంలో కన్నా పాల్గొన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి బడ్జెట్‌లో కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు.



(c) eenadu

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదూ! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

జిల్ జిల్ జిలేబీ!

ఆహా! ..ఏమి రుచి

aha@eenadu.in

ఆలూతో

కావలసినవి

బంగాళదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమ పువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఆరేడు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలో ఈ పిండిని కొంత తీసుకోవాలి. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలుంచి తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త కాస్తగా కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకట్రెండు నిమిషాలు నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించే 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోతుంది.

ఇమర్తీ

కావలసినవి

మినప్పప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమ పువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినప్పప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంచేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో తగినంత నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. కాస్త పిండిని పేస్ట్రీ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనివ్వాలి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మారిస్తే సరిపోతుంది. చక్కటి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా తిప్పి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్లు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి

పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి ఉంచాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు చేర్చి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కొంత కొప్పున చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు ఆరోగ్యకరం కాదు కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచీ స్టిక్స్' రెసిపీ..

షెఫ్ స్పెషల్

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పౌడర్, కారం - స్పూన్ చొప్పున, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, అల్లం ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పౌడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి పిండి ముద్దలా మళ్లీ మళ్లీ కలిపి పక్కనుంచాలి. ఒక పావుగంట నానిన తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెలా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడుగ్గా స్టిక్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలూ ఒకే మందంలో ఉంటే.. సమంగా వేగుతాయి. కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పొడి చల్లి ఎగరేసినట్టు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలువుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పటి నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చేశారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికేదో థ్రిల్లర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూస్తున్నా. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్నే చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టినట్టయ్యింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనివ్వలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా.. ఆవాలు చిటపటమంటూ చిందులేస్తే ముఖాన పడ్తాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, భేషుగ్గా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరగాయ ముక్కలు వేసి మళ్లీ మూత పెట్టేశా. ఠంచనుగా నిమిషానికోసారి మూత తీసి, ఎడాపెడా కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పాతికసార్లు మూత తీయడం, కలపడం అయ్యాక.. కారం, ఉప్పు, పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెల్తురు రాదు. మళ్లీ మూతపెడితే చీకట్లో తీయలేనని.. ఒక కూనిరాగం తీయడం, ఒకసారి కలపడం చొప్పున ఐదారు నిమిషాలు కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి స్టవ్వు కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నల్లగా మాడిన ముక్కలు చూసి.. బెదిరిపోయా. నాన్న విసుక్కోడానికి బదులు 'బొగ్గుల్ని వేయించావా ఏంటి?' అని నవ్వడమే కాదు.. అంత మాడినా గమ్మున తినేశారు. అమ్మ వచ్చాక.. 'ఇన్ని ముక్కలకి కప్పు నూనె పోయాలి. గుళ్లో తీర్థం తీసుకున్నట్టు కూస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

పాఠకవంట

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించవచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో అప్పాలు చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.

– సి. అశ్విని, హైదరాబాద్

అమరేశ్వరాలయం.. సర్వం సిద్ధం

క్యూలైన్ల వద్ద వేసిన షామియానాలు

అమరావతి, న్యూస్‌టుడే : మహాశివరాత్రి ఉత్సవాలకు పంచారామ క్షేత్రమైన అమరావతి అమరేశ్వరాలయం సిద్ధమైంది. పెద్ద సంఖ్యలో తరలి వచ్చే భక్తుల కోసం ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆలయం మొత్తం సిబ్బందితో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. క్యూలైన్లలో భక్తులకు ఎండ తగల కుండా షామియానాలు ఏర్పాటు చేశారు. అభిషేకానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దాతల సహకారంతో నీళ్లు, మజ్జిగ సిద్ధం చేశారు. భక్తుల కోసం లడ్డూ ప్రసాదం తయారు చేశారు. ఆదివారం ఉదయం 3గంటలకు తొలి అభిషేకం, తరువాత 4 నుంచి స్వామి దర్శనాలకు భక్తులను అనుమతించనున్నారు. అర్ధరాత్రి తరువాత జరిగే ఆది దంపతుల కల్యాణం కోసం వేదికను సిద్ధం చేశారు. నదిలో నీరు తక్కువగా ఉండటంతో జల్లు స్నానాలు ఏర్పాటు చేశారు. క్రోసూరు రోడ్డు నుంచి ట్రాఫిక్ మళ్లించి సాయిబాబా మందిరం వెనుకగా అమరేశ్వరాలయం ఉత్తర గాలిగోపురం నదివైపున పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. 150 మంది సిబ్బందితో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. గుంటూరు, సత్తెనపల్లి, విజయవాడ మార్గాలలో ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది.

భక్తులకు ఇబ్బందులు కలగనీయొద్దు

నరసరావుపేట సెంట్రల్, టౌన్, న్యూస్‌టుడే

మహాశివరాత్రికి కోటప్పకొండ త్రికోటేశ్వరుడి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ కృతికాశుక్లా ఆదేశించారు. కోటప్పకొండపై తిరునాళ్ల ఏర్పాట్లను కలెక్టర్ శనివారం పరిశీలించారు. కొండపై దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వీఐపీ, రూ.200, రూ.100, ఉచిత దర్శన క్యూలైన్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొండ దిగువన తాత్కాలిక ఆర్టీసీ బస్టాండ్లను పరిశీలించి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వద్దని ఆర్టీసీ అధికారులకు తెలియజేశారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధులత, తహసీల్దార్ వేణుగోపాలరావు తదితరులున్నారు.

టిక్కెట్లకు స్కాన్ ప్రక్రియ

ఆన్‌లైన్‌లో వీఐపీ టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులు దర్శనానికి వచ్చిన సమయంలో క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేస్తారు. తద్వారా నకిలీలకు చెక్ పెట్టవచ్చని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ఎవరైనా నకిలి వీఐపీ టిక్కెట్లు తీసుకొస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ, ఒరిజినల్ టిక్కెట్ల మధ్య తేడాను ఎలా గుర్తించవచ్చో కంప్యూటర్ ద్వారా ఆమె పరిశీలించారు.

ట్రాఫిక్ సమస్యపై ఆరా

మహాశివరాత్రి తిరునాళ్ల బందోబస్తును ప్రతిష్టాత్మకంగా తీసుకొని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు విధులు నిర్వహించాలని ఎస్పీ బి.కృష్ణారావు అన్నారు. కోటప్పకొండలోని జడ్పీ పాఠశాలలో పోలీసులకు విధుల కేటాయింపు కార్యక్రమం సందర్భంగా శనివారం ఆయన మాట్లాడారు. విధి నిర్వహణ ప్రాంతంలో ఏదైనా సంఘటన జరిగితే వెంటనే కమాండ్ కంట్రోల్ రూంకు సమాచారం అందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. భక్తులు, ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండి వాహనాలు సక్రమంగా పార్కింగ్ చేయిస్తూ ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థపై నిరంతర దృష్టిసారించి విధి నిర్వహణ ప్రాంతాల్లో ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. సమావేశంలో అదనపు ఎస్పీ జే.వి సంతోష్, శిక్షణ ఎస్పీ నిరంజన్, అదనపు ఎస్పీ (క్రైం) లక్ష్మీపతి, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. అనంతరం పార్కింగ్ ప్రాంతాలు, తిరునాళ్ల ప్రభలు నిలిచే ప్రాంతాలు అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను ప్రొజెక్టర్ ద్వారా వివరించారు.

తాత్కాలిక ఆర్టీసీ బస్టాండ్ పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ కృతికాశుక్లా

కమాండ్ కంట్రోల్ రూంలో సీసీ కెమెరాల పనితీరు పరిశీలిస్తున్న ఎస్పీ కృష్ణారావు

సీసీ కెమెరాల పర్యవేక్షణలో కొండ జాతర

మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ తిరునాళ్ల మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందని ఎస్పీ కృష్ణారావు అన్నారు. కోటప్పకొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో అమర్చిన తెరపై సీసీ కెమెరాల పనితీరును శనివారం పరిశీలించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ వధూవరులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (15 ఫిబ్రవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు

92475 20500 & 95501 28306

ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఒక్క రైలూ ఆపకుండా సురక్షితంగా వంతెన కూల్చివేత

గుంటూరు, న్యూస్‌టుడే: రైల్వే పట్టాల పైనున్న వంతెనను తొలగించడం సాధారణ విషయం కాదని, అటువంటిది ఒక్క రైలు ఆపకుండా... అత్యంత భద్రత చర్యలతో వేగవంతంగా వంతెన కూల్చివేయడం అభినందనీయమని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు డీఆర్ఎం కార్యాలయంలో వంతెన కూల్చివేత పనులు చేపట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులకు, పనిచేసిన సంస్థలోని సిబ్బందికి అభినందన సభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఇటువంటి పనులు అనంతపురం, గుంటూరులోనే జరిగాయన్నారు. అనంతపురంలో చిన్న ప్రమాదం చోటుచేసుకోవడంతో రైళ్ల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడిందన్నారు. గుంటూరు నగరంలోని కాంట్రాక్టు తీసుకున్న సంస్థ సిబ్బంది, అధికారులు సమన్వయంతో ఒక్క రైలును కూడా ఆపకుండా అన్ని రకాల భద్రత చర్యలు చేపడుతూ పనులు చేపట్టారని, వంతెన కూల్చివేత పనులు సంతృప్తి కలిగించాయన్నారు. నెల రోజుల్లో చేపట్టాల్సిన పనులను 20 రోజుల్లో పూర్తి చేశారని తెలిపారు. గతంలో ఈ తరహా విధానం ఎక్కడా చేపట్టలేదని వివరించారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 115, రిటైల్ ధర - 142, చికెన్ విత్‌స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 116, 123, 135 చికెన్ విత్ స్కిన్ - 220 చికెన్ స్కిన్‌లెస్ - 230.

తిరునాళ్లకు 4 లక్షల మంచినీటి ప్యాకెట్లు

మంచినీటి ప్యాకెట్ల బస్తాలు దించుతున్న సిబ్బంది

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పండగకు తరలివచ్చే భక్తుల దాహార్తి తీర్చేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో 4 లక్షల మంచినీటి ప్యాకెట్లు సిద్ధం చేశారు. భక్తులెవరూ మంచినీటి కోసం ఇబ్బందులు పడకూడదన్న లక్ష్యంతో గత ఏడాది మూడున్నర లక్షల ప్యాకెట్లు తెప్పించగా ఈ ఏడాది 50 వేల ప్యాకెట్లు అదనంగా అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

త్రికోటేశ్వరుడికి రూ.10 లక్షల వెండి ధారాపాత్ర

పాత్రను ఈవోకు అందిస్తున్న దిలీప్ చక్రవర్తి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామికి రూ.10 లక్షల వెండి ధారా పాత్రను చిలకలూరిపేట పురుషోత్తమపట్నంకు చెందిన బైరా ఫౌండేషన్ ఛైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి బహూకరించారు. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారికి శనివారం అందజేశారు. ముందుగా పురుషోత్తమపట్నంలో బైరా వారి ప్రభ వద్ద ధారా పాత్రకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం, ఆరా ఫౌండేషన్ ఛైర్మన్ ఆరా మస్తాన్, బైరా కృష్ణ, కాసా రామశ్రీను, తోట సత్యం, వైద్యులు గట్టు రంగారావు, వి.సురేష్‌బాబు, చిగురుపాటి రామారావు, సుబ్రహ్మణ్యం, ముప్పాళ్ల హనుమంతరావు, శైలజ చంద్ర, తోట రామచంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు అంతరాయం లేకుండా చర్యలు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): కోటప్పకొండ తిరునాళ్లకు విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో 32 విద్యుత్తు నియంత్రికలు, 115 కొత్త స్తంభాలు, 6.5 కిలోమీటర్ల దూరం అదనంగా నూతన విద్యుత్తు లైను, నాలుగు జనరేటర్లు ఏర్పాటు చేసినట్లు ఎస్ఈ ప్రత్తిపాటి విజయ్‌కుమార్ తెలిపారు. 52 బృందాలుగా 285 మంది సిబ్బందితో సోమవారం ఉదయం వరకు తిరునాళ్లలో విద్యుత్తు సరఫరాను ప్రత్యేకంగా పర్యవేక్షించనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్తు అంతరాయం లేకుండా నిరంతరం అందించేందుకు రెండు ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. సెల్ ఫోన్ సిగ్నల్ సమస్య లేకుండా వైర్‌లెస్ పరికరాలను సిబ్బందికి అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు.

91.9 FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

ప్రవర్తన బాగోలేదని తల్లిని చంపేసింది

వివరాలు వెల్లడిస్తున్న సీఐ నాగమల్లేశ్వరరావు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : అమ్మ ప్రవర్తన బాగో లేదు.. అందుకే చంపేశానని కుమార్తె పోలీసుల ఎదుట ఒప్పుకుంది. ఈ కేసు వివరాలను పట్టణ పోలీసు స్టేషన్‌లో శనివారం విలేకర్ల సమావేశంలో సీఐ నాగమల్లేశ్వరరావు వెల్లడించారు. పట్టణంలోని క్రిష్టియన్‌పేటలో ఈ నెల 8న వితంతువు ఉరవకొండ రమాదేవి(45) సజీవ దహనమైంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితురాలిని అరెస్టు చేశారు. విచారణలో ఆసక్తి కర విషయాలు వెలుగు చూశాయి. తల్లి ప్రవర్తన కుమార్తె గోలి లక్ష్మికి నచ్చలేదని, ఆమె చెడు నడతతోనే తన తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడని, 10 ఏళ్ల క్రితం 18 ఏళ్ల సోదరుడు అదృశ్యమయ్యాడని లక్ష్మి వేదన పడుతోందని సీఐ చెప్పారు. తల్లి కారణంగానే నాలుగు వివాహాలు చేసుకోవాల్సి వచ్చిందని, వ్యభిచారం చేయమని వేధిస్తోందని, పిల్లల భవిష్యత్తు కోసం తల్లిని చంపాలని నిర్ణయించుకుందన్నారు. అనుకున్నట్లే ఈనెల 8న టీలో మత్తు ట్యాబ్లెట్లు కలిపి ఇచ్చిన లక్ష్మి మత్తులో ఉన్న తల్లిపై పెట్రోలు పోసి నిప్పు పెట్టి పారిపోయిందన్నారు. తెనాలిలో ఉన్న నిందితురాలిని అరెస్టు చేశామని, స్థానిక కోర్టులో హాజరుపరుస్తామని సీఐ తెలిపారు. హత్య కేసును వేగంగా ఛేదించిన ఎస్సై పవన్‌కుమార్, సిబ్బంది పోలిరాజు, వీరాంజనేయులు, రాజులకు రివార్డు కోసం సిఫార్సు చేశారు.

సాగర్ కాలువలో వ్యక్తి మృతదేహం

పాతకక్షల నేపథ్యంలో జంట హత్యలుగా అనుమానం

శ్రీనివాసరావు (పాత చిత్రం)

ఈపూరు: ఈపూరు వద్ద సాగర్ కుడి ప్రధాన కాలువలో ఓ వ్యక్తి శవం బయటపడింది. మృతదేహాన్ని జంగమహేశ్వరపురం గ్రామానికి చెందిన భువనగిరి శ్రీనివాసరావు(55)గా గుర్తించారు. ఈనెల 9న గురజాల మండలం చర్లగుడిపాడు గ్రామానికి చెందిన కాకుమాను భావనారుషి, జంగమహేశ్వరపురం గ్రామానికి చెందిన భువనగిరి శ్రీనివాసరావు అదృశ్యమయ్యారు. ఓ ఆటోలో గ్రామస్థులతో కలిసి అడిగొప్పల అమ్మవారి దేవాలయం వద్దకు వెళ్లిన ఇద్దరూ తిరిగి ఇంటికి వెళ్లలేదు. నాలుగు రోజుల పాటు వేచి చూసిన భావనారుషి భార్య అమరమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. నాలుగు రోజుల క్రితం సాగర్ కాలువలో ఓ మృతదేహం కొట్టుకొచ్చి ఈపూరు వద్ద ఒడ్డున నిలిచిందన్న సమాచారంతో భావనారుషి బంధువులు పరిశీలించి అతనిది కాదని తెలిపారు. అనంతరం పోలీసులు శ్రీనివాసరావు తల్లికి ఫోను చేయగా ఆమె తన కుమారుడిగా నిర్ధారించింది.

వివాహేతర సంబంధం నేపథ్యంలో.. అడిగొప్పలలో అదృశ్యమైన ఇద్దరిలో శ్రీనివాసరావు కాలువలో శవమై కనిపించగా భావనారుషి ఆచూకీ ఇంకా దొరకలేదు. దర్యాప్తు ప్రారంభించిన గురజాల పోలీసులు ఇద్దరి అదృశ్యానికి కారణమని భావించి కొంతమంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వీరి అదృశ్యంపై పలు కథనాలు వినిపిస్తున్నాయి. వివాహేతర సంబంధం నేపథ్యంలో గ్రామానికి చెందిన కొందరు భావనారుషి హత్యకు పథకం పన్నారని, అతనితో పాటు శ్రీనివాసరావు కూడా రావడంతో ఇద్దరినీ కొట్టి చంపి కాలువలో పడేసి ఉంటారని అనుమానిస్తున్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

(c) eenadu

ఈనాడు
15, ఫిబ్రవరి, 2026
మహాశివరాత్రి ప్రత్యేక అనుబంధం



కోటయ్య యశస్సు.. ప్రభల తేజస్సు



(c) eenadu

త్రిమూర్తులు నడయాడిన గిరులు

బ్రహ్మ శిఖరంపై త్రికోటేశ్వరాలయం

రుద్ర శిఖరంపై పాత కోటయ్య

త్రికూటేశ్వరము అంటే మూడు పర్వతాల సముదాయము. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ దేవాలయాలన్నింటిలో త్రికూటేశ్వరం ప్రత్యేకత సంతరించుకుంది. దక్ష యజ్ఞంలో సతీదేవి ఆత్మార్పణ చేసుకున్నప్పుడు రుద్రుడు ఆ అమ్మ పార్థివ దేహంతో సంచరిస్తుండగా, ఆ దేహాన్ని రుద్రదేవుడి నుంచి మహావిష్ణువు వేరు చేస్తాడు. తదనంతరం సత్యాన్ని గ్రహించిన ఆ దేవదేవుడు తన నిర్వేదం నుంచి బయటపడి హిమ పర్వతాలను వదిలి అంతర్ముఖుడై ఈ త్రికూట పర్వతాల్లో ఒకదానిని ఎంచుకొని తపస్సు చేశారు. దానినే రుద్రశిఖరంగా పిలుస్తారు. శివుడికి ఆహ్వానం లేని, శివుడు పాల్గొనని దక్ష యజ్ఞంలో తాము పాల్గొనడం వల్ల కలిగిన పాపాన్ని, దోషాన్ని నివారించుకోవ

విష్ణు శిఖరంపై పాప విమోచన స్వామి

డానికి బ్రహ్మ, విష్ణువు చెరొక పర్వతాన్ని ఎంచుకొని శివుడితో పాటు తపస్సు చేసిన ప్రాంతమిది. అప్పటి నుంచి ఆ రెండు శిఖరాలు బ్రహ్మ, విష్ణు శిఖరాలుగా పిలువబడుతున్నట్లు పురాణాలు చెబుతున్నాయి. త్రిమూర్తులు ఒక చోట ఉండి తపమాచరించిన పుణ్యక్షేత్రము త్రికూటేశ్వరము మాత్రమే. త్రిమూర్తులు నడయాడిన, తపమాచరించిన గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రమిది. అందుకే గిరి ప్రదక్షిణ చేసి బ్రహ్మ, విష్ణు, రుద్ర శిఖరాలను దర్శించుకున్న వారికి కోరికలు నెరవేరుతాయని ఆలయ చరిత. బ్రహ్మ శిఖరంపై త్రికోటేశ్వరుడు, రుద్ర శిఖరంపై పాత కోటేశ్వరస్వామి, విష్ణు శిఖరంపై పాప విమోచన స్వామి కొలువై ఉన్నారు. కాగా త్రికోటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు అన్ని సౌకర్యాలు ఉండగా పాత కోటేశ్వరస్వామి, పాపవిమోచన స్వామిని దర్శించుకునేందుకు సరైన వసతులు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు మార్గం ఏర్పాటు చేయించాలని భక్తులు కోరుతున్నారు. **- నరసరావుపేట సెంట్రల్**

గిరి ప్రదక్షిణం.. పుణ్యఫలం

గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

భక్తులకు అల్పాహారం అందజేస్తున్న కమిటీ సభ్యులు

త్రికోటేశ్వరుడు కొలువైన పర్వతం చుట్టూ చేసేదే గిరి ప్రదక్షిణ. అరుణాచలం, సింహాచలం, అన్నవరం ప్రాంతాల్లో ఎక్కువ సంఖ్యలో భక్తులు గిరి ప్రదక్షిణ చేస్తుంటారు. దానివల్ల ఎన్నో జన్మల పుణ్యఫలమని భక్తుల విశ్వాసం. సింహాచలం, అన్నవరం ప్రాంతం తరహాలో కోటప్పకొండలోనూ భక్తులు గిరిప్రదక్షిణ చేస్తున్నారు. 2016లో అప్పటి శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఏర్పాటు చేసిన నడకదారిలో భక్తులు కోటప్ప కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ ప్రారంభించారు. అప్పటి నుంచి ప్రతి పౌర్ణమి, పండగ రోజుల్లో సుమారు 5 వేల మంది భక్తులు వేకువనే చేరుకొని కొండ దిగువన మెట్ల మార్గంలో ఉన్న వినాయకుని దేవాలయం వద్ద కొబ్బరికాయ కొట్టి గిరి ప్రదక్షిణ ప్రారంభిస్తారు. ప్రదక్షిణ ముగించుకొని తరువాత కొండపైకి చేరుకొని త్రికోటేశ్వర స్వామిని దర్శించుకొని ఇంటిముఖం పడతారు.

వెలుగులు ఉంటే..

వినాయకుడి గుడి నుంచి గిరి ప్రదక్షిణ ప్రారంభమై కొండ చుట్టూ సాగర్ కాలువ వరకు సాగుతుంది. అక్కడి నుంచి రోడ్డుపై ప్రదక్షిణ సాగించాల్సి వస్తుంది. అయితే కాలువ వద్ద నుంచి కొండను ఆనుకొని ఉన్న రోడ్డులో విద్యుత్తు దీపాలు లేకపోవడంతో రోడ్డుపై ప్రదక్షిణ చేయాల్సి వస్తోందని భక్తులు చెబుతున్నారు. కాలువ వద్ద నుంచి వినాయకుని గుడి వరకు, అక్కడి నుంచి సాయిబాబా గుడి వరకు విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేస్తే గిరి ప్రదక్షిణ సంపూర్ణంగా సాగుతుందని భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు చెబుతున్నారు.

భక్తులకు మంచినీరు, అల్పాహారం

గిరి ప్రదక్షిణకు వచ్చిన భక్తులు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో గిరి ప్రదక్షిణ కమిటీ ఏర్పాటైంది. కమిటీలో 11 మంది సభ్యులు ఉన్నారు. వారు ప్రతి పౌర్ణమికీ భక్తులకు మంచినీరు, అల్పాహారం అందిస్తున్నారు. గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు సమయానికి మంచినీరు, అల్పాహారం అందించి సేవాతత్పరత చాటుకుంటున్నారు. కమిటీ సభ్యుల సేవలను భక్తులు ప్రశంసిస్తున్నారు. **- నరసరావుపేట సెంట్రల్**

(c) eenadu

మహాశివరాత్రి శుభాకాంక్షలు
అమూల్య నర్సింగ్ హోమ్
An ISO 9001:2015 Certified Hospital (రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపబడిన సంస్థ)
రంగా బొమ్మ ఎదురు, గుంటూరు రోడ్, నరసరావుపేట - 522 601, పల్నాడు జిల్లా.
ఫోన్ 08647-223625, 228624
డా॥ ఎన్.టి.ఆర్. వైద్యసేవ
24/7 Emergency Services
. జాయింట్ రీప్లేస్‌మెంట్, ఇలిజరేవ్ ఆపరేషన్స్, ఫిజియోథెరఫి
. పోలియో, నరములకు అధునాతన చికిత్స
. అధునాతనమైన లామినార్ ఎయిర్‌ఫ్లో థియేటర్ సౌకర్యం
. అత్యాధునిక వైద్య పరికరాలతో వ్యాధి నివారణ మరియు చికిత్స
. సి.ఆర్మ్ ఇమేజర్ ఇంటర్ లాకింగ్ నెయిలింగ్.
. ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీల హెల్త్ కార్డ్స్, TPA లు మా హాస్పిటల్ నందు అంగీకరించబడును.
E.H.S., WJHS ఆరోగ్య రక్ష ద్వారా ఉచిత ఆపరేన్లు, వైద్య సేవలు
కోటప్పకొండ తిరునాళ్ళ సందర్భముగా త్రికోటేశ్వరుని దర్శించుటకు విచ్చేయుచున్న అశేష భక్తజనులకు, మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు..
డా॥ సి.హెచ్.అరవిందబాబు - శ్రీమతి సుధా రాజేశ్వరి
M.S.(Ortho) F.S.S
ఎముకలు, కీళ్ళు నరముల, పోలియో శస్త్ర వైద్య నిపుణులు
నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు
అధునాతన వైద్య పరికరాలతో అత్యున్నత స్థాయి వైద్యసేవలు
డా॥ చదలవాడ ఆదిత్య
M.S.(Ortho),
FISS (Fellowship in Spine and minimally invasive Surgery) Mumbai
FIJR (Fellowship in Joint Replacement Surgery)
Consultant Spine Surgeon, Trauma & Replacement Surgeon
Specialist in minimal access spine surgery
డా॥ ప్రణవి నూతలపాటి
M.D., General Medicine
ఎమర్జెన్సీ యాక్సిడెంటల్ కేసులు 24 గంటలు చూడబడును
24 గంటలకు పనిచేసే రక్త పరీక్ష, మెడికల్, ఎక్సరే యూనిట్,

(c) eenadu

సకల శాస్త్ర విశారదుడు

కోటప్పకొండలో మేధాదక్షిణామూర్తిగా శివయ్య

దేశంలో ఉన్న శైవక్షేత్రాల్లో కోటప్పకొండ విభిన్నమైంది. జ్ఞానప్రదాతయైన శ్రీమేధాదక్షిణామూర్తి శివయ్య రూపంలో కొలువై భక్తులను అనుగ్రహిస్తున్నారు. నిత్యాభిషేకాలు అందుకుంటూ కర్షక పక్షపాతిగా, అజ్ఞానాంధకారాన్ని తొలగించే ఆదిగురువుగా భాసిల్లుతున్నారు. ఆత్మ జ్ఞానానికి ప్రతీకగా త్రికోటేశ్వరునిగా పూజలందుకుంటున్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కోటప్పకొండలోని త్రికూటాద్రి ప్రాచీన క్షేత్రాల్లో ఒకటి. క్రీ.శ. 1172 నాటికే త్రికోటేశ్వరాలయం ఉందని చోళరాజైన కుళోత్తుంగ మహారాజు సామంతుడు మాంగల్య గోత్రానికి చెందిన మురాంగి నాయకుడు వేసిన దానశాసనం వల్ల తెలుస్తోంది. మల్లప్ప, శంభుమల్లమ్మ వేసిన దాన శాసనాలు ఆలయ ప్రాచీనతను వెల్లడిస్తున్నాయి. 6, 7 శతాబ్దాల్లో ఆంధ్ర ప్రాంతాన్ని పాలించిన ఆనందగోత్రికులు, విష్ణుకుండినులు త్రికూటాధిపతులుగా బిరుదులు పొందారు. తర్వాత విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట జమీందారు రాజామల్రాజు వెంకటరాయణం, చిలకలూరిపేటకు చెందిన మానూరి వారు, అమరావతికి చెందిన రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు, పెట్లూరివారిపాలెం జమీందార్లు భక్తిశ్రద్ధలతో మాన్యాలు సమర్పించారు. త్రికోటేశ్వరుని దర్శించుకునేందుకు మూడు సోపానమార్గాలను నరసరావుపేట జమీందార్ నిర్మించారు. అప్పట్లో ఏనుగుల దారి ఒకటి ఉండేది. ఈక్రమంలోనే ఏల్చూరుకు చెందిన పినపాడు ఏళేశ్వరం అయ్యవారు స్వామికి మంత్రపునశ్చరణ సిద్ధి, మొక్కుబడులు, సంతాన కోటేశ్వర యంత్రాలను ప్రతిష్ఠించి అష్టదిగ్బంధనం చేసినట్లు వేద పండితులు చెబుతారు. ప్రతిష్ఠ తర్వాత స్వామికి నిత్యసేవలు నిర్వహించే బాధ్యతను కొండకావూరు గోత్రికులకు అప్పగించారు. ఈ క్రమంలో అనివార్య కారణాలతో (మైల లేదా సూతకం) సమయంలో సేవలు ఆగే పరిస్థితి ఉండేది. దీంతో యడవల్లి, రాజాపేట, గురిజేపల్లి, గ్రామాలకు చెందిన ఐదు కుటుంబాలకు అభిషేక బాధ్యత అప్పగించారు. అందుకు వారికి 120 ఎకరాలు మాన్యంగా బహూకరించారు. నేటికీ వారి వారసులే స్వామి సేవలో తరిస్తున్నారు.

స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

స్థల పురాణం ఇలా..

దక్ష ప్రజాపతి యజ్ఞం చేస్తున్న సందర్భంలో పరమేశ్వరుడి సతీమణి దాక్షాయణి అవమానం పొంది దేహ త్యాగం చేసింది. దీంతో కోపించిన పరమేశ్వరుడు వీరభద్రుడిని సృష్టించి యజ్ఞ ధ్వంసం చేయిస్తాడు. సతీవియోగంలో లోకసంచారం చేస్తున్న స్వామి మనసుకు శాంతి లభించలేదు. త్రికూటాద్రి చేరిన తర్వాత మనసు శాంతించి బాలవటువుగా మారి 12 ఏళ్ల పాటు తపస్సు చేసి మేధాదక్షిణామూర్తిగా అవతరించి దేవతలు, మునులకు జ్ఞానబోధ చేసినట్లు స్థల పురాణం చెబుతోంది.

ఆది శంకరుడు స్తుతించిన ఆదిగురువు

శ్రీత్రికోటేశ్వరస్వామి మూలరూపమైన శ్రీమేధాదక్షిణామూర్తిని 'ఓం నమః ప్రణవార్థాయ శుద్ధ జ్ఞానైక మూర్తయే.. నిర్మలాయ ప్రశాంతాయ దక్షిణామూర్తయే నమః' అని ఆదిశంకరులు స్తుతించి తరించారు. శివుని తత్వానికి ప్రథమ గురువు శ్రీమేధాదక్షిణామూర్తి స్వామి. ఆయన నిర్మలత్వం, ప్రశాంతత మూర్తీభవించిన స్వామి అనుగ్రహంతో సర్వవిద్యలూ లభిస్తాయి. సకల విద్యకు కారణమైన బ్రహ్మవిద్య స్వామి వల్ల లభిస్తుంది. యోగాచార్యుడిగా సంగీతాది సకల శాస్త్రాల్లో విశారదునిగా స్వామిని ఉపాసించటం పరిపాటి. ఏ దయ వల్ల దుఃఖాలన్నీ పూర్తిగా నశించి శాశ్వతమైన కైవల్యసిద్ధి కలుగుతుందో ఆ భావమే దాక్షిణ్యం. ఆదిగురువైన స్వామి నాలుగు చేతులలో ఆయుధాలు, అక్షరాలు, చిన్ముద్ర, వీణ, పుస్తకం ధరించి కన్పిస్తారు. ఇవన్నీ విద్యా లక్షణాలను సూచిస్తాయి. అందువల్ల బాలబాలికలకు శ్రీమేధాదక్షిణామూర్తి సన్నిధిలో అక్షరాభ్యాసం చేయించడం మంగళకరమని పండితులు చెబుతున్నారు. **- నరసరావుపేట అర్బన్**

'అమ్మ' లేని శైవక్షేత్రం

దేశంలో ఏ శైవక్షేత్రాన్ని సందర్శించినా పార్వతీదేవి అమ్మవారు దర్శనమిస్తారు. కోటప్పకొండపై మాత్రం ఆమె కనిపించరు. కుంకుమార్చనలు, కల్యాణోత్సవాలూ అన్ని శివాలయాల్లో జరుగుతుంటాయి. కోటప్పకొండపై శ్రీత్రికోటేశ్వరస్వామి దేవస్థానం శైవక్షేత్రమే అయినా వాటన్నింటికి ఇక్కడ తావు లేదు. ఇలా ఉన్న క్షేత్రం త్రికూటాచలం మాత్రమే. అందుకు పెద్ద కథే ఉంది.

బ్రహ్మచారిగా పరమేశ్వరుడు

దక్షయజ్ఞం ధ్వంసం తర్వాత సతీవియోగంతో శివుడు లోక సంచారం చేస్తూ త్రికూటాచలానికి చేరుకుని బాలవటువుగా మారారు. 12 ఏళ్ల పాటు తపస్సు చేసి మనశ్శాంతి పొందినట్లు ఐతిహ్యం. మూడు శిఖరాల్లో రుద్రశిఖరంపై తపస్సు చేసుకున్న స్వామి భక్తురాలైన ఆనందవల్లికి ఇచ్చిన వరం కారణంగా కొండ దిగి వస్తూ లింగరూపంలో వెలిశారు. స్థల పురాణం ప్రకారం స్వామి బ్రహ్మచారిగానే వెలిశారు. కాబట్టి అమ్మవారు కోటప్పకొండలో ఉండరు.

ధ్యానముద్రలో శంకరుడు

దేశంలోని శైవక్షేత్రాల్లో పార్వతీ పరమేశ్వరులు ఆది దంపతులుగా భక్తులను అనుగ్రహించడం పరిపాటి. కోటప్పకొండలో పరమేశ్వరుడు శ్రీమేధాదక్షిణామూర్తి స్వరూపంగా జ్ఞానప్రదాతగా వెలిశారు. ధ్యానంలో ఉంటూ లోకసంరక్షణకు తపస్సు చేసినట్లు పెద్దలు చెబుతారు. మానవుల్లోని అజ్ఞానాంధకారాన్ని తొలగించే జ్యోతి స్వరూపునిగా త్రికూటాద్రిపై కొలువుదీరారు.

- నరసరావుపేట అర్బన్

ఆనందవల్లి దర్శనం అయ్యాకే..

త్రికోటేశ్వరస్వామి కర్షక పక్షపాతి. అందుకే ముందుగా పరమభక్తులైన శాలంకయ్య ఆనందవల్లిని అనుగ్రహించి మోక్షప్రాప్తి కల్పించినట్లు స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. యల్లమందకు చెందిన శాలంకయ్యకు తొలిగా యోగి రూపంలో దర్శనమిచ్చారు. తర్వాత కొండకావూరుకు చెందిన ఆనందవల్లి సేవలు స్వీకరించి అనుగ్రహించారు. పాత ఆలయం వెనుక ఉండే శాలంకయ్య ప్రతిష్ఠించిన శివలింగాన్ని తర్వాత తొలగించి అభిషేక మండపంలో ఏర్పాటు చేశారు. తొలిగా ఆనందవల్లిని దర్శనం చేసుకున్న తర్వాతే తన దర్శనం చేస్తారని స్వామి వరం ఇచ్చాడు. ఈ కారణంగా మెట్ల మార్గంలో ఆనందవల్లి ఆలయంలో ఆమె వంశీయులే పూజలు చేస్తారు. నాలుగు తరాల వరకు పుత్రసంతతి వారే ఆనందవల్లి ఆలయ బాధ్యతలు చూశారు. తర్వాత భూదేవమ్మ మహిళా సంతతి వారు ఆనందవల్లిని సేవిస్తున్నారు.

(c) eenadu

మహాశివరాత్రి శుభాకాంక్షలు

బాలచాముండికా సమేత శ్రీ అమరేశ్వర స్వామి దేవస్థానం, అమరావతి

పంచారామాల్లో ప్రథమ ఆరామంగా ప్రసిద్ధిగాంచిన "అమరావతి" పుణ్యక్షేత్రానికి విచ్చేయుచున్న భక్తజనులందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు

పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు మరియు

పల్నాడు జిల్లా ప్రజానీకానికి, "మహాశివరాత్రి" శుభాకాంక్షలు..

ది.17-02-2026, మంగళవారం అమరావతిలో జరుగు అమరేశ్వరస్వామి **దివ్యరథోత్సవం** కార్యక్రమానికి విచ్చేసి, ఆ సర్వేశ్వరుని ఆశీస్సులు పొందాలని మనసారా కోరుకుంటూ..

భాష్యం ప్రవీణ్

శాసనసభ్యులు - పెదకూరపాడు నియోజకవర్గం

(c) eenadu

కమనీయం.. ఆది దంపతుల కల్యాణం

పంచారామ క్షేత్రమైన అమరావతి అమరేశ్వరాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో ఆది దంపతుల కల్యాణం ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. కల్యాణానికి ముందు ఆది దంపతులకు అర్చకులు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహిస్తారు. అనంతరం బాల చాముండికా, అమరేశ్వరుడు కల్యాణ వేదికకు చేరుకుంటారు. అర్చక స్వాములు ఏర్పాటు చేసిన వేదికపై ఆశీనులై వేద మంత్రాల మధ్య ఆది దంపతుల కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. మహాశివరాత్రి సందర్భంగా బాలచాముండికా దేవి, అమరేశ్వరస్వామి కల్యాణం తెల్లవారుజామున 3 గంటలకు నిర్వహిస్తారు. మహాశివరాత్రి జాగరణకు వచ్చిన వేలాది మంది భక్తులతో ఆలయ ప్రాంగణం నిండిపోతుంది. శివరాత్రి జాగరణ చేసే భక్తులకు స్వామి వారి కల్యాణం కనులపండువ చేస్తుంది. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వాసిరెడ్డి మురళీకృష్ణ ప్రసాద్ దంపతులు స్వామికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.

స్వామి వారి కల్యాణం

తేరుపై తేజోమూర్తి

కల్యాణోత్సవం జరుపుకొన్న ఆది దంపతులకు గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఆలయానికి ఉన్న రథంపై ఆది దంపతుల ఉత్సవ మూర్తులను ఉంచి ఊరేగింపుగా తీసుకెళతారు. హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తుల శివ నామస్మరణ మధ్య భక్తులు రథం లాగుతూ తన్మయత్వం చెందుతారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన రథోత్సవం భక్తులు పలికే శివ పంచాక్షరి నామాలతో అత్యంత వైభవంగా సాగుతుంది. రథాన్ని వివిధ రకాల పుష్పాలతో తీర్చిదిద్ది శోభాయమానంగా అలంకరించిన ఉత్సవ మూర్తులను రథంపై అధిష్ఠింపజేస్తారు. రథశాల నుంచి సాయంత్రం 4 గంటలకు బయలుదేరి అమరావతి పురవీధిలో క్రోసూరు రహదారి వరకు వెళ్లి తిరిగి 6 గంటలకు రథశాలకు చేరుకుంటుంది. ఆది దంపతులు కొలువై ఉన్న రథాన్ని తాడుతో లాగుతూ భక్తులు హరహర మహాదేవ అంటూ శివనామస్మరణ చేసుకుంటూ పరవశిస్తారు. రథం వెళ్లే మార్గంలో రహదారికి ఇరువైపులా ఉన్న భవనాలపైకి భక్తులు ఎక్కి ఆది దంపతులను తిలకించి ఆనందపరవశులవుతారు. కళాకారులు వివిధ వేషధారణలతో రథోత్సవం ముందు నృత్యాలు, కోలాటాలు, డప్పు మేళాలు, మంగళవాయిద్యాలతో భక్తులను అలరిస్తారు. **- అమరావతి**

మహిళా భక్తులకు అసౌకర్యం కలగనీయం

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్

సమీక్ష సందర్భంగా స్వామిని దర్శించుకుంటూ..

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక కోటప్పకొండపై మహా శివరాత్రికి త్రికోటేశ్వరస్వామి వార్షిక తిరునాళ్లను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రవికుమార్ ఇప్పటికే పలు పర్యాయాలు కోటప్పకొండ ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్ష సమావేశాలు నిర్వహించారు. కూటమి సర్కారు ఏర్పడిన తర్వాతే అన్ని రకాలుగా ఆలయాల్లో సౌకర్యాలు, భక్తుల వసతులపై సమగ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. సమీక్షలకు జిల్లాలోని ఎమ్మెల్యేలు, అధికారులంతా హాజరయ్యేలా సీఎం ఆదేశాలను తు.చ. తప్పక పాటిస్తున్నామన్నారు. స్త్రీశక్తి పథకం ప్రవేశపెట్టాక మహిళలు ఎక్కువగా ఆలయాల సందర్శనకు వీలుకలిగిందన్నారు. శివరాత్రి తిరునాళ్ల రోజు సుమారు రెండు లక్షల మంది వరకు భక్తులు స్వామిని దర్శించుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామన్నారు. మహిళలకు అసౌకర్యం కలగకుండా తగిన సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. చిలకలూరిపేట ప్రాంతం నుంచి కొండకు ప్రభలను తరలించే సమయంలో విద్యుత్తు తీగలతో ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ చేపడతారన్నారు. తిరునాళ్ల అంశాన్ని సీఎండీ దృష్టికి తీసుకెళ్లి, విద్యుత్తు అంతరాయంతో ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఈసారి ఎక్కడా చీకట్లు లేకుండా జాగరణ పూజలకు నిరంతరాయంగా వెలుగులు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలోనే కోటప్పకొండ తిరునాళ్లను వైభవోపేతంగా, ట్రాఫిక్ సమస్యలు లేకుండా నిర్వహిస్తున్నామని వివరించారు. **- అద్దంకి**

(c) eenadu

ధ్యాన మందిరం.. షడ్భుజి రూపం



ధ్యానశంకరుని విగ్రహంతో పాటు ధ్యాన మందిరం

శ్రీమేధా దక్షిణామూర్తిని ధ్యానించేందుకు ప్రత్యేకంగా మందిరాన్ని నిర్మించారు. రాజస్థాన్‌లోని మౌంట్‌అబూలో బ్రహ్మకుమారిల కేంద్రం ఉంది. ప్రశాంతతకు, ధ్యానం చేసేందుకు అనువైన ప్రాంతం కావడంతో మనిషి జీవితం, ఆలోచనల్లో సైతం సకారాత్మక మార్పు వస్తుంది. అదే శైలిలో కోటప్పకొండలో మందిరం ఏర్పాటుకు సంకల్పించారు. షడ్భుజి ఆకారంలో ధ్యాన మందిరం నిర్మించడంతో ప్రశాంతంగా ధ్యానం చేసుకునే అవకాశం సాధకులకు అందుబాటులోకి వచ్చింది.

- నరసరావుపేట అర్బన్

ఆహ్లాదం కోసం..

జీర్ణోద్ధరణ చేసిన తర్వాత మొదటి వార్షికోత్సవం నాటికి భక్తులకు మరిన్ని సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. క్యూలైన్లు, తితిదే సహకారంతో అతిథి గృహాలు నిర్మించారు. ఘాట్‌రోడ్డులో పిల్లల పార్కు, పర్యావరణ పరిరక్షణ కేంద్రంలో ఆక్వేరియం, జింకల పార్కు, పలు రకాల పక్షులు ఉండేందుకు ఏర్పాట్లు చేశారు. పర్యాటకులకు ఆహ్లాదాన్ని కలిగించేందుకు టాయ్‌ట్రైన్‌ను తెప్పించి అందుబాటులోకి ఉంచారు.

మెట్ల మార్గం నిర్మాణానికి అనుమతులు

పాతకోటయ్యను దర్శించుకునే భక్తుల ఇబ్బందులు తీర్చేందుకు మెట్లమార్గాన్ని ప్రతిపాదించారు. ఇటీవల పర్యావరణ శాఖ అనుమతించింది. 3500 మెట్లతో దారి నిర్మాణానికి మార్గం సుగమం కానుంది. అవసరమైన నిధులు, అనుమతులు కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపారు. కేంద్ర ప్రభుత్వ నిధుల సాధన కోసం కృషి చేస్తున్నారు.

మెట్ల మార్గం నిర్మించనున్న ప్రాంతం

(c) eenadu

పంచారామ ప్రథమ క్షేత్రం అమరావతి



అలంకృతుడైన అమరేశ్వర స్వామి

ఒకవైపు కృష్ణమ్మ పరవళ్లు, మరోవైపు ప్రాచీన చరిత్ర, బోధి ధర్మాలకు నెలవైన అమరావతిలో దక్షిణ కాశీగా పిలిచే పంచారామ ప్రథమ క్షేత్రం అమరేశ్వర ఆలయం ఉంది. అమరావతి పంచాయతన శైవక్షేత్రం అజరామరమైనది. దేవతల నివాస నగరంగా ప్రసిద్ధి. నవ్యాంధ్ర రాజధానికి సమీపంలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోంది. పల్నాడు జిల్లా అమరావతిలో కొలువై ఉన్న బాలచాముండికా సమేత అమరేశ్వరాలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా ప్రసిద్ధిగాంచింది. శ్రీకృష్ణదేవరాయలు, రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు తులాభారం తూగిన మహిమాన్విత క్షేత్రం ఈ ఆలయం. అందుకు ఆనవాళ్లుగా దేవస్థాన ప్రాంగణంలో తులాభార మండపాలు ఉన్నాయి. అంతేకాక కొమ్మ నాయకుడు, కోట కేతరాజులు, శ్రీకృష్ణదేవరాయలు, రాజావాసిరెడ్డి వెంకటాద్రి నాయుడి శాసనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న దేవాలయం రాజావాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు పునరుద్ధరణ జరిపి ధూప, దీప నైవేద్యాలకు వందలాది ఎకరాల భూములను దానమిచ్చారు. ఇప్పటికీ వారి వంశస్థులే ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు.

స్థల ప్రాశస్త్యం

పూర్వం తారకాసురుడనే రాక్షసుడు తపస్సు చేసి పరమ శివుని మెప్పించి ప్రాణలింగాన్ని పొందాడు. దానిని కంఠాన ధరించి దేవతలు, మునులను బాధిస్తుండేవాడు. దీంతో దేవతలు, మునులు పరమ శివుని ఆశ్రయించగా శివుని ఆజ్ఞ మేరకు కుమారస్వామి తారకాసురుడితో యుద్ధం చేసి ప్రాణలింగము ఛేదించడంతో ఆ అసురుడు మరణించాడు. తారకాసురుడి మెడలోని ప్రాణలింగము కుమారస్వామి బాణం తాకి అయిదు ముక్కలై అయిదు ప్రదేశాల్లో పడ్డాయి. ఈ అయిదు ప్రదేశాలు పంచారామ క్షేత్రాలుగా ప్రసిద్ధి చెందాయి. ఈ అయిదు క్షేత్రాల్లో ప్రథమ పంచారామ క్షేత్రంగా అమరావతి అమరేశ్వరాలయం అమరారామంగా పిలవబడుతోంది. మిగిలిన నాలుగు క్షేత్రాలూ ఆంధ్ర రాష్ట్రంలోనే ఉండటం విశేషం. తెల్లని కాంతితో ఆది అంతాలు తెలుసుకోలేని విధంగా పెరుగుతున్న మహేశ్వర లింగాన్ని దేవేంద్రుడు శివుడి ఆజ్ఞతో క్రౌంచగిరి పర్వతం మీద ప్రతిష్ఠించి మారేడు దళాలు, బంగారు పూలతో పూజచేసి అమరేశ్వరుడు అని పేరు పెట్టాడు. ఈ ఆలయం మూడు ప్రాకారాల్లో శివుడు, అమ్మవారు, వినాయకుడు, సూర్యభగవాన్ దేవాలయాలు ఉండటంతో పంచాయతన క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. బాలచాముండికా సమేత అమరేశ్వరుడితో పాటు ఈ ఆలయ ప్రాంగణంలో 22 ఉపాలయాలు ఉన్నాయి. ఈ క్షేత్రానికి చేరుకోవాలంటే గుంటూరు, విజయవాడ నుంచి బస్సు సదుపాయం ఉంది. - **అమరావతి**

అమరావతి పుణ్య క్షేత్రం

(c) eenadu

దైద బిలంలో స్వయంభువుడు

పల్నాడులో ప్రసిద్ధ శైవక్షేత్రాల్లో దైద బిలం ఒకటి. గురజాల పట్టణానికి 18 కి.మీ. దూరంలో కృష్ణానది ఒడ్డున దట్టమైన అటవీ ప్రాంతంలో స్వయంభువుగా వెలసిన అమరలింగేశ్వరస్వామి ఇక్కడ కొలువుదీరారు. ఇది కొన్ని వేల సంవత్సరాల క్రితం మునులు తపస్సు చేసిన ప్రదేశం. సుమారు 102 ఏళ్ల క్రితం పులిపాడుకు చెందిన కోండ్రు రామయ్య మూగజీవాలను మేపేందుకు అటవీ ప్రాంతంలోకి వెళ్లి సేదతీరగా అక్కడ ఓంకార నాదం వినిపించింది. గ్రామస్థులతో కలిసి లాంతర్లు పట్టుకుని ఆ ప్రదేశంలో వెతకగా భూమి లోపల నుంచి శబ్దం వస్తోందని గుర్తించారు. అక్కడ యంత్రాలతో తొలచి చూడగా శివలింగం కనిపించింది. అప్పటి నుంచి పూజలు జరిపించేవారు. శివరాత్రి, కార్తిక మాసం పర్వదినాల్లో ఏపీ నుంచే కాక తెలంగాణ రాష్ట్రం నుంచి ఇక్కడకు చేరుకుని కృష్ణానదిలో స్నానమాచరించి గుహలోకి చేరుకుని పూజలు చేసేవారు. ఒకప్పుడు పండగ సమయాల్లో మాత్రమే భక్తులు ఇక్కడకు వచ్చేవారు. క్రమేణా నిత్యపూజలు

దేవస్థానం వెలుపలకు వెళ్లే ద్వారం

దైదలో గుహ

జరుగుతున్నాయి. ఒకప్పుడు అటవీ ప్రాంతంలో చిన్న మట్టి రోడ్డు మీదుగా భక్తులు ఆలయానికి చేరుకునేవారు. 2016లో కృష్ణా పుష్కరాల సమయంలో అప్పటి తెదేపా ప్రభుత్వం తారురోడ్డు ఏర్పాటుచేసి భక్తులు స్నానమాచరించేందుకు ఘాట్‌లు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దైద బిలంలో రూ.లక్షలు వెచ్చించి రహదారులు, స్నాన ఘాట్ నిర్మాణం, గుహను తొలచి భక్తులకు సౌకర్యం కల్పించారు. **- గురజాల గ్రామీణ**

మరిన్ని వసతులు అవసరం

కార్తికమాసం, మహాశివరాత్రి రోజు భక్తులు ఇక్కడకు చేరుకుంటారు. భక్తులు పొంగళ్లు చేసేందుకు వసతి కల్పించాలి. మహిళలు స్నానాలు చేసేందుకు సరైన గదులు నిర్మించాలి. కృష్ణానదిలో దిగి స్నానమాచరించేందుకు చుట్టూ కంచె నిర్మాణం చేయాల్సి ఉంది. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అసౌకర్యం లేకుండా మెరుగైన వసతులు కల్పించాలి.

బిలంలో మూలవిరాట్

శివరాత్రికి స్వామికి కల్యాణం

శివరాత్రిని పురస్కరించుకుని తెల్లవారుజాము 3.30 గంటల నుంచి పంచామృత అభిషేకాలు చేసి భక్తులకు దర్శనం కల్పిస్తారు. సాయంత్రం స్వామి వారి కల్యాణం, రాత్రి 11గంటలకు లింగోద్భవ సమయంలో అభిషేకాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు దేవాలయ ఆవరణలో ఉన్న శివలింగానికి అభిషేకాలు నిర్వహిస్తారు. సోమవారం ఉదయం 5 గంటల వరకు ఉచిత దర్శనాన్ని కల్పిస్తారు. దూరప్రాంత భక్తులకు తాత్కాలిక వసతి ఏర్పాటు చేస్తారు.

(c) eenadu

అభిషేక ప్రియా.. అంజలులివిగో

ఏడాది పొడవునా స్వామికి పూజలు

అలంకారభూషితుడైన త్రికోటేశ్వరస్వామి

పిలిస్తే పలికే దైవం.. బోళా శంకరుడు శ్రీమేధాదక్షిణామూర్తిగా కొలువుదీరిన కోటప్పకొండ క్షేత్రం తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందింది. దక్ష యజ్ఞం తర్వాత బ్రహ్మచారిగా స్వామి తపమాచరించిన పవిత్రక్షేత్రం కోటప్పకొండ. ఎంతో విశిష్టత ఉన్న కోటప్పకొండ క్షేత్రంలో ఏడాది పొడవునా ప్రత్యేక కార్యక్రమాలు సాగుతాయి. నిత్యం అభిషేకాలతో పాటు ప్రతి గురువారం మేధాదక్షిణామూర్తి స్వామి హోమం, అక్షరాభ్యాసాలు నిర్వహిస్తారు.

ప్రతి సోమవారం రుద్ర హోమం

దేవస్థానంలో ఉగాది, వైశాఖ మాసంలో లక్ష మల్లెలార్చన, జ్యేష్ఠ మాసంలో సామూహిక అక్షరాభ్యాసం, ఆషాఢ మాసంలో తొలి ఏకాదశి, కార్తికమాస ప్రత్యేక కార్యక్రమాలతో సాగుతాయి. ధనుర్మాసంలో ఆరుద్రోత్సవం, మహాశివరాత్రి సందర్భంగా లింగోద్భవ అభిషేకం ప్రత్యేకంగా నిర్వహిస్తారు. ప్రతి పౌర్ణమికీ గిరి ప్రదక్షిణ కార్యక్రమం మరో ప్రత్యేక అంశం. బ్రహ్మచారిగా తపస్సు చేసి సకల దేవతలు, మునీశ్వరులకు దక్షిణామూర్తి అవతారంలో బ్రహ్మోపదేశం చేసిన పవిత్ర క్షేత్రం కోటప్పకొండ. జ్ఞానప్రదాత శ్రీమేధాదక్షిణామూర్తి సన్నిధిలో మేధాదక్షిణామూర్తి హోమం, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయడం ఆనవాయితీగా వస్తోంది. తద్వారా సకల కార్యసిద్ధి, విద్య, బుద్ధి, జ్ఞానం కలుగుతాయని ప్రతీతి. ప్రతి సోమవారం రుద్ర హోమం చేయించుకునేందుకు అధికారులు అనుమతిస్తారు. దేవస్థాన ప్రాంగణంలోని యాగశాలలో రుద్ర హోమం చేస్తారు.

- నరసరావుపేట అర్బన్

పరోక్ష అభిషేక పథకం.. కార్తిక మాసం ప్రత్యేకం

శివకేశవులకు ప్రీతిపాత్రమైన కార్తిక మాసంలో కోటప్పకొండ అపర కైలాసాన్ని తలపిస్తుంది. భారీగా భక్తులు కొండకు తరలివచ్చి స్వామిని సేవించుకుంటారు. భక్తుల కోసం పరోక్ష అభిషేక పథకాన్ని దేవస్థానం ప్రవేశపెట్టింది. రూ.1000 చెల్లిస్తే కోరిన వారి గోత్ర నామాలతో అభిషేకం నిర్వహిస్తారు. మాసాంతంలో స్వామి వారి విశేష ప్రసాదం, శేషవస్త్రం, విభూది, గంధం, కుంకుమ, పంపుతారు. దంపతులు ఉచితంగా స్వామిని దర్శించుకునేందుకు అనుమతిస్తారు. నెల పాటు భక్తులు నిత్యం అభిషేకం చేయడం, రావిచెట్టు వద్ద పూజలు, కార్తిక దీపారాధనలు కోలాహలంగా సాగుతాయి. నాగేంద్రుని పుట్ట వద్ద భక్తులు పాలు, చలిపిండి సమర్పించి పూజలు చేస్తారు.

మేధాదక్షిణామూర్తి హోమం ప్రత్యేకం

యాగశాలలో మేధా దక్షిణామూర్తి హోమంలో పూర్ణాహుతి

సకల విద్యకు, కళలకు, అపరిమిత విజ్ఞానానికి శ్రీమేధాదక్షిణామూర్తి స్వామి ప్రతీక. స్వామిని నిత్యం సేవిస్తే సకల సౌఖ్యాలు కలుగుతాయని ఆదిశంకరుడే పేర్కొన్నట్లు ప్రవచనకారుల మాట. ఈ క్షేత్రంలో స్వామికి చేసిన హోమం తప్పక ఫలిస్తుందని భక్తుల విశ్వాసం. జాతకపరంగా దోషాలను కూడా హరిస్తుందని పండితులు చెబుతున్నారు. తదనుగుణంగా దేవస్థానం అధికారులు ప్రతి గురువారం హోమం చేయించుకునే వెసులుబాటు కల్పించింది. రూ.216 రుసుంతో భక్తులతో వేదపండితులు హోమం చేయిస్తారు. అనంతరం స్వామి ప్రసాదం, చిత్రపటాన్ని భక్తులకు అందజేస్తారు.

ఆరుద్రోత్సవంలో అన్నాభిషేకం

అభిషేక ప్రియుడైన మహాశివునికి పర్వదినాన ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. అర్ధరాత్రి సమయంలో ఆవుపాలు, నెయ్యి, పెరుగు, కుంకుమ, గంధం, భస్మం, చక్కెర, తేనె, పండ్లరసాలు, శుష్కఫలాలతో అభిషేకిస్తారు. ఆరుద్రోత్సవం, మహాశివరాత్రి, కార్తికమాసం ఇలా మూడు పర్యాయాలు చేస్తారు. ఆరుద్రోత్సవం సమయంలో అన్నాభిషేకం చేస్తారు.

జ్వాలాతోరణం

కార్తికమాసంలో వచ్చే పౌర్ణమికి ప్రత్యేకత ఉంది. క్షీరసాగరమథనంలో వచ్చిన గరళాన్ని కంఠంలో దాచిన శంకరుడు అస్వస్థతకు గురైనట్లు ఐతిహ్యం. అగ్నితీవ్రత వల్ల స్వామికి కలిగిన బాధను ఉపశమింపజేసేందుకు పార్వతీ అమ్మవారు అగ్నికారకుడైన సూర్యుడిని స్మరిస్తూ కృత్తిక నక్షత్రం వచ్చే రోజున జ్వాలాతోరణం ఏర్పాటు చేసినట్లు పురాణ కథనం. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతి కార్తిక పౌర్ణమిని జ్వాలాతోరణం వేడుకగా నిర్వహిస్తారు. సంధ్యాసమయంలో ఆలయంలో పూజలు నిర్వహించి నువ్వులనూనె, ఆవునెయ్యితో తోరణాలు ఏర్పాటు చేసి వెలిగిస్తారు.

మహాశివరాత్రి పర్వదినం

మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండలో తిరునాళ్ల నిర్వహిస్తారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకత పొందిన తిరునాళ్లకు లక్షల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఈ సందర్భంగా స్వామి జాగరణ సాగుతుంది. రాత్రంతా శివనామస్మరణతో త్రికూటగిరులు మారుమోగుతాయి.

మొక్కుబడి, బాల ప్రభలు కొండకు తరలివస్తాయి. చిలకలూరిపేట ప్రాంతం నుంచి సన్నిధానం చేరే ప్రభల వెలుగులతో జాతర కోలాహలంగా సాగుతుంది. లింగోద్భవ సమయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహిస్తారు.



భస్మాభిషేకం

నెయ్యితో అభిషేకం

గంధంతో..

నిత్యం అభిషేకం

త్రికోటేశ్వరస్వామి అభిషేకప్రియుడు కావడంతో నిత్యం అభిషేకాలు, ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తారు. అర్చన, అష్టోత్తరం, పంచహారతి, అన్నప్రాసన, వాహన పూజలు, గ్రహ పూజలు నిర్వహించుకునేందుకు అవకాశం కల్పిస్తారు. ఏకాదశి, కార్తికమాసంలో సోమవారం, పౌర్ణమి రోజుల్లో మూలవిరాట్‌కు బదులు మండపంలో అభిషేకాలు చేయించుకునేందుకు అనుమతిస్తారు.

(c) eenadu

శివ కుటుంబం... భక్తుల కోలాహలం

శివకుటుంబం

ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ దిగువన చిలకలూరిపేట మేజరు కాలువ సమీపంలో శివకుటుంబం విగ్రహాలను ఏర్పాటు చేశారు. మహా శివరాత్రి సందర్భంగా ఇక్కడ భక్తుల కోలాహలం నెలకొంటుంది. జాతరకు వచ్చిన భక్తులు కాలువలో పుణ్యస్నానాలు ఆచరించి శివకుటుంబం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడి నుంచి కొండ దిగువనున్న వినాయకుని దేవాలయానికి చేరుకొని అక్కడ పూజలు నిర్వహిస్తారు. కొందరు మెట్ల మార్గంలో కొండపైకి చేరుకుంటారు. మరికొందరు బస్సుల్లో కొండపైకి చేరుకొని త్రికోటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. అనంతరం కొండ దిగి జాతరను తిలకించి స్వస్థలాలకు చేరుకుంటారు.

స్నానాల ఘాట్ వద్ద ప్రత్యేక చర్యలు .. శివ కుటుంబం సమీపంలోని స్నానాలఘాట్ వద్ద పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటారు. పురుషులు, మహిళలకు వేర్వేరు స్నానఘాట్‌లు ఏర్పాటు చేస్తారు. పుణ్యస్నానాలు ఆచరించే భక్తులు కాలువలో పడిపోకుండా బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి ప్రమాదం జరిగినా వెంటనే స్పందించేలా అగ్నిమాపక శాఖ అధికారులు సహాయక చర్యల సామగ్రితో అందుబాటులో ఉంటారు. పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారు. - నరసరావుపేట సెంట్రల్

ఎన్నెస్పీ కాలువలో పుణ్యస్నానాలు



(c) eenadu

పర్యాటకంగా మరిన్ని హంగులు

దక్షిణ భారతదేశంలోనే అద్భుతమైన శైవక్షేత్రంగా ఉన్న కోటప్పకొండకు మరిన్ని హంగులు కల్పించి పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు. మహాశివరాత్రికి కోటప్పకొండ తిరునాళ్ల విజయవంతానికి తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్తులో ఈ క్షేత్రానికి పర్యాటకులు పెరిగేలా కొండను మరింత అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రణాళికలు వివరించారు.

ప్రశాంత దర్శనం.. సురక్షిత ప్రయాణం

తిరునాళ్లకు ఉభయ తెలుగు రాష్ట్రాలే కాకుండా తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల నుంచి కూడా లక్షలాదిగా భక్తులు తరలి వస్తారు. ప్రతి భక్తుడూ ప్రశాంతంగా త్రికోటేశ్వరుని దర్శించుకుని ఆలయంలో జాగరణ చేసి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరాలన్నది లక్ష్యం. భక్తులకు తాగునీరు, దైవదర్శనానికి తగిన ఏర్పాట్లు చేశాం. 3 లక్షల వాటర్ ప్యాకెట్లు పంపిణీకి సిద్ధం చేస్తున్నాం. గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు అవసరమైన మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నారు. కొండ దిగువన సామాజిక వర్గాలకు సంబంధించిన సత్రాల్లో భక్తులకు మహాశివరాత్రి నాడు అన్నదానం జరుగుతుంది. ఆయా సత్రాలకు అవసరమైన తాగునీరు, వంటకు వినియోగించుకునేందుకు తగినంత నీరు నిరంతరం సరఫరా చేస్తాం. కార్యకర్తలు, నాయకులతో కలిసి కోటప్పకొండపై అన్ని కీలకమైన ప్రాంతాలను ఊడ్చి శుభ్రం చేశాం. ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసు అధికారులు సిబ్బందిని నియమించి ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నారు. కోటప్పకొండకు వచ్చే అన్ని రహదారుల్లో పనులు పూర్తి చేశాం. కొత్తపాలెం మీదుగా వచ్చే మార్గాన్ని రూ.4 కోట్లతో అభివృద్ధి చేశాం. ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రహదారిని ప్రారంభించారు.

వచ్చే ఏడాదికి మెట్ల మార్గం పూర్తి చేస్తాం

త్రికోటేశ్వరస్వామి ఆలయానికి పైన పాత ఆలయం ఉంది. అక్కడే స్వామి శ్రీమేధాదక్షిణామూర్తిగా వెలిసినట్లు చెబుతారు. అక్కడకు భక్తులు వెళ్లేందుకు సరైన మార్గం లేదు. కొండ రాళ్లపై వెళ్లాల్సిన పరిస్థితి. అలా కాకుండా మెట్ల మార్గం ఉంటే భక్తులు అక్కడికి వెళ్లేందుకు వీలు కలుగుతుంది. మెట్ల మార్గం ఏర్పాటు చేసే ప్రాజెక్టుకు రూపకల్పన చేశాం. వచ్చే మహాశివరాత్రి నాటికి మెట్ల మార్గాన్ని పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తెస్తాం. కేంద్ర ప్రభుత్వం పర్యావరణ అనుమతులు ఇచ్చింది. పూర్తిస్థాయి అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తాం. దీనికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అనుమతించారు.

ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు
నరసరావుపేట

రోప్‌వేపై ప్రత్యేక దృష్టి

గత తెదేపా ప్రభుత్వ హయాంలో రోప్‌వే నిర్మాణం ప్రారంభించారు. ఆ తర్వాతి ఏడాది రాష్ట్రంలో అధికార మార్పిడితో పనులు నిలిచిపోయాయి. రోప్‌వేతో పర్యాటక క్షేత్రానికి అదనపు హంగు సమకూరుతుంది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించాం. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు దృష్టికి తీసుకెళ్లాం.

రూ.300తో వీఐపీ దర్శనం

సీఎం చంద్రబాబు ఆదేశాలతో శివరాత్రికి వీఐపీ దర్శనాలు రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నాం. రూ.300 చెల్లించి భక్తులు వీఐపీ దర్శనం పొందవచ్చు. ఆన్‌లైన్‌లో టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి.

- నరసరావుపేట అర్బన్

ఆహ్లాదానికి నెలవు

కోటప్పకొండ పర్యావరణ, పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందుతోంది. అటవీశాఖ పర్యవేక్షణలో జింకల పార్కు, అరుదైన చేపల అక్వేరియం, నగరవనం యాత్రికులకు ఆహ్లాదం పంచుతున్నాయి. పర్యావరణ పర్యాటక క్షేత్రంలో పలురకాల పక్షులు, నెమళ్లకు ప్రత్యేక ఎన్‌క్లోజర్లు నిర్మించారు. పలు రకాల చేపలు కనువిందు చేస్తూ పర్యాటకులను మరో కొత్త లోకంలోకి తీసుకెళ్తాయి. పిల్లల కోసం ప్రత్యేక పార్కు, గేమింగ్ జోన్, జల విహారానికి కాళింది మడుగు సిద్ధం చేశారు. కొండకు వచ్చే భక్తులు స్వామిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో పిల్లలతో కలిసి పర్యాటక క్షేత్రంలో సేద తీరేందుకు వసతులు కల్పించారు.

కాళింది మడుగు

కొండకు కొత్త శోభ .. పర్యాటక క్షేత్రం ద్వారా అటవీశాఖకు ఆదాయం సమకూరుతోంది. ఎక్కువ మంది పర్యాటకులు సందర్శనకు వస్తారని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. దీంతో పాటు వన దేవతల విగ్రహాలు, బ్రహ్మ విష్ణు, మహేశ్వరుల విగ్రహాలను నిర్మించి కొండకు కొత్తశోభ తెచ్చారు. కోటప్పకొండ నగరవనం ప్రధాన ఆకర్షణగా తీర్చిదిద్దారు. 8 రకాల వనాలను అటవీశాఖ ఏర్పాటు చేసింది. శివుడికి ఇష్టమైన మొక్కల్ని పెంచుతున్నారు. నాగమల్లివనం, ఉసిరివనం, రుద్రాక్షి వనం, కదంబవనం, మారేడు వనం, సంపంగి వనం, పుష్పవనం ఉన్నాయి.

చిన్నారులకు ఆటవిడుపు .. నగరవనం చిన్నారులకు పూర్తిగా ఆటవిడుపుగా ఉంటుంది. ఇందులో పిల్లలకు ఉద్యానం ఏర్పాటు చేశారు. ఆడుకోవడానికి వీలుగా అన్ని రకాల వస్తువులు, ఊయల, జారుడుబల్ల తదితర పరికరాలున్నాయి. సాహస, ట్రెక్కింగ్ పార్కు అందుబాటులో ఉన్నాయి. కోటప్పకొండ పైభాగంలో ఏసీ గదిలో గేమింగ్ జోన్ కూడా ఏర్పాటు చేశారు. **- నరసరావుపేట అర్బన్**

(c) eenadu

చారిత్రక వైభవం ఉట్టిపడేలా అభివృద్ధి

పంచారామ క్షేత్రమైన అమరేశ్వరాలయ అభివృద్ధిపై గత పాలకులు దృష్టిపెట్టకపోవడంతో సరైన సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారు. 2016లో కృష్ణా పుష్కరాల సమయంలో తెదేపా ప్రభుత్వ హయాంలో ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. ఆ తరువాత ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి తీసుకున్న చర్యలను ఆయన వివరించారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

చారిత్రక వైభవం ఉట్టిపడే ఆలయమే గాక పంచరామాల్లో ప్రథమ ఆరామంగా వెలుగొందుతున్న అమరావతి అమరేశ్వరాలయ కీర్తి ఎంతో ఘనం. గత వైకాపా పాలనలో భక్తులకు సరైన తాగునీటి వసతి కూడా లేకుండా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత దివీస్ కంపెనీ సహకారంతో ఆలయంలో రెండు శుద్ధ జల కేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు తాగునీటి సమస్య తీర్చాం. తూర్పున పుష్కర ఘాట్ వైపు గాలిగోపురం నిర్మించాల్సి ఉంది, అందుకోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఆలయంలో గోశాల, యాగశాల, కేశ ఖండనశాల, పొంగలి షెడ్డు, చెప్పుల స్టాండ్, లాకర్ గదులు, స్నానఘాట్లలో భక్తులు దుస్తులు మార్చుకునే గదుల నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. తూర్పు, దక్షిణ గాలిగోపురం ఎదురు ముఖమండప నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం. అన్నదాన మండపం విస్తరణకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రత్యేక అభిషేక మండపం ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉంది. భక్తులకు వసతి కల్పించాలని దృష్టి పెట్టి రూ.కోటి సీజీఎఫ్ నిధులు మంజూరు చేయించి వసతి, పరిపాలన భవనాల నిర్మాణానికి త్వరలో పనులు మొదలు పెట్టనున్నాం. త్వరలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆలయానికి తీసుకొచ్చి ఆయన చేతుల మీదుగా వసతి గృహాలకు శంకుస్థాపన చేయనున్నాం.

భాష్యం ప్రవీణ్, ఎమ్మెల్యే
పెదకూరపాడు

పుష్కరాలకు ప్రత్యేక ప్రణాళిక

గతంలో పుష్కరాలను సమర్థంగా నిర్వహించిన ఘనత తెదేపా ప్రభుత్వానిదే. 2028 లోనూ పుష్కరాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తాం. అమరేశ్వరఘాట్‌లో ఇప్పుడు ఉన్న ఘాట్లు సరిపోవు. వాటిని విస్తరిస్తాం.

రహదారులకు కొత్త రూపు

గత వైకాపా ప్రభుత్వంలో ఎక్కడ చూసినా రహదారులు అధ్వాన స్థితికి చేర్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రూ 149 కోట్లతో అమరావతి బెల్లంకొండ రహదారి నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. అమరావతి నుంచి వైకుంఠపురం వరకు రహదారి నిర్మాణానికి రూ. 6 కోట్లు మంజూరై పనులు ప్రారంభమయ్యాయి. అమరేశ్వరాలయం నుండి గుంటూరు రహదారిలోని ఆర్చి వరకు ఉన్న రహదారి గోతులు పడిపోవడంతో రూ.2.7 కోట్లతో నూతన రహదారి నిర్మాణం చేపట్టాం.

ఆలయాల సర్క్యూట్ దిశగా అడుగులు

మంగళగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి మంత్రి నారా లోకేశ్ తీవ్ర కృషి చేస్తున్నారు. ఆయనతో మాట్లాడి ఆలయాల సర్క్యూట్‌పై చర్యలు తీసుకుంటాం. శివరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర పండుగ హోదా వస్తే ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు మంజూరు చేయించుకోవడానికి అవకాశం ఉంటుంది. అది పరిశీలనలో ఉంది. - **అమరావతి**

(c) eenadu

ఇక్కడెవరూ ఆకలితో అలమటించరు

అన్నదానం మహాదానం అనే నానుడి తెలిసిందే. అన్నం పరబ్రహ్మస్వరూపం అంటారు పెద్దలు. ఆహారం లేక ఎంతోమంది ఆకలితో అలమటిస్తుంటారు. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలో కొలువుదీరిన శ్రీ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో మహాశివరాత్రి పర్వదినం రోజున ఒక్క భక్తుడు కూడా ఆకలితో అల్లాడే పరిస్థితి ఉండదు. కొండ వద్ద అన్ని అన్నదాన సత్రాల్లో వర్గబేధం లేకుండా ఎవరు వచ్చినా కడుపు నిండా భోజనం పెడతారు. రాష్ట్ర నలుమూలల నుంచి శివరాత్రికి కోటయ్య స్వామి దర్శనానికి లక్షల సంఖ్యలో భక్తులు వచ్చినా ఆకలి తీర్చేందుకు అన్నదాన సత్రాల నిర్వాహకులు వెనుకాడరు. కోటప్పకొండలో మొత్తం 25కి పైగా అన్నదాన సత్రాలున్నాయి. ఏటా తిరునాళ్ల ముందు రోజు నుంచి భక్తులకు అన్నదానం చేసే పనుల్లో నిర్వాహకులు నిమగ్నమవుతారు. ఐదు దశాబ్దాలుగా పలు అన్నదాన సత్రాలు సేవలందిస్తున్నాయి. మహాశివరాత్రితో పాటు కార్తికమాసం, తొలి ఏకాదశి పర్వదినాల్లో ఆయా సామాజిక వర్గాల వారీగా కోటప్పకొండ వద్ద ఉన్న సత్రాల పరిధిలో నిర్వాహకులు ఖర్చుకు వెరవక అన్నదానం చేస్తుంటారు.

సత్రాల్లో భోజనాలు చేస్తున్న భక్తులు

కాకతీయ సేవాసమితి (కమ్మ) అన్నదాన సత్రం

ఆర్యవైశ్య అన్నదానసత్రం

సామాజిక వర్గాల వారీ సత్రాలివే..

- కాకతీయ సేవాసమితి సత్రం
- ఆర్యవైశ్య సత్రం
- శ్రీ యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్
- యాదవ సత్రం
- యానాదుల సత్రం
- ఎరుకుల సత్రం
- ముదిరాజుల అన్నదాన సత్రం
- నాయీబ్రాహ్మణ సత్రం
- భట్రాజుల సత్రం
- తొగటీల సత్రం
- వడియరాజుల సత్రాలతో పాటు మరో 15 సత్రాలు ఉన్నాయి.

ప్రాచీన కళలకూ చేయూత

తిరునాళ్ల సందర్భంగా సత్రాల్లో భోజనం చేశాక సేదతీరేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతుంటారు. ఆ సమయంలో నిర్వాహకులు భక్తుల కోసం పౌరాణిక నాటకాలు, తోలుబొమ్మలాట, బుర్రకథలు, ప్రదర్శనలు నిర్వహిస్తుంటారు. వాటిని తిలకిస్తూ భక్తులు ఆనంద పరవశులవుతారు. అంతరించిపోతున్న కళలను ప్రస్తుత తరానికి అందించే సంకల్పంతో అన్నదాన సత్రాల నిర్వాహకులు ఇలాంటి కళలకు సంబంధించిన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెబుతున్నారు. - **నరసరావుపేట సెంట్రల్**

కాకతీయసేవా సమితి సత్రంలో కోలాట ప్రదర్శన చేస్తున్న కళాకారులు (పాతచిత్రం)

మహాశివరాత్రికి అమరారామం ముస్తాబు

పంచారామాలలో ప్రథమ ఆరామంగా వెలుగొందుతున్న అమరావతి అమరేశ్వరాలయం మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. ఈ నెల 15న జరగనున్న మహాశివరాత్రి, 17న దివ్య రథోత్సవం పురస్కరించుకొని ఆలయంలో ఏర్పాట్లు పూర్తిచేశారు. గత ఉత్సవాల సందర్భంగా లోటుపాట్లు దృష్టిలో పెట్టుకొని మళ్లీ ఆ ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టారు. భక్తుల రద్దీని నియంత్రించేలా బారికేడ్ల నిర్మాణం చేపట్టారు. ప్రత్యేక, ఉచిత దర్శనాల ద్వారా దర్శించుకునేలా ఆలయంలోని మూడు ప్రాకారాలలో క్యూలైన్లు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎండ తగలకుండా షామియానాలు వేశారు. అభిషేకాల క్యూలైన్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. సుమారు 50 వేల మంది పైగా స్వామి వారిని దర్శించుకుంటారని ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందు కోసం ఉదయం 4 గంటలకే అభిషేకాలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. లింగోద్భవ సమయంలో స్వామికి మహా రుద్రాభిషేకాలు జరగనున్నాయి. అర్ధరాత్రి ఒంటి గంటకు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించి సోమవారం తెల్లవారు జామున 3 గంటలకు స్వామికి కల్యాణ మహోత్సవం జరగనుంది. భక్తుల దాహార్తి తీర్చేందుకు 50 వేల నీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేశారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆలయంలో నిరంతరాయంగా ప్రసాదాలు అందుబాటులో ఉంచనున్నారు

భక్తుల కోసం క్యూలైన్ ఏర్పాట్లు

జల్లు స్నానాలకు ఏర్పాట్లు

మహాశివరాత్రి రోజు అమరావతికి వచ్చే భక్తులు కృష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకుంటారు. అందుకు అమరేశ్వర ఘాట్‌లో భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లుచేస్తున్నారు. ఎగువ నుంచి కృష్ణా నదికి నీటి ప్రవాహం తగ్గడంతో జల్లు స్నానాలకు షవర్లు సిద్ధం చేస్తున్నారు. ఘాట్ పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టారు. గుంతలున్న కారణంగా నదిలో స్నానాలు చేయకుండా పోలీసులు రక్షణ ఏర్పాట్లు చేశారు. ఎన్టీఆర్ జిల్లా వైపు నుంచి వచ్చే భక్తులు అవతలి ఒడ్డున స్నానాలకు దిగకుండా చర్యలు తీసుకునేలా ముందస్తుగా ఆదేశాలు జారీచేశారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు అవసరమైనన్ని తాత్కాలిక గదులు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులు ప్రమాదాలకు గురికాకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచనున్నారు. - **అమరావతి**

(c) eenadu

త్రికూటాచలం.. మహాక్షేత్రం

ప్రస్తుత ఆలయం



పురాతన త్రికోటేశ్వర స్వామి దేవాలయం

కోటప్పకొండపై త్రికోటేశ్వర ఆలయం 1700 ఏళ్లుగా భక్తులకు కల్పతరువుగా వెలుగొందుతోంది. ఎన్నో ప్రత్యేకతలున్న ఈ పవిత్ర శైవక్షేత్ర అభివృద్ధికి ఎందరో భక్తులు, పాలకులు, నేతలు కృషి చేసి ధన్యజీవులయ్యారు. జమీందారు వంశస్థులు సోపాన మార్గాన్ని నిర్మించి భక్తులకు స్వామి దర్శన భాగ్యాన్ని కల్పించారు. 1985 తర్వాత ఘాట్‌రోడ్డు నిర్మాణం ఆలయ జీర్ణోద్ధరణ పనులతో దేవస్థాన రూపురేఖలు మారాయి. ఆధ్యాత్మికంగానే కాకుండా పర్యాటక, పర్యావరణ క్షేత్రంగా రూపుదిద్దుకుంది.

ఘాట్‌రోడ్డుతో నవ్యతకు నాంది

కోటప్పకొండ త్రికోటేశ్వరుని దర్శించుకునేందుకు సోపానమార్గం ఒక్కటే ఉండేది. 757 మెట్లెక్కి స్వామిని దర్శించుకోవడం వృద్ధులు, మహిళలు, పిల్లలకు కష్టమైన నేపథ్యంలో అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ కోడెల శివప్రసాదరావు చొరవతో ఘాట్‌రోడ్డు నిర్మాణానికి అడుగులు పడ్డాయి. పర్యావరణ, అటవీశాఖల అనుమతులు వచ్చాక 1986 ఏప్రిల్ 9న అప్పటి సీఎం ఎన్టీ రామారావు శంకుస్థాపన చేశారు. 4.5 కి.మీ ఘాట్‌రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 1989లో రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో పనులు నిలిచిపోయాయి. 1994 తర్వాత పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. 1998 నాటికి ఘాట్‌రోడ్డు నిర్మాణం పూర్తయింది.

మూడు విభాగాలుగా నిర్మాణం

ఆలయ నిర్మాణంలో ఆసక్తికర అంశాలున్నాయి. ఆలయాన్ని మూడు విభాగాలుగా నిర్మించారు. అవి గర్భగుడి, నక్షత్ర మండపం, గాలిగోపురం. రోజుకు 700 మంది కార్మికులు విరామమెరగక పని చేసి తరించారు. గర్భగుడి నిర్మాణానికి అవసరమైన రాయి గురిజేపల్లి క్వారీ నుంచి తెప్పించారు. సత్తెనపల్లికి చెందిన ముస్లిం కుటుంబాలు రాతి స్తంభాలు, రాళ్లు సిద్ధం చేశాయి. చివరలో రాళ్లు చాలకపోతే పురుషోత్తమపట్నానికి చెందిన ముస్లింలు రాళ్లను అందించి ఆలయ నిర్మాణానికి సహకరించారు.

కనువిందు చేస్తున్న పచ్చదనం

పెట్లూరివారిపాలెం నుంచి కొండకు వచ్చే మార్గం

కోటప్పకొండ ఘాట్ రోడ్డులో పర్యాటకులకు పచ్చదనం కనువిందు చేస్తోంది. వర్షాలకు చెట్లన్నీ ఏపుగా ఎదిగి కొండంతా పచ్చగా మారింది. త్రికోటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు, పర్యాటకులు ఘాట్ రోడ్డులో పచ్చని చెట్ల నడుమ కొండపైకి చేరుకుంటూ ప్రకృతి అందాలు ఆస్వాదిస్తున్నారు. సమీప ప్రాంతాల నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో పర్యాటకులు కొండ అందాలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో వస్తున్నారు.

- నరసరావుపేట అర్బన్, సెంట్రల్

(c) eenadu

ప్రభల వైభవం... కనులారా చూడాల్సిందే..!

కోటప్పకొండ తిరునాళ్లలో చిలకలూరిపేట ప్రభలదే ప్రత్యేకత

కాంతులీనుతున్న కావూరు ప్రభ

మద్దిరాల ప్రభ

కోటప్పకొండ తిరునాళ్లలో చిలకలూరిపేట ప్రాంత ప్రభలదే ప్రత్యేకత. శివరాత్రి రోజు వరుసగా ఏర్పాటు చేసే విద్యుత్తు ప్రభల వెలుగులతో కొండ ప్రాంతం ప్రత్యేక శోభను సంతరించుకుంటుంది. కోటి ఒక్క ప్రభ కడితే కోటయ్య దిగి వస్తాడనే నమ్మకంతో వందల సంవత్సరాలుగా ఈ ప్రాంతం నుంచి ప్రభలను నిర్మించి కొండకు తరలించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది చిలకలూరిపేట ప్రాంతంలో మొత్తం 17 విద్యుత్తు ప్రభలు నిర్మించి కొండకు తరలించనున్నారు. వాటిలో చిలకలూరిపేట మండలం కావూరు, కమ్మవారిపాలెం, మద్దిరాల, యడవల్లి, కోమటినేనివారిపాలెం, గోవిందపురం, గంగన్నపాలెం, బొప్పూడి-2, నాదెండ్ల మండలం అప్పాపురం, అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామాలకు చెందిన ప్రభలతో పాటు పట్టణంలోని పురుషోత్తమపట్నంకు చెందిన బైరావారి ప్రభ, విడదలవారి ప్రభ, తోట పుల్లప్పతాతగారి ప్రభ, గ్రామ ప్రభ, మండలనేనివారిప్రభ, చిన్నతోటవారి ప్రభలు ఉన్నాయి. ఈ ప్రభల నిర్మాణానికి సుమారు రూ. 6 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారు. వాటి వివరాలు పరిశీలిస్తే...

కావూరు ప్రభకు 80 ఏళ్లు

కావూరు ప్రభ ప్రత్యేకతే వేరు. 1946 సంవత్సరం నుంచి క్రమం తప్పకుండా విద్యుత్తు ప్రభ నిర్మిస్తున్నారు. ఈ ప్రభ ప్రత్యేకతను గుర్తించిన కోటప్పకొండ రాజా వారు సన్నిధానంలో ప్రత్యేక స్థలం కేటాయించడంతో పాటు శిలాశాసనాన్ని కూడా వేయించారు. తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ మొదటి మహానాడులో కావూరు ప్రభను ఏర్పాటు చేయించారు. గ్రామంలో ఇంటి పేరుతో ఆరు ముఠాలుగా ఏర్పడి ఒక్కో సంవత్సరం ఒక్కొక్క రి వంతున ప్రభ నిర్మాణ బాధ్యతను చూస్తున్నారు. ఈ ఏడాది మద్దాలి, కందుల ఇంటి పేర్లతో ఉన్న ముఠా ప్రభను నిర్మిస్తోంది. ఎకరాకు ఈ ఏడాది రూ. 8 వేల చొప్పున వారికి సంబంధించి 400 ఎకరాలకు రూ.32 లక్షలతో పాటు గ్రామంలో వచ్చే విరాళాలు, మొక్కులకు సంబంధించిన చెల్లింపులు ఇలా మొత్తం రూ.40 లక్షలకు పైగా ఖర్చుచేసి ప్రభను నిర్మిస్తున్నారు.

ఎత్తైన ప్రభ

కమ్మవారిపాలెం గ్రామంలో గత 38 సంవత్సరాలుగా విద్యుత్తు ప్రభను నిర్మిస్తున్నారు. అన్ని ప్రభలకన్నా ఎత్తుగా ఈ ప్రభను నిర్మిస్తారు. ఇక్కడా గ్రామస్థులంతా కలిసి ప్రభను నిర్మిస్తున్నారు. పండగకు ఈ ఊరి వారు ఎక్కడ ఉన్నా గ్రామానికి చేరుకుంటారు. ఉత్సాహపూరిత వాతావరణంలో అందరూ కలసిమెలసి ప్రభతో పాటు కొండకు వెళ్లటం ఆనవాయితీగా వస్తోంది.

అందమైన ఆకృతి యడవల్లి ప్రత్యేకత

ప్రభ నిర్మాణంలో యడవల్లి ప్రత్యేకతను చాటుతుంది. అందమైన ఆకృతితో ప్రభను గ్రామస్థులు స్వయంగా నిర్మిస్తారు. ఎత్తులోనూ మిగిలిన ప్రభలతో పోటీ పడతారు. గ్రామస్థులంతా విరాళాలు వేసుకుని ఈ ఏడాది రూ.35 లక్షలతో ప్రభను నిర్మించారు. 1961 నుంచి ప్రభను కట్టి కోటప్పకొండకు తరలిస్తున్నారు. 2012 నుంచి భారీ విద్యుత్తు ప్రభను క్రమం తప్పకుండా కొండకు తరలిస్తున్నారు.

పురుషోత్తమపట్నంలో ప్రభలు

ఇనుప పైపులతో..

మద్దిరాల గ్రామంలో 43 సంవత్సరాలుగా గ్రామస్థులంతా కలిసికట్టుగా విద్యుత్తు ప్రభ నిర్మించుకుంటున్నారు. కోటయ్యకు ప్రభ కట్టడం అంటే మద్దిరాల గ్రామస్థులు తమ ప్రత్యేకతను చాటుతారు. 90 అడుగుల పైగా ఎత్తుతో ఇనుప పైపులతో ఇక్కడ ప్రభను నిర్మించడం గత నాలుగేళ్లుగా ప్రత్యేకత సంతరించుకుంది. రూ. 7 లక్షలతో ఇనుప చక్రాలతో బండిని కూడా ఏర్పాటు చేసుకున్నారు. **- చిలకలూరిపేట గ్రామీణ**

✷ గోవిందపురం గ్రామం నుంచి దశాబ్దం పైగా క్రమం తప్పకుండా విద్యుత్తు ప్రభ నిర్మించి కోటప్పకొండకు తరలిస్తున్నారు. వందల ఏళ్ల నుంచి చెక్క ప్రభతో కోటప్పకొండకు వెళ్లిన చరిత్ర ఈ గ్రామానికి ఉంది. ఇనుప చక్రాలతో ప్రభకు ప్రత్యేక బండి ఏర్పాటు చేసుకున్నారు. బొప్పూడిలో రెండు విద్యుత్తు ప్రభలు, కోమటినేనివారిపాలెంలో ఆరేళ్లుగా ప్రభ నిర్మిస్తున్నారు. ఊరంతా ఐకమత్యంగా ప్రభల వెంట వస్తూ ప్రత్యేకత చాటుకుంటున్నారు. కోమటినేనివారిపాలెం గ్రామస్థులు స్వయంగా ప్రత్యేక మందిరాన్ని నిర్మించుకున్నారు. ఇక్కడ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ప్రభను లాగుతూ ముందుకు సాగడం ఏటా అందరినీ ఆకర్షిస్తుంది. గంగన్నపాలెంలో ఈ ఏడాది తిరిగి విద్యుత్తు ప్రభను నిర్మిస్తున్నారు. ఈ గ్రామానికి కూడా గతంలో ప్రభను కట్టి తరలించిన చరిత్ర ఉంది.

✷ నాదెండ్ల మండలం అప్పాపురంలో విద్యుత్తు ప్రభను క్రమం తప్పకుండా 49 సంవత్సరాల నుంచి నిర్మిస్తున్నారు. ఊరంతా విరాళాలు వేసుకుని ఈ ఏడాది రూ.35 లక్షలకు పైగా ఖర్చు చేసి ప్రభ నిర్మాణాన్ని పూర్తి చేశారు. అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామంలో విద్యుత్తు ప్రభను 70 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్మిస్తున్నారు. ఇక్కడ గ్రామస్థులు ఐక్యంగా విరాళాలు వేసుకుని ఈ ఏడాది రూ.35 లక్షలకు పైగా ఖర్చు చేసి ప్రభ నిర్మాణం పూర్తి చేస్తున్నారు.

✷ పురుషోత్తమపట్నంలో వందల సంవత్సరాల నుంచి ప్రభలను కట్టే ఆనవాయితీ ఉంది. దానిని ఇప్పటికీ కొనసాగిస్తూ మంచి గుర్తింపును తీసుకువస్తున్నారు. మొదట్లో తోట శేషాద్రినాయుడు, తోట కొండప్ప వెంకయ్య, గోవిందు పేరయ్య, తోట భగవతి, అచ్చుకోల అంజయ్య, తోట జానకిరామయ్య, అచ్చుకోల ధర్మాద్రి, విడదల నరసింహారావు, విడదల అంకమ్మ, ఆశా కుటుంబం, కూనపరెడ్డి కుటుంబం, యాదవ పెద్దలు కలసి ఊరు మొత్తానికి ఒకే ప్రభను నిర్మించేవారు. గత 132 సంవత్సరాలుగా ఇక్కడ విద్యుత్తు ప్రభలను ఏర్పాటు చేసి కొండకు తరలిస్తున్నారు. రాష్ట్రం నుంచే కాకుండా దేశ విదేశాల్లో ఉన్న బంధువులు వచ్చి పండగను వైభవంగా నిర్వహించుకుంటారు. ఈ ఏడాది పురుషోత్తమపట్నం నుంచి 6 విద్యుత్తు ప్రభలు, 5 సాధారణ ప్రభలు నిర్మిస్తున్నారు.

(c) eenadu

త్రికూటాద్రి.. ఔషధ మొక్కల నిధి

439 రకాల వృక్ష జాతులతో సంపన్నం

కోటప్పకొండలో అటవీ ప్రాంతం

ప్రకృతి రమణీయత, ఆధ్యాత్మికతకు ప్రతీకగా త్రికూటాద్రి నిలుస్తుంది. పల్నాడు జిల్లాలో కోటప్పకొండ అటవీ ప్రాంతం 400 హెక్టార్లలో విస్తరించి జీవవైవిధ్యానికి ఆలవాలంగా నిలుస్తోంది. 439 రకాల అరుదైన వృక్షజాతులు కోటప్పకొండ పరిసరాల్లో ఉన్నట్లు పరిశోధకులు చెబుతున్నారు. వాటిలో 26 రకాలు సాధారణ ప్రాంతాల్లో సాగు చేసేందుకు అవకాశం ఉంది. మిగిలినవి అటవీ ప్రాంతాల్లోనే పెరుగుతాయి. వీటిని ప్రభుత్వం గుర్తించి ఔషధాలుగా వినియోగించాల్సిన అవసరం ఉందని పరిశోధకులు చెబుతున్నారు.

దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు దోహదం

కోటప్పకొండ ప్రాంతంలోని మొక్కల్లో దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణకు దోహదపడే మొక్కలు ఉన్నాయి. ఎలాంటి దుష్ప్రభావాలు లేని ఔషధాలు ప్రకృతి నుంచి సమకూరుతాయి. - **నరసరావుపేట అర్బన్**

ఏక బీజ, ద్విబీజ వృక్షజాతులుగా వాటిని వర్గీకరించారు. 436 రకాల మొక్కల్లో 66 కుటుంబాలుగా ఉన్నట్లు పరిశోధకులు నిర్ధారించారు. వాటిలో కొన్ని మొక్కల వివరాలు..

మొక్క పేరు	శాస్త్రీయనామం	ఉపయోగం
నేల వేము	ఆండ్రోగ్రాఫిక్స్ పినిక్యులేట్	వ్యాధి నిరోధక శక్తిని పెంచడంతో పాటు మధుమేహాన్ని అదుపు చేస్తుంది.
జాలాబ్రాహ్మి	బకాపోమన్నోరి	నరాల వ్యాధుల నివారణకు ఉపయోగపడుతుంది.
వసక	జస్టికా అడ్హాతోడా	ఆస్తమా సమస్యను నివారిస్తుంది.
పిండికూర	అరేవాలనోటా	యూరినరీ ఇన్ఫెక్షన్లు, కిడ్నీ సంబంధిత వ్యాధుల నివారణ
అటవిపిండి	ట్రైచూరిల్లా మోన్సోనియా	గుండె జబ్బులు, క్యాన్సర్ కణితిని కరిగించేందుకు ఉపయోగపడుతుంది



భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారమై త్రికూటాద్రిపై వెలసిన శ్రీ త్రికోటేశ్వరస్వామి వారిని మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా దర్శించుటకు విచ్చేయుచున్న అశేష భక్తజనవాహినికి స్వాగత శుభాకాంక్షలు తెలియజేస్తూ...

తహశీల్దార్ - నరసరావుపేట
&
కార్యాలయ సిబ్బంది

యక్కంటి విజయలక్ష్మి - వెంకటరెడ్డి
సర్పంచ్, అల్లూరివారిపాలెం
ఉడతా రాఘవరావు
తెలుగుదేశం పార్టీ నాయకులు - అల్లూరివారిపాలెం

దాసరి సుధారాణి - శ్రీనివాసరావు
సర్పంచ్ - పమిడిమర్రు గ్రామ పంచాయితీ, నరసరావుపేట (మం)

టి.వి.కృష్ణకుమారి, MPDO, నరసరావుపేట (మం)
కన్నదార రాజు - రావిపాడు
PACS అధ్యక్షులు, లింగంగుంట్ల
అబ్బూరి వెంకట సుబ్బారావు
పంచాయితీ కార్యదర్శి - రావిపాడు, నరసరావుపేట (మం)

(c) eenadu

శివకేశవుల క్షేత్రం.. సత్రశాల

పల్నాట పురాతన పుణ్యక్షేత్రం సత్రశాల. ఇక్కడ కృష్ణా నది ఒడ్డున స్వయంభులింగంగా మల్లికార్జునస్వామి వెలిసినట్లు పురాణాలు చెబుతున్నాయి. శివకేశవ భేదం లేకుండా 18 ఆలయాలు నిర్మించారు. మల్లికార్జునుడు, భ్రమరాంబ, బ్రహ్మదేవుడు, వేంకటేశ్వరుడు, చీకటి మల్లయ్య, సుబ్రహ్మణ్యేశ్వరుడు, విశ్వామిత్ర, రామలక్ష్మణులు, ఆంజనేయుడు, ఉత్తరేశ్వరుడు, అమరలింగేశ్వరుడు, చెన్నకేశవుడు, అన్నపూర్ణాదేవి, కాశీ విశ్వేశ్వరుడు, సంతాన మల్లయ్య, నాగేంద్రస్వామి, నవగ్రహాలు, కృష్ణవేణి, స్పటికలింగం దేవతామూర్తులు కొలువైన ప్రాంగణమే సత్రశాల. శ్రీమహావిష్ణువు అవతారమైన శ్రీరాముడు తన సర్వశక్తులూ ధారపోసి రక్షణగా నిలవగా విశ్వామిత్రుడు యజ్ఞం చేసి పరమేశ్వరుడ్ని ప్రతిష్ఠించిన ప్రదేశంగా చెబుతారు. మల్లి, అర్జున పుష్పాలతో ఇక్కడి శివలింగాన్ని పూజించినందున మల్లికార్జునుడని పిలుస్తున్నారు. బలి చక్రవర్తి అహంకారాన్ని అణచడానికి శ్రీమహావిష్ణువు వామన రూపం ధరించిన ఈ వనానికి సిద్ధవనమని, విశ్వామిత్రుడు సత్రయాగం చేయడం వల్ల సత్రశాలని, శ్రీరాముడు యాగ రక్షణకు వలయాన్ని నిర్మించినందున శస్త్రశాలని.. ఈ క్షేత్రాన్ని పలు పేర్లతో భక్తులు పిలుస్తున్నారు.

సత్రశాల మల్లికార్జున స్వామి

సత్రశాల ఆలయం

మహా విష్ణువే క్షేత్ర పాలకుడు

అరుణాసురుడనే దానవుడు రుషులను బాధిస్తుండటంతో వారంతా ఆది పరాశక్తిని ప్రార్థించారు. ఆమె భ్రమర రూపంలో నవరాత్రులు పోరాడి అతన్ని అంతమొందించింది. దీంతో రుషులు, దేవతలు ఇక్కడే ఉండాల్సిందిగా కోరడంతో మల్లికార్జునుడిని సమీపంలోనే మూర్తిగా మారింది. ఈ ఆలయానికి తానే క్షేత్రపాలకునిగా ఉంటానని శ్రీమహావిష్ణువే ప్రకటించారు. త్రేత, ద్వాపర యుగాల్లో చెన్నకేశవునిగా, కలియుగంలో వేంకటేశ్వరునిగా ఈ క్షేత్రాన్ని పాలిస్తున్నారు. విశ్వామిత్రుడి శాపంతో నేటికీ కాకులు వాలని క్షేత్రంగా విరాజిల్లుతోంది. సంతాన మల్లయ్యను ఆలింగనం చేసుకుంటే సంతానప్రాప్తి కలుగుతుందని భక్తులు విశ్వాసం. కృష్ణానది ఒడ్డున సూర్యదేవాలయం కూడా ఉంది. సుమారు 20ఏళ్ల క్రితం నాగేంద్రస్వామి కళారూపాన్ని దొంగలు అపహరించి విదేశాలకు తరలించేందుకు చెన్నైకు చేర్చారు. పోలీసులు గుర్తించి వెనక్కి తీసుకొచ్చారు.

శివరాత్రికి ఏర్పాట్లు

మహాశివరాత్రి వేడుకలు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రామిరెడ్డి తెలిపారు. 14న ప్రత్యేక పూజలు, 15న దేవతామూర్తుల కల్యాణం, అఖండ దీపారాధన, అన్నదానం, విద్యుత్తు ప్రభలు, పాటకచేరీలు, 16న ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వివరించారు. 20 సత్రాల్లో భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు సిద్ధం చేశారు. ఆర్అండ్బీ అధికారులు సుమారు రూ.12 లక్షలు ఖర్చు చేసి సత్రశాల నుంచి పాలువాయి జంక్షన్ వరకు 14 కిలోమీటర్ల రహదారికి మరమ్మతులు చేశారు. మాచర్ల నుంచి 30 ఆర్టీసీ బస్సులు నడపనున్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, అన్ని శాఖల అధికారులూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. **- రెంటచింతల**

(c) eenadu

మహాశివరాత్రి శుభాకాంక్షలు



మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా
కోటప్పకొండ తిరునాళ్ళ మహోత్సవమునకు విచ్చేయుచున్న
అశేష భక్తజనావళికి మరియు మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాగత శుభాకాంక్షలు మరియు మహాశివరాత్రి శుభాకాంక్షలు

బండారుపల్లి విశ్వేశ్వరరావు
డైరెక్టర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమి పరిషత్
నరసరావుపేట మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు

యంపరాల ఖాశీం
తెలుగుయువత అధ్యక్షులు, నరసరావుపేట నియోజకవర్గం
అమృత వైన్స్ బార్ అండ్ రెస్టారెంట్
మేనేజింగ్ పార్టనర్స్, నరసరావుపేట

శాఖమూరి రామమూర్తి
క్లాస్-I కాంట్రాక్టర్
వివేకానంద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

మైల్‌స్టోన్ డెవలపర్స్
I.V. ప్రసాద్ & పార్టనర్స్
నరసరావుపేట

దండా శివరామకృష్ణ
TDP క్లస్టర్ ఇన్‌ఛార్జి
విఘ్నేశ్వర పెట్రోలియమ్స్
దండా ఇన్‌ఫ్రా

పెంట్యాల శివప్రసాద్
అధ్యక్షులు: నరసరావుపేట
నియోజకవర్గ ITDP

షేక్ రహమాన్ షరీఫ్
షాదీఖానా కమిటీ ఛైర్మన్
నరసరావుపేట

కీ॥శే॥ కడియం కోటిసుబ్బారావు
మాజీ మండల పరిషత్ అధ్యక్షులు,
నరసరావుపేట

పులుకూరి జగ్గయ్య
మాజీ అధ్యక్షులు :
రొంపిచర్ల మండల తెలుగుదేశం పార్టీ

పుచ్చకాయల బసవేశ్వరరావు
- కేసానుపల్లి
అధ్యక్షులు, నరసరావుపేట
నియోజకవర్గ బి.సి.సెల్

శ్రీ కృష్ణచైతన్య విద్యాసంస్థలు - నరసరావుపేట

(c) eenadu

మా కస్టమర్లకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, ఏజెంట్లకు
మహాశివరాత్రి శుభాకాంక్షలు

చుట్టూరా పచ్చదనం.. ప్రకృతిని మురిపించే పచ్చని పండ్ల తోటలు, పరవశింపజేసే పక్షుల కిలకిలరావాలు, ఆకాశాన్ని ముద్దాడే ఎత్తైన కొండలు, తక్కువ లోతులో భూగర్భ జలాలు, అడవిని తలపించేలా, మీ మనసును హత్తుకునేలా ఉంటుంది ఇక్కడి సౌందర్యం. కనులకు నిండుగా **శ్రీ త్రికోటేశ్వర స్వామి శైవక్షేత్రం** దర్శనమివ్వటం... ప్రాజెక్ట్ ప్రధాన ఆకర్షణ.

రండి.. మీ కుటుంబంతో... ఆనందించండి... ఆస్వాదించండి....

మన ఫామ్ ల్యాండ్‌లో నిర్మాణం చేసిన క్లబ్ హౌస్

50x30 స్విమింగ్‌పూల్

చిల్డ్రన్స్ పార్క్

సదుపాయాలు:

- ❖ 100% క్లియర్ టైటిల్ ప్రాపర్టీ
- ❖ అద్భుతమైన ఎంట్రన్స్ ఆర్చ్
- ❖ ప్రాజెక్ట్ చుట్టూ పర్మినెంట్ కాంపౌండ్ వాల్ & సోలార్ ఫెన్సింగ్
- ❖ రోడ్డుకు రెండు ప్రక్కల ఎవెన్యూ ప్లాంటేషన్
- ❖ 30 అడుగుల బిటి రోడ్డు
- ❖ మిని జిమ్/ వాకింగ్ ట్రాక్
- ❖ కరెంటు సదుపాయం
- ❖ డ్రైనేజ్ వ్యవస్థ
- ❖ 24 గంటలు సెక్యూరిటీ

పంచుమర్తి భూపతిరావు, మేనేజింగ్ డైరెక్టర్

శ్రీ త్రికోటేశ్వర ఫామ్ ల్యాండ్

కోటప్పకొండ నుండి గోనెపూడి వెళ్ళే రోడ్

Ph: 99895 33339, 97013 63612

(c) eenadu

సుర్రుమంటున్నా చూడరు.. చిన్నారులున్నా కనికరించరు



వరండాలో మొండిగోడల మధ్య తరగతులు

స్లాబ్ లేకుండా ఇలా..

పాచిపెంట మండలం గిరిశిఖర గ్రామం వై.గొట్టూరు మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అవస్థలు ఇవి. ఇక్కడ ఒకటో తరగతి నుంచి అయిదు వరకు 39 మంది చదువుతున్నారు. ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. వసతిలేదు, కనీస సదుపాయాల్లేవు. గత ప్రభుత్వంలో నాడు-నేడు కింద రూ.6.50 లక్షలతో పనులు ప్రారంభించారు. తర్వాత నిధులివ్వక స్లాబ్ వేయలేదు. వేరే దిక్కులేక మొండి గోడల నడుమ, చిన్న రేకుల షెడ్డు వేసుకుని అందులోనే చదువుతున్నారు. ఈ విషయమై ఎంఈవో సతీష్ కుమార్‌ను వివరణ కోరగా ఉన్నతాధికారులకు నివేదించామన్నారు.

– న్యూస్‌టుడే, పాచిపెంట

గత పథకాల పునరుద్ధరణకు చర్యలు

'న్యూస్‌టుడే'తో కార్మికశాఖ సహాయ కమిషనరు

ముఖాముఖి

పార్వతీపురం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికులకు గతంలో అమలు చేసిన పథకాలను తిరిగి ప్రారంభించే దిశగా చర్యలు చేపడుతున్నామని కార్మిక శాఖ సహాయ కమిషనర్ పి.సువర్ణ చెప్పారు. 'న్యూస్‌టుడే'తో ముఖాముఖిలో పలు విషయాలు వెల్లడించారు.

27 వేల మందికి మేలు

2019 వరకు భవన నిర్మాణ కార్మికులకు స్వల్ప ప్రీమియంతో ప్రమాద బీమా, పిల్లల పెళ్లిళ్లకు, కాన్పులకు రూ.20 వేలు వరకు ప్రభుత్వం సహకారం అందించేదని తెలిపారు. దురదృష్టవశాత్తూ చనిపోతే దహన ఖర్చులను చెల్లించేదన్నారు. కొన్నేళ్లుగా ఈ పథకాలు అమలు కావడం లేదని, ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు కార్మికశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో వీటిని పునరుద్ధరించేందుకు నిర్ణయించారన్నారు. దీనివల్ల జిల్లాలోని దాదాపు 27 వేల మందికి లబ్ధి జరుగుతుందని వెల్లడించారు.

గుర్తింపు కార్డులు

కేంద్రం అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులను గుర్తించేందుకు ప్రత్యేక కార్డుల మంజూరుకు నిర్ణయించిందన్నారు. ఇవి భవిష్యత్తులో పథకాలు పొందేందుకు ఉపయోగపడతాయని చెప్పారు. ప్రతి కార్మికుడూ గుర్తింపు కార్డు కోసం నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికే 57,859 మంది నమోదయ్యారని తెలిపారు.

పథకం వినియోగించుకోండి..

అసంఘటిత రంగ కార్మికులకు సాంఘిక భద్రత చట్టం కింద శ్రమయోగి మాన్‌ధన్ పింఛను పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో 410 మంది ఈ పథకంలో చేరారన్నారు. వీధుల్లో బళ్లపై వ్యాపారం చేసుకునేవారు, రిక్షా, భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, చర్మకారులు దీనికి అర్హులని తెలిపారు. నెలకు రూ.15 వేల లోపు ఆదాయం ఉన్నవారికే ఈ పథకం వర్తిస్తుందన్నారు. 18-40 ఏళ్ల మధ్య వయసున్న వారు ఈఎస్ఐ, ఈపీఎఫ్‌లో చేరవచ్చన్నారు. వీరికి అరవై ఏళ్లు దాటిన తర్వాత ప్రతి నెలా రూ.3 వేలు అందుతుందన్నారు.

మహిళా నేతల మర్యాదపూర్వక భేటీ

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో మన మహిళా నేతలు

కొత్తవలస, విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను అసెంబ్లీలో ఉమ్మడి జిల్లాకు చెందిన మహిళా ఎమ్మెల్యేలు అదితి, లలితకుమారి, మాధవి, సంధ్యారాణి, జగదీశ్వరి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.

ప్రగతి మార్గం.. సంక్షేమమే లక్ష్యం

ఈనాడు, విజయనగరం, న్యూస్‌టుడే, పార్వతీపురం

రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర శాసనసభలో శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా వాసుల్లో ఆశలు రేకెత్తిస్తోంది. హామీలు అమలు చేస్తూ.. సంక్షేమాన్ని ప్రజల దరి చేరుస్తూ.. ప్రగతికి సోపానంలా నిలుస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఊతంతో సాగునీటి, వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రాధాన్యం ఇచ్చింది. సాంకేతిక నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించి.. విద్య, వైద్యం, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి వంటి కీలక రంగాలకు కేటాయింపులు పెంచింది.

సాగునీటి, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యం

రాష్ట్ర బడ్జెట్‌లో రెండు జిల్లాలకు ప్రయోజనం

100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి: కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని విజయనగరంలో వంద పడకల ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించనున్నారు. బడ్జెట్‌లో కార్మిక శాఖకు రూ.735 కోట్లు కేటాయించారు. ఇక్కడి ఆసుపత్రికి సుమారు రూ.60 కోట్లు విడుదల చేసే అవకాశం ఉంది.

వైద్య కళాశాలకు ఊతం: రాష్ట్రంలోని ఏడు నూతన వైద్య కళాశాలల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు రూ.250 కోట్లు కేటాయించారు. విజయనగరం కళాశాలకు సుమారు రూ.35 కోట్లు విడుదలకు ఆస్కారముంది.

అక్షరాభివృద్ధికి అండ...

జేఎన్‌టీయూ-జీవీకి బడ్జెట్‌లో రూ.9 కోట్లు కేటాయించారు. దీంతో విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించనున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు రూ.770 కోట్లు కేటాయించారు. ఉభయ జిల్లాల్లోని 12 డిగ్రీ కళాశాలల్లో నూతన భవనాలు మంజూరు చేసే అవకాశం ఉంది.

తోటపల్లికి రూ.47.80 కోట్లు..

తోటపల్లి ప్రాజెక్టుకు మొత్తం రూ.47.80 కోట్లు కేటాయించారు. ఇందులో పనులకు రూ.32 కోట్లు, భూసేకరణకు రూ.6.75 కోట్లు, ఆర్‌అండ్‌ఆర్‌కు రూ.9.06 కోట్లు.. తారకరామ తీర్థసాగర్ పనులకు రూ.35 కోట్లు, భూసేకరణకు రూ.28 కోట్లు, ఆర్‌అండ్‌ఆర్‌కు రూ.5కోట్లు కేటాయించారు. ఇది పూర్తిచేసి భోగాపురం విమానాశ్రయానికి నీరివ్వాలన్నది ప్రయత్నం. తోటపల్లి ప్రాజెక్ట్‌లో భాగంగానే నాగావళి - వంశధార - చంపావతి నదుల అనుసంధాన ప్రక్రియ కొనసాగిస్తారు. ప్రాజెక్టులకు నిధుల కేటాయింపుతో రైతుల్లో ఆశలు చిగురించాయి.

తోటపల్లి జలాశయం

సమగ్రాభివృద్ధే ధ్యేయంగా: సమగ్రాభివృద్ధే ధ్యేయంగా, ప్రతి వర్గానికీ ప్రయోజనం చేకూర్చేలా బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. విద్య, వైద్యం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌లో రూ.3.32లక్షల కోట్లు నిధులు కేటాయించారు. గిరిజన, మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన సీఎంకు కృతజ్ఞతలు. - సంధ్యారాణి, గిరిజన శాఖ మంత్రి

పరిశ్రమలు, యువతకు పెద్దపీట: ఈ బడ్జెట్‌లో పేదలు, యువకులు, మహిళలు, వృద్ధుల సంక్షేమానికి నిధులు భారీగా కేటాయించారు. పరిశ్రమలకు ప్రోత్సాహంతో యువతకు ఉపాధి కలుగుతుంది. రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది. గ్రామీణ రోడ్లకు పెద్దపీట వేశారు. -బి.విజయచంద్ర, ఎమ్మెల్యే

నైపుణ్య శిక్షణతో ఉపాధి: విద్యా, పరిశ్రమలు, సాంకేతిక రంగాల మధ్య సమన్వయం పెంచేందుకు జిల్లాల్లోని నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇప్పించనున్నారు. రెండు జిల్లాల్లో ఉద్యోగ మేళాలు నిర్వహించి సుమారు 8 వేల మందికి వివిధ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించారు. వచ్చే ఏడాది రెట్టింపు చేయాలని నిర్ణయించారు.

గజరాజుల సంరక్షణకు..: అంతరించిపోతున్న దేశీయ ఏనుగుల రక్షణకు ప్రాజెక్ట్ ఎలిఫెంట్ కింద బడ్జెట్‌లో రూ.7.90 కోట్లు కేటాయించింది. దీని కింద రెండు జిల్లాలకు సుమారు రూ.2.5 కోట్లు విడుదలయ్యే అవకాశం ఉంది

జిల్లాలోని ప్రాజెక్టులకు కేటాయింపులు ఇలా..

ప్రాజెక్ట్	నిధులు (రూ.కోట్లలో)
ఉత్తరాంధ్ర సుజల స్రవంతి	605.75
తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్ట్	47.80
తారకరామ తీర్థసాగర్	68.00
వెంగళరాయసాగర్	1.02
మడ్డువలస	0.661
జంఝావతి ప్రాజెక్ట్	0.001
తాటిపూడి	0.001

సైబర్ క్రైం పోలీసుస్టేషన్లు

సైబర్ నేరాల అదుపునకు జిల్లాకో ప్రత్యేక క్రైం పోలీసు స్టేషను ఏర్పాటు కానుంది. డిజిటల్ అరెస్టులు, వర్క్ ఫ్రం హోం ఉద్యోగాల పేరిట రకరకాలుగా మోసం చేస్తున్నా ఇప్పటి వరకు జిల్లా కేంద్రంలోని ఆ విభాగం పోలీసులు వాటి దర్యాప్తును స్టేషన్లకు అప్పగిస్తున్నారు. ఇకపై సైబర్ క్రైం పోలీసులే దర్యాప్తు చేస్తారు.

విమానాశ్రయం పనులకు ఊతం

భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం పనులు 97 శాతం పూర్తయ్యాయి. మరో మూడు నెలల్లో ప్రారంభించనున్న ఈ ప్రాజెక్ట్‌కు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు, అనుసంధాన రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున నిధులివ్వాలని నిర్ణయించింది.

మూడు పంటలకు ప్రణాళిక

అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద రెండు జిల్లాలకు రూ.432 కోట్లు విడుదల కానుంది. ★ వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 50 శాతం రాయితీపై యంత్ర పరికరాల పంపిణీకి సుమారు రూ.10 కోట్లు విడుదలవ్వనున్నాయి. విత్తన రాయితీ, ఎరువుల నిల్వకు కలిపి రూ.20 కోట్లు విడుదల కానుంది.

కేడీలకు బేడీలు

'పూసపాటిరేగ మండలంలోని ఓ గ్రామంలో పాఠశాలకు వెళ్తున్న ఎనిమిదేళ్ల బాలికను అదే ప్రాంతంలో ఉండే ఎం.హరీష్(19) బలవంతంగా ఎత్తుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. న్యాయస్థానం అతడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3,500 జరిమానా విధించింది. బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని ఉత్తర్వులిచ్చింది'

'విజయనగరంలోని పూల్‌బాగ్‌కు చెందిన పఠాన్ భాషా అలీ(31) వ్యసనాలకు బానిసయ్యాడు. సులువుగా డబ్బు సంపాదించాలనే దురాశతో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడ్డాడు. ఎన్ని కేసులు నమోదైనా బెయిల్‌పై బయటకు వచ్చేవాడు. కింగ్‌పిన్‌గా వ్యవహరిస్తున్న అలీని గత డిసెంబరులో పోలీసులు అరెస్టు చేశారు. ఎన్‌డీపీఎస్ చట్టాన్ని ప్రయోగించారు. ఆస్తులు స్వాధీనం చేసుకుని, కేంద్ర కారాగారానికి తరలించారు'

గత రెండేళ్లలో నమోదైన పోక్సో కేసులు

సంవత్సరం	సంఖ్య
2024	111
2025	105

ఈనాడు, విజయనగరం

తరచూ నేరాలకు పాల్పడుతున్న నిందితులు, అల్లర్లు, గొడవలు సృష్టిస్తున్న వ్యక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. బాలికలు, మహిళల విషయంలో అప్రమత్తంగా ఉంటూ.. లైంగిక వేధింపులకు గురిచేసే వారిని జైళ్లకు తరలిస్తున్నారు. న్యాయస్థానాల్లో మూడు, నాలుగు నెలల్లోనే తీర్పులు వెలువడేలా విచారణకు సహకరిస్తున్నారు. అత్యాచారానికి పాల్పడటం, అభ్యంతరకరంగా తాకే వారిపై పోక్సో చట్టం.. గంజాయి రవాణా, అమ్మకాల్లో తెరవెనుక చక్రం తిప్పి రూ.కోట్లకు పడగలెత్తుతున్న వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రయోగిస్తున్నారు. గంజాయి, సారా వంటి మత్తు పదార్థాల వ్యాపారాలతో అక్రమంగా కూడబెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నారు.

కింగ్‌పిన్లపై కన్ను

గంజాయి ఉత్పత్తి, రవాణా, అమ్మకాలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఈ తరహా వ్యవహారాల్లో కీలకమైన ప్రధాన నిందితుల కదలికలపై కన్నేసి లోతుగా ఆరా తీయిస్తోంది. పోలీసు యంత్రాంగం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా అక్రమ వ్యాపారంలో ఆరితేరి దండిగా ఆస్తులు సంపాదించిన ఎనిమిది మందిపై విజయనగరం ఎస్పీ దామోదర్ గురిపెట్టారు. వారిపై నమోదైన 25 కేసులను పరిశీలించారు. ఇప్పటికే ఏడుగురిని అరెస్టు చేసి విశాఖ కేంద్ర కారాగారానికి పంపించారు. మరొకరి కోసం గాలిస్తున్నారు.

ఇకపై చర్యలు కఠినం

మాదక ద్రవ్యాల నిరోధక చర్యలు ఇకపై మరింత కఠినంగా ఉంటాయి. అక్రమార్కుల రవాణా మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నాం. పట్టుబడిన నిందితులను అరెస్టు చేసి జైళ్లకు పంపిస్తున్నాం. ఒడిశా సరిహద్దుల్లోని ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు చేపడుతున్నాం. పోక్సో కేసు నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా దర్యాప్తు చేపడుతున్నాం' అని ఎస్పీలు దామోదర్, మాధవరెడ్డి తెలిపారు.

భక్తులకు విజ్ఞప్తి.. ఏనుగులున్నాయి జాగ్రత్త

కొమరాడ, న్యూస్‌టుడే: అడవి ఏనుగుల గుంపు రెండు రోజులుగా కుమ్మరిగుంట, గంగరేగువలస ప్రాంతాల్లో తిరుగుతున్నాయి. ఆదివారం మహాశివరాత్రిని పురస్కరించుకుని భక్తులు ఈ రోడ్డు నుంచే గుంప ఆలయానికి తరలివస్తుంటారు. తెల్లవారుజామున గుడికి వెళ్లేందుకు ప్రయత్నిస్తుంటారు. ఆ సమయంలో జాగ్రత్తలు పాటించాలని అటవీ అధికారులు హెచ్చరిస్తున్నారు. లేదంటే సూర్యోదయం తర్వాత వెళ్లాలని సూచిస్తున్నారు.

ముంచుకొస్తున్నాయ్.. ప్రమాద ఘంటికలు

వేసవి వస్తున్నా.. తీరని నీటి సమస్యలు

పాలకొండలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

న్యూస్‌టుడే, పాలకొండ, గ్రామీణం, సాలూరు, పార్వతీపురం పురపాలిక

పేరుకే పట్టణాలు... కనీస సౌకర్యాల మాట అటుంచితే తాగునీరూ అందని పరిస్థితి. ఇన్ని రోజులూ ఎలాగోలా నెట్టుకొచ్చారు కానీ వేసవి రావడంతో ఆ సమస్య రెట్టింపు కానుంది. జిల్లాలోని మూడు ప్రధాన పట్టణాల్లోనూ నిబంధనల ప్రకారం తాగునీరు అందట్లేదు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

పాలకొండలో... 20 వార్డులున్న పాలకొండలో నాలుగు రక్షిత పథకాలు ఉన్నాయి. రోజుకు 3.6 ఎంఎల్‌డీల సామర్థ్యంతో తాగునీటిని అందించాల్సి ఉండగా, 2.4 ఎంఎల్‌డీలు మాత్రమే అందిస్తున్నారు. గారమ్మకాలనీ, నీలమ్మకాలనీ, ఎంఎంనగర్ తదితర ప్రాంతాలకు అసలు పైపులైన్లే లేవు. ఏడాది పొడవునా వీరికి తాగునీటి ఇక్కట్లే. కోమటిపేట, వడమ, వడ్డాదివారివీధి, గటాలడెప్పివీధి తదితర ప్రాంతాల్లో రంగు మారిన నీరు వస్తోందని స్థానికులు వాపోతున్నారు. సమస్యను కమిషనర్ రత్నరాజ్ వద్ద ప్రస్తావించగా వేసవి ప్రణాళికలో భాగంగా రూ.15 లక్షలు బడ్జెట్‌లో కేటాయించామని, నీటి ఎద్దడి ప్రాంతాలకు ట్యాంకర్లతో సరఫరా చేస్తామన్నారు.

పార్వతీపురంలో.. పార్వతీపురంలోనూ తాగునీటికి పాట్లు తప్పడంలేదు. 60వేలకు పైగా జనాభాకు అయిదు రక్షిత పథకాల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నా.. కుళాయిల ద్వారా నీరెప్పుడు వస్తుందో తెలియని దుస్థితి. ప్రతిరోజూ 8.5 ఎంఎల్‌డీలు సరఫరా చేయాల్సి ఉండగా, 3.9 ఎంఎల్‌డీలు మాత్రమే ఇస్తున్నారు.

సాలూరులో.. సాలూరు పట్టణంలో 55 వేల మంది నివసిస్తున్నారు. నాలుగు రక్షిత పథకాల ద్వారా తాగునీరు సరఫరా అవుతోంది. 7 ఎంఎల్‌డీలు అందించాల్సి ఉండగా, 3.5 ఎంఎల్‌డీలూ మాత్రమే సరఫరా చేస్తున్నారు. బంగారమ్మపేట, పీఎన్‌బొడ్డవలస, పెద్దకుమ్మరివీధి తదితర ప్రాంతాల్లో సమస్య అధికంగా ఉంది. దీనిపై డీఈ ప్రసాద్ వద్ద ప్రస్తావించగా తాగునీటి ఎద్దడి లేకుండా, రెండు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తామన్నారు.

సర్వం శివోహం

మహాశివరాత్రిని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని శైవక్షేత్రాలు సిద్ధమయ్యాయి. పాలకొండలోని సాయిదుర్గానగర్‌లోని ఆలయంలో ప్రసిద్ధ మరకత శివలింగాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. తంపటాపల్లిలోని ఉమామహేశ్వర, వీరభద్రస్వామి ఆలయాల్లో ఒకే పాణమట్టంపై రెండు శివలింగాలు ఉండడం విశేషం. –న్యూస్‌టుడే, పాలకొండ

రూ.లక్షలు వెచ్చించారు.. నాణ్యత మరిచారు

వైకాపా పాలకవర్గం ఏర్పాటైన తర్వాత పుర కార్యాలయంలో కమిషనర్ గది సీలింగ్, గోడలు లీకుల కారణంగా నల్లగా మారిందని, వాస్తు దోషం ఉందని తొలగించారు. రూ.20లక్షలు ఖర్చు చేసి పునర్నిర్మించారు. నాణ్యతా లోపం కారణంగా ఛైర్మన్ ఛాంబర్, మరుగుదొడ్లు పాడయ్యాయి. సమావేశ మందిరంలో విద్యుత్తు స్విచ్ బోర్డులు ఊడి, గోడలు బీటలువారి అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షానికే కారుతోంది. రూ.లక్షలు వృథా చేశారని విమర్శలు వస్తున్నాయి. అప్పట్లో పాలకవర్గం సూచన మేరకు పనులు చేశామని, మరమ్మతులకు మళ్లీ ప్రతిపాదనలు చేస్తామని పుర డీఈ ప్రసాద్ తెలిపారు. – న్యూస్‌టుడే, సాలూరు

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

కొప్పుల వెలమ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కొప్పుల వెలమ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (15 ఫిబ్రవరి 2026 ఆదివారం) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్ ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 91549 18858, 80086 21414 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ చేయదలచిన అవివాహితుల బయోడేటా, ఫోటోలు పైన తెలియచేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

మహాశివరాత్రి జాతరకు సర్వం సిద్ధం

కొండ కిందకు దిగడానికి సిద్ధం చేసిన మార్గం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ప్రముఖ శైవ క్షేత్రం పుణ్యగిరి ఆలయంలో మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. లక్షలాది మంది తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉమాకోటిలింగేశ్వరస్వామిని దర్శించుకుని రోడ్డు మార్గంలో కిందకు దిగేలా ఏర్పాటు చేశారు. 360 మెట్లు ఉండే మార్గంలో విద్యుత్తు దీపాలు, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు గదులు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. ఆ పరిసరాలలో మూడుచోట్ల వైద్య శిబిరాలు

తాత్కాలిక మరుగుదొడ్లు

ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగకుండా జనరేటర్ ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమాలకు సిబ్బందిని నియమించారు. 15 ఆర్టీసీ బస్సులను కేటాయించారు. ద్విచక్ర వాహనాలు మాత్రమే పుణ్యగిరి రోడ్డులో అనుమతిస్తారు.

సన్యాసేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాట్లు పూర్తి: ధర్మవరం శివారు సన్యాసయ్యపాలెంలోని సన్యాసేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. కోనేరులో స్నానఘట్టం వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు చేశారు.

340 మంది సిబ్బందితో బందోబస్తు

★ మహాశివరాత్రి జాతర సందర్భంగా పుణ్యగిరి, సన్యాసయ్యపాలెంలో 340 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావు అన్నారు. శనివారం విధులకు హాజరైన సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. జాతరకు ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కూడా వినియోగిస్తున్నామన్నారు. సీఐ నారాయణమూర్తి, ఎస్సై చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పట్టా ఇదిగో.. స్థలం అదిగదిగో!!

గత ప్రభుత్వంలో విజయనగరం నగరపాలిక పరిధిలోని దాసన్నపేటకు చెందిన లబ్ధిదారులకు జమ్ము ప్రాంతంలో ఇళ్ల పట్టాలిచ్చారు. అయితే స్థలాలు ఎక్కడున్నాయో చూపలేదు. ఈమేరకు పలువురు ఈనెల ఆరో తేదీన ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే అదితి గజపతిరాజుకు వినతిపత్రం అందజేశారు. తమ పేర్లు రిజిస్టర్ అవ్వడంతో కొత్తగా దరఖాస్తు చేసుకోలేకపోతున్నామని వాపోయారు.

★ ఇల్లు కోసం దరఖాస్తు చేస్తే.. పాత పథకంలో స్థలం, ఇల్లు మంజూరైనట్లు వస్తోంది. గత ప్రభుత్వంలో పట్టా మంజూరైనా ఇవ్వలేదు. కొత్తగా దరఖాస్తు తీసుకోవడం లేదని కొత్తవలసకు చెందిన చిన్నారావు జిల్లా అధికారులకు మొరపెట్టుకున్నారు.

★ గతంలో పత్రాలు అందించడంతో ఐడీ ఇచ్చారు. దీంతో కొత్త దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి. స్థలం మంజూరై ఆగిపోయిందని, బ్లాక్‌లిస్ట్‌లో పెట్టినట్లు చెబుతున్నారని ఎస్.కోట, గజపతినగరం, బొబ్బిలికి చెందిన ఈశ్వరరావు, శ్రీనివాసరావు, రుషికుమార్ అర్జీలు అందించారు.

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

నేటికీ కేటాయించక అవస్థలు | అనర్హులవుతున్న వైనం

ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పీఎంఏవై) 2.0 పథకంలో కొందరి లబ్ధిదారుల దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. వారి పేరు మీద ఇప్పటికే ఇల్లు లేదా స్థలం మంజూరైనట్లు వెబ్‌సైట్‌లో చూపుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటికే అధికారులకు విన్నవించినా న్యాయం జరగడం లేదని జిల్లా వాసులు గగ్గోలు పెడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో పట్టాలిచ్చిన వారికి స్థలాలు చూపించకపోవడం, మంజూరైనా పట్టాలివ్వకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. వీరు కొత్తగా దరఖాస్తు చేసుకుందామంటే.. ఇప్పటికే ఆన్‌లైన్‌లో నమోదైనట్లు చూపిస్తుండడంతో అనర్హులవుతున్నారు. విజయనగరం, బొబ్బిలి, ఎస్.కోట, నెల్లిమర్ల, కొత్తవలస, గజపతినగరం ప్రాంతాల్లో ఈ పరిస్థితి అధికంగా ఉంది.

90 రోజుల పథకంలో..

ఎన్నికల ముందు 90 రోజుల పథకంలో దరఖాస్తు చేసుకున్నవారికి ఇటువంటి సమస్య తలెత్తినట్లు అధికారులు చెబుతున్నారు. వీటిపై నవంబరు, డిసెంబరు, జనవరి నెలల్లో గృహనిర్మాణశాఖకు ఎక్కువగా ఫిర్యాదులు అందాయి. ప్రస్తుతం పీఎంఏవై 2.0 పథకం కొనసాగుతోంది. ఆవాస్ సర్వే గడువు ముగియనుండడంతో అర్జీదారులు నమోదుకు సైతం దూరమయ్యారు. వీరి సంఖ్య జిల్లాలో వెయ్యికిపైగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఉన్నట్లుగా చూపారు..

స్థలాలు సేకరించకుండానే విజయనగరం లాంటి ప్రాంతాల్లో పట్టాలిచ్చేశారు. బొబ్బిలి, ఎస్.కోట మండలాల్లో కొందరు నాయకులు, అధికారుల వద్ద పట్టాలు ఉండిపోయాయి. ఈక్రమంలో కొత్తగా దరఖాస్తులు చేసుకునే వారు నష్టపోతున్నారు. వీఎస్ఆర్ నంబరు ఇప్పటికే ఉండడంతో ఇబ్బంది తప్పడం లేదు. అర్జీలను ఆర్డీవోలకు పంపామని, అలాంటి వారి వివరాలు ఆన్‌లైన్‌లో తొలగింపునకు చర్యలు తీసుకుంటామని గృహనిర్మాణ శాఖ జిల్లా అధికారి జి.మురళీమోహన్ తెలిపారు.

వెబినార్‌లో పాల్గొన్న విద్యార్థులు

వెబినార్‌లో పాల్గొన్న విద్యార్థులు

దేశ సేవకు గొప్ప వేదిక

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: సివిల్ సర్వీసు అనేది ఉద్యోగం మాత్రమే కాదని, దేశ సేవకు గొప్ప వేదిక అని భారత ప్రభుత్వ అడిషనల్ కమిషనర్ ఎన్.సృజన్‌కుమార్ అన్నారు. 'సివిల్ సర్వీసెస్- లక్ష్యసాధన' అనే అంశంపై సీతం ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం డిజిటల్ వేదిక ద్వారా వెబినార్ నిర్వహించారు. విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు.

ఐఐహెచ్‌పీ జిల్లా శాఖ ఏర్పాటు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్ జిల్లా శాఖ ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షుడు సంబంగి శ్రీనివాసరావు తెలిపారు. హోమియోపతి వైద్య శాస్త్రాన్ని అభ్యసించి, పట్టభద్రులైన వారు ఇందులో చేరవచ్చన్నారు. పాలనా వ్యవహారాలు, వైద్యులకు గుర్తింపు తీసుకొచ్చేలా శాశ్వత సభ్యత్వాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. అధ్యక్షుడిగా డాక్టర్.ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శిగా డాక్టర్.సాయిప్రవీణ, కోశాధికారిగా డాక్టర్.డి.అజయ్‌కుమార్, వైద్య విద్యా కన్వీనర్‌గా డా. రమణ, సంయుక్త కార్యదర్శిగా డా. పి.ప్రదీప్‌కుమార్, మహిళా విభాగం కన్వీనర్‌గా డా. పి.భాగ్యవినీష, డాక్టర్.టి.విష్ణుప్రియ, సలహాదారులుగా డాక్టర్.కె.కామరాజు, డాక్టర్.కె.కృష్ణారావును నియమించినట్లు పేర్కొన్నారు.

గుండె నొప్పితో ఉపాధి కూలీ మృతి

గుర్ల, న్యూస్‌టుడే: గుండె నొప్పితో ఉపాధిహామీ కూలీ మృతిచెందిన ఘటన గుర్ల మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. మండలంలోని కలవచర్లలో దొంగల కోనేరు కాలువ పూడికతీత పనులు వారం రోజులుగా చేస్తున్నారు. గ్రామానికి చెందిన ఉపాధి వేతనదారుడు రౌతు వెంకటరమణ(60) శనివారం పనికి వెళ్లాడు. పనిచేస్తుండగా ఒక్కసారిగా గుండెలో నొప్పిగా ఉందని చెప్పగా వెంటనే చెట్టునీడకు తరలించి సపర్యలు చేసి ఇంటికి తరలించారు. నొప్పి అధికమవడంతో ఆసుపత్రికి తీసుకెళ్లేలోపే మృతి చెందాడు. అతనికి భార్య మంగ, కుమారుడు కార్తీక్ ఉన్నారు. కుమారుడు పదో తరగతి చదువుతున్నాడు. వేతనదారుడు పని ప్రదేశంలో చనిపోలేదని, ఇంటికి వచ్చిన తర్వాతే మృతిచెందినట్లు ఏపీవో రత్నమాల తన వివరణలో పేర్కొన్నారు.

వెంకటరమణ (పాతచిత్రం)

ఆలయాల్లో చోరీల నిందితుడి అరెస్టు

2.596 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లోని ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని శనివారం అరెస్టు చేశారు. రెండో పట్టణ సీఐ శ్రీనివాసరావు వివరాల ప్రకారం.. ఎస్‌వీఎన్.నగర్ సాయిబాబా గుడిలో ఈ నెల 11న గుర్తు తెలియని వ్యక్తులు 1.75 కిలోల వెండి సామగ్రి అపహరించారు. సూపర్‌వైజర్ శ్రీను ఫిర్యాదు చేశారు. శనివారం రామకృష్ణ నగర్ వద్ద తనిఖీల్లో తప్పించుకునే ప్రయత్నం చేశాడు. అతడ్ని పట్టుకుని డెంకాడ మండలం చింతలవలసకు చెందిన గుషిడి వెంకటేష్(27)గా గుర్తించారు. విచారించగా నెల్లిమర్ల, విజయనగరం ప్రాంతాల్లో దొంగతనం చేసినట్లు అంగీకరించాడు. సుమారు 2.596 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకుని, రిమాండుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

జాతీయ పోటీలకు అయిదుగురి ఎంపిక

ఎంపికైన క్రీడాకారులతో కార్యదర్శి తదితరులు

విజయనగరం బాబామెట్ట న్యూస్‌టుడే: జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు అయిదుగురు జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ నెల 13న అనకాపల్లిలో నిర్వహించిన పోటీల్లో సత్తా చాటారు. రాష్ట్ర బాలుర జట్టుకు జశ్వంత్(పాచిపెంట), గుణశేఖర్(జామి), బాలికల జట్టుకు అశ్విని(గరివిడి), గాయిత్రీ, దివ్య (భోగాపురం మండలం రామచంద్రపురం) ఎంపికయ్యారు. ఈనెల 24 నుంచి పశ్చిమబెంగాల్‌లోని హుగ్లీలో జరగనున్న జాతీయ సబ్ జూనియర్స్ (అండర్-16) బాల, బాలికల వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని జిల్లా వాలీబాల్ సంఘం కార్యదర్శి రాజు తెలిపారు. బాలికల జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా రామచంద్రపేట పీడీ రమణ ఉంటారన్నారు. క్రీడాకారులను పలువురు అభినందించారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	130	230	240

డిస్కస్‌త్రోలో సత్తా

రజత పతకంతో రాము

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: దుబాయ్ వేదికగా జరిగిన పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిక్స్ అంతర్జాతీయ పోటీల్లో జిల్లాకు చెందిన పారా క్రీడాకారుడు కొత్తింటి పైడిరాము ఎఫ్-51 కేటగిరీ డిస్కస్‌త్రోలో రజత పతకం సాధించినట్లు జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం అధ్యక్షుడు దయానంద్ తెలిపారు. విజేతను కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, జేసీ సేధుమాధవన్ అభినందించారు.

WE ARE HIRING — For Vizag & S.Kota

SR.SALES EXECUTIVE - 8 | MARKETING EXECUTIVES - 6
ASSISTANT FLOOR MANAGER - 4 | BACK OFFICE ASSISTANT ADMIN - 2
BRANCH MANAGER - 1 | ASST. H.R. MANAGER - 1
ACCOUNTANT - 1 | CASHIER - 2

BENEFITS & PERKS : SALARY I ESI I PF I ATTRACTIVE INCENTIVES
REQUIRED DOCUMENTS: CANDIDATES CAN WALK-IN WITH THEIR DETAILED RESUME I AADHAR COPY I PAYSLIP QUALIFICATION I CERTIFICATE I PASSPORT SIZE PHOTO
MORE DETAILS ✆ +91 90523 99292 | 9114555888

శ్రీ ఆదిలక్ష్మి జ్యూయలర్స్ (SRI ADHILAKSHMI Jewellers)
VISAKHAPATNAM : NEAR URVASI BUS STOP, KANCHARAPALEM MAIN ROAD
S.KOTA : OPP. MUNTAJ HOTEL, MAIN ROAD S.KOTA

ఆదివారం.. ఆనందంగా..

విజయనగరం, బొబ్బిలి, నెల్లిమర్ల, రాజాం, పార్వతీపురం, సాలూరు, పాలకొండ పట్టణ వాసులకు ఇది మంచి ఆటవిడుపు కానుంది. నయా పైసా పెట్టుబడి లేకుండా ఆనందంగా కొన్ని గంటలు గడిపేందుకు, తద్వారా మరో రెండు వారాలకు సరిపోయే జోష్‌ను పొందేందుకు వీలుంటుంది. ప్రతినెలా 2, 4 ఆదివారాల్లో ఈ కార్యక్రమాలు చేపడతారు. ప్రజలు ఉచితంగా పాల్గొనవచ్చు.

అందరి భాగస్వామ్యంతో..

ప్రజలకు ఆనంద ఆదివారం కార్యక్రమంలో పురపాలికలు అందరినీ భాగస్వామ్యం చేస్తాయి. సామాజిక, సంక్షేమ సంఘాలు, వాలంటీర్ల సాయం తీసుకుంటారు. ఇందుకు అనువైన కూడళ్లు, కళావేదికలు, పార్కులు తదితర ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలి. * స్థానిక పరిస్థితులను బట్టి 2- 3 గంటలు నిర్వహించాలి. అందరికీ అనువుగా ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య కార్యక్రమాలు ఉండేలా ఏర్పాటు చేయనున్నారు.

నిత్యం పనుల ఒత్తిడిలో జీవితం యాంత్రికంగా మారుతోంది. దీని నుంచి కాస్త ఉపశమనం పొందాలంటే దొరికే సమయం ఒక్క ఆదివారం. కానీ ఆ రోజు ఏదో ఒక వ్యాపకంతో మునిగిపోవడం చాలామందికి పరిపాటిగా మారుతోంది. ఆనందంగా ఉంటేనే ఆరోగ్యకర జీవితం సాధ్యమని నిపుణులు చెబుతుంటారు. కూటమి ప్రభుత్వం దీన్ని గుర్తించి 'ఆనంద ఆదివారం' నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. ఈనెల 22 నుంచి దీన్ని అమల్లోకి తీసుకురానున్నారు.

– న్యూస్‌టుడే, రాజాం

పట్టణాల్లో ప్రత్యేక కార్యక్రమాలు | ఈనెల 22 నుంచి అమలు

ఆరోగ్యానికి పెద్దపీట..

ఈ కార్యక్రమాల్లో ఆరోగ్యానికి పెద్దపీట వేయనున్నారు. యువత, మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఇలా అందరినీ భాగస్వామ్యం చేస్తూ అవగాహన సదస్సులు నిర్వహిస్తారు. ఆరోగ్యం కోసం సైక్లింగ్, నడక, జాగింగ్, యోగా, క్రీడలు, వ్యాయామాలు, పిల్లల కోసం ఆటలు, కథల పోటీలు, సాంస్కృతిక ఆటవిడుపులో కళాప్రదర్శనలు, నృత్యం, సంగీతం వంటి ఆనందాన్నిచ్చే కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

పర్యావరణ స్పృహ..

ఆనంద ఆదివారం కార్యక్రమంలో ప్రజల్లో పర్యావరణ స్పృహను నింపేలా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. వీధులను శుభ్రం చేయడం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టడం, మొక్కలు నాటడం చేపడతారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 22న ప్రారంభిస్తామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తామని రాజాం పురపాలిక కమిషనర్ ఆకురాతి రామచంద్రరావు తెలిపారు.

పురపాలికల్లో జనాభా..

పట్టణం	విజయనగరం	బొబ్బిలి	రాజాం	నెల్లిమర్ల	పాలకొండ	పార్వతీపురం	సాలూరు
జనాభా	3,04,000	62,000	48,229	28,252	35,000	62,860	55,000

EENADU Classifieds

BUSINESS SERVICES

మార్టిగేజ్ లోన్స్ బిజినెస్, హౌసింగ్‌లోన్స్ మరియు సైన్‌మిల్ వారికి లోన్స్ చేయబడును. Cont: 7207307421.

We do Personal Loans Govt. & Central EMP etc.. Non Eligibility Cases & Cibil Defaulters, Min 650 Must be Cont: 7770009730.

SB లోన్స్‌లో Govt. Rtd. ఎంప్లాయిస్‌కి 2 రో॥ పర్సనల్ లోన్స్, వ్యాపారస్తులకు ముద్ర లోన్స్ హౌసింగ్ మార్టిగేజ్ లోన్స్‌కొరకు. ✆ 7780172539, 7207410495

BUSINESS OFFER

శ్రీకాకుళం టౌన్ కు దగ్గర ఉన్న డిగ్రీ కళాశాల & దూర విద్యా కేంద్రం అమ్మకం/లీజుకు కలదు cont 9666637151

E-SHOPPEE అనే ఈ-కామర్స్ ఆన్‌లైన్ సైట్‌కు మండలాల వారిగా స్టాక్‌పాయింట్స్ ఇవ్వబడును. రియల్ ఎస్టేట్ ఏజంట్లు, MLM లీడర్లకు ప్రాముఖ్యత కలదు 8297809234.

WANTED

Do you Need a Staff for Business Hire with ease www.mrvijay.in HR solutions ✆ 8309661801.

BUILDING CONSTRUCTION

VZM & VSPలలో 30 సం॥ ఎక్స్‌పీరియన్స్‌తో ఎన్నో ప్రాజెక్టులు చేసిన ఇంజినీర్స్ టీమ్‌తో, మీరుకోరిన క్వాలిటీతో, 100% వాస్తుతో మీ బిల్డింగ్ కన్‌స్ట్రక్ట్‌చేసి ఇవ్వగలము ✆ 8897745999, 9440932509.

FINANCIAL SERVICES

We do Personal Loans Govt & Central Emp. etc., Non Eligibility Cases & Cibil Defaulters, Min 650 must be. ✆ 7770009730

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్ — మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు. Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician. R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM. FOR APPOINTMENT : 63054 71147

MARRIAGE SERVICES

FUNCTION HALLS

శ్రీసాయి వాసవి తిరుమల కళ్యాణమండపం, మీ వివాహాది శుభకార్యములకు A/C ఫంక్షన్‌హాల్ సరికొత్త హంగులతో లభించును. వడమ రోడ్, పాలకొండ ప్రొ॥ H.V. సూర్యారావు ✆ 9440414683.

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర:9399955545.

FLAT FOR SALE

Premium 2 BHK & 3BHK (East & North) Flats with cupboards & Ceiling at Balaga Near to Highway Bumper Offer First 2 Flats ✆ 9040832295, 8639417748.

Flat for sale. Sai Amrutha Residency 1090 Sft. S/F, Near Ayyappaswamy Temple, Pulbaag, VZM ✆ 9704505282, 8985152155.

3 BHK Semi Furnished Flat 1325 Sq. ft. N/E Facing for Sale in 1st floor, Anand Plaza, Siddharthnagar, VZM ✆ 9440255724.

Duplex Flat Ground 2BHK & 1st Floor 2 BHK N/F Each 960 Sft. Zidduvari Street, Suvarna Towers, Vizianagaram ✆ 9440250938

3 BHK Flat 1540 Sft. E/F 1st floor at Thotapalem, Naidu Colony, (opp.) Subham Function Hall, Global Towers ✆ 9440250938

2,3 BHK, VZM జమ్మునారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్) 950, 1300 sftలు వరుసగా 25, 29 Lks N,S/F కార్‌పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 100% వాస్తు రెడీ టు ఆక్యుపై C: 7032505552.

HOUSE FOR SALE

267 Sq.Yds. 45L (N/W), 44L (S/W) House, 222 Sq.Yds. N/W 75L at V.T. Agraharam, VZM. Cont: 8897096792.

Visakhapatnam, MVP Colony 189 sq.yds 1,65,000 per sq.y, S/W corner 3flrs Bldng, 1Lakh Rent(p.m), No brokers. 9666968544, 8978887569

VUDA- అయ్యప్పనగర్- ఫూల్‌బాగ్- 3 BHK హోమ్ థియేటర్‌తో కూడిన విల్లా - West Facing. ✆ 8374852662

LAND FOR SALE

Land for Sale 50 Cents Two Road Corner Mango Garden Site Suitable for Farm House Near Bobbili ✆ 9885204366.

6 acres mango/teak farm with 1 borewell, very close to NH4 (500 meters). 7 kms from Rajam towards Bobili. 35 lakhs/acre nego. Call: 9845356733

మామిడితోట మరియు జీడితోట మొత్తం ల్యాండ్ 18 ఎకరాలు దత్తివిలేజ్‌కి 1km దూరంలో ఉంది దత్తిరాజేరు మండలం, విజయనగరం జిల్లా ✆ 8877464748

PLOT FOR SALE

CMR Layout 267 Sq.y (40x60) S/F Site for sale Near to Vizag Road. Vizianagaram C: 8074031348, 9705563456

Plots for Sale KVR Sakthidhar Phase-4లో Plots 24, 42 అమ్మకానికి కలవు. సం॥ప్ర 7396291456.

విజయనగరం ఐనాడ జం. 5వ బెటాలియన్ ఎదురుగా VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ 200 చ.గ. ఈస్ట్ ఫేసింగ్ ఇంటి స్థలాలు ఫర్ సేల్. ✆ 9462555999

కొత్తవలస రిజిస్టార్ ఆఫీస్‌కి అతి చేరువలో నెలకు 10వేలు EMI పద్ధతిలో ఇల్లు కట్టుకొనుటకు అనువైన స్థలము. ✆ 8885126888, 9393101904

PLOT FOR SALE @ POOLBAGH ROAD, VZM — 300 Sqyds (150Sqyds x 2) at SRIRAM VISWAMBARA LAYOUT Municipality Limits VIZIANAGARAM. Direct Parties, Loan Available 9642493519

Direct NH-5 N/F Commercial Plots 400, 600 Sq.Yds & VUDA, RERA, 200 Sq.Y. E/F plots at Pusapatirega, Nr. Airport. ✆ 8897956418.

Site for Sale 183 Sq. Yd Highway N/F Layout at Bobbili Town limit & 72 Sq.Yd Lanka St., North old House ✆ 9885204366.

600, 180 N/F VUDA Apprd. Plots for Sale at Pedatadiwada, Vizianagaram. Ready to construction. ✆ 9848276236, 9346723486.

195 Sq.Yds. (35x50 Site) Narasimhanagar Layout Thotapalem, Vizianagaram. Direct Plot for Sale. Contact: 9346923902.

VUDA Approved 167 Sq.yards Plot for sale near Ramanarayana Temple. Layout facing Chelluru To Gotlam Highway Road, Bank Loan Available. ✆ 9966044755, 9966044766

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

కలిదిండి గ్రూప్ అందిస్తున్న అద్భుతమైన రిసార్ట్ ప్లాట్లు విజయనగరం మరియు అనకాపల్లి సమీపంలో
✦ కాపుకాస్తున్న మామిడి చెట్లతో కూడిన ప్లాట్లు
✦ 33 అడుగుల అంతర్గత రోడ్లు
✦ రిసార్ట్ సదుపాయాలతో
✦ 200, 500, 1000 చ॥గ॥లలో
✦ చ॥గ॥ 3999/- (అనకాపల్లిలో)
✦ 4999/- (విజయనగరంలో)
మరిన్ని వివరాలకు కలిదిండి గ్రూప్ 88860 88852 88860 88853

109 Sq.Yds. విజయనగరం రామనారాయణం టెంపుల్‌కి 6 కి.మీ॥ దూరంలో సైట్ అమ్మకానికి కలదు. Contact 9494760691.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బొండపల్లి మండలం జియ్యన్నవలస గ్రామములో కస్తూరినగర్ SVN's లే అవుట్‌లో 260 చ॥గ॥ స్థలము అమ్మబడును. ✆ 7396543858.

గొట్లాం గ్రామములో మెయిన్‌రోడ్‌ను ఆనుకొని ఉన్న సూర్యనగర్ లేఅవుట్‌నందు 170 చ॥అ N/F స్థలము అమ్మబడును. వివరాలకు ✆ 9440932509.

విజయనగరం ధర్మపురి సందు గల వసంతవిహార్ ఉడా లే-అవుట్‌లో 167 చ॥గ॥లు N/F లో స్థలం (రెడీ పర్ కన్‌స్ట్రక్షన్) అమ్మకం. సంప్ర॥ Mr.K. రఘునాథరావు. 9848122039.

వైజాగ్- విజయనగరం NH-43 కి 100 మీటర్స్‌లో రఘు ఇంజనీరింగ్ కాలేజి దగ్గర ఉడా ప్లాట్ 233 చ॥గ॥ సౌత్, వెస్ట్ కార్నర్ ప్లాట్. 9666543616.

కొత్తవలసకి అతి చేరువలో 12D బస్ రోడ్డు దగ్గర ధాత్రి రిసార్ట్స్‌లో పెట్టుబడి పెట్టి నెలసరి 20వేల రూపాయలు రెంటల్ ఆదాయం పొందండి. సెక్యూరిటీ ప్రాపర్టీ రిజిస్ట్రేషన్‌తో. ✆ 9059088594, 7997286999

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 9848531544. bit.ly/4rMldEv

AGRICULTURE LANDS

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

TO LET

To-let for Residence / Office. Chelluru, on VZM to VSP Highway, Near APSP Battalion. GF 1400 Sft, 1st Floor 1400 Sft, 200 Sq. Yds. Front Open area with Compound Wall. M. Divya. ✆ 7981266272.

3BHK North facing 1st Flr House for rent at Kanapaka, Ayyappa Colony Nr Collector Office, VZM. Ph: 9479026765.

VZM టౌన్, K.L.పురంలో కలెక్టర్ ఆఫీసుకు దగ్గరలో హైవేకు వాకబుల్ డిస్టెన్స్‌లో ఇండివిడ్యువల్ ఇల్లు 2BHK ఫస్ట్‌ఫ్లోర్ అద్దెకు కలదు ✆ 8985914456.

COMMERCIAL

1200 SFT Main Road @ Vizianagaram; 1000-5000SFT @ Thagarapuvalsa Vizag for Jewellery Shop, Showroom, Banks, Offices. 3BHK Luxurious Flat @ Vizag. Contact: 7406899665

VZM, పద్మావతినగర్ 2వ రోడ్డులో 3 BHK ఇల్లు ఆఫీసుకు / ప్లే స్కూలుకు / సర్వీసింగ్ సెంటర్ మొ॥ అద్దెకు ఇవ్వబడును ✆ : 9441070368.

కమర్షియల్ స్పేస్ ఎత్తుబ్రిడ్జి డౌన్, మెయిన్‌రోడ్డు, R&B జం॥ VZM, 2200 Sft. 1st ఫ్లోర్ అద్దెకు కలదు. Cell: 8497961518.

2200 Sft. 1st floor for Rent Opp. ఆశోక్‌బంగ్లా, Vespa Showroomపైన, VZM C:8497961518.

JOBS

Youngsters Required for Office Boy / CC Helper in an Engineering firm Qf: 10 + Pass C: 8897955558, 9246613599.

1) Labourers 2) Production Operators 3) Maintenance Fitters 4) Sales-Executive 5) Office Clerk to Work at AAC Bricks Factor Bobbili Growth Center. ✆ 6300568101.

Sri Medha CA Academy, Vijayawada requires M/F Hostel Wardens & JL's for Eco, Maths & Accounts. Qualification: Any Degree / PG, Age: 25-40 Years. Salary upto ₹ 13K + Accommodation. 91542 10069.

SV Sunil Packaging need Office Boys Age 18-20 ✆ 9392720466.

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

రాఘవ ఆటోఫైనాన్స్‌లో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అనుభవం కలిగి విజయనగరం, గజపతినగరం లోకల్ వారికి ప్రాధాన్యత. మంచి జీతం + TA + ఇన్‌సెంటివ్ సంప్ర॥ రాఘవ ఆటోఫైనాన్స్, 100 ఫీట్ రోడ్, ఐస్‌ఫ్యాక్టరీ జం॥ కెనరా బ్యాంక్‌పైన, విజయనగరం. ✆ 7680880206, 9154020715.

WANTED ❖ SUPERVISORS (M) ❖ COMP. OPERATOR (M/F) ❖ TELECALLERS (F) ❖ ACCOUNTANT (B.com, 3+years exp) ❖ MARKETING STAFF (M) Interviews: 16th-18th Feb GSPL, GAJUWAKA Contact: 9491045520

కుక్స్, బేబీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ 10 /12 /24 గం॥లు. జీ॥ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ:18K to 20K. ✆ 96404 00073, 98485 71888.

వైజాగ్ & భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. Qlf.: ఇంటర్, డిగ్రీ, బి.టెక్., MBA (M/F) జీ॥ 24K. Cont.: 8121847899.

ఇంటిపని, వంటపని, గార్డెనింగ్ చేయుటకు మనుషులు కావలెను. వసతి సౌకర్యం కలదు. రుషికొండ, వైజాగ్. ✆ 9848129992

సీసీటీవీ కెమెరా ఫిట్టింగ్‌కి ఫ్రెషర్స్ కావలెను (ఫీల్డ్ వర్క్) శాలరీ 15000/ & etc- ఆఫీస్ (గుంటూరు & హైదరాబాద్). ✆ 9731722666, 9731567105

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

విజయనగరం జిల్లాలో బ్యాంకు వేల్యూర్ ఆఫీసు నందు వర్క్‌చేయుటకు DCE/ITI Civil(M) అభ్యర్థులు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. C:9505799599.

మన VZMలో ఆఫీస్‌లో పనిచేయుటకు M/F కావలెను. అర్హత: ఇంటర్ ఆపై జీతం:- 10,000+ ఇన్సెంటివ్ ఇవ్వబడును. ✆ 7288933352, 8498809104.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

Tea Shop లో పనిచేయుటకు Boy కావలెను. వసతి భోజనం మంచి జీతం కలదు. ద్వారకానగర్ విశాఖపట్నం Ct: 8500711637.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను / పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

FACULTY/ TEACHERS

కంప్యూటర్ బోధించుటకు టీచర్స్ కావలెను శాలరీ 20,000/- Sub:M.S.Office, Tally, DTP, C, Java ఆల్ఫా కంప్యూటర్స్, VZM ✆9397031917.

SECURITY GUARDS

జై గణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్ ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డులు 16 మంది, డ్యూటీ 8 గం॥ W/H, జీతం నెలకు ₹16,500/, PF & ESI, సెక్యూరిటీ సూపర్‌వైజర్ (Ex-Service or Civil) 9 మంది, జీతం ₹20,000/, ఉచిత నివాసం, సబ్సిడీ భోజనం, యూనిఫాం ఉచితం ✆ 93460 01964

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

లక్ష్మీపురం దారి.. వదిలేశారు మరి

సీతానగరం-అజ్జాడ రహదారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం రూ.1.15 కోట్లు మంజూరు చేసింది. భారీగా గోతులు ఏర్పడి.. వర్షాకాలంలో చెరువులను తలపించే సీతానగరం, బూర్జ గ్రామాల్లోని రోడ్లను మాత్రం బాగు చేశారు. మధ్యలో ఉన్న లక్ష్మీపురం రహదారిని మాత్రం వదిలేశారు. దీంతో ప్రయాణికులకు వర్షాకాలంలో బురద, వేసవిలో ధూళితో ఇబ్బందులు తప్పడం లేదు. రహదారి అభివృద్ధికి రూ.20 లక్షలు అవసరమని ప్రతిపాదనలు పంపించినట్లు ఏఈ విజయ్‌కుమార్ తెలిపారు. - న్యూస్‌టుడే, సీతానగరం

గొయ్యి పూడ్చరూ..

పాలకొండ మండలం అంపిలి గ్రామంలో ఉన్న పాఠశాల వీధిలో గొయ్యి ప్రమాదకరంగా మారింది. కాలువల్లోని మురుగునీరంతా ఇందులో చేరుతోంది. దీన్ని వల్ల దుర్వాసనతోపాటు దోమలకు నెలవుగా మారింది. ఈ సమస్యను ఇటీవల జరిగిన పాలకొండ సమీక్షలో కలెక్టర్‌కు నివేదించినట్లు మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు ఎ.అనిల్ తెలిపారు. తగిన చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు అన్నారు. - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

సగం పనులతో సరి!

వీరఘట్టం మండలం కంబరవలసలో అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. దీంతో స్థానిక ప్రాథమిక పాఠశాల భవనం వరండాలో కేంద్రం నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు వరండాలోనే కార్యకర్త సేవలు అందిస్తున్నారు. పాలకులు స్పందించి నిర్మాణం పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో బి.వెంకటరమణ వద్ద ప్రస్తావించగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, వీరఘట్టం

మురుగంతా ఇళ్ల ముందే..!

మక్కువ మండలంలోని కోన గ్రామ ప్రధాన వీధిలో ఇళ్ల ముందు ఇలా మురుగు నిలిచిపోయి.. పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో ఉన్న కల్వర్టు వద్ద చెత్త చేరి.. మురుగు కదలడం లేదు. దీంతో ఆ ప్రాంతంలో నీరు ఉండిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ వివరణ కోరగా.. పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, మక్కువ

ప్రహరీ కట్టారు.. గేట్లు మరిచారు

పార్వతీపురం మండలంలో గతేడాది 12 పాఠశాలలు, 21 అంగన్‌వాడీ కేంద్రాలు, నాలుగు ఉపవైద్య కేంద్రాలకు ప్రహరీలు నిర్మించారు. గేట్ల వద్దకు వచ్చేసరికి నిధులు లేవని వదిలేశారు. దీంతో పై కేంద్రాల్లోకి జంతువులు చేరి పరిసరాలు పాడు చేస్తున్నాయి. విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. ఎంఈవో-2 ప్రసాదు వద్ద ప్రస్తావించగా.. పరిస్థితిని పరిశీలించి, గుత్తేదారులను అప్రమత్తం చేస్తామని పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? పాలకొండ నీలమాంబ ఆలయం పక్కన ఉన్న రహదారిపై మురుగునీరు ప్రవహిస్తోంది. - కాలనీవాసులు ★ చర్యలు తీసుకుంటాం. - రత్నరాజ్, కమిషనర్

- న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

? తిత్తిరి పంచాయతీ దిగువ కీడవాయిలో సీసీ రోడ్లు, కాలువలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. - బి.సురేష్ ★ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.- జె.ఉమామహేశ్వరి, ఎంపీడీవో - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

? పెదబొండపల్లి పాల కేంద్రం పక్కన చెరువులో చెత్త పోస్తున్నారు. మరోవైపు ఆక్రమణకు గురవుతోంది. దిగువ భూములకు సాగునీరు రావడం లేదు. - కృష్ణయ్య ★ పరిస్థితిని పరిశీలించి, చర్యలు తీసుకుంటాం.

- నాగరాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్

- న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? లగర గ్రామంలోని పశువైద్య కేంద్రం శిథిలావస్థకు చేరుకుంది. నూతన భవన నిర్మాణం పునాదుల్లోనే ఆగింది. - ఎం.అప్పారావు ★ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. - జి.గణేష్, పశువైద్యాధికారి - న్యూస్‌టుడే, బలిజిపేట

వంతెనలకో దండం
దినదిన గండం..

శిథిలావస్థకు చేరుకోవడంతో ఇబ్బందులు

- న్యూస్‌టుడే, సీతంపేట, కురుపాం గ్రామీణం, వీరఘట్టం, పాలకొండ, జియ్యమ్మవలస

జిల్లాలోని పలు ప్రాంతాల్లో వంతెనలు, కల్వర్టులు శిథిలావస్థకు చేరుకున్నాయి. వరదలకు కొన్ని, ఏళ్ల నాటివి కావడంతో మరికొన్ని పాడయ్యాయి. నత్తనడకన నిర్మాణాలు జరిగేవి కొన్ని అయితే, నిధులు మంజూరు కాక పూర్తిగా ఆగినవి మరికొన్ని.. ఇలా కారణం ఏదైనా ప్రజలకు మాత్రం అవస్థలు తప్పడం లేదు. కూటమి ప్రభుత్వం రహదారుల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో అవసరమైన వంతెనల నిర్మాణాలకు చర్యలు చేపడితే కష్టాలు తీరుతాయని ఆశిస్తున్నారు. వేసవి నేపథ్యంలో పనులు చేపడితే వర్షాకాలానికి నదీ, గెడ్డలకు ఆనుకుని ఉన్న గ్రామాలకు అవస్థలు తీరుతాయి. ఆయా ప్రాంతాల్లో వారధుల నిర్మాణాలు, మరమ్మతులకు నిధుల కోసం ప్రతిపాదనలు పంపామని అధికారులు అంటున్నారు.

ఎక్కడెక్కడంటే..

● సీతంపేట మండలం రేగులగూడకాలనీ-వెంపలగూడ మధ్య వంతెన తిత్లీ తుపాను దెబ్బకు కూలిపోయింది. రోడ్డు, వంతెన నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరయ్యాయి. వంతెన పిల్లర్ల వరకు, రోడ్డు మెటల్ మిక్స్ వేసి వదిలేశారు. ఇబ్బందులు తప్పడం లేదు. పనులు ప్రారంభించామని, పూర్తి చేస్తామని డీఈ నాగభూషణరావు తెలిపారు. కీసరజోడు సమీపంలో బగ్గామర్రిపాడు గెడ్డపై ఉన్న పైపు కల్వర్టు పాడైంది. అంతర్ మండల రోడ్డు నిర్మించి.. వంతెన వదిలేశారు. భారీ వర్షాలొస్తే మరింత దెబ్బతినడంతోపాటు వాగు నీటి ప్రవాహం ఎక్కువై రాకపోకలు నిలిచిపోతున్నాయి. ప్రతిపాదనలు పెట్టామని ఏఈ గౌరీశంకర్ తెలిపారు. చిన్నబగ్గ-బొండి పైపు కల్వర్టు పాడవడంతో రూ.4 కోట్లు మంజూరయ్యాయి. పనులు చేయాల్సి ఉంది.

కురుపాం మండలంలోని నీలకంఠాపురం వెళ్లే దారిలో వంతెన ఇలా..

కూలేలా ఉన్నా.. పట్టించుకోరా?

కురుపాం మండలం గుమ్మగదబవలస వద్ద వంతెన, మొండెంఖల్లు నుంచి నీలకంఠాపురం వెళ్లే దారిలో వంతెన శిథిలమైంది. జీఎల్ పురం, పార్వతీపురం, పాలకొండకు వందల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. ● జియ్యమ్మవలస మండలం రావాడ వద్ద వట్టిగెడ్డ జలాశయం దిగువన కాజ్‌వేపై వంతెన లేక 35 గిరి శిఖర గ్రామాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ● పాలకొండ మండలం అన్నవరం వద్ద వంతెన, సీఎస్పీ రహదారిలో వీపీ రాజుపేట కూడలి వద్ద వంతెన శిథిలావస్థకు చేరుకుంది. జిల్లా కేంద్రానికి, ఒడిశాకు వెళ్లే మార్గం కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఏ క్షణంలో అయినా కూలితే పెను ప్రమాదం తప్పదు. ● వీరఘట్టం మండలం దశుమంతపురం వద్ద వట్టిగెడ్డపై వారధి పాడైనా అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.

వయసు 77.. ఆటలో రాకెట్ స్పీడు

బంగారు పతకంతో గోపాలరావు

బలిజిపేట గ్రామానికి చెందిన 75 ఏళ్ల అంగజాల గోపాలరావు షటిల్ బ్యాడ్మింటన్‌లో అంతర్జాతీయ స్థాయిలో కీర్తి పతాకం ఎగురవేశారు. ఈనెల 11న అబుదాబిలో జరిగిన ఆల్ఇండియా మాస్టర్స్ స్పోర్ట్స్ 2025-26 ఛాంపియన్‌షిప్ షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో సత్తా చాటి, స్వర్ణ పతకం సాధించాడు. గురువారం యూఏఈ ప్రెసిడెంట్ అల్‌నహ్యాన్ చేతుల మీదుగా పతకం, ధ్రువపత్రం అందుకున్నట్లు తెలిపారు. గోపాలరావును పలువురు అభినందించారు. - న్యూస్‌టుడే, బలిజిపేట

వీధి కమిటీలు ఏర్పాటు చేయండి

అన్న క్యాంటీన్‌లో అల్పాహారం చేస్తున్న సబ్ కలెక్టర్

పాలకొండ, న్యూస్‌టుడే: పట్టణ అభివృద్ధికి వీధి కమిటీలు ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించారు. కమిటీల ద్వారా పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పారిశుద్ధ్యం మెరుగుకు ప్రజల సహకారం అవసరమన్నారు. తాగునీటి సరఫరా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్సును తనిఖీ చేసి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిపో మేనేజర్ మూర్తికి సూచించారు. అన్న క్యాంటీన్‌ను పరిశీలించి, అల్పాహారం తిన్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

రహదారి నిర్మాణం ప్రారంభం

స్పందనకు వందనం

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: గరుగుబిల్లి నుంచి బీవీ పురం వెళ్లేందుకు రహదారి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న వైనంపై 'ఈనాడు'లో ప్రచురితమైన వరుస కథనాలకు అధికారులు స్పందించారు. వారం రోజులుగా పనులు సాగుతున్నాయి. 4 కి.మీ రోడ్డు నిర్మాణానికి రూ.2.5 కోట్లు మంజూరయినట్లు జేఈ గౌరీశంకరరావు తెలిపారు. ఈనెల 20వ తేదీ లోగా పనులు పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించినట్లు తెలిపారు.

వ్యర్థాల తొలగింపు

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గరుగుబిల్లి మండలంలోని పెదగుడబ గ్రామ వీధుల్లో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్న వైనంపై 'ఈనాడు'లో ఈనెల 9న ప్రచురించిన కథనానికి ఈవోపీఆర్డీ గోపాలరావు స్పందించారు. సిబ్బందితో కాలువల్లో పూడిక తొలగించారు. వీధుల్లోని వ్యర్థాలు శుభ్రం చేయించారు.

సంజీవయ్య ఆశయ సాధనకు కృషి

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వెంకటేశ్వరరావు, అధికారులు

పార్వతీపురం పట్టణం: ప్రజాసేవకు ప్రేరణగా నిలిచిన మహనేత దామోదరం సంజీవయ్య అని ఏఎస్పీ వెంకటేశ్వరరావు, డీటీసీడబ్ల్యూవో అప్పన్న అన్నారు. శనివారం జిల్లా పోలీసు, సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయాల్లో సంజీవయ్య జయంతిని నిర్వహించారు. చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధనకు అంతా కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఏఆర్ డీఎస్పీ థామస్‌రెడ్డి, ఎస్సీ సీఐ రమణమూర్తి, ఏఆర్ ఆర్ఐ నాయుడు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

జయహో.. భారత్

పుల్వామా దాడి ఘటనను నిరసిస్తూ పాలకొండలోని తమ్మినాయుడు పాఠశాలలో శనివారం బ్లాక్‌డే నిర్వహించారు. దేశ రక్షణ కోసం పోరాడుతున్న సైనికుల గొప్పతనాన్ని వివరిస్తూ విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

మరుభూమి మార్గం బాగు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పార్వతీపురం మండలంలోని బాలగుడబ శ్మశాన పరిసరాలు, వెళ్లే దారి పాడైన సమస్యపై జనవరి 'ఈనాడు'లో 'కాలికి వెళ్లేందుకు కష్టాలు' శీర్షిక కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన స్థానిక మాజీ బాలగుడబ వాట్సప్ సభ్యులు, గ్రామపెద్దలు, యువత శ్మశానం మార్గాన్ని, పరిసరాలను శుభ్రం చేశారు.

రోడ్డు పనులకు భూమిపూజ

వీరఘట్టం, న్యూస్‌టుడే: వీరఘట్టం మండలంలో ప్రసిద్ధ క్షేత్రమైన కుంబిడి ఇచ్ఛాపురం గ్రామానికి సిమెంటు రహదారి నిర్మాణానికి తోటపల్లి ప్రాజెక్టు మాజీ ఛైర్మన్ నిమ్మక పాండురంగ శనివారం భూమిపూజ చేశారు. రూ.40 లక్షలు మంజూరయ్యాయని, నెల రోజుల్లో నిర్మాణం పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు సామరస్యంగా పరిష్కరించాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: భూ సమస్యలకు సంబంధించిన చిన్న తగాదాలు గ్రామస్థాయిలోనే సామరస్యంగా పరిష్కరించుకోవాలని రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి దామోదరరావు సూచించారు. గుమ్మలక్ష్మీపురం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం రెవెన్యూ సిబ్బందికి నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు. భూ సమస్యలకు సంబంధించి రైతులు, నిరక్షరాస్యులు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ సిబ్బంది గ్రామస్థాయిలోనే ఎలాంటి చర్యలు చేపట్టాలో వివరించారు. దస్త్రాల నిర్వహణ, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్య వివాహ విముక్తి రథం ప్రారంభించారు. తహసీల్దారు శేఖర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, న్యాయవాదులు మురళీ మోహనరావు, చంద్రమౌళి, వెంకటరావు, ఎం. వెంకటరమణ, లక్ష్మీపతిరాజు, సీఐ హరి, ఎస్సై శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం దృష్టికి సాగునీటి ఇబ్బందులు

వినతి పత్రాన్ని పరిశీలిస్తున్న చంద్రబాబు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: కురుపాం నియోజకవర్గంలోని రేగిడి-ఒట్టిగెడ్డ, గుమ్మిడి గెడ్డ అనుసంధానం పనులు చేపట్టాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి శనివారం అమరావతిలో వినతి పత్రాన్ని అందించారు. సాగునీటి వనరులు మెరుగుపడితే రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. సంబంధిత శాఖలతో చర్చించి.. తగిన చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

పీవో చెప్పారు.. విద్యార్థులు పాటించారు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేటలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ చెప్పిన మాటల్ని ఆచరించారు. ఈ మేరకు శనివారం పాఠశాల, ఐటీడీఏ ప్రాంగణాల్లోని ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను తొలగించి, శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మధుసూదనరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల నిర్మాణం పీపీపీ విధానంలో కాకుండా ప్రభుత్వమే చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్మథరావు, ఆర్‌వీఎస్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. పీపీపీ విధానంలో నిర్మిస్తే పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని ఆరోపించారు. నాయకులు పాల్గొన్నారు.

16 నుంచి పీఏసీఎస్ సీఈవోల సమ్మె

సీతానగరం: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈవోలు ఈనెల 16 నుంచి సమ్మె చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఆర్.సత్యారావు తెలిపారు. ఈ మేరకు ఆయా పీఏసీఎస్‌ల అధ్యక్షులకు సమ్మె నోటీసులు అందించినట్లు చెప్పారు. డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు.

ఘనంగా చక్రతీర్థ స్నానాలు

ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న గ్రామస్థులు

భామిని, పాలకొండ, న్యూస్‌టుడే: వంశధార నది ఒడ్డున వెలసిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను పుర వీధుల మీదుగా మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ఊరేగిస్తూ నదీ తీరానికి చేర్చి.. చక్రతీర్థ స్నానాలు చేయించారు. ఆపై భక్తులు అధిక సంఖ్యలో స్నానాలు ఆచరించి.. ప్రత్యేక పూజలు చేశారు. పాలకొండ మండలంలోని భాసూరు శివాలయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది.

భక్తిశ్రద్ధలతో చండీహోమం

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: తాళ్లబురిడి మల్లికార్జునస్వామి ఆలయంలో నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ పూజలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా శ్రీచక్రార్చన, చండీహోమాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అన్నదానానికి రూ.లక్ష విరాళం

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రావాడ భాస్కరరావు, కృష్ణకుమారి దంపతులు రూ.లక్ష విరాళాన్ని శనివారం అందించారు. ప్రధాన అర్చకుడు విష్ణువర్ధన్, అనువంశిక ధర్మకర్త రాజేంద్రప్రసాద్‌కు నగదును అందజేశారు.

ఆలయానికి గ్రిల్స్ ఏర్పాటు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: నీలావడి అగ్నిగంగమ్మ ఆలయానికి కాపారపు ఫౌండేషన్ రూ.లక్ష విలువైన స్టీలు గ్రిల్స్‌ను ఏర్పాటు చేసింది. శనివారం ఆలయంలో అన్ని వైపులా వీటిని అమర్చినట్లు ఫౌండేషన్ ప్రతినిధి కె.కిరణ్‌కుమార్ తెలిపారు.

పారమ్మకొండకు ప్రత్యేక బస్సులు

సాలూరు, పాచిపెంట, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా సాలూరు డిపో నుంచి పాచిపెంట మండలంలోని చీపురువలస సమీపంలో ఉన్న పారమ్మకొండ ఆలయం దిగువ వరకు 30 ఆర్టీసీ బస్సులు నడుపుతున్నారు. చెరుకుపల్లి కూడలి నుంచి పారమ్మకొండపై వరకు 120 మందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.

హిందీ పరీక్షలకు 49 మంది

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: కురుపాం జడ్పీ ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ హిందీ ప్రచారసభ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. విశారద, భూషణ్, విద్వాన్ పరీక్షలకు 50 మందికి గాను 49 మంది హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ టి.శంకరరావు, హిందీ కేంద్ర వ్యవస్థాపకుడు సంతోష్‌కుమార్ పండా తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ఎంఈవో సత్యనారాయణ తనిఖీ చేశారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా పాలకొండ బ్రాంచ్ పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన బ్రాంచ్ మేనేజర్ వారు ఇచ్చిన భోగట్టా ప్రకారం ప్రజలు యావన్మందికి తెలియజేయునది ఏమనగా పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండకు చెందిన పైడిశెట్టి శ్రీరామమూర్తి గారి కుమారుడు శ్రీగిరి గారు బ్యాంకు ఋణం నిమిత్తం ఈ క్రింది షెడ్యూలు క్రయం పొంది బ్యాంకు పేరుతో తనఖా పెట్టుటకు బ్యాంకు ఆఫ్ బరోడా వారిని సంప్రదించియున్నారు. ఈ షెడ్యూలు ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెంబరు 341/2021 నకు లింకు డాక్యుమెంట్ అయిన నెంబర్ 235/1981 ఆఫ్ యస్.ఆర్.ఓ. పాలకొండ జిరాక్స్ తీయు నిమిత్తం పట్టుకొని వెళ్లుచుండగా సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది అని పాలకొండ పోలీస్‌స్టేషన్ వారిని సంప్రదించగా పోలీస్ వారు అనేక మార్గాలలో వెతికిన తరువాత నాట్ ట్రేస్‌డ్ సర్టిఫికేట్ తేది 07-02-2026 దీన జారీ చేసియున్నారు. కనుక సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికైన దొరికినను లేదా డాక్యుమెంట్ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు కాని క్రయములు కాని తనఖాలు లేదా వివాదాలు ఉన్న ఈ ప్రకటన జారీ చేసిన వారం రోజులలోపల బ్రాంచ్ మేనేజర్ బ్యాంకు ఆఫ్ బరోడా పాలకొండ బ్రాంచి పార్వతీపురం మన్యం జిల్లా వారికి కాని లేదా ఈ క్రింది అడ్రస్ కలిగిన నాకు కాని లిఖిత పూర్వకంగా అభ్యంతరములు తెలియజేసి తగు రసీదు పొందవలెను. లేనట్లైన ఈ ఆస్తిపై ఎవరికి ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి బ్యాంకు వారు ఋణం మంజూరు చేయడమగునని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు

పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ సబ్ డి. పాలకొండ మండలం, పాలకొండ నగర పంచాయతీ పాలకొండ సర్వే నెంబరు 479-1 వడ్డాది వారి వీధి, 7వ వార్డు దరి డోర్ నెం. 7-85 రు కలిగిన, తూర్పు-పడమరలకు 15 అడుగులు (4.575 మీ.) ఉత్తర-దక్షిణలకు 77 అడుగులు (23.793 మీ.) 128.33 చదరపు గజములు (107.797 చ.మీ.) విస్తీర్ణం స్థలమునకు హద్దులు:

హద్దులు: ఉత్తర: నగర పంచాయతీ రోడ్, దక్షిణ: టంకాల వారి ప్రహరీ గోడ. తూర్పు: వండాన సత్యవతి గారి డాబా ఇల్లు నివేశములు. పడమర: మండపాక నారాయణమూర్తి గారి డాబా ఇల్లు నివేశములు.

బగాది రామమోహనరావు
అడ్వకేట్, బగాది కాలనీ, పాలకొండ రోడ్, శ్రీకాకుళం సెల్: 98482 53330

గ్లూకోజ్ అనుకుని.. చీమల మందుతాగి..

పార్వతీపురం పట్టణం, పురపాలక, న్యూస్‌టుడే: గ్లూకోజ్ అనుకుని చీమల మందు తాగిన వ్యక్తి అస్వస్థతకు గురైన ఘటన పార్వతీపురం పట్టణంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. పట్టణంలోని గంటా వీధికి చెందిన పి.ఉపేంద్ర ఎలక్ట్రికల్ దుకాణంలో పనిచేస్తున్నాడు. కొన్నాళ్లుగా మానసిక పరిస్థితి బాగోలేక మందులు వాడుతున్నాడు. ఈ క్రమంలో గ్లూకోజ్ అనుకుని చీమల మందు తాగడంతో అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబీకులు గమనించి బాధితుడిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

గమ్యం చేరే వరకు గుండెల్లో గుబులే..

పాచిపెంట మండలం మాతుమూరు, గోగాడవలస కూడలి నుంచి గిరిశిఖర గ్రామాల ముఖద్వారం వేటగానివలస వరకు 7 కి.మీ బీటీ రోడ్డు పూర్తిగా పాడైంది. దీంతో వాహనాలు నడపడానికి ఇబ్బందులు పడుతున్నామని చోదకులు వాపోతున్నారు. ఆటోలు అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలు ఎన్నో. దారి పొడవునా గోతులు ఏర్పడ్డాయి. ఈ సమస్యపై జేఈ శంకరరావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. రూ.3.13 కోట్లు మంజూరయ్యాయని, టెండర్ల దశలో ఉందని తెలిపారు. - న్యూస్‌టుడే, పాచిపెంట

రైల్వే గేటును కొనసాగించాలి

చినభోగిల రైల్వే గేటు వద్ద గ్రామస్థుల ఆందోళన

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం మండలంలోని చినభోగిల కూడలి వద్ద రైల్వే గేటును కొనసాగించాలని గ్రామస్థులు శనివారం ఉదయం ఆందోళన చేపట్టారు. గేటు మూసివేయడంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందిగా మారిందని, కూడలిలోని చిన్న తరహా దుకాణాలు మూత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పెద్దలు శ్రీనివాసరావు, జగన్నాథం, రామకృష్ణ, సీపీఎం నాయకులు వేణు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

350 మందికి వైద్య సేవలు

రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: మంచి ఆహారపు అలవాట్లు ఆరోగ్యవంతమైన జీవితానికి మూలమని పట్టణానికి చెందిన వైద్యుడు డి.రామ్మోహనరావు అన్నారు. శనివారం ప్రభుత్వ ఎస్వీ డిగ్రీ కళాశాల, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణ వైద్యులు, శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రి సహకారంతో మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. 350 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. లయన్స్ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ చలపతిరావు, బీవీఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

రక్తం అందిస్తున్న దాతలు

పాలకొండ, న్యూస్‌టుడే: రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారని సత్యసాయి విద్యాసంస్థల కరస్పాండెంటు దూబ వెంకటరమణ పేర్కొన్నారు. సత్యసాయి విద్యాసంస్థల ఛైర్మన్, పల్సస్ సంస్థ సీఈవో గేదెల శ్రీనుబాబు పుట్టినరోజు సందర్భంగా శనివారం పాలకొండ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 30 మంది యువకులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంతీయాసుపత్రిలో వంద మంది రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంటు కె.చిరంజీవి, వైద్యులు, కళాశాల ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాసరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎంపిక

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ శ్రీ కోటదుర్గ కూరగాయల వర్తక సంఘ అధ్యక్షుడిగా పి.దాలినాయుడు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. 35 ఏళ్ల అనంతరం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎంపిక చేశారు. సభ్యులు ఎం.ప్రసాదరావు, ఎస్.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా యాప్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపా రూపొందించిన యాప్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.వీరేశ్ చంద్రదేవ్ అన్నారు. శనివారం మొండెంఖల్లు పంచాయతీలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన యాప్‌పై అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. పార్టీని బలోపేతం చేయాలన్నారు. నాయకులు ఉన్నారు.

(c) eenadu

ఈనాడు
పోలవరం
ఆదివారం ఫిబ్రవరి 15, 2026

ఇక అన్నీ శుభ ఘడియలే!

ఈ ఆరు నెలల్లో వరుసగా ముహూర్తాలు

ఎటపాక, న్యూస్‌టుడే: మాఘ మాసం శుభప్రదం కావడంతో ప్రజలు శుభకార్యాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటివరకు మూఢం ఉండడంతో కార్యక్రమాలు ఆపేశారు. మాఘమాసం రెండో పక్షం నుంచి అనువైన ముహూర్తాలు సమీపించడంతో శుభ కార్యక్రమాల సందడి వాతావరణం నెలకొంది. ఈ మాసంలో వివాహాలు, నూతన గృహ ప్రవేశాలు, నూతన కట్టడాలు, వ్యాపార ప్రారంభోత్సవాలు, నిశ్చితార్థాలు, శంకుస్థాపనలు ఇలా వివిధ వేడుకలకు ప్రజలు సిద్ధమవుతున్నారు. వరుసగా ఆరు నెలల పాటు మంచి ముహూర్తాలు ఉండటంతో ఇప్పటికే అన్ని కల్యాణ మండపాలను ఖరారు చేసుకుంటున్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ఆరు నెల్లలో వందల సంఖ్యలో వివాహాలు, మంగళవాయిద్యాలు, కుల వృత్తిదారులు, విద్యుత్తు వేదిక అలంకరణ, మైక్ సెట్లు, విందు భోజనాలు, షామియానా, బంగారం వెండి, ఆభరణాల తయారీ, వస్త్ర దుకాణాలు, నిత్యావసరాలకు గిరాకీ ఏర్పడనుంది.

తోటపల్లిలో సిద్ధం చేసిన మండపం

పెద్దసంఖ్యలో జంటలు ఏకం..

గన్నేరుకొయ్యపాడు చెందిన పండితులు తాళ్లూరి నరేంద్రదాస్ మాట్లాడుతూ మార్చి, ఏప్రిల్, జూన్‌లో అత్యధిక సంఖ్యలో శుభ ముహూర్తాలు ఉండడంతో పెద్ద సంఖ్యలో జంటలు ఏకం కానున్నాయి. ఆగస్టు నుంచి అక్టోబరు వరకు చాతుర్మాసం, శూన్యమాసం వల్ల ముహూర్తాలు లేవు. తిరిగి నవంబరు నెలలో ముహూర్తాలు రానున్నాయి. ● గత పదిహేనేళ్లుగా ఫోటోగ్రఫీలో ఉంటూ.. ఈ ఏడాది ఇప్పటికే వారానికి రెండు కార్యక్రమాలు చేస్తున్నానని.. ఇలా ఉంటే ఆర్థిక ఇబ్బందులు తగ్గుతాయని సీతాపురానికి చెందిన ఓ స్టూడియో నిర్వాహకుడు రాజేష్ తెలిపారు.

శుభ ముహూర్త తేదీలివే..

నెల	తేదీలు
ఫిబ్రవరి	19 నుంచి 21 వరకు, 24 నుంచి 26 వరకు
మార్చి	1, 3, 4, 7, 9, 11, 12
ఏప్రిల్	15, 20, 21, 25–29
మే	1, 3, 5–8, 13, 14
జూన్	3–7, 10–12, 21–27, 29
జులై	1, 6, 7, 11

మన్యంలో మహాశివరాత్రికి సర్వం సిద్ధం

రంపచోడవరం: మన్యంలోని రంప శివాలయం వద్ద మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను శనివారం తహసీల్దార్ బాలాజీ, ఎంపీడీవో ప్రసాద్, సీఐ సన్యాసినాయుడు పర్యవేక్షించారు. భక్తులు దర్శించుకోవడానికి ఏర్పాట్లు చేశారు. ఆలయం వద్ద విద్యుత్తు దీపాలు, వివిధ స్టాళ్లు, తాగునీరు, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. వరరామచంద్రపురంలోని వడ్డిగూడెం, జీడిగుప్ప, మారేడుమిల్లిలోని మద్దిగరువు, చింతూరు మండలంలోని చట్టిగ్రామంలో గాడే లింగేశ్వరస్వామి, మోతుగూడెంలోని పొల్లూరు, రాజవొమ్మంగి రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో శివరాత్రికి సిద్ధం చేశారు.

పంచాయతీలకు పన్ను పోటు

కష్టతరంగా మారిన నిర్వహణ

రంపచోడవరం, న్యూస్‌టుడే: పంచాయతీలకు వచ్చే ఆదాయంతోనే గ్రామాభివృద్ధి సాధ్యపడుతుంది. వాటికి ప్రధానమైన ఆదాయ వనరు ఇంటి పన్ను. అయితే ఆ పన్నులు మండల ప్రధాన కేంద్రాల్లో తప్ప మిగిలిన పంచాయతీల్లో అంతగా చెల్లించేందుకు ముందుకు రావడంలేదు. దీంతో పంచాయతీల నిర్వహణ కష్టతరంగా మారుతోంది. పోలవరం జిల్లాలో కొత్తగా ఏర్పడిన గుర్తేడు మండలంతో కలిపి 12 మండలాలు ఉన్నాయి. వీటిలో రంపచోడవరం రెవెన్యూ డివిజన్‌లో 120 పంచాయతీలు, చింతూరు డివిజన్‌లో 66 పంచాయతీలు ఉన్నాయి. ఇంటి పన్నుల స్థాయి సంబంధించి అతి తక్కువగా ఉన్న మండలం దేవీపట్నం. ఈ మండలంలో కేవలం 16.12లక్షలు కాగా.. అత్యధికంగా ఉన్న పన్నుల స్థాయి సంబంధించి ఎటపాక మండలం. ఈ మండలంలో 1.44 కోట్లు ఉంది.

పోలవరం జిల్లాలో పన్ను బకాయిల పరిస్థితి..

గృహాలు	ఇంటిపన్ను	వసూలైనది	వసూలు కావాల్సింది
95,839	రూ.5.78కోట్లు	రూ.2.97కోట్లు	రూ.2.81కోట్లు

అభివృద్ధికి ఆటంకం.. గ్రామపంచాయతీలో ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటుంది. ఇంటిపన్నుల ద్వారా వచ్చే ఆదాయంతో పారిశుద్ధ్య పనులు చేపట్టడంతో పాటు వీధి దీపాలు మరమ్మతులు, మంచినీటి సరఫరా తదితర పనులను చేపట్టాల్సి ఉంటుంది. ముఖ్యంగా కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతభత్యాలను చెల్లించేందుకు కష్టతరంగా మారుతోంది. ప్రభుత్వం నుంచి నిధులు పెద్దస్థాయిలో వచ్చినప్పటికీ పూర్తిస్థాయిలో అభివృద్ధికి సరిపడటంలేదు. ప్రజలు ఇంటి పన్నులను సకాలంలో చెల్లించినట్లయితే పంచాయతీల ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయి.

చర్యలు చేపట్టాం..

ఈ నెలాఖరు నాటికి ఇంటి పన్నుల వసూళ్లు వంద శాతం పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాం. ఇప్పటికే 'స్వర్ణ పంచాయతీ' యాప్ ద్వారా సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పన్నుల వసూళ్లు వేగవంతం చేస్తున్నారు. దీంతో పాటు పంచాయతీలకు ఆదాయ వనరులను పెంచేందుకు చర్యలు చేపడుతున్నాం. – కోటేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి, రంపచోడవరం

ప్రగతికి దారిచూపిన పద్దు

☛ ఏడీబీ రోడ్డుకు రూ.118.4 కోట్లు ☛ గ్రోత్‌హబ్‌లకు భారీ కేటాయింపులు
☛ రాజమహేంద్రవరం, అమలాపురం వైద్య కళాశాలలకు నిధులు

ఈనాడు, పోలవరం: రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ రంగాలకు దన్నుగా నిలిచింది. అభివృద్ధి పనులకు భారీగానే నిధులు కేటాయించారు. సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణం, విద్య, వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాల మెరుగుకు ఎక్కువ నిధులు ఖర్చుచేయబోతున్నట్లు ఆర్థికమంత్రి పయ్యావుల పద్దు స్పష్టంచేస్తోంది. ఒక్కసారి పరిశీలిస్తే..

వైద్య కళాశాలల నిర్మాణం..

రాజమహేంద్రవరం, మరో మూడు చోట్ల వైద్యకళాశాలల నిర్మాణానికి రూ. 250 కోట్లు ప్రకటించారు. రూ. 75 కోట్లు మనకు రానున్నాయి. అమలాపురంలో వైద్యకళాశాల ఉంది. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ సీట్లు పెంచుతారు. కాకినాడ రంగరాయలో పెరగనున్నాయి.

కాకినాడ సెజ్ పోర్టుకు రూ.50 కోట్లు

కాకినాడ సెజ్‌కు సమీపంలో నిర్మిస్తున్న పోర్టుకు రూ. 50 కోట్లు కేటాయించారు. కాకినాడ పోర్టుకు రూ. 37 లక్షలు (వేతనాలకు) ఇస్తున్నారు. రాష్ట్రంలో చేపల రేవులకు రూ. 150 కోట్లు ఇస్తున్నందున ఉప్పాడ రేవు పనులు ఊపందుకోనున్నాయి.

మన వర్సిటీలకు రూ.77.68 కోట్లు

ఉమ్మడి జిల్లాలో మూడు విశ్వవిద్యాలయాలకు రూ. 77.68 కోట్లు కేటాయించారు. జేఎన్టీయూ రూ. 60 కోట్లు, నన్నయకు రూ. 12.50 కోట్లు, తెలుగు విశ్వవిద్యాలయానికి రూ. 5.18 కోట్లు ఇచ్చారు. ఉద్యోగుల జీతభత్యాలకు వెచ్చించే అవకాశముంది.

ఏడీబీ రోడ్డు పనులకు అండ

ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) నిధులతో రాష్ట్ర హైవే-148 సామర్లకోట, రాజానగరం రహదారి విస్తరణ పనులకు భారీగా నిధులిచ్చారు. ఏడీబీ, ఏపీఆర్‌డీసీ, రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు రూ. 118 కోట్లు కేటాయించారు.

● రాష్ట్ర వ్యాప్తంగా న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు నిధులతో చేపట్టే రోడ్ల పనులకు రూ. 200 కోట్లు కేటాయించారు. ఉమ్మడి జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ఈ రోడ్లు పూర్తిచేయొచ్చు.

రంప సూపర్ స్పెషాలిటీకి ఊతం

పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం ఇదివరకే మొదలైనా నిధుల కొరతతో ముందుకు వెళ్లలేదు. బడ్జెట్‌లో ఏజెన్సీ ప్రాంతాల్లోని అయిదు చోట్ల ఈ తరహా ఆసుపత్రులకు రూ..110 కోట్లు కేటాయించారు. ఇందులో రూ. 22 కోట్లు రంపకు రానున్నాయి.

చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్తు

విద్యుత్తు వాడే చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్ వినియోగించేవారికి 500 యూనిట్ల వరకు ఏప్రిల్ 1 నుంచి ఉచితంగా విద్యుత్తు ఇస్తారు. ఉమ్మడి జిల్లాలో 7వేల మందికి లబ్ధి చేకూరనుంది. కోనసీమలో 3640, కాకినాడలో 2700, తూర్పులో దాదాపు వెయ్యి మంది ఉన్నారు. ఉప్పాడ, అయినవల్లి, కడియం, గొల్లప్రోలు, అమలాపురం, మోరి, ఏడిద, రామచంద్రపురం పరిధిలో ఎక్కువగా చేనేత కుటుంబాలున్నాయి.

ఆర్థిక ప్రాంతం.. అభివృద్ధి మంత్రం

ఉత్తర కోస్తా జిల్లాలన్నీ కలిపి విశాఖ ఎకనామిక్ రీజియన్‌గా ఏర్పాటుచేశారు. 7 గ్రోత్ హబ్‌లుగా అభివృద్ధికి రూ. 28 వేల కోట్లు ఇచ్చారు. తూర్పు, కాకినాడ, కోనసీమ, పోలవరంలో వనరుల ఆధారంగా తయారీ, పారిశ్రామిక, సేవల రంగాల్లో వృద్ధికి నిధులు ఖర్చుచేస్తారు.

మరికొన్నింటికి కేటాయింపులు ఇలా..

● కాకినాడలో అంధుల పునరావాసానికి రూ. 64.85 లక్షలు ● రాష్ట్రంలో 5 చోట్ల మహిళా పోలీస్ స్టేషన్ల నిర్మాణాలకు రూ. 14.27 కోట్లు కేటాయించారు. అందులో కాకినాడ స్టేషన్ ఉంది. ● ఇక్కడి ఆంధ్ర సాహిత్య పరిషత్ మ్యూజియంకు రాష్ట్ర నిధులు రూ. 2కోట్లు ఇచ్చారు. ● అంబాజీపేటలో ఉద్యానవనశాఖ నిధులతో కార్యాలయం, ప్రయోగశాలకు నిధులిచ్చారు. ● తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల్లో ఒక్కో సైబర్ క్రైమ్ స్టేషన్‌లు ఏర్పాటవుతాయి.

ప్రత్యేక పర్యాటక రైలులో కశ్మీర్ లోయ, వైష్ణోదేవి యాత్ర

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: కశ్మీర్ లోయ అందాల వీక్షణతో పాటు వైష్ణో దేవి పుణ్యక్షేత్రాన్ని దర్శించాలనుకునే భక్తుల సౌకర్యార్థం ఏప్రిల్ 11వ తేదీన భారత్ గౌరవ్ రైలు పేరుతో ప్రత్యేక పర్యాటక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శనివారం తెలిపారు. ఈ ప్రత్యేక పర్యాటక రైలు పెనుకొండ, ధర్మవరం, అనంతపురం, గుత్తి, కర్నూలు, గద్వాల్, మహబూబ్‌నగర్, సికింద్రాబాద్ నుంచి నడుస్తుందని చెప్పారు. ఈ యాత్రలో కేంద్ర ప్రభుత్వం 33 శాతం రాయితీ కల్పిస్తోందన్నారు. టికెట్ల బుకింగ్ కోసం నేరుగా ఫోన్ నంబర్ 93550 21516లో సంప్రదించాలని లేదా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడానికి www.tourtimes.in చేయవచ్చన్నారు. కశ్మీర్ లోయ యాత్రలో భాగంగా ఆగ్రా, మధుర, శ్రీనగర్, అమృత్‌సర్, దిల్లీ తదితర ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. 13రోజుల ఈ యాత్రకు ఒక్కొక్కరికి టికెట్ ధర స్లీపర్‌లో రూ. 42,400, థర్డ్ ఏసీలో రూ. 54,000, సెకండ్ ఏసీలో రూ. 61,000, ఫస్ట్ ఏసీలో రూ. 68,200 ఉంటుందన్నారు. వైష్ణోదేవి యాత్రలో ఆగ్రా, మధుర, హరిద్వార్, రిషికేష్, కురుక్షేత్ర, వైష్ణోదేవి, అమృత్‌సర్, దిల్లీలను సందర్శించవచ్చని.. 13 రోజుల ఈ యాత్రకు స్లీపర్ తరగతిలో రూ. 36,800, ఫస్ట్ ఏసీలో రూ. 65,700, సెకండ్ ఏసీ లో రూ. 54,300, థర్డ్ ఏసీలో రూ. 48,700 ఉంటుందని తెలిపారు. సౌత్ స్టార్ రైల్ ప్రొడక్ట్ డైరెక్టర్ విఘ్నేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ పర్యాటక రైలు 2,97,130 కి.మీ ప్రయాణించిందని ఈ రైల్లో అపరిమిత దక్షిణ భారత భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్యాకేజీలో వసతి, విడిది, రవాణా, ట్రావెల్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందన్నారు.

అమర జవాన్లకు నివాళి

రక్తదానం చేసిన కమాండెంట్ దీపక్‌కుమార్‌ను అభినందిస్తున్న అధికారులు

ఎటపాక, న్యూస్‌టుడే: పుల్వామాలోని కేంద్ర రిజర్వ్ పోలీస్ బలగాల కాన్వాయ్‌పై 2019 ఫిబ్రవరి 14న పాకిస్థాన్ ఉగ్రవాదులు చేసిన దాడిలో 40 మంది జవాన్లు అమరులైన సంగతి తెలిసిందే. దీనికి గుర్తుగా ఏటా అదేరోజున కేంద్ర రిజర్వ్ పోలీసు బలగాలు(సీఆర్‌పీఎఫ్) 'కాలా దిన్' గా పాటిస్తూ అమరులైన జవాన్లకు నివాళి అర్పిస్తాయి. అందులో భాగంగా శనివారం 228 బెటాలియన్ బేస్‌క్యాంప్ ఫండిగూడాలో కొంటా డీఐజీ రాజేష్‌పాండే పర్యవేక్షణలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. ఎటపాక 212 కమాండెంట్ దీపక్‌కుమార్ శ్రీవాస్తవ, కొంటా 228 కమాండెంట్ లతీఫ్‌సాహుతో పాటు పలువురు పాల్గొని రక్తదానం చేశారు.

నేడు బొర్రాగుహలకు ఉచిత ప్రవేశం

అనంతగిరి, న్యూస్‌టుడే: ప్రముఖ పర్యాటక కేంద్రం బొర్రాగుహలకు ఆదివారం ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నట్లు గుహల మేనేజరు గౌరీశంకర్ తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రాతోపాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు బొర్రాగుహలకు వస్తుంటారు. వీరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

పోటెత్తింది..

గండిపోశమ్మ అమ్మవారి ఆలయం వద్ద గోదావరి ఉద్ధృతి క్రమంగా పెరుగుతోంది. శనివారం సాయంత్రానికి ఆలయం సమీపంలో ఉన్న దుకాణాల్లోకి వరద నీరు చేరింది. అమ్మవారి ఆలయం పూర్తిగా ముంపునకు గురైందని స్థానికులు తెలిపారు. దండంగి వద్ద ఆర్‌అండ్‌బీ రహదారిపై వరద నీరు పెరగడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. ఎస్సీ కాలనీ సమీపంలో మొక్కజొన్న చేలు నీట మునగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దామనపల్లి పరిసర ప్రాంతాల్లో సీతారం వద్ద రాకపోకలు నిలిచాయి. – న్యూస్‌టుడే, దేవీపట్నం

ప్రమాదం

మారేడుమిల్లి నుంచి గుర్తేడు వెళ్లే ప్రధాన రహదారిలో బోదులూరు వద్ద ఉన్న వంతెన శిథిలావస్థకు చేరుకుంది. దీనిపై సుమారు 100 గ్రామాల ప్రజలు, గుడిస, చావడికోట, దుంపవలస జలపాతం చూడటానికి పర్యాటకులు ప్రతిరోజూ ప్రయాణిస్తుంటారు. ఇంతటి ప్రధాన వంతెన రక్షణ గోడలు విరిగి ప్రమాదకరంగా దర్శనమిస్తుంది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు వంతెన దగ్గరికి రాగానే భయపడుతున్నారు. ర.భ.శాఖ ఏఈ ప్రదీప్‌ని వివరణకోరగా వంతెనను పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, మారేడుమిల్లి

ప్రయోజనం

వరరామచంద్రాపురం మండలంలో మూడేళ్ల క్రితం రూ. 70 లక్షల ఐటీడీఏ నిధులతో ప్రారంభమైన వీఆర్‌పురం బీసీకాలనీ మీదుగా రేఖపల్లి వరకు చేపట్టిన తారు రహదారిని ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం పూర్తిచేసింది. అప్పట్లో దారి పనులు తొలుత ప్రారంభించినా.. అనేకరకాల అడ్డంకులతో పనులు మొదలైన, వారంలోపు నిలిచిపోవడం జరిగేది. ఈ సమస్యను ఎమ్మెల్యే శిరీషాదేవి దృష్టికి కూటమి నాయకులు తీసుకువెళ్లడంతో, ఆమె ఈవిషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపించారు. – న్యూస్‌టుడే, వరరామచంద్రాపురం

పెరిగింది..

ఇత్తడి తొడుగుతో ఉన్న ఆలయ ధ్వజస్తంభంలో పడిన విత్తనం మొలకెత్తి.. క్రమంగా ఎదుగుతూ ఆ లోహపు తొడుగునే చీల్చుకుంటూ మొక్కగా పెరుగుతూ రావిచెట్టుగా మారిన చిత్రమిది. చెట్టుకే తొడుగు వేయించారని భక్తులు అనుకునేలా ఉన్న ఈ తీరు.. వరరామచంద్రాపురం మండలం వడ్డిగూడెం శివాలయం ఆవరణలో కనిపించింది. ఆలయ ఆవరణలో రావి విత్తనాలు పక్షుల కారణంగా ధ్వజస్తంభం ఇత్తడి తొడుగులోకి చేరాయి. వర్షాలకు తడిచిన కలప ధ్వజస్తంభానికి అతుక్కుని ఉండడంతో మొలకెత్తి మొక్కగా పెరగడం ప్రారంభించింది. దాంతో చెట్టుగా మారింది. శనివారం 'న్యూస్‌టుడే' కెమెరా ఇలా క్లిక్ మనిపించింది. – న్యూస్‌టుడే, వరరామచంద్రాపురం

హలధారి.. ఆకాంక్షలు నెరవేరి

■ ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులకు రూ.104.61 కోట్లు ■ అత్యధికంగా గోదావరి డెల్టాకు రూ.75 కోట్లు

ఈనాడు, రాజమహేంద్రవరం: అయిదేళ్ల వైకాపా పాలనలో నిర్లక్ష్యానికి గురైన జలవనరుల శాఖకు కూటమి ప్రభుత్వం ఊపిరులూదింది. రైతులకు ఉపయుక్తమయ్యే అభివృద్ధి పనులకు తాజా బడ్జెట్‌లో పెద్దపీట వేసింది. తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, పోలవరం జిల్లాల్లోని కీలక నీటి ప్రాజెక్టులు, నిర్వహణకు రూ. 104.61 కోట్లు కేటాయించారు. గోదావరి డెల్టాకు రూ. 75 కోట్లు, పురుషోత్తపట్నం ఎత్తిపోతలకు రూ. 10.51 కోట్లు, తాడిపూడి రూ. 15 కోట్లు, ఏలేరుకు రూ. 1.70 కోట్లు ప్రకటించారు.

సరిగ్గా అయిదేళ్ల తర్వాత..

● గోదావరి డెల్టాకు గత అయిదేళ్ల తరువాత ఈ స్థాయి కేటాయింపులు ఇదే ప్రథమం. ఏటా ఓఅండ్‌ఎం పనులకు నిధులు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు రూ. 75 కోట్లు కేటాయించింది. శిథిల లాకులు, అవుట్‌ఫాల్ స్లూయిస్‌లు, ఇతర సివిల్ పనులు చేయొచ్చు. ● తాడిపూడి ఎత్తిపోతల పథకం అయిదో లిఫ్ట్ పనులు గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయాయి. ఉప కాలువలు, వంతెనలు నిర్మించాలి. పూర్తయితే గోపాలపురం, దేవరపల్లి, కొయ్యలగూడెం (ఏలూరు జిల్లా) పరిధిలో 12 వేల ఎకరాలకు నీరందుతోంది. బడ్జెట్‌లో రూ. 15 కోట్లు కేటాయించారు. ● పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకానికి గత మూడేళ్లుగా అనేక పనులు చేసినా బిల్లులు మంజూరవలేదు. ఇప్పుడు రూ. 10.51 కోట్లు ప్రకటించారు. ● ఏలేరు ప్రాజెక్ట్ ఓఅండ్‌ఎంకు రూ. 1.70 కోట్లు కేటాయించారు. ● రంపచోడవరంలోని భూపతిపాలెం రిజర్వాయర్‌ను రూ. 157 కోట్లతో నిర్మించారు. రంపచోడవరం, గంగవరం మండలాల్లోని 14 వేల ఎకరాలకు నీరందాల్సి ఉండగా కాలువలు అధ్వానంగా ఉన్నాయి. ఇప్పుడు రూ. 90.20 లక్షలు ఇవ్వనున్నారు. ● రంపచోడవరంలో ముసురుమిల్లి ప్రాజెక్ట్ గేట్ పనులు ప్రారంభమవగా రూ. 50.21 లక్షలు ఇస్తున్నారు. ● సూరంపాలెం ప్రాజెక్ట్ పరిధిలో గోకవరం, గంగవరం, కోరుకొండ మండలాల్లోని 11 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. 12వ కుడికాలువ పనులు నేటికీ ప్రారంభం కాలేదు. తాజాగా రూ. 50.10 లక్షలు కేటాయించారు. ● పుష్కర ఎత్తిపోతల ఆధారంగా కాకినాడ జిల్లా పరిధిలోని మెట్టలో 1.80 లక్షల ఎకరాల ఆయకట్టుంది. కూటమి ప్రభుత్వం రూ. 8 కోట్ల మేర పనులు చేయగా అవి మంజూరు చేసింది. ప్రాజెక్ట్ నిర్వహణకు (ఓ అండ్ ఎం) తాజాగా రూ. 23.71 లక్షలు కేటాయించారు. తొర్రిగెడ్డ నిర్వహణకు రూ. 8.9 లక్షలు ప్రకటించారు.

రంపచోడవరంలోని భూపతిపాలెం ప్రాజెక్ట్

ఎత్తిపోతలు, ప్రాజెక్టులకు కేటాయింపులు ఇలా..

ప్రాజెక్ట్	నిధులు (రూ.లక్షల్లో)
భూపతిపాలెం	90.20
ముసురుమిల్లి	50.20
సూరంపాలెం	50.10
తాండవ	35.64
పుష్కర ఎత్తిపోతల	23.71
ఎర్రకాలువ	11.28
కొవ్వాడ కాలువ	10.00
తొర్రిగెడ్డ	8.90

విహారయాత్రకు వెళ్తున్న పర్యాటక బోటు

పాపికొండల్లో పర్యాటకుల సందడి

దేవీపట్నం, న్యూస్‌టుడే: పాపికొండల్లో పర్యాటకులు సందడి చేశారు. దేవీపట్నం మండలం గండిపోశమ్మ అమ్మవారి ఆలయం నుంచి శనివారం ఉదయం ఎనిమిది బోట్లలో 607 మంది పర్యాటకులు పాపికొండల అందాలను తిలకించడానికి వెళ్లారని కంట్రోల్ రూం అధికారులు తెలిపారు. గోదావరిలో నీటి మట్టం పెరగడంతో పర్యాటకులు గండిపోశమ్మ అమ్మవారిని కొండపై నుంచే దర్శించుకున్నారు. ఆదివారం సైతం అధిక సంఖ్యలో పర్యాటక బోట్లు విహారయాత్రకు వెళ్లనున్నాయని నిర్వాహకులు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

అత్యవసర సిబ్బంది మోములో ఆనందం

వేతన పెంపుతో 108 ఉద్యోగుల హర్షం

రాజవొమ్మంగి: రాష్ట్రంలో అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న 108 సిబ్బందికి కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. విధి నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న పైలట్లు (అంబులెన్స్ చోదకులు), ఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు)ల వేతనాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఒక్కొక్కరికి రూ. రెండు వేల నుంచి రూ. ఏడు వేల వరకు పెరిగింది. ఈ నెల పదో తేదీనే వారి ఖాతాల్లో పడ్డాయని ఉద్యోగ సంఘాల నాయకులు చెబుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలుపుతూ సిబ్బంది ప్లకార్డులు ప్రదర్శించారు.

జిల్లాలో 68 మందికి లబ్ధి.. జిల్లాలో 12 మండలాల పరిధిలో 13 వరకు 108 వాహనాలు ఉన్నాయి. 68 మంది సిబ్బంది ఉండగా ఇందులో 34 మంది చోదకులు, 34 మంది ఈఎంటీలు విధులు నిర్వర్తిస్తున్నారు. కూటమి ప్రభుత్వం రాకతో వేతనాలు పెరగడంతో వీరంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన వేతనాలు (రూ.లలో)

పోస్టు	పాతవేతనం	కొత్తగా
పైలట్	20,000	27,000
ఈఎంటీ	25,000	32,000

చాలా ఆనందంగా ఉంది.. ప్రభుత్వం 108 ఉద్యోగుల వేతనాలు పెంచడం చాలా ఆనందంగా ఉంది. కొత్తగా చేరిన వారితో పాటు 5, 7 ఏళ్ల సర్వీసు పూర్తి చేసిన వారికి లబ్ధి కలగనుంది. దీంతో స్లాబ్ సిస్టమ్ ప్రకారం రూ. 5వేలు, అందరితో పాటు రూ. 2 వేలు కలిపి మొత్తం రూ. 7 వేలు పెరగనుంది. – నౌడు త్రినాథరావు, 108 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న 108 ఉద్యోగులు





(c) eenadu

AUTO

VEHICLES FOR SALE

2022 AL 6 Tyres Tipper 4.5 Tones Wheel Base 2820 For Sale. * Wanted 19 Seater AC Bus 2022 Model. ✆ 9391989999.

BUSINESS SERVICES

BUSINESS OFFER

E-SHOPPEE అనే ఈ-కామర్స్ ఆన్‌లైన్ సైట్‌కు మండలాల వారిగా స్టాక్ పాయింట్స్ ఇవ్వబడును. రియల్ ఎస్టేట్ ఏజెంట్‌లు, MLM లీడర్‌లకు ప్రాముఖ్యత కలదు 8297809234.

RJY, కంబాలచెరువు లలితా జ్యూలరీ ప్రక్కన రన్నింగ్‌లో ఉన్న టిక్ అవే, సిట్టింగ్ (స్విగ్గి, జొమాటో) వంటి సదుపాయాలతో పాటు ఫర్నిచర్, వంట సామాగ్రితో అమ్మకం. 9963289389.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

అన్నిరకాల లోన్స్ ★ No CIBIL, CIBIL కరెక్షన్ చేయబడును. ఇళ్లు, స్థలాలు, పొలాలు, ఇతర ప్రోపర్టీలపై & రిటైర్డ్ పెన్షనర్లకు ప్రైవేట్ ఫైనాన్స్ ఇప్పిస్తాం. 7671885932

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు. రాజమండ్రి శ్రీ సాయిలక్ష్మి లాడ్జి SVG మార్కెట్ రోడ్, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 3, 17 తేదీల్లో మందులు కలవు.

RHEUMATOLOGY

మహాశివరాత్రి శుభాకాంక్షలు
రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు
MD, DM (Rheumatology, NIMS, HYD)
21-02-2026న (శనివారం) 02 PM to 07 PMవరకు
రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సిసిసి ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద
ఫోన్: 94929 41177
మరియు
22-02-2026న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 11 AM to 6 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

REAL ESTATE

GENERAL

కాకినాడ, మాధవపట్నం ఫైఓవర్ రోడ్‌లో DTCP, వెస్ట్ ఫేసింగ్, 240 చ॥గ॥లు & సర్పవరం జంక్షన్‌లో 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మకము. Cell: 96181 45720.

పెద్దాపురం మండలం, దివిలి, మెయిన్‌రోడ్ ప్రక్కన 455 చదరపు గజాలలో గల G+1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3BHK హౌస్ అమ్మబడును. ✆98660 22884

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

FLAT FOR SALE

KAKINADA CITY

Kakinada, Sarpavaram, East & West Facing Luxury New Flats for Sale. Very Near to Main Road, Loan available. ✆ 97010 01555.

స్మార్ట్‌సిటీ కాకినాడ మెగా గేటెడ్ కమ్యూనిటీలో విత్ ఫర్నిచర్, 2BHK 50K/ 3BHK 65K ఫ్లాట్ No GST, 90% బ్యాంక్‌లోన్, రెడీటు ఆక్యుపై 9247612222

ALPHA ENCLAVE

❖ Deluxe Flats For Sale
❖ 1472 SFT, 3BHK
❖ E/F, 100% Vaastu
❖ Park View
❖ RERA Registered
Ready to occupy
Price 66 lakhs
Durga Vidyut Nagar, Road No.2, Kakinada.
Cell: 91777 32888

KKD మధురానగర్ గోకులం దగ్గరలో 3 BHK లగ్జరీ E/F ఫ్లాట్స్ 1430 Sft. (రెరా), 80% బ్యాంక్‌లోన్, రెడీటు ఆక్యుపై. ✆ 9989095505, 8688650420

KKD కచేరిపేట గోపాల బిల్డింగ్స్ గ్రౌండ్‌ఫ్లోర్ 1368 Sft. 2 BHK, Semi Furnished (Common Are & Car parking). 9382999099.

కాకినాడ, శశికాంత్‌నగర్ బాష్యం స్కూల్ దగ్గర ఈస్ట్ & వెస్ట్ 2 BHK, 1100Sft. ఫ్లాట్స్ రెడీ టు ఆక్యుపై Cont: 98664 71586, 99890 32029

రెడీ టు ఆక్యుపై. కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800Sft, ఈస్ట్&సౌత్ ఫేసింగ్, సెమిడీలక్స్ న్యూఫ్లాట్స్ అమ్మకం. ✆ 9989032029, 9640329999

KAKINADA RURAL

కాకినాడ, నడకుదురు IOC పెట్రోల్‌బంక్ వద్ద వరలక్ష్మి రెసిడెన్సీ 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో RERA అప్రూవ్డ్ రెడీటు ఆక్యుపై. ✆ 77320 09999

RAJAMAHENDRAVARAM CITY

★ ★ ★ రాజమండ్రిలో 83 గజాలు 2BHK హౌస్ 38 లక్షలకే ★ దివాన్‌చెరువులో గజం 7999/- ★ ఎయిర్‌పోర్ట్ దగ్గర 7499/-. ✆ 97044 25384

RJY, మోరంపూడి దగ్గర వేలుమూరి విస్టాస్‌లో W/F, 3 BHK, 1485 Sft & AMG Opp.లో 267 చ॥గ॥ N/F ప్లాట్ అమ్మకం. సెల్: 73961 12388.

RAJAMAHENDRAVARAM RURAL

READY TO OCCUPY FLATS IN DOWLESWARAM



2BHK - 1040 SFT
3BHK - 1240 SFT
for more details
93461 88997
62810 41205
95424 86687

RJY, హుకుంపేట -రైల్వేస్టేషన్ రోడ్, సావిత్రి నగర్‌లో సువిద ఎన్‌క్లేవ్ నందు 2 BHK, E/F, 970 Sft గల ఫ్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్. 8790261100

RAZOLE

తాటిపాక, పొదలాడ జంక్షన్, జి.ఎస్.గార్డెన్స్, ప్రశాంతి అపార్ట్‌మెంట్స్ లో 2 BHK, 2 ACలు, ఫ్యాన్లు & లైట్లతో అమ్మకమునకు కలదు. Cell: 98491 36605.

GENERAL

రాజమండ్రి ఆల్‌కట్‌గార్డెన్స్, ILTDజంక్షన్ 2BHK వెస్ట్‌ఫేసింగ్ 2nd ఫ్లోర్ కార్‌పార్కింగ్, లిఫ్ట్, వుడ్‌వర్క్ ఫ్లాట్ అమ్మకం. 9989723134, 7036419747

Rjy, W/F, 3rd Floor, 3BHK. కార్ పార్కింగ్ & లిఫ్ట్. గేటెడ్ కమ్యూనిటీలో అమ్మకం కలదు. శ్రీరాంపురం. నోబ్రోకర్స్. ✆ 9492833321.

రాజమండ్రి, పిడింగొయ్యి, Near వెంకటేశ్వర మార్కెట్, ఇందిర ప్రియ రెసిడెన్సీలో 2 BHK ఫ్లాట్ అమ్మబడును. కాంటాక్ట్ 94413 89499, 77025 90027.

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ, S.అచ్యుతాపురంలో ఎగ్గాం సెంటర్ పక్కన 102 చ॥గ॥ స్థలంలో రెండు పోర్షన్ల రేకులషెడ్డు N/S/F 35 లక్షలకే అమ్మకమునకు కలదు. ✆ 8897958335

కాకినాడ, గంగనాపల్లి SKS మెగా టౌన్‌షిప్ రోడ్ నెం.1, ప్లాట్ నెం.10, E/F, 338 చ॥గ॥లో డూప్లెక్స్ బిల్డింగ్ అన్నివసతులతో అమ్మకం. నోబ్రోకర్స్. ✆ 9398963277

KKD తూరంగి శుభంకొంటీదగ్గర హైవేచేర్చి కుడా అప్రూవ్డ్ లేఅవుట్‌లో 61లక్షలకే 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్, ఓపెన్‌ప్లాట్స్ అమ్మకం. 80% బ్యాంక్‌లోన్. 9676717778

కాకినాడ, జగన్నాథపురం, దుర్గగుడి ప్రక్కవీధిలో E/F 225 చ॥గజాల్లో 1BHK హౌస్ మరియు ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. ✆ 96389 83512, 63588 12559

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, ఆల్‌బ్యాంక్‌కాలనీ, V.L.పురం 60అ॥ రోడ్ చేర్చి, ITC ఖాళీస్థలం ఎదురు S/F 280 గజాల్లో 2 అంతస్తుల బిల్డింగ్ అమ్మకము. Cont: 9391381336, 90002 76887

రాజమండ్రి లాలాచెరువు, AP హౌసింగ్‌బోర్డ్ కాలనీలో 317 గ॥లు 2 BHK, మార్బుల్ ఫ్లోరింగ్, కార్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. Cell: 98491 36605.

RAJAMAHENDRAVARAM RURAL

RJY, హుకుంపేట శివాలయం వీధిలో 380 చ॥గ॥లలో 3 BHK డూప్లెక్స్ విల్లా N/F అమ్మకమునకు కలదు. సంప్రదించండి: ✆ 98492 45886.

RJY రూరల్, ధవళేశ్వరంలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండివిడ్యువల్ E/W ఫేసింగ్స్ బిల్డింగ్స్ అమ్మకం. బ్యాంకులోన్ సౌకర్యం కలదు. ✆ 98491 95596.

RJY, ILTD, శంభూనగర్‌లో 225 చ॥గ॥ల్లో G+1 బిల్డింగ్, 25 వేలు రెంట్స్ వచ్చే బిల్డింగ్ మరియు ఖాళీ స్థలములు అమ్మబడును. ✆ 93900 61954.

GENERAL

For sale Dasapalla Hills, Visakhapatnam Duplex N/F on 426 Sq.Yrds, Only outright buyers need call. Contact: Ph: 7674838202

ప॥గో॥జిల్లా T.P.గూడెం కొత్తబ్రిడ్జి ప్రక్కన కడకట్లలో 300 చ॥గ॥ స్థలంలో బిల్డింగ్ అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. తూర్పు ఫేసింగ్. ✆ 79746 93758.

KKD, కరణంగారిసెంటర్ దగ్గర 100 చ॥గ॥ E/F Duplex Building. పిఠాపురం హైవేదగ్గర W/F 360 చ॥గ॥ స్థలం అమ్మకం. 9989801618

EENADU Classifieds

డూప్లెక్స్ బిల్డింగ్ & గార్డెన్ అమ్మబడును
నిడదవోలు, విద్యానగర్ పార్క్ రోడ్‌లో పడమర ఫేసింగ్ 480 చ॥గ॥లలో గల డూప్లెక్స్ బిల్డింగ్ మరియు గార్డెన్ అమ్మబడును
✆ 9398108563

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 30 కి.మీ. దూరములో మురారి, గండేపల్లి మధ్య NHకి చేర్చి 100 అ॥ల రోడ్డు ఫేసింగ్‌తో 60 సెంట్లుభూమి అమ్మబడును. (నోబ్రోకర్స్) ✆ 9032988265

PEDDAPURAM

పెద్దాపురం మం. కట్టమూరు నందు సుమారు 11 ఎకరాలు ఏకప్రక్రీగల మెరక వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి: 7993399633

RAJAMAHENDRAVARAM RURAL

కడియం మండలం, మాధవరాయుడు పాలెం పరిధిలో పేపరుమిల్లువెనుక 3 1/2 ఎకరముల భూమి వ్యవసాయంమరియు పరిశ్రమలకు అనువైనది అమ్మకం. ✆7702691117

GENERAL

Industrial Land Sale. 2.60 Acrs (SG), Nidadavole, EG Dist. ✆ 9440143154, 8142961443.

గోపాలపురం కొయ్యలగూడెం నేషనల్ హైవే ఫేసింగ్ 6 ఎకరముల కోకో, కొబ్బరి ఆదాయంలో ఉన్న జోరుతో అమ్మకం కలదు. 98482 08204, 98663 93672.

సామర్లకోట మండలం, నవర గ్రామంలో రియల్‌ఎస్టేట్‌కు అనుకూలంగా ఉన్న 1 ఎకరం పొలం అమ్మబడును. 40 అడుగుల రోడ్‌ను చేర్చి ఉన్నది. ✆ 9866912561

కాకినాడకి దగ్గర కరకుదురులో రోడ్‌కు ఆనుకొని 1.50 ఎ॥ పొలం అమ్మకం. ఇండ్లస్థలాలు, కమర్షియల్‌కు అనువుగా ఉంటుంది. ✆ 9491800990, 9493804766

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

Properties Bazar's @ Kakinada Touch Your Luck, Buy Plot & Win Plot, Free Lucky Draw with Guaranteed Prizes. Cell: 9154184236

కాకినాడ, శాంతినగర్ ఓల్డ్ పోస్టాఫీస్ వీధిలో 666.66 చ.గ. సౌత్‌ఫేసింగ్ Open Site అమ్మకము కలదు. అజ్జరపు హోమ్స్, ✆ 88855 51614, 9989188488

కాకినాడ, సర్పవరం, పోస్టల్ ఎంప్లాయీస్ కాలనీ లేఅవుట్‌నందు ప్లాట్ నెంబరు 69, 311 చ॥గ॥లు N/F స్థలము అమ్మకమునకు కలదు. Cont: 9849379624

కాకినాడ, జగన్నాథపురం వెలిశెట్టివారి వీధి MSN ఛార్టెడ్ స్కూల్ ప్రక్క రోడ్‌లో సౌత్ ఫేసింగ్ 303 గజాలు స్థలము అమ్మకమునకు కలదు. ✆ 94401 27998.

KAKINADA RURAL

కాకినాడ అచ్చంపేట
6 లైన్లు జంక్షన్‌కు 4 KMలో
కేవలం చ॥గజం
6,999/- లు మాత్రమే.
స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ
ఫ్రీ సైట్ విజిట్
6303052488

కాకినాడ, వాకలపూడి, రామకృష్ణానగర్ 4వ వీధిలో వెస్ట్ ఫేసింగ్ 300 చదరపు గజాల స్థలం అమ్మకమునకు కలదు. Cont: 88861 97111, (నో మీడియేటర్స్).

కాకినాడ తిమ్మాపురం సాయిబాబా గుడి వెనుక 480 చ॥గ॥లు నార్త్ వెస్ట్ స్థలం అమ్మకానికి కలదు. Contact Cell: 94907 60982.

కాకినాడ-అచ్చంపేట 6-లైన్ల జంక్షన్‌కు 4 Kmలో కేవలం చ॥గజం 6999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. Cell: 7702566088

కాకినాడ, ఇంద్రపాలెం పెట్రోల్ బంక్ ఎదురుగా South Face 210 చ॥గ॥ ఖాళీస్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి సెల్: 97043 48248.

PITAPURAM

పిఠాపురం, F.K.పాలెం, GUDA Layout Plot No.28, North - East, 240 Sq.yd (40x54). Contact Cell: 95052 85497.

RAJAMAHENDRAVARAM CITY

RJY, AKC College Road, Near Happy Street Park, 202 Sq. yds, LRS Approved South-East Corner Plot for Sale. ✆ 95504 93949.

RJY, లాలాచెరువు, హౌసింగ్‌బోర్డ్ (MIG), వినాయకుడి గుడి, ఆటోస్టాండ్‌కు, మెయిన్‌రోడ్డు దగ్గరలో 266 చ॥గ॥ (40x60), S/F స్థలము అమ్మబడును. ✆ 9951020883

రాజమండ్రి నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చదరపు గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/వాట్సాప్: 80748 57055.

దివాన్‌చెరువు, హైవేకి దగ్గరగా వెస్ట్-సౌత్ కార్నర్ ప్లాటు 300 చదరపు గజాలు 40x60 కొలతలతో ప్లాట్ అమ్మబడును. Cell: 96035 97358.

రాజమండ్రి కోరుకొండరోడ్ P&Tకాలనీ పెట్రోల్‌బంక్ ప్రక్కవీధిలో 626చ॥గ॥ స్థలం & లక్ష్మీవరపుపేటలో 3BHK ఫ్లాట్ 1460Sft. అమ్మకము. ✆ 9494233889

రాజమండ్రి AVA రోడ్, J.N.రోడ్ మధ్యలో శ్రీనివాస్‌నగర్‌లో W/F, 234 చ॥గ॥ (35x60) స్థలం అమ్మకమునకు కలదు. నో మీడియేటర్స్ Cell: 91601 41627

రాజమండ్రి, J.N.రోడ్, వెంకటేశ్వరనగర్‌లో DTCP అప్రూవ్డ్, W/F, 245 చ॥గ॥లు స్థలం అమ్మకం. ✆ 73308 71509, 98487 30306.

రాజమండ్రి, శ్యామలానగర్, ఓంకారవీధిలో 200 చ॥గ॥ల స్థలము అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ Cont. Cell: 93706 00475.

రాజమండ్రి హౌసింగ్‌బోర్డుకాలనీ LIG-52(25x40) 111చ॥గ॥ & LIG-1(25x49) 191 చ॥గ॥ వెస్ట్ ఫేసింగ్ స్థలములు అమ్మబడును. ✆ 83176 56220.

రాజమండ్రి నారాయణపురంలో 140 చ॥గ॥లు, బాబానగర్‌లో 215 చ॥గ॥లు, కొంతమూరులో 200 చ॥గ॥లు స్థలములు అమ్మకం. Cont: 78423 91556.

రాజమండ్రి మున్సిపల్ కాలనీ, రత్నంపేటలో S/F 225 చ॥గ॥లలోని 110చ॥గ॥ల స్థలం (16.5అ. ఫేసింగ్, 60అ. లోతు) అమ్మకం. Cell: 92471 88630.

RJY, AVAరోడ్ పోలీస్ క్వార్టర్స్ వెనుక 102గ॥ W/F బిల్డింగ్ 38L GSL ఎదురుగా 205 గ॥ ఈస్ట్ 13L మాత్రమే నో మీడియేటర్స్ 8977770007

RAJAMAHENDRAVARAM RURAL

RJY గాడాల ఎయిర్‌పోర్ట్ రోడ్‌కి దగ్గరలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌నందు W/F 127.77 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. బ్యాంక్‌లోన్ కలదు. 9515053171

RAJANAGARAM

ఓనర్ డైరెక్ట్‌గా అమ్మే, రెసిడెన్షియల్ ప్లాట్లు రాజానగరం మండల ఆఫీస్ వెనుక, డిటిసిపి అప్రూవ్డ్ లేఅవుట్‌లో స్థలాలు అమ్మబడును. ✆ 96668 94019, 9398083034

RJY, GSL Medical College వెనుక సుగుణ గార్డెన్స్‌లో N/F 243 చ॥గ॥ (35'x62'-6") స్థలం అమ్మకము. Direct party. 9849187941

TUNI

తుని, D.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లే-అవుట్ 40x60 స్థలములు 265 చ॥గ॥ x 4. అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. ✆ 98485 82586, 92474 69099.

తుని, D.మార్ట్‌కి ఎదురుగా NH.5కి ఆనుకొని 3500 గజాలు (60x600) కమర్షియల్ స్థలము అమ్మకంనకు కలదు. నోబ్రోకర్స్. ✆ 98485 82586, 9247469099

GENERAL

మీ భవిష్యత్తుకు అద్భుతమైన పెట్టుబడి!
మంచి విలువ పెరుగుదల కలిగిన ప్లాట్లు
Airport వెళ్ళే 60 అడుగుల రోడ్‌కు ఆనుకొని, తూర్పు మరియు పడమర వున్న Open Plots అమ్మకానికి కలవు
★ 4 ఎంట్రెన్సులు కలిగిన లేఅవుట్
★ 4 వైపులా 30 అడుగుల వెడల్పైన రోడ్లలో ప్లాట్లు కలవు
ఎయిర్‌పోర్ట్ సమీపంలో – తొర్రేడు
మొత్తం 48 ప్లాట్లు విక్రయానికి
ప్లాట్ సైజులు: 175, 180, 190, 200 & 225 చదరపు గజాలు
30 అడుగుల వెడల్పైన రోడ్డుపై ప్లాట్లు
వివరాలకు సంప్రదించండి:
93979 50100

రాజమండ్రి ₹16వేలు ఒక చ॥గజం ని/హైవే ఎదురుగా, నన్నయ యూనివర్సిటీ పక్కన GSL, ని. రాజానగరం, రుడా అప్రూవల్, త్వరలో రేట్ ఛేంజ్. 76748 33422

కాకినాడ డెయిరీఫారం సెంటర్, మెడికల్ ఎంప్లాయీస్ లేఔట్, సాయిబాబా గుడివద్ద రోడ్ ఫేసింగ్ 292 చ॥గ॥ స్థలం అమ్మకం. 9848231348, 9177660009

కాకినాడ, మారుతినగర్, తిమ్మాపురం గ్రామ పంచాయతీ దగ్గర 350 చదరపు గజాల ఇంటి స్థలము అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: ✆ 9849138170.

రెడ్ బ్రిడ్జ్ దగ్గర, గౌడ ఫంక్షన్ హాల్ ఎదురుగా 2 సైడ్స్ రోడ్ ఉన్న 5 సెంట్ల హౌస్ ప్లాట్. సెంట్ ధర Rs.12 లక్షలు. సంప్రదించండి: 9493961490

కోరుకొండ, పశ్చిమగోనగూడెం మెయిన్‌రోడ్, ఈస్ట్ & వెస్ట్ ఫేసింగ్‌లో 1000 చ॥గ॥ కమర్షియల్ స్థలం అమ్మకమునకు కలదు. సం॥ 95055 34446.

తూ॥గో॥జిల్లా, రావులపాలెం దగ్గర ఆత్రేయపురంలో తూర్పుఫేసింగ్ 638 చ॥గ॥ (33అ x 174అ) స్థలం అమ్మబడును. Cell: 8019185145, 9393872125.

కమర్షియల్ సైట్ అమ్మకం
కాకినాడ దగరలో పెనుకుదురు - కరప మెయిన్‌రోడ్‌కు చేర్చి సౌత్ ఈస్ట్ కార్నర్ 1200 చ॥గ॥లు ఏక మొత్తంగా గాని, విడిగా గాని, అమ్మకమునకు కలదు.
Cont :73965 27277

ఖాళీస్థలం అమ్మకం. పెద్దాపురం పట్టణం TTD కళ్యాణమండపం రోడ్ వరహాలయ్యపేటలో 192 చ॥గ॥ స్థలం అమ్మకం. ✆ 8328310691, 9177311445

కాకినాడ, ఉండూరు DTCP లేఔట్, SVRనగర్ 249 చ॥గ॥ (నార్త్/వెస్ట్ రోడ్స్), 198 చ॥గ॥ (ఈస్ట్ రోడ్) Rs.9,000/- Per Sft. అమ్మకం. ✆ 9444051599

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

కాకినాడ కొత్తపేట రైతు మార్కెట్ ఎదురుగా 101గ॥లో E/F షాపు + 2రూమ్స్ కమర్షియల్ బిల్డింగ్ అమ్మకానికి (ధర 85లక్షలు) Negotiable 9014069574

రాజమండ్రి, నల్లమందుసందు, గీతా అప్సర థియేటర్ వెనుక E/Fలో G+3 కమర్షియల్ బిల్డింగ్ 47 చ॥గ॥లలో ఉన్న బిల్డింగ్ అమ్మకం. సం॥ 95300 69999.

LEASE

GENERAL

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ Cell: 98485 31544. bit.ly/4rMldEv

PROPERTY FOR SALE

GENERAL

1. Running Hotel on One Acre on Puri Sea Beach Odisa. 2. Fish Tank Project on 250 Acres Near Berehampur. Odisa ✆ Pravakar Mohanty 9937393800, 9437111126.

AGRICULTURE LANDS

GENERAL

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

TO LET

అమలాపురం, భూపయ్య అగ్రహారం మెయిన్ రోడ్, 3 BR సర్వెంట్ రూమ్‌తో గ్రౌండ్ ఫ్లోర్ & 2 BR మొదటి ఫ్లోర్, తూర్పు, ఫ్యామిలీ/ ఆఫీస్. ఫోన్: 9963412324.

COMMERCIAL

కాకినాడ జిల్లా, జగ్గంపేట, Nr.కృష్ణవరం టోల్‌గేట్ NH-16 ఫేసింగ్ 3 ఎ॥ స్థలంలో 4000 Sft. గొడౌన్ 75 HP పవర్, పార్కింగ్‌తో అద్దెకు. Cont: 99890 41637

రాజమండ్రి మెయిన్‌రోడ్, పెద్ద మసీదు పక్కన 400 sft గ్రౌండ్ ఫ్లోర్ షాపు (పాత సంగీత మొబైల్స్ ఉన్న షోరూం) అద్దెకు కలదు. ✆ 78424 28888.

COMMERCIAL TO-LET
రాజమండ్రి, గోరక్షంపేట, శీలం నూకరాజు కాంప్లెక్స్ రోడ్, సాయిబాబా గుడి ఎదురుగా
గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్ (1900 Sft) N/E కార్నర్.
✆98197 38569

కాకినాడ, భాస్కర్‌నగర్ టెంట్‌హౌస్ పక్కన గ్రౌండ్‌ఫ్లోర్ (30x60) కమర్షియల్ స్పేస్ అన్నివసతులతో అద్దెకు ఇవ్వబడును. వివరాలకు: 9246631213, 9030166990

రాజమండ్రి మెయిన్‌రోడ్, టౌన్‌హాల్ రోడ్‌లో కోడూరి హైట్స్ నందు 13Ft. x 22Ft. 276 అ॥లు షాపులకు, ఏజెన్సీలకు, ఆఫీసులకు అద్దెకు. 7893917043, 7680962992.

EENADU
for Advertisement
Contact:
8008597607

COMMERCIAL TO-LET
రాజమండ్రి దానవాయిపేటలో ఇన్సూరెన్స్, ఫైనాన్స్, బ్యాంక్స్, ఇన్స్టిట్యూట్స్, ఆఫీసులకు, స్కిన్ & డెంటల్ హాస్పిటల్స్ అనుకూలమైన 1600 SFT, సెల్లార్ పార్కింగ్ తో 1st ఫ్లోర్ నందు అద్దెకు కలదు.
✆ 83673 36739

రాజమండ్రి, బొమ్మూరు GPR రోడ్డులో 3600 Sq.ft. (40x90 కొలతలతో) గొడౌన్ అద్దెకు కలదు. Contact Cell: 93940 79375.

RJY, రాజా థియేటర్ వెనుక P&Tకాలనీలో 3ఫ్లోర్స్ ఒక్కొక్కటి 1150Sft. లిఫ్ట్, కార్ పార్కింగ్లతో కమర్షియల్‌గా అద్దెకు. ✆ 9346435874, 9848337936.

రాజమండ్రి తిలక్‌రోడ్, SBI దగ్గర నార్త్, ఈస్ట్ కార్నర్ 1st ఫ్లోర్ 1700sft, 2nd ఫ్లోర్ 1700sftతో ఆఫీసులకు, హాస్పిటల్స్‌కు అనుకూలమైనది అద్దెకు ✆ 99497 55669

TO-LET
Rjy దివాన్‌చెరువు మెయిన్‌రోడ్డు సెంటర్ సేషనల్ హైవేని చేర్చి ఉత్తర ఫేసింగ్ 106 అడుగుల వెడల్పు, 135 అడుగులు లోతు వెరసి సుమారు 1600 చదరపు గజాలు వ్యాపారాలకు అనువైనది అద్దెకు కలదు.
Cont: 93347 79999

SECOND SALE

రాజమండ్రిలో హాస్టల్ ఫర్నిచర్ అమ్మబడును (6/4 చెక్క మంచాలు, 6/3 ఐరన్ మంచాలు, ఫ్యాన్స్, ట్యూబ్‌లైట్స్, ఐరన్ షెల్ఫ్‌లు). ✆ 94937 15552

JOBS

WANTED
KARUNYA GROUP OF INSTITUTIONS
(Reputed Nursing Institutions established since 2004 – over 22 years of excellence)
Applications are invited for the following Teaching and Non-Teaching positions:
TEACHING STAFF
• M.Sc. (Nursing) – 4 Nos.
• B.Sc. (Nursing) – 4 Nos.
(Lodging and boarding facilities will be provided for eligible candidates)
NON-TEACHING STAFF
CLERK – 2 Nos.
(with knowledge of Computers - MS Office)
Interested candidates may send their resume to: goabedin@gmail.com
Walk-in-Interview
DATE: 16-02-2026 to 21-02-2026 (Monday to Saturday)
TIME: 9:00 AM to 4:00 PM
Bring original certificates and photocopies for verification.
VENUE MOTHER THERESA COLLEGE OF NURSING
Sagar Complex, Seven Hills Road, Opp. Pallam Raju Nagar, Road No.1, Kakinada - 533001, A.P.
Contact: 9492802345, 9247255155

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanucth@gmail.com

NEED A Computer Operator with Photo Editing Skill and Excel knowledge for a Reputed Export Company based in Rajahmundry. 98481 65501.

Wanted Telecallers for reputed Overseas Edu Consultancy in Rajahmundry. Exp preferred. ✆ 98521 59999.

Wanted Staff MNC Software Company Role: Data Analyst (Training & Placement) Q: B.Tech, Degree, MCA, MBA, 2021 to 2025 Batches only Salary: 50K ✆ 8179805919.

WANTED Telecallers & Admission Counsellor for reputed organisation. AVA Road, Rjy, MinimumQua: Any Graduation. 90636 44405

LLM/ Ph.D in Law / Med & MBA Faculty / Site Supervisor / Engineer, Accountant - Burugupudi Prakashnagar, Rajamahendravaram. Cont: 94916 06933.

WANTED Office Assistant (M/F) having good computer and communication skills required at Rajahmundry Attractive salary and other allowance offered. ✆ 80746 49818.

Wanted Marketing Executive (Male) for a publishing house at Kakinada only. Informatix 98663 35989, 94403 44788

WANTED: CAD Designers, Marketing Executives, Graphic Designers, Office Assistant. ✆ 95535 30022.

శ్రీవెంకట్రామ రైస్‌మిల్‌లో పని చేయుటకు పబ్లిక్ అకౌంటెంట్ & అకౌంటెంట్ కావలెను. మంచిజీతం. గుమ్మిరేగుల, రౌతులపూడి మం. 9866091891, 9256565256

డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. MS ఆఫీస్, టైపింగ్‌లో పరిజ్ఞానం, పూర్తి వివరాలతో ఈనెల 16 నుండి 21 లోపు (10 am to 4 pm) సంప్రదించండి. సాగర్ కాంప్లెక్స్, సెవెన్ హిల్స్ రోడ్, సాంబమూర్తినగర్ 5వ వీధి, కాకినాడ-1, ✆ 92472 55155, 94928 02345.

WANTED
ఇంట్లో ఉండే మహిళా వంటకారి కావలెను.
ఆర్యవైశ్య (లేదా) బ్రాహ్మణ సంఘానికి చెందిన వారికి ప్రాధాన్యం.
9281422480

టూ-వీలర్ ఇంజిన్ వర్క్ 100% తెలిసిన ఫ్లోర్ మ్యాన్ కావలెను. జీతం: రూ.30,000/-. Contact: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ-వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

టూ-వీలర్ హెల్పర్స్ కావలెను. జీతం: రూ.15,000 + రూ.3,000. Contact: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ-వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

రాజమండ్రి ప్రముఖ టాయ్స్ షోరూం నందు పనిచేయుటకు మేనేజర్స్ (F), Qua: MBA, క్యాషియర్స్, సేల్స్ బోయ్స్, సేల్స్ గరల్స్ కావలెను. Contact Cell: 91820 02048.

RJY ప్రముఖ టాయ్స్ షోరూం నందు టాయ్స్ రిపేర్ చేయుటకు టెక్నీషియన్ (క్వాలిఫికేషన్ ఏదైనా పర్వాలేదు) (పార్ట్ టైం/ఫుల్ టైం) కావలెను. Contact: 91820 02048.

కుక్స్, బేబీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ 10 /12 /24 గంటలు. జీ॥ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

రాజమండ్రి ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూం నందు పనిచేయుటకు బాయ్స్ (హెల్పర్లు) కావలెను. ESI + PF సదుపాయం కలదు. Cell: 94947 11544, 97017 30347.

రాజమండ్రిలో మహాలక్ష్మి మార్కెట్ నందు పనిచేయుటకు అనుభవం గల ఎలక్ట్రీషియన్ కావలెను. మంచి జీతం, రెజ్యూమ్ వాట్సాప్: 99005 39944, 99124 01164

కాకినాడ టూవీలర్ ఎలక్ట్రికల్ (ఏదర్) షోరూంలో చేయుటకు Service Advisors, Technicians, Sales Executives కావలెను. Contact: 80088 84256.

ప్రముఖ రియల్ ఆఫీస్ వైజాగ్, RJY నందు ఓపెన్ సైట్స్ సేల్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్ లీడర్స్, రిటైర్డ్ ఎంప్లాయిస్ (M/F) కావలెను. (Mly 2 lakhs ప్యాకేజీ + MFI T&C) అర్హులు. ✆ 93980 33529

URGENTLY REQUIRED
Assistant manager accounts
Work Location: Rajamundry,Kakinada & Srikakulam
HKMCF-AP
GAMBHEERAM,VSP
Contact : 8790160114
Email:hrexecutive@hkmvizag.org
Send your CV's to the contact details above

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ:18K to 20K. ✆ 96404 00073, 98485 71888.

రాజమండ్రి T.నగర్‌లో మాషాపు నందు పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్ (Male) కావలెను. కార్ డ్రైవింగ్ వచ్చి ఉంటే మంచిది. ✆ 98480 11672.

కమర్షియల్ బొలేరో నడుపుటకు అనుభవం గల డ్రైవర్ కాకినాడలో కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 74169 41468, 80080 34365.

ఇంటిపని, వంటపని, గార్డెనింగ్ చేయుటకు మనుషులు కావలెను. వసతి సౌకర్యం కలదు. రుషికొండ, వైజాగ్. Contact Cell: 98481 29992.

మార్కెటింగ్ కొరకు మంచి జాబ్ చక్కని వాక్చాతుర్యం బాధ్యత నిజాయితీ గలవారు & మార్కెటింగ్ మేనేజర్ వెంటనే కావలెను. ✆ 7396110551, 9542631635.

WANTED
A LEADING FINANCIAL SERVICES MARKETING COMPANY REQUIRES
AREA MANAGER
FOR SELLING MOTOR INSURANCE
CTC Rs.3.5-4.5 LACS/ANNUM
PREFERABLY FROM GENERAL INSURANCE COMPANIES OR INSURANCE BROKING COMPANIES WITH 3 TO 4 YEARS OF EXPERIENCE.
LOCATION
AMALAPURAM, RAJAHMUNDRY and KAKINADA
send your RESUME to
resume@skiretail.in
✆ 9840335849
Ski Retail Capital limited
No.1, Sambandam Street, T Nagar Chennai-600017.

RJY దానవాయిపేటలోని ప్రదీప్ డయాబెటిస్ సెంటర్‌లో పనిచేయుటకు ల్యాబ్‌టెక్నీషియన్స్, లేడీ రిసెప్షనిస్ట్, ఆయాలు, వాచ్‌మెన్, వంటమనిషి కావలెను. ఆసక్తి, అనుభవం కలవారు సంప్రదించండి. ప్రదీప్ డయాబెటిస్ సెంటర్, బైపాస్‌రోడ్, దానవాయి పేట, రాజమండ్రి.

జ్యూవెలరీ షోరూంలో సేల్స్‌గర్ల్స్ కావలెను. Q:10th, 15Kజీతం. హాస్టల్ వసతి, ఫొటో బయోడేటాతో వాట్సప్ 9494794886. sravanagold5@gmail.com

సీసీటీవీ కెమెరా ఫిట్టింగ్‌కి ఫ్రెషర్స్ కావలెను (ఫీల్డ్ వర్క్) శాలరీ 15000/ & etc., ఆఫీస్ (గుంటూరు & హైదరాబాద్). ✆ 9731722666, 9731567105

రాజమండ్రి, దానవాయిపేటలోని కిఫి హాస్పిటల్ నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ (F), నర్సులు (F) కావలెను. ✆ 85005 23456.

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్ నందు పని చేయుటకు డేటాఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Qul: డిగ్రీ. ✆ 99898 76799.

ప్రముఖ R.K.రెసిడెన్సీ లాడ్జినందు పని చేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్ సర్వీస్ బాయ్స్ కావలెను. పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్. Contact Cell: 80085 34444.

WANTED
1. SENIOR LECTURERS FOR JEE MAINS & EAPCET
✦MATHEMATICS
✦ PHYSICS ✦ CHEMISTRY
SALARY NO BAR FOR DESERVING CANDIDATES
2. JUNIOR LECTURERS
✦MATHEMATICS
✦PHYSICS✦CHEMISTRY
3.ADMINISTRATIVE STAFF
4. FIELD STAFF
✦QUL:- P.G, B.TECH OR DEGREE
MEGHA JUNIOR COLLEGE
KAMBALACHERURUVU PARK, RAJAHMUNDRY
9347950004

AMPలో అమలాపురం ఫైవ్ స్టార్ హోటల్‌నందు రిసెప్షనిస్ట్‌గా పని చేయుటకు చదువుకున్న ఇంగ్లీషు, హిందీ, కంప్యూటర్ వచ్చిన అమ్మాయిలు, అబ్బాయిలు కావలెను. ✆ 8688509844, 8143114958.

దేవరపల్లి, శ్రీకన్య లాడ్జిప్రక్కన సాయినాథ్ ఆటో కన్సల్టెన్సీ నందు పని చేయుటకు లేడీ టెలికాలర్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆7508027999, 9696226226

రాజమండ్రిలో ప్రముఖ బ్యాంకింగ్‌సంస్థకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ పురుషులు కావలెను. వయస్సు 25-45 సం॥, అనుభవం, బైక్ గలవారు సంప్ర॥ 6305940679.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

రాజమండ్రిలో డెంటల్ ల్యాబ్‌లో పని చేయుటకు Executives కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ/ బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ Local Only. Contact: 99595 99665, 98667 70040

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను/పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

కాకినాడ అశోక్‌నగర్ ఫంక్షన్‌హాల్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్ మరియు గార్డెన్ నందు పనిచేయుటకు పనిమనిషి కావలెను. Contact: 96429 20999

రాజమండ్రిలో కోస్టల్ కార్డియాక్ & మెటర్నిటీ సెంటర్ (Dr. బొమ్మిరెడ్డి సుధ గారు) నందు ల్యాబ్ టెక్నీషియన్ Qlf: ఇంటర్ MLT/ B.Sc MLT నర్సులు Qlf: ANM/ GNM/ B.Sc నర్సింగ్, OP Assistant (Male) Q: 10th మరియు Receptionist (Female) Qlf: డిగ్రీ కావలెను. Please whats app your resume to 98852 11122/ 90008 22229

బిజినెస్ ఎగ్జిక్యూటివ్: నిడదవోలులో పనిచేయుటకు టూవీలర్ కలిగిన 30 సం॥ల లోపు వారు కావలెను. Cont. Cell: 94914 94488.

డీటీపీ ఆపరేటర్, ఫొటోషాప్, పేజ్‌మేకర్‌లో అనుభవం కలిగి నిడదవోలులో పనిచేయుటకు 30 సం॥లలోపు వారు కావలెను. జీతం: ✆ 15000-20000/- Cont. Cell: 94914 94488.

రాజమండ్రి సిటీ చుట్టుపక్కల ప్రాంతాల్లో SBI LIFE దానవాయిపేటలో ఉద్యోగ అవకాశాలు/ నియామకాలు Onrole జాబ్. Q: ఇంటర్ ఆపైన, జీతం: 25,000+ PF+ HI+ LI. ✆ 73964 43330

ప్రముఖ కంపెనీలో బీమవరం, తణుకులో పని చేయుటకు సూపర్‌వైజర్స్ (డిగ్రీ) మరియు లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ (MS Word) కావలెను. 98499 98529.

ఏజెన్సీ ఏరియాలోని అడ్డతీగలలో పని చేయుటకు అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్, బ్యూటీషియన్ ట్రైనర్, సెల్‌ఫోన్ రిపేరింగ్ ట్రైనర్ కావలెను. సంప్రదించండి: ✆ 63027 24411.

ACCOUNTING

Required Accountant- AICL Kakinada. Candidate with experience in Accounting software tally ERP.9/ invoices/e way bills purchase/ sales/ stock/ import/ GST/ TDS/ TCS/ Custom, Maintain complete branch accounting. SAP knowledge would be added advantage. Interested candidates with above experience in the field can submit the CV's to: Email (vinay@aicltd.in /hyderabad@aicltd.in) Website: www.aicltd.in / Call: 7093503699, 8008307733.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్ నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గ టూర్స్. ✆ 94901 19768

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-10 పై
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కోకనాడ గోల్డ్ కప్ హాకీ విజేత ఇండియన్ నేవీ

మసీదు సెంటర్ (కాకినాడ): కోకనాడ గోల్డ్ కప్ హాకీ టోర్నమెంట్ పురుషుల విభాగ విజేతగా ఇండియన్ నేవీ జట్టు నిలిచింది. కాకినాడ డీఎస్ఏలో కోకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్(సీసీఎస్‌సీ) ఆధ్వర్యంలో ఈనెల 4న ప్రారంభమైన పోటీలు శనివారం ముగిశాయి. తుదిపోరులో ఇండియన్ నేవీ, సౌత్ సెంట్రల్ రైల్వేస్ జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. 5-3 గోల్స్‌తో ఇండియన్ నేవీ జట్టు విజయం సాధించింది. మూడోస్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో ఒడిశా నేవల్ టాటా హాకీ జట్టుపై 4-2తో పంజాబ్ నేషనల్ బ్యాంక్ జట్టు గెలిచింది. ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథులుగా తెదేపా నాయకుడు ఎం.నరసింహరాజు, ఒలింపియన్, అర్జున అవార్డీ ఎన్.మహమ్మద్ రియాజ్, ఒలింపియన్ సత్తి గీత, హాకీ ఆంధ్ర కార్యదర్శి వి.హర్షవర్ధన్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.రవి చంద్రప్రసాద్ తదితరులు హాజరై ట్రోఫీలు అందించారు. విజేత జట్టుకు రూ.3లక్షలు, ద్వితీయస్థానంలో నిలిచిన జట్టుకు రూ.2లక్షలు, తృతీయస్థానంలో నిలిచిన జట్టుకు రూ.లక్ష చెక్కులను పంపిణీ చేశారు. ట్రైబల్ స్పోర్ట్స్ అధికారి ఎస్వీ రమణ, ఇన్‌కమ్‌టాక్స్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ రత్నాకర్, ఎన్ఈసీ మెంబర్ ఆఫ్ ఏఐఎస్ జీఈఎఫ్ శాంతిశ్రీ, శాప్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు, మాజీ ఇన్‌కమ్‌ట్యాక్స్ ఆఫీసర్ పి.వెంకటేశులు, బి.వెంకటరత్నాకర్, అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడు డి.మురళీకృష్ణ, హాకీ ఆంధ్ర సంయుక్త కార్యదర్శి వి.రవిరాజు క్లబ్ అధ్యక్షుడు బాబ్జీ, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి (అడ్మిన్) సుధారాణి, పీడీలు లంకా జార్జి, సూరి బాబు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి)		18,500
పాతకాయ:	గండేరా	30,500
	గటగట	29,000
కొత్తకాయ:	గండేరా	30,000
	గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి): పాత (ముక్కుడు) కాయ		20,000-21,000
కొత్త (పచ్చి) కాయ		16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు		5,000
కిలో		350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్నికులాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (15 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

విజేతలైన ఆదిత్య విద్యార్థులను అభినందిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఆదిత్య శేషారెడ్డి, డైరెక్టర్లు శృతిరెడ్డి, సుగుణరెడ్డి తదితరులు

అంతర్జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో ప్రతిభ

గాంధీనగర్, న్యూస్‌టుడే: స్మార్ట్ జీనియస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో ఆదిత్య విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. 2025-26 సంవత్సరానికి నిర్వహించిన పోటీల్లో వివిధ దేశాలకు చెందిన సుమారు పదివేల మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా వారిలో వేయిమంది ఎంపికయ్యారని, అందులో 686 మంది (68.6 శాతం) ఆదిత్య పాఠశాలలకు చెందినవారేనని స్మార్ట్ జీనియస్ ఛైర్మన్ రాజ్యలక్ష్మి తెలియజేశారు. వీరంతా శనివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఆదిత్య విద్యా సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ శృతిరెడ్డి, సుగుణరెడ్డి హాజరయ్యారు. విజేతలు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందాన్ని వారు అభినందించారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలు

ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు అందరికీ ఆ మహాశివుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ.. అందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు..



P.V.V.S.N.మూర్తి
నెల్లిపాక రేంజ్ మరియు రేంజ్ సిబ్బంది

గురుకుల పాఠశాలకు ఇన్వర్టర్ బహూకరణ

ఇన్వర్టర్ బహూకరిస్తున్న పూర్వ విద్యార్థులు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలుర)లో 1998-99 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులంతా శనివారం సమావేశమయ్యారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. సమష్టిగా నిధులు సేకరించి ఇన్వర్టర్ కొనుగోలు చేసి, ప్రిన్సిపల్ వెంకయ్యకు అందచేశారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పండురెడ్డి, లచ్చిరెడ్డి, విశ్వనాథం, రామారావు, కృపాకాంత్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

వార్షికోత్సవంలో పాల్గొన్న ఏపీఎం శ్రీరాములు, సీసీలు, వీవోఏలు

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేయూతనందిస్తుందని రంపచోడవరం వెలుగు ఏపీఎం శ్రీరాములు తెలిపారు. స్థానిక రెడ్డిపేటకు చెందిన అల్లూరి స్వయం సహాయక సంఘం వార్షికోత్సవాన్ని శనివారం వీవోఏ కమలకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కోసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏపీఎం శ్రీరాములు మాట్లాడుతూ సంఘాలు తీసుకొన్న రుణాలను ఎప్పటికప్పుడు బ్యాంకులకు కట్టాలన్నారు. 30 ఏళ్లుగా సంఘాన్ని ఏ ఆటంకం లేకుండా నడిపిస్తున్నందుకు సంఘ సభ్యులను అభినందించారు. వెలుగు సీసీ పద్మ, వీవోఏలు బషీర, వరలక్ష్మి, గౌసియాబేగం, సీతమ్మ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఆర్థిక సాయం

క్రీడాకారులకు చెక్కు అందిస్తున్న గాంధీబాబు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన పేద గిరిజన విద్యార్థినులకు రేఖపల్లి ఏఎస్‌డీఎస్ సంస్థ డైరెక్టర్ గాంధీబాబు ఆర్థికంగా అండగా నిలిచారు. ఈనాడులో ఈనెల 13న ప్రచురితమైన 'కుస్తీపట్టి... పతకాలు కొట్టి!' కథనానికి ఆయన స్పందించారు. కొండంత నైపుణ్యమున్నా, ఆర్థిక సమస్యల వల్ల పోటీలకు అవసరమైన సామగ్రిని కొనలేని వారి పరిస్థితిని తెలుసుకున్నారు. శనివారం తన కార్యాలయానికి క్రీడాకారులు సురేఖ, సరిత, శ్రావణి, ప్రధానోపాధ్యాయురాలు సునీత, పీడీ శివకుమార్‌లను పిలిచి అభినందించారు. పోటీలకు దుస్తులు, బూట్లు, ఛార్జీల నిమిత్తం ఆయన క్రీడాకారులకు రూ.15వేల చెక్కును అందించారు. జాతీయ స్థాయి పోటీల్లో సత్తాచాటి, పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

అమరవీరుల త్యాగం మరువలేనిది

కూనవరం, న్యూస్‌టుడే: దేశ రక్షణలో అమరులైన వీర జవానుల త్యాగాలు మరువలేనివని టేకులబోరులోని మాంటిస్సోరి పాఠశాల ప్రిన్సిపల్ విక్కీసింగ్ అన్నారు. పుల్వామా దాడి జరిగినప్పటి నుంచి ఫిబ్రవరి 14ను బ్లాక్ డేగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి టేకులబోరు నుంచి కూనవరం కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. జవానుల నమూనా శవపేటికల వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన దేశ రక్షణలో సైనికుల పాత్ర, వారి త్యాగాలను వివరించారు.

కొవ్వొత్తులతో ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

విద్యాభివృద్ధికి లోకేశ్ ఎనలేని కృషి

రంపచోడవరం, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి మంత్రి లోకేశ్ విశేష కృషి చేస్తున్నారని అరకు పార్లమెంటు తెదేపా ఉపాధ్యక్షుడు అడబాల బాపిరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయడం అభినందనీయమన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంతో పాటు భవనాలు లేని పాఠశాలలకు పక్కా భవన నిర్మాణాలకు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల్లో కేవలం ఐదుగురు ఏఎన్‌ఎంలు మాత్రమే ఉండడంతో పిల్లలకు అనారోగ్యం వస్తే ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారిని భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: సమాజంలో నానాటికీ సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, వాటితో ప్రతిఒక్కరు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పాడేరు సైబర్ క్రైం సీఐ వెంకటరమణ పిలుపునిచ్చారు. శనివారం మారేడుమిల్లిలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుతం ప్రతిఒక్కరి వద్ద చరవాణుల వినియోగం విపరీతంగా పెరిగిందని, దీనిని ఆసరాగా చేసుకుంటున్న సైబర్ నేరగాళ్లు అనేక రకాల సందేశాలు పంపిస్తూ మోసగిస్తున్నారని అన్నారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే సందేశాలు, లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. అలా చేస్తే మీ బ్యాంకు ఖాతాల్లోని నగదు మాయం అవుతుందన్నారు. బ్యాంకుల నుంచి ఫోన్ చేస్తున్నామంటూ ఫోన్‌లకు వచ్చే ఓటీపీలను అడగడం కూడా జరుగుతుందని అటువంటి వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మారేడుమిల్లి సీఐ టి.గోపీనరేంద్రప్రసాద్, ఎస్సై కె.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సైబర్‌క్రైం సీఐ వెంకటరమణ

సీపీఐ పార్టీ విజయంపై హర్షం

ఎటపాక, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో సీపీఐ విజయం సాధించడంతో ఎటపాక మండలంలోని సీపీఐ బృందం హర్షం వ్యక్తం చేశారు. సీపీఐ నాయకులు కందుకూరి స్వర్ణ, ఎలిశాల నాగరాజు, వాసం రాము, వల్లభనేని సత్యనారాయణ, సర్పంచ్ గడ్డం భద్రమ్మ, ఎంపీటీసీ కంటె రాజు శనివారం ఒక విడదల చేశారు. కొత్తగూడెంలో విజయానికి కృషి చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకి అభినందనలు తెలిపారు.

పునరావాసం.. సమస్యలతో సావాసం

దేవీపట్నం, న్యూస్‌టుడే: దేవీపట్నం మండలం పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాలైన ఏనుగులగూడెం, అగ్రహారం, మంటూరు గ్రామాలకు చెందిన 350 కుటుంబాలకు ఇందుకూరు-1లో పునరావాస కాలనీ నిర్మించారు.

తీరని సమస్యలు..

అయితే ఇందుకూరు నుంచి ఆ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి రాళ్లు తేలి అధ్వానంగా మారడంతో నిత్యం రాకపోకలు సాగించడానికి తీవ్ర అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో పునరావాస కాలనీ నుంచి బయటకు వచ్చే మురుగునీరుకు డ్రెయినేజీ లేకపోవడంతో దుర్వాసనతో ఇబ్బందులు తప్పడం లేదని కాలనీ వాసులు చెబుతున్నారు. కొన్ని చోట్ల మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని కోరుతున్నారు.

వసతులు లేని శ్మశానవాటిక ఇదే..

శ్మశానవాటికలో వసతులేవి..

ఇందుకూరు-1 పునరావాస కాలనీకి సమీపంలో శ్మశానవాటిక దాదాపు ఎకరం స్థలం చూపించారు. అయితే అక్కడ నీటి సదుపాయం లేదు. అంత్యక్రియలు నిర్వహించడానికి ఏ విధమైన వసతులు లేకపోవడంతో చివరి మజిలీకి కష్టాలు తప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంత్యక్రియలు పూర్తయ్యే వరకూ చెట్ల కిందే ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు.

పునరావాస కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి రాళ్లు తేలి అధ్వానంగా

ఉపాధి అవకాశాలు కల్పించాలి

ముంపు గ్రామాల నుంచి పునరావాస కాలనీలకు వచ్చాక వారికి స్థానికంగా పనులు లేక ఇక్కట్లు తప్పడం లేదు. కొంతమంది మైదాన ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు. మరికొందరు చేపలు చెరువు పనులకు వెళ్తున్నామని ఆరోగ్య సమస్యలు రావడంతో తిరిగి ఇళ్లకు రావాల్సిన పరిస్థితి నెలకొంటుందని చెబుతున్నారు. కాలనీలోనే ఉపాధి అవకాశాలు కల్పించాలని నిర్వాసితులు కోరుతున్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

చింతూరు, న్యూస్‌టుడే: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రంపచోడవరం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మురళీ గంగాధర్ తెలిపారు. శనివారం నర్సింహాపురం బాలికల ఆశ్రమ పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. చట్టాలపై అవగాహన ఉన్నప్పుడు తప్పు చేయాలంటే ఆలోచిస్తారని, దీంతో చట్టవిరుద్ధమైన పనులు, నేరాలకు పాల్పడే అవకాశం ఉండదని వివరించారు. విద్యార్థులకు బాల్య వివాహాలు, పోక్సో, గృహహింస చట్టాలపై అవగాహన కల్పించారు. ఎస్సై రమేశ్, న్యాయవాదులు ఇల్లా చిన్నారెడ్డి, మడివి రవితేజ, ధర్మాల లక్ష్మీనారాయణ, హెచ్‌ఎం కృష్ణకుమారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి మురళీ గంగాధర్

శబరి, గోదావరి నదుల సంగమంలో నీరు ఇలా

నిండుకుండలా సంగమం

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు వెనుక(బ్యాక్‌వాటర్) నీటిమట్టం రోజురోజుకు పెరుగుతోంది. నాలుగు రోజుల క్రితం వరకు ఇసుక తెన్నెలతో తక్కువ నీటితో ఉన్న శబరి, గోదావరి సంగమం ఇప్పుడు నిండుకుండలా కనిపిస్తుంది. ఇప్పటికే ఒడ్డున వేసిన కొన్నతోటలు వరద ముంపునకు గురయ్యాయి. ఆయిల్ ఇంజన్లు కూడా వరదనీటిలో మునిగిపోయాయి. వేసవి వస్తున్న సమయంలోనే ఇలా ఉంటే, రాబోయో వర్షాకాలంలో మన పరిస్థితి ఎలా ఉంటుందోనని పోలవరం ముంపువాసులు ఆందోళన పడుతున్నారు.

రామయ్యను దర్శించుకున్న జిల్లా న్యాయమూర్తి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: రెండో భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీరామగిరి రామాలయాన్ని శనివారం జిల్లా న్యాయమూర్తి మురళీ గంగాధరరావు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అర్చకులు పురుషోత్తమాచార్యులు ఆలయ సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేశారు. ఎస్సై సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో వారికి బందోబస్తు ఏర్పాటు చేశారు.

రామాలయంలో పూజలో కుటుంబ సభ్యులతో న్యాయమూర్తి

రంపలో వైద్య శిబిరం ఏర్పాటు

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంప శివాలయం వద్ద సీతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని శిబిరాన్ని నిర్వహించినట్లు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా. కెవిన్ తెలిపారు. రోగులకు వైద్య సేవలను అందించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు పద్మ సుహాసిని, శైలజ, ఎంఎల్‌హెచ్‌పీ మాధవి, మహిళా పోలీసు లావణ్య, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితునికి సామగ్రి వితరణ

ఎటపాక, న్యూస్‌టుడే: మండలంలోని నల్లకుంట గ్రామానికి చెందిన అగ్నిప్రమాద బాధితులైన నూపా శంకర్ కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం, ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థల ప్రతినిధులు రూ.12 వేల విలువైన నిత్యావసరాలు, రూ.6 వేల నగదును శనివారం అందజేశారు. సంస్థ ప్రతినిధి డాక్టర్ కాంతారావు, కార్యదర్శులు కమలకుమారి, సిద్ధారెడ్డి, మెంటర్ నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

పల్లకీలో పంచలోహ విగ్రహాల గ్రామోత్సవం

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచిన శివపార్వతుల పంచలోహ విగ్రహాలను పల్లకీలో రంప శివాలయానికి శనివారం ఊరేగింపుగా తీసుకెళ్లారు. శివపార్వతుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అయితే గతంలో ఈ విగ్రహాలు చోరీకి గురయ్యాయి. ఆలయంలో భద్రత లేకపోవడంతో వీటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జాతర అనంతరం తిరిగి స్టేషన్‌కు తీసుకువెళ్తారు. మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, సీఐ సన్యాసినాయుడు, ఎస్సై వెంకటరావు, ధర్మ ప్రచార భక్తమండలి సమన్వయకర్త నల్లమిల్లి వెంకటరామారెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

ఇలా ఉంటే సాగునీరు పారేదెలా ?

రంపచోడవరంలో ఉన్న ముసురుమిల్లి ప్రాజెక్టు నుంచి దేవీపట్నం మండలంలోని అయిదు వేల ఎకరాలకు సాగునీరు ప్రవహిస్తుంది. అయితే ఈప్రాజెక్టు నుంచి వచ్చే సాగునీరు పారే కాలువలకు పూడికతీత పనులు లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. చిత్రంలో ఫజుల్లాబాద్ వద్ద సాగునీరు వెళ్లే కాలువలో గడ్డి, తుప్పలు పేరుకుపోయి ఇలా ఉంది. ఇప్పటికైనా అధికారులు కాలువల్లో పూడికతీత పనులు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, దేవీపట్నం

అధ్వానంగా విగ్రహాల పరిసరాలు

దేశానికి స్వాతంత్య్రం తీసుకువచ్చిన మహనీయుల విగ్రహాల పరిసరాలు చెత్తతో నిండి, తుప్పలు పెరిగిపోయాయి. అయినప్పటికీ ఏ అధికారి పట్టించుకోవడం లేదు. రంపచోడవరంలోని స్థానిక అంబేడ్కర్ కూడలి వద్ద ఉన్న మహాత్మాగాంధీ, అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్ విగ్రహాలు ఉన్న ప్రాంతమంతా అపరిశుభ్రంగా తయారైంది. తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, రంపచోడవరం

శివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం

జడ్డంగిలో పూజలందుకుంటున్న శివయ్య

వరరామచంద్రాపురం, మారేడుమిల్లి, చింతూరు, మోతుగూడెం, కూనవరం, రాజవొమ్మంగి న్యూస్‌టుడే: వీఆర్‌పురం మండలంలోని వడ్డిగూడెం, జీడిగుప్ప, రేఖపల్లి కోటమైసమ్మ ఆలయాల్లో శివరాత్రిని పురస్కరించుకుని భక్తులు పూజలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జీడిగుప్ప రేవు నుంచి బోట్‌లో గోదావరి దాటే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు భద్రతా చర్యలు తీసుకున్నారు. శబరి, గోదావరిలో నీటి మట్టం పెరగడంతో నది స్నానాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలన్నారు.

✦ మారేడుమిల్లిలో గౌరీ సమేత శ్రీఏకనాథేశ్వర స్వామి ఆలయంతో పాటు చట్లవాడ పంచాయతీ పరిధిలో, మద్దివీడులో ఉన్న శివాలయాల్లో భక్తుల పూజలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం తెల్లవారు జామున 4.15 గంటల నుంచి స్వామికి అభిషేకాలు, భిల్వార్చన, మధ్యాహ్నం పల్లకీలో ఊరేగింపు, సాయంత్రం జ్యోతిర్లింగ అష్టోత్తర దీపారాధన అనంతరం కల్యాణం నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్త పుత్సల గురునాధరెడ్డి తెలిపారు.

✦ చింతూరు మండలంలోని చట్టి గ్రామంలో శ్రీగాదె రామలింగేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరం, అటవీ శాఖ ఆధ్వర్యంలో అడవుల రక్షణపై అవగాహన కల్పించేలా స్టాల్‌ను ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ, పోలీసులు ప్రత్యేక భద్రత చర్యలు చేపట్టారు.

✦ మోతుగూడెం మండలం పొల్లూరు దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి గణపతి పూజ, మహన్యాస పఠనం, రుద్రాభిషేకం, బిల్వపత్రి పూజ, కుంకుమార్చన, జ్యోతిర్లింగార్చన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహిస్తామని అర్చక స్వామి అయినవిల్లి కుమార్‌స్వామి శర్మ తెలిపారు.

✦ కూనవరం మండలం కుమారస్వామిగూడెంలోని వల్లీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో మూడు రోజులు పాటు ఉత్సవాలు జరుగుతాయి. భక్తుల కోసం దేవాదాయ శాఖ అధికారులు, పోలీసులు ప్రత్యేక భద్రతా సౌకర్యాలు ఏర్పాట్లు చేశారు.

✦ రాజవొమ్మంగి స్థానిక శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయంలో భస్మాభిషేకం, సామూహిక పంచామృతాభిషేకాలు, అన్నాభిషేకం, ప్రదోషకాల జలాభిషేకం, లింగోద్భవకాల ఏకాదశ వార రుద్రాభిషేకాలు నిర్వహించనున్నారు.

✦ జడ్డంగిలోని స్వయంభూ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ఈనెల 15 నుంచి 18 వరకు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సంతలో బుడియాల సందడి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: సుజనకోటలో గంగమ్మ ఉత్సవాల సందర్భంగా శనివారం ముంచంగిపుట్టు వారపు సంతలో బుడియాలు సందడి చేశారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకునే భక్తులు గిరిజన సంప్రదాయబద్ధంగా బుడియా వేషధారణ చేపట్టి.. చందాలు వసూలు చేశారు. అమ్మవారి విశిష్టతను వివరించారు. సంతలో డప్పువాయిద్యాలతో నృత్యాలు చేశారు. సోమవారం జాతరకు, మంగళవారం అమ్మవారి పూజలకు, అనుపోత్సవానికి అధికసంఖ్యలో భక్తులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కొత్తసుజనకోటలో గంగమ్మ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆ గ్రామానికి చెందిన భక్తులు బుడియా వేషధారణలో ముంచంగిపుట్టు సంతలో సందడి చేశారు.

17న చదరంగం పోటీలు

పాడేరు: పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఈనెల 17వ తేదీన జిల్లాస్థాయి చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాధికారి జగన్మోహన్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 13 నుంచి 17 సంవత్సరాల లోపు వయసున్న విద్యార్థులు అర్హులని చెప్పారు. ఇతర జిల్లాలకు చెందినవారికి అనుమతి లేదన్నారు. ఎంపికలో పాల్గొనే వారు తప్పనిసరిగా ముందుగానే ఆన్‌లైన్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిభ సాధించినవారు రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున పాల్గొంటారని పేర్కొన్నారు.

రెండు ఇసుక లారీలు స్వాధీనం

సీతానగరం: మండలంలోని ములకల్లంకలో నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న రెండు ఇసుక లారీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా గనుల శాఖ అధికారి డి.ఫణిభూషణ్‌రెడ్డి శనివారం వివరాలు వెల్లడించారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే ఇసుక తవ్వకాలు జరపాల్సి ఉన్నా, రాత్రి 10 గంటల సమయంలో ఇసుకను లారీల్లో నింపి రవాణా చేస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైందన్నారు. అధిక లోడుతో రవాణా చేసినందుకు సంబంధిత వాహనాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా రవాణా అధికారికి సిఫార్సు చేసినట్లు చెప్పారు. రీచ్‌కు కేటాయించిన ఇసుక రవాణా పాయింటు ఐడీని బ్లాక్ చేశామన్నారు.

ఊటనీరు ఊరికి తెచ్చారు

శ్రమదానంతో కాలువ నిర్మిస్తున్న పులిగొప్ప గ్రామస్థులు

అదొక మారుమూల గ్రామం. ఆ గ్రామంలో తాగునీటికి గిరిజనులు కొన్నేళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదు. ఈ క్రమంలో గ్రామస్థులంతా ఏకమై చందాలు వేసుకుని శ్రమదానంతో సమస్య పరిష్కారానికి ఉపక్రమించారు. దుప్పిలవాడ పంచాయతీ పులిగొప్ప గ్రామంలో ఇంటింటికి వేసిన కుళాయిల నుంచి చుక్క నీరు రావడం లేదు. రెండు కిలోమీటర్ల దూరంలోని ఊటగెడ్డ వద్దకు వెళ్లాల్సి వస్తోంది. మహిళల ఇబ్బందులను చూసిన గ్రామస్థులంతా ఏకమయ్యారు. పులిగొప్ప గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలోని ఊటగెడ్డ నుంచి గ్రామ శివారుకు కాలువ నిర్మించి.. అక్కడ కుండీ ఏర్పాటు చేసి.. మోటారు ద్వారా నీటిని గ్రామానికి తెచ్చేలా ప్రణాళిక రూపొందించారు. శనివారం నుంచి కాలువ పనులు ప్రారంభించారు. వారం రోజుల్లో పనులు పూర్తిచేసి తాత్కాలికంగా ఇబ్బందులు తొలగించుకుంటామని, అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరారు.

– న్యూస్‌టుడే, సీలేరు

రైతులకు వరం.. పరిశోధనల్లో తలమానికం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే

మన్యం పేరు చెపితేనే కమ్మని కాఫీ గుర్తుకు వస్తుంది. అరకు కాఫీగా అంతర్జాతీయ ఖ్యాతిని సొంతం చేసుకుని. గిరిజనుల జీవితాల్లో పెనుమార్పులు తీసుకువచ్చింది. ఇంతటి విశిష్టత కలిగిన కాఫీ పంటను గిరిజన రైతులకు చేరువ చేయడంతోపాటు సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడంలో కీలకపాత్ర పోషిస్తోంది గూడెంకొత్తవీధి మండలం ఆర్.వి.నగర్‌లో ఉన్న ప్రాంతీయ కాఫీ పరిశోధనాస్థానం. ఈ కేంద్రానికి సుమారు నాలుగున్నర దశాబ్దాల చరిత్ర ఉంది. 1981లో అప్పటి ముఖ్యమంత్రి టి.అంజయ్య ప్రారంభించారు.

గిరిజన రైతులతో పోడు వ్యవసాయాన్ని మాన్పించి అడవులను కాపాడాలన్న ధ్యేయంతో మన్యంలో కేంద్ర ప్రభుత్వం కాఫీసాగును ప్రోత్సహిస్తూ వస్తోంది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు (ఐటీడీఏ) తమవంతు చేయూతనిస్తున్నాయి. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా 2.5 లక్షల ఎకరాల్లో తోటలు ఉన్నాయి. ఈ పంటపైనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు లక్షన్నర వరకూ ఉన్నాయి. ఏటా 1800 టన్నుల వరకూ ఉత్పత్తి జరుగుతోంది. దీనివల్ల సుమారు రూ. 150 నుంచి 200 కోట్ల వరకూ వ్యాపారం జరుగుతోంది.

★ దేశవ్యాప్తంగా కాఫీకి సంబంధించి మొత్తం ఆరు పరిశోధనా స్థానాలుంటే అందులో మన రాష్ట్రంలో ఆర్‌వీనగర్‌లో మాత్రమే ఉంది. ఇక్కడ కీటక విభాగం, వృక్షశాస్త్రం, తెగుళ్లు, దిగుబడి, విత్తనోత్పత్తి, విస్తరణ వంటి పలు విభాగాలు పనిచేస్తున్నాయి. గతంలో మావోయిస్టులు పలుమార్లు ఈ కేంద్రానికి ముప్పును తలపెట్టారు. మందుపాతరతో భవనాలను పేల్చివేయడంతో ఈ కేంద్రాన్ని సుమారు పదేళ్లపాటు ఏజెన్సీ ముఖద్వారమైన నర్సీపట్నంలో కొనసాగించారు.

కాఫీ రైతులకు సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్తలు

★ పరిశోధనలకు వీలుగా ప్రస్తుతం ప్రత్యేకంగా ల్యాబొరేటరీ భవనాన్ని నిర్మించారు. కేంద్ర కాఫీ బోర్డు విస్తరణ విభాగం, ఐటీడీఏ కాఫీ విభాగం అధికారులు సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ఇక్కడి శాస్త్రవేత్తలు రైతులకు ఎప్పటికప్పుడు అవసరమైన శిక్షణ అందిస్తున్నారు. ఇటీవల మన్యం కాఫీ రైతులను కలవరపెట్టిన బెర్రీబోరర్ నివారణపై ప్రత్యేక శ్రద్ధ కనపరచి రైతులను అప్రమత్తం చేయగలిగారు.

★ ప్రత్యేకంగా అల్లూరి జిల్లా ఏర్పడటం, దీనికితోడు కాఫీ సాగుకు కేంద్ర బిందువైన మన్యంలో కాకుండా మైదాన ప్రాంతంలో పరిశోధనా స్థానం కొనసాగడంపై అనేక అభ్యంతరాలు తలెత్తాయి. దీంతో కొత్త జిల్లా ఏర్పాటయిన వెంటనే యథావిధిగా పూర్వస్థానానికి ఈ కేంద్రాన్ని తరలించారు.

★ కాఫీ పంట నాణ్యత, దిగుబడుల పెంపు విషయంలో రైతులను మరింత చైతన్య పరుస్తున్నామని, శాస్త్రీయ విధానాలు ఆచరించేలా అవసరమైన శిక్షణ ఎప్పటికప్పుడు ఇస్తున్నట్లు ప్రాంతీయ పరిశోధనాస్థానం అధిపతి డి.సునీల్ బాబు తెలిపారు.

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యంలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. చలి తీవ్రత కొద్దికొద్దిగా తగ్గుముఖం పడుతోంది. శనివారం చింతపల్లిలో 8.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి తెలిపారు. అరకులోయలో 9.2, ముంచంగిపుట్టులో 9.5, పెదబయలులో 10.2 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొన్నారు.

పేలిన ఆర్టీసి బస్సు టైర్లు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నుంచి శనివారం నర్సీపట్నం వైపు వెళ్తున్న ఆర్టీసి బస్సు టైరు ఏలేశ్వరం మండలంలో పేలింది. అలానే వస్తుండగా బోర్నగూడెం వద్ద మరో టైరు పేలింది. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దీంతో ప్రయాణికులను మరో బస్సులో ఎక్కించారు. బస్సును జడ్డంగి తీసుకువచ్చి మరమ్మతులు చేపట్టారు.

గుండెపోటుతో సీపీఐ(ఎంఎల్) నాయకుడి మృతి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అరుణోదయ సాంస్కృతిక విభాగ రాష్ట్ర కార్యదర్శి ఇలా బాలురెడ్డి (50) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. మండలంలోని తాడేపల్లి పంచాయతీ దెందులూరు గ్రామానికి చెందిన ఈయన మృతి పట్ల హ్యూమన్ రైట్స్ వాచ్ డైరెక్టర్ అక్కిస బాలు, పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

జూనియర్ లైన్‌మెన్ ఆత్మహత్య

బంటు శివ (పాతచిత్రం)

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం మండలం సీతపల్లి-2 పునరావాసకాలనీకి చెందిన లైన్‌మెన్ బంటు శివ(42) శుక్రవారం రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. గ్రామస్థులు, బంధువుల వివరాల ప్రకారం.. శివ జగ్గంపేట మండలం మల్లిశాలలో జూనియర్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఇంట్లో ఎవరూ లేనిసమయంలో శుక్రవారం రాత్రి ఉరి వేసుకున్నారు. దీంతో అపస్మారక స్థితికి చేరుకున్న శివను స్థానికులు సమీపంలో ఉన్న గండేపల్లి మండలం జగ్గంపేట సీహెచ్‌సీకి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు రంపచోడవరంలో ఆరేళ్ల క్రితం లైన్‌మెన్‌గా పనిచేసి మల్లిశాలకు బదిలీ అయ్యారు. మృతుడికి భార్యతో పాటు 8, 6 తరగతులు చదువుతున్న ఇద్దరు కుమార్తెలు, 4వ తరగతి చదువుతున్న కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పంచనామా అనంతరం సీతపల్లి కాలనీకి తీసుకెళ్లారు.

(c) eenadu

ప్రగతి ప్రకాశించేలా..!

- బడ్జెట్‌లో వివిధ రంగాలకు ప్రాధాన్యం
- ఉమ్మడి ప్రకాశం అభివృద్ధికి అడుగులు

రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయడంతో వ్యవసాయాధారమైన ఉమ్మడి ప్రకాశం జిల్లాకు ఎంతో మేలు జరగనుంది. కరవు జిల్లాలో ఉద్యాన పంటల విస్తరణ, సూక్ష్మ సేద్యానికి పెద్దపీట వేయడంతో వేలాది మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. పశుపోషణకు సంబంధించి గోకులాల ఏర్పాటు, గడ్డి పెంపకానికి ప్రోత్సాహం అందించడంతో పాడి పరిశ్రమపై ఆధారపడినవారికి భరోసా కల్పించినట్లయింది. ధరల స్థిరీకరణ నిధిలో కేటాయించిన నిధులతో గతేడాది జిల్లాతో పాటు పొరుగునున్న జిల్లాల్లో రూ.240 కోట్లు వైట్ బర్లీ, బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు వెచ్చించిన విషయం ప్రస్తావనకు వచ్చింది. బడ్జెట్‌లో గ్రామీణ రంగానికి భారీఎత్తున నిధులు కేటాయించడంతో వెనుకబడిన ఉమ్మడి ప్రకాశం జిల్లాకు ఎంతో ప్రయోజనం దక్కనుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

–ఈనాడు, ఒంగోలు

ఉద్యానం, ప్రకృతి సాగుకు పెద్దపీట

రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌లో సీమ జిల్లాలతో పాటు ప్రకాశం, మార్కాపురం జిల్లాలను చేర్చారు. ఇప్పటికే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 18 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగులో ఉండగా, ఈ ఏడాది మరో 5 వేల హెక్టార్లు, వచ్చే ఏడాది 10 వేల హెక్టార్లు పెంచేందుకు ప్రణాళిక రూపొందించారు. ఆటోమేషన్ విధానంలో రైతులకు రాయితీలిచ్చేందుకు నిధులు కేటాయించడంతో రైతులకు మేలు జరగనుంది. ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో కొత్తపట్నం, ఒంగోలు సముద్ర తీర ప్రాంతాల్లో సాగుదారులకు ప్రయోజనం కలగనుంది.

చేనేతకు చేదోడు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 700 మంది వరకు చేనేత కార్మికులు నమోదయ్యారు. ఏప్రిల్ నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున ఆయా కుటుంబాలకు మేలు జరగనుంది. పవర్‌లూమ్స్ మూడు వరకు ఉండడంతో వారికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించనున్నారు.

మత్స్యరంగానికి చేయూత

కొత్తపట్నంలో హార్బరు నిర్మాణానికి టెండర్లు పిలవనున్నట్లు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఏటా వేట విరామ సమయంలో ఒక్కో మత్స్యకారుడికి ప్రభుత్వం రూ.20 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తుండగా 6 వేల మంది లబ్ధి పొందుతున్నారు. సుమారు 10 వేల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతుండగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమంది ఉపాధి పొందుతున్నారు.

పోలీసు బెటాలియన్‌కు వెలుగు

మద్దిపాడులో ఏర్పాటు చేయనున్న ఏపీఎస్పీ బెటాలియన్‌కి పూర్తిస్థాయిలో సిబ్బందిని కేటాయించేందుకు నిర్ణయించారు. ప్రస్తుతం రెండు చిన్నపాటి భవనాల్లో బెటాలియన్ నడుస్తోంది. ఈ మేరకు సిబ్బందికి అవసరమైన మౌలిక వసతుల కల్పనతోపాటు పూర్తిస్థాయిలో భవన నిర్మాణాలు ప్రారంభమై కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి.

పారిశ్రామికీకరణ దిశగా..

రామాయపట్నం పోర్టు నిర్మాణ పనులు పూర్తిచేసేందుకు ప్రాధాన్యంగా తీసుకున్నట్లు ప్రస్తావించారు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు అందుబాటులో తీసుకొస్తున్నామని ప్రకటించారు. అమరావతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో ప్రకాశం, మార్కాపురం జిల్లాల అభివృద్ధికి దోహదం చేసే సామాజిక, ఆర్థిక అంశాలు అధ్యయనం చేపట్టనున్నట్లు వెల్లడించారు.

త్రిపురాంతకానికి మహాశివరాత్రి శోభ

ప్రత్యేక అలంకరణలో త్రిపురాంతకేశ్వరుడు

ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం త్రిపురాంతకంలో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజు శనివారం ఉభయ దేవాలయాల్లో విశేష అర్చనలు, రుద్ర హోమాలు, బలిహరణ పూజలు చేశారు. రాత్రి 9 గంటలకు నందీశ్వరునికి అభిషేకాలు, పూజలు నిర్వహించి స్వామి, అమ్మవార్లకు ఆలయ ఉత్సవం నిర్వహించారు. త్రిపురాంతకేశ్వరుడు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహిళల ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. –న్యూస్‌టుడే, త్రిపురాంతకం గ్రామీణం

అంబరాన్నంటిన పాకల సంబరం

- ప్రజాప్రతినిధులు, సందర్శకులతో కళకళలాడిన సముద్ర తీరం
- ఆకట్టుకున్న సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు, ఆటలపోటీలు

సముద్రానికి హారతి ఇస్తున్న వేద పండితులు

ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఎంపీ మాగుంట, పక్కన ప్రజాప్రతినిధులు, అధికారులు

వ్యాఖ్యాత సుమ, ఉత్సవాలకు తరలివచ్చిన జనసందోహం



వేడుకలకు హాజరైన మంత్రులు స్వామి, దుర్గేష్, గొట్టిపాటి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రముఖులు

మహిళల నృత్య ప్రదర్శన

పాకల సముద్ర తీరంలో సందర్శకుల సందడి

సింగరాయకొండ మండలం పాకల సముద్ర తీరం సందర్శకులతో పోటెత్తింది. రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక శాఖ, మారిటైం బోర్డు ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న బీచ్ ఫెస్టివల్ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, కలెక్టర్ రాజాబాబు, జేసీ కల్పనాకుమారి, ఎస్పీ హర్షవర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు. బీచ్ కబడ్డీ, వాలీబాల్, ప్యారాసైడ్, స్పీడ్ బోటింగ్, హెలీకాప్టర్ రైడ్ వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రఖ్యాతిగాంచిన వంటలు, తినుబండారాల దుకాణాలు ఏర్పాటు చేశారు. వేడుకలను తిలకించేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. సాయంత్రం సాగర హారతితోపాటు సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ యాంకర్ సుమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టి సారించారని, ఇందులో భాగంగా జిల్లాలో 5 పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని మంత్రులు డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. వేడుకలకు హాజరైన ప్రజలను చూసి ఆకాశం బద్ధలైందా.. నేల ఈనిందా అంటూ ఎంపీ మాగుంట ఉత్సాహపరిచారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ జిల్లాకు పాకల బీచ్ తలమానికమని, బీచ్ ఫెస్టివల్‌కు అనూహ్య స్పందన రావడం ఆనందంగా ఉందని తెలిపారు. వేడుకలకు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బీఎన్ విజయ్‌కుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఎం.ఎం.కొండయ్య, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ, ఎమ్మెల్సీ శ్రీకాంత్, తెదేపా వైపాలెం, దర్శి నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు ఎరిక్షన్‌బాబు, గొట్టిపాటి లక్ష్మి, సృజనాత్మక, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ తేజస్విని తదితరులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, టంగుటూరు, సింగరాయకొండ గ్రామీణం, కొండపి గ్రామీణం

ఇంటర్ పరీక్షలపై నిఘా నేత్రాలు

మరో వారం రోజుల్లో (ఫిబ్రవరి 23 నుంచి) ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు ఇంటర్మీడియట్ విద్యామండలి పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. ఇందు కోసం అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల నుంచి ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు చెందిన 42,759 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఇందుకోసం 67 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశారు. ఆయా కేంద్రాల వద్ద ముందుగానే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలందడంతో కేంద్రాల బాధ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు

–న్యూస్‌టుడే, మద్దిపాడు, నాగులుప్పలపాడు

- ఏర్పాట్లలో అధికారులు

ఒంగోలులోని ఓ ప్రైవేటు కళాశాలలో సీసీ కెమెరాల పనితీరును పరిశీలిస్తున్న ఆర్ఐవో అంజనేయులు

జిల్లాలోని కళాశాలలన్నింటికీ దాదాపు శాశ్వత నిఘా కెమెరాల వ్యవస్థ ఉంది. అవన్నీ సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో తుది తనిఖీలు నిర్వహిస్తున్నారు. లేనిచోట్ల తాత్కాలికంగా అమర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక అధికారుల పర్యవేక్షణతోపాటు వీటిని జిల్లా, రాష్ట్రస్థాయిలో ఇంటర్మీడియట్ బోర్డుకు అనుసంధానం చేస్తున్నారు. పరీక్షల నిర్వహణలో భాగంగా సీసీ కెమెరాల పర్యవేక్షణకు జిల్లాకు ఒక అధికారిని నియమించారు. పరీక్షల అనంతరం నిఘా కెమెరాల పుటేజీల హార్డ్ డిస్కులను ఇంటర్మీడియట్ జిల్లా అధికారికి అప్పగిస్తారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల కేంద్రాలతో పాటు ఎక్కడ ఎటువంటి తప్పిదాలు, మాస్ కాపీయింగ్ అవకతవకలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు పటిష్ఠంగా జరగనున్నాయి.

పక్కాగా పర్యవేక్షణ: జిల్లాలో మొత్తం 67 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతుండగా ప్రతి కేంద్రంలో ఇప్పటికే గదుల ఏర్పాట్లను పూర్తి చేశాం. అయా కేంద్రాల్లో ప్రశ్నపత్రాలు తెరచి , భద్రపరిచేచోట, ప్రాంగణంలో అన్ని చోట్లా సీసీ కెమెరాలు పనిచేస్తాయి. వీటి పనితీరును పర్యవేక్షించుకోవాలని ఇప్పటికే ఆదేశాలిచ్చాం. పరీక్షల ప్రారంభానికి నాలుగు రోజుల ముందే అంతా సిద్ధం చేయాలని ఆదేశించాం. – **అంజనేయులు, ఆర్ఐవో**

జిల్లాకు జలసత్వాలు!

- ప్రాజెక్టులకు బడ్జెట్‌లో రూ.కోట్ల కేటాయింపు
- వెలిగొండ జలాశయం పూర్తికి ఆర్థిక భరోసా

ఈనాడు, ఒంగోలు

నీటిపారుదల రంగానికి కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధుల వరద పారించడంతో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో జలసిరులు ఉప్పొంగనున్నాయి. ప్రధానంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న వెలిగొండ ప్రాజెక్టుకు రూ.492 కోట్లు కేటాయించారు. ఇదే మాదిరి జిల్లాలోని పలు ప్రాజెక్టులకు రూ.కోట్లు కేటాయింపులతో జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిధుల్లేక మూలకు చేరిన వాటి విషయంలో కదలిక రావడంతో భవిష్యత్తులో సాగుకు భరోసా ఇచ్చినట్లయింది.



☛ వచ్చే ఆగస్టు నాటికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రభుత్వం భావించి గత బడ్జెట్‌లో రూ.309 కోట్లు కేటాయించగా, సవరించిన అంచనాల ప్రకారం రూ.374 కోట్లు ఇచ్చారు. గతేడాది మాదిరినే రాబోయే ఆర్థిక సంవత్సరంలో భారీ కేటాయింపులు జరపడంతో పశ్చిమ ప్రకాశం వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

☛ పాలేరుపై పొన్నవరం వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి రూ.25 కోట్లు కేటాయించారు. ప్రాజెక్టు నిర్మాణమైతే కొండపి నియోజకవర్గంలో పదుల సంఖ్యలో గ్రామాలకు తాగునీరందనుంది. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిధులు కేటాయించిందని మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు.

☛ కొరిశపాడు మండలంలో యర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించకపోవడంతో పదేళ్లుగా పనులు మూలకు చేరాయి. గత బడ్జెట్‌లో రూ.2 కోట్లు ఇవ్వగా, ఈ ఆర్థిక సంవత్సరంలో అనూహ్యంగా రూ.35 కోట్లు కేటాయించారు. దాదాపు 20 వేల ఎకరాలకు సాగునీరందించే ప్రాజెక్టుకు నిధులివ్వడంతో ఈ ప్రాంత రైతుల్లో ఆశలు చిగురించాయి.

☛ రాళ్లపాడు ప్రాజెక్టు రెండో దశ పునర్నిర్మాణ పనుల నిమిత్తం రూ.50 లక్షలు కేటాయించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు గత బడ్జెట్‌లో రూ.10 కోట్లు కేటాయించగా, ఈ సారి రూ.20 కోట్లు కేటాయించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో సాగర్ కాలువల పనులకు ఈ బడ్జెట్‌లో రూ.10 కోట్ల మేర నిధులు కేటాయించారు.

దుర్గాభవానీకి కుంకుమార్చన

చీమకుర్తి పట్టణంలోని ఇసుకవాగు శివాలయంలో శనివారం దుర్గాభవానీ అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పూజల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. –న్యూస్‌టుడే, చీమకుర్తి

వాహనాల రద్దీతో స్తంభించిన రాకపోకలు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాకల బీచ్ ఫెస్టివల్ సందర్భంగా శనివారం సాయంత్రం సింగరాయకొండలోని పాకల రోడ్డు వద్ద వాహనాలు స్తంభించిపోయాయి. సుమారు 2 కిలోమీటర్ల మేర కార్లు, ద్విచక్ర వాహనాలు బారులు తీరాయి. జిల్లా నలుమూలల నుంచిసందర్శకులు తరలిరావడంతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులు శ్రమించాల్సి వచ్చింది.

సంజీవయ్య జీవితం... స్ఫూర్తిదాయకం

సంజీవయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాజాబాబు, జేసీ కల్పనాకుమారి, ఎంపీ మాగుంట, మేయర్ సుజాత

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ పి.రాజాబాబు పిలుపునిచ్చారు. దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని స్థానిక కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సంజీవయ్య బాల్యం నుంచి అనేక కష్టాలు పడి ఉన్నత స్థాయికి ఎదిగారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, జేసీ కల్పనాకుమారి, పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ సీతారామయ్య, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, నగర మేయర్ సుజాత, డీఆర్వో ఓబులేసు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ సుచిత్ర, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి లక్ష్మానాయక్ పాల్గొన్నారు.

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS
FREE COUNSELING
SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN
FINLAND HUNGARY IRELAND
ONGOLE
Contact Us
9666 27 8888
950 590 2476
GLOBAL DEGREES
EDUCATION & MORE

మెరవని శనగ

- ఎకరాకు 3 క్వింటాళ్లలోపే దిగుబడి
- ఆదుకోవాలని అన్నదాతల వేడుకోలు

ప్రస్తుతం ప్రతికూల పరిస్థితుల్లో దిగుబడులు రావడంలేదని శనగ రైతులు ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, ఒంగోలు, దర్శి, యర్రగొండపాలెం తదితర నియోజకవర్గాల్లో పంట సాగు చేశారు. ప్రస్తుతం కోతలు, నూర్పిళ్లు జరుగుతుండగా, రైతుల కష్టానికి తగ్గ ఫలితం వచ్చే పరిస్థితి కనిపించడంలేదు. ఒకపక్క ఎకరాకు మూడు క్వింటాళ్లకు మించి దిగుబడి రాకపోవడం, మరోపక్క ధర లేకపోవడంతో ఏం చేయాలో దిక్కుతోచడంలేదని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

–న్యూస్‌టుడే, కనిగిరి, పామూరు

మాచవరంలో కళ్లాల్లోనే నూర్పిళ్లు, కొనుగోళ్లు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 43,973 హెక్టార్లు సాగు చేయాల్సి ఉండగా, వాతావరణం అనుకూలించక 25,742 హెక్టార్లలో సాగైంది. ఎకరాకు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టారు. సాధారణంగా ఎకరాకు 6 క్వింటాళ్ల వరకు దిగుబడి రావాల్సి ఉండగా, ఈ ఏడాది కేవలం 2 నుంచి 3 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి రావడంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. గతేడాది నవంబరు, డిసెంబరులో భారీ వర్షాలు కురవడంతో దిగుబడి బాగా వస్తుందని భావించి రైతులు పెద్దఎత్తున శనగ సాగు చేశారు. మొదటి రెండు నెలల్లో భారీ వర్షాలతో నీటిలో ఉరకెత్తి పంట దెబ్బతింది. అనంతరం వర్షాలు ముఖం చాటేయడంతో పూత, పిందె దశకు వచ్చేసరికి నీటి జాడలేకపోవడంతో దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయి. ప్రభుత్వం క్వింటా మద్దతు ధర రూ.5,875 ప్రకటించిందని, ఇది గిట్టుబాటు కాదని, మరో రూ.వెయ్యి పెంచితేనే గిట్టుబాటవుతుందని రైతులు కోరుతున్నారు. మరోపక్క దళారులు క్వింటా రూ.4 వేలు నుంచి రూ.5 వేల వరకు కొనుగోలు చేస్తుండడంతో నష్టపోతున్నామన్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

కొనుగోలు చేస్తాం: వాతావరణ మార్పులతో శనగ పంట దిగుబడి తగ్గుముఖం పట్టింది. మార్క్‌ఫెడ్ ద్వారా పంట కొనుగోలుకు ప్రతిపాదనలు పంపించాం. త్వరలోనే రైతుల నుంచి శనగలు కొనుగోలు చేస్తాం.

–శ్రీనివాసరావు, డీఏవో

సురక్షిత తాగునీటి సరఫరాకు కృషి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల ప్రజలకు సురక్షితమైన తాగునీరందించేందుకు రూ.14 వేల కోట్లతో టెండర్లు పిలిచినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. ఒంగోలు కలెక్టరేట్‌లో శనివారం ఆయన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రానున్న రెండేళ్లలో పనులు పూర్తిచేసి రక్షిత తాగునీరందిస్తామన్నారు. ఒడాలో శాశ్వత సిబ్బంది లేనందున నిధుల ఖర్చుకు కొంత ఇబ్బంది కలుగుతోందని ఎమ్మెల్యే దామచర్ల, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్ మంత్రికి వివరించగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. పట్టణాల వారీగా ఇప్పటి వరకు ఎంత పన్నులు వసూలు చేశారనేది అడిగి తెలుసుకున్నారు. ఒంగోలులో గుర్తించిన అనధికార కట్టడాలను పూర్తిస్థాయిలో క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. ఒంగోలు నగరంలో రహదారుల విస్తరణ చేపట్టినందున అదనపు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. దీనికి సమాధానమిస్తూ ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి నగరాల్లోని చిన్న రహదారులు, కాలువల నిర్మాణం చేపడుతుందన్నారు. ఒంగోలు నగరంలో కోర్టు వివాదాలతో నగరపాలక సంస్థ స్థలాల విక్రయానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రికి వివరించారు. పూర్తి వివరాలు ఇస్తే పరిశీలించి తగిన ఆదేశాలిస్తామన్నారు. ఒంగోలు నగరంలోని ఐడీఎస్ఎంటీ ప్లాట్లు వేలం వేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జేసీ కల్పనాకుమారి, మేయర్ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి నారాయణ, పక్కన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఒడా ఛైర్మన్ రియాజ్, జేసీ కల్పనాకుమారి

पीएम श्री केन्द्रीय विद्यालय ओंगोल
PM SHRI KENDRIYA VIDYALAYA ONGOLE
TEL. NO. 08592-221125
वॉक-इन-इंटरव्यू/WALK- IN -INTERVIEW

विद्यालय में शैक्षणिक सत्र 2026-27 हेतु पूर्णत: अंशकालिक/दैनिक/अवकाश-कालीन रिक्तियों हेतु अनुबंध के आधार पर कार्य करने हेतु नीचे दिए गए पदों के लिए शिक्षकों का पैनल तैयार करने के लिए विद्यालय परिसर में निम्नानुसार प्रात: 08:30 बजे से साक्षात्कार आयोजित किए जाएंगे-

For the Academic Session 2026-27, interviews will be conducted in the school premises from 08:30 AM onwards as per the schedule to prepare a panel of teachers for the given below posts to work on a purely part-time/daily/holiday basis on a contractual basis.

पद/Post	तिथि/Date
प्राथमिक शिक्षक, बालवाटिका शिक्षिका, नर्स, कोच (खेल एवं योगा), शैक्षणिक परामर्शदाता, विशेष शिक्षक, तथा व्यावसायिक शिक्षक/ Primary Teachers, Balvatika Teachers, Nurse, Coaches (Sports and Yoga), Educational Counsellor, Special Educator and Vocational Teacher	23.02.2026 (Monday)
पीजीटी (हिन्दी, अंग्रेजी, गणित, भौतिक विज्ञान, रसायन विज्ञान, जीव विज्ञान, कंप्यूटर विज्ञान, भूगोल, इतिहास, अर्थशास्त्र), टीजीटी (हिन्दी, अंग्रेजी, सामाजिक विज्ञान, गणित, संस्कृत, विज्ञान) तथा कंप्यूटर अनुदेशक / PGTs (Hindi, English, Mathematics, Physics, Chemistry, Biology, Computer Science, Geography, History, Economics), TGTs (Hindi, English, Social Science, Mathematics, Sanskrit, Science), Computer Instructor.	24.02.2026 (Tuesday)

पंजीकरण समय/Registration Time : 08:30 am to 10:00 am

सभी पात्र उम्मीदवार अपने मूल प्रमाणपत्रों और स्वत: सत्यापित फोटो प्रतियों के एक सेट के साथ साक्षात्कार के लिए दिए गए समयानुसार उपस्थित हो सकते हैं।/All eligible candidates may attend the interview as per the time schedule along with their original certificates and one set of self-attested photo copies of relevant documents.

शैक्षणिक योग्यता तथा अन्य जानकारी हेतु विद्यालय की वेबसाइट देखें-
For qualifications and all other details, visit our website - https://ongole.kvs.ac.in

प्राचार्य/Principal

(c) eenadu

రాష్ట్ర బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

❖ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి అభిప్రాయపడ్డారు. వ్యవసాయ రంగంతోపాటు, మిగతా రంగాలకు బడ్జెట్‌లో సముచిత స్థానం కల్పించారన్నారు. సంకీర్ణ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన అఖండమైన తీర్పునకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించడం ప్రశంసనీయమని, విభజన లోటుతోపాటు, గత ప్రభుత్వ అసమర్థ పాలనతో బాగా వెనుకబడిన రాష్ట్ర ప్రగతి పునర్నిర్మాణానికి ప్రధాని మోదీ సహకారంతో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేటాయింపులు

❖ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తెలిపారు. విజన్-2047 లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చేలా వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, పర్యాటక, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమ రంగాలను బలోపేతం చేసేలా నిధులు కేటాయించారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సముచిత ప్రాధాన్యం ఇచ్చినట్లు పేర్కొన్నారు. గతేడాది బడ్జెట్‌లో పక్కాగృహాల నిర్మాణానికి రూ.2 వేల కోట్లు కేటాయిస్తే, ఈ ఏడాది రూ.6,357 కోట్లు కేటాయించారని ఓ ప్రకటనలో తెలిపారు.

ఘాట్ రోడ్డులో అప్రమత్తంగా ఉండాలి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: శ్రీశైలం ఘాట్ రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ నాగరాజు పోలీసు అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పెద్దదోర్నాల-శ్రీశైలం, పెద్ద దోర్నాల-ఆత్మకూరు ఘాట్ రహదారుల్లో విధులు నిర్వహించనున్న పోలీసులకు శనివారం ఆయన పలు సూచనలిచ్చారు. బందోబస్తులో ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్.ఐ.లు, వంద మందికి పైగా పోలీసులు పాల్గొంటారన్నారు. మూడు మొబైల్ జీపులు, ఐదు మొబైల్ ద్విచక్ర వాహనాల్లో సిబ్బంది నిరంతరం రహదారుల్లో ట్రాఫిక్ నిలిచిపోకుండా పర్యవేక్షణ చేస్తారన్నారు. ఘాట్‌లో మొరాయించే వాహనాలను తక్షణమే పక్కకు పెట్టేందుకు అవసరమైన యంత్రాలను అందుబాటులో ఉంచామన్నారు.

బోటు షికారు చేస్తున్న ఎంపీ మాగుంట

గుర్రపు స్వారీ చేస్తున్న దామచర్ల సత్య

సముద్ర తీరంలో పర్యాటకుల సందడి

పరవశించిన పాకల తీరం!

ఒంటెపై చిన్నారులు..

బోట్ రైడింగ్

సింగరాయకొండ గ్రామీణం, టంగుటూరు, కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని పాకల తీరం పరవశించిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక శాఖ, మారిటైమ్ బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీచ్ ఫెస్టివల్‌కు శనివారం ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా సందర్శకులు పిల్లాపాపలతో భారీగా తరలివచ్చారు. తీరంలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలను వీక్షించి ఆనంద పరవశులయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడిపారు. దీంతో పండగ వాతావరణం నెలకొంది. వేడుకలు జరిగే ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పోలీసులు, అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు.

ప్యారాచూట్‌పై విన్యాసాలు

ప్రత్యేక పర్యాటక రైల్లో కశ్మీర్ లోయ, వైష్ణోదేవి యాత్ర

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: కశ్మీర్ లోయ అందాల వీక్షణతో పాటు వైష్ణోదేవి పుణ్యక్షేత్రాన్ని దర్శించాలనుకునే భక్తుల సౌకర్యార్థం ఏప్రిల్ 11వ తేదీన భారత్ గౌరవ్ రైలు పేరుతో ప్రత్యేక పర్యాటక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శనివారం తెలిపారు. ప్రత్యేక పర్యాటక రైలు రేణిగుంట, ధర్మవరం, అనంతపురం, గుత్తి, కర్నూలు, గద్వాల్, మహబూబ్‌నగర్, సికింద్రాబాద్ నుంచి నడుస్తుందన్నారు. యాత్రలో కేంద్ర ప్రభుత్వం 33 శాతం రాయితీ కల్పిస్తోందని, టిక్కెట్ల బుకింగ్ కోసం నేరుగా ఫోన్ నంబర్ 93550 21516లో సంప్రదించాలని, ఆన్‌లైన్‌లో www.tourtimes.in లో బుక్ చేసుకోవచ్చునన్నారు. కశ్మీర్ లోయ యాత్రలో భాగంగా ఆగ్రా, మధుర, శ్రీనగర్, అమృత్‌సర్, ఢిల్లీ తదితర ప్రాంతాలను సందర్శించవచ్చునన్నారు. పదమూడు రోజుల యాత్రకు ఒక్కొక్కరికి టికెట్ ధర స్లీపర్‌లో రూ.42,400, థర్డ్ ఏసీలో రూ.54,000, సెకండ్ ఏసీలో రూ.61,000, ఫస్ట్ ఏసీలో రూ.68,200 ఉంటుందన్నారు. వైష్ణోదేవి యాత్రలో ఆగ్రా, మధుర, హరిద్వార్, రిషికేష్, కురుక్షేత్ర, వైష్ణోదేవి, అమృత్‌సర్, ఢిల్లీలను సందర్శించవచ్చునని, 13 రోజుల ఈ యాత్రకు స్లీపర్ తరగతిలో రూ.36,800, ఫస్ట్ ఏసీలో రూ.65,700, సెకండ్ ఏసీలో రూ.54,300, థర్డ్ ఏసీలో రూ.48,700 ఉంటుందని తెలిపారు.

గొర్రెల పెంపకందారుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి

ఒంగోలు గ్రామీణం: గొర్రెల పెంపకందారుల వృత్తి రక్షణ, సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పూనాటి వెంకటరావు డిమాండ్ చేశారు. స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో శనివారం జిల్లా గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల ప్రాథమిక సహకార సంఘాల్లో లక్ష మందికి పైగా సభ్యులు ఉన్నట్లు వివరించారు. గొర్రెలు, మేకల పెంపకందారుల నుంచి ప్రభుత్వానికి రూ.కోట్ల ఆదాయం వస్తోందన్నారు. ఈ వృత్తిని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తే వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కలిగే అవకాశాలున్నాయన్నారు. మేత భూములు, నీటి వసతి అభివృద్ధి, మందులు, టీకాలు, బీమా సౌకర్యం, సబ్సిడీ రుణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేల కోట్లు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి టి.వీరయ్య, నాయకులు కిలారి పెద్దబ్బాయి, కె.జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ మాఫియాను అరికట్టాలని ఆందోళన

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: మెడికల్, ఫార్మసీ మాఫియాను అరికట్టడంతోపాటు, ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆసుపత్రులు, ఫార్మా కంపెనీలు కుమ్మక్కై ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ప్రజల ఆరోగ్యాన్ని వ్యాపారంగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనరిక్ మందుల అధిక ధరలను నియంత్రించడంతోపాటు, అద్దె ధ్రువీకరణ పత్రాలు, ఫార్మాసిస్టులు లేకుండా మందుల దుకాణాలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ, పీపీపీ విధానాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు, ఆర్.వెంకటరావు, కె.వీరారెడ్డి, నల్లూరి మురళి, ఎం.విజయ, యు.ప్రకాశరావు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నాలో పాల్గొన్న సీపీఐ నాయకులు

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 115, రిటైల్ లైవ్ - 142, చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్- 234

ప్రాణం తీసిన పచ్చాకు!

❖ ట్రాక్టర్ ట్రక్కు తిరగబడి ఇద్దరు మహిళా కూలీలు దుర్మరణం

సులోమి

రత్తమ్మ

లింగసముద్రం, న్యూస్‌టుడే: అయిదు నిమిషాల్లో ఇంటికి చేరుకొని, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేద్దామనుకున్నారు. అంతలోనే వారిని పచ్చాకు రూపంలో మృత్యువు కబళించింది. ఈ ఘటన రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. ట్రాక్టరు ట్రక్కు బోల్తాపడి ఇద్దరు మహిళా కూలీలు దుర్మరణం చెందిన సంఘటన లింగసముద్రం మండలం గంగపాలెం సమీపంలోని పొలాల్లో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సీ కాలనీకి చెందిన స్వర్ణ సులోమి(35), పట్టపు రత్తమ్మ(45) అనే మహిళలు తోటి కూలీలతో కలిసి పొగాకు తోటల్లో పచ్చాకు కొట్టేందుకు వెళ్లారు. ఆయా పనులు పూర్తయిన అనంతరం ట్రాక్టర్‌లో తిరిగి ఇంటికి వస్తుండగా నక్కల వాగు సమీపంలోని రాళ్లచేను వద్ద ప్రమాదవశాత్తు ట్రక్కు అదుపు తప్పి తిరగబడింది. అంచులో కూర్చొన్న సులోమి, రత్తమ్మలు ఆకులో కూరుకుపోయారు. తోటి కూలీలు వారిని బయటకు తీయడం ఆలస్యం కావడంతో ఊపిరాడక అక్కడికక్కడే మృతిచెందారు. ఆకులో చిక్కుకున్న మరో ముగ్గురిని కాపాడారు. వారికి స్వల్ప గాయాలయ్యాయి. నలుగురు కూలీలు ట్రక్కు నుంచి కిందకి దూకి ప్రాణాలు దక్కించుకున్నారు. సులోమికి ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె, రత్తమ్మకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రత్తమ్మ భర్త కొద్దిరోజుల కిందట మృతిచెందినట్లు ఆమె బంధువులు తెలిపారు. రోజువారీ కూలి పనులకు వెళితేనే కుటుంబం గడిచేది. దీంతో కాలనీలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఘటనా స్థలాన్ని ఎస్సై రాంబాబు పరిశీలించారు. మృతదేహాలను పరీక్షల నిమిత్తం కందుకూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని రైతు మృతి

తిమ్మాయపాలెం (అద్దంకి), న్యూస్‌టుడే: నడిచి వెళ్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మోదేపల్లి గ్రామానికి చెందిన భీమని హనుమంతరావు (65) మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం సాయంత్రం తిమ్మాయపాలెం సమీపంలోని గుండ్లకమ్మ వంతెన వద్ద చోటు చేసుకుంది. 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మోదేపల్లికి చెందిన రైతు హనుమంతరావుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని మెరుగైన చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొద్దిసేపటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సంఘటనా స్థలాన్ని సీఐ ఏ సుబ్బరాజు పరిశీలించారు.

బాలుడి అనుమానాస్పద మృతి

సింగరాయకొండ గ్రామీణం: సింగరాయకొండ మండలం మూలగుంటపాడు పంచాయతీలోని ఓ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థి అనుమానాస్పదంగా మృతిచెందిన సంఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కనిగిరికి చెందిన విద్యార్థి (11) ఏడాదిగా నవోదయ శిక్షణ తీసుకుంటున్నాడు. నాలుగు రోజుల కిందట జరిగిన పరీక్షల్లో తక్కువ మార్కులు రావడంతో ఆందోళన చెందాడు. విషయాన్ని తల్లిదండ్రులకు చరవాణి ద్వారా తెలియజేశాడు. ఈ నేపథ్యంలో బాలుడు శనివారం సాయంత్రం స్నానానికి వెళ్లి ఎంత సేపటికీ తిరిగి రాకపోవడంతో తోటి విద్యార్థులు పరిశీలించారు. మరుగుదొడ్డిలో పడిపోయి ఉండటంతో పాఠశాల వార్డెన్, యాజమాన్యానికి సమాచారమిచ్చారు. వారు వచ్చి బాలుడిని స్థానిక ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా. .అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేయగా వారు, కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున పాఠశాలకు చేరుకుని ఫర్నీచర్ ధ్వంసం చేశారు. తమకు న్యాయం చేయాలంటూ రాత్రి 12 గంటల వరకు పాఠశాల వద్ద బాలుడి మృతదేహంతో ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడి సర్దిచెప్పారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేంద్ర తెలిపారు.

SHRIRAM Finance
Website: http://www.shriramfinance.in./auction

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్, గుండి, చెన్నై - 600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్., డి.నెం. 37-1-41, 1వ అంతస్తు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్‌రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523001 మరియు బ్రాంచి ఆఫీస్ : ఒంగోలు.

చెరుకూరి వెంకటేశ్వరరావు, తండ్రి : నారాయణ మరియు చెరుకూరి వెంకటసుబ్బారావు (లేటు) తండ్రి : నారాయణ గార్లకి చెందిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) & 9 (1) సందలి నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా డిమాండ్ నోటీసు ప్రకారం, సర్ఫేసీ చట్టంలోని సబ్ సెక్షన్ 13 (2) ప్రకారం జారీ చేయబడిన సెక్యూరిటీ క్రెడిటార్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన బకాయి ది. 16-05-2025 నాటికి **మొత్తం రూ. 3,13,86,971/-** లను తిరిగి పొందుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / చార్జ్ చేసిన క్రింద వివరించిన స్థిరాస్తుల మొత్తాన్ని ది. **23-03-2026**న ఉదయం **11.00** గంటల నుండి మధ్యాహ్నం **01.00** గంటల మధ్య "ఎక్కడ ఏది "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"ప్రాతిపదికన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు ముఖ్యంగా తనఖాదారునికి మరియు హామీదారునికి నోటీసు ఇవ్వబడుతోంది. క్రింద పేర్కొన్న ఋణగ్రహీత / హామీదారునికి సర్ఫేసి చట్టంలోని సబ్ సెక్షన్ 13 (2) ప్రకారం జారీ చేయబడిన సెక్యూర్డ్ క్రెడిటార్‌లకు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో సహా వడ్డీలో చెల్లించగలరు.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు/హామీదారులు / తనఖాదారు పేరు	తేది & మొత్తం 13 (2) డిమాండ్ నోటీసు	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. మెస్సర్స్ చెరుకూరి నారాయణ & సన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : చెరుకూరి వెంకటేశ్వరరావు, తండ్రి : నారాయణ, వయస్సు 55 సం॥, నరసరావుపేట రోడ్, అద్దంకి (పోస్టు & మం), ప్రస్తుతం బాపట్ల జిల్లా. 2. చెరుకూరి వెంకటేశ్వరరావు, తండ్రి: నారాయణ, ఆర్/ఓ. ప్లాట్ నెం. 402, 4వ అంతస్తు, శ్రీ ఆంజనేయ ఎన్‌క్లేవ్, సుందరయ్య భవన్ వెనుక, అభ్యుదయ నగర్, అదంకి (పోస్టు & మం), ప్రస్తుతం బాపట్ల జిల్లా. 3. చెరుకూరి రామాంజనేయులు తండ్రి : లేటు వెంకట సుబ్బారావు, ఆర్/ఓ. ప్లాట్ నెం. 106, 1వ అంతస్తు, ఆంజనేయ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, సుందరయ్య భవన్ వెనుక, అభ్యుదయ నగర్, అద్దంకి (పోస్టు & మం), ప్రస్తుతం బాపట్ల జిల్లా. 4. చెరుకూరి వెంకట శివపులు, భర్త : వెంకటేశ్వరరావు, ఆర్/ఓ. ప్లాట్ నెం. 402, 4వ అంతస్తు, ఆంజనేయ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, సుందరయ్య భవన్ వెనుక, అభ్యుదయ నగర్, అద్దంకి (పోస్టు & మం), ప్రస్తుతం బాపట్ల జిల్లా. 5. చెరుకూరి సుబ్బాయమ్మ భర్త : లేటు వెంకట సుబ్బారావు, ఆర్/ఓ. ప్లాట్ నెం. 106, 1వ అంతస్తు, ఆంజనేయ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, సుందరయ్య భవన్ వెనుక, అభ్యుదయ నగర్, అద్దంకి (పోస్టు & మం), ప్రస్తుతం బాపట్ల జిల్లా.	ది. 16-5-2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 3,13,86,971/- (అక్షరాలా మూడు కోట్ల పదమూడు లక్షల ఎనభై ఆరు వేల తొమ్మిది వందల డెబ్బై ఒక్క రూపాయి మాత్రమే) తదుపరి వడ్డీతో ఖర్చులు, ఛార్జీలు, చట్టపరమైన ఛార్జీల తోపాటు ఋణ ఒప్పందం అకౌంట్ నెం. ADDAKTF1704060002	క్రింద ఇక్కడ వివరించిన ఖాతా వివరాలకు DD ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంకు పేరు : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి : బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబాయి (MH) అకౌంట్ నెం. 230010200005265, IFSC CODE. UTIB0000230	23-03-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు	అధీకృత అధికారి : శ్రీ పఠాన్ శ్రీను బాషా, కాంటాక్ట్ నెం. 9866509584; కస్టమర్ కేర్ : 022-40081572; ఆస్తి తనిఖీ చేయు తేది : 19-03-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

6. చెరుకూరి శ్రీనివాసరావు, తండ్రి : లేటు వెంకట సుబ్బారావు. ఆర్/ఓ. ప్లాట్, నెం. 106, 1వ అంతస్తు, ఆంజనేయ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, సుందరయ్య భవన్ వెనుక, అభ్యుదయ నగర్, అద్దంకి (పోస్టు & మం), ప్రస్తుతం బాపట్ల జిల్లా.

(మీలోని నెం. 4, 5 & 6 మరణించిన సహ ఋణగ్రహీత / హామీదారు చెరుకూరి వెంకట సుబ్బారావు యొక్క చట్టపరమైన వారసులు మరియు మీలోని నెం. 4 ఇప్పటికే రికార్డులో ఉన్నారు మరియు ఇప్పుడు మీలోని నెం. 5 & 6 వారు మరణించిన సహ ఋణగ్రహీత / హామీదారు శ్రీ సి. వెంకట సుబ్బారావు యొక్క ఎల్.ఆర్.లు గా జోడించబడ్డారు.)

స్థిరాస్తి వివరాలు : (శ్రీ చెరుకూరి వెంకట సుబ్బారావు, తండ్రి : నారాయణ మరియు చెరుకూరి వెంకటేశ్వరరావు, తండ్రి : నారాయణ గార్లకి చెందిన ఆస్తి)

ఐటమ్ నెం. 01: (శ్రీ చెరుకూరి వెంకట సుబ్బారావు (మరణించిన) నారాయణకు అనుకూలంగా డాక్యుమెంట్ నంబర్ 1499/2017 కి చెందిన ఆస్తి వివరములు) ప్రకాశం జిల్లా, అద్దంకి సబ్ డిస్ట్రిక్, అద్దంకి మండలం, అద్దంకి గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, రామ్‌నగర్, సర్వే నంబర్ 1017/1, తూర్పు నుండి పడమర వరకు ఉత్తరం వైపు 88 లింకులు, తూర్పు నుండి పడమర వరకు దక్షిణం వైపు 67 లింకులు, తూర్పు నుండి దక్షిణం వైపు ఉత్తరం నుండి దక్షిణం వైపు 67 1/2 లింకులు మరియు పడమర వైపు ఉత్తరం నుండి దక్షిణం వైపు 84 లింకులు ఉన్న ఎకరా 3.38 సెంట్ల స్థలంలో మొత్తం 6510 చ॥ లింకులు లేదా 315.08 చ॥గ॥లు లేదా 263.75 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఆస్తి దానికి చెందిన అన్ని రుజుమెంటరీ హక్కులతో సహా. సమీప డోర్ నంబర్ 33-135. **హద్దులు : తూర్పు** : సర్రా బాపనయ్య మరియు ఇతరులు విక్రయించిన భూమి; **పడమర** : దేసు అనంత వెంకట సుబ్బారావుకు విక్రయించిన ఆస్తి; **ఉత్తరం:** విక్రేతలు నిలుపుకున్న స్థలం; **దక్షిణం:** 25 అ॥ల వెడల్పు గల రోడ్డు.
ఆస్తికి చెందిన రిజర్వు ధర : రూ. **63,02,000/-** (అరవై మూడు లక్షల రెండు వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు అమౌంట్ : రూ. **6,30,200/-** (ఆరు లక్షల ముప్పై వేల రెండు వందల రూపాయలు మాత్రమే)

ఐటమ్ నెం. 02: (శ్రీ చెరుకూరి వెంకటేశ్వరరావు తండ్రి : నారాయణకు అనుకూలంగా డాక్యుమెంట్ నెం. 1499/2017 కి చెందిన ఆస్తి వివరములు) ప్రకాశం జిల్లా, అద్దంకి సబ్ డిస్ట్రిక్, అద్దంకి మండలం, అద్దంకి గ్రామపంచాయతీ ఉత్తర అద్దంకి గ్రామ ఖాతాలు, సర్వే నెం. 136-2ఎ1ఎ వద్ద 3388 చ॥గ॥లు లేదా 2832 చ॥మీ॥ల విస్తీర్ణంలోని భూమి దానికి చెందిన డోర్ నెం. 1-18, కొత్త దామవారిపాలెం. **హద్దులు : తూర్పు**: రాయని విజయలక్ష్మి గారి భూమి, **పడమర** : కల్వకూరుకు దారితీసే డొంక; **ఉత్తరం** : ఎనుగంటి కోటయ్య మరియు విష్ణుమూర్తి గార్లకి చెందిన భూమి; **దక్షిణం** : కొమ్మాలపాటి శ్రీనివాసరావు గారి భూమి
ఆస్తికి చెందిన రిజర్వు ధర : రూ. **2,43,93,600/-** (రెండు కోట్ల నలభై మూడు లక్షల తొంభై మూడు వేల ఆరు వందలు మాత్రమే)
ధరావత్తు అమౌంట్ : రూ. **24,39,360/-** (ఇరవై నాలుగు లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు వందల అరవై రూపాయలు మాత్రమే)

ఆస్తి యొక్క మొత్తం రిజర్వు ధర :	బిడ్ పెంపుదల :	
రిజర్వుధర : రూ. 3,06,95,600/- (అక్షరాల మూడు కోట్ల ఆరు లక్షల తొంభై ఐదు వేల ఆరు వందలు మాత్రమే)	1 వ ఐటమ్ : రూ. 10,000/-	Encumbrances, if any: NIL
ఇ.యం.డి. అమౌంట్ : రూ. 30,69,560/- (అక్షరాల ముప్పై లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల అరవై మాత్రమే)	2 వ ఐటమ్ : రూ. 60,000/-	
ఇ.యం.డి. సమర్పించుటకు చివరతేది : 20-03-2026, సమయం : ఉ. 10.00 నుండి సా. 05.00 వరకు	మరియు అలాంటి గుణిజాలలో	

ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూద్రి మొబైల్ నెం. 9833922941, Mr.GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, పఠాన్ శ్రీను బాషా, మొబైల్ నెం. 9866509584 నందు సంప్రదించగలరు.

బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ https://www.shriramfinance.in/auction ను చూడండి.

గమనిక : శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, చెన్నైలోని ఎన్‌సిఎల్‌టి యొక్క ఆర్డర్ ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్'తో విలీనం చేయబడిందని సమాచారం. తదనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్' పేరు ది. 30-11-2022 నుండి "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా అమలులోకి వచ్చేలా మార్చబడినది. ది. 30-11-2022 నాటి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్‌ను చూడగలరు)

ప్రదేశం : ఒంగోలు, తేది : 14-02-2026 సం/- (అధీకృత అధికారి)

EENADU eClassifieds

AGRI BUSINESS

ఒంగోలు సమీపంలో పడమట తక్కెళ్ళపాడు గ్రామం నందు 6 ఎకరాల పొలం చుట్టూ లింక్ ఫెన్సింగ్ గేటు షెడ్ 2బోర్లు సోలార్, డ్రిప్ వసతులతో లీజుకు కలదు. 99854 98994.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors in ongole for India's fastest Growing Education Institutions Contact: 9542513426.

BUILDING CONSTRUCTION

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ,శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఏలీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

EDUCATION

DISTANCE EDUCATION

ఆచార్యనాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్న M.Sc (అన్నికోర్సులు), M.A (అన్నికోర్సులు) MBA, MCA, M.Com, MLiSc కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. గీతం డిగ్రీకాలేజి, ఒంగోలు. సెల్: 9849124970, 9030568558.

REAL ESTATE

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, పెదకాకాని, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా సంప్ర. 73823 96677.

శ్రీ సాయి రియల్‌ఎస్టేట్&కన్సల్టెన్సీ. గుంటూరు రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్టుమెంట్స్, కమర్షియల్‌స్థలాలు, బిల్డింగ్స్ కొన॥ అమ్మ॥&లోన్స్‌కు సంప్ర॥ చంద్రమౌళినగర్, 7/2 ఎన్టీఆర్‌స్టేడియం, మెయిన్‌గేటు ఎదురురోడ్డు, 9849038672, 8186946260.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు 80087 09902
మార్కాపురం 80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర:93999 55545.

FLAT FOR SALE

ఒంగోలు శ్రీరామచంద్రమిషన్ ఆశ్రమములవద్ద ఒక్కొక్క ఫ్లోర్ 2400SFT 3BHK ఇండిపెండెంట్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రెడీటుఆక్యుపై ✆ 91827 83079.

ఒంగోలు భాగ్యనగర్ 2వ వీధిలో అపార్ట్‌మెంట్ నందు 1260 Sft గల 2BHK ఫ్లాట్ (Flat No: 302) అమ్మబడును. ✆ 99088 79397

FLAT FOR SALE
2 BHK, East Facing
4th Floor, Car Parking,
SANTHAPET, ONGOLE
beside Veterinary Hospital,
(Agrigold Fortune Sivani Apartment)
Price:36 lakhs
Ph:789 3339 129

HOUSE FOR SALE

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్థుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. ✆ 9177644898, 7093321399.

LAND FOR SALE

కంకటపాలెం మెయిన్ రోడ్ సైడ్ బాపట్ల, బీపీసీఎల్ పెట్రోల్ పంప్ దగ్గర 55 సెంట్లు, 35 సెంట్లు, భూమి అమ్మకానికి ఫోన్ నంబర్: 9553322091, 9553322081

ఇందుకూరుపేట (M), రాముడు పాలెం (V), బకింగ్‌హామ్ కెనాల్ ఆనుకొని 32 ఎకరములు మత్స్య శాఖ అనుమతి ఉన్న ఆక్వాకల్చర్ పొలము అమ్మబడును. (1 ఎకరా 15 లక్షలు) Cont:7989916006

PLOT FOR SALE

500/800 sq.yds, main road/NH facing, four side road, CRDA approved, near to Westbypass, Mayuri techpark, Chinakakani. Contact: 9014458976.

CRDA approved East gated plot sale Vertex Capital namburu, Amaravati 28000/-yard 89782 82072 Watsup owner.

తెనాలి, బుర్రిపాలెం రోడ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా, చ.గ 180, రూ. 17000, 9491626027 సంప్రదించండి.

కర్నూల్‌రోడ్ SSN కాలేజీ ఎదురు కర్నూల్‌రోడ్ ఫేస్ వె॥100x పొ॥240, 334 గదుల స్థలం అమ్మబడును. 1గది 95,000/- సంప్ర: 88979 87799.

కర్నూల్‌రోడ్ SSNకాలేజీ ఎదురు కర్నూల్‌రోడ్‌ఫేస్ వె॥104xపొ॥215 కొలతలుగల తూర్పు మరియు, దక్షిణంరోడ్‌గల 311గదుల స్థలం అమ్మబడును. 1గది 1,25,000/- ✆ 88979 87799.

స్పెషల్ ఆఫర్ GNT- VJA రోడ్డు Nh-16 కి దగ్గరగా నంబూరులో CRDA LP No. 129/25 ప్లాట్స్‌కలవు. బ్యాంక్ లోన్& స్పాట్ రిజిస్ట్రేషన్. 8686562888.

ఒంగోలు సౌత్‌బైపాస్ పేస్ ఇంజనీరింగ్ కాలేజి ప్రక్కన NH ఫేసింగ్ ఓపెన్ ప్లాట్ పడమర ఫేసింగ్ 70 గదులు (587చ॥గ॥) అమ్మబడును. ✆ 9030613516

ఒంగోలులో ఆశ్రమం దగ్గరలో D.T.C.P Plots మరియు పేర్నమిట్ట, ఏడుగుండ్లపాడు Hiway Fasing Plots. Contact: 7386498389.

సింగరాయకొండ గంజివారి కళ్యాణ మండపం దగ్గర మెయిన్ రోడ్ ఫేసింగ్ కమర్షియల్ 3.3 సెంట్లు అమ్మకానికి కలదు. ✆ 99624 12363.

ఒంగోలు టౌన్‌లో మంగమూరు రోడ్ నుండి సమతానగర్ రోడ్‌లో గల 33 గదుల ఇంటి ప్లాటు అమ్మబడును. ✆ 94943 20480, 8639015861.

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 98485 31544. bit.ly/4rMldEv

WANTED

ప్రకాశం జిల్లాలో బీడు లేదా వ్యవసాయ భూమి, క్లియర్ టైటిల్ మరియు రోడ్డు సౌకర్యం కలిగినటువంటి 100ఎకరాలు కావలెను. ✆ 93922 16369.

AGRICULTURE LANDS

NH-16కి ఆతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

TO LET

ఒంగోలు సంతపేట నాటుబాబు రావు పార్కు ఎదురు శ్రీదేవి అపార్ట్‌మెంటులో ప్లాట్‌నెం: G-3(3BHK) అద్దెకు బ్రాహ్మణులు, వైశ్యాస్‌కు ఇవ్వబడును. ✆91823 47505.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఒంగోలు కొండయ్యబంకులైను యూనివర్శిల్‌బ్యాగ్ షాపుఎదురు గ్రౌండ్‌ఫ్లోర్- 1BHK, 2ndఫ్లోర్-2BHK, ఇల్లులు అద్దెకు ఇవ్వబడును. (బ్రాహ్మణులు, వైశ్యులుకు) లిఫ్ట్ సౌకర్యం కలదు. Cell: 91823 47505

COMMERCIAL

ఒంగోలు EKB ప్రక్కన ZUDIO షోరూమ్‌ఎదురు 2000SFT బిల్డింగులో 2nd ఫ్లోర్ కమర్షియల్స్ అద్దెకు ఇవ్వబడును. ✆ 97409 03676

JOBS

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

Reputed Putty Manufacturing Industry, Near Naidupet, Tirupati Dt. Requires 1.Chemist 3Numbers (B.Sc. or M.Sc.) 2.Mechanical Fitters 2Members, 3.Supervisor 8Members, Any Degree, Min. Computer Knowledge and Comm. Skills, 4.Plant Head 10-15 Yrs. Experience in Cement&Grinding Putty, 5.Forklift Driver -1 Number, 6. Mechanical Stores Incharge 1Number. Exp.3 to 5Years, 7.Mechanical Engineer 1Number. Exp- 3 to 5Years ✆ 91107 86113, 98660 13723. Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

Universal Bags, Ongole Looking for candidates with experience in Excel, Tally, Software Ledger Reports & Sales. Please Cont: ✆ 96762 11011

Lakshmi Spares Corporation Vijayawada. Authorised Dealer for Atlas Copco Air Compressors. Wanted: Service Engineers, Qul: B.Tech/Diploma, Location: Krishna,Guntur&Prakasam Districts. Note:Complete Field Work. Please send your Resumes to Mail Id: hr.lakshmispares@gmail.com ✆ 9032574443

Wanted Hostel Wardens (Male/ Female) & Floor Incharge in SIMS Group of Institutions Hostels. Qualification - Degree. Contact No. 9701666645 & 6304777593.

MSK సెక్యూరిటీలో పని చేయుటకు సెక్యూరిటీగార్డ్స్, హౌస్‌కీపింగ్, ఫీల్డ్ ఆఫీసర్స్, కెప్టెన్స్, స్వీపర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. రూం+భోజనం ఫ్రీ ✆ 83283 64242.

ప్రముఖ అడ్వకేట్ లా ఫర్మ్ ఆఫీసు నందు ఒంగోలు, నెల్లూరు, తిరుపతి ఏరియాల్లో డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. కంప్యూటర్ అనుభవం తప్పనిసరి. జీతం 10,000/- to 12,000/-. సంప్ర: 94412 49798.

NATIONAL BANKSనందు, ఒంగోలు, అద్దంకి, దర్శి, మార్కాపురం, గిద్దలూరు, కందుకూరులో పనిచేయుటకు మేల్ ఫీల్డ్‌స్టాఫ్ & ఒంగోలునందు ఫీమేల్ ఆఫీస్‌స్టాఫ్ కావలెను. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ. సం॥ 99122 66449, 94922 66449

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50), టెలీకాలర్స్(10), DDOలు (10) కావలెను. ✆ 78010 32689.

అర్హులైన అకౌంటెంట్ కావలెను. ఒంగోలులోని శ్రీమంజునాథ హేచరీ(ALAS GROUP) ఆఫీసులో పనిచేయుటకు TALLY & GST తెలిసిన అకౌంటెంట్ (స్త్రీ/పు) కావలెను. అనుభవంలేని వారు కూడా ధరఖాస్తు చేసుకోవచ్చు. సం/-సెల్: 79979 97826

ఒంగోలులోని ప్రముఖ విద్యాసంస్థనందు పనిచేయుటకు PROలు కావలెను. Q:డిగ్రీ/ పిజీ. జీతం: 20నుండి 25వేలు వరకు. సంప్ర ✆ 63995 52222.

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ:18K to 20K. ✆96404 00073, 98485 71888.

ఒంగోలు LUCKY షాపింగ్ మాల్ ఎదురు గల JOCKEY షోరూమ్ నందు పనిచేయుటకు అనుభవంగల సేల్స్ బాయ్స్ కావలెను. సంప్ర: 99898 48485.

సీసీటీవీ కెమెరా ఫిట్టింగ్‌కి ప్రెషర్స్ కావలెను (ఫీల్డ్ వర్క్) శాలరీ 15000/ & etc- ఆఫీస్ (గుంటూరు & హైదరాబాద్). ✆ 9731722666, 9731567105

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/ నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను/పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

ఒంగోలు పరిసరప్రాంతాలలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 25000+(పెట్రోలు అలెవెన్స్ +ఇన్సెంటివ్స్) కలదు. 99662 71155, 92467 88755.

రాఘవ ఆటోఫైనాన్స్, చీరాల, మార్కాపురం, కంభం, నందు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ ఇన్సెంటివ్స్+TA. సంప్ర: గుంటూరు రోడ్డు, PAG కన్వెన్షన్‌హాలు ప్రక్కన ఒంగోలు. ✆ 91009 04979.

(1) **సీనియర్** సేల్స్ ఇంజినీర్స్ /సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ డిగ్రీ/ డిప్లొమా/ITI (2) సీనియర్ సర్వీస్ ఇంజినీర్స్& సర్వీస్ టెక్నీషియన్స్ ఎలక్ట్రికల్/మెకానికల్ నందు డిగ్రీ/ డిప్లొమా/ ITI కనీస అనుభవంగల వారు/ ఫ్రెషర్స్ ప్రముఖ ఎయిర్ కంప్రెషర్స్ కంపెనీ వారికి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాలలో పనిచేయుటకు కావలెను. 9848113083, మెయిల్: coastguru@gmail.com

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 9292959527, 9640054074

SECURITY GUARDS

గుంటూరులోని ఆనంద నిలయం అపార్ట్‌మెంట్‌లో పనిచేయుటకు నైట్ వాచ్‌మెన్ కావలెను. ✆ 6302398091, 9959226953

షాద్‌నగర్‌లో పనిచేయుటకు Ex-సర్వీస్ మెన్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. 8గం" డ్యూటీ. జీతం: 24,000/-. ఉచిత వసతి. ✆ 9390953943, 6303887220

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

కందుకూరు

• కందుకూరు • కొండపి

ఉద్యానం.. అధ్వానం!

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే

కాలనీ కష్టాలు

వార్డు: 28
కాలనీలు: పడమటి బలిజపాలెం, యాదవపాలెం, పంచాయతీరాజ్ కార్యాలయం, అమలనాథునిపాలెం, కోటువారివీధి
నివాసాలు: 550
జనాభా: 2000

పట్టణంలో ఆర్టీసీ డిపోకు అత్యంత సమీపంలో ఉండే ప్రాంతాల్లోనూ మౌలిక వసతుల సమస్య నెలకొంది. ప్రధానంగా పడమటి బలిజపాలెంలో సుమారు 10 ఏళ్ల క్రితం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్కు ఏ మాత్రం ఆహ్లాదం ఇవ్వకపోగా, పూర్తిగా ప్రైవేటు కార్యక్రమాలకు ఉపయోగపడుతోంది. ఆర్టీసీ డిపో పరిసరాలు, కోవూరురోడ్డు, సాయినగర్, బలిజపాలెం, యాదవపాలెం, కనిగిరిరోడ్డు తదితర ప్రాంతాలకు అందుబాటులో ఉంటుందని సుమారు రూ.20 లక్షలు వెచ్చించి పార్కు ఏర్పాటు చేశారు. కొద్దికాలం మాత్రమే ప్రజలకు ఆహ్లాదం పంచింది. ప్రస్తుతం పిచ్చిమొక్కలు మొలిచి అధ్వానంగా తయారైంది. కొన్నేళ్లుగా అక్కడ వాహనాల పార్కింగ్, ఒకరిద్దరు నాయకులకు సంబంధించిన వస్తువులు పెట్టుకునేందుకు వినియోగిస్తున్నారు. ఈ విషయం బహిరంగ రహస్యమే అయినా ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. కాలనీలో మురుగు కాలువలు శిథిలావస్థకు చేరాయి. ప్రధాన వీధిలో విచ్చలవిడిగా వేగ నిరోధకాలు ఏర్పాటు చేశారు. దీంతో ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. ◗ అమలనాథునిపాలెంలో శివకాంత్ కాంప్లెక్స్ వెనుక పెద్ద కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయింది. ◗ యాదవపాలెంలో రోడ్డు వెంబడే గేదెలు కట్టేస్తుండటంతో అటుగా వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. పారిశుద్ధ్య సమస్య తలెత్తుతోంది. పంచాయతీరాజ్ కార్యాలయం పక్కన ఉన్న బైపాస్ రోడ్డులో నిత్యం ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. రోడ్డు ఇరుకుగా ఉండటమే కాక ఆర్టీసీ బస్సులను అక్కడే నిలుపుతుండటంతో సమస్య జటిలమవుతోంది. ఈ కూడలిలో ట్రాఫిక్ సమస్యపై అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. బైపాస్‌రోడ్డులో మూడు బ్యాంకులు ఉన్నాయి. నిత్యం రద్దీగా ఉంటుంది. వన్‌వే నిబంధనలు పక్కాగా అమలు కాకపోవడంతో అప్పుడప్పుడు వాహనాలు నిలిచిపోతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్, పోలీసు అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: పుణ్యక్షేత్రం మాలకొండ జ్వాలా లక్ష్మీనరసింహస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి.. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఒక్క రోజు వివిధ రూపాల్లో రూ.7,39,386 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114
గిద్దలూరు పట్టణం : 8008574135

గుడ్లూరు, న్యూస్‌టుడే

?: స్థానిక ప్రధాన వీధిలో గ్రంథాలయం సమీపంలో మురుగు నిల్వ ఉంటోంది. దోమలు పెరుగుతున్నాయి. –ఎం.అమర్‌నాథ్
✓: కాలువలు శుభ్రం చేయించి.. బ్లీచింగ్ చల్లిస్తాం. –నరేశ్, పంచాయతీ కార్యదర్శి

పొన్నలూరు, న్యూస్‌టుడే

?: పొన్నలూరు నుంచి కనిగిరి వెళ్లే రోడ్డులో వాగు పక్కన చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోంది. –జి.వేణుబాబు, స్థానికుడు
✓: పారిశుద్ధ్య పనులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. –ఎం.నారాయణ, పంచాయతీ కార్యదర్శి

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే

?: పలుకూరు గ్రామంలో దోమల బెడద ఎక్కువగా ఉంది. ఫాగింగ్ చేయించాలి. –వెంకటరావు, పలుకూరు
✓: పంచాయతీ సిబ్బందికి తెలియజేసి సమస్య పరిష్కరిస్తాం. –రత్నజ్యోతి,ఎంపీడీవో,కందుకూరు

జరుగుమల్లి, న్యూస్‌టుడే

?: జరుగుమల్లి సచివాలయం పక్కనే రహదారికి ఇరువైపులా కాలువలు లేకపోవడంతో వాడకం నీరు రోడ్డుపైకి పారుతోంది. –రత్తయ్య, స్థానికుడు
✓: కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. –విద్యుల్లత, పంచాయతీ కార్యదర్శి

గుడ్లూరు, న్యూస్‌టుడే

?: స్థానిక పిల్లలగుంట వద్ద తాగునీటి పైపులైను నుంచి నీరు వృథాగా పోతోంది. –ఎస్కే పర్వీన్
✓: పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తాం. –నరేశ్, పంచాయతీ కార్యదర్శి

మర్రిపూడి, న్యూస్‌టుడే

?: చిమట పంచాయతీ ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. చీకట్లో రాకపోకలు సాగాల్సి వస్తోంది.–భాస్కర్, స్థానికుడు
✓: వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. –నాగూర్‌వలి, ఎంపీడీవో

ఉలవపాడు, న్యూస్‌టుడే

?: ఉలవపాడు ప్రధాన వీధిలో దుకాణాల ముందు ఉన్న వీధి దీపాలు సక్రమంగా వెలగడంలేదు. దీంతో రాత్రిళ్లు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. –రాజా, ఉలవపాడు
✓: పరిశీలించి, రెండ్రోజుల్లో వెలిగేలా చర్యలు తీసుకుంటాం. –వీరయ్య, పంచాయతీ కార్యదర్శి

టంగుటూరు- సింగరాయకొండ మార్గంలో ప్రమాదకరంగా...

కొండపి మండలం ముప్పవరం వద్ద ఇలా..

మలుపులు.. మృత్యు పిలుపులు!

టంగుటూరు, న్యూస్‌టుడే:

కొండపి నియోజకవర్గంలోని టంగుటూరు, సింగరాయకొండ, కొండపి, మర్రిపూడి, జరుగుమల్లి మండలాల్లోని ప్రధాన ఆర్‌అండ్‌బీ మార్గాల్లోని మలుపులు ప్రమాదకరంగా మారాయి. ఆయా ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలు అడ్డుగా ఉండటం, పిచ్చిమొక్కలు కమ్మేయడంతో ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కనిపించడం లేదు. వేగ నిరోధకాలు, ప్రమాద సూచికలు సైతం లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరిగి పలువురు క్షతగాత్రులవుతుండగా.. మరికొందరు మృత్యువాతపడుతున్నారు. ◗ మండల కేంద్రం టంగుటూరు, మల్లవరప్పాడు, కందులూరు, మర్లపాడు, కొణిజేడు, ఎం.నిడమానూరు, కాకుటూరిపాలెం, జయవరం గ్రామాల పరిధిలో 90 నుంచి 180 డిగ్రీల వరకు మలుపులున్నాయి. టంగుటూరు నుంచి 16వ నంబరు జాతీయ రహదారికి వెళ్లే క్రమంలో ఒంగోలు, సింగరాయకొండ మార్గాల్లో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. గతేడాది రోడ్డు వెంబడి ఉన్న చెట్టు కొమ్మలు తగలడంతో ద్విచక్ర వాహనదారుడు ప్రమాదానికి గురయ్యాడు. ఎం.నిడమానూరు, కాకుటూరిపాలెం, కందులూరు, మర్లపాడు, కొణిజేడు పరిసరాల్లో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ◗ మలుపుల కారణంగా టంగుటూరు నుంచి కొండపి వెళ్లేందుకు వాహన చోదకులు వణుకుతున్నారు. జయవరం, సాధువారిపాలెం, పాలేటిపాడు, తూమాడు, వెంకన్నపాలెం, వెన్నూరు, చోడవరం, ముప్పవరం, మిట్టపాలెం గ్రామాల వద్ద రోడ్డు 10 అడుగుల వెడల్పు మాత్రమే ఉండటం, 90 డిగ్రీలు మలుపులు ఉండటంతో భయంభయంగా రాకపోకలు సాగించాల్సి వస్తోంది. భారీ వాహనాలు మలుపు తిరిగేందుకు వీలులేకుండా ఉంది. నియోజకవర్గంలో ప్రధాన మండల కేంద్రాలు జాతీయ రహదారికి అనుసంధానమై ఉంటాయి. వాటి నుంచి రాకపోకలు సాగించే క్రమంలో మలుపులు ప్రాణాలు తీస్తున్నాయి. రోడ్లు, భవనాల శాఖ అధికారులు స్పందించి మలుపుల వద్ద సూచిక బోర్డులు, వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పండగలా బీచ్ ఫెస్టివల్

బస్సులను ప్రారంభిస్తున్న సబ్‌కలెక్టర్ హిమవంశీ

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: సింగరాయకొండ మండలం పాకల తీరంలో ఏర్పాటు చేసిన బీచ్ ఫెస్టివల్‌కు వెళ్లేందుకు కందుకూరు నుంచి 10 ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు. వాటిని సబ్‌కలెక్టర్ డి.హిమవంశీ శనివారం ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బీచ్ ఫెస్టివల్‌ను పండగ వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, హెలికాప్టర్ రైడ్ వంటివి ఉన్నాయని, ప్రజలు తరలివెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఎం ఆర్.శ్రీనివాసరావు, శ్యాంప్రసాద్, రాజ్యలక్ష్మి, సుబ్బారావు, రాజు, శివ పాల్గొన్నారు.

పోటీల ప్రారంభోత్సవంలో నిర్వాహకులు

ఉత్సాహంగా రోల్‌బాల్ పోటీలు

సింగరాయకొండ గ్రామీణం: సింగరాయకొండ మండలం కనుమళ్ల ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో రాష్ట్ర స్థాయి రోల్‌బాల్ ఖేలో ఇండియా అస్మిత పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఇవి ఆదివారం వరకు జరుగుతాయని రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్ తెలిపారు. పోటీల్లో అనంతపురం, అనకాపల్లి, చిత్తూరు, ప్రకాశం, బాపట్ల, కర్నూలు, నంద్యాల తదితర జిల్లాల నుంచి 120 మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభ చూపిన క్రీడాకారులు సౌత్ జోన్ పోటీలకు ఎంపికవుతారని వెల్లడించారు. కార్యక్రమంలో మలినేని లక్ష్మయ్య, మలినేని ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ మూర్తి, ప్రిన్సిపల్ దిల్లీపేన్ పాల్గొన్నారు.

పాఠశాలకు వెళ్లాలంటే పాట్లు పడాల్సిందే

పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ప్రధాన రహదారి నుంచి పాఠశాల లోపలికి వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ఇటీవల రోడ్డు వెడల్పు పనులు చేపట్టిన సందర్భంలో ర్యాంపును పగలగొట్టారు. పనులు పూర్తయినా దాన్ని సరిచేయలేదు. దీంతో సుమారు ఒకటిన్నర అడుగు ఎత్తు ఎక్కలేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. దివ్యాంగ పిల్లల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

విద్యాలయం... చెత్తనిల్వల మయం!

మండల కేంద్రం జరుగుమల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణ కొద్ది రోజులుగా చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలతో డంపింగ్ యార్డును తలపిస్తోంది. విద్యార్థులు చదువుకోవాల్సిన చోట ఇలా అపరిశుభ్రత రాజ్యమేలుతుండటంపై తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధ్వాన పరిస్థితులు విద్యార్థుల ఆరోగ్యంపైనే కాకుండా వారి విద్యా ప్రమాణాలపై కూడా ప్రభావం చూపుతాయని వాపోతున్నారు. పాఠశాలకు కూతవేటు దూరంలో మండల విద్యాశాఖ కార్యాలయం ఉంది. అధికారులు నిత్యం అటుగా రాకపోకలు సాగిస్తున్నా.. సమస్యను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల ఆవరణను శుభ్రం చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, జరుగుమల్లి

మహాశివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

టంగుటూరు, న్యూస్‌టుడే: మహా శివరాత్రి మహోత్సవాలకు శివాలయాలు ముస్తాబయ్యాయి. జమ్ములపాలెంలోని ప్రముఖ పంచముఖేశ్వరాలయంలో ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ◗ పసుపుకుదురులోని ప్రాచీన రామలింగేశ్వరస్వామి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలతో పాటు స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహిస్తారు. కోలాటం వంటి ప్రదర్శనలు ఉంటాయి. ◗ టంగుటూరు పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నాలుగు రోజుల పాటు మహాశివరాత్రి వేడుకలు నిర్వహిస్తారు. ◗ జరుగుమల్లి: ప్రాచీన చరిత్ర కలిగిన మండలంలోని కె.బిట్రగుంటలో స్వయంభువుగా వెలసిన ప్రసన్న కాలభైరవస్వామి క్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతాయి. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, రుద్ర, కాలభైరవ హోమాలు నిర్వహిస్తారు. ఆయా కార్యక్రమాలను తమిళనాడు రాష్ట్ర నుంచి భైరవ స్వామి ఉపాసకులు వచ్చి శాస్త్రోక్తంగా నిర్వహిస్తారని ఆలయ ఇన్‌ఛార్జి బొందెల ఆంజనేయులు తెలిపారు. నాగ సాధువులు తరలిరానున్నారు. ◗ ఉలవపాడు: చోళరాజుల కాలం నాటి మన్నేటి కోట శివాలయం మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. ఇక్కడ కిలోమీటరు పొడవున మన్నేరు తూర్పు నుంచి పడమర దిశగా పారుతుండటం విశేషం. అందులో భక్తులు స్నానాలు చేసి స్వామిని దర్శించుకుంటారు. ఉలవపాడుతో పాటు కందుకూరు, సింగరాయకొండ, ఒంగోలు, నెల్లూరు జిల్లా కావలి మండలాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు

జమ్ములపాలెంలో 1116 మహాశివలింగాల ఆలయం

కె.బిట్రగుంటలో కొలువైన ప్రసన్న కాలభైరవస్వామి

ఘనంగా కాటమరాజు జయంత్యుత్సవం

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రం గుడ్లూరులో కాటమరాజు జయంత్యుత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాన్ని ట్రాక్టర్‌లో ఉంచి అలంకరించారు. అనంతరం మామిడి చెట్ల కూడలి నుంచి మంగళవాయిద్యాలు, నృత్యాలు, బాణసంచా కాల్పుల మధ్య ప్రదర్శన ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్దకు చేరుకున్నారు. యాదవులు సంఘటితంగా ఉంటే మరింత ఎదగడానికి వీలుంటుందని పలువురు ప్రముఖులు సూచించారు.

గుడ్లూరులో ప్రదర్శన నిర్వహిస్తున్న కాటమరాజు వంశస్థులు

నెరవేరనున్న కర్లపాలెం వాసుల కల!

గుడ్లూరు, న్యూస్‌టుడే

రామాయపట్నం ఓడరేవు కోసం గ్రామాన్ని ఖాళీ చేసిన కర్లపాలెం వాసుల కల తీరనున్నది. వారం రోజుల్లో పునరావాస కాలనీని అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. మండలంలోని తీర ప్రాంత గ్రామం కర్లపాలెంను ఓడరేవు నిర్మాణం కోసం సేకరించారు. దీంతో అక్కడి ప్రజలకు తెట్టు సమీపంలో 40 ఎకరాల్లో పునరావాస కాలనీ ఏర్పాటు చేస్తున్నారు. సుమారు రూ. 20 కోట్లతో అంతర్గత సిమెంటు రహదారులు, విద్యుద్దీకరణ, పాఠశాల, సామాజిక, ఆసుపత్రి భవనాలు ఏర్పాటు చేశారు. ఆలయం నిర్మిస్తున్నారు. ఇక్కడ 353 మందికి నివాస స్థలాలు ఇవ్వనున్నారు. ఒక్కో కుటుంబానికి అయిదు సెంట్ల చొప్పున ఇస్తారు. తమ కలను కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుండటంతో కర్లపాలెం వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రూపుదిద్దుకుంటున్న పునరావాస కాలనీ

సిద్ధం చేస్తున్నాం

కర్లపాలెం వాసులకు పునరావాస కాలనీలో నివాస స్థలాలు ఇచ్చేందుకు పట్టాలు సిద్ధం చేస్తున్నాం. ఇప్పటికే ప్రభుత్వం వారికి నగదు పరిహారం అందజేసింది. పట్టాలు ఇవ్వగానే ఇళ్లు నిర్మించుకుంటారు. –బాలకిశోర్, తహసీల్దార్

ద్విచక్ర వాహనాలు ఢీ.. నలుగురికి గాయాలు

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తపేట వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. ఎస్సై వెంకటరావు తెలిపిన వివరాల మేరకు.. స్వర్ణాజిపురానికి చెందిన సోనియమ్మ అనే మహిళ పిల్లలు అవంతిక, చైతన్య గుడ్లూరులోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు. శనివారం పాఠశాల వార్షికోత్సవం కావడంతో చిన్నారులను స్కూటీపై గుడ్లూరుకు తీసుకెళుతుండగా.. కొత్తపేట వద్దకు రాగానే అదే గ్రామానికి చెందిన శ్రీను అనే ద్విచక్ర వాహనదారుడు వేగంగా వచ్చి ఢీకొట్టాడు. దీంతో సోనియమ్మ, అవంతికలకు తీవ్ర, చైతన్యకు స్వల్ప గాయాలయ్యాయి. ఢీకొట్టిన వ్యక్తికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 వాహన సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను తొలుత కందుకూరు ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ఒంగోలుకు తరలించారు. వీరిలో అవంతిక పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీను మద్యం తాగి ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

చిన్నతనం నుంచే లక్ష్యాలు నిర్దేశించుకోండి

గుడ్లూరు, న్యూస్‌టుడే: విద్యార్థి దశనుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని ఎంఈవో-2 గోవర్ధన్ అన్నారు. గుడ్లూరు అభ్యుదయ హైస్కూల్ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంఈవో-1 హరేరామ్, గోవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి చదివి తల్లిదండ్రులు, గ్రామానికి మంచిపేరు తీసుకు రావాలని సూచించారు. అనంతరం వివిధ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. బాలబాలికల నృత్య ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కలగారెడ్డి, డైరెక్టర్లు అజయ్‌బాబు, ఏసుబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నారుల నృత్య ప్రదర్శన

అసలే లోలెవల్.. ఆపై గతులకుల మయం

కందుకూరు-కొండముడుసుపాలెం గ్రామాల మధ్య కేజీటీ రహదారిపై ఎర్రవాగు చప్టా దశాబ్దాల క్రితం నిర్మించారు. ప్రస్తుతం గోతులు పడ్డాయి. చిన్నపాటి వర్షం కురిస్తే చాలు అటుగా రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఓ వైపు జాతీయ రహదారి నిర్మాణంతో పైనుంచి వస్తున్న నీరంతా ఎర్రవాగులోకి వస్తోంది. దీంతో తక్కువ ఎత్తులో ఉన్న చప్టాపై రాకపోకలు నిలిపేస్తున్నారు. ఈ మార్గంలో గుడ్లూరు, కందుకూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం గ్రామాలకు చెందిన వారు ప్రయాణిస్తుంటారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

నాణ్యత ఉండేలా.. ధర దక్కేలా!

☛ శీతల గిడ్డంగులకు తరలిస్తున్న పొగాకు బేళ్లు

నిల్వ చేసేందుకు రైతులు తెచ్చిన పొగాకు బేళ్లు

న్యూస్‌టుడే, టంగుటూరు

మూడేళ్ల క్రితం నాటి ధరలను చూసిన రైతులు 2024-25 పంట కాలంలో ఎక్కువగా పొగాకు సాగుచేశారు. దాని పర్యవసానం అనుమతికి మించి పంట ఉత్పత్తి రావడంతో శీతల గిడ్డంగులు నిండిపోయాయి. ఎక్కడ నిల్వ చేయాలో అర్థంకాక రైతులు పడరాని పాట్లు పడ్డారు. దీంతో రెండేళ్లుగా శీతల గిడ్డంగులకు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత సీజన్‌లో ముందస్తుగానే బేళ్లను భద్రపరిచేందుకు రైతులు బేళ్లను తరలిస్తున్నారు.

రూ.400 ముందస్తుగా చెల్లించి...

టంగుటూరు, కొండపి పొగాకు బోర్డుల పరిధిలో 5 శీతల గిడ్డంగులు మాత్రమే ఉన్నాయి. వీటిలో ఆహార ధాన్యాలు, ఎండుమిర్చి వంటివి గతంలో నిల్వ చేసేవారు. కొన్నేళ్లుగా పొగాకు పంటకు అంతర్జాతీయ మార్కెట్‌లో విలువ పెరగడంతో నాణ్యత తగ్గకుండా ఉండేందుకు శీతల గిడ్డంగులను ఆశ్రయిస్తున్నారు. గత ఏడాది మేలిమి రకం తగ్గింది. దీనికి తోడు ధరలు ఆశాజనకంగా లేవు. ఎక్కడ నాణ్యత దెబ్బతింటుందోనని నిల్వ చేసుకున్నారు. ముందస్తుగా రూ.10 వేలు చెల్లించి బుక్ చేసుకున్నారు. ముందుగా బేళ్లు వేసిన రైతులకే గోదాములు సరిపోవడంతో మిగిలిన వారంతా ప్రదక్షిణలు చేశారు. ఈ ఏడాది ఒక్కో బేళుకి రూ.700 ధర ఉండగా ముందస్తుగా రూ.400 చెల్లించి బుక్ చేసుకున్నారు. ఇప్పటికే గ్రేడింగ్ పూర్తయిన బేళ్లను గిడ్డంగుల్లో నిల్వ చేసుకునేందుకు రైతులు తరలిస్తున్నారు.

గ్రేడింగ్ చేశాక...

గ్రేడింగ్ అనంతరం బేళ్లుగా సిద్ధం చేసిన పంటను రైతులు ఎంతో జాగ్రత్తగా కాపాడుతారు. బేళ్లను షెడ్లు, ఇళ్లల్లో నిల్వ చేయడంతో 5 కిలోల వరకు తరుగు ఉంటుంది. రంగు మారడం, కుళ్లిపోవడం వంటివి జరుగుతుంటాయి. రైతులు తీవ్రంగా నష్టపోయేందుకు అవకాశం ఉంది. ఈ సమస్యల నుంచి బయటపడేందుకు శీతల గిడ్డంగులను ఆశ్రయిస్తున్నారు.

అనుమతులకు మించి...

గత ఏడాది టంగుటూరు, కొండపి బోర్డుల పరిధిలో 23,271 హెక్టార్లలో సాగుకు చేశారు. 30 మిలియన్ కేజీలకు విక్రయానికి బోర్డు అనుమతులిచ్చింది. అనుమతులకు మించి 4.5 మిలియన్ కేజీలు అధికంగా ఉత్పత్తి జరిగింది. ప్రస్తుతం ఇదే పరిస్థితి నెలకొంటుందని, బోర్డు అధికారులు చెబుతున్నారు. 2025-26 పంట కాలంలో 18,839 హెక్టార్లలో పంట సాగయ్యింది. ప్రస్తుతం నాణ్యమైన దిగుబడులు రావడంతో 34.75 మిలియన్ కేజీల వరకు ఉత్పత్తి అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని బోర్డు అధికారులు అట్లూరి శ్రీనివాసరావు, జి.సునీల్ కుమార్ తెలిపారు.

ప్రత్యేక ఆకర్షణగా విద్యుత్తు ప్రభలు

కందుకూరు బలిజపాలెంలో ఏర్పాటు చేసిన విద్యుత్తు ప్రభ

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కందుకూరు నియోజకవర్గంలోని శైవక్షేత్రాలు విద్యుత్తు దీపాలతో ముస్తాబయ్యాయి. లింగసముద్రం మండలంలోని తిరుమనిశెట్టికోటయ్యస్వామి, మొగిలిచర్ల దత్తాత్రేయస్వామి ఆలయాలతో పాటు కందుకూరు పట్టణంలోని స్కందపురి సోమేశ్వరాలయం, వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లెలో పాలేటి కొండతాత గుడి తదితర ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో దేవాదాయ, పోలీసు శాఖ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని బలిజపాలెంలో ఏకాంబరేశ్వరస్వామి ఆలయం వద్ద విద్యుత్తు ప్రభ ఏర్పాటుచేశారు.
గుడ్లూరు: మహా శివరాత్రి సందర్భంగా మండల కేంద్రం గుడ్లూరు నీలకంఠేశ్వరాలయం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్తు ప్రభ ఆకట్టుకుంటోంది. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

సాగునీటి ఇబ్బందులు రానివ్వం

సంతనూతలపాడు: చివరి ఎకరం వరకు సాగర్ నీరు అందించేలా కృషి చేస్తామని ఎన్నెస్పీ ఎస్ఈ వరలక్ష్మి తెలిపారు. రామతీర్థం నుంచి దిగువకు మార్చి నెలాఖరు వరకు సాగర్ నీరు వస్తుందన్నారు. ఈ నీటితో అన్ని మేజర్ల పరిధిలో రైతులకు వారబందీలో నీటిని అందజేస్తామన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా నీరు అందేలా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సాగు నీటిని విడుదల చేస్తున్నామని, ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.



మహాశివరాత్రి శుభాకాంక్షలు

పొన్నలూరు మండల ప్రజలకు, భక్తులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు అందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు. శ్రీ సర్వమంగళ దేవి సమేత శ్రీ సంగమేశ్వర స్వామి ఆశీస్సులు లభించుగాక



ఆంధ్రరత్న అవార్డు గ్రహీత
కొండపి విశ్వేశ్వరరావు
Rtd. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి, పొన్నలూరు, సెల్: 9440233902

అద్దంకి
•అద్దంకి • దర్శి

శింగరకొండ తిరునాళ్ల విజయవంతానికి పిలుపు

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: శింగరకొండ 71వ వార్షిక తిరునాళ్ల విజయవంతానికి కృషి చేయాలని పాలకమండలి ఛైర్మన్ చుండూరి మురళీసుధాకరరావు అన్నారు. పాలకమండలి సమావేశం శనివారం కార్యాలయం వద్ద జరిగింది. సహాయ కమిషనర్ ఏం తిమ్మానాయుడు అధ్యక్షత వహించారు. ఛైర్మన్ మాట్లాడుతూ.. 28వ తేదీ నుంచి మార్చి 1, 2వ తేదీల్లో మూడు రోజుల పాటు తిరునాళ్ల జరుగుతుందన్నారు. భక్తులకు అవసరమైన సదుపాయాలు, వసతులు సమకూర్చాలన్నారు. సాధారణ భక్తుల మొదలు ఉద్యోగులంతా కలిసి సమష్టిగా పని చేసి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. మార్చి రెండో తేదీన జరిగే తిరునాళ్లకు సుమారు మూడు లక్షల మంది భక్తులు హాజరు అయ్యే అవకాశం ఉందన్నారు.

శింగరకొండలో సమావేశమైన పాలకమండలి ఛైర్మన్, ట్రస్టీలు, సహాయ కమిషనర్

విద్యుత్తు ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించారు. కార్యక్రమంలో వేదపండితులు వంగల హరిశంకరావధాని, ప్రధానార్చకులు కోట లక్ష్మీనారాయణ, ట్రస్టీలు నూతి లక్ష్మీప్రసాద్, పద్మజ, సుబ్బారావు, సురేష్, నాగమ్మ, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బిడ్డలను చూడాలని.. యోగక్షేమాలు తెలుసుకోవాలని..

అద్దంకి, న్యూస్‌టుడే: శింగరకొండ 99 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహం సమీపంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం వద్ద శనివారం చిన్నారుల తల్లిదండ్రుల సందడి కనిపించింది. ప్రతి నెల రెండు, నాలుగు శనివారాల్లో తమ బిడ్డలను కలుసుకుని, వారితో భోజనం చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. తనుగుణంగా విద్యాలయంలో చదువుకుంటున్న సుమారు 660 మంది విద్యార్థినుల తల్లిదండ్రులు అంతా అక్కడికి వస్తుండటంతో సందడి నెలకొంటుంది.

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం గేటు వద్ద తల్లిదండ్రుల పడిగాపులు

మెడికల్ మాఫియాను అరికట్టాలని సీపీఐ ఆందోళన

దర్శి(తాళ్లూరు): మెడికల్, ఫార్మా మాఫియాలను వెంటనే అరికట్టాలని దర్శి నియోజకవర్గ సీపీఐ సహాయ కార్యదర్శి ఆర్.కరుణానిధి డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు మెడికల్ మాఫియా, ఫార్మా కంపెనీల దోపిడీ నిరోధించాలని కోరుతూ శనివారం దర్శి పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సీపీఐ దర్శి పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు ఆంజనేయులు, వెంకటేశ్వర్లు,అరుణ, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దర్శి పట్టణంలో ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

శిథిల కాజ్‌వేతో కలవరం!

న్యూస్‌టుడే - తాళ్లూరు

అద్దంకి, దర్శి నియోజకవర్గాల పరిధిలో రవాణా పరంగా కీలకమైన దోర్నపు వాగుపై ఉన్న కాజ్‌వే శిథిలావస్థకు చేరడంతో నిత్యం ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దాదాపు నాలుగున్నర దశాబ్దాల క్రితం తాళ్లూరు వద్ద దీనిని నిర్మించారు. ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరి ఎప్పుడైనా కూలిపోయేలా ఉండటంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దోర్నపువాగుపై ప్రమాదకరంగా ఉన్న కాజ్‌వే

❖ **రవాణా పరంగా కీలకం...**

తాళ్లూరు, అద్దంకి, చీమకుర్తి, ముండ్లమూరు, బల్లికురవ, సంతమాగులూరు, కొరిశపాడు తదితర మండలాల్లోని పలు గ్రామాల ప్రజల రాకపోకలకు ఈ కాజ్‌వే ఆధారం. వేకువజాము నుంచి అర్ధరాత్రి వరకు రాకపోకలు సాగుతూనే ఉంటాయి. ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను ఈ మార్గంలోనే తరలిస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యం ఉన్న కాజ్‌వే మధ్య భాగంలో దెబ్బతింది. సిమెంట్ పెచ్చులు లేచి కోతకు గురైంది. గతేడాది సంభవించిన మొంథా తుపాను ప్రభావంతో ఇది మరింత విస్తరించి పెద్ద గొయ్యిలా మారింది. రాకపోకలు నిలిచిపోవడంతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ప్రస్తుతం పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది.

❖ **గుంతలతో తగ్గిన సామర్థ్యం...**

కాజ్‌వే ఇరువైపులా ఆరంభంలో దారి కోసుకుపోయింది. రోడ్డు పొడవునా గుంతలు ఏర్పడ్డాయి. చప్టా పటిష్ఠత కోల్పోవడంతో ఏమాత్రం పెద్ద వాహనాలు వచ్చినా స్వల్పంగా కంపిస్తోంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనని ఇటుగా రాకపోకలు సాగించేవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సమస్యను రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి రవికుమార్ దృష్టికి కొందరు తీసుకెళ్లారు. కీలక మార్గమైనందున యంత్రాంగం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

అబాకస్ పోటీల్లో ప్రతిభ

తాళ్లూరు, న్యూస్‌టుడే: విజయవాడ పట్టణంలో విశ్వం ఎడ్యుటెక్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అబాకస్ పోటీల్లో మండలంలోని తూర్పుగంగవరం విద్యార్థి **వేమా బ్రహ్మప్రవీణ్** ప్రతిభ చాటాడు. రాష్ట్రస్థాయిలో జరిగిన గణితం పోటీల్లో గంగా ఉన్నత పాఠశాలకు చెందిన మూడో తరగతి విద్యార్థి తృతీయస్థానం సాధించాడు. బాలుడికి మెమెంటోతోపాటు ప్రశంసాపత్రం అందజేశారు. దీంతో పాఠశాల కరస్పాండెంట్ రావులపల్లి లక్ష్మీనారాయణ, పలువురు ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది బాలుడిని అభినందించారు.

ఆరవల్లిపాడులో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

తాళ్లూరు, దొనకొండ, న్యూస్‌టుడే: దొనకొండ మండలంలోని ఆరవల్లిపాడు గ్రామంలో పడమర కంభంపాడు సొసైటీ అధ్యక్షుడు వీరపనేని చిన్న చెన్నయ్య కందుల కొనుగోలు కేంద్రంను శనివారం ప్రారంభించారు. ప్రభుత్వం క్వింటాకు రూ.8వేల మద్దతు ధర కల్పించిందని తెలిపారు. ఈ క్రాప్ నమోదు తప్పకుండా ఉంటేనే కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. దళారులకు తక్కువ ధరలకు అమ్ముకోకుండా కేంద్రంలో విక్రయిస్తే వెంటనే నగదు రైతు ఖాతాలో జమ అవుతుందన్నారు.

రెండు నెలల్లో అగ్నిమాపక కేంద్రం పూర్తి

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి అగ్నిమాపక కేంద్రం భవనం నిర్మాణం చురుగ్గా ప నులు జరుగుతున్నాయి. రూ.2.25 కోట్ల అంచనాతో గతేడాది మే నెల 3వ తేదీ రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ శంకుస్థాపన చేశారు. రెండు వాహనాలు నిలుపుకునేందుకు, కార్యాలయం, నీళ్ల సంపు, సిబ్బంది నివాసానికి గల అన్ని రకాల సదుపాయాలు ఇందులో సమకూర్చనున్నారు. మరో రెండు నెలల్లో సొంత భవనంలోకి కార్యాలయం మారుతుందని అగ్నిమాపక అధికారి వెంకట్రావు వెల్లడించారు.

నామ్ రహదారి వెంబడి నిర్మాణంలో ఉన్న కేంద్రం

ఉచిత కంటి వైద్యశిబిరం

అద్దంకి, న్యూస్‌టుడే: విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అద్దంకి కార్యాలయం వద్ద శనివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. నరసరావుపేటకు చెందిన మాక్స్ విజన్ వైద్యశాలకు చెందిన డాక్టర్ షేక్ ఫాతిమా ఆధ్వర్యంలోని వైద్యబృందం పరీక్షలు చేశారు. మొత్తం 60 మందికి కంటి పరీక్షలు చేశారు. ప్రతి నెలా ఇలాంటి సేవా కార్యక్రమాలను విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు అధ్యక్షులు అడుసుమల్లి అనంతకోటేశ్వరరావు వెల్లడించారు.

అందుబాటులో యంత్ర పరికరాలు

తాళ్లూరు, న్యూస్‌టుడే: వ్యవసాయ యంత్ర పరికరాలు కావాల్సిన రైతులు ముందస్తుగా బుకింగ్ చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని ఏవో బి.ప్రసాదరావు స్పష్టం చేశారు. ఇందుకోసం ఊబరైజేషన్ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రైతులు పురుగుమందులు, ద్రవరూప ఎరువులను డ్రోన్ల ద్వారా పిచికారీ చేసేందుకు, యాప్ ద్వారా బుకింగ్ చేసే పద్ధతి గురించి శనివారం తూర్పుగంగవరంలో రైతులకు అవగాహన కల్పించారు.

తూర్పుగంగవరంలో పరికరాల బుకింగ్‌కు వచ్చిన రైతులు

ట్రాక్టర్లు, పవర్‌వీడర్లు, కోత మిషన్లను కూడా బుకింగ్ చేసుకో వచ్చన్నారు. సొసైటీ కార్యదర్శి పి.శ్రీనివాసరెడ్డి, పలువురు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మహా శివరాత్రి వేడుకలకు ముస్తాబు

న్యూస్‌టుడే, బృందం

మహా శివరాత్రి వేడుకలను పురస్కరించుకుని అద్దంకి, దర్శి నియోజకవర్గాల్లోని పలు శైవ క్షేత్రాలను ముస్తాబు చేశారు. ఆదివారం వేకువజాము నుంచే భక్తులను దర్శనాలకు అనుమతించేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు.

● అద్దంకి పాతశివాలయం(గంగా పార్వతి సమేత రామలింగేశ్వరాలయం), మణికేశ్వరం మల్లేశ్వరాలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పాతశివాలయం వద్ద కార్యనిర్వహణాధికారి శైలేంద్రకుమార్, మణికేశ్వరం ఈవో గుంటుపల్లి వాసు ఆధ్వర్యంలో బారికేడ్లు నిర్మించారు. ● దర్శి మండలం కొర్లమడుగులో వేంచేసి ఉన్న పార్వతీదేవి సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం పది గంటల నుంచి అర్ధరాత్రి ఒంటిగంట వరకూ సుమారు పది వేల మంది భక్తులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశామని ఆలయ ధర్మకర్త కలవకొలను వెంకటసుబ్బయ్యశాస్త్రి కోరారు. ఇదేవిధంగా దర్శి పట్టణంతోపాటు పొతకమూరు, తదితర గ్రామాల్లోని శివాలయాల్లో ఘనంగా వేడుకలు నిర్వహిస్తారు. అధిక సంఖ్యలో భక్తులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొనాలని నిర్వాహకులు కోరుతున్నారు. ● పంగులూరులో స్వయంభూ వెలసిన పార్వతి సమేతా భీమలింగేశ్వరాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కొరారు. రామకూరు కొండపై వేంచేసి ఉన్న రామలింగేశ్వరాలయంలో ఉదయం గిరిప్రదక్షిణ, విశేష పూజలు, అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి.సుబ్బారావు తెలిపారు.

మాధవరంలో ఉత్సవాలకు ముస్తాబైన నీలకంఠేశ్వరస్వామి

పంగులూరు భీమలింగేశ్వరాలయం

విద్యుత్తు దీపాల కాంతులతో చెన్నుపల్లి పరుశవేదీశ్వరస్వామి ఆలయం

కదలని మురుగు

మండలంలోని కల్లూరు ఎస్సీ కాలనీలో పలు వీధుల్లో ఉన్న పక్కా కాలువల్లో మురుగుతో పాటు వ్యర్థాలు పేరుకుపోయాయి. నెలలుగా వ్యర్థాలను తొలగించకపోవడంతో దుర్వాసన వ్యాపిస్తుంది. మురుగును ఎప్పటికప్పుడు తొలగించకపోవటంతో కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' గ్రామ సర్పంచి రామక్రిష్ణని వివరణ కోరగా, దానికి ఆయన వారం రోజుల్లో కాలనీ అంతా పారిశుద్ధ్య పనులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తామన్నారు. - **న్యూస్‌టుడే, కురిచేడు**

నిరుపయోగంగా మరుగుదొడ్లు

శింగరకొండ క్షేత్రంలో రాష్ట్రప్రభుత్వం నిర్మించిన మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. సుమారు రెండు దశాబ్దాల క్రితం అప్పటి ప్రకాశం జిల్లా సంయుక్త కలెక్టర్ వాణీమోహన్ కృషితో భవనాశి తటాకం ఎదుట మరుగుదొడ్లు, స్నానపుగదులు నిర్మించారు. అయితే క్షేత్రానికి కొంత దూరంగా ఇవి ఉండటంతో ఉపయోగించే వారు లేకుండా పోయారు. ఈ విషయంపై సహాయ కమిషనర్ ఏం తిమ్మానాయుడు మాట్లాడుతూ.. మొత్తం ఏడు మరుగుదొడ్లు, ఏడు స్నానపు గదులు నిర్మించేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు చెప్పారు. - **న్యూస్‌టుడే, శింగరకొండ(అద్దంకి)**

బస్‌షెల్టర్ లేక అగచాట్లు

ప్రతిరోజూ వివిధ ప్రాంతాల నుంచి పదివేల మంది వరకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులు అద్దంకి వస్తుంటారు. వేసవి, వర్షాకాలాలను దృష్టిలో ఉంచుకొని జన సాంద్రత అధికంగా ఉండే చోట బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. భవానీకూడలి, రామ్‌నగర్, బంగ్లారోడ్డు, సంజీవనగర్ తదితర ప్రాంతాల్లో చిన్నపాటి బస్‌షెల్టర్ నిర్మించినట్లయితే ప్రయాణికులు అక్కడి నుంచి బస్సులు ఎక్కే అవకాశం ఉంటుందన్నారు. పురపాలక అధికారులు ఈ దిశగా ఆలోచన చేయాలని ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, అద్దంకి**

కోటప్పకొండకు 30 ప్రత్యేక బస్సులు

అద్దంకి, న్యూస్‌టుడే: కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి ఆలయానికి అద్దంకి ఆర్టీసీ డిపో నుంచి 30 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజరు బెల్లం రామ్మోహనరావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

కురిచేడు, న్యూస్‌టుడే:

?: మండలంలోని గంగదొనకొండ గ్రామంలోని ఎస్సీ కాలనీలో కొన్నిచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. సమస్యను పరిష్కరించాలి.
– నవీన్, స్థానికుడు

✓: రెండు రోజుల్లో మరమ్మతులు చేయిస్తాం.
– కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి

అద్దంకి, న్యూస్‌టుడే :

?: అద్దంకి ఆర్టీసీ బస్టాండ్‌లో పొదిలి నుంచి గుంటూరు వెళ్లే బస్సులు ప్లాట్‌ఫారం వద్దకు రాకుండా వెళ్లిపోతున్నాయి. దీనివలన వృద్ధులు బస్సులు ఎక్కాలంటే ఇబ్బంది పడుతున్నారు. – తేళ్ల రవిచంద్ర, అద్దంకి

✓: ప్రతి బస్సు పాయింట్ వద్దకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం. – బెల్లం రామ్మోహనరావు, డిపో మేనేజరు, అద్దంకి ఆర్టీసీ

దొనకొండ, న్యూస్‌టుడే:

?: దొనకొండ పంచాయతీలోని బాదాపురం గ్రామానికి నెల రోజుల నుంచి సాగర్‌నీరు రావటం లేదు. భూగర్భ జలాలు అడుగంటిపోవటంతో చేతిపంపులకు నీరు రాక బిందెనీటికోసం పొలాల్లో ఉన్న బోర్లవద్దకు వెళ్లి తెచ్చుకుంటున్నాం. – కోటేశ్వరరావు, బాదాపురం

✓: ట్యాంకర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం. మంజూరు కాగానే ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తాం.
– కిరణ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈ

ఆదాయ, వ్యయాలపై సమగ్ర సర్వే చేయండి

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని ప్రతీ స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు సంబంధించిన ఆదాయాలు, వ్యయాలపై సమగ్రంగా సర్వే చేయాలని ఏపీఎం దేవరాజ్ సూచించారు. ఎలాంటి తప్పులకు తావులేకుండా సక్రమంగా వివరాలను నమోదు చేయాలన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం మహిళలకు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. లెక్కింపు చేయాల్సిన తీరు గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రతీ ఈనారీ వారికి కేటాయించిన పది సంఘాల్లోని మహిళల వివరాలను నమోదు చేయాలన్నారు. సీసీలు మోహన్‌రావు, కోటేశ్వరరావు, పలువురు సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న మహిళలు

రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

తాళ్లూరు, న్యూస్‌టుడే: ప్రతీ వ్యక్తికి ఆధార్‌వలె ప్రతీ రైతుకు తప్పకుండా విశిష్ట సంఖ్య ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఆ సంఖ్య లేకుంటే రైతులు పలు విధాలుగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దర్శి మండలం దేవవరం, ముండ్లమూరు మండలం పులిపాడు వద్ద సాగులోని వివిధ రకాల పంటలను శనివారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం తరపున రాయితీ పథకాల్లో ప్రయోజనాలు దక్కించుకోవాలన్నా, యూరియా కోసం, పీఎం కిసాన్ యోజన పథకం ద్వారా లబ్ధి పొందేందుకు, పంటల బీమా పథకం ప్రయోజనాలు కావాలన్నా విశిష్ట సంఖ్య ఉండాల్సిందేనన్నారు. ఈ క్రాప్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. దర్శి ఏవో కె.రాధ, వీఏఏ అమరుద్దీన్, రైతులు, పాల్గొన్నారు.

దర్శి మండలం దేవవరం వద్ద ఈ-పంట నమోదును పరిశీలిస్తున్న డీఏవో శ్రీనివాసరావు

రైల్వేలైన్ కల సాకారానికి పాదయాత్ర

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి నియోజకవర్గానికి రైల్వేలైన్, స్టేషన్ కోరుతూ సాధన సమితి కార్యకర్తలు అద్దంకి వేయిస్తంభాల గుడి నుంచి శింగరకొండ వరకు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రను వైద్యుడు డాక్టర్ చదలవాడ ఫణీంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద సాధన సమితి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గడ్డం అనంతలక్ష్మి, మురళీసుధాకరరావు, దుర్గాప్రసాద్, మధుసూధనరావు, గంగాధర్, శివప్రసాద్, రవిశంకర్, సత్యనారాయణ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శింగరకొండకు పాదయాత్ర చేపట్టిన రైల్వే సాధనసమితి కార్యకర్తలు

విద్యుత్తు సమస్యలకు శాశ్వత పరిష్కారం

బల్లికురవ: నూతన నియంత్రికల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని విద్యుత్తు శాఖ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు పేర్కొన్నారు. గుంటుపల్లి, అంబడిపూడి గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రికలను శనివారం గోవిందరావుతో కలసి ఈఈ ప్రారంభించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవతో అద్దంకి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో విద్యుత్తు లైన్లు ఆధునికీకరించి విద్యుత్తు సమస్యలకు శాశ్వత పరిష్కరం చూపుతున్నారని తెలిపారు. గ్రామస్థులంతా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గుంటుపల్లిలో నూతన నియంత్రికను ప్రారంభించిన ఈఈ మస్తాన్‌రావు, గోవిందరావు

కారు ఢీకొని ఒకరికి గాయాలు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి భవానీకూడలి వద్ద జరిగిన ప్రమాదంలో పట్టణానికి చెందిన గ్యాస్‌వెల్డింగ్ నిర్వాహకులు ఖాసింవలికి గాయాలయ్యాయి. అదే రహదారిలో ప్రయాణిస్తున్న కారు ఢీకొట్టడంతో కిందపడటంతో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నిరుద్యోగ భృతికి నిధులేవీ?

దర్శి (తాళ్లూరు): రాష్ట్ర ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువతకు అన్యాయం జరిగిందని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ.పిచ్చయ్య తెలియజేశారు. దర్శిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రతి నిరుద్యోగికి రూ.మూడువేల వంతున నిరుద్యోగ భృతి ప్రతినెలా కల్పిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తదుపరి ఇప్పటికీ అమలు చేయక పోవడం అన్యాయమన్నారు. కనీసం బడ్జెట్‌లోనైనా నిధులు కేటాయిస్తారని ఆశిస్తే ఫలితం లేక పోయిందని, దీంతో యువత నిరాశకు గురైందన్నారు.

సైబర్ ఒలింపియాడ్‌లో సత్తా

అద్దంకి, న్యూస్‌టుడే: యూనిఫైడ్ ఇంటర్నేషనల్ సైబర్ ఒలింపియాడ్ పరీక్షల్లో అద్దంకి శ్రీచైతన్య 5వ తరగతి విద్యార్థి యామినేని దేవాన్ష్ ప్రతిభ కనబరిచారు. అంతర్జాతీయ స్థాయిలో మొత్తం 13 మిలియన్‌ల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. మొత్తం 50 మార్కులకుగాను ఈ విద్యార్థికి 43 మార్కులు వచ్చినట్లు ప్రధానోపాధ్యాయుడు కాట్రగడ్డ రవీంద్రబాబు తెలిపారు. ఆమేరకు విద్యార్థి దేవాన్ష్‌ను శనివారం పాఠశాల వద్ద అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా, ఒంగోలు పట్టణం, అంజయ్య రోడ్డు ఐశ్వర్యనగర్, దత్తసాయి పాదుకవనం దగ్గర, డోరు నెం.7-5-82/3రులో నివాసం, లేట్ శిద్దా వెంకట్రావుగారి కుమారుడు హనుమంతరావు, అనువారు మాకు యిచ్చిన సమాచారము మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

లోగా తే.25.08.2006 దిన క్రింది షెడ్యూలు దాఖలాస్థిని శ్రీ వెలనాటి వెంకటేశ్వర్లుగారి భార్య శ్రీమతి అంజమ్మగారి వద్ద శ్రీ పెరుమాళ్ళ ఆశీర్వాదం గారి కుమారుడు [illegible]

సం/- బొడ్డు రామలింగం, బోడపాటి శ్రీనివాసరావు, అడ్వకేట్స్,
డోర్ నెం.8-513/1, బృందావననగర్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, ఒంగోలు. ఫోన్: 98665 88599.
స్థలం: ఒంగోలు
తేది.14.02.2026

బహిరంగ ప్రకటన

[illegible]

సం/- బొడ్డు రామలింగం, బోడపాటి శ్రీనివాసరావు, అడ్వకేట్స్,
డోర్ నెం.8-513/1, బృందావననగర్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, ఒంగోలు. ఫోన్: 9866588599.
స్థలం: ఒంగోలు
తేది.14.02.2026

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానం
మణికేశ్వరం, అద్దంకి(మం)

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా చిరకాలంగా పిలువబడుతూ భక్తుల కోర్కెలు నెరవేర్చే అత్యంత మహిమాన్వితమైన అద్దంకి (మం), మణికేశ్వరం గ్రామములో వెలసియున్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారిని దర్శించండి.. తరించండి.. కృపకు పాత్రులు కండి....

శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
రాష్ట్ర విద్యుత్‌శాఖామాత్యులు

G.వాసుబాబు, కార్యనిర్వహణాధికారి
మణికేశ్వరం గ్రామ ప్రజలు

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

వంతెన.. ఎన్నాళ్లయినా ఇంతేనా..?

చంద్రపాలెం-సంతనూతలపాడు మధ్య ఎన్నెస్పీ కాలువపైనున్న వంతెన ప్రమాదకరంగా ఉంది. కొండపి నుంచి సంతనూతలపాడు మీదుగా ఒంగోలు వెళ్లే ప్రతి వాహనం ఇలాగే ప్రయాణించాలి. నిత్యం బస్సులు, లారీలు, కర్ర ట్రాక్టర్లు తరలిస్తుంటారు. ఇంత ప్రాధాన్యం కలిగిన వంతెన రోడ్డు గుంతలమయమైంది. ఎప్పుడు కూలుతుందో అన్నట్లుగా ఉంది. ఇప్పటికే చుట్టూ దిమ్మెలు దెబ్బతిన్నాయి. వంతెనను బాగుచేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, చంద్రపాలెం(సంతనూతలపాడు)

జనసేన నాయకులతో మంత్రి భేటీ



మంత్రి దుర్గేష్‌ను సత్కరిస్తున్న జనసేన నాయకుడు రవిశంకర్, నాయకులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాకల బీచ్ ఫెస్టివల్‌కు వెళుతూ మార్గం మధ్యలో నగరంలోని రవిప్రియ మాల్‌ను సందర్శించారు. అక్కడ జనసేన నాయకులతో కొద్దిసేపు సమావేశమయ్యారు. ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, కంది రవిశంకర్‌లు ఆయనకు స్వాగతం పలికి జనసేన కార్యకర్తలను పరిచయం చేశారు. పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకు ఎక్కడికి వెళ్లినా పార్టీ శ్రేణులను కలిసి మాట్లాడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రిని సత్కరించారు.

విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న అతిథులు

చదువుతోపాటు నైతిక విలువలు అవసరం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణసాయి ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం పీజీ విద్యార్థులకు ప్రథమ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల కార్యదర్శి శిద్దా హనుమంతరావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో జేఎన్‌టీయూకే అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఎంహెచ్‌ఎం కృష్ణప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతోపాటు నైతిక విలువలను అలవరచుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. విద్య వ్యక్తిగత అభివృద్ధితోపాటు సమాజాభివృద్ధికి దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ శిద్దా వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ శిద్దా సూర్యప్రకాష్, శిద్దా భరత్, రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక, ఇస్కాల చినరంగమన్నార్, డైరెక్టర్ ఏవీ భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అమర జవాన్లకు నివాళి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పుల్వామా దాడిలో వీరమరణం పొందిన జవానులకు స్థానిక ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు నివాళులర్పించారు. మంగమూరురోడ్డులోని కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ వై.సత్యనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 2019లో జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో జరిగిన ఉగ్రదాడి దేశాన్ని కుదిపివేసిందన్నారు. అందులో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులర్పించడం ప్రతి పౌరుని బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రాజేంద్రబాబు, నీలిమ, శ్యామల, వైస్ ప్రిన్సిపల్ రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ❖ ఒంగోలు అంజయ్యరోడ్డు: వాసవీ క్లబ్ ఒంగోలు సిటిజన్స్ ఆధ్వర్యంలో శనివారం పుల్వామా అమరవీరులకు ఘన నివాళులర్పించారు. స్థానిక బండ్లమిట్టలోని స్థూపం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ, శ్రీనివాసరావు, నాగాంజనేయులు, చంద్రశేఖర్, రాధా రమణ గుప్తా, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

వీర మరణం పొందిన జవాన్లకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

రాష్ట్ర పద్దు.. అభివృద్ధే హద్దు!

❖ బడ్జెట్‌పై వివిధ వర్గాల అభిప్రాయం

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

రాష్ట్ర బడ్జెట్ భవితరాలకు మేలు చేసే విధంగా నిర్మాణాత్మకంగా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. విద్య, వైద్యం, సంక్షేమానికి పెద్దపీట వేశారని, వ్యవసాయం, సాగునీటి రంగాలకు ప్రాధాన్యం కల్పించారని తెలిపారు.

ఎకనామిక్ జోన్లతో పరిశ్రమలకు తోడ్పాటు..

రాష్ట్రంలో మూడు ఎకనామిక్ జోన్ల ఏర్పాటు వల్ల ఉమ్మడి ప్రకాశానికి ప్రయోజనం ఉంటుంది. విశాఖ, అమరావతి, రాయలసీమ జోన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం కలుగుతుంది. తద్వారా ప్రకాశం, మార్కాపురం జిల్లాలకు మేలు జరుగుతుంది. –ఎం.నాగేశ్వరరావు, విశ్రాంత ప్రిన్సిపాల్, కాలేజ్ ఛైర్మన్

ట్రిపుల్ఐటీ వస్తుందని ఆశిస్తున్నాం..

గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్లో విద్యారంగానికి ఎక్కువ నిధులు కేటాయించడం ఆనందించదగ్గ అంశం. దీని వల్ల జిల్లాలో యూనివర్సిటీ, ట్రిపుల్ఐటీ భవన నిర్మాణాలు జరుగుతాయని ఆశిస్తున్నాం. దొనకొండ ప్రాంతం భవిష్యత్తులో పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది. బయోగ్యాస్ ప్లాంట్, ఇతర పరిశ్రమలు రావడం వల్ల యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. –రాయపాటి జగదీష్, విద్యార్థి, యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు

సేంద్రియ వ్యవసాయానికి ఊతం

ఈసారి రాష్ట్ర బడ్జెట్లులో అన్ని రంగాలకు ప్రాధాన్యం కల్పించారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి పెద్దపీట వేశారు. సేంద్రియ సాగుకు రాయితీలు ఇవ్వాలని నిర్ణయించారు. దీనివల్ల జిల్లాలో ఉద్యాన పంటలు పెరిగే అవకాశం ఉంది. పాఠశాల విద్యకు రూ.32,208 కోట్లు కేటాయించడం హర్షణీయం. విద్యావిధానంలో సంస్కరణలు అములుకు దోహదపడుతుంది.–కొల్లా మధు, జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

కేటాయింపులు పెంచాల్సింది..

రాష్ట్ర బడ్జెట్ ఉద్యోగ ఉపాధ్యాయులను నిరాశ పరిచింది. పీఆర్సీ మధ్యంతర భృతి ఊసేలేదు. బకాయిలు చెల్లింపుపై భరోసా ఇవ్వలేదు. నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్ గురించి ప్రస్తావించలేదు. విద్యారంగానికి 30 శాతం వరకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు కేటాయించింది సరిపోదు. ప్రైవేటీకరణ, పెట్టుబడిదారులకు బడ్జెట్ అనుకూలంగా ఉంది. –గవిని శివశంకర్, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

ప్రాజెక్టులకు ఆశాజనకంగా నిధులు

రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులు, నదుల అనుసంధానానికి అత్యంత ప్రాధాన్యమిచ్చారు. దీనివల్ల రానున్న రోజుల్లో రైతులకు మేలు జరుగుతోంది. ఈ ఏడాది జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగర్‌నీరు ఇవ్వగలిగారు. వైకాపా హయాంలో పక్కన పెట్టిన సాగునీటి సంఘాలను పునరుద్ధరించారు. ఈ బడ్జెట్‌లో సంగమేశ్వరప్రాజెక్టుకు రూ.25 కోట్లు నిధులు కేటాయించడం హర్షణీయం. –నల్లూరి కృష్ణారావు, సాగునీటి సంఘాల ఒంగోలు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్

తపాలా కార్యాలయంలో ఆధార్ సేవలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి తపాలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో అన్ని రకాల ఆధార్ సేవలు అందుబాటులో ఉన్నాయని తపాలా అధికారి కె.రామారావు తెలిపారు. ఆధార్‌కు చరవాణి నంబరు జోడించడం, జనన ధ్రువీకరణ పత్రాలు, చిరునామా మార్చడం, నూతనంగా ఆధార్ నమోదు లాంటి సేవలు కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చీమకుర్తి, పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మాట్లాడుతున్న మాలకొండయ్య

సామాజిక రక్షణ చట్టం అమలు చేయాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: సామాజిక రక్షణ చట్టం అమలు చేయడంతోపాటు, రజకవృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మాలకొండయ్య డిమాండ్ చేశారు. స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో శనివారం రజకవృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల సమయంలో రజకులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. 50 సంవత్సరాలు నిండినవారికి పింఛన్లు మంజూరుతోపాటు, ఇస్త్రీ దుకాణ యజమానులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వాలని కోరారు. రజకులకు చెందిన చెరువులపై పూర్తి హక్కులు కల్పించాలని విన్నవించారు. అపార్టుమెంట్ వాచ్‌మెన్ కమ్ ఇస్త్రీదారులకు కార్మిక చట్ట ప్రకారం కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ఈ నెల 20న తాడేపల్లిలో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొదిలి శ్రీనివాసరావు, ఆర్.వెంకట కృష్ణయ్య, జి.శ్రీనివాసులు, టి.రాము, ఆంద్రా మాల్యాద్రి, జి.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు దామోదరం సంజీవయ్య

సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

ఒంగోలు, న్యూస్‌టుడే: రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో కృషి చేసి ప్రత్యేక గుర్తింపు పొందిన మహనీయుడు దామోదరం సంజీవయ్య అని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు కొనియాడారు. దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను శనివారం నగరంలోని జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవయ్య చిత్రపటానికి ఎస్పీ, పోలీసు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. దామోదరం సంజీవయ్య చదువులోనే కాకుండా సాహిత్య, సాంస్కృతిక రంగాల్లోనూ విశేషంగా రాణించారని పేర్కొన్నారు. చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవిని పొందిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వితంతువులు, వృద్ధులకు పింఛను ఇచ్చే విధానాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టడం, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం లక్ష్యంగా ఏసీబీ వ్యవస్థను దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీలో స్థాపించారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి పట్ల ఆయన చూపిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని, ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

20 వరకు ఉచిత ఓపీ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని సుందరయ్య భవన్ రోడ్డులోగల ఏషియన్ ఆసుపత్రి అయిదో వార్షికోత్సవం సందర్భంగా ఆసుపత్రి వైద్యులు మెదడు, వెన్నెముక శస్త్రచికిత్స నిపుణలు డాక్టర్ బొడ్డపాటి రాజశేఖర్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ మన్నె మానస ఆధ్వర్యంలో శనివారం రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ నెల 20వ తేదీ వరకు ఉచిత ఓపీతో వైద్య సేవలందించనున్నట్లు డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా నగరంలోని వైద్యులు, మిత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

పరీక్షిస్తున్న వైద్యులు రాజశేఖర్, మానస

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు

మండల స్థాయి వక్త పోటీలకు 70 మంది హాజరు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జన విజ్ఞానవేదిక జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఒంగోలు మండల స్థాయి వక్త పోటీలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో విజేతలు 24 విద్యాలయాల నుంచి 70 మంది హాజరయ్యారు. ముందుగా నిర్ణయించిన అంశాలపై ఒక్కో విద్యార్థి మూడు నిమిషాలు మాట్లాడారు. ఈ పోటీలో ఎస్ఆర్ స్కూలు విద్యార్థి ఎన్ హాసిని ప్రథమ, వీఎన్‌జీ స్కూలు విద్యార్థి కె.జోస్లీ ద్వితీయ, నారాయణ స్కూలు విద్యార్థి బి.లాస్య తృతీయ స్థానాల్లో నిలిచారు. శ్రీసూర్య విద్యానికేతన్ స్కూలుకు చెందిన లిఖితమాధురి ప్రోత్సాహక బహుమతి పొందారు. విజేతలు ఈ నెల 21న స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లా మధు, కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ఉమ్మడి ప్రకాశంలోని 26 మండలాల విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక జిల్లా అధ్యక్షుడు చిన్నాజీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటికి ఇబ్బందుల్లేకుండా చర్యలు : ఎస్ఈ

సంతనూతలపాడు: చివరి ఎకరం వరకు సాగర్ నీరు అందించేలా కృషి చేస్తామని ఎన్నెస్పీ ఎస్ఈ వరలక్ష్మి తెలిపారు. రామతీర్థం నుంచి దిగువకు మార్చి నెలాఖరు వరకు సాగర్ నీరు వస్తుందన్నారు. ఈ నీటితో అన్ని మేజర్ల పరిధిలో రైతులకు వారబందీలో నీటిని అందజేస్తామన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా నీరు అందేలా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సాగు నీటిని విడుదల చేస్తున్నామని, ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

కోటప్పకొండకు 30 ప్రత్యేక బస్సులు

అద్దంకి, న్యూస్‌టుడే: కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి ఆలయానికి అద్దంకి ఆర్టీసీ డిపో నుంచి 30 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజరు బెల్లం రామ్మోహనరావు శనివారం తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కోరం లేక సమావేశం వాయిదా

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కోరం లేని కారణంగా మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 16వ తేదీకి వాయిదా వేశారు. ముందస్తుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం శనివారం స్థానిక మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించాల్సి ఉంది. మండలంలో మొత్తం 8 మంది ఎంపీటీసీ సభ్యులకుగాను ఇద్దరు మాత్రమే హాజరయ్యారు. దీంతో సమావేశాన్ని సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు తిరిగి నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజశేఖర్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

?: మద్దిపాడు మండలం ఇనమనమెళ్లూరులో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీటివల్ల పిల్లలు, వృద్ధులు, మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. –నైనాల కిషోర్, గ్రామస్థుడు

✓: కుక్కలను పట్టుకునే వారిని పిలిపించి సమస్య పరిష్కరిస్తాం. –సునీత పంచాయతీ కార్యదర్శి

?: మద్దిపాడులో జాతీయ రహదారి పక్కన ఆయిల్‌మిల్ వద్ద పైపులైన్ మరమ్మతుల కోసం పెద్ద గుంత తీశారు. మరమ్మతులు పూర్తిచేసినా గుంతను పూడ్చలేదు. దీనివల్ల రాత్రి సమయంలో వాహనాలు గుంతలో పడే ప్రమాదముంది. –పి.రాజేష్, మద్దిపాడు

✓: సిబ్బందిని పంపించి తక్షణమే గుంతను పూడ్పిస్తాం. –నూరుల్లా, పంచాయతీ కార్యదర్శి

?: సుజాతానగర్ 9వ లైన్ అపెక్స్ స్కూలు ఎదుట వీధి దీపం 15 రోజులుగా వెలగటం లేదు. –ఎం.శ్రీనివాసరావు, స్థానికుడు

✓: ఎల్ఈడీ విభాగం సిబ్బందిని పంపించి లైటు రిపేరు చేయిస్తాం. –ఏసయ్య, మున్సిపల్ ఇంజినీర్

?: ఏకలవ్య నగర్ నుంచి ఊరచెరువులోని కొత్త కూరగాయల మార్కెట్‌కు వెళ్లే రోడ్డు గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. –స్థానికులు

✓: రెండోదశ ప్యాచ్‌వర్క్ పనులకు టెండర్లు పిలిచాం. త్వరలోనే ఈ రోడ్డుకు సైతం మరమ్మతులు చేయిస్తాం. – ఏసయ్య, ఎంఈ

న్యూస్‌టుడే, మద్దిపాడు, ఒంగోలు నగరం

వెలిగిన వీధి దీపాలు

స్పందనకు వందనం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని మంగమూరు రోడ్డు మర్రిచెట్టు కాలనీ గుడి మార్గంలో ఏడు వీధి దీపాలు రెండు నెలలుగా వెలగటం లేదు. దీనిపై ఆలయ కమిటీ ప్రతినిధి సూర్యనారాయణ 'ఈనాడు మేమున్నాం మీకుతోడుగా'కు తెలియజేశారు. ఈ సమాచారాన్ని మున్సిపల్ ఇంజినీర్ ఏసయ్య దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు.

వివాదానికి తాత్కాలిక ముగింపు

చీమకుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని రామతీర్థంలోని మోక్ష రామలింగేశ్వర స్వామి దేవస్థానం అనువంశిక ధర్మకర్త విషయమై ఇరుకుటుంబాల మధ్య చోటు చేసుకున్న వివాదంపై అధికారులు తాత్కాలికంగా పరిష్కారం చూపారు. ఆలయ అనువంశిక ధర్మకర్తల విషయమై ఆర్ఎల్‌పురానికి చెందిన గూడా రామ్మోహన్‌రావు, గూడా చిందంబర శాస్త్రిల మధ్య కొంత కాలంగా వివాదం జరుగుతోంది. విషయం న్యాయస్థానాల వరకు వెళ్లింది. ప్రతి సంవత్సరం శివరాత్రి సమయంలో స్వామి వారి కల్యాణం ఎవరు జరిపించాలనే విషయమై ఇరువర్గాల వారు పోటీ పడడం, అధికారులు జోక్యం చేసుకొని కార్యక్రమాన్ని జరిపించడం జరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో ఈ నెల 13న దేవాదాయ శాఖ అధికారులు గూడా రామ్మోహన్‌రావుకు అనుకూలంగా ఉత్తర్వులు ఇచ్చారు. విషయం న్యాయ స్థానంలో ఉన్నందున అధికారులు ఎలా ఉత్తర్వులు ఇస్తారని తెదేపా నాయకులు వివిధ శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం రామతీర్థంలో రెండు కుటుంబాల వారిని పిలిపించి తహసీల్దారు ఆర్.బ్రహ్మయ్య, సీఐ డి.ప్రసాద్‌లు చర్చలు జరిపారు. ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఈ నెల 16న ఇరు కుటుంబాల వారు పీట్లపై కూర్చొని కల్యాణం జరిపించాలని సూచించారు. దీంతో వివాదానికి తాత్కాలిక తెర పడింది. ఆలయ ఈవో రజనీకుమారి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి

ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కళాకారులు

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఏర్పాటు చేసిన సినీ సంగీత విభావరి శ్రోతలను అలరించింది. ప్రకాశం జిల్లా సంగీత కళాకారుల సమాఖ్య వారి ఆధ్వర్యంలో నగరంలోని సీవీఎన్ రీడింగ్‌రూం యాజమాన్య సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కళాభిమానులు పాల్గొన్నారు. ముందుగా ఘంటసాల చిత్రపటానికి కళాకారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాయకులు పాత సినిమాల్లోని పాటలుపాడి ప్రేక్షకులను అలరించారు. ఈ సందర్భంగా మద్దుల నరసింహారావుకు దాన ప్రవీణ పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి శ్రీదేవి, పరుచూరి నాగేంద్ర, చల్లా నాగేశ్వరమ్మ, సుకుమార్, ఎస్‌కే.బాబు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

❖ రంగభూమి ఆధ్వర్యంలో..

ఒంగోలు సాంస్కృతికం: జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతి నెలా రెండో శనివారం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ముందుగా నటరాజ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సినీ, సంగీత విభావరి ప్రేక్షకులను అలరించింది. సంఘ ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్ మాట్లాడుతూ కళాకారుల కాలనీ ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పౌరాణిక రంగస్థల కళాకారులు పద్యాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో వాకా సంజీవరెడ్డి, అన్నమనేని ప్రసాద్, ధేనువుకొండ సుబ్బయ్య, బాల గురవయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన శైవ క్షేత్రాలు



రామతీర్థంలోని మోక్ష రామలింగేశ్వరుడు

❖ రామతీర్థంలో ప్రత్యేక ఏర్పాట్లు

చీమకుర్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం కోసం శైవ క్షేత్రాలన్నీ ముస్తాబయ్యాయి. దక్షిణ కాశీగా పేరొందిన రామతీర్థంతోపాటు చీమకుర్తి, మండలంలోని వివిధ గ్రామాల్లో గల శివాలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. రామతీర్థానికి శివారాత్రి రోజు ప్రతి ఏడాది 20 వేల మందికి తగ్గకుండా భక్తులు వస్తుంటారు. అందుకు తగిన రీతిలో ఈ ఏడాది ఏర్పాట్లు చేశారు. విభూతి గుండంగా ప్రసిద్ధిగాంచిన కోనేరును భక్తుల స్నానాల కోసం సిద్ధం చేశారు. క్షేత్రంలోని మోక్ష రామలింగేశ్వర స్వామి, గంగమ్మ తదితర ఆలయాలను విద్యుత్తు దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పొదిలి, ఒంగోలు డిపోల నుంచి రామతీర్థం క్షేత్రానికి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడుపుతున్నారు. క్షేత్రంలోని వివిధ సామాజిక వర్గాలకు చెందిన సత్రాల్లో అన్న సంతర్పణలకు ఏర్పాటు చేస్తున్నారు. కొబ్బరి కాయలు అమ్మేవారికి ప్రత్యేకంగా దుకాణాలు కేటాయించారు.

❖ పరిశీలించిన డీఆర్వో..

జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు శనివారం రామతీర్థంలో ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దారు ఆర్.బ్రహ్మయ్య, సీఐ డి.ప్రసాద్, ఆలయ ఈవో రజనీకుమారి, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు. చీమకుర్తిలోని హరిహర క్షేత్రం, నాగేశ్వర స్వామి, ఇసుక వాగు శివాలయాల్లోను శివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆయా ఆలయాల్లో సుప్రభాత వేళ ప్రత్యేక అభిషేకాలు, అర్చనల అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతిస్తారు.

రామతీర్థంలో ఏర్పాట్లపై సూచనలు చేస్తున్న డీఆర్వో ఓబులేసు

విద్యుత్తు కాంతుల్లో మడనూరులోని రామలింగేశ్వర స్వామి ఆలయం

❖ బ్రహ్మోత్సవాలు ప్రారంభం..

కొత్తపట్నం: మండలంలోని మడనూరులో గల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇందుకోసం దేవాలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆదివారం తెల్లవారుజామున మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, 16న కల్యాణోత్సవం, రావణ, గజ, గరుడ వాహనాలపై గ్రామోత్సవం, 17, 18 తేదీల్లో మడనూరు, ఈతముక్కల గ్రామాల్లో రథోత్సవాలు దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలు
మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు..
మీ బంగారం ఏ బ్యాంక్‌లో ఉన్న విడిపించి కొనబడును.
మీ పాత బంగారము కొత్త బంగారము రేటుకి కొనబడును
శ్రీ చందన గోల్డ్
సంప్రదించండి
గాంధీరోడ్, ఒంగోలు, సెల్: 98484 05899
అకౌంటెంట్, (ట్యాలీ) వచ్చినవారు కావలెను. సంప్రదించండి

మహాశివరాత్రి శుభాకాంక్షలు
దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన ప్రాచీన సుప్రసిద్ధశైవ క్షేత్రం రామతీర్థం శ్రీ గంగాబాలా త్రిపుర సుందరి సమేత శ్రీ మోక్షరామలింగేశ్వరస్వామివారి పుణ్యక్షేత్రమునకు నేడు మహాశివరాత్రి సందర్భంగా విచ్చేయుచున్న అశేష భక్త జనులకు స్వాగత శుభాకాంక్షలు తెలియజేస్తూ..
రామినేని యోగయ్యచౌదరి
సీనియర్ టి.డి.పి. నాయకులు
చీమకుర్తి

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీ శ్యామలాంబసమేత శ్రీ చెన్న మల్లేశ్వరస్వామి వారి మహాశివరాత్రి కళ్యాణ ఆహ్వానము
21వ ఏకాహ్నిక వార్షిక కళ్యాణ మహోత్సవము
తేది: 15-02-2026 ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా
▸ ఉదయం : 4-00 గం॥లకు సుప్రభాతసేవ
▸ ఉదయం : 4-30 గం॥ల నుండి స్వామివారికి అభిషేకము
▸ రాత్రి: 10-00 గం॥ల నుండి 12-00 గం-లు వరకు లింగోద్భవకాలమున శ్రీ స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము జరుగును
▸ రాత్రి 8.00 గం॥ల నుండి కోలాట ప్రదర్శన నిర్వహించబడును.
▸ రాత్రి 12.00 గం॥ల నుండి శ్రీ స్వామి కళ్యాణమహోత్సవం జరుగును.
▸ తేది 16-02-2026 సోమవారం గ్రామోత్సవం జరుగును.
శ్రీ బి.యన్. విజయకుమార్ గారు శాసనసభ్యులు, సంతనూతలపాడు
గండు సుబ్బాయమ్మ – ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి
కట్టా సునీల్ కుమార్ – కార్యనిర్వాహణాధికారి
అర్చకస్వామి: కొల్లిపర నాగేశ్వరరావు
అమ్మనబ్రోలు, నాగులుప్పలపాడు (మం)

వైద్యారోగ్య శాఖలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): వైద్యారోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను కాంట్రాక్ట్, పొరుగు సేవల పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు డీఎంహెచ్‌వో సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. ఆడియోలజిస్ట్, స్పీచ్‌థెరపిస్ట్, చైల్డ్ సైకాలజిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ (2), డేటా ఎంట్రీ ఆపరేటర్(5), లాస్ట్ గ్రేడ్ సర్వీసెస్/శానిటరీ వర్కర్/కుక్ కమ్ కేర్ టేకర్/అటెండర్, క్లీనర్ (5) పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు ధ్రువపత్రాలతో దరఖాస్తు అందజేయాలని వివరించారు.

రాజరాజేశ్వరి ఆలయంలో రావణ వాహనసేవ

శివరాత్రి వైభవం.. మహాదేవుడి దర్శనం

శివరాత్రి పర్వదినానికి జిల్లా ముస్తాబైంది. శివాలయాలు సరికొత్త శోభను సంతరించుకోగా.. ఆ మహాదేవుడి దర్శనానికి ఎక్కడికక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు సైతం ప్రసిద్ధ ఆలయాల ఎదుట స్వామివారి దర్శనానికి ఆదివారం వేకువజాము నుంచే బారులు తీరారు. – ఈనాడు, నెల్లూరు

నెల్లూరు : విద్యుద్దీపాలంకరణలో మూల స్థానేశ్వర స్వామి ఆలయం

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సంక్షేమ పద్దు.. ప్రగతి పొద్దు

అన్ని రంగాలకూ దన్నుగా కేటాయింపులు
జిల్లా అభివృద్ధికి ఇతోధిక సహకారం

ఈనాడు, నెల్లూరు

సంక్షేమం- అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట.. కీలక రంగాలకు దండిగా నిధులు.. అదే సమయంలో జిల్లా ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర 'పద్దు' మెరిసింది. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శనివారం శాసనసభలో 2026-27 బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అందులో సంక్షేమం, విద్య, వైద్యం, సైబర్ నేరాల నియంత్రణ, సాగునీటి రంగాలకు పెద్దపీట ప్రాధాన్యం ఇచ్చారు. తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా, దీపం 2.0 తదితర పథకాలతో జిల్లాలో లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. జల వనరులకు ప్రాధాన్యం ఇవ్వడం.. జిల్లాకు కలిసిరానుంది. గత ఐదేళ్లుగా పడకేసిన వివిధ అభివృద్ధి పనులు తిరిగి పట్టాలెక్కనున్నాయి. దీంతో రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల మన్ననలు అందుకుంటోంది.

ఇంటింటికీ నీళ్లు

జల్‌జీవన్ మిషన్ పనులు పరుగులు పెట్టించి.. ఇంటింటికీ సురక్షిత తాగునీరందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జిల్లాలో సగం పనులు కూడా జరగలేదు. తాజా ప్రభుత్వ నిర్ణయంతో.. ఈ సమస్య కొలిక్కి రానుంది.

మంజూరైన పనులు: 1901
ఇప్పటి వరకు జరిగినవి: 1149
లబ్ధిపొందే గృహాలు: 4,09,446

తల్లికి వందనం

పాఠశాలలు: 2,964
లబ్ధిదారులు: 2,89,708
చేకూరే లబ్ధి: రూ.434.56 కోట్లు

తల్లికి వందనం పథకం అమలు కొనసాగనుంది. ఈదఫా 1 నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న పేద విద్యార్థులకు రూ. 15 వేల చొప్పున ఆర్థిక సాయం అందనుంది.

విద్యార్థులకు 'ఆహారం'

అమలవుతున్న పాఠశాలలు: 2503
విద్యార్థులు: 1,47,401
ప్రభుత్వ జూనియర్ కళాశాలలు: 23
చదువుతున్న విద్యార్థులు: 3491

'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం' అమలుకు ప్రభుత్వం నిధులు కేటాయించారు. ఈ పథకం ద్వారా జిల్లాలో 1.50 లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందుతుండగా.. ఏడాదికి రూ. 34.54 కోట్లు ఖర్చు చేస్తున్నారు.

అన్నదాతకు అండదండ

రైతుల అభ్యున్నతే లక్ష్యంగా భూసార పత్రాల జారీ, పొలం పిలుస్తోంది, డ్రోన్ వినియోగంపై శిక్షణ కార్యక్రమాలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం- తాజాగా వ్యవసాయ రంగం బలోపేతానికి డీప్ టెక్నాలజీ, ఏఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతలు ఉపయోగించనుంది. 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్'కు రూ.6,660 కోట్లు కేటాయింపు.. జిల్లాలో చాలా మంది రైతులకు ప్రయోజనం కానుంది.

ఆయకట్టు: 5 లక్షల ఎకరాలు
అన్నదాత-సుఖీభవ లబ్ధిదారులు: 3,64,216
చేకూరే లబ్ధి: రూ. 261.80 కోట్లు

ఆరోగ్యానికి ఆదరువు

ఆరోగ్య రంగానికి ప్రభుత్వం గతం కంటే ఎక్కువ నిధులు కేటాయించింది. ఆగిన భవనాలు, మందుల కొనుగోళ్లు, బోధనాసుపత్రుల్లో ఇతర అవసరాలను పరిగణనలోకి తీసుకుంది. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా ఉచిత చికిత్సలకు వెసులుబాటు కల్పించింది.

పీహెచ్‌సీ/ యూపీహెచ్‌సీలు: 80
సీహెచ్‌సీలు: 10
ఏరియా ఆసుపత్రులు: 2
జిల్లా ఆసుపత్రులు: 1
జీజీహెచ్: 1
ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా శస్త్రచికిత్సలు చేయించుకున్నవారు: 73,184
అయిన ఖర్చు: రూ.162 కోట్లు

పారిశ్రామిక రంగానికి!

2025–26లో ప్రారంభమైన రాయితీ అందుకున్న పరిశ్రమలు: 134
రాయితీ మొత్తం: రూ.4.26 కోట్లు

ఇప్పటికే ఇఫ్కో కిసాన్ సెజ్‌లో రూ. 870 కోట్ల పెట్టుబడితో హారిక సదుపాయాలు కల్పిస్తుండగా.. క్రిస్‌సిటీ, ఎంఎస్ఎంఈలకు నిధులు కేటాయించారు. విశాఖపట్నంలో జరిగిన భాగస్వామ్య సదస్సులో రూ.17,479 కోట్ల పెట్టుబడితో జిల్లాలో 12 పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొచ్చారు. 10,067 మందికి ఉపాధి లభించనుందని సమాచారం. రేర్ ఎర్త్ మెటీరియల్ కారిడార్‌పై దృష్టి పెట్టడం.. జిల్లా పారిశ్రామిక పురోగతికి మరింత ఊతం కానుంది.

జిల్లా జనాభా 24 లక్షల పైమాటే. వైద్యం, ఆరోగ్యానికి పుష్కల కేటాయింపులతో.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు మెరుగుపడనున్నాయి. పేద, మధ్య తరగతికి రూ. 2.5 లక్షల వరకు ఆరోగ్య బీమా అమలు చేస్తుండగా...

ఎన్టీఆర్ భరోసా

జిల్లాలో తెల్లరేషన్ కార్డు ఉన్న 2,10,688 కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. ఇది కాకుండా వైద్యానికి అవసరమైన రూ. 25 లక్షల వరకు సాయం అందుతోంది.

ఇతరత్రా..

● 'స్త్రీశక్తి'లో భాగంగా జిల్లాలో రోజుకు 1,23,811 మంది.. ఏడు డిపోలకు చెందిన 441 బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం నెలకు రూ. 14 కోట్లు ఆర్టీసీకి చెల్లిస్తోంది.

● ఆటో డ్రైవర్ సేవలో పథకం ద్వారా జిల్లాలో 17,406 మందికి రూ. 20.10 కోట్ల లబ్ధి చేకూరనుంది.

● విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం అభివృద్ధికి రూ. 20 కోట్లు కేటాయించారు.

దీపం 2.0

లబ్ధిపొందిన వారు (2024 నవంబరు 1 నుంచి): 14.57 లక్షలు
మొత్తం జమ: రూ.120.51 కోట్లు

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న దీపం పథకం.. సామాన్య, మధ్య తరగతి ప్రజలకు మేలు చేస్తోంది. తాజా బడ్జెట్‌లోనూ దీపం 2.0కు పుష్కలంగా నిధులు కేటాయించారు.

సైబర్ స్టేషన్‌తో..

జిల్లాలో(గత ఏడాదిలో) నమోదైన సైబర్ నేరాలు: 101
పోగొట్టుకున్న సొమ్ము: రూ.23.57 కోట్లు
రికవరీ: రూ.1.07 కోట్లు

సైబర్ నేరాల అడ్డుకట్టకు.. జిల్లాకో సైబర్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. దీని ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సత్వర సేవలు అందే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సైబర్ సెల్ నడుస్తున్నా.. పూర్తి అధికారులు లేకపోవడంతో బాధితులకు న్యాయం ఆలస్యమవుతోంది.

జలసిరికి.. జవసత్వాలు!

బడ్జెట్‌లో రూ.936.87 కోట్లు ● పెన్నా కాలువల వ్యవస్థకు రెట్టింపు

ఈనాడు, నెల్లూరు: జన జీవనానికి.. వ్యవసాయం, పరిశ్రమలకు ప్రాణాధారమైన జలవనరులకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. నిధులు కేటాయించింది. వైకాపా ప్రభుత్వ హయాంలో ధ్వంసమైన సాగునీటి రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు ఇప్పటికే రూ. కోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వం.. తాజా బడ్జెట్‌లోనూ ఇతోధిక కేటాయింపులు చేసింది. జిల్లాలో సోమశిల, కండలేరు జలాశయాలు 144 టీఎంసీల నీటితో కళకళలాడుతుండగా.. వాటిని రైతులు, ప్రజలకు ఇబ్బంది లేకుండా సరఫరా చేయడమే ధ్యేయంగా నిధులు ప్రకటించారు. గత ఏడాది మొత్తం రూ. 840.29 కోట్లు ఖర్చు చేయగా.. ఈ సారి ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టు కింద రూ. 936.87 కోట్లు కేటాయించారు. వీటిలో రూ. 124.52 కోట్లు పరిపాలన, ఇతర ఖర్చులకు కేటాయించగా.. మిగిలినవి ప్రాజెక్టులు, కాలువల అభివృద్ధికి నిర్దేశించారు. పెన్నా డెల్టాకు గత ఏడాది రూ. 50 కోట్లు ఇవ్వగా- ఈ సారి ఆ మొత్తం రూ. 115 కోట్లకు పెంచారు. కండలేరు లిఫ్ట్ పథకానికి రూ. కోటి కేటాయించడం గమనార్హం. దీంతో వర్షపునీటి సంరక్షణ, చెరువులు, కాలువల పునరుద్ధరణ, భూగర్భ జలాల రీఛార్జి తదితర చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

ఇదీ పరిస్థితి

ప్రాజెక్టు	కేటాయింపులు (రూ.కోట్లలో)
సోమశిల	266.12
పెన్నా కాలువల వ్యవస్థ	115
కండలేరు	359.20
సోమశిల–స్వర్ణముఖి లింకు	63.5
కండలేరు లిఫ్ట్ పథకం	1
కనుపూరు కాలువ	7

కన్నీటి ధార.. విజయ ధీర

కేజీబీవీలో చదివి.. సర్కారీ కొలువుల సాధన

న్యూస్‌టుడే, దుత్తలూరు

కష్టాలు ఓర్చుకున్నారు.. కన్నీళ్లు దిగమింగారు.. కస్తూర్బా గాంధీ విద్యాలయం నీడన.. అనునిత్యం జపించి.. అహరహం శ్రమించి అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. సర్కారీ కొలువులు కొట్టి.. తామేంటో నిరూపించుకుని భళా అనిపించుకున్నారు ఈ యువతులు.

వలస కుటుంబంలో..

నందిపాడుకు చెందిన గుజ్జుల స్వప్న తల్లిదండ్రులు పేదలు. పనులు చేసుకునేందుకు బెంగళూరుకు వలస వెళ్లారు. కొన్నాళ్లకు తిరిగి గ్రామానికి వచ్చారు. స్వప్న చదువుకోవాలని ఉందని అడిగినా. . స్థోమత లేదంటూ వద్దన్నారు. ఆ సమయంలో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో చేరారు. పదో తరగతిలో 9.3 పాయింట్లు సాధించారు. అనంతరం ఉచిత సీటు రావడంతో రాపూరులోని వెటర్నరీ కళాశాలలో డిప్లొమా చేశారు. తర్వాత డీఆర్డీఏలో కొన్నాళ్లు పనిచేశారు. తర్వాత సచివాలయంలో కార్యదర్శిగా వెంకంపేటలో చేరారు. ఉద్యోగోన్నతిపై ప్రస్తుతం మర్రిపాడు మండలం నందవరంలో వెటర్నరీ సహాయకురాలిగా పనిచేస్తున్నారు.

ఏడో తరగతిలోనే.. చదువు ఆగిపోగా..

దుత్తలూరు మండలం నందిపాడు కూడలికి చెందిన పునగాని రమణయ్య, లక్ష్మీనరసమ్మ వ్యవసాయ కూలీలు. వీరి కుమార్తె సునీలకు చదువుకోవాలని ఆశ. స్థోమత లేదంటూ.. తల్లిదండ్రులు ఏడో తరగతి లోనే చదువు ఆపేయించారు. ఆ పరిస్థితుల్లో కస్తూర్బాగాంధీ విద్యాలయంలో చేరిన సునీల.. పదో తరగతిలో టాపర్‌గా నిలిచింది. ఇంటర్ పూర్తి చేసి.. టీటీసీ చదువుతుండగా.. వివాహమైంది. భర్త మల్లికార్జున ప్రోత్సాహంతో టీటీసీ పూర్తి చేసి.. 2016లో ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టారు. ప్రస్తుతం తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం పట్టివారిపాలెం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు.

కష్టాలకు ఓర్చుకుని..

నందిపాడుకు చెందిన ఎలగాల విజయలక్ష్మి కుటుంబం ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. తల్లిదండ్రులు కూలీలు. పనిచేస్తేనే పూట గడిచే పరిస్థితుల్లో చదువు మధ్యలోనే ఆపేశారు. అంతలో నందిపాడులో కస్తూర్బా విద్యాలయం ఏర్పాటు చేయగా.. అందులో చేరారు. పదో తరగతిలో 502 మార్కులు సాధించి కలెక్టర్ కోటాలో నెల్లూరులోని నారాయణ కళాశాలలో ఇంటర్‌తోపాటు బీటెక్ పూర్తి చేశారు. సచివాలయ పోస్టులకు దరఖాస్తు చేసి మహిళా పోలీస్‌గా ఎంపికయ్యారు. ప్రస్తుతం బూదవాడ సచివాలయంలో ఉద్యోగం చేస్తున్నారు.

ఆక్రమిత భూమిలో జామాయిల్ సాగు

ప్రభుత్వ భూమిలో.. పాగా

కలెక్టర్‌కు ఫిర్యాదుతో వెలుగులోకి

న్యూస్‌టుడే, దుత్తలూరు: దుత్తలూరు మండలంలో ఆక్రమణదారులు పేట్రేగిపోతున్నారు. ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు.. ఏకంగా దస్త్రాలనే తారుమారు చేసి హస్తగతం చేసుకుంటున్నారు. ఆపై సొంత భూముల్లా చలామణి చేసుకుంటున్నారు. తాజాగా కలెక్టర్‌కు అందిన ఫిర్యాదుతో తెడ్డుపాడు సమీపంలో జరిగిన భూ ఆక్రమణల బాగోతం వెలుగులోకి వచ్చింది.

జాతీయ రహదారి సమీపంలో...

తెడ్డుపాడు గ్రామ రెవెన్యూ పరిధిలోని 378-1 సర్వే నంబరులో 210.40 ఎకరాల ప్రభుత్వ పోరంబోకు భూమి ఉంది. ఇది 565 జాతీయ రహదారికి సమీపంలో ఉండటంతో ఎకరా రూ.30 లక్షల వరకు పలుకుతోంది. దాంతో అక్రమార్కుల కన్ను పడింది. గుట్టుచప్పుడు కాకుండా యంత్రాలతో చదును చేసి.. ఏకంగా జామాయిల్ సాగు చేశారు. సదరు భూములతో పాటు నర్రవాడ వెంగమాంబ ఆలయానికి దొడ్డకొండకు వెళ్లే మార్గంలో ఉన్న మూడు ఎకరాల కొండ పోరంబోకును సైతం కబళించారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన బోరును సైతం ఆక్రమించారు. ఈ తతంగం అంతా రెవెన్యూ అధికారులకు తెలిసినా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తుండగా- వెంగమాంబ దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త పచ్చవ కరుణాకర్.. కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆలయ ప్రతిష్ఠను దృష్టిలో ఉంచుకుని తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

● దీనిపై దుత్తలూరు తహసీల్దారు నాగరాజును వివరణ కోరగా.. 'ఆక్రమణలపై నాకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు. చేస్తే ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. సదరు భూములను స్వాధీనం చేసుకుంటాం. ఎవరు ఆక్రమించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం' అన్నారు.

కాకాణికి మరోసారి పోలీసుల నోటీసులు

కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు మండలంలో బాలిక మృతిపై వివాదాస్పద వ్యాఖలు చేసిన వైకాపా నేత, మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి శనివారం విచారణకు రావాలని ఈనెల 10న కోవూరు పోలీసులు నోటీసులిచ్చిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో విచారణ వాయిదా వేశామని, శనివారం రావాల్సిన అవసరం లేదని 19న మేమే మీ ఇంటి వద్దకొచ్చి విచారిస్తామని కోవూరు పోలీసులు కాకాణి నివాసానికి వెళ్లి మరోసారి నోటీసులు అందజేశారు.

ప్రకృతి సేద్యం.. పెరుగుతున్న ప్రాధాన్యం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: రైతుల శ్రేయస్సు.. ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయి. ఈ ఉత్పత్తులకు గిరాకీ సైతం ఉండటంతో.. జిల్లాలోనూ క్రమంగా సాగు పెరుగుతోంది.

562 ఎకరాల నుంచి...

ఖర్చులేని వ్యవసాయం(జెడ్‌బీఎన్‌ఎఫ్) పేరుతో 2016లో ఈ కార్యక్రమం మొదలైనప్పుడు జిల్లాలో 562 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేసేవారు. అనంతర కాలంలో ఈ పథకం ఏపీసీఎన్‌ఎఫ్‌గా, ప్రస్తుతం నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్(ఎన్ఎంఎన్ఎఫ్) పేరుతో కొనసాగుతోంది. దీని అమలుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు సాధికార సంస్థ(ఆర్‌వైఎస్‌ఎఫ్)ను ఏర్పాటు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 56వేల మంది రైతులు 80వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ సాగు జరగాలన్నది లక్ష్యం కాగా.. ఇప్పటి వరకు 482 గ్రామాల్లో 49,639 మంది రైతులు 63,822 ఎకరాల్లో అవలంబిస్తున్నారు. ఇందులో ఆరు వేల ఎకరాల్లో వరిసాగు జరుగుతోంది. వచ్చే ఏడాది మరో 200 గ్రామాలకు విస్తరించాలన్న ఆదేశాలు ఉన్నాయి.

ఖర్చు తగ్గుతుంది..

ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు పెట్టుబడి భారం తగ్గడంతో పాటు ఉత్పత్తులకు మంచి ధరలు లభిస్తాయి. తద్వారా వ్యవసాయం లాభదాయకంగా ఉంటుంది. జిల్లాలో లక్ష్యం అధిగమించేలా చర్యలు తీసుకుంటున్నాం. అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేస్తాం.

– కన్నయ్య, ఆర్‌వైఎస్‌ఎస్ జిల్లా ప్రాజెక్టు మేనేజరు

"జిల్లా వ్యాప్తంగా రబీ సీజన్‌లో 5 లక్షల ఎకరాలు, ఖరీఫ్‌లో 3 లక్షల ఎకరాల్లో పంట సాగు జరుగుతోంది. ప్రధానంగా వరి ఎక్కువగా వేస్తుండగా.. వేరుసెనగ, సెనగ, మినుము, కొర్ర తదితర పంటలు వేస్తారు. నిమ్మ, అరటి, కూరగాయలు, ఆకుకూరలు లక్ష ఎకరాలకుపైనే ఉంటాయి. ప్రస్తుత కాలంలో ఆరోగ్యం- ఆహారంపై విస్తృత చర్చ జరుగుతుండటం.. ఆరోగ్య నియమాలు, మంచి ఆహారం తీసుకోవాలనే సంఖ్య పెరుగుతుండటం.. ప్రకృతి వ్యసాయం ఆదరణకు దోహదపడుతోంది."

రోగులకు.. దేవుడే దిక్కు.. ప్రభుత్వం ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు రూ. కోట్లు ఖర్చు చేస్తున్నా.. ఆ ఫలితాలు క్షేత్రస్థాయిలో అందడం లేదు. అందుకు నిదర్శనమే నెల్లూరు జీజీహెచ్‌లో కనిపించిన ఈ చిత్రం. రోగి బంధువులకే సెలైన్ సీసా అప్పగించి.. కనీస పర్యవేక్షణ లేకుండా రోగిని వార్డుకు తరలించడం విమర్శలకు తావిచ్చింది. – ఈనాడు, నెల్లూరు

ఛాంపియన్ నెల్లూరే.. సౌత్‌జోన్ దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ ఛాంపియన్‌గా నెల్లూరు జట్టు నిలిచింది. శనివారం అనంతపురం జట్టుతో తలపడింది. ప్రత్యర్థి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేయగా.. అనంతరం బ్యాటింగ్‌కు దిగి 14 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 142 పరుగులు చేసి ఛాంపియన్‌గా నిలిచింది. – న్యూస్‌టుడే, నెల్లూరు (విద్య)

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS | FREE COUNSELING | SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN FINLAND HUNGARY IRELAND
NELLORE
Contact Us
9666 27 8888
950 590 2476
GLOBAL DEGREES EDUCATION & MORE

క్యాన్సర్‌గా తేలిన వెంటనే చికిత్స

డీఎంహెచ్‌వో వి.సుజాత



నెల్లూరు(స్టోన్‌హౌస్ పేట), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఉన్న 61 ప్రాథమిక, 28 పట్టణ ప్రాథమిక, 497 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి. సుజాత తెలిపారు. మాతా శిశు మరణాలు జరగకుండా.. ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతానికి ప్రణాళికతో పని చేస్తున్నట్లు 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో వెల్లడించారు. ఆ వివరాలు వారి మాటల్లోనే...

15వేల మంది క్యాన్సర్ అనుమానితుల గుర్తింపు

ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించి.. చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఎన్‌సీడీ 4.0 సర్వేను చేపట్టింది. దీని ద్వారా జిల్లాలో బ్రెస్ట్, సర్వైకల్, ఓరల్ క్యాన్సర్‌కు సంబంధించిన స్క్రీనింగ్ జరుగుతోంది. 18 ఏళ్లకుపైబడిన 19 లక్షల మందిని పరిగణనలోకి తీసుకోగా.. ఇప్పటి వరకు అనుమానిత లక్షణాలు ఉన్న 15వేల మందిని గుర్తించాం. రోగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయి. క్యాన్సర్‌గా తేలిన వెంటనే చికిత్స అందేలా చర్యలు తీసుకుంటున్నాం.

ఈ నెల 28 వరకు సర్వే...

జిల్లా వ్యాప్తంగా 762 ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు నమోదయ్యాయి. నమోదు చేసుకోనివి? అయిదేళ్ల గడువు తీరి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సినవి ఏమైనా ఉన్నాయా? అన్న అంశాలు గుర్తించేందుకు వైద్య ఆరోగ్య సిబ్బందితో ప్రత్యేక సర్వే చేయిస్తున్నాం. ఈ ప్రక్రియ ఈ నెల 28 వరకు జరుగుతుంది.

5,75,806 మందికి నులి మాత్రలు

జాతీయ నులి నివారణ దినాన్ని పురస్కరించుకుని ఈ నెల 17వ తేదీ అంగన్‌వాడీ కేంద్రాల్లోని రెండేళ్ల చిన్నారుల మొదలు.. కళాశాలల్లో చదివే 19 ఏళ్ల విద్యార్థుల వరకు నులి నివారణ మాత్రలు అందించనున్నాం. జిల్లా వ్యాప్తంగా 5,75,806 మందికి 6,33,386 మాత్రలను అందిస్తాం.

అక్రమాల కట్టడికి చర్యలు

వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

బిట్రగుంట: రేషన్ బియ్యం, గ్రావెల్ అక్రమ తరలింపు కట్టడికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. శనివారం బోగోలు మండల రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించారు. రీసర్వే పురోగతి తదితర అంశాలపై తహసీల్దారు శ్రీనివాసులురెడ్డి, సిబ్బందితో సమీక్షించారు. పలు సూచనలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. బిట్రగుంట రైల్వేకు 500 ఎకరాలు భూమి ఉందని ప్రాథమికంగా గుర్తించామన్నారు. భవిష్యత్తులో ఎలా ఉపయోగించుకోవాలో అన్న విషయమై రైల్వే అధికారులతో చర్చించనున్నామన్నారు. రైల్వే అధికారులు కోరితే జిల్లాలో ఆర్‌ఓబీ, ఆర్‌యూబీల నిర్మాణాలకు అన్ని విధాలా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అల్లూరు రోడ్డు వద్ద ఆగిన ఆర్‌ఓబీ వంతెన పూర్తిచేయించి.. ప్రమాదాల కట్టడికి ప్రయత్నిస్తామన్నారు.

(c) eenadu

ప్రజల ఆకాంక్షలు తీర్చే బడ్జెట్: ఎంపీ

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ఆకాంక్షలు తీర్చేలా ఉందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా రూ.3.32 లక్షల కోట్లతో అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కేటాయింపులు చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

నాయకత్వానికి నిదర్శనం .. సీఎం చంద్రబాబునాయుడు దూరదృష్టి, నాయకత్వానికి రాష్ట్ర బడ్జెట్ నిదర్శనమని వక్ఫ్ బోర్డు రాష్ట్ర ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి సమతుల్యతను ప్రతిబింబిస్తోందన్నారు. ప్రతి వర్గానికి న్యాయం చేస్తూ కేటాయింపులు చేశారని వివరించారు.

సూర్యప్రభ వాహనంపై కల్యాణ వేంకటేశ్వరుడు

బుచ్చి, న్యూస్‌టుడే: బుచ్చి రామకృష్ణానగర్‌లోని కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్లు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం హంస వాహనంపై సరస్వతీదేవి అలంకరణలో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

అక్రమ సంపాదనతో విదేశాల్లో వ్యాపారాలు

మాజీ మంత్రి అనిల్‌కుమార్‌పై రూప్‌కుమార్ ధ్వజం

నెల్లూరు(నగరపాలకసంస్థ) : అక్రమ సంపాదనతో విదేశాల్లో వ్యాపారాలు చేస్తూ.. ఇతర రాష్ట్రాల్లో ఉంటూ కార్యకర్తలను నట్టేట ముంచిన నాయకుడని మాజీమంత్రి అనిల్‌కుమార్‌యాదవ్‌ను ఉద్దేశించి నగర ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ ఆరోపించారు. శనివారం నగరపాలకసంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నమ్మిన పార్టీ, కార్యకర్తలను గాలికొదిలేసి.. అప్పుడప్పుడు వచ్చిపోతూ. వెనకుండి రాజకీయం చేయడం కాదని, ప్రజల్లోకి రావాలన్నారు. నరసరావుపేటలో పోటీ చేసి అనేక మంది జీవితాలు నాశనం చేశారని, అక్కడకు వెళితే ప్రజలు తరిమికొడతారన్నారు. వైకాపా నాయకులు మేయర్ తమ పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదని చెప్పారని.. ఫిబ్రవరి 7న జరిగిన కౌన్సిల్ సమావేశంలో మాజీ మేయర్ పోడియంపైకి వచ్చినప్పుడు వైకాపా కార్పొరేటర్లు ఎందుకొచ్చారన్నారు. కౌన్సిల్ సమావేశానికి రూ.6 లక్షలకు పైగా లెక్కలు చూపారన్నారు. తన హయాంలో ఒక సమావేశానికి రూ.15 వేలే ఖర్చు చేశామన్నారు. కమిషనర్ సీసీని నిర్బంధించి అతనిపై దాడి చేయలేదా అని ప్రశ్నించారు. మేయర్ స్థానం ఎస్టీలకే కేటాయించారని, నోటిఫికేషన్ ఇస్తారని స్పష్టం చేశారు.

రైతులకు పూర్తి సహకారం అందిస్తాం

సంగం, న్యూస్‌టుడే: జిల్లాలో సహకార సంఘాల ద్వారా రైతులకు పూర్తి సహకారం లభిస్తుందని జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షులు ఎం.ధనుంజయరెడ్డి శనివారం అన్నారు. మర్రిపాడులో పర్యటించారు. ఈ సందర్భంగా సహకార సంఘాలు పంటల సాగుకు రుణాలు ఇవ్వడంతోపాటు యూరియా అందించడంలో అగ్రగామిగా ఉన్నాయన్నారు. త్వరలో ధాన్యం సేకరణ భారీగా చేసి, రైతులకు మద్దతు ధర లభించేలా తోడుగా నిలుస్తామన్నారు. సంగం సహకార సంఘం అధ్యక్షుడు జి.శ్రీనివాసులుయాదవ్, పాలకవర్గ సభ్యుడు చేవూరు జనార్దనరెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

ఆధ్యాత్మికం.. నిత్యాన్నదానం

ముస్తాబైన దుర్గామల్లేశ్వర ఆలయం

న్యూస్‌టుడే, ఆత్మకూరు

ఆత్మకూరు తిరునాళ్ల తిప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోంది. దశబ్దాల క్రితం శ్రీ పెనుశిలనృసింహస్వామి తిరునాళ్లకు ఎద్దుల బండ్లు, కాలిబాటన వెళ్లే వారికి ఈ ప్రాంతం విడిదిగా ఉండేది. కాలక్రమంలో వివిధ ఆలయాలు నిర్మించడంతో తన ప్రత్యేకతను సంతరించుకుంది. మొత్తం అయిదు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంతంలో లక్ష్మీనృసింహ స్వామి ఆలయం ఉంది. పెంచలకోన తిరునాళ్ల జరిగే సమయంలో ఇక్కడ స్వామివారికి కల్యాణం నిర్వహిస్తారు. తిప్పపై దుర్గామల్లేశ్వర ఆలయం ఉండగా గిరిప్రదక్షిణలు చేసేలా వెసులుబాటు ఉంది. చుట్టూ అష్ట దిక్పాలకుల విగ్రహాలు ఉన్నాయి. నాగేంద్రుని విగ్రహం, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమం, రావణుడి చిత్రాలు, నవగ్రహాలతో కూడిన ఉద్యానవనం ఉంది. వెంకయ్య స్వామి, సరస్వతీదేవి, సీతారాములు, కల్కి, గాయత్రీదేవి, అభయాంజనేయస్వామి, అయ్యప్ప స్వామి ఆలయాలు, కాశీనాయన ఆశ్రమం ఉన్నాయి. భక్తుల అవసరాల కోసం కల్యాణమండపం అందుబాటులో ఉంది. ఆధ్యాత్మికతతోపాటు ప్రశాంత వాతావరణంతో మనో ఉల్లాసాన్ని కలిగిస్తోంది. ఆత్మకూరు, ఉదయగిరి, వెంకటగిరి, సర్వేపల్లి, నియోజకవర్గాలతోపాటు కడప, ప్రకాశం జిల్లాల నుంచి భక్తులు వస్తుంటారు.

కాశీనాయన ఆశ్రమంలో

ఇక్కడ ఉన్న కాశీనాయన ఆశ్రమంలో నిత్యం అన్నదాన వితరణ చేస్తున్నారు. అర్ధరాత్రి వెళ్లినా లేదనకుండా కడుపు నింపుతున్నారు. రోజూ 700నుంచి 1200 మందివరకు ఆకలి తీరుస్తోంది. గత ఏడాది మహాశివరాత్రి ఉత్సవాలకు 37వేల మందికి అన్నదానం నిర్వహించగా.. ఈఏడాది 40వేల మందికి అందించేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. శివరాత్రి సందర్భంగా దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలతోపాటు కల్యాణోత్సవం వైభవంగా చేస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. జాగరణకు అధికసంఖ్యలో భక్తులు వస్తుంటారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ.14,894
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ.1,19,152
వెండి గ్రాము :	రూ.265.40

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	114
లేయర్	90
బ్రాయిలర్స్	208
బ్రాయిలర్ స్కిన్‌లెస్	230
లేయర్ మాంసం	153

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

దేవాంగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు దేవాంగ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', దేవాంగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహంకోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేటి (ఫిబ్రవరి 15, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు

అసెంబ్లీని సందర్శించిన కృష్ణపట్నం విద్యార్థులు

ముత్తుకూరు, న్యూస్‌టుడే: కృష్ణపట్నం ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం అమరావతిలోని అసెంబ్లీని సందర్శించారు. అనంతరం విద్యార్థులను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విజయవాడలోని తన కార్యాలయానికి తీసుకెళ్లి వారికి భోజన ఏర్పాట్లు చేశారు.

మహనీయుల జీవితాలే ఆదర్శం

నెల్లూరు(కలెక్టరేట్, విద్య) : యువత మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.విజయకుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దామోదరం సంజీవయ్య జయంతి నిర్వహించారు. దళిత సంఘ నాయకులు స్వర్ణ వెంకయ్య, సుబ్బారావు, రమణయ్య, బాలచెన్నయ్య, పందిటి సుబ్బయ్య మాట్లాడారు. అంబేద్కర్ భవన్‌లో దళితసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్వో విజయకుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ శోభారాణి, సంజీవయ్య విగ్రహ కమిటీ ఛైర్మన్ పల్లం వెంకయ్య, రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు, మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకయ్య, దళిత నాయకులు పాల్గొన్నారు.

బి న్యూ మొబైల్స్‌లో లక్కీ డ్రా

నెల్లూరు (వేదాయపాలెం), న్యూస్‌టుడే: నగరంలోని బి న్యూ మొబైల్స్ ఎలక్ట్రానిక్స్‌లో అన్నివర్గాల ప్రజలకు వివిధ రకాల ఉత్పత్తులు అందిస్తున్నామని ఆ సంస్థ ఛైర్మన్ వైడీ బాలాజీ చౌదరి, సీఈవోలు సాయినిఖిలేష్, సాయినితీష్ తెలిపారు. సంక్రాంతి సందర్భంగా ఏసీ సెంటరులోని షోరూంలో శనివారం లక్కీ డ్రా తీశారు. మొదటి బహుమతి కోవూరుకు చెందిన వెంకటరమణయ్యకు ఎయిర్ కండిషనర్ వచ్చింది. రెండో బహుమతి 43 అంగుళాల టీవీ, మూడో బహుమతి వాషింగ్ మెషిన్, నాలుగో బహుమతి రెండు స్మార్ట్ టీవీలు, అయిదో బహుమతిగా మూడు రైస్ కుక్కర్లు విజేతలు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ రవినాయుడు మాట్లాడుతూ వివిధ రకాల మొబైల్స్‌తో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు షోరూంలో ఉంచామన్నారు.

డ్రా తీస్తున్న సిబ్బంది

శ్రీశైలం.. ఇల కైలాసం

శ్రీశైలం ఆలయం : పన్నెండు జ్యోతిర్లింగాల్లో ఒకరైన శ్రీమల్లికార్జునస్వామివారు, పద్దెనిమిది మహాశక్తి స్వరూపాల్లో ఒకరైన శ్రీభ్రమరాంబాదేవి స్వయంగా వెలిసిన శ్రీశైల క్షేత్రం సాక్ష్యాత్తు ఇల కైలాసంగా ప్రసిద్ధి చెందింది. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు అరణ్యవాస సమయంలో సతీసమేతుడై శ్రీశైల నాథుణ్ణి సేవించి సహస్రలింగాన్ని ప్రతిష్ఠించారని, ద్వాపర యుగంలో పాండవులు వనవాస సమయంలో ద్రౌపదీ సమేతులై ఈ క్షేత్రంలో కొంతకాలం ఉండి శివలింగాలు ప్రతిష్ఠించారని చరిత్ర చెబుతోంది. మహాశివరాత్రి రోజు శ్రీశైల మల్లికార్జునస్వామికి చేసే పాగాలంకరణ కార్యక్రమం ఎంతో విశేషమైనది. రాష్ట్రంలో మరే ఆలయంలో పాగాలంకరణ వైభవం కనపడదు.

వైశిష్ట్యం.. వాయులింగేశ్వరుని విభవం

శ్రీకాళహస్తి: ఒక్కో పుణ్యక్షేత్రానికి ఒక్కో స్థలపురాణం.. ఒక్కో క్షేత్రనామం ఉంటుంది. శ్రీకాళహస్తీశ్వరాలయం క్షేత్రం మాత్రం ముక్తి పొందిన మూగజీవుల పేరిట క్షేత్రనామం ఉండటం ఇక్కడి విశేషం. తిర్యక్ జీవులుగా పేరొందిన శ్రీ (సాలీడు), కాళము (సర్పము) హస్తి (ఏనుగు) ఇక్కడి శివుని పూజించి ముక్తిని పొందాయి. అందుకు తార్కాణంగా.. ఇక్కడి పుణ్యధామం శ్రీకాళహస్తిగా ఖ్యాతి గడించింది. శివయ్యకు తన రెండు కళ్లను సమర్పించేందుకు సిద్ధమైన.. భక్తితత్పరతకు నిదర్శనమైన.. భక్తకన్నప్ప పూజించిన సర్వేశ్వరుడు.. ఇక్కడి వాయులింగేశ్వరుడే. అందుకే ఈ క్షేత్రం.. శివభక్తుల పాలిట భూకైలాసంగా విరాజిల్లుతోంది. అందుకే ఈ క్షేత్రంలో.. భగవంతుని కంటే.. భక్తుడైన కన్నప్పకు తొలిపూజలు నిర్వహించడం సంప్రదాయం.

దక్షిణ కాశీ.. అమరావతి

అమరావతి: పల్నాడు జిల్లా అమరావతిలోని బాలచాముండికా అమరేశ్వర ఆలయం పంచారామాల్లో ప్రథమ క్షేత్రంగా, దక్షిణ కాశీగా పేరొందింది. పూర్వం తారకాసురుడనే రాక్షసుడు తపస్సు చేసి పరమ శివుడిని మెప్పించి ప్రాణలింగం పొందాడు. దానిని కంఠమున ధరించి దేవతలు, మునులను బాధిస్తుండేవాడు. దీంతో దేవతలు, మునులు పరమ శివుడిని ఆశ్రయించారు. శివుని ఆజ్ఞ మేరకు కుమారస్వామి తారకాసురుడితో యుద్ధం చేయగా తారకాసురుడు మరణించాడు. కుమారస్వామి బాణం తాకి తారకాసురుడి మెడలోని ప్రాణలింగం ఐదు ముక్కలై ఐదు ప్రదేశాల్లో పడింది. ఆ ఐదు ప్రదేశాలు పంచారామ క్షేత్రాలుగా ప్రసిద్ధి చెందాయి. అందులో మొదటి పంచారామ క్షేత్రంగా అమరావతి అమరేశ్వరాలయం విరాజిల్లుతోంది.

ముక్కంటి.. శరణుగంటి

బనగానపల్లి: యాగంటి ఆలయాన్ని విజయనగర రాజుల కాలంలో నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. తొలుత కొందరు బోయలు కుందేలు వేటకు వెళ్లగా అది అక్కడి పొదలోకి వెళ్లడంతో వెతికారు. అలా వెతికినప్పుడు ఉమామహేశ్వరుల విగ్రహాలు కన్పించడంతో అక్కడే ఆలయం నిర్మించినట్లు స్థలపురాణం చెబుతోంది. ఉమా మహేశ్వరులు లింగాకృతిలో కాకుండా విగ్రహరూపంలో ఉండటమే దీని ప్రత్యేకత. యోగిపుంగవుడు దైవసాక్షాత్కారం పొంది నేగంటిని అనగా నేను చూచితిని యేగంటిని అని పలుకగా కాలక్రమేణా యాగంటిగా మారింది. యాగంటి క్షేత్రంలో కాకులు కనిపించక పోవడం ఓ విశేషం. ఎత్తున ఉన్న పర్వతాల మధ్య ఎర్రమల కొండల్లో వెలసిన ఈ శైవక్షేత్రం శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతోంది .

నిటలాక్షుని వైభవానికి నిలువెత్తు సాక్ష్యం.. ద్రాక్షారామం

ద్రాక్షారామ : దక్షిణ భారత దేశంలోనే అతి ప్రాచీనమైన, ప్రసిద్ధి చెందిన దివ్యక్షేత్రం ద్రాక్షారామ భీమేశ్వరాలయం. ఓం నమః శివాయ అంటూ నిత్యం శివనామస్మరణతో ప్రతిధ్వనించే పవిత్ర ధామమైన ద్రాక్షారామ దక్షిణ కాశీగా విరాజిల్లుతోంది. భీమేశ్వరాలయం సుప్రసిద్ధ దేవాలయంగా.. పుణ్యస్థలంగా ప్రాశస్త్యం సంతరించుకోవడంతోపాటు అలనాటి కట్టడం కావడంతో నిత్యం దేశ, రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులు, పర్యాటకుల సందడితో వెలుగొందుతోంది. సప్తమహర్షులచే తీసుకురాబడిన గోదావరి జలాలు అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సప్తగోదావరి పుష్కరిణిలో పుణ్యస్నానమాచరించి భీమేశ్వరస్వామిని సందర్శిస్తే సర్వపాపాలు హరిస్తాయని, కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

యోగముంటేనే స్వామివారి దర్శన భాగ్యం

సామర్లకోట: కేవలం కోరిక ఉంటేనే చాలదు.. యోగం ఉంటేనేగాని భీమేశ్వరస్వామి దర్శన భాగ్యం దొరకదని పురాణాలు చెబుతున్నాయి. పంచారామాల్లో నాలుగు చోట్ల భోగ లింగాలుగాను, తూర్పు గోదావరి జిల్లా సామర్లకోటలో యోగ లింగం గాను స్వామి వారు దర్శనమిస్తున్నారు. తూర్పు చాళుక్యులు కుమారారామ భీమేశ్వరాలయాన్ని 8, 9 శతాబ్దాల మధ్య కాలంలో నిర్మించారు. అందువల్లే చాళుక్య కుమారారామ భీమేశ్వరాలయమని పేరొచ్చింది. గోదావరి నది 7వ పాయ తుల్యభాగ. నది ఒడ్డున ఆలయం ఉంది. ఇక్కడ మహా శివరాత్రికి వైభవంగా ఆరు రోజుల పాటు స్వామివారి కల్యాణం, ఉత్సవాలు నిర్వహించడం పరిపాటి. లక్షలాది భక్తులు విచ్చేస్తుంటారు.

(c) eenadu

కావలి

• కావలి • ఉదయగిరి • ఆత్మకూరు

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు : 8008573949

సమస్య : కలిగిరి మండలంలోని పోలంపాడులో మూడు చోట్ల విద్యుత్తు స్తంభాలు కూలేస్థితిలో ప్రమాదకరంగా ఉన్నాయి. -మహేష్, స్థానికుడు
సమాధానం : త్వరలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తాం. సమస్య పరిష్కరిస్తాం. - దినేష్ కుమార్, ఏఈ, ట్రాన్స్‌కో - న్యూస్‌టుడే, కలిగిరి

? అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలోని మత్స్యకార కాలనీలో మురుగు కాలువలు వ్యర్థాలతో నిండి పోయాయి. ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు రోడ్లపైకి వస్తుండడంతో కాలనీ వాసులు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. -సతీష్, గ్రామస్థుడు
✓ సిబ్బందిని పంపి మురుగు కాలువలోని వ్యర్థాలు వెంటనే తొలగిస్తాం. - తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి

? సంగంలోని రాళ్ల చెరిక గిరిజన కాలనీలో తాగునీటి కుళాయి దెబ్బతినడంతో ఇబ్బందులేర్పడ్డాయి. - ఏడుకొండలు, సంగం
✓ వెంటనే అక్కడ కుళాయి మార్చి తాగునీటి సరఫరా చేయించి ఇబ్బంది లేకుండా చూస్తాం. - ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి

? కావలి పురపాలక పరిధిలోని 18వవార్డులో తాగునీటి సరఫరా సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. -కృష్ణకాంత్, స్థానికుడు
✓ పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. - సాయిరాం, డీఈ, కావలి పురపాలక సంఘం - న్యూస్‌టుడే, కావలి

? అల్లూరు ప్రధాన రోడ్డులో మట్టి కారణంగా వాహనాల సంచారం సమయంలో దుమ్ము ఎక్కువగా వస్తోంది. సమస్య పరిష్కరించగలరు. - శేఖర్, స్థానికుడు
✓ మట్టి తొలగింపునకు చర్యలు తీసుకుంటాము. - ఉమా మహేశ్వరరావు, కమిషనర్, అల్లూరు

పారిశుద్ధ్యం మెరుగుపడాలి

కావలి, న్యూస్‌టుడే: పురపాలక పరిధిలో పారిశుద్ధ్యం మెరుగుపడాలని మున్సిపల్ పట్టణాభివృద్ధిశాఖ రీజినల్ డైరెక్టర్ హరికృష్ణ అన్నారు. శనివారం కావలి పురపాలక సంఘ కార్యాలయంలో పారిశుద్ధ్యం, స్వచ్ఛ సర్వేక్షణ్, తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మౌలిక సదుపాయాల కల్పనతో పారిశుద్ధ్యం మెరుగుపరచాలన్నారు. సమావేశంలో పురపాలక కమిషనర్ జీ శ్రావణ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ సందర్శనం నిలిపివేత

చేజర్ల: పెరుమాళ్లపాడు సమీపంలోని నాగేశ్వరాలయ సందర్శనను అధికారులు నిలిపేశారు. ఆలయ శిథిలాలు రాలి పడుతున్నందున దేవాదాయ, రెవెన్యూ, పోలీసు అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. మూడు రోజుల పాటు పికెటింగ్ ఏర్పాటు చేశారు.

పల్లె వైద్యానికి తాళం

ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు అందుబాటులో లేని ప్రజలకు బీపీ, హెచ్‌బీ, షుగర్, జ్వరాలకు సంబంధించి రక్తపూతల సేకరణ, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడంతోపాటు గర్భిణులు, బాలింతలు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దీర్ఘకాలిక రోగులకు ఇళ్ల వద్ద చిన్నపాటి వైద్యం అందించేందుకు గ్రామాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (హెల్త్‌వెల్‌నెస్ సెంటర్లు) ఏర్పాటయ్యాయి. అందులో భాగంగా మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్(ఎంఎల్‌హెచ్‌పీ)ను నియమించారు. వారికి ఏఎన్ఎం, ఆశకార్యకర్తలు సహాయంగా ఉంటారు. కానీ అన్నిచోట్ల వారు సక్రమంగా ఉండడం లేదు. దీంతో ప్రతి చిన్న సమస్యకు పట్టణాలు, పీహెచ్‌సీలకు వెళ్లాల్సి వస్తోందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఆత్మకూరు నియోజకవర్గంలోని పలు కేంద్రాలను 'న్యూస్‌టుడే' పరిశీలించగా.. సమస్యలు వెలుగుచూశాయి.

సర్వేలు, వ్యాక్సినేషన్ పేరుతో..

రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు సిబ్బంది విధులు నిర్వహించాల్సి ఉంది. మర్రిపాడు మండలంలో 16 ఆరోగ్య ఉప కేంద్రాలు ఉండగా.. భీమవరం, చిన మాచనూరు కేంద్రాలను పరిశీలించగా తాళాలు వేసి ఉన్నాయి. సర్వే పేరు చెప్పి సిబ్బంది వెళ్లిపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ● ఏఎస్‌పేట మండలంలో ఏఎస్‌పేట 1,2 అనుమసముద్రం, పెద్దబ్బీపురం, గుడిపాడు, జమ్మవరం, సీబీవరం, గుంపర్లపాడు సబ్‌సెంటర్లు మూసి ఉన్నాయి. ఎన్‌సీడీ సర్వే, వాక్సినేషన్ కార్యక్రమాలు ఉండడంతో సిబ్బంది క్షేత్రపర్యటనలకు వెళుతున్నారని పీహెచ్‌సీ డాక్టర్ స్వామి తెలిపారు. ● ఆత్మకూరు మండలం వాసిలిలో పరిశీలించగా ఎంఎల్‌హెచ్‌పీ సుగుణ 15 మంది రోగులకు సేవలు అందించారు. చేజర్ల మండలం ఆదూరుపల్లి, వావిలేరు సందర్శించగా సిబ్బంది వైద్యసేవలు అందించారు.

కనీస వసతులు లేక..

లింగం గుంటలో..

అనంతసాగరం మండలంలో 15 ఆరోగ్య కేంద్రాలున్నాయి. లింగంగుంటలో ఉన్న కేంద్రాన్ని పరిశీలించగా.. సిబ్బంది లేరు. ఆశ కార్యకర్త మాత్రమే ఉన్నారు. ఏడేళ్ల క్రితం నిర్మించిన ఈ భవనంలో నేటికీ విద్యుత్తు, తాగునీరు వసతులు లేవు. అక్కడ విధులు నిర్వర్తించేందుకు ఎవరు ఇష్టపడటం లేదు. గతేడాది నుంచి అక్కడ ఎంఎల్‌హెచ్‌పీ లేకపోవడంతో ఆశ వర్కరు మాత్రమే ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉంటోందని స్థానికులు చెబుతున్నారు.

రెండు చోట్ల మూతపడి

సంగం మండలంలో 13 గ్రామీణ ఆరోగ్యకేంద్రాలున్నాయి. వాటిలో పెరమన, దువ్వూరు కేంద్రాలను పరిశీలించగా రెండు చోట్ల మూతపడి కనిపించాయి. సిబ్బంది జాడ లేదు. వీటి పనితీరు పర్యవేక్షించేందుకు మండలస్థాయిలో నలుగురు పర్యవేక్షకులున్నారు. వారే సక్రమంగా ఉంటే ఈ దుస్థితి ఉండేది కాదని వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పెరమనలో ఆరోగ్యకేంద్రానికి తాళం

అశ్వవాహనంపై కోటేశ్వరుడు

చేజర్ల, న్యూస్‌టుడే : కోటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వేద పండితులు శుక్రవారం రాత్రి శాస్త్రోక్తంగా ధ్వజారోహణం చేశారు. ఈ సందర్భంగా నందీశ్వరుడికి సమర్పించిన కోడె ముద్దలు స్వీకరించేందుకు నవ దంపతులు తరలివచ్చారు. వీటిని తీసుకొన్న వారికి సంతానభాగ్యం కలుగుతుందని నమ్మకం. శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు అశ్వవాహనంపై ఉభయ దేవేరులతో స్వామి వారిని ఊరేగించారు.

అశ్వవాహనంపై కోటేశ్వర స్వామి, అమ్మవార్లు

సంగం: చెర్లోవంగల్లు గ్రామంలోని కామాక్షిదేవి సమేత భీమేశ్వరస్వామి వారి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం వేకువజాము వరకు రావణవాహనసేవ రమణీయంగా జరిగింది. దశకంఠుడిపై స్వామిఅమ్మవార్లను దర్శించుకున్న గ్రామస్థులు నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా చర్యలు

ఉదయగిరి: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం ప్రముఖ శైవక్షేత్రమైన ఘటిక సిద్ధేశ్వర క్షేత్రంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ వెంకట్రావు అన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో శనివారం సిబ్బందితో సమావేశమై సూచనలు, సలహాలిచ్చారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ ఘటిక సిద్ధేశ్వర క్షేత్రం అభయారణ్యంలో ఉండటంతో భక్తులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇటీవల వెలుగొండ అడవుల్లో పెద్దపులి సంచరిస్తుందనే సమాచారమున్నందున ఆలయం చుట్టూ ఉన్న అటవీ ప్రాంతంలోకి ఒంటరిగా వెళ్లకూడదన్నారు. పోలీసుల సూచనలు పాటిస్తూ ట్రాఫిక్‌కు ఇబ్బందిలేకుండా ప్రజలు సహకరించాలన్నారు. సుమారు 50 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఎస్సైలు ఇంద్రసేనారెడ్డి, శ్రీను, ఆదిలక్ష్మి, రఘునాథ్ పాల్గొన్నారు.

గిడ్డంగులను అందుబాటులోకి తీసుకురావాలి

వరికుంటపాడు, ఉదయగిరి, న్యూస్‌టుడే: పంటలను నిల్వ చేసుకొనేందుకు గిడ్డంగులను వినియోగంలోకి తీసుకురావాలని కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు మోహన్‌బాబు అన్నారు. వరికుంటపాడులో శనివారం భాజపా మండల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశం అయ్యారు. వరికుంటపాడులో రూ. 43.50 లక్షలతో నిర్మించిన వ్యవసాయ గిడ్డంగికి విద్యుత్తు సౌకర్యం కల్పించి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు హర్షవర్ధన్, మహేష్, నాయకులు అరుణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ● ఉదయగిరి కిసాన్ మోర్చా మండల కమిటీ బలోపేతానికి కృషి చేయాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మోహన్ అన్నారు. శనివారం ఉదయగిరిలో నాయకులతో సమావేశమయ్యారు.

భాజపా నాయకులతో మాట్లాడుతున్న జిల్లా నాయకులు

పగటి వెలుగులు పట్టవా..?

మండలంలోని సీతారామపురం-దుత్తలూరు 167బీజీ జాతీయరహదారిపై పలు చోట్ల పగలు, రాత్రి తేడా లేకుండా లైట్లు వెలుగుతున్నాయి. దీంతో విద్యుత్తు వృథా అవుతోందని ఇప్పటికైనా అధికారులు స్పందించి పగటిపూట వెలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు. -న్యూస్‌టుడే, సీతారామపురం

రోడ్డుపై రంధ్రం.. జర భద్రం

ఉప్పలపాడు నుంచి సోమశిలకు వెళ్లే రోడ్డులో రంధ్రం ఏర్పడి ప్రమాదకరంగా ఉంది. దాని మధ్యలో తాత్కాలికంగా తాటి మట్టను ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో గమనించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అనంతసాగరం

ఇలాగైతే రోగాలు రావా..?

అల్లూరులోని బీసీ కాలనీలో నీటి ట్యాంకు పక్కనున్న వీధిలో పరిసరాలు వ్యర్థాలతో నిండిపోయాయి.

దీంతో దోమలు ప్రబలే అవకాశం ఉందని వెంటనే తగిన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై నగర పంచాయతీ కమిషనర్ ఉమామహేశ్వరరావును వివరణ కోరగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, అల్లూరు

గతుకుల రోడ్డు.. వాహనదారులకు పాట్లు

మండలంలోని భీమవరం నుంచి నేర్దనం పాడు మీదగా ఉదయగిరి రోడ్డుకు కలిసే రోడ్డు గుంతలు పడి, తారు లేచి అధ్వానంగా మారింది. ఇటు రాకపోకలు సాగించేందుకు వాహనదారులు అవస్థలు పడుతున్నారు. మూడేళ్లుగా మరమ్మతులు చేపట్టక పోవడంతో చిన్న గుంతలు పెద్దవిగా మారాయి. ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం)

నీరు కదలక.. సమస్య తీరక!

స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలో శిరీష మహల్ వద్ద మురుగు కాలువలో పూడిక చేరి మురుగు ముందుకు కదలడం లేదు. దీంతో ప్రయాణికులు, స్థానికులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. దోమలు అధికమై అంటువ్యాధులు ప్రబలుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, వింజమూరు

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఇటీవల పట్టణ, గ్రామాల్లో వివిధ కారణాలతో మృతిచెందిన వ్యక్తుల కుటుంబాలకు శనివారం సాంబశివ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కంచి పరమేశ్వరరెడ్డి ఆర్థికసాయం చేశారు. కొమరగిరి చిన్న పెంచలయ్య, గురజాల మస్తానమ్మ, ఎస్‌డీ నాజినీబేగం, పిల్లి పెంచలయ్య, అంకి హజరత్తయ్యలు మృతి చెందగా.. వారి కుటుంబాలను పరామర్శించి రూ.పది వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు.

దర్గాలో హుండీ చోరీకి యత్నం

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎంపీ ట్రంకురోడ్డు జెండాచెట్టు వద్ద ఉన్న దర్గాలో హుండీని శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి చోరీ విఫల యత్నం చేశారు. దృశ్యాలు సీసీ కెమెరాలలో నమోదు కావడంతో దర్గా కమిటీ ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు సంఘటనాస్థలికి చేరుకుని విచారణ చేశారు.

భూములు ఆక్రమిస్తున్నారు

కావలి, న్యూస్‌టుడే: తమ భూములు ఆక్రమించే ప్రయత్నంతోపాటు ప్రాణహాని తలపెట్టేందుకు కూడా వెనుకాడటం లేదని జలదంకి మండలం గట్టుపల్లి గ్రామ రైతులు ఆవేదన చెందుతున్నారు. శనివారం కావలి జర్నలిస్టుక్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. నకిలీ పట్టాలతో తమ భూములు ఆక్రమించేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారన్నారు. రెండు రోజుల క్రితం ఆర్డీవో ఎం.సన్నీవంశీకృష్ణ గ్రామసభ ఏర్పాటు చేస్తే రభస చేశారన్నారు. రతన్ రాజు అనే రైతుపై దాడి చేశారన్నారు. మేత పోరంబోకు భూముల ఆక్రమణతోపాటు తాము సాగు చేసుకుంటున్న జామాయిల్ మొక్కలను తొలగించారన్నారు. తప్పుడు పత్రాలతో దౌర్జన్యాలకు, దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

నులి పురుగుల నివారణతో చక్కటి ఆరోగ్యం

చేజర్ల, న్యూస్‌టుడే: శరీరంలో చేరే పరాన్నజీవుల కారణంగా పలు రకాల అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఉమామహేశ్వరి సూచించారు. మైదానాల్లో ఆడుకోనే విద్యార్థులు, అపరిశుభ్ర పరిసరాల్లో పనులు చేసేవారు ప్రతిఏటా రెండుసార్లు నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని ఆమె సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం సంసిద్ధతపై శనివారం ఆమె మండలంలోని పీహెచ్‌సీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు.

వివరాలు పరిశీలిస్తున్న ఉమామహేశ్వరి

కళ్లద్దాల పంపిణీ

కలిగిరి, న్యూస్‌టుడే: మండలంలోని శిద్ధనకొండూరులో లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు సభ్యులు 33 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. గ్రామంలోని స్వామి వివేకానంద యువత సంఘం ఆధ్వర్యంలో ఇటీవల కంటి వైద్య శిబిరం నిర్వహించి కంటి సమస్యలున్న 33 మందికి వైద్యులు అద్దాలు సిఫార్సు చేశారు. ఆ మేరకు వారందరికీ ఉచితంగా అద్దాలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆయా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

దుత్తలూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో జరిగిన పాఠశాల వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. **జలదంకి:** పదో తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే శ్రీనాథ్‌రెడ్డి సూచించారు. శనివారం జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 97 మంది విద్యార్థులకు సొంత నిధులతో పరీక్షలకు అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు.

సోమశిలకు 1,859 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో శనివారానికి ఎగువ ప్రాంతాల నుంచి 1,859 క్యూసెక్కులు వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 68.992 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 325.942 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది.

కాలువలో మురుగు.. రైతన్నకు కన్నీరు..

అనంతసాగరం చెరువు నుంచి పంట కాలువల ద్వారా వెళుతున్న సాగు నీటిలో డ్రైనేజీ మురుగు నీరు కలిసి రైతులు అవస్థలు పడుతున్నారు. అనంతసాగరంలోని గుంత బజారు వీధి శివారుల్లో పంట కాలువలు నుంచి సాగునీరు పొలాలకు ప్రవహిస్తుంటాయి. అయితే గ్రామంలోని పలు కాలనీల్లోని మురుగు నీరు చేరి దుర్వాసన వస్తోంది. రోజుల తరబడి నీరు పొలాల్లో నిల్వ ఉండటంతో బురదగా మారి దుర్వాసనతో రైతులు సేద్యం చేయాల్సిన దుస్థితి నెలకొంది. - న్యూస్‌టుడే, అనంతసాగరం

24వ వర్ధంతి

జననం 29.5.1950
మరణం 15.2.2002
కీ॥ శే॥ శ్రీమతి రుక్మిణీ వైద్యనాథన్
మీరు మా హృదయాలలో ఎప్పటికీ బ్రతికే ఉంటారు.
వైద్యనాథన్
రవి, శాంతి, అర్చన, అభిషేక్, ఉదయ్, కృష్ణ, పృథ్వి, ప్రకృత్,
శివ, పూర్ణిమ, శ్రద్ధ, మరియు దివ్య జీవన సంఘ సభ్యులు, బిట్రగుంట.

మహా శివరాత్రి శుభాకాంక్షలతో..
జిల్లా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, శ్రేయోభిలాషులకు, సంగం మండల ప్రజలకు, మిత్రులకు
మహాశివరాత్రి శుభాకాంక్షలు.
డా॥ బి.శ్రీనివాసులరెడ్డి PHC సంగం
డా॥ డి.అశోక్ PHC సంగం

మహా శివరాత్రి శుభాకాంక్షలతో..
జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, సంగం మండల ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మహాశివరాత్రి శుభాకాంక్షలు.
Vukyam Sasidhar
A.O. మండల వ్యవసాయాధికారి, సంగం

మహా శివరాత్రి శుభాకాంక్షలతో..
చేజర్ల మండల ప్రజానీకానికి, నాయకులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మహాశివరాత్రి శుభాకాంక్షలు.
బి.బాలసుబ్రహ్మణ్యం A.E., ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, చేజర్ల (మం.)

మహాశివరాత్రి శుభాకాంక్షలు

మహాశివరాత్రి శుభాకాంక్షలు
ఉప్పల విజయకుమార్

మహాశివరాత్రి శుభాకాంక్షలు
కాంజేటి గోపాలకృష్ణయ్య
ప్రొ॥ శ్రీనివాస ట్రేడర్స్
రైల్వేరోడ్, కావలి. సెల్: 08626-241280

మహాశివరాత్రి శుభాకాంక్షలు

మహాశివరాత్రి శుభాకాంక్షలు
పసుపులేటి వెంకటేశ్వర్లునాయుడు
ఉలవపాళ్ల గ్రామం, దగదర్తి (మం)

మహాశివరాత్రి శుభాకాంక్షలు
గుర్రం శ్రీనివాసులు

మహా శివరాత్రి శుభాకాంక్షలతో..
జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, శ్రేయోభిలాషులకు, మర్రిపాడు మండల ప్రజలకు, మిత్రులకు
మహాశివరాత్రి శుభాకాంక్షలు.
P.THIRAPATHAIAH M.E.O.,
మర్రిపాడు మం. మరియు ఉపాధ్యాయులు

మహా శివరాత్రి శుభాకాంక్షలు
కోట గోపీచంద్ చౌదరి - రాజమ్మ
S.P.S.R. నెల్లూరు జిల్లా.

మహాశివరాత్రి శుభాకాంక్షలతో..
డా॥ కె.ఎల్.లక్ష్మీనరసింహ స్వామి PHC, A.S.Peta
డా॥ బి.జ్యోతిరాణి PHC, చిరమన, ఎ.ఎస్.పేట (మం.)

మహాశివరాత్రి శుభాకాంక్షలతో..
జిల్లా అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మహాశివరాత్రి శుభాకాంక్షలు.
యు.మన్మథరావు A.E., విద్యుత్తు శాఖ, సంగం

మహాశివరాత్రి శుభాకాంక్షలతో..
టంగుటూరి గోపాలకృష్ణమూర్తి
వంశపారంపర్య అర్చకులు
సంగమేశ్వర దేవస్థానం, సంగం.

మహాశివరాత్రి శుభాకాంక్షలు
సానా శ్రీనివాసులురెడ్డి
తహశీల్దార్ మరియు కార్యాలయ సిబ్బంది, బోగోలు మండలం.

గండవరంలో రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

విజేతలకు బహుమతుల ప్రదానం

కొడవలూరు, న్యూస్‌టుడే: కొడవలూరు మండలం గండవరం ఉదయకళేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీల్లో కడప జిల్లా ఎడ్లు విజేతగా నిలిచాయి. కడప జిల్లాకు చెందిన పెరమర్ల శివకృష్ణకు చెందిన ఎడ్లు ప్రథమ బహుమతి రూ.లక్ష, అదే జిల్లాకు చెందిన గురివిరెడ్డి, తేజస్విరెడ్డిల ఎడ్లు రెండో బహుమతి రూ.75 వేలు, సుబ్బారెడ్డి మూడో బహుమతి రూ.50 వేలు, నంద్యాల నాలుగో బహుమతి రూ.30 వేలు, అయిదో బహుమతి ప్రకాశం జిల్లా వీరస్వామిచౌదరి ఎడ్లు రూ.20 వేలు, ఆరో బహుమతి కడప జిల్లా గుత్తి ఆదిల్‌రెడ్డి ఎడ్లు రూ.15 వేలు గెలుచుకున్నాయి. విజేతలకు పౌరసరఫరాలశాఖ రాష్ట్ర డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి బహుమతులు వాటి యజమానులకు అందజేశారు. పోటీలను చూసేందుకుసమీప గ్రామాల వారు తరలివచ్చారు.

బహుమతులిస్తున్న పౌరసరఫరాలశాఖ రాష్ట్ర డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తదితరులు

రాష్ట్ర బడ్జెట్ జనరంజకం

విడవలూరు, కోవూరు, న్యూస్‌టుడే: పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ 2026-27 ప్రజారంజక పాలనకు నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్య పాలనలో ఆర్థికంగా కుదేలైన రాష్ట్రాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా బడ్జెట్ రూపొందించారని కృతజ్ఞతలు తెలిపారు. రేపటి తరాలకు బలమైన పునాది వేస్తుందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

- రంజాన్ మాసం నేపథ్యంలో కోవూరు నియోజకవర్గంలోని అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆదేశించారు. శనివారం ఆమె అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, మసీదుల వద్ద తాగునీరు, విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, విద్యుత్తు, గ్రామీణ నీటి పారుదల అధికారులకు పలు సూచనలు చేశారు.

సాగునీటి కాలువ ఆక్రమించారని ఆవేదన

విడవలూరు: సాగునీటి కాలువ ఆక్రమించి ప్రభుత్వ అనుబంధ సంస్థ కార్యాలయ ప్రహరీ నిర్మించారని శనివారం రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విడవలూరు మండలం పార్లపల్లి రాళ్లమిట్ట వద్ద ఆయిల్ సంస్థ కార్యాలయ నిర్మాణంలో భాగంగా పులక నీరు పోయే కాలువ ఆక్రమించి గోడ నిర్మించారు. సుమారు 400 వందల ఎకరాలకు సాగునీరు ప్రశ్నార్థకంగా మారిందని వాపోయారు. సదరు సంస్థ 64 సెంట్లు భూమి కొనుగోలు చేసి, 80 సెంట్లలో గోడ నిర్మించారని మల్లికార్జున అనే రైతు వాపోయారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి స్పందించి కాలువ వద్ద ఆక్రమణలు తొలగించాలని వేడుకుంటున్నారు.

యువతులు.. టేబుల్ టెన్నిస్‌లో విజేతలు

పోటీలో తలపడుతున్న విద్యార్థినులు

కోవూరు, విడవలూరు, న్యూస్‌టుడే: చదువుల్లోనే కాదు.. టేబుల్ టెన్నిస్‌లో రాణిస్తున్నారు. కోవూరు మండలం గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినులు ఐషిత, అజ్మీయ, గత నెల 10 నుంచి 12వ తేదీ వరకు సంధ్యాలలో జరిగిన జేఎన్‌టీయూ అనంతపురం అంతర కళాశాల గేమ్స్‌లో ప్రతిభ చూపారు. మహిళా విభాగం డబుల్స్‌లో విశ్వవిద్యాలయస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. అందరి ప్రశంసలు అందుకున్నారు.

క్రీడలపై ఆసక్తి

ఐషిత, సీఎస్ఈ (ద్వితీయ సం॥)

చిన్నప్పటి నుంచి క్రీడలపై ఆసక్తి ఎక్కువ. నాన్న కూరపాటి విజయకుమార్ రెడ్డి, కళాశాల పీడీ ప్రోత్సాహంతో టేబుల్ టెన్నిస్‌లో శిక్షణ తీసుకున్నా. మెలకువలు నేర్చుకుని పోటీలో గెలుపొందా. జాతీయస్థాయి పోటీల్లో ఆడాలని ఉంది. అంతిమంగా సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడాలన్నదే నా లక్ష్యం.

ఏడాదిలో నేర్చుకున్నా

అజ్మీయ, సీఎస్ఈ(తృతీయ సంవత్సరం)

టేబుల్ టెన్నిస్‌ను పీడీ ఆశోక్ కుమార్ సహకారంతో ఒక్క ఏడాదిలో నేర్చుకున్నా. నాన్న ఎండీ. వాజిద్ అహ్మద్ ఎంతో ప్రోత్సహించారు. ఈ క్రీడలో మరిన్ని విజయాలు సాధించేలా దృష్టిసారిస్తున్నా. ప్రభుత్వ కొలువు సాధించాలన్నదే నా కల.

దూసుకొచ్చిన మృత్యుశకటం.. యువకుడి దుర్మరణం

కుటుంబ సభ్యులు, స్థానికుల ఆందోళన

చిల్లకూరు, న్యూస్‌టుడే: సాగరమాల రోడ్డు నిర్మాణ పనులకు వివిధ రకాల వస్తుసామగ్రి, గ్రావెల్, మట్టిని తరలిస్తున్న టిప్పర్లు మితిమీరిన వేగంతో దూసుకెళుతుండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలంలోని తిక్కవరం సమీపాన శనివారం ద్విచక్రవాహనంపై వెళుతున్న యువకుడిని టిప్పర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఆగ్రహించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. తిక్కవరం దళితవాడకు చెందిన గార గోపి(40) ద్విచక్రవాహనంపై గూడూరుకు బయల్దేరారు. కొంత దూరం రాగానే అదే మార్గంలో ఎదురుగా మృత్యుశకటంలా దూసుకొచ్చిన టిప్పర్ అదుపుతప్పి ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. టిప్పర్ ముందు టైరు గోపి తలపైకి ఎక్కడంతో ప్రాణాలు కోల్పోయారు. ఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం గూడూరులోని ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గ్రామస్థుల ఆందోళనతో నిలిచిన వాహనాలు.. ప్రమాదంలో మృతిచెందిన గోపి (పాతచిత్రం)

పొగాకు ట్రాక్టరు బోల్తా.. అనంత లోకాలకు మహిళ

మర్రిపాడు, న్యూస్‌టుడే: పొగాకు తరలిస్తున్న ట్రాక్టర్ బోల్తా పడడంతో ఓ మహిళ మృతిచెందగా.. మరో అయిదుగురు గాయాలపాలైన సంఘటన మండలంలోని చిలకపాడు సమీపంలో మర్రిపాడు-ఏపిలగుంట రోడ్డుపై శనివారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాలమేరకు పెగళ్లపాడు చెందిన ముఠా కూలీలు పొగాకు ఒలిచేందుకు చిలకపాడు సమీపంలోని పొలాల్లోకి వెళ్లారు. అనంతరం ట్రాక్టర్‌లో పొగాకు నింపుకొని అదే వాహనం డోర్‌పై కూలీలు కూర్చుని బ్యారన్ వద్దకు వస్తున్నారు. ఈ క్రమంలో మర్రిపాడు వైపు నుంచి దుత్తలూరు వైపు వెళుతున్న కారును తప్పించబోయి ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మల్లీశ్వరి (24) అనే మహిళ తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బోల్తా పడిన ట్రాక్టర్

81 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు: ఆర్ఐవో

నెల్లూరు (విద్య) : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈ నెల 23వ తేదీ నుంచి జరగనున్నాయని ఆర్ఐవో, జిల్లా పరీక్షల నిర్వహణ కన్వీనర్ టి.వరప్రసాదరావు పేర్కొన్నారు. జిల్లాలో 81 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈనేపథ్యంలో శనివారం ఆయన జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్ష పత్రాలు భద్రపరిచే కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 33 ప్రాంతాల్లో వీటిని ఏర్పాటుచేశామని, 17 మంది అధ్యాపకులను కస్టోడియన్లుగా నియమించామన్నారు.

రైలు ఢీకొని వృద్ధురాలి మృతి

విడవలూరు, కోవూరు: రైలు ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. స్థానికుల వివరాల మేరకు కోవూరు మండలం పడుగుపాడు రైల్వేస్టేషన్ సమీపంలో కోవూరు మండలం లేగుంటపాడుకు చెందిన తునీషా (70) రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు ఎర్నాకుళం వెళుతున్న రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. స్థానికులు గమనించి రైల్వేపోలీసులకు సమాచారమిచ్చారు. జీఆర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోనలో తిరుచ్చి ఉత్సవం

రాపూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పెంచలకోనలో శనివారం తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. అభిషేకంతో పాటు స్వామి, అమ్మవార్ల కల్యాణం నిర్వహించారు. రాత్రి సహస్రదీపాలంకార సేవ వేడుకగా చేపట్టారు. వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని చెంచులక్ష్మి, ఆదిలక్ష్మీ సమేత పెనుశిల లక్ష్మీనరసింహస్వామితో పాటు ఆంజనేయస్వామి, గొల్లబోయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
బ్రాంచి ఆఫీస్ : డి.నెం. 26-2-7, 2వ ఫ్లోర్, పద్మావతి ప్లాజా, సిండికేట్ బ్యాంక్ ప్రక్కన, ఎ.కె. నగర్, నెల్లూరు.

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడెడి, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెని లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032 (hereinafter referred as Company/ Lender) వద్ద తన రిజిస్టర్డు ఆఫీసు కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) పూర్వపు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌సియుఎఫ్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.
ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 11 ఫిబ్రవరి, 2026న లాంఛనాత్మక స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత & హామీదారు యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం :
1) పార్లపల్లి వెంకట జితేంద్ర, పార్లపల్లి వెంకట సుధాకర్‌రావు, డి.నెం. 16/4/1522, ఎల్‌ఐసి కాలనీ, నారాయణ ఇంజినీరింగ్ కాలేజి, హరనాథపురం, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా - 524003. 2) పార్లపల్లి వనిత, భర్త : పార్లపల్లి వెంకట జితేంద్ర, డి.నెం. 16/4/1522, ఎల్‌ఐసి కాలనీ, నారాయణ ఇంజినీరింగ్ కాలేజి, హరనాథపురం, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా - 524003. 3) నిడిగుంటి కమలాకర్ సాయి, తండ్రి : సుధాకర్ నాయుడు, డి.నెం. 5-120, గోషి హాస్పిటల్ ఎదురుగా, వెంకటగిరి, వెంకటగిరి టౌన్, తిరుపతి జిల్లా - 524132	ఋణ ఖాతా నెం. NELL3TF2403310001 ద్వారా రూ. 59,82,476/- (అక్షరాలా యాభై తొమ్మిది లక్షల ఎనభై రెండు వేల నాలుగు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది : 10-09-2025.

స్థిరాస్తి వివరములు: ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు బిట్-2, ఎస్.నెం. 1224,ఎల్.పి. నెం. 75/91 ద్వారా హైదరాబాద్ టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ ఆమోదించిన ఇంటి ప్లాట్లు మరియు లేఅవుట్ లకు సంబంధించినది మరియు దానిలో ప్లాట్ నెం.5 కి చెందిన 37 అంకణాల 36 చ॥గ॥లు లేదా 250.838 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలం మరియు అందలి ఆర్‌సిసి బిల్డింగ్ దీని **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.4 కొలతలు -60'-00"; **దక్షిణం :** ప్లాట్ నెం. 6 & 4 కొలతలు -45'-00"; **పడమర :** లేఅవుట్ రోడ్ కొలతలు -60'-00"; **ఉత్తరం :** లేఅవుట్ రోడ్ కొలతలు-45'-00". పైన పేర్కొన్న సరిహద్దులలో 37 అంకణాల 36 చ॥అ॥లు లేదా 250.838 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలం మరియు అందలి గల ఆర్.సి.సి. భవనం మరియు దానికి చెందిన అన్ని హక్కులతో సహా. పైన పేర్కొన్న షెడ్యూల్ ఆస్తులన్నీ పర్లపల్లి వెంకట జితేంద్ర, తండ్రి : పర్లపల్లి వెంకట సుధాకర్ రావు గారి పేరు మీద ఉన్నాయి.
ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా ఎస్.ఎఫ్.ఎల్. యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ సూచనాత్మక స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత ఎస్.ఎఫ్.ఎల్. యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగా నైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం : నెల్లూరు - 2
తేది : 11-02-2026
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పంజాబ్ నేషనల్ బ్యాంక్

(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !
అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్
డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విజిపి రోడ్డు, విశాఖపట్నం - 530003.
మొబైల్ : 98312 00669, 96409 33383

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డ్ క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, నెల్లూరు (084710) : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ వెంకటేశ్వర సీడ్స్ (ఖాతా నెం.08474011000519), డి.నెం. 355, మెయిన్ రోడ్డు, దంపూరు గ్రామం, విడవలూరు, కోవూరు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524218. **ప్రొప్రయిటర్ : శ్రీ అదాల జనార్ధన్ రెడ్డి,** తండ్రి : రామసుబ్బారెడ్డి, వావిలాల, విడవలూరు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524218. **హామీదారు: శ్రీ అదాల జనార్ధన్ రెడ్డి,** తండ్రి : రామ సుబ్బారెడ్డి. **డిమాండ్ నోటీసు తేది.02-09-2025, బకాయి మొత్తం: తేది. 31-08-2025 నాటికి రూ.31,37,850.68/-** మరియు **తేది.01.09.2025** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). **లాంఛనాత్మక స్వాధీనత తేది : 19-12-2025**

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 17-03-2026, మధ్యాహ్నం 3 గం॥ల వరకు	బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 17-03-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.1119/2017, తేది.27.09.2017 & ఎమ్‌ఓడి నెం.136/2018, తేది.27.02.2018 ప్రకారం శ్రీ అదాల జనార్ధన్ రెడ్డి (తండ్రి : రామ సుబ్బారెడ్డి) గారి పేరున గల ఆస్తి: ఆంధ్రప్రదేశ్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, విడవలూరు మండలం, దంపూరు గ్రామ పంచాయితీ, అసెస్మెంట్ నెం.962, డోర్ నెం.355, ప్రస్తుత వార్డు నెం.02, సర్వే నెం.446/1 వద్ద 738.1 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి మరియు దీనిలో 33 అంకణములు లేదా 2376 చ॥అ॥ల విస్తీర్ణంతో గల ఎసిసి షీట్ గోడౌన్ నిర్మాణం అన్నీ షటర్స్, కిటికీలు, కరెంట్ మీటర్ హెచ్.ఎస్‌సి నెం.837, డిపాజిట్, వైరింగ్, మొ॥ అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు. **హద్దులు : తూర్పు :** అదాల రామ సుబ్బారెడ్డి గారి తాటాకు ఇల్లు కొంతమేర & దంపూరు రోడ్డు నుండి మెషిన్ వరకు గల గ్రావెల్ రోడ్డు కొంతమేర, **దక్షిణం :** నెల్లూరు నుండి రామతీర్థం పోవు రోడ్డు, **పడమర :** ఎ.0.21 ½ సెంట్లు విస్తీర్ణం గల హక్కుదారుని భూమి, **ఉత్తరం :** అదాల వెంకటేశ్వర్లు గారి భూమి.	రూ. 33.00 లక్షలు	రూ. 3.30 లక్షలు

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.17.03.2026న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 12-02-2026
ప్రదేశం : విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

EENADU e Classifieds

BUILDING CONSTRUCTION

House Constructions: ★★10 సం॥లు వారెంటీతో కాంట్రాక్ట్ పద్ధతిలో మీ ఇంటిని కట్టించి ఇవ్వబడును. ✆ 98499 99280, 97009 21539

BEAUTY & PERSONAL CARE

BEAUTY PARLOUR

బుజ్జిస్ బ్యూటీపార్లర్ Opp: సండే మార్కెట్, పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత ✆ 2347011

EDUCATION

HOME TUITIONS

TIMES ACADEMY 1-10, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, బిటెక్, NEET, EAMCET రెగ్యులర్ & సప్లిమెంటరీ హోమ్ & ఆన్ లైన్ ట్యూషన్స్ Ph: 76589 58595

PEOPLE CARE

OLD AGE HOME

వీర వృద్ధుల ఆశ్రమం, వృద్ధులకు, మంచానున్న వారికి, కోమస్థితి, నాజల్ ఫీడింగ్, పక్షవాతంతో ఉన్నవారికి సేవలందించగల ఆశ్రమం. నెల్లూరు ✆ 95424 45666

REAL ESTATE

కొండాయపాళెం, కనుపర్తిపాడు, ధనలక్ష్మీపురం, బుజబుజనెల్లూరు, కొత్తూరు ఏరియాలలో ప్లాట్లు అమ్మబడును. Cont: 87903 29447, 94949 98732

నుడా అప్రూవ్డ్ ప్లాట్స్ కేవలం 8 లక్షలు మాత్రమే. నెల్లూరు దగ్గరలో కలవు. సంప్రదించండి. Contact : 9963001803

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 93999 55545.

నెల్లూరు వావిలేటిపాడులోని సత్యంజీ నగర్ మరియు సత్యంజీ A1 (Old) ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్రదించండి. Contc ✆ 94900 77974

FLAT FOR SALE

నెల్లూరు పొదలకూరు రోడ్డు, నిప్పో సెంటర్‌లోని సాయి బాబా గుడి ఎదురు స్ట్రీట్‌లో Pride Avenue అపార్ట్‌మెంట్ Ready to occupy 3 BHK Flats Salesకు కలవు. ✆ 94402 76429, 93982 29337

HOUSE FOR SALE

కోవూరు లక్ష్మీనగర్‌లో 36 అం॥లు గల స్థలంలో 22 అం॥ల కట్టుబడితో రెండు ఇళ్లు (East Facing) అమ్మబడును. 80746 90139, 98498 07859

త్రీ ఫ్లోర్స్ ఇల్లు అమ్మకానికి కలదు. నెల్లూరు, రంగనాయకులపేట. రెడీ ఫర్ షిఫ్ట్. సెల్: 9916833533

★ కావలి పోలువారివీధిలో 12.17 అంకణముల స్థలంలో గ్రౌండ్ + ఫస్ట్ ఫ్లోర్ గల బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. సెల్: 94935 79903

బుజబుజనెల్లూరు త్రివేణి లేఅవుట్‌లో 33 అం॥ ప్లాటు 30 అం॥ కట్టుబడిగల బిల్డింగ్ అమ్మబడును. Rent 15,000/-. వచ్చును. ✆ 89785 77627

BV నగర్ బ్యాంకు కాలనీ దగ్గర 17.5 అం॥ స్థలం 33 అం॥ కట్టుబడి G+1 కొత్త ఇల్లు, ఫుల్ ఇంటీరియర్ వర్క్స్‌తో అమ్మబడును. ✆ 98493 98031

నెల్లూరు మూలాపేట రామయ్యబడి ఎదురు వీధిలో 19 అం॥ స్థలంలో 10 అం॥ మిద్దె, 3 అం॥ రేకుల ఇల్లు అమ్మబడును. ధర: 20 లక్షలు. ✆ 79971 82774

LAND FOR SALE

ఆత్మకూరులో 4 లైన్, సెంట్రల్ లైటింగ్ గల బైపాస్ రోడ్డునందు రోడ్డుఫేస్ మరియు తూర్పు ఫేస్ గల 30 సెం. భూమి అమ్మబడును. ✆ 78934 55418

ఇందుకూరుపేట (M), రాముడుపాలెం (V), బకింగ్‌హామ్ కెనాల్ ఆనుకొని 32 ఎకరములు మత్స్యశాఖ అనుమతి ఉన్న ఆక్వాకల్చర్ పొలము అమ్మబడును. (1 ఎకరా 15 లక్షలు) Cont: 7989916006

PLOT FOR SALE

Commercial Property of 42.5 Ankanams for Sale on Stonehousepet Main Road, Nellore. Contact: 96633 13308

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట పప్పుల వీధి, వాటర్ ట్యాంక్ ఎదురుగా శివాజి నగర్ వెళ్లు రోడ్డులో 15 అం॥ల దక్షిణముఖం ఖాళీ స్థలం అమ్మబడును. ✆ 9440402307.

నెల్లూరు రెవెన్యూ కాలనీలో 2 ప్లాట్లు కలవు. ఈస్ట్ ఫేసింగ్ 31.5 అం॥ వెస్ట్ ఫేసింగ్ 22.5 అం॥ ప్లాట్లు అమ్మబడును. Cont: 8122690702

హౌసింగ్ బోర్డు కాలనీకి దగ్గరలో నారాయణ కాలేజీకి ప్రక్కన 23 అంకణాల తూర్పు దిక్కు ప్లాట్ అమ్మకానికి కలదు. Cell: 9642218382

కావలి టౌన్ రామమూర్తిపేట ట్రెండ్స్ షోరూం ప్రక్క వీధిలో MRO ఆఫీస్‌కి ఎదురుగా 220 అంకణముల స్థలం అమ్మకంనకు కలదు. ✆ 92987 52705.

ప్లాట్లు అమ్మబడును
కమర్షియల్ ప్లాట్స్ ఫర్ సేల్
నెల్లూరు టౌన్ దగ్గరగా బోంబే హైవే, చెన్నై వైపు సమీపంలో నుడా & తుడా అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకే అమ్మబడును.
బ్యాంకు లోన్ సౌకర్యం కలదు
93469 48665, 93817 79202

నెల్లూరు సిటీ వేదాయపాలెం చంద్రమౌళినగర్ ఏరియాలో 32 అంకణముల, దక్షిణ ఫేసింగ్ స్థలం అమ్మకంనకు కలదు. ✆ 8790698889.

నెల్లూరు రూరల్ కొత్తూరు గ్రామం రెవిన్యూ కాలనీలో ప్లాట్ నెం. 1036, 33 1/2 అంకణముల ప్లాటు అమ్మకమునకు కలదు. Contact: 9989233025

నెల్లూరు నారాయణ ఇంజినీరింగ్ కాలేజికి 1 km దూరంలో NUDA, 40 ft. సిమెంట్ రోడ్స్, కరెంట్, లోన్ సౌకర్యంతో తూర్పు ప్లాట్స్ అమ్మ॥ 9117929394

150 అంకణములు బుజబుజ నెల్లూరు ఆర్చి, నెల్లూరు బైపాస్ దగ్గర హైవే ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. Contact: 89777 89111

నెల్లూరు ఆత్మకూరు బస్టాండ్ 4KMలో 60 ఎ॥ అప్రూవల్ కల్గిన ఓపెన్ ప్లాట్స్ & హౌసెస్, స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ సౌకర్యం. ✆ 9121459131,7661963007

నెల్లూరు పొదలకూరు రోడ్డు TGP ఆఫీస్ ఎదురుగా బెల్లంకొండ చిన్నయ్య గేటెడ్ కమ్యూనిటీలోని ప్లాట్ నెం - 102, 31.7 అం. తూర్పురోడ్డు ప్లాట్ సరసమైన ధరకే అమ్మబడును. నో బ్రోకర్స్ ✆ 9490251766

నెల్లూరు కొండాయపాలెం, వాటర్ ట్యాంక్ ఏరియా, మెయిన్ రోడ్డుకు దగ్గర, తూర్పుఫేసింగ్ ఇరువైపుల రోడ్ కల్గిన, 56 అంకణములు స్థలం అమ్మబడును.9440281977

బుజబుజనెల్లూరు NHకి దగ్గరగా పడమరవైపు, పడమర (ఫేసింగ్) 22 అం॥ స్థలము అమ్మకమునకు కలదు. Phone No.97043 48027

నెల్లూరు టౌన్, వెంగళరావు నగర్ నందు 15 అంకణాల స్థలం అమ్మకానికి కలదు. ✆ 97047 32070, 96521 98612

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 9848531544. bit.ly/4rMldEv

PROPERTY FOR SALE

నెల్లూరు RTC పక్కన శ్రీ సర్వోదయ కాలేజ్ ఓల్డ్ క్యాంపస్ & పద్మా విష్ణ లాడ్జి మధ్య 40 అం॥లలో 6 పోర్షన్స్ 3 షాపు రూమ్స్ గల బిల్డింగ్ అమ్మబడును. (నో మీడియేటర్స్) సంప్ర: 99662 77198, 9701921392

LEASE/ SALE

నెల్లూరు, పొగతోటలో అన్ని వసతులు గల 120 అంకణములు, బిల్డింగ్ అమ్మకమునకు / లీజుకు కలదు. ఆసక్తి కలవారు సం॥ 9701113335, 7093485547

AGRICULTURE LANDS

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

TO LET

నెల్లూరు పొగతోట డా॥ అంజాహాస్పిటల్ ఎదురుగా దక్షిణ వైపుగల ఇల్లు బాడుగకు కలదు. డాక్టర్స్ క్లినిక్స్, మెడికల్ ఏజెన్సీ స్కాన్ సెంటర్స్‌కు ప్రాధాన్యత.9885592837

నెల్లూరు మాగుంట లేఅవుట్‌లో 2 BHK ఫ్లాట్, 1st Floor with Car Parking అద్దెకు ఉంది. అపార్ట్‌మెంట్‌కు ఎదురుగా పెద్ద ఆధునిక పార్క్ ఉంది. ఇది డి-మార్ట్, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, ప్రసిద్ధ షో రూమ్‌లు, రెస్టారెంట్లు, పాఠశాలలు & ఆసుపత్రులకు సమీపంలో ఉంది. సంప్రదించండి; 83743 75708, 85007 29149

నెల్లూరు సిటీ డైకాస్ రోడ్ సెంటర్ మెయిన్ రోడ్డుకు 3 ఫ్లోర్ బిల్డింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 1500 చ॥ అ॥ లు లిఫ్ట్ పార్కింగ్‌తో బ్యాంకులకు, హాస్పిటల్స్‌కు, షాపింగ్ మాల్స్‌కు, ఫైనాన్స్ ఆఫీసులకు రెంటుకి ఇవ్వబడును. సంప్ర॥ 99498 43949

నెల్లూరు కనకమహల్ సెంటర్ రాజపుట్ వీధిలో 600 Sft స్పేస్ గల కమర్షియల్ షాపు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. ✆ 93471 01054

పడుగుపాడు వెంకటేశ్వరపురం బ్రిడ్జి దాటగానే 1st లేఅవుట్ నందు 3BHK డూప్లెక్స్ హౌస్ అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 72076 60000

నెల్లూరు కొండాయపాలెం ఏరియా, గ్రీన్‌ఫీల్డ్ హోమ్స్ నందు (నేషనల్ హైవేకి దగ్గర) 2500 చ॥ అ. డూప్లెక్స్ హౌస్ పూర్తి ఫర్నిచర్‌తో అద్దెకు కలదు. ✆ 94404 55136, 98400 79868

నెల్లూరు, పొదలకూరు రోడ్, నిప్పో సెంటర్ సంజయ్ గాంధీనగర్ 6వ వీధిలో డబుల్ బెడ్ రూమ్ ఇండిపెండెంట్ హౌస్ (వెస్ట్‌ఫేస్) అన్ని వసతులతో అద్దెకు కలదు. సంప్ర॥. 80082 30306

టెక్కేమిట్ట BLS అపార్ట్‌మెంట్‌లో ఈస్ట్ ఫేస్ 1400 Sft, 2BHK ఫ్లాట్ 202, 24 Hrs కరెంట్, లిఫ్ట్‌తో అద్దెకు. ✆ 94919 26097, 99085 53452

COMMERCIAL

నెల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో 7100Sft ఏరియాలో 3200Sft ఓపెన్‌షెడ్, 300Sft RCCరూమ్, 1st Floor 300Sft రూమ్ అటాచ్డ్ బాత్రూమ్ గల స్పేస్ బాడుగకు. Contact 98668 06699, 93989 94949

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట జలకన్య బొమ్మ సెంటర్ తిరు కాంప్లెక్స్ 1st ఫ్లోర్‌లో బ్యాంకులకు, ఆఫీసులకు అనువైన 1500 sft. మరియు క్రింద 2షాపు రూములు బాడుగకు కలవు. 9849848312

కమర్షియల్ బ్యాంక్ స్థలం నెల్లూరు వెంకట్ రెడ్డి నగర్ మెయిన్ రోడ్ గతంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ స్ట్రాంగ్ రూమ్‌తో అద్దెకు కలదు. ✆7032175886

JOBS

Female Telecallers Needed Adhira Educational Consultancy Good Communi cation Skills Required. Contact : 86397 89383

Wanted MBA, B.Com, B.Sc. Graduates for Marketing and Office work and Drivers. Contact: 95027 38983

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chair-manuctb@gmail.com

Wanted Office Assistant Female having good computer& communication skills Nlr. Attractive salary & allowance ✆ 8074649818

Axis Bankలో జాబ్, లైఫ్ ఇన్సూరెన్స్ రంగంలో అనుభవం కలిగి, డిగ్రీ, 35 సం॥లు లోపు వారు కావలెను. జీతం: 25K-35K ✆ 82478 94950

WANTED TELECALLERS
Telecallers Required for Reputed Universities across India. Candidates should possess good communication skills and basic computer knowledge.
Salary: Rs.10,000/- to 15,000/- per month
Incentives: Attractive performance-based incentives provided.
Sri Mahalakshmi Educational Service, Fathekhanpet, Nellore.
Cont: 99127 63999 96661 22247

Sri Vishnu Ready Mix Concrete
Sri Vishnu Ready Mix concrete is Leading Suppliers of Ready Mix Concrete Products to the Constructions. We are Seeking a Professionally Qualified and Experience.
SALES EXECUTIVES
Applicants should have relevant sales experience gained with in the Ready Mix Concrete industry attractive benefits as well excellent development opportunities with in the Company Interested applicant Should forward their full CV to mail srivishnurmc@gmail.com
Opp: Cherukuramma Temple Pedha Cherukuru, Nellore Rural.
Ph.No.9676532001, 89777 16852

ప్రముఖ అడ్వకేట్ లా ఫర్మ్ ఆఫీసు నందు ఒంగోలు, నెల్లూరు, తిరుపతి ఏరియాల్లో డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. కంప్యూటర్ అనుభవం తప్పనిసరి. జీతం 10,000/- to 12,000/-. సంప్ర: 94412 49798.

విడవలూరు - ముదివర్తి సమీపంలో పనిచేయుటకు సూపర్‌వైజర్లు, నారాయణరెడ్డిపేట ప్లాంట్‌లో పని చేయుటకు సూపర్‌వైజర్లు మరియు వెల్డర్ కావలెను. విడవలూరు, ముదివర్తి. లోకల్‌వారికి ప్రాధాన్యత. ✆ 7207203393, 8801422169

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ (లేడీ)-3 కావలెను. Hindi, Tamil, English వారికి ప్రాధాన్యత. ✆ 9182499249, 9110553735

నెల్లూరు టౌన్‌లో మా ఎలక్ట్రానిక్ సర్వీసు సెంటర్‌లో పనిచేయుటకు ITI, పాలిటెక్నిక్, ఎలక్ట్రానిక్స్ చదివిన జెంట్స్ కావలెను. జీతం: 15,000/- ✆ 70321 66701

తెలుగు మ్యారేజ్ బ్యూరో నెల్లూరు బ్రాంచ్ నందు పనిచేయుటకు డిగ్రీ చదివి కంప్యూటర్ పరిజ్ఞానం గల మహిళ అభ్యర్థులు కావలెను. సంప్ర: Cell: 98851 41567, 80740 26851.

మా లాజిస్టిక్స్ కంపెనీలో సొంత వాహనం కలిగిన డ్రైవర్లు కావలెను. కావలసిన వాహనాలు: లైట్, హెవీ వెయిట్ మరియు అన్నిరకాల కమర్షియల్ రవాణా వాహనాలు. లొకేషన్: తడ, Cont: 94917 11144, 94918 11144.

వంటమనిషి కావలెను. ఆత్మకూరులో మా ఇంటి వద్దనే ఉంటూ పని చేయడానికి వంటమనిషి కావలెను. మంచి జీతం, భోజనం + వసతి సౌకర్యం ఇవ్వబడును. ✆ 96181 52478,79975 93876

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్ చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ:18K to 20K. ✆96404 00073, 98485 71888.

లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. నెల్లూరు టౌన్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీసు నందు పనిచేయుటకు సంప్రదించండి. ✆ 8019257945, 8639330705

70 సం॥ వయస్సుగల మహిళను ఇంట్లో ఉండి చూసుకొనుటకు 30-50సం॥లోపు మహిళ కావలెను. ఏబాదరబందీలేని వాళ్లకి ప్రాధాన్యత. జీతం: 15000/-. వసతిసౌకర్యం కలదు ✆ 9100790886, 9908542222

నెల్లూరులోని ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. బైక్, జీతం. 15K - 20K. 94944 60326, 93909 16550.

బెంగుళూరులో డ్రైవింగ్ పని చేయుటకు డ్రైవర్స్ కావలెను. ఉబర్ కంపెనీలో నెలకు: 35,000/-. నుండి 40,000/- వరకు సంపాదించవచ్చు. రూమ్ ఫ్రీ, ఏలాంటి డిపాజిట్స్ లేవు. ✆ 86188 36733

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను /పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 85209 80099, 85208 74499

ముత్తుకూరు మండలం, బ్రహ్మదేవిలోని మనమార్ట్‌లో పని చేయుటకు ప్యాకింగ్ గర్ల్స్, సేల్స్ బాయ్స్, డెలివరి బాయ్స్, కంప్యూటర్ ఆపరేటర్, టీ మాస్టర్, జ్యూస్ మాస్టర్ కావలెను. జీతం: 8000 - 20,000 + అలవెన్స్. ✆ 9381422012

(1) సీనియర్ సేల్స్ ఇంజినీర్స్/సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ డిగ్రీ /డిప్లొమా / ITI (2) సీనియర్ సర్వీస్ ఇంజినీర్స్& సర్వీస్ టెక్నీషియన్స్ ఎలక్ట్రికల్ /మెకానికల్ నందు డిగ్రీ/ డిప్లొమా/ ITI కనీస అనుభవంగల వారు/ ఫ్రెషర్స్ ప్రముఖ ఎయిర్ కంప్రెషర్స్ కంపెనీ వారికి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాలలో పని చేయుటకు కావలెను. 98481 13083, మెయిల్: coastguru@gmail.com

డయాగ్నోస్టిక్స్ సెంటర్‌లో పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Neuberg SS Diogno stics, విజయమహల్ గేట్ దగ్గర. ✆ 9100794331

DRIVERS

హెవీ లైసెన్స్ కల్గిన డ్రైవర్లు కావలెను. నెల్లూరు టౌన్‌లో కంపెనీ నందు పనిచేయుటకు సంప్రదించండి. 98488 85034

గమనిక క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటన కర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ACCOUNTING

ప్రముఖ ఆడిటర్ ఆఫీసులో జాబ్ చేయుటకు Tally తెలిసి, Tax Filing చేయకల్గిన అకౌంటెంట్ కావలెను. VRC, నెల్లూరు. ✆ 99891 40484

HOSPITALITY

నగరంలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సు, ఆయాలు కావలెను సంప్రదించవలసిన Contact Number 88851 24729

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

1 రోజు యాత్రలు- 2, 21.2. తిరువాది సూలం. తిరువిడంతై, పల్లి కొండయ్, తిరువల్లూరు టికెట్ 1800 భోజనం. బస్సు K.వాసు, నెల్లూరు. 9491340504

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు..
నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

మెడికల్ మాఫియాను అరికట్టాలని డిమాండ్

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ మెడికల్ దుకాణాలు, అనారోగ్యంతో వెళ్లే పేదలకి నాసిరకం మందులిచ్చి ఆర్థికంగా దోచేస్తున్నారని సీపీఐ నాయకుడు శశికుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని గడియార స్తంభం కూడలి వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు. అద్దె ప్రయత్నాలతో అనుమతులు తీసుకొని మెడికల్ దుకాణాలు ప్రారంభిస్తున్నారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఎక్కడా తనిఖీలు చేయడం లేదని ధ్వజమెత్తారు. నాయకులు నారాయణ, గోపాలయ్య పాల్గొన్నారు.

వైకాపా పాపం.. రైతులకు శాపం

పొదలకూరు: నాడు వైకాపా నాయకులు చేసిన పాపమే.. నేడు రైతులకు శాపంగా మారిందని పొదలకూరు పీఏసీఎస్ అధ్యక్షులు మస్తాన్‌రావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. చెన్నారెడ్డిపల్లి, భోగసముద్రం గ్రామాలకు సాగునీరందించే సోమశిల 7-ఆర్ ఉప కాలువ 2018-19లో అప్పటి తెదేపా హయాంలో మొత్తం పూడిక తీత పనులు జరిగాయన్నారు. గత పాలనలో మంత్రిగా ఉన్న కాకాణి తట్టెడు మట్టిపోసిన దాఖలాలు లేవన్నారు.

గూడూరు

•గూడూరు •కోవూరు •సర్వేపల్లి

ఆలయాల్లో ఎస్పీ పూజలు

వెంకటాచలం, న్యూస్‌టుడే: వెంకటాచలం సమీపంలోని అడవిలో శివాలయాన్ని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల శనివారం సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆదివారం శివరాత్రి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో చర్చించారు. • కొడవలూరు మండలం గండవరంలో వెలసిన గంగా పార్వతీ సమేత ఉదయకోశ్వరస్వామిని ఎస్పీ దర్శించుకున్నారు.

పురపాలకం గూడూరు | వార్డులు 34 | గృహాలు 25 వేలకుపైగా | జనాభా లక్షకుపైగా | రోజు వచ్చే చెత్త 34 టన్నులు | పారిశుద్ధ్య కార్మికులు 250 మందికిపైగా

ఇదేనా.. స్వచ్ఛ గూడూరు..!

పురపాలక అధికారుల పర్యవేక్షణ లేమి

న్యూస్‌టుడే, గూడూరు పట్టణం: జిల్లాలోనే రెండో ప్రధాన పట్టణమైన గూడూరులోని పలు వార్డుల్లో ప్రజలు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. సాయంత్రమైతే చాలు ప్రధాన రహదారులపై చెత్త కుప్పలుగా పేరుకుపోతోంది. ప్లాస్టిక్ కవర్లలో చెత్త మూటలు కట్టి మురుగు కాలువల్లో వేస్తున్నారు. పలు వీధుల్లో చెత్తగుట్టలుగా పేరుకుపోయాయి. వార్డుల్లో పారిశుద్ధ్యంపై పుర అధికారులు దృష్టి పెట్టకపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. ఇంటింటికి చెత్త సేకరణ కేవలం మాటలకే పరిమితమైంది. వివిధ గ్రామాలైన చెన్నూరు, నెల్లబల్లి, కామాక్షినగర్, గోగినేనిపురం, దివిపాలెం, గాంధీనగర్, టిడ్కో గృహాల వద్ద పట్టించుకునేవారు లేక సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పురపాలక అధికారులు స్పందించి పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని విన్నవిస్తున్నారు.

గూడూరులోని వర్రి వీధిలో పేరుకుపోయిన చెత్త

అవగాహన కల్పించరే..

తడి, పొడి చెత్త సేకరణపై చాలా మందికి అవగాహన లేదు. తెల్లవారు జామున పారిశుద్ధ్య సిబ్బంది చెత్తాచెదారాలు తొలగించాక వ్యాపార సంస్థలు, దుకాణదారులు, గృహాల వారు చెత్తను తీసుకొచ్చి వీధుల్లో పడేస్తున్నారు. రాత్రి సమయాల్లో చెత్తను ప్లాస్టిక్ సంచుల్లో మూట కట్టి డ్రైనేజీ కాలువల్లో, ఖాళీ స్థలాల్లో వేస్తున్నారు. దుకాణాల వారు కూడళ్ళ, ప్రధాన రహదారులపై పడేస్తున్నారు. పుర అధికారులు, శానిటేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది పరిశీలించి అవగాహన కల్పించాలి. లేకుంటే జరిమానా విధించాలి. ఎక్కడా అలా జరగడం లేదన్న విమర్శలున్నాయి. చెత్త వద్ద పశువులు, పందులు, కుక్కలు చేరడంతో అవన్నీ సగానికిపైగా రోడ్డుపై వస్తున్నాయి. నిత్యం ఆ మార్గాల్లో వెళ్లేవారికి అవస్థలు తప్పడం లేదు.

• పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... పరిసరాల శుభ్రతపై చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బందితో వ్యర్థాలను తొలగించేలా కృషి చేస్తామన్నారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరిస్తున్నామన్నారు. తడి చెత్తను విండో కంపోస్టు యార్డుకు తరలిస్తున్నామని, త్వరలోనే పొడి చెత్తకు యార్డు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

బాలకృష్ణతో ఎమ్మెల్యే పాశం భేటీ

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణను గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ శనివారం అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పార్టీకి సంబంధించిన పలు అంశాలపై ఆయన చర్చించారు.

ఉత్సాహంగా వెటరన్ క్రికెట్ పోటీలు

చిల్లకూరు: ఏరూరు శివ జేష్ క్రీడా మైదానంలో వెటరన్ క్రికెట్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. రాజనీని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు శ్రీనివాసులునాయుడు ప్రారంభించారు. ట్రస్టు ప్రతినిధి శిరీష, నిర్వాహకులు మధు మోహన్, నాగరాజు, శివ సుబ్రహ్మణ్యం తదితరులు తదితరులు పాల్గొన్నారు.



మహాశివరాత్రికి ఆలయాల ముస్తాబు

పొదలకూరు: విద్యుద్దీపాలంకరణలో శివాలయం

గూడూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి బృందం, న్యూస్‌టుడే: గూడూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలోని ఆలయాలు మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. ● కొడవలూరు మండలం గండవరంలో గంగా పార్వతీ సమేత ఉదయకోశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రావణసేవలో భక్తులకు దర్శనమిచ్చారు. ● సముద్రం తీరం వద్ద వెలసిన శివాలయం, కొత్తూరులోని కేదారేశ్వర, కొమరికలో ఉన్న కుమరేశ్వర, కొరుటూరులో పుట్టనాదీశ్వర, గంగపట్నంలోని గంగా తారకేశ్వర, పల్లిపాడులోని వేణుగోపాలస్వామి ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ● సైదాపురం సమీపంలోని సిద్ధల కొండపై ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. ● రాపూరు మండలం సిద్ధిలేశ్వరకోన, శివబుగ్గ, రాపూరులోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాలు, పొదలకూరు మండలంలోని శివాలయాలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. విఘ్నేశ్వరస్వామి ఆలయం, ప్రభగిరిపట్నంలోని శివాలయం, చెన్నారెడ్డిపల్లిలో పంచలింగేశ్వరాలయం, తోడేరు సమీపంలోని పార్వతమ్మ ఆలయాలను ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. ● తోటపల్లిగూడూరు మండల పరిధిలోని కాటేపల్లి సముద్రతీరంలో వెలసిన శ్రీకామాక్షి సమేత చంద్రశేఖర స్వామి ఆలయంలో సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం నెల్లూరు, గూడూరు, రాపూరు డిపోల నుంచి వివిధ శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు వేశామని ఆలయ అధికారులు పేర్కొన్నారు.


గూడలి ఆలయంలో రుద్రాక్ష అలంకరణ

జొన్నవాడలో నందీశ్వరుడికి ప్రదోషకాల వృషభార్చన

● జొన్నవాడ మల్లికార్జున స్వామి కామాక్షితాయి ఆలయంలో బహుళ త్రయోదశి సందర్భంగా నందీశ్వరునికి ప్రదోషకాల వృషభార్చన జరిగింది. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి ఆశీస్సులతో నిర్వహించారు.

● గూడలిలోని కామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి ఆలయం, కొండపై ఉన్న భీమేశ్వరస్వామి ఆలయం, కోటలోని సోమేశ్వరస్వామి, పుచ్చలపల్లిలోని కాళహస్తీశ్వరస్వామి ఆలయాలు, సూరిశెట్టిపాళెం సమీపంలో మహాలింగేశ్వరస్వామి ఆలయం, ఊనుగుంటపాళెం, కొత్తపట్నం, నెల్లూరుపల్లిలోని శివాలయాలు ఉత్సవాలకు సిద్ధమయ్యాయి.

వెంకటాచలం పంచాయతీలో భారీ అక్రమాలు

వెంకటాచలం, న్యూస్‌టుడే: వెంకటాచలం పంచాయతీలో వైకాపా నాయకుడు మండల వెంకటశేషయ్య కుటుంబ సభ్యులు భారీగా నిధులు కొల్లగొట్టి... అవినీతి కూపంగా మార్చారని తెదేపా నాయకులు సండి రమేశ్, యనమల రాజేంద్ర, ఉప్పు అశోక్‌లు దుయ్యబట్టారు. వెంకటాచలంలో శనివారం వారు మాట్లాడుతూ.. పంచాయతీలో భారీగా అక్రమాలు చోటు చేసుకోవడంతో సర్పంచి రాజేశ్వరిని పదవి నుంచి తొలగిస్తూ కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఏం పనులు చేసి... ఏ స్థాయి నుంచి రూ. కోట్లకు పడగలెత్తారని ప్రశ్నించారు. వెంకటశేషయ్య అక్రమాలను మాజీ మంత్రి కాకాణి కప్పిపుచ్చే ప్రయత్నం చేయడం దారుణమన్నారు.

విద్యారంగంలో సేవలకు అవార్డు ప్రదానం

అవార్డు అందుకుంటున్న శ్రీకాంత్‌రెడ్డి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు పట్టణంలోని లిటిల్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్‌రెడ్డికి కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్ ప్రతిష్ఠాత్మక భారత్ భూషణ్ సన్మాన్ అవార్డు అందుకున్నట్లు శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా వెనుకబడిన వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలు గుర్తించి మహారాష్ట్రలో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డిని పలువురు అభినందించారు.

In the Court of the Junior Civil Judge:Atmakur
O.S.No. 58/2025
Challa Jayamma .. Plaintiff
Vs.
Mettukuru Mahesh Reddy .. Defendant
Notice to Defendant
Mettukuru Mahesh Reddy S/o. Late Konda Reddy residing at Kaluvoy Village and Mandal, SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలుచేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తేది: 20-2-2026న వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

CH. హరికృష్ణ, B.Sc., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, ఆత్మకూరు.

పొదలకూరు బస్టాండులో రోడ్డు నిర్మాణం

పొదలకూరు రూరల్, న్యూస్‌టుడే: పొదలకూరు పట్టణ పరిధిలోని ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో నూతన సిమెంట్ రోడ్డు పనులు శనివారం ప్రారంభమయ్యాయి. రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్నామని ఏఈ సుభాషణం తెలిపారు. ఆయన మాట్లాడుతూ రోడ్డుతో పాటు బస్సులు నిలిపేందుకు ప్లాట్‌ఫాంను సైతం నిర్మిస్తామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో రోడ్డు పనులు ప్రారంభమవడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



తల్లీకుమార్తెల ఆత్మహత్యాయత్నం

వెంకటాచలం, న్యూస్‌టుడే: తల్లీకుమార్తెలు పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండల పరిధిలోని ఇడిమేపల్లి పంచాయతీ పలుకూరివారి పాళెంలో శనివారం జరిగింది. కుటుంబ వివాదాల నేపథ్యంలో గ్రామానికి చెందిన కామేశ్వరమ్మ, పద్మమ్మలు పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. గుర్తించిన కుటుంబ సభ్యులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేతనాలు చెల్లించాలని ఆందోళన

కోట, న్యూస్‌టుడే: విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్టీ ఇంజినీరింగ్ కళాశాలలో పని చేసే బోధన సిబ్బంది శనివారం వేతన బకాయిలు చెల్లించాలని నిరసన ర్యాలీ చేపట్టారు. కళాశాల ప్రాంగణం నుంచి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు పద్మశ్రీ దివంగత నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి పార్కు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడి ప్రతిమకు వినతి పత్రాలు అందజేశారు.



నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

దోమల రహితంగా నగరం: మంత్రి

నగరంలో పర్యటిస్తున్న మంత్రి నారాయణ

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: దోమల రహిత నగరంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. శనివారం 47వ డివిజన్ ములుమూడి బస్టాండు సెంటరు, 48వ డివిజన్‌లోని ఉయ్యాల కాలువ ఆధునికీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో వర్షాలకు ఎదురైన ముంపు పునరావృతం కాకుండా రూ.50 కోట్లతో ఎనిమిది ప్రధాన కాలువల పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. నగరాభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఖజానా ఖాళీగా ఉన్నా. . అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్, డిప్యూటీ మేయర్ తహసీన్, నాయకులు తాళ్లపాక అనూరాధ, రామకృష్ణ, ధర్మవరపు గణేష్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ నెయ్యి నిందితులను శిక్షించాలని జనసేన నాయకుడి పొర్లు దండాలు

పొర్లు దండాలు పెడుతున్న మల్లికార్జున యాదవ్

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి నిందితులను కఠినంగా శిక్షించి, సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని కోరుతూ జనసేన నాయకుడు నాలుగు కిలోమీటర్లు పొర్లు దండాలు పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం నెల్లూరులోని రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం నుంచి మాగుంట లేఅవుట్‌లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు పొర్లు దండాలు పెట్టారు. అనంతరం ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లడ్డూలో కల్తీ నెయ్యి కలపడం దారుణమన్నారు. రూ.కోట్లు కాజేసి ఏమీ జరగలేదన్నట్లు వైకాపా నాయకులు అబద్ధాలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

జాతీయరహదారి చెంత.. ప్రమాదాల చింత

జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా ఆర్ అండ్ బీ, జాతీయ రహదారి భద్రత అధికారులు పట్టించుకోవడం లేదు. చింతారెడ్డిపాలెం వద్ద జాతీయరహదారిపై మురుగుకాలువ ప్రమాదకరంగా తయారైంది. వాహనాలు ఇందులో పడిపోయే అవకాశం ఉంది. – ఈనాడు నెల్లూరు

ఉత్సాహంగా వెటరన్ క్రికెట్ పోటీలు

చిల్లకూరు: ఏరూరు శివగణేష్ క్రీడా మైదానంలో వెటరన్ క్రికెట్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. రాజేశ్వరి రామానాయుడు ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు శ్రీనివాసులునాయుడు ప్రారంభించారు. ట్రస్టు ప్రతినిధి శిరీష, నిర్వాహకులు మధు మోహన్, నాగరాజు, శివసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మాయదారి పన్ను లెక్కలు

రోజుకు రూ.పదే వసూలంట

నెల్లూరు (నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే

❖ పది రూపాయలకు టీ కూడా రావడం లేదు. కానీ నగరపాలకసంస్థలో కొందరు సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులు రోజుకు రూ.10, మరికొందరు రూ.50 పన్ను వసూలు చేస్తున్నట్లు లెక్కలు చూపించి అధికారుల మందలింపుల నుంచి తప్పించుకుంటున్నారు. అసలు రూ.10 వసూలేమిటో అధికారులకే తెలియాలి. అసలు చేయకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. దీంతో కొందరు కార్యదర్శులు రూ.10లు వసూలు చేసినట్లు లెక్కలు చూపిస్తుండడం విశేషం.

బకాయిలున్న వారి ఇంటికి కుళాయి కనెక్షన్ తొలగిస్తున్న సిబ్బంది

పన్నులు వసూలు చేస్తేనే ఉద్యోగులకు జీతాలు, వీధిదీపాలు, ఇతర అభివృద్ధి పనులు చేయడానికి వీలవుతోంది. లేకుంటే ప్రతి పనికీ ప్రభుత్వ గ్రాంటుపై ఆధార పడాలి. రెవెన్యూ విభాగంలో వార్డు సచివాలయాల్లో నిండుగా అధికారులు, సిబ్బంది ఉన్నా ఆస్తి పన్ను వసూళ్లలో ఆశించిన ప్రగతి కనపడటం లేదు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇక 44 రోజులు మాత్రమే గడువు ఉండటంతో అధికారులు వీటిపై దృష్టి సారించారు. ప్రతి వారం వసూళ్లకు రెవెన్యూ విభాగం, వార్డు సచివాలయాల సిబ్బందితో సమావేశాలు జరుగుతున్నా పైసలు రావడం లేదు.

నగరపాలకసంస్థతో పాటు కావలి, ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాలెం, అల్లూరు మున్సిపాలిటీల్లో రూ.200.83 కోట్లు డిమాండ్ కాగా. ఇప్పటి వరకు 77.96 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. రూ.122.87 కోట్లు మేర పేరుకుపోయాయి. నగరంలో రోజుకు రూ.30 లక్షలు కూడా రాకపోవడం గమనార్హం. 13 మంది రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, దాదాపు వంద మంది సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు ఉన్నారు. వీరిలో కొందరు అధికారులు రాజకీయ పలుకుబడితో వాణిజ్యపరంగా అభివృద్ధి చెందిన డివిజన్లను దక్కించుకున్నారు. మరికొందరికి మాత్రం శివారు ప్రాంతాలు, మురికివాడలను కేటాయించారు. ఓ ఆర్ఐ రూ.5 లక్షలు ముట్టజెప్పి వాణిజ్య ప్రాంతాన్ని దక్కించుకున్నట్లు సమాచారం. పన్నులు మాత్రం వసూలు చేయక పోవడం గమనార్హం.

నగర,పురపాలక సంఘం	అసెస్‌మెంట్లు	డిమాండ్ (రూ.కోట్లలో)	వసూలు
నెల్లూరు	1,45,804	168.92	71.02
కావలి	28,112	20.23	7.32
బుచ్చిరెడ్డిపాలెం	9,804	4.99	1.99
ఆత్మకూరు	8,981	4.46	2.26
అల్లూరు	7,367	2.23	0.35

సకాలంలో చెల్లించి సహకరించాలి

వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాం. మొండి బకాయిదారులకు నోటీసులు జారీ చేస్తున్నాం. ప్రతి రోజూ డివిజన్లలో పర్యటించి ప్రతి భవనాన్ని పన్ను పరిధిలోకి తీసుకొస్తున్నాం. – నందన్, కమిషనర్

నాటి జ్ఞాపకాల్లో..!

సమావేశంలో పాల్గొన్న విశ్రాంత విద్యాశాఖ అధికారులు, ఉద్యోగులు

నెల్లూరు, న్యూస్‌టుడే: వారంతా విద్యా శాఖలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందారు. పరిచయాలు మర్చిపోలేదు. కొన్ని సంవత్సరాల తర్వాత ఒక్కటవ్వాలని నిర్ణయించుకున్నారు. శనివారం అందరూ కలిశారు. గత అనుభవాలు పంచుకున్నారు. సమావేశంలో విద్యా శాఖలో గతంలో ఏడీలుగా పనిచేసిన విజయ, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు. విశ్రాంత ఉద్యోగి ఎండీ అజీజ్ అహ్మద్ పర్యవేక్షణలో ఈసమావేశం జరిగింది.

కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో వీవోఏలుగా పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టీవీవీ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, హెచ్‌ఆర్ పాలసీ, బీమా సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు వీరిని ఓటు బ్యాంకుగా చూస్తున్నాయే గానీ, సమస్యలు పరిష్కరించలేదని వాపోయారు. 21 మందితో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా దుగ్గిరాల అన్నపూర్ణ ఎంపికయ్యారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పలువురు పాల్గొన్నారు.

పొదుపు సమాఖ్య సభ్యులకు సమావేశం

నెల్లూరు (జడ్పీ), న్యూస్‌టుడే: నగరంలోని మూలాపేట కొండదిబ్బలో పొదుపు మహిళలకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారుల ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. స్థానిక సమాఖ్య అధ్యక్షురాలు వహీదా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి 40వ డివిజన్ తెదేపా నాయకుడు, మాజీ కౌన్సిలరు గోగుల నాగరాజు, సీఎంఎం కవిత, సీవో కిరణ్ పలు సూచనలిచ్చారు.

హరిత వాహన సాంకేతికతపై డీటీసీకి శిక్షణ

నెల్లూరు (పద్మావతి సెంటర్), న్యూస్‌టుడే: జమ్మూలో నిర్వహించిన పట్టణ హరిత మొబిలిటీ, ఎకోసిస్టమ్స్, గ్రీన్ ఫ్యూయల్ టెక్నాలజీస్‌పై జరిగిన శిక్షణలో డీటీసీ చందర్ పాల్గొన్నారు. ఇందులో రవాణాలో పర్యావరణ హిత విధానాలు, ఎలక్ట్రికల్ బస్సుల వినియోగం, హరిత ఇంధన సాంకేతికత, మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. జమ్ము రవాణా శాఖ అడిషనల్ డైరెక్టర్ అంజుగుప్తా చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రం అందుకున్నారు.

సర్టిఫికెట్ పోయినది

నా పేరు ఇగిరి S/o. ఇమస్తాన్, రోల్ నెంబర్ 2117102270. నేను బి.వి.నగర్‌లోని శ్రీ తేజశ్వి హైస్కూల్‌నందు టెన్త్‌క్లాస్ 2021 జూన్‌లో పాస్ అయ్యాను. నేను నెల్లూరు నగరంలోని వనంతోపు సెంటర్‌నుండి బీవీనగర్ సెంటర్‌కు జెరాక్స్‌కోసం బైక్‌లో వెళుతుండగా మార్గమధ్యంలో నా టెన్త్‌క్లాస్ మార్క్‌లిస్ట్ ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది. ఎవరికైనా దొరికిన యెడల దయవుంచి తెలుపగలరు.

9063464787

చెత్తే కదా.. కాల్చేద్దాం!

నగరంలోని ఏకేనగర్ పారిశ్రామికవాడకు వెళ్లే దారిలో చెత్త పేరుకుపోయింది. దీనికి నిప్పు పెడుతున్నారు. దట్టమైన పొగ వ్యాపిస్తుండడంతో చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషవాయువుల కారణంగా వ్యాధులు ప్రబలుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

తాగునీరు.. రహదారి పాలు

నగరంలో కుళాయిలకు మూతలు లేకపోవడంతో వేల లీటర్ల నీరు వృథాగా పోతుంది. 47వ డివిజన్‌లో కుళాయికి ట్యాప్ లేకపోవడంతో ప్రతి రోజూ నీరంతా రహదారిపై పారుతుంది. అధికారులు స్పందించి కుళాయికి మూత ఏర్పాటు చేసి వృథా అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

హైవేపై సౌర వెలుగులు

నగరం జాతీయ రహదారిపై సౌర వెలుగులు విరజిమ్ముతున్నాయి. రహదారి మలుపు తిరిగే ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన వీధి దీపాలకు సోలార్ ప్యానళ్లు బిగించారు. వీటితో విద్యుత్తు ఆదా అవుతోంది.

– న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్)

ఎస్పీ కార్యాలయంలో సంజీవయ్య జయంతి

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు పోలీసు కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగాయి. ఎస్పీ అజిత వేజెండ్ల ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎస్పీ

బహిరంగ ప్రకటన

నా యొక్క క్లయింట్ గంట సందీప్‌కుమార్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ యిలాకా, ఇందుకూరుపేట సబ్ రిజిస్ట్రార్‌లో చేరిన నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో చేరిన గుడిపల్లిపాడు ఏరియాలోని నెం. 397రు పట్టా దాఖలా, సర్వే నెం. 88/ఎ రు య 0.19టులో ప్లాటులో విస్తీర్ణము 65 అంకణములు లేక 520 చ॥మీ ఖాళీ స్థలం, 1) కె.కిషోర్ 2) కె.అనిల్ 10/03/2023 విక్రయపత్రం ద్వారా హక్కులు కలిగి ఉన్నారు. వీరి ద్వారా నా క్లయింట్ 27-01-2026 విక్రయ అగ్రిమెంట్ పొంది ఉన్నాడు. నా క్లయింట్ రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న తరుణంలో ఎవరికైనను ఎటువంటి అభ్యంతరాలు ఉన్నయెడల తెలియజేయగలరని మా యొక్క మనవి.

సం/- ఆర్.గోపిమోహన్, B.Com., LL.B., Advocate, 5th Line, Harinathpuram, Backside HP Petrol Bunk, SPSR Nellore District - Andhra Pradesh Cell: 9550911678

బహిరంగ ప్రకటన

నా యొక్క క్లయింట్ గంట సందీప్‌కుమార్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ యిలాకా, నెల్లూరు సబ్ రిజిస్ట్రార్‌లో చేరిన నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో చేరిన పడారుపల్లి గ్రామంలోని సర్వే నెం. ప్రకారం నెం. 17రు భూమి లేఅవుట్ కొబడిన "సీ" బ్లాక్‌లోని 56-బి రు ప్లాటులో విస్తీర్ణము 11 అంకణములు లేక 73.579 చ॥మీ ఖాళీ స్థలం డి.అభిషేక్ 23/03/2023 విక్రయపత్రం ద్వారా హక్కులు కలిగి ఉన్నారు. వీరి ద్వారా నా క్లయింట్ 27-01-2026 విక్రయ అగ్రిమెంట్ పొంది ఉన్నాడు. నా క్లయింట్ రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న తరుణంలో ఎవరికైనను ఎటువంటి అభ్యంతరాలు ఉన్న యెడల తెలియజేయగలరని మా యొక్క మనవి.

సం/- ఆర్.గోపిమోహన్, B.Com., LL.B., Advocate, 5th Line, Harinathpuram, Backside HP Petrol Bunk, SPSR Nellore District - Andhra Pradesh Cell: 9550911678

వైద్యశిబిరం ఎలా నిర్వహిస్తున్నారో తెలుసుకుంటున్న అబ్దుల్ అజీజ్

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం: అజీజ్

నెల్లూరు (జీజీహెచ్): హజ్ యాత్రికులకు రూ.లక్ష సబ్సిడీ ఇస్తామని ప్రతిపక్ష నాయకుడి హోదాలో నెల్లూరులో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాడు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని వక్ఫ్ బోర్డు రాష్ట్ర ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. హజ్‌కు వెళ్లే యాత్రికులకు జిల్లా ప్రభుత్వాస్పత్రిలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. దీన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సారి తొలిసారిగా విజయవాడ నుంచి సౌదీకి విమానం నడపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ హజ్ కమిటీ సభ్యుడు మీర్జా, కార్పొరేటరు కరిముల్లా, పెంచలనాయుడు, రియాజ్, ఇంతియాజ్, రసూల్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: కొత్తూరు శ్రామికనగర్‌లో పందుల బెడద ఎక్కువగా ఉంది. ఇళ్ల మధ్య గుంపులుగా తిరుగుతున్నాయి. ఇళ్లలోకి వస్తుండడంతో వ్యాధులు ప్రబలుతున్నాయి. – చంద్ర, స్థానికుడు

సమాధానం: పందులను నగరానికి దూరంగా తరలించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

?అంబేడ్కర్‌నగర్‌లో కాలువలు శుభ్రం చేయ డం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమల బెడద ఎక్కువగా ఉంది. – శాంతి

✓ కాలువల్లో పూడిక తీయిస్తాం. దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం. – డాక్టర్ దినేష్ కుమార్, ఆరోగ్యాధికారి

– న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

తెరపై ఈనాడు

పార్వీ సినిమాస్ (ఎం.I) షెడ్యూల్ : స్క్రీన్..1. మనసంతా నువ్వే (తెలుగు), ఆరెంజ్ (తెలుగు) స్క్రీన్ 2.. ఫంకీ (తెలుగు) స్క్రీన్.3..కపుల్ ఫ్రెండ్లీ (తెలుగు) **పార్వీ సినిమాస్ (స్పైస్) :** స్క్రీన్.1. .కపుల్ ఫ్రెండ్లీ (తెలుగు) స్క్రీన్ 2. సీతా పయనం (తెలుగు), క్రైమ్ 101 (ఇంగ్లిష్), స్క్రీన్ 3. ఓ రోమియో (హిందీ) స్క్రీన్ 4. 3 తెలుగు, లవ్ స్టోరీ (తెలుగు), విత్‌లవ్ (తెలుగు) స్క్రీన్.5.. ఫంకీ (తెలుగు) **రైన్ సినిమా షెడ్యూల్ :** స్క్రీన్..1. ఫంకీ (తెలుగు) స్క్రీన్ 2.సీతాపయనం(తెలుగు), కపుల్ ఫ్రెండ్లీ (తెలుగు) స్క్రీన్ 3. మనశంకర వరప్రసాద్ (తెలుగు), ,కపుల్ ఫ్రెండ్లీ, నిలవే (తెలుగు) స్క్రీన్.4.. మనసంతా నువ్వే, లవ్ స్టోరీ, విత్ లవ్, ఛత్త పచ్చ (తెలుగు)

పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కోరారు. శనివారం ఆటోనగర్‌లో టెక్నికల్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమంచర్లలో 59.61 ఎకరాల్లో రూ.13.26 కోట్లతో ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధి చేస్తున్నామన్నారు. సోమవారం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి భారత్ సింధూర్ ఇండస్ట్రియల్ పార్కును సందర్శించనున్నారని వెల్లడించారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. 30వ డివిజన్ రెవెన్యూ కాలనీలో సిమెంటు రోడ్డు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఈఈ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

కేవీకేలో కాలువ ఏర్పాటు పనులు

నెల్లూరు(పద్మావతి సెంటర్), న్యూస్‌టుడే: నగరంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో కాలువ లేకపోవడంతో వర్షం, వృథా నీరు ఆవరణలో నిలిచిపోతుంది. దీంతో ఉద్యోగులు, ఇక్కడికి వచ్చే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమవడంతో నగరపాలక సంస్థ అధికారులు స్పందించారు. రూ.1.59 కోట్లు మంజూరవడంతో కాలువ పనులు చేస్తున్నారు.

మహిళలకు చీరల పంపిణీ

నెల్లూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: శివరాత్రి సందర్భంగా కేతా అంకులు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు నగరంలోని వెన్నెలకంటి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి జయప్రకాశ్ అధ్యక్షత వహించారు. సంస్థ ఛైర్మన్ సుబ్బారావు స్వీట్లు పంచిపెట్టారు.

భర్త, అత్తమామల వేధింపులపై ఫిర్యాదు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: భర్త, అత్తమామలు వేధిస్తున్నారన్న వివాహిత ఫిర్యాదుపై చిన్నబజారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథనం మేరకు.. నగరంలోని వీఆర్సీ సెంటరుకు చెందిన రమ్యశ్రీకి నరసరావుపేటకు చెందిన శ్రీనివాసులుతో 2024లో పెద్దలు వివాహం చేశారు. భర్త బెంగళూరులో, భార్య హైదరాబాద్‌లోని ఫార్మా కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. కొన్నాళ్లు వీరి కాపురం సజావుగా సాగింది. జీతం డబ్బులు భర్త తీసుకునేవారు. అనంతరం ఇంటి సామాన్లకు డబ్బులు తీసుకురావాలని భర్త, అత్తమామలు శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారు. ఈ క్రమంలో ఇంట్లో నుంచి తరిమేశారు. ఈ మేరకు బాధితురాలు ఫిర్యాదు చేయగా.. చిన్నబజారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బంగారు సరుడు అపహరణ

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: రోడ్డుపై నడిచి వెళుతున్న మహిళ మెడలో నుంచి బంగారు ఆభరణాలు దోచుకెళ్లిన వైనమిది. పోలీసుల కథనం మేరకు.. పడారుపల్లికి చెందిన లక్ష్మమ్మ శనివారం మినీబైపాసు రోడ్డులో పులే విగ్రహం వద్ద ఆటో దిగి రోడ్డు దాటుతుండగా.. ఇద్దరు గుర్తుతెలియని యువకులు ఆమె మెడలో ఉన్న ఆరు గ్రాముల బంగారు సరుడు తెంపుకెళ్లారు. ఆమె కేకలు వేసినా ప్రయోజనం లేకుండా పోయింది. బాధితురాలు బాలాజీ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వైభవంగా రావణసేవ

నెల్లూరు (సాంస్కృతికం),న్యూస్‌టుడే: నగరంలోని మూలాపేటలో భువనేశ్వరిసమేత మూలస్థానేశ్వరస్వామి ఆలయంలో మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం వెండి రావణ సేవ కార్యక్రమం కనులపండువగా నిర్వహించారు. అన్నపూర్ణ సమేత నీలకంఠేశ్వరస్వామి దేవాలయంలో కూడా ఈ సేవ చేశారు. దర్గామిట్ట రాజరాజేశ్వరి ఆలయంలో సుందరేశ్వరస్వామి, అమ్మవార్లకు రావణ సేవ చేశారు. ఆలయ అధికారులు వెంకట శ్రీనివాసులురెడ్డి, కోవూరు జనార్దనరెడ్డి, ఆలయ ఛైర్మన్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో పూజలు చేస్తున్న అర్చకులు

ఫిడే రేటింగ్‌లో ప్రతిభ

నెల్లూరు (వేదాయపాలెం), న్యూస్‌టుడే: ఫిడే రేటింగ్ పోటీల్లో ప్రతిభ చూపడం అభినందనీయమని రాష్ట్ర చదరంగ సమాఖ్య ప్రధాన కార్యదర్శి వై.సుమన్ పేర్కొన్నారు. ఈ నెల నాలుగు నుంచి 8వ తేదీ వరకు చెన్నైలో అంతర్జాతీయ ఫిడే క్లాసికల్ ఓపెన్ చెస్ రేటింగ్ పోటీలు జరిగాయి. వీటిలో ఎస్వీ చెస్ అకాడమీకి చెందిన సయ్యద్ షఫీజ్ పాల్గొని అయిదుగురు క్రీడాకారులపై గెలుపొంది బెస్ట్ అన్ రేటింగ్ కేటగిరీలో మొదటి బహుమతిగా రూ.22 వేల నగదు బహుమతి సాధించారు. ఈ సందర్భంగా శనివారం అకాడమీలో షఫీజ్‌ను అభినందించారు.

షఫీజ్‌ను అభినందిస్తున్న సుమన్, అకాడమీ నిర్వాహకులు

వీఆర్వోపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: జిల్లాలోని కొండాపురం మండలం ఇస్కదామెర్ల రెవెన్యూ అధికారి మురళీకృష్ణపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వీఆర్వోల సంఘం కార్యదర్శి డి.వి.రమణయ్య డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ భూ వివాదం విషయంలో అదే గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి సచివాలయంలో ఆయన్ను నిర్బంధించి, దుర్భాషలాడడం దారుణమన్నారు. దీనిపై ఈనెల 16వ తేదీ మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి తహసీల్దారు కార్యాలయాల దగ్గర నిరసన చేపట్టాలని నిర్ణయించామన్నారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు గిద్దలూరు రమణయ్య, శేషారెడ్డి, సూరిపోగు కృష్ణయ్య, రవిశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చల్లని ఆశయం.. నిలువెల్లా నిర్లక్ష్యం

మూతపడిన ఏసీ బస్‌షెల్టర్లు

న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

ఇష్టమొచ్చిన చోట వాహనాలను ఆపుతుండడంతో ప్రభుత్వ ఆశయం నీరుగారింది.

నగరపాలకసంస్థ అధికారులకు ప్రజాధనమంటే లెక్కలేకుండా పోయింది. కనీస ప్రణాళిక లేకుండా ఏసీ బస్టాప్‌లను ఏర్పాటుచేశారు. 2019లో ఒక్కో దానికి రూ.8లక్షల వంతున ఆరింటికి రూ.48 లక్షలు ఖర్చు చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో అయిదేళ్లు నిరుపయోగంగా మారడంతో మరలా రూ.15 లక్షలు వరకు ఖర్చు చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. కొద్ది రోజులు తెరిచి వాచ్‌మెన్‌లను ఏర్పాటుచేశారు. అనంతరం నిర్వహణ లేక మూసివేసేశారు. వీటి లోపల చెత్తాచెదారం, సిగరెట్ పీకలు, గుట్కాలు దర్శనమిస్తున్నాయి. వేసవి కాలంలో నగరంలో ఎండలకు ప్రయాణికులు పది నిమిషాలు కూడా బయట నిలబడలేని పరిస్థితి. దీంతో చల్లదనం కోసం ఏసీ షెల్టర్లు నిర్మించారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. కనీస ప్రణాళిక లేకపోవడం, కార్పొరేషన్, పోలీసు, రవాణా శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి.

ఈ ఏసీ బస్సు షెల్టర్ నగరం నడిబొడ్డున గాంధీ బొమ్మ సెంటరులోనిది. సాక్షాత్తు మంత్రి నారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. నిర్వహణ కొరవడి మూసివేశారు. దాని ముందు దుకాణదారులు ద్విచక్రవాహనాలను పార్కింగ్ చేస్తున్నారు.

గాంధీబొమ్మ సెంటరులో ఏసీ బస్టాప్ ముందు అడ్డుగా ద్విచక్రవాహనాలు

వాహనాలు నిలపరు

ఆత్మకూరు బస్టాండు నుంచి అయ్యప్ప గుడి వరకు ఆరు చోట్ల బస్టాపులు ఉన్నాయి. గాంధీబొమ్మ, వైఎంసీఏ గ్రౌండు, ఎల్ఐసీ కార్యాలయం ఎదురు, రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం, కరెంటాఫీసు, అయ్యప్పగుడి ప్రాంతాల్లో ఏసీ బస్‌షెల్టర్లు నిర్మించారు. ఒక్కో దానిలో 12 మంది కూర్చునేలా ఐరన్ కుర్చీలు, చల్లదనం కోసం ఏసీ ఏర్పాటు చేశారు. వాటి ముందు బస్సులు, ఆటోలు ఆగడం లేదు. దూరంగా నిలుపుతుండడంతో మహిళలు, ప్రయాణికులకు బాధలు తప్పడం లేదు. జీఎన్‌టీ రోడ్డులో ప్రయాణికులు కూడా వినియోగించుకోకపోవడంతో కొద్ది నెలలుగా తాళాలు వేశారు. పాలకులు స్పందించి వాటి ముందు బస్సులు, ఆటోలు ఆగేలా చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు. వీటిని శుభ్రం చేసి అందుబాటులోకి తీసుకొస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ తెలిపారు. సెక్యూరిటీ సిబ్బందిని కాపలాగా నియమిస్తామని వివరించారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలు
నెల్లూరు జిల్లా ప్రజలకు, CAR ZONE వారి మహాశివరాత్రి శుభాకాంక్షలు. అన్ని రకముల కార్ యాక్సెసరీస్ లభించును.
CAR ZONE Ultimate Car Decors
email : nellore.carzone@gmail.com సెల్: 95504 73299, 94406 91303

మహా శివరాత్రి శుభాకాంక్షలు
శ్రీ కాశీవిశ్వనాథ స్వామి వారి దేవస్థానము
బి.వి.శ్రీనివాస్, చైర్మన్

మహాశివరాత్రి శుభాకాంక్షలతో..
ప్లాట్లు అమ్మబడును
99088 36056

మహాశివరాత్రి శుభాకాంక్షలు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఉన్నతాధికారులకు, నెల్లూరు ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు.
జిల్లా పంచాయతీరాజ్ వారి కార్యాలయ సిబ్బంది, నెల్లూరు

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శుభలక్ష్మీ
పసుపు - కుంకుమ.. మీ కోసం...

మహాశివరాత్రి శుభాకాంక్షలు
నెల్లూరు జిల్లా ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు.
JP DENTAL CLINIC
Dr. Hemanth Kumar, MDS Dr. B. Devipriyanka, BDS
93815 58128

(c) eenadu

నేడే మహాశివరాత్రి

శ్రీసత్యసాయి జిల్లాలో మహాశివరాత్రి వేడుకలు ఆదివారం ఘనంగా జరగనున్నాయి. ఇప్పటికే శైవక్షేత్రాలను ముస్తాబు చేశారు. శివలింగాలను ప్రత్యేకంగా అలంకరించి, అభిషేకాలు నిర్వహించనున్నారు. పుట్టపర్తిలోని సాయికుల్వంత్ మందిరంలో సాయంత్రం సాయిఈశ్వరలింగాన్ని ప్రతిష్ఠించి, ఏకాదశ ద్రవ్యాభిషేకం, మహారుద్రాభిషేకం, సత్యసాయి అష్టోత్తర శత నామావళి పఠిస్తారు. సాయంత్రం 6 గంటలకు అఖండ భజన ప్రారంభమై, సోమవారం ఉదయం 6 గంటలకు ముగుస్తుంది. **- న్యూస్‌టుడే, పుట్టపర్తి**

కల్యాణ వైభవం..

ధర్మవరం పట్టణంలోని శివానగర్ బచ్చు నాగంపల్లి కాశీవిశ్వనాథ స్వామి ఆలయంలో శనివారం రాత్రి శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ కల్యాణోత్సవం కనులపండువగా జరిగింది. **- న్యూస్‌టుడే, ధర్మవరం**

ఉద్యానంపై అనంత కరుణ

☛ సాగునీటి ప్రాజెక్టులకు రూ.3,160 కోట్లు కేటాయింపు
☛ ఉమ్మడి జిల్లా కరవు తీరేలా పయ్యావుల పద్దు

కూటమి ప్రభుత్వం కరవు సీమపై నిధుల వరద పారించింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఉమ్మడి అనంతపై మరోసారి కరుణ వర్షం కురిపించారు. శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ఏకంగా రూ.30 వేల కోట్లు కేటాయించడం గమనార్హం. ఈ పథకంలో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు అత్యధిక లబ్ధి చేకూరనుంది. ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచేందుకు సాగునీటి వసతిని మరింత పెంచనున్నట్లు మంత్రి పయ్యావుల బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. వీబీ జీ రామ్‌జీ పథకానికి అధిక నిధులు కేటాయించడంతో ఉమ్మడి జిల్లాకు ప్రయోజనం చేకూరనుంది. **- ఈనాడు, అనంతపురం**

ఉత్పాదకత పెంచేలా..

రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ఏకంగా రూ.30 వేల కోట్లు కేటాయించారు. పంటలకు సాగునీరు అందించడంతో పాటు మౌలిక వసతులు, మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థ కల్పించనున్నారు. అరటి, మామిడి, మిరప, టీనీ, వక్క, దానిమ్మ పంటల ఉత్పాదకత పెంచేందుకు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు.

జిల్లా	ఉద్యాన పంటల విస్తీర్ణం (హెక్టార్లలో)	దిగుబడి (టన్నుల్లో)
అనంతపురం	1,10,276	22.40 లక్షలు
శ్రీసత్యసాయి	41,600	9 లక్షలు

జేఎన్‌టీయూకు రూ.63 కోట్లు

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి గతేడాదిలాగే రూ.100 కోట్లు కేటాయించారు. జేఎన్‌టీయూకు 2025-26లో రూ.58 కోట్లు కేటాయించగా రూ.76 కోట్లకు సవరించారు. ఈసారి రూ.63 కోట్లు ఇవ్వనున్నారు. కేటాయింపులు స్వల్పంగా పెరిగినా ఇంకా ఇవ్వాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం

గతేడాది హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి రూ.3,243 కోట్లు కేటాయించి, తర్వాత రూ.3,931 కోట్లకు సవరించారు. మూడు నెలల వ్యవధిలోనే ఫేజ్-1లో విస్తరణ, ఫేజ్-2లో లైనింగ్ పనులు పూర్తి చేశారు. ఈ ఏడాది హంద్రీనీవాకు రూ.3,160 కోట్లు కేటాయించడం గమనార్హం. ఇందులో విద్యుత్ బిల్లులకు రూ.900 కోట్లు, ప్రాజెక్టుల నిర్వహణకు రూ.150 కోట్లు వెచ్చించనున్నారు. నాబార్డు నుంచి రూ.800 కోట్లు సేకరించారు.
✦ హంద్రీనీవా ప్రధాన కాలువ పూర్తి కావడంతో శ్రీశైలం నుంచి 3,850 క్యూసెక్కుల నీటిని తీసుకుంటున్నారు. భైరవానితిప్ప ఆధారంగా చేసుకుని నిర్మిస్తున్న బీటీ పల్లి-పేరూరు, జీడిపల్లి-భైరవానితిప్ప ఎత్తిపోతల పూర్తికి నిధులు ఖర్చు చేయనున్నారు.

అన్నదాతకు అండగా..

అన్నదాత సుఖీభవ గతేడాది రూ.6,300 కోట్లు కేటాయించగా ఈసారి రూ.6,600 కోట్లు కేటాయించారు. గతేడాది అనంతపురం జిల్లాలో 2.76 లక్షలు, శ్రీసత్యసాయి జిల్లాలో 2.24 లక్షల మందికి రూ.20 వేలు చొప్పున ఖాతాల్లో జమ చేశారు. ఈసారి కేటాయింపులు పెరగడంతో లబ్ధిదారుల సంఖ్య పెరగనుంది.

బీసీల సంక్షేమానికి పెద్దపీట

ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా ఉన్న బీసీలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి రూ.23 వేల కోట్లు కేటాయించారు. వ్యక్తిగత రుణాలు, పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం అందించనున్నారు.

✦ ఉమ్మడి జిల్లాలో బీసీలు: 25.3 లక్షలు

చిన్న పరిశ్రమలను ప్రోత్సహించేలా..

పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలకు ఈసారి రూ.3,161 కోట్లు కేటాయించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆటోమొబైల్, డిఫెన్స్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అనుబంధ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు భారీగా ఏర్పాటయ్యే అవకాశం ఉంది.

✦ ఉమ్మడి జిల్లాలో పరిశ్రమలు: 921
✦ ఎంఎస్ఎంఈలు: 89 వేలు

తల్లికి వందనానికి మరిన్ని నిధులు..

బడికి వెళ్లే పిల్లలందరికీ ఏటా రూ.15 వేలు చొప్పున అందించేందుకు కూటమి ప్రభుత్వం తల్లికి వందనం అమలు చేస్తుంది. ఈ పథకానికి రూ.9,668 కోట్లు కేటాయించారు. గతేడాదితో పోలిస్తే రూ.200 కోట్లు అధికంగా ఇచ్చారు.

✦ అనంతపురం జిల్లాలో లబ్ధిదారులు: 2.23 లక్షలు
✦ శ్రీసత్యసాయి జిల్లాలో: 2.10 లక్షలు

సైబర్ నేరగాళ్ల ఆటకట్టించేందుకు..

సైబర్ నేరాలను అరికట్టేందుకు జిల్లాలో సైబర్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. గతేడాది అనంతపురం జిల్లాలో 3,008 ఫిర్యాదులు అందగా వాటిలో 29 కేసులు నమోదు చేశారు. బాధితులు రూ.68 లక్షల సొమ్ము పోగొట్టుకోగా రూ.41 లక్షలు రికవరీ చేశారు. సైబర్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుతో మరింత సమర్థంగా కేసులను ఛేదించే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా పోలీసులకు 3 వేల కొత్త వాహనాలను ఇవ్వనున్నట్లు బడ్జెట్‌లో పేర్కొన్నారు. ఇందులో ఉమ్మడి అనంత జిల్లాకు 300 వరకు వాహనాలు రానున్నాయి.

జీవన ప్రమాణాల పెరుగుదలకు దోహదం

ఆచార్య వెంకటనాయుడు, ఆర్థికశాస్త్ర విభాగం, ఎస్కేయూ

రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటి రంగానికి రూ.18,264 కోట్లు కేటాయించారు. 62 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇది ప్రజల జీవన ప్రమాణస్థాయి పెంచడానికి దోహదపడుతుంది. విద్యారంగానికి భారీగా నిధుల కేటాయింపు అభినందనీయం ఎస్సీ, బీసీల సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించారు. ధరల స్థిరీకరణకు రూ.500కోట్లు కేటాయించారు. ఇవి ఏమాత్రం సరిపోవు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారు. క్వాంటం టెక్నాలజీకి రూ.630 కోట్లు కేటాయించారు. ఇది సంతులిత బడ్జెట్. కేటాయించిన నిధులు వాస్తవ రూపంలో ఖర్చు చేస్తే జిల్లాతో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. **- న్యూస్‌టుడే, ఎస్కేయూ**

ఎంతో ఉపయుక్తం - ఆచార్య నారాయణరెడ్డి, ఎంబీఏ విభాగం, జేఎన్‌టీయూ

విజన్ 2047 దృష్టిలో ఉంచుకొని బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. జల్‌జీవన్ మిషన్‌కి కేటాయించిన నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి వసతులు మెరుగుపడుతాయి. హార్టికల్చర్ క్లస్టర్లకు రూ.30వేల కోట్లు కేటాయించారు. రాయలసీమ ఉద్యానపంటలకు ప్రసిద్ధి. మన రైతులకు ఎంతో ఉపయోగం. జిల్లా అభివృద్ధి చెందడానికి బడ్జెట్ వెన్నుదన్నుగా నిలుస్తుంది. ఉన్నత విద్యకు మరిన్ని నిధులు కేటాయించి ఉండాలి. విశ్వవిద్యాలయాల అభివృద్ధికి నిధులు అవసరం. దూరదృష్టితో బడ్జెట్ రూపకల్పన చేశారు. అభివృద్ధి, ఉద్యోగ, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యం ఇవ్వడం శుభపరిణామం. **- న్యూస్‌టుడే, జేఎన్‌టీయూ**

బండరాళ్లు జారితే ప్రమాదమే..

ఇళ్లు, వాణిజ్య సముదాయాల పునాదులకు వాడే బండరాళ్ల తరలింపులో ట్రాక్టర్ చోదకులు నిబంధనలు పాటించడం లేదు. సామర్థ్యానికి మించి తీసుకెళ్తున్నారు. ధర్మవరం పట్టణంలో శనివారం ఓ ట్రాక్టరు చోదకుడు బండరాళ్లను ఇష్టారాజ్యంగా వేసుకొని వెళ్లాడు. గుంతలు, స్పీడ్‌బ్రేకర్ల వద్ద ట్రాక్టర్ కుదుపులకు రాళ్లు జారి కిందపడుతున్నాయి. ఆ సమయంలో వాహనాలపై అటుగా వెళ్తున్న వారి మీద పడి ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉంది. నిబంధనలు పాటించని ట్రాక్టర్ల చోదకులపై పోలీసులు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం**

జ్యోతి వెలిగిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు

దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. ఆయన నిజాయతీ, నిరాడంబరతకు ప్రతీకగా నిలిచి ప్రజాహిత పాలనకు కట్టుబడి పని చేశారని కొనియాడారు. శనివారం కలెక్టరేట్‌లో సంజీవయ్య జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వృద్ధాప్య పింఛన్ల పథకానికి రూపకల్పన చేయడం, పేదల సంక్షేమం కోసం సుమారు ఆరు లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేయడం వంటి చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డీఆర్‌ఓ రామసుబ్బయ్య, ఆర్డీఓ సువర్ణ, సాంఘిక సంక్షేమశాఖ అధికారి రెడ్డిబాలాజీ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, ఎస్సీ కమిషన్ సభ్యురాలు రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

India's No.1
BEST FILTER COFFEE PARTNER
TRUSTED SINCE 1987
IS:612
JYOTHI
SUPER DELUX
CHICORY
Call : 98660 12915

పట్టుచీరలకు పెళ్లి కళ

ధర్మవరం, న్యూస్‌టుడే: శుభకార్యాలు, పెళ్లిళ్ల సీజన్ ఉండటంతో ధర్మవరం పట్టుచీరలకు మంచి డిమాండ్ ఏర్పడింది. వ్యాపారులకు ఆర్డర్లు లభిస్తుండటంతో ఎగుమతులు జోరందుకున్నాయి. నాలుగు నెలలుగా మందకొడిగా ఉన్న వ్యాపారం ప్రస్తుతం ఊపందుకుంది. చేనేత మగ్గాలపై తయారు చేసిన వివిధ రకాల పట్టుచీరలకు దక్షిణాది రాష్ట్రాలతోపాటు ఉత్తరాది రాష్ట్రాల్లోనూ డిమాండ్ ఉంది. ముడిపట్టు, జరీ ధరలు పెరిగిన తరుణంలో కొంతకాలంగా వ్యాపారులు చీరల తయారీని తగ్గించారు. ఇప్పుడు ఆర్డర్లు భారీగా వస్తుండటంతో వివిధ రకాల చీరలను తయారు చేస్తున్నారు.

వాట్సప్‌లోనే వ్యాపారమంతా..

సిద్ధం చేసిన పట్టుచీరలు

ఇది వరకు వ్యాపారులు ధర్మవరం వచ్చి వారికి కావాల్సిన డిజైన్లు, పట్టుచీరలు ఎంపిక చేసి తీసుకెళ్లేవారు. ప్రస్తుతం ట్రెండ్ మారింది.. చీరల ఫొటోలను వాట్సప్‌లో నగరాల్లోని వస్త్ర వ్యాపారులకు పంపి ఆర్డర్లు తీసుకుంటున్నారు. వారు ఎంపిక చేసిన రకాలను తయారు చేయించి పార్సిల్ చేస్తున్నారు.

చేనేత కేంద్రాలు : ధర్మవరం, ముదిరెడ్డిపల్లి, సోమందేపల్లి
మొత్తం మగ్గాలు : 20 వేలకు పైగా
ప్రతినెలా తయారయ్యే చీరలు: లక్షకు పైగా
ధర్మవరంలో పట్టుచీరల దుకాణాల సంఖ్య: 2,500
ఎగుమతి: చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, దిల్లీ, కేరళ
ఏడాదికి ఎగుమతి అయ్యే చీరలు: 15 లక్షలు
ఏటా లావాదేవీలు: రూ.5వేల కోట్ల నుంచి రూ.7 వేల కోట్ల వరకు

కల్పతరువు.. కలుషితం

● నదిలోకి లక్షలాది లీటర్ల మురుగు, రసాయనాలు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం పట్టణ సమీపంలోని పోచనపల్లి నుంచి సింగిరెడ్డిపల్లి వరకు దాదాపు 25 కిలోమీటర్లు విస్తరించి ఉన్న పెన్నానదికి ప్రమాదం పొంచి ఉంది. పట్టణంలోని సగం ప్రాంతాల నుంచి నిత్యం లక్షలాది లీటర్ల మురుగు నీరు, ముద్దిరెడ్డిపల్లి, ధన్‌రోడ్ ప్రాంతాల్లో పట్టు చీరలకు వినియోగించే రసాయనాలు నదిలోకి చేరుతున్నాయి. దీంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన, సమీపంలో ఉన్న బోర్లలో నీరు కలుషితంగా మారుతోంది. ఈ కలుషితమైన నీటితో నది పరివాహక ప్రాంతాల్లోని భూముల్లో పంటలు పండక రైతులు నష్టపోతూ ఇబ్బందులకు గురవుతున్నారు. అందులోని చేపలు మృతి చెందుతున్నాయి. ఆ నీటిని తాగిన పశువులు సైతం మృత్యువాత పడుతున్నా సంబంధిత అధికారుల్లో ఎలాంటి చలనం లేదు.

ఆగని ఆక్రమణలు

పెన్నానది పరివాహక ప్రాంతం పట్టణానికి చేరువలో ఉండటంతో పట్టణంలోని వ్యర్థాలను సైతం రోజూ వందలాది ట్రాక్టర్లతో నదిలోకి వదిలేస్తున్నారు. దీంతో నది వైశాల్యం కుచించుకుపోతోంది. నది ప్రవహించినప్పుడు ఆ నీరు ముందుకు వెళ్లేందుకు అవకాశం లేక సమీపంలోని పంట పొలాల్లోకి చేరి నష్టం చేకూరే అవకాశం ఉంది. ఇక ఆక్రమణలకు హద్దేలేదు. ఓ మోస్తారు పలుకుబడి ఉన్న నాయకులు, ఆక్రమణ దారులు ఇష్టారాజ్యంగా ఆక్రమించుకొని ఐరన్‌షీట్ షెడ్లు ఏర్పాటు చేసుకొని దర్జాగా అనుభవిస్తున్నా అటువైపు కన్నెత్తి చూసిన అధికారి లేరు.

తగిన చర్యలు తీసుకుంటాం -శైలేశ్వర్‌రెడ్డి, డీఈ, ఇరిగేషన్

కొట్నూరు, శ్రీకంఠపురం చెరువు, పెన్నానది కలుషితమవుతున్నందున ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేసి శుద్ధి చేసిన జలాన్ని వదలాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరోసారి ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకొంటాం. నదీ పరివాహక ప్రాంతంలోకి వ్యర్థాలు తరలించకుండా, ఆక్రమణలకు గురికాకుండా తగిన చర్యలు తీసుకొంటాం.

కాగితాల్లోనే ట్రీట్‌మెంట్ ప్లాంట్

పట్టణంలోని మురుగునీరు పెన్నానది, కొట్నూరు చెరువులోకి చేరటం మినహా ఇతర మార్గాలు లేవు. అందువల్ల పట్టణంలో రోజూ ఉత్పత్తయ్యే మురుగు నీటిని శుద్ధి చేసి చెరువు, నదిలోకి వదిలేందుకు దాదాపు 2 దశాబ్దాల కిందటే ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ఏర్పాటు ప్రతిపాదనలు తయారు చేశారు. అది కాగితాలకే పరిమితమైంది.

స్వామి దర్శనం తర్వాతే అమ్మవారి సన్నిధికి

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బ మండలంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే ఉత్సవాలు ఆధ్యాత్మిక వైభవానికి అద్దం పడుతుంటాయి. ఈ ఉత్సవాల్లో ఓ ఆసక్తికరమైన విశేషం ఉంది. ఓ వైపు సంకేపల్లిలో వీరనారాయణ స్వామి పరసలో ప్రత్యేక పూజలు, మరోవైపు ముదిగుబ్బలో కనువిందు చేసే పెద్దమ్మ స్వామి పరస.. ఈ రెండు ఉత్సవాలు కలయిక ముదిగుబ్బకు ప్రత్యేక శోభను ఇస్తోంది. మహాశివరాత్రివేళ భక్తులు నేరుగా జాతరకు వెళ్లకుండా ముందుగా పరస మాండ్లలో గద్దెపై ఏర్పాటు చేసిన వీర నారాయణస్వామికి పూజలు నిర్వహించి, ఆపైన పెద్దమ్మతల్లిని దర్శించుకుంటారు. . వేల ఏళ్లనాటి భక్తి మార్గాన్ని నేటికీ పాటిస్తున్నారు. ఈనెల 15న జరిగే మహాశివరాత్రిరోజు రాత్రి నుంచి ముదిగుబ్బలో పెద్దమ్మ తల్లి జాతర ప్రారంభం అవుతుంది. మరుసటి రోజు 16న వీరనారాయణ స్వామి పరస ఉంటుంది. స్వామివారికి నిర్వహించే ప్రత్యేక పూజలు, ఎద్దుల బండ్ల ప్రదక్షిణను వీక్షించేందుకు ఉమ్మడి అనంత జిల్లా నుంచే కాకుండా పొరుగు జిల్లాల నుంచి కూడా వేలాదిగా భక్తులు తరలి రానున్నారు. తొలుత వీరనారాయణ స్వామిని దర్శించుకున్న తర్వాతే పెద్దమ్మతల్లి గుడికి వెళ్లడం ఇక్కడ అనాదిగా వస్తున్న సంప్రదాయం.

పూజలందుకుంటున్న వీరనారాయణస్వామి

అలంకరణలో పెద్దమ్మతల్లి

హాయ్ కొట్టు... హాల్‌టికెట్ పట్టు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పరీక్షల హాల్‌టికెట్లను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. బోర్డు అధికారిక వెబ్‌సైట్‌తోపాటు మనమిత్ర వాట్సప్ ద్వారా హాల్‌టికెట్లను నేరుగా విద్యార్థులు తీసుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించింది.

● వెబ్‌సైట్‌లో విద్యార్థుల రోల్ నంబరు, ఆధార్, ద్వితీయ ఇంటర్ విద్యార్థులు ప్రథమ ఇంటర్ హాల్‌టికెట్ నంబరు, ప్రథమ ఇంటర్ విద్యార్థులు ఎస్ఎస్‌సీ హాల్‌టికెట్ నంబరుతో పాటు పుట్టిన తేదీ, విద్యార్థి పేరు నమోదు చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

● మనమిత్ర వాట్సప్‌లో హాయ్ అని మెసేజ్ చేసి హాల్‌టికెట్ పొందవచ్చు. ఫోన్‌లో 95523 00009 నంబరును సేవ్ చేసుకోవాలి. ఈ నంబరు వాట్సప్‌లో హాయ్ అని టైపు చేసి మెసేజ్ పంపితే లింకు వస్తుంది. అందులో సేవలను ఎంపిక చేసుకోండి అని వస్తుంది. విద్య సేవను ఎంపిక చేసుకుంటే 2026 హాల్‌టికెట్ అనే ఆప్షన్ వస్తుంది. ప్రథమ ఇంటర్ విద్యార్థులు పదోతరగతి హాల్‌టికెట్ నంబరు, ఆధార్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేస్తే హాల్‌టికెట్ డౌన్‌లోడ్ అవుతుంది. ద్వితీయ ఇంటర్ విద్యార్థులు మొదటి సంవత్సరం హాల్‌టికెట్, ఆధార్ నంబరు, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేస్తే నిమిషాల్లోనే హాల్‌టికెట్ వస్తుంది. ప్రింట్ తీసుకుని విద్యార్థులు భద్రపరుచుకోవాలి. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ఇంటర్ విద్యార్థులు నేరుగా హాల్‌టికెట్లను తీసుకునే అవకాశాన్ని ఇంటర్ బోర్డు కల్పించిందని, వాటిపై ప్రిన్సిపల్ సంతకం అవసరం లేదని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు.

42 పరీక్షా కేంద్రాలు

ఈనెల 23 నుంచి మార్చి 24వ తేదీ వరకూ ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయి. జిల్లాలో 42 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రథమ ఇంటర్ విద్యార్థులు 11,737 మంది, ద్వితీయ ఇంటర్ విద్యార్థులు 12,112 మంది మొత్తం 23,849 మంది పరీక్షలు రాయనున్నారు.

సొసైటీలకు త్రిసభ్య కమిటీల నియామకం

అనంత గ్రామీణం: వివిధ రాజకీయ కారణాలతో ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న సొసైటీల త్రిసభ్య కమిటీల నియామకం ఎట్టకేలకు పూర్తయింది. సహకార సంఘాలు, ఏడీసీసీ బ్యాంకు, డీసీఎంఎస్ పాలకవర్గాల నియామకం గతేడాది జరిగింది. ఆ సమయంలో కొన్ని సొసైటీలకు పాలకవర్గ సభ్యుల నియామకంలో వివాదాలు తలెత్తడంతో పెండింగ్‌లో పెట్టారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఏడు సొసైటీలకు తాజాగా పేర్లు సిఫార్సు చేయడంతో ఎంపిక పూర్తయింది. కూడేరు, ముద్దలాపురం, ఉరవకొండ, వజ్రకరూరు, కొట్టాలపల్లి, ఆవులెన్న, బెళుగుప్ప సొసైటీలకు త్రిసభ్య కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బత్తలపల్లి, తాడిమర్రి సొసైటీలకూ కమిటీలను ప్రభుత్వం నియమించింది.

కాటికోటేశ్వర బ్రహ్మోత్సవాలకు పటిష్ఠ భద్రత

తాడిమర్రి, నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మహాశివరాత్రిని పురస్కరించుకుని కాటికోటేశ్వర క్షేత్రం, తిమ్మమాంబ ఆలయాల్లో జరిగే బ్రహ్మోత్సవాలకు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ సతీశ్‌కుమార్ తెలిపారు. ఉత్సవాల్లో ఎవరైనా సమస్యలు సృష్టించినా, గొడవలు పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం ఎస్పీ కాటికోటేశ్వర క్షేత్రాన్ని, తిమ్మమాంబ ఆలయాన్ని సందర్శించారు. డీఎస్పీ, సీఐలతో భద్రతా ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు స్వామి దర్శనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని కోరారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం చిల్లవారిపల్లి గ్రామానికి చేరుకుని వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని గ్రామస్థులకు సూచించారు. ఎస్పీ వెంట తహశీల్దార్ దేవేంద్రనాయక్, డీఎస్పీలు శివనారాయణస్వామి, హేమంత్‌కుమార్, సీఐలు నాగేంద్ర, నారాయణరెడ్డి, సునీత, ఎస్సైలు కృష్ణమూర్తి, నరసింహులు, సుమతి కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ ఫుటేజీని పరిశీలిస్తున్న ఎస్పీ సతీశ్‌కుమార్, సిబ్బంది

కదిలిన లోకం.. తీరిన కష్టం

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రమాదంలో తండ్రి మరణం.. పిల్లలను పోషించలేక తల్లి పలాయనం.. అనాథలుగా మారిన ముగ్గురు చిన్నారులు.. వారు పడుతున్న కష్టాలపై గతేడాది సెప్టెంబరు 3న ఈనాడులో 'పాపం పసివారు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి దాతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్పందించారు. రూ.4 లక్షలు వెచ్చించి కొత్త ఇల్లు నిర్మించారు. పిల్లలకు అవసరమైన నిత్యావసర సరకులు, గ్యాస్ కనెక్షన్, దుస్తులు, నగదు సాయమందించారు. ఇప్పటికీ అందిస్తూనే ఉన్నారు. అనంతపురం గ్రామీణ మండలం రాజీవ్‌కాలనీ పంచాయతీ గణేనాయక్ కాలనీకి చెందిన చిన్నారులు నరేంద్రబాబు, వైష్ణవి, రాజేంద్రకు తల్లిదండ్రులు దూరమవడంతో నాన్నమ్మ లక్ష్మమ్మ ఒడిలో జీవిస్తున్నారు. చాలీచాలని ఆహారం, గుడిసెలో జీవన సమరం సాగిస్తున్నారు. పలువురు దాతలు గుడిసె స్థానంలో చూడముచ్చటైన ఇల్లు నిర్మించారు. శనివారం కొత్త ఇంటి వద్ద రోటరీక్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ ఆనందరావు, కె.శాంతరాజ్, రాష్ట్ర మైనార్టీ మోర్చ కార్యదర్శి జి.మహమ్మద్ రఫీ, ఎం.చంద్రశేఖర్, జె.లక్ష్మన్న తదితరులు నిత్యావసర వస్తువులు వితరణ చేసి మానవతకు అర్థంగా నిలిచారు.

కొత్త ఇంటి ముందు నిత్యావసరాలు అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
పూర్తి వివరములకు:
8008709784

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

కురువ/ కురుబ/ కురుమ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కురువ/ కురుబ/ కురుమ అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', కురువ/ కురుబ/ కురుమ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, ఫిబ్రవరి 15న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

ఆచార్య సత్యనారాయణకు ఐఎంఎస్ అవార్డు

జేఎన్‌టీయూ ఆచార్యుడు ఎస్వీ సత్యనారాయణకు ఐఎంఎస్ అవార్డు దక్కింది. రసాయన విభాగంలో ఆచార్యుడిగా, అకడమిక్ ప్లానింగ్ డైరెక్టరుగా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల ముంబయి ఐఐటీలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన 'ఇండియన్ మెంబర్ సొసైటీ' ఫెలో అవార్డు తీసుకున్నారు. వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ప్రిన్సిపల్ చెన్నారెడ్డి ఆయనకు అభినందనలు తెలిపారు. **-న్యూస్‌టుడే, జేఎన్‌టీయూ**

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిడెక్ట్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్‌ట్రేడింగ్ కం. ✆ 7382114647.

స్కూలు లీజుకు కావలెను. అనంతపురం నగర పరిసరాలలో మంచి బిల్డింగ్ విశాలమైన గ్రౌండ్ అన్ని వసతులతో కూడిన స్కూల్ లీజుకు ఇవ్వదలుచుకొన్నవారు సంప్ర॥ 9133399861.

AUTO

VEHICLES FOR SALE

Vechicle for Sale Leyland 14 Tyres Lorry 2022 Model KA 34 C 6498 Please Contact: Sundaram Finance. ✆ 9440909745, 7901679182

AGRICULTURE LANDS

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

LAND REQUIRED

ల్యాండ్ పార్ట్నర్స్ Land Partners కావలెను. మీ భూమిలో అపార్ట్మెంట్లు, విల్లాలు, వాణిజ్య ప్రాజెక్టులు నిర్మించు కోవాలనుకునే భూమి యజమానులు సంప్రదించగలరు. అభివృద్ధి చేయించుకొని లాభం పొందండి. ఆసక్తికలవారు వెంటనే ఫోన్‌చేయండి. ✆ 9133399861.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

JOBS

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

తెలుగు మ్యారేజ్ బ్యూరో అనంతపూర్ బ్రాంచి నందు పని చేయుటకు డిగ్రీ చదివి కంప్యూటర్ పరిజ్ఞానం గల మహిళా అభ్యర్థులు కావలెను. సంప్ర॥ ✆ 9885141199, 9885141567.

HOUSE FOR SALE

House Sale: in Sy.No.212/2, Plot No.34, Door No:3-484, Side of Star Steels, Somanath Nagar, Anantapur. ✆ 9441228059.

ఎస్ఆర్ డిఫెన్స్ అకాడమీ, బళ్లారి రోడ్, రాచానపల్లి, అనంతపురం రూరల్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. ✆ 9780029999.

PLOT FOR SALE

అనంతపురం టౌన్, సూర్యనగర్ నందు LNS గార్మెంట్స్ వెనుక LPNo: 149/90, ప్లాట్ నంబర్ 10 తూర్పుఫేస్ 2.92 సెంట్లు (15x85) ప్లాట్ అమ్మబడును. ✆ 9440285259.

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K to 20K. ✆ 96404 00073, 98485 71888.

ఏటీపీ To చెన్నైరోడ్, అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కాలేజి ఎదురుగా ఇటుకలపల్లి దగ్గర కమర్షియల్‌కు అనుకూలంగా ఉన్న 12 సెంట్లు హైవేటిట్ అమ్మబడును. (డైరెక్ట్) ✆ 9440285259.

ప్రొద్దుటూరు శ్రీ వాసవి పారామెడికల్ కాలేజి నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. Qua: డిగ్రీ సెల్: 8341041767, 9885837730.

అరవకూరు దగ్గర, బళ్లారి హైవేకి మొదటి బిట్టు, కార్గో హబ్- ఎయిర్పోర్ట్ దగ్గరలో 50 సెంట్స్ ప్లాటు అమ్మకానికి కలదు. సంప్ర: 9908469828.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

అనంతపురం నారాయణపురం S.No. 241/2C ప్లాటు నెం.66, 4 సెంట్లు స్థలం అమ్మబడును. సెల్: 9866689481.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 9848531544. bit.ly/4rMldEv

అనంతపురము పంగల్ రోడ్, చిన్మయనగర్ రాప్తాడు పరిధిలో విద్యా సంస్థ కొరకు బిల్డింగ్ కావాలి. సెల్: 9441375936.

LEASE/ RENT

బిల్డింగ్ లీజ్/ రెంట్‌కి ఇవ్వబడును. కళ్యాణదుర్గం పట్టణం, బళ్ళారి రోడ్, గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ప్రస్తుతం ఉన్న హీరో షోరూం బిల్డింగ్ (2 floors 9600 sft + Parking Space 1200 sft) బ్రాండెడ్ షోరూంలకు అనుకూలం ✆ 9000033090.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఉపాధి కూలీల వేతన వెతలు

చెల్లింపులకు తీవ్ర జాప్యం

గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ, తాడిపత్రి, న్యూస్‌టుడే : ఉపాధి కూలీలకు సక్రమంగా వేతనాలు అందడం లేదు. క్షేత్రస్థాయిలో పనులు చేస్తున్నా సొమ్ము చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. ప్రభుత్వం నుంచి నిధులు పూర్తి స్థాయిలో విడుదల కావడం లేదు. ఫలితంగా ఉపాధి శ్రామికులు పస్తులు ఉండాల్సి వస్తోంది.

ఉరవకొండలో కూలీలతో మాట్లాడుతున్న ఉపాధిపథకం అధికారులు

గ్రామాల్లో తప్పని వలసలు

● జిల్లాలోని 31 మండలాల్లో 40 వేల మంది ఉపాధి కూలీలు ఉన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలోని గుత్తిలో 1,000, గుంతకల్లులో 2,016, పామిడిలో 1,131 మంది కూలీలు ఉన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలోని తాడిపత్రిలో 640, పెద్దపప్పూరులో 1,041, పెద్దవడుగూరులో 757, యాడికిలో 1,120 మంది ఉన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండలో 768, వజ్రకరూరులో 1,172, విడపనకల్లులో 777, కూడేరులో 221, బెళుగుప్పలో 491మంది కూలీలకు వేతనాలు సక్రమంగా చెల్లింపులు జరగడంలేదు. దీని కారణంగా కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తోంది.

క్షేత్రస్థాయిలో ఇదీ పరిస్థితి

● గుత్తి మండలంలోని అబ్బేదొడ్డి గ్రామంలో మల్లెసాగు ఎక్కువగా ఉంది. ఆగ్రామంలో పూలు తీసేందుకు కూలీల కొరత నెలకొంది. ఇక్కడ ఉపాధి పనులకు రావడంలేదని అధికారులు అంటున్నారు. ఉరవకొండ, తాడిపత్రిలోనూ కూలీలు ప్రత్యామ్నాయ పనులు వెతుక్కుంటున్నారు.

● గతేడాది సెప్టెంబరు నుంచి ఇప్పటి వరకు కూలీలందరికీ వేతనాలు రాలేదు. కొంత మందికి మాత్రమే సొమ్ము వారి ఖాతాల్లో జమ చేశారు. ఒక ఇంట్లో భార్య,భర్త పని చేస్తే ఒకరికి మాత్రమే వేతనం చెల్లింపులు జరిగాయి. ఇలా ప్రతి కుటుంబంలోనూ ఇదే పరిస్థితి ఉంది.

సకాలంలోనే చెల్లిస్తున్నాం

జిల్లాలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు వేతనాలు సక్రమంగానే చెల్లిస్తున్నాం. గత ఏడాది డిసెంబరు వరకు పెండింగ్‌లో ఉన్న రూ.4.98కోట్లు బిల్లులు చెల్లించాం. త్వరలోనే మిగిలిన వారికి బకాయిలను ప్రభుత్వం చెల్లిస్తుంది. కూలీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

-సలీంబాషా, పీడీ, డ్వామా, అనంతపురం

రాష్ట్ర బడ్జెట్ ఆశాజనకం!

అనంతపురం (వ్యవసాయం), ఆజాద్‌నగర్ (అనంతపురం), అనంత నగరపాలక, న్యూస్‌టుడే: రాష్ట్ర శాసనసభలో శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాల అభివృద్ధికి తోడ్పడేలా ఉందని పలువురు ప్రజాప్రతినిధులు తెలిపారు. రైతు, కార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగులను నిరాశపరిచిందని వామపక్ష, వైకాపా నాయకులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు.

సీమ ప్రయోజనాలకు పెద్దపీట

రాష్ట్రంలో వెనుకబడిన రాయలసీమ ప్రయోజనాలకు అధిక నిధులు కేటాయించారు. అనంత జిల్లాలోని రాయదుర్గం, కళ్యాణదుర్గం, రాప్తాడు నియోజకవర్గాలకు సాగు, తాగునీరు అందించేందుకు చేపట్టిన జీడిపల్లి-భైరవానితిప్ప, జీడిపల్లి-పేరూరు ప్రాజెక్టు పనులు వేగవంతమవుతాయి. సాగుజలాల పెంపుతో రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చాలన్న ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుంది. ముఖ్యంగా హంద్రీనీవాకు బడ్జెట్‌లో రూ.3,158 కోట్ల కేటాయించడం హర్షణీయం.

-కాలవ శ్రీనివాసులు, ప్రభుత్వ విప్

సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యం

రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత కల్పించారు. ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇచ్చారు. తల్లికివందనం, అన్నదాత సుఖీభవకు ఈసారి నిధులు పెరగడంతో మరింత మందికి లబ్ధి చేకూరే అవకాశం ఉంది. ఉద్యాన హబ్‌కు రూ.30 వేల కోట్లు కేటాయించడం చరిత్రాత్మక నిర్ణయం.

- పూల నాగరాజు, అనంతపురం జిల్లా తెదేపా అధ్యక్షుడు

అభివృద్ధికి దోహదం

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే దిశగా బడ్జెట్ కీలక పాత్ర పోషిస్తుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఎంతోమేలు చేస్తుంది. సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధితోపాటు ఉపాధి అవకాశాలు దక్కుతాయి.

- ఎం.ఎస్.రాజు, శ్రీ సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షుడు

అన్నదాతలకు ప్రయోజనం

బడ్జెట్ అన్నదాతలకు ఊతమిచ్చేలా ఉంది. జిల్లాలో ఉద్యాన పంటల సాగుకు, సాగునీటికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. పంట ఉత్పత్తుల ఎగుమతి, పండ్ల ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం కల్పించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు, నీటి పారుదల శాఖకు రూ.18,224 కోట్లు కేటాయించారు. అసంపూర్తి నీటి ప్రాజెక్టుల పనులన్నీ పూర్తయ్యే అవకాశం ఉంది. జలజీవన్ పథకం కింద నిధులు కేటాయించడంతో తాగునీటి సమస్య తీరుతుంది.

-పరిటాల సునీత, ఎమ్మెల్యే, రాప్తాడు

పట్టణాభివృద్ధికి అడుగులు

మున్సిపల్ శాఖకు రూ.14,539 కోట్ల నిధులు కేటాయించడం ఆనందదాయకం. దీనివల్ల అనంతపురం నగరంలో పలు అభివృద్ధి పనులు ఊపందుకుంటాయి. పరిశ్రమల స్థాపనకు అనుగులు పడమని కాకుండా యువతకు నిరుద్యోగ సమస్య తీరుతుంది. జలజీవన్ పథకానికి నిధులతో నగరంతో పాటు నాలుగు పంచాయతీల్లో పూర్తి స్థాయిలో తాగునీటి సరఫరాకు అవకాశం లభిస్తుంది.

- దగ్గుపాటి ప్రసాద్, ఎమ్మెల్యే

ఉద్యోగులకు సర్కారు మొండిచేయి

రాష్ట్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశించిన విధంగా లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పీఆర్సీ, ఐఆర్ ప్రస్తావన లేదు. సీపీఎస్ రద్దు ఊసే లేదు. అన్నదాత సుఖీభవకు కేవలం రూ.6,600 కోట్లు మాత్రమే కేటాయించారు. 54లక్షల రైతు కుటుంబాలకు రూ.20వేలు ఇస్తామన్న హామీకి అరకొర నిధులు ఇచ్చారు.

-పాత్యం నారాయణస్వామి, సీపీఐ జిల్లా కార్యదర్శి

అంతా అంకెలగారడీ

రాష్ట్ర బడ్జెట్ అంకెలగారడీతో నిండింది. సూపర్ సిక్స్ పథకాల హామీలకు తగినన్ని నిధులు కేటాయించలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామన్న ఊసేదీ? అసెంబ్లీ వేదికగా మంత్రి పయ్యావుల కేశవ్ తొలిసారిగా హంద్రీనీవాకు 40 టీఎంసీల కృష్ణా జలాలు తరలించామనడం అబద్ధం. అన్నదాత సుఖీభవకు రూ.10,700కోట్లు అవసరంకాగా రూ.6600కోట్లు మాత్రమే కేటాయించారు.

-అనంత వెంకట్రామిరెడ్డి, వైకాపా జిల్లా అధ్యక్షుడు

మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం



గ్రామోత్సవం ప్రారంభిస్తున్న కమిటీ చైర్మన్, ఆలయ సిబ్బంది

లేపాక్షి, న్యూస్‌టుడే: ప్రపంచ పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన లేపాక్షిలో మహాశివరాత్రి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయంలో ఉదయం నుంచి మహాగణపతి, సుదర్శన హోమాలు నిర్వహించారు. సాయంత్రం శివ, పార్వతి, దుర్గాదేవి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. ధ్వజారోహణం చేసి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం కల్యాణోత్సవం నిర్వహిస్తారు.

ఆలయ సందర్శన..

లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయాన్ని శనివారం అనంతపురం జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి సత్యవాణి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలోని పురాతన కట్టడాలు, చారిత్రక నిర్మాణాలు, వేలాడేస్తంభం, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, ఏకశిలా నంది విగ్రహం తదితర ఆలయ చరిత్రను వివరించారు. వీరభద్రస్వామి, దుర్గాదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం సత్కరించి తీర్థ, ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. వారి వెంట ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్, కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

ఆలయంలో న్యాయమూర్తి దంపతులు

బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్

అలంకరణలో సేవాలాల్ మహారాజ్, మాతా జగదాంబ దేవి

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ట్రస్ట్ అధ్యక్షుడు జగన్నాథరావు పేర్కొన్నారు. మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సేవాఘడ్‌లో వెలసిన సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు శనివారం వైభవంగా జరిగాయి. వేకువ జాము నుంచి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి బంజారాలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రధాన అర్చకుడు మారుతి ప్రసాద్ మూలవిరాట్టుకు అభిషేకాలు, మహామంగళహారతి, పంచామృతాభిషేకం నిర్వహించారు. సాయంత్రం సేవాలాల్ మహారాజ్ ప్రతిమను గుర్రంపై ప్రతిష్ఠించి కోలాటంతో (కొనేరు) చుట్టూ ప్రదర్శన చేశారు. మాలధారులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున సభ ఏర్పాటు చేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు జగన్నాథరావు మాట్లాడుతూ ఆలయానికి కూటమి ప్రభుత్వం చేయూత అందించడం మరువలేమన్నారు. ఆదివారం ఉదయం 101 మంది బాలికలతో కలశ ప్రదర్శన, మధ్యాహ్నం 12గంటలకు మహాభోగ్ ఉంటుందని తెలిపారు. ట్రస్ట్ ఉపాధ్యక్షుడు కేశవనాయక్, భాజపా జిల్లా అధ్యక్షుడు రాజేష్, ట్రస్ట్ సభ్యులు అశ్వర్థనాయక్, రవీంద్రనాయక్, ఆర్డీవో శ్రీనివాసులు, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ పుణ్యవతి, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్ పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న ట్రస్ట్ సభ్యులు

విశ్రాంత ఉద్యోగుల జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

కొత్తచెరువు, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా విశ్రాంత హెచ్‌ఎం రామకృష్ణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాలలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఆత్మారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా రామకృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగార్జునశెట్టి, ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు, వెంకటరత్నం, కోశాధికారిగా నాగప్ప, సహాధ్యక్షులుగా చెన్నకృష్ణారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా రామప్ప, సంయుక్త కార్యదర్శులుగా ఈశ్వరప్ప, గోవిందును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ 12వ పీఆర్సీ, 30 శాతం ఐఆర్, డీఆర్ బకాయిల చెల్లింపు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ విశ్రాంత ఉద్యోగులు గఫార్, సూర్యనారాయణరెడ్డి, వెంగన్న, ఓబిరెడ్డి, ఆంజనేయులు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణం చేస్తున్న నూతన సభ్యులు

ఆర్డీటీని కాపాడుకోవడమే లక్ష్యం

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంత జిల్లాలోని పేదల పాలిట కల్పవల్లిగా ఉన్న ఆర్డీటీ సంస్థను అందరూ కలిసి కాపాడుకోవాలని అఖిలపక్షం, ప్రజా, కుల, స్వచ్ఛంద సంస్థల నాయకులు పిలుపునిచ్చారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణపై సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి అధ్యక్షతన శనివారం ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష పార్టీలు, ప్రజా, కుల సంఘాల నాయకులతో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, సీపీఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప, జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, తెదేపా నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, నగర మేయర్ వసీం, వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్, ముతవల్లి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షకిల్‌షఫీ, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎఫ్‌సీఆర్ఏ నిధులు నిలిచిపోవడంతో ఆర్డీటీ సంస్థ సొంత ఆస్తులను అమ్ముకునే పరిస్థితి వచ్చిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించి ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరించాలని కోరారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆర్డీటీ సంస్థ జిల్లా నుంచి తరలిపోకుండా కేంద్రంతో చర్చించాలని విన్నవించారు.

ఐక్యత చాటుతున్న అఖిలపక్ష పార్టీలు, ప్రజా కులసంఘాల నాయకులు

వైకాపా నేత ఆరోపణలపై ఆగ్రహం

వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్ మాట్లాడుతూ కూటమి సర్కారు కేంద్రంతో సంప్రదింపులు జరిపి ఆర్డీటీకి న్యాయం చేయాలన్నారు. ఈ ప్రభుత్వంలోనే ఆర్డీటీకి సమస్య వచ్చిందనడంతో తెదేపా నగర అధ్యక్షుడు సుధాకర్‌యాదవ్ అభ్యంతరం తెలిపారు. 2021-22లో వైకాపా అధికారంలో ఉన్నప్పుడే ఆర్డీటీకి ఈ సమస్య వచ్చిందని, విషయం తెలుసుకొని మాట్లాడాలన్నారు. గతంలోనే వైకాపా ప్రభుత్వం దీనిపై కేంద్రంతో చర్చించి ఉంటే సమస్య ఇంతదూరం వచ్చేది కాదన్నారు. కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వెంటనే స్పందించిన ఇతర పార్టీలు, సంఘాల నాయకులు వివాదాలకు ఇది వేదిక కాదని, అందరూ కలిసి పోరాడాలని సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

'ఎస్టీల సమస్యలు పరిష్కరించాల్సిందే'

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: 'ప్రభుత్వ అధికారులుగా బాధితుల సమస్యల పరిష్కరించడమే మీ విధి. గ్రామాల్లో ఎస్టీలు ఇప్పటికీ అనేక బాధలు పడుతున్నారు. వారి సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే దిల్లీకి పిలిపిస్తా' అని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ హెచ్చరించారు. ఆయన శనివారం కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్పతో కలిసి జిల్లా అధికారులతో ప్రత్యేక సమీక్ష జరిపి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల లబ్ధి గిరిజనులకు అందాలని, చేర్చాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. గిరిజనులు, దళితులు ఉంటున్న ప్రాంతాల్లో అంతరాయంలేని విద్యుత్తు, నీటి సరఫరా, రహదారులు తదితర మౌలిక వసతుల్లో లోటు ఉండకూడదని స్పష్టం చేశారు.

బాధితుడి సమస్య వింటున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీశ్

ఆత్మకూరు మండలం మదిగుబ్బ తాండాలో 2వేలమంది ప్రజలుండగా, ఇప్పటికీ రోడ్లు సరిగా లేవన్నారు. ఎన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉందో చెప్పాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈని ప్రశ్నించారు. సీజనల్ వ్యాధులు ప్రబలిన కాలంలో విధిగా వైద్య శిబిరాలు నిర్వహించాలని డీఎంహెచ్‌ఓకు సూచించారు. బ్యాంకు రుణాలు విరివిగా ఇవ్వాలని, బ్యాంకర్లు సాకులతో తప్పించుకోవాలని చూడొద్దన్నారు. కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీశ్ అభివృద్ధి పనులు, ఎస్సీ, ఎస్టీ కేసుల నమోదు, పరిష్కారం గురించి వివరించారు. సమావేశంలో బాధితులతో పాటు డీఆర్‌ఓ మాలోల, ఆర్డీఓ కేశవనాయుడు, డీటీడబ్ల్యూఓ శ్రీనివాసరావు, సీపీఓ అశోక్‌కుమార్, జడ్పీ సీఈఓ శివశంకర్, జేడీఏ రవి, ఎన్టీఆర్ వైద్యసేవ కో-ఆర్డినేటర్ గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైకాపా కార్యకర్త వివాదాస్పద వ్యాఖ్యలు

కనగానపల్లి, న్యూస్‌టుడే: కనగానపల్లి మండలం బద్దలాపురానికి చెందిన వైకాపా కార్యకర్త కిరణ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ సామాజిక మాధ్యమం వేదికగా విడుదల చేసిన వీడియో వైరల్‌గా మారింది. అందులో ఆయన తెదేపాను ఉద్దేశిస్తూ పరుష పదజాలాన్ని వాడారు. తాము 2029 అసెంబ్లీ ఎన్నికల్లో పొరపాటున, కర్మకాలి గెలిచి అధికారంలోకి వస్తే తెదేపాకు చెందిన వారి పరిస్థితి దారుణంగా ఉంటుందని హెచ్చరించారు. దీనిపై సమాచారం అందడంతో ఆ వైకాపా కార్యకర్తను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి మందలించి పంపినట్లు ఎస్సై మహమ్మద్ రిజ్వాన్ తెలిపారు.

కియా అనుబంధ పరిశ్రమలో చోరీ

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని దుద్దేబండ కూడలి సమీపంలోని ఎన్‌వీహెచ్(నాయిస్ వైబ్రేషన్ హార్ష్‌నెస్) అనే కియా అనుబంధ పరిశ్రమలో 46.28కిలోల రాగి 17289 కాపర్‌బుష్ మెటీరియల్స్‌ను చోరీకి గురైంది. శనివారం కంపెనీ హెచ్‌ఆర్ ఎస్.రాఘవేంద్ర రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై రాజేశ్ తెలిపారు. రాగి పరికరాలను గుర్తించి, నిందితులను పట్టుకునేందుకు తగిన చర్యలు చేపడతామని ఎస్సై వివరించారు.

మామిడి తోటకు ఆకతాయిల నిప్పు

తాడిమర్రి, న్యూస్‌టుడే: తాడిమర్రి మండలం దాడితోట గ్రామంలో రైతు రామచంద్రారెడ్డికి చెందిన మామిడి తోటకు శనివారం కొందరు ఆకతాయిలు నిప్పు పెట్టారు. ఈఘటనలో 222 మామిడి చెట్లతోపాటు రూ.2 లక్షలు విలువచేసే బిందు సేద్యం పరికరాలు కాలిపోయినట్లు బాధిత రైతు వాపోయారు. ఆరు సంవత్సరాల వయసున్న మామిడి చెట్లు ప్రస్తుతం పూత దశలో ఉన్నాయని, పంట చేతికందే సమయానికి కాలిపోవడంతో రూ.4 లక్షల వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.

అంతర్ జిల్లా దొంగ అరెస్టు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానంతో అమాయకులను బెదిరించి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానంటూ మోసం చేసి డబ్బులు, బంగారు నగలు కాజేసిన అంతర్ జిల్లా నిందితుడిని కడప చిన్నచౌకు పోలీసులు అరెస్టు చేశారు. శనివారం సీఐ ఓబులేశు కేసు వివరాలు వెల్లడించారు. అనంతపురం జిల్లా నార్పల మండలం కూరగానిపల్లెకు చెందిన ప్రసన్నకుమార్‌రెడ్డి అలియాస్ ప్రసన్న అలియాస్ కొప్పు బీటెక్ వరకు చదివాడు. ఆపై ఎలాంటి ఉద్యోగాలు చేయలేదు. పోలో-వాల్లా అనే గే యాప్‌లో సభ్యుడిగా చేరాడు. గ్రూప్‌లో సభ్యుల సెల్‌ఫోన్ నంబర్లను సేకరించాడు. ఫోన్లు చేసి మీరు గ్రూప్‌లో నేరపూరిత సందేశాలు పెట్టారని, మీపై కేసు నమోదైందని బెదిరించేవాడు. కేసు లేకుండా చేయాలంటే డబ్బులివ్వాలని అడిగేవాడు. ఇలా పలువురు అమాయకులను నమ్మించి వారి నుంచి బంగారు నగలు, డబ్బులు వసూలు చేశాడు. తిరుపతి అలిపిరి ఠాణాలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నానంటూ ఓ వ్యక్తిని నమ్మించి సామాజిక మాధ్యమం ద్వారా బెదిరించి రూ.6.95 లక్షలు కాజేశాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలిప్పిస్తానంటూ నమ్మించి మోసం చేశాడు. ఇప్పటి వరకు అనంతపురం, బెంగళూరు, తిరుపతి నగరాల్లో మోసాలు చేశాడు. ఇతనిపై కడప చిన్నచౌకు ఠాణా, ఒకటో పట్టణ ఠాణా, నార్పల ఠాణాల్లో 5 కేసులు నమోదయ్యాయి. పోలీసులు నిఘా ఉంచి కడప పాతబైపాస్ వద్ద అతన్ని అరెస్టు చేసి రూ.4.50 లక్షల విలువైన 30 గ్రాముల బంగారు నగలు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

ఉద్యోగాలిస్తామని రూ.15.25 లక్షల మోసం!

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఉద్యోగాల పేరుతో తనతో పాటు మరికొందరు మోసపోయినట్లు శ్రీకాకుళం నగరంలోని బొందిలీపురానికి చెందిన ఎం.విజయలక్ష్మి అనే మహిళ శ్రీకాకుళం రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గోపాలరెడ్డి, నాగేంద్రరెడ్డి అనే వ్యక్తులు ఉద్యోగాలిస్తామని నమ్మించి రూ.15.25 లక్షలు కాజేసినట్లు పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రెండో పట్టణ సీఐ పి.ఈశ్వరరావు కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయలక్ష్మికి సామాజిక మాధ్యమంలో పరిచయమైన కుమార్ అనే వ్యక్తి సహకారంతో గతేడాది మే నెలలో గోపాలరెడ్డి, నాగేంద్రరెడ్డిలకు చెందిన ఈవై సొల్యూషన్స్‌లో ఉద్యోగంలో చేరేందుకు రూ.3 లక్షలు కట్టింది. దీని ప్రకారం విధుల్లో చేరేందుకు సంస్థ యజమానులుగా చెప్పుకొన్న ఆ ఇద్దరు వ్యక్తులు నియామక పత్రాన్ని ఇచ్చారు. విశాఖ కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభిస్తున్నట్టు ఆమెను నమ్మించి తాత్కాలికంగా కన్సల్‌టెన్సీ పేరుతో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. విధుల్లో భాగంగా ఆమెకు కాల్ రిసీవర్‌గా బాధ్యతలు అప్పగించారు. ఉద్యోగావకాశాలు ఉన్నాయంటూ విస్తృత ప్రచారం నిర్వహించిన వీరు విశాఖలోని కార్యాలయానికి వచ్చిన అనీల్ అనే వ్యక్తితో పాటు మరి కొంతమంది నుంచి రూ.లక్షలు వసూలు చేశారు. ఈ మొత్తాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయించుకుని విశాఖ నుంచి మకాం మార్చారు. మోసపోయామని తెలుసుకున్న బాధితులు కార్యాలయంలో ఫోన్‌కాల్స్ స్వీకరించిన విజయలక్ష్మిని ఆశ్రయించారు. ఆమె చెబితేనే డబ్బులిచ్చామని, ఆమె నుంచి తిరిగి ఆ మొత్తాన్ని రాబట్టాలని బాధితులు ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీంతో చేసేదిలేక విజయలక్ష్మి శ్రీకాకుళం రెండో పట్టణ పోలీసులను ఆశ్రయించింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఈశ్వరరావు తెలిపారు.

మహిళపై దాడిచేసి బంగారు గొలుసు అపహరణ

గాయపడిన శ్రీదేవి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీలో గాంధీనగర్ కాలనీ శివారులో టీకేఫ్ నిర్వహిస్తున్న శ్రీదేవి అనే మహిళపై దుండగుడు దాడి చేసి ఆమె మెడలోని బంగారు గొలుసును అపహరించిన ఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే బుక్కరాయసముద్రం గ్రామానికి చెందిన ముత్యాల వెంకటేష్, అతని భార్య శ్రీదేవి గాంధీనగర్‌లో నార్పల ప్రధాన రహదారి పక్కనే టీకేఫ్ దుకాణం నిర్వహిస్తున్నారు. గత 15 రోజులుగా గుర్తుతెలియని ఓ యువకుడు రోజూ దుకాణం వద్దకు వచ్చి టీ, సిగరెట్ తాగుతూ మహిళ మెడలో ఉన్న 4.5 తులాల బంగారు గొలుసుపై కన్నేశాడు. శనివారం సాయంత్రం దుకాణంలో శ్రీదేవి ఒక్కటే ఉండటం గమనించి గొలుసు అపహరించడానికి యత్నించాడు. ఆమె తీవ్రంగా ప్రతిఘటించడంతో రాడ్డుతో మహిళ తలపై దాడిచేసి గొలుసు తీసుకొని బైక్‌పై పారిపోయాడు. పెనుగులాటలో కొంతమేర బంగారు గొలుసు ఘటనా స్థలంలోనే పడిపోయింది. దీని విలువ రూ.6 లక్షల ఉంటుందని బాధితులు వాపోయారు. గాయపడిన మహిళను బంధువులు చికిత్స నిమిత్తం అనంతపురానికి తరలించారు. సీఐ పుల్లయ్య, ఎస్సై రాంప్రసాద్ ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్నారు.

(c) eenadu

అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు

అగళి, న్యూస్‌టుడే: అడవులను సంరక్షించాలని అటవీశాఖ రేంజ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్వో చాంద్‌నాయక్ కోరారు. నరసంబుది గ్రామ వద్ద అడవిలో జరిగే అగ్ని ప్రమాదాలపై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అడవులకు వెళ్లిన సమయంలో ఎక్కడా మంట పెట్టరాదని, అలాచేయడం వల్ల వన్యప్రాణులు జన సంచారంలోకి వస్తున్నాయని తెలిపారు. శుక్రవారం నరసంబుది శివారులోని వద్ద్వమ్మ దేవాలయం సమీపంలో చిరుత మూడు గొర్రెలపై దాడి చేసి చంపేసింది. దీంతో ఆ ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. చిరుత జాడ కోసం అన్వేశిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ అధికారి సంజీవరాయుడు, గ్రామస్థులు పాల్గొన్నారు.

హిందూపురం

•హిందూపురం •పెనుకొండ •మడకశిర

పుల్వామా అమరులకు ఘన నివాళి

నివాళి అర్పిస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు, నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయులు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: కశ్మీర్‌లోని పుల్వామాలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో అమరులైన 40 మంది జవాన్లకు ఎన్‌సీసీ క్యాడెట్లు నివాళులు అర్పించారు. శనివారం రాత్రి స్థానిక జడ్పీ పాఠశాల వద్ద నుంచి ఎన్‌సీసీ క్యాడెట్లతో కలిసి నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, యువకులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ కూడలిలో అమరవీరులైన జవాన్ల ఆత్మశాంతి కోసం నివాళి అర్పించారు. పరంధామ, గంగాధర్, పీడీ విజయరామారావు, ఎన్‌సీసీ సీవో రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: రిలయన్స్ సూపర్ మార్కెట్ నుంచి ధర్మపురం వెళ్లే రహదారిలో కాలువలు శుభ్రం చేయడం లేదు. - శబరీశ్‌కుమార్

సమాధానం: కార్మికులను పంపి శుభ్రం చేయిస్తాం. - శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, -న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం

సమస్య: భైరాపురంలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. - హరీష్

సమాధానం: మూడు రోజుల్లో ఏర్పాటు చేయిస్తాం. - వసుంధర, సర్పంచి, కల్లూరు

సమస్య: నాగేపల్లిలో మురుగు నీరు రహదారిపై పారుతోంది. - సుశీలమ్మ

సమాధానం: రహదారిపైకి రాకుండా శుభ్రం చేయిస్తాం - మంజునాథ్, సర్పంచి, కొడిపల్లి -న్యూస్‌టుడే, లేపాక్షి

సమస్యల పరిష్కారం

స్పందనకు వందనం

గుడిబండ: మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను 'ఈనాడు'లో మేమున్నాం...మీకు తోడుగా శీర్షికన ప్రచురించగా బాధ్యులు స్పందించారు. కల్లురొప్పం బండపై ఉన్న ఇళ్ల వారికి సర్పంచి లక్ష్మీనారాయణ తాగునీటి సమస్య పరిష్కరించారు. పల్లి బీసీ కాలనీలో పంచాయతీ కార్యదర్శి అమరేశ్, పీఎస్‌పాళ్యం ఇందిరమ్మకాలనీలో సర్పంచి లక్ష్మీదేవమ్మ, కొంకల్లు బీసీ కాలనీలో సర్పంచి కవిత వీధి దీపాలు ఏర్పాటు చేశారు. పీఎస్‌పాళ్యంలో కుళాయిలకు పంచాయతీ కార్యదర్శి అమరేశ్ బిరడాలు బిగించి నీటి వృథాను అరికట్టారు. వడ్రపల్లి రక్షిత నీటి పథకానికి పంచాయతీ కార్యదర్శి అమరేశ్ మరమ్మతులు చేయించి తాగునీటి సమస్య పరిష్కరించారు.

హిందూపురం సాంస్కృతికం: పట్టణంలోని రైల్వేస్టేషన్ నుంచి రహమత్‌పూర్ సర్కిల్‌కు వెళ్లే రహదారిలో మొదటి భాగాన కాలువను శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు.

లేపాక్షి: మండలంలోని మల్లిరెడ్డిపల్లిలో మురుగునీరు రహదారిపైకి రాకుండా సర్పంచి వసుంధర నేతృత్వంలో పారిశుద్ధ్య కార్మికులు పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. కంచిసముద్రం పంచాయతీ మద్దిపల్లిలో పంచాయతీ కార్యదర్శి పోలమ్మ ప్రత్యేక చొరవ తీసుకుని వీధి దీపాలు ఏర్పాటు చేయించి అంధకారాన్ని తొలగించారు.

హిందూపురం గ్రామీణం : కె.బసవనపల్లిలో కురబవీధిలో డ్రైనేజీలను ఉప ఎంపీడీవో శివకుమార్ స్పందించి శుభ్రం చేయించారు. చెర్లోపల్లిలో శుద్ధజల సరఫరా కేంద్రాన్ని సర్పంచి రమేశ్‌కుమార్ మరమ్మతులు చేయించారు.

అమరవీరుల పార్కు అధ్వానం

● పట్టణంలో ఉన్న ఒక్క ఉద్యానాన్ని పట్టించుకోని వైనం

పిచ్చి మొక్కలు పెరిగిన అమరవీరుల పార్కు

మడకశిర, న్యూస్‌టుడే : విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ పట్టణంలో ఏర్పాటైన పార్కు అధ్వానంగా మారింది. మడకశిర పట్టణంలోని సాయిబాబా ఆలయ వెనుక భాగంలో నగర పంచాయతీ కార్యాలయ సమీపంలోనే 2000 సంవత్సరంలో సుందరంగా నిర్మించారు. అప్పట్లో ఈ పార్కు అందరికీ అందుబాటులో ఉంటూ ఎంతో ఉల్లాసాన్ని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేది. ఉద్యానవనంలో రమణీయమైన శిల్పాలు కూడా ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం అవి ధ్వంసమయ్యాయి. పట్టణంలో 20 వార్డులు ఉండి దాదాపు 32వేల జనాభా ఉంది. వీరందరికి కలిపి ఒకే ఒక పార్కు ఉంది. దాదాపు పదేళ్ల నుంచి మనుషులు కూడా లోపలికి వెళ్లలేని స్థితిలో ఉంది. కనీసం పట్టణంలోని మహిళలు, వృద్ధులు, పిల్లలు ఉదయం, సాయంత్రం వేళల్లో సేద తీరేందుకు ఒక్క చోటు కూడా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

నిర్వహణ లోపం..

గతంలో పిల్లలు ఉల్లాసంగా ఆడుకునేందుకు పార్కు బయట ఊయలలు, ప్రత్యేకంగా బల్లలు ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులు, పట్టణ వాసులు ఉదయం, సాయంత్రం వేళల్లో పార్కులో కూర్చొని సేద తీరుతుంటారు. ప్రస్తుతం పార్కుకు ఆలనా, పాలనా కరవైంది. పార్కులోని మొక్కలకు నీరు పెట్టకపోవడం, చెత్త పేరుకపోవడం, కంచె విరిగిపోవడం వల్ల పార్కు రూపు మారిపోయింది. పచ్చదనం కరవై పార్కు మొత్తం పిచ్చి మొక్కలతో నిండి విష పురుగులు సంచరిస్తున్నాయి. లోపలికి అడుగు పెట్టేందుకు కూడా భయపడాల్సిన స్థితికి చేరుకుంది.

అమరవీరుల దినోత్సవం రోజున మాత్రమే..

పోలీసులు ప్రతి ఏటా అక్టోబరు 21న నిర్వహించే అమరవీరుల దినోత్సవాన్ని ఒక్కడే జరుపుకొంటారు. కొంత మంది పారిశుద్ధ్య కార్మికులను సహాయంతో స్థూపం సమీపంలో మాత్రమే శుభ్రం చేయించి వందనాలు చేస్తారు. అనంతరం దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. ఇటు పోలీసులు, అటు నగర పంచాయతీ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు.

పోలీసుల పరిధిలో ఉంది

- మురళీధర్, మున్సిపల్ ఏఈ, మడకశిర

పట్టణంలోని పార్కు పోలీసుల పరిధిలో ఉంది. పునరుద్ధరించడానికి ముందుకొస్తే మున్సిపల్ శాఖ ద్వారా అన్ని సహకారాలు అందిస్తాం. ఒక వేళ మున్సిపల్ శాఖకు అప్పగించినా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటాం.

మహాశివరాత్రికి ఆలయాల ముస్తాబు

పెనుకొండ, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వేడుకలకు మండలంలోని వివిధ శివాలయాలు ముస్తాబయ్యాయి. పట్టణంలోని శ్రీకాశీవిశ్వేశ్వరాలయం, భోగసముద్రం చెరువులోని మహాదేవ యోగేశ్వరమూర్తి, ఐమునకేశ్వరాలయం, నగరేశ్వరాలయం, సోమేశ్వరాలయం, మండలంలోని శ్రీకైలాస క్షేత్రంలో ఉదయం నుంచి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. శ్రీకాశీవిశ్వేశ్వరాలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకంతో పూజలు మొదలవుతాయి. సాయంత్రం సామూహిక గిరిజాకల్యాణం సోమవారం ఉదయం వరకు హోమాలు నిర్వహిస్తారు. మండలంలోని భక్తులు జాగరణ కోసం భోగసముద్రం చెరువులో మోహినీ భస్మాసుర కాంభోజ నృత్యనాటిక, సుందరకాండ కావ్యం తోలుబొమ్మలాట ఏర్పాటు చేశారు.

విద్యుద్దీపాలంకరణలో శ్రీకాశీవిశ్వేశ్వరాలయం

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: HINDUPUR

H.M.O.P. No. 138/2025

Between :
Smt. K.Sreelatha, ...Petitioner
And
Mr. M.S.V.Prasad, ...Respondent

NOTICE TO RESPONDENT

TO,
Mr. M.S.V.Prasad, A/a 56 years, S/o Late Sadha Shivan, Hindu, Private Employee, R/o Bandlapalli Village, Kotha Cheruvu Mandal, Sri Sathyasai District, Pincode : 515133. My client - Smt. K.Sreelatha, W/o M.S.V.Prasad, Filed petition for dissolution of marriage between you and my client dated 22-01-1999 in the above H.M.O.P.No. 138/2025 on the file of the Hon'ble Senior Civil Judge Court, Hindupur. The aforesaid case stands posted to 09-03-2026 for your appearance. You are hereby requested to appear before the Hon'ble court on 09-03-2026 at 10:30 AM either in person or through counsel to put forth your defense if any. If you fail to appear before the Hon"ble court, on that day, matter will be decided exparte, basing on the material available on record.

(By Order of the Court)

H.S.NARAYANA GOWD, Advocate, Hindupur.

నిఘా కరవాయె.. సిద్దేశ్వరా!

హేమావతి సిద్దేశ్వరాలయంలో పని చేయని సీసీ కెమెరాలు

అమరాపురం, న్యూస్‌టుడే: అమరాపురం మండలంలోని హేమావతి సిద్దేశ్వరాలయంలో ఆదివారం నుంచి 22వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. దేశంలోనే అన్ని శివాలయాల్లో శివుడు లింగాకృతిలో ఉంటే ఇక్కడ మాత్రం మానవ రూపంలో దర్శనం ఇవ్వడం ప్రత్యేకత. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 17వ తేదీన ఉదయం నుంచి రాత్రి వరకు దాదాపు 30వేలకు పైగా భక్తులు అగ్నిగుండంలో దూకం వేస్తారు. మళ్లీ 20వ తేదీన బ్రహ్మరథోత్సవానికి వేలాది మంది భక్తులు హాజరవుతారు. ఆలయంలో 16 కెమెరాలు ఏర్పాటు చేయగా వాటిలో 6 మాత్రమే ప్రస్తుతం పని చేస్తున్నాయి. ఉత్సవాల సమయంలో దొంగల బెడద అధికంగా ఉంటుంది. దీంతో బంగారు ఆభరణాలు, నగదు చోరీలు జరుగుతుంటాయి. ఆలయ అధికారులు స్పందించి అన్ని సీసీ కెమెరాలు పని చేసేలా చూడాల్సి ఉంది. ఈ విషయమై ఉత్సవ కమిటీ ఛైర్మన్ కరేగౌడను వివరణ కోరగా వెంటనే పాడైన వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయిస్తామన్నారు.

భూమిపూజ చేస్తున్న కూటమి నాయకులు

బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

గోరంట్ల, న్యూస్‌టుడే: కొన్నేళ్లుగా రాకపోకలు సాగించడానికి నరకయాతన అనుభవించిన కొండాపురం గ్రామస్థులకు శివారెడ్డి కానుకగా రూ.కోటితో బీటీ రోడ్డు నిర్మాణానికి కూటమి నాయకులు శనివారం భూమిపూజ చేశారు. 2019లో అప్పటి ఎంపీ బీకే.పార్థసారథి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం మారడంతో ఆగిపోయిన పనులు ఆరేళ్లు గడచినా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ఈక్రమంలో మంత్రి సవిత చొరవతో పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవడంతో తెదేపా మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, భాజపా, జనసేన కన్వీనర్లు లక్ష్మీనారాయణ, సంతోష్‌ల ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. పంచాయతీ నాయకులు వెంకటరంగారెడ్డి, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో అభివృద్ధికి పెద్దపీట

గోరంట్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అభివృద్ధికి పెద్దపీట వేశారని భాజపా జిల్లా అధ్యక్షుడు జీఎంశేఖర్ పేర్కొన్నారు. ప్రాంతాల సమతుల్యం, ప్రజలకు మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా రూపకల్పన జరిగిందన్నారు. విభిన్న రంగాలకు భారీగా నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. పారిశ్రామిక అభివృద్ధి, రాజధాని నిర్మాణం, సమన్వయంతో వేగంగా రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యంగా వివరించారు.

నిజాయతీ, విలువలకు మారుపేరు సంజీవయ్య

విగ్రహావిష్కరణలో మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, మాజీ ఎంపీ హర్షకుమార్ తదితరులు

మడకశిర: నిజాయతీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరు మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, మాజీ ఎంపీ హర్షకుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం దామోదరం సంజీవయ్య నూతన విగ్రహావిష్కరణ నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి మహిళలు జ్యోతుల ప్రదర్శనగా పోలీస్ స్టేషన్ వరకు వచ్చారు. అనంతరం సంజీవయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అవినీతి రహిత పాలనకు ఆయన నిదర్శనమని కొనియాడారు. రాష్ట్ర మాల కార్పొరేషన్ ఛైర్మన్ విజయ్‌కుమార్, డైరెక్టర్లు కమలమ్మ, అంజనేయులు, తెలంగాణ జానపద గాయకుడు రేలారె రాజేష్, వక్ఫ్‌బోర్డ్ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే సుధాకర్, మున్సిపల్ ఛైర్మన్ నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో దళిత సంఘాల నాయకులు సంజీవయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యదర్శి రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, తెదేపా నాయకులు రామలింగ తదితరులు పాల్గొన్నారు.

మోటార్లు, పంపుసెట్లు పంపిణీ

గుడిబండ: తాగునీటి ఎద్దడి నివారణకు మంజూరైన మోటార్లు, పంపుసెట్లను తెదేపా నాయకులు, అధికారులు శనివారం ఇటికేపల్లి, ఎంఎస్‌తండా, జమ్మలబండ, మైనగానిపల్లి గ్రామాలకు పంపిణీ చేశారు. మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర శిబిరానికి అనూహ్య స్పందన

హిందూపురం సాంస్కృతికం : పట్టణంలోని ఎంజీఎం ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం ట్రినిటి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. బెంగళూరు శంకర్ ఆసుపత్రి నుంచి వచ్చిన వైద్యులు ధనుశ్రీ, అంజలి వారి సిబ్బంది 426మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 147మంది శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు ఆర్గనైజేషన్ అధ్యక్షుడు డా.కుమార్‌రాజ, కార్యదర్శి ఉషారాణి పేర్కొన్నారు.

INSIGHT
INSTITUTE OF MANAGEMENT & TECHNOLOGY
MBA & MCA
WANTED
PRINCIPAL & FACULTY

POSITIONS:
★ PROFESSORS
★ ASSOCIATE PROFESSORS
★ ASSISTANT PROFESSORS

AREAS OF SPECIALIZATION:
● MANAGEMENT
● COMPUTER APPLICATIONS
● DATA SCIENCE / AI
● BUSINESS ANALYTICS

✔ Ph.D./NET/SET Preferred
✔ Attractive Salary & Perks
✔ Freshers & Experienced Candidates Can Apply
✔ Walk-in Interviews

Send your Resume to: * mailinsight2025@gmail.com
Contact: 6301272087, 9948717040
Kodigenahalli (v), Parigi (M), Sri Sathyasai (D), A.P. - 515212

సీఎంకు కృతజ్ఞతలు

ముఖ్యమంత్రికి సమస్యలు విన్నవిస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

మడకశిర, న్యూస్‌టుడే : రాయలసీమ స్థితిగతులు మార్చేవిధంగా ఏపీ బడ్జెట్ రూపొందించారని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అన్నారు. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ సమస్యలను విన్నవించారు. మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి పాల్గొన్నారు.

గాయపడిన వృద్ధుడి మృతి

గోరంట్ల, న్యూస్‌టుడే: గుమ్మయ్యగారిపల్లి కూడలిలో శుక్రవారం రాత్రి కదిరికి వెళుతున్న ఆర్టీసీ బస్సు రోడ్డు దాటుతున్న గంగప్ప(77)ను ఢీకొట్టిన సంగతి తెలిసిందే.. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రున్ని మెరుగైన చికిత్సల కోసం బెంగళూరు తీసుకెళ్తుండగా అర్ధరాత్రే మార్గమధ్యలో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

కొడికొండ పంచనందీశ్వరాలయంలో గిరిజా శంకర కల్యాణం

గిరిజా శంకర కల్యాణోత్సవం

కొడికొండ(చిలమత్తూరు), న్యూస్‌టుడే: మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని కొడికొండలో వెలసిన పంచనందీశ్వరాలయంలో శనివారం గిరిజా శంకర కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయం స్వస్తివాచన, అంకురార్పణ, పంచామృతాభిషేకం, మహామంగళహారతి, ప్రసాదాన్ని అందజేశారు. సాయంత్రం కల్యాణోత్సవంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

మహిళ అదృశ్యం.. కేసు నమోదు

పరిగి, న్యూస్‌టుడే: జంగాలపల్లికి చెందిన నందిని(26) అనే మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్సై రంగడుయాదవ్ తెలిపారు. పావగడ తాలూకా కొండకిందపల్లికి చెందిన ఉప్పర గంగన్న కుమార్తె నందినితో పరిగి మండలం జంగాలపల్లికి చెందిన వేణుగోపాల్‌కు 8 నెలల క్రితం వివాహమైంది. ఈనెల 3వ తేదీ నుంచి ఆమె కనిపించడం లేదని తండ్రి గంగన్న శనివారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

PUBLIC NOTICE

NOTICE is hereby given that M/s Maxgen Ventures Pvt. Ltd., (CIN: U68100TS2025PTC193838) represented by its Director Mrs BHARATHI PALAGALAPALLI (DIN No. 06950203) being the authorised signatory for M/s Maxgen Ventures Pvt. Ltd. having it's Registered office at 3rd floor, No. 7, Shilpi Enclave, Vittalrao Nagar Road, Madhapur, Hyderabad- 500081, is the absolute owner of the properties situated at Survey No. 948/1, more fully described in the Schedule hereunder as Item No. 1 and Item No. 2. The Company has agreed to sell the scheduled properties in favour of my client, free from all encumbrances. Any person/ Firm/ Institution having any right, title, interest, claim or demand of any nature whatsoever in respect of the said properties is hereby required to make the same known in writing along with the documentary proof thereof, to the below mentioned name Smt. K. JAYAKALA, ADVOCATE within 7 days from the date of publication hereof, failing which the negotiations shall be completed, without any reference to such claims and the claims if any, shall be deemed to have given up or waived.

SCHEDULE

Item no: -1: All that piece and parcel of the Property bearing Sy. No:- 948-1B totally measuring an extent of Ac18.72 cents, situated with the R.D. of Sri Sathya Sai, SRD of Chilamathur, Gorantala Mandal and within the limits of Budili village fields and Gram Panchayath area.

Item no:- 2 : All that piece and parcel of the Property bearing Sy. No: - 948-1C totally measuring an extent of Ac 4.55 cents, situated with the R.D. of Sri Sathya Sai, SRD of Chilamathur, Gorantala Mandal and within the limits of Budili village fields and Gram Panchayath area.

Smt. K.JAYAKALA, M.A, B.L., ADVOCATE
Door No. 8/63, near LIC office, Vajralapeta, Penukonda, Sri Sathya Sai District - 515110. Cell: 9490859185

కల్తీకల్లు విక్రయిస్తే కేసులు నమోదు చేయండి

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: కల్తీకల్లు విక్రయించే వారిపై కేసులు నమోదు చేయాలని అబ్కారీశాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరాయప్పలు పేర్కొన్నారు. శనివారం మడకశిర ఎక్సైజ్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మద్యం దుకాణాల్లో అధిక ధరలకు విక్రయించకుండా చూడాలని, షాపుల్లో ఎక్సైజ్ నిబంధనలకు అనుగుణంగా అమ్మకాలు జరగాలన్నారు. ఎక్సైజ్ కేసుల్లో పాత నేరస్థులను గుర్తించి వారిని బైండోవర్ చేయాలన్నారు. కర్ణాటక మద్యం ప్రవేశించకుండా చూడాలని సూచించారు. అనంతరం కేసుల పురోగతిపై ఆరా తీశారు.

ఎక్సైజ్ ఎస్సై సేవలకు గుర్తింపు

చిలమత్తూరు, న్యూస్‌టుడే: వచ్చిన కొద్దిరోజుల్లోనే కర్ణాటక మద్యంపై ఉక్కుపాదం మోపి పలు కేసులను నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నందుకు గాను ఎక్సైజ్ ఎస్సై విజయ్‌కుమార్‌కు డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

ఘనంగా గంధ మహోత్సవం

గుడిబండ : మండలంలోని భూతప్ప కనుమలోని హజరత్ సయ్యద్ మస్తాన్‌షావలి దర్గాలో శనివారం ఘనంగా గంధ మహోత్సవం నిర్వహించారు. గుడిబండ నసిరుద్దీన్ సాబ్ ఇంటి నుంచి గంధాన్ని దర్గాకు తీసుకొచ్చి సమర్పించారు.

రోడ్డు పొడవునా గుంతలే..

పట్టణంలోని అమరాపురం రోడ్డు నుంచి గాంధీ బజారుకు వెళ్లే సీసీదారి పూర్తిగా గుంతలమయైంది. నిత్యం ఈ దారిలో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలినడకన వెళ్లేందుకు సైతం నరకంగా మారింది. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్‌ను వివరణ కోరగా నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- న్యూస్‌టుడే, మడకశిర

ఆర్టీఏ కేంద్రం.. చెత్తకు నిలయం

పెనుకొండ శివారులోని నగరవనం సమీపంలో 44వ జాతీయ రహదారిపై దశాబ్దం పాటు సేవలందించి గత వైకాపా పాలనలో మూతబడిన ఆర్టీఏ తనిఖీ కేంద్రం నిరాదరణకు గురవ్వడంతో చెత్తకేంద్రంగా మారింది. గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్‌లో తీసుకువచ్చిన ఇక్కడ పడేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పెనుకొండ**

నీరున్నా నిరుపయోగం

కంబాలపల్లి గ్రామంలో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ఉపరితల ట్యాంకుకు నీరు చేరుతున్నప్పటికీ అవి కుళాయిలకు సరఫరా కావడం లేదు. వేసవిని దృష్టిలో ఉంచుకుని కుళాయిలకు సరఫరా చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి నరేంద్ర మాట్లాడుతూ కుళాయిలకు నీరు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

- న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం



13వ వార్షికోత్సవము
అందరి ఆదరాభిమానములతో.. మీ అభిమాన
వైశాలి ఫ్యామిలీ రెస్టారెంట్
NH 44., Y.జంక్షన్, పెనుకొండ
13 సంవత్సరములు పూర్తి చేసుకొని దిగ్విజయముగా 14వ సంవతరంలోకి అడుగుగిడుచున్న శుభసందర్భంగా మమ్మాదరించి అభిమానిస్తున్న మా ప్రియమైన భోజన ప్రియులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులందరికీ మా హృదయపూర్వక ధన్యవాదములు మరియు అందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు
వైశాలి ఫ్యామిలీ రెస్టారెంట్
వైశాలి దోసె పాయింట్
వైశాలి కాఫీ పాయింట్

D.K.శివయ్య, Proprietor
9908363327

చిత్రలేఖనం..

ప్రతిభకు పతకం

● అంతర్జాతీయ పోటీల్లో పురం విద్యార్థుల రాణింపు

ప్రతిభ చూపిన విద్యార్థులతో శిక్షకురాలు సరస్వతి

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పాండురంగనగర్‌లో ఉన్న ఓం క్రియేషన్స్ ఆర్ట్స్ స్కూల్ విద్యార్థులు అంతర్జాతీయ చిత్రలేఖన పోటీల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. దిల్లీకి చెందిన శితిజీ చిత్రకళా సంస్థ వ్యవస్థాపకుడు నరేంద్ర మెహతా ఆధ్వర్యంలో 2025 అక్టోబరులో అంతర్జాలంలో నిర్వహించిన 27వ అంతర్జాతీయ పిల్లల చిత్రలేఖన ప్రదర్శన పోటీల్లో పాల్గొన్నారు. ఈనెల 11న విజేతలను ప్రకటించి శితిజీ అలంకార్ అవార్డులను ప్రదానం చేశారు. వీరిలో తృతీయ బీఎస్సీ చదువుతున్న ఆర్.నిషిత, ప్రథమ డిగ్రీ చదువుతున్న ఆర్.నేహా, 1వ తరగతి చదువుతున్న విహానక్షత్రి పసిడి పతకాలు సాధించారు. ప్రథమ ఇంటర్ చదువుతున్న ఎన్.ఎస్.కార్తికేయ రజత పతకం కైవసం చేసుకున్నాడు. ఎన్.ఎస్.పి.అయాన్,పి.నాగసాయి దక్ష్, ఎన్.ఎస్.నిహారికలు ప్రశంసపత్రాలను అందుకున్నారు.

ప్రకృతి ధర్మాన్ని సమాజం ఆచరించాలి

- ఆర్.నిషిత, నేహా, కార్తికేయ

ప్రకృతి ప్రసాదించిన ప్రతి వస్తువు, ప్రాణి, జీవరాసులను ఇలా ఎన్నో వాటిని మానవుడు పరిరక్షించాలనే లక్ష్యంతోనే ప్రకృతి ఆధారిత బొమ్మలను గీసి అంతర్జాల పోటీలకు పంపాం. నీటిలో ఉంటూ జీవించే చేప సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే నీరు కలుషితం కాకూడదు. శుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మనందరిదీ అంటూ గీసిన చిత్రానికి ప్రశంసలు వచ్చాయి. నేటితరానికి భగవద్గీత సారాంశ ఫలితం ఎంతో అవసరం, ప్రాధాన్యం ఉండేలా శ్రీకృష్ణుడు పక్కన గోవు బొమ్మను రూపొందించాం. ప్రకృతి ధర్మాన్ని సమాజం ఆచరణలో పాటిస్తే భావితరాలకు భవిష్యత్తు ప్రయోజనాలు అందించినవారం అవుతామనేది మా అభిప్రాయం.

పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలి

ఉపాధ్యాయులతో సమావేశమైన యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

హిందూపురం, న్యూస్‌టుడే: 12వ పీఆర్సీ కమిషన్‌ను ప్రభుత్వం వెంటనే నియమించి 29 శాతం ఐఆర్‌ను ప్రకటించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఈనెల 17 చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమం సన్నద్ధంలో భాగంగా శనివారం ఆయన హిందూపురం వచ్చి ఎన్జీవో హోంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పెండింగ్ డీఏలు చెల్లించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక ప్రయోజనాల కోసం ఈనెల 17న ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో విజయవాడలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, రామకృష్ణానాయక్, ఉపాధ్యక్షుడు జీహెచ్ బాబు, జిల్లా కార్యదర్శి చెన్నకేశవులు, రాష్ట్ర కౌన్సిలర్ మహంతేశ్, సంఘం సీనియర్ నాయకులు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలు

పెనుకొండ మరియు పరిసర ప్రాంత ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు అందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు.
పెనుకొండ ప్రజలు

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి అత్యాధునిక పరికరాలు

ధర్మవరం, న్యూస్‌టుడే: వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ చొరవతో ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి అత్యాధునిక పరికరాలు కేటాయించినట్లు మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా రూ.68 లక్షల కేటాయించిందని, అదేవిధంగా అత్యాధునిక పరికరాలను సరఫరా చేసినట్లు తెలిపారు. సీటీజీ మిషన్, స్ట్రైచర్లు, ట్రాలీలు, పల్స్ ఆక్సీమీటర్లు, బెడ్ సైడ్ ఫ్లూయిడ్ వార్మర్స్, పీటల్ డాప్లర్లు, ఈసీజీ హెడ్‌లైట్, ఈసీజీ మిషన్, పారామానిటర్లు, ఐసీయూ బెడ్స్ ఇలా అనేక పరికరాలు ఇచ్చారన్నారు. వీటిని ఆసుపత్రి యాజమాన్యానికి అప్పగించినట్లు ఆయన తెలిపారు.

వైభవంగా తిరుమలదేవుని దేవరెద్దు వేడుకలు

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వేపరాల పంచాయతీ చెరువుముందర తండా బోయపల్లిలో వెలసిన తిరుమలదేవుని దేవరెద్దు వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. నూతన దేవరెద్దులను ప్రత్యేకంగా అలంకరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. సంప్రదాయంగా నిర్వహిస్తున్న వేడుకలను చూడటానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

దేవరెద్దులను తీసుకువస్తున్న భక్తులు

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: మామిళ్లపల్లి పంచాయతీ కార్యాలయ సమీపంలో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనం అసంపూర్తిగా ఉంది. కొంతమంది దాన్ని అక్రమ అవసరాలకు వినియోగిస్తున్నారు. -కుళ్లాయప్ప, స్థానికుడు

సమాధానం: నిధులు మంజూరైన వెంటనే నిర్మాణ పనులు పూర్తిచేస్తాం.

-ప్రభావతి, అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు

సమస్య: మండలంలోని ముక్తాపురం, మామిళ్లపల్లి శ్మశానవాటికల్లో ముళ్లపొదలు పెరగడంతో అంత్యక్రియలకు ఇబ్బందిగా మారింది.

-నాగరాజు, రాజు, స్థానికులు

సమాధానం: శ్మశానవాటికల్లో పెరిగిన ముళ్లపొదలు తొలగిస్తాం. -సుధాకర్‌రెడ్డి, అరుణ్, పంచాయతీ కార్యదర్శులు

-న్యూస్‌టుడే, కనగానపల్లి

అడ్డగోలుగా కుళాయి కనెక్షన్లు

మున్సిపాలిటీ ఆదాయానికి గండి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తి మున్సిపాలిటీలో కుళాయి కనెక్షన్లు అడ్డగోలుగా ఇచ్చేస్తున్నారు. సిబ్బంది చేతులు తడిపితే చాలు ఎక్కడపడితే అక్కడ పైపులైన్లకు గండి వేసి కనెక్షన్లు ఇస్తున్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్లు, లాడ్జీలకు కనెక్షన్లు అనధికారికంగా ఉండటంతో వారు సంపులను నింపుకొని, వేల లీటర్ల నీటిని వినియోగించుకుంటున్నారు. అయితే శిల్పారామం కాలనీ, ఎస్సీ ఆసుపత్రి, బీసీపల్లి, బడేనాయక్‌తండా కాలనీల్లో సక్రమంగా నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నీటి సరఫరా విభాగం అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

మున్సిపాలిటీ	పుట్టపర్తి
వార్డులు	20
జనాభా	40,000
అధికారికంగా ఉన్న కుళాయి కనెక్షన్లు	3,541
అనధికారికంగా	3,450

దీంతో మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడుతుంది. సంబంధిత అధికారులు అక్రమ కుళాయి కనెక్షన్లపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

● పుట్టపర్తి మున్సిపాలిటీలో అధికారికంగా 3541, అనధికారికంగా 3450 కుళాయిలు ఉన్నట్లు గుర్తించారు. అయితే అనధికార కుళాయిలు రెట్టింపు స్థాయిలో ఉన్నాయి. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిశీలిస్తే అక్రమ కుళాయి కనెక్షన్లు వెలుగులోకి వస్తాయి.

రెగ్యులర్ చేసేలా చర్యలు

మున్సిపాలిటీలోని అక్రమ కనెక్షన్లను గుర్తించి, రెగ్యులర్ చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. వార్డుల వారీగా సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే చేసి అక్రమ కుళాయిలను గుర్తించి తొలగిస్తాం. **- ఏఈ స్వాతి**

గోపురం రోడ్డులో అక్రమ కుళాయి కనెక్షన్లు

తిమ్మమాంబ ఉత్సవాలు ప్రారంభం

నంబులపూలకుంట: ప్రసిద్ధి గాంచిన తిమ్మమ్మ మర్రిమాను వద్ద తిమ్మమాంబ మహాశివరాత్రి జాగరణ ఉత్సవాలను జ్యోతిప్రజ్వలన చేసి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. ఎమ్మెల్యేకి కమిటీ సభ్యులు, గ్రామస్థులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈశా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కూచిపూడి, భరతనాట్యం, గుస్సాడీ నృత్యాలను కళాకారులు ప్రదర్శించారు. అమ్మవారికి పూజలు చేసి, రథాన్ని లాగి ఉత్సవాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచానికి చాటిచెప్పేలా ఉత్సవాలకి తరలిరావాలన్నారు. దర్శనానికి వెళ్లే దారిలో భక్తులకు సౌకర్యాలు కల్పించామని వివరించారు. రథాన్ని సమీప గ్రామాల్లో ఊరేగింపుగా తీసుకెళ్లి పూజలు చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ వీవీఎస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, తహసీల్దార్ దేవేంద్రనాయక్, ఎంపీడీవో పార్థసారథి, తెదేపా మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు, క్లస్టర్ ఛైర్మన్ రవి, గూటిబైలు సర్పంచి విష్ణుమూర్తి, మాజీ జడ్పీటీసీలు పాల్‌రెడ్డి, అంజనప్పనాయుడు, కమిటీ సభ్యులు వెంకటనారాయణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రథాన్ని లాగుతున్న ఎమ్మెల్యే కందికుంట, భక్తులు

మట్టిరోడ్డును చదును చేశారు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని పాతూరు నుంచి నల్లబల్లి ఆలయానికి వెళ్లే మట్టిరోడ్డుపై 'ఆలయ దారి..అధ్వానంగా మారి' అన్న శీర్షిక శనివారం 'ఈనాడు'లో ప్రచురితమైంది. దీనిపై సర్పంచి లక్ష్మీదేవి స్పందించి రోడ్డును పొక్లెయిన్ సాయంతో చదును చేయించి ఇరువైపులా ఉన్న ముళ్లకంపలను తొలగించారు. ప్రధాన వీధిలో వీధి లైట్లు బిగించారు.

ఆర్టీసీ ప్రయాణికులకు ప్రత్యేక ఏర్పాట్లు

కదిరి, న్యూస్‌టుడే: శివరాత్రి ఉత్సవాలకు ఆర్టీసీ ప్రయాణికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఇన్‌ఛార్జ్ డీఎం రామకృష్ణ తెలిపారు. శివరాత్రి జాగరణకు భక్తులు తిమ్మమ్మమర్రిమాను, పొలాలు, గండిక్షేత్రాలకు ప్రయాణిస్తారన్నారు. ఇందుకోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సుల ఏర్పాటుతో పాటు సదుపాయాలు కల్పించినట్లు వెల్లడించారు. మరుగుదొడ్లు, తాగునీరు, వాహనాల పార్కింగ్, చంటిపిల్లలకు పాలిచ్చేందుకు సదుపాయం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఉత్సవాలకు నడిపే ప్రత్యేక బస్సుల్లోనూ స్త్రీశక్తి పథకం వర్తిస్తుందని ఆయన వివరించారు.

ఆకర్షణీయంగా శివలీలల ఘట్టాలు

నిమ్మలకుంట గ్రామానికి చెందిన జాతీయ అవార్డు గ్రహీత, కళాకారుడు చిదంబరరావు తోలుపై శివలీలల ఘట్టాలను ఆకర్షణీయంగా రూపొందించారు. 14 ఘట్టాలతో కూడిన కళాఖండం చూపరులను ఆకర్షిస్తోంది. చిత్రాలను మొదట తోలుపై చిత్రీకరించి అనంతరం రంగులు అద్దారు. ఆర్నెల్ల పాటు శ్రమించి వీటిని వేసినట్లు చిదంబరరావు తెలిపారు. – న్యూస్‌టుడే, ధర్మవరం

రేపటి నుంచి వీరనారాయణస్వామి పరస

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మండలంలో సంకేపల్లి సమీపాన పరస మాండ్లకలో వీరనారాయణస్వామి పరస ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభం కానున్నాయి. బుక్కపట్నం మండలం పాముదుర్తి గ్రామానికి వెళ్లి తాళ్లజంగమన్న వంశస్థులు వెదురు దబ్బలతో తయారుచేసిన వెలగ గంపకు గంగపూజ చేస్తారు. అక్కడి నుంచి సంకేపల్లి వద్ద పరసమాండకలో ఆ గంపను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సోమవారం పరసమాన్ల వద్ద పన్నేరు బండ్లు ప్రారంభించి వెలగ గంప ఉంచిన ప్రదేశంలో ఎద్దుల బండ్లతో స్వామి చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. అనంతరం స్వామివారిని కమ్మవారిపల్లిలోని ఆలయంలో పూజారులు గంగమోహన్, బాలవీరనారాయణ ఆధ్వర్యంలో మర పూజలు చేయడంతో పరస ముగుస్తుంది.

జాతీయస్థాయి అబాకస్ పోటీలకు ఎంపిక

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో పట్టణంలోని లయోలా పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తాచాటారు. శనివారం విశ్వం ఎడ్‌టెక్ ఆధ్వర్యంలో విజయవాడలో రాష్ట్రస్థాయి గణిత విభాగంలో ఈ పోటీలు నిర్వహించారు. 4, 5వ తరగతులు చదువుతున్న రితిక, షేక్ మోహసిన్ సీనియర్ లెవల్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి ట్రోఫీని సాధించారని పాఠశాల ఛైర్మన్ శంకర్‌నాయుడు తెలిపారు. త్వరలో జరిగే జాతీయస్థాయి అబాకస్ పోటీలకు రితిక అర్హత సాధించిందని చెప్పారు. విజేతలను పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

సీమ స్థితిగతులు మార్చేలా బడ్జెట్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: రాయలసీమను కరవురహిత ప్రాంతంగా మార్చి, హార్టికల్చర్‌హబ్‌గా మార్చేందుకు సుమారు రూ.30 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించడం హర్షణీయమని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి వ్యాఖ్యానించారు. సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అన్నిరంగాల అభివృద్ధికి దోహదపడేలా బడ్జెట్ ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

పల్లె సింధూరరెడ్డి

అభివృద్ధికి పెద్దపీట

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సంక్షేమం, మౌలిక వసతులు, అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్ ఉందని భాజపా జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ వ్యాఖ్యానించారు. విశాఖ ఆర్థికప్రాంత అభివృద్ధికి రూ.28 వేల కోట్లు, సీమలో హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు భారీగా నిధులు, జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ ఏర్పాటు, ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తిరుపతిని ప్రకటించడం హర్షణీయమన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తోందన్నారు.

జీఎం శేఖర్

దివ్యాంగులకు చక్రాల కుర్చీలు

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: చక్రాల కుర్చీలు లేక ఇబ్బందిపడుతున్న దివ్యాంగులకు విశ్వదీప్-ఏ-ఖుర్ చారిటబుల్ ట్రస్ట్ వారు వాటిని పంపిణీ చేశారు. శనివారం ఎనుములపల్లిలోని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొండకమార్లకు చెందిన అబ్దుల్‌గఫూర్, బద్దేనాయక్‌లకు ఆర్డీవో సువర్ణ చేతలమీదుగా చక్రాల కుర్చీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు షామీర్, రామాంజి, మురుగేష్, గోపి, జావీద్, సాయిప్రసాద్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి సేవాసంఘం ఏర్పాటు

బుక్కపట్నం, న్యూస్‌టుడే: వాల్మీకి సేవా సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు సాకే హరీష్ తెలిపారు. మండలంలోని రామసాగరంలో శనివారం వాల్మీకి సేవాసంఘం నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. మండల యువజన అధ్యక్షుడిగా రామాంజనేయులు, ఉపాధ్యక్షుడుగా రామ్మోహన్, సభ్యులుగా నాగేంద్ర, తదితరులను ఎన్నుకున్నారు.

పీఆర్సీ ఊసేలేని రాష్ట్ర బడ్జెట్

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే : ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 12వ పీఆర్సీకి నిధులు కేటాయించకపోవడం సర్కారు ఉద్యోగ, ఉపాధ్యాయులను నిరాశకు గురిచేసిందని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జయచంద్రారెడ్డి శనివారం తెలిపారు. మూడేళ్లుగా పీఆర్సీ కమిటీని వేస్తున్నామని సాగదీస్తున్నారే తప్ప ఇంత వరకు చర్యలు తీసుకోలేదన్నారు. బడ్జెట్‌లో ఉద్యోగులకు బకాయిలు చెల్లించామని చెప్పడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాలకు సిద్ధమవుతామన్నారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

పుల్వామా అమరులకు నివాళి

ముదిగుబ్బ, న్యూస్‌టుడే : పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీరజవాన్లను స్మరించుకుంటూ భాజపా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రకాష్‌నాయుడు ఆధ్వర్యంలో మండలంలోని బస్టాండ్ కూడలిలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. భాజపా నాయకులు గంగులప్ప, నారాయణప్ప, శివకుమార్, అశోక్, రాములు పాల్గొన్నారు.

తాడిమర్రి: పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన జవాన్లకు భాజపా నాయకులు తాడిమర్రి ప్రధాన రహదారిలో వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

'కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం'

బుక్కపట్నం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నట్లు రాష్ట్ర మాలసంక్షేమ సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్మన్ విజయకుమార్, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తిచంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. బుక్కపట్నంలోని జనసేన కార్యాలయానికి శనివారం వచ్చిన విజయ్‌కుమార్‌ను కూటమి నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత పాలకులు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మంజునాథ్, సుధీర్, అశోక్, అనిల్, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు సమాజంపై అవగాహన ఉండాలి

ధర్మవరంపట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటూ సంస్కారం, సమాజం పట్ల అవగాహన అలవర్చుకోవాలని ఎస్కేయూ యూనివర్శిటీ ప్రొఫెసర్ శోభలత పేర్కొన్నారు. మండల పరిధిలోని నాగలూరు సమీపంలోని రూపారాజా పీసీఎంఆర్ పాఠశాల 18వ వార్షికోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎంఈవోలు రాజేశ్వరిదేవి, గోపాల్‌నాయక్, పాఠశాల ఛైర్మన్ హర్షవర్ధన్‌రాజు పాల్గొన్నారు.

ఎస్పీకి సన్మానం

బుక్కపట్నం, న్యూస్‌టుడే: మండల పరిధిలో చెంద్రాయునిపల్లి కొండలో వెలసిన చెంద్రాయుని స్వామి తడకోత్సవం ప్రశాంత వాతావరణంతో జరిగేలా భద్రత కల్పించటంపై ఎస్పీ సతీష్‌కుమార్‌ను తరుగు వంశస్థులు, గ్రామస్థులు శాలువ, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఉత్సవాలు దిగ్విజయంగా సాగేలా బందోబస్తు కల్పించి వేడుక సంతోషంగా జరుపుకొనేలా చేశారన్నారు. ఇందుకు ఎస్పీని కలిసి స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

ఉపాధ్యాయులపై పనిభారం తగ్గించాలి

కదిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఉపాధ్యాయులపై పనిభారం తగ్గించాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆదిబయన్న డిమాండ్ చేశారు. కదిరి బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఏపీటీఎఫ్ జోనల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ప్రభుత్వం పీఆర్సీ కమిటీ ఏర్పాటు, మధ్యంతర భృతి 2.30శాతం, ఉపాధ్యాయ పెన్షనర్లకు రావాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. 2003 డీఎస్సీ టీచర్లకు పాత పింఛను అమలు, పాఠశాల సహాయకులకు జూనియర్ లెక్చరర్లుగా పదోతన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టి.నారాయణ, వి.రమణారెడ్డి, శ్రీవాణి, రామ్మోహన్, మహబూబ్‌బాషా, రామాంజనేయులు, రామ్‌కుమార్, రమేష్, సంపత్, షబ్బీర్, అహ్మద్, బాబావలి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ఏపీటీఎఫ్ నాయకులు

'మెనూ పాటించకుంటే చర్యలు తప్పవు'

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, లేదంటే చర్యలు తప్పవని ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, ఎస్సీ కమిషన్ సభ్యురాలు రామాంజనమ్మ హెచ్చరించారు. శనివారం పుట్టపర్తి పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి విద్యార్థినీ ప్రథమ శ్రేణిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ అధికారిణి కవిత తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పెద్దమ్మతల్లి జాతర

ముదిగుబ్బ: భక్తుల కోర్కెలు తీర్చే గ్రామ దేవత పెద్దమ్మతల్లి జాతర మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం ప్రారంభం కానుంది. మూడు రోజులపాటూ సాగే ఈ జాతరలో మొదటిరోజు గ్రామోత్సవం, రెండోరోజు పల్లకీలో ఊరేగింపు, మూడో రోజు పెద్దమ్మ, మంటలమ్మలకు వెండికిరీటాలు, పుష్పాలంకరణతో జాతర ముగుస్తుంది.

ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి

ధర్మవరం: ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఆర్డీవో మహేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్‌బాబు రెవెన్యూ సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు.

గోల్‌షాట్‌బాల్ విజేతలకు అభినందన

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి గోల్‌షాట్ బాల్ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. తిరుపతిలో ఈనెల 2వతేదీ నుంచి 5వ తేదీ వరకు జరిగిన పోటీలలో హరీష్‌పాఠశాలలో చదువుతున్న 9వతరగతి విద్యార్థులు కార్తీక్‌నాయుడు, చరణ్‌నాయక్ దినేష్, కార్తికేయ, శైలజ, హిమబిందు, హృతిక, సుష్మిత, 8వ తరగతి విద్యార్థులు ప్రీతంసింగ్ పవన్‌కుమార్‌నాయక్, వెంకటజయవర్ధన్, హరిత, లాస్య జాతీయస్థాయి గోల్‌షాట్ పోటీల్లో పాల్గొని ప్రతిభచాటారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ఎస్.కిరణ్ అభినందిస్తూ ప్రశంసాపత్రాలను అందజేశారు.

ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

రహదారి ఇలా.. ప్రయాణం ఎలా?

నల్లమాడ మండల పరిధిలోని రెడ్డిపల్లి పంచాయతీకి చెందిన రెడ్డికుంటతండా వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. తారు చెదిరిపోయి కంకర తేలింది. మరి కొన్ని చోట్ల కంకర కూడా లేకుండా గుంతలు ఏర్పడ్డాయి. ఈ రోడ్డుపై వెళ్లేందుకు చోదకులు జంకుతున్నారు. రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నల్లమాడ

బసంపల్లి రోడ్డు పనులకు శ్రీకారం

భూమిపూజలో పాల్గొన్న అధికారులు, తెదేపా నాయకులు

బసంపల్లి (చెన్నేకొత్తపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని బసంపల్లి గ్రామస్థులు 40 ఏళ్లుగా ఎదురుచూస్తున్న రోడ్డు నిర్మాణ పనులకు శనివారం పంచాయతీరాజ్ అధికారులు, తెదేపా మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి, జనసేన భూమిపూజ చేశారు. ధర్మవరం, కొత్తచెరువు ప్రధాన రహదారి నుంచి బసంపల్లికి కిలోమీటరు మేర మట్టిదారి ఉంది. అది మొత్తం గుంతలు పడడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో దారంతా బురదగా మారుతుంది. దీనిపై గ్రామస్థులు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తేగా స్పందించిన ఆమె సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.90లక్షలు నిధులు మంజూరు చేయించారు. నాలుగు దశాబ్దాల కల నెరవేరుతుండటంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

క్రికెట్ టోర్నీ ఛాంపియన్లకు సన్మానం

కదిరి, న్యూస్‌టుడే: ఎస్జీఎఫ్ లీప్ రాష్ట్ర క్రికెట్ టోర్నమెంటు ఛాంపియన్ జట్ల సభ్యులైన ఉపాధ్యాయులను శనివారం ఘనంగా సత్కరించారు. కదిరిలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకటాచలం అధ్యక్షతన కార్యక్రమానికి ఎంఈఓ చెన్నకృష్ణ, హెచ్ఎం ప్రసాద్, యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ తాహిర్‌వలిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ప్రభుత్వం 2025-26 సంవత్సరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఛాంపియన్ శ్రీసత్యసాయి గ్లాడియేటర్స్ జట్టు కెప్టెన్ సందీప్‌తో పాటు రఘునాథరెడ్డి, సుదర్శన్, మహమ్మద్‌రఫీ, ఆనంద్‌నాయక్‌లను సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: మహాశివరాత్రికి మండలంలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన కోన మల్లికార్జునస్వామి, కనుముక్కలలోని గుమ్మనాథేశ్వరాలయం, మండల కేంద్రంలోని కాశీ విశ్వేశ్వరాలయాలను సుందరంగా అలంకరించారు. పండగ సందర్భంగా కోన క్షేత్రానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉండటంతో వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసినట్లు కణ్వాశ్రమ నిర్వాహకులు తెలిపారు.

అవాస్తవాలు ప్రచారం చేస్తే.. చర్యలు తప్పవు

తాడిమర్రి, న్యూస్‌టుడే: మండలంలో శుక్రవారం రాత్రి ఈద్గా వద్ద చిరుత సంచరించిందని కొందరు వాట్సప్‌లో ప్రచారం చేశారు. శనివారం అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాలను పరిశీలించారు. అది అవాస్తవం అని, 2018లో రాజస్థాన్‌లో సంచరించిన చిరుత ఫొటోను వాట్సప్ గ్రూప్‌లో ప్రచారం చేస్తున్నారని అటవీశాఖ అధికారులు వెంకటరమణ, గిరీష్ తెలిపారు. ఇలాంటి అవాస్తవాలు ప్రచారం చేయడం తగదన్నారు. చేస్తే చర్యలు తప్పవన్నారు. ఏవైనా జంతువులు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.

పెండింగ్ కేసులపై దృష్టి సారించాలి

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: పెండింగ్ కేసులపై దృష్టి సారించి, ఎప్పటికప్పుడు కేసులపై సమీక్ష చేయాలని డీఎస్పీ విజయ్‌కుమార్ సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌ను శనివారం సాయంత్రం ఆయన తనిఖీ చేసి, దస్త్రాలను పరిశీలించారు. పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్ట్ వంటివి పరిశీలించారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న డీఎస్పీ విజయ్‌కుమార్

నల్లమాడ: మండల పరిధిలోని రెడ్డిపల్లిలో భద్రతపై డీఎస్పీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశానుసారం నల్లమాడ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో వారధి ప్రోగ్రాం చేపట్టారు. మహిళల భద్రత, మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలు, సైబర్ మోసాలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్‌కుమార్ మరియు గ్రామస్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఊరి బడి.. ప్రగతికి ఒరవడి

కదిరి, న్యూస్‌టుడే: నేటి ప్రపంచంలో ప్రతి రంగంలో పోటీ అనేది అనివార్యంగా మారింది. దీంతో మంచి బోధన కోసం విద్యార్థుల తల్లిదండ్రులు అన్వేషిస్తుంటే.. వారిని ఆకర్షించటంతో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు వెంటపడుతున్నాయి. అయితే ప్రభుత్వ బడుల బలోపేతానికి పిల్లల సంఖ్యను పెంచి ఉపాధ్యాయ అవకాశాలు తగ్గకుండా ఉండేందుకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఫ్) సైతం కృషి చేస్తోంది. "ఊరి బడిలో విద్యార్థులను చేర్పిద్దాం.. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం" అంటూ తల్లిదండ్రులకు తెలిసేలా ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

● ప్రభుత్వ బడులు ప్రైవేటు సంస్థల తాకిడికి బలహీన పడుతున్నాయి. బడిఈడు పిల్లలంతా పాఠశాలలో ఉండాలని, ఎవరూ డ్రాపౌట్ కాకూడదని ప్రభుత్వం ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగిస్తోంది. పిల్లలందరూ ప్రభుత్వ బడుల్లోనే చేరేలా ఒక ఆలోచనతో యూటీఎఫ్ ముందుకొచ్చింది. అందుకు ప్రభుత్వ బడుల్లోని క్వాలిఫైడ్ టీచర్లు, నాణ్యమైన విద్య, అందుతున్న పథకాలు, కల్పిస్తున్న సదుపాయాల గురించి వివరించి, విద్యార్థుల నమోదు పెంచే కార్యక్రమం రూపొందించారు.

● ప్రతి పాఠశాలకు వెళ్లి విద్యార్థుల సంఖ్య తగ్గితే ఎదురయ్యే పరిణామాల గురించి ఉపాధ్యాయులను సైతం చైతన్యపరుస్తున్నారు. ఈనెల 17 తర్వాత తల్లిదండ్రుల వద్దకు ఉపాధ్యాయులు వెళ్లి ప్రభుత్వ బడుల వైపు దృష్టి మళ్లించేలా కార్యాచరణ చేసినట్లు సంఘం నాయకులు చెబుతున్నారు.

గోడపత్రాలను ప్రదర్శిస్తున్న యూటీఎఫ్ నాయకులు

కారు గెలిచారంటూ వంచనకు యత్నం

రామగిరి, న్యూస్‌టుడే: తమ సంస్థ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన డ్రాలో మీకు మహీంద్రా కారు దక్కిందని, రిజిస్ట్రేషన్, బీమా, రవాణా ఛార్జీలు ముందుగా చెల్లించాలంటూ అంగన్‌వాడీ కార్యకర్తను మోసగించడానికి అపరిచితుడు ఫోన్ చేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. మండలంలోని ముత్యాలంపల్లికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్తకు 72370 85082 నంబరు నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. ఆ సమయంలో అక్కడే ఉన్న ఉపాధ్యాయుడి సహకారంతో ఆమె రామగిరి పోలీసులకు సమాచారం అందజేశారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్‌తో అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్, డిజిటల్ మోసాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, తమ దృష్టికి తేవాలని ఈ సందర్భంగా రామగిరి ఎస్సై ప్రదీప్‌రాజ్ ప్రజలకు సూచించారు.

వీధికుక్కల దాడిలో గొర్రెలు మృత్యువాత

ఓముళదేవరచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని తిప్పేపల్లితండాలో రామానాయక్‌కు చెందిన గొర్రెల మందపై శనివారం తెల్లవారుజామున కుక్కలు దాడి చేయడంతో 32 గొర్రెలు మృతి చెందాయి. బాధితుడి వివరాల మేరకు.. తమ గొర్రెలతో పాటు ఇతరుల గొర్రెలు పాలికి తీసుకుని మేపుకొంటూ కుటుంబాన్ని పోషిస్తున్నట్లు తెలిపారు. మందపై వీధి కుక్కలు దాడి చేయడంతో 18 గొర్రెలు, 14 పిల్లలు మృత్యువాత పడ్డాయని, దాదాపు రూ.3 లక్షలు నష్టం వాటిల్లిందని బాధితుడు బోరున విలపించాడు.

మహాశివరాత్రి శుభాకాంక్షలు

మిత్రులకు, శ్రేయోభిలాషులకు, పట్టణ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు. శివరాత్రి పండుగ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదం స్వీకరించగలరని ప్రార్థన..

ఇట్లు : ఆహ్వానించువారు

శ్రీ త్రిలింగేశ్వరస్వామి దేవాలయ కమిటి సభ్యులు

ప్రెసిడెంట్ : జెన్నే వెంకటేశు : 6300363320
వైస్ ప్రెసిడెంట్ : జెన్నే సురేష్‌కుమార్ : 9885514254
ఆర్గనైజర్ : బాలక్రిష్ణరెడ్డి : 6305883840

మహాశివరాత్రి శుభాకాంక్షలు

మిత్రులకు, శ్రేయోభిలాషులకు, మండల ప్రజలందరికి ఇవే మా హృదయపూర్వక మహాశివరాత్రి శుభాకాంక్షలు

మా ప్రత్యేకతలు :-

నేడు 15-02-2026 ఉదయం

7 గం॥ల నుండి 11 గం॥ల వరకు రుద్రాభిషేకము

ప్రసాదవినియోగం, రాత్రికి జాగరణ మరియు అక్కమ్మగారి కొలుపు జరుగును.

16-02-2026 సోమవారం ఉ॥ 7 గం॥ల నుండి 11 గం॥ల వరకు స్వామి వారికి అభిషేకము, తీర్థప్రసాద వినియోగము మధ్యాహ్నం : 12 గం॥ల నుండి శ్రీవారు గుర్రములతో భక్తులతో అగ్నిగుండ ప్రవేశము జరుగును, కావున భక్తాదులు అందరు స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదము స్వీకరించు ప్రార్థన, ఇట్లు..

శ్రీశ్రీశ్రీ కాట కోటేశ్వర స్వామి దేవాలయం

చిల్లవారిపల్లి గ్రామం, తాడిమర్రి మం॥ శ్రీ సత్యసాయి జిల్లా.

(c) eenadu

ఈనాడు శ్రీకాకుళం
ఆదివారం ఫిబ్రవరి 15, 2026

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

ఆదివారం రండి.. ఆనందం పొందండి..!

● 22 నుంచి 'హ్యాపీ సండే' అమలుకు శ్రీకారం

అందరిలో ఉత్సాహాన్ని రెట్టింపు చేసి.. ఉల్లాసం నింపిన 'హ్యాపీ సండే' మళ్లీ అమలు కానుంది. నగర, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్యం, ఆహ్లాదం పంచేందుకు 2014-19 మధ్య కాలంలో తెదేపా ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అప్పట్లో ఇది శ్రీకాకుళం నగర వాసుల నుంచి విశేషాదరణ పొందింది. సమాజానికి మంచి సందేశాన్ని అందించే బుర్రకథలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను కళాకారుల ద్వారా ప్రభుత్వమే నిర్వహించేది. వైకాపా అధికారంలోకి వచ్చాక దీన్ని నిలిపివేసింది. కూటమి సర్కారు కార్యక్రమాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టింది. ఈ నెల 22 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నగరాలు, పట్టణాల్లో మళ్లీ ప్రారంభించనుంది. ప్రతి నెల 2, 4వ ఆదివారాల్లో 'హ్యాపీ సండే' నిర్వహించనుంది.

ఉచిత ప్రవేశం

జిల్లా కేంద్రంలోని 80 అడుగుల రహదారిలో గతంలో ఆదివారం రోజు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగేవి. అన్ని వర్గాల ప్రజలు ఇందులో భాగస్వాములయ్యేవారు. అదే రీతిలో మళ్లీ నిర్వహించేందుకు అనువైన ప్రాంతాలను ఎంపిక చేస్తున్నారు. ఇందులో పాల్గొనాలనుకునేవారు ఎలాంటి ప్రవేశ రుసుం చెల్లించనవసరం లేదు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం సహకారంతో నగరంలో హ్యాపీ సండేను విజయవంతంగా నిర్వహిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.కూర్మారావు తెలిపారు.

ఏమేం ఉంటాయంటే..

- ప్రతి నెల 2, 4వ ఆదివారాల్లో ఉదయం 6 నుంచి 10 గంటల మధ్య కార్యక్రమం జరుగుతుంది.
- చిన్నారులు, యువత, వృద్ధులకు ఉపయుక్తంగా ఉండేలా కార్యక్రమాలు నిర్వహిస్తారు.
- సంగీతం, నృత్యం, కళా ప్రదర్శనలతో పాటు తేలికపాటి వ్యాయామాలు చేసేలా ప్రోత్సహిస్తారు.
- యోగా, ధ్యానం, నడక, సైక్లింగ్‌కు ప్రాధాన్యత కల్పించడంతో పాటు వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు.
- విద్యార్థులకు ఆటలు, చిత్రలేఖనం, కథలు, వివిధ రకాల పోటీలు నిర్వహిస్తారు.
- రహదారుల పక్కన, కాలనీల్లోని రిజర్వు స్థలాల్లో మొక్కలు నాటడంతో పాటు పరిసరాల శుభ్రత, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడతారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

పోలినాటి వెలమ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి
ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, పోలినాటి వెలమ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (15 ఫిబ్రవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్ ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 91549 18858, 80086 21414 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ చేయదలచిన అవివాహితుల బయోడేటా, ఫొటోలు పైన తెలియచేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

నమో భగవతే వాసుదేవాయ

మందసలో తొమ్మిది రోజుల పాటు జరిగిన వాసుదేవ పెరుమాళ్ బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిశాయి. చివరి రోజు ఉదయం త్రిదండి దేవనాథ రామానుజ జీయరుస్వామి పర్యవేక్షణలో స్వామికి అభిషేకం చేశారు. బ్రహ్మదేవుడిని ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయించారు. అనంతరం రామానుజ పూజ, ఆధ్యాత్మిక ప్రవచనాలు జరిగాయి. వాసుదేవుడి మహిమ గురించి వివరించారు.
– న్యూస్‌టుడే, మందస

నిర్లక్ష్యం వీడక.. నీరు పారక..!

వరద కాలువ ద్వారా కర్లెమ్మ, కొత్తూరు మీదుగా పారాపురం జలాశయంలోకి వంశధార నీరు ప్రవహిస్తోంది. ఈ కాలువ కొత్తూరుకు సమీపంలో పనికిరాని మొక్కలతో నిండిపోయింది. దీంతో నీరు ఎక్కువగా వచ్చినప్పుడు ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు. ఈ విషయమై వంశధార డీఈ మోహనరావు మాట్లాడుతూ.. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

శివపూజకు వేళాయె

జిల్లాలోని శైవక్షేత్రాల్లో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతోంది. మహాశివరాత్రి ఉత్సవాలకు ఆలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాటు చేశారు. పరమేశ్వరుడికి అభిషేకం, విశేష పుష్పార్చనలు జరపనున్నారు. జిల్లా కేంద్రంలోని పాతశ్రీకాకుళం వద్ద ఉమాజఠలేశ్వరాలయంలో పుష్పాలంకరణను చిత్రంలో చూడొచ్చు.
– న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

మరికొన్ని ముఖ్యాంశాలు..

● ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయానికి రూ.8.50 కోట్లు కేటాయించారు. బోధన, బోధనేతర సిబ్బంది జీతభత్యాలకు, వర్సిటీ నిర్వహణకు ఇవి దోహదపడనున్నాయి.

● విశాఖ ఆర్థిక ప్రాంతంలోని పది జిల్లాలో సిక్కోలు చోటు దక్కించుకుంది. ఈ ప్రాంతంలో రూ.28 వేల కోట్లతో ప్రాజెక్టులు నెలకొల్పనున్నారు. వాటిలో కొన్ని ఇక్కడే ఏర్పాటు చేస్తే జిల్లా తలసరి ఆదాయం పెరుగుతోంది. వలసలు నియంత్రణతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

● జిల్లాలో సైబర్ క్రైం పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. గత రెండేళ్లలో 319 మంది సైబర్ కేటుగాళ్ల వలలో చిక్కి రూ.కోట్లలో మోసపోయారు.

● శ్రీకాకుళంలో 30 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి అందుబాటులోకి రానుంది. దీని ద్వారా జిల్లాలోని వివిధ సంస్థల్లో పని చేసే 30 వేల మంది విశాఖ వెళ్లకుండా ఇక్కడే వైద్య సేవలు పొందొచ్చు.

ప్రగతి బాటలు.. సంక్షేమ మూటలు..!

రాష్ట్ర బడ్జెట్‌లో ఆశాజనకంగా కేటాయింపులు

ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం, – న్యూస్‌టుడే, పాతశ్రీకాకుళం



రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సిక్కోలు ప్రగతికి అధిక కేటాయింపులు జరిపింది. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యమిస్తూ నిధులు సర్దుబాటు చేసింది. వైకాపా నిర్లక్ష్యంతో నిర్వీర్యమైన సాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టేందుకు పూనుకుంది. ఆ మేరకు కీలక ప్రాజెక్టు పనుల పూర్తికి నిధుల వరద పారించారు. మరోవైపు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా సంక్షేమ పథకాల అమలుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

◆ అంశం: ఏప్రిల్ నుంచి చేనేత కార్మికులకు నెలకు 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్తు
☛ ప్రయోజనం: జిల్లాలో 31 చేనేత సొసైటీల పరిధిలో పని చేస్తూ ఆధారపడిన 3 వేల మంది కార్మికులకు.

◆: పేదల ఇళ్ల నిర్మాణానికి నిధులు
☛ జిల్లాకు సుమారు 23 వేల వరకు ఇళ్లు మంజూరవుతాయని అంచనా. నిర్మించిన 13,400 గృహాలను ఉగాది నాటికి లబ్ధిదారులకు అందించేలా చర్యలు.

◆ దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం
☛ జిల్లాలోని 16,925 మంది అర్హత కలిగిన దివ్యాంగులకు మేలు. వీరిలో ఇప్పటికే సుమారు 7 వేల మంది మహిళలు స్త్రీ శక్తి పథకం కింద లబ్ధి పొందుతున్నారు.

◆: వైద్యారోగ్యశాఖకు రూ. 19 వేల కోట్లు
☛ జిల్లాకు సుమారు రూ. 400 కోట్ల వరకు మంజూరుకు అవకాశం. వాటితో 71 పీహెచ్‌సీలు, 13 యూపీహెచ్‌సీలు, 10 సీహెచ్‌సీలు 10, 594 ఆరోగ్య కేంద్రాలకు మేలు.

◆: బీసీ, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాల కల్పన
☛ జిల్లాకు సుమారు రూ. 10 కోట్లు వరకు వచ్చే అవకాశం. బీసీ సంక్షేమశాఖ పరిధిలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న 28 హాస్టళ్లలో కనీస వసతులకు కొత్త భవనాలు సమకూరుతాయని అధికారులు భావిస్తున్నారు. సాంఘిక సంక్షేమశాఖ పరిధిలోని 29 వసతి గృహాల్లో కొత్త సౌకర్యాలు కల్పించనున్నారు.

◆: ప్రభుత్వ పాఠశాలల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి
☛ జిల్లాకు సుమారు రూ.వెయ్యి కోట్లు రావొచ్చని అధికారులు భావిస్తున్నారు. వాటి ద్వారా జిల్లాలోని 3,044 బడుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అవకాశం కలుగుతుంది. 2.66 లక్షల మంది విద్యార్థులకు మేలు జరుగుతుంది.

◆: జల్‌జీవన్ మిషన్ ద్వారా రోజుకు వ్యక్తికి 55 లీటర్ల తాగునీరు
ప్రయోజనం: జిల్లాలో 178 మల్టీ విలేజ్ స్కీమ్స్ కొనసాగుతున్నాయి. వాటి పరిధిలోని 920 గ్రామ పంచాయతీలకు తాగునీటి సరఫరాకు చర్యలు.

సిక్కోలు సాగుతుండాలని..!

ఆఫ్‌షోర్.. ఫుల్ జోష్.. కేటాయింపులు: రూ.90.6 కోట్లు

పలాస మండలం రేగులపాడు వద్ద మహేంద్రతనయ నదిపై నిర్మిస్తున్న ఆఫ్‌షోర్ జలాశయం పనులు ఊపందుకోనున్నాయి. ప్రస్తుతం ఇచ్చిన నిధులను భూసేకరణ, నిర్వాసిత కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన, కుడి, ఎడమ వరద కాలువలు, స్పిల్‌వే నిర్మాణం చేపట్టనున్నారు. పనులు పూర్తయితే 24 వేల ఎకరాల ఆయకట్టుకు మేలు జరుగుతుంది.

వంశధారకు ఊపిరి.. కేటాయింపులు: రూ.182.14 కోట్లు

వంశధార స్టేజ్-2 పనులకు ఇచ్చిన నిధులను 87, 88 ప్యాకేజీలు, హిరమండలం జలాశయం, ఎత్తిపోతల పథకం, వంశధార- నాగావళి నదుల అనుసంధానానికి వినియోగించనున్నారు. హిరమండలం జలాశయానికి సంబంధించి మిగిలిన 3 శాతం పనులకు అందులో రూ.30 కోట్లు ఖర్చు చేస్తారు.

పంటకు జీవం.. రైతులు: 2.40 లక్షల మంది; సాగు విస్తీర్ణం: 1.62 లక్షల హెక్టార్లు

వ్యవసాయ అనుబంధ రంగాలకు చేసిన కేటాయింపుల్లో జిల్లాకు వివిధ గ్రాంట్ల రూపంలో సుమారు రూ.400 కోట్ల వరకు మంజూరవుతాయని అధికారులు భావిస్తున్నారు. వివిధ పథకాల ద్వారా సాధారణ, ఉద్యాన పంటలకు ప్రోత్సాహం అందించనున్నారు. రైతులకు అండగా నిలవనున్నారు.

● వంశధార ప్రాజెక్టు స్టేజ్-1 కింద ఎడమ ప్రధాన కాలువకు కేటాయించిన రూ.కోటితో పూడిక తీత, ఇతర నిర్వహణ పనులు చేస్తారు. గొట్టా బ్యారేజీ నిర్వహణకు రూ.25 లక్షలు, మడ్డువలస ప్రాజెక్టుకు రూ.66 లక్షలు ఇచ్చారు.



పారిశ్రామిక వృద్ధి రేటు పెంచేలా కేటాయింపులు

సంక్షేమాన్ని ఆర్థిక వ్యూహంగా ఉపయోగిస్తూ డిమాండ్‌ను ప్రోత్సహించే వినియోగ ఆధారిత వృద్ధి మోడల్ వైపు ప్రభుత్వం మొగ్గు చూపింది. విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలు, మౌలిక వసతుల కల్పనకు అధిక కేటాయింపులు అభివృద్ధికి సూచికగా భావించొచ్చు. పారిశ్రామిక వృద్ధి రేటు పెంచేలా కేటాయింపులు ఉన్నాయి.
– మళ్ల పూర్ణ సూరి గణేష్, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి, ఆర్జీయూకేటీ, శ్రీకాకుళం క్యాంపస్

ప్రాధాన్యమివ్వడం ఆనందదాయకం..

బడ్జెట్‌లో జిల్లాకు తగిన ప్రాధాన్యమిస్తూ కేటాయింపులు జరపడం ఆనందదాయకం. సాగు, తాగునీటికి భారీగా నిధులు వచ్చే అవకాశం కనిపిస్తోంది. వంశధార ఫేజ్-2 కింద రూ.182.40 కోట్లు ఇచ్చారు. మహేంద్రతనయపై కాలువల నిర్మాణం, తోటపల్లి, గొట్టా బ్యారేజీల పనులకు మార్గం సుగమం కానుంది. విశాఖ ఆర్థిక ప్రాంతంలోనూ సిక్కోలుకు చోటు దక్కడం శుభపరిణామం.
– కె.రామ్మోహన్‌నాయుడు, కేంద్ర మంత్రి

న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

నిర్మించారు.. నిరీక్షిస్తున్నారు..!

● గోకులం షెడ్ల లబ్ధిదారులకు అందని బిల్లులు

కూటమి ప్రభుత్వం పాడి రైతులకు అండగా నిలుస్తోంది. ఉపాధి హామీ నిధులతో పాడి రైతులకు ఉపయోగపడేలా గోకులం షెడ్ల నిర్మాణానికి అవకాశం కల్పించింది. ఆ మేరకు రైతులు పెద్ద ఎత్తున షెడ్ల నిర్మాణానికి ఆసక్తి చూపారు. పనులు పూర్తి చేసి నెలలు గడుస్తున్నా బిల్లులు మంజూరు కాకపోవడంతో నిరీక్షిస్తున్నారు.



గెడ్డవానిపేటలో నిర్మించిన గోకులం షెడ్డు

జిల్లాలో మండలాలవారీగా 2024లో గోకులం షెడ్లను మంజూరు చేశారు. పశుసంవర్ధకశాఖ, ఉపాధిహామీ సిబ్బంది సంయుక్తంగా లబ్ధిదారులను ఎంపిక చేశారు. రెండు పశువుల షెడ్లకు రూ.1.15 లక్షలు, నాలుగింటికి రూ.1.80 లక్షలు, ఆరింటికి రూ.2 లక్షల చొప్పున కేటాయించారు. పనులు పూర్తయిన వెంటనే బిల్లులు మంజూరు చేస్తామని క్షేత్రస్థాయి సిబ్బంది చెప్పడంతో రైతుల అప్పులు చేసి మరీ లక్ష నుంచి రూ.1.8 లక్షల వరకు వెచ్చించి నిర్మాణాలు పూర్తి చేశారు. ఆ మేరకు ఎఫ్‌టీవోలు జనరేట్ చేశారు. మొత్తం రూ. 22.33 కోట్లకు ప్రభుత్వం ప్రస్తుతానికి రూ.7.55 కోట్లు చెల్లించింది. పూర్తిస్థాయిలో బిల్లుల రాక పలువురు ఇబ్బందులు పడుతున్నారు. 'నిధుల కొరత లేదు. నిర్మాణాలు పూర్తి చేసిన వారందరికీ విడతలవారీగా బిల్లులు మంజూరు చేస్తాం' అని డ్వామా పీడీ లవరాజు తెలిపారు.

జిల్లాలో షెడ్ల వివరాలు..

● మంజూరు	1211
● నిర్మాణం పూర్తయినవి	811
● వివిధ దశల్లో ఉన్నవి	400
● చెల్లించాల్సిన బిల్లుల మొత్తం	రూ. 14.78 కోట్లు

– న్యూస్‌టుడే, రణస్థలం

ముఖద్వారం.. పరిశ్రమల హారం!

● రణస్థలం మండలంలో శరవేగంగా భూముల గుర్తింపు

ఓ వైపు భోగాపురం విమానాశ్రయం.. మరోవైపు విశాఖలో గూగుల్ డేటా సెంటర్.. త్వరలో ఇవి ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చనున్నాయి. ఈ నేపథ్యంలో విశాఖ పరిసర ప్రాంతాల్లో వివిధ పరిశ్రమలు, సంస్థల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో రణస్థలంలో మండలం పారిశ్రామిక శోభను సంతరించుకునేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే అధికారులు క్షేత్రస్థాయిలో జల్లెడ పట్టి.. భూములను గుర్తించి.. సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

సంచాం వద్ద ప్రైవేటు విశ్వవిద్యాలయం ఏర్పాటుకు భూములు పరిశీలిస్తున్న అధికారులు

● కొవ్వాడ అణువిద్యుత్తు కేంద్రం ఉద్యోగుల ఇళ్ల సముదాయానికి కొండములగాం సమీపంలో 300 ఎకరాలు, సంచాం సమీపంలోనే బ్రిక్ పరిశ్రమ కోసం 22 ఎకరాలు కేటాయిస్తూ ఇటీవల రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

● నారువ సమీపంలో బాటిలింగ్ పరిశ్రమకు 4.19 ఎకరాలు ఇచ్చేందుకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించారు. అక్కడే సప్తగిరి రసాయన పరిశ్రమకు కేటాయించిన 7.70 ఎకరాలను అదే సంస్థకు చెందిన గిడ్డంగుల నిర్మాణానికి ఇవ్వనున్నారు.

ఎక్కడెక్కడ.. ఎందుకంటే..

● రణస్థలం మండలం అర్జునవలస రెవెన్యూ పరిధిలో ఎన్‌పీసీఐఎల్ ఆధ్వర్యంలో ఐదెకరాల్లో నైపుణ్య శిక్షణ కేంద్రం నిర్మించనున్నారు. ఇప్పటికే ప్రభుత్వం భూమిని కేటాయించింది.

● సంచాం వద్ద ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 30 ఎకరాల సేకరణకు సిద్ధమవుతున్నారు.

● మెంటాడ తీరంలో డీశాలినేషన్ ప్లాంట్ ఏర్పాటు చేసి.. తక్కువ ధరకే శుద్ధి చేసిన నీటిని పరిశ్రమలకు అందించేందుకు 22.78 ఎకరాల సేకరణకు అడుగులు వేస్తున్నారు.

● నారువ, మరువాడ, జీరుకొవ్వాడ ప్రాంతాల్లో ఐటీ కారిడార్ కోసం 5 వేల ఎకరాలు గుర్తించాలని ఆదేశాలు రావడంతో ఆ మేరకు భూములను గుర్తిస్తున్నారు.

● నారువ సమీపంలో నాగార్జున అగ్రికెమ్ లిమిటెడ్‌కు చెందిన 75 ఎకరాలను కోరమాండల్ సంస్థ కొనుగోలు చేసింది. అక్కడ పరిశ్రమ నెలకొల్పనున్నందున రహదారి సౌకర్యం కోసం సన్నాహాలు చేస్తున్నారు.

శివాలయాల వద్ద పటిష్ఠ భద్రత: ఎస్పీ

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శివరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రధాన శైవక్షేత్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు నిర్వహించి, భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఏర్పాట్లపై వర్చువల్‌గా ఆయన సమీక్షించారు. ఆలయాల్లో రద్దీని అంచనా వేసుకుని క్యూలైన్లు నిర్వహించాలన్నారు. శ్రీముఖలింగం చక్రతీర్థ స్నానాల నిర్వహణపై సూచనలు చేశారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలతో..

SCHOLASTIC APTITUDE TEST(SAT) - 2026-2027

✪ Date: 22/02/2026 Time: 10.00 am to 12.00 pm
✪ Day: Sunday
✪ Classes: 5th to 9th (upcoming 6th to 10th)
✣ Reporting Time: 9.30 am ✣ Registration Fee: Rs. 50/-
✣ Syllabus Based on the Current academic syllabus covered in class

Rewards: Students who Score above
- 90% Marks will get 15% Fee deduction
- 80% Marks will get 10% Fee deduction
- 70% Marks will get 5% Fee deduction

Limited Seats Hurry up

For further Details Contact
- Director : 9441050669
- Secretary : 7095746879
- Principal : 6300642055

ENROLL NOW

Estd: 2001 VIKAS HIGH SCHOOL
In collaboration with speed labs
L.K.G To X (E.M) | VI to X (IIT AC Campus)
Behind R.T.C. Complex, R.K.Nagar, Srikakulam
SpeEdLabs

Note: Students can directly come to school and pay Registration Fee Rs.50/- and write the exam. Students please bring id card of your school and Black Ball point Pen / Pencil.

18, 19న కొబ్బరి, జీడిమామిడి సదస్సు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటిలో ఈ నెల 18, 19వ తేదీల్లో జిల్లా స్థాయి కొబ్బరి, జీడిమామిడి సదస్సులు నిర్వహించనున్నట్లు ఉద్యానశాఖాధికారి మాధవీలత శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సదస్సుకు బాపట్ల జీడి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఉమామహేశ్, డాక్టర్ శ్రీనివాస రాజు (ఉద్యాన శాస్త్రవేత్త, పార్వతీపురం), పెద్దపేట ఉద్యాన పరిశోధన కేంద్రం ప్లాంటు పేథాలజీ డాక్టర్ రాజశేఖర్, ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ హరికుమార్ హాజరుకానున్నట్లు చెప్పారు. కొబ్బరి, జీడిమామిడి పంటలకు ఆశిస్తున్న చీడపీడలు, వాటి నివారణ, ఉత్తమ పద్ధతులు, కొత్త సాంకేతికతలు, కొబ్బరిలో అంతర పంటలపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. 18న కవిటి కల్యాణి మండపం, 19న రాజపురంలోని రైతు సేవా కేంద్రం వద్ద సదస్సులు జరుగుతాయని, రైతులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే, మెళియాపుట్టి

పట్టించుకోం.. తప్పించుకోండి..!

ఇసుక, గంజాయి, పశువులు, సారా, మద్యం, నకిలీ వస్తువులు, కలప.. ఇవన్నీ ఒడిశా నుంచి జిల్లా మీదుగా అక్రమంగా రవాణా చేసే జాబితాలో నిత్యం కనిపిస్తాయి. నిషేధిత పదార్థాలు, వస్తువులు యథేచ్ఛగా తరలిస్తున్నా తనిఖీ చేసే వ్యవస్థ జిల్లాలో నిద్దరోతోంది.. దాదాపు 175 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి, 191 కిలోమీటర్ల సముద్ర తీరం, పాతపట్నం నుంచి అటు ఇచ్ఛాపురం వరకు ఒడిశా రాష్ట్రంతో 100 కి.మీ. సరిహద్దు కలిగి ఉన్నా అసలేం వస్తున్నాయో.. ఏం వెళ్తున్నాయో తెలుసుకోలేని స్థితి జిల్లాలో నెలకొంది. అక్కడక్కడ చెక్‌పోస్టులు పెట్టినా అక్కడ ఎవరూ కనిపించరు. ఉన్నా పట్టించుకోరు.

మెళియాపుట్టి: వసుంధర గ్రామం వద్ద నిర్మానుష్యంగా సరిహద్దు ప్రాంతంలోని తనిఖీ కేంద్రం

అనేక మార్గాలు..

పాతపట్నం నుంచి ఇచ్ఛాపురం వరకు ఒడిశాతో సరిహద్దు విస్తరించి ఉంది. ప్రస్తుతం మెళియాపుట్టిలో వసుంధర వద్ద ఎక్సైజ్ శాఖ చెక్‌పోస్ట్, పాతపట్నం, ఇచ్ఛాపురంలోని పురుషోత్తపురం వద్ద పోలీసు తనిఖీ కేంద్రాలున్నాయి. ఇవి కూడా తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారు. పైడిభీమవరం వద్ద పూర్తిగా గేట్లెత్తేశారు. మెళియాపుట్టి, కొత్తూరు, పాతపట్నం, మందస, సోంపేట, ఇచ్ఛాపురం, కంచిలి, పలాస మండలాల్లో ఒక్కో మండలంలో సగటున పదికిపైగా గ్రామాల మీదుగా జిల్లాలోకి ప్రవేశించే ప్రధాన మార్గాలున్నాయి. వీటి ద్వారా అక్రమ రవాణాకు తెరలేపుతున్నారు.

● ఒడిశా నుంచి సరకు రవాణాపై జిల్లాలో పర్యవేక్షణ లేకుండా పోయింది. వివిధ రకాల నిషేధిత పదార్థాలు, వస్తువులను అక్రమార్కులు యథేచ్ఛగా అక్రమ రవాణా చేస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రారంభంలో విస్తృతంగా తనిఖీలు చేసి తర్వాత వదిలేశారు. పోలీసులు, రెవెన్యూ, అటవీశాఖ, వాణిజ్యపన్నులు, ఆర్టీవో, ఆబ్కారీ, పౌరసరఫరాలు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖలు తనిఖీ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. కానీ అవేమీ లేకపోవడంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు.

● చెక్ పోస్టులను గాలికొదిలేసిన అధికారులు

కార్యాచరణ సిద్ధం.. జిల్లాలోని మూడు తనిఖీ కేంద్రాలను పటిష్ఠం చేస్తాం. సరిహద్దు నుంచి జిల్లాలోకి ప్రవేశించే ఇతర మార్గాలపై ఇప్పటికే దృష్టిసారించాం. ఆయా ప్రాంతాల్లోనూ చెక్ పోస్టుల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేశాం.
– కె.వి.మహేశ్వరరెడ్డి, ఎస్పీ

అక్రమ రవాణా చేస్తున్నవి ఇవే..

- పరిమితికి మించి ఇసుక, గ్రానైట్, గ్రావెల్
- ఒడిశా నుంచి మద్యం, గంజాయి, ద్విచక్ర వాహనాలు, ధాన్యం
- ఇచ్ఛాపురం, పాతపట్నం నియోజకవర్గాల మీదుగా పశువులు
- బిల్లులు లేని ఎలక్ట్రానిక్, ఇతర వస్తువులు
- కలప, ఎర్రచందనం, విలువైన నిషేధిత అటవీ ఉత్పత్తులు

4.27 లక్షల మందికి నులిపురుగుల నివారణ మాత్రలు

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో అనిత

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: చిన్నారులు ఆరోగ్యంగా ఎదగాలంటే నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.కె.అనిత స్పష్టం చేశారు. ఫిబ్రవరి 17న జాతీయ నులిపురుగుల దినం పురస్కరించుకుని శ్రీకాకుళం నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ '19 ఏళ్ల లోపు వయసు కలిగిన 4.27 లక్షల మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు సిద్ధం చేశాం. నులిపురుగుల కారణంగా చిన్నారుల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపం సమస్యలు తలెత్తుతాయి. జిల్లాకు 5.07 లక్షల మాత్రలు వచ్చాయి. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఈ మాత్రలు నమిలి మింగాలి' అని సూచించారు. ఆర్‌బీఎస్‌కే పీవో కె.శివరంజని, డీఐవో ఆర్.రామ్‌దాస్, డీపీఎంవో బి.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్ వైద్యులకు ఉద్యోగోన్నతులు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం ప్రభుత్వ బోధనాసుపత్రిలో నలుగురు అసోసియేట్ ప్రొఫెసర్లకు.. ప్రొఫెసర్లుగా ఉద్యోగోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫోరెన్సిక్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ పి.రామకృష్ణను జీజీహెచ్ శ్రీకాకుళం, ఎనస్థీషియా వైద్యుడు టి.రంగనాథ్‌ను పలాస కిడ్నీ పరిశోధన కేంద్రం, పెథాలజీ వైద్యులు సత్యశ్రీ ఏలూరుకు, ఆర్థో వైద్యనిపుణుడు ఎస్.కిశోర్‌బాబును విశాఖ కేజీహెచ్‌కు, ట్రామా కేర్ వైద్యుడు కె.శ్రీనివాసరావును గుంటూరుకు బదిలీ చేసింది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు క్లాసిఫైడ్స్
పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
జయంతి, వర్ధంతి
అంత్యక్రియలు,
లీగల్ ప్రకటనలు

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80085 97609

(c) eenadu

ఉద్యోగాలిస్తామని నమ్మించి
రూ.15.25 లక్షలు మోసం !

నిందితులు శ్రీ సత్యసాయి జిల్లా వాసులు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఉద్యోగాల పేరుతో తాతో పాటు మరికొందరు మోసపోయినట్లు శ్రీకాకుళం నగరంలోని బొందిలీపురానికి చెందిన ఎం.విజయలక్ష్మి అనే మహిళ శ్రీకాకుళం రెండోపట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గోపాలరెడ్డి, నాగేంద్రరెడ్డి అనే వ్యక్తులు ఉద్యోగాలిస్తామని నమ్మించి రూ.15.25 లక్షలు కాజేసినట్లు పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రెండో పట్టణ సీఐ పి.ఈశ్వరరావు కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయలక్ష్మికి సామాజిక మాధ్యమంలో పరిచయమైన కుమార్ అనే వ్యక్తి సహకారంతో గతేడాది మే నెలలో గోపాలరెడ్డి, నాగేంద్రరెడ్డిలకు చెందిన ఈవెట్ సొల్యూషన్స్‌లో ఉద్యోగంలో చేరేందుకు రూ.3 లక్షలు ఇచ్చింది. దీని ప్రకారం ఉద్యోగంలో చేరేందుకు సంస్థ యజమానులకు చెప్పుకొన్న ఆ ఇద్దరు వ్యక్తులు నియామక పత్రాన్ని ఇచ్చారు. విశాఖ కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభిస్తున్నట్లు ఆమెను నమ్మించి తాత్కాలికంగా కస్టమర్లకు పేరుతో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. విధుల్లో భాగంగా ఆమెకు కాల్ రిసీవర్‌గా బాధ్యతలు అప్పగించారు. ఉద్యోగావకాశాలు ఉన్నాయంటూ విస్తృత ప్రచారం నిర్వహించాలని వీరు విశాఖలోని కార్యాలయానికి వచ్చిన అనిల్ అనే వ్యక్తికి పోటు మరి కొంతమంది నుంచి రూ.లక్షలు వసూలు చేశారు. ఈ మొత్తాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయించుకుని విశాఖ నుంచి మకాం మార్చారు. మోసపోయామని తెలుసుకున్న బాధితులు కార్యాలయానికి ఫోన్‌కాల్స్ స్వీకరించిన విజయలక్ష్మిని ఆశ్రయించారు. ఆమె చెబితేనే డబ్బులిచ్చామని, ఆమె నుంచి తిరిగి ఆ మొత్తాన్ని రాబట్టాలని బాధితులు ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీంతో చేసేదిలేక విజయలక్ష్మి శ్రీకాకుళం రెండో పట్టణ పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఈశ్వరరావు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం, శ్రీకాకుళం-532 005.
ప్లాట్ నెం. 32, డోర్ నెం. 16-13-25, 2వ క్రాస్ రోడ్, పురుషోత్తం నగర్ కాలనీ, గుజరాతీపేట (గ్రామం), శ్రీకాకుళం

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

భారత ప్రభుత్వ పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ పర్యావరణ చట్టం, 1986 క్రింద విడుదల చేసిన ఎస్.ఓ. నెం. 1533, తేది 14.09.2006 ప్రకారం మరియు తదుపరి సర్క్యులర్ ప్రకారం సర్వే నెం. 01, అడ్డుకొండ గ్రామం, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా యందు 11.53 హెక్టార్ల విస్తీర్ణంలో కలర్ గ్రానైట్ వెలికితీయుటకు సంబంధించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు నిర్వహించుట గురించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, శ్రీకాకుళం జిల్లా వారు జారీచేయు ప్రకటన.

ప్రాజెక్టు వివరములు క్రింది విధముగా ఉన్నవి:

1.	సంస్థ పేరు మరియు చిరునామా:	M/s. గోల్డెన్‌రాక్ ఎక్స్‌పోర్ట్, డోర్.నెం.I-128, వంశధారా కాలనీ, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా. Ph. No. 9490405766 Email Id: goldenrocktkl@gmail.com
2.	ప్రాజెక్టు స్థలం	సర్వే నెం. 01, అడ్డుకొండ గ్రామం, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా.
3.	అధీకృత వ్యక్తి పేరు మరియు చిరునామా	శ్రీ కె.వెంకటలక్ష్మి, డోర్ నెం: I-128, వంశధారా కాలనీ, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా. Ph. No. 9490405766 Email Id: goldenrocktkl@gmail.com
4.	ప్రాజెక్టు విలువ	రూ. 80.0 లక్షలు
5.	ఉత్పత్తి వివరములు	ఉత్పత్తి ప్రామాణం వ్యర్ధం కలర్ గ్రానైట్ మెటీరియల్ - 3,000 ఘ.మీ./సం. మరియు 9,000 ఘ.మీ./సం. మరియు గ్రానైట్ వ్యర్థం రాక్ పెబుల్ - 36,000 ఘ.మీ./సం./11.53 హెక్టార్ల విస్తీర్ణంలో
6.	తేది, సమయం మరియు జరుగు స్థలం	తేది: 19-03-2026 (బుధవారం) సమయం: 11:00 గంటలకు (ఉదయం). వేదిక: ప్రతిపాదిత ప్రాజెక్ట్ వద్ద, అడ్డుకొండ గ్రామం, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా.

7. ప్రాజెక్టు కార్యనిర్వాహక సమాచారం, ప్రాజెక్టు పర్యావరణ ప్రభావ అంచనా మరియు కార్యాచరణ ప్రణాళిక నివేదిక మరియు సాఫ్ట్ కాపీలు ప్రజలు చూచుటకు అందుబాటులో ఉంచబడిన ప్రదేశములు: (1) జిల్లా కలెక్టరు వారి కార్యాలయం, శ్రీకాకుళం. (2) జిల్లా పరిశ్రమల శాఖ, శ్రీకాకుళం (3) ముఖ్య కార్యనిర్వాహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, శ్రీకాకుళం (4) సభ్య కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవనం, APIIC కాలనీ రోడ్డు, గురునానక్ కాలనీ, ఆటోనగర్, విజయవాడ (5) జోనల్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విశాఖపట్నం (6) డిప్యూటీ డైరెక్టర్ (ఎస్), కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, సమీకృత ప్రాంతీయ కార్యాలయం, గ్రీన్ హౌస్, గోపాలరెడ్డి రోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520 010. (7) రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, టెక్కలి డివిజన్, శ్రీకాకుళం (8) జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి వారి కార్యాలయం, శ్రీకాకుళం (9) డివిజనల్ గనులు మరియు భూగర్భ శాఖ అధికారి వారి కార్యాలయం, టెక్కలి, శ్రీకాకుళం జిల్లా (10) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, శ్రీకాకుళం (11) తహశీల్దార్ వారి కార్యాలయం, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా (12) మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా (13) గ్రామ పంచాయతీ కార్యాలయం మేఘవరం గ్రామం, బోరిగివలస గ్రామం, అంజనేయపురం గ్రామం మరియు వీరరామన్నపేట గ్రామం, టెక్కలి, శ్రీకాకుళం జిల్లా.

పైన తెలిపిన ప్రాజెక్టుకు సంబంధించిన ఏమైనా సూచనలు, సలహాలు, అభిప్రాయాలు మరియు అభ్యంతరములు ఉన్న యెడల 30 రోజులలోపు ఈ క్రింది సంతకము చేసిన అధికారికి లిఖిత పూర్వకముగా పంపించవచ్చును మరియు పైన సూచించిన తేది మరియు ప్రదేశము వద్ద కోవిడ్-19 నియమావళిని అనుసరించి సదస్సులో పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియజేయవచ్చు.

స్థలం : శ్రీకాకుళం,
తేది : 14-02-2026.

సం/- పర్యావరణ ఇంజినీర్,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి.
ప్రాంతీయ కార్యాలయం, శ్రీకాకుళం

ఉత్సవాలకు ఏర్పాట్లు పక్కాగా ఉండాలి
కేంద్ర, రాష్ట్ర మంత్రులు: రామ్మోహన్, అచ్చెన్న

కలెక్టరేట్(శ్రీకాకుళం), కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మహాశివరాత్రి పండగను అంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలైన శ్రీముఖలింగం, ఉమారుద్రకోటేశ్వరాలయం, రావివలస ఎండల మల్లికార్జున క్షేత్రంతో పాటు మిగిలిన ఆలయాల్లో భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు చరవాణి ద్వారా అధికారులతో సమీక్షించారు. ఏర్పాట్లపై ఆరా తీశారు. జిల్లాలో అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పక్కాగా ఉత్సవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డితో ఫోన్లో మాట్లాడారు.

సంజీవయ్య సేవలు నేటి తరానికి ఆదర్శం

దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య నేటి తరానికి ఆదర్శమని జిల్లా ఎస్పీ కె.వి. రమణ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం సంజీవయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సంజీవయ్య కృషి చేశారన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. ఏఆర్ డీఎస్పీ శేషాద్రి, డీసీఆర్బీ సీఐ శ్రీనివాసరావు, సైబర్‌సెల్ సీఐ శ్రీను హాజరయ్యారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

సంజీవయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ రమణ

బడ్జెట్‌పై ఎవరేమన్నారంటే..

స్వర్ణాంధ్ర సాధన దిశగా విప్లవాత్మక అడుగు

ఏపీ బడ్జెట్ స్వర్ణాంధ్ర సాకారం దిశగా విప్లవాత్మక అడుగు దిశగా సమగ్రాభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసింది. సామాన్యుడి ఆశలు, రైతుల ఆకాంక్షలు, యువత భవిష్యత్తుకు అద్దం పడుతోంది. ప్రజల జీవన ప్రమాణాలను పెంచే వాస్తవిక బడ్జెట్ ఇది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలు చేరుకునేందుకు రోడ్ మ్యాప్‌లా పనిచేస్తుంది. – గొండు శంకర్, ఎమ్మెల్యే, శ్రీకాకుళం

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలు వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు మార్గాన్ని సుగమం చేస్తున్నాయి. రహదారులు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల అభివృద్ధికి రూ.13వేల కోట్ల కేటాయింపు అభినందనీయం. ఈ నిధులతో మౌలిక వసతుల కల్పనతో రాష్ట్రాభివృద్ధి వేగవంతం అవుతుంది.
– విభూది సూరిబాబు, రాష్ట్ర కళింగవైశ్య సంక్షేమమండలి డైరెక్టర్

సామాన్యులకు ఒరిగిందేమీ లేదు: సీపీఐ

బడ్జెట్‌లో భారీ కేటాయింపులు చూపించినా సామాన్య ప్రజల అవసరాలకు ప్రాధాన్యం కల్పించలేదు. ఉపాధి కల్పన, ధరల నియంత్రణ, సామాజిక భద్రత వంటి కీలక రంగాల్లో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక కనిపించలేదు. రైతుల రుణభారం తగ్గించేందుకు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు ప్రకటించలేదు. – చాపర వెంకటరమణ, సీపీఐ జిల్లా కార్యదర్శి

అరకొర కేటాయింపులే..: యూటీఎఫ్

రాష్ట్ర బడ్జెట్ విద్యాశాఖలో నిరాశమిగిల్చింది. అరకొర కేటాయింపులే ఉన్నాయి. పీపీపీ, ప్రైవేటీకరణ చుట్టూనే తిరిగింది. ప్రభుత్వం నడవడానికి మూలకారణమైన ఉద్యోగ, ఉపాధ్యాయుల, చిరుద్యోగులు ఆశా, అంగన్వాడీ, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, పార్ట్‌టైం, కంటిన్జెంట్ ఉద్యోగుల వేతనాల ప్రస్తావనే లేదు.
– ఎస్.కిశోర్‌కుమార్, రాష్ట్రకార్యదర్శి, యూటీఎఫ్

నమోదు చేసుకో.. పథకాలు సులభంగా అందుకో

ప్రక్రియ ఇలా..

- రైతులు సమీపంలోని రైతు సేవాకేంద్రాలకు వెళ్లి అక్కడ వ్యవసాయ సహాయకుల ద్వారా నమోదు చేసుకోవాలి.
- ఆధార్‌కార్డు నంబరు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌తో అనుసంధానం చేసిన చరవాణి వివరాలను అందిస్తే నమోదు చేస్తారు. ● భూమి ఆధార్‌తో అనుసంధానమై ఉండాలి.
- నమోదు చేసిన అనంతరం రైతు చరవాణికి 11 అంకెలున్న విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తోంది. దీంతో మీ సేవా కేంద్రాల్లో స్మార్ట్ కార్డును డౌన్‌లోడు చేయించుకోవచ్చు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందించేందుకు రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి కానుంది. ఇందుకోసం సాగు భూములున్న ప్రతి రైతు పట్టాదారు పాసు పుస్తకాల ఆధారంగా రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలి. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, ఎరువుల రాయితీ, పెట్టుబడి సాయం, పంట బీమా, సాగు చేసిన పంట విక్రయాలకు ఈ సంఖ్య తప్పనిసరని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

ఇచ్ఛాపురంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న రైతులు

జిల్లా వివరాలు

జిల్లాలో మొత్తం రైతులు: 3,33,057
నమోదు చేసుకున్న వారు: 2,71,813
పూర్తి చేసుకున్న వారి శాతం: 82

అవగాహన కల్పిస్తున్నాం రిజిస్ట్రేషన్ సంఖ్య నమోదు చేసుకున్న రైతులు సంక్షేమ పథకాలు సులభంగా అందుకోవచ్చు. రైతుకు సంబంధించిన వివరాలు అందులో ఉంటాయి. భవిష్యత్తులో పీఎం కిసాన్, బ్యాంకు లోన్లతో సహా ఇతర పథకాలు పొందేందుకు ఈ సంఖ్య తప్పనిసరి కానుంది. దీనిపైఅవగాహన కల్పిస్తున్నాం. – కె.త్రినాథ్‌స్వామి, జిల్లా వ్యవసాయాధికారి

సొంత అవసరాలకు రూ.4 లక్షలు వినియోగం!

సబ్ పోస్టు మాస్టర్ సస్పెన్షన్

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: తపాలాశాఖకు చెందిన రూ.4 లక్షల నగదును తన వద్దనే ఉంచుకోవడంతో పట్టణ తపాలా కార్యాలయ సబ్ పోస్టుమాస్టర్ ఎ.చంద్రకిరణ్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. తపాలాశాఖ నిబంధనల ప్రకారం సబ్ పోస్టుమాస్టర్ రోజూ కార్యకలాపాలు పోనూ మిగిలిన నగదును ప్రధాన తపాలా కార్యాలయంలో జమ చేయాల్సి ఉంది. కానీ చంద్రకిరణ్ తరచూ పూర్తిస్థాయిలో జమ చేయకుండా సొంత అవసరాలకు వినియోగిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ పరిశీలనలో తేలింది. విషయం తెలుసుకున్న జిల్లా తపాలా సూపరింటెండెంట్ హరిబాబు ఈనెల 7న ఉదయం పోస్టాఫీసు తెరిచే సమయానికే నేరుగా ఒక్కరే వెళ్లి ముందు రోజు నగదు లావాదేవీల్లో తేడా గుర్తించారు. దీంతో ఉద్యోగి తప్పును అంగీకరించారు. 'చంద్రకిరణ్ సస్పెన్షన్ వాస్తవం. ప్రస్తుతం ఆయనపై విచారణ జరుగుతోంది. నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటాం' అని తపాలా సూపరింటెండెంట్ హరిబాబు తెలిపారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	255	275

ఏపీడబ్ల్యూసీ సంక్షేమశాఖ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడిగా సురేష్‌బాబు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: మహిళా శిశు సంక్షేమశాఖ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడిగా సురేష్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర సంఘ అధ్యక్షుడు డి.శ్రీకాంత్‌రాజు ఆధ్వర్యంలో జడ్పీ కార్యాలయంలో శనివారం ఎన్నికలు నిర్వహించారు. జిల్లా కార్యదర్శిగా డి.హేమసుందర్, ఉపాధ్యక్షురాలిగా పి.యశోద, సహ అధ్యక్షుడిగా కె.రామారావు, కోశాధికారిగా పి.మంగమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.జగన్నాథం ఎన్నికయ్యారు. ఇతర శాఖలకు చెందిన ఉద్యోగులకు జిల్లా పీడీలుగా నియమించడంతో శాఖాపరంగా లక్ష్యాలు చేరుకోలేకపోతున్నారని రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్‌రాజు పేర్కొన్నారు.

ఎన్నికైన సభ్యులతో రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీకాంత్‌రాజు, కార్యదర్శి ప్రకాశ్‌కుమారి

వీఆర్వోల సంఘ శ్రీకాకుళం డివిజన్ అడహక్ కమిటీ నియామకం

ఎన్నికైన కమిటీ సభ్యులు

కలెక్టరేట్(శ్రీకాకుళం),న్యూస్‌టుడే: శ్రీకాకుళం డివిజన్ అడహక్ కమిటీ సభ్యుల ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా జరిగింది. జిల్లా అధ్యక్షుడు డి.రాజేష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికలో అడహక్ కమిటీ సభ్యులుగా పి.రాజేశ్వరి, కె.ధనలక్ష్మి, రవికుమార్, శ్రీనివాసరావు, హరీష్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వీఆర్వోల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామ్‌జీ, కోశాధికారి డిల్లీశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఎట్టకేలకు మోక్షం

– న్యూస్‌టుడే, కాశీబుగ్గ

పలాస మండలం రామకృష్ణాపురం రెవెన్యూ పరిధి ఆఫ్‌షోర్ జలాశయం నిర్వాసిత కాలనీ ప్రజల కష్టాలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఆ ప్రాంతంలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం రహదారుల నిర్మాణం జరుగుతోంది. దీంతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆఫ్‌షోర్ నిర్వాసిత కాలనీలో ప్రారంభమైన పనులు

కాలనీలో జరుగుతున్న రహదారి పనులు

★ 2014-2019 మధ్య కాలంలో అప్పటి తెదేపా హయాంలో ఆఫ్‌షోర్ జలాశయం నిర్వాసితులకు రామకృష్ణాపురం రెవెన్యూ పరిధిలో నివాస స్థలాలు కేటాయించారు. ఇక్కడ మౌలిక సదుపాయాలు కల్పనకు 2018లో సుమారు రూ.9 కోట్లు నిధులు మంజూరు చేశారు. వీధులకు నీటి కుళాయిలు ఏర్పాటు చేసి, కంకర రహదారుల పనులు చేశారు. సామాజిక భవనం శ్లాబ్ వరకు పూర్తి చేశారు.

● 2019 ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. కాలనీలో వీధి దీపాలు నిర్వహణ తప్ప మరే అభివృద్ధి పనులు జరగలేదు. దీంతో అక్కడ నివాసముంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ కదలిక వచ్చింది. నిర్వాసితుల వినతి మేరకు ఎమ్మెల్యే గౌతు శిరీష చొరవ చూపి నిధులు కేటాయింపునకు చర్యలు తీసుకున్నారు.

● అందులో భాగంగా ఉపాధి హామీ పథకం నిధులు సుమారు రూ.3 కోట్లు మంజూరయ్యాయి. వాటితో పంచాయతీ రాజ్ శాఖ పర్యవేక్షణలో గతనెల నుంచి నిర్వాసిత కాలనీలో సీసీ రహదారుల పనులు జరుగుతున్నాయి. ఇవి పూర్తయ్యాక కాలువల నిర్మాణం పనులు చేపట్టనున్నారు. దీనిపై పంచాయతీరాజ్ శాఖ డీఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ మార్చి నాటికి రహదారుల పనులు పూర్తి చేస్తామన్నారు. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ప్రత్యేక పర్యాటక రైల్లో కశ్మీర్ లోయ, వైష్ణో దేవి యాత్ర

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: కశ్మీర్ లోయ అందాల వీక్షణతో పాటు వైష్ణో దేవి పుణ్యక్షేత్రాన్ని దర్శించాలనుకునే భక్తుల సౌకర్యార్థం ఏప్రిల్ 11వ తేదీన భారత్ గౌరవ్ రైలు పేరుతో ప్రత్యేక పర్యాటక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శనివారం తెలిపారు. ఈ ప్రత్యేక పర్యాటక రైలు పెనుకొండ, ధర్మవరం, అనంతపురం, గుత్తి, కర్నూలు, గద్వాల్, మహబూబ్‌నగర్, సికింద్రాబాద్ నుంచి నడుస్తుందని చెప్పారు. ఈ యాత్రలో కేంద్ర ప్రభుత్వం 33 శాతం రాయితీ కల్పిస్తోందన్నారు. టికెట్ల బుకింగ్ కోసం నేరుగా ఫోన్ నంబర్ 93550 21516లో సంప్రదించాలని లేదా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడానికి www.tour-times.in చేయవచ్చన్నారు. కశ్మీర్ యాత్రలో భాగంగా ఆగ్రా, మథుర, శ్రీనగర్, అమృత్‌సర్, దిల్లీ తదితర ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. పదమూడు రోజుల ఈ యాత్రకు ఒక్కొక్కరికి టికెట్ ధర స్లీపర్‌లో రూ.42,400, థర్డ్ ఏసీలో రూ.54,000, సెకండ్ ఏసీలో రూ.61,000, ఫస్ట్ ఏసీలో రూ.68,200 ఉంటుందన్నారు.

★ **వైష్ణో దేవి యాత్రలో** ఆగ్రా, మథుర, హరిద్వార్, రిషికేష్, కురుక్షేత్ర, వైష్ణోదేవి, అమృత్‌సర్, దిల్లీలను సందర్శించవచ్చని.. 13 రోజుల ఈ యాత్రకు స్లీపర్ తరగతిలో రూ.36,800, ఫస్ట్ ఏసీలో రూ.65,700, సెకండ్ ఏసీ లో రూ.54,300, థర్డ్ ఏసీలో రూ.48,700 ఉంటుందని తెలిపారు. సౌత్ స్టార్ రైల్ ప్రొడక్ట్ డైరెక్టర్ విఘ్నేష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఈ పర్యాటక రైలు 2,97,130 కి.మీ ప్రయాణించిందని ఈ రైల్లో అపరిమిత దక్షిణ భారత భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్యాకేజీలో వసతి, విడిది, రవాణా, ట్రావెల్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీకాకుళం టౌన్ కు దగ్గర ఉన్న డిగ్రీ కళాశాల & దూర విద్యా కేంద్రం అమ్మకం/లీజుకు కలదు cont 9666637151

E-SHOPPEE అనే ఈ-కామర్స్ ఆన్‌లైన్ సైట్‌కు మండలాల వారిగా స్టాక్‌పాయింట్స్ ఇవ్వబడును, రియల్ ఎస్టేట్ ఏజంట్లు, MLM లీడర్లకు ప్రాముఖ్యత కలదు 8297809234.

WEBSITES

Basic Website 999/- wapp: 9700106956 https: //isofttech.co.in/

FINANCIAL SERVICES

SB లోన్స్‌లో Govt. Rtd. ఎంప్లాయిస్‌కి 2 రో|| పర్సనల్ లోన్స్, వ్యాపారస్తులకు ముద్ర లోన్స్ హౌసింగ్ మార్ట్‌గేజ్ లోన్స్‌కొరకు. ✆ 7780172539, 7207410495

PEOPLE CARE

మాతృశ్రీ హోమ్‌కేర్, మంచంపై పెద్దలు, పేషెంట్లకు, బేబీకేర్, ఇంటి/వంట, నర్సులు 24 గం|| మీ ఇంటి వద్దకు పంపగలం. 9989558736 8317601335

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

FLAT FOR SALE

శ్రీకాకుళం DEO ఆఫీసు వెనుక శ్రీచైతన్య హైస్కూల్ దగ్గర లక్ష్మీనగర్ 3వలైన్‌లో AAప్లాజా 2nd ఫ్లోర్ 1070 SFT గల 2BHK ఫ్లాట్ నెం:301 అమ్మకమునకు కలదు 6 స్టీల్ డోర్స్ & ఫుల్ స్టీల్ గ్రిల్స్ ✆ విశ్వప్రభాకరరావు, సోంపేట 9490489471, 9182423492

Premium 2 BHK & 3BHK (East & North) Flats with cupboards & Ceiling at Balaga Near to Highway Bumper Offer First 2 Flats ✆ 9040832295, 8639417748.

PLOT FOR SALE

శ్రీకాకుళం చౌక్‌బజార్ రోడ్‌లో సిటీషాపింగ్‌మాల్‌ని ఆనుకొని 173.47 Sq. Yards గల ఖాళీస్థలం అమ్మకమునకు కలదు. సంప్ర|| ✆ 9032456048

Direct NH-5 N/F Commercial Plots 400, 600 Sq.Yds & VUDA, RERA, 200 Sq.Y. E/F plots at Pusapatirega, Nr. Airport. ✆ 8897956418.

200 Sq.Yds. VUDA Appr. N/W Corner Bit at Pisini Road, 6 Lines Highway (Walkable), Ranasthalam, Nr. Paidibhimavaram. 7981626763.

VUDA Approved 167 Sq.yards Plot for sale near Ramanarayana Temple. Layout facing Chelluru To Gotlam Highway Road, Bank Loan Available. ✆ 9966044755, 9966044766

కలిదిండి గ్రూప్
అందిస్తున్న అద్భుతమైన రిసార్ట్ ప్లాట్లు
విజయనగరం మరియు అనకాపల్లి సమీపంలో
✦ కాపుకాస్తున్న మామిడి చెట్లతో కూడిన ప్లాట్లు
✦ 33 అడుగుల అంతర్గత రోడ్డు
✦ రిసార్ట్ సదుపాయాలతో
✦ 200, 500, 1000 చ॥గ॥లలో
✦ చ॥గ॥ 3999/- (అనకాపల్లిలో)
✦ 4999/- (విజయనగరంలో)
మరిన్ని వివరాలకు
కలిదిండి గ్రూప్
88860 88852
88860 88853

శ్రీకాకుళం నెహ్రూనగర్ కాలనీలో 30'x70' N/F ప్లాట్ నెం:65 అమ్మకమునకు కలదు. ✆ 7396563334, 9000017056.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315/- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

భోగాపురం -శ్రీకాకుళం నేషనల్ హైవేకి దగ్గరలో 190 ఎ॥ VMRDA టౌన్‌షిప్‌లో ఫేజ్-1, N/F 200+200= 400 చ॥గ॥. గ॥ 8000 ఫిక్స్. బ్యాంక్‌లోన్ సదుపాయం. 9502191141

శ్రీకాకుళం దరి రాగోలు అప్పలరాజు స్కూల్ మెయిన్‌రోడ్‌కు అతిచేరువలో ఉడా అప్రూవ్డ్ లే అవుట్‌లో 33x55 స్థలం అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్ ✆ 9985446413, 9030694512

శ్రీకాకుళం to ఆమదాలవలస, దూసిరోడ్డు, మెయిన్ రోడ్డు 500 మీటర్ల పరిధిలో, తూర్పు ఫేసింగ్, 4 సెంట్లు స్థలం అమ్మకం. No బ్రోకర్స్. ✆ 99080 91288

COMMERCIAL SPACE FOR SALE

శ్రీకాకుళం చౌక్‌రోడ్‌లో 156.09 Sq.Yards గల 2 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 6300574277, 9440176862.

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 9848531544. bit.ly/4rMldEv

AGRICULTURE LANDS

NH-16కి ఆతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాంట్స్ / రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

శ్రీకాకుళం జిల్లాలో అగ్రికల్చర్ బల్క్ ల్యాండ్ కోసం మీరు ఎదురుచూస్తున్నారా? అయితే మీరు ఈ నెంబరుకి కాంటాక్ట్ చేయండి Cell: 9542426999.

TO LET

COMMERCIAL

1200 SFT Main Road @ Vizianagaram; 1000-5000SFT @ Thagarapuvalsa Vizag for Jewellery Shop, Showroom, Banks, Offices. 3BHK Luxurious Flat @ Vizag. Contact: 7406899665

SKLM Kotharoad Jn., ANR Complex, Near PEB Shed, Hight 25 ft. Size 48.5x75=3637 Size 100X10= 1000 Total Sft. 4637 TOLET Cont: 9989074249, 9959006981.

శ్రీకాకుళం టౌన్ RTC కాంప్లెక్స్ SSR డిగ్రీకాలేజ్ దరి 15,500 & 5500 SFTతో 2G+3 బిల్డింగ్స్ విద్యాసంస్థలు హాస్పిటల్స్ బ్యాంక్స్ అద్దెకు ✆ 9703779230, 9398873241.

JOBS

Sri Medha CA Academy, Vijayawada requires M/F Hostel Wardens & JL's for Eco, Maths & Accounts. Qualification: Any Degree / PG, Age: 25-40 Years. Salary upto ₹ 13K + Accommodation. 91542 10069.

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

Sales Executive to work in Education Institute for Srikakulam area Qlf: Degree / MBA with 2 Yrs. exp. in Sales. ✆ 8686686697, 8886151789.

URGENTLY REQUIRED
Assistant manager accounts
Work Location: Rajamundry,Kakinada & Srikakulam
HKMCF-AP GAMBHEERAM,VSP
Contact : 8790160114
Email:hrexecutive@hkmvizag.org
Send your CV's to the contact details above

WANTED
A Multi Crore Organisation Requires dynamic
Managers M/F 40+
Prefer: Retired/Working Government/Private Sector of all Departments, Educated Housewives also
Yearly Package: 12 Lakhs
C.V.Satyanarayana
District Forest Officer (Rtd)
Madhava Moters Area, Near Dharmana, TVS Showroom, Srikakulam
94411 23957
70936 59282

కుక్స్, బేబీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ 10 /12 /24 గం॥లు. జీ॥ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

WANTED
❖ SUPERVISORS (M)
❖ COMP. OPERATOR (M/F)
❖ TELECALLERS (F)
❖ ACCOUNTANT (B.com, 3+years exp)
❖ MARKETING STAFF (M)
Interviews: 16th-18th Feb
GSPL, GAJUWAKA
Contact: 9491045520

SSR డిగ్రీ & పీజీ కాలేజ్ శ్రీకాకుళంలో పనిచేయుటకు PRO's కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్, అటెండర్స్ కావలెను స్థానికులే బయోడేటాతో సంప్ర 9290163952, 9398873241.

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ: 18K to 20K. ✆ 96404 00073, 98485 71888.

వైజాగ్ & భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. Qlf.: ఇంటర్, డిగ్రీ, బి.టెక్., MBA (M/F) జీ॥ 24K. Cont.: 8121847899.

ఇంటిపని, వంటపని, గార్డెనింగ్ చేయుటకు మనుషులు కావలెను. వసతి సౌకర్యం కలదు. రుషికొండ, వైజాగ్. ✆ 9848129992

ధర్మాన TVS మాధవ మోటార్స్ ఎదురుగా శ్రీకాకుళం నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (M/F), మెకానిక్‌లు-3, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-4 కావలెను. ✆ 9246631177.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

JJ దుర్గ ఇండస్ట్రీ, పెద్దపాడు. శ్రీకాకుళం నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. చదువు అవసరంలేదు ✆ 9490104337.

సీసీటీవీ కెమెరా ఫిట్టింగ్‌కి ఫ్రెషర్స్ కావలెను (ఫీల్డ్ వర్క్) శాలరీ 15000/ & etc- ఆఫీస్ (గుంటూరు & హైదరాబాద్). ✆ 9731722666, 9731567105

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను / పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K ✆ 8520980099, 8520874499

DRIVERS

హైదరాబాద్ టూర్స్ & ట్రావెల్స్‌లో టూరిస్టు బస్సులకు పనిచేయుటకు హెవీ డ్రైవర్స్, క్లీనర్స్ & ఆఫీస్ బోయ్స్ కావలెను డ్రైవర్‌కి జీతం 14000, బేటా వేరుగా మీరు తిరిగిన బస్సు ప్రకారం ఇస్తారు. ఫ్రీగా రూమ్ సదుపాయం ✆ 7780228329, 9985313972.

ACCOUNTING

Reqd. Acct. working in the front Office MS Office, Tally must know Sal. negotiable working Nimmada Jn. Narasannapeta ✆ 9440334818 mail your cv to raju645143@gmail.com

BANKING/ INSURANCE

Reputed MNC company Recruitment at Srikakulam Branch Age: 30 above SSC/DEGREE Exited income with foriegn trips. Contact: 9398357986

SECURITY GUARDS

జై గణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్ ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డులు 16 మంది, డ్యూటీ 8 గం|| W/H, జీతం నెలకు ₹16,500/, PF & ESI, సెక్యూరిటీ సూపర్‌వైజర్ (Ex-Service or Civil) 9 మంది, జీతం ₹20,000/, **ఉచిత** నివాసం, సబ్సీడీ భోజనం, యూనిఫాం ఉచితం ✆ 93460 01964

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునాది పుష్కరాలకు చార్‌ధామ్, జూలైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

డంపింగ్ యార్డు కాదు.. హెలీప్యాడ్

చిత్రంలో కనిపిస్తున్నది డంపింగ్‌యార్డు అనుకుంటే మీరు పొరబడినట్లే.. ఇది వజ్రపుకొత్తూరు అధికార కార్యాలయం దరి ఉప్పుటేరు సమీపంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్. గతంలో నారా చంద్రబాబునాయుడు, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు దీన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఎవరూ పట్టించుకోకపోవడంతో పరిసర గ్రామాల నుంచి సేకరించిన చెత్త ఇక్కడ పడేస్తున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆర్‌అండ్‌బీ శాఖ జేఈ జగదీష్ తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

తెరపై ఈనాడు

పలాసలో.. ఎస్వీ మ్యాక్స్: మన శంకర వరప్రసాద్‌గారు హరిశంకర్: పంకీ **ఇచ్ఛాపురంలో..** మణికంఠ ఎల్ మ్యాక్స్: పంకీ, పూర్ణ: మన శంకర వరప్రసాద్‌గారు **సోంపేటలో..** ఎస్‌ఎస్ మ్యాక్స్: మన శంకర వరప్రసాద్‌గారు, శివ: పంకీ **మందసలో..** మహేంద్ర: పాంచాలి – న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం, సోంపేట, మందస

రూ.లక్షలు వెచ్చించారు.. నిర్లక్ష్యంగా వదిలేశారు

ఇచ్ఛాపురం అర్బన్ ఐసీడీఎస్ కార్యాలయ విధులకు బెల్లుపడకాలనీ రెండోలైనులో రూరల్ భవనం పక్కనే పదేళ్ల కిందట రూ.30 లక్షలకు పైగా వెచ్చించి నిర్మించిన భవనం వృథాగా పడి ఉంది. ఇక్కడ దిగువ భాగంలో పీవో, కార్యాలయ గదులుండగా, పై భాగంలో సమావేశ మందిరం, కార్యాలయ సిబ్బంది గదులు నిర్మించారు. నీటి సరఫరా పనులు కాలేదని వినియోగానికి తీసుకురాలేదు. ఈ లోగా అర్బన్‌లోనే రూరల్ ఐసీడీఎస్‌ను విలీనం చేసేయడంతో పాత కార్యాలయంలోనే సేవలు కొనసాగిస్తున్నారు. దీన్ని వినియోగానికి తీసుకొచ్చేందుకు పరిశీలిస్తామని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పుల్వామా అమరులకు నివాళి

అమరుల త్యాగం ఎంతో విలువైనదని వక్తలు పేర్కొన్నారు. పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో బ్లాక్‌డే సందర్భంగా శనివారం పుల్వామా దాడిలో అమరులైన దేశ సైనికులకు నివాళులర్పించారు. ర్యాలీలు, మానవహారాలు నిర్వహించి అమరులకు జోహార్లు, జయహో భారత్- జయహో సైనిక అంటూ నినాదాలు చేశారు. ఆలయాలు, చర్చిల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. కాశీబుగ్గలో అభయాంజనేయ మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. – న్యూస్‌టుడే, బృందం

ఇచ్ఛాపురంలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

కాశీబుగ్గలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న సీఐ రామకృష్ణ

కొళిగాం పాఠశాలలో బ్లాక్ డే ఆకృతిలో కూర్చున్న చిన్నారులు

లక్ష్యం శతశాతం.. రాబడి సగం

పన్ను వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్

– న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం

పలాస, ఇచ్ఛాపురం పురపాలక సంఘాల పరిధిలో ఇంటి పన్ను వసూళ్లు శతశాతం చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో అధికార యంత్రాంగం పరుగులు పెడుతోంది. ఇంటి పన్ను వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతూ శతశాతం వసూళ్లకు వెళ్తున్నా పాత పన్నులు, వడ్డీలు వంటివి ఏళ్ల తరబడి ఉండిపోవడంతో శతశాతం లక్ష్యం సగంతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది.

సంపద పెంచి..

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో ఇంటి పన్ను వసూళ్లలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యంతోపాటు ఈ ఏడాది అదనంగా రూ.52 లక్షల వరకు అదనపు ఆదాయం పొందడంతో సంపద సృష్టికి అవకాశం దొరికింది. ఏటా ఏప్రిల్ నుంచి మార్చి వరకు ఇంటి పన్ను వసూళ్లకు చర్యలు చేపడుతుండగా, ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ సైతం విధిస్తోంది. గతంలో పెద్ద ఎత్తున పాత బకాయిలు ఉండిపోవడంతో శతశాతం వసూళ్లకు అవరోధంగా మారుతోంది. ఫిబ్రవరి 28 నాటికి ఆస్తిపన్ను వసూళ్లకు గడువు ఉండగా, మార్చి 1 నుంచి వడ్డీ పడుతుండటంతో మరింత ఆదాయం పెరిగే అవకాశం ఉంది. 'పన్నులు శతశాతం వసూళ్లు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టిసారించాం. నోటీసులు అందించి వసూళ్లు చేపడుతున్నామ'ని పుర కమిషనర్ ఇ.శ్రీనివాసులు తెలిపారు.

పలాసలో ఇంటిపన్ను వసూలు చేస్తున్న పుర అధికారులు, సిబ్బంది

డిమాండ్ ఎక్కువ.. కలెక్షన్లు తక్కువ

ఇచ్ఛాపురం పురపాలక సంఘంలో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుల డిమాండు అధికంగా ఉన్నా కలెక్షన్లు తక్కువగా ఉండటంతో అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఖాళీ స్థలాల పన్ను డిమాండు రూ.1,69,53,134 ఉండగా, ఇప్పటి వరకు రూ.9,23,880 వసూలైంది. దీంతో రోజూ పన్నుల వసూళ్ల కోసం సచివాలయాల పరిధిలో ఉద్యోగులకు లక్ష్యాలు నిర్ణయిస్తున్నారు. శతశాతం పన్ను వసూళ్లకు చర్యలు తీసుకుంటున్నామని పుర కమిషనర్ నల్లి రమేష్ తెలిపారు.

పన్ను వివరాలు (రూ. కోట్లలో)	పురపాలక సంఘం	ఖాళీ స్థలాలు	లక్ష్యం	వసూళ్లు	గృహాలు	లక్ష్యం	వసూళ్లు
	పలాస–కాశీబుగ్గ	1,472	0.98	0.35	17,952	8.50	5.00
	ఇచ్ఛాపురం	1,116	1.69	0.092	7,917	4.79	1.85

శివరాత్రికి సర్వం సిద్ధం

వజ్రపుకొత్తూరు: ఏర్పాట్లపై ఆరా తీస్తున్న కాశీబుగ్గ గ్రామీణ సీఐ తిరుపతి, ఎస్సై నిహార్

పలాస గ్రామీణం, ఇచ్ఛాపురం, వజ్రపుకొత్తూరు, కవిటి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని అన్ని శివాలయాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు. పలాస మండలం మహాదేవిపురం సమీపంలోని స్వయంభూ లింగేశ్వరస్వామి ఆలయాన్ని తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి, ఆర్ఐ ప్రసాద్, ఎంపీడీవో వసంతకుమార్, డిప్యూటీ ఎంపీడీవో వైకుంఠరావు శనివారం పరిశీలించారు. ★ వజ్రపుకొత్తూరు మండలం బెండి నందికేశ్వర, అక్కుపల్లి శివసాగరంలో నీలకంఠేశ్వర తదితర ఆలయాలను కాశీబుగ్గ గ్రామీణ సీఐ తిరుపతి, స్థానిక ఎస్సై నిహార్ సందర్శించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు సురేష్‌చౌదరి పాల్గొన్నారు. ★ కవిటి మండలంలో తహసీల్దార్ ఎం.కృష్ణమూర్తి వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

పలాస: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చిందని టీపీసీ ఛైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. విమానాశ్రయాలు, పోర్టులకు రూ.13 వేల కోట్లు కేటాయించడం శుభపరిణామన్నారు.

వాలుతోంది.. కూలుతుందేమో..

ఇచ్ఛాపురం కార్జీవీధి నుంచి బెల్లుపడకు వెళ్లే మార్గంలో ఉప్పాడవీధి కూడలిలో రణాసుర అమ్మవారి ఆలయం వద్ద విద్యుత్తు స్తంభం ఇది. ఉప్పాడవీధి, పూరేటివీధి ప్రాంతాలకు వెళ్లే అనుసంధాన తీగలున్న స్తంభం వాలిపోయింది. పక్కనే మరో స్తంభం ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అవసరమైన ప్రమాద నివారణ చర్యలు చేపడతామని విద్యుత్తు శాఖ ఏఈ గోవిందరావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

శిథిలం.. భయం భయం...



కంచిలి మండలం బొంపాలి ప్రాథమిక పాఠశాలకు ఆనుకుని ఉన్న పాత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. విరామ సమయాల్లో విద్యార్థులు ఆ పరిసరాల్లో ఆడుకోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పాత భవనాన్ని తొలగించాలని కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎంఈవో 2 చిట్టిబాబు తెలిపారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

అర్ధాంతర పనులు.. రాకపోకలకు అవస్థలు

కంచిలి ప్రధాన రహదారి మఠం కంచిలి నుంచి జాతీయ రహదారి బలియాపుట్టుగ వరకు నిర్మాణం చేపట్టాల్సిన సీసీ రోడ్డు పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. రోడ్డుపై క్రషర్ బుగ్గి, చిన్న రాళ్లు వేసి విడిచిపెట్టడంతో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ విషయమై పీఆర్ జేఈ ప్రవీణ్‌ను వివరణ కోరగా రూ.40 లక్షలతో అంచనాలు తయారీ చేసి పంపామని, నిధులు రాగానే పనులు పూర్తి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి

రోడ్డు పక్కనే చెత్త

పలాస మండలం కిష్టుపురం ప్రధాన వీధిలో రోడ్డు పక్కనే చెత్త వేస్తున్నారు. అక్కడే ఉన్న కాలువలో ప్లాస్టిక్ వస్తువులు, వాటర్ సీసాలు పడేస్తుండటంతో పరిసర ప్రాంతాలు అధ్వానంగా తయారయ్యాయి. గ్రామమంతా శుభ్రంగా ఉన్నా ఈ ఒక్క చోటే దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీన్ని పంచాయతీ అభివృద్ధి అధికారి సాయి దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి, పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 8008574279 9063144707

? ఇచ్ఛాపురం పురపాలక సంఘ కార్యాలయ ముఖద్వారం వద్ద రోడ్డు శిథిలమైంది. - బి.ప్రకాష్‌రావు, ఇచ్ఛాపురం

★ ప్రత్యేక నిధులతో సమస్యను పరిష్కరిస్తాం. - నల్లి రమేష్, పుర కమిషనర్, ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

మురుగు తొలగింపు

ఇచ్ఛాపురం వికేసీ శివారులో రైలు పట్టాలకు దిగువ నడక మార్గం (తూము)లో మురుగునీరు నిలిచిపోయింది. ఈ సమస్యపై ఆదివారం 'ఈనాడు'లో 'ప్రమాదమని చెప్పినా.. పట్టించుకోరే' శీర్షికన ప్రచురితమైన చిత్ర కథనానికి స్థానిక పెద్దలు స్పందించారు. ప్రజలు పట్టాల దిగువగా రాకపోకలు సాగించేందుకు వీలుగా తూములో మురుగునీటిని యంత్రాలతో తోడించారు. ఎం.రాంబాబు, కె.గోపి, కె.కృష్ణ, కురయ్య, శంకర్ పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

గిరిజనులకు గొంతు తడుపుతోంది

మండలంలోని పలు గిరిజన గ్రామాలకు ఒడిశాకు చెందిన గ్రామ సేవక్ సేవా సంఘం సమకూర్చిన తాగునీటి పథకం గిరిజనులకు గొంతు తడుపుతోంది. కొండల పాద భాగాల్లో సిమెంటుతో నీటి కుండీలు నిర్మించి అందులోకి చేరిన చెలమల నీరు నిల్వ అయి అక్కడి నుంచి గ్రామాలకు గొట్టాల ద్వారా సరఫరా అవుతుంది. విద్యుత్తు సరఫరా అవసరం లేకుండా నిరంతరం నీరు వస్తోంది. ఈ సౌకర్యం సాబకోట పంచాయతీ మాణిక్యపట్నం, బిత్తరబంద, సింగుపురం, చొంపాపురం, చినరంగుమటియా, పెద్దరంగుమటియా, డబార్సింగి, గోపాలసాయి, పరింగసాయి, కుమ్మరకుట్టి, కొంటాసాయిలో నెలకొల్పారు. – న్యూస్‌టుడే, మందస

వచ్చే విద్యాసంవత్సరం నుంచి అందుబాటులోకి..

మందస మండలం సరిహద్దు ప్రాంతం డబార్సింగి వద్ద రూ.2.30 కోట్లతో నిర్మిస్తున్న ప్రధానమంత్రి జన్‌మన్ వసతి గృహం భవన సముదాయం పనులు పూర్తి కావస్తున్నాయి. ప్రస్తుతం తెలుపు సున్నం వేస్తున్నారు. లోపలి పనులు చకచకా జరుగుతున్నాయి. వచ్చే విద్యా సంవత్సరానికి ప్రారంభం కానుందని ఎంఈవో లక్ష్మణరావు తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

మద్యం సీసాల పట్టివేత

వజ్రపుకొత్తూరు: అమలపాడుకు చెందిన పి.జోగారావు అక్రమంగా 38 మద్యం సీసాలు తరలిస్తుండగా శనివారం పోలీసులు పట్టుకున్నారు. పూండి నుంచి మద్యం సీసాలు తీసుకెళ్తుండగా అమలపాడు మార్గమధ్యలో పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నిహార్ తెలిపారు.

మందస పోస్టాఫీసులో ఆధార్ సేవలు

మందస, న్యూస్‌టుడే: స్థానిక పోస్టాఫీసులో ఆధార్ సేవలు అందిస్తున్నట్లు పోస్టుమాస్టరు భాస్కరరావు తెలిపారు. కొత్తగా ఆధార్ చేసుకునే వారికి ఉచిత సేవలు లభిస్తాయన్నారు. ఐదు నుంచి 17 సంవత్సరాల వారు బయోమెట్రిక్ నవీకరణ ఉచితంగా చేసుకోవచ్చన్నారు. బయోమెట్రిక్ వివరాల్లో మార్పులకు రూ.100, డెమోగ్రాఫిక్ వివరాల్లో మార్పులకు రూ.50 చెల్లించాల్సి ఉంటుందన్నారు.

బీసీ సింహగర్జనకు తరలిరండి

ఇచ్ఛాపురం: భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించే బీసీ సింహగర్జనకు బీసీలంతా తరలిరావాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ బాధ్యుడు బి.మురళి పిలుపునిచ్చారు. ఇచ్ఛాపురంలో పార్టీ కార్యాలయం వద్ద శనివారం బీసీ సింహగర్జన గోడప్రతులు ఆవిష్కరించారు. 22న విజయవాడ నాగార్జున విశ్వవిద్యాలయం పులే-అంబేడ్కర్ ప్రాంగణంలో మధ్యాహ్నం 2 గంటలకు శ్రీకృష్ణ, జాంబవతి కల్యాణవేడుకలతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు.

శ్మశానవాటిక పరిశీలన

పరిసరాలు పరిశీలిస్తున్న తహసీల్దార్ కల్యాణచక్రవర్తి, కమిషనర్ శ్రీనివాసులు, పురాధ్యక్షుడు గిరిబాబు

పలాస, న్యూస్‌టుడే: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో కేటీ రోడ్డులోని క్రిస్టియన్, ముస్లిం సంయుక్త శ్మశానవాటికను తహసీల్దార్ కల్యాణచక్రవర్తి, కమిషనర్ శ్రీనివాసులు, పురాధ్యక్షుడు గిరిబాబు శనివారం పరిశీలించారు. శ్మశానవాటికను ఆక్రమించేశారంటూ ఇటీవల జరిగిన గొడవ విదితమే. ఇందులో భాగంగా ఆక్రమణలు తొలగించాలని క్రైస్తవ, ముస్లిం నాయకులు శ్రీకాకుళంలో జరిగిన మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆయన ఆదేశాల మేరకు పలాస తహసీల్దార్, కమిషనర్ రికార్డులు పరిశీలించారు. నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. సర్వేయర్ గిరి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

శివాలయం నిర్మాణానికి శ్రమదానం

ఎర్రముక్కాంలో శివాలయం నిర్మాణానికి గ్రామస్థులు, శివభక్తులు, మహిళలు శ్రమదానం నిర్వహించారు. శనివారం ఆలయ నిర్మాణానికి సంబంధించిన ప్రధాన పనులు జరుగుతుండగా ఈ కార్యక్రమం నిర్వహించారు. – న్యూస్‌టుడే, సోంపేట

పాండురంగ విగ్రహాలకు స్వాగతం

మశాఖపురంలో నిర్మిస్తున్న పాండురంగ ఆలయంలో కొలువుదీర్చనున్న విగ్రహాలు గ్రామానికొచ్చాయి. స్థానిక భక్తులు పూర్ణ కుంభాలు, మేళతాళాలతో ప్రత్యేక పూజలు చేపట్టి స్వాగతం పలికారు. త్వరలో ప్రతిష్ఠించనున్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

భక్తిశ్రద్ధలతో సంతోషిమాతకు పూజలు

అకరభద్రలో సంతోషి మాతకు శనివారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచి ఉపవాస దీక్షలు చేశారు. సాయంత్రం అమ్మవారికి తిరువీధి నిర్వహించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

స్పందిస్తున్న హృదయాలు

కొండపూరుకు చెందిన మూడేళ్ల బాలుడు అడ్డి భువన్, నాన్నమ్మ తులసమ్మ విద్యుత్తు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో వచ్చిన 'కన్నపేగుకు కష్టం.. కోరుతోంది సాయం..!' కథనానికి పలువురు స్పందించి ముందుకు వచ్చారు. శనివారం పూండికి చెందిన యువతరం సేవాసమితి సభ్యులు గ్రామానికి వెళ్లి క్షతగాత్రులను కలిసి కుటుంబ సభ్యులకు రూ.27వేలు ఆర్థిక సాయం చేశారు. సంఘ అధ్యక్షుడు చింత మురళి, సభ్యులు లక్ష్మణరావు, పుష్పలత, దుర్గారావు, వంశీ, వినయ్, గురుమూర్తి, ధనరాజు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

విద్యార్థి భవితను తీర్చిదిద్దేలా ప్రభుత్వ బడులు

ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

ఇచ్ఛాపురం: విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు ఉచిత పథకాల ద్వారా తల్లిదండ్రులకు భారం లేకుండా చదువులు అందిస్తున్న ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించాలని ఇచ్ఛాపురం పురపంజావీధి ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు కోరారు. ఈ మేరకు బడి బాట కార్యక్రమాన్ని శనివారం పంజా, చిన్నాకుల, జగన్నాథస్వామి ఆలయ, రథంవీధుల్లో నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ప్రదర్శనగా వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కోఆప్షన్ సభ్యుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయండి.. కవిటి గ్రామీణం: సమగ్రశిక్షా పథకం కింద నియమితులైన తాత్కాలిక బోధకుల విషయంలో తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని పథకం జిల్లా ఆర్ట్ క్రాఫ్ట్ హెల్త్ అండ్ పీఈటీ అడ్వైజర్ బి.రమేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన కవిటిలో ఓ ప్రకటన విడుదల చేశారు.

మలుపులు.. కానరాని సూచికలు

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని గ్రామీణ, తీరప్రాంత గ్రామాల రహదారులు చాలా వరకు మలుపులతో ప్రమాదకరంగా ఉన్నాయి. చాలా చోట్ల వేగ నియంత్రికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో ఆయా ప్రాంతాల్లో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా ఇరువైపులా పెరిగిన పొదలతో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. అక్కడక్కడ ఉన్న హెచ్చరిక బోర్డులపై పీటితో మూసుకుపోతున్నాయి.

తామాడపేట రహదారిలో ప్రమాదకర మలుపు

ఇదీ పరిస్థితి

✧ వజ్రపుకొత్తూరు మండలంలోని అక్కుపల్లి నుంచి గుణపల్లి రహదారిపై ఎక్కడా సూచిక బోర్డులు కానరావు. ఎన్‌పీరోడ్డు నుంచి అమలపాడు, పూండి నుంచి కంబాలరాయుడుపేట, పీఎంపురం- పల్లివూరు, రెయ్యిపాడు రోడ్డు నుంచి కొండవూరు ప్రాంతాల్లో ఇదే పరిస్థితి.

✧ మందస మండలంలోని హరిపురం-బహుడపల్లి, హరిపురం కూడలి-రట్టి, రట్టి రోడ్డు-లింబుగాం, హరిపురం రోడ్డు-లోహరిబంద గ్రామాలకు వెళ్లే రహదారులు ప్రమాదాలకు నిలయంగా మారాయి.

✧ ఇచ్ఛాపురం మండలం బూర్జపాడు-డొంకూరు, ఈదుపురం-జగన్నాథపురం, కొఠారి-బరంపురం, సోంపేట-కంచిలి-కవిటి, మకరంపురం మీదుగా కవిటి, జాతీయ రహదారి నుంచి కత్తివరం, శ్రీరాంపురం వెళ్లే రహదారులపై మలుపులు ఎక్కువగా ఉన్నాయి.

ప్రమాద ఘటనలు

● పూండి రెయ్యిపాడు మధ్య మలుపులో మూడేళ్ల కిందట ప్రైవేట్ బస్సు, ద్విచక్రవాహనం ఢీకొని ఇద్దరు యువకులు మృతిచెందారు. ● పూండి నుంచి బెండిగేటు వెళ్లే ప్రధాన రోడ్డులో బెండిగేటు సమీప మలుపు వద్ద ట్రాక్టర్-ద్విచక్ర వాహనం ఢీకొని కొండవూరుకు చెందిన కొరికాన చైతన్య అనే యువకుడు మృతిచెందాడు. ● ఇచ్ఛాపురం మండలం ఈదుపురం-జగన్నాథపురం మధ్య రోడ్డు మలుపు వద్ద జరిగిన ప్రమాదంలో అరకభద్రకు చెందిన ఆర్మీ జవాన్ మృతిచెందాడు.

ప్రత్యేక దృష్టి

మలుపులతో ఉన్న ప్రధాన రహదారులపై దృష్టిసారించి సూచిక బోర్డులు, వేగ నియంత్రికలు ఏర్పాటుకు కృషిచేస్తాం. ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

– జగదీశ్, జేఈ, ఆర్‌అండ్‌బీ శాఖ, పలాస

'మురుగు సమస్యను త్వరగా పరిష్కరిస్తా'

ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న లోళ్ల రాజేష్

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: నాలుగు, ఐదు వార్డుల ప్రజలు ఇబ్బందిని తొలగించేందుకు మురుగు, చెత్త నిల్వలను తరలించే ఏర్పాటుచేస్తానని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి లోళ్ల రాజేష్ హామీ ఇచ్చారు. ఇచ్ఛాపురం పుర పరిధిలోని 4, 5వార్డుల్లో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని జనసేన నాయకుడు రోకళ్ల భాస్కరరావు ద్వారా తెలుసుకున్న రాజేష్ శనివారం పర్యటించారు. ప్రజలను నేరుగా కలుసుకుని సమస్యలు తెలుసుకున్నారు. రోడ్లు, తాగునీరు, వీధిదీపాల సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కృష్ణ, ప్రభాకర్, నాని, సుజిత్, బాలు పాల్గొన్నారు.

చలో విజయవాడ విజయవంతానికి పిలుపు.. కవిటి గ్రామీణం: యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 17న చలో విజయవాడ యూటీఎఫ్ రణభేరిని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీప్రకాష్ పిలుపునిచ్చారు. సీహెచ్ కపాసుకుద్ది జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద శనివారం ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాస్‌తో కలిసి 'మన ఊరి బడిని కాపాడుకుందాం' కరపత్రాలు ఆవిష్కరించారు.

వైకాపా ప్రతినిధులను అవమానించారంటూ రభస

ఒకరినొకరు తోసుకుంటున్న నాయకులు

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండపల్లి పంచాయతీలో అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభోత్సవానికి సర్పంచి, జడ్పీటీసీ సభ్యులకు ఆహ్వానించలేదని, వైకాపా ప్రజాప్రతినిధులంటే కనీసం లెక్కలేదా అని ఎంపీపీతోపాటు ఆ పార్టీ నాయకులు అధికారులను నిలదీశారు. శనివారం మండల పరిషత్తు సమావేశ మందిరంలో ఎంపీపీ బోర పుష్ప అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ వేదికపై పీఏసీఎస్ అధ్యక్షుడు బాబ్జీ కూర్చోవడంతో ఈదుపురం సర్పంచి నర్తు ప్రసాద్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ లేకుండా ఎలా వేదికపై కూర్చుంటారని నిలదీశారు. ఈదుపురం ఉప ఎంపీపీ దువ్వ వివేకానంద రెడ్డి తెదేపా నేతలను గట్టిగా నిలదీయడంతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఇరుపార్టీల నాయకుల మధ్య వాగ్వాదం పెరిగి ఒకరిని ఒకరు తోసుకొనే స్థాయికి చేరింది. ఎంపీడీవో వై.ప్రభాకరరావుతోపాటు ఇతర అధికారులు సర్దిచెప్పడంతో సద్దుమణిగింది. అనంతరం వైకాపా నాయకులు సభ నుంచి వాకౌట్ చేశారు.

మంత్రుల దృష్టికి సమస్యలు

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కిడ్నీ వ్యాధి తీవ్రతను రాష్ట్ర మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన సానుకూలంగా స్పందించారని రైజ్ సంస్థ అధినేత డా.ప్రవీణ్ పుల్లట తెలిపారు. వ్యాధి తీవ్రతను, ప్రభుత్వం ద్వారా చేపట్టాల్సిన చర్యలను లోకేశ్‌కు నివేదించగా ఆయన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు పంపించారన్నారు. సత్యకుమార్ వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. నియోజకవర్గంలో 4 డయాలసిస్ యూనిట్లు నెలకొల్పాలని కోరగా.. మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.

(c) eenadu

టెక్కలి

●టెక్కలి ●నరసన్నపేట ●పాతపట్నం

ముక్కంటి పూజకు ఆలయాల ముస్తాబు

జలుమూరు, టెక్కలి పట్టణం, కొత్తూరు, మెళియాపుట్టి, పాతపట్నం, సారవకోట, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినానికి టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా శివాలయాలు ముస్తాబయ్యాయి. వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. చలువ పందిళ్లు, విద్యుద్దీపాల కాంతులతో క్షేత్రాలు సుందరంగా మారాయి.

పుష్పాలంకరణలో శ్రీముఖలింగేశ్వరస్వామి

శ్రీముఖలింగంలో నేటి కార్యక్రమాలు

ఆదివారం వేకువజామున 3 గంటలకు స్వామిని సుప్రభాతసేవతో మేల్కొలిపి, ఆలయ శాశ్వత ధర్మకర్త పర్లాఖెముండి యువరాణి కల్యాణ గజపతి నారాయణ మహదేవవర్మ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు. రాత్రి 9 గంటల నుంచి 12:30 గంటల వరకు లింగోద్భవం జరుగుతుంది. ఆలయ శిఖరం పైన దీపం వెలిగిస్తారు. గజవాహనంపై పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను ఊరేగిస్తారు.

రావివలస ఎండల మల్లన్నక్షేత్రం

పటిష్ఠ భద్రత..

శ్రీముఖలింగంలో మహాశివరాత్రి, పడియ, మహా పడియ దినాల్లో రోజుకు 600 మందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు. 10 డ్రోన్ కెమెరాలు, ఆలయ ప్రాంగణంలో 16 సీసీ కెమెరాలు, వంశధార నది వరకు మరో 57 సీసీ కెమెరాలు అమర్చారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షిస్తుంటారు. స్వామి చక్రతీర్థ స్నాన ఘట్టానికి 1,600 మంది పోలీసులు, 24 రోప్ పార్టీలతో విధులు నిర్వహించనున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు.

వేడుకలకు సిద్ధమైన శ్రీముఖలింగేశ్వరస్వామి దేవాలయం

వైభవంగా కల్యాణం

జలుమూరు, న్యూస్‌టుడే: లింగాలవలస గ్రామంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శనివారం రాత్రి కల్యాణం నిర్వహించారు. గ్రామ పురోహితుడు పురిపండ రమణమూర్తిశర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. దంతినాల శ్రీరాములు ఆచారి, వెంకటరమణ ఆచారి, గానుగుల నాగమధు ఆచారి దంపతులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

సారవకోట, న్యూస్‌టుడే: కోదడ్డపనస గ్రామ సమీప కొండపై కొలువైన అయ్యప్ప స్వామికి శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. శ్రీకాకుళానికి చెందిన గణేష్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు సింహాచలం ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: శ్రీముఖలింగంలో కరకట్టపై ఇటీవల సీసీ రహదారి నిర్మించారు. ఆ ప్రాంతంలో విద్యుద్దీపాలు ఏర్పాటు చేయలేదు. దీంతో రాత్రివేళల్లో వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించాలి.
- రాజశేఖర్, గ్రామస్థుడు

◆ శ్రీముఖలింగేశ్వరుని ఆలయమంతా విద్యుద్దీపాలు ఉన్నాయి. కరకట్టపై ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. **- సూర్యారావు, విద్యుత్తు శాఖ ఏఈ, జలుమూరు** - న్యూస్‌టుడే, జలుమూరు

బహుళ నిష్ప్రయోజనం..!

– న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

వైకాపా హయాంలో పంటకు గిట్టుబాటు ధర వచ్చేంత వరకు నిల్వ చేసేందుకు బహుళ ప్రయోజన సౌకర్య గోదాంలు నిర్మించారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నుంచి ఒక్కో భవనం నిర్మాణానికి రూ.40 లక్షలు వెచ్చించారు. పనులు పూర్తయినా ప్రారంభించక పోవడంతో వినియోగానికి దూరంగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, కూటమి పాలకులు స్పందించి భవనాలను ప్రారంభించి రైతు సంఘాలకు అప్పగించాలని పలువురు కోరుతున్నారు.

కరకవలసలో నిరుపయోగంగా గోదాం

నెరవేరని లక్ష్యం

గోదాంలను అద్దెకు ఇచ్చి పీఏసీఎస్‌లకు ఆదాయం సమకూర్చడమే లక్ష్యంగా పనులు ప్రారంభించారు. నాబార్డు సమకూర్చిన నిధులతో భవనాల నిర్మాణాలకు పీఏసీఎస్‌లు ఆమోదం తెలిపాయి. కొన్ని చోట్ల నిర్మించలేదు. మరికొన్ని చోట్ల పూర్తయినా వినియోగంలోకి తీసుకురాలేదు. దీంతో గోదాంలకు అద్దె రాలేదు సరికదా తీసుకున్న రుణానికి వడ్డీ ఎక్కువ కట్టాల్సిన పరిస్థితి నెలకొంది. వ్యవసాయ ఉత్పత్తులను పొలాల్లోనే దళారులు కొనుగోలు చేస్తున్నారు. గిట్టుబాటు ధర రాకపోయినా తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు వారికి విక్రయిస్తున్నారు.

గుత్తేదారులు అప్పగించలేదు: పనులు ప్రారంభించిన కేంద్రాలు దాదాపుగా పూర్తయ్యాయి. గుత్తేదారులు భవనాలు అప్పగించలేదు. పీఏసీఎస్‌లకు అందిస్తే ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాం. **- మురళీకృష్ణ, డీసీవో, శ్రీకాకుళం**

పాతపట్నం నియోజకవర్గంలో పరిస్థితి

◆ ఎల్ఎన్‌పేట మండలం మోదుగువలస పునరావాస కాలనీ, కరకవలస, చొర్లంగి సచివాలయాల పరిధిలో భవనాల నిర్మాణం చేపట్టారు. దాదాపుగా పూర్తయినా ప్రారంభించలేదు. ◆ పాతపట్నంలో ఏఎంసీ సముదాయంలో పనులు చేపట్టగా బిల్లుల చెల్లింపుల్లో జాప్యంతో ముందుకు సాగలేదు. మిగిలిన ఐదు చోట్ల నిర్మాణాలు ప్రారంభించలేదు. ◆ హిరమండలం పరిధి ఎం.ఎల్.పురంలో నిర్మాణం చేపట్టారు. మిగిలిన సచివాలయాలకు సంబంధించి అడుగులు పడలేదు. ◆ మెళియాపుట్టి మండలంలో మెళియాపుట్టి, గొప్పిలి గ్రామాల్లో ప్రారంభానికి నోచుకోలేదు. అద్దెకు ఇస్తామని అధికారులు ప్రకటన చేసినా ఫలితం లేకుండా పోయింది. ◆ కొత్తూరు మండలంలో 8 కేంద్రాలకు ప్రతిపాదనలు పంపించినా ఒక్కటీ మంజూరు కాలేదు.

అమర జవాన్లకు నివాళి

నరసన్నపేట, న్యూస్‌టుడే: పుల్వామా మారణకాండలో అమరులైన వీర జవాన్లకు శనివారం నివాళులర్పించారు. సత్యవరం కూడలి వద్ద పారా మిలటరీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రదర్శనను ఎస్సై బి.గణేష్ ప్రారంభించారు. వీర జవాన్లకు అంజలి ఘటిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు జి.శ్రీనివాసరావు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

అంజలి ఘటిస్తున్న ఎస్సై గణేష్, పారా మిలటరీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు



తొట్టె వెలవెల.. పశువుల విలవిల

ప్రభుత్వం ఉన్నత ఆశయంతో వేసవిలో పాడి పశువులకు, పక్షులకు తాగునీరందుబాటులో ఉంచేందుకు గ్రామాల్లో తొట్టెలు నిర్మించింది. పనులు చేపట్టేందుకు ఉపాధిహామీ పథకం నుంచి ఒక్కో దానికి రూ.34 వేలు చొప్పున ఖర్చు చేశారు. జలుమూరు మండలంలో 18 నిర్మించగా ఎక్కడా నీరు నింపిన దాఖలాలు లేవు. రామయ్యవలస వద్ద నిరుపయోగంగా ఉన్న నీటి తొట్టెను చిత్రంలో చూడొచ్చు. చర్యలు తీసుకుంటామని ఏపీవో శేఖర్ తెలిపారు.
– న్యూస్‌టుడే, జలుమూరు

ఎత్తు తక్కువ.. ప్రమాదం ఎక్కువ

నరసన్నపేట మండలం బాడాం కాళింగపేట వీధిలో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. చేతికి అందినంత ఎత్తులో ఉండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఉర్లాం విద్యుత్తు ఉపకేంద్రం ఏఈ బాలకృష్ణ వద్ద ప్రస్తావించగా.. సమస్యను పరిష్కరిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

గోడ శిథిలం.. ఇక్కట్లకు నిలయం

సారవకోటలోని ఐసీడీఎస్ కార్యాలయ రక్షణ గోడ తిత్లీ తుపాను సమయంలో రెండు చోట్ల కూలిపోయింది. ఏళ్లు గడుస్తున్నా తిరిగి నిర్మించక పోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు వాపోతున్నారు. సెలవు రోజుల్లో మూగజీవాలు లోపలికి వచ్చి, మొక్కలు తినేస్తున్నాయని చెబుతున్నారు. ఈ విషయాన్ని ఐసీడీఎస్ పీవో సీహెచ్.వంశీప్రియ వద్ద ప్రస్తావించగా.. సమస్యను ఉన్నతాధికారులకు నివేదించినట్లు చెప్పారు. – న్యూస్‌టుడే, సారవకోట

మురుగుమయం.. రోగాల భయం

నందిగాం మండలం దేవుపురం పంచాయతీ కొండతెంబూరు ఎస్సీ కాలనీలో అపారిశుద్ధ్యం తాండవిస్తోంది. కాలువ వ్యవస్థ లేకపోవడంతో వీధిలో మురుగు నిల్వ ఉండి దుర్వాసన, దోమల బెడదతో రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు జారి పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. పారిశుద్ధ్య పనులు చేపడతామని పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ స్పష్టం చేశారు. – న్యూస్‌టుడే, నందిగాం

కళ్లద్దాల పంపిణీ

నందిగాం, న్యూస్‌టుడే: నర్సిపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులకు ఆప్తాల్మిక్ అధికారి రంగారావు శనివారం కళ్లద్దాలు పంపిణీ చేశారు. మండలంలో ఇప్పటి వరకు 127 మంది అందించినట్లు తెలిపారు. హెచ్ఎం వెంకటరమణ పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

నందిగాం, కొత్తూరు, న్యూస్‌టుడే: నందిగాంలో పాతపట్నం అమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఉదయం విశేష పూజలు చేపట్టి, మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ★ కృష్ణాపురంలోని శ్రీనీలకంఠేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా పందిరి రాట వేశారు. అనంతరం కొత్తూరుకు చెందిన మహిళలు లలితా పారాయణం చేశారు. ఆలయ ధర్మకర్తలు బూర్లె శ్రీనివాసరావు, కృష్ణారావు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతికి కృషి

పాతపట్నం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థుల ఉత్తమ ఫలితాలకు తల్లిదండ్రులు కృషి చేయాలని పాతపట్నం పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.వైకుంఠరావు కోరారు. తిడ్డిమి, సుందరాడ గ్రామాల్లో శనివారం పర్యటించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు అప్పారావు, విజయ్‌కుమార్, గోవిందరావు పాల్గొన్నారు.

29 శాతం ఐఆర్ ప్రకటించాలి

పోలాకి, న్యూస్‌టుడే: పోలాకి ఎమ్మార్సీలో యూటీఎఫ్ మండల శాఖ కార్యవర్గ సమావేశం జరిగింది. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ.. 29 శాతం ఐఆర్ ప్రకటించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోస్టు కార్డు ఉద్యమంలో అందరూ పాల్గొనాలని కోరారు.

భవిష్యత్తు క్వాంటం టెక్నాలజీదే

నరసన్నపేట: క్వాంటం టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలని హైదరాబాద్ యూనివర్సిటీ సహాయ ప్రొఫెసర్ యాళ్ల రామచంద్రరావు పేర్కొన్నారు. శ్రీజ్ఞానజ్యోతి పాఠశాలలో శనివారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తు క్వాంటం టెక్నాలజీదేనని తెలిపారు. యాజమాన్య ప్రతినిధులు రామారావు, భాస్కరరావు ఉన్నారు.

విద్యా లక్ష్యాలు చేరుకోవాలి

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: జాతీయ విద్యా విధానంలోని లక్ష్యాలు చేరుకోవాలని మండల విద్యాశాఖాధికారి-2 ఎం.పద్మానాభరావు తెలిపారు. చాపర జి.ప.ఉన్నత పాఠశాల (పీఎంశ్రీ)ను శనివారం ఆయన సందర్శించారు. డిజిటల్ గ్రంథాలయం, మౌలిక వసతులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఏకో క్లబ్స్ నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. హెచ్ఎం ఎస్.వ్యాసగీత ఉన్నారు.

నిరంతర సాధనతోనే విజయం

సోంపేట, న్యూస్‌టుడే: నిరంతర సాధన, సంకల్ప బలం విజయానికి సోపానాలని ప్రముఖ మనోవికాస నిపుణుడు రాంబుడ్డి గణపతి అన్నారు. కొర్లాం జాగృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం జలుమూరు మండలం శ్రీముఖలింగం ఉన్నత పాఠశాలలో మనోవికాస తరగతులు నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు పి.సూర్యప్రభాకరరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గణపతిని సన్మానించారు.

సాగునీటికి ఐక్య ఉద్యమం అవసరం

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కొండపేట ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటికి ఐక్య ఉద్యమం అవసరమని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఈశ్వరరావు పిలుపునిచ్చారు. లిఫ్ట్ ఇరిగేషన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో నీలంపేట పంచాయతీ గుంట జగన్నాథపురంలో శనివారం రైతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘ జిల్లా కార్యదర్శి బగాది వాసు, రెడ్డి లక్ష్మణరావు, సనపల నారాయణరావు, అప్పన్న, రొక్కం తులసీ పాల్గొన్నారు.

ప్రదర్శనగా వెళ్తున్న స్థానికులు

ఆలయ అభివృద్ధికి సహకారం

పాతపట్నం, న్యూస్‌టుడే: శ్రీనీలమణిదుర్గమ్మ ఆలయాభివృద్ధి సరాళి గ్రామానికి చెందిన యజ్జల నరసయ్య ముందుకొచ్చారు. ఆలయం ప్రాంగణంలో విద్యుత్తు దీపాల ఏర్పాటుకు రూ.20 వేల విలువైన స్తంభాలు వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ అక్కంద్ర సన్యాసిరావు, తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షుడు సైలాడ సతీష్, మధుబాబు, శ్యామలరావు పాల్గొన్నారు.

ట్రాక్టర్ తొట్టెలు మంజూరు

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: మండలంలోని ప్రధాన గ్రామాల్లో చెత్త సేకరణ ఇబ్బందులు తీరనున్నాయి. ఇందులో భాగంగా ట్రాక్టర్ తొట్టెలు మంజూరయ్యాయి. మెళియాపుట్టి, చాపర పంచాయతీలకు రెండు ట్రాక్టర్లు, తొట్టెలు శనివారం చేరుకొన్నాయి.

వైపీఎల్‌కు రంగం సిద్ధం

నరసన్నపేట, న్యూస్‌టుడే: నరసన్నపేటలో ఎర్రన్నాయుడు ప్రీమియం లీగ్ (వైపీఎల్) క్రికెట్ టోర్నమెంట్‌కు రంగం సిద్ధమైంది. మహా శివరాత్రి సందర్భంగా జూనియర్ కళాశాల మైదానంలో డేఅండ్‌నైట్ మ్యాచ్‌లు జరుగుతాయి. క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధి గొద్దు చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరుకానున్నారు. జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో చివరి దశకు ఎంపికైన 17 జట్లను ఇప్పటికే గుర్తించామని చిట్టిబాబు తెలిపారు.

పోడు భూముల్లో నిర్మాణం సరికాదు

కొత్తూరు, న్యూస్‌టుడే: పోడు భూముల్లో మెగా తాగునీటి పథకం ట్యాంకు నిర్మించి, తమను ఇబ్బందులకు గురి చేయొద్దని మెట్టూరుగూడ గిరిజనులు డిమాండ్ చేశారు. పనులకు సంబంధించి అధికారులు శనివారం స్థల పరిశీలనకు వచ్చారు. వారిని అడ్డుకుని నిరసన తెలిపారు. దీంతో పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి.

మెట్టూరుగూడలో నిరసన తెలుపుతున్న గిరిజనులు

మెళియాపుట్టి విద్యార్థుల ప్రతిభ

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో మెళియాపుట్టి నలంద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. విజయవాడలో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో మన కల్యాణ వేదిక ప్రాంగణంలో శనివారం వీటిని నిర్వహించారు. 2వ తరగతి విద్యార్థి జోగారావు, 4వ తరగతికి చెందిన కృష్ణవేణి ప్రధాన్, 7వ తరగతి చదువుతున్న జానం భానుప్రియ ప్రతిభ కనబరిచారు. పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

అబాకస్ పోటీల్లో సత్తాచాటిన భానుప్రియ



వేద విశ్వవిద్యాలయం పనులపై కమిటీ

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ రోణంకి ఉమ అధ్యక్షతన జరిగింది. తర్లిపేట పంచాయతీ తర్లికొండపై సర్వే నంబరు 36/01లో 209.84 ఎకరాల్లో వేద విశ్వవిద్యాలయానికి 2016 నవంబరులో శంకుస్థాపన చేశారు. ఈ పనులు జాప్యం, ఇతర అంశాలను జియ్యన్నపేట ఎంపీటీసీ సభ్యుడు నంబాళ్ల రాజశేఖర్ ప్రస్తావించారు. దీనిపై కమిటీ వేసేలా తీర్మానం చేశారు. మండలంలో సిటిజన్ ఈకేవైసీలు సుమారు నాలుగువేల వరకు ఉన్నందున పూర్తి చేసేందుకు సహకరించాలని ఎంపీడీవో ఫణీంద్రకుమార్ విజ్ఞప్తి చేశారు.

సమస్య వివరిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు నంబాళ్ల రాజశేఖర్

కదిలించిన కథనాలు

నరసన్నపేట, టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాల్లో ప్రజలు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడేవారు. వారి కష్టాలకు 'ఈనాడు' అక్షర రూపమివ్వడంతో యంత్రాంగం కదిలింది. అభివృద్ధి పనులు చేపట్టడంతో ఆయా ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్పందనకు వందనం

మురుగు బాధ తీరింది

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ ప్రకాశ్‌నగర్ కాలనీ రామమందిరం సమీపంలో మురుగు నిలిచి పోవడంతో స్థానికులు ఇబ్బందులు పడేవారు. సమస్యపై 'మురుగు ముందుకెళ్లదు', 'ఇక్కడ ముక్కు మూయాల్సిందే' శీర్షికలతో కథనాలు వెలువడ్డాయి. దీంతో రూ.3.50 లక్షల నిధులతో అధికారులు కాలువలు నిర్మిస్తున్నారు.

ఎట్టకేలకు దారి మారింది

జలుమూరు, న్యూస్‌టుడే: శ్రీముఖలింగంలో ఏటా జరిగే మహా శివరాత్రి ఉత్సవాల్లో భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 8న ప్రచురితమైన 'శివ శివా.. సమస్యలు కనవా..?' కథనానికి అధికారులు స్పందించారు. స్వామి చక్రతీర్థ స్నాన ఘట్టానికి వెళ్లే మార్గాన్ని యంత్రాలతో బాగు చేయించారు. మరుగుదొడ్లు వినియోగంలోకి తీసుకొచ్చారు. ★ జర్జంగి- పింద్రువాడ మార్గంలో చల్లవానిపేట నుంచి శ్రీముఖలింగం వరకు ర.భ.శాఖ డీఈ తిరుపతిరావు ఆధ్వర్యంలో పనికిరాని మొక్కలు తొలగిస్తున్నారు.

రూ.30 లక్షలతో రోడ్డు నిర్మాణం

పోలాకి, న్యూస్‌టుడే: గుప్పిడిపేట నుంచి చినకొవిరిపేట రహదారి అధ్వానంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొనే వారు. దీనిపై పలుమార్లు కథనాలు ప్రచురితమవడంతో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి స్పందించారు. రూ.30 లక్షల నిధులు మంజూరు చేయించడంతో పనులు పూర్తయ్యాయి.

చినకొవిరిపేటకు వేసిన బీటీ రహదారి

రూ.4 లక్షలతో కాలువ పనులు

కొత్తూరు, న్యూస్‌టుడే: కొత్తూరు పంచాయతీలోని శ్రీకాకుళం రహదారిలో మురుగునీటి సమస్య పరిష్కారానికి కొత్తూరు సర్పంచి పడాల కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి మునకాల అప్పలరాజు చర్యలు చేపట్టారు. 'రోడ్డుపైకి మురుగునీరు', 'రహదారి కష్టాలు పట్టవా' శీర్షికలతో 'ఈనాడు'లో వచ్చిన కథనాలకు వారు స్పందించారు. రూ.4 లక్షలతో పనులు చేపడుతున్నారు.

సమస్యకు పరిష్కారం చూపారు

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మేజర్ పంచాయతీ శివశంకర్‌కాలనీ కూడలి వద్ద కాలువ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు కాలువల్లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.10లక్షలు మంజూరు కావడంతో సమస్యకు పరిష్కారం లభించింది.

సందడిగా ఫుడ్ ఫెస్టివల్

నరసన్నపేట, న్యూస్‌టుడే: సత్యవరం జి.ప.ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ సందడిగా సాగింది. బయట ఆహారం వద్దు.. ఇంటి ఆహారం ముద్దు అనే నినాదంతో విద్యార్థులు ప్రత్యేకంగా తయారు చేసిన వంటకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వంటకాల ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

(c) eenadu

శ్రీకాకుళం
●శ్రీకాకుళం ●ఆమదాలవలస ●ఎచ్చెర్ల

★ సరస్వతి: ఫంకీ ★ ఎస్‌వీసీ(రామలక్ష్మణ): మన శంకర



తెరపై ఈనాడు

రవర(ప్రసాద్ గారు ★ సన్‌మ్యాక్స్: సీతా పయనం ★ మారుతి : మనసంతా నువ్వే ★ కిన్నెర : విత్ లవ్ ★ కీర్తన : భర్తమహాశయులకు విజ్ఞప్తి ★ కీర్తిక : చిత్తా పచ్చా(ది రింగ్ ఆఫ్ రౌడీస్), అమరావతికి ఆహ్వానం ★ సూర్య : కపుల్ ఫ్రెండ్లీ – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

కూరగాయల ధరలు

శ్రీకాకుళం రైతుబజారులో కూరగాయల నిన్నటి ధరలు (కిలో రూపాయల్లో): ★ టమాటాలు 12 ★ వంకాయలు 26/36 ★ బెండ 42 ★ పచ్చిమిర్చి 60 ★ కాకర 40 ★ బీర 44 ★ క్యాలీఫ్లవర్ 15/20 ★ క్యాబేజీ బుట్ట 20 ★ క్యారెట్ 34 ★ దొండ 36 ★ బంగాళదుంపలు 18 ★ ఉల్లిపాయలు 20/24 ★ గోరుచిక్కుడు 44 ★ ఆనప 16 – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

కాలనీలో స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్ కూర్మారావు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: నగరంలో కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి పరిష్కరించాలని నగరపాలక సంస్థ అధికారులను కమిషనర్ హెచ్. కూర్మారావు ఆదేశించారు. శనివారం నగరంలోని డీసీసీబీ కాలనీ, ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాల తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

మహాశివరాత్రి వేడుకలకు ఆలయాల ముస్తాబు

గుడివీధిలోని ఉమారుద్రకోటేశ్వరాలయంలో పుష్పాలంకరణలో శివలింగం

శ్రీకాకుళం సాంస్కృతికం, ఆమదాలవలస గ్రామీణం,జి.సిగడాం, న్యూస్‌టుడే: నగరంలో బలగ నాగావళి తీరంలో కాలభైరవాలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు కాలభైరవ పీఠం వ్యవస్థాపకుడు గణేష్ స్వామి తెలిపారు. నాగావళి నది మధ్యలో సుమారు పది అడుగుల మృత్తిక శివలింగం ఏర్పాటు చేశామన్నారు. లింగోద్భవం సమయంలో అయిదు నదీ జలాలతో అభిషేకం, క్షీరాభిషేకం, పంచామృతాలు, విశేష పుష్పార్చన పూజలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే నదిలో ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. పాత శ్రీకాకుళంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో శివరాత్రి వేడుకలు నిర్వహించనున్నట్లు నిర్వాహక ప్రతినిధులు తెలిపారు. ★ ఆమదాలవలస మండల, పట్టణ ప్రాంతాల్లోని సంగమేశ్వరస్వామి, ఉమారామలింగేశ్వరస్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి, ఉమామహేశ్వరస్వామి ఆలయాల వద్ద భక్తుల రద్దీ దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ సత్యనారాయణ, ఎస్సై బాలరాజు ముందస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ★ జి.సిగడాం మండలం ఎందువ గ్రామ కొండపై వెలసిన శ్రీ కైలాసేశ్వర క్షేత్రంలో మూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి.

పొలాలకు నీరందేదెలా?

ఆమదాలవలస మండలం చెవ్వాకులపేట వద్ద పంటపొలాలకు సాగునీరందించే పిల్ల కాలువలో పూడిక, పనికిరాని మొక్కలు పేరుకుపోయి దిగువ ప్రాంత పంట లకు సాగునీరు అందడం లేదని కర్షకులు ఆవేదన చెందుతున్నారు. వాటిని తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఉపాధి ఏపీవో లక్ష్మీనర్సమ్మ వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు.

-న్యూస్‌టుడే,ఆమదాలవలస గ్రామీణం

ఊక లారీలపై కేసు

లావేరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై లావేరు మండలం బుడుమూరు సమీపంలో శనివారం పరిమితికి మించి ఊక తరలిస్తున్న రెండు లారీలను పోలీసులు సీజ్ చేశారు. వాహనచోదకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.అప్పలసూరి తెలిపారు.

ద్విచక్ర వాహనం చోరీపై.. లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలం బుడుమూరు గ్రామానికి చెందిన రేగాన మనోహర్‌కు చెందిన ద్విచక్రవాహనం ఇటీవల చోరీకి గురైంది. బాధితుడు శనివారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అప్పలసూరి తెలిపారు.

ముగ్గురి జూదరులపై.. శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను శనివారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై కె.రాము తెలిపారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం శిలగాం సింగువలసలో నిందితులను పట్టుకుని, రూ.5,940 నగదు, మూడు చరవాణులు స్వాధీనం చేసుకున్నామన్నారు.

మట్టి రోడ్డు కాదు..జాతీయ రహదారే

జాతీయ రహదారిపై లావేరు మండలం రావివలస సమీపంలో ఇరువైపులా మట్టి, ఇసుక పెద్ద ఎత్తున పేరుకుపోవడంతో వాహనదారులు రాకపోకలు సాగిచేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక వైపు పైవంతెన పనులు, మరోవైపు ఇరుకు రోడ్లపై ప్రయాణానికి అవస్థలు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో ప్రమాదాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై లావేరు ఎస్సై కె.అప్పలసూరి వద్ద ప్రస్తావించగా హైవే సిబ్బందికి తెలియజేసి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, లావేరు

వ్యర్థాలు తొలగించండి.. వ్యథ తీర్చండి

బూర్జ మండలం పెద్దలంకాం గ్రామంలో కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన, దోమల బెడద ఎక్కువైందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కాలువలో చెత్త తొలగించి, సీసీ కాలువ నిర్మించాలని కోరుతున్నారు. సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తిరుపతిరావు తెలిపారు.

– న్యూస్‌టుడే, బూర్జ

ఘనంగా వార్షికోత్సవం

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు పట్టణంలో గల శ్రీవేద పాఠశాలలో శనివారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. పాఠశాల డైరెక్టర్ బాబూరావు మాట్లాడుతూ సాధించిన విజయాలను తెలిపారు. ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త జేవీఆర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామకృష్ణ, సునీత, అప్పారావు తదితరులు ఉన్నారు.

గుండెపోటుతో సర్వేయర్ మృతి

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలం బుడతవలస సచివాలయంలో సర్వేయర్‌గా పని చేస్తున్న పొట్నూరు రఘునాథ్(51) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో శ్రీకాకుళంలోని ఆయన స్వగృహంలో మృతి చెందాడు. ఒక వైపు రీసర్వే మరోవైపు సచివాలయం పరిధిలో ఇంటింటి సర్వేలతో పాటు గత ప్రభుత్వ హయాంలో సర్వే పూర్తి చేసిన గ్రామాల్లో చాలా వరకు ఉమ్మడి ఎల్‌పీఎంలు కేటాయించడంతో తీవ్ర ఒత్తిడికి గురైనట్లు తోటి సర్వేయర్లు, కుటుంబాల సభ్యులు ఆరోపించారు. తహసీల్దారు జీవీఎల్ఈ శ్రీనివాసరావు, మండల సర్వేయర్ శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

(c) eenadu

ఆహా! ..ఏమి రుచి

aha@eenadu.in

జిల్ జిల్ జిలేబీ!

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదా! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

ఆలూతో

కావలసినవి

బంగాళదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమ పువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఆరేడు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలోకి ఈ పిండిని కొంత తీసుకుని.. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలాగి తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త కాస్తగా కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకట్రెండు నిమిషాలు నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించే 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోయింది.

ఇమర్తీ

కావలసినవి

మినపప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమ పువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినపప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంచేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో అంతే పరిమాణంలో నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. కాస్త పిండిని పేస్ట్రీ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనిచ్చి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చేస్తే సరిపోతుంది. చక్రటి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా తిప్పి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్లు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి ఉంచాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు చేర్చి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కొంత చొప్పున చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు ఆరోగ్యకరం కాదు కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచి స్టిక్స్' రెసిపీ..

చెఫ్ స్పెషల్

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పొడి, కారం - స్పూన్ చొప్పున, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, అల్లం ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పౌడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి పిండి తయారయ్యేలా మళ్లీ మళ్లీ కలిపి.. పక్కనుంచాలి. ఒక పావుగంట నానిన తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెల్లా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడుగ్గా స్టిక్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలూ ఒకే మందంలో ఉండేలా చూస్తే.. సమంగా వేగుతాయి. కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదకి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పౌడర్ పై చల్లి ఎగరేసినట్లు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలవుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పటి నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చేశారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికేదో థ్రిల్లర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూస్తున్నా. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్నే చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టినట్టయ్యింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనివ్వలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా.. ఆవాలు చిటపటమంటూ చిందులేస్తే ముఖాన పడ్తాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, భేషుగ్గా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరగాయ ముక్కలు వేసి మళ్లీ మూత పెట్టేశా. ఠంచనుగా నిమిషానికోసారి మూత తీసి, ఎడాపెడా కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పాతికసార్లు మూత తీయడం, కలపడం అయ్యాక.. కారం, ఉప్పు, పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెల్తురు రాదు. మళ్లీ మూతపెడితే చీకట్లో తీయలేనని.. ఒక కూనిరాగం తీయడం, ఒకసారి కలపడం చొప్పున ఐదారు నిమిషాలు కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి స్టవ్వు కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నల్లగా మాడిన ముక్కలు చూసి.. బెదిరిపోయా. నాన్న విసుక్కోడానికి బదులు 'బొగ్గుల్ని వేయించావా ఏంటి?' అని నవ్వడమే కాదు.. అంత మాడినా గమ్మున తినేశారు. అమ్మ వచ్చాక.. 'ఇన్ని ముక్కలకి కప్పు నూనె పోయాలి. గుళ్లో తీర్థం తీసుకున్నట్టు కూస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

పాఠకవంట

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించవచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో అప్పాలు చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.

– సి. అశ్వని, హైదరాబాద్

సమస్యల పరిష్కారానికే దర్బారు: ఎంపీ

రణస్థలం, న్యూస్‌టుడే : సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. శనివారం రణస్థలం మండలం సంచాంలో జరిగిన కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంచాంలో సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

వీరులారా.. వందనం

ఉగ్రవాదపు కుతంత్ర కుట్రలో భాగంగా పుల్వామా దాడిలో అమరులైన 40మంది వీర జవాన్లకు ఆమదాలవలస, శ్రీకాకుళం నియోజకవర్గాల వ్యాప్తంగా ఘన నివాళులర్పించారు. వారి సేవలను కొనియాడారు. భారత సైన్యం వేషధారణలో విద్యార్థుల నృత్యరూపకం ఆకట్టుకుంది.

– న్యూస్‌టుడే, గార (కె.మత్స్యలేశం), పొందూరు గ్రామీణం

పొందూరులో విద్యార్థుల మానవహారం

గార: కళింగపట్నం - మత్స్యలేశం పంచాయతీ పరిధిలో..

పునాది దశలో చేతులెత్తేశారు..

పొందూరు మండలం నందివాడ పంచాయతీ పరిధిలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఆరోగ్య కేంద్రం పనులు పునాదుల దశలోనే నిలిచిపోయాయి. దీంతో వైద్యానికి ఇబ్బందులు పడుతున్నామని, చిన్న సమస్యలకూ మండల కేంద్రానికి వెళ్లాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి, చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

రెడ్డిపేటలో ఎన్ఎస్ఎస్ శిబిరం

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మండలం రెడ్డిపేటలో శనివారం క్లీన్ అండ్ గ్రీన్, వెటర్నరీ డిపార్ట్‌మెంట్ సౌజన్యంతో పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా వైద్యుడు హేమంత్ కుమార్ స్థానిక పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు, గ్రామస్థులకు ట్రాఫిక్ నియమాలు తెలియజేశారు. వైద్యులు శ్రీదేవి, గణపతిరావు బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

దారి అధ్వానం..రాకపోకలకు సతమతం

శ్రీకాకుళం గ్రామీణ మండలం రాగోలుపేట, బావాజీపేటకు వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడటంతో రాకపోకలకు వాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ విషయమై పీఆర్ఐ మండల ఇంజినీరు చంద్రశేఖరరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా త్వరలోనే రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

– న్యూస్‌టుడే, రాగోలు(శ్రీకాకుళం గ్రామీణం)

శ్రీశైల మల్లన్నకు.. సిక్కోలు తలపాగా

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా నంద్యాల జిల్లా శ్రీశైలంలో కొలువై ఉన్న భ్రమరాంబాదేవి, మల్లికార్జునుడికి ఎన్నో ఏళ్లుగా పొందూరు, లావేరు మండలాల చేనేత కార్మికులు తలపాగా, పట్టువస్త్రాలు నేసి సమర్పిస్తున్నారు. ఆరు వారాల పాటు భక్తి శ్రద్ధలతో, నియమనిష్ఠలతో వాటిని నేస్తున్నారు. ప్రత్యేక పూజలు చేసి శ్రీశైలానికి పంపిస్తున్నారు.

★ మల్లన్నకు 366 మూరల (160 సె.మీ) పొడవు, 48 సె.మీ. వెడల్పు ఉన్న తలపాగా 40వ కౌంటు నూలుతో నేస్తారు. భ్రమరాంబాదేవికి 6 మీ పసుపు అంచు చీర, శనగల బసవన్నకు ఆరు మీ. ఎరుపు పంచె, వినాయకునికి 3 మీ. ఎరుపు పంచె నేశారు. వీటిన్నిటిని కలిపి చుట్టి శివలింగం రూపంలో తీర్చిదిద్దారు. ప్రత్యేక పూజల అనంతరం కార్మికులు వీటిని శ్రీశైలం తీసుకుని వెళ్లి మహాశివరాత్రి నాడు లింగోద్భవ సమయంలో శ్రీశైల శిఖరానికి చుడతారు.

శివలింగ రూపంలో చుట్టి ఉంచిన తలపాగా, వస్త్రాలు

★ పొందూరు మండలంలో తూతిక శంకరరావు, బల్ల బద్రయ్య, దండా హర్షవర్ధన్, కాకర్ల కృష్ణ, లావేరు మండలానికి చెందిన కాశిన శంకర్రావు తదితర చేనేత కార్మికులు తలపాగా, పట్టువస్త్రాలను రూపొందించిన వారిలో ఉన్నారు. వీరిలో ఒకరిద్దరికి నేయడంలో సుదీర్ఘ అనుభవం ఉంది.

ఏటా మహాశివరాత్రికి చేనేత వస్త్రాల తరలింపు

ప్రత్యేక దర్శనానికి చర్యలు..

తలపాగాను రూపొందించిన చేనేత కార్మికుల అభ్యర్థన మేరకు శ్రీశైలంలో ప్రత్యేక దర్శనం కోసం జిల్లా కలెక్టర్ ఇప్పటికే అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సంబంధిత అధికారులకు తగు చర్యలు కోసం సిఫార్సు చేశారు. శ్రీశైల దేవస్థాన కార్యనిర్వహణాధికారికి ప్రత్యేకంగా లేఖ రాస్తున్నాం.

- టి.జనార్దనరావు, సహాయ సంచాలకుడు చేనేత, జౌళిశాఖ, శ్రీకాకుళం

అడిగేదెవరు.. ఆపేదెవరు..

ఎచ్చెర్ల మండలం ధర్మవరం జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో తాగునీటి బోరు కొన్ని రోజులుగా మరమ్మతులకు గురికావడంతో దానిని బాగుచేయించి ఓ ప్రైవేటు వ్యక్తి తన సొంతంగా ఏర్పాటుచేసిన వాటర్‌ప్లాంట్‌కు కనెక్షన్ ఇచ్చి వినియోగించుకుంటున్నారు. దీంతో స్థానికులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి బోరుకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి జె.సుమలత దృష్టికి తీసుకెళ్లగా క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

సందడిగా రామయ్య సంబరాలు

బూర్జ, న్యూస్‌టుడే: మండలంలోని కేకేరాజపురం, లక్కుపురం, మదనాపురం గ్రామాల్లో శనివారం రామయ్య సంబరాలు ఘనంగా నిర్వహించారు. మజ్జి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. కాళికామాత, కోలాటం, బిందెల నృత్యాలు, తీన్మార్, తప్పెటగుళ్లు అలరించాయి.

కేకే రాజపురంలో కళాకారుల ప్రదర్శన

నులిపురుగుల మాత్రలు వేసుకోవాలి

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈనెల 17న నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు సరుబుజ్జిలి, పురుషోత్తపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు సాహితీప్రియదర్శిని, జ్యోతిర్మయి తెలిపారు. మండలంలోని 5,006 మంది పిల్లలకు వీటిని అందిస్తామని పేర్కొన్నారు.

శ్రీరామ దీక్షతో ఆరోగ్యం

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: శ్రీరామ దీక్షతో భక్తులు ఆరోగ్యంగా ఉంటారని రొట్టవలస శ్రీరామ ఆనందాశ్రమం నిర్వాహకుడు తొత్తడి వెంకటరమణ పేర్కొన్నారు. ఈ ఆశ్రమంలో శనివారం శ్రీరామ దీక్షలు ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఉత్తమ అలవాట్లే భవితకు బాటలు

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: విద్యార్థులు అలవరుచుకున్న ఉత్తమ అలవాట్లే వారి భవితకు బాటలుగా నిలుస్తాయని శ్రీవెంకటసాయి విద్యా సంస్థ ఛైర్మన్ కూన జగన్నాథం తెలిపారు. శనివారం వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ బెండి పురుషోత్తం రావు, ఎంఐఎస్ పైడి మురళీకృష్ణ, సీఆర్ఎంటీలు అంబటి రోహిణి, బెండి చిన్నారావు పాల్గొన్నారు.

ఆయుష్ వైద్యుడికి పదోన్నతి..

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా ఆయుష్ ఆసుపత్రిలో సీనియర్ వైద్యులుగా విధులు నిర్వహిస్తున్న డా. పి.జగదీశ్‌ను ప్రభుత్వం ఉద్యోగోన్నతిపై విజయవాడకు ఆయుష్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేసింది. జిల్లా ఇన్‌ఛార్జి సీనియర్ వైద్యాధికారి ఉత్తమ్‌రాజ్‌రాణా, వైద్యాధికారులు ముత్తరాల సునీల్‌కుమార్, డి.మోహనరావు, సిబ్బంది జగదీశ్‌ను అభినందించారు.

జగదీశ్‌ను సత్కరిస్తున్న వైద్యులు, సిబ్బంది

శ్మశాన వాటికకు ఇదే మార్గం

ఆమదాలవలస మండలం చెవ్వాకులపేట శ్మశాన వాటికకు రహదారి నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. అంత్యక్రియల సమయంలో మృతదేహాన్ని వంశధార నదీ తీరంలో దహనం చేసేందుకు సరైన మార్గం లేదని, వర్షాకాలంలో బురదతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు. ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరైన వెంటనే రహదారి నిర్మిస్తామని ఎంపీడీవో రామ్మోహన్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

దామోదరం సంజీవయ్యకు నివాళి

కలెక్టరేట్(శ్రీకాకుళం), శ్రీకాకుళం నగరం, పాతబస్టాండ్, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి దివంగత దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా నగరంలోని బాపూజీ కళామందిరం సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి తెదేపా రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్.వి.రమణమాదిగ నివాళులర్పించారు. బాపూజీ కళామందిరం సమీపంలో విగ్రహానికి నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.కూర్మారావు తదితరులు నివాళులు అర్పించారు. జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. డీసీసీ అధ్యక్షుడు సనపల అన్నాజీరావు, దళిత కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో సంజీవయ్యకు విగ్రహానికి నివాళులర్పిస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ కూర్మారావు, దళిత సంఘాల నాయకులు తైక్వాండో శ్రీను, కంఠ వేణు తదితరులు

కిష్టప్పపేటలో బలప్రదర్శన పోటీలు

సంగిడీ ఎత్తుతున్న పోటీదారుడు

సింగుపురం(శ్రీకాకుళం గ్రామీణం), న్యూస్‌టుడే : పార్వతీసహిత కైలాస ఈశ్వరస్వామి 26వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీకాకుళం గ్రామీణ మండలం కిష్టప్పపేటలో ఆలయ ధర్మకర్త మాజీ ఎంపీపీ గొండు జగన్నాథరావు ఆధ్వర్యంలో శనివారం బలప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఇరుసు గుండు, తీత సంగిడీ పోటీల్లో మొదటి బహుమతిని గేదెల సత్యనారాయణ , మహిళ వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో గుజ్జల వర్షిణి సాధించారు. ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినవారికి బహుమతులతో పాటు నగదు ప్రోత్సాహకాలు అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

?: ఐజేనాయుడు కాలనీ ప్రధాన రహదారిలోని కాలువల్లో వ్యర్థాలు తొలగించడం లేదు. **వేణు, స్థానికుడు** ★: రోజూ వాటిని తొలగించే ఏర్పాట్లు చేపడతాం. **జాన్సన్, పుర ఏఈ, ఆమదాలవలస**

?: మెట్టక్కివలస అమ్మానగర్‌లో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. **హరి, స్థానికుడు** ★: పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తాం. **టి.రవి, పుర కమిషనర్, ఆమదాలవలస**

?: పూజారిపేట, కొత్తకోటవారి వీధుల్లో తరచూ విద్యుత్తు ఓల్టేజీ సమస్యతో గృహ ఉపకరణాలు మరమ్మతులకు గురవతున్నాయి. **- కోటేశ్వరరావు, స్థానికుడు** ★: చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసరావు, విద్యుత్తు శాఖ ఏఈ, ఆమదాలవలస**

?: చింతాడ ఎస్సీ కాలనీల్లోని కాలువల్లో సకాలంలో పూడిక తొలగించడం లేదు. **- శ్రీదేవి, స్థానికురాలు** ★: రోజూ పూడిక తీసేలా చర్యలు చేపడతాం. **- జాన్సన్, పుర ఏఈ, ఆమదాలవలస** – న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

వ్యర్థాలు ఇలా.. రోగాలు రావా..

పొందూరు పట్టణంలో రామ్మోహన్ నగర్ కాలనీలో శ్మశాన వాటిక ప్రధాన మార్గంలో వ్యర్థాలు పడేస్తున్నారు. దీంతో దుర్వాసన, దోమల బెడద ఎక్కువైందని కాలనీ వాసులు వాపోతున్నారు. చెత్త సేకరణ చేపట్టకపోవడంతో అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి, చర్యలు తీసుకుంటామని తెలిపారు.

న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

(c) eenadu

కనులపండువగా పద్మావతీ దేవి రథోత్సవం

అమ్మవారి రథాన్ని లాగుతున్న ఏఈవో ధనంజయ, శ్రీకృష్ణ

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై త్యాగరాయ నగర్‌లోని జీఎన్ చెట్టి రోడ్డులో ఉన్న పద్మావతి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం రథోత్సవం వైభవంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానములు తమిళనాడు విభాగం ఏఈవో ధనంజయ, స్థానిక సలహా మండలి మాజీ అధ్యక్షులు శ్రీకృష్ణ, భక్తులు రథాన్ని లాగారు. మధ్యాహ్నం అమ్మవారికి స్నపన తిరుమంజనం, సాయంత్రం ఊంజల్ సేవ నిర్వహించారు. ఆధ్యాత్మిక సంగీత కచేరీలు భక్తులను అలరించాయి. రాత్రి 7 గంటలకు అమ్మవారు అశ్వవాహనంపై ఊరేగుతూ భక్తులకు కటాక్షించారు. కార్యక్రమంలో స్థానిక సలహా మండలి మాజీ సభ్యుడు కృష్ణారావు, ఆలయ సూపరింటెండెంట్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం

ప్యారిస్, న్యూస్‌టుడే: తమిళనాడు, పుదుచ్చేరిలో ఆదివారం అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో 17వ తేదీ వరకు పొడి వాతావరణం ఉంటుందని, 18, 19 తేదీల్లో రాష్ట్రంలో ఒకటి రెండు చోట్ల తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారంగా చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు, రాణిపేట, వేలూర్, సేలం, నామక్కల్, దిండుగల్, నీలగిరి, కృష్ణగిరి తదితర జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల శనివారం తెల్లవారుజామున పొగమంచు పడిందని చెప్పింది. అంతేకాకుండా ఆదివారం చెన్నై, తిరువళ్లూరు, చెంగల్పట్టు, కాంచీపురం, రాణిపేట, వేలూర్, తిరుపత్తూర్ జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల పొగమంచు పడుతుందని, ఆదివారం ఉష్ణోగ్రతలు పెరుగుతాయని తెలిపింది.

స్టాలిన్ ఎత్తుగడ సూపర్!

☛ మహిళా ఓటర్లే లక్ష్యంగా వ్యూహం ☛ ప్రతిపక్షాలకు గట్టి సవాల్

\- న్యూస్‌టుడే, చెన్నై

రానున్న శాసనసభ ఎన్నికల్లో తిరుగులేని విజయం అందుకోవడానికి తహతహలాడుతున్న డీఎంకే కూటమి వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. మహిళా ఓటర్లను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యంగా వేస్తున్న ఎత్తుగడలు ప్రతిపక్షాలకు గట్టి సవాల్‌గా మారాయి. స్టాలిన్ ఎత్తుగడలు, వ్యూహాలు రాజకీయ ఆసక్తిని కలిగిస్తున్నాయి.

సంక్షేమ పథకాల ప్రవాహం

ఎన్నికల్లో తమ గెలుపును ఎన్నికల కమిషన్ ద్వారా అడ్డుకోవడానికి భాజపా ప్రయత్నిస్తుందని మొదటి నుంచి డీఎంకే కూటమి బలంగా చెబుతోంది. బిహార్‌లోని రాజకీయ పరిస్థితులు, ఎన్నికల ఫలితాలు, ఎన్నికల కమిషన్ వైఖరిని దీనికి నిదర్శనంగా చూపిస్తోంది. అలాంటి పరిస్థితులనే రాష్ట్రంలోనూ కల్పించడానికి ప్రయత్నిస్తుందనే అనుమానాలను ఎస్.ఐ.ఆర్ మొదలైనప్పటి నుంచి వెల్లడిస్తూనే ఉంది. కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను బలంగా తిప్పికొట్టాలంటే దానికి తగ్గట్టు వ్యూహాన్ని ముందుగానే అవలంబించాలని, ఎలాంటి విజయావకాశాన్నీ వదులుకోకూడదని స్టాలిన్ భావిస్తున్నారు. అందులో ఓ భాగమే రూ.5వేల జమ. ప్రతినెలా రూ.2వేలు ప్రకటన అని, ప్రభుత్వ ఉద్యోగులకు పింఛను, విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు వంటి పలు పథకాలను చివరి సమయంలో అమలు చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం రూ.5వేలు పొందిన లబ్ధిదారులు, మిగతా పథకాల లబ్ధిదారుల్లో 60శాతం మంది తమ కూటమికి ఓటు వేసినా భారీ గెలుపు తప్పదని డీఎంకే నాయకత్వం భావిస్తోంది.

గోడ పత్రికలు

పలు రాష్ట్రాల్లో ఇదే ఫార్ములా..

ఎన్నికల్లో గెలుపునకు మహిళా ఓటర్లే కీలకమనే భావన అన్ని రాజకీయ పార్టీల్లోనూ ఉంది. ఓటర్ల జాబితాలో పురుషుల కన్నా వారి సంఖ్య అధికంగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. అందుకే మహిళలను ఆకర్షించేలా పలు ప్రకటనలు చేస్తున్నాయి. నగదు నజరానా అందిస్తున్నాయి. తెలంగాణ, కర్ణాటకలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మహిళలకు నగదు అందజేత పథకాలే ముఖ్య కారణంగా రాజకీయ విశ్లేషకులు చూస్తున్నారు. దిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి అధికారాన్ని భాజపా చేజిక్కించుకోవడానికి, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ విజయావకాశాలను భాజపా దెబ్బతీయడానికి, 2023లో మధ్యప్రదేశ్‌లో భాజపా, 2024లో మహారాష్ట్రలో భాజపా కూటమి మళ్లీ అధికారంలోకి రావడానికి మహిళలకు నగదు నజరానా కారణమని చెబుతున్నారు. ఇటీవల బిహార్‌లో శాసనసభ ఎన్నికలకు కొన్ని వారాల కిందట స్వయం ఉపాధి ప్రారంభించడం కోసం 75 లక్షల మంది బ్యాంకు ఖాతాల్లో నీతీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రూ.10వేల చొప్పున జమ చేయడమే ఆ కూటమి మళ్లీ అధికారంలోకి రావడానికి కారణమైందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ప్రస్తుతం అదే వ్యూహాన్ని స్టాలిన్ అవలంబించారని ఇక్కడి ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

అధికార పార్టీ ప్రచార పోస్టరు

జోరుగా పోస్టర్ల ప్రచారం

‘కలైజ్ఞర్ మగళిర్ ఉరిమై’ పథకం లబ్ధిదారులైన రాష్ట్రంలోని 1.31 కోట్ల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లో శుక్రవారం రూ.5వేలు జమకావడం రాజకీయ సంచలనంగా మారింది. ‘కలైజ్ఞర్ మగళిర్ ఉరిమై’ పథకం కింద మహిళలకు ప్రతినెలా అందించే రూ.వెయ్యిని ఎన్నికల నేపథ్యంలో కోర్టు ద్వారా మరో మూడు నెలలపాటు అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు కుట్ర పన్నడంతో ముందుగానే ఆ మొత్తాన్ని అందించినట్లు ముఖ్యమంత్రి స్టాలిన్ వివరణ ఇచ్చారు. ప్రతినెలా మహిళలకు అందిస్తున్న రూ.వెయ్యిని మోడల్ సర్కారు 2.0లో రూ.2వేలుగా అందిస్తామనీ ప్రకటించారు. మహిళలను ఆకట్టుకునే ప్రయత్నంలో భాగంగా ఆయన ఈ ఎత్తుగడ వేసినట్లు, ఎన్నికల్లో అన్నాడీఎంకే కూటమి అవకాశాలపై గట్టి దెబ్బ కొట్టారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దీనిని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే ప్రస్తుత పథకాలకు దీటుగా ప్రకటనలు చేయాల్సిన నిర్బంధం అన్నాడీఎంకే కూటమికి ఉందని వెల్లడిస్తున్నారు. ప్రతిపక్షాల వ్యూహానికి ఆయన గండి కొట్టి తొలి గోల్ వేశారని, భారీ సిక్సర్‌గా మలిచారంటూ స్టాలిన్‌ను కూటమి పార్టీలు కొనియాడుతున్నాయి. రూ.వెయ్యిని అడ్డుకోవాలని ప్రయత్నిస్తే రూ.5వేలను స్టాలిన్ అందించారంటూ రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల గోడ పోస్టర్లు అతికించారు.

అమిత్ షాకు మురుగన్ విగ్రహాన్ని బహూకరిస్తున్న మంత్రి నమశ్శివాయం, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామలింగం తదితరులు

పుదుచ్చేరిలో 60శాతం ఓట్లు ఎన్డీయే సొంతం: అమిత్ షా

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పుదుచ్చేరిలో 60 శాతం ఓట్లు సాధిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం సాయంత్రం తిరుచ్చి విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు పుదుచ్చేరి భాజపా నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. శనివారం ఉదయం తిరుచ్చిలోని ఓ హోటల్‌లో భాజపా నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. అందులో కేంద్ర సహాయ మంత్రి ఎల్.మురుగన్, తమిళనాడు అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, సీనియర్ నేత పొన్ రాధాకృష్ణన్, ఎన్నికల బాధ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, అరవింద్ మేనన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా కారైక్కాల్‌కు చేరుకున్నారు. కొట్టాచ్చేరిలో ఓ గోడపై ఉన్న కమలం చిహ్నానికి రంగులు వేశారు. అనంతరం తిరునల్లారులో జరిగిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలోనే అతి ప్రాచీనమైన తమిళ భాషలో మాట్లాడలేనందుకు క్షమాపణలు చెబుతూ ప్రసంగాన్ని ప్రారంభించారు. పుల్వామా ఉగ్రదాడిలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికులకు నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. పుదుచ్చేరిలో గత ఐదేళ్లలో శాంతిభద్రతలను సరిచేశామన్నారు. భారతదేశాన్ని సుసంపన్నంగా, సురక్షితంగా మార్చడానికి ప్రధాని మోదీ కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మోదీ ప్రయత్నంతో మలేసియాలో తమిళానికి మైనారిటీ భాష హోదా దక్కడం గర్వకారణమన్నారు. రాష్ట్రంలో గత నారాయణసామి పాలనలో రూ.15వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. అవినీతిపై కచ్చితంగా దర్యాప్తు జరుపుతామన్నారు. ఎన్డీయేకి గత ఎన్నికల్లో 44శాతం ఓట్లు దక్కాయని, ఈసారి 60శాతం ఓట్లు పొంది 24 స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

కమలం గుర్తుకు రంగులు వేస్తున్న అమిత్ షా

21న ఈపీఎస్ ప్రచారం పునఃప్రారంభం

సైదాపేట, న్యూస్‌టుడే: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ‘మక్కళై కాప్పోమ్- తమిళగత్తై మీట్పోమ్’ పేరుతో రాష్ట్ర వ్యాప్త ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే 170కి పైగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించి ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 21న ప్రచారం పునఃప్రారంభం కానుంది. 26 వరకు జరగనుంది. ఆ ప్రకారం 21న ఆవడి, అంబత్తూరు, 22న మాధవరం, పొన్నేరి, 25న మధురవాయల్, పూందమల్లి, 26న తాంబరం, పల్లావరం ప్రాంతాల్లో ప్రచారం చేయనున్నారు.

200 నియోజకవర్గాల్లో విజయం తథ్యం: ముఖ్యమంత్రి స్టాలిన్

ప్రసంగిస్తున్న స్టాలిన్

సైదాపేట, వేలూర్, న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే కూటమి 200 నియోజకవర్గాల్లో విజయం సాధించడం తథ్యమని ముఖ్యమంత్రి స్టాలిన్ ధీమా వ్యక్తం చేశారు. తిరుప్పత్తూరు సమీపం మండలవాడిలో ఉత్తర మండల డీఎంకే పోలింగ్ బూత్ కమిటీ కార్యశాల సమావేశం శనివారం జరిగింది. ఇందులో వేలూర్, తిరుప్పత్తూరు, రాణిపేట్టై, కన్నియాకుమరి తదితర జిల్లాలకు చెందిన 47 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోలింగ్ బూత్ ఏజెంట్లు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ పాల్గొని ఎన్నికల పనుల గురించి సూచనలు, సలహాలు ఇచ్చారు. ముందుగా ముఖ్యమంత్రికి మంత్రి ఈవీ వేలు నేతృత్వంలో ఘనస్వాగతం లభించింది. తర్వాత స్టాలిన్ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాడీఎంకే మాజీ మంత్రి నిలోఫర్ కపిల్, ఆమె కుమారుడు ఇద్రిస్ తదితరులు అన్నాడీఎంకే నుంచి వైదొలగి ముఖ్యమంత్రి సమక్షంలో డీఎంకేలో చేరారు. సమావేశంలో ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రసంగిస్తూ.. భాజపా డబ్బా ఇంజిన్ ముందు ద్రావిడ మోడల్ సూపర్‌ఫాస్ట్ ఇంజిన్ ఇప్పటికీ తలవంచదని తెలిపారు. మనం పోరాడేది తమిళనాడు విజయానికని పేర్కొన్నారు. భాజపా శాఖా కార్యాలయంగా అన్నాడీఎంకే మారిందని ఎద్దేవా చేశారు. కేంద్ర బడ్జెట్ గురించి నిలదీసే ధైర్యం ఎడప్పాడి పళనిసామికి ఉందా? అని ప్రశ్నించారు. దొడ్డిదారిన, బానిసల ద్వారా తమిళనాడులోకి రావాలనుకునే భాజపాను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. మన లక్ష్యం 200 నియోజకవర్గాలని, అందుకు అందరూ అవిశ్రాంతంగా పనిచేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

భారీగా తరలివచ్చిన పోలింగ్ బూత్ ఏజెంట్లు

జాబితాను విడుదల చేస్తున్న కలెక్టర్ కులోత్తుంగన్

పుదుచ్చేరిలో తుది ఓటర్ల జాబితా విడుదల

☛ కొత్తగా 41,492మంది చేరిక

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) పనులు ముగిసిన తర్వాత పుదుచ్చేరిలో శనివారం తుది ఓటర్ల జాబితా విడుదల చేశారు. తమిళనాడు, పుదుచ్చేరి సహా 9 రాష్ట్రాల్లో ‘ఎస్ఐఆర్’ పనులు జరిగాయి. గతేడాది డిసెంబరులో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైన నేపథ్యంలో ప్రస్తుతం తుది ఓటర్ల జాబితాను కలెక్టర్ కులోత్తుంగన్ అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో విడుదల చేశారు. ఆ ప్రకారం మొత్తం 9,44,211మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 4,43,595మంది పురుషులు, 5,00,477మంది మహిళలు, 139మంది ఇతరులు ఉన్నారు. కొత్తగా 41,492 మంది ఓటు హక్కు పొందారు. 16,619మంది అనర్హులను తొలగించారు.

17న టాస్మాక్ దుకాణాలు మూసి ఆందోళన

ప్యారిస్, న్యూస్‌టుడే: టాస్మాక్ దుకాణాలు మూసేసి 17వ తేదీ ఆందోళన చేపట్టనున్నట్లు ఉద్యోగులు ప్రకటించారు. విధులను శాశ్వతం చేయాలని, పింఛను మొదలైన ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 1వ తేదీ నుంచి టాస్మాక్ సిబ్బంది ఆందోళన చేస్తున్నారు. కొన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. కానీ ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు వారితో చర్చలు జరపలేదు. ఈ క్రమంలో 17వ తేదీ నుంచి టాస్మాక్ దుకాణాలను మూసేసి ఆందోళన చేసేందుకు నిర్ణయించారు. 16వ తేదీ రాత్రి 10 గంటల తర్వాత దుకాణాలను మూసేసి తాళాలను అధికారులకు అప్పగిస్తామని తెలిపారు.

చెన్నై వళ్లువర్‌కోట్టం హైవేలో ఉన్న మదర్ థెరెసా మహిళా కళాశాలలో ఇండియన్ క్రాఫ్ట్స్ కౌన్సిల్ తరఫున హస్తకళా వస్తువుల ప్రదర్శన ఏర్పాటైంది. అందులో ఏర్పాటు చేసిన వస్తువులను ఆసక్తిగా తిలకిస్తున్న విద్యార్థినులు

వెంట్రుకవాసిలో ప్రాణాలతో బయటపడ్డా

ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

చెన్నై, న్యూస్‌టుడే: వెంట్రుకవాసిలో ప్రాణాలతో తప్పించుకున్నానంటూ కోయంబత్తూర్‌లో 1998 నాటి వరుస బాంబు పేలుళ్ల ఘటనను ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ గుర్తు చేసుకున్నారు. ఆయన తన ‘ఎక్స్’లో... 1998 ఫిబ్రవరి 14న కోయంబత్తూర్‌లో జరిగిన వరుస బాంబు పేలుళ్లలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులను భారమైన మనసుతో గుర్తు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇది మన దేశ చరిత్రలో మరవలేని చీకటి భాగమన్నారు. నాడు భాజపా అగ్రనేత ఎల్.కె.అడ్వాణి కోయంబత్తూర్‌కు వచ్చిన సమయంలో చోటుచేసుకున్న ఈ పేలుళ్లు పలు కుటుంబాల్లో చీకట్లు నింపాయని తెలిపారు. పేలుళ్లలో ఓచోట తాను వెంట్రుకవాసిలో ప్రాణాలతో బయటపడ్డానని పేర్కొన్నారు. ఈ రోజు ఉగ్రవాదానికి వ్యతిరేకమైన యుద్ధంలో ఏకంగా నిలబడి, శాంతి, ఐక్యత జాతీయ సమైక్యతను కాపాడేలా ప్రతిజ్ఞ చేద్దామని పిలుపునిచ్చారు.

సరిహద్దు భద్రతా దళంలో చేరిన యువతి

☛ గ్రామస్థుల ఘనస్వాగతం

కుమార్తె హరి రిత్తును సత్కరిస్తున్న తల్లి లక్ష్మి

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: భారత సరిహద్దు భద్రతా దళంలో చేరిన యువతికి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. తిరునెల్వేలి జిల్లా మానూరు సమీపం రస్తా ప్రాంతానికి చెందిన లక్ష్మి చాలా ఏళ్ల క్రితం భర్తతో విడిపోయింది. పలు ప్రైవేటు కంపెనీలలో సెక్యూరిటీ గార్డుగా పని చేసి తన ఇద్దరు కుమార్తెలను కష్టపడి చదివించారు. పెద్ద కుమార్తెకు వివాహం కూడా చేశారు. రెండో కుమార్తె 23ఏళ్ల హరి రిత్తు తిరునెల్వేలిలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో బీకాం చదువుతూ ఎన్‌సీసీలో చేరింది. తర్వాత మదురై జిల్లా మార్తాండంలోని బీఎస్ఎఫ్ శిక్షణ కేంద్రంలో చేరింది. ఏడాది ఇంటెన్సివ్ శిక్షణ అనంతరం 2024 మార్చిలో జరిగిన ఎస్ఎస్‌సీ జీడీ పరీక్షలో 80.48 మార్కులు సాధించి బీఎస్ఎఫ్‌కు ఎంపికైంది. హరి రిత్తు ఏడాది శిక్షణను విజయవంతంగా పూర్తిచేసి తన స్వగ్రామానికి చేరుకుంది. సైనికురాలిగా ఊరికి వచ్చిన ఆమెకు తల్లి, గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.

21న తిరుచ్చిలో ఎన్‌టీకే మహానాడు

☛ తాంబూలంతో ప్రజలకు సీమాన్ తల్లి ఆహ్వానం


ఓ వ్యక్తికి తాంబూలం అందజేసి ఆహ్వానిస్తున్న అన్నైయమ్మాల్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుచ్చిలో ఈనెల 21న జరిగే నామ్ తమిళర్ కట్చి మహానాడుకు ఆ పార్టీ సమన్వయకర్త సీమాన్ తల్లి అన్నైయమ్మాల్ తన సొంతూరిలో ఇంటింటికీ వెళ్లి తాంబూలం ఇచ్చి ఆహ్వానిస్తున్నారు. మహానాడులో 234 నియోజకవర్గాలకు అభ్యర్థులను సీమాన్ పరిచయం చేయనున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలోని ఎన్‌టీకే నిర్వాహకులు తమ ప్రాంతాల్లోని ప్రజలను ఇంటింటికీ వెళ్లి మహానాడుకు ఆహ్వానిస్తున్నారు. సీమాన్ సొంతూరైన శివగంగై జిల్లా ఇలయాన్‌కుడి సమీపం అరణ్మయూర్‌లో ఆయన తల్లి అన్నైయమ్మాల్ ఇంటింటికీ వెళ్లి తాంబూలం అందజేసి ఆహ్వానిస్తున్నారు.

ఆందోళనలో ప్రసంగిస్తున్న సెల్వ పెరుంతగై ▸ మోదీ ఫొటోలను దహనం చేస్తున్న దృశ్యం

కేంద్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆందోళన

చెన్నై, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడానికి నిరసనగా, కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా లోక్‌భవన్‌ను ముట్టడించనున్నట్లు టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ మేరకు శనివారం సైదాపేట్టైలోని చిన్నమలై ప్రాంతంలో ఆందోళన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మోదీ ఫొటోలను దహనం చేశారు. ఈ సందర్భంగా వారిని పోలీసులు అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు.

రోడ్డు శుభ్రం చేసిన పోలీసుకు ప్రశంసలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని శుభ్రం చేసిన పోలీసు కానిస్టేబుల్‌కి ప్రశంసలు దక్కాయి. నీలగిరి జిల్లా శూలగిరి జాతీయ రహదారిలో మినీ లారీ బోల్తాపడింది. ఘటనలో లారీ అద్దాలు పగలడంతో పాటు పగిలిన భాగాలు రోడ్డుపై పడ్డాయి. దీంతో వాహనాల టైర్లు పంక్చర్ కాసాగాయి. ఈ నేపథ్యంలో ఓ కానిస్టేబుల్ ఆ ప్రాంతాన్ని ఊడ్చి శుభ్రం చేస్తున్న వీడియో సామాజిక మాధ్యమాలలో వైరలైంది. దీంతో నెటిజన్లు ఆయన్ను ప్రశంసిస్తున్నారు.

రోడ్డు శుభ్రం చేస్తున్న కానిస్టేబుల్

విజయ్ సభలో వ్యక్తి మరణం అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: సేలం జిల్లా శీలనాయకన్‌పట్టి సమీపం తాళముత్తు నటరాజన్ స్టేడియంలో శుక్రవారం టీవీకే బహిరంగ సభ జరిగింది. ఇందులో పార్టీ అధ్యక్షుడు విజయ్ పాల్గొన్నారు. ఈ క్రమంలో మహారాష్ట్రకు చెందిన స్వరాజ్ అనే వ్యక్తి గుండెపోటుతో మరణించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో అన్నదానపట్టి పోలీసులు దానిని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సభకు పార్టీ కార్యనిర్వాహకులకు మాత్రమే పాస్‌లు ఇచ్చి లోపలికి అనుమతించారు. అయితే స్వరాజ్ లోనికి ఎలా ప్రవేశించాడనే ప్రశ్న తలెత్తుతోంది. ఇప్పటికే విజయ్ కార్యక్రమాలకు పాస్‌లను బ్లాక్‌లో అమ్ముతున్నారని, నకిలీ టికెట్లు ముద్రిస్తున్నారని చాలా ఆరోపణలు వచ్చాయి. స్వరాజ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సేలం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉంచారు. దర్యాప్తు కొనసాగుతుంది.

పరిహారం అందేవరకు మృతదేహాన్ని తీసుకోము

స్వరాజ్ కుటుంబానికి పరిహారం అందేవరకు మృతదేహాన్ని తీసుకోమని అతని స్నేహితుడు ఒకరు తెలిపారు. ఇంతవరకు టీవీకే నేతలు సంతాపం తెలియజేయడానికి కూడా రాలేదని ఆరోపిస్తూ అందుకు నిరసనగా మృతుడి బంధువులు, స్నేహితులు సేలం జిల్లా కలెక్టరేట్ ఎదుట శనివారం నిరసన తెలిపారు. కుటుంబానికి సాయమందించాలని కోరారు. లేదంటే మృతదేహాన్ని తీసుకోమని తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న స్వరాజ్ స్నేహితుడు

మ్యూజియాన్ని ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

కీళడి ఓపెన్ ఎయిర్ మ్యూజియం ప్రారంభం

చెన్నై, న్యూస్‌టుడే: కీళడి ఓపెన్ ఎయిర్ మ్యూజియాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. రాష్ట్రంలోని వైగై నది తీరంలో సంగకాలం నాటి పట్టణ నాగరికతకు ప్రయోగశాలగా ఉన్న చారిత్రక ప్రత్యేకత కలిగిన కీళడి పురావస్తు ప్రాంతాన్ని ప్రపంచ తమిళులు, తత్వవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రజలు చూసి రాష్ట్ర ప్రాచీనతను తెలుసుకునేలా శివగంగై జిల్లా కీళడిలో రూ.24.30 కోట్ల వ్యయంతో ఓపెన్ ఎయిర్ మ్యూజియాన్ని ఏర్పాటు చేశారు. దానిని సచివాలయం నుంచి శనివారం వర్చువల్‌గా ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. తంజావూర్ జిల్లా శరబేంద్ర రాజపట్టినం సముద్రతీరంలో ఏర్పాటు చేసిన మనోరా స్మారక చిహ్నం ప్రాంతంలో రూ.2.75 కోట్ల వ్యయంతో చేపట్టిన మౌలిక వసతులను ప్రారంభించారు. ఈరోడు జిల్లా కరుమాండి సెల్లిపాళెయంలో రూ.33.19 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నొయ్యల్ మ్యూజియం, రామనాథపురం జిల్లా మండపం ప్రాంతంలో రూ.34.55 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నావాయ్ మ్యూజియాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పురావస్తుశాఖ తరఫున రాజన్, శివానందం రాసిన ‘రాక్ ఆర్ట్ ఆఫ్ తమిళ్‌నాడు’ పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల (TTD) ఉద్యోగస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల (TTD) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', "అన్ని కులాల (TTD) ఉద్యోగస్తుల" అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (15 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫోటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

'ఎన్ఎల్‌సీఐఎల్'కు ప్రతిష్ఠాత్మక పురస్కారం

మంత్రి పళనివేల్ త్యాగరాజన్ నుంచి ధ్రువపత్రం అందుకుంటున్న ప్రసన్నకుమార్ మోటుపల్లి

వడపళని, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎల్‌సీఐఎల్)కు దేశంలో ప్రతిష్ఠాత్మక 'ఐపీఎంఏ డెల్టా కాంపిటెన్సీ క్లాస్-3 స్టాండర్డ్స్' సర్టిఫికేషన్ లభించింది. శుక్రవారం మహాబలిపురంలో జరిగిన గ్లోబల్ ప్రాజెక్ట్ ప్రొఫెషనల్ ఫోరం (జీపీపీఎఫ్) 2026 కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పళనివేల్ త్యాగరాజన్ చేతుల మీదుగా సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్నకుమార్ మోటుపల్లి సర్టిఫికెట్ స్వీకరించారు. అంతర్జాతీయ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల గ్లోబల్ ఫోరం జరిగింది. ప్రారంభ సమావేశంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ ప్రాజెక్ట్ నిపుణులు, విధాన నిర్ణేతలు, పరిశ్రమల ఉన్నత ప్రతినిధులు పాల్గొని ప్రాజెక్ట్ పోర్ట్‌ఫోలియో నిర్వహణలో తలెత్తుతున్న సమస్యలపై చర్చించారు. పద్మభూషణ్ పురస్కార గ్రహీత ఎన్.రామ్, ఐపీఎంఏ అధ్యక్షుడు మైకేల్ ఫోక్‌మాన్, ఐపీఎంఏ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ శివధాను పిళ్లై, పలు కంపెనీల డైరెక్టర్లు, అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొన్నారు.

ఆర్మ్‌స్ట్రాంగ్ హత్య కేసులో న్యాయవాదికి బెయిల్

ప్యారిస్, న్యూస్‌టుడే: బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్‌స్ట్రాంగ్ హత్య కేసులో అరెస్టయిన న్యాయవాది అరుళ్ చికిత్స పొందేందుకు 8 వారాలు బెయిల్ మంజూరు చేస్తూ చెన్నై ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్మ్‌స్ట్రాంగ్ 2024లో హత్యకు గురవగా ఈ కేసులో న్యాయవాది అరుళ్ అరెస్టయ్యారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందేందుకు బెయిల్ కోరుతూ చెన్నై ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం విచారణ జరిగిన కోర్టు.. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో పోలీసులు ఎన్నికల విధుల్లో ఉంటారని, కావున చికిత్స కోసం ఆస్పత్రికి తీసుకెళ్లే ఖైదీలకు తగిన భద్రత కల్పించడం కుదరదని పోలీసు కమిషనరు తరఫున చెప్పారని, దీనిని కోర్టు పరిగణలోకి తీసుకుందని, స్టాన్లీ ప్రభుత్వ ఆస్పత్రి ఇచ్చిన నివేదిక ప్రకారం ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అరుళ్ ఆస్పత్రిలో చికిత్స పొందేలా 8 వారాలు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. తర్వాత ఏప్రిల్ 10న కోర్టులో లొంగిపోవాలని ఆదేశించింది.

కార్చిచ్చు నియంత్రణకు కృత్రిమ మేధ

- న్యూస్‌టుడే, ప్యారిస్

అడవుల్లో కార్చిచ్చు కారణంగా చెట్లు, గడ్డి మొదలైన అటవీ సంపద అగ్నికి ఆహుతవుతుంది. దీనివల్ల జీవవైవిధ్యం ప్రభావితమై అరుదైన వృక్షాలు అంతరించిపోతాయి. అంతేకాకుండా నేలలో నీటి శోషణ సామర్థ్యం తగ్గుతుంది. తద్వారా వరదల తరువాత, కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధ్యయనాలు తెలుపుతున్నాయి. తమిళనాడులో 2018లో తేని జిల్లా కురంగణి కొండ ప్రాంతంలో ఏర్పడిన కార్చిచ్చు వల్ల ట్రెక్కింగ్ శిక్షణకు వెళ్లిన తొమ్మిది మంది మృతిచెందగా అనేక మంది గాయపడ్డారు. అంతేకాకుండా 2024లో నీలగిరి జిల్లా కున్నూర్‌లో వారం రోజులకు పైగా కొనసాగిన కార్చిచ్చు కారణంగా 30 ఎకరాల్లో అడవి నాశనమైంది.

మానవ తప్పిదాలతోనే..

అయితే కార్చిచ్చు నియంత్రణ ఇప్పుడు మన చేతుల్లో ఉందంటోంది 'వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్' సంస్థ. ఏఐ సాంకేతికతను ఉపయోగించి కార్చిచ్చు వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి, కార్చిచ్చు ఏర్పడినప్పుడు అదుపుచేసేందుకు యాప్‌ను అభివృద్ధి చేసింది. ఇది అటవీశాఖకు కచ్చితంగా సహాయపడుతుందని ఆ సంస్థ అటవీ సంరక్షణ సాంకేతిక విభాగ డైరెక్టర్ ఆనందన్ తెలిపారు. దీని గురించి ఆయన మాట్లాడుతూ.. ఏటా డిసెంబరు-ఏప్రిల్ సమయంలో అడవుల్లో కార్చిచ్చు ఏర్పడుతుంటుంది, ముఖ్యంగా ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో 2012-25 వరకు మొత్తం 41,195 కార్చిచ్చు ఘటనలు జరిగాయని, జనవరి-ఏప్రిల్ వరకు 33,672 ఘటనలు జరిగాయని, 2025లో 2,280 ఏర్పడినట్లు చెప్పారు. 2020-21లో కరోనా కారణంగా అటవీ ప్రాంతాల్లో మనుషుల సంచారం తగ్గిందని, దీంతో ఘటనలు కూడా తగ్గాయని వివరించారు. అయితే తర్వాతి కాలంలో మళ్లీ ప్రమాదాలు జరిగాయన్నారు. అందులోనూ దిండుగల్, కృష్ణగిరి, నీలగిరి, తేని, వేలూర్ తదితర జిల్లాల్లో అధికంగా ఏర్పడ్డాయన్నారు. 99శాతం ప్రమాదాలు మానవ తప్పిదాల వల్ల జరుగుతున్నాయని చెప్పారు.

కార్చిచ్చు కారణంగా కాలిపోయిన చెట్లు

యాప్ ద్వారా క్షణాల్లో సమాచారం

ప్రస్తుతం కార్చిచ్చు ఏర్పడిన ప్రాంతాలను గుర్తించేందుకు భారత అటవీ పరిశోధన కేంద్రం ఉపగ్రహాల ద్వారా పర్యవేక్షిస్తోంది, సంబంధిత అటవీశాఖ అధికారులు, సిబ్బందికి సమాచారం అందజేస్తోందని, అదేవిధంగా తమ సంస్థ తరఫున ఏఐ సాంకేతికతను ఉపయోగించి మొబైల్ యాప్ ద్వారా కార్చిచ్చు ఏర్పడిన ప్రాంతాలు, అవి వ్యాపించే అవకాశం ఉన్న ప్రాంతాలు మొదలైన వాటి వివరాలను సంబంధిత అటవీశాఖ అధికారులు, సిబ్బంది ఎక్కడి నుంచయినా పొందేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల ఆలస్యం కాకుండా వెంటనే అటవీ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని కార్చిచ్చుని అదుపుచేయవచ్చని పేర్కొన్నారు.

అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలి

పీఆర్ పాండియన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని భారత ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని రాష్ట్ర అన్ని రైతు సంఘాల సమన్వయ కమిటీ అధ్యక్షుడు పీఆర్ పాండియన్ డిమాండ్ చేశారు. తిరువారూర్ జిల్లా మన్నార్గుడిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కావేరి డెల్టా జిల్లాల్లో పంట బీమా ఉన్న రైతులను పంటనష్ట నివేదిక సమర్పించకుండానే పరిహారం పొందేందుకు అనర్హులుగా ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. నీడమంగళం ప్రాంతంలోని వివిధ గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రెండు కిలోల వరకు అదనపు బరువుతో ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు వచ్చిన వార్తలు దిగ్భ్రాంతికరమన్నారు. ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేసి తూకం మోసానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేసిందన్నారు. దాని ప్రకారం భారత వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై అమెరికా 18శాతం దిగుమతి సుంకం విధించడానికి అనుమతి ఇచ్చినట్లయిందని పేర్కొన్నారు. వెంటనే కేంద్రం ఆ ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు. దీనిని ఖండిస్తూ దేశంలోని అన్ని గ్రామాల్లో ఒప్పందం కాపీలను తగులబెట్టాలని రైతులకు పిలుపునిచ్చారు.

నిరుపేద మహిళలకు కుట్టు యంత్రాల పంపిణీ

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ కలెక్టరేట్‌లో మగళిర్ ఉరిమై తొగై విభాగం ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు కుట్టు యంత్రాల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. కలెక్టర్ ప్రతాప్ అధ్యక్షతన మంత్రి నాజర్ ముఖ్య అతిథిగా హాజరై రూ.5.80 లక్షల విలువైన 115 కుట్టు యంత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యేలు కృష్ణస్వామి, దురైచంద్రశేఖర్, డీఆర్వో సురేష్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు యంత్రాలు అందజేస్తున్న మంత్రి నాజర్

డీఎంకేలో చేరిన జీఎస్టీ ఇంటెలిజెన్స్ విభాగ మాజీ అధికారి



బాలమురుగన్‌కు సభ్యత్వ నమోదుపత్రం అందజేస్తున్న స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: డీఎంకేలో కేంద్ర జీఎస్టీ ఇంటెలిజెన్స్ విభాగ మాజీ అధికారి బాలమురుగన్ చేరారు. కేంద్ర జీఎస్టీ ఇంటెలిజెన్స్ ప్రిన్సిపల్ అడిషనల్ డైరెక్టర్ జనరల్‌గా స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన బాలమురుగన్ తేనాంపేట్టైలోని అన్నా అరివాలయంలో డీఎంకే అధ్యక్షుడైన ముఖ్యమంత్రి స్టాలిన్‌ను శుక్రవారం రాత్రి కలిశారు. తాను డీఎంకేలో చేరుతున్నట్లు చెప్పడంతో శాలువా కప్పి పార్టీలోకి స్టాలిన్ స్వాగతించారు. పార్టీ సభ్యత్వ నమోదుపత్రాన్ని అందజేశారు. వెంట పార్టీ ఉప ప్రధానకార్యదర్శి సామినాథన్, వ్యవస్థాపక కార్యదర్శి ఆర్.ఎస్.భారతి, సమాచార సంబంధాల అధ్యక్షుడు టీకేఎస్ ఇళంగోవన్, పుదుకోట్టై దక్షిణ జిల్లా కార్యదర్శియైన మంత్రి ఎస్.రఘుపతి రాష్ట్ర విదేశీ విభాగం సంయుక్త కార్యదర్శియైన మాజీ ఎంపీ డాక్టర్ ఎస్.సెంథిల్‌కుమార్ ఉన్నారు.

శివరాత్రికి ప్రత్యేక రైళ్లు

వడపళని, న్యూస్‌టుడే: మహాశివరాత్రికి ప్రయాణికుల సౌకర్యార్థం మరికొన్ని ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది.

● **06107** చెన్నై ఎగ్మోర్‌లో 15న 10.15కు బయలుదేరి అదేరోజు 15.00కి తిరువణ్ణామలై వెళ్తుంది. ● **06108** తిరువణ్ణామలైలో 16న 04.00కు బయలుదేరి అదేరోజు 09.15 గంటలకు ఎగ్మోర్ వస్తుంది. ఈ రైలు పెరంబూర్, అంబత్తూర్, తిరువళ్లూర్, అరక్కోణం, షోలింగర్, వాలాజా రోడ్డు, కాట్పాడి మీదుగా నడుస్తుంది. ● **06109** ఎగ్మోర్‌లో 15న 12.00కు బయలుదేరి అదేరోజు 18.00కి వేలూర్ కంటోన్మెంట్ చేరుకుంటుంది. ● **06110** వేలూర్ కంటోన్మెంట్‌లో 16న 03.00కు బయలుదేరి అదేరోజు 09.15కు తాంబరానికి వస్తుంది. తాంబరం, చెంగల్పట్టు, మేల్ మరువత్తూర్, విళుపురం, తిరువణ్ణామలై మీదుగా నడుస్తుంది. రిజర్వేషన్లు అందుబాటులో ఉన్నాయి.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంబత్తూర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంబత్తూర్ సిడ్కో ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలగనుంది. ఈ మేరకు విద్యుత్తుశాఖ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది.

నేడు భవానిసాగర్ నియోజకవర్గంలో ఎడప్పాడి ప్రచారం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: శాసనసభ ఎన్నికల నేపథ్యంలో అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి 'మక్కలై కాప్పోం, తమిళగత్తై మీట్పోం' పేరుతో రాష్ట్రవ్యాప్త ప్రచారం చేపట్టిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు 181 నియోజకవర్గాలలో ప్రచారం చేయగా 182వ నియోజకవర్గంగా ఈరోడ్ జిల్లా భవానిసాగర్ నియోజకవర్గ పరిధిలోని అరియప్పంబాలయం ప్రాంతంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం చేయనున్నారు. బహిరంగ సభకు 6 ఎకరాల స్థలం ఎంపిక చేశారు.

బర్డ్‌ఫ్లూ నివారణ చర్యలపై సమాలోచన

అధికారులతో సమాలోచన నిర్వహిస్తున్న సీఎస్ మురుగానందం

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ వ్యాప్తి నివారణ చర్యలపై అన్ని శాఖల అధికారులతో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శుక్రవారం రాత్రి సమాలోచన నిర్వహించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అకస్మాత్తుగా కాకులు నేలరాలి మృత్యువాత పడుతున్న ఘటనలు వెలుగులోకి రాగా అలా మరణించిన ఓ కాకికి బర్డ్‌ఫ్లూ ఉన్నట్లు గుర్తించారు. బర్డ్‌ఫ్లూ నివారణ చర్యలను వేగవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులతో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి మురుగానందం సచివాలయంలో సమాలోచన నిర్వహించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రజలపై బర్డ్‌ఫ్లూ ప్రభావం లేదని ప్రజారోగ్యం, వ్యాధి నిరోధక వైద్య విభాగం సంచాలకులు వెల్లడించారు. బర్డ్‌ఫ్లూ వ్యాప్తిని అడ్డుకోవడానికి ప్రజారోగ్యశాఖ తీసుకున్న చర్యలను వివరించారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధానకార్యదర్శులు (ఆరోగ్యశాఖ, మున్సిపల్ నిర్వహణశాఖ), ప్రభుత్వ కార్యదర్శులు (పశుసంవర్ధక, పాడి పరిశ్రమలశాఖ), చెన్నై కార్పొరేషన్ కమిషనరు, ఆరోగ్యశాఖ అదనపు కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణోత్సవం

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై కొరట్టూర్‌లోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమంలో ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారి కల్యాణోత్సవం జరుగనుంది. ఉదయం 6.30 గంటలకు శ్రీ గోవిందమాంబ సమేత స్వామివారికి అభిషేకంతో ప్రారంభమయ్యే కార్యక్రమాలు రాత్రి 8 గంటల వరకు జరుగుతాయని నిర్వాహకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఆశ్రమం ఆదివారం రాత్రి కూడా తెరచి ఉంటుందని పేర్కొన్నారు.

ఘనంగా పాఠశాల క్రీడోత్సవం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: తిరుముల్లైవాయల్ పట్టణంలోని సరస్వతి నగర్‌లో ఉన్న కలైవాణి నర్సరీ, ప్రైమరీ పాఠశాల 27వ క్రీడోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు పాఠశాల నిర్వాహకులు బహుమతులు, ధ్రువీకరణపత్రాలు అందజేశారు.

రేపు ఈరోడ్ పసుపు మార్కెట్‌కు సెలవు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్‌లోని ప్రముఖ పసుపు మార్కెట్‌కు సోమవారం సెలవు ప్రకటించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 16వ తేదీ పసుపు మార్కెట్‌కు సెలవు ప్రకటించారు. 17వ తేదీ నుంచి యథావిధిగా వేలం జరుగుతుందని వ్యాపారులు, గోదాముల యజమానుల సంఘ కార్యదర్శి సత్యమూర్తి తెలిపారు.

EENADU Classifieds

REAL ESTATE

GENERAL

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

LEASE

GENERAL

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 9848531544. bit.ly/4rMldEv

AGRICULTURE LANDS

GENERAL

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

JOBS

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18K to 20K. ✆ 96404 00073, 98485 71888.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను/పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600
Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

'మహిళలకు రూ.5వేలు ఇచ్చారని ఈపీఎస్ ఏడుపు'

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి స్టాలిన్ మహిళలకు రూ.5వేలు ఇచ్చారని ప్రతిపక్ష నేత ఎడప్పాడి పళనిసామికి కడుపుమంటగా ఉందని మంత్రి ఎస్ఎస్ శివశంకర్ విమర్శించారు. అరియలూరులో 'తమిళనాడు తలైగునియాదు' సమావేశం శుక్రవారం రాత్రి జరిగింది. ఇందులో పాల్గొన్న శివశంకర్ ప్రసంగించారు. రూ.5వేల సాయం అందించడంతో మహిళలు సంతోషంగా ఉన్నారని, ఎడప్పాడి పళనిసామి బృందం మాత్రం కడుపుమంటతో ఉందని ఎద్దేవా చేశారు. కోర్టులో కేసు వేసి సాయం అందించకుండా ఎన్డీయే అడ్డుపడిందని, వారి ఎత్తులు పనిచేయలేదని తెలిపారు.

స్వదేశీ సాంకేతికత అభివృద్ధి చెందాలి

మామల్లపురం, న్యూస్‌టుడే: భారతదేశం తన సొంత సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడం ద్వారా ప్రపంచానికి నాయకత్వం వహించాలని భారతీయ శాస్త్రవేత్త శివథాను పిళ్లై పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఐపీఎంఏ), ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ అసోసియేట్స్ (పీఎంఏ) సంయుక్తంగా మామల్లపురంలోని ఓ హోటల్‌లో ఐపీఎంఏ-2026 సదస్సును శనివారం నిర్వహించాయి. సదస్సును మంత్రి పళనివేల్ త్యాగరాజన్ ప్రారంభించారు. ఇందులో పీఎంఏ ఛైర్మన్, బ్రహ్మోస్ ఏరోస్పేస్ మాజీ సీఈవో, ఎండీ శివథాను పిళ్లై, ఇస్రో మాజీ ఛైర్మన్ సోమనాథ్, హిందూ ఎన్.రామ్ తదితరులు పాల్గొన్నారు. కృత్రిమమేధ, ఆవిష్కరణలు, స్థిరత్వం ద్వారా ప్రపంచమార్పును సృష్టించడం అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శివథాను పిళ్లై మాట్లాడుతూ.. 2047 నాటికి భారతదేశాన్ని పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి ప్రాజెక్టు నిర్వహణ చాలా అవసరమన్నారు. వాతావరణ మార్పులు, శక్తి వంటి ప్రధాన సవాళ్లను పరిష్కరించడానికి లక్ష్య ఆధారిత నిర్వహణ అవసరమన్నారు. అదే సమయంలో భారతదేశం ఇతర దేశాల సాంకేతికతలను అనుసరించడం మానేసి సొంత సాంకేతిక పరిజ్ఞానాన్ని సృష్టించుకొని ప్రపంచాన్ని నడిపించాలని అన్నారు.

పల్లడంలో డీఎంకే మేనిఫెస్టో కమిటీ అభిప్రాయ సేకరణ

సమావేశంలో ముత్తుసామి, సెంథిల్‌బాలాజీ తదితరులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: డీఎంకే ఎన్నికల మేనిఫెస్టో కమిటీ రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా పర్యటించి వ్యాపారులు, రైతులు తదితర అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను సేకరిస్తోంది. ఇందులో భాగంగా కమిటీ తిరుప్పూర్, ఈరోడ్ జిల్లాలకు చెందిన ప్రజలు, వ్యాపారవేత్తల అభిప్రాయాల సేకరణ సమావేశం తిరుప్పూర్ జిల్లా పల్లడం కారణంపేట్టైలో శనివారం నిర్వహించింది. ఇందులో రెండు జిల్లాలకు చెందిన వ్యాపార సంఘాల ప్రతినిధులు, వస్త్ర తయారీదారులు, కోళ్లఫారాల యజమానులు, చేనేత కార్మికులు, ప్రజలు పాల్గొని వారి సమస్యలను వినతుల రూపంలో అందజేశారు. ఇందులో కమిటీ సభ్యులు కనిమొళి, మంత్రులు ముత్తుసామి, కోవి చెళియన్, కయళ్విలి, మాజీ మంత్రి సెంథిల్‌బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కోవై బాంబు పేలుళ్ల మృతులకు నివాళి

రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూర్ బాంబు పేలుళ్ల దినం సందర్భంగా మరణించిన వారికి శనివారం నివాళులర్పించారు. కోయంబత్తూర్‌లో 1998 ఫిబ్రవరి 14వ తేదీ వరుస బాంబు పేలుళ్లు జరిగాయి. ఇందులో 58మంది సామాన్య ప్రజలు మరణించగా, 200మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. మరణించినవారికి ఏటా హిందూ సంస్థలు నివాళి అర్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఆ ప్రకారం నగరంలో శనివారం 2వేల మందికిపైగా పోలీసులు మోహరించారు. అనేక ప్రాంతాలలో ట్రాఫిక్ మార్పులు చేశారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు సహా ప్రజలు గుమిగూడే ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ముందుగా పేలుళ్లలో మరణించినవారికి పేరూర్‌లోని నొయ్యల్ నది ఒడ్డున హిందూ సంస్థల తరఫున నివాళులర్పించారు.

'ఎన్నికలకు భయపడుతున్న ప్రతిపక్షాలు'

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలంటే ప్రతిపక్షాలు భయపడుతున్నాయని మంత్రి అన్బిల్ మహేశ్ ఎద్దేవా చేశారు. తిరుచ్చిలో 'ఎన్ ఉూర్ ఎన్ కనవు' పేరిట శనివారం జరిగిన చర్చా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ప్రజా సంక్షేమ పథకాలను అడ్డుకునేందుకు ఎవరు ప్రయత్నించినా ముఖ్యమంత్రి స్టాలిన్ అడ్డుకుంటారని చెప్పారు. అమిత్‌షాలాంటి వారు తరచూ తమిళనాడుకు రావాలని, గత లోక్‌సభ ఎన్నికల సమయంలో వారు వచ్చి వెళ్లడంతోనే తాము 40 సీట్లలో గెలిచామన్నారు.

జలుబు, జ్వరం ఉంటే చికిత్స పొందండి

సైదాపేట, న్యూస్‌టుడే: జ్వరం, జలుబు తదితర స్వల్ప ఆరోగ్య సమస్యలంటే ప్రజలు సరైన చికిత్స పొందాలని పీఎంకే వ్యవస్థాపకులు రామదాస్ సూచించారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... చెన్నై, చుట్టుపక్కల ప్రాంతాల్లో కొన్ని రోజుల క్రితం ఎగురుతున్న కాకులు నేలకూలి మృతి చెందాయని, వాటికి బర్డ్‌ఫ్లూ సోకినట్లు పరీక్షల్లో తేలినట్లు చెప్పారు. కోడి మాంసం బాగా ఉడికించి తినాలని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంచీపురం జిల్లాలో చాలా మంది జ్వరం, జలుబు తదితర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వారంతా అప్రమత్తంగా ఉండాలని, సరైన చికిత్స తీసుకోవాలని సూచించారు.

గ్రామస్థుల నేస్తం 'రివాల్డో' ఏనుగు మృతి

ఏనుగు కళేబరం

విల్లివాక్కం: నీలగిరి జిల్లా ముదుమలై పులుల అభయారణ్యం పరిధిలోని మావనల్లా బొక్కాపురం ప్రాంతం ప్రజల నేస్తంగా 15ఏళ్లుగా సంచరించిన 50ఏళ్ల వయసున్న అడవి ఏనుగు 'రివాల్డో' మృతి చెందడంతో బొక్కాపురం నివాసులు కంటతడి పెట్టారు. ఈ ప్రాంతంలోని అరటి తోటలో తొండంపై గాయాలతో సంచరిస్తున్న 'రివాల్డో' అనే అడవి ఏనుగుకి అటవీశాఖ వెటర్నరీ వైద్యులు చికిత్స అందించి పర్యవేక్షించారు. ప్రజలకు ఎలాంటి హాని కలిగించకుండా ప్రియ నేస్తంగా వ్యవహరించిన 'రివాల్డో' నాలుగేళ్ల క్రితం అస్వస్థతకు గురికావడంతో చికిత్స అందించి రేడియో కాలర్ అమర్చి అడవిలోకి వదిలారు. ఈ నేపథ్యంలో వయోభారంతో శుక్రవారం ప్రాణాలు విడిచింది.

కందసామి ఆలయ స్థాయి పెంచాలి

మామల్లపురం, న్యూస్‌టుడే: తిరుప్పోరూర్ కందసామి ఆలయాన్ని అసిస్టెంట్ కమిషనరేట్ హోదాకు స్థాయి పెంచాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు. చెంగల్పట్టు జిల్లా తిరుప్పోరూర్‌లోని ప్రసిద్ధ కందసామి ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తారు. ఆలయానికి అనేక విధాలుగా ఏడాదికి రూ.6 కోట్ల మేర ఆదాయం వస్తోంది. అయినా కార్యనిర్వాహక హోదాలోనే ఉంది. ఆలయ స్థాయి పెంపునకు దస్త్రాలను దేవాదాయ శాఖకు పంపారు. కానీ ఫలితం లేదు. దేవాదాయశాఖ చట్టం మేరకు వార్షిక ఆదాయం రూ.2 కోట్లు ఉన్న ఆలయాలను అసిస్టెంట్ కమిషనర్ సంరక్షణ, నిర్వహణ కిందకు తీసుకురావాలి. ఆ మేరకు ఆలయాన్ని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ స్థాయి నుంచి అసిస్టెంట్ కమిషనర్ స్థాయికి పెంచి అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతున్నారు.

ముఖ్యమంత్రి స్టాలిన్‌ను క్యాంపు కార్యాలయంలో మక్కళ్ నీది మయ్యం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడైన కమల్‌హాసన్ శుక్రవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు.

- న్యూస్‌టుడే, చెన్నై

గౌరవ లెక్చరర్ల సమస్యలకు త్వరలోనే పరిష్కారం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: గౌరవ లెక్చరర్ల డిమాండ్లను త్వరలోనే ముఖ్యమంత్రి నెరవేరుస్తారని ఉన్నత విద్యాశాఖ మంత్రి కోవి చెళియన్ తెలిపారు. తంజావూర్ తమిళ వర్సిటీలో 50 ఎకరాల విస్తీర్ణంలో రూ.56కోట్ల వ్యయంతో వివిధ భవనాల నిర్మాణ పనులకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న గౌరవ లెక్చరర్లు పోరాటం చేస్తున్నారని, వారికి గత ప్రభుత్వంలో వేతనం రూ.15వేలే ఇచ్చారని, డీఎంకే ప్రభుత్వంలో రెండుసార్లు రూ.5వేలు పెంచి అందజేశామన్నారు. వారి డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. త్వరలోనే పరిష్కారం చూపుతారని చెప్పారు.

అమాయక ప్రజలకు డీఎంకే ద్రోహం: అన్నామలై

సైదాపేట, న్యూస్‌టుడే: కోయంబత్తూర్ బాంబు పేలుళ్ల కేసులో నేరస్థుల శిక్షాకాలం ముగియక ముందే విడుదల చేసి మృతి చెందిన అమాయక ప్రజలు, వారి కుటుంబాలకు డీఎంకే ద్రోహం చేసిందని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై విమర్శించారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. అలాంటి డీఎంకేను గద్దె దించడమే బాధిత ప్రజలకు మనం చెల్లించే నివాళి అని తెలిపారు.

మృతుల కుటుంబాలకు ప్రభుత్వ సాయం వెల్లడి

చెన్నై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా ఇళంకాడు గ్రామంలోని ఓ పాత ఇంటిని శుక్రవారం కూలుస్తుండా ప్రమాదవశాత్తు శిథిలాల్లో చిక్కుకుని అభినేశ్(16), ముకేశ్(14) అనే బాలురు మరణించారు. ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ విచారం వ్యక్తం చేశారు. ఘటనలో గాయపడి చెంగల్పట్టు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీరామ్(8) అనే బాలుడికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. మృతుల తల్లిదండ్రులకు రూ.3లక్షల చొప్పున, క్షతగాత్రుడికి రూ.50వేలను సీఎం పబ్లిక్ రిలీఫ్ ఫండ్ నుంచి అందించాలని అధికారులను ఆదేశించారు.

ఓటుకు రూ.50 వేలు ఇచ్చినా ఎన్డీయేదే విజయం

టీటీవీ దినకరన్

ప్యారిస్, న్యూస్‌టుడే: డీఎంకే ప్రభుత్వం ఓటుకు రూ.50 వేలు ఇచ్చినా ఎన్డీయేదే విజయమని ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ ఎద్దేవా చేశారు. మదురైలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ... డీఎంకే పాలనలో ప్రజలకు భద్రత లేదని, బాలికల నుంచి వృద్ధ మహిళల వరకు లైంగిక వేధింపులకు గురవుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్డీయే బలంగా ఉందని, కొత్త పార్టీలు చేరే అవకాశం ఉందని చెప్పారు. ఏఎంఎంకే కుక్కర్ చిహ్నంపై పోటీ చేస్తుందని, అధికారంలో భాగస్వామ్యం కోరడం తమ నిబంధన కాదని తెలిపారు.

అరుణాచలేశ్వరుని సేవలో నటుడు శశికుమార్

స్వాగతం పలుకుతున్న వేదపండితులు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయానికి ప్రముఖ సినీనటుడు శశికుమార్ శనివారం విచ్చేశారు. ఆయన హీరోగా నటించిన 'మైలార్డ్' చిత్రం శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా హీరోయిన్ చైత్ర జె ఆచార్, నిర్మాత, వందవాసి ఎమ్మెల్యే అయిన అంబేడ్కర్ కుమార్‌తో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తిరువణ్ణామలై శక్తి థియేటర్‌లో 'మైలార్డ్' సినిమా చూశారు. తర్వాత విలేకరులతో మాట్లాడుతూ.. యదార్థ కథలతో సినిమాలు తీస్తున్న దర్శకుడు రాజు మురుగన్ చిత్రాన్ని అద్భుతంగా తీశారని, అభిమానులు ఆదరించి విజయవంతం చేయాలని కోరారు.

(c) eenadu

తమిళ చిత్ర పరిశ్రమ దేశానికే ట్రెండ్ సెట్టర్

ఉదయనిధి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: దేశానికే ట్రెండ్ సెట్టర్‌గా తమిళ చిత్ర పరిశ్రమ ఉందని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సినీ పురస్కారాలు (2016-2022), బుల్లితెర పురస్కారాలు (2014-2022), తమిళనాడు డాక్టర్ ఎంజీఆర్ ఫిల్మ్, టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులకు పురస్కారాల (2015-2022) ప్రదానోత్సవం కలైవాణర్ అరంగంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. ఇందులో ఉప ముఖ్యమంత్రి పాల్గొని పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమిళనాడు, సినిమా-టీవీ పరిశ్రమను విడదీసి చూడలేమన్నారు. ఈ పురస్కారాలను జ్యూరీ ప్రకటించడంపై పలు విమర్శలు వచ్చాయని, కమిటీ సిఫారసుల మేరకే పురస్కారాలను ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. మిగతా కళాకారులకు తగిన సమయంలో గుర్తింపు కచ్చితంగా లభిస్తుందని పేర్కొన్నారు. విషయం పరంగానైనా, సాంకేతికపరంగానైనా అన్ని విధాలుగా నేడు భారతదేశానికే ఓ ట్రెండ్ సెట్టర్‌గా తమిళనాడు సినీ, కళా రంగాలు ఉన్నాయని తెలిపారు. సినీరంగం, సినీ కళాకారుల అభివృద్ధికి డీఎంకే ప్రభుత్వం ఎన్నడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు సామినాథన్, పి.కె.శేఖర్‌బాబు, కయల్‌విళి సెల్వరాజ్, చెన్నై మేయర్ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

సినీ పురస్కారాలు

2016 సంవత్సరానికి ఉత్తమ చిత్రాలుగా తొలి మూడు 'మానగరం', 'పురియాద పుదిర్', 'మావీరన్ కిట్టు', ఉత్తమ నటీనటులుగా విజయ్ సేతుపతి (పురియాద పుదిర్), కీర్తి సురేశ్ (పాంబు సట్టై) తదితరులు, 2017 ఏడాదికి ఉత్తమ చిత్రాలుగా తొలి మూడు 'అరం', 'విక్రమ్ వేద', 'తరమణి', ఉత్తమ నటుడిగా కార్తి (ధీరన్ అధిగారం ఒండ్రు), ఉత్తమ నటిగా ప్రత్యేక అవార్డు ఆండ్రియా (తరమణి), ఉత్తమ ప్రతినాయకుడిగా ప్రసన్న (తిరుట్టు పయలే-2), ఉత్తమ హాస్యనటిగా ఊర్వశి (మగళిర్ మట్టుం) తదితరులు, 2018 ఏడాదికి ఉత్తమ చిత్రాలుగా తొలి మూడు 'పరియేరుం పెరుమాళ్', 'కడైకుట్టి సింగం', '96', ఉత్తమ దర్శకుడిగా మారి సెల్వరాజ్ (పరియేరుం పెరుమాళ్) తదితరులు పురస్కారాలు అందుకున్నారు. 2019 ఏడాదికి ఉత్తమ చిత్రాలుగా తొలి మూడు 'అసురన్', 'ఒత్త సెరుప్పు - సైజ్ 7', 'కోమాళి', ఉత్తమ నటుడు, దర్శకుడిగా పార్తిబన్ (ఒత్త సెరుప్పు-సైజ్ 7), ఉత్తమ నటిగా మంజు వారియర్ (అసురన్), ప్రత్యేక అవార్డు కార్తి (ఖైదీ) తదితరులు, 2020 ఏడాదికి ఉత్తమ చిత్రాలుగా తొలి మూడు 'కూళంగల్', 'సూరరై పోట్రు', 'సండకారి', ఉత్తమ గేయరచయితగా తామరై (తాయ్‌నిలం) తదితరులు, 2021 ఏడాదికి ఉత్తమ చిత్రాలుగా తొలి మూడు 'జై భీమ్', 'కడైసి వివసాయి', 'కర్ణన్', 2022 ఏడాది ఉత్తమ చిత్రాలుగా తొలి మూడు 'కార్గి', 'రాణాకారన్', 'విట్నస్', ఉత్తమ నటుడిగా విక్రమ్ ప్రభు (రాణాకారన్), ఉత్తమ క్యారెక్టరు ఆర్టిస్టుగా బోస్ వెంకట్ (రాణాకారన్), ఉత్తమ సంగీత దర్శకుడిగా ఎ.ఆర్.రెహమాన్ (పొన్నియిన్ సెల్వన్-1) తదితరులు పురస్కారాలు స్వీకరించారు.

బుల్లితెరలో..

2014 ఏడాది బెస్ట్ అచీవర్‌గా నళిని, ఉత్తమ నటిగా రాధిక శరత్‌కుమార్ (వాణి రాణి), 2015 ఏడాది బెస్ట్ అచీవర్‌గా వెణ్ణిర ఆడై నిర్మల, ఉత్తమ కథానాయకుడిగా సినీ నటుడు పాండియరాజన్ (ఎన్ తంగై), ఉత్తమ నాయికగా వాణి బోజన్ (దైవ మగళ్), 2018 ఏడాది బెస్ట్ అచీవర్‌గా సినీ నటి కె.ఆర్.విజయ, 2021 ఏడాది బెస్ట్ అచీవర్‌గా సినీ నటి లతా సేతుపతి పురస్కారాలు అందుకున్నారు.

ఉదయనిధి నుంచి పురస్కారం అందుకుంటున్న సూర్య (సూరరైపోట్రు-2020) ✦ ధనుష్ (వడ చెన్నై-2018) ✦ శివకార్తికేయన్ (కనా-2018) ✦ సాయిపల్లవి (కార్గి-2022) ✦ దుషారా విజయన్ (నట్చత్తిరం నగర్‌గిరదు-2022) ✦ ఐశ్వర్య రాజేశ్ (కనా/వడ చెన్నై-2018)

ప్రేమికుల రోజు.. రూపాయికే తేనీరు

దుకాణంలో టీ కాస్తున్న జయకుమార్

అన్నానగర్: నెల్లై జిల్లా వల్లియూర్‌లో టీ దుకాణం నడుపుతున్న జయకుమార్ ప్రేమికుల దినోత్సవం సందర్భంగా రూపాయికే టీ అందిస్తున్నారు. ప్రేమ పవిత్రమైనదని, ఎవరూ దానిని అసభ్యకరంగా చూడకూడదంటున్నారు జయకుమార్. అందరూ ప్రేమికుల దినోత్సవాన్ని వ్యాపార లాభాలకు కాకుండా ప్రేమను పంచడానికి అవకాశంగా చూడాలనే ఈ ఆఫర్ పెట్టానన్నారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజులపాటు ఈ ఆఫర్ ఉంటుందన్నారు. శుక్రవారం 150 మంది, శనివారం 300 మంది వచ్చారని చెప్పారు.

ఎంజీఆర్ యువజన విభాగ సమావేశం

సైదాపేట, న్యూస్‌టుడే: దివంగత ముఖ్యమంత్రి జయలలిత 78వ జయంతిని ఘనంగా జరుపుకోవడం, రానున్న అసెంబ్లీ ఎన్నికల పనుల గురించి అన్నాడీఎంకే ఎంజీఆర్ యువజన విభాగం తరఫున ఆలోచనా సమావేశం శనివారం జరిగింది. చెన్నై రాయపేటలోని పార్టీ ప్రధాన కార్యాయంలో జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు.

శ్రీలంక నుంచి రాష్ట్ర జాలర్లను త్వరగా తీసుకురండి

చెన్నై, న్యూస్‌టుడే: శ్రీలంక కోర్టు విడిచిపెట్టిన రాష్ట్ర జాలర్లను త్వరగా రప్పించడానికి తగిన చర్యలు చేపట్టాలని ప్రధానిని ముఖ్యమంత్రి స్టాలిన్ శనివారం ఓ లేఖలో కోరారు. గత ఏడాది డిసెంబరు 28న మయిలాడుతురై జిల్లాకు చెందిన 9 మంది జాలర్లు సహా రాష్ట్రానికి చెందిన 12 మందిని శ్రీలంక నావికాదళం అరెస్టు చేసిందని తెలిపారు. వారిలో 9 మందిని జాఫ్నా కోర్టు విడిచిపెట్టిందని, వారు రాష్ట్రానికి తిరిగి వచ్చేందుకు ఆలస్యం జరుగుతోందని, కేంద్రం వెంటనే జోక్యం చేసుకుని జాలర్లు త్వరగా రాష్ట్రానికి వచ్చేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

విద్యుత్తు కనెక్షన్‌కు, ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు సంబంధమేంటి?

మద్రాసు హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: పూర్తిగా నిర్మించని భవనాలకు విద్యుత్తు కనెక్షన్ ఇవ్వని వ్యవహారంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏ విధంగా జోక్యం చేసుకోగలదని మద్రాసు హైకోర్టు ప్రశ్నించింది. కోయంబత్తూర్ జిల్లా సుండాక్కాముత్తూర్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు భవనానికి విద్యుత్తు కనెక్షన్ ఇవ్వాలని పురుషోత్తమన్ అనే వ్యక్తి దరఖాస్తు చేసుకున్నాడు. భవనం పూర్తి చేసి, నిరభ్యంతర సర్టిఫికెట్ లేకపోవడంతో కనెక్షన్ ఇవ్వలేదు. తాను షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తిని కావడంతో కనెక్షన్ ఇవ్వలేదని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంగీతపై పురుషోత్తమన్ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లో కేసు వేశారు. ఈ క్రమంలో సంగీత తుడియలూర్‌కి బదిలీ అయ్యారు. అనంతరం సంగీత ఇందుకు వ్యతిరేకంగా మద్రాసు హైకోర్టులో పిటిషన్ వేశారు. విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు.. సంగీత బదిలీ ఉత్తర్వులకు మధ్యంతర స్టే విధించింది. అంతేకాకుండా విద్యుత్తు కనెక్షన్ ఇచ్చేందుకు, ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు సంబంధమేంటని ప్రశ్నించింది. అనంతరం ఈ కేసులో ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ప్రతివాదిగా చేర్చాలని ఉత్తర్వులు ఇచ్చింది. అదేవిధంగా పిటిషనరుని పాత ప్రాంతంలో పనిలో చేర్చుకోవడానికి అనుమతి ఇవ్వకుంటే కోర్టు ధిక్కరణ కేసు దాఖలు చేయాలని పిటిషనరుకి సూచించిన న్యాయమూర్తి.. విచారణను 18వ తేదీకి వాయిదా వేశారు.

విద్యా ఉపకరణాల అందజేత

ఓ విద్యార్థినికి కలం అందజేస్తున్న శక్తి అమ్మ

వేలూర్, న్యూస్‌టుడే: వేలూర్ సమీపం శ్రీపురం నారాయణి పీఠంలో పబ్లిక్ పరీక్షలు రాయనున్న 10, 12వ తరగతి విద్యార్థులకు విద్యా ఉపకరణాలు అందజేసే కార్యక్రమం శనివారం జరిగింది. ఇందు కోసం యాగశాల ఏర్పాటు చేసి సరస్వతి పూజలు చేశారు. పీఠాధిపతి శక్తి అమ్మ నేతృత్వం వహించి విద్యార్థినీ విద్యార్థులకు సామగ్రి అందజేశారు.

వైభవంగా ప్రదోషోత్సవం

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రదోషోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం మూలవర్లకు, సాయంత్రం మహానంది సహా అన్ని నంది విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు నిర్వహించారు. ఉత్సవమూర్తులైన ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామిని బంగారు వృషభ వాహనంపై మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. * **పళ్లిపట్టు:** తిరువళ్లూర్ జిల్లా పళ్లిపట్టులోని పార్వతి సమేత సంగమేశ్వరస్వామి ఆలయంలో శనివారం శని ప్రదోషోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మూలవర్లకు, నంది విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు నిర్వహించారు. ఉత్సవమూర్తులను మాడ వీధుల్లో ఊరేగించారు.

మహానందికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న వేదపండితులు

★ వృషభ వాహనంపై ఊరేగుతున్న ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామి

ఏకకాల పూజా పథకంలోకి మరో వెయ్యి ఆలయాలు

పూజా సామగ్రి పొందినవారితో ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: ఏకకాల పూజా పథకంలో మరో వెయ్యి ఆలయాలను చేర్చేందుకు ప్రభుత్వ నిధిగా రూ.35 కోట్ల బ్యాంకు చెక్‌ను సచివాలయంలో ముఖ్యమంత్రి అందించారు. ఆ ఆలయాల అర్చకులకు పెంచిన నెలవారీ ప్రోత్సాహం రూ.1,500కు సంబంధించిన బ్యాంకు చెక్‌లు, ఏకకాల పూజా పథకం కింద 19వేల ఆలయాలకు పూజా సామగ్రి అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు.

50వేల లడ్డూల తయారీ

తయారు చేసిన లడ్డూలతో ఆలయ నిర్వాహకులు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విళుప్పురంలో ప్రసిద్ధ పెరియనాయకి సమేత కైలాసనాథర్ ఆలయం ఉంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం ఉదయం వరకు ఆలయానికి వచ్చే భక్తులకు ప్రదోష సమాఖ్య తరఫున ప్రసాదాన్ని అందజేయడానికి 50వేల లడ్డూలను గత రెండు రోజులుగా తయారు చేశారు. ఈ లడ్డూలను భక్తులకు ప్రసాదంగా అందజేయనున్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతుల దుర్మరణం

రవికుమార్, కవిత (పాతచిత్రాలు)

కాంచీపురం, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా పాడి ప్రాంతానికి చెందిన రవికుమార్(50), కవిత(42) దంపతులు. వీరి కుమారుడు వేలూర్‌లో జరిగిన క్రీడా పోటీల్లో శుక్రవారం పాల్గొన్నాడు. తిలకించడానికి దంపతులు శుక్రవారం ఉదయం ద్విచక్ర వాహనంపై వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి సాయంత్రం పాడికి బయలుదేరారు. రాత్రి 8 గంటల సమయంలో కాంచీపురం సమీపం చెన్నై-బెంగళూర్ జాతీయ రహదారిలో దామల్ చెరువు వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు వారి బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం మేరకు బాలిచెట్టిసత్రం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించి కారు డ్రైవర్ కిశోర్‌ను అరెస్టు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

లారీ కిందపడి వ్యాపారి...

విల్లివాక్కం: నామక్కల్ జిల్లా కుమారపాలయం ఈస్ట్ కావేరి నగర్‌కు చెందిన మహాలింగం(64) వంటనూనె విక్రయిస్తుంటారు. ఈయన శుక్రవారం ద్విచక్ర వాహనంపై భవాని పాత బస్టాండ్ మార్గంలో వెళ్తున్నారు. ఈ క్రమంలో ముందు వెళ్తున్న సిమెంట్ లోడు లారీని ఓవర్‌టేక్ చేయాలని యత్నించారు. వాహనం అదుపు తప్పి లారీ చక్రం కిందపడటంతో మహాలింగం అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. భవాని పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భర్త వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా ఆర్కేపేట యూనియన్ తిరునాథరాజపురం గ్రామానికి చెందిన గుణశేఖరన్(35)కు, బెంగళూరుకు చెందిన దామోదరన్ కుమార్తె మోహనశ్రీకి 2021లో వివాహం జరిగింది. వీరికి ప్రస్తుతం మూడేళ్ల కుమార్తె ఉంది. ఇదిలా ఉండగా భార్యాభర్తల మధ్య రోజూ గొడవలు జరుగుతున్నాయి. గుణశేఖరన్ ప్రతిరోజు రాత్రి భార్యను ఇంట్లో ఉంచి ఇంటి బయట తాళం వేసుకుని 60 కి.మీ దూరంలో పనికి వెళ్లేవాడు. మరుసటిరోజు ఉదయం వచ్చి తాళం తీసే వరకు మోహనశ్రీ బయటకు రాలేని పరిస్థితి. ఓరోజు రాత్రి గుణశేఖరన్ భార్య మోహనశ్రీ మోహంపై దిండుతో అదిమి హత్య చేయడానికి ప్రయత్నించాడు. దీంతో మోహనశ్రీ పుట్టింటికి వెళ్లింది. అనంతరం పెద్దలు మాట్లాడి తిరునాథరాజపురానికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం ఆమె ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తన మృతికి భర్త గుణశేఖర్, మామ రామానుజన్, బంధువులు సెల్వి(45), దేవకి(42) కారణమని, వీరంతా రాణిపేట జిల్లా తనిగైపోలూరు గ్రామానికి చెందినవారని, ఆడపడుచు పవును(32), ఆమె భర్త నందకుమార్ బెంగళూరులో ఉంటారని లేఖ రాసింది. ఆర్కేపేట పోలీసులు లేఖ స్వాధీనం చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

హత్య కేసులో మరో ముగ్గురి అరెస్టు

వేలూర్, న్యూస్‌టుడే: వేలూర్ జిల్లా పల్లికొండ సమీపం కొల్లమంగళానికి చెందిన రాఘవన్(30) ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. ఈయన భార్య శ్వేత(28) ప్రభుత్వ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తోంది. ఈనెల 8వ తేదీ రాఘవన్ పసుమత్తూరు రైల్వే వంతెనపై హత్యగురైన విషయం తెలిసిందే. ఘటనపై కేవీ కుప్పం పోలీసులు దర్యాప్తు చేపట్టి శ్వేత అక్క భర్త అముల్‌రాజ్, వెట్టువనం ప్రాంతానికి చెందిన కార్తిక్‌ను అరెస్టు చేశారు. బెంగళూరుకు చెందిన కిరాయి గూండాల సాయంతో రాఘవన్‌ను హత్య చేయించినట్లు అముల్‌రాజ్ అంగీకరించాడు. దీంతో పోలీసులు దర్యాప్తు జరిపి అగరంచ్చేరి ప్రాంతానికి చెందిన యేసయ్య అలియాస్ సావిన్‌కుమార్(29), బెంగళూరుకు చెందిన సుజన్(19), రాము(47)ను అరెస్టు చేసి శుక్రవారం కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

క్రైం కార్నర్

ఆస్పత్రిలో శిశువును అపహరించిన మహిళ...

ఆర్కేనగర్: తిరుచ్చి ప్రభుత్వ ఆస్పత్రిలో సుకన్య అనే మహిళ ప్రసవానికి చేరింది. ఇదిలా ఉండగా గురువారం ఆమెకు మగబిడ్డ జన్మించింది. ప్రసవ వార్డులో చికిత్స పొందుతున్న సుకన్య వద్దకు వచ్చిన ఓ మహిళ.. నర్సు ఇంజెక్షన్ వేయాలని చెప్పిందని బిడ్డను తీసుకెళ్లింది. ఎంతసేపయినా బిడ్డను తీసుకురాకపోవడంతో సుకన్య అక్కడున్న నర్సులను అడగ్గా తాము తీసుకెళ్లలేదని బదులిచ్చారు. దీంతో దిగ్భ్రాంతికి గురై పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సీసీ టీవీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టి 8 గంటల తర్వాత బిడ్డ ఆచూకీ గుర్తించారు. అపహరించి తీసుకెళ్లిన మహిళను అరెస్టు చేశారు.

మహిళ స్నానం చేస్తుండగా వీడియో తీసిన యువకుడు...

నిందితుడు సత్యరాజ్

అన్నానగర్: చెన్నై పెరవళ్లూర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో 11మంది మహిళలు అద్దెకు ఉంటున్నారు. అందులో ఓ మహిళ గురువారం అర్ధరాత్రి స్నానం చేస్తుండగా కిటికీలోంచి ఓ యువకుడు సెల్‌ఫోన్‌తో వీడియో తీశాడు. గమనించిన మహిళ పెద్దగా కేకలు వేయడంతో అతను పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదుతో పెరవళ్లూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి చెంగల్పట్టు జిల్లా తిరువిడన్దైకు చెందిన సత్యరాజ్‌ను శుక్రవారం అరెస్టు చేశారు. అతని నుంచి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని శుక్రవారం కోర్టులో హాజరుపరచి జైలుకు తరలించారు.

నగల దోపిడీకి యత్నించిన మహిళ...

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ జిల్లా పుట్లూర్ ఏవీఎం నగర్‌కు చెందిన శ్యామల శుక్రవారం రాత్రి ఇంట్లో ఒంటరిగా ఉండగా ఎంజీఆర్ నగర్‌కు చెందిన పవిత్ర అనే మహిళ వచ్చింది. తాను కులగణన అధికారిణి అని పరిచయం చేసుకుంది. కాసేపటి తర్వాత శ్యామలపై కత్తితో దాడి చేసి ఒంటిపై ధరించిన నగలు లాక్కుంది. శ్యామల కేకలు విన్న స్థానికులు అక్కడకు రావడంతో పవిత్ర పారిపోయేందుకు యత్నించింది. ఆమెను పట్టుకుని దేహశుద్ధి చేసి చెవ్వాపేట పోలీసుస్టేషన్లో అప్పగించారు.

కళాశాల విద్యార్థిపై దాడి చేసి దోచుకున్న ఇద్దరు...

వేలూర్: వేలూర్ జిల్లా పెరియతెల్లూర్ ప్రాంతానికి చెందిన సూర్యవేల్(18) ఓ కళాశాలలో బీఏ మొదటి ఏడాది చదువుతున్నాడు. శుక్రవారం సాయంత్రం కళాశాల ముగిసిన తర్వాత బస్సులో ఇంటికి బయలుదేరాడు. బస్సు తొరపాడి వద్ద వెళ్తుండగా మద్యం మత్తులో ఉన్న మణిమారన్(22), రాజేష్(24) అనే యువకులు సూర్యవేల్‌తో గొడవకు దిగారు. అతన్ని బెదిరించి బస్సు నుంచి కిందకు దించారు. దీంతో బస్సులో ఉన్నవారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకునేలోగా ఇద్దరూ సూర్యవేల్‌పై దాడి చేసి సెల్‌ఫోన్, రూ.700 నగదు దోచుకెళ్లారు. పోలీసులు దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేసి దోచుకున్న నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

లంచం తీసుకున్న వీఏవో...

విల్లివాక్కం: కరూర్ జిల్లా కుళిత్తలై సమీపం పాప్పయంబాడి గ్రామానికి చెందిన రైతు చిన్నదురై తన వ్యవసాయ భూమి పట్టాలో పేరు సవరణకు అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. అందుకుగాను రూ.10 వేలు ఇవ్వాలని వీఏవో శివకుమార్ డిమాండ్ చేశారు. దీంతో చిన్నదురై అవినీతి నిరోధక శాఖకు ఫిర్యాదు చేశారు. అధికారుల సూచనతో చిన్నదురై రసాయనం పూసిన నోట్లను వీఏవో శివకుమార్‌కి ఇస్తుండగా అనిశా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్ట్ చేశారు.

యువతులతో వ్యభిచారం చేయిస్తున్న మహిళ...

అన్నానగర్: చెన్నై కోయంబేడు పోలీసులకు అందిన సమాచారం మేరకు శుక్రవారం ఉదయం కోయంబేడు బస్టాండులో నిఘా ఉంచారు. అక్కడ అనుమానాస్పదంగా కనిపించిన ఓ మహిళను అదుపులోకి తీసుకుని విచారించారు. ఆమె ఇద్దరు యువతులతో వ్యభిచారం చేయించడానికి యత్నించినట్లు తెలిసింది. దీంతో పోలీసులు బస్టాండ్ సమీపంలో నిలబడి ఉన్న యువతులను రక్షించారు. అనంతరం చెన్నై ఓట్టేరికి చెందిన శోభన అనే మహిళను అరెస్టు చేశారు. శుక్రవారం నిందితురాలిని కోర్టులో హాజరుపరచి జైలుకు తరలించారు.

మత్తుమాత్రల విక్రేతలు...

ఆర్కేనగర్: పుదుకోట జిల్లా అరంతాంగి ప్రాంతంలో మత్తుమాత్రలు, మత్తు ఇంజెక్షన్లు విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆ మేరకు అరంతాంగి అంకాళమ్మాళ్ ఆలయ ప్రాంతంలో శనివారం తనిఖీలు చేపట్టారు. అక్కడ మత్తుమాత్రలు, ఇంజెక్షన్లు విక్రయిస్తున్న రాజ్‌మోహన్, శ్రీనివాసన్, రాజేశ్వరన్ అనే యువకులను అరెస్ట్ చేశారు. వారి నుంచి మూడు సెల్‌ఫోన్లు, రూ.11,630 నగదు, మాత్రలు, ఇంజెక్షన్లు స్వాధీనం చేసుకున్నారు.

అడవి పందులను వేటాడిన ముగ్గురు నిందితులు...

అరక్కోణం: రాణిపేట జిల్లా ఆర్కాడు అటవీ ప్రాంతంలోని అటవీశాఖ సిబ్బందికి అందిన ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం రత్నగిరి సమీపంలోని మిన్నల్ అటవీ ప్రాంతం పక్కనే ఉన్న చెరకు తోటలో తనిఖీలు చేపట్టారు. తోటలో మూడు అడవి పందుల కళేబరాలను గుర్తించారు. కాస్త దూరంలో మరో ఐదు పందులను నరుకుతున్న ఐదుగురిని గుర్తించి పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో వేలూర్ జిల్లా చోళవరం సమీపం పప్పుతోపు గ్రామానికి చెందిన ఆనందరాజ్(32), చెంగులం ప్రాంతానికి చెందిన కదిర్‌వేల్(39), అరియూరు నరికురవర్ ప్రాంతానికి చెందిన రామరాజ్(37)ను పట్టుకున్నారు. పందుల మాంసాన్ని స్వాధీనం చేసుకుని గుంతతీసి పూడ్చిపెట్టారు. అదేవిధంగా 30 నాటు బాంబులను స్వాధీనం చేసుకున్నారు.

నగదు మోసానికి పాల్పడిన గుత్తేదారుడు...

నిందితుడు మదివాణన్

అన్నానగర్: చెన్నై సైదాపేటకు చెందిన బాలమురళి, ఆయన తండ్రి, సోదరుడు వారి స్థలంలో ఇల్లు నిర్మించి ఇవ్వడానికి వారికి తెలిసిన మదివాణన్ అనే గుత్తేదారుడితో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇంటి నిర్మాణానికి 2024 జనవరి 23 నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకు రూ.56.12లక్షలు ఇచ్చారు. అయితే మదివాణన్ ఇల్లు పూర్తిగా నిర్మించకుండా పూర్తయిందని చెప్పాడు. ఓ ప్రైవేట్ ఇంజినీరు ద్వారా పరిశీలన చేయించగా నిర్మాణం రూ.28 లక్షల విలువ వరకే జరిగిందని తెలిసింది. దీంతో మిగిలిన డబ్బులు అడగ్గా మదివాణన్ పరారయ్యాడు. బాలమురళి ఫిర్యాదుతో సైదాపేట పోలీసులు దర్యాప్తు చేపట్టి చెన్నై అంబత్తూర్‌కు చెందిన మదివాణన్‌ను శుక్రవారం అరెస్టు చేశారు. అతని నుంచి ఓ ఐఫోన్ స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం కోర్టులో హాజరుపరచి జైలుకు తరలించారు.

హత్య కేసులో దోషికి జీవిత ఖైదు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: అసోం రాష్ట్రానికి చెందిన గోకుల్(30), అతని స్నేహితులు దేవజిత్, మంజిత్, మోను తిరువళ్లూర్ సమీపం పనపాక్కంలోని ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేసేవారు. 2019లో మద్యం మత్తులో గొడవ జరగడంతో ముగ్గురు కలిసి దాడి చేయడంతో గోకుల్ మృతి చెందాడు. పెరియపాళ్యం పోలీసులు నిందితులను అరెస్టు చేయగా వారు బెయిల్‌పై విడుదలయ్యారు. విచారణకు హాజరు కాకపోవడంతో దేవజిత్‌కు కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసింది. చెన్నైలో తలదాచుకున్న అతన్ని పోలీసులు ఇటీవల అరెస్టు చేసి తిరువళ్లూర్ కోర్టులో కేసు దాఖలు చేశారు. విచారణ శనివారం పూర్తవడంతో దేవజిత్‌కు జీవిత ఖైదుతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. మిగతా ఇద్దరు నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

బాలికను గర్భవతిని చేసిన పినతండ్రికి 20ఏళ్లు...

వేలూర్: వేలూర్ జిల్లాలోని ఓ గ్రామానికి చెందిన 16ఏళ్ల బాలిక ప్లస్‌టూ చదివింది. ఈమెను పినతండ్రి బెదిరించి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. రెండేళ్ల క్రితం బాలిక గర్భం దాల్చింది. అనారోగ్యానికి గురవడంతో తల్లిదండ్రులు ఆస్పత్రికి తీసుకెళ్లగా విషయం తెలిసింది. ఫిర్యాదు మేరకు వేలూర్ మహిళా పోలీసులు దర్యాప్తు చేపట్టి చిన్నాన్న రమేష్‌ను పోక్సో చట్టం కింద అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో కేసు విచారణ వేలూర్ పోక్సో కోర్టులో శుక్రవారం ముగిసింది. నేరం రుజువు కావడంతో రమేష్‌కు 20ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.2లక్షల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

18 సవర్ల బంగారు నగల చోరీ

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా మీంజూరు సమీపం నంద్యంబాక్కానికి చెందిన హరి అనే వ్యక్తి ఉత్తర చెన్నై థర్మల్ విద్యుత్తు కేంద్రంలో ఉద్యోగి. ఈయన తన కుటుంబంతో చెన్నై వెళ్లి శనివారం ఉదయం ఇంటికి చేరుకున్నారు. తాళం పగులగొట్టి ఉంది. లోనికెళ్లి చూడగా బీరువాలోని 18 సవర్ల బంగారు నగలు కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు మీంజూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రైతు ఇంట్లో నగదు, నగలు...

గుమ్మిడిపూండి: తిరువళ్లూర్ జిల్లా గుమ్మిడిపూండి సమీపం మా.నెల్లూరుకు చెందిన రాము రైతు. ఈయన కుమారుడికి ఈనెల 20న పెళ్లి జరగనుంది. ఇందుకోసం భార్య రాజేశ్వరితో కలిసి ఆహ్వానపత్రికలు పంచేందుకు చెన్నై వెళ్లారు. శనివారం ఇంటికి రాగా తాళం పగులగొట్టి ఉంది. లోనికెళ్లి చూడగా బీరువాలోని 5 సవర్ల బంగారు నగలు, రూ.50 వేల నగదు కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు పాదిరివేడు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

42 ఫర్నీచర్ & హోమ్ డెకార్ కంపెనీలు ఒకే చోట
BIG FURNITURE EXPO SALE
UPTO 70% OFF
ఆఖరి 2 రోజులు
13 I 14 I 15
ఫిబ్రవరి 2026
ఉ.10.00 గం నుంచి రాత్రి 8.30 గం.వరకు
చెన్నై ట్రేడ్ సెంటర్ నందంబాక్కం చెన్నై

• లివింగ్ రూమ్ • డైనింగ్ సెట్ • బెడ్ రూమ్ • పాటరీ • గృహాలంకరణ • ఇత్తడి & హస్త కళలు
• రిక్లైనర్ సోఫా సెట్లు • తివాచీ & మెత్తలు • పరుపులు • పరదాలు • నీటి చిమ్మిరి యంత్రాలు
అన్ని ప్రముఖ క్రెడిట్/డెబిట్ కార్డులు ఆమోదించబడుతాయి ప్రవేశం ఉచితం ✆ +91 7448767203

రికార్డుల తారుమారుపై ఫిర్యాదు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ఉన్నతాధికారుల ప్రమేయం లేకుండా అధికారిక లాగిన్‌లో ఇంటి పన్నుల పేర్ల మార్పులు.. చేర్పులకు పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ అమరయ్య శనివారం తిరుపతి పడమర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈఆర్‌పీ ఆన్‌లైన్ వ్యవస్థలోని డిజిటల్ రికార్డులు తారుమారు చేశారని, 190 ఆస్తులకు సంబంధించిన పన్ను చెల్లింపుదారుల యజమానుల పేర్ల మార్పులు జరిగినట్లు గుర్తించామని పేర్కొన్నారు. అందుకు సంబంధించి పాత.. కొత్త పన్ను చెల్లింపు యజమానుల వివరాల ప్రతులను జతపరుస్తున్నామని వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. అవకతవకలు ఎప్పటి నుంచి జరిగాయనే విషయాన్ని నగరపాలక సంస్థ ద్వారా తెలుసుకుని దర్యాప్తు చేపడతామని డీఎస్పీ భక్తవత్సలం తెలిపారు.

పడిపోతారు జాగ్రత్త

తిరుపతి నుంచి చంద్రగిరికి వెళ్లే మార్గంలో ముక్కోటి వద్ద స్వర్ణముఖి నదిపై ఉన్న కల్వర్టు పై భాగం వైపులా రక్షణ పిల్లర్లు లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. అసలే ఇరుకురోడ్డు.. ఆపై వాహనాల రద్దీ కారణంగా వాహనదారులు గజగజ వణుకుతూ వాహనాలను నడుపుతున్నారు. 2021లో కురిసిన భారీ వర్షాలకు నది ఉద్ధృతంగా ప్రవహించడంతో పిల్లర్లు కొట్టుకుపోయాయి. నాటి నుంచి ఇదే పరిస్థితి.

– ఈనాడు, తిరుపతి

ఉద్యాన పరిమళం.. వికసిత పర్యాటకం

సంక్షేమాన్ని కొనసాగిస్తూ బడ్జెట్‌లో ఉమ్మడి జిల్లాకు ప్రాధాన్యం

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: ఉద్యానరంగం వికసించేలా.. ఆధ్యాత్మిక ప్రాంతంలో పర్యాటక రంగం పరుగులు పెట్టేలా.. రాష్ట్ర బడ్జెట్‌లో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ప్రాధాన్యమిచ్చారు. మగువలకు రుణాలు మంజూరు చేసి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దనున్నారు. ప్రజల సొంతింటి కల తీరేలా.. సాగు, తాగునీటి కష్టాలు తొలగేలా.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షల అనుగుణంగా మంత్రి పయ్యావుల కేశవ్ శనివారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు.

రూ.355.96 కోట్లతో అమృత్

అమృత్ 2.0 పనులు వచ్చే ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించారు. ఇప్పటికే రెండు జిల్లాల్లో రూ.355.96 కోట్లతో టెండర్లు పిలిచారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. ఏఐబీ నిధులతో చిత్తూరు తాగునీటి అవసరాలు తీరుతాయి.

పల్లెల దాహార్తి తీరేలా..

జలజీవన్ మిషన్‌లో భాగంగా ఉపరితల జలాశయాల ద్వారా పల్లెల దాహార్తి తీర్చనున్నారు. ప్రతి ఒక్కరికీ 55 లీటర్ల నీరు అందిస్తారు. గండికోట, కండలేరు జలాశయాల నుంచి 2.97 టీఎంసీల జలాలు తరలించి 25.40 లక్షల మంది పల్లెవాసుల దాహార్తి తీర్చేందుకు అడుగులు పడనున్నాయి.

150 విద్యుత్తు బస్సులు

పూర్వోదయ, పీఎం- ఈ బస్ పథకం కింద తిరుపతి జిల్లాకు దాదాపు 150 విద్యుత్తు బస్సులు రానున్నాయి.

మనకూ 40 ఉద్యాన క్లస్టర్లు

రాయలసీమను ప్రపంచ ఉద్యాన కేంద్రంగా మార్చడంలో భాగంగా చిత్తూరుకు 25, తిరుపతికి 15 క్లస్టర్లు వచ్చే అవకాశం ఉంది. తద్వారా పంటల సాగు, యాజమాన్య పద్ధతులు, ప్రాసెసింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్‌కు మరింత చేయూత లభిస్తుంది. మామిడి, టమాటా, పూలు, బొప్పాయి, దానిమ్మ, కూరగాయల పంటలు సాగు చేసే వారి కష్టాలు తీరతాయి. 40-50 శాతం రాయితీ లభిస్తుంది. మూడు లక్షల ఎకరాలు ఉద్యాన హబ్ పరిధిలోకి వస్తాయి.

పేదల సొంతింటి కల తీరేలా..

సామాన్యుడి సొంతింటి కల తీర్చేందుకు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారు. ఇందులో భాగంగా బీసీ, ఎస్సీల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75వేల సాయం చేయనున్నారు. రెండు జిల్లాల్లో అసంపూర్తిగా ఉన్న 65 వేల ఇళ్ల నిర్మాణాలకు చేయూత లభించనుంది. అర్హులకు ఇంటి పట్టాలు మంజూరు చేస్తారు.

మగువలు పారిశ్రామికవేత్తలుగా

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రెండు జిల్లాల్లో దాదాపు 12 వేల మందికి రుణాలు అందించి ప్రోత్సహించే అవకాశముంది. దీపం పథకంలో 7.90 లక్షల మంది లబ్ధిదారులకు రాయితీ లభించనుంది.

హెచ్ఎన్ఎస్ఎస్‌కు భారీగా నిధులు

ఉమ్మడి జిల్లాకు వరప్రదాయినులు హెచ్ఎన్ఎస్ఎస్, జీఎన్ఎస్ఎస్ ప్రాజెక్టులు. గతేడాది హెచ్ఎన్ఎస్ఎస్‌కు రూ.3,243.63 కోట్లు కేటాయించగా జనవరి నాటికి రూ.687.74 కోట్లు ఖర్చు అయినట్లు ఉంది. తాజా బడ్జెట్‌లో రూ.2,621.73 కోట్లు కేటాయించారు. దీంతో పీలేరు, చంద్రగిరి, పూతలపట్టు, జీడీనెల్లూరు, చిత్తూరు నియోజకవర్గాలతో పాటు పుంగనూరులోని పులిచెర్ల, సదుం మండలాలకు నీరందించే ప్రధాన కాలువ, నీవా ఉప కాలువ పనులు వచ్చే ఆర్థిక సంవత్సరంలోనే పూర్తవుతాయి. తిరుమలకూ నీరందుతుంది. జీఎన్ఎస్ఎస్‌కు రూ.665.37 కోట్లు, సోమశిల-స్వర్ణముఖికి రూ.63.50 కోట్లు, తెలుగు గంగ పనులకు రూ.359.20 కోట్లు కేటాయించారు.

ఆధ్యాత్మిక క్షేత్రానికి పర్యాటక సొబగులు

ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతికి పర్యాటక సొబగులు దిద్దనున్నారు. ప్రపంచస్థాయి పర్యాటక గమ్యస్థానంగా మారుస్తారు. హోటళ్లు, వినోద ప్రదేశాలు ఏర్పాటు చేస్తారు.

గ్రోత్ ఇంజిన్‌గా తిరుపతి

ప్రాంతీయ ఆకాంక్షల సాకారం.. సమ్మిళిత అభివృద్ధే ధ్యేయంగా విశాఖపట్నం, అమరావతితోపాటు తిరుపతి రీజియన్‌ను కీలకమైన గ్రోత్ ఇంజిన్‌గా గుర్తించారు. ఈ ప్రాంత అభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారన్నారు. పోలవరం-నల్లమలసాగర్ అనుసంధానించి సాగునీటి ఇక్కట్లు తీరుస్తారు. తద్వారా రాష్ట్రంలో శివారున ఉన్న చిత్తూరు, తిరుపతి జిల్లాలు సస్యశ్యామలమవుతాయి.

ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక వరాలు

- ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో రేబిస్ వ్యాధిని గుర్తించడానికి అత్యాధునిక పరిశోధనశాల.
- పీపీపీ పద్ధతిలో అత్యాధునిక సదుపాయాలతో తిరుపతిలో రైతు బజారు ఏర్పాటు.
- కుప్పంలో కృషి విజ్ఞాన కేంద్రం.
- రెండు జిల్లాల్లో 20 వరకు అన్న క్యాంటీన్లు, సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్.
- చిత్తూరులో ఏపీఎస్పీ బెటాలియన్.

బడి.. నూతన ఒరవడి

'మన బడి- మన భవిష్యత్తు'తో ప్రభుత్వ పాఠశాలలు బాగుపడనున్నాయి. 2,380 బడి భవనాలకు రూ.120 కోట్లు అవసరమని నివేదించారు. 60 శాతానికిపైగా పూర్తయిన పనులకు నిధులు వాడే అవకాశముంది.

ప్రజారోగ్యమే ధ్యేయంగా సంజీవని

ప్రజారోగ్యమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తోన్న కుప్పంలో సంజీవని ప్రాజెక్టును పైలట్‌గా చేపట్టారు. కుప్పంలోని 63,867 మందికి వైద్యపరీక్షలు చేసి.. 6,300 హైరిస్క్ కేసులను సంజీవని ప్రాజెక్టుకు అనుసంధానించారు. చంద్రగిరి మండలంలోనూ అమలు చేయనున్నారు.

ఈఎస్ఐ సేవల విస్తరణ

తిరుపతి ఈఎస్ఐ ఆసుపత్రిని 50 పడకల నుంచి 100 పడకలకు విస్తరిస్తారు. శ్రీసిటీలో 30 పడకలతో ఈఎస్ఐ వైద్యశాల నెలకొల్పుతారు.

VILLA FOR SALE

Villa #7 is For Sale at the Prestigious CPR Golden Palms. West Facing Villa with 4 bedrooms, 4 bathrooms, with single car parking space. Home theater room is in 2nd Floor. Community is AC Functional Hall with attached swimming pool. Asking price is 3.5 crores. For more information

pl. Cont : 9849074547

సద్యోముక్తి క్షేత్రం.. సర్వం సిద్ధం

శ్రీకాళహస్తిలో మహాశివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పంచభూత క్షేత్రాల్లో వాయులింగ క్షేత్రంగా, తలచుకున్నంతనే ముక్తి లభించే సద్యోముక్తి క్షేత్రంగా శ్రీకాళహస్తి విరాజిల్లుతోంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తజన క్షేత్రంలో ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. ఇటీవల శ్రీశైలంతో పాటు పలు ఆలయాల్లో జరిగిన తోపులాటల దృష్ట్యా ప్రభుత్వ సూచనతో జిల్లా అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. మునుపెన్నడూ లేని విధంగా భారీగా బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. వరుస సెలవుల దృష్ట్యా దాదాపు లక్షకు పైగా భక్తులు వచ్చే అవకాశముందని ఆలయ అధికార గణం భావిస్తోంది.



ఆలయ ఆవరణలో పూల అలంకరణ

సర్వదర్శనం, ప్రత్యేక దర్శనాల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లు

- ఆదివారం వేకువజామున 2 గంటలకే సర్వదర్శనం చేసుకునేలా సన్నాహాలు పూర్తయ్యాయి.
- రాజగోపురం నుంచి సర్వదర్శనం, శివయ్య గోపురం నుంచి రూ.200, తిరుమంజన గోపురం నుంచి రూ.500 టికెట్లు కలిగిన భక్తులను అనుమతిస్తారు.
- నాలుగో ప్రవేశ ద్వారం నుంచి వీవీఐపీలు, ప్రొటోకాల్ దర్శనాలు ఉంటాయి.
- మహాలఘు దర్శనాన్ని నాలుగు వరుసలుగా కొనసాగిస్తున్నారు. లోటుపాట్లు సరిచేసేందుకు వీలుగా మూడు రోజులుగా మహాలఘు దర్శనాన్ని అమలు చేస్తున్నారు.
- దర్శనం కోసం క్యూలైన్లోకి వెళ్లే భక్తులు దర్శనం పూర్తయ్యాక బయటకు వచ్చేలా, ఎదురుగా ఎవరూ వెళ్లేందుకు వీల్లేకుండా క్యూలైన్లను ఏర్పాటు చేశారు.
- ముక్కంటి ఆలయంపై నుంచి భక్తకన్నప్ప కొండ వద్దకు చేరుకునేలా కొత్త మెట్ల మార్గాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.
- మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో నిర్వహించే రాహు, కేతు సర్పదోష నివారణ పూజలను రద్దు చేశారు.
- ఆలయం వద్దకు భక్తులు చేరుకునేలా ఉచిత బస్సులు, బ్యాటరీ వాహనాలు అందుబాటులో ఉంచారు.
- రెండు లక్షల లడ్డూలు, లక్ష పులిహోర, వడలు 50 వేలు, కల్యాణోత్సవ లడ్డూలు 50 వేలు, జిలేబీలు 25 వేలు, చిన్నలడ్డూలు 50 వేలు సిద్ధం చేశారు.
- పోలీసుశాఖ, ఆలయ అధికారులు సంయుక్తంగా భద్రతా చర్యలు చేపట్టారు. 195 నిఘా కెమెరాలను ఏర్పాటు చేశారు. పట్టణ వీధుల్లో మరో 60 పెట్టారు. చిన్నపిల్లలకు ట్యాగింగ్, డ్రోన్ కెమెరాలతో నిఘాను పర్యవేక్షించనున్నారు.
- సువర్ణముఖి నదిలో వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేశారు.

సూర్య.. చంద్ర ప్రభలపై అఖండ తేజోమూర్తి



సూర్యప్రభపై స్వామివారు

చంద్రగిరి, న్యూస్‌టుడే: శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఏడోరోజైన శనివారం సూర్యప్రభ, చంద్రప్రభ వాహనాలపై స్వామివారు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా స్నపన తిరుమంజనం, ఊంజల సేవ చేపట్టారు. తిరువీధుల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొని వాహన సేవలను తిలకించారు. డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధనశేఖర్, కంకణభట్టర్ జాలాజీరంగాచార్యులు, దేవాలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

- ఆదివారం ఉదయం రథోత్సవం, సాయంత్రం ఊంజల్ సేవ, రాత్రికి అశ్వవాహనంపై భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు.

FREE EDUCATION @ GERMANY

Get Admission to Top Public Universities

STUDY MASTER'S PROGRAMS | FREE COUNSELING | SEPTEMBER 2026 IN TAKE OPEN

EXPLORE NEW HORIZONS

FRANCE CYPRUS ITALY SWEDEN FINLAND HUNGARY IRELAND

TIRUPATI

Contact Us 9666 27 8888 950 590 2476

GLOBAL DEGREES EDUCATION & MORE

స్విమ్స్‌లో ఖాళీల భర్తీకి ముఖాముఖి

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ ఎంఆర్‌సీ ప్రాజెక్టులో తాత్కాలిక ఉద్యోగ నియామకాలకు ఈ నెల 19 - 23 వరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ ఆర్ బిట్లా ఓ ప్రకటనలో కోరారు. మెడికల్ ఆఫీసర్లు - 4, స్టాఫ్ నర్సులు - 4, ఎఎన్ఎం - 4, మమోగ్రఫీ టెక్నీషియన్ - 2, కార్డియో వాస్క్యులర్ టెక్నీషియన్ గ్రేడ్ - 2, డీఏఓ - 2, పీఆర్ఓ - 2, మెడికో సోషల్ వర్కర్ - 2, ఎలక్ట్రీషియన్ - 2, డ్రైవర్లు - 2 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 12 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. శుక్రవారం శ్రీవారిని 64,222 మంది భక్తులు దర్శించుకోగా రూ.4.20 కోట్ల హుండీ కానుకలు లభించాయి. ● శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శనివారం భక్తులకు 14 వేల సర్వ దర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి ఆదివారం ఉదయం 11 నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు నడకదారి భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు.

బడిబాటలో జ్ఞాన భాండాగారాలు

జిల్లావ్యాప్తంగా 3,265 పాఠశాలలకు లబ్ధి

ఈనాడు డిజిటల్, తిరుపతి: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతోపాటు లోకజ్ఞానాన్ని పెంచే ఇతర పుస్తకాలను అందుబాటులోకి తెచ్చేందుకు విద్యాశాఖ నడుం బిగించింది. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేలా గ్రంథాలయాలు బలోపేతం చేస్తోంది. ఏడు నెలల్లోనే.. గత జులై నుంచి గ్రంథాలయ పుస్తకాల పంపిణీ వేగం పుంజుకుంది. జిల్లావ్యాప్తంగా దాదాపు 2,70,000కు పైగా పొత్తాలను వివిధ పాఠశాలలకు చేరవేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. విద్యార్థుల వయసు, ఆసక్తిని బట్టి కథలు, జీవిత చరిత్రలు, విజ్ఞానశాస్త్ర విశేషాలతో కూడినవాటిని ప్రభుత్వం అందజేస్తోంది.

పాఠశాలల వారీగా నివేదికలు: ప్రస్తుతం మండలాల వారీగా ఉన్న గణాంకాలను పాఠశాలల వారీగా క్రోడీకరించే పనిలో నిమగ్నమయ్యారు. ఏ బడికి ఎన్ని పుస్తకాలు వెళ్లాయి? ఏతరహా వాటికి విద్యార్థుల ఆదరణ లభిస్తోంది? అనే అంశాలపై పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేస్తున్నట్లు సమగ్ర శిక్షా ఏపీసీ గౌరీశంకరరావు తెలిపారు.

పంపిణీ తీరిలా..: జిల్లాలోని మొత్తం 3,265 ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు ఈ పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. శ్రీకాళహస్తి మండలం అత్యధికంగా 16,892, వెంకటగిరి మండలం 11,546 పుస్తకాలతో తరువాతి స్థానంలో ఉంది.

ARKADE AUTO

(Authorised Dealer for Ashok Leyland Light- Vehicle)

ASHOK LEYLAND Koi Manzil Door Nahin

WANTED

SALES
- Field Sales Executive - 6
- Telecalling and Finance Coordinator - 1

SERVICE
- SERVICE TECHNICIANS - 5 (TIRUPATI, PILER)
- Helper - 4 (TIRUPATI, PILER)
- Electrician - 1 (TIRUPATI)

- Preferrable Small & Light Commercial Vehicle Experience
- Freshers also can Apply

LOCATIONS :

TIRUPATI, CHITTOOR, MADANAPALLI, PALAMANER, PILER, PUTTUR

Candidates with relevant experience may Walk in for Interview

Date: 18th February 2026 (Wednesday) between 10:00 AM to 5 PM

EMAIL : arkadeautosales@gmail.com

INTERVIEW

ARKADE ASHOK LEYLAND, Beside RK Hyundai Showroom, Near Renigunta Road Arch, TIRUPATI - 517501.

Cell : 8977756738, 8977756739, 9676607476

కుండలు చేస్తూ.. దోశలు వేస్తూ.. బొమ్మలు గీస్తూ..

- చేతివృత్తులపై ఐఐటీ విద్యార్థినుల ఆసక్తి
- నేరుగా క్షేత్రస్థాయికి వెళ్లి అవగాహన

శ్రీకాళహస్తి గ్రామీణం (ఏర్పేడు), న్యూస్‌టుడే: సాంకేతిక విద్యతో నూతన నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు నిత్యం శ్రమించే ఐఐటీ విద్యార్థినులు చేతివృత్తులపై పట్టు సాధించేందుకు కృషి చేస్తున్నారు. విరామ సమయం, సెలవుల్లో తమకు నచ్చిన అంశాలపై శిక్షణ తీసుకుంటున్నారు. దీంతో పురాతనకాలం నాటి నైపుణ్యాలకు ఆధునిక సాంకేతికతను జోడించి మరిన్ని పరిశోధనలు జరిపేందుకు ఎంతగానో దోహదపడుతుందని భావి శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

చిత్రాలు గీస్తున్న విద్యార్థినులు

కలంకారిపై మెలకువలు

శ్రీకాళహస్తి కలంకారికి ప్రసిద్ధి. దీనిపైన ఐఐటీ విద్యార్థులు అవగాహన పొందుతున్నారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రకృతి నుంచే వచ్చే వివిధ రసాయనాలతో కలంకారి రంగులు తయారు చేసుకోవడం, వస్త్రాలపై డిజైన్ వేయడం ఎలాగో తెలుసుకుంటున్నారు. ఖాళీ సమయంలో మాధవమాల వంటి ప్రాంతాల్లో పర్యటించి కొయ్యబొమ్మలు తయారీని తెలుసుకుంటున్నారు.

కుండల తయారీ..

గతంలో కుండలు, ధాన్యం నిల్వచేసే కొట్టెలు వంటి వాటితో పాటు అన్నిరకాల సామగ్రిని మట్టితో తయారీ చేసినవే వినియోగించేవారు. కాలక్రమేణా అవి కనుమరుగు కావడంతో వేసవికాలంలో చల్లటి తాగునీటికి మాత్రమే కుండలు వాడుతుండగా వాటి తయారీపై ప్రస్తుత యువతరానికి నామమాత్రంగానే అవగాహన ఉంది. ఈ నేపథ్యంలోనే ఐఐటీలో విద్యార్థులు పాత పద్ధతులతో కుండల తయారీ విధానంపై అవగాహన పొందారు. చిట్టి పిడతలు, బుల్లికుండలు తయారు చేసి మురిసిపోతున్నారు.

వంటలపై శిక్షణ

యువత చదువుతో పాటు రుచికరమైన వంటకాలు తయారు చేయడం ప్రధానమేనని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే సెలవుల్లో ఇక్కడి విద్యార్థినులు వంటింటి మహాలక్ష్మిగా మారుతున్నారు. ఆరోగ్యానికి అవసరమైన నోరూరించే వంటల తయారీపై శిక్షణ పొందుతున్నారు, పాకశాస్త్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఐఐటీలో నిర్వహించే వంటల పోటీల్లో రాణిస్తున్నారు. ఐఐటీ ప్రాంగణంలోని పూలతోటలనూ సంరక్షిస్తున్నారు.

104FM Tirupati 104 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

8008555167, 9154991499

48 గంటల్లో జాబ్‌కార్డు

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధిహామీ పథకంలో పలు మార్పులు చేర్పులు చేసింది. పథకం పేరును వికసిత్ భారత్ గ్రామీణ రోజ్‌గార్ మిషన్(వీబీజీ రామ్‌జీ)గా మారుస్తూ పని దినాలను 125 రోజులకు పెంచింది. ఇకపై సమయానికి వేతన చెల్లింపులు చేసేలా, ఆలస్యానికి పరిహారం అందించేలా భరోసానిస్తూ పథకాన్ని రూపొందించింది. ఇదే సమయంలో కొత్తగా జాబ్ కార్డు కావాలనుకునే వారికి జారీ సులభతరం చేసింది. ప్రస్తుతం దరఖాస్తు చేసిన 48 గంటల్లోనే జారీ చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈకేవైసీని అమల్లోకి తెచ్చింది. రెండుమూడు చోట్ల పేర్లు నమోదు చేయించుకోవడం, ఒకరి బదులు మరొకరు పనులు చేయడం, పనులకు రాని వారి పేర్లపై మస్టర్లు వేయడం వంటి అక్రమాలకు సాంకేతిక పరిజ్ఞానంతో అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోనున్నట్లు డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు.

ఇలా చేయండి..

ఆధార్‌కార్డుతో నేరుగా ఉపాధిహామీ క్షేత్ర సహాయకుడిని సంప్రదిస్తే ఈకేవైసీ పూర్తిచేసి దరఖాస్తు చేస్తారు. ఉన్నతాధికారులు పరిశీలించి కార్డు జారీ చేస్తారు.

- జిల్లాలోని జాబ్ కార్డులు: 2.29 లక్షలు
- శ్రామికులు: 3.81 లక్షలు
- ఈకేవైసీ పూర్తయినవారు: 3.19 లక్షలు

(c) eenadu

లింగోద్భవం.. శివరాత్రి ప్రత్యేకం

అభిషేకప్రియునికి ॥ కాలాల అభిషేకాలు



శివ మహాలింగ ఆవిర్భావాన్నే మహాశివరాత్రిగా పిలుస్తుంటారు. ఆ రోజు అర్ధరాత్రి అన్ని శివాలయాల్లో లింగోద్భవ అభిషేకాలు నిర్వహిస్తారు. ఆ సమయంలో ముక్కంటి ఆలయంలోని 11 కాలాలపాటు విశేష అభిషేకాలు నిర్వహిస్తారు. బ్రహ్మకాలంలో నిర్వహించే 11వ కాలాభిషేకాన్ని లింగోద్భవ అభిషేకంగా పిలుస్తారు.

ఆవిర్భావ వృత్తాంతం : విశాల విశ్వాన్ని సృష్టించి పోషిస్తున్నామన్న విషయమై బ్రహ్మ, విష్ణువుల మధ్య పోటీ ఏర్పడటం, అదే సమయంలో మహాలింగాకృతిలో ఆవిర్భవించిన మహాశివుడు ఆద్యంతాలను ఎవరు ముందుగా గుర్తిస్తారో వాళ్లు గొప్పవాళ్లని పరీక్ష పెడతాడు. బ్రహ్మ హంస రూపంలో లింగాకృతి శిఖరం వైపునకు, మహావిష్ణువు వరాహమూర్తిగా లింగాకృతి అడుగుభాగానికి బయలుదేరుతారు. మహావిష్ణువు అంత్య భాగాన్ని కనుగొనలేకపోయానని చెప్తాడు. అదే సమయంలో సృష్టికర్త అయిన బ్రహ్మ మహాశివలింగం శిఖరాగ్ర భాగాన్ని చూశానని చెప్పడంతో ఆగ్రహానికి గురైన సదాశివుడు బ్రహ్మకు ఉన్న పంచముఖాల్లో ఒకదాన్ని భస్మం చేయడం, బ్రహ్మకు సాక్ష్యం పలికిన మొగిలిపువ్వు పూజకు పనికిరాదని, అలాగే గోమాత ముఖం శుభసూచికం కాదని శపిస్తాడు. అందుకు తార్కాణంగా ముక్కంటి ఆలయానికి వెనుకవైపున అద్భుతమైన లింగోద్భవమూర్తి శిలావిగ్రహం ఎంతో ప్రాభవాన్ని సంతరించుకుంది.

✦ క్షీరసాగర మథనం సమయంలో ఉద్భవించిన హాలాహలంతో సమస్త లోకాలన్నీ భస్మీపటలం అయిపోతుంటాయి. ఆ సమయంలో విష్ణువు, బ్రహ్మ లయకారుని ప్రార్థించడంతో గరళాన్ని గొంతులో దాచుకుని గరళకంఠుడయ్యాడు. విష ప్రభావంతో రెప్పపాటు మహాశివుడు స్పృహతప్పి పడిపోవడంతో జగత్తులోని సమస్త జీవరాశులు సర్వేశ్వరుని కోసం ఉపవాస దీక్షలు చేపట్టిన దివ్యమైన రోజే మహాశివరాత్రి. అందుకే ఇది భక్తులందరికీ పండగైంది. - **న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

జ్ఞానసంపన్నం.. దక్షిణామూర్తి అభిషేకం



మర్రిచెట్టు కింద ధ్యానముద్రలో ఉంటూ.. వేద, వేదాంగాలు, ఉపనిషత్తుల సారాన్ని మహర్షులకు అందించిన మహనీయులు దక్షిణామూర్తి. అందుకే ఆయన్ను గురు స్వరూపంగా శైవాగమ సంప్రదాయ భక్తులు పూజిస్తుంటారు. ద్రవిడ సంప్రదాయ పద్ధతిలో ఉన్న శైవాలయాల్లో శివాలయ గోడను ఆనుకుని దక్షిణం వైపున కొలువుదీరి ఉంటారు. అయితే శ్రీకాళహస్తిలో ఆలయంలోనికి ప్రవేశించగానే ప్రత్యేకంగా కొలువుదీరి, తొలుత దర్శనమిచ్చే మహిమాన్విత రూపం దక్షిణామూర్తి. అందులోనూ ఇక్కడ కొలువైనది. మేధా దక్షిణామూర్తి. ఈయన్ను పూజించడం ద్వారా మేధస్సును సుసంపన్నం చేసుకోవచ్చని పురాణాలు చెబుతున్నాయి. ప్రతి గురువారం ఈయనకు నిర్వహించే అభిషేకాలు విశేష ప్రాచుర్యాన్ని పొందుతున్నాయి.

సేవలు ఫలాలు

సేవా టికెట్: రూ.300
ప్రవేశం: ఒక్కరికి మాత్రమే
నిర్వహణ: ప్రతి గురువారం
సేవా ఫలం..: విద్యలో రాణించడం, ఉద్యోగ సాధన కోసం చేసే ప్రయత్నాలు ఫలించడం, గురుగ్రహ అనుగ్రహం, ఐశ్వర్యవృద్ధి కోసం దక్షిణామూర్తికి అభిషేకాలు జరుపుతుంటారు.

- **న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల (TTD) ఉద్యోగస్థుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల (TTD) ఉద్యోగస్థుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', "అన్ని కులాల (TTD) ఉద్యోగస్థుల" అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (15 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

PM SHRI KENDRIYA VIDYALAYA VENKATAGIRI
An Autonomous body under Ministry of Education Govt.of India
Near Pala Kendram, Boppapuram Road, Venkatagiri, A.P-524 404

WALK-IN INTERVIEW (2026-27) 18-02-2026

Walk In Interview in PM SHRI KENDRIYA VIDYALAYA VENKATAGIRI for preparation of panel on purely part time/Contractual on day today basis against vacancies & likely to get vacancies.

Date & Time:	Designation & Essential Qualification
18-02-2026 (REGISTRATION TIMING 8:30 AM To 11:30 AM) Designation & Essential Qualification	1.PGT (Maths, Physics, Chemistry, Hindi, English, Biology, Computer Science) - Qualifications as per KVS NORMS. 2. TGT (English, Hindi, Sanskrit, Social Science, Science, Maths, Special Educator)-Qualifications as per KVS NORMS. 3. Primary Teacher & Primary Teacher (Music) - Qualifications as per KVS NORMS. 4. Vocational Instructor-Qualifications as per KVS NORMS. 5. Sports Coach & Yoga Instructor (Preferable Female) Doctor, Nurse, Counsellor & Computer Instructor - Qualifications as per KVS NORMS. 6. Balavatika-III -Qualifications as per KVS NORMS.

For more information about qualification visit: https://venkatagiri.kvs.ac.in Sd-Principal

PUBLIC NOTICE
To Whomsoever It May Concern

I, Ms. Sandhya Saranala, D/o Mr. Raja Rao Duggirala, hereby state that I am the Executive Director and Shareholder of Sandhya Hotels Pvt Ltd (formerly known as Sandhya Constructions & Estates Pvt Ltd) and also a shareholder of Sandhya Realtors Pvt Ltd. The said companies, along with their investments, including Sandhya Urban Developers Pvt Ltd, Lords Security Mint Limited, own substantial movable and immovable assets.

It has come to my notice that certain persons are forging my signature and misusing my name and authority to illegally execute documents for sale, transfer, or alienation of properties and shares of the above companies without my consent. I hereby caution the public that any document, agreement, deed, or authorization purportedly executed by me without my physical presence and written consent shall be null, void, and fraudulent. No transaction relating to the properties or shares of the said companies shall be valid without my explicit written approval. Any person dealing with such unauthorized transactions shall do so at their own risk, and I reserve the right to initiate appropriate civil and criminal proceedings under applicable laws, including the Companies Act. This notice is issued to protect my legal rights and to warn the public against fraudulent acts.

Issued By:
Ms. Sandhya Saranala, Executive Director & Shareholder
Sandhya Hotels Pvt Ltd / Sandhya Realtors Pvt Ltd
E-mail : Infralegalteam@gmail.com

శేష, యాళి వాహనాలపై ఉత్సవమూర్తులు ● పట్టువస్త్రాలు తెస్తున్న మంత్రి రామనారాయణరెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఫణీంద్రుడి ఆర్తి.. పన్నగభూషణుడి కీర్తి

సర్పభూషణుడిగా పూజలందుకునే వాయులింగేశ్వరుడు సర్పరాజు పడగనీడన ద్విపాసమూర్తిగా భక్తులకు దర్శనమిచ్చారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నాగరాత్రిని పురస్కరించుకుని సోమస్కందమూర్తి ఆదిశేషునిపై, జ్ఞానాంబిక యాళి వాహనంపై కొలువుదీరారు. విశేష దివ్యాభరణాలు.. అదనపుగుగురు బ్రహ్మ నీరాజనాలు.. వేద పండితుల మంత్రోచ్చారణలు, మేళతాళాల మధ్య పంచమూర్తులు ఊరేగింపు ఉత్సవం ఆద్యంతం రమణీయంగా సాగింది. ఈ విశేషోత్సవంతో వీథులన్నీ కిక్కిరిసిపోయాయి. - **న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

సాంకేతిక పరిజ్ఞానంతో మోసం, బెదిరింపులు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానంతో అమాయకులను బెదిరించి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానంటూ మోసం చేసి డబ్బులు, బంగారు నగలు కాజేసిన అంతర్ జిల్లా నిందితుడిని కడప చిన్నచౌకు పోలీసులు అరెస్టు చేశారు. అనంతపురం జిల్లా నార్పల మండలం కూరగానిపల్లెకు చెందిన చదువుల ప్రసన్నకుమార్‌రెడ్డి అలియాస్ ప్రసన్న అలియాస్ కొప్పు బీటెక్ చదివాడు. వైవాహిక యాప్‌లో సభ్యుడిగా చేరి అందులోని సభ్యుల చరవాణి నంబర్లను సేకరించాడు. ఫోన్లు చేసి గ్రూప్‌లో నేరపూరిత సందేశాలు పెట్టారని మీపై కేసు నమోదైందని బెదిరించేవాడు. తిరుపతి అలిపిరి ఠాణాలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నానంటూ ఓ వ్యక్తిని నమ్మించి సామాజిక మాధ్యమం ద్వారా బెదిరించి రూ. 6.95 లక్షలు కాజేశాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలిప్పిస్తానంటూ నమ్మించి మరికొందరిని మోసం చేశాడు. కడప పాతబైపాస్ వద్ద అరెస్టు చేసి అతని నుంచి రూ. 4.50 లక్షల విలువైన 30 గ్రాముల బంగారు నగలు, ఒక చరవాణిని స్వాధీనం చేసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐసర్ విద్యార్థిని దుర్మరణం

రుషికా (పాత చిత్రం)

చెన్నూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల విహారానికి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన వైఎస్సార్ కడప జిల్లాలో శనివారం చోటుచేసుకుంది. ఏర్పేడు మండలం పరిధిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్)లో వైజాగ్‌కు చెందిన రాగూర్, కేరళకు చెందిన అనుగ్రహ, రుషికా(23), అఖిల్, సుచిన్, భవ్యలు విద్యనభ్యసిస్తున్నారు. శనివారం ఉదయం వీరంతా రెండు ద్విచక్ర వాహనాలపై తిరుపతి నుంచి గండికోటకు బయలుదేరారు. ఈ క్రమంలో మధ్యాహ్నం చెన్నూరు మండల పరిధిలోని ఇర్కాన్ సర్కిల్ వద్ద వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను లారీ ఢీకొంది. రాగూర్, అనుగ్రహ డివైడర్‌పై పడ్డారు. రోడ్డుపై పడిన రుషికాపై లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు.

రైల్వే ప్రయాణికుల భద్రతకు పటిష్ఠ చర్యలు

మొక్కకు నీరు పోస్తున్న అరోమా సింగ్ ఠాకూర్

తిరుపతి(రైల్వే), న్యూస్‌టుడే: అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో సిద్ధమవుతున్న తిరుపతి రైల్వేస్టేషన్ రక్షణకు, ప్రయాణికుల భద్రతకు పటిష్ఠ చర్యలు తీసుకుంటామని ద.మ.రైల్వే ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ) ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ (పీసీఎస్సీ) అరోమాసింగ్ ఠాకూర్ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శనివారం తిరుపతి ఆర్పీఎఫ్ బ్యారెక్‌లో భద్రత, నేరాల నియంత్రణపై అధికారులతో సమీక్షించారు. అత్యవసర పరిస్థితుల్లో విధులు నిర్వర్తించడంతోపాటు అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. డాగ్ స్క్వాడ్‌లోని శునకాల వాయు, ఫ్రీస్ సేవలను ప్రశంసించి వాటి సంరక్షణపై సూచనలు చేశారు.

ఎర్రచందనం ముద్దాయిలపై పీడీ యాక్ట్

సయ్యద్ ఫిరోజ్, రాజశేఖర్

తిరుపతి(నేరవిభాగం): ఎర్రచందనం అక్రమ రవాణా కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న కర్ణాటకకు చెందిన సయ్యద్ ఫిరోజ్ అలియాస్ ఫైరు, చిత్తూరు జిల్లాకు చెందిన రాజశేఖర్ అలియాస్ రాజాలపై ఏపీ టాస్క్‌ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు సిఫార్సు మేరకు కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులిచ్చారు. వీరిద్దరూ ఎర్రచందనం కొల్లగొడుతూ పర్యావరణ చట్టాలు ఉల్లంఘించి పలు నేరాలకు పాల్పడినట్లు గుర్తించామని టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ వెల్లడించారు. నిందితులను కడప కేంద్ర కారాగారానికి తరలించారు.

శివరాత్రికి 60 ప్రత్యేక బస్సులు

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు ఆర్టీసీ డిపో నుంచి మహాశివరాత్రి పురస్కరించుకుని భక్తుల కోసం ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజరు మహేంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పుత్తూరు డిపో నుంచి సదాశివకోనకు వెళ్లే వారి కోసం నాగిలేరు వరకు 50, మూలకోన, కైలాసనాథ కోనకు 5 బస్సుల చొప్పున నడుపుతున్నట్లు వివరించారు. ఈ బస్సుల్లో సైతం మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Start Export Business Without Investment, Earn Monthly Good Income. SMS/Whatsapp Address: 98421 16924.

శ్రీ విఘ్నేశ్వర్ స్వామి ఇంటీరియర్ డిజైనర్స్ కబోర్డ్స్, డబుల్‌కాట్ విండోస్ ద్వారాలు అల్యూమినియం వర్క్ మరియు అపార్ట్‌మెంట్ వర్క్ ప్లానింగ్ మిషన్‌తో పాటు వర్క్స్ చేయబడును. ✆ 95812 56014.

FOR SALE

వాలెంటైన్స్‌డేకి 92.5 వెండి ఆభరణాలు, కాయిన్లు, కిలోబార్లు, మంగళసూత్రాలు లభించును. సదుం డైమెండ్స్, సిల్వర్ ట్రెజర్, చర్చివీధి, చిత్తూరు టౌన్‌బ్యాంక్ ప్రక్కన ✆ 9849027171.

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

REAL ESTATE

GENERAL

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

FLAT FOR SALE

GENERAL

NEW EAST 4TH FLOOR/ West 1st Floor 3BHK Flats 1450 Sft SALE at Hathiramji Colony, Near Annamaiah Circle, TPTY.9885275099.

HOUSE FOR SALE

GENERAL

తిరుపతి కాటన్‌మిల్, బస్టాండ్ ఎదురుగా రోడ్డు, 30/48, 40 అం॥ ఉత్తరం G+2 స్వంత కన్‌స్ట్రక్షన్ హోమ్‌స్టే & రెసిడెన్షియల్, కారుపార్కింగ్, బోర్ వాటర్. ✆ 6301663544, 93915 64124.

తిరుపతి కపిలతీర్థం దగ్గరలో NGO's కాలనీలో అపార్ట్‌మెంట్ నందు Ready to Occupy 2 BHK Pent House అమ్మకానికి కలదు. ✆ 96668 21667.

తిరుపతి - తుమ్మలగుంట పంచాయతీ ఆఫీస్ సమీపంలో 17అంకణముల రెండంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 97056 88405, 91823 22151.

తిరుపతి ఆంధ్రాబ్యాంకు కాలనీ అవిలాల పంచాయితీలో G+1 ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకానికి కలదు. 94418 77128, 93901 45085.

LAND FOR SALE

GENERAL

Commercial Land for Sale. Opp. Vijayawada Airport Adjacent to NH-16. 93.5 Cents Land Interested Parties. ✆ 9908721049.

ఇందుకూరుపేట (M), రాముడుపాలెం (V), బకింగ్‌హామ్ కెనాల్ ఆనుకొని 32 ఎకరములు మత్స్యశాఖ అనుమతి ఉన్న ఆక్వాకల్చర్ పొలము అమ్మబడును. (1 ఎకరా 15 లక్షలు) Cont: 7989916006

PLOT FOR SALE

GENERAL

TUDA APPROVED, 200 Ank'' @ 20,000/- East, West Two Side 40 Road with Compound Wall @ Bore Well, Near Taduku, Puttur. 9849284874.

8 KMS From TAJ Hotel (Tirupati Town), Residential Plots for Immediate SALE. Contact: 09790348192.

చిత్తూరు బోడికొండ వద్ద గల లే అవుట్ నందు సుమారు 1800 Sft గల కార్నర్ ప్లాట్స్ అమ్మబడును. కావలసిన వారు సంప్ర. ✆ 62811 85837.

ఎయిర్‌పోర్ట్ సమీపంలో వికృతమాల నందు భాను గ్రీన్ గార్డెన్స్ వెంచర్‌లో ప్లాట్ నెం 577 తూర్పు ఫేస్ 65.5 అం॥ ఒక అం॥ 37000. 9959228774.

తిరుచానూరు అమ్మవారి గుడి నుండి పాడిపేట రూట్ 3కి.మీ దూరంలో తుడ ఫైనల్ అప్రూవల్ ఈస్ట్, వెస్ట్ ఫేసింగ్ అం॥57 వేలు, (33x60)55 అం॥ ఫుల్లీ డెవలప్ అన్ని వసతులు గల ప్లాట్లు అమ్మబడును. 8099988088.

నేషనల్ హైవేలకు ఆనుకొని తిరుపతిలో ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్స్ అన్ని సదుపాయాలతో తక్కువ ధరకే, డైరెక్ట్ ఓనర్, స్పాట్ రిజిస్ట్రేషన్ ఫోన్ : 9966262221/ 9502774175

తిరుపతి ఎయిర్‌పోర్ట్, కలనరీ డెక్కన్ యూనివర్సిటీ దగ్గర తుడ ఫైనల్ అప్రూవల్ ప్లాట్ అంకనం 49,000/- మాత్రమే. సంప్ర॥ 80997 85333.

చంద్రగిరి వద్ద, బెంగుళూరు హైవేపై గల నారాయణ కాలేజీ సమీపంలో తుడా అప్రూవల్ కలిగిన 90 అం॥ల నార్త్-ఈస్ట్ కార్నర్ ప్లాటు అమ్మకం. ✆ 91548 41821.

1.తిరుపతి - సి.రామాపురం జైన్ మందిరం వద్ద 2.రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3.చంద్రగిరిటౌన్‌లో ఉగ్రప్రత్యుంగరా అమ్మవారి గుడి దగ్గర 100 feet రోడ్డు ఆనుకొని ఉన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/ విల్లా కట్టుకునే ప్లాట్లు అమ్మబడును. 9505502346.

PLOTS FOR SALE
తిరుపతి పూడి మార్గంలో బ్రాహ్మణ పట్టు గ్రామం దగ్గర కాయం గ్రామలెక్క దాఖలా సర్వేనెంబర్ 91-2ఎ1-ఎ5 నందు గల ఎల్.ఎస్.గార్డెన్స్ లే-ఔట్‌లో ఉత్తర ముఖముగా కలిగిన 16వ నెంబర్ ప్లాట్, 44 అంకణములు మరియు 93వ నెంబర్ ప్లాట్, 46 అంకణములు. అంకణము 45,000/- NEGOTIABLE ✆ 9493547663

LEASE

GENERAL

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 9848531544. bit.ly/4rMldEv

New Construction 22 రూమ్స్‌ను లీజుకి ఇవ్వబడును. నియర్ లీలామహల్ సర్కిల్, తిరుమల కేఫ్ ప్రక్కన, తిరుపతి. ✆ 90142 26257.

తిరుపతికి 10KM దూరంలో PVపురం (మచ్చురెడ్డి పల్లి) రోడ్డు సైడ్ ఖాళీ స్థలం 16 సెంట్లు లీజ్‌కి ఇవ్వబడును. ✆ 76619 10878.

LEASE/ RENT

GENERAL

Semi-Permanent Shed with Partly Open & Partly Sheet Roofing. Total Area: 11,431 Sq.ft. (161'x71')- 330 Ankanas. Water & Power Supply Available. Cont: 8074585465.

COMMERCIAL SHOP PLACE FOR RENT
తిరుపతి కమర్షియల్ మున్సిపల్ కార్పొరేషన్ జంక్షన్‌లోని కరూర్ వైశ్యాబ్యాంక్ బిల్డింగ్ మొదటి అంతస్తులో మంచి వ్యాపారానికి అనువైన 550 చదరపు అడుగుల జాగా బాడుగకు కలదు.
-: CONTACT :- 90001 11272

AGRICULTURE LANDS

GENERAL

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

TO LET

TO-LET: 2BHK, East Facing 1st Floor available for rent at 4-35/A, Sri Krishna Nagar, MR Palli, Tirupati. ✆ 90527 93238.

NEXT TO LALITHA Jewellery (Chittoor) Opp: to Gangineni Cheruvu Ground Floor Shop 20000/- Rs, First Floor Shop 15000/-Rs. Suitable for Showrooms, Bank Offices Number: 74110 41746.

తిరుపతి PK లేఔట్ పార్థ డెంటల్‌కు Opp: MPRC బిల్డింగ్ నందు 2 షాపులు ఏజెన్సీలకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 99085 47557.

తిరుపతి కోట కొమ్మలవీధి 15x38 కమర్షియల్ భవనము షోరూములకు, ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 98850 59733, 94409 34524.

TOLET/ LEASE COMMERCIAL SPACE
K.T.Road, TIRUPATI (Premium Location)
3 Floors with Parking Ideal for CORPORATE & REGIONAL OFFICES IT FIRMS BANKS SHOWROOMS etc.
Cont: 9866858628, 9100679196

JOBS

Data Entry and Marketing, EDN: 10th, 12th - Degree, Age: 18 to 35, Sal; 12K/15K/20K, Place; Puttur. ✆ 9000379679.

G Digital షోరూం మదనపల్లి, వాయల్పాడు నందు పనిచేయుటకు Manager/ Sales Staff కావలెను. M/F, A: 19-35, Q: Inter/ Degree ✆ 9182125692, 9705826033.

Teachers LKG to 10th. Salary, 15K-40K, Drivers upto 22K, Watchman upto 15K. RTS Schools, Mangalam, TPT. ✆ 93923 22270.

ADMISSION PRO for Om Narayana E.M. High School. Q: Any Degree, S: 15 to 30K + Incentives, TPT, Anmh, NLR Dt. ✆ 81068 91985.

Wanted Telecallers, Marketing Executives & Counselors for reputed organization in Tirupathi. Con: 7207073377.

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

Wanted: Female Teachers for Primary Maths & Science, Higher Maths (upto 8th) & Hindi. Fluency in English is Must. Bhuvaneshwari Vidyanikethan, Tiruchanur. Cell:9966371716.

Reputed Putty Manufacturing Industry, Near Naidupet, Tirupati Dt. Requires 1.Chemist 3Numbers (B.Sc. or M.Sc.) 2.Mechanical Fitters 2Members, 3.Supervisor 8Members, Any Degree, Min. Computer Knowledge and Comm. Skills, 4.Plant Head 10-15 Yrs. Experience in Cement&Grinding Putty, 5.Forklift Driver -1 Number, 6. Mechanical Stores Incharge 1Number. Exp.3 to 5Years, 7.Mechanical Engineer 1Number. Exp- 3 to 5Years ✆ 91107 86113, 98660 13723. Email: sravan4895 @ gmail.com, srinu.hr @ rediffmail.com

Sri Medha CA Academy, Vijayawada requires M/F Hostel Wardens & JL's for Eco, Maths & Accounts. Qualification: Any Degree/ PG, Age: 25-40 Years. Salary upto ₹ 13K + Accommodation. 91542 10069.

WE ARE HIRING Grade 1&Grade 2 Mother Teacher Primary Mathematics Teacher, Primary Science, Primary Social, Primary Telugu, Secondary Hindi, Pre Primary Co-Ordinator- Minimum 2Yrs Experience. Interested Candidates Can Send Your Resume to Director. tapasya @ gmail.com. ✆ 7981480818.

MAHALAKSHMI ENTERPRISES, Tirupati Required 20 Members Brand Executives Salary 20000/-. Cont: 94913 11711, 94925 59923.

WANTED: TEACHERS Nursery to 10th all Subjects Art & Craft, Abacus, Calligraphy & Communication Skills, Holly Green E.M. School, Tiruchanuru Road, Tirupati. Interviews on 22-02-26. @ sunday send resume to hollygreentpt@ gmail. com or whatsapp 8333830044/ 55.

ప్రముఖ అడ్వకేట్ లా ఫర్మ్ ఆఫీసు నందు ఒంగోలు, నెల్లూరు, తిరుపతి ఏరియాల్లో డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. కంప్యూటర్ అనుభవం తప్పనిసరి. జీతం 10,000/- to 12,000/-. సంప్ర: 94412 49798.

తిరుపతి ఎయిర్‌బైపాస్‌రోడ్లో గల KVR జ్యువెలరీలో పని చేయుటకు Sales Executives కావలెను. Q-డిగ్రీ, Age 25-35Y. ఆకర్షణీయమైన జీతం. 7702496916, 8639768068.

తిరుపతిలోని శ్రీ సాయిపద్మ సూపర్‌మార్కెట్‌లో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల కాషియర్ (M/F) Q: Deg/ Int & డెలివరీ బాయ్స్, అసిస్టెంట్స్ కావలెను. 9704500005.

TELE CALLING కొరకు House Wifes మరియు Retired Persons కావలెను. Contact: 86867 78080.

తిరుపతిలోని ప్రముఖ ఫోటోస్టూడియోలో పనిచేయుటకు అమ్మాయి కావలెను. Qual: ఇంటర్ ఆపైన, Cont: 9701425835.

గూడ్స్ ఆటో డ్రైవర్ -1 (టౌన్‌లో డెలివరి చేయుటకు) కావలెను. అనుభవం, లైసెన్స్, బ్యాడ్జ్ కలిగి ఉండవలెను. సంప్రదించ గలరు. ✆ 97034 02722

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18K to 20K. ✆96404 00073, 98485 71888.

రేణిగుంట సబ్ రిజిస్టర్ ఆఫీస్ దగ్గర పనిచేయుటకు తెలుగు/ఇంగ్లీషు టైప్ తెలిసిన వాళ్ళు కావలెను. 97004 58265/ 98482 57090.

చెన్నైలో పనిచేయుటకు మహిళ వంట మనిషి కావలెను. సంప్రదించండి: 73585 42038.

Elica గ్యాస్ స్టవ్ చిమ్నిస్ షోరూం నందు పనిచేయుటకు షోరూం సేల్స్ ఎగ్జిక్యూటివ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. అనుభవమున్న వారికి ప్రాధాన్యత, తిరుపతి. Cont: 72888 88188

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను/పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

తిరుపతిలో ప్రముఖ మెడికల్ స్టోర్ నందు పనిచేయుటకు బాయ్స్ కావలెను. Contact: 90529 99648.

శ్రీ ఆదిత్య బుక్ సెంటర్ ప్రకాశం రోడ్డు, తిరుపతి నందు పనిచేయుటకు యువకులు కావలెను. ✆ 83329 72720.

క్వాంటమ్ IIT, NEET ఇన్స్టిట్యూట్ మార్కెటింగ్/ కౌన్సిలర్/ టెలీకాలర్ అవసరం. జీతం + ఇన్సెంటివ్స్ ఫ్రెషర్స్ కూడా అర్హులు. ✆ 70131 19918.

అయోధ్య సొసైటి, తిరుపతికి రికవరీ ఆఫీసర్స్ - 4 కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Cont: 78427 30185, 70136 98363.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మదనపల్లిలో పనిచేయుటకు. 10 Hr డ్యూటీ జీతం: 11,000/-. ✆ 72880 04466

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు... 80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

HEALTH & CARE ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

DENTAL

మేఘన దంత వైద్యశాల
18-2-91/B, అశోక్‌నగర్, తిరుపతి.
LASERS & DIGITAL టెక్నాలజీతో రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్ మరియు ZERCONIUM CROWNS చేయబడును.
TTD, POSTAL, APSPDCL ఉద్యోగులకు రీయంబర్స్‌మెంట్ మరియు రాష్ట్ర ప్రభుత్వ, APSRTC, యూనివర్శిటీ ఉద్యోగులకు క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్
డా॥ ఎం.హేమాద్రి, MDS
0877-2248330, 6648330, 7893327036

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటి హాస్పిటల్
డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2258183, 9490109100
ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా॥ సి.వెంకటరమణ ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ)
✿ సంపూర్ణ గుండె చికిత్స
✿ ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్
✿ పిడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు ✿ టియం.టి, హోల్టర్
✿ ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి
✿ పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్
✿ వెంటిలేటర్ సదుపాయం
✿ 24 గం॥ ఐసియు
ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డా॥ ఆర్.నిరుపమ ఎం.బి.బి.ఎస్., డిజిఓ
✿ స్త్రీలకు & అడోలెసెంట్ కేర్ క్లినిక్
✿ పిల్లలు లేనివారికి చికిత్స
✿ నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు ✿ అల్ట్రాసౌండ్ స్కానింగ్
✿ ల్యాపరోస్కోపి & క్రయోథెరపి
EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

SKIN

ప్రొ॥ డా॥V. సుధాకర్‌బాబు MD, DDVL చర్మ,సుఖ, HIV/AIDS/ కాస్మటాలజి సమస్యలకు ఉ॥10 - 12 గం॥, సా॥6-8గం॥ చిన్నబజారువీధి, తిరుపతి.9618976619.

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606 7337556382

PAEDIATRIC

శ్రీ విష్ణు చిల్డ్రన్స్ హాస్పిటల్
మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
డా॥ కె.కీర్తన MD Pediatrics, SVMC, Ex-Senior Resident RUIA - Fellowship in Neonatology పురిటి బిడ్డల & చిన్న పిల్లల స్పెషలిస్ట్
✦ 24 గం॥ల అత్యవసర చికిత్స
✦ NICU ✦ PICU ✦ నెల తక్కువ, బరువు తక్కువ పిల్లలకు చికిత్స
✦ వెంటిలేటర్
✦ CPAP, SURFACTANT వేయుట
✦ అన్ని రకాల టీకాలు వేయబడును
6303553359

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
చెస్ట్, అలెర్జీ & గైనకాలజీ
★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి.,
24 గంటల అత్యవసర కేసులు చూడబడును
డా॥ ఎస్.సూర్యప్రకాష్ MBBS, DNB(Pulmonology), DTCD, FCCP
డా॥ బి. మాధవి MBBS, DGO, DNB (OBG & GYN.)
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు.
10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2280567, 2229444, 9247779341

డా॥ సి.తిరుమల, MD (చెస్ట్), శ్రీ జగన్నాథ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్ శ్వాసకోశ వ్యాధుల నిపుణులు. ఆస్మా, అలర్జీ, T.B., కొవిడ్ సమస్యలకు సంప్ర: 18-3-53, శాంతినగర్, ఖాదీకాలనీ, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి. ✆ 94411 74811.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
• పక్షవాతం, మూర్ఛ వ్యాధి
• తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
• నరములు, కండరముల జబ్బులు
• మెదడు & వెన్నెముక ఇన్ఫెక్షన్
• తల, కాళ్ళు చేతులు వణుకుట
• మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600 9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా॥ రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో)
576, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
✆ 0877-2226668, 9394831151

HAIR CARE

సూర్య స్కిన్ & హేర్ హాస్పిటల్, 208, కోటకొమ్మల వీధి, Opp: వినాయక స్వామి గుడి, తిరుపతి. ✆ 96666 30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

PSYCHIATRIST

Dr. కె. కవిత, MD (Psy). మానసిక వైద్య నిపుణులు, శ్రీ వేంకటేశ్వర న్యూరో సైకియాట్రి క్లినిక్ మరియు కౌన్సిలింగ్ సెంటర్, (1st Floor, శ్రీ వేంకటేశ్వర ENT హాస్పిటల్) రష్ హాస్పిటల్ వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 95025 29719.

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

శేషాచల లింగేశ్వరుడికి నాగపడగ వితరణ

ఆలయ అధికారులకు నాగపడగ అందజేస్తున్న దాతలు

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా కందులవారిపల్లి పంచాయతీలోని శేషాచల లింగేశ్వర స్వామివారికి తిరుపతికి చెందిన నవరత్నమ్మ, గోవర్ధన్ దంపతులు రూ.50వేల విలువ కలిగిన పంచలోహ నాగపడగను వితరణ చేశారు. టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లుకు దానిని అందజేశారు. ప్రధాన అర్చకుడు ప్రవీణ్‌స్వామి పాల్గొన్నారు. ఆలయంలో మహాశివరాత్రికి సర్వం సిద్ధం చేసినట్లు వెంకటేశ్వర్ తెలిపారు.

నిబంధనలు పాటించాలి

యర్రావారిపాలెం : తలకోన బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టినట్లు ఎస్సై విశ్వనాథ లోకేశ్ తెలిపారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని సిబ్బందిని నియమించామన్నారు. యువత ఆకతాయి చర్యలకు పాల్పడినా, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సింధూ కూడలిలో రద్దీ చింత

రహదారిపై నిలిచిపోయిన వాహనాలు

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు-తిరుపతి మార్గంలోని సింధూ కూడలి వద్ద నిత్యం సాయంత్రమైతే చాలు ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు గురవుతున్నారు. తిరుపతి నుంచి బెంగళూరు వైపు వెళ్లే భారీ వాహనాలు కూడలి వైపుగా జాతీయ రహదారికి చేరుకుని వెళ్లాల్సి ఉంది. సాయంత్రం అయితే అటువైపు వెళ్లే వాహనాలు భారీగా వస్తుండటంతో తిరుచానూరు నుంచి తిరుపతికి ఇరువైపులా రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వాహనాలు నెమ్మదిగా ముందుకు సాగడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. శనివారం సాయంత్రం ట్రాఫిక్‌లో చిక్కుకోవడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. పోలీసులు స్పందించి ట్రాఫిక్ సమస్య ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కుటుంబ కథాచిత్రమే 'నవాబ్ కేఫ్'

మాట్లాడుతున్న చిత్రం హీరో శివ కందుకూరి, చిత్ర బృందం

తిరుమల, తిరుపతి (గాంధీ రోడ్డు), న్యూస్‌టుడే: వినోదం, కుటుంబ కథా చిత్రమే 'నవాబ్ కేఫ్' అని ఆ చిత్ర హీరో, హీరోయిన్లు శివ కందుకూరి, తేజు అశ్విని తెలిపారు. తిరుపతిలోని ప్రైవేట్ హోటల్‌లో చిత్రం ట్రైలర్ విడుదల సందర్భంగా శనివారం వారు మాట్లాడారు. తండ్రీకొడుకుల బంధాన్ని తెలిపేలా చిత్రం ఉంటుందన్నారు. దర్శకుడు ప్రమోద్ హర్ష, నిర్మాత వెంకట్ పాల్గొన్నారు.

▶ అలిపిరి మార్గంలోని తితిదే నమూనా ఆలయ ప్రాంగణంలో పదకొండు అడుగుల శివలింగం ▶ శోభాయమానంగా శివలింగాల అలంకరణ ▶ కపిలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అశ్వ వాహనంపై సోమస్కందమూర్తి

శివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం

తిరుపతి బృందం, న్యూస్‌టుడే: శ్రీకపిలేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివ రాత్రి పర్వదినం ఘనంగా నిర్వహించనున్నారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువపందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు శనివారం ఉదయం కల్పవృక్ష, రాత్రికి అశ్వ వాహనాలపై ఊరేగుతూ భక్తులకు ఆశీస్సులు అందించారు. చంద్రగిరిలోని స్థానిక శ్రీశ్యామలాంబసమేత మల్లేశ్వర స్వామివారి ఆలయంలో ధ్వజారోహణంతో మహాశివరాత్రి మహోత్సవాలు మొదలయ్యాయి. దుర్గసముద్రంలోని శర్వాణీ సమేత వల్మీకేశ్వరాలయంలో నందీశ్వరుడికి ప్రదోష పూజలు ఘనంగా నిర్వహించారు. తలకోన సిద్ధేశ్వర స్వామివారికి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆదివారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంతోపాటు తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లోని ప్రముఖ క్షేత్రాలు శోభాయమానంగా ముస్తాబయ్యాయి. తిరుచానూరు-కొత్రమంగళం మార్గంలోని స్వర్ణముఖి నది తీరాన ఏకవీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాశివుడికి 108 కిలోల విభూతితో మహాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆసంస్థ వ్యవస్థాపకుడు ప్రతాప్‌స్వామిజీ తెలిపారు.

తిరుచానూరు ఆలయ సిబ్బందిపై వరుస ఫిర్యాదులు

వివరణ కోరుతూ ఉన్నతాధికారుల ఆదేశాలు

తిరుచానూరు : భక్తులతో దురుసుగా ప్రవర్తించడం, అమర్యాదగా వ్యవహరించడం తిరుచానూరులోని అమ్మవారి ఆలయ సిబ్బందికి నిత్యకృత్యంగా మారుతోంది. వరుస ఘటనలపై తితిదే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈనెల 12న ముంబయికి చెందిన ఎస్ఎస్ పాండే అనే భక్తుడు కుంకుమార్చన సేవలో పాల్గొనగా ఆ సమయంలో సన్నిధిలో విధులు నిర్వహిస్తున్న ఓవ్యక్తి తన పట్ల అమర్యాదగా ప్రవర్తిచాడంటూ తితిదే ఈవోకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆ ముందు రోజు అనంతపురానికి చెందిన రాజేశ్వరి సైతం తనకు ఎదురైన ఇబ్బందులపై తితిదే ఈవోకు మెయిల్ చేశారు. సన్నిధిలో దర్శనానికి వెళ్లే సమయంలో ఇష్టానుసారంగా గెంటేస్తున్నారంటూ ఆమె పేర్కొన్నారు. ఫిర్యాదులపై స్పందించిన ఉన్నతాధికారులు ఆలయంలో విధులు నిర్వహించే ముగ్గురు సూపరింటెండెంట్లకు మెమోలు జారీ చేశారు. గతంలో దర్శనానికి వెళ్తున్న హిజ్రాపై మహిళా విజిలెన్స్ జమేదార్ దాడి చేయడంతో ఆమెను అలిపిరికి బదిలీ చేశారు. వారంరోజుల కిందట విజయవాడకు చెందిన భక్తుడిపై ఎస్‌పీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ దాడి చేయడంతో ఆయన్ను బదిలీ చేశారు. సిబ్బందిలో మార్పులు తీసుకురావాలని, మహిళా సేవకుల సంఖ్య పెంచాలన్న వినతులు భక్తుల నుంచి వస్తున్నాయి.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు 'అభయ్' హస్తం పేరుతో ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందజేస్తున్నట్లు ఏపీ గణిత ఫోరమ్ అధ్యక్షుడు జి.భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు టి.మురళి శనివారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే పేద విద్యార్థులకు వరదరాజానగర్‌లోని విశ్వం పాఠశాలలో ఆదివారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రత్యేక అర్హత పరీక్ష నిర్వహిస్తామని, ఎంపికైన విద్యార్థులకు అనంతపురం సమీపంలోని అభయ్ క్యాంపస్‌లో 60 రోజులపాటు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఉంటుందన్నారు. వివరాలకు 83098 31342, 85550 79452లో సంప్రదించాలని సూచించారు.

స్విమ్స్‌సేవల ప్రాచుర్యానికి డిజిటల్ మీడియా

మాట్లాడుతున్న తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్ అత్యున్నత ప్రమాణాలతో అందిస్తున్న వైద్యసేవలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అవసరమైన డిజిటల్ మీడియా ఏర్పాటుకు సహకారం అందిస్తామని తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. తన కుమార్తె గెహినిరెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని డాలర్ ఛారిటబుల్ ట్రస్టు తరఫున స్విమ్స్ ఉద్యోగులకు హెల్మెట్లు.. రోగులకు ఉపయోగపడే ఆరు వీల్‌ఛైర్లు అందజేశారు. స్విమ్స్ సంచాలకులు ఆర్‌వీ కుమార్, డీటీవో కొత్రపాటి మురళీమోహన్, డీఎస్పీ భక్తవత్సలం, దివాకర్‌రెడ్డి సతీమణి మౌనికాదేవి, ఎంఎస్ డా.రామ్, ఆర్ఎంవో డా.కోటిరెడ్డి, ఎంపీఐ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

టీపీఎల్ విజేత 'నీలాద్రి'

ఎస్పీ సుబ్బరాయుడు చేతుల మీదుగా ట్రోఫీ అందుకుంటున్న నీలాద్రి జట్టు

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: తిరుమల ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) క్రికెట్ టోర్నీ విజేతగా నీలాద్రి జట్టు నిలిచింది. తుమ్మలగుంట మైదానంలో మూడ్రోజులపాటు జరిగిన టోర్నీ శనివారం అట్టహాసంగా ముగిసింది. 14 జట్లు తలపడగా తుదిపోరులో నీలాద్రి జట్టు విజేతగా నిలిచి రూ.25వేల నగదు బహుమతి, ట్రోఫీ కైవసం చేసుకుంది. ఎస్పీ సుబ్బరాయుడు ట్రోఫీ అందజేశారు. నిర్వాహకులు శ్రీధర్‌వర్మ, డా.కోడూరు బాలసుబ్రహ్మణ్యం, చంద్ర, సురేష్, గిరి, శ్రీనివాస్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ వైద్య శిబిరం

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెన్షనర్ల అసోసియేషన్ భవనంలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ ఛైర్‌పర్సన్ ఆర్కాట్ కృష్ణప్రసాద్, జేపీ డెంటల్ హాస్పిటల్ అధినేత డా.జయప్రసాద్ పాల్గొన్నారు. క్లబ్ ప్రతినిధులు జగన్నాథం, శాంతి నాడార్, ఈశ్వర్‌రెడ్డి, రఘు, శేషాద్రి, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్ శంకర్, కార్యదర్శి వెంకటేశం, మునికృష్ణ, గోపాల్, చింతకాయల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రేడియో కిసాన్ దివస్ నేడు

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో రేడియో పోషిస్తున్న పాత్రను గుర్తుచేసుకుంటూ ఆదివారం రేడియో కిసాన్ దివస్ నిర్వహించనున్నట్లు ఆకాశవాణి తిరుపతి రేడియో కేంద్రం స్టేషన్ మాస్టర్ సుధకార్‌మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు ఎయిర్‌బైపాస్ రోడ్డులోని ఆకాశవాణి కేంద్రంలో రైతులకు అత్యాధునిక పరికరాలు, నూతన వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.

ట్రామా రీసెర్చ్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యసేవలు అందించేందుకు ట్రామా సెంటర్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నామని స్విమ్స్ సంచాలకులు డా.ఆర్‌వీ కుమార్ పేర్కొన్నారు. జాతీయ రహదారుల శాఖ సహకారంతో విమానాశ్రయం సమీపంలోని స్విమ్స్ స్థలంలో ట్రామా రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

తిరుపతి (నేరవిభాగం): తిరుపతి పూర్ణకుంభం కూడలి సమీపంలోని ఓ చెట్టుపై గుర్తుతెలియని మృతదేహాన్ని గుర్తించినట్లు తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు తెలిపారు. 35 ఏళ్ల వయసుగల వ్యక్తి ఐదారురోజుల కిందట ఉదయ్ ఇంటర్నేషనల్ హోటల్ వెనుక ఉన్న చెట్టుకు ఉరి వేసుకున్నట్లు గుర్తించామన్నారు. గుర్తుతెలియని మృతదేహంగా కేసు నమోదు చేసి ఆసుపత్రికి తరలించారు.

రూ. 3.10 లక్షల నగదు చోరీ

చిన్నగొట్టిగల్లు : బొంబాయి చెరువుపల్లికి చెందిన బెల్లంకొండ రమణయ్య తన ఇంట్లో రూ.3.10 లక్షల నగదు చోరీ జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నగదు ఇంట్లో దాచి పొలం పనులకు వెళ్లగా బీరువా తాళాలు పగులగొట్టి నగదు చోరీ చేశారన్నారు.

(c) eenadu

బడ్జెట్ వాణి

❖ **ఇది ప్రజా బడ్జెట్ :** సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌కు రూ. 30వేల కోట్లు కేటాయించడం గొప్ప ముందడుగు. కూటమి ప్రభుత్వానికి రాయలసీమ అభివృద్ధిపై ఉన్న అంకిత భావాన్ని ఈ బడ్జెట్ ప్రతిబింబిస్తోంది. అభివృద్ధి అంచనాలు అందుకోవడం సాధ్యమే. **- ఆరణి శ్రీనివాసులు, తిరుపతి**

❖ **ఆర్థిక పురోగతికి బాటలు :** బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక పురోగతికి బాటలు వేయనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సముచిత ప్రాధాన్యం కల్పించారు. మాటలు కాకుండా ప్రగతికి బాటలు వేసే బడ్జెట్.
- సదాశివం, నాయీ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్

❖ **మహిళా సాధికారతకు పెద్దపీట:** మహిళా సాధికారత, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించింది. స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సహాయం, వడ్డీ రహిత రుణాలు, ఉపాధి అవకాశాల విస్తరణకు నిధులు కేటాయించారు. మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు, మార్కెట్ అనుసంధాన సదుపాయాలు, మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయం. **- ఆచార్య సునీత, ఎస్వీయూ**

❖ **విద్య, ఆరోగ్య రంగాలకు ప్రాధాన్యం :** విద్య, ఆరోగ్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చింది. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం లక్ష్యంగా ఈ రంగాలకు గణనీయమైన నిధులు కేటాయించింది. విద్యా ప్రమాణాల పెంపు, పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాల అమలుకు నిధులు ఉపయోగించే వీలుంది.
- కె.గౌరీ, ఎకనామెట్రిక్స్ విద్యార్థిని, ఎస్వీయూ

❖ **జీవితాల్లో వెలుగులు :** అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే బడ్జెట్ ఇది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమంతోపాటు మహిళా, వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమానికి అత్యధిక నిధులు కేటాయించారు. కరవు రహిత రాయలసీమను చూడబోతున్నాం.
- నరసింహయాదవ్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్

❖ **ఉద్యోగుల సంక్షేమం విస్మరించారు:** ఉద్యోగుల సంక్షేమంపై మొక్కుబడి మాటలతో సరిపెట్టారు. 12వ పీఆర్సీ, ఆర్థిక బకాయిల విడుదల, పెండింగ్ డీఏలకు సంబంధించి కేటాయింపులు లేవు. మనబడి మన భవిష్యత్తుకు రూ.1,500 కోట్లు ఏమాత్రం సరిపోవు.
- ఎస్. బాలాజీ, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

❖ **వాటి ప్రస్తావన లేదు:** రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్లు చల్లింది. మాటలకు, కేటాయింపులకు పొంతన లేదు. సాగునీటి ప్రాజెక్టులకు తగిన నిధులు లేవు. మహిళలకు రూ.1500 పింఛన్, నిరుద్యోగ భృతి గురించి ప్రస్తావన లేదు. **- మురళి, సీపీఐ జిల్లా కార్యదర్శి**

❖ **తిరోగమన పద్దు :** ఇది తిరోగమన బడ్జెట్. మాటల్లో గొప్ప చేతల్లో శూన్యంలా ఉంది. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయానికి తగిన ప్రాధాన్యత లేదు. రైతులకు అన్యాయం చేశారు.
- వందవాసి నాగరాజు, సీపీఎం జిల్లా కార్యదర్శి

- న్యూస్‌టుడే, తిరుపతి (నగరం, ఎస్వీయూ, గాంధీరోడ్డు)

గ్రామీణ పిల్లలకు నాణ్యమైన వైద్యసేవలు అవసరం

బాలుడిని పరిశీలిస్తున్న డాక్టర్ గుడారు జగదీష్

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ఎముకలు, నరాల వ్యాధులతో బాధపడే గ్రామీణప్రాంత చిన్నారులకు నాణ్యమైన వైద్యసేవలు అవసరమని బర్డ్ సంచాలకులు డా.గుడారు జగదీష్ అభిప్రాయపడ్డారు. బర్డ్ ట్రస్టు హాస్పిటల్ ఆధ్వర్యంలో వడ్లమూడిలోని డీవీసీ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. చిన్నారులకు స్క్రీనింగ్ చేసి అవసరమైన వైద్యం, శస్త్ర చికిత్సల గురించి వివరించారు. 306 మంది ఉచిత ఓపీ వైద్యసేవలకు హాజరు కాగా. . 130 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన బర్డ్ వైద్య బృందాన్ని డీవీసీ హాస్పిటల్ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ప్రత్యేకంగా అభినందించారు.







(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

ఉచిత బస్సులు.. శ్రీకాళహస్తి గ్రామీణం(ఏర్పేడు), న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తీశ్వరాలయానికి చేరుకునే భక్తులకు ఉచిత బస్సులు ఏర్పాటు చేశారు. రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, ఏపీ సీడ్స్ కూడలి, నందిసర్కిల్ వంటి ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకునే విధంగా 25 బస్సులను అందుబాటులో ఉంచారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్లు ధరించాలని లేకపోతే జరిమానాలు విధిస్తామని పట్టణ ఎస్సై ధర్మారెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం 21 మందికి ఆయన జరిమానాలు విధించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు.

నాగేంద్రహారాయ.. త్రిలోచనాయ

శోభాయమానంగా శ్రీకాళహస్తి క్షేత్రం

శ్రీకాళహస్తిలో శివయ్య కాళమనే సర్పానికి మోక్షాన్ని ఇచ్చి వాటి ఖ్యాతిని పెంచాడు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాగరాత్రిని పురస్కరించుకుని శనివారం హంస, చిలుక వాహనాలపై ఊరేగిన ఉత్సవర్లు, రాత్రి శేష, యాళి వాహనాలపై కొలువుదీరారు. విశేష దివ్యాభరణాలతో ఉత్సవర్ల శోభతో చతుర్మాడ వీధులు పులకించిపోయాయి. ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పట్టువస్త్రాలను సమర్పించారు. శివరాత్రి సందర్భంగా పట్టణాన్ని విద్యుద్దీపాలంకరణలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. పుష్ప, ఫల శోభితమైన శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తకోటికి స్వాగతం పలికేందుకు సంసిద్ధమైంది.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

కార్యక్రమంలో నృత్యాలతో అలరిస్తున్న చిన్నారులు

వాహనంపై వాల్మీకేశ్వరుడు, విశేషాలంకరణలో మరగదాంబికాదేవి

అశ్వ వాహనంపై ఆదిదేవుని విహారం

నాగలాపురం, న్యూస్‌టుడే: సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయ వార్షిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదిదేవుడైన పరమేశ్వరుడు అశ్వవాహనంపై గ్రామ వీధుల్లో విహరించారు. ఆలయంలో శనివారం రాత్రి వాల్మీకేశ్వరుడిని అశ్వవాహనం, మరగదాంబికాదేవిని తిరుచ్చిపై విశేష అలంకరణలతో ఆసీనులను చేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవంలో ఆలయ ఛైర్మన్ పద్మనాభరాజు, ఈవో లత, కూరపాటి శంకర్‌రెడ్డి, బింగిమళ్ల సురేష్ పాల్గొన్నారు. ✦ పల్లికొండేశ్వరాలయాన్ని శ్రీసిటీ ఎండీ రవీంద్రసన్నారెడ్డి శనివారం సందర్శించారు. ఆలయంలో నిర్వహించిన మహాప్రదోష పూజలకు ఆయన ఉభయదాతగా వ్యవహరించారు. రథోత్సవం, శివరాత్రి సందర్భంగా 17 మంది శ్రీసిటీ సెక్యూరిటీ సిబ్బందిని ఆలయంలో వాలంటరీ సేవలకు పంపారు.

శిలాఫలకం ఆవిష్కరించిన దేవాదాయశాఖ మంత్రి రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

శివం- శివం రహదారి ప్రారంభం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా పట్టువస్త్రాల సమర్పణ కోసం శ్రీకాళహస్తికి వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శివం టు శివం రోడ్డు ప్రారంభించి శిలాఫలకం ఆవిష్కరించారు. రూ.29 కోట్లతో పూర్తైతే గత ప్రభుత్వం రూ.42.5 కోట్లతో ప్రతిపాదనలు తయారుచేయడం ఆశ్చర్యం వేస్తోందని ఆయన అన్నారు. మహాశివరాత్రికి శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏర్పాట్లు సిద్ధమైనట్లు వివరించారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలసి ద్విచక్ర వాహనంపై ముక్కంటి ఆలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.





(c) eenadu

స్ఫటిక లింగం.. శంకర ప్రతిష్ఠితం

మీకు తెలుసా..?

శ్రీకాళహస్తీశ్వరాలయంలో అడుగుపెట్టినప్పటి నుంచి ఎన్నో శివలింగాలు దర్శనమిస్తాయి. దేవతలు, రుషులు, శివుణ్ని ఆరాధించి ముక్తి పొందిన మహనీయులు వీటిని ప్రతిష్ఠించినట్లు స్థలపురాణం ద్వారా తెలుస్తోంది. ముక్కంటి ఆలయంలో అమ్మవారి ఆలయ దర్శనం చేసుకుని బయటకు వచ్చే మార్గంలో ప్రతిష్ఠించిందే స్ఫటికలింగం. సనాతన ధర్మ స్థాపనకు అవతరించిన ఆదిశంకరాచార్యులు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం వచ్చినప్పుడు ఈ విశేష లింగాన్ని ప్రతిష్ఠించినట్లు స్థలపురాణం ద్వారా విశదమవుతోంది. జీవాత్మ, పరమాత్మ ఒక్కటేనన్న అద్వైత సత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు ఆదిశంకరాచార్యులు. అందుకే శ్రీకాళహస్తి యాత్రకు వచ్చే భక్తులు ప్రత్యేకించి ఈ లింగాన్ని సందర్శించి వెళ్తుండటం విశేషం.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ముక్కంటి ఆలయంలో ఆదిశంకరాచార్యులు ప్రతిష్ఠించిన స్ఫటికలింగం

గుండాల కోనలో వెలసిన నీలకంఠేశ్వరుడు

శిఖరాన శివయ్య వైభవం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని వై.కోట గుండాలకోనలో ఆదివారం నిర్వహించే నీలకంఠేశ్వర స్వామి శివరాత్రి ఉత్సవాలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా 10 బస్సులు ఏర్పాటు చేశారు. సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, రైల్వేకోడూరు రేంజర్ దత్తాత్రేయ, బాలిపల్లె రేంజర్ రమేష్, తహసీల్దారు యామిని, ఎస్సై మహేష్, అటవీశాఖ అధికారి మహేష్ తెలిపారు. తలకోన వెళ్లేందుకు భక్తులను అనుమతించడం లేదన్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే వాహనాలు వెళ్లడానికి అనుమతి ఇస్తామన్నారు. ✦ **వరదయ్యపాళెం:** మండలంలోని పాండూరులో జ్యోతీశ్వరాలయం, వరదయ్యపాళెంలోని త్రయంబకేశ్వరాలయం, సంతవేలూరులోని వాలీశ్వరాలయంలలో శనివారం ధ్వజారోహణంతో శివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు.

వాహనాలు అడ్డుకున్న యువత

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: అతివేగం, అధికలోడుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న క్వారీ వాహనాల చర్యల నుంచి ప్రజలను కాపాడాలని యువత నినదించారు. మండలంలోని చిన్నపాండూరు-వెంకటాపురం మార్గంలో మూడురోడ్ల కూడలి వద్ద స్థానిక యువకులు శనివారం రోడ్డుపై బైఠాయించి వాహనాలను అడ్డుకున్నారు. సత్యవేడు మండలం చమర్తికండ్రిగ, పీవీపురంలో క్వారీల నుంచి నిత్యం వందల సంఖ్యలో కంకర, రాతిపొడి తరలిస్తున్న టిప్పర్లు వేగంగా వెళ్తున్నందున ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయం

ఆలయంలో కొలువైన పల్లికొండేశ్వర స్వామి

పరమశివుడి శయనం.. సురుటుపల్లి ప్రాశస్త్యం

నాగలాపురం, న్యూస్‌టుడే: సాంబమూర్తి శయనమందిరంగా భాసిల్లుతున్న సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయం శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ప్రసాద కౌంటర్లు, తాగునీటి సౌకర్యాలు, తాత్కాలిక మరుగుదొడ్లతో పాటు క్యూలైన్లు, అన్నదాన ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణను పుష్పాలు, విద్యుద్దీపాలతో స్వర్గతుల్యంగా అలంకరించారు.

ఆలయ చరిత్ర.. క్షీరసాగర మథనంలో వెలువడిన హాలాహలాన్ని తాగాక మైకం ఆవరించడంతో సర్వమంగళదేవి ఒడిలో శయనించిన పరమేశ్వరుడు 12 అడుగుల విగ్రహ రూపంతో పాటు సకల దేవగణాలు ఇక్కడి గర్భాలయంలో కొలువయ్యారు. విజయనగరాన్ని పాలించిన హరిహరబుక్కరాయల హయాంలో ఆలయం నిర్మితమైంది. నడిచే దేవునిగా ప్రసిద్ధి చెందిన కంచి పీఠాధిపతి చంద్రశేఖరేంద్ర సరస్వతి ఆలయంలో పలు రోజులు గడిపి స్వామిని సేవించారు. తిరుపతి నుంచి 72 కి.మీ దూరంలో సురుటుపల్లి ఉంది. తిరుపతి-చెన్నై, తిరుపతి-సత్యవేడు బస్సుల్లో పుత్తూరు మీదుగా నాగలాపురాన్ని దాటాక 12 కి.మీ ప్రయాణించి చేరుకోవచ్చు.

భక్తుల సేవకే ప్రాధాన్యం.. ఆలయానికి వచ్చే సామాన్య భక్తులకే ప్రాధాన్యం కల్పిస్తూ పాలకమండలిలో తీర్మానించి అన్ని ఏర్పాట్లు చేశాం. వీఐపీలు, సిబ్బంది భక్తులకు ఇబ్బంది కలిగించకుండా జాగ్రత్తలు చేపట్టాం. పోలీసులు, శ్రీసిటీ సిబ్బంది, వాలంటీర్ల సేవలతో భద్రత కల్పించి అందరికీ ప్రశాంత దర్శనం కల్పిస్తాం. - పద్మనాభరాజు, ఛైర్మన్

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి : 80085 74555
నాగలాపురం : 98854 43308
ఓబులవారిపల్లె : 99664 67525
రైల్వేకోడూరు : 97035 72572

సత్యవేడు, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని పుదుకుప్పం గ్రామంలో డ్రైనేజీ కాలువల్లో మట్టి పేరుకుపోయింది. మురుగు పారక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. -సామివేలు, స్థానికుడు

సమాధానం: మూడు రోజుల్లో కాలువలు శుభ్రం చేయిస్తాం. -నాగామణి, సర్పంచి

రోడ్డుకు మరమ్మతులు

స్పందనకు స్పందన

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఉడుమువారి పల్లె వద్ద కొత్తగా వేసిన రోడ్డుపై గుంతలను అధికారులు శనివారం మరమ్మతులు చేపట్టారు. ఈ నెల 12న 'ఈనాడు'లో 'ఇలా వేశారు.. అలా పోయింది' శీర్షికన ఫొటో వార్త ప్రచురించింది. స్పందించిన అధికారులు మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించారు.

60 మంది సిబ్బందితో భక్తులకు రక్షణ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: శివరాత్రి సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వైకోట గుండాల కోన క్షేత్రానికి వెళ్లే భక్తులకు అటవీ శాఖ తరఫున 60 మంది సిబ్బందితో రక్షణ కల్పిస్తున్నట్లు బాధ్య రేంజర్ దత్తాత్రేయ పేర్కొన్నారు. పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయంలో శనివారం ఏర్పాట్లు చేశారు. భక్తులు కేవలం బస్సుల్లో మాత్రమే ప్రయాణించేలా చూడాలన్నారు. ✦ **సత్యవేడు, న్యూస్‌టుడే:** శివరాత్రిని పురస్కరించుకుని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి సదాశివకోన, అవంతి కోన(ఉబ్బల మడుగు)లకు ఆదివారం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ డీఎం వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పరశురామేశ్వరుడికి పట్టువస్త్రాల సమర్పణ

ఏర్పేడు: గుడిమల్లంలో వెలసిన పరశురామేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రభుత్వం తరఫున దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. శనివారం ఆలయానికి చేరుకుని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి స్వామివారికి సారె అందజేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణలతో ఆశీర్వచనాలు, ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, ఈవో రామచంద్రారెడ్డి, ఛైర్మన్ గిరినాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పట్టువస్త్రాలు తీసుకొస్తున్న మంత్రి రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజారోగ్యాన్ని కాపాడాలి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మెడికల్ మాఫియాను అరికట్టి, ప్రజారోగ్యాన్ని కాపాడాలని సీపీఐ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ర్యాలీ చేపట్టారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంబాకం చిన్నిరాజ్ నాయకులు బాలగురునాథం, చంద్రశేఖర్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చంద్ర, ఏపీ రైతు సంఘ జిల్లా కోశాధికారి ధనంజయులు, ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

పుల్వామా వీరులకు నివాళులు

రేణిగుంట, న్యూస్‌టుడే: పుల్వామా దాడి ఘటనలో అమరులైన సైనికులకు తెదేపా న్యాయ విభాగం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం స్థానిక బస్టాండ్ కూడలిలోని గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కొవ్వొత్తులు వెలిగించి భారత్‌మాతాకీ జై అని నినాదాలు చేశారు.

సంజీవయ్య చిత్రపటానికి నమస్కరిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆదర్శప్రాయుడు సంజీవయ్య

పుల్లంపేట, న్యూస్‌టుడే: తొలి దళిత, చిన్నవయసులో ముఖ్యమంత్రి అయిన వ్యక్తి దామోదరం సంజీవయ్య అని ఎస్వీ రమణ అన్నారు. శనివారం సంజీవయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవమూర్తి, ఈశ్వరమ్మ, మల్లికార్జున ఉన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రాస్ మత్తు వ్యసనపరుల పునరావాస కేంద్ర కౌన్సిలర్ ఎం.శబరీదేవి సూచించారు. లక్ష్మీగారిపల్లె, అనంతరాజుపేట ఉన్నత పాఠశాలల్లో శనివారం ఆమె విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కరీముల్లా, లలిత, ఎంపీటీసీ సభ్యుడు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల భరతనాట్యం

శ్రీసిటీ (వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: శ్రీసిటీ సాహిత్య ఆధ్యాత్మిక వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం ప్రసన్న వేంకటేశ్వరాలయ ప్రాంగణంలో నిర్వహించిన భరతనాట్య ప్రదర్శన అలరించింది. శ్రీసిటీ ఎండీ డా. రవీంద్రసన్నారెడ్డి నాట్యప్రదర్శన చేసిన చిన్నారులు, కళాబృందానికి జ్ఞాపికలు బహూకరించారు.

నాట్యం చేస్తున్న చిన్నారులు

బాల్య వివాహాలు నేరం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని శ్రీకాళహస్తి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కె.సాయిప్రసాద్ అన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ నేతృత్వంలో శనివారం అవగాహన ర్యాలీ చేపట్టారు. స్కౌట్స్ జిల్లా కమిషనర్లు ఎం.ఎం.రెడ్డి, రమేష్‌బాబు, అజారుద్దీన్, పద్మావతి, నిర్మల, సరిత, మురళి, సుబ్రహ్మణ్యం, మహేంద్ర, ధనుష్, మణికంఠ, ఆంజనేయులు, జ్యోతి పాల్గొన్నారు. ✦ **కేవీబీపురం, న్యూస్‌టుడే:** బాల్య వివాహాలను నిర్మూలించాలంటూ ఆదవరంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. సర్పంచి సుబ్రహ్మణ్యం, ప్రగతి సమన్వయకర్త హెచ్‌ఎం బాబు, ఉపాధ్యాయులు శ్రీధర్, భారతి ఉన్నారు.

చీకట్లో చిత్తూరుకండ్రిగ

నారాయణవనం, న్యూస్‌టుడే: విద్యుత్తు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మండలంలోని చిత్తూరు కండ్రిగ గ్రామం అంధకారంగా మారింది. మూడ్రోజుల క్రితం చేపట్టిన విద్యుత్తు మరమ్మతు పనులు సక్రమంగా చేయకపోవడంతో గ్రామంలోని వీధి దీపాలు కాలిపోయాయి. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామంలో చీకటి నెలకొందని గ్రామస్థులు వాపోతున్నారు.

అతిథి గృహాల ప్రారంభం

నాగలాపురం, న్యూస్‌టుడే: సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయ ఆవరణలో రూ.90 లక్షల వ్యయంతో నిర్మించిన పది అతిథి గృహాలను తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త కూరపాటి శంకర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. అసంపూర్తిగా ఉన్న పనులను ప్రస్తుత పాలకమండలి పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ప్రశంసించారు. ఛైర్మన్ పద్మనాభరాజు, జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, నేతలు ప్రణీత్ రెడ్డి, శ్రీనివాసులుయాదవ్ పాల్గొన్నారు.

అతిథి గృహాన్ని ప్రారంభిస్తున్న శంకర్‌రెడ్డి

బోదకాలపై అవగాహన

సత్యవేడు, న్యూస్‌టుడే: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి స్కోప్ సంస్థ ఫిజియోథెరపిస్ట్ రామకృష్ణ అన్నారు. శనివారం మదనంబేడు ఉపఆరోగ్య కేంద్రంలో బోదకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంస్థ పీఎంవో గురవారెడ్డి, ఏఎన్ఎం సరస్వతి, భానుప్రియ పాల్గొన్నారు.

భార్య మందలించడంతో భర్త ఆత్మహత్య

సత్యవేడు: భర్తను మద్యం తాగొద్దని భార్య మందలించడంతో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని చెన్నేరి గ్రామంలో శనివారం జరిగింది. తరచూ మద్యం తాగుతున్నాడని భార్య శ్రీనివాసులను అడగడంతో గ్రామానికి సమీపంలోని మామిడి తోటలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. గమనించిన స్థానికులు తమిళనాడులోని ఊత్తుకోటలో చికిత్స అందజేశారు. అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. స్థానిక సీహెచ్‌సీకి తరలించి మృతదేహానికి పంచనామా చేసి బంధువులకు అప్పగించినట్లు ఎస్సై సాయినాథ్ చౌదరి తెలిపారు.

వంతెన పక్కన మృతదేహం గుర్తింపు

నారాయణవనం: మండలంలోని జీఎన్ కండ్రిగ వద్ద జాతీయ రహదారి బ్రిడ్జి పక్కన శనివారం గుర్తుతెలియని మృతదేహాన్ని చూసి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతిచెందిన వ్యక్తి వయసు సుమారు 60 సంవత్సరాలు ఉంటుందని ఎస్సై శ్రీనివాసులు పేర్కొన్నారు.

దాడి కేసులో ఆరుగురిపై కేసు

నారాయణవనం, న్యూస్‌టుడే: దారికి అడ్డంగా ఆపిన బైక్‌ను తీయమన్న వ్యక్తిపై దాడిచేసినందుకు ఆరుగురిపై కేసు నమోదైంది. ఎస్సై శ్రీనివాసులు వివరాల మేరకు.. కడప జిల్లాకు చెందిన అంకిరెడ్డి శనివారం కారులో వెళ్తున్న సమయంలో పాలమంగలం వద్ద దారికి అడ్డుగా మహేష్ బైక్ ఆపి ఉండడంతో హారన్ కొట్టాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఒకరిపై ఒకరు చేయిచేసుకున్నారు. దీంతో మహేష్ తన స్నేహితులను పిలిపించి అంకిరెడ్డిపై దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు.

బంగారం అపహరించిన దొంగ అరెస్టు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద దొంగను అరెస్టు చేసినట్లు సీఐ చంద్రశేఖర్ శనివారం తెలిపారు. తిరుపతి జిల్లా కొర్లకుంటకు చెందిన గుంజ ప్రకాశ్ ఒంటరిగా ఉన్న మహిళల మెడలో బంగారు గొలుసులను అపహరిస్తున్నట్లు చెప్పారు. రైల్వేకోడూరు పరిధిలో ముగ్గురు, శ్రీకాళహస్తిలో ఒక మహిళ మెడలో బంగారు గొలుసులను అపహరించినట్లు కేసులు నమోదయ్యాయన్నారు. ఆయన నుంచి 29.340 గ్రాముల బంగారం, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. ఎస్సై లక్ష్మీప్రసాద్ రెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

టిప్పర్ బోల్తా.. రెండు ఆవుల మృతి

నాగలాపురం: టిప్పర్ బోల్తా పడిన ప్రమాదంలో రెండు ఆవులు మృతి చెందిన ఘటన మండలంలోని చిన్నాపట్టులో జరిగింది. ఎస్సై సునీల్ వివరాల మేరకు.. పుత్తూరు నుంచి గుమ్మిడిపూండికి ఎమ్‌శాండ్ లోడుతో వెళ్తున్న టిప్పర్ వేగంగా వచ్చి చిన్నాపట్టు పాఠశాల మలుపు వద్ద బోల్తాపడింది. చోదకుడికి స్వల్పగాయాలు కాగా.. రెండు సూడి ఆవులు మరణించాయి.

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీకాళహస్తి మండల మహిళలకు, ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు
ఆర్.నరసింహులు -APM
శ్రీకాళహస్తి (మం)

మహాశివరాత్రి శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, చందాదారులకు, పాపానాయుడు పేట ప్రజలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, S.H.G. గ్రూప్ మెంబర్స్‌కి మా హృదయపూర్వక మహాశివరాత్రి శుభాకాంక్షలు.
తంబా సుబ్రమణ్యం, M.Com., B.Ed.,
మాజీ సర్పంచ్, పాపానాయుడుపేట
ప్రొ॥ S.S. జ్యూవెలర్స్,
మాజీ HDS ఛైర్మన్, PHC పాపానాయుడుపేట

మహాశివరాత్రి శుభాకాంక్షలు
పట్టణ ప్రజలకు, విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి, బంధుమిత్రులకు మా హృదయపూర్వక మహాశివరాత్రి శుభాకాంక్షలు
OXFORD PUBLIC SCHOOL
CBSE & State Syllabus
Affiliated to A.P.State Govt. (R.C.No.9295/C3/2017)
OXFORD DEGREE COLLEGE
(Affiliated to S.V.University)
M.G.Street, SRIKALAHASTHI. www.oxfordskht.com
✆ 8886681555, 9885645673, 8978971413

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు
యం.శివకాసి
శ్రీకాళహస్తి

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీకాళహస్తి మండల హార్టికల్చర్, రైతులకు, ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు
ఎ.పుష్పలత / మండల హార్టికల్చర్ ఆఫీసర్, శ్రీకాళహస్తి (మం)

మహాశివరాత్రి ఆహ్వానము
శ్రీ భువనేశ్వరీదేవి సమేత శ్రీ భుజంగేశ్వర స్వామి దేవస్థానము
రైల్వేకోడూరు.
మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారి భక్తులు, మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు ప్రజలు విచ్చేసి స్వామి వారి కృపకు పాత్రులవ్వాలని మనసారా ఆహ్వానిస్తున్నాను.
ఉంగరాల సురేంద్ర కుమార్ (చిన్నా), ఛైర్మన్,
శ్రీ భుజంగేశ్వరస్వామి దేవస్థానం, రైల్వేకోడూరు.

శ్రీరస్తు! శుభమస్తు!!
శ్రీమరగతాంబిక సమేత శ్రీ వాలీశ్వరస్వామి దేవస్థానం
రామగిరి గ్రామం, పిచ్చాటూరు మండలం తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్
15-02-2026 ఆదివారం మహాశివరాత్రి మహోత్సవము
శివరాత్రిరోజు రాత్రి 7.00 గం॥లకు ఆలయం వద్ద పుత్తూరు నాటక సభ వారిచే "భక్త మార్కండేయ" అను నాటకము ప్రదర్శించబడును.
భక్తులందరూ విచ్చేసి స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించ ప్రార్థన
రాత్రి 8.00గం॥లకు స్వామి వారి గ్రామోత్సవము జరుగును.
ఉత్సవ అలంకారం: దాసుకుప్పం శ్రీ మునస్వామి రెడ్డి కుమారుడు శ్రీ ఎ.వి.ఎం. మునిచంద్రారెడ్డి (బాలాజీ రెడ్డి)గారు.
ప్రత్యేక ఆహ్వానితులు: శ్రీ కోనేటి ఆదిమూలం గారు, ఎమ్మెల్యే, సత్యవేడు
శ్రీ పి. గురు ప్రసాద్ గారు, ఉప కమిషనర్, దేవాదాయ ధర్మదాయశాఖ, కర్నూలు.
శ్రీ పి. రామక్రిష్ణారెడ్డి గారు, డి.ఈ.ఓ., దేవాదాయ ధర్మదాయశాఖ, తిరుపతి
ఆలయ ఛైర్మన్: కె.ఎల్. వెంకటేశ్వర్లు,
ధర్మకర్త మండలి సభ్యులు :
కె. క్రిష్టయ్య డి. సుధాకర్, ఎ. ప్రవీణ్, వి. గీత, ఎస్.పార్వతి, ఎస్. సుమతి
వంశపారంపర్య అర్చకులు మరియు ఆలయ సిబ్బంది
ఆర్.ఎం. శంకర్‌రాజ్ గురుక్కల్
Ex.Officio Member
రామగిరి గ్రామ ప్రజలు
స్వామివారి సేవలో..
కార్యనిర్వహణాధికారి: M.హేమచంద్ర రావు, B.A.,

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీకాళహస్తి మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు
టి. మదన్ కుమార్ - AEE
పంచాయతీరాజ్ శాఖ - శ్రీకాళహస్తి

మహాశివరాత్రి శుభాకాంక్షలు
ఓం నమశ్శివాయ నమః
శ్రీకాళహస్తి నియోజక వర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు
అమ్మవారి భక్తులు, శ్రీకాళహస్తి

(c) eenadu

సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

అశ్వవాహనంపై వాల్మీకేశ్వరుడు, విశేషాలంకరణలో మరగదాంబికాదేవి

అశ్వవాహనంపై ఆదిదేవుని విహారం

నాగలాపురం: సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయ వార్షిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదిదేవుడైన పరమేశ్వరుడు అశ్వవాహనంపై గ్రామ వీధుల్లో విహరించారు. ఆలయంలో శనివారం రాత్రి వాల్మీకేశ్వరుడిని అశ్వవాహనం, మరగదాంబికాదేవిని తిరుచ్చిపై విశేష అలంకరణలతో గ్రామోత్సవం నిర్వహించారు.

శోభాయమానంగా శ్రీకాళహస్తి క్షేత్రం

నాగేంద్రహారాయ..త్రిలోచనాయ

శ్రీకాళహస్తి: శివయ్య కాళమనే సర్పానికి మోక్షాన్ని ఇచ్చి వాటి ఖ్యాతిని పెంచాడు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాగరాత్రిని పురస్కరించుకుని శనివారం హంస, చిలుక వాహనాలపై ఊరేగిన ఉత్సవర్లు, రాత్రి శేష, యాళి వాహనాలపై కొలువుదీరారు. విశేష దివ్యాభరణాలతో ఉత్సవర్ల శోభతో చతుర్మాడ వీధులు పులకించిపోయాయి.

పేదల అభ్యున్నతికి చంద్రబాబు కృషి

మాట్లాడుతున్న మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

తడ, న్యూస్‌టుడే: పేద ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు మాజీ ఎంపీ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. తడలో శనివారం తెదేపా నాయకుడు శేఖర్‌బాబు కుమారుడి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. పీ4 ద్వారా ఎంతో మంది పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్నారన్నారు. వైకాపా నాయకుల పగటి కలలు పని చేయవన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నందున తడ మండల నాయకులు ఏకతాటిపై నిలిచి అన్ని స్థానాలు గెలిచేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శెల్వం, పీఏసీఎస్ ఛైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, యువత నాయకుడు రవి, తెదేపా నాయకులు రామ్మూర్తిరెడ్డి, ఏడుమల్లెరెడ్డి, దేశప్పన్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో అన్ని వర్గాలకు ప్రాధాన్యం

కురుగొండ్ల రామకృష్ణ, ఎమ్మెల్యే, వెంకటగిరి

వెంకటగిరి, న్యూస్‌టుడే: బడ్జెట్‌లో అన్ని వర్గాల వారికి సమ ప్రాధాన్యం ఇచ్చినట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఎమ్మెల్యే రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు రూ.6,357 కోట్లు ప్రవేశ పెట్టడంతో మరో ఆరు లక్షల ఇళ్లు పూర్తి చేసుకునే అవకాశం ఏర్పడిందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.

వంద రోజుల కార్యక్రమం..
పదిలో విజయానికి నాంది

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పదిలో ఫలితాలకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్యక్రమం అమలుతో లక్ష్యాన్ని చేరుకునేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. రోజువారీ పరీక్షలతో విద్యార్థుల ప్రతిభ, లోపాలను ఉపాధ్యాయులు అంచనావేసి సరిదిద్దుతున్నారు.

● నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి, దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ, వాకాడు, చిట్టమూరు, వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి ఒక్కో మండలంలో 1000 నుంచి 1500 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గురుకులాల్లో వంద రోజుల కార్యక్రమాన్ని డిసెంబరు 6వ తేదీ నుంచి అమలు చేస్తున్నారు.

రోజంతా తరగతులు

పదో తరగతి విద్యార్థులకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల ప్రతిభను బట్టి ఏ, బీ గ్రేడులు షైనింగ్ స్టార్స్, సీ, డీ గ్రేడ్‌లు రైజింగ్ స్టార్స్ గ్రూపులుగా విభజించి చదివిస్తున్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు పంపే ప్రశ్న పత్రాలతో పరీక్షలు నిర్వహిస్తున్నారు. రోజుకు నాలుగైదు సబ్జెక్టులు చొప్పున చదివిస్తున్నారు. సాయంత్రం 20 మార్కులకు పరీక్ష నిర్వహించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. రోజూ విద్యార్థుల పురోగతిపై దృష్టి సారిస్తున్నారు.

లోతువానిగుంట ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు

పోషకాహారం పంపిణీ

నాయుడుపేట జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం మంజుల దాతలు, ఉపాధ్యాయుల సహకారంతో ప్రతి రోజూ పోషకాహారాన్ని అందజేస్తున్నారు. పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు ఉన్నత పాఠశాలల్లోనూ స్థానికులు సమకూర్చుతున్నారు. ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థుల్ని దత్తత తీసుకుని చదివిస్తున్నారు.

ఏరోజు పాఠ్యాంశం ఆరోజు పూర్తి

ఏరోజు పాఠ్యాంశాన్ని ఆరోజు చదువుతున్నాం. అనుకున్న సమయానికి పాఠ్యాంశాల వారీగా పూర్తి చేస్తున్నాం. రోజూ 20 మార్కులకు టెస్టులో 19 మార్కులు సాధిస్తున్నాం. క్రమం తప్పకుండా చదవడంతో సత్ఫలితాలు వస్తున్నాయి.

- పి.లక్ష్మీప్రశాంతి, పదో తరగతి, తాళ్వాయిపాడు

నకిలీ మందులపై చర్యలు తీసుకోవాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే: ప్రజల ప్రాణాలను హరిస్తున్న నకిలీ మందులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పెంచలయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పోలేరమ్మ ఆర్చి వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రవి, బాలకృష్ణ, సాయి, మునికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

15న బడ్జెట్‌పై నిరసన

వెంకటగిరి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికులకు సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో ఈ నెల 15, 16న జిల్లా వ్యాప్తంగా ధర్నాలు చేయనున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెంగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికుల సంక్షేమంపై స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడంతో నిరసన వ్యక్తం చేశారు.

ఎన్టీఆర్ విగ్రహ నిర్మాణానికి విరాళం

బాలాయపల్లి, న్యూస్‌టుడే: దివంగత ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని బాలాయపల్లిలో స్థాపించేందుకు మండల తెదేపా అధ్యక్షుడు, స్థానిక సింగిల్ విండో ఛైర్మన్ రాయి సత్యనారాయణ రూ.2 లక్షల విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు. శనివారం ఈ మొత్తాన్ని సంబంధిత బ్యాంకు ఖాతాలో జమ చేశామన్నారు. దీని నిర్మాణానికి నాయకత్వం వహిస్తున్నారు.

మేనకూరు అభివృద్ధిపై కొరవడిన ప్రణాళిక

పంచాయతీ	: మేనకూరు
గ్రామాలు	: 04
వార్డుల సంఖ్య	: 12
జనాభా	: 3,000

నాయుడుపేట, న్యూస్‌టుడే: మండలంలో పారిశ్రామిక కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న మేనకూరు గ్రామ పంచాయతీ అభివృద్ధిపై ప్రణాళిక కొరవడింది. గ్రామ పంచాయతీ పరిధిలో నాలుగు గ్రామాలు ఉన్నాయి. ఏడాదికి కోటికిపైగా రాబడి ఉంది. పంచాయతీలో పన్నుల వసూలు, పారిశుద్ధ్యం, తాగునీటి పథకాల నిర్వహణపై పర్యవేక్షణ లేదు. పంచాయతీ పరిధిలోని గ్రామ నత్తం భూములు, స్థలాల ఆక్రమణలు, అక్రమ భవనాలు, లేఅవుట్ల నిర్మాణాలకు అడ్డులేకపోవడంతో గ్రామ పంచాయతీకి రాబడి లేదు.

రిజర్వేషన్ తారుమారు చేసి

గ్రామంలో కొందరు వైకాపా నాయకులు సర్పంచి పదవికి రిజర్వేషన్ తారుమారు చేసి తమకు అనుకూలంగా ఉన్న ఎస్టీ అభ్యర్థిని ఏకగ్రీవం చేశారు. గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శి ఇక్కడ విధులు నిర్వహించాల్సి ఉండగా గ్రేడ్-3 కార్యదర్శులను నియమించుకొని పంచాయతీ పాలనలో నాయకులు మితిమీరిన జోక్యం చేసుకుంటున్నారు.

ఐదేళ్లల్లో నలుగురు కార్యదర్శుల బదిలీలు

ఐదేళ్ల కాలవ్యవధిలో ఇక్కడ నలుగురు పంచాయతీ కార్యదర్శులు పని చేశారు. కొన్ని నెలల క్రితం గ్రేడ్-1 కార్యదర్శిని నియమించగా పదోన్నతిపై వీరు బదిలీ కావడంతో వీరి స్థానంలో గ్రేడ్-2 కార్యదర్శికి బాధ్యతలు అప్పగించారు. వీరు నాయకుల ఒత్తిడితో సెలవుపై వెళ్లారు. ప్రస్తుతం డిప్యూటీ ఎంపీడీవో ఇన్‌ఛార్జి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎంపీడీవో సురేష్‌బాబుతో ప్రస్తావించగా గ్రేడ్-1 కార్యదర్శిని త్వరలో నియమించే అవకాశం ఉందన్నారు

ప్రమాదకరంగా ఇనుప రేకులు

నాయుడుపేట రాజగోపాలపురం పెట్రోలు బంకు వీధిలో ఇనుపరేకులు ప్రమాదకరంగా మారాయి. రోడ్డుపై రాకపోకలు సాగించే ద్విచక్ర వాహన చోదకులు, పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు ఇనుప రేకులతో ఇబ్బంది పడుతున్నారు. ట్రక్కులు తయారు చేసే దుకాణ దారులు రోడ్డుపై ఇనుప రాడ్లు, రేకులు నిలబెడుతున్నారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశముంది.

- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

అసంపూర్తి మరుగుదొడ్లు

మండలంలో శిరసనంబేడు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నాడు-నేడు పథకంలో నిర్మించిన మరుగుదొడ్ల నిర్మాణ పనులు చివరిదశలో నిలిచిపోయాయి. మూడేళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయి. తలుపులు, నీటి వసతి మాత్రమే కల్పించాలి. బిల్లుల చెల్లింపులో జాప్యం కారణంగా పనులు చివరిలో నిలిచిపోయాయి. దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాలకులు దృష్టి సారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, పెళ్లకూరు

తొలగని వ్యర్థాలు.. కదలని మురుగు

బంగారుపేట ప్రధాన మార్గంలోని సైడు కాలువల్లో వ్యర్థాలు పేరుకు పోయాయి. కాలువలో చెత్తను తొలగించక పోవడంతో ఎక్కడి మురుగు అక్కడే నిలుస్తోంది. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారు. స్థానికులు వ్యర్థాలను ప్లాస్టిక్ కవర్‌లో చుట్టి కాలువలో పడేయడంతో మురుగు కదలడంలేదు.

- న్యూస్‌టుడే, వెంకటగిరి

ఆదమరిస్తే అంతే సంగతులు

అత్తివరం సమీపంలోని పరిశ్రమల వద్ద ర.భ రోడ్డు కోతకుగురై ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డుపై నిత్యం ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు, లారీలు, ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. డిసెంబరులో కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కోతకుగురై రంధ్రం ఏర్పడింది. ఎదురుగా వాహనం వస్తే రోడ్డు పక్కకు జరిగితే గుంతలో పడే ప్రమాదం ఉంది.

- న్యూస్‌టుడే, ఓజిలి

పగలే వెలుగులు

కర్రబల్లువోలు గ్రామంలో వీధి దీపాలు రాత్రి పగలు వెలుగుతూనే ఉన్నాయి. దీంతో పంచాయతీకి భారం పెరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి వీధి దీపాలకు ఫీజు క్యారియర్ ఏర్పాటు చేసి పగలు వెలగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

- న్యూస్‌టుడే, ఓజిలి

మేమున్నాం.. మీకు తోడుగా..

నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం 10 AM TO 1 PM

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్య: సూళ్లూరుపేట పట్టణంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి బాపూజీ కాలనీకి వెళ్లే మార్గంలో చెత్త పేరుకుపోయింది. దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - **ఏడుకొండలు, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

- **కె.చిన్నయ్య, పురపాలక సంఘ కమిషనర్**

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని డేగలపాలెంలో తాగునీటి పైపులైను దెబ్బతింది. దీంతో రోడ్డుపై నీరు చేరడంతో పాదచారులకు, వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందిగా మారింది.

- **మాధవరావు, స్థానికుడు**

సమాధానం: దెబ్బతిన్న పైపులైను బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. - **చిన్నయ్య, కమిషనర్**

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని బాపూజీ కాలనీలో విద్యుత్తు స్తంభాల వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రుల్లో ఇబ్బందులు తప్పడంలేదు. - **రంగయ్య, స్థానికుడు**

సమాధానం: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం.

- **చిన్నయ్య, కమిషనర్**

నాయుడుపేట, న్యూస్‌టుడే: సమస్య: పెళ్లకూరు మండలం నందిమాల గ్రామానికి వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు అధ్వానంగా మారింది. దీంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. - **స్థానికులు**

సమాధానం: నందిమాల రోడ్డు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపి బాగు చేస్తాం. - **సురేష్, డీఈ**

సమస్య: నాయుడుపేట పట్టణం బ్రాహ్మణ వీధిలో గ్యాస్‌లైన్ల ఏర్పాటుకు తీసిన గుంతలు పూడ్చక పోవడంతో రోడ్డు అధ్వానంగా మారింది. - **సుధాకర్**

సమాధానం: గుంతలు పడిన రోడ్లను పరిశీలిస్తాం. - **ఫజులుల్లా, కమిషనర్**

సమస్య: లక్ష్మీనగర్‌లో రోడ్ల ఆక్రమణతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - **స్థానికులు**

సమాధానం: ఆక్రమణలు పరిశీలించాం. త్వరలో నోటీసులు ఇచ్చి తొలగిస్తాం. - **సురేష్, వార్డు ప్లానింగ్ సహాయకుడు**

అతిథి గృహాల ప్రారంభం

నాగలాపురం, న్యూస్‌టుడే: సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయ ఆవరణలో రూ.90 లక్షల వ్యయంతో నిర్మించిన పది అతిథి గృహాలను తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త కూరపాటి శంకర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. అసంపూర్తిగా ఉన్న పనులను ప్రస్తుత పాలకమండలి పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ప్రశంసించారు.

విద్యుత్తు కాంతుల్లో ఆలయాలు

బాలాయపల్లి: వడలం సుబ్రహ్మణ్యంలోని దీపాల వెలుగులో ఆలయం

బాలాయపల్లి, న్యూస్‌టుడే: కయ్యూరు పంచాయతీ సుబ్రహ్మణ్యం గ్రామంలోని శ్రీవల్లీదేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాన్ని శివరాత్రి వేడుకలకు విద్యుద్దీపాలంకరణలతో ముస్తాబు చేశారు. ఆదివారం ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ, నవగ్రహ హోమం, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వెంకటశ్రీనివాసులు రెడ్డి తెలిపారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. సోమవారం సాయంత్రం శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తామన్నారు.

దేవుని వెలంపల్లిలో..డక్కిలి: దేవుని వెలంపల్లిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్తంభాలగిరి ఈశ్వరయ్యస్వామి ఆలయం శివరాత్రి వేడుకలకు ముస్తాబైంది. ఆదివారం రుద్రాభిషేకంతో కార్యక్రమాలను ప్రారంభిస్తారు. సాయంత్రం పార్వతీ పరమేశ్వరుల కల్యాణం, రాత్రికి గ్రామోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు.

నాయుడుపేట: నీలకంఠేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నాయుడుపేట: అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ సర్పంచి ప్రభావతమ్మ

ధ్వజారోహణతో శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణంలో స్వర్ణముఖి తీరంలోని శ్రీప్రసూనాంబ సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం ధ్వజారోహణ కార్యక్రమంతో మహాశివరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈనెల 18వ తేదీ వరకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ గూడూరు సుధీర్‌రెడ్డి, మాజీ సర్పంచి ప్రభావతమ్మ, ధర్మకర్తల మండలి సభ్యురాలు ప్రతిమ, పోలేరమ్మ కమిటీ అధ్యక్షుడు సుబ్బారావు, తెదేపా నాయకులు అవధానం సుధీర్‌లు పాల్గొన్నారు. పట్టణంలోని జంబుకేశ్వర, కాశీవిశ్వేశ్వరస్వామి, అన్ని గ్రామాల్లోని శివాలయాల్లో శివరాత్రి ఏర్పాట్లను చేశారు.

వెంకటగిరి: ముస్తాబైన రామలింగేశ్వర స్వామి ఆలయం

వాకాడు: మండలంలోని వాకాడు, యర్రగాటపల్లి, కల్లూరు, తూపిలి, తిరుమూరు, మొలగనూరు, వాలమేడు, వడ్డికండ్రిగ, దుగరాజపట్నం, కొండాపురం, పంట్రంగం గ్రామాల్లోని శివాలయాలు శనివారం రాత్రి విద్యుత్తు దీప కాంతులతో ఆకట్టుకున్నాయి. వాకాడు శ్రీకామాక్షితాయి సమేత శ్రీనాగేశ్వరస్వామి ఆలయంలో యువత అన్నదాన కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారు.

తడ: తడకండ్రిగ భువనేశ్వరాలయానికి భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో ఆలయ కమిటీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు.

వెంకటగిరి: స్థానిక పర్వత వర్ధిని రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఏకాదశి రుద్రాభిషేకం, రాత్రి లింగోద్భవ పూజలు నిర్వహించనున్నారు. భక్తుల కోసం క్యూలైన్‌లు ఏర్పాటు చేశారు.

నాయుడుపేట: తుమ్మూరు శ్రీగంగా కామాక్షి సమేత శ్రీనీలకంఠేశ్వరస్వామి మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామివారు రావణ వాహనంపై ప్రత్యేక అలంకరణలో కొలువుదీరి భక్తులకు దర్శనం ఇచ్చారు.

వాకాడు: విద్యుత్తు దీప కాంతులతో వాకాడు శివాలయం

తడ: తడకండ్రిగ శివాలయం వద్ద సిద్ధమైన చలువ పందిళ్లు

నాయుడుపేట: రావణ వాహనంపై గంగా సమేత నీలకంఠేశ్వరస్వామి

అలరించిన చిన్నారుల భరతనాట్యం

శ్రీసిటీ (వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: శ్రీసిటీ సాహిత్య ఆధ్యాత్మిక వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం ప్రసన్న వేంకటేశ్వరాలయ ప్రాంగణంలో నిర్వహించిన భరతనాట్య ప్రదర్శన అలరించింది. శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డి నాట్యప్రదర్శన చేసిన చిన్నారులు, కళాబృందానికి జ్ఞాపికలు బహూకరించారు.

స్ఫటిక లింగం.. శంకర ప్రతిష్ఠితం

మీకు తెలుసా..?

శ్రీకాళహస్తీశ్వరాలయంలో అడుగు పెట్టినప్పటి నుంచి ఎన్నో శివలింగాలు దర్శనమిస్తాయి. దేవతలు, రుషులు, శివుణ్ని ఆరాధించి ముక్తి పొందిన మహనీయులు వీటిని ప్రతిష్ఠించినట్లు స్థలపురాణం ద్వారా తెలుస్తోంది. ముక్కంటి ఆలయంలో అమ్మవారి ఆలయ దర్శనం చేసుకుని బయటకు వచ్చే మార్గంలో ప్రతిష్ఠించిందే స్ఫటిక లింగం. సనాతన ధర్మ స్థాపనకు అవతరించిన ఆదిశంకరాచార్యులు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం వచ్చినప్పుడు ఈ విశేష లింగాన్ని ప్రతిష్ఠించినట్లు స్థలపురాణం ద్వారా విశదమవుతోంది. జీవాత్మ, పరమాత్మ ఒక్కటేనన్న అద్వైత సత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు ఆదిశంకరాచార్యులు. అందుకే శ్రీకాళహస్తి యాత్రకు వచ్చే భక్తులు సందర్శించి వెళ్తుండటం విశేషం. - **న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

ముక్కంటి ఆలయంలో ఆదిశంకరాచార్యులు ప్రతిష్ఠించిన స్ఫటికలింగం

ఇంటి పట్టునే ఉపాధి మంత్రం

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. పొదుపు మహిళలు స్వయం ఉపాధితో ముందుకు సాగుతూ స్వశక్తితో ఎదుగుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు. కుటుంబంలో తమ వంతు పాత్ర పోషిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

డేగలపాలెం చెందిన ఝాన్సీ స్వయం సహాయక సంఘంలో రూ.1.5 లక్షల వరకు రుణం తీసుకున్నారు. ఇంటి దగ్గరే జ్యూట్ బ్యాగ్స్ తయారు చేస్తున్నారు. మరో ఇద్దరికి ఉపాధి కల్పిస్తున్నారు. నెలకు రూ.50 వేల వరకు సంపాదిస్తున్నారు. ఈమె ఎంజీఆర్ మ్యూజిక్ స్కూల్ నిర్వహిస్తూ పిల్లలకు సంగీతం నేర్పిస్తున్నారు. భవిష్యత్‌లో వ్యాపారాన్ని మరింత విస్తరిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

బాపూజీ కాలనీకి చెందిన స్రవంతి స్వయం సహాయక సంఘంలో చేరి పొదుపు బాట పట్టారు. ప్రభుత్వం అందిస్తున్న పొదుపు ద్వారా బ్యాంకులో రూ.1.5 లక్షల రుణం తీసుకున్నారు. టైలరింగ్, ఎంబ్రాయిడింగ్ వర్క్ చేస్తూ మరో ముగ్గురికి ఉపాధి కల్పిస్తున్నారు. నెలకు రూ.30వేల వరకు సంపాదిస్తూ కుటుంబంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారు.

కోళ్లమిట్టకు చెందిన సుకన్య స్వయం సహాయక సంఘంలో రూ.1.2 లక్షల వరకు రుణం తీసుకున్నారు. ఫ్యాన్సీ షాప్‌ను ఏర్పాటు చేసుకుంది. నెలకు రూ.20 వేలకు పైగా సంపాదిస్తోంది. తన ఆదాయంతో పిల్లల్ని చక్కగా చదివిస్తున్నారు. కుటుంబానికి చేదోడుగా ఉంటున్నారు.

చిట్టమూరు రోడ్లు.. ప్రయాణానికి చిరాకు

చిట్టమూరు, న్యూస్‌టుడే: చిట్టమూరు మండలంలో రభ రోడ్లు గత ఐదేళ్లుగా అధ్వానంగా మారాయి. గోతులతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ఏడాది కురిసిన వర్షాలకు రోడ్లు మరింత దారుణంగా మారాయి. ద్విచక్ర వాహనదారులు సైతం ప్రయాణించలేని దుస్థితి నెలకొంది.

ఇదిగో నిదర్శనం

✦ నాయుడుపేట-మల్లాం రహదారిలో కొత్తగుంట నుంచి మల్లాం వరకు రోడ్డుపై ఏర్పడిన గుంతలతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది.

✦ ఇష్టోల్ నుంచి అద్దెపూడి, జంగాలపల్లి, తిమారెడ్డివాగు, పెళ్లకూరు, గునపాటిపాలెం వరకు రోడ్డు అధ్వానంగా మారింది.

✦ గున్నాగుంట నుంచి అరవపాలెం, దరఖాస్తు వరకు రోడ్డు గత ఐదేళ్లుగా మరమ్మతులకు నోచుకోక రాకపోకలకు ఇబ్బందులు తప్పడంలేదు.

✦ చిట్టమూరు గిరిజనకాలనీ నుంచి ఆలేటిపాడు వరకు పంచాయతీ పంచాయతీరాజ్ రోడ్డు మరింత అధ్వానంగా మారింది. నిధులు మంజూరు చేసినా టెండర్లు పిలవక పోవడంతో పనులు జరగలేదు.

✦ నాయుడుపేట రోడ్డు నుంచి తాడిమేడు, ఆరూరు, రాఘవారిపాలెం, కలుగుర్తిపాడు రహదారుల్లో ఆర్టీసీ బస్సుల్లోనూ ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

✦ మెట్టు, గునపాడు రోడ్ల నిర్మాణాలకు రభ ద్వారా రూ.8 కోట్లు మంజూరై ఏడాది గడుస్తున్నా నేటికీ పనులు ప్రారంభం కాలేదు.

✦ కోగిలి, బురదగాలి, బురదగాలి కొత్తపాలెం, వెల్లూరు తదితర తీరగ్రామాల రహదారులు అధ్వానంగా మారాయి.

✦ ఈ విషయమై రభ గూడూరు ఈఈ రామాంజనేయులును వివరణ కోరగా నిర్వహణ పేరుతో రిపేర్లు చేయాలని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు.

జంగాలపల్లి వద్ద అధ్వానంగా రోడ్డు

(c) eenadu

ఆలోచనలు విరియాలి.. ఆవిష్కరణలు మెరవాలి..!

ఈనాడు

GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. **ఇందులో భాగంగా 'డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ హాల్, బుల్లయ్య కాలేజ్ పక్కన, రామా టాకీస్ దరి, విశాఖపట్నం'లో ఫిబ్రవరి 24వ తేదీన మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.**

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే. ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి. ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి. ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి. ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం. **రిజిస్ట్రేషన్ చివరి తేదీ : ఫిబ్రవరి 20**

నమోదు కొరకు: 8639814432
సమయం: ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

అందుబాటులోకి నిరంతర పార్సిల్ బుకింగ్ సేవలు

జగదాంబ కూడలి, న్యూస్‌టుడే: నగరంలోని అన్ని పోస్టాఫీసుల్లో నిరంతరం (24 గంటలు) స్పీడ్ పోస్టు, పార్సిల్ బుకింగ్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ ఎన్.వి.ఎస్.ఎన్.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో కోరారు.

'ప్రగతి' యోగం.. విశాఖలో వేగం!!

★ 'వీఈఆర్'కు రూ. 500 కోట్లు

పలు రంగాలకు దన్నుగా 2026-27 బడ్జెట్

★ కీలక పరిశ్రమల స్థాపన దిశగా అడుగులు

★ అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వ ప్రణాళిక



ఈనాడు, విశాఖపట్నం: అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరువ చేసేలా కూటమి ప్రభుత్వం 2026-27 బడ్జెట్ ప్రవేశపెట్టింది. ప్రజల జీవన విధానంలో మార్పులు తేవడం, స్వర్ణాంధ్ర సాకారమే లక్ష్యంగా వివిధ రంగాలకు కేటాయింపులు చేసింది.

● విద్య, వైద్య, పారిశ్రామిక, ఐటీ తదితర రంగాలకు ప్రాధాన్యమిచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధిని పరుగులు తీయించేలా రూపొందిస్తున్న ప్రణాళికలకు ఆర్థిక మంత్రి కేశవ్ పేర్కొన్న కేటాయింపులు దన్నుగా నిలవనున్నాయి. విశాఖ జిల్లాకు పలు రంగాల్లో ఆశాజనకంగా నిధులు కేటాయించారు. నీతిఆయోగ్ ప్రణాళికలను అమలు చేయడానికి విశాఖ ఎకనమిక్ రీజియన్ (వీఈఆర్)కు రాష్ట్ర బడ్జెట్‌లో తగిన కేటాయింపులు చేశారు. తొమ్మిది జిల్లాల్లో 49 ప్రాజెక్టులకు ప్రణాళిక రూపొందించగా 35 విశాఖ పరిధిలోనే ప్రతిపాదించారు. మౌలిక వసతుల కల్పనకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించారు. కొత్త ప్రాజెక్టుల అమలు, వాటి గుర్తింపునకు ఆ నిధులు ఖర్చు చేయనున్నారు. వచ్చే అయిదేళ్లలో మూడు లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ఇది పని చేయనుంది.

మూడు చోట్ల ఐటీ హబ్‌లు..

★ ఆనందపురం మండలం గంభీరం వద్ద ఐఐఎం విశాఖకు సమీపంలో విద్యా- నైపుణ్యాల అభివృద్ధి కేంద్రం నిర్మాణం. 150 ఎకరాల్లో అంకురాల కేంద్రం వీఈఆర్‌లో భాగంగా ఏర్పాటవుతాయి. మిగిలినవి.. ఆనందపురంలో 300 ఎకరాల్లో ఐటీ డేటా సెంటర్ హబ్. ★ కాపులుప్పాడ వద్ద 500 ఎకరాల్లో ఐటీ, జీసీసీ (గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు) ఏర్పాటు.

★ విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్.

★ మధురవాడ వద్ద వెయ్యి ఎకరాల్లో ఐటీ పార్క్. ★ విశాఖ పరిధిలో 500-1000 ఎకరాల మధ్యలో మల్టీ ప్రోడక్ట్ ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ జోన్. స్టీల్, పెల్లెట్ యూనిట్.

మెట్రో మార్గానికి.. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు కేంద్రం సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకి అవసరమైన భూముల గుర్తింపు సర్వే జరుగుతుంది. కార్యాలయ నిర్వహణ ఇతర పనుల కోసం విశాఖలోని మెట్రో కార్యాలయం నిర్వహణ ఖర్చుల కోసం విజయవాడ ప్రాజెక్టుతో కలిపి రూ. 15.50 కోట్లు కేటాయించారు.

ప్రకృతి వైద్యానికి.. ఆయుర్వేద కళాశాలలు, ఆసుపత్రులు, హోమియోపతి, తదితరాలకు, పీజీ, యూజీ కోర్సుల్లో విద్యార్థులను చేర్చుకోవడానికి బడ్జెట్‌లో మొత్తం రూ.385.25 కోట్లు కేటాయించారు. విమ్స్ ప్రాంగణంలోని యోగా, ప్రకృతి వైద్య కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు ప్రారంభమయ్యే అవకాశముంది. ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రిలో వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

ఈ-బస్సులు పూర్వోదయం పథకం కింద రాష్ట్రానికి వచ్చే ఎలక్ట్రికల్ బస్సుల్లో వంద జిల్లాకు రానున్నాయి. వీటిని సింహాచలం, గాజువాక డిపోల కేంద్రంగా నడపనున్నారు. అక్కడ ప్రత్యేకంగా ఎలక్ట్రికల్ ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తారు. వీటితో పాటు అదనంగా మరికొన్ని బస్సులు రావొచ్చు.

ఐటీ ప్రోత్సాహకాలు, రాయితీలకు పచ్చజెండా

ఐటీ కంపెనీలు, ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీస్‌కు సంబంధించిన ప్రోత్సాహకాలు, రాయితీలకు రూ.300కోట్లు కేటాయించారు. విశాఖలో ఇన్ఫోసిస్‌కు రవాణా (ట్రాన్స్‌పోర్టు) రాయితీ విడుదల చేశారు. మధురవాడ ఐటీ హిల్-3లో రహేజా సంస్థకు భూమి కేటాయించిన చోట రోడ్లు, నీటి సరఫరా, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించారు. ప్రాజెక్టులకు అవసరమైన భూములు ఏపీఐఐసీ ద్వారా సేకరించేందుకు నిధులు కేటాయించారు.

ఇదిగో ఇలా (కేటాయింపులు - రూ.కోట్లలో)	
■ హనుమంతువాకలోని వాణిజ్య పన్నులశాఖ కార్యాలయంలో ఉన్న ఏపీ వీఏటీ అప్పిలేట్ ట్రైబ్యునల్	1.3
■ విశాఖలోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ (అంకురాల ఏర్పాటు, నైపుణ్యాల శిక్షణ కార్యక్రమాలకు)	10
లేబర్ కోర్టు కం ఇండస్ట్రియల్ ట్రైబ్యునల్	1.15
ఇందిరాగాంధీ జంతుప్రదర్శనశాల	1.50

బేసిటీ నిర్మాణం.. ★ 'వీఈఆర్'లో భాగంగా విశాఖ తీరం కేంద్రంగా 'బే సిటీ' అభివృద్ధి చేస్తారు. నగర పరిధిలో 40 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని ఇందుకు ఎంపిక చేశారు. ఇదంతా బీచ్ పరివాహక ప్రాంతంలోనే ఉండనుంది. ★ తొట్లకొండ, పావురాలకొండ, రుషికొండ, కైలాసగిరి ప్రాంతాలను అనుసంధానిస్తూ దీనికి ప్రణాళికలు రచిస్తున్నారు. వీటి మధ్య అయిదు బీచ్‌లను అదనంగా అభివృద్ధి చేస్తారు. ★ ప్రస్తుతం ఆర్‌కేబీచ్, రుషికొండ బీచ్‌లు రద్దీగా ఉంటున్నాయి. అక్కడికి వచ్చే సందర్శకులను మిగిలిన ప్రాంతాలకు వెళ్లేలా కొత్త బీచ్‌లను అందుబాటులోకి తెస్తారు. అక్కడ పర్యాటకుల వసతులు మెరుగుపరచనున్నారు.

★ రుషికొండను జల క్రీడల హబ్‌గా అభివృద్ధి చేస్తారు. ఇక్కడ ఇప్పటికే రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థతో కలిసి రెండు ఎకరాల్లో జల విన్యాసాల కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు పూర్తయ్యాయి. కయాకింగ్, స్కూబా డైవింగ్, సర్ఫింగ్ వంటివి చేయిస్తారు.

'అమృత్' పనులు పూర్తయ్యేలా..

అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన ప్రాజెక్టులను 2027 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యం పెట్టుకున్నట్లు బడ్జెట్‌లో తెలిపారు. జీవీఎంసీ పరిధిలో 80-90 కి.మీ. పరిధిలో అమృత్ 2.0 పనులు జరుగుతున్నాయి. రూ.350కోట్లతో చేపట్టిన పనులు దాదాపు 80శాతం పూర్తయ్యాయి.

★ స్మార్ట్‌సిటీల అభివృద్ధిలో భాగంగా జీవీఎంసీకి రూ.కోటి కేటాయించారు. 'దీన్‌దయాళ్' యోజన కింద విశాఖకు రూ.4కోట్లు కేటాయించారు.

మెరుగైన విద్యకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పాఠశాల విద్యాశాఖకు భారీగా కేటాయించారు. జిల్లాలో 1,384 పాఠశాలలున్నాయి. తల్లికి వందనం కింద దాదాపు 2.90 లక్షల మంది లబ్ధి పొందనున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద 580 పాఠశాలల్లో 67 వేల మంది విద్యార్థులకు ఆహారం అందించనున్నారు.

వైద్య ఖర్చులకు.. ఎన్టీఆర్ వైద్య సేవ పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా రూ.4,000 కోట్లు కేటాయించారు. జిల్లాలో 22 ప్రభుత్వ, 67 ప్రైవేటు ఆసుపత్రుల్లో ఈ పథకం అమలవుతోంది. నెలకు దాదాపు 10 వేల మంది చికిత్స పొందనుండగా.. అందుకు రూ.20 కోట్లకు పైగా ఖర్చవుతుంది.

● వీధి పశువుల సంరక్షణకు ఒక్కొక్కటి రూ.10 లక్షలతో జిల్లాకు అయిదు చొప్పున ఉపాధి హామీ నిధుల అనుసంధానంతో గోశాలలను నిర్మించనున్నారు. ● విశాఖ, కడపలోని మానసిక ఆసుపత్రుల ఆరోగ్య కేంద్రాల ద్వారా మానసిక ఆరోగ్య సంరక్షణకు సేవలందించేందుకు రూ.13 కోట్లు కేటాయించారు.

నైపుణ్య శిక్షణ.. యువతలో నైపుణ్యాలు మెరుగుపడేలా శిక్షణ కార్యక్రమాలకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.109 కోట్లు కేటాయించారు. జిల్లాలో 9 నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా శిక్షణ అందించనున్నారు.

ఏయూకు ఇలా.. ఈ బడ్జెట్‌లో ఏయూకి రూ.389.34 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో కన్నా అదనంగా పది కోట్లు పెంచారు. వీటిని బోధన, బోధనేతర సిబ్బంది జీతాలు, ఇతర ఖర్చులకు ఉపయోగించనున్నారు. 2025-26లో 379.34 కోట్లు, 2024-25లో రూ.417.24 కోట్లు కేటాయించారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు మాల అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' మాల అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, ఫిబ్రవరి 15న)** ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ మరిన్ని వివరాలకు **9154918858, 8008621414** ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

సాహస విన్యాసాలు అదరహో!!

మరో మూడు రోజుల్లో విశాఖ తీరంలో నావికాదళం ఆధ్వర్యంలో 'ఐఎఫ్‌ఆర్' నిర్వహించనున్న నేపథ్యంలో ఆర్‌కే బీచ్ పరిసరాలు సందడిగా మారాయి. శనివారం సాయంత్రం యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, యుద్ధ ట్యాంకులతో సన్నాహక విన్యాసాలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో ప్రజలు తిలకించారు. విమానాల ధ్వనుల హోరు... యుద్ధ ట్యాంకుల కదలికలు... సాహస విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. –ఈనాడు, విశాఖపట్నం

ఓటరు జాబితాల్లో అస్పష్ట చిత్రాలా?

అయితే మార్చుకోండి ఇలా..

నియోజకవర్గం	గుర్తించిన అస్పష్ట చిత్రాలు
భీమిలి	12,841
విశాఖ తూర్పు	15,237
విశాఖ దక్షిణం	18,866
విశాఖ ఉత్తరం	7,718
విశాఖ పశ్చిమం	18,868
గాజువాక	26,422
పెందుర్తి	42,603

తగరపువలస, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితాల్లో అస్పష్ట చిత్రాల మార్పు ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైంది. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1,42,555 బ్లర్ర్, ఇంప్రోపర్ చిత్రాలను ఎన్నికల అధికారులు గుర్తించారు. ఫారం-8 ద్వారా వీటిని సరి చేసే కార్యక్రమాన్ని ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలోని బీఎల్వోలకు అప్పగించారు. ఈ మేరకు ఫొటోలు సరిగా లేని ఓటర్లకు సమాచారం ఇస్తున్నారు. వారి నుంచి ఫొటోలను సేకరించి అస్పష్ట చిత్రాలను సరి చేస్తున్నారు. ఎవరైనా ఓటర్ల జాబితాల్లో తమ ఫొటో సరిగా కనిపించడం లేదని భావిస్తే నేరుగా బీఎల్వోను సంప్రదించవచ్చునని అధికారులు సూచిస్తున్నారు.

ఉగాదికి గృహ సంబరం

వేగంగా టిడ్కో ఇళ్ల నిర్మాణం

కొమ్మాదిలోని గృహ సముదాయం

ఈనాడు, విశాఖపట్నం : అసంపూర్తిగా నిలిచిపోయిన టిడ్కో గృహాల పనులు సాగుతున్నాయి. వాటిని పూర్తి చేసి ఉగాది నాటికి లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం జిల్లాలోని 15 లేఅవుట్లలో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దాదాపు అన్ని చోట్ల అవి చివరి దశకు చేరుకున్నాయి. ఇళ్ల నిర్మాణాలు పూర్తయినప్పటికీ మౌలికవసతులు కల్పించాల్సి ఉంది. గత ప్రభుత్వంలో ఆ భవనాలకు వేసిన రంగులను మార్చాల్సి ఉంది. చాలా చోట్ల భూగర్భ మురుగు కాలువలు, రోడ్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించాలి.

పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించి..: టిడ్కో గృహ సముదాయాల్లో అన్ని చోట్ల పనులు మొదలయ్యాయి. 15 లేఅవుట్లలో మౌలికవసతులు కల్పించాల్సి ఉంది. లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించిన తర్వాతే వాటిని అప్పగిస్తాం. అరకొర వసతులతో ఇస్తే ఇబ్బంది పడతారు.

– నరసింహమూర్తి, ఎస్‌ఈ, టిడ్కో

ఉగాదికి అయ్యేవి..!

ప్రాంతం	ఇళ్లు
బర్మా కాలనీ	48
ములగాడ	336
పద్మనాభనగర్	816
కొమ్మాది	336
లంకెలపాలెం	336
తళారివానిపాలెం-1	432
తళారివానిపాలెం-2	768
కొండకొప్పాక	672
దువ్వాడ	1056
భానోజితోట	1056
నడుపూరు	960
పెదగంట్యాడ	672
అచ్చెన్నాయుడులోవ-1	2400
అచ్చెన్నాయుడులోవ-2	1584

మొత్తం టిడ్కో ఇళ్లు : 24,192 | ఇప్పటికే అప్పగించినవి: 7,296 | ప్రస్తుతం జరుగుతున్నవి : 16,896

వెంటాడిన మృత్యువు!!

★ కాకినాడలో రోడ్డు ప్రమాదం ★ విశాఖకు చెందిన ఇద్దరు మహిళల దుర్మరణం

సర్పవరం (కాకినాడ గ్రామీణం), పీఎం పాలెం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో తీరని శోకం నింపింది. పరామర్శకు వెళ్తున్న ఇద్దరు మహిళలను బలి తీసుకుంది. మరికొద్ది నిమిషాల్లో గమ్యస్థానం చేరుకుంటారనగా జరిగిన ఈ ఘటనపై కాకినాడలోని సర్పవరం స్టేషన్ సీఐ పెద్దిరాజు తెలిపిన వివరాలివి. విశాఖలో అక్కయ్యపాలెంకు చెందిన కొల్లు అనుదీప్ నిర్మాణ రంగంలో ఉన్నారు. ఇటీవల చీడిగలో ఉంటున్న అతని మేనత్త మృతిచెందారు. ఆమె కుటుంబాన్ని పరామర్శించేందుకు తన తల్లి, విశ్రాంత బ్యాంకు ఉద్యోగిని సుంకర వెంకటపద్మావతి(59), విశాఖ పీఎం పాలెంలో ఉంటున్న పిన్ని, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయిని కొల్లు దీప్తి(45)తో కలిసి శనివారం సాయంత్రం కారులో ప్రయాణమయ్యారు. కాకినాడ శివారులో బైపాస్ రోడ్డులో తిమ్మాపురం వైజంక్షన్ నుంచి మాధవపట్నంవైపు వెళుతుండగా సర్పవరం సమీపంలో వేగంగా వచ్చిన టిప్పర్ ఢీ కొట్టడంతో కారు నుజ్జయ్యింది. ఘటనలో వెంకటపద్మావతి, దీప్తి అక్కడికక్కడే మృతి చెందారు. అనుదీప్ గాయాలతో బయటపడ్డాడు. సీఐ పెద్దిరాజు ఘటనాస్థలానికి చేరుకుని సిబ్బంది, గ్రామస్థుల సాయంతో మృతదేహాలను కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. కళ్లముందే తల్లి, పిన్ని మృత్యువాతపడడంతో అనుదీప్ బోరున విలపించారు.

ప్రమాదంలో నుజ్జయిన కారు

అదే కారణమా?: విశాఖ నుంచి వచ్చే వాహనదారులు కాకినాడ చేరుకోవడానికి బైపాస్ రోడ్డు ద్వారా దగ్గరని గూగుల్ మ్యాప్ చూపడంతో ఇటీవల చాలామంది వాహనదారులు బైపాస్ రోడ్డు మీదుగా ప్రయాణించి సర్పవరం భావనారాయణ స్వామి ఆలయం నుంచి కాకినాడ చేరుకుంటున్నారు. రహదారి నిర్మాణం పూర్తికాకపోవడం, ఉపయోగించే మెటీరియల్ రహదారి పక్కనే గుట్టలుగా పోసి ఉండడంతో రహదారి ఇరుకుగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయి.

★ శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో శ్రీ చైతన్య పాఠశాలలో అనుమతి తీసుకుని **దీప్తి** బయలుదేరి వెళ్లినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. విధి నిర్వహణలో ఎంతో చురుగ్గా ఉండే ఉపాధ్యాయిని ఇక్కడి నుంచి వెళ్లిన కొద్ది గంటల్లోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంపై సహచర ఉపాధ్యాయులు, సిబ్బంది దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె శ్రీ చైతన్య పాఠశాలలో 8 సంవత్సరాలుగా పని చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

రమణీయతకు ముగ్ధుడై.. సింహగిరి క్షేత్రపాలకుడై!

సింహాచలం, న్యూస్‌టుడే: 'సింహాచలం క్షేత్రంలో వరాహ నృసింహ రూపంలో ఆవిర్భవించిన శ్రీమన్నారాయణుడికి భక్త ప్రహ్లాదుడు ఆలయం నిర్మించి పూజాధికాలు ప్రారంభించాడు. ఆ నేపథ్యంలో బ్రహ్మాది ముక్కోటి దేవతలు సింహగిరికి తరలి వచ్చారు. వారితో పాటు వచ్చిన పార్వతీపతి సింహగిరి ప్రకృతి రమణీయతకు ముగ్ధుడైపోయాడు. జలధారల గళగళలు, గంగధార చల్లదనం, కైలాసాన్ని తలపించే వాతావరణానికి తన్మయుడై సింహగిరిపైనే క్షేత్రపాలకుడిగా ఉండిపోయాడు. బాలాత్రిపుర సుందరీ సమేత త్రిపురాంతక స్వామిగా భక్తులను అనుగ్రహిస్తున్నాడు'.. ఇలా ఈ ఘట్టాన్ని 'సింహాచల క్షేత్రమహత్యం' వివరిస్తోంది. అంతటి మహిమాన్వితమైన త్రిపురాంతక స్వామి ఆలయంలో ఆదివారం మహా శివరాత్రి పూజలతో పాటు పురాతనమైన ఆలయ ధ్వజస్తంభం పునః ప్రతిష్ఠాపన కార్యక్రమాలు జరగబోతున్నాయి.

పూజలందుకుంటున్న త్రిపురాంతక స్వామి

నేడు మహా శివరాత్రి పూజలు..: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహగిరి క్షేత్రపాలకుడు త్రిపురాంతక స్వామి, ఆలయ రాజగోపురం దరి కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం విశేష పూజలు, అభిషేకాలు జరుగుతాయని ఈవో వెంకటరావు తెలిపారు. తెల్లవారుజామున 5 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి రాత్రి 7 గంటల వరకు భక్తులకు దర్శనాలు, అభిషేకాలు అందుబాటులో ఉంటాయన్నారు. రాత్రి 7 నుంచి 10 గంటల వరకు దర్శనాలు లభించవన్నారు. రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి లింగోద్భవ కాలం వరకు మహా రుద్రాభిషేకం జరుగుతుందన్నారు.

ధ్వజస్తంభం పునః ప్రతిష్ఠాపన..: త్రిపురాంతక స్వామి దేవాలయంలో శిథిలావస్థకు చేరుకున్న ధ్వజస్తంభం పునః ప్రతిష్ఠాపన కార్యక్రమాలు అయిదు రోజుల పాటు ఘనంగా జరుగుతాయని ఈవో వెంకటరావు తెలిపారు. ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు శైవాగమ విధానంలో పూజలు, హోమాలు శాస్త్రోక్తంగా జరుగుతాయన్నారు. 27న ఉదయం 11.25 గంటలకు ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన పండితులు నిర్వహిస్తారన్నారు.

SITE FOR SALE
P.M.PALEM, I.T. PARK CENTERలో 700 గజాలు అమ్మకం. 100, 200 చ॥గ॥ విడివిడిగా కూడా అమ్మబడును. Per Sq.yd: 60,000
BOYAPALEMలో 1500 గజాలు అమ్మకంనకు కలదు. Nr. 100 FT Rd, PARTSగా కూడా అమ్మబడును. Per Sq.yd: 26000
8074219582

CHAITANYA DEGREE & PG COLLEGE FOR WOMEN
Affiliated to Andhra University
Chaitanya Nagar, Old Gajuwaka, VSP-26.
Ph:0891-2747250, 9247569901.
WALK-IN-INTERVIEW
Wanted qualified and experienced LECTURERS for UG&PG in CHEMISTRY, COMPUTER SCIENCE, COMMERCE AND MANAGEMENT AND COMMUNICATION SKILLS.
Eligible candidates with NET/SLET/ Ph.D may attend interview on 16-02-2026.
Correspondent

ప్రతి కదలిక నిఘా నేత్రంలో

వాహనాలకు వీఎల్‌టీడీ పరికరాల అమరికతో...



మాధవధార, న్యూస్‌టుడే: నూతనంగా కొనుగోలు చేసే రవాణా వాహనాలకు లొకేషన్ ట్రాకింగ్ పరికరం(వీఎల్‌టీడీ) అమరికను రవాణా శాఖ తప్పనిసరి చేసింది. వాహనాలు విక్రయించే డీలర్లే వీటిని అమర్చి అనంతరం రిజిస్ట్రేషన్ చేసేలా ఆదేశాలిచ్చింది. వాహన్ పోర్టల్‌లో సాఫ్ట్‌వేర్ అనుసంధానం చేసింది. మోటారు వాహన చట్టం, ఏఎస్ఐ-140 ప్రమాణాలకు అనుగుణంగా వీఎల్‌టీడీ పరికరాన్ని అమర్చాలని డీలర్లకు సూచించింది. వివిధ ప్రభుత్వ సంస్థలకు సరకులు, ఇతర వస్తువులు రవాణా చేస్తున్న భారీ వాహనాలకు, బస్సుల్లో ప్రయాణించే మహిళలు, చిన్నారులు, వృద్ధులు, ప్రజల భద్రత దృష్ట్యా వాహనాల్లో వీటిని తప్పనిసరి చేసింది. ఏప్రిల్ నెల నుంచి పాత వాహనాలకు కూడా అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలో దాదాపు 1.50 లక్షల రవాణా వాహనాలు ఉన్నాయి.

ఇలా పనిచేస్తుంది: వీల్‌టీడీ ఎలక్ట్రానిక్ పరికరాన్ని వాహనానికి అమర్చుతారు. దీనికి జీపీఎస్ బ్లూటూత్, సెల్ టవర్స్, గూగుల్ మ్యాప్ నెట్‌వర్క్‌ను అనుసంధానం చేస్తారు. వాహన యజమాని లేదా సంస్థల వివరాలను జీపీఎస్ సిస్టమ్‌లో ఇన్‌స్టాల్ చేస్తే వారి ఫోన్‌లో ఆ వాహనం పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. వాహనం ఒక ప్రాంతం నుంచి బయలుదేరి గమ్యస్థానానికి చేరే వరకు ఏయే ప్రాంతాల్లో తిరిగింది, వాహనం ఎక్కడ ఉందో సులభంగా తెలుసుకోవచ్చు. దీంతో పాటుగా ఎంత వేగంగా ప్రయాణిస్తుంది, వాహనంలో ఎంత ఇంధనం ఉంది, ఎంతవరకు ప్రయాణించగలదో తెలుసుకోవచ్చు. వేరే మార్గంలోకి మళ్లినా గుర్తించొచ్చు.

పరీక్షల సమరంలో.. పోషకా'హారం'

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఇది పరీక్షల కాలం.. విద్యార్థులు సంవత్సరం అంతా చదివింది ఒక ఎత్తు.. ఈ కొద్దికాలంలో చదివిన విషయాలను ఆకళింపు చేసుకుని పరీక్షల్లో రాయడం మరొక ఎత్తు. దీనికి శారీరక, మానసిక సన్నద్ధత చాలా అవసరం. ఆరోగ్యం బాగుండాలంటే పోషకాహారం తీసుకోవాలి. ముఖ్యంగా పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు చదువులో పడి ఆహారం విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

1 ఉదయం అల్పాహారం ఉదయం 8.30 గంటలలోపు తీసుకోవాలి. సులభంగా జీర్ణమయ్యేందుకు ఇడ్లీ, పల్లీ చట్నీ, సాంబార్ అయితే మంచిది. రోజూ ఒకే విధంగా కాకుండా ఉప్మా లేదా పొంగల్, ఓట్స్ పాయసం, ఉడికించిన కోడిగుడ్డు, ఒక గ్లాసు పలచటి పాలు తీసుకోవచ్చు. రాత్రి నానబెట్టి తొక్కతీసిన మూడు లేదా నాలుగు బాదం పప్పు గింజలు తినాలి. ఇలా అయితే మెదడుకు గ్లూకోజ్ అంది చదివినవి గుర్తుంటాయి.

2 మధ్యాహ్నం వేళ ఒంటి గంట లోపు ఒక కప్పు పప్పన్నం లేదా ఆకుకూర, కూరగాయల కూరతో భోజనం ఉత్తమం. కొద్దిగా పెరుగన్నం కూడా తినాలి. 3గంటల సమయంలో అల్పాహారంగా బిస్కెట్స్, కూరగాయల సలాడ్ తీసుకోవాలి. సాయంత్రం స్టడీ అవర్స్‌కు వెళ్లే ముందు గ్రీన్ టీ, వేరుశనగల చిక్కీ, ఉడికించిన శనగలు, కార్న్ లాంటివి తీసుకోవచ్చు. నూడిల్స్, పానీపూరీ, పిజ్జా, బర్గర్లకు దూరంగా ఉండాలి.

3 రాత్రి సమయంలో రాత్రి 8గంటల లోపు భోజనం చేయాలి. కూరతో రెండు చపాతీలు లేదా కూరతో ఒక కప్పు అన్నం తినొచ్చు. రాత్రి నిద్రపోయే ముందు గ్లాసు గోరు వెచ్చని పాలు తీసుకోవాలి. ఆలస్యంగా తిన్నా, ఎక్కువ మొత్తంలో తిన్నా నిద్రా భంగం కలుగుతుంది. విందు భోజనాలు, బయట ఆహారాన్ని పూర్తిగా మానేయాలి.

4 ఏకాగ్రత పెంచే ద్రావణాలు రోజుకు 2 నుంచి 2.5 లీటర్ల నీరు తాగాలి. 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం. కొబ్బరి నీళ్లు, తాజా పండ్ల రసాలు తీసుకోవాలి. ఎక్కువ సేపు ఏకాగ్రత నిలవడానికి ఈ ద్రావణాలు దోహదపడతాయి. కూల్‌డ్రింక్‌లు, రెడీమేడ్ షర్బత్‌లు, లస్సీలకు దూరంగా ఉండాలి.

ఎండు ఫలాలు ఎంతో మేలు: మెదడు చురుకుగా ఉండాలంటే బాదం, వాల్‌నట్స్ లాంటి ఎండు ఫలాలు తీసుకోవాలి. పాలు, అరటిపండ్లు తీసుకుంటే శక్తి వస్తుంది. ఎక్కువ సమయం చదువుతూ అలసి పోయేవారికి గ్లూకోజ్ నీరు ఇస్తే తక్షణ శక్తి వస్తుంది. ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే వైద్య సలహాలు తీసుకోవాలి.

విజయానికి ఆరోగ్య సంరక్షణ కీలకమంటున్న నిపుణులు



–డాక్టర్ వీణ పారుపల్లి, పోషకాహార నిపుణులు, విశాఖపట్నం

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
పదవీ విరమణ శుభాకాంక్షలు
ఈనాడు క్లాసిఫైడ్స్
జన్మదిన శుభాకాంక్షలు
లీగల్ ప్రకటనలు
జయంతి, వర్ధంతి
అంత్యక్రియలు,
వేడుక ఏదైనా.. ఈనాడును చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

డాక్టర్ సూర్యప్రభావతికి బంగారు పతకం ప్రదానం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఆంధ్ర వైద్య కళాశాలలో పీజీ సైకియాట్రీ చదువుతున్న డాక్టర్ కోసూరి సూర్యప్రభావతికి గుంటూరు భాగ్యారావు బంగారు పతకం అందజేశారు. ఈ కోర్సులో ఆమె అత్యధిక మార్కులు సాధించడంతో పతకానికి ఎంపిక చేశారు. శనివారం పెదవాల్తేరు ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో జరిగిన సమావేశంలో ఆంధ్ర వైద్యకళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.మన్మథరావు, డాక్టర్ డి.విజయలక్ష్మి, మానసిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వి.రామిరెడ్డి పతకాన్ని అందజేశారు.

CAUTION NOTICE

Under instructions from and on behalf of my client **Mead Scott Allen** S/o Thomas J. Mead and his wife **Glory Gujjunamudi Mead**, D/o Victor Rao Gujjunamudi both Residing at 1909 Rosemill DR Frisco, Texas- 75033, United States of America intending to purchase the below mentioned schedule property. My client have jointly entered into an agreement of sale with **Patri Venkata Raja Shekhar**, S/o Late P. Rama Rao, Resident of **D.No-5-9-213/50,** Mallikarjuna Nagar, Opp. Mallanna Temple, Yapral Jawaharnagar, Rangareddi . Telangana. The said property was originally allotted to P. Kannan Devi, W/o Late P. Rama Rao office proceedings A.No.3518/1989/SNHS/F3 dated 23-09-1989. As per the Proceeding Flat No. HIG-1-28/SNHS/G-1 dated 08-01-2018 after P. Kannan Devi death, the legal heir made representation to VMRDA after receiving of no objection from the other legal heir allotment is transfer her son i.e **Patri Venkata Raja Shekhar**, and registered Document bearing No.8629/2023 dated 09-10-2023 in his favour.

Any person having any objections for above transaction over the property is hereby called upon to submit the same to S Gopi Kishore, Advocate, Visakhapatnam, along with relevant documentary evidence, within 15 (fifteen) days from the date of publication. If no such claims or objections are received within the stipulated period, it shall be presumed that there are no claims against the said property and the sale transaction will proceed accordingly, without any further reference.

SCHEDULE PROPERTY

The flat bearing No. HIG-1-29 constructed in Plot No. HIG-1-29 of survey No.192/P situated in Yendada Village Panchayat Ward of the Visakhapatnam District within the Sub-Registrar District of Visakhapatnam and bounded as follows: Boundaries : **NORTH** :Open Area; **EAST:** Open Area; **SOUTH:**Open Area/ Road; **WEST:** Common Wall/ HIG-1-29

In all measuring plinth area 1422 Sq.ft or 158 Sy. Yds or 132.09 Sq. mts

Total Area : 237.50 Sq.Yds or 198.57 Sq. Mts.

S. GOPI KISHORE
ADVOCATE
TF-2, Vijaya Prasanthi Paradise,
Near 2nd Bus stop, Near Bank of Maharastra,
P.M.Palem, Visakhapatnam - 530 041.
Ph: **8886260310**
Email:gopikishoreadvocate@gmail.com

రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా..

పెందుర్తి, న్యూస్‌టుడే: బడ్జెట్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా ఉందని **పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు** అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో అందిస్తూ బడ్జెట్‌కు రూపకల్పన జరిగిందన్నారు. అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు అన్నివర్గాల ప్రజలకు చేయూతనిచ్చేదిగా ఉందన్నారు. అనుభవమున్న సీఎం చంద్రబాబు పాలనలో బడ్జెట్ ప్రవేశపెడితే ఎలా ఉంటుందో మరోసారి నిరూపితమైందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించి ఖజానాను ఖాళీ చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి గట్టెక్కించి స్వర్ణాంధ్ర-2047 దిశగా పయనించేలా పని చేస్తోందని పేర్కొన్నారు.

స్వర్ణాంధ్ర సాకారం దిశగా...

పీఎంపాలెం, న్యూస్‌టుడే: సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ రూపొందించిన రాష్ట్ర బడ్జెట్ స్వర్ణాంధ్ర కలను సాకారం చేసే దిశగా అడుగులు వేస్తుందని **భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు** అన్నారు. సుదీర్ఘ అనుభవమున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన ప్రశంసలు కురిపించారు. విశాఖ ఎకనమిక రీజియన్‌కు భారీ కేటాయింపుల ద్వారా ఉత్తరాంధ్ర, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల అభివృద్ధి వేగం పుంజుకుంటుందన్నారు. రాయలసీమ, గ్లోబల్ హార్టీకల్చర్‌హబ్‌కు చేసిన కేటాయింపులతో ప్రాంతాల మధ్య సమతూకాన్ని పాటించారన్నారు. సైబర్ క్రైం పెరిగిపోతున్న తరుణంలో ప్రతి జిల్లాకు ఒక స్టేషన్ ఏర్పాటు నిర్ణయం హర్షణీయమన్నారు.

సైబర్ నేరాలు...ఆన్‌లైన్ మోసాల కట్టడికి వ్యూహం

ఈనాడు, విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో విశాఖలో పోలీస్ శాఖకు, పలు విభాగాలకు నిధులు కేటాయించింది. డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాల కట్టడికి జిల్లాకు ఒక సైబర్ క్రైం స్టేషన్ నిర్మాణానికి బడ్జెట్‌లో పచ్చజెండా ఊపారు. ప్రస్తుతం విశాఖలో సైబర్ స్టేషన్ దివిస్ సీఎస్ఆర్ కింద ఎండాడలో నిర్మించిన మహిళా స్టేషన్‌లో పైఅంతస్తులో కొనసాగుతుంది. కరాస రైతు బజార్ వద్ద సైబర్ క్రైం స్టేషన్ నిర్మాణం తుదిదశకు వచ్చింది. ఈ సైబర్ క్రైం స్టేషన్ భవనంతోపాటు, కొత్త సీపీ కార్యాలయ భవనం, మహారాణిపేట పోలీస్ స్టేషన్, ఆరిలోవలో ఏసీపీ కార్యాలయంతోపాటు పోలీస్‌స్టేషన్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.1.50 కోట్లు పేర్కొన్నారు. పీఎం పాలెంలో ఆక్టోపస్ బేస్ క్యాంపు, యంత్ర సామగ్రి కొనుగోలుకు కలిపి రూ.3.50కోట్లు కేటాయించారు. విశాఖ పరిధిలో డీపీవో భవనం మరమ్మతులు, డీసీపీ లాఅండ్‌ఆర్డర్ జోన్-2 పరిధిలోని గాజువాక పోలీస్‌స్టేషన్‌లో కాన్ఫరెన్స్ హాలు, ఆర్ఎఫ్ఎస్ఎల్ భవనం మరమ్మతులకు నిధులిచ్చారు. కమిషనరేట్ పరిధిలోని 531 మేజర్ వర్క్స్‌కు రూ.1.25 కోట్లు కేటాయించారు. పోలీసుశాఖకు 3వేల కొత్తవాహనాలు ఇవ్వనున్నారు అందులో విశాఖకు 65పైగా వచ్చే అవకాశం ఉంది. సైనిక్ వెల్ఫేర్ కింద విశాఖలో రెస్ట్‌హౌస్ ఏర్పాటుకు రూ.1.20కోట్లు, గ్రేహౌండ్స్‌కు రూ.3 కోట్లు కేటాయించారు.

ఏడీబీ నిధులతోపాటు: విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) నిధులతోపాటు, ఏపీ ట్రాన్స్‌కో కాంపోనెంట్ కింద రూ.50.97కోట్లు కేటాయించారు. కాపులుప్పాడ, అచ్యుతాపురం, చందనాడ, అలకపల్లె ప్రాంతాల్లో పరిశ్రమల డిమాండ్‌ను తీర్చడానికి విద్యుత్ పంపిణీ సామర్థ్యం పెంచడానికి ఇది ఉపయోగపడుతుంది. అదేవిధంగా ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్‌లో ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల పరిధిలో కొన్ని ప్రాంతాలకు 24 గంటలపాటు నీటి సరఫరాకు ఏడీబీ నిధులు రూ.43.39 కోట్లు వెచ్చించనున్నారు.

'వీఈఆర్'తో ఆర్థిక ప్రగతి



సామాన్య, మధ్యతరగతి ప్రజల ఆదాయం పెరగడానికి, యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంగా సీఎం చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా ఈ బడ్జెట్ రూపొందించారని విశాఖ **పశ్చిమం ఎమ్మెల్యే గణబాబు** పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి పరుగు పెట్టేలా, ముఖ్యంగా విశాఖ ఎకనమిక్ రీజియన్(వీఈఆర్)తో ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధి చెందేలా నిధులు కేటాయించడం హర్షణీయం. రూ.28 వేల కోట్లతో కేంద్రం, ప్రైవేటు సంస్థల సహకారంతో అన్ని రంగాల్లో పెట్టుబడులు రానున్నాయి. ఇది ప్రతి రంగాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తుంది. పాలన గాడిలో పడడానికి ఇది ఎంతగానో దోహదపడుతుంది. ఆదాయం పెంచడంతో పాటు సంక్షేమంపైనా ప్రభుత్వం దృష్టిసారించింది. గత పాలకుల తప్పిదాలను సరిదిద్ది ఈ ప్రభుత్వం ముందుకువెళ్తుంది' అన్నారు.

ప్రభుత్వ సంస్థల పన్ను బకాయిలు

కేంద్రానివి రూ.1411.12 కోట్లు... ★ రాష్ట్రానివి.. రూ.125 కోట్లు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖ నగరాభివృద్ధి నగర వాసులు చెల్లిస్తున్న పన్నుల ద్వారానే జరుగుతుంది. మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ) 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.900 కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా. నగర వాసులు క్రమశిక్షణతో ఆస్తి పన్ను చెల్లిస్తున్నారు. అయితే జీవీఎంసీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల నుంచి భారీగా ఆస్తి పన్ను బకాయిలుండిపోయాయి. పదే పదే జీవీఎంసీ రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నా పట్టనట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం. మహా విశాఖ నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్‌గార్గ్ స్థాయిలో ప్రభుత్వరంగ సంస్థల నుంచి బకాయిలు వసూలు చేసే ప్రయత్నాలు చేయాల్సి ఉంది.

బకాయిలున్న కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలివి..

★ విశాఖపట్నం స్టీల్‌ప్లాంటు రూ.1352.31 కోట్లు, వీఎస్ఈజెడ్ రూ.35.90 కోట్లు, రైల్వే రూ.15.07 కోట్లు, తపాలాశాఖ రూ.2.59 కోట్లు, గంగవరం పోర్టు రూ.2.47 కోట్లు, ఆదాయపన్నుశాఖ రూ.1.06 కోట్లు, ఇతర సంస్థలు రూ.1.72 కోట్లు.

రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు..!

★ రోడ్లు, భవనాలశాఖ రూ.5.49 కోట్లు, వీఎంఆర్‌డీఏ రూ.2.49 కోట్లు, ఆంధ్ర విశ్వవిద్యాలయం రూ.1.30 కోట్లు, జిల్లా పరిషత్తు రూ.3.13 కోట్లు, పోలీసు కమిషనర్ కార్యాలయం రూ.1.68 కోట్లు, డివిజనల్ ఇంజినీరు (టెలికాం) రూ.2.70 కోట్లు, వీఎల్‌డీపీ రూ.1.32 కోట్లు, డీఆర్‌డీఏ రూ.1.10 కోట్లు, ఇతర శాఖలు రూ.111.66 కోట్లు. జీవీఎంసీకి ఆస్తి పన్ను చెల్లించి సహకరించాలని విన్నవించినా ఆయా శాఖల అధికారులు స్పందించడం లేదు.

17 తులాల బంగారం చోరీ

విశ్రాంత లైన్‌మెన్ ఇంట్లో ఘటన

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లి తిరిగి వచ్చే సరికి ఓ విశ్రాంత ఉద్యోగి ఇంట్లో భారీ దొంగతనం జరిగింది. పీఎంపాలెం నేర విభాగం సీఐ బి.ఎస్.ఎస్.ప్రకాష్ తెలిపిన వివరాలిలా.. మధురవాడ శివశక్తినగర్ రోడ్డులోని అప్పుఘర్ కాలనీలో విశ్రాంత లైన్‌మెన్ బద్దేటి అప్పలరాజు (62) కుటుంబంతో నివసిస్తున్నారు. ఈ నెల 2న కుటుంబ సమేతంగా అరుణాచలం, కాణిపాకం తదితర తీర్థయాత్రలకు ఇంటి నుంచి బయలుదేరి వెళ్లారు. యాత్ర ముగించుకుని శనివారం ఉదయం వారంతా ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఇంటి ప్రధాన ద్వారం తాళాలు పగులగొట్టి ఉండటం చూసి విస్తుపోయారు. లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని దుస్తులు, తదితర సామగ్రి చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. బీరువాలో భద్రపరిచిన 17 తులాల బంగారం, 40 తులాల వెండి వస్తువులను దుండగలు అపహరించినట్లు గుర్తించారు. ఆపై బంగారం, వెండి ఆభరణాలతో పాటు రూ.6.15 లక్షలు నగదు కనపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ, ఎస్సై సూర్యప్రకాష్ క్లూస్‌టీం సాయంతో వేలిముద్రలు సేకరించారు. ఈ క్రమంలో బీరువాలోని దుస్తుల మధ్యనున్న రూ.6.15 లక్షలు, చిన్న వెండి వస్తువులను గుర్తించి నగదును బాధితులకు అందజేశారు. ఇంట్లో ఉన్న నగదును దొంగలు గమనించకపోవడంతో సురక్షితంగా బయటపడింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. సమీప నివాసాలు, వాణిజ్యకేంద్రాలు, రోడ్లపై సీసీ టీవీ పుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు. నిందితుల చిత్రాలు బయట పడితే 'గాండీవ' యాప్ ద్వారా త్వరతిగతిన పట్టుకుంటామని సీఐ పేర్కొన్నారు. చోరీ జరిగిన ఇంటిని నేర విభాగం ఇన్‌ఛార్జి ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి పరిశీలించి నిందితులను త్వరగా పట్టుకోవాలని పీఎంపాలెం పోలీసులను ఆదేశించారు.

ఇంట్లో బీరువాను పరిశీలిస్తున్న సీఐ బి.ఎస్.ఎస్.ప్రకాష్, ఎస్సై సూర్యప్రకాష్

నాలుగో తరగతి ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

ప్రమాణ స్వీకారం చేస్తున్న పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏపీ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కొత్త కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జి.రత్నకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా ఒమ్మి చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శిగా ఎన్. రాజేష్ ప్రభుకుమార్, సహ అధ్యక్షుడిగా బి. రవి, ఉపాధ్యక్షులుగా టి.చంద్రశేఖర్, జి. చాందిని, ఎ.శ్రీనివాసరావు, నిర్వాహక కార్యదర్శులుగా పి.రాధాకృష్ణ, వై.విజయకుమారి, ఎం.నాగభూషణం నాయుడు, డి.కవిత, సంయుక్త కార్యదర్శులుగా కె.సింహాచలం, బి.ఈశ్వర్ ఆనంద్, వి.కిరణ్‌చంద్, ఎంపీఎస్ కౌశిక్, కోశాధికారిగా జేవీఎస్ చక్రి, కోఆప్షన్ సభ్యురాలిగా పి.నిర్మల ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన వారిని ఏపీ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎస్.సత్తిబాబు, రాష్ట్ర ప్రతినిధులు త్రినాథ్, గంగాధర్ అభినందించారు. అనంతరం వారంతా ప్రమాణ స్వీకారం చేశారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నాల్గుంటు విశాఖపట్నం ఆస్తి వాస్తవ్యులు ఇచ్చిన భోగట్టా ప్రకారం రుక్రింది షెడ్యూలు ఆస్తి విశాఖపట్నం SROలో రిజిస్ట్రీకాబడిన క్రయ దస్తావేజు మూలంగా సరేయబడిన ప్రసాదరావు గారి వలన దస్తావేజు నెం. 390/1997రు ద్వారా విశాఖ [illegible]

K. SANKAR, Advocate
#49-38-13, N.G.G.O's Colony, Akkayyapalem
Visakhapatnam. **Cell: 98489 55228**

బహిరంగ ప్రకటన

[illegible]

ఫస్టు ఫ్లోరు, సెకండు ఫ్లోరు గల ఆర్.సి.సి. రెసిడెన్షియల్ బిల్డింగు డోర్ నెం. 1-86-7/1, అసెస్‌మెంటు నెం.1086081185 & డోర్ నెం. 1-86-7/2, అసెస్ మెంటు నెం. 1086082601 గల ఆస్తికి హద్దులు: **ఉత్తరం:** 30 అ॥ల రోడ్డు, **తూర్పు:** ప్లాటు నెం. యం.ఐ.జి-160/4, యం.వి. పాలెం, **దక్షిణం:** ప్లాటు నెం. యం.ఐ.జి-148/4, యం.వి. పాలెం, **పడమర:** ప్లాటు నెం. యం.ఐ.జి-158/4, యం.వి. పాలెం.

K. SANKAR, Advocate
#49-38-13, N.G.G.O's Colony, Akkayyapalem
Visakhapatnam. **Cell: 98489 55228**

టెండరు

వార్షిక రేటు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది వస్తువులు సరఫరా చేయుట కొరకు కొటేషన్లు కోరబడుచున్నవి.

కూరగాయలు, ఇంగ్లీష్ కూరగాయలు, పండ్లు, మటన్, పంది మాంసం, కోడి మాంసం & గుడ్లు, చేపలు, పాలు & పాల పదార్థములు, ఫ్రొజెన్ ఫుడ్, ఐస్‌క్రీమ్‌లు, బియ్యం, గ్రోసరీస్ (6 నెలల ప్రాతిపదికన), బొగ్గు (చార్కోల్), స్ర్యాప్ వస్తువులు, కిచెన్ గ్యాస్ (LPG), బంక్వెట్ అద్దె సరుకులు, ఆడియో / వీడియో అద్దె సరుకులు.

కాంట్రాక్టు కాలం : ఏప్రిల్ 2026 నుండి మార్చి 2027 వరకు స్పెసిఫికేషన్ వివరములు మరియు టెండరు ఫారములు 20-02-2026 నుండి 28-02-2026 వరకు పనివేళలలో రూ.500/- (వాపసు చేయబడదు) నగదుగా చెల్లించి ఆఫీసు నందు పొందగలరు.

పూర్తి చేసిన కొటేషన్లు దాఖలు చేయు ఆఖరు తేది.06-03-2026

పర్చేస్ మేనేజర్: **ది పార్క్ హోటల్**, బీచ్ రోడ్, విశాఖపట్నం
ఫోన్:0891-6825678 ext.585,సెల్:9848209118,9966048402
THE PARK Hotels

PUBLIC NOTICE

The General public is hereby informed that my client is intending to purchase the below mentioned schedule of property from its owners **(1) Smt. P.V.L. Prasanna Kumari, W/o. Radha Krishna, (2) Smt.M.V.K.A. Kalpana, W/o.Srinivas,** residents of Dr.no.27-12-38, Alibagh street, Governerpeta, Vijayawada, N.T.R District.

If anybody is having any objection, claim, interest, dispute for the above intended sale transaction, he/she/they may contact the undersigned with the documentary proof substantiating his/her/their objection/claims/details of dispute/s within Seven (7) days from the date of this publication, failing which, my client will proceed to complete the sale transaction with the above owners as if there are no third party claims/objections/disputes in respect of the Schedule Property and thereafter no claims/objections/disputes will be entertained.

SCHEDULE OF PROPERTY

Visakhapatnam District, Bhemunipatnam Sub-Registry, Bhemunipatnam mandal, Kothavalasa Village Taluka belonging to Jayanthivari Agraharam Gram Panchayat, jirayati Mettu Patta No.15, old Survery No.114, New Survey No.91/1, Farm House Layout shown in plot No.13, in an extent of 1206 sq.yards or 1008.736 Sq.Mts of vacant site situated within the following boundaries: **East:** 40 feet wide layout road **South:** Plot No.14 is the vacant land of Sri Narmanatha Srinivas, **West:** Land belonging to Sri Allam Adinarayana . **North:** Plot No.12 is the vacant land of Sri Noolu Srinivas

Place: Visakhapatnam
Date:14-2-2026

S.MANI, M.VIDYA LATHA, ADVOCATES,
R/o.Flat No.608, GRK Simhardhi Nivas Apts.,
Marikavalsa, Ozone Layout,
Visakhapatnam, Andhra Pradesh
Ph: 9000888760

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదలపై హర్షం

ప్లకార్డులు పట్టుకుని హర్షం వ్యక్తం చేస్తున్న తెదేపా నాయకులు పట్టాభిరామ్, వెంకటరమణ, పోతనరెడ్డి తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని పేద విద్యార్థులకు భరోసా కల్పిస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.1200 కోట్లు విడుదల చేసి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ మాట నిలుపుకొన్నారని విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం తెదేపా అధ్యక్షుడు చోడె వెంకట పట్టాభిరామ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మంత్రి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని కొనియాడారు. నగర పార్టీ కార్యాలయంలో శనివారం మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం పట్టాభిరామ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బకాయిలు పేరుకుపోవడంతో హాల్‌టికెట్లు, మార్కుల జాబితాల కోసం విద్యార్థులు నానా అవస్థలు పడేవారన్నారు. కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొట్ట వెంకటరమణ, బైరెడ్డి పోతనరెడ్డి, బమ్మిడి ఉమా, గరికిన ఎల్లయ్యకింగ్, బైరెడ్డి పోతనరెడ్డి, చెట్టు గోపి తదితరులు పాల్గొన్నారు.

గీతం బిజినెస్ స్కూల్‌కు అంతర్జాతీయ అవార్డు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు ప్రతిష్ఠాత్మకమైన బెస్ట్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ అంతర్జాతీయ అవార్డు లభించిందని డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన గ్లోబల్ అక్రిడిటేషన్ సంస్థ అసోసియేషన్ ఆఫ్ ఎంబీఏ, బిజినెస్ గ్రాడ్యుయేట్స్ సంయుక్తంగా ఈ అవార్డును ప్రకటించాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా 75కి పైబడి దేశాల్లో వందలాది బిజినెస్ స్కూల్స్ భాగస్వాములుగా ఉన్న ఆయా సంస్థలు 2026 సంవత్సరానికి గాను గీతం వర్సిటీకి ఈ అవార్డు ప్రకటించడం గర్వకారణమన్నారు. గీతంలో చేరే విద్యార్థులకు చదువుతో పాటు వ్యాపారవేత్తలుగా ఎదగడానికి అనుగుణంగా కోర్సుల రూపకల్పన, స్టార్టప్‌ల ఏర్పాటు, వ్యాపార వాణిజ్యాల్లో రాణించేలా మార్గదర్శకం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నాయన్నారు.

శుభ్రతతోనే తీరానికి అందం: సీపీ

బీచ్‌రోడ్డు(పెదవాల్తేరు), న్యూస్‌టుడే: విశాఖ తీరం అందంగా ఉండాలంటే ఎవరూ చెత్త వేయకూడదని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ సూచించారు. ఐఎఫ్ఆర్ నేపథ్యంలో శనివారం ఉదయం నగర పోలీసుశాఖ ఆధ్వర్యంలో కోస్టల్ బ్యాటరీ నుంచి వుడాపార్కు ఎంజీఎం వరకు తీర శుభ్రత చేపట్టారు. ఆరు బృందాలు, సీపీ పాల్గొని తీరంలోని వ్యర్థాలను సేకరించారు. సుమారు 10 టన్నుల చెత్తను బయటకు తరలించారు. సీపీ మాట్లాడుతూ తీరంలో రాత్రుళ్లు వీధి దీపాలు వెలిగేలా చూడాలన్నారు. బీచ్‌లో శుభ్రత లేకపోతే వీఎంఆర్డీఏ, జీవీఎంసీ అధికారులకు నగర వాసులు లేఖలు రాసి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. డీసీపీ-1 విజయ మణికంఠ, అదనపు ఎస్పీ నారాయణరావు, ఏసీపీ లక్ష్మణమూర్తి, సీఐ ఎర్రన్నాయుడు, ట్రాఫిక్ సీఐ అమ్మినాయుడు, వైజాగ్ వాలంటీర్లు పాల్గొన్నారు.

బీచ్ శుభ్రతలో పాల్గొన్న సీపీ శంఖబ్రత బాగ్చీ, వాలంటీర్లు

భవనం పైనుంచి పడి యువకుడి మృతి

ఎండాడ, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన ఎండాడలోని వివేకానంద్‌నగర్‌లో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఆరిలోవ ఎస్సై వరహాలనాయుడు తెలిపిన వివరాలిలా.. మధురవాడలో వాంబేకాలనీకి చెందిన కె.రాజుకుమార్ (29) రోజు మాదిరిగా ఓ భవన నిర్మాణంలో మూడు అంతస్తులపై పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో పరంజిపై వైర్లు లాగుతుండగా ఒక్కసారిగా పరంజి విరిగిపోవడంతో కిందకి పడిపోయాడు. తీవ్రగాయం కావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. రాజుకుమార్ ఆటో నడుపుతుండగా వైరింగ్ పనులు చేస్తుంటారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు భారత రాజ్యాంగం .. ప్రస్తుత పరిస్థితులపై సదస్సు

టీఐసీ పాయింట్ (ఆరిలోవ), న్యూస్‌టుడే: భారత నాస్తిక సమాజం 54వ వ్యవస్థాపక దినోత్సవం, భారత నాస్తిక సమాజం సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ జయగోపాల్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆదివారం జిల్లా పౌర గ్రంథాలయంలో భారత రాజ్యాంగం ప్రస్తుత పరిస్థితులపై సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్థ జాతీయ కన్వీనర్ జె.రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆరిలోవలోని భారత నాస్తిక సమాజం కార్యాలయం ఆధ్వర్యంలో సదస్సు జరుగుతుందన్నారు.

ఆర్కే బీచ్‌ను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని వినతి

ఎంవీపీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: విశాఖ సాగరతీరంలోని ఆర్కే బీచ్‌లో పర్యాటకుల కోసం మరిన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని విశాఖ ఎంపీ శ్రీభరత్ కోరారు. ఈ మేరకు శనివారం దిల్లీలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ బీచ్ పర్యాటకులకు విశేషంగా ఆకట్టుకుంటోందని, ట్రాఫిక్ పెరుగుతున్న నేపథ్యంలో విస్తృతమైన నడక మార్గాలు, సైకిల్ ట్రాక్‌లు, మల్టీలెవల్ పార్కింగ్ తదితర సౌకర్యాలు కల్పించి అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని విన్నవించారు.



కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ శ్రీభరత్

Bank of Maharashtra — జోనల్ కార్యాలయం, విజయవాడ, Iవ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం.59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఆం.ప్ర.- 520007, ఫోన్: 0866-2431225 ఇ-మెయిల్: bom1508@mahabank.co.in

తేది: 13.02.2026

(అనుబంధం IV- A)
(రూలు 8(6) నిబంధనలను చూడగలరు)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ- వేలం అమ్మకం ప్రకటన

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటరు(ల)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు తనఖా పెట్టిన/ చార్జిచేయబడిన, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర అధీకృత అధికారి, విజయవాడ జోన్‌చే లాంఛనప్రాయంగా స్వాధీన పర్చుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి, **1) మెసర్స్ పొన్నూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్, కంపెనీ లిమిటెడ్, దాని మేనేజింగ్ డైరెక్టర్: శ్రీమతి కటికల స్వర్ణ లత, నమోదిత కార్యాలయ చిరునామా: 21-8-31, కెకె రోడ్, గాజులపాలెం, పొన్నూరు, గుంటూరు-522124. 2) శ్రీమతి కటికల స్వర్ణ లత (డైరెక్టర్ & గ్యారంటర్) 102, గాయత్రి నివాస్, రాఘవ ఎన్‌క్లేవ్, రోడ్ నెం.14, బంజరాహిల్స్, హైదరాబాద్-500034. 3) శ్రీ గుమ్మిడి మనోరంజన్ (గ్యారంటర్), ఇంటి నెం.43-12-10/62, శ్రీ లేఖ అపార్ట్‌మెంట్స్, 4వ అంతస్తు, రైల్వే న్యూ కాలనీ, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016. 4) మెసర్స్ స్నేహ ప్రియ మర్చంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (తనఖారుణగ్రస్తులు/ గ్యారంటర్), మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ గుమ్మిడి మనోరంజన్, నమోదిత కార్యాలయ చిరునామా: 50-61-3, రాజేంద్రనగర్, సీతమ్మపేట, గణేష్ టెంపుల్ సమీపాన, విశాఖపట్నం-530016** నుండి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు ఉన్న బకాయి **రూ.1,82,24,953/- (ఒక కోటి ఎనభై రెండు లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) ప్లస్ వర్తించే రేట్ల ప్రకారం లెక్కించబడిన వడ్డీ/ భవిష్యత్ వడ్డీ ప్లస్ 20.11.2024 నుండి వర్తింపుతో అపరాధ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు వగైరాలను రాబట్టు కొనుటకు Baanknet** పోర్టల్ **(https://baanknet.com)** ద్వారా **17.03.2026న "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే"** ప్రాతిపదికన విక్రయించబడును.

వేలం కొరకు ఉంచిన ఆస్తి:

1. **రిజర్వు ధర: రూ.1,91,99,000/- (ఒక కోటి తొంభై ఒక్క లక్షల తొంభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)**
2. **ఇఎండి: రూ.19,19,900/-** (పందొమ్మిది లక్షల పందొమ్మిది వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే)
3. **బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-** (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తుల వివరం: మెసర్స్ స్నేహ ప్రియ మర్చంట్ సర్వీసెస్, మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ గుమ్మిడి మనోరంజన్‌కి స్వంతమైన, ఆం.ప్ర, విశాఖపట్నం జిల్లా, సీతమ్మధార మండలం, కప్పరాడ & మర్రిపాలెం గ్రామం, డోర్ నెం.38-22-96/1, ప్లాట్ నెం. డి-24/ఎ, ఆర్ఎస్ నెం.39 వద్దగల ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ & మొదటి అంతస్తు నివాస భవనం & ఎసిసి రూఫ్ కమర్షియల్ గోడౌన్ షెడ్‌తో వాణిజ్య భూమి మరియు భవనం స్థలం యొక్క న్యాయోచిత తనఖా. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.డి-25/ఎ, తూర్పు: ప్లాట్ నెం.డి-24, పడమర: బి-13, దక్షిణం: 40 అ. రోడ్.

Cersai అసెట్ ఐడి: 200071992079

ముఖ్యమైన తేదీలు:

- ఇ-వేలం తేది: 17.03.2026న మ.1.00గం నుండి సా.5.00గం వరకు. చివరి 5 నిముషాలలో బిడ్ వేసినట్లయితే 5 నిముషాల ఆటో పొడిగింపుతో.
- ఆస్తి తనిఖీ: 20.02.2026 నుంచి 10.03.2026న ఉ.10.00గం నుంచి సా 5.00గం మధ్య. బిడ్ దరఖాస్తు/ KYC డాక్యుమెంట్లు/దరావతు రుజువు వగైరాల దాఖలుకు ఆఖరి తేది: baanknet.com నిబంధనల ప్రకారం.

ఇ-వేలం సర్వీసు ప్రొవైడర్: PSB Alliance (baanknet.com) Portal/ website: https://baanknet.com For support: Email: support.BAANKNET@psballiance.com, Ph. 8291220220.

విక్రయం యొక్క సవివర నియమ నిబంధనలకై బ్యాంకు వెబ్‌సైట్ "https://www.bankofmaharashtra.in/propsale.asp" మరియు BAANKNET portal (https://baanknet.com) లో ఇవ్వబడిన లింకును చూడగలరు. అధీకృత అధికారిని సంప్రదించు నెం.9573711249.

తేది : 13.02.2026
స్థలం : విజయవాడ.
(హల్వి ఆనంద్ బాబు)
అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర.

రాజీవ్‌నగర్ చోరీ కేసులో నిందితుడి అరెస్టు

12 తులాల బంగారు ఆభరణాలు, వెండి స్వాధీనం

చోరీ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తున్న గాజువాక క్రైం సీఐ కె.శ్రీనివాసరావు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : చెడు అలవాట్లు, వ్యసనాలకు బానిసై సులువుగా డబ్బులు సంపాదించాలన్న ఆలోచనలతో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని దువ్వాడ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం గాజువాక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రైం సీఐ కె.శ్రీనివాసరావు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. కూర్మన్నపాలెం రాజీవ్‌నగర్‌లో నివాసముంటున్న కోలిమల నర్సింహరావు గత నెల 24న తాళం వేసి కుటుంబ సభ్యులతో నెల్లూరు వెళ్లారు. అయితే ఆ ఇంటి తాళం పగలగొట్టి ఉన్న విషయం గుర్తించిన పొరుగు మహిళ ఈనెల 9న నర్సింహరావుకు సమాచారం అందించారు. వెంటనే బయల్దేరి వచ్చి ఇంట్లో చూసుకోగా.. బీరువా తెరచి ఉంది. ఇంట్లో బంగారు ఆభరణాలు, వెండి చోరీకి జరిగినట్లు ఫిర్యాదు చేశారు. పోలీసుల బృందం రంగంలోకి దిగి దర్యాప్తు చేసి నిర్వాసితకాలనీ గవరవీధికి చెందిన రౌడీషీటర్ కాండ్రేగుల లోక్‌నాథ్ ఈ చోరీచేసినట్లు గుర్తించారు. దువ్వాడ కాలనీ కోళ్లఫారం వద్ద మాటువేసి పట్టుకున్నారు. ఇతనే ముందురోజు మరొక చోరీ చేసినట్లు పోలీసుల దర్యాప్తు తేలింది. పోలీసులు 12 తులాల బంగారు ఆభరణాలు, 1200 గ్రాముల వెండి, రూ.2100 నగదు స్వాధీనం చేసుకున్నారు.

60 కిలోల గంజాయితో యువకుడి అరెస్టు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : రైల్వేస్టేషన్ 8వ ప్లాట్‌ఫాంలోకి మూడు బండిళ్ల మ్యాటీలను ముగ్గురు కూలీలతో తీసుకువస్తుండగా, లగేజీ స్కాన్ చేయగా మ్యాటీల్లో 60 కిలోల పొడి గంజాయి చిన్న ప్యాకెట్ల రూపంలో ఉండటాన్ని సీడీపీఎస్ బృందం గుర్తించింది. నిందితుడు అల్లూరి జిల్లా వంజంగి ప్రాంతానికి జోగారపు బనారం(19)ను అదుపులోకి తీసుకున్నారు. అతన్ని విచారించగా ఒడిశాకు చెందిన చితుభాయ్ నుంచి గంజాయి తీసుకున్నామని తెలిపాడు. కొర్రా సిద్ధార్థతో కలిసి దీనిని ముంబయి తరలిస్తున్నానన్నాడు. నిందితునితో పాటు గంజాయిని ఆర్‌పీఎఫ్‌కు అప్పగించారు.

గంజాయితో పట్టుబడ్డ నిందితుడు

పుల్వామా అమరవీరులకు నివాళి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పుల్వామా దాడిలో అమరులైన వీరజవాన్లకు శనివారం బీచ్‌రోడ్డులోని విక్టరీ ఎట్ సీ వద్ద భాజపా నాయకులు నివాళులర్పించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు ఎం.ఎం.ఎన్. పరశురామరాజు మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడిలో 40 మందికి పైగా మన సైనికులు ప్రాణాలు కోల్పోయారన్నారు. అనంతరం భారత్ సైన్యం మెరుపుదాడులు చేసి ఉగ్రవాదుల స్థావరాలను నామరూపాలు లేకుండా చేసిందన్నారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఇప్పిలి భానుమూర్తి, ప్రధాన కార్యదర్శులు ధానేశ్వరరావు, శంకరరావు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో భాజపా శ్రేణుల ప్రదర్శన

రాష్ట్రీయ సేవా సమితికి భూ కేటాయింపు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలం గుడిలోవలో రాష్ట్రీయ సేవా సమితికి 18.57 ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర భూ పరిపాలనా శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఆ సంస్థకు ఎకరా రూ.80 లక్షల చొప్పున భూ కేటాయింపు జరిగింది. గడిచిన 40 ఏళ్లుగా సేవా సమితి విద్యా, వైద్య రంగాల్లో చేపట్టిన సేవా కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకోవాలని వారు చేసిన అభ్యర్థన మేరకు ధర తగ్గిస్తూ కొత్త జీవో జారీ చేసింది. ఎకరా రూ.35 లక్షలకు భూ కేటాయింపు చేసింది. అయితే వాటిని మూడేళ్లలో వినియోగించాలనే నిబంధనలను జీవోలో పేర్కొన్నారు.

రేపు జీవీఎంసీ పీజీఆర్ఎస్ రద్దు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవీఎంసీలో సోమవారం జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు చేసినట్లు కమిషనర్ కేతన్‌గార్గ్ తెలిపారు. ఐఎఫ్ఆర్ ఏర్పాట్ల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

జపాన్ సైనికుడికి వైద్య సాయం

ఈనాడు, విశాఖపట్నం : విశాఖపట్నం తీరానికి 200 కి.మీ.దూరంలో జపాన్ మారిటైమ్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ నౌకలో తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఒక జపాన్ సైనికుడిని భారత నౌకాదళం శనివారం అత్యవసరంగా రక్షించి విశాఖలోని ఐ.ఎన్.ఎస్. డేగాకు తీసుకువచ్చింది. అతన్ని నేవల్ ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	115	110
లైవ్	142	130
డ్రెస్డ్	206	230
స్కిన్‌లెస్	234	240

PUBLIC NOTICE

This is to inform the general public that one of my client **Sri. Kanteti Satyanarayana Raju Formar Minister** has filed 2 suits i.e., **(1) O.S.146/2023** on the file of the Hon'ble VI Additional District Judge, Visakhapatnam, against **M/S. VARSHINI VENTURES** being represented by its Managing Partner **Sri. P.R.J. Srinivasa Raju,** for cancellation of the Registered Development agreement vide doc. **No.4036/2020** dated 15.10.2020 and (2) **O.S.12/2025** on the file of the Hon'ble Principal District, Visakhapatnam, against **Sri. P.R.J. Srinivasa Raju,** for Specific performance of the schedule mentioned property and **C.C.250/2024** for Dishonour of cheque and **C.C.9254/2024** at Hyderabad, for criminal offences committed by **Sri. P.R.J. Srinivasa Raju.** My client reliably came to know that **Sri. P.R.J. Srinivasa Raju,** is trying to dispose of the schedule mentioned property suppressing the legal right of my client. Hence public at large are cautioned not to enter into any transaction with **M/S. VARSHINI VENTURES** and or **Sri. P.R.J. Srinivasa Raju** as they would be doing so at their own risk and the said transaction if any entered into with **M/S. VARSHINI VENTURES** and or **Sri. P.R.J. Srinivasa Raju** shall not bind my client.

SCHEDULE

Item No. 1. All that part and parcel of the land measuring an extent of Ac.1.75 cents in S.No.16-3-B & 16-4-B in Khata No.2766 of Kapuluppada village, Kapuluppada panchayat, Bheemunipatnam Mandal, Visakhapatnam District and is **bounded as follows: EAST:** Zeroyati Wet land of V. Mahalakshmi & P. Mohan Krishna, **SOUTH:** Zeroyati Wet land of U. Yellayyamma, **WEST:** Others land, **NORTH:** Zeroyati Wet land in S.No.16/3part & 16/4 part.

Item No. 2. All that part and parcel of the land measuring an extent of 4090 sq.yds, being unspecified share out of the total extent of the Varshini Ventures layout in Kapuluppada village, Bheemunipatnam Mandal, within the limits of Greater Visakhapatnam Municipal Corporation and in the Registration Sub District of Bheemunipatnam, in the 2nd layout abetting the road out of approximately Ac. 12.00 cents. **(Since the land is unspecified from out of the total layout, there are no boundaries).**

SRI.V. CHANDRA SEKHAR, ADVOCATE,
S-3, Ramteja Enclave, Sector-4,
MVP colony, Visakhapatnam 530 017.
Cell: 98483 13236

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1: **ఫంకీ**
స్క్రీన్-2: **మన శంకర వరప్రసాద్ గారు**

పారా వాలీబాల్ పోటీల్లో సత్తా

పెందుర్తి, న్యూస్‌టుడే: ఇటీవల పారా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పెందుర్తి భాష్యం పాఠశాల విద్యార్థిని జి.నాగగౌరి శ్రీవల్లి బాలికల విభాగంలో ఉత్తమ ప్రదర్శన చేసిందని ప్రిన్సిపల్ దీపిక తెలిపారు. పోటీల్లో ఆమె అందరికంటే ఎక్కువ మెరిట్ సాధించిందని వివరించారు. ఈ సందర్భంగా భాష్యం పాఠశాలల జెడ్ఈవో వెంకట్ శ్రీవల్లిని అభినందించారు.

నాగ గౌరీ శ్రీవల్లిని అభినందిస్తున్న జెడ్ఈవో వెంకట్

పెందుర్తి

మంత్రి నారా లోకేశ్ ఆతిథ్యం మరువలేనిది


మంత్రి నారా లోకేశ్‌తో పంచకర్ల రమేశ్‌బాబు, కుటుంబ సభ్యులు

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంచి సంప్రదాయాన్ని పాటిస్తున్నారని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారిగా రాష్ట్రంలోని కూటమి పార్టీల ఎమ్మెల్యేలను కుటుంబ సమేతంగా విందుకు ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. శుక్రవారం రాత్రి భార్య మహాలక్ష్మి, కుమారుడు రంగనాథ్‌బాబుతో కలిసి లోకేశ్ ఆతిథ్యాన్ని స్వీకరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొత్తలో ఈ విధానాన్ని అమలు చేశారని, మళ్లీ 30 ఏళ్ల తర్వాత లోకేశ్ ఈ సంప్రదాయానికి శ్రీకారం చుట్టారన్నారు. లోకేశ్ తమ యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు సతీమణి మహాలక్ష్మికి మంగళగిరి పట్టుచీర బహుమతిగా ఇచ్చారన్నారు.

అవీ ఇవీ

కేవైసీ లేకుండా సిమ్ కార్డులు జారీ చేయవద్దు

సిమ్‌కార్డుల విక్రయదారులకు నోటీసు అందిస్తున్న కానిస్టేబుల్ చంద్రశేఖర్

పెందుర్తి, న్యూస్‌టుడే: వినియోగదారుల నుంచి కేవైసీ తీసుకోకుండా దుకాణదారులు మొబైల్ నెట్‌వర్క్‌ల సిమ్‌కార్డులను జారీ చేయవద్దని పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ సూచించారు. ఆ మేరకు పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని సిమ్‌కార్డులు విక్రయించే దుకాణదారులకు నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. సరైన ఆధారాలు లేకుండా సిమ్‌కార్డులు జారీ చేస్తే సైబర్ నేరాలు, మోసాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పెరిగిపోయే ప్రమాదం ఉన్నందున ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ పేర్కొన్నారు.

విస్తీర్ణంలో తప్పులు.. లబ్ధిదారులకు తిప్పలు

ప్రభుత్వం ఆదుకోవాలని వినతి

వేపగుంట, న్యూస్‌టుడే

ప్రభుత్వం జారీ చేసిన పట్టాల్లో నమోదైన తప్పులు లబ్ధిదారులను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. నిరభ్యంతర ప్రభుత్వ భూముల్లోని నివాసాలను 2017లో అప్పటి తెదేపా ప్రభుత్వం జీవో నంబరు 296ద్వారా క్రమబద్ధీకరించి లబ్ధిదారులకు పట్టాలు అందజేసింది. ఆయా పట్టాలకు కన్వేయన్స్ డీడ్ రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉండగా, తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు.

★ ఇప్పుడు కూటమి ప్రభుత్వం పట్టాలకు రిజిస్ట్రేషన్లు చేయించే ప్రక్రియను ప్రారంభించింది. ఇదిలా ఉండగా కొందరు లబ్ధిదారుల పట్టాల్లో విస్తీర్ణం, హద్దులు, అడ్రస్ వివరాలు తప్పుగా నమోదయ్యాయి. విస్తీర్ణం విషయాన్ని వదిలేసి హద్దులు, అడ్రస్సులు మాత్రమే మార్పు చేయాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. దీంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వేపగుంట కొండవాలు ప్రాంతంలోని నివాసాలు

వెయ్యి పట్టాల్లో తప్పులు: పెందుర్తి మండల పరిధిలో సుమారు 4వేల మందికి నాడు ప్రభుత్వం పట్టాలను మంజూరు చేసింది. వాటిల్లో సుమారు వెయ్యింటిలో విస్తీర్ణం వివరాలు తప్పుగా నమోదయ్యాయి. 60గజాల స్థలంలో నివాసం ఉంటే 100గజాలని, 100గజాల్లో ఉంటే 120 గజాలని, మరి కొందరి పట్టాల్లో ఏకంగా 10, 20 గజాల్లో ఇళ్లు ఉన్నట్టుగా నమోదయ్యాయి. వాటిని సరిచేయాలని లబ్ధిదారులు పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నారు.

ఇబ్బందులు ఇలా..: ★ కొన్ని పట్టాల్లో 100గజాల స్థలం నమోదు కాగా క్షేత్రస్థాయిలో 80, 70గజాలకు మించి ఉండటం లేదు. దీంతో ఇంటిపై రుణాలు ఇవ్వాలని బ్యాంకులకు వెళితే పట్టాల్లో తప్పు ఉన్నాయని అభ్యంతరం చెబుతున్నారు. స్థల విస్తీర్ణం ప్రకారమే రుణం ఇస్తామని బ్యాంకు అధికారులు చెబుతున్నారు.

★ పట్టాల్లో హద్దులు, పేర్ల తప్పులను మార్పు చేసే అధికారం స్థానిక మండల రెవెన్యూ అధికారులకు ప్రభుత్వం కల్పించింది. ఆ మేరకు వారు తప్పులను సరిదిద్ది ముద్రణ కోసం పట్టాలను వెనక్కి పంపించారు. విస్తీర్ణంలో తప్పుల గురించి ఎవరూ పట్టించుకోవడం లేదని, ఈ సమస్యను ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ

పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పెందుర్తి, న్యూస్‌టుడే: విజయవాడలో విశ్వం ఎడ్యుటెక్ సంస్థ శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్, వేద గణితం పోటీల్లో పెందుర్తి యూనిక్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని ప్రిన్సిపల్ కోనేటి ఆదినారాయణ తెలిపారు. వేద గణితంలో టి.నవీన్, బి.ఆదిత్య ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. అబాకస్‌లో లోకనాథం లిఖితశ్రీ, గొంతిన ఛాయశ్రీ ద్వితీయ బహుమతులు సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. జూనియర్ అబాకస్‌లో టి.భువిక మూడో స్థానంలో నిలిచిందని వివరించారు.

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: జాతీయస్థాయి అబాకస్ పోటీలకు నరవ అక్షయ పాఠశాల విద్యార్థులు అర్హత సాధించారని నిర్వాహకులు తెలిపారు. విజయవాడలో విశ్వం ఎడ్యుటెక్ సంస్థ నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు తమ విద్యార్థులు ప్రతిభ చూపారన్నారు. ఎ.లలితకుమార్ ప్రథమ, బి.రోహిత్ ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. ఎం.సమీర్ జూనియర్ లెవెల్‌లో జీనియస్ బహుమతి సాధించారని ప్రిన్సిపల్ డి.ప్రియబాంధవి తెలిపారు. రాష్ట్ర అన్‌ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యం అసోసియేషన్ అధ్యక్షులు రమణారెడ్డి, పోటీల నిర్వాహక సంస్థ సీఈవో హరిచరణ్, విశాఖ శాఖ డైరెక్టరు జగదీశ్‌ల చేతులమీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

యువ క్రికెటర్‌కు అభినందన

డీఆర్ఎం లలిత్ బోహ్రాతో క్రికెటర్ యషిల్ విఘ్నేష్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ క్రికెట్ టీం అండర్-14లో ఎంపికైన యషిల్ విఘ్నేష్‌ను డీఆర్ఎం లలిత్ బోహ్రా అభినందించారు. యషిల్ విఘ్నేష్ తండ్రి వై.మధు రైల్వే ఉద్యోగి, రైల్వే తరఫున క్రికెటర్. విఘ్నేష్ రైల్వే క్రికెట్ అకాడమీలో శిక్షణ పొంది, విశాఖపట్నం జిల్లా క్రికెట్ సంఘం ద్వారా మంచి ఆటగాడిగా గుర్తింపు పొందాడు. త్వరలో తమిళనాడులో జరిగే అండర్-14 మ్యాచ్‌లలో పాల్గొనే అవకాశాలున్నాయి. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ, రైల్వే క్రికెట్ అకాడమి రైల్వే ఉద్యోగుల పిల్లలకు, యువతకు మంచి నైపుణ్యాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.

అన్నప్రసాద పథకానికి విరాళాలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి శనివారం పలువురు దాతలు విరాళాలు సమర్పించారు. నగరంలోని సీతమ్మధార ప్రాంతానికి చెందిన కె.చంద్రశేఖర్ రూ.లక్ష విరాళాన్ని చెక్కు రూపంలో ఈవో జె.వెంకటరావుకు అందజేశారు. అలాగే ద్వారకానగర్‌కు చెందిన లేజర్ సిస్టమ్స్ సంస్థ ప్రతినిధి ఎం.ప్రసాదరావు రూ.1,01,116 విరాళాన్ని నగదు రూపంలో ప్రొటోకాల్ పర్యవేక్షకుడు త్రిమూర్తులుకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

కార్మికనగర్‌లో రూ.34లక్షలతో రోడ్ల నిర్మాణం

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శానాపతి వసంత, తదితరులు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ సమీపంలోని కార్మికనగర్‌లో రూ.34లక్షలతో రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత తెలిపారు. ఆ మేరకు శనివారం కాలనీవాసులతో కలిసి ఆయా పనులను పరిశీలించారు. నాణ్యతలో రాజీపడకుండా పనులు చేయాలని గుత్తేదారును ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీవాసులు బమ్మిడి రమణ, తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక సమస్యను పరిష్కరించండి

వరలక్ష్మినగర్(వేపగుంట), న్యూస్‌టుడే : వరలక్ష్మినగర్‌లో శ్మశానవాటిక సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. కాలనీవాసులు, దాతల సహకారంతో ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక సామాజిక భవనాన్ని శనివారం కార్పొరేటర్ ముమ్మన దేముడు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను కార్పొరేటర్‌కు వివరించారు. భవనాన్ని పూర్తిచేయడానికి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాలనీ మహిళా అసోసియేషన్ సభ్యులు, అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ముమ్మన దేముడు

ఆకట్టుకున్న స్పార్కిల్ వైజాగ్ ఫినాలే పోటీలు

ర్యాంప్ వాక్ చేస్తున్న మహిళలు

స్వర్ణభారతి(ముద్దిలపాలెం), న్యూస్‌టుడే: నగరంలోని స్వర్ణభారతి ఇండోర్‌స్టేడియంలో శనివారం సాయంత్రం ఎలైట్ మోడల్ ఇన్‌స్టిట్యూట్, విప్ట్ సంయుక్త ఆధ్వర్యంలో టీన్, మిస్, మిసెస్, మిస్టర్ స్పార్కిల్ వైజాగ్ పేరిట 2025-26 గ్రాండ్ ఫినాలే పోటీలను నిర్వహించారు. సుమారు 150మంది పోటీల్లో పాల్గొన్నారని నిర్వాహకులు సన్ని, బుగత లక్ష్మీ తెలిపారు. మోడలింగ్‌లో ఆసక్తి ఉన్న వారిని జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. 18-50ఏళ్ల లోపు మహిళలు తెలుగుదనం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించి ర్యాంప్ వాక్ చేసి ఆకట్టుకున్నారు.

జాతీయస్థాయి ప్రతిభా పరీక్షలో పతకాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో జరిగిన క్యాట్ ప్రతిభా పరీక్షలో పెందుర్తి శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు సత్తాచాటారని ప్రిన్సిపల్ తారకేశ్వరరావు తెలిపారు. మొదటి స్థాయిలో 207మంది హాజరు కాగా 175మంది అర్హత సాధించారన్నారు. రెండో స్థాయిలో 22మంది నగదు బహుమతులు, పతకాలు, యోగ్యతాపత్రాలు సాధించారని వివరించారు. మొత్తం 96మంది పతకాలు, 57మంది యోగ్యతాపత్రాలు పొందారని తెలిపారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు.

విద్యార్థులతో ప్రిన్సిపల్ తారకేశ్వరరావు, ఉపాధ్యాయులు

ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: పాతనగరం బురుజుపేటలోని కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఆస్థాన నాదస్వర డోలు కళాకారుల బృందం ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. జగదాంబకూడలి వద్దగల అంబికాబాగ్ దేవాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన ఉత్సవాలను ఈవో కె.శోభారాణి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఐవీఎల్ శాస్త్రి సంగీత సమితి వ్యవస్థాపకులు ఆకొండి వెంకటరావు శిష్య బృందం కచేరి చేసి భక్తులను ఆకట్టుకున్నారు. ఆలయ డీఈ సి.హెచ్.వి.రమణ, ఏఈ సూరిబాబు, నాదస్వర డోలు విద్వాంసుల బృందం సభ్యులు పి.దయాకర్, తిరుపతిరావు, చిన్నారావు, ఎంవీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కచేరి చేస్తున్న కళాకారులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

లంకెలపాలెం (పరవాడ), న్యూస్‌టుడే: గ్రామాల్లో పూర్తిస్థాయిలో వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. జీవీఎంసీ 85వ వార్డు పరిధి మంత్రి పాలెంలో రూ.1.79 కోట్ల అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఆయా నిధులతో వార్డు పరిధి మంత్రిపాలెంతో పాటు ఈ.మర్రి పాలెం, గంజిపేట, శ్రీరామ్‌నగర్, గొన్నవానిపాలెం, గంగిరెడ్లకాలనీలోని సీసీరోడ్లు, డ్రైన్లు, ప్రహరీ, కల్వర్టులు నిర్మిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యేను కూటమి నాయకులు సత్కరించారు. 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, నాయకులు ఇల్లపు ప్రసాదు, జెర్రిపోతుల అప్పారావు, దుల్ల రామునాయుడు, గవర సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాల వద్ద ఎమ్మెల్యే రమేశ్‌బాబు, తదితరులు

పింఛనర్ల ఐక్యతతో సమస్యల పరిష్కారం

మాధవధార, న్యూస్‌టుడే: పింఛనర్లందరూ ఐక్యంగా ఉండి తమ సమస్యలపై పోరాటాలు చేయడం వల్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకోవచ్చునని పోర్టు పింఛనర్ల సంఘం అధ్యక్షుడు చౌదిరి అప్పారావు పేర్కొన్నారు. కళింగనగర్‌లోని పింఛనర్ల సంఘం కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. పింఛనర్ల ప్రధాన సమస్యల్లో 70 శాతం నెల రోజుల్లో పరిష్కారం చూపిస్తామని పోర్టు యాజమాన్యం హామీ ఇవ్వడంతో ఈనెల 12న చేపట్టాల్సిన ఆరు మేజర్ పోర్టు పింఛనర్ల దేశవ్యాప్త సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశామన్నారు. ఈ సందర్భంగా పోర్టు పింఛనర్ల సంఘం ముద్రించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సంఘం సభ్యులు బి.వి.ఏ.నాయుడు, కదిరి అప్పారావులకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పులి ప్రకాశరావు పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పోర్టు పింఛనర్ల సంఘం ప్రతినిధులు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు కల్పించాలని డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు కల్పించాలని సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎం.పైడిరాజు, జిల్లా సహాయ కార్యదర్శి కె.సత్యనారాయణ మాట్లాడారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే మెడికల్ మాఫియాను అరికట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో లోపాలను సాకుగా తీసుకొని ప్రైవేటు యాజమాన్యాల ఆధ్వర్యంలో అనేక ఆసుపత్రులు పుట్టుకొచ్చి రోగులను పీడిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిలిపివేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్ అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. పార్టీ నాయకులు కె.వనజాక్షి, కె.సత్యాంజనేయ, మన్మధరావు, నాగభూషణం, ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

అప్పికొండ తీరం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్తు దీపాలు

పరవాడ, న్యూస్‌టుడే: పెదగంట్యాడ మండలం అప్పికొండ సోమేశ్వర స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి ఉత్సవాల నిమిత్తం ఏర్పాట్లు పూర్తి చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలి రానుండటంతో ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు, నీడనిమిత్తం శామియానాలను ఏర్పాటు చేశారు ఆలయం, బీచ్ పరిసరాల్లో పెద్దఎత్తున విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో పద్మావతి తెలిపారు.

17న పోలమాంబ ఉత్సవం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడమండలం ఈ.బోనంగి పార్మాసిటీ పునరావాస కాలనీవాసుల ఆరాధ్య దేవత పోలమాంబ అమ్మవారి పండగను ఈనెల 17న నిర్వహించనున్నారు. ఇందుకు ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. సాయంత్రం అనుపోత్సవం, రాత్రికి డాన్స్‌బేబీడాన్స్ ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

వెనుకబడిన 'పది' విద్యార్థులకు రెసిడెన్షియల్ శిబిరం

ధారపాలెం (ఆరిలోవ), న్యూస్‌టుడే: చదువులో వెనుకబడిన పదో తరగతి విద్యార్థులకు రెసిడెన్షియల్ శిబిరం ఏర్పాటు చేశారు. నగరంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో వెనుకబడి ఉన్నవారిని ఎంపికచేసి శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో ప్రత్యేకంగా చదివిస్తున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి 47 మందిని ఎంపిక చేశామని, వారికి వసతి, భోజనం ఏర్పాటు చేసి, నెల రోజులు పాఠశాలలోనే ఉంచి చదివిస్తామని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరావు తెలిపారు. డీఈఓ ప్రేమకుమార్ పర్యవేక్షణలో ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు క్షేత్ర స్థాయిలో ఉంటూ ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు పిల్లలను చదివిస్తున్నారు. 30 రోజులకు సమయ పట్టిక రూపొందించి విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. మంచి ఆహారం ఇవ్వడంతోపాటు, వ్యాయామం, ధ్యానం తరగతులు నిర్వహిస్తున్నామని, క్రమశిక్షణ అలవరుస్తూ చదువుపై ఏకాగ్రత కలిగేలా కౌన్సెలింగ్ ఇస్తున్నామని గురుకుల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యాసాగర్ తెలిపారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో మొదటిసారిగా ఈ విధానం అమలు చేస్తున్నామని ఎంఈఓ సీహెచ్ రవీంద్రబాబు తెలిపారు.

నేడు అన్నదానం 50ఏళ్ల ఉత్సవం

వేపగుంటలో వీరాంజనేయస్వామి

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట వీరాంజనేయస్వామి ఆలయం వద్ద ప్రతి ఏడాది మహాశివరాత్రి పర్వదినాన జరిగే భారీ అన్నదాన కార్యక్రమానికి ఈ ఏడాది ఫిబ్రవరి 15వ తేదీ నాటికి 50ఏళ్లు పూర్తవుతుంది. ఈ సందర్భంగా అన్నదానాన్ని మరింత ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు, వ్యాపారవేత్త, కేంద్ర గౌరీ సేవా సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ, తులశమ్మ దంపతులు తెలిపారు. పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు హాజరై అన్నదాన వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తారన్నారు. అదేవిధంగా ఆదివారం వీరాంజనేయస్వామి పరస నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. దీనిలో భాగంగా రాత్రి ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడమండలం ఈ.భోనంగి ఫార్మాసిటీ పునరావాసకాలనీ కొండపై కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

శ్రీనివాసుడికి వైభవంగా తోమాల సేవ

శ్రీవారికి పూజలు చేస్తున్న అర్చక స్వామి

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి శనివారం తోమాల సేవను వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున సుప్రభాతం, ఆరాధన, బాలభోగం వంటి సేవలు జరిపారు. శ్రీవారిని వివిధ వర్ణాల పూలమాలలతో అలంకరించి సహస్రనామార్చన చేశారు. ధూపదీప సేవలు చేసి నివేదనలు సమర్పించారు. నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

వైభవంగా సత్తెమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

సత్తివానిపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే : సత్తివానిపాలెంలో సత్తెమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. నగర పోలీసు కమిషనరు శంఖబ్రత బాగ్చీ, పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, జనసేన నాయకులు పంచకర్ల వెంకటేశ్వరరావు, ఆలయ ధర్మకర్త ఒమ్మి కుంచుబాబు, స్థానిక పెద్దలు ఒమ్మి సత్యం, గాజువాక ట్రాఫిక్ సీఐ హుస్సేన్ అమ్మవారి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సుమారు 4వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

అన్నదానం చేస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

పూజలందుకున్న సత్తెమ్మతల్లి అమ్మవారు

ముత్యమాంబ ఆలయ వార్షికోత్సవం

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే : నరవలో ముత్యమాంబ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఆలయ ధర్మకర్త గవర సత్తిబాబు కార్యక్రమాలను పర్యవేక్షించారు. వార్షికోత్సవం సందర్భంగా నూతనంగా తయారు చేయించిన అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో బాణసంచా కాల్పులు, నేల డాన్సులు, తప్పెటగుళ్ల నడుమ భారీగా ఊరేగించారు. కార్పొరేటరు మొల్లి ముత్యాలనాయుడు, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండిబాబ్జీ, జనసేన నాయకులు పంచకర్ల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

దేశపాత్రునిపాలెం (పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం గ్రామంలో ఆదివారం పోలమాంబ ఆలయ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు జరుగుతాయన్నారు.

16న శ్రవణానక్షత్ర పూజలు

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: రవినగర్ శేషాద్రి శిఖరంపైగల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి తోమాల సేవ, పంచామృతాభిషేకాలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 16న వేంకటేశ్వరస్వామి జన్మ నక్షత్రమైన శ్రవణం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

10వ వర్ధంతి
పవిత్రమైన మీ ఆత్మకు ఆ భగవంతుని సన్నిధిలో శాంతి కలగాలని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ శరగడం బాబూరావు గారు (సింహా) పాత పెందుర్తి
అంబికా స్వీట్స్ & బేకరి, అంబికా గణేష్
శంకరరామ్మూర్తి బ్రదర్స్ హేమాగార్మెంట్స్ & శారీస్ | పొట్నూరు శంకరరావు ఫైనాన్షియర్, సరిపల్లి
బండారు నాగేశ్వరరావు TDP ప్రధాన కార్యదర్శి | M. శ్రీను శ్రీను హెయిర్ స్టైల్


10వ వర్ధంతి
పవిత్రమైన మీ ఆత్మకు ఆ భగవంతుని సన్నిధిలో శాంతి కలగాలని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ శరగడం బాబూరావు గారు (సింహా) పాత పెందుర్తి
శరగడం గణేష్ | దొడ్డి నర్సింగ్
మళ్ళ శ్రీను | పీలా విజయ్
మాటేటి శ్రీను | శరగడం కుమార్

మహాశివరాత్రి శుభాకాంక్షలు
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ సోమలింగేశ్వర స్వామి (లింగాల తిరుగుడు) దర్శించుకొని ఆలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుకుంటూ... శుభాకాంక్షలతో...
శ్రీ సోమలింగేశ్వర స్వామి వారి దేవస్థానం (లింగాల తిరుగుడు) భక్త బృందం
సబ్బవరం (మం), అనకాపల్లి జిల్లా

శివరాత్రి మరియు జాగరణ మహోత్సవ శుభాకాంక్షలు

శ్రీశ్రీశ్రీ సోమేశ్వర స్వామివారు, అప్పికొండ
పెదగంట్యాడ మండలం, విశాఖపట్నం జిల్లా

తేది: 15-02-2026 ఆదివారం "మహాశివరాత్రి" పర్వదినం
తేది: 16-02-2026 సోమవారం జాగరణ పుణ్యస్నానాలు
పై పర్వదినాల్లో స్వామివారి దర్శనానికి విచ్చేయుచున్న భక్త మహాశయులకు శుభాకాంక్షలు.
శ్రీ సోమేశ్వర స్వామివారి భక్తమండలి

(c) eenadu

ఆహా! ..ఏమి రుచి

aha@eenadu.in

జిల్ జిల్ జిలేబీ!

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదూ! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

ఆలూతో

కావలసినవి

బంగాళదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమ పువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఆరేడు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలోకి ఈ పిండిని కొంత తీసుకుని.. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలుంచి తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త కాస్తగా కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకట్రెండు నిమిషాలు నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించి 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోతుంది.

ఇమర్తీ

కావలసినవి

మినపప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమ పువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినపప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంచేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో అంతే పరిమాణంలో నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. కాస్త పిండిని పేస్ట్రీ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనిచ్చి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మారిస్తే సరిపోతుంది. చక్కటి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా తిప్పి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్లు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి ఉంచాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు చేర్చి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కొంత చొప్పున చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు ఆరోగ్యకరం కాదు కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచీ స్టిక్స్' రెసిపీ..

● షెఫ్ స్పెషల్

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పొడర్, కారం - స్పూన్ చొప్పున, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, అల్లం ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పౌడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి పిండి తయారయ్యేలా మళ్లీ మళ్లీ కలిపి.. పక్కనుంచాలి. ఒక పావుగంట నానిన తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెల్లా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడుగ్గా స్టిక్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలూ ఒకే మందంతో ఉంటే.. సమంగా వేగుతాయి. కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పొడి చల్లి ఎగరేసినట్లు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలవుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పటి నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చేశారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికేదో థ్రిల్లర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూస్తున్నా. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్ను చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టినట్టయ్యింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనివ్వలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా.. ఆవాలు చిటపటమంటూ చిందులేస్తే ముఖాన పడ్తాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, బేషుగ్గా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరకాయ ముక్కలు వేసి మూత పెట్టేశా. రెండుసార్లు నిమిషానికోసారి మూత తీసి, ఎడాపెడా కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పాతికసార్లు మూత తీయడం, కలపడం అయ్యాక.. కారం, ఉప్పు, పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెల్తురు రాదు. మళ్లీ మూతపెడితే చీకట్లో తీయలేనేమో.. ఒక కూనిరాగం తీయడం, ఒకసారి కలపడం చొప్పున ఐదారు నిమిషాలు కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి స్టవ్వు కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నల్లగా మాడిన ముక్కలు చూసి.. బెదిరిపోయా. నాన్న విసుక్కోకుండానే బదులు 'బొగ్గుల్ని వేయించావా ఏంటి' అని నవ్వేసి మమ్మల్ని కాదు.. అంత మాడినా గమ్మున తినేశారు. అమ్మ వచ్చాక.. 'ఇన్ని ముక్కలకి కప్పు నూనె పోయాలి. గుళ్లో తీర్థం తీసుకున్నట్టు కూస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

● పాఠకవంట

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించవచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో అప్పాలు చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.

– సి. అశ్వని, హైదరాబాద్

ఈత కొలనులో.. పతకాల సిరి..

పతకాలతో చింతపల్లి అనితకుమారి

ఈత కొలనులో..

భీమునిపట్నం, న్యూస్‌టుడే: సాహసోపేతమైన ఈత పోటీల్లో నాలుగు పదుల వయసులోనూ పతకాలు కొల్లగొడుతూ ఔరా అనిపిస్తున్నారు. పురుషులకు దీటుగా ఇటీవల నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో మూడు స్వర్ణాలను సొంతం చేసుకున్నారు. ఆమే తగరపువలసకు చెందిన చింతపల్లి అనిత కుమారి. ★ అనితకుమారి (42) జిల్లా నుంచి జాతీయ స్థాయి వరకు ఎక్కడ ఈత పోటీలు జరిగినా సత్తా చాటుతున్నారు. ఇప్పటి వరకు జిల్లా స్థాయిలో 70 పతకాలు, రాష్ట్ర స్థాయిలో 17 బంగారు, మూడు రజతాలు, మూడు కాంస్యాలు సాధించారు. కేరళ, కర్ణాటక, తమిళనాడు, కోల్‌కతా, మహారాష్ట్రలో జరిగిన జాతీయ పోటీల్లో ఏడు స్వర్ణాలు, ఒక రజతం చేజిక్కించుకున్నారు. అలాగే నేపాల్‌లో జనవరి 29 నుంచి ఫిబ్రవరి 9 వరకు ఇందుశ్రీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్పోర్ట్స్ మీట్‌లో భారత్‌కు చెందిన సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ (ఎస్‌బీకేఎఫ్) తరఫున హాజరయ్యారు. భారత్‌తో పాటు భూటాన్, నేపాల్, శ్రీలంక, మలేసియా నుంచి 11 మంది స్విమ్మర్లు పాల్గొన్నారు. 40 ఏళ్ల పైబడిన మహిళా విభాగంలో అనితకుమారి 100, 50 మీటర్ల ఫ్రీస్టైల్, 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ పోటీల్లో మూడు స్వర్ణ పతకాలను కైవసం చేసుకున్నారు.

తండ్రి ప్రోత్సాహంతో..: విశాఖ జిల్లా మింది గ్రామానికి చెందిన అనిత కుమారి ఆరో తరగతి చదువుతున్న పదేళ్ల వయసులోనే తండ్రి పిట్ల బుల్లిబాబు వద్ద ఈతలో తర్ఫీదు పొందింది. విశాఖలోని ఆఫీసర్స్ క్లబ్, విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో స్విమ్మింగ్ కోచ్‌గా పని చేయడంతో ఆయన వద్ద మెలకువలు నేర్చుకున్నారు. తొలుత 1992లో కర్నూల్‌లో జరిగిన అంతర రాష్ట్ర గ్రామీణ ఈత పోటీల్లో పాల్గొని వ్యక్తిగత ఛాంపియన్‌షిప్ సాధించింది. ప్రస్తుతం ఈమె నగరంలోని ఒక ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నారు. పెళ్లయిన తర్వాత తగరపువలసలో నివశిస్తున్నారు. భర్త అప్పలరాజు విశ్రాంత ఆర్మీ ఉద్యోగి. వీరికి ఇద్దరు మగపిల్లలు. ఈమె ప్రతిభను గుర్తించి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇటీవల సత్కరించి అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ ఏడాది మే 17 నుంచి 22 వరకు శ్రీలంకలోని కొలంబో నగరంలో జరగనున్న ఇంటర్నేషనల్ గేమ్స్ మీట్ పోటీలకు కోచ్ సి. హెచ్. శ్రీనివాస్ సహకారంతో సన్నద్ధమవుతున్నట్లు అనితకుమారి చెబుతున్నారు.

కృషి, పట్టుదల ఉంటే పేదరికం సమస్య కాదు

దామోదరం సంజీవయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న డీఎస్ఎన్ఎల్‌యూ అధ్యాపకులు, అతిథులు

మాట్లాడుతున్న గోవా ఇంటర్నేషనల్ లా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆర్.వెంకటరావు

సబ్బవరం, న్యూస్‌టుడే: కృషి, పట్టుదల ఉంటే పేదరికం అడ్డుకాదని గోవా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆర్ వెంకటరావు అన్నారు. దామోదరం సంజీవయ్య జయంతి స్థానిక డీఎస్ఎన్ఎల్‌యూలో నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంజీవయ్య అణగారిన వర్గాల నుంచి వచ్చినప్పటికీ కృషి, పట్టుదల, నిబద్ధతతో పని చేస్తూ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్ర మంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి వంటి పదవులను అధిరోహించారన్నారు. పేదల అభ్యున్నతి కోసం పాటుపడ్డారంటూ ఆయన సేవలను కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. డీఎస్ఎన్ఎల్‌యూలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. డీఎస్ఎన్ఎల్‌యూ ఉపకులపతి ప్రొఫెసర్ సూర్యప్రకాశరావును అభినందించారు. తొలుత దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరో ముఖ్య అతిథి సంజీవయ్య అన్న కుమారుడు దామోదరం రంగయ్య మాట్లాడుతూ సంజీవయ్య చిన్నతనం నుంచి ఉన్న అనేక విషయాలను తెలియజేశారు. కార్యక్రమంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం లా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సీతామాణిక్యం, డీఎస్ఎన్ఎల్‌యూ రిజిస్ట్రార్ డాక్టర్ విశ్వ చంద్రనాథ్ మాదాసు, ప్రొఫెసర్ భవానీ ప్రసాద్ పాండా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో దేవనాథ జీయర్ స్వామి

సింహాచలం, న్యూస్‌టుడే: ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దేవనాథ జీయర్ స్వామి శనివారం సింహాద్రినాథుడిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బేడామండపం ప్రదక్షిణం చేసి అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. డిప్యూటీ ఈవో సింగం రాధ, ఏఈవో తిరుమలేశ్వరరావు స్వామివారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రాలు అందజేశారు.

దేవనాథ జీయర్ స్వామికి స్వామి చిత్రపటం అందిస్తున్న డిప్యూటీ ఈవో రాధ

ప్రత్యేక పర్యాటక రైల్లో కశ్మీర్ లోయ, వైష్ణో దేవి యాత్ర

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: కశ్మీర్ లోయ అందాల వీక్షణతో పాటు వైష్ణో దేవి పుణ్యక్షేత్రాన్ని దర్శించాలనుకునే భక్తుల సౌకర్యార్థం ఏప్రిల్ 11వ తేదీన భారత్ గౌరవ్ రైలు పేరుతో ప్రత్యేక పర్యాటక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శనివారం తెలిపారు. ఈ ప్రత్యేక పర్యాటక రైలు పెనుకొండ, ధర్మవరం, అనంతపురం, గుత్తి, కర్నూలు, గద్వాల్, మహబూబ్‌నగర్, సికింద్రాబాద్ నుంచి నడుస్తుందని చెప్పారు. ఈ యాత్రలో కేంద్ర ప్రభుత్వం 33 శాతం రాయితీ కల్పిస్తోందన్నారు. టికెట్ల బుకింగ్ కోసం నేరుగా ఫోన్ నంబర్ 93550 21516లో సంప్రదించాలని లేదా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడానికి www.tourtimes.in చేయవచ్చన్నారు. కశ్మీర్ యాత్రలో భాగంగా ఆగ్రా, మథుర, శ్రీనగర్, అమృత్‌సర్, దిల్లీ తదితర ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. పదమూడు రోజుల ఈ యాత్రకు ఒక్కొక్కరికి టికెట్ ధర స్లీపర్‌లో రూ.42,400, థర్డ్ ఏసీలో రూ.54,000, సెకండ్ ఏసీలో రూ.61,000, ఫస్ట్ ఏసీలో రూ.68,200 ఉంటుందన్నారు. ★ వైష్ణో దేవి యాత్రలో ఆగ్రా, మథుర, హరిద్వార్, రిషికేష్, కురుక్షేత్ర, వైష్ణోదేవి, అమృత్‌సర్, దిల్లీలను సందర్శించవచ్చని.. 13 రోజుల ఈ యాత్రకు స్లీపర్ తరగతిలో రూ.36,800, ఫస్ట్ ఏసీలో రూ.65,700, సెకండ్ ఏసీ లో రూ.54,300, థర్డ్ ఏసీలో రూ.48,700 ఉంటుందని తెలిపారు. సౌత్ స్టార్ రైల్ ప్రొడక్ట్ డైరెక్టర్ విఘ్నేష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఈ పర్యాటక రైలు 2,97,130 కి.మీ ప్రయాణించిందని ఈ రైల్లో అపరిమిత దక్షిణ భారత భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్యాకేజీలో వసతి, విడిది, రవాణా, ట్రావెల్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందన్నారు.

16న గవర్నర్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈనెల 16న విశాఖకు రానున్నారు. విజయవాడ నుంచి విమానంలో ఆరోజు రాత్రి 9 గంటలకు విమానాశ్రయానికి చేరుకుంటారు. రోడ్డు మార్గంలో బీచ్‌రోడ్డులోని నొవాటెల్‌కు చేరుకొని రాత్రికి బస చేస్తారు. 17న సాయంత్రం 4.45 గంటలకు విశాఖకు రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలకనున్నారు. 18న రాష్ట్రపతితో కలిసి ఐఎఫ్ఆర్‌లో పాల్గొననున్నారు. అదే రోజు సాయంత్రం దిల్లీ వెళ్లనున్న రాష్ట్రపతికి ఎయిర్‌పోర్టులో వీడ్కోలు చెబుతారు. 20న బయలుదేరి విజయవాడకు వెళ్లనున్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆందోళన

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛన్‌దారుల సమస్యలపై ప్రత్యక్ష ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (యూటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి సంపతి కిషోర్ కుమార్ పేర్కొన్నారు. అనకాపల్లి సీఐటీయూ కార్యాలయంలో శనివారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 17న రాష్ట్ర స్థాయిలో చలో విజయవాడ రణభేరి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.

రూ. 25 లక్షల ద్రవరూప గంజాయి పట్టివేత

దేవరాపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రాల సరిహద్దులు దాటిస్తున్న రూ. 25 లక్షల విలువైన ద్రవ రూప గంజాయి (లిక్విడ్ గంజాయి)ని శనివారం దేవరాపల్లి పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. దేవరాపల్లి పోలీస్ స్టేషన్‌లో కె.కోటపాడు సీఐ కృష్ణ, స్థానిక ఎస్సై సత్యనారాయణతో కలిసి వివరాలు వెల్లడించారు. దేవరాపల్లి ఎస్సై సత్యనారాయణకు అందిన ముందస్తు సమాచారం మేరకు శనివారం శ్రీరాంపురం చెక్‌పోస్టు వద్ద సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో ద్విచక్రవాహనంపై వస్తున్న ముగ్గురు పోలీసులను చూసి.. పారిపోయారు. ఎస్సై సిబ్బందితో కలిసి వెంబడించి వారిని పట్టుకున్నారు. వారి నుంచి రెండు ప్యాకెట్లలోని రెండు కేజీల ద్రవరూప గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రకు చెందిన రంజాన్ జాకీర్ మన్సూరి, డుంబ్రిగుడ మండలానికి గొల్లోరి దనేశ్, పాంగి దేవదాసులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. లిక్విడ్ గంజాయి, ద్విచక్ర వాహనం, మూడు సెల్‌ఫోన్లు, రూ. మూడు వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ. 25 లక్షలు ఉంటుందన్నారు. గంజాయి తరలిస్తున్న ముగ్గురిని చోడవరం న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండు విధించినట్లు వెల్లడించారు.

మాకవరపాలెం, న్యూస్‌టుడే: గంజాయి తరలిస్తున్న వ్యక్తిని రాచపల్లి కూడలిలో పోలీసులు శనివారం పట్టుకున్నారు. నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ముందస్తు సమాచారంతో వాహన తనిఖీలు చేస్తుండగా.. ఒడిశా నుంచి మన్యం, నర్సీపట్నం, తాళ్లపాలెం మీదుగా బెంగుళూరు తరలించే క్రమంలో గంజాయి పట్టుబడిందన్నారు. బెంగళూరుకు చెందిన రహీమ్ షరీఫ్‌ను అదుపులోకి తీసుకుని కారు, సెల్‌ఫోన్, రూ.500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

మన ట్యూనా.. విదేశాలకు!!

ప్రయోగాత్మక ప్రాజెక్టు అమలుకు విశాఖ ఎంపిక

రాయితీలు ఇచ్చేందుకు సిద్ధం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: లోతైన సముద్ర జలాల్లో (డీప్‌సీ)లో విరివిగా లభ్యమయ్యే ట్యూనా రకం చేపల వేటను ప్రోత్సహించేందుకు సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ (ఎంపెడా) సిద్ధమవుతోంది. విశాఖ నుంచి వివిధ దేశాలకు ట్యూనా చేపలను శుద్ధిచేసి ఎగుమతి చేసే క్రమంలో భాగంగా మరపడవలు, ఇంజిను బోటు ఆపరేటర్లను ప్రోత్సహించనున్నారు. ప్రస్తుతం తీరం నుంచి సమీప సముద్ర జలాల్లో మత్స్య సంపద క్రమంగా తగ్గుతోంది. లోతైన సముద్ర జలాల్లో ట్యూనా రకం చేపలు అధికంగా లభ్యమవుతున్నాయి. వీటికి విదేశీ, స్వదేశీ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో ఆ దిశగా ఎంపెడా చర్యలు చేపట్టింది. వీటిని ఎగుమతి చేసేందుకు వీలుగా ఔత్సాహికులను సైతం గుర్తించారు. ప్రయోగాత్మక ప్రాజెక్టును విశాఖలో అమలు చేయనున్నారు.

పసుపు, నామాల, నెమలి కోనెం, అభిలాష వంటి రకాల ట్యూనా చేపలు బంగాళాఖాతం లోతైన జలాల్లో పుష్కలంగా లభ్యమవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. చేపలరేవులో 680 వరకు బోట్లు ఉండగా, వాటిలో 240 బోట్లు ప్రస్తుతం ట్యూనా చేపలవేటకు వెళ్తున్నాయి. ఈ సంఖ్యను మరింత పెంచేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో ట్యూనా చేపల వేటకు ముందుకొచ్చే బోటు ఆపరేటర్లకు రాయితీలు ఇచ్చేందుకు ఎంపెడా సిద్ధమవుతోంది. సాధారణ చేపలు, రొయ్యల వేట సాగించే బోట్లను ట్యూనా వేటకు వీలుగా మార్చేందుకు ఒక్కో బోటుకు రూ.36 లక్షల వరకు రాయితీ కింద ఎంపెడా ఇవ్వనుంది. ఈ నిధులతో ట్యూనా చేపల వేటకు అనువుగా ఉండే పరికరాలు, వలలు కొనుగోలు, చిక్కిన ట్యూనా పరిశుభ్రం చేయడం, భద్రపర్చడానికి అవసరమైన ఉపకరణాలను అందించనున్నారు. వీటి నిల్వ, శుద్ధి చేయడం తదితర అంశాలపై మత్స్యకారులను విదేశాలకు తీసుకెళ్లి అవసరమైన శిక్షణ సైతం ఈ ప్యాకేజీలో అందించనున్నారు. ఈ రకం చేపలకు అమెరికా, థాయిలాండ్, వియత్నాం, యూరోపియన్ దేశాల్లో ఎక్కువ డిమాండ్ ఉంది.

వేటకు వెళ్లనున్న నవీకరణ బోటు: ఎంపెడా సహాయంతో నవీకరించిన బోటు త్వరలో చేపలవేటకు వెళ్లనున్నదని మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావు తెలిపారు. 'ప్రయోగాత్మకంగా దీన్ని పంపుతున్నాం. ఇటీవలే పలువురు బోటు ఆపరేటర్లకు ట్యూనా చేపలవేట, అందుబాటులో ఉన్న విధానాలు, ఎంపెడా అందించే సహాయంపై అవగాహన కల్పించాం' అని చెప్పారు.

కదిలొచ్చిన మానవత్వం

విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో జ్ఞానాపురం వైపు ఉన్న ప్రాంగణంలో కొద్ది రోజుల నుంచి కొన ఊపిరితో ఓ వృద్ధుడు కొట్టుమిట్టాడుతున్నాడు. పాదచారుల బాటపై అలాగే పడి ఉన్నాడు. అతని దీన స్థితి చూసి జాలి పడిన కొందరు నీళ్లు, ఆహారం తెచ్చి పక్కనే పెడుతున్నా తినలేని పరిస్థితి. పూర్తిగా నీరసం ఆవహించి కదల్లేకపోవడంతో ఒకరు దుప్పటి తెచ్చి కప్పారు. వృద్ధుని అవస్థ చూసి కరిగిపోయిన ఓ వ్యక్తి శనివారం మధ్యాహ్నం '108 అంబులెన్స్'కు ఫోన్ చేసి సమాచారం అందించారు. ఆసుపత్రిలో ఉంటే ఆరోగ్యం కొంతైనా నయం అవుతుందనే ఆశతో కేజీహెచ్‌కు తరలించారు.

– ఈనాడు, విశాఖపట్నం

సైన్సు పరిశోధనలకు ప్రాధాన్యత

పరిశోధకురాలికి ధ్రువపత్రం అందజేస్తున్న రిజిస్ట్రార్ గుణశేఖరన్

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: దేశంలో సైన్స్ పరిశోధనలకు ప్రాధాన్యత పెరుగుతున్న దృష్ట్యా ప్రభుత్వం పలు సాంకేతిక రంగాలకు నిధులను ఎక్కువగా కేటాయిస్తుందని గీతం డీమ్డ్ వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన 'గీతం కెమిస్ట్రీ రీసెర్చి కాన్ఫరెన్స్ (జీసీఆర్‌సీ-2026) జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఉత్తమ పరిశోధనా పత్రాలు సమర్పించినవారికి ధ్రువపత్రాలు అందజేశారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనీమా దధిచి, విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్‌వీఎస్ వేణుగోపాల్, సదస్సు కన్వీనర్లు డాక్టర్ అనిక్‌సేన్, డాక్టర్ ఎం.సురేశ్ మాట్లాడారు. దేశంలోని కేంద్ర పరిశోధనా సంస్థలు, ఐఐటీలు, యూనివర్సిటీలకు చెందిన దాదాపు 120 మంది పరిశోధకులు రసాయనశాస్త్రంలో జరుగుతున్న అధ్యయనాలను వివరించారు.

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Doctor Driven Hyundai Verna-2016 High end diesel 82,000 KM, white, single owner good condition ✆ 9985264307, 9885035905.

2022 AL 6 Tyres Tipper 4.5 Tones Wheel Base 2820 For Sale. * Wanted 19 Seater AC Bus 2022 Model. ✆ 9391989999.

లగేజ్ ట్రక్కు వేలము సందు అమ్మబడును
TATA INTRA V30 PICKUP LX CLB BSVI/DIESEL/ 2023, 16,142 KM. RP: Rs.4,50,000/-
98496 36969

VEHICLES WANTED

Wanted to Buy used Mobile Crane 8/10 M.T Right Parties Contact Immmediately. Ph: 9493186846/ 9849125292.

BUSINESS SERVICES

లోన్స్, గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ లాకర్లలో ఉన్న బంగారాన్ని విడిపించి అధిక ధరకు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9849488068, 7799223300.

BUSINESS OFFER

Coffee Shop for Sale. Reputed franchise outlet-ownership transfer only (rented premises). Location: Opposite Vinayaka Temple, CBM Compound, Visakhapatnam. ✆ 79937 12165, 84660 79792.

Promote Apex Solar Business with Just 3600/- Earn Daily Good Income + Get 6000/- Worth of Digital Marketing Course Free ✆ 9133752959.

Good Running Ladies Boutique Since 15 Years on PM Palem Main Road, Vizag is for sale. Contact: 9247268246.

Mandal Distributer FMCG Like Soaps, Tooth Paste, Shampo and Many more Products with Multi Brands. Contact: 8331955755.

E-SHOPPEE అనే ఈ-కామర్స్ ఆన్‌లైన్ ... మండలాల వారీగా ఫ్రాంఛైజీలను ఇవ్వబడును, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు, MLM లీడర్లకు ప్రాముఖ్యత కలదు 8297809234.

FOR SALE

Good Running Women's Wear Sarees, Dresses, Matchings Shop Nr. Main Centre in Rented Premises for Sale. 7981369049.

Ladies Blouse & Dress Children Fashion Dot Pattern Cutting Software with Printer is for sale. Ph: 8985180700.

Top Running Restaurant for Sale. Near Madhurawada, Vizag beside Highway Point & Madras Coffee Shop for sale.✆ 9908867145

ప్రముఖ రెస్టారెంట్ అమ్మకమునకు కలదు ...
Contact Genuine Persons Only Ph : 99599 95441

HOTEL FOR SALE @ NAD JUNCTION 9885991643

BUILDING CONSTRUCTION

LRS BPS
INITIAL APPLICATION FEE ONLY Rs. 10,000/-
N. SAMPATH REDDY Licensed Civil Engineer
9989966440, 9908613579

CONTACT FOR.. BPS LRS ✆8885594477

TDR BUYING/SELLING (TDR Specialist) 9393991299 9391002982

శ్రీ లక్ష్మీనరసింహ కన్‌స్ట్రక్షన్స్
★ 2BHK /3BHK ...
6399661166

Sahitya Group an ISO Certified Com. ఇండివిడ్యువల్ హౌసెస్, అపార్ట్‌మెంట్స్ మెటీరియల్‌తో 1500/- per Sft. ✆ 9346843006.

WATER PROOFING

వెన్నెల ట్రీట్‌మెంట్ - లైఫ్‌టైమ్ సెటిల్‌మెంట్: అన్ని రకాల స్లాబ్‌లు, బాత్‌రూమ్స్, వాటర్ ట్యాంకులు, ... ✆ 9393900900.

EDUCATION

TUITIONS

BE, B.Tech, Polytechnic, Inter, EAMCET, ECET, ICSE, CBSE (4th-12th) Spoken English, Hindi, C, Java, Python, Tally, SAP. 9347046459.

COACHING CENTRES

SAINIK SCHOOL ENTRANCE COACHING LONG TERM 2026-27
We got 25 Seats in Aissee 2025
HOSTEL FACILITY AVAILABLE
RAO'S SAINIK ACADEMY DWARAKANAGAR, VISAKHAPATNAM-16
9059131444

HOME TUITIONS

IIT- JEE Maths Home Tui/Tui (Exp. 15 yrs.) 6th- 10th, Inter +1, +2, Engg. (On/Off Line Avl.) by M.Sc. Gold Medalist. ✆ 7989090341.

FINANCIAL SERVICES

We do Personal Loans Govt & Central Emp. etc., Non Eligibility Cases & Cibil Defaulters, Min 650 must be. ✆ 7770009730

We do Personal Loans Govt. & Central EMP etc.. Non Eligibility Cases & Cibil Defaulters, Min 650 Must be Cont: 7770009730.

Govt. ఉద్యోగులకు, రిటైర్డ్ ... Cell: 73862 01191.

SB లోన్స్ Govt. Rtd. ... 7780172539, 7207410495

హౌస్/ప్లాట్/షాప్ కొనుగోలు ... 9494835691.

FOOD

రాజుల రుచికరమైన భోజనం: ... (VEG / NON VEG) ... ఫోన్: 6302297538

HEALTH & CARE

General Surgery, ENT, General Medicine, Depts. on Lease with Full Staff & Infrastructure. Low Budget. 100 Bed Running Hospital, Visakhapatnam. Call: 8919251313.

PILES

పైల్స్, భగందరం, ఫిషర్ స్పెషలిస్ట్: Dr. Prem Kumar, Mrs. Deepti ... 8309200608, 9866070593.

HOME NEEDS

PEST CONTROL

RK Pest Control. Spl in Cockroaches, White Ants, Mosquitoes, Fogging & Wood Borers. Full Guarantee. ✆ 9989299267, 9989092567.

INDUSTRY

INDUSTRIAL SHED

పెందుర్తి MSME ... (65x150) ... 9848294957, 9494126429.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, Patchikura Prasanna Lakshmi (Old Name) D/O Patchikura Showri Babu, D.NO. 21-212, Chinna Gadili, Opp Visakha dairy, Visakhapatnam, Andhra Pradesh-530040. After marriage I have changed my name as Pinninti Prasannalakshmi (New Name). Hereafter my name is known as Pinninti Prasannalakshmi (New Name) for all purposes.

PEOPLE CARE

OLD AGE HOME

Vizag Oldage Home: Nutritious Food, 24 Hrs. Medical Care, Homely Atmosphere. Cont: 9866134357, 9666347885.

గోల్డేజ్ హాస్పిటల్
EX.ఆర్మీ డాక్టర్లచే 1979నుండి
100 Luxury Rooms
Sea, Hill & Forest View
RUSHIKONDA & MADHURAWADA
9248445590/91

శ్రీవైష్ణవి రిటైర్మెంట్ హోమ్స్, హాస్పిటల్, హోమ్ నర్సింగ్, బేబీకేర్, ఫిజియోథెరపీ, A/C, NonA/C @MVP/ సీతమ్మధార/ విశాలాక్షినగర్/ P.M.పాలెం. నరసింహారెడ్డి: 9676000633

శ్రీనిజ ఓల్డేజ్ హోమ్: వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసీ రూములతో రిటైర్‌మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు. రామటాకీస్. PG for Ladies also ఫోన్:8919106992, 9059595022

అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌లో మదర్ & ఫాదర్ రిటైర్మెంట్ హోమ్ ఆధునికవసతులతో డాక్టర్ & నర్సింగ్ పర్యవేక్షణలో వృద్ధులు & పేషెంట్లకు సేవలు 7794948777.

సీనియర్ సిటిజన్స్‌హోమ్ అహ్లాదకర వాతావరణం 24 గం॥ వైద్య సదుపాయం మీ ఇంటి వద్దకే సేవలు. మాధవధార. 8886020606, 9704713010.

REAL ESTATE

GENERAL

SALE / DEVELOPMENT
90 Acres for sale
Every 40 days
16 lakhs income
Near NARSIPATNAM
18 acres Development
PYDIBHIMAVAREM
SRIKAKULAM
✆ 9052763832

గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, తెల్లాపూర్ & మోకిలా, తుక్కుగూడ పరిసరాలలో ప్లాట్స్ అమ్మదలచిన కొనదలచిన. సంప్రదించండి: 9963077477.

వేపగుంట దరి లక్ష్మీపురం మరియు రాంపురంలో ఇల్లులు & ఇండ్ల స్థలములు అమ్మకమునకు కలవు. 9160857550.

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర:9399955545.

కొత్తపల్లి-బుచ్చియ్యపేట రింగ్‌రోడ్ (మెయిన్‌రోడ్) 45x45 తూర్పుఫేసింగ్ NH-16 కి 2KM దూరంలో షాపులు వున్న ఖాళీస్థలం అమ్మకం. ✆ 9492988641.

FLAT FOR SALE

AKKAYYAPALEM

2 BHK 1050 Sft 3 Connecting Balconies at Akkayyaplem Main Rd, Comm. Building New Lift & Spacious Car Parking. 9848455833.

1350 Sft. Fully Furnished 3BHK 5 Yrs Old 4th Flr with Car parking immediate Sale @ Akkayyapalem. 9346842819, 9246646518.

2BHK 900sft W/F, 4th Flr Flat with Fully Furnished Lift, Car Park, CC TV. @ Lalithanagar, Akkayyapalem. ✆ 9346301188

One BHK - 655 Sft. Flat No: 303 of 2003 Year at Srinivasa Nagar, Near Old Sangam Office Adjacent to GVMC Kalyana Mandapam is for sale. Contact: 8985180700.

Akkayypalem, 3BHK Flat for sale, 1515 Sft, UDS 51.20 Sq.yds North facing 3rd Floor, Vivas Grand. Ct: 7675846295.

1670 Sft, 3 BHK, S/F, 10 Yrs Old & 1470 Sft, 3 BHK, W/F at Akkayyapalem NGOs Colony, Pls Direct Buyers only. ✆ 8309950167.

New Delux Flat 3 BHK 1850 Sft. W/F 4th floor, Fully Furnished Opp. Sitaram Motors, TSN Colony, Dondaparty ✆ 8309594174.

AUTONAGAR

1000 Sft East & West facing Flat for sale at Mindi Village, Nr. BHPV Vijayadurga Colony. Flat cost 33 Laks. Ph: 9951316250.

ANAKAPALLI

2&3 BHK Dlx. 100 Ft Rd, Face with Carpark, Lift, Gen, @ Ring Road Nr. Railway Station, Anakapalli work in Progress. 7382357333.

2 & 3 BHK Deluxe Flats, Car Parking, Lift, Generator @New Colony, S.R. Hotel Backside Anakapalli Booking 9885657999.

BEACH ROAD

In Official Colony 3BHK Flat Resale, 1490Sft. Semi furnished Marble Floored 3sides open 4th Flr. with Pujaroom, Sea view, CC Camera, Security, Lift&Parking. 9051573038.

FLATS FOR SALE
SUPER PREMIUM LUXURY
3 BHK Flats (2500 Sq Ft)
with Premium Italian Marble, Luxury Kohler Fittings & Complete Luxury Interiors & Home Automation and Beach View at DASPALLA HILLS.
✆ 6302382058

BHOGAPURAM

2BHK/3BHK New Upcoming Flats, Plots For Sale near Bogapuram International Airport. Call/WhatsApp: 9550444850

DWARAKANAGAR

New 950 sft 2bhk EF 3bhk 1250 WF 700 sft 1bhk EF with car, lift Gen etc at Madhuranagar DWK. ✆ 9246622644, 9063703383

Gurudwar Nr. Santhipuram Group House 2 BHK Flat Sale. 900 Sft, East facing only Bike Parking. ✆ 9989322218.

GAJUWAKA

1015 Sft 2BHK Flat for sale near Jug Junction Srinagar, Gajuwaka, Visakhapatnam. Contact: 9848298133, 9849797792.

కూర్మన్నపాలెం,MVV పార్క్, గేటెడ్ కమ్యూనిటీ E/F 2 BHK 895SFT, 8thఫ్లోర్, Dబ్లాక్, ఫ్లాట్ 814, టూవీలర్ పార్కింగ్2, 30L అమ్మకం. 7075553377

JAGADAMBA

Dabagardens 1025 Sft 2BHK 20yrs Old North Facing Flat For Sale. RK Towers beside Ramalayam behind BSNL. ✆ 9866677717.

3BHK Flats For Sale in Dabagardens Behind Chennai Shopping Mall. Possession by May 2026. Contact: 9440190093.

2BHK Flats for Sale 830 Sft. E/F Lift, 2 Wheeler Parking, Car Parking, AVN College Road, VSP. Group House N/F 900 Sft. 2 Wheel at Town Hall Road, Vizag. Cont.: 7901481815.

KOMMADI

FLATS FOR SALE
FLATS FOR SALE WEST FACING
HARE KRISHNA HOMES
2BHK AND 3BHK
@PARADESIPALEM VISAKHAPATNAM
CONT: 7382836588 7396583399

KURMANNAPALEM

3 BHK 1223 Sft 3 Yrs Old S/W Facing with Cupboards, Lift, Car Parking, Vadlapudi, Near Sivalayam, VEPZ Road. 9949701827.

2nd Sale 1220 Sft. 3BHK Semi Furnished Flat for Immediate Sale Opp. to Kurmannapalem Radio Station (Behind HP PetrolBunk) Car Park Available. 7013388590/ 9038985646

MADHURAWADA

3-BHK Flat For Re-Sale, South Facing, 2355 Sft, UDS 70 Sq.Yards, 2nd Floor, On PM-Palem Main Road. Call: 8800771193

3BHK 1580 Sft. E/F & 2BHK 1220 Sft. W/F Flats Sale 60Ft Road, Nr. 100Ft Road Opp. SBI Sai Priya Layout. ✆ 9966671599.

1980 Sft E/F 3 BHK, One Flat per Floor Superior Quality @Madhurawada, Possession Jul 2026, Sri Constructions. 9177448893.

Shriram Panorama Hills 2 & 3 Bhk flats brand new 1300 to 2100 sft E/N/W/S facings call to Agent: 8500349494

NEW FLATS FOR SALE
MIDHILAPURI VUDA COLONY MADHURAWADA
3BHK - 1400 Sq.Ft. - EAST FACE
3BHK - 1400 Sq.Ft. - SOUTH FACE
READY TO OCCUPY
NO GST - OC ISSUED BY GVMC
BULK WATER SUPPLY RECEIVED
LAST FEW FLATS AT BEST PRICE
8822882828, 7075425471

3BHK 1500 Sft. Flat for Sale @ Ayodhyanagar Near Opp. Sakshi Press Madhurawada, 1KM from IT SEZ, 3rd Floor (Level 4) Front Side North Facing, Rs. 4100 Per Sft. Ph.: 9441606666.

Ready to Occupy 3BHK 1700 Sft. Premium Flats. No GST. SBI Colony, PM Palem, Madhurawada. Contact: 9866595659.

Rs.3999/- Per Sft. New 3BHK 1800 Sft North Facing, No GST, Last 2 Flats Only, Nr. Saipriya Layout, P.M.Palam. ✆ 9848111520.

Madhurawada 1800 Sft, 50 Sq.Y UDS 3BHK, Carparking, Lift, Modular Kitchen, Chimney opp:D-mart ABC Nest Apts ✆ 9704629001.

2 BHK 3 BHK Gated Community Flats @ PM Palem Company Price - 5500/- Offer Price 4599/- Contact: 9912172672, 8978126373.

Ready to Occupy 1750+80 Sft. 3BHK Flat E/F with Cupboards & Ceiling Complete Midhilapuri Colony. 9492959596, 9618427958.

1100 Sft. 2 BHK Flat Sale, East Facing, Car Parking. Amrutha Arcades, Nr. Car Shed, P.M. Palem. No Brokers. ✆ 9966779784.

2 BHK East facing Flat 955 Sft. 1st Floor 40 Lacks Bakkannapalem / PM Palem Madhurawada. Price Negotiable. ✆ 9949453388.

FLAT FOR SALE
3BHK 2000 Sft
5th Floor Ready to Occupy, Very Nr. to Highway Road
@ MADHURAWADA
Srivalli Nagar Behind GVMC Zonal Office (Cost 75 Lakhs)
Only 1Flat Available
PH: 8985079692

మధురవాడ చంద్రపాలెం హైవేకిఆనుకొని GSలైబర్టీ హాస్పిటల్ పక్కన దీక్షిత ఎన్‌క్లేవ్ (13Y Old) 1200sftలో 4 Flats అమ్మకానికి 9963062763

MVP COLONY

Pedawaltair 3 BHK 1490 Sft. 4 BHK 3000 Sft. Nr. Visakha Eye Hospital and MVP Colony 3 BHK 1295 Sft. Flats for Sale. No GST, Ready to Occupy @ MVP Colony, Sector-1. ✆ 9888859333.

Ready to Occupy. New 3 Bed Room, 1600 Sft., N/F Flats for sale @ Lawsons Bay Colony, Vizag. ✆ 9949292699

Buy/ Sell MVP Group House & Ground Floor, 800 Sft. 2BHK UDS-32 Bike Park 42L, 40 Ft. Road, Harati Realty. ✆ 9849591959.

Peda Waltair, Visakha Eye Hospital Opposite flat for sale 3 BHK, N/F, 2 floor 1450 Sft. 12 Years old ✆ 9542162799.

FLAT FOR SALE
EAST POINT COLONY
4100Sft 4BHK DUPLEX FLAT
3 Car Parkings
9849279035

MVP ఉషోదయ జంక్షన్ 3BHK 1400 sft NE/F 1st Floor కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 6Yrs Old, కప్‌బోర్డ్స్. ఫోన్: 8885555513

MADDILAPALEM

2 Bed Room flat Near Krishna College (Under Construction) 800 Sft. Flat for Sale Contact: 9989143245.

MURALINAGAR

Ground Floor flat for sale Reddy kanchara palem beside arch Phone: +91 88978 52955, 8555966679

3BHK, 2210 sft- East Facing F/10 2400 sft- West Facing F/3 & 4 Flats for Sale @ Hema Abodes Pvt Ltd, Birla Junction, Muralinagar, VSP. Ph: 9885553333, 7036553333

New 2 B.H.k flat for sale at Madhavadhara near East park E\F, car parkg & lift availble. ✆ 9866321992

N A D

Ready to Occupy Kothapalem (Narava Rd) Nr. Gopalapatnam 2BHK 1050+60 Sft Carpark, E,W,N & S Facings Flats @36 L. ✆ 7013286265.

3BHK- 1330 S.Ft. @ Vasavi Paradise Apartments, near NAD Junction, Visakhapatnam-9. Cont: 8333969990, 9440306333

3Bhk 1800 sft flat E/f. 2Bhk 865sft S/f 2Bhk 820sft N/f 5th floor for sale @ 4500 per sft at Vimanagar. ✆ 9446139989

810 Sft, 2 BHK, East face, Grnd Flr, 9Yrs, 31 Sqyds UDS, 10Ft Rd, Bikepark @ Karasa, NAD @ 28L Fix, Loan avail. 9246665299.

గోపాలపట్నం దగ్గర ఆదర్శనగర్‌లో గ్రూప్‌హౌస్‌లో 990 & 1100 Sft. N/F 2BHK ఫ్లాట్స్ అమ్మకం. ✆ 9912682080, 9959854426.

PENDURTHI

పెందుర్తి చిన్నముషిడివాడలో S/F 800SFT 26L, W/F 1080SFT 32L, S/F 930SFT 30L & E/F 1280SFT 38L 2BHK సెకండ్స్ ఫ్లాట్స్అమ్మకము. ✆ 7075553377

RAMNAGAR

Luxury Villa 5 BHK, 3000 Sft UDS 125 Sqyards Ramnagar, 16 Years Old. Cost 3.3 Cr. Cont: 7036209907.

2BHK 900 SFt. E/F Flat Urget Sale @ Prime Locality Near Shalem Church. Nr. Seven Hills Hospital @ Ramnagar ✆ 7036742012.

RUSHIKONDA

1913 sq.ft, 13th Floor, West Facing, 3BHK & 2BHK 16th Floor, Celebrity SE Tower, Shriram Panorama. Ph: 9182630911

3 BHK (2625 S.Ft.) Flats Sale, Opp to Hotel Radisson Blue, East Facing Flats. ✆ 80740 05775.

RAMATALKIES

3bhk, Flat for sale 1300sft. 14yrs old, North facing, uds 51 sq.yds, near ramatakies, saibaba temple road. ✆ 9247499184

SIRIPURAM

New Project 3BHK 2195 Sft, 2225 Sft N/F&E/F & GF Commercial Floor with 2Carparking beside green Park Hotel ✆ 8309594174

Deluxe Flat 3 BHK 3100 Sft. N/F 2nd floor 2 Car parking Opp. Waltair Club Facorlayout at Siripuram ✆ 8309594174.

SANKARAMATHAM

వైజాగ్, మధురవాడలో 1370, E/F, 100 Sft కార్ పార్క్, ఇంటీరియర్‌తో uds 56.5 గ, 9 సం old, 15 రోజుల్లో Reg. చేసుకుంటే రూ.99 లక్షలకే! ✆ 7981768246

SEETHAMMADHARA

2760 Sft. 4BHK 3rd Floor Fully Furnished Flat with 111 S.Yds. UDS at Seethammadhara North Extn. Ph.: 9849576519/ 9848327027.

2700Sft- 3200Sft. High Standard Specifications 3BHK/ 3WR attached with 2Car Parkings. Readymove good location. 9347997276

FLATS FOR SALE
SEETHAMMADHARA DOCTORS COLONY
3 BHK DELUXE
EAST SIDE ROAD
Road side balconies South Facing Fully Ventilated Premium Flats
✆ 9912247666 7386857246

2023 Model 1311 Sft. South facing, Car parking, Lift, Furnished OxygenTower backGate. Seethammadara for Sale. ✆ 9440457716

2BHK Flat Sale. 840 Sft. UDS 44.4 (Sq.Ys.), F-4, Ground Flr., Carpark. Aradhana Appts. BLS Layout, Loan available. ✆ 9052130778.

2 BHK 1100 Sft. 4th Floor, South Facing, Car Parking, UDS 33 Sq. 60 Ft. Road, K.R.M. Colony 15 Yrs, 55 Lakhs. ✆ 9885865719.

Duplex 3 BHK 1700 Sft, N/F with Interiors, 14 Yrs Old @Balaji Residency, Seethammadhara, VSKP. Cont: 9989102403.

25 Years Old 3 B/R Flat W/F Full Cupboards & New 3 B/R Flat E/F 2700 SFT @Seethammadhara. ✆ 9866770099.

2BHK Flat, First Floor, East Facing, Guru Charan Aprt, Nr. Alluri Seetaramaraju Statue, Seetammadara. ✆ 93929 44383

FLAT FOR SALE
1500 Sft. 3 BHK, South Facing, 12 Years Old, with Wood Work, 2nd FLOOR, Doctor's Colony, Seethammadhara, Direct Parties Only @ 1.14 Cr Negotiable
Cont: 99661 95222 81421 95222

SUJATHANAGAR

FLATS FOR SALE
3BHK -1690 Sft
EAST FACING
East Side Road-40'
North Side Road-30'
North East Corner Flat
7893249844

Ready to Occupy, 2B/R, 1000 Sft. East, West facing, RERA Appd. #SreeSaiMangal Enclave, Teachers Layout, Sujathanagar. 8886868053

3BHK 1904 Sft. N/F UDS 60 Sq.Yards 5 Flrs Teachers Layout 100 Mts from New 80 Ft. Rd. 1.5KM from Sujathanagar BRTS. Cont.: 6360956391, 8886343849.

Continued on Page No's 16 & 17



EENADU Classifieds

FLAT FOR SALE

SUJATHANAGAR

2 BHK Flat 1060 sft, with 80 sft car park 100 mtrs from Highway, Sujatha Nagar 4th flr, S/F. Ph: 9949003740

3 BHK, 1800 Sft, East Facing, 3rd Floor, 3Years Old, Furnished, Teacher Layout, Sujathanagar. ✆ 8328305699.

Sujathanagar New Luxury flats 3BHK E/F 1900 Sft. 30 Ft. Road 300 Mtrs. from Main Road Ready to move. Loan. 9908587901.

SHEELANAGAR

2 BHK North, 1025 Sft, UD-44 Sqyd, 17 Years Old, Corner Flat 5th Floor Renovated Seelanagar. ✆ 9030036857, 9652236857.

2BHK 1025 Sft, North Facing Gated Community at Navya Nulife Apartment, Sheelanagar for sale. ✆ 7989983152.

YENDADA

2BHK Flat for Sale. W/F 1010 S.Ft, Car parking 9Yrs Old. 40 Sq.y UDS. MVV Builders, Prime Location NH Road Near By @ 45L. ✆ 98662 43026

3BHK New N/F with Pooja Room 1625 Sft. Canara Bank Backside, Nr. Sky Park, Yendada. No Brokers Pls. 7993861365/ 9866546660.

KP Icon Yendada Vizag 4A, 4B (3rd Flr) Front Elevation Area 6175 Sq.Ft. Beside MK1 100 Feet Road Face R. Occupy. 9849794088

MK ONE
@ YENDADA
FLATS FOR SALE
MK-ONE High-Rise
25 FLOORS
APARTMENT
Gated Communiity
2350, 2580, 3030, 3510 Sft Available
733 733 9997

MK One Seaview Luxury Flat 2350 Sft. 14th Floor West Facing Flat for Sale at Yendada, VSP. ✆ 8074879185, 7093508848.

Owner Flat 4th Floor, N/F 3 BHK 1750 Sft with Sea View, Near Silver Oaks International School, Yendada. Serious Parties Cont: 8886514995, Timings 9AM to 1PM, 6PM to 8PM

Yendada, Canara Bank backside: W/F, 2 BHK (1000 S.Ft,) flat & Bhogapuram Highway E/F, 200 yards plot. ✆ 99499 01986.

GENERAL

858 Sft. Gr. floor 2 BHK S/F Matrusri Apartment Fully furnished & Car Parking, Near Sreekanya Theater, VSP. ✆ 8886734632.

2BHK Flat 850 Sq.Ft with Carparking 1st Flr Hari Apartment J.R. Nagar Old Venkojipalem Road No-2. 8179850851, 9866508963.

ఫ్లాట్ అమ్మకం
విశాఖపట్నం, కూర్మన్నపాలెం నందు "పవన్ హైట్స్"లో గ్రౌండ్ ఫ్లోర్ నందు 1144 చ॥అ॥లు గల ఫ్లాట్ నెం. జి.ఎఫ్-1 వేలము నందు రూ. 42,03,000/- కనీసపు ధరగా నిర్ణయించి అమ్మబడును
98496 36969

వైజాగ్ సీతమ్మధార B.S. లేఅవుట్ వేణురాయల్ అపార్ట్‌మెంట్ 2BHK 1000SFT 3ఫ్లోర్ విత్ కబోర్డ్స్ AC, ఫ్యాన్, కార్ పార్కింగ్‌ది అమ్మకము. 7799663999

అల్లిపురంలో, న్యూ 2BHK (800 S.Ft) ఫ్లాట్ అమ్మకం, తూర్పు ఫేసింగ్, 4 కబోర్డ్స్, లిఫ్ట్. ✆ 93813 74744.

FLATS FOR SALE
4 BHK East Face FLATS (3800 Sft) - 2 NO's
Ready to Occupy in 6 Months.
VAISAKHI SAILEELA ENCLAVE
Seethammadhara, VSP.
and
3 BHK North & South Facing FLATS (1700 Sft) - 3 NO's
Ready to Occupy in
VAISAKHI EKASILA, CBM Compound, VSP.
✆ 9959 111 223

2,3 BHK, VZM జమ్మునారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్) 950, 1300 sftలు వరుసగా 25, 29 Lks N,S/F కార్‌పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 100% వాస్తు రెడీ టు ఆక్యుపే C: 7032505552.

HOUSE FOR SALE

BHEEMILI

ఇండిపెండెంట్ ఇల్లు 55 చ॥గ॥లలో భీమిలి రోడ్డుకు ఆనుకుని క్రింద షాపులతో సంతకు వెళ్ళేదారిలో ఉన్న రెండవ ఇల్లు అమ్మబడును. 9704653890.

BHOGAPURAM

World class Villas with Lift provision Starting @ 1.5 Cr. 100% Vasthu Nr. Bhogapuram Airport and Beach. ✆ 8919342351.

GAJUWAKA

Gajuwaka 315 Sq.Yds. Site, G+3 Bldg, @ Sree Kanya Theatre 2nd Lane Rightside 10th House for Sale. ✆ 9704012866, 7760232232.

3 Floors, 6 Portions in 200 Sq.Yds. E/F Street No.:4 LV Nagar, Drivers Colony, Old GWK. Rental 50K getting. 9704619817.

గాజువాక పంతులుగారిమేడ వద్ద 205 గ॥ నార్త్ ఫేసింగ్ ఇల్లు అమ్మకం కలదు. 8790698889.

MADHURAWADA

Madhurawada Nr. NH-5, 233 Yard Individual House (PM Palem Last Bus Stop 111 Yard) House for Sale. ✆ 8179369758.

MVP COLONY

160 Sq.yds. 3 Floor Building for Sale at Shivajipalem, Nr. 6 Water Taps Jn., Per Monthly Rent: 50,000/- ✆ 7569411138.

Visakhapatnam, MVP Colony 189 sq.yds 1,65,000 per sq.y, S/W corner 3flrs Bldng, 1Lakh Rent(p.m), No brokers.9666968544, 8978887569

MURALINAGAR

Muralinagar Nr. N.R. Function Hall 267 Sq.yds (40x60) 3Floors Individual N/F House for sale. ✆ 9849616474, 8688380054.

300 Sq.yds Individual House G+1 South West Facing, Car Parking @ Muralinagar, Nr. Ramalayam. ✆ 9704012866, 7760232232.

N A D

గోపాలపట్నం, చంద్రనగర్‌లో 128 గ॥ ఇల్లు అమ్మబడును (42L), 850 Sft, 2BHK Flat 30 లక్షలు. సెల్. 7731895046.

PENDURTHI

Pendurti-Juthada G+1 N/F 140 SYds & Duplex Houses W/F, W/S corner, 85 SqYd Houses for Sale. Loans avail. 9440165171, 9398796679

160 S.Yds. East Facing & 123 S.Yds. W/F Houses for Sale at Pendurthi. Ready to Occupy. Loan arranged. Cont.: 8639031133.

Chinnamusidiwada VUDA Ind House for Sale 167 Sqyds East Facing RCC Slab House, VUDA Colony. ✆ 8328305699.

G+1 133 Sq.Yds East Facing Cellar+1st Floor New Construction @Rampuram Vepagunta to Pinagadi Road. ✆ 7702639416.

120 గ॥లలో E/N & N/F లలో G+1 ఇల్లు -2 అమ్మకం. పెందుర్తి మెయిన్‌రోడ్ నుండి 700 మీటర్ల దూరం (అఖిలేశ్వరి హాస్పటల్ దౌన్) Ph.:8096206939.

డూప్లెక్స్ హౌస్ N/F 100 గ॥ల్లో పెందుర్తి దగ్గర రాజయ్యపేటలో 6 Lane హైవేకి అతి దగ్గర్లో (200 మీటర్ల దూరం) 8096206939, 9603053573.

SEETHAMMADHARA

359 Sq.yds. E/F 3 Floors Building for Sale at Seethammadhara, ASR Nagar, Genuine Buyers only. ✆ 9989441234, 9246676722.

SEETHAMMADHARA
500 SQ.YDS
EXTENT OF SITE
WITH BUILDING
FOR SALE IN
PRIME LOCATION.
✆ 9347997276

NEW BUILDING S+5 FOR SALE
Newly Constructed High Profile Building Stilt +5 floors with occupancy certificate suitable for Mixed use is for SALE or Lease in seethammadhaara contact:
9704646789

233 Sqyds North Facing 7 Bed Rooms, 4 Bath Rooms Independent 2 Stored House at Seethammadhara. Cont: 7207134455.

SUJATHANAGAR

వైజాగ్ వేపగుంటదరి చీమలపల్లినందు 267 చ॥గ॥ N/Fతో నిర్మించిన డాబా ఇల్లు కరెంటు, GVMC వాటర్, కార్ పార్కింగ్ సదుపాయంతో. 8500268133.

సుజాతనగర్ BRTS రోడ్డుకి దగ్గర్లో 267 గ॥ బిల్డింగ్ (MIG-327) & సుజాతనగర్ 80 ఫీట్‌రోడ్ 167 గ॥ N/F 3 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకం. రెడీ టూ ఆక్యూపై. ✆ 9703124666.

చిన్నముషిడివాడ BRTS నుంచి 2 kmలో వుడా కాలనీ శివాలయం దగ్గరలో 60'ft రోడ్స్‌తో W/F 180 చ॥గ॥ (27x60 సైజ్) 6 Yrs. Old with కబోర్డ్స్ & ఫుల్లీ ఫర్నిష్డ్, గ్రౌండ్‌ఫ్లోర్ 2 BHK బిల్డర్ హౌస్‌సేల్‌కి కలదు. లోన్‌సదుపాయం కలదు. ప్రైస్: 74 లక్షలు ✆ 8074650969, 7095402265.

చిన్నముషిడివాడ BRTS నుంచి 800 మీ॥లో క్రాంతినగర్‌లో 40' ft న్యూ BT రోడ్స్‌తో N/F ఫేసింగ్ వుడా 311 చ॥గ॥లో G+2లో న్యూప్రీమియం లగ్జరీవిల్లాతో ఇటలీయన్ మార్బుల్ & ప్రీమియం లిఫ్ట్ ఫెసిలిటీతో 6 B/R & హోమ్‌థియేటర్ & ఆఫీస్ రూమ్ & టెర్రస్ గార్డెన్‌తో ఫుల్లీ ఫర్నిష్డ్ హౌస్ సేల్‌కి కలదు ప్రైస్ 3.8 cr ✆ 8074650969, 7095402265.

SIMHACHALAM

2 BHK, 110 Sqyds, Duplex House, South Facing 10yrs Old, GaneshNagar, Old Gosala, Prahalthapuram. ✆ 8328305699.

GENERAL

284 Sq.Yds (32X80), 9-7-23 Sivajipalem East Facing 30 Feet Road, 1,20,000/- Sq.Yds No Mediator's Contact: 9493596458.

For Sale Dasapalla hills, Duplex N/F on 426 sq.y Exclusive private access property, suitable for Bunglow, Boutiqu, residency. ✆ 7674838202

వేపగుంటదరి లక్ష్మీపురంలో E/N/F 120, 135 చ॥గ॥లో ఇండివిడ్యువల్ ఇల్లులు అమ్మబడును. బ్యాంక్ లోన్ సౌకర్యం & స్థలంలు అమ్మకం. 8143142265.

పెందుర్తి జంక్షన్‌కి 1KM లో N/F 160 చ॥గ॥ వుడా 40' రోడ్డులో సెల్లార్+ ఇల్లు కట్టించి ఇవ్వబడును. ధర 80 లక్షలు. 8341695222.

LAND FOR SALE

ANANDAPURAM

ఆనందపురం పూలమార్కెట్‌జం॥కు 4.5KM దూ॥ గ్రావెల్‌రోడ్డులో 6నుండి 10సెంట్లు భూమిఅమ్మకం. సెంటుధర 3.75 లక్షలు. 9866623569, 9985684795.

ANAKAPALLI

Land for Sale 48 Cents. Location Anakapalli Opp: Petrol Bunk near by Panjab Dhaba. Site visit serious Buyers only. Contact: 9949468456.

KOTHAVALASA

4 ఎకరాల 40 సెంట్లు భూమి కొత్తవలస- విజయనగరం మధ్యలో అలమండ దగ్గర రోడ్డుకి ఆనుకొని ఉన్న భూమి అమ్మకం. ఫోన్ : 8331991683.

NARSIPATNAM

Narsipatnam (A.P) 100 Acre Teak Plantation with 50000 fully grown Trees for outright Sale/ Development/ Marketing partnership. Only Financially sound parties Contact: 8099999007

SABBAVARAM

1 acre land, 5 kms from Google campus Turluwada, 300 sqy VUDA approved plot in SVL Nagar, Sabbavaram. Call: 9845356733

VZM ROAD

మామిడితోట మరియు జీడితోట మొత్తం ల్యాండ్ 18 ఎకరాలు దత్తివిలేజ్‌కి 1km దూరంలో ఉంది దత్తిరాజేరు మండలం, విజయనగరం జిల్లా ✆ 8877464748

GENERAL

LAND FOR SALE
2 ACRES LAND FOR SALE in Vizianagaram Near Lakidam Junction
Contact Owners Only
8341884889
8555949005

Commercial Land for Sale. Opp. Vijayawada Airport Adjacent to NH-16. 93.5 Cents Land Interested Parties. ✆ 9908721049.

Commercial Flats with Monthly Rentals Each 1000sft in Boyapalem & 1Acre Land for Sale @ Tarluvada. ✆ 9800729555

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

ANANDAPURAM

New Gated Community Venture, Spot Reg., Loan Avail., E, N Available. Ready for Constr. Nr. NH. ✆ 8885506899/ 8688926789.

Sri Lok Valley @Tarluvada near Google Data Center Premium Plots E/F, W/F 200, 333, 400 Sq.Yds with Bank Loan. ✆ 8309646918.

180, 200, 200, 309, 1100 Sq.yds East, West, South Vuda 13 Laks Onwards at Anandapuram. ✆ 9652979374.

ANAKAPALLI

Highway Facing 24 cents 15 Cents near Anakapalli & 4 Acrs. Sabbavaram. Contact: 8341216717.

BEACH ROAD

760SqY, N/F, 40'Rd.Face, Layout SqYd 35K, 500 Mtrs from Beach Rd. RERA & VUDA, Bank Loan 22K 1 Sqyd. at INS Kalinga. 7989080994

BHEEMILI

Excellent VUDA approved 334 Sqyds N/F Ready to Construct Plot near Bank Colony Bheemili is for Sale. Cont: 7330838776.

PLOTS FOR SALE
888.88 Sq.yds 2 Plots South facing (VUDA Approved layout)
444.44 Sq.yds North facing (LRS Applied Plots)
@ INS KALINGA, BHEEMILI
98488 77544, 91606 78799

Nagarapalem 3800 Sq.Yds 30 & 10 Ft. Road Entrance 400 Mts. to Beach Road to Boyapalem. ✆ 9704012866, 7760232232.

Dorathota Road Facing Layout 280 SYd's West Facing, 200 SYd's Bheemili Plots for Sale. Contact ✆ 9989458845.

Bheemili- Dhorathota VUDA Approved 600 Sq South East Corner, 289 Sq. North West Corner, 289 Sq. W/F Plots for Sale. No Mediators, Only Direct Parties. ✆ 8073033857.

444 Sqyds VUDA Plot for Sale at Dorathota, Bhimili. No Mediators Please Contact: 9701759912.

భీమిలి GPR లేవుట్ వుడా పంచాయితీ బిట్స్ అమ్మబడును కొనబడును. పంచాయితీ 300 గ॥ N/F @ 18K/-, 400 గ॥ &200 గ॥ @12K. 7386520369.

భీమిలి స్టేడియం దగ్గర ఆనందవనం రిసార్ట్స్ లేఅవుట్లో నార్త్ 950గ॥ సౌత్ 950గ॥ (75x115) LRS సైట్స్ అమ్మకంనకు కలవు. Ct :9948062749

భీమిలి దొరతోటరోడ్డు RK సవిత్ర - 11 గ్యాస్ గొడౌన్ ఎదురుగా 214 గ॥ N/W ముక్కాములలో N/F 204 గ॥ అమ్మకంనకు కలదు. సంప్ర॥ 8688380054.

BHOGAPURAM

VUDA proposed Plots at Gantlam, Savaravilli-Bhogapuram - Sizes: 167/ 183/ 390 Sq.yds. E/W Face. Contact: 8142539756.

Bhogapuram VMRDA approved Plots 500 Mtrs. to Highway. Ready for Construction with all amenities. Ph: 9394143777.

VMRDA approval Gated Community Layout Plots at Bhogapuram, Kothavalasa, Atchuthapuram. 9110591125.

Bhoomatha, Prasanthvihar, Housing colony, Near Raghu College, 188 Sq.yds South Facing plot @ 20000/- Negotiable. ✆ 9849661099.

Direct NH-5 N/F Commercial Plots 400, 600 Sq.Yds & VUDA, RERA, 200 Sq.Y. E/F plots at Pusapatirega, Nr. Airport. ✆ 8897956418.

Bhogapuram Beach Rd Facing Gated Comm VMRDA Plots & Villas with Swimming Pool, Club House 70% Bank Loan. ✆ 8712354999.

Plots for sale in Prime area exactly opposite to Bhogapuram Airport in Redcarpet North facing 471 sq.yds and 266 sq.yds. contact: 9848605355

200 Sqyds Plot for Sale at Bhogapuram, NH facing VMRDA & RERA Approved Layout contact: 6300043281, 9000562466.

Bhogapuram, Bheemili VMRDA Layouts New & Resale Plots 167, 267 500 1000 sq.yds near to Airport. ✆ 9966311167.

Rs.16500/- Per Sqy Bhogapuram Airport 500 Mtrs to Highway 167sqy W/F with Fencing VUDA Approved Plot. ✆ 7893653636

Bhogapuram Akkivaram Jn., 535 Sqyds 3 Roads Corner PLot E/S/W 3 Kms away from Highway VUDA Approved. ✆ 7032871499.

Rs.23000/- Per Sqy Bhogarapurm Airport Opp. Gum City, Highway Facing, 60Ft Road Facing, Semi Commercial 300sqy S/F, Approved Plot. ✆ 9348738659

PLOTS FOR SALE
భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, తగరపువలస గూగుల్ హబ్ కి దగ్గరలో వుడా అప్రూవ్డ్ ప్లాట్స్ స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను.
✆ 9398328852
9100428852

PLOT FOR SALE
SUNRAY BEACH FRONT
EAST FACING 871 SQ.YDS
(Measurement 80x98)
at Bhogapuram
9849279035

భోగాపురం ఎయిర్‌పోర్ట్ పోలిపల్లి వద్ద NH-5 ఆనుకొని 1000 చ॥గ॥లు 2 బిట్లు స్థలం అమ్మకమునకు కలవు. ✆ 9550329507, 9440193463.

Rs.18000/- చ॥గ॥ భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఫ్లై ఓవర్ దగ్గరలో హైవే ఫేసింగ్ లేఔట్లో 222 చ॥గ॥లు S/F Approved ప్లాట్ అర్జెంటు సేల్. ✆ 7780354216

భోగాపురంలో ఉడాఅప్రూవ్ లేఅవుట్‌నందు ఇంటిస్థలం అమ్మకానికి కలదు. హైవేకిదగ్గరలో Airportకి 3kmదగ్గరలో స్పాట్ రిజిస్ట్రేషన్ కలదు 9390893787

భోగాపురం Airport దగ్గరలో 27లక్షలు గల ప్లాట్లు 17 లక్షలకే పొందే అవకాశం. VMRDA, RERA APPROVED. 9701598389.

భోగాపురం విమానాశ్రయానికి చేరువలో హైవేకి 1.5 కి.మీ.లో VMRDA అప్రూవ్డ్ 80 ఎకరాల గేటెడ్ లేఅవుట్‌లో ఇండ్ల స్థలాలు, బ్యాంక్ లోన్/ స్పాట్ రిజితో అమ్మకంనకు కలవు. 9000338982

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ హైవే రోడ్డు ఆనుకుని, పోలిపల్లి హైవే రోడ్డు ఆనుకొని VMRDA ప్లాట్లు కలవు. ✆ 9490489566.

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి అతి చేరువలో NH కి 3KM లో ఊరుని ఆనుకుని స్థలంలు గజం 7 వేలు మాత్రమే. ✆ 9014461414, 9247135127.

భోగాపురం -శ్రీకాకుళం నేషనల్ హైవేకి దగ్గరలో 190 ఎ॥ VMRDA టౌన్‌షిప్‌లో ఫేజ్-1, N/F 200+200= 400 చ॥గ॥. గ॥ 8000 ఫిక్స్. బ్యాంక్‌లోన్ సదుపాయం. 9502191141

భోగాపురం హైవే దగ్గరలో 500, 400, 200గ 60ft రోడ్, & తగరపువలస అవంతి కాలేజ్ దగ్గరలో 167, 267, 400 గ. ✆ 9948564787

భోగాపురం టోల్ ప్లాజా దగ్గర మెయిన్ రోడ్ ఫేసింగ్ DTCP లేఔట్ 201 Sq.yds సౌత్ ఫేసింగ్ ప్లాట్. ఫోన్: 9000953954

కొప్పెర్ల, పూసపాటిరేగ 80 Ct, ఆనందపురం 378 గ॥ & సబ్బవరం 400 గ॥ నందు ప్లాట్స్ ఉన్నవి. సంప్ర॥. 9849243910/ 9603077960.

CHODAVARAM

చోడవరం చావలివారివీధి సుబ్బారావు కళ్యాణ మండపం దగ్గర 390 చ.గ. సెమి కమర్షియల్ సైట్ అమ్మకం ఓనర్స్ మాత్రమే సంప్ర., ✆ 9866768693.

KOTHAVALASA

Goldeen Future Developers - Kothavalasa: Sq. Yard @ 11,999/- in 266 Acres, Free Regg, Loan: 90005 69895/ 93964 49680.

Santhapeta Near Kothavalasa 1 KM to Highway 40 Ft Roads East, DTCP, 3 Plots, Each 202Sq.yds, No Broker ✆ 9542733399.

Per S.Yd. Rs.6,500/- VUDA Layout 230 & 267 S.Yd's E&N/F Plots B.T.Rd's Drains, Power, Chandulru, L.Kota Araku Rd. ✆ 9866615404.

కొత్తవలస రిజిస్టార్ ఆఫీస్‌కి అతి చేరువలో నెలకు 10వేలు EMI పద్ధతిలో ఇల్లు కట్టుకొనుటకు అనువైన స్థలం. ✆ 8885126888, 9393101904

Rs.9500/- Per Sq.Yds కొత్తవలస రైల్వేస్టేషన్‌కి 3KMలో 222 చ॥గ॥ VUDA అప్రూవ్ అర్జెంటు సేల్ (నో మీడియేటర్స్) ఫోన్: 9603434344

కొత్తవలసకి అతి చేరువలో 12D బస్ రోడ్డు దగ్గర ధాత్రి రిసార్ట్స్‌లో పెట్టుబడి పెట్టి నెలసరి 20వేల రూపాయలు రెంటల్ ఆదాయం పొందండి. సెక్యూరిటీ ప్రాపర్టీ రిజిస్ట్రేషన్‌తో. ✆ 9059088594, 7997286999

KOMMADI

325 Sq.yds 65'x45' NW Corner 30' Rd AU Teachers Layout Kommadi No Broker's. Call: 7993599575

KURMANNAPALEM

96 Sqyds South facing MIG-1, VUDA at Kurmannapalem, Rajeev Nagar for Sale. Spot Reg. Lowest Price. 9848496317, 7801056074.

VUDA Approved 200 Sqy 40 Ft Road W/F Near Duvvada Railway Station suitable for Resi/ Guest House/ Lodge. ✆ 7893084789.

KAPULUPPADA

200 & 400 Sq.Yds. VUDA Plots for Sale @ Kapuluppada, Bheemili. Contact: 8759199999.

LANKELAPALEM

PLOT FOR SALE
267 Sq.Yds,(40x60)
PLOT West Facing,
4th bit from Highway
@ RAJUPALEM,3KM from LANKELAPALEM
(side road of APOLLO TYRES)
7349572001

లంకెలపాలెం జం॥ నుంచి 300 మీ॥ దూరంలో జాతీయ రహదారిని ఆనుకొని 209 చ॥గజాల స్థలం అమ్మకానికి కలదు. ✆ 9704614814.

MADHURAWADA

Excellent VUDA Approved A.U.Teachers Layout 311 Sqy N/F Plot, Opp. Park is for Sale at Madhurawada. Ph: 8978522999

622 Sq.Yds. W/F 40 Feet Road VMRDA approved Residential/ Commercial Plot Nr. IT SEZ Madhurawada, Vizag. 9849111388.

PM Palem APHB Layout 175 sq.yds VUDA Plot MIG-2 East South corner 30ft roads. Not for Agents. call: 8500349494

Madhurawada kapuluppada vuda plots 216, 245 267, 751, 960, 1000 1200, 4200, details: 9866883434.

155.5 Sq.yds, FCI Layout, Bakkannapalem, 86/P, L.P. No. 12/90, Plot No. 39, Shanthi Niketan Co-op Housing Society. ✆ 9848319886.

Chandrampalem 145 Sq. South Road Hit Panchayat site for sale in Chandrampalem Gramam, Madhurawada. ✆ 8073033857.

Madhurawada VUDA Approved 200 Sq. South Facing site for sale in Aiswarya Layout, Direct Parties Only. ✆ 8073033857.

Madhurawada 342 Sq.Yards 1072 Sft. RCC Slabbed House (VA) NGGO Colony, Ayodyanagar. Contact: 8074249575.

Midhilapuri VUDA Colony 111 Sq.d 217 Sq.d, P.M. Palem Cricket Stadium Opp. 60 Ft. Road Semi Commercial 267 Yds (Kommadi 267, 311 Sq.d) VUDA Approved Sites. ✆ 7993756689.

Madhurawada NH-5 facing Commercial site 600, 1200 yard. I.T. Jn., 1000 yard 80 Ft. Road facing (Kapuluppada 500 Sq) VUDA sites. ✆ 8179369758.

Lake view layout 400 syds West veedhipotu and madhurawada 1700 syds sites for sale. Call: 83280 55788.

217 చ॥గ॥ క్లియర్ టైటిల్‌తో మధురవాడ కృష్ణానగర్‌నందు మెయిన్‌రోడ్డుకి అతిదగ్గరలో తూర్పు, ఉత్తరం సిమ్మెంట్‌రోడ్డు కలిగిన స్థలం అమ్మకం. 9440235810.

మిధిలాపురి కాలనీ, మధురవాడ VUDA లేఅవుట్‌నందు ప్లాటు నెం. MIG: 316 తూర్పు దిక్కు 217 గజాలు అమ్మబడును. మధ్యవర్తులు లేరు. ✆ 94902 95379

MURALINAGAR

Immediate Sale 200 Sq.yards, LRS (VUDA) approved, South Facing, Near Birla Jn. Kalinga Nagar, Madhavadhara, ✆ 9440605235.

311 Sq.yards Commercial Site Sale at Muralinagar. Each Sq.yd 1.50 Lakhs. Cont: 7036209907.

N A D

160 sq.yrd (35x41) N/F 30ft Rd. 2nd plot Laneno: 10, Vimanagar for sale. Direct parties only. ✆ 9446139989

NARSIPATNAM

నర్సీపట్నం శారదానగర్ శ్రీరామరాజునగర్ నందు బైపాస్ రోడ్డు E/F, 2BH ప్లాట్స్ (మున్సిపల్ అప్రూవల్) అమ్మకానికి కలవు. SBI లోన్ సదుపాయం. 9908605656

PENDURTHI

చినముషిడివాడలో MSN ఉడా లేఅవుట్‌లో ఇంద్రాణి ఫంక్షన్ హాల్ సమీపంలో ప్లాట్‌నెం. 25, 183 1/2 చ॥గ॥ స్థలం అమ్మకంనకు కలదు. 8074640147.

పెందుర్తి గోరపల్లి RKటౌన్‌షిప్ LPనెం. 8/2004 శేషాద్రినగర్ లేఅవుట్ 400గ॥ N/F, 400గ॥ S/F వుడా ప్లాట్స్ అమ్మకంనకు కలదు.Ct:9603608999

చినముషిడివాడలో N/F 400 గ॥లు & N/F 133 గ॥లు 167 గ॥లు స్థలంలు అమ్మకంనకు కలవు. 6281307400, 9985049722.

పెందుర్తి జం॥కి 3KM చింతలపాలెం జనచైతన్య సాయిభారతి P-II లో E/F 33x60, 220 గ॥ & E/F 700 గ॥లు 30' రోడ్స్. 8074870322.

RUSHIKONDA

Rusikonda- Chepaluppada beach rd, nr. Bluemarino 400&200 Syds, Nidigattu harbourcity bside 200 Syds vuda plots. ✆ 8822909999

SagarNagar Nr. Beach Road 200 yard (Yendada 700 yds) (Rushikonda Nr. Radisson Hotel 601, 775 yard) (Tarakarama Layout 600 yard) VUDA site sale. ✆ 8179369758.

SABBAVARAM

PLOTS FOR SALE
సబ్బవరం: V.V. రామారావు VUDA లే-అవుట్ కాలనీలో 433.33 గజాలు, 40 ఫీట్ రోడ్స్, 2 స్థలాలు, ఈస్ట్ ఫేసింగ్‌లో వెంటనే అమ్మబడును.
CONTACT
9542166678

సబ్బవరం జం॥ & అసుకపల్లి మెయిన్ రోడ్డుకి 500 మీ॥ దూరంలో ఇల్లు స్థలములు & కొత్తవలస దగ్గరలో ఫామ్ ల్యాండ్ చ॥గ॥ 4,500/- ✆ 8125341776

SUJATHANAGAR

VUDA 216 Sq.Yds West Face Plot for sale at Chinamushidiwada, Nr. Sarada Peetam with Bank Loan. 9494183627, 9059503475

SIMHACHALAM

Vuda Approved Plot For Sale Simhapuri Layout Phase 2 Simhachalam 168 Sq.yd Sambasivarao: 7675858526.

Vuda Plot 269 Sq.Yds (39X62) Survey No.164/3, W/F 50 ft. Road, Padmavathi Nagar, Main Road ✆ 9966633166, 8309494629.

విశాఖపట్నంకి 15kmకి దగ్గరగా SRపురంలో వెంటనే ఇల్లు కట్టుకోడానికి 200 Sq.Yards VUDA Plot Saleకి కలదు. ✆ 9948888530

TAGARAPUVALASA

400 SqY, 770 SqY (VUDA approved), 3865 SqY Surrounded by Residential Area Near Tagarapuvalsa. Mob: 9848426532.

Ready To Constrction 267 sq.yds VUDA plot, Rainbow estate layout @ tirumla schol, Talavalsa. Buyers only. ✆ 9704910838.

12 లక్షల 50 వేలకే తగరపువలసలో అతి తక్కువ ధరల్లో హైవేకి 2KM లో 100 గజాల ఇంటి స్థలం వెంటనే ఇల్లు కట్టుకోవచ్చు. 9652635807.

VZM ROAD

109 Sq.Yds. విజయనగరం రామనారాయణం టెంపుల్‌కి 6 కి.మీ॥ దూరంలో సైట్ అమ్మకానికి కలదు. Contact 9494760691.

వైజాగ్- విజయనగరం NH-43 కి 100 మీటర్స్‌లో రఘు ఇంజనీరింగ్ కాలేజి దగ్గర ఉడా ప్లాట్ 233 చ॥గ॥ సౌత్, వెస్ట్ కార్నర్ ప్లాట్. 9666543616.

RAJAMAHENDRAVARAM CITY

RJY, AKC College Road, Near Happy Street Park, 202 Sq. yds, LRS Approved South-East Corner Plot for Sale. ✆ 95504 93949.

TUNI

తుని, D.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లే-అవుట్ 40x60 స్థలములు 265 చ॥గ॥ x 4. అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. ✆ 98485 82586, 92474 69099.

తుని, D.మార్ట్‌కి ఎదురుగా NH.5కి ఆనుకొని 3500గజాలు (60x600) కమర్షియల్ స్థలము అమ్మకంనకుకలదు. నోబ్రోకర్స్. ✆ 9848582586, 9247469099

GENERAL

Re-Sale VUDA Plots Bhogapuram & Tagarapuvalasa Prime Location Near to National Highway 200, 240, 400, 580, 820 & 960 Sqyd. E/N/W Face. ✆ 9000202129.

200 Sq.Yds. VUDA Appv. N/W Corner Bit at Pisini Rd., 6 Lines Highway (Walkable) Ranasthalam, Nr. Paidibhimavaram. Ph.:7981626763.

195 Sq.Yds. (35x50 Site) Narasimhanagar Layout Thotapalem, Vizianagaram. Direct Plot for Sale. Contact: 9346923902.

కలిదిండి గ్రూప్
అందిస్తున్న అద్భుతమైన రిసార్ట్ ప్లాట్లు
విజయనగరం మరియు అనకాపల్లి సమీపంలో
✦ కాపుకాస్తున్న మామిడి చెట్లతో కూడిన ప్లాట్లు
✦ 33 అడుగుల అంతర్గత రోడ్లు
✦ రిసార్ట్ సదుపాయాలతో
✦ 200, 500, 1000 చ॥గ॥లలో
✦ చ॥గ॥ 3999/- (అనకాపల్లిలో)
✦ 4999/- (విజయనగరంలో)
మరిన్ని వివరాలకు
కలిదిండి గ్రూప్
88860 88852
88860 88853

★ ANANDAPURAM, నీలకుండీలు హైవే, గండి గుండం (Nr. గూగుల్ డేటా సెంటర్)
★ BHOGAPURAM హైవే ఫేస్
★ RAGHU COLLEGE ROAD ఫేస్.
★ చ॥గ॥ 6500/-,12K,15K,21K, 26K.
★ Nr.THAGARAPUVALASA, POLIPALLI హైవే ఫేస్ (Nr. Bhogapuram Intl. ఎయిర్‌పోర్ట్, బీచ్ కారిడార్, మెట్రో)
★ గేటెడ్ కమ్యూనిటీ VMRDA Plots, బ్యాంకు లోన్సుతో
✆ 9247457590

వేపగుంట జంక్షన్‌కు 6KM దూరంలో GVMC పరిధిలో తక్షణమే ఇల్లు కట్టుకునే స్థలం చ॥గ॥ 15 వేలు మాత్రమే. Ph: 8179735533.

వారాహి ఫామ్‌హౌస్ వైజాగ్‌లో 290Sq.Yd. (6 సెంట్లు) స్థలం ఆఫర్ 5,55,555/- (1 BHK, రెయిన్‌డాన్స్ & పూల్) MNR స్పేస్, 9393120181, 7675873076

వైజాగ్ తర్లువాడ గూగుల్‌డేటాసెంటర్, ITహబ్ దగ్గర ఉడా 300గ॥ నీలకుండీలు-గిడిజాల ఉడా N/F 622,778&1555గ॥ 60&40' రోడ్స్ 9885166445

మధురవాడ- మిథిలాపురికాలనీ రెవిన్యూ లేఅవుట్ ఉడా అప్రూవ్డ్ బిట్ నెం. III, PlotNo: 192, 220చ॥గ॥ (34'x60') అమ్మకం, నోబ్రోకర్స్. 6303235803.

విశాఖలో పరవాడదగ్గర ఉడాఅప్రూవ్డ్ లేఅవుట్‌లో 40 Ft. రోడ్డు, డ్రైనేజీ, పార్క్, విద్యుత్‌తో 267, 200, 167 చ.గ. ప్లాట్లు రిజి.తో గ॥ 8,000/- 9676196983

భోగాపురం ఎయిర్ పోర్ట్ దగ్గరలో VUDA అప్రూవల్ ప్లాట్స్ అమ్మకంకు కలవు. బ్యాంక్ లోను సదుపాయం, క్లబ్ హౌస్, స్విమ్మింగ్‌పూల్, Contact: 98668 20859.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

N&E Faced Office space (3250 Sft.) for sale @ Sheelanagar facing NH-16, Opp. D-Mart with rest rooms & 2 Parking ✆ 8885063890.

Dwarakanagar Commercial 162 Sq.Yds G+2 Getting Rent 1,50,000/- & 292 Sq.Yds M.V.P. Colony 167 Sq.Yds Plot for Sale. ✆ 8599996668

614 Sft Commercial Space Shop / Office First Floor for Sale at Pedawaltair, VSP. Ct : 9849743484.

Commercial 4000 Sft. Space for Sale & Sangivalasa New Flats at Satyakalyan Constructions Pvt. Ltd. Anandapuram 'Y' Jn., 9966165722, 9398776835.

డాబా గార్డెన్స్ నందు 1000 చ.గ.ల గోడౌన్స్ అమ్మకమునకు కలదు. Ph: 7337231537

LEASE

GENERAL

Fully Covered 3000 Sft Industrial Shed 1.40 Acre is Ready Long Lease in Anandapuram Nr. Google Data Center. 9494666686.

Commercial Building for Lease: 5 Floor, 9500 Sft facing East 40 Ft Road & North 30 Ft Rd. Suitable for Colleges / Schools/ Coaching Centres IT Companies etc., in Dondaparthi Area Near Srikanya Theatre, Vizag. ✆ 9885103442.

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 9848531544. bit.ly/4rMldEv

LEASE/ RENT

GENERAL

Long Lease/Rent 5000 Sft. with Shed, 2 Floors Building with Shop, Near to Highway B Block, Autonagar, Vizag. Ph: 9949082222, 9949775504, 9437783111

Satyam Junction, NH-5, Highway, Facing 17000sft, Comercial Total 5Floors, 1st flr -2halls, 4flrs-38rooms, suitable for MNC's/ Hostels/ Colleges/ Schools. 9866233935, 9177540249

3BHK Semi-furnished Prem Flat @ Luxurious Gated Community MVP Colony Suitable for family & Corporate for Rent. Contact- 7022227221

WANTED

GENERAL

Wanted Plots for Development upto 500 Sq.Yds in and around Vizag City Utkarsaa Enterprises, Kakaninagar. ✆ 8885516379

Wanted on Lease 2 to 5 Acres Agri. Land with Borewell within Radius of 100 Kms. from Vizag. Ph: 8008771799, 9949157072.

WANTED
One Independent Building for School purpose or old School setup for Long Lease in front of big road within main city of Vizag or 800 to 1500 Sq.yds. Land for Purchase in Yendada or Rushikonda.
Contact Ph:
94408 78272

పెందుర్తి చింతలపాలెంలో S.B.I వెనుక జనచైతన్య లేఅవుట్‌లో ఈస్ట్ గాని నార్త్ ఫేసింగ్ స్థలం కావలెను. స్పాట్ రిజి॥. 9948745574, 9849222548.

కొనుగోలు చేయుటకు Plot కాపులుప్పాడ ఉడా లేఅవుట్, గండిగుండం, అశోక్‌నగర్ & గోదావరి లేఅవుట్‌లలో కావలెను. Owners Only. ✆ 9866279971

PROPERTY FOR SALE

GENERAL

1. Running Hotel on One Acre on Puri Sea Beach Odisa. 2. Fish Tank Project on 250 Acres Near Berehampur. Odisa ✆ Pravakar Mohanty 9937393800, 9437111126

LEASE/ SALE

GENERAL

SALE / LONG LEASE
Five floors building 12000 sft for commercial use. near IT SEZ Preferably Hospitals / IT companies
✆ 9397667799
8464912345

7200 Sft 4 ఫ్లోర్ల బిల్డింగ్ స్కూల్స్/ కాలేజీ/ కోచింగ్ సెంటర్/ హాస్టల్స్, అన్ని వసతులతో, ఇవ్వబడును. లాసన్స్ బేకాలనీ to పెదవాల్తేర్ లీజ్/సేల్. ✆ 9676462462

AGRICULTURE LANDS

GENERAL

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

TO LET

AKKAYYAPALEM

New 3 Bed Room Flat 1600 SFt. GF, Woodwork / Car Park / Lift @ NGGO's Col, Akkayyapalem for Resi. Ph: 8332825878, 9989024538.

BEACH ROAD

3000 Sft. 4BHK Semi Furnished Sea view W/F Flat with 3 Car Park's Nr. Silver Oaks, Gitam College for Rent. 9848755599

Tolet Defence Officers Flats 3BHK, 3rd Floor A 301, 2200 Sft. Sea Facing Opp. VUDA Park, Ph: 8130531551, 9392868961.

DWARAKANAGAR

3BHK Delux Flat Suma Residency Rejendranagar, Car Parking, Lift, Generator. Good Water Supply, Seethammapeta. ✆ 9948195944

KURMANNAPALEM

Tolet Spacious 3bhk in Kurmannapalem central area, Acs, beds, fridge etc. Ideal for company GH and family. contact: 9866182944

MADHURAWADA

Madhurawada, VSP Sampath Nagar, 2BHK, 1100 Sft # 402, MK Lotus Apt. with Car Park & Lift. Flat for Rent. ✆ 9849586088.

MADDILAPALEM

Ind 2nd/ Flr House with 3BHK/ 2Halls/ Kitchen/ 3Baths for Office/ Residence @Pitapuram Colony, Near Kalabharati. 8008131855.

RLY. NEW COLONY

3 BHK 2 Flats 3rd Flr Group House 2 Wheelar Parking. 2 BHK Furnished in Ground floor @ Dondaparthi. ✆ 9885103442.

RAMATALKIES

For Rent: Pent House 3BHK 4th Floor with lift & Car parking, 1450 Sq.Ft Behind Ramatalkies Theatre. ✆ 9710947109

SIRIPURAM

3BHK 1650 Sft. North facing Flat 301 in Saisree Pride near Timpany School, Narayana School, CBM Compound. ✆ 7013784978.

YENDADA

1st Floor N/F 3 BHK 1750 Sft, Near Silver Oaks International School, Yendada . Serious Parties can Cont Cell: 88865 14995. Timings 9AM to 1PM and 6PM to 8PM.

GENERAL

2BHK For Rent Back Side Taj Hotel, RK Beach, 1100sft, 2bedroom, 2 Bathroom, 3 Balconies, Near Novotel Hotel, Vizag. Ph: 9182219698.

2BHK 750Sft N/F 2nd Flr with Amenities & Carpark in Arcade Lobian Apts. Dr's Colony, Pedawaltair (Rent/Lease for Govt./ Pvt. Employees) 9491126559

2BHK Ground Floor with Cupboards in HB Colony for Rent for Vegetarians Only Brahmins Preferred. ✆ 9818158258.

12000 sft appartment (4 floors) long lease/sale. Near steelplant quarters, DPS school. Ph no: 9885760326

COMMERCIAL

ANANDAPURAM

Rent at Anandapuram Jn., Shops of 400 Sft. Each @ Ground, 1st Flr. & 800 Sft. Each @ 2&3rd Floor. Cont: 9848798168, 7036775891.

AKKAYYAPALEM

3 Floors-Each Floor 1350 Sft Commercial Space For NBFCS, Offices, Service Centers, Institutes, Narasimhanagar. ✆ 9966611854

1000 SFt. Semi Furnished Commercial Space for Office / Clinic. Opp: Maharani Parlour Akkayyapalem. ✆ 9542323000.

DWARAKANAGAR

To-Let Flat 401 2B/R for Commercial with Car Parking. Eswar Homes, Dwarakanagar, 4th Floor. 8008655548/ 9908470687.

2300Sft Commercial Space Ground Floor for Rent for Office, Shops, E-Commerce. Nr. Visakha Public Library, Vizag. 9618292299.

GAJUWAKA

Godown Space of 7000 SFt. with Open Space is for Rent Block-E, Gajuwaka Industrial Estate, Visakhapatnam ✆ 9849113137.

JAGADAMBA

3000 Sft. Commercial Space Ground Floor, East Facing for long lease, Opp. Melodi Theatre, Jagadamba Jn. 9494666686.

MADHURAWADA

Tolet/Long lease Madhurawada 1100 Sft Commercial Maruti PDN Paradise car shed. Highway facing. For Clinics, Banks, Offices. 94406 31208.

Built to Suite Commercial Space 6000 Sft. Ground & First Floors 80' Double Road Facing for Rent @ PM Palem. 9642433348.

Commercial Space 1350Sft. Shed in 300 Sqyds site for Rent Stores/ Godown Nr. Madhurawada Flyover. 9441249331, 9494671791

రామ్మా.. చిలకమ్మా..!

రామ చిలుకకు ఆహారం పెడుతున్న కార్మికురాలు పద్మ

ఆమె చిరుద్యోగి. అయితేనేమి మనసు చాలా పెద్దది. మంగళగిరి పద్మ అనే మహిళ విశాఖ కలెక్టరేట్ ఆవరణలో పార్కు నిర్వహణలో కార్మికురాలిగా పని చేస్తోంది. నెలకు రూ.8500లు ఇస్తారు. పార్కులోని రెండు రామచిలుకలు, రెండు కుక్కలకు ఆమే దిక్కు. తన సంపాదనలో కొంత వాటి ఆకలి తీర్చేందుకు ఖర్చు చేస్తోంది. వాటికి సర్వం ఈమె. ఉదయం 9 గంటలకు విధులకు హాజరయ్యే పద్మ సాయంత్రం 5 గంటల వరకు అక్కడే ఉంటూ వీటిని సాకుతోంది. తన క్యారియర్‌తో పాటు వీటికి అవసరమైన ఆహారాన్ని ఆమె తెస్తారు. ప్రతినెలా మూగ జీవాల ఆకలి తీర్చేందుకు రూ.1500 వరకు ఖర్చు అవుతోందని ఆమె తెలిపారు. తన నివాసంలో ఐదు పిల్లులు, ఒక కుక్కను పెంచి పోషిస్తున్నానని, మూగజీవాల పట్ల ఉండే మమకారమే తనను ముందుకు నడిపిస్తోందని, సెలవు దినాల్లో సైతం తాను ఆహారం తీసుకొచ్చి వీటికి పెడతానని చెబుతోంది పద్మ.

– న్యూస్‌టుడే, వన్‌టౌన్

హార్బర్ జోన్ ఏసీపీ బాధ్యతల స్వీకరణ

సింధియా, న్యూస్‌టుడే : హార్బర్‌జోన్ ఏసీపీగా ఐ.చిట్టిబాబు శనివారం బాధ్యతలు చేపట్టారు. తొలుత ఆయన నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సింధియా దరి ఏసీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో సిటీ స్పెషల్ బ్రాంచి, టాస్క్‌ఫోర్సు విభాగాల్లో ఏసీపీగా కొనసాగారు.

ఈ ఛానల్ సహజసిద్ధం



న్యూస్‌టుడే, సింధియా: భారత యుద్ధనౌకల స్థావరంగా తూర్పు నావికాదళ ముఖ్య కేంద్రం విశాఖపట్నం నేవల్‌బేస్‌కు సముచితం స్థానం ఉంది. దేశీయ యుద్ధ నౌకలు విశాఖ బేస్‌కు చేరుకోవాలంటే కచ్చితంగా డాల్ఫిన్‌నోస్ కొండకు, విశాఖ ఓడరేవు(మేరీమాత కొండ)కు మధ్య ఒక సీ ఛానల్ నుంచి రావాల్సిందే. ఈ ఛానల్ ఎవరూ తవ్వకుండానే సహజ సిద్ధంగా కొండల మధ్య ఏర్పడింది. రెండో ప్రపంచ యుద్ధం నాటి నుంచి కూడా ఈ సముద్ర పాయ నుంచి రాకపోకలు సాగుతుండేవి. ఇప్పటికీ వాణిజ్య నౌకలు కూడా ఈ పాయ నుంచే ఓడరేవుకు చేరుకుంటుండటం గమనార్హం. త్వరలో జరగనున్న ఐఎఫ్‌ఆర్, మిలాన్‌ల కార్యక్రమాలకు పలు విదేశీ నౌకలు కూడా ఈ సముద్ర పాయ నుంచే లోపలికి రావాల్సి ఉంటుంది.


సీషెల్స్‌కు చెందిన జోరోస్టర్ నౌక

ఫిలిప్పీన్స్‌కు చెందిన మిగ్వెల్ మాలవర్

విశాఖకు విదేశీ యుద్ధనౌకల రాక మొదలు

విశాఖపట్నం నేవల్ బేస్‌కు చేరుకున్న మాల్దీవుల తీరగస్తీ నౌక హరవీ

సింధియా, న్యూస్‌టుడే : విశాఖలో జరగనున్న అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్షలో పాల్గొనేందుకు శనివారం నుంచి పలు దేశాల నౌకల రాక మొదలైంది. వరుసగా మూడు భారీ సముద్ర సంబంధిత కార్యకలాపాలను భారత నేవీ తొలిసారిగా విశాఖ కేంద్రంగా జరుపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 135 దేశాలకు ఆహ్వానం పంపగా 60 దేశాల వరకు మిలాన్, ఐఎఫ్‌ఆర్, ఇండియన్ నేవీ ఓషన్ సింపోజియంలో భాగస్వామ్యం కానున్నట్లు సమాచారం. మాల్దీవుల జాతీయ రక్షణ దళ గస్తీనౌక 'హరవీ' తొలిగా ఈస్టర్న్ నేవల్ కమాండ్ ముఖ్య నేవల్ బేస్ విశాఖపట్నంకు చేరుకుంది. సీషెల్స్ నుంచి జోరోస్టర్ నౌక, ఫిలిప్పీన్స్‌కు చెందిన మిగ్వెల్ మాలవర్ నౌకలకు భారత నేవీ సిబ్బంది సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.

వియాత్నం నౌక చావొమంగ్‌పై ఇరుదేశాల నౌకల సిబ్బంది

బలహీన వర్గాల ఉన్నతికి సంజీవయ్య కృషి మరువలేనిది

దామోదరం సంజీవయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న డీఆర్వో సత్తిబాబు, ఏడీ శ్యామల, కలెక్టరేట్ అడ్మిన్ బి.వి.రాణి తదితరులు

వన్‌టౌన్, జగదాంబకూడలి, న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య చేసిన కృషి మరువలేనిదని డీఆర్వో సత్తిబాబు, సాంఘిక సంక్షేమ శాఖ ఏడీ శ్యామల, కలెక్టరేట్ అడ్మిన్ బి.వి.రాణి పేర్కొన్నారు. దామోదరం సంజీవయ్య జయంతిని శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఆయన సేవలను కొనియాడారు.

★ తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు దామోదరం సంజీవయ్య అని సీపీ శంఖబ్రత బాగ్చీ కొనియాడారు. నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంజీవయ్య జయంతిని నిర్వహించారు. సీపీ బాగ్చీ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

నివాళి అర్పిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

ప్రసాదాల నాణ్యతలో తేడాలొద్దు..

సింహాచలం, న్యూస్‌టుడే: భక్తులు ఎంతో పవిత్రంగా భావించే సింహాద్రి అప్పన్న స్వామి ప్రసాదాల నాణ్యతలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈవో జె.వెంకటరావు ఆదేశించారు. శనివారం ఆయన సింహగిరిపై ప్రసాదాల తయారీ ప్రక్రియను పరిశీలించారు. పులిహోర, లడ్డూ ప్రసాదాలు రుచి చూశారు. కొందరు భక్తులతో మాట్లాడి ప్రసాదాల రుచి, శుభ్రతపై ఆరా తీశారు. దర్శనం జరిగిన తీరు, సదుపాయాలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులు సానుకూలంగా స్పందించడంతో సేవలను మరింత సమర్థవంతంగా అందించేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల నియంత్రణ గదిని పరిశీలించి మరమ్మతులకు గురైన వాటిని బాగు చేయించాలని ఆదేశించారు. ★ మహా శివరాత్రి సందర్భంగా త్రిపురాంతక స్వామి, కాశీ విశ్వేశ్వర స్వామి దర్శనాలకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు తిరుమలేశ్వర రావు, రమణమూర్తి, ఈఈ రాంబాబు, డీఈ హరిరాజు, తదితరులు పాల్గొన్నారు.

పులిహోర తయారీ ప్రక్రియను పరిశీలిస్తున్న ఈవో వెంకటరావు

'నెస్ట్‌జన్' వెబ్‌సైట్‌లో రోగుల వివరాల నమోదు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్ల వివరాలు ఆన్‌లైన్లో నమోదు చేస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వం 'నెస్ట్‌జన్' వెబ్‌సైట్ రూపొందించిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వి.రామిరెడ్డి తెలిపారు. ఇందులో రోగి చిరునామాతో పాటు ఎప్పటి నుంచి చికిత్స పొందుతున్నారు, వారి మానసిక పరిస్థితి, ప్రస్తుతం ఏమి మందులు వాడుతున్నారు.. తదితర అంశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 270 మంది రోగులు చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు పారితోషికాల అందజేత

కంచరపాలెం, న్యూస్‌టుడే: కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతూ ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు కెమ్‌దోసా(ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం) పారితోషికాలు అందించింది. కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో 30 మంది విద్యార్థులకు రూ.1.53 లక్షలు నగదు బహుమతులతో పాటు, స్వర్ణ పతకాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ, కెమ్‌దోసా గౌరవాధ్యక్షుడు పి.వి.రంగారావు, అధ్యక్షుడు మేజర్ పి.బాలకృష్ణారావు, సెక్రటరీ వై.వి.తారక్, కోశాధికారి బుల్‌రెడ్డి, కళాశాల విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ, కెమ్‌దోసా ప్రతినిధులు రంగారావు, బాలకృష్ణారావు, తారక్ తదితరులు

వాలంటీర్లతో అధ్యాపకులు, ఈగల్ టీం బృందం, విద్యార్థులు

'రెడ్ రోప్' వాలంటీర్లకు ఘన స్వాగతం

ఆటోమోటివ్(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని డాక్టర్ వీఎస్‌కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు సూచించారు. 'రెడ్ రోప్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 9న విజయవాడలో 19 మంది వాలంటీర్లతో ప్రారంభమైన సైకిల్‌యాత్ర ఆరు జిల్లాల్లో 500 కి.మీ. ప్రయాణించి శుక్రవారం సాయంత్రానికి మద్దిలపాలెం కృష్ణా కళాశాలకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు వాలంటీర్లకు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. విద్యార్థులలో మానసిక ఆరోగ్యం, మాదకద్రవ్యాల నివారణ, మానవ అక్రమరవాణా, ఇతర సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడానికి ఈ సైకిల్ యాత్ర చేపట్టినట్టు వాలంటీర్లు తెలిపారు. ఈగల్ టీం పోలీసు అధికారులు కల్యాణి, ధనుంజయనాయుడు, ఎంవీపీస్టేషన్ పోలీసులు పాల్గొన్నారు.

'ప్రయివేటు' అధ్యయన కేంద్రాల తొలగింపు

✧ ఏయూ దూరవిద్యా కేంద్రం నిర్ణయం
✧ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు బాధ్యతల అప్పగింత

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ప్రైవేటు కళాశాలల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్య అధ్యయన కేంద్రాలను దశల వారీ తొలగించాలని అధికారులు నిర్ణయించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు ఆయా బాధ్యతలు అప్పగించనున్నారు. ఈ మేరకు కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ కమిషనర్ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. సిబ్బంది కొరత కారణంగా తాము దూర విద్యా కేంద్రం ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ అధ్యయన కేంద్రాలు, పరీక్షల నిర్వహణ చేపట్టలేమని డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు విముఖత చూపుతున్నట్లు తెలిసింది. ఇప్పటికి కేవలం ఐదు కళాశాలలు మాత్రమే ముందుకు వచ్చాయని సమాచారం.

★ **సమస్య ఇది...:** ఏయూ దూరవిద్య ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ కోర్సుల్లో ఏటా వేలాది మంది విద్యార్థులు చేరుతున్నారు. ఈ ఏడాది సుమారు 33వేల మంది ప్రవేశాలు పొందారు. వీరి కోసం రాష్ట్రంలో శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు సుమారు 114 అధ్యయన(స్టడీ), పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిల్లో అధికశాతం ప్రయివేటు కళాశాలల్లో ఉన్నాయి. వీటిని సక్రమంగా నిర్వహించడం విశ్వవిద్యాలయానికి భారంగా మారింది. పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల పరిశీలనలోనూ ఇదే తేలింది. ఏదైనా కళాశాలపై చర్యలకు ఉపక్రమించాలంటే రాజకీయాలు మోకాలడ్డుతున్నాయి. దీంతో ప్రభుత డిగ్రీ కళాశాలలైతే బాధ్యతగా వ్యవహరిస్తాయని వర్సిటీ అధికారులు భావించారు. ఈ మేరకు కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్‌కు జనవరి 8న ఏయూ రిజిస్ట్రార్ లేఖ రాశారు. ఈ లేఖను ఆమోదిస్తూ జనవరి 30న కమిషనర్ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కళాశాలలకు ఏయూ దూర విద్య కేంద్రంతో పనిచేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.

★ **సిబ్బంది కొరతతో విముఖం:** పలు డిగ్రీ కళాశాలలు ముందుకు రావడం లేదని తెలిసింది. కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది కొరతే ఇందుకు కారణమని చెబుతున్నారు. దూరవిద్య అధ్యయన కేంద్రం అదనపు భారంగా మారుతుందని భావిస్తున్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి సెమిస్టర్ పరీక్షల నిర్వహణ బాధ్యత తమపై పడుతుందని భావించి ముందుకు రావడంలేదని సమాచారం. ఏయూ అధికారులు మాత్రం దశలవారీ ప్రైవేటు కళాశాలలను తప్పించి ప్రభుత్వ కళాశాలలకు ఆయా బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు. దీనిపై ఏయూ రిజిస్ట్రార్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ముందుకు వస్తాయని భావిస్తున్నామని, ఇప్పటికే కొన్ని కళాశాలలు అంగీకారం తెలిపాయని పేర్కొన్నారు.

ఉత్సాహంగా చదరంగం పోటీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ, స్పోర్ట్స్ అండ్ రిక్రియేషన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ రంగ సంస్థల ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులకు చదరంగం పోటీలు నిర్వహించారు. డాబాగార్డెన్స్‌లోని యునైటెడ్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో శనివారం జరిపిన పోటీల్లో ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉద్యోగులు విజయం సాధించారు. విజేతలకు ఓరియంటల్ ఇన్సూరెన్స్ డీజీఎం సతీష్‌బాబు, ఆర్‌ఎంలు అంబుచెల్వన్, రుబి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

విజేతగా నిలిచిన ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉద్యోగులు

EENADU Classifieds

TO LET

COMMERCIAL

MADDILAPALEM

New 4500 Sft 3 Floors Office Commercial Space Opp: Kalabarati, Pitapuram Colony, Cellar Lift Ready to Rent. ✆ 9866431649.

MARRIPALEM

Marripalem VUDA Layout near Water Tank 2Godowns each 2000 sft & 15000 Sft for rent. ✆ 9704012866, 7760232232.

N A D

గోపాలపట్నం మెయిన్ రోడ్‌లో ఖజానా జ్యువెల్లర్స్ మేడపైన 2000 Sft లాంగ్ లీజుకు ఇవ్వబడును ఆసక్తి ఉన్నవారు సంప్ర: 9866768693.

RAMATALKIES

Commercial Space for Rent-1400 Sqft (Running Hardware Shop) Main Road Near RTC Complex, Visakhapatnam. ✆ 9030033244.

SIRIPURAM

Dasapalla Hills 3BHK Furnished Flat 2nd Floor 1550 Sft. Attached Bath Rooms, A.C., Modular Kitchen. Cont.: 9394708899.

SEETHAMMADHARA

Commercial Space 2000 Sft. for Rent at Seethammadhara NRI Road, SBI Bank, For Office / Clinics / Bank / MNC. Ph: 9014171258.

To-Let for Commercial 2600 SFt, 3rd Floor Beside AMG Hospital, Nakkavanipalem, Visakhapatnam. 9848579492, 7780396741.

2650 Sft Each Ground & 1st Floor (N/E) for Banks/ MNC/ Software Companies. Behind Krishna Mandir, Seethammadhara. ✆ 9849159217.

Long Lease 1700 Sft Comm Space Avble for Banks/ Office in G/F in Gurudwara Jn. Very Nr. to NH-5. ✆ 9966994924, 8712718287.

TAGARAPUVALASA

1200 SFT Main Road @ Vizianagaram; 1000-5000SFT @ Thagarapuvalsa Vizag for Jewellery Shop, Showroom, Banks, Offices. 3BHK Luxurious Flat @ Vizag. Contact: 7406899665

GENERAL

Office space (1000 SFT) Available at 1st Floor Satya Enclave Opp: Prince Apartment parallel lane to VIP road, VSP. Cont:9440193125.

Ramnagar Nr. Care Hospital G.Flr Comml 2500 Sft @ 1,25,000/- 1st Flr 2100 Sft 3 B/R Furnished @ 36K. ✆ 9246212671/ 9866735212.

3 BHK Dlx Furnished Flat, Golden Sands Apt, Near Ymca, Beach Road, Kirlampudi Layout Vizag. Ph: 9848947111.

చినముషిడివాడ- సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ దరి 60F' రోడ్డును ఆనుకొని 1st ఫ్లోర్ 3000, గ్రౌండ్‌ఫ్లోర్ 1200 Sft అద్దె/లీజుకి కలదు. గొడౌన్, బ్యాంకులకు,ఆఫీసులకు etc. 9848176888.

2304 S.Ft. 1st Floor
SEMI COMMERCIAL SPACE FOR LEASE
Total First Floor 2304 S.Ft. at CBM Compound, Near VIP Road, VIZAG
✆ 99495 44424

WANTED

GENERAL

శ్రీలక్ష్మిరోడ్ ట్రాన్స్‌పోర్ట్ పార్శిల్ ఆఫీసునకు వైజాగ్ సిటీ & ఆటోనగర్ పరిసర ప్రాంతంలో లారీ లోడింగ్, అన్లోడింగ్‌నకు అనుకూలంగా ఉండే 1500-2500 Sft గొడౌన్ కావలెను. ✆ 9248193946.

SECOND SALE

Office Furniture for Sale New Looking Furniture and Computers. Contact: ✆ 8905890542.

Second Hand Hotel Mgment College Furniture for Sale Office Tables & Chairs, Dias, Podiums students tables & Chairs, Pizza Oven, Stoves with gas pipe line, Steel Utensils Etc., Cont: 9885103442.

Sell& Buy Old Furniture/ Cots/ Almars/ Fridges/ Sofas etc. on your behalf Masetty &Co. Nehru Bazar, Dwk ✆ 0891-2798616, 2563759

JOBS

Req.Computer Operator/ Field Work Purpose (M) Q: Graduation Age: 35-40 Exp: Transport Field, Out Side Trucks Hire Exp. Sal: Based on Exp. Nr. Gajuwaka ✆ 9154900795

Wanted Saree Shop 1) Cashiers, System Operators Content CreatorsEditors Salegirls, Security Gards. 6304492504, 8008352727.

Shriram Finance Wanted Managers for BDM Role M/F Sly: 20K-45K. Exp in Life, Health, Motor Prefered. Ph: 9391565225.

An environmental consultancy firm in Vizag is seeking a Technical Asst with a degree in Chemical/ Civil Engineering or M.Sc. Environmental Sciences, along with working knowledge of EIA/EMP preparation & environmental regulatory processes. GIS skills and strong technical documentation abilities will be an added advantage. ✆ 9609509999.

Wanted Experienced Civil Engineers for MES & DGNP Govt. Projects. SSV Infra Projects. 9010597999. vidyasagardvp@gmail.com

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

Required Accountant (Female) Experience in GST Filing and Tally for our Granite Export Company at Vizag. ✆ 9908664521.

Wanted Accountant having Good Experience in Tally & GST. Contact: 9177254545.

Wanted Counter Salesmen (Inter/ Degree) & Helpers (Loading & Unloading) Location: Bhuvaneswari Paints (Ramatalkies & Marripalem). Ph.: 9703009555.

Wanted Lady Draughtsman Autocad Civil / Architect, Diploma/ ITI work in Auto Nagar E-Block VSP. ✆ 9948125599.

Work from home for all Retd., Sr. Citizens & House wives, Govt., & Pvt., Employees Age: 30-68 Yrs. Fixed Salary, PF. ✆ 9441757324.

Wanted PRO Marketing Executives Telecallers for Health Sector, NAD Road. Ph: 9014290619.

*Office Asst. Male Qlf: B.Com Min 1-2Yrs Exp. *Trainees (Air Conditioners) *Supervisors (Dip in Mech) Damayanti Engg. Systems Gurudwara. 9849983606/ 610

Site Supervisor/Office Assistant/ Receptionist Male/ Female with Good Communication Skills Required for a Construction Firm, Near Jagadamba Jn., Vizag. ✆ 9290016616.

Wanted Part/ Full Time Sales Executive in Reputed Real Estate Co. Lankelapalem-Sabbavaram Route, VSP. Ph.: 7377766699.

శ్రీహరిపురం పైల్స్ క్లినిక్‌లో పనిచేయుటకు క్లినిక్ అసిస్టెంట్ (లేడీస్) కావలెను. వెంటనే సంప్రదించండి. ✆ 8309200608.

Wanted staff: - Receptionist (Female) : - 2 No's, ANM : - 2 No's, Marketing Exe / PRO: - 2 No's. Ph: 89195 40800.

Wanted Sr. Accountant & Accountant With 3+Experienced in Tally with Gst/other Stat. returns. Send Resum/cont: 9959535016.

Wanted Telecallers (F), Bank Loans (PL., BL., HL., LAP.) Freshers & Experience In Loans. ✆ 7396887879.

Wanted Lady Maths Teacher for Classes VII to IX Part Time/Full Time Cont: M.S.M School. Ph: 2711649, 93915 88015

Wanted Female Accountant to work in Electrical Shop at Daba Gardens. Contact ✆ 98481 99780.

Walk-in-Interviews EPGC Mudasalova, Vizag Food & Beverage Supervisor Captain Waiters (M/F) Bar Tender Hostess (F) House Keeping, Room attendant Public area attendant, Admin Receptionist(F), Date: 16-02-26 time 10AM to 04:00 PM Call: 9154966621 email @ pgc@epgc.in walk in with updated resume & Join our Team.

Wanted Staff MNC Software Company Role: Data Analyst (Training & Placement) Q: B.Tech, Degree, MCA, MBA, 2021 to 2025 Batches only Salary: 50K ✆ 8179805919.

Urgent Required: Drafts Man Autocad & Predcr Software Qlf: Diploma & B.Tech Civil (only for female). Cont: 9603636324.

LLM/ Ph.D in Law/ M.Pharmacy/ B.Pharmacy/ MEd/ MBA Faculty/ Site Supervisor/ Engineer, Accountant Address Thagarapuvalsasa. Cont : 9491606933.

Wanted Accountants (Female) with Good Experience in Tally & M.S.Office Pay will be based on Experience. ✆ 9299352548

WANTED
ఆంధ్రప్రదేశ్‌లో నెం.1 రియల్ ఎస్టేట్ & కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు ఈక్రింది ఫుల్‌టైమ్ / పార్ట్‌టైమ్ ఉద్యోగాలకు ఆహ్వానం.
❖ డిప్యూటీ డైరెక్టర్స్ (T) - 4
❖ సీనియర్ వైస్ ప్రెసిడెంట్స్ - 6 (30k+)
❖ వైస్ ప్రెసిడెంట్స్ - 10 (15k+Sal+Commi)
మార్కెటింగ్ అనుభవం + టీమ్ ఆర్గనైజ్ చేయగలిగిన వారికి ప్రాధాన్యత. House Wives & Retired persons also apply
బి. లక్ష్మణరావు, MVP కాలనీ, VSP
✆ 7989291294

WANTED
SITE SUPERVISOR With 3+ Years Experience in Port operation activities for reputed steve dooring company
SPRINT SOLUTIONS, VIZAG Send resume on 9346505969

WANTED
★ CIVIL ENGINEERS
★ SITE SUPERVISORS
★ SAFETY ENGINEERS
★ QUALITY ENGINEERS
QLY: DIPLOMA/B.Tech
★ SUBSTATION/SWITCHYARD
Experience Required
Salary Based on Experience
Job Location : ADONI, Andhrapradesh
NANDITA CONSTRUCTIONS GAJUWAKA, VISAKHAPATNAM
Cont. 9573983444
nanditaconstructions9@gmail.com

WANTED
SBI outsourcing Agency is seeking experienced field executives for banking Activities to work in Anakapalli and Surroundings. Interested candidates can submit their resume to Ph No. 9849636969, Shraddha Solutions, 48-54-1/4, BS Layout, Visakhapatnam.

WANTED
Experienced MANAGER in full Load Transportation and ACCOUNTANT having Knowledge of PF, ESI and GST Payment of Wages CTC to work at Visakhapatnam.
UFC Pvt. Ltd.
Email: ufcpt@yahoo.com

కావలెను
SRI MAA ENTERPRISESలో కన్‌స్ట్రక్షన్ కొరకు JOB చేయుటకు
★ సూపర్‌వైజర్స్
★ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
ఆఫీసు : శీలానగర్, విశాఖ-12
7702944387
9704012409

WANTED SUPERVISOR
Salary: Approx 25k
● Should be able to speak English or Hindi
● Preferred with some basic accounts Background
● Should have 5 years of experience
✆ 8008070165
TSB CONSULTANCY, Waltair, Vsp

WANTED
❖ SUPERVISORS (M)
❖ COMP. OPERATOR (M/F)
❖ TELECALLERS (F)
❖ ACCOUNTANT (B.com, 3+years exp)
❖ MARKETING STAFF (M)
Interviews: 16th-18th Feb
GSPL, GAJUWAKA
Contact: 9491045520

టాటామోటార్స్ కమర్షియల్ వెహికల్ వర్క్‌షాప్‌లో పనిచేయుటకు మెకానిక్ హెల్పర్స్ లారీ ఎలక్ట్రీషియన్స్ సూపర్‌వైజర్స్ Exp. ఉన్నవారు కావలెను. 8977112399.

విశాఖపట్నం నందు హోటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, హౌస్‌కీపింగ్, బెల్ బాయ్స్, స్టాఫ్ కావలెను. సంప్రదించండి. ✆ 9246234599.

Wanted హెల్పర్స్ : వర్క్‌షాప్‌లో పనిచేయుటకు కార్పెంటర్స్, ఎలక్ట్రికల్, ఫ్లంబింగ్ హెల్పర్స్ కావలెను. చదువుతో ప్రమేయం లేదు @మద్దిలపాలెం. ✆ 8886655592/ 8886655538.

ఇంట్లో అన్ని పనులు చేయుటకు సీతమ్మధార దగ్గరలో ఉన్న 25 సం.లోపు పనిమనిషి కావలెను. టైమింగ్స్: ఉ.10:00- సా: 6:30. ఫోన్: 8977574803

R.K. బీచ్‌వద్ద ఇంటిలో వంటచేయుటకు బ్రాహ్మణస్త్రీ కావలెను. (50 సం.లోపు) ఉ॥ 8 గం. నుండి సా॥ 6 గం. వరకు జీతంనెలకు 20 వేలు సంప్ర: 9989366372, 9849142193

కుక్స్, బేబీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ: 10 /12 /24 గం॥లు. జీ॥ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

Male/ Female హౌస్‌కీపింగ్ స్టాఫ్ ఫ్యామిలీతో PM Palem నందు ఉన్న ఫంక్షన్ హాల్‌కు కావలెను. Ph: 9346184828

Gujarat నిస్సానగర్‌లో ఉన్న హాస్టల్‌లో పనిచేయుటకు చెఫ్, మాస్టర్ చెఫ్, హెల్పర్స్ కావలెను. మెస్ కాంట్రాక్ట్‌కి ఇవ్వబడును. సం॥ 9505701977.

ఫ్లెక్స్ ప్రింటింగ్ షాపులో - ఫొటోషాప్ డిజైనర్స్ - 2 సం॥ అనుభవం గలవారు సంప్రదించండి - అక్షర డిజిటల్ - ద్వారకానగర్, విశాఖపట్నం-16. ✆ 9290128958

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ:18k to 20K. ✆96404 00073, 98485 71888.

వైజాగ్ & భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. Qlf.: ఇంటర్, డిగ్రీ, బి.టెక్., MBA (M/F) జీ॥ 24K. Cont.: 8121847899.

విశాఖ, నరసింహనగర్‌లో రియల్‌ఎస్టేట్ ఆఫీస్‌లో కంప్యూటర్ అనుభవంగల టెలికాలర్స్ (F), మార్కెటింగ్ మేనేజర్స్/ Exe's ఆఫీస్‌బాయ్ కావలెను. 9246644499.

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్‌లో Exp. గల యువతీ/ యువకులు, గృహిణులు 30 సం॥పైబడినవారు జీతం+ ఇన్సెంటివ్స్ కలవు. 6309307426.

ప్రముఖ కంపెనీ కొరకు Female Office Admin, Telecallers కావలెను. మంచి జీతం ఇవ్వబడును. Call: 9000462226.

ప్రముఖ కంపెనీలో Dip., ITI అన్నిట్రేడ్స్ ఫ్రెష్, Exp., సూపర్‌వైజర్స్ స్టోర్స్ సిస్టం ఆపరేటర్స్. జీతం 18-32 వేలు. 8341177761, 8019647888.

విశాఖలో ప్రముఖ సెంట్రల్ కిచెన్‌లో వంటవారుతో పనిచేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్స్ కావలెను. Cell No. 9963118899.

అక్కయ్యపాలెంలో పాలసంస్థకు డ్రైవర్ కం లైన్మెన్ కావలెను. జీ. 25,000, టాక్సీనడుపుటకు డ్రైవర్ కావలెను. జీ. 20,000. 8341514979, 8341552689.

సీతమ్మధారలో ప్రముఖ సంస్థకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఫుల్ టైం/ పార్ట్ టైం కావలెను. 8790698889.

అచ్యుతాపురం ప్రముఖ గెస్ట్‌హౌస్‌లో పనిచేయుటకు ఆడ మనిషి కావలెను. జీతం: 12,000/- ఉచిత వసతి, భోజనం కల్పించబడును. ✆ 7702565000.

వైజాగ్‌లో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు సేవ చేయుటకు కేర్ టేకర్స్, ఆయాలు కావలెను. సంప్రదించండి. ✆ 7997772025.

ఇంటిపని, వంటపని, గార్డెనింగ్ చేయుటకు మనుషులు కావలెను. వసతి సౌకర్యం కలదు. రుషికొండ, వైజాగ్. ✆ 9848129992

ఆఫీస్ బాయ్ కావలెను 10th Age: 18-40 సం॥లు జీతం: 10వేలు SSR ఎంటర్‌ప్రైజెస్, ఓరా మోటర్స్, మేడ మీద రైల్వే న్యూకాలనీ. ఫోన్: 8184910100

ప్రముఖ ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుటకు ఆయాలు, వార్డు బాయ్స్, నర్సులు కావలెను. భోజనం, వసతి కలదు. ✆ 8919106992

విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలో బ్యాంకు వేల్యూర్ ఆఫీసునందు వర్కుచేయుటకు DCE/ ITI Civil (M) అభ్యర్థులు కావలెను. ✆ 9505799599.

Novetel Expo లో ఫిబ్రవరి 20, 21, 22 రియల్ ఎస్టేట్ కౌంటర్‌లో పనిచేయుటకు Female Assistant కావలెను. ✆ 9246673565.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో చేయుటకు మార్కెటింగ్ డైరెక్టర్స్, ఎగ్జిక్యూటివ్స్ లీడర్స్ కావలెను. కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 9866820859

గాయత్రి హోంకేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్సును/పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

FACULTY/ TEACHERS

Wanted Teachers for KG to 7th Class Maths, Schience, Hindi, English, Social, Chinnamusidiwada Cont: 9110723438, 9573968872.

Wanted Qualified Teachers with B.Ed for Nursary to V std. All Subjects. Salary upto 12K. Sri Shantiniketan Vidyalaya, Baji Jn. Gopalapatnam. ✆9393114073, 9550210581.

Wanted Teachers LKG-2nd: Class Teachers 3rd-5th: Maths, English, Science Social, 6th-10th: English, Hindi, Biology, Maths, Social, 1st-10th- Assistant Teachers, Geethanjali School, Nr. Polammaba Temple Pedawaltair, VSP ✆ 9704115882/ 8639915658

DRIVERS

Wanted Car Driver with Min. 5 years experience full time job. Contact: 9885552642.

Wanted Travel Experience Car Drivers. Contact: 7008284510.

పరవాడ ప్లాస్టిక్ కంపెనీకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & డ్రైవర్స్ (హెవీ/లైట్) కావలెను. జీతం: 15 నుండి 20 వేలు సంప్ర॥ 9493969749/ 9848899279.

ACCOUNTING

Wanted Accountant with Minimum 2 yrs experience Qlf: M.Com & Having Knowledge in M.S.Office, Tally, Pls Send resume to cpgvsp@rediffmail.com.

Wanted Accounts Incharge Experience 2 to 5 Yrs. for Health Sector, Working at Maharanipeta, Nr. Jagadamba Jn. 7672078018.

Learn GST, TDS, EPF, ESI returns in 9 Sundays with live examples- Institute For Accountants. ✆ 9292959527, 9640054074

CUSTOMER SERVICE

Immediate Joining For Hindi Speaking Candidates-M/F Age 18 to 32. Freshers Welcome. Role : Amazon Backend Support. Computer Knowledge Must Whatsapp Only. 7661811176.

MEDICAL

Wanted Female Pharmacist (B Pharmacy) for Kameswari Medicals, Gopalapatnam, Visakhapatnam. Cont: 9393031193.

SECURITY GUARDS

జై గణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్ ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డులు 16 మంది. డ్యూటీ 8 గం॥ W/H, జీతం నెలకు ₹ 16,500/, PF & ESI, సెక్యూరిటీ సూపర్‌వైజర్ (Ex-Service or Civil) 9 మంది, జీతం ₹ 20,000/, ఉచిత నివాసం, సబ్సిడీ భోజనం, యూనిఫాం ఉచితం ✆ 93460 01964

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

కాశీ ఛార్‌ధామ్ నేపాల్+ముక్తినాథ్ కర్నాటక, కేరళ +శబరి గంగాసాగర్+ కామాఖ్య, కులుమనాలి ద్వారకలు+జో॥ సిక్కిం, మేఘాలయ. సాయిచరణ్. ✆ 93983 36779.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్ - **మన శంకర వరప్రసాద్ గారు**
రాములమ్మ - **భర్త మహాశయులకు విజ్ఞప్తి**
తాతా - **సీతా పయనం**
సప్తగిరి - **ఫంకీ**

అక్రమ నిర్మాణం కూల్చివేత

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలం గిడిజాల రెవెన్యూ గ్రామంలో సింహాచలం-విజయనగరం రహదారికి ఆనుకుని సర్వేనెంబరు 242-1లో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని ఆనందపురం రెవెన్యూ అధికారులు శనివారం కూల్చివేశారు. తహసీల్దార్ శ్రీనుబాబు మాట్లాడుతూ.. ఇటీవల గిడిజాల గ్రామంలో ఎక్కువగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రజల ఫిర్యాదుతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

వేతనాల పెంపుపై హర్షం

పీఎంపాలెం, న్యూస్‌టుడే: 108 అంబులెన్స్ సర్వీసుల్లో పని చేస్తున్న ఈఎంటీ, పైలెట్‌లకు వేతనాలను పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై 108 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) హర్షం వ్యక్తం చేసింది. శనివారం పీఎంపాలెంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకి యూనియన్ ప్రతినిధులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపదలో ఉన్న వారికి విధి నిర్వహణలో మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని యూనియన్ అధ్యక్ష, గౌరవాధ్యక్షులు ఎస్.బంగార్రాజు, బి.శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: వివేకానంద్‌నగర్ (ఎండాడ)లో సూపర్‌మార్కెట్‌కు వెళ్లే దారిలో చెత్త కుప్పలు పేరుకుపోయాయి. **- అపార్టుమెంట్ వాసులు**
✓: చెత్త తరలించేలా చర్యలు చేపడతాం. **- రవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

?: మిథిలాపురి వుడా కాలనీ(మధురవాడ)లో తారురోడ్డు గోతులమయంగా ఉంది. **- స్థానికులు**
✓: పరిశీలించి త్వరలో రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. **- అయ్యప్పనాయుడు, జెడీ**

?: 5వ వార్డు పరిధి గణేష్‌నగర్(మధురవాడ)లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. **- చక్రిధర్**
✓: వీధి కుక్కలను సిబ్బందితో పట్టించి నివారణకు చర్యలు తీసుకుంటాం. **- రాజారవికుమార్, ఆరోగ్య అధికారి**

సురక్షిత జలం అందేనా..!

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: జీవీఎంసీ భీమిలి జోన్‌లో ప్రజలు రక్షిత తాగు నీటికి ఇబ్బంది పడుతున్నారు. జోన్‌లోని నాలుగు వార్డుల పరిధిలోని చిట్టివలస, తగరపువలస, సంగివలస, బ్యాంక్‌కాలనీ, భీమునిపట్నం, బీచ్‌రోడ్డు పరిసర ప్రాంతాల్లో దాదాపు లక్ష మంది నివసిస్తున్నారు. మూడు వార్డులకు మాత్రమే జీవీఎంసీ కొళాయిలు ఉన్నాయి. నాల్గో వార్డు బీచ్‌రోడ్డు గ్రామాల్లో పంచాయతీల హయాంలోని బోర్లు, కొళాయిలనే వినియోగిస్తున్నారు. తగరపువలస గోస్తనీ నది నుంచి సరఫరా చేస్తున్న కొళాయి నీరు ఎలాంటి ఫిల్టరైజేషన్ లేకుండా రావడంతో కొన్నిసార్లు రంగుమారి ఎర్ర బురదగా, నలకలతో ఉంటోంది. సమస్య పరిష్కారానికి వాటర్‌ట్రీట్‌మెంట్ నిర్మిస్తామని 20 ఏళ్లుగా చెప్పడం తప్ప ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని జోన్ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు విన్నపం

తగరపువలస గోస్తనీ నదిలో టి.నగరపాలెం, సామేయవలస ప్రాంతాల్లో జీవీఎంసీ నీటిబావులు ఉన్నాయి. వీటి నుంచి నీరు కొండపేట, వెంకటేశ్వరమెట్ట, తదితర ప్రాంతాల్లోని రిజర్వాయర్లకు వస్తుంది. అక్కడ బ్లీచింగ్‌తో క్లోరినేషన్ చేసి, రంగుమారితే ఆలమ్‌ను కలిపి ప్రజలకు నీటిని విడుదల చేస్తున్నారు. వర్షాలు పడితే బురదశాతం ఎక్కువగా ఉంటుంది. నలకలు, చెత్త వంటివి నీటితో పాటు వస్తున్నాయి. దీని నివారణకు తగరపువలస, చిట్టివలస ప్రాంతాల్లో వాటర్‌ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను నిర్మించాలన్న ప్రతిపాదన ఉంది. ఇక్కడ నీటిని శుద్ధి చేశాక రక్షిత తాగునీటిని ప్రజలకు అందించాలన్నది ఉద్దేశం. దీని కోసం పదేళ్ల కిందట అప్పట్లో దాదాపు రూ.5 కోట్లతో అంచనాలు రూపొందించారు. ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు.

★ గోస్తనీ నది నుంచి కొళాయిల్లో వస్తున్న నీటిని కొన్ని ప్రాంతాల్లో తాగడానికి వినియోగించడం లేదు. భీమిలిలో అత్యధికులు సొంతబోరు బావులనే తాగునీటికి వినియోగిస్తున్నారు. తగరపువలస, సంగివలసల్లోనూ మినరల్ వాటర్‌పై ఆధారపడుతున్నారు. కొళాయి నీటిని వాడుక అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శుద్ధి చేసిన సురక్షిత జలాన్ని తమకు అందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అపరిశుభ్రంగా తగరపువలస గోస్తనీ నది పరిసరాలు

గణాంకాలు ఇలా..	
వార్డులు	4
జోన్ జనాభా	98,179
పబ్లిక్ కొళాయిలు	302
ఇంటింటి కొళాయి కనెక్షన్లు	7,986
రిజర్వాయర్లు	6
పైలెట్ వాటర్ స్కీంలు	4
గొట్టపు బావులు	702

అన్నదాతకో ఐడీ.. సంక్షేమ పథకాలకు వారధి

పద్మనాభం, న్యూస్‌టుడే: అన్నదాతల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం ఏపీ రైతు నమోదు (ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్)ను తీసుకొచ్చింది. తద్వారా ప్రతి రైతుకు సంక్షేమ పథకాలు అందించాలన్న ఉద్దేశంతో 11 అంకెల గుర్తింపు సంఖ్యను కేటాయిస్తుంది.

★ ఎలా నమోదు చేసుకోవాలి: ఏపీ రైతు నమోదు సంఖ్య పొందాలంటే ఆధార్ కార్డు, భూమి పట్టాదారు పాసు పుస్తకం, 1బి, టైటిల్ డీడ్ ఇలా భూమికి సంబంధించిన రుజువు తెలిపే ఏదో ఒక పత్రం ఉంటే సరిపోతుంది. ఆధార్ కార్డుతో లింక్ అయి ఉన్న ఫోన్ నంబర్‌తో స్వయంగా రైతు ఆంధ్ర ప్రదేశ్ ఫార్మర్స్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవచ్చు. లేదా సమీప రైతు సేవా కేంద్రానికి వెళ్తే సిబ్బంది చేస్తారు.

★ ప్రయోజనాలు ఇలా..: ప్రభుత్వ పథకాలను సులభంగా పొందడానికి వీలవుతుంది. ప్రధానంగా రాయితీపై వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు, విత్తనాలు, ఎరువులు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, బ్యాంకు రుణాలు, పంటల బీమా వంటివి పొందవచ్చును.

★ ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ రిజిస్ట్రీలో ప్రతి రైతు తమ పేరు నమోదు చేసుకోవాలి. కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మంది వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. తద్వారా ప్రభుత్వ పథకాలు పొందవచ్చును.

- బి.విజయ్‌ప్రసాద్, ఏడీఏ భీమునిపట్నం

విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

పీఎంపాలెం, న్యూస్‌టుడే: చదువుతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాల్లో ప్రావీణ్యత పెంపొందించేలా విద్యార్థులను ప్రోత్సహించాలని సీపీ శంఖబ్రతబాగ్చీ అన్నారు. పీఎంపాలెం క్రికెట్ స్టేడియం సమీపంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం జరిగిన ప్రథమ వార్షికోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. సీపీ చేతులమీదుగా విద్యా, క్రీడా పోటీల విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. ఉత్తరాంధ్ర ఏజీఎం ఎం.వి.సురేష్, శ్రీచైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ సీమ, నాగేంద్ర, 6వ వార్డు తెదేపా అధ్యక్షుడు గరే గురునాథ్, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ డి.శ్రీనివాస్, ఏజీ సుభాని, అన్నాపూర్ణ, ప్రిన్సిపల్ గీతామాధురి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

పాఠశాలలో విద్యార్థుల నృత్య ప్రదర్శన

అన్నప్రసాద పథకానికి విరాళాలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి శనివారం పలువురు దాతలు విరాళాలు సమర్పించారు. నగరంలోని సీతమ్మధార ప్రాంతానికి చెందిన కె.చంద్రశేఖర్ రూ.లక్ష విరాళాన్ని చెక్కు రూపంలో ఈవో జె.వెంకటరావుకు అందజేశారు. అలాగే ద్వారకానగర్‌కు చెందిన లేజర్ సిస్టమ్స్ సంస్థ ప్రతినిధి ఎం.ప్రసాదరావు రూ.1,01,116 విరాళాన్ని నగదు రూపంలో ప్రోటోకాల్ పర్యవేక్షకుడు త్రిమూర్తులుకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

ఈవో వెంకటరావుకు విరాళం చెక్కు అందిస్తున్న దాత చంద్రశేఖర్

దాత ప్రసాదరావుకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న ప్రొటోకాల్ పర్యవేక్షకుడు త్రిమూర్తులు

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: విశాఖ శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తగరపువలస ఆదర్శనగర్ టీచర్స్‌కాలనీలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు లక్ష్మి, గిరిజా, సిబ్బంది సుమారు 210 మందికి వైద్య సేవలందించారు. 51 మందికి కంటి శుక్లాల శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు చెప్పారు. 120 మందికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. స్వచ్ఛంద సేవకుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి, ఫౌండేషన్ సిబ్బంది నర్సింగ్, విజయకుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమమే లక్ష్యం

దాకమర్రి (తగరపువలస), న్యూస్‌టుడే: పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మండల పశువైద్యాధికారి డాక్టర్ క్రాంతి కిరణ్ అన్నారు. భీమిలి మండలం జోడుమెట్టపాలెం, రామనాయుడుపేట గ్రామాల్లో శనివారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్వీఎంఏజీ సంస్థ సహకారంతో పాడి రైతులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి ముద్దాడ అప్పయ్యమ్మ, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస జాతీయరహదారి అవంతి ఇంజినీరింగ్ కళాశాల కూడలి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొండపు నర్సింహ (38) మృతి చెందినట్లు భీమిలి సీఐ తిరుమలరావు తెలిపారు. భీమిలి మండలం మూలకుద్దు గ్రామంలో బంధువుల ఇంట్లో జరిగిన పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై తిరిగి ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. స్వస్థలం విజయనగరం జిల్లా భోగాపురం మండలం దల్లిపేట గ్రామం. ఎస్‌ఐ సురేశ్‌కుమార్ కేసు దర్యాప్తు చేపట్టారు.

విద్యా ఉపకరణాల పంపిణీ

పద్మనాభం, న్యూస్‌టుడే: రేవిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దుస్తులు, బూట్లు తదితర సామగ్రి కలిగిన కిట్లును అందజేశారు. పాఠశాలలో 6 నుంచి 9 తరగతులు చదువుతున్న 105 మందికి సామగ్రితో కూడిన బ్యాగులను పంపిణీ చేశారు. నాంది ఫౌండేషన్ స్కిల్ అసోషియేట్ మొల్లి సీత, ఎస్‌ఎంసీ ఛైర్మన్ బర్ల సూరప్పుడు, కో-ఆప్షన్ సభ్యుడు మరగడ అప్పారావు, ప్రధానోపాధ్యాయుడు వి.శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉపకరణాల కిట్లుతో విద్యార్థులు

'జీవీపీ'లో ముగిసిన జాతీయ సదస్సు

సాగరనగర్, న్యూస్‌టుడే: రుషికొండ గాయత్రీ విద్యా పరిషత్ (జీవీపీ) డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాల మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో 'జాతీయ విద్యావిధానం 2020, వికసిత్ భారత్-2047 దిశగా ప్రయాణం-సవాళ్లు, అవకాశాలు' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. ముఖ్య అతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ వి.బాలమోహన్‌దాస్ హాజరయ్యారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా మెరుగైన బోధన వంటి అంశాలను తెలియజేశారు. డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ కళాశాల, జీవీపీ ప్రిన్సిపాళ్లు డాక్టర్ విజయ్‌బాబు, ప్రొఫెసర్ కె.ఎస్.బోస్, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్.రజని పాల్గొన్నారు.

మాజీ వీసీ ప్రొఫెసర్ బాలమోహన్‌దాస్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ బోస్ తదితరులు

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

అడవివరం (సింహాచలం), న్యూస్‌టుడే: సింహాచలం బీఆర్టీఎస్ రహదారిలో ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు గోపాలపట్నం ట్రాఫిక్ ఎస్‌ఐ సూరిబాబు తెలిపారు. శనివారం ఆయన తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను ఎంవీఐ మాధవితో కలిసి పరిశీలించారు. హనుమంతవాక రహదారిలోని సింహగిరి రెండో ఘాట్‌రోడ్డు నుంచి గురుకుల పాఠశాల ఎదురుగా ఉన్న కూడలి వద్ద ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ధారపాలెం నుంచి గురుకులం కూడలి వరకు ప్రతి 400మీటర్లకు ఒక వేగ నియంత్రిక ఏర్పాటు చేయాలని జీవీఎంసీకి లేఖ రాస్తామని తెలిపారు. తొలిపావంచా కూడలి, కాపుదిబ్బ, పాత గోశాల కూడలి, తదితర ప్రాంతాల్లో అతివేగం కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నట్లు గుర్తించామన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

కొమ్మాది, న్యూస్‌టుడే: మారికవలస కూడలి ట్రాఫిక్ సిగ్నల్ వద్ద సేవా రహదారి గుంతలతో దర్శనమిస్తోంది. ఐటీ హిల్స్ రోడ్ నుంచి వచ్చే వాహనచోదకులంతా ఇదే రహదారి గుండా రావాల్సి ఉండటంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. లోతైన గుంతలతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలబారిన పడుతున్నారు. రాత్రివేళ పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. అంతేగాక ఈ రహదారి గుండా ఇటీవల చిరుదుకాణాలు తొలగించగా వచ్చిన వ్యర్థాలను అక్కడి నుంచి తరలించకపోవడం, పక్కనే కాలువ మరమ్మతులకు గురై మురుగుతో నిండిపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. ఇప్పటికైనా పాలకులు స్పందించి ఆయా సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

కిర్రుకిర్రు మంటున్నాయ్!

భీమిలి బీచ్ వద్ద మరమ్మతులకు గురైన ఓపెన్ జిమ్ పరికరాలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి బీచ్ వద్ద ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లోని వ్యాయామ పరికరాలు మరమ్మతులకు గురయ్యాయి. నిర్వహణ సరిగా లేక సాధన వేళ అటు ఇటు కదులుతూ కిర్రుకిర్రుమంటూ శబ్దాలు చేస్తున్నాయి. దీంతో సాధకులు అవస్థలు పడుతున్నారు. ప్రైవేటు వ్యాయామశాలలకు వెళ్లాలంటే నెలకు రూ.500 నుంచి రూ.వెయ్యి వరకు చెల్లించాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై భీమిలి జోన్ పబ్లిక్ వర్క్స్ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ జి.సురేష్ వద్ద ప్రస్తావించగా పాడైన జిమ్ పరికరాల స్థానే త్వరలో కొత్తవి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

చెరువును తలపిస్తున్న రోడ్డు

ఆనందపురం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిలో ఆనందపురం- తగరపువలస సర్వీస్ రోడ్డులో వెల్లంకి, పెద్దిపాలెం గ్రామాల వద్ద కార్పొరేటు విద్యా సంస్థల నుంచి వచ్చిన మురుగు నీరు రోడ్డుపై తిష్ఠ వేసింది. దీంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. తీవ్ర దుర్వాసనతో అందులో నుంచే ప్రయాణించాల్సి వస్తోందని వాపోతున్నారు. తొమ్మిది నెలలుగా ఇదే పరిస్థితి. రెండు నెలల కిందట గ్రామస్థుల ఫిర్యాదుతో ప్రజాప్రతినిధుల చొరవతో ప్రైవేటు జిరాయితీ భూముల్లోకి మురుగునీటిని మళ్లించారు. ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిన గడువు ముగియడంతో మురుగు నీటిని అందులోకి రాకుండా నిలిపేశారు. దీంతో వారం రోజులుగా సర్వీస్ రోడ్డు చెరువును తలపిస్తోంది.

పేరుకుపోయిన చెత్త

సాగరనగర్, న్యూస్‌టుడే: బీచ్ రోడ్డు సాగర్‌నగర్ ప్రధాన కూడలి సమీప వంతెన దిగువ భాగంలో చెత్త పేరుకుపోయింది. ఎగువ ఎండాడ తదితర ప్రాంతాల్లోని వేలాది గృహాల నుంచి వెలువడే వాడుక నీరు ఈ మురుగు కాలువ ద్వారా తీరంలో కలుస్తుంది. ఈ క్రమంలో సముద్ర జలాలు కలుషితం కాకుండా ప్లాస్టిక్ వ్యర్థాలు నిలిచిపోయి తీరంలో మురుగునీరు మాత్రమే కలిసేలా వంతెన వద్ద జీవీఎంసీ అధికారులు ఇనుప చువ్వలు ఏర్పాటు చేశారు. దీంతో ఆయా ప్రాంతంలో వారంలో మూడుసార్లు జేసీబీ సాయంతో చెత్తను తొలగిస్తున్నారు. అయినా పరిస్థితి ఇలానే ఉంటోందని పారిశుద్ధ్య సిబ్బంది వాపోతున్నారు. ముఖ్యంగా పర్యావరణానికి హాని కలిగించేలా వ్యర్థాలను మురుగు కాలువలో వేస్తున్నారనడానికి ఇలాంటి పరిణామాలే నిదర్శనమని పేర్కొంటున్నారు.

సాగర్‌నగర్ ప్రధాన కూడలి సమీప వంతెన దిగువ భాగంలో ఇలా..

వీధి కుక్కల స్వైరవిహారం

ఎండాడ, న్యూస్‌టుడే: 8వ వార్డు పరిధి ఎండాడ 100 అడుగుల మార్గం, గొల్లల ఎండాడ, దసపల్లాలేఅవుట్, రాజీవ్‌నగర్ తదితర ప్రాంతాల్లో రాత్రి, పగలూ తేడా లేకుండా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ద్విచక్ర వాహనదారులను వెంట పడుతున్నాయి. ఈ క్రమంలో పలువురు కిందపడి గాయాలపాలవుతున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

స్టాపర్ల పైకి దూసుకెళ్లిన వ్యాన్

పీఎంపాలెం, న్యూస్‌టుడే: జాతీయరహదారిపై పీఎంపాలెం క్రికెట్ స్టేడియం కూడలిలో ఓ వ్యాన్ ప్రమాదానికి గురైంది. మధురవాడ నుంచి నగరానికి వెళ్తున్న వ్యాన్‌కు స్టేడియం కూడలికి వచ్చేసరికి హఠాత్తుగా బ్రేకులు పని చేయలేదు. దీంతో అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న సిమెంట్ స్టాపర్ల పైకి దూసుకెళ్లింది. ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. పీఎంపాలెం ట్రాఫిక్ ఎస్సై విజయ్‌కుమార్ జేసీబీ సాయంతో ప్రమాదానికి గురైన వాహనాన్ని అక్కడ నుంచి తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

పీఎంపాలెం క్రికెట్ స్టేడియం కూడలి వద్ద..

బస్ షెల్టర్లు శిథిలం.. భయం భయం

గ్రామీణభీమిలి, తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస, భీమిలి గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన బస్సు షెల్టర్లు నిరుపయోగంగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆక్రమణలకు గురికాగా, తగరపువలస, చిట్టివలస ప్రాంతాల్లో నిర్వహణ లేక శిథిలావస్థకు చేరాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దాల్సిన యంత్రాంగం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని పలువురు అంటున్నారు.

* తగరపువలస-భీమిలి రోడ్డులో గణేశ్ థియేటర్ కూడలి వద్ద, చిల్లపేట, బ్యాంకుకాలనీ, చిన బజార్ ప్రాంతాల్లో నిర్మించిన బస్ షెల్టర్లు పెచ్చులూడే స్థితితో ఉండటంతో వీటిలో కూర్చుడానికి ప్రజలు సాహసించడం లేదు. లక్ష్మీపురం, మజ్జివలస, పరిసర గ్రామాల్లో బస్‌షెల్టర్లు ఆక్రమణలకు గురవుతున్నాయి. బస్ షెల్టర్లు ఉన్నా ప్రయాణికులు గంటల తరబడి నిల్చోవాల్సి వస్తోంది. ఈ ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు పెద్దగా తిరగవు. ఆటోలు వచ్చే వరకూ ప్రయాణికులు కూర్చునేందుకు కూడా సదుపాయంగా లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా వీటిని బాగు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

అస్తవ్యస్తంగా చిల్లపేట బస్ షెల్టరు

కార్యక్రమంలో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ విశ్వవిద్యాలయం ప్రతినిధి బి.కె రామేశ్వరి, తదితరులు

ఎండాడలో శాంతియాత్ర

ఎండాడ, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పురస్కరించుకుని ఎండాడలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న 90వ త్రిమూర్తి శివ జయంతి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ప్రజాపిత బ్రహ్మకుమారీస్ విశ్వవిద్యాలయం ప్రతినిధి బి.కె రామేశ్వరి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో శాంతియాత్ర నిర్వహించారు. ఉదయం శివలింగం లక్ష్మీనారాయణ ఊరేగింపు, సాయంత్రం రుద్రాభిషేకం, సహస్ర లింగ దర్శనం, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి.

సైకిల్‌యాత్రకు స్వాగతం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా విద్యార్థులను చైతన్యపరుస్తూ రెడ్‌రోప్ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్‌యాత్ర తగరపువలస-భీమిలి రోడ్డులోని కేథరిన్ పాఠశాలకు శనివారం చేరుకుంది. పదిహేను మంది విద్యార్థులతో కూడిన ఈ బృందానికి పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు స్వాగతం పలికారు. ఈనెల 9న విజయవాడలో ప్రారంభమైన యాత్ర ద్వారా విద్యార్థులు డ్రగ్స్ వినియోగానికి బానిసలు కారాదని, ఎయిడ్స్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ బృందం సభ్యులు ప్రచారం చేస్తున్నారు.

సైకిల్‌యాత్రకు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

పేదింటి విద్యార్థులు.. క్రీడల్లో మెరికలు

మధురవాడ, న్యూస్‌టుడే: పేదింటి విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు. వివిధ పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తున్నారు. వ్యాయామ శిక్షకుల ప్రోత్సాహంతో పాఠశాల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటూ సత్తా చాటుతున్నారు మధురవాడ సునీల్‌శర్మ (వాంబే) కాలనీలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు.

★ పరుగు, హ్యాండ్‌బాల్ పోటీల్లో..: పదో తరగతి చదువుతున్న పి.రేష్మ చిన్ననాటి నుంచి క్రీడల పట్ల మక్కువ పెంచుకుంది. ఓ వైపు మంచి మార్కులతో చదువును కొనసాగిస్తూ గతేడాది నగరంలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో రెండో స్థానం దక్కించుకుంది. రాష్ట్రస్థాయి పరుగు, లాంగ్‌జంప్ పోటీల్లోనూ ద్వితీయ స్థానంలో నిలిచి పతకాలు కైవసం చేసుకుంది. అంతర పాఠశాలలు, జిల్లా స్థాయి క్రీడల్లోనూ రాణించింది.

★ ఖోఖో, అథ్లెటిక్స్‌లో రాణిస్తూ..: కె.శిరీష (తొమ్మిదో తరగతి) ప్రతిభను గుర్తించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఏడో తరగతి నుంచి ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్‌లో శిక్షణ అందిస్తున్నారు. సంబంధిత క్రీడల్లో అంతర పాఠశాలల స్థాయిలో రాణించడంతో గతేడాది జిల్లా స్థాయికి ఎంపికైంది. అథ్లెటిక్స్ జిల్లా పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచింది. త్వరలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై సత్తా చాటుతానని చెబుతోంది.

హ్యాండ్‌బాల్ క్రీడలో..: గిరిజన ప్రాంతం నుంచి వచ్చిన పి.నిరంజన్ ప్రభుత్వ వసతిగృహంలో ఉంటూ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. శారీరకంగా దృఢంగా ఉన్న బాలుడికి క్రీడలపై ఉన్న మక్కువ గుర్తించిన వ్యాయామ శిక్షకులు హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక చేశారు. దీంతో అంతర్ పాఠశాలల పోటీల్లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నాడు. అడవివరం ప్రభుత్వ పాఠశాలలో గతేడాది జరిగిన జిల్లా పోటీల్లో ప్రతిభ చాటాడు. ఖోఖో క్రీడలో సైతం రాణించి బహుమతులు సాధిస్తున్నాడు.

అమర జవాన్లకు ఘన నివాళి

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పుల్వామా ఉగ్రవాద దాడి జరిగి ఏడేళ్లు పూర్తయిన సందర్భంగా ఎండాడ మండల భాజపా శాఖ ఆధ్వర్యంలో శనివారం అమర జవాన్లకు ఘనంగా నివాళి అర్పించారు. పార్టీ వార్డు అధ్యక్షుడు జి.ఆర్.ఎస్.ఎన్.రాజు ఆధ్వర్యంలో పీఎంపాలెంలో భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ఎన్.పి.చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

భీమునిపట్నం, న్యూస్‌టుడే: పుల్వామా ఉగ్రదాడిని నిరసిస్తూ తగరపువలసకు చెందిన శ్రీ బాసర డిఫెన్స్ అకాడమీ విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి భీమిలిలో ర్యాలీ నిర్వహించారు.

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలంలో ఆర్‌ఎస్‌ఎస్, జై జవాన్, ఓఎస్‌జీ ఫౌండేషన్, దుక్కవానిపాలెంలో భాజపా నాయకుల ఆధ్వర్యంలో అమరులైన జవాన్లకు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు.

అలరించిన సంగీత విభావరి

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: మనో మెలోడీస్ ఆధ్వర్యంలో ప్రేమికుల దినోత్సవం సందర్భంగా తగరపువలస-భీమిలి రోడ్డులోని బిల్డింగ్ బ్లాక్స్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన ప్రేమ గీతాల సంగీత విభావరి అలరించింది. భీమిలి, తగరపువలస, మధురవాడ, పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు గాయకులు పాటలతో ఆకట్టుకున్నారు. అనంతరం సంస్థ అధ్యక్షురాలు మనో పల్లా ఉత్తమ గాయకులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందించారు.

భీమిలిలో పాటలను ఆలపిస్తూ...

(c) eenadu

విశాఖ తూర్పు

ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: పాతనగరం బురుజుపేటలోని కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఆస్థాన నాదస్వర డోలు కళాకారుల బృందం ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. జగదాంబకూడలి వద్దగల అంబికాబాగ్ దేవాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన ఉత్సవాలను ఈవో కె.శోభారాణి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఐవీఎల్ శాస్త్రి సంగీత సమితి వ్యవస్థాపకులు ఆకొండి వెంకటరావు శిష్య బృందం కచేరి చేసి భక్తులను ఆకట్టుకున్నారు. ఆలయ డీఈ సి.హెచ్.వి.రమణ, ఏఈ సూరిబాబు, నాదస్వర డోలు విద్వాంసుల బృందం సభ్యులు పి.దయాకర్, తిరుపతిరావు, చిన్నారావు, ఎంవీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వెలిసిన రంగులు.. కనిపించని సూచికలు..!

- పలుచోట్ల ప్రమాదకరంగా వేగనిరోధకాలు
- శాఖల మధ్య సమన్వయలోపంతో ఇబ్బందులు

పాతడెయిరీఫారం వద్ద రంగుల్లేని వేగనిరోధకం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

నగరంలో రహదారులపై వాహనాల వేగాన్ని నిరోధించేందుకు వేగ నిరోధకాలు(స్పీడ్ బ్రేకర్లు) ఏర్పాటు చేశారు. పలు ప్రాంతాల్లో వాటిపై తెలుపు రంగు లేకపోవడం, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాద కారకాలుగా మారిపోతున్నాయి. కొన్ని చోట్ల ప్రమాణాలకు విరుద్ధంగా బాగా ఎత్తుగా నిర్మించారు. దీంతో నిత్యం వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. రంగులు వేసి, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత తమది కాదంటే తమది కాదని జీవీఎంసీ, ట్రాఫిక్ పోలీసులు తప్పించుకుంటున్నారు. శాఖల మధ్య సమన్వయ లోపం చోదకుల పాలిట శాపంగా మారుతోంది.

పరిశీలనలో తేలిన అంశాలు.. ■ పదోవార్డు పాతడెయిరీఫారం కూడలి నుంచి రవీంద్రనగర్ చివరి బస్‌స్టాపు వరకు ఏడుచోట్ల వేగ నిరోధకాలు ఉన్నాయి. ఒక్కదానిపై కూడా రంగులు, హెచ్చరిక సూచికలు లేవు. దీంతో ఈ మార్గంలో కొత్తగా వచ్చిన చోదకులు వాటిని గుర్తించకలేక హఠాత్తుగా బ్రేకులు వేయడం, ఒక్కోసారి బ్రేకులు వేయలేకపోవడంతో పడిపోయి గాయపడుతున్నారు. పలుమార్లు ద్విచక్రవాహనాలు పల్టీలు కొట్టాయని చెబుతున్నారు. ఈ వేగనిరోధకాలన్నీ పోలీసుల అనుమతి లేకుండా స్థానికులు వేయించినవే.

■ తోటగరువు ఉన్నత పాఠశాల గేటు ఎదురుగా ఉన్న వేగనిరోధకాలు దగ్గరకు వస్తేగాని గుర్తించలేనంత నల్లగా ఉన్నాయి. ఎంవీపీకాలనీ రోప్‌వే వద్ద, తెన్నేటి పార్కు మార్గంలోని వేగనిరోధకాల పరిస్థితి కూడా ఇలాగే ఉంది.

■ హనుమంతువాక నుంచి ధారపాలెం వరకు గల బీఆర్‌టీఎస్ రహదారిలో పాత పందులఫారం వద్ద జీ-20 సన్నాహక సదస్సు సమయంలో ఎత్తుగా వేగ నిరోధకం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రంగువెలిసి, ప్రమాద సూచికలు పోయి ప్రమాదకరంగా ఉంది.

■ రోప్‌వే నుంచి వుడాపార్కు వరకు ఆరు చోట్ల వేసిన వేగనిరోధకాలు రహదారి కన్నా ఎత్తులో ఉండి ప్రమాదకరంగా మారాయి. జోడుగుళ్లపాలెం నుంచి రుషికొండ వరకు ఆరు ప్రాంతాల్లో రంగు వెలిసిపోయి కనిపిస్తున్నాయి.

■ **అనుమతులు లేకపోతే తొలగిస్తాం..:** బీచ్‌రోడ్డులో, బీఆర్‌టీఎస్ రహదారిలో వాహనాల వేగాన్ని నియంత్రించాలనే ఉద్దేశంతో వేగనిరోధకాలు ఏర్పాటు చేశాం. మొదట్లో కొన్ని ప్రమాదాలు జరిగినప్పటికీ ఇప్పుడు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అనుసంధాన రహదారులు, అంతర్గత రహదారుల్లో పలుచోట్ల వేగనిరోధకాలు ఉన్నట్లు గుర్తించాం. ఎక్కడైనా వాటిని ఏర్పాటు చేయాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరి. లేదంటే తొలగిస్తాం. గ్రామీణ తహసీల్దారు కార్యాలయం కూడలి నుంచి పాతడెయిరీఫారం వరకు అలాంటి వాటిని గుర్తించి గతంలో తొలగించాం.
– ప్రభాకర్, ట్రాఫిక్ సీఐ

ఆదర్శనగర్ ప్రధాన రహదారిలో..

యువ క్రికెటర్‌కు అభినందన

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ క్రికెట్ టీం అండర్-14లో ఎంపికైన యషిల్ విఘ్నేష్‌ను డీఆర్‌ఎం లలిత్ బోహ్రా అభినందించారు. యషిల్ విఘ్నేష్ తండ్రి వై.మధు రైల్వే ఉద్యోగి, రైల్వే తరఫున క్రికెటర్. విఘ్నేష్ రైల్వే క్రికెట్ అకాడమీలో శిక్షణ పొంది, విశాఖపట్నం జిల్లా క్రికెట్ సంఘం ద్వారా మంచి ఆటగాడిగా గుర్తింపు పొందాడు. త్వరలో తమిళనాడులో జరిగే అండర్-14 మ్యాచ్‌లలో పాల్గొనే అవకాశాలున్నాయి. ఈ సందర్భంగా డీఆర్‌ఎం మాట్లాడుతూ, రైల్వే క్రికెట్ అకాడమీ రైల్వే ఉద్యోగుల పిల్లలకు, యువతకు మంచి నైపుణ్యాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.

డీఆర్‌ఎం లలిత్ బోహ్రాతో క్రికెటర్ యషిల్ విఘ్నేష్

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సైనికులు, నిర్వాహకులు

ఎంవీపీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: పుల్వామా దాడిలో అమరులైన సైనికుల త్యాగాలను దేశం ఎప్పటికీ మరువదని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయవిశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి వై.సత్యనారాయణ అన్నారు. ఎంవీపీ కాలనీ ఐఐఏఎంలో శనివారం భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐఐఏఎం జనరల్ డైరెక్టర్ కృష్ణమోహన్, సత్యనారాయణరాజు, గీత, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ అవుట్‌గేట్ వద్ద శనివారం ఎస్.ఎఫ్.ఐ. కమిటీ అమరవీరులకు నివాళి అర్పించింది. ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి డి.వెంకటరమణ, కమిటీ నాయకులు సంజయ్, సతీష్, ప్రగతి, సోమేశ్, కాశీం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అంజలి ఘటిస్తున్న ఎస్.ఎఫ్.ఐ. విద్యార్థులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

స్వర్ణభారతి(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 22వ వార్డు న్యారేసపువానిపాలెం వీఐపీ రోడ్డు మలుపు సమీపంలోని గెడ్డలో మురుగు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. – మోహనరావు, వీఐపీరోడ్డు.
✓: తక్షణమే సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఎం.ఎం.టి.సి.కాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ?: 15వ వార్డు ఎం.ఎం.టి.సి. కాలనీ ఎల్ఐసీ కార్యాలయం సమీపంలో రహదారిపై చెత్త పోగులు దర్శనమిస్తున్నాయి. – భాస్కరరావు, ఎం.ఎం.టి.సి.కాలనీ.
✓: సిబ్బందితో చెత్తను తరలిస్తాం. – కిశోర్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: విశాలాక్షినగర్ పరిధి చలపతినగర్, కనకమహాలక్ష్మి నగర్‌లలో దోమలు వృద్ధి చెంది అవస్థలు పడుతున్నాం. – శంకరరావు, స్థానికులు
✓: కొండవాలు కావడంతో దోమలు అధికంగా ఉంటున్నట్లు గుర్తించాం. వెంటనే ఫాగింగ్ చేయిస్తాం. – బాయిన శ్రీనివాస్, మలేరియా అధికారి.

సుందర్‌నగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : ?: పదోవార్డు సుందర్‌నగర్ ప్రధాన రహదారిలోని వివేకానంద పార్కులో రాత్రుళ్లు ఆకతాయిలు చేరి గంజాయి, మద్యం తాగుతూ హల్‌చల్ చేస్తున్నారు. – దయానిధి, సుందర్ నగర్. ✓: నిఘా పెట్టి ఆకతాయిలపై చర్యలు తీసుకుంటాం. – మల్లేశ్వరరావు, సీఐ.

స్పందనకు వందనం

కేఆర్‌ఎంకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: 16వ వార్డు కేఆర్‌ఎంకాలనీ ప్రాంతంలో కాలువల వ్యర్థాలతో నిండిపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని శనివారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సూరిబాబు స్పందించారు. వెంటనే సిబ్బంది చేత పూడిక తీయించారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విశాలాక్షినగర్ పరిధి సంజీవ్‌నగర్ కాలనీ, ఎస్సీఎస్టీ కాలనీల్లో యూజీడీ మురుగు పొంగిపొర్లుతోందని శనివారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి ఏఈ శ్రీనివాస్ స్పందించారు. సిబ్బందితో పైపుల్లో ఉన్న అడ్డంకులు తొలగించి మురుగు పారుదల అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

పగలు వెలుగులు.. రాత్రుళ్లు చీకట్లు

ఆరిలోవ హెల్త్ సిటీలో కొన్ని వీధి దీపాలు పగలూ వెలుగుతున్నాయి. కొన్ని రాత్రుళ్లు వెలగటం లేదు. చినగదిలి నుంచి హెల్త్ సిటీకి వెళ్లే ప్రధాన రహదారిలో కొన్ని స్తంభాలకు దీపాలు బిగించలేదు. ఆరిలోవ విద్యుత్తు ఉపకేంద్రం వద్ద వీధి దీపాల నిర్వహణ సరిగా లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి దీపాల వ్యవస్థను బాగు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, టీబీ పాయింట్ (ఆరిలోవ)

దర్పణం



తాగునీటి వృథా పట్టదా?

జీవీఎంసీ 15వ వార్డు హెచ్‌బీకాలనీ నుంచి సింహగిరిపురం ప్రాంతానికి వెళ్లే మార్గంలో పైపులైనుకు లీక్ పడటంతో తాగునీరు వృథాగా పోతోంది. దీంతో ఈ ప్రాంతాల్లోని కుళాయిలకు సరఫరా తగ్గుతోందని స్థానికులు చెబుతున్నారు. రోజుల తరబడి నీరు వృథాగా పోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. సంబంధిత తాగునీటి సరఫరా విభాగ సిబ్బంది స్పందించి లీకుకు మరమ్మతులు చేయించాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం)

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు కల్పించాలని డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు కల్పించాలని సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎం.పైడిరాజు, జిల్లా సహాయ కార్యదర్శి కె.సత్యనారాయణ మాట్లాడారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే మెడికల్ మాఫియాను అరికట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో లోపాలను సాకుగా తీసుకుని ప్రైవేటు యాజమాన్యాల ఆధ్వర్యంలో అనేక ఆసుపత్రులు పుట్టుకొచ్చి రోగులను పీడిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిలిపివేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

సంగీత, సాహిత్య కార్యక్రమాలతో యువతలో మార్పు

సీతంపేట, న్యూస్‌టుడే: కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో 'భలే మంచి రోజు' పేరుతో సంగీత, నృత్య, చిత్రకళా ప్రదర్శన రామాటాకీస్ రోడ్డులోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ భవన్‌లో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి సీపీ శంఖబ్రత బాగ్చీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంగీత, సాహిత్య కార్యక్రమాలు యువతలో మార్పుకు దోహదపడతాయన్నారు. చిత్రకళా ప్రదర్శనను ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు ప్రారంభించి మాట్లాడారు. విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్ యార్లగడ్డ హేమంత్‌కుమార్ రచించిన 'నేను నా కల్పన' పుస్తకాన్ని ఆవిష్కరించారు.

అన్నప్రసాద పథకానికి విరాళాలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి శనివారం పలువురు దాతలు విరాళాలు సమర్పించారు. నగరంలోని సీతమ్మధార ప్రాంతానికి చెందిన కె.చంద్రశేఖర్ రూ.లక్ష విరాళాన్ని చెక్కు రూపంలో ఈవో జె.వెంకటరావుకు అందజేశారు. అలాగే ద్వారకానగర్‌కు చెందిన లేబర్ సిస్టమ్స్ సంస్థ ప్రతినిధి ఎం.ప్రసాదరావు రూ.1,01,116 విరాళాన్ని నగదు రూపంలో ప్రోటోకాల్ పర్యవేక్షకుడు త్రిమూర్తులుకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేష వస్త్రాలు అందజేశారు.

ఈవో వెంకటరావుకు విరాళం చెక్కు అందిస్తున్న దాత చంద్రశేఖర్

క్రమశిక్షణతోనే జీవితంలో ఉన్నతి

శివాజీపాలెం(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ సూచించారు. శనివారం పిఠాపురంకాలనీలోని కళాభారతి ఆడిటోరియంలో గురుస్థానం పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీపీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజసేవలో ముందుండాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలకు సెల్‌ఫోన్లు అలవాటు చేయకూడదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం సీపీ చిన్నారులకు పట్టాలు అందజేశారు. పాఠశాల డైరెక్టర్ ఎస్.ఖాన్, ప్రిన్సిపల్ గోపీచంద్‌బేగం, తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు అందుకున్న చిన్నారులతో సీపీ శంఖబ్రత బాగ్చీ తదితరులు

నియామక పత్రాలతో నూతన కార్యవర్గం

జిల్లా గిరిజన మోర్చా నూతన కార్యవర్గం ఎన్నిక

లాసన్స్‌బేకాలనీ (పెదవాల్తేరు), న్యూస్‌టుడే: లాసన్స్‌బేకాలనీలోని భాజపా కార్యాలయంలో శనివారం జిల్లా గిరిజన మోర్చా నూతన కార్యవర్గం నియామకం చేపట్టారు. భాజపా జిల్లా అధ్యక్షులు పరశురామరాజు ఆధ్వర్యంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు సమరెడ్డి ప్రభుదాస్ నూతన కార్యవర్గానికి నియామకపత్రాలు అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శులుగా దమ్మేటి సోమ్మగోపాల్, పల్లాసింగ్ గవాస్కర్, ఉపాధ్యక్షులుగా సోర సూర్య నారాయణ, మల్లెల బాబూరావు, దమ్మేటి కృష్ణప్రేమ్, కార్యదర్శులుగా వెంకటరమణ, నూకరాజు, కల్యాణ్, కృష్ణబాబు, కోశాధికారిగా దివ్య రోహిణిలను ఎన్నుకున్నారు.

మహాశివరాత్రికి ఆలయాల ముస్తాబు

విద్యుత్తు దీపాల వెలుగులో మల్లేశ్వరస్వామి ఆలయం

మృత్యుంజయేశ్వర స్వామి

టీబీ పాయింట్ (ఆరిలోవ), న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినానికి నియోజకవర్గంలోని శివాలయాలను ముస్తాబు చేశారు. ఆరిలోవ ముస్తఫా కాలనీలోని మల్లేశ్వరస్వామి ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. అభిషేకాలు చేయడానికి వచ్చే భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేశామని ఆలయ ధర్మకర్త కృష్ణంరాజు తెలిపారు. చినగదిలి అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయాన్ని పుష్పాలతో అలంకరించారు. ఆరిలోవ నెహ్రూనగర్‌లోని నాగలింగేశ్వర స్వామి ఆలయం, చినగదిలి సాయిబాబా ఆలయ ప్రాంగణంలోని అంబికా సమేత అమృత మృత్యుంజయేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలకు ఏర్పాట్లు చేశామని ఆలయ అధ్యక్షుడు వి.అప్పారావు తెలిపారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విశాలాక్షి నగర్ కైలాసగిరీశ్వరస్వామి, కైలాసగిరి పైన ఉన్న ఓంకారేశ్వర స్వామి ఆలయాల్లో రుద్రాభిషేకం, పూజలు నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. జోడుగుళ్లపాలెం తీరంలోని ఆత్మలింగేశ్వర స్వామికి 100 కేజీల ధాన్యంతో అభిషేకం, అలంకరణ చేయనున్నట్లు వేదపండితులు తెలిపారు. ఆదర్శనగర్, రవీంద్రనగర్ శివాలయాలలో మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, హనుమంతువాక కొండపై గల రామలింగేశ్వరాలయంలో లక్ష బిల్వార్చన, సహస్ర ఘటాభిషేకం నిర్వహించనున్నారు. నాగక్షేత్రంలో పీఠాధిపతి ప్రభాకర్ యోగి ఆధ్వర్యంలో జల, క్షీరాభిషేకాలు, లింగాష్టక, బిల్వాష్టక, విశ్వనాథాష్టక, శివార్చన నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా 16వ వార్డులోని ఉమామహేశ్వర పంచాయతన ఆలయం, ఇసుకతోటలోని శివాలయం, 22వవార్డులోని రాజరాజేశ్వరి సహిత రామలింగేశ్వర ఆలయం, హెచ్‌బీకాలనీలోని శివాలయం, జ్ఞానానంద రామనంద ఆలయంలోని శివాలయం, ఎంవీపీకాలనీలోని శివాలయాలను విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరించారు. ప్రాంగణాలను పూలదండలతో తీర్చిదిద్దారు. భక్తులు ఇబ్బందులు పడకుండా నిర్వాహకులు టెంట్లు ఏర్పాటు చేశారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: లాసన్స్‌బేకాలనీ వేంకటేశ్వరసామి ఆలయంలోని శివాలయంలో ఆదివారం ఉదయం నుంచి అభిషేకాలు, అర్చనలు జరుగుతాయని ఈవో ఆదినారాయణ తెలిపారు. అర్ధరాత్రి లింగోద్భవకాలంలో రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు చెప్పారు. పెదవాల్తేరు కాశీవిశ్వేశ్వరాలయంలో, అంగానంద ఆశ్రమంలో పూజలకు ఏర్పాట్లు చేశారు.

ఉమామహేశ్వర పంచాయతన శివాలయంలో..

కైలాస గిరేశ్వరస్వామి

విద్యుత్ దీపాల అలంకరణలో ఆదర్శనగర్ శివాలయం

లాసన్స్‌బేకాలనీలో..

వెనుకబడిన 'పది' విద్యార్థులకు రెసిడెన్షియల్ శిబిరం

ధారపాలెం (ఆరిలోవ), న్యూస్‌టుడే: చదువులో వెనుకబడిన పదో తరగతి విద్యార్థులకు రెసిడెన్షియల్ శిబిరం ఏర్పాటు చేశారు. నగరంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో వెనుకబడి ఉన్నవారిని ఎంపికచేసి శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో ప్రత్యేకంగా చదివిస్తున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి 47 మందిని ఎంపిక చేశామని, వారికి వసతి, భోజనం ఏర్పాటు చేసి, నెల రోజులు పాఠశాలలోనే ఉంచి చదివిస్తామని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరావు తెలిపారు. డీఈఓ ప్రేమ కుమార్ పర్యవేక్షణలో ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు క్షేత్ర స్థాయిలో ఉంటూ ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు పిల్లలను చదివిస్తున్నారు. 30 రోజులకు సమయపట్టిక రూపొందించి విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. మంచి ఆహారం ఇవ్వడంతోపాటు, వ్యాయామం, ధ్యానం తరగతులు నిర్వహిస్తున్నామని, క్షమశిక్షణ అలవరుస్తూ చదువుపై ఏకాగ్రత కలిగేలా కౌన్సెలింగ్ ఇస్తున్నామని గురుకుల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యాసాగర్ తెలిపారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో మొదటి సారిగా ఈ విధానం అమలు చేస్తున్నామని ఎంఈఓ సీహెచ్ రవీంద్రబాబు తెలిపారు.

రెండో రోజుకు చేరిన అతిథి అధ్యాపకుల నిరసన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: తమ హక్కుల సాధనకు ఏయూ అతిథి అధ్యాపకులు చేపట్టిన నిరసన ప్రదర్శన రెండో రోజుకు చేరుకుంది. సంఘం అధ్యక్షుడు సురేష్ మీనన్ ఆధ్వర్యంలో వీరు శుక్రవారం నుంచి విధులను బహిష్కరించి నిరసన తెలియజేస్తున్నారు. ఆయన మాట్లాడుతూ తమకు నెలవారీ వేతనాలు అందించాలని, నెలకు రూ.50వేతనం చెల్లించాలని, పదేళ్లకు పైగా పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు కాంట్రాక్టు ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. వీటిని సాధించే వారకు తమ ఉద్యమం ఆగదన్నారు.

రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న అతిథి అధ్యాపకులు

ఎస్‌కేడీ వసతిగృహంలో విద్యార్థుల ఘర్షణ

ఏయూ సమాచారం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ శ్రీకృష్ణ దేవరాయ(ఎస్‌కేడీ) వసతిగృహంలో విద్యార్థుల మధ్య వివాదం ఘర్షణకు దారితీసింది. రెండు రోజుల క్రితం రాత్రి 10 గంటల సమయంలో ఇద్దరు బయట విద్యార్థులు ఎస్‌కేడీ వసతిగృహానికి వచ్చారు. ఒక గదిలో ఉన్న విద్యార్థులతో వారికి మాటామాటా పెరిగి వివాదంగా మారింది. ఆ వివాదం కొట్లాటకు దారితీసింది. విషయం తెలుసుకున్న ఏయూ సెక్యూరిటీ సిబ్బంది అక్కడికి చేరుకుని విద్యార్థులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. అప్పటికే పెద్ద సంఖ్యలో విద్యార్థులు చేరుకోవడంతో నిలువరించడం వారికి సాధ్యపడలేదు. దీంతో సెక్యూరిటీ డీన్ ఆచార్య ఇమ్మాన్యుయేల్ రాజు 3వ పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి మద్యం తాగి వివాదానికి కారణమైన విద్యార్థులను స్టేషన్‌కు తీసుకువెళ్లారు. అనంతరం కౌన్సెలింగ్ ఇచ్చి విడిచి పెట్టినట్లు ఏయూ సెక్యూరిటీ డీన్ తెలిపారు. బయట నుంచి వచ్చిన విద్యార్థుల్లో ఒకరు ఏయూలో ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ చదువుతున్నాడని చెప్పారు.

ఆకట్టుకున్న స్పార్కిల్ వైజాగ్ ఫినాలే పోటీలు

ర్యాంప్ వాక్ చేస్తున్న మహిళలు

స్వర్ణభారతి(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: నగరంలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో శనివారం సాయంత్రం ఎలైట్ మోడల్ ఇన్‌స్టిట్యూట్, విప్ట్ సంయుక్త ఆధ్వర్యంలో టీన్, మిస్, మిసెస్, మిస్టర్ స్పార్కిల్ వైజాగ్ పేరిట 2025-26 గ్రాండ్ ఫినాలే పోటీలను నిర్వహించారు. సుమారు 150మంది పోటీల్లో పాల్గొన్నారని నిర్వాహకులు సన్ని, బుగత లక్ష్మీ తెలిపారు. మోడలింగ్‌లో ఆసక్తి ఉన్న వారిని జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. 18-50ఏళ్ల లోపు మహిళలు తెలుగుదనం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించి ర్యాంప్ వాక్ చేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు చందక కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లజోళ్లు అందజేత

సీతంపేట, న్యూస్‌టుడే: జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నారు. జీవీఎంసీ 25వ వార్డు మధురానగర్‌లో ఉన్నత పాఠశాలలో 59, ప్రాథమిక పాఠశాలలో 23 మంది విద్యార్థులకు శనివారం ఉచితంగా కళ్లద్దాలు అందించారు. జిల్లాలో సుమారు 582 పాఠశాలల్లో 61 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 3674 మందికి అద్దాలు అందించినట్లు ఆప్తాల్మిక్ ఆర్.సురేష్ తెలిపారు.

DOCUMENTS MISSING
It is informed that I, **Vijaya Rani Choppala** W/o T.V. Kamal Kiran, R/o H1, Uma Maheswari Gardens, Asilmetta, Behind Latha Hospital, Visakhapatnam have lost my **Original SSC 10th Class Certificate Marklist / Pass Certificate (Roll Number: 127243)** in Visakhapatnam.
If found please contact: **8639200298**

వాకర్స్ ఇంటర్నేషనల్ యూత్ ఛైర్మన్‌గా వంశీకృష్ణ వర్మ

ఎంవీపీకాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: వాకర్స్ ఇంటర్నేషనల్ కొత్త క్యాబినెట్- 2026 యూత్ ఛైర్మన్‌గా చింతలపాటి వంశీకృష్ణవర్మను నియమించినట్లు సంస్థ నిర్వాహకులు సి.హెచ్.శ్రీ ఇంద్రదీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. 1986లో సుంకరి ఆళ్వార్‌దాస్ స్థాపించిన వాకర్స్ ఇంటర్నేషనల్‌కు ప్రస్తుతం దేశవిదేశాల్లో 3.25లక్షల మంది సభ్యులు ఉన్నారన్నారు. 1650 శాఖలుగా విస్తరించిందన్నారు. వంశీకృష్ణ వర్మ 2018 నుంచి వాకర్స్ ఇంటర్నేషనల్‌లో వివిధ హోదాల్లో పనిచేశారన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు పి.రవిరాజు, పూర్వ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.పి.రవీంద్ర, డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ ఆర్.మహేష్ తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో తెదేపా బలోపేతానికి నాయకులు తమవంతు కృషి చేయాలని విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం తెదేపా అధ్యక్షుడు చోడె వెంకట పట్టాభిరామ్ సూచించారు. నగర పార్టీ కార్యాలయంలో శనివారం భీమిలి, విశాఖ తూర్పు నియోజకవర్గం నాయకులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కమిటీ నాయకులకు ఆయా రెండు నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పరంగా చేపట్టే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధమవ్వాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొట్ట వెంకటరమణ, బి.ఉమ, గరికిన ఎల్ల య్యకింగ్, బైరెడ్డి పోతనరెడ్డి, కె.ఉషారాణి, చెట్టుగోపి, పి.ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

నాయకులతో మాట్లాడుతున్న చోడె వెంకట పట్టాభిరామ్

పింఛనర్ల ఐక్యతతో సమస్యల పరిష్కారం

మాధవధార, న్యూస్‌టుడే: పింఛనర్లందరూ ఐక్యంగా ఉండి పోరాటాలు చేయడం వల్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకోవచ్చునని పోర్టు పింఛనర్ల సంఘం అధ్యక్షుడు చౌదిరి అప్పారావు పేర్కొన్నారు. కళింగనగర్‌లోని పింఛనర్ల సంఘం కార్యాలయంలో శనివారం సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పింఛనర్ల ప్రధాన సమస్యల్లో 70 శాతం నెల రోజుల్లో పరిష్కరిస్తామని పోర్టు యాజమాన్యం హామీ ఇవ్వడంతో ఈనెల 12న ఆరు మేజర్ పోర్టుల్లో చేపట్టాల్సిన పింఛనర్ల దేశవ్యాప్త సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశామన్నారు. ఈ సందర్భంగా పోర్టు పింఛనర్ల సంఘం ముద్రించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సంఘం సభ్యులు బి.వి.ఏ.నాయుడు, కదిరి అప్పారావులకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో పింఛనర్ల సంఘం కార్యదర్శి పులి ప్రకాశరావు పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పోర్టు పింఛనర్ల సంఘం ప్రతినిధులు

మహా శివరాత్రి శుభాకాంక్షలు

VMRDA అధికారులకు, ఇంజనీర్స్‌కు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ... ఆ శివుని దీవెనలు మీ అందరిపై ఉండాలని కోరుకుంటూ...
VMRDA CONTRACTOR
VIZAG

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం


స్వామివారి సన్నిధిలో దీపారాధన

భూసమేతుడికి ఊంజల్ సేవ

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 51వ వార్డు అప్పన్ననగర్‌లో వెలసిన భూసమేత విజయ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి ఊంజల్ సేవ నిర్వహించారు. దీనిలో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దీపాలు వెలిగించారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

‘దక్షిణం’ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: మురికివాడలు ఎక్కువగా ఉన్న విశాఖ దక్షిణ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు సహాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. అమరావతిలో శనివారం సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో ప్రధానంగా నెలకొన్న కాలుష్యం, ఇతర సమస్యల గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. 39వ వార్డు జనసేన అధ్యక్షుడు మైలపల్లి చిన్నా కుమారుడు జితేంద్ర వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి కింద రూ.8 లక్షలు ఇప్పించారు, మరో రూ.4 లక్షలు మంజూరు చేశారన్నారు.

సీఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 31వ వార్డు ఎల్లమ్మతోటలో భూగర్భ విద్యుత్తు కేబుల్ పనులు కోసం గోతులు తవ్వి మట్టితో పూడ్చడంతో రాకపోకల సమయంలో ఇబ్బందులు పడుతున్నాం. - రాజు ✓: పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. - ప్రభాకర్, ఏఈ.

అల్లిపురం, న్యూస్‌టుడే: ?: బంగారమ్మ మెట్ట పరిసర ప్రాంతాల్లో దోమలు ఉద్ధృతి బాగా పెరిగింది. మలేరియా విభాగం సిబ్బంది ఫాగింగ్ చేయడం లేదు. - చక్రవర్తి ✓: దోమల మందు ఫాగింగ్ చేసేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తాం. - డాక్టర్ కృష్ణంరాజు, ఏఎంహెచ్‌ఓ.

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 50వ వార్డు మురళీనగర్ సెక్టార్-8లో ఇళ్ల వద్దకు చెత్త సేకరణ వాహనాలు రావడం లేదు. దీంతో వ్యర్థాలు పేరుకుపోయి ఇబ్బందులు పడుతున్నాం. - పి.భాగ్యలక్ష్మి ✓: క్లాప్ వాహనాలను పంపించి వ్యర్థాలను తరలిస్తాం. - వి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

వీధి దీపాలు ఏర్పాటు

స్పందనకు వందనం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 36వ వార్డు చెంగల్‌రావుపేట వీధిలో విద్యుత్తు దీపాలు లేక అంధకారం నెలకొందంటూ పలువురు ‘ఈనాడు’లో ప్రచురితమైన వార్తలకు సంబంధిత అధికారులు స్పందించారు. శనివారం హైమాస్ట్ దీపాలు ఏర్పాటు చేశారు. స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. గుత్తేదారు ఇష్టానుసారం..

కంచరపాలెం, న్యూస్‌టుడే

సాయంత్రమైతే చాలు అక్కడి పార్కులో చిన్నారుల కేరింతలు కొనసాగుతాయి. బాలలు వివిధ రకాల ఆటలు ఆడుతుంటారు. మహిళలు, పెద్దలు కసరత్తులు చేస్తుంటారు. విద్యుత్తు వెలుగులు విరజిమ్మేలా అందుబాటులో ఉండేలా రెడ్డికంచరపాలెం గ్రీవెల్డ్ స్థలంలో జీవీఎంసీ మహా విశాఖ నగర పాలక సంస్థ సుమారు రూ.15 లక్షల వ్యయంతో పార్కు నిర్మించింది. ఇంతవరకు బాగానే ఉన్నా పార్కులో రెండు విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు ఉండటంతో పార్కుకు వచ్చేవారంతా భయాందోళన చెందుతున్నారు. ఒక ట్రాన్స్‌ఫార్మర్ చేతికందే ఎత్తులో ఉండటంతో పాటు ఆట పరికరాలు అక్కడే ఏర్పాటు చేయడంతో చిన్నారులు పొరపాటున అటు వైపు వెళ్తే ప్రమాదం జరుగుతుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు దానిచుట్టూ కనీసం రక్షణ కంచె కూడా పెట్టలేదని వారంతా వాపోతున్నారు. విద్యుత్తు స్తంభం నుంచి వచ్చే తీగలను పార్కు లోపల ఉండే చెట్టుకు చుట్టేసి వదిలేశారు. దీంతో అవి ప్రమాదకరంగా వేలాడుతూ ఎప్పుడు ఎవరిమీద పడతాయోనని పార్కుకు వచ్చే సందర్శకులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లను ఆనుకుని రెండు ఉయ్యాల బల్లలు ఏర్పాటు చేశారు. చిన్నారులు ఆ ఉయ్యాల్లో ఊగేటప్పుడు ఏమాత్రం దానికి తగిలినా పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని వాపోతున్నారు. గుత్తేదారుడు దక్కించుకున్న మొత్తాన్ని చెల్లింపుచేసేందుకు ఇష్టానుసారంగా పార్కు నిర్మాణం చేపట్టారని విమర్శలు వినిపిస్తున్నాయి. కట్టడాలు ఎంతవరకు ఉపయోగకరంగా ఉంటున్నాయో పరిశీలించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని స్థానికులు ఆక్షేపిస్తున్నారు. పార్కులో ప్రమాదాలు జరగకముందే తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని వారంతా కోరుతున్నారు.

చేతికి అందే ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఆటలాడుతున్న బాలలు

పార్కులోపల వేలాడుతున్న విద్యుత్తు తీగలు

ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: పాతనగరం బురుజుపేటలోని కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఆస్థాన నాదస్వర డోలు కళాకారుల బృందం ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. జగదాంబకూడలి వద్దగల అంబికాబాగ్ దేవాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన ఉత్సవాలను ఈవో కె.శోభారాణి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఏవీఎల్ శాస్త్రి సంగీత సమితి వ్యవస్థాపకులు వెంకటేశ్వరరావు శిష్య బృందం కచేరి చేసి భక్తులను ఆకట్టుకున్నారు. ఆలయ డీఈ సి.హెచ్.వి.రమణ, ఏఈ సూరిబాబు, నాదస్వర డోలు విద్వాంసుల బృందం సభ్యులు పి.దయాకర్, తిరుపతిరావు, చిన్నారావు, ఎంవీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కచేరి చేస్తున్న కళాకారులు

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలో అనారోగ్య సమస్యలతో బాధపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదలైన చెక్కులను ఎన్టీఆర్ ట్రస్టు ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్, నియోజకవర్గం తెదేపా బాధ్యుడు సీతంరాజు సుధాకర్ శనివారం తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ప్రజలు కష్టకాలంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో వారికి అండగా సీఎం చంద్రబాబు నిలిచారన్నారు. ప్రతిపాదనలు పంపిన వెంటనే నిధులను విడుదల చేశారన్నారు. 19 మందికి రూ.13 లక్షల మేర విడుదలైనట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉరికిటి నారాయణరావు, వి.భాస్కరరావు, కోడూరు అప్పలరత్నం, నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అర్హత పత్రాలు, చెక్కులు అందజేస్తున్న సీతంరాజు సుధాకర్, కార్పొరేటర్ నారాయణరావు తదితరులు

పింఛనర్ల ఐక్యతతో సమస్యల పరిష్కారం

మాధవధార, న్యూస్‌టుడే: పింఛనర్లందరూ ఐక్యంగా ఉండి తమ సమస్యలపై పోరాటాలు చేయడం వల్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకోవచ్చునని పోర్టు పింఛనర్ల సంఘం అధ్యక్షుడు చౌదరి అప్పారావు పేర్కొన్నారు. కోలంగనగర్‌లోని పింఛనర్ల సంఘం కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. పింఛనర్ల ప్రధాన సమస్యల్లో 70 శాతం నెల రోజుల్లో పరిష్కారం చూపిస్తామని పోర్టు యాజమాన్యం హామీ ఇవ్వడంతో ఈనెల 12వ తేదీ జరగాల్సిన ఆరు మేజర్ పోర్టు పింఛనర్ల దేశవ్యాప్త సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశామన్నారు. ఈ సందర్భంగా పోర్టు పింఛనర్ల సంఘం ముద్రించిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం జీవీఎల్ మృతి చెందిన సంఘం సభ్యులు బి.వి.వి.నాయుడు, కలిరి అప్పారావులకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పులి ప్రకాశరావు పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పోర్టు పింఛనర్ల సంఘం ప్రతినిధులు

సిగ్నల్ దీపాలకు మరమ్మతులు

మాధవధార, న్యూస్‌టుడే: నగరంలో నిర్వహించనున్న ఐవీఆర్, మిలాన్, బయాన్ సదస్సుల 70 దేశాల నుంచి ప్రతినిధులు వస్తుండటంతో ఎయిర్‌పోర్టు నుంచి మద్దిలపాలెం వరకు ఉన్న జాతీయ రహదారిని ముస్తాబు చేస్తున్నారు. డివైడర్లను నీటితో శుభ్రం చేసి వాటిని, ఎండిన మొక్కలను తొలగిస్తున్నారు. నూతన మొక్కలను నాటుతున్నారు. జాతీయ రహదారిలో ఉన్న వీధి, సిగ్నల్ దీపాలు, సీసీ కెమెరాలకు మరమ్మతులు నిర్వహించి సక్రమంగా పనిచేసేలా తగు చర్యలు తీసుకుంటున్నారు.

పంజాబు హోటల్ వద్ద సిగ్నల్ దీపాలకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

విద్యార్థులకు కళ్లజోళ్లు అందజేత

సీతంపేట, న్యూస్‌టుడే: జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నారు. జీవీఎంసీ 25వ వార్డు మధురానగర్‌లో ఉన్నత పాఠశాలలో 59, ప్రాథమిక పాఠశాలల్లోని 23 మంది విద్యార్థులకు శనివారం ఉచితంగా కళ్లద్దాలు అందించారు. జిల్లాలో సుమారు 582 పాఠశాలల్లో 61 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 3674 మందికి అద్దాలు అందించినట్లు ఆప్తాల్మిక్ ఆర్.సురేష్ తెలిపారు.

కళ్లద్దాలు అందుకున్న విద్యార్థులతో ఆప్తాల్మిక్ ఆర్.సురేష్, ఉపాధ్యాయులు

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో తెదేపా బలోపేతానికి నాయకులు తమవంతు కృషి చేయాలని విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం తెదేపా అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరామ్ సూచించారు. నగర పార్టీ కార్యాలయంలో శనివారం భీమిలి, విశాఖ తూర్పు నియోజకవర్గాల నాయకులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కమిటీ నాయకులకు ఆయా రెండు నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పరంగా చేపట్టే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధమవ్వాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొట్ట వెంకటరమణ, జి.ఉమ, గరికిన ఎల్లయ్యకిరణ్, బైరెడ్డి పోతనరెడ్డి, కె.ఉషారాణి, చెట్టుగోపి, పి.ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

నాయకులతో మాట్లాడుతున్న చోడె వెంకట పట్టాభిరామ్

మర్యాదపూర్వక కలయిక

వన్‌టౌన్, అల్లిపురం, న్యూస్‌టుడే: సమాచార, పౌరసంబంధాల శాఖ ఉప సంచాలకులు కె.సదారావు సేవలు ప్రశంసనీయమని ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య(ఏపీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు పేర్కొన్నారు. జర్నలిస్టుల సంఘం జాతీయ కార్యదర్శి జి.శ్రీనుబాబు, ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షుడు పి.నారాయణ ఇతర ప్రతినిధులు సదారావును మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

అల్లిపురం, న్యూస్‌టుడే: జర్నలిస్టుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి త్వరలో ‘చలో విజయవాడ’ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు పేర్కొన్నారు. డాబా గార్డెన్స్ దరి వీజేఎఫ్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, వైద్యం అందించాలన్నారు.

మైటీడీపీ యాప్‌పై అవగాహన

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 50వ వార్డు తెదేపా కార్యాలయంలో శనివారం ‘మైటీడీపీ’ యాప్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. యాప్ వినియోగం పట్ల కార్యకర్తలకు అవగాహన కల్పించారు. తెదేపా అధికారిక కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందని, వార్డు స్థాయిలో పార్టీ తరఫున నిర్వహించే కార్యక్రమాలను యాప్‌లో పొందుపరచాలని వార్డు అధ్యక్షుడు ఎస్.వరప్రసాద్ పిలుపునిచ్చారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సీపీ శంఖబ్రత బాగ్చీ, ఏయూ వీసీ రాజశేఖర్ తెలిపారు. నగరంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో 90వ త్రిమూర్తి శివజయంతి మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాతనగరానికి చెందిన యోగా గురువు కళాధర్‌రావు సీపీ శంఖబ్రత బాగ్చీ, ఏయూ వీసీ రాజశేఖర్ చేతులు మీదుగా పురస్కారాన్ని, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

సంపూర్ణ భగవద్గీత పారాయణం

మురళీనగర్, న్యూస్‌టుడే: శ్రీచింతామణి దత్త క్షేత్రం, గీతామృతం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మాధవధార శాంతి ల్యాండ్‌మార్క్ అపార్ట్‌మెంట్ వద్ద నముడూరి వెంకట్రావు, నాగమణి నేతృత్వంలో సంపూర్ణ సామూహిక భగవద్గీత పారాయణం నిర్వహించారు. కాలనీవాసులు సుమారు 300 మందికిపైగా హాజరై పారాయణం చేశారు. గీతామృతం ప్రతినిధి ప్రభూజీ గీతా సారాంశాన్ని వివరించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం అనంతరం ప్రసాద వితరణ చేశారు.

మాట్లాడుతున్న గీతామృతం ప్రతినిధి ప్రభూజీ

గిరిజన మోర్చా నూతన కార్యవర్గం ఎన్నిక

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: లాసన్స్‌బేకాలనీ భాజపా కార్యాలయంలో శనివారం జిల్లా గిరిజన మోర్చా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సమరెడ్డి ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శులుగా దమ్మేటి సౌమ్యా గోపిక, పల్లాసింగ్ గవాస్కర్, ఉపాధ్యక్షులుగా సోర్ల సూర్యనారాయణ, మల్లెల బాబూరావు, దమ్మేటి కృష్ణప్రేమ్, కార్యదర్శులుగా వెంకటరమణ, నూకరాజు, కల్యాణ్, కృష్ణబాబు, కోశాధికారిగా దివ్యరోహిణిలను ఎన్నుకున్నారు.

అమరవీరులకు నివాళులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: పుల్వామా, ఇతర ఉగ్రదాడుల్లో దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులకు ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళి అర్పించారు. సంఘం గౌరవ అధ్యక్షుడు భూపతిరావు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశ రక్షణలో భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న గ్రామీణ వైద్యులు ←

సంగీత, సాహిత్య కార్యక్రమాలతో యువతలో మార్పు

సీతంపేట, న్యూస్‌టుడే: కల్పన కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో ‘భలే మంచి రోజు’ పేరుతో సంగీత, నృత్య, చిత్రకళా ప్రదర్శన రామాటాకీస్ రోడ్డులోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ భవన్‌లో శనివారం నిర్వహించారు. సొసైటీ 35వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సంగీత, సాహిత్య కార్యక్రమాలు యువతలో మార్పుకు దోహదపడతాయన్నారు. యువతరం సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని సూచించారు. చిత్రకళా ప్రదర్శనను ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు ప్రారంభించి మాట్లాడారు. చిత్రకళ మనిషిలోని సృజనాత్మకతను వెలికి తీస్తుందన్నారు. విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్ యార్లగడ్డ హేమంత్‌కుమార్ రచించిన ‘నేను నా కల్పన’ పుస్తకాన్ని ఆవిష్కరించారు. పార్వతీపురం సూర్యపీఠం నిర్వాహకులు వేమకోటి నరహరి శాస్త్రి, సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ తెన్నేటి జయరాజు, దొనక జమ్మురాజు, తిమ్మరాజు నీరజాసుబ్రహ్మణ్యం, బొడ్డు కల్యాణరావు, జేవీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

‘నేను నా కల్పన’ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ, నిర్వాహకులు

ఆసుపత్రుల్లో వసతులు కల్పించాలని డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు కల్పించాలని సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎం.పైడిరాజు, జిల్లా సహాయ కార్యదర్శి కె.సత్యనారాయణ మాట్లాడారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే మెడికల్ మాఫియాను అరికట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో లోపాలను సాకుగా తీసుకొని ప్రైవేటు యాజమాన్యాల ఆధ్వర్యంలో అనేక ఆసుపత్రులు పుట్టుకొచ్చి రోగులను పీడిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిలిపివేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. పార్టీ నాయకులు కె.వనజాక్షి, కె.సత్యాంజనేయ, మన్మథరావు, నాగభూషణం, ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

గ్రామాల్లో వనితా వాకర్స్ క్లబ్ వైద్య సేవలు

మురళీనగర్, న్యూస్‌టుడే: వనితా వాకర్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం పెందుర్తి మండలం గుర్రంపాలెంలోని కల్యాణ మండపంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. క్లోవ్ డెంటల్ క్లినిక్ వైద్యులు అమూల్య, సాయితేజ, ఎంజీఎం సెవెన్ హిల్స్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రోహిత్ కల్యాణ్, విజయనగరంలోని పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్యులు జి.సాయిరాం, వరుణ్, బాలు హాజరై వైద్యసేవలు అందించారు. రక్తపోటు, మధుమేహం, ఈసీజీ, దంత, కంటి పరీక్షలు నిర్వహించారు. సుమారు 300 మంది సేవలు అందుకున్నారు. వాకర్స్ జిల్లా 101 గవర్నర్ ఆర్.ఆర్.ఎస్.మహేష్, కార్యదర్శి బలిరెడ్డి సత్యనారాయణ, పెందుర్తి సీఐ ఎస్.కె.జిలానీ, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.సుదితకుమారి, శిరీషలత, కె.భానుమతి, వి.జయప్రభాశర్మ, ప్రమీలారావు, మహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద పథకానికి విరాళాలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి శనివారం పలువురు దాతలు విరాళాలు సమర్పించారు. నగరంలోని సీతమ్మధార ప్రాంతానికి చెందిన కె.చంద్రశేఖర్ రూ.లక్ష విరాళాన్ని చెక్కు రూపంలో ఈవో జె.వెంకటరావుకు అందజేశారు. అలాగే ద్వారకానగర్‌కు చెందిన లేజర్ సిస్టమ్స్ సంస్థ ప్రతినిధి ఎం.ప్రసాదరావు రూ.1,01,116 విరాళాన్ని నగదు రూపంలో ప్రొటోకాల్ పర్యవేక్షకుడు త్రిమూర్తులుకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

ఈవో వెంకటరావుకు విరాళం చెక్కు అందిస్తున్న దాత చంద్రశేఖర్

దాత ప్రసాదరావుకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న ప్రొటోకాల్ పర్యవేక్షకుడు త్రిమూర్తులు

యువ క్రికెటర్‌కు అభినందన

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ క్రికెట్ టీం అండర్-14లో ఎంపికైన యషిల్ విఘ్నేష్‌ను డీఆర్ఎం లలిత్ బోహ్రా అభినందించారు. యషిల్ విఘ్నేష్ తండ్రి వై.మధు రైల్వే ఉద్యోగి, రైల్వే తరఫున క్రికెటర్. విగ్నేష్ రైల్వే క్రికెట్ అకాడమీలో శిక్షణ పొంది, విశాఖపట్నం జిల్లా క్రికెట్ సంఘం ద్వారా మంచి ఆటగాడిగా గుర్తింపు పొందాడు. త్వరలో తమిళనాడులో జరిగే అండర్-14 మ్యాచ్‌లలో పాల్గొనే అవకాశాలున్నాయి. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ, రైల్వే క్రికెట్ అకాడమి రైల్వే ఉద్యోగుల పిల్లలకు, యువతకు మంచి నైపుణ్యాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.

డీఆర్ఎం లలిత్ బోహ్రాతో క్రికెటర్ యషిల్ విఘ్నేష్

శివరాత్రికి శైవ క్షేత్రాలు ముస్తాబు

మాధవధార, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా మాధవధారలోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి, గాంధీనగర్ వెలిసిన స్ఫటిక లింగం, పంజాబు హోటల్ వద్ద వెలిసిన కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయాలను ముస్తాబు చేశారు. ఆదివారం తెల్లవారు నుంచి రాత్రి వరకు పూర్వక రుద్రాభిషేకాలు, ఏకవార అభిషేకాలు, సాయంత్రం జ్యోతిర్లింగార్చన, రుద్రాభిషేకం, కల్యాణం, లింగోద్భవ పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: శంకరమఠం రోడ్డు రామకృష్ణానగర్‌లోని రామలింగేశ్వర ఆలయాన్ని, శివలింగాన్ని వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించారు. ఆలయ ఈవో సురేష్‌బాబు ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు నిర్వహించనున్నారు.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: జనసేన పార్టీ ఆధ్వర్యంలో పూర్ణమార్కెట్ దుర్గాదేవి ఆలయంలో శివరాత్రి పూజలు నిర్వహించారు. జనసేన నాయకులు కోసూరు శ్రీనివాసరావు, కడవల రఘు అమ్మవారిని దర్శించుకున్నారు. స్వాములకు అన్నదానం చేశారు.

గాంధీనగర్‌లో వెలసిన స్ఫటిక లింగం

రామకృష్ణానగర్‌లోని రామలింగేశ్వర ఆలయంలో అలంకరణ

తులసి దళాలతో కనకమ్మకు పూజలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరంలోని బురుజుపేటలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారికి శనివారం సహస్ర తులసిదళార్చన పూజలు చేశారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని తులసిదళాలు, పుష్పాలు సమర్పించి పూజలు జరిపారు.

అమ్మవారి పూజల్లో పాల్గొన్న భక్తులు

▲ అమ్మవారికి సారెతో మహిళలు

వైభవంగా అమ్మవారి తొలేళ్ల వేడుక

అల్లిపురం, న్యూస్‌టుడే: అల్లిపురం దరి నీలమ్మ వేపచెట్టు అమ్మవారి ఉత్సవాల సందర్భంగా శనివారం తొలేళ్ల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకుడు జోగారావుశర్మ ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక మహిళలు సారెను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. సాయంత్రం అమ్మవారి విగ్రహాన్ని వీధుల్లో ఊరేగించారు.

108 సిబ్బంది వేతనాల పెంపుపై హర్షం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని 108 అంబులెన్సు సర్వీసుల్లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్), పైలట్ వేతనం రూ.2వేలు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని 108 సర్వీస్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు వై.రామకృష్ణరాజు పేర్కొన్నారు. శనివారం థాంక్యూ సీఎం ప్లకార్డులు పట్టుకుని ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద కృతజ్ఞతలు తెలిపారు.

థాంక్యూ సీఎం ప్లకార్డులతో 108 సిబ్బంది

మహారాజశ్రీ విశాఖపట్నం
6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
E.P. 348/2019 in O.S.220/2012
Between:
Shaik Abdul Muneer ...D.Hr
And
T. Harinarayana ...J.Dr
వేలం ప్రకటన
పైనెంబరు అమలు పిటీషన్‌లో డిక్రీ బాకీ రాబట్టు నిమిత్తం ఈక్రింది షెడ్యూలు ఆస్తిని తే. 02-03-2026దీన ఉ॥గం॥10.30ని॥ల నుండి సా॥5గం॥ల మధ్యసమయంలో శ్రీకోర్టువారి ఎదుట వేలం వేయబడును. కావున సదరు వేలంపాటలో పాల్గొనదలచిన ఆసక్తిగలవారు శ్రీకోర్టువారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాల్గొనవచ్చునని ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయడమైనది.
SCHEDULE
Office Space Number T-2 in 3rd Floor of Varanasi Megistric situated in Plot No.187-B of Dwarakanagar, covered by Block No.23, T.S. No.653 to 683, Allipuram Ward within the limits of Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam within the following boundaries:
Boundaries for the Building: East: Mohammed Mehdi Building, South: 75 feet Road, West: Central Hospital, North: Property in Plot No.176B belongs to S. Venkata Reddi.
Boundaries for the Office Space No. T-2 in 3rd Floor: East: Corridor Lift & Property belongs to the land lord of this apartment Sri Varanasi Venkateswarlu, South: Corridor & open space, West: Open space of this apartment, North: Open space of this apartment.
DHR Value : Rs. 30,00,000/-
Amin Value: Rs. 25,00,000/-
MKS ASSOCIATES
M.S. VENKATESH & M.K. SRINIVAS
M. KAUSHIK, Advocates
Visakhapatnam. Cell: 9866668494

(c) eenadu

గాజువాక
• గాజువాక • విశాఖ పశ్చిమం

అధ్యాపకురాలికి అభినందనలు

సింధియా, న్యూస్‌టుడే : 'ఉన్నత విద్యలో జ్ఞాన వ్యవస్థ అంశానికి చోటు కల్పించాల్సిన అవసరంపై జాతీయ స్థాయిలో జరిగిన చర్చలో ప్రతిభ చూపిన సెయింట్ ఆన్స్ కాలేజీ సీనియర్ అధ్యాపకురాలు వై. అనసూయదేవి ఏయూ నుంచి ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. ఈ మేరకు కాలేజీ యాజమాన్యం ఆమెకు శనివారం ప్రత్యేకంగా అభినందనలు తెలిపింది. ఏయూ ఉపకులపతి జి.పి.రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.సింహాచలం నుంచి ఆమె ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

అనసూయదేవికి ప్రశంసాపత్రాన్ని అందిస్తున్న ఏయూ అధికారులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: జీవీఎంసీ 90వ వార్డు విమాన్‌నగర్‌లో సుమారు రూ.48.50 లక్షల జీవీఎంసీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు స్థానిక వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో విమాన్‌నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు సురేశ్‌కుమార్, నాగు, బ్రహ్మేశ్వరరావు, సత్యం, శ్రీనివాస్, గణేశ్, రమేశ్, విష్ణు, పైడిరాజు, సతీశ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ రమణ

మరో అవకాశం.. మీకోసం!

- జీవో నెంబర్-45 పొడిగింపు
- భూ బాధితులకు ఊరట..!

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు ఉద్దేశించిన జీవో నెంబర్-45ను పొడిగిస్తూ కూటమి సర్కారు నిర్ణయం తీసుకోవడం భూ బాధితులకు ఊరటనిచ్చింది. సాధారణంగా ఈ జీవో గత ఏడాది ఫిబ్రవరిలో వచ్చినా డిసెంబరు 31తో గడువు ముగిసింది. ఇంకా అనేక మంది మిగిలిపోవడంతో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి దీన్ని జూన్ నెలాఖరు వరకూ పొడిగించారు.

ఏమిటి సంగతి..?: గాజువాకలో ఆరు వార్డుల పరిధిలో ఏళ్ల తరబడి ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టిన వారికి రిజిస్ట్రేషన్లు జరక్క క్రయవిక్రయాలకు అవకాశం లేకుండా పోయింది. మొత్తం 545 ఎకరాల భూముల్లోని నివాసాలు ఆంక్షల ఉచ్చులో ఉండేవి. 2017లో నాటి తెదేపా ప్రభుత్వం 301జీవో కింద 6,387 మంది ఇళ్లపట్టాలను అందజేసింది. 2023లో వైకాపా ప్రభుత్వం 71జీవోను తెచ్చి 5200 మందికి 301 జీవోను వర్తింపజేస్తూనే కన్వేయన్స్ డీడ్లు జారీ చేసింది. ఇంకా అనేక మందికి అవగాహనలేక దరఖాస్తులు చేసుకోలేదు.

గాజువాక రెవెన్యూ పరిధిలో నివాసాలు

★ ఎట్టకేలకు గత ఏడాది ఫిబ్రవరి 6న గాజువాక ఇనాం భూముల్లో ఆక్రమణల క్రమబద్ధీకరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసి జీవో నెంబరు-45ను కొత్తగా తెచ్చారు. పాత జీవో విధానాలనే కొనసాగిస్తూ 1 నుంచి 100 చ.గ. వరకూ రిజిస్ట్రేషన్ కింద రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని తేల్చారు. అంతకంటే ఎక్కువ గజాలు కలిగిన వారు సాధారణ స్థాయిలో రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

★ 400 చ.గ.లోపు క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను ఆర్డీఓ నేతృత్వంలో ఏర్పడిన కమిటీ, 401 నుంచి వెయ్యి గజాల్లోపు ఉన్న దరఖాస్తులను జాయింట్ కలెక్టర్ నేతృత్వంలోని కమిటీ పరిశీలన చేస్తుంది. దీని ప్రకారంగా వార్డు సచివాలయం, మీసేవా కేంద్రాల్లో దరఖాస్తులను స్వీకరించగా 2090 వరకూ వచ్చాయి. ఇంకా మరో 500 మంది వరకూ మిగిలి ఉన్నట్లు అధికారులు అంచనాకు వచ్చారు. దీంతో మరో అవకాశం కల్పిస్తూ జూన్ వరకూ పొడిగించడంతో మిగులు హక్కుదారులు దరఖాస్తులు చేసుకోవచ్చని గాజువాక తహసీల్దార్ బి.శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు. వార్డు సచివాలయాలు, తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందిని సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు.

ఎందరికో మేలు..: ఏళ్లతర ఇబ్బందులు పడుతున్న భూ బాధితులకు జీవో నెంబర్-45 పొడిగింపు మంచి పరిణామం. మూడున్నర దశాబ్దాలుగా హక్కుదారులు ప్రభుత్వ న్యాయం కోసం ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికల్లో కూటమి నాయకులు ఇచ్చిన హామీ ప్రకారంగా ఆక్రమణల క్రమబద్ధీకరణ పూర్తిస్థాయిలో చేపడితే పాలకులకు మంచి గుర్తింపు ఉంటుంది. ఈ ప్రభుత్వంలో ఏళ్ల నాటి చిక్కులు తొలుగుతాయన్న నమ్మకం ఉంది. –సింహాద్రి బి.సాయి, చినగంట్యాడ

వీర జవాన్లకు ఘన నివాళులు

గాజువాక, న్యూస్‌టుడే : జయభారత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అమర వీర సైనికులకు గాజువాకలో ఘన నివాళులర్పించారు. 'స్టాండ్ ఫర్ ది నేషన్' పేరుతో వివిధ కళాశాలల విద్యార్థులు తొలుత భారీ జాతీయ పతాకంతో చైతన్యనగర్ నుంచి పాతగాజువాక వరకూ ప్రదర్శన నిర్వహించారు. కార్గిల్ యుద్ధంలో తన చేతిని కోల్పోయిన జవాన్ సుభాన్ షేక్ మాట్లాడుతూ.. అమరవీర జవాన్ల పట్ల ప్రతి ఒక్కరూ కృతజ్ఞత, గౌరవంగా ఉండాలని సూచించారు. ప్రతినిధులు శ్యాం సుందర్ నేతాజీ, డాక్టర్ జీటీవీ రమేష్, అదిల్, జి.కిషోర్ కుమార్, కృష్ణకుమార్, కృష్ణయ్య, వైవీ కుమార్, చైతన్య మహిళా కళాశాల ప్రిన్సిపల్ చంద్రమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండా ప్రదర్శన

అమర జవాన్లకు నివాళులర్పిస్తున్న సంఘం ప్రతినిధులు

అగనంపూడి, న్యూస్‌టుడే : పుల్వామా దాడి ఘటనలో అమరులైన వీరజవాన్లకు శనివారం అగనంపూడి ధర్మసత్రం కూడలిలో ఘన నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీ స్వచ్ఛంద సేవాసంఘం అధ్యక్షుడు చిత్తా రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటైన కార్యక్రమంలో శ్రీ జగన్నాథ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు కరణం పైడిరాజు, భాజపా వార్డు అధ్యక్షుడు కె. తాతారావులు ముఖ్యఅతిథులుగా పాల్గొని జవాన్ల త్యాగాలను కొనియాడారు. స్థానిక నాయకులు ఎం. అప్పారావు, దేవుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

స్తంభాలు తొలగించరేం

మల్కాపురం, న్యూస్‌టుడే : పారిశ్రామిక వాడలో ఫుట్‌పాత్‌ల నిర్వహణను పూర్తిగా గాలికొదిలేశారు. కొన్నిచోట్ల పాదచారులు నడవటానికి వీలు లేకుండా ఉంది. కొన్ని చోట్ల ఫుట్‌పాత్‌లపై విద్యుత్తు స్తంభాలు నెలల తరబడి అలాగే ఉంచేశారు. దీనివల్ల నడకదారుల్లో రాకపోకలకు వీల్లేకుండా పోతోంది. వీటిని వెంటనే తొలగించాల్సిన అవసరం ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

సమస్య: గాజువాక కణితిరోడ్డు పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలి. ఈ దారిలో రాకపోకలు సాగించలేక పోతున్నాం. –అప్పలనాయుడు, గాజువాక, **సమాధానం:** ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. ఇబ్బందిలేకుండా చూస్తాం. –రాయల్ బాబు, ఇ.ఇ.

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 92వ వార్డు నరసింహనగర్‌లో వివిధపనుల నిర్వహణ అధ్వానంగా ఉంది. – రవికుమార్, నరసింహనగర్, ✓: పరిశీలించి మరమ్మతులు చేపడతాం. – గోవిందరావు, వీధి దీపాల నిర్వాహకులు, ?: జీవీఎంసీ 52వ వార్డు కరాసలో పార్కులో పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదు. – ప్రసన్నకుమార్, కరాస ✓: ప్రత్యేక చర్యలు చేపడతాం. – మూర్తి, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్

ఎట్టకేలకు పూడిక తీశారు..

స్పందనకు వందనం

గాజువాక, న్యూస్‌టుడే : కూర్మన్నపాలెం శివారు దువ్వాడ, వుడాఫేజ్, గాజువాక శివారు కాలనీల్లో వీధి కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టారు. 'ఈనాడు'లో మురుగు సమస్యపై వచ్చిన వార్తలకు జీవీఎంసీ సిబ్బంది స్పందించారు. అదనపు సిబ్బందితో ఆయా చోట్ల స్పెషల్ డ్రైవ్ చేపట్టడంతో నివాసితులు ఊరట చెందారు.

ఘనంగా కూరగాయల దినం

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక 67వ వార్డులో రాయల్ స్టార్‌ప్లే స్కూల్లో శనివారం చిన్నారుల కూరగాయల దినం ఘనంగా నిర్వహించారు. బాలబాలికలు రకరకాల కూరగాయల ఆకృతులను ధరించి ఆటపాటలతో సందడి చేశారు. పాఠశాల డైరెక్టర్ పి.భాస్కరరావు కూరగాయల ఉపయోగాలు, పోషకాలను వివరించారు. పాఠశాల సిబ్బంది సత్యవతి, సరోజిని, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

వేడుకలో పాల్గొన్న చిన్నారులు

బాలలకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : అక్కిరెడ్డిపాలెం హైస్కూల్ బాలికలకు నాంది ఫౌండేషన్ నజీకల్ ఆధ్వర్యంలో శనివారం స్పోర్ట్స్ కిట్లు, విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. హెచ్ఎం ఎంఎల్ఎస్ కాంతం, గ్రామ పెద్దలు బొద్దు రమణ, సంధ్యారాణి నూకరాజు, అంజి, అమ్మాజీ చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని వీరు పిలుపునిచ్చారు.

స్పోర్ట్స్ కిట్లతో బాలలు

వరసిద్ధి వినాయక ఉత్సవాలు

గాజువాక, న్యూస్‌టుడే : కైలాసనగర్‌లోని వరసిద్ధి వినాయక ఆలయ ఉత్సవాల్లో భాగంగా శనివారం పుస్తక గణపతిగా స్వామి వారు పూజలందుకున్నారు. జలాభిషేకం, ప్రతిష్ఠా జపహోమం జరిపారు. చిన్నారులు సామూహిక పూజల్లో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, కార్పొరేటర్ ఇమ్రాన్‌లు పాల్గొన్నారు. ఆలయ ప్రతినిధులు బొమ్మం శ్రీనాథ్, ధర్మకర్త జగన్మోహనరావులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

గోపాలపట్నం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెంలో శ్రీగణపతి, అయ్యప్ప సహిత విజయదుర్గ ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు, దుర్గాహోమాలు నిర్వహించారు. సాయంత్రం పరిసర, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సీతారాముల తీర్థం...: జీవీఎంసీ 91వ వార్డు పాతగోపాలపట్నంలో శ్రీసీతారాముల తీర్థమహోత్సవం శనివారం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, తిరువీధి ఉత్సవం చేపట్టారు. సాయంత్రం తీర్థం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పశ్చిమ జనసేన నాయకులు బెహరా భాస్కరరావు పాల్గొన్నారు.

మహా శివరాత్రికి సర్వం సిద్ధం

అలంకరణలో శివయ్య


పుష్పాలంకరణలో కొండమల్లేశ్వరుడు

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే : మహా శివరాత్రి ఉత్సవాలకు గాజువాక పట్టణంలో పలుచోట్ల శివాలయాలు ముస్తాబయ్యాయి. ఆదివారం ఉదయం నుంచే పెదగంట్యాడ బాలచెరువు, దుర్గవానిపాలెం ఉమారామలింగేశ్వరస్వామి, కణితిరోడ్డులోని వీరభద్రేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరగనున్నాయి. రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో మహా రుద్రాభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

మల్కాపురం, న్యూస్‌టుడే : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పారిశ్రామిక ప్రాంతంలోని శివాలయాల్లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తెల్లవారుజాము నుంచే రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు, రాత్రి జాగరణలో భాగంగా భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

జ్యోతిర్లింగాల ప్రదర్శన ప్రారంభం

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడిలోని దివ్యజ్యోతి భవనంలో ప్రజాపిత బ్రహ్మకుమారీ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనను సంస్థ జిల్లా ఇన్‌ఛార్జి బి.కె. వేణి ప్రారంభించారు. సంస్థ ప్రతినిధులు బి.కె సోమేశ్వరి, లక్ష్మణ్, రామకోటి, రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో ఏర్పాటు చేసిన జ్యోతిర్లింగాలు

అంగన్‌వాడీ కేంద్రాలకు ఆరోగ్య రక్ష సామగ్రి

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం మహిళా శిశు సంక్షేమశాఖ ఆరోగ్య కిట్లు పంపిణీ చేసింది. ఇప్పటికే భవనాలకు రంగులు, ప్రీస్కూల్ పుస్తకాలు, స్కూల్ కిట్లు, మినీ అంగన్‌వాడీల స్థాయి పెంపునకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తాజాగా చిన్నారులకు అవసరమయ్యే ఆరోగ్య రక్ష కిట్లు కూటమి ప్రభుత్వం అందించింది. సింహాచలం, మల్కాపురం, సెక్టార్ పరిధిలోని గోపాలపట్నం, ఎన్ఏడీకూడలి, మర్రిపాలెం, కంచరపాలెం, కొత్తపాలెం, కరాస తదితర ప్రాంతాల్లోని 63 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఏడు మాసాల నుంచి ఏడాది లోపు పిల్లలు-1134 మంది, ఒకటి నుంచి మూడేళ్ల-4115 మంది, మూడు నుంచి ఆరేళ్ల లోపు 1060 మంది చిన్నారులు ఉన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం ద్వారా ఆసరమైన కొనుగోలు చేసి సమకూర్చారు. ఇందులో 11 రకాల మందులు ఉన్నాయి. ఇవి పిల్లలకు వచ్చే సాధారణ వ్యాధులు, జలుబు, దగ్గు లాంటి రుగ్మతల నివారణకు వినియోగించనున్నారు.

దీక్షలకు సిటూ మద్దతు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : పోర్టు ఆసుపత్రి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నగరంలో జరుగుతున్న రిలే దీక్షలకు పోర్టు సిటూ ప్రధాన కార్యదర్శి జీటీపీ ప్రకాశ్ మద్దతు ప్రకటించారు. దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రం కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని, దీన్ని కార్మిక వర్గం తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

పేద కుటుంబాలకు సాయం

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పరిధి పెదమడక కాలనీకి చెందిన రెండు నిరుపేద కుటుంబాలకు శనివారం సర్వహిత ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సాయం అందించారు. ట్రస్టు పూర్వ అధ్యక్షుడు గంధోళి నర్సింగరావు, వరలక్ష్మి దంపతుల ఆర్థిక సాయంతో ఆయా కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసరాలు కొనుగోలు చేసి అందజేశారు. ట్రస్టు వ్యవస్థాపకుడు గుదే సుశీల గజేంద్రరావు, ప్రతినిధులు ఎం. మస్తాన్‌రెడ్డి, కె.హనుమంతురావు, రామఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

'వైకాపా పాపాలు ప్రజల్లోకి..'

గాజువాక: నెయ్యి కల్తీ వ్యవహారాన్ని సిట్ నిగ్గుతేల్చినా వైకాపా నాయకులు ఇంకా బుకాయిస్తూ కూటమి ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, కార్యకర్తలు వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ స్పష్టం చేశారు. శనివారం గాజువాక పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతి లడ్డూ వ్యవహారంలో వారి పాపాలు తేటతెల్లమయ్యాయన్నారు. టీఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు విల్లా రామ్మోహన్, నాయకులు అనంత లక్ష్మి, గణపతి, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

WANTED
AUTOCAD
(DRAWINGS) PERSON
EVER GREEN FILTERS
Plot No.31, F-Block,
Autonagar, Vizag
9849994128

యార్డు తరలించకుంటే ప్రజాపోరు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఇళ్ల మధ్య చెత్త బదిలీ కేంద్రాన్ని తరలించేవరకూ పోరు ఆపేదిలేదని ఇంటక్ జాతీయ కార్యదర్శి ఎం. రాజశేఖర్ స్పష్టం చేశారు. శనివారం స్వతంత్రనగర్ చెత్తకేంద్రం వద్ద పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిరసన, వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఆందోళనకారులు ప్లకార్డులు ధరించి నినాదాలతో హోరెత్తించారు. కార్పొరేటర్ గంధం శ్రీనివాస్, పోరాట కమిటీ నాయకులు శంకరనారాయణ, ఎం.మురళీ, ఎం. రాంబాబు, పితాని భాస్కర్, వైదా నారాయణ రావు, డి.రమణ, తెంటు సత్యనారాయణ, భాస్కర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో మాట్లాడుతున్న జాతీయ ఇంటక్ కార్యదర్శి రాజశేఖర్

ప్రశాంతంగా హిందీ ప్రవేశిక పరీక్ష

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గాంధీనగర్‌లోని బాలవికాస్ భారతదేశం పాఠశాలలో దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆధ్వర్యంలో ప్రవేశిక పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వచ్చే సెప్టెంబరులో పరీక్షలకు హాజరు కావాలనుకునేవారు మే 31లోగా పేర్లు నమోదు చేసుకోవాలని పరీక్ష కేంద్రం నిర్వాహకులు ఎం.బాబూరావు, ప్రచారక్ లక్ష్మీకుమారి తెలిపారు.

పరీక్ష రాస్తున్న బాలలు

బాధితుడితో వైద్య బృందం

శస్త్రచికిత్స విజయవంతం

గాజువాక, అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ 17 ఏళ్ల యువకుడికి కిడ్నీ గాయానికి షీలానగర్‌లోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా చికిత్స చేశారని ఆసుపత్రివర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఆసుపత్రి యూరాలజిస్టు డాక్టర్ సందీప్ మహేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. అనకాపల్లికి చెందిన రవిచంద్రకుమార్(17) రోడ్డు ప్రమాదం అనంతరం కడుపునెప్పితో ఆసుపత్రిలో చేరగా సమగ్ర పరీక్షలు నిర్వహించారు. అతని కిడ్నీలో మూత్ర సేకరణ భాగం, యూరేటర్ మధ్య పూర్తిగా విభజన జరిగినట్లు గుర్తించారు. డూప్లెక్స్ కిడ్నీలో గాయం సంభవించడాన్ని గమనించి డాక్టర్లు మురళీకృష్ణ, శివసాయి, భరద్వాజ ప్రత్యేక శ్రద్ధతో శస్త్రచికిత్స విజయవంతంగా చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం బాధితుడు కోలుకున్నట్లు తెలిపారు.

శాశ్వత బస్‌స్టాప్‌కు వినతి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : జాతీయ రహదారి వడ్లపూడి వద్ద రిక్వస్ట్ బస్టాప్‌ను శాశ్వత స్టాప్‌గా మార్చాలని 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ వార్డు నాయకులు విజయరామరాజు, బి.ప్రకాష్, బి.రాజన్‌రాజులు విశాఖ స్టీల్ సిటీ డిపో సీఐ కేకే రావుకు వినతిపత్రం అందజేశారు. వడ్లపూడిలో దివ్యాంగులకు శిక్షణ ఇచ్చే భవిత కేంద్రానికి పిల్లలను తీసుకొని వచ్చే తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వడ్లపూడిలో అన్ని బస్సులు నిలిపేలా కృషిచేయాలని కోరారు.

విశాఖ స్టీల్‌సిటీ డిపో అధికారి కేకే రావుకు వినతి పత్రం అందజేస్తున్న 87వ వార్డు కార్పొరేటర్ జగన్

వదిలేస్తే ఎలా..?

దర్పణం

పెదగంట్యాడలోని పాత పీహెచ్‌సీ భవనం శిథిలావస్థకు చేరుకుని దిక్కులు చూస్తోంది. ఏళ్లతరబడి దీన్ని పట్టించుకున్న వారులేక అధ్వానంగా తయారైంది. నాలుగు దశాబ్దాల క్రితం అప్పటి వైద్యఆరోగ్యశాఖ పీహెచ్‌సీ భవనాన్ని నిర్మించగా.. పదేళ్ల క్రితం జీర్ణావస్థకు చేరుకోవడంతో దాన్ని ఖాళీ చేసి పక్కనే మరో భవనాన్ని నిర్మించారు. ప్రస్తుతం వైద్య సేవలు కొత్త భవనంలోనే కొనసాగుతున్నాయి. పాత భవనాన్ని గాలికి వదిలేయడంతో అందులో విష సర్పాలు, పందులు సంచరిస్తూ వాతావరణాన్ని పాడు చేస్తున్నాయి. పీహెచ్‌సీకి వచ్చే వారంతా బితుకుబితుకుమంటున్నారు. ఈ భవనాన్ని తొలగించి అదనపు వసతులు అందుబాటులోకి తెస్తే పీహెచ్‌సీకి ఉపయుక్తంగా ఉంటుందని పలువురు గుర్తు చేస్తున్నారు. - పెదగంట్యాడ, న్యూస్‌టుడే

చెత్తతో చింత..!

ఫోకస్

చెత్త బదిలీ కేంద్రాన్ని తరలించాలంటూ 76వ వార్డు బాధిత నివాసితులు చెత్తకేంద్రం వద్ద ఆందోళనల నేపథ్యంలో గాజువాకలో చెత్త డంపింగ్ సమస్యగా మారింది. దీంతో పారిశుద్ధ్య సిబ్బంది ఎక్కడా చోటులేనట్లు పలువార్డుల్లో ఇళ్ల మధ్య ఖాళీస్థలాలు, గ్రీన్‌బెల్టు జాగాల్లో వాహనాల్లో తెచ్చి పోస్తున్నారు. ప్రతి వార్డులోనూ ఇదే పరిస్థితి ఉంటోంది. చెత్త కేంద్రాన్ని తరలించాలన్న డిమాండుతో ఆందోళనకారులు క్లాప్ వాహనాలను యార్డులోకి వెళ్లనీయడం లేదు. రోజూ సేకరిస్తున్న 300 టన్నుల చెత్త ఎక్కడ పోయాలో తెలియక సిబ్బంది ఖాళీ స్థలాల్లో పోసి చేతులు దులిపేసుకుంటున్నారు. పార్కులు, గెడ్డలు, రోడ్లపై వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. - పెదగంట్యాడ, న్యూస్‌టుడే

ఉపాధి కోసం వచ్చి.. ఊపిరి తీసుకుని..

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఉపాధి కోసం కుటుంబంతో సహా ఊరు కాని ఊరు వచ్చిన ఆదినారాయణ.. పాత ఇనుము కొనుగోలు చేసే విషయంలో మోసపోయి ఊపిరి తీసుకున్నాడు. దీనికి సంబంధించి అచ్యుతాపురం సీఐ చంద్రశేఖరరావు, ఎస్సై వెంకటరావు కథనం ప్రకారం.. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన **రాగల ఆదినారాయణరెడ్డి** (45) మూడేళ్ల క్రితం అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఉపాధి కోసం వలస వచ్చాడు. ఇక్కడ సెజ్ ఉండడంతో, నిర్మాణ రంగం వేగంగా విస్తరించడంతో ఇతని వ్యాపారం బాగా జరిగింది. ఈ సమయంలో ఒక మోసగాడు ఇతని వద్దకు వచ్చాడు. తాను షీలానగర్ వద్ద నిర్మాణంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రి వద్ద గుమస్తాగా పనిచేస్తున్నానని.. అక్కడ 200 టన్నుల పాత ఇనుము ఉందని చెప్పాడు. దీనిని విక్రయిస్తానని నమ్మించి అక్కడికి తీసుకెళ్లి చూపించాడు. మొత్తం ఇనుమును రూ. 15 లక్షలకు విక్రయిస్తానని అడ్వాన్స్‌గా రూ. 3.75 లక్షలు చెల్లించాలన్నాడు. ఈనెల 5న ఆ ఇనుము తెచ్చేందుకు లారీని తీసుకెళ్లగా.. గాజువాకలో ఒక వేబ్రిడ్జి వద్ద ఖాళీ లారీని బరువు వేయించిన తరవాత ఈఎస్ఐ ఆసుపత్రికి రావాలని చెప్పి ఒప్పందం చేసుకున్న డబ్బులు తీసుకొని ఆ మోసగాడు పరారయ్యాడు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా ప్రయోజనం లేకపోగా.. సమీపంలో విచారణ చేశారు. అటువంటి వారు లేరని తెలియడంతో గాజువాక పోలీసులను ఆశ్రయించారు. సీసీ కెమెరా ఫుటేజీ తీసుకురావాలని, నగదు చెల్లింపు వివరాలు ఇవ్వాలని పోలీసులు చెప్పారు. జీవితంపై విసుగు చెందిన నారాయణ అదేరోజు ఆత్మహత్యాయత్నం చేశాడు. విషయం తెలిసి వెంట వెళ్లినవారు వారించి ఇంటికి తీసుకెళ్లారు. కుటుంబసభ్యులు వారించడంతో సాధారణంగా ఉన్నట్లు ఉండి శనివారం మధ్యాహ్నం అచ్యుతాపురంలో దుకాణం లోపల ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన బంధువులు సమీపంలో ఉండే ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం లేకపోయింది. మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. భార్య వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఒరిగిపోయినా.. పట్టించుకోరా..!

మల్కాపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 40వ వార్డు గాంధీగ్రాం షిప్‌యార్డు వాల్‌చంద్ హీరాచంద్ విగ్రహం కూడలిలో.. ప్రధాన సేవా రహదారికి ఆనుకొని ఉన్న విద్యుత్తు స్తంభాలన్నీ ఓ పక్కకు ఒరిగిపోయి ఉన్నాయి. పడిపోయే ప్రమాదం ఉంది. అధికారులు పట్టించుకొని సరిచేయాల్సిన అవసరం ఉంది.

ఆలయ పునర్ నిర్మాణానికి చర్యలు

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పరిధి కొండయ్యవలస కాలనీవాసుల ఆరాధ్య దేవత శ్రీ బంగారమ్మ తల్లి ఆలయ పునర్ నిర్మాణానికి స్థానికులు సమాయత్తమయ్యారు. శనివారం ఆలయం వద్ద సమావేశమై నమూనాను ఆవిష్కరించారు. నూతన ఆలయ అంకురార్పణను వచ్చే నెల 5న చేపట్టాలని నిర్ణయించారు. స్థానిక నాయకులు జి. మోహన్, పట్టా రామఅప్పారావు, ఎం. సత్యనారాయణ, విందుల పాపారావు, ఎం.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నమూనాను ఆవిష్కరిస్తున్న స్థానికులు

(c) eenadu

ఈనాడు విజయనగరం

ఆదివారం ఫిబ్రవరి 15, 2026

జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన రద్దు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 21న చీపురుపల్లిలో పర్యటించే అవకాశం ఉందని జిల్లా యంత్రాంగానికి సమాచారం రావడంతో జేసీ సేధు మాధవన్ శనివారం పలు ప్రాంతాలను పరిశీలించారు. విజయనగరం- పాలకొండ రోడ్డుకు ఆనుకుని ఆంజనేయపురంలో, జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెలీప్యాడ్‌లు సిద్ధం చేసేందుకు ఆలోచించారు. బహిరంగసభ ఏర్పాటుకు ప్రాంతీయాసుపత్రి ప్రాంగణం, ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఖాళీ స్థలాన్ని చూశారు. సీఎం పర్యటన చీపురుపల్లిలో లేదని మధ్యాహ్నం సమాచారం రావడంతో ఏర్పాట్లు నిలుపుదల చేశారు.

ప్రాంతీయాసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న జేసీ సేధుమాధవన్

సంజీవయ్య జయంత్యుత్సవం

ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ఉమ్మడి ఏపీ తొలి దళిత ముఖ్యమంత్రి దివంగత దామోదరం సంజీవయ్య 105వ జయంత్యుత్సవాలను సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. సంయుక్త కలెక్టర్ సేధు మాధవన్ ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఉప సంచాలకురాలు అన్నపూర్ణ, గృహనిర్మాణశాఖ పీడీ మురళీమోహన్, మార్క్‌ఫెడ్ జిల్లా ప్రబంధకుడు వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

దేవాలయాల వద్ద పటిష్ఠ బందోబస్తు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రామతీర్థం, పుణ్యగిరి, సంగం వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ దామోదర్ తెలిపారు. ఈ దేవాలయాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వెయ్యిమందితో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. సేవాదళ్ పేరుతో కొంత మందిని ప్రత్యేకంగా నియమించామన్నారు. నదులు, కాలువలు, కోనేరు, సముద్ర స్నానాలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విలువైన ఆభరణాలు వేసుకుని రావద్దన్నారు. ఆపద వస్తే వెంటనే పోలీసు కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలన్నారు. అన్ని ఆలయాల వద్ద సీసీ కెమెరాలు, లైటింగ్ ఏర్పాటు చేశామన్నారు. రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు. జిల్లా మొత్తం నలుగురు డీఎస్పీలు, 16 మంది సీఐలు, 55 మంది ఎస్సైలు/ఆర్ఎస్సైలు, 160 మంది ఏఎస్సైలు/ఆర్ఎస్సైలు, హెచ్‌సీలు, 500 మంది కానిస్టేబుళ్లు, 140 మంది హోమ్‌గార్డులు, 40 మంది ఎస్డీఎఫ్ సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎంఎస్పీలు బందోబస్తు నిర్వహణలో పాల్గొంటారని చెప్పారు.

మార్చురీ గది ఉన్నా..

మృతదేహాలను రిఫర్ చేయాల్సిందే!

గజపతినగరం ఆసుపత్రి.. రూ.17 కోట్లతో నిర్మించిన 100 పడకల భవనాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రితో కలిసి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఇటీవలే ప్రారంభించారు. మార్చురీ (శవాగారం) కూడా కొత్తగా నిర్మించారు. కాకపోతే ఒకటే సమస్య.. మార్చురీ గది ఉన్నా అయిదేళ్లుగా మృతదేహాలను విజయనగరం ఆసుపత్రికి తరలించక తప్పడం లేదు. ఫ్రీజర్లు లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. సమస్యను ఆసుపత్రి పర్యవేక్షకుడు జగదీష్ వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారులకు నివేదిక పంపామన్నారు. **– న్యూస్‌టుడే, గజపతినగరం**

ప్రగతి మార్గం.. సంక్షేమమే లక్ష్యం

ఈనాడు, విజయనగరం, న్యూస్‌టుడే, పార్వతీపురం

రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర శాసనసభలో శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా వాసుల్లో ఆశలు రేకెత్తిస్తోంది. హామీలు అమలు చేస్తూ.. సంక్షేమాన్ని ప్రజల దరి చేరుస్తూ.. ప్రగతికి సోపానంలా నిలుస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఊతంతో సాగునీటి, వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రాధాన్యం ఇచ్చింది. సాంకేతిక నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించి.. విద్య, వైద్యం, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి వంటి కీలక రంగాలకు కేటాయింపులు పెంచింది.



సాగునీటి, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యం

రాష్ట్ర బడ్జెట్‌లో రెండు జిల్లాలకు ప్రయోజనం

100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి: కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని విజయనగరంలో వంద పడకల ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించనున్నారు. బడ్జెట్‌లో కార్మిక శాఖకు రూ.735 కోట్లు కేటాయించారు. ఇక్కడి ఆసుపత్రికి సుమారు రూ.60 కోట్లు విడుదల చేసే అవకాశం ఉంది.

వైద్య కళాశాలకు ఊతం: రాష్ట్రంలోని ఏడు నూతన వైద్య కళాశాలల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు రూ.250 కోట్లు కేటాయించారు. విజయనగరం కళాశాలకు సుమారు రూ.35 కోట్లు విడుదలకు ఆస్కారముంది.

అక్షరాభివృద్ధికి అండ...

జేఎన్‌టీయూ-జీవీకి బడ్జెట్‌లో రూ.9 కోట్లు కేటాయించారు. దీంతో విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించనున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు రూ.770 కోట్లు కేటాయించారు. ఉభయ జిల్లాల్లోని 12 డిగ్రీ కళాశాలల్లో నూతన భవనాలు మంజూరు చేసే అవకాశం ఉంది.

తోటపల్లికి రూ.47.80 కోట్లు..

తోటపల్లి ప్రాజెక్ట్‌కు మొత్తం రూ.47.80 కోట్లు కేటాయించారు. ఇందులో పనులకు రూ.32 కోట్లు, భూసేకరణకు రూ.6.75 కోట్లు, ఆర్‌అండ్‌ఆర్‌కు రూ.9.06 కోట్లు.. తారకరామ తీర్థసాగర్ పనులకు రూ.35 కోట్లు, భూసేకరణకు రూ.28 కోట్లు, ఆర్‌అండ్‌ఆర్‌కు రూ. 5కోట్లు కేటాయించారు. తోటపల్లి ప్రాజెక్ట్‌లో భాగంగానే నాగావళి - వంశధార - చంపావతి నదుల అనుసంధాన ప్రక్రియ కొనసాగిస్తారు. ప్రాజెక్టులకు నిధుల కేటాయింపుతో రైతుల్లో ఆశలు చిగురించాయి.

★ ఏనుగుల రక్షణకు 'ప్రాజెక్ట్ ఎలిఫెంట్' కింద బడ్జెట్‌లో రూ.7.90 కోట్లు కేటాయించింది. రెండు జిల్లాలకు రూ.2.5 కోట్లు విడుదలయ్యే అవకాశం ఉంది

తోటపల్లి జలాశయం కాలువ పనులు

సైబర్ క్రైం పోలీసుస్టేషన్లు

సైబర్ నేరాల అదుపునకు జిల్లాకో ప్రత్యేక క్రైం పోలీసు స్టేషను ఏర్పాటు కానుంది. డిజిటల్ అరెస్టులు, వర్క్ ఫ్రం హోం ఉద్యోగాల పేరిట రకరకాలుగా మోసం చేస్తున్నా ఇప్పటి వరకు జిల్లా కేంద్రంలోని ఆ విభాగం పోలీసులు వాటి దర్యాప్తును స్టేషన్లకు అప్పగిస్తున్నారు. ఇకపై సైబర్ క్రైం పోలీసులే దర్యాప్తు చేస్తారు.

విమానాశ్రయం పనులకు ఊతం

భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం పనులు 97 శాతం పూర్తయ్యాయి. మరో మూడు నెలల్లో ప్రారంభించనున్న ఈ ప్రాజెక్ట్‌కు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు, అనుసంధాన రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున నిధులివ్వాలని నిర్ణయించింది.

మూడు పంటలకు ప్రణాళిక

అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద రెండు జిల్లాలకు రూ.432 కోట్లు విడుదల కానుంది. ★ వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 50 శాతం రాయితీపై యంత్ర పరికరాల పంపిణీకి సుమారు రూ.10 కోట్లు విడుదలవ్వనున్నాయి. విత్తన రాయితీ, ఎరువుల నిల్వకు కలిపి రూ.20 కోట్లు విడుదల కానుంది.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా..

విజయనగరం అర్బన్: సమగ్రాభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపొందించారని, రాష్ట్ర భవితకు కీలకం కానుందని తెదేపా జిల్లా అధ్యక్షుడు **కిమిడి నాగార్జున** అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ఉందన్నారు. సీఎం చంద్రబాబు విజన్‌కు అద్దం పడుతోందన్నారు.

ఉద్యోగాల సృష్టికర్త లోకేశ్..

ఉత్తరాంధ్ర అభివృద్ధికి 2026-27 బడ్జెట్ దోహదపడుతుందని మంత్రి **కొండపల్లి శ్రీనివాస్** అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రూపొందించారన్నారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల దిశగా నడిపిస్తోందన్నారు. ● యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న మంత్రి నారా లోకేశ్ ఉద్యోగాల సృష్టికర్తగా చరిత్రలో నిలుస్తారని **ఎమ్మెల్యే అదితి** అన్నారు.

నైపుణ్య శిక్షణతో ఉపాధి: విద్యా, పరిశ్రమలు, సాంకేతిక రంగాల మధ్య సమన్వయం పెంచేందుకు జిల్లాల్లోని నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇప్పించనున్నారు. రెండు జిల్లాల్లో ఉద్యోగ మేళాలు నిర్వహించి సుమారు 8 వేల మందికి వివిధ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించారు. వచ్చే ఏడాది రెట్టింపు చేయాలని నిర్ణయించారు.

అన్ని వర్గాల వారికీ సమన్యాయం..
ఎస్.కోట: ఇది ప్రజాబడ్జెట్ అని ఎస్.కోట ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. అన్ని వర్గాల వారికీ సమన్యాయం చేస్తూ విద్య, వైద్యం, వ్యవసాయం, సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్‌లో పెద్దపీట వేశారన్నారు.

జిల్లాలోని ప్రాజెక్టులకు కేటాయింపులు ఇలా..

ప్రాజెక్ట్	నిధులు (రూ.కోట్లలో)
ఉత్తరాంధ్ర సుజల స్రవంతి	605.75
తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్ట్	47.80
తారకరామ తీర్థసాగర్	68.00
వెంగళరాయసాగర్	1.02
మడ్డువలస	0.661
జంఝావతి ప్రాజెక్ట్	0.001
తాటిపూడి	0.001

కేడీలకు బేడీలు

'పూసపాటిరేగ మండలంలోని ఓ గ్రామంలో పాఠశాలకు వెళ్తున్న ఎనిమిదేళ్ల బాలికను అదే ప్రాంతంలో ఉండే ఎం.హరీష్(19) బలవంతంగా ఎత్తుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. న్యాయస్థానం అతడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3,500 జరిమానా విధించింది. బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని ఉత్తర్వులిచ్చింది'

'విజయనగరంలోని పూల్‌బాగ్‌కు చెందిన పఠాన్ భాషా అలీ(31) వ్యసనాలకు బానిసయ్యాడు. సులువుగా డబ్బు సంపాదించాలనే దురాశతో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడ్డాడు. ఎన్ని కేసులు నమోదైనా బెయిల్‌పై బయటకు వచ్చేవాడు. కింగ్‌పిన్‌గా వ్యవహరిస్తున్న అలీని గత డిసెంబరులో పోలీసులు అరెస్టు చేశారు. ఎన్‌డీపీఎస్ చట్టాన్ని ప్రయోగించారు. ఆస్తులు స్వాధీనం చేసుకుని, కేంద్ర కారాగారానికి తరలించారు'

గత రెండేళ్లలో నమోదైన పోక్సో కేసులు

సంవత్సరం	సంఖ్య
2024	111
2025	105

ఈనాడు, విజయనగరం

తరచూ నేరాలకు పాల్పడుతున్న నిందితులు, అల్లర్లు, గొడవలు సృష్టిస్తున్న వ్యక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. బాలికలు, మహిళల విషయంలో అప్రమత్తంగా ఉంటూ.. లైంగిక వేధింపులకు గురిచేసే వారిని జైళ్లకు తరలిస్తున్నారు. న్యాయస్థానాల్లో మూడు, నాలుగు నెలల్లోనే తీర్పులు వెలువడేలా విచారణకు సహకరిస్తున్నారు. అత్యాచారానికి పాల్పడటం, అభ్యంతరకరంగా తాకే వారిపై పోక్సో చట్టం.. గంజాయి రవాణా, అమ్మకాల్లో తెరవెనుక చక్రం తిప్పి రూ.కోట్లకు పడగలెత్తుతున్న వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రయోగిస్తున్నారు. గంజాయి, సారా వంటి మత్తు పదార్థాల వ్యాపారాలతో అక్రమంగా కూడబెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నారు.

కింగ్‌పిన్లపై కన్ను

గంజాయి ఉత్పత్తి, రవాణా, అమ్మకాలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఈ తరహా వ్యవహారాల్లో కీలకమైన ప్రధాన నిందితుల కదలికలపై కన్నేసి లోతుగా ఆరా తీయిస్తోంది. పోలీసు యంత్రాంగం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా అక్రమ వ్యాపారంలో ఆరితేరి దండిగా ఆస్తులు సంపాదించిన ఎనిమిది మందిపై విజయనగరం ఎస్పీ దామోదర్ గురిపెట్టారు. వారిపై నమోదైన 25 కేసులను పరిశీలించారు. ఇప్పటికే ఏడుగురిని అరెస్టు చేసి విశాఖ కేంద్ర కారాగారానికి పంపించారు. మరొకరి కోసం గాలిస్తున్నారు.

ఇకపై చర్యలు కఠినం

'మాదక ద్రవ్యాల నిరోధక చర్యలు ఇకపై మరింత కఠినంగా ఉంటాయి. అక్రమార్కుల రవాణా మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నాం. పట్టుబడిన నిందితులను అరెస్టు చేసి జైళ్లకు పంపిస్తున్నాం. ఒడిశా సరిహద్దుల్లోని ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు చేపడుతున్నాం. పోక్సో కేసు నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా దర్యాప్తు చేపడుతున్నాం' అని ఎస్పీలు దామోదర్, మాధవరెడ్డి తెలిపారు.

ప్రత్యేక పర్యాటక రైల్లో కశ్మీర్ లోయ, వైష్ణోదేవి యాత్ర

విజయవాడ, న్యూస్‌టుడే: కశ్మీర్ అందాల వీక్షణతో పాటు వైష్ణోదేవి పుణ్యక్షేత్రాన్ని దర్శించాలనుకునే భక్తుల సౌకర్యార్థం ఏప్రిల్ 11న భారత్ గౌరవ్ రైలు పేరుతో ప్రత్యేక పర్యాటక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శనివారం తెలిపారు. ఈ ప్రత్యేక పర్యాటక రైలు పెనుకొండ, ధర్మవరం, అనంతపురం, గుత్తి, కర్నూలు, గద్వాల్, మహబూబ్‌నగర్, సికింద్రాబాద్ నుంచి నడుస్తుందని చెప్పారు. ఈ యాత్రలో కేంద్ర ప్రభుత్వం 33 శాతం రాయితీ కల్పిస్తోందన్నారు. టికెట్ల బుకింగ్ కోసం నేరుగా ఫోన్ నంబర్ 93550 21516లో సంప్రదించాలని లేదా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడానికి www.tourtimes.in సంప్రదించవచ్చన్నారు. కశ్మీర్ యాత్రలో భాగంగా ఆగ్రా, మధుర, శ్రీనగర్, అమృత్‌సర్, దిల్లీ తదితర ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు.

శివయ్యకు కళా నీరాజనం

మహాశివరాత్రి పురస్కరించుకొని వ్యవసాయాధికారి పక్కి ప్రసాద్ కొనగోటితో అట్టముక్కలపై రూపొందించిన పరమశివుడు, శివలింగంపై నాగేంద్రుడు నఖ చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి.

– న్యూస్‌టుడే, విజయనగరం ఉడాకాలనీ

98 శాతం మంది.. బడుల్లోనే తింటున్నారు

న్యూస్‌టుడే- రాజాం

ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పిల్లలు వినియోగించుకుంటున్నారు. తరగతులకు హాజరవుతున్న విద్యార్థుల్లో 98 శాతం మంది బడిలో భోజనం చేస్తున్నట్లు తేలింది. మిగిలిన రెండు శాతం మంది ఎందుకు ఆసక్తి చూపడం లేదనే దానిపై విశ్లేషిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెనూలో మార్పులు చేసింది. సన్న బియ్యాన్ని సమకూర్చుతోంది. ప్రాథమిక, ప్రాథమికోన్నత బడుల్లో 98 శాతం పైగా ఉన్నా.. ఉన్నత పాఠశాలల్లో భోజనం చేస్తున్న వారి సంఖ్య 96.85 శాతానికి పరిమితమవుతోంది.

జిల్లాలోని రోజువారీ వివరాలు ఇలా..

విభాగం	పాఠశాలలు	విద్యార్థులు	భోజనం చేస్తున్నవారు
ప్రాథమిక	1,319	40,542	37,943
ప్రాథమికోన్నత	128	35,520	33,536
ఉన్నత	272	27,515	25,716

కొన్ని చోట్ల విమర్శలు..

ప్రభుత్వం ఎంతగా కట్టుదిట్ట చర్యలు తీసుకుంటున్నా.. నిర్వాహకులు అక్కడక్కడా చేతివాటం చూపుతున్నారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడా పదార్థాలు వండిపెట్టడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఆహార పదార్థాల్లో మరింత రుచి, శుచి పాటిస్తే ఇష్టంగా తింటారు. ఆయా బడుల హెచ్‌ఎం, ఉపాధ్యాయులతో పాటు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు పర్యవేక్షించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

మెనూ ఇలా..

సోమవారం: అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కీ
మంగళవారం: అన్నం, గుడ్డుకూర, రసం, రాగిజావ
బుధవారం: వెజ్ పలావ్, ఆలూ కుర్మా, ఉడికించిన గుడ్డు, చిక్కీ
గురువారం: అన్నం, సాంబారు, గుడ్డుకూర, రాగిజావ
శుక్రవారం: పులిహోర, పచ్చడి (గోంగూర/కూరగాయలు), ఉడికించిన గుడ్డు, చిక్కీ
శనివారం: అన్నం, కూరగాయల కూర, రసం, రాగిజావ, స్వీట్ పొంగల్

సద్వినియోగం చేసుకోవాలి..

మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. 98 శాతం మంది సద్వినియోగం చేసుకుంటున్నారు. ఉన్నత పాఠశాలల్లో బడి భోజనం హాజరు మరింత పెరిగేలా చర్యలు తీసుకుంటాం.

– యు.మాణిక్యంనాయుడు, డీఈవో, విజయనగరం

GATE & ESE - 2027
Coaching @ VZM
For Civil Engineers
VRK GATE & ESE ACADEMY
Thotapalem, Vizianagaram
93475 19652
93475 49652
ADMISSIONS are Open Now
WEB SITE : www.vrkgateacademy.com
E-mail : vrkgate@gmail.com, vrkese@gmail.com

తలకెక్కించుకోరా.. ప్రమాదం పట్టించుకోరా!

శిరస్త్రాణం లేక, సామర్థ్యానికి మించి వాహనాలపై వెళ్తుండడంతో నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నా.. కొంత మందికి తలకెక్కడంలేదు. ద్విచక్రవాహనంపై ఇద్దరే ప్రయాణించాల్సి ఉన్నా.. ఆటో అనుకున్నారేమో.. ఏకంగా అయిదుగురు ఎక్కారు. పైగా తలకు హెల్మెట్ కూడా లేదు. బండిపై చిన్నారులు కూడా ఉన్నారు. ఈ చిత్రం శనివారం చీపురుపల్లి పట్టణంలో 'న్యూస్‌టుడే' కెమెరాకు చిక్కింది. చీపురుపల్లిలో ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థ లేకపోవడంతో ఇలా ఇష్టానుసారంగా వెళ్తున్నారు. తమతో పాటు పక్కవారికీ ప్రమాదాలు కొనితెస్తున్నారు.

– న్యూస్‌టుడే, చీపురుపల్లి

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

కొప్పుల వెలమ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి
ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యుత్తమ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కొప్పుల వెలమ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (15 ఫిబ్రవరి 2026 ఆదివారం) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్ ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 91549 18858, 80086 21414 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ చేయదలచిన అవివాహితుల బయోడేటా, ఫొటోలు పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

మహాశివరాత్రి జాతరకు సర్వం సిద్ధం

కొండ కిందకు దిగడానికి సిద్ధం చేసిన మార్గం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ప్రముఖ శైవ క్షేత్రం పుణ్యగిరి ఆలయంలో మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. లక్షలాది మంది తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉమాకోటిలింగేశ్వరస్వామిని దర్శించుకుని రోడ్డు మార్గంలో కొండ దిగేలా ఏర్పాట్లు చేశారు. 360 మెట్లు ఉండే మార్గంలో విద్యుత్తు దీపాలు, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు గదులు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. ఆ పరిసరాలలో మూడుచోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగకుండా జనరేటర్ ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమాలకు సిబ్బందిని నియమించారు. 15 ఆర్టీసీ బస్సులను కేటాయించారు. ద్విచక్ర వాహనాలు మాత్రమే పుణ్యగిరి రోడ్డులో అనుమతిస్తారు.

సన్యాసేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాట్లు పూర్తి: దర్శవరం శివారు సన్యాసయ్యపాలెంలోని సన్యాసేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. కోనేరులో స్నానాలకు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు చేశారు.

340 మంది సిబ్బందితో బందోబస్తు

★ మహాశివరాత్రి జాతర సందర్భంగా పుణ్యగిరి, సన్యాసయ్యపాలెంలో 340 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావు అన్నారు. శనివారం విధులకు హాజరైన సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. జాతరకు ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కూడా వినియోగిస్తున్నామన్నారు. సీఐ నారాయణమూర్తి, ఎస్సై చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తాత్కాలిక మరుగుదొడ్లు

పట్టా ఇదిగో.. స్థలం అదిగదిగో!!

గత ప్రభుత్వంలో విజయనగరం నగరపాలిక పరిధిలోని దాసన్నపేటకు చెందిన లబ్ధిదారులకు జమ్ము ప్రాంతంలో ఇళ్ల పట్టాలిచ్చారు. అయితే స్థలాలు ఎక్కడున్నాయో చూపలేదు. ఈమేరకు పలువురు ఈనెల ఆరో తేదీన ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు వినతిపత్రం అందజేశారు. తమ పేర్లు రిజిస్టర్ అవ్వడంతో కొత్తగా దరఖాస్తు చేసే వీలులేకపోతున్నామని వాపోయారు.

★ ఇల్లు కోసం దరఖాస్తు చేస్తే.. పాత పథకంలో స్థలం, ఇల్లు మంజూరైనట్లు వస్తోంది. గత ప్రభుత్వంలో పట్టా మంజూరైనా ఇవ్వలేదు. కొత్తగా దరఖాస్తు తీసుకోవడం లేదని కొత్తవలసకు చెందిన చిన్నారావు జిల్లా అధికారులకు మొరపెట్టుకున్నారు.

★ గతంలో పత్రాలు అందించడంతో ఐడీ ఇచ్చారు. దీంతో కొత్త దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి. స్థలం మంజూరై ఆగిపోయిందని, బ్లాక్‌లిస్ట్‌లో పెట్టినట్లు చెబుతున్నారని ఎస్.కోట, గజపతినగరం, బొబ్బిలికి చెందిన ఈశ్వరరావు, శ్రీనివాస రావు, రుషికుమార్ అర్జీలు అందించారు.

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పీఎంఏవై) 2.0 పథకంలో కొందరి లబ్ధిదారుల దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. వారి పేరు మీద ఇప్పటికే ఇల్లు లేదా స్థలం మంజూరైనట్లు వెబ్‌సైట్‌లో చూపుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటికే అధికారులకు విన్నవించినా న్యాయం జరగడం లేదని జిల్లా వాసులు గగ్గోలు పెడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో పట్టాలిచ్చిన వారికి స్థలాలు చూపించకపోవడం, మంజూరైనా పట్టాలివ్వకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. వీరు కొత్తగా దరఖాస్తు చేసుకుందామంటే.. ఇప్పటికే ఆన్‌లైన్‌లో నమోదైనట్లు చూపిస్తుండడంతో అనర్హులవుతున్నారు. విజయనగరం, బొబ్బిలి, ఎస్.కోట, నెల్లిమర్ల, కొత్తవలస, గజపతినగరం ప్రాంతాల్లో ఈ పరిస్థితి అధికంగా ఉంది.

నేటికీ కేటాయించక అవస్థలు

అనర్హులవుతున్న వైనం

90 రోజుల పథకంలో..

ఎన్నికల ముందు 90 రోజుల పథకంలో దరఖాస్తు చేసుకున్నవారికి ఇటువంటి సమస్య తలెత్తినట్లు అధికారులు చెబుతున్నారు. గత డిసెంబరు, జనవరి నెలల్లో గృహనిర్మాణ శాఖకు ఎక్కువగా ఫిర్యాదులు అందాయి. ప్రస్తుతం పీఎంఏవై 2.0 పథకం కొనసాగుతోంది. ఆవాస్ సర్వే గడువు ముగియనుండడంతో అర్జీదారులు నమోదుకు సైతం దూరమవుతున్నారు. వీరి సంఖ్య జిల్లాలో వెయ్యికిపైగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఉన్నట్లుగా చూపారు..

స్థలాలు సేకరించకుండానే విజయనగరం లాంటి ప్రాంతాల్లో పట్టాలిచ్చారు. బొబ్బిలి, ఎస్.కోట మండలాల్లో కొందరు నాయకులు, అధికారుల వద్ద పత్రాలు ఉండిపోయాయి. ఈక్రమంలో కొత్తగా దరఖాస్తులు చేసుకునే వారు నష్టపోతున్నారు. పీఎంఏవై నంబరు ఇప్పటికే ఉండడంతో ఇబ్బంది తప్పడం లేదు. అర్జీలను ఆర్డీవోలకు పంపుతాం. అలాంటి వారి వివరాలు ఆన్‌లైన్‌లో తొలగింపునకు చర్యలు తీసుకుంటామని గృహనిర్మాణ శాఖ జిల్లా అధికారి జి.మురళీమోహన్ తెలిపారు.

వెబినార్‌లో పాల్గొన్న విద్యార్థులు

దేశ సేవకు గొప్ప వేదిక

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: సివిల్ సర్వీసు అనేది ఉద్యోగం మాత్రమే కాదని, దేశ సేవకు గొప్ప వేదిక అని భారత ప్రభుత్వ అడిషనల్ కమిషనర్ ఎన్.సృజన్‌కుమార్ అన్నారు. 'సివిల్ సర్వీసెస్- లక్ష్యసాధన' అనే అంశంపై లెండి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన వెబినార్‌లో విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు.

ఐహెచ్‌పీ జిల్లా శాఖ ఏర్పాటు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్ జిల్లా శాఖ ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షుడు సంఘం శ్రీనివాసరావు తెలిపారు. హోమియోపతి వైద్య శాస్త్రాన్ని అభ్యసించి, పట్టభద్రులైన వారు ఇందులో చేరవచ్చన్నారు. పాలనా వ్యవహారాలు, వైద్యుల గుర్తింపు కోసం కొత్తగా శాశ్వత సభ్యత్వాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. అధ్యక్షుడిగా డాక్టర్.ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శిగా డాక్టర్.సాయిప్రవీణ, కోశాధికారిగా డాక్టర్.డి.అజయ్‌కుమార్, వైద్య విద్యా కన్వీనర్‌గా డా. రమణ, సంయుక్త కార్యదర్శిగా డా. పి.ప్రదీప్‌కుమార్, మహిళా విభాగం కన్వీనర్‌గా డా. పి. భాగ్యవినీష, డాక్టర్.టి.విష్ణుప్రియ, సలహాదారులుగా డాక్టర్.కె.కామరాజు, డాక్టర్.కె.కృష్ణారావును నియమించినట్లు పేర్కొన్నారు.

గుండె నొప్పితో ఉపాధి కూలీ మృతి

వెంకటరమణ (పాతచిత్రం)

గుర్ల, న్యూస్‌టుడే: గుండె నొప్పితో ఉపాధిహామీ కూలీ మృతిచెందిన ఘటన గుర్ల మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. మండలంలోని కలవచర్లలో దొంగల కోనేరు కాలువ పూడికతీత పనులు వారం రోజులుగా చేస్తున్నారు. గ్రామానికి చెందిన ఉపాధి వేతనదారుడు రౌతు వెంకటరమణ(60) శనివారం పనికి వెళ్లాడు. పనిచేస్తుండగా ఒక్కసారిగా గుండెలో నొప్పిగా ఉందని చెప్పగా వెంటనే చెట్టునీడకు తరలించి సపర్యలు చేసి ఇంటికి తరలించారు. నొప్పి అధికమవడంతో ఆసుపత్రికి తీసుకెళ్లేలోపే మృతి చెందాడు. అతనికి భార్య మంగ, కుమారుడు కార్తీక్ ఉన్నారు. కుమారుడు పదో తరగతి చదువుతున్నాడు. వేతనదారుడు పని ప్రదేశంలో చనిపోలేదని, ఇంటికి వచ్చిన తర్వాతే మృతిచెందినట్లు ఏపీవో రత్నమాల తన వివరణలో పేర్కొన్నారు.

ఆలయాల్లో చోరీల నిందితుడి అరెస్టు

2.596 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లోని ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని శనివారం అరెస్టు చేశారు. రెండో పట్టణ సీఐ శ్రీనివాసరావు వివరాల ప్రకారం.. ఎస్‌వీఎన్.నగర్ సాయిబాబా గుడిలో ఈ నెల 11న గుర్తు తెలియని వ్యక్తులు 1.75 కిలోల వెండి సామగ్రి అపహరించారు. సూపర్‌వైజర్ శ్రీను ఫిర్యాదు చేశారు. శనివారం రామకృష్ణ నగర్ వద్ద తనిఖీల్లో తప్పించుకునే ప్రయత్నం చేశాడు. అతడ్ని పట్టుకుని డెంకాడ మండలం చింతలవలసకు చెందిన గుషిడి వెంకటేష్(27)గా గుర్తించారు. విచారించగా నెల్లిమర్ల, విజయనగరం ప్రాంతాల్లో దొంగతనం చేసినట్లు అంగీకరించాడు. సుమారు 2.596 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకుని, రిమాండుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

జాతీయ పోటీలకు అయిదుగురి ఎంపిక

ఎంపికైన క్రీడాకారులతో కార్యదర్శి తదితరులు

విజయనగరం బాబామెట్ట న్యూస్‌టుడే: జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు అయిదుగురు జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ నెల 13న అనకాపల్లిలో నిర్వహించిన పోటీల్లో సత్తా చాటారు. రాష్ట్ర బాలుర జట్టుకు జశ్వంత్(పాచిపెంట), గుణశేఖర్(జామి), బాలికల జట్టుకు అశ్విని(గరివిడి), గాయిత్రీ, దివ్య (భోగాపురం మండలం రామచంద్రపురం) ఎంపికయ్యారు. ఈనెల 24 నుంచి పశ్చిమబెంగాల్‌లోని హుగ్లీలో జరగనున్న జాతీయ సబ్ జూనియర్స్ (అండర్-16) బాల, బాలికల వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని జిల్లా వాలీబాల్ సంఘం కార్యదర్శి రాజు తెలిపారు. బాలికల జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా రామచంద్రపేట పీడీ రమణ ఉంటారన్నారు. క్రీడాకారులను పలువురు అభినందించారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	130	230	240

డిస్కస్‌త్రోలో సత్తా

రజత పతకంతో రాము

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: దుబాయ్ వేదికగా జరిగిన పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిక్స్ అంతర్జాతీయ పోటీల్లో జిల్లాకు చెందిన పారా క్రీడాకారుడు కొత్తింటి పైడిరాము ఎఫ్-51 కేటగిరీ డిస్కస్‌త్రోలో రజత పతకం సాధించినట్లు జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం అధ్యక్షుడు దయానంద్ తెలిపారు. విజేతను కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, జేసీ సేధుమాధవన్ అభినందించారు.

WE ARE HIRING For Vizag & S.Kota

SR.SALES EXECUTIVE - 8 | MARKETING EXECUTIVES - 6
ASSISTANT FLOOR MANAGER - 4 | BACK OFFICE ASSISTANT ADMIN - 2
BRANCH MANAGER - 1 | ASST. H.R. MANAGER - 1
ACCOUNTANT - 1 | CASHIER - 2

BENEFITS & PERKS : SALARY I ESI I PF I ATTRACTIVE INCENTIVES
REQUIRED DOCUMENTS: CANDIDATES CAN WALK-IN WITH THEIR DETAILED RESUME I AADHAR COPY I PAYSLIP QUALIFICATION I CERTIFICATE I PASSPORT SIZE PHOTO
MORE DETAILS ✆ +91 90523 99292 | 9114555888

శ్రీ ఆదిలక్ష్మి జ్యూయలర్స్
SRI ADHILAKSHMI Jewellers
VISAKHAPATNAM : NEAR URVASI BUS STOP, KANCHARAPALEM MAIN ROAD
S.KOTA : OPP. MUNTAJ HOTEL, MAIN ROAD S.KOTA

ఆదివారం.. ఆనందంగా..

విజయనగరం, బొబ్బిలి, నెల్లిమర్ల, రాజాం, పార్వతీపురం, సాలూరు, పాలకొండ పట్టణ వాసులకు ఇది మంచి ఆటవిడుపు కానుంది. నయా పైసా పెట్టుబడి లేకుండా ఆనందంగా కొన్ని గంటలు గడిపేందుకు, తద్వారా మరో రెండు వారాలకు సరిపోయే జోష్‌ను పొందేందుకు వీలుంటుంది. ప్రతినెలా 2, 4 ఆదివారాల్లో ఈ కార్యక్రమాలు చేపడతారు. ప్రజలు ఉచితంగా పాల్గొనవచ్చు.

నిత్యం పనుల ఒత్తిడిలో జీవితం యాంత్రికంగా మారుతోంది. దీని నుంచి కాస్త ఉపశమనం పొందాలంటే దొరికే సమయం ఒక్క ఆదివారం. కానీ ఆ రోజు ఏదో ఒక వ్యాపకంతో మునిగిపోవడం చాలామందికి పరిపాటిగా మారుతోంది. ఆనందంగా ఉంటేనే ఆరోగ్యకర జీవితం సాధ్యమని నిపుణులు చెబుతుంటారు. కూటమి ప్రభుత్వం దీన్ని గుర్తించి 'ఆనంద ఆదివారం' నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. ఈనెల 22 నుంచి దీన్ని అమల్లోకి తీసుకురానున్నారు.

– న్యూస్‌టుడే, రాజాం

పట్టణాల్లో ప్రత్యేక కార్యక్రమాలు

ఈనెల 22 నుంచి అమలు

అందరి భాగస్వామ్యంతో..

ప్రజలకు ఆనంద ఆదివారం కార్యక్రమంలో పురపాలికలు అందరినీ భాగస్వామ్యం చేస్తాయి. సామాజిక, సంక్షేమ సంఘాలు, వాలంటీర్ల సాయం తీసుకుంటారు. ఇందుకు అనువైన కూడళ్లు, కళావేదికలు, పార్కులు తదితర ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలి. * స్థానిక పరిస్థితులను బట్టి 2- 3 గంటలు నిర్వహించాలి. అందరికీ అనువుగా ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య కార్యక్రమాలు ఉండేలా ఏర్పాటు చేయనున్నారు.

ఆరోగ్యానికి పెద్దపీట..

ఈ కార్యక్రమాల్లో ఆరోగ్యానికి పెద్దపీట వేయనున్నారు. యువత, మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఇలా అందరినీ భాగస్వామ్యం చేస్తూ అవగాహన సదస్సులు నిర్వహిస్తారు. ఆరోగ్యం కోసం సైక్లింగ్, నడక, జాగింగ్, యోగా, క్రీడలు, వ్యాయామాలు, పిల్లల కోసం ఆటలు, కథల పోటీలు, సాంస్కృతిక ఆటవిడుపులో కళాప్రదర్శనలు, నృత్యం, సంగీతం వంటి ఆనందాన్నిచ్చే కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

పర్యావరణ స్పృహ..

ఆనంద ఆదివారం కార్యక్రమంలో ప్రజల్లో పర్యావరణ స్పృహను నింపేలా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. వీధులను శుభ్రం చేయడం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టడం, మొక్కలు నాటడం చేపడతారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 22న ప్రారంభిస్తామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తామని రాజాం పురపాలిక కమిషనర్ ఆకురాతి రామచంద్రరావు తెలిపారు.

పురపాలికల్లో జనాభా..

పట్టణం	విజయనగరం	బొబ్బిలి	రాజాం	నెల్లిమర్ల	పాలకొండ	పార్వతీపురం	సాలూరు
జనాభా	3,04,000	62,000	48,229	28,252	35,000	62,860	55,000

EENADU Classifieds

BUSINESS SERVICES

మార్టిగేజ్ లోన్స్ బిజినెస్, హౌసింగ్‌లోన్స్ మరియు లైన్‌మిల్ వారికి లోన్స్ చేయబడును. Cont: 7207307421.

BUSINESS OFFER

శ్రీకాకుళం టౌన్ కు దగ్గర ఉన్న డిగ్రీ కళాశాల & దూర విద్యా కేంద్రం అమ్మకం/లీజుకు కలదు cont 9666637151

E-SHOPPEE అనే ఈ-కామర్స్ ఆన్‌లైన్ సైట్‌కు మండలాల వారిగా స్టాక్‌పాయింట్స్ ఇవ్వబడును. రియల్ ఎస్టేట్ ఏజంట్లు, MLM లీడర్లకు ప్రాముఖ్యత కలదు 8297809234.

WANTED

Do you Need a Staff for Business Hire with ease www.mrvijay.in HR solutions ✆ 8309661801.

BUILDING CONSTRUCTION

VZM & VSPలలో 30 సం|| ఎక్స్‌పీరియన్స్‌తో ఎన్నో ప్రాజెక్టులు చేసిన ఇంజనీర్స్ టీమ్‌తో, మీరుకోరిన క్వాలిటీతో, 100% వాస్తుతో మీ బిల్డింగ్ కన్‌స్ట్రక్ట్‌చేసి ఇవ్వగలము ✆ 8897745999, 9440932509.

FINANCIAL SERVICES

We do Personal Loans Govt & Central Emp. etc., Non Eligibility Cases & Cibil Defaulters, Min 650 must be. ✆ 7770009730

We do Personal Loans Govt. & Central EMP etc.. Non Eligibility Cases & Cibil Defaulters, Min 650 Must be Cont: 7770009730.

SB లోన్స్‌లో Govt. Rtd. ఎంప్లాయిస్‌కి 2 రో|| పర్సనల్ లోన్స్, వ్యాపారస్తులకు ముద్ర లోన్స్ హౌసింగ్ మార్టిగేజ్ లోన్స్‌కొరకు. ✆ 7780172539, 7207410495

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM
FOR APPOINTMENT : 63054 71147

MARRIAGE SERVICES

FUNCTION HALLS

శ్రీసాయి వాసవి తిరుమల కళ్యాణమండపం, మీ వివాహాది శుభకార్యములకు A/C ఫంక్షన్‌హాల్ సరికొత్త హంగులతో లభించును. వడమ రోడ్, పాలకొండ ప్రొ|| H.V. సూర్యారావు ✆ 9440414683.

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర:9399955545.

FLAT FOR SALE

Premium 2 BHK & 3BHK (East & North) Flats with cupboards & Ceiling at Balaga Near to Highway Bumper Offer First 2 Flats ✆ 9040832295, 8639417748.

Flat for sale. Sai Amrutha Residency 1090 Sft S/F, Near Ayyappaswamy Temple, Pulbaag, VZM ✆ 9704505282, 8985152155.

3 BHK Semi Furnished Flat 1325 Sq. ft. N/E Facing for Sale in 1st floor, Anand Plaza, Siddharthnagar, VZM ✆ 9440255724.

Duplex Flat Ground 2BHK & 1st Floor 2 BHK N/F Each 960 Sft. Zidduvari Street, Suvarna Towers, Vizianagaram ✆ 9440250938

3 BHK Flat 1540 Sft. E/F 1st floor at Thotapalem, Naidu Colony, (opp.) Subham Function Hall, Global Towers ✆ 9440250938

2,3 BHK, VZM జమ్మునారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్) 950, 1300 sftలు వరుసగా 25, 29 Lks N,S/F కార్‌పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 100% వాస్తు రెడీ టు ఆక్యుపై C: 7032505552.

HOUSE FOR SALE

267 Sq.Yds. 45L (N/W), 44L (S/W) House, 222 Sq.Yds. N/W 75L at V.T. Agraharam, VZM. Cont: 8897096792.

Visakhapatnam, MVP Colony 189 sq.yds 1,65,000 per sq.y, S/W corner 3flrs Bldng, 1Lakh Rent(p.m), No brokers. 9666968544, 8978887569

VUDA- అయ్యప్పనగర్-పూల్‌బాగ్- 3 BHK హోమ్ థియేటర్‌తో కూడిన విల్లా - West Facing. ✆ 8374852662

LAND FOR SALE

Land for Sale 50 Cents Two Road Corner Mango Garden Site Suitable for Farm House Near Bobbili ✆ 9885204366.

6 acres mango/teak farm with 1 borewell, very close to NH4 (500 meters). 7 kms from Rajam towards Bobili. 35 lakhs/acre nego. Call: 9845356733

మామిడితోట మరియు జీడితోట మొత్తం ల్యాండ్ 18 ఎకరాలు దత్తివిలేజ్ 1km దూరంలో ఉంది దత్తిరాజేరు మండలం, విజయనగరం జిల్లా ✆ 8877464748

PLOT FOR SALE

CMR Layout 267 Sq.y (40x60) S/F Site for sale Near to Vizag Road. Vizianagaram C: 8074031348, 9705563456

Plots for Sale KVR Sakthidhar Phase-4లో Plots 24, 42 అమ్మకానికి కలవు. సం||ప్ర 7396291456.

విజయనగరం ఐనాడ జం. 5వ బెటాలియన్ ఎదురుగా VMRDA అప్రూవ్ గేటెడ్ కమ్యూనిటీ 200 చ.గ. రూస్ట్ పేసింగ్ ఇంటి స్థలాలు ఫర్ సేల్. ✆ 9462555999

కొత్తవలస రిజిస్ట్రార్ ఆఫీస్‌కి అతి చేరువలో నెలకు 10వేలు EMI పద్ధతిలో ఇల్లు కట్టుకొనుటకు అనువైన స్థలము. ✆ 8885126888, 9393101904

PLOT FOR SALE @ POOLBAGH ROAD, VZM
300 Sqyds (150Sqyds x 2) at SRIRAM VISWAMBARA LAYOUT Municipality Limits VIZIANAGARAM. Direct Parties, Loan Available
9642493519

Direct NH-5 N/F Commercial Plots 400, 600 Sq.Yds & VUDA, RERA, 200 Sq.Y. E/F plots at Pusapatirega, Nr. Airport. ✆ 8897956418.

Site for Sale 183 Sq. Yd Highway N/F Layout at Bobbili Town limit & 72 Sq.Yd Lanka St., North old House ✆ 9885204366.

600, 180 N/F VUDA Apprd. Plots for Sale at Pedatadiwada, Vizianagaram. Ready to construction. ✆ 9848276236, 9346723486.

195 Sq.Yds. (35x50 Site) Narasimhanagar Layout Thotapalem, Vizianagaram. Direct Plot for Sale. Contact: 9346923902.

VUDA Approved 167 Sq.yards Plot for sale near Ramanarayana Temple. Layout facing Chelluru To Gotlam Highway Road, Bank Loan Available. ✆ 9966044755, 9966044766

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

కలిదిండి గ్రూప్
అందిస్తున్న అద్భుతమైన రిసార్ట్ ప్లాట్లు విజయనగరం మరియు అనకాపల్లి సమీపంలో
✦ కాపుకాస్తున్న మామిడి చెట్లతో కూడిన ప్లాట్లు
✦ 33 అడుగుల అంతర్గత రోడ్లు
✦ రిసార్ట్ సదుపాయాలతో
✦ 200, 500, 1000 చ॥గ॥లలో
✦ చ॥గ॥ 3999/- (అనకాపల్లిలో)
✦ 4999/- (విజయనగరంలో)
మరిన్ని వివరాలకు
కలిదిండి గ్రూప్
88860 88852
88860 88853

109 Sq.Yds. విజయనగరం రామనారాయణం టెంపుల్‌కి 6 కి.మీ॥ దూరంలో సైట్ అమ్మకానికి కలదు. Contact 9494760691.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బొండపల్లి మండలం జియ్యన్నవలస గ్రామములో కస్తూరినగర్ SVN's లే అవుట్‌లో 260 చ||గ|| స్థలము అమ్మబడును. ✆ 7396543858.

గొట్లాం గ్రామములో మెయిన్‌రోడ్‌ను ఆనుకొని ఉన్న సూర్యనగర్ లేఅవుట్‌నందు 170 చ||అ N/F స్థలము అమ్మబడును. వివరాలకు ✆ 9440932509.

విజయనగరం ధర్మపురి నందు గల వసంతవిహార్ ఉడా లే-అవుట్‌లో 167 చ॥గ॥ N/F లో స్థలం (రెడీ పర్ కన్‌స్ట్రక్షన్స్) అమ్మకం. సంప్ర॥ Mr.K. రఘునాధరావు. 9848122039.

వైజాగ్- విజయనగరం NH-43 కి 100 మీటర్స్‌లో రఘు ఇంజనీరింగ్ కాలేజి దగ్గర ఉడా ప్లాట్ 233 చ॥గ॥ సౌత్, వెస్ట్ కార్నర్ ప్లాట్. 9666543616.

కొత్తవలసకి అతి చేరువలో 12D బస్ రోడ్డు దగ్గర ధాత్రి రిసార్ట్స్‌లో పెట్టుబడి పెట్టి నెలసరి 20వేల రూపాయలు రెంటల్ ఆదాయం పొందండి. సెక్యూరిటీ ప్రాపర్టీ రిజిస్ట్రేషన్‌తో. ✆ 9059088594, 7997286999

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 9848531544. bit.ly/4rMldEv

AGRICULTURE LANDS

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

TO LET

To-let for Residence / Office. Chelluru, on VZM to VSP Highway, Near APSP Battalion. GF 1400 Sft, 1st Floor 1400 Sft, 200 Sq. Yds. Front Open area with Compound Wall. M. Divya. ✆ 7981266272.

3BHK North facing 1st Flr House for rent at Kanapaka, Ayyappa Colony Nr Collector Office, VZM. Ph: 9479026765.

VZM టౌన్, K.Lపురంలో కలెక్టర్ ఆఫీస్‌కు దగ్గరలో హైవేకు వాక్‌బుల్ డిస్టెన్స్‌లో ఇండివిడ్యువల్ ఇల్లు 2BHK ఫస్ట్‌ఫ్లోర్ అద్దెకు కలదు ✆ 8985914456.

COMMERCIAL

1200 SFT Main Road @ Vizianagaram; 1000-5000SFT @ Thagarapuvalsa Vizag for Jewellery Shop, Showroom, Banks, Offices. 3BHK Luxurious Flat @ Vizag. Contact: 7406899665

VZM, పద్మావతినగర్ 2వ రోడ్డులో 3 BHK ఇల్లు ఆఫీసుకు / ప్లే స్కూలుకు / సర్వీసింగ్ సెంటర్ మొ|| అద్దెకు ఇవ్వబడును ✆ : 9441070368.

కమర్షియల్ స్పేస్ ఎత్తుబ్రిడ్జి డౌన్, మెయిన్‌రోడ్డు, R&B జం|| VZM, 2200 Sft. 1st ఫ్లోర్ అద్దెకు కలదు. Cell: 8497961518.

2200 Sft. 1st floor for Rent Opp. అశోక్‌బంగ్లా, Vespa Showroomపైన, VZM C:8497961518.

JOBS

Youngsters Required for Office Boy / CC Helper in an Engineering firm Ql: 10 + Pass C: 8897955558, 9246613599.

1) Labourers 2) Production Operators 3) Maintenance Fitters 4) Sales-Executive 5) Office Clerk to Work at AAC Bricks Factor Bobbili Growth Center. ✆ 6300568101.

Sri Medha CA Academy, Vijayawada requires M/F Hostel Wardens & JL's for Eco, Maths & Accounts. Qualification: Any Degree / PG, Age: 25-40 Years. Salary upto ₹ 13K + Accommodation. 91542 10069.

SV Sunil Packaging need Office Boys Age 18-20 ✆ 9392720466.

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

రాఘవ ఆటోఫైనాన్స్‌లో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అనుభవం కలిగి విజయనగరం, గజపతినగరం లోకల్ వారికి ప్రాధాన్యత. మంచి జీతం + TA + ఇన్సెంటివ్ సంప్ర|| రాఘవ ఆటోఫైనాన్స్, 100 ఫీట్ రోడ్, ఐస్‌ఫ్యాక్టరీ జం|| కెనరా బ్యాంక్‌పైన, విజయనగరం. ✆ 7680880206, 9154020715.

WANTED
❖ SUPERVISORS (M)
❖ COMP. OPERATOR (M/F)
❖ TELECALLERS (F)
❖ ACCOUNTANT (B.com, 3+years exp)
❖ MARKETING STAFF (M)
Interviews: 16th-18th Feb
GSPL, GAJUWAKA
Contact: 9491045520

కుక్స్, బేబీకేర్, ఆయాలు, వార్డ్‌బాయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ 10 /12 /24 గం॥లు. జీ॥ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ:18K to 20K. ✆ 96404 00073, 98485 71888.

వైజాగ్ & భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. Qlf.: ఇంటర్, డిగ్రీ బి.టెక్., MBA (M/F) జీ॥ 24K. Cont.: 8121847899.

ఇంటిపని, వంటపని, గార్డెనింగ్ చేయుటకు మనుషులు కావలెను. వసతి సౌకర్యం కలదు. రుషికొండ, వైజాగ్. ✆ 9848129992

సీసీటీవీ కెమెరా ఫిట్టింగ్‌కి ఫ్రెషర్స్ కావలెను (ఫీల్డ్ వర్క్) శాలరీ 15000/ & etc- ఆఫీస్ (గుంటూరు & హైదరాబాద్). ✆ 9731722666, 9731567105

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

విజయనగరం జిల్లాలో బ్యాంకు వేల్యూర్ ఆఫీసు నందు వర్క్‌చేయుటకు DCE/ITI Civil(M) అభ్యర్థులు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. C:9505799599.

మన VZMలో ఆఫీస్‌లో పనిచేయుటకు M/F కావలెను. అర్హత: ఇంటర్ ఆపై జీతం:- 10,000+ ఇన్సెంటివ్ ఇవ్వబడును. ✆ 7288933352, 8498809104.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

Tea Shop లో పనిచేయుటకు Boy కావలెను. వసతి భోజనం మంచి జీతం కలదు. ద్వారకానగర్ విశాఖపట్నం Ct: 8500711637.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను / పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

FACULTY/ TEACHERS

కంప్యూటర్ బోధించుటకు టీచర్స్ కావలెను శాలరీ 20,000/- Sub:M.S.Office, Tally, DTP, C, Java అల్ఫా కంప్యూటర్స్, VZM ✆9397031917.

SECURITY GUARDS

జై గణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్ ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డులు 16 మంది, డ్యూటీ 8 గం|| W/H, జీతం నెలకు ₹16,500/, PF & ESI, సెక్యూరిటీ సూపర్‌వైజర్ (Ex-Service or Civil) 9 మంది, జీతం ₹20,000/, ఉచిత నివాసం, సబ్సిడీ భోజనం, యూనిఫాం ఉచితం ✆ 93460 01964

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమర్‌నాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

బొబ్బిలి
● బొబ్బిలి ● రాజాం ● గజపతినగరం ● చీపురుపల్లి

స్వర్ణాంధ్ర లక్ష్యంగా బడ్జెట్.. రాజాం: స్వర్ణాంధ్ర లక్ష్యం కలను సాకారం చేసేలా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పన చేశారని రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు.

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో శనివారం కూరగాయల ధరలు (కిలో రూ.లలో).. ● టమాటా: 15 ● వంకాయలు: 35 ● దొండ: 60 ● బీర: 50 ● బెండ: 50 ● కాకర: 50 ● చిక్కుడు: 35 ● ఆనపకాయ (ఒకటి): 26 ● అరటి (జత): 20 ● మునగ: 80 ● ఉల్లి: 30 ● బంగాళదుంపలు: 20 ● అల్లం: 80 ● వెల్లుల్లి: 120 ● పచ్చిమిర్చి: 70 ● క్యాబేజీ: 20 ● క్యారెట్: 42 – న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

✦ ఎస్‌వీసీ సీతారామ: ఫంకీ ✦ ఎస్‌వీసీ సీతారామ: కపుల్‌ఫ్రెండ్లీ ✦ ఎస్‌వీసీ అప్సర: మన శంకరవరప్రసాద్‌గారు – న్యూస్‌టుడే, రాజాం ✦ లక్ష్మీ థియేటర్: కపుల్‌ఫ్రెండ్లీ ✦ వాసవి: ఫంకీ ✦ టీవీఆర్ ప్లెక్స్-1: మన శంకర వరప్రసాద్‌గారు ✦ టీవీఆర్ ప్లెక్స్-2: మన సంతాన నువ్వే – న్యూస్‌టుడే, బొబ్బిలి

మొక్కజొన్న.. ఆదాయం మిన్న

న్యూస్‌టుడే– బొబ్బిలి గ్రామీణం

మొక్కజొన్న సాగుపై రైతుల్లో ఆసక్తి పెరుగుతోంది. బొబ్బిలి రెవెన్యూ డివిజన్‌లో వరి, పత్తి, చెరకు ప్రధాన పంటలుగా సాగు చేస్తుండేవారు. వాతావరణం కలిసిరాకపోవడం, దిగుబడులు తగ్గిపోవడం, పెట్టుబడులు పెరిగిపోవడంతో నష్టాలు వచ్చేవి. ప్రత్యామ్నాయంగా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని వ్యవసాయశాఖ అధికారులు సూచనలు చేయడంతో ఇప్పుడు మొక్కజొన్న పండించడానికి ముందుకొస్తున్నారు.

రబీలో దిగుబడి బాగా వస్తుందని భావించిన రైతులు అధిక విస్తీర్ణంలో మొక్కజొన్న వేశారు. డిసెంబరులో వర్షాలు కురవడంతో చెరువుల్లో నీరు పుష్కలంగా ఉంది. ఎకరాకు 30 నుంచి 35 బస్తాల దిగుబడి వచ్చే అవకాశముంది. ఎరువులు ఎక్కువగా వేయక్కర్లేదు. పెట్టుబడి పోనూ ఎకరాకు రూ.25 వేలు నుంచి రూ.30 వేలు వరకు మిగులుతోందని రైతులు అంటున్నారు. బొబ్బిలి, గజపతినగరం, రాజాం నియోజకవర్గాల పరిధిలోని 13 మండలాల్లో సాధారణ విస్తీర్ణం 8,627 ఎకరాలు కాగా.. ఈ ఏడాది 11,345 ఎకరాల్లో సాగుచేస్తున్నారు.

నియోజకవర్గం	సాధారణ విస్తీర్ణం	సాగుచేసింది
	(ఎకరాల్లో)	
రాజాం	4,968	6,022
గజపతినగరం	1,714	2,617
బొబ్బిలి	1,945	2,706

బొబ్బిలి మండలం కొత్తపెంటలో మొక్కజొన్న పంట

బొబ్బిలి నియోజకవర్గంలో ఇలా..

బొబ్బిలి మండలంలోని కొత్తపెంట, పెంట, రంగరాయపురం, నారాయణప్పవలస, కాశిందొరవలస, పారాది, మెట్టవలస, సీహెచ్ బొడ్డవలస, గోపాలరాయుడుపేట, తెర్లాం మండలం తెర్లాం, ఆమిటి, లోచర్ల, పెరుమాళి, వెలగవలస, పనుకువలస, నెమలాం, నందబలగ, నందిగాం, రామభద్రపురం మండలం బూసాయవలస, కొట్టక్కి, మిర్తివలస, కొండకెంగువ, తారాపురం, ఆరికతోట గ్రామాల్లో అధికంగా మొక్కజొన్న సాగు చేస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం..

పంట మార్పిడిపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రధానంగా వేసవిలో ఆరుతడి పంటలు సాగుచేయాలని రైతులకు సూచించాం. వారు కూడా ముందుకొచ్చి మొక్కజొన్నపై ఆసక్తి చూపారు. పంట కూడా బాగుంది. వేసవి పంటల్లో ఎక్కువ లాభం వచ్చేది మొక్కజొన్నకే. మరింత విస్తీర్ణం పెంచడానికి కృషి చేస్తున్నాం.

– మధుసూదనరావు, ఏడీఏ, బొబ్బిలి డివిజన్

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

? ఉద్యోగుల ఎస్సీ కాలనీలో చర్చి సమీపంలో కాలువల్లో మురుగు పేరుకుపోయింది. ఇబ్బందులు పడుతున్నాం. - యతిత ✦ కార్యదర్శితో మాట్లాడి, చర్యలు చేపడతాం. - ఆర్.నిరీష, డిప్యూటీ ఎంపీడీవో – తెర్లాం

? పొలాలకెళ్లే మురుగు కాలువలు పూడికతో నిండాయి. - స్థానికులు ✦ పారిశుద్ధ్య పనులు చేపడతాం. - విజయకుమార్, డిప్యూటీ ఎంపీడీవో – గంట్యాడ గ్రామీణం

? రాజాం పట్టణంలోని మాధవ బజార్‌లో కాలువ వ్యర్థాలతో నిండిపోయింది. ఇబ్బంది పడుతున్నాం. - స్థానికులు ✦ చెత్తను తొలగింపజేస్తాం. - ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

ఫీజుల దోపిడీ అరికట్టాలి

బొబ్బిలి, న్యూస్‌టుడే: కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని సీపీఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం బొబ్బిలిలో నాయకులు నిరసన చేపట్టారు. జెండా మహల్ సెంటర్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు కోట అప్పన్న, ఏఐటీయూసీ నాయకుడు మునకాల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రోగులను ఆసుపత్రుల యాజమాన్యాలు దోచేస్తున్నాయన్నారు. నాణ్యతలేని మందులు మార్కెట్‌లో విచ్చలవిడిగా దొరుకుతున్నాయన్నారు. అరికట్టాలని డిమాండు చేశారు.

సమయపాలన పాటించని సిబ్బంది

గజపతినగరం, న్యూస్‌టుడే: గజపతినగరం మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. శనివారం ముచ్చర్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-1, 2లో 9.40 గంటలకు సహాయకురాలు మాత్రమే ఉన్నారు. సిబ్బంది పిల్లలను తీసుకురావడానికి వెళ్లినట్లు తెలిపారు. విషయం పర్యవేక్షకురాలు జానకి వద్ద ప్రస్తావించగా.. సీడీపీవో దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు.

సిబ్బంది లేని ముచ్చర్ల అంగన్‌వాడీ-2

నేడు మహా శివరాత్రి ఉత్సవాలు

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి రతన్ చందనగర్‌లో మహా శివరాత్రి ఉత్సవాలను ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు గరివిడి రీ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.జగన్నాథరాజు శనివారం తెలిపారు. ఉదయం 7.30 నుంచి 12 గంటల వరకు ద్వాదశ లింగ, మహాలింగ ప్రతిష్ఠాపన, అష్టోత్తర నిమీశతీ లింగస్థాపన, సహస్ర కలశస్థాపన.. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 వరకు రుద్ర, నవగ్రహ హోమాలు, రాత్రి 7 గంటల నుంచి 10 వరకు పార్వతీ పరమేశ్వర కల్యాణం తదితర కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులంతా హాజరు కావాలని కోరారు.

వంతెన నిర్మాణానికి నిధులు.. బొండపల్లి: దేవుపల్లి- గొల్లుపాలెం మార్గంలో వంతెన శిథిలావస్థకు చేరి రాకపోకలకు ఇబ్బంది పడేవారు. దీనిపై వార్త ప్రచురితమవడంతో మంత్రి కొండపల్లి స్పందించారు. రూ.25 లక్షలు ఉపాధిహామీ నిధులు కేటాయించారు. స్పందనకు వందనం

సంపద తయారీ కేంద్రం పరిశీలన

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి మేజరు పంచాయతీలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంతో పాటు వంగపల్లిపేటలోని ఆదర్శ నిలయం సులభ్ కాంప్లెక్స్ సముదాయాన్ని డీపీవో మల్లికార్జునరావు శనివారం సందర్శించారు. నిర్వహణ తీరును డీడీవో హేమసుందర్‌తో మాట్లాడి తెలుసుకున్నారు. ఎంపీడీవో సురేష్, డిప్యూటీ ఎంపీడీవో అప్పలనాయుడు, మేజరు పంచాయతీ జూనియర్ సహాయకుడు ఎస్.రామ్మోహనరావు తదితరులు ఉన్నారు.

చెత్త సంపద కేంద్రం పరిశీలిస్తున్న డీపీవో

22న సాగర సంగ్రామ దీక్ష

రాజాం, న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దుచేసి, పాత పింఛను విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని డిమాండు చేస్తూ.. ఈనెల 22న విశాఖలో సాగర సంగ్రామ దీక్ష చేపడుతున్నట్లు ఏపీసీపీఎస్‌ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మజ్జి మదన్‌మోహన్ తెలిపారు. రాజాంలో శనివారం గోడప్రతులు ఆవిష్కరించారు. జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఏపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.శ్రీనివాస్, డోల వాసుదేవరావు, యూటీఎఫ్ మండలాధ్యక్షుడు ఎం.కృష్ణమూర్తి, పీఆర్‌టీయూ అధ్యక్షుడు బంగారునాయుడు పాల్గొన్నారు.

పశువుల శాల దగ్ధం.. దత్తిరాజేరు: పెదమానాపురంలో రైతు మార్పిన అప్పలనాయుడు పశువుల శాల శనివారం దగ్ధమైంది. ఈ ఘటనలో ట్రాక్టరుకు సంబంధించిన నాలుగు పెద్ద టైర్లు, గడ్డివాము, ఆరు క్వింటాళ్ల ధాన్యం కాలిపోయాయని బాధితుడు వాపోయారు. సుమారు రూ.1.50 లక్షల ఆస్తి నష్టం జరిగిందన్నారు. ప్రమాదానికి కారణాలు తెలియలేదు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి గోదావరి దేవి సరాఫ్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఎం.అశ్విని అండర్-16 జూనియర్ విభాగంలో జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ బి.రవి శనివారం తెలిపారు. చీపురుపల్లిలోని వంగపల్లిపేటకు చెందిన ఈమె ఇటీవల అనకాపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి, రాష్ట్రం తరఫున జాతీయస్థాయి పోటీల్లో ఆడేందుకు అర్హత సాధించిందన్నారు. ఈ నెల 24 నుంచి మార్చి 1 వరకు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో జరగనున్న పోటీల్లో పాల్గొననుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

అశ్విని

మహాశివరాత్రి మరియు 11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
విజన్‌కేర్ కంప్యూటర్ ఐ టెస్టింగ్ క్లినిక్ & ఆప్టికల్స్
స్టేట్ బ్యాంక్ ప్రక్కన, చీపురుపల్లి వీధి, బొబ్బిలి. Cell: 9550087446
ప్రో॥ మరిపి సురేష్‌కుమార్ Optometrist
FREE COMPUTERISED EYE TESTING

మహాశివరాత్రి శుభాకాంక్షలు
బొండపల్లి మండలం ప్రజానీకానికి, ప్రజాప్రతినిధులకు, దేవుపల్లి గ్రామ ప్రజలకు విద్యార్థి, విద్యార్థిని వారి తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు మా శ్రేయస్సుకోరే ప్రతి ఒక్కరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు.
కోట్ల ఎల్లంనాయుడు
ప్రధానోపాధ్యాయులు
PMSHRI ZPH School, Devupalli

మహాశివరాత్రి శుభాకాంక్షలు
కొండపల్లి వంశీయుల ముద్దుబిడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు గౌ॥శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారికి, బొండపల్లి మండల ప్రజానీకానికి, ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు
గౌ॥శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారు MS,USA ఆం॥ప్ర॥ రాష్ట్ర MSME, SERP, NRI రిలేషన్స్ శాఖామాత్యులు
కోరాడ కృష్ణ
AMC వైస్ చైర్మన్ - గజపతినగరం
మాజీ మండల పార్టీ అధ్యక్షులు
గొట్లాం గ్రామం, బొండపల్లి (మండలం)

మహాశివరాత్రి శుభాకాంక్షలు
రామతీర్థంలో కొలువై ఉన్న ఉమాసదాశివస్వామి వారిని మహాశివరాత్రి పర్వదినాన దర్శించుకొనుటకు విచ్చేయుచున్న భక్త జనులకు స్వామివారి దివ్య ఆశీర్వచనాలు ఉండాలని మనసారా కోరుకుంటూ...
మల్లికార్జున శర్మ, (మల్లిబాబు)
ఉప ప్రధాన అర్చకులు
ఉమాసదాశివ స్వామివారి దేవాలయం, రామతీర్థం
Best Compliments From కోరాడ అప్పలనాయుడు RWS Contractor, Class - II కోరాడపేట నెల్లిమర్ల మండలం

వార్షికోత్సవ మరియు మహాశివరాత్రి శుభాకాంక్షలు
మా కస్టమర్ల దేవుళ్లుకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు
కార్తికేయ మోటార్స్
ప్రతీ TVS వాహనం కొనుగోలుపై 5,000/- నుండి 10,000/- వరకు డిస్కౌంట్ (లేదా) మీ పాత వాహనం ఏ కంపెనీ అయినా ఎక్స్ఛేంజ్‌లో మార్కెట్ ధర కన్నా 5,000/- అదనంగా ఇవ్వబడును.
ఈ ఆఫర్ తేది: Feb 28th లోపు బుకింగ్ చేసిన వారికి మాత్రమే
TVS Sales Service Parts
0 Down Paymentకి వెహికల్స్ ఇవ్వబడును
ప్రతి వాహనం కొనుగోలుపై 3 లీటర్లు పెట్రోల్ మరియు హెల్మెట్ ఉచితంగా ఇవ్వబడును
డోర్ నెం. 1-60, కొటారుబిల్లి గ్రామం, లక్కిడాం జంక్షన్, గంట్యాడ మండలం
Cell: 98497 29191, 8919328886

మహాశివరాత్రి శుభాకాంక్షలు
కొండపల్లి వంశీయుల ముద్దుబిడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు గౌ॥శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారికి, బొండపల్లి మండల ప్రజానీకానికి, ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు, అధికారులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు.
గౌ॥ శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారు MS, USA ఆం॥ప్ర॥ రాష్ట్ర MSME, SERP, NRI రిలేషన్స్ శాఖల మంత్రివర్యులు
రాపాక అచ్చంనాయుడు
అధ్యక్షులు, బొండపల్లి మండలం తెలుగుదేశం పార్టీ

మహాశివరాత్రి శుభాకాంక్షలు
విజయనగరం జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ఆం॥ప్ర॥ రాష్ట్ర మంత్రివర్యులు గౌ॥శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారికి, మరియు గజపతినగరం మండల ప్రజానీకానికి మరియు పాత బగ్గాం గ్రామ ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మా శ్రేయస్సు కోరే ప్రతి ఒక్కరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు.
గౌ॥శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారు MS,USA ఆం॥ప్ర॥ రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు మరియు NRI & SERP రిలేషన్స్ శాఖామాత్యులు
లెంక చిన్నంనాయుడు
గజపతినగరం మండల ప్రధాన కార్యదర్శి, పాతబగ్గాం (గ్రామం)
లెంక పద్మావతి
సర్పంచ్, పాతబగ్గాం గజపతినగరం(మండలం)

మహా శివరాత్రి శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం
గొట్లాం గ్రామం, బొండపల్లి (మండలం)
విజయనగరం జిల్లా ప్రజానీకానికి, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు మహాశివుని ఆశీస్సులు మీకు, మీ కుటుంబానికి కలకాలం ఉండాలని, మీ ఇల్లు సిరిసంపదలతో కళకళలాడుతూ ఉండాలని మనసారా కోరుకుంటూ... అందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు...
తాళ్ళపూడి శ్రీనివాసరావు - వెంకట పద్మావతి
శ్రీనివాస డాక్యుమెంటేషన్ సెంటర్, నియర్ హరిత పాయింట్, విజయనగరం
గొట్లాం గ్రామం, బొండపల్లి మండలం

శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సహిత మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానం
జయితి గ్రామం, మెంటాడ మండలం. మహాశివరాత్రి శుభాకాంక్షలు
మెంటాడ మండలం, జయితి గ్రామ ప్రజానీకానికి, ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు
చాపాన జోగినాయుడు, ఆలయ అభివృద్ధి కమిటీ మరియు చైర్మన్
జయితి గ్రామ పెద్దలు, పురజనులు, యువకులు మరియు భక్త బృందం.

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవస్థానం
కొండంపేట - రాజాం
మహాశివరాత్రి పర్వదినం శుభసందర్భంగా తే॥ 15-02-2026 ఆదివారం ఉదయం 3 గంటల నుండి రాత్రి 1 గంట వరకు రుద్రాభిషేకములు, ప్రత్యేకపూజలు, లింగోద్భవన జరుపబడును.
సలాది వెంకటరావు - శ్రీమతి జయలక్ష్మి
ఆలయధర్మకర్త, కొండంపేట
సెల్: 9701937756
పులపా ప్రసాద్, AO | వేమకోటి గణపతిశర్మ, ఆలయ ప్రధాన అర్చకులు

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీ కళ్యాణగౌరి మల్లిఖార్జున దేవాలయం
సంత మార్కెట్, రాజాం
మహాశివరాత్రి పర్వదినం శుభసందర్భంగా తే॥ 15-2-2026 ఆదివారం ఉదయం 3 గంటల నుండి రాత్రి 1 గంట వరకు రుద్రాభిషేకములు, ప్రత్యేక పూజలు, లింగోద్భవన మరియు ప్రత్యేక కార్యక్రమాలు జరుగును.
❑ సుమారు 500 సంవత్సరాల క్రితం ఈ ఆలయ ప్రాంగణంలో శివలింగం ఉద్భవించినది. ❑ సాయంత్రం 4 గం॥ల నుండి రాత్రి 1 గం॥ వరకు అత్యంత వైభవంగా జాతర మరియు సాంస్కృతిక వినోద కార్యక్రమాలు జరుగును.
ఇట్లు: ఆలయ కమిటీ, రాజాం, సెల్: 8143437769

వేలం ప్రకటన

మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP. 152/2016 O.S. 154/2011

బిట్వీన్:
వడ్డాది లక్ష్మణరావు - D.H.R
మరియు
రెడ్డి సూరమ్మ వగైరాలు - J.D.R`S

పై నెంబరు అమలులో అమలు మొత్తం యిందుగల జడ్జిమెంట్ డెట్టార్స్ వద్ద నుంచి పైకం రాబట్టు నిమిత్తం ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్థిని వేలం వేయించుటకై డిక్రీదారు కోరినందున షెడ్యూలు దాఖలా ఆస్థిని తే. 02-03-2026 దిన ఉదయం 10.30 గంటలకు పైకోర్టు వారి ఎదుట బహిరంగ వేలం జరుపబడును. కావున ఆసక్తికలవారు స్వయంగా హాజరై ఇస్తియారు షరతులకు లోబడి పాడుకోగలరు.

వేలం షెడ్యూలు ఆస్థి: విజయనగరం జిల్లా, చీపురుపల్లి సబ్ రిజిస్ట్రీ, మెరకముడిదాం మండలం, యాడిక గ్రామంలో 1. సరే నెం. 71/14, విస్తీర్ణం Ac. 0.96 సెం॥, 2. సర్వే నెంబరు 73/1 విస్తీర్ణం Ac. 0.64 సెంట్లు రెండింటికి మొత్తం హద్దులు. తూర్పు: రఘుమండ సూరయ్య గారి మెట్టు భూమి. పడమర: రెడ్డి చిన్నఅప్పలనాయుడు గారి మెట్టు భూమి. దక్షిణం: పిన్నింటి అప్పలనాయుడు మెట్టు భూమి. ఉత్తరం: బొత్స సూరయ్య ఇల్లు మరియు ఖాళీ స్థలము.

DHR విలువ: రూ.6,00,000/-, అమీన్ గారి విలువ: రూ.5,94,000/-
మార్కెట్ విలువ: రూ.3,52,000/-
పైకోర్టు వారి ఆర్డరు ప్రకారం

కె.జగదీశ్వరరావు
DHR తరఫు న్యాయవాది, చీపురుపల్లి
సెల్: 9298501686.

ప్రభువునందు మృతి నొందిన మృతులు ధన్యులు ప్రకటన: 14:13
ద్వితీయ వర్ధంతి
మా శ్రేయస్సు కోసం శ్రమించి భౌతికంగా దూరమై రెండు సంవత్సరములు గడిచిననూ మీ మధుర జ్ఞాపకాలను స్మరిస్తూ మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రభువుని ప్రార్థిస్తూ...
కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు
జ్ఞాపకార్థ కూడిక: తేది 15-02-2026న ఉదయం 10 గంటలకు దిబ్బవీధిలో మా స్వగృహము నందు జరుపబడును.
గౌ॥ సైల మేరియమ్మ గారు
W/o. లేటు సైల యేసురత్నం
జననం: తే. 01-07-1936 మరణం: 15-02-2024

ద్వితీయ వర్ధంతి
జననం 01-07-1949
మరణం 08-03-2024
కీ॥శే॥ డోకుల రాములు మాష్టారు గారు
APTF, జిల్లా ఉపాధ్యక్షులు, రిటైర్డ్ హెచ్.ఎమ్, పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్, బొబ్బిలి
ఉపాధ్యాయునిగా విద్యారంగంలో సేవలు ఆరంభించి, విద్యాభివృద్ధే జీవిత ధ్యేయంగా, వ్యవస్థాపకునిగా ఎదిగి ఎందరికో విద్యాబుద్ధులు నేర్పించి ఎందరినో తమ రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహింపచేసిన శక్తి మీరు, మీ క్రమ శిక్షణ. సమయపాలన మాకు ఆదర్శం. మీకృషి పట్టుదల మాకు ప్రేరణ. మీ వాత్సల్యం చిరస్మరణీయం. మీరు భౌతికంగా దూరమై నేటికి 2 సం॥ గడిచిననూ మీ మధుర జ్ఞాపకాలు మామదిలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భార్య: శ్రీమతి డోకుల సత్యవతి
కుమార్తె - అల్లుడు - మనుమలు, మనుమరాండ్రు
గొట్టాపు సుజాత - కీ॥శే॥ సత్యన్నారాయణ - భరత్‌కుమార్, సాయిసుష్మ
అడ్వకేట్
కుమారులు - కోడళ్లు - మనుమలు, మనుమరాండ్రు
D.V.S.కిరణ్ కుమార్ - లక్ష్మీ ప్రసన్న - ధ్యానేష్, హరిత్
D.అనిల్ కుమార్ - స్రవంతి - సమన్యు, శ్రీహాన్
వియ్యంకులు: రెడ్డి సత్యన్నారాయణ, మిరియాల కిషన్‌రావు
కుటుంబీకులు, చిట్టిబాబు, వంగపండు శ్రీరాములు మరియు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు

(c) eenadu

ఆహా! .. ఏమి రుచి

aha@eenadu.in

జిల్ జిల్ జిలేబీ!

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదూ! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

ఆలూతో

కావలసినవి

బంగాళదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమపువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఆరేడు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలోకి ఈ పిండిని కొంత తీసుకుని.. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలయ్యాక తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త కార్న్ కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకటిరెండు నిమిషాలు నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించే 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోతుంది.

ఇమర్తీ

కావలసినవి

మినపప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమపువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినపప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంచేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో అంతే పరిమాణంలో నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. కాస్త పిండిని పైపింగ్ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనిచ్చి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చి సర్వ్ చేయండి. చక్కటి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా తిప్పి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్టు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి ఉంచాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు కొద్దిగా గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కొంత చొప్పున చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు ఆరోగ్యకరం కాదు కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచీ స్టిక్స్' రెసిపీ..

చెఫ్ స్పెషల్

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పొడి, కారం - స్పూన్ చొప్పున, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, అల్లం ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పౌడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి పిండి ముద్దలా తయారయ్యేలా మళ్లీ కలిపి.. పక్కనుంచాలి. ఒక పావుగంట నానిన తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెలా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడుగ్గా స్టిక్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలూ ఒకే మందంలో ఉంటే.. సమంగా వేగుతాయి. కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పొడి చల్లి ఎగరేసినట్లు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలవుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పటి నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చేశారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికేదో థ్రిల్లర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూస్తున్నా. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్నే చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టినట్టయ్యింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనివ్వలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా.. ఆవాలు చిటపటమంటూ చిందులేస్తే ముఖాన పడ్తాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, బేఫుగ్గా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరకాయ ముక్కలు వేసి మళ్లీ మూత పెట్టేశా. రెండుమూడు నిమిషాలకోసారి మూత తీసి, ఎడాపెడా కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పావుగంట తర్వాత మూత తీసి కలిపేశా. కారం, ఉప్పు, పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెలుగు రాదు. మళ్లీ మూతపెడితే చీకట్లో తీయలేనేమో.. ఒక కూనిరాగం తీయడం, ఒకసారి కలపడం చొప్పున పదిహేను నిమిషాలు కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి పొయ్యి కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నల్లగా మాడిన ముక్కలు చూసి.. బెదిరిపోయా. నాన్న చిరునవ్వుతో 'బొగ్గుల్ని వేయించావా ఏంటి' అని నవ్వడమే కాదు.. అంత మాడినా గమ్మున తినేశారు. అమ్మ వచ్చాక.. 'ఇన్ని ముక్కలకి కప్పు నూనె పోయాలి. గుళ్లో తీర్థం తీసుకున్నట్టు కూస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

పాఠకవంట

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించవచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో అప్పాలు చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.

– సి. అశ్వని, హైదరాబాద్

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

వాషింగ్‌మిషన్ అందజేస్తున్న భాజపా నాయకులు

వంగర, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని భాజపా ఉత్తరాంధ్ర జోన్ ఓబీసీ మోర్చా ఇన్‌ఛార్జి యు.చిన్నంనాయుడు అన్నారు. వంగర మండలం కొత్తవలసలో పీఎం విశ్వకర్మయోజన పథకంలో రజక కుటుంబాలకు మంజూరైన వాషింగ్‌మిషన్లను శనివారం అందజేశారు. ప్రధాని నరేంద్రమోదీ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా విశ్వకర్మయోజన పథకం అమలు చేస్తున్నారన్నారు. వంగర మండలాధ్యక్షుడు కె.సత్యనారాయణ, కె.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సిఫార్సు చేస్తేనే యూరియా ఇస్తారా?

ఏవోను నిలదీస్తున్న సభ్యులు

మెంటాడ, న్యూస్‌టుడే: రబీలో యూరియా పంపిణీ తీరు అస్తవ్యస్తంగా ఉందని, సిఫార్సు చేసిన వారికి వెంటనే ఇచ్చేశారని, గంటలకొద్దీ క్యూలైన్లో వేచిఉన్న రైతులకు దొరకలేదని సర్పంచులు రామారావు, రామునాయుడు, ఉప ఎంపీపీ ఈశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. యూరియా దొరక్క రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏవో గోకుల్‌కృష్ణ స్పందించి మాట్లాడారు. ఈ-క్రాప్ జరుగుతోందని, అవసరానికి సరిపడా ఎరువులు ఉన్నాయన్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు అవసరమైన మందులు పశువైద్య కేంద్రాల్లో అందుబాటులో ఉండటంలేదని పలువురు సభ్యులు ఆరోపించారు. పశువైద్యాధికారులు సతీష్‌కుమార్, సందీప్ మాట్లాడుతూ.. పాడి ఉత్పత్తి పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పశువులు ఎదకు వచ్చిన సమయంలో 90 శాతం ఆడదూడలు జన్మించేలా కొత్తగా ఇంజక్షన్లు వేస్తున్నామని, పశువైద్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని, వినియోగించుకోవాలని సూచించారు. ఎంపీడీవో పి.సుదర్శనం, తహసీల్దారు అరుణకుమారి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

శివ పూజలకు సిద్ధం

మెంటాడ, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పూజలకు మండలంలోని క్షేత్రాలన్నీ సిద్ధమవుతున్నాయి. 11వ శతాబ్దంలో జయతిలో భ్రమరాంబికా మల్లికార్జున ఆలయం నిర్మించారని ప్రతీతి. దేవాలయానికి కుడివైపున విఘ్నేశ్వరుడు, ఎడమవైపు రాజరాజేశ్వరి ఆలయాలు ఉన్నాయి. శివరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ చాపాన జోగినాయుడు తెలిపారు. రుద్ర హోమం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు

వంగర న్యూస్‌టుడే: మహా శివరాత్రి సందర్భంగా సంగాం సంగమేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చీపురుపల్లి సీఐ శంకరరావు తెలిపారు. ఆలయం వద్ద శనివారం పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ప్రత్యేకంగా క్యూలైన్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్రివేణి సంగమం వద్ద స్నానాలు ఆచరించే భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. 100 మందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్సై షేక్‌శంకర్ ఉన్నారు. ● బొబ్బిలి: శివరాత్రి సందర్భంగా తొక్కిసలాట జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ నారాణరావు తెలిపారు. పట్టణంలోని పూల్‌బాగ్, జంగాలవీధి తదితర శివాలయాలను పరిశీలించి, కమిటీ సభ్యులు, అర్చకులతో మాట్లాడారు.

యువతి అదృశ్యం

గంట్యాడ: తాతగారి ఇంటికి వచ్చిన ఓ యువతి అదృశ్యమవడంపై తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయికృష్ణ శనివారం తెలిపారు. చీపురుపల్లికి చెందిన ఓ యువతి శుక్రవారం సాయంత్రం తన తల్లితో కలిసి మండలంలోని ఓ గ్రామానికి తాతగారింటికి వచ్చింది. రాత్రి 8 గంటల సమయంలో వ్యక్తిగత అవసరాలని చెప్పి, బయటకు వెళ్లింది. ఎంతకీ రాకపోవడంతో చుట్టుపక్కల వెతికారు. ఆచూకీ దొరక్కపోవడంతో శనివారం గంట్యాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

'చర్చకు సిద్ధమా'

బొబ్బిలి: 'మీరు నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. నేను కూడా నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్నాను. నియోజకవర్గంలో ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందనేదానిపై బహిరంగ చర్చకు సిద్ధమా..' అంటూ మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. శనివారం బొబ్బిలిలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అబద్ధాలు చెప్పడంలో ప్రస్తుత ఎమ్మెల్యేకు ఎవరూ సాటిరారని విమర్శించారు. నాయకులు వెంకట మురళీకృష్ణారావు, తమ్మిరెడ్డి దామోదరరావు ఉన్నారు.

పోస్టాఫీసులో ఆధార్ తప్పుల సవరణ

మెంటాడ: మెంటాడ ఉప తపాలాశాఖ కార్యాలయం వద్ద ఈనెల 16, 17వ తేదీల్లో ఆధార్‌లోని తప్పులు సరిచేయనున్నట్లు ఆ శాఖ సబ్ డివిజినల్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సుందరాడలో అగ్ని ప్రమాదం

తెర్లాం: సుందరాడలో శనివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గాడి మురళీకి చెందిన గడ్డివాము దగ్ధమైంది. మంటలు వ్యాపించిన వెంటనే స్థానికులు అదుపు చేశారు. ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది.

అలరించిన నృత్యాలు

గజపతినగరం: గజపతినగరంలోని ప్రతిభా జూనియర్ కళాశాలలో శనివారం ద్వితీయ ఏడాది విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. గురువులు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థినులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

ఉపాధి పనులు కల్పించాలి

గుర్ల: గోషాడ గ్రామంలో ఉపాధిహామీ పనులు కల్పించాలని కూలీలు శనివారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. క్షేత్ర సహాయకులు లేరనే నెపంతో పనులు కల్పించకపోవడం దారుణమన్నారు.

గుళ్లపాడులో 180 ఏళ్లనాటి ఆలయం

రేగిడి, న్యూస్‌టుడే: రేగిడి మండలం గుళ్లపాడులో కొలువైన కామలింగేశ్వరుడు కోర్కెలు తీర్చే దైవంగా భక్తుల నమ్మకం. ఇక్కడ శివాలయం వెలసి సుమారు 180 ఏళ్లు అవుతోంది. ఉంగరాడకు చెందిన ప్రజలు గుల్లపాడులో కంది తోటల వద్ద కలప సేకరిస్తుండగా అక్కడ శివలింగం లభ్యమైనట్లు చెబుతున్నారు. దాన్ని తీసుకొచ్చి, ప్రతిష్ఠించారు. అనంతర కాలంలో జమీందారులు ఆలయాన్ని అభివృద్ధి చేశారు. కాలక్రమంలో శిథిలావస్థకు చేరడంతో దాతల సాయంతో బాగుచేయించారు. గ్రామానికి చెందిన కామలింగేశ్వర యువజన సంఘ సభ్యులు ఏటా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

'అభివృద్ధిని ఓర్వలేక మాట్లాడుతున్నారు'

బొబ్బిలి, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడికి తనపై సవాల్ విసిరే హక్కు లేదని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. శనివారం అమరావతి నుంచి వీడియో సందేశం విడుదల చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఏవేవో మాట్లాడుతున్నారన్నారు. నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసి ఏం సాధించారని ప్రశ్నించారు. ప్రజలు తిరస్కరించినా తీరు మారకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. లోచర్ల, రాముడువలస ఎత్తిపోతల పథకాలు కూటమి ప్రభుత్వం పూర్తిచేసి చూపిస్తుందన్నారు.

విజ్ఞాన యాత్రలతో లోకజ్ఞానం

బొబ్బిలి కోట వద్ద బాడంగి ఉన్నత పాఠశాల విద్యార్థులు

బాడంగి, న్యూస్‌టుడే: బాడంగి జడ్పీ ఉన్నత పాఠశాల 6, 7, 8 తరగతుల విద్యార్థులను విజ్ఞాన యాత్రలో భాగంగా ఉపాధ్యాయులు శనివారం బొబ్బిలి తీసుకెళ్లారు. గ్రోత్ సెంటర్‌లోని ఇంపాక్స్, ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమల్లోని లోహాల తయారీ ప్రక్రియను వివరించారు. పట్టణంలోని ఓ మార్ట్‌లో రిటైల్ మార్కెట్ నిర్వహణ, కంప్యూటర్ బిల్లింగ్ ప్రక్రియ తెలియజేశారు. బొబ్బిలి కోటలోని చారిత్రక విషయాలు చూపించారు. హెచ్‌ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా బడ్జెట్

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో అన్నిరంగాలకు సమన్యాయం జరుగుతుందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కె.రామ్‌మల్లిక్‌నాయుడు అన్నారు. శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ● గజపతినగరం: ప్రజల అవసరాలకు అనుగుణంగా బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం శనివారం ప్రజారంజక పద్దు ప్రవేశపెట్టిందని జనసేన పీఏసీ సభ్యురాలు పడాల అరుణ అన్నారు. గజపతినగరంలో మాట్లాడారు.

ఆసుపత్రికి పరికరాల వితరణ

బాడంగి, న్యూస్‌టుడే: బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మునాయుడు బాడంగి సామాజిక ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్‌కు సుమారు రూ.2 లక్షలు విలువైన పరికరాలు వితరణగా అందజేశారు. టేబుళ్లు, లైట్ సింగిల్ డూమ్ పరికరాలు అందించారని సూపరింటెండెంట్ పెద్దింటి నాగేశ్వరరావు శనివారం తెలిపారు. ఆవరణలోని ఎత్తుపల్లాలను చదును చేయడానికి సుమారు రూ.లక్ష కేటాయించారన్నారు.

బొబ్బిలి గ్రామీణ సీఐగా శ్రీనివాసరావు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి గ్రామీణ సర్కిల్ ఇన్‌స్పెక్టరుగా ఎస్.శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం నుంచి బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ సీఐగా పనిచేసిన నారాయణరావు పట్టణ సీఐగా బదిలీ కావడంతో ఆ స్థానంలో ఈయన వచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణకు పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు.

తాగునీరు వృథా.. తీరని వ్యధ

గంట్యాడ మండలంలోని బుడతనాపల్లి, సిరిపురం, చినమానాపురం, నరవ, నీలావతి గ్రామాల్లో పలుచోట్ల తాగునీటి కుళాయిలకు మూతలు లేకపోవడంతో నీరు వృథాగా పోతోంది. దీంతో ఎగువ ప్రాంతాలకు నీరు అందక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రానున్న వేసవిలో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృథాను అరికట్టాలని కోరుతున్నారు. సమస్యను డిప్యూటీ ఎంపీడీవో విజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే కుళాయిలకు మూతలు ఏర్పాటు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

బాబోయ్ కుక్కలు..!

బొబ్బిలి పట్టణం, మండలంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. రాత్రి సమయాల్లో గుంపులుగా సంచరిస్తున్నాయి. ఎక్కడ దాడి చేస్తాయోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఇటీవల పాతబొబ్బిలి, గొల్లపల్లిలో పలువురు చిన్నారులను కుక్కలు గాయపరిచాయి. తారకరామకాలనీ, సంఘంవీధి, ఇందిరమ్మకాలనీల్లో సంచారం ఎక్కువగా ఉంది. బొబ్బిలి మండలంలోని దిబ్బగుడివలసలో ఈనెల 13న ఇద్దరిని వీధి కుక్కలు కరిచాయి. చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో రవికుమార్, పురపాలిక శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీ తెలిపారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి, గ్రామీణం

సాంకేతిక ఉత్సవం ముగింపు

గరివిడి, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక సమాజానికి విద్యార్థులే ఆర్కిటెక్చర్ అని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం (శ్రీకాకుళం) ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ రాజశేఖర్ అన్నారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరెసా ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన 'ప్రగ్యాన్-2కె26' జాతీయ సాంకేతిక ఉత్సవం ముగింపు కార్యక్రమంలో శనివారం మాట్లాడారు. శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ కె.నారాయణ, సీఎస్‌సీ విభాగాధిపతి డి.మురళీకృష్ణ, గరివిడి కళాశాల ప్రిన్సిపల్ జె.బాలభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

కల్లం కాదు.. రహదారే

పెసర, మినుము పంటలను రైతులు రహదారులపై వేసి నూర్చుతున్నారు. దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గజపతినగరం మండలం జిన్నాం నుంచి కొండపేటమీదుగా ముచ్చర్ల వరకు, కెంగువ నుంచి లోగీశ గ్రామం వరకు రోడ్లు కల్లాలుగా మారాయి. విషయం ఎస్సై కిరణ్‌కుమార్ నాయుడు వద్ద ప్రస్తావించగా.. పంటలు రహదారులపై నూర్చకుండా అవగాహన కల్పిస్తామన్నారు. – న్యూస్‌టుడే, గజపతినగరం

వీర జవానులకు నివాళి

బొబ్బిలి, న్యూస్‌టుడే: పుల్వామాలో 2019 ఫిబ్రవరి 14న జరిగిన ఉగ్రదాడిలో 40 మంది సీఆర్‌పీఎఫ్ జవానులు మృతిచెందారు. బ్లాక్ డే సందర్భంగా శనివారం మాజీ సైనిక సంక్షేమ సంఘ ప్రతినిధులు బొబ్బిలిలో వీర జవానుల చిత్రపటాలకు నివాళులర్పించారు. మాజీ సైనిక సంక్షేమ సంఘ అధ్యక్షుడు రేవళ్ల కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. పట్టణ ముస్లింల ఆధ్వర్యంలో వీర జవానులకు నివాళులర్పించారు.

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో ప్రముఖ దేవాలయాలు ఉన్న ప్రాంతాల్లో అంతరాయం లేని విద్యుత్తు సరఫరాకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఈ ఎం.లక్ష్మణరావు తెలిపారు. శనివారం ఆయన ఎస్.కోటలోని పుణ్యగిరి, నెల్లిమర్లలోని రామతీర్థం ఆలయాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈఈలు త్రినాథరావు, జి.సురేష్‌బాబు, డిప్యూటీ ఈఈలు ఎం.భీమరాజు, బి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

చందక సత్యవతి, W/o రామారావు, D. No. 24-11-34, సుంకరవీధి, విజయనగరం. నా యొక్క ఒరిజినల్ ఇంటి యొక్క డాక్యుమెంట్స్ నెం: 6982 గలది బండిమీద వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికిన సంప్రదించవలసిందిగా మనవి:

సం॥ 98496 47362

శతశాతం ఉత్తీర్ణత లక్ష్యం

లక్కవరపుకోట: పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా కార్యాచరణ చేపట్టినట్లు సమగ్ర శిక్షా అదనపు పథక సంచాలకుడు డాక్టర్ ఎ.రామారావు అన్నారు. ఎల్.కోట కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను శనివారం సందర్శించి, విద్యార్థినులకు సూచనలు చేశారు. ప్రత్యేక అధికారిణి బి.ప్రమీల, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

శృంగవరపుకోట: ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎంపీపీ సోమేశ్వరరావు అన్నారు. శనివారం కొట్టాం పీహెచ్‌సీలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. మౌలిక సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలపై సమీక్షించారు. రాష్ట్ర టూరిజం బోర్డు డైరెక్టర్ సుబ్బలక్ష్మి, వైద్యాధికారిణి హారిక, వైద్యులు పాల్గొన్నారు.

పరామర్శ

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్లలో శుక్రవారం జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను తెదేపా విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, తుమ్మలపేట పీఏసీఎస్ ఛైర్మన్ దంతులూరి అజయ్‌బాబు, తెదేపా నాయకులు శనివారం పరామర్శించారు.

PUBLIC NOTICE

As per the instructions of my client, State Bank of India, Main Branch, Code No. 00953, Vizianagaram, represented by its Branch manager, I hereby inform to all the public at large as follows:

Sri Puttupu Ramana Babu S/o **P. Apparao,** R/o D. No. 155, MIG, APHB Colony, Babametta, Vizianagaram, approached to my client to grant loan for purchase of house from Smt. Medikonda Sujatha W/o Rajeswararao, under housing loan. Smt. Medikonda Sujatha purchased the schedule property under cover of register sale deed No. 1618/2014 Dt. 16.04.2014 executed by Dasi Rambabu and others. The intending vendors informed that she lost her Original link document bearing No. 1352/2003, dt. 20.03.2003 of S.R.O., Vizianagaram, in transit. Further informed she gave complainant to the Vizianagaram Rural Police Station on 29.12.2025 and the police after due enquiry, issued non-traceable certificate Dt. 02.02.2026. As such if anybody has any claims charges, mortgaged, sale agreements, court attachments, court disputes or title or interest over the property, should intimate in writing to the following address and above mentioned bank branch within 15 days from the date of publication, with proper proof of documents of their claim. If no claim received in time, presume that the property is free from encumbrances, litigations, charges etc., and the bank will proceed to grant loan against the below mentioned schedule property. If the objections any will be raised subsequently, that will not binding charge of the bank over the schedule property.

SCHEDULE OF THE PROPERTY COVERED BY DOC. NO. 1352/2003

All that piece and pacel of property, vacant site covered by Plot No. 88, measuring 200 Sq. yds, covered by S.No. 20/20, 21 P, (as per revenue survey) 12/1B (as per previous link document) situated at Northern row to the Raja Nagar layout, in the lane of D. No. 27-39-1, Vizianagaram IInd Bit, Vizianagaram.

Boundaries: **East:** Plot No.89 **South:** Layout road
West: Plot No. 87 **North:** Plot No. 79

Pasumarthy Venkata Ganesh
B.Com., LL.B.; A.L.&.LL.
Advocate, Kothagraharam,
Vizianagaram-535001
Cell No. 9848438506

Vizianagaram,
Dt. 12.02.2026.

ఆలయ నిర్మాణానికి విరాళం

డెంకాడ, న్యూస్‌టుడే: భోగాపురం మండలం ముంజేరు గ్రామంలో శ్రీసూర్య నారాయణ స్వామి వారి విగ్రహానికి, ఆలయ నిర్మాణానికి మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ రూ.50 వేలు విరాళాన్ని అక్కివరంలోని తన స్వగృహంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ముంజేరు ఎంపీటీసీ పిడుగు వెంకట సత్యం, పిడుగు తోటారావు తదితరులు ఉన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాలని తెదేపా జిల్లా కార్యాలయ కార్యదర్శి, ఎంపీటీసీ సభ్యుడు పూసపాటి రాజేష్‌బాబు అన్నారు. శనివారం జొన్నవలసలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు దివంగత ఎన్.టి.రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గంటా పోలినాయుడు, నర్సింగరావు, అప్పలనాయుడు, నారాయణప్పడు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు
నేడు పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి లోకం నాగమాధవి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీమతి లోకం నాగమాధవి గారు
శాసనసభ్యురాలు, నెల్లిమర్ల నియోజకవర్గం
అభిమానులు, శ్రేయోభిలాషులు
నెల్లిమర్ల నియోజకవర్గం

జన్మదిన శుభాకాంక్షలు
నెల్లిమర్ల నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి లోకం నాగమాధవి గారికి జన్మదిన శుభాకాంక్షలు.
J. వైకుంఠం నాయుడు, Dy. E.E., RWS, భోగాపురం
B. Praveen Shankar, AEE, Nellimarla
M. Hemanth Kumar, AEE, Pusapatirega
M. Hedayath Pasha, AEE, Denkada
M.Murali Kishore, AEE, Bhogapuram

P. కన్నంనాయుడు HWO, BC Boys Hostel
T.V. రమణ HWO, BC Boys Hostel
పి.మేరి HWO, Govt BC Girls Hostel, Nellimarla

మహాశివరాత్రి శుభాకాంక్షలు
రామతీర్థంలో కొలువై ఉన్న ఉమాసదాశివస్వామి వారిని మహాశివరాత్రి పర్వదినాన దర్శించుకొనుటకు విచ్చేయుచున్న భక్త జనులకు స్వామివారి దివ్య ఆశీర్వచనాలు ఉండాలని మనసారా కోరుకుంటూ...
మల్లికార్జున శర్మ (మల్లిబాబు)
ఉప ప్రధాన అర్చకులు
ఉమాసదాశివ స్వామివారి దేవాలయం, రామతీర్థం
Best Compliments
శ్రీ శివక్రియేషన్స్, బాలాజీ మార్కెట్, VZM

మహాశివరాత్రి శుభాకాంక్షలు
టి. సాంబశివరావు
కార్యనిర్వాహణాధికారి మరియు సిబ్బంది,
శ్రీ సన్యాసేశ్వర స్వామి దేవస్థానం
ధర్మవరం, ఎస్.కోట, విజయనగరం జిల్లా

మహాశివరాత్రి శుభాకాంక్షలు
N Solutions
PM Surya Ghar : Muft Bijli Yojana
N Solutions ఎన్.సొల్యూషన్స్
Email: Info@nsol.in, nsolutions@live.com
URL: www.nsol.in
9492731212 9494703452

మహాశివరాత్రి శుభాకాంక్షలు
మల్లికార్జున శర్మ (మల్లిబాబు)
Best Compliments From
కోరాడ అప్పలనాయుడు
RWS Contractor, Class - II

మహాశివరాత్రి శుభాకాంక్షలు
కె. నాగేంద్ర
కార్యనిర్వాహణాధికారి మరియు సిబ్బంది,
పుణ్యగిరి దేవస్థానం, ఎస్.కోట

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీ సాయికృష్ణ హాస్పిటల్
జనరల్ - ఆర్థో - గైనకాలజీ
Cell: 9494855097, 7989605716, 7842821315
DR. R. KRISHNA KISHORE, MDS., Dental Surgeon
DR. B. KIRAN KUMAR, DNB., General Surgeon
DR. R. RAMA KARTHEEK, M.S., Orthopaedics
DR. R. MOUNIKA
DR. S. PHANI SRI, DGO., DNB., Obstetrician
NTR వైద్యసేవలు
EHS, Insurance

SRESTA INFRA PROJECTS
Enhancing Your Future
VIZIANAGARAM
Branch: Plot No.97, TCL Layout, Besides Venkateswara Temple, Near Ring Road - 535 002
VISAKHAPATNAM
#1-83-14, HIG-4, APR Complex, Sector-3, MVP Colony - 17

జన్మదిన శుభాకాంక్షలు
మురపాల భోగేష్, MPTC, పూసపాటిరేగ
బవిరిశెట్టి శ్రీనివాసరావు (పాలు శ్రీను), PACS, వైస్ ఛైర్మన్
పల్లంట్ల జగదీష్, మండల సీనియర్ నాయకులు, జనసేన పార్టీ, భోగాపురం
జలపారి అప్పడుదొర (శివ)
HAPPY BIRTHDAY

ఆహా! ..ఏమి రుచి

aha@eenadu.in

జిల్ జిల్ జిలేబీ!

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదూ! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

ఆలూతో

కావలసినవి

బంగాళదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమ పువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఆరేడు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలోకి ఈ పిండిని కొంత తీసుకుని.. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలుంచి తీసేయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త కాస్తగా కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకట్రెండు నిమిషాలు నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించే 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోతుంది.

ఇమర్తీ

కావలసినవి

మినపప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమ పువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినపప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంచేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో అంతే పరిమాణంలో నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. కాస్త పిండిని పేస్ట్రీ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనిచ్చి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మారిస్తే సరిపోతుంది. చక్కటి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా తిప్పి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్లు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి: పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి ఉంచాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు చేర్చి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని గంట నానివ్వాలి. చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు ఆరోగ్యకరం కాదు కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచీ స్టిక్స్' రెసిపీ..

షెఫ్ స్పెషల్

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పొడి, కారం - స్పూన్ చొప్పున, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, అల్లం ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పౌడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి పిండి తయారయ్యేలా మళ్లీ కలిపి పక్కనుంచాలి. ఒక పావుగంట నానిన తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెలా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడుగ్గా స్టిక్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలూ ఒకే మందంలో ఉంటే.. సమానంగా వేగుతాయి. కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పొడి చల్లి ఎగరేసినట్టు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలవుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పటి నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికెళ్లి ట్రైలర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూస్తున్నా. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్నే చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టినట్టయ్యింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనివ్వలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా.. ఆవాలు చిటపటమంటూ చిందులేస్తే ముఖాన పడ్తాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, బేషుగ్గా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరకాయ ముక్కలు వేసి మళ్లీ మూత పెట్టేశా. ఐదు నిమిషాలకోసారి మూత తీసి, ఎడాపెడా కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పాతికసార్లు మూత తీయడం, కలపడం అయ్యాక.. కారం, ఉప్పు, పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెల్తురు రాదు. మళ్లీ మూతపెడితే చీకట్లో తీయలేనని.. ఒక కూనిరాగం తీయడం, ఒకసారి కలపడం చొప్పున పదిహేను నిమిషాల కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి స్టవ్వు కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నల్లగా మాడిన ముక్కలు చూసి.. బెదిరిపోయా. నాన్న ముసిముసిగా నవ్వుతూ.. 'బొగ్గుల్లో వేయించావా ఏంటి' అని నవ్వడంతో ఏడుపొచ్చినంత పనైంది. అంత మాడినా గమ్మున తినేశారు. అమ్మ వచ్చాక.. 'ఇన్ని ముక్కలకి కప్పు నూనె పోయాలి. గుళ్లో తీర్థం తీసుకున్నట్టు కూస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

పాఠకవంట

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించవచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో అప్పాలు చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.

– సి. అశ్వని, హైదరాబాద్

సమస్యల పరిష్కారానికి కృషి

బంగార్రాజుకు వినతిపత్రం ఇస్తున్న బసవపాలెం రైతులు

భోగాపురం, న్యూస్‌టుడే: నెల్లిమర్ల నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని పోలిపల్లిలో ఉన్న ఆయన స్వగృహంలో శనివారం ప్రజా దర్బార్ నిర్వహించారు. బసవపాలెంలో సాగు భూములను నష్టపరిహారం చెల్లించకుండా అన్యాయంగా తీసుకుంటున్నారని పలువురు రైతులు వినతిపత్రం అందజేశారు. అనంతరం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.3,06,635 విలువైన చెక్కులను అయిదుగురు లబ్ధిదారులకు అందజేశారు. నాయకులు కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ నియమించాలని డిమాండ్

పోస్టుకార్డులు ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పీఆర్సీ నియమించాలని, 30 శాతం ఐఆర్ ప్రకటించాలని కోరుతూ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జీవీ రమణ డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం ముఖ్యమంత్రి పేరుతో పోస్టుకార్డులను ప్రదర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 17న నిర్వహించనున్న చలో విజయవాడ కార్యక్రమానికి అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు ఎంవీఎస్ నారాయణ, ఎ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **వేపాడ:** సోంపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో నాయకులు ఆర్.రామసత్యం, ఎం.తాతంనాయుడు పోస్టు కార్డులను ప్రదర్శించారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి

సహాయ కమిషనర్ అప్పలరాజు ఆధ్వర్యంలో ప్రచారం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రస్తుత ఆర్థిక ఏడాది ముగింపు దశకు రావడంతో నగర పాలక సంస్థ పరిధిలో అధికారులు పన్నుల వసూళ్లకు ముమ్మర చర్యలు చేపట్టారు. శనివారం సహాయక కమిషనరు కె.అప్పలరాజు ఆధ్వర్యంలో మైకు ద్వారా ఆయా ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను, నీటి ఛార్జీలు, దుకాణాల అద్దెల వసూలు చేస్తున్నామన్నారు. ప్రైవేటు ఆస్తుల డిమాండ్ రూ.59.59 కోట్లకుగాను రూ.26.55 కోట్లు వసూలు చేశామన్నారు. మొత్తం 44.55 శాతం వచ్చిందన్నారు. ఈ ఏడాది రూ.9 కోట్లు అండర్, అన్ అసెస్ భవనాలను గుర్తించగా, రూ.7.66 కోట్ల డిమాండ్ పెరిగిందన్నారు. ఆన్‌లైన్, వెబ్‌సైట్, పురమిత్ర యాప్, సచివాలయాల ద్వారా కూడా చెల్లించొచ్చన్నారు.

సమతుల్య బడ్జెట్

భీశెట్టి బాబ్జీ

ఉడాకాలనీ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సమతుల్యత పాటించినట్లు లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ అన్నింటికీ కేటాయింపులు బాగున్నా, వీబీజీ రాంజీకి, ఎన్టీఆర్ వైద్య సేవలకు కేటాయింపులు సరిపోవన్నారు. చతికిలపడ్డ సహకార చక్కెర కర్మాగారాలపై ప్రభుత్వం ఒక ప్రకటన చేసి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

విద్యాభివృద్ధికి దోహదం..

అన్ని రంగాల్లో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందేలా బడ్జెట్ ఉందని ఉత్తరాంధ్రా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు అన్నారు. విద్యాశాఖ, మౌలిక వసతులు, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ఎక్కువ కేటాయింపులతో ప్రభుత్వ బడుల్లో చదువుతున్న పేద, బడుగు, బలహీనవర్గాల పిల్లల విద్యాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.

శివ పూజకు ఆలయాలు సిద్ధం

రింగురోడ్డు పశుపతినాథేశ్వరస్వామి ఆలయం

కొత్తవలస: వీరభద్రపురంలోని శివలింగం

కంటోన్మెంట్: ఏడుకోవెళ్లు శివపంచాయతన ఆలయంలో శివయ్య

మహా శివరాత్రి సందర్భంగా జిల్లాలోని శైవక్షేత్రాలు పూజలకు ముస్తాబయ్యాయి. ఆయా మండలాల్లోని ప్రసిద్ధి చెందిన ఆలయాల్లో భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలువురు అధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించి సూచనలు చేశారు. ఎస్పీ దామోదర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ● అర్చనలు, రుద్రాభిషేకాలు, శివపార్వతుల కల్యాణం, లింగోద్భవకాల అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయాల కమిటీలు పేర్కొన్నాయి. – న్యూస్‌టుడే, విజయనగరం ఉడాకాలనీ, కంటోన్మెంట్, ఎస్.కోట, కొత్తవలస, డెంకాడ, నెల్లిమర్ల

ప్రజా సేవకుడు సంజీవయ్య

అయ్యన్నపేట, మయూరి కూడలి, ఎస్.కోట న్యూస్‌టుడే: దామోదరం సంజీవయ్య ప్రజా సేవకుడు, సమానత్వ స్ఫూర్తికి ప్రతీక అని ఎస్పీ దామోదర్ అన్నారు. శనివారం ఆయన 105వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. నగరంలోని సుంకర వీధి, బాబామెట్ట, దాసన్నపేట ప్రాంతాల్లోని ఎస్సీ వసతి కేంద్రాల్లో, ఎస్.కోటలో దళిత మహాసభ జిల్లా అధ్యక్షుడు అప్పారావు, ఉదయ్‌భాస్కర్ తదితరులు నివాళులర్పించారు.

జిల్లా స్థాయి పోటీలు

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విజయభావన సాహిత్య సంస్థ ఉగాది పురస్కరించుకుని శనివారం మహారాజ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి వక్తృత్వం, వ్యాసరచన, పద్య, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 300 మంది హాజరయ్యారు. విజేతలకు ఉగాది రోజున బహుమతుల ప్రదానం ఉంటుందని ప్రధాన కార్యదర్శి గోపాలరావు తెలిపారు.

బాలల వికాసానికి దోహదం

విజయనగరం గ్రామీణం: విద్యార్థుల వికాసానికి ప్రభుత్వం అందిస్తున్న జాదుయీ పిటారా కిట్లు చాలా ఉపయోగపడతాయని ఎంఈవో సీహెచ్ ఆనందమూర్తి తెలిపారు. నియోజకవర్గంలోని రెండో విడతలో ప్రభుత్వం అందజేసిన కిట్లను పలు పాఠశాలలకు శనివారం అందించారు. ఎంఈవో-2 సత్యవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులపై నిర్లక్ష్యం తగదు

వేపాడ: విద్యార్థులపై నిర్లక్ష్యం తగదని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ అన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా మండలంలోని కొత్తమారికలో విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడారు. 30 మంది పిల్లలున్నా పాఠశాల భవనం నిర్మించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుడిగా అశోక్

విజయనగరం పట్టణం: నగరపాలక సంస్థ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా పి.అశోక్, కార్యదర్శిగా రెడ్డి రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ కార్యాలయంలో శనివారం ఎన్నికలు నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా ఎం.లింగారావు, బి.బంగార్రాజు, ఉపాధ్యక్షుడిగా ఎం.శ్రీనివాసరావు, ట్రెజరర్‌గా బి.లక్ష్మణరావు ఎన్నికయ్యారు.

ప్రభుత్వ బడిలో చేరాలి

లక్కవరపుకోట: జమ్మాదేవిపేట సమీపంలో ఉన్న మహాత్మా జ్యోతిబాపులే వెనుకబడిన తరగతుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో బాలికలను చేర్పించాలని కోరుతూ ప్రిన్సిపల్ యూవీకే పాత్రో, బాలికలు ప్రచారం చేశారు.

ఆకట్టుకున్న కూచిపూడి

కొత్తవలస, న్యూస్‌టుడే: మంగళపాలెంలోని శ్రీరాజరాజేశ్వరి ఆలయం తీర్థ మహోత్సవం సందర్భంగా తులసి నృత్యాంజలి సంస్థకు చెందిన కళాకారులతో కూచిపూడి ప్రదర్శన ఏర్పాటు చేశారు. చిన్నారుల నృత్యం ఆకట్టుకుంది. ఎస్సై ప్రసాదరావు, ఆలయ అర్చకులు బ్రహ్మాజీ, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

నమో వేంకటేశం

జామి, న్యూస్‌టుడే: మాఘ మాసం సందర్భంగా జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుష్పగిరి వేణుగోపాలస్వామి, భీమసింగి సహకార చక్కెర కర్మాగార పరిధిలోని కుమరాం కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామిలను ప్రత్యేకంగా అలంకరించారు.

కార్పొరేట్ వైద్యానికి చరమగీతం పాడాలి

ఆర్టీసీ కూడలిలో నాయకుల నిరసన

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: ప్రజారోగ్యంపై కాసులేరుకుంటున్న కార్పొరేట్, ప్రైవేట్ వైద్యానికి చరమగీతం పాడాలని సీపీఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. శనివారం విజయనగరం ఆర్టీసీ కూడలి వద్ద సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆగ్రహ పోరుబాటు నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు, రమణ, అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వమే ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు.

విలువలతో కూడిన విద్య అందించండి

అప్పారావుకు జ్ఞాపిక అందిస్తున్న ప్రిన్సిపల్

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటేనే ఉన్నత స్థానాలకు చేరుకోగలరని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. శనివారం మండలంలోని పోతనాపల్లిలో హోలీస్పిరిట్ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. విలువలతో కూడిన విద్యనందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సర్పంచి గనివాడ సంతోషికుమారి, ప్రధానోపాధ్యాయురాలు క్రీస్టీనా, కరస్పాండెంటు రోజ్‌మేరీ పాల్గొన్నారు.

జానపద కళలను నేటి తరానికి అందించాలి

చిన్నారులకు వస్త్రాలు అందజేస్తున్న కూర్మారావు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: అంతరించిపోతున్న జానపద కళలను నేటి తరానికి అందించాలని గిడుగు రామమూర్తి తెలుగు భాష, జానపద కళాపీఠం అధ్యక్షుడు బద్రి కూర్మారావు అన్నారు. నగరంలోని అష్టలక్ష్మి దేవాలయంలో చెక్కభజన ప్రదర్శించిన 20 మంది పిల్లలకు కళా ప్రదర్శన వస్త్రాలు, అలంకరణ సామగ్రి, కండువాలు, చెక్కలు అందజేశారు. దాతలు బెహరా రాజారావు, రమణమూర్తి, బాలాజీ, కూర్మారావు పాల్గొన్నారు. అనంతరం గురువు మారినాయుడిని సన్మానించారు.

భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జేసీ సేధు మాధవన్

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో శివరాత్రి సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జేసీ సేధు మాధవన్ అన్నారు. శనివారం ఆలయంలోని ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రామకోనేరు వద్ద గజఈతగాళ్లను ఉంచాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవలన్నారు. తహసీల్దార్ కె.శ్రీకాంత్, ఈవో వై.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో శంకర్ జగన్నాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

(c) eenadu

క్షీరారామం.. మహా తేజం..

విద్యుద్దీప కాంతుల్లో ఆలయం, గోపురం

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మహా శివరాత్రి సందర్భంగా పంచారామ క్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయాన్ని, గోపురాలు, ఉపాలయాలను విద్యుత్తు దీపాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామికి అభిషేకాలు, అమ్మవార్లకు కుంకుమ పూజలు నిర్వహించారు.

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామి ఆలయాన్ని విద్యుత్తు దీపాలు, వివిధ రకాల పుష్పాలతో నేత్రపర్వంగా అలంకరించారు. స్వామివారి దర్శనానికి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. శనివారం ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి రుద్రాభిషేకం, లక్షపత్రి పూజ, సాయంత్రం పార్వతీ, అన్నపూర్ణమ్మలకు లక్ష కుంకుమార్చన నిర్వహించారు.

అలంకరణలో సోమేశ్వరస్వామి

ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న నాగరాణి

ప్రతి భక్తుడికీ స్వామి దర్శనం కల్పించాలి : కలెక్టర్

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మహా శివరాత్రి కల్యాణ మహోత్సవాల సందర్భంగా పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దన స్వామి ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడికీ స్వామివారి దర్శనం కల్పించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. సోమేశ్వరాలయ ప్రాంగణంలో ఏర్పాట్లను శనివారం పరిశీలించి పలు సూచనలు చేశారు. క్యూలో ఉన్న భక్తులకు తాగునీరు, పిల్లలకు పాలు అందజేయాలన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే వారికి చేస్తున్న అన్నప్రసాదం ఏర్పాట్లపై ఆరా తీశారు. ట్రాఫిక్ సమస్య లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్డీవో కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డీఎస్పీ రఘువీర్‌విష్ణు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారి క్షేత్రంలో రద్దీ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: గోవిందా.. గోవిందా అంటూ వేలాది మంది భక్తులు ద్వారకాతిరుమల శ్రీవారిని దర్శించి తరించారు. శనివారం కావడంతో అధిక సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో శ్రీవారి ఆలయ పరిసరాలతోపాటు కేశఖండనశాల, ప్రసాదాల కౌంటర్లు, అన్నదానం క్యూలు భక్తులతో కిటకిటలాడాయి. సామాన్య భక్తులు స్వామిని దర్శించుకోవడానికి రెండున్నర గంటలకు పైగా పట్టింది. ఈవో భద్రాజీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వ్యవసాయానికి పెద్దపీట

• పశ్చిమ రైతులకు అండగా బడ్జెట్ • ఉద్యాన వర్సిటీకి రూ.10.86 కోట్లు

ఈనాడు డిజిటల్ - భీమవరం : అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల బండిలా పరుగులు పెట్టించాలనే కూటమి ప్రభుత్వం శనివారం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై జిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. వ్యవసాయ, ఉద్యాన, ఆక్వా, పరిశోధన రంగాలకు చేసిన కేటాయింపులు పశ్చిమను ప్రగతి పథంలో నడిపేలా ఉన్నాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. గోదావరి పుష్కరాలకు ప్రారంభంగా రూ.60 కోట్లు కేటాయించారు. జిల్లాలో గతంలో 32 ఘాట్లు ఉండగా మరో ఏడింటిని పెంచి సుందరీకరణ పనులు చేపడతారు.

సాగుకు చేయూత

జిల్లాలో 2.20 లక్షల ఎకరాల్లో వరి, 19 వేల హెక్టార్లలో ఉద్యాన, 611 హెక్టార్లలో సూక్ష్మసేద్యం చేస్తున్నారు. వ్యవసాయ యాంత్రీకరణ, విత్తన రాయితీ, అన్నదాత సుఖీభవకు కేటాయింపులతో జిల్లాలో 1.50 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది.

ఆక్వాకు ఆదరణ

జిల్లాలో 1.32 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు చేస్తున్నారు. జోన్, నాన్ జోన్‌తో సంబంధం లేకుండా అర్హులకు రూ.1.50కి విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. ఈ సారి రాయితీ కేటాయింపుల ప్రభుత్వం మరింత పెంచింది. చేప పిల్లల విడుదల, వస్‌బక్స్‌లు, పడవల మరమ్మతులు, ఏరియేటర్లు, శీతల గిడ్డంగులు, మత్స్యకారులకు కొత్తబోట్లు, వలలు, ఇంజిన్లు సరఫరా చేయటానికి చర్యలు చేపడతారు. దీంతో అటు ఆక్వా రైతులకు, ఇటు మత్స్యకారులకు లబ్ధి చేకూరనుంది.

ఉద్యానానికి ఊపిరి

వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయంలో నూతన పరిశోధన ప్రాజెక్టుల కోసం రూ.10.86 కోట్లు కేటాయించారు. 11 వేర్వేరు దిగుల అభివృద్ధి, కోకో బీన్స్ అండ్ చాక్లెట్ మేకింగ్, ఇతర ప్రాజెక్టులకు ఈ నిధులు ఉపయోగిస్తారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పరిశోధనలకు రూ.504.11 కోట్లు ప్రతిపాదించారు. దీంతో జిల్లాలోని మార్టేరు వ్యవసాయ పరిశోధన సంస్థ మరిన్ని కొత్త వంగడాలపై పరిశోధనలు చేసేందుకు అవకాశం ఉంటుంది.

పట్టణాభివృద్ధి..

అమృత్ 2.0లో చేపట్టిన పనులకు కేంద్ర ప్రభుత్వం యూఐడీఎఫ్ కింద అదనంగా రూ.4 వేల కోట్లు మంజూరుచేయనుంది. జిల్లాలో ఆకివీడుతోపాటు అయిదు పురపాలికల్లో రూ.770 కోట్లతో పనులు జరుగుతున్నాయి. ఈ నిధులొస్తే పనులు మరింత వేగం పుంజుకుంటాయి.

పరిశ్రమలకు..

నూతన పరిశ్రమలకు అనుమతులు సులభతరం చేసింది. జిల్లాలో వివిధ రంగాల్లో పరిశ్రమల స్థాపనకు 333 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటికే కొన్నింటికి అనుమతులు రాగా.. మరికొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో కొంత సాంత్వన చేకూరనుంది.

బడికి ఊతం..

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులకు నిధులు కేటాయించారు. జిల్లాలో నాడు-నేడు రెండో విడతలో 764 పాఠశాలల్లో 1317 పనులు, 315 అదనపు తరగతి గదుల నిర్మాణాలు చేపట్టారు. ప్రస్తుత కేటాయింపులతో ఇవి పూర్తి కావడానికి ఆస్కారం ఉంటుంది.

సొంతింటి కల సాకారం..

జిల్లాలో 56,210 ఇళ్లను పీఎంఏవై కింద చేపట్టగా ఈ ఉగాది నాటికి 11,873 పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నారు. ఈ బడ్జెట్‌తో సామాన్యుల సొంతింటి కల సాకారమవుతుంది.

సూపర్ - 6

మహిళలకు ఉచిత సిలిండర్లు, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా, మత్స్యకార సేవ, ఇతర వాటికి నిధులు కేటాయింపుతో జిల్లాలో సుమారు 1.52 లక్షల మందికి లబ్ధి చేకూరుతుంది.

ఆక్వా వర్సిటీకి పునరుజ్జీవం!

రూ.20 కోట్లు కేటాయింపు

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: పునాదుల దశలోనే ఆగిన ఆక్వా వర్సిటీ భవన నిర్మాణాలు ఇక వేగం పుంజుకోనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్‌లో రూ.20 కోట్లు కేటాయించడంతోపాటు పాత బిల్లుల చెల్లింపులకు ఆమోదం తెలిపింది. దీంతో నరసాపురం మండలం లిఖితపూడిలో చేపట్టిన భవన నిర్మాణాల పునఃప్రారంభానికి మార్గం సుగమం అయ్యింది. తరగతి గదులు, ప్రయోగ కేంద్రం తదితర భవనాలు వేగంగా పూర్తి చేసేలా దృష్టి సారిస్తామని వర్సిటీ ఓఎస్డీ సుగుణ తెలిపారు.

పిల్లర్ల దశలో నిర్మాణం

ఇదీ పరిస్థితి.. లిఖితపూడిలో వైద్య కళాశాల ఏర్పాటుకు సేకరించిన 50 ఎకరాలను ఆక్వా విశ్వవిద్యాలయానికి కేటాయించారు. తొలి దశలో తాత్కాలిక రహదారులు, పరిపాలన భవనం, విద్యార్థులకు వసతిగృహాల నిర్మాణాలకు రూ.100 కోట్లు మంజూరు చేసినా నిధులు విడుదల చేయపోవడంతో పనులు ముందుకు సాగలేదు. కూటమి ప్రభుత్వం గత బడ్జెట్‌లో సుమారు రూ.20 కోట్లు కేటాయించింది. ఆ నిధులు చాలక నిర్మాణాలు అంతంత మాత్రంగానే సాగాయి.

అద్దె భవనంలో తరగతులు

ఆక్వా విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం డిగ్రీ కోర్సులు నిర్వహిస్తున్నారు. సొంత భవనాలు లేకపోవడంతో తాలూకా లక్ష్మీశ్వరంలోని బహుళ ప్రయోజన తుపాను రక్షిత భవనంలో తరగతులు నిర్వహిస్తారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో సీతారామపురంలోని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల భవనాలను అద్దెకు తీసుకొని తరగతులు నిర్వహిస్తున్నారు. దీనికి నెలకు రూ.2 లక్షల వరకు అద్దె చెల్లిస్తున్నారు. ప్రయోగాల నిర్వహణకు విద్యార్థులు సుమారు 30 కి.మీ. దూరంలో ఉన్న ఉండిలోని మత్స్య పరిశోధన కేంద్రానికి వెళ్తున్నారు.

జంగమ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు జంగమ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యంత వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, జంగమ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (15 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9247528829 & 9550128306 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలిచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సందర్భించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

చిరునామా: ఈనాడు లోకల్ ఆఫీస్, హోటల్ గ్రాండ్ ఆర్య & మార్గదర్శి రోడ్డు, నరసింహారావు పేట, ఏలూరు

ఇస్లాం రాష్ట్ర మహాసభలకు హాజరైన ముస్లింలు

మత సామరస్యం భారత్ సొంతం

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: మత సామరస్యం భారత్ సొంతం అని ఏపీ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ అన్నారు. పెంటపాడు మండలం ప్రత్తిపాడులోని ఎస్‌కే గ్రౌండ్స్‌లో ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇస్లాం రాష్ట్రస్థాయి ధార్మిక సభల్లో శనివారం ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ముస్లిం ధార్మిక సభలు ప్రత్తిపాడులో నిర్వహించడం మత సామరస్యం మరోమారు నిరూపితమైందన్నారు. అనంతరం ముస్లిం పెద్దలతో మాట్లాడారు. భారీ సంఖ్యలో ముస్లింలు ఒక చోట చేరి అందరూ సన్మార్గంలో నడవాలని ప్రార్థనలు చేయడం అభినందనీయమన్నారు.

హరహర మహాదేవ పాహిమాం..

అలంకరణలో భూ ప్రస్తార శ్రీచక్రార్చన

వీరంపాలెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం బాలాత్రిపుర సుందరీపీఠంలో శనివారం మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ముందుగా మంగళ వాయిద్యాలతో కలశ స్థాపన, గ్రామ దేవతలకు కుంభం నివేదన, మేధా సరస్వతి అమ్మవారికి లక్ష పుష్పార్చన, రాత్రి భూ ప్రస్తార శ్రీచక్రార్చనలు పీఠం నిర్వాహకుడు గరిమెళ్ల వెంకటరమణ శాస్త్రి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ క్రతువులో భక్తులు పాల్గొని దేవతా మూర్తులను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అందజేసిన తీర్థ, అన్న ప్రసాదాలు స్వీకరించారు.

మదిలో తలచి.. నాణేలతో మలిచి

50 రోజులు కష్టపడి నాణేలతో రూపొందించిన శివలింగాన్ని ఏలూరు జిల్లా పట్టిసీమ ఆలయ అధికారులకు అప్పగించాడు ఓ భక్తుడు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరుపాడు గ్రామానికి చెందిన చిలక సాయి శివుడిపై ఉన్న ఇష్టంతో నాణేలతో శివలింగాన్ని తయారు చేయాలని తలచారు. అనుకున్నదే తడవుగా చుట్టు పక్కల గ్రామాల నుంచి రూ.అయిదు, రూ.పది నాణేలను సుమారు రూ.1.25 లక్షలు సేకరించారు. వాటితో శివలింగాన్ని తయారు చేశారు. శనివారం ఉదయం గ్రామం నుంచి సుమారు అయిదు వందల మంది భక్తులతో ఊరేగింపుగా శివలింగాన్ని పట్టిసీమలోని వీరేశ్వరస్వామి ఆలయానికి తీసుకొచ్చి పూజలు చేశారు. అనంతరం కార్యనిర్వహణాధికారి సీహెచ్ వెంకట లక్ష్మికి అప్పగించారు. **- న్యూస్‌టుడే, పోలవరం**

పట్టిసం.. దేదీప్యం..!

అఖండ గోదావరి మధ్యలో కొలువైన పట్టిసం క్షేత్రం మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం రాత్రి దేదీప్యమానంగా వెలిగిపోయింది. భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయానికి, ఇసుకతిన్నెలపై ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలతో శోభాయమానంగా కనిపించింది. **- ఈనాడు, పోలవరం**

స్వామి దర్శనం కోసం ముందే వచ్చి ఇసుక తిన్నెలపై సేదతీరుతున్న భక్తులు

ఇంధన పొదుపు పాటిద్దాం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఆయిల్, గ్యాస్ వినియోగంలో పొదుపు పాటించాలని జేసీ రాహుల్ కుమార్‌రెడ్డి సూచించారు. ఆయిల్ కంపెనీలు, పౌర సరఫరాల సంస్థ శనివారం భీమవరంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఇంధనానికి ప్రత్యామ్నాయంగా విద్యుత్తు వాహనాలు, సోలార్ పరికరాలు వాడాలన్నారు. పర్యావరణ హితమైన బయో ఆయిల్ ఉత్పత్తుల వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రకాశం చౌక్ నుంచి జువ్వలపాలెం రోడ్డులోని పెట్రోల్ బంకు వరకు ప్రదర్శన నిర్వహించారు. డీఎస్‌వో సరోజ, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు, డీఎస్పీ రఘువీర్‌విష్ణు పాల్గొన్నారు.

కంట్రోల్‌రూం నుంచి పర్యవేక్షణ

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ ఆలయ పరిసరాలను డ్రోన్ కెమెరాలు, ఆలయ ప్రాంగణమంతా అమర్చిన సీసీ కెమెరాల కోసం ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుంచి నిరంతరం గమనించి రద్దీని నియంత్రిస్తామని ఏలూరు ఎస్పీ కె.ప్రతాప్‌శివకిశోర్ తెలిపారు. పట్టిసీమ వద్ద అఖండ గోదావరి మధ్యలో జరిగే ఉత్సవాలకు చేసిన భద్రత ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. బందోబస్తులో ఉన్న గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు, మహిళా పోలీసులు మహిళా భక్తులకు, వృద్ధులు, చిన్నారులకు సహాయం అందించి వారి భద్రతకు పెద్దపీట వేయాలన్నారు. అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత, శిక్షణ ఐపీఎస్ జయశర్మ, డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

• కన్ను పడితే బండి మాయం
• ఉపాధి కోసం వెళ్లి.. ఊపిరి తీసుకుని..
10 లో

ఆరింటిపై పట్టు.. కొలువుదీరేట్టు!

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రస్తుతం యువత చూపు సర్కారు కొలువులపై పడింది. ఉద్యోగ భద్రత, ఒత్తిడికి దూరంగా ఉండవచ్చన్న ఆలోచనతో ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడుతున్నారు. ఈక్రమంలో ఏ పరీక్షకైనా ఆరు సబ్జెక్టులు కీలకంగా మారాయి. వీటిపై పట్టుంటే కొలువు ఒడిసి పట్టినట్టేనని నిపుణులు చెబుతున్నారు.

నిరుద్యోగుల ఎదురుచూపు.. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగాల భర్తీకి ప్రకటనలు త్వరలో విడుదల కానున్నాయి. డిగ్రీ, సాంకేతిక విద్య, పీజీ అభ్యసించిన యువత గ్రూపు-1, 2కు రాసేందుకు ఎదురు చూస్తున్నారు. ఎస్ఎస్‌సీ(స్టాఫ్ సెలక్షన్ కమిషన్), సీజీఎల్ (కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్) తదితరాలకు సన్నద్ధమవుతున్నారు. బ్యాంకులు సైతం కొత్త ఉద్యోగాలకు ప్రకటన ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నాయి.

యువతకు నిపుణుల సూచనలు

అన్నింటికీ సోపానం

అర్థమెటిక్, రీజనింగ్, ఇంగ్లిషు, కంప్యూటర్స్, జనరల్ అవేర్‌నెస్, కరెంట్ అఫైర్స్. ఈ ఆరింటిపై పట్టు సాధిస్తే చాలు.. కొలువు సాధించినట్టే. ఉభయ జిల్లాల్లో ఇంజినీరింగ్ విద్యార్థులు 80 వేల మందికి పైగా ఉన్నారు. డిగ్రీ, పీజీ విద్యార్థులు మరో 40 వేలకు పైగా ఉంటారు. ఇతరత్రా డిగ్రీలు చేసే వారి సంఖ్య మరో 8 వేల వరకు ఉంటుంది.

గణితం సాధన చేయాలి..

వివిధ రకాల పోటీ పరీక్షల్లో క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌లో ఎక్కువ ప్రశ్నలడుగుతారు. న్యూమరికల్ ఎబిలిటీ, అర్థమెటిక్, డేటా అనాలసిస్‌లపై ప్రశ్నలు వస్తాయి. అర్థమెటిక్‌లో పట్టు సాధించాలంటే 8, 9, 10 తరగతుల్లోని వ్యాపార గణితం సమస్యలు సాధన చేయాలి. **- కొమ్మూరి శ్రీధర్, శిక్షణ కేంద్రం నిర్వాహకుడు**

రీజనింగ్‌లో ప్రావీణ్యం అవసరం..

ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రాంగణ నియామకాల నుంచి సాఫ్ట్‌వేర్ కొలువుల వరకు రీజనింగ్ దోహదపడుతుంది. అందులో ప్రావీణ్యముంటే పలు ఉద్యోగాల రాత పరీక్షల్లో మంచి మార్కులు సాధించవచ్చు. ఇందుకు వర్గాలు, వర్గమూలాలు, గణాల సూత్రాలు నేర్చుకోవాలి. **- కొడాలి రామశేషాద్రిరావు, విద్యావేత్త**

ఆంగ్లానికి ప్రాధాన్యం..

ఆంగ్లంలో నైపుణ్య సాధనకు తొలుత వ్యాకరణంపై దృష్టి పెట్టాలి. తెలుగు నుంచి ఆంగ్లంలోకి వాక్యాలు అనువదించాలి. పాసేజ్ చదివి సమాధానాలు రాసే ప్రక్రియను సాధన చేయాలి. వీటితో పాటు ఆంగ్ల దినపత్రికలు చదివి అర్థాలు తెలియని వాటిని తెలుసుకోవాలి. **- బీఎస్ఎన్ దుర్గాప్రసాద్, పోటీ పరీక్షల నిపుణుడు**

ప్రకృతి ఒడిలో.. సేద్యం మడిలో...

వచ్చే ఖరీఫ్ నుంచి మరో 131 గ్రామాల్లో సాగు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: రసాయన ఎరువులతో భూసారం దెబ్బతింటోంది. వాటితో పండించిన పంట ఉత్పత్తులు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయి. కషాయాలు, జీవామృతం తో పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నాయి.

కషాయాల తయారీపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా జిల్లాలో ఇప్పటికే 75 గ్రామాల్లో 14 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నారు. వచ్చే ఖరీఫ్ నుంచి మరో 131 గ్రామాల్లో విస్తరించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది, వీఏవోలు అనుకూలమైన భూముల కోసం మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. వాటిని తాడేపల్లిగూడెం భూసార పరీక్షా కేంద్రంలో పరీక్షించనున్నట్లు ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా డీపీఎం నూకరాజు తెలిపారు. ఈ నెల 20లోపు నమూనాలు సేకరించాల్సి ఉంది. 13,932 నమూనాలకు గాను ఏడు వేలు సేకరించినట్లు అధికారులు చెబుతున్నారు.

పోషకాల లభ్యత గుర్తించొచ్చు: భూసార పరీక్షలతో పోషకాల లభ్యతను గుర్తించొచ్చు. మొక్కకు అవసరమైన పోషకాలు ఎంత మేర ఉన్నాయో తెలుసుకోవడం, భూమిలో నత్రజని, భాస్వరం, పొటాష్, చౌడు భూముల్లో సూక్ష్మ పోషకాలను గుర్తించి దాని ఆధారంగా ఎరువులు ఎంత మేర వినియోగించాలో తెలుస్తుంది.

జిల్లాకు చేరిన ఇంటర్ ప్రశ్నపత్రాలు

భీమవరం విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ప్రశ్నపత్రాలు జిల్లాకు చేరాయి. వాటిని జిల్లా స్థాయి స్టోరేజ్ పాయింట్‌లో భద్రపరిచారు. ఈ నెల 23 నుంచి థియరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇంటర్ విద్యామండలి అధికారులు తెలిపారు.

STAFF WANTED

Pattabhi Agro Foods Pvt Ltd., Peddapuram
Requires the following staff urgently:
1.GET: 10 Nos B.Tech (Mech)
2. Supervisors : 6 Nos (DME)
3.Quality Supervisors (Pady and Rice): 10 Nos (Inter to Degree)
4.Godown Supervisors :10Nos (Inter to Degree)
4.Fork Lift Operators: 10 Nos.
Interested candidates send their resume to hr@pattabhiagro.com What'sapp.92810 59745.

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS | FREE COUNSELING | SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN FINLAND HUNGARY IRELAND
Benz Circle, Vijayawada
Contact Us
9666 27 8888
950 590 2476
GLOBAL DEGREES EDUCATION & MORE

శ్లాబ్ వేస్తుండగా కూలిన సెంట్రింగ్

15 మందికి గాయాలు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: భవనానికి శ్లాబ్ వేస్తుండగా సెంట్రింగ్ కూలి 15 మందికి గాయాలైన ఘటన జంగారెడ్డిగూడెం మండలం వేగవరంలో జరిగింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. వేగవరం గ్రామ శివారులో ఓ ప్రైవేటు పాఠశాలలో నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు. శనివారం ఆ భవనానికి శ్లాబ్ వేసేందుకు కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం మండలాలతో పాటు ఇతర గ్రామాల నుంచి సుమారు 100 మందికి పైగా కూలీలు వచ్చారు. 20 మందికిపైగా కూలీలు శ్లాబ్‌పైన.. మిగిలిన వారు కింద పనులు చేస్తుండగా.. పోర్టికో వేసేందుకు ఏర్పాటు చేసిన సెంట్రింగ్ ఒక్కసారిగా కుప్పకూలింది. పైన ఉన్న వారంతా కింద పడిపోగా.. ముగ్గురు తీవ్రంగా, సుమారు 12 మంది స్వల్పంగా గాయపడ్డారు. వారిని తోటి కూలీలు, పాఠశాల యాజమాన్యం ఆటోల్లో జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆరుగురు కూలీలు తప్ప మిగిలిన వారంతా ప్రథమ చికిత్స అనంతరం సాయంత్రానికి ఇళ్లకు వెళ్లిపోయినట్లు వైద్యులు తెలిపారు. ఘటనాస్థలిని జంగారెడ్డిగూడెం సీఐ సుభాష్, ఎస్సై వీరప్రసాద్ పరిశీలించి క్షతగాత్రుల నుంచి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరప్రసాద్ తెలిపారు.

నిజాయతీకి మారు పేరు సంజీవయ్య

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: నిజాయతీ, నిరాడంబరత్వానికి మారు పేరు సంజీవయ్య అని వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వీసీ ధనుంజయరావు తెలిపారు. వర్సిటీ పరిపాలనా భవనంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ధనుంజయరావు మాట్లాడుతూ పిన్న వయసులోనే ముఖ్యమంత్రిగా పని చేసి దళితుల ఆశాజ్యోతిగా గుర్తింపు పొందారన్నారు. రిజిస్ట్రార్ మాధవి పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ధనుంజయరావు తదితరులు

Penver Products Limited
A PROMISING OPPORTUNITY FOR A FULFILLING CAREER
Position Open
Interview Dates from 16th to 20th Feb. 2026

S.No.	Position	Required	Experience	Qualification
1	PPC Incharge	1	3-5 Y	Any Graduation / M.Sc
2	PPC Supervisor	20	0-2 Y	Any Graduation / M.Sc
3	Production Incharge	3	2-5 Y	Any Graduation / M.Sc
4	Production Supervisor	15	2-3 Y	Any Graduation / M.Sc
5	Grading Supervisor	3	2-3 Y	Any Graduation / M.Sc

Location Penver Products Limited D.No: 285, Punapavaripalem Road, Oduru (V), Chillakuru (M), Nellore (D) 524410.
Contact: 91603 60368, 91001 13331, 91001 13300

(c) eenadu

ఉపాధి కోసం వెళ్లి.. ఊపిరి తీసుకుని..

ఆదినారాయణ (పాత చిత్రం)

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఉపాధి కోసం కుటుంబంతో సహా ఊరు కాని ఊరు వెళ్లారు ఆదినారాయణ. పాత ఇనుము కొనుగోలు చేసే తరుణంలో మోసపోయి మనస్తాపంతో ఊపిరి తీసుకున్నారు. అచ్యుతాపురం సీఐ చంద్రశేఖరరావు, ఎస్సై వెంకటరావు కథనం ప్రకారం.. భీమవరానికి చెందిన రాగల ఆదినారాయణరెడ్డి (45) మూడేళ్ల క్రితం అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఉపాధి కోసం వలస వచ్చారు. ఇక్కడ సెజ్ ఉండటంతో, నిర్మాణ రంగం వేగంగా విస్తరించడంతో ఇతని వ్యాపారం బాగా జరిగింది. ఈ సమయంలో ఒక మోసగాడు ఇతని వద్దకు వచ్చాడు. తాను పీలానగర్ వద్ద నిర్మాణంలో ఉన్న ఈఎస్‌ఐ ఆసుపత్రి వద్ద సైట్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాను. అక్కడ 200 టన్నుల పాత ఇనుము ఉందని చెప్పాడు. దీనిని విక్రయిస్తానని నమ్మించి అక్కడికి తీసుకెళ్లి చూపించాడు. మొత్తం ఇనుమును రూ. 15 లక్షలకు విక్రయిస్తానని అడ్వాన్సుగా రూ. 3.75 లక్షలు చెల్లించాలన్నాడు. ఈనెల 5న ఆ ఇనుము తెచ్చేందుకు లారీని తీసుకెళ్లారు. గాజువాకలో వేచి ఉన్న వద్ద బాకీ లారీని బయట వేయించిన తరవాత ఈఎస్‌ఐ ఆసుపత్రికి రావాలని చెప్పి మోసగాడు ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నాడు. దుకాణం నుంచి తీసుకున్న ఆ మొత్తం ప్రయోజనం లేకపోయింది. ఎన్నిసార్లు ఫోన్ చేసినా ప్రయోజనం లేకపోయింది. విచారణ చేశారు. అయినప్పటికీ వారు తేలని తెలి యడంతో గాజువాక పోలీసులను ఆశ్రయించారు. సీసీ టీవీ పుటేజీ తీసుకురావాలని, నగదు చెల్లింపు వివరాలు ఇవ్వాలని పోలీసులు చెప్పారు. జీవితాన్ని పెట్టుబడిగా పెట్టి దాచిన నారాయణ ఆదేరోజు ఆత్మహత్యాయత్నం చేశారు. విషయం తెలిసి వెంట వెళ్లినవారు వారించి ఇంటికి తీసుకెళ్లారు. కుటుంబసభ్యులు వారించడంతో సాధారణంగా ఉన్నట్లు ఉండి శనివారం మద్యాహ్నం అచ్యుతాపురంలో దుకాణం లోపల ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గమనించిన బంధువులు సమీపంలో ఉండే ఆసుపత్రికి తరలించిన ప్రయోజనం లేకపోయింది. మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. భార్య వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కన్నుపడితే బండి మాయం!

పోలీసులకు చిక్కిన బైక్ చోరీల నిందితుడు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీవేద

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పలు ప్రాంతాల్లో మోటారు సైకిళ్ల చోరీలకు పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఆ వివరాలను నరసాపురంలో డీఎస్పీ శ్రీవేద అరవింద శనివారం విలేకరులకు వెల్లడించారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. నరసాపురం పరిసర ప్రాంతాల్లో ఇటీవల వాహన చోరీలు పెరగడంతో పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. నరసాపురంలోని పశ్చిమ గేట్ రోడ్డులో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న కాళ్ల మండలం ఏలూరుపాడు గ్రామానికి చెందిన మాన్యం వంశీ మణికంఠను అదుపులోకి తీసుకుని విచారణ జరిపారు. అతడు పట్టణ పరిధిలో 8, ఉభయ గోదావరి జిల్లాలు, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో వాహన చోరీలకు పాల్పడినట్లు అంగీకరించాడు. అతడి నుంచి సుమారు రూ. 13 లక్షల విలువైన 21 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. తక్కువ సమయంలోనే కేసును ఛేదించి చాకచక్యంగా నిందితుడిని పట్టుకున్న డీఎస్పీ శ్రీవేద, సీఐ బి. యాదగిరి, ఎస్సైలు, పోలీసు సిబ్బందిని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో అధ్యాపకుడి మృతి

జిల్లాస్థాయి, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా బలభద్రపురంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొని అనపర్తికి చెందిన కోట దినేష్ (25) మృతి చెందారు. పోలీసులు అందించిన సమాచారం ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని ప్రైవేటు కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్న దినేష్ స్వగ్రామం సూరంపాలెంలోని ఆదిత్య కళాశాలకు పనిపై వెళ్లి బైక్‌పై తిరిగి వస్తున్నారు. బలభద్రపురం వచ్చేసరికి ఎదురుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న పిఠాపురానికి చెందిన ఓ వ్యక్తి ఢీకొన్నారు. ప్రమాదంలో ఆయన కిందపడటంతో తలకి తీవ్ర గాయమై ఆసుపత్రికి తరలించారు. స్థానికులు 108 వాహనంలో అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. ప్రమాదంపై బిక్కవోలు పోలీసులు కేసు నమోదుచేశారు. మృతుని తండ్రి ఐఎల్‌టీడీలో కూలీగా పనిచేస్తుండగా ఆయనకు దినేష్ పెద్ద కుమారుడు. చిన్నకుమారుడు బీటెక్ చదువుతున్నారు. చేతికి అందివచ్చిన కుమారుడు ఆకస్మికంగా ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదం అలుముకుంది.

బిడ్డతో సహా వివాహిత అదృశ్యం

పోడూరు, న్యూస్‌టుడే: మూడేళ్ల బిడ్డతో సహా వివాహిత అదృశ్యమైన ఘటనపై పోడూరు పోలీస్‌స్టేషన్లో శనివారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. కొమ్ముచిక్కాలకు చెందిన గొట్టుముక్కల వెంకట నాగకిశోర్ రాజు, అఖిల దంపతులకు మూడేళ్ల కుమార్తె ఉంది. అఖిల తరచూ చరవాణిలో మాట్లాడుతుండటంతో భర్త ఆమెను మందలించారు. ఈ క్రమంలో అఖిల కుమార్తెను తీసుకుని శుక్రవారం ఇంటి వెళ్లిపోయారు. చుట్టు పక్కల ప్రాంతాల్లో గాలించినా ఆమె ఆచూకీ తెలియకపోవడంతో కిశోర్ రాజు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కమిషనర్, అధికారులతో మాట్లాడుతున్న గోవిందరావు

ఇప్పుడు కల్వర్టుల తొలగింపు సరికాదు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: సోమేశ్వర స్వామి రథోత్సవానికి తాను వ్యతిరేకం కాదని, ఈ సమయంలో రహదారికి ఇరువైపులా డ్రెయిన్లపై కల్వర్టుల తొలగింపు సరికాదని జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు అన్నారు. శనివారం తొలగింపు విషయాన్ని నివాసితులు గోవిందరావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వచ్చి పరిశీలించి తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. ఏటా స్వామివారి రథోత్సవం తిరుగు ప్రయాణంలో రథం చక్రాలు డ్రెయిన్‌లోకి దిగిపోవడం వంటి సమస్యలపై అధికారులు 2, 3 నెలల ముందుగానే స్థానిక నివాసితులతో మాట్లాడి రహదారి మార్జిన్ దాటిన వాటిని తొలగించే పనులపై సమీక్షించాలన్నారు. ఇప్పుడు తొలగించడం వల్ల అపార్టుమెంట్లు, భవనాల నుంచి వచ్చే వాహనాలకు ఇబ్బంది ఉంటుందన్నారు. ఉత్సవాల అనంతరం నివాసితులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి తొలగించాలన్నారు. కమిషనర్ రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ రాంబాబు, టౌన్ ప్లానింగ్ అధికారి పార్థసారథి పాల్గొన్నారు.

సీపీఐ నాయకుల నిరసన

'మెడికల్ మాఫియాని అరికట్టాలి'

తణుకు, న్యూస్‌టుడే: మెడికల్, ఫార్మా మాఫియాను అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. మెడికల్ మాఫియా దోపిడీ అరికట్టాలంటూ శనివారం స్థానిక నరేంద్ర కూడలి వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి మాట్లాడారు. కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రుల్లో దోపిడీ తీవ్రంగా ఉందన్నారు. ఫార్మా కంపెనీలు ధనార్జనే లక్ష్యంగా నకిలీ, చవకబారు మందుల తయారీతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తనిఖీలు చేసి మెడికల్, ఫార్మా మాఫియాపై ఉక్కుపాదం మోపాలన్నారు. పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశివాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - సా. 7
హ్యాష్ ట్యాగ్	సా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - ఉ. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయము : గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం

బహిరంగ వేలం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనలతో చదవబడు
SARFAESI యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకమునకు వేలం ప్రకటన

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., అధీకృత అధికారిచే భౌతికంగ స్వాధీనం చేసుకున్న బ్యాంకునకు తాకట్టు పెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" అనే ప్రాతిపదికన SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించి బహిరంగ వేలం ద్వారా విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 17-03-2026, సమయము : సా. 4.00 గం. లకు,
ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ప్రధాన కార్యాలయం, రాజమహేంద్రవరం

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 16-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : జాంపేట

1) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి దారపు శ్రీదేవి, భర్త: రామకృష్ణ, హామీదారుడు: (2) శ్రీ దారపు రామకృష్ణ, తండ్రి: రాంబాబు
బకాయి మొత్తము: తేది: 30-04-2023 నాటికి రూ.20,92,555/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: 70.00 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి దారపు శ్రీదేవి కు చెందిన నివాస గృహము, డోర్.నెం. 36-33-30, లాల్ సాహెబ్ వీధి, ఇన్నీసుపేట, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.10859/2017, తేది: 16-12-2017 మరియు సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: చోడవరపు అప్పన్న గారి ఇల్లు, ఉత్తరం: ఉమ్మడి సందు, దక్షిణం: కోటంశెట్టి రామస్వామి మరియు నందన రాములు గార్ల ఆస్తి.
రిజర్వు ధర: రూ. 32,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,20,000/-

2) ఋణగ్రహీత(లు): శ్రీ యడ్ల శ్రీనివాసరావు, తండ్రి: వెంకటేశ్వరరావు
బకాయి మొత్తము : తేది: 28-02-2025 నాటికి రూ.21,85,053/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: 51.94 చ.గజాల స్థలం, అందులోని శ్రీ యడ్ల శ్రీనివాసరావుకు చెందిన నివాస గృహ భవనం, సమీప డోర్.నెం.3-518, హుక్కుంపేట, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.188/2008, తేది: 24-01-2008 మరియు సరిహద్దులు: 1వ ప్రతి: తూర్పు: డోర్ నెం. 3-518 రు గల ఇల్లు స్థలం, పడమర: అ. 24 లు వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.18 రు ప్రకాష్ రావు గారి స్థలం, దక్షిణం: ఇతరులు తాలూకు స్థలం (అ. 10.00 లు వెడల్పు గల దారి మార్గం), 2వ ప్రతి: తూర్పు: యడ్ల మమత గారి ఖాళీ స్థలం, పడమర: ఇందు 1 వ ప్రతి స్థలం, ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.18 రు ప్రకాష్ రావు గారి స్థలం, దక్షిణం: డోర్ నెం. 3-518 రు గల దాబా ఇల్లు.
రిజర్వు ధర: రూ. 31,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,10,000/-

3) ఋణగ్రహీత(లు) : శ్రీ దొంతంశెట్టి శ్రీనివాస్, తండ్రి: మల్లిఖార్జున లింగం
బకాయి మొత్తము: తేది:30-11-2023 నాటికి రూ.6,04,322/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: మొత్తం 455.00 చ.గజాల విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు 28.43 చ.గజాల స్థలం, అందులోని దొంతంశెట్టి శ్రీనివాస్ కు చెందిన 960 చ. అడుగుల విస్తీర్ణం కలిగిన ఫ్లాట్. నెం.S1, డోర్. నెం.3-179 దగ్గర, మారుతి ఎన్‌క్లేవ్, హుక్కుంపేట, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం. 2659/2013, తేది: 15-05-2013 మరియు సరిహద్దులు: A- షెడ్యూల్: తూర్పు: ప్లాట్ 4 స్థలం, పడమర: ప్లాట్ 2 స్థలం, ఉత్తరం: 33 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ 19,20,21 స్థలం, B- షెడ్యూల్: తూర్పు: కారిడార్, పడమర: ఆకాశానికి తెరవబడిన, ఉత్తరం: ఉమ్మడి గోడ, దక్షిణం: ఆకాశానికి తెరవబడిన.
రిజర్వు ధర: రూ. 25,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,50,000/-

బ్రాంచి : మోరంపూడి

4) ఋణగ్రహీత(లు): శ్రీ పాటంశెట్టి శివ సుబ్రహ్మణ్యం, తండ్రి: సత్యనారాయణ
బకాయి మొత్తము : తేది: 30-11-2023 నాటికి రూ.12,55,142/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: 81.00 చ.గజాల స్థలం, అందులోని శ్రీ పాటంశెట్టి శివ సుబ్రహ్మణ్యం కు చెందిన నివాస గృహ భవనము, డోర్.నెం.1-86 దగ్గర, కొండగుంటూరు గ్రామము, రాజానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.279/2012, తేది: 09-01-2012 మరియు సరిహద్దులు: 1వ ప్రతి: తూర్పు: పాటంశెట్టి సూర్యనారాయణ గారి స్థలం, పడమర: పెద్దపాటి సుబ్బయమ్మ వగైరాల స్థలం, ఉత్తరం: రాజవీధి, దక్షిణం: జగత చిట్టయ్య గారి ఇల్లు, 2వ ప్రతి: తూర్పు: రాజవీధి, పడమర: జగత వీరన్న గారి స్థలం, ఉత్తరం: పాటంశెట్టి సూర్యనారాయణ గారి స్థలం, దక్షిణం: పెద్దపాటి దేవి వరప్రసాద్ గారి ఇల్లు, 3వ ప్రతి: తూర్పు: సంగిశెట్టి వెంకన్న గారి భూమి, పడమర: పల్ల చంద్రరావు గారి భూమి, ఉత్తరం: జగతా గంగారావు గారి భూమి, దక్షిణం: ఉమ్మడి దారి.
రిజర్వు ధర: రూ. 14,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,40,000/-

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 16-03-2026, సమయము : సా. 4.00 గం. లకు,
ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., కాకినాడ బ్రాంచి, కాకినాడ

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 13-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : కాకినాడ

5) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి ఏనుగు రామలక్ష్మి, భర్త: కన్నయ్యదొర, హామీదారుడు: (2) శ్రీమతి పెద్దాడ గౌరీ కుమారి, భర్త: వీర వెంకట సత్యనారాయణ
బకాయి మొత్తము: తేది: 30-11-2023 నాటికి రూ.8,73,765/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: 145.20 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి ఏనుగు రామలక్ష్మి కు చెందిన నివాస గృహము, డోర్.నెం.5-7గ, జి. రాగంపేట, పెద్దాపురం మండలం, పాత తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం. 4726/2011, తేది: 18-11-2011 మరియు సరిహద్దులు: తూర్పు: దేవళ్ళ సుబ్బాయమ్మ వగైరాల స్థలం, పడమర: కంటే సత్తిరాజు గారి స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: గవిని శరత్ చంద్ర గారి స్థలం.
రిజర్వు ధర: రూ. 6,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 65,000/-

6) ఋణగ్రహీత(లు): (1) శ్రీ అమలదాసు సుబ్బారావు, తండ్రి: కృష్ణ, (2) శ్రీమతి అమలదాసు లీలావతి, భర్త: సుబ్బారావు
బకాయి మొత్తము: తేది: 29-02-2024 నాటికి రూ. 6,99,466/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: 87.00 చ.గజాల స్థలం, అందులోని శ్రీ అమలదాసు సుబ్బారావు కు చెందిన నివాస గృహ భవనము, డోర్.నెం.5-33, గోనేడ, కిర్లంపూడి, పాత తూర్పు గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.795/2020, తేది:17-03-2020 మరియు సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: సింగం లక్ష్మి గారి ఇల్లు, ఉత్తరం: కోలా రాంబాబు గారి ఇల్లు, దక్షిణం: అమలదాసు గంగా వీర సత్యనారాయణ గారి ఆస్తి.
రిజర్వు ధర: రూ. 8,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 80,000/-

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 18-03-2026, సమయము : సా. 4.00 గం. లకు,
ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ఏలూరు బ్రాంచి, ఏలూరు

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 17-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : ఏలూరు

7) ఋణగ్రహీత(లు): (1) శ్రీ చప్పిడి సత్యనారాయణ, తండ్రి: వీర్రాజు, (2) శ్రీమతి చప్పిడి సత్యవతి, భర్త: సత్యనారాయణ, (3) శ్రీ చప్పిడి వీరమణికంఠ, తండ్రి: సత్యనారాయణ, హామీదారుడు: (4) శ్రీమతి షేక్ బీబీజాన్, భర్త: షేక్ రామ్‌తుల్ల
బకాయి మొత్తము: తేది: 30-11-2024 నాటికి రూ. 23,25,383/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు : 156 చ.గజాల స్థలం, అందులోని శ్రీ చప్పిడి సత్యనారాయణ కు చెందిన నివాస గృహ భవనము, సమీప డోర్.నెం.5-24, సూరప్పగూడెం పంచాయితీ, పాతూరు గ్రామం, భీమడోలు మండలం, పాత పశ్చిమ గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.2961/2013, తేది: 20-05-2013 మరియు సరిహద్దులు: తూర్పు: పంచాయితీ రోడ్డు, పడమర: చిన్ని సుబ్బారావు, కిలాడ అచ్చిరాజు గార్ల నడక దారి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: చప్పిడి శ్రీనివాసరావు గారి స్థలం, ఇల్లు.
రిజర్వు ధర: రూ. 26,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,60,000/-

8) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి షేక్ బీబీ ఝాన్, భర్త: రామ్ తుల్ల, (2) శ్రీ షేక్ రజాక్, తండ్రి: రామ్ తుల్ల, హామీదారులు: (3) శ్రీ చప్పిడి సత్యనారాయణ, తండ్రి: వీర్రాజు, (4) శ్రీ చెక్కా వెంకట నాగ మురళి కనకరాజు, తండ్రి: వెంకట సూర్యనారాయణ
బకాయి మొత్తము: తేది: 30-11-2024 నాటికి రూ. 6,10,493/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: 54.7 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి షేక్ బీబీ ఝాన్ కు చెందిన నివాస గృహము, డోర్.నెం.6-74, పాతూరు, సూరప్పగూడెం, భీమడోలు మండలం, పాత పశ్చిమ గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.2973/2020, తేది: 14-07-2020 మరియు సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: షేక్ హుస్సేన్ గారి వాటా స్థలం, దక్షిణం: సుమారు 20 గజముల స్థలం అవల పంటబోదే.
రిజర్వు ధర: రూ. 5,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 50,000/-

బహిరంగ వేలం తేది & సమయము : తేది: 04-03-2026, సమయము : సా. 4.00 గం. లకు,
ప్రదేశము : ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ఏలూరు బ్రాంచి, ఏలూరు

ఆసక్తి గలవారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ ఫర్ ద్వారా ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., వారి ఖాతా నెం.000201234000110 కు తేది: 02-03-2026, సా. 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్రాంచి : ఏలూరు

9) ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి పాలెపు స్వరాజ్యం, తండ్రి: సత్యనారాయణ, (2) హామీదారుడు: శ్రీ మేడపాటి రవి శంకర్ రెడ్డి, తండ్రి: కృష్ణారెడ్డి
బకాయి మొత్తము: తేది: 30-11-2023 నాటికి రూ. 44,36,091/-మరియు తదుపరి వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: 163.40 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి పాలెపు స్వరాజ్యం కు చెందిన గృహ భవనం, డోర్.నెం.5-135/3, నోవా కాలేజీ దగ్గర, లక్ష్మీ నరసింహ నగర్, తంగెళ్ళమూడి, ఏలూరు, పాత పశ్చిమ గోదావరి జిల్లా, రిజిష్టర్డ్ దస్తావేజు నెం.3363/2020, తేది:03-06-2020 మరియు సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 15,16, పడమర: 33 అడుగుల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.10, దక్షిణం: ప్లాట్ నెం.11.
రిజర్వు ధర: రూ. 45,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,50,000/-

1. అత్యధిక బిడ్డుతో విజయవంతమయిన పాటదారుడు పాటధర మొత్తంలో 25% వెంటనే అధీకృత అధికారికి చెల్లించవలసి ఉంటుంది మరియు మిగిలిన మొత్తము 15 రోజులలోగా చెల్లించవలసి ఉంటుంది. పాట మొత్తం సొమ్మును 15 రోజులలోపు చెల్లించకపోయిన యెడల జమ చేసిన 25% సొమ్ము నిలిపివేయబడుతుంది. మరియు ఆస్తిని మరలా విక్రయించుటకు బ్యాంకునకు అధికారం ఉంటుంది.
2. ఆసక్తి కలిగిన వ్యక్తులు ఆస్తిని పరిశీలించడానికి ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి, ప్రధాన కార్యాలయములో అనుమతి పొందిన తరువాత అధీకృత అధికారిని సంప్రదించి ఏదైనా పని దినమున పని వేళలలో చూసుకొనవచ్చును.
3. ఏమైనా స్థానిక పన్నులు లేదా ఎక్సైజ్ డ్యూటీ మరియు ఏ రకమైన చట్టపరమైన బకాయిలు ఆస్తిపై ఉన్న యెడల అవి చెల్లించు బాధ్యత కొనుగోలుదారు వహించవలెను. ఆస్తి రిజిస్ట్రేషన్ కు అయ్యే స్టాంప్ డ్యూటీ ఖర్చులు మరియు ఇతరములు కొనుగోలుదారుడే చెల్లించవలెను.
4. ఆస్తి అమ్మకానికి సంబంధించి తుది నిర్ణయం బ్యాంక్ వారిదే, దానిపై ప్రశ్నించే అధికారము ఉండదు.
5. ఎటువంటి కారణములను చూపకుండా వేలము/అమ్మకములను రద్దు చేయు లేదా వాయిదా వేయు అధికారము బ్యాంక్ కలిగి ఉంటుంది.

ప్రదేశం : రాజమహేంద్రవరం, తేది : 13.02.2026 సం/- అధీకృత అధికారి, ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్.,

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2022 AL 6 Tyres Tipper 4.5 Tones Wheel Base 2820 For Sale. * Wanted 19 Seater AC Bus 2022 Model. ✆ 9391989999.

2023 మోడల్ అశోక్ లేలాండ్ Ecomet AP 39 UQ9949 గల వాహనం ఏ కండిషన్‌లో ఉన్నదో అదే కండిషన్‌లో అమ్మకానికి కలదు. సంప్రదించండి. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్. D.No.26-4-11, NSC బోస్ రోడ్, తణుకు, 534211. సెల్: 94914 45213, 94935 45702.

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీవర్క్స్ ★25 సం||ల అనుభవం ★5 సం||ల గ్యారంటీతో వర్క్స్ ★బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్. ✆ 9494002285, 9951607504

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ ★25సం|| అనుభవం, 5సం|| గ్యారంటీ ★వాసనలేని, మరకలుపడని బేయర్ కెమికల్స్ ★ చెదలు, బొద్దింకల నివారణ. 9494002285, 9951607504.

INDUSTRY

MACHINERY FOR SALE

నాన్‌ట్రేడింగ్ రైస్‌మిల్లు అమ్మకమునకు కలదు. ఉంగుటూరు మండలం, చినవెల్లమిల్లి గ్రామంలో 14 సెంట్ల స్థలంలో E/F. ✆ 8977562442, 9949992582.

REAL ESTATE

ఖండపల్లి గ్రామంలో కాముట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం, పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. Cell: 9392122526.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర:8399955545.

263 చ||గ|| ఇంటి స్థలం పాలకొల్లు సబ్‌స్టేషన్ వెనుక & 3.18 య. అగ్రికల్చర్ పొలం గుంపర్రు శివారు దగ్గర అమ్మకం. Cont: 98480 95777.

FLAT FOR SALE

Tadepalligudem Opp to Sai mander, Near DS Cheruvu, Sai Plaza, D.No: 4-12-9, Flat No: 202, 2B/R, Flat sale. Ph: 9866368163.

ఏలూరు అశోక్‌నగర్ మహాలక్ష్మీ డ్రైవ్‌లో వెస్ట్‌ఫేస్‌గల 2BHK ఫ్లాట్ అన్ని వసతులతో అమ్మకమునకు కలదు. ✆ 97045 20535.

ఏలూరు శ్రీరామ్‌నగర్ 9 వ రోడ్ భారత్ రెసిడెన్సీ శ్రీశ్రీ అపార్ట్‌మెంట్స్ 1400 SFT వెస్ట్‌ఫేస్ 3BHK అన్ని వసతులతో అమ్మకము. ✆ 94908 32541.

ఏలూరు ఆశ్రమం దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్ మహీ మెన్షన్‌లో 2BHK 1300 sft ఫ్లాట్ అమ్మకం. ✆ 94401 88188, 95539 66666.

తణుకు టౌన్‌హాలు వద్దగల సాయితేజ అపార్ట్‌మెంట్ G.Floorలో GF-2(2Bed Room) ఫ్లాట్ (Lift, జనరేటర్ సౌకర్యముతో) అమ్మబడును. 94922 93754.

ఏలూరు సత్రంపాడు చెట్టు సెంటర్ రోడ్డులో KK రెసిడెన్సీలో 3BHK 2100SFT ఫ్లాట్ అన్ని వసతులతో గలది అమ్మకము. కాంటాక్ట్: 83281 45566.

2BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. వృద్ధాశ్రమం ప్రక్కన చినఅమిరం, భీమవరం. ధర: 16,99,999/- సంప్రదించండి. ✆ 94414 58357.

ఏలూరు ఆశ్రమం దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్‌లో సూర్యరెసిడెన్సీ 3BHK 2040 SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. 94401 88188-95539 66666

భీమవరం ASRనగర్‌లో కళ్యాణ్ రెసిడెన్సీ, 4th ఫ్లోర్, 2BHK, 1175sft, కార్ పార్కింగ్ Flat తో అమ్మబడును. శ్రీనివాస్: 9849179618

T.P.గూడెం సుబ్బారావుపేట, వెంకట్రామ & కో టవర్స్ నందు 2 బెడ్‌రూమ్ ఫుల్లీ ఫర్నీచర్ గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ (విత్) కార్ పార్కింగ్ అమ్మకము. ✆ 93464 74893.

ఏలూరు- శాంతినగర్ మెయిన్‌రోడ్, ఆంజనేయస్వామి గుడి వద్ద 3 BHK 1400 Sft, E F ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 82476 32961.

HOUSE FOR SALE

Independent House Clear Title D/No. 39-16-41, Nr. Nirmala Hospital, Murali-nagar, Vizag for sale. Contact: 9948295562.

VJA, భవానీపురం, స్వాతి థియేటర్ దగ్గరలో బ్యాంకు సెంటర్‌లో NH నుండి 2వ బిట్ 40Ft లోపల 150 గ||ల G+1 ఇల్లు అమ్మకం ✆ 9573059117

ప||గో||జిల్లా T.P.గూడెం కొత్తబ్రిడ్జి ప్రక్కన కడకట్లలో 300 చ||గ|| స్థలంలో బిల్డింగ్ అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. తూర్పు ఫేసింగ్. ✆ 79746 93758.

ఏలూరు తంగెళ్ళమూడి లూనాని నగర్‌లో 140 చ||గ|| పడమర ఫేసింగ్ 2 BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. సంప్ర|| ✆ 79893 11996.

పశ్చిమగోదావరి జిల్లాలో మొగల్తూరు మండలం మెయిన్ రోడ్డు అనుకుని 3 అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్ర|| ✆ 79898 19579.

జంగారెడ్డిగూడెం శేషాద్రినగర్‌లో 2BHK పప్పులమిల్లువద్ద 2BHK ఈస్ట్, నూకాలమ్మ గుడిఎదురుగా 36X50 200 గ|| ప్లాట్స్ కలవు. డెవలప్‌మెంట్స్ కొరకు 200 గ||లు ఈస్ట్‌ఫేస్ స్థలం కావలెను. ✆ 98493 22763.

LAND FOR SALE

Industrial Land Sale. 2.60 Acrs (SC), Nidadavole, EG Dist. ✆ 9440143154, 8142961443.

గోపాలపురం కొయ్యలగూడెం నేషనల్‌హైవే ఫేసింగ్ 6ఎకరముల కోకో, కొబ్బరి ఆదాయంలో ఉన్న బోరుతో అమ్మకం కలదు. 98482 08204, 98663 93672

ద్వారకా తిరుమల (ఆంధ్రప్రదేశ్) సమీపంలో రిసార్ట్స్ ప్రాజెక్టులు & నానో పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి ప్రతిపాదన

AP ప్రభుత్వం జారీచేసిన GO No.30, Dt.24.09.2025 (టూరిజం పాలసీ) & GO No. 31, Dt. 09.03.2025 (నానో ఇండస్ట్రియల్ పార్క్స్ పాలసీ) ప్రకారం నోడల్ ఏజెన్సీ అనుమతికి లోబడి ఏలూరు జిల్లా. ద్వారకా తిరుమల మండలం 1) గుండుగొలనుగుంట (AC. 16-50 సెంట్లు) & 2) వెంకటకృష్ణపురం (AC. 14-16 సెంట్లు) లోని మా భూములలో టూరిజం రిసార్ట్స్, పిల్‌గ్రిమ్ కాటేజీలు, MICE సెంటర్లు / Time Share / వెడ్డింగ్ హాల్స్, కాటేజ్ / రెసిడెన్షియల్ / కమర్షియల్ ప్లాట్లు, నానో ఇండస్ట్రియల్ పార్కులు, వేర్‌హౌస్/ కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, ఇవి కాకున్నా ఇతర పరస్పర ఆధారిత లాభదాయక ప్రాజెక్టులు ప్రజా ప్రయోజనం కోసం అభివృద్ధి చేయదలిచినాము. దామాషా నిష్పత్తిలో (ఎకరాల వారీగా / LLP లో వాటా మూలధన రూపంలో) టూరిజం రిసార్ట్స్, నానో ఇండస్ట్రియల్ పార్కులలో పెట్టుబడి గానీ, ల్యాండ్స్ రూపంలో ఇన్వెస్ట్ చేయుటకు గానీ ఆసక్తిగల ఇన్వెస్టర్స్ సంప్రదించండి.
వి. ప్రభాకర్
Advocate & Corporate Consultant
భూమి యజమాని
9B, MLA Colony, Rd 12, Banjara Hills, Hyd.
ఫోన్ వాట్సప్ నెం. 9440524616
E-mail: prajnana.parks@gmail.com

1 ఎ|| 10 సెంట్లు ఖండవల్లి హైవే నుండి పేకేరు వెళ్ళు తారురోడ్డుకు ఎడమ వైపు అన్ని పంటలకు అనువైన భూమి అమ్మబడును. నో బ్రోకర్స్. 94922 93754.

ఏలూరు దుగ్గిరాల NH ఫేసింగ్ 2 1/2 ఎ|| కమర్షియల్ ల్యాండ్ & అశోక్‌నగర్ ఆయుష్ హాస్పిటల్ దగ్గర N/S రోడ్స్‌తో 2400 చ||గ||లు అమ్మకం. ✆ 92969 57239.

ప||గో||జిల్లా తాడేపల్లిగూడెం దగ్గరలో 10 ఎకరాల పామాయిల్ తోట (పొలము) అమ్మకం. నో బ్రోకర్స్ సంప్ర: 97042 01159, 95153 24369.

ఉంగుటూరు మండలం నాచుగుంట గ్రామంలో 216 జాతీయరహదారికి 1 కి.మీ. దూరంలో రెండు బోరు బావులతో కూడిన 9.17 ఎకరాల వ్యవసాయ భూమి మొత్తముగాగాని, బిట్లుగాగాని అమ్మకానికి కలదు. Cont: 7416587480

PLOT FOR SALE

Eluru City - Prime Plot RR Peta, Near Alluri Sitharama Raju Statue, 249 Sq.Yds, Genuine Parties. Ph: 7386112277.

Plots Sale. Nr. by International Airport, Beach & Upcoming IT Parks, Bhogapuram in VMRDA & AP RERA Aprvd. Gated Commun. Project (Vizag) 8885537799.

ఏలూరు అమీనాపేట NGO's కాలనీ 1 వ రోడ్డులో సౌత్‌ఫేస్ గల 630 చ||గ|| స్థలము అమ్మబడును. ✆ 97045 20535.

ఏలూరు RRపేట, మాగంటివారి వీధిలో 600 చ||గ||ల తూర్పు ఫేస్ స్థలము (కొలతలు 60x90) అమ్మబడును. ✆ 99082 44621, 87904 61025.

ఏలూరు, పడమర వీధి, అంబికా థియేటర్ సెంటర్ నుండి వెంకటేశ్వర స్వామి గుడివైపు 114 గ|| తూర్పుఫేస్ కమర్షియల్ స్థలము అమ్మకం. 78339 97777.

ఏలూరు- కొత్తపేట దాసరివారి వీధిలో 158 చ||గ|| స్థలం తూర్పుఫేసింగ్ గలది అమ్మకమునకు కలదు. సెల్: 63093 70495, 77939 74822.

ఏలూరు మినీబైపాస్ గ్రీన్ సిటీ బ్యాక్‌సైడ్ పోలీస్ కాలనీ పంచాయతీ లేఅవుట్‌లో 30X48 160 గ||లు స్థలం అమ్మకము. ✆ 99123 23712.

ఏలూరు గ్రీన్ సిటీలో 150 గ||లు, 200 గ||లు, 300 గ||లు, గజం 15,000 రూ||లకే అమ్మకమునకు కలదు సంప్ర: సెల్: 94406 71303.

ఏలూరు నిమ్మకాయల యార్డ్ SMR ఇంటి దగ్గర ప్లాట్‌నెం. 183 240 చ||గ|| ఇంటి నిర్మాణమునకు అనువైన స్థలము అమ్మకము. ✆ 93810 31966.

ఏలూరు లక్ష్మీవరపుపేట రాములవారి గుడి దగ్గర సుమారుగా 410 చ||గ|| స్థలం అమ్మకానికి కలదు. Cont: 99894 59623

భీమవరం PP రోడ్, భారతీయ విద్యాభవన్ స్కూల్ దగ్గరలో 200 చ॥గ॥ స్థలం ఫెన్సింగ్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. ✆ సెల్: 9392122526.

భీమవరం మున్సిపాలిటీ పరిధిలో మారుతినగర్ layout నందు EF 33 అడుగుల రోడ్డులో 300 గజాల P.No.13,14 లను అమ్మబడును. 94922 93754

తాడేపల్లిగూడెం టీచర్స్ కాలనీలో పడమర ఫేసింగ్ గల 310 చ||గ|| ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర: 70135 64949.

తాడేపల్లిగూడెంలో 515 చదరపు గజముల స్థలము N/F అమ్మకమునకు కలదు. కావలసినవారు సంప్రదించండి. 9491625970 నాగేశ్వర్‌రావు.

కె.సావరం రోడ్డులో భారతీ కాన్వెంట్ ఎదురుగా 262 చ.గ., 500 చ.గ. స్థలాలు అమ్మబడును. వివరాలకు 92472 27391 సంప్రదించండి.

తణుకు- వేల్పూరు రోడ్ కరెంటు ఆఫీసు ఎదుట రామాలయం వీధిలో ద|| ఫే|| 230 చ||గ|| స్థలం బిల్డింగ్‌తో సహా అమ్మకం. కాంటాక్ట్ సెల్: 92466 56666.

నర్సాపురం గాంధీనగర్-1లో అన్ని వసతులు కల్గిన 7 సెంట్లు (331 గజాలు) ఈస్ట్ ఫేస్ స్థలము అమ్మబడును. సంప్రదించవలసిన నెం: 99480 17232.

తూ||గో||జిల్లా రావులపాలెం దగ్గర ఆత్రేయపురంలో తూర్పుఫేసింగ్ 638 చ||గ|| (33అ x 174అ)స్థలం అమ్మబడును. Cell: 8019185145, 9393872125

ఏలూరు N.R.పేట స్థలము అమ్మకము
జాన్ వీధి, సిరి హాస్పటల్ ప్రక్కన కార్నర్ బిట్టు 500 చ॥గ॥ స్థలము (క్లియర్ టైటిల్)తో అమ్మకము
✆ 94906 11223

COMMERCIAL SPACE FOR SALE

కమర్షియల్ పొలము అమ్మకము
ఏలూరు- దొండపాడు దత్తాశ్రమము ఇన్ గేట్ ఎదురు రోడ్డులో టేకు తోట గల I ఎకరము కమర్షియల్ పొలము అమ్మకము.
✆ 94906 11223

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ||గ||లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం|| 9 8 4 8 5 3 1 5 4 4 . bit.ly/4rMldEv

AGRICULTURE LANDS

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

పశ్చిమగోదావరి నరసాపురం మండలం చిత్తవరం గ్రామంలో 2 ఎకరాల వరిపొలం అమ్మకమునకు కలదు కావలసినవారు సంప్రదించగలరు: 9440028025.

TO LET

COMMERCIAL

ఏలూరు శనివారపుపేట సొసైటీ బ్యాంక్ ప్రక్కన మెయిన్‌రోడ్‌కు అనుకుని G+1 కమర్షియల్ బిల్డింగ్ వ్యాపార సంస్థలకు అద్దెకు. ✆ 99700 00901.

భీమవరంలో రన్నింగ్‌లో ఉన్న అన్ని వసతులు కలిగి మెయిన్ రోడ్‌లో ఉన్న లాడ్జి అద్దెకు ఇవ్వబడును. ✆ 89853 11167.

బిల్డింగ్ అద్దెకు ఇవ్వబడును
తాడేపల్లిగూడెం హౌసింగ్‌బోర్డ్ కాలనీలో MIG 176 Plot, మెయిన్ లైన్‌లో గల, 80 Sft రోడ్ ప్రక్కన, SVR సెంటర్ కి దగ్గరగా గ్రౌండ్ ఫ్లోర్ (1900 Sft) మరియు రెండు ఫ్లోర్స్ కలిగిన, క్రొత్తగా నిర్మించిన బిల్డింగ్, (1850 Sft each) బ్యాంక్స్, ఇన్సూరెన్స్ కంపెనీస్, స్కూల్స్, మరియు ఇతర అవసరాలకు అనుకూలమైనది అద్దెకు ఇవ్వబడును. కావలసినవారు ఈ క్రింది నెంబర్‌ను కాంటాక్ట్ చేయవలసిందిగా విజ్ఞప్తి.
86887 13596, 90322 88266

JOBS

WANTED
KARUNYA GROUP OF INSTITUTIONS
(Reputed Nursing Institutions established since 2004 – over 22 years of excellence)
Applications are invited for the following Teaching and Non-Teaching positions:
TEACHING STAFF
• M.Sc. (Nursing) – 4 Nos.
• B.Sc. (Nursing) – 4 Nos.
(Lodging and boarding facilities will be provided for eligible candidates)
NON-TEACHING STAFF
CLERK – 2 Nos.
(with knowledge of Computers - MS Office)
Interested candidates may send their resume to: goabedin@gmail.com
Walk-in-Interview
DATE: 16-02-2026 to 21-02-2026 (Monday to Saturday)
TIME: 9:00 AM to 4:00 PM
Bring original certificates and photocopies for verification.
VENUE: MOTHER THERESA COLLEGE OF NURSING
Sagar Complex, Seven Hills Road, Opp. Pallam Raju Nagar, Road No.1, Kakinada - 533001, A.P.
Contact: 9492802345, 9247255155

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

Wanted Staff MNC Software Company Role: Data Analyst (Training & Placement) Q: B.Tech, Degree, MCA, MBA, 2021 to 2025 Batches only Salary: 50K ✆ 8179805919.

Wanted Senior Medical Representatives HQ Tanuku, Bhimavaram Maxiglow Healthcare Hyderabad. 9490330009

ఏలూరు జ్ఞాపికా TVS షోరూమ్ పాతబస్టాండ్, సత్రంపాడులో వర్క్‌చేయుటకు కావలెను. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ 10-14 వేలు, టెలికాలర్స్ 14-18 వేలు, డేటా ఆపరేటర్స్ 9-14 వేలు, సేల్స్ ఆపరేటర్స్ 9-14 వేలు వర్క్‌షాపు మేనేజర్స్ 14-25 వేలు ట్రైనీ టెక్నీషియన్స్ 12-25 వేలు, హెల్పర్స్ 9-12 వేలు సంప్రదించండి. ✆ 70957 09292, 94922 25959.

WANTED
ఇంట్లో ఉండే మహిళా వంటకారి కావలెను. ఆర్యవైశ్య (లేదా) బ్రాహ్మణ సంఘానికి చెందిన వారికి ప్రాధాన్యం.
9281422480

కుక్స్, బేబీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ: 10 /12 /24 గం||లు. జీ|| 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

భీమవరం ఇఖ రెడీమేడ్ షోరూమ్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, క్యాషియర్, ఫ్లోర్ మేనేజర్ కావలెను. ✆ 92466 77388, 99089 91239.

భీమవరంలో బేకరీ స్వీట్ షాపులో జ్యూస్, ఫ్రైడ్ చికెన్, చైనీస్ చేయుటకు మాస్టర్స్ కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్: 89853 11167.

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ:18k to 20K. ✆96404 00073, 98485 71888.

ఇంటిపని, వంటపని, గార్డెనింగ్ చేయుటకు మనుషులు కావలెను. వసతి సౌకర్యం కలదు. రుషికొండ, వైజాగ్. ✆ 9848129992

మార్కెటింగ్ కొరకు మంచి జాబ్ చక్కని వాక్చాతుర్యం బాధ్యత నిజాయితీ గలవారు & మార్కెటింగ్ మేనేజర్ వెంటనే కావలెను. ✆ 7396110551, 9542631635.

జ్యూవెలరీ షోరూంలో సేల్స్‌గర్ల్స్ కావలెను. Q:10th, 15Kజీతం. హాస్టల్ వసతి, ఫొటో బయోడేటాతో వాట్సప్ 9494794886. sravanagold5@gmail.com

వే బ్రిడ్జ్ ఆపరేటర్స్ కావలెను లేడీస్ /జెంట్స్ వేల్పూర్ ప.గో. జిల్లా. Cell no: 9121155627

Hyd శ్రీనివాస హోంకేర్ సర్వీస్ నందు పేషంట్ & బేబీకేర్ ఇంటిపని, వంటపని, సెక్యూరిటిగార్డ్లు స్త్రీ+పు కావలెను. జీతం: 18వేలు to 20వేలు. భోజనం+వసతి కలదు. ✆ 91608 71516, 93810 29586

HDFC లైఫ్‌ఇన్సూరెన్స్ కంపెనీకి ఫైనాన్షియల్ కన్సల్టెంట్ కావలెను. Q:10 to డిగ్రీ, వ:18-60 సం||. రిటైర్డ్‌పర్సన్స్ & గృహిణులు SABP. ✆ 63001 61816

గాయత్రి హోంకేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను/పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

(1) సీనియర్ సేల్స్ ఇంజినీర్స్/సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ డిగ్రీ/డిప్లొమా/ITI (2) సీనియర్ సర్వీస్ ఇంజినీర్స్& సర్వీస్ టెక్నీషియన్స్ ఎలక్ట్రికల్/మెకానికల్ నందు డిగ్రీ/ డిప్లొమా/ ITI కనీస అనుభవంగల వారు/ ఫ్రెషర్స్ ప్రముఖ ఎయిర్ కంప్రెషర్స్ కంపెనీ వారికి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాలలో పనిచేయుటకు కావలెను. 9848113083, మెయిల్: coastguru@gmail.com

ప్రముఖ కంపెనీలో భీమవరం, తణుకులో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ (డిగ్రీ) మరియు లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ (MS Word) కావలెను. 98499 98529.

అబిడ్స్ నందు గల హోటల్ గీతాంజలి కొరకు రూమ్ బాయ్స్ మరియు హౌస్‌కీపింగ్ లేడీస్ కావలెను. సంప్రదించండి: 9908137666.

Wanted In Eluru
Supervisor, Sales Man
Accountant &
Lady Computer operator
Fiber Splicing Technician
Fiber Net Eluru
✆ 7799707707

FACULTY/ TEACHERS

Wanted faculty Urgently Required Maths Faculty for IPE & JEE Mains. Contact: 86390 45758.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గ టూర్స్. ✆ 94901 19768.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.10 పై|| తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

తియ్యతియ్యటి జిలేబీ ఇష్టపడని వాళ్లు ఉండరు కదూ! దీన్ని గుజరాత్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మీ కోసం కొన్ని స్పెషల్ జిలేబీ రెసిపీలు...

జిల్ జిల్ జిలేబీ!

ఆలూతో

కావలసినవి

బంగాళదుంపలు - 2, పంచదార - 2 కప్పులు, శనగపిండి - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఫ్రూట్ సాల్ట్ - పావు స్పూన్, కుంకుమ పువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో 2 కప్పుల నీళ్లు, కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి ఐదు నిమిషాలు మరిగించాలి. కాస్త చిక్కగా అయ్యాక స్టౌ కట్టేయాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో శనగపిండి, పెరుగు, ఫ్రూట్ సాల్ట్ వేసి కలపాలి. చిన్న రంధ్రం చేసిన పల్చని వస్త్రంలోకి ఈ పిండిని తీసుకోవాలి. కాగుతున్న నూనెలో చుట్టలుగా వేయాలి. బంగారు రంగులోకి మారాక.. వాటిని పంచదార పాకంలో వేసి.. రెండు నిమిషాలయ్యాక తీసేయాలి. తక్షణ పిండితోనూ ఇలాగే చేయాలి.

పనీర్‌తో

కావలసినవి

మైదా - కప్పు, పనీర్ - 200 గ్రాములు, పెరుగు - పావు కప్పు, యాలకుల పొడి - అర స్పూన్, పంచదార - కప్పు, నూనె - వేయించడానికి సరిపడా, కుంకుమపువ్వు - కొద్దిగా, రోజ్ వాటర్ - అర స్పూన్

తయారీ

పంచదారలో కుంకుమపువ్వు, తగినన్ని నీళ్లు చేర్చి మరిగించి సిరప్ చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో తురిమిన పనీర్, మైదా, పెరుగు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త కార్నర్ కోన్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో చిన్న చుట్టలుగా వేయాలి. రెండు వైపులా కాలాక.. పంచదార పాకంలోకి తీయాలి. ఒకట్రెండు నిమిషాలు నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చాలి. అంతే.. నోరూరించే 'పనీర్ జిలేబీ' సిద్ధమైపోతుంది.

ఇమర్తి

కావలసినవి

మినప్పప్పు - ఒక కప్పు, మొక్కజొన్న పిండి - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - చిటికెడు, నారింజ లేదా పసుపు రంగు ఫుడ్ కలర్ - 2 చుక్కలు, పంచదార - 2 కప్పులు, కుంకుమ పువ్వు - కొన్ని రేకలు, యాలకుల పొడి - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

మినప్పప్పును మూడు గంటలు నానబెట్టి, ఆ నీళ్లు వంపేయాలి. అందులో కొన్ని నీళ్లు, ఉప్పు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. పంచదారలో అంతే పరిమాణంలో నీళ్లు పోసి వేడి చేయాలి. అందులో కుంకుమపువ్వు, యాలకుల పొడి జతచేసి.. చిక్కగా అయ్యాక స్టౌ కట్టేయాలి. కాస్త పిండిని పేస్ట్రీ బ్యాగ్‌లోకి తీసి.. కాగుతున్న నూనెలో ఒత్తుకోవాలి. రెండు వైపులా వేగనిచ్చి.. పంచదార సిరప్‌లోకి తీయాలి. అవి కాస్త నానిన తర్వాత మరో పాత్రలోకి మార్చి సర్వ్ చేయాలి. ఇమర్తి ఆకృతి వచ్చేందుకు ఒక వృత్తంలా చుట్టి.. దాని మీద వరుసగా చిన్న చిన్న సర్కిల్స్ వచ్చేలా మెలికలు తిప్పాలి. నూనె బాగా కాగితేనే జిలేబీలు చక్కగా వేగుతాయి. కడాయిలో మరీ కిక్కిరిసినట్టు వేయకూడదు.

ఖోయాతో

కావలసినవి

పంచదార - ఒకటిన్నర కప్పులు, ఖోయా - 250 గ్రాములు, మొక్కజొన్న పిండి - 100 గ్రాములు, యాలకుల పొడి - చిటికెడు, పాలు - అర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి మరిగించి సిరప్ చేసి ఉంచాలి. ఖోయాలో మొక్కజొన్న పిండి, పాలు చేర్చి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కొంత చొప్పున చిన్న రంధ్రం చేసిన వస్త్రంలోకి తీసి.. కాగుతున్న నూనెలో జిలేబీలుగా వేయాలి. చక్కగా వేగాక.. వాటిని పంచదార పాకంలోకి తీయాలి. తక్షణ పిండితోనూ ఇలాగే చేయాలి.

ఆహా! ..ఏమి రుచి

aha@eenadu.in

ఇవి సూపర్ డూపర్ ఇంటి స్నాక్స్!

ప్యాకెట్లలో అమ్మే చిప్స్ వంటివి పిల్లలు మరీమరీ ఇష్టపడతారు. కానీ వాటిల్లో ఉపయోగించే ప్రిజర్వేటివ్స్ ఆరోగ్యకరం కాదు కాబట్టి అలాంటివి ఇంట్లోనే చేసుకోవడం మంచిది. మీ కోసం 'చీజ్ మసాలా క్రంచీ స్టిక్స్' రెసిపీ..

చెఫ్ స్పెషల్

కావలసినవి

మొక్కజొన్న పిండి - కప్పు, బియ్యప్పిండి - అర కప్పు, మైదా - పావు కప్పు, ధనియాల పొడి, కారం - స్పూన్ చొప్పున, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, చీజ్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, ఆలు ముద్ద - ముప్పావు స్పూన్, చీజ్ - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ

చీజ్‌ను తురమాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, మైదా వేసి బాగా కలపాలి. అందులో చీజ్, ఉప్పు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర పొడులు, గరం మసాలా, కారం, గార్లిక్ పౌడర్, కొన్ని నీళ్లు జతచేసి కలపాలి. ఇప్పుడు వెన్న కూడా జోడించి మెత్తటి పిండి తయారయ్యేలా మళ్లీ మళ్లీ కలిపి.. పక్కనుంచాలి. ఒక పావుగంట తర్వాత.. చిన్న చిన్న భాగాలుగా చేసి.. మందమైన రొట్టెల్లా ఒత్తుకోవాలి. ఒక్కో రొట్టెను చాకుతో పొడుగ్గా స్టిక్స్‌లా కట్ చేయాలి. అన్ని రొట్టెలూ ఒకే మందంలో ఉంటే.. సమంగా వేగుతాయి. కడాయిలో నూనె వేడి చేసి.. ఈ స్టిక్స్‌ను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. వాటిని టిష్యూ మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. స్టిక్స్ వేడిగా ఉండగానే చీజ్ పొడి చల్లి ఎగరేసినట్టు చేస్తే.. మంచి ఫ్లేవర్ వస్తుంది. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో భద్రం చేయాలి. వారం రోజులు నిలవుండే ఈ చిరుతిండి పిల్లలకే కాదు.. పెద్దలకూ నచ్చేయడం ఖాయం.

కిచెన్ ల్యాబ్‌లో.. కాకరకాయలు!

బ్యాచిలర్స్ కిచెన్

చిన్నప్పట్నుంచి హాస్టల్లో చదవడం వల్ల నాకు వంట రాదు. ఆ సంవత్సరం సెలవుల్లో వంట నేర్చుకోవాల్సిందే అని నాన్న వార్నింగిచ్చారు. ఇక అప్పటి నుంచి అమ్మ వంట చేస్తుంటే అక్కడికే థ్రిల్లర్ సినిమా చూస్తున్నంత శ్రద్ధగా చూస్తున్నా. ఒకరోజు అమ్మ అత్యవసరంగా అమ్మమ్మ దగ్గరికి వెళ్తూ కూర నన్నే చేయమంది. గరిట తిప్పడమే రాని నా చేతుల్లో బండరాయి పెట్టేసినట్లయింది. యూట్యూబ్ చూసే అవకాశం లేదు. అప్పటికింకా నాకు ఫోన్ కొనివ్వలేదు. మీనమేషాలు లెక్కపెడితే లాభం లేదని కడాయిలో నూనె పోసి, గుప్పెడు పోపుగింజలు గుమ్మరించి మూత పెట్టేశా. ఆవాలు టపటపలాడుతూ చిందులేస్తే ముఖాన పడ్డాయని. కాసేపటికి మంచి వాసన రావడంతో ఇక భయపడాల్సిందేం లేదు, బేపుగా చేసేయొచ్చని ధీమాగా ఉన్నా. తాలింపు దిగ్విజయంగా పూర్తవగానే.. కాకరకాయ ముక్కలు వేసి మళ్లీ మూత పెట్టేశా. రెండుమూడు నిమిషాలకోసారి మూత తీసి, ఎడాపెడా కలిపేస్తున్నా. కానీ ఈలోగా ఎన్నిసార్లు చెయ్యి కాలిందో లెక్కలేదు. ఒక పాతికసార్లు మూత తీయడం, కలపడం అయ్యాక.. కారం, ఉప్పు పసుపు వేశా. ఈలోగా కరెంట్ పోయింది. వంటింట్లోకి అంతగా వెల్తురు రాదు. మళ్లీ మూతపెడితే చీకట్లో తీయలేను.. ఒక కూనిరాగం తీయడం, ఒకసారి కలపడం చొప్పున ఐదారు నిమిషాలు కుకింగ్ విత్ సాంగ్స్ కార్యక్రమం ముగించి స్టవ్వు కట్టేశా. నాన్న రాగానే హుషారుగా అన్నం, కూర వడ్డించా. తీరా నోట్లో పెట్టగానే ముఖమంతా మాడిన వాసన. బెదిరిపోయా. నాన్న విసుక్కోవడానికి బదులు 'బొగ్గులేమైనా వేయించావా ఏంటి' అని నవ్వుతూ అడిగారు. అంత జాగ్రత్తగా వండినా ఏమైందని ఆలోచించా. అమ్మ వచ్చాక 'ఇన్ని ముక్కలకి కప్పు నూనె పోయాలి. గుళ్లో తీర్థం తీసుకున్నట్టు కొస్తంత వేస్తే ఎలా సరిపోతుంది? అందుకే మాడిపోయాయి' అంది. 'కానీ మంచి వాసనే వచ్చిందమ్మా' అని నేను నసిగితే.. 'అది నీ ముక్కు సమస్య' అనేసింది అమ్మ. అదీ కిచెన్ ల్యాబ్‌లో నా ఫస్ట్ ఎక్స్‌పరిమెంట్.

– ఊటుకూరి నందిని, హైదరాబాద్

సొరకాయ వడలు.. తింటే వదలరు!

వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. అవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా.

పాఠకవంట

ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చాగా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించుకోవచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో అప్పాల్లా చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.

– సి. అశ్వని, హైదరాబాద్

ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా అండర్-12 క్రికెట్ బాలుర జట్టును ఎంపిక చేసినట్లు ఆ సంఘ ప్రధాన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 16 నుంచి 19 వరకు గుంటూరు వేదికగా నిర్వహించే సెంట్రల్ జోనల్ అంతర జిల్లాల క్రికెట్ పోటీల్లో క్రీడాకారులు పాల్గొంటారని శనివారం వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

క్రీడాకారులు వీరే: వీర్ కొట్టు(కెప్టెన్), విక్రం నిహాల్ తేజ్(వైస్ కెప్టెన్), ఎస్ఎస్ శ్రీరామ చౌదరి, బి.ధీరజ్ నాయుడు, కార్తికేయ, రాహుల్ వర్మ, హేమ శరణ్, జాషిత్, భువన రామ వర్మ, హనుక్ రన్, జి.పృథ్వి నాగ్, టి.గోపాల్, కె.సాయి దీపక్, మహేంద్రవర్మ, అభిలాష్ వర్మ, హర్షిత్ శ్రీ.

అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో ప్రతిభ

విజేతలైన విద్యార్థులతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఆదిత్య శేషారెడ్డి, డైరెక్టర్లు

రామమహేంద్రవరం, న్యూస్‌టుడే: స్మార్ట్ జీనియస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో ఆదిత్య విద్యార్థులు ప్రతిభ చాటారు. 2025-26 సంవత్సరానికి నిర్వహించిన ఈ పోటీల్లో వివిధ దేశాలకు చెందిన పదివేల మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా వారిలో వెయ్యి మంది ఎంపియ్యారని, అందులో 686 మంది (68.6 శాతం) ఆదిత్య పాఠశాలలకు చెందినవారేనని స్మార్ట్ జీనియస్ ఛైర్మన్ రాజ్యలక్ష్మి తెలిపారు. వీరంతా శనివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నుంచి బహుమతులు అందుకున్నారు. ఆదిత్య విద్యా సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్లు శృతిరెడ్డి, సుగుణరెడ్డి హాజరయ్యారు. విజేతలు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందాన్ని వారు అభినందించారు.

చిత్రపటం వద్ద నివాళులర్పించిన కలెక్టర్ నాగరాణి

సంజీవయ్య సేవలు ఎనలేనివి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: పేదల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన నేతగా దామోదరం సంజీవయ్యను ప్రజలెప్పుడూ గుర్తుంచుకుంటారని కలెక్టర్ నాగరాణి అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంజీవయ్య జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఆయన అందించిన సేవలు మర్చిపోలేనివన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి అరుణకుమారి, బీసీ సంక్షేమ శాఖాధికారి సూరిబాబు పాల్గొన్నారు.

5.66 కిలోల వెండి వస్తువుల సమర్పణ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ఐఎస్ జగన్నాథపురం లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఓ భక్తుడు 5.66 కేజీల వెండి ఆభరణాలు బహూకరించారు. లక్ష్మీపురానికి చెందిన కొచ్చెర్లకోట సత్య వెంకట లక్ష్మీనరసింహం దంపతులు ఆలయంలోని పంచముఖ ఆంజనేయస్వామికి వెండి కవచంతో పాటు వెండితో తయారు చేయించిన వివిధ రకాల ఆభరణాలను ఆలయ అధికారులకు శనివారం అందజేశారు.

దుబాయ్‌లో ఉద్యోగావకాశాలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఓవర్సీస్ మ్యాన్‌పవర్ ఆఫ్ ఏపీ భాగస్వామ్యంతో దుబాయ్‌లో కన్‌స్ట్రక్షన్ వర్కర్ ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జితేంద్రబాబు తెలిపారు. షట్టరింగ్, జిప్సం కార్పెంటర్, మసన్, జాయినరీ ఫినిషింగ్ కార్పెంటర్, జాయినరీ పెయింటర్‌లో అనుభవజ్ఞులై, 22-45 ఏళ్లలోపు వయసున్న పురుషులు అర్హులన్నారు. ఆంగ్లం/హిందీ వచ్చి ఉండాలని.. ఔత్సాహికులు రెండేళ్ల కాలపరిమితితో ఒప్పంద ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. బ్రాంచి ఆఫీస్: డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ దగ్గర, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారి అయిన ఈ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో
1) **ముత్యాల సత్యనారాయణ,** తండ్రి: సూర్య చంద్రరావు, పౌల్ట్రీ ఫారం, డి.నెం: 4-9-8/1, 9వ వార్డు, ముత్యాల వీధి, సుబ్బారావు పేట, తాడేపల్లిగూడెం- 534101, పశ్చిమ గోదావరి జిల్లా. -ఋణగ్రహీత
2) **ముత్యాల పద్మావతి,** భర్త: సత్యనారాయణ, గృహిణి, డి.నెం: 9-8-11, ముత్యాల వీధి, సుబ్బారావు పేట, తాడేపల్లిగూడెం-534101, పశ్చిమ గోదావరి జిల్లా. -హామీదారు/తనఖాదారు
3) **ముత్యాల నవీన్ చంద్ర,** తండ్రి: సత్యనారాయణ, పౌల్ట్రీ ఫారం, డి.నెం: 4-9-8/1, 9వ వార్డు, ముత్యాల వీధి, సుబ్బారావు పేట, తాడేపల్లిగూడెం-534101, పశ్చిమ గోదావరి జిల్లా. -హామీదారు

వారు ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ **RAJA4TF2206300010 తేది.30-06-2022** క్రింద చెల్లించవలసిన బకాయిమొత్తం **తేది.27.10.2025 నాటికి రూ.29,63,375/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల అరవై మూడు వేల మూడు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే)** మరియు తేది **28.10.2025** నుండి తదుపరి వడ్డీతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.28.10.2025** న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఆమోదించబడిన పథకానికి అనుగుణముగా గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09-11-2022న సి.పి నెం.69-76 ఆఫ్ 2022 లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది. తదనంతరం ది.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

ఋణగ్రహీత మరియు హామీదారులు/తనఖాదారు సదరు బకాయిసొమ్మును తిరిగి చెల్లించడంలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన రూలు 8 ప్రకారము **తేది. 11 ఫిబ్రవరి 2026** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు / తనఖాదారుకు / హామీదారుకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ముఖ్యంగా ఋణగ్రహీత/హామీదారును మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ లావాదేవీలైనా బకాయిమొత్తం **తేది.27.10.2025 నాటికి రూ.29,63,375/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల అరవై మూడు వేల మూడు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే)** మరియు తేది **28.10.2025** నుండి తదుపరి వడ్డీతో మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. సెక్షన్ 13లో సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీత మరియు హామీదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.

ఆస్తుల యొక్క షెడ్యూలు:

తాడేపల్లిగూడెం ఎస్ఆర్ఓ నందు దస్తావేజు నెం.13165/2022 (ఎమ్ఓడి) ద్వారా **ముత్యాల పద్మావతి గారిచే** తనఖా ఉంచబడిన స్థిరాస్థి వివరములు

పశ్చిమ గోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా రిజిస్ట్రార్ ఏరియా, తాడేపల్లిగూడెం సబ్-జిల్లా, తాడేపల్లిగూడెం గ్రామ పంచాయితీ మరియు గ్రామ ఖాతాలు, ఆర్.ఎస్ నెం. 188-1, డోర్ నెం. 4-9-10/2, అసెస్‌మెంట్ నెం. 10240 ప్రకారము మొత్తం 120 చ.గ.ల స్థలంలో అవిభాజ్యపు భాగమైన 60 చ.గ. లేదా 56 చ.మీ. (ఫ్లింత్ ఏరియా 442 చ.అ.) విస్తీర్ణం గల ఆర్‌సిసి భవనం ఉత్తరం వైపు భాగం. ఈ మొత్తం స్థలం యొక్క కొలతలు మరియు సరిహద్దులు:

ఐటమ్ నెం.1: 120 చ.గ. విస్తీర్ణంలో ఉన్న మొత్తం భవనం యొక్క **సరిహద్దులు: తూర్పు:** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** తిరుమల అనంత లక్ష్మి గారి స్థలం, **పడమర:** తిరుమల అనంత లక్ష్మి మరియు ఇతరుల స్థలం, **ఉత్తరం:** ఈ భాగానికి మరియు దక్షిణం వైపు భాగానికి మధ్య ఉన్న ఉమ్మడి గోడ.
120 చ.గ.ల స్థలంలో అవిభాజ్యపు భాగము 1/2 వంతు అయిన 60 చ.గ.ల విస్తీర్ణంలోని (ఫ్లింత్ ఏరియా 442 చ.అ.) భవనం పైన ఉన్న మొదటి అంతస్తు యొక్క **సరిహద్దులు: తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** ఉమ్మడి సందు.

ఐటమ్ నెం.2: ఉత్తరం వైపున 8 చ.గ.ల విస్తీర్ణంలో ఉన్న మెట్ల మార్గం. ఇది 24 చదరపు గజాలలో 1/3 వంతు ఉమ్మడి హక్కును కలిగి ఉంది. దీని సరిహద్దులు: **తూర్పు:** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** ముత్యాల నారాయణమ్మ మరియు ఇతరుల స్థలం, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** తిరుమల అనంత లక్ష్మి గారి ప్రహరీ గోడ.

ప్రదేశం: రాజమండ్రి
తేది: 11.02.2026

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

రిజిస్టర్డ్ కార్యాలయం : డి.నెం. 14-ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, వెంకటరామ పవర్‌ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, గౌరవ ఎన్‌సిఎల్‌టి-బెంచ్ 2, చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగియున్నది మరియు **బ్రాంచి ఆఫీస్ తాడేపల్లిగూడెం** లో నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు) ఇందుమూలంగా ఈ క్రింది నోటీసు జారీచేస్తున్నాము.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

క్ర సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	**1. పసుమర్తి చంద్రశేఖర శ్రీనివాసరావు,** తండ్రి : పులి రాజు, డి.నెం. 6-96, కె.ఎన్. రోడ్, తాడేపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా - 534101. (మరణించినారు) **2. పసుమర్తి సుమలత,** భర్త : దివంగత పసుమర్తి చంద్రశేఖర శ్రీనివాసరావు, డి.నెం. 6-96, కె.ఎన్. రోడ్, తాడేపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా-534101. **3. పసుమర్తి శ్రీ చరణ్ రాజా,** తండ్రి : దివంగత పసుమర్తి చంద్రశేఖర శ్రీనివాసరావు, డి.నెం. 6-96, కె.ఎన్. రోడ్, తాడేపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా-534101. **4. పసుమర్తి సత్య దుర్గా వైష్ణవి,** తండ్రి : లేటు పసుమర్తి చంద్రశేఖర శ్రీనివాసరావు, డి.నెం. 6-96, కె.ఎన్. రోడ్, తాడేపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా-534101. **5. పరిమి వెంకట్ కృష్ణ,** తండ్రి : పరిమి వెంకటేశ్వరరావు, డి.నెం. 3-75, వినాయక వారి వీధి, పెద తాడేపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా-534101. (పసుమర్తి చంద్రశేఖర శ్రీనివాసరావు గారు మరణించారు మరియు అతను రుణగ్రహీత, నెం. -2 నుండి నెం. -4 మరణించిన రుణగ్రహీత యొక్క చట్టబద్ధమైన వారసులు, అనగా నెం. -1 మరియు నెం. -2 & నెం. -5 ఇప్పటికే రుణ ఒప్పందంలో హామీదారులుగా సంతకం చేయబడ్డాయి.)	08-12-2024 / Rs. 40,00,000/-	18-11-2025 / చెల్లించవలసిన మొత్తం రూ. 51,49,750/- (అక్షరాలా యాభై ఒక్క లక్ష నలభై తొమ్మిది వేల ఏడు వందల యాభై రూపాయలు మాత్రమే)
	ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. **TDPLMTF2309290003**		
	షెడ్యూల్ ఆస్తులు లేటు పసుమర్తి చంద్రశేఖర శ్రీనివాసరావు గారికి చెందినవి : ఐటమ్ నెం.01: (డాక్యుమెంట్ నెం. 34718/2015 నందు ఉన్న ఆస్తి) పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్ డిస్ట్రిక్ట్, తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లి గ్రామ అకౌంట్స్, పెదతాడేపల్లి గ్రామ పంచాయతీ, జిరాయితీ డ్రై భూమి కి చెందిన ఆర్.ఎస్. నెం.835/1ఎ వద్ద ఎకరా 0.16 సెంట్లు దానికి కొలతల తర్వాత తూర్పు వైపు ఎకరా 0.08 1/2 సెంట్లు లేదా 416 చ॥గ॥లు స్థలం దానికి సమీప డి.నెం. 5-102/5. కొలతలు మరియు **సరిహద్దులు: తూర్పు:** వీరశెట్టి రామారావు గారి స్థలం కొంతవరకు 12 అ॥ల రోడ్డు మరియు కొంతవరకు పసుమర్తి సోమ గిరి గారి భవనం - 84.0 అ॥లు, **దక్షిణం:** పసుమర్తి గాంధీ గారి స్థలం - 48.3 అ॥లు, **పడమర :** పి. సుమలత గారి ఆస్తి -81.0 అ॥లు, **ఉత్తరం:** 18 అ॥ల వెడల్పు కామన్ పాసేజ్ - 42.6 అ॥లు.		

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ అస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం : తాడేపల్లిగూడెం

అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

రిజిస్టర్డ్ కార్యాలయం : డి.నెం. 14-ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, వెంకటరామ పవర్‌ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, గౌరవ ఎన్‌సిఎల్‌టి-బెంచ్ 2, చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగియున్నది మరియు **బ్రాంచి ఆఫీస్ తణుకు** లో నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు) ఇందుమూలంగా ఈ క్రింది నోటీసు జారీచేస్తున్నాము.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

క్ర సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	1) **కర్రి శ్రీనివాసరెడ్డి,** తండ్రి : రామకృష్ణారెడ్డి, డి.నెం:2-29, ఎస్. ఇంద్రపర్రు, పెనుమంట్ర, పశ్చిమ గోదావరి జిల్లా-534225. 2) **కె. వెంకట రెడ్డి,** తండ్రి : కృష్ణా రెడ్డి, డి.నం:10-1-88, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534102. 3) **కె.బాలసుబ్రహ్మణ్యం,** తండ్రి : వెంకట సుబ్బారావు, యం.ఐ.జి. - 130, ఎపి హౌసింగ్ బోర్డ్ కాలనీ, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534101.	30-11-2017 / Rs. 6,00,000/-	20-11-2025 / చెల్లించవలసిన మొత్తం రూ. 20,53,329/- (అక్షరాలా ఇరవై లక్షల యాభై మూడు వేల మూడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)
	ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. **TANUKTF1703300005**		
	షెడ్యూల్ ఆస్తులు శ్రీ కర్రి శ్రీనివాసరెడ్డి గారికి చెందినవి : పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం జిల్లా రిజిస్టర్ ప్రాంతం, తణుకు సబ్ డిస్ట్రిక్ట్, తణుకు మండలం, వేల్పూరు గ్రామ ఖాతాలు ఆర్.ఎస్.నెం. 107/10 వద్ద ఎకరా 0.29 సెంట్లు, ఆర్.ఎస్.నెం. 197/10 వద్ద ఎకరా 0.29 సెంట్లు, ఆర్.ఎస్.నెం. 107/12 వద్ద ఎకరా 0.56 సెంట్లు, ఆర్.ఎస్.నెం. 107/14 వద్ద ఎకరా 0.30 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం. 107/15 వద్ద ఎకరా 0.31 సెంట్లు మొత్తం ఎకరా 1.75 సెంట్లు విస్తీర్ణంలోని ఆస్తిని ఇంటి ప్లాట్లుగా అభివృద్ధి చేయబడ్డాయి మరియు వేల్పూరు గ్రామ పంచాయతీ పి. ఆర్. నెం. 12/2015 ద్వారా కామదేను నగర్-2గా పేరు పెట్టబడి పంచాయతీ ఆమోదం పొందింది, దీనిలో ప్లాట్ నంబర్ 103కి చెందిన 166.6 చ॥గ॥లు దక్షిణం వైపున 138.88 చ॥గ॥లు లేదా 116.11 చ॥మీ॥లు సమీప డి.నెం. 10-188. దీనికి **సరిహద్దులు : తూర్పు:** ప్లాట్ నెం.72 స్థలము - 25 అ॥లు, **దక్షిణం:** ప్లాట్ నెం.102 స్థలము - 50 అ॥లు, **పడమర:** 33 వెడల్పు రోడ్డు - 25 అ॥లు, **ఉత్తరం:** ఈ ప్లాట్‌లో మిగిలిన స్థలము- 50 అ॥లు.		

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ అస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం : తణుకు

అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

(c) eenadu

భీమవరం
•భీమవరం •ఉండి

శిథిల'బడి'

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం శెట్టి బలిజవీధి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రెండు భవనాలు మరమ్మతులకు గురయ్యాయి. భవనం పైకప్పు దెబ్బతినడంతో గతేడాది తుపాను భయంతో విద్యాశాఖ అధికారులు స్థానిక సచివాలయానికి విద్యార్థులను తరలించారు. అప్పటి నుంచి అక్కడే 34 మందికి బోధన జరుగుతోంది. మరమ్మతులు చేయించాలని ఉన్నతాధికారులను కోరినట్లు ఎంఈవో-2 ఎం.శ్రీమన్నారాయణ తెలిపారు.

పూర్వ విద్యార్థుల చేయూత

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని పులవర్తి లక్ష్మణ స్వామి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1984-85లో పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థులు రూ.80 వేలు విలువ చేసే ఆడియో సౌండ్ సిస్టం సమకూర్చారు. దీన్ని ప్రధానోపాధ్యాయుడు ఎం.పారనాయుడికి పూర్వ విద్యార్థులు ఎం.పార్థసారథిరెడ్డి, ఎ.రామశేషుబాబు, పి.సుబ్బారావు, సిరాజుద్దీన్, చుండూరి వెంకన్న అందజేశారు.

సంజీవయ్యకు నివాళి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. అదనపు ఎస్పీ వి.భీమారావు, డీఎస్పీ ఎం.వి.వి సత్యనారాయణ, సీఐలు కె.వి.వి.ఎన్.సత్యనారాయణ, రాంబాబు, ఇందుమతి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నేరుగా చూసి.. శుభ్రంగా చేసి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని బలుసుమూడిలో చెత్త సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం 'ఈనాడు' నిర్వహించిన డయల్ పురపాలక ఆర్డీ కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పురపాలక అధికారులు క్షేత్రస్థాయిలో శనివారం పరిశీలించారు. బలుసుమూడిలో చెత్త వేసే ప్రాంతాన్ని శుభ్రం చేయించి చెత్త డబ్బాను ఏర్పాటు చేయించారు. డ్రెయిన్లను గంటల వ్యవధిలో శుభ్రం చేయించి అక్కడ్నుంచి పూడికను తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. సహాయ కమిషనర్ ఎ.రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

'కత్తి'లాంటి ప్రతిభ
ఫెన్సింగ్‌లో చిచ్చర పిడుగులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఈ చిన్నారులు.. కత్తియుద్ధం (ఫెన్సింగ్)లో చిచ్చర పిడుగులు. కత్తిదూస్తే పతకం ఖాతాలో పడాల్సిందేనంటున్నారు. ఒకప్పుడు అరుదుగా ఉన్న ఈ క్రీడపై ఆసక్తి పెంచుకుని శిక్షణలో రాటుతేలుతూ తమ భవితకు బంగారు బాట వేసుకుంటున్నారు.

జాతీయ స్థాయిలో మెరుపు

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో రజతం అందుకున్నాడు. గతేడాది డిసెంబరు 22 నుంచి 25 వరకు మహారాష్ట్రలోని శంబాజీ నగర్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రత్యేక బహుమతి పొందాడు.

- పేరు- కనకవల్లి శ్రీకర్ ప్రసాద్
- చదువు- 8వ తరగతి
- విభాగం- అండర్- 14

'బంగారు' భవిష్యత్తుకు

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మోరి గ్రామంలో జరిగిన ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో రజతంతో జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. మహారాష్ట్ర, ఉత్తరాఖండ్‌లో గత ఏడాది డిసెంబరులో జాతీయస్థాయి పోటీల్లో బంగారు పతకాలు అందుకున్నాడు.

- వెజ్జు మురళీకృష్ణ
- 9వ తరగతి
- అండర్- 17

వయసుకు మించి రాణింపు

మహారాష్ట్రలోని నాసిక్ నగరంలో జరిగిన 13వ మినీ, 7వ ఛైల్డ్ నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రెండు పతకాలు సొంతం చేసుకుంది. గత ఏడాది సెప్టెంబరులో జరిగిన జాతీయ స్థాయి పోటీలో, థాయిలాండ్‌లో జరిగిన అంతర్జాతీయ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్‌లో ప్రత్యేక బహుమతులు అందుకుంది.

- వాగిరి విస్మయ
- 4వ తరగతి
- అండర్-10

సేవాభావం అవసరం

కిరణ్‌చంద్రకు సన్మానం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే సేవాభావం పెంపొందించుకోవాలని నన్నయ విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్.కిరణ్‌చంద్ర అన్నారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ బృందంతో సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సాంకేతికత చేరువైన తరుణంలో మానవ సంబంధాలు, విలువలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ప్రకృతి విపత్తుల సమయాల్లో సేవలు అందించే విధానాలను వివరించారు. కళాశాల డైరెక్టర్ ఎం.జగపతిరాజు, తాత్కాలిక ప్రిన్సిపల్ బీహెచ్ రామకృష్ణంరాజు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆర్.కృష్ణచైతన్య పాల్గొన్నారు.

పెద్ద వంతెన కూడలిలో ఉద్యాన శోభ

పార్కు ఏర్పాటుకు తీర్చిదిద్దిన ప్రదేశం

ఉండి, న్యూస్‌టుడే: ఉండి పెద్ద వంతెన కూడలి నుంచి రామాలయం వరకు కొన్ని దశాబ్దాలుగా ఆక్రమణల చెరలో చిక్కిన ప్రభుత్వ స్థలం సంరక్షణకు చర్యలు చేపట్టారు. ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, కలెక్టర్ చదలవాడ నాగరాణి ఇటీవల ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆక్రమణల తొలగింపు తర్వాత కొంత స్థలం జాతీయ రహదారి విస్తరణకు కేటాయించాలని నిర్ణయించారు. మిగిలిన ప్రాంతంలో ట్రిపుల్ ఆర్ ఉద్యానం ఏర్పాటు పనులు తెదేపా మండల అధ్యక్షుడు కరిమెరక నాగరాజు పర్యవేక్షణలో జరుగుతున్నాయి. అదే సమయంలో బల్లవంతెన నుంచి రామాలయం వరకు సుమారు 300 మీటర్ల భూగర్భ మురుగునీటి పారుదలకు బోదె తవ్వుతున్నారు. ఉద్యానంతో దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత ఉండి పెద్ద వంతెన కూడలి పూర్వ వైభవం సంతరించుకోనుంది.

భవ్య భీమవరం.. తేజోమయం

భవ్య భీమవరంలో భాగంగా పట్టణం వెలుగులతో నిండిపోతోంది. విస్సాకోడేరు వంతెన నుంచి కాలువ గట్టు మీదుగా కలెక్టరేట్ ప్రాంతం వరకు సోలార్ దీపాలు ఏర్పాటు చేశారు. భీమవరం పురపాలక సంఘం, సోలార్ వెండర్స్ సౌజన్యంతో రూ.14.80 లక్షల వ్యయంతో 30 వాట్స్ సామర్థ్యంతో 63 సౌర వీధి దీపాలను అమర్చడంతో రహదారి పొడవునా సౌర వెలుగుల్లో ప్రయాణాలు సాఫీగా సాగుతున్నాయి. భీమవరం హౌసింగ్‌బోర్డు కాలనీలో రూ.4 లక్షలతో ఏర్పాటు చేసిన సౌర వెలుగులు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని వాకర్లు అంటున్నారు. - న్యూస్‌టుడే, భీమవరం పట్టణం

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం:	80085 74471	గునుపూడి:	80085 74474
భీమవరం మండలం:	80085 74533	వీరవాసరం:	80085 74475
పాలకోడేరు:	80085 74467	ఉండి:	80085 74526
ఆకివీడు:	80085 74525	కాళ్ల:	94401 04042

ఆకివీడు, న్యూస్‌టుడే: ? ఆకివీడులోని గుమ్ములూరు కూడలి వద్ద రహదారిపై భారీ గోతులు ఏర్పడ్డాయి. దీంతో వాహన చోదకులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. -ప్రసాద్, వాహన చోదకుడు

✔ గోతుల వద్ద మరమ్మతులు చేయిస్తాం. - శ్రీహరిరాజు, జేఈ, ఆర్అండ్‌బీ

ఉండి, న్యూస్‌టుడే: యనమదుర్రు డ్రెయిన్ గట్టుపై చెత్తను గ్రామ పంచాయతీ అధికారి నాగేశ్వరరావు దగ్గరుండి తీయించారు.

ఉద్యోగుల సమస్యలపై ఉద్యమం

తపాలా డబ్బాలో కార్డులు వేస్తున్న ఉపాధ్యాయులు

వీరవాసరం, న్యూస్‌టుడే: అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పోస్టుకార్డు ఉద్యమం చేపట్టాలని యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చినట్లు మండల అధ్యక్షుడు నేలపాటి ప్రసాద్‌బాబు తెలిపారు. ఈ మేరకు శనివారం యూటీఎఫ్ రణభేరి 2.0లో భాగంగా ముఖ్యమంత్రికి పోస్టుకార్డులు పంపారు. 12వ పీఆర్‌సీ కమిషన్ ఏర్పాటు, పెండింగ్ డీఏ బకాయిల విడుదల, 29 శాతం మధ్యంతర భృతి, పెన్షనర్ల బకాయిల చెల్లింపు తదితర డిమాండ్లతో ఉద్యమాన్ని చేపట్టినట్లు మండల కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దేవిరెడ్డి పుల్లారావు, కె.నాగమునేశ్వరరావు, బి.అచ్చయ్య, పి. సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆకివీడులో.. ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులో రణభేరి 2.0లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 120 పోస్టు కార్డులు రాసి పంపామని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఆర్‌వీఎస్ నారాయణ, నాయకులు తెలిపారు.

తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా సోమేశ్వరాలయానికి వచ్చే భక్తుల కోసం పురపాలక సంఘం తాత్కాలిక మరుగుదొడ్లను శనివారం ఏర్పాటు చేసింది. ఈనాడులో 'ఇక్కడ ఉండ.. కనిపించకుండా' శీర్షికన ప్రచురితమైన కథనానికి పుర ఏఈ వి.వి. పాలితర్థిక అధికారి సత్యనారాయణ స్పందించి యజమాన్యాల వద్ద తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయించారు.

వ్యసనాల జోలికి పోవద్దు

ఆకివీడు, న్యూస్‌టుడే: నేటి సమాజంలో జరుగుతున్న మోసాలు, వ్యసనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నాగరాజు సూచించారు. శనివారం ఆయన స్థానిక పులవర్తి లక్ష్మణస్వామి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, ఆన్‌లైన్ మోసాలు, అనవసరంగా సెల్‌ఫోన్ వినియోగం వల్ల ఎదురయ్యే ఇబ్బందులపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం.పారనాయుడు, వెంకటస్వామి పాల్గొన్నారు.

మావుళ్లమ్మకు బంగారం సమర్పణ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ సన్నిధి ప్రాంగణంలో పట్టణానికి చెందిన కవరి బ్రహ్మాజీరావు దంపతులు 4 గ్రాముల, కన్నా బాలసుబ్రహ్మణ్యం దంపతులు 2 గ్రాముల బంగారం అమ్మవారికి ధర్మకర్తల ప్రతినిధులకు అందించినట్లు ఆలయాధికారి నగేష్ తెలిపారు.

శివారు ప్రాంతాలకు తాగునీరు
వేసవి కార్యాచరణ సిద్ధం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: వేసవిలో భీమవరం పట్టణంలోని శివారు ప్రాంతాలకు నీటి ఇబ్బందులు రాకుండా ప్రణాళిక సిద్ధం చేశామని కమిషనర్ కె.రామచంద్రారెడ్డి 'న్యూస్‌టుడే'కు శనివారం తెలిపారు. తాగునీటి సరఫరా సరిగ్గా లేని ప్రాంతాలను గుర్తించామని, అక్కడ ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి కార్యాచరణ పూర్తి చేశామని చెప్పారు.

లక్ష్యం ఇదీ.. ● అన్ని వార్డులకూ నిరంతరం తాగునీటి సరఫరా, అవసరమైన చోట్ల బోర్లు ఏర్పాటు చేస్తాం. గోస్తనీ-వేల్పూరు కాలువలో నీటిని నిల్వ ఉంచడానికి రూ.16.30 లక్షలతో అడ్డుకట్ట, ఇంజిన్లను ఏర్పాటు చేస్తాం.

● సంజీవ్ నగర్, ప్రకాశ్ నగర్, గొల్లవాని తిప్పరోడ్డు, దుర్గాపురం, ఉండిరోడ్డు తదితర ప్రాంతాలకు అదనంగా మంచినీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తాం. ప్రస్తుతం ఉన్న 5 టాంకర్లకు తోడు మరో మూడు అద్దె ప్రాతిపదికన తీసుకుంటున్నాం. 120 చోట్ల ఉన్న పబ్లిక్ కుళాయిలకు మరమ్మతులు చేయిస్తున్నాం. పట్టణంలో కొన్ని చోట్ల ఉన్న పైపులైన్లకు మరమ్మతులు ప్రస్తుతం చేస్తున్నారు.

ప్రకటన

నా క్లయింటు అయిన ప॥గో॥జిల్లా, భీమవరం మున్సిపల్ ఏరియా, మోగంటి వారి వీధి, డోర్ నెం. 22-14-3రు కాపురస్తులు గుండు రామలక్ష్మణ ప్రసాద్ గారి కుమారుడు గుండు చిరంజీవి నాగ వెంకట కాశి గౌరినాథ్ వయస్సు 34 సం॥లు గారు నాకు ఇచ్చిన భోగట్టా ప్రకారం తెలియజేయునది.

నా క్లయింటు అయిన గుండు రామలక్ష్మణ ప్రసాద్ గారి కుమారుడు గుండు చిరంజీవి నాగ వెంకట కాశి గౌరినాథ్ గారికి ప॥గో॥జిల్లా, భీమవరం మండలం, భీమవరం సబ్.డి.లో చేరిన భీమవరం మున్సిపల్ ఏరియాలోని భీమవరం పట్టణం తాలూకా రి.స.నెం. 227-2ఎ, 227-2బి, 227-2సి2, 227-2సి3, 227-2సి1 ర్లులో చ.గ. 157.20 స్థలం కలదు. సదరు ఆస్తికి సంబంధించిన నా క్లయింటు పేరున గల ది. 20-03-2023 సం॥ తేదీనాటి ద.నెం. 2210/2023రు గల ఒరిజినల్ శెటిల్‌మెంటు దస్తావేజును నా క్లయింటు ది. 09-02-2026 సం॥ తేదీన ఒక కవరులో పెట్టుకొని గొల్లలకోడేరులోని వారి స్నేహితుడు అయిన కఠారి సూర్యనారాయణరాజు గారి ఇంటికి వెళ్తుండగా గొల్లలకోడేరు గ్రామ పరిసర ప్రాంతాలలో సదరు ఒరిజినల్ శెటిల్‌మెంటు దస్తావేజు పెట్టిన కవరు జారిపడిపోయినది. నా క్లయింటు ది. 20-03-2023 సం॥ తేదీ నాటి ద.నెం. 2210/2023రు గల ఒరిజినల్ శెటిల్‌మెంటు దస్తావేజును పోగొట్టుకొని యున్నారు. నా క్లయింటు మరళా మార్గమధ్యము లోనూ పరిసర ప్రాంతాలలో వెతికినారు అయినను దొరకలేదు. ఎవ్వరికైన దొరికిన యెడల నా క్లయింటు అయిన గుండు చిరంజీవి నాగ వెంకట కాశి గౌరినాథ్ గారి అడ్రస్‌కు గాని వారి సెల్ నెం. 99491 69697రుకు గాని తెలియపర్చగలరు.

సం/- బొక్కా చంద్రశేఖరరావు, అడ్వకేట్
భీమవరం, సెల్: 94911 72663

దుమ్ము లేపేస్తోంది.. కాస్త జాగ్రత్త

సీసలి (కాళ్ల), న్యూస్‌టుడే: కాళ్ల మండలం సీసలి జాతీయ రహదారి పరిస్థితి ఇదీ. లేచిపోయిన రాళ్లు.. భారీ వాహనాలతో లేస్తున్న దుమ్ము వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం నీళ్లయినా చల్లేవారు లేరు. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

పైకి నయం.. లోపల భయం

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: భీమవరం మండల పరిషత్తు కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుతోంది. ఆధునికీకరణ, మరమ్మతులు అంటూ గత ఆరేళ్లలో రూ.లక్షలు ఖర్చు చేసి రంగులు వేశారు. లోపలికి వెళ్లే ప్రధాన ద్వారం దెబ్బతింది. పగిలిన గోడలు, విరిగిన కిటికీలు దర్శనమిస్తున్నాయి.

అడుగుకో గుంత.. ఎన్నాళ్లీ చింత

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: భీమవరం- ఎల్‌వీఎన్‌పురం ప్రధాన మార్గంలో కొమరాడ పరిధిలో గుంతలమయమైన రహదారి ఇది. ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడి రాకపోకలకు నరకంగా మారింది. నిధులొచ్చాయని, టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని ర.భ.శాఖ జేఈ రాజశేఖర్ తెలిపారు.

భక్తులకు అసౌకర్యం కలగకూడదు

శక్తీశ్వరాలయం వద్ద నీడ కోసం టెంట్లు

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన యనమదుర్రులో శక్తీశ్వరాలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఉచితంగా అల్పాహారం అందించనున్నారు.

● భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఆర్డీవో ప్రవీణ్ కుమార్‌రెడ్డి సూచించారు. యనమదుర్రులో శక్తీశ్వరాలయంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ రావి రాంబాబు ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం గూడపల్లికి చెందిన మోకా సీతయ్య కొబ్బరి కాయలు వలుపు పనికి చెన్నై వెళ్లాడు. తిరిగి తన స్నేహితుడైన అడబాల శ్రీనుతో కలిసి చెన్నై నుంచి రైలులో ఈ నెల 11న బయల్దేరి భీమవరం రైల్వేస్టేషన్‌లో దిగాడు. అతను స్నేహితుడి దగ్గర రూ.200 తీసుకుని ఇంటికి వెళ్లకుండా కనిపించకుండా వెళ్లిపోయాడు. దీనిపై కేసు నమోదు చేసినట్లు రెండో పట్టణ సీఐ జి.కాళీచరణ్ తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎసిబి భీమవరం బ్రాంచ్ (05366), జె.పి. రోడ్, భీమవరం, ప. గో.జిల్లా-534202

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 8(1) క్రింద)

అగ్రి ఏబీయల్ లోన్ ఖాతా నెం.39028037714

ఇందుమూలముగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏసిబి భీమవరం బ్రాంచ్ (05366), భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 నందలి రూలు 3తో చదివే సదరు సెక్షన్ 13(2) ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : శ్రీ వాసర్ల రాజేష్, తండ్రి : ముత్యాలరావు,** డోర్ నెం.9-2-20/3, బివిరాజు కాలనీ స్కూల్, గాంధీ నగర్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201. **హామీదారు : శ్రీ వాసర్ల ముత్యాలరావు, తండ్రి : ముత్యం,** డోర్ నెం.9-2-20/3, బివిరాజు కాలనీ స్కూల్, గాంధీ నగర్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201. వారి బకాయి మొత్తం **రూ.49,43,610/-** (అక్షరాలా నలభై తొమ్మిది లక్షల నలభై మూడు వేల ఆరు వందల పది రూపాయలు మాత్రమే) + మరియు **తేది.01-06-2025** వరకు జమకూడు వడ్డీ, ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.20.06.2025 న సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు** జారీచేయడమైనది.

ఋణగ్రహీత / హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని రూల్సు నందలి రూల్స్ 8 తో చదివే సదరు సెక్షన్ 13(4) ప్రకారము **ది.11.02.2026**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకామునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **రూ.49,43,610/-**మరియు **తేది.02.06.2025** నుండి పైన సొమ్ముపై కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏసిబి భీమవరం బ్రాంచ్ (05366), భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తదుపరి చెల్లింపులు క్రమబద్ధీకరించబడును.

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం.1 : పశ్చిమ గోదావరి జిల్లా, గునుపూడి ఎస్.ఆర్.ఓ, భీమవరం మున్సిపల్ ఏరియా, గునుపూడి, నరసయ్య అగ్రహారం వద్ద ఆర్.ఎస్. నెం: 289/121 లోని ఎ.0-72 సెంట్లు మధ్యలో ఎ.0.36 సెంట్లులో దక్షిణం వైపు ఎ.0.10.133 సెంట్లులో ఉత్తరం వైపు గల 418.92 చ.గ.లు విస్తీర్ణం స్థలము అందలి భవనము ఆస్తి డోర్ నెం.7-4-8గా గల ఆస్తి. శ్రీ వాసర్ల ముత్యాలరావు, తండ్రి : ముత్యం గారికి రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.281/2014, తేది.15-01-2014 ప్రకారం చెందినది. **హద్దులు : ఉత్తరం :** ఇతరుల ఖాళీ స్థలము, **దక్షిణం :** దరఖాస్తుదారుని స్థలము, **తూర్పు :** కుక్కల శ్రీనివాస్ గారి భవనము, **పడమర :** ఐటమ్ నెం.2 ఉమ్మడి మార్గముకు చేర్చి ఉన్న అడబాల సత్యనారాయణ మూర్తి గారి భవనము.

ఐటమ్ నెం.2 : 92.55 చ.గ.లు విస్తీర్ణం గల నడకమార్గము స్థలమునకు హద్దులు : ఉత్తరం : పుంతలో ముసలమ్మ గుం, మెయిన్ రోడ్, **దక్షిణం :** దరఖాస్తుదారుని స్థలము, **తూర్పు :** ఇతరుల ఖాళీ స్థలము, **పడమర :** ఇతరుల ప్రహరీ గోడ.

ఐటమ్ నెం.1 మొత్తం విస్తీర్ణం 1,418.92 చ.గ.లు + ఐటమ్ నెం.2 92.55 చ.గ.లు = 511.47 చ.గ.లు

తేది : 11.02.2026
ప్రదేశం : భీమవరం

సం/-అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వైభవంగా అగస్త్యేశ్వరస్వామి కల్యాణం



గుమ్ములూరు (ఆకివీడు), న్యూస్‌టుడే: గుమ్ములూరులో మాణిక్యాంబ సమేత అగస్త్యేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం రాత్రి స్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. శనివారం పల్లకిలో స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు.

ఉండిలో గ్రామోత్సవం.. ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో పార్వతీ సమేత చెన్నమల్లేశ్వరస్వామి కల్యాణం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవమూర్తులను రథాలపై అలంకరించి ఊరేగించారు. రామరాజు సహకారంతో అఖండ అన్నసమారాధన నిర్వహించారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులో రాజరాజేశ్వరి సహిత మార్కండేయేశ్వరస్వామి ఆలయంలో శనివారం రాత్రి స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆదివారం లక్ష రుద్రాక్షలతో తయారు చేసిన శివలింగానికి పంచామృతాలతో అభిషేకం, 1008 మంది మహిళలు, సువాసినులతో ఘటాభిషేకం, శ్రీసూక్త హోమం, లక్ష బిల్వార్చన, కుంకుమార్చన, లక్ష దీపార్చన తదితర విశేష పూజలు నిర్వహించనున్నారు. ఆకివీడులో భీమేశ్వరస్వామి, మాదివాడలో మల్లేశ్వరస్వామి, సిద్ధాపురంలో పర్వతవర్ధని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో పూజలు జరగనున్నాయి.

మహాశివరాత్రి శుభాకాంక్షలతో..
హోటల్ శ్రీదేవి
HOTEL SRIDEVI Since 1976
VEGETARIAN RESTAURANT
Undi Road, Bhimavaram, West Godavari, AP 534202, Cell: 92470 88888

మహాశివరాత్రి శుభాకాంక్షలతో..
డా॥ సంజీవ్ హోమియోకేర్
మల్టీ స్పెషాలిటీ హోమియో హాస్పిటల్
డా॥ సత్య సంజీవ్ వర్మ B.H.M.S., M.D.(Homeo)
ఫోన్: 08816 - 235758, Cell: 94 94 56 58 58

మహాశివరాత్రి శుభాకాంక్షలతో..
శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం, భీమవరం
చైర్మన్: గౌరెడ్డి ప్రసాద్

మహా శివరాత్రి శుభాకాంక్షలు
శ్రీ సాయి ఆయుర్వేద హాస్పటల్ Regd. No. 4754
డా॥ యస్.సూర్యావతి B.A.M. & S
ఉండి రోడ్, Opp: ఐజాక్ కాంప్లెక్స్, MRF టైర్స్ షోరూమ్ ప్రక్కన గల, కోపల్లె వారి సత్రం, షాపు నెం:27, భీమవరం

మహాశివరాత్రి శుభాకాంక్షలు
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తజనావళికి మహాశివరాత్రి శుభాకాంక్షలు.
శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, మాదివాడ
చైర్మన్: బాల్లం వెంకట సత్యనారాయణ, మరియు ధర్మకర్తల మండలి
శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, మాదివాడ
చైర్మన్: వెలివల శివరామకృష్ణ, మరియు ధర్మకర్తల మండలి
EO: M. అరుణకుమార్, మాదివాడ గ్రూప్ దేవాలయాలు

మహాశివరాత్రి శుభాకాంక్షలతో..
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుభవేళ మత్స్యపురి శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి దేవస్థానానికు విచ్చేయు భక్తజనావళికి మహాశివరాత్రి శుభాకాంక్షలు.
శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి దేవస్థానం, మత్స్యపురి
ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు కార్యనిర్వహణాధికారి మరియు సిబ్బంది

రండి దర్శించండి తరించండి
శ్రీ పార్వతీ సమేత బ్రహ్మసూత్ర సోమేశ్వర స్వామి దేవస్థానం
జూపూడి కేశవరావు హైస్కూల్ వెనుక, కొత్త బస్టాండ్ వద్ద, భీమవరం - 1
బ్రహ్మసూత్ర లింగ క్షేత్రం
పదకొండు సోమవారములు స్వామి వారి దర్శనం.. ఏడేడు జన్మల పుణ్యఫలం...
అర్చకులు : బ్రహ్మశ్రీ వెలివెల రామకృష్ణ శర్మ, సెల్: 9581884499

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
మహాశివరాత్రి శుభాకాంక్షలతో..
శ్రీ ఉమా భీమేశ్వరస్వామి వారి దేవస్థానం
కలవపూడి గ్రామం, కాళ్ల మండలం, ప.గో.జిల్లా
ది.15-02-2026వ తేది ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కలవపూడి గ్రామములో వేంచేసియున్న శ్రీ ఉమా భీమేశ్వరస్వామి వారి ఆలయానికి విచ్చేయు భక్త జనావళికి మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు.
శివాలయం గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు
కలవపూడి, కాళ్ల మండలం

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

ఫలాలతో దాసాంజనేయ రూపం



పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మహా శివరాత్రి సందర్భంగా పాలకొల్లు కెనాల్ రోడ్డులో ఉన్న దాసాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం తెల్లవారుజాము నుంచి పలు రకాల ద్రవ్యాలతో అభిషేకాలు జరుగుతాయని అర్చకులు తెలిపారు. ధ్వజస్తంభం వద్ద ఎంపిక ఫలాలు, పండ్లు, తులసీ దళాలతో తీర్చిదిద్దిన అంజనేయ స్వామి ఆకృతి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

సీతారాములకు లక్ష తులసిపూజ

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు బుధవారపుపేటలో ఉన్న సీతారామస్వామి ఆలయంలో శనివారం లక్ష తులసిపూజ నిర్వహించారు. సీతారామ, లక్ష్మణ అంజనేయ, రామ సత్యనారాయణ స్వామి, అండాళ్ అమ్మవార్లకు అలంకరణలు చేశారు.

వైభవంగా నందీశ్వరుడి రథోత్సవం

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతంలో పార్వతీ సమేత నందీశ్వరస్వామి రథోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేక రథంలో కొలువుదీర్చి కోలాట భజనలు, మేళతాళాలతో గ్రామోత్సవం నిర్వహించారు.

నేడు వీరభద్రుడి ప్రభ సంబరం

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతం సాలిపేటలో కొలువైన భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ప్రభ సంబరాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. సాయంత్రం వీరనాట్యం, శూలాల సంబరం అనంతరం ప్రభను విభూది తాంబూలం కట్టే కార్యక్రమం, కావిళ్లు, జానపద నృత్య ప్రదర్శనలు జరుగుతాయన్నారు.

తెదేపా బలోపేతమే ధ్యేయం

మాట్లాడుతున్న రామరాజు

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారం, తెదేపా బలోపేతమే ధ్యేయంగా కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు సూచించారు. పట్టణంలోని నాలుగో వార్డులో పార్టీ అధ్యక్షుడు మోకా ఏసుకుమార్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సమస్యలపై చర్చించారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని రామరాజు హామీ ఇచ్చారు. నరసాపురం, పాలకొల్లు ఏఎంసీ ఛైర్మన్లు జక్కంశ్రీమన్నారాయణ, కోడి విజయభాస్కరరావు, నాయకులు రవీంద్రనాథ్ ఠాగూర్, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వం.. శివ పార్వతుల కల్యాణం

ఆచంట: ఉత్సవమూర్తులను తీసుకువస్తున్న అర్చకులు

శేష వాహనంపై రామేశ్వరస్వామి

ఆచంట, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు ప్రాంతాల్లోని ఆలయాల్లో శివ పార్వతుల కల్యాణాన్ని శనివారం నేత్రపర్వంగా నిర్వహించారు. ఆచంట లోని ఉమారామలింగేశ్వర స్వామి ఆలయంలో స్మార్త కారాగమ సూత్ర విధానంలో పరిణయ మహోత్సవం జరిపించారు. గ్రామోత్సవం నిర్వహించారు. స్వామిని నంది, గజ, శేష, రావణ బ్రహ్మ, సింహ వాహనాలపై కొలువుదీర్చి ఊరేగించారు. లోని పార్వతీ సమేత బసవేశ్వర స్వామి ఆలయంలో శనివారం సాయంత్రం శాంతి కల్యాణం వైభవంగా నిర్వహించారు. అమరేశ్వరం, కపిల మల్లేశ్వరం, విశ్వేశ్వరం, చంద్రమౌళీశ్వర ఆలయాల్లో క్షీరాభిషేకాలు, సహస్ర నామార్చనలు చేసి పంచ హారతులు ఇచ్చారు.

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరులోని నవ మల్లికార్జునస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. మొగల్తూరు, ముత్యాలపల్లి, పేరుపాలెం శివాలయాల్లో పూజలు, కల్యాణం నిర్వహించారు.

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్ట

భక్తులకు ఇబ్బంది రానీయొద్దు: కలెక్టర్

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మహా శివరాత్రి సందర్భంగా స్వామి దర్శనానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సీహెచ్ నాగరాణి అధికారులను ఆదేశించారు. పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాట్లను ఆమె శనివారం పరిశీలించారు. తొలుత స్వామి, అమ్మవార్లను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆలయం చుట్టూ ఆక్రమణలు ఎక్కువగా ఉన్నాయని, అవిలేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఉత్సవాలు ప్రారంభమై రెండు రోజులైనా ఆ వాతావరణం ఆలయంలో ఎక్కడా కనిపించడం లేదన్నారు. ఉపవాసాల కారణంగా అన్నదానం ఏర్పాటు చేయడం లేదని అధికారులు చెప్పడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రోజు పూలతో అలంకరణలు తప్పకుండా చేయాలన్నారు. నరసాపురం ఆర్డీవో దాసిరాజు, డీఎస్పీ శ్రీవేద అరవింద, దేవాదాయ ధర్మాదాయశాఖ ఏసీ హరి సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాలలో పార్వతీ సమేత శివదేవస్వామిని కలెక్టర్ నాగరాణి శనివారం దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	80085 74504	ఆచంట	90631 44737
పాలకొల్లు	80085 74510	వాసవీ పెనుగొండ	80085 74469
పోడూరు	90631 44741	పెనుమంట్ర	91212 29087

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? బంగారువారి చెరువు గట్టు నుంచి బ్రాడీపేట బైపాస్‌కు వెళ్లే మార్గంలో ఉన్న అపార్ట్‌మెంటు నుంచి చెత్త సేకరించడం లేదు. - రాంబాబు

✔ నిత్యం చెత్త సేకరించేలా సంబంధిత సిబ్బందిని ఆదేశిస్తాం. - లక్ష్మణ్, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? గ్రామం నుంచి పేరుపాలెం నార్తు వెళ్లే రహదారి పక్కన చెత్త వేస్తున్నారు. ఆ ప్రాంతంలో పారిశుద్ధ్యం క్షీణిస్తోంది. - రాంబాబు, మోడి

✔ చర్యలు చేపడతాం. - నవీన్‌కిరణ్, డిప్యూటీ ఎంపీడీవో

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: ? గ్రామంలో పలు ప్రాంతాల్లో దోమల బెడద పెరిగిపోయి నరక యాతన అనుభవిస్తున్నాం. - డి.వెంకట సూర్యనారాయణ, మునమర్రు

✔ క్షేత్ర పరిశీలన చేసి దోమల నివారణ మందు పిచికారీ చేయిస్తాం. - నరేశ్‌బాబు, పంచాయతీ కార్యదర్శి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? రాయపేట పరిధిలో వీధి దీపాలు సక్రమంగా వెలగకపోవడంతో రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం.- చంద్రరావు, నరసాపురం

✔ చర్యలు తీసుకుంటాం. - గంగావరప్రసాద్, పురపాలక డీఈ

ఉత్సవ వేళ.. మహా ప్రసాదం

60 వేల మందికి అన్నదానం

ఆచంట రామేశ్వరస్వామి సత్రంలో సిద్ధం చేసిన కూరగాయలు, సరకులు

ఆచంట, పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆచంట క్షేత్రంలో ఐదు రోజుల పాటు నిర్వహించే శివరాత్రి ఉత్సవాల్లో ఉచిత అన్నప్రసాద వితరణకు ప్రత్యేక గుర్తింపు ఉంది. గతేడాది ఉత్సవాల్లో సుమారు 55 వేల మంది అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ ఏడాది 60 వేల మందికి సరిపోయేలా బియ్యం, కూరగాయలు, సరకులు సిద్ధం చేశారు. ఈ నెల 13న మొదలైన అన్న సమారాధన 17వ తేదీ వరకు కొనసాగుతుంది.

90 ఏళ్ల నుంచి.. ఆచంట క్షేత్రంలో నిర్వహించే శివరాత్రి ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు అన్న ప్రసాదం అందించాలనే యోచనతో 1936లో ఆరుగురు సభ్యులతో అన్నదాన కమిటీ ఏర్పాటైంది. అప్పటి నుంచి దేవాదాయ శాఖతో సంబంధం లేకుండా కేవలం దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం అందిస్తున్నారు. ఈ ఏడాది 80 క్వింటాళ్ల బియ్యం, 20 క్వింటాళ్లకు పైగా కూరగాయలు, నూనె, పప్పులు, ఇతర సరకులకు రూ. 30 లక్షల వరకు ఖర్చు చేశారు. ఐదు రోజుల పాటు నిరంతరాయంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో 18 మంది కమిటీ సభ్యులతో పాటు 100 మందికి పైగా భక్తులు స్వచ్ఛందంగా సేవలందిస్తున్నారు. ఈ ఏడాది రూ. 85 వేల నుంచి రూ. 20 వేల వరకు విరాళాలు అందించిన దాతలు 10 మంది వరకు ఉన్నారు.

శివదేవుని చిక్కాలలో.. పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాలలో మహాశివరాత్రి మహోత్సవాల్లో 16 ఏళ్లుగా భక్తుల విరాళాలతో అన్నసమారాధన నిర్వహిస్తున్నారు. గతేడాది 23 వేల మందికి పైగా అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ ఏడాది 25 వేల మందికి అన్న ప్రసాదం అందించేలా ఏర్పాట్లు చేశారు.

ప్రజారోగ్య పరిరక్షణకు కృషి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: సామాజిక సేవలతో పాటు ప్రజారోగ్య పరిరక్షణ లయన్స్ క్లబ్ కృషి చేస్తోందని ఆ క్లబ్ డిస్ట్రిక్ట్ ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్ అందే రామ సతీశ్ పేర్కొన్నారు. నరసాపురం పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. పాలకొల్లులోని రాజ్యలక్ష్మి రాధారమణ్ లయన్స్ నేత్ర వైద్యశాల వైద్యులు 200 మందికి పరీక్షలు చేసి పలువురికి కళ్లజోళ్లు అందజేశారు. 30 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించినట్లు క్లబ్ నరసాపురం అధ్యక్షుడు డి. చిట్టిబాబు తెలిపారు.

రోజంతా ట్రాఫిక్ ఇక్కట్లు

లయన్స్‌క్లబ్ సామాజిక భవనం వద్ద వాహన రద్దీ

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: మహాశివ రాత్రి, శనివారం సంత కారణంగా పాలకొల్లు పట్టణంలో ఉదయం నుంచి రాత్రి వరకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురయ్యాయి. లయన్స్ క్లబ్ సామాజిక భవనం, బస్టాండ్, లాకులు, గాంధీబొమ్మల కూడళ్ల వద్ద రద్దీ కారణంగా ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయి ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ప్రజలు వాపోయారు. రహదారుల వెంబడి ఆక్రమణలకు తోడు శనివారం సంత రోజున ఎన్టీఆర్ కళాక్షేత్రం నుంచి లయన్స్ క్లబ్ భవనం వరకు రహదారి అంచుల్లో ఆటోలు, కార్లు నిలపడంతో సమస్య తీవ్రమవుతోంది.

అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: దేశం కోసం ప్రాణాలర్పించిన అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. పుల్వామా దాడిలో వీర మరణం పొందిన సైనికులకు నివాళులర్పించే కార్యక్రమాన్ని సీతారాంపురం సౌత్‌లోని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించారు. సైనికులకు నివాళులర్పించి కొవ్వొత్తులు వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. కళాశాల ఛైర్మన్ కొండవీటి వెంకట సత్యనారాయణ, ప్రిన్సిపల్ ఎస్.సురేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అల్లరిమూకల కట్టడికి చర్యలు

ఆచంట, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాల్లో అల్లరిమూకలు గొడవలు సృష్టించే అవకాశం ఉందని పోలీసులకు సమాచారం అందడంతో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఆచంటలో శివరాత్రి ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు, సందర్శకులు తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ వీధుల్లో అదనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిలో నమోదైన దృశ్యాల ఆధారంగా కొందరు ఆకతాయిలను గుర్తించి బైండోవర్ కేసులు పెట్టినట్లు ఎస్సై కె.వెంకటరమణ తెలిపారు. గ్రామంలో నాలుగు ప్రధాన సామాజిక వర్గాలతో ఇప్పటికే శాంతి కమిటీని ఏర్పాటు చేశారు.

అదుపు తప్పితే ముప్పే!

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: రామన్నపాలెం గ్రామంలో మురుగునీటి సరఫరా వ్యవస్థ వాల్వు నిర్వహణ కోసం ప్రధాన రహదారి పక్కన సంప్ నిర్మించారు. దానిపై మూత ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ఏమాత్రం ఆదమరిచినా పెను ప్రమాదం తప్పదని స్థానికులు పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రత్యేకాధికారి నాగ వెంకట మల్లేశ్వరరావు స్పందిస్తూ ఆ ప్రాంతాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

ముంచేలా అంచులు!

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం- మత్స్యపురి- భీమవరం ప్రధాన రహదారిలో కొప్పర్రు జడ్పీ ఉన్నత పాఠశాల సమీపాన చెరువు వద్ద రోడ్డు అంచులు ప్రమాదకరంగా మారాయి. ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులతో పాటు విద్యా సంస్థల వాహనాలు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తాయి. ఇక్కడ ఉన్న మలుపులో రహదారి అంచులు చెరువులోకి కుంగిపోవడంతో రాత్రి వేళ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ సమస్యపై ఆర్‌అండ్‌బీ డీఈ జీవీఎస్ కిరణ్‌కుమార్ స్పందిస్తూ రహదారి అంచులను పూడ్చించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

శ్రీవారికి అభిషేకాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణ పరిధి పొన్నపల్లి పోతుబజారులో ఉన్న భూ సమేత వరాల వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. పట్టణంలోని వస్త్రాల వారి వీధి, కొప్పినీడి వీధుల్లో ఉన్న వేంకటేశ్వర స్వామి, ఆదికేశవ ఎంబెర్ల మానార్ స్వామి ఆలయాల్లో సహస్ర నామార్చనలు చేశారు.

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: స్థానిక నగరేశ్వర, మహిషాసురమర్దని, వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో ఉన్న ఉపాలయం వేంకటేశ్వరస్వామికి అభిషేకాలు, విశేష పూజలు చేశారు.

నరసాపురంలో సినిమా చిత్రీకరణ

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: హీరో రాజశేఖర్, కొత్త నటీనటులతో తెరకెక్కుతున్న సినిమా చిత్రీకరణ శనివారం రాత్రి నరసాపురంలోని వశిష్ఠ గోదావరి తీరంలో జరిగింది. పంటుపై కొన్ని సన్నివేశాలు చిత్రీకరించారు. రాజశేఖర్ కుమార్తె శివాని పర్యవేక్షణలో చిత్రీకరణ జరుగుతుందని సినీ యూనిట్ సభ్యులు తెలిపారు.

వినూత్నంగా ప్రేమికుల దినోత్సవం

మొగల్తూరు, న్యూస్‌టుడే: సమాజంలో అన్ని వర్గాలకు ప్రేమను పంచి మానవతా విలువలు కాపాడాలని ఆర్డీవో దాసి రాజు సూచించారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో శనివారం ఆయన విభిన్న ప్రతిభావంతులు, దివ్యాంగులతో కలిసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో కేకు కోయించి మిఠాయిలు, కేకు, పుష్పగుచ్ఛాలు అందించారు. ఆర్ఐ బి. సురేఖ, ఆదరణ ట్రస్టు ప్రతినిధి భగవాన్, మదర్ థెరిసా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిక్కాల వాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర గుంత మూసివేత

ఈనాడు కథనాలకు స్పందన

కాంక్రీటు పలక అమరుస్తున్న సిబ్బంది

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట-పాలకొల్లు రోడ్డులో డ్రెయిన్ తూముపై గుంత ప్రమాదకరంగా మారిన తీరుపై 'ముప్పేట ముప్పు' శీర్షికన 'ఈనాడు'లో శనివారం ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. శనివారం యుద్ధ ప్రాతిపదికన కాంక్రీటు పలకను తెచ్చి ఆ గుంతపై అమర్చారు.

బస్టాండ్‌లో నిఘా కెమెరాలు.. పాలకొల్లు, న్యూస్‌టుడే: స్త్రీ శక్తి పథకం అమలుతో బస్టాండ్లు మహిళలతో కిటకిటలాడుతున్నాయి. ఇదే అదనుగా చోరులు చెలరేగిపోతున్నారు. గత జనవరిలో పాలకొల్లు బస్టాండ్‌లో జరిగిన వరుస చోరీలపై 'ఉచిత ప్రయాణం.. భద్రత దైవాదీనం' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పోలీసు అధికారులు స్పందించారు. బస్టాండ్‌లో నిఘా కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు.

చెట్ల బహిరంగ వేలం ప్రకటన

ఆర్.సి.నెం. 56/AH/PKL/2026 ది. 15-02-2026

ప్రాంతీయ ఆసుపత్రి, పాలకొల్లు నందు అభివృద్ధి పనుల దృష్ట్యా, ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న 10 నిద్రమను చెట్లను ఆంధ్రప్రదేశ్ వాల్టా చట్టం (WALTA Act, 2010) ప్రకారం అనుసరించి ది. 19-02-2026 నాడు ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం ద్వారా తీసి వేయుటకు ఆసుపత్రి ఉన్నతాధికారులు నిర్ణయించియున్నారు. వేలం యొక్క కనీస మద్దతు ధర ₹ 1,80,000/-గా నిర్ణయించడం జరిగినది. ఆసక్తి గలవారు ఎవరైనా ఆసుపత్రి కార్యాలయంలో 1000 రిజిస్ట్రేషన్ సొమ్మును చెల్లించి వేలం యొక్క పూర్తి సమాచారం, నిబంధనలు మరియు షరతులు తెలుసుకోగలరని తెలియచేస్తున్నాము.

జారీ చేయువారు: మెడికల్ సూపరింటెండెంట్,
ప్రాంతీయ ఆసుపత్రి, పాలకొల్లు

మేత ధరల పెంపుతో ఆక్వా రైతులకు నష్టాలు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: మేత తయారీ కంపెనీలు ఇష్టానుసారం ధరలు పెంచుతున్నా అప్పుడా, సంబంధిత శాఖలు పట్టించుకోకపోవడం బాధాకరమని జై భారత్ క్షీరారామ ఆక్వా రైతుల సంఘం అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు అన్నారు. పాలకొల్లు కాస్మో స్పోర్ట్స్ కల్చరల్ భవనంలో ఆ సంఘం కార్యవర్గ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్వా రైతులు కష్టాలు, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేలా ఆదివారం నియోజకవర్గ కేంద్రాల్లో మంత్రులు, శాసనసభ్యులకు వినతిపత్రాలు అందిస్తామన్నారు.

విచారణ జరిపి.. చర్యలు మరిచారు!

పోడూరు, న్యూస్‌టుడే: పెనుమదం సొసైటీలో ఓ వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగం పొందినట్లు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని ఆ సొసైటీ పూర్వ ఉద్యోగి డీవీపీఎస్ పురుషోత్తమరావు ఆరోపించారు. దీనికి సంబంధించిన పత్రాలను ఆయన శనివారం విలేకరులకు అందజేశారు. తన ఫిర్యాదుపై గతేడాది అక్టోబరులో అధికారులు విచారణ జరిపి లేఖ తీసుకున్నారన్నారు. నాలుగు నెలలు గడుస్తున్నా సదరు ఉద్యోగిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఈ అంశంపై విచారణాధికారి ఎ. లోకేష్‌బాబును సంప్రదించగా జిల్లా స్థాయి కమిటీ దీనిపై చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు.


శ్రద్ధాంజలి
మా తండ్రి గారైన
శ్రీ దొమ్మేటి సూర్యనారాయణ గారు
ది. 06-02-2026 (శుక్రవారం)
నాడు స్వర్గస్తులైనారు.
ది. 16-02-2026 సోమవారం పెద్దకార్యం
పెనుమంట్ర మండలం సత్యవరం గ్రామంలో
మా స్వగృహమునందు జరుగును.
కావున తెలియజేయడమైనది.
శ్రీ దొమ్మేటి సూర్యనారాయణ గారు
జననం: 21-06-1938 మరణం: 06-02-2026
మాజీ సర్పంచ్, సత్యవరం
ఇట్లు
కుమారులు:
దొమ్మేటి శ్రీనివాస్ (లేటు)
దొమ్మేటి దుర్గాప్రసాద్ రావు
మరియు కుటుంబసభ్యులు

మహాశివరాత్రి శుభాకాంక్షలు

మహాశివరాత్రి శుభసందర్భంగా పెనుగొండ గ్రామంలో వేంచేసియున్న శ్రీ నగరేశ్వర, శ్రీ మహిషాసుర మర్ధినీ & శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానమునకు విచ్చేయుచున్న అతిరథ మహారథులకు, భక్త జనావళికి మరియు గ్రామప్రజలకు స్వాగత శుభాకాంక్షలు. మహాశివరాత్రి పర్వదినమున శ్రీస్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.
శ్రీ నగరేశ్వర, శ్రీ మహిషాసుర మర్ధినీ & శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము
పెనుగొండ, పెనుగొండ మండలం
గుబ్బల రామపెదింట్లరావు, కార్యనిర్వహణాధికారి మరియు అర్చకులు, సిబ్బంది, గ్రామ ప్రజలు

మహాశివరాత్రి శుభాకాంక్షలు

మహాశివరాత్రి శుభసందర్భంగా ఆచంట గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామేశ్వరస్వామి వారి దేవస్థానమునకు విచ్చేయుచున్న అతిరథ మహారథులకు, భక్త జనావళికి మరియు గ్రామప్రజలకు స్వాగత శుభాకాంక్షలు. మహాశివరాత్రి పర్వదినమున శ్రీస్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.
శ్రీ రామేశ్వరస్వామి వారి దేవస్థానము
ఆచంట, ఆచంట మండలం
నెక్కంటి గజేశ్వరరావు - ఛైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు
S.S.రంగరాజు - కార్యనిర్వహణాధికారి మరియు సిబ్బంది

మహాశివరాత్రి శుభాకాంక్షలు
మహాశివరాత్రి శుభసందర్భంగా జుత్తిగ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉమావాసుకి రవిసోమేశ్వర స్వామి వారి దేవస్థానమునకు విచ్చేయుచున్న అతిరథ మహారథులకు, భక్త జనావళికి మరియు గ్రామ ప్రజలకు స్వాగత శుభాకాంక్షలు. మహాశివరాత్రి పర్వదినమున శ్రీస్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.
శ్రీ ఉమావాసుకి రవిసోమేశ్వర స్వామి వారి దేవస్థానము
జుత్తిగ, పెనుమంట్ర మండలం
కార్యనిర్వహణాధికారిణి మరియు అర్చకులు, సిబ్బంది, గ్రామ ప్రజలు

మహాశివరాత్రి శుభాకాంక్షలు
మహాశివరాత్రి శుభసందర్భంగా పాలకొల్లులోని శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానమునకు విచ్చేయుచున్న అతిరథ మహారథులకు, భక్త జనావళికి మరియు పాలకొల్లు పట్టణ ప్రజలకు స్వాగత శుభాకాంక్షలు. మహాశివరాత్రి పర్వదినమున శ్రీస్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.
శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము
(పంచారామ క్షేత్రం), పాలకొల్లు, ప॥గో॥ జిల్లా
మీసాల రామచంద్రరావు (రాము) - ఛైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు
ముచ్చర్ల శ్రీనివాసరావు - కార్యనిర్వహణాధికారి మరియు సిబ్బంది

మహాశివరాత్రి శుభాకాంక్షలు

మహాశివరాత్రి శుభ సందర్భంగా నరసాపురంలోని శ్రీ అమరేశ్వరస్వామి వారి దేవస్థానమునకు విచ్చేయుచున్న అతిరథ మహారథులకు, భక్త జనావళికి మరియు నరసాపురం పట్టణ ప్రజలకు స్వాగత శుభాకాంక్షలు. మహాశివరాత్రి పర్వదినమున శ్రీస్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులుకాగలరు.
శ్రీ అమరేశ్వరస్వామి వారి దేవస్థానము
నరసాపురం, ప॥గో॥జిల్లా
ఛైర్మన్: తిరుమాని గోవిందరాజు మరియు ధర్మకర్తలు
R.V.V.S. రామచంద్రకుమార్(రాము), కార్యనిర్వహణాధికారి

మహాశివరాత్రి శుభాకాంక్షలు

మహాశివరాత్రి శుభసందర్భంగా నత్తారామేశ్వరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామేశ్వరస్వామి వారి దేవస్థానమునకు విచ్చేయుచున్న అతిరథ మహారథులకు, భక్త జనావళికి మరియు గ్రామప్రజలకు స్వాగత శుభాకాంక్షలు. మహాశివరాత్రి పర్వదినమున శ్రీస్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.
శ్రీ రామేశ్వరస్వామి వారి దేవస్థానము
నత్తారామేశ్వరం, పెనుమంట్ర మండలం
కార్యనిర్వహణాధికారి మరియు అర్చకులు, సిబ్బంది, గ్రామ ప్రజలు

ఆపిల్ హాస్పటల్ రైల్వే స్టేషన్ రోడ్, తణుకు
ఫోన్: 08819-221113 / 4, 5.
మొబైల్ నెం.: 99495 44177, 87904 99777
డిపార్ట్‌మెంట్ ఆఫ్ న్యూరో సర్జరీ
ఎమర్జన్సీ, క్రిటికల్ & ట్రామా కేర్

మా ప్రత్యేకతలు
★ మెదడు మరియు వెన్నుముక గాయాలు
★ మెడ మరియు నడుము వెన్నుముక డిస్క్ జారుట
★ తలనొప్పి, నడుము నొప్పి, మెడనొప్పి
★ సయాటికా సమస్యలు
★ మెదడు, వెన్నుపూసలో కణితలు
★ మెదడులో నీరు పట్టుట (జల శీర్షము)
★ మెదడులో రక్తస్రావం మరియు రక్తం గడ్డ కట్టుట (బ్రెయిన్ స్ట్రోక్)
★ మెదడులో చీము పట్టుట
★ చిన్న పిల్లల న్యూరో సమస్యలు, సర్జరీలు
డా॥ జి.సాయి శ్రీ కృష్ణ
న్యూరో సర్జన్
MBBS, MS, M.Ch.
24/7 SERVICE

న్యూరో మరియు ట్రామా సేవలు ఆధునిక ఆపరేషన్ థియేటర్
న్యూరో మైక్రోస్కోపిక్, క్రిటికల్ కేర్ నిపుణులతో న్యూరో ఐ.సి.యూ.

మహాశివరాత్రి శుభాకాంక్షలు

మహాశివరాత్రి శుభసందర్భంగా లక్ష్మణేశ్వరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ దుర్గా లక్ష్మణేశ్వరస్వామి వారి దేవస్థానమునకు విచ్చేయుచున్న అతిరథ మహారథులకు, భక్త జనావళికి మరియు గ్రామప్రజలకు స్వాగత శుభాకాంక్షలు. మహాశివరాత్రి పర్వదినమున శ్రీస్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులుకాగలరు.
శ్రీ దుర్గా లక్ష్మణేశ్వరస్వామి వారి దేవస్థానము
లక్ష్మణేశ్వరం, నరసాపురం మండలం
ఛైర్మన్: వెన్నా బాబురావు మరియు ధర్మకర్తలు
R.V.V.S. రామచంద్రకుమార్(రాము), కార్యనిర్వహణాధికారి

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

మాదకద్రవ్యాలు ఉంటే సమాచారమివ్వండి

తణుకు, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో గంజాయి, మత్తు పదార్థాల వినియోగం ఉంటే సమాచారం అందించాలని ఎక్సైజ్ సీఐ ఎస్.మణికంఠరెడ్డి పేర్కొన్నారు. కేర్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆయన పట్టణంలోని వివిధ వసతిగృహాలను సందర్శించి మాట్లాడారు. ముందుగా వసతి గృహాల అధికారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. ఎక్సైజ్ ఎస్సై ఆర్.మధుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వసతిగృహ అధికారితో మాట్లాడుతున్న మణికంఠరెడ్డి

ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం: గన్ని

భీమడోలు, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో పార్టీ నాయకులతో శనివారం సమావేశమై మాట్లాడారు. అయిదేళ్ల విధ్వంస పాలనలో తప్పిన వ్యవస్థలన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు చక్కదిద్దుతున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అంతకుముందు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. గణపవరానికి చెందిన పలువురు తెదేపాలో చేరారు. వారికి పసుపు కండువా వేసి స్వాగతం పలికారు.

ప్రజల ఆకాంక్షలకనుగుణంగా బడ్జెట్ : ఎమ్మెల్యే

తణుకు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దశ, దిశను చూపిందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై రాధాకృష్ణ స్పందిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. విజన్ 2047 లక్ష్యంగా, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు వచ్చేలా కూటమి ప్రభుత్వం ఈ బడ్జెట్ రూపొందించిందన్నారు. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, పర్యాటకం, పంచాయతీ రాజ్, మహిళా సంక్షేమం తదితర రంగాలను బలోపేతం చేసేలా ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు సముచిత ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి అద్దం పడుతుందన్నారు. సంక్షేమానికి గత ఏడాది రూ.41,726కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.53,190 కోట్లు కేటాయించిందన్నారు. న్యాయ వ్యవస్థలకు రూ.349 కోట్లు కేటాయించి 100 కొత్త కోర్టులకు కూడా ఆమోదించిందన్నారు.

స్వర్ణాంధ్ర లక్ష్యంగా.. తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టడం శుభ పరిణామమని ఏపీ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జి అన్నారు. తన కార్యాలయంలో బడ్జెట్‌పై నిర్వహించిన విలేకర్ల సమావేశంలో బాబ్జీ మాట్లాడుతూ విధ్వంస పాలన నుంచి వికసిత్ పాలన వైపు వెళ్లడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుందన్నారు. బడ్జెట్‌లో సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్యం, ఉపాధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. పలువురు నాయకులు మాట్లాడారు.

మందుల పిచికారీ..అనారోగ్యానికి దారి

రక్షణ చర్యలు తీసుకోవాలంటున్న అధికారులు

తణుకు, న్యూస్‌టుడే

ప్రస్తుతం వరి పిలక వేసే దశలో ఉండడంతో ఈ సమయంలో ఆశించే తెగుళ్ల నుంచి పంటను రక్షించుకోవడానికి నెలకు రెండు, మూడు సార్లు పురుగు మందులు పిచికారీ చేయాల్సి ఉంటుంది. వివిధ రకాల పురుగులు, చీడపీడల నివారణకు ఈ ప్రక్రియ తప్పనిసరి. పిచికారీ సమయంలో తగిన జాగ్రత్తలు పాటించకపోతే పలు సమస్యలొస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పొలాల్లో మందులు స్ప్రే చేసే కూలీలు ఎలాంటి రక్షణ లేకుండా పని చేస్తుంటారు. ఇలాంటి సందర్భాల్లో గాలివాటానికి ఎదురుకొడుతున్న సమయంలో దాని వాసన పీల్చడం, ఒంటిపై పడటం వల్ల ఆరోగ్యం దెబ్బతింటోంది.

అవగాహన కల్పిస్తున్నా.. పొలం పిలుస్తోంది, రైతు సదస్సు కార్యక్రమాల్లో ఈ విధానాలపై అవగాహన కల్పిస్తున్నా రైతులు, కూలీలు పట్టించుకోవడంలేదని వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు చెబుతున్నారు. రసాయన పురుగు మందులు అప్పటికప్పుడు ప్రభావం చూపకపోయినా కొంత కాలం తర్వాత అనారోగ్య సమస్యలకు కారణమవుతాయి. రక్షణ కవచాలు (కవర్లు వంటివి) ప్రభుత్వం ద్వారా నిర్వహించే ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో లభిస్తాయి. రైతులు ఒకసారి వాటిని కొంటే చాలా కాలంపాటు ఉపయోగపడతాయి.

ఇవి తప్పక పాటించండి.. స్ప్రే చేసే సమయంలో ముఖానికి మాస్క్ ధరించాలి. చేతులు పూర్తిగా కవర్ చేసేలా చూసుకోవాలి. ● గాలివాటానికి ఎదురుగా పిచికారీ చేయకూడదు ● కళ్లకు రక్షణగా అద్దాలు ధరించాలి. ● గుళికలు వంటివి చల్లేటప్పుడు అందులోని రసాయనాలు చర్మంపై పడితే తీవ్ర ప్రభావం చూపుతుంది. దీని కోసం ప్రత్యేకంగా గ్లౌజ్‌లు, మాస్క్‌లు ధరించాలి. ● స్ప్రేయింగ్ చేసిన తర్వాత డబ్బాలను కాలువలు, చెరువుల్లో కడగొద్దు. అలా కాకుండా వాటిని శుభ్రంగా కడిగి పశువులు, పిల్లలకు దూరంగా ఉంచాలి.

అనేక సమస్యలు.. రసాయన మందులు పిచికారీ సమయంలో కర్షకులు రక్షణ చర్యలు పాటించాలి. ప్రస్తుతం మార్కెట్లో లభించే మందులు అత్యంత శక్తిమంతమైనవి. వాటిని మనుషులు పీల్చడం, శరీరంపై పడటంవల్ల ఊపిరితిత్తుల దెబ్బతింటాయి. క్యాన్సర్ వంటి ప్రాణాంతక సమస్యలొస్తాయి. ముక్కు, నోరు, శరీరానికి తగిన రక్షణ ఏర్పాట్లు చేసుకొని పని చేయాలి. - రాఘవేంద్రరావు, ఏవో

సత్యసాయిబాబా శత వర్ష జన్మదినోత్సవం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: భగవాన్ సత్యసాయిబాబా శతవర్ష జన్మదినోత్సవాన్ని తాడేపల్లిగూడెం పట్టణంలోని సాయి మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి విద్యాలయం బాల, బాలికలు వేద పఠనం, సాంస్కృతిక ప్రదర్శనలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బాల బాలికలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. పుల్వామా దాడిలో అమరులైన వీరజవాన్లకు అంజలి ఘటిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. సత్యసాయి విద్యాలయం ఛైర్మన్ ఎస్. విష్ణుమూర్తి, సెక్రటరీ, కరస్పాండెంట్ ప్రవా శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తణుకు చందన సిల్క్ శారీస్ షాపుకు శారీస్ సెక్షన్‌కు అనుభవజ్ఞులైన సేల్స్‌మెన్స్ కావలెను.
భోజనం + వసతి, మంచి జీతం ఇవ్వబడును.
98855 91188
90525 81869

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి గాంధీనగర్ అగ్నిప్రమాదంలో తాటాకిల్లు కాలిపోయి నిరాశ్రయులైన బాధితులకు అత్తిలి లయన్స్ క్లబ్ సభ్యులు శనివారం రూ.13వేలు ఆర్థిక సాయం అందించారు. క్లబ్ పూర్వపు అధ్యక్షుడు దాసం బాబ్జీ, ట్రెజరర్ వర్ధినీడి వెంకట శివ, యాతం రాంబాబు, గొర్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల్ని ప్రైవేటీకరించొద్దు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిలిపివేయాలని, పీపీపీ విధానం ఉపసంహరించుకోవాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండు సమీపంలో శనివారం ధర్నా నిర్వహించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి మండలి నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలని, మందుల ధరలు తగ్గించాలన్నారు. వడ్డాది మేరీ, నాగరాజు నాగలక్ష్మి, బి.స్వర్ణ కుమారి, ఎస్.కె.షకీలా తదితరులు పాల్గొన్నారు.

సంపద పంపిణీ జరగాలి

తణుకు, న్యూస్‌టుడే: సామాజిక న్యాయం సాధించడానికి సంపద పంపిణీ చికిత్స జరగాలని ప్రజా రిపబ్లిక్ ఉద్యమం కన్వీనర్ డీవీవీఎస్. వర్మ స్పష్టం చేశారు. సురాజ్య భవనంలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవానికి ఆయన అధ్యక్షతవహించి మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం ఆచరణలో సాధించే ఉద్యమంతోనే సామాజిక న్యాయం దక్కుతుందన్నారు. కుల, మత, లింగ వివక్ష రూపుమాపాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు మాట్లాడుతూ వివక్ష, పేదరికం లేని సమాజం కోసం సకల శ్రమజీవులు సంఘటితంగా ఐక్యపోరాటాలు సాగించాలని కోరారు. అనంతరం సామాజిక న్యాయం కోసం వివిధ మార్గాల్లో కృషి చేస్తున్న ఉద్యమకారులైన పలువురిని నిర్వాహకులు సత్కరించారు. రఘు, సీతారామరాజు, ఆంజనేయశర్మ, శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, భాస్కరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను సత్కరించిన నిర్వాహకులు

WANTED TEACHERS
HIGH SCHOOL: Maths, English, Social, Science (Q: B.Ed.)
Primary School : All Subjects and PRO
Qualification : Any Degree with B.Ed. or D.Ed.
Attractive Salary
TEJO's E.M.School
Reddy & Reddy Layout, Near RTO Office, TANUKU-534211
Contact: 99088 31239, 95738 85137
Please send resume : Mail ID
tejosupperprimaryschool@gmail.com

ప్రకటన

నా క్లయింటు పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలోని భాగ్యలక్ష్మి పేట, డోరు నెం. 11-7-20/1 రు కాపురస్తులు పూరేటి వెంకటరత్నం గారి కుమారుడు పూరేటి శివ కృష్ణ కుమార్ (మొబైల్ నెం. 94911 38483) అనువారు తెలియజేయునది ఏమనగా,

ఇందుమూలంగా యావన్మంది ప్రజలకు ఈ ప్రకటన మూలంగా తెలియజేయునది ఏమనగా మేము షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని బడే వెంకట కృష్ణారావు గారి కుమారుడు బడే రవీంద్రనాథ్ గారి నుండి క్రియ అగ్రిమెంటు రీత్యా క్రియము పొందియున్నాము. షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనను అభ్యంతరములు, ఆక్షేపణలు, పెండింగ్ లావాదేవీలు, కోర్టు వివాదాలు, ఇతరత్రా ఏమైనా తగువులు ఉండిన యెడల ఈ ప్రకటన తేదీ నుండి 10 రోజులు కాలపరిమితిలోగా ఈ క్రింది అడ్రస్సునకు తెలియజేయవలసినది. కాలపరిమితి తదుపరి ఏ వివాదములైనను మాకు సంబంధము లేదు. సదరు ఆస్తి నిష్పేచీ ఆస్తి అని వివాద రహిత ఆస్తి అని భావించి క్రియ దస్తావేజు వ్రాయించుకొని స్వాధీన పరచుకొనుట జరుగును అని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయుట జరిగింది.

షెడ్యూలు: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్.డి. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, పాత 1వ వార్డు, ప్రస్తుత 33వ వార్డు, కడకట్ల ఏరియాలో చేరిన, రి.స.నెం. 160/1రు య. 3-01 ట్లులో 3వ వాటర్ ట్యాంక్ ఏరియాలోని అసెస్‌మెంట్ నెం. 1080015187రు డోరు నెం. 1-53-8రు కలిగిన చ.గ. 962లు స్థలమునకు హద్దులు: **తూర్పు:** శశి కాలేజి వెళ్లు రోడ్డు, **పడమర:** యితరుల స్థలము, **ఉత్తరం:** పది అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** యితరుల తాలూకు స్థలము

సం/- **హరిదాసు రవీంద్రకుమార్,** M.A., M.L., Ph.D.,
నోటరీ, అడ్వకేట్ Ex. APP, తాడేపల్లిగూడెం, సెల్: 94401 85863

దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ ఉమా సిద్ధేశ్వర స్వామి వారి దేవస్థానం
పాతవూరు - తణుకు
మహాశివరాత్రి పర్వదినాన ఆలయానికి విచ్చేయు భక్తులకు స్వాగత శుభాకాంక్షలు. శ్రీ స్వామి వారిని దర్శనము చేసుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించండి తరించండి.
ముత్యాల సత్యనారాయణ, కార్యనిర్వహణాధికారి మరియు సిబ్బంది
నక్కా ఈశ్వర ప్రసాద్, అభివృద్ధి కమిటీ ఛైర్మన్

దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ ఉమా మహేశ్వర స్వామి వారి దేవస్థానం
ఉనికిలి- అత్తిలి మండలం
మహాశివరాత్రి పర్వదినాన ఆలయానికి విచ్చేయు భక్తులకు స్వాగత శుభాకాంక్షలు.
(స్వామివారు మనిషి రూపంలో దర్శనం ఇవ్వడం ఇక్కడ విశేషం)
B.V.V.S. శంకర్, కార్యనిర్వహణాధికారి మరియు సిబ్బంది

పవిత్రభవ ఓంశాంతి యోగీభవ
మహాశివరాత్రి శుభాకాంక్షలు
90వ త్రిమూర్తి శివజయంతి మహోత్సవములు
మన తాడేపల్లిగూడెం పట్టణంలో బస్టాండ్ ఎదురుగా బ్రహ్మకుమారీస్ జ్ఞానప్రకాష్ భవనం నందు ది. 15వ తేదీన
"11 అడుగుల పుష్పలింగము దివ్యదర్శనము"
మరియు ద్వాదశ జ్యోతిర్లింగముల దివ్యదర్శనము
సమయం: సాయంత్రం 5 గం॥ల నుండి రాత్రి 9 గం॥ల వరకు
నిర్వాహకులు ప్రజాపిత బ్రహ్మాకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయము
జ్ఞానప్రకాశ్ భవన్, అడపావారి వీధి, ఆర్.టీ.సి. బస్ కాంప్లెక్స్ అవుట్‌గేట్ ఎదురుగా
తాడేపల్లిగూడెం ఫోన్: 94402 43877, 63036 89948

దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ తాటకేశ్వర స్వామి మరియు శ్రీ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం
రేలంగి- ఇరగవరం మండలం
మహాశివరాత్రి పర్వదినాన ఆలయానికి విచ్చేయు భక్తులకు స్వాగత శుభాకాంక్షలు.
శ్రీ స్వామివార్ల దర్శనం చేసుకొని తీర్థప్రసాదములు స్వీకరించండి- తరించండి
కొమ్మిరెడ్డి సూర్యనారాయణ, M.A., కార్యనిర్వహణాధికారి మరియు సిబ్బంది

దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ ఉమా సోమేశ్వర స్వామి వారి దేవస్థానం
సజ్జాపురం - తణుకు
మహాశివరాత్రి పర్వదినాన ఆలయానికి విచ్చేయు భక్తులకు స్వాగత శుభాకాంక్షలు.
శ్రీ స్వామి వారిని దర్శనము చేసుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించండి తరించండి.
శ్రీ స్వామి వారి సేవలో..
శ్రీ ఆరిమిల్లి రాధాకృష్ణ గారు
తణుకు శాసనసభ్యులు
K. జానకి రామరాజు
కార్యనిర్వహణాధికారి మరియు సిబ్బంది

ఆపిల్ హాస్పటల్ రైల్వే స్టేషన్ రోడ్, తణుకు
ఫోన్: 08819-221113 / 4, 5.
మొబైల్ నెం.: 99495 44177, 87904 99777
డిపార్ట్‌మెంట్ ఆఫ్ న్యూరో సర్జరీ
ఎమర్జన్సీ, క్రిటికల్ & ట్రామా కేర్
మా ప్రత్యేకతలు
★ మెదడు మరియు వెన్నుముక గాయాలు
★ మెడ మరియు నడుము వెన్నుముక డిస్క్ జారుట
★ తలనొప్పి, నడుము నొప్పి, మెడనొప్పి
★ సయాటికా సమస్యలు
★ మెదడు, వెన్నుపూసలో కణితలు
★ మెదడులో నీరు పట్టుట (జల శీర్షము)
★ మెదడులో రక్తస్రావం మరియు రక్తం గడ్డ కట్టుట (బ్రెయిన్ స్ట్రోక్)
★ మెదడులో చీము పట్టుట
★ చిన్న పిల్లల న్యూరో సమస్యలు, సర్జరీలు

డా॥ జి.సాయి శ్రీ కృష్ణ
న్యూరో సర్జన్
MBBS, MS, M.Ch.
24/7 SERVICE
న్యూరో మరియు ట్రామా సేవలు ఆధునిక ఆపరేషన్ థియేటర్
న్యూరో మైక్రోస్కోపిక్, క్రిటికల్ కేర్ నిపుణులతో న్యూరో ఐ.సి.యూ.

గందరగోళంగా మీటర్ రీడింగ్ వ్యవస్థ

తణుకులో ఆందోళనకు దిగిన రీడర్లు

తణుకు, న్యూస్‌టుడే: మూడు నెలలుగా తణుకులో విద్యుత్తు శాఖకు సంబంధించి స్పాట్ బిల్లింగ్ వ్యవహారం గందరగోళంగా మారింది. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం తణుకు ఏడీఈ ఛాంబర్‌లో టేబుల్‌పై నోట్ల కట్టలు పెట్టి వ్యక్తి మాట్లాడుతున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. "రీడర్లందరికీ చాలా సార్లు మెసేజులు పెట్టాము. ఈ రోజు సాయంత్రం ఐదున్నరకల్లా జీతాలు తీసుకునేందుకు ఏడీఈ కార్యాలయానికి రావాలని ఫోన్ చేసి చెప్పాము. నేను విజయవాడ నుంచి నగదు తీసుకొచ్చి చాలా సేపు అయ్యింది. ప్రస్తుతం ఏడు గంటలైంది. ఏ ఒక్కరూ కార్యాలయానికి రాలేదు. ఇప్పుడు రాకపోతే వచ్చేనెల నుంచి వారిని కూడా తీసేస్తామని" హెచ్చరించిన వీడియో చర్చనీయాంశంగా మారింది. గుత్తేదారు ఏడీఈ ఛాంబర్‌లో నోట్ల కట్టలు పెట్టి వీడియో చేయడమేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఏడీఈ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతూ..

అసలేం జరిగిందంటే.. స్పాట్ బిల్లింగ్‌కు సంబంధించి ఇటీవల కొత్త టెండర్లలో ఎల్-1గా శంకర్ ఇన్‌ఫ్రా దక్కించుకుంది. వారు 2025 డిసెంబరు నుంచి మీటరు రీడింగ్ తీయాల్సి ఉన్నా రాకపోవడంతో అధికారులు టెండర్లలో ఎల్-2గా వచ్చిన పోతుల మాధురిని పిలిపించి మీటర్ల రీడింగ్ తీయాలని ఆదేశించారు. ఎల్-1 రాకపోవడంతో ఎల్-2కు టెండర్ ఖరారు చేస్తామని చెప్పి డిసెంబరు, జనవరి నెలలో రీడింగ్ తీయించారు. రెండు నెలలకు సంబంధించి బిల్లులు ఇవ్వకపోగా, ఒప్పందం చేయకుండా విద్యుత్తు శాఖ అధికారులు తాత్సారం చేశారు. దీనికి తోడు ఫిబ్రవరి నెల సైతం ఎల్-2 గుత్తేదారు పని చేస్తుండగా అకస్మాత్తుగా ఎల్-1 గుత్తేదారు ఏడీఈ కార్యాలయంలో ప్రత్యక్షమై ఇలాంటి వీడియోలు చేయడంతో రీడర్లు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీడియో వచ్చిన అనంతరం రీడర్లు ఏడీఈ కార్యాలయానికి వెళ్లి మేము ఎల్-2 గుత్తేదారు ద్వారా వస్తే ఇప్పుడు ఎల్-1 గుత్తేదారు జీతాలిస్తామని.. లేకపోతే తీసేస్తామని చెప్పడం దారుణమని రీడర్లు నిరసన తెలిపారు. దీనిపై తణుకు ఏడీఈ బోడపాటి దివాకర్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా నా ఛాంబర్‌లో డబ్బులు పెట్టి వీడియో తీస్తున్నట్లు నాకు తెలియలేదని.. దానికి నాకు సంబంధంలేదని చెప్పారు.

కాకిలేరులో విద్యుద్దీపాలంకరణలో రామేశ్వరస్వామి ఆలయం

రేలంగి: తాటకేశ్వరాలయం

వైభవంగా రామేశ్వరస్వామి కల్యాణం

ఇరగవరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా శనివారం రాత్రి కాకిలేరులో ఉమా సమేత రామేశ్వరస్వామి కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. వేండ్రంగి గ్రామానికి చెందిన పండితులు కౌతవరపు వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఈ క్రతువు జరిపించారు. ఆలయ ఈవో వివేకానందవర్మ, అర్చకులు, ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు భక్తులకు సేవలందించారు.

అలంకరణలో స్వామివారు

గోపాల, ఆంజనేయ స్వాములకు తులసీదళార్చన

కె.పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం కె.పెంటపాడు గోపాలస్వామి, ఆంజనేయస్వామి దేవస్థానం(శంకర మఠం)లో శనివారం స్వామివార్లకు తులసీ దళాలతో సహస్రనామార్చనలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో అలుగోత్సవం

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలతో తేతలి రాజేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం అలుగోత్సవం నిర్వహించారు. బ్రహ్మసూత్రంతో శివలింగం స్వయంభూగా వెలసిన ఈ ఆలయంలో అయిదు రోజుల ఉత్సవాల రెండో రోజున ఈ అలుగోత్సవం నిర్వహిస్తారు. అలుగులు (బాణాలు, కత్తులు, శూలములు) శరీరమంతటా గుచ్చుకొని వివిధ వేషధారణలో భక్తులు ఊరేగుతారని ఆలయ అర్చకులు తెలిపారు. జిల్లాతోపాటు అనేక జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి ఈ ఉత్సవాన్ని తిలకించారు.

బాణాలు, కత్తులు, శూలాలతో ఊరేగుతూ..

వరాల వేంకన్నకు విశేష పూజలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : ఈడూరులోని వరాల వేంకన్నకు శనివారం ఆలయ అర్చకులు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుప్రభాత సేవలో భాగంగా వేకువజామునే మంగళ వాయిద్యాలతో స్వామిని మేల్కొలిపి, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ పుష్పాలు, తులసి మాలలు, స్వర్ణాభరణాలతో శోభాయమానంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.



మహారాజశ్రీ తణుకు IV అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No. 83/2025 in O.S.No. 182/2023

DHR} మేక విష్ణుమూర్తి

And

JDRs} 1. రావి వరలక్ష్మి
2. రావి హనుమాన్ సాయి కిరణ్

వేలం ప్రకటన

పై నెంబరు EP గ్రంథములో JDRs కు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు గల ఈ దిగువ చూపబడిన షెడ్యూల్ దాఖల ఆస్తిని పై నెంబరు EP బాకీ (తనఖా బాకీ) వసూలు చేయు నిమిత్తం ది. 10-03-2026 తేదీన ఉ. 10.30 ని. లగాయితు పై కోర్టులో బహిరంగముగా వేలం వేయబడునని కనుక ఆసక్తి కలవారు శ్రీ కోర్టు వారు విధించే వేలం షరతులకు లోబడి వేలంలో పాల్గొని పాడుకొన వచ్చునని ఈ ప్రకటన ద్వారా తెలియ చేయడమైనది.

వేలం వేయబడు షెడ్యూల్ ఆస్తి

పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం జిల్లా రిజిష్టర్ వారి పరిధిలో, సజ్జాపురం సబ్ రిజిష్టర్ వారి పరిధిలో గల ఇరగవరం మండలం, ఇరగవరం గ్రామంలో గల R.S.No. 113/4C (Old R.S.No. 113/4) రులో గల య. 0-57 సెంట్లు భూమికి హద్దులు: **తూర్పు:** తణుకు నుండి ఆలమూరు వెళ్లే రోడ్, **దక్షిణం:** పోలిశెట్టి గంగారత్నం గారి భూమి, **పడమర:** చవ్వాకుల ఆదిలక్ష్మి గారి భూమి, **ఉత్తరం:** పంటబోది, యర్రాయి చెరువు రోడ్.

యీ హద్దుల మధ్య య. 0-57 సెంట్లు లేక హె. 0.231 ర్లు భూమి యిందలి యావత్తు యీజ్మెంటు హక్కులతో యిందలి సమస్తములున్నూ సర్వం సహా.

DHR Value: Rs. 20,00,000/-, Amin Value: Rs. 34,20,000/-
JDR Value: యిచ్చి యుండలేదు.

తణుకు
ది. 14-2-2026
సం/- **మల్లంపల్లి బాలాజీ రావు,** DHR తరపు అడ్వకేట్, తణుకు, సెల్ నెం. 94406 14905

హామీలు నెరవేర్చని బడ్జెట్: వంక

తణుకు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడానికి బడ్జెట్లో ఎటువంటి కేటాయింపులు చేయలేదని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా సూపర్-6లోని నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి ఈ సంవత్సరంలోనైనా అమలు చేస్తారని ప్రజలు ఆశించారని, వారికి నిరాశే మిగిలిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం ఎక్కువగా అప్పులు చేస్తుందని ఆరోపించి. . అధికారంలోకి వచ్చిన తర్వాత అంతకు మించి అప్పులు చేసి రాష్ట్ర ద్రవ్యలోటు రూ.75,868 కోట్లకు తీసుకెళ్లడం ఆందోళన కలిగించే విషయం అన్నారు.

20న రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ

దండగర్ర(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఈ నెల 20న తాడేపల్లిగూడెం మండలం దండగర్ర గ్రామంలోని కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠోత్సవం ప్రారంభించనున్నామని ఆలయ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. 19 నుంచి పూజలు, హోమాలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. 20న విగ్రహ ప్రతిష్ఠ, అనంతరం శాంతి కల్యాణం ఉంటాయన్నారు.

రహదారుల నాణ్యత పరిశీలన

కొండ్రుప్రోలు, కడియద్ద(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: కొండ్రుప్రోలు, కడియద్ద గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన సీసీ రోడ్ల నాణ్యతను విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు శనివారం పరిశీలించారు. ఇందులో భాగంగా ఏలూరు విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ ఏఈ పి.సూర్యనారాయణ సీసీరోడ్డు ఎంతలోతు ఉంది, నాణ్యత ఎలా ఉందో పరిశీలించారు. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్ కుమార్, ఇంజినీరింగ్ సహాయకుడు శివ, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రపు డెక్క తొలగించారు

తణుకు గ్రామీణం న్యూస్‌టుడే: పురపాలక సంఘం ఆరో వార్డు అరుంధతి పేటలో నిరుపయోగంగా ఉన్న చెరువును రూ.75 లక్షలతో సుందరీకరణ పనులు చేపట్టారు. గుర్రపు డెక్క, తూడు, ఇతర వ్యర్థాలతో నిండిన చెరువుతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్యను గుర్తించిన పురపాలక అధికారులు ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక ద్వారా రూ.75 లక్షలు ప్రతిపాదించి పనులు చేపట్టారు. చెరువులోని పూడికను తొలగించడంతోపాటు ప్రహరీ నిర్మించి, పచ్చదనం ఏర్పాటు చేస్తామని పురపాలక కమిషనర్ టి.రామ్‌కుమార్ తెలిపారు.

శిథిలావస్థలో వంతెన

నిడమర్రు మండలం గుణపర్రు పంచాయతీ వడ్డిగూడెం గ్రామ సమీప పంట కాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. ఓ వైపు రక్షణ గోడ పూర్తిగా ధ్వంసమైంది. వాహనదారులు, పాదచారులు ఏమాత్రం ఏమరుపాటు వహించినా.. కాలువలో పడిపోయే ప్రమాదముంది. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

అమృతమూర్తికి అశ్రునివాళి
జననం 1-5-1952
మరణం 9-2-2026

కీ॥శే॥ కుసులూరి సత్యనారాయణ (సత్తిరాజు) గారు
కొమ్ముగూడెం, తాడేపల్లిగూడెం మండలం
మంచితనం, చెరగని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరించే మహోన్నత వ్యక్తి, ఆప్యాయతానురాగాలతో మమ్ములను పెంచి మా భవిష్యతుకు బంగారు బాటలు వేసిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనా మీ జ్ఞాపకాలు మా మదిలో ఎల్లప్పుడూ సదా చిరస్మరణీయం. శివైక్యం చెందిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
భార్య : కుసులూరి చంద్రరేఖ
కుమారులు : కుసులూరి రఘుప్రసాద్ కోడళ్ళు: రేణుక
కుసులూరి శివరామకృష్ణ కనకరాజ్యం
అడ్వకేట్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, తాడేపల్లిగూడెం
కుమార్తె : బొల్లిన పద్మజ అల్లుడు : వెంకటేశ్వరరావు
మనుమలు, మనుమరాండ్రు: కరుటూరి చాతుర్యశ్రీ- కరుటూరి శ్రీ సత్యహర్ష, హేమశ్రీ, ఆర్తిశ్రీ, రోహిత్, బొల్లిన హేమంత్, బొల్లిన రుషిత నాగసాయి మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు
పెద్దకార్యం: ది. 19-02-2026, గురువారం తాడేపల్లిగూడెం మండలం కొమ్ముగూడెం గ్రామంలోని మా స్వగృహము నందు జరుపబడును.

విధికి ఎదురీదిన ప్రతిభ

భారత క్రికెట్ జట్టులో చోటు
అంతర్జాతీయ పోటీల్లో రాణింపు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: విధి చిన్నచూపు చూసినా దిగులు చెందలేదు. అన్ని అవయవాలు సక్రమంగా లేకున్నా కుంగిపోలేదు. ఎదురైన అవాంతరాలను అధిగమించారు. తమ ప్రతిభతో విధికి ఎదురీదారు. దివ్యాంగుల క్రికెట్ పోటీల్లో ఏకంగా భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ 'ప్రత్యేకం'గా నిలిచి ఔరా అనిపిస్తున్నారు. వారే అఖిల్‌రెడ్డి, సయ్యద్ నూరుల్లా హుదా. వీరిద్దరూ ప్రస్తుతం కడపలో నిర్వహిస్తున్న దివ్యాంగుల సౌత్ జోన్ క్రికెట్ పోటీల్లో ఆడుతూ ఆకట్టుకుంటున్నారు.

ప్రోత్సహించిన కుటుంబం

అఖిల్‌రెడ్డిది నెల్లూరులోని బాలాజీనగర్. తల్లి సుచరిత, తండ్రి హరిప్రసాద్, సోదరుడు మనోహర్, చెల్లెలు ప్రఖ్యా. ఇతనికి ఎడమ చెయ్యి సక్రమంగా పనిచేయదు. ఇతరుల్లా తాను ఆడటం లేదని మొదట్లో బాధ పడేవారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఆ విషయాన్ని మరిచిపోయారు. సోదరుడి ద్వారా తొలుత దివ్యాంగుల క్రికెట్ గురించి తెలుసుకున్నారు. సాధన చేసి 2018లో జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. రైట్‌ఆర్మ్ లెగ్‌స్పిన్, కుడిచేతి ఓపెనింగ్ బ్యాటింగ్ చేస్తారు. ప్రతిభతో సౌత్‌జోన్, ఆంధ్ర జట్టుకు ఎంపికై ఆడారు. అన్ని మ్యాచ్‌ల్లో రాణించడంతో 2022లో భారత జట్టు తరఫున నేపాల్, ఇంగ్లాండ్, ఛాంపియన్స్ ట్రోఫీ అంతర్జాతీయ పోటీల్లో ప్రాతినిధ్యం వహించారు. రాబోయే రోజుల్లో దివ్యాంగులకూ వరల్డ్ కప్ క్రికెట్ పోటీలను నిర్వహించాలని ఆశిస్తున్నారు.

దేశానికి ప్రాతినిధ్యం గర్వకారణం

సయ్యద్ నూరుల్లా హుదాది అనంతపురంలోని అశోక్‌నగర్. ఇతనికి చిన్ననాటి నుంచి ఎడమ కాలు సక్రమంగా పనిచేయదు. అయినా రైట్ ఆర్మ్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా రాణిస్తున్నారు. 2007లో జిల్లాస్థాయి పోటీల్లో ఆడారు. తండ్రి ఆయూబ్ అనారోగ్యం, మృతితో ఆటకు దూరమయ్యారు. అనంతరం సోదరుడు ఆసిఫ్ బాషా ప్రోత్సాహంతో 2011 నుంచి మళ్లీ బ్యాట్ పట్టారు. అదే ఏడాది ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికయ్యారు. 2017 వరకు వంద మ్యాచ్‌లు ఆడారు. 2018లో భారత జట్టులో చోటు దక్కించుకున్నారు. ఆఫ్ఘనిస్థాన్‌తో మూడు వన్డేలు, మూడు టి-20లు ఆడారు. 2015లో దిల్లీలో నిర్వహించిన దివ్యాంగుల ప్రీమియర్ లీగ్‌లో బెంగళూరు వారియర్స్ జట్టుకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించారు.

యువ నర్తనం.. మురిపించే ఆబాలగోపాలం

నిత్యం పుస్తకాలతో కుస్తీలు పట్టే విద్యార్థులు శనివారం పలుచోట్ల ఆడి పాడారు. పాఠశాల, కళాశాల వార్షికోత్సవాల వేళ తమలోని ప్రతిభను బహిర్గతం చేశారు. ప్రొద్దుటూరు మండలంలోని పెద్దశెట్టిపల్లె సమీపంలో ఉన్న ఓ మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అద్యంతం ఆకట్టుకున్నాయి. రాజుపాళెంలో చిన్నారులు చేసిన నృత్యం అలరించింది.
- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు, రాజుపాళెం

కడప గడపకు ప్రగతి పద్దు

సంక్షేమం, అభివృద్ధి వైపు అడుగులు

ఉద్యాన క్లస్టర్ ఏర్పాటుతో జిల్లాకు మేలు

సాగునీటి రంగానికి రూ. 926 కోట్లు

ఈనాడు- కడప, కడప, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన 2026-27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ జిల్లా ప్రగతికి బాటలు వేసేలా ఉంది. సమున్నత లక్ష్యంతో సంక్షేమ మంత్రాన్ని జపించిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.. స్వర్ణాంధ్ర-2047 సాధన దిశగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టం చేశారు. అన్నదాతల ఆశలను సాకారం చేస్తామని, ఆకాంక్షలు నెరవేరుస్తామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాకు ఒనగూరే లబ్ధికి సంబంధించిన వివరాలివీ...

గ్లోబల్ హబ్‌తో ఊతం

రాయలసీమను 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్'గా తీర్చిదిద్దుతున్నట్లు బడ్జెట్‌లో పేర్కొన్నారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. జిల్లాలో ఉద్యాన పంటలు 61,878 హెక్టార్ల సాగులో ఉన్నాయి. ఈ- పంట యాప్‌లో నమోదు కాని విస్తీర్ణం మరో ఆరు వేల హెక్టార్లలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. దిగుబడుల నాణ్యత, ఉత్పత్తి సామర్థ్యం, ఉత్పాదకత పెంపునకు జిల్లాకు ఉద్యాన క్లస్టర్ ప్రకటించారు. ఉద్యాన ఉప ఉత్పత్తుల తయారీకి ఇది చేయూత కానుంది.

కర్షకులకు దన్ను

రైతుల కోసం 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం ద్వారా ఏటా రూ.20 వేలు సాయం అందిస్తున్నారు. తొలి విడతలో 1,94,047 మందికి రూ. 97.02 కోట్లు జమ చేశారు. రెండో దశలో కూడా ఇదే తరహాలో తోడ్పాటు అందించారు. రానున్న 2026-27లో కూడా కొనసాగించడం ద్వారా వీరందరికీ దన్నుగా నిలవనుంది.

కరవును తరిమేలా కంకణం

రాయలసీమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సంకల్పించింది. రాయలసీమ బృహత్తర అభివృద్ధి ప్రణాళికకు శ్రీకారం చుట్టనున్నట్లు విత్త మంత్రి ప్రకటించారు. కరవును శాశ్వతంగా తరిమికొట్టేలా కార్యాచరణను సిద్ధం చేశామన్నారు. ఇది అమలైతే పరిశ్రమలు అందుబాటులోకి వచ్చి యువతకు ఉపాధికి మార్గం సుగమం అవుతుంది.

సాగు నీటికి నిధులు

జిల్లా సాగునీటి పథకాలకు రూ.926 కోట్లు కేటాయించారు. గాలేరు-నగరి సుజల స్రవంతి పథకం పనులకు రూ. 665.37 కోట్లు, పులివెందుల బ్రాంచి కాలువ(పీబీసీ హెడ్డు) కింద రూ. 130.68 కోట్లు, దిగువ సగిలేరుకు రూ. 10 కోట్లు, మైలవరానికి రూ. 3.77 కోట్లు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజంపేట మండలం బాదనగడ్డ వద్ద నిర్మించిన అన్నమయ్య జలాశయానికి మొక్కుబడిగా రూ.10 లక్షలే విదిలించారు.
● తిరుపతిలో ఉన్న తెలుగు గంగ సీఈ కార్యాలయం పరిధిలో కొనసాగుతున్న పనులకు రూ. 936.87 కోట్లు ప్రకటించారు. తద్వారా మన జిల్లాలోని బ్రహ్మంసాగర్, ఉప జలాశయం-1, ఎస్ఆర్-2 పరిధిలోని పనులకు రూ. 100 కోట్లు వచ్చే అవకాశం ఉందని ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు.



గండికోటలో వసతులు

జమ్మలమడుగు మండలంలో చారిత్రక వైభవంతో యాత్రికుల మదిని దోచేస్తున్న గండికోటను పర్యాటక పరంగా అభివృద్ధి చేస్తామని ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. ఇక్కడ యాత్రికులకు కావాల్సిన మౌలిక వసతులు సమకూరనున్నాయి.

సీపీ బ్రౌన్ గ్రంథాలయానికి నిధులు : కడప నగరంలోని సీపీ బ్రౌన్ మెమోరియల్ గ్రంథాలయానికి రూ. 10 లక్షల కేటాయింపును ప్రభుత్వం కొనసాగించింది. అరుదైన గ్రంథాలయ పరిరక్షణ, పునరుద్ధరణ, పాఠకులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ఈ నిధులు వినియోగించనున్నారు.

ప్రకృతికి ప్రణమిల్లి సేద్యం

ప్రకృతి సేద్యానికి బాసటగా నిలవాలని ప్రభుత్వం ముందుకొచ్చింది. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 487 గ్రామ సమాఖ్యల పరిధిలో 71,768 మందిని భాగస్వామ్యం చేసి 89,810 ఎకరాల్లో రసాయన రహితంగా పంటలు సాగు చేయించాలని నిర్ణయించారు. ఇప్పటికే 43,609 మంది ద్వారా ఇప్పటికే 54,402 ఎకరాల్లో సాగు చేయించారు. రానున్న ఏడాదిలో కూడా ఇంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయించనున్నారు.

ఆర్కిటెక్చర్ వర్సిటీకి రూ. 8.90 కోట్లు

కడపలోని ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీకి రూ. 8.90 కోట్లు కేటాయించారు. విశ్వవిద్యాలయ మౌలిక సదుపాయాల బలోపేతం, అకడమిక్ కార్యక్రమాల విస్తరణకు ఈ నిధులు వినియోగించనున్నారు.

భూచోళ్ల బరితెగింపు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చూస్తూ ఉంటే మేస్తూ పోతున్నట్లుంది రాజంపేటలో పరిస్థితి. ఇక్కడ ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయి. ఇప్పటికే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. పరిరక్షించాల్సిన అధికారులు మిన్నకుండిపోతున్నారు. ఇదే అదనుగా మరికొందరు బరితెగిస్తున్నారు.

స్పందించని అధికారులు

రాజంపేట మండలం శేషమాంబపురం పరిధిలోని సర్వే సంఖ్య 142-5లో 0.90 సెంట్ల ప్రభుత్వ భూమి ఉంది. ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో విలువ భారీగా ఉంది. దీంతో కొందరు ఇంటి నిర్మాణం చేపట్టారు. అదేమని స్థానికులు అడిగితే దిక్కున్న చోట చెప్పుకోండి. నన్ను మీరు ఏమి లేయలేరు అంటూ బెదిరిస్తున్నారు. విషయాన్ని మండల, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేకపోవడం శోచనీయం.

శేషమాంబపురంలో ఆక్రమించిన ప్రభుత్వ భూమి

గతంలోనూ అదే తీరు

వాస్తవానికి సదరు స్థలాన్ని గతంలోనూ కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే స్థానికులు అడ్డుకున్నారు. పాఠశాల, గ్రామ అవసరాలకు వినియోగించాలని నిర్ణయించారు. ఇప్పుడు ఇతరులు ఆక్రమించి బెదిరింపులకు దిగుతున్నారు. ఈ విషయంపై రాజంపేట తహసీల్దార్ పీరుమున్ని మాట్లాడుతూ.. స్థలాన్ని పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

జంగముని చెంతకు భక్త జనం

మహా శివరాత్రిని పురస్కరించుకుని జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రాలకు భక్తులు శనివారం సాయంత్రం నుంచే తరలివెళ్లారు. పొలతల, నిత్యస్వామికోన, లంకమల, అవధూత కాశినాయన క్షేత్రాలకు లారీలు, ఆటోలు, బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. వాహనాలకు లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసుకుని భక్తిపాటలు వింటూ పయనం సాగించారు. ముఖ్యంగా పెండ్లిమర్రి మండలం పొలతల పుణ్యక్షేత్రంలోని శివున్ని దర్శించుకోవడానికి జిల్లా నుంచే కాకుండా అనంతపురం, కర్నూలు, అన్నమయ్యతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. **- న్యూస్‌టుడే, పెండ్లిమర్రి, మైదుకూరు, చాపాడు**

ప్రోత్సాహమిస్తాం..
పల్లెకు సేవ చేస్తారా!

మైదుకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పల్లెలు పచ్చగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు బాపూజీ. పట్టణ స్థాయి సౌకర్యాలతో స్వయంప్రతిపత్తి కలిగినవిగా వాటిని తీర్చిదిద్దితే అనేక ఇక్కట్లు తొలిగిపోతాయనేది చాలా వరకు నిజం. ఈ క్రమంలో గ్రామాల్లోని ప్రజా సమస్యలు పరిష్కరించేలా సేవ చేసేందుకు యువతను ప్రోత్సహిస్తోంది భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. ఇందుకుగాను యూత్ ఫర్ ఇండియా పేరిట ఫెలోషిప్‌లు అందిస్తోంది. గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములవ్వాలనే ఆసక్తి ఉన్న యువత ఇందుకు ఆన్‌లైన్‌లో యూత్ ఫర్ ఇండియా.ఒఆర్‌జి ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

అర్హతలు.. ఎంపిక విధానమిదీ

● యూత్ ఫర్ ఇండియా ఫెలోషిప్ ప్రోగ్రామ్ వ్యవధి 13 నెలలు. ● దరఖాస్తు చేసుకునేందుకు ఏదైనా డిగ్రీ(అక్టోబర్ 1, 2026 నాటికి) ఉత్తీర్ణులై., 21-32 ఏళ్ల లోపు ఉండాలి. ● గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించాల్సి ఉంటుంది. ఎంపిక విధానం దశల వారీగా ఉంటుంది. మొదట ప్రాథమిక దరఖాస్తులో అవసరమైన వివరాలు అందించాలి. రెండో దశలో ఆన్‌లైన్ అసెస్‌మెంట్‌లో సామాజిక సమస్యలపై వ్యాసాలు.. ప్రేరణ.. పరిష్కారం వంటివి ఉంటాయి. తర్వాత వ్యక్తిగత ఇంటర్వ్యూ చేసి ఎంపికైన వారికి ప్రోగ్రామ్ వివరాలు, ఫెలోషిప్ నిబంధనలతో కూడిన వివరాలు అందజేస్తారు.

చేయూత అందించేది ఇలా

ప్రోత్సాహకంగా నెలకు రూ. 16,000 అందిస్తారు. స్థానికంగా ప్రయాణ ఖర్చులకు రూ. 2.000, ప్రాజెక్ట్ సంబంధిత ఖర్చుల కోసం నెలకు మరో రూ. 1.000 చొప్పున చెల్లిస్తారు. ఫెలోషిప్ విజయవంతంగా పూర్తి చేస్తే రీ అడ్జస్ట్‌మెంట్ అలవెన్స్ కింద రూ 50,000 అందిస్తారు. ఫెలోషిప్ వ్యవధి అంతటా ఆరోగ్య, వ్యక్తిగత ప్రమాదాలకు బీమా సౌకర్యం ఉంటుంది.

కంత్రీల అద్దె ఖాతాల ఆట!

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులో గతేడాది క్రికెట్ బెట్టింగ్ ముఠాను పోలీసులు పట్టుకున్నారు. లోతుగా పరిశోధించగా కరెంట్ ఖాతాల వ్యవహారం బయటపడింది. మండల పరిధిలోని లింగాపురానికి చెందిన బుకీలు బెంగుళూరు నుంచి బెట్టింగ్ నిర్వహించేవారు. ఆ లావాదేవీలకు కరెంట్ ఖాతాలు అవసరం కావడంతో ప్రొద్దుటూరులోని కొందరితో మొత్తం 18 కరెంట్, 10 సేవింగ్ ఖాతాలు తెరిపించినట్లు తెలుసుకున్నారు. బెట్టింగ్ సొమ్మును ఇతరులకు అనుమానం రాకుండా ఆ ఖాతాల్లో జమ చేసి డ్రా చేసుకునేవారని పోలీసులు గుర్తించారు. క్రికెట్ మ్యాచ్‌లు బుకీలకు కాసుల వర్షాన్ని కురిపిస్తున్నాయి. కొందరు ప్రత్యేక యాప్‌ల ద్వారా పందేల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. అందులో సంపాదించిన రూ.కోట్ల అక్రమ సొమ్ము లావాదేవీలకు అడ్డదారులు తొక్కుతున్నారు. అమాయకులను బలి పశువులను చేస్తూ కొత్త దందాకు తెర లేపారు. డబ్బు ఆశ చూపి ఇతరులతో కరెంట్ ఖాతాలు తెరిపిస్తున్నారు. వాటి ద్వారా అక్రమ సొమ్ము లావాదేవీలు సాగిస్తున్నారు.

ఏజెంట్లతో అమాయకులకు ఎర

క్రికెట్ బుకీలు తమ కార్యకలాపాలకు ఏజెంట్లను నియమించుకుంటున్నారు. వీరు తమకు తెలిసిన వారితో కరెంట్, సేవింగ్ ఖాతాలు తెరిపిస్తున్నారు. అందుకుగాను ఒక్కో ఖాతాకు రూ. 20 నుంచి రూ. 30 వేల వరకు ఇస్తామని ఆశ చూపుతున్నారు. అవసరానికి డబ్బు లొస్తాయన్న ఉద్దేశంతో అమాయకులు ఉచ్చుకు చిక్కి ఆధార్, పాన్‌కార్డు, ఫొటోలు, ఫోన్ నంబర్ ఇలా వారు అడిగిన వివరాలు ఇచ్చేస్తున్నారు. అనంతరం ఖాతాలు తెరిపించి ఆ బ్యాంక్ పుస్తకాలను ఏజెంట్ల వద్దే ఉంచి అక్రమ సొమ్ము లావాదేవీలకు ఉపయోగిస్తున్నారు.

క్రికెట్ బెట్టింగ్ లావాదేవీలకు కొత్త దందా

పట్టణాలే ముఠాల అడ్డా

జిల్లాలో అద్దె ఖాతాల వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా సాగుతోంది. ప్రధానంగా కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు నియోజకవర్గాల పరిధిలో కొందరు ముఠాలుగా ఏర్పడి అక్రమ వ్యవహారం సాగిస్తున్నారు. ఆయా ప్రాంతాల నుంచి తిరుపతి, బెంగళూరు, హైదరాబాద్‌లాంటి ప్రధాన నగరాల్లోని ముఖ్య ఏజెంట్లతో సంబంధాలు సాగిస్తున్నారు. ప్రొద్దుటూరుకు చెందిన ఓ వ్యక్తి స్థానికులతో పాటు తిరుపతి ప్రాంతాల్లోని అనేక మందికి డబ్బు ఎర వేసి కరెంట్ ఖాతాలు తెరిపించారు. ఎవరికీ అనుమానం రాకుండా పలు ప్రాంతాలకు మకాం మారుస్తూ ఈ దందా కొనసాగిస్తున్నారు.

ఆ ముగ్గురూ మోదీకి బానిసలు

మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షురాలు షర్మిల.. చిత్రంలో తులసిరెడ్డి, నాయకులు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డిలు ప్రధాని నరేంద్ర మోదీకి బానిసలని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా కడప నగరం యానాది కాలనీలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో ఆమె శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. ఆ ముగ్గురూ భాజపాకు బానిసలుగా, బినామీలుగా మారారని విమర్శించారు. భాజపా చేస్తున్న మత రాజకీయాలకు మద్దతు తెలపడమే వైకాపా పనిగా పెట్టుకుందని దుయ్యబట్టారు. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నా వీరంతా ప్రశ్నించకపోవడం దారుణమన్నారు. ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరును లేకుండా చేయడం అన్యాయమని, నాడు గాంధీని గాడ్సే చంపితే నేడు పథకానికి ఆయన పేరు లేకుండా చేసి మరోసారి గాంధీని మోదీ చంపారని ఆరోపించారు. మోదీని అభినవ గాడ్సేగా ఆమె అభివర్ణించారు. రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో పీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి, నగర అధ్యక్షుడు గౌస్‌పీర్, తదితరులు పాల్గొన్నారు.

పది.. నియామకం మారింది

● ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులతో పర్యవేక్షణ



కడప గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు

కడప విద్య, గోపవరం న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షల నిర్వహణలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతోంది. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించే పబ్లిక్ పరీక్షల్లో 75 శాతం ప్రభుత్వ, 25 శాతం ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఇన్విజిలేటర్లుగా విధులు కేటాయించనుంది. చీఫ్, డిపార్ట్‌మెంట్, స్క్వాడ్ బృందాలలో ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ యంత్రాంగాన్ని ఉపయోగించుకుని.. ఇన్విజిలేటర్లుగా ప్రైవేట్ ఉపాధ్యాయులకు విధులు కేటాయించాలని యోచిస్తోంది. తద్వారా పరీక్షల సమయంలో ప్రభుత్వ పాఠశాలల సిబ్బందిపై భారం తగ్గనుంది. ఇతర తరగతులకు విద్యా బోధనకు ఇబ్బంది లేకుండా యథావిధిగా నిర్వహించుకునే వెసలుబాటు కలగనుంది.

ప్రభుత్వ పాఠశాలలు	605
పదో తరగతి విద్యార్థులు	28,110
బాలురు	14,416
బాలికలు	13,694
ప్రైవేట్ పాఠశాలలు	421
అందులో విద్యార్థుల సంఖ్య	28,152
పరీక్షా కేంద్రాలు	167
ఇన్విజిలేటర్లు	1,300
చీఫ్ సూపరింటెండెంట్లు	167
డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్	167

● **ఏ రోజుకారోజే విధులు:** ఇప్పటివరకూ అధికారులు, సిబ్బంది నియామకాలకు అమలులో ఉన్న మాన్యువల్ విధానానికి పూర్తిస్థాయిలో స్వస్తి పలికి డిజిటల్ విధానంలో ఆటోమేషన్ పద్ధతిలో చేపట్టేలా ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో రాష్ట్రస్థాయి నుంచే వీరందరికీ ఏ రోజుకారోజు విధుల కేటాయింపు ఉంటుంది. 60 సంవత్సరాలు దాటిన వారు, దివ్యాంగులు, బాలింతలు, గర్భిణులు, ఇతర తీవ్ర వ్యాధులతో బాధపడుతున్న వారిని విధుల నుంచి మినహాయించనున్నారు. ఇన్విజిలేటర్లుగా స్కూల్ అసిస్టెంట్లు, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు, క్రాఫ్ట్, డ్రాయింగ్, సంగీతం, ఇతర సబ్జెక్టులు బోధించని వారినే నియమించనున్నారు.

11న భారత్ గౌరవ్ ప్రత్యేక పర్యాటక రైలు

విజయవాడ, న్యూస్‌టుడే: కశ్మీర్ లోయ అందాల వీక్షణతో పాటు వైష్ణోదేవి పుణ్యక్షేత్రాన్ని దర్శించాలనుకునే వారి సౌకర్యార్థం ఏప్రిల్ 11న భారత్ గౌరవ్ రైలు పేరుతో ప్రత్యేక పర్యాటక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శనివారం తెలిపారు. పెనుకొండ, ధర్మవరం, అనంతపురం, గుత్తి, కర్నూలు, గద్వాల్, మహబూబ్‌నగర్, సికింద్రాబాద్ నుంచి నడుస్తుందని వివరించారు. యాత్రలో కేంద్ర ప్రభుత్వం 33 శాతం రాయితీ కల్పిస్తుందని, టికెట్ల బుకింగ్‌కు నేరుగా ఫోన్ నంబర్ 93550 21516లో సంప్రదించాలని లేదా ఆన్‌లైన్‌లో www.tour-times.in ద్వారా బుక్ చేసుకోవచ్చని సూచించారు. పదమూడు రోజుల యాత్రలో భాగంగా ఆగ్రా, మధుర, శ్రీనగర్, అమృత్‌సర్, దిల్లీ తదితర ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు.

ప్రజల్లో ఉంటేనే ఎక్కువ నిధులు

ప్రజా ప్రతినిధులు, నేతలతో సీఎం చంద్రబాబు

ఈనాడు, కడప: జిల్లాలోని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులతో ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం సమావేశమయ్యారు. 'మీరు ఎంత ఎక్కువగా ప్రజల్లో ఉంటే.. అంత ఎక్కువ నిధులు ఇస్తా. ప్రజా సమస్యలు పరిష్కరించాలనే తపన పడే నేతలకు నా ప్రోత్సాహం ఉంటుంది' అని సూచించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చ సాగింది.

సీఎం చంద్రబాబుతో మంత్రి సవిత, ఎమ్మెల్యేలు పుట్టా సుధాకర్ యాదవ్, చైతన్యరెడ్డి, వరదరాజులరెడ్డి, మాధవి, ఆదినారాయణరెడ్డి, పులివెందుల, రాజంపేట తెదేపా నేతలు బీటెక్ రవి, జగన్ మోహన్‌రాజు

● రాజంపేట గ్రామీణ, నందలూరు మండలాల్లో వైకాపా నేతలు కొందరు ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూములు కాజేశారు. ఈ విషయాన్ని తెదేపా నేత జగన్ మోహన్‌రాజు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా.. విచారణకు ఆదేశించారు. ● బద్వేలులో 110 ఎకరాల ప్రభుత్వ భూముల్ని ఆక్రమించిన వారిపై, ప్రొద్దుటూరు హౌసింగ్ అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ● కడప నగరంలో రహదారులు, మురుగు కాలువల సమస్య పరిష్కారానికి, మృత్యుంజయకుంట ఆలయాభివృద్ధికి నిధులు కేటాయించాలని, ఐటీ పార్కు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మాధవి కోరారు. ● కమలాపురం నియోజకవర్గంలో పాయసంపల్లె, అడవిచర్లపల్లి, అలిదిన్నె ఎత్తిపోతల పథకాలు చేపట్టాలని, నగర పంచాయతీలో తాగునీటి పథకం పూర్తి చేయాలని ఎమ్మెల్యే చైతన్యరెడ్డి ప్రస్తావించారు. ● అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను వినియోగంలోకి తేవాలని, చాగలమర్రి- ప్రొద్దుటూరు- వేంపల్లి రహదారిని పూర్తి చేయాలని బీటెక్ రవి, మైదుకూరు నియోజకవర్గంలో ఆక్రమిత ప్రభుత్వ భూములను గుర్తించామని, పేదలకు పంచాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కోరారు. ● ప్రొద్దుటూరు, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు వరదరాజులరెడ్డి, ఆదినారాయణరెడ్డి హాజరై నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించారు.

బద్వేలుకు రాని పిలుపు

జిల్లాలో అన్ని నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేలు/ పార్టీ ఇన్‌ఛార్జిలను సమావేశానికి ఆహ్వానించినప్పటికీ.. బద్వేలు నుంచి మాత్రం ఎవరినీ ఆహ్వానించకపోవడం చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలతో చంద్రబాబు వేర్వేరుగా భేటీ అయ్యారు. వారి పనితీరు నివేదికను సీల్డ్ కవర్‌లో అందించారు. గంటన్నర పాటు సాగిన సమావేశానికి కలెక్టర్ శ్రీధర్‌తో పాటు ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ హాజరయ్యారు.

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS | FREE COUNSELING | SEPTEMBER 2026 INTAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN FINLAND HUNGARY IRELAND
KADAPA
Contact Us 9666 27 8888 950 590 2476
GLOBAL DEGREES EDUCATION & MORE

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 99899 97626

శనగకు దళారులే చెద పురుగులు

లింగాల, వేముల, రాజుపాలెం, న్యూస్‌టుడే: రబీలో సాగు చేసిన శనగ పంటలో వాతావరణ అనుకూలతతో మంచి దిగుబడులు చేతికందినా.. దళారుల తీరుతో అన్నదాతల్లో దిగులు నెలకొంది. వ్యాపారులు ప్రభుత్వ మద్దతు ధర కన్నా తక్కువగా అడుగుతుండటం, తరగు పేరుతో అధిక కిలోలు తీసేస్తుండటంతో వారు ఆందోళన చెందుతున్నారు. తీవ్రంగా నష్టం వస్తుందని.. ప్రభుత్వమైనా స్పందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం

జిల్లాలో కందులు, మినుములు మద్దతు ధరతో కొనుగోలు చేపట్టాం. శనగల కొనుగోలుకు ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే కొనుగోలు ప్రారంభిస్తాం.

- పరిమళ జ్యోతి, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజరు

క్వింటా రూ.5 వేలతో కొనుగోలు

జిల్లాలో సుమారు 2 లక్షల ఎకరాల్లో శనగ పంట సాగైంది. కలుపుతీత, ఎరువులు, మందుల పిచికారీ తదితర వాటికి ఎకరాకు రూ.40 వేల వరకు ఖర్చు చేశారు. గత ఏడాది నవంబరు, డిసెంబరులో మంచు కురవడంతో సగటున 8 క్వింటాళ్ల దిగుబడులు వచ్చాయి. ప్రభుత్వ మద్దతు ధర రూ.5875 ఉంది. కానీ వ్యాపారులు మాత్రం క్వింటా రూ.5 వేలతో కొనుగోలు చేస్తున్నారు. తరుగు పేరుతో 4 కిలోలు తీసేస్తున్నారు. పెట్టుబడులు కూడా రావని, ప్రభుత్వం మద్దతు ధరతో శనగలు కొనుగోలు చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం ఛైర్మన్‌గా సుధాకర్ యాదవ్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం ఛైర్మన్‌గా పి.సుధాకర్ యాదవ్ (కడప) నియమితులయ్యారు. నగరంలోని ఒక హోటల్‌లో శనివారం నిర్వహించిన రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ అతన్ని నియమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారని సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు కూన రవికుమార్ (ఎమ్మెల్యే, ఆముదాలవలస) అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో పోటీల నిర్వహణ, విధివిధానాలపై చర్చ జరిగిందని సంఘం కన్వీనర్ ఎం.వెంకట రమణ తెలిపారు. రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం రిఫరీస్ బోర్డు కన్వీనర్‌గా ఏఎస్ఎస్ జగదీశ్వర్‌రెడ్డి (గుంటూరు) నియమితులయ్యారు. సమావేశంలో రాష్ట్ర సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి పి.నరసింహారెడ్డి, వివిధ జిల్లాల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

సుధాకర్ యాదవ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్ తదితరులు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ఆర్యవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఆర్యవైశ్య అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ఆర్యవైశ్య అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, ఫిబ్రవరి 15న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154366099 & 9154772006
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

అసెంబ్లీ వ్యవహారాలపై ఆరా

డిప్యూటీ స్పీకర్‌తో బీటెక్ రవి

పులివెందుల, న్యూస్‌టుడే: అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజులతో శనివారం తెదేపా పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి భేటీ అయ్యారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరుకాకపోతే ఏం జరుగుతుందని వారిని అడిగారు. అసెంబ్లీ వ్యవహారాలు, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో చాలాసేపు మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తీసుకోవాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు సమాచారం.

16 నుంచి క్రికెట్ పోటీలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే : ఏసీఏ సౌత్‌జోన్ అండర్-12 జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ఈ నెల 16 నుంచి వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియం, కేఎస్ఆర్ఎం క్రికెట్ మైదానాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి రెడ్డిప్రసాద్ తెలిపారు. ఈ పోటీల్లో కడప, అనంతపురం, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు జిల్లా జట్లు పోటీ పడతాయని స్పష్టం చేశారు.

శివరాత్రికి 41 ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

రాజంపేట, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పురస్కరించుకుని రాజంపేట ఆర్టీసీ డిపో నుంచి నియోజకవర్గంలోని ఆలయాలకు 41 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. పుణ్యక్షేత్రమైన కామాక్షిదేవి సమేత త్రేతేశ్వరస్వామి కొలువైన హత్యరాలకు 20 బస్సులు, గుండాల కోనకు 7, నిత్యపూజకోనకు 12, గుండాలకోన(పెద్దూరు)కు 2 బస్సులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న కడప డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ రాజేష్

తపాలా బీమా.. కుటుంబానికి ధీమా

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : తపాలా బీమాతో కుటుంబానికి ధీమా ఉంటుందని కడప డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ రాజేష్ పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. పీఎల్ఐ, ఆర్‌పీఎల్ఐపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. డివిజన్‌కు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా సిబ్బంది పనిచేయాలన్నారు. కార్యక్రమంలో తపాలా శాఖఅధికారులు, విజయభాస్కర్, భాస్కర్‌రెడ్డి, సుబ్బరాయుడు, మునాఫ్, మంజులాదేవి, డేవిడ్ శేఖర్‌కుమార్, ఆనంద్‌కుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ మాఫియాను అరికట్టాలని డిమాండ్

అరవిందనగర్ (కడప) న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న మెడికల్‌మాఫియాను అరికట్టకపోతే సామాన్య, మధ్య తరగతి ప్రజలకు జీవించే హక్కు కోల్పోతారని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఆరోపించారు. శనివారం కడప ఆర్డీవో కార్యాలయం ఎదుట మెడికల్ మాఫియా విస్తరిస్తున్న తీరుకు నిరసనగా సీపీఐ ఆందోళన చేపట్టింది.

ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

దామోదరం సంజీవయ్యకు నివాళి

కడప చిన్నచౌకు, జిల్లా సచివాలయం, చక్రాయపేట, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు ఆయా ప్రాంతాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సంజీవయ్య చిత్రపటానికి ఏఎస్పీ ప్రకాష్‌బాబు, ఏఆర్ డీఎస్పీ నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళర్పించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్డీసీ వెంకటపతి, సాంఘిక సంక్షేమశాఖ డీడీ సరస్వతి, అధికారులు పాల్గొన్నారు. వేంపల్లెలో సంజీవయ్య జయంతి కార్యక్రమాన్ని మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి నిర్వహించారు.

సంజీవయ్య చిత్రపటానికి అంజలి ఘటిస్తున్న డీఆర్వో విశ్వేశ్వరనాయుడు



వేంపల్లెలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ తులసిరెడ్డి, నాయకులు

విద్యాశాఖాధికారులపై చర్యలకు డిమాండ్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: విద్యాలయాలను పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు వాటిని విస్మరించి ఆత్మహత్యలకు నిలయాలుగా మారుస్తున్నారని పలు విద్యార్థి సంఘాల నేతలు ఆరోపించారు. శనివారం కడప కలెక్టరేట్ ఎదుట మున్సిపల్ హైస్కూల్ ఇన్‌ఛార్జి హెచ్ఎం జెమీమా సుందరం ఆత్మహత్యను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, బీపీఎస్‌యూ తదితర విద్యార్థి సంఘాలు నిరసన తెలిపారు. ఆత్మహత్యకు కారకులైన విద్యాశాఖాధికారులపై చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమైందన్నారు. విచారణచేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘాల నాయకులు రాజేంద్రప్రసాద్, సుమంత్, రాహుల్, గోపి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్

జనసేన విస్తృత స్థాయి సమావేశం

మారుతీనగర్, న్యూస్‌టుడే: జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు పనిచేయాలని జనసేనపార్టీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్, కడప అసెంబ్లీ ఇన్‌ఛార్జి సుంకరశ్రీనివాస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కార్యాలయంలో శనివారం జనసేన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. జనసేన పార్టీని బలంగా నడిపించాలంటే ముందుగా సంస్థాగతంగా బలోపేతం అవసరమన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. సమావేశానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

నిత్యపూజ కోవెలలో ముమ్మరంగా ఉత్సవ ఏర్పాట్లు

సిద్దవటం, న్యూస్‌టుడే: సిద్దవటం మండలం లంకమలలోని నిత్యపూజస్వామి కోవెలలో శివరాత్రి ఉత్సవాల కోసం పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే తెలిపారు. శనివారం పోలీసులతో ఉత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రొద్దుటూరు, పులివెందుల, రాజంపేట సబ్ డివిజన్లతో పాటు కడప డీటీసీ, ఏఆర్, కమ్యూనికేషన్ విభాగాల నుంచి 267 మందిని నియమించినట్లు చెప్పారు. సబ్ కలెక్టర్ భావన ఏర్పాట్లను పరిశీలించారు. నగర మేయర్ సురేశ్, డిప్యూటీ మేయర్ స్వామి వారిని దర్శించుకున్నారు.

కార్మికులను క్రమబద్ధీకరించాలని వినతి

మారుతీనగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో ఏళ్లుగా పొరుగుసేవల విభాగంలో పనిచేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కేసీ బాదుల్లా, కార్యదర్శి రాజేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. స్థానిక జిల్లా కార్యాలయంలో శనివారం ఏఐటీయూసీ 12 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని అందుకు సంబంధించిన గోడపత్రాలు ఆవిష్కరించారు.

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, నాయకులు

దివ్యాంగుల క్రికెట్ ఛాంపియన్‌గా నెల్లూరు

● రన్నరప్‌గా అనంతపురం జట్టు

కడప క్రీడలు, న్యూస్‌టుడే : సౌత్‌జోన్ దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ ఛాంపియన్‌గా నెల్లూరు జట్టు, రన్నరప్‌గా అనంతపురం జట్టు నిలిచింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన అనంతపురం జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. జట్టులో హుదా 39 పరుగులు, సాదిక్‌బాషా 19 పరుగులు చేశారు. నెల్లూరు బౌలర్లలో అఖిల్‌రెడ్డి, కిట్టు చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ చేసిన నెల్లూరు జట్టు 14 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 142 పరుగులు చేసి ఛాంపియన్‌గా నిలిచింది. జట్టులో కిట్టు 38 బంతుల్లోనే 83 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. మరో బ్యాట్స్‌మెన్ రాకేష్ గౌడ్ 23 పరుగులతో రాణించాడు. ఆల్‌రౌండ్ ప్రతిభ చాటిన కిట్టు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా సాదిక్‌బాషా ఎంపికయ్యాడు. నెల్లూరు, అనంతపురం జట్లకు ఎల్ఐసీ డివిజన్ మేనేజరు రవికుమార్, మార్కెటింగ్ అధికారి రాకేష్, బ్యాంకు మేనేజరు రామ్మోహన్, తదితరులు ట్రోఫీలు అందజేశారు.

ట్రోఫీ అందుకుంటున్న నెల్లూరు జట్టు సభ్యులు

మురాదియా షాహీ ఈద్గా పుస్తకావిష్కరణ

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : కడప నగరంలోని ఆస్థాన ఏ మురాదియా దర్గాలో గంధోత్సవాన్ని పురస్కరించుకుని మురాదియా షాహీ ఈద్గా పుస్తకాన్ని పీఠాధిపతి జమాలుల్లా బాషాసాహెబ్ ఆవిష్కరించారు. మురాదియా షాహీ దర్గా విశేషాల గురించి పుస్తకంలో ఉన్నట్లు వివరించారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు హిలాల్, అన్వర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దర్గా పీఠాధిపతి జమాలుల్లా బాషాసాహెబ్

ఉద్యోగాల పేరిట రూ.4 కోట్ల దందా

● సైబరాబాద్ ఈవోడబ్ల్యూ ఠాణాలో కేసు

ఈనాడు, హైదరాబాద్: డొల్ల కంపెనీ పేరు చెప్పి ఉద్యోగాలిప్పిస్తానంటూ రూ.4 కోట్ల మేర మోసగించిన ఎనిమిది మంది నిందితులపై సైబరాబాద్ ఈవోడబ్ల్యూ ఠాణాలో కేసు నమోదైంది. ఈ వ్యవహారంపై జనవరి రెండోవారంలో కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేయగా.. మోసం విలువ ఎక్కువగా ఉండడంతో తాజాగా ఈవోడబ్ల్యూకి బదిలీ చేశారు. జిల్లాకు చెందిన కేతిరెడ్డి దినేశ్ ఐదేళ్ల క్రితం ఉద్యోగం కోసం హైదరాబాద్‌లో కల్లూరి విజయదుర్గను కలిశాడు. తనకు సాఫ్ట్‌వేర్ కంపెనీ ఉందని, ఉద్యోగం కావాలంటే రూ.లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు ఇవ్వాలని ఆమె చెప్పింది. దినేశ్‌తో సహా 24 మంది నుంచి డబ్బు వసూలు చేసి బాండు పేపర్లు ఇచ్చింది. నెలలు గడిచినా ఉద్యోగాలు ఇవ్వలేదు. బాధితులు డబ్బు తిరిగివ్వాలని కోరడంతో అనుచరులతో బెదిరింపులకు దిగింది. డబ్బు గురించి పదే పదే అడిగితే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది. దీంతో రూ.4 కోట్లు వసూలు చేసి మోసగించినట్లు బాధితులు కేపీహెచ్‌బీ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేశారు. విజయదుర్గతో పాటు బాధితుల్ని బెదిరించిన చందు అమర్‌నాథ్, సిద్ధార్థ, కీర్తి, సంధ్య, వెంకట్, నందకిశోర్, లత పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు.

ఆ ఇంజినీరింగ్ దొంగ మామూలోడు కాదు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానంతో అమాయకులను బెదిరించి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానంటూ మోసం చేసి డబ్బులు, బంగారు నగలు కాజేసిన అంతర్ జిల్లా నిందితుడిని కడప చిన్నచౌకు పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు శనివారం సీఐ ఓబులేశు కేసు వివరాలు వెల్లడించారు. అనంతపురం జిల్లా నార్పల మండలం కూరగానిపల్లెకు చెందిన చదువుల ప్రసన్నకుమార్‌రెడ్డి అలియాస్ ప్రసన్న అలియాస్ కొప్పు బీటెక్ వరకు చదివాడు. ఆపై ఎలాంటి ఉద్యోగాలు చేయలేదు. పోలో-వాల్లా అనే గే యాప్‌లో సభ్యునిగా చేరాడు. గ్రూప్‌లో ఉన్న సభ్యుల చరవాణి నంబర్లను సేకరించాడు. ఫోన్లు చేసి మీరు గ్రూప్‌లో నేరపూరిత సందేశాలు పెట్టారని మీపై కేసు నమోదైందని బెదిరించేవాడు. కేసు లేకుండా చేయాలంటే డబ్బులివ్వాలని అడిగేవాడు. ఇలా పలువురు అమాయకులను నమ్మించి వారి నుంచి బంగారు నగలు, డబ్బులు వసూలు చేశాడు. అలాగే తిరుపతి అలిపిరి ఠాణాలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నానంటూ ఓ వ్యక్తిని నమ్మించి సామాజిక మాధ్యమం ద్వారా బెదిరించి రూ.6.95 లక్షలు కాజేశాడు. అలానే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలిప్పిస్తానంటూ నమ్మించి మోసం చేశాడు. ఇప్పటి వరకు అనంతపురం, బెంగళూరు, తిరుపతి నగరాల్లో మోసాలు చేశాడు. ఇతనిపై కడప చిన్నచౌకు ఠాణా, ఒకటో పట్టణ ఠాణా, అనంతపురం నార్పల ఠాణాల్లో అయిదు కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు నిందితునిపై నిఘా ఉంచి కడప పాతబైపాస్ వద్ద అరెస్టు చేసి అతని నుంచి రూ.4.50 లక్షల విలువైన 30 గ్రాముల బంగారు నగలు, ఒక చరవాణిని స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎస్సై రాజరాజేశ్వర రెడ్డి, సిబ్బంది వేణుగోపాల్, శివకుమార్, రవికుమార్, కిరణ్ నాయక్, ఖాదర్‌హుస్సేన్, ప్రదీప్‌కుమార్, ఓబులేసు, సుధాకర్‌యాదవ్, మాధవరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ ఓబులేశు, చిత్రంలో పోలీసులు

విహారానికి వెళ్తూ.. అనంత లోకాలకు

● రోడ్డు ప్రమాదంలో యువతి దుర్మరణం

రుషికా (పాత చిత్రం)

చెన్నూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు విహారానికి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన చెన్నూరు మండల పరిధిలోని ఇర్కాన్ కూడలిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు తిరుపతి జిల్లా ఏర్పేడు మండల పరిధిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్)లో వైజాగ్‌కు చెందిన ఠాగూర్‌రెడ్డి, కేరళకు చెందిన అనుగ్రహ, రుషికా, అఖిల్, సుషేన్, భవ్యలు విద్యనభ్యసిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం వీరందరూ రెండు ద్విచక్రవాహనాలపై తిరుపతి నుంచి గండికోటకు బయలుదేరారు. ఈ క్రమంలో మధ్యాహ్నం చెన్నూరు మండల పరిధిలోని ఇర్కాన్ సర్కిల్ వద్ద వీరు ప్రయాణిస్తున్న ఒక బైక్‌ను లారీ ఢీకొంది. ఠాగూర్, అనుగ్రహ డివైడర్‌పై పడ్డారు. రోడ్డుపై పడిన రుషికా(23)పై లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి గురైన భారీ వాహనం కూడలి మధ్యలోనే నిలిపేయడంతో కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సీఐ చిన్నపెద్దయ్య, ఏఎస్సై శంకర్‌నాయక్‌లు ఘటనా స్థలానికి వచ్చి ట్రాఫిక్ లేకుండా చర్యలు తీసుకున్నారు. మృతురాలి కుటుంబసభ్యులకు సమాచారం అందజేశారు. తండ్రి మోహన్‌దాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రైలు నుంచి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

రాజంపేట గ్రామీణ: రాజంపేట మండలం హస్తవరం- నందలూరు మధ్య రైల్వే పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు శనివారం రైల్వే పోలీసులు తెలిపారు. ఉదయం 10 గంటల సమయంలో సమాచారం రావడంతో వారు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృత దేహాన్ని శవ పరీక్షల నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి 40 ఏళ్ల వయస్సు ఉండవచ్చుని.. ఎరుపు రంగు చలికోటు, బూడిద రంగు చొక్కా ధరించారని వివరించారు. ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెంది ఉండవచ్చని వారు అనుమానం వ్యక్తం చేశారు.

పదో తరగతి విద్యార్థి బలవన్మరణం

కలసపాడు, న్యూస్‌టుడే: అనారోగ్యంతో పాటు పరీక్షల ఒత్తిడి కారణంగా పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలసపాడు మండల పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల వివరాల మేరకు మండలంలోని ఓ గ్రామానికి చెందిన విద్యార్థి కలసపాడులోని ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. చదువుల్లో వెనకబడి ఉండటంతో పాటు కొంత కాలంగా అలర్జీతో బాధపడుతున్నాడు. పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతుండటంతో తల్లి బాగా చదువుకోవాలని సూచించింది. దాంతో ఒత్తిడి గురైన విద్యార్థి రాత్రి ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

విధి నిర్వహణలో ప్రాణాలొదిలిన ఆర్టీసీ డ్రైవర్

వి.ఆర్.మూర్తి (పాత చిత్రం)

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న కడపకు చెందిన వి.ఆర్.మూర్తి(56) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. విధి నిర్వహణలో భాగంగా ఆయన శనివారం ఉదయం డిపో గ్యారేజీ నుంచి బస్సును బయటకు తీసుకొస్తున్నారు. ఈ క్రమంలో మూర్తికి ఛాతిలో నొప్పి రావడంతో అక్కడే కుప్పకూలిపోయారు. గమనించిన తోటి ఉద్యోగులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతిపై డిపో మేనేజర్, కార్మిక సంఘాల నాయకులు సంతాపం తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

HEALTH & CARE

మనోహరి

Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్

0877-2222606 7337566382

CHEST PHYSICIAN

CARDIOLOGY

NEURO

సుధాకర్ న్యూరో కేర్

0877-2250600 9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro)

REAL ESTATE

LEASE

AGRICULTURE LANDS

JOBS

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

Reputed Putty Manufacturing Industry, Near Naidupet, Tirupati Dt. Requires 1.Chemist 3Numbers (B.Sc or M.Sc.) 2.Mechanical Fitters 2Members, 3. Supervisor 8Members, Any Degree, Min. Computer Knowledge and Comm. Skills, 4.Plant Head 10-15 Yrs. Experience in Cementitious Grinding Putty. 5.Forklift Driver -1 Number, 6. Mechanical Stores Incharge 1Number. Exp. 3 to 5Years, 7.Mechanical Engineer 1Number. Exp- 3 to 5Years © 91107 86113, 98660 13723. Email: sravan4895@gmail.com srinu.hr@rediffmail.com

Sri Medha CA Academy, Vijayawada requires M/F Hostel Wardens & JL's for Eco, Maths & Accounts. Qualification: Any Degree/ PG, Age: 25-40 Years. Salary upto ₹ 13K + Accommodation. 91542 10069.

DRIVERS

JCB/ LORRY/ TRACTOR డ్రైవింగ్ లైసెన్స్ ... Contact No: 92468 73222.

TOURS AND TRAVELS

గమనిక

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ. 330/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)
రాజంపేట: 9441872651
బద్వేలు గ్రామీణ: 8008573493

?: లక్ష్మీవారిపల్లెలో కోతుల బెడద ఎక్కువగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు**

✓: ఉన్నతాధికారులతో చర్చించి కోతులు తరలించే చర్యలు తీసుకుంటాం. - **వీరశేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి**

?: సంగసముద్రంలో రోడ్డుకిరువైపులా కంప చెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - **స్థానికులు**

✓: కంపచెట్లను తొలగించి ఇబ్బందులు లేకుండా చూస్తాం. - **విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, గోపవరం**

స్పందించారు.. పరిష్కరించారు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: శివరాత్రి సందర్భంగా హత్యారాల వద్ద బాహుదా నదిలో పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ప్రమాదం జరగకుండా అధికారులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది శివరాత్రి పండగ వస్తున్నా నది వద్ద రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో.. ఈ సమస్యపై 'ఈనాడు'లో శనివారం 'మునిగితే.. ఉత్సవాలు.. కనిపించని ఏర్పాట్లు' అన్న శీర్షిక కథనం ప్రచురితం అయ్యింది. స్పందించిన ఆలయ ఈవో సురేష్‌రెడ్డి ఆలయ నిధులతో బారికేడ్లు ఏర్పాటు చేయించారు.

16న రెవెన్యూ క్లినిక్

వీరబల్లి: మండల కేంద్రంలో ఈ నెల 16వ తేదీ సోమవారం రెవెన్యూ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఖాజావలి తెలిపారు. కార్యక్రమానికి రాజంపేట సబ్‌కలెక్టర్ హెచ్.ఎస్. భావన హాజరవుతారని వివరించారు. భూ సమస్యలు ఉన్నవారు అర్జీలతో వచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.

రాయితీపై మామిడి రైతులకు కవర్లు

రాజంపేట గ్రామీణ : రాజంపేట, సుండుపల్లె, పెనగలూరు మండలాల పరిధిలోని మామిడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై కవర్లు అందిస్తున్నట్లు రాజంపేట వ్యవసాయాధికారి సునీల్ శనివారం తెలిపారు. వీటి వినియోగంతో మామిడి కాయల నాణ్యత పెరగడంతో పాటు పురుగు, తెగుళ్లు ఆశించవని వెల్లడించారు. గరిష్ఠంగా 10 బ్యాగుల ఇస్తామని, ఒక బ్యాగులో 8వేల వరకు కవర్లు ఉంటాయని చెప్పారు.

రాజంపేట

•రాజంపేట • బద్వేలు

భక్తులకు ఇబ్బంది లేకుండా ఉత్సవ ఏర్పాట్లు

గోపవరం న్యూస్‌టుడే: శివరాత్రి సందర్భంగా మల్లెంకొండకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్ అధికారులను సూచించారు. శనివారం మల్లెంకొండలో ఆయన పర్యటించారు. ప్రధానంగా రోడ్లు, రవాణా, తాగునీరు, మరుగుదొడ్లు, అన్నదాన సత్రాల వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సమావేశమై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆర్టీసీ డీఎం నిరంజన్, ఎక్సైజ్ సీఐ సీతారామిరెడ్డి, ఏపీఎంఐపీ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, పోలీస్, రెవెన్యూ, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రమోహన్, అధికారులు

అగ్ని రాజుకుంటే అంతే సంగతులు

బద్వేలు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ఏటా అగ్ని ప్రమాదాలు పెరుగుతూ ఉన్నాయి. ఆస్తి, ప్రాణ నష్టం తీవ్రంగా జరుగుతోంది. అలాంటి ప్రమాదాల నివారణకు బద్వేలు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన అగ్ని మాపక కేంద్రాలను పలు సమస్యలు వేధిస్తున్నాయి. వచ్చే వేసవి దృష్ట్యా అయినా ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వర్షాలకు ఉరుస్తున్న బద్వేలు అగ్నిమాపక కార్యాలయం

నియోజకవర్గ వివరాలు ఇలా..

అగ్నిమాపక కేంద్రాలు : బద్వేలు, పోరుమామిళ్ల

మండలాలు: 8

ఆరేళ్లలో జరిగిన ప్రమాదాలు: 261

ఆస్తి నష్టం విలువ: సుమారు రూ. 3,46,18,000

ఇదీ పరిస్థితి..

నియోజకవర్గంలో బద్వేలు, పోరుమామిళ్లలో అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయి. వాటి పరిధిలో బద్వేలు, అట్లూరు, గోపవరం, బి.కోడూరు, పోరుమామిళ్ల, కాశినాయన, బ్రహ్మంగారిమఠం, కలసపాడు మండలాలు ఉన్నాయి. ప్రధానంగా రెండు కేంద్రాలను ఆరేళ్లుగా సిబ్బంది కొరత వేధిస్తోంది. ఒక్కొక్క ఫైర్ స్టేషన్‌లో ఫైర్ ఆఫీసర్‌తో పాటు 16 మంది సిబ్బంది ఉండాలి. కానీ, బద్వేలులో ఏడు మంది డ్రైవర్లకు గాను నలుగురే ఉన్నారు. అలాగే అగ్ని మాపక వాహనం నిలిపే భవనం వర్షానికి ఉరుస్తోంది. దాంతో వాహనం తడిసి పాడవుతోంది. బద్వేలు- కడప ప్రధాన రహదారి నుంచి అగ్నిమాపక కార్యాలయం వచ్చేందుకు రహదారి లేదు. వర్షం వస్తే ఉన్న మట్టి రోడ్డు బురదమయంగా మారుతోంది. దాంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. స్థానిక ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారు. పోరుమామిళ్లలోని కేంద్రంలోనూ సిబ్బంది కొరత ఉంది. ఏడుగురు డ్రైవర్లకు గాను అయిదుగురే ఉన్నారు.

నివేదికలు పంపాం..

బద్వేలు, పోరుమామిళ్ల అగ్ని మాపక కేంద్రాల్లో నెలకొన్న సిబ్బంది కొరత, తదితర సమస్యలపై ప్రభుత్వానికి నివేదికలు పంపించాం. అనుమతులు రాగానే తగు చర్యలు తీసుకుంటాం.
- చంద్రుడు, నజీర్, ఫైర్ ఆఫీసర్లు

డ్రగ్స్ మాఫియాను అరికట్టాలని నిరసన

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేసే మెడికల్ డ్రగ్స్ మాఫియాను అరికట్టాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరశేఖర్ అన్నారు. స్థానిక ఆర్టీసీ కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులతో కలిసి నిరసన తెలిపారు. డ్రగ్స్ నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. వీటి నియంత్రణకు పాలక ప్రభుత్వాలు చొరవ చూపాలని కోరారు. నాయకులు మస్తాన్, బాలు, రమణ, వెంకటరమణ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

శివాజీ చరిత్రపై వ్యాసరచన పోటీలు

వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వాహకులు సుబ్బారెడ్డి, శ్రీనివాసులరెడ్డి తెలిపారు. పట్టణంలోని వివిధ పాఠశాలల్లో శనివారం విద్యార్థులకు శివాజీ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి శివాజీ జయంతి రోజున బహుమతులు ప్రదానం చేస్తామని వివరించారు. వంశీ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఇక్కడ ప్రమాదాలు ఆగేటులేవు

నిలువునా చీలి ప్రమాదకరంగా ఉన్న ఈ గేటు గోడ మండల పరిషత్తు కార్యాలయ సముదాయ ప్రధాన ద్వారం. కొన్ని నెలలుగా పడిపోయే స్థితిలో దర్శనమిస్తుండటంతో అటుగా వెళ్లే వారు, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు రాకపోకలు సాగిస్తున్నారు కానీ, చర్యలు తీసుకోవడం లేదు. ఉన్నతాధికారులైన స్పందించాల్సిన అవసరం ఉంది. **-న్యూస్‌టుడే, అట్లూరు**

ఈ మార్గంలో జరభద్రం

బద్వేలు-నెల్లూరు జాతీయ రహదారిపై స్టేట్ బ్యాంకు సమీపంలో సుమారు వంద మీటర్ల మేర రోడ్డు అధ్వానంగా మారింది. గుంతలు పడి రాకపోకలకు ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. ఇప్పటికే ఇక్కడ పలువురు అదుపుతప్పి గాయాల పాలయ్యారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు విన్నవిస్తున్నారు. ఈ విషయమై ర.భ శాఖ డీఈఈ సలీం మాట్లాడుతూ మరమ్మతులు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, బద్వేలు**

చందాలతో మట్టి రోడ్డు ఏర్పాటు

సుండుపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని చింతలయ్యగారిపల్లిలోని ప్రసన్న సిద్దేశ్వర ఆలయానికి వెళ్లే భక్తుల కోసం నిర్వాహకులు శనివారం మట్టిరోడ్డును ఏర్పాటు చేశారు. ఆలయానికి వెళ్లాలంటే బహుదా నదిని దాటాల్సి వస్తోందని ఈ క్రమంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చందాలు సేకరించి ఈ పనులు చేపడుతున్నారు. వాహనాలు వచ్చేందుకు వీలుగా నీరు వెళ్లే ప్రాంతంలో కొన్ని సిమెంటు పైపులు వేసి మట్టిని తోలారు. రానున్న శివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో భక్తులు ఇబ్బందులు పడకుండా ఈ తాత్కాలిక రహదారిని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

నులిపురుగుల నివారణ దినోత్సవ జయప్రదానికి పిలుపు

కలసపాడు, న్యూస్‌టుడే: మండలంలో ఈ నెల 17న నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి సాయితేజ, ఎంఈవోలు మస్తాన్‌వలి, ప్రేమసాగర్ పిలుపునిచ్చారు. స్థానిక విద్యావనరుల కేంద్రం వద్ద శనివారం గోడపత్రాలను ఆవిష్కరించారు. మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లోని 5737 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మందు ఇస్తారని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. సామాజిక ఆరోగ్య అధికారి వెంకటసుబ్బమ్మ, హెల్త్‌అసిస్టెంట్లు రామతీర్థం, లక్ష్మీదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కోదండ రాముడి అభిషేకం నయనానందకరం

పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట రామాలయంలో వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శనివారం అభిషేకం క్రతువు నయనానందకరంగా సాగింది. ఈ సందర్భంగా దాశరథికి ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్ పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామివారిని పవిత్ర జలాలు, పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, సుగంధ ద్రవ్యాలు, చందనం లేపనంతో అర్చకులు శాస్త్రోక్తంగా అభిషేకించారు. అనంతరం మూలవరులను పట్టువస్త్రాలు, పుష్పమాలికలు, ఆభరణాలతో సుందరంగా అలంకరించారు.

నియోజకవర్గ సమస్యలపై మంత్రికి వినతి

రాజంపేట, న్యూస్‌టుడే: మంగళగిరి క్యాంపు కార్యాలయంలో శనివారం జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సవితను రాజంపేట తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్‌మోహన్‌రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి పనులను ఆమె దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.

మంత్రితో మాట్లాడుతున్న చమర్తి

చేప పిల్లలను వదులుతున్న సాగునీటి సంఘం అధ్యక్షుడు గంగిరెడ్డి, మత్స్యకారులు

గంగపుత్రుల జీవన భద్రతకు భరోసా

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: చేపల ఉత్పత్తితోనే గంగపుత్రుల జీవన భద్రతకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఒంటిమిట్ట చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు గంగిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కైకలూరు నుంచి తెప్పించిన వివిధ రకాల చేప పిల్లలను స్థానిక చెరువులో శనివారం వారు వదిలారు. మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు యనాదయ్య, కార్యదర్శి నరసయ్య, సభ్యులు పిచ్చయ్య, లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

అబాకస్ పోటీల్లో విద్యార్థుల సత్తా

సుండుపల్లి, న్యూస్‌టుడే: విజయవాడలో శనివారం నిర్వహించిన అబాకస్, వేదిక్ మాథ్స్ రాష్ట్ర స్థాయి పోటీల్లో వశిష్ఠ-చైతన్య పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. జూనియర్ లెవెల్-1లో సిద్ధార్థగౌడ్, జూనియర్ లెవెల్-3 విజువలైజేషన్‌లో నిహారిక ప్రథమ స్థానంలో నిలిచారు. వివిధ విభాగాల్లో నాగసహస్ర, ఎస్. ఐమాన్, జి.హరికృష్ణ, జి.నాగప్రతాప్, ఎస్. భవ్యద రెండో ర్యాంకు, జి.విహాన్, ఎన్.విజయకుమార్‌రాజు, ఎస్. అప్సియ, జి.లహరి మూడో ర్యాంకును సాధించారు. గెలుపొందిన విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టరు డా. కె. రెడ్డెయ్యరాజు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో హరిచరణ్, పవన్, కేశవజనార్దన్, పి.వి.రమణారెడ్డి, నాగార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

రాజంపేట: పూజలందుకుంటున్న అంజనీపుత్రుడు

బద్వేలు : అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

రాజంపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకాలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి తమలపాకు పూజ చేసి మంగళ హారతులు ఇచ్చారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

- పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం భక్తులు విష్ణుసహస్రనామ పారాయణం చేశారు. అనంతరం శ్రీకృష్ణపరమాత్మునికి ప్రత్యేక పూజలు చేశారు.

బద్వేలు గ్రామీణ : బద్వేలు పురపాలికలోని వల్లెలవారిపల్లె గ్రామంలో వెలసిన లక్ష్మీ నరసింహస్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవారికి విభూధి, గంధంతో అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు.

సూర్యప్రభ వాహనంపై త్రేతేశ్వరుడు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: హత్యరాల త్రేతేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. అలాగే మహా శివరాత్రి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

పీఆర్సీకు నిధులు కేటాయించకపోవడం దారుణం

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే 12వ పీఆర్సీ చెల్లింపులకు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చేయలేదని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ అన్నారు. పీఆర్సీపై కనీస ప్రస్తావన చేయక పోవడం పట్ల యూటీఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉద్యోగులకు రూ.1100 కోట్ల బకాయిలు చెల్లించామని, కాగిత రహిత పెన్షన్‌పై ఈహెచ్ఎస్ కమిటీ వేశామని గొప్పగా చెప్పడం దారుణమని విమర్శించారు.

విధ్వంసం నుంచి వికాసం దిశగా బడ్జెట్

వీరబల్లి, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏపీ ప్రభుత్వం వికాసం దిశగా వెళుతోందని తెదేపా మండల అధ్యక్షులు భానుగోపాల్‌రాజు అన్నారు. ఆ లక్ష్యంతోనే రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. అన్నివర్గాల సంక్షేమానికి, అభివృద్ధి పనులకు ప్రాధాన్యమిచ్చారని వివరించారు.

తొలగించిన నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధ, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తదితరులు

ఇంటి నిర్మాణాలు కూల్చడం అన్యాయం

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: పురపాలికలోని పేద మహిళల ఇంటి నిర్మాణాలను కూటమి ప్రభుత్వం తొలగించడం అన్యాయమని ఎమ్మెల్యే సుధ, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి అన్నారు. శనివారం గుంతపల్లెలో తొలగించిన నిర్మాణాలను వారు పరిశీలించి బాధితులతో మాట్లాడారు. 2000వ సంవత్సరంలో పేద మహిళలకు పట్టాలు ఇచ్చారని.. వాటిని ఇప్పుడు రద్దు చేయడం దారుణమని అన్నారు. పురపాలిక ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మైదానాలిలా.. ఆటలెలా!

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతోపాటు ఆటలూ ఎంతో ముఖ్యం. అవి వారికి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి. అలాంటి ఆటలకు సరైన క్రీడా మైదానాలు లేక నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే మండల, జిల్లా స్థాయి క్రీడల్లో రాణిస్తున్నారు. అన్ని వసతులూ కల్పిస్తే మరింత ప్రతిభ చాటే అవకాశం ఉంది.

సుమారు 25 పాఠశాలల్లో.. బద్వేలు నియోజకవర్గంలో 42 జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు ఉండగా.. వాటిల్లో సుమారు 9000 మంది విద్యార్థులు చదువుతున్నారు. 25 పాఠశాలలకు సరైన మైదానాలు లేవు. ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రోత్సాహం కల్పిస్తుంది. నియోజకవర్గంలోని పలువురు విద్యార్థులు వివిధ ఆటల పోటీల్లో జిల్లా, రాష్ట్రస్థాయి వరకూ వెళ్తున్నారు. ఇంకాస్త సాధన చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. బద్వేలులోని చాలా పాఠశాలల్లో మైదానాలు గుంతలమయంగా ఉన్నాయి. పోరుమామిళ్ల మండలంలోని టేకూరుపేట, కవలకుంట్ల పాఠశాలల మైదానంలో మధ్యలో విద్యుత్తు స్తంభాలు ఉన్నాయి. సిద్దవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మైదానానికి రక్షణ గోడ లేదు. గానుగపెంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు సరైన స్థలం లేదు. పోరుమామిళ్ల, వెంకటాపురం జడ్పీ పాఠశాలకు తక్కువ మైదానం ఉంది. ఉపాధి హామీ పథకంలో మైదానాల అభివృద్ధికి నిధులు కేటాయించి.. బాగు చేయిస్తే ఉపయోగకరంగా ఉంటుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

సిద్దవరంలో ముళ్లతీగ కంచెతో ఉన్న మైదానం

జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తాం..

పాఠశాలల మైదానాల దుస్థితిపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. నిధులు కేటాయిస్తే ఆటల కోర్టుల ఏర్పాటు, మరమ్మతులు చేపడతాం. **- వెంకటయ్య, ఎంఈవో, పోరుమామిళ్ల**

విస్తరణ చేపట్టక.. అభివృద్ధికి నోచుకోక

20 ఏళ్లుగా ఇరుకైన రహదారులతో ఇబ్బందులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలో గత 20 ఏళ్లుగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టక అభివృద్ధి ముందుకు సాగడం లేదు. గత కొన్నేళ్లుగా కాగితాలకే పరిమితమైంది. పట్టణంలో రోజు రోజుకు జనాభా, వాహన రద్దీ పెరుగుతున్నా రహదారులు మాత్రం అధ్వానంగానే ఉన్నాయి. ఇరుకైన రోడ్ల మధ్య పట్టణ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గత అయిదేళ్లుగా పురపాలక సంఘం సర్వ సభ్య సమావేశంలో పనులు చేపట్టాలని తీర్మానాలు చేస్తున్నారు. అయితే ఆ తర్వాత వాటి గురించి ఊసేఎత్తడం లేదు. దీంతో గత 20 ఏళ్లుగా ఒక్కడుగు కూడా ముందుకు సాగడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మార్కెట్ వద్ద వాహనదారుల ఇబ్బందులు

పురపాలక వార్డుల సంఖ్య	పట్టణ జనాభా సుమారు	వాహనాల సంఖ్య సుమారు	విస్తరణ చేపట్టాల్సింది
29	80 వేలు	7 వేలు	6 కిలో మీటర్లు

రాజకీయ గ్రహణం..

పట్టణంలో మన్నూరు నుంచి మార్కెట్ వరకు దాదాపు రెండు కిలోమీటర్లు రోడ్డు విస్తరణ పనులు 19 సంవత్సరాల కిందట జరిగింది. పురపాలక పరిధిలోని మార్కెట్ నుంచి పాత బస్టాండ్ వరకు రాజకీయ నేతల ఇళ్లు, ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు ఉండడంతో ఓట్లు కోల్పోతామనే భయంతో రోడ్డు విస్తరణ పనులు చేయడం వదిలేశారు. ప్రజల ఇబ్బందులను పరిష్కరించాల్సిన రాజకీయ నేతలే విస్తరణ పనులు జరగకుండా అడ్డుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి.

- **ప్రణాళికలకే పరిమితం :** ప్రతి సంవత్సరం రోడ్డు విస్తరణ, మార్కెట్ అభివృద్ధి, సీసీ రోడ్లు, డ్రైనేజీ ఇలా పలు రకాల పనుల పేరుతో రూ. 100 కోట్ల డీపీఆర్‌ను గత మూడు సంవత్సరాల కిందట సిద్ధం చేశారు. అయితే ఇందులో ఒక చిన్న పని కూడా చేయకుండా గాలికొదిలేశారు.

- పట్టణం పరిధిలో ఉన్న ప్రధాన రహదారులు రోడ్లు భవనాల శాఖ పరిధిలో ఉన్నాయి. విస్తరణ పనులు ఎందుకు జరగలేదో, పూర్తి వివరాలు తెలుసుకుంటాం. పురపాలక కమిషనర్‌గా రాజంపేటకు వచ్చి కేవలం నెల రోజులు అయింది. ఈ రోడ్డు విస్తరణ పనులపై స్థానిక అధికారులతో మాట్లాడి, ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకుంటాం. **- లక్ష్మీనారాయణ, పురపాలక కమిషనర్, రాజంపేట**

(c) eenadu

శనగకు దళారులే చెద పురుగులు

రింగాల, వేముల, రాజుపాళెం, న్యూస్‌టుడే: రబీలో సాగు చేసిన శనగ పంటలో వాతావరణ అనుకూలతతో మంచి దిగుబడులు చేతికందినా.. దళారుల తీరుతో అన్నదాతల్లో దిగులు నెలకొంది. వ్యాపారులు ప్రభుత్వ మద్దతు ధర కన్నా తక్కువగా అడుగుతుండటం, తరుగు పేరుతో అధిక కిలోలు తీస్తుండటంతో వారు ఆందోళన చెందుతున్నారు. తీవ్రంగా నష్టం వస్తుందని.. ప్రభుత్వమైనా స్పందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం

జిల్లాలో కందులు, మినుములు మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం. శనగల కొనుగోలుకు ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే కొనుగోలు ప్రారంభిస్తాం. - పరిమళ జ్యోతి, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజరు

జిల్లాలో సుమారు 2 లక్షల ఎకరాల్లో శనగ పంట సాగైంది. కలుపుతీత, ఎరువులు, మందుల పిచికారీ తదితర వాటికి ఎకరాకు రూ.40 వేల వరకు ఖర్చు చేశారు. గత ఏడాది నవంబరు, డిసెంబరులో ముందు వరదలతో సగటున 8 క్వింటాళ్ల దిగుబడులు వచ్చాయి.

క్వింటా రూ.5 వేలతో కొనుగోలు

ప్రభుత్వ మద్దతు ధర రూ.5875 ఉంది. కానీ వ్యాపారులు మాత్రం క్వింటా రూ.5 వేలతో కొనుగోలు చేస్తున్నారు. తరుగు పేరుతో 4 కిలోలు తీసేస్తున్నారు. పెట్టుబడులు కూడా రావని, ప్రభుత్వం మద్దతు ధరతో శనగలు కొనుగోలు చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

ఆయుష్ విభాగం భవన నిర్మాణానికి భూమి పూజ

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి ఆవరణలో ప్రత్యేక ఆయుష్ విభాగ భవనం నిర్మించేందుకు రాయలసీమ ఆర్‌డీడీ డాక్టర్ కుమార్ బాబు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్‌బాబు, అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేల్ శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్‌తో కలిసి శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కుమార్ బాబు మాట్లాడుతూ.. సంప్రదాయ వైద్య సేవలు ఆయుర్వేదం, హోమియోపతి, యునానిలను మెరుగు పరచడంలో భాగంగా రూ.50 లక్షల వ్యయంతో ప్రభుత్వం ఈ భవనాన్ని ఏర్పాటు చేస్తోందన్నారు. అల్లోపతి కార్పొరేట్ వైద్యం పెరిగిపోతున్న నేపథ్యంలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆయుష్ వైద్యాన్ని అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యాధికారి అపర్ణ, ఆసుపత్రి వైద్యులు రూపానంద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డీడీ కుమార్‌బాబు, పక్కన అధికారులు, నాయకులు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ఆర్యవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఆర్యవైశ్య అవివాహిత వధువరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు అతిపెద్ద వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ఆర్యవైశ్య అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, ఫిబ్రవరి 15న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్షన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను పోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

బ్రహ్మంగారిమఠంలో మహాశివరాత్రి మహోత్సవాలు ప్రారంభం

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం, జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి అమ్మవారి మఠంలో శనివారం మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జన్యాద శివాద్య, పడకంచల వెంకటవారులు, పోలేపల్లి రామబ్రహ్మం బృందం ఆధ్వర్యంలో వేడుకగా ప్రారంభమయ్యాయి. మఠాలను విద్యుత్తు దీపాలతో, చలువ పందిళ్లతో అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మఠాధిపతులు వీరభద్ర

విద్యుత్తు కాంతుల్లో వీరబ్రహ్మేంద్రస్వామి మఠం

వెంకటాద్రిస్వామి, వీరశివకుమారస్వామి పర్యవేక్షిస్తున్నారు. ఉదయం వీరబ్రహ్మేంద్ర సుప్రభాతం, నామసంకీర్తన, అభిషేకాలు, సహస్ర నామార్చనలు చేశారు. ఆదివారం వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం, ఈశ్వరీదేవి అమ్మవారి మఠంలో శ్రీ పార్వతీసమేతేశ్వర కల్యాణం నిర్వహిస్తున్నట్లు మేనేజర్ ఈశ్వరయ్యాచారి, ఈవో జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు.

శివపార్వతుల కల్యాణం నేడు

కొండాపురం: మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం బాలప్పకోనలో శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు మిట్టా భాస్కర్‌రెడ్డి శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు వేద పండితులు జానకీరామస్వామి, జగన్‌స్వామి ఆధ్వర్యంలో వైభవంగా కల్యాణం జరుగుతుందన్నారు.

గజవాహనంపై వీరభద్రుడి ఊరేగింపు

చాపాడు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అల్లాడుపల్లె వీరభద్రస్వామి గజవాహనంపై దర్శనమిచ్చారు. శనివారం సాయంత్రం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి పల్లకిలు మోసేందుకు ఉత్సాహం చూపారు. కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి.

గజవాహనంపై భద్రకాళిమాత సమేత వీరభద్రస్వామి

అక్రమ వసూళ్లు ఆపకుంటే మున్సిపాలిటీని ముట్టడిస్తాం

మాట్లాడుతున్న కోనేటి ప్రదీప్‌రెడ్డి, పాలెం కిరణ్‌కుమార్, పక్కన వ్యాపారులు

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణంలో గేట్ పేరుతో ఎలాంటి రసీదులు ఇవ్వకుండానే కొందరు వ్యక్తులు ఒక్కో చికెన్ దుకాణం నుంచి నెలకు రూ.1500 అక్రమంగా వసూలు చేస్తున్నారని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్‌రెడ్డి ఆరోపించారు. పురపాలికలో టెండర్ దక్కించుకున్నామని కొందరు వ్యక్తులు తమ వద్ద నుంచి అక్రమంగా, దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారని న్యాయం చేయాలని చికెన్ దుకాణదారులు శనివారం ప్రదీప్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి నెల 300 దుకాణాల నుంచి దాదాపు రూ.4 లక్షలు వసూలు చేస్తున్నారని అది ఎవరికి చెందుతోందని ప్రశ్నించారు. చర్యలు తీసుకోవాల్సిన పురపాలిక అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రొద్దుటూరు దృష్టికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. అక్రమ వసూళ్లను కట్టడి చేయకపోతే పురపాలిక కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం భాజపా పట్టణాధ్యక్షుడు-2 పాలెం కిరణ్‌కుమార్ మాట్లాడుతూ చికెన్ దుకాణదారులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. నాయకులు మురళీరెడ్డి, గురుప్రసాద్, రవిశంకర్, గురురాజేష్ పాల్గొన్నారు.

స్పందించారు.. పరిష్కరించారు

◆ ప్రొద్దుటూరు పట్టణం నామాలవారి వీధిలో ఆశ్రమం వద్ద వీధిదీపం వెలగలేదని శుక్రవారం సమస్య ప్రస్తావించింది. ఎస్ఈ సురేంద్రనాథరెడ్డి స్పందించి దీపం వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

◆ స్థానిక సూపర్‌బజారువీధిలో రామాలయం ప్రధాన వీధిలో మురుగుకాలువల్లో పూడిక తొలగించలేదని సమస్య ప్రస్తావించడంతో పారిశుద్ధ్య అధికారి నూర్‌బాషా కార్మికులతో పూడికతీత పనులు చేపట్టారు.

◆ పట్టణంలోని బురుజుమందుతుడిలో దర్గా ఎదురుగా ఉన్న వీధిలో పలు రోజుల నుంచి పూడిక తొలగించలేదని ప్రస్తావించడంతో పూడిక తొలగించి పారిశుద్ధ్య అధికారి చర్యలు చేపట్టారు. -న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

సమస్యలు పరిష్కరించకుండా మాస్టర్ ప్లానా?

ఎర్రగుంట్ల: పట్టణంలో సమస్యలు పరిష్కరించకుండా మాస్టర్‌ప్లాన్ ఏర్పాటుతో ఉపయోగంలేని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వర్షాలు పడితే వీధుల్లో మోకాళ్లలోతు నీరు నిలుస్తాయన్నారు.

వాలిన స్తంభాలు.. ప్రమాదాలకు సంకేతాలు

చాపాడు మండలం కుచ్చుపాపలోని పొలాల్లో 11 కేవీ విద్యుత్తు స్తంభాలు వాలిపోయి ప్రమాదకరంగా వున్నాయి. స్తంభాలు ఒరిగిపోవడంతో తీగలు రైతులకు తగిలేలా కిందకు జారాయి. స్తంభాలు ఒకదాని బరువుకు మరొకటి విరిగిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అధికారులు సరిచేయాలని రైతులు కోరుతున్నారు. -ఈనాడు, కడప

పట్టించుకోకుంటే ప్రమాదాలే..!

జమ్మలమడుగు - ముద్దనూరు ప్రధాన రహదారిలోని చిటిమిటిచింతల గ్రామ సమీపంలో ఆవులు వాహనదారులను భయపెడుతున్నాయి. మందల కొద్ది ఆవులు మూకుమ్మడిగా రాత్రింబవళ్లు రహదారులపై తిరుగుతూ ఇబ్బందులకు గురిచేయడంతో బెంబేలెత్తుతున్నారు. రాత్రిళ్లు వాహన చోదకులకు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. -న్యూస్‌టుడే, జమ్మలమడుగు గ్రామీణ

నడిదారిలో గొయ్యి.. ఏమారితే ప్రమాదమోయి

మైదుకూరు పట్టణంలో గాంధీనగర్‌లో తాగునీటి పైపులైను కోసం వీధి మధ్యలో తవ్విన ప్రాంతాన్ని సక్రమంగా పూడ్చక పోవడంతో గొయ్యిలా మారింది. రాకపోకలకు స్థానికులు సమస్యను ఎదుర్కొంటున్నారు. వాహనదారులు భయపడిపోతున్నారు. తవ్విన ప్రాంతంలో మట్టితో నింపి రాకపోకలకు వీలుగా వీధిని పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, మైదుకూరు

చుట్టేస్తున్న నిర్లక్ష్యం

దువ్వూరు మండలం మనేరాంపల్లె వద్ద రహదారి పక్కనే పొలంలో విద్యుత్తు నియంత్రికను తీగజాతి మొక్క చుట్టేస్తోంది. పక్కనే పచ్చని పైరు. పొలానికి నీరు అందించే సమయంలో ప్రమాదం పొంచి ఉంది. ప్రమాదకరంగా మారుతున్న విద్యుత్తు నియంత్రికలు, ఒరిగిపోతున్న విద్యుత్తు స్తంభాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. -న్యూస్‌టుడే, మైదుకూరు, దువ్వూరు

పనిచేయని దీపం.. వాహనదారులూ అప్రమత్తం

మైదుకూరు సమీపంలో హుబ్లి-కృష్ణపట్నం రహదారిపై సర్వీస్‌రోడ్డు ముగింపు ప్రాంతంలో వాహనదారులను అప్రమత్తం చేస్తూ రెండుచోట్ల సోలార్ బ్లింకర్లను ఏర్పాటు చేశారు. వీటిలో ఒకటి ఒకటి పని చేయడం లేదు. సూచిక పునరుద్ధరణకు అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. -న్యూస్‌టుడే, మైదుకూరు

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్‌ట్రేడింగ్ కం. ✆ 7382114647.

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు?
ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపీ, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA
MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS
CONSULTANT UROLOGIST & ANDROLOGIST

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606
7337556382

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

CARDIOLOGY

డా॥సి.వెంకటరమణ, M.D., D.M., (కార్డియాలజి) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స ఇ.సి.జి. 2D & కలర్ డాప్లర్, చిన్నపిల్లలు గుండె స్కానింగ్, పేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, 24 గం.లు ఇంటెన్సివ్‌కేర్ స్త్రీ వైద్యనిపుణులు డా॥ఆర్.నిరుపమ MBBS, D.G.O. (24 గం.లు ఎమర్జెన్సీ, ICU, Cathalab CTOT OT, అడ్వాన్స్‌డ్ సర్జికల్, లేబర్‌రూమ్ కలదు.) Dr. ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Types of ఇన్సూరెన్స్ కలవు. APSPDCL, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఎంబర్స్‌మెంట్ కలదు. వెంకటరమణ హార్ట్ & మెటర్నిటి హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 0877-2258183, 94901 09100.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి
★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
★ నరములు, కండరముల జబ్బులు
★ మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
★ తల, కాళ్లు చేతులు వణుకుట
★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు
MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro). 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 330/- మాత్రమే
Contact:
KDP: 9989997626, 8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర: 9399955545.

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 98485 31544. bit.ly/4rMldEv

AGRICULTURE LANDS

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

JOBS

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanuctb@gmail.com

Reputed Putty Manufacturing Industry, Near Naidupet, Tirupati Dt. Requires 1.Chemist 3Numbers (B.Sc. or M.Sc.) 2.Mechanical Fitters 2Members, 3. Supervisor 8Members, Any Degree, Min. Computer Knowledge and Comm. Skills, 4.Plant Head 10-15 Yrs. Experience in Cement& Grinding Putty, 5.Forklift Driver -1 Number, 6. Mechanical Stores Incharge 1Number. Exp.3 to 5Years, 7.Mechanical Engineer 1Number. Exp- 3 to 5Years ✆ 91107 86113, 98660 13723. Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్

Sri Medha CA Academy, Vijayawada requires M/F Hostel Wardens & JL's for Eco, Maths & Accounts. Qualification: Any Degree/ PG, Age: 25-40 Years. Salary upto ₹ 13K + Accommodation. 91542 10069.

అగ్రికల్చర్ షోరూం నందు పని చేయుటకు సేల్స్ కో-ఆర్డినేటర్, సర్వీస్ కో-ఆర్డినేటర్, డ్రైవర్ కావలెను. info@cmfeai.com

కొలిమిగుండాల, పట్నికోట UTCL వద్ద స్థలం కావలెను. ఎలక్ట్రీషియన్ ఆం.ప్ర లైసెన్స్‌హోల్డర్, ఇంజనీర్స్, మెకానికల్/ BE, డిప్లొమా ITI ఫిటర్స్. సంప్ర: 9573049515, 9342042576.

త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K to 20K. ✆ 96404 00073, 98485 71888.

ప్రముఖ కంపెనీ నందు పని చేయుటకు సేల్స్ ప్రమోటర్స్ కావలెను. బైక్, 5G మొబైల్ ఫోన్ ఉండవలెను. క్వాలిఫికేషన్: డిగ్రీ. ✆ 9030919155, 7674929147.

ప్రొద్దుటూరు శ్రీ వాసవి పారా మెడికల్ కాలేజి నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qua: డిగ్రీ సెల్: 8341041767, 9885837730.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్సును/పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 8520980099, 8520874499

DRIVERS

JCB/ LORRY/ TRACTOR డ్రైవింగ్ లైసెన్స్ మరియు అనుభవము కలిగిన డ్రైవర్లు కావలెను. Contact No: 92468 73222.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునాది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమర్‌నాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గ టూర్స్. ✆ 94901 19768

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటీ డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కొత్తపల్లె కాలువపై ఆక్రమిత కట్టడాల తొలగింపు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక ఎన్జీవో కాలనీ మలుపు వద్ద వంతెన సమీపంలోని కొత్తపల్లె కాలువ స్థలంలోని ఆక్రమిత కట్టడాల తొలగింపు పనులను సర్పంచి శివచంద్రారెడ్డి శనివారం పర్యవేక్షించారు. ఆక్రమణలు కారణంగా కుంచించుకుపోవడంతో మురుగు, వ్యర్థాల నిల్వతో అధ్వాన పారిశుద్ధ్యంపై ప్రజలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీంతో 15 అడుగుల వెడల్పుతో కాంక్రీటు కాలువ ఏర్పాటుకు ఆక్రమిత కట్టడాలను యంత్రం ద్వారా కూల్చివేత పనులు చేపట్టారు. మురుగుపారుదలకు అడ్డుగా ఉన్న ఆక్రమణలను పూర్తిగా తొలగిస్తున్నట్లు సర్పంచి తెలిపారు.

ఎన్జీవో కాలనీలో నిర్మాణాలు తొలగిస్తున్న యంత్రం

ఔషధ కంపెనీల దోపిడీ అరికట్టాలని ధర్నా

తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నకిలీ మందులను తయారీ చేస్తున్న ఔషధ కంపెనీల దోపిడీ అడ్డుకోవాలని సీపీఐ నాయకులు డిమాండు చేశారు. శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేపట్టినట్లు వారు తెలిపారు. తాత్కాలిక ఉపశమనం సాకుతో నాసికరం మందుల తయారీతో పాటు లాబీయింగ్ ద్వారా ఎమ్మార్పీఎస్ ధరలకే మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు విమర్శించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్న కంపెనీలపై చర్యలు చేపట్టాలన్నారు. నాయకులు రామయ్య, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో సంత ప్రారంభం

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని మార్కెట్ యార్డులో గొర్రెలు, బర్రెలు, కోళ్లు తదితర జీవాలకు సంబంధించిన సంతను కొండాపురం మండల కూటమి బాధ్యుడు చదిపిరాళ్ల శివనారాయణ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శివనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎర్రగుంట్ల ఏఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జీవాల సంతను చుట్టు పక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పురపాలక సంఘం ఛైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, కూటమి మండల ఇన్‌ఛార్జి మధుసూదన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సంత ప్రారంభోత్సవంలో చదిపిరాళ్ల శివనారాయణ రెడ్డి, తదితరులు

స్వర్ణ నంది పురస్కారానికి ఎంపిక

దువ్వూరు: దువ్వూరు వినాయక ఫౌండేషన్ ఛైర్మన్ డి.గోపాలకృష్ణయ్య స్వర్ణ నంది పురస్కారానికి ఎంపికయ్యారు. ఆదర్శ కళా నిలయం ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశేష సేవలు చేస్తున్న వారికి ప్రదానం చేస్తున్న పురస్కారాల్లో భాగంగా ఈయనకు అవకాశం లభించింది. ఈ నెల 22వ తేదీన హైదరాబాద్‌లో పురస్కారం అందుకోనున్నట్లు తెలిపారు.



సీపీఐ ప్రొద్దుటూరు పట్టణ కార్యవర్గం ఎంపిక

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: సీపీఐ ప్రొద్దుటూరు పట్టణం అధ్యక్ష, కార్యదర్శులుగా పి.వసంత రావు, నాగలాపురం నిర్మలను ఆ పార్టీ కార్యాలయంలో శనివారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈమేరకు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు తెలిపారు.



అధ్యక్ష, కార్యదర్శులు వసంతరావు, నిర్మల

పుల్వామా అమరులకు నివాళులు

మైదుకూరు, న్యూస్‌టుడే : పుల్వామా దాడిలో వీరమరణం పొందిన సైనికుల చిత్రపటానికి శనివారం స్థానిక ఉన్నత పాఠశాలలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు దేశానికి సేవ చేయాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు శేషారెడ్డి, సిద్దయ్యలను సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇలియాస్ అహ్మద్, ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు రాముడు, ఎస్టీయూ నాయకుడు గోశెట్టి రామమోహన్, రచయిత తవ్వా ఓబులరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు రామ్‌నాయక్, సేవా సమితి ప్రతినిధులు వాగ్దానం శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బేల్దారీ మృతి

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: జమ్మలమడుగు - ముద్దనూరు ప్రధాన రహదారిలోని కొత్తరోడ్డు సమీపంలో శనివారం రాత్రి ద్విచక్రవాహనం - లారీ ఢీ కొనడంతో రామసుబ్బరాయుడు అలియాస్ బాబు (48) మృతి చెందారు. పట్టణంలోని నేతాజీనగర్‌కు చెందిన బాబు బేల్దారీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. శనివారం ఉదయం ద్విచక్ర వాహనంలో పని నిమిత్తం జమ్మలమడుగు నుంచి ముద్దనూరుకు వెళ్లారు. తిరిగి రాత్రి ద్విచక్ర వాహనంలో స్వగ్రామం జమ్మలమడుగుకు వస్తుండగా మండల పరిధిలోని కొత్తరోడ్డు సమీపంలో లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. రామసుబ్బరాయుడుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

రామసుబ్బరాయుడు (పాత చిత్రం)

కంచె పరికరం చోరీ

మైదుకూరు, న్యూస్‌టుడే : పొలానికి కంచె ఏర్పాటుకు వాడే యాంక్లర్ పరికరం చోరీ అయిందని శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కడపలో 200 పరికరాలు కొనుగోలు చేసి గ్రామ సమీప పొలం వద్ద నిల్వ చేయగా గురువారం రాత్రి రూ. లక్ష విలువైన 60 దాకా అపహరించారని రైతు వాపోయారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఐ రమణారెడ్డి తెలిపారు.

టిప్పర్‌ను ఢీకొన్న లారీ

ముద్దనూరు, న్యూసటుడే: తాడిపత్రి - కడప ప్రధాన రహదారిలో శనివారం టిప్పర్‌ను లారీ ఢీకొన్న సంఘటనలో లారీ డ్రైవర్ సుబ్బరాయుడుకు గాయాలయ్యాయి. గంగాదేవి పల్లె గ్రామం సమీపంలోని సాయిబాబా ఆలయం వద్ద టిప్పర్ తాడిపత్రి వైపు వెళుతుండగా అదే సమయంలో కడప నుంచి గ్యాస్ సిలిండర్ల లోడుతో లారీ గుంతకల్ వద్ద ఉన్న తుగిలికి గ్యాస్ అన్‌లోడ్ చేయడానికి వెళుతున్న సమయంలో గంగాదేవిపల్లె గ్రామ సమీపంలోకి రాగానే ముందు వెళుతున్న టిప్పర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో గ్యాస్ లోడుతో వెళుతున్న లారీ ఢీకొంది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

ముద్దనూరు, న్యూస్‌టుడే: ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న సింహాద్రిపురం మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ సీఐ వినీలత శనివారం ఓ ప్రకటలో తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి సెప్టెంబరు 30వ తేదీ వరకు దుకాణం ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అయితే దరఖాస్తులు ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో కానీ దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలు వర్తిస్తాయన్నారు.

పట్టుదలతోనే ఉన్నత స్థానాలు సాధ్యం

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత స్థానాలను అధిరోహించినప్పుడే తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చిన వారవుతారని సినీ నటుడు మహమ్మద్ అలీ అన్నారు. మండలంలో పెద్దశెట్టిపల్లెలోని గౌతమి మహిళా ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవాన్ని శనివారం కళాశాల యాజమాన్యం బాబమ్మ, నాగూరు, రవీంద్రారెడ్డి అధ్యక్షతన నటుడు అలీ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం తన చమత్కార ప్రసంగంతో నవ్వులు పూయించారు. యాంకర్ ఆర్జే.కాజోల్ వ్యాఖ్యానం, సినీ గాయని లిప్సిక ఆలాపనలు, పండు, తేజస్విణి నృత్యాలు, నటులు పవన్, పులి రాజేందర్ హాస్య సన్నివేశాలు, విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. క్రీడా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

కళాశాల వార్షికోత్సవంలో పాల్గొన్న సినీ నటుడు అలీ, గాయని లిప్సిక, యాంకర్ కాజోల్, తదితరులు

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • మైదుకూరు

నేడు మందకృష్ణ మాదిగ పర్యటన

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదివారం బ్రహ్మంగారిమఠం మండలానికి రానున్నారు. గుండాపురం, ముడుమాల గ్రామాలకు చెందిన యువకులు ఇటీవల మృతిచెందిన నేపథ్యంలో బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించనున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జ్ఞానేశ్వర్‌రావు తెలిపారు.

మఠం ఆవరణలో వైద్య శిబిరం

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ఆవరణలో శనివారం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో మల్లేష్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వైద్యసేవలను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, వైద్యుడు సంపత్, భాను, సాంబశివారెడ్డి, మాధవనాయుడు, వెంకట్‌రెడ్డి, భార్గవి ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ

విద్యార్థినులకు కంటి అద్దాలను అందజేస్తున్న వైద్య సిబ్బంది

ప్రొద్దుటూరు గ్రామీణ: బలవర్ధక, పోషకాహారం తీసుకోవడంతో కంటిచూపు సంబంధిత సమస్యలు ఉండవని నేత్ర విభాగం అధికారులు రఘురామిరెడ్డి, తేజ తెలిపారు. శనివారం స్థానిక చౌడూరు, చౌటపల్లెలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో దృష్టిలోపంతో బాధపడుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు అనంతరం 10 మందికి కంటి అద్దాలను ఉచితంగా అందజేశారు. అనారోగ్యకరమైన జంక్‌ఫుడ్, టీవీ, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని వివరించారు. నేత్ర వైద్య నిపుణుల సూచనలు, సలహాలు ప్రకారం కంటిచూపు కోల్పోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు రోజా, ఓబులేసు, సూపర్‌వైజర్ వరప్రసాదు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

శివలింగ దర్శనాన్ని ప్రారంభిస్తున్న జమ్మలమడుగు మున్సిపల్ ఛైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ

ప్రొద్దుటూరు శివాలయం ప్రధాన గోపురం విద్యుద్దీపాలంకరణ

మైదుకూరు మీదుగా పొలతల క్షేత్రానికి లారీలో తరలివెళ్తున్న భక్తులు

మహాశివరాత్రి ఉత్సవాలకు శివాలయాల ముస్తాబు

చాపాడులో కుందూ పాత వంతెనపై బారికేడ్లను ఏర్పాటు

మహాశివరాత్రి పండగ రోజును పురస్కరించుకుని శనివారం శివాలయాలు ముస్తాబయ్యాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జమ్మలమడుగు, మైదుకూరు, ప్రొద్దుటూరు పట్టణ, గ్రామాల్లోని ఆలయాల వద్ద ఏర్పాట్లు చేశారు. ఆలయాలను రంగురంగుల విద్యుత్తు దీపాల అలంకరణలో ముస్తాబు చేశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం శివునికి అభిషేకం, శివపార్వతుల కల్యాణం, హోమాలు తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడంలో భాగంగా బారికేడ్‌లు, చలువ పందిళ్లు సిద్ధం చేశారు. -న్యూస్‌టుడే, క్లస్టర్ బృందం

చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి విరాళం


ఆలయ కమిటీ ఛైర్మన్‌కు విరాళమిస్తున్న దాత తోట రాజశేఖర్ దంపతులు

రాజుపాళెం, న్యూస్‌టుడే: మండలంలోని వెల్లాలలోని చెన్నకేశవ స్వామి సన్నిధిలో ఆలయ పునర్నిర్మాణానికి శనివారం నంద్యాల జిల్లా డోర్నిపాడుకు చెందిన తోట రాజశేఖర్, శశికళ దంపతులు రూ.1,00,116, నంద్యాల జిల్లా తొండెపల్లెకు చెందిన తోట గోపాల్, చంద్రకళ దంపతులు, కుమారుడు పవన్ కుమార్, ధనుష్ రూ.80 వేలు విరాళంగా ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ జీవీఎల్.నారాయణరెడ్డికి అందజేశారు. అనంతరం ఆలయ మర్యాదలతో దాతలను సత్కరించి స్వామివారి దర్శనం కల్పించారు.

యునాని కళాశాలతో మెరుగైన వైద్యం, విద్య

కేకు కోసి సంబరాలు జరుపుకొంటున్న కూటమి నాయకులు, కార్యకర్తలు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులో యునాని కళాశాల ఏర్పాటుతో యువతకు మెరుగైన వైద్యం, విద్య అందుబాటులోకి వస్తాయని చేప సంక్షేమ, అభివృద్ధి సొసైటీ చైర్మన్ ముక్తియార్, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, మాజీ ఎంపీపీ రామచంద్రారెడ్డి అన్నారు. రూ.70 కోట్లతో యునాని కళాశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై స్థానిక తెదేపా కార్యాలయం వద్ద కూటమి నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. కేకు కోసి పంచిపెట్టారు. ప్రొద్దుటూరు అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రొద్దుటూరు అభివృద్ధికి రూ.500 కోట్లు కేటాయించనున్నట్లు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రొద్దుటూరులో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి బాటపట్టిందన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా కార్యదర్శి జీవీప్రవీణ్, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, సర్పంచి శివచంద్రారెడ్డి, నాయకులు ఆనంద్‌భార్గవరెడ్డి, చల్లా రాజగోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహం.. అలంకారప్రాయం

ముద్దనూరులోని బాలికల వసతిగృహం నిరుపయోగంగా మారింది. ఒకప్పుడు విద్యార్థినులతో కళకళలాడుతున్న వసతిగృహం ప్రస్తుతం చెత్తాచెదారంతో నిండింది. దాదాపు పదేళ్లుగా వసతిగృహం నిరుపయోగంగా ఉంది. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన దీనిని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ముద్దనూరు

విశ్వబ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడి నియామకం

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, బ్రహ్మంగారిమఠానికి చెందిన గొడ్డేటి సుబ్రహ్మణ్యంను వైకాపా విశ్వబ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడిగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నియమించారు. ఈ మేరకు సుబ్రహ్మణ్యం శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తూ, పార్టీని అన్ని విధాలా ముందుకు తీసుకెళ్తానన్నారు.







శనగకు దళారులే చెద పురుగులు

లింగాల, వేముల, రాజుపాళెం, న్యూస్‌టుడే: రబీలో సాగు చేసిన శనగ పంటలో వాతావరణ అనుకూలతతో మంచి దిగుబడులు చేతికందినా.. దళారుల తీరుతో అన్నదాతల్లో దిగులు నెలకొంది. వ్యాపారులు ప్రభుత్వ మద్దతు ధర కన్నా తక్కువగా అడుగుతుండటం, తరగు పేరుతో అధిక కిలోలు తీసేస్తుండటంతో వారు ఆందోళన చెందుతున్నారు. తీవ్రంగా నష్టం వస్తుందని.. ప్రభుత్వమైనా స్పందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం

జిల్లాలో కందులు, మినుములు మద్దతు ధరతో కొనుగోలు చేపట్టాం. శనగల కొనుగోలుకు ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే కొనుగోలు ప్రారంభిస్తాం. - పరిమళ జ్యోతి, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజరు

క్వింటా రూ.5 వేలతో కొనుగోలు

జిల్లాలో సుమారు 2 లక్షల ఎకరాల్లో శనగ పంట సాగైంది. కలుపుతీత, ఎరువులు, మందుల పిచికారీ తదితర వాటికి ఎకరాకు రూ.40 వేల వరకు ఖర్చు చేశారు. గత ఏడాది నవంబరు, డిసెంబరులో మంచు కురవడంతో సగటున 8 క్వింటాళ్ల దిగుబడులు వచ్చాయి. ప్రభుత్వ మద్దతు ధర రూ.5875 ఉంది. కానీ వ్యాపారులు మాత్రం క్వింటా రూ.5 వేలతో కొనుగోలు చేస్తున్నారు. తరుగు పేరుతో 4 కిలోలు తీసేస్తున్నారు. పెట్టుబడులు కూడా రావని, ప్రభుత్వం మద్దతు ధరతో శనగలు కొనుగోలు చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం ఛైర్మన్‌గా సుధాకర్ యాదవ్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం ఛైర్మన్‌గా పి.సుధాకర్ యాదవ్ (కడప) నియమితులయ్యారు. నగరంలోని ఒక హోటల్‌లో శనివారం నిర్వహించిన రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ అతన్ని నియమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారని సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు కూన రవికుమార్ (ఎమ్మెల్యే, ఆముదాలవలస) అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో పోటీల నిర్వహణ, విధివిధానాలపై చర్చ జరిగిందని సంఘం కన్వీనర్ ఎం.వెంకట రమణ తెలిపారు. రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం రిఫరీస్ బోర్డు కన్వీనర్‌గా ఏఎస్ఎస్ జగదీశ్వర్‌రెడ్డి (గుంటూరు) నియమితులయ్యారు. సమావేశంలో రాష్ట్ర సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి పి.నరసింహారెడ్డి, వివిధ జిల్లాల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

సుధాకర్ యాదవ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్ తదితరులు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ఆర్యవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఆర్యవైశ్య అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ఆర్యవైశ్య అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, ఫిబ్రవరి 15న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

అసెంబ్లీ వ్యవహారాలపై ఆరా

డిప్యూటీ స్పీకర్‌తో బీటెక్ రవి

పులివెందుల, న్యూస్‌టుడే: అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజులతో శనివారం తెదేపా పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి భేటీ అయ్యారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరుకాకపోతే ఏం జరుగుతుందని వారిని అడిగారు. అసెంబ్లీ వ్యవహారాలు, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో చాలాసేపు మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తీసుకోవాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు సమాచారం.

16 నుంచి క్రికెట్ పోటీలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే : ఏసీఏ సౌత్‌జోన్ అండర్-12 జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ఈ నెల 16 నుంచి వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియం, కేఎస్ఆర్ఎం క్రికెట్ మైదానాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి రెడ్డిప్రసాద్ తెలిపారు. ఈ పోటీల్లో కడప, అనంతపురం, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు జిల్లా జట్లు పోటీ పడతాయని స్పష్టం చేశారు.

అధికారులు అప్రమత్తంగా ఉండండి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండి భక్తులకు ఇబ్బందుల్లేకుండా చూడాలని జేసీ నిధి మీనా అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలిచ్చారు. ఉత్సవాలు జరిగే 16 శైవక్షేత్రాల్లో క్యూలైన్ నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. భక్తుల సౌకర్యార్థం కడప కలెక్టరేట్‌లో 08562-246344 కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు వివరించారు.

మాట్లాడుతున్న కడప డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ రాజేష్

తపాలా బీమా.. కుటుంబానికి ధీమా

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: తపాలా బీమాతో కుటుంబానికి ధీమా ఉంటుందని కడప డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ రాజేష్ పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. పీఎల్ఐ, ఆర్‌పీఎల్ఐపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. డివిజన్‌కు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా సిబ్బంది పనిచేయాలన్నారు. కార్యక్రమంలో తపాలా శాఖఅధికారులు, విజయభాస్కర్, భాస్కర్‌రెడ్డి, సుబ్బరాయుడు, మునాఫ్, మంజులాదేవి, డేవిడ్ శేఖర్‌కుమార్, ఆనంద్‌కుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ మాఫియాను అరికట్టాలని డిమాండ్

అరవిందనగర్ (కడప) న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న మెడికల్‌మాఫియాను అరికట్టకపోతే సామాన్య, మధ్య తరగతి ప్రజలకు జీవించే హక్కు కోల్పోతారని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఆరోపించారు. శనివారం కడప ఆర్డీవో కార్యాలయం ఎదుట మెడికల్ మాఫియా విస్తరిస్తున్న తీరుకు నిరసనగా సీపీఐ ఆందోళన చేపట్టింది.

ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

దామోదరం సంజీవయ్యకు నివాళి

కడప చిన్నచౌకు, జిల్లా సచివాలయం, చక్రాయపేట, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు ఆయా ప్రాంతాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. కడప పోలీసు కార్యాలయంలో సంజీవయ్య చిత్రపటానికి ఏఎస్పీ ప్రకాష్‌బాబు, ఏఆర్ డీఎస్పీ నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్సీ వెంకటపతి, సాంఘిక సంక్షేమశాఖ డీడీ సరస్వతి, అధికారులు పాల్గొన్నారు. వేంపల్లెలో సంజీవయ్య జయంతి కార్యక్రమాన్ని మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి నిర్వహించారు.

సంజీవయ్య చిత్రపటానికి అంజలి ఘటిస్తున్న డీఆర్వో విశ్వేశ్వరనాయుడు



వేంపల్లెలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ తులసిరెడ్డి, నాయకులు

విద్యాశాఖాధికారులపై చర్యలకు డిమాండ్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: విద్యాలయాలను పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు వాటిని విస్మరించి ఆత్మహత్యలకు నిలయాలుగా మారుస్తున్నారని పలు విద్యార్థి సంఘాల నేతలు ఆరోపించారు. శనివారం కడప కలెక్టరేట్ ఎదుట మున్సిపల్ హైస్కూల్ ఇన్‌ఛార్జి హెచ్‌ఎం జెమీమా సుందరం ఆత్మహత్యను నిరసిస్తూ ఎస్‌ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ తదితర విద్యార్థి సంఘాలు నిరసన తెలిపారు. ఆత్మహత్యకు కారకులైన విద్యాశాఖాధికారులపై చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమైందన్నారు. విచారణచేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘాల నాయకులు రాజేంద్రప్రసాద్, సుమంత్, రాహుల్, గోపి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్

జనసేన విస్తృత స్థాయి సమావేశం

మారుతీనగర్, న్యూస్‌టుడే: జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు పనిచేయాలని జనసేనపార్టీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్, కడప అసెంబ్లీ ఇన్‌ఛార్జి సుంకరశ్రీనివాస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కార్యాలయంలో శనివారం జనసేన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. జనసేన పార్టీని బలంగా నడిపించాలంటే ముందుగా సంస్థాగతంగా బలోపేతం అవసరమన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. సమావేశానికి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

విద్యాశాఖకు కేటాయించిన నిధులపై సంతృప్తి

కడప విద్య, మారుతీనగర్, చక్రాయపేట, న్యూస్‌టుడే : రాష్ట్ర అసెంబ్లీలో శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విద్యాశాఖకు కేటాయించిన నిధులు సంతృప్తికరంగా ఉన్నాయని ఎన్‌టీఏ జిల్లా అధ్యక్షుడు ఏబీ రామకృష్ణమరాజు, ఏపీ పీఎస్ హెచ్‌ఎం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించలేదని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర వాపోయారు. బడ్జెట్‌లో రైతులకు, నిరుద్యోగులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, తదితరులకు అన్యాయం జరిగిందని మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి విమర్శించారు.

కార్మికులను క్రమబద్ధీకరించాలని వినతి

మారుతీనగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో ఏళ్లుగా పొరుగుసేవల విభాగంలో పనిచేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కేసీ బాదుల్లా, కార్యదర్శి రాజేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. స్థానిక జిల్లా కార్యాలయంలో శనివారం ఏఐటీయూసీ 12 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని అందుకు సంబంధించిన గోడపత్రాలు ఆవిష్కరించారు.

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, నాయకులు

దివ్యాంగుల క్రికెట్ ఛాంపియన్‌గా నెల్లూరు

● రన్నరప్‌గా అనంతపురం జట్టు

కడప క్రీడలు, న్యూస్‌టుడే : సౌత్‌జోన్ దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ ఛాంపియన్‌గా నెల్లూరు జట్టు, రన్నరప్‌గా అనంతపురం జట్టు నిలిచింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన అనంతపురం జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. జట్టులో హుదా 39 పరుగులు, సాధిక్‌బాషా 19 పరుగులు చేశారు. నెల్లూరు బౌలర్లలో అఖిల్‌రెడ్డి, కిట్టు చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతం బ్యాటింగ్ చేసిన నెల్లూరు జట్టు 14 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 142 పరుగులు చేసి ఛాంపియన్‌గా నిలిచింది. జట్టులో కిట్టు 38 బంతుల్లోనే 83 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. మరో బ్యాట్స్‌మెన్ రాకేష్ గౌడ్ 23 పరుగులతో రాణించాడు. ఆల్‌రౌండ్ ప్రతిభ చాటిన కిట్టు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా సాధిక్‌బాషా ఎంపికయ్యాడు. నెల్లూరు, అనంతపురం జట్లకు ఎల్ఐసీ డివిజన్ మేనేజరు రవికుమార్, మార్కెటింగ్ అధికారి రాకేష్, బ్యాంకు మేనేజరు రామ్మోహన్, తదితరులు ట్రోఫీలు అందజేశారు.

ట్రోఫీ అందుకుంటున్న నెల్లూరు జట్టు సభ్యులు

మురాదియా షాహీ ఈద్గా పుస్తకావిష్కరణ

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : కడప నగరంలోని ఆస్థాన ఏ మురాదియా దర్గాలో గంధోత్సవాన్ని పురస్కరించుకుని మురాదియా షాహీ ఈద్గా పుస్తకాన్ని పీఠాధిపతి జమాలుల్లా బాషాసాహెబ్ ఆవిష్కరించారు. మురాదియా షాహీ దర్గా విశేషాల గురించి పుస్తకంలో ఉన్నట్లు వివరించారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు హిలాల్, అన్వర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దర్గా పీఠాధిపతి జమాలుల్లా బాషాసాహెబ్

ఉద్యోగాల పేరిట రూ.4 కోట్ల దందా

● సైబరాబాద్ ఈవోడబ్ల్యూ ఠాణాలో కేసు

ఈనాడు, హైదరాబాద్: డొల్ల కంపెనీ పేరు చెప్పి ఉద్యోగాలిప్పిస్తానంటూ రూ.4 కోట్ల మేర మోసగించిన ఎనిమిది మంది నిందితులపై సైబరాబాద్ ఈవోడబ్ల్యూ ఠాణాలో కేసు నమోదైంది. ఈ వ్యవహారంపై జనవరి రెండోవారంలో కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేయగా.. మోసం విలువ ఎక్కువగా ఉండడంతో తాజాగా ఈవోడబ్ల్యూకి బదిలీ చేశారు. జిల్లాకు చెందిన కేతిరెడ్డి దినేశ్ ఐదేళ్ల క్రితం ఉద్యోగం కోసం హైదరాబాద్‌లో కల్లూరి విజయదుర్గను కలిశాడు. తనకు సాఫ్ట్‌వేర్ కంపెనీ ఉందని, ఉద్యోగం కావాలంటే రూ.లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు ఇవ్వాలని ఆమె చెప్పింది. దినేశ్‌తో సహా 24 మంది నుంచి డబ్బు వసూలు చేసి బాండు పేపర్లు ఇచ్చింది. నెలలు గడిచినా ఉద్యోగాలు ఇవ్వలేదు. బాధితులు డబ్బు తిరిగివ్వాలని కోరడంతో అనుచరులతో బెదిరింపులకు దిగింది. డబ్బు గురించి పదే పదే అడిగితే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది. దీంతో రూ.4 కోట్లు వసూలు చేసి మోసగించినట్లు బాధితులు కేపీహెచ్‌బీ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేశారు. విజయదుర్గతో పాటు బాధితుల్ని బెదిరించిన చందు అమర్‌నాథ్, సిద్ధార్థ, కీర్తి, సంధ్య, వెంకట్, నందకిశోర్, లత పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు.

ఆ ఇంజినీరింగ్ దొంగ మామూలోడు కాదు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానంతో అమాయకులను బెదిరించి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానంటూ మోసం చేసి డబ్బులు, బంగారు నగలు కాజేసిన అంతర్ జిల్లా నిందితుడిని కడప చిన్నచౌకు పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు శనివారం సీఐ ఓబులేశు కేసు వివరాలు వెల్లడించారు. అనంతపురం జిల్లా నార్పల మండలం కూరగానిపల్లెకు చెందిన చదువుల ప్రసన్నకుమార్‌రెడ్డి అలియాస్ ప్రసన్న అలియాస్ కొప్పు బీటెక్ వరకు చదివాడు. ఆపై ఎలాంటి ఉద్యోగాలు చేయలేదు. పోలో-వాల్లా అనే గే యాప్‌లో సభ్యునిగా చేరాడు. గ్రూప్‌లో ఉన్న సభ్యుల చరవాణి నంబర్లను సేకరించాడు. ఫోన్లు చేసి మీరు గ్రూప్‌లో నేరపూరిత సందేశాలు పెట్టారని మీపై కేసు నమోదైందని బెదిరించేవాడు. కేసు లేకుండా చేయాలంటే డబ్బులివ్వాలని అడిగేవాడు. ఇలా పలువురు అమాయకులను నమ్మించి వారి నుంచి బంగారు నగలు, డబ్బులు వసూలు చేశాడు. అలాగే తిరుపతి అలిపిరి ఠాణాలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నానంటూ ఓ వ్యక్తిని నమ్మించి సామాజిక మాధ్యమం ద్వారా బెదిరించి రూ.6.95 లక్షలు కాజేశాడు. అలానే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలిప్పిస్తానంటూ నమ్మించి మోసం చేశాడు. ఇప్పటి వరకు అనంతపురం, బెంగళూరు, తిరుపతి నగరాల్లో మోసాలు చేశాడు. ఇతనిపై కడప చిన్నచౌకు ఠాణా, ఒకటో పట్టణ ఠాణా, అనంతపురం నార్పల ఠాణాల్లో అయిదు కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు నిందితునిపై నిఘా ఉంచి కడప పాతబైపాస్ వద్ద అరెస్టు చేసి అతని నుంచి రూ.4.50 లక్షల విలువైన 30 గ్రాముల బంగారు నగలు, ఒక చరవాణిని స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎస్సై రాజరాజేశ్వర రెడ్డి, సిబ్బంది వేణుగోపాల్, శివకుమార్, రవికుమార్, కిరణ్ నాయక్, ఖాదర్‌హుస్సేన్, ప్రదీప్‌కుమార్, ఓబులేసు, సుధాకర్‌యాదవ్, మాధవరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ ఓబులేశు, చిత్రంలో పోలీసులు

విహారానికి వెళ్తూ.. అనంత లోకాలకు

● రోడ్డు ప్రమాదంలో యువతి దుర్మరణం

రుషికా (పాత చిత్రం)

చెన్నూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు విహారానికి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన చెన్నూరు మండల పరిధిలోని ఇర్కాన్ కూడలిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు తిరుపతి జిల్లా ఏర్పేడు మండల పరిధిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్)లో వైజాగ్‌కు చెందిన ఠాగూర్‌రెడ్డి, కేరళకు చెందిన అనుగ్రహ, రుషికా, అఖిల్, సుషీన్, భవ్యలు విద్యనభ్యసిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం వీరందరూ రెండు ద్విచక్రవాహనాలపై తిరుపతి నుంచి గండికోటకు బయలుదేరారు. ఈ క్రమంలో మధ్యాహ్నం చెన్నూరు మండల పరిధిలోని ఇర్కాన్ సర్కిల్ వద్ద వీరు ప్రయాణిస్తున్న ఒక బైక్‌ను లారీ ఢీకొంది. ఠాగూర్, అనుగ్రహ డివైడర్‌పై పడ్డారు. రోడ్డుపై పడిన రుషికా(23)పై లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి గురైన భారీ వాహనం కూడలి మధ్యలోనే నిలిపేయడంతో కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సీఐ చిన్నపెద్దయ్య, ఏఎస్సై శంకర్‌నాయక్‌లు ఘటనా స్థలానికి వచ్చి ట్రాఫిక్ లేకుండా చర్యలు తీసుకున్నారు. మృతురాలి కుటుంబసభ్యులకు సమాచారం అందజేశారు. తండ్రి మోహన్ దాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న లారీ.. ఒకరి మృతి

కమలాపురం: కమలాపురం సమీపంలోని క్రాస్‌రోడ్డు వద్ద ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. వేంపల్లె మండలం ముత్తుకూరుకు చెందిన మాచనూరు శ్రీనివాసులు(38), తుపాకుల శ్రీనివాసులరెడ్డిలు ట్రాక్టర్‌ను కొనేందుకు విభరాపురానికి వచ్చారు. శనివారం సాయంత్రం పని ముగించుకుని స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా క్రాస్‌రోడ్డు సమీపంలో వేగనియంత్రిక వద్ద లారీ ఢీ కొనడంతో వెనుకవైపు ఉన్న మాచనూరు శ్రీనివాసులు మృతి చెందాడు. వాహనం నడుపుతున్న శ్రీనివాసులరెడ్డి స్వల్పగాయాలతో బయటపడ్డాడు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

చికిత్స పొందుతూ ఆటో చోదకుడు..

శీలం చంద్ర (పాతచిత్రం)

చింతకొమ్మదిన్నె: సీకేదిన్నె మండలం బుగ్గలేటిపల్లె కడప-రాయచోటి రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సీకే దిన్నె మండలం ఇప్పపెంట గ్రామానికి చెందిన శీలం చంద్ర (40) కడప నుంచి ఇంటికి ఆటోలో వెళ్తుండగా బుగ్గలేటిపల్లె వద్ద ఎదురుగా వస్తున్న టిప్పర్ లారీ ఢీకొంది. తీవ్రగాయాలైన ఆతడిని రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విధి నిర్వహణలో ప్రాణాలొదిలిన ఆర్టీసీ డ్రైవర్

వి.ఆర్.మూర్తి (పాత చిత్రం)

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న కడపకు చెందిన వి.ఆర్.మూర్తి(56) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. విధి నిర్వహణలో భాగంగా ఆయన శనివారం ఉదయం డిపో గ్యారేజీ నుంచి బస్సును బయటకు తీసుకొస్తున్నారు. ఈ క్రమంలో మూర్తికి ఛాతిలో నొప్పి రావడంతో అక్కడే కుప్పకూలిపోయారు. గమనించిన తోటి ఉద్యోగులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతిపై డిపో మేనేజర్, కార్మిక సంఘాల నాయకులు సంతాపం తెలిపారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిజిస్టర్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్‌ట్రేడింగ్ కం. ✆ 7382114647.

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజీ & ఐవీఎఫ్ సెంటర్ 548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2220244, 7659077770 కిడ్నీలో రాళ్ళు? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్టు, కోత లేకుండా చికిత్స కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపీ, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్ Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

CARDIOLOGY

డా॥సి.వెంకటరమణ, M.D., D.M., (కార్డియాలజీ) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స ఇ.సి.జి. 2D & కలర్ డాప్లర్, చిన్నపిల్లలు గుండె స్కానింగ్, పేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, 24 గం.లు ఇంటెన్సివ్‌కేర్ స్త్రీ వైద్యనిపుణులు డా॥ఆర్.నిరుపమ MBBS, D.G.O. (24 గం.లు ఎమర్జెన్సీ, ICU, Cathalab CTOT OT, అడ్వాన్స్‌డ్ సర్జికల్, లేబర్‌రూమ్ కలదు.) Dr. ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Types of ఇన్సూరెన్స్ కలవు. APSPDCL, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఎంబర్స్‌మెంట్ కలదు. వెంకటరమణ హార్ట్ & మెటర్నిటి హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 0877-2258183, 94901 09100.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్ * పక్షవాతం, మూర్ఛ వ్యాధి * తలనొప్పి, మెడ నొప్పి నడుమునొప్పి * నరములు, కండరముల జబ్బులు * మెదడు & వెన్నెముక ఇన్ఫెక్షన్ * తల, కాళ్లు చేతులు వణుకుట * మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు 0877-2250600 9246770603

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర: 9399955545.

LEASE

తెలంగాణ, ఖమ్మంలో 3021 చ॥గ॥లు ట్విన్ థియేటర్/ కమర్షియల్ లీజుకు సం॥ 98485 31544. bit.ly/4rMldEv

AGRICULTURE LANDS

NH-16కి అతి దగ్గరగా 14 ఎకరాల కొబ్బరి తోట + ఒక ఎకరం చేపల చెరువు, 2 బోర్లు, డ్రిప్, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా. కాంటాక్ట్: చిన్న గారు- 97043 22999, 7337228262.

GYNAECOLOGY

CHEST PHYSICIAN

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro)

JOBS

Expert recovery Person's required @ 90% Pay for Nationalised Banks resolution Agency CV to chairmanucb@gmail.com

Sri Medha CA Academy, Vijayawada requires M/F Hostel Wardens & JL's for Eco, Maths & Accounts. Qualification: Any Degree/ PG, Age: 25-40 Years. Salary upto ₹ 13K + Accommodation. 91542 10069.

DRIVERS

TOURS AND TRAVELS

గమనిక

ఈనాడు క్లాసిఫైడ్స్

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

హ్యాండ్‌బుక్స్ ఆవిష్కరణ

హ్యాండ్‌బుక్స్‌ను ఆవిష్కరిస్తున్న ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు

కడప విద్య, న్యూస్‌టుడే : పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ముందడుగులు వేయాలని కడప ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో శనివారం అటల్ టింకరింగ్ ల్యాబ్ (ఏటీఎల్)కి సంబంధించిన హ్యాండ్‌బుక్స్‌ను ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. జిల్లా సైన్స్ అధికారి వేపరాల ఎబెనెజర్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కానుకల పంపిణీ

రంజాన్ కిట్లను అందజేస్తున్న దాతలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : రంజాన్ మాసం ప్రారంభం కానున్న సందర్భంగా పేదలకు రంజాన్ కానుకలను జమాతే ఇస్లామీ హింద్, కడప శాఖ ఆధ్వర్యంలో కడప నగరంలోని మదరసాలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం ప్రముఖులు ఇందాదుల్లా హుస్సేని, అబ్దుల్‌ఖాదర్, జాఫర్ హుస్సేన్, ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభం కానున్న సందర్భంగా పేదలకు బియ్యం ప్యాకెట్లతో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేశామన్నారు. జమాతే ఇస్లామీ హింద్, కడప శాఖ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, సభ్యుడు రహమతుల్లా పాల్గొన్నారు.

పొలతలలో శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం



పొలతల శ్రీమల్లేశ్వర స్వామి | చదిపిరాళ్లలో పరమేశ్వరుడు | పులివెందులలో వేపనాగమల్లేశ్వరస్వామి

పెండ్లిమర్రి, కమలాపురం, పులివెందుల, లింగాల : పొలతల క్షేత్రంలో శనివారం మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పలు ప్రాంతాల నుంచి వాహనాల్లో వేలాదిగా భక్తులు శనివారం సాయంత్రానికే పొలతలకు చేరుకున్నారు. సీఎఫ్‌వో విశ్వనాథరెడ్డి, ఆలయ ఈవో ఎం.కృష్ణానాయక్, ఆలయ కమిటీ ఛైర్మన్ రాజారెడ్డి, తహసీల్దార్ అనురాధ, ఎంపీడీవో జగన్ మోహన్‌రెడ్డిలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, పెండ్లిమర్రి సీఐ చల్లని దొర పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పెండ్లిమర్రి పీహెచ్‌సీ వైద్యాధికారి రాంప్రసాద్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి నాగరాజు, డీఐవో ఉమ మహేశ్వర్‌కుమార్ తదితరులు వైద్య శిబిరాన్ని సందర్శించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీమల్లేశ్వరస్వామి సన్నిధిలో స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో, ఛైర్మన్ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో వాసవీ మాత ప్రాకారోత్సవం

చక్రాయపేట(వేంపల్లె)న్యూస్‌టుడే: వేంపల్లెలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రాకారోత్సవం నిర్వహించారు. పంచామృతాభిషేకం, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, సంఘం మాజీ అధ్యక్షుడు రాఘవేంద్రప్రసాద్, ఆలయ నిర్వాహకులు మోహన్‌రావు, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

మాధవేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

చక్రాయపేట, న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మారెడ్డిపల్లె రుద్రపాదుల దేవస్థానంలో మాధవేశ్వరస్వామి, నంది విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు స్వామివారిని దర్శించుకుని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

రెవెన్యూ అధికారుల కొరత.. ప్రజలకు వెత

తొండూరు మండల రెవెన్యూ కార్యాలయంలో సిబ్బందిలేమితో వివిధ సమస్యలతో వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో పనులు ఆలస్యంగా సాగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం డిప్యూటీ తహసీల్దారు, ఒక్క ఆర్ఐ, ఇన్‌ఛార్జి తహసీల్దారు మాత్రమే ఉన్నారు. సీనియర్, జూనియర్ అసిస్టెంట్, ఆర్ఐ, ఇద్దరు వీఆర్వో, తహసీల్దారు అధికారుల కొరత నెలకొంది. పలు ధ్రువపత్రాల కోసం ప్రజలు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తొండూరు**

మేమున్నాం.. మీకు తోడుగా..

కడప: 8008573428, 8074174832
పులివెందుల : 9885193208
కమలాపురం : 8008573475

?: స్థానిక పడమర వీధిలోని శివాలయం సమీపంలోని కాలువలో పూడిక తీయలేదు. చెత్తా చెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. **- శివ, స్థానికుడు**

✓: పారిశుద్ధ్య కార్మికులతో పూడిక తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- మధుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

?: స్థానిక బీడీ కాలనీలో విద్యుత్తు నియంత్రిక చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగాయి. **- మస్తాన్, స్థానికుడు**

✓: సిబ్బందితో పిచ్చిమొక్కలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- చాంద్‌బాషా, విద్యుత్తు శాఖ ఏఈ - న్యూస్‌టుడే, కమలాపురం**

స్పందించారు.. పరిష్కరించారు

- కడప-పులివెందుల ప్రధాన రహదారిలోని పోలీసుస్టేషన్ సమీపంలోని వంతెన వద్ద చెత్త నిల్వలు పేరుకుపోవడంపై ఈ నెల 10 తేదీ మేమున్నాం మీకు తోడుగా సమస్య ప్రచురితమైంది. స్పందించిన అధికారులు పారిశుద్ధ్య పనులు చేయించారు. **- న్యూస్‌టుడే, వేముల**
- విశ్వనాథపురం నుంచి అంగడివీధికి వెళ్లే మార్గంలో కాలువల్లో పేరుకుపోయిన పూడిక తొలగించలేదని ఈ నెల 11వ తేదీ మేమున్నాం మీకు తోడుగాలో భాగంగా సమస్య ప్రచురితమైంది. స్పందించిన అధికారులు పూడిక తొలగించేలా చర్యలు తీసుకున్నారు. **- న్యూస్‌టుడే, అరవిందనగర్**

ఘనంగా భూతపురి సుబ్రహ్మణ్యశర్మ జయంతి

సుబ్రహ్మణ్యశర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పరిశోధనకేంద్రం సంచాలకులు ఆచార్య పార్వతి

మారుతీనగర్, న్యూస్‌టుడే: సాహితీలోకంలో అవధాన సిరిగా డాక్టర్ భూతపురి సుబ్రహ్మణ్యశర్మ కీర్తిని సంపాదించుకున్నారని సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య పార్వతి అన్నారు. సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో శనివారం మహాకవి శతావధాని డాక్టర్ భూతపురి సుబ్రహ్మణ్యశర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కేంద్రం సహాయాచార్యులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, రచయిత కొత్తపల్లె రామాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

వేముల, న్యూస్‌టుడే: కడప-పులివెందుల ప్రధాన రహదారిలోని వి.కొత్తపల్లె సమీపంలోని కాశినాయన ఆలయం వద్ద శనివారం జరిగిన రహదారి ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. లారీ కాశీనాయన ఆలయం వద్ద మలుపు తిరుగుతుండగా వేంపల్లెకు చెందిన క్లీనర్ గంగులయ్య కింద పడడంతో కాళ్లపై వాహనం టైరు వెళ్లింది. దీంతో తీవ్రగాయాలయ్యాయి.

లింగాల : మండల పరిధిలోని రామనూతలపల్లె వద్ద పులివెందుల ఆర్టీసీ డిపోనకు చెందిన బస్సు, ప్రైవేటు పాఠశాల స్కూల్ బస్సు ఢీకొన్న ఘటనలో గుణకనపల్లెకు చెందిన సిద్ధమ్మ అనే మహిళ గాయపడ్డారు. విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు.

స్కూటీకి నిప్పు

లింగాల, న్యూస్‌టుడే: లోపట్నూతలలో ఇంటి ఆవరణలో ఉన్న స్కూటీకి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. గ్రామానికి చెందిన నాగవేటి రామాచారి కుటుంబ సభ్యులు ఇంట్లో పనిచేసుకుంటుండగా ఇంటి పరిసరాల్లో ఉన్న రూ. 1.50 లక్షల విలువైన స్కూటీకి గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోలు పోసి నిప్పుపెట్టారు. గమనించిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు మంటలు ఆర్పడంతో ప్రమాదం తప్పింది. ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కూలిన స్తంభం.. తప్పిన ప్రమాదం

తొండూరు, న్యూస్‌టుడే : తొండూరులో రహదారి విస్తరణ పనుల్లో స్తంభం కూలిపోయింది. దీంతో విద్యుత్తు తీగలు తెగి రోడ్డుపై పడ్డాయి. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. దీంతో రహదారిపై ట్రాఫిక్ సమస్య నెలకొంది. గ్రామంలో కొన్ని గంటల పాటు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

కాలువల్లో చెత్త.. తొలగించక అవస్థ

కమలాపురం మండల శివారు గ్రామం కోగటంలో ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న మురుగు కాలువలు చెత్తమయంగా మారుతున్నాయి. దీంతో మురుగు ముందుకు కదలడం లేదు. పారిశుద్ధ్య కార్మికులు చెత్తను సక్రమంగా తొలగించడం లేదు. అధికారులు స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కమలాపురం**

(c) eenadu